శ్రీవేదవ్యాస విరచితం

గరుడమహాపురాణం

ప్రథమభాగం

(తెలుగు అనువాదం)

అనువాదకులు

డా॥ కె.వి.ఆర్. గోపాలాచార్యులు

సంపాదకులు


డా॥ ఆకెళ్ళ విభీషణ శర్మ

ఎం.ఎ.(సంస్కృతం), ఎం.ఎ.(తెలుగు), పిహెచ్.డి.

ప్రత్యేకాధికారి

పురాణ ఇతిహాస ప్రాజెక్టు

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి



ప్రచురణ

తిరుమల తిరుపతి దేవస్థానములు

తిరుపతి

2024

GARUDA MAHAPURANAM
FIRST PART

(Telugu Translation)

Translated by
Dr.K.V.R.Gopalaacharyulu

Editor
Dr. Akella Vibhishana Sarma
M.A.(Sanskrit), M.A.(Telugu), Ph.D.

T.T.D. Religious Publications Series No.


First Print : 2024

Copies: 500


Published by:
Sri A.V. Dharma Reddy, I.D.E.S.,
Executive Officer,
Tirumala Tirupati Devasthanams,
Tirupati.

Cover Design
Type Setting
Office of the Special Officer, Purana Itihasa Project,
TTD,Tirupati.

Printed at
Tirumala Tirupati Devasthanams Press
Tirupati - 517 507.



శ్రీపద్మావతిఅమ్మవారు శ్రీవేంకటేశ్వరస్వామివారు



వ్యాసాయ విష్ణురూపాయ వ్యాసరూపాయ విష్ణవే ।
నమో వై బ్రహ్మనిధయే వాసిష్ఠాయ నమో నమః ॥

తిరుమల తిరుపతి దేవస్థానములు
పురాణ ఇతిహాస ప్రాజెక్టు
పండితపరిషత్తు - సలహామండలి

అధ్యక్షులు

శ్రీ ఎ.వి.ధర్మారెడ్డి గారు ఐ.డి.ఇ.యస్.
కార్యనిర్వహణాధికారి, తి.తి.దేవస్థానములు

సభ్యులు

శ్రీమతి యస్. భార్గవి గారు ఐ.ఏ.యస్.
సంయుక్త కార్యనిర్వహణాధికారి
తి.తి.దే., తిరుపతి.

డా॥ శ్రీపాద సత్యనారాయణమూర్తిగారు
విశ్రాంత ఉపకులపతి
రాష్ట్రియ సంస్కృత విద్యాపీఠం, తిరుపతి.

డా॥ శ్రీపాద సుబ్రహ్మణ్యంగారు
విశ్రాంత సంచాలకులు,
ప్రభుత్వ ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్ లైబ్రరీ,
హైదరాబాద్.

డా॥ ధూళిపాళ మహదేవమణిగారు
విశ్రాంత కళాశాలాధ్యక్షులు,
ఆంధ్ర యువతీ సంస్కృత కళాశాల, రాజమండ్రి.

డా॥ కొంపెల్ల రామసూర్యనారాయణగారు
విశ్రాంత ఆచార్యులు,
రాష్ట్రియ సంస్కృత విద్యాపీఠం - తిరుపతి.

సంచాలకులు


డా॥ ఆకెళ్ళ విభీషణ శర్మగారు
ప్రత్యేకాధికారి, పురాణ ఇతిహాస ప్రాజెక్టు
తిరుమల తిరుపతి దేవస్థానములు

తిరుమల తిరుపతి దేవస్థానములు

పురాణ ఇతిహాస ప్రాజెక్టు

పరిష్కరణ పరిషత్తు

విషయానుక్రమణిక



తొలిపలుకు

వ్యాసాయ విష్ణురూపాయ వ్యాసరూపాయ విష్ణవే ।
నమో వై బ్రహ్మనిధయే వాసిష్ఠాయ నమో నమః ॥

ఆస్తిక మహాశయులు సర్వ విద్యలకు ఆధారభూతుడగు హయగ్రీవుని ఉపాసిస్తారు, అలాగే సమస్త శ్రేయస్సులకు ఆధారమగు వేద వాఙ్మయాన్ని అందరూ అధ్యయనం చేయవలెననే సదాశయంతో వేదవ్యాసులవారు వేదవిభాగంచేశారు. అంతటితో తృప్తిచెందక సమాజశ్రేయస్సును కోరి "వేదోఽఖిలో ధర్మమూలమ్" అని గౌతమధర్మసూత్రులలో చెప్పినట్లు ధర్మమూలమయిన వేదసారాన్ని సమస్త మానవాళికి తెలియచేయడానికి, విష్ణుస్వరూపులయిన ఆ వ్యాసులవారు పురాణేతిహాసాల ద్వారా మనకు సమస్త వాఙ్మయాన్ని అనుగ్రహించినారు.

ఈ పురాణాలు ప్రతి ఒక్కరూ సులభముగా చదువుకోవడానికి, పౌరాణికుల అవగాహనకు వీలుగా "తిరుమల తిరుపతి దేవస్థానము" వారు సముద్రమథనంలా ఒక మహత్కార్యాన్ని ప్రారంభించారు. ఆ ప్రణాళికలో భాగంగా పండితప్రకాండులచే పురాణాలను సరళమైన తెలుగుభాషలో అనువాదం చేయిస్తున్నారు. ఈ క్రమంలోనే, ప్రస్తుతం గరుడపురాణం అనువాదం పూర్తిచేయడం జరిగింది.

అష్టాదశ పురాణాలలో ప్రసిద్ధిగాంచిన ఈ గరుడపురాణం, శ్రీమహావిష్ణువుయొక్క మజ్జగా చెప్పడమైనది. అంటే ఎముకలు, రక్తము, మాంసము. ఇవియే జీవుని యొక్క దేహానికి, బుద్ధికి బలాన్ని చేకూర్చుతాయి. ఈ రక్త మాంసాదులు నిస్సారమైనట్లైతే, జీవునికి జవసత్త్వములుండవు. కనుకనే ఇతర పురాణాలకంటే ఈ గరుడపురాణం విశిష్టమైనదని చెప్పడం సబబు.

వినతాకశ్యపుల పుత్రుడయిన గరుడుడు పక్షిరాజు. ఆ వైనతేయుడు తపస్సుచే శ్రీహరిని మెప్పించి వరాలను పొంది, విష్ణుభగవానునియొక్క మహత్త్వాన్ని, కళ్యాణగుణాల్ని, భక్తి, నీతికథల్ని, గొప్పగాథల్ని కశ్యపమహర్షికి స్వయంగా వివరించడం ఈ పురాణానికి గరుడపురాణమని వ్యవహారం. సూతమహర్షులవారు తీర్థయాత్రలు చేస్తూ చేస్తూ నైమిశారణ్యానికి రాగా, శౌనకాది మహర్షులు భగవత్కథలను, మంగళకరవిషయములను మాకు దయచేసి వినిపించవలసినదని వినయంతో అడగగా ఆ మహర్షులడిగిన ప్రశ్నలకు సమాధానంగా గరుడపురాణాన్ని వివరించారు.

శ్రీహరికరుణవలన గరుడుడు శక్తిసంపన్నుడయ్యాడు, హరికి వాహనమయ్యాడు, అంతేగాదు హరియొక్క ఉదరభాగంలో ఉన్న సకలజీవరాశికి అమృతాన్ని అందించిన మహనీయుడుగా ఆరాధింపబడ్డాడు. కాబట్టి ఈ గరుడపురాణము మహత్త్వాన్ని పొంది విశేషంగా ఆదరింపబడింది. వ్యాసులవారిచే అనుగ్రహింపబడిన ఈ గరుడపురాణం పూర్వఖండము, ఉత్తరఖండము అనే విభాగాలతో 6,673 శ్లోకాలతో జ్ఞానామృతాన్ని పంచిపెడుతున్నది. పూర్వఖండము ఆచారకాండగా, ఉత్తరఖండం ప్రేతకాండగా ప్రసిద్ధిపొందింది.

ఈ పూర్వఖండంలో భక్తిజ్ఞానవైరాగ్యాలు ఈ జగత్తుయొక్క సృష్టి, స్థితి, లయములు, ధర్మాధర్మవివేచన, దేవదేవునియొక్క స్వరూపవిచారణ మానవుల జీవనవిధానానికి కావలసిన సమస్తవిషయములు వర్ణింపబడ్డాయి.

మచ్చుకు ధన్వంతరి వైద్యవిద్యలో ఆవునెయ్యి తెలివితేటలను వృద్ధిపొందిస్తుంది, అసంతృప్తిని పోగొడుతుంది. గంజి ఆకలిని పుట్టిస్తుంది, జీర్ణశక్తిని కలిగిస్తుంది. ఆరోగ్యప్రదమైనది. జుట్టురాలితే ఏమివాడాలి? ఏ కూరలు, ఏ పప్పులు వాడితే ఎలాంటి ఫలితాలు వస్తాయి – ఇత్యాది సూక్ష్మవిషయాలను కూడా కళ్ళకు కట్టినట్లు చెప్పారు. మరియు విషసర్పాలయొక్క విషాన్ని నశింపచేసే ప్రాణేశ్వరవిద్య మంత్రశాస్త్రవిషయములు, బృహస్పతి నీతిశాస్త్రం, అనేకానేక దేవతాపూజావిధానం, ఆహారపానీయాలలో ఉండే గుణదోషాలను స్పష్టీకరించారు. ఇట్లా ఎన్నో లౌకిక విషయాలు కూడ ప్రజలకు ఉపయోగపడేలా వ్రాసిన వ్యాసులవారు సదా స్మరణీయులు. నిజంగా ప్రతీవ్యక్తి ఈ ఆచారకాండాన్ని చదివి ఆచరించి, కృతకృత్యులు కాగలరని నా ప్రగాఢ విశ్వాసం.

ఈ గరుడపురాణానికి చక్కని తెలుగు అనువాదాన్ని ఒక పవిత్ర యజ్ఞముగా భావించి దీక్షతో అందించిన డా॥కె.వి.ఆర్. గోపాలాచార్యులు గారికి, పరిష్కరించిన పండితవర్యులకు, ఈ పురాణపరిష్కరణలో ప్రత్యేక శ్రద్ధ చూపిన డా॥సూరం శ్రీనివాసులుగారికి, ప్రాజెక్టు ప్రత్యేకాధికారి డా॥ఆకెళ్ళ విభీషణశర్మ గారికి, వారి సిబ్బందికి నా హృదయ పూర్వక శుభాభినందనలు తెలియజేస్తూ, సదా శ్రీ వేంకటేశ్వర స్వామివారి సంపూర్ణ అనుగ్రహం వారికి సిద్ధించాలని ఆకాంక్షిస్తున్నాను.

సదా శ్రీవారి సేవలో

ఆళ్ళ వేంకట ధర్మారెడ్డి, ఐ.డి.ఇ.ఎస్.,
కార్యనిర్వహణాధికారి,
తిరుమల తిరుపతి దేవస్థానములు.



నివేదన

అచతుర్వదనో బ్రహ్మా ద్విబాహురపరో హరిః ।
అఫాలలోచనశ్శంభుః భగవాన్ బాదరాయణః ॥

శ్రీ వేదవ్యాస మహర్షికి నాలుగు ముఖములు లేవు. అయినా సృష్టికర్త బ్రహ్మా. రెండు బాహువులే ఉన్నప్పటికీ శ్రీమహావిష్ణువే, ఫాలభాగమున మూడవ కన్ను లేకున్నా సాక్షాత్ శంకరుడేయని వర్ణింపబడ్డారు. త్రిమూర్తిస్వరూపులు కనుకనే సాంగోపాంగముగా వేదస్వరూపమును వివరించారు. మానవాళి సమగ్రంగా సృష్టిస్థితిలయాత్మకమైన ఈ దృశ్యమాన ప్రపంచముయొక్క నిత్యానిత్యవస్తుజ్ఞానము కలిగి "జ్ఞానాదేవ హి కైవల్యమ్" అనే వచనాన్ని అనుసరించి మోక్షమును అందరూ పొందాలి. కలియుగములో కేవలం వేదవిజ్ఞానమువలన సామాన్యమానవులకు అవగాహన కలుగపోవచ్చుననే సత్సంకల్పముతో పరమదయాళువైన వేదవ్యాసులవారు వేదానుగుణముగా పురాణరచన సాగించారు. అవి అష్టాదశ పురాణాలుగా లోకప్రసిద్ధము 1. బ్రహ్మపురాణము 2. పద్మపురాణము 3. విష్ణుపురాణము 4. వాయుపురాణము 5. భాగవతము 6. నారదపురాణము 7. మార్కండేయపురాణము 8. అగ్నిపురాణము 9. భవిష్యపురాణము 10. బ్రహ్మవైవర్తపురాణము 11. లింగపురాణము 12. వరాహపురాణము 13. స్కందపురాణము 14. వామనపురాణము 15. కూర్మపురాణము 16. మత్స్యపురాణము 17. గరుడపురాణము 18. బ్రహ్మాండపురాణము.

ఈ అష్టాదశ పురాణాలు భారతీయ సంస్కృతిని ప్రతిబింబింపచేసే స్వచ్ఛమైన మణిదర్పణాలు. మానవులకు ప్రాచీన ధర్మతత్త్వాన్ని బోధించడములో పట్టుకొమ్మలు. విష్ణువుయొక్క అవయవాలే ఈ పురాణములు. పురాణం అంటే పురా భవం – ప్రాచీనకాలములో ఆవిర్భవించినది. అంటే అతి ప్రాచీనమని అర్థము. మరియొక అర్థం పురాపి నవం – పురాణం ఎంత ప్రాచీనమైనా విషయముయొక్క గొప్పతనమును బట్టి నవీనము అని.

ఇక ఈ అష్టాదశ పురాణాలలో గరుడపురాణము విష్ణువు మజ్జ (ఎముకలు, రక్తము, మాంసము) పైగా శ్రీహరి ఉపదేశాలసారం కనుక పవిత్ర – జనానికి శిరోధార్యమైనది. ఇందులో ఈ జగత్తుయొక్క సమగ్రసృష్టినుండి లయమువరకు వర్ణింపబడింది. ప్రాయికంగా ఈ పురాణం పూర్వఖండము, ఉత్తరఖండముగా విభజింపబడింది. మొదటి ఖండము ఆచారకాండమని, ఉత్తరఖండము ప్రేతకాండమనీ ప్రసిద్ధి. ఈ ఆచారకాండలో 229 అధ్యాయాలు, 6,673 శ్లోకములున్నాయి. చదువరులకు ఆసాంతం ఆసక్తిని కలిగిస్తూ ధర్మతత్త్వాన్ని తెలియజేస్తున్న ఉపదేశగ్రంథం ఇది.

గరుడుడనే పక్షిరాజు తపస్సుచేసి శ్రీమహావిష్ణువుని మెప్పించి వరాలు పొంది ఈ శ్రీహరియొక్క మహత్త్వాన్ని కశ్యపమహర్షికి చెప్పుటవలన (కశ్యపః – పశ్యతీతి కశ్యపః – బ్రహ్మజ్ఞాని), దీనికి గరుడపురాణమని పేరువచ్చినది. ప్రస్తుతసమాజంలో ఈ గరుడపురాణ పఠన – శ్రవణాలు వ్యక్తి మరణించిన నాటి నుండి 10 రోజులలో చేయడం సంప్రదాయంగా ఉంది. గరుడపురాణం కేవలం యమలోకవిషయాలను మాత్రమే చెబుతుందనే ప్రచారం ప్రసిద్ధిలో ఉంది. కానీ ఇది వాస్తవంకాదు. పైగా ఈ పురాణము ఇంట్లో ఉండకూడదని, ఇతర సమయములలో చదువరాదని, చెప్పడానికి మనకి తగిన ప్రమాణములు ఏమీ లేవు. ఉత్తరఖండములో మాత్రమే మరణానంతరము జీవుని యాత్రను విస్తారముగా వివరించడంవల్ల బహుశః ఈ సంప్రదాయం కొనసాగుతోంది.

ఈ పూర్వకాండలో మానవజన్మను సార్థకము చేసుకొనే అనేక విషయాలు ప్రతిపాదింపబడ్డాయి. ఇవన్నీ తప్పక ఆచరించవలసినవే. అందుకే దీనికి 'ఆచారకాండ' అని పేరు వచ్చింది. సరస్వతీ ఉపాసన, హరిహరాది

అర్చనావిధి, సూర్యారాధన, భగవదవతారములు, విధినిషేధములు, ప్రాయశ్చిత్తవిధి, వివిధములగు వ్రతములు, ఆయుర్వేదవైద్యవిధానాలు, మానవ జీవితానికి అవసరమైన అత్యంత బృహస్పతి నీతులు, పితృదేవతల ఋణము మొదలైన అనేక గొప్పగొప్ప అంశములు ప్రస్తావించబడ్డాయి. అలాగే నవరత్నాల ధారణ, ఏ జాతకులు ఏ రత్నమును ధరించాలి, ఏది ధరించకూడదు, వాటి ఫలితాలు. వాస్తుశాస్త్రము, జాతకచక్రవివరణ, నక్షత్ర గ్రహసంచారాలు, వాటి ఫలితాలు మొదలైన సమస్త విషయములతో జ్యోతిశ్శాస్త్రము, ఆరోగ్యసూత్రాలు మొదలైనవే కాక ఇహలోకవాసుల హితమును చేకూర్చే విషయాలు కూడా చక్కగా ప్రస్తావించబడ్డాయి. ఈ పురాణం చదువకుంటే ఇవన్నీ మరుగున పడినట్లే కదా! ఈ పూర్వకాండ అందరూ అత్యంత శ్రద్ధగా చదవాలి. "శ్రద్ధయా జాయతే జ్ఞానమ్" కాబట్టి శ్రద్ధగా చదివి తెలుసుకొని ఆచరిస్తే మనకి లాభం, వ్యాసులవారికి ఆనందము. (నా శ్రమ వృథాకాలేదని వ్యాసమహర్షి ఆనందిస్తారుమరి.) నిజానికి ఉత్తరకాండ చదివినా, ఎవరికీ అశుభములు జరుగవు, కారణం ఇది (సాక్షాత్ భగవత్ వాక్కు కదా! అమంగళములు ఎలా కలుగుతాయి? మచ్చుకు కొన్ని సూక్తులను చూద్దాం –


- ♦ విజయాన్ని, ఉన్నతిని కోరు వ్యక్తి ఎల్లప్పుడూ సత్పురుషులతో మెలగాలి. "వాంఛా సజ్జనసంగతిః" అని భర్తృహరి దీన్నే వివరించాడు.
- ♦ మనయొక్క యోగక్షేమాలకు సహకరించేవారే బంధువులు.
- ♦ సద్గుణములతో ధర్మబద్ధుడైనవాడే జీవి, కానివాడు మృతజీవి.
- ♦ ఏ భార్య నేర్పు ఓర్పులు కలిగి గృహాన్ని నడిపిస్తుందో, మృదుమధుర సల్లాపములతో భర్తను ఆనందపరుస్తుందో, తన ప్రాణములకంటే ఎక్కువగా ప్రేమిస్తుందో, ఆమెయే పతివ్రతాస్త్రీగా కొనియాడబడుతుంది. అటువంటి స్త్రీ తన పరివారమందరికీ సంతోషాన్ని కలిగించి వారి సౌభాగ్యాన్ని వృద్ధిపరుస్తుంది. ("న గృహం గృహమిత్యాహుః గృహిణీ గృహముచ్యతే" అని కదా ఆర్యోక్తి.
- ♦ ప్రయత్నం, సాహసం, ధైర్యం, బుద్ధి, శక్తి, పరాక్రమము ఈ ఆరు గుణాలు కలిగి ఎవరు ఉత్సాహంగా, ఉంటారో అట్టివారు దేవతలను కూడా ఆశ్చర్యపరుస్తారు.
- ♦ శక్తివంచన లేకుండగా ప్రయత్నము చేసినప్పటికీ ఫలితం సిద్ధించక పోతే దైవానుకూలతలేదని భావించాలి తప్ప, కృంగిపోకూడదు. తన ప్రయత్నము మాత్రం ఫలం సిద్ధించేవరకు విడిచిపెట్టకూడదు.

ఇటువంటి గొప్ప సూక్తులను బృహస్పతి ఇంద్రునకు తెలియజేశాడు. ఇలా 10 అధ్యాయములలో ఎన్నో మంచి సూక్తులు విశదీకరించింది ఈ పురాణం. ఈ సందర్భములోనే రాజనీతిశాస్త్రముకూడా ప్రతిపాదించబడింది. ఈ గరుడపురాణాన్ని ఆద్యంతం పరిశీలించినట్లైతే, ధర్మశాస్త్రగ్రంథముగా, స్తోత్రరత్నాకరముగా, వైద్యశాస్త్రగ్రంథముగా, నీతిశాస్త్రగ్రంథముగా, సూక్తినిధిగా కనిపిస్తుంది. ప్రతియింట ఉండదగిన పవిత్రపురాణముగా ఐహిక, ఆముష్మికములను కటాక్షించే కల్పవృక్షమని చెప్పడం స్తవము కాని వాస్తవము. అందువల్ల ఈ కలియుగ దైవమైన శ్రీవేంకటేశ్వరుడు మనందరికీ ఈ పురాణపఠనము చేసే శక్తియుక్తులను, ఆయురారోగ్యములను, ఆధ్యాత్మికతను అనుగ్రహించాలని ప్రార్థిస్తూ –

"శ్రీ వేంకటేశ చరణౌ, శరణం ప్రపద్యే"

డా॥ ఆకెళ్ళ విభీషణ శర్మ
ప్రత్యేకాధికారి

పురాణ పురుషుడు శ్రీమన్నారాయణుడు



బ్రాహ్మం మూర్ధా హరేరేవ హృదయం పద్మసంజ్ఞకమ్ । వైష్ణవం దక్షిణో బాహు: వాయుర్వామో మహేశితు: ॥
ఊరూ భాగవతం ప్రోక్తం నాభి: స్యాన్నారదీయకమ్ । మార్కండేయం చ దక్షాంఘ్రి: వామో హ్యాగ్నేయముచ్యతే ॥
భవిష్యం దక్షిణో జానుర్విష్ణోరేవ మహాత్మన: । బ్రహ్మవైవర్తసంజ్ఞం తు వామో జానురుదాహృత: ॥
లైంగం తు గుల్ఫకం దక్షం వారాహం వామగుల్ఫకమ్ । స్కాందం పురాణం లోమాని త్వగస్య వామనం స్మృతమ్ ॥
కౌర్మం పృష్ఠం సమాఖ్యాతం మాత్స్యం మేధ: ప్రకీర్త్యతే । మజ్జా తు గారుడం ప్రోక్తం బ్రహ్మాండం చాస్థి గీయతే ॥
ఏవమేవాభవద్విష్ణు: పురాణావయవో హరి: ।

పురాణప్రశస్తి

(అష్టాదశపురాణాలు)

మహామహోపాధ్యాయ డా॥ సముద్రాల లక్ష్మణయ్య

వ్యాసాయ విష్ణురూపాయ వ్యాసరూపాయ విష్ణవే ।
నమో వై బ్రహ్మనిధయే వాసిష్ఠాయ నమో నమః ॥
నారాయణం నమస్కృత్య నరం చైవ నరోత్తమమ్ ।
దేవీం సరస్వతీం వ్యాసం తతో జయముదీరయేత్ ॥

అతి ప్రాచీనకాలంలో గురుకులాలలో విద్యనభ్యసించే విద్యార్థులు పదునాలుగు విధాలైన విద్యల నభ్యసించేవారు. ఆ విద్యలనిలా పేర్కొనడం జరిగింది.

అంగాని వేదాశ్చత్వారో మీమాంసా న్యాయవిస్తరః ।
పురాణం ధర్మశాస్త్రం చ విద్యా హ్యేతాశ్చతుర్దశ ॥

శిక్ష, వ్యాకరణం, ఛందస్సు, నిరుక్తం, జ్యోతిషం, కల్పం–అనే ఆరు వేదాంగాలు, ఋగ్యజుస్సామాథర్వణము లనే నాలుగు వేదాలు, మీమాంస, న్యాయం, పురాణం, ధర్మశాస్త్రం–అనేవే పదునాల్గు విద్యలు.

'వేదోఽఖిలో ధర్మమూలం' అన్నట్లు వేదమంతా ధర్మమూలమైనది. వేదోక్తమైన ధర్మాలను గ్రహించడం అందరికీ సాధ్యంకాని పని. అందుచేత వేదాలను విభజించిన వేదవ్యాసుడే వేదార్థాలను సామాన్యులు గూడా గ్రహించదాని కనువుగా పురాణాలను రచించాడు. **అష్టాదశపురాణానాం కర్తా సత్యవతీసుతః** –అను ప్రమాణవచనం కూడా పదునెనిమిది పురాణాల రచయిత సత్యవతీసుతుడైన వ్యాసుడే అని నిరూపిస్తున్నది.

ఇతిహాసపురాణాభ్యాం వేదం సముపబృంహయేత్ ।
బిభేత్యల్పశ్రుతాద్వేదో మామయం ప్రహరిష్యతి ॥

అల్పజ్ఞుడు తనకు హాని కల్గిస్తాడేమో అని వేదం భయపడుతుంది. అందువల్ల ఇతిహాసాలతోనూ, పురాణాలతోనూ వేదార్థాలను విస్తరింపజేయాలి. ఈ దృష్టితోనే, అనగా అల్పజ్ఞులను దృష్టిలో పెట్టుకొనే వ్యాసుడు వేదార్థాలను పురాణాలద్వారా విస్తరింపజేశాడు. అట్లని పురాణాలు అల్పజ్ఞులకు మాత్రమే పరిమితమైనవి కావు. అధికజ్ఞులు కూడా గ్రహించవలసిన విషయాలు పురాణాలలో ఎన్నో ఉన్నాయి.

వేదం ప్రభువుతో సమానమైనది. శబ్దప్రధానమైన వేదవాణి కర్తవ్యవిషయంలో రాజాజ్ఞను పోలి వుంటుంది. పురాణవచనం మిత్రతుల్యంగా వుంటుంది. అది అర్థప్రధానమై శ్రోతను కర్తవ్యానికి పురికొల్పుతుంది. కావ్యం కాంతాసమ్మితమై సరసంగా బోధించి పాఠకుణ్ణి కర్తవ్యోన్ముఖుణ్ణి చేస్తుంది అని ఆలంకారికులు వేదార్థాలను వివరించే పురాణాలకు మిత్రసాదృశ్యాన్ని ప్రతిపాదించారు.

యద్వేదాత్ప్రభుసమ్మితాదధిగతం శబ్దప్రధానాచ్చిరం
యచ్చార్థప్రవణాత్పురాణవచనాదిష్టం సుహృత్సమ్మితాత్ ।

కాన్తాసమ్మితయా యయా సరసతామాపాద్య కావ్యశ్రియా
కర్తవ్యే కుతుకీ బుధో విరచితస్తస్మై స్పృహాం కుర్మహే ॥ (ప్రతాపరుద్రీయం)

పురాణాలలో గూడా కావ్యశైలిని పాటించి రసవత్తరంగా కర్తవ్యబోధ కావించిన ఘట్టాలెన్నో ఎడనెడా కానవస్తాయి.

పురాణాలలో పూర్వకాలానికి చెందిన అనేక కథలున్నాయి. కథాకథనం ద్వారా ధర్మస్వరూపం అందులో నిరూపింపబడింది. పురాణకథలు వాగ్వైభవాన్ని ప్రదర్శించడానికి చెప్పినవికావనీ, విజ్ఞానవైరాగ్యాలను విస్తరించి చెప్పడానికే ఆ కథలను వివరించడమయిందనీ భాగవతపురాణంలో వ్యాసభగవానుడే చెప్పాడు.

కథా ఇమాస్తే కథితా మహీయసాం
వితాయ లోకేషు యశః పరేయుషామ్ ।
విజ్ఞానవైరాగ్యవివక్షయా విభో!
వచోవిభూతీర్న తు పారమార్థ్యమ్ ॥ (భాగవతం–12–3–14)

ఇక్కడ 'విజ్ఞాన' మంటే వేదవిజ్ఞానమనే గ్రహించాలి.

'వేదాః ప్రతిష్ఠితాస్సర్వే పురాణే నాత్ర సంశయః' పురాణాలలో వేదాలు ప్రతిష్ఠితాలై ఉన్నాయి. ఇందులో సందేహం లేదు. కథల ద్వారా అవి ఆవిష్కృతాలవుతాయి.

పురాణప్రాముఖ్యం

యన్నదృష్టం హి వేదేషు తత్సర్వం లక్ష్యతే స్మృతౌ ।
ఉభయోర్యన్న దృష్టం హి తత్పురాణే ప్రతీయతే ॥

వేదాలలో గోచరం కానిదంతా స్మృతులలో కనిపిస్తుంది. శ్రుతి స్మృతులు రెండింటిలో కనిపించనిది పురాణం ద్వారా అవగతం అవుతుంది అన్న ప్రమాణాన్ని బట్టి శ్రుతులలోనూ, స్మృతులలోనూ లేని విషయాలను సైతం విస్తృతరచనావిధానం కల పురాణాల ద్వారా గ్రహించవచ్చునని తెలుస్తున్నది. **'పురాణం సర్వశాస్త్రాణాం ప్రథమం బ్రహ్మణా స్మృతమ్'** అన్నట్లు శాస్త్రాలన్నింటిలోను మొదటిదిగా పురాణాన్ని విధాత స్మరించాడని విదితమవుతున్నది. యాగానుష్ఠానసమయంలో పురాణాలు పఠించే సంప్రదాయం కద్దు. ఇంకా పురాణాలలో భగవన్మహిమ, భగవదవతారాలు, భక్తిప్రబోధం, నానావిధాలైన ఆచారాలు, ధర్మాధర్మాలు, సాంఘిక –చారిత్రకాంశాలు, కళలు, వేదాంతతత్త్వాలు, నీతి ఇత్యాదిగా ఎన్నో విషయాలు నిరూపితాలయ్యాయి.

పురాణం ఐహికాముష్మిక సుఖసాధనం. మన సంస్కృతీసంప్రదాయాలను గ్రహించడానికి పురాణజ్ఞానం అవసరం.

పురాణ శబ్ద నిర్వచనం

పురాణం అంటే – పురా భవం ప్రాచీనకాలంలో రచించబడినది అని అర్థం.
పురాఽపి నవం – ప్రాచీనమైనా విషయవిశిష్టతను బట్టి క్రొత్తది అని మరొక అర్థం.

పురా-అణతి-ఆగతానాగతే కథయతీతి పురాణం-అంటే జరిగిన, జరుగనున్న కాలానికి చెందిన విషయాలను వివరించునది అని వేరొక అర్థం.

పురా-పూర్వస్మిన్ జాతమితి పురాణమ్-పూర్వం ఎప్పుడో జరిగిన వృత్తాంతం పురాణం అని భావం.

పురా-అంటే పరంపరను వ్యక్తం చేసేది పురాణం అని మరొక వివరణ.

పురా-ప్రాచీన కాలోదంతం అనక్తీతి పురాణం - పురాతనకాలానికి చెందిన చరిత్రను చెప్పునది పురాణం.

ఇలా పురాణశబ్దానికి పలు విధాల నిర్వచనం పెద్దలు చెప్పారు.

పురాణోత్పత్తి

అథర్వవేదంలో పురాణ శబ్దం ప్రయుక్తమైంది. యజ్ఞోచ్ఛిష్టంనుండి పురాణం పుట్టినదని అందులో చెప్పబడింది.

ఋచః సామాని ఛందాంసి పురాణం యజుషా సహ ।
ఉచ్ఛిష్టాజ్జజ్ఞిరే సర్వే దివి దేవా దివి శ్రితాః ॥ అథర్వసంహిత (11-7-24)

నాల్గువేదాల తరువాత ఇక్కడ పురాణోత్పత్తి నిర్దేశించబడింది. పురాణాల ఉనికి వేదసమకాలికమని తెలుస్తున్నది.

అందుచేత వేదసంహితల కాలంలోనే పురాణాలకు చెందిన మూలస్వరూపం రూపొందిందని భావించవచ్చు. బృహదారణ్యకోపనిషత్తులోని ఈ క్రింది వాక్యం గమనార్హం.

"అస్య మహతో భూతస్య నిఃశ్వసితమేతత్ యదృగ్వేదో, యజుర్వేదస్సామవేదోఽథర్వాఙ్గిరసః పురాణం విద్యా ఉపనిషదః శ్లోకాః సూత్రాణి".(2-4-10)

ఈ ఉపనిషద్ వాక్యం వేదాదులతోపాటు పురాణం కూడా పరమాత్మయొక్క నిఃశ్వాసరూపమైనదని వ్యక్తం చేస్తున్నది. దీనివల్ల వేదం ఎంత ప్రాచీనమో పురాణం కూడా అంతే ప్రాచీనమని గ్రహించవచ్చు. ఇక్కడ పురాణ శబ్దం ఏకవచనంలో ప్రయుక్తమైనది. అందుచేత పూర్వం సంక్షిప్తంగా ఉండిన పురాణం కాలక్రమంలో విస్తృతరూపం సంతరించుకొని వివిధ పురాణాలుగా విస్తరించిందని భావించవచ్చు.

భారతీయసంస్కృతిని ప్రతిబింబించే దర్పణాలు పురాణాలు. సామాన్య జనానీకంలో సనాతనధర్మతత్త్వాన్ని ప్రచారం చేయడంలో అవి ప్రముఖపాత్ర వహించాయి. ఆధునికకాలంలో ప్రాచ్య పండితులేకాక పాశ్చాత్య పండితులు కూడా పురాణాల విశిష్టతను గుర్తించారు. పురాణం అన్న వ్యవహారమే ఇది అతిప్రాచీన సాహిత్యమని తెలియజేస్తుంది.

పురాణాలకంటే భిన్నంగా ఇతిహాసాలను గూడా మన పెద్దలు పేర్కొన్నారు. గతకాలంలో జరిగిన సంఘటనలను తెలిపేవి ఇతిహాసాలు. ఇతి హ+ఆస = ఇతిహాసం అనగా ఇలా పూర్వం జరిగినది-అని అర్థం. పురాణంలోని విషయాలు ఇతిహాసంలోని అంశాలకంటె వ్యాపకంగానూ, విస్తృతంగానూ వుంటాయి.

సాధారణ పురాణాల నుద్దేశించి నిర్దేశించిన సర్గం, ప్రతిసర్గం మొదలైన లక్షణాల కంటె భిన్నమైన వివిధ విషయాలు పురాణాలలో గోచరిస్తాయి. ఉదా: అగ్నిపురాణాన్ని పరిశీలిస్తే వివిధ విద్యలు, పదార్థలక్షణాలు, స్వప్నాలు,

శకునఫలితాలు, కావ్యనాటకలక్షణాలు, ప్రళయస్వరూపం, నరకం తీరుతెన్నులు, అద్వైత బ్రహ్మతత్త్వం మున్నగు అంశాలు అందులో ఉండడం గమనార్హం. అందుకే అగ్నిపురాణాన్ని 'జ్ఞానకోశం' అన్నారు.

సృష్ట్యారంభంనుండి నేటివరకు సమాజంలోని స్థితిగతులను చెప్పే పురాణాలను శ్రద్ధతో పఠించి పరిశీలించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. అంతేకాని అవేవో కల్పనాత్మకమైన కథలని ఉపేక్షించడం తగదు. పురాణాలను ఏ దృష్టితో వ్యాసభగవానుడు రచించాడు? అన్న ప్రశ్నకు ఈ క్రింది శ్లోకం సమాధానమిస్తున్నది.

విష్ణోరంశో మునిర్జాతః సత్యవత్యాం పరాశరాత్ ।
పురాణసంహితాం దధ్యౌ తేషాం ధర్మవిధిత్సయా ॥

విష్ణ్వంశంతో జనించిన సత్యవతీ పరాశరుల పుత్రుడగు వ్యాసుడు ధర్మస్వరూపనిరూపణకై పురాణసంహితను రూపొందించాడని భావం.

అంతేకాక శ్రీమన్నారాయణుడు స్వయంగా వ్యాసరూపుడై వేదార్థాల విస్తృతి నపేక్షించి భూతలములో పురాణాలు రచించాడని ఈ క్రింది శ్లోకం నిరూపిస్తున్నది.

విస్తారాయ చ వేదానాం స్వయం నారాయణః ప్రభుః ।
వ్యాసరూపేణ కృతవాన్ పురాణాని మహీతలే ॥

సూతుని ద్వారా ఈ పురాణవాఙ్మయం ప్రచారంలోకి వచ్చింది. నైమిశారణ్యనివాసులైన శౌనకాది మునులు సూతునినుండి ఈ పురాణాలను విన్నారు.

విష్ణువుయొక్క అవయవాలే పురాణాలు

త్రిమూర్తులలో ఒక్కడుగా, స్థితికారకుడుగా, దుష్టశిక్షకుడుగా, శిష్టరక్షకుడుగా, ధర్మసంస్థాపకుడుగా ప్రసిద్ధుడైన శ్రీమహావిష్ణుదేవుని యొక్క అవయవాలుగా పదునెనిమిది పురాణాలను పేర్కొనడం కద్దు. దీన్నిబట్టి ధర్మప్రభువైన అచ్యుతునికీ, ధర్మస్వరూపనిరూపకాలైన పురాణాలకూ కల సామ్యాన్ని గ్రహించవచ్చు. పురాణాలు ఈ క్రిందివిధంగా విష్ణుదేవుని అవయవాలుగా పేర్కొనబడ్డాయి.

బ్రాహ్మం మూర్ధా హరేరేవ హృదయం పద్మసంజ్ఞకమ్ ।
వైష్ణవం దక్షిణో బాహుః వాయుర్వామో మహేశితుః ॥

ఊరూ భాగవతం ప్రోక్తం నాభిః స్యాన్నారదీయకమ్ ।
మార్కండేయం చ దక్షాంఘ్రిః వామో హ్యాగ్నేయముచ్యతే ॥

భవిష్యం దక్షిణో జానుర్విష్ణోరేవ మహాత్మనః ।
బ్రహ్మవైవర్తసంజ్ఞం తు వామో జానురుదాహృతః ॥

లైంగం తు గుల్ఫకం దక్షం వారాహం వామగుల్ఫకమ్ ।
స్కాందం పురాణం లోమాని త్వగస్య వామనం స్మృతమ్ ॥

కౌర్మం పృష్ఠం సమాఖ్యాతం మాత్స్యం మేదః ప్రకీర్త్యతే ।
మజ్జా తు గారుడం ప్రోక్తం బ్రహ్మాండం చాస్థి గీయతే ॥
ఏవమేవాభవద్విష్ణుః పురాణావయవో హరిః ।

దీని తాత్పర్యం ఇది-శ్రీమహావిష్ణువునకు బ్రహ్మపురాణం-శిరస్సు, పద్మపురాణం-హృదయం, విష్ణుపురాణం-దక్షిణహస్తం, వాయుపురాణం-వామహస్తం, భాగవతపురాణం-తొడలు, నారదపురాణం-నాభి, మార్కేండయపురాణం-దక్షిణపాదం, అగ్నిపురాణం-వామపాదం, భవిష్యపురాణం-కుడి మోకాలు, బ్రహ్మవైవర్త పురాణం-ఎడమ మోకాలు, లింగపురాణం-కుడి చీలమండ, వరాహపురాణం-ఎడమ చీలమండ, స్కాంద పురాణం-కేశాలు, వామనపురాణం-చర్మం, కూర్మపురాణం-వీపు, మత్స్యపురాణం-మెదడు, గరుడపురాణం-మజ్జ, బ్రహ్మాండపురాణం-ఎముకలు. ఇలా శ్రీహరి పురాణాలే అవయవాలుగా కల్గి వున్నాడు.

పురాణసంఖ్య

పురాణాలు మొత్తం పదునెనిమిది. వీటిని ఆ యా పురాణాల పేర్లలో మొదటి అక్షరాన్ని మాత్రం పేర్కొనే ఒక శ్లోకంలో ఇలా చెప్పడమయింది.

మద్వయం భద్వయం చైవ బ్రత్రయం వ చతుష్టయమ్ ।
అనాపలింగ కూస్కాని పురాణాని విదుర్బుధాః ॥

'మ' అనే అక్షరంతో ప్రారంభమయ్యే పురాణాలు రెండు-(1) మత్స్యపురాణం (2) మార్కండేయపురాణం. 'భ' అను అక్షరంతో ప్రారంభమయ్యేవి, రెండు -(1) భాగవతం (2) భవిష్యపురాణం -'బ్ర'తో ప్రారంభమయ్యేవి -మూడు (1) బ్రహ్మపురాణం (2) బ్రహ్మాండపురాణం (3) బ్రహ్మవైవర్త పురాణం -'వ' కారంతో ప్రారంభమయ్యేవి నాల్గు (1) విష్ణుపురాణం (2) వాయుపురాణం (3) వామనపురాణం (4) వరాహపురాణం -అ=అగ్నిపురాణం నా=నారదపురాణం-ప=పద్మపురాణం, లిం=లింగపురాణం, గ=గరుడపురాణం, కూ=కూర్మపురాణం, స్కా=స్కాందపురాణం ఇలా మొత్తం పురాణాల సంఖ్య పదునెనిమిది.

పురాణవిభాగం

పురాణాలను మహాపురాణాలనీ, ఉప పురాణాలనీ రెండు విధాలుగా విభజించడం కద్దు. పైన ప్రథమాక్షర నిర్దేశంతో పేర్కొన్నవన్నీ మహాపురాణాలే. ఈ క్రిందివిధంగా కూడా ఈ పురాణాలను పెద్దలు నిర్దేశించారు.

బ్రాహ్మం పాద్మం వైష్ణవం చ వాయవీయం తథైవ చ ।
భాగవతం నారదీయం మార్కండేయం చ కీర్తితమ్ ॥
ఆగ్నేయం చ భవిష్యం చ బ్రహ్మవైవర్తలింగకే ।
వారాహం చ తథా స్కాందం వామనం కూర్మసంజ్ఞకమ్ ।
మాత్స్యం చ గారుడం తద్వద్బ్రహ్మాండాఖ్యమితి త్రిషట్ ॥

ఈ పదునెనిమిది పురాణాలనూ పద్మపురాణం సాత్త్వికాలు, రాజసాలు, తామసాలు అని మూడు వర్గాలుగా విభజించింది.

సాత్త్వికాలు–

> **వైష్ణవం నారదీయం చ తథా భాగవతం శుభమ్ ।**
> **గారుడం చ తథా పాద్మం వారాహం శుభదర్శనే ॥**

రాజసాలు–

> **బ్రహ్మాండం బ్రహ్మవైవర్తం మార్కండేయం తథైవ చ ।**
> **భవిష్యం వామనం బ్రాహ్మం రాజసాని నిబోధత ॥**

తామసాలు–

> **మాత్స్యం కౌర్మం తథా లైంగం శైవం స్కాందం తథైవ చ ।**
> **ఆగ్నేయం చ షడేతాని తామసాని నిబోధత ॥**

ఇందులో (1) వైష్ణవం (2) నారదీయం (3) భాగవతం (4) గారుడం (5) పాద్మం (6) వారాహం – అనునవి సాత్త్వికపురాణాలు. (1) బ్రహ్మాండం (2) బ్రహ్మవైవర్తం (3) మార్కండేయం, (4) భవిష్యం (5) వామనం (6) బ్రాహ్మం–అనేవి రాజసాలు. (1) మాత్స్యం (2) కౌర్మం (3) లైంగం (4) వాయవీయం (శైవం) (5) స్కాందం (6) ఆగ్నేయం అనేవి తామసాలు.

ఇలా ఒక్కొక్క వర్గంలో ఆరేసి పురాణాలు లెక్కకు వస్తాయి.

సాత్త్వికపురాణాలు శ్రీమహావిష్ణువు యొక్క ప్రాధాన్యాన్నీ, రాజసపురాణాలు చతుర్ముఖ బ్రహ్మ ప్రాముఖ్యాన్నీ, తామసపురాణాలు శివునియొక్క ఆధిక్యాన్నీ వర్ణిస్తున్నాయి. ఈ ముగ్గురు దేవతలు త్రిమూర్తులుగా ప్రసిద్ధులు.

అన్ని పురాణాలూ ఈ దేవతలందరికీ సమప్రాధాన్యాన్ని ప్రతిపాదించక కొన్ని పురాణాలు ఒక దేవతను ఇతర దేవతల కంటె అధికుడని చెప్పడం యుక్తమా? అనే సంశయం కలుగవచ్చు.

వేదం **'ఏకం సత్ విప్రా బహుధా వదంతి'** అని చెప్పింది. అంటే సద్రూపుడైన పరమాత్మ ఒక్కడే, తత్త్వజ్ఞులు ఆయనను నానా నామరూపాలతో వర్ణిస్తారని భావం. పరబ్రహ్మానికి మూర్తమని, అమూర్తమని రెండు రూపాలు కలవనీ; అందులో మూర్తం క్షరం–అంటే నశించే స్వభావం కలిగినదనీ, అమూర్తం నాశంలేనిదనీ గ్రహించాలి. క్షరాక్షరాలు సకలభూతాలలోనూ సమంగా ఉన్నాయి. అక్షరం పరబ్రహ్మం కాగా, ఈ చరాచరజగత్తు క్షరం అవుతున్నది. ఈ విషయాన్ని విష్ణుపురాణం ఇలా వివరించింది.–

> **ద్వే రూపే బ్రహ్మణస్తస్య మూర్తం చామూర్తమేవ చ ।**
> **క్షరాక్షరస్వరూపే తే సర్వభూతేష్వవస్థితే ।**
> **అక్షరం తత్ పరంబ్రహ్మ క్షరం సర్వమిదం జగత్ ॥**

దీనినిబట్టి పురాణాలలో వర్ణింపబడిన త్రిమూర్తులలో ఒకరు పెద్ద, మరొకరు చిన్న అనే తేడాలు లేవు. ఒకే తత్త్వం మూడు రూపాలతో విరాజిల్లుతున్నది. ఆ దేవతలు నిర్వహించే క్రియలలోని భేదమే వారిని మూడు రూపాలతో నిర్దేశించడానికి హేతువైనది. ఈ సంగతినే విష్ణుపురాణం ఈ విధంగా వివరించింది.

సృష్టిస్థిత్యంతకరణాత్ బ్రహ్మవిష్ణుశివాత్మికామ్ ।
స సంజ్ఞాం యాతి భగవాన్ ఏక ఏవ జనార్దనః ॥

ఒక జనార్దనుడే సృష్టి, స్థితి, లయం - అనే మూడు కార్యాలు నిర్వహించడంవల్ల బ్రహ్మ, విష్ణువు, శివుడు అన్న మూడు సంజ్ఞలు పొందాడని భావం.

ఈ సత్యాన్ని గ్రహిస్తే ఆయా దేవతల పట్ల వైషమ్యం తొలగి సమత్వం నెలకొంటుంది. అందువల్ల త్రిమూర్తుల ప్రభావాలను సమయానుగుణంగా వర్ణించే పురాణాల పట్ల సమన్వయదృష్టినే కలిగివుండాలి.

మహాపురాణాల లాగానే ఉపపురాణాలు గూడా పదునెనిమిది ఉన్నాయని కూర్మపురాణం పేర్కొంటున్నది.

ఆద్యం సనత్కుమారోక్తం నారసింహం తథాఽపరమ్ ।
తృతీయం స్కంద ముద్దిష్టం కుమారేణ తు భాషితమ్ ॥

చతుర్థం శివధర్మాఖ్యం సాక్షాన్నందీశభాషితమ్ ।
దుర్వాససోక్తమాశ్చర్యం నారదోక్తమతః పరమ్ ॥

కపిలం వామనం చైవ తథోశనససేవితమ్ ।
బ్రహ్మాండం వారుణం చాథ కాలికాహ్వయమేవ చ ॥

మాహేశ్వరం తథా సాంబం సౌరం సర్వార్థసంచయమ్ ।
పరాశరోక్తమపరే మారీచం భాస్కరాహ్వయమ్ ॥

ఉపపురాణాలు-(1) సనత్కుమారోక్తం (2) నారసింహం (3) స్కాందం (4) శివధర్మం (5) దౌర్వాసం (6) నారదోక్తం (7) కాపిలం (8) వామనం (మానవం) (9) ఉశనసఃప్రోక్తం (10) బ్రహ్మాండం (11) వారుణం (12) కాలికా పురాణం (13) మాహేశ్వరం (14) సాంబం (15) సౌరం (16) పరాశరోక్తం (17) మారీచం (18) భాస్కరం (భార్గవం).

కొందరి మతం ప్రకారం ఉపపురాణాల సంఖ్య ముప్పదినాల్గుగా నిర్దిష్టమయింది. వీటికి తోడుగా ఔపపురాణాలు అన్న పేరుతో మరొక పదునెన్మిది పురాణాలను గూడ నిర్దేశించడం కద్దు.

పురాణలక్షణం

సర్గశ్చ ప్రతిసర్గశ్చ వంశో మన్వన్తరాణి చ ।
వంశానుచరితం చేతి పురాణం పంచలక్షణమ్ ॥

సర్గం, ప్రతిసర్గం, వంశం, మన్వంతరాలు, వంశానుచరితం-అని పురాణం ఐదు లక్షణాలు గల్గి యుంటుంది. వీటి సంగ్రహవివరణ ఇది.

1. సర్గం - అవ్యాకృతతత్త్వం నుండి మహత్తత్త్వం, దానినుండి అహంకారతత్త్వం, దానినుండి సూక్ష్మభూతాల సృష్టి.
2. ప్రతిసర్గం - మరీచ్యాదులవల్ల జరిగిన చరాచరసృష్టి.
3. వంశం - ఆ యా ఋషుల, రాజుల వంశాలు.

4. మన్వంతరాలు – మనువుల పరిపాలనకాలంలో జరిగిన విషయాలు మరియు ఆ యా మన్వంతరాలలో సప్త ఋషులు, మునులు మొదలగువారి వివరణ.

5. వంశానుచరితం–ఆ యా రాజవంశీయులైన రాజుల పరిపాలన మున్నగువాటికి చెందిన కథలను వివరించడం.

పక్షాంతరంలో పురాణాలకు పది లక్షణాలు గూడా నిర్దేశించడం కద్దు. పైన చెప్పిన ఐదు లక్షణాలు సాధారణ పురాణాల లక్షణం కాగా, క్రింద చెప్పబోయే పది లక్షణాలు మహాపురాణాలకు చెందినవని పెద్దల అభిప్రాయం.

అత్ర సర్గో విసర్గశ్చ స్థానం పోషణమూతయః ।
మన్వంతరేశానకథా నిరోధో ముక్తిరాశ్రయః ॥

సర్గం, విసర్గం, స్థానం, పోషణం, ఊతులు, మన్వంతరాలు, ఈశాన కథలు, నిరోధం, ముక్తి, ఆశ్రయం–అనేవే ఈ పది లక్షణాలు.

వీటి సంగ్రహ వివరణ ఇది–

1) సర్గం: –భగవత్ప్రేరణతో సత్త్వరజస్తమోగుణాలలో క్షోభ ఏర్పడి పంచ భూతాలు, పంచ తన్మాత్రలు, ఇంద్రియాలు, అహంకారం, మహత్తత్త్వం జనించడాన్ని సర్గమంటారు.

2) విసర్గం:–విరాట్పురుషునినుండి ఉదయించిన బ్రహ్మ వివిధ చరాచరాలను సృష్టిస్తాడు. ఈ సృష్టినే విసర్గమంటారు.

3) స్థానం:–వినాశోన్ముఖమైన సృష్టిని ఒక మర్యాదలో నిల్పడమే స్థానం.

4) పోషణం:–భగవానుడు దుష్టశిక్షణ, శిష్టరక్షణ కావిస్తాడు. జగత్తుకు మేలు గల్గించే సందేశాన్ని అందిస్తాడు. నామరూపాలతో పుష్టిని కల్గిస్తాడు. దీనిని పోషణమంటారు.

5) ఊతులు:–కర్మవాసనలను ఊతులంటారు.

6) మన్వంతరాలు:–మనువులు మారినప్పుడు మన్వంతరకాలంలో తత్కాలానికి చెందిన అధిపతులు భక్తినీ,ధర్మాన్నీ ప్రబోధించే సంఘటనను మన్వంతరమంటారు.

7) ఈశానకథలు:– భగవదవతారాలు, భక్తులు–వీరికి సంబంధించిన చరిత్రలు.

8) నిరోధం:–జీవోపాధులను తనలో లీనం చేసుకొని భగవానుడు యోగనిద్రాముద్రితుడు కావడమే నిరోధం.

9) ముక్తి:–వేరే రూపాలు వదలి స్వస్వరూపంతో వుండడమే ముక్తి. ప్రకృతినుండి విముక్తి లభించే స్థితి ఇది.

10) ఆశ్రయం:– అధిష్ఠానమే ఆశ్రయం. దీని విశుద్ధికొరకే పై తొమ్మిది లక్షణాలనూ వివరించడం జరిగింది.

పై పది లక్షణాలూ మహాపురాణమైన శ్రీమద్భాగవతానికి చక్కగా అన్వయిస్తాయి. పెద్దలు వ్రాసిన గ్రంథాలలో వాటి సమన్వయాన్ని చూడవచ్చు.

పురాణశ్లోక సంఖ్య

భాగవతంలోని ద్వాదశ స్కంధమందలి పదమూడవ అధ్యాయంలో ఆ యా పురాణాలలోని శ్లోకాల సంఖ్య ఈ క్రిందివిధంగా నిర్దేశించడమయింది.

బ్రాహ్మం దశ సహస్రాణి పాద్మం పఞ్చోనషష్టి చ ।
శ్రీవైష్ణవం త్రయోవింశచ్చతుర్వింశతి శైవకమ్ ॥
దశాష్టౌ శ్రీభాగవతం నారదం పఞ్చవింశతిః ।
మార్కండేయం నవాగ్నేయం దశ పఞ్చ చతుశ్శతమ్ ॥
చతుర్దశ భవిష్యం స్యాత్తథా పఞ్చ శతాని చ ।
దశాష్టౌ బ్రహ్మవైవర్తం లైఙ్గమేకాదశైవ తు ॥
చతుర్వింశతి వారాహమేకాశీతిసహస్రకమ్ ।
స్కాందం శతం తథా చైకం వామనం దశ కీర్తితమ్ ॥
కౌర్మం సప్తదశాఽఽఖ్యాతం మాత్స్యం తత్తు చతుర్దశ ।
ఏకోనవింశత్సౌపర్ణం బ్రహ్మాండం ద్వాదశైవ తు ॥
త్రయోదశే పురాణానాం సంఖ్యామాహ యథాక్రమమ్ । **(భాగవతం-12-13-2-9)**

1. బ్రహ్మపురాణం	-	10,000	శ్లోకాలు
2. పద్మపురాణం	-	55,000	,,
3. విష్ణుపురాణం	-	23,000	,,
4. వాయుపురాణం	-	24,000	,,
5. భాగవతపురాణం	-	18,000	,,
6. నారదపురాణం	-	25,000	,,
7. మార్కండేయపురాణం	-	9,000	,,
8. అగ్నిపురాణం	-	15,400	,,
9. భవిష్యపురాణం	-	14,500	,,
10. బ్రహ్మవైవర్తపురాణం	-	18,000	,,
11. లింగపురాణం	-	11,000	,,
12. వరాహపురాణం	-	24,000	,,
13. స్కందపురాణం	-	81,100	,,
14. వామనపురాణం	-	10,000	,,
15. కూర్మపురాణం	-	17,000	,,
16. మత్స్యపురాణం	-	14,000	,,
17. గరుడపురాణం	-	19,000	,,
18. బ్రహ్మాండపురాణం	-	12,000	,,
మొత్తం శ్లోకాలు	-	**4,00,000**	

పురాణాలలో ముఖ్యాంశాలు

పురాణాలు మానవకర్తవ్యాలను నిర్దేశిస్తూ కొన్ని ముఖ్యమైన సందేశాత్మక ప్రబోధాలు కావించాయి. ధర్మాన్ని రక్షించవలసిన ఆవశ్యకత, దానివల్ల కలిగే ప్రయోజనాలను వివిధ కథల ద్వారా అవి విశదీకరించాయి.

విశ్వమంతా భగవన్మయమనీ, మోక్షప్రాప్తికి భక్తి ముఖ్యసాధనమనీ, వివిధ వ్రతాలను వాటికి తగిన కాలాలలో అనుష్ఠించి పవిత్రులు కావాలనీ, పుణ్యక్షేత్రాలను సందర్శించాలనీ, ఆ యా క్షేత్రాలలో ప్రతిష్ఠితులైన దేవతలను ఆరాధిస్తే శుభాలు సిద్ధిస్తాయనీ, పితృదేవతలకు శ్రాద్ధవిధిని తప్పక అనుష్ఠించాలనీ, కర్మఫలం అనుభవించక తప్పదనీ ఇత్యాదిగా పురాణాలు ప్రబోధించే అంశాలు అందరికీ గమనింపదగినవై యున్నాయి.

వర్ణనాశైలి

కవితారూపంలో గల రచనలను కవులు ఆలంకారికప్రక్రియలో కొనసాగిస్తారు. ఈ ప్రక్రియ పాఠకులను ఆకర్షిస్తుంది. యథాతథంగా సాగే కథాకథనంతోపాటు అవసరమైనచోట అలంకారప్రక్రియనాశ్రయించి కవులు వర్ణన నిర్వహిస్తారు. అతిశయోక్తులను గూడా మేళవిస్తారు. ఉన్నదున్నట్లు చెప్పడం యథాతథకథనం కాగా కథనంలో ఉపమా, రూపకాదులను ఆశ్రయించడం ఒక విశిష్టమైన పద్ధతి. వేదాలలో గూడ ఈ పద్ధతి కనిపిస్తుంది. ఉదాహరణకు కఠోపనిషత్తులో

ఆత్మానం రథినం విద్ధి శరీరం రథమేవ తు ।
బుద్ధిం తు సారథిం విద్ధి మనః ప్రగ్రహమేవ చ ॥

ఇత్యాదిగా శరీరానికి రథరూపకల్పన చేసి ఆత్మను రథికునిగా పేర్కొనడం జరిగింది. సూర్యుని కిరణాలలోని ఏడు రంగులను ఏడు గుర్రాలుగా వర్ణించడం గూడా ఈ ప్రక్రియకు చెందిన విషయమే.

పురాణాలు గూడా ఈ శైలిని విస్తృతంగా అనుకరించాయి. అతిశయోక్తిని గూడా విపులంగా వినియోగించాయి. ఈ పద్ధతి పురాణవాఙ్మయానికి శోభావహమైందనడంలో ఏ మాత్రం సందేహం లేదు.

పురాణ ప్రయోజనం

యథా పాపాని పూయన్తే గంగావారి విగాహనాత్ ।
తథా పురాణశ్రవణాద్దురితానాం వినాశనమ్ ॥

గంగాజలంలో స్నానం చేయడంవల్ల పాపాలు నశించినట్లే పురాణశ్రవణంవల్ల దురితాలు నశిస్తాయి.

సదాచారప్రబోధం

యజ్ఞాలు, దానాలు, తపస్సులు ఇత్యాదిగా ఎన్ని చేసినా - సదాచారం లేనివాడు ఆత్మోన్నతి పొందలేడు.

దురాచారో హి పురుషో నేహ నాముత్ర నందతి ।

అన్నట్లు దురాచారుడైన మనుజుడు ఇహపరలోకాలు రెండింటా సుఖానికి దూరమౌతాడు.

ఆచారహీనం న పునన్తి వేదా యద్యప్యధీతాః సహ షడ్భిరంగైః ।

సదాచారం లేనివాడిని వేదాలు గూడా పవిత్రుణ్ణి చేయజాలవు. దురాచారాలు, సదాచారాల స్వరూపాన్ని వివిధ కథల ద్వారా పురాణాలు చక్కగా నిరూపించాయి. రామాయణంలో రామాదివద్వర్తితవ్యం, న రావణాదివత్, -రామాదులవలె ప్రవర్తించాలి కాని, రావణాదులవలె ప్రవర్తించరాదు అన్న విధంగా నీతిప్రబోధం పురాణాలలో రమణీయంగా చేయబడింది.

అందువల్ల పురాణ పఠన శ్రవణాలు సమాజాభ్యున్నతి కల్గిస్తాయి. పూర్వం గ్రామసీమలలో గూడ రాత్రివేళల పౌరాణికులు పురాణపఠనం కావించి, అందలి విశేషాలను సామాన్య జనులకు బోధించేవారు. ఈ బోధ ప్రజానీకానికి సముచితసంస్కారం కల్గించేది. తద్వారా వారు ఆత్మోన్నతి కల్గించే మార్గంలో నడిచేవారు.

కాలనిర్ణయం

పురాణాల కాలనిర్ణయం అంత సుకరం కాదు. శ్రీ శంకరభగవత్పాదులు మున్నగువారు తమ రచనల్లో పురాణాల నుదాహరించియున్నారు. బాణకవి (క్రీ.శ.625) తన హర్షచరిత్రలో **పురాణేషు వాయుప్రలపితం** అని చెప్పి వాయుపురాణాన్ని ప్రస్తావించాడు.

కలియుగరాజులను నిర్దేశించిన పురాణాలు గూడా ఉన్నాయి. విష్ణుపురాణంలో మౌర్యవంశం పేర్కొనబడింది. మాత్స్యపురాణం-దాక్షిణాత్యులైన ఆంధ్రరాజులను (క్రీ.శ.225) ప్రస్తావించింది. గుప్తరాజుల ప్రస్తావన వాయుపురాణంలో కనిపిస్తున్నది.

లక్ష శ్లోకాలుగల ఇప్పటి మహాభారతం రూపొందకముందే పురాణాల ఉనికిని పరిశోధకులు గుర్తించారు. మహాభారతవక్త అయిన రౌమహర్షణి పురాణాలలో పారంగతుడు. అతని తండ్రిగూడ పౌరాణికుడుగా ప్రసిద్ధుడే. మహాభారతంలో పెక్కు శ్లోకాలు పురాణాంతర్గత శ్లోకాలతో సామ్యం కల్గి వున్నాయి. మహాభారతంలోని కొన్ని ఆఖ్యానాల ప్రాచీన స్వరూపం పురాణాలలో గోచరిస్తున్నది. దీన్ని బట్టి మహాభారతం కంటె పురాణాలు ప్రాచీనమైనవని విశ్వసించవచ్చు.

కౌటిల్యుని అర్థశాస్త్రంలో పురాణప్రస్తావన ఉన్నది. అపమార్గగాములైన రాజకుమారులను పురాణోపదేశం ద్వారా సన్మార్గగాములను చేయాలని కౌటిల్యుడు వచించాడు. రాజుకు సంబంధించిన అధికారులలో పౌరాణికుడు గూడా ఒకడని కౌటిల్యుడు పేర్కొన్నాడు. అంచేత కౌటిల్యుని కంటె పురాణాలు ప్రాచీనాలని భావించడం సముచితం. కౌటిల్యుడు క్రీ.పూర్వం తృతీయ శతకం వాడని అనేకుల భావన. అందువల్ల ఆ కాలానికంటె ముందే పురాణాలుండేవని భావించాలి.

గౌతమ-ఆపస్తంబ సూత్రగ్రంథాలలో గూడ పురాణప్రస్తావన వస్తుంది. రాజు శాసనవ్యవస్థలో వేదంతోపాటు పురాణాన్ని గూడా ప్రముఖంగా గ్రహించాలని గౌతముడు చెప్పాడు. అతిప్రాచీన పురాణభాగాలనుండి మూడు శ్లోకాలను ఆపస్తంబ ధర్మసూత్రాలలో ఉదాహరించడం జరిగింది. ఆ శ్లోకాలతో సామ్యం కల శ్లోకాలు నేటి పురాణాలలో లభిస్తున్నాయి. కాబట్టి సూత్రకాలంలో గూడా పురాణ గ్రంథాలుండేవని బోధపడుతున్నది.

మరొక ముఖ్యాంశ మేమంటే అతిప్రాచీనములైన ఉపనిషత్తులలో గూడా పురాణప్రస్తావన కలదు, ఛాందోగ్యంలో నారద సనత్కుమారుల సంవాదంలో ఇతర శాస్త్రాలతోపాటు పురాణాలను పేర్కొన్నారు.

"ఋగ్వేదం భగవోఽధ్యేమి యజుర్వేదం సామవేదమాథర్వణం చతుర్థమితిహాస పురాణం పంచమం వేదానాం వేదం" (ఛాందో 7-1-2).

అందుచేత క్రీ.పూ 600 సం॥ పూర్వం పురాణాల నిర్మాణం జరిగిందని పెద్దల భావన. వాటికి మూల భూతమైన పురాణా లిప్పుడు లభించవు.

పురాణాలు ఏ ఒక్క శతాబ్దానికో చెందిన రచనలు కావు. కాలక్రమములో వాటిలో క్రొత్తక్రొత్త అధ్యాయాలు చేర్చడం జరిగింది. గుప్తకాలానికి పురాణాలు నేటిరూపం సంతరించుకొన్నాయని చెప్పవచ్చు.

పురాణ వైశిష్ట్యం

పురాణాలు సామాన్యులకు దుర్బోధమైన వేదార్థాలను వారికవగతమయ్యే రీతిలో కథలు జోడించి చెప్పాయి. ప్రాచీనకాలానికి చెందిన భారతీయ సమాజ స్వరూప స్వభావాలను అర్థం చేసుకోవడానికి పురాణాలే ప్రామాణికమైన ఆధారాలు. ఆనాటి ఋషుల చరిత్రలను మనం పురాణాలనుండే సమగ్రంగా గ్రహించడానికి వీలవుతుంది.

భారతభౌగోళికస్థితి, నదీనదపర్వతాల ఉనికి, వివిధ తీర్థాల స్థితిగతులు, పలువృక్షాలు, జంతువులు- వీటిని గూర్చిన విజ్ఞానం కూడా పురాణాలలో లభిస్తుంది.

పురాణాలను, శిలాశాసనాదులగు ఇతర ప్రామాణికాధారాలతో తులనాత్మకంగా పరిశీలిస్తే గత చరిత్రకు చెందిన అనేక విషయాలు తేటతెల్లమవుతాయి.

కాబట్టి భారతీయులే కాక పాశ్చాత్యులు గూడా పురాణాలను శ్రద్ధతో పరిశోధించి మానవజాతి గతచరిత్రను సమగ్రంగా అవగతం చేసుకోవచ్చు.

ధార్మికంగానూ, ఆధ్యాత్మికంగానూ సామాన్యప్రజలను చైతన్యవంతులను చేయడంలో పురాణాలు నిర్వహించిన పాత్ర ఎంతో గణనీయమైనది. మొత్తం పదునెనిమిది పురాణాలలోని శ్లోకాల సంఖ్య నాల్గు లక్షలని ముందే చెప్పుకొన్నాం. ఇంత విస్తృతమైన గ్రంథరాశి సంస్కృతభాషానిబద్ధమై లభిస్తున్నది.

వేదాలలోని నిగూఢమైన వేదాంతతత్త్వాన్ని సామాన్య జనులకు గూడా అర్థం కావాలనే దృష్టితో ఆఖ్యానాలతోనూ, ఉపాఖ్యానాలతోనూ పురాణాలు వివరించాయి.

ప్రాచీనకాలంలో యజ్ఞాలు నిర్వహించే ప్రదేశాలలో పురాణపఠనం విధిగా నిర్వహింపబడేది. పురాణపఠనం పాపనివారకమనీ, పుణ్యప్రదమనీ ప్రశంసింపబడింది. పౌరాణికులు పురాణాలను పఠిస్తూ ప్రవృత్తి నివృత్తి రూపాలైన రెండు విధాల ధర్మాలనూ ప్రజలకు వివరించేవారు.

పురాణాలను ఆధారంగా చేసుకొని కవులు కావ్యనాటకాదులు విస్తృతంగా రచించారు. భారతీయుల జీవితాలకూ, విశ్వాసాలకూ పురాణాలు శతాబ్దాల తరబడి మార్గనిర్దేశకాలయ్యాయి. వేదార్థాలను అతివిస్తృతస్థాయిలో జనానీకానికి అందజేయడానికి పురాణాలు ముఖ్యసాధనాలయ్యాయి.

వేదాంతతత్త్వాన్ని బోధించడాని కవతరించిన శ్రీశంకర రామానుజాద్యాచార్యులు గూడా అవసరమైన చోట పురాణవచనాలను ప్రమాణాలుగా పేర్కొనియున్నారు.

కర్మ–భక్తి–ధ్యాన–జ్ఞాన యోగాలు మోక్షసౌధాన్ని అధిష్ఠించడానికి సోపానాలు. ఇందులో కలియుగంలో భక్తియొక్కటే సులభమైన తరణోపాయమని పెద్దలు పేర్కొన్నారు.

"కలౌ భక్తిః కలౌ భక్తిః భక్త్యా కృష్ణః పురః స్థితః" అన్నట్లు కలియుగంలో అనన్యభక్తిచేతనే భగవదనుగ్రహం కలుగుతుందన్న సత్యాన్ని భాగవతాది పురాణాలు ప్రహ్లాదచరిత్రాది కథల ద్వారా మనోజ్ఞంగా నిరూపించాయి.

అట్లే గృహస్థులు పాటించవలసిన పలురకాలైన కర్మవిధానాలూ, వ్రతాలూ, వాటివల్ల కలిగే ఫలితాలూ పురాణాలలో ఎడనెడా విశదంగా నిరూపించబడ్డాయి. ఈ విధంగా కర్మయోగనిరూపణం గూడా పురాణాలలో కనిపిస్తుంది. వివిధ విషయాలతో కూడిన పురాణాలను విజ్ఞానసర్వస్వాలుగా, జ్ఞాననిలయాలుగా భావించవచ్చు.

పురాణాలలో వివిధ ప్రదేశాలలో గల నానాతీర్థాలు, ఆ తీర్థాల ప్రాముఖ్యం, తీర్థయాత్రలవల్ల కలిగే ప్రయోజనాలు మొదలైన విషయాలు పలుచోట్ల వివరింపబడివున్నాయి. తీర్థయాత్రలవల్ల ప్రజలలో ఏకజాతీయతాభావం పెంపొందుతుంది. గతచరిత్రకు సంబంధించిన విజ్ఞానం భావిపురోగతికి దోహదం చేస్తుంది. పురాణాలను క్షుణ్ణంగా పరిశీలిస్తే భారతదేశ గతచరిత్రకు చెందిన ఎన్నో విషయాలు గోచరిస్తాయి. "పురోభివృద్ధి గోరువారు పూర్వవృత్తాంతమును మరువరాదు" అని శ్రీమలయాళస్వామి సూక్తి. అందుచేత చారిత్రక పరిశోధకులు పురాణాలను పరిశీలనాత్మకమైన దృష్టితో అధ్యయనం చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. తమ పాలనలో ఎదురయ్యే సమస్యలను ఆనాటి పాలకులు పురాణ వృత్తాంతాలను ప్రమాణంగా పరిగ్రహించి పరిష్కరించేవారు. అందుచేత రాజధర్మపరిజ్ఞానానికి గూడా పురాణసారస్వతం ఉపకరిస్తుంది.

పురాణాలలో బోధింపబడిన నీతులను కేవలం హిందూజాతికి మాత్రమే పరిమితాలని భావించరాదు. ప్రపంచజనులందరికీ ఉపయోగపడే శాశ్వత నైతికబోధలందులో ఉన్నాయి.

ఆధునిక విజ్ఞానశాస్త్రానికి సంబంధించిన పలు అంశాలు పురాణాలలో నిర్దిష్టములై యున్నాయని ఇప్పటి శాస్త్రజ్ఞులలో కొందరి భావన. అందుచేత వైజ్ఞానిక పరిశోధకులకు గూడా పురాణజ్ఞానం అవసరమే.

అతి ప్రాచీన కాలంనుండి నేటివరకూ అమూల్య సారస్వతరూపంలో మనకు ఉపలబ్ధమవుతున్న వాఙ్మయంలో పూర్వోక్తపద్ధతిలో పురాణాలకు గల ప్రాముఖ్యాన్ని గుర్తించి మానవజాతి పురోగతికి వాటిని వినియోగించుకొని సర్వతోముఖమైన శ్రేయస్సును పొందుదుము గాక!

సముద్రాల లక్ష్మణయ్య
పూర్వ ప్రత్యేకాధికారి
పురాణ ఇతిహాస ప్రాజెక్టు – తి.తి.దే.

గరుడమహాపురాణం – ప్రథమభాగ సారాంశం

శ్లో. అజమజరమనంతం జ్ఞానరూపం మహాంతం
శివమమలమనాదిం భూతదేహాదిహీనమ్ ।
సకలకరణహీనం సర్వభూతస్థితం తం
హరిమమలమమాయం సర్వగం వంద ఏకమ్ ॥

జన్మరహితుడు, నిత్యుడు, అపార జ్ఞానస్వరూపుడు, మంగళకరుడు, నిర్మలుడు, ఆదిమధ్యాంత రహితుడు, ప్రాకృత శరీరంలేనివాడు, జీవులు తనను పొందడానికి తానే కారణమైనవాడు, సమస్త ప్రాణులందు అంతర్యామియైనవాడు, నిర్మలమైన, నిష్కపటమైన, సర్వవ్యాపకుడైన, శ్రీహరినే ధ్యానిస్తున్నాను.

మనోవాక్కాయ కర్మలతో, బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులను, గణపతిని, సరస్వతీ దేవిని ఎల్లప్పుడూ ఆరాధిస్తాను అనే ప్రార్థనలతో గరుడపురాణరచన ప్రారంభమయ్యింది.

ఒకనాడు బ్రహ్మాదిదేవతలందరూ వింటూ ఉండగా రుద్రుడు విష్ణుమూర్తిని ఇలా ప్రశ్నించాడు. "ఓ హరీ! ఈ చరాచర సృష్టికంతటికి మూలమెవ్వరు? ప్రభువు ఎవ్వడు? ధ్యానింపదగినవాడెవడు? పూజ్యుడెవడు? ఆ పరాత్పరుడు ఏయే వ్రతాల కారణంగా సంతోషిస్తాడు? ఏయే ధర్మములచేత, ఏయే నియమాలచేత, ఏయే ఆచార వ్యవహారములచేత సంతుష్టుడౌతాడు? ఏ రూపంలో ధ్యానించాలి? ఎవనియందు ఈ సృష్టి లీనమౌతోంది? మొదలైన సమస్త విషయాలు వివరించవలసినది".

అంతట విష్ణువు ఇలా బదులిచ్చాడు "ఓ రుద్రా! విను, దేవదేవుడను నేనే. జగత్ప్రభువును నేనే, ధ్యానింపదగినవాడను, పూజింపదగినవాడను, సమస్త దేవతలచేత స్తుతింపదగినవాడను నేనే. జగత్కారకుడను నేనే, దుష్టశిక్షణ, శిష్టరక్షణ గావించడానికి అనేక అవతారాలను ధరించి, ఈ సమస్త జగత్తును రక్షించువాడను నేనే. జగత్కారకుడను నేనే, దీనినంతటిని నాయందే లీనం చేసుకుంటాను. మంత్రమూ, మంత్రార్థమూ నేనే, ధ్యానం, ధ్యేయం నేనే, తెలిసికొనదగినవాడను నేనే, సమస్త జ్ఞానస్వరూపుడను నేనే, బ్రహ్మపదార్థం కూడా నేనే, సమస్త లోకాలలోని సర్వమూ నేనే" అని బ్రహ్మాది దేవతలతో కూడిన రుద్రునకు శ్రీమహావిష్ణువు జవాబిచ్చాడు.

శ్రీహరి వారితో ఇంకా ఇలా చెప్పసాగాడు "పూర్వం భూమండలంలో 'గరుడుడు' అనే పక్షి తపస్సుతో నన్ను ఆరాధించాడు. దానితో నేను సంతోషించి, గరుడుని వరం కోరుకోమన్నాను. అంతట గరుడుడు నాగులను బానిసగా చేసికొని తన తల్లియైన వినతను విడిపించడానికి దేవతలను జయించి, అమృతం తెచ్చేటట్లు వరం కోరాడు. అంతేగాక తాను నాకు వాహనమయ్యేటట్లు, మహా శక్తివంతుడు, సర్వజ్ఞుడు, నాగవిదారకుడు, పురాణ సంహితకు కర్త అయ్యేట్లు వరం కోరాడు. గరుడపక్షి కోరిన వరాలనన్నిటిని నేను అనుగ్రహించాను. నాయొక్క కల్యాణగుణాలను వర్ణిస్తూ, నా మాహాత్మ్యాన్ని తెలియజేస్తూ గరుడుని పేరుతో ఒక పురాణాన్ని వెలువరించడానికి అనుగ్రహించాను. అంతేగాక గరుడపురాణం నా స్వరూపాన్ని, గరుడుని విశిష్టతలను తెలియజేస్తుంది. కావున నా తత్త్వాన్ని, మహత్త్వాన్ని, నా గాథలను, సమస్తాన్నీ గరుడునికి తెలియజేశాను. పురాణసంహితను వెలువరించే

కర్తగా నియమించి, పక్షిముఖంగా గరుడపురాణాన్ని లోకానికి అందించవలసినదిగా ఆజ్ఞాపించాను. వెంటనే గరుడుడు గరుడపురాణాన్ని కశ్యపునకు స్వయంగా వివరించాడు. ఈ పురాణాన్ని విని, గరుడునిచే దగ్ధంచేయబడిన వృక్షాన్ని కశ్యపుడు తిరిగి బ్రదికించాడు. ఓ రుద్రా! నీవు కూడా స్థిరబుద్ధితో ఈ పురాణాన్ని విని, నీ జ్ఞానంతో ఇతరులను ఉజ్జీవింపజేయుము. "ఓం ఉం స్వాహా" ఇదియే గరుడపురాణజ్ఞానం.

ఈ విధంగా ఇతర దేవతల సమక్షంలో గంభీరార్థంతో కూడిన గరుడపురాణసారాన్ని బ్రహ్మరుద్రులకు మహావిష్ణువు తెలియజేశాడు. తదనంతర కాలంలో నారదుడు, దక్షుడు, భృగువు, వ్యాసుడు గరుడపురాణసారాన్ని బోధించవలసినదిగా బ్రహ్మను కోరారు. దానితో బ్రహ్మ గరుడపురాణసారాన్ని వ్యాసాదులకు వివరించాడు.

బ్రహ్మద్వారా తాను వినిన గరుడపురాణాన్ని వ్యాసభగవానుడు బదరికాశ్రమంలో సూతమహర్షికి తెలియజేశాడు. ఈ విధంగా సూతమహర్షికి ప్రథమంగా తెలియజేసిన గరుడపురాణంలో 8,800 శ్లోకాలు మాత్రమే ఉన్నాయి.

అనంతర కాలంలో సూతమహర్షి తీర్థయాత్రల సందర్భంగా నైమిశారణ్యానికి రాగా, తపస్సంపన్నులైన అచ్చటి శౌనకాది మహర్షులు "సృష్టి, స్థితి, లయకారకులెవరు? ధర్మం ఏవిధంగా ప్రవర్తింపబడుతోంది? దేవదేవుడెవరు? అతని రూపమేది? సృష్టిక్రమమేది? ఏ వ్రతంతో అతడు సంతుష్టుడౌతాడు? ఏ యోగంతో ఆయనను పొందగలం? దివ్యపురుషుని అవతారములేవి? నారాయణ కథలను, తదితర విషయాలను వివరించవలసినదని" సూతమహర్షిని ప్రార్థించారు.

శౌనకాది మహర్షులడిగిన ప్రశ్నలకన్నింటికి సమాధానంగా, విష్ణువునుండి రుద్రునకు, రుద్రుని నుండి బ్రహ్మకు, బ్రహ్మనుండి వ్యాసునకు, వ్యాసముని నుండి తనకు సంక్రమించిన గరుడపురాణాన్ని సూతమహర్షి, మహర్షులకు వివరించాడు. అంతేగాక "వాసుదేవుని కృపవలన గరుడుడు అత్యంత శక్తిసామర్థ్యాలు కలిగినవాడయ్యాడు. హరికి వాహనమై సృష్టిక్రియలకు సాధనమయ్యాడు. హరియొక్క ఉదరంలోనున్న బ్రహ్మాండమందలి సకల జీవరాశులకు అమృతాన్ని అందించాడు. గరుడుడే శ్రీహరి" అని గరుడుని విశిష్టతను కూడ సూతమహర్షి వివరించాడు. ఇలా పవిత్రమై, పుణ్యప్రదమై, సర్వమును ప్రతిపాదించగల గరుడపురాణమును శ్రద్ధగా వినవలసినదని సూతుడు శౌనకాది మహర్షులకు వివరించిన అంశాలనే, అష్టాదశపురాణాలలో ఒక పురాణంగా వ్యాసుడు లోకానికి అందించాడు. వ్యాస విరచితమైన గరుడపురాణం పూర్వోత్తరఖండాలుగా విభజింపబడి, సుమారు పన్నెండు వేల శ్లోకాలతో విలసిల్లుతోంది. ఇందులోని 'పూర్వఖండం' ప్రథమాంశమనబడే 'ఆచారకాండ'గా వెలువరింపబడింది. ఈ ఆచారకాండలో 229 అధ్యాయాలు, 6,673 శ్లోకాలు చోటుచేసుకున్నాయి. ఆ ఆచారకాండయే ఈ 'గరుడపురాణం – ప్రథమభాగం'.

కథాంశాలు

గరుడ పురాణ ప్రవృత్తి, హేతునిరూపణం, శ్రీగరుడ మహాపురాణోత్పత్తి నిరూపణం, విషయనిరూపణం మొదటి మూడు అధ్యాయాలలో వివరింపబడ్డాయి. ఈ పురాణంలోని కథాంశాలు సృష్టివర్ణన (4వ అధ్యాయం)తో

ప్రారంభింపబడ్డాయి. ఇందులో విష్ణువు యొక్క పురాతన క్రీడయైన సృష్టి, స్థితి, లయములు; సమస్త పాపములను హరించు విషయాలు వివరింపబడ్డాయి. అనంతరం ప్రజాకర్తను సృష్టించడం, ఉత్తానపాదవంశానువర్ణనం (5,6 అధ్యాయాల) వర్ణింపబడ్డాయి.

స్వాయంభువ మనువు మరియు ఇతరులు అభ్యసించిన సూర్యోపాసనను గురించి వివరించవలసినదిగా రుద్రుడు శ్రీహరిని కోరాడు. అంతట శ్రీహరి భక్తి ముక్తి ప్రదం, ధర్మార్థకామములను ప్రసాదించునదియునైన 'సూర్యోపాసన'ను వివరించియున్నాడు. అంతేగాక విష్ణుమూర్తియొక్క స్త్రీ శక్తియైన సరస్వతి యొక్క పూజావిధానం కూడా తెలియజేయబడింది (7వ అధ్యాయం).

విష్ణుపూజోపయోగియైన 'వజ్రనాభమండల' నిరూపణం (8వ అధ్యాయం), విష్ణుదీక్షానిరూపణం (9వ అధ్యాయం) లక్ష్మీదేవియొక్క పూజ, స్థండిలపూజావిధానముల వర్ణన (10వ అధ్యాయం), ఇదివరలో కశ్యపునకు తెలిపిన నవవ్యూహార్చనా విధానం (11వ అధ్యాయం), సర్వత్రా విజయాన్ని సాధించడానికి పూజానుక్రమనిరూపణం (12వ అధ్యాయం), విష్ణుపంజరస్తోత్రం (శుభప్రదమైన విష్ణువు యొక్క రక్షణ కవచం) (13వ అధ్యాయం), క్రమంగా వర్ణితమయ్యాయి. విష్ణుపంజరస్తోత్రం చేసి, దుర్గాదేవి చామరుడు, మహిషాసురుడు, రక్తబీజుడు మున్నగు రాక్షసులందరిని నాశనంచేసింది, ఈ విష్ణుపంజరస్తోత్రాన్ని అత్యంత భక్తితో జపించిన మానవుడు ఎల్లపుడూ శత్రువులను జయిస్తాడని కూడా తెలియజేయబడింది. అనంతరం భుక్తి, ముక్తిప్రదమై, యోగులు, ఋషులు నిత్యం ధ్యానించునట్టి శ్రీమహావిష్ణువు యొక్క ధ్యానయోగం శ్రీహరిచే వివరింపబడింది. దీనిని పఠించినవారు విష్ణులోకమును పొందుతారని చెప్పబడింది (14వ అధ్యాయం).

రుద్రుడు 'ఎవరిని స్మరించిన మానవుడు సంసారసముద్రమును తొందరగా దాటగలడో అట్టి స్తోత్రమును తెలియజేయుమని శ్రీహరిని ప్రార్థించాడు. బ్రహ్మపదార్థమైన శ్రీమహావిష్ణువును సహస్రనామావళిస్తోత్రంతో అర్చించిన మానవుడు ముక్తిని పొందగలడని శ్రీహరి తెలియజేశాడు. అంతేగాక శ్రీవిష్ణుసహస్రనామస్తోత్రపాఠాన్ని రుద్రునకు విష్ణువే స్వయంగా వినిపించాడు (15వ అధ్యాయం).

హరిధ్యాన, సూర్యార్చనల నిరూపణం (16వ అధ్యాయం), సూర్యార్చనవిధి (17వ అధ్యాయం), అమృతేశమృత్యుంజయపూజనం (18వ అధ్యాయం) క్రమంగా వర్ణింపబడ్డాయి. శివునిచే తెలుపబడినట్టియు, సర్పవిషమును హరించునట్టియు, 'ప్రాణేశ్వరవిద్య' 'మంత్రసమూహం' (19,20 అధ్యాయాలు) వర్ణింపబడ్డాయి. 21వ అధ్యాయం నుండి 26వ అధ్యాయం వరకు క్రమంగా పంచవక్త్రపూజ, శివార్చనావిధానం, శివపూజ, త్రిపురాదిపూజ, ఆసనపూజ, కుబ్జికాపూజ వివరింపబడ్డాయి. 27వ అధ్యాయంలో నాగాది వివిధవిషహరమంత్ర నిరూపణం చోటుచేసుకుంది.

శ్రీకృష్ణపూజ, మోహినీపూజ, శ్రీధరార్చన విధి, విష్ణుపూజావిధి, పంచతత్త్వార్చనవిధి, సుదర్శనపూజావిధి, హయగ్రీవపూజావిధి మున్నగు వివిధ విష్ణుపూజావిధానాలు (28 నుండి 34 అధ్యాయాలు) వర్ణింపబడ్డాయి. గాయత్రీన్యాసనిరూపణం (35వ అధ్యాయం), సంధ్యావిధి (36వ అధ్యాయం), గాయత్రీమాహాత్మ్యం (37వ అధ్యాయం), దుర్గాజప, పూజ, బలి, మంత్రనిరూపణం (38వ అధ్యాయం), సూర్యార్చనావిధానం (39వ అధ్యాయం),

మహేశ్వర పూజావిధి (40వ అధ్యాయం), వశ్యాది సాధకమంత్రనిరూపణం (41వ అధ్యాయం), శివపవిత్రారోపణం (42వ అధ్యాయం), విష్ణుపవిత్రారోపణం (43వ అధ్యాయం), బ్రహ్మమూర్తి ధ్యాననిరూపణం (44వ అధ్యాయం), వాసుదేవమూర్తుల (సాలగ్రామ) లక్షణాలు (45వ అధ్యాయం), ఇత్యాది వివిధ దేవతామూర్తుల అర్చనా విధానాలు క్రమంగా వర్ణింపబడ్డాయి.

46వ అధ్యాయంలో వాస్తుపూజా విధానం వివరింపబడింది. ఈ పూజవలన ఇంటియందున్న దోషములన్నీ తొలగిపోతాయని శ్రీహరిచే తెలియజేయబడింది. ఈశాన్యదిశ మొదలుకొని 81 అడుగుల పూజాస్థలం ఉండాలనీ, వాస్తు పురుషుని శిరస్సును ఈశాన్యమందు, పాదములను నైఋతియందు, చేతులను ఆగ్నేయ వాయవ్యమునందు పూజించాలని కూడా తెలియజేయబడింది. 47వ అధ్యాయంలో గృహాదుల నిర్మాణలక్షణాలు, 48వ అధ్యాయంలో వివిధ దేవతావిగ్రహాలను ప్రతిష్ఠించే విధానాలు వివరింపబడ్డాయి.

నాలుగు వర్ణములవారు వారి వారి ధర్మములననుసరించి హరిని పూజించే విధులు 49వ అధ్యాయంలో వర్ణింపబడ్డాయి. సరియైన దినచర్యను అలవరచుకొనిన మానవుడు ఉత్సాహవంతుడు, శాంతికాముడు, తేజోవంతుడు అవుతాడు. తన దినచర్యను ఎటువంటి ఆటంకాలు లేకుండా పాటిస్తూ, హృదయ పద్మమందున్న శ్రీమహావిష్ణువును ధ్యానించే వారి నిత్యకర్మానుష్ఠానక్రమం, అశౌచవిధి 50వ అధ్యాయంలో వర్ణింపబడ్డాయి.

దానం నాలుగు విధాలు అవి నిత్యం, నైమిత్తికం, కామ్యం, విమలం. ఈ నాలుగు విధాలైన దానాలు గురించి చేయవలసినవి, చేయకూడనివి విస్తారంగా 51వ అధ్యాయం 'దానధర్మం'లో వర్ణింపబడ్డాయి. ధర్మమార్గంలో సంపాదించిన ధనాన్ని మాత్రమే దానంచేయాలి. అప్పుడే దానఫలం లభిస్తుందనే హెచ్చరిక కూడా జారీచేయబడింది. బ్రహ్మహత్యగావించినవారు, మద్యపానంచేసేవారు, దొంగతనంచేసేవారు, గురుపత్నీతల్పగతులు, వీరితో కలిసి తిరిగి, వీరిని ప్రోత్సహించేవారు పంచ మహాపాతకులు(పాపులు)గా చెప్పబడతారు. గోహత్యాదులు చేసినవారు ఉపపాతకులుగా పిలువబడుతారు. ఇట్టి మహాపాపులు, ఉపపాపులు తమ పాపాలను పోగొట్టుకోవడానికి ఆచరించవసిన విధులు, ప్రాయశ్చిత్తం 52వ అధ్యాయంలో వర్ణింపబడ్డాయి.

పద్మం, మహాపద్మం, మకరం, కచ్ఛపం, ముకుందం, కుందం, నీలం, శంఖం అనే ఈ అష్టనిధుల లక్షణాలను గూర్చి బ్రహ్మ విష్ణువునుండి తెలిసికొనుట 53వ అధ్యాయం నవనిధి వర్ణనంలో వర్ణింపబడింది. భువనకోశవర్ణనకు ఉపయోగపడు ప్రియవ్రత వంశవర్ణనం, భువనకోశవర్ణనం, భువనకోశగత పాతాళ నరకాది నిరూపణం, సూర్యుడు మరియు ఇతర గ్రహముల యొక్క స్థితిగతులు, వాటియొక్క కొలతలు విస్తారంగా ఐదు అధ్యాయాలలో (54 నుండి 58 అధ్యాయాలు) వర్ణింపబడ్డాయి.

అశ్విన్యాది 27 నక్షత్రాలకు అధిష్ఠాన దేవతలెవరో, ఏయే నక్షత్రాలలో ఏయే పనులు చేయవచ్చునో, ఏవి చేయకూడదో 59వ అధ్యాయంలో వర్ణింపబడ్డాయి. నవగ్రహాల ప్రత్యేక ప్రభావం మహాదశల కాలనిరూపణ, ఆయా దశలలో ప్రధానంగా లభించే ఫలితాలు, రాశ్యధిపతులు, వారిప్రభావం, రవిచక్రాన్ని వేసే విధానం, దానిద్వారా పుట్టిన బిడ్డ లక్షణాల వివరణ వంటివి 60వ అధ్యాయంలో వర్ణింపబడ్డాయి. గ్రహాల శుభాశుభ స్థాననిరూపణం 61వ అధ్యాయంలోను, లగ్నఘటికా ప్రమాణాది నిరూపణం 62వ అధ్యాయంలోను శ్రీహరిచే

వివరింపబడ్డాయి. ఈ విధంగా మూడు అధ్యాయాలలో సామాన్య జనులకు ఉపయోగపడే జ్యోతిశ్శాస్త్రం ఈ పురాణంలో పేర్కొనబడింది.

పురుష లక్షణాలు, స్త్రీ లక్షణాలు, స్త్రీ, నర లక్షణాలు మున్నగు సాముద్రికశాస్త్రవివరణ మూడు అధ్యాయాలలో (63, 64, 65 అధ్యాయాలు) ఈ పురాణం మనకు అందిస్తోంది. ఎక్కడ సాలగ్రామ శిలలుంటాయో, అక్కడ విష్ణువుకూడా ఉంటాడు. ఈ రెండూకలసి ఎక్కడ ఉంటాయో అక్కడ మోక్షం తప్పక ఉంటుంది. కావున అటువంటి సాలగ్రామశిలలలక్షణాలు 66వ అధ్యాయంలో వర్ణింపబడ్డాయి. మన శరీరంలో పనిచేసే నాడులు అనేక రకములు, అనేక రూపములు. నాడులలో మూడు చాలా ముఖ్యమైనవి. వాటిలో ఒకటి ఎడమభాగమున, రెండవది కుడి భాగమున, మూడవది మధ్యభాగమున ఉంటాయి. ఏ నాడి ఏయే పనులకు ఉపయోగపడుతుందో, అందులోని మంచి చెడులు తెలిసికోగలిగిన జ్ఞానం స్వరోదయం వలన తెలుస్తుంది. శుభాశుభఫలితాలనిచ్చే నాడుల శుభాశుభ నిరూపణం వంటివి 67వ అధ్యాయంలో శ్రీమహావిష్ణువు తెలియజేసియున్నాడు.

రత్న, వజ్ర, పరీక్ష, ముత్యముల పరీక్ష, పద్మరాగపరీక్ష, మరకతమణిపరీక్ష, ఇంద్రనీలమణిపరీక్ష, వైడూర్య పరీక్ష, పుష్యరాగమణిపరీక్ష, కర్కేతనపరీక్ష, పులినపరీక్ష, రుధిరాక్ష రత్నపరీక్ష, స్ఫటిక పరీక్ష, విద్రుమపరీక్ష మొదలైన వివిధ రకాల రత్నాల పరీక్షలు, వాటి విశిష్టతలు క్రమంగా, అతి విస్తృతంగా 13 అధ్యాయాలలో (68 నుండి 80 అధ్యాయం వరకు) వర్ణింపబడ్డాయి.

కురుక్షేత్రాది పవిత్రమైన స్థలముల మాహాత్మ్యం, గంగాది పుణ్యనదుల తీర్థాల మాహాత్మ్యం, సర్వతీర్థ మాహాత్మ్య కథనం (81వ అధ్యాయం)లో వర్ణింపబడింది. గయామాహాత్మ్యం ఈ పురాణంలో వివరింపబడిన విధంగా ఇతర పురాణములలో ఎక్కడా కనబడదు. గయామాహాత్మ్యం ఐదు అధ్యాయాలలో (82 నుండి 86 వరకు) సుమారు 200 శ్లోకాలలో ఒక ప్రత్యేక గ్రంథంగా వెలువరింపబడింది. స్వాయంభువాది పధ్నాలుగుమంది మనువులను గూర్చియు, వారి కుమారులను గూర్చియు, 87వ అధ్యాయంలో మను, తద్వంశనిరూపణం వర్ణింపబడ్డాయి.

మార్కండేయ మహర్షి క్రౌంచమునకు విశదీకరించిన మనుసూక్తములను గురించి 88వ అధ్యాయంలో వర్ణింపబడింది. 'రుచి'యను పవిత్రముని తన పితృదేవతలకు తర్పణములనిచ్చి, భక్తిశ్రద్ధలతో ఒక సూక్తంతో వారిని స్తుతించి, వారి అనుగ్రహానికి పాత్రుడైన గాథ 'పితృస్తోత్రం' (89, 90 అధ్యాయాలు) పేరుతో రెండు అధ్యాయాలలో వర్ణింపబడింది. శబ్ద ధర్మములులేనివాడును, రుచి, స్పర్శ, రంగు, సారం, వాసన మున్నగునవి లేనివాడును, బ్రహ్మ పదార్థమును, బ్రహ్మరంధ్రం యొక్క కొనభాగమును, బ్రహ్మమును నేనే అని తెలిపే అమూర్త హరిధ్యానం 91వ అధ్యాయంలో వర్ణింపబడినది. అంతేగాక ఈ రెండు విధములైన హరి ధ్యానములను చేయువారు మోక్షాన్ని పొందుతారను ఫలశ్రుతికూడా చెప్పబడింది. విష్ణుధ్యానం రెండు రకములు. ఒకటి దేహంతో కూడినది. రెండవది దేహంతో లేనిది. హరిని కోటిసూర్యుల కాంతి కలిగియున్నవానిగాను, జయశీలునిగాను, శాశ్వతమైన స్థిరమైన కాంతిపుంజములు కలవానిగాను, మల్లెమొగ్గవలె తెల్లనివానిగాను, ఆవుపాలవలె స్వచ్ఛముగ, తెల్లగ ఉండువానిగను, దేహంతోకూడిన హరిధ్యానం 92వ అధ్యాయంలో వర్ణింపబడింది.

పూర్వం యాజ్ఞవల్క్య మహర్షిచేత చెప్పబడిన, ప్రచారం చేయబడినధర్మం 'యాజ్ఞవల్క్యవర్ణధర్మం' అనే శీర్షికతో రెండు అధ్యాయాలలో (93,94 అధ్యాయాలు) వర్ణింపబడింది. అదేవిధంగా యాజ్ఞవల్క్యుడు తెలియజేసిన గృహస్థులయొక్క ధర్మాలను గూర్చియు, సంకరవర్ణాలను గూర్చియు 95, 96 అధ్యాయాలలో వర్ణింపబడింది. బంగారం, వెండి, ముత్యాలు, శంఖం, త్రాళ్ళు, తోలు, చెక్కతో చేయబడిన ఆసనములు మరియు పాత్రలు శుభ్రంచేసే విధానం (యాజ్ఞవల్క్యుడు చెప్పినది) 97వ అధ్యాయంలోను, అట్లే దానవిధి 98వ అధ్యాయంలోనూ, శ్రాద్ధవిధి 99వ అధ్యాయంలోనూ వర్ణింపబడ్డాయి.

విఘ్నములచేత పీడింపబడే జనులయొక్క లక్షణాలు, దానికి యాజ్ఞవల్క్య మహర్షిచే తెలియజేయబడిన ప్రాయశ్చిత్తం, పరిహారములు 'గణపతికల్పనిరూపణం' 100వ అధ్యాయంలో వర్ణింపబడ్డాయి. అట్లే యాజ్ఞవల్క్య మహర్షి తెలియజేసిన 'గ్రహశాంతివిధి' 101వ అధ్యాయంలోను, 'వానప్రస్థధర్మం', 'సన్యాసధర్మం', 'కర్మవిపాక నిరూపణం' వంటివి 102, 103, 104 అధ్యాయాలలోను క్రమంగా వివరింపబడ్డాయి. తనకు విధించిన కర్మలను చేయకపోవడంవల్ల ఆ వ్యక్తి పతనావస్థను చేరుతాడు. అదేవిధంగా చేయకూడని పనులు చేసిన మానవుడు కూడ అధోగతిపాలవుతాడు. అటువంటి మానవులు విధిగా ప్రాయశ్చిత్తకర్మలు చేయాలి. పవిత్రంగా చేయాలి. అట్లుచేయడం వలన అతని అంతరాత్మ శుద్ధియై పవిత్రలోకాలకు చేరుతాడు. ప్రాయశ్చిత్తం చేయనివాడు, పశ్చాత్తాపంపడనివాడు నరకంలో పడతాడు. ఏయే పాపకర్మలకు ఏయే ప్రాయశ్చిత్తములు చేసుకోవాలో యాజ్ఞవల్క్య మహర్షి తెలియజేసిన 'ప్రాయశ్చిత్త వివేకం' 105వ అధ్యాయంలో వర్ణింపబడింది. అట్లే యాజ్ఞవల్క్యుడు తెలియజేసిన 'వర్ణధర్మం' 106వ అధ్యాయంలోను, పరాశర మహర్షి వ్యాసులవారికి తెలియజేసిన వివిధ వర్ణాలవారి విలక్షణ ధర్మాలు, వారియొక్క జీవనస్థితిగతులు అశౌచవిధి 107వ అధ్యాయంలో వర్ణింపబడ్డాయి.

బృహస్పతి లోకానికి తెలియజేసిన నీతిశాస్త్రమునంతటిని వ్యాసభగవానుడు ఈ పురాణంలో 8 అధ్యాయాలలో (108 నుండి 115 వరకు) సుమారు 400 శ్లోకాలలో పొందుపరచియున్నాడు. బ్రహ్మచే తెలియచేయబడిన 'తిథ్యాతివ్రతం', 'అనంత త్రయోదశీవ్రతం', 'అఖండ ద్వాదశీవ్రతం', 'అగస్త్య అర్ఘ్యవ్రతం', 'రంభా తృతీయవ్రతం', 'చాతుర్మాస్య వ్రతం', 'మాసోపవాసాఖ్యవ్రతం', 'భీష్మపంచకవ్రతం', 'శివరాత్రివ్రతం', 'ఏకాదశీవ్రతం', 'దష్టోద్ధరణ పంచమీవ్రతం', 'సప్తమ్యాదివ్రతం', 'రోహిణ్యష్టమీవ్రతం', 'బుధాష్టమీవ్రతం', 'మహానవమివ్రతం', 'మహాకౌశికవ్రతం', 'అష్టమ్యాదివ్రతం', 'శ్రవణద్వాదశీవ్రతం', 'సర్వతిథివ్రతాలు' మొదలైన వ్రతాచరణవిధానాలు, వాటి ఫలితాలు అతి విస్తారంగా 22 అధ్యాయాలలో (116 నుండి 137 వరకు) చోటుచేసుకున్నాయి.

శ్రీమహావిష్ణువు తెలియజేసిన 'సూర్యవంశవర్ణనం', 'చంద్రవంశవర్ణనం', 'పురువంశవర్ణనం', 'ఇతరరాజవంశవర్ణనం' వరుసగా నాలుగు అధ్యాయాలలో (138 నుండి 141 వరకు) ఈ పురాణంలో కనబడుతాయి. రాక్షసుల అధర్మప్రవృత్తిని నాశనంచేయడానికి, వైదికధర్మాన్ని సంరక్షించడానికి శ్రీమహావిష్ణువు మత్స్యాది అవతారాలనెన్నింటినో ధరించి, రాజవంశాలను త్రిలోకవాసులను కాపాడినవిధం 142వ అధ్యాయంలో సంగ్రహంగా వర్ణింపబడింది.

'రామాయణం', 'హరివంశం', 'భారతం' క్రమంగా మూడు అధ్యాయాలలో (143, 144, 145 అధ్యాయాలు) అతి సంగ్రహంగా వర్ణింపబడ్డాయి. కాని ఈ రామాయణంలో రాముడు శూర్పణఖ ముక్కు, చెవులు కోసినట్లు వర్ణింపబడడం మనం గమనించాలి. సర్వరోగనిదానం, సర్వరోగనిర్ధారణశాస్త్రం, రక్తపిత్తనిదానం, శ్వాసనిదానం, హిక్కా (ఎక్కిళ్ళు) నిదానం, యక్ష్మ (క్షయ), రాజయక్ష్మనిదానం, మదాత్యయాదినిదానం, మధుమేహనిదానం, ఉదరనిదానం, పాండుశోధనిదానం, విసర్పినిదానం, కుష్ఠరోగనిదానం, వాతవ్యాధినిదానం, వాతరక్తనిదానం, అనుపానాది విధికథనం, జ్వరాది చికిత్సానిరూపణం, నాడీవ్రణాది చికిత్సావర్ణన, స్త్రీరోగచికిత్సాది వర్ణనం, యోగసారాది కథనం, ఘృతతైలాది కథనం (ఔషధీకరింపబడిన నేతి జాతులు, నూనె జాతులు), నానాయోగాది కథనం, కేశవృద్ధికర ఔషధములు, నేత్రాంజనాది కథనం, వశీకరణవిధానం, చెవులకు సంబంధించిన వైద్యం, రోగాలు, చికిత్సలు, ఆయుధాల దెబ్బలు, రక్తస్రావాలు, గొంతుపుండు, మెడనొప్పి, పాములనుండి రక్షణమార్గాలు, మూలికల మిశ్రమాలు, వాటిఫలితాలు, ఏకాగ్రత, స్థిరబుద్ధి, పిచ్చి, కృశించిపోవుట మొదలగువానికి కారణాలు నివారణ ఇత్యాది అంశములతో కూడిన వైద్యశాస్త్రమంతటిని సుశ్రుతునకు ధన్వంతరి స్వయంగా వివరించినట్లుగా సుమారు 48 అధ్యాయాలలో (146 నుండి 193 వరకు) వర్ణింపబడింది.

మహావిష్ణువు స్వయంగా తెలియజేయగా, ప్రాణికోటికి రక్షణకవచమై, సమస్తరోగములను హరించునట్టి 'వైష్ణవకవచం' 194వ అధ్యాయంలో వర్ణింపబడింది. ఏడు రాత్రులలో కోరికలను నెరవేర్చుకొనుటకు కావలసిన 'విష్ణుధర్మవిద్య' 195, 196 అధ్యాయాలలో వర్ణింపబడింది. గరుడుడు కశ్యపునకు తెలిపిన 'గరుడమంత్రం' విశదీకరణ 197వ అధ్యాయంలో వర్ణింపబడింది. భైరవుడు తెలియజేసిన 'త్రిపురస్తోత్రం' 198వ అధ్యాయంలోను, చూడామణిపద్ధతిని గూర్చియు, శుభాశుభ శకున వివేకంగూర్చియు 199వ అధ్యాయంలో వర్ణింపబడింది. అట్లే భైరవుడు తెలియజేసిన వాయువును వశపరచుకొనువిధానం, దీనియందు విజయం, పరాజయం 200వ అధ్యాయంలో వర్ణింపబడ్డాయి. ఈ విధంగా మానవజాతికి సంబంధించిన వైద్యశాస్త్రమే గాక గజాశ్వాయుర్వేద నిరూపణం 201వ అధ్యాయంలోను, నానా విధౌషధ ప్రయోగనిరూపణం, వివిధ మూలికల పర్యాయపదాల వివరణ 202వ అధ్యాయంలోను వర్ణింపబడింది. ఈ విధంగా ధన్వంతరిచేత స్వయంగా తెలియజేయబడిన 'ఆయుర్వేదవైద్యశాస్త్రం' సంపూర్ణంగా 50 అధ్యాయాలలో సుమారు 2,000 శ్లోకాలతో ఈ పురాణంలో మనకు లభ్యం కావడం విశేషం.

'కుమారు'డనునతడు 'కాత్యాయనునకు' విశదీకరించిన వ్యాకరణ నిరూపణం 203వ అధ్యాయంలోను, సంహితలను ఆధారంగా చేసుకొని సిద్ధమైన కొన్ని సంధులు, సమాసాలకు సంబంధించిన ఉదాహరణలను సూతుడు తెలిపే వ్యాకరణనిరూపణం 204వ అధ్యాయంలోను వర్ణింపబడింది. మొట్టమొదటిసారిగా బ్రహ్మ, శ్రీమహావిష్ణువు నుండి తెలిసికొనిన ధర్మశాస్త్రం 205, 206 అధ్యాయాలలో వర్ణింపబడింది. దేవ, పితృ తర్పణవిధి 207వ అధ్యాయంలోను, వైశ్వానరాగ్ని యొక్క లక్షణాలు, హోమవిధి 208వ అధ్యాయంలోను వర్ణింపబడ్డాయి. 209వ అధ్యాయంలో సంధ్యావందనం చేసేవిధానం సంగ్రహంగా బ్రహ్మచే తెలియజేయబడింది, బ్రహ్మ వ్యాసునకు

తెలియజేసిన 'పార్వణ శ్రాద్ధకథనం' 210వ అధ్యాయంలోను వర్ణింపబడింది. అట్లే 'నిత్యశ్రాద్ధవిధి'ని గూర్చి 211వ అధ్యాయంలోను, 'సపిండీకరణం' నిర్వహించవలసిన విధానం 212వ అధ్యాయంలోను వర్ణింపబడింది.

బ్రహ్మ శంకరునకు తెలియజేసిన 'ధర్మసారకథనం' 213వ అధ్యాయంలోను, ప్రాయశ్చిత్తవిధిని గూర్చి 214వ అధ్యాయంలోను వర్ణింపబడింది. బ్రహ్మ వ్యాసమహర్షికి తెలియజేసిన 'ప్రళయం' గూర్చిన వివరణ 215వ అధ్యాయంలో వర్ణింపబడింది. 'నైమిత్తికప్రళయకథనం' 216వ అధ్యాయంలోను, 'పాపపరిణామకథనం' 217వ అధ్యాయంలోను, 'అష్టాంగయోగకథనం' 218వ అధ్యాయంలోను, 'భగవద్భక్తికథనం' 219వ అధ్యాయంలోను, 'నారాయణభక్తికథనం' 220వ అధ్యాయంలోను, 'పూజాస్తుతికథనం' 221వ అధ్యాయంలోను వర్ణింపబడింది. 'ధ్యేయో నారాయణ స్సదా' నారాయణుడే ఎల్లపుడు, ఎల్లవేళల, ఎల్లజనులచే ధ్యానింపదగినవాడను విష్ణుమాహాత్మ్య కథనం 222వ అధ్యాయంలో వర్ణింపబడింది. శంకరుడు గానంచేసిన 'నృసింహసూక్తం' 223వ అధ్యాయంలో వర్ణింపబడింది. సమస్త దుఃఖనాశకుడు నృసింహస్వామి కావున మానవులు తమకు కలిగిన దుఃఖ నివారణకు నృసింహస్వామిని స్తుతించాలని ఇందులో తెలియజేయబడింది. నారదుడు ప్రార్థించగా 'కులామృతం' లేదా 'జ్ఞానామృతం' అనుపేరుగల సూక్తం శంకరుడు వివరించియున్నాడు. ఈ 'కులామృతకథనం' 224వ అధ్యాయంలో వర్ణింపబడింది.

మార్కండేయుడు స్తోత్రంచేసిన సూక్తం, మార్కండేయుని శ్రేయస్సు కొరకు శ్రీమహావిష్ణువు తనకు తానుగా తెలిపినది. 'నేను శ్రీహరిని శరణు పొందగా మృత్యువు నన్ను ఏమిచేయగలదు?' అనే 8 శ్లోకములతో కూడిన 'మృత్యు అన్వష్టకస్తోత్రమును' మార్కండేయుడు పఠించడం ద్వారా మృత్యుంజయుడయినాడు. కావున అపమృత్యు పీడకలగకుండా ఉండడానికి ఈ స్తోత్రం విధిగా పఠించాలి. అట్టి 'మృత్యు అన్వష్టకస్తోత్రం' 225వ అధ్యాయంలో వర్ణింపబడింది. నారదుడు అడుగగా బ్రహ్మ తెలిపిన అచ్యుతసూక్తం, చక్రధరస్తోత్రం 226వ అధ్యాయంలో వర్ణింపబడ్డాయి. ఇవి విష్ణుపదమును ప్రసాదించు సూక్తములు. బ్రహ్మయు, ఆత్మయు ఒకటియగుటయే ఉత్తమమైన యోగం. సాంఖ్యయోగ, వేదాంతముల ద్వారా ఆత్మసాక్షాత్కారం చేసుకోవడం మోక్షమంటారు. ఈ మోక్షాన్ని ప్రసాదించే సాంఖ్యయోగం 227వ అధ్యాయంలో వర్ణింపబడింది. భగవానుడు నారదునకు తెలియజేసిన ఆత్మజ్ఞానం 'ఆత్మజ్ఞానకథనం' 228వ అధ్యాయంలో వర్ణింపబడ్డాయి.

'ఆత్మజ్ఞానం కంటె మించినదేదీ లేదు. ఆత్మ స్వయంప్రకాశం. ఆత్మచే అధిష్ఠింపబడిన ఈ దేహమును పూర్తిగా తెలుసుకొనగలిగిన వ్యక్తిని జ్ఞాని అంటారు. అతడే కవి క్రాంతదర్శి, శ్రేష్ఠుడు. ఇంద్రియములన్నింటిని, మనస్సులో అదుపులో పెట్టుకొని, అందులో అహంకారం పెట్టి, తరువాత అహంకారమును బుద్ధిలోను, బుద్ధిని ప్రకృతిలోను, ప్రకృతిని పురుషునియందును, పురుషుని పరబ్రహ్మమునందును లీనంచేయాలి. అపుడు ఆ జీవి "అహం బ్రహ్మాస్మి" అనే జ్ఞానజ్యోతిని పొందగలుగుతాడు. దీనిని తెలిసికొనగలిగినవారు బంధవిముక్తులౌతారు. మోక్షాన్ని పొందుతారు. పూర్వం శ్రీకృష్ణ పరమాత్మ అర్జునునకు తెలియజేసిన ఈ గీతాసారం 229వ అధ్యాయంలో శ్రీమహా విష్ణువు తెలియజేయడంతో గరుడమహాపురాణమందలి (ప్రథమాంశమనబడే ఆచారకాండ) పూర్వఖంధం సంపూర్ణమయ్యింది.

శాస్త్రోక్తంగా శ్రీమహావిష్ణువుచే తెలియజేయబడిన ఈ గరుడమహాపురాణమును ఎవరు చదివినా, వినినా మోక్షమును పొందుతారనునది ఫలశ్రుతి.

<u>విశేషాంశాలు</u>

ఇతర పురాణములందెక్కడా లేక గరుడపురాణంలో మాత్రమే వర్ణింపబడిన విశేషాంశాలు అనేకం. ప్రాణేశ్వరవిద్య (సర్పవిషహరోపాయ నిరూపణం), విషాదిహరణమంత్ర బృందనిరూపణం, వాస్తుశాస్త్రం, సర్వదేవతా విగ్రహప్రతిష్ఠావిధానం, జ్యోతిశ్శాస్త్రంలోని నక్షత్రతద్దేవతా దగ్ధయోగాది నిరూపణం, గ్రహదోషాది నిరూపణం, సాముద్రికశాస్త్రం, వజ్రాది రత్నపరీక్ష, తద్విశేషవర్ణన, గయామాహాత్మ్యం, పితృస్తోత్రం, బంగారమున్నగు ద్రవ్యాలు శుద్ధిచేసే విధానం, శ్రాద్ధవిధి, అశౌచవిధి, బృహస్పతి నీతిశాస్త్రం, ధన్వంతరి తెలియజేసిన ఆయుర్వేద వైద్యశాస్త్రం, వశీకరణ విధానం, వివిధరోగాలు, చికిత్సలు, ఆయుర్వృద్ధికారకాలైన వనమూలికలు, ఏడు రాత్రులలో కోరికలను నెరవేర్చుకొనుటకు కావసినవిద్య, విష్ణుధర్మవిద్య, గరుడమంత్రం, త్రిపురస్తోత్రం, దేవ పితృ తుష్టిదమైన తర్పణవిధి, పార్వణ శ్రాద్ధకథనం, నిత్యశ్రాద్ధకథనం, సపిండీకరణ శ్రాద్ధానుష్ఠానం, నృసింహసూక్తం, కులామృత (జ్ఞానామృత) కథనం, మార్కండేయసూక్తం, అచ్యుతసూక్తం, చక్రధరస్తోత్రం, బ్రహ్మవిజ్ఞానకథనం, ఆత్మజ్ఞానకథనం, మహాభారతంలో అనుగ్రహింపబడి, విశ్వవ్యాప్తమైనట్టి 'శ్రీవిష్ణుసహస్ర నామ స్తోత్రం' కంటె భిన్నమైన 'విష్ణుసహస్రనామ స్తోత్రం'మున్నగునవి గరుడపురాణం ప్రథమభాగంలోని విశేషాంశాలలో కొన్ని.

శ్రీవిష్ణుసహస్రనామ స్తోత్రం

"ఓ స్వామీ! జనార్దనా! ఎవరిని స్మరించిన మానవుడు ఘోరమైన ఈ సంసారసముద్రాన్ని త్వరగా దాటగలడు? మానవులందరు జపింపదగినట్టి అట్టి స్తోత్రమును నాకు తెలియజేయు"మని రుద్రుడు జనార్దనుని ప్రార్థించాడు. అంతట శ్రీమహావిష్ణువు ఈ విధంగా జవాబిచ్చాడు:

శ్లో. **ఈశ్వరం పరమం బ్రహ్మ పరమాత్మానమవ్యయమ్ ।**
విష్ణుం నామసహస్రేణ స్తువన్ ముక్తో భవేన్నరః ॥

శ్లో. **యత్ పవిత్రం పరం జప్యం కథయామి వృషధ్వజ ।**
శృణుష్వావహితో భూత్వా సర్వపాపవినాశనమ్ ॥

(గరు. పురా. పూ.ఖం - 15వ అధ్యా - 2,3 శ్లో.)

"ఓ వృషభధ్వజా! ఈశ్వరుడు, పరబ్రహ్మ, పరమాత్మ, అవ్యయుడునైన శ్రీమహావిష్ణువును సహస్రనామ స్తోత్రంతో స్తుతించిన మానవుడు ముక్తిని పొందుతాడు. పవిత్రమై, విశిష్టమై, జపింపదగినదై, సమస్త పాపములను పోగొట్టునట్టి, శ్రీ విష్ణుసహస్రనామస్తోత్రమును చెబుతాను శ్రద్ధగా విను" అని శ్రీహరి రుద్రునితో పలికి, 'శ్రీవిష్ణు సహస్రనామస్తోత్రాన్ని' ఇలా వినిపించాడు.

**శ్లో.	వాసుదేవో మహావిష్ణుర్వామనో వాసవో వసుః ।**
బాలచంద్రనిభో బాలో బలభద్రో బలాధిపః ॥

(గరు. పురా. పూ.ఖం - 15వ అధ్యా - 4 శ్లో.)

ఈ విధంగా ప్రారంభించి

**శ్లో.	భరతో జనకో జన్యః సర్వాకారవివర్జితః ।**
నిరాకారో నిర్నిమిత్తో నిరాతంకో నిరాశ్రయః ॥

(గరు. పురా. పూ.ఖం - 15వ అధ్యా - 158శ్లో.)

అని విష్ణుసహస్రనామస్తోత్రాన్ని శ్రీహరి ముగించాడు. ఈ స్తోత్రంలో తెలిపిన సహస్ర నామాలు, మహాభారతంలోని విష్ణుసహస్రనామ స్తోత్రంలోని "విశ్వం విష్ణుర్వషట్కారో.." ఇత్యాదిగా తెలిసిన, సహస్ర నామములకంటె భిన్నమైనవి. ఈ పురాణంలో పేర్కొనబడిన ఈ స్తోత్రంలో 'నారాయణుడే పరబ్రహ్మ'. 'సర్వ దేవనమస్కారః కేశవం ప్రతిగచ్ఛతి' అని సుప్రతిష్ఠితం చేయబడింది. అంతేగాక ఈ స్తోత్రంలో తనవైభవాన్ని శ్రీమహావిష్ణువు స్వయంగా తెలియజేయడం వలన ఈ స్తోత్రం మరింత ప్రాధాన్యతను సంతరించుకున్నది. అంతేగాక

**శ్లో.	ఇతి నామ సహస్రం తే వృషభధ్వజ కీర్తితమ్ ।**
దేవస్య విష్ణోరీశస్య సర్వపాపవినాశనమ్ ॥

**శ్లో.	పఠన్ ద్విజశ్చ విష్ణుత్వం క్షత్రియో జయమాప్నుయాత్ ।**
వైశ్యో ధనం సుఖం శూద్రో విష్ణుభక్తిసమన్వితః ॥

(గరు. పురా. పూ.ఖం - 15వ అధ్యా - 159, 160 శ్లో.)

"ఓ శంకరా! ఈ విధమైన విష్ణుసహస్రనామాలను నీకు తెలియజేశాను. ఇవి సమస్త పాపాలను పోగొడతాయి. ఈ సహస్రనామస్తోత్రాన్ని బ్రాహ్మణుడు పఠిస్తే విష్ణుత్వాన్ని పొందుతాడు. క్షత్రియుడు విజయాన్ని పొందుతాడు. వైశ్యుడు ధనవంతుడౌతాడు. శూద్రుడు సుఖాన్ని పొందుతాడు. వీరందరు విష్ణుభక్తి సమన్వితులౌతారు" అనే ఫలశ్రుతిని కూడా శ్రీమహావిష్ణువే తెలియజేసియున్నాడు. భారతాంతర్గతమైన స్తోత్రం కంటె భిన్నమై, ఇంతటి విశిష్టమైన 'శ్రీవిష్ణుసహస్రనామస్తోత్రం' గరుడపురాణంలో చోటుచేసుకోవడం విశేషం.

పితృస్తోత్రం

పూర్వం 'రుచి' అనే వయోవృద్ధుడైన మహర్షి ప్రాపంచిక విషయాలకు దూరమయ్యాడు. ఎటువంటి అహంకార మమకారములు లేక విశ్రాంతచిత్తుడై లోకంలో ఇటునటు తిరుగసాగాడు. అగ్నిని సేవించక, ఒకేచోట స్థిరనివాసం లేక, గృహస్థాశ్రమం స్వీకరించక తిరుగుతూ ఉన్న 'రుచి'ని చూచి అతని పితృదేవతలు అతనితో ఇలా పలికారు "ప్రియపుత్రా! నీవు గృహస్థాశ్రమాన్ని ఎందులకు స్వీకరించలేదు? ఇది స్వర్గానికి, భూమికి వంతెన వంటిది. గృహస్థుడు పితృదేవతలను, దేవతలనూ, అతిథులనూ, అభ్యాగతులనూ, సత్పురుషులనూ సేవిస్తూ,

తనగృహస్థాశ్రమధర్మాలను పాటిస్తే మరణానంతరం ఊర్ధ్వలోకాలను పొందుతాడు. నీవు పుత్రులను పొందకుండా, పితృదేవతలకు తర్పణాలు విడువకుండా, సన్న్యాసం స్వీకరించకుండా స్వర్గాన్ని ఎలా పొందగలవు? నీ అధర్మాచరణ వలన నిన్ను బాధలే పీడిస్తున్నాయి. నీవు మరణానంతరం నరకానికి పోతావు లేదా మరల జన్మనెత్తి బాధలుపడతావు" అని పితృదేవతలు రుచితో పలికారు.

అంతట రుచి "అనేక జన్మలలో అనేక కర్మలు ఆచరించడం వలన ఆత్మ కళాహీనమై ఉంటుంది. వాస్తవమైన జ్ఞానంచే కడుగబడిన ఆత్మ ఇంద్రియాలను అదుపులో పెట్టే కళ్ళెంవలె పనిచేస్తుంది. ఆత్మ సంసారబంధంనుండి తొలగినా, నేను, నాదిఅనే భావం కలిగియుంటుంది. ఆత్మజ్ఞానమనే నీటితో దీనిని తొలగించగలం. సంసారబంధం నుండి తొలగనిచో ఆత్మజ్ఞానం పొందడం సాధ్యంకాదు. కావున నేను వివాహంచేసుకోలేదు." అని పితృదేవతలతో పలికాడు.

రుచి మాటలను వినిన పితృదేవతలు ఇలా బదులిచ్చారు. "ఆత్మశుద్ధి చేసుకోవాలి. కాని దానికొరకు నీవు ఎంచుకున్న మార్గం సరియైనదికాదు. గతజన్మములందలి పాపములు యజ్ఞముల ద్వారా, తపస్సుద్వారా, దానాది కర్మలనాచరించడం ద్వారా పటాపంచలవుతాయి. నీవు చేయవలసిన పనులు చేయకపోవడం వలన నీవు పాపములచే దహించుకొనిపోతావు. నీవు ధర్మబద్ధంగా భార్యను స్వీకరించు. లేకపోతే ఉత్తమలోకాలు పొందే అవకాశంలేక నీ జీవితం వృథా అవుతుంది. అంతేగాక నీవు, మేముకూడ అధోగతిపాలవుతాము" అని పలికి పితృదేవతలు అదృశ్యమయ్యారు.

పితృదేవతల మాటలకు కలవరపడి 'రుచి' వధువు కొరకు లోకమునంతటిని వెదకసాగాడు. కాని అతనికి వధువు దొరకలేదు. దానితో నేను, నా పితృదేవతలు ఊర్ధ్వలోకాలు ఎలా పొందగలుగుతామని రుచి విచారింపసాగాడు. చివరకు తన జీవితమంతయు తపస్సుచేయడానికి నిశ్చయించుకొని, బ్రహ్మను గూర్చి తపశ్చర్య ప్రారంభించాడు. వంద సంవత్సరాలు ఘోరమైన తపస్సుచేశాడు. దానితో బ్రహ్మ ప్రత్యక్షమై 'ఏమి కావలయునో వరం కోరుకోమని' రుచితో పలికాడు. రుచి బ్రహ్మగారికి సాష్టాంగ నమస్కారం చేసి, తన మనస్సులో ఉన్న చేయవలసిన పనిని తన పితృదేవతలు నిర్దేశించిన విధాన్ని విన్నవించాడు, అంతట బ్రహ్మ అతనితో ఇలా పలికాడు "నీవు ఈ లోకంలో ప్రజాపతిగా గౌరవం పొందుతావు. నీవు ప్రజలను సృష్టించగల వంశాన్ని ఉద్ధరించగలవాడవు. కావున నీ పితృదేవతలు ఆదేశించినట్లు నీవు వివాహంచేసుకో. ఈ కోరికతో నీ మనస్సునందు పితృదేవతలను పూజించు. వారు నీ కోరికను తప్పక తీరుస్తారు".

సృష్టికర్తయైన బ్రహ్మమాటలు వినిన ఆ పవిత్రముని ఒక విశాలమైన నదీపులినం (ఇసుకతిన్నె)పై భక్తిశ్రద్ధలతో

శ్లో. నమస్యేహం పితౄన్ భక్త్యా యే వసంత్యధిదేవతమ్ ।
దేవైరపి హి తర్ప్యన్తే యే శ్రాద్ధేషు స్వధోత్తరైః ॥

(గరు. పురా. పూ.ఖం – 89వ అధ్యా – 13 శ్లో.)

అని ప్రారంభించి

శ్లో. ఏకత్రింశత్పితృగణాయైర్వ్యాప్తమఖిలం జగత్ ।
త ఏవాత్ర పితృగణాస్తుష్యన్తు చ మదాహితాత్ ॥

(గరు. పురా. పూ.ఖం – 89వ అధ్యా – 48 శ్లో.)

ఈ విధంగా మొత్తం పితృగణాలు ముప్పై ఒక్క విభాగాలుగా ఉంటూ, స్వర్గమార్గాలలో వేర్వేరు విధాలుగా రక్షిస్తూ, జగత్తునందంతటా వ్యాపించి ఉంటాయి. అటువంటి పితృదేవతలు నేను చేసిన పూజలతో తృప్తిని పొందుదురుగాక అని పితృదేవతలను ప్రార్థిస్తూ రుచి వారికి తర్పణాలనిచ్చాడు. రుచి ఈ విధంగా 'పితృస్తోత్రం' పఠిస్తూ ఉండగా అకస్మాత్తుగా ప్రకాశవంతమైన ఒక కాంతిపుంజం ఆకాశమంతటా వ్యాపించింది. వెంటనే రుచి మోకాళ్ళ మీద వంగి, నమస్కరించి పితృసూక్తాన్ని ఇలా గానంచేసినాడు.

శ్లో. అర్చితానామమూర్తీనాం పితౄణాం దీప్తతేజసామ్ ।
నమస్యామి సదా తేషాం ధ్యానినాం దివ్యచక్షుషామ్ ॥

(గరు. పురా. పూ.ఖం – 89వ అధ్యా – 51 శ్లో.)

ఇలా ప్రారంభించిన రుచి "తేజోవంతమైన నిప్పురూపమును, సూర్య చంద్రుల రూపమును ధరించిన వారును, జగత్తు అంతయూ తామే అయిన, బ్రహ్మ పదార్థమును పోలినవారును, యోగివర్యులైన వారును అయిన పితృదేవతలకు నమస్కారం. 'స్వధా'ను ఆహారంగా పొందిన పితృదేవతలకు పదే పదే నమస్కరిస్తున్నాను. (గరు. పురా. పూ.ఖం – 89వ అధ్యా – 60 శ్లో.) అని పితృదేవతలను స్తుతించాడు. వెంటనే పితృదేవతలు దశదిశలా వెలుగులు చిమ్ముతూ కనులముందు సాక్షాత్కరించారు. రుచి వారిని గంధపుష్పాదులతో యథావిధిగా అర్చించాడు. దానితో సంతృప్తులైన పితృదేవతలు 'ఒకవరం కోరుకోవలసినదని' రుచితో చెప్పారు. అంతట రుచి 'బ్రహ్మగారు ప్రజలను సృష్టించవలసినదిగా నన్ను ఆదేశించియున్నారు. కావున దివ్యమైన సంతానాన్ని ఇవ్వగలిగిన భార్యను కోరుకుంటున్నాను' అని పితృదేవతలను అభ్యర్థించాడు. "నీకు ఇక్కడే ఇప్పుడే మనోహరమైన భార్య లభిస్తుంది. ఆమె వలన నీకు సంతానం కూడా కలుగుతుంది. నీ కుమారుడు 'రౌచ్యుడు' అనే పేరుతో, మన్వంతరాధిపుడై ముల్లోకాలలోను విఖ్యాతిని పొందుతాడు. అతనికి చాలామంది సంతానం కలుగుతారు వారందరూ మహా బల పరాక్రమ సంపన్నులై, భూమండలాధిపులై వర్ధిల్లుతారు, నీవు ప్రజాపతివవుతావు, నాలుగు విధాలైన ప్రజలను సృష్టిస్తావు, తదనంతరం ధర్మజ్ఞుడవై సిద్ధిని పొందుతావు. భక్తి శ్రద్ధలతో నీవు పఠించిన స్తోత్రములతో మమ్ములను సంప్రీతులను చేసిన మానవునకు మేము సంతానం, సుఖసంతోషాలు, ధ్యానమునందు శ్రద్ధ, దీర్ఘాయువు, ఆరోగ్యము, సంపదలు, వంశాభివృద్ధి మొదలైనవన్నింటిని ప్రసాదిస్తాము. వీటినన్నింటిని పొందాలని భావించే మానవుడు ఈ 'పితృసూక్తం'ను పఠించాలి. మాకు ప్రీతికరమైన ఈ స్తోత్రాన్ని శ్రాద్ధకాలంలో భక్తితో పఠిస్తే మేము వెంటనే అక్కడకు వచ్చి, ద్రవ్య, మంత్ర, తంత్ర లోపాదులన్నింటిని పరిహరించి శ్రాద్ధ కర్మను సుసంపన్నం చేయడమేగాక ఆ తృప్తితో మేము పన్నెండు సంవత్సరములు ఉంటాము." అని పితృదేవతలు ఆ పవిత్రమునికి వరదానం చేయడమేగాక, పితృదేవతారాధన మాహాత్మ్యాన్ని కూడ తెలియజేశారు.

వెంటనే ఆ నదీమధ్యభాగం నుండి 'ప్రమ్లోచ' అనే పేరుగల అప్సరస పైకిలేచి, ఆ పవిత్రముని చెంతకు వచ్చింది, "నా వలన వరుణుని కుమారుడైన పుష్కరుడు ఒక అందమైన బాలికను పొందాడు. ఆ అందమైన బాలికను నీవు భార్యగా గ్రహించు. నీ వలన ఆమెకు కలిగిన కుమారుడు జ్ఞానియై మనువు అవుతాడు" అని రుచికి ప్రమ్లోద తెలియజేసింది. రుచి అంగీకరించడంతో ఆమె వెంటనే నది మధ్యనుండి 'మానిని' అనే పేరుగల కన్యను తీసింది, ఆ ఇసుక తిన్నెలపై ఆ మునివర్యుడు మానినిని వివాహమాడాడు. ఆ మానిని యందు రుచికి కలిగిన మహావీరుడు, తేజోమయుడునైన కుమారుడే "రౌచ్యుడు". 14 మంది మనువులలో ఇతడొకడు.

సత్సంతానం, వంశాభివృద్ధి కావాలని కోరుకొనే మానవుడు పితృసూక్తపఠనం ద్వారా తర్పణాల ద్వారా, శ్రాద్ధాది కర్మలు భక్తిశ్రద్ధలతో చేయడం ద్వారా పితృదేవతల అనుగ్రహానికి పాత్రులు కావాలనే దివ్యోపదేశం ఈ గాథ ద్వారా గరుడపురాణం మనకు అందిస్తోంది. అంతమాత్రమే గాక పితృదేవతలను సంతృప్తిపరచే పితృసూక్తపాఠం, పితృస్తోత్రపాఠం కూడ ఈ పురాణంలో చోటుచేసుకోవడం విశేషం.

వజ్రాది రత్నపరీక్షా శాస్త్రం

పూర్వకాలంలో 'బలు'డనే పేరుగల రాక్షసుడొకడు ఉన్నాడు. అతడు ఇంద్రాదిదేవతలను జయించాడు. వారు తిరిగి ఈ రాక్షసుని జయించలేకపోయారు. వరం పొందడానికి అనే మిషతో ఇంద్రాది దేవతలు బలుని బలిపశువుగా ఉండమని ప్రార్థించారు. అతడు చాలా శక్తిమంతుడైనప్పటికి యజ్ఞపశుత్వానికి అంగీకరించి చంపబడ్డాడు. తానిచ్చిన మాటకు కట్టుబడి బలుడు యూపస్తంభమునకు కట్టుబడినట్టి సాత్త్విక గుణవిశేషం చేత అతని శరీరావయవములన్నియు 'రత్నబీజములు'గా రూపొందినాయి. ఆ రత్నబీజముల కొరకు దేవతలు, యక్షులు, సిద్ధులు, సర్పముల మధ్య గొప్ప పెనుగులాట జరిగింది. వీరందరు రథములలో ఆకాశమార్గంలో తిరుగుతూ, రత్నబీజములకై పెనుగులాడుకొనినందున ఆయా రత్నబీజములు సముద్రాలలోను, పర్వతాలలోను, అరణ్యాలలోను, నదులలోను పడ్డాయి. ఆ రత్నబీజాలు పడిన అన్నిచోట్ల రత్నాల గనులేర్పడ్డాయి. వాటికి సహజ లక్షణాలు ఉండడం చేత కొన్ని రత్నాలయందు కష్టాలను తొలగించేశక్తి, అడ్డంకులు లేకుండా చేసే శక్తి, కొన్నిటియందు భూతప్రేతపిశాచాది బాధలనుండి తొలగించే శక్తి, కొన్నిటియందు పాములు మున్నగు విషప్రాణులనుండి రక్షించగల శక్తి, కొన్నిటియందు అనారోగ్యాన్ని, కొన్నిటియందు ఏ రకమైన దోషమునైనను తొలగించగల శక్తి, ప్రభావం ఏర్పడ్డాయి.

ఈ మణులు అనేక రకములు. వజ్రం, ముత్యం, రత్నం, పద్మరాగమణులు, మరకతమణులు, ఇంద్రనీల, వైడూర్య, కర్కేతన, పులక, రుధిర, స్ఫటిక, విద్రుమమణులుగా వీటిని రత్నశాస్త్రజ్ఞులు విభజించారు. ఆయా రత్నాలను పరీక్షించేటప్పుడు ముందుగా ఆకారాన్ని, రంగును పరీక్షించాలి, తదుపరి వాటి లక్షణాలను, దోషాలను, వాటి ప్రభావాన్ని తెలుసుకోవాలి, ఈ విధంగా బాగుగా పరీక్షించిన మణులను మాత్రమే ధరిస్తే సంపదలను పొందగలుగుతారు. అంతేగాక చెడు లగ్నమందుగాని, అమంగళమైన రోజునగాని కొనిన రత్నములు దోషములతో

కూడియుండి తమగుణాలను పోగొట్టుకుంటాయి. కావున శుభసమయాలలో మాత్రమే కొనాలి. ధరించాలి. రత్నాలన్నింటిలోను వజ్రం చాలా ప్రభావంగలది. అందుచేత ముందుగా వజ్రమును గూర్చి విపులంగా వర్ణించడం జరిగింది. ఇంద్రుడు తిరుగుతూ, పిడుగును త్రిప్పుతున్నప్పుడు తన వజ్రాయుధం నుండి చిన్న చిన్న రేణువులు క్రిందపడ్డాయి. అవి అనేక ఆకారాలను పొందాయి. వజ్రాలు ఎనిమిది వేరువేరుచోట్ల దొరుకుతున్నాయి. అవి హిమాలయాలు, తూర్పుభారత ప్రాంతం, సౌరాష్ట్రం, పౌండ్రం, కళింగ, కోశల (పాత అయోధ్య పట్టణం) సౌవీర, వేణ్వానదీ పరివాహక ప్రాంతం (గంగానది, వేణానది) ఈ ఎనిమిదిచోట్ల వజ్రాలు లభిస్తాయి. హిమాలయ పర్వత ప్రాంతంలో లభించే వజ్రాలు కొంచెం రాగిరంగులో ఉంటాయి. వేణ్వానదీతీరంలో లభించే వజ్రాలు చంద్రుని కాంతి కలిగి ఉంటాయి. సౌవీర ప్రాంతంలో లభించేవి నీలిపద్మములు లేక మేఘములవలె ఉంటాయి. సౌరాష్ట్రంలో లభించే వజ్రాలు మెరుస్తూ బంగారు రంగులో ఉంటాయి. పుండ్రప్రాంతంలో లభించేవి ముదురు నీలిరంగులో ఉంటాయి. మాతంగ ప్రాంతంలో లభించేవి అంత ముదురు పసుపుపచ్చ రంగులో ఉండవు.

ఈ లోకంలో వజ్రం అణుమాత్రంలోనైనా ఎక్కడ ఉన్నా దానిని దేవతలు చూస్తూ ఉంటారు. వజ్రాలు పదునైన మొనలు కలిగి ఉంటాయి. దానియందు కాంతి నీడ ఉంటుంది. వజ్రం చాలా తేలికగా ఉండి, సమతలంగా ఉంటుంది. ఎటువంటి గీతలు, కన్నములు, నల్లని మచ్చలు, కాకిపాదం యొక్క గుర్తులు, లోపలిభాగం మలినములతో కప్పబడి ఉండుట, త్రాస (వజ్రంలో దుమ్ము కణం) ఉండరాదు. ఆకుపచ్చని మణి విష్ణుమూర్తికి సంబంధించినది. తెలుపు వానదేవుడు, పసుపుపచ్చ ఇంద్రుడు, పింగళవర్ణం అగ్ని, నీలిరంగు యముడు, రాగిరంగు మరుత్తులకు సంబంధించినది.

బ్రాహ్మణులు శంఖంవలె తెల్లగా ఉండే మణులను ఉపయోగించాలి. అట్లే పద్మంరంగు, తెల్లని స్ఫటికపు రంగును కూడ వాడవచ్చు, క్షత్రియులు కుందేలు కన్నులువంటి కాఫీరంగు మణులను వాడాలి. వైశ్యులు అరటి ఆకువలె మెరిసే మణులను వాడాలి. శూద్రులు తళతళ మెరిసే పదునైన ఖడ్గంవంటి తెల్లని రంగుగల మణులను వాడాలి. రెండు రంగులున్న మణులను రాజులు మాత్రమే ధరించాలి. సామాన్య ప్రజలు ధరింపరాదు. మణియొక్క ఏ ఒక్క కోణం విరిగినా, చెదిరినా, గీతలు పడినా, బద్దలు కొట్టబడినా దానిని ఇంటిలో ఉంచుకొనరాదు. మణిమీద గీతలయొక్క ఆనవాళ్ళు ఉన్ననూ, పైభాగం ఒలిచి ఎర్రనిరంగువేసిననూ, ఆ మణి ధరించినవాని సర్వనాశనానికి దారితీస్తుంది. అతడు ఎంతటి శక్తివంతుడయినను నాశనమౌతాడు.

అన్ని లక్షణములుగల మణిని సంపాదించడం అంత సులభంకాదు. దీనికి ఆరు చక్కని కొనలుండాలి. దానియొక్క ప్రక్కలు మెత్తగా ఉండాలి. ఇటువంటి మణిని ధరిస్తే అతడు ఆయువు ఉన్నంతవరకు భార్య, పిల్లలు, సంపదలతో తులతూగుతూ ఉంటాడు. ఇరువది బియ్యపుగింజల బరువుగల, దోషాలు లేని వజ్రాన్ని ధరించాలని రత్నశాస్త్రనిపుణులు చెబుతారు. అన్ని గుణములు కలిగి, నీటిలో తేలునటువంటి వజ్రాన్ని వాడడం మంచిది. కుమారుని పొందగోరే స్త్రీ లోపంలేని మణిని కూడా ధరించరాదు. నకిలీమణులను నిపుణులు ఇనుము, గోమేధికం, పుష్యరాగం, వైడూర్యం, స్ఫటికం, వివిధ రకములైన గాజుపదార్థములతో చేస్తారు. నిపుణులైనవారు వాటిని క్షారముల ద్రవములతో గాని, కురవింద పొడిద్వారా కాని పరీక్షించాలి.

ఈ భూమిమీదనున్న రత్నములన్నీ ఇతర లోహముల ఒరిపిడిని తట్టుకుంటాయి. తిరిగి వాటిచేత ఒరిపిడికి గురికావు. వజ్రం వేరొక వజ్రంచే మాత్రమే ఒరిపిడి చేయబడుతుంది (గీతలు పడుట, ఛేదించుట). మిగిలిన రత్నములను ఏ రకమైన ఇతర పదార్థములైనను ఒరిపిడిచేస్తాయి. వజ్రాలను గూర్చిన లక్షణాలు, పరీక్షా విధానం, ధరించేవిధానం, ఫలితాలు ఇంత విస్తారముగా, విపులంగా వివరింపబడడం గరుడపురాణంలో మాత్రమే కనబడుతోంది. ఈ విధంగానే ముత్యాల పరీక్ష (69వ అధ్యాయం), పద్మరాగ పరీక్ష (70వ అధ్యాయం), మరకతమణి పరీక్ష (71వ అధ్యాయం), ఇంద్రనీలపరీక్ష (72వ అధ్యాయం), వైడూర్యపరీక్ష (73,76వ అధ్యాయాలు), పుష్యరాగ పరీక్ష (74వ అధ్యాయం), కర్కేతనపరీక్ష (75వ అధ్యాయం), పులకపరీక్ష (77వ అధ్యాయం), రుధిరాక్షరత్నపరీక్ష (78వ అధ్యాయం), స్ఫటికపరీక్ష (79వ అధ్యాయం), విద్రుమపరీక్ష (80వ అధ్యాయం) మొదలైన వివిధ రత్నాల పరీక్షా నిరూపణం సంపూర్ణంగా గరుడపురాణంలో మాత్రమే కనబడడం విశేషం.

ఆయుర్వేద వైద్యశాస్త్రం

ధన్వంతరి స్వయంగా సుశ్రుతునకు తెలియజేసిన ఆయుర్వేద వైద్యశాస్త్రం సంపూర్ణంగా సుమారు 50 అధ్యాయాలలో, 2,000 శ్లోకాలలో వర్ణింపబడింది. ఇందులో జ్వరం, రక్తపిత్తం, దగ్గు, శ్వాసరోగం, ఎక్కిళ్ళు, క్షయ, హృద్రోగం, పక్షపాతం, మూలశంక, అతిసారం, మూత్రాఘాతం, మూత్రకృచ్ఛం, మధుమేహం, ఉదరరోగం, పాండురోగం, విసర్పి, కుష్ఠరోగం, వాతవ్యాధి, వాతరక్తం, నాడీవ్రణం, స్త్రీలవ్యాధులు, జుట్టురాలడం, నేత్ర రోగాలు, కర్ణరోగాలు, గొంతుపుండు, మెడనొప్పి, రక్తస్రావాలు, దెబ్బలు, గాయాలు, మానసికరోగాలు, విషములు (పాముకాటు మున్నగువాటి విషం), విషరోగాలు మొదలైన సమస్తరోగాలను నిర్ధారణ చేసే విధానం, వాటి నివారణ విధానం సంపూర్ణంగా వివరింపబడ్డాయి. ఔషధీకరింపబడిన నెయ్యిజాతులు, నూనెజాతులు కూడా వర్ణింపబడ్డాయి. రోగనివారణఔషధాలు తయారుచేసే విధం, కేశవృద్ధికర ఔషధాల వివరణ, కంటివైద్యం, పంటివైద్యం, వివిధ మూలికల మిశ్రమాలు, వాటి ఫలితాలు కూడా వివరింపబడ్డాయి. ఏకాగ్రత, స్థిరబుద్ధి, జ్ఞాపకశక్తి, పురుషత్వం పెంపొందించే వైద్యవిధానం కూడా ఇందులో వివరింపబడింది. మనం నిత్యం తీసుకొనే ఆహారపానీయాలలో ఏది ఆరోగ్యానికి సహాయకారిగా ఉంటుందో, ఏది కాదో తారతమ్య వివరణ, అనుపానాది విధి కథనం (169వ అధ్యాయం)లో చాలా విస్తారంగా చర్చింపబడింది. ఈ విధమైన మానవవైద్యవిధానంతో బాటు పశువైద్యం గజాశ్వాయుర్వేద నిరూపణం (201వ అధ్యాయం)లో వర్ణింపబడడం చేత గరుడపురాణాన్ని సంపూర్ణ ఆయుర్వేదవైద్యశాస్త్ర గ్రంథంగా పేర్కొనవచ్చు.

ఇందులో భాగంగా మనం తీసికొనే ఆహార పానీయాలను గూర్చి ఈ పురాణం ఏమి తెలియజేసిందో కొంచెం పరిశీలిద్దాం.

అన్నం:

- ఎర్రని ధాన్యం అధికంగా ఉంటే కఫ, వాత, పిత్త సంబంధమైన మూడు దోషాలను తొలగిస్తుంది. అంటే ఈ అన్నం సంపూర్ణమైన ఆరోగ్యాన్ని కలిగిస్తుంది.

- తెల్లరాజనాల రకం మంచి వీర్యవృద్ధిని కలిగిస్తుంది.
- కొఱ్ఱలు, నల్లావాలు, వెదురుబియ్యం, ఆళ్ళు మొదలగు ధాన్యములందు కఫమును, పిత్తమును హరించే గుణం ఉంది.
- గోధుమలు వీర్యవృద్ధి, చల్లదనం, శక్తి కలిగిస్తాయి.

పెసలు: కఫం, పిత్తం, రక్తంను హరిస్తాయి.

మినుములు: బలాన్ని, వీర్యాభివృద్ధిని కలిగిస్తాయి.

ఉలవలు: కఫం, వాయు సంబంధమైన రోగాన్ని, శ్వాస సంబంధమైన అపక్రమాన్ని తొలగిస్తాయి. ఎక్కిళ్ళు, ప్రేగులు సాగుట మొదలగు దోషాలను పోగొడుతాయి.

శనగపప్పు: వాయువును కలుగజేస్తుంది. కఫం, పిత్తం పోగొడుతుంది. మగతనం నశింపజేస్తుంది, మలబద్ధకం కలుగజేస్తుంది.

కందిపప్పు: కఫమును, పిత్తమును పోగొడుతుంది, వీర్యవృద్ధిని కలుగజేస్తుంది.

నువ్వులు: బలమును వృద్ధి చేస్తాయి. వేడిని కలుగజేస్తాయి. పిత్తమును పుట్టిస్తాయి.

చిరుధాన్యాలు: బలమును నశింపజేస్తాయి. చల్లదనాన్ని కలిగిస్తాయి.

ఆవాలు: అన్ని దోషాలను కలిగిస్తాయి. నల్ల ఆవాలు వాయువును, పిత్తమును కలుగజేస్తాయి.

తామరాకు: అన్ని దోషాలను తొలగిస్తుంది.

ముల్లంగి: పచ్చిముల్లంగి దోషాలను కలిగిస్తుంది. కాని ఆవిరిలో వండితే వాయువును, కఫమును హరించి వేస్తుంది.

మారేడు, వంకాయ, పొట్ల, కాకర: వీటిని వండి తింటే అన్ని దోషాలను పోగొడతాయి. గుండెకు, గొంతునకు చాలా మంచిది.

బూడిదగుమ్మడి, తీపిగుమ్మడి: మూత్ర వృద్ధిని కలుగజేస్తుంది. దోషాలనన్నిటిని పోగొడుతుంది. కుష్ఠరోగం, మూత్ర సంబంధమైన రోగాలు, జ్వరం, శ్వాసకృచ్ఛ్రం, ఉబ్బసరోగం మొదలైన వాటిని తొలగిస్తుంది.

చింత, చింతపండు: కఫం, పిత్తం, వాయువును నశింపజేస్తుంది.

దానిమ్మ: వాయువును నశింపజేస్తుంది.

నారింజ: బలవర్ధకమైనది.

పొన్న, కుంకుమపువ్వు, మాదీఫలం: ఆకలిని కలిగిస్తాయి. కఫమును, వాయువును నశింపజేస్తాయి.

బొబ్బర్లు: వాయువును, పిత్తమును తొలగిస్తాయి. వేడిని తొలగిస్తాయి. వాయు సంబంధమైన అపక్రమాలను తొలగిస్తాయి.

ఉసిరిక: వీర్యాభివృద్ధిని కలిగిస్తుంది. ఆమ్లమునకు సంబంధించిన అజీర్ణం కలిగిస్తుంది.

కరక (హరీతకి): ఆహారం రుచించేటట్లు చేస్తుంది. ఇది చాల పవిత్రమైనది. అమృతంతో సమానమైనది.

మాదీఫలం: దేహంలో అకస్మాత్తుగా కలుగు మార్పులను తొలగిస్తుంది. లోపలి ప్రేగులలోని గ్రంథులు సమర్థవంతంగా ఉండేటట్లు చేస్తుంది. దగ్గు, పడిశమును సమర్థవంతంగా ఎదుర్కొంటుంది.

వెలగ: విషమును హరిస్తుంది. రోగనివారణను కలిగిస్తుంది. వీర్యాన్ని, బలాన్ని వృద్ధి చేస్తుంది. శరీరం యొక్క రంగును వృద్ధిచేస్తుంది.

నేరేడుపండు: వాయువును నశింపచేసి, కఫమును, పిత్తమును పోగొడుతుంది.

రేగు: వాయువును, పిత్తమును నశింపజేస్తుంది.

అరటిపండు, పనసపండు, కొబ్బరికాయ: వీర్యమును, మాంసమును వృద్ధిపరుస్తాయి.

ద్రాక్ష, తిప్పతీగ, ఖర్జూరం, కుంకుమపువ్వు: ఇవి రక్తంలోని, వాయువులోని అపక్రమాలను తొలగిస్తాయి.

అల్లం, శొంఠి, ధనియాలు: వీర్యవృద్ధిని కలిగిస్తాయి. కఫమును, వాయువును నశింపజేస్తాయి.

ఇంగువ: ప్రేగులు సాగుట, నొప్పి, మలబద్ధకాన్ని పోగొడుతుంది.

జీలకర్ర: వాయువును, కఫమును తొలగిస్తాయి.

సైంధవ లవణం: దృష్టి సామర్థ్యాన్ని పెంచుతుంది. వీర్యవృద్ధిని కలిగిస్తుంది.

వంట ఉప్పు: వేడిని, శక్తిని ఇస్తుంది, నొప్పిని పోగొడుతుంది. వాయువును పోగొడుతుంది.

యవక్షార: ఆకలిని పుట్టిస్తుంది. గుండెకు సంబంధించిన జబ్బులన్నింటిని చురుకుగా తొలగిస్తుంది. గొంతు, పచ్చకామెర్లకు సంబంధించిన రోగాలకు బాగుగా పనిచేస్తుంది.

నాభస (వర్షపునీరు): అన్నిరకముల దోషములను, విషములను పోగొడుతుంది.

బావినీరు: వాయువును, కఫమును పోగొడుతుంది.

వేడినీరు: జ్వరమును పోగొడుతుంది. రొమ్ముపడిసెమును, లావును తగ్గిస్తుంది. వాయువును, కఫమును పోగొడుతుంది. మరగకాచి చల్లార్చిన నీరు మూడుదోషాలను పోగొడుతుంది.

ఆవుపాలు: వాయువును, పిత్తమును పోగొడతాయి. జరావ్యాధులను పోగొడుతాయి. ఔషధంగా పనిచేస్తాయి.

గేదెపాలు: ఆవుపాలు కంటె బరువుగా, చిక్కగా ఉండి జఠరాగ్నిని మందగింపజేస్తాయి.

మేకపాలు: రక్తవిరేచనములను అరికడతాయి. శ్వాసకృచ్ఛ్రం, ఉబ్బసం, కఫం పోగొడతాయి. స్త్రీల పాలిండ్లయందు పాలను అధికంచేస్తాయి. కంటిచూపును వృద్ధిచేస్తాయి. రక్తపిత్తమును నయం చేస్తాయి.

పెరుగు: పిత్తమును, శ్లేషమును పుట్టిస్తుంది. వాతాన్ని హరిస్తుంది. కవ్వంతో చిలికిన మజ్జిగ అన్ని దోషాలను హరిస్తుంది.

వెన్న: అతి విరేచనములను, మొలలను తగ్గిస్తుంది.

నెయ్యి: వీర్యవృద్ధిని కలిగిస్తుంది. వాయు, పిత్త, కఫములను హరిస్తుంది.

ఆవునెయ్యి: తెలివితేటలను వృద్ధి చేస్తుంది. ఔషధములతో కలిసి అన్నిదోషములను తొలగిస్తుంది. మూర్ఛరోగాన్ని పోగొడుతుంది. అసంతృప్తిని పోగొడుతుంది.

నువ్వుల నూనె: పచ్చకామెర్లను తగ్గిస్తుంది. జలోదరమును తగ్గిస్తుంది. చర్మసంబంధమైన బాధలు, మొలలు, గడ్డలు, సాగిన ప్రేగులు, మధమేహములందు శక్తివంతంగా పనిచేస్తుంది.

ఆవనూనె: క్రిములను నశింపజేస్తుంది. పచ్చకామెర్లను పోగొడుతుంది, ఊబకాయమునకు సంబంధించిన వ్యాధులను పోగొడుతుంది.

అవిశెనూనె: కంటిచూపుపై పనిచేస్తుంది.

రుద్రాక్ష నూనె: కఫమును, పిత్తమును తగ్గిస్తుంది. జుట్టు పెరుగుటకు సహకరిస్తుంది, చర్మమునకు, రక్తనాళములకు ఉపశమనం కలిగిస్తుంది.

తేనె: మూడు దోషాలను హరిస్తుంది. అధికంగా ఉన్న దోషాలనన్నింటిని హరిస్తుంది. వెక్కిళ్ళను, శ్వాస కృచ్ఛ్రమును, క్రిములను, డోకులను, మూత్రసంబంధమైన అపక్రమమును విషమును, దాహమును తొలగిస్తుంది.

బెల్లం: వీర్యవృద్ధిని కలిగిస్తుంది. రక్తసంబంధమైన దోషాలను తొలగిస్తుంది.

పాతబెల్లం: చాల ఆరోగ్యకరం, రక్తశుద్ధిని కలుగజేస్తుంది.

గంజి: ఆకలిని పుట్టిస్తుంది. జీర్ణశక్తిని కలుగజేస్తుంది. ఆరోగ్యకరమైనది. ఎక్కువ నీటితో కూడిన గంజి మూత్రవర్థకం, ఉద్రేకించిన వాత స్థితిని యథాస్థితికి తెస్తుంది. మజ్జిగతో కలిపిన పలుచని గంజి దగ్గును, రొమ్ము పడిశం, అతివిరేచనాలను పోగొడుతుంది.

పాయసం: బలాన్ని వృద్ధి పరుస్తుంది.

కూరలు: ఉడకబెట్టిన లేక వండిన కూరలు నీటిని పిండిన తరువాత చాల ఆరోగ్యకరం.

మాంసం: మాంసంతో కలిపి వండిన ఆహార పదార్థములు బలవర్ధకం.

ఇట్లు ఆహార పానీయములకు సంబంధించిన సమగ్ర సమాచారం ఈ పురాణంలో చోటుచేసుకోవడం విశేషం.

మంచి ఆరోగ్యానికి మార్గదర్శకాలు

1. 'త్రిఫల' సర్వరోగ నివారిణి. దీనిని తేనె, నెయ్యి, బెల్లంతో కలిపి వాడిన అన్ని రోగములు నశిస్తాయి.
2. ఇప్పచెట్టువేరు, వావిలి, వస, శొంఠి, పిప్పలి, మిరియాలు, జీలకర్ర వీటిని సమపాళ్ళలో తీసికొని, మెత్తని పొడిగా విసిరి, ఉంచాలి. ఈ మిశ్రమమును నీటితో కలిపి తీసికొనిన మనిషి స్పృహలో లేనిస్థితికి (అపస్మారక) దివ్యౌషధంగా పని చేస్తుంది.
3. ఉసిరికాయ, కరక్కాయ, జీలకర్ర, పిప్పలి, నల్లజీడి, నిమ్మ వీటియొక్క కషాయం అన్ని రకాల జ్వరాలను పోగొడుతుంది.
4. పంచగవ్యము అపస్మారకమును, ప్రతికూల గ్రహప్రభావాన్ని అరికడుతుంది.
5. అశ్వగంధను నెయ్యితో కలిపి వండి నాలుగు రెట్లు పాలతో సేవించిన వీర్యవర్ధకమౌతుంది. మాంసమును వృద్ధిపరుస్తుంది. గొడ్డుపోతుతనమును పోగొట్టుతుంది.
6. కరక్కాయ బెల్లంతో తీసికొనిన కుష్ఠు, మూలశంక, వాయువుకు సంబంధించిన అపక్రమములు తొలగిపోతాయి.
7. గుగ్గలంతో త్రిఫలను చేర్చి తీసికొంటే మూర్ఛరోగాన్ని పోగొడుతుంది. గోమూత్రంతో గుగ్గలం సేవిస్తే తొడలకు సంబంధించిన పక్షవాతం తొలగిస్తుంది.
8. అకాలనిద్ర, ఎక్కువసేపు నిద్ర మేల్కొనుట మొదలగు వాటివలన ప్రేగులు సాగుట, అతి విరోచనములు, కాలేయమునకు సంబంధించిన ఊపిరితిత్తులకు సంబంధించిన రోగములు సంభవిస్తాయి.
9. జఠరాగ్ని మందగించుటవలన అజీర్ణం కలిగి అనేక రోగాలకు మూలకారణమౌతుంది. అజీర్ణం నాలుగు రకములు. 'అమ' అను అజీర్ణమందు కలరా, గుండె కొట్టుకొను వేగం తగ్గుట మొదలగు వస్తాయి. దీనిని 'వచ' అనుమూలికను నీటిలో కడిగి, ఆ కడుగుతో వాంతి కలుగునట్లు చేసి కక్కించాలి. 'ఆమ్ల' అజీర్ణం వలన వీర్యస్ఖలనం, తలతిరుగుట, మూర్ఛతో పడిపోవుట, అధికదాహం కలుగుతాయి. దీనికి విరుగుడు మరగిననీరు లేదా చల్లనినీరు త్రాగడం, చల్లని గాలి పీల్చుట. 'రస' అజీర్ణం వలన మెదడునందలి స్థానములు పాడగుట, అవయవములందు విరిగినట్లు నొప్పి, తలయందు మందతనం, ఆహారమునందు అయిష్టత కలుగుతాయి. దీనికి విరుగుడు పగలు పూర్తిగా నీరు త్రాగుట మానేయాలి. 'విష్టంబ' అజీర్ణం వలన మలమూత్రములు అణచివేయబడతాయి. దీనికి విరుగుడు చెమట పుట్టించే మందులు త్రాగుట, ఉప్పునీరు త్రాగుట. 'అమ' 'ఆమ్ల' 'విష్టంబ' అనే మూడు రకాలైన అజీర్ణం కలిగినపుడు, వాటి లక్షణాలలో ఏ ఒక్క లక్షణం కనిపించినా, ఇంగువ, సొంఠి, ఉప్పుముద్దచేసి పొట్టచుట్టూ రుద్దాలి. పగలు ఒక కునుకుతీయాలి. దీనివలన అన్ని అజీర్ణ లక్షణాలు తొలగిపోతాయి.

10. తేనెను తీసికొనిన తరువాత వేడినీరు త్రాగితే ఆహారం మంచిగా జీర్ణం అవుతుంది.

11. స్థూలమైన శరీరం, ఇంద్రియాలు గురించి ప్రతి మానవుడు బాగుగా ఆలోచించాలి, ఇవి సరిగా పనిచేస్తే ఆరోగ్యం బాగుగా ఉన్నట్లు తెలుస్తుంది. దీర్ఘాయుర్దాయమును కోరేవ్యక్తి వీటిని జాగ్రత్తగా చూసుకోవాలి.

12. ఏ వ్యక్తి యొక్క జ్ఞానేంద్రియాలు పెడత్రోవ పడతాయో అతడు మృత్యుద్వారానికి వేగంగా చేరుతాడు.

13. కాలిమడం యొక్క ఎముకలు, మోకాళ్ళు, నుదురు, దవడ ఎముకలు, బుగ్గ ఎముకలు నశించిననూ, వాటి ప్రదేశాల నుండి కదిలిననూ తొందరలోనే చనిపోతాడు.

14. ఎడమకన్ను గుంటలో ఉన్నట్లుండడం, నల్లని నాలుక, అందవికారంగా మారిన ముక్కు, నల్లని పెదవులు, వాటి స్థానంనుండి జారినపెదవులు, నల్లగా మారిన ముఖం. ఇవి అన్నియు మృత్యువునకు చిహ్నాలు, కావున ఇటువంటి శారీరక మార్పులు కలిగిన వెంటనే వైద్యునియొక్క, స్నేహితుల యొక్కయు, పెద్దలయొక్కయు సలహాలను తీసికొని, పాటించాలి.

ఈ విధంగా ఆయురారోగ్యాలతో మానవుడు వర్ధిల్లడానికి కావలసిన మార్గదర్శకసూత్రాలను రోగనిర్ధారణ విధానాలను, నివారణ మార్గాలను, మందులు తయారుచేసికొనే విధానాలను సంపూర్ణంగా తెలియజేసిన 'గరుడ పురాణం' ఇంటింటా వైద్యశాస్త్రగ్రంథంగా ఉపయోగపడుతుందని చెప్పవచ్చు.

జ్యోతిష శాస్త్ర సారసంగ్రహం

జ్యోతిశ్శాస్త్రమునకు సంబంధించిన అశ్విన్యాది నక్షత్రముల అధిష్ఠాన దేవతలను గూర్చి వివరింపబడింది. అంతేగాక మనం నిత్యం చేబట్టే వివిధ కార్యక్రమాలు ఏయే నక్షత్రాలలో ఏయే తిథులలో, ఏయే వారాలలో చేబడితే శుభప్రదమో కూడా వివరంగా ఈ పురాణంలో తెలియజేయబడింది (గరు. పురా. పూ.ఖం – 59వ అధ్యా) ఉదాహరణకు కొన్ని అంశాలు.

1. ప్రయాణమునకు: అశ్విని, రేవతి, మృగశిర, మూల, పునర్వసు, పుష్యమి, హస్త, జ్యేష్ఠ నక్షత్రములు శుభప్రదములు.

2. క్రొత్త బట్టలు కట్టుకొనుటకు: హస్త, చిత్ర, స్వాతి, విశాఖ, అనూరాధ, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, అశ్విని, రోహిణి, పుష్యమి, ధనిష్ఠ, పునర్వసు శుభప్రదములు.

3. కృత్తిక, భరణి, ఆశ్లేష, మఘ, మూల, విశాఖ, పూర్వాషాఢ, పూర్వ ఫల్గుని (పుబ్బ) పూర్వాభాద్ర ఈ నక్షత్రాలు గనులు, చెరువులు, బావులు త్రవ్వుట మొదలగు కార్యక్రమములకు, దేవాలయాలు కట్టుటకు పునాది త్రవ్వుట, నిధులను వెలికితీయుట, గనులలోనికి ప్రవేశించుట మున్నగువాటికి మంచివి. అట్లే భూమిని నాగలితో దున్నుటకు, గణితశాస్త్రం అభ్యసించుటకు కూడా ఈ నక్షత్రాలు మంచివి.

4. రోహిణి, ఆరుద్ర, పుష్యమి, ధనిష్ఠ, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, శతభిషం, శ్రవణా నక్షత్రాలు పదవీ ప్రమాణ స్వీకారం చేయడానికి మంచి నక్షత్రాలు. అంతేగాక పట్టుబట్టలు ధరించడానికి, వృద్ధిలోనికి వచ్చు కార్యములను, మంచి పనులన్నింటిని చేయడానికి ఈ తొమ్మిది నక్షత్రాలు చాలామంచివి.

5. రెండు పక్షాలలోని తిథులలో చవితి, షష్ఠి, అష్టమి, నవమి, ద్వాదశి, చతుర్దశి, అమావాస్య, పౌర్ణములు అశుభములు.

6. కృష్ణ పక్షంలోని మొదటిరోజు, రెండు పక్షాలలోని బుధవారం మంచిది.

7. గురువు అధిష్ఠాన దేవతగా ఉండు కృష్ణపక్షం అయిదవరోజు (పంచమి) శుభప్రదం.

8. రెండు పక్షములలోని పాడ్యమి, నవమి, చతుర్దశి, అష్టమి తిథులలోను, బుధవారములందును, దూరపు ప్రయాణాలు మానుకోవాలి.

9. సూర్యుడు మూల నక్షత్రమున, చంద్రుడు శ్రవణానక్షత్రమున, బుధుడు కృత్తికా నక్షత్రమున, బృహస్పతి పునర్వసు నక్షత్రమున, శుక్రుడు పూర్వఫల్గునీ నక్షత్రమున, శని స్వాతి నక్షత్రమునందు ఉన్న సమయం అమృతప్రదం, శుభప్రదం. వీటిని అమృతయోగాలంటారు. ఈ సమయంలో చేపట్టిన పనులు ఎంత కష్టమైనవైనప్పటికి వెంటనే నెరవేరుతాయి.

అదేవిధంగా నవగ్రహాల మహాదశకాల ప్రమాణం, అట్టి మహాదశలో ఆయా గ్రహాలు కలిగించే ప్రధాన ఫలితాలు, శుభాశుభ శకునాలు, వెక్కిళ్ల యొక్క లక్షణాలు, లాభాలు, నష్టాలు, బిడ్డపుట్టిన సమయంలో స్థిర నక్షత్ర సమూహమును చూసి రవి చక్రమును వేసే విధానం, ఫలితాలు, గ్రహ దోషాది నిరూపణం (60వ అధ్యాయం)లో వర్ణింపబడ్డాయి. గ్రహాల శుభాశుభ స్థాన నిరూపణం (61వ అధ్యాయం) లగ్నఘటికా ప్రమాణాది నిరూపణం (62వ అధ్యాయం) కూడా ఈ పురాణంలో వర్ణింపబడింది. అంతేగాక పురుష లక్షణ నిరూపణం (63వ అధ్యాయం), గొప్పవారు, రాజులు కాబోవు వారికి ఒక్కొక్క రోమకూపం నుండి ఒక్కొక్క వెంట్రుక బయలుదేరుతుంది. గొప్ప పండితులు, వేద పండితులకు ఒక్కొక రోమకూపం నుండి రెండు వెంట్రుకలు, దరిద్రులు అగువారికి రోమకూపం నుండి మూడేసి వెంట్రుకలు బయలుదేరుతాయి. మాంసంలేని మోకాళ్ళ చిప్పలు కలవాడు రోగియౌతాడు. పాము ఆకారంలో పొట్ట ఉన్నవాడు ఖచ్చితంగా దరిద్రుడౌతాడు. నుదుటి రేఖలు, ఆయుః ప్రమాణం మున్నగు అనేక సాముద్రిక శాస్త్ర లక్షణాలు వివరింపబడ్డాయి. స్త్రీ లక్షణ నిరూపణం (64వ అధ్యాయం), స్త్రీ, నర లక్షణం (65వ అధ్యాయం)లో స్త్రీ పురుషులకు సంబంధించిన సాముద్రిక శాస్త్రలక్షణాలన్నీ వివరింపబడ్డాయి. ఈ విధంగా గరుడ పురాణం నిత్యోపయోగమైన జ్యోతిషశాస్త్ర సర్వస్వంగా రూపొందింది.

పరాశరుడు తెలిపిన ధర్మమార్గం

1. శ్రుతులు, స్మృతులు తెలియజేసిన అంశాలనే అనుసరించాలి.

2. కలియుగంలో ప్రధాన ధర్మం దానం.

3. సంధ్యావందనం, స్నానం, మంత్రపఠనం, హోమాలు, దేవతారాధన, అతిథిసత్కారం – ఈ ఆరింటిని ప్రతిరోజు చేసేవానికి అన్నీ లభిస్తాయి.

4. తినకూడని ఆహారం తినడం, దొంగతనం, నీచురాలితో సంగమం మొదలగునవి మనిషి పతనానికి దారితీస్తాయి.

5. వ్యవసాయం చేసేవారు అలసిపోయిన ఎద్దులతో పొలం దున్నించరాదు.

6. యౌవనదశయందున్న పవిత్రమైన భార్యను విడిచిపెట్టినవాడు ఏడు జన్మలు క్రమంగా స్త్రీ గా పుడతాడు. అంతేగాక మాటి మాటికి వైధవ్యాన్ని అనుభవిస్తాడు.

7. భర్త జాడ తెలియకుండడం, భర్తమరణం, భర్త సన్న్యాసం స్వీకరించడం, నపుంసకుడు కావడం, భర్త పతితుడవ్వడం మొదలగు అయిదు అత్యవసర పరిస్థితులలో స్త్రీ పునర్వివాహం చేసికొనవచ్చును.

8. విదేశమునందు మరణించిన వ్యక్తికి అంత్యక్రియలు చేయవలసిన విధానం.

పరాశరుడు వ్యాసునికి తెలియజేసిన ఈ విధమైన ధర్మమార్గం గరుడపురాణంలో వర్ణింపబడింది.

బృహస్పతి నీతిసారం

సద్భిః సఙ్గం ప్రకుర్వీత సిద్ధికామః సదా నరః ।
నాసద్భిరిహ లోకాయ పరలోకాయ వా హితమ్ ॥

విజయాన్ని కోరే వ్యక్తి, ఉన్నతిని కోరే వ్యక్తి ఎల్లప్పుడు మంచివారితో మెలగాలి. దుష్టులతో మెలగరాదు. దుష్టులతో మెలగడం ఈ లోకమునందే కాదు, పరలోకమునందును మంచిదికాదు.

వర్జయే క్షుద్రసంవాదం దుష్టస్య చైవ దర్శనమ్ ।
విరోధం సహ మిత్రేణ సంప్రీతిం శత్రుసేవినా ॥

నీచాతినీచులతో వాదనకు దిగరాదు. దుష్టులు కనబడగనే వారిని చూడగనే దూరంగా వుంచాలి. స్నేహితులతో విరోధం కూడదు. విరోధిని సేవించువానితో కలిసి మెలగరాదు.

మూర్ఖశిష్యోపదేశేన దుష్టస్త్రీభరణేన చ ।
దుష్టానాం సంప్రయోగేణ పణ్డితోఽ ప్యవసీదతి ॥

మూర్ఖపు శిష్యునికి ఉపదేశం చేయుటవలన, చెడు భార్యను భరించుట వలన, దుష్ట జనుల సాంగత్యం వలనను పండితుడు కూడా దుఃఖమును అనుభవిస్తాడు.

కాలః పచతి భూతాని కాలః సంహరతే ప్రజాః ।
కాలః సుప్తేషు జాగర్తి కాలో హి దురతిక్రమః ॥

కాలం ప్రాణులను పక్వదశకు తీసికొనివస్తుంది. కాలం జీవులను క్షయింప చేస్తుంది. జనులు నిద్రిస్తున్నాను కాలం మెలుకవగా వుండి జాగరూకతతో వుంటుంది. కాలమును (అధిగ) అతిక్రమించడం చాల కష్టం.

స బన్ధుర్యో హితే యుక్తః సపితా యస్తు పోషకః ।
తన్మిత్రం యత్ర విశ్వాసః స దేశో యత్ర జీవ్యతే ॥

మనయొక్క యోగక్షేమమునకు పాటుపడువారే బంధువులు. మనను పెంచిపోషించినవాడే తండ్రి. విశ్వాసం వుంచదగ్గవాడే స్నేహితుడు. జీవనయోగ్యమైన స్థానమే మన ఊరు.

స జీవతి గుణా యస్య ధర్మో యస్య స జీవతి ।
గుణధర్మవిహీనో యో నిష్ఫలం తస్య జీవనమ్ ॥

మంచి గుణములు, మంచి లక్షణములు గల వ్యక్తి జీవితం సక్రమంగా వుంటుంది. ఈ రెండు లక్షణములు లేని వ్యక్తి జీవితం యథార్థంగా ఫలితం (ప్రయోజనము) లేనిది.

సా భార్యా యా గృహే దక్షా సా భార్యా యా ప్రియంవదా ।
సా భార్యా యా పతిప్రాణా సా భార్యా యా పతివ్రతా ॥

నిజమైన భార్య కుటుంబ విషయములను మంచి నేర్పుతో చక్కదిద్దుకొంటూ, మృదు మధురమైన మాటలు పలుకుతూ, తన భర్తకు సేవలు చేస్తూ కాలం గడుపుతుంది. పతిపట్ల వినయవిధేయతలతో వుంటుంది.

యస్య భార్యా గుణజ్ఞా చ భర్తారమనుగామినీ ।
అల్పేఽల్పేన తు సంతుష్టా సా ప్రియా న ప్రియప్రియా ॥

మంచి గుణములను మెచ్చుకొనునదీ, భర్తను అనుసరించి విధేయతగా వుండునదీ, ప్రతి విషయము నందు అల్పసంతోషిగా వుండునదీ అయిన భార్య చాలా ప్రియమైనది.

ఆపదర్థే ధనం రక్షేద్దారాన్ రక్షేద్ధనైరపి ।
ఆత్మానం సతతం రక్షేద్దారైరపి ధనైరపి ॥

అత్యవసరమునకు ధనమును దాచుకోవాలి. ప్రోగు చేసికొనిన సంపదతో భార్యను రక్షించుకోవాలి. కూడబెట్టిన ఆస్తితో, భార్యతో తనను తాను రక్షించుకోవాలి.

త్యజేత్యేకం కులస్యార్థే గ్రామస్యార్థే కులం త్యజేత్ ।
గ్రామం జనపదస్యార్థే ఆత్మార్థే పృథివీం త్యజేత్ ॥

కుటుంబమును కాపాడుటకు తనను తాను త్యాగం చేసికోవాలి. గ్రామమును రక్షించుటకు కుటుంబమును త్యాగం చేయాలి. భూమిని కాపాడుటకు గ్రామమును త్యజించాలి. తనకోసం భూమిని త్యాగం చేయాలి.

వరం హి నరకే వాసో న తు దుశ్చరితే గృహే ।
నరకాత్ క్షీయతే పాపం కుగృహాన్న నివర్తతే ॥

చెడు ప్రవర్తన కలిగిన ఇంటియందు నివసించుట కంటె నరకమున నివసించుట మేలు. నరకమునందు పాపములు అనుభవించుట వలన తగ్గిపోతుంది. స్వగృహంలో అట్లు తొలగవు.

యస్మిన్ దేశే న సమ్మానం న ప్రీతిర్న చ బాంధవాః ।
న చ విద్యాగమః కశ్చిత్ తం దేశం పరివర్జయేత్ ॥

తనను ఎవరు గౌరవించని ప్రదేశమును, తనను ప్రేమించని చోటును విడిచిపెట్టాలి.బంధువులు లేని చోటును విడువాలి. ఎక్కువ విజ్ఞానమును సంపాదించుటకు సదుపాయములు లేని చోటును విడిచిపెట్టాలి.

జానీయా త్ప్రేక్షణే భృత్యాన్బాన్ధవా న్వ్యసనాగమే ।
మిత్రఞ్చాపది కాలే చ భార్యాఞ్చ విభవక్షయే ॥

ఇతరుల పనికి బయట పంపుటవలన పనివారి సామర్థ్యం తెలియును. ఆపదయందు బంధువుల యొక్క నిష్కపటం బయట పడుతుంది. ఆకస్మికమైన ఆపద సంభవించినపుడు స్నేహితుని యొక్క స్వచ్ఛత తెలుస్తుంది. సంపదలు తొలగినపుడు భార్యయొక్క పాతివ్రత్యం తెలుస్తుంది.

ఉద్యోగః సాహసం ధైర్యం బుద్ధిః శక్తిః పరాక్రమః ।
షడ్ విధేయస్య ఉత్సాహస్తస్య దేవోఽపి శఙ్కతే ॥

ప్రయత్నం, సాహసం, ధైర్యం, తెలివితేటలు, శక్తి, పరాక్రమం ఈ ఆరింటిని ఎవరు కలిగివుంటారో వారిని దేవతలు కూడా భక్తి పూర్వకమైన భయం, అనుమానంతో కూడిన భయంతో చూస్తారు.

ఉద్యోగేన కృతే కార్యే సిద్ధిర్యస్య న విద్యతే ।
దైవం తస్య ప్రమాణం హి కర్తవ్యం పౌరుషం సదా ॥

శక్తివంతమైన ప్రయత్నం చేసినా సరియైన ఫలితములు రాకపోతే అది దురదృష్టం వలన జరిగినదని భావించాలి. అయినప్పటికి విశేష ప్రయత్నం చేసి మానవుడు మంచి చురుకైన కార్యక్రమములలో పాల్గొనాలి.

ఈ విధంగా బృహస్పతి దేవేంద్రునకు తెలియజేసిన నీతిసారం సుమారు 10 అధ్యాయాలలో వర్ణింపబడింది. ఈ సందర్భంలో రాజనీతిశాస్త్రం కూడా విస్తారంగా ఈ పురాణంలో వర్ణింపబడింది.

ఈ విధంగా ఈ పురాణమునందు వర్ణితమైన విశేషాంశములను, ప్రత్యేకాంశాలను పరిశీలిస్తే ఈ 'గరుడ పురాణం' వైద్యశాస్త్ర గ్రంథంగా, నీతిశాస్త్ర గ్రంథంగా, ధర్మశాస్త్రగ్రంథంగా, స్తోత్రరత్నాకరంగా, సూక్తనిధిగా, ఇంటింటా ఉండదగిన పవిత్రగ్రంథమని నిర్ద్వంద్వంగా ప్రకటించవచ్చు. అంతేగాక ఈ లోకంలో ఆయురారోగ్య భోగభాగ్యాలతో, శాంతిసౌఖ్యాలతో తులతూగుతూ, సంసారబంధాలనుండి విముక్తుడై మోక్షాన్ని పొందాలని కోరుకునే ప్రతివ్యక్తి ఈ 'గరుడపురాణాన్ని' ప్రతినిత్యం పఠించవలసినదే, పరిశీలించవలసినదే. ఇందులో సందేహంలేదు.

ఓం శ్రీనివాస పరబ్రహ్మణే నమః

శ్రీవేదవ్యాస విరచితం

గరుడ మహాపురాణమ్ – గరుడ మహాపురాణం

పూర్వఖండః – పూర్వఖండం

ప్రథమాంశాఖ్యే ఆచారకాండః – మొదటి అంశం అనబడే ఆచారకాండ

ప్రథమోఽధ్యాయః – మొదటి అధ్యాయం

పురాణప్రవృత్తి హేతునిరూపణమ్ – పురాణప్రవృత్తి హేతునిరూపణం

అజమజరమనంతం జ్ఞానరూపం మహాంతం శివమమలమనాదిం భూతదేహాదిహీనమ్ ।
సకలకరణహీనం సర్వభూతస్థితం తం హరిమమలమమాయం సర్వగం వంద ఏకమ్ ॥1॥

జన్మరహితుడు, నిత్యుడు, అపారజ్ఞానస్వరూపుడు, మంగళకరుడు, నిర్మలుడు, ఆదిమధ్యాంతరహితుడు, ప్రాకృతశరీరం లేనివాడు, జీవులు తనను పొందుటకు తానే కారణమైనవాడు, సమస్తప్రాణులందు అంతర్యామియైన వాడు, నిర్మలమై నిష్కపటమై సర్వవ్యాపకుడు అయిన హరినే ధ్యానిస్తాను.

నమస్యామి హరిం రుద్రం బ్రహ్మాణం చ గణాధిపమ్ ।
దేవీం సరస్వతీం చైవ మనోవాక్కర్మభిః సదా ॥2॥

మనోవాక్కాయకర్మలతో బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులను, గణపతిని, సరస్వతీదేవిని ఎల్లప్పుడూ ఆరాధిస్తాను.

సూతం పౌరాణికం శాంతం సర్వశాస్త్రవిశారదమ్ ।
విష్ణుభక్తం మహాత్మానం నైమిశారణ్యమాగతమ్ ॥3॥

తీర్థయాత్రాప్రసంగేన ఉపవిష్టం శుభాసనే ।
ధ్యాయంతం విష్ణుమనఘం తమభ్యర్చ్యాస్తువన్ కవిమ్ ॥4॥

పౌరాణికుడు, శాంతస్వరూపుడు, సర్వశాస్త్రపారంగతుడు, విష్ణుభక్తుడు, మహాత్ముడు అయిన సూతుడు నైమిశారణ్యానికి తీర్థయాత్రల సందర్భంగా విచ్చేయగా సుఖాసనంపై కూర్చుని, పుణ్యప్రదమైన విష్ణుధ్యానంపై నున్న సర్వజ్ఞుడైన సూతుని స్తోత్రములతో మునులు పూజించారు.

శౌనకాద్యా మహాభాగా నైమిషీయాస్తపోధనాః ।
మునయో రవిసంకాశాః శాంతా యజ్ఞపరాయణాః ॥5॥

నైమిషారణ్యతపస్సంపన్నులు, సూర్యసదృశులు, శాంతమూర్తులు యజ్ఞములందాసక్తి కలిగిన మునులు సూతుని ఇలా స్తుతించారు.

ఋషయ ఊచుః – ఋషులు పలికారు.

సూత! జానాసి సర్వం త్వం పృచ్ఛామస్త్వామతో వయమ్ ।
దేవతానాం హి కో దేవ ఈశ్వరః పూజ్య ఏవ కః ॥6॥

సూతుడా! నీవు సర్వజ్ఞుడవు, అందుచేత నిన్ను అడుగుతున్నాం. దేవతలలో ప్రభువు ఎవరు? ఎవరు పూజ్యుడు?

కో ధ్యేయః కో జగత్స్రష్టా జగత్పాతి చ హన్తి కః ।
కస్మాత్ ప్రవర్తతే ధర్మో దుష్టహంతా చ కః స్మృతః ॥7॥

ఎవడు ధ్యానించదగినవాడు? ఎవరు సృష్టికారకులు, రక్షకులు? లయకారకుడెవరు? ధర్మం ఏ విధంగా ప్రవర్తిస్తుంది? ఎవరిని దోషయుక్తుడుగా భావిస్తారు?

తస్య దేవస్య కిం రూపం జగత్సర్గః కథం మతః ।
కైర్వ్రతైః స తు తుష్టః స్యాత్ కేన యోగేన వాప్యతే ॥8॥

ఆ దేవేశుని రూపమేమి? సృష్టి క్రమమేమి? ఏ వ్రతంతో అతను సంతుష్టుడవుతాడు? ఏ యోగంచే ఆయనను పొందవచ్చు?

అవతారాశ్చ కే తస్య కథం వంశాదిసంభవః ।
వర్ణాశ్రమాదిధర్మాణాం కః పాతా కః ప్రవర్తకః ॥9॥

ఆ దివ్యపురుషుని అవతారాలేవి? వంశానుక్రమమెట్లు? వర్ణాశ్రమధర్మాలకు రక్షకుడు, ప్రవర్తింపజేసేవాడు ఎవడు?

ఏతత్ సర్వం తథాఽన్యచ్చ బ్రూహి సూత మహామతే ।
నారాయణకథాః సర్వాః కథయాస్మాకముత్తమాః ॥10॥

సర్వజ్ఞుడవైన ఓ సూతమహామునీ! ఈ విషయాలూ, ఇంకా ఉత్తమమైన ఇతర విషయాలూ, నారాయణ కథలన్నింటిని తెలుపు.

సూత ఉవాచ – సూతుడు చెప్పాడు.

పురాణం గారుడం వక్ష్యే సారం విష్ణుకథాశ్రయమ్ ।
గరుడోక్తం కశ్యపాయ పురా వ్యాసాచ్ఛ్రుతం మయా ॥11॥

విష్ణుకథాసారంగా ప్రసిద్ధిగాంచిన గరుడపురాణసారాన్ని, గరుడునిచే కశ్యపునకు తెలుపబడి, వ్యాసుల వారి ద్వారా నేను విన్నదానిని మీకు చెప్తాను.

ఏకో నారాయణో దేవో దేవానామీశ్వరేశ్వరః ।
పరమాత్మా పరం బ్రహ్మ జన్మాద్యస్య యతో భవేత్ ॥12॥

దేవతల ప్రభువులకు ప్రభువైనవాడు నారాయణుడు ఒక్కడే. ఆయనే పరమాత్ముడు. పరంధాముడు. సృష్టి జన్మాదులకు కారణభూతుడు.

జగతో రక్షణార్థాయ వాసుదేవోఽజరోఽమరః ।
స కుమారాదిరూపేణ అవతారాన్ కరోత్యజః ॥13॥

జగత్తును రక్షించుటకు నిత్యుడూ, దేవాంశసంభూతుడూ అయిన వాసుదేవుడు కుమారాది రూపాలతో అవతారాలను పొందాడు.

హరిః స ప్రథమం దేవః కౌమారం సర్గమాస్థితః ।
చచార దుశ్చరం బ్రహ్మన్ బ్రహ్మచర్యమఖండితమ్ ॥14॥

ఓ బ్రహ్మన్! ఆ హరియే ప్రథమదైవం. కౌమారస్థితిలో అతను కఠినమైన, సాటిలేని బ్రహ్మచర్యవ్రతాన్ని ఆచరించాడు.

ద్వితీయం తు భవాయాస్య రసాతలగతాం మహీమ్ ।
ఉద్ధరిష్యన్నుపాదత్తే యజ్ఞేశః సౌకరం వపుః ॥15॥

రసాతలానికి తీసికొనిపోబడిన ఈ భూలోకాన్ని ఉద్ధరించుటకై యజ్ఞేశుడయిన స్వామి వరాహరూపాన్ని ధరించి, రెండవ అవతారాన్ని దాల్చాడు.

తృతీయం ఋషిసర్గం తు దేవర్షిత్వముపేత్య సః ।
తంత్రం సాత్వతమాచష్టే నైష్కర్మ్యం కర్మణాం యతః ॥16॥

ఆయనయే మూడవసారి ఋషుల సంసర్గంతో దేవఋషిత్వం పొంది, నైష్కర్మ్యసిద్ధికొరకు, తంత్రము నందలి సత్వం కొరకు విష్ణువుగా యదువంశాన జన్మించాడు.

నరనారాయణో భూత్వా తుర్యే తేపే తపో హరిః ।
ధర్మసంరక్షణార్థాయ పూజితః స సురాసురైః ॥17॥

నాల్గవసారి నరనారాయణులుగా అవతరించి, తపస్సు నాచరించిన ఆ హరి ధర్మసంరక్షణకై సురాసురులచే పూజింపబడినాడు.

పంచమః కపిలో నామ సిద్ధేశః కాలవిప్లుతమ్ ।
ప్రోవాచ సూరయే సాంఖ్యం తత్త్వగ్రామవినిర్ణయమ్ ॥18॥

అయిదవసారి కపిలుడు అను పేరుతో సిద్ధేశుడుగా, కాలానికి విరుద్ధమయిన తత్త్వజ్ఞానం నిర్ణయించే పండితులకు సాంఖ్యం బోధించాడు.

షష్ఠమత్రేరపత్యత్వం దత్తః ప్రాప్తోఽనసూయయా ।
ఆన్వీక్షికీమలర్కాయ ప్రహ్లాదాదిభ్య ఊచివాన్ ॥19॥

ఆరవ పర్యాయం అత్రిమహర్షికి అనసూయాదేవి యందు దత్తాత్రేయుడుగా జన్మించి అలర్కుడు, ప్రహ్లాదుడు మొదలగువారికి ఆన్వీక్షికీ విద్యను తెలియచేశాడు.

తతః సప్తమ ఆకూత్యాం రుచేర్యజ్ఞో౽భ్యజాయత ।
సత్యామాత్యైః సురగణైర్యష్ట్వా స్వాయంభువాంతరే ॥20॥

సప్తమ పర్యాయం రుచికి ఆకూతి యందు యజ్ఞపురుషుడుగా ఉదయించాడు. అమాత్యులతోనూ, దేవగణాలతోనూ స్వాయంభువమన్వంతరాన యజ్ఞమొనరించాడు.

అష్టమే మేరుదేవ్యాం తు నాభేర్జాత ఉరుక్రమః ।
దర్శయన్వర్త్మ నారీణాం సర్వాశ్రమనమస్కృతమ్ ॥21॥

ఎనిమిదవసారి సర్వాశ్రమములందు నమస్కరింపదగిన మార్గాన్ని స్త్రీలకు దర్శింపచేయుటకై పరమేశ్వరునకు పార్వతియందు ఉరుక్రముడుగా (వామనుడుగా) అవతరించాడు.

ఋషిభిర్యాచితో భేజే నవమం పార్థివం వపుః ।
దుగ్ధైర్మహౌషధైర్విప్రా స్తేన సంజీవితాః ప్రజాః ॥22॥

తొమ్మిదవసారి ఋషులచే యాచింపబడినవాడై మానవశరీరమును దాల్చగా, అతనిచేత ప్రజలు, బ్రాహ్మణులు పాలచే, మహౌషధములచే ఉద్ధరింపబడ్డారు.

రూపం స జగృహే మాత్స్యం చాక్షుషాంతరసంప్లవే ।
నావ్యారోప్య మహీమయ్యామపాద్వైవస్వతం మనుమ్ ॥23॥

చాక్షుషమన్వంతరమున భూమి నీటియందు మునిగిన సమయమున మత్స్యావతారం దాల్చి వైవస్వతమనువును నావయందు కాపాడాడు.

సురాసురాణాముదధిం మథ్నతాం మన్దరాచలమ్ ।
దధ్రే కమఠరూపేణ పృష్ఠ ఏకాదశే విభుః ॥24॥

పదనొకండవ అవతారమున కూర్మావతారమును దాల్చి, తన వీపున మందరపర్వతమునుంచుకొని, దేవ దానవులు పాలసముద్రమును చిలుకుటకు సహాయపడినాడు.

ధాన్వంతరం ద్వాదశమం త్రయోదశమమేవ చ ।
ఆప్యాయయత్ సురానన్యాన్మోహిన్యా మోహయన్ స్త్రియా ॥25॥

పన్నెండవ అవతారం ధన్వంతరిగానూ, పదమూడవ అవతారంలో మోహినిగానూ అవతరించి, మోహింపజేస్తూ దేవతలను సంతోషపెట్టాడు.

చతుర్దశం నారసింహం చైత్య దైత్యేంద్రమూర్జితమ్ ।
దదార కరజైరుగ్రైరేరకాం కటకృద్యథా ॥26॥

తన పదునాలుగవ అవతారమున నరసింహరూపమును దాల్చి, రాక్షసప్రభువును తనయొక్క వాడి పంజాగోళ్ళతో చీల్చి చంపాడు.

పంచదశం వామనకో భూత్వాఽ_గాదధ్వరం బలేః ।
పాదత్రయం యాచమానః ప్రత్యాదిత్సు స్త్రివిష్టపమ్ ॥27॥

పదిహేనవ అవతారంగా వామనుడై బలిచక్రవర్తి నిర్వహిస్తున్న యజ్ఞమునకు వెళ్ళి, మూడడుగుల దానాన్ని అడిగి పొందాడు.

అవతారే షోడశమే పశ్యన్ బ్రహ్మద్రుహో నృపాన్ ।
త్రిఃసప్తకృత్వః కుపితో నిఃక్షత్రామకరోన్మహీమ్ ॥28॥

పదహారవ అవతారంలో బ్రహ్మద్రోహులైన రాజులపై ఇరువది ఒక్క పర్యాయాలు దండెత్తి, భూమిపై రాజులు లేకుండా చేశాడు. (పరశురాముడు)

తతః సప్తదశే జాతః సత్యవత్యాం పరాశరాత్ ।
చక్రే వేదతరోః శాఖాం దృష్ట్వా పుంసోఽ_ల్పమేధసః॥29॥

పదిహేడవ అవతారమందు సత్యవతి యందు, పరాశరునందు వేదవ్యాసునిగా ఉద్భవించి, అల్పజ్ఞానులను ఉద్ధరించుటకై వేదవిభజన చేశాడు.

నరదేవత్వమాపన్నః సురకార్యచికీర్షయా ।
సముద్రనిగ్రహాదీని చక్రే కార్యాణ్యతః పరమ్ ॥30॥

దేవతల కార్యార్థమై నరుడుగా అవతరించిన శ్రీరామచంద్రప్రభువు సేతుబంధనం వంటి ఇతర ముఖ్యకార్యాలను నిర్వర్తించాడు.

ఏకోనవింశే వింశతిమే వృష్ణిషు ప్రాప్య జన్మనీ ।
రామకృష్ణావితి భువో భగవానహరద్భరమ్ ॥31॥

పందొమ్మిది, ఇరువదవ అవతారాలందు వృష్ణివంశంలో భగవంతుడు భూభారాన్ని తగ్గించుటకై బలరామకృష్ణులుగా ఉద్భవించాడు.

తతః కలేస్తు సంధ్యాంతే సమ్మోహాయ సురద్విషామ్ ।
బుద్ధో నామ్నా జినసుతః కీకటేషు భవిష్యతి ॥32॥

కలియుగ సంధికాలాన దేవతలయొక్క శత్రువులను నిర్మూలించుటకు బుద్ధుడిగా అవతరిస్తాడు.

అథ సోఽ_ష్టమసంధ్యాయాం నష్టప్రాయేషు రాజసు ।
భవితా విష్ణుయశసో నామ్నా కల్కి జగత్పతిః ॥33॥

పద్దెనిమిదవ సంధికాలంలో రాజులందరూ నశించే సమయంలో జగత్ప్రభువు అయిన ఆ విష్ణుమూర్తి విష్ణుయశుడను పేరున కల్కి భగవానునిగా అవతరిస్తాడు.

అవతారా హ్యసంఖ్యేయా హరేః సత్త్వనిధేర్ద్విజాః ।
మనువేదవిదో హ్యాద్యాః సర్వే విష్ణుకలాః స్మృతాః ॥34॥

శ్రీహరి అవతారాలు అసంఖ్యాకాలు. సత్త్వగుణాల గని, బ్రాహ్మణోత్తములు, ప్రథమ వేదవేద్యులు, మనువులు అందరు విష్ణువు యొక్క అంశసంభూతులే.

తస్మాత్సర్గాదయో జాతాః సంపూజ్యాశ్చ వ్రతాదినా ।
అష్టౌ శ్లోకసహస్రాణి తథాచాష్టౌ శతాని చ ।
పురాణం గారుడం వ్యాసః పురాఽసౌ మేఽబ్రవీదిదమ్ ॥35॥

సృష్టిక్రమం వారినుండి జరిగినది. వారు యజ్ఞయాగాదులను, వ్రతాదులను నిర్వర్తించారు. వ్యాసభగవానుడు నాకు ప్రథమంగా ఎనిమిదివేల ఎనిమిదివందల శ్లోకాలతో కూడిన ఈ గరుడపురాణం విశదీకరించాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే ఏతత్ పురాణప్రవృత్తి హేతునిరూపణం నామ ప్రథమోఽధ్యాయః ॥1॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ఈ పురాణప్రవృత్తి హేతునిరూపణం అనే పేరుగల మొదటి అధ్యాయం సమాప్తం.



ద్వితీయోఽధ్యాయః – రెండవ అధ్యాయం

పురాణోత్పత్తినిరూపణమ్ – పురాణోత్పత్తినిరూపణం

ఋషయ ఊచుః – ఋషులు అడిగారు.

కథం వ్యాసేన కథితం పురాణం గారుడం తవ ।
ఏతత్సర్వం సమాఖ్యాహి పరం విష్ణుకథాశ్రయమ్ ॥1॥

వ్యాసభగవానుడు నీకు ఉత్కృష్టమైన విష్ణుకథలకు ఆశ్రయమయిన గరుడపురాణాన్ని ఎందులకు తెలిపారు? ఈ విషయం సంపూర్ణంగా మాకు విశదపరచు.

సూత ఉవాచ – సూతుడు చెప్పాడు.

అహం హి మునిభిస్సార్ధం గతో బదరికాశ్రమమ్ ।
తత్ర దృష్టో మయా వ్యాసో ధ్యాయమానః పరేశ్వరమ్ ॥2॥

తం ప్రణమ్యోపవిష్టోఽహం పృష్టవాన్ హి మునీశ్వరమ్ ।

మునులతో కూడి నేను బదరికాశ్రమానికి వెళ్ళాను. అచ్చట వేదవ్యాసులవారు పరమేష్ఠి గురించి ధ్యానించుచుండగా, నేను ఆయనకు ప్రణమిల్లి, ఆ నా ఆసనంపై కూర్చుని యిలా పలికాను.

సూత ఊవాచ – సూతుడు చెప్పాడు.

వ్యాస బ్రూహి హరే రూపం జగత్సర్గాదికం తతః ॥3॥

మన్యే ధ్యాయసి తం యస్మాత్తస్మాజ్జానాసి తం విభుమ్ ।
ఏవం పృష్టో యథా ప్రాహ తథా విప్రా నిబోధత ॥4॥

ఓ వ్యాసభగవానుడా! జగత్తుకు హేతువయిన హరియొక్క రూపాన్ని ఆవిష్కరించు. స్వామిని ధ్యానం చేసే మీకు ఆయన గురించి బాగుగా తెలుసుననుకొంటున్నాను. ఓ విప్రులారా! ఇలా అడుగగా వ్యాసుడు చెప్పినదాన్నే మీకు చెప్తున్నాను. వినండి.

వ్యాస ఉవాచ – వ్యాసుడు చెప్పాడు.

శృణు సూత! ప్రవక్ష్యామి పురాణం గారుడం తవ ।
సహ నారదదక్షాద్యైర్బ్రహ్మా మాముక్తవాన్యథా ॥5॥

సూతా! విను! బ్రహ్మ నాకు తెలిపిన గరుడపురాణాన్ని విశదీకరిస్తాను. నారదుడు, దక్షుడు మరియు ఇతరుల సమక్షంలో బ్రహ్మ నాకు ఇలా తెలిపాడు.

సూత ఉవాచ – సూతుడు చెప్పాడు.

దక్షనారదముఖ్యైస్తు యుక్తం త్వాం కథముక్తవాన్ ।
బ్రహ్మా శ్రీగారుడం పుణ్యం పురాణం సారవాచకమ్ ॥6॥

దక్షనారదముఖ్యులతో వున్న మీకు బ్రహ్మ ఈ పవిత్రమైన గరుడపురాణసారాన్ని ఎట్లు తెలిపాడు.

వ్యాస ఉవాచ – వ్యాసుడు చెప్పాడు.

అహం హి నారదో దక్షో భృగ్వాద్యాః ప్రణిపత్య తమ్ ।
సారం బ్రూహీతి పప్రచ్ఛుః బ్రహ్మాణం బ్రహ్మలోకగమ్ ॥7॥

బ్రహ్మలోకవాసియగు బ్రహ్మకు నేను, నారదుడు, దక్షుడు, భృగువు మొదలగువారు ప్రణమిల్లి, ఈ పవిత్ర గ్రంథంయొక్క సారాన్ని వివరించమని వేడుకున్నాం.

బ్రహ్మోవాచ – బ్రహ్మ పలికాడు.

పురాణం గారుడం సారం పురా రుద్రం చ మాం యథా ।
సురైః సహాబ్రవీద్విష్ణుస్తథాఽహం వ్యాస వచ్మి తే ॥8॥

ఓ వ్యాసుడా! విష్ణువు నాకు, రుద్రునకు ఇతర దేవతల సమక్షంలో తెలిపిన గరుడపురాణసారాంశాన్ని నీకు చెప్తాను.

వ్యాస ఉవాచ – వ్యాసుడు పలికాడు.

కథం రుద్రం సురైః సార్ధమబ్రవీద్వా హరిః పురా ।
పురాణం గారుడం సారం బ్రూహి బ్రహ్మన్ మహార్థకమ్ ॥9॥

ఓ బ్రహ్మ! హరి పూర్వం దేవతల సమక్షంలో, గంభీరార్థంతో రుద్రునకు విశదీకరిస్తూ తెలిపిన గరుడపురాణసారాన్ని నాకు తెలుపుము.

బ్రహ్మోవాచ – బ్రహ్మ పలికాడు.

అహం గతోఽద్రిం కైలాసమింద్రాద్యైః దైవతైః సహ ।
తత్ర దృష్టో మయా రుద్రో ధ్యాయమానః పరం పదమ్ ॥10॥

ఇంద్రాది దేవతలలో కూడి నేను కైలాసపర్వతాని కేగాను. అచ్చట రుద్రుడు పరమపదం గురించి తపస్సు చేస్తున్నట్లు నేను గమనించాను.

పృష్టో నమస్కృతః కిం త్వం దేవం ధ్యాయసి శంకర ।
త్వత్తో నాన్యం పరం దేవం జానామి బ్రూహి మాం తతః ॥
సారాత్ సారతరం తత్త్వం శ్రోతుకామః సురైః సహ ॥11॥

శంకరునికి ప్రణమిల్లి, ఆయనను 'ఓ శంకరా! నీవు ఏ దేవుని గూర్చి ధ్యానం చేస్తున్నావు? నీ కంటే భిన్నమైన ఇతరమైన దైవాన్ని నే నెరుగును. కావున నీవు ఎవరిని ధ్యానిస్తున్నావో తెలుపు. సారవంతమైన ఈ తత్త్వం నాతో బాటు దేవతలందరు వినగోరుతున్నారు.

రుద్ర ఉవాచ – రుద్రుడు చెప్పాడు.

అహం ధ్యాయామి తం విష్ణుం పరమాత్మానమీశ్వరమ్ ।
సర్వదం సర్వగం సర్వం సర్వప్రాణిహృది స్థితమ్ ॥12॥

పరమాత్ముడు, పరంధాముడు, అన్నీ ఇచ్చేవాడు, జీవులన్నిటియందు అంతర్యామిగా వుండేవాడు అగు ఆ విష్ణువును ధ్యానిస్తున్నాను.

భస్మోద్ధూలితదేహస్తు జటామండలమండితః ।
విష్ణోరారాధనార్థం మే వ్రతచర్యా పితామహ ॥ 13 ॥

తమేవ గత్వా పృచ్ఛామః సారం యం చింతయామ్యహమ్ ॥14॥

ఓ పితామహా! విష్ణువు ఆరాధన కొరకే నేను భస్మోద్ధూలిత దేహంతో జటామండలధారినై వ్రతమారంభించినాను. మనమందరం వెళ్ళి నేనెవరిని ధ్యానిస్తున్నానో ఆయననే అడుగుట మంచిది.

విష్ణుం జిష్ణుం పద్మనాభం హరిం దేహవివర్జితమ్ ।
శుచిం శుచిపదం హంసం తత్పదం పరమేశ్వరమ్ ॥15॥

యుక్త్వా సర్వాత్మనాత్మానం తం దేవం చింతయామ్యహమ్ ।
యస్మిన్విశ్వాని భూతాని తిష్ఠన్తి చ విశన్తి చ ॥16॥

దేహవివర్జితుడైన హరియే, విష్ణువు, జిష్ణువు, పద్మనాభుడు. పవిత్రుడు, పవిత్రతముడు మరియు ప్రత్యేకాత్మ. సమస్త ప్రాణులయందుండువాడు. అట్టి దేవుని నేను ధ్యానిస్తున్నాను. అన్ని భూతములు అతనియందే ఉంటాయి మరియు లీనమవుతాయి.

గుణభూతాని భూతేశే సూత్రే మణిగణా ఇవ ।
సహస్రాక్షం సహస్రాంఘ్రిం సహస్రోరుం వరాననమ్ ॥17॥

భూతేశుడైన అతని యందు సమస్తగుణాలు, ప్రకృతులు ముత్యములన్నీ, దారంతో హారంగా ఏర్పడినట్లు ఇమిడివున్నాయి. అతడు సహస్రచక్షువులతోను, సహస్ర శిరస్సులతోను, సహస్ర బాహువులతోను, అందమైన ముఖంతోను ప్రకాశిస్తున్నాడు.

అణీయసామణీయాంసం స్థవిష్ఠం చ స్థవీయసామ్ ।
గరీయసాం గరిష్ఠం చ శ్రేష్ఠం చ శ్రేయసామపి ॥18॥

ఆ పరమాత్మ అణువు కంటె చిన్నగాను, గొప్పవాని కంటే గొప్పవాని గాను, అధికమైన వానికంటె అధికుడు గాను, మంచివారిలో మంచివాడుగాను వున్నాడు.

యం వాక్యేష్వనువాక్యేషు నిషత్సూపనిషత్సు చ ।
గృణంతి సత్యకర్మాణం సత్యం సత్యేషు సామసు ॥19॥

పదాల ద్వారా, వాక్యాల ద్వారా, అల్పవాక్యాల ద్వారా, ఉపనిషత్తుల ద్వారా, సామగానాల ద్వారా సత్యమనీ, సత్యకర్మలకు నాందియని భావింపబడేవానిని గురించి తెలుపుతాను.

పురాణపురుషః ప్రోక్తో బ్రహ్మ ప్రోక్తో ద్విజాతిషు ।
క్షయే సంకర్షణః ప్రోక్తస్తముపాస్యముపాస్మహే ॥20॥

ఆయనను అతనిని మనం ఉపాసింతము గాక! ఆయనను ద్విజులందు పురాణపురుషుడంటారు. బ్రహ్మయని అంటారు. ప్రళయకాలంలో సంకర్షణుడు అని అంటారు.

యస్మిన్ లోకాః స్ఫురన్తీమే జలేషు శకునో యథా ।
ఋతమేకాక్షరం బ్రహ్మ యత్తత్సదసతః పరమ్ ॥21॥

'శకున' మనబడు చేప నీటిలో ప్రకాశించినట్లు సమస్తలోకాలు ఎవని యందు ప్రకాశిస్తాయో ఆయనే ఓం అను ఏకాక్షరం, అతనే బ్రహ్మపదార్థం, అతనే సద్రూపము. అసత్తుకంటె భిన్నమైనవాడు, అతనే క్షరుడు, అతనే అక్షరుడు, అతడే దివ్య ప్రభువు.

అర్చయంతి చ యం దేవా యక్షరాక్షసపన్నగాః ।
యస్యాగ్నిరాస్యం ద్యౌర్మూర్ధా ఖం నాభిశ్చరణౌ క్షితిః ॥22॥

చంద్రాదిత్యౌ చ నయనే తం దేవం చింతయామ్యహమ్ ।
యస్య త్రిలోకీ జఠరే యస్య కాష్ఠాశ్చ బాహవః ॥23॥

దేవతలు, యక్షులు, రాక్షసులు, నాగులు ఆయనను అర్చిస్తారు. ఆయన నోరు అగ్ని, శిరస్సు స్వర్గం, నాభి ఆకాశం, పాదాలు భూమి, సూర్యచంద్రులు కళ్ళు. ఆయన ఉదరంలో లోకాలు దాగియున్నాయి. అటువంటి శ్రీహరిని ధ్యానిస్తున్నాను.

యస్యోచ్ఛ్వాసశ్చ పవనః తం దేవం చింతయామ్యహమ్ ।
యస్య కేశేషు జీమూతా నద్యః సర్వాంగసంధిషు ॥24॥

కుక్షౌ సముద్రాశ్చత్వారస్తం దేవం చింతయామ్యహమ్ ।

ఎవరి ఉచ్ఛ్వాసనిశ్వాసలు వాయువో, ఎవరి వెంట్రుకలే మేఘాలో, ఎవరి శరీరసంధులే నదులో, ఎవరికడుపున నాలుగు సముద్రాలు అణిగియున్నాయో, అట్టి శ్రీహరిని ధ్యానిస్తున్నాను.

పరః కాలాత్పరో యజ్ఞాత్పరః సదసతశ్చ యః ॥25॥

అనాదిరాదిర్విశ్వస్య తం దేవం చింతయామ్యహమ్ ।

కాలాతీతుడును, యుగాతీతుడును, క్షరాక్షరులకు అతీతుడును, విశ్వానికి ఆది, అంతం తానే అయిన ఆ శ్రీహరిని ధ్యానిస్తున్నాను.

మనసశ్చంద్రమా యస్య చక్షుషోశ్చ దివాకరః ।
ముఖాదగ్నిశ్చ సంజజ్ఞే తం దేవం చింతయామ్యహమ్ ॥26॥

ఎవరి మనస్సు నుండి చంద్రుడు, కనుల నుండి సూర్యుడు, ముఖం నుండి అగ్ని జనిస్తున్నాయో అట్టి దేవదేవుని స్మరిస్తున్నాను.

పద్భ్యాం యస్య క్షితిర్జాతా శ్రోత్రాభ్యాం చ తథా దిశః ।
మూర్ధభాగాద్దివం యస్య తం దేవం చింతయామ్యహమ్ ॥27॥

ఎవరి పాదాల నుండి ఈ భూమి అవతరించినదో, ఎవరి చెవులనుండి దిక్కులుద్భవించాయో, ఎవరి శిరస్సు నుండి దేవలోకాలు వెలిశాయో అట్టి దేవదేవుని ధ్యానిస్తున్నాను.

సర్గశ్చ ప్రతిసర్గశ్చ వంశో మన్వంతరాణి చ ।
వంశానుచరితం యస్మాత్తం దేవం చింతయామ్యహమ్ ॥28॥

అనేక సృష్టులు, అనేక వంశాలు, మన్వంతరాలు, వంశచరిత్రలు, కుటుంబాలు ఎవరివలన జనించాయో అట్టి దేవదేవుని స్మరిస్తున్నాను.

యం ధ్యాయామ్యహమేతస్మాద్ వ్రజామః సారమీక్షితుమ్ ॥29॥

అట్టివానిని పొందుటకై అతనిని తెలుసుకొనుటను ధ్యానిస్తున్నాను.

బ్రహ్మోవాచ – బ్రహ్మ పలికాడు.

ఇత్యుక్తోఽహం పురా రుద్రః శ్వేతద్వీపనివాసినమ్ ।
స్తుత్వా ప్రణమ్య తం విష్ణుం శ్రోతుకామాః కిల స్థిరాః ॥30॥

ఈవిధంగా రుద్రుడు పూర్వం నాకు తెలిపాడు. శ్వేతద్వీపనివాసి అయిన విష్ణువునకు ప్రణమిల్లి, స్తోత్రం చేసి, మేమందరం ఆయన చెప్పునది వినగోరువారమై ప్రశాంతంగా కూర్చున్నాం.

బ్రహ్మోవాచ – బ్రహ్మ పలికాడు.

యథా పృచ్ఛసి మాం వ్యాసస్తథాసౌ భగవాన్ భవః ।
పప్రచ్ఛ విష్ణుం దేవాద్యైః శృణ్వతో మమ వై సహ ॥31॥

ఓ వ్యాసుడా! నేను, ఇతర దేవతలు వినుచుండగా రుద్రుడు విష్ణుమూర్తిని అడిగినదానిని నీవు నన్ను అడిగావు.

రుద్ర ఉవాచ – రుద్రుడు పలికాడు.

హరే కథయ దేవేశ! దేవదేవః క ఈశ్వరః ।
కో ధ్యేయః కశ్చ వై పూజ్యః కైర్వ్రతైస్తుష్యతే పరః ॥32॥

ఓ హరీ! దేవతల ప్రభూ! నీవు తెలుపు. ఈ సమస్త వస్తుజాతికి మూలమెవ్వరు? అధినేత ఎవ్వరు? ఎవరిని ధ్యానించాలి? ఎవరు యథార్థంగా పూజ్యుడు? ఏ వ్రతాలచే అతడు సంతసిస్తాడు?

కైర్ధర్మైః కైశ్చ నియమైః కయా వా ధర్మపూజయా।
కేనాచారేణ తుష్టః స్యాత్కిం తద్రూపం చ తస్య వై ॥33॥

ఆయన ఏ ధర్మాలచేత, ఏ ఏ నియమాలచేత, ఏ ధర్మపద్ధతులచేత, ఏ ఆచారవ్యవహారాలచేత సంతుష్టుడవుతాడు. ఏ రూపంచే ధ్యానింపబడతాడు.

కస్మాద్దేవాజ్జగజ్జాతం జగత్పాలయతే చ కః ।
కీదృశైరవతారైశ్చ కస్మిన్యాతి లయం జగత్ ॥34॥

ఎవరి నుండి ఈ సృష్టి వెలువడింది? దీని రక్షకుడెవరు? అతని అవతారాలు ఏవి? ఎవనియందు ఈ సృష్టి లీనమవుతోంది?

సర్గశ్చ ప్రతిసర్గశ్చ వంశో మన్వంతరాణి చ ।
కస్మాద్దేవాత్ప్రవర్తన్తే కస్మిన్నేతత్ప్రతిష్ఠితమ్ ॥
ఏతత్సర్వం హరే బ్రూహి యదన్యదపి కించన ॥35॥

సృష్టి, ప్రళయం వంశాలు, మన్వంతరం ఎవరినుండి ఏర్పడుతున్నాయి? ఎవరియందు లీనమవుతున్నాయి? ఓ హరీ! ఈ విషయాలతోపాటు మరేదైనా ఉంటే అవీ చెప్పు.

పరమేశ్వరమాహాత్మ్యం యుక్తయోగాదికం తథా ।
తథాఽష్టాదశవిద్యాశ్చ హరీ రుద్రం తతోఽబ్రవీత్ ॥36॥

పరమేశ్వరుని గొప్పతనాన్ని శ్రీహరి వర్ణించినాడు. యోగాదులతో కూడుకున్న అష్టాదశ విద్యలను గురించి శ్రీహరి రుద్రునకు విపులంగా ఇలా తెలిపాడు.

హరిరువాచ – హరి పలికాడు.

శృణు రుద్ర! ప్రవక్ష్యామి బ్రహ్మణా చ సురైః సహ ।
అహం హి దేవో దేవానాం సర్వలోకేశ్వరేశ్వరః ॥37॥

ఓ రుద్రా! బ్రహ్మాది దేవతలతో కూడి విను! విపులీకరిస్తాను. నేనే దేవతలకు అధినేతను. నేనే లోకాలకు ప్రభువును.

అహం ధ్యేయశ్చ పూజ్యశ్చ స్తుత్యోఽహం స్తుతిభిః సురైః ।
అహం హి పూజితో రుద్ర దదామి పరమాం గతిమ్ ॥38॥

నేను ధ్యానింపదగినవాడను. పూజ్యుడను. నేనే దేవతలచే స్తోత్రాలచే స్తుతింపదగినవాడను. అట్లు పూజింపబడినవాడనై పరమమైన స్థానం ప్రసాదిస్తాను.

నియమైశ్చ వ్రతైస్తుష్ట ఆచారేణ చ మానవైః ।
జగత్స్థితేరహం బీజం జగత్కర్తా త్వహం శివ! ॥39॥

ఓ శివా! మానవుల నియమములకు, వ్రతములకు సంతుష్టుడనై వారికి ఉన్నతస్థానములు కల్పిస్తాను. జగత్స్థితికి నేను బీజం. జగత్కారకుడను నేను (నేను మూల కారణం).

దుష్టనిగ్రహకర్తా హి ధర్మగోప్తా త్వహం హర! ।
అవతారైశ్చ మత్స్యాద్యైః పాలయామ్యఖిలం జగత్ ॥40॥

ఓ శివా! నేను దుష్టులను అణిచివేసేవాడను, ధర్మాన్ని కాపాడేవాడను, మత్స్యాది అవతారాలను దాల్చి ఈ సమస్తజగత్తును రక్షిస్తున్నాను.

అహం మంత్రాశ్చ మంత్రార్థః పూజాధ్యానపరో హ్యహమ్ ।
స్వర్గాదీనాం చ కర్తాఽహం స్వర్గాదీన్యహమేవ చ ॥41॥

నేనే మంత్రాన్ని, మంత్రార్థమును నేనే. స్వర్గములను సృజించినవాడును నేనే. స్వర్గమూ నేనే. ధ్యానం, ధ్యేయమూ నేనే అని తెలిసికో.

జ్ఞాతా శ్రోతా తథా మంతా వక్తా వక్తవ్యమేవ చ ।
సర్వః సర్వాత్మకో దేవో భుక్తిముక్తికరః పరః ॥42॥

నేనే తెలిసికొనదగినవాడను. వినదగినవాడను. మాట్లాడదగినవాడను. మాట్లాడు విషయమూ నేనే. అన్ని దేవతల స్వరూపమూ నేనే. భక్తిని, ముక్తిని ప్రసాదించునది నేనే.

ధ్యానం పూజోపహారోఽహం మండలాన్యహమేవ చ ।
ఇతిహాసాన్యహం రుద్ర సర్వవేదా హ్యహం శివ ॥43॥

నేను ధ్యానింపదగినవాడను, పూజ్యుడను, మండలాలు నేనే. ఇతిహాసాలు నేనే. ఓ రుద్రుడా! శివా! నేనే సర్వదేవతాస్వరూపుడను.

సర్వజ్ఞానాన్యహం శమ్భో! బ్రహ్మాత్మాహమహం శివ ।
అహం బ్రహ్మా సర్వలోకః సర్వదేవాత్మకో హ్యహమ్ ॥44॥

ఓ శివా! సమస్తజ్ఞానస్వరూపుడను నేనే. బ్రహ్మపదార్థం కూడా నేనే. నేనే బ్రహ్మను, సృష్టికర్తను, నేనే సర్వదేవాత్మస్వరూపుడను.

అహం సాక్షాత్సదాచారో ధర్మోఽహం వైష్ణవో హ్యహమ్ ।
వర్ణాశ్రమాస్తథా చాహం తద్ధర్మోఽహం పురాతనః ॥45॥

సదాచారాలలో కూడిన ధర్మాన్ని నేనే. వైష్ణవుడను నేనే. వర్ణాశ్రమాలు నేనే. సనాతన ధర్మం నేనే.

యమోఽహం నియమో రుద్ర! వ్రతాని వివిధాని చ ।
అహం సూర్యస్తథా చంద్రో మంగళాదీన్యహం తథా ॥ 46॥

నేను సూర్యుడను, చంద్రుడును నేనే, నేను మంగళాలకు నిలయం. యమనియమాలు నేను. ఓ రుద్రా! సమస్తవ్రతాలు నేనే.

పురా మాం గరుడః పక్షీ తపసాఽఽరాధయత్ భువి ।
తుష్ట ఊచే వరం బ్రూహి మత్తో వవ్రే వరం స చ ॥47॥

పూర్వం గరుడుడను పక్షి తపస్సుతో నన్ను భూమిపై ఆరాధించింది. సంతోషించినవాడనై వరాన్ని కోరుకొమ్మనగా అతడు వరాన్ని కోరుకొన్నాడు.

గరుడ ఉవాచ – గరుడుడు చెప్పాడు.

మమ మాతా చ వినతా నాగైర్దాసీకృతా హరే ।
యథాఽఽహం దైవతాన్జిత్వా చామృతం హ్యానయామి తత్ ॥48॥

ఓ హరీ! నాగులు నా తల్లి వినతను బానిసగా చేశారు. దేవతలను జయించి, అమృతాన్ని తెచ్చునట్లు వరమిమ్ము!

దాస్యాద్విమోక్షయిష్యామి యథాహం వాహనస్తవ ।
మహాబలో మహావీర్యః సర్వజ్ఞో నాగదారణః ॥
పురాణసంహితా కర్తా యథాఽఽహం స్యాం తథా కురు ॥49

అట్లు చేయుటవలన నా తల్లి దాస్యవిముక్తురాలు కాగలదు. నేను నీ వాహనమవుతాను. నేను మహాశక్తిమంతుడనగునట్లు, బలశాలిగను, సర్వజ్ఞుడుగను, నాగవిదారకుడుగను, పురాణసంహితకు కర్తగను అగునట్లు వరమిమ్ము! అని.

విష్ణురువాచ –విష్ణువు పలికాడు.

యథా త్వయోక్తం గరుడ తథా సర్వం భవిష్యతి ।
నాగదాస్యాన్మాతరం త్వం వినతాం మోక్షయిష్యసి ॥50॥

ఓ గరుడా! నీవు అడిగినట్లు సర్వం జరుగుతుంది. నాగుల దాస్యం నుండి నీ తల్లి వినతను విముక్తి చేయగలవు. సకల దేవతలను జయించి, అమృతాన్ని పొందగలవు.

దేవాదీన్సకలాన్జిత్వా చామృతం హ్యానయిష్యసి ।
మహాబలో వాహనస్త్వం భవిష్యసి విషార్దనః ॥51॥

సకలదేవతలను జయించి, అమృతాన్ని పొందగలవు. చాల శక్తిమంతమైన వాహనంగాను, విషసంహారకుడవుగాను కాగలవు.

పురాణం మత్ప్రసాదాచ్చ మమ మాహాత్మ్యవాచకమ్ ।
యదుక్తం మత్స్యరూపం చ తవ చావిర్భవిష్యతి ॥52॥

నా యొక్క కళ్యాణగుణాలను వర్ణిస్తూ నా మాహాత్మ్యం తెలియచేసే పురాణం నీ పేరున ఈ లోకంలో కీర్తింపబడుతుంది. నా స్వరూపం నీ విశిష్టతను తెలుపుతుంది.

గారుడం తవ నామ్నా తల్లోకే ఖ్యాతిం గమిష్యతి ।
యథా ఽహం దేవదేవానాం శ్రీః ఖ్యాతా వినతాసుత॥53॥

తథా ఖ్యాతిం పురాణేషు గారుడం గరుడైష్యతి ।

ఓ వినతాసుత! భూలోకంలో గరుడపురాణం అన్ని పురాణములకంటె అధికంగా పేరు ప్రఖ్యాతులు పొందుతుంది. నేను దేవాధిదేవుడను, లక్ష్మీసమేతుడను కనుక నీకు అన్నీ సిద్ధిస్తాయి.

పురాణ సంహితాకర్తా యథాఽహం స్యాం తథా కురు ॥54॥

పురాణసంహితకు కర్తగా నేనెట్లో నీవునూ అట్లు చేయి.

యథాహం కీర్తనీయోఽథ తథా త్వం గరుడాత్మనా ।
మాం ధ్యాత్వా పక్షిముఖ్యేదం పురాణం గద గారుడమ్ ॥55॥

స్తుత్యుడను గాన నీవు నన్ను ధ్యానించు. నీవు నా యందే ధ్యానం నిలుపుతూ ఈ గరుడపురాణం పక్షిముఖంతో వర్ణించు.

ఇత్యుక్తో గరుడో రుద్ర! కశ్యపాయాహ పృచ్ఛతే ।
కశ్యపో గారుడం శ్రుత్వా వృక్షం దగ్ధమజీవయత్ ॥56॥

ఓ రుద్రుడా! ఈ విధంగా తెలుపబడినవాడై గరుడుడు కశ్యపునికి ఈ పురాణాన్ని తెలిపాడు. గరుడపురాణం విని తగలబడిన చెట్టును కశ్యపుడు ఉజ్జీవింపచేశాడు.

స్వయం చాన్యమనా భూత్వా విద్యయాన్యాన్యజీవయత్ ।
యక్షి ఓం ఉం స్వాహా జాపీ విద్యేయం గారుడీ పరా ॥
గరుడోక్తం గారుడం హి శృణు రుద్ర! మహాత్మకమ్ ॥57॥

స్థిరబుద్ధితో విని, నీ జ్ఞానంచే ఇతరులను ఉజ్జీవింపచేయి. “ఓం, ఉం, స్వాహా” ఇదియే గరుడపురాణజ్ఞానం. ఓ రుద్రుడా! గరుడుడు ప్రవచించిన పురాణమిదియే.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే పురాణోత్పత్తినిరూపణం నామ ద్వితీయోఽధ్యాయః ॥2॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు పురాణోత్పత్తినిరూపణం అనే పేరుగల రెండవ అధ్యాయం సమాప్తం.

తృతీయోఽధ్యాయః – మూడవ అధ్యాయం

విషయనిరూపణమ్ – విషయనిరూపణం

సూత ఉవాచ – సూతుడు పలికాడు.

ఇతి రుద్రాబ్జజౌ విష్ణోః శుశ్రావ బ్రహ్మణో మునిః ।
వ్యాసో వ్యాసాదహం వక్ష్యేఽహం తే శౌనక నైమిషే ॥1॥

నైమిషారణ్యంలో విష్ణువు నుండి రుద్రునకు, రుద్రుడి నుండి బ్రహ్మకు, బ్రహ్మనుండి వ్యాసునికి, వ్యాసముని నుండి నాకు సంక్రమించిన ఈ పురాణం నీకు తెలుపుతున్నాను.

మునీనాం శృణ్వతాం మధ్యే సర్గాద్యం దేవపూజనమ్ ।
తీర్థం భువనకోశం చ మన్వంతరమిహోచ్యతే ॥2॥

తాపసులు వినుచుండగా సృష్టి, దేవతార్చనలు, పవిత్రతీర్థాలు, భువనకోశాలు, మన్వంతరాలు మొదలగునవి వర్ణింపబడుతుంటాయి.

వర్ణాశ్రమాదిధర్మాశ్చ దానరాజ్యాదిధర్మకాః ।
వ్యవహారో వ్రతం వంశా వైద్యకం సనిదానకమ్ ॥3॥

వర్ణాశ్రమధర్మాలు, దానాలకు, రాజులకు సంబంధించిన ధర్మాలు, వ్రతవ్యవహారాలు వంశాలు, వైద్యం, రోగనిర్ణయం, సృష్టిలయలను తెలుపుతాను.

అఙ్గాని ప్రలయో ధర్మకామార్థజ్ఞానముత్తమమ్ ।
సప్రపంచం నిష్ప్రపంచం కృతం విష్ణోర్నిగద్యతే ॥
పురాణే గారుడే సర్వం గరుడో భగవానథ ॥4॥

ఈ గరుడపురాణమున ప్రళయానికి సంబంధించిన విషయాలు, ఉత్తమమైన ధర్మార్థకామాల జ్ఞానం, విష్ణుమాయ తెలుపబడ్డాయి.

వాసుదేవప్రసాదేన సామర్థ్యాతిశయైర్యుతః ।
భూత్వా హరేర్వాహనఞ్చ సర్గాదీనాఞ్చ కారణమ్॥
దేవాన్విజిత్య గరుడో హ్యమృతాహరణం తథా ॥5॥

వాసుదేవుని కృపవలన గరుడునకు శక్తిసామర్థ్యాలుకలిగాయి. హరికి వాహనమై సృష్టిక్రియలకు సాధనమైనాడు. గరుడుడు దేవతలను జయించి, అమృతాన్ని సాధించాడు.

చక్రే క్షుధాహతం యస్య బ్రహ్మాండముదరే హరేః ।
యం దృష్ట్వా స్మృతమాత్రేణ నాగాదీనాఞ్చ సంక్షయమ్ ॥6॥

హరియొక్క ఉదరంలో ఉన్న బ్రహ్మాండమందలి జీవరాశికి అమృతాన్ని అందించాడు. ఎవరిని చూచినా, తలచినా నాగులకు నాశం కలుగుతుందో అట్టి గరుడుని గూర్చి విను.

కశ్యపో గారుడాత్ వృక్షం దగ్ధం చాజీవయద్యతః ।
గరుడః స హరిస్తేన ప్రోక్తం శ్రీకశ్యపాయ చ ॥7॥

గరుడుని వలన కశ్యపుడు దహించిన చెట్టును జీవింపచేశాడు. గరుడుడే శ్రీహరి. అతనిచే శ్రీకశ్యపునికి ఈ పురాణం తెలుపబడినది.

తద్ శ్రీమద్గారుడం పుణ్యం సర్వదం పఠితం తవ ।
హరిరిత్థఙ్చ రుద్రాయ శృణు శౌనక తద్యథా ॥8॥

పవిత్రమై, పుణ్యప్రదమై సర్వమును కలిగించు ఈ గరుడపురాణాన్ని హరి రుద్రునకు తెలిపినట్లు శౌనకుడు తెలిపాడు. దానిని శ్రద్ధగా విను.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే విషయనిరూపణం నామ తృతీయోఽధ్యాయః ॥3॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు విషయనిరూపణం అనే పేరుగల మూడవ అధ్యాయం సమాప్తం.



చతుర్థోఽధ్యాయః - నాల్గవ అధ్యాయం
సృష్టివర్ణనమ్ - సృష్టివర్ణనం

రుద్ర ఉవాచ - రుద్రుడు పలికాడు.

సర్గశ్చ ప్రతిసర్గశ్చ వంశో మన్వంతరాణి చ ।
వంశానుచరితం చైవ ఏతద్ బ్రూహి జనార్దన ॥1॥

ఓ జనార్దనా! ప్రధాన సృష్టియు, మరియు ఇతర సృష్టి ప్రక్రియను, వంశాలను, మన్వంతరాలను వంశచరిత్రలను మొదలగువాటిని తెలియజేయి.

హరిరువాచ – హరి పలికాడు.

శృణు రుద్ర! ప్రవక్ష్యామి సర్గాదీన్ పాపనాశనాన్ ।
సర్గస్థితిప్రలయాంతాం విష్ణోః క్రీడాం పురాతనీమ్ ॥2॥

ఓ రుద్రా! విను. విష్ణువుయొక్క పురాతనక్రీడను అనగా సృష్టి, స్థితి, లయలను, పాపాలన్నింటిని హరించే విషయాలను తెలుపుతున్నాను.

నరనారాయణో దేవో వాసుదేవో నిరంజనః ।
పరమాత్మా పరం బ్రహ్మ జగజ్జనిలయాదికృత్ ॥3॥

వాసుదేవుడే నరనారాయణుడుగా నిరంజనుడుగా, పరమాత్ముడుగా, పరబ్రహ్మగా తెలియబడుతున్నాడు. అతనే సృష్టికర్త, లయకారుడు కూడా.

తదేతత్ సర్వమేవైతద్వ్యక్తావ్యక్తస్వరూపవత్ ।
తథా పురుషరూపేణ కాలరూపేణ చ స్థితమ్ ॥4॥

వ్యక్తంగాను (కార్యరూపంగాను), అవ్యక్తంగాను(కారణరూపంగాను) ఈ ప్రపంచమంతా ఆ హరిస్వరూపమే. అతడే పురుషరూపంతో (ఆదిపురుషుడనే) కాలరూపంతో కూడా ఉన్నాడు.

వ్యక్తం విష్ణుస్తథాఽవ్యక్తం పురుషః కాల ఏవ చ ।
క్రీడతో బాలకస్యేవ చేష్టాస్తస్య నిశామయ ॥5॥

విష్ణువు వ్యక్తావ్యక్త స్వరూపుడు. అతనే పురుషుడు. కాలస్వరూపుడు. అతని ఆటలు చిన్నపిల్లవాని చేష్టలవలె ఉంటాయి.

అనాదినిధనో ధాతా త్వనంతః పురుషోత్తమః ।
తస్మాద్భవతి చావ్యక్తం తస్మాదాత్మాపి జాయతే ॥6॥

అతడు ప్రారంభం లేనివాడు. సృష్టికర్త. అనంతుడు మరియు పురుషోత్తముడు. అవ్యక్తస్వరూపం ఆయనది. అతనియందే పరమాత్మ జనిస్తోంది.

తస్మాద్ బుద్ధిర్మనస్తస్మాత్తతః ఖం పవనస్తతః ।
తస్మాత్తేజస్తతస్త్వాపస్తతో భూమిస్తతోఽసృజత్ ॥7॥

ఆయననుండి బుద్ధి జనించుచున్నది. బుద్ధి నుండి మనస్సు, మనస్సు నుండి తత్త్వములు, వాటినుండి ఆకాశం, ఆకాశం నుండి వాయువు, వాయువు నుండి నీరు, నీటి నుండి భూమి జనిస్తున్నాయి.

అండో హిరణ్మయో రుద్ర తస్యాన్తః స్వయమేవ హి ।
శరీరగ్రహణం పూర్వం సృష్ట్యర్థం కురుతే ప్రభుః ॥8॥

ఓ రుద్రా! ఆయన బంగారు గ్రుడ్డు. అంతం ఆయన ఇష్టం. ఆ ప్రభువు సృష్టిక్రియ జరుపునపుడు తదనుగుణంగా శరీరాన్ని దాల్చుతున్నాడు.

బ్రహ్మా చతుర్ముఖో భూత్వా రజోమాత్రాధికః సదా ।
శరీరగ్రహణం కృత్వాఽసృజదేతచ్చరాచరమ్ ॥9॥

నాలుగు ముఖాలతో బ్రహ్మగా శరీరాన్ని దాల్చి, రజోగుణప్రధానుడై, సమస్త లోకాలను, చరాచర ప్రపంచాన్ని సృష్టించాడు.

అండస్యాంతర్జగత్ సర్వం సదేవాసురమానుషమ్ ।
స్రష్టా సృజతి చాత్మానం విష్ణుః పాల్యఞ్చ పాతి చ ॥10॥

ఉపసంహరతే చాన్తే సంహర్తా చ స్వయం హరిః ॥

దేవతలు, రాక్షసులు, మానవులు ఈ బ్రహ్మాండమందు దాగివుంటారు. విష్ణువు సృష్టికర్తగా సృష్టిస్తాడు. రక్షకుడుగా రక్షిస్తాడు. నాశనం చేసేవాడుగా నశింపజేస్తాడు.

బ్రహ్మా భూత్వాసృజద్విష్ణుర్జగత్ పాతి హరిః స్వయమ్ ।
రుద్రరూపీ చ కల్పాన్తే జగత్ సంహరతేఽఖిలమ్ ॥11॥

బ్రహ్మయొక్క శరీరాన్ని దాల్చి, హరి సృష్టిప్రక్రియ జరుపుతున్నాడు. విష్ణువుగా లోకరక్షకుడగుచున్నాడు. రుద్రరూపంతో కల్పాంతంలో అఖిల జగత్తును నశింపచేస్తున్నాడు.

బ్రహ్మా తు సృష్టికాలేఽస్మిన్ జలమధ్యగతాం మహీమ్ ।
దంష్ట్రయోద్ధరతి జ్ఞాత్వా వారాహీమాస్థితస్తనుమ్ ॥12॥

బ్రహ్మ సృష్టిక్రియయందు నిమగ్నుడుకాగా, హరి వరాహావతారం దాల్చి తనయొక్క ముట్టెలతో నీట మునిగియున్న భూమిని ఉద్ధరించాడు.

దేవాదిసర్గాద్వక్ష్యేఽహం సంక్షేపాచ్ఛృణు శంకర ।
ప్రథమో మహతః సర్గో విరూపో బ్రహ్మణస్తు సః ॥13॥

ఓ శంకరా! విను. దేవతల ప్రథమసృష్టిని గురించి సంక్షిప్తంగ తెలుపుతున్నాను. ప్రథమ సృష్టి మహత్తు, కేవలం బ్రహ్మయొక్క వేరురూపం.

తన్మాత్రాణాం ద్వితీయస్తు భూతసర్గో హి స స్మృతః ।
వైకారికస్తృతీయస్తు సర్గశ్చేంద్రియకః స్మృతః ॥14॥

తన్మాత్రలు రెండవ సృష్టి. ఇదియే పదార్థసృష్టి. సూక్ష్మాతిసూక్ష్మమైన అణువుల సృష్టి, మూడవ దానిని వైకారిక సృష్టి అంటారు. దీనిని ఇంద్రియాలను, అవయవాలను సృజించుట అంటారు.

ఇత్యేష ప్రాకృతః సర్గః సమ్భూతో బుద్ధిపూర్వకః ।
ముఖ్యసర్గశ్చతుర్థస్తు ముఖ్యా వై స్థావరాః స్మృతాః ॥15॥

నాల్గవది ముఖ్యమైన సృష్టి. స్థావరాలన్నీ ప్రధానసృష్టిగా తెలియబడుతున్నాయి.

తిర్యక్స్రోతస్తు యః ప్రోక్తస్తిర్యగ్యోన్యః స ఉచ్యతే ।
తదూర్ధ్వస్రోతసాం షష్ఠో దేవసర్గస్తు స స్మృతః ॥16॥

అయిదవ సృష్టి పశుపక్ష్యాదులు తిర్యక్ స్రోతలు. అనగా ప్రకృతి కనుగుణంగా ప్రవహించే జలాలు, నదులు, సరస్సులు మొదలగునవి. ఆరవది పైకి ప్రవహించు ప్రవాహాలు. వాటిని దేవతాసృష్టి అంటారు.

తతో ఽర్వాక్స్రోతసాం సర్గః సప్తమః స తు మానుషః
అష్టమోఽనుగ్రహః సర్గః సాత్త్వికస్తామసస్తు సః ॥17॥

ఏడవ సృష్టిని అర్వాక్స్రోతమంటారు. మానవసృష్టి అని అర్థం. ఎనిమిదవ దానిని సాత్త్వికగుణ సంపన్నులయిన వారు తామసగుణసంపన్నులయిన దేవతాసృష్టిగా తెలుసుకోవాలి. దీనినే అనుగ్రహసర్గ మంటారు.

పంచైతే వైకృతాః సర్గాః ప్రాకృతాస్తు త్రయః స్మృతాః ।
ప్రాకృతో వైకృతశ్చాపి కౌమారో నవమః స్మృతః ॥18॥

అయిదు క్రమాలుగా వైకారికసృష్టి ఏర్పడినది. మూడు వస్తుసంబంధమైనవి. ప్రాకృత, వైకృతాలలో కౌమారం తొమ్మిదవది.

స్థావరాంతాః సురాద్యాస్తు ప్రజా రుద్ర చతుర్విధాః ।
బ్రహ్మణః కుర్వతః సృష్టిం జజ్ఞిరే మానసాః సుతాః ॥19॥

ఓ రుద్రా! నాలుగు రకాల సృష్టిక్రమం కలదు. దేవతలతో మొదలయిన ఈ సృష్టి స్థావరాలతో ముగుస్తుంది. బ్రహ్మ సృష్టిని ప్రారంభించినప్పుడు ప్రథమంగా మానసపుత్రులను సృష్టించాడు. వారినే బ్రహ్మమానసపుత్రులంటారు.

తతో దేవాసురపితౄన్ మానుషాంశ్చ చతుష్టయమ్ ।
సిసృక్షురమ్భాంస్యేతాని స్వమాత్మానమయూయుజత్ ॥20॥

నాలుగు విధముల సృష్టిచేయదలచి దేవతలను, రాక్షసులను, పితృదేవతలను, మానవులను సృజించి తన్ను తాను యజించికొని, నిశ్చలాత్మతో వుంటాడు.

వ్యక్తాత్మనస్తమోమాత్రాదుద్రిక్తాస్తత్ప్రజాపతేః ।
సిసృక్షోర్జఘనాత్ పూర్వమసురా జజ్ఞిరే తతః ॥21॥

ఉత్ససర్జ తతస్తాం తు తమో మాత్రాత్మికాం తనూమ్ ।
తమోమాత్రా తనుస్త్యక్తా శంకరాఽభూద్విభావరీ ॥22॥

వ్యక్త స్వరూపుడైన ఆ ప్రజాపతి యొక్క తమోమాత్ర రూపం నుండి సృష్టి జరిగింది. సృష్టి చేయుటయందు కోరికకలవాడై సర్వాంతర్యామియై తమోగుణ ప్రధానాలైన జఘనాల నుండి ప్రథమంగా అసురులను సృష్టించాడు. తమోగుణానికి సంబంధించిన రూపాన్ని త్యజించి దానిని చీకటిగా మార్చివేశాడు.

సిసృక్షురన్యదేహస్థః ప్రీతిమాప తతః సురాః।
సత్త్వోద్రిక్తాస్తు ముఖతః సంభూతా బ్రహ్మణో హర ॥23॥

ఓ హరా! ఇతర దేహం దాల్చి ఆయన సృష్టి చేయదలిచి, దేవతలకు ప్రీతి చేయగోరి, ముఖం నుండి సత్త్వగుణోపేతులయిన బ్రాహ్మణులను సృష్టించాడు.

సత్త్వప్రాయా తనుస్తేన సంత్యక్తా సాప్యభూద్ దినమ్।
తతో హి బలినో రాత్రావసురా దేవతా దివా ॥24॥

ఈ విధంగా సాత్త్వికదేహాన్ని వదలిపెట్టి అతడు పగలుగా మారాడు. ఆ కారణంచేతనే రాక్షసులు రాత్రియందు బలీయులు. దేవతలు పగలు బలీయులు.

సత్త్వమాత్రాంతరం గృహ్య పితరశ్చ తతోఽభవన్ ।
సా చోత్సృష్టాఽభవత్ సంధ్యా దిననక్తాంతరస్థితా ॥25॥

స్వాత్త్వికశరీరాన్ని పొందిన తర్వాత అతని నుండి పితృదేవతలుద్భవించారు. ఆ శరీరాన్ని అతను త్యజించగా, పగటికి రాత్రికి మధ్య కాలమైన సంధ్యాసమయం ఉద్భవించినది.

రజోమాత్రాం తనుం గృహ్య మనుష్యాస్త్వభవంస్తతః ॥
సా త్యక్తా చాభవజ్జ్యోత్స్నా ప్రాక్సంధ్యా యాభిధీయతే ॥26॥

రజోమయమైన శరీరాన్ని దాల్చి, అతడు మానవాళిని సృష్టించాడు. ఆ శరీరాన్ని విడిచి, అతడు "ప్రాక్ సంధ్య" అను పేరుతో వెన్నెలగా మారాడు (పిలువబడ్డాడు).

జ్యోత్స్నా రాత్ర్యహనీ సంధ్యా శరీరాణి తు తస్య వై ।
రజోమాత్రాం తను గృహ్య క్షుదభూత్ కోప ఏవ చ ॥27॥

క్షుత్క్షామానసృజత్ బ్రహ్మా రాక్షసాన్ రక్షణాచ్చ సః ।
యక్షాఖ్యా యక్షణాద్జ్ఞేయాః సర్పా వై కేశసర్పణాత్ ॥28॥

వెన్నెల, రాత్రి, పగలు, సంధ్యాకాలం ఇవి అన్నీ అతని శరీరాలే. రజోగుణోపేతమైన శరీరాన్ని దాల్చి, ఆకలి కోపాలకు హేతువైనాడు. ఆకలి నుండి కోపం వెలువడింది. ఆకలితో కూడిన రాక్షసులను ఆ తరువాత బ్రహ్మ సృష్టించాడు. మేము వారిని తింటాము అని యక్షణం (తినుట అని అర్థం) వలన యక్షులు, కేశసర్పణం వలన సర్పాలు ఉద్భవించాయి.

జాతాః కోపేన భూతాద్యా గంధర్వా జజ్ఞిరే తతః ।
గాయంతో జజ్ఞిరే వాచం గంధర్వాస్తేన తేఽనఘ ॥29॥

కోపంతో కూడిన వారిని క్రిముల రూపంతో సృష్టించాడు. తరువాత అవి నశించి గంధర్వులుగా ఉద్భవించాయి. ఓ పాపరహితుడా! వీటినన్నింటిని నేనే సృష్టించాను. అప్సరసలను సృష్టించాను.

ఆవయో వక్షసశ్చక్రే ముఖతోఽజాః స సృష్టవాన్ ।
సృష్టవానుదరాద్గాశ్చ పార్శ్వాభ్యాం చ ప్రజాపతిః ॥30॥

ప్రజాపతి తన ముఖం నుండి మేకలను సృష్టించాడు. ఉదరంనుండి పార్శ్వములనుండి గోవులను సృష్టించాడు.

పద్భ్యాం చాశ్వాన్ స మాతంగాన్ గర్దభోష్ట్రాదికాంస్తథా ।
ఓషధ్యః ఫలమూలిన్యో రోమభ్యస్తస్య జజ్ఞిరే ॥31॥

అతని పాదాల నుండి గుఱ్ఱములు, ఏనుగులు, గాడిదలు, ఒంటెలు, ఔషధమూలికలు సృజింపబడ్డాయి. వేళ్ళు, ఫలాలు అతని రోమముల నుండి ఉద్భవించాయి.

గౌరజః పురుషో మేషః అశ్వాశ్వాతరగర్దభాః ।
ఏతాన్ గ్రామ్యాన్ పశూన్ ప్రాహురారణ్యాంశ్చ నిబోధ మే ॥32॥

శ్వాపదం ద్విఖురం హస్తివానరాః పక్షిపంచమాః ।
ఔదకాః పశవః షష్ఠాః సప్తమాశ్చ సరీసృపాః ॥33॥

పూర్వాదిభ్యో ముఖేభ్యస్తు ఋగ్వేదాద్యాః ప్రజజ్ఞిరే ॥34॥

ఎద్దులు, గొర్రెలు, గుర్రములు, గాడిదలు (పెంపుడు జంతువులుగా తెలుపుతున్న ఈ గాడిదలు గ్రామ్యములు) అతని నుండి సృష్టించబడ్డాయి. ఇంకను విను. అడవి జంతువుల ఆహారానికి పనికి వచ్చే జంతువులు; ఏనుగులు రెండు కొమ్ములు గలవి, కోతులు; అయిదవ సృష్టి పక్షులు, ఆరవది పెంపుడు జంతువులు, పశువులు, ప్రాకు జంతువులు. ఏడవ సృష్టి. పూర్వ పశ్చిమాది ముఖములద్వారా ఋక్, యజుర్, సామ, అథర్వణ వేదాలను సృష్టించాడు.

ఆస్యాద్వై బ్రాహ్మణా జాతా బాహుభ్యాం క్షత్రియాః స్మృతాః ।
ఊరుభ్యాం తు విశః సృష్టాః శూద్రః పద్భ్యామజాయత ॥35॥

అతని ముఖం నుండి బ్రాహ్మణులుద్భవించారు. బాహువుల నుండి క్షత్రియులు, తొడల నుండి వైశ్యులు పాదాల నుండి శూద్రులు జనించారు.

బ్రాహ్మో లోకో బ్రాహ్మణానాం శాక్రః క్షత్రియజన్మనామ్ ।
మారుతం చ విశాం స్థానం గాంధర్వం శూద్రజన్మనామ్ ॥36॥

బ్రహ్మలోకము బ్రాహ్మణులకు, ఇంద్రలోకం క్షత్రియులకు, మరుత్‌లోకం వైశ్యులకు, శూద్రులకు గంధర్వ లోకం స్థానాలుగా కల్పించబడ్డాయి.

బ్రహ్మచారివ్రతస్థానాం బ్రహ్మలోకః ప్రజాయతే ।
ప్రాజాపత్యం గృహస్థానాం యథావిహితకారిణామ్ ॥37॥

బ్రహ్మచర్యం పాటించువారు, వ్రతదీక్షలో నుండువారు బ్రహ్మలోకం పొందుతారు. నిత్యానుసంధానం, నిత్యకర్మలు చేయు గృహస్థులు బ్రహ్మలోకం పొందుతారు.

స్థానం సప్త ఋషీణాం చ తథైవ వనవాసినామ్ ।
యతీనామక్షయం స్థానం యదృచ్ఛాగామినాం సదా ॥38॥

అరణ్యమందు నివసించువారు ఋషులు, సప్త ఋషులు, యతీంద్రులు నశించనటువంటి పరమపదమందు యథేచ్ఛగా ఉద్భవిస్తారు. మరణిస్తారు. అందువారికి స్వేచ్ఛ కలదు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే సృష్టివర్ణనం నామ చతుర్థోఽధ్యాయః ॥4॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు సృష్టివర్ణనం అనే పేరుగల నాల్గవ అధ్యాయం సమాప్తం.



పంచమోఽధ్యాయః - ఐదవ అధ్యాయం

ప్రజాకర్త్రాది సృష్టి - ప్రజాకర్తల సృష్టి

హరిరువాచ - హరి పలికాడు.

కృత్వేహోముత్ర సంస్థానం ప్రజాసర్గం తు మానసమ్ ।
అథాసృజత్ ప్రజాకర్తౄన్ మానసాంస్తనయాన్ ప్రభుః ॥1॥

ప్రజాసృష్టి సమయమున మానసిక సృష్టిచేసే క్రమంలో నుంచి స్వామి మానసికపుత్రులను సృష్టించాడు.

ధర్మం రుద్రం మనుం చైవ సనకం ససనాతనమ్ ।
భృగుం సనత్కుమారం చ రుచిం శుద్ధం తథైవ చ ॥2॥

మరీచిమత్ర్యఙ్గిరసౌ పులస్త్యం పులహం క్రతుమ్ ।
వసిష్ఠం నారదం చైవ పితౄన్ బర్హిషదస్తథా ॥3॥

అగ్నిష్వాత్తాంశ్చ క్రవ్యాదానాజ్యపాంశ్చ సుకాలినః ।
ఉపహూతాంస్తథా దీప్యాం స్త్రీంశ్చ మూర్తివివర్జితాన్ ॥4॥

అతని మానసపుత్రులు వరుసగా ధర్మ, రుద్ర, మను, సనక, సనాతన, భృగు, సనత్కుమార, రుచి, శ్రద్ధ (శుద్ధ), మరీచి, అత్రి, అంగీరస, పులస్త్య, పులహ, క్రతు, వసిష్ఠ, నారదులు, ఏడు విధములయిన పితృదేవతలు వారు బర్హిషదులు, అగ్నిధ్వాంతులు, క్రవ్యాదులు, ఆజ్యపులు, సుకాలినులు, ఉపహూతులు మరియు దీప్యులు. అందులో ముగ్గురు నిరాకారులు.

చతురో మూర్తియుక్తాంశ్చ దక్షం చక్రే ఽథ దక్షిణాత్ ।
వామాంగుష్ఠాత్తస్య భార్యామసృజత్ పద్మసంభవః ॥5॥

తస్యాం తు జనయామాస దక్షో దుహితరః శుభాః ।
దదౌ తా బ్రహ్మపుత్రేభ్యః సతీం రుద్రాయ దత్తవాన్ ॥6॥

పద్మం నుండి జనించిన ఆయన తన కుడి బ్రొటనవేలునుండి దక్షుని సృష్టించాడు. ఎడమ బ్రొటనవేలు నుండి దక్షుని భార్యను సృష్టించాడు. దక్షుడు సులక్షణసంపన్నులయిన కుమార్తెలను పొందాడు. వారిని బ్రహ్మపుత్రులకు యిచ్చి వివాహం చేశాడు. ఆయన కుమార్తె సతీదేవిని రుద్రుని కిచ్చాడు.

రుద్రపుత్రా బభూవుర్హి అసంఖ్యాతా మహాబలాః ।

రుద్రుని కుమారులు అసంఖ్యాకులు మరియు చాలా పరాక్రమవంతులు.

భృగవే చ దదౌ ఖ్యాతిం రూపేణాప్రతిమాం శుభామ్ ॥
భృగోః ధాతావిధాతారౌ జనయామాస సా శుభా ॥7॥

తన కుమార్తెనొక భృగువునకు యిచ్చి వివాహం చేశాడు. ఆమె పేరు 'ఖ్యాతి'. ఆమె శుభప్రద, సాటిలేని అందగత్తె. భృగువునకు ఆమె యందు ధాత, విధాత అను వారు జన్మించారు.

శ్రియఞ్చ జనయామాస పత్నీ నారాయణస్య యా ।
తస్యాం వై జనయామాస బలోల్మాదౌ హరిః స్వయమ్ ॥8॥

ఆయనకు లక్ష్మి జన్మించింది. ఆమెయే శ్రీమన్నారాయణుని భార్య. హరికి స్వయంగా ఆమెయందు బలుడు, ఉల్మాదుడు అను వారు జన్మించారు.

ఆయతిర్నియతిశ్చైవ మనోః కన్యే మహాత్మనః ।
ధాతావిధాత్రోస్తే భార్యే తయోర్జాతౌ సుతావుభౌ ॥
ప్రాణశ్చైవ మృకండుశ్చ మార్కండేయో మృకండుతః ॥9॥

మహాత్ముడైన మనువునకు ఆయతి, నియతి అను ఇద్దరు కుమార్తెలు పుట్టారు. వారిరువురు ధాత, విధాత అను వారల భార్యలు. వారికి ఇరువురు పుత్రులు. వారిపేర్లు ప్రాణుడు, మృకండుడు. మార్కండేయుడు మృకండుని పుత్రుడు.

పత్నీ మరీచేః సంభూతిః పౌర్ణమాసమసూయత ।
విరజః సర్వగశ్చైవ తస్య పుత్రౌ మహాత్మనః ॥10॥

మరీచి భార్యయైన సంభూతికి పౌర్ణమాస జనించింది. విరజుడు, సర్వగుడు అను వారు ఈ మహాత్ముని కుమారులు.

స్మృతేశ్చాంగిరసః పుత్రాః ప్రసూతాః కన్యకాస్తథా ।
సినీవాలీ కుహూశ్చైవ రాకా చానుమతిస్తథా ॥11॥

అంగీరసుడు స్మృతియందు కుమార్తెలను, కుమారులను పొందాడు. వారి పేర్లు సినీవాలి, కుహువు, రాక, అనుమతి అనువారు.

అనసూయా తథైవాత్రేర్జజ్ఞే పుత్రానకల్మషాన్ ।
సోమం దుర్వాససఞ్చైవ దత్తాత్రేయఞ్చ యోగినమ్ ॥12॥

అత్రి భార్య అనసూయ పవిత్రులయిన పుత్రులను కనింది. వారు సోముడు, దుర్వాసుడు (ముక్కోపి అయిన ప్రసిద్ధి చెందిన ఋషి అయ్యాడు). మూడవవాడు దత్తాత్రేయుడు. ఆయన యోగిపుంగవుడు.

ప్రీత్యాం పులస్త్యభార్యాయాం దత్తోలిస్తత్సుతోఽభవత్ ।
కర్మశశ్చార్ధవీరశ్చ సహిష్ణుశ్చ సుతత్రయమ్ ॥
క్షమా తు సుషువే భార్యా పులహస్య ప్రజాపతేః ॥13॥

పులస్త్యునికి తన భార్య ప్రీతి యందు దత్తోలి అనే కుమారుడు కలిగాడు. కర్మశుడు, (కర్మష) అర్ధవీరుడు, సహిష్ణుడు అను ముగ్గురు కుమారులు పులహప్రజాపతికి 'క్షమ' అనే ఆమెయందు కలిగారు.

క్రతోశ్చ సుమతిర్భార్యా వాలఖిల్యానసూయత ।
షష్టిం వాలసహస్రాణి ఋషీణామూర్ధ్వరేతసామ్ ॥
అఙ్గుష్ఠపర్వమాత్రాణాం జ్వలద్భాస్కరవర్చసామ్ ॥14॥

క్రతువు భార్య సుమతి వాలఖిల్యులను కనింది. బొటనవ్రేలు పరిమాణం గల వారు ప్రతాపంతో కూడిన సూర్యుని పోలినవారు, అరవై వేలమంది కలరు.

ఊర్జాయాం తు వసిష్ఠస్య సప్తాజాయన్త వై సుతాః ।
రజోగాత్రోర్ధ్వబాహుశ్చ శరణశ్చానఘస్తథా ॥
సుతపాః శుక్ర ఇత్యేతే సర్వే సప్తర్షయో మతాః ॥15॥

ఊర్జయందు వసిష్ఠునికి ఏడుగురు కుమారులు కల్గారు. రజస్, గాత్ర, ఊర్ధ్వబాహు, శరణ, అనఘ, సుతపస్ శుక్రులు. వారు ప్రఖ్యాతిగాంచి పవిత్రులయిన సప్త ఋషులుగా తెలియబడుచున్నారు.(ఈ ఋషులు ప్రసిద్ధికెక్కిన సప్తర్షుల కంటే భిన్నులు).

స్వాహాం ప్రదాత్ స దక్షోఽపి సశరీరాయ వహ్నయే ।
తస్మాత్ స్వాహా సుతాన్ లేభే త్రీనుదారౌజసో హర ॥
పావకం పవమానఞ్చ శుచిఞ్చాపి జలాశినః ॥16॥

దక్షుడు తన కుమార్తె అయిన 'స్వాహా' దేవిని శరీరధారి అయిన అగ్నికి యిచ్చాడు. ఓ హరుడా! ఆమె ఉదారులై, పరాక్రమం తేజస్సు గల పావకుడు, పవమానుడు, శుచి అను ముగ్గురు పుత్రులను పొందినది. వారికి జలమే ఆహారం.

పితృభ్యశ్చ స్వధా జజ్ఞే మేనాం వైతరణీం తథా ।
తే ఉభే బ్రహ్మవాదిన్యౌ మేనాయాం తు హిమాచలః ॥17॥

మైనాకం జనయామాస గౌరీం పూర్వం తు యా సతీ ।

పితృదేవతల వలన స్వధా అను ఆమెకు మేన, వైతరణి అను వారు జన్మించారు. వారు బ్రహ్మవాదినులుగా ప్రసిద్ధికెక్కారు. బ్రహ్మవిద్యయందు విశిష్టులు. మేనకయందు హిమవంతునికి మైనాకుడుద్భవించాడు. సతీదేవియందు గౌరీదేవి ఉద్భవించింది.

తతో బ్రహ్మాఽఽత్మసంభూతం పూర్వం స్వాయంభువం ప్రభుః ।
ఆత్మానమేవ కృతవాన్ ప్రజాపాల్యే మనుం హర ॥18॥

ఓ హరా! సాక్షాత్ బ్రహ్మస్వరూపుడయిన స్వాయంభువమనువును ప్రజాపాలనకు బ్రహ్మయే నియమించాడు.

శతరూపాఞ్చ తాం నారీం తపోనిహతకల్మషామ్ ।
స్వాయంభువో మనుర్దేవః పత్నీత్వే జగృహే తతః ॥19॥

తపస్సు చేత సమస్తదోషాలను రూపుమాపుకున్న శతరూప అను ఆమెను స్వాయంభువమనువు భార్యగా స్వీకరించాడు.

తస్మాచ్చ పురుషాద్దేవీ శతరూపా వ్యజాయత ।
ప్రియవ్రతోత్తానపాదౌ ప్రసూత్యాకూతి సంజ్ఞితే ॥20॥

దేవహూతిం మనుస్తాసు ఆకూతిం రుచయే దదౌ ।
ప్రసూతిం చైవ దక్షాయ దేవహూతిఞ్చ కర్దమే ॥21॥

స్వాయంభువమనువునకు శతరూప యందు ప్రియవ్రతుడు,ఉత్తానపాదుడు అను కుమారులు; ప్రసూతి, ఆకూతి, దేవహూతి అను కుమార్తెలు కలిగారు. మనువు వారిలో ఆకూతిని రుచికి, ప్రసూతిని దక్షునికి, దేవహూతిని కర్దమప్రజాపతికి యిచ్చాడు.

రుచేర్యజ్ఞో దక్షిణాఽభూత్ దక్షిణాయాఞ్చ యజ్ఞతః ।
అభవన్ ద్వాదశ సుతా యమో నామ మహాబలః ॥22॥

రుచికి యజ్ఞుడు, దక్షిణ అనువారు జన్మించారు మరియు యజ్ఞునికి దక్షిణ యందు యజ్ఞు లను పేరు గల పన్నెండుమంది కుమారులు కలిగారు.

చతుర్వింశతికన్యాశ్చ సృష్టవాన్ దక్ష ఉత్తమాః ।
శ్రద్ధా లక్ష్మీర్ధృతిస్తుష్టిః పుష్టిర్మేధా క్రియా తథా ॥23॥
బుద్ధిర్లజ్జా వపుఃశాంతిః ఋద్ధిః కీర్తిస్త్రయోదశీ ।
పత్న్యర్థం ప్రతిజగ్రాహ ధర్మో దాక్షాయణః ప్రభుః ॥24॥

ఖ్యాతిః సత్యథ సమ్భూతిః స్మృతిః ప్రీతిః క్షమా తథా ।
సన్నతిశ్చానసూయా చ ఊర్జా స్వాహా స్వధా తథా ॥25॥
భృగుర్భవో మరీచిశ్చ తథా చైవాఙ్గిరా మునిః ।
పులస్త్యః పులహశ్చైవ క్రతుశ్చర్షివరస్తథా ॥26॥

అత్రిర్వశిష్ఠో వహ్నిశ్చ పితరశ్చ యథాక్రమమ్ ।
ఖ్యాత్యాద్యా జగృహుః కన్యా మునయో మునిసత్తమాః ॥27॥

ఉత్తముడైన దక్షుడు ఇరవైనలుగురు కన్యలను సృష్టించాడు. వారు శ్రద్ధ, లక్ష్మి, ధృతి, పుష్టి, తుష్టి, మేధ, ప్రియ, బుద్ధి, లజ్జ, వపువు, శాంతి, ఋద్ధి, కీర్తి ఈ పదమూడు మంది కుమార్తెలను ధర్ముడు సత్‌సంతానమునకై వివాహమాడాడు. ఖ్యాతి, సతి, సమ్భూతి, స్మృతి, ప్రీతి, క్షమ, సన్నతి, అనసూయ, ఊర్జ, స్వాహ, మరియు స్వధా ఈ మిగిలిన వారందరిని (మునియోగినులను) తాపసోత్తములయిన భృగువు, భవుడు, మరీచి, అంగీరసుడు, పులస్త్యుడు, పులహుడు, క్రతు, అత్రి, వసిష్ఠుడు, అగ్ని, పితరులు క్రమంగా ఖ్యాతి మొదలగువారిని వివాహమాడిరి.

శ్రద్ధా కామం చలా దర్పం నియమం ధృతిరాత్మజమ్ ।
సంతోషఞ్చ తథా తుష్టిర్లోభం పుష్టిరసూయత ॥28॥

అటుపిమ్మట శ్రద్ధయందు 'కాముడు' (కోరిక), దర్పమునకు 'చల' (లక్ష్మి), నియమునకు 'ధృతి' కలిగారు. సంతోషునకు తుష్టి(తృప్తి), పుష్టికి లోభుడు కలిగారు.

మేధా శ్రుతం క్రియా దండం లయం వినయమేవ చ ।
బోధం బుద్ధిస్తథా లజ్జా వినయం వపురాత్మజమ్ ॥29॥

వ్యవసాయం ప్రజజ్ఞే వై క్షేమం శాంతిరసూయత ।
సుఖమృద్ధిర్యశః కీర్తిరిత్యేతే ధర్మసూనవః ॥
కామస్య చ రతిర్భార్యా తత్పుత్రో హర్ష ఉచ్యతే ॥30॥

మేధస్సుకు శ్రుతక్రియకు ముగ్గురు కుమారులు. వారు క్రమంగా దండ (శిక్ష), లయ (న్యాయం) మరియు వినయ అనువారు. బుద్ధి బోధకు, లజ్జ వినయునకు జన్మనిచ్చారు. వపువుకు వ్యవసాయం, శాంతికి క్షేమం జనించారు (వారికి కలిగారు). ఋద్ధి, సుఖం, యశస్సు, కీర్తి. వీరు ధర్మునకు సంతతి. కాముని భార్య రతి. వారి కుమారుడు హర్షుడు (సంతోషం).

ఈజే కదాచిద్ యజ్ఞేన హయమేధేన దక్షకః ।
తస్య జామాతరః సర్వే యజ్ఞం జగ్ముర్నిమంత్రితాః ॥31॥

భార్యాభిః సహితాః సర్వే రుద్రం దేవీం సతీం వినా ।
అనాహూతా సతీ ప్రాప్తా దక్షేణైవావమానితా ॥32॥

ఒకసారి దక్షుడు అశ్వమేధయాగం తలపెట్టి అల్లుళ్ళను, కుమార్తెలందరిని ఆహ్వానించాడు. రుద్రుని, సతీదేవిని ఆహ్వానించలేదు. మిగతా వారందరు తమ తమ భార్యలతో యజ్ఞమునకు వచ్చారు. ఆహ్వానించక పోయినప్పటికి సతీదేవి రుద్రుడు లేకుండగా వెళ్ళి, తండ్రి అయిన దక్షునిచే అవమానింపబడింది.

త్యక్త్వా దేహం పునర్జాతా మేనాయాన్తు హిమాలయాత్ ।
శమ్భోర్భార్యా ఽభవత్ గౌరీ తస్యా జజ్ఞే వినాయకః ॥33॥

సతీదేవి తన దేహాన్ని దహింపజేసికొని మరల మేనా హిమవంతులకు గౌరీదేవి (పార్వతీ) గా జన్మించింది. ఆమె శివుని భార్య అయ్యింది. ఆమెకు వినాయకుడు జన్మించాడు.

కుమారశ్చైవ భృఙ్గీశః క్రుద్ధో రుద్రః ప్రతాపవాన్ ।
విధ్వంస్య యజ్ఞం దక్షం తు తం శశాప పినాకధృక్ ॥

ధ్రువస్యాన్వయసంభూతో మనుష్యస్త్వం భవిష్యసి ॥34॥

కుమారస్వామి వారికి జన్మించాడు. భృంగులకు ప్రభువు అయిన రుద్రుడు సహజంగా కోపిష్ఠి. పరాక్రమవంతుడు. పినాకపాణి (ధనస్సును పూనినవాడు). ఆయన దక్షయజ్ఞాన్ని సర్వనాశనం చేసి "ధ్రువుని వంశంలో నీవు మానవజన్మనెత్తెదవు" అని శపించాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే ప్రజాకర్త్రాది సృష్టిః నామ పంచమో ఽధ్యాయః ॥5॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ప్రజాకర్తల సృష్టి అనే పేరుగల ఐదవ అధ్యాయం సమాప్తం.

షష్ఠోఽధ్యాయ - ఆరవ అధ్యాయం

ఉత్తానపాదవంశానువర్ణనమ్ - ఉత్తానపాదవంశానువర్ణనం

హరిరువాచ - హరి పలికాడు.

ఉత్తానపాదాదభవత్ సురుచ్యాముత్తమః సుతః ।
సునీత్యాం తు ధ్రువః పుత్రః స లేభే స్థానముత్తమమ్ ॥1॥

ఉత్తానపాదునకు సురుచి అను భార్యవలన ఉత్తముడు అను కుమారుడు కలిగాడు. సునీతి అను భార్యవలన ధ్రువుడు అను కుమారుడు కలిగాడు. అతడు అత్యున్నతమైన స్థానం పొందాడు.

మునిప్రసాదాదారాధ్య దేవదేవం జనార్దనమ్ ।
ధ్రువస్య తనయః శ్లిష్టిర్మహాబలపరాక్రమః ॥2॥

నారదముని అనుగ్రహం వలన, దేవతలకు ప్రభువైన జనార్దనుని ధ్యానించుట వలన ధ్రువుని యొక్క కుమారుడు శ్లిష్టి మహాబలపరాక్రమంతో వున్నాడు.

తస్య ప్రాచీనబర్హిస్తు పుత్రస్తస్యాప్యుదారధీః ।
దివంజయస్తస్య సుతస్తస్య పుత్రో రిపుః స్మృతః ॥3॥

అతని కుమారుడు ప్రాచీనబర్హి, అతని కుమారుడు ఉదారధి. ఉదారధి యొక్క కుమారుడు దివంజయుడు. దివంజయుని కుమారుడు రిపువు.

రిపోః పుత్రస్తతః శ్రీమాంశ్చాక్షుషః కీర్తితో మనుః ।
రురుస్తస్య సుతః శ్రీమానఙ్గస్తస్య తథాత్మజః ॥4॥

రిపువు యొక్క కుమారుడు ప్రసిద్ధిగాంచిన చాక్షుషమనువు. కీర్తిమంతుడైన రురువు అతని కుమారుడు. రురువుయొక్క కుమారుడు అంగుడు.

అఙ్గస్య వేణః పుత్రస్తు నాస్తికో ధర్మవర్జితః ।
అధర్మకారీ వేణశ్చ మునిభిశ్చ కుశైర్హతః ॥5॥

అంగుని కుమారుడు వేణుడు. అతడు పరమనాస్తికుడు, అధర్మపరుడు. అధర్మాన్ని ఆచరించే వేణుని మునులు దర్భలతో చంపారు.

ఊరుం మమన్థుః పుత్రార్థే తతో ఽస్య తనయోఽభవత్ ।
హ్రస్వోఽతిమాత్రః కృష్ణాఙ్గో నిషీదేతి తతోఽబ్రువన్ ॥
నిషాదస్తేన వై జాతో విన్ధ్యశైలనివాసకః ॥6॥

ఆ మునులు పుత్రుని కొరకు అతని తొడను తొలిచారు (చిలికారు). అపుడు పూర్తి నలుపు రంగు శరీరంగల ఒక పిల్లవాడు పుట్టాడు. అతనిని కూర్చోమని ఆజ్ఞాపించారు. అతని పేరు 'నిషాదుడు'. అతడు వింధ్యపర్వత ప్రాంతమందు స్థిరనివాసం ఏర్పరచుకొన్నాడు.

తతోఽస్య దక్షిణం పాణిం మమన్థుః సహసా ద్విజాః ।
తస్మాత్ తస్య సుతో జాతో విష్ణోర్మానసరూపధృక్ ॥7॥

ఆ బ్రాహ్మణులు వేణుని యొక్క కుడిచేతిని మథించారు (చిలికారు).అచట నుండి విష్ణురూపుడయిన మానసపుత్రుడు జన్మించాడు.

పృథురిత్యేవ నామా స వేణపుత్రో దివం యయౌ ।
దుదోహ పృథివీం రాజా ప్రజానాం జీవనాయ హి ॥8॥

అతడు పృథుచక్రవర్తిగా ప్రఖ్యాతి గాంచాడు. వేణుడు స్వర్గస్థుడయ్యాడు. ప్రజలను పాలించుటకు, రంజింపచేయుటకు పృథువు భూమిని పితికాడు.

అంతర్ధానః పృథోః పుత్రో హవిర్ధానస్తదాత్మజః ।
ప్రాచీనబర్హిస్తత్పుత్రః పృథివ్యామేకరాడ్ బభౌ ॥9॥

పృథుయొక్క కుమారుడు అంతర్ధానుడు. అతని కుమారుడు హవిర్ధానుడు. హవిర్ధానుని కుమారుడు ప్రాచీనబర్హి, ప్రబంధప్రఖ్యాతిగాంచిన ఏకైక చక్రవర్తిగా వెలిశాడు.

ఉపయేమే సముద్రస్య లవణస్య స వై సుతామ్ ।
తస్మాత్ సుషావ సాముద్రీ దశ ప్రాచీనబర్హిషః ॥10॥

ప్రాచీనబర్హి 'సాముద్రి' ని వివాహమాడాడు. ఆమె లవణునియొక్క కుమార్తె (ఉప్పు సముద్రమునందు జనించినది). సాముద్రికి పదిమంది పుత్రులు. వారు ప్రాచీనబర్హిషులని ప్రసిద్ధికెక్కారు.

సర్వే ప్రాచేతసో నామ ధనుర్వేదస్య పారగాః ।
అపృథగ్ధర్మచరణాస్తేఽతప్యన్త మహత్తపః ॥11॥

ప్రాచేతసబర్హులందరు విలువిద్యయందు ఆరితేరినవారు. సామూహిక యజ్ఞాలు చేసేవారు. గొప్ప తపోధనులైనారు.

దశవర్షసహస్రాణి సముద్రసలిలేశయాః ।
ప్రజాపతిత్వం సంప్రాప్తా భార్యా తేషాం చ మారిషా ॥12॥

పదివేల సంవత్సరాలు సముద్రగర్భమున నీటియందుండినారు. ప్రజాపతులుగా స్థానం సంపాదించారు. మారిష అను ఆమె వారి భార్య.

అభవద్ భవశాపేన తస్యాం దక్షోఽభవత్తతః ।
అసృజన్ మనసా దక్షః ప్రజాః పూర్వం చతుర్విధాః ॥13॥

భవుని శాపం వలన దక్షుడు మారిషకు కుమారుడుగా జన్మించాడు. అతడు మానసపుత్రులను నాలుగు విధాలుగా సృష్టించాడు.

నావర్ధంత చ తాస్తస్య అపధ్యాతా హరేణ తు ।
మైథునేన తతః సృష్టిం కర్తుమైచ్ఛత్ ప్రజాపతిః ॥14॥

హరుని శాపంవలన వారు వృద్ధిచెందారు. తరువాత దక్షప్రజాపతి మైథునక్రియద్వారా సృష్టి చేయుటకై సంకల్పం చేశాడు.

అసిక్నీమావహద్భార్యాం వీరణస్య ప్రజాపతేః ।
తస్య పుత్రసహస్రం తు వైరణ్యాం సమపద్యత ॥15॥

అతడు అసిక్నీ అను నామెను వివాహమాడాడు. ఆమె వీరణప్రజాపతి యొక్క కుమార్తె. వీరణికి వేయిమంది పుత్రులు.

నారదోక్తా భువశ్చాన్తం గతా జ్ఞాతుఇ్చ నాగతాః ।
దక్షపుత్రసహస్రఇ్చ తేషు నష్టేషు సృష్టవాన్ ॥16॥

నారదుని నుండి భువనాలను సొంతమునూ తెలిసికొనగోరినవారై, వాటిని చూచుటకు బయలుదేరి, వారు తిరిగి రాకపోవుటచే నష్టపోయిన దక్షుడు మరల వేయిమందిని సృష్టించాడు.

శబలాశ్వాస్తే ఽపి గతా భ్రాతౄణాం పదవీం హర ।
దక్షః క్రుద్ధః శశాపాథ నారదం జన్మ చాప్స్యసి ॥17॥

శబలాశ్వులను పేరు గలవారు తమ అగ్రజుల అడుగుజాడలను అనుసరిస్తూ వెళ్ళారు. దక్షుడు కోపంతో "నీవు జన్మను పొందెదవు" అని నారదుని శపించాడు.

నారదో హ్యాభవత్ పుత్రః కశ్యపస్య మునేః పునః ।
యజ్ఞే ధ్వస్తేఽథ దక్షోఽపి శశాపోగ్రం మహేశ్వరమ్ ॥18॥

నారదుడు కశ్యపమహామునికి పుత్రుడుగా జన్మించాడు. శివునిచే తన యాగం ధ్వంసం చేయబడుటచే దక్షుడు శివుని కఠినంగా శపించాడు."ఓ శంకరా! ద్విజులు నీ పూజకు ఉపయోగించు వస్తువులను ఇంటిని విడిచి వెళ్ళుదురు".

స్తుత్వా త్వాముపచారైశ్చ పూజయిష్యంతి శంకర ।
జన్మాంతరేఽపి వైరేణ తే వినశ్యంతి శంకర! ॥19॥

తస్మాద్ వైరం న కర్తవ్యం కదాచిదపి కేనచిత్ ।

నిన్ను ఉపచారాలతో పూజించేవారు నీ యందలి శత్రుత్వం వలన తరువాత జన్మయందును విరోధులయి జన్మిస్తారు. అందుచే ఎవరును విరోధభావాలు కలిగియుండరాదు.

**అసిక్న్యాం జనయామాస దక్షో దుహితరం హ్యథ ।
షష్టిం కన్యాం రూపయుతాం ద్వే చైవాఙ్గిరసే దదౌ ॥20॥**

దక్షునకు అసిక్నియందు అరవైమంది రూపవతులయిన కుమార్తెలు కలిగారు. అందమైన వారిలో ఇద్దరిని అంగీరసునికి ఇచ్చి వివాహం చేశాడు.

**ద్వే ప్రాదాత్ స కృశాశ్వాయ దశ ధర్మాయ చాప్యథ ।
త్రయోదశ కశ్యపాయ సప్తవింశతిమిన్దవే ॥21॥**

కృశాశ్వునకు ఇద్దరిని, ధర్మునకు పదిమందిని, పదమూడు మందిని కశ్యపునికి, ఇరువైఏడు మందిని చంద్రునికి ఇచ్చాడు.

**ప్రదదౌ బహుపుత్రాయ సుప్రభాం భామినీం తథా ।
మనోరమాం భానుమతీం విశాలాం బహుదామథ ॥22॥**

**దక్షః ప్రాదాత్ మహాదేవ చతస్రోఽరిష్టనేమయే ।
స కృశాశ్వాయ చ ప్రాదాత్ సుప్రజాఞ్చ తథా జయామ్ ॥23॥**

బహుపుత్రునకు సుప్రభ, భామిని అను వారలనిచ్చాడు. మనోరమ, భానుమతి, విశాల, బహుద అను నలుగురిని దక్షుడు అరిష్టనేమికి యిచ్చి వివాహం చేశాడు. సుప్రజ, జయ అనువారలను కృశాశ్వునికి యిచ్చాడు.

**అరుంధతీ వసుర్యామీ లమ్బా భానుర్మరుద్వతీ ।
సఙ్కల్పా చ ముహూర్తా చ సాధ్యా విశ్వా చ తా దశ ॥24॥**

**ధర్మపత్న్యః సమాఖ్యాతాః కశ్యపస్య వదామ్యహమ్ ।
అదితిర్దితిర్దనుః కాలా హ్యనాయుః సింహికా మునిః ॥
కద్రూః సాధ్యా ఇరా క్రోధా వినతా సురభిః ఖగా ॥25॥**

ధర్ముని పదిమంది భార్యలు వరుసగా అరుంధతి, వసువు, యామి, లంబ, భానువు, మరుద్వతి, సంకల్ప, ముహూర్త, సాధ్య మరియు విశ్వ అనువారు. ఇపుడు కశ్యపుని భార్యలను తెలుపుతాను. వారు వరుసగా అదితి, దితి, ఇర, క్రోధ, వినత, దనుకాల, అనాయువు, సింహిక, కద్రువ, సాధ్య, సురభి, ఖగ అనువారు.

**విశ్వేదేవాస్తు విశ్వాయాః సాధ్యా సాధ్యాన్ వ్యజాయత ।
మరుత్వత్యాం మరుత్వన్తో వసోస్తు వసవస్తథా ॥26॥**

విశ్వ అను వానికి విశ్వేదేవతలు, సంధ్యకు సంధ్యలు, మరుత్వతికి మరుత్తులు, వసువుకు వసువులు జన్మించారు.

**భానోస్తు భానవో రుద్ర ముహూర్తాచ్చ ముహూర్తజాః ।
లంబాయాశ్చైవ ఘోషోఽథ నాగవీథిస్తు యామితః ॥27॥**

భాను నుండి భానువులు, ముహూర్త నుండి ముహూర్తజులు, లంబ నుండి ఘోషుడు మరియు నాగవీథి (పాలమార్గము) యామి (రాత్రి) నుండి జన్మించాడు.

పృథివీవిషయం సర్వమరున్ధత్యాం వ్యజాయత ।
సంకల్పాయాస్తు సర్వాత్మా జజ్ఞే సంకల్ప ఏవ హి ॥28॥

అరుంధతి వలన సమస్త ప్రాపంచికవస్తు ఉద్భవించాయి. మరియు ధృఢనిశ్చయం సంకల్పం నుండి జనించింది.

ఆపో ధ్రువశ్చ సోమశ్చ ధవశ్చైవానిలోఽనలః ।
ప్రత్యూషశ్చ ప్రభాసశ్చ వసవో నామభిః స్మృతాః ॥29॥

ఆపుడు, ధ్రువుడు, సోముడు, ధవుడు, అనిలుడు, అనలుడు, ప్రత్యూషుడు, ప్రభాసుడు అనునవి వసువుల పేర్లు.

ఆపస్య పుత్రో వైతుణ్డ్యః శ్రమః శ్రాంతో ధ్వనిస్తథా ।
ధ్రువస్య పుత్రో భగవాన్ కాలో లోకస్య కాలనః ॥
సోమస్య భగవాన్ వర్చా వర్చస్వీ యేన జాయతే ॥30॥

ఆపునియొక్క కుమారులు వైతుండ్య, శ్రమ, శాంత, ధ్వని, మహాకాలులు. ధ్రువుని యొక్క పుత్రుడు కాలుడు ఇతడే. కాలచక్రమును లోకముల త్రిప్పువాడు. సోముని కుమారుడు వర్చస్సు దానితో అతడు వర్చస్వి అయ్యాడు.

ధవస్య పుత్రో ద్రుహిణో హుతహవ్యవహస్తథా ।
మనోహరాయాం శిశిరః ప్రాణోఽథ రమణస్తథా ॥31॥

మనోరమ వలన ధవునకు ద్రుహిణుడు, హుతహవ్యవాహుడు, శిశిరుడు, ప్రాణుడు మరియు రమణుడు అనువారు పుట్టారు.

అనిలస్య శివా భార్యా తస్యాః పుత్రః పులోమజః ।
అవిజ్ఞాతగతిశ్చైవ ద్వౌ పుత్రావనిలస్య తు ॥32॥

అనిలుని భార్య శివ. ఆమెకు పులోమజ అవిజ్ఞాతగతి (గమనం తెలియని) అనువారు యిద్దరు పుత్రులు.

అగ్నిపుత్రః కుమారస్తు శరస్తంబే వ్యజాయత ।
తస్య శాఖో విశాఖశ్చ నైగమేయశ్చ పృష్ఠతః ॥
అపత్యం కృత్తికానాం తు కార్తికేయ ఇతి స్మృతః ॥33॥

అగ్నిపుత్రుడయిన కుమారుడు రెల్లు కంబమునందుదయించాడు. కృత్తికలచే పెంచబడినాడు. కృత్తికలకు జన్మించినవాడు కనుక కార్తికేయుడుగా ప్రసిద్ధిగాంచాడు. అతని తరువాత శాఖ, విశాఖ, నైగమేయు లను ముగ్గురు కుమారులు పుట్టారు.

ప్రత్యూషస్య విదుః పుత్రమృషిం నామ్నా తు దేవలమ్ ।
విశ్వకర్మా ప్రభాసస్య విఖ్యాతో దేవవర్ధకిః ॥34॥

ప్రత్యూషయొక్క కుమారుడు దేవలుడు. అతడు ప్రసిద్ధిగాంచిన మునిపుంగవుడు. ప్రభాసుని కుమారుడు ప్రసిద్ధిగాంచిన దేవశిల్పి అయిన విశ్వకర్మ.

అజైకపాదహిర్బుధ్న్య స్త్వష్టా రుద్రశ్చ వీర్యవాన్ ।
త్వష్టుశ్చాప్యాత్మజః పుత్రో విశ్వరూపో మహాతపాః ॥35॥

అతని కుమారులు అజైకపాదుడు, అహిర్బుధ్న్యుడు, త్వష్ట మరియు రుద్రుడు. వీరు చాల పరాక్రమవంతులు. త్వష్టుని కుమారుడు. మహాతపస్సంపన్నుడు అయిన విశ్వరూపుడు.

హరశ్చ బహురూపశ్చ త్ర్యంబకశ్చాపరాజితః ।
వృషాకపిశ్చ శంభుశ్చ కపర్దీ రైవతస్తథా ॥

మృగవ్యాధశ్చ శర్వశ్చ కపాలీ చ మహామునే ।
ఏకాదశైతే కథితా రుద్రాస్త్రిభువనేశ్వరాః ॥36॥

ఏకాదశ రుద్రులు ముల్లోకాలకు ప్రభువులు. వారు వరుసగా హరుడు, బహురూపుడు, త్ర్యంబకుడు, అపరాజితుడు, వృషాకపి, శంభువు, కపర్ది, రైవతుడు, మృగవ్యాధుడు, శర్వుడు, కపాలి. ఓ మహామునీ! వీరు ఏకాదశ రుద్రులు.

సప్తవింశతిః సోమస్య పత్న్యో నక్షత్రసంజ్ఞితాః ।
అదిత్యాం కశ్యపాచ్చైవ సూర్యా ద్వాదశ జజ్ఞిరే ॥
విష్ణుః శక్రో௨ ర్యమా ధాతా త్వష్టా పూషా తథైవ చ ॥37॥

వివస్వాన్ సవితా చైవ మిత్రో వరుణ ఏవ చ ।
అంశుమాంశ్చ భగశ్చైవ ఆదిత్యా ద్వాదశ స్మృతాః ॥38॥

సోమునికి ఇరువది ఏడుగురు భార్యలు. వారు ఇరువది ఏడు నక్షత్రములు. అదితి కశ్యపులకు పన్నెండు మంది సూర్యులు కలిగారు. వారు వరుసగా విష్ణు, శక్రుడు, అర్యముడు, ధాతా, త్వష్ట పూష, వివస్వంతుడు, సవిత, మిత్రుడు, వరుణుడు, అంశుమంతుడు, భగుడు ద్వాదశ ఆదిత్యులు.

హిరణ్యకశిపుర్దిత్యాం హిరణ్యాక్షో௨ భవత్తదా ।
సింహికా చాభవత్ కన్యా విప్రచిత్తిపరిగ్రహా ॥39॥

హిరణ్యకశిపుడు, హిరణ్యాక్షుడు వీరిరువురు దితి యొక్క కుమారులు. సింహిక అను కుమార్తె కూడా కలదు. సింహిక విప్రచిత్తుని భార్య.

హిరణ్యకశిపోః పుత్రాశ్చత్వారః పృథులౌజసః ।
అనుహ్రాదశ్చ హ్రాదశ్చ ప్రహ్లాదశ్చైవ వీర్యవాన్ ॥
సంహ్లాదశ్చాభవత్తేషాం ప్రహ్లాదో విష్ణుతత్పరః ॥40॥

అనుహ్లాదుడు, హ్లాదుడు, ప్రహ్లాదుడు, సంహ్లాదుడు అనువారు నలుగురు హిరణ్యకశిపుని పుత్రులు. వీరు చాల పరాక్రమవంతులు. అందులో ప్రహ్లాదుడు విష్ణుభక్తుడు.

సంహ్లాదపుత్ర ఆయుష్మాన్ శిబిర్బాష్కల ఏవ చ ।
విరోచనశ్చ ప్రాహ్లాదిర్బలిర్జజ్ఞే విరోచనాత్ ॥
బలేః పుత్రశతం త్వాసీద్ బాణజ్యేష్ఠం వృషధ్వజ! ॥41॥

సంహ్లాదుని కుమారులు ఆయుష్మతుడు, శిబి, బాష్కలలు. విరోచనుడు ప్రహ్లాదుని కుమారుడు. బలిచక్రవర్తి విరోచనుని కుమారుడు. ఓ శివా! బలికి నూరుగురు పుత్రులు కలిగారు. వారిలో బాణుడు పెద్దవాడు.

హిరణ్యాక్షసుతాశ్చాసన్ సర్వ ఏవ మహాబలాః ।
ఉత్కురః శకునిశ్చైవ భూతసంతాపనస్తథా ॥
మహానాభో మహాబాహుః కాలనాభస్తథాపరః ॥42॥

హిరణ్యాక్షుని కుమారులు మహాబలీయులు. వారు ఉత్కురుడు, శకుని, భూతసంతాపనుడు, మహానాభుడు, మహాబాహుడు, కాలనాభుడు.

అభవన్ దనుపుత్రాశ్చ ద్విమూర్ధా శంకరస్తథా ।
అయోముఖః శఙ్కుశిరాః కపిలః శమ్బరస్తథా ॥43॥

ద్విమూర్ధుడు, శంకరుడు, అయోముఖుడు, శంకుశిరుడు, కపిలుడు, శంబరుడు అనువారు దనువుయొక్క కుమారులు.

ఏకచక్రో మహాబాహుస్తారకశ్చ మహాబలః ।
స్వర్భానుర్వృషప ర్వాచ పులోమా చ మహాసురః ॥
ఏతే దనోః సుతాః ఖ్యాతా విప్రచిత్తిశ్చ వీర్యవాన్ ॥44॥

పొడుగైన బాహువులు కలిగిన ఏకచక్రుడు, పరాక్రమశాలి అయిన తారకుడు, స్వర్భానుడు, వృషపర్వుడు మరియు పులోముడు అను గొప్పరాక్షసుడు, మహాబలపరాక్రముడు విప్రచిత్తి. వీరందరు దనువు యొక్క కుమారులు.

స్వర్భానోః సుప్రభా కన్యా శర్మిష్ఠా వార్షపర్వణీ ।
ఔపదానవీ హయశిరాః ప్రఖ్యాతా వరకన్యకాః ॥45॥

స్వర్భానువు కుమార్తె సుప్రభ. వృషవర్వుని కుమార్తె శర్మిష్ఠ. ఔపదానవి, హయశిరస అనువారు ప్రఖ్యాతి గాంచారు. వారు శ్రేష్ఠలయిన కన్యలు.

వైశ్వానరసుతే చోభే పులోమా కాలకా తథా ।
ఉభే తే తు మహాభాగే మారీచేస్తు పరిగ్రహః ॥46॥

వైశ్వానరుని యిద్దరు కుమార్తెలు పులోమ, కాలక అనువారు. వీరిరువురు మారీచుని భార్యలు.

తాభ్యాం పుత్రసహస్రాణి షష్టిర్దానవసత్తమాః ।
పౌలోమాః కాలకంజాశ్చ మారీచతనయాః స్మృతాః ॥47॥

మారీచునికి వారిరువురి వలన అరువదివేల మంది పుత్రులు కలిగారు. ఈ విధంగా మారీచుని సంతానం పులోములనీ, కాలకంజలులనీ తెలుస్తోంది.

సింహికాయాం సముత్పన్నా విప్రచిత్తిసుతాస్తథా ।
వ్యంశః శల్యశ్చ బలవాన్ నభశ్చైవ మహాబలః ॥48॥

సింహికకు విప్రచిత్తికి కలిగిన కుమారులు క్రమంగా వ్యంశుడు, శల్యుడు (పరాక్రమవంతుడు), నభుడు (ఇతడు మహాబలశాలి) అనువారు.

వాతాపిర్నముచిశ్చైవ ఇల్వలః ఖసృమాంస్తథా ।
అంజకో నరకశ్చైవ కాలనాభస్తథైవ చ ॥
నివాతకవచా దైత్యాః ప్రహ్లాదస్య కులేఽభవన్ ॥49॥

వాతాపి, నముచి, ఇల్వలుడు, ఖసృమంతుడు నివాతకవచులు ప్రహ్లాదుని వంశంలోని అసురులు.

షట్ సుతాశ్చ మహాసత్త్వాస్తామ్రాయాః పరికీర్తితాః ।
శుకీ శ్యేనీ చ భాసీ చ సుగ్రీవీ శుచిగృధ్రికే ॥50॥

తామ్రకు ఆరుగురు కుమార్తెలు. సౌందర్యరాశులు. వారిపేర్లు వరుసగా శుకి, శ్యేని, భాసి, సుగ్రీవి, శుచి, గృధ్రిక అనువారు.

శుకీ శుకానజనయదులూకీ ప్రత్యులూకకాన్ ।
శ్యేనీ శ్యేనాంస్తథా భాసీ భాసాన్గృధ్రాంశ్చ గృధ్యపి ॥51॥

శుకి శుకములను (చిలుకలు) కనింది. ఉలూకి ఉలూకములను (గుడ్లగూబలు), శ్యేని శ్యేనలను (గ్రద్దలను), భాసి పక్షులను, గృధ్రిక రాబందులను కన్నారు.

శుచ్యౌదకాన్ పక్షిగణాన్ సుగ్రీవీ తు వ్యజాయత ।
అశ్వానుష్ట్రాన్ గర్దభాంశ్చ తామ్రావంశః ప్రకీర్తితః ॥52॥

శుచికి ఔదకములు అనగా నీటిపక్షులు. సుగ్రీవికి గుర్రములు, ఒంటెలు, గాడిదలు జన్మించాయి. వీటిని 'తామ్రా' వంశీయులు అంటారు.

వినతాయాస్తు పుత్రౌ ద్వౌ విఖ్యాతౌ గరుడారుణౌ ।
సురసాయాః సహస్రన్తు సర్వాణామమితౌజసామ్ ॥53॥

వినతకు గరుడుడు, అరుణుడు అను యిద్దరు కుమారులు. చాలా ప్రఖ్యాతి చెందినవారు. సురసకు వెయ్యిమంది పరాక్రమవంతులైన నాగులు సంతతిగా ప్రసిద్ధికెక్కారు.

కాద్రవేయాశ్చ ఫణినః సహస్రమమితౌజసః ।
తేషాం ప్రధానా భూతేశ శేషవాసుకితక్షకాః ॥54॥

శఙ్ఖః శ్వేతో మహాపద్మః (శంఖః) కమ్బలాశ్వతరౌ తథా ।
ఏలాపత్రస్తథా నాగః కర్కోటకధనఞ్జయౌ ॥
గణం క్రోధవశం విద్ధి తే చ సర్వే చ దంష్ట్రిణ ॥55॥

కద్రువకు కూడా చాలా పడగలు కలిగిన వేయి మంది కుమారులు పుట్టారు. వీరును చాలా పరాక్రమవంతులు. వారిలో ముఖ్యులు శేషుడు, వాసుకి, తక్షకుడు, శంఖుడు, శ్వేతుడు, మహాపద్మడు, కంబుడు, అశ్వతరుడు, ఏలాపత్రుడు, నాగుడు, కర్కోటకుడు, ధనంజయుడు. వీరందరు విషసర్పములు. మృత్యుకారకములు, కోరికలు కలిగినవి.

క్రోధా తు జనయామాస పిశాచాంశ్చ మహాబలాన్ ।
గాస్తు వై జనయామాస సురభిర్మహిషాంస్తథా ॥56॥

క్రోధ చాలా శక్తిమంతములయిన పిశాచాలకు జన్మనిచ్చింది. సురభి ఆవులకు, గేదెలకు జన్మకారణం.

ఇరా వృక్షలతావల్లీస్తృణజాతీశ్చ సర్వశః ।
ఖగాఃశ్చ యక్షరక్షాంసి మునిరప్సరసస్తథా ।
అరిష్టా తు మహాసత్త్వాన్ గంధర్వాన్సమజీజనత్ ॥57॥

ఇర చెట్లు, తీగలు, పొదలు గడ్డిజాతిమొక్కలను కన్నది. ఖగములు యక్షులకు, రాక్షసులకు జన్మనిచ్చాయి. ముని అప్సరసలకు, అరిష్ట మహాసాత్త్వికులయిన గంధర్వులకు జన్మనిచ్చారు. వీరు చాలా శక్తిమంతులు.

దేవా ఏకోనపంచాశన్మరుతో హ్యాభవన్నితి ।
ఏకజ్యోతిర్ద్విజ్యోతిశ్చ త్రిచతుర్జ్యోతిరేవ చ ॥58॥

దేవతలలో నలుబది తొమ్మిదిమంది మరుత్తులు కలరు. వారు వరుసగా ఏకజ్యోతి, ద్విజ్యోతి, త్రిజ్యోతి, చతుర్జ్యోతి.

ఏకశుక్రో ద్విశుక్రశ్చ త్రిశుక్రశ్చ మహాబలః ।
ఈదృక్చాన్యాదృక్సదృక్చ తతః ప్రతిసదృక్తథా ॥59॥

మితశ్చ సమితశ్చైవ సుమితశ్చ మహాబలః ।
ఋతజిత్ సత్యజిశ్చైవ సుషేణః సేనజిత్తథా ॥60॥

ఏకశుక్ర, ద్విశుక్ర, త్రిశుక్రులు పరాక్రమవంతులు, మరియు ఈదృక్కు, సదృక్కు, అన్యాదృక్కు, ప్రతిసదృక్కు అనువారలు. మితుడు, సమితుడు, సుమితుడు మహాబలురైన ఋతజిత్తు, సత్యజిత్తు, సేనాజిత్తు, సుషేణుడు వీరు మంచి సేనలు కలిగి యుండినారు.

అతిమిత్రోఽప్యమిత్రశ్చ దూరమిత్రోఽజితస్తథా ।
ఋతశ్చ ఋతధర్మా చ విహర్తా వరుణో ధ్రువః ॥61॥

విధారణశ్చ దుర్మేధా అయమేకగణః స్మృతః ।
ఈదృక్షశ్చ సదృక్షశ్చ ఏతాదృక్షో మితాశనః ॥62॥

అతిమిత్రుడు, అమిత్రుడు, దూరమిత్రుడు, అజితుడు, ఋతుడు, ఋతధర్ముడు, విహర్తుడు, వరుణుడు, ధ్రువుడు, విధారణుడు ఒక సమూహం. వీరిని దుర్మేధులంటారు. వీరు ఈదృక్షుడు, సదృక్షుడు, ఏతాదృక్షుడు అనువారు వీరు మితంగా (తక్కువగా) భుజించువారు.

ఏతేనః ప్రసదృక్షశ్చ సురతశ్చ మహాతపాః ।
తాదృగుగ్రో ధ్వనిర్భాసో విముక్తో విక్షిపః సహః ॥63॥

ఏతనుడు, ప్రసదృక్షు, సురతుడు వీరు తపస్సంపన్నులు. తాదృగుగ్రుడు, ధ్వనిర్భాసకుడు, విముక్తుడు, విక్షిపుడు, సహుడు అనువారలు.

ద్యుతిర్వసుర్బలాధృష్యో లాభః కామో, జయీ విరాట్ ।
ఉద్వేషణో గణో నామ వాయుస్కంధే తు సప్తమే ॥64॥

ద్యుతి, వసువు, బలాధృష్యుడు, లాభుడు, కాముడు, జయి, విరాట్టు అనువారు ఉద్వేషణగణం పేరుతో వాతారణంలో ఏడవ పొరయందు ఉండేవారు.

ఏతత్సర్వం హరే రూపం రాజానో దానవాః సురాః ।
సూర్యాది పరివారేణ మన్వాద్యా ఈజిరే హరిమ్ ॥65॥

వీరందరు హరిస్వరూపులు. రాజులు, రాక్షసులు, దేవతలందరు విష్ణ్వంశసంభూతులు. సూర్యుడు మొదలగు పరివారం తార్ఖ మనువు మొదలగువారు శ్రీహరిని పూజించారు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే ఉత్తానపాదవంశాదివర్ణనం నామ షష్ఠోఽధ్యాయః ॥6॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ఉత్తానపాదవంశానువర్ణనం అనే పేరుగల ఆరవ అధ్యాయం సమాప్తం.

సప్తమోఽధ్యాయ - ఏడవ అధ్యాయం

సూర్యాదీనాం సరస్వత్యాశ్చ పూజనమ్ - సూర్యాదులను సరస్వతిని పూజించుట

రుద్ర ఉవాచ - రుద్రుడు పలికాడు.

సూర్యాది పూజనం బ్రూహి స్వాయంభువాదిభిః కృతమ్ ।

స్వాయంభువ మనువు మరియు ఇతరులు అభ్యసించిన సూర్యోపాసనను గురించి దయతో వివరించు.

హరిరువాచ - హరి పలికాడు.

భుక్తిముక్తిప్రదం సారం వ్యాస! సంక్షేపతః శృణు ॥1॥

వ్యాసా! భక్తిని, ముక్తినీ ఇచ్చే నారాయణపూజాసారాన్ని సంక్షేపంగా చెప్తా విను.

సూర్యాది పూజాం వక్ష్యామి ధర్మకామాదికారికామ్ ॥2॥

ధర్మం, కామం మొదలగువానిని ప్రసాదించు సూర్యోపాసనను తెలిపెదను.

ఓం సూర్యాసనాయ నమః । ఓం నమః సూర్యమూర్తయే । ఓం హ్రాం హ్రీం సః సూర్యాయ నమః । ఓం సోమాయ నమః । ఓం మంగళాయ నమః । ఓం బుధాయ నమః । ఓం బృహస్పతయే నమః । ఓం శుక్రాయ నమః । ఓం శనైశ్చరాయ నమః । ఓం రాహవే నమః । ఓం కేతవే నమః । ఓం తేజశ్చండాయ నమః ॥3॥

ఓం సూర్యాసనమునకు నమస్కారం. ఓం సూర్యస్వరూపమునకు నమస్కారం. ఓం హ్రాం, హ్రీం, సః సూర్యునికి నమస్సులు. ఓం సోమునకు నమస్కారం. ఓం మంగళునకు నమస్కారం. ఓం బుధునికి నమస్కారం. ఓం బృహస్పతికి నమస్కారం. ఓం శుక్రునకు నమస్కారం. ఓం శనీశ్వరునికి నమస్కారం. ఓం రాహువుకు నమస్కారం. ఓం కేతువుకు నమస్కారం. ఓం తేజశ్చండునకు (భయంకరస్వరూపుడు) నమస్కారం.

ఆసనావాహనం పాద్యమర్ఘ్యమాచమనం తథా ।
స్నానం వస్త్రోపవీతఞ్చ గంధపుష్పఞ్చ ధూపకమ్ ॥4॥

దీపకఞ్చ నమస్కారం ప్రదక్షిణవిసర్జనే ।
సూర్యాదీనాం సదా కుర్యాదితి మంత్రైర్వృషధ్వజ! ॥5॥

ఓ శివా! సూర్యునకు ఇతర గ్రహదేవతలకు ఈ క్రింది ఉపచారాలు చేయాలి. అవి ఏవనగా ఆసనసమర్పణ, ఆవాహనం చేయుట (ఆహ్వానించుట) పాద్యం (పాదములు కడుగుకొనుటకు) అర్ఘ్యం (తీర్థం యిచ్చుట), ఆచమనం (తీర్థమును లోపలికి తీసుకొనుట) స్నానం, (స్నానం చేయించుట) వస్త్రం (బట్టలనిచ్చుట) ఉపవీతం (యజ్ఞోపవీతము నిచ్చుట) గంధం (సుగంధవిలేపనం అనగా గంధంపూయుట పువ్వులను అలంకారం కొరకు యిచ్చుట, దీపం, దీపం వెలిగించి వారికి చూపుట, నమస్కారం (నమస్కారంచేయుట), ప్రదక్షిణ-పాపనాశనం కొరకు దక్షిణ దిశవైపు

నుండి గుండ్రంగా తిరుగుట, విసర్జన–స్వామిని పవళింపుసేవ మొదలగు వానిలో సాగనంపుట, పై మంత్రములతో వీటన్నింటిని చేయాలి.

ఓం హ్రాం శివాయ నమః। ఓం హ్రాం శివమూర్తయే నమః। ఓం హ్రాం హృదయాయ నమః। ఓం హ్రీం శిరసే స్వాహా। ఓం హ్రూం శిఖాయై వషట్। ఓం హ్రైం కవచాయ హుం। ఓం హ్రౌం నేత్రత్రయాయ వౌషట్। ఓం హ్రః అస్త్రాయ నమః। ఓం హ్రాం సద్యోజాతాయ నమః। ఓం హ్రీం వామదేవాయ నమః। ఓం హ్రూం అఘోరాయ నమః। ఓం హ్రైం తత్పురుషాయ నమః। ఓం హ్రౌం ఈశానాయ నమః। ఓం హ్రీం గౌర్యై నమః। ఓం హ్రౌం గురుభ్యో నమః। ఓం హ్రీం ఇంద్రాయ నమః। ఓం హ్రీం చండాయ నమః। ఓం హ్రాం అఘోరాయ నమః। ఓం వాసుదేవాసనాయ నమః। ఓం వాసుదేవమూర్తయే నమః।

ఓం, అం, ఓం నమో భగవతే వాసుదేవాయ నమః। ఓం ఆం ఓం నమో భగవతే సంకర్షణాయ నమః। ఓం అం ఓం నమో భగవతే ప్రద్యుమ్నాయ నమః। ఓం అః ఓం నమో భగవతే అనిరుద్ధాయ నమః। ఓం నారాయణాయ నమః। ఓం తత్సద్బ్రహ్మణే నమః। ఓం హ్రాం విష్ణవే నమః। ఓం క్షౌం నమో భగవతే నరసింహాయ నమః। ఓం భూః ఓం నమో భగవతే వరాహాయ నమః। ఓం కం టం పం శం వైనతేయాయ నమః। ఓం జం ఖం రం సుదర్శనాయ నమః। ఓం ఖం ఠం ఫం షం గదాయై నమః। ఓం వం లం మం క్షం పాఞ్చజన్యాయ నమః। ఓం ఘం ఢం భం హం శ్రియై నమః। ఓం గం డం వం సం పుష్ట్యై నమః। ఓం ధం పం వం సం వనమాలాయై నమః। ఓం సం దం లం శ్రీవత్సాయ నమః। ఓం ఠం చం భం యం కౌస్తుభాయ నమః। ఓం గురుభ్యో నమః। ఓం ఇంద్రాదిభ్యో నమః। ఓం విష్వక్సేనాయ నమః॥6॥

ఓం హ్రాం శివునకు నమస్సులు. ఓం హ్రాం శివుని మంగళస్వరూపమునకు నమస్కారాలు. ఓం హ్రాం హృదయమునకు నమస్సులు. ఓం హ్రీం స్వాహా శిరస్సునకు నమస్సులు. ఓం హ్రూం వషట్ శిఖముడికి నమస్సులు. ఓం హ్రైం హుం కవచమునకు నమస్సులు. ఓం హ్రౌం మూడు నేత్రములకు నమస్సులు ఓం "హ్రః" ఆయుధములకు నమస్సులు. ఔం హ్రాం సద్యోజాత (శీఘ్రంతునగా పుట్టిన)కు నమస్సులు. ఓం హ్రీం వామదేవునికి నమస్సులు. ఓం హ్రూం అఘోరునికి నమస్సులు. ఓం హ్రైం తత్పురుషునికి నమస్సులు. ఓం హ్రౌం ఈశానునికి నమస్సులు. ఓం హ్రీం గౌరీదేవికి వందనములు. ఓం హ్రాం గురువులకు వందనములు. ఓం హ్రౌం ఇంద్రునికి వందనములు. ఓం హ్రౌం చండునకు నమస్కారము. ఓం హ్రాం అఘోరునకు వందనములు. ఓం వాసుదేవ ఆసనమునకు నమస్సులు. ఓం వాసుదేవమూర్తికి నమస్సులు.

ఓం అం ఓం భగవంతుడయిన వాసుదేవునికి నమస్సులు. ఓం ఆం ఓం భగవంతుడైన సంకర్షణుడికి నమస్సులు. ఓం అం ఓం భగవంతుడైన ప్రద్యుమ్నునికి నమస్సులు. ఓం అః ఓం భగవంతుడయిన అనిరుద్ధునికి నమస్సులు. ఓం నారాయణునికి నమస్సులు. ఓం అంతఃబహిః రూపమైన బ్రహ్మకు నమస్సులు. ఓం హ్రాం విష్ణువునకు నమస్సులు. ఓం క్షౌం భగవంతుడయిన నరసింహునకు నమస్సులు. ఓం భూః ఓం వరాహమూర్తికి నమస్సులు. ఓం కం టం పం శం వైనతేయునకు నమస్సులు. ఓం జం ఖం రం సుదర్శనమూర్తికి నమస్సులు. ఓం ఖం ఠం ఫం షం గదకు నమస్కారం. ఓం వం లం మం క్షం పాంచజన్యమునకు నమస్సులు. ఓం ఘం ఢం

భం హాం లక్ష్మీదేవికి నమస్సులు. ఓం గం డం వం సం పుష్టి కొరకు నమస్కారం. ఓం ధం పం వం సం వనమాలకు నమస్కారం. ఓం సం దం లం శ్రీవత్సునకు నమస్సులు ఓం ఠం చం భం యం కౌస్తుభునకు నమస్సులు. ఓం గురువునకు నమస్సులు. ఓం ఇంద్రాదులకు నమస్సులు. ఓం విష్వక్సేనునికి నమస్కారం.

ఆసనాదీన్ హరేరేతైర్మంత్రైర్దద్యాద్ వృషధ్వజ ।
విష్ణుశక్త్యాః సరస్వత్యాః పూజాం శృణు శుభప్రదామ్ ॥7॥

ఓ వృషధ్వజుడా! ఈ మంత్రములతో హరిని పూజించాలి. ఇపుడు విష్ణుమూర్తి యొక్క స్త్రీశక్తి అయిన సరస్వతి యొక్క పూజావిధానం తెలిపెదను.

ఓం హ్రీం సరస్వత్యై నమః । ఓం హ్రాం హృదయాయ నమః । ఓం హ్రీం శిరసే నమః । ఓం హ్రూం శిఖాయై నమః । ఓం హ్రైం కవచాయ నమః । ఓం హ్రౌం నేత్రత్రయాయ నమః । ఓం హ్రః అస్త్రాయ నమః ॥8॥

ఓం హ్రీం సరస్వతికి నమస్సులు. ఓం హ్రాం ఆమె హృదయానికి నమస్సులు. ఓం హ్రీం ఆమె శిరస్సుకు నమస్సులు. ఓం హ్రూం ఆమె శిఖకు నమస్సులు. ఓం హ్రైం కవచానికి వందనాలు. ఓం హ్రౌం మూడు నేత్రాలకు నమస్సులు. ఓం హ్రః ఆమె ఆయుధములకు నమస్సులు.

శ్రద్ధా ఋద్ధిః కలా మేధా తుష్టిః పుష్టిః ప్రభా మతిః ।
ఓంకారాద్యా నమో ఽన్తాశ్చ సరస్వత్యాశ్చ శక్తయః ॥9॥

శ్రద్ధ, ఋద్ధి, కల, మేధ, తుష్టి, పుష్టి, ప్రభ, మతి, ఇవియన్నియు సరస్వతీదేవి శక్తులు. ఈ మంత్రాలను 'ఓం' తో ప్రారంభించి. 'నమః' తో సమాప్తి చేయాలి.

ఓం క్షేత్రపాలాయ నమః । ఓం గురుభ్యో నమః । ఓం పరమగురుభ్యో నమః ॥10॥

ఓం క్షేత్రపాలకునికి నమస్సులు. ఓం గురువులకు నమస్సులు. పరమగురువులకు నమస్సులు.

పద్మస్థాయాః సరస్వత్యా ఆసనాద్యం ప్రకల్పయేత్ ।
సూర్యాదీనాం స్వకైర్మంత్రైః పవిత్రారోహణం తథా ॥11॥

పద్మంపై నున్న సరస్వతీదేవికి ఆసనాదుల సమర్పించాలి. ఇతర ఉపచారాలను చేయాలి. సూర్యునికి, ఇతర దేవతలకు వారివారి మంత్రోచ్చారణలతో వారివారి ప్రతిమలను నెలకొల్పి ప్రాణప్రతిష్ఠ చేయాలి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే సూర్యాదీనాం సరస్వత్యాశ్చ పూజనం నామ సప్తమోఽధ్యాయః ॥7॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు సూర్యాదులను సరస్వతిని పూజించు అనే పేరుగల ఏడవ అధ్యాయం సమాప్తం.



అష్టమో౽ధ్యాయః – ఎనిమిదవ అధ్యాయం

విష్ణుపూజోపయోగివజ్రనాభమండలనిరూపణమ్ – విష్ణుపూజకై వజ్రనాభమండలనిరూపణం

హరిరువాచ – హరి పలికాడు.

భూమిష్ఠే మణ్డపే స్నాత్వా మణ్డలే విష్ణుమర్చయేత్ ।
పంచరంగికచూర్ణేన వజ్రనాభం తు మండలమ్ ॥1॥

ఓ రుద్రుడా! నేలమీద మండలాకారంతో చేసిన విష్ణువును స్నానానంతరం పూజించాలి. ఇదియంతయు దేవాలయమందలి విశాలప్రదేశంలో చేయాలి. ఈ చిత్రమును అయిదు రంగుల ముగ్గులతో (చూర్ణములతో) గీయాలి.

షోడశైః కోష్ఠకైస్తత్ర సమ్మితం రుద్ర కారయేత్ ।
చతుర్థపఞ్చకోణేషు సూత్రపాతం తు కారయేత్ ॥2॥

దీనియందు పదహారు విభాగాలుండాలి. వజ్రనాభం అను పేరుగల దీ చిత్రం. దారాన్ని మొదటగా నాలుగు మరియు అయిదు మూలలందుంచాలి.

కోణసూత్రాదుభయతః కోణా యే తత్ర సంస్థితాః ।
తేషు చైవ ప్రకుర్వీత సూత్రపాతం విచక్షణః ॥3॥

నిష్ణాతుడైన భక్తుడు దారాలను మిగతా కోణాలకు (చివరలకు) పొడిగించాలి. క్రతువులను ఆచరించుట యందు నేర్పరి అయినవాడు అన్ని మూలలకు దారాన్ని పొడిగించాలి.

తదనన్తరకోణేషు ఏవమేవ హి కారయేత్ ।
ప్రథమా నాభిరుద్దిష్టా మధ్యే రేఖాప్రసఙ్గమే ॥4॥

లోపలి మూలలయందు ఇట్లే చేయాలి. మొదట కేంద్రమందు వుంచి, తరువాత అన్ని రేఖల కూడలి యందు దారముంచాలి.

అంతరేషు చ సర్వేషు అష్టౌ చైవ తు నాభయః ।
పూర్వమధ్యమనాభిభ్యామథ సూత్రం తు భ్రామయేత్ ॥5॥

లోపల అన్నివైపుల అటువంటి ఎనిమిది కేంద్రాలుంటాయి. దారాన్ని మొదటి కేంద్రంనుండి మధ్య కేంద్రాల వరకు చుట్టు త్రిప్పాలి.

అంతరేషు ద్విజశ్రేష్ఠః పాదోనం భ్రామయేత్ హర ।
అనేన నాభిసూత్రస్య కర్ణికాం భ్రామయేచ్ఛివ ॥6॥

ఓ శివా! బ్రాహ్మణోత్తముడు లోపలి భాగాలందు స్వరూపం తయారుచేసుకోవాలి. మూడవ వంతు దారాన్ని చుట్టి దీనిని బట్టి మధ్యభాగమందు కర్ణిక వద్ద దారాన్ని త్రిప్పాలి.

కర్ణికాయా ద్విభాగేన కేసరాణి విచక్షణః ।
తదగ్రేణ సదా విద్వాన్దలాన్యేవ సమాలిఖేత్ ॥7॥

విద్వాంసుడయినవాడు కర్ణికలకు రెండువైపుల పద్మం యొక్క కేసరాలను చిత్రించాలి. పై భాగాన తామరరేకులను చిత్రించాలి.

సర్వేషు నాభిక్షేత్రేషు మానేనానేన సువ్రత ।
పద్మాని తాని కుర్వీత దేశికః పరమార్థవిత్ ॥8॥

నిశ్చలమైన ప్రతిజ్ఞలకు నిలయమైనవాడా! యథార్థవిషయగ్రాహి అయిన భక్తుడు అన్ని బిందువుల యందు తామరపువ్వులను చిత్రించాలి.

ఆదిసూత్రవిభాగేన ద్వారాణి పరికల్పయేత్ ।
ద్వారశోభాం తథా తత్ర తదర్ధేన తు కల్పయేత్ ॥9॥

మొదటిభాగం (సూత్రముతో చేయబడిన) నందు తలుపులు గీయాలి. సగభాగంలో అలంకారాలను చేయాలి.

కర్ణికాం పీతవర్ణేన సితరక్తాదికేశరైః ।
అంతరం నీలవర్ణేన దలాని అసితేన చ ॥10॥

కృష్ణవర్ణేన రజసా చతురశ్రం ప్రపూరయేత్ ।
ద్వారాణి శుక్లవర్ణేన రేఖాః పఞ్చ చ మణ్డలే ॥11॥

సితా రక్తా తథా పీతా కృష్ణా చైవ యథాక్రమమ్ ।
కృత్వైవ మణ్డలఞ్చాదౌ న్యాసం తత్రార్చయేద్ధరిమ్ ॥12॥

ఈ మహాచిత్రానికి ఈ క్రింది విధంగా రంగులను వాడాలి. కర్ణమునకు పసుపు రంగు, కేసరములు తెలుపు ఎరుపు రంగులలో ఉండాలి. లోపలి తూడులు నీలి రంగులో వుండాలి. రేకులు నల్లరంగులో (నీల) ఉండాలి. నాలుగు భాగాలను నల్లరంగుతో పూరించాలి. తలుపులకు తెలుపురంగు, మండలం యొక్క అయిదు రేఖలకు, తెలుపు ఎరుపు మిశ్రమం, పసుపు పచ్చ ముదురునీలం ఉపయోగించాలి. మండలాకారం చిత్తరువు రచించిన పిమ్మట అంగన్యాస కరన్యాసముల ద్వారా దేవతల నాహ్వానించి హరిని ప్రార్థించాలి.

హృన్మధ్యే తు న్యసేద్విష్ణుం మధ్యే సంకర్షణం తథా ।
ప్రద్యుమ్నం శిరసి న్యస్య శిఖాయామనిరుద్ధకమ్ ॥13॥

విష్ణువును హృదయంలో నిలుపుకోవాలి. మధ్యభాగమున సంకర్షణుని, శిరస్సునందు ప్రద్యుమ్నుని, శిఖ యందు అనిరుద్ధుని నిలపాలి.

బ్రహ్మాణం సర్వగాత్రేషు కరయోః శ్రీధరం తథా ।
అహం విష్ణురితి ధ్యాత్వా కర్ణికాయాం న్యసేద్ధరిమ్ ॥14॥

తన సర్వావయవాలను బ్రహ్మార్పణం చేయాలి. బ్రహ్మనిష్ఠ అవవలెను. చేతులందు శ్రీధరుని నిలుపుకోవాలి 'నేను విష్ణువు' ను అను ధ్యానం చేస్తూ కర్ణికలందు శ్రీవిష్ణువును నిలపాలి.

న్యసేత్ సంకర్షణం పూర్వే ప్రద్యుమ్నం చైవ దక్షిణే ।
అనిరుద్ధం పశ్చిమే చ బ్రహ్మాణం చోత్తరే న్యసేత్ ॥15॥

శ్రీధరం రుద్రకోణేషు ఇంద్రాదీన్దిక్షు విన్యసేత్ ।
తతోఽభ్యర్చ్య గంధాద్యైః ప్రాప్నుయాత్పరమం పదమ్ ॥16॥

తూర్పుదిక్కున సంకర్షుణికి న్యాసం చేయాలి. దక్షిణమున ప్రద్యుమ్నునికి, పశ్చిమమున అనిరుద్ధునికి, ఉత్తరమున బ్రహ్మకు శ్రీధరునకు ఇంద్రాది దేవతలకు రుద్రాదికోణాల యందు న్యాసం చేసి గంధాది పూజాద్రవ్యములతో వారిని పూజించి పరమపదం పొందుతున్నాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే విష్ణుపూజోపయోగివజ్రనాభమండల నిరూపణం నామ అష్టమోఽధ్యాయః ॥8॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు విష్ణుపూజకై వజ్రనాభమండలనిరూపణం అనే పేరుగల ఎనిమిదవ అధ్యాయం సమాప్తం.



నవమోఽధ్యాయః - తొమ్మిదవ అధ్యాయం

విష్ణుదీక్షానిరూపణమ్ - విష్ణుదీక్షానిరూపణం

హరిరువాచ - హరి పలికాడు.

సమయే దీక్షితః శిష్యో బద్ధనేత్రస్తు వాససా ।
అష్టాహుతిశతం తస్య మూలమంత్రేణ హోమయేత్ ॥1॥

సకాలంలో వ్రతుడై ఒక బట్టతో తన కళ్ళను మూసుకొని, శిష్యుడు మూలమంత్రంతో నూట ఎనిమిది పర్యాయములు ఆహుతి చేయాలి. వీటి యందు ప్రధాన(మూల)మంత్రాలను ఉపయోగించాలి.

ద్విగుణం పుత్రకే హోమం త్రిగుణం సాధకే మతమ్ ।
నిర్వాణదేశికే రుద్ర! చతుర్గుణముదాహృతమ్ ॥
గురువిష్ణుద్విజస్త్రీణాం హన్తా బధ్యస్త్వదీక్షితైః ॥2॥

ఓ రుద్రుడా! పుత్రక హోమమున రెండింతలు, సాధక హోమమున మూడింతలు, నిర్వాణదేశికమనే హోమమున నాలుగింతలు హవనం చేయాలి. ఇటువంటి దీక్షను పాటించకపోవుటవలన గురు, బ్రాహ్మణ (వైష్ణవ) స్త్రీ హత్యాపాతకం సంభవిస్తుంది.

అథ దీక్షాం ప్రవక్ష్యామి ధర్మాధర్మక్షయఙ్కరీమ్ ।
ఉపవేశ్య బహిః శిష్యాన్ధారణాం తేషు కారయేత్ ॥3॥

దీక్షను గురించి చెప్తున్నాను. ఈ దీక్ష వలన అధర్మం నశిస్తుంది. ధర్మం నిలుస్తుంది. శిష్యులను బయట కూర్చుండబెట్టి ధ్యానం చేయటానికి సిద్ధం చేయాలి.

వాయవ్యా కలయా రుద్ర శోష్యమానాన్విచిన్తయేత్ ।
ఆగ్నేయ్యా దహ్యమానాంశ్చ ప్లావితానమ్భసా పునః ॥4॥

ఓ రుద్రా! వాయువుచే వారు పొడిగా ఉండేటట్లు చేయాలి. వారు అగ్నిచే దహ్యం కావాలి. నీటిచే తడుపబడాలి.

తేజస్తేజసి తం జీవమేకీకృత్య సమాక్షిపేత్ ।
ప్రణవం చిన్తయేత్ వ్యోమ్ని శరీరేఽన్యత్తు కారణమ్ ॥5॥

తేజస్సు వారిని ఏకీభవింపజేస్తుంది? మరల విడిపోతారు. దహరాకాశంలో అతడు ప్రణవమును (ఓం కారాన్ని) ధ్యానించాలి. ఇదియే అన్నిటికి మూలసాధనం.

ఏకైకం యోజయేత్తత్ర క్షేత్రజ్ఞం దేహకారణాత్ ।
ఉత్పాద్య యోజయేత్పశ్చాదేకైకం వృషభధ్వజ ॥6॥

తరువాత ప్రణవోచ్చారణను శరీరానికి మూలకారణమైన అంతర్యామియందు లీనం చేయాలి. ఒక ఆత్మను వేరొక దానితో సమైక్యం చేయాలి.

మణ్డలాదిష్వశక్తస్తు కల్పయిత్వాఽర్చయేద్ధరిమ్ ।
చతుర్ద్వారం భవేత్తచ్చ బ్రహ్మతీర్థాదనుక్రమాత్ ॥7॥

హరిని చిత్తరువునందు పూజించుట అసాధ్యమైతే భక్తితో శ్రద్ధతో శ్రీహరిని పూజించాలి. బ్రహ్మతీర్థం మొదలగు క్రమంలో నాలుగు ద్వారాలందు పూజ జరపాలి.

హస్తం పద్మం సమాఖ్యాతం పత్రాణ్యంగులయః స్మృతాః ।
కర్ణికాతలహస్తం తు నఖాన్యస్య తు కేసరాః ॥8॥

హస్తం పద్మం; వేళ్ళు తామరరేకులు; కర్ణం ఉపరిభాగం; అరచేయి గోళ్ళు కేసరాలు.

తత్రార్చయేద్ధరిం ధ్యాత్వా సూర్యేన్ద్వగ్న్యన్తరేవ చ ।
తం హస్తం పాతయేన్మూర్ధ్ని శిష్యస్య తు సమాహితః ॥9॥

సూర్యచంద్రాగ్నుల మధ్య హరిని ధ్యానించి, పూజించాలి. సరియైన నిష్ఠతో శిష్యుని శిరస్సున అరచేయిని వుంచాలి.

హస్తే విష్ణుః స్థితో యస్మాద్విష్ణుహస్త స్తత స్త్వయమ్ ।
నశ్యన్తి స్పర్శనాత్తస్య పాతకాన్యఖిలాని చ ॥10॥

విష్ణునివాసం అరచేతి యందు కనుక ఈ అరచేయి విష్ణువుదే. ఈ అరచేతిస్పర్శ వలన సమస్తపాపాలు నశిస్తాయి.

గురుః శిష్యం సమభ్యర్చ్య నేత్రే బద్ధే తు వాససా ।
దేవస్య ప్రముఖం కృత్వా పుష్పాణి మోచయేత్తతః ॥
పుష్పం నిపతితం యత్ర మూర్ధో దేవస్య శార్ఙ్గిణః ॥11॥

గురువు మొదటగా వస్త్రంతో శిష్యుని కళ్ళు మూసి, దేవుని ఎదురుగా కూర్చుండబెట్టి, పుష్పములను వదలాలి. పువ్వులు శార్ఙ్గధనువుని శిరస్సున పడునట్లు అర్పించాలి.

తన్నామ కారయేత్తస్య స్త్రీణాం నామాంకితం స్వకమ్ ।
శూద్రాణాం దాససంయుక్తం కారయేత్తు విచక్షణః ॥12॥

అతను తన పేరు, తన భార్యలపేరును ఉచ్చరించాలి. తన పేరును తానే ఎన్నుకోవాలి. విద్యావంతుడైన గురువు శూద్రుల పేర్లను నిర్ణయించాలి. వారి పేర్ల చివర 'దాస' అను పదాన్ని చేర్చాలి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే విష్ణుదీక్షానిరూపణం నామ నవమోఽధ్యాయః ॥9॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు విష్ణుదీక్షానిరూపణం అనే పేరుగల తొమ్మిదవ అధ్యాయం సమాప్తం.

దశమోఽధ్యాయః – పదవ అధ్యాయం

లక్ష్మ్యర్చన నిరూపణమ్ – లక్ష్మీపూజావిధిని నిరూపించుట

హరిరువాచ – హరి పలికాడు.

శ్ర్యాదిపూజాం ప్రవక్ష్యామి స్థండిలాదిషు సిద్ధయే ।
ఓం శ్రీం హ్రీం మహాలక్ష్మ్యై నమః ।
శ్రాం శ్రీం శ్రూం శ్రైం శ్రౌం శ్రః క్రమాద్ధృదయం చ శిరః శిఖామ్ ।
కవచం నేత్రమస్త్రం చ ఆసనం మూర్తిమర్చయేత్ ॥1॥

లక్ష్మీదేవియొక్క పూజను వివరిస్తాను. స్థండిలం యొక్క పూజను వివరిస్తాను. చతురస్రాకారంలో నేలను యాగం కొరకు తయారుచేసి, పూజచేయుటను స్థండిలపూజ అంటారు. ఇది సిద్ధులను పొందుటకు చేస్తారు. మానవాతీతశక్తులు సిద్ధించుటకు యోగం ద్వారా పొందుతారు. ఏదైనా కోరిక సిద్ధించుటకు కూడా యోగం ద్వారా సిద్ధింపచేసుకొంటారు. ఓం శ్రీం హ్రీం మహాలక్ష్మికి వందనములు. శ్రాం శ్రీం శ్రూం శ్రైం శ్రౌం శ్రః క్రమముగా శిరస్సు హృదయం, శిరస్సు, శిఖ, కవచం, కళ్ళు, ఆసనం (స్థానం), విగ్రహమును అర్చించాలి.

మణ్డలే పద్మగర్భే చ చతుర్ద్వారి రజోఽన్వితే ।
చతుః షష్ట్యన్తమష్టాది ఖాక్షేఖాన్యాది మణ్డలమ్ ॥
ఖాక్షీందుసూర్యగం సర్వం ఖాదివేదేన్దువర్తనాత్ ॥2॥

లక్ష్మీమఙ్గాని చైకస్మిన్ కోణే దుర్గాం గణం గురుమ్ ।
క్షేత్రపాలమథాగ్న్యాదౌ హోమాన్ జుహావ కామభాక్ ॥
ఓం ఘం టం డం హం శ్రీమహాలక్ష్మ్యై నమః ॥3॥

నిర్దేశించిన చిత్తరువునందు తామరపువ్వు గీయబడగా, నాలుగు ద్వారాలు ధూళితో కూడి అరవై నాలుగు మూలలు రంగులతో చిత్రింపబడి, నాలుగు తలుపులు కలిగియుంటాయి. కోరిన కోరికలు నెరవేరుటకు ఈ మండలానికి హోమం చేయాలి. సూర్యచంద్రులకు, లక్ష్మీదేవికి, ఆమె సర్వావయవములకు (నాలుగు మూలలందు) దుర్గ, గణ, గురు క్షేత్రపాలకులు (విష్ణువు) వీరందరిని మండలమున నెలకొల్పాలి. ఓం ఘం టం డం హం అను మంత్రంతో మహాలక్ష్మిని పూజించాలి. లక్ష్మిని ఇతర కుటుంబసభ్యులతో పాటు అలంకరించి పూజించాలి.

అనేన పూజయేల్లక్ష్మీం పూర్వోక్తపరివారకైః ।
ఓం సౌం సరస్వత్యై నమః । ఓం హ్రీం సౌం సరస్వత్యై నమః ॥4॥

పూర్వం తెలిపిన పరివారంతో లక్ష్మీదేవిని పూజించాలి. ఓం సౌం సరస్వతీదేవికి నమస్సులు. ఓం హ్రీం సౌం సరస్వతీదేవికి నమస్సులు.

ఓం హ్రీం వద వద వాగ్వాదిని స్వాహా ।
ఓం హ్రీం సరస్వత్యై నమః ॥5॥

ఓం హ్రీం పలుకు. పలుకు ఓ వాక్‌దేవతా! నీకు స్వాహాదేవి ద్వారా హవిస్సు సమర్పిస్తున్నాను. ఓం హ్రీం సరస్వతీదేవికి నమస్కారం.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే లక్ష్మ్యర్చన నిరూపణం నామ దశమోఽధ్యాయః ॥10॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు లక్ష్మీపూజావిధిని నిరూపించుట అనే పేరుగల పదవ అధ్యాయం సమాప్తం.



ఏకాదశోఽధ్యాయః - పదకొండవ అధ్యాయం

నవవ్యూహార్చనమ్ - నవవ్యూహార్చన

హరిరువాచ - హరి పలికాడు.

నవవ్యూహార్చనం వక్ష్యే యదుక్తం కశ్యపాయ హి ।
జీవముత్క్షిప్య మూర్ధన్యం నాభ్యాం వ్యోమ్ని నివేశయేత్ ॥1॥

ఇపుడు నేను ఇదివరలో కశ్యపునకు తెలిపిన నవవ్యూహార్చనావిధానాన్ని వివరిస్తా. ఈ తొమ్మిది వ్యూహాలతో కూడిన అర్చనావిధానంలో శిరస్సు ద్వారా ప్రధాన వాయువును పీల్చి, నాభియందు నిలిపి, శూన్యము నందుంచాలి.

తతో రమితి బీజేన దహేద్భూతాత్మకం వపుః ।
యమిత్యనేన బీజేన తచ్చ సర్వం వినాశయేత్ ॥2॥

పిమ్మట 'రమ్' అను బీజాక్షరంతో ఈ భౌతికశరీరాన్ని దహించాలి. మరల బీజాక్షరం 'యం' అనుదానితో మొత్తమంతను నాశనం చేయాలి.

లమిత్యనేన బీజేన ప్లావయేత్ సచరాచరమ్ ।
వమిత్యనేన బీజేన చింతయేదమృతం తతః ॥3॥

'లమ్' అను బీజాక్షరంతో సమస్త చరాచరప్రపంచాన్ని ముంచివేయాలి. 'వమ్' అను బీజాక్షరం వలన అమృతాన్ని పొందుటకు తహతహలాడాలి. అమృతత్వం అనగా నాశనం లేకుండుటను సాధించాలి.

తతో బుద్బుదమధ్యే తు పీతవాసాశ్చతుర్భుజః ।
అహం మతస్తథా స్నానం ధ్యానేన పరిచింతయేత్ ॥4॥

బుడగల మధ్య పసుపుపచ్చవర్ణంలో శ్రీమహావిష్ణువును చతుర్భుజాలతో కూడినవానిని మానసికంగా ధ్యానం చేయాలి. స్నానాదికాలను ముగించి ధ్యానించాలి.

మంత్రన్యాసం తతః కుర్యాత్ త్రివిధం కరదేహయోః ।
ద్వాదశాక్షరబీజేన ఉక్తబీజైరనన్తరమ్ ॥
షడఙ్గేన తతః కుర్యాత్సాక్షాద్యేన హరిర్భవేత్ ॥5॥

పన్నెండు బీజాక్షరాలతో కూడినమంత్రాన్ని చేతులతో దేహంతో మూడు రకాలయిన మంత్రన్యాసం చేయాలి. పైన తెలిపిన బీజాక్షరాలతో హరిని ఆవాహనం చేసికోవాలి. ఇదియు అంగన్యాసం ద్వారా చేయాలి. హరిని ఆవాహనం చేసికోవాలి.

దక్షిణాఙ్గుష్ఠమారభ్య మధ్యాఙ్గుష్ఠం దలే న్యసేత్ ।
మధ్యే బీజద్వయం న్యస్య న్యసేదఙ్గే తతః పునః ॥6॥

కుడి బ్రొటనవ్రేలుతో ప్రారంభించి బ్రొటనవ్రేలు మధ్యభాగాన్ని తామరరేకు మధ్యభాగాన వుంచాలి. కేంద్రమునందు రెండు బీజాక్షరాల నుంచి, మరల వాటిని అంగమందుంచాలి.

హృచ్ఛిరసి శిఖావర్మ వక్త్రాక్ష్యుదరపృష్ఠతః ।
బాహ్వోశ్చ కరయోర్జాన్వోః పాదయోశ్చాపి విన్యసేత్ ॥7॥

కేంద్రమునందు రెండు బీజాక్షరాల నుంచి, మరల అంగమందుంచాలి. వాటిని హృదయం, శిరస్సు, శిఖ, కళ్ళు, పొట్ట, వీపుయందు నిలపాలి. భుజాలు, చేతులు, మోకాళ్ళు పాదాలు వీటియందు నిలపాలి.

పద్మాకారౌ కరౌ కృత్వా మధ్యే ఉఙ్గుష్ఠం నివేశయేత్ ।
చింతయేత్తత్ర సర్వేశం పరం తత్త్వమనామయమ్ ॥8॥

చేతులను పద్మాకారంగా వుంచి మధ్యన బ్రొటనవ్రేలును ఉంచాలి. సర్వేశ్వరుడైన విష్ణువును ధ్యానించాలి. ఆయనయే అందరికి ప్రభువు.

క్రమాచ్చైతాని బీజాని తర్జన్యాదిషు విన్యసేత్ ।
తతో మూర్ధాక్షివక్త్రేషు కంఠే చ హృదయే తథా ॥
నాభౌ గుహ్యే తథా జాన్వోః పాదయోర్విన్యసేత్ క్రమాత్ ॥9॥

ఈ శక్తివంతమయిన బీజాక్షరాలను చూపుడువ్రేలు మరియు ఇతర వ్రేళ్ళయందు వుంచాలి. తరువాత క్రమంగా శిరస్సు, కళ్ళు, నోరు, మెడ, గుహ్యస్థానం, మోకాళ్ళు, నాభి, పాదములందుంచాలి.

పాణ్యోః షడఙ్గబీజాని న్యస్య కాయే తతో న్యసేత్ ।
అఙ్గుష్ఠాదికనిష్ఠాన్తం విన్యసేద్ బీజపఞ్చకమ్ ॥10॥

చేతియందు షడంగ బీజాక్షరాలనుంచి శరీరంపై వాటిని ఉంచాలి. అపుడు అయిదు బీజాక్షరాలను బ్రొటనవ్రేలు నుండి చిటికినవ్రేలు వరకు ఉంచుతూ జపించాలి.

కరమధ్యే నేత్రబీజమఙ్గన్యాసేఉప్యయం క్రమః ।
హృదయే హృదయం న్యస్య శిరః శిరసి విన్యసేత్ ॥11॥

నేత్రబీజమును కర (చేయి) మధ్యభాగాన ఉంచాలి. అంగన్యాసమున పై క్రమమునే పాటించాలి. ఆ క్రమంలో హృదయమును హృదయమందు, శిరస్సును శిరస్సునందుంచాలి.

శిఖాయాం తు శిఖాం న్యస్య కవచం సర్వతస్తనౌ ।
నేత్రం నేత్రే విధాతవ్యం అస్త్రం చ కరయోర్ద్వయోః ॥12॥

శిఖను శిఖ యందుంచిన పిమ్మట కవచంచే శరీరమంతటను కప్పాలి. కళ్ళు కళ్ళయందుంచి, రెండుచేతుల యందు ఆయుధములుండాలి.

తేనైవ చ దిశో బద్ధ్వా పూజావిధిమథాచరేత్ ।
హృదయే చిన్తయేత్ పూర్వం యోగపీఠం సమాహితః ॥13॥

అన్ని దిగ్బంధనాలు చేసి, పూజావిధానాన్ని ఆచరించాలి. మొదటగా నిశ్చలమనస్సుతో యోగపీఠాన్ని ధ్యానించాలి. మనస్సున నిలుపుకోవాలి.

ధర్మజ్ఞానఞ్చ వైరాగ్యమైశ్వర్యఞ్చ యథాక్రమమ్ ।
ఆగ్నేయాదౌ చ పూర్వాదావధర్మాదీంశ్చ విన్యసేత్ ॥14॥

ఆగ్నేయాది దిక్కులయందు వరుసగా ధర్మం, జ్ఞానం, వైరాగ్యం, ఐశ్వర్యా(సంపద)లను వుంచాలి. తూర్పు నుండి వచ్చు దిక్కులయందు అధర్మం మొదలగు వానిని వుంచాలి.

ఏభిః పరిచ్ఛన్నతనుం పీఠభూతం తదాత్మకమ్ ।
అనన్తం విన్యసేత్ పశ్చాత్ పూర్వకాయోన్నతం స్థితమ్ ॥15॥

వీటినన్నింటిచేత బాగుగా కప్పబడిన అనంతమును వుంచాలి. అనంతం వాటిని పోలివుంటుంది. ముందుభాగం పైకి లేచిన ఆధారపీఠం వలె పనిచేస్తుంది.

తతో విద్యాసరోజాతం దలాష్టసమదిగ్దలమ్ ।
సితాబ్జం శతపత్రాఢ్యం విప్రకీర్ణోర్ధ్వకర్ణికమ్ ॥16॥

విద్య అను కొలనులో జనించిన తెల్లతామర పూవునందు ధ్యానముంచాలి. దిక్కులను పోలిన ఎనిమిది రేకులు ఒకే తీరుగా వుండి, వంద ఆకులు పైకి వ్యాపించిన కేసరాలు కలదియై వుంటుంది.

ధ్యాత్వా వేదాదినా పశ్చాత్ సూర్యసోమానలాత్మనామ్ ।
మణ్డలాని క్రమాదేవముపర్యుపరి చిన్తయేత్ ॥17॥

వేదాదులతో సూర్య, చంద్ర, అగ్నుల యొక్క పై పై పొరలయందు, ఆత్మయందును ధ్యానం నిలుపుతూ వుండాలి.

తతః పూర్వాది దిక్సంస్థాః శక్తీః కేశవగోచరాః ।
విమలాద్యా న్యసేదష్టౌ నవమీం కర్ణికాగతామ్ ॥18॥

విమల మొదలగు పేర్లు గల అష్టశక్తులను తూర్పుతో ఆరంభించి, ఆయా దిక్కులయందుంచి ధ్యానించాలి. తొమ్మిదవ శక్తిని కర్ణికయందు నిలిపి ధ్యానించాలి.

ఏవం ధ్యాత్వా సమభ్యర్చ్య యోగపీఠమనన్తరమ్ ।
మనసాఽఽవాహ్య తత్రేశం హరిం శార్ఙ్గం న్యసేత్ పునః ॥19॥

ఈ విధంగా యోగపీఠాన్ని అలంకరించి, ధ్యానించి, తదుపరి మనస్సునందు స్వామి హరిని ఆవాహనం చేసి, శార్ఙ్గ మను ధనుస్సుతో కూడిన వానినిగా అచ్చట నిలపాలి.

హృదయాదీని పూర్వాదిచతుర్దిగ్దలయోగతః ।
మధ్యే నేత్రం తు కోణేషు అస్త్రమస్త్రం న్యసేత్తతః ॥20॥

మధ్యభాగంలో కన్ను నుంచి అస్త్రమంత్రమున మూలల యందు, హృదయంతో తూర్పు నుండి నాలుగు దిక్కుల నాలుగు దళముల యందుంచి ధ్యానించాలి.

సంకర్షణాది బీజాని పూర్వాది క్రమయోగతః ।
ద్వారి పూర్వే పరే చైవ వైనతేయం తు విన్యసేత్ ॥21॥

తూర్పున సంకర్షణ మంత్రమునందలి బీజాక్షరాలను క్రమంగా ఐక్యం చేస్తూ, తూర్పుపశ్చిమ ద్వారాలయందు గరుడుని వుంచాలి.

సుదర్శనం సహస్రారం దక్షిణే ద్వారి విన్యసేత్ ।
శ్రియం దక్షిణతో న్యస్య లక్ష్మీముత్తరతస్తథా ॥22॥

దక్షిణదిక్కునందు శ్రీని, ఉత్తరదిక్కున లక్ష్మీదేవిని వెయ్యి ఇరుసులు కలిగిన సుదర్శనచక్రాన్ని దక్షిణ ద్వారం దగ్గర వుంచాలి.

ద్వార్యుత్తరే గదాం న్యస్య శంఖం కోణేషు విన్యసేత్ ।
దేవదక్షిణతః శార్ఙ్గం వామే చైవ సుధీర్న్యసేత్ ॥23॥

ఉత్తరమూలన గదనుంచి శంఖమును మూలలందుంచాలి. తెలివిగల భక్తుడు శార్ఙ్గధనువును దేవుని ప్రతిమకు కుడివైపున గాని, ఎడమవైపునగాని వుంచాలి.

తద్వత్ఖడ్గం తథా చక్రం న్యసేత్పార్శ్వద్వయోర్ద్వయమ్ ।
తతోఽన్తర్లోకపాలాంశ్చ స్వదిగ్భేదేన విన్యసేత్ ॥24॥

ఇదే విధంగా ఖడ్గమును, చక్రమును ఇరువైపుల వుంచి, వారివారి స్థానాలలో ఇంద్రాది లోకపాలకులను వుంచాలి. అనగా తూర్పు మొదలగు దిక్కుల యందు లోకపాలకులను వరుసగా వుంచాలి.

వజ్రాదీన్యాయుధాంశ్చైవ తథైవ వినివేశయేత్ ।
ఊర్ధ్వం బ్రహ్మ తథాఽనన్తమధశ్చ పరిచిన్తయేత్ ॥25॥

వజ్రాయుధం మొదలగు ఆయుధాలను వుంచాలి. అతడు బ్రహ్మను గురించి పైవైపున అనంతుని క్రింది వైపున ధ్యానించాలి. అనంతుడు అనగా విష్ణువు లేక ఆదిశేషువు.

సర్వం ధ్యాత్వేతి సంపూజ్య ముద్రాః సందర్శయేత్తతః ।
అంజలిః ప్రథమా ముద్రా క్షిప్రం దేవప్రసాదనీ ॥26॥

అలంకరించిన వారినందరిని ధ్యానించి ముద్రలను చూపాలి. (ధ్యానించేటప్పుడు వ్రేళ్ళను చూపుతూ చేసే ముద్ర) అంజలి ప్రథమ ముద్ర, చేతులు, అర చేతులుకట్టుకొని చేయునది. దీని వలన శీఘ్రంగా దేవతల కరుణాకటాక్షం లభిస్తుంది.

వందనీ హృదయాసక్తా సార్ధం దక్షిణతోన్నతా ।
ఊర్ధ్వాంగుష్ఠో వామముష్టిర్దక్షిణాంగుష్ఠబంధనః ॥27॥

వందని అనునది రెండవ ముద్ర. ఇందు కుడిచేతిని పైకెత్తి హృదయంపై నిలపాలి. పైకి ఎత్తిన ఎడమ పిడికిలిని ఎత్తిన (పైకి) బొటనవ్రేలుతో కలిపి, కుడి బొటన వ్రేలుతో మూయాలి.

సవ్యస్య తస్య చాంగుష్ఠో యః స ఊర్ధ్వః ప్రకీర్తితః ।
తిస్రః సాధారణా హ్యేతా మూర్తిభేదేన కల్పితాః ॥28॥

ఈ ప్రక్రియయందు ఎడమచేతి బొటన వ్రేలును పైకి ఎత్తాలి. ఈ మూడును సాధారణమైన ప్రక్రియలు, విగ్రహముల రూపమును బట్టి ఇవి మారుతుంటాయి.

కనిష్ఠాదిప్రయోగేణ అష్టౌ ముద్రా యథాక్రమమ్ ।
అష్టానాం పూర్వబీజానాం క్రమశస్త్వవధారయేత్ ॥29॥

చిటికిన (చిన్న) వ్రేలును ఉపయోగించునపుడు మిగతావ్రేళ్ళను ఉపయోగించునపుడు క్రమంగా ఎనిమిది ముద్రలు చూపాలి. క్రమంగా మంత్రములను (ఎనిమిది బీజములను) మనస్సున ధారణచేయాలి.

అంగుష్ఠేన కనిష్ఠాన్తం నామయిత్వాంగుళిత్రయమ్ ।
ముద్రేయం నరసింహస్య న్యుబ్జం కృత్వా కరద్వయమ్ ॥30॥

చిటికిన వేలు చివరకు వచ్చేటట్లు మూడు వ్రేళ్ళను మడిచి, బొటన వ్రేలుతో సహా అట్లువుంచి, రెండు చేతులను క్రిందకు వంచితే "నారసింహముద్ర" వస్తుంది.

సవ్యహస్తం తథోత్తానం కృత్వోర్ధ్వం భ్రామయేచ్ఛనైః ।
నవమీయం స్మృతా ముద్రా వరాహాభిమతా సదా ॥31॥

ఎడమచేతిని పైకి ఎత్తి, నెమ్మదిగా పైకి త్రిప్పాలి. ఈ ముద్రను తొమ్మిదవది అయిన వరాహముద్ర అంటారు.

ముష్టిద్వయమథోత్తానమృజ్వేకైకేన మోచయేత్ ।
కుఞ్చయేత్సర్వముద్రాశ్చ అంగముద్రేయముచ్యతే ॥32॥

పిడికిలి రెండింటిని పైకి నిటారుగా ఎత్తి, ఒక దాని తరువాత వేరొక దానిని సడలించి, మరల అన్నిటిని మూసివుంచితే ఈ ముద్రను అంగముద్ర అంటారు.

ముష్టిద్వయమథో బధ్వా ఏవమేవానుపూర్వశః ।
దశానాం లోకపాలానాం ముద్రాశ్చ క్రమయోగతః ॥33॥

ఇలాగే పిడికిళ్ళను క్రిందకు బంధించిన ముద్ర లోకపాలముద్ర ఇలా క్రమంగా పది లోకపాలకుల ముద్రలు పట్టాలి.

స్వరమాద్యం ద్వితీయం చ ఉపాన్త్యశ్చాన్తమేవ చ ।
వాసుదేవో బలః కామో హ్యనిరుద్ధో యథాక్రమమ్ ॥34॥

మొదటి అచ్చు, రెండవది, ఆఖరుదానికంటె ముందుది, ఆఖరిది క్రమంగా వాసుదేవ, బలి, కామ, అనిరుద్ధులనుద్దేశించిన ముద్రలుగా తెలిసికోవాలి.

ప్రణవస్తత్సదిత్యేతత్ హుం క్షౌం భూరితి మంత్రకాః ।
నారాయణస్తథా బ్రహ్మా విష్ణుః సింహో వరాహరాట్ ॥35॥

ఓం, తత్సద్, హుం, క్షౌం, భూః అనేవి నారాయణ, బ్రహ్మ, విష్ణు, నృసింహ, వరాహ రూపాలకు మంత్రాలు.

సితారుణహరిద్రాభా నీలశ్యామలలోహితాః ।
మేఘాగ్నిమధుపింగాభా వర్ణతో నవనామకాః ॥36॥

ఈ ముద్రలకు తొమ్మిది పేర్లు, తెలుపు, ఎరుపు, పసుపు, నీలం, నలుపు, ముదురునీలం, మేఘంరంగు, నిప్పురంగు, తేనెరంగు, అను తొమ్మిది గలవు.

కం టం జం పం శం గరుత్మాన్ స్యాత్ జం ఖం వం చ సుదర్శనమ్ ।
ఖం చం ఫం షం గదా దేవీ వం లం మం క్షం చ శఙ్ఖకమ్ ॥37॥

కం టం జం పం శం గరుత్మంతుడు, జం ఖం వం సుదర్శనము, ఖం చం ఫం షం గద (దేవిముద్ర), వం లం మం క్షం శంఖువునకు ముద్రలు.

ఘం ధం వం భం హం భవేత్ శ్రీశ్చ గం జం వం శం చ పుష్టికా ।
ఘం వం చ వనమాలా స్యాత్ శ్రీవత్సం దం సం భవేత్ ॥38॥

ఘం ధం వం భం హం శ్రీ ముద్ర, గం జం వం శం పుష్టిక, ఘం వం వనమాలాముద్ర అవుతుంది. దం సం శ్రీవత్సముద్ర అవుతుంది.

ఛం డం పం యం కౌస్తుభః ప్రోక్తాశ్చానన్తో హ్యహమేవ చ॥
ఇత్యంగాని యథాయోగం దేవదేవస్య వై దశ ॥39॥

ఛం డం పం యం అనునవి కౌస్తభమణికి ముద్ర. ఈ అవయవాలు కలిగిన స్వామి 'నేనే అనంతుడను' అనునట్లు చేయాలి. ఇవి దేవదేవుని పది అంగములు.

గరుడోఽమ్బుజసంకాశో గదా చైవాసితాకృతిః ।
పుష్టిః శిరీషపుష్పాభా లక్ష్మీః కాంచనసన్నిభా ॥40॥

గరుడుని వర్ణం పద్మమును పోలివుంటుంది. గద తెల్లనిరంగులో వుంటుంది. పుష్టి (రంగు) శిరీషపుష్పం వలె వుంటుంది. లక్ష్మి బంగారుపుప్పొడివలె వుంటుంది.

పూర్ణచంద్రనిభః శంఖః కౌస్తుభస్త్వరుణద్యుతిః ।
చక్రం సూర్య సహస్రాభం శ్రీవత్సః కున్దసన్నిభః ॥41॥


శంఖం పూర్ణచంద్రుని కాంతి కలిగి వుంటుంది. కౌస్తుభం ఎరుపు, నీలం మిశ్రమంతో వుంటుంది. సుదర్శనచక్రం వేయిసూర్యుల కాంతి కలిగివుంటుంది. శ్రీవత్సం మల్లెపూవు రంగులో వుంటుంది.

పఞ్చవర్ణనిభా మాలా హ్యనన్తో మేఘసన్నిభః ।
విద్యుద్రూపాణి చాస్త్రాణి యాని నోక్తాని వర్ణతః ॥
అర్ఘ్యపాద్యాది వై దద్యాత్ పుండరీకాక్షవిద్యయా ॥42॥

మాల (దండ) అయిదు రంగులతో వుంటుంది. అనంతుడు మేఘమును పోలివుంటాడు. ఆయుధములన్నీ మెరుపు తీగలవలె వుంటాయి. వాటి రంగులను పేర్కొనలేదు. పుండరీకాక్ష విద్య ననుసరించి భక్తుడు అర్ఘ్యపాద్యములను ఈయాలి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే నవవ్యూహార్చనం నామ ఏకాదశో ఽధ్యాయః ॥11॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు నవవ్యూహార్చన అనే పేరుగల పదకొండవ అధ్యాయం సమాప్తం.



ద్వాదశోఽధ్యాయః - పన్నెండవ అధ్యాయం

పూజానుక్రమనిరూపణమ్ - పూజాక్రమాన్ని నిరూపించుట

హరిరువాచ - హరి పలికాడు.

పూజానుక్రమసిద్ధ్యర్థం పూజానుక్రమ ఉచ్యతే ।
ఓం నమ ఇత్యాదౌ పరమాత్మనః సంస్మృతిః ॥1॥

విజయాన్ని సాధించుటకు పూజవిధానక్రమాన్ని తెలుపుతాను. పరమాత్మను బాగుగా ధ్యానించటం "ఓం నమః" అను మంత్రంతో ప్రారంభించాలి.

యం వం లం రమితి కాయశుద్ధిః ।
ఓం నమ ఇతి చతుర్భుజాత్మనిర్మాణమ్ ॥2॥

యం, వం, లం, రం అను మంత్రంతో శరీరశుద్ధి కావాలి. ఓం నమః అను మంత్రంతో చతుర్భుజములతో కూడిన విగ్రహాన్ని స్మరించాలి.

తత స్త్రివిధాకార విన్యాసః ।
తతో హృదిస్థయోగపీఠపూజా ॥3॥

పిమ్మట మూడు విధాలైన ఆకారముల నుంచుట, మనస్సున నిలుపుకున్న యోగపీఠానికి పూజ చేయాలి.

ఓం అనన్తాయ నమః । ఓం ధర్మాయ నమః । ఓం జ్ఞానాయ నమః । ఓం వైరాగ్యాయ నమః । ఓం ఐశ్వర్యాయ నమః । ఓం అధర్మాయ నమః । ఓం అజ్ఞానాయ నమః । ఓం అవైరాగ్యాయ నమః । ఓం అనైశ్వర్యాయ నమః । ఓం పద్మాయ నమః । ఓం ఆదిత్యమండలాయ నమః । ఓం చంద్రమండలాయ నమః । ఓం వహ్నిమండలాయ నమః । ఓం విమలాయై నమః । ఓం ఉత్కర్షిణ్యై నమః । ఓం జ్ఞానాయ నమః । ఓం క్రియాయై నమః । ఓం యోగాయై నమః । ఓం ప్రహ్వ్యాయై నమః । ఓం సత్యాయై నమః । ఓం ఈశానాయై నమః । ఓం సర్వతోముఖ్యై నమః । ఓం సాంగోపాంగాయ హరేరాసనాయ నమః । తతః కర్ణికాయాం అం వాసుదేవాయ నమః । ఆం హృదయాయ నమః । ఈం శిరసే నమః । ఊం శిఖాయై నమః । ఐం కవచాయ నమః । ఔం నేత్రత్రయాయ నమః । అః ఫట్ అస్త్రాయ నమః । ఆం సంకర్షణాయ నమః । అం ప్రద్యుమ్నాయ నమః। అః అనిరుద్ధాయ నమః । ఓం అః నారాయణాయ నమః । ఓం తత్సద్బ్రహ్మణే నమః । ఓం హుం విష్ణవే నమః । క్షౌం నరసింహాయ భూర్వరాహాయ కం టం జం శం వైనతేయాయ జం ఖం వం సుదర్శనాయ ఖం చం ఫం షం గదాయై వం లం మం క్షం పాంచజన్యాయ ఘం ధం భం హం శ్రియై గం దం వం శం పుష్ట్యై ఘం వం వనమాలాయై దం శం శ్రీవత్సాయ ఛం డం యం కౌస్తుభాయ శం శార్ఙ్గాయ ఇం ఇషుధిభ్యాం చం చర్మణే ఖం ఖడ్గాయ సురాధిపతయే అగ్నయే తేజోధిపతయే యమాయ ధర్మాధిపతయే క్షం నైరృతాయ రక్షోధిపతయే వరుణాయ జలాధిపతయే యోం వాయవే ప్రాణాధిపతయే ఘః ధనదాయ ధనాధిపతయే హౌం ఈశానాయ విద్యాధిపతయే

ఓం వజ్రాయ శక్త్యై ఓం దణ్డాయ ఖడ్గాయ ఓం పాశాయ ధ్వజాయ గదాయై త్రిశూలాయ లం అనంతాయ పాతాలాధిపతియే ఖం బ్రహ్మణే సర్వలోకాధిపతయే ఓం నమో భగవతే వాసుదేవాయ నమః ॥ ఓం నమః । ఓం నం నమః । ఓం మోం నమః। ఓం భం నమః । ఓం గం నమః । ఓం వం నమః। ఓం తేం నమః । ఓం వాం నమః। ఓం సుం నమః । ఓం దేం నమః । ఓం వాం నమః । ఓం యం నమః । ఓం ఓం నమః । ఓం నం నమః । ఓం మోం నమః । ఓం నాం నమః । ఓం రాం నమః । ఓం యం నమః । ఓం ణాం నమః । ఓం యం నమః । ఓం నమో భం గం వం తేం వాం సుం దేం వాం యం ఓం నమో నారాయణాయ నమః । ఓం పురుషోత్తమాయ నమః ॥4॥

ఓం అనంతునకు నమస్సులు. ఓం ధర్మమునకు నమస్కారం. ఓం జ్ఞానమునకు నమస్సులు. ఓం వైరాగ్యమునకు నమస్సులు. ఓం ఐశ్వర్యమునకు నమస్కారం. ఓం అధర్మమునకు (పాపమునకు) నమస్సులు. ఓం అజ్ఞానమునకు నమస్సులు. ఓం ప్రాపంచిక విషయములకు నమస్సులు. ఓం బీదరికమునకు నమస్సులు. ఓం పద్మమునకు నమస్సులు. ఓం ఆదిత్య(సూర్య)మండలమునకు నమస్కారం. ఓం చంద్రమండలమునకు నమస్సులు. ఓం వహ్ని(అగ్ని) మండలమునకు నమస్సులు. ఓం విమలలకు నమస్కారం ఓం ఉత్కర్షణకు నమస్సులు. ఓం జ్ఞానమునకు నమస్సులు. ఓం క్రియకు నమస్కారం ఓం యోగమునకు నమస్సులు. ఓం ప్రహ్వాకు నమస్కారం. ఓం సత్యమునకు నమస్కారం. ఓం ఈశానమునకు నమస్సులు. ఓం సర్వతోముఖునకు నమస్సులు. ప్రధాన అప్రధానమైన(సూక్ష్మమైన) అంగ, ఉపాంగములతో కూడిన హరియొక్క స్థానమునకు నమస్సులు. అంతట కర్ణమున అం వాసుదేవునికి నమస్సులు. ఆం హృదయస్థానమునకు నమస్సులు. ఈం శిరస్సుకు నమస్సులు. ఊం శిఖకు మనస్సులు. ఐం కవచమునకు నమస్సులు. ఓం తత్ సత్ బ్రహ్మకు నమస్సులు. ఓం హుం విష్ణువుకు నమస్సులు. ఔం త్రినేత్రధారి నమస్సులు. అం ఫట్ అస్త్రములకు (ఆయుధములకు) నమస్సులు. ఆం సంకర్షణునికి నమస్సులు. అం ప్రద్యుమ్నునికి నమస్సులు. అః అనిరుద్ధునికి నమస్సులు. ఓం అః నారాయణునికి నమస్సులు. ఓం తత్ సద్ బ్రహ్మకు నమస్సులు. ఓం హుం విష్ణువుకు నమస్సులు. క్షౌం నరసింహస్వామికి నమస్సులు. భూః వరాహరూపమునకు నమస్సులు. కం టం జం శం వినతకుమారునకు గరుత్మంతునకు నమస్సులు. జం ఖం వం సుదరుర్శనునికి నమస్సులు. ఖం చం ఫం షం గదకు నమస్సులు. వం లం మం క్షం పాంచజన్యమునకు నమస్సులు. ఘం ఢం భం హం శ్రీకి నమస్సులు. గం డం వం శం పుష్టికి నమస్సులు. ఘం వం వనమాలకు నమస్సులు. దం శం శ్రీవత్సలాంఛనమునకు నమస్సులు. ఛం డం యం కౌస్తుభమణికి నమస్సులు. శం శార్ఙ్గమునకు నమస్సులు(ధనస్సునకు నమస్సులు). ఇం బాణములకు నమస్కారం. చం చర్మపు తొడుగునకు నమస్సులు. ఖం ఖడ్గమునకు నమస్సులు. దేవతాధిపతి అయిన ఇంద్రునకు నమస్సులు. తేజస్సుకు అధిపతి అయిన అగ్నికి నమస్సులు. ధర్మదేవత ప్రభువైన యమునకు నమస్సులు. క్షం రాక్షసరాజు నైరుతికి నమస్సులు. నీటికి అధిపతి అయిన వరుణునకు నమస్కారములు. యోం ప్రాణాధిపతి అయిన వాయువునకు, ధాం(ధనాధిపతికి) సంపదలకు అధిపతికి నమస్కారం. హాం విద్యాధిపతియైన ఈశానునికి నమస్సులు. ఓం శక్తికి మూలకారణమైన వజ్రునకు నమస్సులు. ఓం దండమునకు హేతువైన ఖడ్గమునకు నమస్సులు. ఓం పాశమునకు, ధ్వజమునకు, గదకు త్రిశూలమునకు, లం పాతాళలోకమునకు అధిపతియైన అనంతునకు నమస్సులు.

ఖం సర్వలోకములకు అధిపతి అయిన బ్రహ్మకు నమస్సులు. ఓం వాసుదేవునకు నమస్సులు. ఓం ఓం నీకు నమస్సులు. ఓం నం లకు నమస్సులు. ఓం మోః లకు నమస్సులు. ఓం ఓం భం లకు నమస్సులు. ఓం గం లకు నమస్సులు. ఓం వం లకు నమస్సులు. ఓం తేం లకు నమస్సులు. ఓం దేం లకు నమస్సులు. ఓం వాం లకు నమస్సులు. ఓం యం లకు నమస్సులు. ఓం ఓం లకు నమస్సులు, ఓం నం లకు నమస్సులు. ఓం రాం లకు నమస్సులు ఓం యం లకు నమస్సులు. ఓం ణాం లకు నమస్సులు. ఓం యం లకు నమస్సులు. ఓం నమో భం ఘం వం తేం వాం సుం దేం వాం యం లకు నమస్సులకు. ఓం నమో నారాయణునికి నమస్సులు. ఓం పురుషోత్తమునికి నమస్సులు.

నమస్తే పుణ్డరీకాక్ష నమస్తే విశ్వభావన ।
సుబ్రహ్మణ్య నమస్తే ఽస్తు మహాపురుష పూర్వజ ॥5॥

ఓ తామర పువ్వువంటి కన్నులవాడా! నీకు నమస్సులు. ఓం లోకసృష్టికారక! నీకు నమస్సులు. ఓ సుబ్రహ్మణ్యా! నీకు నమస్సులు. ఆదిపురుషుడవు మూలపురుషుడవు అయిన నీకు నమస్సులు.

హోమకర్మణి చైతేషాం స్వాహాన్తముపకల్పయేత్ ।
ఏవం జప్త్వా విధానేన శతమష్టోత్తరం తథా॥5 ॥

అర్ఘ్యం దత్త్వా జితం తేన ప్రణామం చ పునః పునః ॥6॥

హోమప్రక్రియ యందు 'స్వాహా' మంత్రము ను 'స్వాహా' అను పదంచే పూర్తి చేయాలి. పై మంత్రం నూట ఎనిమిదిసార్లు ఉచ్చరించి, పూజచేయు వ్యక్తి అర్ఘ్యమునిచ్చి, మరల మరల ఆ దేవతకు నమస్కారములు సమర్పించాలి.

తతోఽగ్నావపి సమ్పూజ్య తం యజేత యథావిధి ।
దేవదేవం స్వబీజేన అఙ్గాదిభిరథాచ్యుతమ్ ॥7॥

తదుపరి అగ్నిని పూజించి యథావిధిగా యాగం చేయాలి. దేవతలకు ప్రభువైన అచ్యుతుని ప్రణవంతో అంగాలతో బీజాక్షరాలతో జపించాలి.

పూర్వముద్దీప్య చాభ్యుక్ష్య ప్రణవేన తు మంత్రవిత్ ।
భ్రామయిత్వాఽనలం కుణ్డే పూజయేచ్చ శుభైః ఫలైః ॥8॥

ముందర అగ్నిని వెలిగించి ఒక పవిత్రమైన కుండంలో వుంచాలి. కుండమందు త్రిప్పుచు శుభ ఫలములకు మంచి కలుగుటకు పూజిస్తూ త్రిప్పాలి.

పూర్వం తత్సకలం ధ్యాత్వా మణ్డలే మనసా న్యసేత్ ।
వాసుదేవాఖ్యతత్త్వేన హుత్వా చాష్టోత్తరం శతమ్ ॥9॥

మొదట అన్నిటిని ధ్యానించి, మండలము నందు ధ్యానం చేయాలి. వాసుదేవతత్త్వమును నూట ఎనిమిది సార్లు హోమమున హవనం చేయాలి. ప్రధానమంత్రమైన వాసుదేవమంత్రమును జపించాలి.

సంకర్షణాదిబీజేన యజేత్‌షట్కం తథైవ చ ।
త్రయం త్రయం తథాఙ్గానామేకైకాం దిక్పతీంస్తథా ॥10॥

తర్వాత సంకర్షణ మొదలగు మంత్రబీజాలతో ఆరుసార్లు హోమం చేయాలి. అంగములకు ప్రతిసారి మూడుసార్లు, దిక్పాలకులకు ఒక్కొక్క పర్యాయ హవనం చేయాలి.

పూర్ణాహుతిం తథైవాన్తే దద్యాత్సమ్యగుపస్థితః ।
వాగతీతే పరే తత్త్వే ఆత్మానం చ లయం నయేత్ ॥11॥

చివరకు పూర్ణాహుతి యొనరించాలి. (పూర్ణాహుతి అనగా అగ్నికి చివరిగా యిచ్చునటువంటి హవిస్సు) పిమ్మట మంటలకు అందని భగవంతుని రూపమునందు తన మనస్సును పూర్తిగా లగ్నం చేయాలి.

ఉపవిశ్య పునః ముద్రాం దర్శయిత్వా నమేత్పునః ।
నిత్యమేవం విధం హెూమం నైమిత్తే ద్విగుణం భవేత్ ॥12॥

కూర్చొని ముద్రలు చూపి, మరల నమస్కారం చేయాలి. ఈ విధమున ప్రతి దినమూ చేయాలి. (హోమం) నైమిత్తిక హోమమైతే రెండుసార్లు చేయాలి.

గచ్ఛ గచ్ఛ పరం స్థానం యత్ర దేవో నిరఞ్జనః ।
గచ్ఛంతు దేవతాః సర్వాః స్వస్థానస్థితిహేతవే ॥13॥

అపుడు హోత ఈ విధంగా పలకాలి. గొప్పస్థానమునకు వెళ్ళుము. వెళ్ళుము. గుణములకు అందనివాడైన వానిని (దేవుని) పొందుము. వారి వారి ప్రదేశములకు ఆయా దేవతలు చేరుగాక! ఆయా ప్రదేశములకు వారు కారణం.

సుదర్శనః శ్రీహరిశ్చ అచ్యుతః స త్రివిక్రమః ।
చతుర్భుజో వాసుదేవః షష్ఠః ప్రద్యుమ్న ఏవ చ ॥14॥

సుదర్శనచక్రం, లక్ష్మీదేవి, శ్రీమహావిష్ణువు, అచ్యుతుడు, త్రివిక్రముడు, (వామనుడు) నాలుగు భుజములు కలవాడు, వాసుదేవుడు, ప్రద్యుమ్నుడు వీరందరు పదిమంది. తొమ్మిది వ్యూహముల నిర్మాణం గావిస్తారు.

సంకర్షణః పురుషోఽథ నవవ్యూహెూ దశాత్మకః ।
అనిరుద్ధో ద్వాదశాత్మా అత ఊర్ధ్వమనన్తకః ॥15॥

సంకర్షణపురుషుడు వీరితో సహ మొత్తం పది, తొమ్మిది వ్యూహాలతో కూడి వుంటాడు. అనిరుద్ధుడు ద్వాదశాత్మ. ఆపై అనంతకుడు కూడా.

ఏతే ఏకాదిభిశ్చక్రైర్విజ్ఞేయా లక్షితాః సురాః ।
చక్రాంకితైః పూజితః స్యాద్ గృహే రాక్షసదానవైః ॥16॥

ఈ దేవతలు చాలా ప్రసిద్ధులు. వీరు ఒకటి మొదలుగా గల చక్రములలో నాచే పేరుగాంచారు. వీరిని చక్రముల గుర్తులు కలిగిన ఇంటి యందు పూజించాలి. రాక్షసదానవులు పూజ చేస్తారు.

ఓం చక్రాయ స్వాహా! ఓం విచక్రాయ స్వాహా! ఓం సుచక్రాయ స్వాహా! ఓం మహాచక్రాయ స్వాహా!
ఓం మహాచక్రాయ అసురాంతకృత్ హుం ఫట్ । ఓం హుం సహస్రార హుం ఫట్ ॥17॥


ద్వారకా చక్రపూజేయం గృహే రక్షాకరీ శుభా ॥18॥

ఓం స్వాహా పూర్వకంగా చక్రమునకు హవిస్సును ఇస్తున్నాను. ఓం స్వాహా పూర్వకంగా విచక్రమునకు, స్వాహా పూర్వకంగా సుచక్రమునకు, మహాచక్రమునకు హవిస్సును ఇస్తున్నాను. ఓం మహాచక్రమునకు రాక్షస నాశకునికి స్వాహాపూర్వకంగా హవిస్సును ఇస్తున్నాను. హుం ఫట్ అను బీజాక్షరములను పలుకుతున్నాను. ఓం వెయ్యి ఇరుసుల కలిగిన చక్రమునకు హుం, హుం ఫట్ అను బీజాక్షరములతో స్వాహా అని పలుకుతూ హోమం చేస్తున్నాను.

ఇంటి యందు ఈ ప్రకారం ద్వారకా చక్రపూజను చేసినచో శుభప్రదముగను, భయం లేకుండా వుంటుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే పూజానుక్రమనిరూపణం నామ ద్వాదశోఽధ్యాయః ॥12॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు పూజాక్రమాన్ని నిరూపించుట అనే పేరుగల పన్నెండవ అధ్యాయం సమాప్తం.



త్రయోదశోఽధ్యాయః – పదమూడవ అధ్యాయం

విష్ణుపంజరస్తోత్రమ్ – విష్ణుపంజరస్తోత్రం

హరిరువాచ – హరి పలికాడు.

ప్రవక్ష్యామ్యధునా హ్యేతద్వైష్ణవం పఞ్జరం శుభమ్ ।
నమో నమస్తే గోవింద చక్రం గృహ్య సుదర్శనమ్ ॥
ప్రాచ్యాం రక్షస్వ మాం విష్ణో త్వామహం శరణం గతః ॥1॥

శుభప్రదమైన విష్ణువుయొక్క రక్షణకవచమును (పంజరము) నేను యిపుడు చెబుతాను. ఓ గోవిందా! నీకు మరల మరల నమస్కారములు. సుదర్శనచక్రమును తీసికొని తూర్పునందు నన్ను రక్షించగలవు (కాపాడగలవు). ఓ విష్ణూ! నీవే నాకు రక్షకుడవు. నిన్నే శరణు పొందుతున్నాను.

గదాం కౌమోదకీం గృహ్య పద్మనాభ నమోఽస్తు తే ।
యామ్యాం రక్షస్వ మాం విష్ణో త్వామహం శరణం గతః ॥2॥

ఓ పద్మనాభా! నీకు నమస్కారం. కౌమోదకీ అను గదను గ్రహించు. ఓ విష్ణూ! దక్షణదిక్కునందు రక్షించు. నీవే నాకు శరణు.

హలమాదాయ సౌనన్దం నమస్తే పురుషోత్తమ ।
ప్రతీచ్యాం రక్ష మాం విష్ణో! త్వామహం శరణం గతః ॥3॥

సౌనందం అను పేరుగల నాగలి తీసికొని, నన్ను తూర్పుదిక్కున కాపాడు. ఓ పురుషులలో శ్రేష్ఠమైనవాడా! నీవే నాకు రక్షకుడవు. నిన్నే శరణువేడుతున్నాను.

ముసలం శాతనం గృహ్య పుణ్డరీకాక్ష రక్ష మామ్ ।
ఉత్తరస్యాం జగన్నాథ భవన్తం శరణం గతః ॥4॥

ఓ తామరపువ్వు వంటి కన్నులు కలవాడా! శాతనం అను పేరు గల రోకలిని తీసికొని, ఉత్తరదిక్కున నన్నురక్షించు నీవే నాకు శరణు. నీవే రక్షకుడవు (కాపాడువాడవు).

ఖడ్గమాదాయ చర్మాథ అస్త్రశస్త్రాదికం హరే ।
నమస్తే రక్ష రక్షోఘ్న ఐశాన్యాం శరణం గతః ॥5॥

ఖడ్గమును, తోలు తొడుగును తీసుకొని ఇతర ఆయుధాలు, బాణాలు తీసికొని ఈశాన్యదిక్కునందు నన్ను రక్షించుము. నీవే నాకు రక్షకుడవు (కాపాడువాడవు). నిన్నే శరణు పొందాను.

పాఞ్చజన్యం మహాశఙ్ఖమనుద్బోధఞ్చ పఙ్కజమ్ ।
ప్రగృహ్య రక్ష మాం విష్ణో ఆగ్నేయ్యాం రక్ష సూకర ॥6॥

పాంచజన్య మను పేరుగల శంఖవిశేషంతో, వికసించిన పద్మంతోను ఆగ్నేయదిక్కునందు ఓ వరాహరూపా! నన్ను రక్షించు. ఓ విష్ణు! నన్ను కాపాడుము.

చంద్రసూర్యం సమాగృహ్య ఖడ్గం చాంద్రమసం తథా ।
నైఋత్యాం మాఞ్చ రక్షస్వ దివ్యమూర్తే నృకేశరిన్ ॥7॥

సూర్యచంద్రులను, చాంద్రమస ఖడ్గమును తీసికొని (ధరించి), నన్ను నైరుతిమూలనందు రక్షించు. ఓ పవిత్రమూర్తీ! ఓ నరసింహావతారా! నన్ను కాపాడు.

వైజయన్తీం సమ్ప్రగృహ్య శ్రీవత్సం కణ్ఠభూషణమ్ ।
వాయవ్యాం రక్ష మాం దేవ హయగ్రీవ నమోఽస్తు తే ॥8॥

కంఠమునకు అలంకారమైన వైజయన్తీమాలను, శ్రీవత్సం అను గుర్తును గ్రహించి, వాయవ్యదిక్కునందు ఓ హయగ్రీవా! (గుఱ్ఱము మెడ వంటి మెడకలవాడు!) ఓ ప్రభూ! నీకు నమస్కారం.

వైనతేయం సమారుహ్య త్వన్తరీక్షే జనార్దన ।
మాఞ్చ రక్షాజిత సదా నమస్తేఽస్త్వపరాజిత ॥9॥

గరుత్మంతునిపై ఎక్కి, ఆకాశంలో వెళ్ళు. ఓ జనార్దన ఎల్లపుడు నన్ను రక్షింపుము. పరాజయంలేని ఓ స్వామీ! నీకు నమస్కారం.

విశాలాక్షం సమారుహ్య రక్ష మాం త్వం రసాతలే ।
అకూపార నమస్తుభ్యం మహామీన నమోఽస్తు తే ॥10॥

విశాలాక్షి యందు స్వారీ చేస్తూ రసాతలమునందు నన్ను రక్షించు. ఒడ్డులేని సముద్రం వంటి వాడా! ఓ మత్స్యావతారమా! నీకు నమస్కారం.

కరశీర్షాద్యఙ్గులేషు సత్య త్వం బాహుపఞ్జరమ్ ।
కృత్వా రక్షస్వ మాం విష్ణో నమస్తే పురుషోత్తమ ॥11॥

ఓ నిజస్వరూపా! నీ యొక్క బాహుపంజరం అనగా భుజాలతో రక్షణకవచం చేసి, నాయొక్క చేతులు, వ్రేళ్ళు, తల మరియు ఇతర భాగాలను కాపాడు ఓ మానవశ్రేష్ఠా! విష్ణూ! నీకు నమస్కారం.

ఏవముక్తం శఙ్కరాయ వైష్ణవం పఞ్జరం మహత్ ।
పురా రక్షార్థమీశాన్యాః కాత్యాయన్యా వృషధ్వజ ॥12॥

ఈ విధంగా శంకరునికి వైష్ణవపంజరమును, మహత్తును ముందుగా తెలిపి, శంకరుని భార్య పార్వతీ (కాత్యాయినీ) దేవిని రక్షించాడు.

నాశయామాస సా యేన చామరం మహిషాసురమ్ ।
దానవం రక్తబీజఞ్చ అన్యాంశ్చ సురకణ్టకాన్ ॥
ఏతజ్జపన్నరో భక్త్యా శత్రూన్విజయతే సదా ॥13॥

ఈ విష్ణుపంజరాన్ని స్తోత్రం చేసి, పార్వతీదేవి (దుర్గ) చామరుడు, మహిషాసురుడు మొదలగు రాక్షసులను రక్తబీజుడు అను వానిని నాశనం చేసింది. దేవతల శత్రువులనందరిని నాశనం చేసింది. ఈ విష్ణుపంజరమును అత్యంత భక్తితో జపించిన మానవుడు శత్రువులను ఎల్లపుడు జయిస్తాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే విష్ణుపంజరస్తోత్రం నామ త్రయోదశో ఽధ్యాయః ॥13॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు విష్ణుపంజరస్తోత్రం అనే పేరుగల పదమూడవ అధ్యాయం సమాప్తం.



చతుర్దశోఽధ్యాయః - పద్నాల్గవ అధ్యాయం

ధ్యానయోగమ్ - ధ్యానయోగం

హరిరువాచ - హరి పలికాడు.

అథ యోగం ప్రవక్ష్యామి భుక్తిముక్తికరం పరమ్ ।
ధ్యాయిభిః ప్రోచ్యతే ధ్యేయో ధ్యానేన హరిరీశ్వరః ॥1॥

పిమ్మట యోగం గురించి తెలుపుదును. ఇది ఐహికసుఖాలకు, మోక్షమునకు మూలం. యోగులు, ఋషులు కేవలం హరినే ధ్యానించేవారుగా తెలుపుతారు. అతడే ప్రభువు.

తచ్ఛృణుష్వ మహేశాన సర్వపాపవినాశనః ।
విష్ణుః సర్వేశ్వరోఽనన్తః షడ్భూమిపరివర్జితః ॥2॥

ఓ మహేశ్వరా! విను. విష్ణువు దేవతలందరకు ప్రభువు. పాపములనన్నింటిని పోగొట్టువాడు. ఆయన సమస్తమునకు ప్రభువు. నాశం లేనివాడు. భూమిపై శరీరమును, పాదములను వేర్వేరుగా చూచుటకు శక్యం కానివాడు.

వాసుదేవో జగన్నాథో బ్రహ్మాత్మాఽస్మ్యహమేవ హి ।
దేహిదేహస్థితో నిత్యః సర్వదేహవివర్జితః ॥3॥

నేను వాసుదేవుడను. సర్వలోకాలకు ప్రభువును. నేనే బ్రాహ్మణుడను. బ్రహ్మాత్మతో పోలినవాడను, అంతరాత్మను నేనే. అనేక దేహాలను (శరీరాలను) పొందుతున్నప్పటికి వాటి నుండి వేరగుతున్నాను.

దేహధర్మవిహీనశ్చ క్షరాక్షరవివర్జితః ।
షడ్విధేషు స్థితో ద్రష్టా శ్రోతా ఘ్రాతా హ్యతీంద్రియః ॥4॥

శరీరమునకు సంబంధించిన ప్రకృతిధర్మములు లేనివాడు. నాశనం, నాశనం లేకపోవుట అనేవి లేక, ఆరు రకముల ప్రాణులపై ఆధిపత్యం కలవాడు. చూచువాడు, వాసన చూచువాడును, వినువాడును ఇంకను అవయవములకు జ్ఞాన ఇంద్రియములకు, కర్మ ఇంద్రియములకు అందనివాడును ఆ విష్ణువు.

తద్ధర్మరహితః స్రష్టా నామగోత్రవివర్జితః ।
మన్తా మనఃస్థితో దేవో మనసా పరివర్జితః ॥5॥

ఇంద్రియముల ధర్మం వదలినవాడు, ప్రాణులను సృష్టించిన వాడును వంశం, పేరు లేనివాడును, మనస్సులో వుంటూ తను ఏ మాత్రమూ పొందనివాడు. మానసిక వికారములు (మార్పులు) లేనివాడును ఆ దైవం.

మనోధర్మవిహీనశ్చ విజ్ఞానం జ్ఞానమేవ చ ।
బోద్ధా బుద్ధిస్థితః సాక్షీ సర్వజ్ఞో బుద్ధివర్జితః ॥6॥

మనస్సుకు సంబంధించిన వికారములు (మార్పులు) లేనివాడు. విజ్ఞానస్వరూపుడు, తెలుసుకొనువాడు, బుద్ధియందు ఉండువాడు, సాక్షి, సర్వజ్ఞుడు, సామాన్యుల బుద్ధికి అందనివాడు.

బుద్ధిధర్మవిహీనశ్చ సర్వః సర్వగతో మతః ।
సర్వప్రాణి వినిర్ముక్తః ప్రాణధర్మవివర్జితః ॥7॥

విష్ణువు బుద్ధికి సంబంధించిన మార్పులు లేనివాడును, అంతట తానే అయినవాడును సర్వాత్ముయు, అన్ని ప్రాణులనుండి వేరయినవాడును, ప్రాణులకు అనగా జీవులకున్న ధర్మములు లేనివాడును అయిన...

ప్రాణిప్రాణో మహాశాన్తో భయేన పరివర్జితః ।
అహఙ్కారాదిహీనశ్చ తద్ధర్మపరివర్జితః ॥8॥

ప్రాణులయొక్క మూలం, గొప్ప శాంతిస్వరూపుడు, భయం లేనివాడు, నేను నాది అను వాటికి అవకాశం లేనివాడు, అటువంటి అహంకారగుణములు లేనివాడు...

తత్సాక్షీ తన్నియన్తా చ పరమానందరూపకః ।
జాగ్రత్స్వప్నసుషిప్తిస్థస్తత్సాక్షీ తద్వివర్జితః ॥9॥

అహంకార సాక్షియు, ఆ అహంకారమును వశపరచుకొనువాడు లోకోత్తర ఆనందమునకు ప్రతిరూపం, మెలుకువన, కలలందు, నిద్రయందు ఈ మూడు స్థితులకు కారకుడు అధినేత. కాని వాటికంటె ఇతరుడు వేరైనవాడు.

తురీయః పరమో ధాతా దృగ్రూపో గుణవర్జితః ।
ముక్తో బుద్ధో౨జరో వ్యాపీ సత్య ఆత్మాస్మ్యహం శివః ॥10॥

నాలుగవది అయిన గొప్ప బ్రహ్మ దృగ్రూపం. అనగా జ్ఞానస్వరూపం దివ్యదృష్టి సత్త్వ, రజస్, తమోగుణములు లేకుండుట, స్వతంత్రుడు, కాంతిమంతుడు, ముసలితనం లేనివాడు, అంతట తానై వుండువాడు, నేను సత్యుడను నేను మంగళస్వరూపమైన ఆత్మను అనువాడే విష్ణువు.

ఏవం యే మానవాః విజ్ఞా ధ్యాయన్తీశం పరం పదమ్ ।
ప్రాప్నుయుస్తే చ తద్రూపం నాత్ర కార్యా విచక్షణా ॥11॥

వివేకవంతులయిన నరులు (మానవులు) నా యందు ధ్యానం నిలిపి పరమపదనాథుని సేవిస్తారో వారు గొప్పస్థితిని పొంది, ఆయన రూపాన్ని కూడా పొందుతారు. ఇందు ఎటువంటి సందేహం లేదు.

ఇతి ధ్యానం సమాఖ్యాతం తవ శఙ్కర సువ్రత ।
పఠేత్ య ఏతత్ సతతం విష్ణులోకం స గచ్ఛతి ॥12॥

మంచి వ్రతధారి అయిన శంకరా! ఈ విధంగా నీకు యోగవిధానం తెలిపితిని. ఎల్లపుడు దీనిని చదివిన వారు విష్ణులోకాన్ని పొందుతారు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే ధ్యానయోగం నామ చతుర్దశో౨ధ్యాయః ॥14॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ధ్యానయోగం అనే పేరుగల పద్నాల్గవ అధ్యాయం సమాప్తం.

పఞ్చదశోఽధ్యాయః – పదిహేనవ అధ్యాయం

శ్రీవిష్ణోః సహస్రనామస్తోత్రమ్ – శ్రీవిష్ణుసహస్రనామస్తోత్రం

రుద్ర ఉవాచ – రుద్రుడు పలికాడు.

సంసారసాగరాద్ ఘోరాన్ముచ్యతే కిం జపన్ ప్రభో ।
నరస్తన్మే పరం జప్యం కథయ త్వం జనార్దన ॥1॥

ఓ స్వామీ! జనార్దనా! భయంకరమైన ఈ సంసార సముద్రమును దేని స్మరణతో మానవుడు తొందరగా దాటగలడో ఓ జనార్దనా! అట్టి స్తోత్రమును నాకు వివరించు.

హరిరువాచ – హరి పలికాడు.

ఈశ్వరం పరమం బ్రహ్మ పరమాత్మానమవ్యయమ్ ।
విష్ణుం నామసహస్రేణ స్తువన్ ముక్తో భవేన్నరః ॥2॥

ప్రభువు అయిన విష్ణువును, విశిష్టమైన బ్రహ్మపదార్థమును, విశేషమైన ఆత్మను, తరిగిపోనటువంటి వానిని వేయి పేర్లతో స్తోత్రం చేసిన మానవుడు ముక్తిని పొందుతాడు.

యత్ పవిత్రం పరం జప్యం కథయామి వృషధ్వజ ।
శృణుష్వావహితో భూత్వా సర్వపాపవినాశనమ్ ॥3॥

ఓ శంకరా! స్తోత్రం చేయదగిన నామములను నీకు తెలిపెదను. అవి మిక్కిలి పవిత్రమై విశిష్టమై, సమస్తపాపములను పోగొట్టగలవి, జపించదగినవి. మనస్సును నిలిపి సావధానంగా విను.

వాసుదేవో మహావిష్ణుర్వామనో వాసవో వసుః ।
బాలచంద్రనిభో బాలో బలభద్రో బలాధిపః ॥4॥

అతడు వసుదేవుని కుమారుడు. వాసుదేవుడు, మహావిష్ణువు, అంతట వ్యాపించినవాడు, వామనుడు బలిచక్రవర్తిని అణచిన పొట్టివాడు, ఇంద్రుడు, దైవాంశం కలవాడు (వసుః), బాలచంద్రుని కాంతివంటి కాంతి కలిగినవాడు (బాల చంద్రనిభః) చిన్నవాడు (బాలః). బలరాముడు (బలభద్ర), చాలా శక్తిమంతుడు బలాధిప).

బలిబంధనకృద్వేధా వరేణ్యో వేదవిత్ కవిః ।
వేదకర్తా వేదరూపో వేద్యో వేదపరిప్లుతః ॥5॥

రాక్షసుడైన బలిని బంధించినవాడు (బలిబంధనః), అన్నీ తెలిసినవాడు. అన్నిటికంటే ఎక్కువగా (వరేణ్యః) వేదములను (వేధాః) ఎరిగినవాడు, (వేదవిత్) కావ్యములను రచించువాడు, (కవిః) వేదములను రచించినవాడు, (వేదకర్తా), వేదమూర్తి (వేదరూపః), అన్నీ తెలిసినవాడు (వేద్యః), వేదములన్నింటితో నిండినవాడు.

1.మహాభారతంలో తెలిపిన వెయ్యి నామాల కంటే భిన్నమైన వెయ్యి నామాలు ఇందు విశదీకరించబడ్డాయి.

వేదాఙ్గవేత్తా వేదేశో బలధారో బలార్దనః ।
అవికారో వరేశశ్చ వరదో వరుణాధిపః ॥6॥

అతనికి వేదాంగములు శిక్ష, ఛందస్సు, వ్యాకరణం, నిరుక్తం, అనగా వేదనిఘంటువు, జ్యోతిషం, కల్పం (యాగం చేయు పద్ధతి) తెలియును. (వేదాంగవేత్తా) వేదములకు ప్రభువు, (వేదేశః) బలమునకు గని వంటివాడు. (బలధారః), ఎదుటివారి బలమును అణిచి వేయువాడు. (బలార్దనః) ఎటువంటి మార్పులు లేనివాడు (అవికారః), వరముల స్వామి (వరేశః), వరములనిచ్చువాడు (వరదః), నీటికి ప్రభువు (వరుణాధిపః).

వీరహా చ బృహద్వీరో వన్దితః పరమేశ్వరః ।
ఆత్మా చ పరమాత్మా చ ప్రత్యగాత్మా వియత్పరః ॥7॥

వీరులను తుదముట్టించువాడు (వీరహా), గొప్ప పరాక్రమవంతుడు (బృహద్వీరః), పూజింపదగినవాడు (వందితః), గొప్ప ప్రభువు (పరమేశ్వరః) జీవము (ఆత్మ), విశిష్టమైన జీవుడు (పరమాత్మ), అంతరాత్మ (ప్రత్యగాత్మ), ఆకాశమును మించియున్నవాడు (వియత్పరః).

పద్మనాభః పద్మనిధిః పద్మహస్తో గదాధరః ।
పరమః పరభూతశ్చ పురుషోత్తమ ఈశ్వరః ॥8॥

అతడు తామరపువ్వు బొడ్డునందు కలవాడు (పద్మనాభుడు), (కుబేరుని తొమ్మిది సంపదలలో పద్మనిధి ఒకటి), పద్మము చేతియందు కలవాడు (పద్మహస్తః), గదను ధరించినవాడు (గదాధరః), అతడు ప్రకృతి కంటే భిన్నమైనవాడు (పరమః), విశేషమైన (పరభూతః) వ్యక్తి, పురుషులలో శ్రేష్ఠుడు, (పురుషోత్తమ) ప్రభువు (ఈశ్వరః).

పద్మజంఘః పుణ్డరీకః పద్మమాలాధరః ప్రియః ।
పద్మాక్షః పద్మగర్భశ్చ పర్జన్యః పద్మసంస్థితః ॥9॥

అతడు పద్మం వంటి పిక్కలు కలవాడు (పద్మజంఘః), తెల్లనివాడు (పుండరీకుడు), తామరపువ్వులతో చేయబడిన దండను ధరించినవాడు. అందరిచేత ప్రేమించబడువాడు (ప్రియః), (పద్మమాలాధరుడు) పద్మం వంటి కన్నులు కలవాడు (పద్మాక్షః), బ్రహ్మతో భేదం లేనివాడు, వరుణదేవుడు (పర్జన్యః), పద్మమే నివాసస్థానంగా కలవాడు (పద్మస్థితః).

అపారః పరమార్థశ్చ పరాణాం చ పరః ప్రభుః ।
పణ్డితః పణ్డితేభ్యశ్చ పవిత్రః పాపమర్దకః ॥10॥

అందరికంటే ఉన్నతమైనవాడు, ఉత్కృష్టుడు. విశిష్టమైన వారికి విశిష్టప్రభువు (పరాణాం పరః ప్రభుః), జ్ఞానులందరికంటే జ్ఞాని (పండితః పండితేభ్యశ్చ), స్వచ్ఛమైనవాడు (పవిత్ర), పాపాలను నాశనం చేయువాడు (పాపమర్దకః).

శుద్ధః ప్రకాశరూపశ్చ పవిత్రః పరిరక్షకః ।
పిపాసావర్జితః పాద్యః పురుషః ప్రకృతిస్తథా ॥11॥

అతడు పరిశుద్ధుడు (శుద్ధః), జ్యోతిస్స్వరూపుడు (ప్రకాశరూపః), శుచిగలవాడు (పవిత్రః), అందరిని కాపాడువాడు (పరిరక్షకః), దాహం లేనివాడును (పిపాసావర్జితః), ప్రపంచమున అంతట వ్యాపించినవాడును (పాద్యః), దేవతామూర్తి (పురుషః), ప్రపంచ విషయం (ప్రకృతి).

ప్రధానం పృథివీపద్మం పద్మనాభః ప్రియప్రదః ।
సర్వేశః సర్వగః సర్వః సర్వవిత్సర్వదః పరః ॥12॥

అతడు జ్ఞానులలో ప్రథముడు (ప్రధానం), పృథివీ పద్మనాభుడు, పద్మనాభుడు (పద్మనాభః), కోర్కెలను తీర్చువాడు (ప్రియప్రదః), అందరకు స్వామి (సర్వేశః) అంతట చరించువాడు, (సర్వగః) అంతట తానే అయినవాడు (సర్వ), అన్నీతెలిసినవాడు (సర్యవిత్), అన్నింటిని ఇచ్చువాడు (సర్వదః) అన్నింటిని మించినవాడు (పరః).

సర్వస్య జగతో ధామ సర్వదర్శీ చ సర్వభృత్ ।
సర్వానుగ్రహకృద్దేవః సర్వభూత హృదిస్థితః ॥13॥

సమస్త లోకములకు నివాసం, (సర్వస్య జగతో ధామ), సర్వమును చూచువాడు (సర్వదర్శీ), అందరిని ఉద్ధరించువాడు (సర్వభృత్), అందరిని కరుణిస్తూ దయతో చూచు దైవం (సర్వానుగ్రహకృద్) ప్రాణుల యొక్క హృదయములయందు నివసించు దైవం (సర్వభూతహృదిస్థితః).

సర్వపః సర్వపూజ్యశ్చ సర్వదేవనమస్కృతః ।
సర్వస్య జగతోమూలం సకలో నిష్కలోఽనలః ॥14॥

అతడు అందరిని రక్షించువాడు, అందరిచే పూజింపబడువాడు (సర్వపూజ్యః) సమస్త దేవతలచే పూజింపబడువాడు,నమస్కరింపబడువాడు (సర్వదేవ నమస్కృతః) సకల లోకములకు ఆధారం (సర్వస్య జగతో మూలం) చతుష్షష్టి కళలతో కూడినవాడు, కళాశూన్యుడు, అనలస్వరూపుడు.

సర్వగోప్తా సర్వనిష్ఠః సర్వకారణకారణమ్ ।
సర్వధ్యేయః సర్వమిత్రః సర్వదేవస్వరూపధృక్ ॥15॥

అతడు అందరిని కాపాడువాడు (సర్వగోప్తా), అంతటా వ్యాపించినవాడు (సర్వనిష్ఠః), అన్నిటికి మూలకారణం (సర్వకారణ కారణం), అందరిచే ధ్యానింపబడువాడు (సర్వధ్యేయః) అందరికి సన్నిహితుడు స్నేహితుడు (సర్వమిత్రః), సమస్త దేవతల స్వరూపం ధరించేవాడు (సర్వదేవతాస్వరూపధృక్).

సర్వాధ్యాయః సురాధ్యక్షః సురాసురనమస్కృతః ।
దుష్టానాఞ్చాసురాణాఞ్చ సర్వదా ఘాతకోఽన్తకః ॥16॥

అందరిచే బాగుగా స్మరింపబడువాడు (సర్వధ్యాయః), సమస్త దేవతలకు ప్రధానదేవత, దేవతలచేతను, రాక్షసులచేతను నమస్కరింపబడువాడు (సురాధ్యక్షః) (సురాసుర నమస్కృతః). దుర్మార్గులయిన రాక్షసులను ఎల్లవేళల హతమార్చువాడు, నాశనం చేసేవాడు (దుష్టానా ......అన్తకః)

సత్యపాలశ్చ సన్నాభః సిద్ధేశః సిద్ధవందితః ।
సిద్ధసాధ్యః సిద్ధసిద్ధః సాధ్యసిద్ధో హృదీశ్వరః ॥17॥

సత్యమును కాపాడేవాడు, (సత్యపాలశ్చ) మంచివారికి నిలయం (సన్నాభః) సిద్ధపురుషులకు ప్రభువు (సిద్ధేశః), సిద్ధులచే నమస్కరింపబడేవాడు (సిద్ధవందితః), యోగాభ్యాసంచే (సిద్ధసిద్ధః), సిద్ధులచే పొందబడేవాడు (సిద్ధసాధ్యః), సాధించువారలకు పొందబడేవాడు, అందరి హృదయాలలో నివసించేవాడు (హృదీశ్వరః).

శరణం జగతశ్చైవ శ్రేయః క్షేమస్తథైవ చ ।
శుభకృచ్ఛోభనః సౌమ్యః సత్యః సత్యపరాక్రమః ॥18॥

అతడు లోకరక్షకుడు, మంగళకరుడు, (శ్రేయః), మేలు చేయువాడు (క్షేమః), శుభాలను ఇచ్చేవాడు, (శుభకృత్), అందమైనవాడు (శోభనః), విధేయత గలవాడు (సౌమ్యః), నిజాయితీపరుడు (సత్యః), నిజమైన శౌర్యం కలవాడు (సత్యపరాక్రమః).

సత్యస్థః సత్యసఙ్కల్పః సత్యవిత్సత్యదస్తథా ।
ధర్మో ధర్మీ చ కర్మీ చ సర్వకర్మవివర్జితః ॥19॥

సత్యలోకమున కలవాడు (సత్యస్థః), యథార్థనిర్ణయం కలవాడు (సత్యసంకల్పః), నిజం తెలిసినవాడు (సత్యవిత్), యథార్థము నొసగువాడు (సత్యదః), సుగుణములు కలవాడు, పవిత్ర కర్మలను చేయువాడు (కర్మీ), అన్ని కర్మలను త్యాగం చేసినవాడు (సర్వకర్మవివర్జితః).

కర్మకర్తా చ కర్మైవ క్రియాకార్యం తథైవ చ ।
శ్రీపతిర్నృపతిః శ్రీమాన్సర్వస్య పతిరూర్జితః ॥20॥

కర్మ కర్త, కర్మ స్వరూపుడు, క్రియ, కార్యస్వరూపుడు, శ్రీపతి, నృపతి, శ్రీయుక్తుడు, సమస్తమునకు అధిపతి, శక్తి స్వరూపుడు ఆయనే.

స దేవానాం పతిశ్చైవ వృష్ణీనాం పతిరీరితః ।
పతిర్హిరణ్యగర్భస్య త్రిపురాంతపతిస్తథా ॥21॥

ఆయనయే దేవతలకు ప్రభువు (దేవానాం పతిః), వృష్ణివంశ ప్రభువు (వృష్ణీణాం పతిః), హిరణ్యగర్భునికి ప్రభువు (హిరణ్యగర్భస్య పతిః), త్రిపుర అను రాక్షసుని చంపిన ప్రభువు (త్రిపురాంతపతి).

పశూనాం చ పతిః ప్రాయో వసూనాం పతిరేవ చ ।
పతిరాఖణ్డలస్యైవ వరుణస్య పతిస్తథా ॥22॥

జంతువులకు రక్షకుడు (పశూనాం పతిః), వసువులకు ప్రభువు (వసూనాం పతి), ఇంద్రునికి ప్రభువు (పతిరాఖణ్డలస్యైవ), వరుణునికి ప్రభువు (వరుణస్య పతిః).

వనస్పతీనాఞ్చ పతిరనిలస్య పతిస్తథా ।
అనలస్య పతిశ్చైవ యమస్య పతిరేవ చ ॥23॥

ఓషధులకు ప్రభువు (వనస్పతీనాం చ పతిః), గాలికి ప్రభువు (అనిలస్య పతిః), నిప్పుకు ప్రభువు (అనలస్యపతిః), యమునికి ప్రభువు (యమస్య పతిః).

కుబేరస్య పతిశ్చైవ నక్షత్రాణాం పతిస్తథా ।
ఓషధీనాం పతిశ్చైవ వృక్షాణాఞ్చ పతిస్తథా ॥24॥

ధనదేవతలకు ప్రభువు; నక్షత్రములకు ప్రభువు; వనమూలికలకు, వృక్షములకు ప్రభువు; చెట్లకు అధిపతి ఆయనే.

నాగానాం పతిరర్కస్య దక్షస్య పతిరేవ చ ।
సుహృదాఞ్చ పతిశ్చైవ నృపాణాఞ్చ పతిస్తథా ॥25॥

పాములకు ప్రభువు, సూర్యునికి ప్రభువు, దక్షునికి ప్రభువు, స్నేహితులకు ప్రభువు, రాజులకు ప్రభువు ఆయనయే.

గంధర్వాణాం పతిశ్చైవ అసూనాం పతిరుత్తమః ।
పర్వతానాం పతిశ్చైవ నిమ్నగానాం పతిస్తథా ॥26॥

అతడు గంధర్వులకు ప్రభువు, ప్రాణులకు జీవులకు ప్రభువు, ఆయనే మంచి రక్షకుడు; కొండలకు ప్రభువు, నదులకు ప్రభువు.

సురాణాం చ పతిః శ్రేష్ఠః కపిలస్య పతిస్తథా ।
లతానాఞ్చ పతిశ్చైవ వీరుధాఞ్చ పతిస్తథా ॥27॥

మునీనాం చ పతిశ్చైవ సూర్యస్య పతిరుత్తమః ।
పతిశ్చంద్రమసః శ్రేష్ఠః శుక్రస్య పతిరేవ చ ॥28॥

దేవతలకు ప్రభువు, చాల గొప్పవాడు, కపిలునికి ప్రభువు, తీగలకు రక్షకుడు, పొదలు వ్యాపించుతీగలకు ప్రభువు అతడే. మునులకు ప్రభువు అతడే. సూర్యునికి చాలా గొప్పప్రభువు; చంద్రునికి ముఖ్యమైన ప్రధానమైన ప్రభువు; రాక్షసగురువు శుక్రుని ప్రభువు.

గ్రహాణాఞ్చ పతిశ్చైవ రాక్షసానాం పతిస్తథా ।
కిన్నరాణాం పతిశ్చైవ ద్విజానాం పతిరుత్తమః ॥29॥

ఆయనయే గ్రహాలకు అధిపతి, రాక్షసులకు ప్రభువు, కిన్నెరపురుషులకు ప్రభువు, బ్రాహ్మణులకు ప్రధానరక్షకుడు.

సరితానాఞ్చ పతిశ్చైవ సముద్రాణాం పతిస్తథా ।
సరసాఞ్చ పతిశ్చైవ భూతానాఞ్చ పతిస్తథా ॥30॥

నదులకు, సముద్రాలకు, సరోవరాలకు, ప్రాణికోటికి ఆయనయే ప్రభువు.

వేతాలానాం పతిశ్చైవ కూష్మాణ్డానాం పతిస్తథా ।
పక్షిణాం చ పతిః శ్రేష్ఠః పశూనాం పతిరేవ చ ॥31॥

శివానుచరులగు భైరవులకు ప్రభువు, శివపార్షదులకు ప్రభువు, పక్షులకు ప్రభువు, ఆయనయే పశుపతి, ప్రమథగణపతి.

మహాత్మా మఙ్గలో మేయో మన్దరో మన్దరేశ్వరః ।
మేరుర్మాతా ప్రమాణఞ్చ మాధవో మనోవర్జితః ॥32॥

అతడు పరమాత్మ, శుభప్రదుడు, కొలవదగినవాడు, మన్దరం అను పర్వతం ఆయనయే. మందరమను పర్వతములకు రాజు ఆయనే. మేరు (బంగారు) పర్వతం, లక్ష్మీపతి, కొలిచేవాడు, కొలబద్ద, సంకల్ప వికల్పాత్మక అంతఃకరణ వృత్తిని విడిచినవాడు.

మాలాధరో మహాదేవో మహాదేవేన పూజితః ।
మహాశాన్తో మహాభాగో మధుసూదన ఏవ చ ॥33॥

దండలను ధరించువాడు, గొప్పదైవమైన శివునిచే పూజింపబడినవాడు, ప్రశాంతమైనవాడు, అదృష్టశక్తికలవాడు, మధువనే రాక్షసుని చంపినవాడు.

మహావీర్యో మహాప్రాణో మార్కణ్డేయప్రవన్దితః ।
మాయాత్మా మాయయా బద్ధో మాయయా తు వివర్జితః ॥34॥

ఆయన గొప్ప పరాక్రమవంతుడు. ప్రధాన శ్వాస ఆయనే. మార్కండేయ మహర్షిచే పూజింపబడినవాడు, మాయతో సమానుడు, మాయచే బంధింపబడినవాడు, మాయయందు వేరయినవాడు, అజ్ఞానం నుండి వేరైనవాడు ఆయనే.

మునిస్తుతో మునిర్మైత్రో మహానాసో మహాహనుః ।
మహాబాహుర్మహాదన్తో మరణేన వివర్జితః ॥35॥

ఋషులచే పొగడబడినవాడు, ఋషుల స్నేహం కలవాడు, పొడవాటి ముక్కుకలవాడు, పెద్దదవడలుగల వాడు, పెద్ద భుజములు, పెద్ద పలువరుసలు కలవాడు, చావులేనివాడును ఆయనయే.

మహావక్త్రో మహాత్మా చ మహాకారో మహోదరః ।
మహాపాదో మహాగ్రీవో మహామానీ మహామనాః ॥36॥

పెద్దనోరు కలవాడు, పెద్దశరీరం, పెద్ద ఆకృతి కలిగినవాడు, పెద్ద పొట్ట, పొడుగైన పాదాలు (పెద్ద) పొడవైన మెడ కలిగి గొప్పగా గౌరవించదగినవాడు, మంచి మనస్సు గలవాడు ఆయనయే.

మహామతిర్మహాకీర్తిర్మహారూపో మహాసురః ।
మధుశ్చ మాధవశ్చైవ మహాదేవో మహేశ్వరః ॥37॥

ఆయన గొప్ప జ్ఞాని, యశస్సుతో కూడినవాడు, మూర్తిమంతుడు, గొప్ప రాక్షసునితో పోల్చదగినవాడు, తేనెవంటివాడు, వసంతుడు,గొప్ప దైవము, గొప్ప ప్రభువు ఆయనే.

మఖేష్టో మఖరూపీ చ మాననీయో మహేశ్వరః ।
మహావాతో మహాభాగో మహేశో உ తీతమానుషః ॥38॥

యజ్ఞముల వలన తృప్తినొందువాడు, యాగరూపుడు, గౌరవించదగినవాడు (పూజింపదగినవాడు), యాగములకు అధిపతి. గొప్ప వాయువు, అన్నిటియందు గొప్పభాగస్థుడు. గొప్ప ప్రభువు, మానవుల కంటే అతీతుడు.

మానవశ్చ మనుశ్చైవ మానవానాం ప్రియఙ్కరః ।
మృగశ్చ మృగపూజ్యశ్చ మృగాణాఞ్చ పతిస్తథా ॥39॥

మనుసంతతి మనువు, మనుజులకు ప్రీతికలిగించువాడు, ప్రీతికరుడు, మృగరూపుడు, మృగపూజ్యుడు, మృగపతి.

బుధస్య తు పతిశ్చైవ పతిశ్చైవ బృహస్పతేః ।
పతిః శనైశ్చరస్యైవ రాహోః కేతోః పతిస్తథా ॥40॥

ఆయనే బుధ, బృహస్పతి, శని, రాహువు, కేతువులకు అధిపతి. పై గ్రహములన్నింటిని తన ఆధీనంలో నుంచుకొనినవాడు.

లక్ష్మణో లక్షణశ్చైవ లమ్బోష్ఠో లలితస్తథా ।
నానాలంకారసంయుక్తో నానాచన్దనచర్చితః ॥41॥

మంచి గుర్తు కలిగి గుర్తించబడువాడు, వ్రేలాడుచున్న పెదవులతో చూపరులకు ముచ్చట కలిగించువాడు. అనేకమైన ఆభరణాలచేత ఎన్నోరకాల చందనాలతో పూయబడి అలంకరింపబడువాడు ఆయనే.

నానారసోజ్జ్వలద్వక్త్రో నానాపుష్పోపశోభితః ।
రామో రమాపతిశ్చైవ సభార్యః పరమేశ్వరః ॥42॥

అతని నోరు అనేక రసాలతో ప్రకాశిస్తున్నది. అనేక రకాల పువ్వులతో పూజింపబడుచున్నాడు. రామునితో సమానుడు, లక్ష్మీపతి, అర్ధనారీశ్వరుడు ఆయనే.

రత్నదో రత్నహర్తా చ రూపీ రూపవివర్జితః ।
మహారూపోగ్రరూపశ్చ సౌమ్యరూపస్తథైవ చ ॥43॥

అతడు రత్నములనిచ్చేవాడు, అతనే మరల తీసివేసుకొనేవాడు, ఆకారములుకలవాడు అట్లే ఆకారములు లేనివాడు (నిరాకారుడు), గొప్పరూపంతో కూడినవాడు, భయంకరరూపుడు, శాంతస్వరూపుడు ఆయనే.

నీలమేఘనిభః శుద్ధః కాలమేఘనిభస్తథా ।
ధూమవర్ణః పీతవర్ణో నానారూపో హ్యవర్ణకః ॥44॥

నీలమేఘం వంటివాడు. కాలమేఘసదృశుడు, కృష్ణలోహితవర్ణం కలవాడు, వర్ణరహితుడు, పసుపు రంగుకలవాడు, అనేక రూపములు కలిగినవాడు.

విరూపో రూపదశ్చైవ శుక్లవర్ణస్తథైవ చ ।
సర్వవర్ణో మహాయోగీ యజ్ఞో యజ్ఞకృదేవ చ ॥45॥

విగతరూపుడు, రూపమునిచ్చువాడు, తెల్లనిరంగు కలవాడు రంగులన్నియు అతడే. మహాయోగి, యజ్ఞస్వరూపుడు, యజ్ఞకర్త ఆయనే.

సువర్ణో వర్ణవాంశ్చైవ సువర్ణాఖ్యస్తథైవ చ ।
సువర్ణావయవశ్చైవ సువర్ణః స్వర్ణమేఖలః ॥46॥

బంగారు రంగు వంటివాడు. రంగుతో కూడిన బంగారమను పేరు కలిగి, అట్లే బంగారు శరీర అవయవాలు (భాగములు) కలిగి, బంగారంతో చేయబడిన ఒడ్డాణమును ధరించియున్నాడు.

సువర్ణస్య ప్రదాతా చ సువర్ణాంశస్తథైవ చ ।
సువర్ణస్య ప్రియశ్చైవ సువర్ణాఢ్యస్తథైవ చ ॥47॥

బంగారం గాని అందలి భాగములను గాని యిచ్చువాడతను. అతనికి బంగారం ఇష్టం. సువర్ణంతో ఒప్పువాడు అతడు.

సువర్ణీ చ మహాపర్ణః సువర్ణస్య చ కారణమ్ ।
వైనతేయఃతథాదిత్య ఆదిరాదికరః శివః ॥48॥

అతడు చాలా అందమైనవాడు, పెద్ద రెక్కలుకలవాడు (సువర్ణ), మంచి రెక్కలకు కారణం, వినత కుమారుడు. అతడే, సూర్యుడు, అన్నింటికి మూలం మొదలు సృష్టించిన మంగళకరుడు ఆయనే.

కారణం మహతశ్చైవ పురాణస్య చ కారణమ్ ।
బుద్ధీనాం కారణం చైవ కారణం మనసస్తథా ॥49॥

మహత్తునకు కారణము అతడే, పురాణములకు కారణం, తెలివి తేటలకు కారణం, మనస్సుకు కారణం ఆయనే.

కారణం చేతసశ్చైవ అహంకారస్య కారణమ్ ।
భూతానాం కారణం తద్వత్ కారణఞ్చ విభావసోః ॥50॥

ఆయనే చిత్తవృత్తికి కారణం. అహంకారమునకు కారణం. సమస్త జీవులకు కారణం. నిప్పునకు కారణం.

ఆకాశకారణం తద్వత్ పృథివ్యాః కారణం పరమ్ ।
అణ్డస్య కారణంచైవ ప్రకృతేః కారణం తథా ॥51॥

శూన్యమునకు కారకుడు, అదే విధంగా భూమికి ముఖ్యకారకుడు, బ్రహ్మాండానికి కారణం ఆయనే. అట్లే ప్రకృతికి మూలం.

దేహస్య కారణం చైవ చక్షుషశ్చైవ కారణమ్ ।
శ్రోత్రస్య కారణం తద్వత్ కారణఞ్చ త్వచస్తథా ॥52॥

శరీరమునకు కారకుడు, కళ్ళకు మూలం, చెవులకు కారణం, అట్లే చర్మమునకు కారణం ఆయనే.

జిహ్వాయాః కారణం చైవ ప్రాణస్యైవ కారణమ్ ।
హస్తయోః కారణం తద్వత్ పాదయోః కారణం తథా ॥53॥

నాలుకకు కారణం, శ్వాసకు మూలం, చేతులకు మూలం, అట్లే పాదములకు కారణం అతడే.

వాచశ్చ కారణం తద్వత్పాయోశ్చైవ తు కారణమ్ ।
ఇంద్రస్య కారణం చైవ కుబేరస్య చ కారణమ్ ॥54॥

మాటకు కారణం, అట్లే జననేంద్రియమునకు మూలం, ఇంద్రునికి కారణం, కుబేరునికి కారణం అతడే.

యమస్య కారణం చైవ ఈశానస్య చ కారణమ్ ।
యక్షాణాం కారణం చైవ రక్షసాం కారణం పరమ్ ॥55॥

యమునికి మూలం, ఈశానునికి మూలకారణం, యక్షులకు కారణం, రాక్షసులకు ప్రధానకారణం.

భూషాణాం కారణం శ్రేష్ఠం ధర్మస్యైవ తు కారణమ్ ।
జన్తూనాం కారణం చైవ వసూనాం కారణం పరమ్ ॥56॥

ఆభరణములకు గొప్పకారణం, సుగుణమునకు కారణం, పశుపక్ష్యాదులకు క్రిమికీటకములకు మూలం, సంపదల అధిదేవతలకు మూలం అతడే.

మనూనాం కారణం చైవ పక్షిణాం కారణం పరమ్ ।
మునీనాం కారణం శ్రేష్ఠం యోగినాం కారణం పరమ్ ॥57॥

మనువులకు కారణం, పక్షులకు ప్రధానకారణం, మునులకు బలమైన కారణం, తాపసులకు మూలకారణం ఆయనే.

సిద్ధానాం కారణం చైవ యక్షాణాం కారణం పరమ్ ।
కారణం కిన్నరాణాఞ్చ గంధర్వాణాఞ్చ కారణమ్ ॥58॥

సిద్ధపురుషులకు మూలకారణం, యక్షులకు కారణం. కిన్నరులకు కారణం, గంధర్వులకు కారణం అతడే.

నదానాం కారణఞ్చైవ నదీనాం కారణం పరమ్ ।
కారణఞ్చ సముద్రాణాం వృక్షాణాం కారణం తథా ॥59॥

పశ్చిమమునకు ప్రవహించు నదులకు కారణం, తూర్పునకు ప్రవహించు నదులకు మూలం, సముద్రములకు చెట్లకు కారణం అతడే.

కారణం వీరుధాఞ్చైవ లోకానాం కారణం తథా ।
పాతాళకారణఞ్చైవ దేవానాం కారణం తథా ॥60॥

తీగలకు కారకుడు, లోకములకు మూలం, పాతాళలోకమునకు కారణం, అట్లే దేవతలకు కారణం అతడే.

సర్పాణాం కారణఞ్చైవ శ్రేయసాం కారణం తథా ।
పశూనాం కారణఞ్చైవ సర్వేషాం కారణం తథా ॥61॥

పాములకు తనే కారకుడు, గొప్ప విజయమునకు కారకుడు, మూగజీవులకు అతడే కారకుడు, అందరికి అతనే మూలం.

దేహాత్మా చేంద్రియాత్మా చ ఆత్మా బుద్ధిస్తథైవ చ ।
మనసశ్చ తథైవాత్మా చాత్మాహఙ్కారచేతసః ॥62॥

శరీరమునకు ఆత్మ, జ్ఞాన, కర్మ, ఇంద్రియములకు ఆత్మ, జ్ఞానమునకు ప్రధానమైన మనస్సుకు ఆత్మ. అహంకార చిత్తవృత్తికి ఆత్మ.

జాగ్రతః స్వపతశ్చాత్మా మహదాత్మా పరస్తథా ।
ప్రధానస్య పరాత్మా చ ఆకాశాత్మా హ్యపాం తథా ॥63॥

మేలుకొనువానికి, కలలు కనువానికి విజ్ఞానసూత్రమునకు ఆత్మ, గొప్ప ఆత్మ, ముఖ్యమైన భేదం గల ఆత్మ, శూన్యమునకు ఆత్మ, నీటికి ఆత్మ.

పృథివ్యాః పరమాత్మా చ వయస్యాత్మా తథైవ చ ।
గన్ధస్య పరమాత్మా చ రూపస్యాత్మా పరస్తథా ॥64॥

భూమికి గొప్ప ఆత్మ, స్నేహితునికి అదే విధంగా ఆత్మ వంటివాడు, వాసనకు పరమాత్మ, రూపమునకు ఉత్కృష్టమగు ఆత్మ.

శబ్దాత్మా చైవ వాగాత్మా స్పర్శాత్మా పురుషస్తథా ।
శ్రోత్రాత్మా చ త్వగాత్మా చ జిహ్వాయాః పరమస్తథా ॥65॥

ధ్వనికి ఆత్మ, మాటలకు ఆత్మ, తాకిడికి ఆత్మ, అతడు చెవులకు, చర్మమునకు, నాలుకకు అన్నింటికి ముఖ్యమై సన్నిహితమైన ఆత్మ.

ఘ్రాణాత్మా చైవ హస్తాత్మా పాదాత్మా పరమస్తథా ।
ఉపస్థస్య తథైవాత్మా పాయ్వాత్మా పరమస్తథా ॥66॥

వాసనకు మూలం, చేతులకు మూలం, పాదములకు ముఖ్యమైన ఆత్మ, జననేంద్రియమునకు విసర్జకావయవమునకు ఆత్మ అతడే.

ఇంద్రాత్మా చైవ బ్రహ్మాత్మా రుద్రాత్మా చ మనోస్తథా ।
దక్షప్రజాపతేరాత్మా సత్యాత్మా పరమస్తథా ॥67॥

అతడు ఇంద్రుడు, బ్రహ్మ, రుద్రుడు, దక్షప్రజాపతి, వీరియందరికి ఆత్మభూతుడు. నిజమునకు సమానమైనవాడు.

ఈశాత్మా పరమాత్మా చ రౌద్రాత్మా మోక్షవిద్యతిః ।
యత్నవాంశ్చ తథా యత్నశ్చర్మీ ఖడ్గ్య సురాన్తకః ॥68॥

ఈశ్వరునితో సమానమతడు, ముఖ్యమైన ఆత్మ రుద్రుడు, అతడు ఒక యతీశ్వరుడు కాలజ్ఞానం కలిగినవాడు, చాలా శక్తిమంతుడు, మరియు అతడే గొప్పశక్తి, చర్మం, ఖడ్గం కలవాడు, రాక్షసులను చంపువాడు అతడే.

హ్రీప్రవర్తనశీలశ్చ యతీనాం చ హితే రతః ।
యతిరూపీ చ యోగీ చ యోగిధ్యేయో హరిః శితిః ॥69॥

లజ్జతో ప్రవర్తించు స్వభావం కలవాడు, యతిహితతత్పరుడు, యతిరూపి, యోగి, యోగులచే ధ్యానం చేయబడువాడు, హరి, శుక్లవర్ణుడు.

సంవిన్మేధా చ కాలశ్చ ఉష్మా వర్షా మతిస్తథా ।
సంవత్సరో మోక్షకరో మోహప్రధ్వంసకస్తథా ॥70॥

అతడే అసలైన జ్ఞానం, మిక్కిలి తెలివిగలవాడు. కాలమునకు, వేడికి, (వేసవికి) వానకు నిర్ణయమునకు పన్నెండునెలల కాలమునకు, బంధంనుండి (సంసారము) తప్పించుటకు, గొప్ప మాయనుండి బయట పడవేయుటకు ఆయనే కారణం.

మోహకర్తా చ దుష్టానాం మాణ్డవ్యో బడవాముఖః ।
సంవర్తకః కాలకర్తా గౌతమో భృగురఙ్గిరాః ॥71॥

అతడే దుర్మార్గులను మాయయందు పడవేసేవాడు, అతడే మాండవ్యుడు. నోటి యందు బడబాగ్ని కలవాడు. ప్రళయకాలమందు గుండ్రంగా తిరిగే నిప్పును, కాలమును కల్పించువాడు; గౌతముడు, భృగువు, అంగీరసుడు మొదలగు ఋషులు అతడే.

అత్రిర్వసిష్ఠః పులహః పులస్త్యః కుత్స ఏవ చ ।
యాజ్ఞవల్క్యో దేవలస్య వ్యాసశ్చైవ పరాశరః ॥72॥

అత్రి, వసిష్ఠుడు, పులహుడు, పులస్త్యుడు, కుత్సుడు, యాజ్ఞవల్క్యుడు, దేవలుడు, వ్యాసుడు, పరాశరుడు వీరందరు అతడే.

శర్మదశ్చైవ గాంగేయో హృషీకేశో బృహచ్ఛ్రవాః ।
కేశవః క్లేశహన్తా చ సుకర్ణః కర్ణవర్జితః ॥73॥

అతడే శర్మదుడు, భీష్ముడు, జ్ఞానేంద్రియములకు అధిపతి, పెద్దచెవులు కలవాడు, మంచి మృదువైన వెంట్రుకలు కలవాడు, ఆపదలను తొలగించువాడు, మంచి చెవులు కలవాడు, అయినను చెవులు లేనివాడు.

నారాయణో మహాభాగః ప్రాణస్య పతిరేవ చ ।
అపానస్య పతిశ్చైవ వ్యానస్య పతిరేవ చ ॥74॥

శ్రీమన్నారాయణుడే ప్రాణవాయువునకు అధిపతి. అపానవాయువునకు వ్యానవాయువునకు ఆయనే ప్రభువు.

ఉదానస్య పతిఃశ్రేష్ఠః సమానస్య పతిస్తథా ।
శబ్దస్య చ పతిః శ్రేష్ఠః స్పర్శస్య పతిరేవ చ ॥75॥

ఆయనే ఉదానవాయువునకు, సమానవాయువునకు ఆధారం, అతడే ధ్వనికి మూలం, స్పర్శకు అతడే కారణం.

రూపాణాం నృపతిశ్చాద్యః ఖడ్గపాణిర్హలాయుధః ।
చక్రపాణిః కుణ్డలీ చ శ్రీవత్సాఙ్కస్తథైవ చ ॥76॥

ఆకారములకు మొదటి ప్రభువు, చేతియందు ఖడ్గం ధరించినవాడు, నాగలిని ఆయుధంగా పట్టినవాడు, చక్రం చేతియందు ధరించినవాడు, చెవులకు వ్రేలాడు ఆభరణములు, వక్షఃస్థలమున 'శ్రీవత్స' అను గుర్తు కలవాడు, అతడే శ్రీమన్నారాయణుడు.

ప్రకృతిః కౌస్తుభగ్రీవః పీతామ్బరధరస్తథా ।
సుముఖో దుర్ముఖశ్చైవ ముఖేన తు వివర్జితః ॥77॥

అతడే ప్రకృతి, కౌస్తుభమణిని మెడయందు ధరించినవాడు. పసుపు పచ్చని బట్టలు ధరించినవాడు, మంచి ముఖం కలవాడు, కఠినమైన ముఖం కలవాడు, ముఖం లేనివాడు అతడే.

అనన్తోఽనన్తరూపశ్చ సునఖః సురసున్దరః ।
సుకలాపో విభుర్జిష్ణుర్భ్రాజిష్ణుశ్చేషుధీస్తథా ॥78॥

అతడు చివరలేనివాడు, అనేక రూపములు గలవాడు. అందమైన గోళ్ళు కలవాడు, దేవతలలో అందమైనవాడు, మంచి చెక్కిళ్ళు కలవాడు, అన్నింటా తానే అయినవాడు, విజయశీలుడు, వాడియైన బాణములు గలవాడు.

హిరణ్యకశిపోర్హన్తా హిరణ్యాక్షవిమర్దకః ।
నిహన్తా పూతనాయాశ్చ భాస్కరాన్తవినాశనః ॥79॥

హిరణ్యకశిపుని చంపినవాడు, హిరణ్యాక్షుని అణిచివేసినవాడు, పూతనను చంపినవాడు, భాస్కరాన్తుడు అను రాక్షసుని చంపినవాడు నారాయణుడే.

కేశినో దలనశ్చైవ ముష్టికస్య విమర్దకః ।
కంసదానవభేత్తా చ చాణూరస్య ప్రమర్దకః ॥80॥

కేశిని పిండి చేసినవాడు, ముష్టికుని అణచినవాడు, కంసుడను రాక్షసుని చంపినవాడు, చాణూరుని అణచివేసినవాడు ఆయనే.

అరిష్టస్య నిహంతా చ అక్రూరప్రియ ఏవ చ ।
అక్రూరః క్రూరరూపశ్చ అక్రూరప్రియవన్దితః ॥81॥

అరిష్టుని చంపినవాడు, అక్రూరునికి యిష్టుడు, క్రూరుడు కానివాడు, క్రూరమైన భయంకరమైన రూపం లేనివాడు, అక్రూరుని స్నేహితులందరిచే పూజింపబడినవాడు.

భగహా భగవాన్ భానుస్తథా భాగవతః స్వయమ్ ।
ఉద్ధవశ్చోద్ధవస్యేశో హ్యుద్ధవేన విచిన్తితః ॥82॥

మహాదేవుడు, సూర్యుడు అతడే. తనే స్వయంగ భక్తుడు. తనే ఉద్ధవుడు, ఉద్ధవ చింతితుడు.

చక్రధృక్ చఞ్చలం చైవ చలాచలవివర్జితః ।
అహంకారో మతిశ్చిత్తం గగనం పృథివీ జలమ్ ॥83॥

చక్రమును ధరించినవాడు, ఎల్లప్పుడు తిరుగువాడు, కదలగల, కదలలేని ప్రాణులుకంటే భిన్నమైనవాడు, అహంకారము, మతి, చిత్తము, గగనము, పృథివి, జలము అతడే.

వాయుశ్చక్షుస్తథా శ్రోత్రం జిహ్వా చ ఘ్రాణమేవ చ ।
వాక్పాణిపాదో జవనః పాయూపస్థస్తథైవ చ ॥84॥

గాలి, కన్ను, చెవి, నాలుక, ముక్కు మాట, చేయి, పాదం, వేగం విసర్జక అవయం, జనన అవయవం అన్నియు అతడే.

శఙ్కరశ్చైవ ఖర్వశ్చ క్షాన్తిదః క్షాంతికృన్నరః ।
భక్తప్రియస్తథా భర్తా భక్తిమాన్ భక్తివర్ధనః ॥85॥

అతడు శుభములను యిచ్చువాడు, ఎక్కువగా యిచ్చువాడు, మనుజులను క్షమించువాడు, భక్తితో కూడిన వారికి ఇష్టుడు, వారిని రక్షించువాడు, భక్తితో కూడినవాడు, భక్తిని పెంపొందింపచేయువాడు.

భక్తస్తుతో భక్తపరః కీర్తిదః కీర్తివర్ధనః ।
కీర్తిర్దీప్తిః క్షమా కాంతిర్భక్తిశ్చైవ దయా పరా ॥86॥

భక్తులచే పొగడబడువాడు, భక్తుల అధీనములో వుండువాడు, మంచి పేరును ఒసగువాడు, కీర్తిని పెంపొందించువాడు, కీర్తిని ప్రకాశింపచేయువాడు, అతనే కీర్తి, అతనే కాంతి, (వెలుగు) అతడే ఓర్పు, భక్తి అతడే, దయాస్వరూపుడు అతడే.

దానం దాతా చ కర్తా చ దేవదేవప్రియః శుచిః ।
శుచిమాన్సుఖదో మోక్షః కామశ్చార్థః సహస్రపాత్ ॥87॥

దానము, దాత, కర్త అతడే, దేవతల ప్రభువునకు ఇష్టుడు చాలా పవిత్రుడు, స్వచ్ఛత కలిగినవాడు సుఖములనిచ్చువాడు, సంసారబంధములను తొలగించువాడు, ప్రేమ, ధనము, వెయ్యి పాదములు కలిగినవాడు అతడే.

సహస్రశీర్షా వైద్యశ్చ మోక్షద్వారస్తథైవ చ ।
ప్రజాద్వారం సహస్రాన్తః సహస్రకర ఏవ చ ॥88॥

అతడు వేయితలలు కలిగిన వైద్యుడు, సంసారబంధము నుండి బయలు వెడలుటకు ముఖద్వారము వంటివాడు, సృష్టికి మూలము. వేయి చివరలు కలిగిన, వేయి చేతులు కలిగినవాడు అతడే.

శుక్రశ్చ సుకిరీటీ చ సుగ్రీవః కౌస్తుభస్తథా ।
ప్రద్యుమ్నశ్చానిరుద్ధశ్చ హయగ్రీవశ్చ సూకరః ॥89॥

అతడే శుక్రుడు, అందమైన కిరీటము కలవాడు, అందమైనమెడ గలవాడు, కౌస్తుభమను మణిని ధరించువాడు, అతడే ప్రద్యుమ్నుడు, అనిరుద్ధుడు, హయగ్రీవుడు, వరాహము.

మత్స్యః పరశురామశ్చ ప్రహ్లాదో బలిరేవ చ ।
శరణ్యశ్చైవ నిత్యశ్చ బుద్ధో ముక్తః శరీరభృత్ ॥90॥

అతడే చేప అవతారము, పరశురాముడు, ప్రహ్లాదుడు, బలిచక్రవర్తి, ఎల్లపుడు జనులచేత సహాయము కోరబడువాడు, ఆద్యంతరరహితుడు, బద్ధుడు, ముక్తుడు, శరీరధారి.

ఖరదూషణహంతా చ రావణస్య ప్రమర్దనః ।
సీతాపతిశ్చ వర్ధిష్ణుర్భరతశ్చ తథైవ చ ॥91॥

ఖరుడు, దూషణుడు అను రాక్షసులను చంపినవాడును; రావణుడు అను రాక్షసుని చంపినవాడును, సీతాదేవి భర్త, భరతుని వృద్ధికి కారణమైనవాడు అతడే.

కుమ్భేన్ద్రజిన్నిహన్తా చ కుమ్భకర్ణప్రమర్దనః ।
నరాన్తకాన్తకశ్చైవ దేవాన్తకవినాశకః ॥92॥

అతడే కుంభేంద్రజిత్తు అనే రాక్షసుని చంపినవాడు; కుంభకర్ణుడు అనే రాక్షసుని నుగ్గు చేసినవాడు; దేవతలను, మానవులను చంపినవారిని నాశనం చేసినవాడు అతడే.

దుష్టాసురనిహన్తా చ శమ్బరారిస్తథైవ చ ।
నరకస్య నిహన్తా చ త్రిశీర్షస్య వినాశనః ॥93॥

దుర్మార్గులయిన రాక్షసులను చంపినవాడునూ, శంబరుడు అను రాక్షసునికి శత్రువునూ, నరకాసురుని చంపినవాడునూ, త్రిశీర్షుని చంపినవాడునూ శ్రీవిష్ణువే.

యమలార్జునభేత్తా చ తపోహితకరస్తథా ।
వాదిత్రం చైవ వాద్యం చ బుద్ధశ్చైవ వై వరప్రదః ॥94॥

రెండు మద్ది చెట్లను పడగొట్టినవాడునూ, తపస్సు చేయువారికి సహాయకుడునూ, వాయిద్యములపై రాగాలాపన చేయువాడునూ, తానే వాయుద్యమయినవాడునూ, చాలా కాంతివంతుడునూ, వరాలనిచ్చువాడునూ అతడే.

సారః సారప్రియః సౌరః కాలహన్తా నికృన్తనః ।
అగస్త్యో దేవలశ్చైవ నారదో నారదప్రియః ॥95॥

సారము, సారప్రియుడు అతడే, సూర్యుని సంబంధించినవాడు అతడే, కాలమును నాశనం చేసేవాడు, కాలమును విభాగం చేసేవాడు, అగస్త్యుడు, దేవలుడును, నారదుడు, నారదప్రియుడు.

ప్రాణోఽపానస్తథా వ్యానో రజః సత్త్వం తమః శరత్ ।
ఉదానశ్చ సమానశ్చ భేషజఞ్చ భిషక్ తథా ॥96॥

అతడే ప్రాణ, అపాన వ్యానాలనే అంతర్గత వాయువులు, రజస్సు, సత్త్వం, తమస్సు అను మూడు గుణాలు, శరదృతువు అతడే. ఉదాన సమానాలనే వాయువులు అతడే. మందులు, వైద్యుడు అతడే.

కూటస్థః స్వచ్ఛరూపశ్చ సర్వదేహవివర్జితః ।
చక్షురింద్రియహీనశ్చ వాగింద్రియవివర్జితః ॥97॥

అతడు ఎటువంటి మార్పు లేనివాడు, మాలిన్యంలేని ఆకారం కలవాడు, శరీరములన్నింటిని వీడినవాడు, చక్షురింద్రియహీనుడు, వాగీంద్రియవర్జితుడు.

హస్తేన్ద్రియవిహీనశ్చ పాదాభ్యాఞ్చ వివర్జితః ।
పాయూపస్థవిహీనశ్చ మరుతాప వివర్జితః ॥98॥

చేతులు లేనివాడు, పాదములు లేనివాడు; విసర్జకావయవాలు, జననఅవయవాలు లేనివాడు, మరుతాపం లేనివాడు.

ప్రబోధేన విహీనశ్చ బుద్ధ్యా చైవ వివర్జితః ।
చేతసా విగతశ్చైవ ప్రాణేన చ వివర్జితః ॥99॥

మంచి మేల్కొలుపు లేనివాడు, బుద్ధి భిన్నుడు, స్పృహ కంటె వేరైనవాడు, ప్రాణంకంటే భిన్నుడు అతడే.

అపానేన విహీనశ్చ వ్యానేన చ వివర్జితః ।
ఉదానేన విహీనశ్చ సమానేన వివర్జితః ॥100॥

ఆకాశేన విహీనశ్చ వాయునా పరివర్జితః ।
అగ్నినా చ విహీనశ్చ ఉదకేన వివర్జితః ॥101॥

అతడు అపానవాయువు లేనివాడు, వ్యానవాయువు లేనివాడు, ఉదానవాయువు లేనివాడు, సమానవాయువు లేనివాడు, శూన్యం లేనివాడు, గాలి లేనివాడు, నిప్పునుండి వేరైనవాడు, నీటినుండి వేరైనవాడు.

పృథివ్యా చ విహీనశ్చ శబ్దేన చ వివర్జితః ।
స్పర్శేన చ విహీనశ్చ సర్వరూపవివర్జితః ॥102॥

భూమి కంటే వేరైనవాడు, ధ్వని కంటే వేరయినవాడు, తాకిడి కంటే వేరయినవాడు, అన్ని ఆకారాల కంటే వేరయినవాడతడే.

రాగేణ విగతశ్చైవ అఘేన పరివర్జితః ।
శోకేన రహితశ్చైవ వచసా పరివర్జితః ॥103॥

రాగములు లేనివాడును, పాపములు లేనివాడును, చింతలేని వాడును, మాటలు లేనివాడును అతడే.

రజోవివర్జితశ్చైవ వికారైః షడ్భిరేవ చ ।
కామేన వర్జితశ్చైవ క్రోధేన పరివర్జితః ॥104॥

రజో గుణం లేనివాడు, మనస్సులో ఆరు మార్పులు లేనివాడు (మనో వికారములు), కామవర్జితుడు, క్రోధమును విడిచినవాడు అతడే.

లోభేన విగతశ్చైవ దమ్భేన చ వివర్జితః ।
సూక్ష్మశ్చైవ సుసూక్ష్మశ్చ స్థూలాత్ స్థూలతరస్తథా ॥105॥

పిసినారి కానివాడు, గర్వం లేనివాడు, అణువు కంటె పరమాణు పరిమాణం కలవాడు, స్థూలం కంటె మిక్కిలి స్థూలరూపం కలవాడు.

విశారదో బలాధ్యక్షః సర్వస్య క్షోభకస్తథా ।
ప్రకృతేః క్షోభక శ్చైవ మహతః క్షోభకస్తథా ॥106॥

అతడు చాలా తెలివిగలవాడు, సేనానాయకుడు, అందరిని ఉద్యమింపజేసేవాడు, అట్లే వాతావరణం ప్రకోపింపజేసేవాడు, బుద్ధిని ప్రేరేపించేవాడు అతడే.

భూతానాం క్షోభకశ్చైవ బుద్ధేశ్చ క్షోభకస్తథా ।
ఇంద్రియాణాం క్షోభకశ్చ విషయక్షోభకస్తథా ॥107॥

భూతములను, బుద్ధిని, ఇంద్రియములను,విషయములను క్షోభ పెట్టువాడు.

బ్రహ్మణః క్షోభకశ్చైవ రుద్రస్య క్షోభకస్తథా ।
అగమ్యశ్చక్షురాదేశ్చ శ్రోత్రాగమ్యస్తథైవ చ ॥108॥

బ్రహ్మకు శివునికి వికారం కల్గించువాడు, చూపునకు అందనివాడు, చెవులకు వినికి అందనివాడు అతడే.

త్వచా న గమ్యః కూర్మశ్చ జిహ్వాగ్రాహ్యస్తథైవ చ ।
ఘ్రాణేంద్రియాగమ్య ఏవ వాచాఽగ్రాహ్యస్తథైవ చ ॥109॥

చర్మంచే తెలియబడనివాడు, నాలుకచే తెలియబడనివాడు, ఘ్రాణేంద్రియముచే తెలియబడనివాడు, మాటలచే తెలియనివాడును అతడే.

అగమ్యశ్చైవ పాణిభ్యాం పాదాగమ్యస్తథైవ చ ।
అగ్రాహ్యో మనసశ్చైవ బుద్ధ్యా గ్రాహ్యో హరిస్తథా ॥110॥

పాణి పాదములచే పొందలేనివాడు, మనస్సుతో పొందరానివాడు, తెలివిచే తెలియబడనివాడు ఆ విష్ణువే.

అహం బుద్ధ్యా తథా గ్రాహ్యశ్చేతసా గ్రాహ్య ఏవ చ ।
శఙ్ఖపాణిరవ్యయశ్చ గదాపాణి స్తథైవ చ ॥111॥

శంఖపాణి, గదాపాణి, అవ్యయుడనగు నేను బుద్ధిచేత, చిత్తవృత్తిచేతనూ గ్రహింపదగువాడను అతడే.

శార్ఙ్గపాణిశ్చ కృష్ణశ్చ జ్ఞానమూర్తిః పరన్తపః ।
తపస్వీ జ్ఞానగమ్యో హి జ్ఞానీ జ్ఞానవిదేవ చ ॥112॥

శార్ఙ్గమనే బాణం చేతపూనినవాడు, నల్లని రంగు కలిగినవాడు, అపారమైన జ్ఞానంతో నిండినవాడు గొప్ప తపస్సంపన్నుడు, జ్ఞానంచే పొందబడువాడు, మంచి విద్యాసంపన్నుడు, జ్ఞానమునెరిగినవాడు, అన్నింటిని ఎరిగినవాడు అతడే.

జ్ఞేయశ్చ జ్ఞేయహీనశ్చ జ్ఞప్తిశ్చైతన్యరూపకః ।
భావో భావ్యో భవకరో భావనో భవనాశనః ॥113॥

తెలుసుకోబడువాడు, తెలుసుకోబడనివాడు, బుద్ధి, చైతన్యం ఇతడే. భావం, భవింపబడువాడు ఇతడే, సృష్టిస్థితిలయకర్త ఈ పరమాత్మయే.

గోవిన్దో గోపతిర్గోపః సర్వగోపీసుఖప్రదః ।
గోపాలో గోపతిశ్చైవ గోమతిర్గోధరస్తథా ॥114॥

అతడే ఆవులను కాపాడినవాడు, ఆవుల సంపద కలిగినవాడు, ఆవుల కాపరి, ఆవుల కాపరులకు సౌఖ్యము నిచ్చేవాడు, ఆవులను రక్షించేవాడు, గోవుల సంపదలకు అధిపతి, ఆవులయందే మనస్సు నుంచువాడు, ఆవులనుద్ధరించువాడు (భూమినుద్ధరించువాడు).

ఉపేన్ద్రశ్చ నృసింహశ్చ శౌరిశ్చైవ జనార్దనః ।
ఆరణ్యో బృహద్భానుః బృహద్దీప్తస్తథైవ చ ॥115॥

ఇంద్రుని తమ్ముడు అతడే, నరసింహరూపం అతడే, శూరుడి మనుమడు అతడే, (శూరికృష్ణ). క్రూరులను అణచువాడతడే, అరణి నుండి పుట్టువాడు అతడే, వాడియైన కిరణములు కలవాడు, బాగుగా ప్రకాశించేవాడు అతడే.

దామోదరస్త్రికాలశ్చ కాలజ్ఞః కాలవర్జితః ।
త్రిసంధ్యో ద్వాపరం త్రేతా ప్రజాద్వారం త్రివిక్రమః ॥116॥

త్రాడుతో కట్టివేయుట వలన ఒరుసుకున్న గుర్తు కలవాడు (బాలకృష్ణుడు), భూత భవిష్యత్ వర్తమాన కాలాలు అతడే. అతడే ప్రాతః మాధ్యాహ్నిక సాయంకాల సంధ్యలు, ద్వాపరయుగ త్రేతాయుగ ప్రజలకు ప్రధానమార్గం త్రివిక్రముడు అతడే.

విక్రమో దణ్డహస్తశ్చ హ్యేకదణ్డీ త్రిదణ్డధృక్ ।
సామభేదస్తథోపాయః సామరూపీ చ సామగః ॥117॥

అతడు చాలా పరాక్రమవంతుడు, దండపాణి, చేతియందు ఒకే కర్ర గలవాడు, మూడు కర్రలు చేత పట్టుకొన్నవాడు, అతడు సామభేదం, అదమ పొందు ఉపాయము, సామస్వరూపుడు, సామములచే పొందుటకు వీలైనవాడు.

సామవేదో హ్యథర్వశ్చ సుకృతః సుఖరూపకః ।
అథర్వవేదవిచ్చైవ హ్యథర్వాచార్య ఏవ చ ॥118॥

సామవేదంను అథర్వణంను, ధర్మస్వరూపుడు, సుఖరూపుడు. అథర్వవేదాన్ని గానము చేసేవాడును, అథర్వమునకు గురువు అయిన వాడతడే.

ఋగ్రూపీ చైవ ఋగ్వేద ఋగ్వేదేషు ప్రతిష్ఠితః ।
యజుర్వేత్తా యజుర్వేదో యజుర్వేదవిదేకపాత్ ॥119॥

ఋగ్వేదంలోని ఋక్ అతడే, ఋగ్వేదమునందే స్థిరపడినవాడు, యజుర్వేద మంత్రములు స్వరూపం బాగుగా తెలిసినవాడు, యజుర్వేదం, యజుర్వేదవేత్త ఆయనే.

బహుపాచ్చ సుపాచ్చైవ తథా చైవ సహస్రపాత్ ।
చతుష్పాచ్చ ద్విపాచ్చైవ స్మృతిర్న్యాయో యమో బలీ ॥120॥

బహుపాదుడు, సుపాదుడు, సహస్రపాదుడు, చతుష్పాదుడు, ద్విపాదుడు, స్మృతి, న్యాయం, యముడు, బలి ఆయనే.

సన్న్యాసీ చైవ సన్న్యాసశ్చతురాశ్రమ ఏవ చ ।
బ్రహ్మచారీ గృహస్థశ్చ వానప్రస్థశ్చ భిక్షుకః ॥121॥

ప్రాపంచిక విషయముల యందు ఆసక్తిలేనివాడు; సన్యసించుట నాలుగు ఆశ్రమధర్మములు బ్రహ్మచర్యం, గృహస్థాశ్రమం, వానప్రస్థం, భిక్షుకం అన్నీ ఆయనే.

బ్రాహ్మణః క్షత్రియో వైశ్యః శూద్రో వర్ణస్తథైవ చ ।
శీలదః శీలసంపన్నో దుఃశీలపరివర్జితః ॥122॥

బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర అను నాలుగు వర్ణములు అతడే. అతడే మంచిప్రవర్తన నిచ్చువాడు. పుష్కలమైన మంచినడవడి కలవాడు, చెడుప్రవర్తనకు దూరమైనవాడు.

మోక్షోఽధ్యాత్మసమావిష్టః స్తుతిః స్తోతా చ పూజకః ।
పూజ్యో వాక్కరణం చైవ వాచ్యశ్చైవ తు వాచకః ॥123॥

ముక్తిప్రదుడు. దైవ సంబంధ విషయములందు నిమగ్నమైనవాడు, స్తుతి, పొగడువాడు, పూజ చేయువాడు, వాగింద్రియాలు, చెప్పువాడు, చెప్పువిషయము అతడే. మాట్లాడువాడు అతడే.

వేత్తా వ్యాకరణశ్చైవ వాక్యశ్చైవ చ వాక్యవిత్ ।
వాక్యగమ్యస్తీర్థవాసీ తీర్థస్తీర్థీ చ తీర్థవిత్ ॥124॥

ఆయన వేత్త, వ్యాకరణం తెలిసినవాడు, వాక్యమూ, వాక్యం తెలిసినవాడూ, మాటలకు అందుబాటులో వుండువాడు, పవిత్ర స్థలాలలో నివసించేవాడు, పవిత్రప్రదేశాలన్నింటిని తెలిసినవాడు ఆయనే.

తీర్థాదిభూతః సాంఖ్యశ్చ నిరుక్తం త్వధిదైవతమ్ ।
ప్రణవః ప్రణవేశశ్చ ప్రణవేన ప్రవన్దితః ॥125॥

అన్ని పవిత్రక్షేత్రాలలో, నదులలో అతడుంటాడు. సాంఖ్యశాస్త్రం, నిరుక్తం. వాటికి ప్రధాన దేవత, ఓంకారానికి అధిపతి. ప్రణవంచే పూజింపబడేవాడు, అతడే ఓంకారం.

ప్రణవేన చ లక్ష్యో వై గాయత్రీ చ గదాధరః ।
సాలగ్రామనివాసీ చ సాలగ్రామస్తథైవ చ ॥126॥

ఓంకారముచే గుర్తింపబడువాడు, గాయత్రీ మంత్రం అతడే. గదను ధరించినవాడు, సాలగ్రామమునందు నివసించేవాడు. సాలగ్రామం అతడే.

జలశాయీ యోగశాయీ శేషశాయీ కుశేశయః ।
మహాభర్తా చ కార్యఞ్చ కారణం పృథివీధరః ॥127॥

నీటియందు నిద్రించేవాడు, యోగనిద్రలో వుండేవాడు, శేషుడు అను సర్పం పై నిద్రించేవాడు, దర్భలయందు నివసించేవాడు, గొప్ప ప్రభువు, ఫలితం, కారణం భూమిని మోయువాడు అతడే.

ప్రజాపతిః శాశ్వతశ్చ కామ్యః కామయితా విరాట్ ।
సమ్రాట్ పూషా తథా స్వర్గో రథస్థః సారథిర్బలమ్ ॥128॥

అతడే సృష్టికర్త, స్థిరమైనవాడు, కోరికలను పుట్టించువాడు, కోరదగినవాడు, విశ్వరూపుడు, సూర్యుడు, స్వర్గం, రథమునందుండువాడు, రథమును నడుపువాని శక్తి అతడే.

ధనీ ధనప్రదో ధన్యో యాదవానాం హితే రతః ।
అర్జునస్య ప్రియశ్చైవ హ్యర్జునో భీమ ఏవ చ ॥129॥

అతడు చాలా సంపదలు కలవాడు, సంపదలను యిచ్చేవాడు, యాదవవంశం వారియొక్క శ్రేయస్సు కోరేవాడు, వారిని ఆశీర్వదించేవాడు, అర్జునుని యందు ప్రీతి కలవాడు, అతడే అర్జునుడు, భీముడు.

పరాక్రమో దుర్విసహః సర్వశాస్త్రవిశారదః ।
సారస్వతో మహాభీష్మః పారిజాతహరస్తథా ॥130॥

మూర్తీభవించిన పరాక్రమం, భరించలేని పరాక్రమం కలవాడు. అన్ని శాస్త్రములలో ప్రతిభ కలవాడు, సారస్వత్వం, భీష్ముడు అతడే. పారిజాతం అను చెట్టును దొంగిలించి తీసికొని వచ్చినది అతడే.

అమృతస్య ప్రదాతా చ క్షీరోదః క్షీర ఏవ చ ।
ఇంద్రాత్మజస్తస్య గోప్తా గోవర్ధనధరస్తథా ॥131॥

అమృతమునిచ్చేవాడు, క్షీరసముద్రమూ, అతడు ఇంద్రుని కుమారుడు జయంతుని రక్షించినవాడు, ఇంద్రుని రక్షించినవాడు, అట్లే గోవర్ధనం పర్వతాన్ని పైకి ఎత్తినవాడు.

కంసస్య నాశనస్తద్వద్ధస్తిపో హస్తినాశనః ।
శిపివిష్టః ప్రసన్నశ్చ సర్వలోకార్తినాశనః ॥132॥

కంసుని చంపినవాడు, తన ఏనుగుకు యజమాని, ఏనుగును చంపినవాడు అతడే. మహేశ్వరుడు, నిత్యసంతోషి, లోకుల దీనావస్థను పోగొట్టేవాడు, లోకులను రక్షించువాడు అతడే.

ముద్రో ముద్రాకరశ్చైవ సర్వముద్రావివర్జితః ।
దేహీ దేహస్థితశ్చైవ దేహస్య చ నియామకః ॥133॥

అతడే మంత్రముద్ర, ముద్రలను, మంత్రమును పఠించునపుడు వేసే గుర్తులను, చూపుగుర్తులను చేయువాడును అతడే. అయినను ముద్రలకు దూరమైనవాడు, శరీరం కలిగినవాడు, శరీరంతో నిలిచినవాడు, శరీరాన్ని నియంత్రించేవాడు అతడే.

శ్రోతా శ్రోత్ర నియన్తా చ శ్రోతవ్యః శ్రవణస్తథా ।
త్వక్స్థితశ్చ స్పర్శయితా స్పృశ్యశ్చ స్పర్శనం తథా ॥134॥

అతడే వినువాడు, చెవులను ఆధీనంలో వుంచువాడు, వినదగినవాడు, వినికిడి శక్తి అతడే. చర్మంలో వుండువాడు, తాకువాడు అతడే. తాకువస్తువు తాకుటకు కావలసిన శక్తి అతడే.

చక్షుఃస్థోరూపద్రష్టా చ నియన్తా చక్షుషస్తథా ।
దృశ్యశ్చైవ తు జిహ్వాస్థో రసజ్ఞశ్చ నియామకః ॥135॥

చూపునందున్న వాడు, రూపములకు ద్రష్ట, కంటిచూపును అదుపులో వుంచువాడు, చూడబడు వస్తువు అతడే. నాలుక యందు నివసించువాడు, రుచిని బాగుగా ఎరిగినవాడు, రుచిని ఆధీనంలో వుంచువాడు అతడే.

ఘ్రాణస్థో ఘ్రాణకృద్ ఘ్రాతా ఘ్రాణేన్ద్రియనియామకః ।
వాక్స్థో వక్తా చ వక్తవ్యో వచనం వాఙ్నియామకః ॥136॥

ముక్కుయందుండువాడు, వాసనను పుట్టించువాడు, వాసన చూచువాడు, ఘ్రాణేంద్రియమును వశపరచు కొనువాడు, తన ఆధీనంలో వుంచుకొనువాడు, మాటలందు నివసించేవాడు, మంచిమాటకారి, మాట్లాడువిషయం అతడే. మాట్లాడుట, మాటలను నియంత్రించువాడు అతడే.

ప్రాణిస్థః శిల్పకృచ్ఛిల్పీ హస్తయోశ్చ నియామకః ।
పదవ్యశ్చైవ గన్తా చ గన్తవ్యం గమనం తథా ॥137॥

సమస్తజీవులయందు నివసించేవాడు, అతడే శిల్పకళలను సృష్టించినవాడు అతడే, శిల్పములను చెక్కేవాడు, చేతులను వశంలో వుంచుకొనువాడు, పాదం వెళ్ళు మార్గమును తెలుపువాడు, వెళ్ళువాడు, వెళ్ళు ప్రదేశం, వెళ్ళుట అను పనిని చేయువాడు అన్నియు అతడే.

నియన్తా పాదయోశ్చైవ పాద్యభాక్ చ విసర్గకృత్ ।
విసర్గస్య నియన్తా చ హ్యుపస్థస్థః సుఖస్తథా ॥138॥

అతడే పాదములను ఆధీనంలో వుంచుకొనువాడు. కాళ్ళు కడుగుటకు యిచ్చునీటిని తీసుకొనువాడు, వదలిపెట్టువాడు, వదలిపెట్టుట తన ఆధీనంలో నుంచువాడు, గుహ్యేంద్రియస్థుడు, సుఖస్వరూపుడు అతడే.

ఉపస్థస్య నియన్తా చ తదానన్దకరశ్చ హ ।
శత్రుఘ్నః కార్తవీర్యశ్చ దత్తాత్రేయస్తథైవ చ ॥139॥

జననేంద్రియమును నియంత్రించేవాడు, ఆనందమును పొందించేవాడు, జననేంద్రియమువలన సంతోషమును కలుగజేసేవాడు, విరోధులను నాశనం చేయువాడును, కార్తవీర్యార్జునుడు అతడే, దత్తాత్రేయుడు అతడే.

అలర్కస్య హితశ్చైవ కార్తవీర్యనికృన్తనః ।
కాలనేమిర్మహానేమి మేఘో మేఘపతిస్తథా ॥140॥

అలర్కుని బాగు కోరినవాడు, కార్తవీర్యుని నాశనం చేసినవాడు, కాలచక్రమనే ఇరుసు వంటివాడు, అతడే పెద్దఇరుసు. చక్రమునకు ఆధారం. మబ్బులకు అధిపతి అతడే.

అన్నప్రదోఽన్నరూపీ చ హ్యన్నాదోఽన్నప్రవర్తకః ।
ధూమకృద్ధూమరూపశ్చ దేవకీపుత్ర ఉత్తమః ॥141॥

ఆహారమునిచ్చేవాడు, అన్నస్వరూపమూ అతడే. అన్నియును తినేవాడు, అన్నమును తయారుచేసేవాడు, పొగను సృష్టించువాడు, పొగవంటివాడు, దేవకీదేవి కుమారుడు, ఉత్తముడు అతడే.

దేవక్యానన్దనో నన్దో రోహిణ్యాః ప్రియ ఏవ చ ।
వసుదేవప్రియశ్చైవ వసుదేవసుతస్తథా ॥142॥

దేవకీదేవికి ఆనందం చేకూర్చేవాడు, నన్దునికి రోహిణికి చాలా యిష్టమైనవాడు, వసుదేవునికి అత్యంత యిష్టుడు, వసుదేవుని కుమారుడు అతడే.

దున్దుభిర్హ్వాసరూపశ్చ పుష్పహాసస్తథైవ చ ।
అట్టహాసప్రియశ్చైవ సర్వాధ్యక్షః క్షరో౽క్షరః ॥143॥

అతని నవ్వు (చిరునవ్వు) దుందుభి అను వాయిద్యమువలెను, పుష్పమువలెను ఉన్నది. అతడు బిగ్గరగా నవ్వుటను ఇష్టపడువాడు, దేవతలందరిలో వుండువాడు, నశించువాడు, అట్లే నాశనం లేనివాడు అతడే.

అచ్యుతశ్చైవ సత్యేశః సత్యాయాశ్చ ప్రియో వరః ।
రుక్మిణ్యాశ్చ పతిశ్చైవ రుక్మిణ్యా వల్లభస్తథా ॥144॥

అతడు జారిపోనివాడు, నిజమునకు ప్రభువు, నిజం అంటే ఇష్టమైనవాడు, రుక్మిణీదేవికి అత్యంత ప్రియమైన భర్త.

గోపీనాం వల్లభశ్చైవ పుణ్యశ్లోకశ్చ విశ్రుతః ।
వృషాకపిర్యమో గుహ్యో మఙ్గలస్య బుధస్తథా ॥145॥

అతడు గోపికాలోలుడు, ప్రియుడు, ప్రస్తుతింపదగిన నడవడిగలవాడు, తెలిసినవాడు, అతడే వృషాకపి, యముడు, గుహ్యుడు, శుభప్రదుడు, బుధుడు అతడే.

రాహుః కేతుర్గ్రహో గ్రాహో గజేన్ద్రముఖమేలకః ।
గ్రాహస్య వినిహన్తా చ గ్రామణీ రక్షకస్తథా ॥146॥

అతడే రాహువు, కేతువు, మొసలి, ఏనుగుల సమూహమునకు అధిపతి అతడే. మొసలిని సంహరించినవాడు, గ్రామములకు నాయకుడు, గ్రామములను రక్షించువాడు అతడే.

కిన్నరశ్చైవ సిద్ధశ్చ ఛందః స్వచ్ఛంద ఏవ చ ।
విశ్వరూపో విశాలాక్షో దైత్యసూదన ఏవ చ ॥147॥

దివ్యపురుషుడయిన కిన్నరుడు, సిద్ధపురుషుడు అతడే, అతనే ఛందస్సు, స్వేచ్ఛాపరుడు అతడే, తనకు యిష్టమగు విధంగా సంచరించేవాడు, అన్నియు తానే అయినవాడు, పెద్ద కన్నులు కలవాడు, రాక్షసులను సంహరించినవాడు అతడే.

అనంతరూపో భూతస్థో దేవదానవసంస్థితః ।
సుషుప్తిస్థః సుషుప్తిశ్చ స్థానం స్థానాన్త ఏవ చ ॥148॥

అతని రూపములు లెక్కలేనన్ని అన్ని జీవులయందు అతడు ఉన్నాడు. అతడు దేవతల యందు రాక్షసులయందును ఉన్నాడు. నిద్ర యందున్నాడు. అతడే నిద్ర. స్థిరమైన నివాసస్థానం ఏర్పరుచుకొన్నవాడు, నిద్రకతడే స్థానం.

జగత్స్థశ్చైవ జాగర్తా స్థానం జాగరితం తథా ।
స్వప్నస్థః స్వప్నవిత్ స్వప్నం స్థానస్థః సుస్థ ఏవ చ ॥149॥

చరాచరములయందుండువాడు మెలుకవ స్థితితో ఉన్నవాడు అతడే. అతని ఉనికి కూడా అక్కడే. స్వప్నమందుండి, స్వప్నమును ఎరిగి, స్వప్న స్థానములో వుండువాడు, అతడే స్వప్నము.

జాగ్రత్స్వప్నసుషుప్తేశ్చ విహీనో వై చతుర్థకః ।
విజ్ఞానం వేద్యరూపశ్చ జీవో జీవయితా తథా ॥150॥

జాగ్రత్, స్వప్న, సుషుప్త్యవస్థారహితుడు, చతుర్థావస్థాస్వరూపుడు, విజ్ఞానము, వేద్యుడు, జీవుడు, జీవింపజేయువాడు అతడే.

భువనాధిపతిశ్చైవ భువనానాం నియామకః ।
పాతాలవాసీ పాతాలం సర్వజ్వరవినాశనః ॥151॥

అతడు లోకములకు (అధిపతి) నాయకుడు, లోకములను తన యొక్క ఆధీనంలో వుంచుకొనినవాడు, పాతాళలోకములో నివాసం ఏర్పరుచుకొన్నవాడు, పాతాళలోకమును అతడే, మరియు అన్నిరకములయిన జ్వరములను నాశనం చేసేవాడు అతడే.

పరమానన్దరూపీ చ ధర్మాణాఞ్చ ప్రవర్తకః ।
సులభో దుర్లభశ్చైవ ప్రాణాయామపరస్తథా ॥152॥

అతడు బ్రహ్మానందస్వరూపుడు, అనేక ధర్మాలను ప్రచారముచేసేవాడు, సులభంగా పొందదగినవాడు, దుర్లభుడు, ప్రాణవాయువును నియత్రించుచుండువాడు అతడే.

ప్రత్యాహారో ధారకశ్చ ప్రత్యాహారకరస్తథా ।
ప్రభాకాన్తిస్తథా హ్యర్చిః శుద్ధ స్ఫటికసన్నిభః ॥153॥

బయటి ప్రపంచం నుండి వేరుచేయుచు ఇంద్రియాలను నియమించు యోగం అతడే, జ్ఞానేంద్రియములు అతడే, ప్రత్యాహారకర్త అతడే, అతడే తేజస్సు, అతడే వెలుగు, అతడే స్వచ్ఛమైన స్ఫటికంవంటివాడు.

అగ్రాహ్యశ్చైవ గౌరశ్చ సర్వః శుచిరభిష్టుతః ।
వషట్కారో వషట్ వౌషట్ స్వధా స్వాహా రతిస్తథా ॥154॥

అతడు పొందలేనివాడు, తెల్లనిరంగుకలవాడు, అన్నియు అతడే, (స్వచ్ఛమైనవాడు) శుభమైనవాడు, పూజింపదగినవాడు, అతడే వషట్ కారం వషట్, వౌషట్ అను మంత్రములు అతడే. స్వాహా, స్వధా రెండును అతడే. ఆహ్లాదమైన ప్రేమ అతడే.

పక్తా నన్దయితా భోక్తా బోద్ధా భావయితా తథా ।
జ్ఞానాత్మా చైవ ఊహాత్మా భూమా సర్వేశ్వరేశ్వరః ॥155॥

పాచకుడు, సంతోషపెట్టేవాడు, అనుభవించేవాడు, అర్థం చేసికొనేవాడు, ఆలోచనాపరుడు అతడే. అతడే అర్థము చేసుకొను జ్ఞాని. జ్ఞానమున కతడు ఆత్మ. ఊహించుట అను ఆత్మ వంటివాడు, అతడు అన్నింటికి ఒక పట్టిక వంటివాడు, అందరికి ఉన్నతమైన ప్రభువు అతడే.

నదీ నన్దీ చ నన్దీశో భారతస్తరునాశనః ।
చక్రపః శ్రీపతిశ్చైవ నృపశ్చ చక్రవర్తినామ్ ॥156॥

అతడు నది, నందియు అతడే, నంది యొక్క ప్రభువు అతడే. అతి కోమలమైనవాడు, చెట్లను నాశనము చేయువాడు, సుదర్శనచక్రమును చేత పూనినవాడు, లక్ష్మీపతిరాజు, రాజాధిరాజు ఇవి అన్నియు అతడే.

ఈశశ్చ సర్వదేవానాం స్వావకాశం స్థితస్తథా ।
పుష్కరః పుష్కరాధ్యక్షః పుష్కరద్వీప ఏవ చ ॥157॥

దేవతలందరికి ప్రభువు అతడే, కాంతిమంతుడు అతడే, తామరపువ్వులకు అధిపతి, అంతేకాక పుష్కర ద్వీపం అతడే.

భరతో జనకోజన్యః సర్వాకారవివర్జితః ।
నిరాకారో నిర్నిమిత్తో నిరాతజ్కో నిరాశ్రయః ॥158॥

అతడు పోషించేవాడు తండ్రి అతడే. పుట్టినవాడు అతడే, ఆకారం లేనివాడు, కారణం లేనివాడును, ఎటువంటి భయం లేనివాడు, ఎటువంటి సహాయం లేనివాడు అతడే.

ఇతి నామసహస్రం తే వృషభధ్వజ కీర్తితమ్ ।
దేవస్య విష్ణోరీశస్య సర్వపాపవినాశనమ్ ॥159॥

ఓ శంకరా! నీకు విష్ణు సంబంధమైన వెయ్యి పేర్లు తెలిపాను. అవి అన్ని పాపములను పోగొడతాయి.

పఠన్ ద్విజశ్చ విష్ణుత్వం క్షత్రియో జయమాప్నుయాత్ ।
వైశ్యో ధనం సుఖం శూద్రో విష్ణుభక్తిసమన్వితః ॥160॥

ఈ విష్ణు సహస్రనామములను బ్రాహ్మణుడు పఠించుటవలన విష్ణుత్వం పొందుతాడు. క్షత్రియుడు విజయం పొందుతాడు. వైశ్యుడు ధనవంతుడు అవుతాడు. శూద్రుడు సుఖమును పొందుతాడు. వారు విష్ణుభక్తులుగా పరిపూర్ణులు అవుతారు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే శ్రీవిష్ణోః సహస్రనామస్తోత్రం నామ పంచదశోఽధ్యాయః ॥15॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు విష్ణుసహస్రనామస్తోత్రం అనే పేరుగల పదిహేనవ అధ్యాయం సమాప్తం.

షోడశోఽధ్యాయః - పదహారవ అధ్యాయం

హరిధ్యాన సూర్యార్చనయోర్నిరూపణమ్ - హరిధ్యానం సూర్యార్చనలనిరూపణం

రుద్ర ఉవాచ - రుద్రుడు పలికాడు.

పునః ధ్యానం సమాచక్ష్వ శఙ్ఖచక్రగదాధర ।
విష్ణోరీశస్య దేవస్య శుద్ధస్య పరమాత్మనః ॥1॥

శంఖం, చక్రం గద చేతిలో వున్న ఓ శ్రీహరీ! సర్వవ్యాపకుడు, సర్వేశుడు, ప్రకాశనశీలి, శుద్ధుడు, పరమాత్మమైన శ్రీవిష్ణువు యొక్క ధ్యానాన్ని గూర్చి తెలియజెప్పు.

హరిరువాచ - హరి పలికాడు.

శ్రుణు రుద్ర హరేర్ధ్యానం సంసారతరునాశనమ్ ।
అదృష్టరూపఞ్చానన్తఞ్చ సర్వవ్యాప్యజమవ్యయమ్ ॥2॥

ఓ రుద్రా! విష్ణువు యొక్క ధ్యానవిధానం సంసారమనే చెట్టును ఎట్లు నాశనం చేస్తుందో చెప్తా. ఆ పరబ్రహ్మ స్వరూపం చూచుటకు శక్యం కానిది, అంతట వ్యాపించినది. నిత్యమైనది నాశంలేనిది.

అక్షయం సర్వగం నిత్యం మహద్ బ్రహ్మాస్తి కేవలమ్ ।
సర్వస్య జగతో మూలం సర్వేశం పరమేశ్వరమ్ ॥3॥

ఆ ధ్యానమార్గం నశించనిది. ఎల్లపుడు వుండునది, అంతట వ్యాపించునది, అద్వితీయబ్రహ్మం, అన్ని లోకములకు సరియైన ఆధారం, అందరికి ప్రభువు, విశిష్టమైన ప్రభువు.

సర్వభూతహృదిస్థం వై సర్వభూతమహేశ్వరమ్ ।
సర్వాధారం నిరాధారం సర్వకారణకారణమ్ ॥4॥

జీవులన్నింటి హృదయములందు నివసించేవాడు, సమస్తజీవులకు రక్షకుడు, సమస్త జగత్తునకు ఆధారమైన నిరాధారుడు, అన్ని కారణములకు అతడే కారణం.

అలేపకం తథా ముక్తం ముక్తయోగివిచిన్తితమ్ ।
స్థూలదేహవిహీనఞ్చ చక్షుషా పరివర్జితమ్ ॥5॥

అతడు మచ్చలేనివాడు, అట్లే బంధనములు లేనివాడు, ఎల్లపుడు ముక్తులగు యోగులచే ధ్యానింపబడేవాడు, బాహ్యశరీరం లేనివాడు, చక్షురింద్రియవర్జితుడు,

ఘ్రాణేన్ద్రియవిహీనఞ్చ ఘ్రాణిధర్మవివర్జితమ్ ।
పాయూపస్థవిహీనఞ్చ సర్వేన్ద్రియవివర్జితమ్ ॥6॥

ప్రాణేంద్రియములు లేనివాడు, జీవుల యొక్క గుణములను విడిచినవాడు, విసర్జకావయవములు గాని, జననేంద్రియము గాని లేనివాడు మరియు ఏ ఇంద్రియములు లేనివాడు.

మనోవిరహితం తద్వన్మనోధర్మవివర్జితమ్ ।
బుద్ధ్యా విహీనం దేవేశం చేతసా పరివర్జితమ్ ॥7॥

మనస్సులేనివాడు, అట్లే మనస్సుకు సంబంధించిన లక్షణాలేవియు లేనివాడు, బుద్ధితత్త్వరహితుడు, దేవతలకు ప్రభువు. చిత్తవృత్తి వివర్జితుడు.

అహఙ్కార విహీనం వై బుద్ధిధర్మవివర్జితమ్ ।
ప్రాణేన రహితఞ్చైవ హ్యపానేన వివర్జితమ్ ।
ప్రాణాఖ్యవాయుహీనం వై ప్రాణధర్మవివర్జితమ్ ॥8॥

అహంకారరహితుడు, బుద్ధిధర్మవర్జితుడు, ప్రాణాపానరహితుడు, ప్రాణవాయుహీనుడు, ప్రాణధర్మమును విడిచినవాడు.

హరిరువాచ – హరి పలికాడు.

పునః సూర్యార్చనం వక్ష్యే యదుక్తం భృగవే పురా ఓం ఖఖోల్కాయ నమః ।
సూర్యస్య మూలమంత్రోఽయం భుక్తిముక్తిప్రదాయకః ॥9॥

భృగుమహర్షి కొరకు పూర్వము చెప్పిన సూర్యారాధన విధానం చెప్తాను. ఓం ఖఖోలోల్కాయ నమః అనునది ఐహిక, ఆముష్మిక ఫలములనిచ్చు సూర్యుని మూలమంత్రము.

ఓం ఖఖోల్కాయ త్రిదశాయ నమః ।
ఓం విచి ఠఠ శిరసే నమః ।
ఓం జ్ఞానినే ఠఠ శిఖాయై నమః ।
ఓం సహస్రరశ్మయే ఠఠ కవచాయ నమః ॥10॥

ఓం ఖఖోల్కాయ నమః, ఓం త్రిదశాయనమః, ఓం విచి ఠఠ శిరసే నమః, ఓం జ్ఞానినేనమః, ఓం జ్ఞానినే నమః, ఓం ఠఠ శిఖాయైనమః, ఓం సహస్రరశ్మయే నమః, ఓం ఠఠ కవచాయ నమః,

ఓం సర్వతేజోఽధిపతయే ఠఠ అస్త్రాయ నమః ।
ఓం జ్వల జ్వల ప్రజ్వల ప్రజ్వల ఠఠ నమః ॥
అగ్నిప్రకారమన్త్రో ఽయం సూర్యస్యాఘవినాశనః ॥11॥

ఓం సర్వతేజోఽధిపతయేనమః, ఓం ఠఠ అస్త్రాయనమః, ఓం జ్వల జ్వల ప్రజ్వల ప్రజ్వల ఠఠ నమః, సూర్యునికి సంబంధించిన ఈ అగ్ని ప్రకార మంత్రం పాపములను పోగొడుతుంది.

ఓం ఆదిత్యాయ విద్మహే విశ్వభావాయ ధీమహి తన్నః సూర్యః ప్రచోదయాత్ ॥12॥

సకలీకరణం కుర్యాత్ గాయత్ర్యా భాస్కరస్య చ ।
ధర్మాత్మనే చ పూర్వస్మిన్ యమాయేతి చ దక్షిణే ॥13॥

ఓం ఆదిత్యాయ విద్మహే, విశ్వభావాయ ధీమహి, తన్నః సూర్యః ప్రచోదయాత్ అను సూర్య సంబంధి గాయత్రీ మంత్రంచే సకలీకరణము చేయవలయును. ఓం ధర్మాత్మనే నమః అను మంత్రంతో తూర్పుదిక్కున, ఓం యమాయనమః అను మంత్రంతో దక్షిణమున ధ్యానంచేయాలి.

దణ్డనాయకాయ తతో వైవర్ణాయేతి చోత్తరే ।
శ్యామపిఙ్గలమైశాన్యమాగ్నేయ్యాం దీక్షితం యజేత్ ॥14॥

ఓం దండనాయకాయ నమః, ఓం వైవర్ణాయ నమః అను మంత్రములతో ఉత్తరదిక్కున, ఓం శ్యామ పింగలాయ నమః అను మంత్రంతో ఈశాన్యమున, ఓం దీక్షితాయ నమః అను మంత్రంచే ఆగ్నేయమున దేవపూజ చేయాలి.

వజ్రపాణిఞ్చ నైరృత్యాం భూర్భువః స్వశ్చ వాయవే ॥15॥

ఓం వజ్రపాణయేనమః అని నైరృతికోణమున, ఓం భూర్భువః స్వః అను మంత్రంచే వాయవ్యమున ధ్యానం చేయాలి.

ఓం చంద్రాయ నక్షత్రాధిపతయే నమః ॥
ఓం అంగారకాయ క్షితిసుతాయ నమః ॥
ఓం బుధాయ సోమపుత్రాయ నమః ॥
ఓం వాగీశ్వరాయ సర్వవిద్యాధిపతయే నమః ॥
ఓం శుక్రాయ మహర్షయే భృగుసుతాయ నమః ॥
ఓం శనైశ్చరాయ సూర్యాత్మజాయ నమః ॥
ఓం రాహవే నమః ॥
ఓం కేతవే నమః ॥
పూర్వాదీశానపర్యన్తా ఏతే పూజ్యా వృషధ్వజ ॥16॥

ఓం చంద్రాయ నక్షత్రాధిపతయే నమః, ఓం అంగారకాయ క్షితిసుతాయనమః, ఓం బుధాయ సోమపుత్రాయ నమః, ఓం దాగీశ్వరాయ సర్వవిద్యాధిపతయే నమః, ఓం శుక్రాయ మహర్షయే భృగుసూతాయ నమః, ఓం శనైశ్చరాయ సూర్యాత్మజాయ నమః, ఓం రాహవే నమః ఓం కేతవే నమః, అను మంత్రములతో తూర్పు మొదలుకొని ఈశానపర్యంతము చంద్రాది గ్రహములను పూజించవలెను.

ఓం అనూరుకాయ నమః । ఓం ప్రమథనాథాయ నమః । ఓం బుద్ధాయ నమః ॥17॥

ఓం అనూరునికి నమస్కారములు. ఓం శివుని యొక్క అనుచరులకు (ప్రమథ గణమునకు) నమస్కారము. ఓం (తేజోవంతునికి) కాంతివంతునికి నమస్కారములు.

ఓం భగవన్! పరిమితమయూఖమాలిన్! సకల జగత్పతే! సప్తాశ్వవాహన! చతుర్భుజ! పరమసిద్ధిప్రద! విస్ఫులిఙ్గ! పిఙ్గల! భద్ర! ఏహ్యేహి ఇదమర్ఘ్యం నమః! శిరసి గతం గృహ్ణ గృహ్ణ తేజ ఉగ్రరూపమ్ అనగ్న! జ్వల జ్వల ఠఠ నమః ॥18॥

అనేనావాహ్య మంత్రేణ తతః సర్వం విసర్జయేత్ ।
ఓం నమో భగవతే ఆదిత్యాయ సహస్రకిరణాయ గచ్ఛ సుఖం పునరాగమనాయేతి ॥19॥

ఓం భగవన్ పరిమితమయూఖమాలిన్, సకలజగత్పతే, సప్తాశ్వవాహన, చతుర్భుజ, పరమసిద్ధిప్రద, విస్ఫులింగ, పింగల, భద్ర, ఏహ్యేహి, ఇదమర్ఘ్యం నమః, శిరసి గతం గృహ్ణ తేజ, ఉగ్రరూపము, అనగ్న, జ్వల జ్వల, ఠఠ నమః అను మంత్రమంతో సూర్యుని ఆవాహనచేసి పూజపూర్తి అయిన పిమ్మట ఓం నమో భగవతే ఆదిత్యాయ సహస్ర కిరణాయ గచ్ఛ సుఖం పునరాగమనాయ అను మంత్రంతో సూర్యభగవానుని స్వస్థానప్రవేశం చేయాలి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశే ఆచారకాండే హరిధ్యాన సూర్యార్చనయోర్నిరూపణం నామ షోడశోఽధ్యాయః ॥16॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశంలో ఆచారకాండయందు హరిధ్యానం సూర్యార్చనల నిరూపణం అనే పేరుగల పదహారవ అధ్యాయం సమాప్తం.

సప్తదశోఽధ్యాయః - పదిహేడవ అధ్యాయం

సూర్యార్చనవిధిః - సూర్యార్చనవిధి

హరిరువాచ - హరి పలికాడు.

పునః సూర్యార్చనం వక్ష్యే యదుక్తం ధనదాయ హి ।
అష్టపత్రం లిఖేత్ పద్మం శుచౌ దేశే సకర్ణికమ్ ॥1॥

మరల కుబేరునికి విశదీకరించిన సూర్యుని పూజావిధానమును నీకు వివరిస్తాను. శుచియైన ప్రదేశమున ఎనిమిది దళములు కలిగిన తామరపువ్వుబొమ్మను కర్ణిక (పద్మం మధ్యభాగం)తో నుండునట్లు గీయాలి.

ఆవాహనీం తతో బద్ధ్వా ముద్రామావహయేద్ధరిమ్ ।
ఖఖోల్కం స్థాపయేన్మధ్యే స్నాపయేద్ యంత్రరూపిణమ్ ॥2॥

ఆవాహనీముద్రతో (రెండుచేతులను నమస్కారం చేయునట్లు జోడించి, ఉత్తరపు వ్రేళ్ళమూల కణుపులయందు బొటనవ్రేళ్ళను ఉంచుట ఆవాహనీ ముద్ర) సూర్యభగవానుని ఆవాహన చేసి పద్మం మధ్యభాగంలో (కర్ణికయందు) యంత్రరూపుడగు ఖఖోల్కని (సూర్యుని) ఉంచాలి.

ఆగ్నేయాం దిశి దేవస్య హృదయం స్థాపయేచ్ఛివ ।
ఐశాన్యాం తు శిరః స్థాప్యం నైఋత్యాం విన్యసే చ్ఛిఖామ్ ॥3॥

ఓ శివా! దేవుని హృదయాన్ని ఆగ్నేయదిక్కునందు, తలను ఈశాన్యదిక్కునందుంచాలి. శిఖను నైఋతి దిక్కునందుంచాలి.

పౌరందర్యాం న్యసేద్ధర్మమేకాగ్రస్థితమానసః ।
వాయవ్యాం చైవ నేత్రం తు వారుణ్యామస్త్రమేవ చ ॥4॥

పూజ చేసేవాడు స్థిర మనస్సుతో పురందరుడు అధ్యక్షత వహించుచున్న తూర్పుదిక్కున ధర్ముని అతని కళ్ళను వాయవ్యదిక్కునందు, తన ఆయుధమును పశ్చిమదిక్కున ఉంచాలి.

ఐశాన్యాం స్థాపయేత్ సోమం పౌరందర్యాన్తు లోహితమ్ ।
ఆగ్నేయ్యాం సోమతనయం యామ్యాఞ్చైవ బృహస్పతిమ్ ॥5॥

ఈశాన్యమున చంద్రుని. తూర్పున లోహితుని, చంద్రుని కుమారుడైన బుధుని ఆగ్నేయమున, దక్షిణమున బృహస్పతిని వుంచాలి.

నైఋత్యాం దానవగురుం వారుణ్యాం తు శనైశ్చరమ్ ।
వాయవ్యాం చ తథా కేతుం కౌబేర్యాం రాహుమేవ చ ॥6॥

రాక్షసగురువు అయిన శుక్రాచార్యులను నైఋతి దిక్కునందు, వరుణనకు స్థానమైన పశ్చిమభాగమున శనిని వుంచాలి. వాయవ్యదిక్కునందు కేతువును, ఉత్తరమున రాహువును ఉంచాలి.

ద్వితీయా తు కక్షాయాం సూర్యాన్ ద్వాదశ పూజయేత్ ।
భగః సూర్యోఽర్యమా చైవ మిత్రో వై వరుణస్తథా ॥7॥

సవితా చైవ ధాతా చ వివస్వాంశ్చ మహాబలః ।
త్వష్టా పూషా తథా చేన్ద్రో ద్వాదశో విష్ణురుచ్యతే ॥8॥

రెండవ కక్షయందు పన్నెండుమంది సూర్యులను పూజించాలి. వారు వరసగా క్రమంగా భగుడు, సూర్యుడు, ఆర్యమ, మిత్రుడు, వరుణుడు, సవిత, ధాత, వివస్వ, త్వష్టా, పూషా, ఇంద్రుడు, విష్ణువు అనువారు.

పూర్వాదావర్చయేద్దేవానిన్ద్రాదీన్ శ్రద్ధయా నరః ।
జయా చ విజయా చైవ జయన్తీ చాపరాజితా ।
శేషశ్చ వాసుకిశ్చైవ నాగానిత్యాది పూజయేత్ ॥9॥

అచంచలమైన భక్తితో తూర్పుదిశగా మొదలుకొని ఇంద్రుడు మరియు ఇతరదేవతలను ఆరాధించాలి. దుర్గాదేవి యొక్క జయ, విజయ, జయన్తీ, అపరాజిత అను పేర్లుతో వున్న నాలుగు రూపములను పూజించాలి. అదేవిధముగ ఆదిశేషువును, వాసుకిని, ఇతర పాములను ఆరాధించాలి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే సూర్యార్చనవిధి నామ సప్తదశోఽధ్యాయః ॥17॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు సూర్యార్చనవిధి అనే పేరుగల పదిహేడవ అధ్యాయం సమాప్తం.



అష్టాదశోఽ ధ్యాయః – పద్దెనిమిదవ అధ్యాయం

అమృతేశమృత్యుంజయపూజనమ్ – అమృతేశమృత్యుంజయపూజ

సూత ఉవాచ – సూతుడు పలికాడు.

గరుడోక్తం కశ్యపాయ వక్ష్యే మృత్యుఞ్జయార్చనమ్ ।
ఉద్ధారపూర్వకం పుణ్యం సర్వదేవమయం మతమ్ ॥1॥

నేను ఇపుడు గరుడుడు కశ్యపునికి వివరించిన మృత్యుంజయమంత్రమును, పూజించువిధానాన్ని విశదీకరిస్తాను. మృత్యుంజయపూజ సాధకుని ఉద్ధరించునది, పుణ్యదాయకం, సమస్త దేవతలతో కూడినదిగా ప్రసిద్ధం.

ఓంకారం పూర్వముద్ధృత్య జూఙ్కారం తదనన్తరమ్ ।
సవిసర్గం తృతీయం స్యాన్మృత్యుదారిద్ర్యమర్దనమ్ ॥2॥

మొదటగా 'ఓం' అను బీజాక్షరాన్ని వుంచాలి. రెండవదిగా జుం అను అక్షరాన్ని వుంచాలి. మూడవదిగా విసర్గతో కూడిన 'స' కారము(సః) ఉంచాలి. మొత్తము మీద ఈ మంత్రం 'ఓం జుం సః' ఇది అపమృత్యువును, దారిద్ర్యమును పోగొడుతుంది.

అమృతేశం మహామంత్రం త్ర్యక్షరం పూజనం సమమ్ ।
జపనాద్ మృత్యుహీనాః స్యుః సర్వపాపవివర్జితాః ॥3॥

మృత్యుంజయ మహామంత్రములో మూడు అక్షరాలున్నవి. ఈ మంత్రాన్ని బాగుగా చదివినాను, పూజించినాను ఒకే విధమైన ఫలితం కలుగుతుంది. ఈ మంత్రమును చదువుటవలన ప్రజలు మరణం నుండి పాపములనుండి విముక్తులవుతారు.

శతజప్యాద్ వేదఫలం యజ్ఞతీర్థఫలం లభేత్ ।
అష్టోత్తరశతం జప్యం త్రిసంధ్యం మృత్యుశత్రుజిత్ ॥4॥

వందసార్లు ఈ మంత్రాన్ని జపించినట్లయితే వేదాధ్యయనఫలితం దక్కుతుంది. లేక పుణ్యతీర్థములను సేవించిన ఫలం దక్కుతుంది. రోజుకు మూడుసార్లు (ఉదయం, మధ్యాహ్నం, సాయంకాలం) నూట ఎనిమిది సార్లు ఈ మంత్రమును జపిస్తే అతడు చావును, శత్రువులను జయించగలడు.

ధ్యాయేచ్చ సితపద్మస్థం వరదఞ్చాభయం కరే ।
ద్వాభ్యాఞ్చామృతకుమ్భం తు చిన్తయేదమృతేశ్వరమ్ ॥5॥

మృత్యుంజయ భగవానుడు శ్వేతపద్మమున కూర్చొని ఉంటాడు. చతుర్భుజుడు, వరద, అభయహస్తములు రెండు, మిగిలిన రెండుచేతులలో అమృతకలశములుంటాయి. అట్టి అమృతేశ్వరుని ధ్యానించాలి.

తస్యైవాఙ్గగతాం దేవీమమృతామృతభాషిణీమ్ ।
కలశం దక్షిణే హస్తే వామహస్తే సరోరుహమ్ ॥6॥

అమృతేశ్వరుడగు మృత్యుంజయుని అతని వామభాగమందున్న అమృతభాషిణియగు అమృతాదేవిని ధ్యానించాలి. ఆమె దక్షిణహస్తమందు కలశం, వామహస్తమందు పద్మం ఉంటాయి.

జపేదష్టసహస్రం వై త్రిసంధ్యం మాసమేకతః ।
జరామృత్యుమహావ్యాధిశత్రుజిజ్జీవశాన్తిదః ॥7॥

ఈ మంత్రమును ఎనిమిదివేలసార్లు, మూడువేళల ఒకనెల రోజుల పాటు జపిస్తే అతనికి ముసలితనం, మరణం, భయంకరవ్యాధులు, శత్రువుల నుండి బాధలుండవు. శాంతిగా, మంగళకరంగా జీవులందరు వుంటారు.

ఆస్థానం స్థాపనం రోధం సన్నిధానం నివేశనమ్ ।
పాద్యమాచమనం స్నానమర్ఘ్యమగురులేపనమ్ ॥8॥

మృత్యుంజయపూజలో భగవంతుని ఆవాహనము, స్థాపనము, ఆవరణము, సన్నిధానము, నివేశనము, పాద్యము, ఆచమనము, స్నానము, అర్ఘ్యము, చందనలేపనము.

దీపామ్బరం భూషణఞ్చ నైవేద్యం పానజీవనమ్ ।

దీపము, వస్త్రము, ఆభరణము, నైవేద్యము, పానీయము, వింజామర వీచుట.

మాత్రాముద్రా జపం ధ్యానం దక్షిణాఞ్చాహుతిః స్తుతిః ।
వాద్యం గీతఞ్చ నృత్యఞ్చ న్యాసం యోగం ప్రదక్షిణమ్ ॥
ప్రణతిర్మంత్ర ఇజ్యా చ వందనఞ్చ విసర్జనమ్ ॥9॥

ముద్రాప్రదర్శనము, జపము, ధ్యానము, దక్షిణ, ఆహుతి, స్తుతి, వాద్యము, గీతము, నృత్యము, న్యాసము, యోగము, ప్రదక్షిణ, ప్రణతి, మంత్రము, ఇజ్యా, వందనము, పూజానంతరము దేవతా విసర్జనము చేయాలి.

షడఙ్గాది ప్రకారేణ పూజనన్తు క్రమోదితమ్ ।
పరమేశముఖోదీర్ణం యో జానాతి స పూజకః ॥10॥

పరమేశుని ముఖమునుండి వెలువడిన (స్వయంగా చెప్పినది) క్రమంతో కూడినదగు షడంగాది ప్రకారపూజనమును ఎవడు తెలుసుకొనునో అతడు పూజకుడు.

అర్ఘ్యపాత్రార్చనఞ్చాదౌ అస్త్రేణైవ తు తాడనమ్ ।
శోధనం కవచేనైవ అమృతీకరణం తతః ॥11॥

ముందుగా అర్ఘ్యపాత్రను పుష్పాక్షతలతు పూజించాలి. పిమ్మట అస్త్రము ఫట్ అను మంత్రంతో హస్తతాడనం, కవచము=హుం అను మంత్రంతో శోధనము, అమృతీకరణము, అనగా కలశోదకంతో పూజాద్రవ్యసంప్రోక్షణం చేయాలి.

పూజా చాధారశక్త్యాదేః ప్రాణాయామం తథాసనే ।
పిణ్డశుద్ధిం తతః కుర్యాచ్ఛోషణాద్యైస్తతః స్మరేత్ ॥12॥

పిమ్మట ఆధారశక్తిమున్నగు వానిని పూజించుట, ప్రాణాపాయము, ఆసనము, దేహశుద్ధి గావించి అమృతేశుని ధ్యానం చేయాలి.

ఆత్మానం దేవరూపఞ్చ కరాఙ్గన్యాసకఞ్చరేత్ ।
ఆత్మానం పూజయేత్పశ్చాజ్జ్యోతీరూపం హృదబ్జతః ॥13॥

జీవాత్మను పరమాత్మగా భావించి అంగన్యాస, కరన్యాసములను చేయాలి. పిమ్మట హృదయ పుండరీక మందలి జ్యోతిస్స్వరూపమగు పరమాత్మను పూజించాలి.

మూర్తౌ వా స్థణ్డిలే వాపి క్షిపేత్పుష్పం తు భాస్వరమ్ ।
ఆహ్వానం ద్వారపూజార్థం పూజా చాధారశక్తిజా ॥14॥

కాంతివంతమైన పువ్వులను విగ్రహంమీద గాని, పీఠంమీద గాని చల్లాలి. ద్వారదేవతలను పూజించుటకు వారిని ఆవాహనము చేయుటకు ముందుగా ఆధారశక్తిని పూజించాలి.

సాన్నిధ్యకరణం దేవే పరివారస్య పూజనమ్ ।
అఙ్గషట్కస్య పూజార్థం కర్తవ్యా దిగ్విభాగతః ॥15॥

తదుపరి దేవతలనందరిని ఒకే చోటకు ఆహ్వానించుచు (సాన్నిధ్యకరణం), వారి అనుచర సమూహమును ఆహ్వానించి పూజించాలి. అంగషట్క పూజకొరకు దిగ్విభాగం చేసుకోవాలి.

ధర్మాదయశ్చ శక్రాద్యాః సాయుధాః పరివారకాః ।
యుగ వేద ముహూర్తాశ్చ పూజేయం భుక్తిముక్తికృత్ ॥16॥

ధర్మాది దేవతలను, ఇంద్రుడు మొదలగువారిని ఆయుధాలతోసహా సేవకులతోను పూజించాలి. యుగములను, వేదములను, ముహూర్తములను పూజించాలి. ఇట్లు పూజించినచో మోక్షం సుఖసంతోషములు కలుగుతాయి.

మాతృకాయా గణఞ్చాదౌ నన్దిగఙ్గే చ పూజయేత్ ।
మహాకాలఞ్చ యమునాం దేహల్యాం పూజయేత్ పురా ॥17॥

మండలపూజకు ముందుగా మాతృకారణము నంది, గంగ, మహాకాల, యమునలను పూజించాలి.

ఓం అమృతేశ్వరభైరవాయ నమః ।
ఏవం ఓం జుం సః సూర్యాయ నమః ।

ఓం శివాయ కృష్ణాయ బ్రహ్మణే చ గణాయ చ ।
చణ్డికాయై సరస్వత్యై మహాలక్ష్మ్యాది పూజయేత్ ॥18॥

ఓం అమృతేశ్వర భైరవాయ నమః, ఓం జుం సః సూర్యాయ నమః, ఓం శివాయ నమః, ఓం కృష్ణాయ నమః, ఓం బ్రాహ్మణే నమః, ఓం గణాయ నమః, ఓం చండికాయై నమః, ఓం సరస్వత్యై నమః, ఓం మహా లక్ష్మై నమః అని ఆయా దేవతలను పూజించాలి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే అమృతేశమృత్యుంజయపూజనం నామ అష్టాదశోஉధ్యాయః ॥18॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు అమృతేశమృత్యుంజయ పూజ అనే పేరుగల పద్దెనిమిదవ అధ్యాయం సమాప్తం.



ఏకోనవింశోఽధ్యాయః - పంతొమ్మిదవ అధ్యాయం

సర్పవిషహరోపాయ (ప్రాణేశ్వరవిద్యా) నిరూపణమ్ - సర్పవిషహరోపాయనిరూపణం (ప్రాణేశ్వరవిద్య)

సూత ఉవాచ - సూతుడు పలికాడు.

ప్రాణేశ్వరం గరుడఇచ్ఛ శివోక్తం ప్రవదామ్యహమ్ ।
స్థానాన్యాదౌ ప్రవక్ష్యామి నాగదష్టో న జీవతి ॥1॥

నేను ఇపుడు గరుడునికి శివునిచే తెలుపబడిన 'ప్రాణేశ్వర మంత్రం' తెలిపెదను. మొదటగా ఎక్కడెక్కడ పాము కరిస్తే ప్రాణములు నిలుచుటకు అవకాశమున్న ప్రదేశములను వివరిస్తాను.

చితావాల్మీకశైలాదౌ కూపే చ వివరే తరోః ।
దంశే రేఖాత్రయం యస్య ప్రచ్ఛన్నం స న జీవతి ॥2॥

శ్మశానమునందు, పుట్టయందు, కొండలయందు, బావియందు, చెట్టు తొఱ్ఱలయందుగాని, మనిషిని కరచినచో కరచినచోట ప్రచ్ఛన్నంగా మూడు రేఖలు ఏర్పడిన ఆ మనిషి జీవించడు.

షష్ఠ్యాంచ కర్కటే మేషే మూలాశ్లేషామఘాదిషు ।
కక్షాశ్రోణిగలే సంధౌ శఙ్ఖకర్ణోదరాదిషు ॥3॥

షష్ఠి తిథియందు కర్కట మేష లగ్నములందును, చంద్రుడు, మూల, ఆశ్లేష, మఘా నక్షత్రములందు ఉన్నరోజున పాము కరచినవాడు బ్రతకడు. అతనిని చంకయందు, నరములందు, గొంతునందు, అవయవముల కలయిక యందు, నూపురమునందు, చెవులయందు, పొట్టయందు, నోటియందు, భుజములందు, మెడయందు, వీపున పాము కరచిన బ్రతుకుట కష్టము.

దణ్డీ శస్త్రధరో భిక్షుర్నగ్నాదిః కాలదూతకః ।
వక్త్రే బాహౌ చ గ్రీవాయాం పృష్ఠే చ న హి జీవతి ॥4॥

పాము కరచిన సమయమున దండి, శస్త్రధారి, భిక్షువు, కౌపీనధారి కనిపించిన అతనిని యమదూతగా భావించవలెను.

పూర్వం దినపతిర్భుఙ్క్తే అర్ధయామం తతోఽపరే ।
శేషా గ్రహాః ప్రతిదినం షట్సంఖ్యా పరివర్తనైః ॥5॥

పగలు ఆరు (వివర్తనములు) విభాగములు, రాత్రి అయిదు విభాగములు వుంటాయి. పగలు సూర్యుడు మొదటి భాగమున ఒక యామకాలం అనగా మూడు గంటలు, మిగిలిన పది గ్రహములు రాహువు కేతువులతో కలిపి ఒక్కొక్కటి అర్ధయామం కలిగివుంటాయి. అనగా అయిదు విభాగాలుంటాయి. ఆరు భ్రమణములతో ఆరు

గ్రహములు ఆధిపత్యం వహిస్తాయి. రాత్రి అయిదు భ్రమణములతో అయిదు గ్రహములు వాటిని ఆధీనమందు ఉంచుకొనును.

నాగభోగః క్రమాజ్జ్యేయో రాత్రౌ బాణవివర్తనైః ।
శేషోఽర్కః ఫణిపశ్చన్ద్రస్తక్షకో భౌమ ఈరితః ॥6॥

కాలచక్రం ఆధారంగా రాత్రిభాగమున శేషనాగుడు, సూర్యుడు, వాసుకి నాగుడు, చంద్రుడు, తక్షకనాగుడు మంగళగ్రహంగా చెప్పబడుచున్నది.

కర్కోటజ్ఞో గురుః పద్మో మహాపద్మశ్చ భార్గవః ।
శఙ్ఖః శనైశ్చరో రాహు కులికశ్చాహయో గ్రహాః ॥7॥

కర్కోటకుడు గురువు, పద్ముడు, మహాపద్ముడు కలిసి భార్గవుడు, శంఖము శనిగ్రహం, కులికనాగం, రాహువుగా చెప్పబడినది.

రాత్రౌ దివా సురగురోర్భాగే స్యాదమరాన్తకః ।
పఙ్గోః కాలో దివా రాహుః కులికేన సహ స్థితః ॥
యామార్ధార్ధసన్ధిసంస్థో వేలాం కాలవతీఞ్చరేత్ ॥8॥

శుక్రుడు పగలు, రాత్రి అధిపతిగా వున్నరోజున అతడు మారకుడు (చంపువాడు). ఇది దేవతలకు కూడా తప్పదు. పగలుకు అధిపతియైనపుడు శని మారకుడు. రెండు సగము ఝాములు కలియునపుడు రాహువు, కులికుడు ఆధిపత్యమును వహిస్తే ఆ సమయం చాలా వినాశకరమే.

బాణద్విషడ్వహ్నివాజి యుగభూరేకభాగతః ।
దివా షడ్ వేదనేత్రాద్రిపఞ్చత్రిమానుషాంశకైః ॥9॥

పాదాఙ్గుష్ఠే పాదపృష్ఠే గుల్ఫే జానుని లిఙ్గకే ।
నాభౌ హృది స్తనపుటే కణ్ఠే నాసాపుటేఽక్షిణి ॥
కర్ణయోశ్చ భ్రువోః శఙ్ఖే మస్తకే ప్రతిపత్క్రమాత్ ॥10॥

తిష్ఠేచ్చన్ద్రశ్చ జీవేన్న పుంసో దక్షిణభాగకే ।
కాయస్య వామభాగే తు స్త్రియా వాయువహాత్కరాత్ ॥
అమృత స్తత్కృతో మోహో నివర్తేత చ మర్దనాత్ ॥11॥

పాడ్యమి నుండి పదిహేను తిథులను మన శరీరంలోని పదిహేను ప్రధానభాగములకు ఒక్కొక్కదానిని ఒక్కొక్కతిథి చంద్రునికి కేటాయించబడినది. ఆ పదిహేను భాగములు – బొటనవేళ్ళు, పాదములు, అరికాళ్ళు, శీలమండ, వెన్ను, చనులకొన, గొంతు, మెడ, ముక్కు, పెదవి, చెవులు, కనుబొమ్మలు, నూపురములు, మరియు అమావాస్య రోజున శిరస్సుయందు చంద్రుడు ఉండును. పురుషుని దక్షిణాంగం, స్త్రీ వామభాగం చంద్రస్థానం.

చంద్రుని స్థితి ఏ లింగమందుండునో ఆ అవయవమున పాము కరచినను మనిషి జీవిస్తాడు. సర్పదంశనం వలన కలుగు తెలివితప్పుట శరీరమర్దనం వలన తొలగుతుంది.

ఆత్మనః పరమం బీజం హంసాఖ్యం స్ఫటికామలమ్ ।
జ్ఞాతవ్యం విషపాపఘ్నం బీజం తస్య చతుర్విధమ్ ॥12॥

బిన్దుపఞ్చస్వరయుతమాద్యముక్తం ద్వితీయకమ్ ।
షష్ఠారూఢం తృతీయం స్యాత్సవిసర్గం చతుర్థకమ్ ॥13॥

ప్రాణం నిలుచుటకు ప్రధాన బీజం (అక్షరం) హంస అనబడుతుంది. ఇది స్ఫటికవలె స్వచ్ఛమైనది. ఇది విషమును హరిస్తుంది మరియు పాపాలను పోగొడుతుంది. దీని బీజం నాలుగు రకములు. మొదటి బీజం బిందువు 'ఓం' లోని బిందువు (చుక్క). రెండవ బీజమందు అయిదు అచ్చులు వుంటాయి. మూడవది ఆరు అచ్చులతోకూడి వుంటుంది. నాల్గవది విసర్గతో కూడి వుంటుంది.

ఓం కురు కుందే స్వాహా! విద్యా త్రైలోక్యరక్షార్థం గరుడేన ధృతా పురా ॥14॥

మూడు లోకములను (రక్షించుటకు) కాపాడుటకు గరుడునిచే పూర్వం 'ఓం కురు కున్దే స్వాహా' అనే మంత్రమును తెలుపబడింది.

వధేప్సుర్నాగానాం ముఖేఽథ ప్రణవం న్యసేత్ ।
గలే కురు న్యసేద్ధీమాన్ కున్దే చ గుల్ఫయోః స్మృతః ॥
స్వాహా పాదయుగే చైవ యుగహా న్యాస ఈరితః ॥15॥

పాములను చంపవలెనని కోరిక కలవాడు నోటి యందు 'ఓం' అను ప్రణవమును వుంచాలి. తెలివిగల వ్యక్తి మెడయందు 'కురు' అని వుంచాలి. 'కున్దే' అని శీలమండల మందు, 'స్వాహా' అని పాదముల యందుంచాలి. ఈ విధంగా వుంచుటను 'యుగహా' అంటారు.

గృహేఽపి లిఖితో యత్ర తన్నాగాః సంత్యజన్తి చ ।
సహస్రమంత్రం జప్త్వా తు కర్ణే సూత్రం ధృతం తథా ॥16॥

ఈ మంత్రమును వ్రాసి వుంచబడిన ఇంటియందు పాములుండవు. వెయ్యిసార్లు ఈ మంత్రమును జపించి సూత్రమును చెవికి ధరించాలి.

యద్గృహే శర్కరా జప్తా క్షిప్తా నాగాస్త్యజంతి తత్ ।
సప్తలక్షస్య జప్యాద్ధి సిద్ధిః ప్రాప్తా సురాసురైః ॥17॥

ఈ మంత్రమును జపించి, తరువాత 'పంచదార' చల్లిన యింటిలో పాములు వుండవు. ఏడు లక్షల సార్లు ఈ మంత్రమును జపిస్తే దేవతకైనా రాక్షసులకైనా ఫలసిద్ధి కలుగుతుంది.

ఓం సువర్ణరేఖే కుక్కుట విగ్రహరూపిణి స్వాహా ।
ఏవం చాష్టదలే పద్మే దలే వర్ణయుగం లిఖేత్ ॥
నామైతద్వారిధారాభిః స్నాతో దష్టో విషం త్యజేత్ ॥18॥

కృత్రిమంగా ఏర్పడిన బంగారు రంగురేఖలకు స్వాహా అగుగాక. ఓం "సువర్ణరేఖే కుక్కుట విగ్రహరూపిణి స్వాహా" అని తామరపుష్పంయొక్క ఎనిమిది దళములపై ఒక్కొక్కరేకుపై రెండుఅక్షరములు వచ్చేట్లు వ్రాయాలి. పాముకరచిన రోగిపై ఈ పద్మపు రేకులపై వున్న నీటిని జల్లాలి (తడపాలి). అపుడు ఆ విషం అతనిని వీడిపోతుంది.

ఓం పక్షి స్వాహా ।

అంగుష్ఠాది కనిష్ఠాన్తం కరే న్యస్యాథ దేహకే ।
కే వక్త్రే హృది లిజ్గే చ పాదయోర్గరుడః స హి ॥19॥

"ఓం పక్షీ స్వాహా" అను ఈ మంత్రమును జపిస్తూ బొటనవేలు నుండి చిటికినవేలు వరకు క్రమంగా నెత్తిమీద, నోటి మీద, హృదయం మీద, లింగం మీద వేసి వుంచాలి.

నాక్రామన్తి చ తచ్ఛాయాం స్వప్నేఽపి విషపన్నగాః ।
యస్తు లక్షం జపేచ్చామ్యాః స దృష్ట్వా నాశయేద్విషమ్ ॥20॥

కలలయందు కూడా విషసర్పములు సహితం అతని నీడను తాకజాలవు. ఎవరైతే ఈ మంత్రమును లక్షసార్లు జపిస్తారో అతని చూపుతోనే విషం నశిస్తుంది.

ఓం హ్రీం హ్రౌం హ్రీం భిరుండాయై స్వాహా ।
కర్ణే జప్తా త్వియం విద్యా దష్టకస్య విషం హరేత్ ॥21॥

"ఓం హ్రీం హ్రౌం హ్రీం భిరుండాయై స్వాహా" అను మంత్రమును రోగియొక్క చెవిలో జపిస్తే విషం అంతా తొలిగిపోతుంది.

అ ఆ న్యసేత్తు పాదాగ్రే ఇ ఈ గుల్ఫేఽథ జానుని ।
ఉ ఊ ఏ ఐ కటితటే ఓ నాభౌ హృది ఔ న్యసేత్ ॥22॥

అ ఆ అను అక్షరములను పాదముల కొనభాగమున ఉంచాలి. ఇ ఈ మోకాలు నందు, శీలమండయందు ఉ ఊ ఏ ఐ నడుము భాగమున, ఓ బొడ్డు, ఔ హృదయము నందు వుంచాలి.

వక్త్రే అముత్తమాజ్గే అః న్యసేచ్చ హంససంయుతాః ।
హంసో విషాది చ హరేజ్జప్తో ధ్యాతోఽథ పూజితః ॥23॥

'అం' అను బీజాక్షరం నోటి యందుంచాలి 'అః' అనునది తలపై వుంచాలి. 'హంస' మంత్రంతో వుంచాలి. ఈ హంసమంత్రమును ఉంచి బిగ్గరగా చదివినా ధ్యానించినా, పూజించినా పాము విషం తొలిగిపోతుంది.

గరుడోఽహమితి ధ్యాత్వా కుర్యాద్విషహరీం క్రియామ్ ।
హం మంత్రం గాత్రవిన్యస్తం విషాదిహరమీరితమ్ ॥24॥

విషమును పోగొట్టుట అను ప్రక్రియను ('గరుడోఽహం') నేను గరుడుడను అని జపిస్తూ చేయాలి. 'హం' అను మంత్ర అక్షరమును శరీరంపై జపించిన విషం నాశనమవుతుంది (పోతుంది).

న్యస్య హంసం వామకరే నాసాముఖనిరోధకృత్ ।
మంత్రో హరేద్దష్టకస్య త్వఙ్మాసాదిగతం విషమ్ ॥25॥

హంసమంత్రమును ఎడమచేతియందు ప్రయోగిస్తూ, ప్రయోగంచేసే వ్యక్తి ముక్కురంధ్రములు, నోరు మూసుకోవాలి. ఈ మంత్రం చర్మమునందలి మాంసమునందలి విషమును కూడా హరించివేస్తుంది.

స వాయునా సమాకృష్య దష్టానాం గరలం హరేత్ ।
తనౌ న్యసేద్దష్టకస్య నీలకణ్ఠాది సంస్మరేత్ ॥26॥

రోగి నుండి విషమునంతను గాలిని వూదుతూ, శరీరంపైకి పంపుతూ లాగివేయాలి(విషమును). తీసివేయాలి. అపుడు అతడు నీలకంఠుడు అయిన శివుని, ఇతరదేవతలను తలుచుకోవాలి.

పీతం ప్రత్యఙ్గిరామూలం తణ్డులాద్భిర్విషాపహం హమ్ ।
పునర్నవాఫలినీనాం మూలం చక్రమివాదృశమ్ ॥27॥

'ప్రత్యంగిర' అను వేరురసమును బియ్యం కలిగిన నీటితో త్రాగిస్తే విషం పోతుంది. అట్లే 'పునర్నవా, ఫలినీ, వక్తజ' అను వేర్లు ఈ విధంగానే పనిచేస్తాయి.

మూలం శుక్రబృహత్యాస్తు కర్కోట్యా గైరికర్ణకమ్ ।
అద్భిర్ఘృష్టం ఘృతోపేతం లేపోఽయం విషమర్దనః ॥28॥

తెల్లబృహతి వేరు మరియు కర్కోటి వేరు విషమును హరిస్తాయి. 'గైరికర్ణికా' అను ఒక రకం మట్టిని నీటితో పిసికి, అందు నేతిని నలిపి పాము కరిచినచోట బాగుగా మర్దనచేయాలి. అనగా బాగుగా రుద్దాలి. పైన పూసిన పూతవలన విషం పోతుంది.

విషవృద్ధిం న వ్రజేచ్చ ఉష్ణం పిబతి యో ఘృతమ్ ।
పఞ్చాఙ్గస్తు శిరీషస్య మూలం గృఞ్జనజం తథా ॥29॥

పాముకాటుకు గురి అయినవాడు వేడి నెయ్యి త్రాగితే విషం వ్యాపించదు. 'శిరీష' అను చెట్టు యొక్క అయిదు భాగములను ఒక భాగం ఎర్ర వెల్లుల్లి కలిపి నూరి ఆ రసమును త్రాగించినా లేదా పైన పూతగా వేసినా విషం పోతుంది.

సర్వాంగ లేపతశ్చాపి పానాద్వా విషహృద్భవేత్ ।
ఓం హ్రీం గోనసాదివిషహృత్ ॥30॥

అన్ని అవయములందు పూతగా వుంచాలి. లేక త్రాగించాలి. ఓం హ్రీం అను మంత్రం జపించుటవలన 'గోనస' అను పాములయొక్క విషం నశిస్తుంది.

హృల్లలాటవిసర్గాన్తం ధ్యాతం వశ్యాదికృద్భవేత్ ।
న్యస్తం యోనౌ వశేత్ కన్యాం కుర్యాన్మదజలావిలామ్ ॥31॥


ఓం హ్రీం విసర్గతో సమాప్తమయిన దానిని హృదయమున, నుదుటి యందు ధ్యానిస్తే సర్వాదికం వెంటనే వశమవుతుంది. స్త్రీయోని విషయకంగా ధ్యానిస్తే కన్య వశమవుతుంది. దానిని మదజలంతో కలుషితం చేస్తుంది.

జప్త్వా సప్తాష్టసాహస్రం గరుత్మానివ సర్వగః ।
కవిః స్యాచ్ఛ్రుతిధారీ చ వశ్యాం స్త్రీం చ సమాప్నుయాత్ ॥
విషహృత్స్యాత్ కథాతత్త్వం మునేః వ్యాసస్య తే ధృవమ్ ॥32॥

ఈ మంత్రమును ముప్పదిఏడు వేల పర్యాయములు జపం చేసిన గరుత్మంతునితో సమముగా ఎచ్చటికైనను వెళ్ళుటకు అర్హులు. అట్టివాడు కవి, వేదాధ్యయనం బాగుగా చేయువాడు, తనకు అణకువ అయిన భార్యను పొందుతాడు. వ్యాసమహర్షి చెప్పిన వృత్తాంతం నిశ్చయంగా విషమును హరించుటకు సంబంధించినదే.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే సర్వవిషహరోపాయ (ప్రాణేశ్వరవిద్యా నిరూపణం నామ ఏకోనవింశోఽధ్యాయః ॥19॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు సర్వవిషహరోపాయ నిరూపణం (ప్రాణేశ్వరవిద్య) అనే పేరుగల పంతొమ్మిదవ అధ్యాయం సమాప్తం.



వింశోఽధ్యాయః - ఇరవైయవ అధ్యాయం

విషాది హరమంత్రబృందనిరూపణమ్ - విషాన్ని హరించే మంత్రాలను నిరూపించుట

సూత ఉవాచ - సూతుడు చెప్పాడు.

వక్ష్యే తత్పరమం గుహ్యం శివోక్తం మన్త్రవృందకమ్ ।
పాశం ధనుశ్చ చక్రఞ్చ ముద్గరం శూలపట్టిశమ్ ॥
ఏతై రేవాయుధైర్యుద్ధే మన్త్రైః శత్రుం జయేన్నృపః ॥1॥

శివునిచే విశదీకరించబడిన మంత్రసమూహమును, చాలా రహస్యమైన వానిని మీకిపుడు తెలిపెదను. రాజులు మామూలుగా ధరించు త్రాడు, బాణము, చక్రము, పెద్ద చక్రము, వాడియైన ఆయుధము (శూలము) బడిసెలు మొదలగువానిని ధరించి ఈ మంత్రమును జపించుచు ప్రయోగించినచో శత్రువులను తప్పక జయిస్తారు.

మన్త్రోద్ధారం పద్మపత్రే ఆది పూర్వాదికే లిఖేత్ ।
అష్టవర్గఞ్చాష్టమఞ్చ ఖ్యాతమీశానపత్రకే ॥2॥

మంత్రోద్ధారము కొఱకు కమలపత్రంపైన అష్టవర్గమును చేసి తూర్పునుండి ఈశానకోణం వరకు బీజమంత్రమును వ్రాయాలి. ఎనిమిది భాగములకు అష్టవర్గమని, అష్టమమని ప్రసిద్ధి.

ఓంకారో బ్రహ్మబీజం స్యాత్ హ్రీఙ్కారో విష్ణురేవ చ ।
హ్రీంకారఞ్చ శివః శూలిన్త్రిలిఖేత్త త్క్రమాన్న్యసేత్ ॥3॥

ఓం హ్రీం హ్రీం ॥4॥

ఓంకారము బ్రహ్మబీజము హ్రీంకారము, విష్ణుబీజము. మరియొక హ్రీంకారము శివబీజము, ఓం హ్రీం హ్రీం అను మూడు బీజాక్షరాలను త్రిశూలంపై వ్రాయాలి.

శూలం గృహీత్వా హస్తేన భ్రామ్య చాకాశ సమ్ముఖమ్ ।
తద్దర్శనాద్ గ్రహా నాగా దృష్ట్వా వా నాశమాప్నుయుః ॥5॥

చేతితో శూలం పట్టుకొని ఆకాశం వైపుకు చూపుతూ త్రిప్పుట, చూడటంవలన దుష్టగ్రహములు, పాములు నశిస్తాయి.

ధూమ్రం ధనుః కరమధ్యే ధృత్వా ఖే చిన్తయేన్నరః ।
దుష్టా నాగా గ్రహా మేఘా వినశ్యన్తి చ రాక్షసాః ॥
త్రిలోకాన్ రక్షయేన్మన్త్రో మర్త్యలోకస్య కా కథా ॥6॥

మానవుడు పొగరంగులో వున్న బాణం చేతియందు ధరించి ఆకాశం కేసి చూస్తూ ధ్యానం చేయాలి. అలా చేస్తే చెడ్డ గ్రహాలు పాములు, మేఘాలు, రాక్షసులు నశిస్తారు. ఈ మన్త్రం మూడు లోకాలను కాపాడుతుంది. ఇంక మానవలోకం గురించి చెప్పనేల?

ఓం జూం సూం హుం ఫట్ (మంత్రం) ॥7॥

ఖాదిరాన్ కీలకానష్టౌ క్షేత్రే సమన్త్ర్య విన్యసేత్ ।
న తత్ర వజ్రపాతస్య స్ఫూర్జథ్వాదేరుపద్రవః ॥8॥

ఎనిమిది చంద్రకఱ్ఱ ముక్కలను నేల యందు మంత్రించి వుంచితే, అక్కడ పిడుగుపడినను భయముండదు. అచ్చట భూకంపములకు కూడా అవకాశం లేదు.

గరుడోక్తం మహామన్త్రం కీలకానష్ట మన్త్రయేత్ ।
ఏకవింశతివారాణి క్షేత్రే తు నిఖనేన్నిశి ।
విద్యున్మూషికవజ్రాది సముపద్రవ ఏవ చ ॥9॥

గరుడుడు చెప్పిన విధంగా ఈ మహామన్త్రంతో ఎనిమిది చంద్రకఱ్ఱ ముక్కలను మంత్రించి, వుంచి, ఇరువది ఒక్కసార్లు ఆ నేలను నాగలితో రాత్రి దున్నితే అచ్చట మెరుపులు ఎలుకలు, పిడుగు మొదలగు వాటివలన భయం వుండదు.

హరక్షరమలవషడ్ బిన్దుయుక్తః సదాశివః ।
ఓం హ్రోం సదాశివాయ నమః ।
తర్జన్యా విన్యసేత్ పిణ్డం దాడిమీకుసుమప్రభమ్ ॥10॥

హర, క్షర, మల, వషట్ ఈ బీజాక్షరములకు ముందు 'ఓం' వుంచితే చాలా శుభప్రదం. ఓం హ్రోం సదాశివాయ నమః అను మంత్రముతో దానిమ్మపువ్వు వంటికాంతి కల్గిన పిండమును చూపుడు వ్రేలుతో ఉంచవలెను.

తస్యైవ దర్శనాద్దుష్టా మేఘ విద్యుద్విషాదయః ।
రాక్షసా భూతడాకిన్యః ప్రద్రవన్తి దిశో దశ ॥11॥

దీనిని చూచినంతనే చెడు మేఘములు, మెరుపులు, శత్రువులు రాక్షసులు, భూతాలు, దెయ్యాలు పది దిక్కులకూ పారిపోతాయి.

ఓం హ్రీం గణేశాయ నమః ।
ఓం హ్రీం స్తమ్భనాదిచక్రాయ నమః ।
ఓం ఐం యౌం త్రైలోక్యడామరాయ నమః ।
భైరవం పిణ్డమాఖ్యాతం విషపాప గ్రహాపహమ్ ।
క్షేత్రస్య రక్షణం భూతరాక్షసాదేః ప్రమర్దనమ్ ॥12॥

ఓం హ్రీం గణేశునికి నమస్కారం. ఓం హ్రీం స్తంభనాది చక్రమునకు నమస్కారం. ఓ ఐం యౌం త్రైలోక్యడామరునకు నమస్కారం. ఈ పిండమును భైరవపిండమంటారు. ఇది విషాన్ని పోగొడుతుంది. చెడు గ్రహములను తొలిగిస్తుంది. ఇది భూమిని కాపాడుతుంది. రాక్షసులను, భూతపిశాచాల నుండి రక్షిస్తుంది.

ఓం నమః ।
ఇంద్రవజ్రం కరే ధ్యాత్వా దుష్టమేఘాదివారణమ్ ।
విషశత్రుగణా భూతా నశ్యన్తి వజ్రముద్రయా ॥13॥

ఓం నమస్కారం. చేతిలో ఇంద్రుని ఆయుధమును తలచుకొనిన వాడికి దుష్టమేఘముల వలన భయంలేదు. వజ్రముద్ర (వజ్రాయుధముద్ర) వలన విషం, విరోధులు, భూతాలు నశిస్తాయి.

ఓం క్షుం నమః ।
స్మరేత్పాశం వామహస్తే విషభూతాది నశ్యతి ॥14॥

ఓం క్షుం నమః అను మంత్రంతో నమస్కారము, ఎడమచేతియందు పాశమును స్మరించినచో అతనికి విషపు జంతువుల భయం ఉండదు.

ఓం హ్రాం నమః ।
హరేదుచ్చారణాన్మన్త్రో విషమేఘగ్రహాదికాన్ ।
ధ్యాత్వా కృతాం తఙ్చ దహేచ్ఛేదకాస్త్రేణ వై జగత్ ॥15॥

ఓం హ్రాం నమః అను మంత్రమును ఉచ్చరించిన మాత్రముననే దుష్టమేఘములు, దుష్టగ్రహములు తొలిగిపోతాయి. దీనిని ధ్యానించుటం వలన శత్రులోకమునంతటను ఆయుధములతో నాశనం చేస్తుంది.

ఓం క్ష్ణం నమః ।
ధ్యాత్వా తు భైరవం కుర్యాద్ గ్రహభూతవిషాపహమ్ ॥16॥

ఓం క్ష్ణం నకు నమస్కారం. ఈ మంత్రంతో భైరవుని ధ్యానించినచో దుష్టగ్రహములను, భూతములను, విషపదార్థములను ఎదుర్కొనగలుగుతాము.

ఓం లసద్ద్విజిహ్వాక్ష స్వాహా ।
క్షేత్రాదిగ్రహభూతాది విషపక్షినివారణమ్ ॥17॥

'ఓం లసద్ ద్విజిహ్వాక్ష స్వాహా' ఈ మంత్రమును ధ్యానించుట వలన దుష్టగ్రహాలు, భూతాలు, విషం మరియు పంటను భూమిని పాడు చేయుపక్షుల (బాధ) నుండి ఉపశమనం కలుగుతుంది.

ఓం క్షాం నమః ।
రక్తేన పటహే లిఖ్య శబ్దస్తేషు గ్రహాదయః ॥18॥

ఓం క్షాం నమః మంత్రంతో రక్తవర్ణంతో నీటికూజా మీద వ్రాసి గ్రహముల యొక్క పేర్లను అందు ఉచ్చరించాలి.

ఓం మర మర మారయ మారయ స్వాహా । ఓం హుం ఫట్ స్వాహా ।
శూలఞ్చాష్టాశతైర్మంత్ర్య మనసా శత్రువృందహృత్ ॥19॥

'ఓం మర మర మారయ మారయ స్వాహా' ఓం హుం ఫట్ స్వాహా. పై మంత్రములతో ఎనిమిది వందల పర్యాయములు మనస్సులో జపిస్తూ త్రిశూలం మంత్రపూతం చేసి ప్రయోగించిన విరోధిసమూహం నశిస్తుంది.

ఊర్ధ్వశక్తినిపాతేన అధఃశక్తి నికుఞ్చయేత్ ।
పూరకే పూరితా మన్త్రాః కుమ్భకేన సుమన్త్రితాః ॥20॥

పైకి వచ్చు శక్తులను అణిచిపెట్టి, క్రింద నుండి వచ్చు శక్తులతో నింపాలి. మంత్రములను లోపలికి పీల్చు గాలి (ఉచ్ఛ్వాసం) ద్వారా అభ్యాసము చేసి మంత్రములను ఆ సమయంలో బాగుగా స్మరించాలి. అపుడు గాలిని వదలాలి. దీనిని 'ఓం' కారంతో బాగుగా అభ్యసించి వృద్ధిచేసికోవాలి.

ప్రణవేనాప్యాయితస్తేన అనేన తత్తదీరితాః ।
ఏవమాప్యాయితా మన్త్రా భృత్యవత్ ఫలదాయకాః ॥21॥

'ఓం' కారం (ప్రణం) చేతను దీనిని పొడిగించవచ్చు. వృద్ధిని పొందునట్లు చేయవచ్చు. ఈ విధంగా వృద్ధిచెంది సేవకులవలె మంచి ఫలితాలను ఇస్తుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే విషాది హరమంత్రబృందనిరూపణం నామ వింశోఽధ్యాయః ॥20॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు విషాన్ని హరించే మంత్రాలను నిరూపించుట అనే పేరుగల ఇరవైయవ అధ్యాయం సమాప్తం.



ఏకవింశోஉధ్యాయః – ఇరవై ఒకటవ అధ్యాయం

పంచవక్త్రపూజనమ్ – పంచవక్త్రపూజావిధానం

సూత ఉవాచ – సూతుడు పలికాడు.

> **పఞ్చవక్త్రార్చనం వక్ష్యే పృథగ్యద్భుక్తి ముక్తిదమ్ ।**
> **ఓం భూర్విష్ణవే ఆదిభూతాయ సర్వాధారాయ మూర్తయే స్వాహా ।**
> **సద్యోజాతస్య చాహ్వానమనేన ప్రథమఞ్చరేత్ ॥1॥**

ఇహ (ఈ) లోకమున, పై(పర)లోకమున మనకు అన్ని సౌఖ్యములను కలిగించే పంచ (అయిదు) ముఖములతో కూడిన శివుని పూజించు విధానం నేను ఇపుడు మీకు తెలుపుతున్నాను.

వివరణ :– అయిదు ముఖాలతో అయిదు రూపాలు కలిగిన శివుని పేర్లు సద్యోజాతుడు, వామదేవుడు, అఘోరుడు, తత్పురుషుడు మరియు ఈశానుడు. ఈ అయిదు రూపములతో శివుని పూజించాలి. 'ఓం భూః' అను మంత్రంతో విష్ణువునకు నమస్కారం. సమస్త జీవరాశులకు మూలపురుషుడు అటువంటి విష్ణువునకు నమస్కారం. అందరికి ఆధారం (దిక్కు) అయినవాడు, అన్నింటికి మూలం అయిన విష్ణువునకు స్వాహా. మొదటగా ఈ మంత్రంతో సద్యోజాతుని (శివుని) ఆహ్వానించాలి.

> **ఓం హాం సద్యోజాతాయైవ కలా హ్యష్టౌ ప్రకీర్తితాః ।**
> **సిద్ధి ఋద్ధి ర్ధృతి ర్లక్ష్మీ ర్మేధా కాన్తిః స్వధా స్థితిః ॥2॥**

సద్యోజాతునకు నమస్కారం. అతని యొక్క ఎనిమిది కళలని స్తోత్రం చేయాలి. అవి ఏవనగా సిద్ధి (లాభంపొందుట) ఋద్ధి (సంపదలు) ధృతి (ధైర్యం) లక్ష్మీ (ధనం) మేధ (తెలివితేటలు), కాంతి (ప్రకాశం) స్వధా (హోమం, యాగం) స్థితి (నిలకడగా వుండుట).

> **ఓం హాం వామదేవాయైవ కలా హ్యస్య త్రయోదశ ।**
> **రాజా రక్షా రతిః పాల్యా కాంతిస్తృష్ణా మతిః క్రియా ॥**
> **కామా బుద్ధిశ్చ రాత్రిశ్చ త్రాసనీ మోహినీ తథా ॥3॥**

రాజా (రాజు), రక్షా (కాపాడువాడు), రతి (ప్రేమ), పాల్య (దాచుకొనదగినది, నిలువ చేయదగినది) కాంతి (ప్రకాశం), తృష్ణ (దప్పిక), మతి (ప్రతిబింబం) క్రియ (పనిచేయుట) కామం (మన్మథ వికారం) బుద్ధి (తెలివి) రాత్రి (రోజులో చీకటి భాగం) త్రాసనీ (భయపెట్టునది) మరియు మోహినీ (వశపరుచుకొనునది) ఈ విధంగా అతని కళలు పదమూడు.

> **మనోన్మనీ అఘోరా చ తథా మోహా క్షుధా కలా ।**
> **నిద్రా మృత్యుశ్చ మాయా చ అష్టసంఖ్యా భయంకరా ॥4॥**

ఎనిమిది భయంకరమైన కళలు 'అఘోర' కి సంబంధించినవి కలవు. అవి ఏవనగా మనోన్మని (మనస్సును అణిచివేయుట) అఘోర (న ఘోర) (అంత భయంకరం కాని, హాని కాని) మోహం (వశం), క్షుధ (ఆకలి), కల (భాగం, కొంతవరకు) నిద్ర (తాత్కాలికంగా అవయవ స్తంభనం) మృత్యువు (అవయవములు పూర్తిగా స్తంభించుట) మరియు మాయ (భ్రాంతి)

ఓం హ్రైం తత్పురుషాయైవ నివృత్తిశ్చ ।
ప్రతిష్ఠా చ విద్యా శాంతిర్న కేవలా ॥5॥

ఓం హ్రైం అను మంత్రమునకు నమస్కారం. తత్పురుషునకు నమస్సులు. అతని కళలు నివృత్తి (మరల తెలిసికొనుట), శాంతి (నిశ్శబ్దం).

ఔం హ్రౌం ఈశానాయ తమో నిశ్చలా చ నిరఞ్జనా ।
శశినీ చాంగనా చైవ మరీచిర్జ్వాలినీ తథా ॥6॥

'ఓం హ్రౌం' అను మంత్రం జపిస్తూ ఈశానుని పూజించాలి. అతని కళలు నిశ్చల (కదలని), నిరఞ్జన (మచ్చలేనిది) శశినీ (కాంతిగల) మరియు అఙ్గన (స్త్రీ) మరీచి (కిరణం), జ్వాలిని (మంటలు కలిగినది) ఇవన్నియు ఈశానుని కళలుగా తెలియుచున్నవి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే పంచవక్త్రపూజనం నామ ఏకవింశోఽధ్యాయః ॥21॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు పంచవక్త్రపూజావిధానం అనే పేరుగల ఇరవై ఒకటవ అధ్యాయం సమాప్తం.



ద్వావింశోఽధ్యాయః - ఇరవై రెండవ అధ్యాయం
శివార్చన ప్రకారః - శివార్చన ప్రకారం

సూత ఉవాచ - సూతుడు పలికాడు.

శివార్చనం ప్రవక్ష్యామి భుక్తిముక్తికరం పరమ్ ।
శాంతం సర్వగతం శూన్యం మాత్రా ద్వాదశకే స్థితమ్ ॥
పఞ్చవక్త్రాణి హ్రస్వాని దీర్ఘాణ్యఙ్గాని బిన్దునా ॥1॥

నేను ఇపుడు శివపూజావిధానం విశదీకరిస్తాను. ఈ లోకమున, పై లోకమున సుఖసంతోషములను యిచ్చే ఈ పూజను తెలుపుతా. అతడు నిశ్శబ్దస్వరూపుడు, అంతట వ్యాపించినవాడు, ఏమియు లేనివాడు, పన్నెండు భాగాలతో కూడిన చిత్తరువులో వున్నవాడు, అతని అయిదు ముఖాలు చిన్న అచ్చులు. అవయవములు బిందువుతో కూడిన పెద్ద (పొడుగు) అచ్చులు.

సవిసర్గం వదేదస్త్రం శివం ఊర్ధ్వం తథా పునః ।
షష్ఠేనాథో మహామన్త్రో హౌమిత్యేవాఖిలార్థదః ॥2॥

అతని ఆయుధమును విసర్గతో సూచించాలి. తరువాత పైకి వచ్చేటట్లు 'శివ' అను పదమును ఆరవ మంత్రాక్షరం 'హౌం' అనేక గంభీరార్థములతో కూడిన దానిని వ్రాయాలి. ఇది ఎక్కువ సంపదల నిస్తుంది.

హస్తాభ్యాం సంస్పృశేత్ పాదావూర్ధ్వం పాదాన్తమస్తకమ్ ।
మహాముద్రా హి సర్వేషాం కరాఙ్గన్యాసమాచరేత్ ॥3॥

విశేషమైన ముద్ర ఈ విధంగా వుంటుంది. రెండు చేతులతో పాదాలను పట్టుకోవాలి. పాదాల కొనభాగాలకు తలను వుంచాలి. తరువాత వ్రేళ్ళను చూపిస్తూ కరాంగన్యాసం చేయాలి. బీజాక్షరములలో వ్రేళ్ళను త్రిప్పుతుండాలి.

తాలహస్తేన పృష్ఠఞ్చ అస్త్రమన్త్రేణ శోధయేత్ ।
కనిష్ఠామాదితః కృత్వా తర్జన్యఙ్గాని విన్యసేత్ ॥4॥

అస్త్రమంత్రమునుపయోగించి అరచేతితో వీపును శుభ్రము చేసుకోవాలి. తరువాత చిటకెన వ్రేలుతో ప్రారంభించి, చూపుడు వ్రేలుతో అంగవిన్యాసం చేయాలి. వ్రేళ్ళను కదుపుచుండాలి.(త్రిప్పుచుండాలి)

పూజనం సంప్రవక్ష్యామి కర్ణికాయాం హృదమ్బుజే ।
ధర్మం జ్ఞానఞ్చ వైరాగ్యమైశ్వర్యాద్ధి హృదాఽర్చయేత్ ॥5॥

హృదయకమలమందలి ఎట్లు పూజింపవలెనో నేను ఇపుడు తెలుపుతా. దానియందు ధర్మం, జ్ఞానం, వైరాగ్యం, ఐశ్వర్యాదులను అర్చించాలి.

ఆవాహనం స్థాపనఞ్చ పాద్యమర్ఘ్యం హృదార్పయేత్ ।
ఆచామం స్నపనం పూజామేకాధారణతుల్యకామ్ ॥6॥

ఆవాహనం, స్థాపనం, పాద్యం, అర్ఘ్యం, ఆచమనం, స్నపనం అను ఉపచారాలను గావించి ఏకాగ్రచిత్తంతో పూజచేయాలి.

అగ్నికార్యవిధిం వక్ష్యే శస్త్రేణోల్లేఖనం చరేత్ ।
వర్మణాభ్యుక్షణం కార్యం శక్తిన్యాసం హృదా చరేత్ ॥7॥

అగ్నికార్య విధానం చెప్పెదను. ఓం ఫట్ అను అస్త్ర మంత్రంతో కుండనిర్మాణం చేయాలి. కవచమంత్రంతో కుండమునకు ప్రోక్షణ గావించి మానసికంగా శక్తిన్యాసం చేయాలి.

హృది వా శక్తిగ్గర్తే చ ప్రక్షిపేజ్జాతవేదసమ్ ।
గర్భాధానాదికం కృత్వా నిష్కృతిఞ్చాస్య పశ్చిమామ్ ॥8॥

శక్తిపీఠమునందు అగ్నిని వుంచి హృదయపూర్వకంగా పూజించాలి. గర్భాధానం మొదలగు వాటిని నిర్వర్తించి, మనస్సున అన్ని ప్రక్రియలు పూర్తిచేయాలి. ఈ విధంగా శివుని యొక్క పూజ అన్ని భాగములకు (అంగములకు) చేయాలి. శివునికి అతని పరివారానికి పూజలు చేయాలి.

హృదా కృత్వా సర్వకర్మ శివం సాంగం చ హోమయేత్ ।
పూజయేత్ మణ్డలే శమ్భుం పద్మగర్భే గవాంకితమ్ ॥9॥

హృదయపూర్వకంగా శివుని అన్ని అంగములకు పూజచేయాలి. శోచిహ్నితమగు పద్మగర్భ మండలమున శివుని పూజించాలి.

చతుః షష్ట్యంతమష్టాది స్వాక్షిస్వాధ్యాదిమణ్డలమ్ ।
స్వాక్షీన్ద్రసూర్యగం సర్వ ఖాదివేదేన్దువర్తనాత్ ॥10॥

స్వాక్షి, స్వాధ్య మరియు ఇతర గుండములు మొదలు ఎనిమిది, చివర అరువది నాలుగు గుర్తులు వుండాలి. (ఆవు గుర్తులు) స్వాక్షి (తన యొక్క కన్ను) అనగా దృష్టి ఇంద్రుడిపైనను, సూర్యునిపైనను నలుబది ఒక్క భ్రమణములతో ఆకాశమంతట వ్యాపించేటట్లు వుండాలి.

ఆగ్నేయ్యాం కారయేత్ కుణ్డమర్ధచంద్రనిభం శుభమ్ ।
అగ్నిశాస్త్రపరా శస్త్రహృదాది గణోచ్యతే ॥
అస్త్రం దిశాముపాన్తేషు కర్ణికాయాం సదాశివమ్ ॥11॥

మంగళకరమైన కుండమును ఆగ్నేయదిశయందు అర్ధ చంద్రుని ఆకారములో చేయాలి. పిమ్మట అగ్నిదేవతాకమగు అస్త్రములతో హృదయమందు న్యాసం చేయాలి. తదనంతరం మండలాంతర్గతమగు కమల కర్ణికయందు సదాశివుని అర్చించాలి.

దీక్షాం వక్ష్యే పఞ్చతత్త్వే స్థితాం భూమ్యాదికాం పరే ।
నివృత్తిర్భూః ప్రతిష్ఠా చ విద్యాగ్నిః శాన్తిరశ్మినః ॥12॥

నేను ఇపుడు ఈ పవిత్ర హోమానికి ఎలా తయారుకావాలో (దీక్ష) చెప్తాను. ఇది అయిదు తత్త్వములతో కూడినది. దీనికి స్థలనిర్ణయం మొదలగు వానిని తెలుపుతాను. నివృత్తి (మరల వచ్చుట) స్థలమును ఏర్పరచు, ప్రతిష్ఠ (స్థిరపడుట), జ్ఞానం (తెలిసికొనుట) నిప్పు, శాంతి, కిరణం అనునవి.

శాన్త్యతీతం భవేద్ధోమే తత్పరం శాంతమవ్యయమ్ ।
ఏకైకస్య శతం హోమమిత్యేవం పఞ్చ హోమయేత్ ॥
పశ్చాత్ పూర్ణాహుతిం దత్వా ప్రసాదేన శివం స్మరేత్ ॥13॥

తరువాత హోమశాంతి జరుగుతుంది. శాంతి వచనములు, మంగళాశాసనం చేయాలి. ప్రతివానికి వంద హోమాలు చేయాలి. అట్టి హోమాలు అయిదుసార్లు చేయాలి. శివుని అనుగ్రహం కొరకు పూర్ణాహుతిని చేసి (చివరగా నెయ్యి మొదలగు హోమద్రవ్యాలను అగ్నియందు వేయుట) భక్తుడు శివుని ధ్యానించాలి, పూజించాలి.

ప్రాయశ్చిత్తవిశుద్ధ్యర్థమేకైకమాహుతిం క్రమాత్ ।
హోమయేదస్త్రబీజేన ఏవం దీక్షా సమాప్యతే ॥14॥

శుచి యగుటకై ప్రాయశ్చిత్తమునకు అస్త్రబీజంతో ఒక్కొక్క ఆహుతిని క్రమంగా చేయాలి. ఒకసారి ఒక మంత్రంతో హవిస్సు హోమద్రవ్యమును కుండంలో వుంచుటను ఆహుతి అంటారు. ఈ విధంగా దీక్ష పూర్తి అవుతుంది.

యజనవ్యతిరేకేణ గోప్యం సంస్కారముత్తమమ్ ।
ఏవం సంస్కారశుద్ధస్య శివత్వం జాయతే ధ్రువమ్ ॥15॥

హోమం చేయు ప్రక్రియ తప్ప మంత్రములన్నింటిని రహస్యంగా వుంచాలి. ఈ విధంగా ఏ భక్తుడు మంత్రములలో పవిత్రుడు అవుతున్నాడో, అట్టివాడు శివసాయుజ్యం పొందుట యథార్థం (తథ్యం). శివునితో సమానుడవుతున్నాడు. మంచి సంస్కారశుద్ధి కలిగినవానికి ఇది లభిస్తుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే శివార్చనప్రకారం నామ ద్వావింశోఽధ్యాయః ॥22॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు శివార్చనప్రకారం అనే పేరుగల ఇరవై రెండవ అధ్యాయం సమాప్తం.



త్రయోవింశోఽధ్యాయః – ఇరవై మూడవ అధ్యాయం

శివాదిపూజా – శివపూజ

సూత ఉవాచ – సూతుడు పలికాడు.

శివార్చనం ప్రవక్ష్యామి ధర్మకామార్థసాధనమ్ ।
త్రిభిర్మన్త్రైరాచామేత్తు స్వాహాన్తైః ప్రణవాదికైః ॥1॥

మంచి లక్షణం, కోరిక, ధనం మొదలగు వాటిని వెంటనే పొందటానికై శివుని పూజచేసే పద్ధతిని 'ఓం' కారంతో ప్రారంభించి స్వాహాకారంతో ముగిసే మూడు మంత్రాలను ఆచమనంతో (పవిత్రజలమును త్రాగుచు) జపించాలి.

ఓం హాం ఆత్మతత్త్వాయ విద్యాతత్త్వాయ హీం తథా ।
ఓం హూం శివతత్త్వాయ స్వాహా హృదా స్యాత్ శ్రోత్రవన్దనమ్ ॥2॥

ఓం హాం ఆత్మతత్త్వాయ స్వాహా (ప్రధాన తత్త్వమునకు) ఆచమనం. ఓం హీం విద్యాతత్త్వాయ స్వాహా (జ్ఞానము అను తత్త్వమునకు) ఆచమనం. ఓం శివతత్త్వాయ స్వాహా హృదయపూర్వకంగా చెవులకు నమస్కారం చేయాలి.

భస్మస్నానం తర్పణం చ ఓం హాం యాం స్వాహా సర్వమన్త్రకాః ।
సర్వే దేవాః సర్వమునిర్నమోఽన్తో వౌషడన్తకః ॥
స్వధాన్తాః సర్వపితరః స్వధాన్తాశ్చ పితామహాః ॥3॥

విభూతితో (బూడిద) స్నానం, నీరువదలుట మొదలగునవి 'ఓం హం యాం స్వాహా' అను మంత్రాలతో చేయాలి. దేవతలందరకు మునులకు నమః, వషట్ అను పదాలతో ముగిసే మంత్రాలతో పూజించాలి. తండ్రులకు, తాతలకు 'స్వధా' అను పదంతో ముగిసే మంత్రం (తో పూజించాలి) ఉపయోగించాలి.

ఓం హాం ప్రపితామహేభ్యస్తథా మాతామహాదయః ।
ఓం నమః సర్వమాతృభ్యస్తతః స్యాత్ప్రాణసంయమః ॥4॥

ఓం హాం ముత్తాతలకు అలాగే మాతామహులకు (తల్లివైపు) పెద్దలకు నమస్కారం. ఓం నమః తల్లులందరకు నమస్కారం. తరువాత ప్రాణాయామమును (గాలిని కంఠమున స్తంభింప) చేయాలి.

ఆచామం మార్జనం చాథో గాయత్రీఞ్చ జపేత్తతః ।
ఓం హాం తన్మహేశాయ విద్మహే వాగ్విశుద్ధాయ ధీమహి తన్నో రుద్రః ప్రచోదయాత్ ॥5॥

(ఆచమనం) నీటిని పుచ్చుకొనుట, (మంత్రజలం) నీరు దర్భలతో పైకి చల్లుకొని శుచి అవుట (మార్జనం) మొదలగునవి చేయాలి. తరువాత గాయత్రీమంత్రంను జపించాలి. (ఇది గాయత్రీ ఛందస్సు. మూడు పాదాలు

ఇరువది నాలుగు అక్షరాలు కలది. శివుని వుద్దేశించి చేసే శివగాయత్రి గాయత్రీ ఛందస్సులో వుంటుంది మరియు గాయత్రీమంత్రమును పోలి వుంటుంది. ఓం తన్మహేశాయ విద్మహే వాగ్విశుద్ధాయ ధీమహి తన్నో రుద్రః ప్రచోదయాత్ (గాయత్రీదేవతగా చెప్పబడినది.)

దణ్డినే పిఙ్గలే త్వాతిభూతాని చ తతః స్మరేత్ ।
అగ్న్యాదౌ విమలేశానమారాధ్య పరమం సుఖమ్ ॥6॥

దణ్డి, పిఙ్గల, ఇతర భూతములను నియమానుసారంగా స్మరించాలి. అగ్నియందు స్వచ్ఛమైన నిర్మలమైన విమలేశుని పూజిస్తే అమితమైన ఆనందం కలుగుతుంది.

యజే త్పద్మాఞ్చ రాం దీప్తాం రీం సూక్ష్మాం రూం జయాఞ్చ రేమ్ ।
భద్రాఞ్చ రైం విభూతిం రోం విమలాం రౌమమోఘికామ్ ॥7॥

రం విద్యుతాఞ్చ పూర్వాదౌ రామధ్యే సర్వతోముఖీమ్ ।
అర్కాసనం సూర్యమూర్తిం హ్రాం హ్రూం సః సూర్యమర్చయేత్ ॥8॥

భక్తుడు తూర్పునందు, ఇతరదిక్కులందు వివిధబీజాక్షరాలతో పూజించాలి. పద్మను రాం అని, దీప్తను రీం అని, సూక్ష్మను రూం అని, జయను రేం అని, భద్రను రైం అని, విభూతిని రోం అని, విమలను రౌం అని, విమల అమోఘికను రౌం అని, విద్యుతను రం అని మధ్యలో 'రోం' అని సర్వతోముఖిని దీ, సూర్యస్థానమును సూర్యుని రూపమును 'హ్రాం' మరియు 'హ్రీం' అను బీజాక్షరములతోను, సూర్యుని 'సః' తోను పూజించాలి.

ఓం ఆం హృదయార్కాయ చ శిరః శిఖాయ చ భూర్భువః స్వరోమ్ ॥9॥

హృదయముననున్న సూర్యుని ఓం ఆం అను బీజాక్షరములలో పూజించాలి. మరియు తల, శిఖముడి వీటికి భూః భువః స్వః ఓం అను వాటితో పూజించాలి.

జ్వాలినీం హూం కవచస్య చాస్త్రం రాజ్ఞీం చ దీక్షితామ్ ।
యజేత్సూర్యహృదా సర్వాన్సోం సోమఞ్చ మఙ్గలమ్ ॥10॥

జ్వాలినిని 'హాం' అను బీజాక్షరంతో పూజించాలి. పై తొడుగు (కవచం) ఆయుధాలను సముచితంగా పూజించాలి. మంత్రపూతంగా ప్రతిష్ఠించిన రాజ్ఞిని సూర్యహృదయమంత్రంతో పూజించాలి. చంద్రగ్రహమును 'సోం' అను అక్షరంతో పూజించాలి. మంగళగ్రహమును 'మమ్' అను అక్షరంతోను పూజించాలి.

బం బుధం బ్రుం బృహస్పతిం భం భార్గవం శం శనైశ్చరమ్ ।
రం రాహుం కం యజేత్ కేతుం ఓం తేజశ్చణ్డమర్చయేత్ ॥11॥

బుధుని 'బం', బృహస్పతిని 'బ్రు', భార్గవుని (శివుని) 'భం', శనీశ్వరుని 'శం' అను బీజాక్షరాలతో పూజించాలి. రాహువును 'రం', కేతువును 'కీం' అనే భయంకరమైన కాంతిని 'ఓం' అను బీజాక్షరాలతో పూజించాలి.

సూర్యమభ్యర్చ్య చాచమ్య కనిష్ఠాతోఽఙ్గకాన్న్యసేత్ ।
హాం హృచ్ఛిరో హూం శిఖా హైం వర్మ హౌం చ నేత్రకమ్ ॥
హ్యోఽస్త్రం శక్తిస్థితిం కృత్వా భూతశుద్ధిం పునర్న్యసేత్ ॥12॥

అంగన్యాస కరన్యాసాలతో (చేతులు, అవయవములు త్రిప్పుచు మంత్రములను ఉచ్చరించుట) ఆచమనం (పవిత్రజలం పుచ్చుకొనుట) తో సూర్యుని పూజించాలి. ఈ ప్రక్రియను చిటికిన వ్రేలుతో ప్రారంభించాలి. తలకు హాం హీం అను అక్షరములతోను, శిఖముడికి హూం అను అక్షరంతోను, కవచమునకు (తొడుగు) హైం అను అక్షరంతోను, హౌం అను అక్షరం కళ్ళకు వీటితో పూజించాలి. హః ఆయుధమునకు, శక్తిని ప్రతిష్ఠించి ప్రాణుల పవిత్రతకు మరల న్యాసం (ధ్యానం, పూజ) చేయాలి.

అర్ఘ్యపాత్రం తతః కృత్వా తదద్భిః ప్రోక్షయేద్ యజేత్ ।
ఆత్మానం పద్మసంస్థఇ్చ హౌం శివాయ తతో బహిః ॥13॥

అర్ఘ్యపాత్రను (ఒక గిన్నె అర్ఘ్యం ఇచ్చుటకు) సిద్ధం చేసికొని దానిని పవిత్రజలంతో శుద్ధి చేయాలి. నీరు చల్లాలి. బ్రహ్మను తామరపువ్వునందున్నట్లు భావించి పూజించాలి. హౌం శివాయ (ఆత్మను) అను మంత్రంతో బయటకు పూజచేయాలి.

ద్వారే నన్దిమహాకాలౌ గఙ్గా చ యమునాఽథ గౌః ।
శ్రీవత్సం వాస్త్వధిపతిం బ్రహ్మాణఇ్చ గణం గురుమ్ ॥14॥

గుమ్మం వద్ద (ద్వారం) నన్దికేశ్వరుడు, మహాకాలుడు, గంగా, యమున, సరస్వతీ వీరిని పూజించాలి. శ్రీవత్సను, వాస్తు అధిపతిని, బ్రహ్మను, గణమును, గురువును పూజించాలి.

శక్త్యనన్తౌ యజేన్మధ్యే పూర్వాదౌ ధర్మకాదికమ్ ।
అధర్మాద్యఇ్చ వహ్న్యాదౌ మధ్యే పద్మస్య కర్ణికే ॥
వామా జ్యేష్ఠా చ పూర్వాదౌ రౌద్రా కాలీ శివా సితా ॥15॥

శక్తిని, అనంతాన్ని వీటినన్నింటిని మధ్యభాగంలో పూజించాలి. ధర్మం మొదలగువానిని తూర్పునందు పూజించాలి. అధర్మమును ఆగ్నేయమున, వామ మరియు జ్యేష్ఠను పద్మం యొక్క కేసరమునందు మధ్య భాగంలో, రౌద్ర, కాళి, శివ, సిత అను వారలను తూర్పున పూజించాలి.

ఓం హౌం కలవికరిణ్యై బలవికరిణీ తతః ।
బలప్రమథినీ సర్వభూతానాం దమనీ తతః ॥16॥

ఓం హౌం కలవికరిణికి నమస్కారం. (శివుని ఎదురుగా వున్న స్థానంలో మధ్యలో) ఈ క్రిందివారిని పూజించాలి. బలవికరిణి, బలప్రమథినిని సర్వభూత దమనిని పూజించాలి.

మనోన్మనీ యజేదేతాః పీఠమధ్యే శివాగ్రతః ।
శివాసనమహామూర్తిం మూర్తిమధ్యే శివాయ చ ॥17॥

మనోన్మనీ శివుని మహారూపమును, శివుని ఎదుట మరియు మధ్య భాగాన వున్న శివుని పూజించాలి.

ఆవాహనం స్థాపనఞ్చ సన్నిధానం నిరోధనమ్ ।
సకలీకరణం ముద్రాదర్శనం చార్ఘ్యపాద్యకమ్ ॥18॥

ఆచామభ్యఙ్గముద్వర్తం స్నానం నిర్మఞ్ఛనం చరేత్ ।
వస్త్రం విలేపనం పుష్పం ధూపం దీపం చరుం దదేత్ ॥19॥

సక్రమంగా అన్ని రకముల మంత్రములతో ఆవాహన, స్థాపన, సన్నిధాన, నిరోధన (ఒకేసారి దగ్గరకు తీసికొనుట మరియు దూరం చేయుట) సకలీకరణ ముద్రా దర్శన (మంత్రముద్రను చూపుట) అర్ఘ్య, పాద్య ఆచమనం (పవిత్ర జలమును పుచ్చుకొనుట), అభ్యఙ్గ (నూనె ద్రవ్యములను పులుముకొనుట) ఉద్వర్త, (సుగంధద్రవ్యములను పూయుట) స్నాన, నిర్మంచనం (నిర్మోచనం, విమోచనం కలిగించుట) ఈ ప్రక్రియలను క్రమంగా జరుపాలి. తరువాత భక్తుడు బట్టలను, పైన పూయు ద్రవ్యములను, పువ్వులను, అగరువత్తితో పొగ (ధూపం) నూనె దీపం వీటితో పూజించాలి.

ఆచామం ముఖవాసఞ్చ తామ్బూలం హస్తశోధనమ్ ।
ఛత్రచామరోపవీతం పరమీకరణం చరేత్ ॥20॥

ఆచమనం ముఖం (నోరు) తుడుచు గుడ్డ, తమలపాకులు, చేతులు కడుగుకొనుటకు నీరు, గొడుగు, విసనకర్ర (చామరము) యజ్ఞోపవీతం, ఆహారపదార్థాలు, పిండిపదార్థాలు ఆరగింపునకు వీటన్నింటితో ఫలదీకరణం చేయాలి.

రూపకల్పనకైకత్వే జపో జపసమర్పణమ్ ।
స్తుతిర్నతిర్హృదాద్యైశ్చ జ్ఞేయం నామాఙ్గపూజనమ్ ॥21॥

దేవతయొక్క యథార్థరూపమును వూహించుకొని, ప్రార్థనలను స్తోత్రములను చదవాలి. ధ్యానం చేయాలి. దీనిని నామాఙ్గపూజ అంటారు. అనగా ప్రార్థించుట, వంగి మోకాళ్ళపై పరుండి నమస్కారం చేయుట, ఇదియు మనస్ఫూర్తిగా చేయాలి.

అగ్నీశం రక్షో వాయవ్యే మధ్యే పూర్వాదితన్త్రకమ్ ।
ఇంద్రాద్యాంశ్చ యజేచ్చణ్డం తస్మై నిర్మాల్యమర్పయేత్ ॥22॥

ఆగ్నేయం, ఈశాన్యం, వాయవ్యం, నైఋతి దిశలయందు పూజించాలి. తూర్పున చేయవలసిన పూజను మధ్య భాగమున చేయాలి. ఇంద్రుని ఇతరదేవతలను పూజించడానికి నిర్మాల్యం చేయాలి.

గుహ్యాతిగుహ్యగోప్తా త్వం గృహాణాస్మత్కృతం జపమ్ ।
సిద్ధిర్భవతు మే దేవ తత్ప్రసాదాత్త్వయి స్థితే ॥23॥

ఓ ప్రభూ శివా! నీవే రహస్యాలను, అతిరహస్యాలను కాపాడువాడవు. మేము పఠించే ఈ మా ప్రార్థనలను స్వీకరించు. నీ సమక్షంలో విజయాన్ని సాధించునట్లు నీ దయవలన పురోభివృద్ధి కలుగునట్లు చేయి.

యత్కిఞ్చిత్ కర్మ హే దేవ సదా సుకృతదుష్కృతమ్ ।
తన్మే శివపదస్థస్య క్షయం కురు యశస్కర ॥24॥

నేను చేసిన పాపాన్ని పోగొట్టు. నేను శివుని చెంతవున్నాను కాబట్టి నాకు ఈ సహాయం చేయి. ఓ దేవుడా! నీవు కీర్తిని ఇచ్చువాడవు. నేను చేసిన చెడు పనులు గాని, మంచి పనులు గాని అవియన్నియు శివుని గౌరవం కొరకు చేసినవే.

శివో దాతా శివో భోక్తా శివః సర్వమిదం జగత్ ।
శివో జయతి సర్వత్ర యః శివః సోఽహమేవ చ ॥25॥

శివుడే అన్నియు ఇచ్చేవాడు, అనుభవించువాడు శివుడే. సమస్తలోకములు శివుడే. అన్నీ శివుడే (ఈప్రపంచంలో) నేనూ శివుడనే.

యత్కృతం యత్ కరిష్యామి తత్ సర్వం సుకృతం తవ ।
త్వం త్రాతా విశ్వనేతా చ నాన్యో నాథోఽస్తి మే శివ ॥26॥

నేను ఏమి చేసినా, నేను ఏమి చేస్తున్నా అది యంతయు నీకే పవిత్రంగా అర్పిస్తున్నాను. ఓ శివా! నీవే నాకు రక్షకుడవు. లోకములన్నింటికి నాయకుడవు నీవే. నాకు నీవు తప్ప ఏ ఇతర ప్రభువు లేదు.

అథాన్యేన ప్రకారేణ శివపూజాం వదామ్యహమ్ ।
గణః సరస్వతీ నన్దీ మహాకాలోఽథ గఙ్గయా ॥27॥

యమునా తే వాస్త్వధిపో ద్వారి పూర్వాదితస్త్విమే ।
ఇంద్రాద్యాః పూజనీయాశ్చ తత్త్వాని పృథివీ జలమ్ ॥28॥

తేజో వాయుర్వ్యోమ గంధో రసరూపే చ శబ్దకః ।
స్పర్శో వాక్ పాణిపాదౌ చ పాయూపస్థం శ్రుతిత్వచౌ ॥29॥

చక్షుర్జిహ్వే ఘ్రాణమనో బుద్ధిశ్చాహం ప్రకృత్యపి ।
పుమాన్ రాగో ద్వేష విద్యే కాలాకాలో నియత్యపి ॥30॥

మాయా చ శుద్ధవిద్యా చ ఈశ్వరశ్చ సదాశివః ।
శక్తిః శివశ్చ తాన్ జ్ఞాత్వా ముక్తో జ్ఞానీ శివో భవేత్ ॥31॥

యః శివః స హరిర్బ్రహ్మా సోఽహం బ్రహ్మాస్మి ముక్తితః ॥32॥

ఇక మరోరీతిగా నేను శివపూజను గూర్చి చెప్తాను. గణపతి, సరస్వతి, నంది, మహాకాలుడు, గంగ, యమున, వాస్తుపురుషులను పూజామండలద్వారంలో నిలపాలి. తూర్పుతో మొదలిడి ఇంద్రాది దిక్పతులను, పంచ భూతాలను, పంచ తన్మాత్రలను, పంచ జ్ఞానేంద్రియములను, పంచ కర్మేంద్రియములను పూజించాలి. మనస్సును, బుద్ధిని, అహంకారాన్ని, ప్రకృతిని పూజించాలి. ఆపై రాగ, విద్యా, కలా, నియతి, మాయా, శుద్ధవిద్యా, కాల, అకాల, ద్వేష, ఈశ్వర, సదాశివులను పూజించాలి. శివభక్తితత్త్వాలిక్కడ మూలం. దానిని తెలిసిన జ్ఞాని ముక్తుడై శివస్వరూపుడవుతాడు. శివుడే విష్ణువు, బ్రహ్మ, బ్రహ్మతత్త్వం కూడా.

భూతశుద్ధిం ప్రవక్ష్యామి యయా శుద్ధః శివో భవేత్ ।
హృత్పద్మ సద్యో మన్త్రః స్యాన్నివృత్తిశ్చ కలా ఇడా ॥33॥

పిఙ్గలా ద్వే చ నాడ్యౌ చ ప్రాణోஉపానశ్చ మారుతౌ ।
ఇంద్రదేహో బ్రహ్మహేతుశ్చ తురస్రఙ్చ మణ్డలమ్ ॥34॥

భూతశుద్ధిని గురించి చెప్తాను. భూతశుద్ధితో శివత్వాన్ని పొందవచ్చు. హృదయపద్మంలో బ్రహ్మ హేతుకమైన చతురస్ర మండలాన్ని నిర్మించాలి. అది బ్రహ్మహేతుకం. సద్యోమంత్రంతో కళా నివృత్తితో, ఇడా పింగళనాడులనూ, ప్రాణాపానాలనూ నిర్దేశించాలి.

వజ్రేణ లాంఛితం దీప్తమేకోద్ఘాతగుణాః శరాః ।
హృత్స్థానసాతూణహనం శతకోష్ఠప్రవిస్తరమ్ ॥35॥

అలా ఏర్పాటు చేసిన నాలుగు ఫలకలమండలమును ముఖం గుర్తుతో ఆనవాలు వేయాలి. బాణాలన్నీ ఒకే లక్షణం కలిగి ఒకేసారి ప్రయోగించునట్లు ఉండాలి. అంబుల పొది హృదయం యొక్క మధ్యభాగమున విశాలంగా వుండి కనీసం వంద అరలు (గదులు) కలిగివుండాలి.

ఓం హ్రీం ప్రతిష్ఠాయై హ్రూం హ్రః ఫట్ ఓం హ్రీ హ్రూం విద్యాయై హ్రం హః ఫట్ ।
చతురశీతికోటీనా ముచ్ఛ్రయం భూమితన్త్రకమ్ ॥
తన్మధ్యే భవవృక్షఙ్చ ఆత్మానం చ విచింతయేత్ ॥36॥

ఓం హ్రీం ప్రతిష్ఠాయై హుం హః ఫట్, ఓం హ్రాం విద్యాయై హ్రాం హః ఫట్, భూమి తంత్రం. ఎనుబది నాలుగు (84) కోట్లు ఎత్తు వుండాలి. దానిమధ్యలో సంసార వృక్షమును, ఆత్మను ధ్యానించాలి.

అధోముఖీ తతః పృథ్వీం తత్తత్ శుద్ధం భవేత్ ధ్రువమ్ ।
వామదేవీ ప్రతిష్ఠా చ సుషుమ్నా ధారికా తథా ॥37॥

క్రింద ముఖం వున్నదిగా భూమిని (నేలను) భావించాలి. అపుడు అన్నీ శుద్ధి అవుతాయి. వామదేవి మూలం సుషుమ్నా ధారికలు....

సమానోదానవరుణౌ దేవతా విష్ణుకారణమ్ ।
ఉద్ఘాతాశ్చ గుణం వేదాః శ్వేతా ధ్యానం తథైవ చ ॥38॥

సమాన, ఉదాన, వరుణులు దేవతలు. వీరందరికీ కారణం విష్ణువు. ఉద్ఘాతలు (ఆరంభించు విధములు) నాలుగు సార్లు చేయాలి. ధ్యానం తెలుపు (శ్వేత).

ఏవం కుర్యాత్కణ్ణపద్మమర్ధచంద్రాఖ్యమణ్డలమ్ ।
పద్మాంకితం ద్విశతకం కోటివిస్తీర్ణవాన్స్మరేత్ ॥39॥

పద్మాకారంలో మెడను తయారుచేసి వుంచాలి. ఆ చిత్రం అర్ధచంద్రాకారం (సగం చంద్రుని పోలివుండుట)తో పిలవబడుతుంది. పద్మం యొక్క గుర్తుతో ఇది రెండువందల కోట్ల వరకు వుంటుంది. అంతటి విస్తీర్ణం (చోటు) కలదానిగా భావించాలి.

చతుర్నవత్యుచ్ఛ్రయఞ్చ ఆత్మానఞ్చ అధోముఖమ్ ।
తాలు స్థానఞ్చ పద్మఞ్చ అఘోరో విద్యయాన్వితః ॥40॥

తొంభైనాలుగు కోట్లు ఎత్తులో వున్నది. ఆత్మను తలక్రిందకు వున్నట్లు భావించాలి. ఆయా స్థాన పద్మముల యందు విద్యతో కూడిన అఘోరుని నిలపాలి.

నాభ్యోష్ఠయా హస్తిజిహ్వా ధ్యానో నాగోఽగ్నిదేవతా ।
రుద్రహేతు స్త్రిరుద్ ఘాతాస్త్రిగుణా రక్తవర్ణకమ్ ॥41॥

పాము, అగ్ని దేవత వీటిని ఏనుగు నాలుక పెదవుల మధ్యగా వున్నట్లు భావించి, ధ్యానించాలి. దీనికి శివుడు ప్రధానకారణం. ఉద్గాతను మూడు పర్యాయములు చేయాలి. దీని రంగు రక్తపు రంగు.

జ్వాలాకృతే త్రికోణఞ్చ చతుఃకోటిశతాని చ ।
విస్తీర్ణఞ్చ సముత్సేధం రుద్రతత్త్వం విచిన్తయేత్ ॥42॥

త్రిభుజాకారంలో వుండి మంటల ఆకారంలో వుంటుంది. దీని యొక్క వైశాల్యం (కొలత) వెడల్పు నాలుగువందల కోట్లు. ఈ విధంగా రుద్ర (శివ) తత్త్వమును పూర్తి చేయాలి.

లలాటే చ తత్పురుషః శక్తిర్యః శాద్వలం బుధాః ।
కూర్మశ్చ కృకరో వాయుర్దేవ ఈశ్వరకారణమ్ ॥43॥

పురుషుడు శక్తిని నుదుటి యందు కలిగివుంటాడు. గడ్డి వున్నచోట, తాబేలు, చకోరం (తిత్తరిపిట్ట) (నెమలి జాతికి చెందినది) ఓ విద్వాంసులారా! వాయువు (గాలి) ఆరాధించవలసిన దేవత. ఈశ్వరుడు కారణం (మూలం).

ద్విరుద్ఘాతగుణౌ ద్వౌ చ వృషం షట్కోణమణ్డలమ్ ।
బిందఽంకితశ్చాష్టకోటి విస్తీర్ణశ్చోచ్ఛ్రయ స్తథా ॥
చతుర్దశాధికం కోటి వాయుతత్త్వం విచిన్తయేత్ ॥44॥

వాయుతత్త్వమును పదునాలుగు కోట్లపర్యాయములు ధ్యానించాలి. రెండుసార్లు ఉద్ఘాతం చేయాలి. మండలం ఆరు కోణములు కలిగి 'వృష' అని పిలువబడుచున్నది. దీని వెడల్పు విస్తీర్ణం ఎనిమిది కోట్లు.

ద్వాదశాన్తే సరసిజే శాన్త్యతీతాస్తథేశ్వరాః ।
కుహూశ్చ శఙ్ఖినీ నాడ్యో దేవదత్తో ధనఞ్జయః ॥45॥

పన్నెండు కొనలు కలిగిన పద్మమునందు అతీతమైన ఈశ్వరులు ఉన్నారు. శాంతి, కుహుని, శంఖిని, దేవదత్తం, మరియు ధనంజయం అను నాడులు కలవు.

శిఖేశానకారణఞ్చ సదాశివ ఇతి స్మృతః ।
గుణే ఏకస్తథోద్ఘాతం శుద్ధస్ఫటికవత్ స్మరేత్ ॥46॥

మూలం శిఖేశానుడు, సదాశివుడు అని తెలియుచున్నది, ఉద్ఘాతం ఒక పర్యాయమే. మెరుస్తున్న అద్దమును జ్ఞప్తికి తెచ్చుకోవాలి. అద్దమును పోలివుంటుంది.

షోడశం కోటివిస్తీర్ణం పఞ్చవింశతి చోచ్ఛ్రయమ్ ।
వర్తులం చింతయేద్ధామ భూతశుద్ధిరుదాహృతా ॥47॥

పదహారుకోట్ల విశాలమైనది. అయిదు కోట్లు కర్ణం కలిగినది. మొత్తం స్థలం గుండ్రని ఆకారంలో వున్నట్లు భావించాలి. ఈ విధంగా భూతసిద్ధిని వివరించాను.

గణగురుర్బీజగురుః శక్త్యనన్తౌ చ ధర్మకః ।
జ్ఞానవైరాగ్యమైశ్వర్యైస్తతః పూర్వాదిపత్రకే ॥48॥

గణగురువు, బీజ గురువు, శక్తి, ధర్మక, జ్ఞాన, వైరాగ్య, ఐశ్వర్య ఇవి అన్నీ తూర్పు మొదలుకొని తామర రేకుల యందుండును.

అధోఽర్ధ్వవదనే ద్వే చ పద్మకర్ణికకేశరమ్ ।
వామాద్యా ఆత్మవిద్యా చ సదా ధ్యాయేత్ శివాఖ్యకమ్ ॥
తత్త్వం శివాసనే మూర్తిం హ్రాం హ్రౌం విద్యాదేహాయ నమః ॥49॥

క్రిందకు, పైకి ముఖములు కలిగి వారిద్దరు వున్నారు. తామరపువ్వు యొక్క మూలం కేసరములను పూజించాలి. ఎల్లపుడు బ్రహ్మవిద్యను ధ్యానించాలి. వామా అను విద్యతో ప్రారంభించాలి. శివతత్త్వం అను పిలవబడు తత్త్వమును శివస్థానమున తలచుకోవాలి. అచట మూర్తి హ్రీ హ్రౌం విద్యాదేహమునకు నమస్కారం.

బద్ధపద్మాసనాసీనః సితః షోడశవర్షకః ।
పఞ్చవక్త్రః కరాగ్రైః తైః దశభిశ్చైవ ధారయన్ ॥50॥

శివుడు పద్మాసనం వేసుకొని కూర్చొనియున్నాడు. తెల్లని రంగులో వున్నాడు. అతని వయసు పదహారు సంవత్సరాలు మాత్రమే. అతనికి వున్న పదిచేతులలో పది ఆయుధాలు ధరిస్తాడు.

అభయప్రసాదశక్తిం శూలం ఖట్వాఙ్గమీశ్వరః ।
దక్షైః కరైర్వామకైశ్చ భుజగం చాక్షసూత్రకమ్ ॥
డమరుకం నీలోత్పలం వీజపూరకముత్తమమ్ ॥51॥

కుడివైపున వున్న అయిదు చేతులందు అభయ, ప్రసాద, శక్తి. శూలం, ఖట్వంగాలు (శివుని ఆయుధం) ఎడమవైపున వున్న అయిదు చేతులందు పాము, అక్షసూత్రం, డమరుకం (శివుని యొక్క వాయిద్యం) నల్లకలువ, దానిమ్మ వీటిని ధరిస్తాడు.

ఇచ్ఛాజ్ఞానక్రియాశక్తిః త్రినేత్రో హి సదాశివః ।
ఏవం శివార్చనధ్యానీ సర్వదా కాలవర్జితః ॥52॥

సదాశివుడు మూడు కళ్ళు కలిగియున్నాడు. అతడే ఇచ్ఛాశక్తి, నిశ్చలమనస్సు, జ్ఞానశక్తి (తెలివిశక్తి) మరియు క్రియాశక్తి పనిశక్తి (సామర్థ్యం) అతడే. ఈ విధంగా శివుని ధ్యానించినా, పూజించినా, అతనికి మరణం ఉండదు.

ఇహాహోరాత్రిచారేణ త్రీణి వర్షాణి జీవతి ।
దినద్వయస్య చారేణ జీవేద్వర్షద్వయం నరః ॥53॥

ఒక ఆవృత్తి పూజను ఒక పగలు, రాత్రిలో ముగిస్తే భక్తుడు మూడు సంవత్సరాలు జీవిస్తాడు. రెండు రోజులలో ఒక పర్యాయం (ఆవృత్తి) ముగించినచో అతడు రెండు సంవత్సరాలు జీవిస్తాడు.

దినత్రయస్య చారేణ వర్షమేకం స జీవతి ।
నాకాలే శీతలే మృత్యురుష్ణే చైవ చ కారకే ॥54॥

మూడు రోజులకు ఒక ఆవృత్తి చేస్తే అతడు సంవత్సర కాలం జీవిస్తాడు. అతడు ఎప్పటికి అకాలమరణం చెందడు. చలివలన గాని, వేడివలన గాని అతనికి చావు లేదు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే శివాదిపూజా నామ త్రయోవింశోఽధ్యాయః ॥23॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు శివపూజ అనే పేరుగల ఇరవై మూడవ అధ్యాయం సమాప్తం.



చతుర్వింశోఽధ్యాయః - ఇరవై నాల్గవ అధ్యాయం

త్రిపురాదిపూజా - త్రిపురాదిపూజ

సూత ఉవాచ - సూతుడు పలికాడు.

వక్ష్యే గణాదికాః పూజాః సర్వదాః స్వర్గదాః వరాః ।
గణాసనం గణమూర్తిం గణాధిపతిమర్చయేత్ ॥1॥

నేను ఇపుడు చాలా శ్రేష్ఠమైన గణములయొక్క పూజావిధానం చెప్తాను. గణేశుని నేతృత్వంలో (నాయకత్వములో) సహగణములు ఎట్లు శివుని సేవిస్తున్నాయో, వాటివలన అన్నింటిని ఎట్లు సాధించగలమో స్వర్గసౌఖ్యం ఎలా లభిస్తుందో విశదీకరిస్తాను. గణములయొక్క స్థానములను పూజించాలి. భక్తుడు గణముల యొక్క ప్రతిమలను, గణములయొక్క నాయకుని ప్రతిమను పూజించాలి.

గామాదిహృదయాద్యంగం దుర్గాయా గురుపాదుకాః ।
దుర్గాసనం చ తన్మూర్తిం హ్రీం దుర్గే రక్షణీతి చ ॥2॥

హృదయం మరియు ఇతర అవయవములను దుర్గ అమ్మవారి సేవకు అర్పించాలి. గురువుయొక్క పాద చిహ్నములు (పాదకోళ్ళు) దుర్గయొక్క పీఠం, ఆమె (ఫోటో) చిత్రం, వీటన్నింటిని హ్రీం ఓ దుర్గామాతా రక్షించు అను మంత్రంతో పూజించాలి.

హృదాదికమష్టశక్త్యో రుద్రచణ్డా ప్రచణ్డయా ।
చణ్డోగ్రా చణ్డనాయికా చణ్డా చణ్డవతీ క్రమాత్ ॥
చణ్డరూపా చణ్డికాఖ్యా దుర్గే దుర్గేఽథ రక్షిణి ॥3॥

హృదయపూర్వకముగా ఎనిమిది శక్తులకు (దేవతయొక్క) మహత్తరమైన బలమును శక్తి అంటారు. శివుని భార్యగా భావిస్తారు. ఈ శక్తులు ఎనిమిది లేక తొమ్మిది అంతేకాక ఏబది వరకు వుంటాయి. ఈ ఎనిమిది శక్తులు వరుసగా రుద్రచండా, ప్రచండా, చండోగ్రా, చండనాయికా, చండా, చండవతీ, చండరూపా, చండికా వీటిని దుర్గా దుర్గేఽథ రక్షిణీ అను మంత్రంతో పూజించాలి.

వజ్రఖడ్గాదికా ముద్రా శివాద్యా వహ్నిదేశతః ।
సదాశివమహాప్రేత పద్మాసనమథాపి వా ॥4॥

ఆగ్నేయమున శివునకు, ఇతర గణాలకు వజ్ర, ఖడ్గ అను ముద్రలను చూపాలి. భూతాధిపతి అయిన సదాశివుని పద్మాసనాన్ని పూజించాలి.

ఐం క్లీం సౌస్త్రిపురాయై నమః । ఓం హ్రాం, హ్రీం, క్షేం, క్షైం, స్త్రీం స్కోం, రోం, స్ఫేం, స్ఫోం శాం పద్మాసనఞ్చ త్రిపురాహృదయాదికమ్ ॥5॥

ఐం క్లీం స్వాహా త్రిపురునకు నమస్కారం. ఓం హ్రాం హ్రీం క్షేం క్షైం స్త్రీం స్కోం రోం స్ఫేం స్ఫోం శాం త్రిపురుని పద్మాసనమునకు, హృదయమునకు నమస్కారం.

పీఠామ్బుజే తు బ్రాహ్మపాదీ బ్రహ్మాణీ చ మహేశ్వరీ ।
కౌమారీ వైష్ణవీ పూజ్యా వారాహీ చేంద్రదేవతా ।
చాముణ్డా చణ్డికా పూజ్యా భైరవాఖ్యాంస్తతో యజేత్ ॥6॥

భక్తుడు పద్మపీఠమునందు బ్రహ్మాణి మహేశ్వరి కౌమారి, వైష్ణవి, వారాహి, ఇంద్రదేవత, చాముండ, చండికలను పూజించాలి. తరువాత భైరవులను పూజించాలి.

అసితాఙ్గో రురుశ్చండః క్రోధ ఉన్మత్తభైరవః ।
కపాలీ భీషణశ్చైవ సంహారాశ్చాష్టభైరవాః ॥7॥

భైరవులు ఎనిమిది మంది – అసితాంగుడు, రురుడు, చండుడు, క్రోధుడు, ఉన్మత్తుడు, భైరవుడు, కాపాలి, భీషణుడు మరియు సంహారభైరవులు ఈ విధంగా తెలియుచున్నది.

రతిః ప్రీతిః కామదేవః పఞ్చబాణశ్చ యోగినీ ।
వటుకం దుర్గయా విఘ్నరాజో గురుశ్చ క్షేత్రపః ॥8॥

వీటి మీద రతి, ప్రీతి, కామదేవుడు, మదనుడు, యోగిని, వటుక, దుర్గ, విఘ్నరాజు, గురువు మరియు క్షేత్రపుని పూజించాలి.

పద్మగర్భే మణ్డలే చ త్రికోణే చిన్తయేద్ధృది ।
శుక్రాం వరాక్షసూత్రపుస్తకాభయసమన్వితామ్ ॥
లక్షజప్యాచ్చ హోమాచ్చ త్రిపురా సిద్ధిదా భవేత్ ॥9॥

పద్మగర్భంలో త్రికోణమండలంలో అక్షసూత్ర, పుస్తక, అభయాలతో కూడిన తెల్లని రంగుగల త్రిపురను మనసా ధ్యానించాలి. లక్షజపంతో, హోమంతో త్రిపురసిద్ధిని కలిగిస్తుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే మహాపురాణే త్రిపురాదిపూజా నామ చతుర్వింశోఽధ్యాయః ॥24॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు త్రిపురాదిపూజ అనే పేరుగల ఇరవై నాల్గవ అధ్యాయం సమాప్తం.



పఞ్చవింశోఽధ్యాయః – ఇరవైఐదవ అధ్యాయం

ఆసనపూజా – ఆసనపూజ

సూత ఉవాచ – సూతుడు పలికాడు.

ఐం క్రీం శ్రీం స్ఫేం క్షౌం అనన్తశక్తిపాదుకాం పూజయామి నమః ॥1॥

ఐం క్రీం శ్రీం స్ఫేం క్షౌం నేను అంతులేని శక్తియొక్క పాదుకను నమస్కరిస్తున్నాను. పూజిస్తున్నాను.

ఐం హ్రీం శ్రీం హ్రౌం క్షౌం ఆధారశక్తిపాదుకాం పూజయామి నమః ॥2॥

ఐం హ్రీం శ్రీం హ్రౌం క్షౌం రక్షణశక్తి పాదుకకు నమస్కారం.

ఓం హూం కాలాగ్నిరుద్రపాదుకాం పూజయామి నమః ॥3॥

ఓం హూం కాలాగ్నిరుద్రుని పాదుకకు నమస్కారం. పూజ చేస్తాను.

ఓం హ్రీం హుం హాటకేశ్వరదేవపాదుకాం పూజయామి నమః ॥4॥

ఓం హ్రీం హుం హాటకేశ్వరదేవుని పాదుకను పూజిస్తున్నాను.

ఓం హ్రీం శేషభట్టారకపాదుకాం పూజయామి నమః ॥5॥

ఓం హ్రీం శేషభట్టారకుని పాదుకను పూజచేస్తున్నాను.

ఓం హ్రీం శ్రీం పృథివీ కలా తద్వర్ణభువనద్వీపసముద్రదిశామనన్తాఖ్యమాసనం పూజయామి నమః ॥6॥

ఓం హ్రీం శ్రీం నివృత్తి మొదలగు ఇతర కళలు, భూమి, తత్త్వములు, అనంత మొదలగు లోకాలు, ఓంకారం మొదలగు అక్షరములు, వీరందరికి నమస్కారాలు.

హ్రీం శ్రీం నివృత్త్యాదికలా పృథివ్యాదితత్త్వమనంతాదిభువనమోఙ్కారాదివర్ణం హకారాదినవాత్మకః పదః సద్యోజాతాది మన్త్రః ॥7॥

తొమ్మిది అక్షరములతో కూడిన 'హ' కారంతో ప్రారంభమయ్యే మంత్రమును 'సద్యోజాత' మంటారు (వెంటనే పుట్టిన)

హాం హృదయాద్యఙ్గః ॥8॥

హాం హృదయం మరియు ఇతర అవయవములకు నమస్కారం.

ఏవం మహేశ్వరో మన్త్రః సిద్ధవిద్యాత్మకః పరామృతార్ణవః ॥9॥

ఇదియే మహేశ్వరమన్త్రం. ఇది శక్తివంతమైన అమృతసముద్రం. ఇది సిద్ధవిద్యతో సమానం (అన్ని విధముల గొప్పవిద్య)

సర్వతో దిక్సమస్తేషు షడఙ్గం సదాశివార్ణవపయఃపూర్ణోదధిపక్షం శ్రీమానాస్పదాత్మకః ॥10॥

ఆరు అంగములకు చుట్టువున్న అన్ని భాగములకు సదాశివసముద్రం వుంటుంది. ఈ సముద్రభాగమునకు శ్రీ మరియు మాన అనునవి ఆధారంగా వుంటాయి.

విద్యోమా పూర్ణజ్ఞత్వకర్తృకత్వలక్షణజ్యేష్ఠారూప చక్రరుద్రశక్త్యాత్మకకర్ణికో నవశక్తిశివాది త్రిశూలమణ్డలత్రయః ॥11॥

విద్య, ఉమ, జ్యేష్ఠ, విజ్ఞానపు గుణగణములతో వుండి అవియన్నియు తమ శక్తులను ప్రసరింపజేస్తాయి. రూప చక్ర, రుద్ర శక్త్యాత్మ కర్ణికా, నవశక్తి త్రిశూలమనే శివుని ఆయుధం మూడు భాగాలు. ఇతరుల ఆయుధాలకు నమస్కారం.

పఙ్కజాత్మకౌ న్యస్తపద్మాసనపాదుకాం పూజయామి నమః ॥12॥

పద్మాకారంలో వుండి న్యస్తపద్మాసనమునందున్న పాదచిహ్నమునకు పూజచేస్తూ నమస్కరిస్తున్నాను.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే ఆసనపూజా నామ పఞ్చవింశోఽధ్యాయః ॥25॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ఆసనపూజ అనే పేరుగల ఇరవై ఐదవ అధ్యాయం సమాప్తం.



షడ్వింశోఽధ్యాయః – ఇరవై ఆరవ అధ్యాయం

కుబ్జికాపూజా – కుబ్జికాపూజ

సూత ఉవాచ – సూతుడు పలికాడు.

అనన్తరం కరన్యాసః విద్యాకరీశుద్ధిః కార్యా పద్మముద్రాం బధ్వా మంత్రన్యాసం కుర్యాత్ । కౌం కనిష్ఠాయై నమః । నౌం అనామికాయై నమః । మౌం మధ్యమాయై నమః । తౌం తర్జన్యై నమః । అం అంగుష్ఠాయై నమః । లాం కరతలాయై నమః । వాం కరపృష్ఠాయై నమః ॥1॥

తదుపరి కరన్యాసము విద్యాకరీశుద్ధి చేయాలి. పద్మము అనెడి మంత్రముద్రను చూపిన తరువాత మంత్రమును ప్రయోగించాలి. న్యాసము అనగా మనస్సుతో వుంచుట.

కౌం చిటికెన వ్రేలుకు నమస్కారం.

నౌం అనామిక వ్రేలుకు నమస్కారం (ఉంగరం వేలు)

మౌం మధ్యవ్రేలుకు నమస్కారం

తౌం చూపుడువ్రేలుకు నమస్కారం

అం అంగుష్ఠమునకు నమస్కారం

లాం అరచేతికి నమస్కారం

వాం అరచేతి వెనుకభాగమునకు నమస్కారం

అథ దేహన్యాసః ॥ స్మం స్మం మణిబంధాయ నమః ॥

ఐం హ్రీం శ్రీం కారస్కరాయ నమః ॥

మహాతేజోరూపం హుం హుంకారేణ కరక్షాలనం కుర్యాత్ ॥2॥

ఇపుడు శరీరమునకు సంబంధించిన న్యాసం.

స్మం స్మం మణికట్టుకు నమస్కారం.

ఐం హ్రీం శ్రీం కారస్కరునికి నమస్కారం.

గొప్పకాంతివంతమైన రూపం ధ్యానించాలి. హుం హుంకారములతో చేతులు శుభ్రంగా కడుగుకోవాలి.

ఐం హ్రీం హ్రీం శ్రీం హ్రైం స్త్రైం నమో భగవతే స్త్రైం కుబ్జికాయై నమః ।

హ్రూం హ్రీం క్రౌం ఙఞణనమే అఘోరాముఖి హాం హీం కిలి కిలి విద్యేస్థే వ్యజ్ఞస్థే హ్రీం హ్రీం శ్రీం ఏం నమో భగవతే ఊర్ధ్వవక్త్రాయ నమః । స్ఫాం కుబ్జికాయై పూర్వవక్త్రాయ నమః । హ్రీం శ్రీం హ్రీ ఙఞణనమేతి

దక్షిణవక్త్రాయ నమః ఓం హ్రీం శ్రీం కిలి కిలి పశ్చిమవక్త్రాయ నమః । ఓం అఘోరాముఖి ఉత్తరవక్త్రాయ నమః । ఓం నమో భగవతే హృదయాయ నమః । క్షైం ఐం కుబ్జికాయై శిరసే స్వాహా । హ్రీం క్రీం హ్రీం హ్రాం జఃఇఃణనమే శిఖాయై అఘోరముఖి కవచాయ హుం । హైం హైం ఈం నేత్రత్రయాయ వౌషట్ । కిలి కిలి విచ్చే అస్త్రాయ ఫట్ ॥3॥

ఐం హ్రీం హ్రాం శ్రీం హ్రైం స్ఫేం సర్వేశ్వరునకు, జగత్ ప్రభువునకు నమస్కారం. స్ఫైం కుబ్జికకు నమస్కారం (వివాహంకాని ఎనిమిది సంవత్సరముల బాలికకు నమస్కారం.)

హ్రూం హ్రీం క్రాం జఃఇఃణమనే అఘోరముఖికి నమస్కారం. హాం హీం కిలి కిలి విద్యపైనను, వ్యంగ్యంపైనను, ఆధారపడిన దానికి నమస్కారం. హ్రీం హ్రీం శ్రీం ఏం ఊర్ధ్వముఖుడైన భగవంతునికి నమస్కారం స్థాం తూర్పుముఖం కలిగిన కుబ్జికకు నమస్కారం. హ్రీం శ్రీం హ్రీం జఃఇఃణన మేతి దక్షిణదిక్కునందు ముఖంకలిగిన భగవంతునికి నమస్కారం. ఓం హ్రీం శ్రీం కిలికిలి పడమరదిక్కున ముఖముకలిగిన దైవమునకు నమస్కారం. ఓం అఘోరాముఖి ఉత్తరదిక్కునకు ముఖం కలిగిన దైవమునకు నమస్కారం. హృదయమున నున్న భగవంతునికి నమస్కారం. క్షేం ఐం కుబ్జికకు నమస్కారం. తలకు స్వాహా. హ్రీం క్రీం హ్రీం హ్రాం జఃఇఃణనమే శిఖముడికి నమస్కారం. అఘోరముఖి కవచము (తొడుగు) నకు నమస్కారం. హైం హైం ఈం మూడు కన్నులకు వౌషట్. కిలి కిలి విచ్చే ఆయుధమునకు నమస్కారం. ఈ విధంగా నమస్కారములు సమర్పించాలి.

ఐం హ్రీం శ్రీం అఖండమణ్డలాకారమహాశూలమణ్డలాయ నమః ।

ఐం హ్రీం శ్రీం వాయుమణ్డలాయ నమః । ఐం హ్రీం శ్రీం సోమమణ్డలాయ నమః । ఐం హ్రీం శ్రీం మహాకుల బోధావలిమణ్డలాయ నమః । ఐం హ్రీం శ్రీం కౌలమణ్డలాయ నమః । ఐం హ్రీం శ్రీం గురుమణ్డలాయ నమః । ఐం హ్రీం శ్రీం సామమణ్డలాయ నమః । ఐం హ్రీం శ్రీం సమగ్రసిద్ధయోగినీపీఠోపపీఠ క్షేత్రోపక్షేత్రసన్తానమణ్డలాయ నమః । ఏవం మణ్డలానాం ద్వాదశకం క్రమేణ పూజ్యమ్ ॥4॥

ఐం హ్రీం శ్రీం ఛేదించలేని విశాలరూపం కలిగిన మహాశూలమణ్డలునకు, ఐం హ్రీం శ్రీం అను బీజాక్షరాలతో నమస్కారం. ఉపరితల వాయువునకు నమస్కారం. ఐం హ్రీం శ్రీం అను బీజాక్షరములతో చంద్రునికి (చంద్రమండలమునకు) నమస్కారం. ఐం హ్రీం శ్రీం గొప్పకులములకు సంబంధించిన అనేక విషయములు తెలియజేయు మండలమునకు (వంశము) నమస్కారం. ఐం హ్రీం శ్రీం కౌలమణ్డలమునకు నమస్కారం. ఐం హ్రీం శ్రీం బృహస్పతి మండలమునకు నమస్కారం. ఐం హ్రీం శ్రీం సామమండలమునకు నమస్కారం. ఐం హ్రీం శ్రీం సమగ్ర సిద్ధమండలమునకు, యోగినీ మండలమునకు, పీఠమండలము, ఉపపీఠమండలము, క్షేత్రమండలము, ఉపక్షేత్ర మండలము మరియు సంతాన మండలము. ఈ విధంగా పన్నెండు మండలములను క్రమంగా పూజించాలి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే కుబ్జికాపూజా నామ షడ్వింశోఽధ్యాయః ॥26॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు కుబ్జికాపూజ అనే పేరుగల ఇరవై ఆరవ అధ్యాయం సమాప్తం.

సప్తవింశోఽధ్యాయః – ఇరవై ఏడవ అధ్యాయం

నాగాది వివిధ విషహరమంత్రనిరూపణమ్ – అన్నిరకముల పాముల విషాన్ని పోగొట్టే మంత్రాలు

సూత ఉవాచ – సూతుడు పలికాడు.

ఓం కాలవికాలకఙ్కాలి! చర్విణి! భూతహారిణి! ఫణివిషిణి! విరథనారాయణి! ఉమే ! దహదహ హస్తే! చణ్డే! రౌద్రి ! మహేశ్వరి ! మహాముఖి ! జ్వాలాముఖి ! శంకుకర్ణి! శుకముండే! శత్రుం హన హన సర్వనాశిని! ఖఖ సర్వాఙ్గశోణితం తన్నిరీక్షసి! మనసా దేవి! సమ్మోహయ సమ్మోహయ రుద్రస్య హృదయే జాతా రుద్రస్య హృదయే స్థితా రుద్రో రౌద్రేణ రూపేణ త్వం దేవి! రక్ష రక్ష మాం హ్రూం మాం ఫఫ ఠఠ స్కందమేఖలావాన్ గ్రహశత్రువిషహారీ! శాలే! మాలే! హర హర విశోక హాం హాం శవరి! హుం శవరి! ప్రకోణవిశరే! సర్వే విఙ్ఘమేఘమిలే! సర్వనాగాది విషహరణమ్ ॥1॥

ఓ అస్థిపంజరరూపమైన కాల మరియు వికాల కంకాలీ! ఓ చర్విణి (నమిలి వేయుదానా), సమస్త జీవులను నశింపచేయుదానా! పాముల యొక్క విషమా (ఫణివిషిణి)! రథం లేని నారాయణి! ఓ ఉమా! నిరంతరం మండు చేయి గలదానా! చండీ రౌద్రి! మహేశ్వరి! మహాముఖి! మండచున్నముఖం, అనగా మంటలతో కూడిన ముఖం గలదానా! శంఖువు వంటి చెవులు కలదానా! చిలుక తల కలదానా! శత్రువులందరిని నాశనం చేయుదానా! శత్రువును చంపుము. చంపుము. ఖఖ నీవే అన్ని అవయవములలోని రక్తం. ఓ మానసదేవతా! సమ్మోహము కలిగించు. నీవు రుద్రుని హృదయం నుండి పుట్టితివి. నీవు రుద్రుని హృదయంలోనే స్థిరపడితివి. నీవు రుద్రుని స్వరూపమే. ఓ దేవీ! నన్ను కాపాడు, కాపాడు. హ్రూం మాం ఫ ఫ ఠ ఠ నీవే స్కందునికి వడ్డాణము వంటి దానవు. నీవే గ్రహసంబంధమయిన శత్రుసంబంధమైన దోషములను విషమును పోగొట్టుదానవు. శాలే! మాలే! తొలగించుము, తొలిగించుము. ఓ విచారము లేని దానా! హాం హాం శవరి! హుం శవరి! ప్రకోణవిశరే సర్వే విఙ్ఞమేఘమిలే! ఈ మంత్రములను శ్రద్ధగా జపిస్తే అన్ని రకముల పాములవిషమును హరించివేస్తాయి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే నాగాది వివిధ విషహరమంత్ర నిరూపణం నామ సప్తవింశోఽధ్యాయః ॥27॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు అన్నిరకముల పాములవిషాన్ని పోగొట్టే మంత్రాలు అనే పేరుగల ఇరవై ఏడవ అధ్యాయం సమాప్తం.



అష్టావింశోఽధ్యాయః – ఇరవై ఎనిమిదవ అధ్యాయం

శ్రీకృష్ణపూజనం – శ్రీకృష్ణపూజ

సూత ఉవాచ – సూతుడు పలికాడు.

గోపాలపూజాం వక్ష్యామి భుక్తిముక్తిప్రదాయినీమ్ ।
ద్వారే ధాతా విధాతా చ గఙ్గా యమునయా సహ ॥1॥

శంఖపద్మనిధీ చైవ శారఙ్గః శరభః శ్రియా ।
పూర్వే భద్రః సుభద్రో ద్వౌ దక్షౌ చణ్డప్రచణ్డకౌ ॥2॥

ఇపుడు భగవంతుడయిన గోపాలుని (కృష్ణుని) పూజించు విధానం విశదీకరిస్తాను. ఆ పూజను శ్రద్ధగా చేయుటవలన ఈ లోకమునందు సుఖసంతోషాలు, పై లోకములందు మోక్షం లభిస్తాయి. ద్వారములందు (గుమ్మములందు) బ్రహ్మ, విధాత (గమ్యమును చేరుప్రదేశము చూపువాడు) గంగ, యమున మరియు శంఖ, పద్మ, శారఙ్గ, శరభాలు మరియు శ్రీ అను నిధులను పూజించాలి. తూర్పుదిక్కునందు భద్ర సుభద్రలను పూజించాలి. దక్షిణదిశయందు చండ, ప్రచండులను పూజించాలి.

పశ్చిమే బలప్రబలౌ జయశ్చ విజయో యజేత్ ।
ఉత్తరే శ్రీశ్చతుర్ద్వారే గణో దుర్గా సరస్వతీ ॥3॥

పశ్చిమదిక్కునందు బల, ప్రబల, ఉత్తరదిక్కునందు జయ విజయ అను వారిని పూజించాలి. నాలుగు ప్రధాన ద్వారములందు లక్ష్మి (శ్రీ), గణ, దుర్గ, సరస్వతులను పూజించాలి.

క్షేత్రస్యాగ్న్యాదికోణేషు దిక్షు నారదపూర్వకమ్ ।
సిద్ధో గురుర్నలకూబరం కోణే భాగవతం యజేత్ ॥4॥

భూమియొక్క ఆగ్నేయదిక్కునందు మూలలందు నారద, సిద్ధ, గురు, నలకూబరులు అనువారిని పూజించాలి. ఒక మూలయందు భగవంతుని లేక భాగవతపురాణాన్ని పూజించాలి.

పూర్వం విష్ణుం విష్ణుతపో విష్ణుశక్తిం సమర్చయేత్ ।
తతో విష్ణుపరీవారం మధ్యే శక్తిం చ కూర్మకమ్ ॥5॥

భక్తుడు తూర్పున విష్ణువును, అతని తపస్సును, అతని శక్తిని పూజించాలి. తరువాత మధ్యభాగంలో విష్ణువుయొక్క కుటుంబమును, శక్తులను, తాబేలును పూజించాలి.

అనన్తం పృథివీం ధర్మం జ్ఞానం వైరాగ్యమగ్నితః ।
ఐశ్వర్యం వాయుపూర్వం చ ప్రకాశాత్మానముత్తరే ॥6॥

ఆగ్నేయమున అనంతుడు, భూమి, ధర్మం, జ్ఞానం, వైరాగ్యం పూజింపబడాలి. సంపదలను వాయవ్యమున పూజించాలి. ఉత్తరదిశయందు ప్రకాశమైన ఆత్మను పూజించాలి.

సత్త్వాయ ప్రకృతాత్మనే రజసే మోహరూపిణే ।
తమసే కంద పద్మాయ యజేదహఙ్కారకతత్త్వకమ్ ॥7॥

ప్రకృతి ధర్మమైన సత్త్వగుణమునకు, మాయకు మూలమైన రజోగుణము, అహంకారమునకు మూలమయిన తమోగుణమునకు. అహంకారాన్ని ఆహుతి చేయాలి.

విద్యాతత్త్వం పరం తత్త్వం సూర్యేన్దువహ్నిమణ్డలమ్ ।
విమలాయా ఆసనఞ్చ ప్రాచ్యాం శ్రీం హ్రీం సంపూజయేత్ ॥
గోపీజనవల్లభాయ స్వాహాన్తో మనురుచ్యతే ॥8॥

జ్ఞానసూత్రాలు, గొప్పసూత్రాలు, సూర్య, చంద్ర, అగ్ని మండలాలకు పూజచేయాలి. విమలాసనమునకు (కూర్చుండుచోటు) మరియు ఇతరుల స్థానాలకు పూజచేయాలి. హ్రీం శ్రీం అను మంత్రంతో పూజించాలి. ఈ పూజను తూర్పుదిక్కున చేయాలి. గోపాలురకు అత్యంత ప్రియుడైనవానికై ఈ మంత్రమును స్వాహాతో ముగిసేటట్లు జపిస్తూ పూజచేయాలి.

అఙ్గాని యథా – ఆయా అవయవపూజ ఈ విధంగా చేయాలి.

ఆచక్రఞ్చ సుచక్రఞ్చ విచక్రఞ్చ తథైవ చ ।
త్రైలోక్యరక్షణం చక్రమసురారి సుదర్శనమ్ ॥9॥

హృదాది పూర్వకోణేషు అస్త్రం శక్తిం చ పూర్వతః ।
రుక్మిణీ సత్యభామా చ సునన్దా నాగ్నజిత్యపి ॥10॥

లక్ష్మణా మిత్రవృన్దా చ జామ్బవత్యా సుశీలయా ।
శఙ్ఖచక్రగదాపద్మం ముసలం శార్ఙ్గమర్చయేత్ ॥11॥

మూలలయొక్క తూర్పుభాగమున ఆయుధములయొక్క హృదయములను (మూలములను) ఆచక్రం, సుచక్రం, విచక్రం, అట్లే త్రైలోక్యరక్షణం (మూడు లోకములను రక్షించునది) అసురారిచక్రం, సుదర్శనం, అస్త్రం మరియు శక్తి వీటిని పూజించాలి. రుక్మిణి, సత్యభామ, సునంద, నాగ్నజితి, మరియు లక్ష్మణుడు, మిత్రవృంద, జాంబవతి, సుశీల వీరందరిని మొదట పూజించాలి. తరువాత శఙ్ఖం, చక్రం, గద, పద్మం, రోకలి మరియు శార్ఙ్గములను పూజించాలి.

ఖడ్గం పాశాంకుశం ప్రాచ్యాం శ్రీవత్సం కౌస్తుభం యజేత్ ।
ముకుటం వనమాలాఞ్చ ఇంద్రాద్యాన్ ధ్వజముఖ్యకాన్ ॥12॥

తరువాత ఖడ్గమును, పాశమును, అంకుశమును తూర్పున పూజించాలి. శ్రీవత్సకౌస్తుభమణిని, కిరీటమును, వనమాలను, ఇంద్రుడు మొదలగు అష్టదిక్పాలకులను, జెండాయందుండు ప్రధాననేతలను పూజించాలి.

కుముదాద్యాన్విష్వక్సేనం కృష్ణం శ్రియా సహార్చయేత్ ।
జప్యాద్ధ్యానాత్పూజనాచ్చ సర్వాన్కామానవాప్నుయాత్ ॥13॥

కుముదములు మున్నగు వానితో విష్వక్సేనుని లక్ష్మీదేవితో కూడిన కృష్ణుని పూజించాలి. వీరి నామజపం చేయడం వలన పూజించడంవలన వీరిని ధ్యానించడంవలన కోరికలన్ని నెరవేరుతాయి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే శ్రీకృష్ణపూజనం నామ అష్టావింశోఽధ్యాయః ॥28॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు శ్రీకృష్ణపూజ అనే పేరుగల ఇరవై ఎనిమిదవ అధ్యాయం సమాప్తం.



ఏకోనత్రింశోஉధ్యాయః - ఇరవై తొమ్మిదవ అధ్యాయం

మోహినీపూజనమ్ - మోహినీపూజ

హరిరువాచ - హరి పలికాడు.

త్రైలోక్యమోహినీం వక్ష్యే పురుషోత్తమముఖ్యకామ్ ।
పూజామన్త్రాన్ శ్రీధరాద్యాన్ధర్మకామాదిదాయకాన్ ॥1॥

ఓం హ్రీం శ్రీం క్లీం హ్రూం ఓం నమః । పురుషోత్తమ ! అప్రతిరూప ! లక్ష్మీనివాస ! సకలజగత్ క్షోభన! సర్వస్త్రీ హృదయవిదారణ ! త్రిభువనమదోన్మాదనకర ! సురాసురసుందరీజనమనాంసి తాపయ తాపయ శోషయ శోషయ మారయ మారయ స్తంభయ స్తంభయ ద్రావయ ద్రావయ ఆకర్షయ ఆకర్షయ ! పరమసుభగ ! సౌభాగ్యకర! సర్వకామప్రద ! అముకం హన హన చక్రేణ గదయా ఖడ్గేన సర్వబాణై ర్భింధి ర్భింధి పాశేన కట్ట కట్ట అంకుశేన తాడయ తాడయ తురు తురు కిం తిష్ఠసి? తారయ తారయ యావత్ సమీహితం మే సిద్ధం భవతి హ్రూం ఫట్ నమః ॥2॥

మూడు లోకములను మోహింపజేయునట్టి పురుషోత్తముడే ప్రధానముగా గలట్టియు, ధర్మకామాదులను ప్రదానం చేయునట్టియు, శ్రీధరాదుల పూజామంత్రాలను గూర్చి విశదీకరిస్తారు.

ఓం హ్రీం శ్రీం క్లీం హ్రూం ఓం ఓ పురుషశ్రేష్ఠుడా! నమస్కారం. సాటిలేని రూపం కలవాడా! లక్ష్మీనివాస! జగములన్నింటిని క్షోభింపజేయువాడు! స్త్రీలందరి హృదయములలో కలతను కలుగచేయువాడా! ముల్లోకములకు మదోన్మాదం కలిగించువాడా! దేవతాదానవస్త్రీలలో అందమైన వారల మనసులను, తాపమును కలిగించుము (ఎండబెట్టుము) కొట్టుము కొట్టుము, జయించుము జయించుము, కరిగించుము కరిగించుము, లోబరచుకొనుము లోబరుచుకొనుము (ఆకర్షణ) ఓ మంగళకరుడా! సంపదలను ఒసగువాడా! అన్ని కోరికలను తీర్చువాడా!

పాశముతో (త్రాడుతో) కట్టివేయుము కట్టివేయుము. అంకుశముతో (వాడియైన ఆయుధముతో) కొట్టుము కొట్టుము. త్వరపడుము నీవు ఎందులకు వేచివుంటివి? వీడిని చంపుము, చంపుము, చక్రముతో, గదతో ఖడ్గముతో, బాణములన్నింటితో భేదించుము, భేదించుము. నన్ను దాటింపుము, దాటింపుము నేను అనుకొన్న వస్తువును సాధించు వరకు రక్షించుము. హ్రూం ఫట్ నమస్కారం.

శ్రీం శ్రీధరాయ త్రైలోక్యమోహనాయ నమః ।
క్లీం పురుషోత్తమాయ త్రైలోక్యమోహనాయ నమః ॥3॥

శ్రీం మూడులోకములను మోహింపచేయు శ్రీధరునకు నమస్కారం. క్లీం ముల్లోకములను మోహింపజేయు శక్తికలిగిన పురుషోత్తమునకు నమస్కారం.

హూం విష్ణవే త్రైలోక్యమోహనాయ నమః ।
ఓం శ్రీం హ్రీం క్లీం త్రైలోక్యమోహనాయ విష్ణవే నమః ॥4॥

హూం మూడు లోకములను మోహింపచేయు విష్ణువుకు నమస్కారం. ఓం శ్రీం హ్రీం క్లీం ముల్లోకములను మోహింపచేయు విష్ణువునకు నమస్కారం.

త్రైలోక్యమోహనామన్త్రాః సర్వే సర్వార్థసాధకాః ।
సర్వే చింత్యాః పృథగ్వాపి వ్యాస సంక్షేపతో౽థవా ॥5॥

శ్రీమహావిష్ణువు (లోకములనుద్ధరించు స్వామి) యొక్క మంత్రములను జపిస్తే సకల సంపదలను పొందవచ్చును. ఈ మంత్రములను వేర్వేరుగా కాని, కలిపి గాని, మొత్తంగా గాని, సూక్ష్మంగా గాని ధ్యానించవచ్చును.

ఆసనం మూర్తిమస్త్రం చ హోమాద్యఙ్గషడఙ్గకమ్ ।
చక్రం గదాఞ్చ ఖడ్గఞ్చ ముసలం శఙ్ఖశార్ఙ్గకమ్ ॥6॥

శరం పాశమంకుశం చ లక్ష్మీ గరుడసంయుతమ్ ।
విష్వక్సేనం విస్తరాద్యా నరః సర్వమవాప్నుయాత్ ॥7॥

విగ్రహం వుంచుప్రదేశం, విగ్రహం, ఆయుధం, హోమమునకు ఉపయోగపడు ఆరు వస్తువులు, చక్రం, గద, ఖడ్గము, రోకలి, శంఖం, శార్ఙ్గం, బాణం, త్రాడు వాడియైన ఆయుధం (అంకుశం) లక్ష్మీదేవి గరుడాళ్వార్ వీరందరితో కూడిన మహావిష్ణువును సంపూర్ణముగా గాని వేరొక విధముగా పూజించినచో అట్టి భక్తునికి అన్నీ సమకూరుతాయి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే మోహినీపూజనం నామ ఏకోనత్రింశో౽ధ్యాయః ॥29॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు మోహినీపూజ అనే పేరుగల ఇరవై తొమ్మిదవ అధ్యాయం సమాప్తం.



త్రింశోஉధ్యాయః – ముప్పైయవ అధ్యాయం

శ్రీధరార్చనవిధిః – శ్రీధరుని అర్చించే విధానం

సూత ఉవాచ – సూతుడు పలికాడు.

విస్తరేణ ప్రవక్ష్యామి శ్రీధరస్యార్చనం శుభమ్ ।
పరివారశ్చ సర్వేషాం సమో జ్ఞేయో హి పణ్డితైః ॥1॥

మంగళకరమైన శ్రీధరుని పూజను గురించి నేను ఇపుడు మీకు సవిస్తరంగా (విపులంగా) విశదీకరిస్తాను. శ్రీధరుని సహచరుల విషయం, సేవకుల విషయంలో కూడా ఈ విధంగానే పూజచేయాలని పండితులు గ్రహించాలి.

ఓం శ్రాం హృదయాయ నమః । ఓం శ్రీం శిరసే స్వాహా । ఓం శ్రం శిఖాయై వషట్ । ఓం శ్రైం కవచాయ హుం । ఓం శ్రౌం నేత్రత్రయాయ వౌషట్ । ఓం శ్రః అస్త్రాయ ఫట్ ॥2॥

ఓం శ్రాం హృదయమునకు నమస్కారం. ఓం శ్రీం శిరస్సునకు నమస్కారం. ఓం శ్రీం జుట్టుముడికి (శిఖ) నమస్కారం. ఓం శ్రైం కవచమునకు నమస్కారం. ఓం శ్రౌం మూడు కన్నులకు నమస్కారం. వౌషట్ ఓం శ్రః ఆయుధమునకు నమస్కారం.

ఇతి దర్శయేదాత్మనో ముద్రాం శఙ్ఖచక్రగదాదికామ్ ।
ధ్యాత్వాత్మానం శ్రీధరాఖ్యం శఙ్ఖచక్రగదాధరమ్ ॥3॥

ఈ విధంగా శంఖ చక్ర గదలను ధరించిన ఆత్మస్వరూపుడయిన శ్రీధరుని మనస్సున ధ్యానిస్తూ శంఖం చక్రగదలకు సంబంధించిన మంత్రముద్రలను (గుర్తులను) చూపించాలి.

తతస్తం పూజయేద్దేవం మణ్డలే స్వస్తికాదికే ।
ఆసనం పూజయేదాదౌ దేవదేవస్య శార్ఙ్గిణః ॥4॥

అపుడు భక్తుడు స్వస్తిక అను మంగళకరమైన గుర్తును ఆ ప్రదేశమున వుంచి ఆ దేవుని పూజించాలి. దేవదేవుడైన శ్రీమహావిష్ణువుని ఆసనమును ముందుగా పూజించాలి.

ఏభిర్మన్త్రైర్మహాదేవ తాన్మంత్రాన్ శ్రుణు శంకర ॥5॥

ఓ శంకరా! ఏ మంత్రములతో ఆ మహాదేవుని ఆసనమును పూజించాలో ఆ మంత్రాలను చెబుతాను విను.

ఓం శ్రీధరాసనదేవతా ఆగచ్ఛత ।
ఓం సమస్తపరివారాయాచ్యుతాసనాయ నమః ॥6॥

ఓం శ్రీధరాసన రూప దేవతా! రమ్ము. సేవకులందరితో కూడిన అచ్యుతుని ఆసనమునకు నమస్కారం.

ఓం ధాత్రే నమః । ఓం విధాత్రే నమః । ఓం గఙ్గాయై నమః । ఓం యమునాయై నమః । ఓం ఆధారశక్త్యై నమః। ఓం కూర్మాయ నమః । ఓం అనన్తాయ నమః । ఓం పృథివ్యై నమః । ఓం ధర్మాయ నమః । ఓం జ్ఞానాయ నమః । ఓం వైరాగ్యాయ నమః । ఓం ఐశ్వర్యాయ నమః । ఓం అధర్మాయ నమః । ఓం అజ్ఞానాయ నమః । ఓం అవైరాగ్యాయ నమః । ఓం అనైశ్వర్యాయ నమః । ఓం స్కందాయ నమః । ఓం నీలాయ నమః । ఓం పద్మాయ నమః । ఓం విమలాయై నమః । ఓం ఉత్కర్షిణ్యై నమః । ఓం జ్ఞానాయై నమః । ఓం క్రియాయై నమః । ఓం యోగాయై నమః । ఓం పుత్రయై నమః । ఓం ప్రఖ్యై నమః । ఓం సత్యాయై నమః । ఓం ఈశానాయై నమః । ఓం అనుగ్రహాయై నమః ॥7॥

ఓం ధాతకు నమస్కారం. (బ్రహ్మ) ఓం విధాతకు నమస్కారం. ఓం గంగాదేవికి నమస్కారం. ఓం యమునకు నమస్కారం. ఓం ఆధారశక్తికి నమస్కారం. ఓం కూర్మావతారమునకు నమస్కారం. ఓం అనంతునికి (చివర లేని) నమస్కారం. ఓం భూమికి నమస్కారం (పృథివీ). ఓం ధర్మమునకు నమస్కారం (ధర్మ). ఓం తెలివికి (జ్ఞాన) నమస్కారం. ఓం వైరాగ్యమునకు నమస్కారం. ఓం సంపదలకు (ఐశ్వర్య) నమస్కారం. ఓం అధర్మమునకు నమస్కారం. ఓం అజ్ఞానమునకు నమస్కారం. ఓం అవైరాగ్యమునకు నమస్కారం. ఓం ఐశ్వర్యము లేకుండుటకు నమస్కారం. ఓం స్కందునికి నమస్కారం. ఓం నీలునకు నమస్కారం. ఓం తామరపువ్వునకు నమస్కారం. ఓం స్వచ్ఛత (విమల)కు నమస్కారం. ఓం శ్రేష్టత్వం కలిగిన దానికి (ఉత్కర్షిణికి) నమస్కారం. ఓం జ్ఞానశక్తికి నమస్కారం. ఓం క్రియాశక్తికి నమస్కారం. ఓం మనస్సు కేంద్రీకరించుటకు (యోగమునకు) నమస్కారం. ఓం పుత్రికి నమస్కారము. ఓం ప్రసిద్ధురాలికి, ప్రకాశంకలదానికి (ప్రఖ్యై)కు నమస్కారం. ఓం సత్యస్వరూపిణికి నమస్కారం. ఓం ఈశానదేవతకు నమస్కారం (ఈశ్వరుని రూపమునకు). ఓం అనుగ్రహాయై (దయకు, కృపకు) నమస్కారం.

అర్చయిత్వా సమం రుద్ర హరిమావాహ్య సంయజేత్ ।
మన్త్రైరేభిర్మహా ప్రాజ్ఞః సర్వపాపప్రణాశనైః ॥
ఓం హ్రీం శ్రీధరాయ త్రైలోక్యమోహనాయ నమః ॥8॥

ఓ రుద్రుడా! ఈ విధముగా దేవతలనందరిని పూజించి హరిని ఆవాహనం చేయాలి. తరువాత జ్ఞాని అయిన భక్తుడు ఈ క్రింది మంత్రములతో అనగా సమస్తపాపములను పోగొట్టే శక్తివంతమైన మంత్రంతో హరిని ధ్యానించాలి. మరియు పూజించాలి. ఓం హ్రీం ముల్లోకములను మోహింపజేయు శ్రీధరునకు నమస్కారం.

ఓం శ్రియై నమః । ఓం శ్రాం హృదయాయ నమః । ఓం శ్రీం శిరసే నమః । ఓం శ్రూం శిఖాయై నమః । ఓం శ్రైం కవచాయ నమః । ఓం శ్రౌం నేత్రత్రయాయ నమః । ఓం శ్రః అస్త్రాయ నమః । ఓం శఙ్ఖాయ నమః ।

ఓం పద్మాయ నమః । ఓం చక్రాయ నమః । ఓం గదాయై నమః । ఓం శ్రీవత్సాయ నమః । ఓం కౌస్తుభాయ నమః । ఓం వనమాలాయై నమః । ఓం పీతాంబరాయ నమః । ఓం బ్రహ్మణే నమః । ఓం నారదాయ నమః । ఓం గురుభ్యో నమః । ఓం ఇంద్రాయ నమః । ఓం అగ్నయే నమః । ఓం యమాయ నమః । ఓం నిర్ఋతయే నమః । ఓం వరుణాయ నమః । ఓం వాయవే నమః । ఓం సోమాయ నమః । ఓం ఈశానాయ నమః । ఓం అనన్తాయ నమః । ఓం బ్రహ్మణే నమః । ఓం సత్త్వాయ నమః । ఓం రజసే నమః । ఓం తమసే నమః । ఓం విష్వక్సేనాయ నమః ॥9॥

శ్రీదేవికి నమస్కారం. ఓం శ్రాం హృదయమునకు నమస్కారం. ఓం శ్రీం తలకు నమస్కారం (శ్రీం). ఓం శ్రూం శిఖకు నమస్కారం. ఓ శ్రైం కవచమునకు నమస్కారం. ఓం శ్రౌం మూడు కన్నులకు నమస్కారం. ఓం శ్రః అస్త్రమునకు నమస్కారం. ఓం శంఖమునకు నమస్కారం. ఓం తామరపువ్వునకు నమస్కారం. ఓం సుదర్శనచక్రమునకు నమస్కారం. ఓం గదకు నమస్కారం. ఓం శ్రీవత్స అను గుర్తునకు నమస్కారం. ఓం కౌస్తుభమణికి నమస్కారం. ఓం వనమాలకు నమస్కారం. ఓం పీతాంబరములు ధరించినవానికి నమస్కారం. ఓం బ్రహ్మపదార్థమునకు నమస్కారం. ఓం నారదునికి నమస్కారం. ఓం గురువులకు నమస్కారం. ఓం ఇంద్రునికి నమస్కారం. ఓం అగ్నికి (నిప్పుకు) నమస్కారం, ఓం యమునకు నమస్కారం. ఓం నిర్‌ఋతికి నమస్కారం. ఓం వరుణునికి నమస్కారం. ఓం వాయుదేవునికి (గాలికి) నమస్కారం. ఓం చంద్రునికి నమస్కారం. ఓం ఈశానునికి నమస్కారం. ఓం అనంతునికి నమస్కారం. ఓం బ్రహ్మపదార్థమునకు నమస్కారం. ఓం సత్త్వగుణమునకు నమస్కారం. ఓం రజోగుణమునకు నమస్కారం. ఓం తమోగుణమునకు నమస్కారం. ఓం విష్వక్సేనునకు నమస్కారం.

అభిషేకం తథా వస్త్రం తతో యజ్ఞోపవీతకమ్ ।
గంధం పుష్పం తథా ధూపం దీపమన్నం ప్రదక్షిణమ్ ॥10॥

దద్యాదేభిర్మహామన్త్రైః సమర్చ్యాథ జపేన్మనుమ్ ।
శతమష్టోత్తరఞ్చాపి జప్త్వా హ్యథ సమర్పయేత్ ॥11॥

ఈ మంత్రములతో అభిషేకం (పవిత్రజలంతో విగ్రహం లేక ప్రతిమకు స్నానం చేయించుట) బట్టలను ఇచ్చుట లేక ధరింపచేయుట, యజ్ఞోపవీతమును ఇచ్చుట, గంధమును పూయుట, పువ్వులను సమర్పించుట, పొగవేయుట మరియు దీపమును వెలిగించి చూపించుట, అన్నం సమర్పించుట, ప్రదక్షిణ నమస్కారము చేయుట. ఈ విధంగా గొప్ప మంత్రములను ఉచ్చరిస్తూ నూట ఎనిమిది పర్యాయములు మంత్ర జపం చేయాలి. ఈ మంత్రజపమునును ఆ దేవునికి సమర్పించాలి.

తతో ముహూర్తమేకం తు ధ్యాయేద్దేవం హృది స్థితమ్ ।
శుద్ధస్ఫటికసఙ్కాశం సూర్యకోటిసమప్రభమ్ ॥12॥

ప్రసన్నవదనం సౌమ్యం స్ఫురన్మకరకుణ్డలమ్ ।
కిరీటినముదారాఙ్గం వనమాలాసమన్వితమ్ ॥
పరబ్రహ్మస్వరూపఞ్చ శ్రీధరం చిన్తయేత్ సుధీః ॥13॥

భక్తుడు తన మనస్సులో వున్న దేవుని మనస్ఫూర్తిగా ఒక నిమిషం ధ్యానించాలి. ఆ దేవుడు స్ఫటికం వలె స్వచ్ఛముగా వుండి కోటి సూర్యులయొక్క కాంతిని కలిగి ఆనందంతో కూడిన ముఖం చాలా మృదువుగా వుండి చెవులకు మకరమను కుండలాలు, ఆభరణములను ధరించినవాడై సుదర్శనమైన అవయములు కలవాడై కిరీటమును ధరించినవాడై వనమాలను ధరించినవాడై పరమాత్మను పోలి వున్నాడు. అటువంటి శ్రీధరుని పాండిత్యముతో కూడిన భక్తుడు ఆ విధముగా ధ్యానించాలి.

అనేన చైవ స్తోత్రేణ స్తువీత పరమేశ్వరమ్ ।
శ్రీనివాసాయ దేవాయ నమః శ్రీపతయే నమః ॥14॥

ఈ స్తోత్రములచే ఆ దేవదేవుని స్తుతించాలి పొగడాలి. శ్రీనివాసప్రభువుకు నమస్కారం. శ్రీపతికి (లక్ష్మీదేవి భర్తకు) నమస్కారం.

శ్రీధరాయ సశార్‌ఙ్గాయ శ్రీప్రదాయ నమో నమః ।
శ్రీవల్లభాయ శాన్తాయ శ్రీమతే చ నమో నమః ॥15॥

శ్రీధరునికి తన బాణము శార్‌ఙ్గమును ధరించిన రూపమునకు నమస్కారం. సంపదలను ఇచ్చువానికి నమస్కారం. అత్యంత ప్రియుడైన లక్ష్మీవల్లభునికి శాంతమూర్తికి శోభాయమానమైన మతిగలవానికి మరల మరల నమస్కారం.

శ్రీపర్వతనివాసాయ నమః శ్రేయస్కరాయ చ ।
శ్రేయసామ్పతయే చైవ హ్యాశ్రమాయ నమో నమః ॥16॥

మనకు మంచిని కలుగచేయు శ్రీపర్వతమున నివసించు దేవదేవునికి నమస్కారము. శ్రేయస్కరుడు, శ్రేయస్సులన్నింటికి ప్రభువైనవాడు, వాటికన్నిటికి ఏకైక ఆశ్రమమైనవాడు అయిన శ్రీధరునకి అనేక నమస్కారములు.

నమః శ్రేయస్వరూపాయ శ్రీకరాయ నమో నమః ।
శరణ్యాయ వరేణ్యాయ నమో భూయో నమో నమః ॥17॥

సర్వ శ్రేయస్సులే స్వరూపంగా గలవానికి నమస్కారం. శ్రీకరునకు నమస్సులు. గొప్పరూపము కలవానికి, శరణువేడుకొనుటకు తగినవాడు అయిన శ్రీధరునకు నమస్కారం. మరల మరల నమస్కారం.

స్తోత్రం కృత్వా నమస్కృత్య దేవదేవం విసర్జయేత్ ।
ఇతి రుద్ర సమాఖ్యాతా పూజా విష్ణుర్మహాత్మనః ॥18॥

ఈ స్తోత్రమును పఠించిన తర్వాత నమస్కారములు సమర్పించి దేవదేవునకు ఉద్వాసన తెలపాలి. (అనగా మంత్రముతో విసర్జించాలి) ఓ రుద్రుడా ! నేను ఈ విధముగా పరమాత్మస్వరూపుడైన విష్ణుపూజను విశదీకరించాను.

యః కరోతి మహాభక్త్యా స యాతి పరమం పదమ్ ।
ఇమం యః పఠతేఽధ్యాయం విష్ణుపూజప్రకాశనమ్ ॥
స విధూయేత పాపాని యాతి విష్ణోః పరంపదమ్ ॥19॥

అత్యంతభక్తితో ఎవరైతే ఈ విష్ణుపూజ చేయుదురో వారు తప్పక పరమపదము (వైకుంఠము) ను పొందుతారు. ఎవరైతే ఈ అధ్యాయమును అనగా విష్ణుపూజచేయు విధానాన్ని చదువుతారో వారు పాపములన్నిటి నుండి విడువబడి విష్ణుసాన్నిధ్యమును పొందుతారు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే శ్రీధరార్చనవిధిర్నామ త్రింశోఽధ్యాయః ॥30॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు శ్రీధరుని అర్చించే విధానం అనే పేరుగల ముప్పైయవ అధ్యాయం సమాప్తం.

ఏకత్రింశోఽధ్యాయః – ముప్పైఒకటవ అధ్యాయం

విష్ణుపూజావిధిః – విష్ణుపూజావిధి

రుద్ర ఉవాచ – రుద్రుడు పలికాడు.

భూయ ఏవ జగన్నాథ పూజాం కథయ మే ప్రభో ।
యథా తరేయం సంసారసాగరం హ్యతిదుష్కరమ్ ॥1॥

ఓ లోకనాథా! ఓ ప్రభూ! దాటుటకు శక్యంకాని సంసారసాగరమును దాటడానికి చేయవలసిన పూజను గూర్చి నాకు మరల తెలియజేయి.

హరిరువాచ – హరి పలికాడు.

అర్చనం విష్ణుదేవస్య వక్ష్యామి వృషభధ్వజ ।
తచ్ఛృణుష్వ మహాభాగ భుక్తిముక్తిప్రదం శుభమ్ ॥2॥

ఓ వృషభధ్వజా! శివా! నేను విష్ణువును పూజించే విధానం విశదీకరిస్తాను. ఓ అదృష్టవంతుడా! సుఖసంతోషములను, మోక్షమును ఇచ్చే ఈ పూజావిధానం విను. ఇది చాలా శుభప్రదమైనది.

కృత్వా స్నానం తతః సన్ధ్యాం తతో యాగగృహం వ్రజేత్ ।
ప్రక్షాల్య పాణీ పాదౌ చ ఆచమ్య చ విశేషతః ॥3॥

భక్తుడు స్నానం చేసి సంధ్యావందనం పూర్తి చేసికొని యజ్ఞం చేసేగదిలో ప్రవేశించాలి. చేతులు, కాళ్ళు కడుగుకొని, మంత్రపూతమైన (పవిత్రమైన) నీటిని లోపలికి తీసికొంటూ ఆచమనం (కేశవాదినామములతో) చేయాలి. ఈ ప్రక్రియ చాలా శ్రేష్ఠమైనది.

మూలమన్త్రం సమస్తం తు హస్తయోర్వ్యాపకం న్యసేత్ ।
మూలమన్త్రస్య దేవస్య శృణు రుద్ర వదామి తే ॥4॥

ప్రధానమంత్రం మొత్తమును చేతియందు ఆవాహనం చేయాలి. చూపించాలి. ఓ శివా! స్వామియొక్క ప్రధానమంత్రం నీకు చెప్తా విను.

ఓం శ్రీం హ్రీం శ్రీధరాయ విష్ణవే నమః ।
అయం మన్త్రః సురేశస్య విష్ణోరీశస్య వాచకః ॥5॥

సర్వవ్యాధిహరశ్చైవ సర్వగ్రహహరస్తథా ।
సర్వపాపహరశ్చైవ భుక్తిముక్తిప్రదాయకః ॥6॥

ఓం శ్రీం హ్రీం శ్రీధరునికి (విష్ణువునకు) నమస్కారం. మహావిష్ణువుయొక్క ఈ మంత్రం దేవతలందరికి ప్రభువైనట్టియు, సమస్తపాపములను సమస్తరోగం, గ్రహపీడలను పోగొట్టునట్టియు, సుఖసంతోషములు మోక్షం ఇచ్చువాడునునగు పరమేశ్వరుడైన శ్రీమహావిష్ణువును తెలుపుతున్నది.

అఙ్గన్యాసం తతః కుర్యాదేభిర్మన్త్రైర్విచక్షణ ।

ఓం హాం హృదయాయ నమః, ఓం హీం శిరసే స్వాహా, ఓం హూం శిఖాయై వషట్, ఓం హైం కవచాయ హుం, ఓం హౌం నేత్ర త్రయాయ ఔషట్, ఓం హః అస్త్రాయ ఫట్ ॥7॥

ఓ వివేకవంతుడైన శివా! భక్తుడు ఈ క్రింద తెలియజేసిన మంత్రాలతో అంగన్యాసం చేయాలి. ఓం హాం హృదయమునకు నమస్కారం. ఓం హీం స్వాహా తలకు నమస్కారం. ఓం హూం వషట్ శిఖకు నమస్కారం. ఓం హైం హుం కవచమునకు నమస్కారం. ఓ హౌం వౌషట్ మూడు కన్నులకు నమస్కారం. ఓం హః ఫట్ ఆయుధమునకు నమస్కారం.

ఇతి మన్త్రః సమాఖ్యాతో మయా తే ప్రభవిష్ణునా ।
న్యాసం కృత్వాత్మనో ముద్రాం దర్శయేద్విజితాత్మవాన్ ॥8॥

శక్తివంతమైన నేను నీకు ఈ మన్త్రమును ఉపదేశించాను (వివరించాను). భక్తుడు న్యాసం చేసిన పిమ్మట ఆత్మనిగ్రహంతో పరమాత్మకు ముద్రను, తన ఆత్మను జయించినవాడై చూపాలి.

తతో ధ్యాయేత పరం విష్ణుం హృత్కోటరసమాశ్రితమ్ ।
శఙ్ఖచక్రసమాయుక్తం కుందేన్దుధవలం హరిమ్ ॥9॥

హృదయమనే గుహలో వున్న విష్ణువును అటు పిమ్మట భక్తుడు ధ్యానం చేయాలి. మల్లెపూవువలె చంద్రునివలె తెల్లనైనట్టియు, శంఖువు, చక్రం ధరించియున్న విష్ణువును పూజించాలి.

శ్రీవత్సకౌస్తుభయుతం వనమాలాసమన్వితమ్ ।
రత్నహారకిరీటేన సంయుక్తం పరమేశ్వరమ్ ॥
అహం విష్ణురితి ధ్యాత్వా కృత్వా వై శోధనాదికమ్ ॥10॥

పవిత్రోత్సవమును (పూజను) పూర్తిచేసిన పిమ్మట భక్తుడు శ్రీవత్సచిహ్నం, కౌస్తుభమణి, వనమాలాదులతో కూడి రత్నములు పొదిగిన దండతోను, కిరీటంతో కూడిన దేవదేవుని భావించుకొంటూ నేనే విష్ణువును అని ధ్యానించాలి. మరియు పూజించాలి.

యం క్షం రమితి బీజైశ్చ కఠినీకృత్య నామభిః ।
అణ్డముత్పాద్య చ తతః ప్రణవేనైవ భేదయేత్ ॥11॥

యం క్షం రం అను బీజాక్షరములతో మరియు కొన్ని పేర్లతో వూహాజనితమయిన ఒక అండం (గ్రుడ్డు) తయారుచేసి దానిని గట్టిచేయాలి. తరువాత ఓంకారంతో ఆ అండం (గ్రుడ్డును) పగలగొట్టాలి.

తత్ర పూర్వోక్తరూపం తు భావయిత్వా వృషధ్వజ ।
ఆత్మపూజాం తతః కుర్యాద్ గంధపుష్పాదిభిః శుభైః ॥12॥

ఓ శివా! ఎద్దు గుర్తు జండాయందు కలవాడా! అక్కడ ఇదివరిలో చెప్పిన ఆకారమును స్మరించుకొని భక్తుడు గంధం, పూలు మొదలగు శోభనద్రవ్యాలతో ఆత్మపూజను చేయాలి.

ఆవాహ్య పూజయేత్ సర్వా దేవతా ఆసనస్య యాః ।
మన్త్రైః ఏభిర్మహాదేవ తన్మన్త్రం శృణు శఙ్కర ॥13॥

ఓ శంకరా! ఈ క్రింది మంత్రములతో ఆసనమందున్న దేవతలందరిని (కూర్చొని ఉన్న) పూజించాలి. ఆ మంత్రములను విను.

విష్ణ్వాసనదేవతా ఆగచ్ఛత । ఓం సమస్తపరివారాయాచ్యుతాయ నమః । ఓం ధాత్రే నమః । ఓం విధాత్రే నమః । ఓం గఙ్గాయై నమః । ఓం యమునాయై నమః । ఓం శఙ్ఖనిధయే నమః । ఓం పద్మనిధయే నమః । ఓం చణ్డాయ నమః । ఓం ప్రచణ్డాయ నమః । ఓం ద్వారశ్రియై నమః । ఓం ఆధారశక్త్యై నమః । ఓం కూర్మాయ నమః। ఓం అనన్తాయ నమః । ఓం శ్రియై నమః । ఓం ధర్మాయ నమః । ఓం జ్ఞానాయ నమః । ఓం వైరాగ్యాయ నమః । ఓం ఐశ్వర్యాయ నమః। ఓం అధర్మాయ నమః । ఓం అజ్ఞానాయ నమః । ఓం అవైరాగ్యాయ నమః । ఓం అనైశ్వర్యాయ నమః । ఓం సం సత్త్వాయ నమః । ఓం రం రజసే నమః । ఓం తం తమసే నమః । ఓం కం స్కందాయ నమః । ఓం నం నీలాయ నమః । ఓ లం పద్మాయ నమః । ఓం అం అర్కమణ్డలాయ నమః । ఓం సం సోమమణ్డలాయ నమః । ఓం వం వహ్నిమణ్డలాయ నమః । ఓం విమలాయై నమః । ఓం ఉత్కర్షిణ్యై నమః । ఓం జ్ఞానాయై నమః । ఓం క్రియాయై నమః । ఓం రోగాయై నమః । ఓం ప్రహ్వ్యై నమః । ఓం సత్యై నమః । ఓం ఈశానాయై నమః । ఓం అనుగ్రహాయై నమః ॥14॥

విష్ణువుయొక్క ఆసన దేవతలారా! రండి! ఆసీనులు కండి! ఓం సమస్త పరివారముతో సేవకులకు, అచ్యుతునికి నమస్కారం. ఓం ధాతకు నమస్కారం. ఓం విధాతకు నమస్కారం. ఓం గంగాదేవికి నమస్కారం. ఓం యమునాదేవికి నమస్కారం. ఓం 'శంఖ' అను నిధికి నమస్కారం. ఓం పద్మనిధికి నమస్కారం. ఓం చండునికి నమస్కారం. ఓం ప్రచండునికి నమస్కారం. ఓం ద్వార సంపదకు నమస్కారం. ఓం ఆధారశక్తికి నమస్కారం. ఓం కూర్మావతారమునకు నమస్కారం. ఓం అనంతునికి నమస్కారం. ఓం లక్ష్మీదేవికి నమస్కారం. ఓం ధర్మమునకు నమస్కారం. ఓం జ్ఞానమునకు నమస్కారం. ఓం వైరాగ్యమునకు నమస్కారం. ఓం సంపదలకు నమస్కారం. ఓం అధర్మమునకు నమస్కారం. ఓం అపేక్ష కలిగియుండుటకు నమస్కారం. ఓం ఐశ్వర్యము లేకుండుటకు నమస్కారం. ఓం సం సత్త్వగుణమునకు నమస్కారం. ఓం రం రజోగుణమునకు నమస్కారం. ఓం తం తమోగుణమునకు నమస్కారం. ఓం కం స్కందునికి నమస్కారం. ఓం నం నీలునికి నమస్కారం. ఓం లం పద్మమునకు నమస్కారం. ఓం అం సూర్యమండలమునకు నమస్కారం. ఓం సం చంద్రమండలమునకు నమస్కారం. ఓం వం అగ్నిమండలమునకు నమస్కారం. ఓం విమలునకు నమస్కారం. ఓం ఉత్కర్షిణికి నమస్కారం. ఓం జ్ఞానశక్తికి నమస్కారం. ఓం క్రియాశక్తికి నమస్కారం. ఓం రోగదేవతకు నమస్కారం. ఓం (ప్రహ్వా) విధేయతకు నమస్కారం. ఓం సత్యమునకు నమస్కారం. ఓం ఈశానదేవికి నమస్కారం. ఓం అనుగ్రహదేవికి నమస్కారం.

గంధపుష్పాదిభిస్త్వైతైర్మన్త్రైరేతాస్తు పూజయేత్ ।
పూజయిత్వా తతో విష్ణుం సృష్టిసంహారకారిణమ్ ॥15॥

ఆవాహ్య మణ్డలే రుద్ర పూజయేత్ పరమేశ్వరమ్ ।
అనేన విధినా రుద్ర సర్వపాపహరం హరిమ్ ॥16॥

భక్తుడు గంధం పూలతో ఈ మంత్రములతో ఈ దేవతలను పూజించాలి. తరువాత సృష్టించుటకు, నశింపచేయుటకు కారకుడైన విష్ణువును. మంత్రపీఠమునకు ఆహ్వానించి ఓ శివా! ఈ విధివిధానం ప్రకారం సమస్తపాపములను పోగొట్టునట్టియు, పరమేశ్వరుడైనట్టియు 'శ్రీమహావిష్ణువును' పూజించాలి.

యథాత్మని తథా దేవే న్యాసం కుర్వీత చాదితః ।
ముద్రాం ప్రదర్శయేత్ పశ్చాదర్ఘ్యాది దర్శయేత్తతః ॥17॥

భక్తుడు మొదటగా మన్త్రములన్నింటిని మనసులో భావించుకొని ఆ విధంగానే స్వామిని భావించి, అంగన్యాస కరన్యాసములతో ముద్రను చూపాలి. తరువాత తీర్థజలమును, అర్ఘ్యపాద్యములను సమర్పించాలి.

స్నానం కుర్యాత్తతో వస్త్రం దద్యాదాచమనం తతః ।
గంధపుష్పం తథా ధూపం దీపం దద్యాచ్చరుం తతః ॥18॥

తరువాత క్రమంగా స్నానం చేయించుట, బట్టలనిచ్చుట, ఆచమనం, తదుపరి గంధం, పువ్వులు మరియు ధూపం, దీపం ప్రసాదమునకు అన్నం మొదలైనవి సమర్పించాలి.

ప్రదక్షిణం తతో జప్యం తతః తస్మిన్ సమర్పయేత్ ।
అఙ్గాదీనాం స్వమన్త్రైశ్చ పూజాం కుర్వీత సాధకః ॥19॥

అనంతరం ప్రదక్షిణ చేసి స్మరించాలి. నామమును (పేరును) స్మరించి సమర్పించాలి. పూజచేయు భక్తుడు భక్తితో లింగపూజ చేయాలి.

దేవస్య మూలమంత్రేణ హీతి విద్ధి వృషధ్వజ ।
మన్త్రాన్ శృణు త్రినేత్ర త్వం కథ్యమానాన్ మయాఽధునా ॥20॥

ఇది విష్ణువు (దేవుని) యొక్క ప్రధానమంత్రంగా ఎరుగుము. ఓం శంకరా! ఓ మూడుకన్నులు కలవాడా! నేను ఇపుడు తెలియజేసే ఇతర మన్త్రములను విను.

ఓం హాం హృదయాయ నమః । ఓం హీం శిరసే నమః । ఓం హూం శిఖాయై నమః । ఓం హైం కవచాయ నమః । ఓం హౌం నేత్రత్రయాయ నమః । ఓం హః అస్త్రాయ నమః । ఓం శ్రియై నమః । ఓం శఙ్ఖాయ నమః । ఓం పద్మాయ నమః । ఓం చక్రాయ నమః । ఓం గదాయై నమః । ఓం శ్రీవత్సాయ నమః । ఓం కౌస్తుభాయ నమః । ఓం వనమాలాయై నమః । ఓం పీతామ్బరాయ నమః । ఓం ఖడ్గాయ నమః । ఓం ముసలాయ నమః । ఓం పాశాయ నమః । ఓం అంకుశాయ నమః । ఓం శార్ఙ్గాయ నమః । ఓం శరాయ నమః । ఓం బ్రహ్మణే నమః

। ఓం నారదాయ నమః । ఓం సర్వసిద్ధేభ్యో నమః । ఓం భాగవతేభ్యో నమః । ఓం గురుభ్యో నమః । ఓం పరమగురుభ్యో నమః । ఓం ఇంద్రాయ సురాధిపతయే సవాహనపరివారాయ నమః । ఓం అగ్నయే తేజోఽధిపతయే సవాహనపరివారాయ నమః । ఓం యమాయ ప్రేతాధిపతయే సవాహనపరివారాయ నమః । ఓం నిర్ఋతయే రక్షోఽధిపతయే సవాహనపరివారాయ నమః । ఓం వరుణాయ జలాధిపతయే సవాహనపరివారాయ నమః । ఓం వాయవే ప్రాణాధిపతయే సవాహనపరివారాయ నమః । ఓం సోమాయ నక్షత్రాధిపతయే సవాహనపరివారాయ నమః । ఓం ఈశానాయ విద్యాధిపతయే సవాహన పరివారాయ నమః । ఓం అనన్తాయ నాగాధిపతయే సవాహనపరివారాయ నమః । ఓం బ్రహ్మణే లోకాధిపతయే సవాహనపరివారాయ నమః । ఓం వజ్రాయ హుం ఫట్ నమః । ఓం శక్త్యై హుం ఫట్ నమః । ఓం దండాయ హుం ఫట్ నమః । ఓం ఖడ్గాయ హుం ఫట్ నమః । ఓం పాశాయ హుం ఫట్ నమః । ఓం ధ్వజాయ హుం ఫట్ నమః । ఓం గదాయై హుం ఫట్ నమః । ఓం త్రిశూలాయ హుం ఫట్ నమః । ఓం చక్రాయ హుం ఫట్ నమః । ఓం పద్మాయ హుం ఫట్ నమః । ఓం వౌం విష్వక్సేనాయ నమః ॥21॥

ఓం హాం హృదయమునకు నమస్కారం. ఓం హీం తలకు నమస్కారం. ఓం హూం శిఖకు నమస్కారం. ఓం హైం కవచమునకు నమస్కారం. ఓం హౌం మూడు కన్నులకు నమస్కారం. ఓం హః ఆయుధమునకు నమస్కారం. ఓం శ్రీమాతకు నమస్కారం. ఓం శంఖమునకు నమస్కారం. ఓం పద్మమునకు నమస్కారం. ఓం చక్రమునకు నమస్కారం. ఓం గదకు నమస్కారం. ఓం శ్రీవత్సమను గుర్తునకు నమస్కారం. ఓం కౌస్తుభమణికి నమస్కారం. ఓం వనమాలకు నమస్కారం. ఓం పీతాంబరునకు నమస్కారం. ఓం ఖడ్గమునకు నమస్కారం. ఓం రోకలికి (ముసలం) నమస్కారం. ఓం పాశమునకు నమస్కారం. ఓం వాడియైన ఆయుధమునకు (అంకుశం) నమస్కారం. ఓం బాణమునకు నమస్కారం. ఓం ధనస్సుకు (విల్లునకు) నమస్కారం. ఓం బ్రహ్మమునకు నమస్కారం. ఓం నారదునికి నమస్కారం. ఓం అన్ని సిద్ధులకు నమస్కారం. ఓం భగవంతుని ధ్యానించువారికి నమస్కారం. ఓం గురువులకు నమస్కారం. ఓం పరమగురువులకు నమస్కారం. ఓం ప్రయాణసాధనము బంధుమిత్రసేవకులతో కూడిన దేవతల అధిపతి ఇంద్రునికి నమస్కారం. ఓం ప్రయాణ సాధనము బంధుమిత్రసేవకులతో కూడిన కాంతికి ప్రభువయిన అగ్నికి నమస్కారం. ఓం ప్రయాణసాధనము బంధుమిత్ర సేవకులతో కూడిన ప్రేతలకు (చనిపోయిన వారికి) అధిపతి అయిన యమునికి నమస్కారం. ఓం ప్రయాణసాధనము బంధుమిత్రసేవకులతో కూడిన రాక్షసులకు ప్రభువైన నిర్‌ృతికి నమస్కారం. ఓం ప్రయాణసాధనము బంధుమిత్రసేవకులతో కూడిన నీటికి ప్రభువైన వరుణునికి నమస్కారం. ఓం ప్రయాణసాధనము బంధుమిత్రసేవకులతో కూడిన ప్రాణమునకు ప్రభువైన వాయువునకు నమస్కారం. (వాయువు) ఓం ప్రయాణసాధనం బంధుమిత్రసేవకుతలో కూడిన నక్షత్రములకు ప్రభువైన చంద్రునికి నమస్కారం. ఓం ప్రయాణసాధనం బంధుమిత్రసేవకులతో కూడిన (విద్య) చదువునకు అధిపతియైన ఈశానునికి నమస్కారం. ఓం ప్రయాణసాధనము బంధుమిత్ర సేవకులతో కూడిన పాములకు ప్రభువైన అనంతునికి నమస్కారం. ఓం ప్రయాణసాధనం, బంధుమిత్రసేవకులతో కూడిన సమస్త లోకములకు ప్రభువైన బ్రహ్మమునకు నమస్కారం. ఓం హుం ఫట్ వజ్రమునకు (వజ్రాయుధం) నమస్కారం. ఓం హుం ఫట్ శక్తికి నమస్కారం. ఓం హుం ఫట్ దండమునకు నమస్కారం. ఓం హుం ఫట్ ఖడ్గమునకు

నమస్కారం. ఓం హుం ఫట్ పాశమునకు నమస్కారం. ఓం హుం ఫట్ ధ్వజమునకు (జండా) నమస్కారం. ఓం హుం ఫట్ గదకు నమస్కారం. ఓం హుం ఫట్ త్రిశూలమునకు నమస్కారం. ఓం హుం ఫట్ చక్రమునకు నమస్కారం. ఓం హుం ఫట్ పద్మమునకు నమస్కారం. ఓం వౌం విష్వక్సేనునకు నమస్కారం.

ఏభిర్మన్త్రైర్మహాదేవ పూజ్యా అఙ్గాదయో నరైః ।
పూజయిత్వా మహాత్మానం విష్ణుం బ్రహ్మస్వరూపిణమ్ ॥
స్తువీత చానయా స్తుత్యా పరమాత్మానమవ్యయమ్ ॥22॥

ఓం మహాదేవా! (శివా!) ఈ మంత్రములతో మానవులు మహాత్ముడు, బ్రహ్మ స్వరూపుడునైన విష్ణువుని అంగాదులకు పూజించిన పిమ్మట అవ్యయుడు, పరమాత్మయునైన శ్రీ మహావిష్ణువును ఈ స్తోత్రంలో ఇలా స్తుతించాలి.

విష్ణవే దేవదేవాయ నమో వై ప్రభవిష్ణవే ।
విష్ణవే వాసుదేవాయ నమః స్థితికరాయ చ ॥23॥

దేవదేవుడైన వాసుదేవునకు నమస్కారం. చాలా శక్తివంతుడయిన విష్ణువునకు నమస్కారం. రక్షకుడు పోషణభారం (సమస్త జీవుల) వహించువాడునగు వాసుదేవునకు నమస్కారం.

గ్రసిష్ణవే నమశ్చైవ నమః ప్రలయశాయినే ।
దేవానాం ప్రభవే చైవ యజ్ఞానాం ప్రభవే నమః ॥24॥

లోకములనన్నిటిని మ్రింగువాడు (గ్రసిష్ణుడు) అనగా తనయందు లయమొనర్చుకొనువానికి నమస్కారం. ఓ ప్రళయకాలమున సముద్రమున నీటి యందు పరుండువాడా! నీకు నమస్కారం. (ప్రలయశాయి) దేవతలకు ప్రభువు అయిన నీకు నమస్కారం. యజ్ఞములకు ప్రభువైన నీకు నమస్కారం.

మునీనాం ప్రభవే నిత్యం యక్షాణాం ప్రభవిష్ణవే ।
జిష్ణవే సర్వదేవానాం సర్వగాయ మహాత్మనే ॥25॥

ఋషులకు ప్రభువైన నీకు నమస్కారం. నిత్యమూ యక్షులకు ప్రకాశమును కలిగించు నీకు నమస్కారం. సమస్త ప్రాణులందునుండు మహాత్ముడైన విష్ణువునకు నమస్కారం. దేవతలందరిని జయించినవానికి నమస్కారం.

బ్రహ్మేన్ద్రరుద్రవంద్యాయ సర్వేశాయ నమో నమః ।
సర్వలోకహితార్థాయ లోకాధ్యక్షాయ వై నమః ॥26॥

బ్రహ్మ, ఇంద్ర, రుద్రులచే పూజింపబడినవాడును సర్వేశ్వరుడును అయిన విష్ణువునకు నమస్కారం. అన్నిలోకముల యోగక్షేమాలను కోరువాడును, సమస్త లోకాలకు అధ్యక్షుడైనవాడునగు విష్ణువునకు నమస్కారం.

సర్వగోప్త్రే సర్వకర్త్రే సర్వదుష్టవినాశినే ।
వరప్రదాయ శాన్తాయ వరేణ్యాయ నమో నమః ॥
శరణ్యాయ స్వరూపాయ ధర్మకామార్థదాయినే ॥27॥

అన్ని లోకములను కాపాడువాడును, అన్నిటికి, కర్తయైనవాడును, చెడ్డవాటినన్నింటిని నాశనం చేయువాడును, వరములను యిచ్చునటువంటివాడును, శాంతమూర్తియు, అందరిలో శ్రేష్ఠుడు, శరణు జొచ్చిన వారియందు దయచూపువాడును, సొంతమైన ఆకారము కలవాడును, ధర్మ, కామార్థములనిచ్చువాడునగు విష్ణువునకు నమస్కారం.

స్తుత్వా ధ్యాయేత్ స్వహృదయే బ్రహ్మరూపిణమవ్యయమ్ ।
ఏవం తు పూజయేద్విష్ణుం మూలమన్త్రేణ శఙ్కర ॥28॥

ఓ శంకరా! ఈ మంత్రమును జపించి భక్తుడు బ్రహ్మస్వరూపుని తన మనస్సునందు నాశంలేనివానిగా ధ్యానించాలి. మూలమంత్రంతో విష్ణువును పూజించాలి.

మూలమన్త్రం జపేద్వాపి యః స యాతి నరో హరిమ్ ।
ఏతత్తే కథితం రుద్రం విష్ణోరర్చనముత్తమమ్ ॥29॥

మూలమన్త్రమును జపించిన భక్తుడు కూడ విష్ణువును పొందుతాడు. అనగా విష్ణుసాయుజ్యం పొందుతాడు. ఓ రుద్రుడా! ఇప్పటివరకు నేను నీకు విశిష్టమైన విష్ణుపూజావిధానం తెలిపాను.

రహస్యం పరమం గుహ్యం భుక్తిముక్తిప్రదం పరమ్ ।
ఏతద్యశ్చ పఠే ద్విద్వాన్విష్ణుభక్తః పుమాన్హర ॥
శృణుయాచ్ఛ్రావయేద్వాపి విష్ణులోకం స గచ్ఛతి ॥30॥

ఓ హరా! ఇది చాలా రహస్యంగా వుంచాలి. ఇది సుఖసంతోషములు మోక్షమును ఇచ్చునది. ఈ స్తోత్రం చదివిన పండితుడు విష్ణుభక్తుడవుతాడు. ఈ స్తోత్రమును వినువాడును ఇతరులకు వినిపించువాడును విష్ణులోకాన్ని పొందుతాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే విష్ణుపూజావిధిర్నామ నామ ఏకత్రింశోఽధ్యాయః ॥31॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు విష్ణుపూజావిధి అనే పేరుగల ముప్పైఒకటవ అధ్యాయం సమాప్తం.

ద్వాత్రింశోఽధ్యాయః - ముప్పైరెండవ అధ్యాయం

పంచతత్త్వార్చనవిధిః - పంచతత్త్వార్చనవిధి

మహేశ్వర ఉవాచ - శివుడు పలికాడు.

పఞ్చతత్త్వార్చనం బ్రూహి శఙ్ఖచక్రగదాధర ।
యేన విజ్ఞానమాత్రేణ నరో యాతి పరం పదమ్ ॥1॥

ఓ ప్రభూ ! శంఖ, చక్ర, గదలను ధరించినవాడా ! ఇపుడు నాకు పంచతత్త్వ అర్చనను గురించి విశదీకరించు. దీనిని తెలుసుకున్నంత మాత్రంచేతనే మానవుడు పరమపదాన్ని పొందుతాడు.

హరిరువాచ - హరి పలికాడు.

పఞ్చతత్త్వార్చనం వక్ష్యే తవ శఙ్కర సువ్రత ।
మఙ్గల్యం మఙ్గలం దివ్యం రహస్యం కామదం పరమ్ ॥
తచ్ఛృణుష్వ మహాదేవ పవిత్రం కలినాశనమ్ ॥2॥

మంచి ప్రతిజ్ఞలతో కూడినవాడా ! ఓ శంకరా ! పంచతత్త్వములను పూజించువిధానం నేను నీకిపుడు వివరిస్తా. ఈ పూజ చాలా మంగళకరమై, దివ్యశక్తి కలిగి, శుభములనొసగునది. రహస్యమైనది. అన్నికోరికలను తీర్చునది. ఇది చాలా పవిత్రమైనది. కలియుగమందలి అశుభములను తొలగించునది. ఈ పూజావిధానం విను.

ఏక ఏవావ్యయః శాన్తః పరమాత్మా సనాతనః ।
వాసుదేవో ధ్రువః శుద్ధః సర్వవ్యాపీ నిరఞ్జనః ॥3॥

స ఏవ మాయయా దేవ పఞ్చధా సంస్థితో హరిః ।
లోకానుగ్రహకృద్విష్ణుః సర్వదుష్టవినాశనః ॥4॥

వాసుదేవుడే పరమాత్మ. నాశనం లేనివాడు. శాంతుడు, సనాతనుడు, స్థిరంగా నుండువాడు. పవిత్రుడు. అంతట వ్యాపించినవాడు. మచ్చలేనివాడు, లోకానుగ్రహకారుడు, సర్వ దుష్ట వినాశనంచేసేవాడు, పరమాత్మయునైన శ్రీమహావిష్ణువు మాయచే అయిదు విధాలుగానున్నాడు..

వాసుదేవస్వరూపేణ తథా సఙ్కర్షణేన చ ।
తథా ప్రద్యుమ్నరూపేణానిరుద్ధాఖ్యేన చ స్థితః ॥
నారాయణఖ్య రూపేణ పఞ్చధా చ హ్యద్వయః స్థితః ॥5॥

అద్వయుడైన విష్ణువు వాసుదేవుడుగను, సంకర్షణ, ప్రద్యుమ్న, అనిరుద్ధ, నారాయణుని గాను, అయిదురూపాలలో ఉన్నాడు.

ఏతేషాం వాచకా మన్త్రా ఏతాన్ శృణు వృషధ్వజ । ఓం అం వాసుదేవాయ నమః । ఓం ఆం సఙ్కర్షణాయ నమః । ఓం అం ప్రద్యుమ్నాయ నమః । ఓం అనిరుద్ధాయ నమః । ఓం నారాయణాయ నమః ॥6॥

ఓ వృషధ్వజా! ఆ మంత్రాలను చెబుతాను. ఈ మంత్రవాచకములను వినుము. ఓం అం వాసుదేవునికి నమస్కారం. ఓం ఆం సంకర్షణునికి నమస్కారం. ఓం అం ప్రద్యుమ్నునికి నమస్కారం. ఓం అనిరుద్ధునికి నమస్కారం. ఓం నారాయణునికి నమస్కారం.

పఞ్చమన్త్రాః సమాఖ్యాతా దేవానాం వాచకాస్తవ ।
సర్వపాపహరాః పుణ్యాః సర్వరోగవినాశనాః ॥7॥

అయిదుగురు దేవుళ్ళకు సంబంధించిన అయిదు మంత్రములను నేను ఇపుడు నీకు తెలిపాను. అవిఅన్నీ పాపములన్నింటినీ పోగొట్టేవి. పవిత్రమైనవి. అన్ని రోగాలను పోగొట్టేవి.

అధునా సంప్రవక్ష్యామి పఞ్చతత్త్వార్చనం శుభమ్ ।
విధినా యేన కర్తవ్యం యైర్వా మన్త్రైశ్చ శంకర ॥8॥

ఓ శంకరా ! నేను నీకు ఇపుడు పఞ్చతత్త్వముల పూజావిధానం, తప్పక చేయవలసిన పనులను, అందులో ఉద్ధరించవలసిన మన్త్రములను బాగుగా తెలుపుతా.

ఆదౌ స్నానం ప్రకుర్వీత స్నాత్వా సంధ్యాం సమాచరేత్ ।
అర్చనాగారమాసాద్య ప్రక్షాల్యాంఘ్ర్యాదికం తథా ॥9॥

భక్తుడు మొదట స్నానం చేసి తరువాత సంధ్యావందనం చేయాలి. తరువాత పూజగదిలోనికి వెళ్ళి, కాళ్ళుచేతులు కడుగుకోవాలి.

ఆచమ్యోపవిశేత్ప్రాజ్ఞో బద్ధాసనమభీప్సితమ్ ।
శోషణాది తతః కుర్యాదం క్షాం రమితి మన్త్రకైః ॥10॥

ఆచమనం చేసి, కూర్చొని, తనకు స్వేచ్ఛగా యిష్టమయిన వసతిగా వున్న ఆసనమునందు కూర్చొని, 'శోషణ' అను హోమమును (వస్తువులను పరిశుభ్రము చేయుట అను క్రియను) అం క్షాం రం అను మంత్రంతో చేయాలి.

సామాన్యం కఠినీ కృత్య చాణ్డముత్పాదయేత్తతః ।
విభిదాణ్డం తతో హ్యణ్డే భావయేత్పరమేశ్వరమ్ ॥11॥

మామూలు వస్తువును గట్టిగా చేసి ఒక అండం తయారుచేయాలి. ఆ అండమును పగలకొట్టి అందులో వున్న విశిష్టదైవాన్ని ధ్యానించాలి.

వాసుదేవం జగన్నాథం పీతకౌశేయవాససమ్ ।
సహస్రాదిత్యసంకాశం స్ఫురన్మకరకుణ్డలమ్ ॥12॥

తన హృదయపద్మమున భక్తుడు మొదటగా వాసుదేవుని లోకాధిపతిగా పీతాంబరం ధరించినవానిగా, వేయిసూర్యుల కాంతికలిగినవానిగా, మెరియుచున్నటువంటి చెవి ఆభరణములు మొసలి ఆకారంలో వున్నవి ధరించినవానిగా భావించుకొని ధ్యానించాలి. ఆ విధంగా దేవదేవుని ధ్యానించాలి.

ఆత్మనో హృది పద్మే తు ధ్యాయేత్తు పరమేశ్వరమ్ ।
తతః సఙ్కర్షణం దేవమాత్మానం చిన్తయేత్ప్రభుమ్ ॥
ప్రద్యుమ్నమనిరుద్ధఞ్చ శ్రీమన్నారాయణం తతః ॥13॥

పరబ్రహ్మస్వరూపమును వాసుదేవునిగా ముందుగా మనసులో ధ్యానించుకొనిన తరువాత సంకర్షణున్ని స్మరించాలి. అదేవిధంగా ప్రద్యుమ్నుని, అనిరుద్ధుని, శ్రీమన్నారాయణుని భావించాలి.

ఇంద్రాదీంశ్చ సురాస్తస్మాద్దేవదేవాత్సముత్థితాన్ ।
చిన్తయేచ్చ తతో న్యాసం కుర్యాద్వై కరయోర్ద్వయోః ॥14॥

తదుపరి ఇంద్రుడు మొదలగువారిని, దేవాదిదేవుని నుండి జనించినవారలను ధ్యానించాలి. తరువాత రెండు చేతులతో అంగన్యాస కరన్యాసములు చేయాలి.

వ్యాపకం మూలమన్త్రేణ చాఙ్గన్యాసం తతః పరమ్ ।
అఙ్గమన్త్రైర్మహాదేవ తన్మన్త్రాన్ శృణు సువ్రత ॥15॥

ఓ శివా ! ఓ వ్రతనిష్ఠకలవాడా ! అంగన్యాసం ప్రధాన మంత్రములతో చేయాలి. మరియు ఆధారమన్త్రములతో ధ్యానించాలి.

ఓం ఆం హృదయాయ నమః । ఓం ఈం శిరసే నమః । ఓం ఊం శిఖాయై నమః । ఓం ఐం కవచాయ నమః । ఓం ఔం నేత్రత్రయాయ నమః । ఓం అః అస్త్రాయ ఫట్ ॥16॥

ఓం ఆం మనస్సునకు నమస్కారం. ఓం ఈం శిరస్సునకు నమస్కారం. ఓం ఊం శిఖకు నమస్కారం. ఓం ఐం కవచమునకు నమస్కారం. ఔం ఔం మూడు కన్నులకు నమస్కారం. ఓం అః ఫట్ అస్త్రమునకు నమస్కారం.

ఓం సమస్తపరివారాయాచ్యుతాయ నమః । ఓం ధాత్రే నమః । ఓం విధాత్రే నమః । ఓం ఆధారశక్త్యై నమః । ఓం కూర్మాయ నమః । ఓం అనన్తాయ నమః । ఓం పృథివ్యై నమః । ఓం ధర్మాయ నమః । ఓం జ్ఞానాయ నమః । ఓం వైరాగ్యాయ నమః । ఓం ఐశ్వర్యాయ నమః । ఓం అధర్మాయ నమః । ఓం అజ్ఞానాయ నమః । ఓం అనైశ్వర్యాయ నమః । ఓం అర్కమణ్డలాయ నమః । ఓం సోమమణ్డలాయ నమః । ఓం మం వహ్నిమణ్డలాయ నమః। ఓం వం వాసుదేవాయ పరబ్రహ్మణే శివాయ తేజోరూపాయ వ్యాపినే సర్వదేవాధిదేవాయ నమః । ఓం పాఞ్చజన్యాయ నమః । ఓం సుదర్శనాయ నమః । ఓం గదాయై నమః । ఓం పద్మాయ నమః । ఓం శ్రియై నమః । ఓం క్రియాయై నమః । ఓం పుష్ట్యై నమః । ఓం శక్త్యై నమః । ఓం ప్రీత్యై నమః । ఓం ఇంద్రాయ నమః । ఓం అగ్నయే నమః । ఓం యమాయ నమః । ఓం నిరృతాయ నమః । ఓం వరుణాయ నమః । ఓం వాయవే నమః । ఓం సోమాయ నమః । ఓం ఈశానాయ నమః । ఓం అనన్తాయ నమః । ఓం బ్రహ్మణే నమః । ఓం విష్వక్సేనాయ నమః । ఓం పద్మాయ నమః ॥17॥

ఓం సమస్త పరివారముతో కూడిన అచ్యుతునికి నమస్కారం. ఓం బ్రహ్మకు నమస్కారం. ఓం విధాత్రికి నమస్కారం. ఓం ఆధారశక్తికి (మూలశక్తికి) నమస్కారం. ఓం కూర్మావతారమునకు నమస్కారం. ఓం అనంతునికి నమస్కారం. ఓం భూమికి నమస్కారం. ఓం ధర్మమునకు నమస్కారం. ఓం జ్ఞానానికి నమస్కారం. ఓం వైరాగ్యమునకు

నమస్కారం. ఓం ఐశ్వర్యమునకు నమస్కారం. ఓం అధర్మాలకు నమస్కారం. ఓం అజ్ఞానానికి నమస్కారం. ఓం అనైశ్వర్యానికి నమస్కారం. ఓం సూర్యమండలమునకు నమస్కారం. ఓం సోమమండలమునకు నమస్కారం. ఓం మం అగ్నిమండలమునకు నమస్కారం. ఓం వం పరబ్రహ్మ, శుభప్రదుడు, తేజో రూపంలో అంతటా వ్యాపించినవాడు, అంతట వ్యాపించిన సమస్త దేవతలకు ప్రభువైన వాసుదేవునికి నమస్కారం. ఓం పాంచజన్యమునకు నమస్కారం. ఓం సుదర్శన చక్రమునకు నమస్కారం. ఓం గదకు నమస్కారం. ఓం పద్మమునకు నమస్కారం. ఓం లక్ష్మీదేవికి నమస్కారం. ఓం క్రియాశక్తికి నమస్కారం. ఓం పుష్టికి నమస్కారం. ఓం శక్తికి నమస్కారం. ఓం ప్రీతికి నమస్కారం. ఓం ఇంద్రునికి నమస్కారం. ఓం అగ్నికి నమస్కారం. ఓం యమునికి నమస్కారం. ఓం నిరృతికి నమస్కారం. ఓం వరుణునకు నమస్కారం. ఓం వాయువునకు నమస్కారం. ఓం సోమునకు నమస్కారం. ఓం ఈశానునికి నమస్కారం. ఓం అనంతునికి నమస్కారం. ఓం బ్రహ్మమునకు నమస్కారం. ఓం విష్వక్సేనునికి నమస్కారం. ఓం పద్మమునకు నమస్కారం.

ఏతే మన్త్రాః సమాఖ్యాతాస్తవ రుద్ర సమాసతః ।
పూజా చైవ ప్రకర్తవ్యా మణ్డలే స్వస్తికాదికే ॥18॥

ఓ శంకరా! ఈ మంత్రములన్నింటిని విస్తరంగా నీకు వివరించాను. స్వస్తిక ఆకారమునందలి పీఠమునందు ఈ భక్తుడు పూజచేయాలి.

ఓం పద్మాయ నమః ।
అఙ్గన్యాసం చ కృత్వా తు ముద్రాః సర్వాః ప్రదర్శయేత్ ॥
ఆత్మానం వాసుదేవఞ్చ ధ్యాత్వా చ పరమేశ్వరమ్ ॥19॥

ఓం పద్మమునకు నమస్కారం. భక్తుడు అంగన్యాసములు చేసి మంత్రముద్రలను చూపి (తనను) పరమేశ్వరుడై, వాసుదేవుని ధ్యానించి పూజించాలి.

ఆసనం పూజయే త్పశ్చాదావాహ్య విధివన్నరః ।
ద్వారే ధాతుర్విధాతుశ్చ పూజా కార్యా వృషధ్వజ ॥20॥

తరువాత ఆసనం (స్థానం) (పీఠమునకు) నకు పూజ చేసి శాస్త్రప్రకారం ఆవాహనమును (ఆహ్వానించుట) చేయాలి. ఓం వృషభధ్వజా ! గుమ్మం వద్ద ధాతకు, విధాతకు పూజ చేయాలి.

గరుడం పూజయేదగ్రే వాసుదేవస్య శంకర ।
శంఖాది పద్మపర్యంతం మధ్యదేశే ప్రపూజయేత్ ॥21॥

ఓ శంకరా! భక్తుడు వాసుదేవునికి ఎదురుగా గరుడుని పూజించాలి. మధ్యలో శంఖముతో ప్రారంభించి పద్మం వరకుగల మిగిలినవానినన్నింటిని పూజించాలి.

ధర్మం జ్ఞానఞ్చ వైరాగ్యమైశ్వర్యం పూర్వదేశతః ।
ఆగ్నేయాదిష్వర్చయే ద్వై అధర్మాది చతుష్టయమ్ ॥22॥

తూర్పు మొదలుకొని నాలుగు దిక్కులయందు క్రమంగా ధర్మం, జ్ఞానం, వైరాగ్యం, ఐశ్వర్యం, మూలలందు ఆగ్నేయం మొదలుకొని అధర్మం మున్నగు నాల్గింటిని పూజించాలి.

మణ్డలద్వయమధ్యే తు కీర్తితా హ్యాసనస్థితిః ।
పూర్వాది పద్మపత్రేషు పూజ్యాః సంకర్షణాదయః ॥23॥

పీఠమును (స్థానము) రెండు మండలముల మధ్య వుంచాలి. తూర్పు మొదలుగాగల నాలుగు దిక్కులలోని పద్మపత్రములందు సంకర్షణాదులను పూజించాలి.

కర్ణికాయాం వాసుదేవం పూజయేత్పరమేశ్వరమ్ ।
పాఞ్చజన్యాదయః పూజ్యాః ఐశాన్యాదిషు సంస్థితాః ॥24॥

కర్ణము నందు ప్రభువు అయిన వాసుదేవుని పూజించాలి. నిర్ధారించిన విధంగా పాంచజన్యం మొదలగు వాటిని ఈశాన్యం నుండి మిగతాదిశలలో పూజించాలి.

శక్తయశ్చైవ పూర్వాదౌ దేవదేవశ్చ శంకర ।
ఇంద్రాదయో లోకపాలాః పూజ్యాః పూర్వాదిషు స్థితాః ॥25॥

ఓ శంకరా! తూర్పుదిక్కునందు దేవదేవుని యొక్క శక్తులను (శక్తులను) పూజించాలి. ఇంద్రుడు మొదలగు దిక్కులను పాలించువారిని వారివారి స్థానములలో అనగా తూర్పు నుండి తక్కిన దిక్కులలో స్థిరపరచి (ప్రతిష్ఠించి) పూజించాలి.

అధోనాగం తదూర్ధ్వన్తు బ్రహ్మాణం పూజయేత్సుధీః ।
ఇతి స్థానక్రమో జ్ఞేయో మణ్డలే శఙ్కర త్వయా ॥26॥

పండితులు, జ్ఞానులు అయిన భక్తులు నాగదేవతను క్రింది భాగమున, పై భాగమున బ్రహ్మను పూజించాలి. ఓ శంకరా! ఈ విధంగా తలకు నిర్ధారింపబడిన స్థానక్రమాన్ని గూర్చి తెలుసుకోవాలి.

ఆవాహ్య మణ్డలే దేవం కృత్వా న్యాసం తు తస్య చ ।
ముద్రాం ప్రదర్శ్య పాద్యాదీన్దద్యాన్మూలేన శంకర ॥27॥

దేవుని మండపమునకు ఆహ్వానించి అంగన్యాసములతో పూజించి, మంత్రముద్రలను చూపి, ఓ శంకరా! పాద్యమును (కాళ్ళుకడుగుటకు పవిత్రమైననీటిని) పాదములకు.

స్నానం వస్త్రం తథాచామం నమస్కారం ప్రదక్షిణమ్ ।
కుర్యాచ్ఛఙ్కరమూలేన జపం చాపి సమర్పయేత్ ॥28॥

పాద్యం (స్నానం), బట్టలు యిచ్చుట, ఆచమనం, ప్రదక్షిణ నమస్కారం ఇవి అన్నియు పాదములకు నమస్కరించాలి. ఓ శంకరా! మూలమంత్రమును జపంచేసి దానిని కూడ సమర్పించాలి.

ఇదం స్తోత్రం జపేత్పశ్చాద్వాసుదేవమనుస్మరన్ ।
ఓం నమో వాసుదేవాయ నమః సంకర్షణాయ చ ॥29॥

తరువాత వాసుదేవుని స్మరించుకొంటూ ఈ స్తోత్రం చదవాలి. ఓం వాసుదేవునికి నమస్కారం. ఓం సంకర్షణునకు నమస్కారం.

ప్రద్యుమ్నాయాదిదేవాయానిరుద్ధాయ నమో నమః ।
నమో నారాయణాయైవ నరాణాం పతయే నమః ॥30॥

మొదటి దేవత అయిన ప్రద్యుమ్నునికి నమస్కారం. అనిరుద్ధునికి నమస్కారం. నరులకు అధిపతియైన (ప్రభువు) నారాయణునికి నమస్కారం.

నరపూజ్యాయ కీర్త్యాయ స్తుత్యాయ వరదాయ చ ।
అనాదినిధనాయైవ పురాణాయ నమో నమః ॥31॥

మానవులచే నిత్యమూ పూజింపబడే దేవదేవునికి నమస్కారం. గొప్పగుణములచే వర్ణింపబడేవానికి నమస్కారం. గొప్పగుణములను పొగడబడువానికి నమస్కారం. కోరినకోర్కెలు తీర్చుచు వరములను ఇచ్చువానికి నమస్కారం. ఆది (మొదలు) లేని వాడు, నాశనంలేనివాడునైన ప్రభువునకు నమస్కారం. చాలా ప్రాచీనమైన పురుషునికి నమస్కారం. అంతములేనివానికి నమస్కారం.

సృష్టిసంహారకర్త్రే చ బ్రహ్మణః పతయే నమః ।
నమో వై వేదవేద్యాయ శఙ్ఖచక్రధరాయ చ ॥32॥

సృష్టికర్తకు, నాశనకారునకు నమస్కారం. బ్రహ్మమునకు మూలమైన ప్రభువునకు నమస్కారం. వేదములచే తెలియదగువాడు. శంఖమును, చక్రమును ధరించినవాడునైన స్వామికి నమస్కారం.

కలికల్మషనాశాయ సురేశాయ నమో నమః ।
నమో వై వేదవేద్యాయ శఙ్ఖచక్రధరాయ చ ॥33॥

కలియుగములోని పాపములను పోగొట్టువాడు, సురేశ్వరుడునైన స్వామికి నమస్కారం. వేదవేద్యుడు, శంఖచక్రములను ధరించినవాడునైన స్వామికి నమస్కారం.

బహురూపాయ తీర్థాయ త్రిగుణాయ నమో నమః ।
బ్రహ్మవిష్ణ్వీశరూపాయ మోక్షదాయ నమో నమః ॥34॥

అనేక ఆకారములు కలిగి, పవిత్రులలో పవిత్రుడయి, సత్త్వ–రజస్తమోగుణములను కలిగిన స్వామికి నమస్కారం. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులుగా నుండు వానికి, ముక్తిని ప్రసాదించు స్వామికి నమస్కారములు.

మోక్షద్వారాయ ధర్మాయ నిర్వాణాయ నమో నమః ।
సర్వకామప్రదాయైవ పరబ్రహ్మస్వరూపిణే ॥35॥

మోక్షమునకు ద్వారమైనవాడును, ధర్మస్వరూపుడును, ఎటువంటి బంధములు లేనివాడును. అన్ని కోరికలు తీర్చువాడును, పరబ్రహ్మ (పరమాత్మ) స్వరూపం కలవాడును అయిన దేవదేవునికి నమస్కారం.

సంసారసాగరే ఘోరే నిమగ్నం మాం సముద్ధర ।
త్వదన్యో నాస్తి దేవేశ నాస్తి త్రాతా జగత్ప్రభో! ॥36॥

లోకములకు నాథుడవైన ఓ దేవదేవా! భయంకరమైన సంసారమనే సముద్రంలో మునిగిపోతున్న నన్ను కాపాడు. నీవు తప్ప నన్ను రక్షించువాడు ఎవడు లేడు.

త్వామేవ సర్వగం విష్ణుం గతోఽహం శరణం తతః ।
జ్ఞానదీపప్రదానేన తమోముక్తం ప్రకాశయ ॥37॥

ఓ దేవా! నీవే సమస్త ప్రాణులందు విష్ణుడవు. కావున, నేను నిన్నే శరణు జొచ్చితిని. జ్ఞానం అను వెలుగును (దీపం) ప్రసాదించి అజ్ఞానం అనే చీకటిని తొలిగించు.

ఏవం స్తువీత దేవేశం సర్వక్లేశవినాశనమ్ ।
అన్యైశ్చ వైదికైః స్తోత్రైః స్తుత్వా చ నీలలోహిత ॥38॥

ఓ నీలలోహితా (శివా)! కష్టములన్నియు తొలగిపోవుటకు ఈ స్తోత్రంద్వారా దేవదేవుడయిన విష్ణువును స్తుతించాలి అంతేగాక ఇంకనూ వేదములలో తెలుపబడిన ఇతర స్తోత్రములతో కూడా స్తుతించాలి.

పఞ్చతత్త్వసమాయుక్తం ధ్యాయేద్విష్ణుం నరో హృది ।
విసర్జయేత్తతో దేవమితి పూజా ప్రకీర్తితా ॥39॥

భక్తుడైన మానవుడు అయిదు తత్త్వములతో కూడిన విష్ణువును హృదయమునందు ధ్యానించుకోవాలి. తరువాత విసర్జనం చేయాలి. అనగా పూజ అయిన తరువాత విగ్రహమునకు ఉద్వాసన చేయాలి. తీసివేయాలి. ఈ విధంగా ఓ శంకరా! నీకు పూజావిధానం వివరించాను.

సర్వకామప్రదా శ్రేష్ఠా వాసుదేవస్య శఙ్కర ।
ఏతత్ పూజనమాత్రేణ కృతకృత్యో భవేన్నరః ॥40॥

ఓ శంకరా! వాసుదేవుని ఈ విధముగా పూజించినంత మాత్రము చేతనే కోరికలన్నియు నెరవేరుతాయి. సర్వకామప్రదము, శ్రేష్ఠమునైన ఈ పూజచేసిన మానవుడు తన జన్మను ధన్యం చేసుకుంటాడు.

ఇదఞ్చ యః పఠేద్రుద్ర పఞ్చతత్త్వార్చనం నరః ।
శ్రుణుయాచ్ఛ్రావయేద్వాపి విష్ణులోకం స గచ్ఛతి ॥41॥

ఓ రుద్రా! (ఈ సూక్తమును చదివినవారు) పంచతత్త్వ అర్చనమును చదివినవారు, విన్నవారు వినిపించినవారు కూడా విష్ణులోకమునకు వెళతారు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే పంచతత్త్వార్చనవిధిర్నామ ద్వాత్రింశోఽధ్యాయః ॥32॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు పంచతత్త్వార్చన విధి అనే పేరుగల ముప్పై రెండవ అధ్యాయం సమాప్తం.



త్రయస్త్రింశోఽధ్యాయః - ముప్పైమూడవ అధ్యాయం

సుదర్శనపూజావిధిః - సుదర్శనపూజావిధానం

రుద్ర ఉవాచ - రుద్రుడు పలికాడు.

సుదర్శనస్య పూజాం మే వద శఙ్ఖగదాధర ।
గ్రహరోగాదికం సర్వం యత్కృత్వా నాశమేతి వై ॥1॥

శంఖమును గదను ధరించిన ఓ ప్రభూ! ఏ పూజను చేయడంవల్ల, గ్రహాల యొక్క పీడ, రోగాలు తొలగిపోతాయో అట్టి సుదర్శనుని పూజావిధానం ఇప్పుడే నాకు వివరించు.

హరిరువాచ - హరి పలికాడు.

సుదర్శనస్య చక్రస్య శృణు పూజాం వృషధ్వజ ।
స్నానమాదౌ ప్రకుర్వీత పూజయేచ్చ హరిం తతః ॥2॥

ఓ ఎద్దు గుర్తుగల జండా కలవాడా! సుదర్శనచక్రం యొక్క పూజావిధానాన్ని విను. భక్తుడు మొదటగా స్నానం చేసి తదనంతరం విష్ణువును పూజించాలి.

మూలమన్త్రేణ వై న్యాసం మూలమన్త్రం శృణుష్వ చ ।
సహస్రారం హుం ఫట్ నమో మన్త్రః ప్రణవపూర్వకః ॥
కథితః సర్వదుష్టానాం నాశకో మన్త్రభేదకః ॥3॥

మూలమంత్రంతో న్యాసం చేయాలి. అంగన్యాసకరన్యాసములతో ముద్రలను (గుర్తులను) చూపాలి. ఈ మంత్రమును గురించి విను. అది యేమనగా ఓం సహస్రారం హుం ఫట్ నమః. (వెయ్యి ఇరుసులు గల చక్రమునకు హుం ఫట్) ఓంకారం ముందుగా వచ్చునట్లు జపించాలి. దుష్టులందరిని ఈ మంత్రము నాశనం చేస్తుందని చెప్పబడుతున్నది.

ధ్యాయేత్ సుదర్శనం దేవం హృది పద్మేఽమలే శుభే ।
శఙ్ఖచక్రగదాపద్మధరం సౌమ్యం కిరీటినమ్ ॥4॥

భక్తుడు నిర్మలమై మంగళప్రదమైన తన హృదయపద్మమునందు సుదర్శనదేవుని ధ్యానించాలి. మృదుస్వరూపి అయి శంఖం, చక్రం, గద, పద్మం, కిరీటం ధరించిన విష్ణువును ధ్యానించాలి.

ఆవాహ్య మణ్డలే దేవం పూర్వోక్తవిధినా హర ।
పూజయేత్ గంధపుష్పాద్యైరుపచారైర్మహేశ్వర ॥5॥

ఓ మహేశ్వరా! ఓ శివా! ఇదివరలో చెప్పిన విధంగా దేవుని మండపమునందు శాస్త్రోక్తంగా ఆహ్వానించి, గంధం, పూలు అర్పించటం మొదలగు సేవలు చేస్తూ, సుదర్శనమును పూజించాలి.

పూజయిత్వా జపేన్మంత్రం శతమష్టోత్తరం నరః ।
ఏవం యః కురుతే రుద్ర చక్రస్యార్చనముత్తమమ్ ॥6॥

సర్వరోగవినిర్ముక్తో విష్ణులోకం సమాప్నుయాత్ ।
ఏతత్ స్తోత్రం జపేత్పశ్చాత్ సర్వవ్యాధివినాశనమ్ ॥7॥

ఈ విధముగా పూజచేసి మంత్రమును నూట ఎనిమిది సార్లు జపించాలి. ఈ విధంగా సుదర్శన చక్రపూజ చేసినవాళ్ళు అన్ని రోగాల నుండి విముక్తులై, విష్ణులోకమును పొందుతారు. పూజానంతరం సమస్తరోగములను పోగొట్టే ఈ క్రింది మంత్రాన్ని జపించాలి.

నమః సుదర్శనాయైవ సహస్రాదిత్యవర్చసే ।
జ్వాలామాలాప్రదీప్తాయ సహస్రారాయ చక్షుషే ॥8॥

సర్వదుష్టవినాశాయ సర్వపాతకమర్దినే ।
సుచక్రాయ విచక్రాయ సర్వమన్త్రవిభేదినే ॥9॥

సుదర్శనచక్రమునకు నమస్కారం. వేయిసూర్యుల కాంతి కలిగిన వానికి, జ్వాలల యొక్క (మంటలు) వరుస గలిగిన (దండ), వాడియైన వెయ్యి కళ్ళు కలిగి మరియు దుష్టులనందరిని నాశనం చేయునది సుచక్రం, విచక్రం అన్ని మంత్రములను విశ్లేషించువానికి నమస్కారం. (లోకములకు మూలపురుషుడు, కారకుడయిన వానికి నమస్కారం).

ప్రసవిత్రే జగద్ధాత్రే జగద్విధ్వంసినే నమః ।
పాలనార్థాయ లోకానాం దుష్టాసురవినాశినే ॥10॥

లోకములను ప్రసవించువాడు (అనగా సృష్టికర్త), లోకములను రక్షించువాడు మరియు నాశనం లేనివానికి నమస్కారం. లోకములను రక్షించుటకు దుష్టరాక్షసులను చంపినవానికి నమస్కారం.

ఉగ్రాయ చైవ సౌమ్యాయ చణ్డాయ చ నమో నమః ।
నమశ్చక్షుః స్వరూపాయ సంసారభయభేదినే ॥11॥

ఉగ్ర, సౌమ్య, భీకరరూపాలు గలవానికి నమస్కారం. చక్షుస్స్వరూపునకు నమస్కారం. సంసారభయాన్ని బ్రద్దలు చేసేవానికి నమస్కారం.

మాయాపఞ్జరభేత్రే చ శివాయ చ నమో నమః ।
గ్రహాతిగ్రహరూపాయ గ్రహాణాం పతయే నమః ॥12॥

అజ్ఞానమను బంధనం నుండి విడిపించేవానికి శివునకు నమస్కారం. గ్రహస్వరూపునకు, అతిగ్రహరూపునకు, గ్రహాధిపతియైన వానికి నమస్కారం.

కాలాయ మృత్యవే చైవ భీమాయ చ నమో నమః ।
భక్తానుగ్రహదాత్రే చ భక్తగోప్త్రే నమో నమః ॥13॥

కాలునికి(కాలం), మృత్యువు (మరణం) భీమునకు (భయంకర రూపమునకు), నమస్కారం. తన యొక్క భక్తుల యందు కరుణ చూపెడువానికి, రక్షించువానికి నమస్కారం.

విష్ణురూపాయ శాన్తాయ చాయుధానాం ధరాయ చ ।
విష్ణుశస్త్రాయ చక్రాయ నమో భూయో నమో నమః ॥14॥

విష్ణువు రూపమును ధరించినవానికి, శాంతస్వరూపుడయిన వానికి, ఆయుధములు ధరించినవానికి నమస్కారం. విష్ణువుయొక్క ఆయుధమునకు చక్రమునకు నమస్కారం. మరల మరల నమస్కారం.

ఇతి స్తోత్రం మహాపుణ్యం చక్రస్య తవ కీర్తితమ్ ।
యః పఠేత్పరయా భక్త్యా విష్ణులోకం స గచ్ఛతి ॥15॥

ఈ స్తోత్రము సుదర్శన చక్రమునకు సంబంధించినది. చాలా శక్తివంతమైనది. మిక్కిలి పుణ్యప్రదమైనది. దీనిని మిక్కిలి భక్తిశ్రద్ధలతో పఠించువానికి విష్ణులోకం లభిస్తుంది.

చక్రపూజావిధిం యశ్చ పఠే ద్రుద్ర జితేన్ద్రియః ।
స పాపం భస్మసాత్కృత్వా విష్ణులోకాయ కల్పతే ॥16॥

ఓ రుద్రా! ఇంద్రియములను జయించి శాస్త్రోక్తంగా ఈ చక్రపూజావిధానమును చదివినవారు అన్నిపాపములు పోగొట్టుకొని విష్ణుస్థానం చేరుతారు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే సుదర్శనపూజావిధిర్నామ త్రయస్త్రింశోऽధ్యాయః ॥33॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు సుదర్శనపూజావిధానం అనే పేరుగల ముప్పైమూడవ అధ్యాయం సమాప్తం.



చతుస్త్రింశోఽధ్యాయః – ముప్పైనాల్గవ అధ్యాయం

హయగ్రీవపూజావిధిః – హయగ్రీవపూజావిధానం

రుద్ర ఉవాచ – శివుడు పలికాడు.

పునర్దేవార్చనం బ్రూహి హృషీకేశ గదాధర ।
శృణ్వతో నాస్తి తృప్తిర్మే గదతస్తవ పూజనమ్ ॥1॥

ఓ హృషీకేశా! గదాధరా! భగవంతుని పూజావిధానం మరల విశదీకరించు. నీ పూజావిధానాన్ని గురించి ఎంత విన్నా నాకు తృప్తికలగటం లేదు.

హరిరువాచ – హరి పలికాడు.

హయగ్రీవస్య దేవస్య పూజనం కథయామి తే ।
తచ్ఛృణుష్వ జగన్నాథో యేన విష్ణుః ప్రతుష్యతి ॥2॥

నేను హయగ్రీవుని పూజావిధానం విశదీకరిస్తాను. ఆ ప్రభువుయొక్క పూజవలన లోకాలకు అధిపతి అయిన విష్ణువు బాగా తృప్తి చెందుతాడు. దానిని నీవు విను.

మూలమన్త్రం మహాదేవ హయగ్రీవస్య వాచకమ్ ।
ప్రవక్ష్యామి పరం పుణ్యం తదాదౌ శృణు శఙ్కర ॥3॥

ఓ మహాదేవా! నీకు హయగ్రీవుని మూల (ప్రధాన) మంత్రం తెలుపుతాను. ఆ మంత్రం చాలా పవిత్రమైనది. ఓ శంకరా! దానిని మొదట విను.

ఓం హౌం క్ష్రౌం శిరసే నమః ఇతి ప్రణవసంయుతః ।
అయం నవాక్షరో మన్త్రః సర్వవిద్యాప్రదాయకః ॥4॥

ప్రణవంతో కూడి ఓం హౌం క్ష్రౌం శిరసే నమః అనే నవాక్షరమంత్రం సర్వవిద్యా ప్రదాయకమైనది.

అస్యాఙ్గాని మహాదేవ తాఞ్ఛృణుష్వ వృషధ్వజ ।
ఓం క్ష్రాం హృదయాయ నమః । ఓం శ్రీం శిరసే స్వాహా యుక్తం శిరః ప్రోక్తం క్ష్రూం వషట్ తథా ॥5॥

ఓ శివా! వృషధ్వజా! అతని అవయవముల గురించి విను. ఓం క్షాం హృదయమునకు నమస్కారం. ఓం శ్రీం తలకు నమస్కారం. ఇది స్వాహాకారం కూడినది. అట్లే తలగా చెప్పబడు దానికి క్ష్రూం వషట్ అను మంత్రంతో నమస్కారం.

ఓంకారయుక్తా దేవస్య శిఖా జ్ఞేయా వృషధ్వజ ।
ఓం క్ష్రైం కవచాయ హుం వై కవచ పరికీర్తితమ్ ॥6॥

ఓ శివా! దేవునియొక్క శిఖ ఓంకారంతో కూడినదిగా తెలుసుకోవాలి. ఓం క్రైం కవచాయ హుం వై అనునది కవచం కీర్తింపబడినది.

ఓం క్రౌం నేత్రత్రయాయ వౌషట్ నేత్రం దేవస్య కీర్తితమ్ ।
ఓం హః అస్త్రాయ ఫట్ అస్త్రదేవస్య కీర్తితమ్ ॥7॥

ఓం క్రౌం నేత్రత్రయాయ వౌషట్ అను మంత్రం దేవుని నేత్రంగా కీర్తిస్తాయి. దీనిని దేవుని కన్నుగా పొగుడుతారు. ఓం హః అస్త్రాయ ఫట్ దీనిని అస్త్రదేవుని మంత్రంగా కీర్తిస్తారు.

పూజావిధిం ప్రవక్ష్యామి తన్మే నిగదతః శృణు ।
ఆదౌ స్నాత్వా తథాచమ్య తతో యాగగృహం వ్రజేత్ ॥8॥

నేను యిపుడు పూజా విధానం విశదీకరిస్తాను. నేను చెప్పుదానిని విను. మొదట భక్తుడు స్నానం చేయాలి. తదుపరి ఆచమనం (పవిత్రమైన నీటిని లోపలికి తీసికొని) చేసి యాగగృహానికి రావాలి.

తతః ప్రవిశ్య విధివత్ కుర్యాద్వై శోషణాదికమ్ ।
యం క్షౌం రమితి బీజైశ్చ కఠినీకృత్య లమితి ॥9॥

అణ్డముత్పాద్య చ తతః ఓంకారేణైవ భేదయేత్ ।
అణ్డమధ్యే హయగ్రీవమాత్మానం పరిచిన్తయేత్ ॥10॥

యాగశాలలోనికి ప్రవేశించి పొడిచేయుట అను శోషణక్రియను జరుపాలి. బీజ అక్షరములయిన యం క్షాం రం అను బీజాక్షరములతో అండాన్ని తయారుచేయాలి. లం అనే బీజాక్షరముతో దానిని గట్టిగా చేసి ఓంకారంతోనే దానిని పగలగొట్టాలి. మన మనస్సులో హయగ్రీవస్వామిని నిలుపుకొని ధ్యానించాలి. ఆ అండం మధ్య భాగమున ఉన్నట్లు భావించి ధ్యానించాలి.

శఙ్ఖకున్దేన్దుధవలం మృణాలరజతప్రభమ్ ।
శఙ్ఖం చక్రం గదాం పద్మం ధారయన్తం చతుర్భుజమ్ ॥11॥

కిరీటినం కుణ్డలినం వనమాలా సమన్వితమ్ ।
సురక్తం సుకపోలం చ పీతాంబరధరం విభుమ్ ॥12॥

భావయిత్వా మహాత్మానాం సర్వదేవైః సమన్వితమ్ ।
అఙ్గమంత్రైస్తతో న్యాసం మూలమన్త్రేణ వై తథా ॥13॥

హయగ్రీవస్వామి శంఖం, చంద్రుడు, మల్లెపువ్వువలె తెల్లని తెలుపురంగుకలిగి తామరతూడు మరియు వెండివలె మెరిసిపోతూ నాలుగు చేతుల యందు శంఖం, చక్రం, గద, పద్మములను ధరించువాడై ఉన్నాడు. కిరీటాన్ని ధరించి చెవులకు కుండలములను ధరించి వనమాలను ధరించియున్నాడు. ఎర్రని చెక్కిళ్ళు కలిగి పట్టుబట్టలు ధరించి ఉన్నాడు. సమస్త దేవతలతో కూడిన దేవదేవుని ధ్యానించిన తరువాత అంగమంత్రములు మూలమంత్రములతో న్యాసం చేయాలి.

తతశ్చ దర్శయేన్ముద్రాం శఙ్ఖపద్మాదికాం శుభామ్ ।
ధ్యాయేద్ ధ్యాత్వాఽర్చయేద్విష్ణుం మూలమన్త్రేణ శంకర ॥14॥

తరువాత ఓ శంకరా! ఆ భక్తుడు శంఖం పద్మం మొదలగువాని ముద్రలు చూపించి, తరువాత విష్ణువును ధ్యానించి, మూలమంత్రములతో పూజించాలి.

తతశ్చావాహయేద్రుద్ర దేవతా ఆసనస్య యాః ।
ఓం హయగ్రీవాసనస్య ఆగచ్ఛత చ దేవతాః ॥15॥

ఓ రుద్రా! అప్పుడు భక్తుడు దేవతలను ఆసనానికి దగ్గరలో వున్నవారిని, హయగ్రీవస్థానమునకు దగ్గరలో వున్నదేవతలారా! రండు, అని ఆహ్వానించాలి.

ఆవాహ్య మణ్డలే తాస్తు పూజయేత్ స్వస్తికాదికే ।
ద్వారే ధాతుర్విధాతుశ్చ పూజా కార్యా వృషధ్వజ ॥16॥

ఆ విధంగా ఆహ్వానించిన తరువాత స్వస్తికాకారమండలంలో పూజించాలి. ఓ వృషధ్వజా! ధాత, విధాత అను వారలను గుమ్మం వద్దే పూజించాలి.

సమస్తపరివారాయ అచ్యుతాయ నమ ఇతి ।
అస్య మధ్యే అర్చనం కార్యం ద్వారే గఙ్గాం చ పూజయేత్ ॥17॥

సేవకులు మొదలగు వారందరితో కూడిన అచ్యుతునికి నమస్కారం. ఈ విధముగా చెప్తూ మధ్యభాగంలో పూజచేయాలి. తరువాత గుమ్మం వద్ద గంగను పూజించాలి.

యమునాఞ్చ మహాదేవీం శఙ్ఖపద్మనిధీ తథా ।
గరుడం పూజయేదగ్రే మధ్యే శక్తిం చ పూజయేత్ ॥18॥

ముందు భాగమున యమునా మహాదేవిని, శంఖపద్మం అను నిధులను మరియు గరుడుని పూజించాలి. మధ్యభాగమున శక్తిని పూజించాలి.

ఆధారాఖ్యాం మహాదేవ తతః కూర్మం సమర్చయేత్ ।
అనన్తం పృథివీం పశ్చాత్ ధర్మజ్ఞానౌ తతోఽర్చయేత్ ॥
వైరాగ్యమథ చైశ్వర్యమాగ్నేయాదిషు పూజయేత్ ॥19॥

ఈ శక్తినే ఆధారశక్తి అంటారు. తరువాత భక్తుడు కూర్మావతారాన్ని పూజించాలి. తరువాత అనంతుని భూమిని పూజించాలి, అటు పిమ్మట ధర్మమును, జ్ఞానమును, వైరాగ్యమును, ఐశ్వర్యమును, ఆగ్నేయాది దిక్కులందు పూజించాలి.

అధర్మాజ్ఞానావైరాగ్యానైశ్వర్యాదీంస్తు పూర్వతః ।
సత్త్వం రజస్తమశ్చైవ మధ్యదేశేఽథ పూజయేత్ ॥20॥

అధర్మం, అజ్ఞానం, అవైరాగ్యం, అనైశ్వర్యం వీటిని తూర్పునుండి నాలుగు దిక్కులలో పూజించాలి. మధ్యభాగమున సత్త్వ, రజస్సు, తమోగుణాలను పూజించాలి.

నన్దం నాలఞ్చ పద్మఞ్చ మధ్యే చైవ ప్రపూజయేత్ ।
అర్కసోమాగ్నిసంజ్ఞానాం మణ్డలానాం హి పూజనమ్ ॥
మధ్యదేశే ప్రకర్తవ్యమితి రుద్ర ప్రకీర్తితమ్ ॥21॥

కేవలం మధ్యభాగముననే నంద, నాల, పద్మాలను పూజించాలి. మధ్యభాగమున సూర్యుడు, చంద్రుడు, అగ్ని అని పిలువబడేవారి మండలములందు పూజచేయాలి. ఓ రుద్రా! ఈ విధంగా తెలిసికొనగలవు.

విమలోత్కర్షిణీ జ్ఞానా క్రియాయోగే వృషధ్వజ ।
ప్రహ్వీ సత్యా తథైశానానుగ్రహాః శక్తయో హ్యమూః ॥22॥

ఈ శక్తులు విమల, ఉత్కర్షిణి, జ్ఞాన, క్రియ, యోగ, ప్రహ్వి, సత్య అట్లే ఈశాన, అనుగ్రహ అను వాటిని కర్ణికలో శుభములను కోరు భక్తుడు పూజించాలి.

పూర్వాదిషు చ పత్రేషు పూజ్యాశ్చ విమలాదయః ।
అనుగ్రహా కర్ణికాయాం పూజ్యా శ్రేయోఽర్థిభిర్నరైః ॥23॥

మొదటి ఎనిమిది శక్తులను రేకుల యందు తూర్పున ప్రారంభించి, అనుగ్రహ కర్ణిక వద్ద వుండేటట్లు శ్రేయోభిలాషి అయిన భక్తుడు పూజించాలి.

ప్రణవాద్యైర్నమోఽన్తైశ్చ చతుర్థ్యంతైశ్చ నామభిః ।
మన్త్రైరేతైర్మహాదేవ ఆసనం పరిపూజయేత్ ॥24॥

భక్తుడు దేవుని ఆసనాన్ని ఈ మంత్రములతో, పేర్లు చతుర్థీవిభక్తిలో వుండునట్లు ముందు 'ఓం' అను అక్షరం చివర 'నమః' అను పదమును ఉచ్చరిస్తూ ధ్యానం చేయాలి.

స్నానగంధప్రదానేన పుష్పధూపప్రదానతః ।
దీపనైవేద్యదానేన ఆసనస్యార్చనం శుభమ్ ॥25॥

ఆసనపూజ చాలా మంగళకరంగా వుండాలి. విగ్రహమునకు స్నానం చేయించుట, గంధం సమర్పించుట, పువ్వులు, ధూపం (సాంబ్రాణి పొగ), దీపం (ప్రసాదం) అన్నం గాని, పిండి పదార్థాలు గాని నైవేద్యం చేయుట ఇవి అన్నియు క్రమంగా చేయాలి.

కర్తవ్యం విధినానేన ఇతి హర ప్రకీర్తితమ్ ।
తతశ్చావాహయేద్ దేవం హయగ్రీవం సురేశ్వరమ్ ॥26॥

ఓ శివా! ఈ క్రమంలో పూజ జరిగిన తరువాత భక్తుడు దేవతలకు ప్రభువైన హయగ్రీవుని ఆవాహనం చేయాలి.

వామనాసాపుటేనైవ ఆగచ్ఛన్తం విచిన్తయేత్ ।
ఆగచ్ఛతః ప్రయోగేణ మూలమన్త్రేణ శఙ్కర ॥27॥

ఓ శంకరా! ఆ దేవతను ఎడమవైపు ముక్కుపుట నుండి ప్రవేశిస్తున్నట్లు భావిస్తూ ధ్యానించాలి. ఆయన వస్తున్నపుడు ప్రవేశిస్తున్నపుడు మూలమంత్రమును భావించాలి.

ఆవాహనం ప్రకర్తవ్యం దేవదేవస్య శఙ్ఖినః ।
ఆవాహ్య మణ్డలే తస్య న్యాసం కుర్యాదతన్ద్రితః ॥28॥

దేవాదిదేవుడును, శఙ్ఖం ధరించువాడును అయిన దేవదేవుని తదనంతరం ఆవాహనం చేయాలి. ఆవాహనం అయిన పిమ్మట భక్తుడు మిక్కిలి జాగరూకుడై మండలమున న్యాసం చేస్తూ ముద్రలు చూపాలి.

న్యాసం కృత్వా చ తత్రస్థం చిన్తయేత్పరమేశ్వరమ్ ।
హయగ్రీవం మహాదేవం సురాసురనమస్కృతమ్ ॥29॥

న్యాసమును చేసిన పిమ్మట అచ్చట వున్న పరమేశ్వరుని ధ్యానించాలి. దేవతలచేత రాక్షసుల చేతను పూజింపబడు దేవాధిదేవుడగు హయగ్రీవుని ధ్యానించాలి.

ఇంద్రాదిలోకపాలైశ్చ సంయుతం విష్ణుమవ్యయమ్ ।
ధ్యాత్వా ప్రదర్శయేన్ముద్రాః శంఖచక్రాదికాః శుభాః ॥30॥

న్యాసము అయిన పిమ్మట ఇంద్రుడు మొదలగు దిక్కులను పాలించు దేవతలతో కూడి, నాశంలేని విష్ణువునే ధ్యానించాలి. ధ్యానం అయిన తరువాత మంగళప్రదమైన ముద్రలు, శంఖం, చక్రములు మొదలగున చూపాలి.

పాద్యార్ఘాచమనీయాని తతో దద్యాచ్చ విష్ణవే ।
స్నాపయేచ్చ తతో దేవం పద్మనాభమనామయమ్ ॥31॥

విష్ణువునకు పాద్యం, అర్ఘ్యం ఆచమనం ఇవ్వాలి. తరువాత ఆరోగ్యకరమైన పద్మనాభుని స్నానం చేయించాలి.

దేవం సంస్థాప్య విధివద్వస్త్రం దద్యాద్వృషధ్వజ ।
తతో హ్యాచమనం దద్యాదుపవీతం తతః శుభమ్ ॥32॥

దేవుని విగ్రహమును (స్థిరంగా) ప్రతిష్ఠించి మొదట ధ్యానించాలి. ఓ వృషధ్వజా! అపుడు భక్తుడు వస్త్రములను యిచ్చి ఆచమనం చేయాలి. తదుపరి యజ్ఞోపవీతం ఇవ్వాలి.

తతశ్చ మణ్డలే రుద్రం ధ్యాయేద్దేవం పరేశ్వరమ్ ।
ధ్యాత్వా పాద్యాదికం భూయో దద్యాద్దేవాయ శఙ్కర ॥33॥

ఓ రుద్రా! అటు పిమ్మట భక్తుడు మండలములో నున్న దేవుడైన పరమేశ్వరుని ధ్యానించాలి. ఓ శంకరా! ధ్యానం అయిన పిమ్మట అతడు మరల పాద్యం మొదలగు వాటిని సమర్పించాలి.

దద్యాత్ భైరవదేవాయ మూలమన్త్రేణ శఙ్కర ।
ఓం క్షాం హృదయాయ నమః అనేన హృదయం యజేత్ ॥34॥

ఓ శంకరా! మూలమంత్రంతో దీనిని భైరవదేవునికి సమర్పించాలి. ఓం క్షాం హృదయాయ నమః అనే మంత్రంతో హృదయాన్ని అర్చించాలి.

ఓం క్షీం శిరసే నమశ్చ శిరసః పూజనం భవేత్ ।
ఓం క్షం శిఖాయై నమశ్చ శిఖామనేన పూజయేత్ ॥35॥

ఓం క్షీం శిరసే నమః అనే మంత్రంతో శిరస్సును (తలను) పూజించాలి. ఓం క్షం శిఖాయై నమః అనే మంత్రంతో శిఖను పూజించాలి.

ఓం క్ష్యైం కవచాయ నమః కవచం పరిపూజయేత్ ।
ఓం క్షౌం నేత్రాయ నమశ్చ నేత్రఞ్చానేన పూజయేత్ ॥36॥

ఓం క్ష్యైం కవచాయ నమః అనే మంత్రంతో కవచమును పూజించాలి. ఓ క్షౌం నేత్రాయ నమః అనుదానితో కన్నులను పూజించాలి.

ఓం క్షః అస్త్రాయ నమః ఇతి చ అస్త్రఞ్చానేన పూజయేత్ ।
హృదయఞ్చ శిరశ్చైవ శిఖాఞ్చ కవచం తథా ॥37॥

ఓం క్షః అస్త్రాయ నమః. దీనితో అస్త్రాన్ని పూజించాలి. ఈ విధంగా భక్తుడు హృదయమును, శిరస్సును, శిఖను, కవచమును క్రమంగా పూజించాలి.

పూర్వాదిషు ప్రదేశేషు హ్యేతాస్తు పరిపూజయేత్ ।
కోణేష్వస్త్రం యజేద్రుద్ర నేత్రం మధ్యే ప్రపూజయేత్ ॥38॥

తూర్పున మొదలుకొని ఆయా స్థలములలో వీటిని భక్తుడు పూజించాలి. ఓ రుద్రా! అతడు మూలలందు అస్త్రమును పూజించాలి. మధ్యభాగమున నేత్రమును పూజించాలి.

పూజయేత్పరమాం దేవీం లక్ష్మీం లక్ష్మీప్రదాం శుభామ్ ।
శఙ్ఖం పద్మం తథా చక్రం గదాం పూర్వాదితో అర్చయేత్ ॥39॥

పరాదేవతయు, లక్ష్మీప్రదాయినియునైన లక్ష్మీదేవిని పూజించాలి. లక్ష్మీదేవిని మంగళప్రదదాయినిగా పూజించాలి. తూర్పున ప్రారంభించి నాలుగు దిక్కులలో శంఖం, పద్మం చక్రం మరియు గదలను క్రమంగా పూజించాలి.

ఖడ్గం చ ముసలం పాశ మంకుశం సశరం ధనుః ।
పూజయేత్ పూర్వతో రుద్ర ఏభిర్మన్త్రైః స్వనామకైః ॥40॥

ఓ రుద్రా! భక్తుడు ఈ మంత్రములతో వాని వాని పేర్లు ఉచ్చరిస్తూ తూర్పున ప్రారంభించి ఖడ్గం, రోకలి, త్రాడు, వాడియైన ఆయుధం, బాణముతో కూడిన ధనస్సును పూజించాలి.

శ్రీవత్సం కౌస్తుభం మాలాం తథా పీతామ్బరం శుభమ్ ।
పూజయేత్ పూర్వతో రుద్ర శఙ్ఖచక్రగదాధరమ్ ॥41॥

బ్రహ్మాణం నారదం సిద్ధం గురుం పరగురుం తథా ।
గురోశ్చ పాదుకే తద్వత్పరమస్య గురోస్తథా ॥42॥

ఓ రుద్రా! తూర్పుదిక్కు నుండి ఆ భక్తుడు శ్రీవత్సచిహ్నం, కౌస్తుభమణిని, వనమాలను మరియు పీతాంబరమును పూజించాలి. తరువాత శంఖం, చక్రం గద, మరియు బ్రహ్మ, నారద సిద్ధగురు (యోగగురువు) పరగురువు (విశిష్టగురువు) లను పూజించాలి. అట్లే గురువు యొక్క పరమగురువు యొక్క పాదచిహ్నములను పూజించాలి. (పాదుకలు = పాదములకు బదులుగా వాటి గుర్తులు)

ఇంద్రం సవాహనం చాథ పరివారయుతం తథా ।
అగ్నిం యమం నిర్ఋతిఞ్చ వరుణం వాయుమేవ చ ॥43॥

ఇంద్రుని, అతని రథమును, సేవకులను కుటుంబంతో అగ్ని, యమ, నిర్ఋతి, వరుణుడు, వాయువులను పూజించాలి.

సోమమీశాన నాగం చ బ్రహ్మాణం పరిపూజయేత్ ।
పూర్వాది చోర్ధ్వపర్యన్తం పూజయేద్వృషభధ్వజ ॥44॥

ఓ వృషభధ్వజా! భక్తుడు తూర్పుమొదలుకొని, పై భాగం వరకు సోముని, ఈశానుని మరియు నిర్ఋతిని బ్రహ్మను పూజించాలి.

వజ్రం శక్తిం తథా దణ్డం ఖడ్గం పాశం ధ్వజం గదామ్ ।
త్రిశూలం చక్రపద్మే చ ఆయుధాన్యథ పూజయేత్ ॥45॥

ఆ భక్తుడు పది ఆయుధాలను పూజించాలి. వజ్ర (పిడుగు) శక్తి, దండం, ఖడ్గం, త్రాడు, జెండా, గద, త్రిశూలం, చక్రం, పద్మం అను ఆయుధాలను పూజించాలి.

విష్వక్సేనం తతో దేవమైశాన్యాం దిశి పూజయేత్ ।
ఏభిర్మన్త్రైర్నమోఽన్తైశ్చ ప్రణవాద్యై ర్వృషధ్వజ ॥46॥

ఓ వృషధ్వజా! ఈశాన్యమూలన విష్వక్సేనుని 'ఓం' అను అక్షరంతో ప్రారంభమయి, 'నమః' అను పదంతో ముగిసేటట్లుగా ఈ మంత్రములతో భక్తుడు పూజించాలి.

పూజా కార్యా మహాదేవ హ్యనన్తస్య వృషధ్వజ ।
దేవస్య మూలమంత్రేణ పూజా కార్యా వృషధ్వజ ॥47॥

ఓ వృషధ్వజ! ఓ మహాదేవా! దేవదేవుని మూలమంత్రంతో అనంతునకు పూజ చేయాలి.

గన్ధం పుష్పం తథా ధూపం దీపం నైవేద్యమేవ చ ॥48॥

గంధ, పుష్ప, ధూప, దీప, నైవేద్యాలను సమర్పించాలి.

ప్రదక్షిణం నమస్కారం జప్యం తస్మై సమర్పయేత్ ।
స్తువీత చానయా స్తుత్యా ప్రణవాద్యైర్వృషధ్వజ ॥49॥

ప్రదక్షిణను, నమస్కారమును, జపమును పరమాత్మకు సమర్పణతో చేయాలి. జపములు చేయుట, ఓ వృషధ్వజా! ప్రణవాన్ని ముందుగా చేర్చి ఈ స్తోత్రముతో భగవానుని స్తుతించాలి.

ఓం నమో హయశిరసే విద్యాధ్యక్షాయ వై నమః ।
నమో విద్యాస్వరూపాయ విద్యాదాత్రే నమో నమః ॥50॥

విద్యకు అధిదేవత అయిన స్వామికి 'ఓం హయశిరసే' అను మంత్రంతో నమస్కారం. విద్యయే తన రూపంగా వున్న దేవతకు మరల మరల నమస్కారం. విద్యను ప్రసాదించు (ఇచ్చు) స్వామికి నమస్కారములు.

నమః శాంతాయ దేవాయ త్రిగుణాయాత్మనే నమః ।
సురాసురనిహన్త్రే చ సర్వదుష్టవినాశినే ॥51॥

శాంతస్వరూపునికి నమస్కారం. సత్త్వరజస్తమోగుణములకు ఆత్మ అయిన దేవునికి నమస్కారం. దేవతలను రాక్షసులను సంహరించు దుర్మార్గులందరిని నశింపచేయువానికి నమస్కారం.

సర్వలోకాధిపతయే బ్రహ్మరూపాయ వై నమః ।
నమశ్చేశ్వరవన్ద్యాయ శఙ్ఖచక్రధరాయ చ ॥52॥

అన్ని లోకములకు ప్రభువు అయినవాడును, సాక్షాత్ బ్రహ్మస్వరూపుడును అయిన దేవునకు నమస్కారం. ఈశ్వరునిచే నమస్కరింపదగినవాడును, శంఖచక్రధరుడునైన స్వామికి నమస్కారం.

నమ ఆద్యాయ దాన్తాయ సర్వసత్త్వహితాయ చ ।
త్రిగుణాయాగుణాయైవ బ్రహ్మవిష్ణుస్వరూపిణే ॥
కర్త్రే హర్త్రే సురేశాయ సర్వగాయ నమో నమః ॥53॥

ఆద్యుడైన వానికి, తపోనిష్ఠుడు, జీవరాశులన్నింటియొక్క సుఖసంతోషముల కొరకు పాటుపడువాడును, సత్త్వరజస్తమోగుణములను కలిగియున్న ఈ గుణములకు అతీతుడు, బ్రహ్మ విష్ణువులతో సమానమైనవాడును, సృజించువాడును, నశింపచేయువాడునై అంతటను వ్యాపించియున్న దేవదేవునికి మరలా మరలా నమస్కారం.

ఇత్యేవం సంస్తవం కృత్వా దేవదేవం విచిన్తయేత్ ।
హృత్పద్మే విమలే రుద్ర శఙ్ఖచక్రగదాధరమ్ ॥54॥

ఓ రుద్రుడా! ఈ విధంగా ఈ స్తోత్రంతో భక్తుడు తన హృదయపద్మమునందు (పవిత్రమైన) ధ్యానించాలి. అతడు దేవాదిదేవుని, శఙ్ఖం, చక్రం, గదలను ధరించినవానిని నిర్మలమనస్సుతో ధ్యానించాలి.

సూర్యకోటిప్రతీకాశం సర్వావయవసుందరమ్ ।
హయగ్రీవం మహేశేశం పరమాత్మానమవ్యయమ్ ॥55॥

కోటిసూర్యుల కాంతి కలిగినవాడును, అన్ని అవయవములు చక్కగా అందంగా కలవాడును, దేవాధిదేవుని, పరమాత్మను, నాశములేనివాడును అగు హయగ్రీవుని ధ్యానించాలి.

ఇతి తే కథితా పూజా హయగ్రీవస్య శఙ్కర ।
యః పఠేత్పరయా భక్త్యా సగచ్ఛేత్పరమం పదమ్ ॥56॥

ఓ శంకరా! ఈ విధంగా హయగ్రీవుని పూజావిధానమును నీకు వివరించాను. అత్యంతభక్తితో పఠించు భక్తునికి పరమపదం లభిస్తుంది. మరల తిరిగి పుట్టని లోకమునకు వెళతాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే హయగ్రీవపూజావిధిర్నామ చతుస్త్రింశోఽధ్యాయః ॥34॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు హయగ్రీవపూజావిధానం అనే పేరుగల ముప్పైనాల్గవ అధ్యాయం సమాప్తం.



పఞ్చత్రింశోఽధ్యాయః – ముప్పైఐదవ అధ్యాయం

గాయత్రీన్యాసనిరూపణమ్ – గాయత్రీన్యాసనిరూపణం

హరిరువాచ – హరి పలికాడు.

న్యాసాదికం ప్రవక్ష్యామి గాయత్ర్యాశ్ఛంద ఏవ ।
విశ్వామిత్ర ఋషిశ్చైవ సవితా చాథ దేవతా ॥1॥

విశ్వామిత్రుడు ఋషిగా, సవితృదేవత గాయత్రీ ఛందస్సులను, న్యాసం మొదలగువాటిని నీకు నేను విశదీకరిస్తాను.

బ్రహ్మశీర్షా రుద్రశిఖా విష్ణోర్హృదయసంస్థితా ।
వినియోగైకనయనా కాత్యాయనసగోత్రజా ॥2॥

ఈ న్యాసం తల బ్రహ్మగాను, శిఖ రుద్రుడుగను, విష్ణువుయొక్క హృదయమునందు వుందునది ఉపయోగపదు కన్నును కలిగినది కాత్యాయనుడను ఋషి గోత్రమునకు సంబంధించినది.

త్రైలోక్యచరణా జ్ఞేయా పృథివీకుక్షిసంస్థితా ।
ఏవం జ్ఞాత్వా తు గాయత్రీం జపేద్ ద్వాదశలక్షకమ్ ॥3॥

మూడు లోకములు పాదములుగా తెలిసికోవాలి. కుక్షియందు పృథివియున్నట్లు తెలిసికొని, గాయత్రీమన్త్రమును పన్నెండు లక్షలసార్లు జపం చేయాలి.

త్రిపదాఽష్టాక్షరా జ్ఞేయా చతుష్పాదా షడక్షరా ।
జపేచ్చ త్రిపదా ప్రోక్తా అర్చనే చ చతుష్పదాః ॥4॥

ఈ మన్త్రమునందు ఎనిమిది అక్షరములు కలిగిన మూడు పదాలుంటాయి, ఆరు అక్షరములు కలిగిన నాలుగు పదములు ఉంటాయి. జపము చేయుటకు మొదటి దానిని (మూడు పదములు కలదానిని), రెండవ దానిని అనగా నాలుగు పదములు కలదానిని పూజచేయుటకు ఉపయోగించాలి.

న్యాసే జపే తథా ధ్యానే అగ్నికార్యే తథార్చనే ।
గాయత్రీం విన్యసేన్నిత్యం సర్వపాపప్రణాశినీమ్ ॥5॥

సమస్తపాపాలను పోగొట్టే ఈ గాయత్రీమంత్రాన్ని భక్తుదు న్యాసము నందును, జపముచేసేటప్పుదు, ధ్యానం చేసేటప్పుదు అగ్నికార్యములందును ఎల్లప్పుదు చేయాలి.

పాదాఙ్గుష్ఠే గుల్ఫమధ్యే జంఘయోర్వృద్ధి జానునోః ।
ఊర్వోర్గుహ్యే చ వృషణే నాద్యాం నాభౌ తనూదరే ॥6॥

స్తనయోర్హృదికంఠౌష్ఠముఖే తాలుని వాంసయోః ।
నేత్రే భ్రువోర్లలాటం చ పూర్వస్యాం దక్షిణోత్తరే ॥
పశ్చిమే మూర్ధ్ని చాకారం న్యసేద్వర్ణాన్ వదామ్యహమ్ ॥7॥

భక్తుడు పాదముల బ్రొటనవ్రేళ్ళను, శీలమండను, మోకాళ్ళ మధ్యను, పిక్కల మధ్యను, తొడల వద్దను జననావయం వద్దను, వృషణముల వద్దను, నాడులు, బొడ్డు, దవడలు పొట్టన, వక్షః స్థలం, గుండె, మెడ, పై పెదవి, నోరు, కళ్ళు, కనుబొమ్మలు, నుదురు, నాలుగు దిక్కులయందు తలతో సహా ఈ అక్షరాలతో ధ్యానించాలి. నేను ఇపుడు నీకు ఆయా రంగులను తెలుపుతాను.

ఇంద్రనీలఞ్చ వహ్నిఞ్చ పీతం శ్యామఞ్చ కాపిలమ్ ।
శ్వేతం విద్యుత్ప్రభం తారం కృష్ణం రక్తం క్రమేణ తత్ ॥8॥

ముదురు నీలం (మరకతమణిరంగు) నిప్పురంగు, పచ్చనిరంగు, శ్యామలవర్ణం, కపిలవర్ణం, మెరుపురంగు, నక్షత్రరంగు, కృష్ణవర్ణం, ఎరుపురంగు క్రమంగా ఉపయోగింపబడాలి.

శ్యామం శుక్లం తథా పీతం శ్వేతం వై పద్మరాగవత్ ।
శఙ్ఖవర్ణం పాణ్డరఞ్చ రక్తఞ్చాసవసన్నిభమ్ ॥
అర్కవర్ణం సమం సౌమ్యం శఙ్ఖభం శ్వేతమేవ చ ॥9॥


పద్మరాగంవలెనుండు దానిని, శంఖమువలె తెలుపు, ద్రాక్షసారావంటి ఎర్రని రంగు, సూర్యుని రంగు, చంద్రుని రంగు (తెల్లని) శంఖం వలె తెల్లగా ప్రకాశించు రంగులను స్మరించాలి.

యద్యత్ స్పృశ్యతి హస్తేన యచ్చ పశ్యతి చక్షుషా ।
పూతం భవతి తత్సర్వం గాయత్ర్యా న పరం విదుః ॥10॥

భక్తుడు తన చేతితో దేనిని తాకినా, తన కన్నులతో దేనిని చూచినా అవి యన్నీ పవిత్రమవుతాయి. గాయత్రీమంత్రమునకు మించినది మరి ఏదియూ లేదు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే గాయత్రీన్యాసనిరూపణం నామ పంచత్రింశోఽధ్యాయః ॥35॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు గాయత్రీన్యాసనిరూపణం అనే పేరుగల ముప్పైఐదవ అధ్యాయం సమాప్తం.



షట్త్రింశోऽధ్యాయః - ముప్పైఆరవ అధ్యాయం

సంధ్యావిధిః - సంధ్యావిధి

హరిరువాచ - హరి పలికాడు.

సన్ధ్యావిధిం ప్రవక్ష్యామి శృణు రుద్రాఘనాశనమ్ ।
ప్రాణాయామత్రయం కృత్వా సన్ధ్యాస్నానముపక్రమేత్ ॥1॥

ఓ రుద్రా! నేను నీకిపుడు సంధ్యావందనం చేసే పద్ధతిని విశదీకరిస్తాను. పాపాలను పోగొట్టే ఈ విషయం గురించి విను. ప్రాణాయామమును (శ్వాసను నిలుపుట) మూడు పర్యాయములు చేసిన పిమ్మట భక్తుడు సంధ్యాస్నానం చేయాలి.

సప్రణవాం సవ్యాహృతిం గాయత్రీం శిరసా సహ ।
త్రిః పఠేదాయతప్రాణః ప్రాణాయామః స ఉచ్యతే ॥2॥

ప్రాణవాయువును నిలిపి ఓంకారంతో గాయత్రీమంత్రం (ఓం భూః భువః స్వః ఓం) మూడు పర్యాయాలు వ్యాహృతులు చేయటాన్ని ప్రాణాయామం అంటారు.

మనోవాక్కాయజం దోషం ప్రాణాయామైర్దహేద్ ద్విజః ।
తస్మాత్ సర్వేషు కాలేషు ప్రాణాయామపరో భవేత్ ॥3॥

మనస్సు చేతను, మాటలచేతను, శరీరంచేతను చేసిన పాపాలను బ్రాహ్మణుడు ప్రాణాయామం చేయుట వలన పోగొట్టుకొంటున్నాడు. అందువలన అన్ని సమయములందు బ్రాహ్మణుడు ప్రాణాయామం చేయుట యందు ఆసక్తి కలిగియుండాలి.

సాయమగ్నిశ్చ మేత్యుక్త్వా ప్రాతః సూర్యేత్యపః పిబేత్ ।
ఆపః పునన్తు మధ్యాహ్నే ఉపస్పృశ్య యథావిధి ॥4॥

సాయంకాల సంధ్యాసమయమున ఆచమనమంత్రం వేదమంత్రం 'అగ్నే చ మా'. ఉదయం ఆచమనమంత్రం 'సూర్యశ్చ మా'. మధ్యాహ్నమున ఆచమనమంత్రం 'ఆపః పునాతు'. వీటిని జపిస్తూ భక్తుడు యథావిధిగా ఉపస్పర్శ చేయాలి.

ఆపోహిష్ఠే త్యృచ కుర్యా న్మార్జనం తు కుశోదకైః ।
ప్రణవేన తు సంయుక్తం క్షిపేద్వారి పదే పదే ॥5॥

'ఆపోహిష్టా' అను ఋక్ మంత్రంతో దర్భలతో తడిపిన నీటితో (మార్జనం) తుడవాలి. ఓం కారమును జపిస్తూ ఆ నీటిని మాటిమాటికి చల్లుకోవాలి.

రజస్తమఃస్వమోహోత్థాన్ జాగ్రత్స్వప్నసుషుప్తిజాన్ ।
వాఙ్మనః కర్మజాన్ దోషాన్ నవైతాన్నవభిర్దహేత్ ॥6॥

ప్రతినిత్యం మూడుసార్లు మూడువైదికకర్మలు చేయుట వలన భక్తుడు తొమ్మిది రకాల దోషాలను పోగొట్టుకొంటాడు. రజోగుణ సంబంధమైనవీ, తమోగుణసంబంధమైనవీ, మోహమునకు చెందినవీ, మేల్కొనివుండుటవలన, కలలయందు, గాఢనిద్రలో వున్నపుడు, మాటలాడునపుడు, ఆలోచించునపుడు, పనులు చేస్తున్నపుడు కలిగే దోషాలను నివారించగలుగుతాడు.

సముద్ధృత్యోదకం పాణౌ జప్త్వా చ ద్రుపదాం క్షిపేత్ ।
త్రిషడష్టౌ ద్వాదశధా వర్తయేదఘమర్షణమ్ ॥7॥

పవిత్రజలమును ఎడమచేతిలోనికి తీసుకొని "ద్ర్యుపదాం" మంత్రంతో అభిమంత్రించి శిరస్సుపై చల్లుకోవాలి అఘమర్షణ మంత్రాన్ని మూడు, ఆరు, ఎనిమిది, లేదా పన్నెండు మార్లు అఘమర్షణ చేసుకోవాలి.

ఉధృత్య చిత్రమిత్యాభ్యా ముపతిష్ఠే ద్దివాకరమ్ ।
దివా రాత్రౌ చ యత్పాపం సర్వం నశ్యతి తత్క్షణాత్ ॥8॥

తదనంతరం సూర్యునికి ఎదురుగా నిలబడి "ఉద్ధత్య" "చిత్ర" మున్నగు మంత్రాలతో సూర్యోపస్థానం చేయాలి. దీనివలన మానవుడు పగలుగాని, రాత్రిగాని చేసిన సమస్త పాపములూ నశిస్తాయి.

పూర్వసన్ధ్యాం జపంస్తిష్ఠేత్పశ్చిమాముపవిశ్య చ ।
మహావ్యాహృతిసంయుక్తాం గాయత్రీం ప్రణవాన్వితామ్ ॥9॥

ప్రాతః సంధ్యలో నిలబడి సాయంసంధ్యలో కూర్చుండి ప్రణవంతోను గొప్ప వ్యాహృతులతో అనగా 'భూః భుః స్వః' అను అక్షరములతో సంయోజనం చేసి గాయత్రీ మంత్ర జపం చేయాలి.

దశభిః జన్మజనితం శతేన తు పురాకృతమ్ ।
త్రియుగం తు సహస్రేణ గాయత్రీ హన్తి దుష్కృతమ్ ॥10॥

ఈ విధంగా గాయత్రీమంత్రమును పదిసార్లు జపిస్తే ఈ జన్మలో చేసిన పాపములన్నియూ పోతాయి. వందసార్లు జపిస్తే పూర్వజన్మలలో చేసిన పాపములన్నియు పటాపంచలవుతాయి. మరియు వెయ్యిసార్లు గాయత్రీజపం చేస్తే మూడు యుగములలో చేసిన పాపములు నశిస్తాయి. (కృత, ద్వాపర, త్రేతాయుగాలు).

రక్తా భవతి గాయత్రీ సావిత్రీ శుక్లవర్ణికా ।
కృష్ణా సరస్వతీ జ్ఞేయా సంధ్యాత్రయముదాహృతమ్ ॥11॥

గాయత్రీ అరుణ (ఎర్రని) రంగులోను, సావిత్రి శుక్లవర్ణం (తెల్లని రంగు)లోను, సరస్వతీ కృష్ణవర్ణం (నలుపు రంగు) గాను వుంటారు. వీరినే సంధ్యాత్రయం అంటారు.

ఓం భూర్విన్యస్య హృదయే ఓం భువః శిరసి న్యసేత్ ।
ఓం స్వరితి శిఖాయాఞ్చ గాయత్ర్యాః ప్రథమం పదమ్ ॥12॥

విన్యసేత్కవచే విద్వాన్ద్వితీయం నేత్రయో ర్న్యసేత్ ।
తృతీయేనాఙ్గవిన్యాసం చతుర్థం సర్వతో న్యసేత్ ॥13॥

గాయత్రీ మంత్రం యొక్క ప్రథమ వ్యాహృతి భూః అనుదానిని ఓం భూః హృదయాయ నమః హృదయమున నిలపాలి, ద్వితీయ వ్యాహృతి 'స్వః' అనుదానికి, 'ఓం స్వః శిఖాయై వషట్' అనే మంత్రంతో శిఖయందు న్యాసంచేయాలి. గాయత్రి మంత్రంలోని ప్రథమపాదమైన 'తత్సవితుర్వరేణ్యం'ను కవచము నందు, ద్వితీయ పాదమైన 'భర్గోదేవస్య ధీమహి' అనుదానిని నేత్రములందు, తృతీయ పాదమైన 'ధియో యో నః ప్రచోదయాత్' అనే మంత్రంతో అస్త్రమునందు చతుర్థ పాదాన్ని సర్వాంగములందు న్యాసంచేయాలి.

సంధ్యాకాలే తు విన్యస్య జపేద్వై వేదమాతరమ్ ।
శివస్తస్యాస్తు సర్వాజ్ఞే ప్రాణాయామ పరం న్యసేత్ ॥14॥

అంగన్యాస కరన్యాసములతో మూడు సంధ్యాకాలముల యందు, ప్రాతఃకాల, మాధ్యాహ్నిక, సాయంకాలముల యందు గాయత్రీ మాతను జపించిన వారికి సమస్త శుభములు కలుగుతాయి. ఈ న్యాసములు కనుక ప్రాణాయామంతో (ఓంకారంతో) జపిస్తే సర్వఅవయములు ఆరోగ్యం, శుభం పొందుతాయి.

త్రిపదా యా తు గాయత్రీ బ్రహ్మవిష్ణుమహేశ్వరీ ।
వినయోగమృషిచ్ఛందో జ్ఞాత్వా తు జపమాచరేత్ ॥
సర్వపాపవినిర్ముక్తో బ్రహ్మలోకమవాప్నుయాత్ ॥15॥

మూడు పాదములు గల గాయత్రీ మంత్రం (3×8=24 అక్షరములు గల) బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులతో సమానం. ఈ మంత్రమును దీనికి సంబంధించిన ఋషిని, ఛందస్సును తెలిసికొని జపించాలి. అలా జపిస్తే అన్ని పాపములు పోగొట్టుకొని బ్రహ్మలోకమును పొందుతాడు.

పరోరజసి సారం తం తురీయపదమీరితమ్ ।
తం హన్తి సూర్యః సన్ధ్యాయాం నోపాస్తిం కురుతే తు యః ॥16॥

నాలుగవ పాదం రజోగుణం లేనిదిగా సారభూతమయినదిగా తెలియుచున్నది. సంధ్యావందనం చేయనివాని శక్తిని సూర్యుడు నశింపచేస్తాడు.

తురీయస్య పదస్యాపి ఋషిర్నిర్మల ఏవ చ ।
ఛందస్తు దేవీ గాయత్రీ పరమాత్మా చ దేవతా ॥17॥

నాలుగవ పాదానికి ఋషి "నిర్మల" గాయత్రీదేవి ఛందస్సు. పరమాత్మ దేవత.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే సంధ్యావిధిర్నామ షట్త్రింశోఽధ్యాయః ॥36॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు సంధ్యావిధి అనే పేరుగల ముప్పైఆరవ అధ్యాయం సమాప్తం.

సప్తత్రింశోఽధ్యాయః – ముప్పైఏడవ అధ్యాయం

గాయత్రీమాహాత్మ్యమ్ – గాయత్రీమాహాత్మ్యం

హరిరువాచ – హరి పలికాడు.

గాయత్రీ పరమాదేవి భుక్తిముక్తిప్రదా చ తామ్ ।
యో జపేత్తస్య పాపాని వినశ్యన్తి మహాన్త్యపి ॥1॥

గాయత్రీ పరాదేవత సుఖసంతోషములనూ, మోక్షమునూ ప్రసాదిస్తుంది. గాయత్రిని జపించిన మానవుని పాపాలు అవెంతటివైనా నశిస్తాయి.

గాయత్రీకల్పమాఖ్యాస్యే భుక్తిముక్తిప్రదఞ్చ తత్ ।
అష్టోత్తరం సహస్రం వా అథవాఽష్టశతం జపేత్ ॥
త్రిసంధ్యం బ్రహ్మలోకీ స్యాచ్ఛతజప్తం జలం పిబేత్ ॥2॥

నేను ఇపుడు గాయత్రీకల్పం వర్ణిస్తాను. ఇది ఈ లోకంలో సుఖశాంతులూ పరలోకంలో మోక్షసుఖం ప్రసాదిస్తుంది. భక్తుడు ఈ కల్పం వెయ్యి ఎనిమిది సార్లు గాని, నూట ఎనిమిది సార్లు గాని జపించాలి. ప్రతి రోజు మూడుపూటల సంధ్యావందనం చేస్తే బ్రహ్మలోకాన్ని పొందుతాడు. నూర్లుసార్లు జపించిన తీర్థాన్ని సేవించాలి.

సంధ్యాయాం సర్వపాపఘ్నీం దేవీమావాహ్య పూజయేత్ ।
భూర్భువః స్వః స్వమన్త్రేణ యుతాం ద్వాదశనామభిః ॥3॥

సమస్తపాపములను పోగొట్టే గాయత్రీదేవిని సంధ్యాకాలమునందు ఆవాహనం చేసి పూజించాలి. భూః భువః స్వః అనే గాయత్రీ మంత్రంతో కూడిన పండ్రెండు నామాలతో పూజించాలి.

గాయత్ర్యై నమః సావిత్ర్యై సరస్వత్యై నమో నమః ।
వేదమాత్రే చ సాంకృత్యై బ్రహ్మాణీ కౌశికీ క్రమాత్ ॥4॥

గాయత్రీ దేవికి నమస్కారం, సావిత్రీ దేవికి, సరస్వతీ దేవికి నమస్కారం. వేదమాతకు, సాంకృతికి, బ్రహ్మాణికి, కౌశికికి నమస్కారాలు.

సాధ్వ్యై సర్వార్థసాధిన్యై సహస్రాక్ష్యై చ భూర్భువః ।
స్వరేవ జుహుయాదగ్నౌ సమిధాఽఽజ్యం హవిష్యకమ్ ॥5॥

సాధ్వికి, సర్వార్థసాధినికి (సమస్త వస్తువులను యిచ్చునది) సహస్రాక్షికి (వెయ్యి కన్నులుకలిగినటు వంటి దేవికి), 'భూ ర్భు వః స్వః' అని జపిస్తూ సమిధతో కూడిన నేతిని హవిష్యంగా అగ్నిలో హోమం చేయాలి.

అష్టోత్తరసహస్రం వాప్యథవాష్టశతం ఘృతమ్ ।
ధర్మకామాదిసిద్ధ్యర్థం జుహుయాత్ సర్వకర్మసు ॥6॥

ధర్మ కామాదులు సిద్ధించడానికి సమస్తకర్మలయందు వెయ్యి ఎనిమిది సార్లు గాని నూట ఎనిమిది సార్లు గాని నేతితో ఆహుతులీయాలి.

ప్రతిమాం చన్దనస్వర్ణనిర్మితాం ప్రతిపూజ్య చ ।
యథా లక్షం తు జప్తవ్యం పయోమూలఫలాశనైః ॥
అయుతద్వయహోమేన సర్వాన్ కామానవాప్నుయాత్ ॥7॥

మంచి గంధపుచెక్కతో గాని, బంగారముతో గాని తయారుచేసిన విగ్రహాన్ని పూజించాలి. భక్తుడు లక్షపర్యాయాలు ఈ జపం కేవలం దుంపలు పాలు, పండ్లు తింటూ పూర్తి చేయాలి. ఇరవైవేల సార్లు హోమంచేయడంవల్ల సమస్త కోరికలు సిద్ధిస్తాయి.

ఉత్తరే శిఖరే జాతా భూమ్యాం పర్వతవాసిని ।
బ్రహ్మణా సమనుజ్ఞాతా గచ్ఛ దేవి యథా సుఖమ్ ॥8॥

దీనిని విసర్జన మంత్రమంటారు. ఓ దేవతా! ఉత్తర పర్వతశిఖరప్రాంతమున పుట్టినదానా! ఈ భూమండలంలో పర్వతంపై నివసించుటకు బ్రహ్మచే అనుమతి పొందినదానా! నీ సంతోషం కొరకు అనుమతించబడిన ప్రాంతం చేరు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే గాయత్రీమాహాత్మ్యం నామ సప్తత్రింశోఽధ్యాయః ॥37॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ఆచారకాండయందు గాయత్రీమాహాత్మ్యం అనే పేరుగల ముప్పై ఏడవ అధ్యాయం సమాప్తం.



అష్టత్రింశోఽధ్యాయః – ముప్పైఎనిమిదవ అధ్యాయం

దుర్గాజప పూజాబలిమంత్రనిరూపణమ్ – దుర్గాజప పూజాబలిమంత్రనిరూపణం

హరిరువాచ – హరి పలికాడు.

నవమ్యాదౌ యజేద్దుర్గాం హ్రీం దుర్గే రక్షిణీతి చ ।
మాతర్మాతర్వరే దుర్గే సర్వకామార్థసాధనే ॥1॥

అనేన బలిదానేన సర్వాన్ కామాన్ ప్రయచ్ఛ మే ।

నవమినాడు భక్తుడు హ్రీం అను బీజాక్షరమును జపిస్తూ హ్రీం దుర్గారక్షిణీ అని జపించాలి. ఓ అమ్మా! ఓ అద్భుతమైన తల్లీ! సమస్తమైన కోరికలు తీర్చి, సంపదలు ఇచ్చుదానా! పూజలందుకొని (మొక్కులు అందుకొని) నా కోర్కెలు తీర్చు.

గౌరీ కాలీ ఉమా దుర్గా భద్రా కాన్తిః సరస్వతీ ॥2॥

మఙ్గలా విజయా లక్ష్మీః శివా నారాయణీ క్రమాత్ ।
మార్గే తృతీయామారభ్య పూజయేన్న వియోగభాక్ ॥3॥

మార్గశీర్షమాసమునందలి తదియ (శుక్లపక్షమున గాని, కృష్ణపక్షమునగాని) మొదలుకొని క్రమంగా ఈ దేవతలను మధ్యలో మానకుండగా పూజించాలి. వారు గౌరీ, కాళీ, ఉమా, దుర్గా, భద్రకాళి, సరస్వతీ, మంగళా, విజయా, లక్ష్మీ, శివా నారాయణులు.

అష్టాదశభుజాం ఖేటకం ఘంటాం దర్పణం తర్జనీమ్ ।
ధనుర్ధ్వజం డమరుకం పరశుం పాశమేవ చ ॥4॥

శక్తిముద్గర శూలాని కపాలశరకాంకుశాన్ ।
వజ్రం చక్రం శలాకాఞ్చ అష్టాదశభుజాం స్మరేత్ ॥5॥

మన్త్రైః శ్రీభగవత్యాశ్చ ప్రవక్ష్యామి జపాదికమ్ ॥6॥

భక్తుడు పదునెనిమిది భుజాలతో కూడిన దేవతలను స్మరించి పద్దెనిమిది చేతులతో ధరించిన ఆయుధాలు: గద, గంట, అద్దం, చూపుడు వ్రేలు, ధనుస్సు, జండా, చిన్నడోలు, గొడ్డలి, త్రాడు, శక్తి, అంకుశం, త్రిశూలం, పుర్రె పిడుగు, వజ్రాయుధం, చక్రం, లోహపుకడ్డీ, రోకలి వీటిని ధరించిన దేవతను పూజించాలి.

ఆయా మంత్రములతో దుర్గాదేవిని పూజించు విధానమును నేను ఇపుడు నీకు విశదీకరిస్తాను.

ఓం నమో భగవతి చాముణ్డే శ్మశానవాసిని కపాలహస్తే మహాప్రేతసమారూఢే మహావిమానమాలాకులే కాల రాత్రి బహుగణపరివృతే మహాముఖే బహుభుజే ఘంటాడమరుకికిఙ్కిణీకే అట్టాట్టహాసే కిలి కిలి హుం సర్వనాద

శబ్దబహులే గజచర్మప్రావృతశరీరే రుధిరమాంసదిగ్ధే లోలోగ్రజిహ్వే మహారాక్షసి రౌద్రదంష్ట్రాకరాలే భీమాట్టహాసే స్ఫురితవిద్యుత్సమప్రభే చల చల కరాళనేత్రే హిలి హిలి నలం ప్రవేశయ హుం జిహ్వే త్రిం భ్రుకుటముఖి ఓంకార భద్రాసనే కపాలమాలావేష్టితే జటాముకుటశశాఙ్కధారిణి అట్టాట్టహాసే కిలి కిలి హుం హుం దంష్ట్రాఘోరాంధకారిణి సర్వవిఘ్నవినాశిని ఇదం కర్మ సాధయ సాధయ శీఘ్రం కురు కురు కహ కహ అంకుశేన సమనుప్రవేశయ వఙ్గ వఙ్గ కమ్పయ కమ్పయ చల చల చాలయ చాలయ రుధిరమాంసమద్యప్రియే హన హన కుట్ట కుట్ట ఛింద ఛింద మారయ మారయ అనుభ్రామ వజ్రశరీరం సాధయ సాధయ త్రైలోక్యగతమపి దుష్టం వా గృహీతమగృహీతమావేశయ ఆవేశయ క్రామయ క్రామయ నృత్య నృత్య బన్ధ బన్ధ వల్గ వల్గ కోటరాక్షి ఊర్ధ్వకేశి ఉలూకవదనే కరకిఙ్కిణి కరఙ్కమాలాధారిణి దహ దహ పచ పచ గృహ్ణ గృహ్ణ మణ్డలమధ్యే ప్రవేశయ ప్రవేశయ కావిలమ్బసి బ్రహ్మసత్యేన విష్ణుసత్యేన ఋషిసత్యేన రుద్రసత్యేన ఆవేశయ ఆవేశయ కిలి కిలి ఖిలి ఖిలి మిలి మిలి చిలి చిలి వికృతరూపధారిణి కృష్ణభుజఙ్గవేష్టితశరీరే సర్వగ్రహావేశిని ప్రలమ్బోష్ఠి భ్రూభగ్ననాసికే వికటముఖి కపిలజటే బ్రాహ్మి భఞ్జ భఞ్జ జ్వల జ్వల కాలముఖి ఖల ఖల పాతయ పాతయ రక్తాక్షి, ఘూరాష్ణయ ఘూర్ణాపయ భూమిం పాతయ పాతయ శిరో గృహ్ణ గృహ్ణ చక్షుర్మీలయ మీలయ భఞ్జ భఞ్జ పాదౌ గృహ్ణ గృహ్ణ ముద్రాం స్ఫోటయ స్ఫోటయ హుం హుం ఫట్ విదారయ విదారయ త్రిశూలేన భేదయ భేదయ వజ్రేణ హన హన దణ్డేన తాడయ తాడయ చక్రేణ ఛేదయ ఛేదయ శక్తినా భేదయ భేదయ దంష్ట్రయా దష్టయ దష్టయ కీలకేన కీలయ కీలయ కర్తరికయా పాటయ పాటయ అంకుశేన గృహ్ణ గృహ్ణ శిరోర్తి జ్వరమైకాహికం ద్వ్యాయాహికం త్ర్యాహికం చాతుర్థికం డాకినీస్కందగ్రహాన్ ముఞ్చాపయ ముఞ్చాపయ లల లల ఉత్థాపయ ఉత్థాపయ భూమిం పాతయ పాతయ గృహ్ణ గృహ్ణ బ్రహ్మాణి ఏహి ఏహి మహేశ్వరి ఏహి ఏహి కౌమారి ఏహి ఏహి వారాహి ఏహి ఏహి ఐంద్రి ఏహి ఏహి చాముణ్డే ఏహి ఏహి వైష్ణవి ఏహి ఏహి నారసింహి ఏహి ఏహి శివదూతి ఏహి ఏహి కపాలిని ఏహి ఏహి మహాకాలి ఏహి ఏహి రేవతి ఏహి ఏహి శుష్క రేవతి ఏహి ఏహి ఆకాశరేవతి ఏహి ఏహి హిమవంతచారిణి ఏహి ఏహి కైలాసచారిణి ఏహి ఏహి పరమన్త్రం ఛింది ఛింది కిలి కిలి బిమ్బే అఘోరే ఘోరరూపణి చాముండే రురుక్రోధాన్ధవినిఃసృతే అసురక్షయంకరి ఆకాశగామిని పాశేన బంధ బంధ సమయం తిష్ఠ తిష్ఠ మణ్డలం ప్రవేశయ ప్రవేశయ పాతయ పాతయ గృహ్ణ గృహ్ణ ముఖం బన్ధ బన్ధ చక్షుర్బన్ధయ బన్ధయ హృదయం బన్ధ బన్ధ హస్తపాదౌ బన్ధ బన్ధ దుష్టగ్రహాన్ సర్వాన్ బన్ధ బన్ధ దిశాం బన్ధ బన్ధ విదిశాం బన్ధ బన్ధ ఊర్ధ్వం బన్ధ బన్ధ అధస్తాద్ బన్ధ బన్ధ భస్మనా పానీయేన మృత్తికయా సర్షపైర్వా ఆవేశయ ఆవేశయ పాతయ పాతయ చాముండే కిలి కిలి విచ్చే హుం ఫట్ స్వాహా ॥7॥

అష్టోత్తరపదానాం హి మాలామన్త్రమయీ జపః ।

శ్మశానమున నివసించునటువంటి చాముండా దేవతకు నమస్కారం.(చండ అను రాక్షసుల సంహరించుటచే చాముండ అని పేరు) పుర్రెను చేతిలో ధరించినది, ఒక పెద్ద పిశాచం మీద కూర్చున్నదియు. ఆకాశంలో తిరుగు విమానములు కలిగినదియు, కాళరాత్రియు, అనేక గణములు చుట్టూ వుందునదియు, పెద్దనోరు చాల భుజములు కలదియును, గంటను ధరించినదియు, డోలు, కిణికిణి అనువాటిని ధరించినదియు, అనేక పరివారం (సేవకుల) తో కూడినదియు, కిలికిలి అని పెద్దగా నవ్వునదీ అయిన దేవతకు నమస్కారం. 'హుం' నమస్కారం ఓ దేవతా! అన్నిరకముల శబ్దములు చేస్తూ, తన శరీరమంతటను ఏనుగు చర్మముతో కప్పుకొంటూ, రక్తమును మాంసమును ఒంటి నిండ

పులుముకొంటూ, భయంకరమైన కళ్ళుమిరిమిట్లు కొలుపు వ్రేలాడుచున్న నాలుక కలిగి, ఓ గొప్పరాక్షసీ, చూచుటకు భయంకరమైన వికారమైన పెద్ద పెద్ద పళ్ళు కలిగినదానా, భయంకరంగా నవ్వుతున్నదానా, మెరుపు తీగవలె చాలా కాంతివంతమై, భయంకరమైన కళ్ళుకలిగిననామెకు నమస్కారం. హిలి హిలి చాచిన నాలుకకలదానా 'హుం' నీకు నమస్కారం. ఓ భ్రుకుటిముఖీ! (ముడిచిన కనుబొమ్మలు కలదానా!) పవిత్రస్థానమునకు ఓంకారం. పుర్రెల దండను ధరించినదానా! దట్టమైన వెంట్రుకలతో చేసిన కిరీటం ధరించినదానా! తలపై చంద్రుని ధరించినదానా! భయంకరంగా నవ్వుతున్నదానా! కిలి కిలి హుం హుం భయంకరమైన వికారమైనదానా! నీ పళ్ళతో నీవు భీకరభయంకరమైన చీకటిరాత్రిని సృజిస్తున్నావు. అడ్డంకులన్నింటిని తొలిగించి కోరిన కోర్కెలను నెరవేర్చుదానా! తొందరగా పూర్తి చేయుము. గదతో పాటు నన్ను కూడా ప్రవేశించనిమ్ము. వంగ వంగ వానిని భయకంపితుని చెయ్యి! భయకంపితుని చెయ్యి! ముందుకు కదులు, ముందుకు కదులు, నడిపించు నడిపించు. రక్తం, మాంసం, మద్యం ఇష్టపడుదానా! చంపు చంపు. దంచు దంచు (గట్టిగా కొట్టుట) ముక్కలు చేయుము ముక్కలు చేయుము! చంపు చంపు! (వజ్రంవలె) దృఢంగా శరీరం వుండునట్లు ప్రార్థింతుము. సాధించు సాధించు. మూడు లోకములలో నున్న దుర్మార్గులను హతమార్చుము (చంపుము) తీసికొనిన, తీసికొనకపోయిన వారియందు ఆవేశించు ఆవేశించు, ఆక్రమించు, ఆక్రమించు (ముందుకు నడిపించు) నృత్యం చేయుము, నృత్యం చేయుము. కట్టి వేయుము, కట్టివేయుము. నెమ్మదిగా పరుగెత్తు, నెమ్మదిగా పరుగెత్తు. గుడ్లగూబ ముఖం కలదానా! లోతుకుపోయిన కళ్ళు కలదానా! పైకి కట్టిన జుట్టుకలదానా! కింకిణిలు చేతియందు కలదానా! అస్థిపంజరములతో చేసిన దండను ధరించినదానా! మండు, మండు. వండు, వండు. పట్టుకొను, పట్టుకొను. అతనిని మండల మధ్యభాగమునకు ప్రవేశించనిమ్ము. ఎందుకు ఆలస్యం చేస్తున్నావు? బ్రహ్మపై ప్రతిజ్ఞ చేస్తూ విష్ణువుపై ప్రతిజ్ఞ చేస్తూ ఋషులపై ప్రతిజ్ఞ చేస్తూ రుద్రునిపై (శివునిపై) ప్రతిజ్ఞ చేస్తూ పురికొల్పు, పురికొల్పు. కిలి కిలి ఖిలి ఖిలి మిలి మిలి చిలి చిలి వికారమైన ఆకారంను ధరించినదానా! నల్లని పాముతో కప్పబడిన (చుట్టబడిన) శరీరం కలదానా! అన్ని గ్రహముల యందు ఆవేశించుదానా! బయటకు వ్రేలాడుచున్న పెదవులు కలదానా! కనుబొమ్మల మధ్యన దాగిన ముక్కు కలదానా! వికారమైన ముఖం కలదానా! నల్లని లేక బూడిద రంగు జటలు కలదానా! ఓ బ్రాహ్మి ఛేదించు, ఛేదించు. మండించు, మండించు. నల్లని ముఖం కలదానా! ఖల ఖల పడవేయు పడవేయు. ఎర్రని కళ్ళు కలదానా! దొర్లించు ఇతరుల దొర్లింపచేయుము. భూమిపై పడవేయుము, పడవేయుము. తలను పట్టుకొను, పట్టుకొను. తీసికొను తీసికొను! నీ యొక్క పాదములను (తీసికొను) ముద్రలను (చిహ్నముల, గుర్తులను) చూపు! హుం హుం ఫట్ నీకు నమస్కారం. చొచ్చుకు పొమ్ము, చొచ్చుకు పొమ్ము. శక్తితో గ్రుచ్చుము. త్రిశూలంతో ఛేదించు. వేరుచేయి, వేరుచేయి. (వజ్రాయుధంతో) చంపు, చంపు. (కర్ర) దండముతో కొట్టు, కొట్టు. చక్రంతో వేరుచేయుము, వేరుచేయుము. శక్తిచేత చొచ్చుకు పొమ్ము, చొచ్చుకు పొమ్ము. గుండ్రని పళ్ళతో నీవు నవులు, నవులు. సూదితో గ్రుచ్చు, గ్రుచ్చు. (మేకుతో గ్రుచ్చు) కత్తెరతో కత్తిరించు కత్తిరించు అంకుశంతో పట్టుకొను పట్టుకొను. జ్వరంతోను తలనొప్పితోను రోజురోజుకు వృద్ధి అగు దానిని, రెండు రోజుల కొకసారి ఎక్కువగుచున్న జ్వరమును, మూడు రోజులు, నాలుగు రోజులు వుండు జ్వరం నుండి ఉపశమనం (తగ్గుటను)ను కలిగించు. డాకినీ స్కంధగ్రహముల నుండి ఉపశమనం (శాంతిని) కలిగించు. (ఢాకినీ అను భూతము యొక్క బారి నుండి

తప్పించు) పట్టుకొను లన లన ఎత్తు ఎత్తు భూమిపై పడవేయుము భూమిపై పడవేయుము. పట్టుకొను ఓ బ్రహ్మాణి! రమ్ము రమ్ము, ఓ మహేశ్వరీ! రమ్ము రమ్ము, ఓ కౌమారీ! రమ్ము రమ్ము, ఓ వారాహీ! రమ్ము రమ్ము, ఓ ఐంద్రీ! రమ్ము రమ్ము, ఓ చాముండీ! రమ్ము రమ్ము, ఓ వైష్ణవీ! రమ్ము రమ్ము, ఓ నారసింహా! రమ్ము రమ్ము, ఓ శివదూతీ! రమ్ము రమ్ము, ఓ కపాలనీ రమ్ము రమ్ము, ఓ మహాకాలీ! రమ్ము రమ్ము, ఓ రేవతీ! రమ్ము రమ్ము, ఓ శుష్కరేవతి! రమ్ము రమ్ము, ఆకాశరేవతీ! రమ్ము రమ్ము, ఓ హిమవంతచారిణీ! రమ్ము రమ్ము, ఓ కైలాసచారిణీ! రమ్ము రమ్ము, శత్రువుల మంత్రములను పోగొట్టు (ప్రభావం) కిలి కిలి బిమ్బే ఓ అఘోరా! ఘోరమైన ఆకారం కలదానా! ఓ చాముండా! భయంకర రుద్రరూపం కలదానా! రాక్షసులను నాశం చేయుదానా! ఆకాశమార్గమున పయనించుదానా! త్రాడులో కట్టి వేయుము కట్టివేయుము! కాలమా! ఆగు ఆగు మండలమును ప్రవేశించు ప్రవేశించు. పడవేయుము పడవేయుము పట్టుకొను పట్టుకొను! ముఖమును బంధించు ముఖమును బంధించు (నోరును బంధించు) కళ్ళను మూయుము మూయుము! హృదయమును బంధించు బంధించు! చేతులను పాదములను బంధించు బంధించు! చెడ్డగ్రహములన్నింటిని బంధించు బంధించు! దిక్కులను బంధించు బంధించు! మూలలను బంధించు బంధించు! పైన బంధించు బంధించు! క్రింద బంధించు బంధించు! బూడిద, నీరు నేల మట్టి ఆవాలుతో ఉత్తేజపరచి పడవేయుము పడవేయుము ఓ చాముండా! కిలి కిలి విచ్చే హుం ఫట్ స్వాహా! ఇది మంత్రరూపంలో ఒక వెయ్యి ఎనిమిది అక్షరములతో దండవలె అమర్చబడి మరల మరల జపించుటకు వీలుగావున్నది.

ఏకైకపదమష్ట సహస్రధా త్రిమధురాక్త తిలాష్ట సహస్రహెూమః ॥8॥

మహామాంసేన త్రిమధురాక్తేన అష్టోత్తరసహస్రం చ ఏకైకం చ పదం యజేత్ ।
తిలాంస్త్రిమధురాక్తాంశ్చ సహస్రంచాష్ట హోమయేత్ ॥9॥

మహామాంసం త్రిమధురాదథవా సర్వకర్మకృత్ ।
వారి సర్షప భస్మాది క్షేపాద్ యుద్ధాదికే జయః ॥10॥

ప్రతి పదమును ఎనిమిది వేలసార్లు జపించవలెను. తదుపరి వెయ్యిఎనిమిది సార్లు ఒక్కొక్క అక్షరమును మరల వెయ్యి సార్లు జపించుచు త్రిమధుర పదార్థములతో ముంచిన నువ్వులతో హోమము చేయవలయును. త్రిమధుర పదార్థములు ఏవి అనగా పంచదార, తేనె, స్వచ్ఛమైన వెన్న. నరమాంసముతో ముంచిన (పూయబడిన) పంచదార నెయ్యి తేనె పదార్థములతో వెయ్యి ఎనిమిది సార్లు హోమము చేయవలెను. లేక కేవలము పంచదార, తేనె, నెయ్యి ఈ మూడింటితో కలిపిన త్రిమధుర పదార్థమును నువ్వుగింజలతో హోమము చేయవలెను. యుద్ధసమయములందు నీరు, ఆవాలు బూడిద కలిపి జల్లిన యుద్ధములో విజయము తప్పక లభించును.

అష్టావింశభుజా ధ్యేయా అష్టాదశభుజాథవా ।
ద్వాదశాష్టభుజా వాపి ధ్యేయా వాపి చతుర్భుజా ॥11॥

అసిఖేటాన్వితౌ హస్తౌ గదా దణ్డయుతౌ పరౌ ।
శరచాపయుతౌ చాన్యౌ ఖడ్గముద్గరసంయుతౌ ॥12॥

శఙ్ఖ ఘణ్టాన్వితౌ చాన్యౌధ్వజదణ్డయుతౌ పరౌ ।
అన్యౌ పరశుచక్రాఢ్యౌ డమరు దర్పణా న్వితౌ ॥13॥

శక్తి హస్త్రాశ్రితౌ చాన్యౌ రటోణీ మూషలాన్వితౌ ।
పాశతోమరసంయుక్తౌ ఢక్కాపణవసంయుతౌ ॥14॥

తర్జ్యయంతీ పరేణైవ అన్యం కలకలధ్వనిమ్ ।
అభయస్వస్తికాద్యౌ చ మహిషఘ్నీ చ సింహిగా ॥15॥

మనము ధ్యానము చేయు దేవత ఇరువది ఎనిమిది భుజములు, పదునెనిమిది, పన్నెండు, ఎనిమిది లేక నాలుగు భుజములు కలిగిన దేవతను మనము ధ్యానము చేయవలయును. ఒక జత చేతులయందు కత్తి, చుర. మరియొక జత చేతుల యందు గద, దండము. మూడవ చేతుల జతయందు ధనస్సు, బాణము. నాలుగవ చేతుల జతయందు ఖడ్గం, ముద్గరం ధరించుచున్నది. వేరొక జతచేతులయందు శంఖము ఘంట వుండును. మరియొక జతయందు జండా, దండం వుండును. మరియొక జత చేతులందు గొడ్డలి, చక్రం ఉండును. వేరొక జత చేతులయందు డమరు, అద్దం వుండును. ఒక జత చేతులయందు శక్తి (సామర్థ్యము). నృత్యభంగిమలు, మరియొక జత చేతులయందు రోకళ్ళు, మరియొక జత చేతులయందు పాశం, తోమరం వుండును. వేరొక జత చేతులయందు ఢక్క, పణవం అనే రెండు రకముల డోళ్ళు వుండును. ఆ దేవత ఒక చేతితో రాక్షసులను బెదిరిస్తుంది. మరొక చేతితో ఆమె కోలాహలధ్వనిని చేస్తుంది. ఒక చేతితో అభయముద్రను చూపుతుంది. వేరొక చేతితో స్వస్తికముద్రను చూపుతుంది. ఆ విధంగా మహిషఘ్ని (మహిష అను రాక్షసుని చంపినది) సింహం మీద స్వారీ చేస్తుంది.

జయ త్వం కలభూతేశే సర్వభూతసమావృతే ।
రక్ష మాం నిజభూతేభ్యో బలిం గృహ్ణ నమోఽస్తు తే ॥16॥

దెయ్యములకు, భూతములకు దేవతా, నీకు జయం కలుగుగాక! (సమస్త) అన్ని పిశాచాదులతో కూడుకొనిన దానా! ఈ నా యొక్క బలిని మరియు నమస్కారమును (గ్రహించు స్వీకరించు) తీసికొనుము.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే దుర్గాజప పూజాబలిమంత్ర నిరూపణం నామ అష్టత్రింశోఽధ్యాయః ॥38॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు దుర్గాజప పూజా బలి మంత్రనిరూపణం అనే పేరుగల ముప్పైఎనిమిదవ అధ్యాయం సమాప్తం.



ఏకోనచత్వారింశోఽధ్యాయః - ముప్పైతొమ్మిదవ అధ్యాయం

సూర్యార్చనప్రకారః - సూర్యార్చనప్రకారం

రుద్ర ఉవాచ - శివుడు చెప్పాడు.

పునర్దేవార్చనం బ్రూహి సంక్షేపేణ జనార్దన ।
సూర్యస్య విష్ణురూపస్య భుక్తిముక్తిప్రదాయకమ్ ॥1॥

ఓ జనార్దనా! మరల క్లుప్తంగా విష్ణువుతో సమానమైన సూర్యదేవతారాధనను వివరించు. అట్లు చేయుటవలన ఈ లోకమునందు సుఖసంతోషములు, పరలోకమున మోక్షం కలుగుతాయి. ఆ ఆరాధనవలన పై ఫలితములు కలుగుతాయి.

వాసుదేవ ఉవాచ - వాసుదేవుడు పలికాడు.

శృణు సూర్యస్య రుద్ర త్వం పునర్వక్ష్యామి పూజనమ్ ।
ఓం ఉచ్చైఃశ్రవసే నమః ఓం అరుణాయ నమః ఓం దణ్డినే నమః ఓం పిఙ్గలాయ నమః ॥
ఏతే ద్వారే ప్రపూజ్యా వై ఏభిర్మన్త్రైః వృషధ్వజ ॥2॥

ఓ రుద్రా! విను. నేను మరల సూర్యారాధన విధానం వివరిస్తాను. ఓం ఉచ్చైశ్రవసమునకు నమస్కారం (సముద్రమును చిలికినపుడు బయలువెడలిన గుర్రమునకు ఉచ్చైశ్రవసము అనిపేరు) ఓం అరుణునికి నమస్కారం. ఓం దండికి నమస్కారం. ఓం పింగళునికి నమస్కారం. ఓ ఎద్దు గుర్తుగల జండా కలవాడా! ఈ మంత్రములతో వారిని ద్వారం వద్దనే (గుమ్మంవద్ద) పూజించాలి.

ఓ అం భూతాయ నమః ।

ఇమం తు పూజయేన్మధ్యే ప్రభూతామలసంజ్ఞకమ్ ।

ఓం అం విమలాయ నమః । ఓం అం సారాయ నమః । ఓం అం ఆధారాయ నమః । ఓం అం పరమ సుఖాయై నమః ॥

ఇత్యాగ్నేయ దిక్కోణేషు పూజ్యా వై విమలాదయః ॥3॥

ఓం అం భూతమునకు నమస్కారం. 'ప్రభూతామల' అను పేరు గలిగిన ఇతనికి భక్తుడు మధ్య భాగమున పూజించాలి. ఓం అం 'విమల' అను రూపమునకు నమస్కారం. 'ఓం అం' సార అను రూపమునకు నమస్కారం. ఓం అం 'ఆధార' అను రూపమునకు నమస్కారం. ఓం అం పరమ ముఖ విమల మరియు ఇతరులకు నమస్కారం. వీరందరిని ఆగ్నేయదిక్కునందు మరియు ఇతర మూలలందు పూజించాలి.

ఓం పద్మాయ నమః । ఓం కర్ణికాయై నమః । మధ్యే తు పూజయేత్ రుద్ర పూర్వాదిషు తథైవ చ । దీప్తాద్యాః పూజయేన్మధ్యే పూజయేత్సర్వతో ముఖీమ్ ।

ఓం వాం దీప్తాయై నమః । ఓం వీం సూక్ష్మాయై నమః । ఓం పూం భద్రాయై నమః । ఓం వైం జయాయై నమః । ఓం వౌం విభూత్యై నమః । ఓం వం అఘోరాయై నమః । ఓం వం విద్యుతాయై నమః । ఓం వః విజయాయై నమః । ఓం సర్వతోముఖ్యై నమః ॥4॥

ఓం పద్మకు నమస్కారం. ఓం కర్ణమునకు నమస్కారం. భక్తుడు వీరిని మంత్రముతో గీయబడిన చిత్తరువునందు పూజించాలి. దీప్త మరియు ఇతరులను తూర్పు మరియు ఇతర దిక్కులందు, సర్వతోముఖి అను దేవతను మధ్యభాగమున పూజించాలి. ఓం వాం దీప్తకు నమస్కారము. ఓం వీం సూక్ష్మకు నమస్కారం. ఓం వూం భద్రకు నమస్కారం. ఓం వైం జయకు నమస్కారం. ఓం వౌం విభూతికి (సంపదకు) నమస్కారం. ఓం వం అఘోరకు నమస్కారం. ఓం వం విద్యుతకు నమస్కారం. ఓం వః విజయకు నమస్కారం. ఓం సర్వతోముఖికి నమస్కారం.

ఓం అర్కాసనాయ నమః । ఓం హ్రాం సూర్యమూర్తయే నమః ।
ఏతాస్తు పూజయేన్మధ్యే హృన్మంత్రాన్ శృణు శఙ్కర ।
ఓం హం సం ఖం ఖఖోల్కాయ క్రాం క్రీం సః స్వాహా । సూర్యమూర్తయే నమః ।
అనేనావాహనం కుర్యాత్స్థాపనం సన్నిధానకమ్ । సన్నిరోధనమన్త్రేణ సకలీకరణం తథా ॥5॥

సూర్యుని స్థానమునకు (చోటు) నమస్కారం. ఓం హ్రాం సూర్యునియొక్క ప్రతిమకు నమస్కారం. వీటిని మధ్య భాగమునందు పూజించాలి. ఓ శంకరా! హృన్మంత్రములను విను. ఓం హం సం ఖం ఖఖోల్కాయ క్రాం క్రీం సః కి స్వాహా । సూర్యుని ప్రతిమకు నమస్కారము. దీనితో ఆహ్వానించుట, ప్రతిష్ఠించుట దగ్గరకు తీసికొని వచ్చుట మొదలగువానిని చేయాలి. సకలీకరణం ప్రోగుచేయుట మొదలగు వాటిని సన్నిరోధన మంత్రములతో (పారద్రోలుట) చేయాలి.

ముద్రాయ దర్శనం రుద్ర మూలమన్త్రేణ పూజయేత్ ।
తేజో రూపం రక్తవర్ణం సితపద్మోపరిస్థితమ్ ॥
ఏకచక్రరథారూఢం ద్విబాహుం ధృతపఙ్కజమ్ ॥6॥

ఆయా ముద్రలను చూపాలి. ఓ రుద్రా! ఆ భక్తుడు మూలమన్త్రములతో పూజించాలి! ఎర్రని తేజోరూపంతో తెల్లని పద్మమునందు కూర్చున్నవాడును ఒకే చక్రంతో కూడిన రథమునందెక్కినవాడును, రెండు భుజములు కలిగినవాడును, పద్మమును చేత పూనినవాడును అయిన సూర్యుని ధ్యానించాలి.

ఓం ధ్యాయేత్సదా సూర్యం మూలమన్త్రం శృణుష్వ చ ।
ఓం హ్రాం హ్రీం సః సూర్యాయ నమః ॥7॥

సూర్యుని ఈ మంత్రములతో ధ్యానించాలి. ఈ మూలమంత్రమును విను. ఓం హ్రాం హ్రీం సః సూర్యునికి నమస్కారం.

వారత్రయం పద్మముద్రాం బిమ్బముద్రాం చ దర్శయేత్ । ఓం ఆం హృదయాయ నమః ।
ఓం అర్కాయ శిరసే స్వాహా! ఓం అః భూర్భువః స్వః జ్వాలిని శిఖాయై వషట్ ।
ఓం హుం కవచాయ హుం । ఓం భాం నేత్రాభ్యాం వౌషట్! ఓం వః అస్త్రాయ ఫట్ ఇతి ॥8॥

భక్తుడు బింబముద్రను, పద్మముద్రను మూడుసార్లు చూపాలి. ఓం అం హృదయమునకు నమస్కారం. ఓం స్వాహా సూర్యునికి తలకు, ఓం అః భూర్భువః స్వః వషట్ జ్వాలినికి శిఖముడికి నమస్కారం. ఓం హుం కవచమునకు నమస్కారం. ఓం భాం వౌషట్ రెండు కన్నులకు ఓం వః ఫట్ ఆయుధమునకు నమస్కారం.

ఆగ్నేయ్యామథవైశాన్యాం నైఋత్యామర్చయేద్వర ।
హృదయాది హి వాయవ్యాన్ నేత్రఞ్చాన్తః ప్రపూజయేత్ ॥9॥

భక్తుడు హృదయం మొదలగు వానిని పూజించాలి. ఆగ్నేయమున, ఈశాన్యమున, నైఋతి యందు, వాయవ్యమున, కన్ను మధ్యనుంచి పూజించాలి.

దిక్ష్వస్త్రం పూజయేద్రుద్ర సోమం తు శ్వేతవర్ణకమ్ ।
దలే పూర్వేఽర్చయేద్రుద్ర బుధం చామీకరప్రభమ్ ॥10॥

ఓ శివా! అన్ని దిక్కుల యందు ఆయుధాన్ని పూజించాలి. తెల్లని రంగు కలిగిన చంద్రుని ఆయా దిక్కులందు పూజించాలి. ఓ శివా! తూర్పురేకు నందు ఆ భక్తుడు బంగారు వన్నె గల బుధుని పూజించాలి.

దక్షిణే పూజయేత్ రుద్ర పీతవర్ణం గురుం యజేత్ ।
పశ్చిమే చైవ భూతేశముత్తరే భార్గవంసితమ్ ॥11॥

ఓ రుద్రా! దక్షిణభాగంలో పసుపురంగుతో వున్న గురువును పూజించాలి. పడమట భూతేశుని (దెయ్యములకు భూతములకు ప్రభువు), ఉత్తరదిక్కున తెల్లనిరంగుతో కూడిన భార్గవుని పూజించాలి.

రక్తమఙ్గారకఞ్చైవ ఆగ్నేయే పూజయేద్ధర ।
శనైశ్చరం కృష్ణవర్ణం నైరృత్యాం దిశి పూజయేత్ ॥12॥

ఓ శివా! ఎర్రని రంగు కలిగిన అంగారకుని ఆగ్నేయమునందు పూజించాలి. నల్లని రంగుకల శనీశ్వరుని నైఋతిదిక్కునందు పూజించాలి.

రాహుం వాయవ్యదేశే తు నన్ద్యావర్తనిభం హర ।
ఐశాన్యాం ధూమ్రవర్ణం తు కేతుం సంపరిపూజయేత్ ॥13॥

ఓ హరా! ఆ భక్తుడు వాయవ్యదిక్కునందు రాహువును పూజించాలి. అతని రంగు నందావర్తమనే పువ్వురంగులో వుంటుంది. ఈశాన్యమందు పొగరంగులో వున్న కేతువును పూజించాలి.

ఏభిర్మన్త్రైర్మహాదేవ తచ్ఛృణుష్వ శఙ్కర ।
ఓం సోం సోమాయ నమః । ఓం బుం బుధాయ నమః । ఓం బృం బృహస్పతయే నమః ।
ఓం భం భార్గవాయ నమః । ఓం అం అంగారకాయ నమః । ఓం శం శనైశ్చరాయ నమః ।
ఓం రం రాహవే నమః । ఓం కం కేతవే నమః। ఇతి ॥14॥

ఇవి మంత్రములు. ఓ శంకరా! విను ఓం సోం చంద్రునికి నమస్కారం. ఓం బుం బుధుడుకు నమస్కారం. ఓం బృం బృహస్పతికి నమస్కారం. ఓం భం భార్గవునకు నమస్కారం. ఓం అం అంగారకునకు నమస్కారం. ఓం శం శనీశ్వరునికి నమస్కారం. ఓం రం రాహువునకు నమస్కారం. ఓం కం కేతువునకు నమస్కారం.

పాద్యాదీన్ మూలమన్త్రేణ దత్త్వా సూర్యాయ శఙ్కర ।
నైవేద్యాన్తే ధేనుముద్రాం దర్శయేత్సాధకోత్తమః ॥15॥

ఓ శంకరా! ఉత్తమసాధకుడు మూలమంత్రంతో సూర్యునికి కాళ్ళు కడుగుకొనుటకు నీటిని యిచ్చి, (పాద్యం) నైవేద్యం సమర్పించిన తరువాత ధేనుముద్రను చూపించాలి.

జప్త్వా చాష్టసహస్రం తు తచ్చ తస్మై సమర్పయేత్ ।
ఐశాన్యాదిషు భూతేశ తేజశ్చణ్డస్తు పూజయేత్ ॥16॥

మంత్రమును ఎనిమిది వేల సార్లు జపించి, దానిని సూర్యునికి అర్పించాలి. ఓ భూత పిశాచాలకధిపతీ! ఈశాన్యదిశయందు సూర్యుని యొక్క శక్తిని (తేజశ్చండ) ఈ మంత్రంతో పూజించాలి.

ఓం తేజశ్చండాయ హుం ఫట్ స్వధాస్వాహా వౌషట్ ।
నిర్మాల్యం చార్పయేత్ తస్మై హ్యర్ఘ్యం దద్యాత్తతో హర ॥17॥

'ఓం తేజశ్చండాయ హుం ఫట్ స్వధా స్వాహా వౌషట్' తరువాత ఆ భక్తుడు పువ్వులతో అర్ఘ్యము (నీరు ఒదులుట)లతో పూజించాలి. (నువ్వులు, బియ్యం)

తిలతణ్డులసంయుక్తం రక్తచందనచర్చితమ్ ।
గంధోదకేన సంమిశ్రం పుష్పధూపసమన్వితమ్ ॥18॥

నువ్వులు, బియ్యం, ఎర్రచందనం, గంధపు నీటితో కూడిన మిశ్రమం (కలిపిన) పువ్వులు ధూపంతో కూడిన సపర్యలను చేయాలి.

కృత్వా శిరసి తత్పాత్రం జానుభ్యామవలింగితః ।
దద్యాదర్ఘ్యంతు సూర్యాయ హృన్మన్త్రేణ వృషధ్వజ ॥19॥

ఓ ఎద్దుగుర్తు గల జండా కలవాడా! ఆ పాత్రను నెత్తినపెట్టుకొని మోకాళ్ళను ఆధారంగా చేసికొని, హుం అను మంత్రంతో సూర్యునికి అర్పించాలి.

గణం గురూన్ ప్రపూజ్యాథ సర్వాన్దేవాన్ ప్రపూజయేత్ ।
ఓం గం గణపతయే నమః । ఓం అం గురుభ్యో నమః ॥20॥

గణములను, గురువులను పూజించిన తరువాత మిగతా దేవతల నందరినీ అతడు పూజించాలి. ఓం గం గణాధిపతికి నమస్కారం. ఓం అం గురువులకు నమస్కారం.

సూర్యస్య కథితా పూజా కృత్వైతాం విష్ణులోకభాక్ ॥21॥

ఈ విధంగా నేను సూర్యుని పూజించు విధం వివరించాను. దీనిని శ్రద్ధగా చేసినవానికి విష్ణులోకం ప్రాప్తిస్తుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే సూర్యార్చనప్రకారో నామ ఏకోన చత్వారింశోఽధ్యాయః ॥39॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు సూర్యార్చనప్రకారం అనే పేరుగల ముప్పైతొమ్మిదవ అధ్యాయం సమాప్తం.

చత్వారింశోఽధ్యాయః – నలబైయవ అధ్యాయం

మహేశ్వరపూజావిధిః – మహేశ్వరపూజావిధి

శఙ్కర ఉవాచ – శంకరుడు పలికాడు.

మాహేశ్వరీఇ్చ మే పూజాం వద శఙ్ఖగదాధర ।
జ్ఞాత్వా మానవాః సిద్ధిం గచ్ఛన్తి పరమేశ్వర ॥1॥

ఓ శంఖ చక్రములను ధరించిన ప్రభూ! దయతో మాహేశ్వరీ పూజావిధానం వివరించు. మానవులు దీనిని తెలిసికొని ఎలా సిద్ధి పొందుతున్నారో తెలుపు.

హరిరువాచ – హరి పలికాడు.

శృణు మాహేశ్వరీం పూజాం కథ్యమానాం వృషధ్వజ ।
ఆదౌ స్నాత్వా తథాచమ్య హ్యాసనే చోపవిశ్య చ ॥
న్యాసం కృత్వా మణ్డలే వై పూజయేచ్చ మహేశ్వరమ్ ॥2॥

ఓ వృషధ్వజా! మహేశ్వరి పూజా విధానం విను. నేను ఇపుడు వర్ణిస్తాను. స్నానం, ఆచమనం (పవిత్రమైన నీటిని మూడుసార్లు నోటిలోనికి తీసికొనుట అచ్యుతాయ నమః, అనంతాయ నమః , గోవిందాయ నమః అనుపేర్లు స్మరించాలి). తర్వాత భక్తుడు తన యొక్క పవిత్రమైన ఆసనంపై కూర్చుని అంగన్యాసకరన్యాసములు చేయాలి. పూజించాలి.

మన్త్రైరేతైర్మహేశాన పరివారయుతం హరమ్ । ఓం హాం శివాసనదేవతా ఆగచ్ఛత ఇతి ।
అనేనావాహయేద్రుద్ర దేవతా ఆసనస్య యాః ॥3॥

మంత్రంచే పవిత్రమైన ఆసనమునందు మహేశ్వరుని పూజించాలి. ఈ మన్త్రములతో మహేశ్వరుని, అతని పరివారమును (సేవకులను) పూజించాలి. ఓం హాం శివుని ఆసనమునకు దగ్గరవున్న దేవతలారా! రండి అని ఆసనమునకు సంబంధించిన దేవతలను భక్తుడు ఆహ్వానించాలి.

ఓం హాం గణపతయే నమః । ఓం హాం సరస్వత్యై నమః । ఓం హాం నన్దినే నమః । ఓం హాం మహాకాలాయ నమః । ఓం హాం గంగాయై నమః । ఓం హాం లక్ష్మైనమః । ఓం హాం అస్త్రాయ నమః । ఇతి । ఏతే ద్వారే ప్రపూజ్యా వై స్నానగంధాదిభిర్హర ॥4॥

ఓం హాం గణపతికి నమస్కారం. ఓం హాం సరస్వతీ దేవికి నమస్కారం. ఓం హాం నందినికి నమస్కారం. ఓం హాం మహాకాలునికి నమస్కారం. ఓం హాం గంగాదేవికి నమస్కారం. ఓం హాం లక్ష్మీదేవికి నమస్కారం. ఓం హాం ఆయుధమునకు నమస్కారం. ఓ హరా! వీరిని ద్వారం వద్దనే స్నానము గంధములతో పూజించాలి.

ఓం హాం బ్రహ్మణే వాస్త్వధిపతయే నమః। ఓం గురుభ్యో నమః। ఓం హాం ఆధారశక్త్యై నమః। ఓం హాం అనన్తాయ నమః। ఓం హాం జనాయ నమః। ఓం హాం వైరాగ్యాయ నమః। ఓం హాం ఐశ్వర్యాయ నమః। ఓం హాం అధర్మాయ నమః। ఓం హా అజ్ఞానాయ నమః। ఓం హాం అవైరాగ్యాయ నమః। ఓం హాం అనైశ్వర్యాయ నమః। ఓం హాం ఊర్ధ్వఛందాయ నమః। ఓం హాం అధశ్ఛందాయ నమః। ఓం హాం పద్మాయ నమః। ఓం హాం కర్ణికాయై నమః। ఓం హాం వామాయై నమః। ఓం హాం జ్యేష్ఠాయై నమః। ఓం హాం రౌద్ర్యై నమః। ఓం హాం కాల్యై నమః। ఓం హాం కలవికరిణ్యై నమః। ఓం హాం బలప్రమథిన్యై నమః। ఓం హాం సర్వభూత దమన్యై నమః। ఓం హాం మనోన్మన్యై నమః। ఓం హాం మణ్డల త్రితయాయ నమః। ఓం హాం హౌం హం శివమూర్తయే నమః। ఓం హా విద్యాధిపతయే నమః। ఓం హాం హీం హౌం శివాయ నమః। ఓం హాం హృదయాయ నమః। ఓం హాం శిరసే నమః। ఓం హూం శిఖాయై నమః। ఓం హైం కవచాయ నమః। ఓం హౌం నేత్ర ద్వయాయ నమః। ఓం హః అస్త్రాయ నమః। ఓం సద్యోజాతాయ నమః ॥5॥

ఓం హాం వాస్తుదేవత అయిన బ్రహ్మకు నమస్కారం. ఓం హాం గురువులకు నమస్కారం. ఓం హాం ఆధారశక్తికి నమస్కారం. ఓం హాం అనంతునికి నమస్కారం. ఓం హాం ధర్మము (మంచిలక్షణము)నకు నమస్కారం. ఓం హాం జ్ఞాన(తెలివి)మునకు నమస్కారం. ఓం హాం వైరాగ్యమునకు నమస్కారం. (దేనియందు ఆసక్తి లేకుండుట) ఓం హాం సంపదకు నమస్కారం. ఓం హాం అధర్మము (పాపం, చెడు లక్షణం)నకు నమస్కారం. ఓం హాం తెలివి తక్కువ తనము(అజ్ఞాన)నకు నమస్కారం. ఓం హాం వైరాగ్యము లేకుండుటకు నమస్కారం. ఓం హాం సంపద లేకుండుటకు నమస్కారం (బీదరికమునకు) ఓం హాం పైకి చెప్పబడు ఛందస్సునకు నమస్కారం. ఓం హాం క్రిందికి చెప్పబడు ఛందస్సునకు నమస్కారం. ఓం హాం పద్మమునకు నమస్కారం. ఓం హాం కర్ణమునకు నమస్కారం. ఓం హాం వామనునకు నమస్కారం. ఓం హాం జ్యేష్ఠునకు నమస్కారం. ఓం హాం రౌద్రమునకు నమస్కారం. ఓం హాం కలికి నమస్కారం. ఓం హాం కలవికరిణికి నమస్కారం. ఓం హాం బలప్రమాథినికి నమస్కారం. ఓం హాం సర్వభూతదమనికి (అన్ని ప్రాణులను అణిచి వేయువానికి) నమస్కారం. ఓం హాం మనోన్మనీకి నమస్కారం. ఓం హాం మూడు మండలములకు నమస్కారం. ఓం హాం హౌం హం శివుని ప్రతిమకు నమస్కారం. ఓం హాం విద్య అధిదేవతకు నమస్కారం. ఓం హాం హీం హౌం శివునికి నమస్కారం. ఓం హాం హృదయమునకు నమస్కారం. ఓం హీం తలకు (శిరస్సు) నమస్కారం. ఓం హుం జుట్టుముడికి (శిఖ) నమస్కారం. ఓం హైం తొడుగునకు (కవచము) నమస్కారం. ఓం హౌం మూడు కన్నులకు నమస్కారం. ఓం హః అస్త్రమునకు (ఆయుధమునకు) నమస్కారం. ఓం సద్యోజాతునికి నమస్కారం.

ఓం హాం సిద్ధ్యై నమః। ఓం హాం ఋద్ధ్యై నమః। ఓం హాం ద్యూతాయై నమః। ఓం హాం లక్ష్మ్యై నమః॥ ఓం హాం బోధాయై నమః। ఓం హాం కాల్యై నమః। ఓం హాం స్వధాయై నమః। ఓం హాం ప్రభాయై నమః సత్యస్యాష్టౌ కలా జ్ఞేయాః పూర్వపూర్వాదిషు స్థితాః ॥6॥

ఓం హాం సిద్ధికి నమస్కారం. ఓం హాం సంపదలకు నమస్కారం. ఓం హాం విద్యూతకు నమస్కారం. ఓం హాం లక్ష్మీదేవికి నమస్కారం. ఓం హాం బోధకు నమస్కారం. ఓం హాం కలికి నమస్కారం. ఓం హాం స్వధకు

నమస్కారం. ఓం హాం ప్రభకు నమస్కారం. వీటిని సత్యకు సంబంధించిన ఎనిమిది కళలుగా లేక భాగాలుగా తెలిసికోవాలి. వాటిని తూర్పు మరియు మిగతా భాగములందు ఉంచాలి, పూజించాలి.

ఓం హాం వామదేవాయ నమః। ఓం హాం రజసే నమః। ఓం హాం రక్షాయై నమః। ఓం హాం రత్యై నమః। ఓం హాం కన్యాయై నమః। ఓం హాం కామాయై నమః। ఓం హాం సజన్యైనమః। ఓం హాం క్రియాయై నమః। ఓం హాం వృద్ధ్యై నమః। ఓం హాం కార్యాయై నమః। ఓం హాం రాత్ర్యై నమః। ఓం హాం భ్రామ్యై నమః। ఓం హాం మోహిన్యై నమః। ఓం హాం త్వరాయై నమః। వామదేవకలా జ్ఞేయాస్త్రయోదశ వృషధ్వజ ॥7॥

ఓం హాం వామదేవునికి నమస్కారం. ఓం హాం రజస్సునకు నమస్కారం. ఓం హాం రక్షకు నమస్కారం. ఓం హాం రతికి నమస్కారం. ఓం హాం కన్యకు నమస్కారం. ఓం హాం కామమునకు నమస్కారం. ఓం హాం సజన్యునికి నమస్కారం. ఓం హాం క్రియకు నమస్కారం. ఓం హాం వృద్ధికి నమస్కారం. ఓం హాం కార్యమునకు నమస్కారం. ఓం హాం రాత్రికి (చీకటికి) నమస్కారం. ఓం హాం తిరుగుటకు నమస్కారం. ఓం హాం మోహినికి నమస్కారం. (మోహమును కలిగించు దేవతకును నమస్కారం) ఓం హాం 'త్వర' కు నమస్కారం (తొందర పెట్టు దేవతకు) ఓ ఎద్దు గుర్తు గల జెండా గలవాడా! వామదేవుని యొక్క కళలు పదమూడు భాగములుగా తెలుస్తున్నాయి.

ఓం హాం తత్పురుషాయ నమః। ఓం హాం వృత్త్యై నమః। ఓం హాం ప్రతిష్ఠాయై నమః। ఓం హాం విద్యాయై నమః। ఓం శాంత్యై నమః। జ్ఞేయాస్తత్పురుషస్యైవ చతస్రో వృషభధ్వజ ॥8॥

ఓం హాం తత్పురుషునికి నమస్కారం. ఓం హాం వుండుటకు నమస్కారం. ఓం హాం ప్రతిష్ఠకు నమస్కారం. ఓం హాం జ్ఞానమునకు (విద్య) నమస్కారం. ఓం హాం శాంతికి నమస్కారం. ఓ వృషభధ్వజా! తత్పురుషుని యొక్క కళలు నాలుగు విధములుగా తెలుస్తాయి.

ఓం హాం అఘోరాయ నమః। ఓం హాం ఉమాయై నమః। ఓం హాం క్షమాయై నమః। ఓం హాం నిద్రాయై నమః। ఓం హాం వ్యాధ్యైనమః। ఓం హాం క్షుధాయై నమః। ఓం హాం తృష్ణాయై నమః। కలాష్టకం హ్యఘోరస్య విజ్ఞేయం భైరవం హర ॥9॥

ఓం హాం అఘోరకు (అందమైన) నమస్కారం. ఓం హాం ఉమాకు నమస్కారం. (నిశ్చలత, స్థిరత్వం) ఓం హాం క్షమకు (క్షమించు శక్తికి) నమస్కారం. (ఓర్పు) ఓం హాం నిద్రకు నమస్కారం. ఓం హాం వ్యాధికి (రోగానికి) నమస్కారం. ఓం హాం ఆకలికి (క్షుద) నమస్కారం. ఓం హాం (దప్పిక, దాహం) తృష్ణకు నమస్కారం. ఓ హరా! ఈ ఆరును అఘోరకు చెందిన భయంకరమైన కళలుగా తెలియబడుచున్నవి.

ఓం హాం ఈశానాయ నమః। ఓం హాం సమిత్యై నమః। ఓం హాం అఙ్గదాయై నమః। ఓం హాం కృష్ణాయై నమః। ఓం హాం మరీచ్యై నమః। ఓం హాం జ్వాలాయై నమః। ఈశానస్య కలాః పఞ్చ జానీ హి వృషభధ్వజ ॥10॥

ఓం హాం ఈశానునికి నమస్కారం. ఓం హాం సమితికి (సంఘానికి) నమస్కారం. (సమూహం) ఓం హాం అంగదునికి (ముంచేతికి ధరించిన పట్టీ లేక ఆభరణానికి) నమస్కారం. ఓం హాం నలుపు (కృష్ణ) రంగుకు

నమస్కారం. ఓం హాం వెలుతురు కిరణానికి నమస్కారం (మరీచి) ఓం హాం జ్వాల (మంట)కు నమస్కారం. ఓ వృషభధ్వజా! ఈ అయిదింటిని ఈశానుని కళలుగా తెలిసికొనగలవు.

ఓం హాం శివపరివారేభ్యో నమః । ఓం హాం ఇంద్రాయ సురాధిపతయే నమః । ఓం హాం అగ్నయే తేజోఽధిపతయే నమః । ఓం హాం యమాయ ప్రేతాధిపతయే నమః । ఓం హాం నైర్‌ఋతాయ రక్షోఽధిపతయే నమః । ఓం హాం వరుణాయ జలాధిపతయే నమః । ఓం హాం వాయవే ప్రాణాధిపతయే నమః । ఓం హాం సోమాయ నేత్రాధిపతయే నమః । ఓం హాం ఈశానాయ సర్వవిద్యాధిపతయే నమః । ఓం హాం అనన్తాయ నాగాధిపతయే నమః । ఓం హాం బ్రహ్మణే సర్వలోకాధిపతయే నమః ॥11॥

ఓం హాం ధూలిచణ్డేశ్వరాయ నమః । ఇతి ।

ఓం హాం శివుని సేవకులకు (పరివారమునకు) నమస్కారం. ఓం హాం దేవతలకు ప్రభువైన ఇంద్రునికి నమస్కారం. ఓం హాం కాంతికి అధిపతి అయిన అగ్నికి నమస్కారం. ఓం హాం ప్రేతములకు అధిపతి అయిన యమునికి నమస్కారం. ఓం హాం నైర్‌ఋతికి రాక్షసుల ప్రభువుకు నమస్కారం. ఓం హాం నీటికి అధిపతి అయిన వరుణునికి నమస్కారం. ఓం హాం ప్రాణమునకు అధిపతి అయిన వాయువునకు నమస్కారం. ఓం హాం సోమునికి (చంద్రునికి) నమస్కారం. కన్నులకు అధిపతి అయిన సోమునికి నమస్కారం. ఓం హాం అన్ని విద్యలకు ప్రభువైన ఈశానునికి నమస్కారం. ఓం హాం పాములకు అధిపతి అయిన అనంతునికి నమస్కారం. ఓం హాం అన్నిలోకములకు అధిపతియైన బ్రహ్మపదార్థమునకు నమస్కారం. ఓం హాం ధూలిచండేశ్వరునికి నమస్కారం.

ఆవాహనం స్థాపనఞ్చ సన్నిధానఞ్చ శఙ్కర ।
సన్నిరోధం తథా కుర్యాత్సకలీకరణం తథా ॥
తత్త్వన్యాసఞ్చ ముద్రాయా దర్శనం ధ్యానమేవ చ ॥12॥

ఓం శంకరా! పూజచేయు భక్తుడు ఈ విధంగా ఆవాహనం, ప్రతిష్ఠాపన దగ్గరకు చేర్చుట ధ్యానం మరియు సకలీకరణం మొదలగు వైదిక క్రియలు జరుపాలి. తత్త్వన్యాసం చేసి ముద్రలు చూపుతూ ధ్యానం చేయాలి.

పాద్యమాచమనం హ్యర్ఘ్యం పుష్పాణ్యభ్యంగదానకమ్ ।
తత ఉద్వర్తనం స్నానం సుగంధఞ్చానులేపనమ్ ।
వస్త్రాలంకారభోగాంశ్చ హ్యఙ్గన్యాసఞ్చ ధూపకమ్ ।
దీపం నైవేద్యదానఞ్చ హస్తోద్వర్తనమేవ చ ॥
పాద్యాద్యాచమనం గంధం తామ్బూలం గీతవాదనమ్ ॥13॥

తరువాత కాళ్ళు కడుగుకొనుటకు నీటిని అర్పించాలి. మరియు నోరు కడుగుకొనుటకు నీరు, అర్ఘ్యం, పువ్వులు స్నానమునకు నీరు సుగంధ ద్రవ్యములు, అత్తరు, అలంకారమునకు ఆభరణములు ఇతర భోగములు అంగన్యాసం, ధూపం (పొగ) దీపం ఆరగింపు (నైవేద్యం) పిండిపదార్థములు పాద్యమునకు నీరు, నోరుకడుగుకొనుటకు అత్తరు, తాంబూలం సంగీతం, వాయిద్యములు సమర్పించాలి.

నృత్యం ఛత్రాధికరణం ముద్రాణాం దర్శనం తథా ।
రూపం ధ్యానం జపశ్చాథ ఏకవద్భావ ఏవ చ ॥14॥

మూలమన్త్రేణ వై కుర్యాజ్జపపూజాసమర్పణమ్ ।
మాహేశీ కథితా పూజా రుద్ర పాపవినాశినీ ॥15॥

నాట్యము, గొడుగు సమర్పించాలి. ముద్రలు చూపాలి. రూపముపై అనగా ఆకారంపై, జపం, పేరు తలచుచు ఒకే భావంతో ప్రధానమంత్రమును ఉచ్చరిస్తూ పూజించాలి. ఓ రుద్రా! ఈ విధంగా మాహేశీ పూజావిధానం నీకు తెలిపాను. ఈ పూజ చేయుటవలన పాపములన్నియు నశిస్తాయి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే మహేశ్వరపూజావిధిర్నామ చత్వారింశోఽధ్యాయః ॥40॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు మహేశ్వరపూజావిధి అనే పేరుగల నలభైయవ అధ్యాయం సమాప్తం.



ఏకచత్వారింశోఽధ్యాయః -నలభైఒకటవ అధ్యాయం

వశ్యాదిసాధిక మంత్రనిరూపణమ్ - వశ్యాదిసాధిక మంత్రనిరూపణం

వాసుదేవ ఉవాచ-వాసుదేవుడు పలికాడు.

ఓం విశ్వావసుర్నామ గంధర్వః కన్యానామధిపతిర్లభామి తే ।
కన్యాం సముపాద్య తస్మై విశ్వావసవే స్వాహా ।
స్త్రీలాభో మంత్రజప్యాచ్చ కాలరాత్రిం వదామ్యహమ్ ॥1॥

ఓం బాలికలకు అధిపతి అయిన విశ్వావసువనే గంధర్వుడు ఒకడు వున్నాడు. నీ కొరకు అతనిని నీ దగ్గరకు తీసికొని వస్తున్నాను. బాలికను పొందిన తరువాత విశ్వావసువునకు స్వాహా. ఈ మంత్రమును జపించి బాలికలను పొందవచ్చు. స్త్రీలను పొందవచ్చు. నేను ఇపుడు భయంకర రాత్రిని (కాళరాత్రి) గురించి వర్ణిస్తాను.

ఓం నమో భగవతి ఋక్షకర్ణి చతుర్భుజే ఊర్ధ్వకేశి త్రినయనే కాలరాత్రి మానుషాణాం వసారుధిరభోజనే అముకస్య ప్రాప్తకాలస్య మృత్యుప్రదే హుం ఫట్ హన హన దహ దహ మాంసరుధిరం పచ పచ ఋక్షపత్ని స్వాహా।
న తిథిర్న చ నక్షత్రం నోపవాసో విధీయతే ॥2॥

ఓ దేవతా! ఋక్షకర్ణి నీకు నమస్కారం. నాలుగు భుజములుపైకి ముడివేసిన జుట్టు, మూడుకన్నులు కలిగినదానా! నీకు నమస్కారం. కాళరాత్రీ! మానవుల రక్తమాంసములను గ్రహిస్తూ మృత్యుదేవత ఎవరిని జేరునో వారికి మరణం సంభవించెటట్లు చేస్తున్నావు. హుం ఫట్ చంపు, చంపు, కాల్చు, కాల్చు. మాంసమును రక్తమును జీర్ణించుకొను, జీర్ణించుకొను. నీకు స్వాహా అగుకాక! ఓ ఋక్షపత్ని (ఎలుగు బంటు ఆకారమున నున్న నక్షత్రరాశికి భార్య). తిథికాని నక్షత్రంగాని ఉపవాసం (తినకుండుట) గాని అటువంటి నియమములు ఏవియులేవు.

క్రుద్ధో రక్తేన సంమార్జ్య కరౌ తాభ్యాం ప్రగృహ్య చ ।
ప్రదోషే సంజపేల్లిఙ్గమామపాత్రఞ్చ మారయేత్ ॥3॥

ఓం నమః సర్వతో యన్త్రాణ్యేతద్ యథా జమ్భని మోహని సర్వశత్రువిదారిణి రక్షరక్ష మామముకం సర్వభయోపద్రవేభ్యః స్వాహా ।

శుక్రే నష్టే మహాదేవ వక్ష్యేఽహం ద్విజపాదిహ ॥4॥

క్రోధం (కోపం) తో భక్తుడు తన రెండు చేతులను రక్తంతో తడుపాలి (పులుముకోవాలి) తరువాత అన్ని వస్తువులను తనతో తీసికొని వేకువజామున మంత్రమును జపిస్తూ లింగం యొక్క నమూనాను (గుర్తును) మామిడి ఆకుతో కొట్టాలి. ఓం అన్ని ఆయుధములకు నమస్కారం. అందువలన ఓ జమునీ! అన్నింటిని ప్రకాశింపచేయుదానా! శత్రువులందరిని నాశం చేయుదానా! నన్ను రక్షించు! రక్షించు! ఆయా వ్యక్తులను అన్ని రకముల భయములనుండి ఆందోళనము కష్టములనుండి కాపాడు! నీకు స్వాహా.

రెండుసార్లు జపం తరువాత శుక్రం నాశనమయిన పిమ్మట మరల నీకు నేను విశదీకరిస్తాను. ఈ మంత్రం బ్రాహ్మణులందరిని కాపాడుతుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే వశ్యాదిసాధిక మంత్రనిరూపణం నామ ఏకచత్వారింశోఽధ్యాయః ॥41॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు వశ్యాదిసాధిక మంత్రనిరూపణం అనే పేరుగల నలభైఒకటవ అధ్యాయం సమాప్తం.

ద్విచత్వారింశోఽధ్యాయః - నలబైరెండవ అధ్యాయం

శివపవిత్రారోపణమ్ - శివపవిత్రారోపణం

హరిరువాచ - హరి పలికాడు.

పవిత్రారోహణం వక్ష్యే శివస్యాశివనాశనమ్ ।
ఆచార్యః సాధకః కుర్యాత్పుత్రకః సమయో హర ॥1॥

నేను ఇపుడు పవిత్రమైన శివుని పూజ (హోమం)ను పవిత్రారోపణం (విగ్రహంచుట్టు మూడు పేటలు యజ్ఞోపవీతమును వుంచుట)ను వర్ణిస్తాను. ఓ శివా! గురువు హోమం చేయు అధికారి అతని కుమారుడు (ఈ వ్రతంను పూనినవుడు) వీరు మాత్రమే ధ్యానం చేయాలి.

సంవత్సరకృతాం పూజాం విఘ్నేశో హరతేఽన్యథా ।
ఆషాఢే శ్రావణే మాఘే కుర్యాద్భాద్రపదేఽపి వా ॥2॥

దీనికి భిన్నంగా జరిగితే విఘ్నేశుడు సంవత్సర పూజాఫలమును లాగుకొంటాడు. ఈ పూజను ఆషాఢం శ్రావణ మాఘ భాద్రపదమాసములందు చేయాలి.

సౌవర్ణరౌప్యతామ్రఞ్చ సూత్రం కార్పాసికం క్రమాత్ ।
జ్ఞేయం కృతాదౌ సంగృహ్య కన్యయా కర్తితఞ్చ యత్ ॥3॥

కృతయుగమునందు బంగారుదారములతో త్రేతాయుగమున వెండి దారములతో, ద్వాపర యుగమున రాగిదారములతో, కలియుగమున నూలుదారములతో చేసిన యజ్ఞోపవీతమును ధరించుట క్రమంగా తెలుపబడినది. అదియును కన్యయే వడికి, చివరలు (మొనలు) కత్తిరించాలి.

త్రిగుణం త్రిగుణీకృత్య తతః కుర్యాత్పవిత్రకమ్ ।
గ్రంథయో వామదేవేన సత్యేన క్షాలయేచ్ఛివ ॥4॥

మూడు పోగులను ఒకటిగా చేర్చాలి. అటువంటి మూడు క్రొత్తపోగులు ఒక పవిత్రకం అవుతుంది. ముడులు వామదేవమంత్రంతో వేసి సత్యమంత్రంతో కడగాలి.

అఘోరేణ తు సంశోధ్య బద్ధాస్తత్పురుషాద్భవేత్ ।
ధూపయేదీశమన్త్రేణ తన్తు దేవా ఇతి స్మృతాః ॥5॥

ముడులను అఘోరమంత్రంతోను, తత్పురుషమంత్రంతోను శుద్ధి చేయాలి. ఇంకను ఈశానమంత్రం చేత వృద్ధి చేయాలి. ఆ పోగులకు సంబంధించిన దేవతలను తెలుపుతున్నాను.

ఓంకారశ్చన్ద్రమా వహ్నిర్ బ్రహ్మా నాగః శిఖిధ్వజః ।
రవిర్విష్ణుః శివః ప్రోక్తః క్రమాత్తన్తుషు దేవతాః ॥6॥

ఓంకారం, చంద్రుడు, వహ్ని, బ్రహ్మ, నాగ, శిఖిధ్వజ (సుబ్రహ్మణ్య స్వామి) రవి (సూర్యుడు) విష్ణు శివులు వీరందరు తంతువు (పోగునకు) లకు దేవతలు.

అష్టోత్తరశతం కుర్యాత్పఞ్చాశత్పంచవింశతిమ్ ।
రుద్రోఽహస్తమాది విజ్ఞేయం మానఞ్చ గ్రంథయో దశ ॥7॥

ఓ రుద్రా! ప్రతిపోగు నూట ఎనిమిది గాని, ఏబదికాని, ఇరువది అయిదుగాని హస్తముల పొడవు వుండాలి. వాటియందు పదిముడులు వుండాలి.

చతురఙ్గులాన్తరాలః స్యుర్గ్రన్థినామాని చ క్రమాత్ ।
ప్రకృతిః పౌరుషీ వీరా చతుర్థీ చాపరాజితా ॥8॥

జయా చ విజయా రుద్రా అజితా చ సదాశివ ।
మనోన్మనీ సర్వముఖీ ద్వ్యంగులాంగులతోఽథవా ॥9॥

ప్రతి రెండు ముడుల మధ్యన నాలుగు అంగుళముల దూరముండాలి. ఆ ముడుల పేర్లు వరసగా ప్రకృతి, పౌరుషి, వీర, అపరాజిత, జయ, విజయ, రుద్ర, అజిత, మనోన్మని, సర్వముఖి. ఓ సదాశివా! ముడులలోని ఖాళీస్థలం రెండు అంగళములుగాని, ఒక అంగుళముగాని వుండవచ్చును.

రఞ్జయేత్ కుఙ్కుమాద్యైస్తు కుర్యాద్ గంధైః పవిత్రకమ్ ।
సప్తమ్యాం వా త్రయోదశ్యాం శుక్లపక్షే తథేతరే ॥10॥

శుక్ల పక్షమందు లేదా కృష్ణపక్షమందుగాని ఏడవ రోజున గాని, పదమూడవ రోజున గాని పవిత్రం చేయవచ్చును. కుంకుమ పొడితో అలంకరించాలి. మరియు గంధం మొదలగు సుంగంధ ద్రవ్యములను వుపయోగించవచ్చును.

క్షీరాదిభిశ్చ సంస్నాప్య లిఙ్గం గంధాదిభిర్యజేత్ ।
దద్యాత్ గంధపవిత్రన్తు ఆత్మనే బ్రహ్మణే హర ॥11॥

చిక్కని పాలతో లింగమును (దాని చిహ్నమును) తడిపి, గంధం మొదలగు వాసన ద్రవ్యములను పూయాలి. ఈ పవిత్రమైన సుగంధములను తనపైన బ్రహ్మపైన చల్లాలి.

పుష్పం గంధయుతం దద్యాన్మూలేనేశానగోచరే ।
పూర్వేం చ దణ్డకాష్ఠం తు ఉత్తరే చామలకీఫలమ్ ॥12॥

ఈశానుని విగ్రహం యొక్క మూలభాగమున (పాదములవద్ద) వాసనతో కూడిన పూవులను వుంచాలి. పళ్ళు శుభ్రం చేసికొనుటకు దంత (దణ్డ) కాష్ఠం (పుల్లలు) తూర్పుభాగమునను, ఉత్తరభాగముననూ ఉసిరి పండ్లు వుంచాలి.

మృత్తికాం పశ్చిమే దద్యాద్దక్షిణే భస్మభూతయః ।
నైరృతే హ్యగురుం దద్యాచ్ఛిఖామన్త్రేణ మన్త్రవిత్ ॥13॥

పశ్చిమభాగమున మట్టిని, దక్షిణభాగమున బూడిదను వుంచాలి. మన్త్రములు పఠించుటలో నిష్ణాతులయినవారు శిఖామంత్రంతో ఆగ్నేయమున అగరును వుంచాలి.

వాయవ్యాం సర్షపం దద్యా త్కవచేన వృషధ్వజ ।
గృహం సంవేష్ట్య సూత్రేణ దద్యాద్గంధపవిత్రకమ్ ॥14॥

ఎద్దుగుర్తు గల ధ్వజం (జండా) కల ఓ రుద్రా! వాయవ్యంలో కవచమంత్రమును ఉంచాలి. ఇంటిని మొత్తం దారంతో చుట్టి అపుడు పవిత్ర గంధమును సువాసనా ద్రవ్యములను సమర్పించాలి.

హోమం కృత్వాఽగ్నయే దత్త్వా దద్యాద్భూతబలిం తథా ।
ఆమన్త్రితోఽసి దేవేశ గణైః సార్ధం మహేశ్వర ॥15॥

అగ్నికి హోమం చేసిన పిమ్మట భూతములకు బలియివ్వాలి. సమస్తవస్తుజాలమునకు ప్రభువా! ఓ మహేశ్వరా! నీవు నీ యొక్క గణములతో ఆహ్వానింపబడుతున్నావు.

ప్రాతస్త్వాం పూజయిష్యామి హ్యత్ర సన్నిహితో భవ ।
నిమన్త్ర్యానేన తిష్ఠేత్తు కుర్వన్ గీతాదికం నిశి ॥16॥

మన్త్రితాని పవిత్రాణి స్థాపయేద్దేవ పార్శ్వతః ।
స్నాత్వాదిత్యం చతుర్దశ్యాం ప్రాగ్రుద్రం చ పూజయేత్ ॥17॥

మీరు దగ్గరకు వచ్చినట్లయితే ప్రొద్దుననే మీకు పూజ చేస్తాను ఈ విధముగా దేవతను ఆహ్వానించి రాత్రి సమయమున పాడుచు విగ్రహము పక్కన మంత్రముతో ప్రోక్షింపబడిన వస్తువులను వుంచాలి. కృష్ణపక్ష చతుర్థినాడు సూర్యునికి స్నానము చేయించి అనగా అర్ఘ్యము పాద్యములు యిచ్చి ఆ భక్తుడు రుద్రుని పూజించాలి.

లలాటస్థం విశ్వరూపం ధ్యాత్వాత్మానం ప్రపూజయేత్ ।
అస్త్రేణ ప్రోక్షితాన్యేవం హృదయేనార్చితాన్యథ ॥18॥

తనను తాను నుదుట మీద విశ్వరూపముగా భావించి పూజించాలి. అస్త్రమంత్రముతో నీరు జల్లి మరల హృదయమన్త్రముతో పూజించాలి.

సంహితామన్త్రితాన్యేవ ధూపితాని సమర్పయేత్ ।
శివతత్త్వాత్మకం చాదౌ విద్యాతత్త్వాత్మకం తతః ॥
ఆత్మతత్త్వాత్మకం పశ్చాద్దేవకాఖ్యం తతోఽర్చయేత్ ॥19॥

సంహితా మంత్రములతో ధూమం సమర్పించాలి. ముందుగా శివతత్త్వమును పూజించాలి. తరువాత విద్యాతత్త్వమును అటుపిమ్మట ఆత్మతత్త్వమును పూజించాలి.

ఓం హౌం శివతత్త్వాయ నమః ।
ఓం హీం విద్యాతత్త్వాయ నమః ॥20॥

ఓం హౌం శివతత్త్వమునకు నమస్కారము (శివసారము) ఓం హీం విద్యాతత్త్వమునకు (సారమునకు) నమస్కారము (జ్ఞానసారమునకు నమస్కారము).

ఓం హాం ఆత్మతత్త్వాయ నమః ।
ఓం హాం హీం హూం క్షౌం సర్వతత్త్వాయ నమః ।

ఓం హాం ఆత్మసారమునకు నమస్కారం. ఓం హాం హీం హౌం క్షౌం సర్వరూపసారమునకు నమస్కారం. ఓం నీవు కాలాత్మకుడవు.

ఓం కాలాత్మనా త్వయా దేవ యద్దృష్టం మామకీ విధౌ ॥21॥

నా వైదిక క్రియలందు తప్పు గాని, వదలి గాని, రహస్యమైనవి గాని, నీచే చూడబడుచున్నవి తెలిసికొనబడుచున్నవి.

కృతం క్లిష్టం సముత్సృష్టం హృతం గుప్తఇ్చ యత్కృతమ్ ।
సర్వాత్మనాఽ ఽత్మనామ్భో పవిత్రేణ త్వదిచ్ఛయా ॥22॥

నాకు చెందిన హెూమములలోని తప్పులు, విడిచిపెట్టిన రహస్యమైన వాటిని నీవు చూసి ఓ శంభూ! నీ యొక్క శక్తితో పవిత్ర మొనరించు.

ఓం పూరయ పూరయ మఖవ్రతం తన్నియమేశ్వరాయ సర్వతత్త్వాత్మకాయ సర్వకారణపాలితాయ ఓం హాం హీం హూం హైం హౌం శివాయ నమః ॥23॥

ఓం నా వ్రతమును హోమం చేయుటను నెరవేర్చు, నెరవేర్చు. ఆ హెూమమునకు చెందిన నియమములకు ప్రభువైనవాడా! అన్ని నియములకు సారభూతమైనవాడా! సమస్తకారణములచే రక్షింపబడువాడా! ఓం హాం హీం హూం హైం హౌం శివునికి నమస్కారం.

పూర్వైరనేన యో దద్యాత్పవిత్రాణాం చతుష్టయమ్ ।
దత్త్వా వహ్నేః పవిత్రఇ్చ గురవే దక్షిణాం దిశేత్ ॥
బలిం దత్త్వా ద్విజాన్భోజ్య చణ్డం ప్రార్చ్య విసర్జయేత్ ॥24॥

ఈ మంత్రంతో మరియు పూర్వపు మంత్రములతో నాలుగు సార్లు పవిత్రకములు ఈయాలి. పవిత్రాగ్నికి పవిత్రములు సమర్పించి, గురువుగారికి దక్షిణ సమర్పించాలి. బలిని యిచ్చిన తరువాత, బ్రాహ్మణులకు భోజనములను పెట్టాలి. పూజముగిసిన తరువాత చండునికి ఉద్వాసన చెప్పాలి(వదలిపెట్టాలి).

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే శివపవిత్రారోపణం నామ ద్విచత్వారింశోఽధ్యాయః ॥42॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు శివపవిత్రారోపణం అనే పేరుగల నలభై రెండవ అధ్యాయం సమాప్తం.

త్రిచత్వారింశోఽధ్యాయః - నలబైమూడవ అధ్యాయం

విష్ణుపవిత్రారోపణమ్ - విష్ణుపవిత్రారోపణం

హరిరువాచ - హరిపలికాడు.

పవిత్రారోపణం వక్ష్యే భుక్తిముక్తిప్రదం హరేః ।
పురా దేవాసురే యుద్ధే బ్రహ్మాద్యాః శరణం యయుః ॥
విష్ణుశ్చ తేషాం దేవానాం ధ్వజం గ్రైవేయకం దదౌ ॥1॥

ఈ లోకమున సుఖసంపదలు, పరలోకమున మోక్షం ప్రసాదించే పవిత్రారోపణం అనే హోమమును నీకు వివరిస్తాను. పూర్వం దేవదానవుల యుద్ధం జరుగు సమయమున బ్రహ్మ మరియు ఇతరులు శ్రీహరిని శరణు వేడారు. అప్పుడు శ్రీహరి వారికి ఒక జెండా, ఒక హారంను యిచ్చాడు.

ఏతౌ దృష్ట్వా వినంక్ష్యంతి దానవానబ్రవీద్ధరిః ।
విష్ణుక్తే హ్యబ్రవీన్నాగో వాసుకేరనుజస్తథా ॥2॥

అపుడు హరి వారితో ఈ జెండాను, హారమును చూస్తే రాక్షసులను ఎదుర్కొనవచ్చునని పలికాడు. విష్ణువు ఈ విధంగా తెలుపగా వాసుకి తమ్ముడు (సోదరుడు) అయిన ఒక పాము ఈ విధంగా పలికింది.

వృణీత చ పవిత్రాఖ్యం వరశ్చేదం వృషధ్వజ ।
గ్రైవేయం హరిదత్తం తు మన్నామ్నా ఖ్యాతిమేష్యతి ॥
ఇత్యుక్తే తేనతే దేవాస్తన్నామ్నా తద్వరం విదుః ॥3॥

ఓ వృషధ్వజా! పవిత్రకమనే ఈ వరాన్ని నువ్వు స్వీకరించు. విష్ణువుచే ఈయబడిన హారం నాపేరున ప్రసిద్ధికెక్కగలదు. ఈ విధంగా అతడు పలుకగా దేవతలు అతనికి ఆ వరం ఇచ్చారు.

ప్రావృట్ కాలే తు యే మర్త్యా నార్చిష్యన్తి పవిత్రకైః ।
తేషాం సాంవత్సరీ పూజా విఫలా చ భవిష్యతి ॥
తస్మాత్ సర్వేషు దేవేషు పవిత్రారోపణం క్రమాత్ ॥4॥

ఏ మానవులు పవిత్రహోమంతో నన్ను వర్షాకాలమున పూజించరో సంవత్సరకాలము అంతయూ వారు చేసిన పూజ వృథా అవుతుంది.

ప్రతిపత్ పౌర్ణమాస్యన్తా యస్య యా తిథిరుచ్యతే ।
ద్వాదశ్యాం విష్ణవే కార్యం శుక్లే కృష్ణేఽథవా హర ॥5॥

పవిత్రారోహణం అనే హోమం దేవతలందరకు శుక్లపక్షమునందలి పాడ్యమి, పౌర్ణమి తిథులలో వారికి నియమించిన తిథులలో చేయాలి. విష్ణువుకు మాత్రం శుక్ల, లేదా కృష్ణ పక్షములలో ద్వాదశి (12వ) రోజున మాత్రమే చేయాలి.

వ్యతీపాతేஉయనే చైవ చంద్రసూర్యగ్రహే శివ ।
విష్ణవే వృద్ధికార్యే చ గురోరాగమనే తథా ॥
నిత్యం పవిత్రముద్దిష్టం ప్రావృట్ కాలే త్వవశ్యకమ్ ॥6॥

ఈ పవిత్రకమను హోమమును వర్షాకాలంలో తప్పక చేయాలి. ఉత్పాతములు కలిగినపుడు, మరియు సూర్యగ్రహణంనాడు, చంద్రగ్రహణంనాడు, శుభకార్యములందు, అట్లే గురువు ప్రవేశించు రోజున ఈ విష్ణువుకొరకు పవిత్రకమును చేయాలి.

కౌషేయం పట్టసూత్రం వా కార్పాసం క్షౌమమేవ వా ।
కుశసూత్రం ద్విజానాం స్యాద్రాజ్ఞాం కౌషేయపట్టకమ్ ॥7॥

(శ్రావణ మాసమున పున్నమి ఆదివారమునకు ప్రాముఖ్యత కలదు.) పవిత్రదారములను ఎర్రని పట్టుతో గాని, పట్టుతోగాని, చేనేతవికాని, వడికినవిగాని వుపయోగించాలి. బ్రాహ్మణులు దర్భగడ్డితో చేసిన దారం అర్పించాలి. రాజులు పట్టుతో కూడిన దారం అర్పించాలి.

వైశ్యానాం చౌర్ణకం క్షౌమం శూద్రాణాం నవవల్కజమ్ ।
కార్పాసం పద్మజం చైవ సర్వేషాం శస్తమీశ్వర ॥8॥

వైశ్యులకు (ఉన్నితో) ఊలుతో పూలతో చేసినది, శూద్రులకు కొత్త బెరడుతో చేసినది శ్రేష్ఠము. ఓ ఈశ్వరా! ప్రత్తితో చేసినది లేదా తామర తూడుల నుండి చేసినది అందరికి శ్రేష్ఠము (అన్ని కులముల వారికి మంచిది).

బ్రాహ్మణా కర్తితం సూత్రం త్రిగుణం త్రిగుణీకృతమ్ ।
ఓంకారోஉథ శివః సోమో హ్యగ్నిర్బ్రహ్మఫణీ రవిః ॥9॥

విఘ్నేశో విష్ణురిత్యేతే స్థితాస్తన్తుషు దేవతాః ।
బ్రహ్మ విష్ణుశ్చ రుద్రశ్చ త్రిసూత్రే దేవతాః స్మృతాః ॥10॥

బ్రాహ్మణుని చేత వడకబడి మూడు ముళ్ళు, మూడు వరసలు కలిగిన దారం ఉండాలి. పూజచేసే భక్తుడు ఓంకారంతో ప్రారంభించి అధిష్ఠాన దేవతలను స్మరించాలి. వారు వరుసగా శివుడు, సోముడు (చంద్రుడు) అగ్ని, బ్రహ్మ ఫణి, రవి మరియు గణేశుడు, విష్ణువు, వీరందరు దేవతలు తంతువులందు (దారము లందు) వుంటారు. బ్రహ్మ, విష్ణువు, రుద్రుడు మూడు సూత్రములలో (పోగులలో) దేవతలుగ తెలియబడుతున్నారు.

సౌవర్ణే రాజతే తాంమ్రే వైణవే మృణ్మయే న్యసేత్ ।
అంగుష్ఠేన చతుఃషష్టిః శ్రేష్ఠం మధ్యం తదర్ధతః ॥11॥

పై విధంగా తయారుచేసిపెట్టుకొనిన దారమును భక్తుడు ఒక బంగారు పాత్రలో గాని, వెండిపాత్రలో గాని, రాగిపాత్రలో గాని, వెదురు సజ్జలో గాని, మట్టిపాత్రలో గాని వుంచాలి. అరువది నాలుగు అంగుష్ఠముల వెడల్పుగల పాత్ర శ్రేష్ఠమైనది. దానిలో సగం వెడల్పుకలది మధ్యమం దానిలో సగం వెడల్పుగలది అధమం మరియు

తదర్ధా తు కనిష్ఠా స్యాత్ సూత్రమష్టోత్తరం శతమ్ ।
ఉత్తమం మధ్యమం చైవ కన్యసం పూర్వవత్ క్రమాత్ ॥12॥

108 అంగుళముల పొడవు ఉన్నచో ఉత్తమమైన దారం. మధ్యమం ఇందులో సగం. చిన్నది మరల దీనిలో సగం.

ఉత్తమోఽఙ్గుష్ఠమానేన మధ్యమో మధ్యమేన తు ।
కన్యసే చ కనిష్ఠేన అఙ్గుల్యా గ్రంథయః స్మృతాః ॥
విమానే స్థణ్డిలే చైవ ఏతత్సామాన్యలక్షణమ్ ॥13॥

అంగుష్ఠమాత్రం (బ్రొటన వ్రేలు) ముడి వుండాలి. అట్టి ముడి ఉత్తమమైనది. మధ్యది మధ్యవ్రేలు పరిమాణంలో వుండాలి. చిన్నది చిటికెన వ్రేలు పరిమాణంలో వుండాలి. పొడవులోను పరిమాణం లోను పాత్రకు ఇవియే సర్వసాధారణంగా కొలతలు.

శివోద్ధతం పవిత్రన్తు ప్రతిమాయాఞ్చ కారయేత్ ।
హృన్నాభిరూరుమానేన జానుభ్యామవలమ్బినీ ॥14॥

ఓ శివా! ఈ దారాన్ని భక్తుడు ప్రతిమపై వుంచాలి. ఈ దారం వక్షఃస్థలం మీదుగా బొడ్డు నడుము మీదుగా వేసికొనిన మోకాళ్ళ వరకు వస్తుంది.

అష్టోత్తరసహస్రేణ చత్వారో గ్రంథయః స్మృతాః ।
షట్త్రింశచ్చ చతుర్వింశ ద్వాదశ గ్రంథయోఽథవా ॥15॥

దారము యొక్క పొడవు ఒక వెయ్యిఎనిమిది అంగుళాలు కూడా వుండవచ్చును. నాలుగు ముడుల నుండి ముప్పై ఆరు (36), ఇరవై నాలుగు (24), లేక పన్నెండు (12) ముడులు వుండవచ్చును.

ఉత్తమాదిషు విజ్ఞేయాః పర్వభిర్వా పవిత్రకమ్ ।
చర్చితం కుఙ్కుమేనైవ హరిద్రా చన్దనేన వా ॥16॥

వ్రేలు అంత పరిమాణంతో ముడివుండాలి దీనికి కుంకుమ, పసుపు మరియు గంధం పూయాలి.

సోపవాసః పవిత్రన్తు పాత్రస్థమధివాసయేత్ ।
అశ్వత్థపత్రపుటకే అష్టదిక్షు నివేశితమ్ ॥17॥

ఉపవాసము చేసిన భక్తుడు అన్ని దిక్కులయందు పాత్రలో వున్న పవిత్రము. రావి ఆకులతో చేయబడిన దొన్నెలో అధివాసితంచేసి అన్ని దిక్కుల యందు (8) పూజించాలి.

దణ్డకాష్ఠం కుశాగ్రఞ్చ పూర్వే సఙ్కర్షణేన తు ।
రోచనాకుఙ్కుమేనైవ ప్రద్యుమ్నేన తు దక్షిణే ॥18॥

తూర్పు భాగమున సంకర్షణ మంత్రంతో అభిమంత్రించి సమిధలు దర్భలు సమర్పించాలి. గోరోచనం (పసుపుముద్ద) కుంకుమను దక్షిణభాగమున ప్రద్యుమ్నమంత్రంతో అభిమంత్రించి సమర్పించాలి.

యుద్ధార్థీ ఫలసిద్ధ్యర్థమనిరుద్ధేన పశ్చిమే ।
చన్దనం నీలయుక్తఞ్చ తిలభస్మాక్షతం తథా ॥
ఆగ్నేయాదిషు కోణేషు శ్ర్యాదీనాం తు క్రమాన్న్యసేత్ ॥19॥

యుద్ధమునకు పూనుకొని విజయం పొందగోరేవారు పశ్చిమభాగమున పూజించాలి. మంచి గంధం, నీలిరంగు, నువ్వులు, విభూది, అక్షింతలు మొదలగువానితో అనిరుద్ధుని పూజించాలి. ఆగ్నేయమునందు మరియు ఇతరమూలలందు లక్ష్మీదేవిని, ఇతరదేవతలను పూజించాలి.

పవిత్రం వాసుదేవేన అభిమన్త్ర్య సకృత్ సకృత్ ।
దృష్ట్వా పునః ప్రపూజ్యాథ వస్త్రేణాచ్ఛాద్య యత్నతః ॥20॥

వాసుదేవమన్త్రములతో ఆ పవిత్రమైన దారమును అభిమంత్రించి, దానికేసి చూసి మరల పూజించి ఒక కండువా (గుడ్డముక్క) తో దానిని కప్పాలి.

దేవస్య పురతః స్థాప్యం ప్రతిమామణ్డలస్య వా ।
పశ్చిమే దక్షిణే చైవ ఉత్తరే పూర్వవత్క్రమాత్ ॥21॥

బ్రాహ్మాదీంశ్చాపి సంస్థాప్య కలశం చాథ పూజయేత్ ।
అస్త్రేణ మణ్డలం కృత్వా నైవేద్యఞ్చ సమర్పయేత్ ॥ 22 ॥

ఆ భక్తుడు ఆ దారమును దేవత యొక్క విగ్రహం వద్ద పెట్టాలి. ఇదివరకటివలె బ్రహ్మ మొదలగువారిని పశ్చిమ, దక్షిణ, ఉత్తర దిక్కులలో ప్రతిష్ఠించి, కలశమును కూడా పూజించాలి. ఆయుధంతో ఆకారమును గీసి, సమర్పించు ద్రవ్యములన్నింటిని అచ్చట వుంచాలి.

అధివాస్య పవిత్రం తు త్రిసూత్రేణ నవేన వా (చ) ।
వేదికాం వేష్టయిత్వా తు ఆత్మానం కలశం యుతమ్ ॥23॥

పవిత్రదారమునకు అధివాస్యమను హోమంను చేసిన తరువాత, వేదికను మూడుగాని, తొమ్మిదిగాని దారములతో చుట్టాలి. తరువాత తన శరీరమును కలశమును తాకించాలి.

అగ్నికుణ్డం విమానం చ మణ్డపం గృహమేవ చ ।
సూత్రమేకం తు సంగృహ్య దద్యాద్దేవస్య మూర్ధని ॥24॥

దత్వా పఠేదిమం మన్త్రం పూజయిత్వా మహేశ్వరమ్ ।
ఆవాహితోఽసి దేవేశ పూజార్థం పరమేశ్వర ॥25॥

అగ్నికుండమును, మండపమును, గృహమును (ఆలయమును) ఒకే దారంతో కట్టి, దీనిని దేవత యొక్క శిరస్సుపై వుంచాలి. ఈ విధంగా సమర్పించిన భక్తుడు ఆ దేవతను ధ్యానిస్తూ ఈ క్రింది మంత్రములను చదవాలి. ఓ దేవతలకు ప్రభువా! ఓ పరమేశ్వరా! నిన్ను పూజించుటకు నేను నిన్ను ఇక్కడికి ఆహ్వానిస్తున్నాను.

తత్ప్రభాతే అర్చయిష్యామి సామగ్ర్యాః సన్నిధీ భవ ।
ఏకరాత్రం త్రిరాత్రం వా అధివాస్య పవిత్రకమ్ ॥26॥

రాత్రౌ జాగరణం కృత్వా ప్రాతః సంపూజ్య కేశవమ్ ।
ఆరోపయేత్క్రమేణైవ జ్యేష్ఠమధ్యకనీయసమ్ ॥27॥

నేను నిన్ను ఉదయముననే పూజిస్తాను. నీవు ఈ వస్తువుల దగ్గరకు రాగలవా? అధివాసమనే హోమమును పూర్తి చేసి ఒకటి గాని మూడు రాత్రులు ఆ దారమునుంచి భక్తుడు రాత్రి జాగారముండి (నిద్రపోకుండా మేల్కొని భక్తి భావమున గడుపుట) ఉదయం కేశవుని పూజించాలి. తరువాత క్రమముగా పెద్ద, మధ్యరకం, చిన్న దారమును ప్రతిమపై వుంచాలి.

ధూపయిత్వా పవిత్రం తు మన్త్రేణైవాభిమన్త్రయేత్ ।
ప్రజప్తగ్రన్థికం చైవ పూజయేత్కుసుమాదిభిః ॥28॥

యజ్ఞోపవీతమునకు ధూపమును చూపి (పొగ) భక్తుడు మంత్రములతో బలోపేతము చేయాలి. ముడుల యొక్క పేర్లను చదువుతూ, పువ్వులతోను, ఇతర పూజా ద్రవ్యములతోను అలంకరించి పూజించాలి.

గాయత్ర్యా చర్చితం తేన దేవీం సంపూజ్య దాపయేత్ ।
సమం పుత్రకలత్రాద్యైః సూత్రపుచ్ఛం చ ధారయేత్ ॥29॥

విశుద్ధగ్రంథికం రమ్యం మహాపాతకనాశనమ్ ।
సర్వపాపక్షయం దేవ తవాగ్రే ధారయామ్యహమ్ ॥30॥

తరువాత గాయత్రీ మంత్రమును జపించి, ఈ దేవతను ఈ మంత్రంతో పూజించాలి. నా భార్యాపుత్రులు ఈ పవిత్రయజ్ఞోపవీతమును పట్టుకొందురు గాక! ఓ దేవా! ఈ పవిత్రమైన సుందరమైన ముడికలిగి, గొప్ప పాపములను పోగొట్టునది, అన్ని పాపములను నశింపచేయునదియు అగు ఈ యజ్ఞోపవీతమును నీ ముందు ధరిస్తున్నాను.

ఏవం ధూపాదినాభ్యర్చ్య మధ్యమాదీన్ సమర్పయేత్ ।
పవిత్రం వైష్ణవం తేజః సర్వపాతకనాశనమ్ ॥
ధర్మకామార్థసిధ్యర్థం స్వకణ్ఠే ధారయామ్యహమ్ ॥31॥

ఈ విధంగా యజ్ఞోపవీతమును ధూప దీపములతో పూజించి, ఇతర పూజాద్రవ్యములతోను పూజించి, మధ్య పోగును, చివరిపోగును పూజించాలి. లౌకిక విషయములందు ఆధ్యాత్మిక విషయములందు, విజయమును

సాధించుటకు ఈ విష్ణుశక్తి కలిగిన తంతువులను నా మెడయందు ధరిస్తున్నాను. సుగుణములు, ప్రేమ, సంపదలను పొందుటకు నేను ఈ సూత్రమును ధరిస్తున్నాను.

వనమాలాం సమభ్యర్చ్య స్వేన మన్త్రేణ దాపయేత్ ।
నైవేద్యం వివిధం దత్వా కుసుమాదేర్బలిం హరేత్ ॥32॥

అడవి పూవులదండతో వాటికి సంబంధించిన మంత్రములతో పూజించాలి. అనేకరకములయిన పిండిపదార్థములను ఆరగింపుచేసి, పువ్వులతో బలిని సమర్పించాలి.

అగ్నిం సంతర్ప్య తత్రాపి ద్వాదశాఙ్గులమానతః ।
అష్టోత్తరశతేనైవ దద్యాదేకపవిత్రకమ్ ॥33॥

పన్నెండు అంగుళముల అగ్నికుండముల పవిత్రమైన అగ్నికి ఆహుతులిచ్చిన పిదప, పవిత్రమైన యజ్ఞోపవీతమును సమర్పించాలి. ఈ యజ్ఞోపవీతము యొక్క పొడవు నూటఎనిమిది అంగుళాలు ఉండాలి.

ఆదౌ దత్త్వార్ఘ్యమాదిత్యే తత్ర చైకం పవిత్రకమ్ ।
విష్వక్సేనం తతః ప్రార్చ్య గురుమర్ఘ్యాదిభిర్హర ॥
దేవస్యాగ్రే పఠేన్మన్త్రం కృతాఞ్జలిపుటస్థితః ॥34॥

ఆ భక్తుడు మొదటగా సూర్యునికి అర్ఘ్యంను సమర్పించాలి. తదుపరి ఒక యజ్ఞోపవీతం సమర్పించాలి. ఓ శివా! తరువాత అర్ఘ్యమును సమర్పిస్తూ విష్వక్సేన ఆరాధన, అట్లే గురువునకు ఆరాధన చేయాలి. అటు పిమ్మట దేవత ఎదురుగా అంజలిఘటించి (చేతులుకట్టుకొని) ఈ మంత్రంను పఠించాలి.

జ్ఞానతోఽ జ్ఞానతోవాపి పూజనాది కృతం మయా ।
తత్సర్వం పూర్ణమేవాస్తు త్వత్ప్రసాదాత్సురేశ్వర ॥35॥

దేవతలకు ప్రభువైన ఓ స్వామీ! నాకు పూజావిధానం పూర్తిగా తెలియునో తెలియదో ఏదోరకంగా పూజను ముగించాను. నీ కరుణా (దయ) కటాక్షం వలన అంతయు పరిసమాప్తి అగుగాక!

మణివిద్రుమమాలాభిర్మన్దారకుసుమాదిభిః ।
ఇయం సాంవత్సరీ పూజా తవాస్తు గరుడధ్వజః ॥36॥

గరుడ చిహ్నంతో కూడిన జండా కలవాడా! ఓ విష్ణూ! మణులతోను వజ్రములతోను మందారం మొదలగు పువ్వులను సమర్పిస్తూ చేసే ఈ సంవత్సర ఉత్సవపూజ నీకు సమర్పించబడుగాక!

వనమాలా యథా దేవ కౌస్తుభం సతతం హృది ।
తద్వత్పవిత్రం తన్తూనాం మాలాం త్వం హృదయే ధర ॥37॥

ఓ స్వామీ! నీవు ఏ విధంగా వనమాలను, కౌస్తుభమణిని వక్షఃస్థలమున ధరించావో అట్లే ఈ పవిత్ర యజ్ఞోపవీతం యొక్క పోగులను మాలారూపమున నీ వక్షఃస్థలమున ధరించు.

ఏవం ప్రార్థ్య ద్విజాన్భోజ్య దత్వా తేభ్యశ్చ దక్షిణమ్ ।
విసర్జయేత్తు తేనైవ సాయాహ్నే త్వపరేఽహని ॥38॥

ఈ విధంగా పూజలు చేసి, ప్రార్థనలు ముగించి, బ్రాహ్మణులకు భోజనాదులు సమర్పించి, దక్షిణలు యిచ్చి, సాయంకాలమున వారిని సాగనంపాలి.

సాంవత్సరీమిమాం పూజాం సంపాద్య విధివన్మయా ।
వ్రజ పవిత్రకేదానీం విష్ణులోకం విసర్జితః ॥39॥

మరుసటి రోజు భక్తుడు ఈ విధంగా చెప్పాలి. 'ఓ పవిత్రకా! సంవత్సరీపూజ ముగిసినది. నీకు ఉద్యాపన తెలుపబడినది. సంతోషంగా విష్ణులోకమును చేరగలవు.'

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే విష్ణుపవిత్రారోపణం నామ త్రిచత్వారింశోఽధ్యాయః ॥43॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు విష్ణుపవిత్రారోపణం అనే పేరుగల నలభైమూడవ అధ్యాయం సమాప్తం.



చతుశ్చత్వారింశోఽధ్యాయః – నలబైనాల్గవ అధ్యాయం

బ్రహ్మమూర్తి ధ్యాన నిరూపణమ్ – బ్రహ్మమూర్తి ధ్యాన నిరూపణం

హరిరువాచ – హరి చెప్పాడు.

పూజయిత్వా పవిత్రాద్యైః బ్రహ్మ ధ్యాత్వా హరిర్భవేత్ ।
బ్రహ్మధ్యానం ప్రవక్ష్యామి మహాయన్త్రప్రమర్దకమ్ ॥1॥

భక్తుడు పవిత్రమైన యజ్ఞోపవీతమును పూజించినను బ్రహ్మమును ధ్యానించినను అతడు హరి యందు ఐక్యమును పొందుతాడు. యాంత్రికమైన మాయను తొలగించుకుని బ్రహ్మమునందు ధ్యానము చేయు విధానమును ఇపుడు నీకు నేను వివరించెదను.

యచ్ఛేద్వాఙ్ మనసం తద్యచ్ఛేజ్ జ్ఞానమాత్మని ।
జ్ఞానం మహతి సంయచ్ఛేద్ య ఇచ్ఛేద్జ్ఞానమాత్మని ॥2॥

ప్రాజ్ఞుడు తనవాక్కునూ మనస్సునూ నియంత్రించి తన ఆత్మయందు జ్ఞానరూపమగు బ్రహ్మను ధ్యానించాలి. ఆ ప్రాజ్ఞునకు బ్రహ్మజ్ఞానం కావలయునని ఉత్కటమగు ఇచ్ఛకలుగునో అతడు తన ఆత్మయందు బ్రహ్మను దర్శించవలెను. ఆతనికి జీవబ్రహ్మభేదజ్ఞానము కలుగును.

దేహేంద్రియమనోబుద్ధిప్రాణాహఙ్కారవర్జితమ్ ।
వర్జితం భూతతన్మాత్రైర్గుణజన్మాశనాదిభిః ॥3॥

స్వప్రకాశం నిరాకారం సదానందమనాది యత్ ।
నిత్యం శుద్ధం బుద్ధమృద్ధం సత్యమానన్దమద్వయమ్ ॥4॥

తురీయమక్షరం బ్రహ్మ అహమస్మి పరం పదమ్ ।
అహం బ్రహ్మేత్యవస్థానం సమాధిరపి గీయతే ॥5॥

నేను బ్రహ్మము అను స్థితియే సమాధి అనబడుతుంది. బ్రహ్మమునకు శరీరం, జ్ఞానేంద్రియములు, మనస్సు తెలివి, ప్రాణములు, అహంకారం, పంచభూతములకు చెందిన అణువులు, మూడు గుణములు, జననం, తినుట, ఇవి ఏవియు వుండవు. బ్రహ్మ పదార్థము స్వయంప్రకాశం, రూపములుండవు. ఆది లేదు, ఎల్లపుడు సచ్చిదానంద స్వరూపుడు . బ్రహ్మం నిత్యము పవిత్రమైనది. చాలా అప్రమత్తమైనది. అంతట వ్యాపించునది సత్యమైనది. సంతోషముతో కూడినది. దానికి అదియే సాటి అయినది. ఇదియే చివరి స్థానం. సత్త్వ, రజో, తమో గుణముల కంటే అతీతమైనది.

ఆత్మానం రథినం విద్ధి శరీరం రథమేవ తు ।
ఇంద్రియాణి హయాన్యాహుర్విషయాస్తేషు గోచరాః ॥6॥

ఆత్మను రథికుడుగా (రథమునడుపువానిగా) తెలిసికొనుము. శరీరము రథము, ప్రజ్ఞ అనునది నడుపునది. మనస్సు కళ్ళెము వంటిది. జ్ఞానేంద్రియములు గుర్రముల వంటివి. విషయములు వాటికి గోచరములు.

ఆత్మేన్ద్రియమనోయుక్తో భోక్తేత్యాహుర్మనీషిణః ।
యస్తు విజ్ఞానవాహ్యేన యుక్తేన మనసా సదా ॥
స తు తత్పదమాప్నోతి స హి భూయో న జాయతే ॥7॥

విజ్ఞానసారథిర్యస్య మనఃప్రగ్రహవాన్నరః ।
సోధ్వన్యః పారమాప్నోతి తద్విష్ణోః పరమం పదమ్ ॥8॥

అహింసాది యమః ప్రోక్తః శౌచాది నియమః స్మృతః ।
పద్మాద్యుక్తం ఆసనఞ్చ ప్రాణాయామో మరుజ్జయః ॥9॥

పండితులు ఇంద్రియ మనోయుక్తమైన ఆత్మభోక్తయని చెప్పుచున్నారు. నిగ్రహింపబడిన మనస్సు విజ్ఞానము చూపినదారిలో నడిచినచో ఆ వ్యక్తి పరమపదమును చేరును. వానికి పునర్జన్మ ఉండదు. విజ్ఞానం సారథిగా మనస్సు పగ్గముగాకల నరుడు ఆకాశగంగతీరం చేరును. అహింసమున్నగునవి యమములనియు, శౌచాదులు నియమములనియు అనబడును. పద్మాసనం మున్నగునవి ఆసనములు. శ్వాసను జయించారు. ప్రాణాయామము మున్నగు ఆసనములు.

ప్రత్యాహారో జయః ప్రోక్తో ధ్యానమీశ్వరచిన్తనమ్ ।
మనోధృతిర్ధారణా స్యాత్సమాధిర్బ్రహ్మణి స్థితిః ॥10॥

విషయముల నుండి ఇంద్రియములను తొలగించుటను 'జయ' మంటారు. భగవంతునిపై నిలకడయైన మనస్సును 'ధ్యానం' అంటారు. మనస్సును నిలకడగా వుంచుటను 'ధారణ' అంటారు. బ్రహ్మమును పొందుటను 'సమాధి' అంటారు.

అమూర్తౌ చేద్ధృణీ స్యాత్తు తతో మూర్తిం విచిన్తయేత్ ।
హృత్పద్మకర్ణికామధ్యే శఙ్ఖచక్రగదాధరః ॥11॥

నిరాకారమునందు మనస్సును కేంద్రీకరించుట కుదరక పోతే అపుడు భక్తుడు విగ్రహమునందు మనస్సును కేంద్రీకరించాలి. హృత్పద్మం యొక్క కర్ణమునందు శంఖం, చక్రం, గదలతో కూడిన విష్ణుమూర్తిని నిలుపుకొని ఆరాధించాలి.

శ్రీవత్సకౌస్తుభయుతో వనమాలాశ్రియా యుతః ।
నిత్యః శుద్ధో బుద్ధియుక్తః సత్యానందాహ్వయః పరః ॥12॥

శ్రీవత్సం, కౌస్తుభమణి వనమాలతో కూడిన విష్ణుమూర్తిని ధ్యానించాలి. అతడే పరమ పురుషుడు, పరమాత్మ, నిత్యుడు, పవిత్రుడు, తెలివిగలవాడు. అతడే సత్యం ఆనందం.

ఆత్మాహం పరమం బ్రహ్మ పరమజ్యోతిరేవ తు ।
చతుర్వింశతిమూర్తిః ససాలగ్రామశిలాస్థితః ॥13॥

భక్తుడు ఎల్లపుడు 'నేను ఆత్మను, పరబ్రహ్మను నేనే' 'పరమైన జ్యోతిని' (కాంతిని) అని అనుకోవాలి. విష్ణువు ఇరువది నాలుగు రూపములలో (అవతారములలో) సాలగ్రామశిల యందు స్థిరమై (స్థానం) వుంటాడు. గండకీనదిలో దొరుకు శిలల యందు చారలుంటాయి. దానిని వైష్ణవులు పూజిస్తారు.

ద్వారకాదిశిలాసంస్థో ధ్యేయః పూజ్యో ఽ పి వా హరిః ।
మనసోఽభీప్సితం ప్రాప్య దేవో వైమానికో భవేత్ ॥
నిష్కామో ముక్తిమాప్నోతి మూర్తిం ధ్యాయన్ స్తువన్ జపన్ ॥14॥

ద్వారకలో వున్నట్లు హరిని ధ్యానిస్తూ పూజించవచ్చును. భక్తుని కోరికలన్నియు నెరవేరుతాయి. అతడు దైవత్వమును పొంది దివ్యవిమానంలో సంచరిస్తాడు. విగ్రహమునందు ధ్యానం కలవాడై భక్తుడు పాడుతూ, పఠిస్తూ, స్తోత్రం చేస్తూ, నామజపం చేస్తూ, కోరికలు లేనివాడై మోక్షం పొందుతాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే బ్రహ్మమూర్తి ధ్యాన నిరూపణం నామ చతుశ్చత్వారింశోఽధ్యాయః ॥44॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు బ్రహ్మమూర్తి ధ్యాన నిరూపణం అనే పేరుగల నలభైనాల్గవ అధ్యాయం సమాప్తం.



పంచచత్వారింశోఽధ్యాయః - నలబైఐదవ అధ్యాయం

సాలగ్రామమూర్తిలక్షణమ్ - సాలగ్రామమూర్తుల లక్షణాలు

ప్రసఙ్గాత్ కథయిష్యామి సాలగ్రామస్య లక్షణమ్ ।
సాలగ్రామశిలాస్పర్శాత్కోటిజన్మాఘనాశనమ్ ॥1॥

సందర్భానుసారంగా నేను ఇపుడు సాలగ్రామశిలయొక్క లక్షణాలను వివరిస్తాను. సాలగ్రామశిలను స్పర్శించుట వలన కోటిజన్మలలో చేసిన పాపాలు తొలగిపోతాయి.

శఙ్ఖచక్రగదాపద్మీ కేశవాఖ్యో గదాధరః ।
సాబ్జకౌమోదకీ చక్రశఙ్ఖీ నారాయణో విభుః ॥2॥

గదాధరుడు అయిన విష్ణువును శంఖ, చక్ర, గద, పద్మములను ధరించినవానిని కేశవుడు అంటారు. పద్మం కౌమోదకీ, (గద) చక్రం మరియు శంఖములను ధరించినవాడు పరమాత్మ అయిన శ్రీమన్నారాయణుడు. ఆయన ధరించిన ఆయుధాలను క్రమంగా ధ్యానించాలి.

సచక్ర శఙ్ఖాబ్జగదో మాధవః శ్రీగదాధరః ।
గదాబ్జశఙ్ఖచక్రీ వా గోవిందాఽర్చ్యో గదాధరః ॥3॥

శ్రీగదాధరుడయిన విష్ణువు చక్రం, శంఖం, పద్మం మరియు గదను ధరించినవాడై మాధవునిగా గదాధరునిగా తెలియుచున్నాడు. అతనే గద, పద్మం, శంఖం మరియు చక్రం ధరించినవాడై గోవిందునిగా పూజింపబడుచున్నాడు.

పద్మశఙ్ఖారి గదినే విష్ణురూపాయ తే నమః ।
సశఙ్ఖాబ్జగదాచక్రమధుసూదనమూర్తయే ॥4॥

విష్ణురూపంలో వున్న నీ యొక్క విగ్రహమునకు నమస్కారం. పద్మం, శంఖం, చక్రం మరియు గదను ధరించిన నీకు నమస్కారం. శంఖం, అబ్జం, గద మరియు చక్రమును ధరించిన మధుసూదనమూర్తికి నమస్కారము.

నమో గదారిశఙ్ఖాబ్జమూర్తి త్రైవిక్రమాయ చ ।
సారికౌమోదకీపద్మశఙ్ఖవామనమూర్తయే ॥5॥

గదను, చక్రమును, శంఖమును, అబ్జమును (పద్మమును) ధరించిన త్రివిక్రమునికి (మూడు పాదములతో అవతరించిన వామనుడికి) నమస్కారం. చక్రం, కౌమోదకీ, పద్మం మరియు శంఖం ధరించిన వామనమూర్తికి నమస్కారం.

చక్రాబ్జశఙ్ఖగదినే నమః శ్రీధరమూర్తయే ।
హృషీకేశాయాబ్జగదాశఙ్ఖినే చక్రిణే నమః ॥6॥

చక్రం, అబ్జం, శంఖం మరియు గదను ధరించిన శ్రీధరమూర్తికి నమస్కారం. అబ్జం, గద, శంఖం, మరియు చక్రం ధరించిన హృషీకేశునికి నమస్కారం.

సాబ్జచక్రగదాశఙ్ఖపద్మనాభ స్వరూపిణే ।
దామోదరశఙ్ఖచక్రగదాపద్మిన్నమో నమః ॥7॥

పద్మమును , చక్రమును, గదను మరియు శంఖమును ధరించిన పద్మనాభమూర్తికి నమస్కారం. శంఖం, చక్రం, గదను మరియు పద్మమును ధరించిన ఓ దామోదరా! నీకు మరల మరల నమస్కారాలు.

సారిశఙ్ఖగదాబ్జాయ వాసుదేవాయ వై నమః ।
శఙ్ఖాబ్జచక్రగదినే నమః సఙ్కర్షణాయ చ ॥8॥

చక్రం, శంఖం, గద మరియు పద్మం వీటిని ధరించిన వాసుదేవునకు నమస్కారాలు. శంఖం, అబ్జం, చక్రం మరియు గదను ధరించిన సంకర్షణునికి నమస్కారం.

సుశఙ్ఖసుగదాబ్జారిధృతే ప్రద్యుమ్నమూర్తయే ।
నమోఽనిరుద్ధాయ గదాశఙ్ఖాబ్జారివిదారిణే ॥9॥

శంఖం, గద, అబ్జం మరియు చక్రం ధరించిన ప్రద్యుమ్నమూర్తికి నమస్కారం. గద, శంఖం, అబ్జం మరియు చక్రం ధరించిన అనిరుద్ధునికి నమస్కారం.

సాబ్జశఙ్ఖగదాచక్రపురుషోత్తమమూర్తయే ।
నమోఽధోక్షజ రూపాయ గదా శఙ్ఖారిపద్మినే ॥10॥

అబ్జం (పద్మం), శంఖం, గద మరియు చక్రం ధరించిన పురుషోత్తమమూర్తికి నమస్కారం. గద, శంఖం, చక్రం మరియు పద్మం ధరించిన అధోక్షజునకు నమస్కారం.

నృసింహమూర్తయే పద్మగదాశఙ్ఖారిధారిణే ।
పద్మారిశఙ్ఖగదినే నమోఽస్త్వచ్యుతమూర్తయే ॥11॥

పద్మం, గద, శంఖం, చక్రం ధరించిన నృసింహమూర్తికి నమస్కారం. పద్మం, చక్రం, శంఖం, గదను ధరించిన అచ్యుతమూర్తికి నమస్కారం.

సశఙ్ఖచక్రాబ్జగదం జనార్దనమిహాహ్వయే ।
ఉపేన్ద్రం సగదం సారిం పద్మశఙ్ఖి నమో నమః ॥12॥

శంఖం, చక్రం, అబ్జం మరియు గదను ధరించిన జనార్దనుని నేను ఆహ్వానిస్తున్నాను. గద, చక్రం, పద్మం, శఙ్ఖం ధరించిన ఓ ఉపేంద్రా నీకు నమస్కారం.

సుచక్రాబ్జగదాశఙ్ఖయుక్తాయ హరిమూర్తయే ।
సగదాబ్జారిశఙ్ఖాయ నమః శ్రీకృష్ణమూర్తయే ॥13॥

చక్రం, అబ్జం, గద మరియు శంఖం ధరించిన శ్రీహరిమూర్తికి నమస్కారం. గదను, అబ్జమును చక్రమును, మరియు శంఖమును ధరించిన శ్రీకృష్ణమూర్తికి నమస్కారం.

సాలగ్రామశిలాద్వారగతలగ్నద్విచక్రధృక్ ।
శుక్లాభో వాసుదేవాఖ్యః సోఽ వ్యాధః శ్రీగదాధరః ॥14॥

ప్రవేశమున రెండుచక్రములు కలిగి తెల్లని రంగు గల సాలగ్రామశిలను వాసుదేవునిగా గుర్తించాలి. దాని యందు విష్ణుమూర్తి వుండి మిమ్ములనందరిని కాపాడుగాక!

లగ్నద్విచక్రో రక్తాభః పూర్వభాగస్తు పద్మభృత్ ।
సఙ్కర్షణోఽ థ ప్రద్యుమ్నః సూక్ష్మచక్రస్తు పీతకః ॥15॥

పద్మపు గుర్తు కలిగి రెండు చక్రములున్న ఎర్రని సాలగ్రామశిల సంకర్షణునిగా పిలవబడుతుంది. స్పష్టంకాని వలయాకారపు గుర్తులతో పసుపు పచ్చని రంగులో వున్న సాలగ్రామశిలను ప్రద్యుమ్నునిగా గుర్తించాలి.

సదీర్ఘః సశిరశ్ఛిద్రో యోఽ నిరుద్ధస్తు వర్తులః ।
నీలోద్వారి త్రిరేఖశ్చ అథ నారాయణోఽ సితః ॥16॥

అనిరుద్ధునిగా తెలియబడు శిల నీలంరంగులో వుండి పై భాగమున రంధ్రం కలిగి ఉంటుంది. ముఖద్వారం దగ్గర మూడు రేఖలు వుంటాయి. ఇది గుండ్రని ఆకారంలో వుంటుంది. నారాయణ అని పిలవబడు రాయి (శిల) నల్లని రంగులో వుంటుంది.

మధ్యే గదాకృతీరేఖా నాభిచక్రో మహోన్నతః ।
పృథువక్షో నృసింహో వః కపిలోఽ వ్యాత్త్రిబిన్దుకః ॥17॥

నడుమ గద యొక్క ఆకారం కలిగి మధ్యభాగమున చక్రమునకు సంబంధించిన గీతలు పైకి ఎత్తినపుడు కనిపిస్తాయి. నృసింహం అను చెప్పబడు శిల విశాలమైన వక్షఃస్థలభాగం మరియు మూడు చుక్కలు కలిగి వుంటుంది. ఇది కపిలవర్ణంలో వుంటుంది. ఈ రూపం మనలను కాపాడుగాక!

అథవా పఞ్చబిందుస్తత్పూజనం బ్రహ్మచారిణః ।
వరాహశక్తిలిఙ్గోఽ వ్యాద్విషమద్వయచక్రకః ॥18॥

అయిదు చుక్కలు కూడా ఆ శిలపై వుండవచ్చును. బ్రహ్మచర్యమును పాటించు విద్యార్థులు మాత్రమే పూజించాలి. రెండు బేసి సంఖ్యలతో వలయాకారపు గుర్తులుకలిగిన శిలను వరాహశక్తిలిఙ్గమంటారు. ఈ రూపం మనలను కాపాడుగాక!

నీలస్త్రిరేఖః స్థూలోఽ థ కూర్మమూర్తిః స బిన్దుమాన్ ।
కృష్ణః సవర్తులావర్తః పాతు వో నతపృష్ఠకః ॥19॥

కూర్మమూర్తి నీలిరంగులో వుంటాడు. దీనికి మూడు గీతలు వుంటాయి. ఇది లావుగా వుండి చుక్కలు కలిగివుంటుంది. వెనుకభాగం వంగియుండి గుండ్రని సుడి కలిగిన ఈ కృష్ణశిలాపూరం నిన్ను కాపాడుగాక!

శ్రీధరః పఞ్చరేఖోఽవ్యాద్వనమాలీ గదాఙ్కితః ।
వామనో వర్తులో హ్రస్వో వామచక్రః సురేశ్వరః ॥20॥

శ్రీధరమని పిలవబడే శిల అయిదు రేఖలతో గుర్తింపబడి 1. వరాహం యొక్క శక్తిని తెలుపుతుంది. (విష్ణువు అవతారం). 2. విష్ణువు యొక్క కూర్మ అవతారం (తాబేలు) అడవిపూలతో అల్లిన దండ, గదను కలిగివుంటుంది. ఇటువంటి రూపం మనలను కాపాడుగాక! వామనమని పిలవబడే శిల గుండ్రంగాను పొట్టిగాను వుంటుంది. 'సురేశ్వర'మనే శిల వర్తులాకారపు (గుండ్రని) గుర్తును ఎడమవైపున కలిగివుంటుంది.

నానావర్ణోఽనేకమూర్తిర్నాగభోగీ త్వనన్తకః ।
స్థూలో దామోదరో నీలో మధ్యే చక్ర సునీలకః ॥21॥

అనంతకమనే శిల అనేక రంగులతో కూడి అనేక రూపాలలో వుంటుంది. పాముపడగలు గుర్తులుగా వుంటాయి. 'దామోదర' అను రాయి (శిల) లావుగా నీలిరంగులో వుంటుంది. దీని మధ్యభాగమున వర్తులాకారపు గుర్తు ముదురునీలిరంగులో వుంటుంది.

సఙ్కీర్ణద్వారకో వావ్యాదథ బ్రహ్మా సులోహితః ।
సదీర్ఘరేఖః సుషిర ఏకచక్రామ్బుజః పృథుః ॥22॥

'సఙ్కీర్ణ'మనే శిలకు చిన్న నోరు వుంటుంది (ద్వారం). ఇది ముదురు నీలిరంగులో వుంటుంది. 'సుషిర' అను శిలకు పొడవైన గీతలు గల గుర్తులుంటాయి. 'అంబుజ'మనే శిల గుండ్రని ఆకారం గల గుర్తు వుండి మందంగా వుంటుంది.

పృథుచ్ఛిద్రః స్థూలచక్రః కృష్ణో బిన్దుశ్చ బిన్దుమత్ ।
హయగ్రీవోఽఙ్కుశాకారః పఞ్చరేఖః స కౌస్తుభః ॥23॥

'స్థూలచక్ర'మనే శిల యందు లోతైన కన్నములుంటాయి. పెద్ద గుండ్రని గుర్తులు, నల్లని చుక్కలు, కలిగివుంటాయి. 'కౌస్తుభ' శిల యందు అంకుశం ఆకారంలో అయిదు రేఖలు (గీతలు) వుంటాయి.

వైకుణ్ఠో మణిరత్నాభ ఏకచక్రామ్బుజోఽసితః ।
మత్స్యో దీర్ఘాఽమ్బుజాకారో ద్వారరేఖశ్చ పాతు వః ॥24॥

'వైకుంఠ'మనే శిల చాలా కాంతిమంతంగా పాము పడగమీది మణిలా వుంటుంది. ఒక రేఖ, పద్మం గుర్తులుంటాయి. నల్లని రంగులో వుంటాయి. 'మత్స్య'మను శిల పద్మం ఆకారములో పొడవుగా వుంటుంది. ముఖద్వారమునందు గీతలు వుంటాయి. ఈ రూపం నిన్ను కాపాడుగాక!

రామచక్రో దక్షరేఖః శ్యామో వో౽వ్యాత్త్రివిక్రమః ।
సాలగ్రామే ద్వారకాయాం స్థితాయ గదినే నమః ॥25॥

'త్రివిక్రమ'మను శిల ఎడమవైపు గుండ్రని గుర్తు కలిగియుంటుంది. రేఖలు కుడివైపున వుంటాయి. నల్లని రంగులో వుంటాయి. ఈ రూపం నిన్ను కాపాడుగాక! గదతో కూడి సాలగ్రామము నందును, ద్వారకానగరమందును వున్న స్వామికి నమస్కారం.

ఏకద్వారే చతుశ్చక్రం వనమాలావిభూషితమ్ ।
స్వర్ణరేఖాసమాయుక్తం గోష్పదేన విరాజితమ్ ॥
కదమ్బకుసుమాకారం లక్ష్మీనారాయణో౽వతు ॥26॥

ఏకేన లక్షితో యో౽వ్యాద్ గదాధారీ సుదర్శనః ।
లక్ష్మీనారాయణో ద్వాభ్యాం త్రిభిర్మూర్తేస్త్రివిక్రమః ॥27॥

లక్ష్మీనారాయణ సాలగ్రామశిల మనలను రక్షించుగాక! ఈ శిలయందు ఒక ద్వారం, నాలుగు గుండ్రని గుర్తులు వుంటాయి. అడవిపూలదండచే అలంకరింపబడివుంటుంది. ఆవు గిట్టల ఆకారంలో దీనిపై బంగారు రంగు గీతలు కనబడతాయి. ఇది కడిమిపువ్వు ఆకారంలో వుంటుంది. సుదర్శనశిల ఒకే లక్షణం కలిగి వుంటుంది. ఈ శిలపై వున్న విష్ణువు మనలను కాపాడుగాక! లక్ష్మీనారాయణశిల యందు రెండు మూర్తులు, త్రివిక్రమ శిలయందు మూడు మూర్తులు విరాజిల్లుతుంటాయి.

చతుర్భిశ్చ చతుర్వ్యూహో వాసుదేవశ్చ పఞ్చభిః ।
ప్రద్యుమ్నః షడ్భిరేవస్యాత్సఙ్కర్షణ ఇతస్తతః ॥28॥

'చతుర్వ్యూహ'మను శిల యందు నాలుగు రూపాలుంటాయి. 'వాసుదేవ'మను శిలయందు అయిదు రూపాలుంటాయి. ప్రద్యుమ్నమను శిలయందు ఆరు రూపాలు, సంకర్షణమను శిలయందు ఏడు రూపాలుంటాయి.

పురుషోత్తమో౽ష్టాభిః స్యాన్నవవ్యూహో నవాఙ్కితః ।
దశావతారో దశభిరనిరుద్ధో౽వతాదథ ॥29॥

'పురుషోత్తముడు' అను శిలయందు ఎనిమిది రూపములు, 'నవవ్యూహ'మను శిలకు తొమ్మిది రూపాలుంటాయి. 'దశావతారము' అను శిలయందు పది రూపాలుంటాయి. అనిరుద్ధమను శిలయందు పదకొండు రూపాలుంటాయి. ఈ సాలగ్రామం మనలను రక్షించుగాక!

ద్వాదశాత్మా ద్వాదశభిరత ఊర్ధ్వమనన్తకః ।
విష్ణోర్మూర్తిమయం స్తోత్రం యః పఠేత్స దివం వ్రజేత్ ॥30॥

'ద్వాదశాత్మ'మను శిలయందు పన్నెండు రూపాలుంటాయి. 'అనన్త'మను శిలయందు అనేక రూపాలుంటాయి. విష్ణువు యొక్క రూపులతో కూడిన ఈ ప్రార్థనలు భక్తితో చేసిన వారు పరమ పదాన్ని పొందుతారు.

బ్రహ్మా చతుర్ముఖో దణ్డీ కమణ్డలుయుగాన్వితః ।
మహేశ్వరః పఞ్చవక్త్రో దశబాహుర్వృషధ్వజః ॥31॥

'బ్రహ్మ'మను శిలకు నాలుగు ముఖాలు దండం రెండు కమండలాలు 'మహేశ్వర'మను శిలయందు అయిదు ముఖాలుంటాయి. పదిచేతులు, ఎద్దు గుర్తు వుంటాయి.

యథాయుధస్తథా గౌరీ చణ్డికా చ సరస్వతీ ।
మహాలక్ష్మీర్మాతరశ్చ పద్మహస్తో దివాకరః ॥32॥

గౌరి, చణ్డిక, సరస్వతి, మహాలక్ష్మి, మాతలు వారి వారి ఆయుధములు కలిగి ఉంటారు. సూర్యుని విగ్రహమునకు చేతిలో పద్మం ఉంటుంది.

గజాస్యశ్చ గణః స్కన్దః షణ్ముఖోఽనేకధా గుణః ।
ఏతేఽర్చితాః స్థాపితాశ్చ ప్రాసాదే వాస్తుపూజితే ॥
ధర్మార్థకామమోక్షాద్యాః ప్రాప్యన్తే పురుషేణ చ ॥33॥

'గణాధిప'మను శిల ఏనుగు ముఖం కలిగి ఉంటుంది. స్కందునికి (శిల) ఆరుముఖాలుంటాయి. అనేక లక్షణములతో కూడిన ఈ రూపాలను ప్రతిష్ఠించి, తగురీతిలో ప్రాకారాలు ఏర్పాటుచేసి, వాస్తుపూజ చేసి, భవంతులలో వుంచాలి. దేవాలయాలలో వుంచవచ్చును. ఇట్లు ఆదరించిన భవంతి యజమాని మంచి లక్షణాలు కలిగి ధర్మం, అర్థం, కామం మరియు ఇతర ప్రయోజనాలను పొందుతాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే సాలగ్రామమూర్తిలక్షణం నామ పఞ్చచత్వారింశోఽధ్యాయః ॥45॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు సాలగ్రామమూర్తుల లక్షణాలు అనే పేరుగల నలభైఐదవ అధ్యాయం సమాప్తం.



షట్చత్వారింశోఽధ్యాయః - నలబైఆరవ అధ్యాయం

వాస్తుమానలక్షణమ్ - వాస్తుమానలక్షణం

హరిరువాచ - హరి పలికాడు.

వాస్తుం సంక్షేపతో వక్ష్యే గృహాదౌ విఘ్ననాశనమ్ ।
ఈశానకోణాదారభ్య హ్యేకాశీతిపదే యజేత్ ॥1॥

నేను ఇపుడు వాస్తుపూజను సంగ్రహంగా వర్ణిస్తాను. (స్థలపూజ) ఈ పూజ చేయుట వలన ఇంటి యందు వున్న దోషాలన్నీ తొలిగిపోతాయి. ఈశాన్యదిశ మొదలుకొని ఎనబై ఒక్క అడుగులు పూజాస్థలం వుండాలి.

ఈశానే చ శిరః పాదౌ నైరృతేఽగ్న్యనిలే కరౌ ।
ఆవాసవాసవేశ్మాదౌ పురే గ్రామే వణిక్పథే ॥2॥

ప్రాసాదారామదుర్గేషు దేవాలయమఠేషు చ ॥
ద్వావింశత్తు సురాన్బాహ్యే తదన్తశ్చ త్రయోదశ ॥3॥

వాస్తుపురుషుని శిరస్సును ఈశాన్యమునందు పూజించాలి. నైఋతియందు పాదాలను, ఆగ్నేయమునందు, వాయవ్యమునందు చేతులను పూజించాలి. తాత్కాలికమైన గృహము కాని, ఇళ్ళుగాని, పట్టణములు, గ్రామములు, వ్యాపారసంస్థలు, అంతఃపురములు, ఉద్యానవనములు, కోటలు, దేవాలయములు మఠములు వీటిని నిర్మించునపుడు ఇరవై రెండుమంది దేవతలను స్థలంయొక్క వెలుపల భాగమున, పదమూడుమంది దేవతలను స్థలంయొక్క లోపలి భాగమున పూజించాలి.

ఈశశ్చైవాథ పర్జన్యో జయన్తః కులిశాయుధః ।
సూర్యః సత్యో భృగుశ్చైవ ఆకాశో వాయురేవ చ ॥4॥

పూషా చ వితథశ్చైవ గ్రహక్షేత్ర యమావుభౌ ।
గంధర్వో భృగురాజస్తు మృగః పితృగణస్తథా ॥5॥

దౌవారికో ఽథ సుగ్రీవః పుష్పదన్తో గణాధిపః ।
అసురః శేషపాదౌ చ రోగోఽహిముఖ్య ఏవ చ ॥6॥

భల్లాటః సోమసర్పౌ చ అదితిశ్చ దితిస్తథా ।
బహిర్ద్వాత్రింశద్దేవే తు తదన్తశ్చతురః శృణు ॥7॥

ఆ దేవతలు ఎవరనగా, ఈశ, పర్జన్య, జయంత, కులిశాయుధ, సూర్య, సత్య, భృగు, ఆకాశ, వాయు, పూషన్, వితథ, గ్రహక్షేత్ర, యమ, గంధర్వ, భృగురాజ, మృగ, పితృగణ, దౌవారిక, సుగ్రీవ, పుష్పదన్త, గణాధిప, అసుర, శేషపాద, రోగ, అహిముఖ్య (వాసుకి) భల్లాట, సోమ, సర్ప, అదితి, దితులు ఈ ముప్పై రెండు మంది

దేవతలను స్థలము యొక్క వెలుపల పూజించాలి. నలుగురు దేవతలను లోపల పూజించాలి. వాటిని గురించి విను.

ఈశానాది చతుష్కోణ సంస్థితాన్పూజయేద్ బుధః ।
ఆపశ్చైవాథ సావిత్రో జయో రుద్రస్తథైవ చ ॥8॥

ఈశాన్యమూల మొదలుకొని నాల్గు కోణాలతోనూ స్థిరపడిన నలుగురు దేవతలను పండితులు పూజిస్తారు. వారు ఆప, సావిత్ర (సూర్య), జయ రుద్రులు.

మధ్యే నవపదే బ్రహ్మా తస్యాష్టౌ చ సమీపగాన్ ।
దేవానేకోత్తరానే తాన్పూర్వాదౌ నామతః శృణు ॥9॥

తొమ్మిది అడుగుల వైశాల్యముకల మధ్యభాగమున బ్రహ్మను, తన ఎనిమిది గణములతో చుట్టూవున్న వారిని తూర్పు నుండి ప్రారంభించి పూజించాలి. వారి పేర్లను వరసగా తెలుపుతున్నాను.

అర్యమా సవితా చైవ వివస్వాన్విబుధాధిపః ।
మిత్రోఽథ రాజయక్ష్మా చ తథా పృథ్వీధరః క్రమాత్ ॥
అష్టమశ్చాపవత్సశ్చ పరితో బ్రహ్మణః స్మృతాః ॥10॥

ఆర్యమా, సవితా, వివస్వాన్ విబుధాధిప, మిత్ర, రాజయక్ష్మ, పృథ్వీధర, అపవత్స వీరు బ్రహ్మ చుట్టు గుండ్రని ఆకారములో వుంటారు.

ఈశానకోణాదారభ్య దుర్గే చ వంశ ఉచ్యతే ।
ఆగ్నేయకోణాదారభ్య వంశో భవతి దుర్ధరః ॥11॥

దుర్గనిర్మాణమునందు ఈశాన్యమూల నుండి ప్రారంభమై నైరృతి వరకు దారం పట్టివేసిన రేఖను వంశ అంటారు. ఆగ్నేయమూలనుండి వాయవ్య కోణం వరకు దారంతో వేసిన రేఖను దుర్ధర అంటారు.

అదితిం హిమవన్తం చ జయన్తఞ్చ ఇదం త్రయమ్ ।
నాయికా కలికా నామ శక్రాద్ గన్ధర్వగాః పునః ॥
వాస్తుదేవాన్పూజయిత్వా గృహప్రాసాదకృద్భవేత్ ॥12॥

వంశరేఖపై అదితి, హిమవన్త మరియు జయంత అను ముగ్గురు దేవతలను పూజించి తదుపరి దుర్ధరరేఖపై నాయిక, కాళికలను పూజించాలి. ఈవిధంగా వాస్తుదేవతలనందరిని పూజించిన భక్తుడు దేవభవనాన్ని నిర్మించుటకు ఉపక్రమించాలి. అటుపైన ఇంద్రుడి దగ్గర నుంచి గంధర్వులకూ ఉన్న దేవతలను పూజించాలి.

సురేజ్యః పురతః కార్యో దిశ్యాగ్నేయ్యాం మహానసమ్ ।
కపినిర్గమనే యేన పూర్వతః సత్రమణ్డపమ్ ॥13॥

మొదటగా దేవతల గురువైన బృహస్పతి యొక్క విగ్రహమును నిర్మించి, స్థలం ముందర భాగమున నెలకొల్పాలి. తరువాత ఆగ్నేయభాగమున వంటిల్లు అగ్నిమండపం మూలగా నిర్మించాలి. మరియు గాలి పోవు మార్గం కోతిపిల్ల పట్టునంత వెడల్పు కలిగి వుండాలి (వెంటిలేటర్). తూర్పుభాగమున యాగకుండం నిర్మించుకోవాలి.

గన్ధపుష్పగృహం కార్యమైశాన్యాం పట్టసంయుతమ్ ।
భాండాగారం చ కౌబేర్యా గోష్ఠాగారం చ వాయవే ॥14॥

ఈశాన్యము నందు సువాసన ద్రవ్యములు, పువ్వులు వుండేటట్లు నిర్మించాలి. సామానుగది ఉత్తర దిక్కునందు వాయవ్యమున గోశాలను నిర్మించాలి.

ఉదగాశ్రయం వారుణ్యాం వాతాయనసమన్వితమ్ ।
సమిత్కుశేన్ధనస్థానమాయుధానాం చ నైరృతే ॥15॥

నీటితొట్టె, కిటికీలతో స్నానాలగది పడమటి భాగమున నిర్మించాలి. సమిధలు, కుశలు, పవిత్రమైన గడ్డి, వంటచెరకు (పుల్లలు) ఆయుధములు మొదలగువాటిని వుంచుటకు నైరృతిమూల గదిని నిర్మించాలి.

అభ్యాగతాలయం రమ్యం సశయ్యాసనపాదుకమ్ ।
తోయాగ్నిదీపసద్భృత్యైర్యుక్తం దక్షిణతో భవేత్ ॥16॥

అతిథిగృహం అందమైన పక్కలు, కూర్చొనుటకు (మంచములు) కుర్చీలు మొదలగునవి నీరు, అగ్ని, దీపం మంచి సేవకులు, వీటి అన్నింటికి దక్షిణ భాగమున నిర్మించాలి.

గృహాన్తరాణి సర్వాణి సజలైః కదలీగృహైః ।
పఞ్చవర్ణైశ్చ కుసుమైః శోభితాని ప్రకల్పయేత్ ॥17॥

మరియు ఇతర ఉపగృహములందు నీరు, అరటిచెట్లు, అయిదు రంగుల (రకం) పువ్వులతోట కలిగి వుండాలి.

ప్రాకారం తద్బహిర్దద్యాత్పఞ్చహస్తప్రమాణతః ।
ఏవం విష్ణ్వాశ్రమం కుర్యాద్వనైశ్చోపవనైర్యుతమ్ ॥18॥

మొత్తం స్థలం చుట్టు ప్రహరీ కట్టాలి. ఆ ప్రహరీ అయిదు చేతులంత ఎత్తు వుండాలి. ఈ విధంగా విష్ణు ఆశ్రమమును తోటలతోను, ఉద్యానములతోను నిర్మించాలి.

చతుష్షష్టిపదో వాస్తుః ప్రాసాదాదౌ ప్రపూజితః ।
మధ్యే చతుష్పదో బ్రహ్మా ద్విపదాస్త్వర్యమాదయః ॥19॥

కర్ణే చైవాథ శిఖ్యాద్యాస్తథా దేవాః ప్రకీర్తితాః ।
తేభ్యోహ్యుభయతః సార్ధాదన్యేఽపి ద్విపదాః సురాః ॥20॥

ఎక్కువ అంతస్థులున్న భవనములకు అరువది నాలుగు అడుగులతో వాస్తుపూజ చేయాలి. మధ్య భాగమున బ్రహ్మ నాలుగు అడుగులు అర్యములు మొదలగువారు – ఒక్కొక్కరు రెండు అడుగులు ఆక్రమిస్తారు. కర్ణమునందు శిఖి మొదలగువారు దేవతలుగా వుంటారు. వారితో పాటు ఇతర దేవతలకు రెండు అడుగులు వదలాలి.

చతుష్షష్టిపదా దేవా ఇత్యేవం పరికీర్తితాః ।
చరకీ చ విదారీ చ పూతనా పాపరాక్షసీ ॥21॥

ఈ విధంగా దేవతలు ఏ విధంగా అరువది నాలుగు అడుగుల స్థలం ఆక్రమించుకొంటారో వివరించాను. చరకి, విదారి, పూతన మరియు పాపరాక్షసి వీరిని ఆగ్నేయమునందును ఇతర మూలలందు పూజించాలి.

ఈశానాద్యాస్తతో బాహ్యే దేవాద్యా హేతుకాదయః ।
హేతుకస్త్రిపురాన్తశ్చ అగ్నిబేతాలకౌ యమః ॥22॥

అగ్నిజిహ్వః కాలకశ్చ కరాలో హ్యేకపాదకః ।
ఐశాన్యాం భీమరూపస్తు పాతాలే ప్రేతనాయకః ॥
ఆకాశే గన్ధమాలీ స్యాత్క్షేత్రపాలాంస్తతో యజేత్ ॥23॥

హేతుక మొదలగు వారిని బయట పూజించాలి. హేతుక, త్రిపురాన్త, కరాల, ఏకపాద, భీమరూపలను వీరిని దక్షిణమున పూజించాలి. పాతాళమున ప్రేతనాయకుని పూజించాలి. ఆకాశమునందు గంధమాలినిని, తదుపరి క్షేత్రపాలకులను పూజించాలి.

విస్తారాభిహతం దైర్ఘ్యం రాశిం వాస్తోస్తు కారయేత్ ।
కృత్వా చ వసుభిర్భాగం శేషఞ్చైవాయమాదిశేత్ ॥24॥

పొడవును వెడల్పుచే భాగించగా వచ్చు సంఖ్యను వాస్తుయొక్క 'రాశి' అంటారు. ఎనిమిదిచే భాగించగా వచ్చు సంఖ్యను 'ఆయ' అంటారు. ఎనిమిదిచే గుణించి, ఏడుచే భాగిస్తే వచ్చే సంఖ్యను 'ఋక్ష' భాగమంటారు.

పునర్గుణితమష్టాభిః ఋక్ష భాగస్తు భాజయేత్ ।
యచ్ఛేషం తద్భవేదృక్షం భాగైర్వృత్వా వ్యయం భవేత్ ॥25॥

ఋక్షం చతుర్గుణం కృత్వా నవభిర్భాగహారితమ్ ।
శేషమంశం విజానీయాద్దేవలస్య మతం తథా ॥26॥

మిగిలిన దానిని 'ఋక్ష' అని తెలిసికోవాలి. దీనిని నాలుగు చేత గుణించాలి. అపుడు వచ్చిన దానిని తొమ్మిదిచే భాగించాలి. అప్పుడు మిగిలినది 'అవ్యయం' అని దేవలుని మతము.

అష్టాభిర్గుణితం పిణ్డం షష్టిభిర్భాగహారితమ్ ।
యచ్ఛేషం తద్భవేజ్జీవం మరణం భూతహారితమ్ ॥27॥

దీనిని ఎనిమిదిచే గుణించిన అది 'పిండం' అని పిలువబడుతుంది. దీనిని ఆరుతో భాగించు. అప్పుడు మిగిలిన దానిని 'జీవ'మంటారు. భాగించగా వచ్చు లబ్ధం 'మరణం' అనబడుతుంది.

వాస్తుక్రోడే గృహం కుర్యాన్న పృష్ఠే మానవః సదా ।
వామపార్శ్వేన స్వపితి నాత్ర కార్యా విచక్షణా ॥28॥

వాస్తును మించి ఎవరును ఇంటిని నిర్మించరాదు. వాస్తు లోపలనే ఇంటిని నిర్మించాలి. తన యొక్క ఎడమ భాగమున యజమాని నిద్రించాలి. ఈ విషయమున ఎటువంటి సందేహం లేదు.

సింహ కన్యా తులాయాఞ్చ ద్వారం శుద్ధ్యేదథోత్తరమ్ ।
ఏవఞ్చ వృశ్చికోదౌ స్యాత్పూర్వ దక్షిణ పశ్చిమమ్ ॥29॥

సింహ, కన్యా, తులా రాశులవారికి సింహద్వారం (ప్రధానద్వారం) ఉత్తర ముఖంగా వుండుట మంచిది. వృశ్చికం మొదలగు రాశులలో పుట్టిన వారికి ప్రధానద్వారం (సింహ ద్వారం) క్రమంగా తూర్పు, దక్షిణ, పడమర దిక్కులందు వుండవచ్చు.

ద్వారం దీర్ఘార్ధవిస్తారం ద్వారాణ్యష్టౌ స్మృతాని చ ॥30॥

తలుపు రెండు పరిమాణములు పొడవు, ఒక పరిమాణం వెడల్పు వుండాలి. కనీసం ఎనిమిది ద్వారములు ఇంటికి వుండాలి.

స్వతల్పే ప్లవ నీచత్వం సర్పేణ సూత్రభాజనమ్ ।
పుత్రహీనస్తు రౌద్రేణ వీర్యఘ్నం దక్షిణే తథా ॥31॥

యజమాని నిద్రించే పరుపు (పక్క) దక్షిణదిక్కునకు ఒరిగియుంటే పాము కాటువలన మరణం, సంతానం లేకుండుట. వీర్యం నిర్వీర్యం అగుట సంభవిస్తుంది.

వహ్నౌ బంధశ్చ వాయౌ చ పుత్రలాభః సుతృప్తిదః ।
ధనదే నృపపీడాదం బంధనం రోగదం జలే ॥32॥

యజమాని పడుకొను పక్క ఆగ్నేయమునకు ఒరిగి వుంటే జైలు శిక్ష (కారాగార శిక్ష), వాయవ్యమూలకు ఒరిగిచే కుమారుడు జన్మించుట, జీవితంలో తృప్తి, ఉత్తరముఖం వైపునకు ఒరిగితే రాజు పీడ, పడమర వైపునకు ఒరిగితే రోగములు వచ్చుట సంభవిస్తుంది.

నృపభీతిర్మృతాపత్యం హ్యనపత్యఞ్చ వైరిదమ్ ।
అర్థదే చార్థహాన్యై చ దోషదం పుత్రమృత్యుదమ్ ॥
ద్వారాణ్యుత్తరసంజ్ఞాని పూర్వద్వారాణి వచ్మ్యహమ్ ॥33॥

ముఖద్వారం లేక సింహద్వారం ఉత్తరదిక్కున వుంటే రాజు వలన భయం, చిన్న పిల్లల మరణం, సంతానం లేకపోవుట, విరోధం, సంపద, సంపదలు పోవుట, దోషములు, కుమారుని మరణం సంభవిస్తుంది. తూర్పు ద్వారాలను గురించి ఇపుడు నేను వివరిస్తాను.

అగ్నిభీతిర్బహుకన్యా ధనసమ్మానకం పదమ్ ।
రాజఘ్నం రోగదం పూర్వే ఫలతో ద్వారమీరితమ్ ॥34॥

అగ్ని వలన భయము కలుగుతుంది. ఎక్కువ కుమార్తెలు కలుగుతారు. సంపదలు, గౌరవం వుంటాయి. రాజు యొక్క మరణం, వ్యాధులు వచ్చుట ఇవి తూర్పున గుమ్మం వుండుట వలన కలుగు ఫలితములు.

ఈశానాదౌ భవేత్పూర్వమాగ్నేయాదౌ తు దక్షిణమ్ ।
నైరృత్యాదౌ పశ్చిమం స్యాద్వాయవ్యాదౌ తు చోత్తరమ్ ॥
అష్టభాగే కృతే భాగే ద్వారాణాఞ్చ ఫలాఫలమ్ ॥35॥

ఈశాన్యమునకు బదులు తూర్పు, ఆగ్నేయమునకు బదులు దక్షిణం, నైఋతికి బదులు పడమర, వాయవ్యమునకు బదులు ఉత్తరం. ఎనిమిదిచే భాగించగా ఈ ద్వారములు వస్తాయి.

అశ్వత్థ ప్లక్ష న్యగ్రోధాః పూర్వాదౌ స్యాదుదుమ్బరః ।
గృహస్య శోభనః ప్రోక్త ఈశానే చైవ శాల్మలిః ॥
పూజితో విఘ్నహారీ స్యాత్ప్రాసాదస్య గృహస్య చ ॥36॥

అశ్వత్థం, ప్లక్షం, న్యగ్రోదం, ఉదుంబరం, మొదలగు మొక్కలను తూర్పుభాగమున వేయాలి (మొలకెత్తించాలి). బూరుగు, ఈశాన్యమున మొలకెత్తించాలి. మరియు వాటిని పూజించాలి. అలా చేయుట వలన ఇంటికి ప్రాకారమునకు శుభములు కలుగుతాయి, విఘ్నములు తొలుగుతాయి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే వాస్తుమానలక్షణం నామ షట్చత్వారింశోఽధ్యాయః ॥46॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు వాస్తుమానలక్షణం అనే పేరుగల నలభైఆరవ అధ్యాయం సమాప్తం.



సప్తచత్వారింశోఽధ్యాయః - నలభైఏడవ అధ్యాయం

ప్రాసాదకీర్తనమ్ - ప్రాసాదకీర్తనం (అంతఃపురలక్షణాలు)

సూత ఉవాచ - సూతుడు పలికాడు.

ప్రాసాదానాం లక్షణఞ్చ వక్ష్యే శౌనక తచ్ఛృణు ।
చతుఃషష్టిపదం కృత్వా దిగ్విదిక్షూపలక్షితమ్ ॥1॥

చతుష్కోణం చతుర్భిశ్చ ద్వారాణి సూర్యసంఖ్యయా ।
చత్వారింశాష్టభిశ్చైవ భిత్తీనాం కల్పనా భవేత్ ॥2॥

నేను ఇపుడు అంతఃపురనిర్మాణలక్షణములను వర్ణిస్తాను. ఓ శౌనకా! విను. స్థలమును అరువదినాలుగు చతురస్రములుగా విభజించి, మూలలను స్పష్టంగా గుర్తు పెట్టాలి. మొత్తం అన్నింటిలో కలసి పన్నెండు గుమ్మములు (ద్వారములు) ఉండాలి. నలుబది భాగములు గోడల నిమిత్తం వేరుగా వుంచాలి.

ఊర్ధ్వక్షేత్రసమా జఙ్ఘా తదూర్ధ్వే ద్విగుణం భవేత్ ।
గర్భవిస్తారవిస్తీర్ణా శుకాఙ్ఘ్రిశ్చ విధీయతే ॥3॥

జఙ్ఘా అనగా నిర్మాణంలో వున్న అంతఃపురంయొక్క నిర్మాణస్థలం, స్థలంపై నిర్మించిన చదునైన ప్రదేశమునకు సమానంగా వుండాలి. భూమి నుండి రెండు రెట్లు ఎత్తు వుండాలి. శుకాఙ్ఘ్రి అనగా లోపల నిర్మాణభాగం నిర్మాణంయొక్క భూభాగం వలె పెద్దదిగా వుంచాలి.

తత్త్రిభాగేన కర్తవ్యః పఞ్చభాగేన వా పునః ।
నిర్గమస్తు శుకాఙ్ఘ్రేశ్చ ఉచ్ఛ్రాయః శిఖరార్ధగః ॥4॥

రెండు వైపుల పల్లములను లోపల వర్తులాకారభాగమందు మూడవ వంతు లేక అయిదవ వంతు వుండేటట్లు చూడాలి. దీనిని మొత్తం శిఖరభాగమున సగం ఉండేటట్లు సరిచేసుకొనవచ్చును.

చతుర్ధా శిఖరం కృత్వా త్రిభాగే వేదిబన్ధనమ్ ।
చతుర్థే పునరస్యైవ కణ్ఠమామూలసాధనమ్ ॥5॥

శిఖరాగ్ర భాగమునంతను (పైభాగమును) నాలుగు భాగములుగా విభజించాలి. మూడవ భాగమున ప్రధానమైన ఆకృతి (ఆకారం) వచ్చేటట్లు మొత్తం ఎత్తునందు అలంకారమునకు సంబంధించిన నిర్మాణం నాలుగవ భాగమున చేయాలి.

అథవాపి సమం వాస్తు కృత్వా షోడశ భాగికమ్ ।
తస్య మధ్యే చతుర్భాగమాదౌ గర్భన్తు కారయేత్ ॥6॥

భాగద్వాదశికాం భిత్తిం తతశ్చ పరికల్పయేత్ ।
చతుర్థభాగేన భిత్తీనాముచ్ఛ్రాయః స్యాత్ప్రమాణతః ॥7॥

లేక వాస్తుభాగమును పదహారు సమభాగాలుగా చేయాలి. మధ్యలో లోపలి స్తంభమును నిర్మించాలి (బీమ్). దానిని నాలుగు భాగములపై నిర్మించాలి. తగిన నిష్పత్తితో మిగిలిన పన్నెండు భాగములయందు గోడను లేపాలి.

ద్విగుణః శిఖరోచ్ఛ్రాయో భిత్త్యుచ్ఛ్రాయాచ్చ మానతః ।
శిఖరార్ధస్య చార్ధేరవిధేయాస్తు ప్రదక్షిణాః ॥8॥

శిఖరం యొక్క ఎత్తు గోడ కంటే రెండు రెట్లు ఉండాలి. వర్తులాకారపు వరండా (ముందుభాగమున) శిఖరభాగంయొక్క ఎత్తుకు దీని వెడల్పు నాలుగవ వంతు వుండాలి.

చతుర్దిక్షు తథా జ్ఞేయో నిర్గమస్తు తథా బుధైః ।
పఞ్చభాగేన సంభజ్య గర్భమానం విచక్షణః ॥9॥

భాగమేకం గృహీత్వా తు నిర్గమం కల్పయేత్ పునః ।
గర్భసూత్రసమో భాగాదగ్రతో ముఖమణ్డపః ॥
ఏతత్సామాన్యముద్దిష్టం ప్రాసాదస్య హి లక్షణమ్ ॥10॥

వెడల్పులో నాలుగు వైపులను వెలుపలికి పోవు ద్వారములు అయిదవ స్తంభమునకు సమానంగా వుండాలి. ముఖ మండపం (ముందటి కట్టడం) (ముందుకు ప్రధానంగా కనిపించేది) పై నుండి చూసిన లోపల మూల స్తంభమునకు సమానంగా వుండాలి. ఇదియే దేవాలయమునకు గాని అంతఃపురమునకు గాని సాధారణ లక్షణంగా తెలుస్తోంది.

లిఙ్గమానమథో వక్ష్యే పీఠో లిఙ్గసమో భవేత్ ।
ద్విగుణేన భవేద్ గర్భః సమన్తాచ్ఛౌనక ధ్రువమ్ ॥11॥

తద్విధా చ భవేద్ భిత్తిర్జఙ్ఘా తద్విస్తరార్ధగా ॥12॥

విగ్రహమునకు సంబంధించిన కొలతలను నేను ఇపుడు తెలిపెదను. విగ్రహము ఎంత పెద్దగా వుంటే పీఠం అంత పెద్దగా వుండాలి. ఓ శౌనకా! గర్భగుడి అన్ని వైపుల రెట్టింపు వుండాలి. గోడ కూడా సమాన పరిమాణంలో వుండాలి. నిర్మాణభాగపు ఎత్తు సగం ఉండాలి.

నిర్గమస్తు సమాఖ్యాతః శేషం పూర్వవదేవ తు ।
లిఙ్గమానః స్మృతో హ్యేష ద్వారమానమథోచ్యతే ॥13॥

కరాగ్రం వేదవత్కృత్వా ద్వారం భాగాష్టమం భవేత్ ।
విస్తరేణ సమాఖ్యాతం ద్విగుణం స్వేచ్ఛయా భవేత్ ॥14॥

ఓ శౌనకా! శిఖరాగ్రం మూల స్థంభమునకు రెండురెట్లు, మూలస్థంభం విగ్రహం ఆక్రమించిన భాగమునకు సమానంగా వుంటుంది. వాలులు, బయటకు వెడల్పు ద్వారములు ఇదివరకు తెలిపిన విధంగానే వుంటాయి. దానిని లిజ్గమానం అంటారు. అనగా విగ్రహం యొక్క పరిమాణమును బట్టి ఏర్పడిన కొలతలు. నేను ఇపుడు ద్వారమును గురించి తెలిపెదను. అనగా గుమ్మముల చట్రంయొక్క పరిమాణమును బట్టి ఏర్పడిన కొలతలు. విగ్రహంయొక్క చేయి చివరి కొనభాగం వరకు వున్న పొడవును నాలుగుచే గుణించాలి. దీనిలోని ఎనిమిదవ వంతు భాగం గుమ్మముయొక్క మందం ఉండాలి. ఎవరైనా కోరుకుంటే రెట్టింపు కూడా పెట్టుకొనవచ్చును. (మన యిష్టము)

ద్వారవత్పీఠమధ్యే తు శేషం శుషిరకం భవేత్ ।
పాదికం శేషికం భిత్తి ద్వారర్ధేన పరిగ్రహాత్ ॥15॥

సగం వరకు తలుపులు మామూలుగానే వుంటాయి (ద్వారం) దానిపైన తలుపుపై కన్నములు వుంటాయి. తలుపుయొక్క కొంత భాగమును గోడ ఆక్రమించుకొంటుంది.

తద్విస్తారసమా జజ్ఘా శిఖరం ద్విగుణం భవేత్ ।
శుకాఙ్ఘిః పూర్వవజ్ఞేయా నిర్గమోచ్ఛ్రాయకం భవేత్ ।
ఉక్తం మండపమానం తు స్వరూపం చాపరం వద ॥16॥

నిర్మించవలసిన స్థలం తలుపుయొక్క వెడల్పునకు సమానంగా వుండాలి. శిఖరం దానికి రెండు రెట్లు. మూలస్తంభం ఇది వరకటివలె బయటిద్వారం వలె ఎత్తుగా ఉండాలి.

త్రైవేదం కారయేత్ క్షేత్రం యత్ర తిష్ఠన్తి దేవతాః ।
ఇత్థం కృతేన మానేన బాహ్యాభాగవినిర్గతమ్ ॥17॥

మరల వేరొక రూపం నేను తెలుపుచున్నాను. దేవత యొక్క విగ్రహమును ప్రతిష్ఠించే ప్రదేశం కొలతలో మూడురెట్లు వుండాలి. వెలుపలి ప్రాంతపు కొలతలు ఈ విధంగా తెలిసికొనవచ్చు. దేవాలయం యొక్క విస్తీర్ణం చదునైన భాగంకంటే తక్కువగా వుండాలి.

నేమిః పాదేన విస్తీర్ణా ప్రాసాదస్య సమన్తతః ।
గర్భస్తు ద్విగుణం కుర్యాన్నేమ్యా మానం భవేదిహ ॥
స ఏవ భిత్తేరుత్సేధో శిఖరో ద్విగుణో మతః ॥18॥

లోపలి స్థంభం యొక్క వైశాల్యం నాలుగవ వంతు ఉండాలి. మొత్తం గుడి లోపలి చుట్టుకొలతలో నాల్గవ భాగం ఉండాలి. మూలస్థంభమునకు గర్భగుడి వైశాల్యం రెట్టింపు ఉండాలి. గోడయొక్క ఎత్తు కూడా సమానంగా వుండి శిఖరం రెట్టింపు ఎత్తు వుండాలి.

ప్రాసాదానాఞ్చ వక్ష్యామి మానం యోనిఞ్చ మానతః ।
వైరాజః పుష్పకాఖ్యశ్చ కైలాసో మాలికాహ్వయః ॥
త్రివిష్టపఞ్చ పఞ్చైతే ప్రాసాదాః సర్వయోనయః ॥19॥

దేవాలయముల యొక్క మూలస్వరూపం మరియు వాటియొక్క కొలతలను తెలిపెదను. దేవాలయములు అయిదు రకములు. 1. వైరాజం 2. పుష్పకం 3. కైలాసం 4. మాలికా 5. త్రివిష్టపం అనునవి. ఇవియే ఇతర దేవాలయములకు మాదిరులు. (నమూనాలు).

ప్రథమశ్చతురస్రో హి ద్వితీయస్తు తదాయతః ।
వృత్తో వృత్తాయతశ్చాన్యోఽష్టాస్రశ్చేహ చ పఞ్చమః ॥20॥

మొదటి నమూనా చతురస్రం. నాల్గవది దీర్ఘవృత్తాకారం లేక అండాకారం. అయిదవది అష్టకోణముల ఆకారం (8 భుజములు కలది).

ఏతేభ్యః ఏవ సమ్భూతాః ప్రాసాదాః సుమనోహరాః ।
సర్వప్రకృతిభూతేభ్యశ్చత్వారింశచ్చ ఏవ చ ॥21॥

ఈ మాదిరిగానే సుందరమైన దేవాలయాలు నిర్మించబడ్డాయి. అన్నింటియందు ప్రకృతి ప్రతిబింబిస్తుంటుంది. అటువంటివి నలుబది అయిదు దేవాలయములు ఉన్నాయి.

మేరుశ్చ మన్దరశ్చైవ విమానశ్చ తథాపరః ।
భద్రకః సర్వతోభద్రః రుచకో నన్దనస్తథా ॥22॥

నన్దివర్ధనసంజ్ఞశ్చ శ్రీవత్సశ్చ నవేత్యమీ ।
చతురస్రాః సముద్భూతాః వైరాజాదితిగమ్యతామ్ ॥23॥

'వైరాజం' అను నమూనాలో నిర్మించిన దేవాలయములు చతురస్రంగా వుండి తొమ్మిది విధములుగా వుంటాయి. అవి ఏవనగా మేరువు, మందరం, విమానం, భద్రకం, సర్వతోభద్రం, రుచకం, నన్దం, నందివర్ధనం మరియు శ్రీవత్సం అనునవి.

వలభీ గృహరాజశ్చ శాలాగృహఞ్చ మన్దిరమ్ ।
విమానఞ్చ తథా బ్రహ్మమన్దిరం భవనం తథా ॥
ఉత్థమ్భం శివికావేశ్మ నవైతే పుష్పకోద్భవాః ॥24॥

'పుష్పకం' అను నమూనాలో కట్టిన దేవాలయములు దీర్ఘ చతురస్రాకారంగా వుంటాయి. అవి కూడా తొమ్మిది రకములు. అవి ఏవనగా వలభి, గృహరాజం, శాలాగృహం, మన్దిరం, విమానం, బ్రహ్మమందిరం, భవనం, ఉత్థమ్భం, శివకావేశ్మం.

వలయో దున్దుభిః పద్మో మహాపద్మస్తథాపరః ।
ముకులీ చాస్య ఉష్ణీషీ శఙ్ఖశ్చ కలశస్తథా ॥
గువావృక్షస్తథాన్యశ్చ వృక్షాః కైలాససమ్భవాః ॥25॥

'కైలాస'మనే నమూనాలో కట్టబడే దేవాలయములు గుండ్రని ఆకారంలో వుండి తొమ్మిది విధములుగా వుంటాయి. అవి ఏవనగా వలయం, దున్దుభి, పద్మం, మహాపద్మం, ముకులి, ఉష్ణీషం, శఙ్ఖం, కలశం, గువావృక్షం.

గజోఽథ వృషభో హంసో గరుడః సింహనామకః ।
భూముఖో భూధరశ్చైవ శ్రీజయః పృథివీధరః ॥
వృత్తాయతాః సముద్భూతాః నవైతే మాలికాహ్వయాత్ ॥26॥

'మాలిక'మనే నమూనాలో తీర్చిదిద్దబడిన దేవాలయములు తొమ్మిది రకాలు. దీర్ఘంగా, గుండ్రని ఆకారం లేక అండాకారమున వుంటాయి. గజం, వృషభం, హంసం, గరుడం, సింహం, భూముఖం, భూధరం, శ్రీజయం మరియు పృథివీధర అనేవి.

వజ్రం చక్రం తథాన్యచ్చ ముష్టికం బభ్రుసంజ్ఞికమ్ ।
వక్రః స్వస్తికఖడ్గౌ చ గదా శ్రీవృక్ష ఏవ చ ॥
విజయో నామతః శ్వేతస్త్రివిష్టిప సముద్భవాః ॥27॥

తెల్లని 'త్రివిష్టిప'మనే నమూనాలో నిర్మించిన దేవాలయములు అష్టకోణములు కలిగివుంటాయి. ఇవి తొమ్మిది రకములు. అవి ఏవనగా వజ్రం, చక్రం, ముష్టికం, బభ్రువు, వక్రం, స్వస్తికఖడ్గం, గద, శ్రీవృక్షం మరియు విజయం.

త్రికోణం పద్మమర్ధేన్దుశ్చతుష్కోణం ద్విరష్టకమ్ ।
యత్ర యత్ర విధాతవ్యం సంస్థానం మణ్డపస్య తు ॥28॥

మండపములను త్రికోణాకారంగాను, పద్మాకారంగాను, అర్ధచంద్రాకారంలోను, నాలుగు భుజములు నాలుగు కోణములు రెండు, ఎనిమిది కోణములు కల మండపములను ఎక్కడ ఎక్కడ వుంచిన ఏమి జరుగునో తెలుపుదును.

రాజ్యం చ విభవశ్చైవ హ్యాయుర్వర్ధనమేవ చ ।
పుత్రలాభః స్త్రియః పుష్టిస్త్రికోణాది క్రమాద్భవేత్ ॥29॥

మండపమును త్రికోణమున నిర్మించిన యజమాని రాజ్యలాభమును పొందుతాడు. పద్మాకారంలో వుంటే సంపదలు కలుగుతాయి. అర్ధచంద్రాకారమున వుంటే దీర్ఘ ఆయువు కలుగుతుంది. నాలుగు కోణములు వున్న కుమారుడు కలుతాడు. రెండు ఎనిమిది కోణములువున్న స్త్రీలాభం, సంపదలు కలుగుతాయి.

కుర్యాద్ధ్వజాదికం ఖ్యాతద్వారి గర్భగృహం తథా ।
మణ్డపః సమసంఖ్యాభిర్గుణితః సూత్రతస్తథా ॥30॥

ముఖద్వారం దగ్గరే ధ్వజం ఉండాలి. ప్రవేశమునందు గర్భగృహమును నిర్మించాలి (పవిత్ర ద్వారము).

మణ్డపస్య చతుర్థాంశాద్భద్రః కార్యో విజానతా ।
సార్ధ గవాక్షకోపేతో నిర్గవాక్షోఽథవా భవేత్ ॥31॥

మణ్డపములు సమానసంఖ్యలో వుండాలి. మంచి నాణ్యత కలిగివుండాలి. నాలుగవవంతు మండపంలో భద్రం వుండాలి. కిటికీలు వున్నా లేకపోయిన పర్వాలేదు. కొన్ని చోట్ల మండపములు గోడలయొక్క పొడవులో ఒకటిన్నర రెట్లు లేక రెండు రెట్లు వుండాలి.

సార్ధభిత్తిప్రమాణేన భిత్తిమానేన వా పునః ।
భిత్తేర్ ద్వైగుణ్యతో వాపి కర్తవ్యా మణ్డపాః క్వచిత్ ॥32॥

మండపం గోడకొలతకు సమానంగా కానీ, ఒకటిన్నరరెట్లు కానీ, రెండు రెట్లుకానీ ఉండాలి.

ప్రాసాదే మఞ్జరీ కార్యా చిత్రా విషమభూమికా ।
పరిమాణవిరోధేన రేఖావైషమ్యభూషితా ॥33॥

దేవాలయమున శృంగారపరమైన చెక్కడం ఆకర్షణీయంగా ముందుకు పొడుచుకు వచ్చునట్లు చేయాలి. అది వేరు వేరు రచనలతో, ఆకారాలతో, కొలతలతో రేఖామాత్రంగా ఉండాలి.

ఆధారస్తు చతుర్ద్వారః చతుర్మణ్డపశోభితః ।
శతశృఙ్గసమాయుక్తో మేరుః ప్రాసాద ఉత్తమః ॥34॥

నాలుగు ద్వారముల భూమిక కలిగి, నాలుగు మండపములతో అలంకరింపబడి, వంద గోపురశిఖరములు కలిగిన మేరువనే దేవాలయం ఉత్తమమైన నిర్మాణం. వంద చిన్నగోపురములయిన వుండవచ్చును.

మణ్డపాస్తస్య కర్తవ్యా భద్రైస్త్రిభిరలంకృతాః ।
ఘటనాకారమానానాం భిన్నాభిన్నా భవన్తి తే ॥35॥

గోపురశిఖరాలను వాటిపై నిర్మించి, మూడు భద్రలు (ఆర్చిలు) నిర్మించాలి. అవి రూపమునందును, కొలతల యందును ఆకృతియందు వేరువేరుగా వుండాలి.

కియన్తో యేషు చాధారా నిరాధారాశ్చ కేచన ।
ప్రతిచ్ఛన్దకభేదేన ప్రాసాదాః సమ్భవన్తి తే ॥36॥

వాటిలో కొన్నింటికి ఆధారం ఉండదు. చాలా వాటికి ఆధారం ఉంటుంది. విగ్రహములలో వున్న తేడాను బట్టి కూడా దేవాలయములలో తేడా వుండాలి.

అన్యోన్యా సంకరాత్తేషాం ఘటనానామభేదతః ।
దేవతానాం విశేషాయ ప్రాసాదా బహవః స్మృతాః ॥37॥

పవిత్రతను బట్టి, ఆకృతిని బట్టి ప్రత్యేకలక్షణములను బట్టి, దేవతావిశిష్టలక్షణములను బట్టి చాలా విధములయిన దేవాలయములు గలవు.

ప్రాసాదే నియమో నాస్తి దేవతానాం స్వయంభువామ్ ।
తానేవ దేవతానాఞ్చ పూర్వమానేన కారయేత్ ॥38॥

స్వయంభూదేవతావిగ్రహములకు దేవాలయనిర్మాణమునందు ఎటువంటి నియమములు లేవు. పైన తెలిపిన కొలతల ప్రకారమే నిర్మించాలి.

చతురస్రాయతాస్తత్ర చతుష్కోణసమన్వితాః ।
చన్ద్రశాలాన్వితా కార్యా భేరీశిఖరసంయుతా ॥39॥

అవి చతురస్రాకారములో వుండవచ్చు, దీర్ఘచతురస్రమునందును నాలుగు కోణములు, భుజములు కలిగి పొడవైన ముందు భాగములు కలిగి చిన్న గోపురములు కలిగివుండవచ్చును.

పురతో వాహనానాఞ్చ కర్తవ్యా లఘుమణ్డపాః ।
నాట్యశాలా చ కర్తవ్యా ద్వారదేశసమాశ్రయా ॥40॥

ముందు భాగమున చిన్న మండపములను, దేవతావాహనములను భద్రపరుచుటకు నిర్మించాలి. ఆధ్యాత్మిక నృత్యప్రదర్శనకు నాట్యశాలను ప్రధానద్వారమునకు సమీపమునందు నిర్మించాలి.

ప్రాసాదే దేవతానాఞ్చ కార్యా దిక్షు విదిక్ష్వపి ।
ద్వారపాలాశ్చ కర్తవ్యా ముఖ్యా గత్వా పృథక్ పృథక్ ॥41॥

దేవాలయములందు ద్వారపాలకులను నెలకొల్పాలి. వేరువేరుగా గాని, సామూహికంగా గాని నెలకొల్పాలి.

కిఞ్చిద్దూరతః కార్యా మఠాస్తత్రోపజీవినామ్ ।
ప్రావృతా జగతీ కార్యా ఫలపుష్పజలాన్వితా ॥42॥

దేవాలయమునకు కొంత దూరంలో ఆలయంలో పనిచేసే సేవకులకు గృహములను నిర్మించాలి. పూలతోటలు, పండ్లచెట్లు నీటి కొలనులను నిర్మించి, కంచె వేయాలి. చుట్టును కంచె వేయాలి. కొలనులో బాగా నీరుండాలి.

ప్రాసాదేషు సురాన్ స్థాప్యాన్ పూజాభిః పూజయేన్నరః ।
వాసుదేవః సర్వదేవః సర్వభాక్ తద్గృహాదికృత్ ॥43॥

దేవాలయంలో ప్రతిష్ఠింపదలచిన విగ్రహములను (దేవతలను) భక్తుడు శ్రద్ధతో పూజించాలి. సమస్త దేవతలలో వాసుదేవుడు ప్రథముడు. వాసుదేవుని దేవాలయమును నిర్మించిన భక్తుడు సర్వసంపదలను అనుభవిస్తాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే ప్రాసాదకీర్తనం నామ సప్తచత్వారింశోఽధ్యాయః ॥47॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ప్రాసాదకీర్తనం (అంతఃపుర లక్షణాలు) అనే పేరుగల నలభైఏడవ అధ్యాయం సమాప్తం.



అష్టచత్వారింశోఽధ్యాయః – నలబైఎనిమిదవ అధ్యాయం

ప్రతిష్ఠా ప్రకరణమ్ – ప్రతిష్ఠాప్రకరణం

సూత ఉవాచ – సూతుడు పలికాడు.

ప్రతిష్ఠాం సర్వదేవానాం సంక్షేపేణ వదామ్యహమ్ ।
సుతిథ్యాదౌ సురమ్యాం చ ప్రతిష్ఠాం కారయేత్ గురుః ॥1॥

నేను ఇపుడు దేవతా విగ్రహములను ప్రతిష్ఠించు విధానం క్లుప్తంగా తెలిపెదను. ప్రశస్తమైన తిథి, వార, నక్షత్రాలను చూసి గురువు ప్రతిష్ఠ చేయాలి.

ఋత్విగ్భిః సహ చాచార్యం వరయేన్మధ్యదేశగమ్ ।
స్వశాఖోక్తవిధానేన అథ వా ప్రణవేన తు ॥2॥

పఞ్చభిర్బహుభిర్వాథ కుర్యాత్ పాద్యార్ఘ్యమేవ చ ।
ముద్రికాభిస్తథా వస్త్రైర్గన్ధమాల్యానులేపనైః ॥
మన్త్రన్యాసం గురుః కృత్వా తతః కర్మ సమారభేత్ ॥3॥

అయిదుగురు కాని అంతకంటే ఎక్కువగాని ఋత్విక్కులు (యాగసంబంధమైన పురోహితులు), మధ్య ప్రాంతాల నుండి ఎన్నుకొనబడిన ఒక ప్రధానపురోహితుడు తన వేదశాఖయందు నిష్ణాతుడై వుండాలి – లేదా కేవలం ‘ఓంకార’ పఠనం చేయగలవాడై వుండాలి. వారిని అర్ఘ్యం, పాద్యం, ముద్రలు, దుస్తులు, సుగంధ ద్రవ్యములు, పుష్పములు, చందనపు ముద్దతో ఆహ్వానించాలి. మన్త్రన్యాసం తరువాత గురువు హోమం ప్రారంభించాలి.

ప్రాసాదస్యాగ్రతః కుర్యాన్మణ్డపం దశహస్తకమ్ ।
కుర్యాద్ ద్వాదశహస్తం వా స్తమ్భైః షోడశభిర్యుతమ్ ॥
ధ్వజాష్టకైశ్చతుర్హస్తాం మధ్యే వేదించ కారయేత్ ॥4॥

దేవాలయం ఎదురుగా పది మూరల చతురస్రముతో ఒక మండపమును తయారుచేయాలి. కొంతమంది పన్నెండుమూరల చతురస్ర మండపమును నిర్మిస్తారు. దీనికి పదహారు స్తంభములుండాలి. మధ్య భాగమున నాలుగుమూరల చతురస్రంగా దైవపీఠం ఉండాలి. ఎనిమిది జండాలను స్తంభములకు బిగించాలి.

నదీసఙ్గమతీరోత్థాం వాలుకాం తత్ర దాపయేత్ ।
చతురస్రం కార్ముకాభం వర్తులం కమలాకృతి ॥5॥

రెండు నదుల సంగమం (కలిసినచోట) నుండి తీసికొని వచ్చిన ఇసుకను దేవతాపీఠంపై చల్లాలి. వేరువేరు ఆకారములలో హోమగుండములను చతురస్రమునను, ధనుస్సు ఆకారంలోను, గుండ్రంగాను లేక పద్మం ఆకారంలోను నిర్మించాలి.

పూర్వాదితః సమారభ్య కర్తవ్యం కుణ్డపఞ్చకమ్ ।
అథవా చతురస్రాణి సర్వాణ్యేతాని కారయేత్ ॥6॥

తూర్పునుండి ప్రారంభించి అయిదు కుండములు విధిగా నిర్మించాలి. లేదా అన్నీ చతురస్రాకారంలోకూడా ఉండవచ్చును.

శాంతికర్మవిధానేన సర్వకామార్థసిద్ధయే ।
శిరః స్థానే తు దేవస్య ఆచార్యః హోమమాచరేత్ ॥
ఐశాన్యాం కేచిదిచ్ఛన్తి ఉపలిప్యావనిం శుభామ్ ॥7॥

ప్రాథమిక శాంతిహోమం (ప్రారంభించిన పని ప్రశాంతంగా పూర్తి చేయుటకు) అన్ని కోరికలు నెరవేరుటకు పురోహితుడు హోమమును ప్రారంభించాలి. (అగ్నియందు నేతిని ఆహుతి చేయాలి) దీనిని దేవతావిగ్రహం యొక్క తల ప్రాంతమున చేయాలి. కొంతమంది దీనిని ఈశాన్యమూలయందు చేస్తారు. ఆ నేలను పవిత్రమైన ప్రాంతంలో ఆవుపేడతో అలుకుతారు.

ద్వారాణి చైవ చత్వారి కృత్వా వై తోరణాన్తికే ।
న్యగ్రోధోదుమ్బరాశ్వత్థ బైల్వపాలాశఖాదిరాః ॥8॥

నాలుగు ప్రధాన ద్వారములను నిర్మించాలి. జువ్వి, మేడి, రావి, బిల్వ, మోదుగ, (ఖాదిరి) చంద్ర మొదలగు వాటిని వేరువేరు ద్వారముల వద్ద పాతాలి.

తోరణాః పఞ్చహస్తాశ్చ వస్త్రపుష్పాద్యలంకృతాః ।
నిఖనేద్ధస్తమేకైకం చత్వారశ్చతురో దిశః ॥9॥

తోరణములు అయిదు మూరల ఎత్తులో వుండి రకరకముల పూలతోను, వస్త్రములతోను అలంకరించాలి. నాలుగు వైపుల నాలుగు గోతులు ఒక్కొక్కటి ఒక మూర లోతుగా వుండేటట్లు త్రవ్వాలి.

పూర్వద్వారే మృగేన్ద్రంతు హయరాజంతు దక్షిణే ।
పశ్చిమే గోపతిర్నామ సురశార్దూలముత్తరే ॥10॥

తూర్పు గుమ్మం వద్ద సింహపుబొమ్మను ఉంచాలి. ఉచ్ఛైశ్రవపు బొమ్మను దక్షిణ ద్వారమున, పశ్చిమద్వారమున ఎద్దుబొమ్మను, ఉత్తరమున దేవశార్దూలమును (పులిని) వుంచాలి.

అగ్నిమీళేతిహి మన్త్రేణ ప్రథమం పూర్వతో న్యసేత్ ।
ఈషేత్వేతి హి మన్త్రేణ దక్షిణస్యాం ద్వితీయకమ్ ॥11॥

మొదటిదానిని తూర్పున 'అగ్నిమీళే' అను వేదమంత్రంతో ప్రతిష్ఠించాలి. దక్షిణమున రెండవదానిని 'ఇషేత్వా' అను వేదమంత్రముతో స్థాపించాలి.

అగ్న ఆయాహి మన్త్రేణ పశ్చిమస్యాం తృతీయకమ్ ।
శన్నో దేవీతి మన్త్రేణ ఉత్తరస్యాం చతుర్థకమ్ ॥12॥

మూడవదానిని పశ్చిమద్వారమందు 'అగ్న ఆయాహి' అను మంత్రంతో నెలకొల్పాలి. నాల్గవదానిని ఉత్తరద్వారమున 'శన్నోదేవీ' అను మంత్రంతో నెలకొల్పాలి.

పూర్వే అమ్బుదవత్ కార్యా ఆగ్నేయ్యాం ధూమరూపిణీ ।
యామ్యాం వై కృష్ణరూపా తు నైఋత్యాం శ్యామలా (ధూసరా) భవేత్ ॥13॥

తూర్పుద్వారమున కట్టిన జెండా మేఘం రంగులో వుండాలి. ఆగ్నేయద్వారం వద్ద కట్టిన జెండా పొగ రంగులో వుండాలి. దక్షిణద్వారమున వున్న జెండా నల్లనిరంగులో వుండాలి. నైఋతిద్వారమున కట్టిన జెండా బూడిద రంగులో వుండాలి.

వారుణ్యాం పాణ్డురా జ్ఞేయా వాయవ్యాం పీతవర్ణికా ।
ఉత్తరే రక్తవర్ణా తు శుక్లేశీ చ పతాకికా ॥
బహురూపా తథా మధ్యే ఇంద్రవిద్యేతి పూర్వికా ॥14॥

వారుణి యందు (పశ్చిమంలో) తెల్లటి రంగు జెండాను కట్టాలి. వాయవ్యమున పసుపుపచ్చని జెండా పాతాలి. ఉత్తరద్వారమున ఎర్రని జెండాను ఎగురవేయాలి. ఈశాన్యద్వారమున తెల్లని జెండా ఎగురవేయాలి. మధ్యలో వేరువేరు రంగులతో కూడిన జెండాలను ఎగురవేయాలి. తూర్పున వుంచిన జెండాను ఇంద్రవిద్య అంటారు.

అగ్నిం సంసుప్తిమన్త్రేణ యమో నాగేతి దక్షిణే ।
పూజ్యా రక్షోహనోవేతి పశ్చిమే ఉత్తరేఽపి చ ॥15॥

ఆగ్నేయమున పాతిన జెండాను 'సంసుప్తి' మన్త్రంతో పూజించాలి. దక్షిణమున పాతిన జెండాను 'యమో నాగ' మంత్రముతో పూజించాలి. పశ్చిమమున, ఉత్తరమున పాతిన జెండాలను 'రక్షోహన' అను మంత్రంతో పూజించాలి.

వాత ఇత్యభిషిచ్యాథ ఆప్యాయస్వేతి చోత్తరే ।
తమీశానమతశ్చైవ విష్ణోర్నుకేతి మధ్యమే ॥16॥

ఉత్తరమున 'వాత' అను మన్త్రంతో అభిషేకించి 'ఆప్యాయస్వ' అను మన్త్రంతో పూజించాలి. ఈశాన్యమున కూడా ఈ విధంగానే పూజించాలి. మధ్యభాగమున 'విష్ణోర్నుక' అను మంత్రంతో పూజించాలి.

కలశౌ తు తతో ద్వౌ ద్వౌ నివేశ్యౌ తోరణాన్తికే ।
వస్త్రయుగ్మ సమాయుక్తాశ్చన్దనాద్యైః స్వలంకృతాః ॥17॥

ప్రతిద్వారం దగ్గర రెండు కుండలు (కలశములు) వుంచాలి. వాటిని రెండు గుడ్డలతో కప్పాలి (బట్టలు) గంధపుముద్దతో అలంకరించాలి. గంధం పూయాలి.

పుష్పైర్వితానైర్బహులై రాదివర్ణాభిమన్త్రితాః ।
దిక్పాలాశ్చ తతః పూజ్యాః శాస్త్రదృష్టేన కర్మణా॥18॥

పలురకములయిన పువ్వులతో అలంకరించాలి. వాటిని అభిమంత్రించాలి. అధిష్ఠాన దిక్పాల దేవతలను శాస్త్రంలో తెలిపిన విధానమున పూజించాలి.

త్రాతారమిన్ద్ర మన్త్రేణ అగ్నిర్మూర్ధ్నేతి చాపరే ।
అస్మిన్ వృక్ష ఇతశ్చైవ ప్రచారీతి పరా స్మృతా ॥19॥

కిఞ్చేదధాతు ఆచత్వాఽభిత్వా దేతి చ సప్తమీ ।
ఇమారుద్రేతి దిక్పాలాన్పూజయిత్వా విచక్షణః ॥
హోమద్రవ్యాణి వాయవ్యే కుర్యాత్సోపస్కరాణి చ ॥20॥

"ఓం. త్రాతారం" అను మంత్రంతో ఇంద్రుని, "ఓం అగ్నిర్మూర్ధా" అను మంత్రంతో అగ్నిని, "ఓం అస్మిన్వృక్షం" అను మంత్రంతో నైరృతిని, "ఓం కించేదధాతు" అను మంత్రంతో రుద్రుడు మొదలుగాగల దిక్పాలురను పూజించాలి. వాయవ్యదిశయందు హోమద్రవ్యములను ఇతర వస్తువులను ఉంచాలి.

శంఖాఞ్ఛాస్త్రోదితాంఛ్వేతాన్నేత్రాభ్యాం విన్యసేద్ గురుః ।
ఆలోకనేన ద్రవ్యాణి శుద్ధిం యాన్తి న సంశయః ॥21॥

గురువు శాస్త్ర గ్రంథములలో తెలిపిన విధంగా నేత్రములవద్ద శంఖాన్ని చూపించాలి. దాని వలన ద్రవ్యాలన్నీ సందేహం లేకుండా శుద్ధి అవుతాయి.

హృదయాదీని చాఙ్గాని వ్యాహృతిప్రణవేన చ ।
అస్త్రఞ్చైవ సమస్తానాం న్యాసోఽయం సర్వకామికః ॥22॥

హృదయం మొదలగు అవయవములందు షడంగాలలో ఓంకారముతో అంగన్యాసం చేయాలి. అన్ని కోరికలు కలవాడు అన్ని అవయవములందు ఇలా న్యాసం చేయాలి.

అక్షతాన్విష్టరంచైవ అస్త్రేణైవాభిమన్త్రితాన్ ।
విష్టరేణ స్పృశేద్ ద్రవ్యాన్యాగమణ్డపసంభృతాన్ ॥
అక్షతాన్వికిరేత్పశ్చాదస్త్రపూతాన్సమన్తతః ॥23॥

అస్త్రమంత్రంతో అక్షింతలను అభిమన్త్రించాలి. అస్త్రమంత్రంలో ప్రోక్షించబడిన హోమమండపమును దర్భాసనమును గురువు స్పృశించాలి (తాకాలి). పవిత్ర మంత్రంను అభిమంత్రించిన అక్షతలను చుట్టు విసరాలి. వెదజల్లాలి.

శాక్రీం దిశమథారభ్య యావదీశానగోచరమ్ ।
అవకీర్యాక్షతాన్సర్వాన లేపయేన్మణ్డపం తతః ॥24॥

తూర్పున మొదలుకొని ఈశాన్యం వరకు అక్షతలను చల్లాలి. తదుపరి మండపమును అక్షతాదులతో (పసుపు, కుంకుమ) మొదలగు వానితో పూతగా పూసి అలంకరించాలి.

గంధాద్యైరర్ఘ్యపాత్రే చ మన్త్రగ్రామం న్యసేద్ గురుః ।
తేనార్ఘ్యపాత్రతో యేన ప్రోక్షయేద్ యాగమణ్డపమ్ ॥25॥

గురువు అర్ఘ్యపాత్రను కూడా మన్త్రములతో ప్రోక్షించాలి. అర్ఘ్యపాత్రలోని తీర్థంతో హోమమండపమును ప్రోక్షించాలి.(చల్లాలి)

ప్రతిష్ఠా యస్య దేవస్య తదాఖ్యం కలశం న్యసేత్ ।
ఐశాన్యాం పూజయేద్ యామ్యే అస్త్రేణైవ చ వర్ధనీమ్ ॥
కలశం వర్ధనీం చైవ గ్రహాన్వాస్తోష్పతిం తథా ॥26॥

ప్రతిష్ఠిత దేవత పేరుతో కలశమును ప్రతిష్ఠించాలి. దేవతా ప్రతిమను నెలకొల్పాలి. ఈశాన్యమూల కలశమును అలంకరించి, అస్త్రమంత్రంతో ఉత్తరభాగమున ఆయుధమును పూజించాలి. కలశమును, ఆయుధమును, ఆయా గ్రహములను, వాస్తుదేవతను వారి వారి స్థలములలో ఓంకారమును జపిస్తూ స్థాపించాలి.

ఆసనే తాని సర్వాణి ప్రణవాఖ్యం జపేద్గురుః ।
సూత్రగ్రీవం రత్నగర్భం వస్త్రయుగ్మేన వేష్టితమ్ ॥
సర్వౌషధీగన్ధలిప్తం పూజయేత్ కలశం గురుః ॥27॥

గురువు వాటి అన్నింటికి ఉచితాసనములను సమర్పించి, ఓంకారమును జపించాలి. గురువు కలశంపై భాగమున దారం చుట్టాలి. కలశంతో మణులను ఉంచాలి. కలశంపై అందమైన బట్టను కప్పాలి. సుగంధ ద్రవ్యములతో ఓషధులతో నింపి కలశాన్ని పూజించాలి.

దేవస్తు కలశే పూజ్యో వర్ధన్యా వస్త్రముత్తమమ్ ।
వర్ధన్యా తు సమాయుక్తం కలశం భ్రామయేదను ॥28॥

పీఠముతో పాటు దేవతను, కలశమును అలంకరించాలి. దీనిపై మంచి వస్త్రమును ఉంచాలి. తరువాత కలశమును, పీఠమును కదపాలి.

వర్ధనీధారయా సిఞ్చన్నగ్రతో ధారయేత్తతః ।
అభ్యర్చ్య వర్ధనీ కుంభం స్థణ్డిలే దేవమర్చయేత్ ॥29॥

కమండలంలోని నీటితో అచటి నేలను తడుపాలి. తరువాత కలశమును అచటనే వుంచాలి. కలశమును, పీఠమును పూజించి, తదుపరి విగ్రహమును పూజించాలి అలంకరించాలి.

ఘటఞ్చావాహ్య వాయవ్యాం గణానాం త్వేతి సద్గణమ్ ।
దేవమీశానకోణే తు జపేద్వాస్తోష్పతిం బుధః ॥
వాస్తోష్పతీతి మన్త్రేణ వాస్తుదోషోపశాంతయే ॥30॥

కలశమును వాయవ్యదిశలో ఆవాహనచేసి ఈశాన్య దిశయందు గణేశుని 'గణానాం త్వా' అని పూజించాలి. తదుపరి వనస్పతిని 'వాస్తోష్పతి' అను మంత్రంతో స్థలమునందలి దోషములను నివారించుటకు పూజించాలి.

కుంభస్య పూర్వతో భూతం గణదేవం బలిం హరేత్ ।
పఠేదితి విద్యాశ్చ కుర్యాదాలమ్భనం బుధః ॥31॥

కలశమునకు తూర్పున జీవకోటికి బలి ఇవ్వాలి. గణదేవతలకు కూడా తర్పణం గావించాలి. విద్యలను చదివి దర్భలను త్రుంచివేయాలి.

యోగే యోగేతి మన్త్రేణ స్తరణం శాద్వలైః కుశైః ।
ఋత్విగ్భిః మాచార్యం సార్ధ స్నానపీఠే గురుస్తథా ॥32॥

'యోగే యోగ' అను మంత్రమును ఉచ్చరిస్తూ దర్భలను అన్ని వైపుల వుంచాలి. ప్రధాన ఋత్విక్కులు ఆ దేవతను పీఠం మీద స్నానం చేయించుటకు తీసికొనిరావాలి.

వివిధైః బ్రహ్మఘోషైశ్చ పుణ్యాహజయమఙ్గలైః ।
కృత్వా బ్రహ్మరథే దేవం ప్రతిష్ఠంతి తతో ద్విజాః ॥33॥

ఏక కంఠంతో వేదమంత్రములను పఠించిన తరువాత విగ్రహమును రథమునందుంచి పుణ్యాహ వాచకమును పఠించి, జయమంగళ మంత్రంను పఠించాలి. ఆ విధంగా బ్రాహ్మణులు విగ్రహమును ప్రతిష్ఠిస్తారు.

ఐశాన్యామానయేత్ పీఠ మణ్డపే విన్యసేద్గురుః ।
భద్రం కర్ణేత్యథ స్నాత్వా సూత్రవల్కలజేన తు ॥
సంస్నాప్య లక్షణో ద్వారం కుర్యాద్ దూరాభివాదనైః ॥34॥

పీఠమండపాన్ని ఈశాన్యమునకు తీసికొనివచ్చి, గురువు మండపమునందు ఉంచాలి. విగ్రహమునకు మంగళస్నానం "భద్రం కర్ణేభిః" అను మంత్రమును చదువుతూ చేయించాలి. అపుడు పవిత్రసూత్రమును (యజ్ఞోపవీతమును) విగ్రహమునకు వేయాలి. విగ్రహానికి స్వపనంచేసి దూరంనుండి నమస్కరించటానికి ద్వారం ఏర్పాటు చేయాలి.

మధుసర్పిః సమాయుక్తం కాంస్యే వా తామ్రభాజనే ।
అక్షిణీ చాఞ్జయేచ్చాస్య సువర్ణస్య శలాకయా ॥35॥

కంచుపాత్రయందు గాని, రాగి పాత్రయందుగాని, తేనె, ఆవు నెయ్యి నింపి బంగారు పుల్లతో కాటుక పెట్టాలి.

అగ్నిర్జ్యోతీతి మన్త్రేణ నేత్రోద్ఘాటంతు కారయేత్ ।
లక్షణే క్రియమాణే తు నామ్నైకం స్థాపకో వదేత్ ॥36॥

'అగ్నిర్జ్యోతి' అను మంత్రమును చదువుతూ కళ్ళకు బంగారు తొడుగులను మరియు కాటుకను వుంచాలి. విగ్రహమును ప్రతిష్ఠించిన గురువు ఈ సమయమునందు ఆ దేవత పేరును తెలియచేస్తాడు.

ఇమమ్మే గంగేమన్త్రేణ నేత్రయోః శీతలక్రియా ।
అగ్నిర్మూర్ధేతి మన్త్రేణ దద్యాద్వల్మీకమృత్తికామ్ ॥37॥

'ఇమం మే గంగే' అను మంత్రమును చదువుతూ కళ్ళను చల్లని నీటితో తడపాలి. పుట్టమట్టిని తీసికొని వచ్చి, 'అగ్నిర్మూర్ధా' అను మన్త్రమును చదువుతూ విగ్రహమునకు పులమాలి.

బిల్వోదుమ్బరమశ్వత్థం వటం పాలాశమేవ చ ।
యజ్ఞాయజ్ఞేతి మన్త్రేణ దద్యాజ్ఞేపఞ్చకషాయకమ్ ॥38॥

పఞ్చగవ్యైః స్నాపయేచ్చ సహదేవ్యాదిభిస్తతః ।
సహదేవీ బలా చైవ శతమూలీ శతావరీ ॥39॥

కుమారీ చ గుడూచీ చ సింహీ వ్యాఘ్రీ తథైవ చ ॥
యా ఓషధీతి మన్త్రేణ స్నానమోషధిమజ్జలైః ॥
యాః ఫలినీతి మన్త్రేణ ఫలస్నానం విధీయతే ॥40॥

'యజ్ఞా యజ్ఞ' అను మంత్రంతో మారేదు, మేడి, రావి, మర్రి, మోదుగ వీటి బెరడు తీసిన కషాయమును (పంచగవ్యమును) తగుపాళ్ళలో కలిపిన ఆవు పాలు, వెన్న, పెరుగు, పేడ, మూత్రం ఈ మిశ్రమమును విగ్రహంపై పోసి అభిషేకం చేయాలి. సహదేవీ, బలశతమాలీ(శతమూలా), శతావరీ, కుమారీ, గుడూచీ, సింహీ, వ్యాఘ్రీ అను వనమూలికలను నీటియందు నానబెట్టి, ఆ నీటితో విగ్రహమునకు 'యా ఓషధీ' అను మంత్రంతో అభిషేకం చేయాలి. తరువాత 'యాః ఫలినీ' అను మంత్రంతో ఫలస్నానం చేయించాలి.

ద్రుపదాదివేతి మన్త్రేణ కార్యముద్వర్తనం బుధైః ।
కలశేషు చ విన్యస్య ఉత్తరాదిష్వనుక్రమాత్ ॥
రత్నాని చైవ ధాన్యాని ఓషధిం శతపుష్పికామ్ ॥41॥

'ద్రుపదాదివ' అను మన్త్రమును చదువుతూ తుడుచుట అను కార్యక్రమమును చేయాలి. ఉత్తరదిక్కు నుండి ప్రారంభించి, కలశముల యందు రత్నములు, ధాన్యములు, శతపుష్పిక అను మూలికను వుంచాలి.

సముద్రాంశ్చైవ విన్యస్య చతురశ్చతురో దిశః ।
క్షీరం దధి క్షీరోదస్య ఘృతోదస్యేతి వా పునః ॥42॥

ఆప్యాయస్వ దధిక్రావ్ణో యా ఔషధీరితీతి చ ।
తేజోఽసీతి చ మంత్రైశ్చ కుమ్భం చైవాభిమంత్రయేత్ ।
సముద్రాఖ్యైశ్చతుర్భిశ్చ స్నాపయేత్ కలశైః పునః ॥43॥

నాలుగు సముద్రముల నుండి తీసికొని వచ్చిన నీటిని (పవిత్రజలమును), పెరుగు, పాలు మరియు నెయ్యి వీటిని నాలుగు దిక్కుల యందుంచి 'ఆప్యాయస్వ' దధిక్రావణ్య' అను మంత్రములతో కలశములను ప్రోక్షించాలి. 'యా ఓషధీం' మొదలగునవి మరియు 'తేజోఽసి' మొదలగు మంత్రములను ఉచ్చరించాలి.

స్నాతశ్చైవ సువేషశ్చ ధూపో దేయశ్చ గుగ్గులుః ।
అభిషేకాయ కుమ్భేషు తత్తత్తీర్థాని విన్యసేత్ ॥44॥

కలశములకు ఆయా సముద్రముల పేర్లను వుంచి విగ్రహమునకు స్నానం చేయించాలి. కుండలతో అభిషేకం చేసి (స్నానము) దుస్తులు ధరింపచేసి అలంకరణ అయిన తరువాత సాంబ్రాణితో పొగవేయాలి.

పృథివ్యాం యాని తీర్థాని సరితః సాగరాస్తథా ।
యా ఓషధీతి మన్త్రేణ కుమ్భశ్చైవాభిమన్త్రయేత్ ॥
తేన తోయేన యః స్నాయాత్ స ముచ్యేత్సర్వపాతకైః ॥45॥

ఈ నేలపై ఉన్నటువంటి అన్ని పవిత్రతీర్థములు, సరస్సులు, సముద్రముల నుండి తెచ్చిన నీటితో కుండలతో అభిషేకించాలి. కలశములను 'యా ఓషధీ', అను మంత్రంతో అభిమంత్రం చేసి ప్రోక్షించాలి. ఆ నీటితో స్నానం చేసిన వారి పాపములన్నీ నశిస్తాయి.

అభిషిచ్య సముద్రైశ్చ త్వర్ఘ్యం దద్యాత్తతః పునః ।
గంధద్వారేతి గంధఇ్చ న్యాసం వై వేదమన్త్రకైః ॥46॥

తరువాత పవిత్రమయిన కలశములను అభిషేకం చేసి, సముద్ర మంత్రమును ఉచ్చరించి అర్ఘ్యమును ఈయాలి. 'గంధద్వారాన్ దురాధర్షాన్' అను మంత్రం మాటి మాటికి చదువుతూ గంధమును పూయాలి. తరువాత న్యాసం చేయాలి. అనగా దేవుడు శరీరంతో ఏఏ ప్రాంతములలో అంతర్యామిగా వుండునో అంగన్యాస, కరన్యాసముల ద్వారా తెలుపుట. ఇది అంతయు వాటికి సంబంధించిన వేదమంత్రములతో చేయాలి.

స్వశాస్త్రవిహితైః ప్రాప్తై ర్యవం వస్త్రేతి వస్త్రకమ్ ।
కవిహావితి మన్త్రేణ ఆనయేన్మణ్డపం శుభమ్ ॥47॥

శాస్త్రవిహితమైన మంత్రములతో ఆమోదింపబడిన వస్త్రం (బట్ట) ను సమర్పించాలి. 'కవిహ' అను మంత్రంతో దేవుని శుభమైన యాగశాల వద్దకు తీసికొనివెళ్ళాలి.

శమ్భవాయేతి మన్త్రేణ శయ్యాయాం వినివేశయేత్ ।
విశ్వతశ్చక్షుర్మన్త్రేణ కుర్యాత్సకలనిష్కలమ్ ॥48॥

'శం భవాయ' అనుమంత్రంతో పక్కపై (శయ్య) పడుకొని పెట్టాలి. పూజాసామగ్రిని "విశ్వతశ్చక్షురుత" అను మంత్రంతో శుద్ధిచేయాలి.

స్థిత్వా చైవ పరే తత్త్వే మంత్రన్యాసన్తు కారయేత్ ।
స్వశాస్త్రవిహితో మన్త్రో న్యాసస్తస్మింస్తథోదితః ॥49॥

పరమాత్మయందు మనసు నిలిపి గురువు (బ్రహ్మ) మంత్రన్యాసం చేయాలి. వారి వారి సంప్రదాయ శాస్త్రప్రకారము ఆయా స్థానములను స్పృశిస్తూ మంత్ర ఉచ్చారణ చేయాలి.

వస్త్రేణాచ్ఛాదయిత్వా తు పూజనీయః స్వభావతః ।
యథాశాస్త్రం నివేద్యాని పాదమూలే తు దాపయేత్ ॥50॥

బట్టతో కప్పి అపుడు మంత్రమును తెలుపుతూ పూజ చేయాలి. అపుడే దేవుని పాదములవద్ద నివేదించవలసిన (ఆరగింపునకు కావలసిన) శాస్త్రంలో చెప్పిన పదార్థములను వుంచాలి.

అథ ప్రణవసంయుక్తం వస్త్రయుగ్మేన వేష్టితమ్ ।
కలశం సహిరణ్యం చ శిరస్థానే నివేదయేత్ ॥51॥

విగ్రహం యొక్క శిరోభాగమున ఓంకార మంత్రంతో బంగారం, వస్త్రం వుంచాలి.

స్థిత్వా కుండల సమీపేఽథ అగ్నేః స్థాపనమాచరేత్ ।
స్వశాస్త్రవిహితైర్మంత్రైర్వేదోక్తైర్వాథవా గురుః ॥52॥

అగ్నిగుండం సమీపము నుండి బ్రహ్మ (గురువు) అగ్ని స్థాపనం (ఉంచుట) చేయాలి. దీనిని వారి వారి ఆచారం, మతానుసారంగాని, వేదమంత్రములతో తెలిపిన విధమునగాని, తన వేదశాఖను అనుసరించిగాని గురువు చేయాలి.

శ్రీసూక్తం పావమానఞ్చ వాసం దాసం సహాజినమ్ ।
వృషాకపిఞ్చ మిత్రఞ్చ బహ్వృచః పూర్వతో జపేత్ ॥53॥

అగ్నిహోత్రుని ఆరాధిస్తూ మండుచున్న ప్రదేశమున పూజచేయాలి. సేవకులు, జింకచర్మం, వృషాకపిని, మిత్రుని, బహుని వీరు తూర్పున వుంచి జపించాలి.

రుద్రం పురుషసూక్తఞ్చ శ్లోకాధ్యాయం చ సుక్రియః ।
బ్రహ్మాణం పితృమైత్రఞ్చ అధ్వర్యుర్దక్షిణే జపేత్ ॥54॥

అథర్వవేదమునందు దిట్ట అయిన పండితుడు దక్షిన దిక్కున రుద్రం, పురుషసూక్తం, స్తోత్రములతో కూడిన అధ్యాయములను బ్రహ్మ, పితృ, మైత్ర సంబంధమైనవి పఠించాలి.

వేదవ్రతం వామదేవ్యం జ్యేష్ఠసామరథన్తరమ్ ।
భేరుండాని చ సామాని ఛందోగః పశ్చిమే జపేత్ ॥55॥

వామదేవుని సంబంధించినవి వేదసూక్తులను, సామవేదములో కొంతభాగం, యజ్ఞయాగాదులకు సంబంధినంతవరకు, దుర్గాదేవికి సంబంధించిన స్త్రీ సేవకులను, (భేరుండ) సామవేద సూక్తులను ఛందస్సులో దిట్ట అయిన వారు పైవాటిని చదవాలి. ఇదియు పడమర దిక్కున పఠించాలి.

అథర్వశిరసశ్చైవ కుమ్భసూక్తమథర్వణః ।
నీలరుద్రాంశ్చ మైత్రం చ అథర్వశ్చోత్తరే జపేత్ ॥56॥

అథర్వవేదంలో దిట్ట అయిన బ్రాహ్మణుడు ఉత్తరదిక్కునందు కూర్చుని అథర్వవేదమునందు ప్రధానభాగమును కుంభసూక్తము, నందలి అధర్వవేదమంత్రములను నీలరుద్రములనే అథర్వవేద మంత్రములను మరియు మైత్రీ మంత్రములను పఠించాలి.

కుండం చాస్త్రేణ సంప్రోక్ష్య ఆచార్యస్య విశేషతః ।
తామ్రపాత్రే శరావే వా యథా విభవతోఽపి వా॥
జాతవేదం సమానీయాగ్రతస్తస్మిన్నివేశయేత్ ॥57॥

అస్త్రమంత్రముతో మొదటి యజ్ఞం చేసే బ్రాహ్మణుడు ప్రోక్షించి రాగిపాత్రలో గాని, మట్టి పిడతలో గాని తన శక్తికి తగినట్లు, నిప్పును (అగ్నిని) తీసికొని వచ్చి, ముందు భాగమున వుంచాలి.

అస్త్రేణ జ్వాలయేద్వహ్నిం కవచేన తు వేష్టయేత్ ।
అమృతీకృత్య తం పశ్చాన్మంత్రైః సర్వైశ్చ దేశికః ॥58॥

అగ్నిని మంత్రంతో బాగుగా మండునట్లు చేయాలి. మరల కవచమంత్రంతో కప్పాలి. తరువాత గురువు అమృతీకరణహోమం చేయాలి. వీటినన్నింటిని అన్ని మంత్రములతో చేయాలి.

పాత్రం గృహ్య కరాభ్యాఞ్చ కుండం భ్రామ్య తతః పునః ।
వైష్ణవేన తు యోగేన పరం తేజస్తు నిక్షిపేత్ ॥59॥

పాత్రను రెండు చేతులతో పట్టుకొని హోమగుండం చుట్టూ త్రిప్పాలి. వైష్ణవమంత్రములతో కాంతిని (తేజస్సు) ఈ పాత్రయందు నింపాలి.

దక్షిణే స్థాపయేత్ బ్రహ్మ ప్రణీతాం చోత్తరేణ తు ।
సాధారణేన మంత్రేణ స్వశాస్త్రవిహితేన వా ॥
దిక్షు దిక్షు తతో దద్యాత్పరిధిం విష్టరైః సహ ॥60॥

సాధారణ మంత్రంతో లేక తనకు తెలిసిన శాస్త్రమునందు తెలిపిన విధంగా దక్షిణదిక్కున బ్రహ్మను ఉంచాలి. హోమమునకు సంబంధించిన పాత్రలను ఉత్తరదిక్కున వుంచాలి. మోదుగ మొగ్గలను దర్భలతో అన్ని దిక్కులకు వెదజల్లాలి.

బ్రహ్మవిష్ణుహరేశానాః పూజ్యాః సాధారణేన తు ।
దర్భేషు స్థాపయేద్వహ్నిం దర్భైశ్చ పరివేష్టితమ్ ॥
దర్భతోయేన సంస్పృష్టో మన్త్రహీనోఽపి శుధ్యతి ॥61॥

సాధారణమంత్రములతో బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులను ఈశానుని పూజించాలి. దర్భగడ్డియందు నిప్పును వుంచాలి. దర్భగడ్డితో కప్పాలి. దర్భగడ్డిని తడిపి ఆ నీటిని చల్లితే, మంత్రములను పఠించక పోయినను పవిత్రమవుతాయి.

ప్రాగగ్రైరుదగగ్రైశ్చ ప్రత్యగగ్రైరఖణ్డితైః ।
వితతైర్వేష్టితో వహ్నిః స్వయం సాన్నిధ్యతాం వ్రజేత్ ॥62॥

నిప్పుపై కప్పిన కొసలు తూర్పు, పడమర, ఉత్తర దిక్కులకు వున్న త్రుంచనటువంటి దర్భలు, వాటికి అవియే దగ్గరకు వస్తాయి.

అగ్నేస్తు రక్షణార్థాయ యదుక్తం కర్మమన్త్రవిత్ ।
ఆచార్యాః కేచిదిచ్ఛన్తి జాతకర్మాదనన్తరమ్ ॥63॥

మంత్రంలో దిట్ట అయినవారు అగ్నిని పరిరక్షించుటకు యథావిధిగా అన్నీ చేస్తారు. కొంతమంది గురువులు అగ్నికార్యమును జాతకర్మ అనంతరం (బిడ్డ పుట్టిన తరువాత) చేయుటకు యిష్టపడతారు.

పవిత్రన్తు తతః ధాత్వా కుర్యాదాజ్యస్య సంస్కృతిమ్ ।
ఆచార్యో ఽ థ నిరీక్ష్యాపి నీరాజమభిమన్త్రితమ్ ॥64॥

పవిత్రమును (దర్భ) ధరించి నేయిని పోయాలి. గురువు (హోమము చేయువాడు) విగ్రహం ఎదుట అగ్నిజ్వాలలు మండునట్లు చూడాలి.

ఆజ్యభాగాభిధారాన్తమవేక్షేతాజ్యసిద్ధయే ।
పఞ్చ పంచాహుతీః హుత్వా ఆజ్యేన తదనన్తరమ్ ॥65॥

చివరి ఆహుతి ముగియువరకు ఆజ్యము (నెయ్యిని) వుంచాలి. ప్రతి ఆహుతికి ఆకు (మామిడి) లోనికి అయిదు అయిదు చుక్కలు నెయ్యివుంచి అగ్నికి ఆహుతి చేయాలి.

గర్భాధానాదితస్తావద్యావద్ గోదానికం భవేత్ ।
స్వశాస్త్రవిహితైర్మన్త్రైః ప్రణవేనాథ హోమయేత్ ॥66॥

ప్రతి ఒక్కరు గర్భాధానం మొదలు పుట్టువెంట్రుకల తీయించుట వరకు (మొదటిసారి జుట్టుకత్తిరించు కర్మను) శాస్త్రోక్తరీత్యా తనకు సంబంధించిన ఆచారమును అనుసరించి మంత్రములతో గాని, ఓంకారంతో గాని నెరవేర్చాలి.

తతః పూర్ణాహుతిం దత్వా పూర్ణాత్ పూర్ణమనోరథః ।
ఏవముత్పాదితో వహ్నిః సర్వకర్మసు సిద్ధిదః ॥67॥

తరువాత పూర్ణాహుతిని – మొత్తం హవిస్సును (నెయ్యిని) అగ్నిలో పోసి – పూర్ణమనోరథంతో చేయాలి. అట్లు ప్రజ్వలింపబడిన అగ్ని అన్ని కోర్కెలను నెరవేర్చుతుంది.

పూరయిత్వా తతో వహ్నిం కుణ్డేషు విహరేత్తథా ।
ఇన్ద్రాదీనాం సమంత్రైశ్చ తథాహుతిశతం శతమ్ ॥68॥

పూజ ముగిసిన తరువాత అగ్నిని గుండములలోనికి మార్చాలి. ఇంద్రునికి ఇతర దేవతలకు ఒక్కొక్కరికి వందచొప్పున ఆహుతులు (నేతితో) ఇవ్వాలి.

పూర్ణాహుతిం శతస్యాన్తే సర్వేషాఞ్చైవ హోమయేత్ ।
స్వామాహుతిమథాజ్యేషు హుత్వా తత్కలశే న్యసేత్ ॥69॥

వంద ఆహుతులు అయిన పిమ్మట దేవతలందరికి పూర్ణాహుతి చేయాలి. గురువు (కర్త) కలశమునకు తన యొక్క సొంత ఆహుతిని, దేవతలను, మంత్రములను, పవిత్రాగ్నిని తను ఒకవైపునకు వుండి పూర్ణాహుతిని చేయాలి.

దేవతాశ్చైవ మన్త్రాంశ్చ తథైవ జాతవేదసమ్ ।
ఆత్మానమేకతః కృత్వా తతః పూర్ణాం ప్రదాపయేత్ ॥70॥

దేవతలు, మంత్రాలు, అగ్ని, తాను ఒకవైపుగా నిలిచి పూర్ణాహుతి చేయాలి.

నిష్కృష్య బహిరాచార్యో దిక్పాలానాం బలిం హరేత్ ।
భూతానాం చైవ దేవానాం నాగానాఞ్చ ప్రయోగతః ॥71॥

ఆచార్యుడు బయటకు వచ్చి దిక్పాలకులకు బలిని యివ్వాలి. ఇంకను భూతములకు, దేవతలకు, పాములకు ఆయా మంత్రములతో బలి యియ్యాలి.

తిలాశ్చ సమిధశ్చైవ హోమద్రవ్యం ద్వయం స్మృతమ్ ।
ఆజ్యం తయోః సహకారి తత్ప్రధానం యదంకయోః ॥72॥

నువ్వులు, దర్భగడ్డి ముక్కలు ఈ రెండును హోమమునకు ఉపకరించు ప్రధానద్రవ్యములు. వాటిని నేతితో తడిపి మిగతా ద్రవ్యములను ఉపయోగించాలి. నెయ్యి ప్రధానం.

పురుషసూక్తం పూర్వేణైవ రుద్రం చైవ తు దక్షిణే ।
జ్యేష్ఠసామ చ భీరుణ్డం తన్నయామీతి పశ్చిమే ॥73॥

పురుషసూక్తమును తూర్పున, దక్షిణదిక్కునందు రుద్రము పఠించాలి. జ్యేష్ఠసామ, భీరుండ, తన్నయామి అను వాటిని పశ్చిమదిక్కునందు పఠించాలి.

నీలరుద్రో మహామన్త్రః కుమ్భసూక్తమథర్వణః
హుత్వా సహస్రమేకైకం దేవం శిరసి కల్పయేత్ ॥74॥

నీలరుద్రం అనునది గొప్పమంత్రం. కుమ్భసూక్తమనునది అథర్వవేదమునందు ప్రధానభాగం. ప్రతి దేవతను వెయ్యి పర్యాయములు (ఒక్కక్కొరిని) హవిస్సుతో పూజించాలి. అందరిని శిరస్సునందు పూజించాలి.

ఏవం మధ్యే తథా పాదే పూర్ణాహుత్యా తథా పునః ।
శిరఃస్థానేషు జుహుయాదావిశేచ్చ అనుక్రమాత్ ॥75॥

ఈ విధముగా మధ్య భాగమునందు, పాదముల వద్ద పూజించాలి. తరువాత పూర్ణాహుతితో విగ్రహం యొక్క తలపై అన్ని ప్రాంతములందు ఆహుతులు చేయాలి. ఇవి యన్నీ క్రమపద్ధతిలో చేయాలి.

వేదానామాది మన్త్రైర్వా మన్త్రైర్వా దేవనామభిః ।
స్వశాస్త్రవిహితైర్వా పి గాయత్ర్యా వా థ తే ద్విజాః ॥
గాయత్ర్యా వాథవాఽ ఽ చార్యో వ్యాహృతిప్రణవేన తు ॥76॥

బ్రాహ్మణుడు దేవతలకు వేదంలో తెలుపబడిన మంత్రములతో గాని, లేదా తన ఆచారం ప్రకారం గాని, లేక గాయత్రీమంత్రంతో కలిపిగాని, వట్టి గాయత్రీమంత్రంతో గాని, వ్యాహృతిప్రణవం (ఓంకారంలో)తోగాని పూజించాలి.

ఏవం హోమవిధిం కృత్వా న్యసేన్మన్త్రాంస్తు దేశికః ।
చరణావగ్నిమీలే తు ఇషేత్వా గుల్ఫయోః స్థితాః ॥77॥

ఈ విధంగ యథాప్రకారం శాస్త్రరీత్యా హోమమును పూర్తిజేసి, ఆయా మంత్రములతో ఆయా అవయవములను తాకాలి. 'అగ్ని మీలే' అను మంత్రంతో పాదమును, 'ఇషేత్వా' అను మంత్రముతో మోకాళ్ళను స్పృశించాలి.

ఆగ్న ఆయాహి జఙ్ఘే ద్వే శన్నో దేవీతి జానునీ ।
బృహద్రథన్తరే ఊరూ ఉదరేధ్వాతిలో న్యసేత్ ॥78॥

'అగ్న ఆయాహి' అను మంత్రంతో రెండు పిక్కలను, 'శన్నోదేవి' అను మంత్రంతో మోకాళ్ళను, మూపురమును 'బృహద్రథన్తరే' అను మంత్రంతో. తొడలు 'ధ్వాతీరత ' అను మంత్రంతో పొట్టను స్పృశించాలి.

దీర్ఘాయుష్ట్వాయ హృదయే శ్రీశ్చ తే గలకే న్యసేత్ ।
త్రాతారమింద్రామురసి నేత్రాభ్యాం తు త్రియమ్బకమ్ ॥
మూర్ధా భవ తథా మూర్ధ్ని హ్యేలగ్నాద్ధోమమాచరేత్ ॥79॥

ఎక్కువకాలము జీవించుటకు హృదయమును స్పృశించాలి. 'శ్రీశ్చ తే' అను మంత్రమును కంఠమున వుపయోగించాలి. 'త్రాతారమిన్ద్రం' అను మంత్రముతో వక్షఃస్థలమును స్పృశించాలి. 'త్ర్యమ్బకమ్' అను మంత్రంతో కనులను తాకాలి. ఋగ్వేదమునందలి 'మూర్ధ్నా భవ' అను మంత్రముతో తలముందు భాగమును తాకాలి. ఈ విధముగా ఆయా మంత్రములతో ఆయా ప్రాంతాలను తాకాలి.

ఉత్థాపయేత్తతో దేవముత్తిష్ఠ బ్రహ్మణః పతే ।
వేదపుణ్యాహ శబ్దేన ప్రాసాదానాం ప్రదక్షిణమ్ ॥80॥

తరువాత 'ఓ స్వామీ! లెమ్ము' అని విగ్రహమును ఎత్తి వుంచాలి. అనగా కదపాలి. తరువాత వేదవిహితమైన పుణ్యాహవాచకములతో దేవాలయము యొక్క ప్రాసాదం చుట్టూ తిరిగి ప్రదక్షిణం చేయాలి.

పిణ్డికాలభనం కృత్వా దేవస్యత్వేతి మన్త్రవిత్ ।
దిక్పాలానథ రత్నైశ్చ ధాతూనౌషధయస్తథా ॥
లౌహబీజాని సిద్ధాని పశ్చాద్దేవన్తు విన్యసేత్ ॥81॥

పిండికను విడగొట్టి దేవతాప్రతిమలను, మణులను, ఖనిజాలను, ఔషధమూలికలను, లోహబీజములను దేవత సమీపమున వుంచాలి.

న గర్భే స్థాపయేద్దేవం న గర్భన్తు పరిత్యజేత్ ।
ఈషన్మధ్యం పరిత్యజ్య తతో దోషాపనం తు తత్ ॥82॥

దేవతాప్రతిమను గర్భగుడి మధ్యలో వుంచరాదు. అట్లే మరీ దూరమున వుంచరాదు. మధ్యభాగమునకు కొంత దూరంలో వుంచిన సమస్త దోషములు తొలిగిపోతాయి.

తిలస్య తు సమాత్రన్తు ఉత్తరం కించిదానయేత్ ।
ఓం స్థిరో భవ శివో భవ ప్రజాభ్యశ్చ నమో నమః ॥83॥

నువ్వుల గింజలను ఉత్తర దిక్కునందుంచాలి. తరువాత 'ఓం ఇచ్చట స్థిరముగా వుండుము. సమస్త జీవులకు మంగళం కలుగజేయుము. ప్రజలందరకు మేలు చేయుము' అను అర్థమునిచ్చు మంత్రములతో బ్రాహ్మణుడు పూజించాలి.

దేవస్య త్వా సవితుర్వః షడ్భ్యో విన్యసేద్గురుః ।
తత్త్వవర్ణకలామాత్రం ప్రజాని భవనాత్మజే ॥84॥

'దేవస్య త్వా సవితుర్వ' అను మంత్రంతో సూర్యునికి మరియు ఆరుగురు ఇతర దేవతలకు పూజచేయాలి. బ్రహ్మాండమున పుట్టిన ఆ దేవుని అన్ని లక్షణములను, వర్ణములను, కళలను అన్నింటిని చదవాలి.

షడ్భ్యో విన్యస్య సిద్దార్థం ధ్రువాద్యైరభిమన్త్రయేత్ ।
సమ్పాతకలశేనైవ స్నాపయేత్సు ప్రతిష్ఠితిమ్ ॥85॥

ఆరుగురు దేవతలను పూజించిన తరువాత మంత్రములతో ఆవాహనం చేయాలి. సంపాతకలశంతో ప్రతిష్ఠించిన విగ్రహమునకు స్నానం చేయించాలి.

దీపధూపసుగన్ధైశ్చ నైవేద్యైశ్చ ప్రపూజయేత్ ।
అర్ఘ్యం దత్వా నమస్కృత్య తతో దేవం క్షమాపయేత్ ॥86॥

దీప, ధూప, సుగంధములు, నైవేద్యములు మొదలగువానితో దేవుని పూజించాలి. అర్ఘ్యము (చేతిలో అక్షంతలు వుంచుకొని నీటితో వదులుట) ను ఇచ్చి నమస్కరించి తదుపరి దేవుని క్షమించమని వేడుకోవాలి.

పాత్రం వస్త్రయుగ్మం ఛత్రం తథా దివ్యాంగులీయకమ్ ।
ఋత్విగ్భ్యశ్చ ప్రదాతవ్యా దక్షిణా చైవ శక్తితః ॥87॥

ఋత్విక్కునకు శక్తివంచనలేకుండా దక్షిణగా పాత్రను, జతపంచలను, గొడుగు, మంచి ఉంగరం, మొదలగునవి ఈయాలి.

చతుర్థీం జుహుయాత్పశ్చాద్యజమానః సమాహితః ।
ఆహుతీనాం శతం హుత్వా తతః పూర్ణాం ప్రదాపయేత్ ॥88॥

గృహస్థుడు తరువాత అత్యంతశ్రద్ధతో నాలుగవ హోమం చేయాలి. వంద ఆహుతులు అయిన పిమ్మట పూర్ణాహుతి చేయాలి.

నిష్క్రమ్య బహిరాచార్యో దిక్పాలానాం బలిం హరేత్ ।
ఆచార్యః పుష్పహస్తస్తు క్షమస్వేతి విసర్జయేత్ ॥89॥

ఆచార్యుడు బయటకు వచ్చి దిక్పాలకులకు బలి ఇవ్వాలి. పువ్వులను చేతి యందుంచుకొని క్షమించమని ప్రార్థించి ఆ పువ్వులను అన్ని వైపులకు వెదజల్లాలి.

యాగాంతే కపిలాం దద్యాదాచార్యాయ చ చామరమ్ ।
ముకుటం కుణ్డలం ఛత్రం కేయూరం కటిసూత్రకమ్ ॥
వ్యజనం గ్రామవస్త్రాదీన్సోపస్కారం సమణ్డలమ్ ॥90॥

హోమం ముగిసిన తరువాత గృహస్థుడు (యజమాని) ఆచార్యునికి ఒక కపిల ఆవు (బూడిదరంగు), గొడుగు, విసనకర్ర, కిరీటం, చెవులకు ఆభరణములు, కడియం, వడ్డాణం, గ్రామములు, ఇతర ఆభరణములను ఇచ్చి సంతృప్తుని గావించాలి.

భోజనఞ్చ మహత్ కుర్యాత్ కృతకృత్యశ్చ జాయతే ।
యజమానో విముక్తః స్యాత్ స్థాపకస్య ప్రసాదతః ॥91॥

సంతృప్తిగా భోజనం చేయించిన అనుకొన్నది నెరవేర్చినవాడవుతాడు. యజమాని దేవుని దయవలన విముక్తుడవుతాడు. మోక్షం పొందుతాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే ప్రతిష్ఠాప్రకరణం నామ అష్టచత్వారింశోఽధ్యాయః ॥48॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ప్రతిష్ఠాప్రకరణం అనే పేరుగల నలభైఎనిమిదవ అధ్యాయం సమాప్తం.



ఏకోనపంచాశత్తమోఽధ్యాయః - నలబైతొమ్మిదవ అధ్యాయం

అష్టాంగయోగః - అష్టాంగయోగం

బ్రహ్మోవాచ - బ్రహ్మ చెప్పాడు.

సర్గాదికృద్ధరిశ్చైవ పూజ్యః స్వాయమ్భువాదిభిః ।
విప్రాద్యైః స్వేన ధర్మేణ తద్ధర్మం వ్యాస వై శృణు ॥1॥

ఓ వ్యాసా! ఈ లోకములన్నిటిని హరి సృష్టించాడు. అతనిని పూజించాలి. బ్రహ్మ (స్వయంభువ) మరియు మిగతావారును హరిచే సృష్టించబడ్డారు. బ్రాహ్మణులు, మిగతా వర్ణములవారు వారి వారి ధర్మములను అనుసరించి హరిని పూజించాలి. వారి వారి విధులను వివరిస్తున్నాను. శ్రద్ధ వహించు (విను).

యజనం యాజనం దానం బ్రాహ్మణస్య పరిగ్రహః ।
అధ్యాపనఞ్చాధ్యయనం షట్కర్మాణి ద్విజోత్తమే ॥2॥

తనకు తాను యజ్ఞయాగాదులను చేయుట, ఇతరులకొరకు యజ్ఞయాగాదులు చేయుట, దానములు ఇచ్చుట, దానములు పుచ్చుకొనుట, వేదములను చదువుట, వేదములను చదివించుట అను ఈ ఆరుకర్మలు బ్రాహ్మణులకు చెప్పబడ్డాయి.

దానమధ్యయనం యజ్ఞో ధర్మః క్షత్రియవైశ్యయోః ।
దణ్డస్తథా క్షత్రియస్య కృషిర్వైశ్యస్య శస్యతే ॥3॥

క్షత్రియులకు, వైశ్యులకు దానము లిచ్చుట సమాన ధర్మములు. క్షత్రియులకు అదనంగా దండనీతి మరల వైశ్యులకు వ్యవసాయం అదనపు ధర్మం.

శుశ్రూషైవ ద్విజాతీనాం శూద్రాణాం ధర్మసాధనమ్ ।
కారుకర్మ తథా జీవోఽపాకయజ్ఞోఽపి ధర్మతః ॥4॥

బ్రాహ్మణులకు సేవచేయుటయే శూద్రులకు ప్రధానధర్మం. అనేక కళలు, చేతి పనులు మరియు శారీరక సేవలు చేసి వారి ఉపాధిని కల్పించుకోవాలి.

భిక్షాచార్యాథ శుశ్రూషా గురోః స్వాధ్యాయ ఏవ చ ।
సన్ధ్యాసకర్మాగ్నికార్యఞ్చ ధర్మోఽయం బ్రహ్మచారిణః ॥5॥

భిక్షాటన (అడుగుకొనుట), గురువుగారి సేవ, యజ్ఞకర్మలు, అగ్నికార్యములు, నిత్య అగ్నిహోత్రము (ఎప్పుడు నిప్పును హోమగుండమున ప్రజ్వరిల్లునట్లు చూచుట) ఇవి బ్రహ్మచారియొక్క విధులు.

సర్వేషామాశ్రమాణాం చ ద్వైవిధ్యం తు చతుర్విధమ్ ।
బ్రహ్మచార్యుపకుర్వాణో నైష్ఠికో బ్రహ్మతత్పర ॥6॥

నాలుగు విధములయిన ఆశ్రమములలో రెండు విధముల విధులు గలవు. అవి ఏవనగా బ్రహ్మచర్యం (ఉపనయమయినవాడు) 'ఉపకుర్వాణ'. అనగా గృహస్థుడు (యజమాని) నైష్ఠికుడు, (ఎప్పటికి గురువు గారి వద్దనే వుంటూ బ్రహ్మచర్యమును పాటించువాడు) మరియు బ్రహ్మతత్పరుడు (ప్రపంచ విషయములను అనగా సుఖములను వదలిపెట్టి పరబ్రహ్మమునందు ధ్యానం నిలుపువాడు) ఈ విధంగా నాలుగు రకములు కలరు.

యోఽధీత్య విధివద్వేదాన్ గృహస్థాశ్రమమావ్రజేత్ ।
ఉపకుర్వాణకో జ్ఞేయో నైష్ఠికో మరణాన్తికః ॥7॥

వేదములను అధ్యయనం చేసి గృహస్థాశ్రమమును స్వీకరించినవాడు ఉపకుర్వాణకుడు. చనిపోవువరకు వేదాధ్యయనం చేస్తూ సదాచారపరుడై ఉన్న అతనిని నైష్ఠికుడంటారు.

అగ్నయోఽతిథిశుశ్రూషా యజ్ఞో దానం సురార్చనమ్ ।
గృహస్థస్య సమాసేన ధర్మోఽయం ద్విజసత్తమ ॥8॥

ఓ బ్రాహ్మణోత్తమా ! పవిత్రాగ్నిని నిలుపుట, అతిథులను ఆదరించుట, యాగములు చేయుట, దానములు చేయుట, దేవతలను పూజించుట ఇవియన్నీ గృహస్థుని ధర్మములు.

ఉదాసీనః సాధకశ్చ గృహస్థో ద్వివిధో భవేత్ ।
కుటుమ్బభరణే యుక్తః సాధకోఽసౌ గృహీ భవేత్ ॥9॥

ప్రపంచవిషయం పట్టనివాడు, ముక్తిమార్గమునకై సాధన చేయువాడు అని గృహస్థుడు రెండు రకములుగా వుంటాడు. సాధకుడు తన కుటుంబసభ్యులను పోషిస్తూ యజమాని అవుతాడు.

ఋణాని త్రీణ్యపాకృత్య త్యక్త్వా భార్యాధ నాదికమ్ ।
ఏకాకీ యస్తు విచరేదుదాసీనః సమౌక్షికః ॥10॥

మూడు ముఖ్యమైన ఋణములను (ఋషిఋణం, దేవతాఋణం, పితృఋణం) తీర్చి భార్యను, ధనమును విడిచి మోక్షమునుకోరి ఒంటరిగా చరించునో, అతనిని సాధారణంగా ఉదాసీనుడంటారు.

భూమౌ మూలఫలాశిత్వం స్వాధ్యాయస్తప ఏవ చ ।
సంవిభాగో యథా న్యాయం ధర్మోఽయం వనవాసినః ॥11॥

ఆశ్రమవాసి (అరణ్యములో నివసించు బ్రహ్మచారియొక్క) విధి ఏమనగా అతడు నేలపైన పడుకోవాలి. కందమూలఫలాదులను భుజిస్తూ వేదాధ్యయనం చేయాలి.

తపస్తప్యతి యోఽరణ్యే యజేద్దేవాన్జుహోతి చ ।
స్వాధ్యాయే చైవ నిరతో వనస్థస్తాపసోత్తమః ॥12॥

తపస్సు చేస్తూ, అరణ్యమున నివసిస్తూ, దేవుని పూజిస్తూ, యజ్ఞయాగాది క్రతువులను లోక కల్యాణం కొరకు చేయుచు, వేదాధ్యయనమును చేయువాడు ఉత్తమతాపసుడు.

తపసాకర్షితో౽త్యర్థం యస్తు ధ్యానపరో భవేత్ ।
సన్న్యాసీ సః విజ్ఞేయో వానప్రస్థాశ్రమే స్థితః ॥13॥

వానప్రస్థమునందు స్థిరపడిన ముని అనగా తపస్సుచే బాగుగా ఆకర్షింపబడినవాడు, ధ్యానమునందు మక్కువ గలవాడు, ఎల్లపుడు ధ్యానమునందు ఉండువాడు సన్న్యాసి.

యోగాభ్యాసరతో నిత్యమారురుక్షుర్జితేంద్రియః ।
జ్ఞానాయ వర్తతే భిక్షుః ప్రోచ్యతే పారమేష్ఠికః ॥14॥

యోగాభ్యాసమునందు అనురక్తుడై, ఇంద్రియనిగ్రహం కలవాడై, విజ్ఞానకాంతులను అనుసరించు సన్న్యాసిని పారమేష్ఠికుడు అంటారు.

యస్త్వాత్మరతిరేవస్యాన్నిత్యతృప్తో మహాముని ।
సమ్యక్ చన్దనసమ్పన్నః స యోగీ భిక్షురుచ్యతే ॥15॥

భిక్షువు అనగా బ్రహ్మానందమును అనుభవిస్తూ ఎల్లపుడు సంతృప్తిగా జీవిస్తూ చందనమును పులుముకొని బాగుగా కనిపించు గొప్పతాపసి.

భైక్ష్యం శ్రుతం చ మౌనిత్వం తపో ధ్యానం విశేషతః ।
సమ్యక్ చ జ్ఞానవైరాగ్యం ధర్మో౽యం భిక్షుకే మతః ॥16॥

ముష్టి అడుగుకొనుట, వేదాధ్యయనంనిశ్శబ్దవ్రతం, తపస్సు, ధ్యానం, పరిపూర్ణజ్ఞానం, ప్రాపంచిక విషయములయందు అయిష్టత ఇవి యన్నియు భిక్షుకుని ధర్మములు.

జ్ఞానసంన్యాసినః కేచిద్వేదసంన్యాసినో౽పరే ।
కర్మసంన్యాసిన : కేచిత్త్రివిధః పారమేష్ఠికః ॥17॥

పారమేష్ఠికులు మూడు రకములు: 1. జ్ఞానసంన్యాసులు (జ్ఞానమార్గమును అనుసరించువారు 2. వేద సంన్యాసులు (వేదములను చదువువారు) 3. కర్మసంన్యాసులు (కర్మమార్గమును అనుసరించువారు).

యోగీ చ త్రివిధో జ్ఞేయో భౌతికః క్షత్ర ఏవ చ ।
తృతీయో౽న్త్యాశ్రమీ ప్రోక్తో యోగమూర్తిసమాశ్రితః ॥18॥

యోగంకూడా మూడు విధములు. 1. భౌతికం 2. క్షత్రం 3. అంత్యాశ్రమి. మూడు విధములుగా యోగము సిద్ధిస్తుంది.

ప్రథమా భావనా పూర్వే మోక్షే (త్వక్ష)దుష్కరభావనా ।
తృతీయే చాన్తిమా ప్రోక్తా భావనా పారమేశ్వరీ ॥19॥

దేవతయందు ధ్యానం నిలుపుట కూడ మూడు రకములు. ప్రథమ, దుష్కర, అంతిమ అనునవి. ప్రాపంచిక సంపదలను, కోరికలను, మతపరమైన విధులు పెంపొందిస్తాయి.

ధర్మాత్సంజాయతే మోక్షో హ్యర్థాత్ కామోఽభిజాయతే ।
ప్రవృత్తిశ్చ నివృత్తిశ్చ ద్వివిధం కర్మ వైదికమ్ ॥
జ్ఞానపూర్వం నివృత్తం స్యాత్ప్రవృత్తించాగ్నిదేవకృత్ ॥20॥

ధర్మం నుండి మోక్షం, అర్థం నుండి కామం పుట్టాయి. వేదపరమైన సూత్రములు రెండు: జ్ఞానంతో తెలుసుకొను దానిని నివృత్తి అంటారు. అగ్నికార్యములు చేయుట, దేవుని పూజించుట ప్రవృత్తి. ఇవి అన్ని ఆశ్రమములలోను సర్వసాధారణం.

క్షమా దమో దయాదానమలోభాభ్యాస ఏవ చ ।
ఆర్జవజ్ఞానసూయా చ తీర్థానుసరణం తథా ॥21॥

సత్యం సంతోష ఆస్తిక్యం తథా చేన్ద్రియనిగ్రహః ।
దేవతాభ్యర్చనం పూజా బ్రాహ్మణానాం విశేషతః ॥22॥

అహింసా ప్రియవాదిత్వమపైశున్యమరూక్షతా ।
ఏతే ఆశ్రమికా ధర్మాశ్చాతుర్వర్ణ్యం బ్రవీమ్యతః ॥23॥

ప్రాజాపత్యం బ్రాహ్మణానాం స్మృతం స్థానం క్రియావతామ్ ।
స్థానమైన్ద్రం క్షత్రియాణాం సంగ్రామేష్వపలాయినామ్ ॥24॥

ఓర్పు, సంయమనం, కరుణ, దానముచేయుట, పిసినారితనం లేకుండుట, నిరాడంబరం, అసూయ లేకుండుట, పవిత్రస్థలములను దర్శించుట మరియు సత్యపరిపాలన, తృప్తి, దేవుని ఉనికియందు నమ్మకం, ఇంద్రియములను తన అధీనంలో వుంచుకోగల శక్తి, దేవతల అలంకరణ, పూజ, బ్రాహ్మణులను పూజించుట, ఇతరులకు హాని కలుగునట్లు ప్రవర్తించకుండుట, మృదుమధురంగా మాట్లాడుట, వెన్నుపోటు పొడవకుండుట, కాఠిన్యంగా ప్రవర్తించకుండుట అను ఇవి అన్నియు ఆశ్రమవాసుల ధర్మములుగా తెలిసికోవాలి. ఇపుడు నేను నాలుగు వర్ణముల (కులము) ధర్మములను, వారి గమ్యములను తెలుపుతాను. వేదవిహితమైన తమ ధర్మములను తప్పక పాటించు బ్రాహ్మణులు బ్రహ్మస్థానమును పొందుతారు. క్షత్రియులు ఎవరైతే యుద్ధభూమి నుండి వెనుదిరిగిరారో అట్టివారు ఇంద్రస్థానమును పొందుతారు.

వైశ్యానాం మారుతం స్థానం స్వధర్మమనువర్తతామ్ ।
గాంధర్వం శూద్రజాతీనాం పరిచారే చ వర్తతామ్ ॥25॥

వైశ్యులు ఎవరైతే తమధర్మములను తప్పక చేయుదురో వారు వాయుస్థానమును పొందుతారు. శూద్రులు ఎవరైతే ఇతరులకు సేవలు చేస్తూ తమధర్మమును నిర్వర్తిస్తారో వారు గంధర్వస్థానం పొందుతారు.

అష్టాశీతిసహస్రాణామృషీణామూర్ధ్వరేతసామ్ ।
స్మృతం తేషాన్తు యత్ స్థానం తదేవ గురువాసినామ్ ॥26॥

తమయొక్క ఇంద్రియశక్తులను అన్నింటిని, తమ అధీనమున వుంచుకొనిన ఎనబై ఎనిమిదివేల ఋషులు స్థానం ఉండే వారితో ఎల్లపుడు వుండు శిష్యులకు కూడా తప్పక సంక్రమిస్తుంది.

సప్తర్షీణాన్తు యత్స్థానం స్థానం తద్వై వనౌకసామ్ ।
యతీనాం యతచిత్తానాం న్యాసినామూర్ధ్వరేతసామ్ ॥
ఆనన్దం బ్రహ్మ తత్ స్థానం యస్మాన్నావర్తతే మునిః ॥27॥

అరణ్యంలో నివసించే తాపసులు సప్తర్షిస్థానమును అలంకరిస్తారు. ఏ తాపసులు నిగ్రహం కలిగి వైరాగ్యంతో విషయలోలురు కాక జాగరూకతతో ఉంటారో వారు ఋషులు, మునులు మరల తిరిగి వెనుకకు రాని బ్రహ్మస్థానాన్ని పొందుతారు.

యోగినామమృతస్థానం వ్యాముఖ్యం పరమక్షరమ్ ।
ఆనన్దమైశ్వరం యస్మాన్ముక్తో నావర్తతే నరః ॥28॥

యోగుల యొక్క స్థానం అమృతస్థానం. ఆ స్థానం సిద్ధమైనది. నాశం లేనిది. దైవత్వం కలది. ఆనందస్వరూపం. ముక్తుడయిన మానవుడు అచటికి చేరితే మరల తిరిగిరాడు. (అనగా మరల జన్మ వుండదు)

ముక్తిరష్టాఙ్గవిజ్ఞానాత్ సంక్షేపాత్తద్వదే శృణు ।
యమాః పఞ్చత్వహింసాద్యా అహింసా ప్రాణ్యహింసనమ్ ॥29॥

మోక్షం ఎనిమిది యోగముల ద్వారా సిద్ధిస్తుంది. వాటిని నేను సంక్షేపంగా వివరిస్తాను. తన ఇంద్రియములను నిగ్రహించుట 'యమం' అన్నారు అయిదురకములు. కొన్ని చోట్ల కొంతమంది పది విధములన్నారు. ఇచట అయిదు ఏమనగా ఇతరులకు హాని చేయకుండుట, జంతువులను చంపకుండుట,

సత్యం భూతహితం వాక్యమస్తేయం స్వాగ్రహం పరమ్ ।
అమైథునం బ్రహ్మచర్యం సర్వత్యాగోఽపరిగ్రహః ॥30॥

'సత్యం' అనగా ఇతరులకు ప్రయోజనం చేకూర్చే నిజం పలుకుట. 'అస్తేయం' ఇతరులకు సంబంధించిన ఏ వస్తువును ఆశించకుండుట, 'బ్రహ్మచర్యం' అనగా స్త్రీవ్యామోహం, కలయిక యందు ఆసక్తి లేకుండుట, అపరిగ్రహం అనగా ప్రపంచమునందలి ఏవిషయమునందును కోరిక లేకుండుట.

నియమాః పఞ్చ సత్యాద్యా బాహ్యామాభ్యన్తరం ద్విధా ।
శౌచం సత్యఞ్చ సంతోషస్తపశ్చేన్ద్రియనిగ్రహః ॥31॥

నియమములు అయిదు రకములు. సత్యంతో ప్రారంభమవుతున్నాయి. అవి రెండు విధములుగా తెలియుచున్నవి. బయటివి, లోపలివి. అవి శుద్ధి(పవిత్రత), నిజం పలుకుట, సంతోషం అనగా తృప్తి, తపస్సు ఇంద్రియములను అధీనంలో వుంచుకొనుట అనునవి.

స్వాధ్యాయః స్యాన్మన్త్రజపః ప్రణిధానం హరేర్యజిః ।
ఆసనం పద్మకాద్యుక్తం ప్రాణాయామో మరుజ్జయః ॥32॥

స్వాధ్యాయం అనగా వేదమంత్రములను జపించుట, స్థిరమైన మనస్సుతో సాధకుడు విష్ణువును పూజించాలి. ఆసనం అనగా యోగమునందు వుండవలసిన స్థితి, పద్మాసనం మొదలగునవి. ప్రాణాయామం ప్రాణవాయువును కంఠమున నిలుపుట.

మన్త్రధ్యానయుతో గర్భో విపరీతో హ్యగర్భకః ।
ఏవం ద్విధా త్రిధాప్యుక్తం పూరణాత్ పూరకః స చ ॥
కుమ్భకో నిశ్చలత్వాచ్చ రేచనాద్రేచకస్త్రిధా ॥33॥

గాలిని లోనికి పీల్చి ధ్యానం మంత్రములతో చేయుటను పూరకం అంటారు. ఇట్లు రెండు మూడు సార్లు చేయాలి. పూర్తిగా శ్వాసను నిలిపివేయుటను (కొంతసేపు) కుమ్భకం అంటారు. ముక్కు పుటల ద్వారా బయటకు వదులుటను రేచకం అంటారు.

లఘుర్ద్వాదశమాత్రః స్యాచ్చతుర్వింశతికః పరః ।
షట్ త్రింశన్మాత్రికః శ్రేష్ఠః ప్రత్యాహారశ్చ రోధనమ్ ॥34॥

చాలా తక్కువది పన్నెండు సెకండ్ల కాలం పట్టుతుంది. అధికమైనది ఇరువది నాలుగు సెకండ్లు కాలపరిమితి కలది. అన్నిటికంటే శ్రేష్ఠమైనది ముప్పది ఆరు సెకండ్లు కాలపరిమితి కలది.

బ్రహ్మాత్మచిన్తా ధ్యానం స్యాద్ధారణా మనసో ధృతిః ।
అహం బ్రహ్మేత్యవస్థానం సమాధిర్బ్రహ్మణః స్థితిః ॥35॥

ధ్యానం అనగా పరబ్రహ్మమునందు మనస్సు నిలుపుట. దాని యందు ఐక్యమగుట. దానితో సమానమగుట. ధారణ అనగా మనస్సును బాగుగా అధ్యయనం చేయుట. సమాధి అనగా నేను బ్రహ్మత్వమును పొందితిని అను విశ్వాసం కలిగియుండుట, అట్లే వుండుట.

అహమాత్మా పరంబ్రహ్మ సత్యం జ్ఞానమనన్తకమ్ ।
బ్రహ్మవిజ్ఞానమానందః స తత్త్వమసి కేవలమ్ ॥36॥

నేనే ఆత్మను నేను పరమాత్మను, నిజమును, జ్ఞానమును, చివరిలేనివాడను నేనే. బ్రహ్మకు సంబంధించిన జ్ఞానమే ఆనందం. బ్రహ్మానందమును పొందునపుడు 'తత్త్వమసి' అదియే నీవు అను అర్థంతో బ్రహ్మానందం కలుగుతుంది.

అహం బ్రహ్మాస్మ్యహం బ్రహ్మ అశరీరమనింద్రియమ్ ।
అహం మనోబుద్ధిమహదహఙ్కారాదివర్జితమ్ ॥37॥

నేను బ్రహ్మ పదార్థమును. నేను శరీరం, జ్ఞానేంద్రియములు లేనివాడను. నేను మనస్సు, బుద్ధి, మహత్, అహంకారం మొదలగునవి లేనివాడను.

జాగ్రత్స్వప్నసుషుప్త్యాది యుక్తజ్యోతిస్తదీయకమ్ ।
నిత్యం శుద్ధం బుద్ధియుక్తం సత్యమానందమద్వయమ్ ॥38॥

మెలుకువ, కలలు కనుట, కలలు లేని నిద్ర మొదలగునవి లేని కాంతిని నేను. మరియొకటి గాని స్థిరం, శుద్ధమయిన జ్ఞానంతో కూడిన నిజమైన, సంతోషంతో కూడినవాడను.

యోఽసావాదిత్యపురుషః సోఽసావహమఖణ్డితమ్ ।
ఇతి ధ్యాయన్ విముచ్యేత బ్రాహ్మణో భవబన్ధనాత్ ॥39॥

సూర్యునిలో వుండే ఆత్మ నా యందు వున్నది. నేను పరమాత్మ వేరు కాదు. ఈ విధంగా ఏ బ్రాహ్మణుడు ధ్యానించునో అతడు ప్రాపంచిక బంధములనుండి విముక్తుడవుతాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే అష్టాంగయోగో నామ ఏకోన పంచాశత్తమోఽధ్యాయః ॥49॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు అష్టాంగయోగం అనే పేరుగల నలభైతొమ్మిదవ అధ్యాయం సమాప్తం.



పంచాశత్తమోఽధ్యాయః – యాభైయవ అధ్యాయం

నిత్యకర్మాశౌచమ్ – నిత్యకర్మాశౌచం

బ్రహ్మ ఉవాచ – బ్రహ్మ పలికాడు.

అహన్యహని యః కుర్యాత్ క్రియాం స జ్ఞానమాప్నుయాత్ ।
బ్రాహ్మే ముహూర్తే చోత్థాయ ధర్మమర్థం చ చింతయేత్ ॥1॥

దినచర్యను అలవరచుకొనిన ఉత్సాహవంతుడు కాంతివంతుడు తేజోవంతుడు అవుతాడు. ఎటువంటి ఆటంకం లేకుండా ఆచరించాలి. బ్రాహ్మముహూర్తమున నిద్రనుండి లేచి పురుషార్థములలోని ధర్మమును అర్థమును చింతించాలి.

చింతయేత్ హృది పద్మస్థమానన్దమజరం హరిమ్ ।
ఉషః కాలే తు సంప్రాప్తే కృత్వా చావశ్యకం బుధః ।
స్నాయాన్నదీషు శుద్ధాసు శౌచం కృత్వా యథావిధి ॥2॥

హృదయపద్మమునందు విరాజిల్లుచున్న శ్రీమహావిష్ణువును ధ్యానించాలి. సూర్యోదయకాలమున అవసరకాలకృత్యములు తీర్చుకొని స్వచ్ఛమైన నదీజలములందు స్నానం చేయాలి. శాస్త్రోక్తంగా శుచిమంతుడు కావాలి.

ప్రాతఃస్నానేన పూయంతే యేఽపి పాపకృతో జనాః ।
తస్మాత్ సర్వప్రయత్నేన ప్రాతఃస్నానం సమాచరేత్ ॥3॥

అశ్రద్ధ చేయకుండా వీలైనంత జాగ్రత్తలు తీసుకొని తెలివిగలవాడు ఉదయముననే స్నానం చేయాలి. ప్రాతఃస్నానం వలన పాపాలు చేసినవారును పవిత్రులవుతారు.

ప్రాతఃస్నానం ప్రశంసంతి దృష్టాదృష్టకరం హి తత్ ।
సుఖాత్ సుప్తస్య సతతం లాలాద్యాః సంస్రవన్తి హి ॥
అతో నైవాచరేత్ కర్మాణ్యకృత్వా స్నానమాదితః ॥4॥

బుద్ధిమంతులు ఉదయస్నానమును గురించి గొప్పగా చెబుతారు. అవి కనబడు ఫలితములు కావచ్చును. లేక కనబడని ఫలితములు కావచ్చును. ఒక వ్యక్తి నిదురిస్తున్నపుడు, గాఢ నిద్రయందున్నపుడు అనేక రకములయిన కాలుష్యములకు లోనవుతాడు. అటువంటి కాలుష్యములు గల శరీరంతో స్నానం చేయకుండా ఎటువంటి పూజలు పునస్కారములు చేయరాదు.

అలక్ష్మీః కాలకర్ణీ చ దుఃస్వప్నం దుర్విచింతితమ్ ।
ప్రాతఃస్నానేన పాపాని ధూయంతే నాత్ర సంశయః ॥5॥

ఉదయముననే స్నానం చేయుటవలన దారిద్ర్యందురదృష్టములు, చెడుకలలు, మరియు కలతచెందు ఆలోచనలు తొలిగిపోతాయి. ఇందులో ఎటువంటి సందేహం లేదు.

న చ స్నానం వినా పుంసాం ప్రాశస్త్యం కర్మ సంస్మృతమ్ ।
హోమే జప్యే విశేషేణ తస్మాత్ స్నానం సమాచరేత్ ॥6॥

పర్వదినముల యందు స్నానం చేయకుండా ఎవరూ ఏ పనినీ ప్రారంభించరాదు. ముఖ్యంగా హోమములు మంత్రపఠనం చేసేటప్పుడు తప్పక స్నానం చేయాలి.

అశక్తావశిరస్కం తు స్నానమస్య విధీయతే ।
ఆర్ద్రేణ వాసనా వాపి మార్జనం కాయికం స్మృతమ్ ॥7॥

ఎవరైనా తలస్నానం చేయుటకు ఆరోగ్యం బాగులేకపోతే మెడవరకు స్నానంచేసి, నెత్తిపై నీరు చల్లుకోవాలి. లేక శరీరం తడిగుడ్డతో తుడుచుకోవాలి.

బ్రాహ్మమాగ్నేయముద్దిష్టం వాయవ్యం దివ్యమేవ చ ।
వారుణం యౌగికం తద్వత్షడంగం స్నానమాచరేత్ ॥8॥

శుద్ధస్నానం ఆరు రకములు అవి. 1. బ్రాహ్మం 2. ఆగ్నేయం 3. వాయవ్యం 4. దివ్యం 5. వారుణం 6. యౌగికం.

బ్రాహ్మంతు మార్జనం మంత్రైః కుశైః సోదకబిందుభిః ।
ఆగ్నేయం భస్మనా పాదమస్తకాద్ దేహధూననమ్ ॥9॥

బ్రాహ్మస్నానం అనగా దర్భగడ్డితో శరీరంపై నీటిని జల్లుకొని మంత్రములతో స్నానం చేయుట. మంత్రములను పఠిస్తూ ఒళ్ళురుద్దుకొనుటను బ్రహ్మస్నానమంటారు. ఆగ్నేయస్నానమనగా పాదముల నుండి తల వరకు శరీరమంతయు మంత్రపరిశుద్ధమయిన పవిత్రబూడిద రాసుకొని స్నానం చేయుట.

గవాం హి రజసా ప్రోక్తం వాయవ్యం స్నానముత్తమమ్ ।
యత్ తు సాతపవర్షేణ స్నానం తద్దివ్యముచ్యతే ॥10॥

శరీరమంతయు ఎండిన ఆవుపేడతో చేయబడిన పిడకల పొడిని పులుముకొనుట ఉత్తమమైన స్నానం. దీనిని వాయవ్య స్నానమంటారు. ఎండ, వాన ఒకేసారి వున్నపుడు చేయు స్నానమును దివ్యస్నానమంటారు.

వారుణం చావగాహం చ మానసం త్వాత్మవేదనమ్ ।
యౌగికం స్నానమాఖ్యాతం యోగేన పరిచింతనమ్ ॥
ఆత్మతీర్థమితి ఖ్యాతం సేవితం బ్రహ్మవాదిభిః ॥11॥

వారుణస్నానం అనగా నదులలోగాని, చెరువులలోగాని మునిగి, ఆ నీటి యందు స్నానం చేయుట. యౌగికమనగా మనస్సును నిలిపి యోగసూత్రములను అనుసరించి చేసే స్నానం. దీనిని ఆత్మతీర్థం అంటారు. వేదాంతులు దీనిని ఎక్కువగా ఆచరిస్తారు.

క్షీరవృక్షసముద్భూతం మాలతీసమ్భవం శుభమ్ ।
అపామార్గం చ బిల్వం చ కరవీరఞ్చ ధారణమ్ ॥12॥

క్షీరవృక్షములు అనగా న్యగ్రోధం, ఉదుంబరం, అశ్వత్థం మరియు మాలతి వీటి పుల్లలతో పళ్ళను తోముకొనుట మిక్కిలి శ్రేష్ఠం.

ఉదఙ్ముఖః ప్రాఙ్ముఖో భూత్వా కుర్యాత్తు దంతధావనమ్ ।
ప్రక్షాల్య భుక్త్వా తజ్జహ్యాచ్ఛుచౌ దేశే సమాహితః ॥13॥

పళ్ళు తోముకొనునపుడు ఉత్తరమువైపునకు గాని, తూర్పువైపునకు గాని తిరిగి తోముకోవాలి. పళ్ళుతోమిన పుల్లను బాగా కడిగి పరిశుభ్రమైనచోట దానిని పారవేయాలి.

స్నాత్వా సంతర్పయేద్దేవానృషీన్పితృగణాంస్తథా ।
ఆచమ్య విధివన్నిత్యం పునరాచమ్య వాగ్యతః ॥14॥

స్నానం చేసి, ఆచమనం చేసి దేవతలకు, ఋషులకు, పితృదేవతలకు వేదమంత్రములు చదువుతూ అనునిత్యం తర్పణం వదలాలి.

సంమార్జ్య మన్త్రైరాత్మానం కుశైః సోదకబిందుభిః ।
ఆపోహిష్ఠావ్యాహృతిభిః సావిత్ర్యా వారుణైః శుభైః ॥15॥

తరువాత ప్రశాంతంగా మరల ఆచమనం చేయాలి, దర్భగడ్డితో నీటిని తనపై జల్లుకొని, (ప్రోక్షించుకొని) "ఆపోహిష్ఠామయో భువః" మొదలుగాగల మంత్రములను, వరుణమంత్రం, సావిత్రీమంత్రమును పఠించాలి.

ఓంకారవ్యాహృతియుతాం గాయత్రీం వేదమాతరమ్ ।
జప్త్వా జలాంజలిం దద్యాద్భాస్కరం ప్రతి తన్మనాః ॥16॥

తరువాత ఓంకారపూర్వకంగా గాయత్రీమంత్రమును చదవాలి. గాయత్రీమంత్రం అన్ని మంత్రములకు తల్లి వంటిది.

ప్రాతఃకాలే తతః స్థిత్వా దర్భేషు సుసమాహితః ।
ప్రాణాయామం తతః కృత్వా ధ్యాయేత్సంధ్యామితి శ్రుతిః ॥17॥

ఉదయముననే లేచి సూర్యుని యందు మనస్సుని నిలిపి తర్పణం చేయాలి. వేదం చెప్పిన ప్రకారం సాధకుడు దర్భగడ్డిపై కూర్చొని, మనస్సును ఏకాగ్రతగా వుంచి, ప్రాణాయామాన్ని చేయాలి. అలాగే మంత్రములను జపిస్తూ సంధ్యావందనం చేయాలి.

యా సంధ్యా సా జగత్సూతిర్మాయాతీతా హి నిష్కలా ।
ఐశ్వరీ కేవలా శక్తిః సత్త్వత్రయసముద్భవా ॥18॥

ఆ సంధ్య లోకములకు తల్లివంటిది. మాయాతీతమైనది. పాపరహితమైనది, దైవత్వం కలది. మూడు తత్త్వములనుండి పుట్టిన ఆ సంధ్యాదేవిని ధ్యానించాలి.

ధ్యాత్వా రక్తాం సితాం కృష్ణాం గాయత్రీం వై జపేద్ బుధః ।
ప్రాఙ్ముఖః సతతం విప్ర సంధ్యోపాసనమాచరేత్ ॥19॥

తరువాత ఉదయమున ఎర్రని రంగు, మధ్యాహ్నమున తెలుపురంగు, సాయంకాలమున నీలపురంగువున్న గాయత్రిని జపించాలి. బ్రాహ్మణుడు ఎల్లపుడు తూర్పుముఖంగా వుండి సంధ్యావందనం చేయాలి.

సంధ్యాహీనోఽశుచిర్నిత్యమనర్హః సర్వకర్మసు ।
యదన్యత్కురుతే కించిన్న తస్య ఫలభాగ్భవేత్ ॥20॥

సంధ్యావందనం చేయనివారు శుచిలేనివారు. వారు ఏ వైదిక ధర్మకార్యములకు పనికిరారు. ఒకవేళ ఇతరములయిన క్రతువులను చేసినను వాటికి ఫలితం వుండదు.

అనన్య చేతసః సంతో బ్రాహ్మణాః వేదపారగాః ।
ఉపాస్య విధివత్సంధ్యాం ప్రాప్తాః పూర్వపరాం గతిమ్ ॥21॥

వేదమునందు పరిపక్వతను పొందిన సత్పురుషులయిన బ్రాహ్మణులు ఇతరములందు మనస్సు పోనీయక శాస్త్రోక్తంగా సంధ్యావందనమును ఆచరించి ఉత్తమస్థితిని పొందారు.

యోఽన్యత్ర కురుతే యత్నం ధర్మకార్యే ద్విజోత్తమః ।
విహాయ సంధ్యాప్రణతిం స యాతి నరకాయుతమ్ ॥22॥

సంధ్యావందనం మాని ఇతర వైదికకార్యములు చేయు ద్విజోత్తముడు నరకమునకు పోయి, పదివేల సంవత్సరాలు శిక్షను అనుభవిస్తాడు.

తస్మాత్సర్వప్రయత్నేన సంధ్యోపాసనమాచరేత్ ।
ఉపాసితో భవేత్తేన దేవో యోగతనుః పరః ॥23॥

అందుచే అన్నివిధముల ప్రయత్నించి, సంధ్యావందనం చేయాలి. సంధ్యోపాసన వలన దైవ సంబంధమైన యోగశరీరమును సంతరించుకొంటాడు.

సహస్రపరమాం నిత్యాం శతమధ్యాం దశాపరామ్ ।
గాయత్రీం వై జపేద్విద్వాన్ ప్రాఙ్ముఖః ప్రయతఃశుచిః ॥24॥

పండితుడయినవాడు శుచిగా, ఇంద్రియనిగ్రహంతో ప్రతిదినం తూర్పుదిక్కునకు ఎదురుగా కూర్చుని, అధికంగా వెయ్యిసార్లు లేదా వందసార్లు లేదా కనీసం పదిసార్లు గాయత్రీమంత్రాన్ని జపించాలి.

అథోపతిష్ఠేదాదిత్యముదయస్థం సమాహితః ।
మంత్రైస్తు వివిధైః సారైః ఋగ్యజుస్సామసంజ్ఞితైః ॥25॥

తరువాత సాధకుడు ఉదయించుచున్న సూర్యుని ఋక్, యజు, సామవేదములలోని ముఖ్యమంత్రములతో ఉపాసన చేయాలి.

ఉపస్థాయ మహాయోగం దేవదేవం దివాకరమ్ ।
కుర్వీత ప్రణతిం భూమౌ మూర్ధానమభిమంత్రితః ॥26॥

తలను నేలకు ఆనునట్లు చేసి మంత్రములను చదువుతూ దేవతలకే దైవమయిన సూర్యభగవానునికి నమస్కరించాలి.

ఓం ఖఖోల్కాయ శాన్తాయ కారణత్రయహేతవే ।
నివేదయామి చాత్మానం నమస్తే జ్ఞానరూపిణే ॥27॥

జ్ఞానస్వరూపుడవయిన ఓ ఖఖోల్కా నీకు నమస్కారం. శాంతస్వరూపుడవు. మూడు కారణములకు కారకుడవు అయిన ఖఖోల్కునకు నన్ను నేను సమర్పించుకొంటున్నాను.

త్వమేవ బ్రహ్మ పరమమాపోజ్యోతీరసోఽమృతమ్ ।
భూర్భువః స్వస్త్వమోంకారో సర్వో రుద్రః సనాతనః ॥28॥

నీవే బ్రహ్మవు, నీవే నీరు, నీవే అగ్ని, రసం నీవే, భూమివి నీవే, ఆకాశం నీవే, స్వర్గము నీవే మరియు నీవే ఆదిశంకరుడవు!

ఏతద్వై సూర్యం హృదయే జప్త్వా స్తవనముత్తమమ్ ।
ప్రాతః కాలే చ మధ్యాహ్నే నమస్కుర్యాద్దివాకరమ్ ॥29॥

ఉదయం, మధ్యాహ్నం సూర్యునికి సంబంధించిన ఈ ఉత్తమమైన స్తోత్రమును హృదయంలో జపిస్తూ సూర్యునికి నమస్కరించాలి.

అథాగమ్య గృహం విప్రః (పశ్చాత్) సమాచమ్య యథావిధి ।
ప్రజ్వాల్య వహ్నిం విధివజ్జుహుయాజ్జాతవేదసమ్ ॥30॥

ఆ తరువాత ఇంటికి తిరిగివచ్చి, నోరును నీటితో పుక్కిలించి, పవిత్రమైన అగ్నిని వెలిగించి, శాస్త్రోక్తంగా హవిస్సును సమర్పించాలి.

ఋత్విక్పుత్రోఽథ పత్నీ వా శిష్యో వాపి సహోదరః ।
ప్రాప్యానుజ్ఞాం విశేషేణ జుహుయాద్వా యథావిధి ॥
వినా మంత్రేణ యత్కర్మ నాముత్రేహ ఫలప్రదమ్ ॥31॥

హోమం చేయించే యజమానియొక్క అనుజ్ఞతో అతని భార్య, పుత్రుడు లేక శిష్యుడు లేక అన్నదమ్ములు వీరెవరైన హవిస్సును ఇవ్వవచ్చును. ఈ లోకమునందు మంత్రహీనంగా చేయు వైదికకర్మలు ఏ మాత్రమూ ఫలించవు.

దైవతాని నమస్కుర్యాదుపహారాన్నివేదయేత్ ।
గురుం చైవాప్యుపాసీత హితం చాస్య సమాచరేత్ ॥32॥

దేవతలకు నమస్కార పూర్వకంగా హవిస్సును ఇవ్వాలి. అతడు తన గురువు సుఖంగా వుండుటకు కావలసిన సేవలు చేయాలి.

వేదాభ్యాసం తతః కుర్యాత్ప్రయత్నాచ్ఛక్తితో ద్విజః ।
జపేదధ్యాపయేచ్ఛిష్యాన్ధారయేద్వై విచారయేత్ ॥33॥

బ్రాహ్మణుడు తన ప్రయత్నంతో శక్తివంచనలేకుండా వేదాధ్యయనం చేయాలి. మన్త్రములను బాగుగా వల్లె వేసి, తన శిష్యులకు బోధించాలి. వారికి వేదార్థమును వివరించాలి.

అవేక్షేత చ శాస్త్రాణి ధర్మాదీని ద్విజోత్తమ ।
వైదికాంశ్చైవ నిగమన్వేదాంగాని చ సర్వశః ॥34॥

బ్రాహ్మణశ్రేష్ఠుడైనవాడు ధర్మశాస్త్రములను, వేదగ్రంథములను, వేదాంగములను అధ్యయనం చేయాలి.

ఉపేయాదీశ్వరం చైవ యోగక్షేమప్రసిద్ధయే ।
సాధయేద్వివిధానర్థాన్కుటుంబార్థం తతో ద్విజః ॥35॥

తన యోగక్షేమముల కొరకు బ్రాహ్మణుడు ఈశ్వరుని పూజించాలి. తన కుటుంబ శ్రేయస్సు కొరకు వివిధ కార్యక్రమాలను చేపట్టాలి.

తతో మధ్యాహ్నసమయే స్నానార్థం మృదమాహరేత్ ।
పుష్పాక్షతాం తిలకుశాన్ గోమయం శుద్ధమేవ చ ॥36॥

అతడు తన మధ్యాహ్న స్నానం కొరకు మట్టి, పూలు, ఎండుధాన్యం, నువ్వులు, దర్భగడ్డి మరియు శుద్ధమైన ఆవుపేడ వీటిని సేకరించాలి.

నదీషు దేవఖాతేషు తడాగేషు సరఃసు చ ।
స్నానం సమాచరేన్నైవ పరకీయే కదాచన ॥37॥

నదియందుగాని, కోనేరునందుగాని చెరువునందుగాని, సరస్సునందుగాని (తనకు సంబంధించిన) స్నానం చేయాలి. ఎట్టి పరిస్థితులలో ఇతరులకు సంబంధించిన వాటియందు స్నానం చేయరాదు.

పఞ్చ పిండాననుద్ధృత్య స్నానం దుష్యంతి నిత్యశః ।
మృదైకయా శిరః క్షాల్యం ద్వాభ్యాం నాభేస్తథోపరి ॥
అధశ్చ తిసృభిః క్షాల్యం పాదౌ షడ్భిస్తథైవ చ ॥38॥

ప్రతిరోజు అతడు అయిదు పిండములను పెట్టకపోతే అతని స్నానములన్నీ వృథాఅవుతాయి. అపవిత్రమవుతాయి. మట్టితో ఒకసారి తలను, రెండు సార్లు శరీర పైభాగమును, మూడు సార్లు క్రిందిభాగమును కడుగుకోవాలి. పాదములను ఆరుసార్లు కడుగుకోవాలి.

మృత్తికా చ సముద్దిష్టా వృద్ధామలకమాత్రికా ॥39॥

ఎక్కువ మట్టిలోనికి పండిన ఉసిరికగింజలు కలపాలి.

గోమయస్య ప్రమాణం తు తేనాఙ్గం లేపయేత్తతః ।
ప్రక్షాల్యాచమ్య విధివత్తతః స్నాయాత్ సమాహితః ॥40॥

సమాన పరిమాణంతో ఆవుపేడను తన అవయవములకు పూసుకొని, తరువాత తన శరీరమును పూర్తిగా కడుగుకొని, నోరు పుక్కిలించి ఉమ్మివేసి, నిశ్చలమనస్సుతో స్నానం చేయాలి.

లేపయిత్వా తు తీరస్థస్తల్లిఙ్గైరేవ మన్త్రతః ।
అభిమన్త్ర్య జలం మన్త్రైరాలింగైర్వారుణైః శుభైః ॥41॥

తరువాత ఒడ్డుచేరి, మట్టితో శరీరమునంతను పులుముకొని, లింగమంత్రములను, పవిత్రమైన వరుణ మంత్రములను ఉచ్చరిస్తూ నీటిని తలపై జల్లుకోవాలి.

స్నానకాలే స్మరేద్విష్ణుమాపో నారాయణో యతః ।
ప్రేక్ష్య ఓంకారమాదిత్యం నిర్నిమజ్జేజ్జలాశయే ॥42॥

ఆచాంతః పునరాచామేన్మంత్రేణానేన మంత్రవిత్ ।

నీటి యందు స్నానం చేస్తున్నప్పుడు అతడు విష్ణువుయొక్క శ్రీమన్నారాయణ స్వరూపమును తలచుకొని, సూర్యుని చూస్తూ ఓంకారమునుచ్చరిస్తూ మూడు సార్లు నీటిలో మునిగి, మరల ఆచమనం చేసి ఈ మన్త్రమును స్మరించాలి.

అంతశ్చరసి భూతేషు గుహాయాం విశ్వతోముఖః ॥43॥

త్వం యజ్ఞస్త్వం వషట్కార ఆపో జ్యోతీరసోఽమృతమ్ ।
దృపదాం వా త్రిరభ్యస్యేద్వ్యాహృతిప్రణవాన్వితామ్ ॥44॥

సమస్త జీవుల యందు నీవు అంతర్యామిగా ఉన్నావు. నీవే ఈ లోకములకు ముఖం. నీవే యజ్ఞం. నీవే వషట్కారం, నీవే నీరు. నీవే అగ్ని. నీవే రసం. నీవే కాంతి. నీవే అమృతం. దృపదమంత్రమును అతడు మూడు సార్లు వ్యాహృతులతో ప్రణవంతో జపించాలి.

సావిత్రీం వా జపేద్విద్వాన్ తథా చైవాఘమర్షణమ్ ।
తతః సంమార్జనం కుర్యాదాపోహిష్ఠామయో భువః ॥45॥

ఇదమాపః ప్రవహత వ్యాహృతిభిస్తథైవ చ ।
తతోఽభిమంత్రితం తోయమాపోహిష్ఠాదిమంత్రకైః ॥46॥

పండితుడయినవాడు పాపములను పోగొట్టు సావిత్రీ మన్త్రమును పఠించాలి. తరువాత "ఆపోహిష్ఠా, మయోభువ" అను మంత్రంచే చేతులను కడుగుకొని, పవిత్రజలమును విడిచిపెట్టాలి. వ్యాహృతులతో 'ఆపోహిష్ఠా' అను మంత్రించిన నీరు తనపైకి జల్లుకోవాలి.

అన్తర్జలమవాగగ్నౌ జపేత్త్రిరఘమర్షణమ్ ।
దృపదాం వాథ సావిత్రీం తద్విష్ణోః పరమం పదమ్ ॥47॥

తరువాత మూడుసార్లు సమస్త పాపములను పోగొట్టే 'అంతర్జలమవాగగ్నౌ' అను మంత్రమును జపించాలి. లేక విష్ణుపదమును చేర్చు దృపదమంత్రం గాని, సావిత్రీమంత్రం గాని జపించాలి.

ఆవర్తయేద్వా ప్రణవం దేవదేవం స్మరేద్ధరిమ్ ।
ఆపః పాణౌ సముదాయ జప్త్వా వై మార్జనే కృతే ॥48॥

విన్యస్య మూర్ధ్ని తత్తోయం ముచ్యతే సర్వపాతకైః ।

తరువాత అతడు ఓంకారమును జపిస్తూ దేవదేవుడైన హరిని ధ్యానించాలి. తన చేతులలోనికి మంత్రంచే జపించిన నీటిని నెత్తిమీద జల్లుకొనుట వలన అన్ని పాపాలు తొలిగిపోతాయి.

సంధ్యాముపాస్య చాచమ్య సంస్మరేన్నిత్యమీశ్వరమ్ ॥49॥

అథోపతిష్ఠేదాదిత్యమూర్ధ్వ పుష్పాన్వితాంజలమ్ ।
ప్రక్షిప్యాలోకయేద్దేవముదయస్థం న శక్యతే ॥50॥

ఉదుత్యం చిత్రమిత్యేవ తచ్చక్షురితి మంత్రతః ।
హంసః శుచిః సదేతేన సావిత్ర్యా చ విశేషతః ॥51॥

సంధ్యావందనం ముగించుకొని, ఆచమనం చేసి ప్రతిదినమూ భగవంతుని ధ్యానించాలి. చేతుల నిండా పూలు పట్టుకొని, ఉదయించు సూర్యునికి 'ఉదుత్యం, చిత్ర', 'తచ్చక్షు' అను మంత్రములను సావిత్రీ లేక ఇతర వేదమంత్రములను ఉచ్చరిస్తూ పుష్పాంజలిని సమర్పించాలి. 'ఓ సూర్యదేవా! నీవే నాకన్ను, చాలా పవిత్రమైన పరమాత్మవు నీవే నీవే అన్నిటియందు వుండువాడవు'. అని ప్రార్థించాలి.

అన్యైః సౌరైః వైదికైశ్చ గాయత్రీం చ తతో జపేత్ ।
మంత్రాంశ్చ వివిధాన్పశ్చాత్ప్రాక్కూలే చ కుశాసనే ॥52॥

తిష్ఠంశ్చ వీక్ష్యమాణోఽర్కం జపం కుర్యాత్సమాహితః ।
స్ఫటికాబ్జాక్షరుద్రాక్షైః పుత్రంజీవసముద్భవైః ॥53॥

దర్భాసనంపై తూర్పుముఖంగా కూర్చొని, నిశ్చలమైన మనస్సుతో గాయత్రీ మొదలగు ఇతర మంత్రములతో సూర్యుని స్తుతించాలి. స్ఫటికమాలనుగాని, తామరపూలమాలనుగాని, రుద్రాక్షమాలనుగాని, పుత్రంజీవమనే మాలనుగాని జపమాలగా ఉపయోగించవచ్చును.

కర్తవ్యా త్వక్షమాలా స్యాదంతరా తత్ర సా స్మృతా ।
యది స్యాత్క్లిన్నవాసా వై వారిమధ్యగతశ్చరేత్ ॥54॥

భక్తుడు గనుక తడిబట్టలతో వుంటే అతడు తనయొక్క పూజలను నీళ్ళలో నిలబడి చేయాలి.

అన్యథా చ శుచౌ భూమ్యాం దర్భేషు చ సమాహితః ।
ప్రదక్షిణం సమావృత్య నమస్కుర్యాత్ తతః క్షితౌ ॥55॥

లేని పక్షమున అతడు నిశ్చలమనస్సుతో దర్భాసనం మీద కూర్చొని, పవిత్రమైనచోట తన శిరస్సు భూమికి తాకించి ప్రదక్షిణం చేయాలి.

ఆచమ్య చ యథాశాస్త్రం శక్త్యా స్వాధ్యాయమాచరేత్ ।
తతః సంతర్పయేద్ దేవానృషీన్ పితృగణాంస్తథా ॥56॥

ఆదావోఙ్కారముచ్చార్య నమోఽన్తే తర్పయామి చ ।
దేవాన్ బ్రహ్మఋషీంశ్చైవ తర్పయేదక్షతోదకైః ॥57॥

తరువాత శాస్త్రోక్తంగా ఆచమనం గావించి, తనశక్తిననుసరించి వేదాలను అధ్యయనం చేయాలి. తరువాత దేవతలకు, ఋషులకు, పితృదేవతలకు తర్పణాలు వదలాలి. 'ఓం' కారంతో ఆరంభమై 'నమః' కారంతో అంతములగు మంత్రములను పఠిస్తూ అక్షింతలతో నీటితో తర్పణములు వదలాలి.

పితౄన్ దేవాన్మునీన్ భక్త్యా స్వసూత్రోక్తవిధానతః ।
దేవర్షీం తర్పయేద్ధీమానుదకాంజలిభిః పితౄన్ ॥58॥

యజ్ఞోపవీతీ దేవానాం నివీతీ ఋషితర్పణే ।
ప్రాచీనావీతీ పిత్ర్యే తు తేన తీర్థేన భారత ॥59॥

అతడు అత్యంత భక్తిశ్రద్ధలతో పితృదేవతలకు, దేవతలకు, దేవఋషులకు తనకు శాస్త్రం విధించిన ప్రకారం పూజలు చేయాలి. తర్పణములు ఒసగాలి. దోసెలకొలది నీటితో బ్రహ్మఋషులను, పితృదేవతలను సంతృప్తిపరచాలి. యజ్ఞోపవీతమై (జందెం ఎప్పుడూ ధరించే పద్ధతి) దేవ తర్పణం, నివీతియై (దండగా ధరించి) ఋషితర్పణం, ప్రాచీనావీతమై (అపసవ్యంగా) పితృతర్పణం చేయాలి.

నిష్పీడ్య స్నానవస్త్రం వై సమాచమ్య చ వాగ్యతః ।
స్వైర్మంత్రైరర్చయేద్ దేవాన్పుష్పైః పత్రైస్తథాంబుభిః ॥60॥

బ్రహ్మాణం శంకరం సూర్యం తథైవ మధుసూదనమ్ ।
అన్యాంశ్చాభిమతాన్దేవాన్ భక్త్యా చాక్రోధనో హరః ॥61॥

స్నానం తరువాత, కట్టుకున్న తడిబట్టను బాగుగా పిండి, నోరును పుక్కిలించి ఉమ్మివేసి నిశ్శబ్దంగా దేవతలను పువ్వులు, ఆకులు, నీరు మొదలగువాటితో తన మంత్రములతో పూజించాలి. ఓ శివా! అతడు బ్రహ్మను, శంకరుని, సూర్యుని, విష్ణువును మరల ఇతరులయిన ఇష్టదేవతలను పూజించాలి.

ప్రదద్యాద్వాథ పుష్పాది సూక్తేన పురుషేణ తు ।
ఆపో వా దేవతాః సర్వాస్తేన సమ్యక్ సమర్చితాః ॥62॥

ధ్యాత్వా ప్రణవపూర్వం వై దేవం పరిసమాహితః ।
నమస్కారేణ పుష్పాణి విన్యసేద్వై పృథక్ పృథక్ ॥63॥

అతడు పురుషసూక్తమును చదువుతూ పువ్వులను, ఇతర ద్రవ్యములను ఒసగాలి. లేదా అతడు నీటిచే అందరు దేవతలను పూజించాలి. ఓంకారమును మాటిమాటికి ఉచ్చరిస్తూ నిశ్చలమనస్సుతో ధ్యానం చేయాలి. నమస్కారములు చేస్తూ పువ్వులు, ఇతర ద్రవ్యములను వేరు వేరు చోట్ల వుంచాలి.

నర్తే హ్యారాధనాత్ పుణ్యం విద్యతే కర్మ వైదికమ్ ।
తస్మాత్త్రాదిమధ్యాంతే చేతసా ధారయేద్ధరిమ్ ॥64॥

శాస్త్రోక్తంగా పూజ చేసినా వేదకర్మలయొక్క ఫలితం పుణ్యం లభించదు. అందుచే ప్రతి వైదికకర్మ ప్రారంభము నందు, మధ్యన, మరల ముగింపునందు శ్రీమహావిష్ణువును మనస్సులో ధ్యానించాలి.

తద్విష్ణోరితి మంత్రేణ సూక్తేన పురుషేణ తు ।
నివేదయేచ్చ ఆత్మానం విష్ణవేఽమలతేజసే ॥65॥

'నీవే విష్ణువు' అను మన్త్రమును పురుషసూక్తమునందలి సూక్తమును ఉచ్చరిస్తూ, తనను తానుగా అర్పించు కొంటూ నిర్మలమైన తేజస్సుగల విష్ణువును పూజించాలి.

తదధ్యాతమనాః శాంతస్తద్విష్ణోరితి మన్త్రితః ।
దేవయజ్ఞం భూతయజ్ఞం పితృయజ్ఞం తథైవ చ ।
మానుషం బ్రహ్మయజ్ఞం చ పంచయజ్ఞాన్ సమాచరేత్ ॥66॥

సమస్తమయిన తన మనోభావములను తన వశంగా భావించుకొని, 'తద్విష్ణో' అను మంత్రమును జపిస్తూ దేవతను పూజిస్తూ అయిదు యజ్ఞములను చేయాలి. అవి దేవయజ్ఞం, భూతయజ్ఞం, పితృయజ్ఞం, మనుష్యయజ్ఞం, బ్రహ్మయజ్ఞం.

యది స్యాత్తర్పణాదర్వాగ్ బ్రహ్మయజ్ఞం కుతో భవేత్ ।
కృత్వా మనుష్యయజ్ఞం వై తతః స్వాధ్యాయమాచరేత్ ॥67॥

నీటిలో తర్పణం గావించనిదే బ్రహ్మయజ్ఞం పూర్తికాదు. మానుషయజ్ఞమును పూర్తిచేసిన పిమ్మట వేద పఠనం గావించాలి.

వైశ్వదేవస్తు కర్తవ్యో దేవయజ్ఞః స తు స్మృతః ।
భూతయజ్ఞః స వై జ్ఞేయో భూతేభ్యో యస్త్వయం బలిః ॥68॥

విశ్వదేవతలు అను ప్రత్యేకతరగతికి చెందిన దేవతలను పూజించుటను యజ్ఞం చేయుటను దేవయజ్ఞం అంటారు. భూతయజ్ఞమునందు జంతువులను బలియిచ్చుట దుష్టశక్తుల నుండి రక్షింపబడుటకే.

శ్వభ్యశ్చ శ్వపచేభ్యశ్చ పతితాదిభ్య ఏవ చ ।
దద్యాద్ భూమౌ బహిస్త్వన్నం పక్షిభ్యశ్చ ద్విజోత్తమః ॥69॥

ఏవం చ భోజయేద్విప్రం పితౄనుద్దిశ్య సత్తమః ।
నిత్యశ్రాద్ధం తదుద్దిశ్య పితృయజ్ఞో గతిప్రదః ॥70॥

బ్రాహ్మణోత్తముడు తదుపరి కుక్కలకు ఆహారము నీయాలి. తరువాత చండాలురకు ఆహారం ఈయాలి. శూద్రులకు, పక్షులకు, ఆహారమును ఈయాలి. ఇది అంతా ఇంటి వెలుపల శుద్ధిచేసి ఒసగాలి. పితృయజ్ఞమునందు వారి గౌరవార్ధం కనీసం ఒక బ్రాహ్మణునికైనను భోజనం పెట్టాలి. పితృదేవతల గౌరవార్ధం దైనందిన శ్రాద్ధం చేయాలి. అట్లు చేసిన ఉత్తమలోకములను పొందుతారు.

ఉధృత్య వా యథాశక్తి కించిదన్నం సమాహితః ।
వేదతత్త్వార్థవిదుషే ద్విజాయైవోపపాదయేత్ ॥71॥

నిశ్చలమైన మనస్సుతో అన్నంలోని కొంతభాగమును తీసి, వేదములయొక్క తత్త్వమును తెలిపిన వేద బ్రాహ్మణునకు లేదా ఉత్తమబ్రాహ్మణునకు ఈయాలి.

పూజయేదతిథిం నిత్యం నమస్యేదర్చయేద్ద్విజమ్ ।
మనోవాక్కర్మభిః శాంత స్వాగతైః స్వగృహం తతః ॥72॥

అతడు ప్రతిదినం అతిథిని ఆహ్వానించి, స్వాగతం పలుకుతూ ఆతిథ్యమును ఈయాలి. అటువంటి బ్రాహ్మణుని మనస్సు, మాటలు, చేతలతో పూజించాలి.

భిక్షామాహుః గ్రాసమాత్రమన్నం తస్య చతుర్గుణమ్ ।
పుష్కలం హస్తమాత్రం తు తచ్చతుర్గుణముచ్యతే ॥73॥

నోటియందు పట్టు అన్నమును భిక్ష అంటారు, దోసిలినిండుగా ఇచ్చునది దీనికి నాలుగు రెట్లుంటుంది. దీనిని అతిథికి సరిపోవునట్లు భావించాలి.

గోదోహమాత్రకాలో వై ప్రతీక్షేదతిథిః స్వయమ్ ।
అభ్యాగతాన్ యథాశక్తి పూజయేదతిథిం తథా ॥74॥

అతిథి ఆవుపాలు పితుకు సమయం వరకు వేచి వుండాలి. ఇంటి యజమాని తన శక్త్యానుసారం అభిమానులను, అతిథులను ఆదరించాలి.

భిక్షాం వై భిక్షవే దధ్యాద్విధివద్ బ్రహ్మచారిణే ।
దద్యాదన్నం యథాశక్తి అర్థిభ్యో లోభవర్జితః ॥
భుంజీత బంధుభిః సార్ధం వాగ్యతోఽన్నమకుత్సయన్ ॥75॥

అతడు ప్రతి దినము ఒక బ్రహ్మచారికి (వేద విద్యార్థి) అన్నం పెట్టాలి. అనగా భిక్షవేయాలి. ఇది తప్పక శాస్త్రోక్తం చేయాలి. అడిగినవారికి అన్నం లేదనకుండా పిసినారితనం లేకుండా ఈయాలి. తనశక్తికి మించకుండా అన్నం ఈయాలి. అతడు భోజనం చేయునపుడు తనయొక్క బంధుజాలంతో కూడి భుజించాలి. భోజనసమయమున నిశ్శబ్దాన్ని పాటించాలి. వడ్డించిన అన్నమును ఎట్టి పరిస్థితులలో విమర్శించరాదు.

అకృత్వా తు ద్విజః పంచ మహాయజ్ఞాన్ ద్విజోత్తమః ।
భుంజతే చేత్స మూఢాత్మా తిర్యగ్యోనిం చ గచ్ఛతి ॥76॥

అయిదు మహాయజ్ఞములను చేయకుండా ఆహారం తీసికొను బ్రాహ్మణుడు తప్పక (అటువంటి తెలివి తక్కువవాడు) మరల పశు పక్ష్యాదులలో జన్మిస్తాడు.

వేదాభ్యాసోఽన్వహం శక్త్యా మహాయజ్ఞక్రియా క్షమాః ।
నాశయంత్యాశు పాపాని దేవానాం అర్చనం తథా ॥77॥

అతడు ప్రతిదినమూ మహాయజ్ఞ యాగాదులు చేయలేకపోయినా తప్పక వేదాధ్యయనమూ చేయాలి. అట్లు దేవతారాధన చేయుటవలన అతని యొక్క పాపాలన్నీ తొలగిపోతాయి.

యో మోహాదథవాఽఽలస్యాదకృత్వా దేవతార్చనమ్ ।
భుంక్తే స యాతి నరకం చ శూకరాదేవ జాయతే ॥78॥

బద్ధకం చేత గాని, విముఖత్వం చేతగాని దేవతార్చనం చేయకుండా ఆహారం తీసికొను అతడు నరకానికి పోతాడు. పంది జన్మ పొందుతాడు.

అశౌచం సంప్రవక్ష్యామి అశుచిః పాతకీ సదా ।
అశౌచం చైవ సంసర్గాత్ శుచిః సంసర్గవర్జనాత్ ॥79॥

అశుభ్రత కలయిక వలన వస్తుంది. శుభ్రత విడిపోవుటవలన వస్తుంది. అని అశుభ్రతగురించి దానిని పాటించనివాడు పాపాత్ముడు అని తెలియజేయుచున్నాడు.

దశాహం ప్రాహురాశౌచం సర్వే విప్రా విపశ్చితః ।
మృతేషు వాథ జాతేషు బ్రాహ్మణానాం ద్విజోత్తమ ॥80॥

ఎవ్వరైనా చనిపోయినా, బిడ్డ జన్మించినా బ్రాహ్మణులందరు పదిరోజులు అశుచిని పాటించాలి. బ్రాహ్మణులందరు ఈ నియమమును పాటించాలి.

ఆదంతజననాత్ సద్య ఆచూడాదేకరాత్రకమ్ ।
త్రిరాత్రమౌపనయనా ద్దశరాత్ర మతః పరమ్ ॥81॥

పుట్టిన బిడ్డ పళ్ళువచ్చుసరికి లేక పుట్టు వెంట్రుకలిచ్చునప్పటికి మరణిస్తే ఒక రాత్రి ఆశౌచముంటుంది. ఉపనయనం అయిన తరువాత మరణిస్తే మూడు రాత్రులు మైల పట్టాలి. ఆ తరువాత సంభవించిన మరణములన్నిటికినీ పది రాత్రులు మైల వుంటుంది.

క్షత్రియో ద్వాదశాహేన దశభిః పంచభిర్విశః ।
శుధ్యేన్మాసేన వై శూద్రో యతీనాం నాస్తి పాతకమ్ ॥82॥

క్షత్రియులకు మైల పన్నెండు రోజులుంటుంది. వైశ్యులకు పదిహేను రోజులు మైల వుంటుంది. శూద్రులకు నెలరోజులు మైల వుంటుంది. సన్యాసులకు మైల లేదు.

రాత్రిభిర్మాసతుల్యాభిర్గర్భస్రావేషు శౌచకమ్ ॥83॥

గర్భస్రావమునందు గర్భస్రావమైన నెల సంఖ్యకు సమానమైనన్ని రాత్రులు మైలవుంటుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే నిత్యకర్మాశౌచం నామ పంచాశత్తమో ఽధ్యాయః ॥50॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు నిత్యకర్మాశౌచం అనే పేరుగల యాభైయవ అధ్యాయం సమాప్తం.



ఏకపంచాశత్తమోఽధ్యాయః - యాభైఒకటవ అధ్యాయం

దానధర్మమ్ - దానధర్మం

బ్రహ్మోవాచ - బ్రహ్మ పలికాడు.

అథాతః సంప్రవక్ష్యామి దానధర్మమనుత్తమమ్ ।
అర్థానాముచితే పాత్రే శ్రద్ధయా ప్రతిపాదనమ్ ॥1॥

నేను యిప్పుడు దానం గురించి చేయవలసినవి, చేయకూడనివి చెబుతాను. యోగ్యుడైన వానికే దానం చేయాలని తెలిసినవారు చెబుతారు.

దానం తు కథితం తజ్జ్ఞైర్ముక్తిభుక్తిఫలప్రదమ్ ।
న్యాయేనోపార్జయేద్విత్తం దానభోగఫలం చ తత్ ॥2॥

దానంవలన ఈ లోకము నందు సుఖం, పరలోకము నందు మోక్షం సంభవిస్తాయని తెలిసినవారు చెబుతారు. ధర్మమార్గంలో సంపాదించిన ధనమునే దానం చేయాలి. అప్పుడే దానికి ఫలితముంటుంది.

అధ్యాపనం యాజనం చ వృత్తమాహుః ప్రతిగ్రహమ్ ।
కుషీదం కృషి వాణిజ్యం క్షత్రవృత్తోఽథవార్జయేత్ ॥3॥

బ్రాహ్మణుడు వేదాధ్యయనం వల్లనూ, యజ్ఞయాగాదులు చేయించి దక్షిణల రూపమున ధనమును ఆర్జించవచ్చు. అది వీలుకానిచో వ్యవసాయాన్నో, వ్యాపారాన్నో ఆశ్రయించవచ్చు లేదా క్షత్రియసంబంధమైన కార్యకలాపముల ద్వారా ఆర్జించవచ్చు.

యద్దీయతే చ పాత్రేభ్య స్తద్దానం సాత్త్వికం విదుః ।
నిత్యం నైమిత్తకం కామ్యం విమలం దానమీరితమ్ ॥4॥

పాత్రనెరిగి సరియైనవారికి దానం చేయుటను సాత్త్వికదానమంటారు. దానం నాలుగు రకాలు - 1. నిత్యం 2. నైమిత్తకం 3. కామ్యం 4. విమలం.

అహన్యహని యత్కించద్దీయతేఽనుపకారిణే ।
అనుద్దిశ్య ఫలం తస్మాత్ బ్రాహ్మణాయ తు నిత్యశః ॥5॥

బ్రాహ్మణునికి ప్రతిదినం ప్రతిఫలమును ఆశించక ధనరూపమున గాని, వస్తురూపమున గాని చేసే దానాన్ని నిత్యదానం అంటారు.

యత్తు పాపోపశాంత్యై చ దీయతే విదుషాం కరే ।
నైమిత్తికం తదుద్దిష్టం దానం సద్భిరనుష్ఠితమ్ ॥6॥

నైమిత్తికమనే దానం పాపదోషపరిహారం అనే ప్రతిఫలాన్ని ఆశించి సత్పురుషులు చేస్తారు.

అపత్యవిజయైశ్వర్యస్వర్గార్థం యత్ప్రదీయతే ।
దానం తత్కామ్యమాఖ్యాత మృషిభిర్ధర్మచింతకైః ॥7॥

సంతానంకొరకు, విజయంకొరకు, సంపదలకొరకు, స్వర్గంకొరకు ధర్మశాస్త్రమర్మములు (రహస్యములు) తెలిసిన ఋషులు చేసే దానం కామ్యదానం అంటారు.

ఈశ్వరప్రీణనార్థాయ బ్రహ్మవిత్సు ప్రదీయతే ।
చేతసా సత్త్వయుక్తేన దానం తద్విమలం శివమ్ ॥8॥

భగవంతుని సంతోషింప చేయుటకు బ్రహ్మతత్త్వమెరిగినవారికి సాత్త్వికస్వభావం కలిగిన ఇచ్చే దానమును విమలదానం అంటారు. ఇది చాల శుభప్రదం, మంగళప్రదం.

ఇక్షుభిః సంతతాం భూమిం యవగోధుమశాలినీమ్ ।
దదాతి వేదవిదుషే స న భూయోఽభిజాయతే ॥9॥

యవలు (బార్లీ), చెరుకు తోటలు, మొక్కజొన్న వంటి పంటలు పండే భూమిని దానం చేసేవారికి మరో జన్మ (పునర్జన్మ) వుండదు.

భూమిదానాత్పరం దానం న భూతం న భవిష్యతి ।
విద్యాం దత్వా బ్రాహ్మణాయ బ్రహ్మలోకే మహీయతే ॥10॥

భూదానమును మించిన దానం ఇప్పటివరకు లేదు. ఇక భవిష్యత్‌లో వుండదు. బ్రాహ్మణునికి విద్యా దానం చేసినవాడు బ్రహ్మలోకమున పాపములన్నిటిని పోగొట్టుకొని సుఖంగా వుంటాడు.

దద్యా దహరహస్తాస్తు శ్రద్ధయా బ్రహ్మచారిణే ।
సర్వపాప వినిర్ముక్తో బ్రహ్మస్థానమవాప్నుయాత్ ॥11॥

నిత్యం శ్రద్ధతో బ్రహ్మచారికి ఆహారమును ఇచ్చేవాడు పాపాలన్నింటిని పోగొట్టుకొని, బ్రహ్మస్థానాన్ని పొందుతాడు.

వైశాఖ్యాం పౌర్ణమాస్యాం తు బ్రాహ్మణాన్సప్త పంచ చ ।
ఉపోష్యాభ్యర్చయేద్విద్వాన్మధునా తిలపిష్టకైః ॥12॥

గంధాదిభిః సమభ్యర్చ్య వాచయేద్వా స్వయం వదేత్ ।
ప్రీయతాం ధర్మరాజేతి యథా మనసి వర్తతే ॥13॥

యావజ్జీవం కృతం పాపం తత్క్షణాదేవ నశ్యతి ।

వైశాఖమాసమున పూర్ణిమనాడు సువాసనద్రవ్యములతోను, తియ్యని నీతివాక్యములతోను పన్నెండు మంది బ్రాహ్మణులను పూజించి తేనె, తెలకపిండి రొట్టెలను దానం చేసినవానికి జీవితంలో చేసిన పాపములు వెంటనే నశిస్తాయి.

కృష్ణాజినే తిలాన్కృత్వా హిరణ్యమయసర్పిషా ॥14॥

దదాతి యస్తు విప్రాయ సర్వే తరతి దుష్కృతమ్ ।

నల్లని జింకచర్మం పై నువ్వులు పోసి బంగారం, తేనె, నెయ్యిని బ్రాహ్మణోత్తమునికి దానం చేయువాడు అన్ని పాపాలను పోగొట్టుకుంటాడు.

ఘృతాన్నముదకం చైవ వైశాఖ్యాం చ విశేషతః ॥15॥

నిర్దిశ్య ధర్మరాజాయ విప్రేభ్యో ముచ్యతే భయాత్ ।

ప్రత్యేకంగా వైశాఖమాసమున బ్రాహ్మణులకు నెయ్యి, అన్నం, నీరు యిచ్చి, ధర్మరాజును తలచుకొంటూ పూజించిన వారు సకలభయాలు తొలిగి సంతోషంగా వుంటారు.

ద్వాదశ్యామర్చయే ద్విష్ణుముపేష్యాఘప్రణాశనమ్ ॥16॥

సర్వపాపవినిర్ముక్తో నరో భవతి నిశ్చితమ్ ।

పక్షంలోని సర్వపాపాలను పోగొట్టే ద్వాదశితిథినాడు శ్రీమహావిష్ణువును పూజించేవాడు తప్పక అన్ని పాపాలను పోగొట్టుకొంటాడు.

యో హి యాం దేవతా మిచ్ఛేత్సమారాధయితుం నరః ॥17॥

బ్రాహ్మణాన్పూజయేద్యత్నా ద్భోజయేద్యోషితః సురాన్ ।
సంతానకామః సతతం పూజయే ద్వై పురందరమ్ ॥18॥

బ్రహ్మవర్చసకామస్తు బ్రాహ్మణాన్ బ్రహ్మనిశ్చయాత్ ।
ఆరోగ్యకామోఽథ రవిం ధనకామో హుతాశనమ్ ॥19॥

కర్మణాం సిద్ధికామస్తు పూజయేద్వై వినాయకమ్ ।

ఏ దేవుని ప్రార్థించవలెనన్న ముందుగా బ్రాహ్మణులను, స్త్రీలను, దేవతలను పూజించాలి. సంతానమును కోరేవాడు ఇంద్రుని, బ్రహ్మవర్చస్సు కోరేవాడు బ్రాహ్మణులను, ఆరోగ్యం కోరేవాడు సూర్యుని, సంపదను కోరేవాడు అగ్నిని, కార్యసిద్ధిని కోరేవాడు వినాయకుని పూజించాలి.

భోగకామో హి శశినం బలకామః సమీరణమ్ ॥20॥

ముముక్షుః సర్వసంసారాత్ ప్రయత్నేనార్చయేద్ధరిమ్ ।
అకామః సర్వకామో వా పూజయేత్తు గదాధరమ్ ॥21॥

భోగములను కోరేవాడు చంద్రుని, బలం కోరేవాడు వాయుదేవుని, సంసార బంధములనుండి విముక్తిని కోరేవాడు మిక్కిలి ప్రయత్నంతో హరిని, కోరికలున్నవాడు, కోరికలు తీరనివాడు గదాధరుడయిన విష్ణువుని పూజించాలి.

వారిదస్తృప్తిమాప్నోతి సుఖమక్షయ్యమన్నదః ।
తిలప్రదః ప్రజామిష్టాం దీపదశ్చక్షురుత్తమమ్ ॥22॥

నీటిని (దానంగా) ఇచ్చినవాడు తృప్తిని పొందుతాడు. అన్నదానం చేసినవాడు సుఖసంతోషాలు పొందుతాడు. నువ్వులదానం చేసినవాడు మంచిసంతానాన్ని పొందుతాడు. దీపదానం చేయువానికి మంచిచూపు కలుగుతుంది.

భూమిదః సర్వమాప్నోతి దీర్ఘమాయుర్హిరణ్యదః ।
గృహదోఽగ్ర్యాణి విశ్వాని రూప్యదో రూపముత్తమమ్ ॥23॥

భూదానం చేసేవాడు అన్నింటినీ పొందుతాడు. బంగారం దానం చేసేవాడు దీర్ఘాయుష్షును పొందుతాడు. గృహదానం చేసేవాడు ఉన్నతమైన భావాలను పొందుతాడు. వెండిదానం చేసేవాడు అందమును పొందుతాడు.

వాసోదశ్చంద్రసాలోక్యమశ్విసాలోక్యమశ్వదః
అనడుద్దః శ్రియం పుష్టాం గోదో బ్రధ్నస్య విష్టపమ్ ॥24॥

నివాసయోగ్యమైన ఇంటిని దానం చేసేవాడు చంద్రమండలమును చేరుతాడు. గుర్రములను దానం చేసేవాడు అశ్వనీదేవతల చెంతకు చేరుతాడు. ఎద్దును దానం చేసేవాడు మిక్కిలి సంపదలు పొందుతాడు. ఆవులను దానమిచ్చేవాడు సూర్యమండలాన్ని చేరుతాడు.

యానశయ్యాప్రదో భార్యా మైశ్వర్యమభయప్రదః ।
ధాన్యదః శాశ్వతం సౌఖ్యం బ్రహ్మదో బ్రహ్మ శాశ్వతమ్ ॥25॥

వాహమును గాని, పడుకొనుటకు పరుపునుగాని దానం చేసిన వానికి మంచి భార్య లభిస్తుంది. భయపడిన వారికి రక్షణను కల్పించువానికి సకల సంపదలు కలుగుతాయి. ధాన్యమును దానం చేసిన వానికి శాశ్వతసుఖం లభిస్తుంది. బ్రహ్మవిద్యను బోధించేవాడు శాశ్వతమైన బ్రహ్మ అవుతాడు.

వేదవిత్సు దదత్జ్ఞానం స్వర్గలోకే మహీయతే ।
గవాం ఘాసప్రదానేన సర్వపాపైః ప్రముచ్యతే ॥26॥

వేదం బాగా తెలిసినవారితో వేదజ్ఞానమును పంచుకొంటే స్వర్గమునందు గౌరవించబడతారు. గోవులకు గడ్డిని దానం చేసినవాడు అనేక పాపముల నుండి ముక్తుడవుతాడు.

ఇంధనానాం ప్రదానేన దీప్తాగ్నిర్జాయతే నరః ।
ఔషధం స్నేహమాహారం రోగిరోగప్రశాంతయే ॥27॥

హోమమునకు ఉపయోగపడు సమిధలు మొదలగు సామాగ్రిని, రోగులగు వారికి రోగం నుండి కోలుకొనుటకు మందులు, సేవలు (ఉపచారము) మరియు ఆహారం యిచ్చేవాడు అగ్నివలె ప్రకాశిస్తాడు.

దదానో రోగరహితః సుఖీ దీర్ఘాయురేవ చ ।
అసిపత్రవ్రతం మార్గం క్షురధారసమన్వితమ్ ॥28॥

తీక్ష్ణాతపం చ తరతి ఛత్రోపానత్ప్రదానతః ।
యద్యదిష్టతమం లోకే యచ్చాస్య దయితం గృహే ॥29॥

తత్తద్గుణవతే దేయం తదేవమక్షయమిచ్ఛతా ।

గొడుగు దానం చేయుటవలన దాటశక్యం గాని అసిపత్రవనమును, అడవి మార్గంగా వుండు నరకమును దాటవచ్చును. ఆ వనంలోని చెట్ల ఆకులు చాలా పదునుగా వుంటాయి. అట్లు దానంచేసిన తీక్షణమైన సూర్యుని కిరణములను తట్టుకొనగలడు. అంతులేని సౌభాగ్యం కొరకు వేదవిదులయిన వారికి ఇంటి యందు తనకు చాలా ఇష్టమయిన వస్తువులను దానమియ్యాలి.

అయనే విషువే చైవ గ్రహణే చంద్రసూర్యయోః ॥30॥

సంక్రాంత్యాదిషు కాలేషు దత్తం భవతి చాక్షయమ్ ।
ప్రయాగాదిషు తీర్థేషు గయాయాం చ విశేషతః ॥31॥

దానధర్మాత్పరో ధర్మో భూతానాం నేహ విద్యతే ।
స్వర్గాదచ్యుతికామేన దానం పాపోపశాంతయే ॥32॥

సమరాత్రిదివాకాలము లందు (విషువత్తు), సూర్యచంద్రగ్రహణముల సమయములలో దానం చేసిన వారికి తరగని సంపదలు సంభవిస్తాయి. ప్రయాగ, గయవంటి పుణ్యప్రదేశములలో చేసే దానధర్మం కంటే ఉత్తమమయిన ధర్మం మరియొకటి వుండదు. శాశ్వత స్వర్గమును పొందటానికి, పాపం ఉపశమించుటకు దానమొక్కటే మార్గం.

దీయమానంతు యో మోహాద్విప్రాగ్నిష్వధ్వరేషు చ ।
నివారయతి పాపాత్మా తిర్యగ్యోనిం వ్రజేన్నరః ॥33॥


మోహం చేత, బ్రాహ్మణులకు, యజ్ఞమునకు, అగ్నిదేవునికి ఆటంకములు కలిగించువాడు మరుజన్మలో పక్షియోనిలో జన్మిస్తాడు.

యస్తు దుర్భిక్షవేలాయామన్నాద్యం న ప్రయచ్ఛతి ।
మ్రియమాణేషు విప్రేషు బ్రహ్మహా స తు గర్హితః ॥34॥

కరువు కాటకములందు బ్రాహ్మణుల కొరకు అన్నాదులను సమర్పించనివాడు బ్రహ్మహత్యాపాతకుడౌతాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే దానధర్మం నామ ఏకపంచాశత్తమో ఉ ధ్యాయః ॥51॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు దానధర్మం అనే పేరుగల యాభైఒకటవ అధ్యాయం సమాప్తం.



ద్విపంచాశత్తమోఽధ్యాయః – యాభైరెండవ అధ్యాయం

ప్రాయశ్చిత్తమ్ – ప్రాయశ్చిత్తం

బ్రహ్మోవాచ – బ్రహ్మ పలికాడు.

అతః పరం ప్రవక్ష్యామి ప్రాయశ్చిత్తవిధిం ద్విజాః ।
బ్రహ్మా చ సురాపశ్చ స్తేయీ చ గురుతల్పగః ॥1॥

పంచ పాతకినస్త్వేతే తత్సంయోగీ చ పంచమః ।
ఉపపాపాని గోహత్యా ప్రభృతీని సురా జగుః ॥2॥

నేను ఇప్పుడు ప్రాయశ్చిత్తవిధానాలను తెలుపుతాను. ఓ బ్రాహ్మణులారా! వినండి. బ్రాహ్మణులను చంపినవాడు, మద్యపానం సేవించువాడు, దొంగతనం చేసేవాడు. గురువులయొక్క పక్క యందు పరుండువాడు, వీరితో కలిసి తిరిగి వీరిని ప్రోత్సహించువాడు ఈ అయిదుగురు పాపులుగా నిశ్చయింపబడ్డారు. వీరిని పంచ మహాపాతకులు అంటారు. గోవులను చంపుట, ఇత్యాది పాపం చేసేవారు ఉపపాపకులుగా పిలవబడతారు.

బ్రహ్మహా ద్వాదశాబ్దాని కుటీం కృత్వా వనే వసేత్ ।
కుర్యాదనశనం వాథ భృగోః పతనమేవ చ ॥3॥

జ్వలంతం వా విశేదగ్నిం జలం వా ప్రవిశేత్స్వయమ్ ।
బ్రాహ్మణార్థే గవార్థే వా సమ్యక్ ప్రాణాన్పరిత్యజేత్ ॥4॥

బ్రహ్మహత్య చేసినవాడు అరణ్యంలో కుటీరం వేసుకొని పన్నెండు సంవత్సరాలు నివసించాలి. లేదా కొండను చదును చేయాలి లేదా తనంతట తాను అగ్నిప్రవేశం చేయాలి. లేదా నీటి(జల) ప్రవేశం చేయాలి. బ్రాహ్మణుల కొరకు గాని, ఆవుల కొరకు గాని తన జీవితమంతా అర్పించాలి.

దత్త్వా దానం చ విదుషే బ్రహ్మహత్యాం వ్యపోహతి ।
అశ్వమేధావభృథకే స్నాత్వా వా ముచ్యతే ద్విజః ॥5॥

పండితునకు దానమీయటం ద్వారా బ్రహ్మహత్యా పాపం తొలగించుకోవచ్చు. అశ్వమేధయాగమును చేసి అవభృత స్నానం చేయడం ద్వారా కూడా పాపముక్తుడు కావచ్చు.

సర్వస్వం వా వేదవిదే బ్రాహ్మణాయ ప్రదాపయేత్ ।
సరస్వత్యాస్తరంగిణ్యాః సంగమే లోకవిశ్రుతే ॥6॥

తన యొక్క సమస్తమునూ వేదం తెలిసిన బ్రాహ్మణులకు ధారపోసి, లోకప్రసిద్ధి చెందిన సరస్వతీనదీ తరంగముల సంగమమునందు స్నానం చేయాలి.

శుద్ధే త్రిసవన స్నాత స్త్రిరాత్రోపోషితో ద్విజః ।
సేతుబంధే నరః స్నాత్వా ముచ్యతే బ్రహ్మహత్యయా ॥7॥

కపాలమోచనే స్నాత్వా వారణాస్యాం తథైవ చ ।

త్రివేణీసంగమమున స్నానం చేసి మూడు రాత్రులు ఉపవాసముంటే పాపం తొలగుతుంది. రామేశ్వరం (సేతుబంధము) నందుగాని, కపాలమోచనమునందుగాని, కాశీయందుగాని స్నానం చేస్తే బ్రహ్మహత్యాపాపం తొలగిపోతుంది.

సురాపస్తు సురాం పీత్వా అగ్నివర్ణాం ద్విజోత్తమః ।
పయోఘృతం వా గోమూత్రం తస్మాత్పాపాత్ప్రముచ్యతే ॥8॥

సురాపానం చేసినవాడు ఆ పాపం నుండి విముక్తుడగుటకు బాగా వేడి చేసిన సారాను, పాలను, నెయ్యి మరియు ఆవు మూత్రమును త్రాగుట వలన పాపవిముక్తుడవుతాడు.

సువర్ణస్తేయీ ముక్తః స్యాన్ముసలేన హతో నృపైః ॥9॥

బంగారమును దొంగిలించినవాడు రాజులచే రోకలితో చంపబడుట ద్వారా ముక్తుడవుతాడు.

చీరవాసా ద్విజోఽ రణ్యే చరే బ్రహ్మహనవ్రతమ్ ।
గురుభార్యాం సమారుహ్య బ్రాహ్మణః కామమోహితః ॥10॥

అవగూహేస్స్త్రియం తప్తాం దీప్తాం కార్ష్ణాయసీం కృతామ్ ।
గుర్వంగనాగామినశ్చ చరేయుర్బ్రహ్మహవ్రతమ్ ॥
చాంద్రాయణాని వా కుర్యాత్పంచ చత్వారి వా పునః ॥11॥

బ్రహ్మహత్యాపాపమును తొలగించుకొనుటకు నారబట్టలు ధరించి, అరణ్యమున నివసించాలి. కామం చేత గురువు భార్యను పొందిన పాపి నల్ల ఇనుముతో చేయబడి, బాగా వేడిగా కాల్చిన స్త్రీ యొక్క విగ్రహమును కౌగిలించుకోవాలి లేక బ్రహ్మవ్రతాన్ని చేయాలి లేదా నలుబది అయిదు చాంద్రాయణవ్రతాలను ఆచరించాలి.

పతితేన చ సంసర్గం కురుతే యస్తు వై ద్విజః ।
స తత్పాపనోదార్థం తస్యైవ వ్రతమాచరేత్ ॥12॥

భ్రష్టులయిన వారి సాంగత్యంచే అటువంటి ద్విజుడు దానివలన మహాపాతకులయిన వారితో సాంగత్యం కలవారును వారికి విధించిన ప్రాయశ్చిత్తములను ఆచరించి, పాపముక్తులు కావాలి. పాపమును పోగొట్టుకొనుటకు బ్రహ్మహత్యావ్రతాన్ని చేయాలి.

తప్తకృచ్ఛ్రం చరేద్వాథ సంవత్సరమతంద్రితః ।
సర్వస్వదానం విధివత్సర్వపాపవిశోధనమ్ ॥13॥

చాంద్రాయణం చ విధినా కృతం చైవాతికృచ్ఛ్రకమ్ ।
పుణ్యక్షేత్రే గయాదౌ చ గమనం పాపనాశనమ్ ॥14॥

ఏమాత్రం నిద్రపోకుండా కష్టములు పడుతూ తనకున్నదంతా దానం చేయాలి లేదా ఒక సంవత్సరం పాటు ఏకాగ్రతతో తప్తకృచ్ఛ్రవ్రతం పాటించాలి. లేదా పాపం తొలగించుకోవటానికి తనకున్న సమస్తాన్ని దానం

చేయాలి. లేదా విధియుక్తంగా చాంద్రాయణవ్రతాన్ని గాని అతికృచ్ఛ్రకవ్రతాన్ని గాని పాటించాలి. లేదా గయమొదలయిన పుణ్యక్షేత్రాలను దర్శించి పాపముక్తుడు కావాలి.

అమావాస్యాం తిథిం ప్రాప్య యః సమారాధయేద్భవమ్ ।
బ్రాహ్మణాన్భోజయిత్వా తు సర్వపాపైః ప్రముచ్యతే ॥15॥

అమావాస్య తిథినాడు శివుని అర్చించి, బ్రాహ్మణులకు భోజనం పెట్టేవారి సకలపాపాలు నశిస్తాయి.

ఉపోషిత చతుర్దశ్యాం కృష్ణపక్షే సమాహితః ।
యమాయ ధర్మరాజాయ మృత్యవే చాంతకాయ చ ॥16॥

వైవస్వతాయ కాలాయ సర్వభూతక్షయాయ చ ।
ప్రత్యేకం తిలసంయుక్తాన్దద్యాత్సప్త జలాంజలీన్ ॥17॥

స్నాత్వా నద్యాం తు పూర్వాహ్ణే ముచ్యతే సర్వపాతకైః ॥18॥

అమావాస్యనాడు ఉదయం నదిలో స్నానంచేసి, నువ్వులతో ఏడు దోసిళ్ళు ధర్మరాజుకు. యమునకు, మృత్యువునకు, వైవస్వతునకు, కాలునకు, సర్వభూతములను నశింపజేసే అనంతునకు వేరువేరుగా తర్పణం గావించిన వారి పాపాలన్నీ నశిస్తాయి.

బ్రహ్మచర్యమధః శయ్యాముపవాసం ద్విజార్చనమ్ ।
వ్రతేష్వేతేషు కుర్వీత శాంతః సంయతమానసః ॥19॥

ప్రశాంతమైన మనస్సుతో, ఇంద్రియనిగ్రహం కలవాడై, బ్రహ్మచర్యవ్రతమును ఆచరిస్తూ నేలమీద పరుండి, ఉపవాసం చేస్తూ బ్రాహ్మణులను పూజించాలి.

షష్ఠ్యాముపోషితో దేవం శుక్లపక్షే సమాహితః ।
సప్తమ్యామర్చయేద్భానుం ముచ్యతే సర్వపాతకైః ॥20॥

పూర్ణిమనుండి ఆరవ రోజున నిశ్చలమనస్సుతో విష్ణువును ఏడవ రోజున సూర్యభగవానుని పూజించేవాడు సమస్తపాపాల నుండి ముక్తుడవుతాడు.

ఏకాదశ్యాం నిరాహారః సమభ్యర్చ్య జనార్దనమ్
ద్వాదశ్యాం శుక్లపక్షస్య మహాపాపైః ప్రముచ్యతే ॥21॥

శుక్లపక్ష ఏకాదశీ, ద్వాదశీ తిథులయందు ఉపవాసంతో జనార్దనుని పూజించినవారి సమస్త మహాపాపాలు తొలగుతాయి.

తపో జపస్తీర్థసేవా దేవబ్రాహ్మణపూజనమ్ ।
గ్రహణాదిషు కాలేషు మహాపాతకనాశనమ్ ॥22॥

గ్రహణసమయాలలో జపం, తపం మరియు పుణ్యతీర్థాలను సేవించుటవలన, దేవతలను బ్రాహ్మణులను పూజించుటవలన పాపాలన్నీ నశిస్తాయి.

యః సర్వపాపయుక్తోఽపి పుణ్యతీర్థేషు మానవః ।
నియమేన త్యజేత్ప్రాణాన్ముచ్యతే సర్వపాతకైః ॥23॥

అనేక పాపములు చేసినవాడెవడైనా పుణ్యతీర్థములయందు నియమానుసారంగా స్నానమాచరిస్తే అచట ప్రాణములను వదలినవాడు అన్ని పాపములనుండి విముక్తుడౌతాడు.

బ్రహ్మఘ్నం వా కృతఘ్నం వా మహాపాతకదూషితమ్ ।
భర్తారముద్ధరేన్నారీ ప్రవిష్టా సహ పావకమ్ ॥24॥

తన భర్తతో సహా స్త్రీ అగ్నిప్రవేశం చేస్తే నీ భర్త బ్రహ్మహత్యాపాతకుడయినా, కృతఘ్నుడైనా మహాపాపములు చేసినవాడైనా ఆ పాపముల నుండి ముక్తుడవుతాడు.

పతివ్రతా తు యా నారీ భర్తుః శుశ్రూషణోత్సుకా ।
న తస్యా విద్యతే పాపమిహలోకే పరత్ర చ ॥25॥

తన భర్తకు సేవ చేయాలనే ఆత్రుత గలిగిన పతివ్రతా స్త్రీకి ఈ లోకమున గాని, పరలోకమున గాని ఎటువంటి పాపాలు అంటవు.

యథా రామస్య సుభగా సీతా త్రైలోక్యవిశ్రుతా ।
పత్నీ దాశరథేర్దేవీ విజిగ్యే రాక్షసేశ్వరమ్ ॥26॥

ఆవిధమైన పాతివ్రత్యమహిమ వలన ముల్లోకములకు తెలిసిన దశరథనందనుడయిన శ్రీ రాముని ధర్మపత్ని, సీతాదేవి లంకేశ్వరుని జయించింది.

ఫల్గుతీర్థాదిషు స్నాతః సర్వాచారఫలం లభేత్ ।
ఇత్యాహ భగవాన్విష్ణుః పురా మమ యతవ్రతాః ॥27॥

ఫల్గువంటి తీర్థములందు స్నానం చేసేవారికి అనేక యజ్ఞయాగములు చేసిన ఫలితం లభిస్తుంది. ఈ విధంగా పూర్వం శ్రీమహావిష్ణువు నాకు తెలిపాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే ప్రాయశ్చిత్తం నామ ద్విపంచాశత్తమోఽధ్యాయః ॥52॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ప్రాయశ్చిత్తం అనే పేరుగల యాభైరెండవ అధ్యాయం సమాప్తం.



త్రిపంచాశత్తమోఽధ్యాయః - యాభైమూడవ అధ్యాయం

నవనిధివర్ణనమ్ - నవనిధివర్ణనం

సూత ఉవాచ - సూతుడు చెప్పాడు.

ఏవం బ్రహ్మాఽబ్రవీచ్ఛ్రుత్వా హరేరష్టనిధీం స్తథా ।
తత్ర పద్మమహాపద్మౌ తథా మకరకచ్ఛపౌ ।
ముకుందనందౌ నీలశ్చ శంఖశ్చైవాపరో నిధిః ॥1॥

సత్యావృద్ధౌ భవన్త్యేతే స్వరూపం కథయామ్యహమ్ ॥2॥

విష్ణువు నుండి తెలిసికొనిన ఎనిమిది నిధులను బ్రహ్మ ఈ విధంగా వివరించాడు. అవి ఏవనగా పద్మం, మహాపద్మం, మకరం, కచ్ఛపం, ముకుందం, నందం, నీలం మరియు శంఖం. నేను ఇపుడు వాటి స్వరూపలక్షణాలను తెలుపుతాను.

పద్మేన లక్షితశ్చైవ సాత్త్వికో జాయతే నరః ।
దాక్షిణ్యసారః పురుషః సువర్ణాదికసంగ్రహమ్ ।
రూప్యాది కుర్యాదద్యాత్తు యతిదేవాదియాజనమ్ ॥3॥

పద్మమనే గుర్తు గల నిధి కలిగిన వ్యక్తి సత్త్వగుణం కలవాడై దేవతాస్వరూపుడౌతాడు. దయామయుడయిన ఆ వ్యక్తి బంగారం, వెండి మొదలగువాటిని సమకూర్చుకొని వాటిని యతీంద్రులకు, దేవతలకు మరియు యజ్ఞయాగములకు వెచ్చిస్తాడు.

మహాపద్మాంకితం దద్యాద్ధనాద్యం ధార్మికాయ చ ।
నిధీం పద్మమహాపద్మౌ సాత్త్వికౌ పురుషౌ స్మృతౌ ॥4॥

మకరేణాంకితః ఖడ్గబాణకుంతాదిసంగ్రహే ।
దద్యాచ్ఛ్రుతాయ మైత్రీం చ యాతి నిత్యం చ రాజభిః ॥5॥

మహాపద్మమనే గుర్తు కలిగినవారు తమ సంపదలన్నిటిని ధర్మాత్ములకు, ధర్మకార్యాలకు వినియోగిస్తారు. పద్మ, మహాపద్మముల నిధుల గుర్తులు కలిగినవారు చాల సాత్త్వికులు. మకరమనే నిధియొక్క గుర్తు కలిగినవారు ఖడ్గములను, బాణములను, బల్లెములను సమకూర్చుకొనువారు అయి వుంటారు. వేదములను అభ్యసించినవారికి వారి సంపదలను ఇస్తారు. ఎల్లప్పుడు రాజులతో స్నేహంగా వుంటారు.

ద్రవ్యార్థం శత్రుణాం నాశం సంగ్రామే చాపి సంవ్రజేత్ ।
మకరః కచ్ఛపశ్చైవ తామసౌ చ నిధీ స్మృతౌ ॥6॥

అలాగే సంపదల కొరకు శత్రువులను యుద్ధమునందు సంహరిస్తుంటారు.మకర కచ్ఛపముల గుర్తులకు చెందిన ఇద్దరూ తమోగుణంచే ఆవరింపబడి వుంటారు.

కచ్ఛపీ విశ్వసేన్నైవ న భుంక్తే న దదాతి చ ।
నిధానముర్వ్యాం కురుతే నిధిః సోఽ ప్యేకపూరుషః ॥7॥

కచ్ఛపనిధి లక్షణములు కలవాడు ఎవరిని నమ్మడు. తను తినడు. ఇతరులకు ఏమీ ఇవ్వడు. ఆ లక్షణం గల ఒక్కడే ఈ భూమండలమునంతను సంపదలతో నింపుతాడు.

రాజసేన ముకుందేన లక్షితో రాజ్యసంగ్రహీ ।
ముక్తభోగో గాయనేభ్యో దద్యాద్వేశ్యాదికాసు చ ॥8॥

ముకుందమనే నిధి లక్షణములు గల పురుషుడు రజోగుణప్రధానుడై, రాజ్యసంపదను పోగుచేసి యథేచ్ఛగా సుఖములను అనుభవిస్తూ, గాయకులు, వేశ్యలు మొదలయిన వారికి దానధర్మాలను చేస్తూ వుంటాడు.

రజస్తమో మహానందీ ఆధారః స్యాత్కులస్య చ ।
స్తుతః ప్రీతోభవతి వై బహుభార్యా భవంతి చ ॥
పూర్వమిత్రేషు శైథిల్యం ప్రీతిమన్యైః కరోతి చ ॥9॥

నంద అను నిధి లక్షణములు కలిగిన వ్యక్తి రాజస, తామస గుణములను కలిగి వుంటాడు. తన కుటుంబ పోషణకు అతడే ఆధారమవుతాడు. పొగడ్తలకు సంతోషిస్తాడు. ఎక్కువ మంది భార్యలను కలిగి వుంటాడు. ఎప్పటికప్పుడు పాతమిత్రులకు దూరమై, క్రొత్త వారి పరిచయాల పట్ల ఆసక్తి కలిగి వుంటాడు.

నీలేన చాంకితః సత్త్వ తేజసా సంయుతో భవేత్ ।
వస్త్రధాన్యాదిసంగ్రాహీ తడాగాది కరోతి చ ॥
త్రైపౌరుషో నిధిశ్చైవ ఆమ్రరామాది కారయేత్ ॥10॥

నిధి నీల లక్షణములు గలవాడు ఎల్లపుడు సత్త్వగుణంతో ప్రకాశిస్తూ వుంటాడు. అతడు వస్త్రములను, ధాన్యములను సమకూర్చుకొంటాడు. చెరువులు ఉద్యానవనాలను, ఆశ్రమాలను నిర్మిస్తాడు.

ఏకస్య స్యాన్నిధిః శంఖః స్వయం భుంక్తే ధనాంతకమ్ ।
కదన్నభుక్పరిజనో న చ శోభనవస్త్రధృక్ ॥11॥

శంఖమనే నిధి లక్షణములు కలవాడు తను సుఖసంతోషములకే పరిమితమవుతాడు. తన సొమ్మును సేవకులకివ్వడు. మంచివస్త్రములు కూడా ధరించడు.

స్వపోషణపరః శంఖీ దద్యాత్పరనరే వృథా ।
మిశ్రావలోకనాన్మిశ్రే స్వభావఫలదాయినః ॥12॥

శంఖ నిధి గలవాడు వృథాగా ఇతరులకు తన సొమ్ము నివ్వడు. ఇచ్చినా అది వృథా అవుతుంది. వేర్వేరు నిధుల లక్షణములున్నవారికి ఫలితములు కూడా వేర్వేరుగా కలిసి వుంటాయి.

నిధీనాం రూపముక్తం తు హరిణాపి హరాదికే
హరిర్భువనకోశాది యథోవాచ తథా వదే ॥13॥

శ్రీ మహావిష్ణువు ఈ విధంగా శివునికి మరియు ఇతరులకు నిధుల యొక్క లక్షణములను వివరించాడు. పూర్వం విష్ణుమూర్తి వివరించిన వాటినే నేను మీకు వివరిస్తున్నాను.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే నవనిధివర్ణనం నామ త్రిపంచాశత్తమో ఽధ్యాయః ॥53॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు నవనిధివర్ణం అనే పేరుగల యాభైమూడవ అధ్యాయం సమాప్తం.



చతుఃపంచాశత్తమోఽధ్యాయః – యాభైనాల్గవ అధ్యాయం
భువనకోశవర్ణనోపయోగి ప్రియవ్రతవంశనిరూపణమ్ – భువనకోశవర్ణనోపయోగి ప్రియవ్రతవంశనిరూపణం

హరిరువాచ – శ్రీమహావిష్ణువు పలికాడు.

అగ్నీఘ్నుశ్చాగ్నిబాహుశ్చ వపుష్మాన్ ద్యుతిమాం స్తథా ।
మేధా మేధాతిథిర్భవ్యః శబలః పుత్ర ఏవ చ ॥
జ్యోతిష్మాన్ దశమో జాతః పుత్రా హ్యేతే ప్రియవ్రతాత్ ॥1॥

ప్రియవ్రతునికి అగ్నీఘ్ను, అగ్నిబాహు, వపుష్మాన్, ద్యుతిమాన్, మేధా, మేధాతిథి, భవ్య, శబల, పుత్ర జ్యోతిష్మంతులనే పదిమంది పుత్రులు కలిగారు.

మేధాగ్ని బాహుపుత్రాస్తు త్రయో యోగపరాయణాః ।
జాతిస్మరా మహాభాగాః న రాజ్యాయ మనో దధుః ॥
విభజ్య సప్త ద్వీపాని సప్తానాం ప్రదదౌ నృపః ॥2॥

ఈ పదిమందిలో మేధా, అగ్నిబాహు, పుత్రులనే వారు యోగమునందు నిమగ్నులైనారు. వారికి రాజ్యకాంక్ష లేదు. వారికి వారి పూర్వజన్మవృత్తాంతం తెలుస్తుంది. రాజగు ప్రియవ్రతుడు ఏడు ద్వీపములను మిగిలిన ఏడుగురు కుమారులకు పంచి ఇచ్చాడు.

యోజనానాం ప్రమాణేన పంచాశత్కోటిరాప్లుతా ।
జలోపరి మహీ యాతా నౌరివాస్తే సరిజ్జలే ॥3॥

భూమి నీటిలో తేలియాడు పడవవలె వున్నది. పరిమాణంలో ఏబదికోట్ల యోజనముల విస్తారముంటుంది. 60,00,00,000 కిలోమీటర్లకు సమానం.

జంబు ప్లక్షద్వయౌ ద్వీపౌ శాల్మలశ్చాపరో హర ।
కుశః క్రౌంచస్తథా శాకః పుష్కరశ్చైవ సప్తమః ॥4॥

ఓ శివా! జంబు ప్లక్ష అను ద్వీపములు రెండూ కలిసి వుంటాయి. తరువాత సింహళ, కుశ, క్రౌంచ, శక, పుష్కరాలు అనునవి. మొత్తము ఏడుద్వీపములు.

ఏతే ద్వీపాః సముద్రైస్తు సప్త సప్తభిరావృతాః ।
లవణేక్షుసురాసర్పిర్దధిదుగ్ధజలాంతకాః ॥5॥

ఒక్కొక్క ద్వీపం మరల ఏడు సముద్రాలచే చుట్టబడి వుంటుంది. అవి ఏవనగా 1. లవణ(ఉప్పు), 2. ఇక్షు (చెరుకు), 3. సుర(మత్తు పానీయము), 4. సర్పి(నెయ్యి), 5. దధి (పెరుగు), 6. దుగ్ధ(పాలు), 7. జల(నీరు)

ద్వీపాత్ ద్విగుణో ద్వీపః సముద్రశ్చ వృషధ్వజ ।
జంబూద్వీపే స్థితో మేరుర్లక్షయోజనవిస్తృతః ॥6॥

వృషధ్వజా! ప్రతి సముద్రం అది చుట్టిన ద్వీపమునకు రెండు రెట్లు వైశాల్యం కలిగి వున్నది. జంబూద్వీపమున వున్న మేరుపర్వతం లక్షయోజనాలు విస్తరించియున్నది.

చతురసీతి సాహస్రైర్యోజనైరస్య చోచ్ఛ్రయః ।
ప్రవిష్టః షోడశాధస్తాద్ ద్వాత్రింశన్మూర్ధ్ని విస్తృతః ॥7॥

దీని ఎత్తు ఎనుబది నాలుగువేల యోజనాలు. దీని లోతు పదహారువేల యోజనాలు. పై పర్వతం ముప్పది రెండువేల యోజనాల విస్తీర్ణం కలిగి వున్నది. పద్మాకారంగా చుట్టబడియున్నది.

అధః షోడశసహస్రః కర్ణికాకారసంస్థితః ।
హిమవాన్హేమకూటశ్చ నిషధశ్చాస్య దక్షిణే ॥
నీలః శ్వేతశ్చ శృంగీ చ ఉత్తరే వర్షపర్వతాః ॥8॥

పదునారు వేల యోజనముల లోతుకలిగి పద్మాకారము నందున్న మేరుపర్వతమునకు దక్షిణమున హిమవత్ పర్వతం, హేమకూటపర్వతం మరియు నిషధ పర్వతాలున్నాయి. మరియు నీలం, శ్వేత శృంగి అనునవి ఉత్తర భాగముననున్నవి.

ప్లక్షాదిషు నరా రుద్ర యే వసంతి సనాతనాః ।
శంకరాథ న తేష్వస్తి యుగావస్థా కథంచన ॥9॥

ఓ శివా! ప్లక్షద్వీపమున నివసించు ప్రజలకు యుగభేదములు లేవు. యుగవిభాగం లేదు మరియు కొన్ని ఇతర ద్వీపాలలోను యిట్లే వుంటుంది.

జంబూద్వీపేశ్వరాత్పుత్రా హ్యగ్నీద్రాభవన్నవ ।
నాభిః కింపురుషశ్చైవ హరివర్ష ఇలావృతః ॥10॥

రమ్యో హిరణ్యవాన్ షష్ఠశ్చ కురుర్భద్రాశ్వ ఏవ చ ।
కేతుమాలే నృపస్తేభ్యస్తః తత్ సంజ్ఞాన్ ఖణ్డకాన్దదౌ ॥11॥

నాభేస్తు మేరుదేవ్యాం తు పుత్రోఽభూదృషభో హర ।
తత్పుత్రో భరతో నామ శాలగ్రామే స్థితో వ్రతీ ॥12॥

జంబూ ద్వీపమునకు రాజు అయిన అగ్నీద్రాకు తొమ్మిది మంది కుమారులు కలరు. వారిపేర్లు; నాభి కింపురుషుడు; హరివర్షుడు; ఇలావృతుడు, రమ్యుడు, హిరణ్యవంతుడు, షష్ఠుడు, కురువు, భద్రాశ్వుడు మొదలగువారు తొమ్మిదిమంది. కేతుమాల అనురాజు తనకుమారులకు ఈ ద్వీపములోని భాగాలను పంచాడు. కాలక్రమమున అవి వారి పేరున ప్రసిద్ధికెక్కాయి. నాభి అనే అతను మేరుదేవిని వివాహమాడాడు. అతనికి వృషభుడు కలిగాడు. అతని పుత్రుడే భరతుడు. అతడు సాలగ్రామమున పవిత్రహోమములు చేశాడు.

సుమతిర్భరతస్యాభూ త్పుత్రస్తేజసోఽభవత్ ।
ఇంద్రద్యుమ్నశ్చ తత్పుత్రః పరమేష్ఠీ తతః స్మృతః ॥13॥

భరతుని కుమారుడు సుమతి. సుమతి కుమారుడు తేజస్సు. అతని కుమారుడు ఇంద్రద్యుమ్నుడు. అతని కుమారుడు పరమేష్ఠి.

ప్రతీహారశ్చ తత్పుత్రః ప్రతిహర్తా తదాత్మజః ।
సుతస్తస్మాదధో జాతః ప్రస్తారస్తత్సుతో విభుః ॥14॥

అతని కుమారుడు ప్రతీహారుడు. ప్రతీహారుని కుమారుడు ప్రతిహర్తుడు. అతని కుమారుడు ప్రస్తారుడు. అతనికి విభుడు అనే కుమారుడు కలిగాడు.

పృథుశ్చ తత్సుతో నక్తో నక్తస్యాపి గయః స్మృతః ।
నరో గయస్య తనయస్తత్పుత్రో బుద్ధిరాట్ తతః ॥15॥

విభువు యొక్క కుమారుడు పృథువు. అతని కుమారుడు నక్తుడు. నక్తుని కుమారుడు గయుడు. గయుని కుమారుడు నరుడు. నరుని కుమారుడు బుద్ధిరాట్.

తతో ధీమాన్ మహాతేజా భౌవనస్తస్య చాత్మజః ।
త్వష్టా త్వష్టుశ్చ విరజా రజస్తస్యాప్యభూత్సుతః ॥
శతజిద్రజతస్తస్య విష్వగ్జ్యోతిః సుతః స్మృతః ॥16॥

బుద్ధిరాట్‌కు నలుగురు కొడుకులు వారు చాలా తెలివిగలవారు, బుద్ధిమంతులు, కాంతమంతులు. వారి పేర్లు త్వష్ట, త్వష్టువు, విరజుడు, రజస్సు. రజస్సు కుమారుడు శతజిత్. అతని కుమారుడు విష్వగ్జ్యోతి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే భువనకోశవర్ణనోపయోగి ప్రియవ్రతవంశనిరూపణం నామ చతుఃపంచాశత్తమోఽధ్యాయః ॥54॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు భువనకోశవర్ణనోపయోగి ప్రియవ్రతవంశనిరూపణం అనే పేరుగల యాభైనాల్గవ అధ్యాయం సమాప్తం.



పంచపంచాశత్తమోఽధ్యాయః - యాభైఐదవ అధ్యాయం

భువనకోశవర్ణనమ్ - భువనకోశవర్ణనం

హరిరువాచ - శ్రీమహావిష్ణువు పలికాడు.

మధ్యే త్విలావృతో వర్షో భవేత్ భద్రాశ్వః పూర్వతోఽద్భుతః ।
పూర్వదక్షిణతో వర్షో హిరణ్వాన్ వృషభధ్వజ ॥1॥

తతః కింపురుషో వర్షో మేరోర్దక్షిణతః స్మృతః ।
భారతో దక్షిణే ప్రోక్తో హరిర్దక్షిణపశ్చిమే ॥2॥

ఓ వృషభధ్వజా! ఇలావృత రాజ్యం మధ్యలో వున్నది. అద్భుతమైన భద్రాశ్వం తూర్పుదిక్కున వున్నది. ఆగ్నేయమునందు హిరణ్వంతం కింపురుష వర్షం మేరు పర్వత దక్షిణభాగమున నున్నది. భరతవర్షం దక్షిణభాగమున వున్నది. నైఋతియందు హరివర్షమున్నది.

పశ్చిమే కేతుమాలశ్చ రమ్యకః పశ్చిమోత్తరే ।
ఉత్తరే చ కురోర్వర్షః కల్పవృక్షసమావృతః ॥3॥

కేతుమాల పశ్చిమభాగమున కలదు. రమ్యకం వాయవ్యమున కలదు. ఉత్తరమునవున్న కురువర్షం కల్పవృక్షములతో కప్పబడి వున్నది.

సిద్ధిః స్వాభావికీ రుద్ర! వర్జయిత్వా తు భారతమ్ ।
ఇంద్రద్వీపః కశేరుమాంస్తామ్రవర్ణో గభస్తిమాన్ ॥4॥

నాగద్వీపః కటాహశ్చ సింహలో వారుణస్తథా ।
అయం తు నవమస్తేషాం ద్వీపః సాగరసంవృతః ॥5॥

ఓ శివా! భరతవర్షంలో తప్ప మిగతా అన్ని చోట్ల సర్వ సాధారణంగా సిద్ధి ప్రకృతిసిద్ధం. సముద్రం చుట్టబడిన తొమ్మిది ద్వీపములు ఏవనగా - ఇంద్రద్వీపం, కశేరుమంతం, తామ్రవర్ణం, గభస్తిమంతం, నాగద్వీపం, కటాహద్వీపం, సింహళం, వారుణం, భరతద్వీపం.

పూర్వే కిరాతాస్తస్యాస్తే పశ్చిమే యవనాః స్థితాః ।
ఆంధ్రా దక్షిణతో రుద్ర తురుష్కాస్త్వపి చోత్తరే ॥
బ్రాహ్మణాః క్షత్రియాః వైశ్యాః శూద్రాశ్చాంతరవాసినః ॥6॥

తూర్పు భాగములందు కిరాతకులు, పడమరభాగమున యవనులు, దక్షిణభాగమున ఆంధ్రులు, ఉత్తర భాగమున తురకలు (తురుష్కులు) ఉండేవారు. బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు మధ్యభాగమున నివసించేవారు.

మహేంద్రో మలయః సహ్యః శక్తిమానృక్షపర్వతః ।
వింధ్యశ్చ పారిభద్రశ్చ సప్తాత్ర కులపర్వతాః ॥7॥

మహేంద్రం, మలయం, సహ్య, శక్తిమంతం, ఋక్షం (నర్మదానదీ తీరమున వున్నది) వింధ్యం, పారిభద్రం అనునవి ఏడు కులపర్వతములుగా ప్రసిద్ధికెక్కినవి.

వేదస్మృతిర్నర్మదా చ వరదా సురసా శివా ।
తాపీ పయోష్ణీ సరయూ కావేరీ గోమతీ తథా ॥8॥

గోదావరీ భీమరథీ కృష్ణవర్ణా మహానదీ ।
కేతుమాలా తామ్రపర్ణీ చన్ద్రభాగా సరస్వతీ ॥9॥

ఋషికుల్యా చ కావేరీ మృతగంగా పయస్వినీ ।
విదర్భా చ శతద్రుశ్చ నద్యః పాపహరాః శుభాః ॥
ఆసాం పిబంతి సలిలం మధ్యదేశాదయో జనాః ॥10॥

పవిత్రనదులు వేదస్మృతి, నర్మద, వరద, సురస, శివ, తాపి, పయోష్ణి, సరయు, కావేరి, గోమతి. గోదావరి, భీమరథి, కృష్ణవర్ణ, మహానది, కేతుమాల, తామ్రపర్ణి, చంద్రభాగ, సరస్వతి, ఋషికుల్య, కావేరి, మత్తగంగ(మృతగంగ), పయస్విని, విదర్భ, శతద్రువు మొదలగునవి ప్రసిద్ధమైన నదులు. ఇవి మంగళప్రదాలు మరియు సమస్త పాపాలను పోగొడుతాయి. మధ్యప్రాంతములో నివసించు ప్రజలు ఈ నదులలోని నీటిని త్రాగుతారు.

పాంచాలాః కురవో మత్స్యాః యౌధేయాః సపటచ్చరాః ।
కుంతయః శూరసేనాశ్చ మధ్యదేశజనాః స్మృతాః ॥11॥

పాంచాలురు, కురవలు, మత్స్యులు, యౌధేయులు, సపటచ్చరులు, కుంతులు, శూరసేనులు వీరు మధ్యదేశవాసులు.

వృషధ్వజ! జనాః! పాద్మాః సూతమాగధచేదయః ।
కాషాయాశ్చ విదేహాశ్చ పూర్వస్యాం కోసలాస్తథా ॥12॥

ఓ శివా! పద్మలు, సూతులు, మాగధులు, చేదులు, కాషాయులు, విదేహులు మరియు కోసలదేశస్థులు తూర్పుప్రాంతమున నివసించు ప్రజలు.

కలింగ వంగపుండ్రాంగా వైదర్భా మూలకాస్తథా ।
వింధ్యాంతర్నిలయా దేశాః పూర్వదక్షిణతః స్మృతాః ॥13॥

వింధ్య పర్వత శ్రేణులలో ఆగ్నేయంగా కళింగ, వంగ, పుండ్ర, అంగ, వైదర్భ, మూలక దేశాలున్నాయి.

పులిందాశ్మకజీమూత నయరాష్ట్రనివాసినః ।
కర్ణాటాః కాంబోజా ఘాటా దక్షిణాపథవాసినః ॥14॥

పులిందులు, అశ్మాక, జీమూత, నయ, కర్ణాటులు, కాంభోజులు మరియు ఘటులు వీరు దక్షిణాపథమున జీవిస్తారు.

అంబష్ఠ ద్రవిడా లాటాః కంభోజాః స్త్రీముఖాః శకాః ।
ఆనర్తవాసినశ్చైవ జ్ఞేయా దక్షిణపశ్చిమే ॥15॥

అంబష్ఠులు, ద్రవిడులు, లాటులు, కంభోజులు, స్త్రీముఖులు, శకులు, మరియు ఆనర్తదేశపు ప్రజలు నైరుతి ప్రాంతమున నివసిస్తారు.

స్త్రైరాజ్యా సైంధవా మ్లేచ్ఛాః నాస్తికా యవనాస్తథా ।
పశ్చిమేన చ విజ్ఞేయా మాధురా నైషధైః సహ ॥16॥

స్త్రైరాజ్యులు, (ఆడవారిచే పరిపాలింపబడువారు) సైంధవులు, మ్లేచ్ఛులు, నాస్తికులు, యవనులు, మాధురులు మరియు నిషధులు, వీరు పశ్చిమ ప్రాంతమున నివసిస్తారు.

మాండవ్యాశ్చ తుషారాశ్చ మూలికాశ్వముఖాః ఖశాః ।
మహాకేశాః మహానాశ దేశాస్తూత్తరపశ్చిమే ॥17॥

మాండవ్యులు, తుషారులు, మూలికలు, అశ్వముఖులు, ఖశులు, మహాకేశులు, మహానాశులు వీరు వాయవ్య ప్రాంతమున నివసిస్తారు.

లంబకాస్తననాగాశ్చ మాద్రగాంధారబాహ్లికాః ।
హిమాచలాలయా మ్లేచ్ఛా ఉదీచీం దిశమాశ్రితాః ॥18॥

లంబకులు, స్తననాగులు, మాద్రులు, గాంధారులు, బాహ్లికులు, మరియు మ్లేచ్ఛులు, హిమాలయ పర్వతశ్రేణులయందు ఉత్తరప్రాంతములను ఆక్రమించుకొని నివసిస్తారు.

త్రిగర్త–నీల–కోలాభ–బ్రహ్మపుత్రాః సటంకణాః ।
అభీషాహాః సకాశ్మీరా ఉదక్పూర్వేణ కీర్తితాః ॥19॥

త్రిగర్తులు, నీలకోలురు, బ్రహ్మపుత్రులు, సటంకణులు, అభీషహ మరియు కాశ్మీరులు ఈశాన్యప్రాంతమున నివసిస్తారు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే భువనకోశవర్ణనం నామ పఞ్చపఞ్చాశత్తమోఽధ్యాయః ॥55॥

శ్రీ గరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశంలో ఆచారకాండయందు భువనకోశవర్ణనం అనే పేరుగల యాభైఐదవ అధ్యాయం సమాప్తం.



షట్ పంచాశత్తమోऽధ్యాయః – యాభైఆరవ అధ్యాయం

భువనకోశవర్ణనమ్ – భువనకోశవర్ణనం

హరిరువాచ – శ్రీమహావిష్ణువు చెప్తున్నాడు.

సప్త మేధాతిథేః పుత్రా ప్లక్షద్వీపేశ్వరస్య చ ।
జ్యేష్ఠః శాంతభవో నామ శిశిరస్తదనంతరః ॥1॥

సుఖోదయః తదానంద శివః క్షేమక ఏవ చ ।
ధ్రువశ్చ సప్తమస్తేషాం ప్లక్షద్వీపేశ్వరా హి తే ॥2॥

ప్లక్షద్వీపమునకు రాజైన మేధాతిథికి ఏడుగురు కుమారులు వారు వరుసగా, శాన్తభవుడు, శిశిరుడు, సుఖోదయుడు, నందుడు, శివుడు, క్షేమకుడు, మరియు ధ్రువుడు. వారందరూ ప్లక్షద్వీపమును పరిపాలించారు.

గోమేదశ్చైవ చంద్రశ్చ నారదో దుందుభిస్తథా ।
సోమకః సుమనాః శైలో వైభ్రాజశ్చాత్ర సప్తమః ॥3॥

ఆ ద్వీపములో గోమేదుడు, చంద్రుడు, నారదుడు, దుందుభి, సోమకుడు, సుమనస్సు, వైభ్రాజుడు అనే ఏడు పర్వతములు కూడా ఉన్నాయి.

అనుతప్తా శిఖీ చైవ విపాశా త్రిదివా క్రముః ।
అమృతా సుకృతా చైవ సప్తైతాస్తత్ర నిమ్నగాః ॥4॥

అలాగే అనుతప్త, శిఖి, విపాశ, త్రిదివ, క్రమ, అమృత, సుకృత అను ఏడు నదులు కూడా ఉన్నాయి.

వపుష్మాన్ శాల్మలస్యేశస్తత్సుతా వర్షనామకాః ।
శ్వేతోऽథ హరితశ్చైవ జీమూతో రోహిత స్తథా ॥5॥

వైద్యుతో మానసశ్చైవ సప్రభశ్చాపి సప్తమః ।
కుముదశ్చోన్నతో ద్రోణో మహిషోऽథ బలాహకః ॥
క్రౌంచః కకుద్మాన్ హ్యేతే వై గిరయః సరితస్త్విమాః ॥6॥

వపుష్మంతుడు అను రాజు సింహళద్వీపమును పాలించాడు. అతని కుమారులను వర్షులంటారు. వారు వరుసగా శ్వేత, హరిత, జీమూత, రోహిత, వైద్యుత, మానస, సప్రభులు అని ఏడుగురు. కుముద, ఉన్నత, ద్రోణ, మహిష, బలాహక, క్రౌంచ, కకుద్మంతాలు అని ఏడు పర్వతాలు వుండేవి.

యోనిస్తోయా వితృష్ణా చ చంద్రా శుక్లా విమోచనీ ।
విధృతిః సప్తమీ తాసాం స్మృతాః పాపప్రశాంతిదాః ॥7॥

అలాగే యోని, తోయ, వితృష్ణ, చంద్ర, శుక్ల, విమోచని, విధృతి అను ఏడు నదులు పాపములను పోగొట్టడానికి ప్రసిద్ధికెక్కాయి.

జ్యోతిష్మతః కుశద్వీపే సప్త పుత్రాః శృణుష్వ తాన్ ।
ఉద్భిదో వేణుమాంశ్చైవ ద్వైరథో లంబనో ధృతిః ॥
ప్రభాకరోఽథ కపిలస్తన్నామా వర్షపద్ధతిః ॥8॥

కుశద్వీపమునకు రాజయిన జ్యోతిష్మంతునికి ఏడుగురు కుమారులు. వారి యొక్క పేర్లను విను. వారు ఉద్భిదుడు, వేణుమంతుడు, ద్వైరథుడు, లంబనుడు, ధృతి, ప్రభాకరుడు, కపిలుడు.

విద్రుమో హేమశైలశ్చ ద్యుతిమాన్పుష్పవాంస్తథా ।
కుశేశయో హరిశ్చైవ సప్తమో మందరాచలః ॥9॥

విద్రుమం, హేమశైలం, ద్యుతిమంతం, పుష్పవంతం, కుశేశయం, హరి, మందరం పర్వతముల పేర్లు.

ధూతపాపా శివా చైవ పవిత్రా సమ్మతిస్తథా ।
విద్యుదంభా మహాకాశా సర్వపాపహరాస్త్విమాః ॥10॥

ధూతపాప, శివ, పవిత్ర, సమ్మతి విద్యుదంబ, మహాకాశ అనే నదులన్నీ సమస్త పాపాలను పోగొట్టేవి.

క్రౌంచద్వీపే ద్యుతిమతః పుత్రాః సప్త మహాత్మనః ।
కుశలో మందగశ్చోష్ణః పీవరోఽథాంధకారకః ॥
మునిశ్చ దుందుభిశ్చైవ సప్తైతే తత్సుతా హర ॥11॥

ఓ శివా! క్రౌంచద్వీపమున ద్యుతిమంతునికి పరమాత్మస్వరూపులయిన ఏడుగురు కుమారులు కలిగారు. వారు వరుసగా, కుశలుడు, మందగుడు, ఉష్ణుడు, పీవరుడు, అంధకారకుడు, ముని, దుందుభి.

క్రౌంచశ్చ వామనశ్చైవ తృతీయశ్చాంధకారకః ।
దివావృత్ పంచమశ్చాన్యో దుందుభిః పుండరీకవాన్ ॥12॥

గౌరీ కుముద్వతీ చైవ సంధ్యా రాత్రిర్మనోజవా ।
ఖ్యాతిశ్చ పుండరీకా చ సప్తైతా వర్షనిమ్నగాః ॥13॥

ఏడు పర్వతములు వరసగా క్రౌంచ, వామన, అంధకారక, దివావృత్, మహాశైల, దుందుభి, పుండరీకాలు అనునవి. గౌరి, కుముద్వతి, సంధ్య, రాత్రి, మనోజవ, ఖ్యాతి, పుండరీక అనునవి ఏడు సరిహద్దు నదులుగా ప్రవహించేవి.

శాకద్వీపేశ్వరాద్భవ్యాత్సప్త పుత్రాః ప్రజజ్ఞిరే ।
జలదశ్చ కుమారశ్చ సుకుమారో మశీనకః ॥
కుసుమోదః సమోదార్కిః సప్తమశ్చ మహాద్రుమః ॥14॥

శాకాద్వీపమును పరిపాలించే రాజుకు ఏడుగురు కుమారులు. వారు వరుసగా జలద, కుమార, సుకుమార, మశీనక, కుసుమోద, నమోదార్కి, మహాద్రుములు.

సుకుమారీ కుమారీ చ నలినీ ధేనుకా చ యా ।
ఇక్షుశ్చ వేణుకా శ్చైవ గభస్తీ సప్తమీ తథా ॥15॥

సుకుమారి, కుమారి, నలిని, ధేనుక, ఇక్షువు, వేణుక, గభస్తి అనునవి ఏడు నదులు అచ్చట ప్రవహించేవి.

శబలాత్పుష్కరేశాచ్చ మహావీరశ్చ ఘాతకిః ।
అభూద్వర్షద్వయం చైవ మానసోత్తరపూర్వతః ॥16॥

శబల, పుష్కరద్వీపమును పాలించే రాజు ఘాతకి అను పరాక్రమవంతుని కుమారునిగా పొందాడు. ఈ రెండు దేశములు మానసోత్తరపర్వతం వద్ద ఉండేవి.

యోజనానాం సహస్రాణి ఊర్ధ్వం పఞ్చాశదుచ్ఛ్రితః ।
తావచ్చైవ చ విస్తీర్ణః సర్వతః పరిమండలః ॥17॥

ఈ పర్వతం వేయి యోజనములు ఎత్తు. దీని శిఖరము అయిదు వేల యోజనములు ఎత్తు. అన్ని వైపుల కైవారం అంతే వుంటుంది.

స్వాదూదకేనోదధినా పుష్కరః పరివేష్టితః ।
స్వాదూదకస్య పురతో దృశ్యతే లోకసంస్థితిః ॥18॥

ద్విగుణా కాంచనీ భూమిః సర్వజంతువివర్జితా ।
లోకాలోకస్తతః శైలో యోజనాయుత విస్తృతః ॥
తమసా పర్వతో వ్యాప్త స్తమోఽప్యండకటాహతః ॥19॥

పుష్కరద్వీపమంతయు సంధులతోటి, సముద్రజలంతో చుట్టబడి తియ్యని నీటితో ప్రవహిస్తోంది. ఆ నీటిని చూచుటకు ముందుగా అచ్చట ప్రదేశం అన్నియు ప్రజలచే, బంగారు భూములచే, అన్నిరకముల జంతువులచే సగం ప్రదేశం ఆక్రమించుకొని వున్నాయి. తరువాత జంతుజాలం లేదు. అక్కడ వెయ్యి యోజనములు వ్యాపించిన లోకాలోకమను పర్వతము నందలి కొంతభాగం మిక్కిలి చీకటితో వ్యాపించివుండేది. మిగతా భాగం చీకటి లేక వెలుతురుతో కూడియున్నది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే భువనకోశవర్ణనం నామ షట్ పంచాశత్తమోఽధ్యాయః ॥56॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు భువనకోశవర్ణనం అనే పేరుగల యాభైఆరవ అధ్యాయం సమాప్తం.

సప్తపంచాశత్తమోఽధ్యాయః – యాభైఏడవ అధ్యాయం

భువనకోశగత పాతాలనరకాదినిరూపణమ్ – భువనకోశగత పాతాలనరకాదినిరూపణం

హరిరువాచ – శ్రీమహావిష్ణువు చెప్పాడు.

సప్తతిస్తు సహస్రాణి భూమ్యుచ్ఛ్రాయోఽపి కథ్యతే ।
దశసాహస్రమేకైకం పాతాలం వృషభధ్వజ ॥1॥

ఓ వృషభధ్వజా! పాతాళలోకం నుండి భూమి ఎత్తు డెబ్బది వేల యోజనములు, క్రింది లోకాలు ఏడు ఒక్కొక్కటి పదివేలయోజనములు క్రిందకు వుంటాయి.

అతలం వితలం చైవ నితలం చ గభస్తిమత్ ।
మహాఖ్యం సుతలం చాగ్ర్యం పాతాలం చాపి సప్తమమ్ ॥2॥

ఓ శివా! అతలం, వితలం, నితలం, గభస్తిమంతం, మహాతలం, సుతలం, పాతాళం అనునవి ఏడు క్రిందిలోకాలు.

కృష్ణా శుక్లారుణా పీతా శర్కరా శైలకాంచనా ।
భూమయస్తత్ర దైతేయా వసంతి చ భుజఙ్గమాః ॥3॥

అక్కడ నలుపు, తెలుపు, ఎరుపు, పసుపు, బంగారు రంగులలో పర్వతాలు వున్నాయి. అచటి ప్రదేశములందు రాక్షసులు, పాములు నివసించేవి.

రౌద్రే తు పుష్కరద్వీపే నరకాః సంతి తాన్ శృణు ।
రౌరవః శూకరో రోధస్తాలో(బోధ) విశసనస్తథా ॥4॥

మహాజ్వాలస్తప్తకుంభో లవణోఽథ విమోహితః ।
రుధిరోఽథ వైతరణీ కృమిశః కృమిభోజనః ॥5॥

అసిపత్రవనః కృష్ణో నానాభక్షశ్చ దారుణః ।
తథా పూయవహః పాపో వహ్నిజ్వాలోర్ధ్వవోఽశివః ॥6॥

సందంశః కృష్ణసూత్రశ్చ తమశ్చావీచిరేవ చ ।
శ్వభోజనోఽథాప్రతిష్ఠోష్ణవీచిర్నరకాః స్మృతాః ॥7॥

అతిభయంకరమైన పుష్కరద్వీపమునందు నరకములన్నియూ ఉన్నాయి. ఇచ్చట వాటి పేర్లను తెలుపుతున్నాను. రౌరవం, శూకరం, రోధం, తాలం, విశసనం, మహాజ్వాలం, తప్తకుంభం, లవణం, విమోహితం, రుధిరం, వైతరణి, కృమిశం, కృమిభోజనం, అసిపత్రవనం, కృష్ణం, అతి భయంకరమైన నానాభక్షం, పూయవహం,

పాప, వహ్నిజ్వాలం, అశివం, సందంశం, కష్టసూత్రం, తమం, ఆవీచిం, శ్వభోజనం, అప్రతిష్ఠం, ఉష్ణవీచి అనేవి నరకముల పేర్లు.

పాపినస్తేషు పచ్యంతే విషశస్త్రాగ్నిదాయినః ।
ఉపర్యుపరి వై లోకాః రుద్ర భూతాదయః స్థితాః ॥8॥

ఓ శివా! ఎవరు విషప్రయోగం చేస్తారో, ఆయుధాలుపయోగించి చంపుతారో, ఇండ్లకు నిప్పు అంటిస్తారో అట్టి పాపులందరు ఇచ్చట ఉడకబెట్టబడతారు. ఈ లోకములు ఒకదానిపై ఒకటి వున్నాయి.

వారి వహ్న్యనిలాకాశే వృతం భూతాదినా చ తత్ ।
తదండం మహతా రుద్ర! ప్రధానేన చ వేష్టితమ్ ॥9॥


అఖండం దశగుణం వ్యాప్తం వ్యాప్య నారాయణః స్థితః ॥10॥

అనేకమైన భూతములు ఈ క్రమంలో వ్యాపించియుంటాయి.

ఓ శివా! ఈ అండం బ్రహ్మాండంచే చుట్టబడి ఉన్నది. అండం నీరు, నిప్పు, వాయువు, ఆకాశంతో వ్యాప్తమై వున్నది. శ్రీమన్నారాయణుడు అండమున కంటె పదిరెట్లు స్థానం ఆక్రమించుకొని వుంటాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే భువనకోశగత పాతాలనరకాది నిరూపణం నామ సప్తపంచాశత్తమోఽధ్యాయః ॥57॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు భువనకోశగత పాతాల నరకాదినిరూపణం అనే పేరుగల యాభైఏడవ అధ్యాయం సమాప్తం.



అష్టపంచాశత్తమోఽధ్యాయః - యాభైఎనిమిదవ అధ్యాయం

భువనకోశవర్ణనమ్ - భువనకోశవర్ణనం

హరిరువాచ - శ్రీమహావిష్ణువు తెలుపుతున్నాడు.

వక్ష్యే ప్రమాణసంస్థానే సూర్యాదీనాం శృణుష్వ మే ।
యోజనానాం సహస్రాణి భాస్కరస్య రథో నవ ॥1॥

నేను ఇపుడు సూర్యుడు మరియు ఇతర గ్రహముల యొక్క స్థితిగతులు వాటియొక్క కొలతలు చెబుతాను విను! సూర్యునికి రథం తొమ్మిది వేల యోజనముల విస్తీర్ణం కలిగియుంటుంది.

ఈశాదండస్తథైవాస్య ద్విగుణో వృషభధ్వజ ।
సార్ధకోటిస్తథా సప్త నియుతాన్యధికాని చ ॥2॥

యోజనానాం తు తస్యాక్ష స్తత్ర చక్రం ప్రతిష్ఠితమ్ ।
త్రినాభిమతిపంచారే షణ్ణేమిన్యక్షయాత్మకే ॥3॥

ఓ శివా! దీని యొక్క ఇరుసు రెండు రెట్లు పరిమాణంలో వుంటుంది. దీని చక్రంలోని భాగం ఒకటిన్నర కోట్ల యోజనములుంటుంది. దీనికి చక్రం బిగించబడియుంటుంది. దీనికి మూడు ప్రధానమైన మధ్య అతుకులు వుంటాయి. అయిదు కమ్ములు, ఆరు చక్రములుంటాయి.

సంవత్సరమయే కృత్స్నం కాలచక్రం ప్రతిష్ఠితమ్ ।
చత్వారింశత్సహస్రాణి ద్వితీయోఽక్షో వివస్వతః ॥4॥

ఒక సంవత్సర పూర్తికాలమున ఈ చక్రం ఒకసారి తిరుగుట పూర్తి అవుతుంది. సూర్యుని రథం యొక్క రెండవ భ్రమణం చుట్టూ తిరుగుట నలబది వేల యోజనములు పరిమాణం వుంటుంది.

పంచాన్యాని తు సార్ధాని స్యందస్య వృషభధ్వజ ।
అక్షప్రమాణముభయోః ప్రమాణం తు యుగార్ధయోః ॥5॥

హ్రస్వోఽక్ష స్తద్యుగార్ధేన ధ్రువాధారే రథస్య వై ।
ద్వితీయేఽక్షే తు తచ్చక్రం సంస్థితం మానసాచలే ॥6॥

మిగతా అయిదు ఒక్కొక్కటి సగం కొలతలు కలిగివుంటాయి. ఓ ఎద్దుచిహ్నం గల దేవా! (శివా) రెండు అక్షముల విస్తీర్ణం ఒక్కొక్కటి చక్రం భ్రమించుటలో సగం. రథం యొక్క చిన్న అక్షం ధ్రువనక్షత్రం దగ్గర చక్రభ్రమణంలో సగము వుంటుంది. రెండవ చక్రం మానసపర్వతప్రాంతమున వుంటుంది.

గాయత్రీ సంవృహత్యుష్ణిగ్జగతీ త్రిష్టుబేవ చ ।
అనుష్టుప్పంక్తిరిత్యుక్తాశ్ఛన్దాంసి హరయో రవేః ॥7॥

గాయత్రి సంవృహతి, ఉష్ణికీ, జగతి, త్రిష్టుప్పు, అనుష్టుప్పు, మరియు పంక్తి ఈ ఛందస్సులు ఏడు సూర్యుని గుర్రాలు.

ధాతా క్రతుస్థలా చైవ పులస్త్యో వాసుకిస్తథా ।
రథకృద్ గ్రామణీర్హేతిస్తుంబురుశ్చైత్రమాసకే॥8॥

అర్యమా పులహశ్చైవ రథౌజాః పుంజికస్థలా ।
ప్రహేతిః కచ్ఛనీరశ్చ నారదశ్చైవ మాధవే ॥9॥

మిత్రోஉత్రిస్తక్షకో రక్షః పౌరుషేయోஉథ మేనకా ।
హాహా రథస్వనశ్చైవ జ్యేష్ఠే భానో రథే స్థితాః ॥10॥

చైత్రమాసమున ధాత (ఆదిత్య) క్రతుస్థలా(అప్సరస), పులస్త్య(ముని), వాసుకి (పాము) రథకృత్ (యక్షుడు) గ్రామణీ హేతి (రాక్షస గణములు) తుంబురులు (గంధర్వుడు) సూర్యుని యందు నివసిస్తారు. వైశాఖ మాసము నందు అర్యమన్ (సూర్యుడు) పులహ (ఋషి) రతంజస్ (యక్షుడు) పుంజికస్థలా (అప్సరస) ప్రహేతి (రాక్షసగణము) కచ్ఛనీర (పాము) నారదులు (గంధర్వుడు) సూర్యమండలమున వుంటారు. జ్యేష్ఠమాసమున మిత్ర (సూర్యుడు) అత్రి (ముని) తక్షక (పాము) రక్ష పౌరుషేయ (రాక్షస గణం) మేనకా (అప్సరస) హాహా (గంధర్వ) రథస్వనులు (యక్షుడు) సూర్యుని రథము నందు నివసిస్తారు.

వరుణో వశిష్ఠో రంభా సహజన్యా కుహూర్బుధః ।
రథచిత్రస్తథా శుక్రో వసంత్యాషాఢసంజ్ఞితే ॥11॥

వరుణ, వశిష్ఠ, రంభా సహజన్యా, కుహు, బుధ, రథచిత్ర శుక్రులు సూర్యుని రథమునందు ఆషాఢమాసమున నివసిస్తారు.

ఇంద్రో విశ్వావసుః స్రోత(శ్రోత్ర) ఏలాపత్రస్తథాంగిరాః ।
ప్రమ్లోచా చ నభ్యస్యేతే సర్పాశ్చార్కే తు సంతి వై ॥12॥

ఇంద్రుడు, విశ్వావసువు, శ్రోత్రుడు, ఏలాపత్రుడు, అంగిరుడు, ప్రమ్లోచుడు, నభి ఈ పేర్లు గల పాములు శ్రావణమునందు సూర్యుని మండలమున వుంటాయి.

వివస్వానుగ్రసేనశ్చ భృగురాపూరణస్తథా ।
అనుమ్లోచా శంఖపాలౌ వ్యాఘ్రో భాద్రపదే తథా ॥13॥

వివస్వాన్, ఉగ్రసేన, భృగు, ఆపూరణ, అనుమ్లోచ, శంఖపాల, వ్యాఘ్రులు భాద్రమాసమునందు సూర్యమండలము నందు నివసిస్తారు.

పూషా చ సురుచిర్ధాతా గౌతమోஉథ ధనంజయః ।
సుషేణోஉన్యో ఘృతాచీ చ వసన్త్యాశ్వయుజే రవౌ ॥14॥

ఆశ్వయుజమాసమున పూషన్ (సూర్యుడు) సురుచి (గంధర్వ) ధాతృ (రాక్షసగణము) గౌతమ(ముని) ధనఞ్జయ(పాము) సుషేణ (యక్షుడు) ఘృతాచులు (అప్సరస) సూర్యుని యందు నివసిస్తారు.

విశ్వావసుర్భరద్వాజః పర్జన్యైరావతౌ తదా ।
విశ్వాచీ సేనజిచ్చాపః కార్తికే చాధికారిణః ॥15॥

కార్తిక మాసమున విశ్వావసు (గంధర్వ), భరద్వాజ(ముని) పర్జన్య(సూర్యుడు) ఆపులు (రాక్షసగణము) విశ్వాచీ, సేనజిత్ వీరందరు సూర్యమండలము నందు నివసిస్తారు.

అంశుః కాశ్యపస్తార్క్షశ్చ మహాపద్మస్తథోర్వశీ ।
చిత్రసేన స్తథా విద్యున్మార్గశీర్షాధికారిణః ॥16॥

మార్గశీర్షమాసమున సూర్యుని మండలమున రథము నందు నివసించువారిని తెలుపుతున్నాను. వారు క్రమంగా అంశు (సూర్యుడు) కశ్యప(ముని) తార్క్ష్య (యక్షుడు) మహాపద్మ(పాము), ఊర్వశీ(అప్సరస), చిత్రసేన (గంధర్వ), అట్లే విద్యుత్తులు (రాక్షసగణము).

క్రతుర్భర్గస్తథోర్ణాయుః స్ఫూర్జః కర్కోటక స్తథా ।
అరిష్టనేమిశ్చైవాన్యా పూర్వచిత్తిర్వరాప్సరాః ॥
పౌష్యమాసే వసంత్యేతే సప్త భాస్కరమండలే ॥17॥

పుష్యమాసము నందు క్రతువు (ముని) భర్గుడు (సూర్యుడు) ఉర్ణాయువు (గంధర్వ) స్ఫూర్జుడు (రాక్షసగణము) కర్కోటకుడు (పాము) అరిష్టనేమి (యక్షుడు), ప్రఖ్యాతి దేవతానాట్యకత్తె పూర్వచిత్తి ఈ ఏడుగురు సూర్యమండలమునందు నివసిస్తారు.

త్వష్టాఽథ జమదగ్నిశ్చ కంబలోఽథ తిలోత్తమా ।
బ్రహ్మోపేతోఽథ ఋతజిద్ ధృతరాష్ట్రశ్చ సప్తమః ॥
మాఘమాసే వసంత్యేతే సప్త భాస్కరమండలే ॥18॥

మాఘ మాసమునందు త్వష్టృ (సూర్యుడు) జమదగ్ని (ముని) కంబల (పాము), తిలోత్తమా (అప్సరస) బ్రహ్మోపేత (రాక్షస గణము) ఋతజిత్ (యక్షడు) ధృతరాష్ట్ర (గంధర్వుడు) ఏడుగురు సూర్యమండలమున నివసిస్తారు.

విష్ణురశ్వతరో రమ్భా సూర్యవర్చాశ్చ సత్యజిత్ ।
విశ్వామిత్రస్తథా రక్షో యజ్ఞాపేతో హి ఫాల్గునే ॥19॥

ఫాల్గుణ మాసమున విష్ణు(సూర్యుడు), అశ్వతర(పాము) రంభా (అప్సరస) సూర్యవర్చస్(గంధర్వ) సత్యజిత్(యక్షుడు) విశ్వామిత్ర (ముని) యజ్ఞోపేతులు (రాక్షసగణము) ఏడుగురు సూర్యమండలమున నివసిస్తారు.

సవితుర్మండలే బ్రహ్మన్విష్ణుశక్త్యుపబృంహితాః ।
స్తువంతి మునయః సూర్యం గంధర్వైర్గీయతే పురః ॥20॥

ఓ బ్రహ్మ! సూర్యమండలమును పైన తెలుపబడిన మునులు విష్ణుశక్తివలన అధికశక్తి గలవారై సూర్యుని ప్రార్థిస్తారు. అతని ఎదురుగా గంధర్వులు పాటలు పాడుతారు.

నృత్యంతోఽప్సరసో యాంతి సూర్యస్యాను నిశాచరాః ।
వహంతి పన్నగా యక్షైః క్రియతేఽభీషు సంగ్రహః ॥
బాలిఖిల్యాస్తథైవైనం పరివార్య సమాసతే ॥21॥

దేవకన్యలు నృత్యం చేస్తారు. రాక్షసులు సూర్యుని వెంట నడుస్తారు. పాములు (రథం యొక్క) ఇరుసు మోస్తాయి. యక్షులు (గుర్రముల యొక్క) కళ్ళెములను పట్టుకొంటారు. వాలఖిల్యులు (చాల చిన్న పరిమాణముతో వుంటారు. సుమారు 60వేల మంది వుంటారు. పురాణముల ఆధారంగ వారు ప్రజాపతి తల వెంట్రుక నుండి పుట్టినట్లు తెలుస్తోంది లేక (క్రతుయొక్క భార్యకు పుట్టి యుంటారు) వారు సూర్యునితో తిరుగుతూ వుంటారు.

రథస్త్రిచక్రః సోమస్య కుందాభాస్తస్య వాజినః ।
వామదక్షిణతో యుక్తాః దశ తేన చరత్యసౌ ॥22॥

చంద్రుని రథమునకు మూడు చక్రములుంటాయి. అతని గుర్రములు మల్లెపూవువలె తెల్లగా వుంటాయి. కుడి ఎడమల అయిదు అయిదు చొప్పున కాడికి కట్టబడి వుంటాయి.

వాయ్వగ్నిద్రవ్యసంభూతో రథశ్చంద్రసుతస్య చ ।
పిషంగైస్తురగైర్యుక్తః సోఽష్టాభిర్వాయువేగిభిః ॥23॥

చంద్రుడు వీటి వెంబడి తిరుగుతాడు. చంద్రుని కుమారుడైన బుధుని రథం వాయువు, అగ్ని ఈ రెండింటి కలయిక వలన ఏర్పడుతుంది. అతనికి వాయువేగంతో సమానవేగం కలిగిన ఇరువది రంగులతో కూడిన ఎనిమిది గుర్రములు ఉన్నాయి.

సవరూథః సానుకర్షో యుక్తో భూమిభవైర్హయైః ।
సోపాసంగపతాకస్తు శుక్రస్యాపి రథో మహాన్ ॥24॥

శుక్రుని గొప్ప రథమునకు రక్షణగా ఛత్రం మరియు స్తంబం వంటి కర్ర వుంటుంది. (క్రిందిభాగమున) భూమికి పుట్టిన గుర్రములతో కాడికి కట్టబడివుంటుంది. ఇది జెండాలతో అలంకరింపబడివుంటుంది.

రథో భూమిసుతస్యాపి తప్తకాంచనసన్నిభః ।
అష్టాశ్వః కాంచనః శ్రీమాన్భౌమస్యాపి రథో మహాన్ ॥
పద్మరాగారుణైరశ్వైః సంయుక్తో వహ్నిసంభవైః ॥25॥

భూమి పుత్రుడయిన అంగారకుని రథం కరిగిన బంగారుపు రంగు కలిగి వుంటుంది. దీనికి ఎనిమిది గుర్రములు. ఈ రథం చాల పెద్దదిగా వుంటుంది. గుర్రములు రంగు పద్మరాగమణివలె వుంటుంది. అవి అగ్ని నుండి పుట్టాయి.

అష్టాభిః పాండరైర్యుక్తైర్వాజిభిః కాంచనే రథే ।
తిష్ఠంస్తిష్ఠతి వర్షం వై రాశౌ రాశౌ బృహస్పతిః ॥26॥

బృహస్పతి ప్రతిరాశి యందు సంవత్సరం పాటు తిరుగుతాడు. బంగారపు రంగు గల రథమునకు ఎనిమిది బూడిదరంగు గల అశ్వము కట్టి వేయబడతాయి.

ఆకాశసంభవైరశ్వైః శబలైః స్యన్దసంవృతమ్ ।
సమారుహ్య శనైర్యాతి మందగామీ శనైశ్చరః ॥27॥

శూన్యం నుండి ఉద్భవించిన రంగురంగుల (అనేకరంగుల) గుర్రములు కట్టిన రథమునందు కూర్చొని శనీశ్వరుడు చాలా నెమ్మదిగా కదలుతాడు.

స్వర్భానోస్తురగా హ్యష్టౌ భృంగాభా ధూసరం రథమ్ ।
సకృద్యుక్తాస్తు భూతేశ వహంత్యవిరతం సదా ॥28॥

రాహువు యొక్క గుర్రములు ఎనిమిది. అవి తేనెటీగ రంగు కలిగి వుంటాయి. రథం బూడిదరంగులో వుంటుంది. ఓశివా! ఆ గుర్రములను రథమునకు ఒకసారే కడతారు అవి స్థిరంగా తిరుగుతాయి.

అథ కేతురథస్యాశ్వా అష్టౌ తే వాతరంహసః ।
పాతాళధూమవర్ణాభా లాక్షారసనిభారుణాః ॥
ద్వీపనద్య ద్ర్యుదన్వంతో భువనాని హరేస్తనుః ॥29॥

కేతువు యొక్క రథమునకు కట్టిన గుర్రములు ఎనిమిది. అవి గాలివలె చాల వేగవంతమైనవి. కొన్ని పొగరంగులో వుంటాయి. కొన్ని ఎండుగడ్డి రంగులో వుంటాయి. కొన్ని లత్తుకరసం వలె (పారాణి), కొన్ని గుర్రములు కెంపువన్నె ఎరుపు లేక ముదురు ఎరుపురంగులో వుంటాయి. శ్రీ మహావిష్ణువు యొక్క శరీరమున ద్వీపములు, నదులు, పర్వతములు, సముద్రములు, చాలా లోకములతో మొత్తం విశ్వం వుంటుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే భువనకోశవర్ణనం నామ అష్టపఞ్చాశత్తమోఽధ్యాయః ॥58॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు భువనకోశవర్ణనం అనే పేరుగల యాభై ఎనిమిదవ అధ్యాయం సమాప్తం.



ఏకోనషష్టితమోఽధ్యాయః – యాభైతొమ్మిదవ అధ్యాయం

జ్యోతిశ్శాస్త్రే నక్షత్ర తద్దేవతాదగ్ధయోగాదినిరూపణమ్ –

జ్యోతిశ్శాస్త్రమునందలి నక్షత్ర తద్దేవతా దగ్ధయోగాదినిరూపణం

సూత ఉవాచ – సూతుడు చెప్పాడు.

జ్యోతిశ్చక్రం భువో మానముక్త్వా ప్రోవాచ కేశవః ।
చతుర్లక్షం జ్యోతిషస్య సారం రుద్రాయ సర్వదః ॥1॥

ఆయాగ్రహముల యొక్క కొలతలను వివరించిన పిమ్మట భగవంతుడైన సర్వప్రదాతయగు కేశవుడు జ్యోతిషశాస్త్ర సారాంశము దానియొక్క ప్రధాన ఉద్దేశ్యములు రుద్రునికి తెలిపాడు.

హరిరువాచ – శ్రీమహావిష్ణువు పలికాడు.

కృత్తికాస్త్వగ్నిదైవత్యా రోహిణ్యో బ్రహ్మణః స్మృతాః ।
ఇల్వలాః సోమదేవత్యా రౌద్రం చార్ద్రముదాహృతమ్ ॥2॥

కృత్తికా (ఆరునక్షత్రములసమూహము) నక్షత్రమునకు అగ్నిదేవుడు అధిష్ఠానదేవత . రోహిణీ నక్షత్రమునకు అధిష్ఠానదేవత బ్రహ్మ. ఇల్వల దీనినే మృగశిర అంటారు. ఈ నక్షత్రమునకు చంద్రుడు అధిష్ఠానదేవత. ఆరుద్ర నక్షత్రమునకు అధిష్ఠానదేవత రుద్రుడు.

పునర్వసుస్తథాదిత్యస్తిష్యశ్చ గురుదైవతః ।
అశ్లేషాః సర్పదైవత్యా మఘాశ్చ పితృదేవతాః ॥3॥

పునర్వసు నక్షత్రమునకు అదితి, తిష్య(పుష్యం) నక్షత్రమునకు 'గురువు' అధిష్ఠానదేవతలు. అశ్లేషకు సర్పము అనగా రాహువు, మఘనక్షత్రమునకు పితృదేవతలు అధిష్ఠానదేవతలు.

భాగ్యాశ్చ పూర్వఫల్గున్యః అర్యమా చ తథోత్తరః ।
సావిత్రః చ తథా హస్తా చిత్రా త్వష్టా ప్రకీర్తితః ॥4॥

పూర్వఫల్గుణీ నక్షత్రమునకు శివుడు, ఉత్తర ఫల్గుణీ నక్షత్రమునకు ఆర్యముడు, హస్తనక్షత్రమును సూర్యుడు (సవిత), చిత్ర నక్షత్రమునకు త్వష్ట అధిష్ఠానదేవతలు.

స్వాతీ చ వాయుదేవత్యా నక్షత్రం పరికీర్తితమ్ ।
ఇంద్రాగ్నిదేవతా ప్రోక్తా విశాఖా వృషభధ్వజ ॥5॥

స్వాతీ నక్షత్రమునకు గాలి (వాయువు), విశాఖ నక్షత్రమునకు ఇంద్రుడు మరియు అగ్ని అధిష్ఠానదేవతలుగా తెలుస్తున్నది.

మైత్రమృక్షమనురాధా జ్యేష్ఠా శాక్రం ప్రకీర్తితమ్ ।
తథా నిఋృతిదైవత్యో మూలస్తజ్ఞై రుదాహృతః ॥6॥

అనూరాధ నక్షత్రమునకు మిత్రుడు (సూర్యుడు), జ్యేష్ఠానక్షత్రమునకు ఇంద్రుడు, మూలా నక్షత్రమునకు నిఋృతి అధిష్ఠానదేవతలు అని ఈ శాస్త్రం బాగుగా తెలిసినవారు తెలిపారు.

ఆప్యాస్త్వాషాఢపూర్వస్తు ఉత్తరా వైశ్వదేవతాః ।
బ్రాహ్మశ్చైవాభిజిత్ప్రోక్తః శ్రవణా వైష్ణవః స్మృతః ॥7॥

పూర్వాషాఢ నక్షత్రమునకు (ఆప) నీరు అధిష్ఠానదేవత. ఉత్తరాషాఢ నక్షత్రమునకు విశ్వేదేవతలు. అభిజిత్‌నకు బ్రహ్మ, శ్రవణా నక్షత్రమునకు విష్ణువు అధిష్ఠానదేవతలు.

వాసవస్తు తథా ఋక్షం ధనిష్ఠా ప్రోచ్యతే బుధైః ।
తథా శతభిషం ప్రోక్తం నక్షత్రం వారుణం శివ ॥8॥

ఓ శివా! ధనిష్ఠా నక్షత్రమునకు వాసవుడు (ఇంద్రుడు) అధిష్ఠానదేవత అని పండితులు చెబుతారు. శతభిష నక్షత్రమునకు వరుణుడు.

ఆజ్యాం భాద్రపదాం పూర్వా అహిర్బుధ్న్యస్తథోత్తరా ।
పౌష్ణం చ రేవతీ ఋక్షమశ్వయుక్చాశ్వ దైవతమ్ ॥
భరణ్యశ్చ తథా యామ్యం ప్రోక్తాస్తే ఋక్షదేవతాః ॥9॥

పూర్వాభాద్ర పదమునకు అజుడు (బ్రహ్మ), ఉత్తరాభాద్ర పదమునకు అహిర్బుధ్న్యుడు, రేవతి నక్షత్రమునకు పూష, అశ్వని నక్షత్రమునకు అశ్వనీ దేవతలు, భరణి నక్షత్రమునకు యముడు. ఈ విధంగా నేను ఆయా నక్షత్రముల అధిష్ఠానదేవతలను తెలిపాను.

బ్రహ్మాణీ సంస్థితా పూర్వే ప్రతిపన్నవమీతిథౌ ।
మాహేశ్వరీ చోత్తరే చ ద్వితీయా దశమీ తిథౌ॥10॥

భరణీ నక్షత్రం తూర్పున శుక్ల పక్షం మొదటిరోజు తొమ్మిదివరోజు వుంటుంది. మహేశ్వరీ ఉత్తరదిక్కునందు రెండవ రోజు మరియు పదవ రోజు వుంటుంది.

పంచమ్యాం చ త్రయోదశ్యాం వారాహీ దక్షిణే స్థితా ।
షష్ఠ్యాం చైవ చతుర్దశ్యామింద్రాణీ పశ్చిమే స్థితా ॥11॥

వారాహీ నెలలో అయిదవ రోజు మరియు పదమూడవ రోజు ఉత్తరమున వుంటుంది. ఇంద్రాణి పడమర దిక్కున నెలలో ఆరవ రోజున పదునాలుగవ రోజున వుంటుంది.

సప్తమ్యాం పౌర్ణమాస్యాం చ చాముండా వాయుగోచరే ।
అష్టమ్యమావాస్యయోగే మహాలక్ష్మీశ గోచరే ॥12॥

నెలలో ఏడవ రోజు మరియు పూర్ణిమనాడు వాయవ్యదిశయందు చాముండ వుంటుంది. ఎనిమిదవ రోజున అమావాస్య యందు మహాలక్ష్మి ఈశాన్యమున వుంటుంది.

ఏకాదశ్యాం తృతీయాయామాగ్నికోణే తు వైష్ణవీ ।
ద్వాదశ్యాం చ చతుర్థ్యాం తు కౌమారీ నైఋతే తథా ॥
యోగినీ సమ్ముఖే నైవ గమనాది ప్రకారయేత్ ॥13॥

నెలలో నాల్గవ రోజు, పన్నెండవ రోజున నైఋతి యందు కౌమారి వుంటుంది. వైష్ణవి నెలలో పదకొండవ రోజున, మూడవ రోజున ఆగ్నేయమునందు వుంటుంది. యోగినుల యొక్క దిశలో ఎవరు ప్రయాణం చేయలేరు.

అశ్వనీమత్ర రేవత్యో మృగమూలా పునర్వసుః ।
పుష్యా హస్తా తథా జ్యేష్ఠా ప్రస్థానశ్రేష్ఠముచ్యతే ॥14॥

ప్రయాణమునకు ఈ క్రింది నక్షత్రములు శుభప్రదములు, అవి ఏవనగా అశ్వని, రేవతి, మృగశిర, మూల, పునర్వసు, పుష్యమి, హస్త మరియు జ్యేష్ఠానక్షత్రములు.

హస్తాది పంచఋక్షాణి ఉత్తరాత్రయమేవ చ ।
అశ్వినీ రోహిణీ పుష్యా ధనిష్ఠా చ పునర్వసుః ।
వస్త్రప్రావరణే శ్రేష్ఠో నక్షత్రాణాం గణః స్మృతః ॥15॥

క్రొత్త బట్టలు కట్టుకొనుటకు శుభ నక్షత్రములు హస్త, చిత్ర, స్వాతి, విశాఖ, అనురాధ, ఉత్తరఫల్గుని, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్రపద, అశ్వని, రోహిణి, పుష్యమి, ధనిష్ఠ మరియు పునర్వసు ఈ నక్షత్రములు మంచివి.

కృత్తికాభరణాశ్లేషా మఘా మూలవిశాఖయోః ।
త్రీణి పూర్వా తథా చైవ అధోవక్త్రాః ప్రకీర్తితాః ॥16॥

ఈ క్రింది నక్షత్రములు ముఖం క్రిందికి వుండునవిగా తెలుపబడినవి. అవి ఏవనగా కృత్తిక, భరణి, ఆశ్లేష, మఘ, మూల, విశాఖ, పూర్వాషాఢ, పూర్వఫల్గుణి, పూర్వాభాద్ర.

ఏష వాపీతడాగాది కూపభూమితృణాని చ ।
దేవాగారస్య ఖననం నిధానఖననం తథా ॥17॥

గనులు, చెరువులు త్రవ్వట, బావులు, సరస్సులు తవ్వట మొదలగు కార్యక్రమములు, దేవాలయములు కట్టుటకు పునాది త్రవ్వట, నిధులను వెలికి తీయుట, గనులలోనికి ప్రవేశించుట మొదలగువాటికి ఈ నక్షత్రములు మంచివి.

గణితం జ్యోతిషారంభం ఖనిబిలప్రవేశనమ్ ।
కుర్యాదధోగతాన్యేవ అన్యాని చ వృషధ్వజ॥18॥

గడ్డిత్రవ్వుట, భూమిని నాగలితో దున్నుట ఈ నక్షత్రములలో చేయాలి. మరియు ఇతర కార్యక్రమములు అనగా గణితశాస్త్రమును అభ్యసించుట, జ్యోతిష్యమభ్యసించుటకు ఈ నక్షత్రములు మంచివి. ఈ నక్షత్రముల కదలిక క్రింది భాగమునకు వుంటుంది. ఓ శివా! వీటిని నీకు తెలిపాను.

రేవతీ చాశ్వినీ చిత్రా స్వాతీ హస్తా పునర్వసుః ।
అనూరాధో మృగో జ్యేష్ఠా ఏతే పార్శ్వముఖాః స్మృతాః ॥19॥

ఈ క్రింది నక్షత్రము ప్రక్కలకు సంచరిస్తాయి. (ముఖం ప్రక్కలకు వుండును) అవి రేవతి, అశ్విని, చిత్ర, స్వాతి, హస్త, పునర్వసు, అనూరాధ, మృగశిర జ్యేష్ఠానక్షత్రములు.

గజోష్ట్రాశ్వబలీవర్దదమనం మహిషస్య చ ।
బీజానాం వపనం కుర్యాద్ గమనాగమనాదికమ్ ॥20॥

చక్రయంత్రరథానాం చ నావాదీనాం ప్రవాహణమ్ ।
గవాం దమనకర్మాణి కుర్యాదేతేషు తాన్యపి ॥21॥

ఏనుగులు, ఒంటెలు, గుర్రములు, ఎద్లు, దున్నపోతులు ఈ జంతువులను పెంచుటకు శుభనక్షత్రములు క్రింది తెలుపబడినవి. అట్లే చక్రములను తయారుచేయుట, రథములను తయారుచేయుట, యంత్రములను తయారు చేయుట, పడవలను తేలుటకు ప్రవేశపెట్టుటకు శుభనక్షత్రములు ఈయబడినవి. అట్లే విత్తనములను నాటుటకు ఎక్కడికైనా వెళ్ళుట లేక వచ్చుట వీటికి మంచి నక్షత్రములు తెలిపారు.

రోహిణ్యార్ద్రా తథా పుష్యా ధనిష్ఠా చోత్తరాత్రయమ్ ।
వారుణం శ్రవణం చైవ నవ చోర్ధ్వముఖాః స్మృతాః ॥22॥

ఈ క్రింద ఈయబడిన తొమ్మిది నక్షత్రముల ముఖములు పైకి వుంటాయి. అవి రోహిణి, ఆరుద్ర, పుష్య, ధనిష్ఠ, ఉత్తర ఫల్గుని, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, శతభిష, శ్రవణ నక్షత్రములు.

ఏషు రాజ్యాభిషేకం చ పట్టబంధం చ కారయేత్ ।
ఊర్ధ్వముఖ్యాన్యుచ్ఛ్రితాని సర్వాణ్యేతేషు కారయేత్ ॥23॥

ఈ నక్షత్రములందు రాజులు పట్టాభిషిక్తులు కావచ్చును. మరియు పట్టుబట్టలను ఈ నక్షత్రములలో ధరించవచ్చు. వృద్ధిలోనికి వచ్చు కార్యములను మరియు అన్ని మంచి పనులను ఈ నక్షత్రములలో చేయవచ్చు.

చతుర్థీ చాశుభా షష్ఠీ అష్టమీ నవమీ తథా ।
అమావాస్యా పూర్ణిమా చ ద్వాదశీ చ చతుర్దశీ ॥24॥

శుక్ల పక్షమున ఈ దిగువ తెలిపిన నక్షత్రములు అశుభములు అవి నాలుగు(చతుర్థి) ఆరు (షష్ఠి) ఎనిమిది (అష్టమి) తొమ్మిది (నవమి) పన్నెండు (ద్వాదశి) పదునాలుగు (చతుర్దశీ) మరియు అమావాస్య పూర్ణిమలు అశుభములు.

అశుక్లా ప్రతిపత్ జ్యేష్ఠా ద్వితీయా చంద్రసూనునా ।
తృతీయా భూమిపుత్రేణ చతుర్థీ చ శనైశ్చరే ॥25॥

కృష్ణపక్షం ప్రతిపత్తు, బుధవారంతో కూడుకొన్న ద్వితీయాతిథి మంచివి. మూడవ రోజుకు అంగారకుడు, నాల్గవ రోజుకు శనీశ్వరుడు అధిష్ఠానదేవతలు.

గురౌ శుభా పంచమీ స్యాత్ షష్ఠీ మంగలశుక్రయోః ।
సప్తమీ సోమపుత్రేణ అష్టమీ కుజభాస్కరౌ॥26॥

గురువు అధిష్ఠానదేవతగా కృష్ణపక్షం అయిదవ రోజు (పంచమి) శుభప్రదం. ఆరవ రోజు అంగారకుడు, శుక్రుడు, ఏడవ రోజునందు బుధుడు, ఎనిమిదవ రోజు అంగారకుడు సూర్యుడు మరల పదవ రోజు శుక్రుడు.

నవమీ చంద్రవారేణ దశమీ తు గురౌ శుభా ।
ఏకాదశ్యాం గురుః శుద్ధో ద్వాదశ్యాం చ పునర్బుధః ॥27॥

నవమి (తొమ్మిదవ రోజు) చంద్రుడు, దశమి (పదవ రోజున) శుక్రుడు, ఏకాదశీ (పదకొండవ రోజున) గురుడు, ద్వాదశి (పన్నెండవ రోజున) మరల బుధుడు అధిష్ఠానదేవతలుగా శుభులు.

త్రయోదశీ శుక్రభౌమౌ శనౌ శ్రేష్ఠా చతుర్దశీ ।
పౌర్ణమాస్యాప్యమావాస్యా శ్రేష్ఠా స్యాచ్చ బృహస్పతౌ ॥28॥

త్రయోదశినాడు (పదమూడవ రోజున) శుక్రుడు, అంగారకుడు; చతుర్దశినాడు (పదునాలుగవ రోజున) శని శుభులు. బృహస్పతి అమావాస్య పూర్ణిమలయందు చాలా శుభప్రదుడు.

ద్వాదశీం దహతే భానుః శశీ చైకాదశీం దహేత్ ।
కుజో దహేచ్చ దశమీం నవమీం చ బుధో దహేత్ ॥29॥

పక్షంలో సూర్యుడు ద్వాదశినాడు మండుతాడు. చంద్రుడు పక్షంలో పదకొండవ నాడు మండుతాడు. కుజుడు పదవ రోజున (దశమి) మండుతాడు. (నవమి) తొమ్మిదవ రోజున బుధుడు మండుతాడు.

అష్టమీం దహతే జీవః సప్తమీం భార్గవో దహేత్ ।
సూర్యపుత్రో దహేత్షష్ఠీం గమనాద్యాసు నాస్తి వై ॥30॥

ఏనిమిదవ రోజు, జీవుడు, భార్గవుడు ఏడవ రోజు (సప్తమి) మండుతాడు. ఆరవ రోజు(షష్ఠి) సూర్యపుత్రుడు (అష్టమి) మండుతాడు. ఇట్లు మండుచున్న రోజులలో వారు ప్రయాణం చేయక ఒక చోటనే వుంటారు.

ప్రతిపన్నవమీష్వేవ చతుర్దశ్యష్టమీషు చ ।
బుధవారే చ ప్రస్థానం దూరతః పరివర్జయేత్ ॥31॥

పాడ్యమి, నవమి, చతుర్దశి, అష్టమి ఈ తిథుల యందు ప్రతిపక్షమునందు, బుధవారమునందును దూరపు ప్రయాణములు మానుకోవాలి.

మేషే కర్కాటకే షష్ఠీ కన్యాయాం మిథునేఽష్టమీ ।
వృషే కుంభే చతుర్థీం చ ద్వాదశీ మకరే తులే ॥32॥

దశమీ వృశ్చికే సింహే ధనుర్మీనే చతుర్దశీ ।
ఏతా దగ్ధా న గంతవ్యం కిల జీవాదిమానవైః ॥33॥

ఆరవ రోజు (షష్ఠి) మేష లగ్నమునందుగాని, కర్కాటక లగ్నమునందుగాని, ఎనిమిదివ రోజు (అష్టమి) కన్యా లగ్నమునందు గాని, మిథున లగ్నమునందుగాని, నాలుగవ రోజు వృషాలగ్నమున గాని, కుంభలగ్నము నందుగాని, పన్నెండవ రోజు మకరలగ్నము నందుగాని లేక తులా లగ్నమునందు గాని, పదవ రోజు వృశ్చిక లగ్నము నందు లేక సింహలగ్నము నందు పదునాలగవ రోజు (చతుర్దశి) ధనుర్లగ్నము మరియు మీన లగ్నములందు ఈ తిథులు దహించి వేస్తాయి. అందుచే ఈ తిథులందు ఈ లగ్నములలో ప్రయాణములు చేయరాదు. ఇవి అమంగళములు, అశుభప్రదములు.

విశాఖాత్రయమాదిత్యే పూర్వాషాఢాత్రయే శశీ ।
ధనిష్ఠాత్రితయం భౌమే బుధే వై రేవతీత్రయమ్ ॥34॥

ఈక్రింది తిథుల వారముల కలయికవలన మరణం, అనారోగ్యం, మొదలగునవి సంభవిస్తాయి. విశాఖ అదివారం మరియు అనురాధా, జ్యేష్ఠానక్షత్రములందు, సోమవారం పూర్వాషాఢా, ఉత్తరాషాఢా, శ్రవణా నక్షత్రములందు మంగళవారం శతభిష, ధనిష్ఠా, పూర్వాభాద్రలందు బుధవారమున రేవతి నక్షత్రంలో అశ్వని మరియు భరణి నక్షత్రములందు హాని కలుగుతుంది.

రోహిణ్యాది త్రయం జీవే శుక్రే పుష్యాత్రయం శివ ।
శనివారే వర్జయేచ్చ ఉత్తరాఫల్గుణీత్రయమ్ ॥
ఏష ఔత్పాతికీ యోగో మృత్యురోగాదికం భవేత్ ॥35॥

గురువారం రోహిణీ, మృగశిర, ఆర్ద్ర; శుక్రవారం పుష్యనక్షత్రం, అశ్లేష, మఘ మరియు శనివారం ఉత్తరఫల్గునీ, హస్త మరియు చిత్ర ఈ నక్షత్రములలో కూడియున్నపుడు మరణం, అనారోగ్యం సంభవిస్తుంది.

మూలేఽర్కః శ్రవణే చంద్రః ప్రోష్ఠపద్యుత్తరే కుజః ।
కృత్తికాసు బుధశ్చైవ గురౌ రుద్ర పునర్వసుః ॥36॥

పూర్వఫల్గునీ శుక్రే చ స్వాతిశ్చైవ శనైశ్చరే ।
ఏతే చామృతయోగాః స్యుః సర్వకార్యాప్రసాధకాః ॥37॥

ఈ క్రింద తెలుపడిన నక్షత్ర గ్రహ సంయోగం శుభప్రదం, అమృత యోగం. ఈ సమయమున చేపట్టిన కష్టమైన పనులయిన వెంటనే నెరవేరుతాయి. సూర్యుడు మూలా నక్షత్రమున, చంద్రుడు శ్రవణ నక్షత్రమున బుధుడు కృత్తికా నక్షత్రమున, బృహస్పతి పునర్వసు నక్షత్రమున, శుక్రుడు పూర్వ ఫల్గునీ నక్షత్రమున, శని స్వాతీ నక్షత్రమునందు అమృతప్రదులు.

ఏకీకృత్యాక్షరాన్మాత్రం నామ్నోః స్త్రీ పుంసయోస్త్రిభిః ।
భాగే ద్విశేషే స్త్రీనాశః పుంసః స్యాదేకశూన్యయోః ॥38॥

భార్యభర్తల యొక్క పేర్లలోని అక్షరములను కలిపి, వచ్చిన దానిని మూడుతో భాగించాలి. రెండు శేషం అయితే భార్యకు గండం ఒకటిగాని సున్నగాని శేషము వస్తే భర్తకు గండం.

విష్కమ్భే ఘటికాః పంచ శూలే సప్త ప్రకీర్తితాః ।
షడ్‌గండే చాతిగండే చ నవ వ్యాఘాతవజ్రయోః ॥39॥

వ్యతీపాతే పరీఘే చ వైధృతే చ దినే దినే ।
ఏతే మృత్యుయుతా హ్యేషు సర్వకార్యాణి వర్జయేత్ ॥40॥

కొన్ని యోగములు (కలయికలు) మరణాన్ని కలిగిస్తాయి. శుభకార్యములన్నింటికీ అ సమయమున దూరముగా వుంచాలి. విష్కంభ యోగమందు అయిదు గంటలు, శూలయోగమున ఏడు గంటలు, గండయోగమున ఆరు గంటలు, అతిగండయోగమునందు ఆరు గంటలు, వ్రజ యోగములందు రోజు మొత్తం శుభకార్యములు చేయరాదు.

హస్తేఽర్కశ్చ గురుః పుష్యే అనూరాధా బుధే శుభా ।
రోహిణీ చ శనౌ శ్రేష్ఠా సౌమం సోమేన వై శుభమ్ ॥41॥

శుక్రే చ రేవతీ శ్రేష్ఠా అశ్వనీ మంగలే శుభా ।
ఏతేషు సిద్ధియోగా వై సర్వదోషవినాశనాః ॥42॥

ఈ క్రింద తెలుపబడినవి సిద్ధియోగములు, శుభయోగములు. అన్ని అశుభములు తొలిగిపోతాయి. సూర్యుడు హస్తానక్షత్రములో వున్నపుడు, బృహస్పతి పుష్య యందు, అనూరాధా, బుధుడు, రోహిణీ, శని, మృగశిర, చంద్రుడు, రేవతీ, శుక్రుడు, అశ్వినీ అంగారుడు ఈ కలయికలు సిద్ధియోగములు. ఆసమయమున సమస్త దోషములు తొలిగిపోతాయి.

భార్గవే భరణీ చైవ సోమే చిత్రా వృషధ్వజ ।
భౌమే చైవోత్తరాషాఢా ధనిష్ఠా చ బుధే హర ॥43॥

గురౌ శతభిషా రుద్ర శుక్రే వై రోహిణీ తథా ।
శనౌ చ రేవతీ శంభో విషయోగాః ప్రకీర్తితాః ॥44॥

ఈ క్రింది కలయికలు విషమయోగములు. భరణీ నక్షత్రంతో శుక్రుడు, చిత్రా నక్షత్రంతో చంద్రుడు, ఉత్తరాషాఢా నక్షత్రముతో అంగారకుడు, ధనిష్ఠానక్షత్రంతో బుధుడు, శతభిషా నక్షత్రంతో బృహస్పతి, రేవతి నక్షత్రంతో శని విషయోగములనిచ్చును.

పుష్యః పునర్వసుశ్చైవ రేవతీ చిత్రయా సహ ।
శ్రవణా చ ధనిష్ఠా చ హస్తాశ్వినీ మృగస్తథా ॥
కుర్యాచ్ఛతభిషాయాం చ జాతకర్మాది మానవః ॥45॥

పుట్టిన తర్వాత మనిషికి చేయుకర్మలు (జాతకకర్మలు చేయుటకు) ఈ శుభనక్షత్రములు పుష్య, పునర్వసు, రేవతి, చిత్ర, శ్రవణ, ధనిష్ఠ, హస్త, అశ్వని, మృగశిర, శతభిషం తెలుపబడ్డాయి.

విశాఖా చోత్తరా త్రీణి మఘార్ద్రా భరణీ తథా ।
ఆశ్లేషా కృత్తికా రుద్ర ప్రస్థానే మరణప్రదాః ॥46॥

ఈ క్రింది నక్షత్రములు ప్రయాణమునకు చాల అశుభప్రదములు. ఆసమయంలో ప్రయాణము చేసినవారికి తప్పక మరణం సంభవిస్తుంది. ఆ నక్షత్రములు ఏవి అనగా విశాఖ, ఉత్తర ఫల్గుని, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, మఘ, ఆరుద్ర, భరణి, ఆశ్లేష, మరియు కృత్తిక అనునవి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే జ్యోతిశ్శాస్త్రే నక్షత్ర తద్దేవతాదగ్ధయోగాదినిరూపణం నామ ఏకోనషష్టితమోఽధ్యాయః ॥59॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు జ్యోతిశాస్త్రమునందలి నక్షత్ర తద్దేవతాదగ్ధయోగాదినిరూపణం అనే పేరుగల యాభైతొమ్మిదవ అధ్యాయం సమాప్తం.



షష్టితమోఽధ్యాయః – అరవైయవ అధ్యాయం

గ్రహదోషాదినిరూపణమ్ – గ్రహదోషాదినిరూపణం

హరిరువాచ – హరి చెప్పాడు.

షడాదిత్యే దశా జ్ఞేయా సోమే పంచదశ స్మృతాః ।
అష్టావంగారకే చైవ బుధైః సప్తదశ స్మృతాః ॥1॥

సూర్యుని యొక్క ప్రభావం (ప్రత్యేకప్రభావం) ఆరు సంవత్సరములు. చంద్రుని యొక్క (దశ) ప్రత్యేక ప్రభావం పదిహేను సంవత్సరములు. అంగారకుని ప్రభావం ఎనిమిది సంవత్సరములు. బుధుని ప్రభావం పదిహేడు సంవత్సరములు ఉంటాయి.

శనైశ్చరే దశ జ్ఞేయా గురో రేకో నం వింశతిః ।
రాహోర్ద్వాదశవర్షాణి ఏకవింశతి భార్గవే ॥2॥

శనిమహాదశ పది సంవత్సరములు, బృహస్పతి పందొమ్మిది సంవత్సరములు, రాహువు పన్నెండు సంవత్సరములు, శుక్రుడు ఇరువది యొక్క సంవత్సరములు.

రవేర్దశా దుఃఖదా స్యాదుద్వేగనృపనాశకృత్ ।
విభూతినా సోమదశా సుఖమిష్టాన్నదా తథా ॥3॥

సూర్యదశ దుఃఖమును కలిగిస్తుంది. రాజులను నాశనం చేస్తుంది. చంద్రమహాదశ సంపదలు, సుఖసంతోషములు తనకు ఇష్టమైన భోజనం యిస్తుంది. (విలువైన భోజనములను ఇస్తుంది)

దుఃఖప్రదా కుజదశా రాజ్యాదేః స్యాద్వినాశినీ ।
దివ్యస్త్రీదా బుధదశా రాజ్యదా కోశవృద్ధిదా ॥4॥

అంగారక గ్రహం దుఃఖమునిస్తుంది. రాజభ్రష్ఠులను చేస్తుంది. బుధదశయందు దేవతా స్త్రీ లభిస్తుంది. రాజ్యమును విస్తరింపజేయుట, ధనాగారమును అభివృద్ధి చేయుట మొదలగునవి జరుగుతాయి.

శనేర్దశా రాజ్యనాశ బంధుదుఃఖకరీ భవేత్ ।
గురోర్దశా రాజ్యదా స్యాత్ సుఖధర్మాదిదాయినీ ॥5॥

రాహోర్దశా రాజ్యనాశ వ్యాధిదా దుఃఖదా భవేత్ ।
హస్త్యశ్వదా శుక్రదశా రాజ్యస్త్రీ లాభదా భవేత్ ॥6॥

శనిమహాదశయందు రాజ్యనాశనం జరుగుతుంది. బంధువులకు హాని కలుగుతుంది. బృహస్పతి దశయందు సంతోషం, మంచి లక్షణం రాజ్యమును విస్తరించుట జరుగుతుంది. రాహుదశయందు రాజ్యనాశనం, అనారోగ్యం, దుఃఖం కలుగుతాయి. శుక్రదశ యందు ఏనుగులు, గుర్రములు రాజ్యవిస్తరణ స్త్రీ లాభము కలుగుతాయి.

మేషమంగారకక్షేత్రం వృషం శుక్రస్య కీర్తితమ్ ।
మిథునస్య బుధో జ్ఞేయః సోమః కర్కటకస్య చ ॥7॥

అంగారకుడు మేషరాశి యందు వుంటాడు. శుక్రుడు వృషభమందు, బుధుడు మిథునము నందు, చంద్రుడు కర్కాటక రాశియందుంటాడు. వారికవి స్వక్షేత్రాలు.

సూర్యక్షేత్రం భవేత్ సింహః కన్యాక్షేత్రం బుధస్య చ ।
భార్గవస్య తులాక్షేత్రం వృశ్చికోఽఙ్గారకస్య చ ॥8॥

సూర్యుడు సింహరాశియందు వుంటాడు. బుధుడు కన్యారాశియందు, శుక్రుడు తులారాశియందుంటారు. అంగారకుడు వృశ్చికరాశియందు ఉంటాడు.

ధనుః సురగురోశ్చైవ శనేర్మకరకుంభకౌ ।
మీనః సురగురోశ్చైవ గ్రహక్షేత్రం ప్రకీర్తితమ్ ॥9॥

ధనుస్సునందు బృహస్పతి, మకరకుంభరాశులయందు శని, మీనరాశియందు బృహస్పతి ఇవి గ్రహముల ఇళ్ళుగా నేను తెలుపుతున్నాను.

పౌర్ణమాస్యాం ద్వయం యత్ర పూర్వాషాఢా ద్వయం భవేత్ ।
ద్విరాషాఢః స విజ్ఞేయో విష్ణుః స్వపితి కర్కటే ॥10॥

అశ్వినీ రేవతీ చిత్తా (చిత్రా) ధనిష్ఠా స్యాదలంకృతౌ ॥11॥

ఆషాఢమాసములో రెండు పూర్ణిమలు మరియు రెండు పూర్వాషాఢా నక్షత్రములు వస్తాయి. దీనిని ద్విరాషాఢ అంటారు. కర్కాటరాశి యందు విష్ణుమూర్తి నిద్రిస్తాడు. ఆభరణములను ధరించుటకు శుభనక్షత్రములు అశ్వినీ, రేవతీ, చిత్రా, ధనిష్ఠా నక్షత్రములు.

మృగాహికపిమార్జారశ్వానః శూకరపక్షిణః ।
నకులో మూషికశ్చైవ యాత్రాయం దక్షిణే శుభః ॥12॥

లేడి, పాము, కోతి, పిల్లి, కుక్క, పంది, పక్షులు, ముంగిస మరియు ఎలుక యాత్రలకు దక్షిణదిశ ప్రయాణం అగునపుడు వీటిని చూసిన శుభప్రదం.

విప్రకన్యా శవో రుద్ర శంఖభేరీ వసుంధరాః ।
వేణుస్త్రీపూర్ణకుంభానాం యాత్రాయాం దర్శనం శుభమ్ ॥

ఓ శివా! యాత్రలకు బయలుదేరునపుడు బ్రాహ్మణకన్యను, శవమును, శంఖం, బాకా (యుద్ధమునందు వాయించునది) నేల, వెదురుబొంగు, ఆడవారిని, నీటికుండను, పూర్తిగా నీరువున్న కుండను చూస్తే శుభప్రదం.

జంబూకోష్ట్రఖరాద్యాశ్చ యాత్రాయాం వామకే శుభాః ॥13॥

నక్క, ఒంటె, కంచరగాడిద మొదలగువానిని యాత్రలకు బయలుదేరుముందు ఎడమవైపున చూచిన శుభం జరుగుతుంది.

కార్పాసౌషధితైలం చ పక్వాంగార భుజంగమాః ।
ముక్తకేశీం రక్తమాల్యం నగ్నాద్యశుభమీక్షితమ్ ॥14॥

దూది, మందులు, నూనె, నివురుకప్పిన నిప్పు(బూడిదతో కప్పబడిన నిప్పు), పాములు, జుట్టు విరగబోసికొనివున్న స్త్రీ, ఎర్రని పూలదండ, దిగంబరుడు (వంటిమీద బట్టలు లేనివాడు వీరిని చూసిన అశుభములు కలుగును).

హిక్కాయా లక్షణం వక్ష్యే లభేత్పూర్వే మహాఫలమ్ ।
ఆగ్నేయే శోకసంతాపౌ దక్షిణే హానిమాప్నుయాత్ ॥15॥

ఓ శివా! నేను ఇపుడు వెక్కిళ్ళ యొక్క లక్షణములను వివరిస్తాను. తూర్పువైపున నిలబడినపుడు వెక్కిళ్ళు వస్తే మంచి ఫలితములు ఇస్తాయి. ఆగ్నేయముఖమున వెక్కిళ్ళు వస్తే దుఃఖం, ఆతురత కలిగిస్తాయి.

నైఋత్యే శోకసంతాపౌ మిష్టాన్నం చైవ పశ్చిమే ।
అర్థం ప్రాప్నోతి వాయవ్యే ఉత్తరే కలహో భవేత్ ॥
ఈశానే మరణం ప్రోక్తం హిక్కాయాశ్చ ఫలాఫలమ్ ॥16॥

పడమర దిక్కున వున్నపుడు వెక్కిళ్ళు వస్తే ఇష్టమైన భోజనం లభిస్తుంది. వాయవ్యమున వున్నపుడు వెక్కిళ్ళు వచ్చిన సంపదలు కలుగుతాయి. ఉత్తరదిక్కు నందు వున్నపుడు వెక్కిళ్ళు వస్తే దెబ్బలాట సంభవిస్తుంది. ఈశాన్యమున వున్నపుడు వెక్కిళ్ళు వస్తే మరణం తప్పక సంభవిస్తుంది. ఈ విధంగా వెక్కిళ్ళ వలన కలుగు లాభాలు, నష్టాలు తెలిపాను.

విలిఖ్య రవిచక్రం తు భాస్కరో నరసన్నిభః ।
యస్మిన్నృకే వసేద్భానుస్తదాది త్రీణి మస్తకే ॥17॥

రవిచక్రమును గీసి, అందమైన సూర్యుని బొమ్మను మనిషి ఆకారంతో గీయాసి. బిడ్డ పుట్టిన సమయమున స్థిరనక్షత్ర సమూహమును చూడాలి. అప్పుడు సూర్యుడు అధిష్ఠానదేవతగా వుండాలి. మూడు నక్షత్రముల పేర్లను శిరస్సున ప్రారంభించాలి. తరువాత మూడు నక్షత్రములు ముఖమునకు చెందాలి.

త్రయం వక్త్రే ప్రదాతవ్యమేకైకం స్కంధయోర్న్యసేత్ ।
ఏకైకం బాహుయుగ్మే తు ఏకైకం హస్తయోర్ద్వయోః ॥18॥

మూడు నక్షత్రములకు, ఒక్కొక్కటి ఒక్కొక్క భుజమునకు చెందాలి. అట్లే చేతులకు, అరచేతులకు ఒక్కొక్కటి చెందాలి.

హృదయే పంచ ఋక్షాణి ఏకం నాభౌ ప్రదాపయేత్ ।
ఋక్షమేకం న్యసేద్ గుహ్యే ఏకైకం జానుకే న్యసేత్ ॥19॥

అయిదు నక్షత్రములు హృదయమునకు చెందాలి. ఒకటి బొడ్డుకు, మరియొకటి గుదమునకు చెందాలి. మోకాళ్ళకు ఒక్కొక్కదానికి ఒక్కొక్కటి చెందాలి.

నక్షత్రాణి చ శేషాణి రవిపాదే నియోజయేత్ ।
చరణస్థేన ఋక్షేణ అల్పాయుర్జాయతే నరః ॥20॥

విదేశగమనం జానౌ గుహ్యస్థే పరదారవాన్ ।
నాభిస్థేనాల్పసంతుష్టో హృత్స్థేన స్యాన్మహేశ్వర ॥21॥

మిగిలిన ఆరు నక్షత్రములు పాదములకు చెందాలి. బిడ్డ పుట్టినపుడు పాదములకు చెందినది అయినచో పుట్టిన బిడ్డ తక్కువ ఆయువు కలవాడవుతాడు (అల్పాయువు), ఒక వేళ నక్షత్రం మోకాళ్ళకు సంబంధించినది అయితే అతనికి విదేశయానం లభిస్తుంది. మోకాళ్ళకు సంబంధించినది అయితే విదేశయానం లభిస్తుంది. గుహ్యమునకు సంబంధించినదైతే ఇతరస్త్రీ వ్యామోహమో కలుగుతుంది. బొడ్డుకు సంబంధించినది అయితే అల్పసంతోషి అవుతాడు. తనకు లభించిన కొద్దిపాటి దానితో సంతోషంగా వుంటాడు. హృదయమునకు సంబంధించినది అయితే అతడు ప్రభువు అవుతాడు.

పాణిస్థేన భవేచ్చోరః స్థానభ్రష్టో భవేద్భుజే ।
స్కన్ధస్థితే ధనపతిర్ముఖే మిష్టాన్నమాప్నుయాత్ ॥22॥

అరచేతి యందు నక్షత్రం వున్న దొంగ అవుతాడు, భుజములకు సంబంధించినది అయితే పదభ్రష్టుడు అవుతాడు. భుజాలకు చెందినదైతే కుబేరుడౌతాడు (ధనవంతుడౌతాడు). నోటి యందున్న ఇష్టమైన భోజనం లభిస్తుంది. నెత్తిమీద వున్నచో పట్టుబట్టలు ధరిస్తాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే గ్రహదోషాది నిరూపణం నామ షష్టితమోఽధ్యాయః ॥60॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు గ్రహదోషాదినిరూపణం అనే పేరుగల అరవైయవ అధ్యాయం సమాప్తం.



ఏకషష్టితమోఽధ్యాయః – అరవైఒకటవ అధ్యాయం

గ్రహాణాం శుభాశుభస్థాననిరూపణమ్ – గ్రహాల శుభాశుభాల స్థాననిరూపణం

హరిరువాచ – హరి చెప్పాడు.

సప్తమోపచయాద్యస్థశ్చంద్రః సర్వత్ర శోభనః ।
శుక్లపక్షే ద్వితీయస్తు పంచమో నవమస్తథా ॥
సంపూజ్యమానో లోకైస్తు గురువద్దృశ్యతే శశీ ॥1॥

చంద్రుడు వృద్ధిచెందునపుడు ఏడవ రోజు శుక్లపక్షమునందు చాల అనుకూలుడు. అట్లే రెండవ రోజు, అయిదవ రోజు, తొమ్మిదో రోజు కూడా శుభప్రదములు. ప్రపంచములోని జనులు బృహస్పతిని పూజించినట్లు పూజిస్తారు.

చంద్రస్య ద్వాదశావస్థా భవంతి శృణు తా అపి ।
త్రిషు త్రిషు చ ఋక్షేషు అశ్విన్యాది వదామ్యహమ్ ॥2॥

చంద్రునికి మూడు అవస్థలు గలవు. వాటిని విను, అవస్థలను విశదీకరిస్తాను. మూడు నక్షత్రములు చొప్పున ఒక వర్గంగా (సమూహమగా) ఏర్పడుతుంది. అశ్వినీ నక్షత్రంతో పిలవాలి. ప్రతి అవస్థలోని 2. 1/4 నక్షత్రాలుంటాయి.

ప్రవాసస్థం పునర్నష్టం మృతావస్థం జయావహమ్ ।
హాస్యావస్థం క్రీడావస్థం ప్రమోదావస్థమేవ చ ॥3॥

విషాదావస్థభోగస్థే జ్వరావస్థం వ్యవస్థితమ్ ।
కంపావస్థం స్వస్థావస్థం ద్వాదశావస్థగం భవేత్ ॥4॥

దూరదేశములకు వెళ్ళుట, నాశస్థితి, మరణావస్థ, విజయం, హాస్యం, క్రీడనమందుండుట, సంతోష స్థితియందుండుట. విషాద(విచారము) భోగ(అనుభవించుట) జ్వర (అశక్తత) కంప(వణుకు) స్వస్థలు(బాగుగా వుండుట) ఈ విధంగా పన్నెండు అవస్థలు తెలుస్తున్నాయి.

ప్రవాసో హానిర్మృత్యుశ్చ జయో హాసో రతిస్సుఖమ్ ।
శోకో భోగో జ్వరః కంపః సుస్థావస్థా క్రమాత్ఫలమ్ ॥5॥

దూరదేశములు వెళ్ళుట, నాశము, మరణము, జయము, హాసము, రతిసుఖము, విచారము, సంతోషము, జ్వరము, వణుకు, పదిలముగా వుండుట క్రమముగా ఫలితములు కలుగును.

జన్మస్థః కురుతే తుష్టిం ద్వితీయే నాస్తి నిర్వృతిః ।
తృతీయే రాజసమ్మానం చతుర్థే కలహాగమః ॥6॥

చంద్రుడు జన్మరాశిలో వున్నా పుట్టినపుడు రాశి చక్రంలో జన్మరాశియందున్నా మంచి తృప్తి నిస్తాడు, రెండవ రాశిలో వున్నా మానసిక తృప్తి కరవవుతుంది. మూడవ రాశిలో వుంటే రాజమర్యాదలు కలుగుతాయి. నాలగవ రాశిలో వుంటే ఇతరులతో తగువులు సంభవిస్తాయి.

పంచమేన మృగాంకేణ స్త్రీలాభో వై తథా భవేత్ ।
ధనధాన్యాగమః షష్ఠే రతిః పూజా చ సప్తమే ॥
అష్టమే ప్రాణసందేహో నవమే కోశసంచయః॥ 7॥

అయిదవ రాశియందున్నచో అందమైన భార్యను పొందుతాడు. ఆరవ రాశిలో వుంటే సంపదలు, ధాన్యం వుంటాయి. ఏడవ రాశియందు స్త్రీ సుఖం, పూజింపబడుట జరుగుతుంది. ఎనిమిదవ రాశియందుంటే ప్రాణసందేహం కలుగుతుంది. తొమ్మిదవ రాశియందున్నచో సంపదలు ప్రోగు చేసేవాడౌతాడు.

దశమే కార్యనిష్పత్తిః ధ్రువమేకాదశే జయః ।
ద్వాదశేన శశాంకేన మృత్యురేవ న సంశయః ॥ 8॥

పదవ రాశియందున్న సమస్త కార్యములు నెరవేరుతాయి. ఏకాదశియందున్నచో తప్పక జయం సిద్ధిస్తుంది. పన్నెండవ రాశిలో వున్నచో తప్పక మరణం సంభవిస్తుంది.

కృత్తికాదౌ చ పూర్వేణ సప్తర్క్షాణి చ వై వ్రజేత్ ।
మఘాదౌ దక్షిణే గచ్ఛేదనురాధాది పశ్చిమే ॥ 9॥

ప్రశస్తా చోత్తరే యాత్రా ధనిష్ఠాదిషు చ సప్తసు ॥ 10॥

కృతిక మొదలుగా ఏడు నక్షత్రముల వరకు తూర్పునకు ప్రయాణం ఫలవంతమవుతుంది. మఘ మొదలుగా గల ఏడు నక్షత్రముల వరకు దక్షిణమునకు ప్రయాణం చేయవచ్చును. అనురాధ నుండి ఆరు నక్షత్రముల వరకు పడమర దిక్కునకు ప్రయాణం చాలా మంచిది. ధనిష్ఠా నక్షత్రము నుండి ఏడు నక్షత్రముల వరకు ఉత్తరదిక్కునకు ప్రయాణం మంచిది.

అశ్వినౌ రేవతీ చిత్రా (చిత్తా) ధనిష్ఠాది చ సప్తసు ।
మృగాశ్విచిత్రా పుష్యాశ్చ మూలా హస్తా శుభాః సదా ॥
కన్యాప్రదానే యాత్రాయాం ప్రతిష్ఠాదిషు కర్మసు ॥ 11॥

అశ్వినీ, రేవతీ, చిత్రా, ధనిష్ఠా నక్షత్రములు ఆభరణములు ధరించుటకు మంచివి. మృగశిర, అశ్వినీ, చిత్రా, పుష్య, మూలా, హస్తా నక్షత్రములు వివాహములకు, ప్రయాణమునకు, విగ్రహప్రతిష్ఠకు, యాత్రలకు శుభప్రదములు.

శుక్రచంద్రౌహి జన్మస్థా శుభదౌ చ ద్వితీయకే ।
శశిజ్ఞశుక్రజీవాశ్చ రాశౌ చాథ తృతీయకే ॥ 12॥

శుక్రుడు, చంద్రుడు జన్మరాశియందున్నపుడు లేదా రెండవ ఇంట వున్నపుడు శుభప్రదులు. అట్లే చంద్రుడు, బుధుడు, శుక్రుడు, బృహస్పతి మూడవ ఇంట వున్నపుడు మంచి జరుగుతుంది.

భౌమమందశశాంకార్కా బుధః శ్రేష్ఠశ్చతుర్థకే ।
శుక్రజీవౌ పంచమే చ చంద్రకేతుసమాహితౌ ॥13॥

అంగారకుడు, శని, చంద్రుడు, సూర్యుడు, బుధుడు నాలగవ ఇంట వున్నపుడు శుభం. శుక్రుడు, బృహస్పతి అయిదవ ఇంట వున్నపుడు చంద్రుడు, కేతువుతో కూడినపుడు శుభాలు.

మందార్కౌ చ కుజః షష్ఠే గురుచంద్రౌ చ సప్తమే ।
జ్ఞశుక్రావష్టమే శ్రేష్ఠౌ నవమస్థో గురుః శుభః ॥14॥

శని, సూర్యుడు, అంగారకుడు ఆరవ ఇంట వున్నపుడు, శుక్రుడు చంద్రుడు ఎనిమిదవ ఇంట వున్నపుడు, బృహస్పతి తొమ్మిదవ ఇంట వున్నపుడు శుభప్రదులు.

అర్కార్కిచంద్రా దశమే ఏకాదశేఽఖిలా గ్రహాః ।
బుధోఽథ ద్వాదశే చైవ భార్గవః సుఖదో భవేత్ ॥15॥

సూర్యుడు, శని, చంద్రుడు పదవ ఇంట శుభులు. అన్ని గ్రహములు పదవ ఇంట శుభులు. బుధుడు, శుక్రుడు పన్నెండవ ఇంట లాభదాయకులు.

సింహేన మకరః శ్రేష్ఠః కన్యయా మేష ఉత్తమః ।
తులయా సహ మీనస్తు కుంభేన సహ కర్కటః ॥16॥

ధనుషా వృషభః శ్రేష్ఠో మిథునేన చ వృశ్చికః ।
ఏతత్షడష్టకం ప్రీత్యై భవత్యేవ న సంశయః ॥17॥

(షడష్టకము) పరస్పరం ఆరు ఎనిమిది ఇండ్లలో వుంటే ఎక్కువ ఆనందం కలుగుతుంది. ఎలాగంటే సింహం, మకరం; కన్యా మేషం తులా మీనంతో, కుంభ కర్కాటకంలో ధనస్సు వృషభముతో, మిథునం; వృశ్చికముతో పరస్పరం అన్యోన్యంగా వున్న సంతోషదాయకంగా వుంటుంది. ఇందు సందేహము లేదు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే గ్రహాణాం శుభాశుభస్థాననిరూపణం నామ ఏకషష్టితమోఽధ్యాయః ॥61॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు గ్రహాల శుభాశుభాల స్థాననిరూపణం అనే పేరుగల అరవైఒకటవ అధ్యాయం సమాప్తం.



ద్విషష్టితమోऽధ్యాయః - అరవైరెండవ అధ్యాయం

లగ్నఘటికాప్రమాణాదినిరూపణమ్ - లగ్నఘటికాప్రమాణాలనిరూపణం

హరిరువాచ - శ్రీమహావిష్ణువు పలికాడు.

ఉదయాత్తు సమారభ్య రాశౌ భానుః స్థితో హర ।
స్వరాశ్యాద్యైర్వ్రజేదహ్ని షడ్భిష్షడ్భిస్తథా నిశి ॥1॥

ఓ శివా! ప్రతిరోజూ ఉదయం సూర్యుడు తన స్వంత రాశిలో వుంటాడు. రాశిచక్రంలో ఇతర రాశుల తరువాత యుంటాడు. పగలు ఆరు రాశులయందు, రాత్రి ఆరు రాశులయందు సంచరిస్తాడు.

మీనే మేషే చ పఞ్చ స్యుశ్చతస్రో వృషకుమ్భయోః ।
మకరే మిథునే తిస్రః పంచ చాపే చ కర్కటే ॥2॥

మీన లగ్నము నందు మేషలగ్నము నందు సూర్యుడు అయిదు ఘటికలు అనగా 5×24=120 నిమిషములు గడుపుతాడు. వృషభలగ్నం కుంభలగ్నములలో నాలుగు ఘటికలు(2గం॥లు) 96 నిమిషములు గడుపుతాడు. మకరలగ్నం మిథున లగ్నములందు మూడు ఘటికలు ఒక్కొక్కదానియందు ఒక గంట పన్నెండు నిమిషములు(72 నిమిషములు). ధనుర్లగ్న, కర్కాటక లగ్నములలో ఒక్కొక్కదానియందు అయిదు ఘటికలు అనగా 120 నిమిషములు (రెండు గంటలు) గడుపుతాడు.

సింహే చ వృశ్చికే షట్ చ సప్త కన్యాతులే తథా ।
ఏతా లగ్నప్రమాణేన ఘటికాః పరికీర్తితాః ॥3॥

సింహ, వృశ్చికలగ్నములందు సూర్యుడు ఆరు ఘటికలు సంచరిస్తాడు. అనగా 60×24=144 అనగా 2గం॥ 24ని॥లు కన్యాలగ్నము తులా లగ్నములందు ఏడు ఘటికలు సంచరిస్తాడు. 7×24=168 నిమిషములు అనగా 2గం॥ల 48 నిమిషములు. ఈ విధంగా నీకు సూర్యుడు లగ్నములలో సంచరించే కాలమును విశదీకరించాను.

రసపూర్వావసానేషు రసాబ్ధిష్వరిసాగరాః ।
లంకోదయా హి తద్వత్తు లగ్నా మేషాదయోऽభవా ॥4॥

మేషమున లగ్నములు ఆరు ఘటికలు. మిగతా లగ్నములు ఆరుగాని నాలుగు గాని ఘటికలు వుంటాయి. దీనిని లగ్నప్రమాణము (సూర్యుడు రాశి చక్రమున ప్రవేశించుట) లగ్నం ప్రారంభమునవలె మేషాది లగ్నములుంటాయి.

మేషలగ్నే భవేద్వన్ధ్యా వృషే భవతి కామినీ ।
మిథునే శుభగా కన్యా వేశ్యా భవతి కర్కటే ॥5॥

మేషలగ్నమునందు పుట్టిన స్త్రీ గొడ్రాలు అవుతుంది. వృషభలగ్నమునందు జన్మించిన స్త్రీ ఎక్కువ కామికురాలగువుతుంది. మిథునలగ్నమునందు పుట్టిన కన్య (స్త్రీ) చాలా అదృష్టవంతురాలు అవుతుంది. కర్కాటక లగ్నమునందు పుట్టిన స్త్రీ వ్యభిచారిణి అవుతుంది.

సింహే చైవాల్ప పుత్రా చ కన్యాయాం రూపసంయుతా ।
తులాయాం రూపమైశ్వర్యం వృశ్చికే కర్కశా భవేత్ ॥6॥

సింహలగ్నమున పుట్టిన స్త్రీకి తక్కువ సంతానం. కన్యాలగ్నమున జన్మించిన స్త్రీ చాలా అందంగా వుంటుంది. శాంత స్వరూపం కలిగి ఉంటుంది. తులాలగ్నమున పుట్టిన స్త్రీ అందంగా సంపదలు కలిగి వుంటుంది. వృశ్చికలగ్నమున పుట్టిన స్త్రీ కటువుగా మాట్లాడు స్వభావం కలదియై వుంటుంది.

సౌభాగ్యం ధనుషి స్యాచ్చ మకరే నీచగామినీ ।
కుమ్భే చైవాల్పపుత్రా స్యాన్మీనే వైరాగ్యసంయుతా ॥7॥

ధనుర్లగ్నమున పుట్టిన స్త్రీ అదృష్టవంతురాలు. మకరలగ్నమునందు పుట్టిన స్త్రీ తక్కువ కులస్థుని వివాహమాడుతుంది. కుంభలగ్నమున పుడితే తక్కువ సంతానం కలది అవుతుంది. మీనరాశి యందు పుట్టినచో (వైరాగ్యం కలుగుతుంది.) ప్రపంచవిషయములందు ఆసక్తి వుంటుంది.

తులా కర్కాటకో మేషో మకరశ్చైవ రాశయః ।
చరకార్యాణి కుర్యాచ్చ స్థిరకార్యాణి చైవ హి ॥8॥

తుల, కర్కాటక, మేష, మరియు మకర ఈ రాశులను చరరాశులంటారు. (తిరుగు రాశులు) వీటినే స్థిరకార్యరాశులని కూడా అంటారు (చలించక వుండేవి)

పంచాననో వృషః కుంభో వృశ్చికః స్యుః స్థిరాణి హి ।
కన్యా ధనుశ్చ మీనశ్చ మిథునం ద్విస్వభావతః ॥9॥

సింహ, వృషభ, కుమ్భ, వృశ్చిక ఈ రాశులు స్థిరరాశులు, చలనం లేదు. కన్యా, ధనుస్సు, మీన మరియు మిథునరాశులు వీటికి రెండు లక్షణములు, ఇవి కదిలే స్వభావం, కదలని స్వభావమూ కలవి. వీటిని ద్విస్వభావరాశు లంటారు

ద్విస్వభావాని కర్మాణి కుర్యాదేషు విచక్షణః ।
యాత్రా చరేణ కర్తవ్యా ప్రవేష్టవ్యం చరేణ తు ॥
దేవస్థాపన వైవాహ్యం ద్విస్వభావేన కారయేత్ ॥10॥

యాత్రాస్థలములకు ప్రయాణం మరియు ఇతర ప్రయాణములు ఈ చరరాశులయందు చేయాలి. గృహప్రవేశములు మొదలగు స్థిరమైన పనులను స్థిరరాశులలో చేయాలి. విగ్రహప్రతిష్ఠలు, వివాహములు కదలిక కల పనులు, స్థిరమైన పనులను రెండు స్వభావములున్న రాశులలో చేయాలి.

ప్రతిపచ్చాథ షష్ఠీ చ నందా చైకాదశీ స్మృతాః ।
ద్వితీయా సప్తమీ భద్రా ద్వాదశీ వృషభధ్వజ ॥11॥

ఓ శివా! శుక్లపక్షమందలి ఒకటవ, ఆరవ, పదకొండవ రోజులను 'నంద' అంటారు. రెండవ, ఏడవ, పన్నెండవ రోజులను 'భద్ర' అంటారు.

జయాష్టమీ తృతీయా చ స్మృతా రుద్ర త్రయోదశీ ।
చతుర్థీ నవమీ రిక్తా సా వర్జ్యాఽథ చతుర్దశీ ॥
పఞ్చమీ దశమీ పూర్ణా పూర్ణిమా చ శుభాః స్మృతా ॥12॥

ఎనిమిది, మూడు, పదమూడవ రోజులను 'జయ' అంటారు. నాల్గవ, తొమ్మిదవ, పదునాల్గవ రోజులు 'రిక్త' అనబడతాయి. వాటి వదలిపెట్టాలి. ఆ రోజులలో ఎట్టి శుభకార్యాలు చేయరాదు. అయిదవ రోజు, పదవ రోజు, పూర్ణిమ ఈ రోజులను 'పూర్ణ' అంటారు. ఇవి శుభప్రదాలు.

చరః సౌమ్యో గురుః క్షిప్రో మృదుః శుక్రో రవిర్ధ్రువః ।
శనిశ్చ దారుణో జ్ఞేయః భౌమఉగ్రః శశీ సమః ॥13॥

బుధుడు చరస్వభావం కలవాడు, బృహస్పతి శీఘ్రస్వభావం, శుక్రుడు మృదుస్వభావం కలవాడు. సూర్యుడు (నిలకడ) స్థిరస్వభావం, శని భయంకర లేక క్రూరస్వభావం కలవాడు. అంగారకుడు కోప స్వభావం కలవాడు. చంద్రుడు స్వభావం కలవాడు.

చరక్షిప్రైః ప్రయాతవ్యం ప్రవేష్టవ్యం మృదుధ్రువైః ।
దారుణోగ్రైశ్చ యోద్ధవ్యం క్షత్రియైర్జయకాంక్షిభిః॥
నృపాభిషేకోఽగ్నికార్యం సోమవారే ప్రశస్యతే ॥14॥

చర, క్షిప్రగ్రహములు ఉచ్ఛస్థితిలో వున్నపుడు ప్రయాణాలు చేయాలి. మృదు ధ్రువ గ్రహములు ఉచ్ఛస్థితిలో వున్నపుడు గృహప్రవేశాలు చేయాలి. క్షత్రియులు రాజులు జయం కోరువారైతే దారుణ, ఉగ్ర గ్రహములు ఉచ్ఛస్థితి యందున్నపుడు యుద్ధం చేయాలి. రాజులకు పట్టాభిషేకం చేయునపుడు, అగ్నికార్యాన్ని ప్రారంభించునపుడు సోమవారం మంచిది.

సోమే తులే ప్రమాణంచ కుర్యాచ్చైవ గృహాదికమ్ ।
సైనాపత్యం శౌర్యయుద్ధం శస్త్రాభ్యాసః కుజే స్మృతః ॥15॥

ఇల్లుకట్టుట మొదలగు పనులు సోమ, తుల రాశులు ఉచ్ఛస్థితిలో వున్నపుడు మొదలుపెట్టాలి. అంగారకుడు ఉచ్ఛదశలో వున్నపుడు సైన్యాన్ని నడిపించుట(నాయకత్వము వహించుట) యుద్ధం. ఆయుధములను ఉపయోగించు, అభ్యసించుట చేయాలి.

సిద్ధికార్యం చ మంత్రాశ్చ యాత్రా చైవ బుధే స్మృతః ।
పఠనం దేవ పూజా చ వస్త్రాద్యాభరణం గురౌ ॥16॥

యోగాభ్యాసం మంత్ర సిద్ధిపొందుట, ప్రయాణం (యాత్రాస్థలములకు) మొదలగువాటిని బుధుడు ఉచ్చదశలో వున్నపుడు చేయాలి. బృహస్పతి ఉచ్చస్థితిలో వున్నపుడు చదువు, దేవతలను పూజించుట నూతన వస్త్రములను, ఆభరణములను ధరించుటకు మంచిది.

కన్యాదానం గజారోహః శుక్రే స్యాత్సమయః స్త్రియాః ।
స్థాప్యం గృహప్రవేశశ్చ గజబన్ధః శనౌ శుభః ॥17॥

కన్యాదానం చేయుట (వివాహం ఆడపిల్లకు చేయుట), ఏనుగుపై స్వారీ చేయుట(అంబారీచేయుట), స్త్రీలతో సంబంధము శుక్రుడు ఉచ్చదశలో వున్నపుడు సిద్ధిస్తుంది. విగ్రహములను ప్రతిష్ఠించుట, గృహప్రవేశం, ఏనుగులను బంధించుట మొదలగునవి. శని ఉచ్చదశలో వున్నపుడు మంచిది. శుభప్రదం.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే మహాపురాణే లగ్నఘటికాప్రమాణాది నిరూపణం నామ ద్విషష్టితమోఽధ్యాయః ॥62॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు లగ్నఘటికాప్రమాణాల నిరూపణం అనే పేరుగల అరవైరెండవ అధ్యాయం సమాప్తం.



త్రిషష్టితమోऽధ్యాయః – అరవైమూడవ అధ్యాయం

పుంలక్షణనిరూపణమ్ – పురుషలక్షణనిరూపణం

హరిరువాచ – శ్రీమహావిష్ణువు తెలిపాడు.

నరస్త్రీ లక్షణం వక్షే సంక్షేపాచ్ఛృణు శఙ్కర ।
అస్వేదినౌ మృదుతలౌ కమలోదరసన్నిభౌ ॥1॥

శ్లిష్టాంగులీ తామ్రనఖౌ సుగుల్ఫౌ శిరయోజ్ఝితౌ ।
కూర్మోన్నతౌ చ చరణౌ స్యాతాం నృపవరస్య హి ॥2॥

ఓ శంకరా! ఇపుడు నేను నీకు స్త్రీ, పురుషుల యొక్క ప్రధాన లక్షణములను (సంక్షేపంగా) క్లుప్తంగా విశదీకరిస్తాను. ఎవరి అరచేతులు తామరపువ్వు లోపలిభాగంవలె మృదువుగా వుండి చెమట పట్టవో అట్టివాడును, వ్రేళ్ళు దగ్గరగా వుండి రాగిరంగులో గోళ్ళుకలిగి పొడుచుకొనివచ్చు, నరములు లేకుండా శీలమండ వున్నవాడు, పాదములు బలంగా వుండి తాబేలు యొక్క వీపు ఆకారంలో వుంటే అటువంటి వాడు తప్పక రాజశ్రేష్ఠుడు అవుతాడు.

విరూక్షపాండురనఖౌ వక్రం చైవ శిరోన్నతమ్ ।
శూర్పాకారౌ చ చరణౌ సంశుష్కౌ చరణాంగులీ ॥
దుఃఖదారిద్ర్యదౌ స్యాతాం నాత్ర కార్యా విచారణా ॥3॥

కఠినమైన పసుపు పచ్చని గోళ్ళు వున్నను, ముఖం ముందుకు వచ్చిన నరములతో పైకి వున్ననూ పాదములు చెదిరిన నరములతో కూడియున్నను, పాదముల వ్రేళ్ళు పొడిగా మాంసములేకుండుట ఇవి అన్నియును విచారమును దరిద్రమును సూచిస్తాయి. ఇందు ఎటువంటి సందేహం లేదు.(ఆలోచింపవలసిన పనిలేదు)

అల్పరోమయుతా శ్రేష్ఠా జంఘా హస్తికరోపమా ।
రోమైకైకం కూపకే స్యాద్భూపానాం తు మహాత్మనామ్ ॥4॥

కాలిపిక్క ఏనుగు తొండం వలె వుండి తక్కువగా వెంట్రుకలుంటే అతడు గొప్పవాడౌతాడు. ఇది గొప్ప లక్షణం. గొప్పవారు, రాజులు అవబోవువారికి ఒక్కొక్క రోమ కూపమున ఒక్కొక వెంట్రుక బయలుదేరుతుంది.

ద్వే ద్వే రోమ్ణీ పణ్డితానాం శ్రోత్రియాణాం తథైవ చ ।
రోమత్రయం దరిద్రాణాం రోగీ నిర్మాంసజానుకః ॥5॥

గొప్పపండితులు మరియు వేదపండితులకు ఒక్కొక్క రోమకూపము నుండి (వెంట్రుకలు బయలు వెడలు ప్రదేశము) రెండు వెంట్రుకలు బయలుదేరుతాయి. దరిద్రులుగా అగువారి రోమకూపము నుండి మూడేసి వెంట్రుకలు బయలుదేరుతాయి. మాంసం లేని మోకాళ్ళ చిప్పలు కలిగిన వాడు రోగి.

అల్పలింగే చ ధనవాన్ స్యాచ్చ పుత్రాదివర్జితః ।
స్థూలలిఙ్గో దరిద్రః స్యాద్దుఃఖ్యేక వృషణో భవేత్ ॥6॥

చిన్నలింగమున్నవాడు ధనవంతుడౌతాడు కాని సంతానం వుండదు. లావు పాటి లింగములుంటే దరిద్రుడౌతాడు. ఒకే వృషణం వున్నవాడు దుఃఖంతో వుంటాడు.

విషమే స్త్రీచంచలో వై నృపః స్యాద్ వృషణే సమే ।
ప్రలమ్బవృషణోఽల్పాయుర్నిర్ద్రవ్యః కుమణిర్భవేత్ ॥
పాండురైర్మలినైశ్చైవ మణిభిశ్చ సుఖీ నరః ॥7॥

వృషణములు సమాన పరిమాణములో వుంటే అతడు రాజౌతాడు. ఎవరి వృషణములు వదులుగా వ్రేలాడునో అతడు ఎక్కువకాలము బతకడు. పొట్టవలెవున్న వృషణములు కలవాడు దరిద్రుడవుతాడు. ఎవరి వృషణము పాలిపోయిన రంగులో చూచుటకు అసహ్యంగా వుండునో అతడు సంతోషంగా వుంటాడు. అతడు మణులతో కూడి వుంటాడు.

నిశ్వస్య శబ్దమూత్రాః స్యుర్నృపా నిఃశబ్దధారయః ।
భోగాఢ్యా సమజఠరా నిఃస్వా స్యుర్ఘటసన్నిభాః ॥8॥

మూత్రమును శబ్దం వచ్చేటట్లు వదులువాడు దరిద్రుడవుతాడు. శబ్దం లేకుండా నిలకడగా మూత్రమును పోయువారు రాజులు అవుతారు. సరిసంఖ్యతో కూడిన పొట్టలు గలవారు సుఖమును అనుభవిస్తారు. కుండవంటి పొట్ట కలిగినవాడు లోభి అవుతాడు. దరిద్రుడు అవుతాడు.

సర్పోదరా దరిద్రాః స్యుః రేఖాభిశ్చాయురుచ్యతే ।
లలాటే యస్య దృశ్యన్తే తిస్రో రేఖాః సమాహితాః ॥
సుఖీ పుత్రసమాయుక్తః స షష్టిం జీవతే నరః ॥9॥

పాము ఆకారంలో పొట్టవున్నవాడు ఖచ్చితంగా దరిద్రుడవుతాడు. రేఖలు మనిషి యొక్క వయస్సును తెలుపుతాయి. నుదిటి మీద మూడు సమాంతర రేఖలు ఎవరికి వుండునో అతడు సంతానంతో సుఖంగా వుంటాడు. అరువది సంవత్సరములు జీవిస్తాడు.

చత్వారింశచ్చ వర్షాణి ద్విరేఖాదర్శనాన్నరః ।
వింశత్యబ్దమేకరేఖా ఆకర్ణాన్తాః గతాయుషః ॥
ఆకర్ణాన్తరితా రేఖాస్తిస్రశ్చ స్యుః శతాయుషః ॥10॥

రెండు రేఖలు వుంటే ఆయుః పరిమాణము నలుబది సంవత్సరములు. చెవుల వరకు వ్యాపించి రేఖలున్నచో తక్కువ ఆయువు (అల్పాయువు) అనగా ఇరువది సంవత్సరములు మాత్రమే. మూడు రేఖలు చెవుల వరకు వ్యాపిస్తే వంద సంవత్సరముల వరకు ఆయువు వుంటుంది.

సప్తత్యాయుర్ద్విరేఖా తు షష్ట్యాయుస్త్రిసృభిర్భవేత్ ।
వ్యక్తావ్యక్తాభీ రేఖాభిర్వింశత్యాయుర్భవేన్నరః ॥11॥

చెవుల వరకు వ్యాపించియున్న రెండు రేఖలు అతడు డెబ్బది(70) సంవత్సరాలు జీవిస్తాడు. మూడు రేఖలు వున్నచో అతడు అరువది సంవత్సరముల వరకు జీవిస్తాడు. నుదుటిపై రేఖలు కొంత స్పష్టము మరియు కొంత అస్పష్టముగా ఉన్నచో అట్టి వ్యక్తి ఇరవై సంవత్సరాల అల్పాయుర్దాయము గలవాడగును.

చత్వారింశచ్చ వర్షాణి హీనరేఖస్తు జీవతి ।
భిన్నాభిశ్చైవ రేఖాభిరపమృత్యుర్నరస్య హి ॥12॥

ఎవరి నుదిటి యందు రేఖలు ఉండవో అతడు నలుబది సంవత్సరములు జీవిస్తాడు. ఎవరికి విరిగిన ముక్కలుగా వున్న రేఖలు వుంటాయో అతడు అకాలమృత్యువును పొందుతాడు.

త్రిశూలం పట్టిశం వాపి లలాటే యస్య దృశ్యతే ।
ధనపుత్రసమాయుక్తః స జీవేచ్ఛరదః శతమ్ ॥13॥

త్రిశూలము, ఆయుధ విశేషమగు పట్టిశము వీటివలే రేఖలు ఎవరి నుదిటిమీద కనబడతాయో అతడు సంపదలు సంతానంతో నూరు సంవత్సరములు జీవిస్తాడు.

తర్జన్యా మధ్యమాంగుల్యా ఆయూరేఖా తు మధ్యతః ।
సంప్రాప్తా యా భవేద్రుద్ర స జీవేచ్ఛరదః శతమ్ ॥14॥

ఆయుష్య రేఖ మధ్య వ్రేలు చూపుడు వ్రేలు మధ్య వరకు వస్తే అతడు వంద సంవత్సరములు జీవిస్తాడు.

ప్రథమా జ్ఞానరేఖా తు హ్యంగుష్ఠాదనువర్తతే ।
మధ్యమా మూలగా రేఖా ఆయూరేఖా అతః పరమ్ ॥15॥

బొటనవ్రేలు నుండి బయలుదేరు మొదటి రేఖను 'జ్ఞానరేఖ' అంటారు. మధ్యరేఖ అరచేయి మొదటివరకు పోతుంది. దాని తరువాత వచ్చునది జీవనరేఖ(ఆయుర్దాయరేఖ)

కనిష్ఠికాం సమాశ్రిత్య ఆయూరేఖా సమావిశేత్ ।
అచ్ఛిన్నా వా విభక్తా వా స జీవేచ్ఛరదః శతమ్ ॥16॥

ఆయుర్దాయము రేఖ చిటికెన వ్రేలు వరకు వ్యాపించి ముక్కలుగా వున్ననూ లేక ఏకముగా వున్ననూ అతడు నూరు సంవత్సరములు జీవిస్తాడు.

యస్య పాణితలే రేఖా ఆయుస్తస్య ప్రకాశయేత్ ।
శతవర్షాణి జీవేచ్చ భోగీ రుద్ర న సంశయః ॥17॥

ఓ రుద్రా! అరచేతిలోని రేఖ ఆయుర్దాయమును సంతోషం సుఖములు తెలియజేస్తుంది. ఇందు ఏ మాత్రం సందేహం లేదు.

కనిష్ఠికాం సమాశ్రిత్య మధ్యమాయాముపాగతా ।
షష్టివర్షాయుషం కుర్యాదాయూరేఖా తు మానవః ॥18॥

చిటికెను వ్రేలును ఆధారముగా చేసికొని ఆయువు రేఖ మధ్యవ్రేలు వరకు చేరినచో అట్టి మానవుడు అరువది సంవత్సరములు జీవిస్తాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే పుంలక్షణనిరూపణం నామ త్రిషష్టితమోఽధ్యాయః ॥63॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు పురుషలక్షణనిరూపణం అనే పేరుగల అరవైమూడవ అధ్యాయం సమాప్తం.



చతుష్షష్టితమోఽధ్యాయః - అరవై నాల్గవ అధ్యాయం

స్త్రీలక్షణనిరూపణమ్ - స్త్రీలక్షణనిరూపణం

హరిరువాచ - శ్రీమహావిష్ణువు తెలుపుతున్నాడు.

యస్యాస్తు కుఞ్చితాః కేశా ముఖఞ్చ పరిమణ్డితమ్ ।
నాభిశ్చ దక్షిణావర్తా సా కన్యా కులవర్ధినీ ॥1॥

ఏ బాలిక జుట్టు వంకరలు తిరిగి, ముఖం గుండ్రం వుండి, బొడ్డు కుడివైపుకు వంపులు తిరిగి, దక్షిణావర్త శంఖాకారంగా వుండునో ఆ (కన్య), బాలిక తన యొక్క వంశాభివృద్ధిని కలిగిస్తుంది.

యా చ కాఞ్చన వర్ణాభా రక్తహస్తసరోరుహా ।
సహస్రాణాన్తు నారీణాం భవేత్సాపి పతివ్రతా ॥2॥

బంగారు రంగు కలిగిన శరీరంతో ఎర్రని పద్మముల వంటి చేతులు కలిగిన స్త్రీ వెయ్యి మంది స్త్రీలలో ఒక్కతే పతివ్రతాస్త్రీగా ప్రసిద్ధికెక్కుతుంది.

వక్రకేశా చ యా కన్యా మణ్డలాక్షీ చ యా భవేత్ ।
భర్తా చ మ్రియతే తస్యా నియతం దుఃఖభాగినీ ॥3॥

స్త్రీ వంకర జుట్టు గుండ్రని కళ్ళు కలిగి ఉంటే ఆ స్త్రీకి దుఃఖభాగినియై యుండుటయే గాక ఇట్టి స్త్రీ యొక్క భర్త మరణిస్తాడు.

పూర్ణచన్ద్రముఖీ కన్యా బాలసూర్యసమప్రభా ।
విశాలనేత్రా బింబోష్ఠీ సా కన్యా లభతే సుఖమ్ ॥4॥

పూర్ణచంద్రుని వంటి ముఖం, బాలసూర్యకాంతీ, విశాలనేత్రాలూ, దొండపండువంటి పెదవులు కల కన్య సుఖాన్ని పొందుతుంది.

రేఖాభి ర్బహుభిః క్లేశం స్వల్పాభిర్ధనహీనతా ।
రక్తాభిః సుఖమాప్నోతి కృష్ణాభిః ప్రేష్యతాం వ్రజేత్ ॥5॥

శరీరంపై గుర్తించదగిన గీతలు ఎక్కువగా వున్న స్త్రీ ఎక్కువగా కష్టములను అనుభవిస్తుంది. అటువంటి రేఖలు తక్కువ వుంటే దరిద్రమును సూచిస్తాయి. ఎర్రని రేఖలు సంతోషమును సూచిస్తాయి. (జీవితంలో) నల్లని రేఖలు బానిసత్వమును సూచిస్తాయి.

కార్యేఽపి మన్త్రీ పత్నీ స్యాత్సఖీ స్యాత్కరణేషు చ ।
స్నేహేషు భార్యా మాతా స్యా ద్వేశ్యా చ శయనే శుభా ॥6॥

నిజమైన భార్య భర్తకు తమకు సంబంధించిన పనులలో మంత్రివలె వుండాలి. అతని పనులను చక్కదిద్దుటలో చెలికత్తెవలె వుండాలి. అనురాగపూరితమైన పనులయందు ఆమె అతని తల్లివలె ప్రవర్తించాలి. పడక గది యందు అతనికి వేశ్యవలె వుండాలి.

అంకుశం మణ్డలం చక్రం యస్యాః పాణితలే భవేత్ ।
పుత్రం సా లభతే నారీ నరేన్ద్రం లభతే పతిమ్ ॥7॥

అంకుశం (వాడియైన గునపం వంటిది) వలె, గుండ్రని ఆకారం గాని చక్రం గాని స్త్రీ యొక్క అరచేయి యందు చిహ్నంగా వున్న ఆ స్త్రీ రాజును వివాహమాడి, పుత్రుని పొందుతుంది.

యస్యాస్తు రోమశౌ పార్శ్వౌ రోమశౌ చ పయోధరౌ ।
ఉన్నతౌ చాధరోష్ఠౌ చ క్షిప్రం మారయతే పతిమ్ ॥8॥

ప్రక్క భాగములపై, వక్షోజాలపై వెంట్రుకలు ఎక్కువగా ఉన్నా క్రింది పెదవి ఎత్తుగా ఉన్నా ఆమె భర్త తొందరగా మరణిస్తాడు.

యస్యాః పాణితలే రేఖా ప్రాకారం తోరణం భవేత్ ।
అపి దాసకులే జాతా రాజ్ఞీత్వముపగచ్ఛతి ॥9॥

ఏ స్త్రీ యొక్క అరచేతి యందు రేఖలు ప్రాకారంవలెను, తోరణంవలెను ఉంటాయో ఆమె నిరుపేదగా దాసీ కులంలో పుట్టినా రాణి అవుతుంది.

ఉద్వృత్తా కపిలా యస్యా రోమరాజీ నిరన్తరమ్ ।
అపి రాజకులే జాతా దాసీత్వముపగచ్ఛతి ॥10॥

ఏ స్త్రీ యొక్క శరీరమందు వెంట్రుకలు కాఫీ పొడి రంగులో వుండి పైకి వంకర తిరిగి వుంటాయో ఆమె రాజవంశంలో జన్మించినా బానిసగా అవుతుంది.

యస్యా అనామికాంగుష్ఠౌ పృథివ్యాం నైవ తిష్ఠతః ।
పతిం మారయతే క్షిప్రం స్వేచ్ఛాచారేణ వర్తతే ॥11॥

ఏ స్త్రీ యొక్క ఉంగరం వ్రేలు, బొటనవ్రేలు, నేలమీద వుంచినపుడు అక్కడ నిలకడగా వుండవో అటువంటి స్త్రీ భర్తను వేగంగా చంపిస్తుంది. స్వతంత్రంగా తిరుగుతుంది. వ్యభిచరిస్తుంది.

యస్యాః గమనమాత్రేణ భూమికంపః ప్రజాయతే ।
పతిం మారయతే క్షిప్రం మ్లేచ్ఛాచారేణ వర్తతే ॥12॥

ఏ స్త్రీ యొక్క నడక వలన భూమి కంపిస్తుందో ఆ స్త్రీ తన భర్తను తొందరలో చంపుతుంది మరియు అంటరాని స్త్రీ వలె జీవిస్తుంది.

చక్షుః స్నేహేన సౌభాగ్యం దంతస్నేహేన భోజనమ్ ।
త్వచ స్నేహేన శయ్యాం చ పాదస్నేహేన వాహనమ్ ॥13॥

మృదువైన జిడ్డు కళ్ళు (సౌభాగ్యం) సుఖసంసారజీవితాన్ని సూచిస్తాయి. నూనెవలె వుండే దంతాలు మంచి ఆహారం తిని సుఖాన్నిస్తాయి. నూనెవలె వుండే చర్మం శయ్యా సుఖాన్నిస్తుంది. నూనెవలె వుండే పాదముల వల్ల వాహనసుఖం కలుగుతుంది.

స్నిగ్ధోన్నతా తామ్రనఖౌ నార్యాశ్చ చరణౌ శుభౌ ।
మత్స్యాంకుశాబ్జ చిహ్నౌ చ చక్రలాంగల లక్షితౌ ॥
అస్వేదినౌ మృదుతలౌ ప్రశస్తౌ చరణౌ స్త్రియాః ॥14॥

ఏ స్త్రీ యొక్క పాదములు అందంగా రాగిరంగు గోళ్ళతో వుండి, పైకి ఎత్తుబడి వుంటాయో, ఏ స్త్రీ యొక్క పాదం క్రిందిభాగమున రేఖలు, చేప, అంకుశం, తామరపువ్వు, చక్రం మరియు నాగలి కర్రు ఆకారంలో ఉండునో చెమటపోయకుండునో ఆ స్త్రీ సంతోషకరమైన జీవితం గడుపుతుంది.

శుభే జంఘే విరోమే చ ఊరూ హస్తి కరోపమౌ ।
అశ్వత్థ పత్ర సదృశం విపులం గుహ్యముత్తమమ్ ॥15॥

పిక్కలు వెంట్రుకలు లేక, తొడలు ఏనుగు తొండములవలె వున్న స్త్రీకి శుభప్రదం. స్త్రీ జననేంద్రియం రావిచెట్టు ఆకు ఆకారంలో విశాలంగా వుంటే అది ఉత్తమమైన జననేంద్రియంగా పరిగణింపబడుతుంది.

నాభిః ప్రశస్థా గమ్భీరా దక్షిణావర్తికా శుభా ।
అరోమా త్రివలీనార్యా హృస్తనౌ రోమవర్జతౌ ॥16॥

ఏ స్త్రీ బొడ్డు లోతుగా వుండి కుడివైపునకు తిరిగి వుండునో అది ఉత్తమమైన నాభి. మూడు మడతలు కలిగి రోమములులేని స్త్రీ శుభలక్షణ. వక్షఃస్థలముపైన, పాలిండ్లపైన వెంట్రుకలు వుండవో అటువంటి స్త్రీలు శుభచిహ్నములు కలిగిన వారిగా భావించాలి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే స్త్రీలక్షణనిరూపణం నామ చతుః షష్టితమోఽధ్యాయః ॥64॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు స్త్రీలక్షణనిరూపణం అనే పేరుగల అరవైనాల్గవ అధ్యాయం సమాప్తం.



పఞ్చ షష్టితమోఽధ్యాయః - అరవై ఐదవ అధ్యాయం

స్త్రీనరలక్షణమ్ - స్త్రీపురుషుల లక్షణం

హరిరువాచ - శ్రీమహావిష్ణువు తెలుపుచున్నాడు.

> **సముద్రోక్తం ప్రవక్ష్యామి నరస్త్రీలక్షణం శుభమ్ ।**
> **యేన విజ్ఞాతమాత్రేణ అతీతానాగతాఙ్ఞమా ॥1॥**

నేను ఇపుడు స్త్రీ పురుషుల యొక్క శుభలక్షణములను గురించి సముద్రుడు(సాముద్రిక శాస్త్రమును రచించిన ఋషి) చెప్పింది వర్ణిస్తాను. దీనిని తెలుసుకొనుట ద్వారా భూత, భవిష్యత్ కాలములను గురించి (తన గురించి) తేలికగా తెలుసుకొనవచ్చు.

> **అస్వేదినౌ మృదుతలౌ కమలోదరసన్నిభౌ ।**
> **శ్లిష్టాంగులీ తామ్రనఖౌ పాదా వుష్ణౌ శిరోజ్ఝితౌ ॥**
> **కూర్మోన్నతౌ గూఢగుల్ఫౌ సుపార్ష్ణీ నృపతేఃస్మృతౌ ॥2॥**

పాదములు చెమట పట్టనివి, మెత్తని పైభాగం కలిగినవి, తామరలోపలిభాగం వంటి వర్ణం కలిగినవి, కాలి వ్రేళ్ళు దగ్గరగా ఉండేవి, గోళ్ళు రాగిరంగులో ఉండేవి, తగినంత వేడిగా ఉండేవి, పై భాగము విత్తుగా ఉండేవి, పాదం మధ్యభాగం తాబేలు వీపువలె ఉండేవి శీలమండ కప్పబడి మడమ చక్కగావుండేవియైన పాదాలు కలిగినవాడు మహారాజు లక్షణాలుగా చెప్పబడ్డాయి.

> **శూర్పాకారో విరూక్షౌ చ వక్రౌ పాదౌ శిరాలకౌ ।**
> **సంశుష్కౌ పాండురనఖౌ నిఃస్వస్య విరలాంగులీ ॥3॥**

ఎవరి పాదం చాటవలె వుండునో, ఉపరితలం (పైభాగం) కఠినంగా వుండునో, ఎత్తు పల్లములు కలిగియుండునో, పైకి పొడుచుకు వచ్చిన నరములు కలిగివుండునో, బాగుగా ఎండిపోయిన పాలిపోయిన తెల్లనిరంగు గల గోళ్ళు వుండునో, కాలివ్రేళ్ళు చాలా ఎడంగా వుండునో అట్టివాడు ఖచ్చితంగా దరిద్రుడు అవుతాడు.

> **మార్గాయోత్కటకౌ పాదౌ కషాయ సదృశౌ తథా ।**
> **విచ్ఛిద్యౌ చైవ వంశస్య బ్రహ్మఘ్నౌ శంఖుసన్నిభౌ ॥4॥**

పాదముల యొక్క గట్టు (ఎత్తుభాగము) పైకి ఎత్తినట్లుంటే అటువంటివాడు తిరుగుబోతు అవుతాడు. పాదములు కాషాయవర్ణంలో వుంటే కుటుంబవిభజనకు కారకుడు అవుతాడు. పాదములు శంఖువువలె వుంటే అతడు బ్రాహ్మణహంతకుడు అవుతాడు.

> **యుగస్యాయతనే తుల్యా జంఘా విరల రోమికా ।**
> **మృదురోమా సమాజంఘా తథా కరికరప్రభా ॥**
> **ఊరవో జానవస్తుల్యా నృపస్యోపచితాః స్మృతాః ॥5॥**

రెండుపిక్కలు ఒకే పొడవుతో వుండి, మృదువైన వెంట్రుకలు వుండి, తొడలు ఏనుగు యొక్క తొండం వలె ఉండి మోకాళ్ళు సమానంగా వుంటే అతడు రాజు అవుతాడు.

నిఃస్వస్య శృగాలజంఘూ రోమేకైకం చ కూపకే ।
నృపాణాం శ్రోత్రియాణాం చ ద్వే ద్వే శ్రియే చ ధీమతామ్ ॥
త్ర్యాద్యైర్నిస్వా మానవాః స్యాద్దుఃఖభాజశ్చ నిన్దితా ॥6॥

పిక్కలు గనుక నక్క పిక్కలా వుండి, ఒక్కొక్క వెంట్రుక ఒక్కొక్క రోమకూపం నుండి వెలువడితే అట్టివాడు దరిద్రుడు అవుతాడు. అట్లుగాక ఒక్కొక్క రోమకూపం నుండి రెండేసి వెంట్రుకలు బయలుదేరితే అట్టివాడు రాజు గాని మంచిపండితుడు(వేద పండితుడు) గాని సంపదలతో తులతూగువాడు కాని అవుతాడు. మూడుగాని అంతకుమించి వెంట్రుకలు ఒక్కొక్క రంధ్రము నుండి వెలువడితే అటువంటి వాడు చాలా పేదవాడు, దుఃఖంతో కూడినవాడై, నీచంగా చూడబడువాడౌతాడు.

కేశాశ్చైవ కుంచితాశ్చ ప్రవాసే మ్రియతే నరః ।
నిర్మాంస నిఃసౌభాగ్య మల్పైర్నిమ్నైరతః స్త్రియాః ॥

వికటైశ్చ దరిద్రాః స్యుః సమాంసై రాజ్యమేవ చ ॥7॥

వెంట్రుకలు వంకర తిరిగియుంటే విదేశవాసుడై మరణిస్తాడు. మోకాళ్ళ యందు మాంసం లేనిచో అతడు అదృష్టవంతుడౌతాడు. కొంచెం మాంసం వుండి అణిగి వుంటే అతనిని స్త్రీలు ప్రేమిస్తారు. మోకాలు కనుక వంకరగా వుంటే బీదవాడు అవుతాడు, పుష్టిగా మాంసంతో కూడి యుంటే అతడు రాజ్యమును పొందుతాడు.

మహద్భిరాయురాఖ్యాతం హ్యల్పలిఙ్గో ధనీ నరః ।
అపత్య రహితశ్చైవ స్థూల లిఙ్గీ ధనోజ్ఝితః ॥8॥

పెద్దవారు చెప్పిన విధమున చిన్న మూత్రనాళము (లింగం) వుంటే అతడు ధనవంతుడు, దీర్ఘాయువు అవుతాడు. లావు మూత్రనాళమున్నవాడు (లింగం) సంతానహీనుడు ధనహీనుడౌతాడు.

మేఢ్రే వామనతే చైవ సుతార్థరహితో భవేత్ ।
వక్రోఽన్యథా పుత్రవాన్స్యాద్దారిద్ర్యం వినతే త్వధః ॥9॥

మూత్రనాళం ఎడమవైపునకు వంగినచో అతనికి కుమారులు వుండరు. సంపదలుండవు. వేరేవైపునకు అనగా కుడివైపునకు వంకర తిరిగినచో అతనికి కుమారులుంటారు. క్రిందికి వంగియున్నచో దరిద్రుడు అవుతాడు.

అల్పే త్వ తనయో లిఙ్గే శిరాలేఽథ సుఖీ నరః ।
స్థూలగ్రంథియుతే లిఙ్గే భవేత్పుత్రాది సంయుతః ॥10॥

చిన్నదైన మూత్రనాళముంటే సంతానం ఉండదు. కుమారులు కలగరు. మూత్రనాళం మీద పొడుచుకువచ్చిన నరములుంటే అతడు సంతోషంగా వుంటాడు. మూత్రనాళం యొక్క మొదలు లావుగా వుంటే అతనికి కుమారులు కలుగుతారు.

కోషగూడే నృపో దీర్ఘభుగ్నైశ్చ ధనవర్జితః ।
కలవాన్యుద్ధశీలశ్చ లఘుశేషః స ఏవ చ ॥11॥

అండాశయం గనుక బాగుగా కప్పబడియుంటే అతడు రాజౌతాడు. అది పొడవుగా వుండి వంకరగా వుంటే అతడు నిరుపేద అవుతాడు. చిన్న వృషణం కలవాడు మంచి బలమైన యుద్ధవీరుడౌతాడు.

దుర్బల త్వేక వృషణో విషమాభ్యాం చలః స్త్రియామ్ ।
సమాభ్యాం క్షితిపః ప్రోక్తః ప్రలమ్బేన శతాబ్దవాన్ ॥12॥

ఒకే బలహీనమైన వృషణం కలిగివుంటే మరియు ఎవరికైతే సమానంగా లేని వృషణం వుంటే అతనికి మూర్ఖపు భార్య లభిస్తుంది. ఎవరికైన సమమైన వృషణములుంటే అతడు రాజు అవుతాడు. ఎవరైతే పొడుగైన వృషణములు కలిగియుండునో అతడు తప్పక నూరేండ్లు జీవిస్తాడు.

ఉద్ధృతాభ్యాం చ బహ్వాయూ రూక్షైర్మణిభిరీశ్వరః ।
పాండరైర్మణిభిర్నిః స్వా మలినైః సుఖభాగినః ॥13॥

ఎవరికైతే ఎత్తైన మణికట్టు దృఢంగా (పెడసరిగా) వుండునో అతడు ప్రభువు లేక యజమాని అవుతాడు. తెల్లని మణికట్టు వుంటే దరిద్రుడౌతాడు. నల్లని మణికట్టు వుంటే సంతోషమును, సుఖమును పొందుతాడు.

సశబ్ద నిఃశబ్దమూత్రాః స్యుదరిద్రాశ్చ మానవాః ।
ఏకద్విత్రిచతుః పంచషడ్భిర్ధారాభిరేవ చ ॥14॥

దక్షిణావర్త చలిత మూత్రాభిశ్చ నృపాః స్మృతాః ।
వికీర్ణమూత్రా నిఃస్వాశ్చ ప్రధానసుఖదాయికాః ॥15॥

ఒకటి, రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరు ధారలతో మూత్ర విసర్జన జరుగునపుడు పూర్తిగా నిశ్శబ్దంగాగాని, పూర్తిగా శబ్దంతో కూడిగాని కాకుండా కొన్ని ధారలు సశబ్దంగాను, కొన్ని ధారలు నిశ్శబ్దంగాను, మూత్ర విసర్జన జరిగిన మానవుడు దరిద్రుడౌతాడు. కుడివైపునకు తిరిగిన మూత్ర విసర్జనము జరుగునో అతను రాజు కాగలడు. మూత్రం చిమ్ముతూ జరిగినచో అతడు దరిద్రుడౌతాడు కాని ప్రధాన సుఖమునీయగలడు.

ఏకధారాశ్చ వనితాః స్నిగ్ధైర్మణిభిరున్నతైః ।
సమైః స్త్రీ రత్న ధనినో మధ్యే నిమ్నైశ్చ కన్యకాః ॥16॥

మూత్ర విసర్జన సమానమైన వరుసలో ఏకధారగా జరిగితే, మనోహరమైన మణులతో కూడిన ఉన్నతమైన స్త్రీలు లభిస్తారు. మూత్ర విసర్జనము చేయునపుడు క్రిందకు పోయినచో కన్యలు లభిస్తారు.

శుక్రైర్నిస్స్వా విశుష్కైశ్చ దుర్భగాశ్చ ప్రకీర్తితాః ।
పుష్పగంధే నృపాః శుక్రే మధుగన్ధే ధనం బహు ॥17॥

వీర్యం పొడిగా వుంటే బీదవాడు అవుతాడు. విశుష్కులు దుర్భగులనబడతారు. వీర్యం పూల వాసనతో ఉంటే అతడు రాజు అవుతాడు. తేనె వాసన వుంటే అతడు అనంతమైన సంపదలు కలవాడౌతాడు.

పుత్రా శుక్రే మత్స్యగంధే తన్న శుక్రే చ కన్యకాః ।
మహాభోగీ మాంసగంధే యజ్వా స్యాన్మదగంధినీ ॥18॥

వీర్యం నందు చేపవాసన వుంటే అతనికి పుత్రుడు కలుగుతాడు. వీర్యంలో సువాసన వున్నచో పుత్రికలు కలుగుతారు. వీర్యం మాంసము వాసన వున్నచో అతడు అనేక రకములయిన భోగములు అనుభవిస్తాడు. వీర్యం మదజలం వాసన వున్నచో (సారా, ద్రాక్షసారా) అతడు పురోహితుడు అవుతాడు.

దరిద్రః క్షారగన్ధే చ దీర్ఘాయుః శీఘ్రమైథునీ ।
అశీఘ్రమైథున్యల్పాయుః స్థూల స్ఫిక్ స్యాద్ధనోజ్ఝితః ॥19॥

ఉప్పువాసన వున్నచో దరిద్రుడౌతాడు. ఎవడైతే స్త్రీ సంగమమును త్వరలో పూర్తి చేయునో అతడు చాలకాలం జీవిస్తాడు. ఎవరు ఎక్కువసేపు స్త్రీ సంగమంలో పాల్గొనునో అతడు తక్కువ కాలం జీవిస్తాడు. స్థూలమైన పిరుదులు కలవాడు దానహీనుడౌతాడు.

మాంసల స్ఫిక్ సుఖీ స్యాచ్చ సింహస్ఫిక్ భూపతిః స్మృతః ।
భవేత్సింహకటీ రాజా నిః స్వఃకపికటిర్నరః ॥20॥

మాంసంతో కూడిన ఎత్తైన పిరుదులు ఎవరికుండునో అతడు సుఖంగా ఉంటాడు. సింహము పిరుదులవంటి పిరుదులు కలిగిన వాడు రాజౌతాడు. ఎవరు కోతినడుము వంటి నడుము కలిగివుండునో అతడు నిరుపేద అవుతాడు.

సర్పోదరా దరిద్రాః స్యుః పిఠరైశ్చ ఘుటైః సమైః ।
ధనినో విపులైః పార్శ్వైర్నిస్వాః రక్తైశ్చ నిమ్నగైః ॥21॥

సమకక్షాశ్చ భోగాఢ్యా నిమ్నకక్షా ధనోజ్ఝితాః ।
నృపాశ్చోన్నత కక్షాః స్యుర్జిహ్మా విషమకక్షకాః ॥22॥

పామువలెవున్న పొట్ట వున్నవాడు బీదవాడౌతాడు. పెనము లేక కుండ ఆకారములో పొట్ట వున్నవాడు ధనవంతుడౌతాడు. విశాలమైన రక్తవర్ణం కలిగిన, లోతైన చంకలున్నవారు నిరుపేదలౌతారు. సమానమైన చంకలున్నవారు అన్ని రకముల సుఖసంతోషములను పొందుతారు. ఇరుకైన చంకలు గల వారు సంపద హీనులౌతారు. ఎత్తైన చంకలు, సమానం కాని చంకలు వంకరగావున్న చంకలు వున్నవారు తప్పక రాజులగుదురు.

మత్స్యోదరా బహుధనా నాభిభిః సుఖినః స్మృతాః ।
విస్తీర్ణాభిర్బహులాభిర్నిమ్నభిః క్లేశభాగినః ॥23॥

చేప ఆకారంలో పొట్ట మరియు బొడ్డు వుంటే అతడు సుఖంగా వుంటాడు. విశాలమైన లేక కురచైన బొడ్డు కలవారు కష్టములను అనుభవిస్తారు.

బలిమధ్య గతా నాభిః శూలబాధాం కరోతి హి॥
వామావర్తశ్చ సాధ్యం వై మేధాం దక్షిణతస్తథా ॥24॥

బొడ్డులో ముడత వుంటే అతనికి మరణం సంభవిస్తుంది. శూలనొప్పిని అనుభవిస్తాడు. మడత కనుక ఎడమవైపుకు వంకర తిరిగియుంటే అతడు ఎంతో కొంత సాధిస్తాడు. అదే ముడత కుడి వైపునకు తిరిగియుంటే మంచి తెలివి గలవాడౌతాడు.

పార్శ్వాయతా చిరాయుర్దా తూపవిష్టా ధనైశ్వరమ్ ।
అధో గవాఢ్యం కుర్యాచ్చ నృపత్వం పద్మకర్ణికా ॥25॥

ముదుత పొడవుగా వుండి రెండు ప్రక్కలకు వ్యాపించియుంటే అతడు దీర్ఘాయువు(ఎక్కువ కాలం జీవిస్తాడు) అవుతాడు. సమతలం నుండి పైకి వుంటే సంపదలు కలుగుతాయి. లోపలి వైపుకు ముదుత వుంటే ఆవులు కలిగియుంటాడు. ఆ ముడత కనుక తామరపువ్వులోపలి కేశరములాగా వుంటే అతడు రాజు అవుతాడు.

ఏకవలిః శతాయుః స్యాచ్ఛ్రీభోగీ ద్వివలిః స్మృతః ।
త్రివలిః క్ష్మాప ఆచార్య ఋజుభిః వలిభిః సుఖీ ॥26॥

ఒకే ముదుత వుంటే నూరేండ్లు జీవిస్తాడు. రెండు ముదుతలువుంటే సంపదలను అనుభవిస్తాడు. మూడు ముదుతలుంటే అతడు రాజు లేక గురువు అవుతాడు. ముదుతలు తిన్నగా వుంటే అతడు సుఖంగా వుంటాడు.

అగమ్యగామీ జిహ్వావలిః భూపాః పార్శ్వైశ్చ మాంసలైః ।
మృదుభిః సుసమైశ్చైవ దక్షిణావర్తరోమభిః ॥27॥

ముదుతలు గనుక వంకరగా వుంటే అతనికి వేశ్యలతో పరిచయ ఏర్పడి వారితో అక్రమ సంబంధం కలిగివుంటాడు. ప్రక్కలు మెత్తగా వుండి, సమంగా వుండి, మాంసంతో కూడి యుండి, కుడివైపుకు తిరిగియున్న గుండ్రని వెంట్రుకల సమూహం ఉంటే అతడు తప్పక రాజౌతాడు.

విపరీతైః పరప్రేష్యా నిర్ద్రవ్యాః సుఖవర్జితాః ।
అనుద్ధతైశ్చూచుకైశ్చ భవన్తి సుభగా నరాః ॥28॥

రోమముల వరసలు వ్యతిరేక దిశలో వంగితే అటువంటివాడు సమస్తమును కోల్పోయి సుఖం లేకుండా వుంటాడు. రొమ్ములమీద కొనభాగములు ఎత్తుగా లేనిచో అట్టివారు చాలా అదృష్టవంతులు అవుతారు.

నిర్ధనా విషమై ర్దీర్ఘైః పీతోపచితకై నృపాః ।
సమోన్నతం చ హృదయం కమ్పం మాంసలం ప్రభు ॥29॥

కాని అవి సమంగా లేక, ఎత్తుగా పసుపు పచ్చని రంగులో వుంటే అట్టివారు దరిద్రులు అవుతారు. రాజులకు ఎత్తైన మాంసంతో కూడిన వక్షఃస్థలం వణకనిదియై, కండపుష్టి కలిగి, బలమైన వెంట్రుకలతో (క్రిందికి వున్నవి) వుంటుంది.

నృపాణామధమానాం చ ఖరరోమశిరాలకమ్ ।
అర్థవాన్సమవక్షాః స్యా త్పీనైర్వక్షోభిరూర్జితః ॥30॥

సమాన వక్షఃస్థలం (చదునైన) గలవాడు ధనవంతుడౌతాడు. వక్షఃస్థలం రెండువైపుల సమానంగా లావుగాను, గట్టిగాను వుంటే ధనవంతుడౌతాడు.

వక్షోభిర్విషమోర్నిస్వాః శస్త్రేణ నిఘనాస్తథా ।
విషమైర్జత్రుభిర్నిస్వా అస్థినద్ధైశ్చ మానవాః ॥31॥
ఉన్నతైర్భోగినో నిమ్నైర్నిస్వాః పీనైర్ధనాన్వితాః ।
నిశ్వశ్చిపిట కంఠః స్యాచ్ఛిరా శుష్కగలః సుఖీ ॥32॥

సమతలంగాని వక్షఃస్థలంగలవారు నిరుపేదలవుతారు మరియు ఆయుధములచే చంపబడుతారు. మెడ దగ్గర (పక్క) ఎముకలు పెడసరిగా వుంటే నిరుపేద అవుతాడు. పైకి వచ్చిన మెడ ప్రక్క ఎముకలు వుంటే జీవితంలో అన్ని సౌకర్యములు అనుభవిస్తాడు. క్రిందికి అణిగివున్న ఎముకలు వుంటే నిరుపేద అవుతాడు, బలిసి ఉంటే ధనవంతులౌతారు. ఎవరి మెడవద్ద వున్న ధమనులు (రక్తమును గుండెకు చేర్చు నాళములు) ప్రసిద్ధంగా వుండవో అతడు సుఖవంతుడౌతాడు. శుష్కమై, వంకరకంఠం గలవాడు ధనహీనుడౌతాడు.

శూరః స్యాన్మహిషగ్రీవః శాస్త్రార్తో మృగకంఠకః ।
కంబుగ్రీవశ్చ నృపతి ర్లంబకణ్ఠోఽతిభక్షకః ॥33॥

దున్నపోతు మెడవంటి మెడ కలిగినవాడు మంచి నాయకుడౌతాడు. లేడి మెడవంటి మెడ కలవాడు పవిత్ర గ్రంథములందు ఆరితేరినవాడౌతాడు. శంఖం వంటి మెడ కలిగిన అతడు రాజు అవుతాడు. పొడగైన మెడ కలవాడు బాగా తిండిపుష్టి కలవాడు అవుతాడు.

అరోమశా భుగ్న పృష్ఠం శుభం చాశుభమన్యథా ।
కక్షాశ్వత్థదలా శ్రేష్ఠా సుగంధిర్మృగరోమికా ॥34॥

వెంట్రుకలతో కప్పబడని సమానంగా వున్న (ఆకారము) వెనుక భాగము (వీపు) అది ఎల్లపుడు శుభసూచకం. దానికి విరుద్ధంగా అశుభదాయకము, సుగంధం కలిగినవి, మృగ రోమములు వంటి రోమములతోకూడి, రావి ఆకువలె ఉండు చంక శ్రేష్ఠమైనది.

అన్యథా త్వర్థ హీనానాం దారిద్రస్య చ కారణమ్ ।
సమాంసై శ్చైవ భుగ్నాల్పౌ శ్లిష్టౌ చ విపులౌ శుభౌ ॥35॥

తద్భిన్నంగా చంకలున్నచో ధనహీనుడు, దరిద్రుడు కాగలడు. వంగినదైనను, అల్పమైనదైనను, శ్లిష్టమైనదైనను ధనహీనుడౌతాడు. విశాలముగా ఉన్నచో శుభములు పొందుతాడు.

ఆజానులంబితౌ బాహూ వృత్తౌ పీనౌ నృపేశ్వరీ ।
నిఃస్వానాం రోమశౌ హ్రస్వౌ శ్రేష్ఠా కరికర ప్రభౌ ॥36॥

కండలు తిరిగి మాంసపు పుష్టి కలిగిన భుజములు మోకాళ్ళ వరకు పొడవుగా వుంటే వాడు రాజు అవుతాడు. ఆ గుర్తులు రాజు లక్షణములు సూచిస్తాయి. పొట్టి భుజములు జుట్టు (వెంట్రుకలు) కలిగివుంటే దరిద్రమును సూచిస్తాయి. ఏనుగు తొండములవలె వుండే బాహువులు (శ్రేష్ఠము) మంచివి.

హస్తాంగులయ ఏవ స్యు వాయుద్వారయుతాః శుభాః ।
మేధావినాం చ సూక్ష్మాః స్యుర్భృత్యానాం చిపిటాః స్మృతాః ॥37॥

చేతుల వ్రేళ్ళు తిన్నగా వున్నచో చాల శుభప్రదం. తెలివిగలవారి వ్రేళ్ళు పొట్టిగా వుంటాయి. సేవకుల యొక్క వేళ్ళు చదునుగా వుంటాయి.

స్థూలాంగులీభిర్నిః స్వాః స్యుర్నతాః స్యుః సుకృశైస్తదా ।
కపితుల్యకరాః నిః స్వా వ్యాఘ్రతుల్యకరైర్బలమ్ ॥38॥

నిరుపేద అయినవాడు బలమైన వంకర, వంగిన బక్కచిక్కిన వ్రేళ్ళు కలిగి వుంటాడు. కోతి చేతుల వంటి చేతులు గలవారు నిరుపేదలౌతారు. పులి చేతుల వంటి చేతులు గలవారు బలవంతులు అవుతారు.

పితృవిత్త వినాశశ్చ నిమ్నాత్కరతలాన్నరాః ।
మణిబంధైర్నిగూఢైశ్చ సుశ్లిష్టైః శుభగంధిభిః ॥39॥

నృపా హీనాః కరచ్ఛేదైః సశబ్దైర్ధనవర్జితాః ।
సంవృతైశ్చైవ నిమ్నైశ్చ ధనినః పరికీర్తితాః ॥40॥

అణిగియున్న అరచేయి పిత్రార్జితమును నాశనం చేస్తుంది. రాజులగువారికి బాగుగా వున్న దళసరియైన సువాసన కలిగిన మణికట్టు వుంటుంది. ఇటు అటు కదిపినపుడు ఎవరి మణికట్టు శబ్దం వారు చులకనవుతారు మరియు బీదవారవుతారు. నిమ్నమైన, సంవృతమైన కరతలం కలవారు ధనవంతులుగా పరికీర్తింబడుతున్నారు.

ప్రోత్తానకరదాతారో విషమైర్విషమా నరాః ।
కరైః కరతలైశ్చైవ లాక్షాభైరీశ్వరా స్తలైః ॥41॥

ఎవరికరతలములు ఎత్తుగా ఉంటాయో వారు దాతలౌతారు. ఎత్తుపల్లములతో ఎవరికుంటాయో వారు విషయ ప్రవృత్తిగల నరులౌతారు. ఎవరి చేతులు మరియు అరచేతులు ఎర్రగా వుండునో వారు చాల ధనవంతులవుతారు.

పరదారరతాః పీతై రూక్షైర్నిఃస్వా నరామతాః ।
తుషతుల్యనఖాః క్లీబాః కుటిలైః స్ఫుటితైర్నవాః ॥42॥

పసుపు పచ్చని రంగులో వుంటే ఇతురుల భార్యలందు యిష్టపడువాడౌతాడు. కఠినంగా వుంటే దరిద్రుడౌతాడు. అతడు గోళ్ళు పొట్టును పోలియుంటే నపుంసకుడౌతాడు. అతని గోళ్ళు పగిలియుంటే దురాలోచన కలవాడౌతాడు మరియు నిరుపేద అవుతాడు.

నిశ్వాశ్చ కునఖైస్తద్వద్వివర్ణైః పరతర్కకాః ।
తామ్రైర్భూపా ధనాఢ్యాశ్చ అంగుష్ఠైః స యవై స్తథా ॥43॥

రంగు మారి చూచుటకు అసహ్యంగా వున్న గోళ్ళు వుంటే అతడు ఎల్లపుడు తనకు అనవసరమైన ఇతరుల విషయములలో కలుగజేసుకొంటాడు. రాగి రంగు కలిగిన గోళ్లు వుంటే రాజులు అవుతారు. బ్రొటనవేళ్ళ యందు బార్లీ (యవలు) గుర్తువుంటే వారు ధనవంతులవుతారు.

అంగుష్ఠమూలజైః పుత్రీ స్యాద్దీర్ఘాంగులి పర్వకాః ।
దీర్ఘాయుః సుభగశ్చైవ నిర్ధనో విరలాంగులిః ॥44॥

బ్రొటనవేలు మొదలు నందు బార్లీ గింజ గుర్తువుంటే అతనికి కుమారులు కలుగుతారు. వ్రేళ్ళ యొక్క మొదళ్ళు చాలా దూరంగా వుంటే అతడు చాలా కాలం జీవిస్తాడు. మరియు అదృష్టవంతుడౌతాడు. వేళ్ళు విడివిడిగా వుంటే నిరుపేద అవుతాడు.

ఘనాంగులిశ్చ సధనస్త్రిస్రో రేఖాశ్చ యస్య వై ।
నృపతేః కరతలగా మణిబంధాత్సముత్థితాః ॥45॥

వ్రేళ్ళు చాల దగ్గరగా వుంటే అతడు ధనవంతుడౌతాడు. మూడు రేఖలు మణికట్టు నుండి బయలుదేరి అరచేయి వరకు వుంటే అతడు రాజు అవుతాడు.

యుగమీనాంకిత నరో భవే త్సత్ర ప్రదో నరః ।
వజ్రాకారాశ్చ ధనినాం మత్స్య పుచ్ఛ నిభా బుధే ॥46॥

అరచేతిలోని రేఖలు బండికాడి లేక చేప ఆకారములతో వుంటే అతడు యజ్ఞయాగములను చేస్తాడు. రేఖలు వజ్రాకారములో వుంటే సంపదలు కలుగుతాయి. చేపతోకవలె వుంటే మంచి పండితుడు అవుతాడు.

శఙ్ఖాతపత్రశిబికా గజపద్మోపమా నృపే ।
కుమ్భాంకుశ పతాకాభా మృణాలాభా నిధీశ్వరే ॥47॥

శంఖం, గొడుగు, పల్లకి, ఏనుగు లేక పద్మం వంటి గుర్తులున్నచో రాచరికమును అనుభవిస్తాడు. కుండ, వాడియైన శూలము, జెండా మరియు తామరతూడు గుర్తులుగా వున్నచో నిధులకు ప్రభువులౌతారు.

దామాభాశ్చ శవాఢ్యానాం స్వస్తికాభా నృపేశ్వరే ।
చక్రాసి తోమర ధనుర్దన్తానాం నృపతేః కరే ॥48॥

త్రాడు వలె రేఖలున్నచో ఆవులు, పశువులు మున్నగు సంపదగలవాడౌతాడు. స్వస్తికాకారంలో రేఖలుంటే అతడు రాచరికమున ప్రభువుగనుంటాడు. చక్రం ఆకారంలో రేఖలున్నచో మరియు ఖడ్గం ఇనుప గద (తోమరం) ధనస్సు, బల్లెం మొదలగునవి రాచరికము తెలుపుతాయి.

ఉలూఖ లాభా యజ్ఞాఢ్యా వేధీభాశ్చాగ్నిహోత్రిణీ ।
వాపీ దేవ కుల్యాభాశ్చ త్రికోణాభాశ్చ ధార్మికే ॥49॥

రోలు ఆకారంలో రేఖలుంటే యజ్ఞయాగాదులు చేస్తాడు. అరచేతి యందు పవిత్రమైన దైవపీఠముంటే అతడు అగ్నిహోత్రుడౌతాడు. (అనగా పవిత్రాగ్నిని ఎల్లప్పుడు వుంచుతాడు. పూజలు చేస్తాడు) వాపిదేవకుల్య ఆకారములో రేఖలున్నచో మరియు దేవాలయము త్రికోణము మొదలగునవి వున్నచో ధార్మికులౌతారు.

అంగుష్ఠమూలగా రేఖాః పుత్రాశ్చ సుఖదాయకాః ।
ప్రదేశినీ గతా రేఖా కనిష్ఠా మూలగామినీ ॥
శతాయుషం చ కురుతే చ్ఛిన్నయా తరుతో భయమ్ ॥50॥

బొటనవ్రేలు మొదటి వైపుగా రేఖలున్నచో సుఖసంతోషములు కుమారులు కలవారౌతారు. ఈ రేఖలు చిన్నవైనచో పుత్రికలు కలుగుతారు. చిటికెన వ్రేలు మొదలు నుండి బయలు దేరిన రేఖలు చూపుడు వ్రేలు వరకు వ్యాపించినచో వంద సంవత్సరములకు జీవిత కాలముంటుంది. (సూచిస్తుంది) కాని ఏ స్థానమునందు ఆ రేఖ విచ్ఛిన్నమౌతుందో అపుడు ప్రాణాల వృక్షం నుండి పడి మృత్యుభయం పొందుతాడు.

నిస్స్వాశ్చ బహురేఖాః స్యుర్నిర్ధ్వాశ్చిబుకైః కృశైః ।
మాంసలైశ్చ ధనోపేతా ఆరక్తై రధరై ర్నృపాః ॥51॥

చాల రేఖలు వున్నచో దారిద్ర్యము సూచిస్తుంది. గడ్డము కృశించినప్పుడు కూడా మానవుడు ధనహీనుడౌతాడు. కాని మాంసంతో బలిసినచో ధనసంపాదనతో మరల పూర్ణుడౌతాడు. క్రింది పెదవులు ఎర్రగా వున్నచో రాజు అవుతాడు.

బింబోపమైశ్చ స్ఫుటితైరోష్ఠై రూక్షైశ్చ ఖండితైః ।
విషమైర్ధనహీనాశ్చ దంతాః స్నిగ్ధా ఘనాః శుభాః ॥52॥

బింబపండువలె ఎర్రగా వున్నచో రాజౌతాడు. పెదవులు పగిలివుండి గరుకుగా వున్నచో మరియు ఎత్తు పల్లంగా వుంటే అతడు పేదవాడు అవుతాడు. జిడ్డుగా గట్టిగా మెరియునటువంటి దంతములు శుభసూచకములు.

తీక్ష్ణా దంతాః సమా శ్రేష్ఠా జిహ్వా రక్తా సమాః శుభాః ।
శ్లక్ష్ణాదీర్ఘా చ విజ్ఞేయా తాలుః శ్వేతో ధనక్షయే ॥53॥

సమాన పరిమాణంలోనున్న పదునైన శుభప్రదం. నాలుక ఎర్రగా వున్నచో శుభం. పొడుగుగాను, స్వచ్ఛమైన నాలుక శుభప్రదం. అంగుడు తెల్లగా వున్నచో సంపదలు పోతాయి. అంగుడు గనుక గరుకుగాను ముదురు రంగులో వున్నచో, మరియు నోరు మంచి ఆకారంలో వున్నచో అది రాచరికం సూచిస్తుంది.

కృష్ణా చ పరుషా వక్త్రం సమం సౌమ్యం చ సంవృతమ్ ।
భూపానాయమలం శ్లక్ష్ణం విపరీతం చ దుఃఖినామ్ ॥54॥

(వ్యతిరేకంగా వున్న దుఃఖం) గుండ్రముగా రెండు రకముల ముఖములుంటాయి. నలుపు గరుకు, మృదువు చదును, శుభ్రమైన మృదువైన ముఖం రాచరికం తెలుపుతుంది. వ్యతిరేకంగా వుంటే దారిద్ర్యం తెలుపుతుంది.

మహాదుఃఖం దుర్భగాణాం స్త్రీ ముఖం పుత్రమాప్నుయాత్ ।
ఆఢ్యానాం వర్తులం వక్త్రం నిర్ధ్వాణాం చ దీర్ఘకమ్ ॥55॥

గుండ్రని ముఖము సంపదలను తెలియజేస్తుంది. అదియే ఆడవారి ముఖమయిన కుమార జననము కలుగుతుంది. పొడుగైన ముఖము దారిద్ర్యమును తెలుపుతుంది. మరియు దురదృష్టము మిక్కిలి దుఃఖము కలుగుతుంది.

నిమ్నం వక్త్రమపుత్రాణాం కృపణానాం చ హ్రస్వకమ్ ।
సంపూర్ణం భోగినాం కాన్తం శ్మశ్రుస్నిగ్ధం శుభం మృదు ॥56॥

సంహతం చా స్ఫుటితాగ్రం రక్తశ్మశ్రుశ్చ చౌరకః ।
రక్తాల్ప పరుషశ్మశ్రుః కర్ణాః స్యుః పాపమృత్యవః ॥57॥

అణిగియున్నముఖము (క్రిందకువున్న) వున్నచో అపుత్రులౌతారు. చిన్న ముఖమున్నచో లోభి అవుతాడు. మరియు చిన్న మీసము గలవారు విలాసవంతులౌతారు. మృదువైన, చదునైన దట్టముగా వున్న మీసము గలవారు శుభములను పొందుతారు. కొనలు తునిగి పోకూడదు. ఎర్రని మీసములున్నచో దొంగ అవుతాడు. కొంచెము ఎర్రగా వుండి గరుకుగా వున్న మీసములు కర్ణములు కలవాడు కర్ణుడు వంటి దానశీలి అవుతాడు. కాని పాపముతో కూడిన మరణమును పొందుతాడు.(దుఃఖముతో కూడిన చావును పొందుతాడు).

నిర్మాంసై స్త్రిపిటైర్భోగాః కృపణా హ్రస్వకర్ణకాః ।
శంకుకర్ణాశ్చ రాజానో రోమకర్ణా గతాయుషః ॥58॥

చెవులు గనుక సమతలముగా వుండి తక్కువ మాంసమున్నచో అతడు అన్ని రకముల సుఖములను అనుభవిస్తాడు. లోభికి చిన్న చెవులుంటాయి. బల్లెము వంటి చెవులు వున్నచో రాజులు అవుతారు. వెంట్రుకలతో కప్పబడిన చెవులున్నచో అతడు తక్కువ ఆయుర్దాయము కలవాడౌతాడు.

బృహత్కర్ణాశ్చ ధనినో రాజానః పరికీర్తితాః ।
కర్ణైః స్నిగ్ధైరనద్ధైశ్చ వ్యాలంబైర్మాంసలైః నృపాః ॥59॥

పెద్ద చెవులున్నవారు రాజులు గాని ధనవంతులు గాని అవుతారు. మృదువుగా వుండి క్రిందికి వ్రేలాడు మాంసముతో గట్టిగా లేనిచో రాచరికము వుంటుంది.(అనుభవిస్తాడు.)

భోగీ వై నిమ్నగణ్డః స్యాన్మన్త్రీ సంపూర్ణ గండకః ।
శుకనాసః సుఖీ స్యాచ్చ శుష్క నాసోఽతి జీవనః ॥60॥

అణిగిన బుగ్గలున్నచో అన్ని సుఖములు పొందుతారు. బాగుగా తయారైన చదునైన బుగ్గలున్నచో మంత్రి అవుతారు. ఎవడి ముక్కు చిలుక ముక్కు వలె వుండునో అతడు సుఖముగా జీవిస్తాడు. ఎవడి ముక్కు పొడిగా శుష్కించి వుండునో అతడు ఎక్కువ కాలము జీవిస్తాడు.

ఛిన్నాగ్రకూపనాసః స్యాదగమ్యాగమనే రతః ।
దీర్ఘనాసే చ సౌభాగ్యం చౌరశ్చాకుఞ్చితేన్ద్రియః ॥61॥

ఎవరిముక్కు కొనలు ఉలితో చెక్కినట్లుండునో ముక్కు రంధ్రములు లోతుగా వుండునో అతడు సంగమించడానికి స్త్రీ తో సంగమం చెందుతాడు. పొడుగైన ముక్కు అదృష్టమును సూచిస్తుంది. వంకర తిరిగిన ముక్కు గల వాడు దొంగ అవుతాడు.

మృత్యుశ్చిపిటనాసః స్యాద్దీనభాగ్యవతాం భవేత్ ।
స్వల్పచ్ఛిద్రా సుపుటా చ అవక్రా చ నృపేశ్వరే ॥62॥

చదునుగా వుండు ముక్కు మరణమును దురదృష్టమును సూచిస్తుంది. పొడగైన తిన్నగా వున్న చిన్న ముక్కు రంధ్రములున్న మంచిగా వున్న(వంకరలేని) ముక్కు రాచరికమును సూచిస్తుంది.

క్రూరే దక్షిణ వక్రా స్యాద్ బలినాఞ్చ క్షుతం సకృత్ ।
స్యాద్వినిష్పిండితం హ్రాదీ సానునాదం చ జీవకృత్ ॥63॥

కుడివైపున కొంచెం వంకర వున్నచో క్రూరత్వం సూచిస్తుంది. అకస్మాత్తుగా వచ్చు తుమ్ము బలాన్నిస్తుంది. అది కొనసాగినచో సంతోషం, ప్రతిధ్వనించినచో ఎక్కువ కాలం జీవించుటను సూచిస్తుంది.

వక్రాంతైః పద్మపత్రాభైర్లోచనైః సుఖభాగినః ।
మార్జారలోచనైః పాప్మా దురాత్మా మధుపింగలైః ॥64॥

తామరరేకుల వంటి కళ్ళు కొనల చివర వంగియున్నచో అట్టివారు సంతోషంగా వుంటారు. పిల్లికళ్ళు వున్నచో పాపి అవుతాడు. కమిలిన రంగు, కపిల వర్ణం, మరియు తేనెరంగు గల కన్నులు కలవారు దురాత్ములౌతారు.

క్రూరాః కేకరనేత్రాశ్చ హరితాక్షాః సకల్మషాః ।
జిహ్మైశ్చ లోచనైః శూరాః సేనాన్యో గజలోచనాః ॥65॥

మెల్లకన్ను గలవారు క్రూరులు దయలేని వారౌతారు. ఆకుపచ్చని కళ్ళు గలవారు పాపాత్ములౌతారు. వంకరైన కాంతి లేని కళ్ళు కలిగినచో పరాక్రమవంతులౌతారు. ఏనుగు కళ్ళు వంటి కళ్ళు కలిగినచో సేనాధిపతులౌతారు.

గమ్భీరాక్షా ఈశ్వరాః స్యుర్మన్త్రిణః స్థూలచక్షుషః ।
నీలోత్పలాక్షా విద్వాంసః సౌభాగ్యం శ్యామచక్షుషామ్ ॥66॥

గంభీరమైన కళ్ళువున్నచో ప్రభువులు అవుతారు. దట్టమైన మాంసంతో కూడిన కళ్ళు వుంటే మంత్రులు అవుతారు. నల్ల కలువ పూవువంటి కళ్ళు వున్నచో విద్వాంసులు అవుతారు. నల్లని కళ్ళు వున్నచో మంచి అదృష్టవంతులవుతారు.

స్యాత్కృష్ణతారకాక్షాణామక్ష్ణముత్పాటనం కిల ।
మండలాక్షాశ్చ పాపాః స్యుర్నిఃస్వాః స్యుర్దీనలోచనాః ॥67॥

నల్లని కనుగ్రుడ్లు మరియు ముందుకు చొచ్చుకునివచ్చిన గ్రుడ్లు, గుండ్రని కళ్ళు పాపిని సూచిస్తాయి. జాలి కల కళ్ళు వున్నవారు దరిద్రులవుతారు.

త్వక్ స్నిగ్ధా విపులా భోగా అల్పాయుర్నాభిరున్నతాః ।
విశాలోన్నతాః సుఖినో దరిద్రా విషమభ్రువః ॥68॥

మృదువైన చర్మం వున్నచో (జిడ్డుగా, నూనెవలె) సమస్త భోగములను అనుభవిస్తారు. బొడ్డు గనుక ఎత్తుగా వున్నచో తక్కువకాలం జీవిస్తారు. విశాలమైన ఎత్తైన కనుబొమ్మలున్నచో వారు సుఖంగా వుంటారు. ఎత్తు పల్లములుగా వున్న కనుబొమ్మలుంటే నిరుపేదలౌతారు.

ధనీదీర్ఘా సంసక్త భ్రూ ర్బాలేందూన్నత సుభ్రువః ।
ఆఢ్యో నిఃస్వశ్చ ఖణ్డ భ్రూమధ్యే చ వినతభ్రువః ॥69॥

స్త్రీష్వగమ్యాస్వాసక్తాః స్యుః సుతార్థే పరివర్జితాః ।

పొడుగైన దగ్గరగా లేని కనుబొమ్మలు సంపదలను సూచిస్తాయి. అందమైన అర్ధచంద్రాకృతి కలిగిన కనుబొమ్మలున్నచో ధనవంతుడౌతాడు. కనుబొమ్మలు ముక్కలుగా విరిగియుంటే మరియు మధ్య భాగమున అణిగి యున్నచో అటువంటివారు పొందకూడని స్త్రీ సాంగత్యం చేసి సంతానం సంపదలు లేనివారు అవుతారు.

ఉన్నతై ర్విపులైః శంఖైర్లలాటైర్విషమైస్తథా ।
నిర్ధనా ధనవంతశ్చ అర్ధేన్దు సదృశైర్నరాః ॥70॥

నుదురు కనుక ఎత్తుగా వుంటే విశాలంగా శంఖం వలె వుండి ఎత్తు పల్లములు కలిగివుంటే మిక్కిలి బీదవాడౌతాడు. నుదుర్లు కనుక అర్ధచంద్రాకారంలో వుంటే ధనికులు అవుతారు.

ఆచార్యాః శుక్తి విశాలైః శిరాలైః పాపకారిణః ।
ఉన్నతాభిః శిరాభిశ్చ స్వస్తికాభిర్ధనేశ్వరాః ॥71॥

విశాలమైన ఆల్చిప్పల ఆకారంలో నుదురు వున్నచో గురువులు అవుతారు. పుష్టిగల నుదురులున్నచో పాపకృత్యాలు చేస్తాడు. స్వస్తిక ఆకారంలో ఎత్తైన నుదురు పుష్టిగా వున్నచో ధనవంతుడౌతాడు.

నిమ్నైర్లలాటైర్వధార్హాః క్రూరకర్మరతాస్తథా ।
సంవృతైశ్చ లలాటైశ్చ కృపణా ఉన్నతైర్నృపాః ॥72॥

అణిగియున్న నుదురుకలవారు భయంకరమైన పనులు చేస్తారు. మరియు వధింపబడతారు. ఎవరి నుదురు నెత్తిమీది జుట్టుతో కప్పబడి వుండునో అతను పిసినారి అవుతాడు. ఎత్తైన నుదురు రాచరికమును సూచిస్తుంది.

అనశ్రుస్నిగ్ధరుదితమదీనమశుభం నృణామ్ ।
ప్రచురస్వేదినం రూక్షం రుదితం చ సుఖావహమ్ ॥73॥

కన్నీరు లేకపోయిననూ, తడిసిన కళ్ళుగల మానవుడు, దైన్యాన్ని అశుభాలను పొందుతాడు. కీచుగొంతుతో ఏడ్చుట, అమితమైన చెమటపోయుట అశుభసూచకం. తగినంత చెమట గలిగి గరుకుగా వున్న నుదురు సుఖమును సూచిస్తుంది.

అకంపం హసితం శ్రేష్ఠం నిమీలితమఘావహమ్ ।
అసకృద్ధసితం దుష్టం సోన్మాదస్య హ్యనేకధా ॥74॥

వణుకులేకుండ నెమ్మదిగా నవ్వుట చాలమంచిది. కళ్ళు మూసుకొని నవ్వుట పాపకర్మను సూచిస్తుంది. తరుచుగా నవ్వుట దుష్టము. పిచ్చివాని నవ్వు అనేక విధాలుగా ఉంటుంది.

లలాటోపసృతాస్తిస్రో రేఖాః స్యుః శతవర్షిణామ్ ।
నృపత్వం స్యాచ్చతసృభిరాయుః పఞ్చనవత్యథ ॥75॥

నుదిటిమీద మూడు రేఖలు(గీతలు) వున్నచో చిరాయువు అనగా వంద సంవత్సరములు జీవిస్తాడు. నాలుగురేఖలున్నచో రాజు అవుతాడు మరియు తొంబై అయిదు సంవత్సరములు జీవిస్తాడు.

అరేఖేనాయుర్నవతి ర్విచ్ఛిన్నాభిశ్చ పుంశ్చలాః ।
కేశాంతోపగతాభిశ్చ అశీత్యాయుర్నరో భవేత్ ॥76॥

నుదిటిమీద రేఖలు లేనిచో తొంబై సంవత్సరములు జీవిస్తాడు. రేఖలు ముక్కలు విరిగినట్లున్నచో స్వలింగసంపర్కం కలవాడు, కృత్రిమస్వభావం కలవాడు అవుతాడు. నుదిటి మీద రేఖలు తలమీద జుట్టు వరకువుంటే అతడు ఎనబై సంవత్సరములు జీవిస్తాడు.

పంచభిః సప్తభిః షడ్భిః పంచాశద్బహుభిః స్తథా ।
చత్వారింశచ్చ రక్తాభిస్త్రింశద్ భ్రూలగ్నగామిభిః ॥
వింశతి ర్వామవక్రాభిరాయుః క్షుద్రాభిరల్పకమ్ ॥77॥

అయిదు, ఆరు, ఏడు అనేకమయిన రేఖలుంటే ఏబై సంవత్సరాలు జీవిస్తాడు. వంకర రేఖలుంటే నలబై సంవత్సరాలు జీవిస్తాడు. రేఖలు కనుబొమ్మలు వరకు వ్యాపిస్తే ముప్పది సంవత్సరాలు జీవిస్తాడు. ఎడమవైపున రేఖలు వంగియుంటే ఇరవై సంవత్సరాలు జీవిస్తాడు. రేఖలు పొట్టిగా వుంటే తక్కువ కాలం జీవిస్తాడు.

ఛత్రాకారైః శిరోభిస్తు నృపః శివమయోధనీ ।
చిపిటైశ్చ పితుర్మృత్యుర్ధనాఢ్యః పరిమణ్డలైః ॥
ఘటమూర్ధా పాపరుచిర్ధనాద్యైర్వరి వర్జితః ॥78॥

తల గనుక గొడుగు ఆకారంలో వున్నచో అతడు ధనవంతుడు లేక రాజు అవుతాడు. సమతలంగా వుండు తల తండ్రిమరణాన్ని సూచిస్తుంది. గుండ్రని తలవున్నచో సంపదలు కలుగుతాయి. కుండ ఆకారంలో తల వున్నచో పాపపు పనులందు ఆసక్తి చూపుతాడు. సంపదలకు దూరమౌతాడు.

కృష్ణైరాకుంచితైః కేశైః స్నిగ్ధైరేకైకసంభవైః ।
అభిన్నాగ్రైశ్చ మృదుభిర్నచాతిబహుభిర్నృపాః ॥79॥

నల్లని మృదువైన కొంచెం వంకరలు తిరిగిన జుట్టు, దట్టంగా పెరగని, కొసలు కలిగిన, కొసలు చటుక్కున విరిగిపోని కేశాలు ఎవరికి కలవో అతడు రాచరికమును అనుభవిస్తాడు.

బహుమూలైశ్చ విషమైః స్థూలాగ్రైః కపిలైస్తథా ।
నిమ్నైశ్చావాతి కుటిలైర్ఘనై రసితమూర్ధజైః ॥80॥

చాల మూలములు గలవి, సరిగా లేనివి (పొడుగులో), లావు కొసలు కలిగి ముదిరినరంగులో (కపిలవర్ణం) వుండి దట్టముగా పెరిగిన క్రిందికి వంగినటువంటి ముదురు నీలిరంగులో వున్నచో బీదవాడు అవుతాడు.

యద్ యద్ గాత్రం మహారూక్షం శిరాలం మాంసవర్జితమ్ ।
తత్త త్స్యాదశుభం సర్వం శుభం సర్వం తతోఽన్యథా ॥81॥

ఏ అవయవమైనను గరుకుగా వుండి నరాలు పైకి కనబడుతూ మాంసము లేకున్నచో అశుభసూచకము. ఎవరి అవయవములు ఆ విధంగా గాక, తద్భిన్నంగా ఉండునో శుభదాయకమౌతుంది.

విపులస్త్రిషు గంభీరో దీర్ఘః సూక్ష్మశ్చ పంచసు ।
షడున్నతశ్చతుర్హ్రస్వో రక్తః సప్తసమో నృపః ॥82॥

రాజులకు మూడు లోతైన, విశాలమైన అవయవాలుంటాయి. అయిదు దీర్ఘమైన సూక్ష్మమైన అవయవాలుంటాయి, ఆరు ఎత్తైనవి, నాలుగు కురచైనవి, ఏడు ముదురు కలిగి సమంగా ఉంటాయి. అట్టివాడు మహారాజు అవుతాడు.

నాభిః స్వరశ్చ బుద్ధిశ్చ త్రయం గంభీరమీరితమ్ ।
పుంసః స్యాదతి విస్తీర్ణం లలాటం వదనం హ్యురః ॥83॥

నాభి, స్వరం, బుద్ధి ఈ మూడు గంభీరంగా ఉండాలి. నుదురు, ముఖం, వక్షఃస్థలం మిక్కిలి విశాలంగా ఉంటాయి.

చక్షుః కక్షదంతనాసాః షటస్యుర్ముఖకృకాటికాః ।
ఉన్నతాని చ హ్రస్వాని జంఘా గ్రీవా చ లింగకమ్ ॥84॥

పృష్ఠశ్చత్వారి రక్తాని కరతాల్వధరా నఖాః ।

కళ్ళు, ప్రక్కలు, పళ్ళు, ముక్కు, నోరు మరియు వీపు (వెనుక భాగము) ఈ ఆరును ఎత్తుగా వుండాలి. పిక్కలు, మెడ, పురుషాంగం, వీపు ఈ నాలుగు పొట్టిగా వుండాలి. అరచేయి, తాలువులు, పెదవులు, గోళ్ళు ఈ నాలుగు ఎర్రగా వుండాలి.

నేత్రాన్త పాద జిహ్వౌష్ఠాః పంచ సూక్ష్మాణి సంతి వై ॥85॥

కళ్ళుకొసలు (కొనలు) పాదములు, నాలుక చివరిభాగము, పెదవులచివరి భాగము ఈ అయిదు భాగాలు సూక్ష్మంగా ఉండాలి.

దశనాంగులిపర్వాణి నఖకేశత్వచః శుభాః ।
దీర్ఘాః స్తనాన్తరం బాహుదంతలోచన నాసికాః ॥86॥

పళ్ళు, వ్రేళ్ళ యొక్క కణుపులు, గోళ్ళు, జుట్టు, చర్మము ఇవి దీర్ఘంగా ఉన్నచో శుభాన్ని కలిగిస్తాయి. స్తనములు, చేతులు, పళ్ళు, కళ్ళు, ముక్కు రెండు స్తనముల మధ్యభాగం, రెండు భుజాలు కూడా దీర్ఘంగా ఉండాలి.

నరాణాం లక్షణం ప్రోక్తం వదామి స్త్రీషు లక్షణమ్ ।
రాజ్ఞ్యాః స్నిగ్ధౌ సమౌ పాదౌ తలౌ తామ్రౌ నఖౌ తథా ॥
శ్లిష్టాంగులీ చోన్నతాగ్రౌ తాం ప్రాప్య నృపతిర్భవేత్ ॥87॥

ఓ శివా! నేను ఇప్పటి వరకు పురుషుల లక్షణములను వర్ణించాను. ఇపుడు స్త్రీల లక్షణములను వివరిస్తాను. నునుపుగా, మృదువుగా, సమానముగా వుండే అరికాళ్ళు, గోళ్ళు ఎరుపుగా, కాలివేళ్ళు దగ్గరగా వుండి కొనలు ఎత్తుగా వున్నచో అటువంటి స్త్రీని వివాహం చేసికొనినవాడు రాజు అవుతాడు.

నిగూఢ గుల్ఫోపచితౌ పద్మకాంతి తలౌ శుభౌ ।
అస్వేదినౌ మృదుతలౌ మత్స్యాంకుశ ధ్వజాంఛితౌ ॥
వజ్రాబ్జహలచిహ్నౌ చ రాజ్ఞ్యాః పాదౌ తతోఽన్యథా ॥88॥

కాలిమడములు బాగుగా కప్పబడి పుష్టిగా వుండాలి. తామరపువ్వు వలె మృదువుగా శోభగా ఉండే పాదాలు శుభాన్ని కలిగిస్తాయి. తరచుగా చెమట పట్టరాదు. అవి మృదువుగా వుండి చేప ఆకారంలో రేఖలు, అంకుశం లేక జెండా ఆకారంలో వజ్రాయుధాకారంలో రేఖలు, తామరపువ్వు, నాగలి గుర్తులున్నచో ఆ స్త్రీ తప్పక రాణి అవుతుంది. తద్భిన్నంగా అరికాళ్లు ఉండే స్త్రీ దాసి అవుతుంది.

జంఘే చ రోమరహితే సువృత్తే విశిరే శుభే ।
అనుల్బణం సన్ధిదేశం సమం జానుద్వయం శుభమ్ ॥89॥

పిక్కలు వెంట్రుకలు లేక చక్కగా గుండ్రంగా కండపుష్టి కలిగి యున్నచో శుభప్రదం. ఎముకలు కలియు చోట అదేవిధంగా రెండు మోకాళ్ళు సమంగా వుండాలి. ఆ విధంగా ఉండే స్త్రీకి శుభం కలుగుతుంది.

ఊరూకరికరాకారావరోమౌ చ సమౌశుభౌ ।
అశ్వత్థపత్ర సదృశం విపులం గుహ్యముత్తమమ్ ॥90॥

తొడలు ఏనుగు తొండం వలె వుండి వెంట్రుకలు లేకుండా సమంగా ఉన్నచో శుభప్రదం. గుహ్యావయవం రావిఆకు ఆకారములో వుండి వెడల్పుగా ఉన్నచో ఉత్తమ లక్షణంగా చెప్పబడింది.

శ్రోణోలలాటకం స్త్రీణామురః కూర్మోన్నతం శుభమ్ ।
గూఢో మణిశ్చ శుభదో నితమ్బశ్చ గురుః శుభః ॥91॥

స్త్రీలయొక్క నడుము, నుదురు, వక్షఃస్థలం ఎత్తుగా తాబేలు వీపువలె వుండాలి. మాంసంతో కూడిన మణి కట్టు శుభప్రదం. పిరుదులు పెద్దవి వున్నచో శుభప్రదం.

విస్తీర్ణా మాంసోపచితా గంభీరా విపులా శుభా ।
నాభిః ప్రదక్షిణావర్తా మధ్యం త్రివలిశోభితమ్ ॥92॥

విశాలమైన, మాంసంతో కూడిన, లోతైన కుడివైపున తిరిగిన నాభి కలిగి, మధ్య భాగము మూడు ముడతలతో ఉన్నచో శ్రేష్ఠం.

అరోమశౌ స్తనౌ పీనౌ ఘనావవిషమౌ శుభౌ ।
కరినా రోమశౌ శస్తౌ మృదుగ్రీవా చ కంబుభా ॥93॥

స్త్రీలకు వెంట్రుకలు లేని బలిసిన, సమానంగా వృద్ధి చెందినట్టుగా వున్న స్తనములు శుభప్రదములు. మెడ గట్టిగా, వెంట్రుకలు లేకుండా శంఖమువలె అందంగా ఉండే గ్రీవం ప్రశస్తమైనదిగా చెప్పబడుతోంది.

ఆరక్తావధరౌ శ్రేష్ఠౌ మాంసలం వర్తులం శుభమ్ ।
కుందపుష్ప సమా దంతా భాషితం కోకిలాసమమ్ ॥94॥

ఎర్రని పెదవులు శుభప్రదం. అదే విధంగా మాంసంతో కూడిన గుండ్రని, పుష్టిగా వున్న ముఖం శుభప్రదం. మల్లెపూవు వలె తెల్లని పళ్ళు, కోయిల స్వరం వంటి మధురమైన స్వరం శుభప్రదం.

దాక్షిణ్యయుక్తమశఠం హంసశబ్దసుఖావహమ్ ।
నాసా సమాసమపుటా స్త్రీణాం తు రుచిరా శుభా ॥95॥

నిరాడంబరం దయార్ద్ర హృదయం, మూర్ఖపు పట్టుదల లేకుండుట, మాట్లాడుట యందు హాయిని గొలుపుట వినసొంపుగా వుండి హంసధ్వనివలె వుండుట శుభప్రదము. ముక్కు చూచుటకు చాల అందముగా వుండి కొస భాగమున సమానంగా వుండుట స్త్రీలకు శుభప్రదం. ఇవియన్నియు స్త్రీలకు శుభప్రదమైన లక్షణాలు.

నీలోత్పలనిభం చక్షుర్నాసాలగ్నం శుభావహమ్ ।
న పృథూ బాలేన్దు నిభే భ్రువౌ చాథ లలాటకమ్ ॥
శుభమర్ధేన్దు సంస్థానమతుఙ్గం స్యాదలోమశమ్ ॥96॥

కళ్ళు ముక్కుకు దగ్గరగా వుండి నల్లకలువలు వలె వున్న శుభప్రదం. కనుబొమ్మలు దట్టముగా వుండరాదు. అవి అర్ధ చంద్రాకారంగా వున్న శుభప్రదం. నుదురు ఎత్తుగా వుండరాదు. అది సమతలంగా ఉండి అర్ధచంద్రాకారంలో వుండి వెంట్రుకలు లేకుండా ఉన్నచో శుభప్రదము.

అమాంసలం కర్ణయుగ్మం సమం మృదుసమాహితమ్ ।
స్నిగ్ధనీలాశ్చ మృదవో మూర్ధజాః కుంచితాః శుభాః ॥97॥

చెవులు మాంసంతో కూడి వుండరాదు. (ఎక్కువ) అవి మృదువుగా సమానమైన పరిమాణంలో వుండాలి. జుట్టు నిగనిగలాడుతుండాలి. నీలిరంగులో వుండాలి మరియు మృదువుగా వుండాలి. కొంచెం వంగియుండాలి. (వంకలు తిరిగి) అట్లు వున్న శుభప్రదం.

స్త్రీణాం శిరః సమం శ్రేష్ఠం పాదే పాణితలేఽథవా ।
వాజికుఞ్జర శ్రీ వృక్ష యూపేషు యవతోమరైః ॥98॥

ధ్వజ చామరమాలాభిః శైలకుండలవేదిభిః ।
శంఖాతపత్ర పద్మైశ్చ మత్స్య స్వస్తిక సద్రథైః ॥
లక్షణైరంకుశాద్యైశ్చ స్త్రియః స్యూఃరాజవల్లభాః ॥99॥

సమతలంగా బాగుగా తలవున్నచో స్త్రీకి శుభప్రదం, ఈ క్రింది గుర్తులు పాదాల అడుగున కాని అరచేతిలోగాని వుండుట శ్రేష్ఠం. అవి గుర్రము, ఏనుగు, ఉసిరిచెట్టు, యాసస్తంభము, బాణము, యవధాన్యపు గింజ, తోమరం, జెండా, చామరం, మాల, పర్వతము, కుండలం, దేవునిపీట, శంఖం, గొడుగు, పద్మం, చేప, స్వస్తికగుర్తు, రథం, అంకుశం (ముల్లుకర్ర) ఈ గుర్తులు వున్న స్త్రీ పట్టపు రాణి అవుతుంది. (చక్రవర్తి భార్య అవుతుంది.)

నిగూఢమణిబంధౌ చ పద్మగర్భోపమౌ కరౌ ।
న నిమ్నం నోన్నతం స్త్రీణాం భవేత్కరతలం శుభమ్ ॥
రేఖాన్వితాం త్వవిధవాం కుర్యాత్సంభోగినీం స్త్రియమ్ ॥100॥

మణికట్టుబాగుగా రూపుదిద్దుకొని మాంసంచే బాగుగా కప్పబడివుండి, చేతులు చాలమృదువుగా తామరపువ్వులోపలి భాగంవలె వుండాలి. అరచేతులు అణిగి వుండరాదు. అట్లే మరీ ఎత్తుగా వుండరాదు. సరళరేఖలుగా వున్న గుర్తులు అరచేతిలో వున్నచో ఆ స్త్రీ ఎన్నటికి వైధవ్యమును పొందక జీవితాంతము సంసార సుఖం అనుభవిస్తూ వుంటుంది.

రేఖా చ మణిబన్ధోత్థా గతా మధ్యాంగులీ కరౌ ।
గతా పాణితలే యా చ యోర్ధ్వ పాదతలే స్థితా ॥
స్త్రీణాం పుంసాం తథా సా స్యాద్రాజ్యాయ చ సుఖాయ చ॥101॥

రేఖలు మణికట్టు నుండి బయలుదేరి మధ్య వ్రేలు వరకు వెళ్ళినను, లేక అరచేతిలోనికి వెళ్ళినను, అరచేతి మధ్యన (పై)భాగం వరకు వెళ్ళినను శుభం. అటువంటి గుర్తులున్న స్త్రీ యొక్క భర్త చాల సంతోషంగా వుంటాడు. మరియు రాజ్యాన్ని జయిస్తాడు. అంటే అధికారాన్ని పొందుతాడు.

కనిష్ఠికామూలభవా రేఖా కుర్యాచ్ఛతాయుషమ్ ।
ప్రదేశినీ మధ్యమాభ్యా మన్తరాలగతా సతీ ॥102॥

చిటికెన వ్రేలు మొదలు నుండి బయలుదేరిన రేఖ, చూపుడు వ్రేలుకు, మధ్యవ్రేలుకు మధ్య వరకు వ్యాపించి ఉన్నచో అట్టి స్త్రీ శతాయువు కలిగి ఉంటుంది. ఒక రేఖవున్నచో అవి స్త్రీ యొక్క పాతివ్రత్యము తెలుపుతాయి.

ఊనా ఊనాయుషం కుర్యాద్రేఖా చాంగుష్ఠమూలగాః ।
బృహత్యః పుత్రాస్తాః క్షీణాః ప్రమదాః పరికీర్తితాః ॥103॥

ఆ రేఖ అంగుష్ఠం యొక్క మూల భాగం వైపు సాగినచో, పొట్టిగానున్నచో ఆమె తక్కువ కాలము జీవిస్తుంది. బొటన వ్రేలు మూలభాగం నుండి రేఖలు పొడవుగా వున్నచో పుత్రసంతానము అధికంగా కలుగుతుంది. ఆ రేఖలు క్షీణించియున్నచో మదంతో కూడినదవుతుంది.

స్వల్పాయుషో బహుచ్ఛిన్నా దీర్ఘాచ్ఛిన్నా మహాయుషం ।
శుభం తు లక్షణం స్త్రీణాం ప్రోక్తన్వశుభమన్యథా ॥104॥

చిటికిన వ్రేలు మొదలునుండి బయలుదేరిన రేఖ అనేక చోట్ల ముక్కలుగా వున్నచో ఆ స్త్రీ తక్కువ కాలం జీవిస్తుంది. ఆ రేఖపొడవుగా వుండి ముక్కలు కాకపోతే, అట్టి స్త్రీ చాల కాలం జీవిస్తుంది. స్త్రీలయొక్క శుభలక్షణములు తెలుపబడ్డాయి. వీటికివ్యతిరేకమైనవి అశుభలక్షణములు.

కనిష్ఠికాఽనామికా వా యస్యా న స్పృశతే మహీమ్ ।
అంగుష్ఠం వా గతాతీత్య తర్జనీ కులటా చ సా ॥105॥

ఏ స్త్రీ యొక్క పాదముల చిటికెనవ్రేలు లేక వుంగరం వ్రేలు నేలకు తాకవో లేక ఎవరి బ్రొటనవ్రేలు చూపుడు వ్రేలుకంటె పెద్దదో అటువంటి స్త్రీ వ్యభిచారిణి అవుతుంది.

ఊర్ధ్వం ద్వాభ్యాం పిణ్డితాభ్యాం జంఘే చాతి శిరాలకే ।
రోమశే చాతిమాంసే చ కుంభాకారం తథోదరమ్ ॥
వామావర్తం నిమ్నమల్పం దుఃఖితానాం చ గుహ్యకమ్ ॥106॥

పుష్టికరమైన బలమైన మాంసంతో కూడిన మరియు వెంట్రుకలు గల పిక్కలు, కుండ ఆకారంలో కొంచెము అణిగియున్న ఆ స్త్రీ ఎల్లపుడు విచారంలో వుంటుంది.

గ్రీవయా హ్రస్వయా నిఃస్వా దీర్ఘయా చ కులక్షయః ।
పృథులయా ప్రచండాశ్చ స్త్రియః స్యుర్నాత్ర సంశయః ॥107॥

మెడపొట్టిగా వుంటే దారిద్ర్యం సూచిస్తుంది. మెడ బాగా పొడవుగా వుంటే వంశనాశనం సూచిస్తుంది. చాల లావుగా వుంటే భయంకరంగా అనగా గయ్యాళిగా వుంటుంది. ఈ విషయంలో ఎటువంటి సందేహం లేదు.

ప్రలమ్బినీ లలాటే తు దేవరం హన్తి చాఙ్గనా ।
ఉదరే శ్వశురం హన్తి పతిం హన్తి స్ఫిచోర్ద్వయోః ॥108॥

కేకరే పింగలే నేత్రే శ్యామే లోలేక్షణా సతీ ।
స్మితే కూపే గణ్డయోశ్చ సా ధ్రువం వ్యభిచారిణీ ॥109॥

మెల్ల కళ్ళు కలిగి, ముదురు నీలం రంగులో వుండి, కపిలవర్ణంలో వున్న, తిరుగుతున్న కళ్ళు ఎవరికి వుంటే ఆ స్త్రీ పరపురుషవ్యామోహం కలది అవుతుంది. ఇతర పురుషులతో వుంటుంది. సంగమిస్తుంది. ఒక వేళ ఆమె నవ్వుతున్నపుడు రెండు సొట్టలు కనిపించిన ఆమె తప్పక వ్యభిచారిణి అవుతుంది. పరపురుషులతో సంగమిస్తుంది. స్త్రీల యొక్క నుదురు క్రిందికి వ్రేలాడితే బావను చంపుతుంది. పొట్ట క్రిందికి వ్రేలాడితే మామగారిని చంపుతుంది. ఆమె యొక్క పిరుదులు వ్రేలాడుతుంటే భర్తను చంపుతుంది.

యా తు రోమోత్తరోష్ఠీ స్యాన్న శుభా భర్తురేవ హి ।
స్తనౌ సరోమావశుభౌ కర్ణౌ చ విషమౌ తథా ॥110॥

స్త్రీ పెదవిపై మీసం వలె వెంట్రుకలు మొలిస్తే భర్తకు అశుభం. వెంట్రుకలతో కూడిన వక్షోజములు (పాలిండ్లు) అశుభం. అట్లే సమానంగా లేని చెవులు అశుభం.

కరాలా విషమా దంతాః క్లేశాయ చ భవన్తి తే ।
చౌర్యాయ కృష్ణమాంసాశ్చ దీర్ఘా భర్తుశ్చ మృత్యవే ॥111॥

వాడియయిన ఎగుడు దిగుడుగా వున్న పళ్ళు విచారమును సూచిస్తాయి. పంటి చిగురు ముదురు నీలిరంగు వున్న పళ్ళు విచారమును సూచిస్తాయి. పంటి చిగురు ముదురు నీలి రంగులో వుంటే ఆమె దొంగ అవుతుంది. పళ్ళు పొడవుగా వుంటే ఆమె భర్త చావుకు కారణమవుతుంది.

క్రవ్యాదరూపైర్హస్తైశ్చ వృక కాకాది సన్నిభైః ।
శిరాలై ర్విషమైః శుష్కైర్విత్తహీనా భవన్తి హి ॥
సమున్నతోత్తరోష్ఠీ యా కలహై రూక్షభాషిణీ ॥112॥

ఏ స్త్రీ యొక్క చేతులు రాక్షసుల చేతులవలె, తోడేళ్ళవలె, కాకులవలె, చేతులు పుష్టిగా వుండిన ఎగుడు దిగుడు గా వుండి పొడిగా వుంటే అటువంటి స్త్రీ పేదరికం అనుభవిస్తుంది. పైకి పొడుచుకు వచ్చిన పై పెదవి కలిగితే దెబ్బలాడే స్వభావం కఠినంగా మాట్లాడునదిగా వుంటుంది.

స్త్రీషు దోషా విరూపాసు యత్రాకారో గుణస్తతః ।
నరస్త్రీలక్షణం ప్రోక్తం వక్ష్యే తు జ్ఞానదాయకమ్ ॥113॥

అనాకార స్త్రీలయందు ఈ దోషములు ఎక్కువగా వుంటాయి. అందంగా వుంటే వీటిలో కొన్ని దోషములు కనపడవు. నేను స్త్రీ పురుషుల యొక్క లక్షణములను తెలిపినాను. నేను ఇపుడు కొన్ని తెలిసికొన దగిన విషయముల తెలుపుతాను.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే స్త్రీనరలక్షణం నామ పఞ్చషష్టితమో ఽధ్యాయః ॥65॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు స్త్రీపురుషుల లక్షణం అనే పేరుగల అరవైఐదవ అధ్యాయం సమాప్తం.



షట్ షష్టితమోஉధ్యాయః - అరవై ఆరవ అధ్యాయం

సాలగ్రామ షష్ట్యబ్దస్వరోదయానాంనిరూపణమ్ - సాలగ్రామ షష్ట్యబ్దస్వరోదయములనిరూపణం

హరిరువాచ - శ్రీమహావిష్ణువు తెలుపుతున్నాడు.

నిర్లక్షణా శుభాస్యాచ్చ చక్రాన్విత శిలార్చనాత్ ।
ఆదౌ సుదర్శనో మూర్తిర్లక్ష్మీనారాయణః పరః ॥1॥

గుండ్రని గుర్తులు వున్న విగ్రహమును పూజించుట కన్న ఎటువంటి ముఖ్య లక్షణములు లేని విగ్రహమును పూజించుట మంచిది. మొదటి విగ్రహం సుదర్శనం తరువాత, లక్ష్మీ నారాయణుల విగ్రహం.

త్రిచక్రోஉసావచ్యుతః స్యాచ్చతుశ్చక్రశ్చతుర్భుజః ।
వాసుదేవశ్చ ప్రద్యుమ్నస్తతః సంకర్షణః స్మృతః ॥2॥

అచ్యుతుని విగ్రహమునకు మూడు చక్రములు ఉంటాయి. చతుర్భుజునకు నాలుగు భుజములుంటాయి . అయిదు, ఆరు, ఏడు వాసుదేవుడు, ప్రద్యుమ్నుడు సంకర్షణుడు.

పురుషోత్తమశ్చాష్టమః నవవ్యూహోదశాత్మకః ।
ఏకాదశోஉనిరుద్ధః స్యాద్ ద్వాదశో ద్వాదశాత్మకః ॥3॥

పురుషోత్తమ ఎనిమిదవాడు. నవవ్యూహుడు దశాత్మకుడు తొమ్మిది, పది; పదకొండవవాడు అనిరుద్దుడు. ద్వాదశాత్మకుడు పన్నెండవవాడు.

అత ఊర్ధ్వమనన్తః స్యాచ్చక్రే రేఖాదికైః క్రమాత్ ।
సుదర్శనా లక్షితాశ్చ పూజితాః సర్వకామదాః ॥4॥

అటుపైన అనంతుడు. ఈ లక్షణములన్నియు చక్రంలోని రేఖలు క్రమంగా తెలుపబడ్డాయి. ఈ సుదర్శనములను ప్రతిదినం పూజించిన కోరికలన్నీ నెరవేరుతాయి.

సాలగ్రామ శిలా యత్ర దేవో ద్వారవతీభవః ।
ఉభయోః సంగమో యత్ర తత్ర ముక్తిర్నసంశయః ॥5॥

సాలగ్రామ శిల ఉన్నచోట ద్వారవతీ నాథుడు(విష్ణువు) కూడా వుంటాడు. ఈ రెండు కలసి ఎక్కడ వుంటాయో అక్కడ మోక్షం తప్పక వుంటుంది.

సాలగ్రామో ద్వారకా చ నైమిషం పుష్కరం గయా ।
వారాణసీ ప్రయాగం చ కురుక్షేత్రం చ శూకరమ్ ॥6॥

సాలగ్రామం, ద్వారక, నైమిశం, పుష్కరం, గయ, వారణాసి, ప్రయాగ, కురుక్షేత్రం, శూకరం ఇవి పుణ్య క్షేత్రాలు.

**గఙ్గా చ నర్మదా చైవ చన్ద్రభాగా సరస్వతీ ।
పురుషోత్తమో మహాకాల స్తీర్థాన్యేతాని శఙ్కర ॥
సర్వపాప హరాణ్యేవ భుక్తి ముక్తి ప్రదాని వై ॥7॥**

ఓ శివా! గంగా, నర్మదా, చంద్రభాగ, సరస్వతీ, పురుషోత్తమ, మహాకాల ఇవియన్నియు పుణ్య తీర్థములు. ఇవి యన్నియు సమస్త పాపములను పోగొట్టి సుఖజీవితాన్ని, మోక్షాన్ని ఇస్తాయి.

**ప్రభవో విభవో శుక్రః ప్రమోదోఽథ ప్రజాపతిః ।
అంగిరాః శ్రీముఖో భావః పూషా ధాతా తథైవ చ ॥8॥**

**ఈశ్వరో బహుధాన్యశ్చ ప్రమాథీ విక్రమో విధుః ।
చిత్రభానుః స్వర్భానుశ్చ దారుణః పార్థివో వ్యయః ॥9॥**

**సర్వజిత్సర్వధారీ చ విరోధీ వికృతిః స్వరః ।
నన్దనో విజయశ్చైవ జయో మన్మథ దుర్ముఖౌ ॥10॥**

**హేమలంబో విలంబశ్చ వికారః శర్వరీ ప్లవః ।
శుభకృచ్ఛోభనః క్రోధో విశ్వావసుః పరాభవః ॥11॥**

**ప్లవంగః కీలకః సౌమ్యః సాధారణవిరోధకృత్ ।
పరిధావీ ప్రమాదీ చ ఆనన్దో రాక్షసో నలః ॥12॥**

**పిఙ్గలః కాలసిద్ధార్థౌ దుర్మతిః సుమతిస్తథా ।
దున్దుభీ రుధిరోద్గారీ రక్తాక్షః క్రోధనోఽక్షయః ॥
శోభనాఽశోభనా జ్ఞేయా నామ్నైవైతే హి వత్సరాః ॥13॥**

1. ప్రభవ 2. విభవ 3. శుక్ర (శుక్ల) 4. ప్రమోద 5. ప్రజాపతి 6. ఆంగీరస 7.శ్రీముఖ 8. భావ(భవ) 9. పూష 10. ధాతృ(ధాతు) 11. ఈశ్వర 12. బహుధాన్య 13. ప్రమాది 14. విక్రమ 15. విధు(విషు) 16. చిత్రభాను 17. స్వర్భాను (స్వభాను) 18. దారుణ(తారణ) 19. పార్థివ 20. వ్యయ 21. సర్వజిత్ 22. సర్వధారి 23. విరోధి 24. వికృత (వికృతి) 25. ఖర 26. నన్దన 27. విజయ 28. జయ 29. మన్మథ 30. దుర్ముఖ (దుర్ముఖి) 31. హేమలంబ(హేవిలంబి) 32. విలంబి 33. వికార 34. శర్వరి 35. ప్లవ 36. శుభకృత్తు 37.శోభన 38. క్రోధ 39. విశ్వావసు 40. పరాభవ 41. ప్లవంగ 42. కీలక 43. సౌమ్య 44. సాధారణ 45. విరోధకృత్తు 46. పరిధావి (పరితాపి) 47. ప్రమాది 48. ఆనంద 49. రాక్షస 50. నల 51. పింగళ 52. కాల (కాలయుక్త) 53. సిద్ధార్థ 54. దుర్మఖి 55. సుమతి (రౌద్రి) 56. దుందుభి 57. రుధిరోద్గారి 58. రక్తాక్ష 59. క్రోధన మరియు 60. అక్షయ. ఇవి అరువది సంవత్సరముల పేర్లు. హిందూ కాలపట్టిక అనుసరించియున్నవి. అవి శుభములో అశుభములో వాటిపేర్లను బట్టి తెలిసికొనవచ్చును.

కాలం వక్ష్యామి సంసిద్ధ్యై రుద్ర పంచ స్వరోదయాత్ ।
రాజా సాజా ఉదాసా చ పీడా మృత్యుస్తథైవ చ ॥14॥

ఓ శివా! నేను యిప్పుడు కాలమును పంచ స్వరములను ఉచ్చరించుటకు జయం కొరకు చెప్పుతున్నాను. అవి రాజ, సాజ, ఉదాస, పీడ, మరియు మృత్యువు.

ఆ ఈ ఊ ఏ ఔ స్వరాణి లభేత్పంచాగ్ని కోష్ఠకే ।
ఊర్ధ్వ తిర్యగ్గతై రేఖైః షడ్ వహ్నిక్రమమాగతైః ॥15॥

ఆరు గీతలు అడ్డంగా, నిలువుగా గీసి ఆరు గళ్ళు, ఆరు వరుసలలో గీయాలి. అచ్చులు ఆ, ఈ ఓ, ఏ ఔ వీటిని క్రమముగా అయిదుగళ్ళలో వ్రాయాలి. వీటిని అగ్నికోష్ఠకాలంటారు.

తిథీ ఏకాగ్ని కోష్ఠేషు త్రయో రాజాథ సా జయాః ।
ఉదాసపీడా మృత్యుశ్చ కుజః సోమసుతః క్రమాత్ ॥16॥

గురుశుక్ర శనైశ్చరా రవిచన్ద్రౌ యథోదితమ్ ।
రేవత్యాది శివాశ్చ ఋక్షీ చ ప్రథమా కలా ॥17॥

తిథులు శుక్ల పక్షంలోని దినములు మూడేసి చొప్పున రాజ, సాజ, ఉదాస, పీడ మరియు మృత్యువు కుజుడు మరియు బుధుడు, బృహస్పతి, శుక్రుడు, శని సూర్యుడు మరియు చంద్రుడు. రేవతి మొదలు ఆరు నక్షత్రములు అనగా మృగశిర వరకు క్రమంగా వీటినన్నింటిని వ్రాయాలి.

పంచపంచాన్యత్ర భాని చైత్రాథాద్యోదయస్తథా ।
ద్వాదశాహో ద్విమాసైశ్చ నామ్న ఆద్యక్షరం తథా ॥18॥

ఐదేసి నక్షత్రముల పేర్లు ఒక్కొక్క గడిలో వ్రాయాలి. చైత్రం మొదలగు నెలలపేర్లు కూడా వాటి మొదటి అక్షరంతో వ్రాయాలి. ఒక్కొక్క గడిలో రెండు నెలలపేర్లు వ్రాయాలి.

కలా లింగా చ యా తిష్ఠేత్ పంచమస్తస్య వై మృతిః ।
కలాతిథీస్తథా వారో నక్షత్రం మాసమేవ చ ॥
నామోదయస్య పూర్వం చ తథా భవతి నాన్యథా॥19॥

కల, లింగ వీటిలో ఏది అయిదవ గదిలో వుంటే అపుడు అతనికి మరణం. సమయం తిథి వారంలో రోజు నక్షత్రం నెల ఇవియన్నియు పేరు పెట్టకముందే తెలియాలి.

ఓం క్ష్యౌం శివాయ నమః ।
క్షామాద్యంగా శివామీక్షా విషగ్రహ మతేహర ॥
త్రైలోక్య మోహనం బీజం నృసింహస్య తు పద్మగమ్ ॥20॥

ఓం క్ష్ర్యాం శివునికి నమస్కారము. క్షమాద్యంగ శివామీక్షా అనునది మూలమంత్రము (బీజమంత్రం) ఓ శివా! దీనితో 'విషగ్రహమతే' పద్మంలోని బీజం ముల్లోకములను మోహింపచేయునది ప్రసరింపచేయునది నృసింహమంత్రం.

మృత్యుంజయో గణో లక్ష్మీ రోచనాద్యైస్తు లేఖితా ।
భూర్జే తు ధారితాః కంఠే బాహౌ చేతి జయాదిదాః ॥21॥

మృత్యుంజయుని (శివుని) గణపతి, లక్ష్మి వీటిని గోరోచనంతో పసుపు పచ్చని ముద్దను భూర్జ ఆకుమీద వ్రాయాలి. దీనిని మెడ యందు గాని, చేతికి కాని ధరించి కట్టుకొంటే జయం తప్పక కలుగుతుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే సాలగ్రామ షష్ట్యబ్దస్వరోదయానాం నిరూపణం నామ షట్‌షష్టితమోఽధ్యాయః ॥66॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు సాలగ్రామ షష్ట్యబ్ద స్వరోదయములనిరూపణం అనే పేరుగల అరవై ఆరవ అధ్యాయం సమాప్తం.



సప్తషష్టితమోఽధ్యాయః – అరవై ఏడవ అధ్యాయం

శుభాశుభనిరూపణమ్ – శుభాశుభనిరూపణం

హరిరువాచ – శ్రీమహావిష్ణువు చెప్పాడు.

హరేః శ్రుత్వా హరో గౌరీం దేహస్థం జ్ఞానమబ్రవీత్ ॥1॥

శ్రీ మహావిష్ణువు నుండి తెలిసికొని, శివుడు మన శరీరములోనున్న గ్రహములను గురించి విజ్ఞానమును పార్వతీదేవికి తెలిపాడు.

కుజో వహ్నీ రవిః పృథ్వీ శౌరిరాపః ప్రకీర్తితః ।
వాయుసంస్థః స్థితో రాహుర్దక్షరన్ధ్రావభాసకః ॥2॥

అంగారకుడు, అగ్నిదేవుడు, సూర్యుడు, భూమి, శౌరి, నీరు (నీటిదేవుడు), రాహువు వీరందరూ మానవ శరీరము నందు (చొచ్చుకొనిపోతారు). ఇవి ప్రాణాధారమైన గాలి ద్వారా చొచ్చుకొని పోయి అవి కుడివైపు రంధ్రముల ద్వారా చేరుకొంటాయి.

గురుశుక్ర స్తదా సౌమ్యాశ్చన్ద్రశ్చైవ చతుర్థకః ।
వామనాద్యాన్తు మధ్యస్థాన్ కారయేదాత్మన స్తథా ॥3॥

యదాచార ఇడాయుక్త స్తదా కర్మసమాచరేత్ ।
స్థానసేవాం తథా ధ్యానం వాణిజ్యం రాజదర్శనమ్ ॥
అన్యాని శుభకార్యాణి కారయేత్ ప్రయత్నతః ॥4॥

బృహస్పతి, శుక్రుడు, బుధుడు మరియు చంద్రుడు ఎడమవైపు నాడి మధ్యన వున్నపుడు ఇడ నాడి ద్వారా చక్రం తిరుగుతున్నపుడు శుభకార్యములు మొదలుపెట్టాలి. విలాసవంతమైన గృహమును ప్రవేశించునపుడు, ధ్యానం మొదలు పెట్టునపుడు, వ్యాపారం, రాజుగారిని దర్శించుట ఈ కార్యములు చేయుట మంచిది.

దక్షిణనాడీ ప్రవాహే తు శనిర్భౌమశ్చ సైంహికః ।
ఇనశ్చైవ తథాప్యేవ పాపానాముదయో భవేత్ ॥5॥

దక్షిణభాగమున నాడి పని చేయునపుడు శని, అంగారకుడు మరియు రాహువు ఉచ్ఛ స్థితిలో వుంటారు. అప్పుడే పాపాలు పుడతాయి. అశుభాలు పుడతాయి.

శుభాశుభవివేకో హి జ్ఞాయతే తు స్వరోదయాత్ ।
దేహమధ్యే స్థితా నాడ్యో బహురూపాః సువిస్తరాః ॥6॥

మంచి చెడులు తెలిసికొనగలుగు జ్ఞానం స్వరోదయం వలన తెలుస్తుంది. శరీరంలో పనిచేసే నాడులు అనేక రూపములు మరియు అనేకములు.

నాభేరధస్యాద్యః కంద అంకురాస్తత్ర నిర్గతాః ।
ద్విసప్తతి సహస్రాణి నాభిమధ్యే వ్యవస్థితాః ॥
చక్రవచ్చ స్థితాస్తాస్తు సర్వాః ప్రాణహరాః స్మృతాః ॥7॥

తాసాం మధ్యే త్రయః శ్రేష్ఠా వామదక్షిణమధ్యమాః ॥8॥

బొడ్డు క్రింది భాగం నుండి నాడీ సమూహం డెబ్బది రెండు వేల నరములు బయలు వెడలును. ఒక చుట్ట క్రింద చుట్టుబడి చక్రం వలె వుండి ఒక్కొక్కటి జీవధారగా వుంటుంది. అసంఖ్యాకమైన లెక్క కట్టలేని ఈ నరములలో మూడు ముఖ్యమైనవి. అవి చాలా ముఖ్యమైనవి. వాటిలో ఒకటి ఎడమ భాగమున, రెండవది కుడి భాగమున, మూడవది మధ్యభాగమున వుంటాయి.

వామా సోమాత్మికా ప్రోక్తా దక్షిణా రవి సన్నిభా ।
మధ్యమా చ భవేదగ్నిః ఫలతాం కాలరూపిణీ ॥
వామా హ్యమృతరూపా చ జగదాప్యాయనే స్థితా ॥9॥

ఎడమ భాగమున వున్న నరమునకు అధిష్ఠానదేవత చంద్రుడు. కుడి వైపున వున్న నరమునకు అధిష్ఠానదేవత సూర్యుడు (సూర్యుని పోలి వుంటాడు). మధ్యనరమునకు దేవత అగ్ని. ఇది వినాశనమునకు సహకారి. ఎడమవైపున వున్నది అమృతరూపం లేక అమృతమే. ఇది ప్రపంచం మొత్తమును కాపాడుతుంది.

దక్షిణా రౌద్రభాగేన జగచ్ఛోషయతే సదా ।
ద్వయోర్వాహే తు మృత్యుః స్యాత్ సర్వకార్యవినాశినీ ॥
నిర్గమే తు భవేద్వామా ప్రవేశే దక్షిణా స్మృతా ॥10॥

పింగళా లేక కుడి నరం వినాశకారియగు దేవుడు రుద్రుని గుణసారం కలిగి వుంటుంది. ప్రపంచ నాశనమునకు పనిచేస్తుంది. ఎడమ కుడి ఈ రెండు నరములు కలిసి పనిచేయుట వలన మరణం సంభవిస్తుంది. అన్ని పనులు నశిస్తాయి ఏ పనినెరవేరదు. లోపలికి పీల్చేగాలి ఇడా నాడి ద్వారా జరుగుతుంది. బయటకు వదిలే గాలి పింగళ నాడి సహాయంతో జరుగుతుంది.

ఇడా చారే తథా సౌమ్యం చన్ద్రసూర్యగతస్తథా ।
కారయేత్ క్రూరకార్యాణి ప్రాణీ పింగళ సంస్థితే ॥11॥

ఇడా లేక ఎడమ నాడి బుధుడు, చంద్రుడు, సూర్యుడు, అధిష్ఠాన దేవతలు అయితే శుభకార్యములను చేపట్టవచ్చును. భయంకరమైన పనులు ప్రాణం పింగళనాడి నుండి వ్యాపించేటప్పుడు (కుడినరము నుండి) చేయబడతాయి.

యాత్రాయాం సర్వకార్యేషు విషాపహరణే ఇడా ।
భోజనే మైథునే యుద్ధే పింగలా సిద్ధిదాయికా ॥12॥

ప్రయాణములందు, అన్ని పనులయందు, పెద్ద పనులు చేపట్టేటప్పుడు, విషమును తీసేటప్పుడు మొదలగు సమయములలో ఇడాకు ప్రాధాన్యం కలదు. భోజనం, స్త్రీ సంగమం, యుద్ధమునందు పింగళానాడిని ఉపయోగించాలి.

ఉచ్చాట మారణాద్యేషు కర్మత్వే తేషు పింగలా ।
మైథునే చైవ సంగ్రామే భోజనే సిద్ధిదాయికా ॥13॥

కలసి జీవించుటయందు, యుద్ధం మరియు భోజనమునందు పింగళనాడి ఉపయోగపడుతుంది. (శుభకార్యములందు, ప్రయాణములు విషప్రయోగములందు)

శోభనేషు చ కార్యేషు యాత్రాయాం విషకర్మణి ।
శాంతి ముక్త్యర్థ సిద్ధ్యే చ ఇడా యోజ్యా నరాధిపైః ॥14॥

శుభకార్యములందు, ప్రయాణములందు విషప్రయోగములందు శాంతి సాధనయందు మోక్షం సాధించుట యందు ఇడానాడిని రాజులు అనుసరించాలి.

ద్వాభ్యాం చైవ ప్రవాహే చ క్రూరసౌమ్య వివర్జనే ।
విషవత్తం తు జానీయాత్ సంస్మరేత్తు విచక్షణః ॥15॥

ఒకవేళ రెండు నాడులు పరస్పరం పనిచేస్తుంటే అది విషంతో కూడినదిగా గ్రహించాలి. క్రూర, సౌమ్య కార్యాలను పరిహరించాలి. దీనిని మరువరాదు.

సౌమ్యాది శుభకార్యేషు లాభాది జయజీవితే ।
గమనాగమనే చైవ వామా సర్వత్ర పూజితా ॥16॥

నెమ్మదియైన, శుభకార్యములందు, లాభదాయకమైన పనులయందు, జీవితంలో విజయం సాధించుట యందు వెళ్ళుట, వచ్చుట మొదలగు కార్యములందు ఎడమనాడి ఎల్లపుడు అన్నిచోట్ల పూజింపదగినది.

యుద్ధాదౌ భోజనే ఘాతే స్త్రీణాం చైవ తు సంగమే ।
ప్రశస్తా దక్షిణా నాడీ ప్రవేశే క్షుద్రకర్మణి ॥17॥

యుద్ధం ప్రారంభించేటప్పుడు, అన్నము తినేటప్పుడు, చంపునపుడు, స్త్రీతో సంగమించునపుడు కుడినాడి మంచిది. క్షుద్రకర్మలందును మంచిది.

శుభాశుభాని కార్యాణి లాభాలాభౌ జయాజయౌ ।
జీవో జీవాయ యత్పృచ్ఛేన్న సిధ్యతి చ మధ్యమా ॥18॥

మధ్యనాడి ప్రధానమైతే ఎవరైనా మంచి చెడులు, లాభనష్టములు, గెలుపు ఓటములు, జీవించుట మరణించుట మొదలగు వాటిని గురించి అడిగితే సరియైన సమాధానం రాదు.

వామాచారేఽథవా దక్షే ప్రత్యయే యత్ర నాయకః ।

నాయకుడు ఎడమకాని, కుడికాని నాడిపై సంచరిస్తుంటే అడిగినవాని ప్రశ్నలన్నియు సిద్ధిస్తాయి.

తనుస్థః పృచ్ఛతే యస్తు తత్ర సిద్ధిర్న సంశయః ॥19॥

వైచ్ఛన్దో వామదేవస్తు యదా వహతి చాత్మని ।
తత్ర భాగే స్థితః పృచ్ఛేత్ సిద్ధిర్భవతి నిష్ఫలా ॥20॥

శరీరంలో వైచ్ఛంద లేక వామదేవం అనునాడులు ప్రవహించునంతవరకు సిద్ధిపొందుటలో, అనుకొన్నది సాధించుటలో ఎటువంటి సందేహం లేదు. అది పాక్షికమైతే సిద్ధిలేదు.

వామే వా దక్షిణే వాపి యత్ర సంక్రమతే శివా ।
ఘోరే ఘోరాణి కార్యాణి సామ్యే వై మధ్యమాని చ ।
ప్రస్థితే భాగతో హంసే ధ్వాభ్యాం వై సర్వవాహిని ॥21॥

'శివ' అను నాడి ఎడమవైపునకు గాని, కుడివైపునకుగాని ప్రవహించేటప్పుడు ఘోరమైతే. కఠినమైన పనులు నెమ్మదిగా ఉంటే మధ్యమకర్మలు సిద్ధిస్తాయి. హంస అను నాడి కొంత భాగం రెండు నాడులయందు పోవుచున్నచో దానిని 'సర్వవాహినీ ' అంటారు.

తదా మృత్యుం విజానీయాద్యోగీ యోగ విశారదః ।

యత్ర యత్ర స్థితః పృచ్ఛేద్వామ దక్షిణ సంముఖః ॥22॥

తత్ర తత్ర సమం దిశ్యాద్వాతస్యోదయనం సదా ।
అగ్రతో వామికా శ్రేష్ఠా పృష్ఠతో దక్షిణా శుభా ॥
వామేన వామికా ప్రోక్తా దక్షిణే దక్షిణా శుభా ॥23॥

ప్రశ్నవేయువాడు ఎడమభాగమున నిలబడి అడిగినా ఎడమభాగమునుండి గాలి వీచినా అపుడు తప్పక మరణం సంభవించునని యోగశాస్త్రమునందు నిపుణుడయిన యోగి తెలుసుకోగలుతున్నాడు. వామాభిముఖంగా కానీ దక్షిణాభిముఖంగా కానీ నిలిచి ప్రశ్నిస్తే అప్పుడు సర్వాభిముఖమైన ఫలితాన్ని సూచించాలి. ముందువైపు వామిక మంచిది. వెనుకవైపు దక్షిణ మంచిది. ఎడమవైపుది వామిక. కుడివైపుది దక్షిణ.

జీవో జీవతి జీవేన యచ్ఛూన్యం తత్ స్వరో భవేత్ ।
యత్కించిత్కార్యముద్దిష్టం జయాది శుభలక్షణమ్ ॥24॥

తత్సర్వం పూర్ణ నాడ్యాం తు జాయతే నిర్వికల్పతః ।
అన్యనాడ్యాది పర్యన్తం పక్షత్రయముదాహృతమ్ ॥25॥

(జీవం) ప్రాణమునకు బృహస్పతి ఆధారం. ఏదైనా దీనికి భిన్నంగా వున్నచో దానిని 'స్వర' మంటారు. జయమునకు సంబంధించిన శుభలక్షణములను ఉద్దేశిస్తే ఎటువంటి మినహాయింపూ లేక అది అంతయుపూర్ణనాడి ద్వారా నెరవేరుతుంది. మిగతా నాడుల విషయంలో మూడు ప్రధాన వాదనలు వినబడుతున్నాయి. (తెలియబడుతున్నాయి.)

యావత్షష్ఠింతు పృచ్ఛాయాం పూర్ణాయాం ప్రథమో జయేత్ ।
రిక్తాయాం తు ద్వితీయస్తు కథయేత్తదశంకితః ॥26॥

ప్రశ్న అడుగుట ఆరవ రోజున లేక శుక్లపక్ష పున్నమినాడు జరిగితే మొదట అడిగినవాడు విజయం సాధిస్తాడు. ఇది శూన్య తిథియందు జరిగినతే రెండవ వాడు విజయం సాధిస్తాడు. ఈ విషయం ఎటువంటి సంకోచం లేకుండా చెప్పవచ్చు.

వామాచారసమో వాయుర్జాయతే కర్మసిద్ధిదః ।
ప్రవృత్తే దక్షిణే మార్గే విషమే విషమాక్షరమ్ ॥27॥

గాలి కనుక ఎడమనాడికి సమానంగా వీస్తే అన్ని పనులయందు జయం కలుగుతుంది. గాలి కనుక ఎడమనాడి మార్గంగా వీస్తే ఎత్తు పల్లములుగా వుండుటవలన సరియైన ఫలితములు ఇవ్వజాలదు.

అన్యత్ర వామభాగే తు నామ వై విషమాక్షరమ్ ।
తదాసౌ జయమాప్నోతి యోధః సంగ్రామమధ్యతః ॥28॥

గాలి గనుక ఎడమవైపు ఎచ్చటనో వీస్తే సరియైన ఫలితం వుండదు. అటువంటి సమయంలో యుద్ధవీరుడు రణరంగంలో వున్నవాడై విజయాన్ని సాధిస్తాడు.

దక్షవాతప్రవాహే తు యది నామ సమాక్షరమ్ ।
జాయతే నాత్ర సందేహో నాడీ మధ్యే తు లక్షయేత్ ॥29॥

గాలి కుడి వైపునకు వీస్తే విషమఫలితములు యిస్తే అది తప్పక మధ్యమ నాడీ ప్రభావం అని చెప్పవచ్చును. ఇందు ఎటువంటి సందేహం లేదు.

పింగలాన్తర్గతే ప్రాణే శమనీయావహ జయేత్ ।
యావన్నాడ్యుదయం చారస్తాం దిశం యావదాపయేత్ ॥30॥

ప్రాణవాయువు గనుక పింగళనాడిని చుట్టుముడితే అతడికి యుద్ధమునందు పరవశం కలుగు జయం కలుగుతుంది. ఆ వాయువు యొక్క కదలిక నాడి యొక్క పుట్టుక నుండి అదే మార్గమున చాలా దూరం తీసికొనిపోతుంది.

న దాతుం జాయతే సోఽపి నాత్ర కార్యా విచారణా ।
అయం సంగ్రామమధ్యే తు యత్ర నాడీ సదా వహేత్ ॥31॥

సా దిశా జయమాప్నోతి శూన్యే భంగం వినిర్దిశేత్ ।
జాతచారే జయం విద్యాన్మృతకీ మృతమాదిశేత్ ॥
అయం పరాజయం చైవ యో జానాతి స పణ్డితః ॥32॥

ఇచ్చుటకు అతడు అర్హుడు కాదు. ఇందు ఎటువంటి సందేహం లేదు. యుద్ధం మధ్యన ఈ నాడి నిరవధికంగా ప్రవహిస్తే అచట ఆ విభాగం జయం పొందుతుంది. వట్టిగా వున్నచో పరాజయాన్ని సూచిస్తుంది. కదలిక కనుక

ప్రారంభిస్తే జయాన్ని సూచిస్తుంది. అది నశిస్తే అతడు మరణించినట్లు చెప్పవచ్చు. ఎవరు జయాపజయాలను తెలుసుకొనగలరో వారే పండితులు.

వామే వా దక్షిణే వాపి యత్ర సంచరతే శివమ్ ।
కృత్వా తత్పాదమాప్నోతి యాత్రా సన్తతశోభనా ॥33॥

ఎడమభాగమునకు గాని, కుడి భాగమునకు గాని ఆ దిశగా నాడి పయనించుటకు ప్రయత్నిస్తే (ఎటువైపునకు అయినా) అటువంటి వానికి లాభములు చేకూరును. అతని ప్రయాణములన్నియు శుభప్రదములు అవుతాయి.

శశిసూర్యప్రవాహే తు సతి యుద్ధం సమాచరేత్ ।
తత్రస్థః పృచ్ఛతే యస్తు స సాధుర్జయతే ధ్రువమ్ ॥34॥

చంద్రుడు, సూర్యుడు అధిష్ఠానదేవతలుగా వున్నపుడు నాడియందు వాయువు ప్రవహిస్తే ఆ సమయమున యుద్ధం చేయాలి. అప్పుడు ఎవరైతే ప్రశ్న అడుగుతారో అతడు తప్పక జయం పొందుతాడు.

యాం దిశం వహతే వాయుస్తాం దిశి యావదాజయేత్ ।
జాయతే నాత్ర సందేహ ఇన్ద్రో యద్యగ్రతః స్థితః ॥35॥

ఎక్కడ గాలివీస్తే అక్కడ తప్పక జయము కలుగుతుంది. ఇందు సందేహం లేదు. ఇంద్రుడు ఎదురుగా నిలబడినా జయం కలుగుతుంది.

మేషాద్యా దశయానాడ్యో దక్షిణా వామసంస్థితాః ।
చరస్థిర ద్విమార్గే తాస్తాదృశే తాదృశః క్రమాత్ ॥36॥

కుడి ఎడమ నాడుల భాగములందు మేష మొదలుగా గల పది నాడులు వుంటాయి. అవి తిరుగుమార్గమున వుంటే అవియు 'చర'మవుతాయి. అవి స్థిరమార్గమున వుంటే (నిలకడ) అవి కూడ స్థిరనాడులు అవుతాయి.

నిర్గమే నిర్గమం యాతి సంగ్రహే సంగ్రహం విదుః ।
పృచ్ఛకస్య వచః శ్రుత్వా ఘంటాకారేణ లక్షయేత్ ॥37॥

ఇది బయటకు వస్తే నాడి కూడా వస్తుంది. అది కుదించుకుంటే నాడీ కూడా కుదించుకుపోతుంది. అడుగు వాని మాటలు విన్న తర్వాత భవిష్యత్తును చెప్పువాడు ఘంటాకారంతో సూచించాలి.

వామే చ దక్షిణే వాపి పఞ్చ తత్త్వ స్థితః శివే ।
ఊర్ధ్వేఽగ్నిరథ ఆపశ్చ తిర్యక్సంస్థః ప్రభంజనః ॥
మధ్యే చ పృథివీ జ్ఞేయం నభః సర్వత్ర సర్వదా ॥38॥

ఓ గౌరీ ! పంచభూతములు కూడా ఎడమవైపుగాని, కుడివైపుగాని వ్యాపించివుంటుంది. పై భాగమున అగ్ని వుంటుంది. (అనగా తేజస్సు). నీరు క్రింది భాగమున వుంటుంది. గాలి ప్రక్కలకు వుంటుంది. భూమి మధ్య భాగమున వుంటుంది. శూన్యం లేక ఆకాశం అంతట ఎల్లపుడు వ్యాపించి వుంటుంది.

ఊర్ధ్వే మృత్యురధః శాన్తి స్తిర్యక్ చోచ్చాటయేత్సుధీః ।
మధ్యే స్తమ్భం విజానీయా న్మోక్షః సర్వత్ర సర్వగే ॥39॥

నాడి గనుక పైకి వస్తే మరణం సంభవిస్తుంది. క్రిందికి వెళ్ళితే మనశ్శాంతి లభిస్తుంది. ప్రక్కలకు వెళ్ళితే దానిని పండితుడు లెక్క చేయరాదు. మధ్యభాగంలో వుంటే దిమ్మ తిరుగునట్లు చేస్తాడు. అన్ని వైపులకు వెళ్ళినచో ఎల్లపుడు మోక్షం సంభవిస్తుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే శుభాశుభనిరూపణం నామ సప్త షష్టితమోఽధ్యాయః ॥67॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు శుభాశుభనిరూపణం అనే పేరుగల అరవై ఏడవ అధ్యాయం సమాప్తం.



అష్టషష్టితమోఽధ్యాయః - అరవై ఎనిమిదవ అధ్యాయం

రత్న తద్విశేష వజ్రపరీక్షణాది వర్ణనమ్ - రత్న తద్విశేష వజ్రపరీక్షల వర్ణనం

సూత ఉవాచ - సూతుడు పలికాడు.

పరీక్షాం వచ్మి రత్నానాం బలో నామాసురోఽభవత్ ।
ఇంద్రాద్యా నిర్జితాస్తేన నిర్జేతుం తైర్న శక్యతే ॥1॥

నేను ఇపుడు మణులను పరీక్షించు విధానం విశదీకరిస్తాను. 'బల' అను రాక్షసుడొకడు కలడు. అతడు ఇంద్రాది దేవతలను జయించాడు. వారు అతనిని తిరిగి జయించలేకపోయారు.

వరవ్యాజేన పశుతాం యాచిత స్సః సురైర్మఖే ।
బలో దదౌ స్వపశుతామతిసత్త్వో మఖే హతః ॥2॥

వరం కొరకు అనే మిషతో వారు బలుని బలిపశువుగా వుండమని ప్రార్థించారు. అతడు వారి ప్రార్థనను అంగీకరించాడు. చాలా శక్తివంతుడయినప్పటికి అతడు యాగపశువుగా బలి అయ్యాడు, చంపబడ్డాడు.

పశువత్స్వవిశేత్స్తమ్భే స్వవాక్యాశనియంత్రితః ।
బలో లోకోపకారాయ దేవానాం హితకామ్యయా ॥3॥

తస్య సత్త్వ విశుద్ధస్య విశుద్ధేన చ కర్మణా ।
కాయస్థావయవాః సర్వే రత్న బీజత్వమాయయుః ॥4॥

అతని యొక్క ప్రతిజ్ఞావచనాలచే బంధింపబడినవాడై, యూపస్తంభమునకు కట్టబడినవాడై, తాను చాల ఎక్కువగా బాధపడ్డాడు. లోకమునకు ఉపకారం కొరకు దేవతలకు ఉపకారం చేయుటకై అతని అవయవములన్నీ మణుల విత్తనములుగా అయినవి. అతని యొక్క విలక్షణ కార్యములకు, సాత్త్విక గుణములకు గుర్తుగా అలా అయ్యింది.

దేవానామథ యక్షాణాం సిద్ధానాం పవనాశినామ్ ।
రత్నబీజమయం గ్రాహః సుమహానభవత్తదా ॥5॥

దేవతలు, యక్షులు, సిద్ధులు, పాములు వీరి మధ్య రత్నబీజముల కొరకు గొప్ప పెనుగులాట జరిగింది.

తేషాం తు పతతాం వేగా ద్విమానేన విహాయసా ।
యద్యత్పపాత రత్నానాం బీజం క్వచన కిఞ్చన ॥6॥

మహోదధౌ సరితి వా పర్వతే కాననేఽపి వా ।
తత్తదాకారతాం యాతం స్థానమాధేయగౌరవాత్ ॥7॥

తేషు రక్షో విషవ్యాలవ్యాధిఘ్నాన్యఘహాని చ ।
ప్రాదుర్భవన్తి రత్నాని తథైవ విగుణాని చ ॥8॥

వారు ఆకాశమున రథములలో తిరుగుతూ పెనుగులాడుచుండగా, అక్కడక్కడ ఆ మణుల విత్తనములు సముద్రములందు, నదులయందు, పర్వతములపైన, అడవులలోను పడ్డాయి. ఆ విత్తనములు పడిన అన్ని చోట్లు మణుల గనులవలె అయినాయి. వాటికి సహజ లక్షణములు వుండుట చేత కొన్నిటియందు కష్టములను తొలగించు శక్తి, అడ్డంకులు లేకుండా చేయుశక్తి, దయ్యములు రాక్షసుల ప్రభావం నుండి తొలగించుట, విషం, పాములు, అనారోగ్యం మొదలగు ఏ రకమైన దోషములనైనా తొలగించగల శక్తి, ప్రభావం కలిగివున్నాయి.

వజ్రం ముక్తామణయః సపద్మరాగాః సమరకతాః ప్రోక్తాః ।
అవిచేన్ద్రనీలమణి వరవైదూర్యాఇ్చ పుష్పరాగాశ్చ ॥9॥

కర్కేతనం సపులకం రుధిరాఖ్య సమన్వితం తథా స్ఫటికమ్ ।
విద్రుమమణిశ్చ యత్నాదుద్దిష్టం సంగ్రహే తజ్జ్ఞైః ॥10॥

అనేక రకములయిన మణులు తెలియబడుచున్నవి. వజ్రం (రవ్వ), ముక్త (ముత్యం), మణి (రత్నం), పద్మరాగం (కెంపు, మాణిక్యం, ఎరుపు) మరకతం (పచ్చ మరకతం) ఇంద్రనీలం (ముదురు నీలం), వైడూర్యం (ఇదియు ముదురు నీలంరంగు), పుష్పరాగం (గోమేధికం), కర్కేతనం, పులకం, రుధిరం (రక్తము వలె ఎర్రని), స్ఫటిక (నున్నని పలుకు) విద్రుమం (పగడం) రత్నశాస్త్రమును తెలిసినవారు పై విధంగా వాటిని విభజించారు.

ఆకారవర్ణౌ ప్రథమం గుణదోషౌ తత్ఫలం పరీక్ష్య చ ।
మూల్యం చ రత్నకుశలైర్విజ్ఞేయం సర్వశాస్త్రాణామ్ ॥11॥

మొట్టమొదట ఆకారమును, రంగును పరీక్షించాలి. తదుపరి వాటి (గుణములను) లక్షణాలను, దోషాలను అర్థం చేసుకోవాలి. వాటి ప్రభావం తెలుసుకోవాలి. మణులను గురించి సాంకేతికంగా తెలిసిన నిపుణులతో చర్చించి (దాని) వాటికి విలువ కట్టాలి.

కులగ్నేషూపజాయంతే యాని చోపహతేఽహని ।
దోషైస్తానుపయుజ్యంతే హీయన్తే గుణసమ్పదా ॥12॥

చెడు లగ్నమునందు కొని వుపయోగించిన, లేక అమంగళమైన రోజున కొనిన రత్నములు దోషంతో కూడి తమ లక్షణములను (గుణములను) సహితం పోగొట్టుకొంటాయి.

పరీక్షా పరిశుద్ధానాం రత్నానాం పృథివీ భుజా ।
ధారణం సంగ్రహో వాసి కార్యః శ్రియమభీప్సితా ॥13॥

బాగుగా పరీక్షించిన మణులను మాత్రమే ప్రోగుచేయుట, ధరించుట సంపదలను పొందుగోరు రాజులు చేయాలి.

శాస్త్రజ్ఞాః కుశలాశ్చాపి రత్నభాజః పరీక్షకాః ।
త ఏవ మూల్యమాత్రాయ వేత్తారః పరికీర్తితాః ॥14॥

రత్నములకు సంబంధించిన సాంకేతిక శాస్త్రమును అధ్యయనం చేసినవారు, ఎప్పుడూ ఆ పరీక్షలయందు ఆరితేరినవారును వాటి విలువను లక్షణమును తెలిసినవారుగా గుర్తింపబడతారు.

మహాప్రభావం విబుధైః యస్మాద్వజ్రముదాహృతమ్ ।
వజ్రపూర్వా పరీక్షేయం తతోఽస్మాభిః ప్రకీర్త్యతే ॥15॥

నిపుణులు వజ్రమును చాల ప్రభావం కలదిగా చెబుతారు. అందుచేత మేము మొదటిగా వజ్రమును గురించి విపులంగా వర్ణించుటకు ప్రారంభిస్తున్నాము.

తస్యాస్థి లేశో నిపపాత యేషు భువః ప్రదేశేషు కథంచిదేవ ।
వజ్రాణి వజ్రాయుధ నిర్జిగీషోర్భవన్తి నానాకృతిమన్తి తేషు ॥16॥

ఇంద్రుడు తిరుగుతూ వజ్రాన్ని త్రిప్పుతున్నపుడు తన వజ్రాయుధం నుండి (ఎముకలనుండి) చిన్న చిన్న రేణువులను వదలాడు. అవి పడినచోట పడి, అనేక ఆకారములను పొందాయి.

హైమమాతఙ్గ సౌరాష్ట్రాః పౌండ్రకాలింగ కోశలాః ।
వేణ్వతటాః స సౌవీరా వజ్రస్యాష్ట విహారకాః ॥17॥

వజ్రం ఎనిమిది వేరువేరు చోట్ల దొరుకుతున్నది. అవి ఏవనగా, హిమాలయములు, మాతంగ ప్రాంతం (తూర్పు భారతదేశం) సౌరాష్ట్రం, పాంఢ్రం (సంతలపరగణాలు), కలింగ, కోశల(పాత అయోధ్య పట్టణం) సౌవీర వేణ్వా(మధ్యభారతములోని బాణా అనునది లేక వైస్ గంగానది లేక దక్షిణ భారతమున వీణా నది) నది ఒడ్డున – ఈ ఎనిమిది చోట్ల వజ్రాలు లభిస్తాయి.

ఆతామ్రా హిమశైలజాశ్చ శశిభా సౌవీరా వీణ్యాతటీయాః స్మృతాః
సౌవీరే త్వసితాబ్జమేఘసదృశాస్తామ్రాశ్చ సౌరాష్ట్రజాః ।
కాలింగాః కనకావదాతరుచిరాః పీతప్రభాః కోశలే
శ్యామాః పుండ్ర భవా మతఙ్గ విషయే నాత్యంత పీతప్రభాః ॥18॥

హిమాలయపర్వత ప్రాంతంలో లభించే వజ్రాలు కొంచెం రాగి రంగులో వుంటాయి. వీణ్వా నదీ తీరమున లభించే వజ్రములు చంద్రుని కాంతి కలిగివుంటాయి. సౌవీర ప్రాంతమున లభించేవి నీలి పద్మముల వలె లేక మేఘముల వలె వుంటాయి. సౌరాష్ట్రమునందు లభించే మెరుస్తూ బంగారు రంగులో వుంటాయి. కోశల ప్రాంతమున లభించే ముదురు పసుపు పచ్చరంగులో వుంటాయి. పుండ్ర ప్రాంతంలో లభించేవి ముదురు నీలిరంగులో వుంటాయి. మాతంగ ప్రాంతంలో లభించేవి అంత ముదురు పసుపుపచ్చ రంగులో వుండవు.

అత్యర్థం లఘువర్ణతశ్చ గుణవత్పార్శ్వేషు సమ్యక్సమం
రేఖాబిందు కలంగ కాకపదక త్రాసాదిభిర్వర్జితమ్ ।
లోకేఽస్మిన్పరమాణు మాత్రమపి యద్వజ్రం క్వచిద్ దృశ్యతే
తస్మిందేవ సమాశ్రయో హ్యవితథం తీక్ష్ణాగ్రధారం యది ॥19॥

అణుమాత్రం వజ్రం ఈ లోకంలో ఎక్కడ వున్నా దేవతలు దానిని చూస్తూ వుంటారు. అవి పదునైన మొనలు కలిగి వుంటాయి. దాని యందు కాంతి నీడ వుంటుంది. మంచి లక్షణములు దానికి వుండవలసినవి వుంటాయి. చాల తేలికగా వుండి సమతలంగా వుంటుంది. మరియు ఎటువంటి దోషములు వుండవు. అనగా గీతలు, కన్నములు, నల్లని మచ్చలు, కాకిపాదం యొక్క గుర్తులు, లోపలి భాగమున మలినములతో కప్పబడివుండటం మరియు త్రాస (వజ్రములో దుమ్ముకణం) వుండటం వంటివి.

వజ్రేషు వర్ణయుక్త్యా దేవానామపి విగ్రహః ప్రోక్తః ।
వర్ణేభ్యశ్చ విభాగఃస్యాత్ కార్యో వర్ణాశ్రయాదేవ ॥20॥

వేరు వేరు రంగుల మణులలో దేవుని విగ్రహములు చేస్తారు. అనేక భాగములకు అనేక రంగులు వాటి రంగులను బట్టి కూడా మణులను వేర్వేరుగా గుర్తిస్తారు. విభజిస్తారు.

హరితశ్వేత పీత పిఙ్గ శ్యామ తామ్రాః స్వభావతో రుచిరాః ।
హరి వరుణ శక్ర హుతవహ పితృపతి మరుతాం స్వకా వర్ణాః ॥21॥

ఆకుపచ్చని మణి విష్ణుమూర్తికి సంబంధించినది, తెలుపు వానదేవుడు, పసుపుపచ్చ ఇంద్రుడు, కాఫీ పొడిరంగు అగ్ని, నీలిరంగు యముడు, రాగి రంగు మరుత్తులకు సంబంధించినది. ఈ రంగులన్నియు సహజంగానే అందమైనవి.

విప్రస్య శంఖకుముద స్ఫటికావదాతః స్యాత్క్షత్రియస్య శశబభ్రు విలోచనాభః ।
వైశ్యస్య కాన్తకదలీదలసన్నికాశః శూద్రస్య ధౌతకరవాలసమాన దీప్తిః ॥22॥

బ్రాహ్మణులు శంఖం వలె తెల్లగా వుండే మణులను ఉపయోగించాలి మరియు ఎర్రని పద్మం రంగు మరియు తెల్లని స్ఫటికపు రంగును వాడాలి. క్షత్రియులు కుందేలు కన్నుల వంటి కాఫీరంగు మణులు వాడాలి. వైశ్యులు అరటి ఆకువలె మెరయు మణులను వాడాలి. శూద్రులు తళతళ మెరిసే పదునైన ఖడ్గం వంటి తెల్లని రంగుగల మణులను వాడాలి.

ద్వౌ వజ్రవర్ణౌ పృథివీపతీనాం సద్భిః ప్రదిష్టౌ న తు సార్వజన్యౌ ।
యః స్యాజ్జవా విద్రుమ భంగశోణో యో వా హరిద్రారససన్నికాశః ॥23॥

రెండు రంగులున్న మణులు రాజులకు మాత్రమే సరిపడతాయి. అవి సామాన్య జనులకు తగినవి కావు. ఒకటి దాసానిపువ్వులా, పగడపు విరుపులా ఎర్రని రంగు లేదా పసుపుపచ్చని రంగు.

ఈశత్వా త్సర్వవర్ణానాం గుణవత్సార్వవర్ణికామ్ ।
కామతో ధారయే ద్రాజా నత్వన్యోఽ న్యః కథంచన ॥24॥

రాజు అన్ని కులముల వారికి ప్రభువుకావున తనకు ఇష్టమొచ్చిన మంచి మణులను వుపయోగించవచ్చును. అనగా ధరించవచ్చును. కాని ఇతరులు అలా ధరించకూడదు.

అధరోత్తరవృత్త్యో హి యాదృక్ స్యాద్వర్ణసంకరః ।
తతః కష్టతరో వజ్రీ వర్ణానాం సంకరో మతః ॥25॥

ఆయా కులములవారు మణులను సరిగా వాడకపోవుటను నిషేధించాలి. వారి వారి వృత్తుల ననుసరించి మిశ్రమ కులముల కంటె వేరు కులములవారు మణులను వారికి విధించిన ప్రకారం ధరించాలి.

న చ మార్గ విభాగమాత్ర వృత్యా విదుషా వజ్ర పరిగ్రహో విధేయః ।
గుణవద్గుణసమ్పదాం విభూతి ర్విపరీతో వ్యసనోదయస్య హేతుః ॥26॥

పండితుడయినవాడు కేవలం తనకు నిర్దేశించినది అయినప్పటికి, అతడు ఎన్నుకొనిన మార్గమునకు చెందినప్పటికిని వజ్రాన్ని ధరించరాదు. మంచి లక్షణములు గల మణులను ధరిస్తే క్షేమం, సంపదలు తప్పక కలుగుతాయి. అలా కాకపోతే దుఃఖమునకు కారణమవుతుంది.

ఏకమపి యస్య శృంగం విదలితమవలోక్యతే విశీర్ణం వా ।
గుణవదపి తన్న ధార్యం శ్రేయోఽర్థిభిర్భవనే ॥27॥

మణియొక్క ఏ ఒక్క కోణం విరిగినను, చెదిరినను, గీతలు పడినను, బద్దలు కొట్టబడినను, దానిని ఎవరు ఇంటిలో వుంచుకొనరాదు. దానికి ఇతరములయిన ఎన్ని మంచి లక్షణములున్నను దానిని ఇంటి యందు వుంచరాదు.

స్ఫుటితాగ్ని విశీర్ణ శృంగ దేశం మలవర్ణైః పృషతైర్వ్యపేత మధ్యమ్ ।
న హి వజ్రభృతోఽపి వజ్రమాశు శ్రియమన్యాశ్రయలాలసా న కుర్యాత్ ॥28॥

మణియొక్క శిఖరం (పై భాగం) విరగగొట్టబడినను, చిందరవందర అయినను, నిప్పుతో కాల్చబడినదయినను, మధ్యభాగమున మలినములచే చెడిపోయిననూ (మచ్చలతో) అటువంటి గుర్తులు అదృష్టదేవతను ఇతరులను ఆశ్రయించుటకు ప్రేరేపించినట్లవుతుంది. అది వజ్రం అయిననూ అట్లే జరుగుతుంది.

యస్యైకదేశః క్షతజావభాసో యద్వా భవేల్లోహిత వర్ణచిత్రమ్ ।
న తత్ర కుర్యాద్ హ్రియమాణమాశు స్వచ్ఛందమృత్యోరపి జీవితాంతమ్ ॥29॥

ఏ మణి మీద గీతల యొక్క ఆనవాళ్ళు ఏ భాగమునందైనా వున్నా, పై భాగం ఒలిచి ఎర్రని రంగువేసినా, అది అతని సర్వనాశనమునకు దారి తీస్తుంది. అతడు స్వచ్ఛందమరణం పొందుటకు శక్తివంతుడయినను నాశనమవుతాడు.

కోట్య పార్శ్వని ధారాశ్చ షడష్టౌ ద్వాదశీతి చ ।
ఉత్తుఙ్గ సమ తీక్ష్ణాగ్రా వజ్రస్యాకారజాగుణాః ॥30॥

తన యొక్క మూలస్థానము నుండి వెలువడిన వజ్రం యొక్క గుణములు ఈ విధంగా వుంటాయి. దానికి ఆరు ఎత్తైన కొనలుండాలి. ఎనిమిది సమానమైన భుజాలుండాలి మరియు పన్నెండు పదునైన కొనలుండాలి.

షట్ కోటి శుద్ధమమలం స్ఫుట తీక్ష్ణధారం వర్ణాన్వితం లఘు సుపార్శ్వమపేత దోషమ్ ।
ఇంద్రాయుధాంశు విసృతిచ్ఛురితాంతరిక్ష మేవం విధం భువి భవేత్ సులభం న వజ్రమ్ ॥31॥

అన్ని లక్షణములు గల వజ్రాన్ని (పొందుట) సంపాదించుట అంత సులభం కాదు. దీనికి ఆరు చక్కని కొనలుండాలి. స్వచ్ఛంగా వుండాలి. అంచులు స్పష్టంగా వుండి పదునుగా వుండాలి. దాని యొక్క ప్రక్కలు మెత్తగా వుండాలి. ఎటువంటి దోషాలు వుండరాదు. ఇంద్రుని వజ్రాయుధం వలె అన్నివైపుల కాంతులు వెదజల్లుతూ ఉండాలి.

తీక్ష్ణాగ్రం విమలమపేత సర్వ దోషం ధత్తేయః ప్రయతతనుః సదైవ వజ్రమ్ ।
వృద్ధిస్తం ప్రతి దినమేతి యావదాయుః స్త్రీ సమ్పత్సుత ధనధాన్య గోపశూనామ్ ॥32॥

శరీరం పరిశుభ్రంగా వుంచుకొని పదునైన కొనలతో, కాంతితో, నిర్దుష్టమైన మణిని ధరిస్తే అతడు దినదినప్రవర్ధమానుడై ఆయుర్దాయమున్నంత వరకు భార్య, పిల్లలు, సంపదలు, ధాన్యం, పశుసంపదలతో తులతూగుతుంటాడు.

వ్యాలవహ్ని విషవ్యాఘ్రతస్కరామ్బు భయాని చ ।
దూరాత్తస్య నివర్తంతే కర్మణ్యాథర్వణాని చ ॥33॥

పాములవలన, అగ్నివలన, విషప్రయోగంవలన, పులులవలన, దొంగలవలన, శాపములతో కూడిన వ్యవహారములందు గాని, తిట్టు విషయములందు మరియు శత్రువుల యొక్క మంత్ర విద్య వలన కలుగు భయములు తొలగిపోతాయి. అతనిని ఏమియు చేయవు, బాధించవు.

యది వజ్రమపేత సర్వదోషం బిభృయాత్తండుల వింశతిం గురుత్వే ।
మణిశాస్త్ర విదో వదన్తి తస్య ద్విగుణం రూప లక్షణమగ్రమూల్యమ్ ॥34॥

వజ్రములు, మణుల గురించి తెలియజేయు శాస్త్రమందు నిపుణలయినవారు దోషములు లేని ఇరువది బియ్యపు గింజల బరువుగల వజ్రమును ధరించవలెనని చెబుతారు. దాని యొక్క లక్షణములు (విశిష్ట) విలువ రెట్టింపు వుండునట్లు నిర్ణయిస్తారు.

త్రిభాగ హీనార్ధతదర్ధశేషం త్రయోదశం త్రింశదతోర్ధభాగాః ।
అశీతి భాగోఽథ శతాంశభాగః సహస్రభాగోఽల్ప సమానయోగః ॥35॥

పన్నెండు బియ్యపు గింజలకు సమానమైన బరువును ప్రమాణంగా తీసికొంటారు. రెండు బియ్యపు గింజల బరువు తగ్గినపుడు దాని విలువ 1/3వ వంతు తగ్గుతుంది. ఇంక బరువు తగ్గిన కొలది విలువ కూడా ఈ విధముగా తగ్గుతుంది. 1/13, 1/80, 1/100 మరియు 1/1000 ఇట్లు ఒక బియ్యపుగింజ బరువు వరకు తగ్గుతుంది.

యత్తణ్డులైర్ద్వాదశభిః కృతస్య వజ్రస్య మూల్యం ప్రథమం ప్రదిష్టమ్ ।
ద్వాభ్యాం క్రమాద్ధానిముపాగతస్య త్వేకావసానస్య వినిశ్చయోఽయమ్ ॥36॥

పన్నెండు బియ్యపుగింజల బరువు ప్రమాణం రెండు బియ్యపు గింజలలో బరువు తగ్గిన 1/3 వంతు తగుతుంది

న చాపి తణ్డులైరేవ వజ్రాణాం ధారణక్రమః ।
అష్టాభిః సర్షపైః గౌరైస్తండులం పరికల్పయేత్ ॥37॥

కేవలం బియ్యపు గింజలలోనే వజ్రముల బరువు తూచరు. ఎనిమిది తెల్లని ఆవగింజలు, ఒక బియ్యపు గింజబరువు తూగుతాయి.

యత్తు సర్వగుణైర్యుక్తం వజ్రం తరతి వారిణి ।
రత్నవర్గే సమస్తేఽపి తస్య ధారణమిష్యతే ॥38॥

ఒక వ్యక్తికి ఎన్ని విలువైన మణులున్నప్పటికి అన్ని గుణములు కలిగి నీటిలో తేలునటువంటి వజ్రమును వాడుట మంచిది.

అల్పేనాపి హి దోషేణ లక్ష్యా లక్ష్యేణ దూషితమ్ ।
స్వమూల్యాద్దశమం భాగం వజ్రం లభతి మానవః ॥39॥

ఏ మాత్రము కొద్దిదోషం కనిపించునది లేక కనిపించినది, చెడగొట్టునటువంటిది వున్నప్పటికి ఆ వజ్రం పదవ వంతు విలువ పొందగలుగుతుంది.

ప్రకటానేకదోషస్య స్వల్పస్య మహతోఽపి వా ।
స్వమూల్యాచ్ఛతశో భాగో వజ్రస్య న విధీయతే ॥40॥

చిన్నవైనా, పెద్దవైనా అనేక దోషములుంటే వందవ వంతు విలువ కూడా ఆ వజ్రమునకు వుండదు.

స్పష్ట దోషమలంకారే వజ్రం యద్యపి దృశ్యతే ।
రత్నానాం పరికల్పార్థం మూల్యం తస్య భవేల్లఘు ॥41॥

వజ్రం లేక మణి యొక్క దోషమును స్పష్టంగా కనుగొనిన యెడల దానిని బంగారంలో పొదిగినా దాని విలువ చాల తక్కువగా వుంటుంది.

ప్రథమ గుణ సంపదాభ్యుపేతం ప్రతిబద్ధం సముపైతి యచ్చ దోషమ్ ।
అలమాభరణేన తస్య రాజ్ఞో గుణహీనోఽపి మణిర్న భూషణా ॥42॥

మొదట ఒక మణి యందు ఎటువంటి దోషం లేకున్ననూ దానిని ఒక ఆభరణంలో పొదిగినపుడు అది దోషములను పొందవచ్చును. రాజు అయినవాడు అటువంటి మణులను ధరించరాదు.

నార్యా వజ్రమధార్యం గుణవదపి సుతప్రసూతిమిచ్ఛంత్యా ।
అన్యత్ర దీర్ఘచిపిట హ్రస్వాద్ గుణైర్విముక్తాచ్చ ॥43॥

కుమారుని పొందగోరు స్త్రీ దోషంలేని వజ్రాన్ని కూడా ధరించరాదు. కాకపోతే బాగాపొడుగైన, లేదా పొట్టివైనా, సమతలంలో వున్నా అంత మంచి గుణములు లేక పోయినా ధరించవచ్చును.

అయసా పుష్పరాగేణ తథా గోమేదకేన చ ।
వైదూర్య స్ఫటికాభ్యాఞ్చ కాచైశ్చాపి పృథగ్విధైః ॥44॥

ప్రతిరూపాణి కుర్వన్తి వజ్రస్య కుశలా జనాః ।
పరీక్షా తేషు కర్తవ్యా విద్వద్భిః సుపరీక్షకైః ॥
క్షారోల్లేఖన కాలాభిస్తేషాం కార్యం పరీక్షణమ్ ॥45॥

నిపుణులు నకిలీ మణులను ఇనుము, గోమేధికం, పుష్యరాగం, వైదూర్యం, స్ఫటికం మరియు అనేక రకములయిన గాజు పదార్థములతో చేస్తారు. పండితులయినవారు వాటిని క్షారముల ద్రవములతో, కురవింద పొడి లేక చక్రం ద్వారాను పరీక్షించాలి.

పృథివ్యాం యాని రత్నాని యే చాన్యే లోహధాతవః ।
సర్వాణి విలిఖేద్వజ్రం తచ్చతైర్న విలిఖ్యతే ॥46॥

లోకమందలి సర్వరత్నాలనూ, లోహధాతువులనూ వజ్రం భేదించగలదు. అవేవీ వజ్రాన్ని భేదించలేవు.

గురుతా సర్వరత్నానాం గౌరవాధారకారణమ్ ।
వజ్రే తాం వైపరీత్యేన సూరయః పరిచక్షతే ॥47॥

సర్వరత్నాలకూ వాటి బరువే గౌరవ కారణమవుతుంది. వజ్రం విషయంలో అది విపరీతం అని (తేలికకే విలువ) పండితులంటారు.

జాతిరజాతిం విలిఖంతి వజ్రకురువిన్దాః ।
వజ్రైర్వజ్రం విలిఖతి నాన్యేన విలిఖ్యతే వజ్రమ్ ॥48॥

వజ్రం, కురువిందం ఈ రెండును ఒక రకమైన లేక ఇతరములైన పదార్థము ఒరపిడి చేయగలవు కాని వజ్రం ఒక్కటే వేరొక వజ్రంచే మాత్రమే ఒరిపిడి చేయబడుతుంది.

వజ్రాణి ముక్తా మణయః యే చ కేచన జాతయః ।
న తేషాం ప్రతిబద్ధానాం భా భవత్యూర్ధ్వగామినీ ॥49॥

తిర్యక్ క్షతత్వాత్కేషాంచిత్కథంచిద్యది దృశ్యతే ।
తిర్యగాలిఖ్యమానానాం స పార్శ్వేషు విహన్యతే ॥50॥

వజ్రములు, ముత్యములు ఆభరణాలలో పొదిగినపుడు అవి వాటి కాంతిని పైకి వెదజల్లవు. ప్రక్క వైపునకు పగలగొట్టినపుడు పైకి కాంతిని వెదజిమ్ముతాయి. కాని ప్రక్కలకు ఏ మాత్రము కాంతిని వెదజల్లవు.

యద్యపి విశీర్ణకోటిః సబిన్దు రేఖాన్వితో వివర్ణో వా ।
తదాపి ధనధాన్యం ప్రతాన్కరోతి సేన్ద్రాయుధో వజ్రః ॥51॥

తళ తళ మెరిసే వజ్రం ఇంద్రధనుస్సు కాంతిని తాకి మెరుస్తూ మెరయుచు ధరించువానిని ధనం,ధాన్యం, పుత్రసంతానంతో ఆశీర్వదిస్తుంది. అట్టి వజ్రం మొనలేనిది, రంగు పాలిపోయినను, మచ్చలు, గీతలు, పగుళ్ళు వున్నను పర్వాలేదు.

సౌదామినీ విస్ఫురితాభిరామం రాజా యథోక్తం కులిశం దధానః ।
పరాక్రమాక్రాంత పరప్రతాపః సమస్త సామన్త భువం భునక్తి ॥52॥

మెరుపులతో తళతళలాడే వజ్రం ధరించిన రాజు సమస్త భూమండలమును పరిపాలిస్తూ తన అధికారం కాపాడుకొంటూ సామంతరాజుల యెడ తన అధికారం కలిగి, తన శత్రువుపై పట్టు సాధించి, తన సాహసకృత్యముల ద్వారా శత్రువులను అణచి వేస్తాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే రత్న తద్విశేష వజ్రపరీక్షణాది వర్ణనం నామ అష్టషష్టితమోఽధ్యాయః ॥68॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు రత్న తద్విశేష వజ్రపరీక్షల వర్ణనం అనే పేరుగల అరవై ఎనిమిదవ అధ్యాయం సమాప్తం.



ఏకోన సప్తతితమోఽధ్యాయః – అరవై తొమ్మిదవ అధ్యాయం

ముక్తాఫలపరీక్షా – ముత్యముల పరీక్ష

సూత ఉవాచ – సూతుడు చెప్పాడు.

ద్విపేన్ద్ర జీమూత వరాహ శంఖ మత్స్యాహి శుక్త్యుద్భవవేణుజాని ।
ముక్తాఫలాని ప్రథితాని లోకే తేషాం చ శుక్త్యుద్భవమేవ భూరి ॥1॥

తథైవ చైకస్య హి మూలమాత్ర నివిశ్యతే రత్నపదస్య జాతు ।
వేద్యం తు శుక్త్యుద్భవమేవ తేషాం శేషాణ్యవేద్యాని వదన్తి తజ్జ్ఞాః ॥2॥

ముత్యాలు ఏనుగుల కుంభస్థలము లందు, అడవిపందియందు, శంఖములందు, ఆల్చిప్పయందు, నాగుపాముయొక్క పడగమీద మరియు గుల్లగా వుండు వెదురుబొంగులయందు లభిస్తాయి. పిడుగుపాటుకు ముత్యాలు వెలువడతాయి. ఆల్చిప్పలందు ఎక్కువగా లభిస్తాయి. వీటిని కూడా మణుల జాబితాలో చేరుస్తారు. ముత్యపు చిప్ప(ఆల్చిప్ప) నుండి వచ్చిన ముత్యానికి మధ్యలో కన్నముపెట్టుటకు వీలుగా వుంటుంది (ముత్యము పొడవు అంత) ఇతరములట్లు కన్నము చేయుటకు వీలుపడవు.

త్వక్సార నాగేన్ద్ర తిమిప్రసూతం యచ్ఛఙ్ఖజం యచ్చ వరాహజాతమ్ ।
ప్రాయో విముక్తాని భవన్తి భాసా శస్తాని మాఙ్గల్యతయా తథాపి ॥3॥

వెదురు బొంగుల కొమ్మలందు, ఏనుగు కుంభస్థలము లందు అడవి పందులందు, తిమింగిలమను పెద్ద చేపయందును, శంఖంలోపలి భాగములందు లభించు ముత్యాలు అంత కాంతివంతంగా వుండవు. వాటికి మిగతా శుభలక్షణాలన్నియు వుండవచ్చును కాని కాంతి వుండదు.

యా మౌక్తికానామిహ జాతయోఽష్టౌ ప్రకీర్తితా రత్న వినిశ్చయజ్ఞైః ।
కంబూద్భవం తేష్వధమం ప్రదిష్టముత్పద్యతే యచ్చ గజేన్ద్రకుంభాత్ ॥4॥

ముత్యాల నిర్ధారణలో నిపుణులు తెలిపిన ఎనిమిది రకముల ముత్యాలలో శంఖం నుండి లభించినవి, ఏనుగు కుంభస్థలం నుండి లభించినవి. రంగునందును, కాంతియందును పట్టికయందు(క్రమమునందు) చివరిగా నిలుస్తాయి.

స్వయోని మధ్యచ్ఛవితుల్యవర్ణం శాంఖం బృహత్కోణ ఫలప్రమాణమ్ ।
ఉత్పద్యతే వారణకుమ్భమధ్యాదాపీత వర్ణం ప్రభయా విహీనమ్ ॥5॥

శంఖములలో లభించు ముత్యాలు శంఖం మధ్యభాగమున వుండు రంగులో వుంటాయి. వాటికి పెద్ద కోణాలుంటాయి. ఒక ఫలం బరువుతూగుతాయి. ఏనుగు కుంభస్థలమున లభించు ముత్యాలు లేత పసుపుపచ్చ రంగులో వుంటాయి. అంత కాంతి వుండదు.

యే కమ్బవః శార్‌ఙ్గముఖావమర్ష పీతస్య శంఖ ప్రవరస్య గోత్రే ।
మతంగజాశ్చాపి విశుద్ధ వంశ్యస్తే మౌక్తికానాం ప్రభవాః ప్రదిష్టాః ॥
ఉత్పద్యతే మౌక్తికమేషు వృత్తమాపీతవర్ణం ప్రభయా విహీనమ్ ॥6॥

ప్రఖ్యాతియైన విష్ణుమూర్తి యొక్క శంఖం ధనుస్సు యొక్క ఒరిపిడి(రాపిడి) వలన పసుపు పచ్చగా మారినది. మేలు జాతి ఏనుగులు కూడా కాంతిలేని పసుపు పచ్చని గుండ్రని ముత్యాల ఉత్పత్తికి కారణం.

పాఠీన పృష్ఠస్య సమానవర్ణం మీనాత్ సువృత్తం లఘుచాతి సూక్ష్మమ్ ।
ఉత్పద్యతే వారిచరాననేషు మత్స్యాశ్చ తే మధ్యచరాః పయోధేః ॥7॥

సముద్ర మధ్యభాగాన తరుచుగా పాఠీన అని పిలవబడే చేప నోటి నుండి వెలువడుతాయి. అవి ఆ చేప వీపు వున్న రంగులో వుంటాయి. సముద్రమధ్యలో తిరుగు ఈ రకపు చేపల నోటియందు లభిస్తాయి.

వరాహదంష్ట్రా ప్రభవం ప్రదిష్టం తస్యైవ దంష్ట్రాంకుర తుల్యవర్ణమ్ ।
క్వచిత్ కథఞ్చిత్ స భువః ప్రదేశే ప్రజాయతే శూకరరాడ్విశిష్టః ॥8॥

అడవి పందుల యొక్క వంకరతిరిగిన కోరల నుండి వెలువడిన ముత్యాలు వాటి కోరల రంగులోనే చాల అరుదుగా వుంటాయి. అటువంటివాటిని వరాహ అవతారముగా కొనియాడతారు. విలువనిస్తారు(భావిస్తారు).

వర్షోపలానాం సమవర్ణశోభం త్వక్సారపర్వ ప్రథమం ప్రదిష్టమ్ ।
తే వేణవో మధ్య జనోపభోగ్యే స్థానే ప్రరోహంతి న సార్వజన్యే ॥9॥

వెదురుబొంగుల కణుపుల వద్ద లభించిన ముత్యాలు వడగండ్లు రంగును పోలివుంటాయి. ఇవి లభిస్తాయి. చాల అరుదు. ఎందుకనగా ఈ వెదుళ్ళు ఉదారస్వభావం గల, సుగుణాలు కల వారి దగ్గరనే పెరుగుతాయి. కాని క్రూరమైన అనగా దట్టమైన అడవులతో జనసమూహం నివసించు ప్రదేశాలందు ఆ వెదుళ్ళు మొలకెత్తవు.

భౌజం గమం మీన విశుద్ధవృత్తం సంస్థానతోఽత్యుజ్జ్వలవర్ణశోభమ్ ।
నితాంత ధౌత ప్రవికల్పమాననిస్త్రింశధారాసమవర్ణకాంతి ॥10॥

నాగుపాముల పడగలయందు ముత్యాలు చక్కగా గుండ్రముగా వుండి చాల కాంతిమంతముగా వుంటాయి. ఇంకనూ అప్పుడే లేక తరచుగా పదును పెట్టిన ఖడ్గంవలె మెరుస్తుంటాయి.

ప్రాప్యాతి రత్నాని మహాప్రభాణి రాజ్యం శ్రియం వా మహతీం దురాపామ్ ।
తేజోఽన్వితాః పుణ్యకృతో భవన్తి ముక్తాఫలస్యాపి శిరోభవస్య ॥11॥

నాగుపాము పడగ నుండి లభించిన ముత్యాన్ని కలిగియున్నవాడు చాల విలక్షణంగా యుంటాడు. అతనికి అన్ని రకాలయిన అదృష్టాలు కలిసివస్తాయి. చాలా పవిత్రుడుగా వుంటాడు. చెప్పుకోదగిన రాజుగా భాసిల్లుతాడు. ఇతర జాతుల మణులకు సంబంధించిన సర్వసంపదలను కలిగివుంటాడు. వృద్ధిలోకి వస్తాడు.

జిజ్ఞాసయా రత్నధనం విధిజ్ఞైః శుభే ముహూర్తే ప్రయతైః ప్రయత్నాత్ ।
రక్షా విధానం సుమహద్విధాయ హర్మ్యోపరిష్టం క్రియతే యదా తత్ ॥12॥

తదా మహాదున్దుభిమన్ద్రఘోషైః విద్యుల్లతా విస్ఫురితాంతరాలైః ।
పయోధరాక్రాన్తి విలమ్బనమ్రైర్ఘనైనవైరాప్రియతేఽ న్తరిక్షమ్ ॥13॥

నాగమణిని ధరించిన వ్యక్తి పవిత్రమైన హోమాలను చేయగల వ్యక్తులను ఆహ్వానించి, రక్షావిధానాన్ని (రక్షణకు సంబంధించిన హెూమములు) పవిత్రమైనచోట శుభసమయమున చేసి, ఆ మణిని భవనం యొక్క పై భాగమున వుంచాలి. అపుడు ఆకాశమంతయు నీటితో నిండిన మేఘములతో కప్పబడి చాల దిగువకు వ్రేలాడుచు పడగవలె శబ్దం చేస్తూ డప్పుల శబ్దం వలె ప్రతిధ్వనిస్తుంటుంది. కాంతులు అన్ని దిక్కులకు వ్యాపిస్తాయి.

శతం భుజంగా న తు యాతుధానా న వ్యాధయో నాప్యుపసర్గదోషాః ।
హింసన్తి యస్యా హి శిరః సముత్థం ముక్తాఫలం తిష్ఠతి కోశమధ్యే ॥14॥

ఎవరియొక్క ధనాగారమందు నాగుపాము శిరస్సు నుండి లభించిన ముత్యం వుంటుందో అతనిని సర్పాలు బాధించవు. దుష్టశక్తులు, దయ్యాలు అతని దరికిరావు. మొండివ్యాధులు రావు. దుష్టసాంగత్యం వలన కలుగు దోషాలు అంటవు.

నాభ్యేతి మేఘప్రభవం ధరిత్రీం వియద్గతం తద్విబుధా హరంతి ।
అర్చిః ప్రభానావృత దిగ్విభాగ మాదిత్యవద్ దుఃఖవిభావ్యబిమ్బమ్ ॥15॥

మేఘమునందు సహజంగా పుట్టిన ముత్యం తరచుగా భూమిపై పడుతుంది. ఆకాశం నుండే దేవతలు వీటిని తీసికొని వెళతారు. ఇది అన్ని వైపుల కాంతిని వెదజల్లుతుంది. బాగా మెరుస్తున్న దీని కాంతిని ఎవరు ప్రత్యక్షముగా చూడలేరు. ఎందుకనగా దీని వెలుగు సూర్యబింబం వద్ద కల వెలుగువలె వుంటుంది.

తేజస్తిరస్కృత్య హుతాశనేన్దు నక్షత్రతారాప్రభవం సమగ్రమ్ ।
దివా యథా దీప్తికరం తథైవ తమోఽ వగాడాస్వపి తన్నిశాసు ॥16॥

అగ్ని, చంద్రుడు, నక్షత్రాలు, తారలు వీటినుండి పుట్టిన సమస్త తేజస్సునూ తిరస్కరించి ముత్యాలు పగటియందూ, చీకటితో గాఢమైన రాత్రులందూ కూడా కాంతినిస్తాయి.

విచిత్ర రత్నద్యుతి చారుతోయా చతుః సముద్రా భవనాభిరామా ।
మూల్యం నవా స్యాదితి నిశ్చయో మే కృత్స్నా మహీ తస్య సువర్ణపూర్ణా ॥17॥

విచిత్ర రత్నకాంతులతో అందమైన నీరు కలిగిన నాలుగు సముద్రాలతో కూడి లోకమనోహరమైన ఈ భూమిని బంగారంతో నింపినా ఆ కాంతి ఈ ముత్యపుకాంతికి సమానము కాదు.

హీనోఽ పి యస్తల్లభతే కదాచిద్విపాకయోగాన్మహతః శుభస్య ।
సాపత్న్యహీనాం స మహీం సమగ్రాం భునక్తి తత్తిష్ఠతి యావదేవ ॥18॥

నిరుపేద అయిన వ్యక్తి ఈ ముత్యాన్ని తన దగ్గర వుంచుకొనినచో తన పూర్వజన్మ సుకృతం వలన అసమానమైన స్వామిత్వాన్ని పొందుతాడు. అతని వద్ద ఈ ముత్యమున్నంతవరకు ఆ విధంగానే వుంటుంది.

న కేవలం తచ్ఛుభకృన్నృపస్య భాగ్యైః ప్రజానామపి తస్య జన్మ ।
తద్యోజనానాం పరితః సహస్రం సర్వానసర్థాన్ విముఖీకరోతి ॥19॥

ఈ ముత్యం కేవలం సులక్షణములు కలిగిన రాజులకే కాకుండా అతని సామంతులకు, ప్రజలకు మంచి అదృష్టాన్ని కలుగజేస్తుంది. ఇది దుష్టశక్తులను వేయి యోజనాల దూరం వరకు తరిమేస్తుంది.

నక్షత్రమాలేవ దివో విశీర్ణా దంతావలీ తస్య మహాసురస్య ।
విచిత్రవర్ణేషు విశుద్ధవర్ణా పయఃసు పత్యుః పయసాం పపాత ॥20॥

'బల' అను రాక్షసుని యొక్క పళ్ళ వరుసలు స్వర్గంనుండి అన్ని వైపులకు వెదజల్లిబడిన నక్షత్రాల దండవలె ప్రకాశిస్తూ స్వచ్ఛమైన రంగులో వుండి అనేకరంగుల నీరు కలిగిన సముద్రము నందు పడ్డాయి.

సమ్పూర్ణచన్ద్రాంశుకలాప కాంతేర్మణిప్రవేకస్య మహాగుణస్య ।
తచ్ఛుక్తిమత్సు స్థితిమాప బీజమాసన్ పురాఽ పృన్యభవాని యాని ॥21॥

ఆల్చిప్పయందు గొప్ప లక్షణం గలిగి పరిశుద్ధమైన మణి బీజాలు పున్నమినాటి చంద్రుని కాంతి కలిగి వుండి ఇతరాలయిన మేలిమి రత్నాలు, మణుల యొక్క బీజాలు వాటి మూలమైన ఆల్చిప్ప యందు లభిస్తాయి.

యస్మిన్ప్రదేశేఽ౦బునిధౌ పపాత సుచారు ముక్తామణి రత్నబీజమ్ ।
తస్మిన్పయస్తోయధరావకీర్ణం శుక్తౌ స్థితం మౌక్తికతామవాప ॥22॥

అందమైన ముత్యాల బీజాలు, మేఘాలు నుండి సముద్రంలో పడతాయి. అల్చిప్పయందు పడి అవి ఆ వర్షబిందువుతో కూడిన బీజాలు ముత్యాలుగా మారతాయి.

సైంహలికపార లౌకిక సౌరాష్ట్రిక తామ్రపర్ణ పారశవాః ।
కౌబేరపాండ్యహాటకహేమకమిత్యా కారాస్త్వష్టౌ ॥23॥

ముత్యములు ఎనిమిది రకాలు. అవి ఏవనగా 1. సింహళిక(సిలోను) 2. పారలౌకిక (స్వర్గము) 3.సౌరాష్ట్రిక (గుజరాత్‌కు సంబంధించిన) 4. తామ్రపర్ణము 5. పారశవ (పెర్షియన్ సంధి) 6. కౌబేర 7. పాండ్యహాటక (దక్షిణభారతదేశమునందు) పాండ్యదేశము 8. హేమక అనునవి.

శుక్త్యుద్భవం నాతి నికృష్టవర్ణ ప్రమాణ సంస్థాన గుణప్రభాభిః ।
ఉత్పద్యతే వర్ధన పారసీక పాతాల లోకాన్తర సింహలేషు ॥24॥

చిన్త్యా న తస్యాకారజా విశేషారూప ప్రమాణే చ యతీత విద్వాన్ ।
న చ వ్యవస్యాస్తి గుణా గణేషు సర్వత్రసర్వాకృతయో భవన్తి ॥25॥

ఆల్చిప్పయందు తయారైన ముత్యాలు అవియు వర్ధన, పారసీక, పాతాళ మరియు ఇతర లోకాలు సింహళము ఈ ప్రాంతములందు లభిస్తాయి. ఆకారం, లక్షణం, గుణం, మృదుత్వములందు ఏ ఇతర ముత్యం కంటె తక్కువకాదు. ఆల్చిప్పనుండి వెలువడిన ముత్యాల విషయంలో ఎచ్చట పుట్టినవి అను విషయమును లెక్కలోనికి తీసికొనరాదు. నిపుణుడు వాటి స్వభావాన్ని, పరిమాణాన్ని గుర్తించాలి. అన్ని పరిమాణాలలోను, ఆకారాలలోను కావలసిన ముత్యాలు అన్ని చోట్ల లభిస్తాయి.

ఏకస్య శుక్తి ప్రభవస్య ముక్తాఫలస్య శాణేన సమున్మితస్య ।
మూల్యం సహస్రాణి తు రూపకాణాం త్రిభిః శతైరప్యధికాని పంచ ॥26॥

ఆల్చిప్పలో తయారైన ముత్యం బాగా సానబట్టినది అయిదు వేల మూడువందల వెండి నాణెముల విలువవుంటుంది.

యన్మాషకార్ధేన తతో విహీనం తత్పంచభాగద్వయహీనమూల్యమ్ ।
యన్మాషకాస్త్రీన్ బిభృయాత్సహస్రే ద్వే తస్య మూల్యం పరమం ప్రదిష్టమ్ ॥27॥

సగం మాషకం బరువు వుండు ముత్యం మూడువేల నూట ఎనుబది వెండి నాణెములు వెలవుంటుంది. మూడు మాషకాలు బరువు వుండి ముత్యం రెండువేల వెండినాణెముల (ముక్కల) బరువుంటుంది.

అర్ధాదికౌ ద్వౌ వహతోఽస్య మూల్యం త్రిభిః శతైరప్యధికం సహస్రమ్ ।
ద్విమాషికోన్మాపితగౌరవస్య శతాని చాష్టౌ కథితాని మూల్యమ్ ॥28॥

ఒక ముత్యం కనుక రెండున్నర మాషకాలు బరువున్నచో దాని వెల ఒక వెయ్యి మూడువందల వెండి ముక్కలు. రెండు మాషకాలుండి మంచి లక్షణాలున్నచో దాని ఖరీదు ఎనిమిది వందల వెండి ముక్కలు.

అర్ధాధికం మాషకమున్మితస్య సపఞ్చ వింశత్త్రితయం శతానామ్ ।
గుంజశ్చ షడ్ ధారయతః శతే ద్వే మూల్యం పరం తస్య వదన్తి తజ్ఞాః ॥
అధ్యర్ధ మున్మాపకృతం శతం స్యాన్మూల్యం గుణైస్తస్య సమన్వితస్య ॥29॥

ఒక ముత్యం ఒకటిన్నర మాషకములు బరువున్నచో అది మూడువందల ఇరువది అయిదు వెండి నాణెముల విలువ వుంటుంది. ఒక ముత్యము ఆరు గురుగింజల పూర్వము బరువు కొలుచుటకు వాడు ఒక గింజ బరువున్నచో దానికి నిపుణులు రెండు వందల వెండి ముక్కలు ధరను నిర్ణయించారు. దానిని బాగుగా సానపెట్టి ఆ ధరను మరి నూట ఏబది వెండి ముక్కలకు సమానంగా నిర్ణయించారు.

యది షోడశభిర్భవేదనూనం ధరణం తత్ ప్రవదన్తి దార్వికాఖ్యమ్ ।
అధికం దశభిః శతం చ మూల్యం సమాప్నోత్యపి బాలిశస్య హస్తాత్ ॥30॥

ఒక ధారణ యందు (పదిపలములు) పదహారుకు తక్కువ కాకుండా ముత్యములున్నచో దానిని 'దార్విక' అంటారు. చిన్న పిల్లవానికైనా దానికి నూటపది వెండిముక్కలు(నాణెములు) ఇస్తారు.

ద్విగుణైర్దశభిర్భవేదనూనం ధరణం తద్భవకం వదన్తి తద్జ్ఞాః ।
నవసప్తతి మాప్నుయాత్స్వమూల్యం యది న స్యాద్గుణసమ్పదా విహీనమ్ ॥31॥

ఒక ధరణయందు ఇరువది తక్కువ కాకుండా ముత్యములున్నచో (రెండుఫలముల) నిపుణులు దానిని 'భవకం' అంటారు. ఆ ముత్యములు గనుక మంచి లక్షణములు కలిగి యున్నచో డెబ్బది తొమ్మిది వెండి నాణెములను (ముక్కలను) సంపాదించి పెడుతుంది.

త్రింశతాధరణం పూర్ణం శిక్యస్తస్యేతి కీర్త్యతే ।
చత్వారింశద్భవేత్తస్యాః పరో మూల్యో వినిశ్చయః ॥32॥

ఆధరణగనుక ముప్పది ముత్యాలలో పూర్తి చేయబడినది అయినచో దానిని 'శిక్య' అని పిలుస్తారు. దీని యొక్క అత్యధిక ధర నలుబది నాణెములు.

చత్వారింశద్భవేచ్ఛిక్యో త్రింశన్మూల్యం లభేత సా ।
షష్టినికరశీర్షం స్యాత్తస్య మూల్యం చతుర్దశ ॥33॥

ఒక ధరణయందు నలుబది ముత్యములు కలిసి తూచినచో దానిని 'శిక్యం' అంటారు. దీని యొక్క ధర ముప్పది వెండి ముక్కలు. అరువది ముత్యములు. ఒక ధరణ యందున్నచో, కలిసియున్నచో 'నికరశీర్ష' అంటారు. దీని ధర పదునాలుగు వెండి ముక్కలు.

అశీతినవతిశ్చైవ కూప్యేతి పరికీర్తితా ।
ఏకాదశస్యాన్నవ చ తయోర్మూల్యమనుక్రమాత్ ॥34॥

ఒక ధరణ యందు ఎనబదిగాని, తొంబదిగాని ముత్యాలు కలిసివున్నచో దానిని 'కూప్య' అని పిలుస్తారు. దీని యొక్క ధర పదకొండు లేక తొమ్మిది వుంటుంది.

ఆదాయ తత్సకలమేవ తతోఽన్నభాణ్డం జమ్బీరజాతరసయోజనయా విపక్వమ్ ।
ఘృష్టం తతో మృదుతనూకృత పిణ్డమాలైః కుర్యాద్యథేష్టమనుమౌక్తికమాశువిద్ధమ్ ॥35॥

కొన్ని ముత్యములను ఒక అన్నం వండు గిన్నెలోనికి తీసికొని దానిని నిమ్మరసంతో వండుము. వాటిని బాగా తురిమి కారట్ నందులో రుద్దుము. అట్లు చేసినచో ఆ ముత్యాలు తేలికగా కన్నము పెట్టుటకు వీలౌతాయి.

మృల్లిప్త మత్స్యపుట మధ్యగతన్తు కృత్వా పశ్చాత్పచేత్తను తతశ్చ వితానపత్యా ।
దుగ్ధే తతః పయసి తం విపచేత్సుధాయాం పక్వం తతోఽపి పయసా శుచి చిక్కణేన ॥36॥

శుద్ధం తతో విమలవస్త్ర నిఘర్షణేన స్యాన్మౌక్తికం విపుల సద్గుణ కాన్తియుక్తమ్ ।
వ్యాడిర్జగాద జగతాం హి మహాప్రభావః సిద్ధో విదగ్ధ హితతత్పరయా దయాలుః ॥37॥

ముత్యాలను మట్టితో కప్పి మత్స్యపుటము వేయుము. (ఒక పాత్రలో వేయించుట). 'వితానపత్తి' అను పద్ధతి ద్వారా (పాత్రను వితానము చేయుట మేలు కట్టు చేయుట) తరువాత ముత్యములను మొదట పాలయందు తరువాత నీటి యందు, ఆ తరువాత నిమ్మరసం నీరునందు వండాలి. తరువాత చిక్కటి పాలయందు వండి అటు పిమ్మట పరిశుభ్రమైన గుడ్డతో బాగుగా రుద్దాలి. ఇపుడు ముత్యాలు బాగుగా ప్రకాశిస్తాయి. వ్యాడి ప్రసిద్ధికెక్కిన వ్యాకరణ పండితుడు. బహుశ పాణిని తరువాత వాడు. ఆయనకు అద్భుత శక్తులు కలవు. అతడు ముత్యాలను పరిశుభ్రం చేయు పద్ధతిని తెలిపియున్నాడు. ఈ లోకంలోని రత్న పరీక్షకుల సౌలభ్యం కొరకు తెలిపియున్నాడు.

శ్వేతకాచ సమం తారం హేమాంశశతయోజితమ్ ।
రత్నమధ్యే ప్రధార్యేత మౌక్తికం దేహభూషణమ్ ॥38॥

ఏవం హి సింహలే దేశే కుర్వన్తి కుశలాః జనాః ।

గాజువలె ప్రకాశించే తెల్లని ముత్యాన్ని దానిలో నూరవవంతు బరువు గల బంగారంతో కలిపి ఆభరణంగా ధరించాలి. సింహళము నందలి నిపుణులు ఈ విధంగా చేస్తారు.

యస్మిన్ కృత్రిమసందేహః క్వచిద్భవతి మౌక్తికే ॥39॥

ఉష్ణే స లవణే స్నేహే నిశాం తద్వాసయేజ్జలే ।
వ్రీహిభిర్దయనీయం వా శుష్కవస్త్రోపవేష్టితమ్ ॥40॥

యత్తు నాయాతి వైవర్ణ్యం విజ్ఞేయం తదకృత్రిమమ్ ।

ఒక ముత్యం యొక్క నాణ్యతపై సందేహము వచ్చినపుడు దానిని వేడి నూనెలో వుంచి, చిటికెడు ఉప్పును వేయాలి. దానిని బయటకు తీసి ఒక రాత్రంతా నీటిలో నానపెట్టాలి. మరుసటి రోజున బయటకు తీసి పొడిగుడ్డతో చుట్టి ధాన్యపు గింజలతో గట్టిగా రుద్దాలి. అపుడు దాని రంగు కనుక వాడిపోనిచో ఆ ముత్యం మంచి ముత్యం. అది కృత్రిమం కాదని తేలిపోతుంది.

సితం ప్రమాణవత్ స్నిగ్ధం గురుస్వచ్ఛం సునిర్మలమ్ ॥41॥

తేజోఽధికం సువృత్తం చ మౌక్తికం గుణవత్స్మృతమ్ ॥42॥

ఒక తెల్లని ముత్యం సరియగు పరిమాణం మృదువుగా వుండి బరువు, స్వచ్ఛత, మలినములేనిదై యుండి గుండ్రంగా, కాంతివంతంగా వుంటే అది మంచి రకంగా గ్రహించవచ్చును. మేలిమి రకంగా ఎంచవచ్చును.

ప్రమాణవద్గౌరవరశ్మియుక్తం సితం సవృత్తం సమసూక్ష్మవేధమ్ ।
అక్రేతురప్యావహతి ప్రమోదం యన్మౌక్తికం తద్ గుణవత్ ప్రదిష్టమ్ ॥43॥

కొనుటకు యిష్టము లేనివానిని కూడా ఆకర్షించు ముత్యం సరియైన పరిమాణంలో వుండి తెల్లని కిరణాలను వెదజల్లుతూ తెల్లగా గుండ్రంగా వుండి రంధ్రం మొత్తం సమానంగా వున్నచో అటువంటి ముత్యం మంచి లక్షణం కల ముత్యం.

ఏవం సమస్తేన గుణోదయేన యన్మౌక్తికం యోగముపాగతం స్యాత్ ।
న తస్య భర్తారమనర్థజాత ఏకోఽపి కశ్చిత్ సముపైతి దోషః ॥44॥

అటువంటి మంచి లక్షణాలు స్వచ్ఛమైన ముత్యం ఎవరి అధీనంలో వుండునో అతడు సమస్త చెడుల నుండి దోషాల నుండి దూరంగా వుంటాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే ముక్తాఫలపరీక్షా నామ ఏకోనసప్తతితమోఽధ్యాయః ॥69॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ముత్యముల పరీక్ష అనే పేరుగల అరవై తొమ్మిదవ అధ్యాయం సమాప్తం.



సప్తతితమోఽధ్యాయః – డెబ్బైయవ అధ్యాయం

పద్మరాగపరీక్షణమ్ – పద్మరాగపరీక్ష

సూత ఉవాచ – సూతుడు చెప్పాడు.

దివాకరస్తస్య మహామహిమ్నో మహాసురస్యోత్తమరత్నబీజమ్ ।
అసృగ్ గృహీత్వా చరితుం ప్రతస్థే నిస్త్రింశనీలేన నభః స్థలేన ॥1॥

పరాక్రమవంతుడైన 'బల' అను రాక్షసుని యొక్క రక్తాన్ని తీసికొని (ఆ రక్తమునందు అద్భుతమైన మణి బీజములున్నవి) సూర్యుడు ఆకాశాన్ని అడ్డంగా దాటుతూ ఖడ్గమువలె నీలిరంగులో ప్రకాశిస్తాడు.

జేత్రా సురాణాం సమరేష్వజస్రం వీర్యావలేపోద్ధతమానసేన ।
లఙ్కాధిపేనార్ధపథే సమేత్య స్వర్భానునేవ ప్రసభం నిరుద్ధః ॥2॥

అకస్మాత్తుగా లంకాధిపతి అయిన రావణుని చేత సగభాగం ఆటంకం కలుగజేయబడి, వేరొక రాహువుగా ప్రకాశిస్తున్నవాడై ఇదివరలో దేవతలందరిని యుద్ధంలో జయించినానని గర్వంతో అడ్డగించాడు.

తత్సింహలీచారునితమ్బబిమ్బవిక్షోభితాగాధ మహాప్రదాయామ్ ।
పూగద్రుమాబద్ధతటద్వయాయాం ముమోచ సూర్యః సరిదుత్తమాయామ్ ॥3॥

అటుమీదట సూర్యుడు ఆ రాక్షసుని నెత్తురును చక్కటి నదియందు వదలాడు. ఆ నది ఒడ్డున గుబురుగా పెరిగిన పోకచెట్లు, మరియు లోతైన సరస్సులు, అందు అందమైన స్త్రీలు, సింహళస్త్రీలయొక్క తొడలు కనిపిస్తున్నవి. అటువంటి నదిలో ఆ రక్తాన్ని పడేశాడు.

తతః ప్రభృతి సా గంగా తుల్యపుణ్యఫలోదయా ।
నామ్నా రావణ గంగేతి ప్రథిమానముపాగతా ॥4॥

అది మొదలుకొని ఆ నది రావణగంగ అనుపేరుతో ప్రసిద్ధికెక్కింది. అది దేవగంగకున్నటివంటి లక్షణములు, సుగుణములు కలిగి వుండుటచేత దానికి ఆ పేరు సార్థకమైనది.

తతః ప్రభృత్యేవ చ శర్వరీషు కులాని రత్నైర్నిచితాని తస్యాః ।
సువర్ణ నారాచ శతైరివాంతర్బహిః ప్రదీపైర్నిశితాని భాంతి ॥5॥

అప్పటి నుండి ఈ నది ఒడ్డులు స్వచ్ఛమైన మణులచేత పరుచబడియున్నట్లు రాత్రిళ్ళు కనబడతాయి. అవి బంగారు బాణములతో చొచ్చుకొని పోయినట్లు లోపల బయటకూడా మండుచున్నట్లు కనబడతాయి.

తస్యాస్తటేషూజ్జ్వల చారురాగా భవన్తి తోయేషు చ పద్మరాగాః ।
సౌగంధికోత్థాః కురువిందజాశ్చ మహాగుణాః స్ఫాటిక సంప్రసూతాః ॥6॥

అవి సౌగంధికం, కురువిందం మరియు స్ఫాటికం అనుప్రాంతాలలో దొరుకువాటిని పోలివుంటాయి. వీటికి చాల విలువ కలదు.

బంధూక గుంజాసకలేంద్రగోప జవాసమాసృక్సమవర్ణశోభాః ।
భ్రాజిష్ణవో దాడిమబీజవర్ణాస్తథా పరే కింశుక పుష్పభాసః ॥7॥

కొన్ని పద్మరాగపుమణులు, బంధూక పుష్పము, గుంజ, ఇంద్రగోప, జావా (చైనాగులాబి), నెత్తురు, దానిమ్మ గింజలు మరియు కింశుక పువ్వు వీటి రంగును కలిగివుంటాయి. ఇవి అన్నియు బాగుగా కాంతివంతంగా మెరుస్తాయి.

సిందూర పద్మోత్పలకుంకుమానాం లాక్షారసస్యాపి సమానవర్ణాః ।
సాంద్రేఽపి రాగే ప్రభయా స్వయైవ భాంతి స్వలక్ష్యాః స్ఫుటమధ్య శోభాః ॥8॥

కొన్ని సిందూరవర్ణంలో, మరికొన్ని ఎర్ర తామర, కుంకుమపువ్వు రంగు, కొన్ని లత్తుకరసం(పారాణి) రంగు మొత్తము మీద అంతట సమానంగా ఎర్రని రంగులో వున్నప్పటికి వాటి మధ్యభాగాన అమితమైన కాంతిని ప్రత్యేకమైన కాంతిని కలిగివుంటాయి. ఈ మణులు స్వయంప్రకాశాలు (వాటంతట అవి ప్రకాశిస్తాయి.)

భానోశ్చ భాసామనువేధయోగమాసాద్య రశ్మి ప్రకరేణ దూరమ్ ।
పార్శ్వాని సర్వాణ్యనురంజయంతి గుణోపపన్నాః స్ఫటిక ప్రసూతాః ॥9॥

కుసుంభ నీలవ్యతిమిశ్ర రాగ ప్రత్యుగ్రరక్తాంబుజతుల్యభాసః ।
తథాపరేఽరుష్కరకంటకారీ పుష్పత్విషో హింగులవత్త్విషోఽన్యే ॥10॥

స్ఫాటిక ప్రాంతానికి చెందిన మణులు కొన్ని మంచి లక్షణాలు కలిగినవై పరావర్తనం, వక్రీభవనం చెందుతాయి. వాటిపై సూర్యకిరణాలు పడినపుడు అన్ని వైపుల వున్న వస్తువులను ప్రకాశింపజేస్తాయి. అప్పుడే వికసించిన ఎర్రతామరవలె నీలి రంగు మిశ్రమంలో కుసుంభం వలె వుంటాయి. మరికొన్ని మణులు అరుష్కరపుష్ప ప్రాంతపుమణుల వలె కాంతివంతముగా వుంటాయి. కొన్ని కంటకారి పువ్వువలె, మరికొన్ని హింగుల అను పువ్వువలె ప్రకాశిస్తాయి.

చకోర పుంస్కోకిలసారసానాం నేత్రావభాసశ్చ భవంతి కేచిత్ ।
అన్యే పునః సంతి చ పుష్పితానాం తుల్యత్విషః కోకనదోత్తమానామ్ ॥11॥

కొన్ని మణులు చకోర పక్షుల కన్నుల రంగువలె, కోకిల కన్నులరంగు వలె, భారతీయ కొంగల కన్నుల రంగువలె, మరికొన్ని బాగుగా వికసించిన ఎర్రతామరవలె వుంటాయి.

ప్రభావకాఠిన్య గురుత్వయోగైః ప్రాయఃసమానాః స్ఫటికోద్భవానామ్ ।
ఆనీలరక్తోత్పల చారుభాసః సౌగన్ధికోత్థా మణయో భవన్తి ॥12॥

ప్రభావము నందును, గట్టితనము నందును, బరువు నందును సౌగంధిక ప్రాంతపు మణులు స్ఫాటిక మణులు సమానంగా వుంటాయి. కాని వాటిరంగు విషయంలో స్వచ్ఛమైన ఎరుపు మరియు కొంచెం నీలిరంగు కలయికతో వుంటాయి.

కామం తు రాగః కురువిందజేషు స నైవ యాదృక్స్ఫటికోద్భవేషు ।
నిరర్చిషోఽన్తర్బహులా భవన్తి ప్రభావవన్తోఽపి నతైః సమస్తైః ॥13॥

నిస్సందేహంగా కురువింద ప్రాంతంలో లభించు మణులు ఎర్రగా వుంటాయి. కాని ఆ ఎరుపు స్ఫటిక సంబంధమైన దాని ఎరుపునకు సమానం కాదు. అది వన్నెలేని రంగు. దానిలోనే కాంతి ఇమిడి వుంటుంది. వాటి ప్రభావం కూడా స్ఫటికమణుల ప్రభావమంత వుండదు.

యే తు రావణ గంగాయాం జాయన్తే కురువిన్దకాః ।
పద్మరాగధనం రాగం బిభ్రాణాః స్ఫటికార్చిషః ॥14॥

వర్ణానుయాయినస్తేషామాంధ్రదేశే తథాపరే ।
న జాయతే హి యే కేచిన్మూల్య లేశమవాప్నుయుః ॥15॥

రావణగంగానది పొరలలో కొన్ని కురువిందరకపు మణులు ఉద్భవిస్తాయి. అవి ముదురు ఎరుపు మరియు కొంచెం ఇతరమణుల నీలిరంగు ఛాయ కలిగివుంటాయి. కాని స్ఫటికాలవలె కిరణాలు కలిగి వుంటాయి. ఆంధ్రదేశంలో అవి మామూలుగా దొరకవు. ఎప్పుడైనా దొరికిన అవి చాల తక్కువ విలువ కలిగివుంటాయి.

తథైవ స్ఫటికోత్థానాం దేశే తుమ్బురుసంజ్ఞకే ।
సధర్మాణః ప్రజాయన్తే స్వల్ప మూల్యా హి తే స్మృతాః ॥16॥

అట్లే తుమ్బురు ప్రాంతాన లభించే కొన్నిమణులు రక్త సంబంధమైన స్ఫటికమణులకు సంబంధించి వుంటాయి. అటువంటివి లభించినప్పటికి చాల తక్కువ విలువ కలిగివుంటాయి.

వర్ణాధిక్యం గురుత్వం చ స్నిగ్ధతా సమతాచ్ఛతా ।
అర్చిష్మత్తా మహత్తా చ మణీనాం గుణసంగ్రహః ॥17॥

సంగ్రహంగా మణుల యొక్క మంచి లక్షణాలు తెలుపుతున్నాడు. అవి ఎక్కువరంగు కలిగియుండుట, బరువుగా వుండుట, మృదువుగా వుండుట, సమతలంగా వుండుట, ఒక పక్కనుండి మరొక పక్కకు వెలుతురు పోనిచ్చుట, తేజస్సు మరియు గొప్పతనం కలిగియుండుట.

యే కర్కరచ్ఛిద్రమలోపదిగ్ధాః ప్రభావిముక్తాః పరుషా వివర్ణాః ।
న తే ప్రశస్తా మణయో భవన్తి సమానతో జాతి గుణైః సమస్తైః ॥18॥

ఇసుకతో కూడినా, లోపల పగిలినా, మచ్చలున్నా, కాంతిహీనమైనా, గరుకుగా వున్నా రంగుమారి పాలిపోయినా అవి మేలిమిజాతి లక్షణాలు కలిగియున్నప్పటికినీ మంచివి కావు.

దోషోపసృష్టం మణిమప్రణాధాద్ బిభర్తి యః కశ్చన కంచిదేవ ।
తం శోకచిన్తామయ మృత్యు విత్తనాశాదయో దోషగుణా హరన్తి ॥19॥

ఎవరైనా తెలియక దోషాలతో కూడిన మణిని ధరిస్తే విచారం, ఆత్రుత, అనారోగ్యం, మరణం, సంపదలు తొలగిపోవుట మరియు ఇతర హానికరమైన సంఘటనలు అతనిని బాగా బాధిస్తాయి.

కామం చాతుతరాః పంచ జాతీనాం ప్రతిరూపకాః ।
విజాయతః ప్రయత్నేన విద్వాంస్తానుపలక్షయేత్ ॥20॥

తక్కువ విలువైన ఇతర మణులు మాములుగా అయిదు లక్షణాలూ మంచివి గలవానికి బదులుగా చెలామణి అగుచున్నవి. నిపుణులు దీనిని గుర్తించగలరు. వారు ప్రయత్నపూర్వకంగా పరిశీలించి తెలుసుకోవాలి.

కలసపురోద్భవ సింహలతుమ్బురుదేశోత్థముక్త పాణీయాః ।
శ్రీపూర్ణకాశ్చ సదృశా విజాతయః పద్మరాగాణామ్ ॥21॥

పద్మరాగమణుల యందు కృత్రిమమైనవి సహజమణులతో పోలివుంటాయి. అట్లు ఈ తెలుపబడిన వాటితో పోలివుంటాయి. 1. కలస పురోద్భవం 2. సింహలం 3. తుంబురు దేశోత్థం 4. ముక్త పాణీయం 5. శ్రీపూర్ణకం

తుషోపసర్గాత్కలసాభిధానమాత్రామభావాదపి తుంబురూత్థమ్ ।
కార్ష్ణ్యాత్తథా సింహల దేశజాతం ముక్తాభిధానం నభసః స్వభావాత్ ॥22॥

శ్రీపూర్ణకం దీప్తి వినాకృతత్వాద్ విజాతిలింగాశ్రయ ఏవ భేదః ।
యస్తామ్రికాం పుష్యతి పద్మరాగో యోగాత్తుషాణామివ పూర్ణమధ్యః ॥23॥

స్నేహప్రదిగ్ధః ప్రతిభాతి యశ్చ యో వా ప్రహృష్టః ప్రజహాతి దీప్తిమ్ ।
ఆక్రాన్తమూర్ధా చ తథాంగులిభ్యాం యః కాలికాం పార్శ్వగతాం బిభర్తి ॥24॥

సంప్రాప్య చోత్క్షిప్య యథానువృత్తి బిభర్తి యః సర్వగుణానతీవ ।
తుల్యప్రమాణస్య చ తుల్యజాతేర్యో వా గురుత్వేన భవేత్తు తుల్యః ॥
ప్రాప్యాపి రత్నాకరజాం స్వజాతిం లక్షేద్ గురుత్వేన గుణేన విద్వాన్ ॥25॥

మొదటిరకం వింతగొలుపునటువంటి పొట్ట కలిగి యుండుట. ఇది కలాశ అను రకం. రెండవదయిన సింహల రకాన్ని దానియొక్క నల్లతనం వలన గుర్తించవచ్చును (చీకటివలె వుండును). మూడవదయిన తుంబురు దేశోత్థయందు కొంచెం రాగిరంగు కలిసి వుంటుంది. ముక్తపాణీయమునందు కొంచెము ఆకాశము రంగు చేరినట్లుంటుంది. శ్రీపూర్ణకం అను రకం వెలుగు, కాంతి లేకుండా వుంటుంది. ఈ లక్షణాలున్నచో అవే ఇతరాలు నకిలీవని తెలుస్తాయి. మణులు అసలువో, కృత్రిమమైనవో తెలిసికొనువారు రాగి కలయిక వున్నదా? పొట్టు రాలునట్లున్నచో నూనెలతో పులిమినట్లున్నదా? లేక రుద్దినపుడు కాంతిహీనమగుచున్నదా? లేక రెండు వేళ్ళ క్రిందపైన పెట్టినపుడు దట్టమైన నీరు ఏర్పడుచున్నదా? లేదా పైకి ఎగురువేసిపట్టుకొన్నపుడు దాని లక్షణములన్నియు

చెదరకుండా వున్నాయా? అని తెలుసుకోవాలి. రెండు మణులను పరీక్షించినప్పుడు ఏది ఎక్కువ బరువు వుండునో అదియే అసలైన మణిగా తెలిసికోవాలి.

అప్రణశ్యతి సన్దేహో శాణే తు పరిలేఖనమ్ ।
స్వజాతకసముత్థేన లిఖిత్వాపి పరస్పరమ్ ॥26॥

ఇంకను సందేహం తీరకపోయినచో గరుకురాతితో రాసి చూడాలి లేదా అదే రకం మణితో ఒరిపిడిచేసి పరీక్షించాలి.

వజ్రం వా కురువిందం వా విముచ్యానేన కేనచిత్ ।
నాశక్యం లేఖనం కర్తుం పద్మరాగేన్ద్ర నీలయోః ॥27॥

పద్మరాగమణియందును, ఇంద్రనీలమణియందును వజ్రం కురువిందం తప్ప యే ఇతరమణులూ గీయలేవు. సాధ్యం కాదు.

జాత్యస్య సర్వే ఉ పి మణేస్తు యాదృగ్ విజాతయః సన్తి సమానవర్ణాః ।
తథాపి నామాకరణార్థమేవ భేదప్రకారః పరమః ప్రదిష్టః ॥28॥

పద్మరాగమణులలో చాల కృత్రిమమైనవి లభించుచున్నవి. కొన్నింటిని మాత్రమే ఇక్కడ ఉదహరించుట జరిగినది. అదియూ వాటి పేర్లలో తేడా తెలియుట కొరకే.

గుణోపపన్నేన సహావబద్ధో మణిర్న ధార్యో విగుణే హి జాత్యః ।
న కౌస్తుభేనాపి సహావబద్ధం విద్వాన్ విజాతిం బిభృయాత్కదాచిత్ ॥29॥

వేరొక దానితో చేరిన మణిని (ఇతర కృత్రిమ మణుల సాంగత్యము కల దానిని), మంచి లక్షణములు లేని దానిని మంచి లక్షణములు కలిగిన దానితో కలిపి ధరించరాదు. విష్ణుమూర్తి యొక్క కౌస్తుభమణితో వేరొక కృత్రిమమణిని ధరించరాదు. పండితుడైనవాడు అటువంటి విశిష్టమైన మణితో కృత్రిమమైన దానిని వాడరాదు.

చండాల ఏకోపఉ పి యథా ద్విజాతీన్సమేత్య భూరీనపి హన్త్యయత్నాత్ ।
అథో మణీ న్భూరి గుణోపపన్నాన్ శక్నోతి విప్లావయితుం విజాత్యః ॥30॥

ఒకే ఒక (నిమ్న) తక్కువ కులస్థుడు చాలమంది బ్రాహ్మణులపై దాడిచేసి చంపగలడు. అట్లే ఒకే ఒక కృత్రిమమైన మణి మంచి లక్షణములు కలిగినటువంటి అనేకమణుల యొక్క పటుత్వాన్నీ మంచి గుణాలనూ లేకుండా చేస్తుంది. సున్న చేస్తుంది.

సపత్న మధ్యేఉ పి కృతాధివాసం ప్రమాదవృత్తావపి వర్తమానమ్ ।
న పద్మరాగస్య మహాగుణస్య భర్తారమాపత్ స్పృశతీహకాచిత్ ॥31॥

పద్మరాగమణిని ధరించినవానిని ఏ దోషాలు అంటవు. శక్తివంతమైన మణిని ధరించుటవలన బలీయమైన శత్రువులు ఏమియు చేయలేరు. అలవాటు చొప్పున అతడు ఎటువంటి తప్పులు చేసినా వాటి ఫలితములు అతనిని అంటవు.

దోషోపసర్గ ప్రభవాశ్చ యే తే నోపద్రవాస్తం సమభిద్రవంతి ।
గుణైః సముత్తేజిత చారురాగం యః పద్మరాగం ప్రయతో బిభర్తి ॥32॥

ఎవరైతే మనస్సునందు, శారీరకంగా శుభ్రంగా వుండి పద్మరాగమణిని ధరించెదరో అందులో కెంపువన్నె కల మణి యొక్క ఎరుపు తనం ఎక్కువై దాని లక్షణాలు కనిపిస్తాయి. అట్టి దానిని ధరించుటవలన ఎటువంటి దోషాలు ఎటువంటి ఉపద్రవాలూ జరగవు.

వజ్రస్య యత్తణ్డులసంఖ్యయోక్తం మూల్యం సముత్పాదితగౌరవస్య ।
తత్పద్మరాగస్య మహాగుణస్య తన్మాషకస్యాకలితస్య మూల్యమ్ ॥33॥

బియ్యపు గింజల తూకంతో తూచి వెలకట్టబడిన వజ్రంయొక్క ఖరీదు బాగా సామర్థ్యం, శక్తి కలిగిన మలినంలేని ఒక మాషకం బరువు గల పద్మరాగానికి సమానం.

వర్ణదీప్త్యుపపన్నం హి మణిరత్నం ప్రశస్యతే ।
తాభ్యామీషదపి భ్రష్టం మణిమూల్యాత్ప్రహీయతే ॥34॥

ఒక మణియొక్క విలువ దాని రంగు, కాంతిని బట్టి వుంటుంది. ఈ రెండింటిలో ఏ మాత్రము తేడా వున్న దాని విలువ దిగజారుతుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే ప్రథమాంశే పద్మరాగపరీక్షణం నామ సప్తతితమోఽధ్యాయః ॥70॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు పద్మరాగపరీక్ష అనే పేరుగల డెబ్బైయవ అధ్యాయం సమాప్తం.



ఏకసప్తతితమోऽధ్యాయః – డెబ్బై ఒకటవ అధ్యాయం

మరకతపరీక్షణమ్ – మరకతమణిపరీక్ష

సూత ఉవాచ – సూతుడు చెప్పాడు.

దానవాధిపతేః పిత్తమాదాయ భుజగాధిపః ।
ద్విధా కుర్వన్నివ వ్యోమ సత్వరం వాసుకిర్యయౌ ॥1॥

'బల' అను రాక్షస రాజు యొక్క కాలేయమందు పైత్యరసాన్ని గ్రహించిన పాములకు అధిపతి అయిన వాసుకి దానిని ఆకాశమార్గమంతటను వ్యాపింపచేస్తూ రెండుగా విభజించబడినట్లు కనబడుతున్నది.

స తదా స్వశిరోరత్న ప్రభాదీప్తే నభోऽంబుధౌ ।
రాజతః స మహానేకః ఖండసేతురివాబభౌ ॥2॥

ఆ సమయమున తన నెత్తి మీద వున్న మణి కాంతితో ఆకాశంలో నిర్మించబడిన వెండివంతెనవలె ప్రకాశిస్తోంది.

తతః పక్షనిపాతేన సంహరన్నివ రోదసీ ।
గరుత్మాన్పన్నగేంద్రస్య ప్రహర్తుముపచక్రమే ॥3॥

గరుత్మంతుడు సర్పరాజు అయిన వాసుకిని భూమి ఆకాశాలు నాశనం చేయటానికి ఉవ్విళ్ళూరుతున్నట్లు ఎదుర్కొన్నాడు.

సహసైవ ముమోచ తత్ఫణీన్ద్రః సురసాద్యుక్త తురుష్కపాదపాయామ్ ।
నలికావనగంధవాసితాయాం వరమాణిక్య గిరేరుపత్యకాయామ్ ॥4॥

అకస్మాత్తుగా ఆ పాము ఆ మణిని 'మాణిక్య' కొండల వరసలో పడవేసింది. ఆ మణి అక్కడ వున్న నలికా వనంలో ముక్కలుగా పడిపోయింది. అక్కడ బాగా కారుతున్న రసంగల 'తురుష్క' వృక్షాలు ఉన్నాయి.

తస్య ప్రపాత సమనన్తరకాలమేవ తద్వద్వరాయలమతీత్య రమాసమీపే ।
స్థానం క్షితేరుపపయోనిధి తీరలేఖం తత్రప్రత్యయాన్మరకతామరతాం జగామ ॥5॥

పడిపోయిన పైత్యరసం పడినవెంటనే మాణిక్యపర్వతాన్ని దాటి లక్ష్మి దగ్గర సముద్రానికి ఆమె యందలి విశ్వాసముతో చేరుతుంది. అది తరువాత మరకతమణి(పచ్చ) అగుటకు కారణమవుతుంది.

తత్రైవ కించిత్పతతస్తు పిత్యాదుపేత్య జగ్రాహ తతో గరుత్మాన్ ।
మూర్ఛాపరీతః సహసైవ ఘోణారంధ్రద్వయేన ప్రముమోచ సర్వమ్ ॥6॥

క్రిందకు పడిపోతున్న పైత్యరసంలో కొంత భాగాన్ని గరుత్మంతుడు పట్టుకొనగా అతడు స్పృహను కోల్పోయాడు. తరువాత తన ముక్కుపుటల ద్వారా ఆ పదార్థాన్ని విడిచిపెట్టాడు.

తత్రాకఠోర శుకకంఠశిరీషపుష్ప ఖద్యోతపృష్ఠచరశాద్వల శైవలానామ్ ।
కల్హార శష్పక భుజఙ్గభుజాం చ పత్ర ప్రాప్తత్విషో మరకతాః శుభదా భవన్తి ॥7॥

మిణుగురుపురుగు వీపు భాగం, పచ్చికమైదానం, నాచు, కల్హారపుష్పం, గడ్డిపరక మరియు గరుత్మంతుని రెక్కలు వీటిని పుణికిపుచ్చుకొన్న కాంతి కలిగిన పచ్చలు శుభప్రదాలు.

తద్యత్రభోగీంద్ర భుజాభియుక్తం పపాత పిత్తం దితిజాధిపస్య ।
తస్యా కరస్యాతితరాం స దేశో దుఃఖోపలభ్యశ్చ గుణైశ్చ యుక్తః ॥8॥

నాగరాజుచే వదలబడిన పైత్యసరం ఏ పర్వతం మీదవదలినా అది అన్ని మంచి లక్షణాలు కలది అయినప్పటికి దానిని గ్రహించరాదు.

తస్మిన్మరకతస్థానే యత్కించిదుపజాయతే ।
తత్సర్వం విషరోగాణాం ప్రశమాయ ప్రకీర్త్యతే ॥9॥

మరకతమణి అస్థానంతో అనగా అది పుట్టినచోట సముద్రంలో అనేక వస్తువులు పుడతాయి. అక్కడ ఏది మొలిచిన లేక పెరిగిన అది విషరోగములను, అనారోగ్యములను పోగొట్టుటకు ఉపయోగపడుతుంది.

సర్వమంత్రౌషధిగణై ర్యన్న శక్యం చికిత్సుతుమ్ ।
మహాహిదంష్ట్రా ప్రభవం విషం తత్తేన శామ్యతి ॥10॥

మంత్రాలచేత గాని, వనమూలికలవలనగాని తగ్గని నాగుపాము కోరలనుండి వెలువడిన విషము యొక్క ప్రభావాన్ని ఇది(ఇక్కడ పుట్టినవస్తువు) తగ్గిస్తుంది.

అన్యదప్యాకారే తత్ర యద్దోషైరుపవర్జితమ్ ।
జాయతే తత్పవిత్రాణాముత్తమం పరికీర్తితమ్ ॥11॥

అక్కడ పెరిగిన ఏ పదార్థమైనా, (వస్తువైనా) దోషాలు లేనిదైనచో దానిని పవిత్రమైన వస్తువులలో మిక్కిలి పవిత్రమైనదానినిగా భావిస్తారు.

అత్యన్త హరిత వర్ణం కోమల మర్చిర్విభేద జటిలం చ ।
కాంచన చూర్ణస్యాన్తః పూర్ణమివ లక్ష్యతే యచ్చ ॥12॥

యుక్తం సంస్థానగుణైః సమరాగం గౌరవేణ న విహీనమ్ ।
సవితుః కరసంస్పర్శాచ్ఛురయతి సర్వాశ్రమం దీప్త్యా ॥13॥

హిత్వా చ హరితభావభావం యస్యాంతర్వినిహితా భవేద్దీప్తిః ।
అచిర ప్రభా ప్రభాహత శాద్వల సమన్వితా భాతి ॥14॥

యచ్చ మానసః ప్రసాదం విదధతి నిరీక్షిత మతిమాత్రమ్ ।
తన్మరకతం మహాగుణమితి రత్నవిదాం మనోవృత్తిః ॥15॥

రత్న పరీక్షలో నిపుణులు ఈ తెలియజేయు మరకతమణులలోని రకాలు(పచ్చలు) చాల శ్రేష్ఠమైనవిగా తెలుపుతున్నారు. ముదురు ఆకుపచ్చలో వున్న మరకతములు, మృదువుగా శాంతి నిచ్చేవి, అనేకమైనవి కలిసివున్నవి, అనేకవిధాలుగా ఆకారాలుగా నరకబడినవీ, బంగారపు దుమ్ముతో(రేణువులతో) కూర(దట్టింప) బడినవీ, అనేక ఆకారాలు గుణాలతో కూడినవీ, సమానమైన నీడ అంతట కలిగియున్నవి. బాగుగా బరువుగా వున్నవి. సూర్యరశ్మి వాటిపై పడినపుడు అంతట వెలుగును వెదజల్లునటువంటివి, లోపలి భాగము ఎప్పటికప్పుడు సహజమైన ఛాయను మార్చునది. కళ్ళుమిరిమిట్లు గొల్పు వెలుతురును క్రక్కుచు పచ్చని పచ్చికబయలువలె కనబడి కాంతి, వెలుగు అంతట వ్యాపించుట మరియు మరకతమణిని చూడగనే మనస్సును ఆహ్లాదపరచును. ఇవి అన్నియు శ్రేష్టమైనవి.

వర్ణస్యాతి బహులత్వాద్యస్యాన్తః స్వచ్ఛకిరణపరిధానమ్ ।
సాంద్రస్నిగ్ధవిశుద్ధం కోమల బర్హి ప్రభాది సమకాంతి ॥16॥

వర్ణోజ్జ్వలయా కాంత్యా సాంద్రాకారో విభాసయా భాతి ।
తదపి న గుణవత్ సంజ్ఞామాప్నోతి యాదృశీ పూర్వకమ్ ॥17॥

రంగు అధికంగా ధారాళంగా వుండుట వలన మరకతమణియందు గల పొరలో ఒకచోట నుండి మరియొక చోటుకు వెలుతురు పోయి విస్తరిస్తుంది. కిరణాలు ప్రసరించిన పొర మృదువైన నెమలి ఈకల యొక్క వన్నె కలిగి వుంటుంది. స్వచ్ఛంగా, మృదువుగా దట్టంగా అమర్చబడి బాగుగా వెలుతురును వెదజల్లునట్లు కనిపిస్తుంది. ఈ మరకతం తరువాత చెప్పుబోవు వాటి అంత మంచిదికావు.

శబలకదోరమలినం రూక్షం పాషాణ కర్కరోపేతమ్ ।
దిగ్ధం చ శిలాజతునా మరకతమేవం విధం విగుణమ్ ॥18॥

అనేక రంగులు కలిగియున్ననూ, చాల గట్టిగా, కఠినంగా మచ్చలు కలిగియుండి, ఇసుకరేణువులతోనో మట్టి తైలం లేక తారుతో కూడికొన్నది అయితే అది చాల తక్కువ రకం మణిగా భావించాలి.

యత్సంధిశేషితం రత్నమన్యం మరకతాద్భవేత్ ।
శ్రేయస్కామైర్న తద్ధార్యం క్రేతవ్యం వా కథంచన ॥19॥

క్షేమమూ, శ్రేయస్సుకోరువారు మకరతమణి తప్ప మిగతా ఏ మణియొక్క భాగాలు (మిగిలిపోయినవి) అమర్చినా, తరువాత మిగిలినా, వాటిని ఎన్నటికి ధరించరాదు మరియు కొనరాదు.

భల్లాతకీ పుత్రికా చ తద్వర్ణ సమయోగతః ।
మణేర్మరకతస్యైతే లక్షణీయా విజాయతః ॥20॥

కృత్రిమమైన మరకతమణులు భల్లాతకి మరియు పుత్రికా అను పేర్లు గలిగిన అచ్చు పచ్చవలె వుంటాయి. అదే రంగులో వుంటాయి అవి యథార్థంగా ఇతరాలే, వేరైనవి.

క్షౌమేణ వాససా మృష్టా దీప్తిం త్యజతి పుత్రికా ।
లాఘవేనైవ కాచస్య శక్యా కర్తుం విభావనా ॥21॥

పుత్రికా అనుమణిని పట్టుబట్ట పై రుద్దినచో కాంతి హీనమవుతుంది. గాజును వినియోగించినచో దాని వెలుతురును బట్టి కనుగొనవచ్చును.

కస్యచిదనేక రూపైర్మరకతమనుగచ్ఛతోఽపి గుణవర్ణైః ।
భల్లాతకస్యానిలై ర్వైషమ్యముపైతి వర్ణస్య ॥22॥

భల్లాతక అనునది అన్ని లక్షణాలలో పచ్చకు సరిపోతుంది. రంగులోను, ఆకృతిలోను సమానం. కాని దాని మీదకు గాలిని వూదినపుడు అది పాలిపోతుంది, రంగుమారుతుంది.

వజ్రాణి ముక్తాః సంత్యన్యే యే చ కేచిద్విజాతయః ।
తేషాం నాప్రతిబద్ధానాం భా భవత్యూర్ధ్వగామినీ ॥23॥

వజ్రాలు, ముత్యాలు ఇతరాలయిన మణులు ఏవైతే కృత్రిమాలో అవి కిరణాలను పైకి వెదజల్లవు. ఆభరణములో పొదగనపుడు అవి కాంతికిరణాలను ప్రసరింపవు.

ఋజుత్వా చ్చైవ కేషాంచిత్ కథంచిదుపజాయతే ।
తిర్యగాలోచ్యమానానాం సద్యశ్చైవ ప్రణశ్యతి ॥24॥

వాటిలో కొన్నిటిని తిన్నగా వుంచినచో పైకి కిరణాలను వెదజల్లవు. సమతలంగా వుంచితే కిరణాలు అదృశ్యమవుతాయి.

స్నానాచమనజప్యేషు రక్షామంత్ర క్రియావిధౌ ।
దదద్భిర్గోహిరణ్యాని కుర్వద్భిః సాధనాని చ ॥25॥

దైవపిత్ర్యాతిథేయేషు గురుసంపూజనేషు చ ।
బాధ్యమానేషు వివిధైర్దోషజాతైర్విషోద్భవైః ॥26॥

దోషైర్హీనం గుణైర్యుక్తం కాఞ్చన ప్రతియోజితమ్ ।
సంగ్రామే విచరద్భిశ్చ ధార్యం మరకతం బుధైః ॥27॥

మరకతమణిని దోషాలు లేని దానిని, మంచి శక్తివంతమైన దానిని బంగారమందు పొదిగి, దానిని కొన్ని నిర్దిష్ట సమయాలలో ధరించాలి. స్నానం చేయునపుడు, ఆచనమనం చేయునపుడు, స్తోత్రాలు లేక ప్రార్థనలు చేయునపుడు, రక్షామంత్రాలు పఠించునపుడు, గోదానం, సువర్ణదానం చేయునపుడు, ఆయజమాని, తపస్సు చేయువారు, దేవతలకు, పితృదేవతలకు యజ్ఞాలు చేయునపుడు లేక ముఖ్యమైన అతిథులకు యజ్ఞం చేయునపుడు, గురువుగారికి ప్రత్యేక సన్మానం చేయునపుడు, కఫం, వాతం, పిత్తం ప్రకోపించినపుడు విషప్రయోగం చేయబడినపుడు, యుద్ధమందు పోరునపుడు ఈ మణిని ధరించాలి.

తుల్యా పద్మరాగస్య యన్మూల్యముపజాయతే ।
లభతేఽత్యధికం తస్మాద్గుణైర్మరకతం యుతమ్ ॥28॥


సుగుణాలతో కూడిన మరకతమణి సమాన బరువు గల పద్మరాగం కంటె ఎక్కువ ధర వుంటుంది.

తథా చ పద్మరాగాణాం దోషైర్మూల్యం ప్రహీయతే ।
తతోఽప్యస్యాప్యధికా హానిర్దోషైర్మరకతే భవేత్ ॥29॥

అదేవిధంగా దోషవిషయాలందును మరకతమణి యొక్క ధర తగ్గుదల పద్మరాగం కంటె ఎక్కువగా వుంటుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే మరకతపరీక్షణం నామ ఏకసప్తతితమోఽధ్యాయః ॥71॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు మరకతమణిపరీక్ష అనే పేరుగల డెబ్బై ఒకటవ అధ్యాయం సమాప్తం.



ద్విసప్తతితమోఽధ్యాయః – డెబ్బైరెండవ అధ్యాయం

ఇంద్రనీలపరీక్షణమ్ – ఇంద్రనీలపరీక్ష

సూత ఉవాచ – సూతుడు చెప్పాడు.

తత్రైవ సింహలవధూకర పల్లవాగ్ర వ్యాలూన బాల లవలీకుసుమప్రవాలే ।
దేశే పపాత దితిజస్య నితాంతకాంతం ప్రోత్ఫుల్ల నీరజసమద్యుతి నేత్రయుగ్మమ్ ॥1॥

తత్ప్రత్యయాదుభయ శోభన వీచిభాసా విస్తారిణీ జలనిధేరుపకచ్ఛభూమిః ।
ప్రోద్భిన్నకేతక వన ప్రతిబద్ధ లేఖా సాంద్రేంద్ర నీలమణి రత్నవతీ విభాతి ॥2॥

రాక్షసరాజు అయిన బలుని యొక్క కళ్ళు బాగుగా వికసించిన నీలి కలువలను పోలిఉన్నాయి. అవి ఆకారంలోను, రంగులోను నీలికలువవలె వుండి, అతని అవయవ భాగం నుండి పడి, అందమైన సింహలదేశపు అప్సరసలు పుప్పొడి మూడిన పూవులను కొమ్మలనుండి వేరుచేస్తూ మరియు పూల తీగలను ఆహ్వానిస్తూ, లవలీ అను తీగయొక్క మొగ్గలను పూవులను వారి మృదువైన వ్రేళ్ళతో మృదువు అయిన మొగ్గలవలె వున్న వ్రేళ్ళతో కోయుచుండెను. సముద్రం యొక్క బురదతో కూడిన ఒడ్డు కేతక మొక్కలచే కంచెగా వేయబడి ఇరువైపుల నుండి కెరటాలు తాకుచుండగా ప్రకాశించునటువంటి ఇంద్రనీలాల ఆధిక్యత చేత ప్రకాశించుచున్నది.

తత్రాసితాబ్జ హలభృంగ సమాన భృంగ శార్ఙ్గాయుధా హర కణ్ఠ కషాయపుష్పైః ।
శుభ్రేతరైశ్చ కుసుమైర్గిరి కర్ణికాయాస్తస్మాద్భవంతి మణయః సదృశావభాసః ॥3॥

అచ్చట నీలపుఛాయలు కలిగిన ఇంద్రనీలమణులు లభిస్తాయి. నీలి పద్మం, నాగలికర్రవలె వున్నవి, తీనెటీగ విష్ణుమూర్తి శరీరం, శివుని మెడ, కషాయపువ్వు మరియు గిరి కర్ణిక అను పువ్వు (తెల్లగా వుండనిది) వీటిని పోలివుంటుంది.

అన్యే ప్రసన్నపయసః పయసాం నిధాతురమ్బుత్విషఃశిఖిగణప్రతిమాస్తథాన్యే ।
నీలీ రస ప్రభవ బుద్బుదభాశ్చ కేచిత్కేచిత్తథా సమదకోకిల కంఠభాసః ॥4॥

కొన్ని ఇంద్రనీలాలు స్వచ్ఛమైన నీలిసముద్రపు నీటివలె వుంటాయి. కొన్ని నెమళ్ళ గుంపును పోలి వుంటాయి. కొన్ని నీల ఇంగుది చెట్టునుండి, సముద్రం నుండి పుట్టునటువంటి బుడగలువలె వుంటాయి. కొన్ని మత్తెక్కిన కోకిలయొక్క మెడరంగులో వుంటాయి.

ఏక ప్రకారా విస్పష్టవర్ణ శోభావభాసినః ।
జాయన్తే మణయస్తస్మిన్నింద్రనీలా మహాగుణాః ॥5॥

అచ్చట శక్తివంతమైన చాల ఇంద్రనీలమణులు లభిస్తాయి. అవి యన్నియు సమానమైన ఆకారం, కాంతి మరియు రంగు కలిగివుంటాయి.

మృత్పాషాణ శిలారంధ్ర కర్క రాక్షస సంయుతాః ।
అభ్రికాపటల చ్ఛాయా వర్ణదోషైశ్చ దూషితాః ॥6॥

మట్టి, రాతి ముక్కలు, కంకర, మరియు కన్నాలు మొదలగు దోషాలు మరియు కొన్నింటిలో ఇంద్రనీలములు వణుకు పుట్టించు స్వభావం కలిగి వుంటాయి. కొన్నిటియందు అభ్రకం యొక్క ఛాయలు గర్భితమైవుంటాయి.(లోపల వుంటాయి) కొన్ని దోషంతో కూడిన రంగు కలిగి వుంటాయి.

తత ఏవ హి జాయన్తే మణయస్తత్ర భూరయః ।
శాస్త్రసంబోధిత ధియస్తాన్ప్రశంసంతి సూరయః ॥7॥

పవిత్రమైన సాంకేతిక పరిజ్ఞానం కలిగిన పండితులు సింహలంలో లభించు మణులను ప్రశంసిస్తారు.

ధార్యమాణస్య యే దృష్టాః పద్మరాగమణేర్గుణాః ।
ధారణాదింద్రనీలస్య తానేవాప్నోతి మానవః ॥8॥

పద్మరాగమణులను ధరించుట వలన ఎటువంటి మంచి లక్షణాలు కలుగునో, ఇంద్రనీలాన్ని ధరించిననూ అటువంటి మంచి లక్షణాలు (అనగా శుభములు) కలుగుతాయి.

యథా చ పద్మరాగాణాం జాతకత్రితయం భవేత్ ।
ఇంద్రనీలేష్వపి తథా ద్రష్టవ్యమవిశేషతః ॥9॥

మూడు రకాలయిన పద్మరాగమణులను అవి లభించు ప్రదేశాలను బట్టి తెలుసుకొనియున్నాము. ఈ విధంగానే ఇంద్రనీలమణుల విషయంలో కూడా ఏవైన తేడాలున్నచో గమనించవచ్చు.

పరీక్షా ప్రత్యయైర్యైశ్చ పద్మరాగః పరీక్ష్యతే ।
తత్రైవ ప్రత్యయా దృష్టా ఇంద్రనీలమణేరపి ॥10॥

ఇంద్రనీలం యొక్క స్వచ్ఛతను పరీక్షించు విధానం పద్మరాగాలను పరీక్షించు విధానం ఒక్కటియే.

యావంతం చంక్రమేదగ్ని పద్మరాగోపయోగతః।
ఇంద్రనీలమణిస్తస్మాత్క్రమేత సుమహత్తరమ్ ॥11॥

ఇంద్రనీలం అగ్నిపరీక్షకు చాలసేపు నిలుస్తుంది. పద్మరాగం తక్కువ వేడిని తట్టుకొంటుంది. ఇంద్రనీలం ఎక్కువ వేడికి తట్టుకొనగలదు.

తథాపి న పరీక్షార్థం గుణానామభివృద్ధయే ।
మణిరగ్నౌ సమాధేయః కథంచిదపి కశ్చన ॥12॥

అయినా సరే ఎక్కువ కాంతి కొరకు ఏరకమైన మణినైనను ఎట్టి పరిస్థితులయందును అగ్నిపరీక్షకు గురిచేయరాదు.

అగ్నిమాత్ర పరిజ్ఞానే దాహదోషైశ్చ దూషితః ।
సోఽనర్థాయ భవేద్భర్తుః కర్తుః కారయతుస్తథా ॥13॥

స్వచ్ఛతను గురించి పరీక్ష జరుగుచుండగా నిప్పుమందుచున్న సమయంలో కొన్ని దోషాలు మణులలో ప్రవేశిస్తాయి. ఆ దోషాల వలన యజమానికి దురదృష్టం, పరీక్షను జరుపువానికి ఆ పరిశోధనకు ప్రేరేపించిన వానికి దోషం కలుగుతుంది.

కాచోత్పల కరవీరస్ఫటికాద్యా ఇహ బుధైః సవైదూర్యాః ।
కథితా విజాతయ ఇమే సదృశా మణినేంద్రనీలేన ॥14॥

కృత్రిమమైన ఇంద్రనీలాలు రంగులో మేలిమివానితో సమానంగా కనబడుతాయి. కాని గాజు, చలువరాయి, కరవీర, స్ఫటికాలకు దగ్గరగా వుంటాయి.

గురుభావ కఠినభావావేతేషాం నిత్యమేవ విజ్ఞేయౌ ।
కాచాద్యథావదుత్తర వివర్ధమానౌ విశేషేణ ॥15॥

బరువు, గట్టితనమూ గాజు యందు క్రమంగా అధికమవుతుంది దీనిని గమనించాలి.

ఇంద్రనీలో యథా కంచిద్ విభర్త్యా తామ్రవర్ణతామ్ ।
రక్షణీయౌ యథా తామ్రౌ కరవీరోత్పలావుభౌ॥16॥

ఇంద్రరాగమందు కొంచెం రాగి రంగు ఛాయ కనబడినచో దానిని దాచు(వుంచు) కొనవచ్చును. అట్లే కరవీర చలువరాయి రాగి రంగు ఛాయలో వున్నచో వుంచుకొనవచ్చును.

యస్య మధ్య గతాభాతి నీలస్యైన్ద్రాయుధప్రభా ।
తమింద్రనీలమిత్యాహుర్మహార్హం భువి దుర్లభమ్ ॥17॥

ఏ ఇంద్రనీలమణి మధ్యభాగాన వజ్రాయుధం (పిడుగు) వలె కాంతియొక్క పుంజం వెదజల్లబడి యుండునో అది అసలైన ఇంద్రనీలం. ఇది చాల శక్తివంతమైనది. ఈ భూమండలంలో చాల అరుదుగా లభిస్తుంది.

యస్య వర్ణస్య భూయస్త్వాత్ క్షీరే శతగుణే స్థితః ।
నీలతాం తన్నయేత్సర్వం మహానీలః స ఉచ్యతే ॥18॥

ఏ ఇంద్రనీలమణి పాలను నూరు రెట్లు దాని బరువును మొత్తం నీలంగా మార్చునో దానిని మహానీల మంటారు. దీనికి కారణం అధికంగా రంగు వుండుట.

యత్పద్మరాగస్య మహాగుణస్య మూల్యం భవేన్మాషసమన్వితస్య ।
తదింద్రనీలస్య మహాగుణస్య వర్ణస్య సంఖ్యాకులితస్య మూల్యమ్ ॥19॥

మేలిమిరకం అయిన పద్మరాగమణియొక్క ధర 'మాష'. అది అత్యంత మేలిమిరకపు నాలుగు మాషాల బరువు గల ఇంద్రనీలమణికి సమానం.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే ఇన్ద్రనీలపరీక్షణం నామ ద్విసప్తతితమో ఽధ్యాయః ॥72॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ఇంద్రనీలపరీక్ష అనే పేరుగల డెబ్బైరెండవ అధ్యాయం సమాప్తం.

త్రిసప్తతితమోఽధ్యాయః – డెబ్బైమూడవ అధ్యాయం

వైదూర్యపరీక్షణమ్ – వైదూర్యపరీక్ష

సూత ఉవాచ – సూతుడు చెప్పాడు.

వైదూర్య పుష్యరాగాణాం కర్కేతన భీష్మకయోః ।
పరీక్షా బ్రహ్మణా ప్రోక్తా వ్యాసేన కథితా ద్విజ ॥1॥

వైదూర్యం, పుష్యరాగం, కర్కేతనం, భీష్మకం మొదలగు మణులయొక్క పరీక్ష మొదట బ్రహ్మచేత చెప్పబడింది. అనంతరం దానిని వ్యాసభగవానుడు మరల చెప్పాడు.

కల్పాన్తకాల క్షుభితామ్బురాశే నిర్హ్రాదకల్పాద్దితిజస్య నాదాత్ ।
వైదూర్యముత్పన్నమనేకవర్ణం శోభాభిరామద్యుతివర్ణబీజమ్ ॥2॥

కల్పాంతమందు సముద్రమందు ప్రతిధ్వనించు విధమున 'బల' అను రాక్షసుడు బిగ్గరగా అరచుట వలన వైదూర్యం పుట్టినదని తెలియుచున్నది. ఇది చాలా రంగులలో వుండి, వేరువేరు రంగులతో ప్రకాశిస్తూ, ఆహ్లాదకరంగా, సంతోషదాయకంగా వుంటుంది.

అవిదూరే విదూరస్య గిరేరుత్తుంగరోధసః ।
కామభూతిక సీమానమను తస్యాకరో భవేత్ ॥3॥

అత్యంతమూ ఆకర్షితమైన ఉన్నతమైన 'విదూర' అను పర్వతశ్రేణుల దగ్గరగా 'కామభూతిక' అను పర్వతాల సరిహద్దు ప్రాంతాలయందు వైదూర్యాల గనులు ఉన్నాయి.

తస్య నాద సముత్థత్వాదాకారః సుమహాగుణః ।
అభూదుత్తరితో లోకే లోకత్రయ విభూషణః ॥4॥

ఆ రాక్షసుని అరుపునకు పైకి లేచినదై మంచి లక్షణాలు గల ఆ వైదూర్యపు గని సలక్షణంగా మూడు లోకాలకు అలంకారప్రాయమయ్యింది.

తస్యైవ దానవపతేర్నినదానురూపాః ప్రావృట్ పయోదవర దర్శిత చారురూపాః ।
వైదూర్యరత్నమణయో వివిధావభాసస్తస్మాత్స్ఫులింగనివహా ఇవ సంబభూవుః ॥5॥

వర్షాకాలపు మేఘాలవలె రంగులను వెదజల్లుతూ బిగ్గరగా వినవచ్చుచున్న రాక్షసునియొక్క కేకను (అరుపును) అనుసరించి, అనుకరిస్తున్నట్లు వైదూర్యాలు వుండినాయి.

పద్మరాగముపాదాయ మణివర్ణా హి యే క్షితౌ ।
సర్వాస్తాన్వర్ణశోభాభి ర్వైదూర్యమనుగచ్ఛతి ॥6॥

వైదూర్యమందు ఈ భూమండలంలో లభించు అన్ని రకాల మణుల యొక్క రంగులు పద్మరాగంతో అన్నిటి రంగులు వుంటాయి.

తేషాం ప్రధానం శిఖికణ్ఠనీలం యద్వా భవేద్ వేణుదలప్రకాశమ్ ।
చాషాగ్రపక్షప్రతిమా శ్రియో యే న తే ప్రశస్తా మణిశాస్త్రవిద్భిః ॥7॥

వైదూర్యాలలో ప్రధానమైనది. నెమలికంఠం వంటిది వెదురుబొంగుయొక్క ఆకు వంటిది. నీలి పాలపిట్ట యొక్క బయటి ఈకలను పోలియుండు వైదూర్యాలు మణిశాస్త్రనిపుణులచేత వారి సాంకేతిక పరిజ్ఞానం వలన ఒప్పుకొనరు. వైదూర్యం సరియైనదిగా ఒప్పుకొనరు.

గిరికా చ శిశుపాలౌ కాచ స్ఫటికాశ్చ ధూమ నిర్భిన్నాః ।
వైదూర్యమణేరేతే విజాతయః సన్నిభాః సంతి ॥8॥

గిరికాచ, శిశుపాల మరియు గాజు, స్ఫటికము, పొగరంగులో వున్నవి. ఇవి అన్నియు కృత్రిమమైనవి వైదూర్యాన్ని పోలి వుంటాయి.

లిఖ్యాభావాత్కాచం లఘుభావాచ్ఛైశుపాలకం విద్యాత్ ।
గిరికాచమదీప్తిత్వా త్స్ఫటికం వర్ణోజ్జ్వలత్వేన ॥9॥

గీతలు పడకపోవటాన్ని బట్టి గాజును, బరువు తక్కువనుబట్టి గిరికాచాన్ని, అధిక కాంతినిబట్టి స్ఫటికాన్ని గ్రహించవచ్చు.

యదింద్రనీలస్య మహాగుణస్య సువర్ణసంఖ్యా కలితస్య ముత్యమ్ ।
తదైవ వైదూర్యమణేః ప్రదిష్టం పలద్వయోన్మాపితగౌరవస్య ॥10॥

రెండు పలముల వైదూర్యం రెండు బంగారుముక్కల బరువు గల ఇంద్రనీలానికి సమానం మరియు మెచ్చదగిన లక్షణాలు కలిగి వుండాలి.

జాత్యస్య సర్వేఽపి మణేస్తు యాదృగ్విజాతయః సంతి సమానవర్ణాః ।
తథాపి నానాకరణానుమేయభేదప్రకారః పరమః ప్రదిష్టః ॥11॥

మంచి గుణాలు కలిగిన మణులకు కూడా కృత్రిమమైన నకిలీలు వున్నప్పటికిని యిచ్చట నకిలీలను గుర్తించగల పేర్లు ఈయబడినవి.

సుఖోపలక్ష్యశ్చ సదా విచార్యో హ్యయం ప్రభేదో విదుషా నరేణ ।
స్నేహప్రభేదో లఘుతా మృదుత్వం విజాతి లింగం ఖలు సార్వజన్యమ్ ॥12॥

అన్యమైన విశ్వవ్యాప్తమైన లక్షణాలు కలిగియుండుట, నునుపైన ఉపరితలం కలిగి యుండుట, తేలికగా వుండుట, ముట్టుకొనినచో మృదువుగా వుండుట అను వీటిని బట్టి తేడా తెలుస్తుంది.

కుశలాకుశలై ప్రపూర్యమాణాః ప్రతిబద్ధాః ప్రతిసత్క్రియా ప్రయోగైః ।
గుణదోష సముద్భవం లభంతే మణయోఽర్థాంతరమూల్యమేవ భిన్నాః ॥13॥

ఆభరణమునందు అమర్చిన వైదూర్యం దాని స్వచ్ఛత మరియు అమరికను బట్టి దాని ధర మారుతుంటుంది. అమర్చిన వానిలోని నిపుణత, అనర్హతలనుబట్టి దాని గుణ దోషాలుంటాయి.

క్రమశః సమతీతవర్తమానాః ప్రతిబద్ధా మణిబన్ధకేన యావత్ ।
యది నామ భవన్తి దోషహీనా మణయః షడ్గుణమాప్నువన్తి మూల్యమ్ ॥14॥

నగల వర్తకుని చేత అమర్చబడిన మణులు జాగ్రత్తగా అమర్చబడి, ఎటువంటి దోషములు లేకున్నచో ప్రస్తుతం వున్న ధరను మించి అధికమై ఒకప్పుడు ఆరురెట్లు ధర కూడా వస్తుంది.

ఆకారాన్సమతీతానాముదధే స్తీరసన్నిధౌ ।
మూల్యమేతన్మణీనాం తు న సర్వత్ర మహీతలే ॥15॥

గనుల నుండి అప్పటికప్పుడు బయలు వెడలినవి సముద్రతీరముననున్న పట్టణ ప్రాంతాలలో లభించిన మణులు ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో లభించువాటి కంటె భిన్నంగా వుంటాయి.

సువర్ణో మనునా యస్తు ప్రోక్తః షోడశమాషకః ।
తస్య సప్తతమో భాగః సంజ్ఞారూపం కరిష్యతి ॥16॥

శాణశ్చతుర్మాషమానో మాషకః పంచ కృష్ణలః ।
పలస్య దశమో భాగో ధరణః పరికీర్తితః ॥17॥

ఇతి మణి విధిః ప్రోక్తా రత్నానాం మూల్యనిశ్చయే ॥18॥

మనువు యొక్క మతానుసారం ఒక సువర్ణం బరువు పదహారు మాషకాలు. దీనిలో ఏడవ వంతును ఒక సంజ్ఞ అంటారు. ఒక 'శాణ' నాలుగు మాషాలకు సమానం మరియు ఒక మాషకం ఒక 'కృష్ణల'కు సమానం. ఒక పలంలో పదవవంతు ఒక ధరణ అని తెలుపుతారు. (ఇతరుల మతమునను సరించి పది పలములు ఒక ధరణ) ఈ విధముగా మణులను ధరకట్టు విధానం ఇక్కడ వివరించబడినది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే వైదూర్యపరీక్షణం నామ త్రిసప్తతితమోఽధ్యాయః ॥73॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు వైదూర్యపరీక్ష అనే పేరుగల డెబ్బై మూడవ అధ్యాయం సమాప్తం.



చతుః సప్తతితమోఽధ్యాయః – డెబ్బైనాల్గవ అధ్యాయం

పుష్యరాగపరీక్షణం – పుష్యరాగమణిపరీక్ష

సూత ఉవాచ – సూతుడు చెప్పాడు.

పతితాయా హిమాద్రౌ తు త్వచస్తస్య సురద్విషః ।
ప్రాదుర్భవన్తి తాభ్యస్తు పుష్యరాగా మహాగుణాః ॥1॥

'బల' అను ఆ రాక్షసుని యొక్క చర్మం యొక్క కణాలు హిమాలయపర్వత ప్రాంతాలయందు పడి పుష్యరాగమణులుగా వుద్భవించాయి.

ఆపీతపాండురుచిరః పాషాణః పద్మరాగసంజ్ఞకః ।
కారుణకనామా స్యాత్స ఏవ యది లోహితస్తు పీతః ॥2॥

పసుపుబూడిద రంగులో వున్న ఈ మణిని పద్మరాగం అంటారు. కెంపువన్నె ఎరుపు పసుపు కలిసియున్నచో ఆ మణిని 'కారుణక' అంటారు.

ఆలోహితస్తు పీతః స్వచ్ఛః కాషాయకః స ఏవోక్తః ।
ఆనీల శుక్లవర్ణః స్నిగ్ధః సోమానకః సగుణః ॥3॥

వెలుతురును తలలోనికి చొచ్చుకుపోనిచ్చు కొంచెం పసుపు, ఎరుపు రంగులతో కూడిన దానిని 'కాషాయకం' అంటారు. కొంచెం నీలం మరియు తెలుపురంగులలో వుండి నిగనిగలాడుచు మెచ్చదగినవిగా వున్నవాటిని 'సోమానక' అంటారు.

అత్యన్తలోహితో యః స ఏవ ఖలు పద్మరాగసంజ్ఞః స్యాత్ ।
అపి చేంద్రనీలసంజ్ఞః స ఏవ కథితః సునీలః సన్ ॥4॥

ముదురు ఎరుపు రంగులో వున్న మణియే అసలైన యథార్థమైన పద్మరాగం. అది కనుక ముదురు నీలిరంగులో వుంటే దానిని ఇంద్రనీలమణిగా తెలిసికోవాలి

మూల్యం వైదూర్యమణేరివ గదితం హ్యస్య రత్నశాస్త్రవిదా ।
ధారణఫలం చ తద్వత్కింతు స్త్రీణాం సుతప్రదో భవతి ॥5॥

మణులను వెలకట్టుటలో నిపుణులు ఈ మణి యొక్క ధరను వైదూర్యంతో సమానంగా స్థిరీకరించారు. ఫలితంకూడా సమానమే కాని ఈ మణి స్త్రీలకు పుత్రసంతానాన్ని కలిగిస్తుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే పుష్యరాగపరీక్షణం నామ చతుఃసప్తతితమోఽధ్యాయః ॥74॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు పుష్యరాగపరీక్ష అనే పేరుగల డెబ్బై నాల్గవ అధ్యాయం సమాప్తం.

పంచసప్తతితమోఽధ్యాయః – డెబ్బై ఐదవ అధ్యాయం

కర్కేతనపరీక్షణం – కర్కేతనపరీక్ష

సూత ఉవాచ – సూతుడు చెప్పుతున్నాడు.

వాయుర్నఖాన్దైత్యపతేర్గృహీత్వా చిక్షేప సత్పద్మవనేషు హృష్టః ।
తతః ప్రసూతం పవనోపపన్నం కర్కేతనం పూజ్యతమం పృథివ్యామ్ ॥1॥

వాయువు తన యొక్క సంతోషమునకై 'బల' అను రాక్షసుని గోళ్ళను ఒక చోటుకు ప్రోగుచేసి, వాటిని పద్మముల యొక్క (పొదలు) గుంపు వైపునకు వెదజల్లిల్లాడు. అటు తరువాత ప్రపంచములో ప్రసిద్ధిచెందిన 'కర్కేతన' అనెడు మణులు జనించాయి.

వర్ణేన తద్రుధిరసోమమధుప్రకాశమాతామ్రపీతదహనోజ్జ్వలితం విభాతి ।
నీలం పునః ఖలు సితం పరుషం విభిన్నం వ్యాధ్యాది దోషకరణేన న చ తద్విభాతి ॥2॥

'కర్కేతన' అను మణులు ఎర్రని రక్తపు రంగు రాగి రంగులో వున్నా. ఆకు పచ్చని చంద్రుని రంగు, మండుచున్న నిప్పువలె తేనెరంగు కలవి ఉత్తమమైన రకములు. గరుకు ఉపరితలం కలిగి, నీలిరంగు తెలుపులో వున్న వాటిని ఎవరూ యిష్టపడరు. ఎందుకనగా అవి అనారోగ్యం మొదలగు దోషాలను కలిగిస్తాయి.

స్నిగ్ధా విశుద్ధాః సమరాగిణశ్చ ఆపీతవర్ణా గురవో విచిత్రాః ।
త్రాస వ్రణవ్యాల వివర్జితాశ్చ కర్కేతనాస్తే పరమం పవిత్రాః ॥3॥

నునుపుగా వున్న, స్వచ్ఛమైన, సమానమైన ఎరుపురంగు కలిగిన, పసుపు పచ్చని రంగుఛాయ కలిగి, బరువుగా వున్న, అనేక రంగులతో కూడి ఎటువంటి దోషాలు వణకు, పగుళ్ళు, పాము ఆకారములో గీతలు మొదలగునవి లేని కర్కేతనమణులు చాల శుభప్రదములు.

పాత్రేణ కాంచనమయేన తు వేష్టయిత్వా
తప్తం యదాహుతవహైర్భవతి ప్రకాశమ్ ।
రోగప్రణాశనకరం కలినాశనం త
దాయుష్కరం కులకరం చ సుఖప్రదం చ ॥4॥

ఈ కర్కేతనమణిని ఆభరణంలో పొదిగి ధరిస్తే అది తళతళలాడుతూ నిప్పుచే కాల్చినట్లు కిరణాలను వెదజల్లుతుంది. ఈ మణిని ధరించుటవలన అనారోగ్యం దరి చేరదు. కలి దోషాలను పోగొడుతుంది. అయుర్దాయాన్ని పెంపొందిస్తుంది. వంశాన్ని అభివృద్ధి చేస్తుంది, ఇంకను అనేక శుభాలను కలుగజేస్తుంది.

ఏవం విధం బహుగుణం మణిమావహన్తి కర్కేతనం శుభమలంకృతయే నరా యే ।
తే పూజితా బహుధనా బహుబాంధవాశ్చ నిత్యోజ్జ్వలాః ప్రముదితా అపి తే భవన్తి॥5॥

మెచ్చదగిన శుభప్రదమైన కర్కేతన మణులను అలంకారం కొరకు ఎవరు వాడెదరో (అలంకరించుకొంటారో) వారిని ఎక్కువగా గౌరవిస్తారు. ధనికులు, బంధువర్గం చుట్టు ముట్టెదరు. ఎప్పుడు వృద్ధిలో వుంటారు. అన్ని రకాల సుఖాలను అనుభవిస్తారు.

ఏకేఽపనహ్య వికృతాకుల నీలభాసః ప్రమ్లానరాగలులితాః కలుషా విరూపాః ।
తేజోఽతిదీప్తి కుల పుష్టి విహీనవర్ణాః కర్కేతనస్య సదృశం వపురుద్వహన్తి ॥6॥

కృత్రిమమైన కొన్ని కర్కేతనమణులు వంకరగా వుండి, వదులుగా వుండి, ఆకారమందు మార్పు కలిగి పాలిపోయిన నీలిరంగు మరియు లేత ఎరుపురంగుగా మారి, అసలైన రంగు పోయివుంటుంది.

కర్కేతనం యది పరీక్షిత వర్ణరూపం ప్రత్యగ్రభాస్వర దివాకరసుప్రకాశమ్ ।
తస్యోత్తమస్య మణిశాస్త్రవిదా మహిమ్నా తుల్యం తు మూల్యముదితం తులితస్య కార్యమ్ ॥7॥

'కర్కేతన' మణిని సున్నితంగా పరీక్షించి (నిశితంగా) దాని రంగు, లక్షణాలు పరిశీలించినచో అది ఉదయించు సూర్యునివలె ప్రకాశిస్తూ, కాంతిని వెదజల్లుచు వుంటే దాని గొప్పదనాన్ని బట్టి ధరను నిర్ణయించాలి. మణి సాహిత్యం (శాస్త్రము) లో నిపుణులు నిర్ణయించిన ప్రకారం ఆ మణి యొక్క బరువును బట్టి ధర వుంటుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే కర్కేతనపరీక్షణం నామ పంచసప్తతితమోఽధ్యాయః ॥75॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు కర్కేతనపరీక్ష అనే పేరుగల డెబ్బైఐదవ అధ్యాయం సమాప్తం.



షట్ సప్తతితమోఽ ధ్యాయః - డెబ్బై ఆరవ అధ్యాయం

వైదూర్యపరీక్షణం - వైదూర్యపరీక్ష

సూత ఉవాచ - సూతుడు చెప్పాడు.

హిమవత్యుత్తరే దేశే వీర్యం పతితం సురద్విషస్తస్య ।
సంప్రాప్తముత్తమానామాకరతాం భీష్మరత్నానామ్ ॥1॥

ఆ రాక్షసుని యొక్క వీర్యం హిమాలయ పర్వతాలయొక్క ఉత్తర ప్రాంతాలయందు పడింది. అదియే 'భీష్మ' అనబడు మణులకు స్థావరమయ్యింది.

శుక్లాః శంఖాబ్ధనిభాః స్యోనాకసన్నిభాః ప్రభావంతః ।
ప్రభవంతి తతస్తరుణా వజ్రనిభా భీష్మ పాషాణాః ॥2॥

'భీష్మ' అనబడు రాళ్ళు శంఖం, తెల్లని పుష్పం (లిల్లీ), స్యోనాక అను చెట్టు యొక్క తెల్లని పండువలె చాల కాంతివంతంగా వుంటుంది. కొన్ని భీష్మరాళ్ళు పెద్దవి. చక్కగా ఒక పెద్ద వజ్రంవలె వుంటాయి.

హేమాది ప్రతిబద్ధాః శుద్ధమపి శ్రద్ధయా విధత్తే యః ।
భీష్మమణిం గ్రీవాదిషు సుసమ్పదం సర్వదా లభతే ॥3॥

స్వచ్ఛమైన 'భీష్మ' మణిని గౌరవంతోను, నమ్మకముతోను ఎవరు బంగారు ఆభరణంలో పొదిగి మెడలో ధరిస్తారో వారు సంపదలను పొందుతారు.

నిరీక్ష్య పలాయన్తే యం తమరణ్యనివాసినః ।
ద్వీపి వృకశరభకుంజర సింహ వ్యాఘ్రాదయో హింస్రాః ॥4॥

అడవి(క్రూరమైన) చిరుతలు, తోడేళ్ళు, కథలలో చెప్పబడి కల్పితంగా వుండు ఎనిమిది అడుగుల రాక్షసులు, ఏనుగులు, సింహాలు, పులులు ఇవి యన్నియు ఆ మణిని ధరించినవానిని చూసిన వెంటనే పారిపోతాయి.

తస్యోత్కలభకృతినోర్భయం న చాస్తీశముపహసంతి ।
భీష్మమణిర్గుణయుక్తో సమ్యక్ప్రాప్తాంగులీయకలత్రత్వమ్ ॥5॥

పితృతర్పణాపి పిత్యాణాం తృప్తిర్బహువార్షికీ భవతి ।
శామ్యంత్యుద్భూతాన్యాపి సర్పాండజాఖు వృశ్చిక విషాణి ॥
సలిలాగ్ని వైరి తస్కర భయాని భీమాని నశ్యంతి ॥6॥

అతనికి ఎవరి వలన భయం లేదు. సంకెళ్ళు తీసివేసిన ఏనుగువలె అతడు స్వేచ్ఛగా తిరుగవచ్చు. ఈ భీష్మశిలను ఉంగరంలో పొదిగి ధరించి పితృతర్పణం చేసినచో పితృదేవతలు చాల సంవత్సరాల వరకు తృప్తి పడతారు. పాములయొక్క, పక్షులయొక్క, ఎలుకలయొక్క, తేలుయొక్క విషం వారిపై ఏమాత్రం పనిచేయదు. అతనికి వరదల భయంగాని, అగ్నిభయంగాని, శత్రువులు లేక దొంగల భయంగాని వుండదు.

శైలవలాహకాభం పరుషం పీతప్రభం ప్రభాహీనమ్ ।
మలినద్యుతి చ వివర్ణం దూరాత్పరివర్జయేత్ప్రాజ్ఞః ॥7॥

తెలివిగలవారు నాచు రంగులోను లేక మబ్బు రంగులోనుండి, గరుకు ఉపరితలం కలిగి, కాంతి హీనమయిన పసుపు పచ్చని ఛాయ కలిగిన లేక రంగు పోయిన, మురికి రంగు కలిగిన భీష్మమణిని కృత్రిమమైన దానిని దూరంగా వుంచాలి.

మూల్యం ప్రకల్ప్యమేషాం విబుధవరైర్దేశకాలవిజ్ఞానాత్ ।
దూరే భూతానాం బహు కించిన్నికట ప్రసూతానామ్ ॥8॥

అవి పుట్టిన స్థలం, సమయాన్ని బట్టి పండితులు భీష్మమణి విలువను నిర్ణయిస్తారు. ఆ రాయి గనుక చాల దూరం నుండి లభించినచో దాని ధర సమీపంలో దొరికినదానికంటె ఎక్కువ వుంటుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే వైదూర్యపరీక్షణం నామ షట్ సప్తతితమోఽధ్యాయః ॥76॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు వైదూర్యపరీక్ష అనే పేరుగల డెబ్బై ఆరవ అధ్యాయం సమాప్తం.



సప్తసప్తతితమో஽ధ్యాయః – డెబ్బై ఏడవ అధ్యాయం

పులకపరీక్షణం – పులకపరీక్ష

సూత ఉవాచ – సూతుడు చెప్పాడు.

పుణ్యేషు పర్వతవరేషు చ నిమ్నగాసు స్థానాంతరేషు చ తథోత్తర దేశగాసు ।
సంస్థాపితాశ్చ నఖరా భుజగైః ప్రకాశం సంపూజ్య దానవపతిం ప్రథితే ప్రదేశే ॥1॥

పాములు రాక్షసాధిపతి అయిన బలుని తమ యొక్క పంజాలను చాచి (అన్నివైపుల) వెదజల్లు అనేక పవిత్రపర్వతాలయందున్నపుడు, ఇతరప్రదేశాలందు ఉత్తరప్రాంతాలకు ప్రవహించు నదులయందున్నపుడు బహిరంగంగా అతనిని పూజిస్తాయి

దాశార్ణవా గదవ మేకల కాలగాదౌ గుంజాంజన క్షౌద్రమృణాలవర్ణాః ।
గంధర్వవహ్నికదలీ సదృశావభాసా ఏతే ప్రశస్తాః పులకాః ప్రసూతాః ॥2॥

ప్రసిద్ధికెక్కిన 'పులక' అను మణులు అతని పంజాల నుండి, గోళ్ళనుండి పుడుతున్నాయి. అవి 'దాశార్ణవ' అను ప్రాంతమందు (నేటి మాల్వా యొక్క తూర్పు ప్రాంతము) గదవ, మేకల (మేకల పర్వతము వద్ద, నర్మదానది పుట్టినచోట) కాలగా మొ॥గు ప్రాంతాలందు లభిస్తాయి. అవి గురివిందగింజరంగులో, ఎరుపు నలుపు రంగులలో వుంటాయి. అంజనము (కాటుక) రంగులో, నిప్పురంగులో అరటి చెట్టు రంగులో ఉంటాయి.

శంఖాబ్జ భృంగార్క విచిత్ర భంగాః సూత్రైర్వ్యపేతా పరమాః పవిత్రాః ।
మాంగల్యయుక్తా బహుభక్తి చిత్రా వృద్ధిప్రదాస్తే పులకా భవన్తి ॥3॥

ఎన్నో రంగులతో కూడిన శంఖాలు, తామరపువ్వులు, తేనెటీగలు, జిల్లేడు పువ్వులు రంగులలో వుండి ఎటువంటి పగుళ్ళు, గీతలు లేకున్నచో అవి చాల పవిత్రమైనవి. శుభప్రదమైనవి. అవి ధరించిన సంపదలు వృద్ధి అవుటను ప్రేరేపిస్తాయి.

కాకశ్వరాసభ శృగాల వృకోగ్రరూపైః గృధ్రైః సమానరుధిరార్ద్ర ముఖైరుపేతాః ।
మృత్యుప్రదాశ్చ విదుషా పరివర్జనీయా మూల్యం పలస్య కథితం చ శతాని పంచ ॥4॥

పులక అను రాళ్ళను కాకులు, కుక్కలు, గాడిదలు, నక్కలు మరియు రాబందులు వాటి నోటియందు రక్తంతో మాంసంతో తడిగా యున్నచో అవి రాళ్ళను ఇచ్చినట్టు తీసికొనిపోయి పడవేస్తే వాటిని పండితులయినవారు గ్రహించరాదు. అవి మరణానికి కారణం అవుతాయి. అందుచేత గ్రహించరాదు. స్వచ్ఛమైన 'పులక' రాయి, ఒక పలము బరువు వున్న దాని ఖరీదు అయిదు వందల వెండి ముక్కలు వుంటుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే పులకపరీక్షా నామ సప్త సప్తతితమో஽ధ్యాయః ॥77॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు పులకపరీక్ష అనే పేరుగల డెబ్బై ఏడవ అధ్యాయం సమాప్తం.

అష్టసప్తతితమోఽధ్యాయః – డెబ్బై ఎనిమిదవ అధ్యాయం

రుధిరాక్షరత్నపరీక్షణం – రుధిరాక్షరత్నపరీక్ష

సూత ఉవాచ – సూతుడు చెప్పాడు.

హుతభుగ్రూపమాదాయ దానవస్య యథేప్సితమ్ ।
నర్మదాయాం నిచిక్షేప కించిద్దీనాదిభూమిషు ।।1।।

అగ్నిదేవుడు 'బల' అను రాక్షసుని ముఖభాగాలను తీసికొని వెళ్ళి, వాటిని నర్మదానదీప్రాంత పల్లపు చిత్తడి నేలయందుంచాడు.

తేనేంద్ర గోపకలితం శుకవక్త్రవర్ణం సంస్థానతఃప్రకటపీనసమానమంత్రమ్ ।
నానాప్రకారవిహితం రుధిరాఖ్య రత్నముద్ధృత్య తస్య ఖలు సర్వసమానమేవ ।।2।।


దాని నుండి అనేక రూపాలలో పరిణామాలో మిణుగురుపురుగురంగువలె రంగు రంగులు కలిగి, చిలుక నోరు రంగులోను అంతట సమానమైన మందం కలిగి రక్తపుమణులు బయటపడతాయి.

మధ్యేందుపాండురమతీవ విశుద్ధవర్ణం తచ్చేంద్రనీలసదృశం పటలం తులే స్యాత్ ।
సైశ్వర్య భృత్యజననం కథితం తథైవ పక్వం చ తత్కిల భవేత్సురవజ్రవర్ణమ్ ।।3।।

చంద్రుని మధ్యభాగంవలె ఆ రక్తమణి చాల స్వచ్ఛమైనది. దీనికి ఇంద్రనీలమణివలె మంచి లక్షణములుంటాయి. ఇది సర్వసంపదలను, ఔదార్యాన్ని యిస్తుంది. దీనిని కరిగించినపుడు మెరుపుతీగ కాంతివంటిరంగులో వుంటుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే రుధిరాక్షరత్నపరీక్షణం నామ అష్టసప్తతితమోఽధ్యాయః ।।78।।

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు రుధిరాక్షరత్నపరీక్ష అనే పేరుగల డెబ్బైఎనిమిదవ అధ్యాయం సమాప్తం.



ఏకోనాశీతితమోఽధ్యాయః – డెబ్భై తొమ్మిదవ అధ్యాయం

స్ఫటికపరీక్షణం – స్ఫటికపరీక్ష

సూత ఉవాచ – సూతుడు చెప్పాడు.

కావేర వింధ్యయవనచీననేపాలభూమిషు ।
లాంగలీ వ్యకిరన్మేదో దానవస్య ప్రయత్నతః ॥1॥

బలరాముడు ఈ రాక్షసుని (బలుని) యొక్క కొవ్వును కావేరి మరియు వింధ్యపర్వతప్రాంతాల యందు యవన, చైనా మరిము నేపాల్ భూప్రాంతాలందు పడునట్లు విసరివేశాడు.

ఆకాశయుద్ధం తైలాఖ్యముత్పన్నం స్ఫటికం తతః ।
మృగాలశంఖ ధవలం కించిద్వర్ణాంతరాన్వితమ్ ॥2॥

ఆ క్రొవ్వునుండి అనేకమైన స్ఫటికాలు పుట్టాయి. అవి ఆకాశమంత పరిశుద్ధమైనవి, నూనెవలె బాగుగా మెరిసేవి, తామర తూడువలె మరియు శంఖము వలె తెల్లనైనవి. మరియు అనేక వర్ణాలతో కూడిన ఇతర స్ఫటికాలు జనించాయి.

న తత్తుల్యం హి రత్నం చ సర్వధా పాపనాశనమ్ ।
సంస్కృతిం శిల్పనా సద్యో మూల్యం కించిల్లభేత్తతః ॥3॥

స్ఫటికమణివలె పాపాలను పోగొట్టునది వేరొకటి లభించదు. ఈ స్ఫటికం చక్కగా శిల్పి చేత చెక్కబడి మెరుగుపెట్టిన యెడల దీనికి కొంచెం అధికధర వస్తుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే స్ఫటికపరీక్షణం నామ ఏకోనాశీతితమోఽధ్యాయః ॥79॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు స్ఫటికపరీక్ష అనే పేరుగల డెబ్భై తొమ్మిదవ అధ్యాయం సమాప్తం.



అశీతితమోఽధ్యాయః – ఎనబైయవ అధ్యాయం

విద్రుమపరీక్షణమ్ – విద్రుమపరీక్ష

సూత ఉవాచ – సూతుడు చెప్పాడు.

ఆదాయ శేషస్తస్యాంత్రం బలస్య కేరలాదిషు ।
చిక్షేప తత్ర జాయంతే విద్రుమాః సుమహాగుణాః ॥1॥

ఆదిశేషుడు బల అను ఈ రాక్షసునియొక్క శరీరం లోపలి భాగాలయిన ప్రేగులను తీసికొని వెళ్ళి కేరళ మరియు ఇతరప్రాంతాలయందు వుంచాడు. అచ్చట అత్యంతవిలువైన సుగుణాలతో కూడిన పగడాలు జనించాయి.

తత్ర ప్రధానం శశలోహితాభం గుంజా జవాపుష్పనిభం ప్రదిష్టమ్ ।
సునీలకం దేవకరోమకం చ స్థానాని తేషు ప్రభవం సురాగమ్ ।
అన్యత్ర జాతం చ న తత్ప్రధానం మూల్యం భవేచ్ఛిల్పివిశేషయోగాత్ ॥2॥

ఈ పగడములలో చాల ముఖ్యమైనది, చెవుల పిల్లి రక్తంలో వుండునది (పెద్దకుందేలు), గురువింద గింజను పోలినది లేక చైనాగులాబి రంగు కలది. సునీలక, దేవక, రోమక (ఇప్పటి రోమ్ దేశము) మొదలగు విదేశాలలో ముదురు కెంపువన్నె ఎరుపురంగు పగడాలు లభిస్తాయి. ఇతరచోట్ల లభించు పగడాలు అంత ప్రధానమైనవి శ్రేష్ఠమైనవి కావు. శిల్పియొక్క నైపుణ్యం, కళాత్మకత పగడం యొక్క ధరపై ఆధారపడి వుంటుంది.

ప్రసన్నం కోమలం స్నిగ్ధం సురాగం విద్రుమం హి తత్ ।
ధనధాన్యకరం లోకే విషార్తిభయనాశనమ్ ॥
స్ఫటికస్య విద్రుమస్య రత్నజ్ఞానాయ శౌనక ॥3॥

ముచ్చట కొలుపు రంగు, నునుపు, మెత్తగా వుండి కెంపువలె ఎర్రగా వున్నచో అది ధనధాన్యాలను కలిగిస్తుంది. ఈ లోకంలో విషం వలన, దుఃఖం వలన కలిగెడి భయమును తొలగిస్తుంది. ఓ శౌనకా! మణులను గురించి తెలియవలెనన్న పగడాలు, స్ఫటికలను గురించి బాగుగా తెలిసికోవాలి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే విద్రుమపరీక్షణం నామ అశీతితమోఽధ్యాయః ॥80॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు విద్రుమపరీక్ష అనే పేరుగల ఎనబైయవ అధ్యాయం సమాప్తం.



ఏకాశీతితమోऽధ్యాయః – ఎనబై ఒకటవ అధ్యాయం

సర్వతీర్థమాహాత్మ్యవర్ణనమ్ – సర్వపుణ్యతీర్థాల మహాత్మ్యవర్ణనం

సూత ఉవాచ – సూతుడు చెప్పాడు.

సర్వతీర్థాని వక్ష్యామి గంగా తీర్థోత్తమోత్తమా ।
సర్వత్ర సులభా గంగా త్రిషు స్థానేషు దుర్లభా ॥1॥

హరిద్వారే ప్రయాగే చ గంగాసాగరసంగమే ।
ప్రయాగం పరమం తీర్థం విశ్వేశో యత్ర కేశవః ॥2॥

నేను ఇపుడు పవిత్రస్థలాలు, పుణ్యతీర్థాలను తెలుపుతాను. పవిత్రమైన నదులన్నింటిలో గంగానది మిక్కిలి పవిత్రమైనది. గంగానది చేరుట అన్నిచోట్ల సులభం కాని మూడు చోట్ల చేరుట చాలకష్టం. హరిద్వారం, ప్రయాగ(యమునాసంగమము), గంగాసాగర సంగమం. ప్రయాగ చాల పవిత్రమైన స్థలం. ప్రాపంచిక సుఖాలను, మోక్షాన్ని పొందింపచేస్తుంది. అచ్చట మరణించినవారికి మోక్షాన్ని కలిగిస్తుంది.

సేవనాత్కృత పిణ్డానాం పాపజిత్కామదం నృణామ్ ।
వారణాసీ పరం తీర్థం విశ్వేశో యత్ర కేశవః ॥3॥

అక్కడ మునిగి, స్నానం చేసిన సమస్తపాపాలు పోతాయి. అక్కడ పితృదేవతలకు తర్పణాలు ఒసగినచో అన్ని కోరికలు నెరవేరుతాయి. భగవంతుడయిన కేశవుడు విశ్వేశుని రూపాన్ని దాల్చిన పవిత్ర భూమి కాశి (వారణాశి)

కురుక్షేత్రం పరం తీర్థం దానాద్యైర్భుక్తిముక్తిదమ్ ।
ప్రభాసం పరమం తీర్థం సోమనాథో హి తత్ర చ ॥4॥

కురుక్షేత్రం చాల పవిత్రమైన స్థలం ఇచ్చట దానధర్మాలు చేయుట వలన ప్రాపంచిక సుఖాలు, ముక్తి కలుగుతాయి. ప్రభాస (ప్రస్తుతం ప్రభాసపట్టణం గుజరాత్‌లో వున్నది ఇచ్చట సోమనాథ దేవాలయం మరల నిర్మించబడినది) చాల పవిత్రస్థలం. సోమనాథుని విగ్రహం అచట ప్రతిష్ఠింపబడింది.

ద్వారకా చ పురీ రమ్యా భుక్తిముక్తిప్రదాయికా ।
ప్రాచీ సరస్వతీ పుణ్యా సప్తసారస్వతం పరమ్ ॥5॥

ద్వారక చాల అందమైన ప్రాంతం. దీనిని దర్శించుటవలన ప్రాపంచికసుఖాలు, మోక్షమూ కలుగుతాయి. తూర్పుప్రాంతమున పవిత్రమైన సరస్వతి యున్నది. 'సప్తసారస్వత'మను పేరుగల చుట్టుప్రక్కల ప్రాంతాలు ఇంకను పవిత్రమైనవి.

కేదారం సర్వపాపఘ్నం శమ్భలగ్రామముత్తమమ్ ।
నారాయణం మహాతీర్థం ముక్త్యై బదరికాశ్రమమ్ ॥6॥

కేదారం (ఇప్పటి కేదారనాథ్ హిమలయాలలో వున్నది) అన్ని పాపాలను పోగొట్టుతుంది. శంభల అను గ్రామం చాల పవిత్రమైన ప్రాంతం (ఉత్తరప్రదేశ్‌లో ఇప్పటి సంబాల). నారాయణ అనునది చాల మంచి పవిత్రమైన స్థలం. మోక్షం కొరకు బదరికాశ్రమం చాల తగినటువంటి ప్రదేశం.

శ్వేతద్వీపం పురీ మాయా నైమిషం పుష్కరం పరమ్ ।
అయోధ్యా చార్య తీర్థం తు చిత్రకూటశ్చ గోమతీ ॥7॥

శ్వేతద్వీపం, మాయ, నైమిషనగరం, పుష్కరం ఇవియన్నియు చాల పవిత్రమైన స్థలాలు. అయోధ్య ఆర్యాతీర్థ, చిత్రకూటం మరియు గోమతి యివి అన్నియు పవిత్రమైనవి.

వైనాయకం మహాతీర్థం రామగిర్యాశ్రమం పరమ్ ।
కాంచీపురీ తుంగభద్రా శ్రీశైలం సేతుబన్ధనమ్ ॥8॥

వైనాయకం, రామగిరి ఆశ్రమం చాలపవిత్రమైన స్థలాలు. కంచిపట్టణం (కాంచీపురం), తుంగభద్రానది, శ్రీశైలం, సేతుబంధనం పవిత్రమైన స్థలాలు.

రామేశ్వరం పరం తీర్థం కార్తికేయం తథోత్తమమ్ ।
భృగుతుంగం కామతీర్థం కామరం కటకం తథా ॥9॥

రామేశ్వరం పవిత్రస్థలం అట్లే కార్తికేయం చాల పవిత్రమైనది. భృగుతుంగ, కామతీర్థం అమరకటకం ఇవి అన్నియు అంతే పవిత్రములు.

ఉజ్జయిన్యాం మహాకాలః కుబ్జకే శ్రీధరో హరిః ।
కుబ్జామ్రకం మహాతీర్థం కాలసర్పిశ్చ కామదః ॥10॥

ఉజ్జయినిలో దేవుడు మహాకాలుడు (శివుడు), కుబ్జకం (యిప్పటి ఉత్తరప్రదేశ్‌లోని కన్నౌజ)లో శ్రీమహావిష్ణువు శ్రీధరుని రూపంలో వుంటాడు. కుబ్జామ్రకం గొప్ప పవిత్రస్థలం. కాలసర్ప కోరికలన్నిటిని తీరుస్తుంది. కొన్ని ప్రాంతాలను ఇపుడు గుర్తించలేము.

మహాకేశీ చ కావేరీ చంద్రభాగా విపాశయా ।
ఏకామ్రం చ తథా తీర్థం బ్రహ్మేశం దేవకోటకమ్ ॥11॥

మధురా చ పురీ రమ్యా శోణశ్చైవ మహానదః ।

మహాకేశి, కావేరి, చంద్రభాగ మరియు విపాశ ఇవి యన్నియు చాల పవిత్రమైన నదులు. ఏకామ్ర, బ్రహ్మతీర్థ, దేవకోటక అనునవి చాల పవిత్రమైన స్థలాలు. మధుర అందమైన పట్టణం. శోణ అనునది చాల పవిత్రమైనది.

జంబూసరో మహాతీర్థం తాని తీర్థాని విద్ధి చ ॥12॥

సూర్యః శివో గణో దేవీ హవిర్యత్ర చ తిష్ఠతి ।

జంబూసారమనునది గొప్ప పవిత్రమైన సరస్సు. ఎక్కడెక్కడ సూర్యుడు, శివుడు, గణేశుడు దేవి విష్ణుమూర్తియొక్క విగ్రహాలు ప్రతిష్ఠింపబడునో అవియన్నియు పవిత్రస్థలాలు.

ఏతేషు చ తథాన్యేషు స్నానం దానం జపస్తపః ॥13॥

పూజా శ్రాద్ధం పిణ్డదానం సర్వం భవతి చాక్షయమ్ ।

ఈ ప్రదేశములందు, ఇటువంటి ఇతర ప్రదేశములందు పవిత్రస్నానం, దానాలు, ప్రార్థనలు చేయుట, తపస్సు చేయుట, పూజలు చేయుట, శ్రాద్ధం పెట్టుట, పిండప్రదానం చేయడం శాశ్వతమై జన్మసార్థకత ఏర్పడుతుంది.

సాలగ్రామం సర్వదం స్యాత్ తీర్థం పశుపతేః పరమ్ ॥14॥

కోకాముఖం చ వారాహం భాణ్డీరం స్వామిసంజ్ఞకమ్ ।

సాలగ్రామం చాల పవిత్రస్థలం, సమస్తం చేకూరుస్తుంది. పశుపతి తీర్థం(శివునిది) చాల పవిత్రమైనది. అట్లే కోకాముఖ, వారాహ, బండీర మరియు స్వామి తీర్థాలు చాలపవిత్రమైనవి.

మోహదణ్డే మహావిష్ణుర్మందారే మధుసూదనః ॥15॥
కామరూపం మహాతీర్థం కామాఖ్యా యత్ర తిష్ఠతి ।

పుండ్రవర్ధనకం తీర్థం కార్తికేయశ్చ యత్ర చ ॥16॥

మోహదణ్డమునందు శ్రీమహావిష్ణువు. మందారమునందు మధుసూదనుడు ఇవి పవిత్రమైన విగ్రహ ప్రతిష్ఠలు. కామరూప(ఇప్పటి అస్సాం)ము నందు 'కామాఖ్యా' అనుదేవత అధిష్ఠానదేవత. పుండ్రవర్ధనకం అనునది పవిత్రస్థలం. ఇచ్చట కార్తికేయుని ప్రతిష్ఠించారు.

విరజస్తు మహాతీర్థం తీర్థశ్రీపురుషోత్తమమ్ ।
మహేంద్రం పర్వతస్తీర్థం కావేరీ చ నదీ పురా ॥17॥

విరజ అనునది గొప్పతీర్థం మరియు శ్రీ తీర్థపురుషోత్తమం. మహేన్ద్ర అనునది పవిత్రమైన పర్వతం. కావేరీ అనునది పవిత్రమైన నది.

గోదావరీ మహాతీర్థం పయోష్ణీ వరదా నదీ ।
వింధ్యః పాపహరం తీర్థం నర్మదా భేద ఉత్తమః ॥18॥

గోదావరి చాల పవిత్రమైనది. పయోష్ణి అనునది వరముల నొసగునది. వింధ్య అనునది పాపములను పోగొట్టు పవిత్రమైన పర్వతం. నర్మదా చాల పవిత్రమైనది.

గోకర్ణం పరమం తీర్థం తీర్థం మాహిష్మతీ పురీ ।
కాలంజరం మహాతీర్థం శుక్రతీర్థమనుత్తమమ్ ॥19॥

గోకర్ణం (కర్ణాటకలోని ఉత్తర కెనరా జిల్లాలో వున్నది) చాల పవిత్రమైనది. అట్లే మాహిష్మతీ పట్టణం కూడా పవిత్రమైనది. 'కలంజర' అనునది గొప్ప తీర్థం. శుక్రతీర్థం కంటె మించిన పవిత్ర స్థలం లేదు.

కృతే శౌచే ముక్తిదశ్చ శార్ఙ్గధారీ తదంతికే ।
విరజం సర్వదం తీర్థం స్వర్ణాక్షం తీర్థముత్తమమ్ ॥20॥

విష్ణుభగవానుడు దగ్గరలో కొలువు తీరాడు. అందుచే ఆప్రదేశం మోక్షమును ప్రసాదిస్తుంది. ఆ ప్రదేశమును అపవిత్రం చేసినను మోక్షమును పొందిస్తుంది. విరజ ఒక పవిత్రమైనది. సమస్తమును కలుగచేస్తుంది. స్వర్ణాక్షం అనునది చాల ఉత్తమమైన ప్రదేశం.

నందితీర్థం ముక్తిదం చ కోటితీర్థఫలప్రదమ్ ।
నాసిక్యం చ మహాతీర్థం గోవర్ధనమతః పరమ్ ॥21॥

నంది గ్రామం మోక్షమునిచ్చు ప్రదేశం మరియు ఒక కోటి పవిత్ర స్థలములతో సమానం. నాసిక్య (ఇప్పటి మహారాష్ట్రలోని నాసిక్) పవిత్ర స్థలం గోవర్ధన ఇంకను దీని కంటె పవిత్రమైనది.

కృష్ణవేణీ భీమరథీ గణ్డకీయాత్విరావతీ ।
తీర్థం బిందుసరః పుణ్యం విష్ణుపాదోదకం పరమ్ ॥22॥

కృష్ణ, వేణి, భీమరథి, గండకి, ఇరావతి అనునవి పవిత్రనదులు బిందుసరస్సు పవిత్రమైన సరస్సు. ఇచ్చుట విష్ణు భగవానుని పాదముల నుండి నీరు ప్రవహిస్తుంది.

బ్రహ్మధ్యానం పరం తీర్థం తీర్థమిన్ద్రియనిగ్రహః ।
దమస్తీర్థం తు పరమం భావశుద్ధిః సరస్తథా ॥23॥

బ్రహ్మమునందు ధ్యానం ఈ తీర్థములందు కలుగుతుంది. జ్ఞానేంద్రియములను నిగ్రహించుకొనుట, మనస్సు లోబరుచుకొనుట, ఆలోచనలో పవిత్రత గ్రహించుకొనుట, మనసును లోబరుచుకొనుట, ఆలోచనలో పవిత్రత యివి అన్నియు ఈ స్థలములలో సమానంగా సిద్ధిస్తాయి.

జ్ఞానహ్రదే ధ్యానజలే రాగద్వేషమలాపహే ।
యః స్నాతి మానసే తీర్థే స యాతి పరమాంగతిమ్ ॥24॥

ఎవరైతే పవిత్ర మానస సరోవరంలో పవిత్రస్నానం చేస్తారో వారు పరమపదమును పొందుతున్నారు. ఆ మానస తీర్థం జ్ఞానానికి మడుగు, అక్కడి జలం ధ్యానరూపం, అది రాగద్వేషాలనే మాలిన్యాలను పోగొట్టగలది.

ఇదం తీర్థం ఇదం నేతి యే నరాః భేదదర్శినః ।
తేషాం విధీయతే తీర్థగమనం తత్ఫలం చ యత్ ॥25॥

సర్వం బ్రహ్మేతి యోஉవైతి నాతీర్థం తస్య కించన ।

ఎవరైతే వస్తువులను, స్థలములను వేరుగా చూస్తారో వారే ఇది పుణ్య స్థలం, ఇది కాదు అని చర్చించి వేరుగా చూస్తారు. ఎవరైతే ప్రతివస్తువును బ్రహ్మపదార్థంగా తెలుసుకొంటారో అతనికి పవిత్రం కాని స్థలం వుండదు.

ఏతేషు స్నానదానాని శ్రాద్ధం పిణ్డమథాక్షయమ్ ॥26॥

సర్వా నద్యాః సర్వశైలాః తీర్థం దేవాదిసేవితమ్ ।

అన్ని నదులు, అన్ని పర్వతములు పవిత్రమైనవే. ఎందుకనగా దేవతలు, ఇతరులు ఇచ్చట తరుచుగా వచ్చి, సేవించినవారే. ఇచ్చట పవిత్ర స్నానము చేయుట వలనను, దానములు చేయుటవలనను, శ్రాద్ధం, పిండ ప్రదానం చేయుటవలనను అనంతమైన లాభములు కల్గుతాయి.

శ్రీరంగం చ హరే స్తీర్థం తాపీ శ్రేష్ఠా మహానదీ ॥27॥

సప్తగోదావరం తీర్థం తీర్థం కోణగిరిః పరమ్ ।

శ్రీరంగం విష్ణ్వాలయం, చాల పవిత్రమైనది. తాపీ అనునది పవిత్రమైన నది. గోదావరీ పరిసర ప్రాంతములు అనగా సప్త గోదావరం అను పిలువబడునవి చాల పవిత్రమైన నదులు. కోణగిరి కూడ గొప్ప పవిత్రస్థలం.

మహాలక్ష్మీర్యత్ర దేవీ ప్రణీతా పరమా నదీ ॥28॥

సహ్యాద్రౌ దేవ దేవేశ ఏకవీరః సురేశ్వరీ ।

'ప్రణీతా' అను గొప్పనది సహ్యాద్రి నుండి ప్రవహిస్తున్నది. అక్కడ మహాలక్ష్మి, ఏకవీర అను దైవపీఠములు కలవు. దేవదేవుడు, సురేశ్వరి మహాపవిత్ర దేవతలిక్కడ.

గంగా ద్వారే కుశావర్తే వింధ్యకే నీలపర్వతే ॥29॥

స్నానం కనఖలే తీర్థే స భవేన్న పునర్భవే ।

గంగా ద్వార (నీటి హరి ద్వారము) కుశావర్తమునందు పవిత్ర స్నానం చేసి కనఖల (ఉత్తరప్రదేశ్ సహరాపూర్ జిల్లా) వింధ్యపర్వతముల సమూహమున గల దానిని మరియు నీలపర్వతం (ఇప్పటి నీలగిరి) లను సేవించిన వారికి మరల జన్మ వుండదు.

సూత ఉవాచ – సూతుడు చెప్పాడు

ఏతాన్యన్యాని తీర్థాని స్నానాద్యైః సర్వదాని హి ॥30॥
శ్రుత్వాఽబ్రవీద్ధరేర్బ్రహ్మ వ్యాసం దక్షాదిసంయుతమ్ ।

విష్ణుమూర్తినుండి వివరంగా తీర్థములను గురించి విన్న పిమ్మట బ్రహ్మగారు వ్యాసునితో దక్షునితో ముచ్చటించాడు.

ఏతాన్యుక్త్వా చ తీర్థాని పునస్తీర్థోత్తమోత్తమమ్ ।
గయాఖ్యం ప్రాహ సర్వేషామక్షయం బ్రహ్మలోకదమ్ ॥31॥

తీర్థములన్నిటి గురించి వివరించిన పిమ్మట అన్ని తీర్థములలో పవిత్రమై, భక్తునికి శాశ్వత బ్రహ్మ లోకమును కల్పించగల 'గయ' తీర్థమును గురించి తెలుపుచున్నాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే సర్వతీర్థమాహాత్మ్యవర్ణనం నామ ఏకాశీతితమోఽధ్యాయః ॥81॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు సర్వపుణ్యతీర్థాల మాహాత్మ్యవర్ణం అనే పేరుగల ఎనభైఒకటవ అధ్యాయం సమాప్తం.

ద్వ్యశీతితమోఽధ్యాయః – ఎనబై రెండవ అధ్యాయం

గయామాహాత్మ్యమ్ – గయామాహాత్మ్యం

బ్రహ్మోవాచ – బ్రహ్మ చెప్పాడు.

సారాత్సారతమం వ్యాస గయా మాహాత్మ్యముత్తమమ్ ।
ప్రవక్ష్యామి సమాసేన భుక్తిముక్తిప్రదం శృణు ॥1॥

ఓ వ్యాసా! వినుం నేను సంక్షిప్తంగా గయా మాహాత్మ్యమును వివరిస్తాను. ఇది భుక్తిని, ముక్తిని ప్రసాదిస్తుంది.

గయాసురోఽభవత్ పూర్వం వీర్యవాన్ పరమః స చ ।
తపస్తప్యన్మహాఘోరం సర్వభూతోపతాపనమ్ ॥2॥

పూర్వం గొప్ప పరాక్రమం గలిగిన 'గయ' అను పేరుగల రాక్షసుడు ఉండేవాడు. అతడు భయంకరమైన తపస్సును చేసి, సమస్త జీవరాసులను దహించి వేస్తుండేవాడు.

తత్తపస్తాపితా దేవాస్తద్వధార్థం హరిం గతాః ।
శరణం హరిరూచే తాన్భవితవ్యం శివాత్మభిః ॥3॥

పాతితేఽస్య మహాదేహే తథేత్యూచుః సురాః హరిమ్ ।
కదాచిచ్ఛివపూజార్థం క్షీరాబ్ధేః కమలాని చ ॥4॥

ఆనీయ కీటకే దేశే శయనం చాకరోద్బలీ ।
విష్ణుమాయా విమూఢోఽసౌ గదయా విష్ణునా హతః ॥5॥

దేవతలు అతని తపస్సుచే దహించబడినవారై మహావిష్ణువును శరణుజొచ్చారు. శ్రీమహావిష్ణువు వారికి అభయమిచ్చాడు. దేవతలు వారి నివాసమునకు వెళ్ళారు. ఒకసారి పరాక్రమవంతుడైన గయాసురుడు చాల తామరపుష్పములను విష్ణునివాసమైన పాల సముద్రం నుండి పెకలించి ప్రోగుచేశాడు. వాటితో పరమేశ్వరుని పూజలు చేయాలని వాటిని 'కీటక' అను పట్టణమునకు తీసికొనివెళ్ళాడు. అచ్చట విష్ణుమాయచే ఆ పువ్వులను తన సొంత సౌఖ్యమునకు పరుపుగా పరచుకొని పరుండినాడు. అపుడు విష్ణుమూర్తి తన గదతో అతనిని సంహరించాడు.

అతో గదాధరో విష్ణుర్గయాయాం ముక్తిదః స్థితః ।
తస్య దేహే లింగరూపే స్థితః శుద్ధే పితామహః ॥6॥

జనార్దనశ్చ కాలేశస్తథాఽన్యః ప్రపితామహః ।
విష్ణురాహాథ మర్యాదాం పుణ్యక్షేత్రం భవిష్యతి ॥7॥

అప్పటి నుండి విష్ణుమూర్తి తన గదను పైకెత్తి, అక్కడ నివసించాడు. అతడు మోక్షము నిచ్చుటకు సిద్ధంగా వుంటాడు. అతనికి పవిత్రమైన అవశేషములపైన లింగాకారంలో శివుడు, విష్ణువు, బ్రహ్మ ఉంటారు. ప్రధాన

దేవత అయిన విష్ణువు కొన్ని సరిహద్దులను చూపి 'ఇంతవరకు వున్న ప్రదేశం చాల పవిత్రమైన స్థలముగా గుర్తింపబడుతుంది.' అని వెల్లడించాడు.

యజ్ఞం శ్రాద్ధం పిణ్డదానం స్నానాది కురుతే నరః ।
స స్వర్గం బ్రహ్మలోకం చ గచ్ఛేన్న నరకం నరః ॥8॥

ఈ గయయందు యాగములు, శ్రాద్ధకర్మలు, పిండప్రదానములు, పవిత్రస్నానములు చేసిన నరుడు తప్పక స్వర్గమును, బ్రహ్మలోకమును పొందుతాడు. ఎప్పటికి నరకమునకు పోడు.

గయాతీర్థం పరం జ్ఞాత్వా యాగం చక్రే పితామహః ।
బ్రాహ్మణాన్పూజయామాస ఋత్విగర్థముపాగతాన్ ॥9॥

గయా తీర్థం యొక్క పవిత్ర గుణమును తెలిసికొనినవాడై 'బ్రహ్మ' కూడా తనంతట తాను యాగం, చేసి అక్కడ ఋత్వికులుగా విచ్చేసిన వారందరిని సన్మానించాడు.(గౌరవించాడు).

మహానదీం రసవహాం సృష్ట్వా వాప్యాదికం తథా ।
భక్ష్య భోజ్య ఫలాదీశ్ట కామధేనుం తదాఽసృజత్ ॥10॥

పంచకోశం గయాక్షేత్రం బ్రాహ్మణేభ్యో దదౌ ప్రభుః ।

శ్రీమహావిష్ణువు ఒక గొప్పరస (పాలు, పాల ఉత్పత్తులతో కూడిన) ప్రవాహమును సృష్టించాడు. కొలనులను అనేక విధములైన భక్ష్య, భోజ్యములను, పండ్లను తదుపరి కామధేనువును సృజించాడు. పదునైదు కిలోమీటర్ల గయచుట్టు ప్రక్కల ప్రాంతమును బ్రాహ్మణుల కొరకు దానం చేశాడు.

ధర్మయోగేషు లోభాత్తు ప్రతిగృహ్యం ధనాదికమ్ ॥11॥

స్థితా విప్రాస్తదా శప్తా గయాయాం బ్రాహ్మణాస్తతః ।

తేలికగా కానుక రూపంలో పొందిన ద్రవ్యాదులతో బ్రాహ్మణులు తృప్తిచెంది, వారి విధులు నిర్వర్తించకుండినారు. అపుడు బ్రహ్మ ఆ బ్రాహ్మణులను శపించాడు. గయలో వున్న బ్రాహ్మణులు శపించబడ్డారు.

మాభూ త్త్రైపురుషీ విద్యా మాభూత్త్రైపురుషం ధనమ్ ॥12॥

యుష్మాకం స్యాద్వారివహా నదీ పాషాణపర్వతః ।

మీ విద్యలు కనీసం మూడు తరముల వారి వరకు కూడ అందవు. మీ సంపదలు మీ మూడవ వారసుని వరకు చేరవు. నది కేవలం నీటితో ప్రవహిస్తుంది. కాని పాలు ప్రవహించవు. ఇక్కడ వుండే పర్వతములు (కొండలు) కేవలం రాతి ప్రాంతంగనే మిగులుతాయి కాని పండ్ల జాతులు, పుష్ప జాతులు ఏమియు వుండవు. ఇతర ప్రయోజనకరమైన వస్తువులుండవు.

శప్తైస్తు ప్రార్థితో బ్రహ్మాఽనుగ్రహం కృతవాన్ ప్రభుః ॥13॥

లోకాః పుణ్యాగయాయాం హి శ్రాద్ధినో బ్రహ్మలోకగాః ।
యుష్మాన్ వై పూజయిష్యన్తి తైరహం పూజితః సదా ॥14॥

శపించబడిన బ్రాహ్మణులు బ్రహ్మను వేడుకొన్నారు. ఆయన దయతో ఈ విధంగా పలికాడు. ఇచ్చట శ్రాద్ధకర్మలు చేసేవారు పవిత్రలోకములకు మరియు బ్రహ్మలోకమునకు పోతారు. వారు మిమ్ములను పూజిస్తే నన్ను పూజించినట్లు భావిస్తాను.

బ్రహ్మజ్ఞానం గయాశ్రాద్ధం గోగృహే మరణం తథా ।
వాసః పుంసః కురుక్షేత్రే ముక్తిరేషా చతుర్విధా ॥15॥

బ్రహ్మపదార్థం గురించి తెలుసుకొనుట, గయలో శ్రాద్ధం పెట్టుట, గోవుల కొట్టంలో మరణించుట, కురుక్షేత్రంలో నివసించుట ఈ నాలుగు మోక్షమునకు మార్గములు.

సముద్రాః సరితః సర్వా వాపీకూప హ్రదాని చ ।
స్నాతుకామా గయా తీర్థం వ్యాస యాంతి న సంశయః ॥16॥

పవిత్రమైన సముద్రములు, నదులు, కొలనులు, బావులు, నీళ్ళసుడులు (వూటబావులు) ఇవి అన్నీ స్నాన కాంక్షతో గయా తీర్థానికే చేరుతాయి. దీనిలో సందేహం ఏ మాత్రం లేదు.

బ్రహ్మహత్యా సురాపానం స్తేయం గుర్వంగనాగమః ।
పాపం తత్సగజం సర్వం గయా శ్రాద్ధాద్వినశ్యతి ॥17॥

అయిదు మహాపాపములు – బ్రాహ్మణుని చంపుట, మద్యం సేవించుట, దొంగతనం చేయుట, గురుపత్నితో సంగమించుట, పాపులతో చేయికలుపుట ఇవి అన్నియూ గయ శ్రాద్ధం చేయుటవలన తొలగిపోతాయి.

అసంస్కృతా మృతా యే చ పశుచోరహతాశ్చ యే ।
సర్పదష్టా గయాశ్రాద్ధాన్ముక్తాః స్వర్గం వ్రజంతి తే ॥18॥

చనిపోయిన తరువాత సరిగా పూడ్చబడరో వారికి, క్రూరమృగముల చేత గజదొంగలచేత చంపబడివారికి, ఎవరైతే పాము కాటుకు చనిపోయిన అట్టివారికి గయలో శ్రాద్ధం పెడితే వారు మోక్షం పొందుతారు.

గయాయాం పిండదానేన యత్ఫలం లభతే నరః ।
న తచ్ఛక్యం మయా వక్తుం వర్షకోటిశతైరపి ॥19॥

గయా తీర్థము నందు పిండప్రదానం చేయుటవలన కలిగెడి ఫలం నేను మాటలతో చెప్పలేను. నేను ఇరవై కోట్ల సంవత్సరాలు చెపుతున్నా తరగదు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే గయామాహాత్మ్యం నామ ద్వ్యశీతితమోఽధ్యాయః ॥82॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు గయామాహాత్మ్యం అనే పేరుగల ఎనభై రెండవ అధ్యాయం సమాప్తం.

త్ర్యశీతితమోఽధ్యాయః – ఎనబై మూడవ అధ్యాయం

గయామాహాత్మ్యమ్ – గయామాహాత్మ్యం

బ్రహ్మోవాచ – బ్రహ్మ పలికాడు.

> **కీకటేషు గయా పుణ్యా పుణ్యం రాజగృహం వనమ్ ।**
> **విషయశ్చారణః పుణ్యో నదీనాం చ పునః పునః ॥1॥**

'కీటక' ప్రాంతంలో గయ చాల పవిత్రమైనది. రాజగృహమనే అరణ్యం, అక్కడ నదులచే తరుచుగా తడపబడు ప్రదేశములన్నియు పవిత్రమైనవే.

> **ముండపృష్ఠం తు పూర్వస్మిన్పశ్చిమే దక్షిణోత్తరే ।**
> **సార్ధకోశద్వయం మానం గయాయాం పరికీర్తితమ్ ॥2॥**

> **పంచక్రోశం గయాక్షేత్రం క్రోశమేకం గయా శిరః ।**
> **తత్ర పిండప్రదానేన పితౄణాం పరమా గతిః ॥**
> **గయాగమనమాత్రేణ పితౄణామనృణో భవేత్ ॥3॥**

గయకు తూర్పువైపున ముండపృష్ఠం అను ప్రాంతం కలదు. పడమర, దక్షిణం, ఉత్తరం వైపునకు నాలుగన్నరకిలోమీటర్లు వ్యాపించి ఉంది. మొత్తం గయాక్షేత్రం యొక్క విస్తీర్ణం పదునైదు కిలోమీటర్లు. పితృదేవతలకు ఇచ్చట పిండప్రదానం చేయుటవలన వారు తృప్తిపొందుతారు మరియు మోక్షం సిద్ధిస్తుంది. గయాక్షేత్రమును దర్శించినంత మాత్రముననే పితృఋణం తీరుతుంది. గయా శిరస్సు (గయయొక్క తల) మూడు కిలోమీటర్లు పొడవు వుంటుంది.

> **గయాయాం పితృరూపేణ దేవదేవో జనార్దనః ।**
> **తం దృష్ట్వా పుండరీకాక్షం ముచ్యతే వై ఋణత్రయమ్ ॥4॥**

గయాక్షేత్రము నందు భగవంతుడయిన జనార్దనుడు పితృదేవతల రూపంలో వుంటాడు. ఆ పుండరీకాక్షుని చల్లని చూపువలన కుమారుని హోదాలో వున్న మానవుడు తన యొక్క మూడు ఋణములను తీర్చుకొనినట్లువుతుంది. (ఋషి ఋణం, దేవతా ఋణం, పితృఋణం)

> **రథమార్గం గయాతీర్థే దృష్ట్వా రుద్రం పదాధికే ।**
> **కాలేశ్వరం చ కేదారం పితౄణామనృణో భవేత్ ॥5॥**

గయయొక్క ప్రధానమార్గమందు గల శివుని, కాలేశ్వరుని, కేదారుని విగ్రహములను దర్శించుకొంటే పితృదేవతల ఋణం తీరిపోతుంది.

దృష్ట్వా పితామహం దేవం సర్వపాపైః ప్రముచ్యతే ।
లోకం త్వనామయం యాతి దృష్ట్వా తు ప్రపితామహమ్ ॥6॥

గయయందు తాతగారి ఛాయను చూస్తే పాపములన్నియు పోతాయి. అచ్చట ముత్తాతయొక్క దేవతా స్వరూపమును చూసిన అతడు మరణానంతరం పుణ్యలోకములకు పోతాడు.

తథా గదాధరం దేవం మాధవం పురుషోత్తమమ్ ।
తం ప్రణమ్య ప్రయత్నేన న భూయో జాయతే నరః ॥7॥

అత్యంతభక్తితో గదాధరుని, మాధవుని, పురుషోత్తముని అచ్చట సేవించిన మానవుడు తిరిగి ఈ లోకమున జన్మించదు(అతనికి మరోజన్మ వుండదు).

మౌనాదిత్యం మహాత్మానం కనకార్కం విశేషతః ।
దృష్ట్వా మౌనేన విప్రర్షే పితౄణామనృణో భవేత్ ॥
బ్రహ్మాణం పూజయిత్వా చ బ్రహ్మలోకమవాప్నుయాత్ ॥8॥

ఓ బ్రహ్మర్షీ! (వ్యాసా) మౌనంగా మౌనాదిత్యుని కనకార్కుని దర్శించుకొంటే ఆ మానవుడు పితృఋణమును తీర్చుకొనినవాడౌతాడు. బ్రహ్మను పూజించుటవలన బ్రహ్మలోకం పొందుతాడు.

గాయత్రీం ప్రాతరుత్థాయ యస్తు పశ్యతి మానవః ।
సంధ్యాం కృత్వా ప్రయత్నేన సర్వదేవఫలం లభేత్ ॥9॥

ఎవరైతే ఉదయముననే లేచి, సంధ్యావందనం చేసికొని, గాయత్రీమాతవిగ్రహమును దర్శించుకొంటారో వారికి సర్వదేవతాదర్శనఫలితం లభిస్తుంది.

సావిత్రీం చైవ మధ్యాహ్నే దృష్ట్వా యజ్ఞఫలం లభేత్ ।
సరస్వతీం చ సాయాహ్నే దృష్ట్వా దానఫలం లభేత్ ॥10॥

మధ్యాహ్నము నందు సావిత్రీ విగ్రహమును దర్శించుకొన్న అతనికి యాగం చేసిన ఫలితం కలుగుతుంది. సాయంకాలమునందు సరస్వతీ విగ్రహమును దర్శిస్తే దానం చేయుటవలన లభించే ఫలితం కలుగుతుంది.

నగస్థమీశ్వరం దృష్ట్వా పితౄణామనృణో భవేత్ ।
ధర్మారణ్యం ధర్మమీశం దృష్ట్వా స్యాదృణనాశనమ్ ॥11॥

పర్వత శిఖరమున నున్న శివుని చూస్తే పితృదేవతల యొక్క ఋణం తీరిపోతుంది. ధర్మారణ్యం నందు ధర్మప్రభువును దర్శించుకొంటే సాధారణ లౌకిక ఋణములు కూడా తీరుతాయి.

దేవం గృధ్రేశ్వరం దృష్ట్వా కో న ముచ్యేత బంధనాత్ ।
ధేనుం దృష్ట్వా ధేనువనే బ్రహ్మలోకం నయేత్ పితౄన్ ॥12॥

భగవంతుడైన గృధ్రేశ్వరుని దర్శించుకొని ఎవరు మాత్రం సంసార బంధములను పోగొట్టుకోలేరు? ధేనువనంలో ఆవుయొక్క విగ్రహమును దర్శించుకొనుటవలన తమ పితృదేవతలను పితృలోకములకు పంపిస్తున్నారు.

ప్రభాసేశం ప్రభాసే చ దృష్ట్వా యాతి పరాం గతిమ్ ।
కోటీశ్వరం చాశ్వమేధం దృష్ట్వా స్యాదృణనాశనమ్ ॥13॥

ప్రభాసక్షేత్రమున ప్రభాసేశుని సేవించిన (దర్శించిన) ఉత్తమగతులను పొందగలరు. కోటీశ్వరం మరియు అశ్వమేధక్షేత్రములను దర్శించిన ప్రాకృతిక (లౌకిక) ఋణములన్నీ తీరుతాయి.

స్వర్గద్వారేశ్వరం దృష్ట్వా ముచ్యతే భవబంధనాత్ ।
రామేశ్వరం గదాలోలం దృష్ట్వా స్వర్గమవాప్నుయాత్ ॥14॥

స్వర్గద్వారేశ్వరమును దర్శిస్తే సంసారబంధములు తొలిగిపోతాయి. గదను ధరించిన స్వామిని రామేశ్వరమున దర్శించినవాడు స్వర్గం పొందుతాడు.

బ్రహ్మేశ్వరం తథా దృష్ట్వా ముచ్యతే బ్రహ్మహత్యయా ।
ముండపృష్ఠే మహాచండీం దృష్ట్వా కామానవాప్నుయాత్ ॥15॥

బ్రహ్మేశ్వరుని విగ్రహమును దర్శిస్తే బ్రహ్మహత్యాపాతకం పోతుంది. మహాచండీ విగ్రహమును ముణ్డపృష్ఠమను పర్వతమునందు దర్శించినవానికి సమస్తకోరికలు నెరవేరుతాయి.

ఫల్గీశం ఫల్గుచండీం చ గౌరీం దృష్ట్వా చ మంగలమ్ ।
గోమకం గోపతిం దేవం పితౄణామనృణో భవేత్ ॥16॥

ఫల్గీశుని, ఫల్గుచండీ, గౌరీ, మంగళా, గోమక, గోపతి ప్రభువుల విగ్రహములను దర్శించినచో పితృదేవతల ఋణం తీరిపోతుంది.

అంగరేశం చ సిద్ధేశం గయాదిత్యం గజం తథా ।
మార్కండేయేశ్వరం దృష్ట్వా పితౄణామనృణో భవేత్ ॥17॥

అట్లే అంగరేశ, సిద్ధేశ, గయాదిత్య, గజ, మార్కండేయేశ్వర క్షేత్రములను (విగ్రహములను) దర్శించినచో పితృదేవతల ఋణం తొలిగిపోతుంది.

ఫల్గుతీర్థే సరః స్నాత్వా దృష్ట్వా దేవం గదాధరమ్ ।
ఏతేన కిం న పర్యాప్తం నృణాం సుకృతికారిణామ్ ॥
బ్రహ్మలోకం ప్రయాన్తీహ పురుషానేకవింశతిమ్ ॥18॥

ఫల్గుతీర్థమునందలి సరస్సునందు పుణ్యస్నానం మరియు గదాధరుని దర్శించుకొనుట అనునవి రెండూ మంచి పనులు చేసేవారికి చాలవా! అట్లు చేయుటవలన ఇరవై ఒకటవ తరం వరకు పితృదేవతలను బ్రహ్మలోకమునకు పంపగలుగుతున్నారు.

పృథివ్యాం యాని తీర్థాని యే సముద్రాః సరాంసి చ ।
ఫల్గుతీర్థం గమిష్యన్తి వారమేకం దినే దినే ॥19॥

ఈ భూమండలమునందు వున్న పుణ్యతీర్థములు, సముద్రములు, సరస్సులు రోజుకొకసారి ఫల్గుతీర్థము నందు కలియుచున్నవి.

పృథివ్యాం చ గయా పుణ్యా గయాయాం చ గయా శిరః ।
శ్రేష్ఠం తథా ఫల్గుతీర్థం తన్ముఖం చ సురస్య హి ॥20॥

ఈ భూమండలమున గయ చాల పవిత్రమైనది. గయ యందు గయాశిరస్సు అను ప్రాంతం ఇంకను పవిత్రమైనది. అచ్చట శ్రేష్ఠమైన ఫల్గు తీర్థము కలదు. ఆ ఫల్గు తీర్థం యొక్క ముఖం వద్దే దేవతలుంటారు. (దేవతా ముఖంగా వుంటారు.)

ఉదీచి కనకానద్యో నాభితీర్థన్తు మధ్యతః ।
పుణ్యం బ్రహ్మసదస్తీర్థం స్నానాత్స్యాద్బ్రహ్మలోకదః ॥21॥

కనక అను నదికి ఉత్తరమున నాభితీర్థం కలదు. దాని మధ్యలో పవిత్రమైన బ్రహ్మసదస్సు అనే తీర్థం కలదు. అక్కడ స్నానం చేయుట వలన బ్రహ్మలోకం ప్రాప్తిస్తుంది.

కూపే పిణ్డాదికం కృత్వా పితౄణామనృణో భవేత్ ।
తథాఽక్షయవటే శ్రాద్ధం బ్రహ్మలోకం నయేత్ పితౄన్ ॥22॥

బావియందు పిండప్రదానం చేసినవాడు పితృదేవతల ఋణమును పోగొట్టుకొంటాడు. అక్షయ వటమనుచోట శ్రాద్ధం పెడితే పితృదేవతలను బ్రహ్మలోకమును పొందింపవచ్చును.

హంసతీర్థే నరః స్నాత్వా సర్వపాపైః ప్రముచ్యతే ।
కోటితీర్థే గయాలోకే వైతరణ్యాం చ గోమకే ॥
బ్రహ్మలోకం నయేత్ శ్రాద్ధీ పురుషానేకవింశతిమ్ ॥23॥

హంసతీర్థము నందు మంగళస్నానం ఆచరిస్తే సమస్తపాపములు తొలిగిపోతాయి. కోటితీర్థము నందు, గయలోకమందు, వైతరణీయందు గోముఖమునందు శ్రాద్ధం పెడితే వారి పితృదేవతలు ఇరవై ఒక్కతరముల వరకు బ్రహ్మలోకమును పొందుతారు.

బ్రహ్మతీర్థే రామతీర్థే ఆగ్నేయే సోమతీర్థకే ।
శ్రాద్ధీ రామహ్రదే బ్రహ్మలోకం పితృకులం నయేత్ ॥24॥

ఎవడైతే బ్రహ్మతీర్థమునందు, రామతీర్థమునందు, ఆగ్నేయతీర్థమునందు సోమతీర్థం లేదా రామహ్రదము నందు శ్రాద్ధం పెట్టిన వాడు తన పెద్దలనందరిని బ్రహ్మలోకము పొందేటట్లు చేస్తాడు.

ఉత్తరే మానసే శ్రాద్ధీ న భూయో జాయతే నరః ।
దక్షిణే మానసే శ్రాద్ధీ బ్రహ్మలోకం పితౄన్ నయేత్ ॥25॥

ఉత్తరమాసమున శ్రాద్ధం పెడితే అతనికి మరల జన్మ వుండదు. దక్షిణమాసమున శ్రాద్ధం పెడితే అతడు తన పెద్దలను (పితృదేవతలను) బ్రహ్మలోకమునకు చేరుస్తాడు.

భీష్మతర్పణకృత్తస్య కూటే తారయతే పితౄన్ ।
గృధ్రేశ్వరే తథా శ్రాద్ధీ పితౄణామనృణో భవేత్ ॥26॥

'భీష్మ' పర్వత శిఖరమునందు 'తర్పణం' వదిలినవాడు తన పితృదేవతలను నరకం నుండి దాటిస్తాడు. గృధ్రేశ్వరమునందు శ్రాద్ధం పితృదేవతాఋణం తొలగిపోతుంది.

శ్రాద్ధీం చ ధేనుకారణ్యే బ్రహ్మలోకం పితౄన్నయేత్ ।
తిలధేనుప్రదః స్నాత్వా ధృష్ట్వా ధేనుం న సంశయః ॥27॥

పుణ్యస్నానమాచరించి, నువ్వులను ఆవులను దానంచేసి, ప్రతిమను దర్శించి మరియు ధేనుకారణ్యమునందు శ్రాద్ధం పెట్టినవాడు తన పెద్దలను బ్రహ్మలోకమును పొందునట్లు చేయును.

ఐంద్రే వా నరతీర్థేషు వాసవే వైష్ణవే తథా ।
మహానద్యాం కృతశ్రాద్ధో బ్రహ్మలోకం నయేత్పితౄన్ ॥28॥

ఇంద్ర, నర, వాసవ, వైష్టవ తీర్థముల యందు శ్రాద్ధం పెట్టిన వారు వారి పితృదేవతలను బ్రహ్మలోకమును పొందునట్లు చేస్తారు. మహానదీ తీరమున పెట్టిన శ్రాద్ధం వలన పితరులు బ్రహ్మలోకమును పొందుదురు.

గాయత్రే చైవ సావిత్రే తీర్థే సారస్వతే తథా ।
స్నానసన్ధ్యాతర్పణకృత్ శ్రాద్ధీ చైకోత్తరం శతమ్ ॥
పితౄణాం తు కులం బ్రహ్మలోకం నయతి మానవః ॥29॥

గాయత్రి, సావిత్రి, సరస్వతి తీర్థముల యందు స్నానం సంధ్య, శ్రాద్ధం, మరియు తర్పణములు చేసినవాడు నూట ఒక్క తరముల తన పితృదేవతలను బ్రహ్మలోకమును పొందింపచేస్తాడు.

బ్రహ్మయోనిం వినిర్గచ్ఛేత్ప్రయతః పితృమానసః ।
తర్పయిత్వా పితౄన్ దేవాన్న విశేద్యోనిసంకటే ॥30॥

ఏ భక్తుడైతే (మానవుడు) పితృదేవతలను మనస్సున నిరంతరం ఆరాధించునో అతడు బ్రహ్మయోని నుండి బయటపడతాడు. పితృదేవతలకు, దేవతలకు తర్పణములు ఇచ్చుటవలన అతడు మరల పుట్టడు (పునర్జన్మ వుండదు).

తర్పణే కాకజంఘాయాం పితౄణాం తృప్తి రక్షయా ।
ధర్మారణ్యే మతంగస్య వాప్యాం శ్రాద్ధాద్ దివం వ్రజేత్ ॥31॥

కాకజంఘ అనే తీర్థమునందు తర్పణములొసగుటవలన అతడు తన పితృదేవతలను స్థిరంగా తృప్తి పరుస్తున్నాడు. ధర్మారణ్యంలో మతంగవాపిలో శ్రాద్ధం పెట్టడం ద్వారా స్వర్గాన్ని పొందవచ్చు.

ధర్మయూపే చ కూపే చ పితౄణామనృణో భవేత్ ।
ప్రమాణం దేవతాః సంతు లోకపాలాశ్చ సాక్షిణః ॥
మయాఽఽగత్య మతంగేఽస్మిన్పితౄణాం నిష్కృతిః కృతా ॥32॥

ధర్మయూప, కూప తీర్థములందు శ్రాద్ధం పెట్టిన వారు పితౄఋణం నుండి విముక్తి పొందుతారు. అతడు దేవతలను ఆహ్వానిస్తాడు, ప్రార్థిస్తాడు. ఓ దేవతలారా! ఈ రోజునేను పితృదేవతలకు శ్రాద్ధం పెట్టినట్లు మీరే సాక్షులు. లోకపాలకులు సాక్షులు. నేను ఈ మతంగ తీర్థమున పితృదేవతలకు శ్రాద్ధం పెట్టి ఊర్ధ్వలోకములను పొందునట్లు చేసితిని" అని ప్రార్థిస్తాడు.

రామతీర్థనరః స్నాత్వా శ్రాద్ధం కృత్వా ప్రభాసకే ।
శిలాయాం ప్రేతభావాః స్యుర్ముక్తాః పితృగణాః కిల ॥33॥

రామతీర్థమునందు మంగళస్నానం చేసి ప్రభాసమునందు రాతిపై శ్రాద్ధమొనరించినచో పితృదేవతలు చాల కాలంగా వున్నవారు కూడా ముక్తిని పొందుతారు.

శ్రాద్ధకృచ్చ స్వపుష్టాయాం త్రిసప్తకులముద్ధరేత్ ।
శ్రాద్ధకృన్ముణ్డపృష్ఠాదౌ బ్రహ్మలోకం నయేత్పితౄన్ ॥34॥

స్వపుష్టమనే పుణ్యతీర్థమున శ్రాద్ధం ఇరువదిఒకటవ తరం వరకు పితృదేవతలకు ముక్తిని కలుగచేస్తాడు. ఎవడైతే ముండపృష్ఠమనే పర్వతమునందు శ్రాద్ధం పెట్టునో అతడు పితృదేవతలను బ్రహ్మలోకమును పొందింపచేస్తాడు.

గయాయాం న హి తత్స్థానం యత్ర తీర్థం న విద్యతే ।
పంచకోశే గయాక్షేత్రే యత్ర యత్ర తు పిండదః ॥
అక్షయం ఫలమాప్నోతి బ్రహ్మలోకం నయేత్పితౄన్ ॥35॥

గయాక్షేత్రమునందు పవిత్రతీర్థం లేని స్థలం లేదు. గయాక్షేత్రంలో అయిదు క్రోశుల దూరం వరకు ఎక్కడ శ్రాద్ధం పెట్టినా తరగని ఫలం కలుగుతుంది. శ్రాద్ధం పెట్టినవాడు పితృదేవతలను బ్రహ్మలోకమును పొందింపచేస్తాడు.

జనార్దనస్య హస్తే తు పిండం దద్యాత్స్వయం నరః ।
ఏష పిండో మయా దత్తస్తవ హస్తే జనార్దన ॥36॥

యాత్రికుడు జనార్దనుని చేతియందు (విగ్రహము) పిండమును వుంచి ఈ విధంగా చెబుతాడు. 'ఓ జనార్దనా! నేను నీ చేతియందు పిండమునుంచుతున్నాను.

పరలోకం గతే మోక్షమక్షయ్యముపతిష్ఠతామ్ ।
బ్రహ్మలోక మవాప్నోతి పితృభిః సహ నిశ్చితమ్ ॥37॥

నేను ఇతరలోకములకు వెళ్ళునపుడు నాకు శాశ్వతమైన ముక్తిని ప్రసాదించు, అతడు తప్పనిసరిగా తన పితృదేవతలతో బ్రహ్మలోకమును పొందుతాడు.

గయాయాం ధర్మపృష్ఠే చ సరసి బ్రహ్మణస్తథా ।
గయా శీర్షేఽక్షయవటే పితౄణాం దత్తమక్షయమ్ ॥38॥

గయయందు, ధర్మపృష్ఠమందు, బ్రహ్మసరస్సునందు పితృదేవతలకు పిండప్రదానం చేయుటవలన, గయశీర్షమందు, అక్షయవటమందు పిండప్రదానం చేయుట వలన వారికి శాశ్వతముక్తి కలుగుతుంది.

ధర్మారణ్యం ధర్మపృష్ఠం ధేనుకారణ్యమేవ చ ।
దృష్ట్వైతాని పితుశ్చార్థం వంశాన్వింశతిముద్ధరేత్ ॥39॥

ధర్మారణ్యం, ధర్మపృష్ఠం, ధేనుకారణ్యం మొదలగు తీర్థములను దర్శించుకొని, అచ్చట పితృదేవతలకు అర్ఘ్యప్రదానం చేయుటవలన ఇరువది తరములవారు ఊర్ధ్వలోకములను పొందుతారు.

బ్రహ్మారణ్యం మయనద్యాః పశ్చిమే భాగ ఉచ్యతే ।
పూర్వే బ్రహ్మసదో భాగో నాగాద్రి భరతాశ్రమః ॥40॥

మయనదికి పశ్చిమ భాగమున బ్రహ్మారణ్యమున్నది. అట్లే తూర్పుభాగంలో బ్రహ్మసదస్సు, నాగాద్రి మరియు భారతాశ్రమం వున్నాయి.

భరతస్యాశ్రమే శ్రాద్ధీ మతంగస్య పదే భవేత్ ।
గయా శీర్షాద్దక్షిణతో మహానద్యాశ్చ పశ్చిమః ॥41॥

తత్స్మృతశ్చమ్పకవనం తత్ర పాండు శిలాస్తి హి ।
శ్రాద్ధీ తత్ర తృతీయాయాం నిశ్చిరాయాశ్చ మండలే ॥
మహాహ్రదే చ కౌశిక్యామక్షయం ఫలమాప్నుయాత్ ॥42॥

భరత ఆశ్రమమునందు మతంగ ప్రాంతమున శ్రాద్ధం పెట్టాలి. అచట చంపకవనమనే పేరుగల పవిత్ర స్థలం కలదు. ఇది గయశీర్షకు దక్షిణభాగమున వున్నది. మరియు 'మహానది' పశ్చిమమున వున్నది. అచ్చట పాండుశిల కలదు. శుక్లపక్ష తదియనాడు అచ్చట 'నిశ్చిర' అనే ప్రాంతమున అట్లే 'కౌశికీ' అను పవిత్రకుండమునందు శ్రాద్ధం పెట్టుదురో వారికి శాశ్వతసుఖములు, సంపదలు కలుగుతాయి.

వైతరణ్యాదుత్తరతస్తృతీయాఖ్యో జలాశయః ।
పదాని తత్ర క్రౌంచస్య శ్రాద్ధీ స్వర్గం నయేత్పితౄన్ ॥43॥

వైతరణికి ఉత్తరభాగమున 'తృతీయా' అను ఒక పవిత్రసరస్సు కలదు. అక్కడ పవిత్ర స్థలము క్రౌంచపాదమనునది కలదు. ఎవరైతే అక్కడ శ్రాద్ధం పెట్టుదురో వారు పితృదేవతలను స్వర్గమునకు పంపుతారు.

క్రౌంచపాదాదుత్తరతో నిశ్చిరాఖ్యో జలాశయః ।
సకృద్ గయాభిగమనం సకృత్పిండప్రపాతనమ్ ॥
దుర్లభం కిం పునర్నిత్యమస్మిన్నేవ వ్యవస్థితః ॥44॥

క్రౌంచపాదమునకు ఉత్తరభాగమున 'నిశ్చిర' అనే పవిత్ర సరస్సు కలదు. ఒకసారి గయ క్షేత్రమును దర్శించి, పిండప్రదానం చేసే అరుదైన అవకాశమునకే ఇంత ఫలం వుండగా అచ్చట శాశ్వతనివాసం ఏర్పరచుకొనిన వారి సంగతి వేరే తెలుపవలెనా!

మహానద్యామాపః స్పృశ్య తర్పయేత్పితృదేవతాః ।
అక్షయాన్ప్రాప్నుయాల్లోకాన్కులంచాపి సముద్ధరేత్ ॥45॥

ఏ యాత్రికుడైతే మహానది నీటిని స్పృశించి (తాకి), పితృదేవతలకు తర్పణములు వదులుతారో అతడు శాశ్వతలోకములకు చేరుతాడు. తన వంశమును ఉద్ధరిస్తాడు.

సావిత్రే పఠ్యతే సన్ధ్యా కృతా స్యాద్ ద్వాదశాబ్దికే ।

సావిత్రీతీర్థమున సంధ్యావందనం చేస్తే పన్నెండు సంవత్సరములు చేసిన ఫలితం దక్కుతుంది.

శుక్ల కృష్ణావుభౌ పక్షౌ గయాయాం యో వసేన్నరః ।
పునాత్యా సప్తమం చైవ కులం నాస్త్యత్ర సంశయః ॥46॥

ఎవరైతే రెండు పక్షములందు (కృష్ణపక్షం, శుక్లపక్షం) గయయందు నివాసముంటారో వారు ఏడుతరముల వరకు తన వంశం వారిని పవిత్రులుగా చేస్తారు. ఈ విషయమున ఎటువంటి సందేహం లేదు.

గయాయాం ముండపృష్ఠం చ అరవిందం చ పర్వతమ్ ।
తృతీయం క్రౌంచపాదం చ దృష్ట్వా పాపైః ప్రముచ్యతే ॥47॥

ముండపృష్ఠం, అరవిందం, క్రౌంచపాదం పేర గయలో వున్న మూడు పర్వతములను దర్శించుకొంటే ఆ యాత్రికుని పాపములన్నియు పోతాయి.

మకరే వర్తమానే చ గ్రహణే చంద్రసూర్యయోః ।
దుర్లభం త్రిషు లోకేషు గయాయాం పిండపాతనమ్ ॥48॥

మకర మాసమున (జనవరి, ఫిబ్రవరి) వచ్చు చంద్రగ్రహణం మరియు సూర్యగ్రహణమున గయాక్షేత్రము నందు పిండప్రదానం చేస్తే వారికి చాల అరుదైన ఫలితములు లభించుటయే గాక అట్టివారికి చాల లాభములు కలుగుతాయి.

మహాహ్రదే చ కౌశిక్యాం మూలక్షేత్రే విశేషతః ।
గుహాయాం గృధ్రకూటస్య శ్రాద్ధం సప్త మహాఫలమ్ ॥49॥

కౌశికి వద్ద మహాహ్రదము (కుండం) నందు, మూలక్షేత్రమునందును, గృధ్రకూటమను గుహయందును శ్రాద్ధం పెట్టిన వారికి ఏడు రెట్లు ఫలితం లభిస్తుంది.

యత్ర మాహేశ్వరీ ధారా శ్రాద్ధీ తత్రానృణో భవేత్ ।
పుణ్యాం విశాలా మాసాద్య నదీం త్రైలోక్య విశ్రుతామ్ ॥
అగ్నిష్టోమమవాప్నోతి శ్రాద్ధీ ప్రాయాద్దివం నరః ॥50॥

మహేశ్వరీ నది ప్రవహించేచోట శ్రాద్ధం పెట్టినవాడు అన్ని రకములయిన లౌకిక ఋణముల నుండి విముక్తుడౌతాడు. ముల్లోకములలోను ప్రసిద్ధికెక్కిన 'విశాల' అనునదిని సందర్శించుట వలన (అతడు) 'అగ్నిష్టోమ' అను హోమంను చేయుట వలన కలిగెడి ఫలితములను పొందుతాడు. అచ్చట శ్రాద్ధం పెట్టుటవలన అతడు స్వర్గలోకమును పొందుతాడు.

శ్రాద్ధీ సోమపదే స్నాత్వా వాజపేయఫలం లభేత్ ।
రవిపాదే పిండదానా త్పతితోద్ధారణం భవేత్ ॥51॥

ఎవరైతే సోమపాదమునందు పవిత్రస్నానమాచరించి శ్రాద్ధం పెడతారో వారికి వాజపేయయాగం చేసిన ఫలితం కలుగుతుంది. సోమపాదమున పిండప్రదానం చేసిన పితృదేవతలు ఉద్ధరింపబడతారు.

యో గయాస్థో దదాత్యన్నం పితరస్తేన పుత్రిణః ।
కాంక్షతే పితరః పుత్రాన్ నరకాద్ భయభీరవః ॥52॥

గయకు వెళ్ళి పిండప్రదానం చేసే కుమారులను పితృదేవతలు కోరుకుంటారు. పితృదేవతలు వారి సంతానంలో ఎవరైనా, ఏ ఒక్కడైనా గయా క్షేత్రం దర్శించి మనను ఉద్ధరించునా? అని లేకపోతే నరకలోకంలో పడుదుమని భయంతో కోరుకొంటారు.

గయాం యాస్యతి యఃకశ్చిత్సోఽ_స్మాన్ సన్తారయిష్యతి ।
గయా ప్రాప్తం సుతం దృష్ట్వా పితౄణాముత్సవో భవేత్ ॥53॥

మన కుమారులలో ఒకరైనా గయ వెళ్ళి మనలను వుద్ధరించెదరా? అని అనుకొంటారు. గయను చేరిన కుమారుని చూచి, పితృదేవతలు అమితానందం పొంది పండుగవలె భావిస్తారు.

పద్భ్యామపి జలం స్పృష్ట్వా అస్మభ్యం కిల దాస్యతి ।
ఆత్మజో వా తదన్యో వా గయా కూపే యదా తదా ॥54॥

పితృదేవతలు ఈ విధంగా తలస్తారు. "కుమారుడు గాని, ఇతర సంబంధీకుడు గాని గయా కూపము నందు నీళ్ళలో నడుస్తూ వెళ్ళి తర్పణములు ఒసగ గలుగుదురా" అని అనుకొంటారు.

యన్నామ్నా పాతయేత్ పిండం తం నయేత్ బ్రహ్మశాశ్వతమ్ ।
పుణ్డరీకం విష్ణులోకం ప్రాప్నుయాత్ కోటితీర్థగః ॥55॥

యాత్రికుడు పితృదేవతల పేరులో ఎవరైనా బ్రాహ్మణుని తీసికొని వెళ్ళి, పిండప్రదానం అనేకసార్లు చేయవచ్చు. కోటితీర్థమును దర్శించుకొన్నవాడు పుండరీకమగు విష్ణులోకమునకు పోతాడు.

యా సా వైతరణీ నామ త్రిషు లోకేషు విశ్రుతా ।
సాఽవతీర్ణా గయాక్షేత్రే పితౄణాం తారణాయ హి ॥56॥

మూడు లోకములందు ప్రఖ్యాతి చెందిన 'వైతరణీ' అనునది పితృదేవతలను ఉద్ధరించుటకు గయాక్షేత్రమునందు అవతరించినది.

శ్రాద్ధదః పిండదస్తత్ర గోప్రదానం కరోతి యః ।
ఏకవింశతివంశాన్ స తారయేన్నాత్ర సంశయః ॥57॥

గయాక్షేత్రమునందు శ్రాద్ధం, పిండప్రదానం మరియు గోదానం చేసిన వారు ఇరవై ఒక్క తరముల తమ వంశీయులను తరింపచేస్తారు.

యది పుత్రో గయాం గచ్ఛేత్కదాచిత్ కాలపర్యయే ।
తానేవ భోజయేద్విప్రాన్ బ్రహ్మణా యే ప్రకల్పితాః ॥58॥

తండ్రి చనిపోయిన పిమ్మట కుమారుడు ఏదో సమయంలో గయను దర్శించి అచ్చట బ్రహ్మ స్వరూపులైన బ్రాహ్మణులకు భోజనములను పెట్టాలి.

తేషాం బ్రహ్మసదః స్థానం సోమపానం తథైవ చ ।
బ్రహ్మప్రకల్పితం స్థానం విప్రా బ్రహ్మప్రకల్పితాః ॥
పూజితైః పూజితాః సర్వే పితృభిః సహదేవతాః ॥59॥

వారి స్థానం బ్రహ్మసదస్సు. సోమపానం చేసేవారి స్థానం ఇదియే. పూజలు, శ్రాద్ధం మొదలగునవి బ్రహ్మచే నిర్దేశించబడినవి. బ్రాహ్మణులు కూడా బ్రహ్మచే కల్పించబడినవారే. వారిని పూజిస్తే పితృదేవతలతో సహా దేవతలను కూడ పూజించినట్లవుతుంది.

తర్పయేత్తు గయావిప్రాన్ హవ్యకవ్యైర్విధానతః ।
స్థానం దేహపరిత్యాగే గయాయాన్తు విధీయతే ॥60॥

యాత్రికుడు శాస్త్రోక్తముగా గయలో బ్రాహ్మణులను హవ్య, కవ్యములతో, ఆహార పదార్థములతో సన్మానించి, పూజించాలి. ఈ (శరీరం) పార్థివ దేహమును విసర్జించుటకు గయ చాల ఉత్తమమైన క్షేత్రం.

యః కరోతి వృషోత్సర్గం గయాక్షేత్రే హ్యనుత్తమే ।
అగ్నిష్టోమశతం పుణ్యం లభతే నాత్ర సంశయః ॥61॥

తిరుగులేని (సాటిలేని) గయాక్షేత్రమందు ఎద్దును విడిచిపెడితే వారికి వంద అగ్నిష్టోమములు(హోమము) చేసిన ఫలం దక్కుతుంది.

ఆత్మనోఽపి మహాబుద్ధిర్గయాయాం తు తిలైర్వినా ।
పిండ నిర్వపనం కూర్యాదన్యేషామపి మానవః ॥62॥

తెలివిగలవాడు గయా క్షేత్రమునందు తనకు గాని, ఇతరులకుగాని నువ్వులను ఉపయోగించకుండా పిండప్రదానములు చేయవచ్చు.

యావంతో జ్ఞాతయః పిత్ర్యా బాంధవాః సుహృదస్తథా ।
తేభ్యో వ్యాస గయా భూమౌ పిండో దేయో విధానతః ॥63॥

ఓ వ్యాసా! గయాక్షేత్రమునందు తమకు తెలిసినవారికి, పెద్దలకు, బంధువులకు, స్నేహితులకు శాస్త్రోక్త ప్రకారంగా పిండప్రదానం చేయవచ్చు.

రామతీర్థే నరః స్నాత్వా గోశతస్యాప్నుయాత్ఫలమ్ ।
మతంగవాప్యాం స్నాత్వా చ గోసహస్రఫలం లభేత్ ॥64॥

మానవుడైతే రామతీర్థమునందు పవిత్రస్నానమును ఆచరిస్తే వంద ఆవులను దానంచేసిన ఫలం దక్కుతుంది. 'మతంగ'మను కొలను నందు పుణ్యస్నానం ఆచరిస్తే వెయ్యి ఆవులను దానం చేసిన పుణ్యం లభిస్తుంది.

నిశ్చిరా సఙ్గమే స్నాత్వా బ్రహ్మలోకం నయేత్ పితౄన్ ।
వసిష్ఠస్యాశ్రమే స్నాత్వా వాజపేయం చ విందతి ॥
మహాకాశ్యాం సమావాసాదశ్వమేధఫలం లభేత్ ॥65॥

నిశ్చిరా సంగమమునందు మంగళస్నానం చేస్తే అతని పెద్దలు(పితృదేవతలు) బ్రహ్మలోకమును పొందుతారు. వసిష్ఠ ఆశ్రమమున స్నానం చేస్తే వాజపేయ యాగం చేసిన ఫలం దక్కుతుంది. ఒక సంవత్సరం పాటు 'మహాకాశీ' అను క్షేత్రమున నివాసముంటే అతనికి అశ్వమేధయాగం చేసిన ఫలం దక్కుతుంది.

పితామహస్య సరసః ప్రసృతా లోకపావనీ ।
అగ్నిష్టోమఫలం శ్రాద్ధీ స్నాత్వాఽత్ర కృతకృత్యతా ॥66॥

ప్రపంచమును అంతటిని పావనం చేసే బ్రహ్మసరస్సు అను పవిత్రనది కలదు. ఇది 'అగ్నిధార' అని ప్రసిద్ధికెక్కి కామధేనువుతో సమానంగా వున్నది. ఇక్కడ శ్రాద్ధం పెట్టిన వారు అగ్నిష్టోమమను హెూమమును చేసిన ఫలం పొందుతారు. మరియు ఇక్కడ స్నానం చేయుట వలన తమ కోర్కెలు సాధించవలసినవి నెరవేరినట్లు భావిస్తారు.

శ్రాద్ధీ కుమారధారాయా మశ్వమేధఫలం భవేత్ ।
కుమారమభిశమ్యాథ మహాముక్తిమవాప్నుయాత్ ॥67॥

'కుమారధారా' క్షేత్రమున శ్రాద్ధం పెట్టుటవలన అశ్వమేధయాగం చేసినఫలము లభిస్తుంది. సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకున్నచో మోక్షమును పొందుతారు.

సోమకుండే నరః స్నాత్వా సోమలోకం చ గచ్ఛతి ।
సంవర్తస్య నరో వాప్యాం సుభగః స్యాత్తు పిండదః ॥68॥

సోమకుండమునందు మంగళస్నానం చేసినవారు చంద్రలోకమును చేరతారు. 'సంవర్త' మను సరస్సునందు పిండప్రదానం చేసిన యెడల చాల అదృష్టవంతుడౌతాడు.

ధౌతపాపో నరో యాతి ప్రేతకుండే చ పిండదః ।
దేవనద్యాం లేలిహానే మథనే జానుగర్తకే ॥69॥

ఏవమాదిషు తీర్థేషు పిండదస్తారయేత్ పితౄన్ ।
నత్వా దేవం వసిష్ఠేశం ప్రభూతమృణసంచయమ్ ॥70॥

ప్రేతకుండమునందు పిండప్రదానం చేసినవాని పాపములన్నియు నశిస్తాయి. క్రింది తీర్థములు దేవనదీ, లేలిహాన, మథన, జానుగర్తకము మొదలగు. వాటి యందు పిండప్రదానములు చేసేవారు అట్లు చేసిన పితృదేవతలను తరింపచేసినవారు అవుతారు. వసిష్ఠేశుని (దేవుని) నమస్కరించుట వలన ఎంతో కాలంగా పేరుకుపోయిన లౌకిక ఋణములన్నీ తీరతాయి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే గయామాహాత్మ్యం నామ త్ర్యశీతితమోఽధ్యాయః ॥83॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు గయా మాహాత్మ్యం అనే పేరు గల ఎనబైమూడవ అధ్యాయం సమాప్తం.



చతురశీతీతమోఽధ్యాయః – ఎనబై నాల్గవ అధ్యాయం

గయామాహాత్మ్యమ్ – గయామాహాత్మ్యం

బ్రహ్మోవాచ – బ్రహ్మ చెప్పాడు.

ఉద్యతస్తు గయాం గన్తుం శ్రాద్ధం కృత్వా విధానతః ।
విధాయకాపటం వేశం గ్రామస్యాపి ప్రదక్షిణమ్ ॥1॥

తతో గ్రామాన్తరం గత్వా శ్రాద్ధ శేషస్య భోజనమ్ ।
కృత్వా ప్రదక్షిణం గచ్ఛేత్ప్రతిగ్రహ వివర్జితః ॥2॥

గయాక్షేత్రం దర్శించుకొనదలచినవాడు శాస్త్రోక్తంగా శ్రాద్ధం పెట్టాలి. అపుడు అతడు మారువేషంలో గ్రామమున తిరగాలి. తరువాత గ్రామమునకు వెళ్ళేటపుడు శ్రాద్ధం తరువాత మిగిలిన పదార్థములనే తీసికొని వెళ్ళాలి. గ్రామం చుట్టూ తిరుగాలి. తను గయకు ప్రయాణం అయినపుడు దానంగా పొందిన దానిని వెంట తీసికొనవెళ్ళరాదు.

గృహాచ్చలితమాత్రస్య గయాయాం గమనం ప్రతి ।
స్వర్గారోహణసోపానం పితౄణాం తు పదే పదే ॥
ముండనం చోపవాసశ్చ సర్వతీర్థేష్వయం విధిః ॥3॥

వర్జయిత్వా కురుక్షేత్రం విశాలాం విరజాం గయామ్ ।
దివా చ సర్వదా రాత్రౌ గయాయాం శ్రాద్ధకృద్భవేత్ ॥4॥

తాను ఇంటి నుండి బయలు వెడలి, గయకు ప్రయాణం చేస్తూ వేసే ప్రతి అడుగు తన పితృదేవతలకు స్వర్గం వైపునకు (ఎక్కుటకు) ఒక అడుగు అవుతుంది. అడగడుగు అట్లు ఉపయోగపడుతుంది. ఇతరములయిన అన్ని పుణ్య క్షేత్రములందు గుండు చేయించుకొనుట, ఉపవాసముండుట మంచిది. కాని కురుక్షేత్రమునందు, విశాలయందు, విరజా తీర్థమునందు, గయయందు అట్లు చేయుట తగదు. గయయందు శ్రాద్ధం పగలు గాని రాత్రిగాని పెట్టవచ్చు.

వారణాస్యాం కృతం శ్రాద్ధం తీర్థే శోణనదే తథా ।
పునః పునర్మహానద్యాం శ్రాద్ధీ స్వర్గం పితౄన్నయేత్ ॥5॥

ఎవరైతే వారణాసి యందు, శోణనదమందు, మాటిమాటికి మహానది యందు శ్రాద్ధం పెట్టినవారు వారి పితృదేవతలు స్వర్గమును పొందునట్లు చేయుదురు.

ఉత్తరమానసం గత్వా సిద్ధిం ప్రాప్నోత్యనుత్తమమ్ ।
తస్మిన్నివర్తయేత్ శ్రాద్ధం స్నానం చైవ నివర్తయేత్ ॥
కామాన్న లభతే దివ్యాన్మోక్షోపాయం చ సర్వశః ॥6॥

ఉత్తరమానసమునకు వెళ్ళి, తిరుగులేని, అంతులేని సిద్ధిని పొందవచ్చును. యాత్రికుడు అక్కడ స్నానం చేసి శ్రాద్ధం పెడితే ఇహపరసుఖములను పొందుతాడు. మోక్షమునకు సరియగు మార్గమవుతుందది.

దక్షిణం మానసం గత్వా మౌనీ పిండాది కారయేత్ ।
ఋణత్రయాపకరణం లభేద్దక్షిణ మానసే ॥7॥

దక్షిణ మానసమును చేరిన తరువాత నిశ్శబ్దంగా పిండ ప్రదానములను, కార్యక్రమములను ఆచరించాలి. ఆ స్థలములనందు అట్లు చేయుటవలన (దక్షిణమానసము నందు) మూడు రకముల ఋణములను పోగొట్టుకొనిన వాడవుతాడు. (పితృఋణం, ఋషిఋణం, దేవతాఋణం)

సిద్ధానాం ప్రీతిజననైః పాపానాం చ భయంకరైః ।
లేలిహానైర్మహాఘోరై రక్షితైః పన్నగోత్తమైః ॥8॥

నామ్నా కనఖలం తీర్థం త్రిషు లోకేషు విశ్రుతమ్ ।
ఉదీచ్యాం ముండపృష్ఠస్య దేవర్షిగణసేవితమ్ ॥9॥

ముండపృష్ఠమునకు ఉత్తరభాగమున మూడు లోకములందును ప్రసిద్ధిచెందిన కనఖలమను పవిత్ర స్థలం తరచుగా దేవతలచేత ఋషుల చేత సేవించబడుచుండును. ప్రసిద్ధికెక్కిన పీడించు సర్పములు (పాములు) ఉన్నాయి. అవి సిద్ధ పురుషులకు ఆహ్లాదకరంగాను, పాపులకు భయంకరంగాను, చూచుటకు భీతికలిగించునవిగా తమ యొక్క చీలిక లేని నాలుకలను బయటపెడుతూ వున్నాయి.

తత్ర స్నాత్వా దివం యాతి శ్రాద్ధం దత్తమథాక్షయమ్ ।
సూర్యం నత్వా త్విదం కుర్యాత్కృత పిణ్డాది సత్క్రియః ॥10॥

అక్కడ స్నానం చేయుటవలన స్వర్గమును పొందుతారు. అచ్చట శ్రాద్ధం పెట్టుటవలన శాశ్వత సుఖములు పొందవచ్చు. సూర్యునికి నమస్కరించి పిండదానం మొదలగు పవిత్రకార్యములు ఆచరించి, ఈ విధంగా చెప్పాలి.

కవ్యవాహస్తథా సోమో యమశ్చైవార్యమా తథా ।
అగ్నిష్వాత్తా బర్హిషదః సోమపాః పితృదేవతాః ॥
ఆగచ్ఛంతు మహాభాగా యుష్మాభీ రక్షిత స్త్విహ ॥11॥

ఓ పితృదేవతలారా! కవ్యవాహ, అగ్ని, బర్హిషద, సోమప, సోమ, అర్యములారా! ఓ ఉదార స్వభావం కల దేవతలారా! రండి అయ్యా! మీ రక్షణలో నేను గయకు వచ్చి పెద్దలందరకు పిండప్రదానం చేసే కోరికతో వున్నాను. నా వంశంలోనున్న వారందరికి పిండప్రదానం చేయ తలచాను.

మదీయాః పితరో యే చ కులే జాతాః సనాభయః ।
తేషాం పిండప్రదాతాహమాగతోఽస్మి గయా మిహ ॥12॥

నా పితృదేవతలకు, నా వంశములో పుట్టిన పెద్దలకు పిండప్రదానం చేయుటకు నేను గయా క్షేత్రమునకు వచ్చాను.

కృతపిణ్డః ఫల్గుతీర్థే పశ్యేద్దేవం పితామహమ్ ।
గదాధరం తతః పశ్యేత్పితౄణామనృణో భవేత్ ॥13॥

ఫల్గుతీర్థమునందు పిండప్రదానం చేసిన తరువాత భగవంతుడైన పితామహుని, గదాధరుని అతడు దర్శిస్తాడు. అలా చేయుటవలన పితృదేవతల ఋణం తీరిపోతుంది.

ఫల్గుతీర్థే నరః స్నాత్వా దృష్ట్వా దేవం గదాధరమ్ ।
ఆత్మానం తారయే త్సద్యో దశపూర్వాన్దశాపరాన్ ॥14॥

ఫల్గుతీర్థమునందు స్నానం చేసి భగవంతుడైన గదాధరుని దర్శించుకొంటే అతడు తనను తాను వుద్ధరించుకొని పది తరముల గడిచిన క్రిందివారిని అటు రాబోవు పదితరములపైవారిని ఉద్ధరిస్తాడు.

ప్రథమే హి విధిః ప్రోక్తో ద్వితీయదివసే వ్రజేత్ ।
ధర్మారణ్యం మతంగస్య వాప్యాం పిండాది కృద్భవేత్ ॥15॥

నేను మొదటిరోజు చేయవలసిన కార్యక్రమమును వివరించాను. రెండవ రోజు ఆ యాత్రికుడు ధర్మారణ్యమునకు వెళ్ళి మతంగ సరస్సు(బావి) దగ్గర పిండప్రదానములు మొదలగునవి చేయాలి.

ధర్మారణ్యం సమాసాద్య వాజపేయఫలం లభేత్ ।
రాజసూయాశ్వమేధాభ్యాం ఫలం స్యాద్ బ్రహ్మతీర్థకే ॥16॥

ధర్మారణ్యమును దర్శించుటవలన వాజపేయయాగం చేసిన ఫలం లభిస్తుంది. బ్రహ్మతీర్థమును దర్శించుటవలన రాజసూయ అశ్వమేధయాగములు చేసిన ఫలితం లభిస్తుంది.

శ్రాద్ధం పిండోదకం కార్యం మధ్యే వై కూపయూపయోః ।
కూపోదకేన తత్కార్యం పితౄణాం దత్తమక్షయమ్ ॥17॥

శ్రాద్ధం కాని పిండోదకం గాని బ్రహ్మతీర్థమందు యూపమునకు, బావికి మధ్య పితృదేవతలకు ఒసగాలి. బావి నీటిలో వదలిన పిండం పితృదేవతలకు శాశ్వతంగా ఇచ్చినట్లవుతుంది.

తృతీయే హి బ్రహ్మసదో గత్వా స్నాత్వాఽథ తర్పణమ్ ।
కృత్వా శ్రాద్ధాదికం పిణ్డం మధ్యే వై యూపకూపయోః ॥18॥

మూడవ రోజు అతడు బ్రహ్మసదస్సుకు వెళ్ళాలి. అక్కడ స్నానం చేసి తర్పణం, శ్రాద్ధం, పిండప్రదానం బావికి, యాగ స్థంభమునకు మధ్యలో చేయాలి.

గోప్రచారసమీపస్థా ఆబ్రహ్మ బ్రహ్మకల్పితాః ।
తేషాం సేవనమాత్రేణ పితరో మోక్షగామినః ॥
యూపం ప్రదక్షిణీకృత్య వాజపేయఫలం లభేత్ ॥19॥

బ్రహ్మచే నియమించబడిన బ్రాహ్మణులు గోప్రచారం దగ్గర వుంటారు. వారిని గౌరవించి, సేవిస్తే పితృదేవతలు మోక్షం పొందుతారు. యూపస్తంభం చుట్టూ ప్రదక్షిణ చేసిన యెడల అతనికి వాజపేయ యాగం చేసిన ఫలితం దక్కుతుంది.

ఫల్గుతీర్థే చతుర్థేఽహ్ని స్నాత్వా దేవాది తర్పణమ్ ।
కృత్వా శ్రాద్ధం గయాశీర్షే దేవ రుద్ర పదాదిషు ॥20॥

నాల్గవ రోజున స్నానం చేసి, తర్పణం, శ్రాద్ధం గయా శీర్షమునందలి రుద్రుని యొక్క దేవాలయంలో పెట్టాలి.

పిండా న్దేహి ముఖే వ్యాస పంచాగ్నౌ చ పదత్రయే ।
సూర్యేన్దు కార్తికేయేషు కృతం శ్రాద్ధం తథాఽక్షయమ్ ॥
శ్రాద్ధం తు నవ దైవత్యం కుర్యాద్ ద్వాదశదైవతమ్ ॥21॥

తరువాత ఓ వ్యాసా! అతడు పంచాగ్నియందు పిండప్రదానం చేసి, ముగ్గురు దేవతలను పూజించాలి. వారు సూర్యుడు, చంద్రుడు మరియు కార్తికేయుడు. ఆ విధంగా పెట్టిన శ్రాద్ధం శాశ్వతం. శ్రాద్ధమును తొమ్మిదిమంది దేవతలకుగాని, పన్నెండుమంది దేవతలకుగాని పెట్టాలి.

అన్వష్టకాసు వృద్ధౌ చ గయాయాం మృతవాసరే ।
అత్ర మాతుః పృథక్ శ్రాద్ధ మన్యత్ర పతినా సహ ॥22॥

'అన్వష్టకా' దినాలలో (అనగా పుష్య, మాఘ, ఫల్గుణ నెలలలో శుక్ల పక్షములందు) తొమ్మిదవ రోజున వృద్ధి దినములలో లేక చనిపోయినరోజున ఇచ్చట తల్లికి వేరుగా శ్రాద్ధం పెట్టాలి. మిగతా ప్రదేశములందు తండ్రి శ్రాద్ధంతో కలిపి పెట్టాలి.

స్నాత్వా దశాశ్వమేధే తు దృష్ట్వా దేవం పితామహమ్ ।
రుద్రపాదం నరః స్పృష్ట్వా న చేహ వర్తతే పునః ॥23॥

దశాశ్వమేధము నందు స్నానమాచరించి, పితామహుడు అనే దైవాన్ని దర్శించుకొని, రుద్రుని యొక్క పాదములు తాకితే మరల జన్మవుండదు.

త్రివర్త పూర్ణా పృథివీం దత్వా యత్ఫలమాప్నుయాత్ ।
స తత్ఫలమాప్నోతి కృత్వా శ్రాద్ధం గయాశిరే ॥24॥

గయాశిర యందు శ్రాద్ధం పెట్టుటవలన మూడు రకములయిన సదుపాయములుగల (సారవంతమైనది, నీటి వనరులకు దగ్గరగా వున్నది. సారవంతమైన) భూమిని దానము చేసినటువంటి పుణ్యము గలుగునో అటువంటి పుణ్యము కలుగుతుంది.

శమీపత్రప్రమాణేన పిండం దద్యాద్ గయాశిరే ।
పితరో యాంతి దేవత్వం నాత్ర కార్యావిచారణా ॥25॥

గయాశిరము నందు జువ్విచెట్టు ఆకు పరిమాణంలో పిండం వుండాలి. వాటిని గ్రహించిన పితృదేవతలు దైవత్వమును పొందుతారు. ఈ విషయమున ఎటువంటి సందేహం లేదు.

ముండపృష్ఠే పదం న్యస్తం మహాదేవేన ధీమతా ।
అల్పేన తపసా తత్ర మహాపుణ్యమవాప్నుయాత్ ॥26॥

ముండపృష్ఠమను పర్వతంపై ప్రభువై తెలివిగల మహాదేవుడు తన పాదమును మోపాడు. ఎవరైనా ఆ ప్రాంతమున ఏ కొద్దిపాటి తపస్సు చేసినా గొప్ప పుణ్యం లభిస్తుంది.

గయాశీర్షే తు యః పిండాన్నామ్నా యేషాం తు నిర్వపేత్ ।
నరకస్థా దివం యాన్తి స్వర్గస్థా మోక్షమాప్నుయుః ॥27॥

నరకంలో వున్న పితృదేవతలు స్వర్గమును పొందుతారు. స్వర్గంలోనున్నవారు మోక్షమును పొందుతారు. ఎప్పుడు అనగా వారిపేర్లతో గయాశీర్షమునందు పిండప్రదానములు జరిపితే అలా జరుగుతుంది.

పంచమేఽహ్ని గదా లోకే స్నాత్వా వటతలే తతః ।
పిణ్డం దద్యా త్పితౄణాం చ సకలం తారయేత్కులమ్ ॥28॥

అయిదవ రోజున గదాలోకమునందు స్నానం చేసి మర్రి చెట్టు మొదలులో పిండప్రదానం చేయాలి. అట్లు చేయుటవలన తన వంశంలోని పితృదేవతలనందరిని నరకం నుండి దాటించగలడు.

వటమూలం సమాసాద్య శాకేనోష్ణోదకేన చ ।
ఏకస్మిన్భోజితే విప్రే కోటిర్భవతి భోజితా ॥29॥

మర్రిచెట్టు యొక్క మొదటిలో (మూలము దగ్గర) కనీసం ఒక బ్రాహ్మణునికైనా శాకాహారములతో భోజనం పెట్టి, వేడి నీరును ఇస్తే అది కోటిమంది బ్రాహ్మణులకు భోజనం పెట్టినంత ఫలితం నిస్తుంది.

కృతే శ్రాద్ధేఽక్షయవటే దృష్ట్వా చ ప్రపితామహమ్ ।
అక్షయాన్లభతే లోకాన్కులానా ముద్ధరేచ్చ తమ్ ॥30॥

అక్షయవటము నందు శ్రాద్ధమును పెట్టి ప్రపితామహుని (తాతతండ్రిని) చూస్తే అతనికి శాశ్వత లోకములు సిద్ధిస్తాయి. తాను నూరు తరములవారిని ఉద్ధరిస్తాడు.

ఏష్టవ్యాః బహవః పుత్రా యద్యేకోఽపి గయాం వ్రజేత్ ।
యజేద్వా అశ్వమేధేన నీలం వా వృషముత్సృజేత్ ॥31॥

తల్లిదండ్రులు చాల మంది కుమారులు కలగవలెనని కోరుకుంటారు. ఎందుకనగా తాము చనిపోయిన పిదప వారిలో ఏ ఒక్కడైనా గయవెళ్ళి అశ్వమేధయాగం చేయకపోతాడా?, నల్లని ఎద్దును దానం చేయకపోతాడా? అని ఆశతో వుంటారు.

ప్రేతః కశ్చిత్సముద్దిశ్య వణిజం కంచిదబ్రవీత్ ।
మమ నామ్నా గయాశీర్షే పిండ నిర్వపనం కురు ॥
ప్రేత బాధా ద్విముక్తః స్యాత్స్వర్గదో దాతురేవ చ ॥32॥

ఒక ప్రేతం ఒకనాడు ఒక వర్తకుని ఉద్దేశించి యిట్లు పలికింది. "దయవుంచి గయాశీర్షము నందు నాపేరుతో పిండప్రదానం చేయి. నాకు ప్రేతస్వరూపం పోతుంది. పిండప్రదానం చేసినవారు స్వర్గమును పొందుతారు.

శ్రుత్వా వణిగ్గయా శీర్షే ప్రేతరాజాయ పిండకమ్ ।
ప్రదదానుజైః సార్ధం స్వపితృభ్యస్తతో దదౌ ॥33॥

ఆ విషయం విని వర్తకుడు ప్రేతరాజుకు పిండప్రదానం చేసి, అనంతరం తన పితృదేవతలకు సోదరునితో కలిసి పిండప్రదానం చేశాడు.

సర్వే ముక్తా విశాలోఽపి సపుత్రోఽభూచ్చ పిండదః ।
విశాలాయాం విశాలోఽభూ ద్రాజపుత్రోఽబ్రవీత్ ద్విజాన్ ॥34॥

అందరికి మోక్షం లభించినది. పిండప్రదానం చేసిన 'విశాల' అను అతనికి పుత్రసంతానం కలిగింది. 'విశాల' అను దేశంలో విశాలుడను యువరాజు వుండినాడు. అతడు బ్రాహ్మణులను వుద్దేశించి పలికాడు.

కథం పుత్రాదయః స్యుర్మే విప్రశ్చోచుర్విశాలకమ్ ।
గయాయాం పిణ్డదానేన తవ సర్వం భవిష్యతి ॥
విశాలోఽయం గయాశీర్షే పిణ్డదోఽభూచ్చ పుత్రవాన్ ॥35॥

'నాకు పుత్రసంతానం ఎట్లు కలుగుతుంది?' బ్రాహ్మణులు బదులు పలికారు. 'గయాక్షేత్రము నందు పిండప్రదానం చేస్తే నీకు సంతానము కల్గుతుంది. అన్నియు నెరవేరతాయి' అన్నారు. విశాలుడు గయలో పిండప్రదానం గావించాడు. పుత్రసంతానమును పొందాడు.

దృష్ట్వాకాశే సితం రక్తం కృష్ణం పురుషమబ్రవీత్ ।
కే యూయం తేషు చైవైకః సితః ప్రోచే విశాలకమ్ ॥36॥

ఆకాశమున అతడు మూడు మానవరూపములను (ఆకారాలను) చూచాడు. వారు తెలుపు, ఎరుపు, నలుపు రంగులలో వుండినారు. ఎవరు మీరు అని అతడు అడిగాడు. వారిలో తెల్లరంగులో వున్న మానవ స్వరూపం విశాలునితో ఇలా పలికింది.

అహం సితస్తే జనక ఇన్ద్రలోకం గతః శుభాత్ ।
మమ పుత్ర పితా రక్తో బ్రహ్మహా పాపకృత్పరః ॥37॥

తెల్లగా వున్న నేను నీ తండ్రిని. చాల మంచి పనులు చేయటంవలన నేను ఇంద్రలోకమును పొందాను. ఓ కుమారా! ఈ ఎర్రని రంగు లో వున్నది నా తండ్రి. బ్రహ్మహత్యాది మహాపాపములు చేసినాడు.

అయం పితామహః కృష్ణ ఋషయోఽనేన ఘాతితాః ।
అవీచిం నరకం ప్రాప్తౌ ముక్తౌ జాతౌ చ పిండద ॥38॥

నల్లగా వున్న ఆయన నా తాతగారు. అతడు కొంతమంది ఋషులను చంపాడు. నా తండ్రి, తాతా ఇద్దరూ 'అవీచి' అను (కాంతిలేని) నరకమున పడి, నీవు పిండ ప్రదానం చేయుటవలన ముక్తి పొందారు.

ముక్తీకృతాస్తతః సర్వే వ్రజామః స్వర్గముత్తమమ్ ।
కృతకృత్యో విశాలోఽపి రాజ్యం కృత్వా దివం యయౌ ॥39॥

ఇప్పుడు మేమందరం ముక్తిని పొందాం. మేమందరం స్వర్గమునకు చేరుకొంటున్నాము. తృప్తి చెందిన విశాలుడు కూడా కొంత కాలం రాజ్యపాలన చేసి, స్వర్గాన్ని పొందాడు.

యేఽస్మత్కులే తు పితరో లుప్తపిండోదక క్రియాః ।
యే చాప్యకృతచూడాస్తు యే చ గర్భాద్వినిఃసృతాః ॥40॥

యేషాం దాహో న క్రియతే యేఽగ్నిదగ్ధాస్తథాపరే ।
భూమౌ దత్తేన తృప్యంతు తృప్తా యాంతు పరాం గతిమ్ ॥41॥

పితా పితామహశ్చైవ తథైవ ప్రపితామహః ।
మాతా పితామహీ చైవ తథైవ ప్రపితామహీ ॥42॥

తథా మాతామహశ్చైవ ప్రమాతామహ ఏవ చ ।
వృద్ధ ప్రమాతామహశ్చాథ మాతామహీ తతః పరమ్ ॥43॥

ప్రమాతామహీ చ తథా వృద్ధప్రమాతామహీతి వై ।
అన్యేషాంచైవ పిండోఽయ మక్షయ్య ముపతిష్ఠతామ్ ॥44॥

భక్తుడు ఈ విధంగా మరల మరల అనుకొంటాడు. మన వంశంలో పిండ ఉదకములకు నోచుకోనివారు, కేశ ఖండనం (పట్టెవెంట్రుకలు) కాకముందే చనిపోయిన చంటిపిల్లలు, కడపులోనే వుండి ఇంక పుట్టబోవువారు, ఎవరైతే సరిగా దహనం గాబడరో వారు, అగ్నిప్రమాదంలో మంటలలో చనిపోయినవారు, ఈ భూలోకంలో శాస్త్రోక్తంగా చేయబడిన పిండప్రదానం వలన తృప్తి పడి మోక్షం పొందాలి. ఈ పిండప్రదానంగా వారు శాశ్వతంగా ముక్తిని పొందుదురుగాక! వారు తండ్రి, తాత, ముత్తాత, తల్లి, నాయనమ్మ, ముత్తమ్మ, తల్లితండ్రి, తల్లి తాత, తల్లిముత్తాత, అమ్మమ్మ అమ్మమ్మ తల్లి, అమ్మమ్మ అమ్మమ్మ మరియు ఇతర బంధువులు మోక్షం పొందాలని పదే పదే కోరుకొంటారు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే గయామాహాత్మ్యం నామ చతురశీతతమోఽధ్యాయః ॥84॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు గయామాహాత్మ్యం అనే పేరుగల ఎనబై నాల్గవ అధ్యాయం సమాప్తం.

పంచాశీతితమోఽధ్యాయః - ఎనబై ఐదవ అధ్యాయం

గయామాహాత్మ్యమ్ - గయామాహాత్మ్యం

బ్రహ్మోవాచ - బ్రహ్మ పలికాడు.

స్నాత్వా ప్రేతశిలాదౌ తు వరుణాస్థామృతేన చ ।
పిణ్డం దద్యాదిమైర్మంత్రైరావాహ్య చ పితౄన్వరాన్ ॥1॥

ప్రేతశిల మొదలగు చోట్ల స్నానం చేసి, వరుణతీర్థమునందలి అమృతంతో సమానమైన పవిత్రజలంతో పితృదేవతలను ఈ క్రింది మంత్రములతో ప్రోక్షించి పిండప్రదానం చేయాలి.

అస్మత్కులే మృతా యే చ గతిర్యేషాం న విద్యతే ।
తేషామావాహయిష్యామి దర్భపృష్ఠే తిలోదకైః ॥2॥

చనిపోయిన తరువాత మోక్షము పొందని నా వంశం వారినందరిని పవిత్రజలములతో నువ్వులతో నేను ఈ దర్భగడ్డి (పరక) మీద ఆహ్వానిస్తున్నాను.

మాతామహకులే యే చ మాతృవంశే చ యే మృతాః ।
తేషాముద్ధరణార్థాయ ఇమం పిండం దదామ్యహమ్ ॥3॥

నా తండ్రి కుటుంబంలో చనిపోయినవారిని, నాతల్లి కుటుంబంలో చనిపోయినవారిని వుద్ధరించుటకు నేను ఈ పిండప్రదానం చేస్తున్నాను.

మాతామహకులే యే చ గతిర్యేషాం న విద్యతే ।
తేషాముద్ధరణార్థాయ ఇమం పిండం దదామ్యహమ్ ॥4॥

తల్లి తండ్రిగారి కుటుంబంలో మరణించినవారిని వుద్ధరించుటకు నేను ఈ పిండప్రదానం చేస్తున్నాను.

అజాతుదన్తా యే కేచిద్యే చ గర్భే ప్రపీడితాః ।
తేషాముద్ధరణార్థాయ ఇమం పిణ్డం దదామ్యహమ్ ॥5॥

చిన్నతనములో చనిపోయినవారికి (సరిగా పళ్ళు కూడా రాని వారు) మరియు ఇంకను గర్భము నందే వున్నవారు (చనిపోయిన వారికి) నేను ఈ పిండమును పెడుతున్నాను.

బంధువర్గాశ్చ యే కేచిన్నామగోత్ర వివర్జితాః ।
స్వగోత్రే పరగోత్రే వా తేషాం పిండః ప్రకల్పితః ॥6॥

చుట్టములలో ఎవరైనా పేరు, గోత్రములను మరచివుంటే వారు మరణించినచో వారు తన గోత్రమైనా, ఇతరగోత్రమైనా వారిని వుద్ధరించుటకు పిండప్రదానం చేస్తున్నాను.

ఉద్బంధన మృతా యే చ విషశస్త్ర హతాశ్చ యే ।
ఆత్మోపఘాతినో యే చ తేభ్యః పిండం దదామ్యహమ్॥ 7॥

ఆత్మహత్య చేసుకొన్నవారిని (ఉరివేసుకొని) విషప్రయోగం, ఆయుధముల వలన మరణించినవారిని వుద్ధరించుటకు నేను ఈ పిండమును పెడుతున్నాను.

అగ్నిర్దాహే మృతా యే చ సింహవ్యాఘ్ర హతాశ్చ యే ।
దంష్ట్రిభిః శృంగిభిర్వాపి తేషాం పిండం దదామ్యహమ్ ॥8॥

అగ్నిప్రమాదంలో మరణించినవారికి, సింహం, పులి బారినపడి మరణించిన వారికి, కోరలు కొమ్ములు కలిగిన పశువులచే చంపబడినవారికి నేను ఈ పిండప్రదానం చేస్తున్నాను.

అగ్నిదగ్ధాశ్చ యే కేచిన్నాగ్ని దగ్ధా స్తథాపరే ।
విద్యుచ్చోరహతా యే చ తేషాం పిండం దదామ్యహమ్ ॥9॥

నేను దహన సంస్కారములు సరిగా జరిగినవారికి, జరగనివారలకు, విద్యుత్ వలన చనిపోయినవారికి, బందిపోటుదొంగలచే చంపబడినవారికి ఈ పిండప్రదానం చేస్తున్నాను.

రౌరవే అంధతామిస్రే కాలసూత్రే చ యే మృతాః ।
తేషాముద్ధరణార్థాయ ఇమం పిణ్డం దదామ్యహమ్ ॥10॥

రౌరవ, అన్ధతామిస్ర, కాలసూత్రములనే నరకములందు యాతనలను అనుభవించువారిని వుద్ధరించుటకు నేను ఈ పిండమును పెడుతున్నాను.

అసిపత్రవనే ఘోరే కుంభీపాకే చ యే మృతాః ।
తేషాముద్ధరణార్థాయ ఇమం పిండం దదామ్యహమ్॥ 11॥

భయంకరమైన అసిపత్రవనం, కుంభీపాకం అను నరకములందు బాధలు అనుభవించువారిని వుద్ధరించుటకు నేను ఈ పిండమును పెడుతున్నాను.

అన్యేషాం యాతనాస్థానాం ప్రేతలోక నివాసినామ్ ।
తేషాముద్ధరణార్థాయ ఇదం పిణ్డం దదామ్యహమ్ ॥12॥

నరకలోకమునందు బాధలు అనుభవించుచున్నవారికి, అనుభవించినవారికి వారిని ఊర్ధ్వలోకములకు పంపుటకు నేను ఈ పిండమును పెట్టుచున్నాను.

పశుయోనిం గతా యే చ పక్షి కీటసరీసృపాః ।
అథవా వృక్షయోనిస్థాస్తేభ్యః పిణ్డం దదామ్యహమ్ ॥13॥

పశువులగను, పక్షులుగను, ప్రాకే జంతువులుగను (పాములు మొదలగునవి), వృక్షములుగను పుట్టినవారిని వుద్ధరించుటకు నేను ఈ పిండమును పెడుతున్నాను.

అసంఖ్యా యాతనా సంస్థా యే నీతా యమశాసనైః ।
తేషాముద్ధరణార్థాయ ఇమం పిణ్డం దదామ్యహమ్ ॥14॥

యమధర్మరాజు ఆజ్ఞలను అనుసరించి అనేకరకముల నరకయాతనలు అనుభవించుచున్నవారిని, వుద్ధరించుటకు నేను ఈ పిండప్రదానం చేస్తున్నాను.

జాత్యంతరసహస్రేషు భ్రమన్తి స్వేన కర్మణా ।
మానుష్యం దుర్లభం యేషాం తేభ్యః పిణ్డం దదామ్యహమ్ ॥15॥

మానవజన్మ దుర్లభమై చెడ్డకర్మల ఫలితములవలన మరల మరల లెక్కలేనన్ని సార్లు ఇతరజీవులుగా పుట్టువారిని వుద్ధరించుటకు నేను పిండమును పెడుతున్నాను.

యే బాంధవ్యాఽబాంధవా యేఽస్య జన్మని బాంధవాః ।
తే సర్వే తృప్తిమాయాంతు పిండదానేన సర్వదా ॥16॥

నాకు బంధువులు, కాని వారు, లేక పూర్వజన్మలో బంధువులు, బంధువులుకాని వారు అందరుకూడా నా ఈ పిండప్రదానం వలన శాశ్వతంగా తృప్తి పొందుదురు గాక!

యే కేచిత్ప్రేతరూపేణ వర్తంతే పితరో మమ ।
తే సర్వే తృప్తి మాయాంతు పిణ్డదానేన సర్వదా ॥17॥

నా యొక్క పూర్వీకులలో ఇంకను ప్రేతములుగా వున్నవారు నా ఈ పిండప్రదానం వలన శాశ్వతంగా తృప్తి పొందుదురు గాక!

యే మే పితృకులే జాతాః కులే మాతుస్తథైవ చ ।
గురుశ్వశురబంధూనాం యే చాన్యే బాన్ధవాః మృతాః ॥18॥

యే మే కులే లుప్తపిండాః పుత్రదార వివర్జితాః ।
క్రియాలోప గతా యే చ జాతాంధాః పంగవస్తథా ॥19॥

విరూపా ఆమగర్భా యే జ్ఞాతాజ్ఞాతాః కులే మమ ।
తేషాం పిండం మయా దత్త మక్షయ్యముపతిష్ఠతామ్ ॥20॥

నేను చేస్తున్న ఈ పిండప్రదానం శాశ్వతమైన ప్రయోజనం ఈ క్రిందివారికి చేకూర్చుగాక! వారు ఎవరనగా, నా తండ్రి వంశస్థులు, నా తల్లి యొక్క వైపువారు, గురువుగారికి సంబంధించినవారు, మామగారికి సంబంధించినవారు, బంధువులు, వారికి సంబంధించినవారు, చనిపోయినవారు, పిండప్రదానమునకు నోచుకోనివారు, సంతానం, భార్యలేని వారు, క్రియాలోపం చేసినవారు, పుట్టుకతో గ్రుడ్డివారు, కుంటివారు, కురూపి అయినవారు, గర్భంలో చనిపోయినవారు, వారు నాకు తెలిసిన, తెలియక పోయిన వారందరికిని నేను ఈ పిండప్రదానం చేస్తున్నాను.

సాక్షిణః సంతు యే దేవా బ్రహ్మేశానాదయస్తథా ।
మయా గయాం సమాసాద్య పితౄణాం నిష్కృతిః కృతా ॥21॥

ఆగతోఽహం గయా దేవ పితృకార్యే గదాధర ।
తన్మే సాక్షీ భవస్త్వాద్య అనృణోఽహమృణత్రయమ్ ॥22॥

ఓ దేవతలారా! మీరే సాక్షీభూతులు కండు. బ్రహ్మ, ఈశానుడు, ఇతర దేవతలు సాక్షులుగా నిలవండి. నేను గయాక్షేత్రమునకు వచ్చి పితృకార్యములు నెరవేర్చాను. ఓ గదాధర! పితృదేవతలకు పిండప్రదానాది కార్యములను నెరవేర్చుటకు నేను గయకు వచ్చాను. ఈ రోజున నీవు కూడా సాక్షిగా వుండు. నేను ఇప్పటికి మూడు ఋణములను తీర్చుకొన్నాను.

మహానదీ బ్రహ్మసరోఽక్షయోవటః ప్రభాసముద్యన్త మహా గయాశిరః ।
సరస్వతీ ధర్మక ధేనుపృష్ఠా ఏతే కురుక్షేత్ర గతా గయాయామ్ ॥23॥

గయలో వున్న పవిత్రస్థలములు మహానదీ, బ్రహ్మసరస్సు అక్షయవటం, ప్రభాస, గయాశిర, సరస్వతీ, ధర్మారణ్యం, ధర్మపృష్ఠం ఇవి అన్నియు పవిత్ర కురుక్షేత్రంతో సమానం.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే గయామాహాత్మ్యం నామ పంచాశీతితమోఽధ్యాయః ॥85॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు గయామాహాత్మ్యం అనే పేరుగల ఎనబై ఐదవ అధ్యాయం సమాప్తం.



షడశీతితమోஉధ్యాయః – ఎనబై ఆరవ అధ్యాయం

గయామాహాత్మ్యమ్ – గయామాహాత్మ్యం

బ్రహ్మోవాచ – బ్రహ్మ పలికాడు.

యే యం ప్రేత శిలా ఖ్యాతా గయాయాం సా త్రిధా స్థితా ।
ప్రభాసే ప్రేతకుండే చ గయాసుర శిరస్యపి ॥1॥

ధర్మేణ ధారితా భూత్యై సర్వదేవమయీ శిలా ।
ప్రేతత్వం యే గతా నృణాం మిత్రాద్యా బాంధవాదయః ॥
తేషాముద్ధరణార్థాయ యతః ప్రేతశిలాగతః ॥2॥

'ప్రేతశిల' గా ప్రసిద్ధి కెక్కిన ప్రాంతం మూడు విభాగములుగా తెలుస్తోంది. ప్రభాసం, ప్రేతకుండం గయాసురశిరస్సు, ఇది సముద్రములోనికి చొచ్చుకొని వెళ్ళిన పర్వత ప్రాంతం. ధర్మమునకే ఇచ్చట పెద్దపీట. దీనిని ప్రేతశిల అంటారు. ఇచ్చట ప్రేతలకు ఊర్ధ్వలోకములు, తన బంధువులకు, స్నేహితులకు ప్రేతరూపంలో వున్నవారికి పిండప్రదానం చేస్తారు. ఇక్కడ సమస్తదేవతలు నివసిస్తారు.

అతోஉత్ర మునయో భూపా రాజపత్న్యాదయః సదా ।
తస్యాం శిలాయాం శ్రాద్ధాది కర్తారో బ్రహ్మలోకగాః ॥3॥

అందువలననే ఆ పర్వతం (కొండ)పైన మునులు, రాజులు, రాణులు శ్రాద్ధం పెడతారు. వారు బ్రహ్మలోకమును కూడా పొందారు.

గయాసురస్య యన్ముండం తస్య పృష్ఠే శిలా యతః ।
ముండపృష్ఠో గిరిస్తస్మా త్సర్వదేవమయో హ్యయమ్ ॥4॥

గయాసురుని కపాలం పడిన పర్వతప్రాంతమును ముండపృష్ఠమంటారు. ఇచ్చట కూడా సమస్త దేవతలు నివసిస్తారు.

ముండపృష్ఠస్య పాదేషు యతో బ్రహ్మశిరోముఖాః ।
అరవిందవనం తేషు తేన చౌరోపలక్షితః ॥5॥

ముండపృష్ఠం యొక్క (పర్వతం) మొదటిలో బ్రహ్మ సరస్సు మొదలైనవి బాగుగా పెరిగిన మరియు అరవిందమనే అడవితో కప్పబడిన సరస్సులు కలవు.

అరవిందో గిరి ర్నామ క్రౌంచ పాదాంకితో యతః ।
తస్మాద్ గిరిః క్రౌంచ పాదః పితౄణాం బ్రహ్మలోకదః ॥6॥

క్రౌంచపక్షి యొక్క పాదములచే గుర్తింపబడిన అరవిందమను అడవిలోని కొండను 'క్రౌంచపాదం' అంటారు. అక్కడ యాత్రికుడు పిండప్రదానం చేసి పితృదేవతలకు బ్రహ్మలోకప్రాప్తి కలిగిస్తాడు.

గదాధరాదయో దేవా ఆద్యా ఆదౌ వ్యవస్థితాః ।
శిలారూపేణ చావ్యక్తా స్తస్మా ద్దేవమయీ శిలా ॥7॥

ఆదిదేవుడైన గదాధరుడు మరియు ఇతర దేవతలు అక్కడ రాతిప్రతిమలయందు నెలకొని వున్నారు. అందుచేత ఆ కొండ పూర్తిగా దైవత్వంతో కూడి యున్నది. సర్వదేవతామయం.

గయాశిరశ్ఛాదయిత్వా గురుత్వాదాస్థితా శిలా ।
కాలాంతరేణ వ్యక్తశ్చ స్థిత ఆదిర్గదాధరః ॥8॥

మహారుద్రాది దేవైస్తు అనాదినిధనో హరిః ।
ధర్మసంరక్షణార్థాయ అధర్మాది వినష్టయే ॥9॥

ఎక్కువ బరువుగా వున్న గదాధరుని విగ్రహం క్రింద గయాసురుని తలను దహనం చేశారు. కాలక్రమమున అచ్చట మొదలు, చివర (అనాది మధ్య) ఆది మధ్య అంతములు లేని శ్రీహరి మహారుద్రుడు మరియు ఇతర దేవతలతో అక్కడ అర్చామూర్తిగా ఆవిర్భవించాడు. ధర్మమును రక్షించుటకు, అధర్మమును నాశనం చేయుటకు అచ్చట గదాధరుని రూపమున వెలిశాడు.

దైత్యరాక్షసనాశార్థం మత్స్య పూర్వం యథాఽభవత్ ।
కూర్మో వరాహో నృహరి ర్వామనో రామ ఊర్జితః ॥10॥

యథా దాశరథీరామః కృష్ణో బుద్ధోఽథ కల్క్యపి ।
తథా వ్యక్తోఽవ్యక్తరూపీ ఆసీదాదిర్గదాధరః ॥11॥

శ్రీ మహావిష్ణువు మత్స్య, కూర్మ, వరాహ, నారసింహ, వామన, పరశురామ, దశరథుని కుమార శ్రీరామచంద్ర, కృష్ణ, బుద్ధ, కల్కి అవతారములను ఎత్తి, రాక్షసులను నరహంతకులను నాశనం చేశాడు. అదే విధంగా గయయందు కూడా తెలియజాలని, ఆత్మజ్ఞానం చేత తెలియదగిన రూపం కలిగిన గదాధరుడుగా వెలిసినాడు.

ఆదిరాదౌ పూజితోఽత్ర దేవై బ్రహ్మాదిభిర్యతః ।
పాద్యా ద్యైర్గంధపుష్పాద్యైరత ఆదిర్గదాధరః ॥12॥

ఇక్కడ దేవుని గదాధరుని 'ఆది' అంటారు. ఎందువలననగా ఆయన బ్రహ్మ మొదలగు దేవతలచే పాద్యం (నీరువదలుట), సువాసనతో గూడిన పువ్వులతో ఇచ్చట మొదటగా పూజ అందుకుంటాడు.

గదాధరం సురైః సార్ధ మాద్యం గత్వా దదాతి యః ।
అర్ఘ్యపాత్రం చ పాదం చ గంధపుష్పం చ ధూపకమ్ ॥13॥

దీపం నైవేద్య ముత్కృష్టం మాల్యాని వివిధాని చ ।
వస్త్రాణి ముకుటం ఘణ్టాం చామరం ప్రేక్షణీయకమ్ ॥14॥

అలంకారాదికం పిండ మన్నదానాదికం తథా ।
తేషాం తావద్ధనం ధాన్య మాయురారోగ్యసంపదః ॥15॥

పుత్రాది సంతతి శ్రేయో విద్యార్థం కామ ఈప్సితః ।
భార్యా స్వర్గాదివాసశ్చ స్వర్గాదాగత్య రాజ్యకమ్ ॥16॥

కులీనః సర్వసమ్పన్నో రణే మార్దితశత్రవః ।
వధ బంధ వినిర్ముక్తశ్చాంతే మోక్షమవాప్నుయాత్ ॥
శ్రాద్ధ పిణ్డాది కర్తారః పితృభి ర్బ్రహ్మలోకగాః ॥17॥

బలభద్రం యోఽర్చయన్తి సుభద్రాం బలభద్రకమ్ ।
జ్ఞానం ప్రాప్య శ్రియం పుత్రాన్వ్రజంతి పురుషోత్తమమ్ ॥18॥

ఆదిదేవుడయిన గదాధరునియొక్క మూల విరాట్టుకు ఇతరదేవతలతో కలసి అర్ఘ్యం, పాద్యం, సువాసన కలిగిన పువ్వులు, దీపం, ధూపంతో నివేదన, నైవేద్యం (పదార్థములు) అధికంగా ఆరగింపు నానా రకములయిన దండలు, బట్టలు, కిరీటం, గరిట, చామరం, అద్దములు, అలంకారములు, పిండం అనేకమైన విశేషపదార్థములు మొదలగునవి సమర్పించి అర్చించినచో సంపదలు, ధాన్యం, ఆయుష్షు, ఆరోగ్యం, పిల్లలు, పుత్రసంతానం, అన్ని రకముల సంపదలు, విద్య, అన్ని కోరికలు నెరవేరుట, మంచి భార్య, స్వర్గసుఖములను అనుభవించుట, స్వర్గంనుండి మరల తిరిగి పుట్టిన తరువాత రాజ్యవిస్తరణ, ఉత్తమజన్మ, సాత్త్వికగుణములు, యుద్ధమున శత్రువులను జయించుట, మరణశిక్షలు, బంధింపబడుట, లేకుండుట, ఆఖరికి మోక్షమును పొందును. ఎవరైతే పిండప్రదానం, శ్రాద్ధం పెడతారో వారు పితృదేవతలతో బ్రహ్మలోకం చేరుతారు. బలభద్రుని, సుభద్రను పూజించిన వారికి బలం, క్షేమం, విద్య, సంపద, సంతానం లభిస్తాయి. మరియు అట్టివారు పురుషోత్తముని చేరుతారు.

పురుషోత్తమరాజస్య సూర్యస్య చ గణస్య చ ।
పుంతస్తత్ర పిండాది పితౄణాం బ్రహ్మలోకదః ॥19॥

పితృదేవతలకు పురుషోత్తమరాజు ఎదుట పిండప్రదానం చేయుటవలన, అట్లే సూర్య గణేశుల ఎదుట పిండప్రదానం చేయుటవలన పితృదేవతలు బ్రహ్మలోకములు చేరుతారు.

నత్వా కపర్ది విఘ్నేశం సర్వవిఘ్నైః ప్రముచ్యతే ।
కార్తికేయం పూజయిత్వా బ్రహ్మలోకమవాప్నుయాత్ ॥20॥

శివునికి, గణేశునికి నమస్కరించుటవలన కష్టములన్నియు తొలిగిపోతాయి. కార్తికేయుని పూజించుట వలన బ్రహ్మలోకమును చేరతారు.

ద్వాదశాదిత్యమభ్యర్చ్య సర్వరోగైః ప్రముచ్యతే ।
వైశ్వానరం సమభ్యర్చ్య ఉత్తమాం దీప్తిమాప్నుయాత్ ॥21॥

పన్నెండు మంది సూర్యులను పూజించుటవలన అన్ని రోగములు నివారించబడతాయి. అగ్నిని పూజించుట వలన మంచి దేహకాంతి లభిస్తుంది.

రేవంతం పూజయిత్వాऽథ అశ్వానాప్నోత్యనుత్తమాన్ ।
అభ్యర్చ్యేంద్రం మహైశ్వర్యం గౌరం సౌభాగ్యమాప్నుయాత్ ॥22॥

రేవంతుని పూజించుట వలన నాణ్యమైన అశ్వం లభిస్తుంది. ఇంద్రుని పూజించుట వలన అమితమైన సంపదలు, గౌరీ దేవిని పూజించుటవలన మంచి అదృష్టం కలుగుతాయి.

విద్యాం సరస్వతీం ప్రార్చ్య లక్ష్మీం సంపూజ్య చ శ్రియమ్ ।
గరుడఞ్చ సమభ్యర్చ్య విఘ్నవృందా త్ప్రముచ్యయే ॥23॥

విద్యను, సరస్వతిని, లక్ష్మీదేవిని, శ్రీని, గరుడుని బాగుగా పూజించిన అనేకరకములైన విఘ్నములు తొలిగిపోతాయి.

క్షేత్రపాలం సమభ్యర్చ్య గ్రహబృన్దైః ప్రముచ్యతే ।
ముండపృష్ఠం సమభ్యర్చ్య సర్వకామమవాప్నుయాత్ ॥24॥

క్షేత్రపాలుని పూజించుటవలన చెడ్డ గ్రహముల బారినుండి తప్పించుకొనవచ్చును. ముండపృష్ఠమును పూజించుటవలన అన్ని కోరికలు నెరవేరతాయి.

నాగాష్టకం సమభ్యర్చ్య నాగదష్టో విముచ్యతే ।
బ్రహ్మాణం పూజయిత్వా చ బ్రహ్మలోకమవాప్నుయాత్ ॥25॥

ఎనిమిది సర్పములను పూజించుటవలన పాముకాటువలన భయం లేదు. బ్రహ్మను పూజించుట వలన బ్రహ్మలోకమును చేరతారు.

బలభద్రం సమభ్యర్చ్య బలారోగ్యమవాప్నుయాత్ ॥26॥

బలభద్రుని పూజించినవానికి బలం చేకూరుతుంది మరియు ఆరోగ్యవంతుడౌతాడు. సుభద్రను పూజించుటవలన అదృష్టవంతుడౌతాడు.

సర్వాన్కామానవాప్నోతి సంపూజ్య పురుషోత్తమమ్ ।
నారాయణం తు సంపూజ్య నరాణామధిపో భవేత్ ॥27॥

పురుషోత్తముని పూజించుటవలన అన్ని కోరికలు నెరవేరుతాయి. నారాయణుని పూజించుటవలన మనుజులలో శ్రేష్ఠుడౌతాడు.

స్పృష్ట్వా నత్వా నారసింహం సంగ్రామే విజయీ భవేత్
వరాహం పూజయిత్వా తు భూమి రాజ్యమవాప్నుయాత్ ॥28॥

నృసింహస్వామి విగ్రహమును తాకి, పూజిస్తే యుద్ధమునందు విజయమును సాధించవచ్చు. వరాహావతారమును పూజిస్తే మొత్తం భూమండలం మీద ఆధిపత్యమును పొందవచ్చు.

యో వా విద్యాధరా స్పృష్ట్వా విద్యాధరపదం లభేత్ ।
సర్వాన్కామానవాప్నోతి సంపూజ్యాది గదాధరమ్ ॥29॥

ఇద్దరు విద్యాధరుల విగ్రహములను తాకితే తానుకూడా విద్యాధరస్థానమును పొందుతాడు. మూల గదాధరుని పూజించుటవలన అన్ని కోరికలు నెరవేరుతాయి.

సోమనాథం సమభ్యర్చ్య శివలోకమవాప్నుయాత్ ।
రుద్రేశ్వరం నమస్కృత్య రుద్రలోకే మహీయతే ॥30॥

సోమనాథుని పూజించుటవలన శివలోకమును చేరతారు. రుద్రేశ్వరునికి నమస్కరించువానికి రుద్రలోకమున గౌరవం లభిస్తుంది.

రామేశ్వరం నరో నత్వా రామవత్సుప్రియో భవేత్ ।
బ్రహ్మేశ్వరం నరః స్తుత్వా బ్రహ్మలోకాయ కల్ప్యతే ॥31॥

రామేశ్వరుని నమస్కరించుటవలన రాముని వలె మనోహరంగా వుంటాడు. బ్రహ్మేశ్వరుని పూజించి, అచట ప్రార్థనలు చేస్తే అతడు బ్రహ్మలోకమును పొందుటకు అర్హత సంపాదిస్తాడు.

కాలేశ్వరం సమభ్యర్చ్య నరః కాలంజయో భవేత్ ।
కేదారం పూజయిత్వా తు శివలోకే మహీయతే ॥
సిద్ధేశ్వరం చ సంపూజ్య సిద్ధో బ్రహ్మపురం వ్రజేత్ ॥32॥

కాళేశ్వరుని పూజించిన మృత్యుదేవతను జయిస్తాడు. కేదారుని పూజించిన శివలోకమున గౌరవించబడతాడు. సిద్ధేశ్వరుని పూజించుటవలన సిద్ధుడుగా బ్రహ్మలోకమునకు పోతాడు.

ఆద్యై రుద్రాదిభిః సార్ధం దృష్ట్వా హ్యాదిగదాధరమ్ ।
కులానాం శతముధృత్య నయేత్ బ్రహ్మపురం నరః ॥33॥

ఆది గదాధరుని ఆది రుద్రునితో కలసి సందర్శిస్తే అతడు తన యొక్క నూరు తరములవానిని వుద్ధరించుటయే గాక వారు బ్రహ్మలోకము పొందుటకు కారకుడౌతాడు.

ధర్మార్థీ ప్రాప్నుయాద్ధర్మమర్థార్థీ చార్థమాప్నుయాత్ ।
కామాన్సంప్రాప్నుయాత్ కామీ మోక్షార్థీ మోక్షమాప్నుయాత్ ॥34॥

రాజ్యార్థీ రాజ్యమాప్నోతి శాంత్యర్థీ శాన్తిమాప్నుయాత్ ।
సర్వార్థీ సర్వమాప్నోతి సంపూజ్యాది గదాధరమ్ ॥35॥

ఆది గదాధరుని పూజించుటవలన ధర్మమును కోరువారికి ధర్మం, సంపదలు కోరువారికి సంపదలు, కామమును కోరువారికి కామం, మోక్షమును కోరువారికి మోక్షం, రాజ్యమును కోరువారికి రాజ్యం, శాంతి కావలసినవారికి శాంతి లభిస్తుంది.

పుత్రాన్పుత్రార్థినీ స్త్రీ చ సౌభాగ్యం చ తదర్థినీ ।
వంశార్థినీ చ వంశా న్వై ప్రాప్యార్థ్యాది గదాధరమ్ ॥36॥

ఆది గదాధరుని పూజించిన స్త్రీ పుత్రులను కోరుకొంటే పుత్రులు కలుగుతారు. మంచి సౌభాగ్యంతో వైవాహిక జీవితమును కోరుకొంటే అట్టే లభిస్తుంది. వంశాభివృద్ధిని కోరుకొంటే వంశాభివృద్ధి కలుగుతుంది.

శ్రాద్ధేన పిండం దానేన అన్నదానేన వారిదః ।
బ్రహ్మలోకమవాప్నోతి సంపూజ్యాది గదాధరమ్ ॥37॥

మూలగదాధరుని శ్రాద్ధం ద్వారా, పిండప్రదానం ద్వారా అన్నదానం ద్వారా లేక చల్లని నీరు ఇచ్చుట ద్వారా బాగుగా పూజిస్తే బ్రహ్మలోకప్రాప్తి కలుగుతుంది.

పృథివ్యాం సర్వతీర్థేభ్యో యథా శ్రేష్ఠా గయా పురీ ।
తథా శిలాదిరూపశ్చ శ్రేష్ఠశ్చైవ గదాధరః ॥38॥

అన్ని తీర్థములలో గయాపురీ చాల శ్రేష్ఠమైనది ఎట్లో అట్లే గదాధరకూడా ప్రపంచంలో శ్రేష్ఠమైనది. పవిత్రమైన విగ్రహములన్నింటిలో శ్రేష్ఠమైనది. ప్రపంచం మొత్తము మీద గదాధర శ్రేష్ఠము కనుక గదాధరుని దర్శించిన ప్రపంచములోని అన్ని పవిత్రస్థలములు చూసినట్లే అవుతుంది. పవిత్రమైన విగ్రహములన్నింటిని దర్శించినట్లవుతుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే గయామాహాత్మ్యం నామ షడశీతితమోఽధ్యాయః ॥86॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు గయామాహాత్మ్యం అనే పేరుగల ఎనభై ఆరవ అధ్యాయం సమాప్తం.



సప్తాశీతితమోఽధ్యాయః – ఎనబై ఏడవ అధ్యాయం

మను తద్వంశనిరూపణమ్ – మనువు, మనువంశమును నిరూపించుట

హరిరువాచ – శ్రీమహావిష్ణువు పలికాడు.

చతుర్దశ మనూన్వక్ష్యే తత్సుతాంశ్చ శుకాదికాన్ ।
మనుః స్వాయంభువః పూర్వమగ్నీధ్రాద్యాశ్చ తత్సుతాః ॥1॥

నేను ఇపుడు పదునాలుగు మంది మనువులను, శుకుడు మొదలగువారి కుమారులను వివరిస్తాను. మనువులందరిలో మొదటివాడు స్వాయంభువమనువు. అగ్నీధ్రుడు మొదలగు ఇతరులు అతని కుమారులు.

మరీచి రత్ర్యంగీరసౌ పులస్త్యః పులహః క్రతుః ।
వసిష్ఠశ్చ మహాతేజా ఋషయః సప్త కీర్తితాః ॥2॥

మరీచి, అత్రి, అఙ్గీరసుడు, పులస్త్యుడు, పులహుడు, క్రతువు, కాంతిమంతుడైన వసిష్ఠమహర్షి వీరు ఏడుగురు ఋషులు.

జయాఖ్యాశ్చామితాఖ్యాశ్చ శుక్రో యామాస్తథైవ చ ।
గణా ద్వాదశకాశ్చేతి చత్వారః సోమపాయినః ॥3॥

జయుడు, అమితుడు, శుక్రుడు యాములనువారు నలుగురిని సోమపాయులంటారు. (సోమరసము త్రాగువారు) మిగతా పన్నెండు మందిని సామూహికంగా 'ద్వాదశగణము' లంటారు.

విశ్వభుగ్వామ దేవేంద్రో బాష్కలిస్తదరి ర్వ్యభూత్ ।
స హతో విష్ణునా దైత్య శ్చక్రేణ సుమహాత్మనా ॥4॥

సమస్తభూమండలమును అనుభవించుచున్న వామదేవుడు (ఈమన్వంతరమందు మనువంశమునందు) ఇంద్రుని ఎన్నుకొన్నాడు. అతనికి 'బాష్కలి' అనే రాక్షసుడు శత్రువు. ఆ రాక్షసుని శ్రీమహావిష్ణువు తన సుదర్శన చక్రంతో సంహరించాడు.

మనుః స్వారోచిషశ్చాథ తత్పుత్రో మండలేశ్వరః ।
చైత్రకో వినతశ్చైవ కర్ణాంతో విద్యుతో రవిః ॥5॥

బృహద్గుణో నభశ్చైవ మహాబల పరాక్రమః ।
ఊర్జస్తమ్బ స్తథా ప్రాణ ఋషయో నిచులస్తథా ॥6॥

దమ్భోలిశ్చార్వనీరశ్చ ఋషయః సప్త కీర్తితాః ।
తుషితా ద్వాదశ ప్రోక్తాస్తథా పారావతాశ్చ యే ॥7॥

మనువులలో రెండవవాడు స్వారోచిషమనువు. అతని కుమారులు మండలేశ్వర, చైతక, వినత, కర్ణాంత, విద్యుత, రవి, బృహద్గుణ, నభులు (మంచి బలశాలి పరాక్రమవంతుడు) ఊర్జ, స్తంభ, ప్రాణ, ఋషభ, నిచుల, దంభోలి, అర్వవీరులనువారు ఏడుగురు ఋషులు. తుషితులు, పారావతులు అనువారితో కలసి ద్వాదశగణములు తెలుస్తున్నాయి.

ఇంద్రో విపశ్చి ద్దేవానాం తద్రిపుః పురకృత్సరః ।
జఘాన హస్తిరూపేణ భగవాన్మధుసూదనః ॥8॥

విపశ్చిత్తు అను అతనిని దేవతలు ఇంద్రునిగా ఎన్నుకొన్నారు. అతని శత్రువు రాక్షసుడైన పురకృత్సరుడు. అతనిని భగవంతుడైన మధుసూదనుడు ఏనుగు వేషం ధరించి, సంహరించాడు.

ఔత్తమస్య మనోః పుత్రాః ఆజశ్చ పరశుస్తథా ।
వినీతశ్చ సుకేతశ్చ సుమిత్రః సుబలిః శుచిః ॥
దేవో దేవావృధో రుద్ర మహోత్సాహోఽజితస్తథా ॥9॥

ఓ శివా! మూడవ మనువు అయిన ఔత్తముని కుమారులు అజ, పరశు, వినీత, సుకేతు, సుమిత్ర, సుబల, శుచి, దేవ, దేవవృధ రుద్ర మహోత్సాహ, అజితులు వీరు మూడవ మనువు కుమారులు.

రథౌజా ఊర్ధ్వబాహుశ్చ శరణశ్చానఘో మునిః ।
సుతపాః శంకురిత్యేతే ఋషయః సప్త కీర్తితాః ॥10॥

ఆ మనువుయొక్క కాలంలో వున్న ఏడుగురు ఋషులు రథౌజుడు, ఊర్ధ్వబాహువు, శరణుడు, అనఘుడు, ముని, సుతపుడు, శంకువు వుండినారు.

వశవర్తిః స్వధామానః శివాః సత్యాః ప్రతర్దనాః ।
పఞ్చ దేవగణాః ప్రోక్తాః సర్వే ద్వాదశకాస్తు తే ॥11॥

విశ్వవర్తులు, స్వధామానులు, శివులు, సత్యులు, ప్రతర్దనులు ఈ అయిదు దేవ గణములు, ఏడుగురు ఋషులు కలిసి ద్వాదశగణములుగా తెలియుచున్నారు.

ఇంద్రః స్వశాన్తి స్తచ్ఛత్రుః ప్రలమ్బో నామ దానవః ।
మత్స్యరూపీ హరిర్విష్ణుస్తం జఘాన చ దానవమ్ ॥12॥

ఈ మన్వన్తరంలో స్వశాన్తిని ఇంద్రునిగా ఎన్నుకొన్నారు (దేవతలు), అతనికి ప్రలంబుడు అనే రాక్షసుడు శత్రువు. శ్రీ మహావిష్ణువు మత్స్యావతారంలో ఈ రాక్షసుని సంహరించాడు.

తామసస్య మనోః పుత్రా జానుజంఘోఽథ నిర్భయః ।
నవఖ్యాతి ర్నయశ్చైవ ప్రియభృత్యో వినిక్షిపః ॥13॥

దృఢేషుధిః ప్రస్తలాక్షః కృతబన్ధుః కృతస్తథా ।
జ్యోతిర్ధామా ధృష్ట కావ్య శ్చైత్ర శ్చేతాగ్ని హేమకాః ॥14॥

మునయః కీర్తితాః సప్త సురాగా స్వధియస్తథా ।
హరయో దేవతానాఞ్చ చత్వారః పఞ్చవింశకాః ॥15॥

గణ ఇన్ద్రః శిబిస్తత్ర శత్రు ర్భీమరథాః స్మృతాః ।
హరిణా కూర్మరూపేణ హతో భీమరథోఽసురః ॥16॥

తామస మనువు యొక్క కుమారులు జానుజంఘు, నిర్భయ, నవఖ్యాతి, నయ, ప్రియభృత్య, వివిక్షిప, దృఢేషుధి, ప్రస్తలాక్ష, కృతిబంధు, కృతులు. జ్యోతిర్ధార, దృష్టకావ్య, చైత్ర, చేతాగ్ని, హేమక, సురాగ, స్వాధీయులు అనువారు ఏడుగురు ఋషులు. నలుగురు హరీలు మిగతావారితో కలిపి ఇరువది అయిదు దేవగణములు అవుతున్నారు. 'శిబి' ఇంద్రునిగా ఎన్నుకోబడ్డాడు. అతనికి భీమరథుడను రాక్షసుడు శత్రువు. విష్ణుమూర్తి కూర్మావతారంలో పరాక్రమవంతుడైన భీమరథుని సంహరించాడు.

రేవతస్య మనోః పుత్రా మహాప్రాణస్య సాధకః ।
వనబంధుర్నిరమిత్రః ప్రత్యంగః పరహా శుచిః ॥17॥

దృఢవ్రతః కేతుశృంగః ఋషయస్తస్య వర్ణ్యతే ।
దేవశ్రీ వేదబాహుశ్చ ఊర్ధ్వబాహుస్తథైవ చ ।
హిరణ్యరోమా పర్జన్యః సత్యనామా స్వధామ చ ॥18॥

రైవత మనువు యొక్క పుత్రులు మహాప్రాణ, సాధక, వనబన్ధు, నిరమిత్ర ప్రత్యఙ్గ, పరహా, శుచి, దృఢవ్రత, కేతుశృంగులు ఏడుగురు, ఋషులు దేవీశ్రీ (వేదశ్రీ), వేదబాహువు, ఊర్ధ్వబాహువు, హిరణ్యరోముడు, పర్జన్యుడు, సత్యనాముడు, స్వధాముడు అను పేర్లు కలవారు.

అభూతరజసశ్చైవ తథా దేవాశ్వమేధసః ।
వైకుంఠశ్చామృతశ్చైవ చత్వారో దేవతాగణాః ॥19॥

గణే చతుర్దశ సురా విభురిన్ద్రః ప్రతాపవాన్ ।
శాంత శత్రుర్హతో దైత్యో హంసరూపేణ విష్ణునా ॥20॥

అభూత రజస్సు, దేవాశ్వమేధం, వైకుంఠం, అమృతం ఇవి అన్ని గణములతో కలిసి పదునాలుగు కలవు. పరాక్రమవంతుడైన విభువుని ఇంద్రునిగా ఎన్నుకొన్నారు. శాంతశత్రువు అను రాక్షసుని శ్రీ మహావిష్ణువు హంస వేషంలో సంహరించాడు.

చాక్షుసస్య మనోః పుత్రా ఊరుః పురుర్మహాబలః ।
శతద్యుమ్న స్తపస్వీ చ సత్యబాహుః కృతిస్తథా ॥21॥

అగ్నిష్ణురతిరాత్రశ్చ సుద్యుమ్నశ్చ తథా నరః ।
హవిష్మాన్సు తనుః శ్రీమాన్స్వధామా విరజస్తథా ॥
అభిమానః సహిష్ణశ్చ మధుశ్రీ ఋషయః స్మృతాః ॥22॥

ఆరవమనువుయొక్క కుమారులు ఊరువు, మహాబలశాలి పూరువు, ఎన్నో తపస్సులు ఆచరించిన శతద్యుమ్నుడు, శతబాహువు, కృతి, అగ్నిష్ణు, అతిరాత్ర, సుద్యుమ్న, నరులు, ఏడుగురు ఋషులు హవిష్మాన్, సుతను,(పరాక్రమశాలి) స్వధామన్, విరజ, అభిమాన, సహిష్ణ మధుశ్రీలు ఏడుగురు ఋషులు.

ఆర్యా ప్రసూతా భావ్యశ్చ లేఖాశ్చ పృథకాస్తథా ।
అష్టకస్య గణాః పంచ తథా ప్రోక్తా దివౌకసామ్ ॥23॥

అయిదు గణములు, ఒక్కొక్క గణమునకు ఎనిమిది మంది దేవతలు గలరు. ఆ గణములు ఏవనగా ఆర్యులు, ప్రసూతులు, భావ్యులు, లేఖులు, పృథకులు, దేవతలలో వీరిని గణములుగా తెలిపారు.

ఇన్ద్రో మనోజవః శత్రుర్మహాకాలో మహాభుజః ।
అశ్వరూపేణ సహతో హరిణా లోకధారిణాః ॥24॥

మనోజవుని ఇంద్రునిగా ఎన్నుకొన్నారు. అతనికి శత్రువు పొడగైన భుజములు గల మహాకాలుడను రాక్షసుడు. అతనిని శ్రీ మహావిష్ణువు గుర్రం వేషంతో వచ్చి, సంహరించాడు.

మనోర్వైవస్వతస్యైతే పుత్రా విష్ణుపరాయణాః ।
ఇక్ష్వాకురథ నాభాఖ్యో విష్టిః సర్జాతిరేవ చ ॥25॥

లజిష్మన్త స్తథా పాంశుర్నభో నేదిష్ఠ ఏవ చ ।
కరుషశ్చ పృషధ్రశ్చ సుద్యుమ్నశ్చ మనోసుతాః ॥26॥

ఏడవవాడైన వైవస్వత మనువు కుమారులు శ్రీమహావిష్ణువుయొక్క భక్తులు. వారు వరుసగా ఇక్ష్వాకు, నాభ, విష్టి, సర్యాతి, హవిష్యన్త (లజిష్మన్త) పాంశు, నభుష, నేదిష్ఠ, కరూష, పృషధ్ర, సుద్యుమ్నులు.

అత్రిర్వసిష్ఠో భగవాన్జామదగ్నిశ్చ కశ్యప ।
గౌతమశ్చ భరద్వాజో విశ్వామిత్రోఽథ సప్తమః ॥27॥

ఏడుగురు ఋషులు అత్రి, వసిష్ఠుడు, జమదగ్ని, కశ్యపుడు, గౌతముడు, భరద్వాజుడు మరియు విశ్వామిత్రుడు.

తథా హ్యేకోన పంచాశన్మరుతః పరికీర్తితాః ।
ఆదిత్యా వసవః సాధ్యా గణా ద్వాదశకాస్త్రయః ॥28॥

నలుబది తొమ్మిది మంది మరుత్తులు గలరు. ఆదిత్యులు, వసువులు, సాధ్యులు అన్ని కలిసి ద్వాదశ గణములు కలవు. ఒక్కొక్కదానియందు పదిహేను గణములు కలవు.

ఏకాదశ తథా రుద్రా వసవోஉష్టౌ ప్రకీర్తితాః ।
ద్వావశ్విన్యౌ వినిర్దిష్టౌ విశ్వేదేవా స్తథా దశ ॥
దశైవాంగీరసో దేవా నవ దేవగణా స్తథా ॥29॥

ఏకాదశ రుద్రులు, ఎనిమిదిమంది వసువులు, ఇద్దరు అశ్వినులు, ఇద్దరు విశ్వేదేవతలు, పదిమంది అంగీరసులు, తొమ్మిది దేవగణములు.

తేజస్వీ నామ వై శక్రో హిరణ్యాక్షో రిపుః స్మృతః ।
హతో వరాహరూపేణ హిరణ్యాఖ్యోஉథ విష్ణునా ॥30॥

ఆ సమయమున తేజస్వి ఇంద్రుడుగా ఎన్నుకోబడ్డాడు. అతనికి శత్రువు హిరణ్యాక్షుడు. విష్ణుమూర్తి వరాహ అవతారమున హిరణ్యాక్షుని సంహరించాడు.

వక్ష్యే మనోర్భవిష్యస్య సావర్ణాఖ్యస్య వై సుతాన్ ।
విజయశ్చార్వవీరశ్చ నిర్మోహః సత్యనాక్రుతీ ॥
వరిష్ఠశ్చ గరిష్ఠశ్చ వాచః సంగతిరేవ చ ॥31॥

నేను ఇప్పుడు రాబోవు మనువు అయిన సావర్ణుడను పేరుగలవాని కుమారులను గురించి తెలిపెదను. వారు వరుసగా విజయ, అర్వవీర, నిర్మోహ, సత్యవాక్, క్రతీ, వరిష్ఠ, గరిష్ఠ, వాచ సంగతులు.

అశ్వత్థామా కృపో వ్యాసో గాలవో దీప్తిమానథ ।
ఋష్యశృఙ్గస్తథా రామ ఋషయః సప్త కీర్తితాః ॥32॥

ఈ (ఇటువంటి) మన్వంతరమునందు సప్తఋషులు అశ్వత్థామ, కృపుడు, వ్యాసుడు, గాలవుడు, దీప్తిమానుడు, ఋష్యశృఙ్గుడు, రాముడు అనువారు వుంటారు.

సుతపా అమృతాభాశ్చ ముఖ్యాశ్చాపి తథాసురాః ।
తేషాం గణస్తు దేవానామేకైకో విశంతిః స్మృతః ॥
విరోచన సుత స్తేషాం బలిరింద్రో భవిష్యతి ॥33॥

సుతపులు, అమృతాభులు ముఖ్యులనువారు దేవతలు వీరికి మరల ఇరువది చొప్పున ఒక్కొక్కరి గణం వుంటుంది. వారిలో విరోచనయొక్క కుమారుడైన బలిని ఇంద్రపదవికి ఎన్నుకొంటారు.

దత్వేమాం యాచమానాయ విష్ణవే యః పదత్రయమ్ ।
ఋద్ధమిన్ద్రపదం హిత్వా తతః సిద్ధిమవాప్స్యతి ॥34॥

వామనావతారమున విష్ణుమూర్తికి మూడు అడుగుల చోటును దానం చేసిన బలి తన రాజ్యమును పరిపాలించి పాతాళమునకు వెళ్తాడు.

వారుణే దక్ష సావర్ణే ర్నవ తస్య సుతాః శృణు ।
ధృతికేతుర్దీప్తకేతుః పంచహస్తో నిరామయః ॥
పంచహస్తా బృహద్యుమ్న ఋచీకో బృహతో గుణః ॥35॥

వరుణవంశస్థుడయిన దక్షసావర్ణియొక్క కుమారులను తెలిపెదను. అతడు మరుత్తులలో తొమ్మిదవ వాడు. అతనియొక్క కుమారులు ధృతికేతు, దీప్తికేతు, పంచహస్త, నిరామయ, పంచహస్త బృహద్యుమ్న, రుచీక, బృహత, గుణులనువారు.

మేథాతిథి ద్యుతిశ్చైవ సబలో వసురేవ చ ।
జ్యోతిష్మా న్హవ్యకవ్యౌ చ ఋషయో విభురీశ్వరః ॥36॥

పరో మరీచిర్గర్భశ్చ స్వధర్మాణశ్చ తే త్రయః ।
దేవశత్రుః కాలికాక్షస్త ద్ధన్తా పద్మనాభకః ॥37॥

మేథాతిథి, ద్యుతి, సబలి, వసు, జ్యోతిష్మాన్, హవ్య, కవ్యులు, ఋషులు. ఈశ్వరుడు ప్రభువు, విభు, మరీచి, ముగ్గురూ నిశితంగా వారి వారి విధులను నిర్వర్తిస్తారు. కాలికాక్షుడు అనువాడు దేవతలకు శత్రువు. ప్రభువైన పద్మనాభుని రూపంతో శ్రీ మహావిష్ణువు అతనిని సంహరిస్తాడు.

ధర్మపుత్రస్య పుత్రాస్తు దశమస్య మనోః శృణు ।
సుక్షేత్రశ్చోత్తమౌజాశ్చ భూరిశ్రేణ్యశ్చ వీర్యవాన్ ॥38॥

శతానీకో నిరమిత్రో వృషసేనో జయద్రథః ।
భూరిద్యుమ్నః సువర్చాశ్చ శాంతిరింద్రః ప్రతాపవాన్ ॥39॥

పదవ మనువు అయిన ధర్మపుత్రునియొక్క కుమారులను గురించి తెలుపుతున్నాను విను. వారు వరుసగా సుక్షేత్రుడు, ఉత్తమోజసుడు, భూరిశ్రేణి (పరాక్రమవంతుడు), శతానీకుడు (శత్రువులు లేనివాడు), వృషసేనుడు, జయద్రథుడు, భూరిద్యుమ్నుడు మరియు సువర్చుడు, 'శాంతి' ఇంద్రపదవికి ఎన్నిక అయిన కుమారుడు ఇతడు చాల పరాక్రమవంతుడు.

అయోమూర్తిర్హవిష్మాంశ్చ సుకృతిశ్చావ్యయస్తథా ।
నాభా గోஉప్రతిమశ్చైవ సౌరభ ఋషయస్తథా ॥40॥

అయోమూర్తి (ఆరోమూర్తి) హవిష్మాన్, సుకృతి, అవ్యయ, నాభాగ, అప్రతిమ, సౌరభులనువారు ఏడుగురు ఋషులు.

ప్రాణాఖ్యాః శత సంఖ్యాస్తు దేవతానాం గణస్తథా ।
బలిశత్రుస్తం హరిశ్చ గదయా ఘాతయిష్యతి ॥41॥

వందమంది ప్రాణులు కలిసి ఒక దేవగణంగా ఏర్పడినది. బలి వీరికి శత్రువు. శ్రీ మహావిష్ణువు గదతో ఇతనిని సంహరించాడు.

రుద్రపుత్రస్య తే పుత్రాన్ వక్ష్యామేకాదశస్య తు ।
సర్వత్రగః సు శర్మా చ దేవానీకః పురుర్గురుః ॥42॥

క్షేత్రవర్ణో దృఢేషుశ్చ ఆర్ద్రకః పుత్రకస్తథా ।
హవిష్మాం శ్చ హవిష్యశ్చ వరుణో విశ్వవిస్తరౌ ॥43॥

నేను ఇపుడు రుద్రపుత్రుని కుమారులను గురించి తెలుపుతున్నాను విను. వారు వరుసగా సర్వత్రగ, సుశర్మ, దేవనీక, పురుర్గురు, క్షేత్రవర్ణ, దృఢేషు, ఆర్ద్రక, పత్రకులు అట్లే హవిష్మాన్, హవిష్య, వరుణ, విశ్వ, విస్తర, విష్ణు, అగ్నితేజులు. వీరు ఆ యుగంలో వున్నటువంటి ఏడుగురు ఋషులు.

విష్ణుశ్చైవాగ్ని తేజాశ్చ ఋషయః సప్త కీర్తితాః ।
విహంగమాః కామగమా నిర్మాణ ఋచయస్తథా ॥44॥

ఏకైక ఋచయః తేషాం గణశ్చేంద్రశ్చ వై వృషః ।
దశగ్రీవో రిపుస్తస్య శ్రీరూపీ ఘాతయిష్యతి ॥45॥

విష్ణువు, అగ్నితేజుడు మొదలగు ఏడుగురు ఋషులు కలరు. విహంగములు ఆకాశంలో సంచరించేవి, కామగమనములు ఇష్టమొచ్చినచోటుకు ఇష్టమొచ్చినపుడు పోయేవి, నిర్మాణ ఋచులు మరియు ఏకైక ఋచులు ఇవి అన్నీ ఒక గణంగా కూడుచున్నవి. ఇంద్రపదవికి వృషుని ఎన్నుకొన్నారు. దశగ్రీవుడు వీరికి శత్రువు. శ్రీ రూపి ఇతనిని చంపగలడు.

మనోశ్చ దక్షపుత్రస్య ద్వాదశాత్మజాన్ శృణు ।
దేవవానుపదేవశ్చ దేవశ్రేష్ఠో విదూరథ ॥46॥

మిత్రవాన్ మిత్రదేవశ్చ మిత్రబిందుశ్చ వీర్యవాన్ ।
మిత్రవాహః ప్రవాహశ్చ దక్షపుత్ర మనో సుతాః ॥47॥

దక్షపుత్రుని కుమారులను గురించి తెలిపెదను విను. ఈతడు పన్నెండవ మనువు. వారి పేర్లు వరుసగా దేవవంతుడు, ఉపదేవుడు, దేవశ్రేష్ఠుడు, విదూరథుడు, మిత్రవంతుడు, మిత్రదేవుడు, మిత్రబిందువు వీర్యవంతుడైన మిత్రవాహుడు, ప్రవాహుడు, అనువారు దక్షపుత్రుని (మనువుయొక్క) కుమారులు.

తపస్వీ సుతపాశ్చైవ తపోమూర్తిస్తపోరతిః ।
తపోధృతి ర్ద్యుతిశ్చాన్యః సప్తర్షయ స్తపోధనాః ॥48॥

తపస్వి, సుతపుడు, తపోమూర్తి, తపోరతి, తపోర్ద్యుతి, తపోధృతి, తపోధనుడు అనువారు ఏడుగురు ఋషులు.

స్వధర్మాణః సుతపసో హరితో రోహతస్తథా ।
సురారయో గణాశ్చైతే ప్రత్యేకం దశకో గణః ॥49॥

సుతపులు వారివారి ధర్మములను నిర్వర్తిస్తారు. హరిత, రోహిత, సురారులు పదేసి చొప్పున గణములుగా కూడుతారు (ఏర్పడతారు).

ఋతధామా చ భద్రేంద్ర స్తారకో నామ తద్రిపుః ।
హరిర్నపుంసకో భూత్వా ఘాతయిష్యతి శంకర ।।50।।

ఋతధాముడను ఉదారుని వారు ఇంద్రుడుగా ఎన్నుకొన్నారు. తారకాసురుడు వారి శత్రువు. ఓ శంకరా! విష్ణుమూర్తి నపుంసకునిగా అవతరించి ఆ రాక్షసుని సంహరిస్తాడు.

త్రయోదశస్య రౌచ్యస్య మనో పుత్రా న్నిబోధ మే ।
చిత్రసేనో విచిత్రశ్చ తపో ధర్మరతో ధృతిః ।।51।।

సునేత్రః క్షేత్రవృత్తిశ్చ మునయో ధర్మపో దృఢ ।
ధృతిమానవ్యయశ్చైవ నిశారూపో నిరుత్సుకః ।।52।।

నిర్మాణ స్తత్త్వదర్శీ చ ఋషయః సప్త కీర్తితాః ।
స్వరోమాణ స్వధర్మాణః స్వకర్మాణ స్తథామరాః ।।53।।

త్రయస్త్రింశద్విభేధా స్తే దేవానాం తత్ర వై గణాః ।
ఇంద్రో దివస్పతిః శత్రు స్త్విష్టభో నామ దానవః ।।54।।

పదమూడవ మనువు అయిన రౌచ్యుని యొక్క కుమారులను గురించి నానుండి విను. వారు చిత్రసేనుడు, విచిత్రుడు, తపోధర్మరత, ధృతి, సునేత్రుడు మరియు క్షేత్రవృత్తి. నిశ్చలుడైన ధర్మపుడు, ధృతిమాన్, అవ్యయ, నిశారూప, నిరుత్సుక, నిర్మాణ, తత్త్వ దర్శనులు వీరు సప్త ఋషులు. స్వరోమాణ, స్వధర్మాణ, స్వకర్మలు మరియు అమరులు మొత్తం ముప్పది మూడు విభాగములుగా గణములు ఏర్పడినవి. దివస్పతి అను ఋషిని ఇంద్రునిగా ఎన్నుకొన్నారు. ఇష్టభ అను రాక్షసుడు వీరికి శత్రువు.

మయూరేణ చ రూపేణ ఘాతయిష్యతి మాధవః ।
చతుర్దశస్య భౌత్యస్య శృణు పుత్రాన్మనోర్మమ ।।55।।

నెమలి వేషమున వచ్చి మాధవుడు ఆ రాక్షసుని చంపాడు. ఇపుడు భౌత్యుడను మనువు యొక్క (పదునాలుగవ వాడయిన) కుమారులను గురించి తెలుపుతాను విను.

ఊరూర్గభీరో ధృష్టశ్చ తరస్వీ గ్రహ ఏవ చ ।
అభిమానీ ప్రవీరశ్చ జిష్ణుః సంక్రన్దనస్తథా ।।56।।

వారి పేర్లు వరుసగా ఊరు, గభీర, ధృష్ట, తరస్విన్, గ్రహ, అభిమానిన్, ప్రవీర, జిష్ణు, సంక్రన్దన, తేజస్విన్, దుర్లభులు అనువారు భౌత్యుని కుమారులు.

అగ్నిధ్రశ్చాగ్ని బాహుశ్చ మాగధశ్చ తథా శుచిః ।
అజితో ముక్త శుక్రౌ చ ఋషయః సప్త కీర్తితాః ॥57॥

అగ్నిధ్ర, అగ్నిబాహు, మాగధ, శుచి, అజిత, ముక్త, శుక్రులు అనువారు సప్త ఋషులు.

చాక్షుషాః కర్మనిష్ఠాశ్చ పవిత్రా భ్రాజనస్తథా ।
వాచావృథా దేవగణాః పఞ్చ ప్రోక్తాస్తు సప్తకాః ॥58॥

ఈ క్రింది ఐదు కలిసి గుణములుగా ఏర్పడతాయి. అవి చాక్షుషులు, కర్మనిష్ఠలు, పవిత్రలు, భ్రాజనులు, వాచావృథులు అనునవి ఒక్కొక్కటి ఏడు భాగములగుచు గణములుగా ఏర్పడతాయి.

శుచిరిన్ద్రో మహాదైత్యో రిపుహన్త్యహరిః స్వయమ్ ।
ఏకోదేవశ్చతుర్ధాతు వ్యాసరూపేణ విష్ణునా ॥59॥

శుచి అను ఋషిని ఇంద్రునిగా ఎన్నుకొన్నారు. మహాదైత్యుడను రాక్షసుడు ఈతనికి శత్రువు. మహా విష్ణువు ఒంటరి అయినను వ్యాసరూపంలో పుట్టాడు.

కృతస్తతః పురాణాని విద్యాశ్చాష్టాదశైవ తు ।
అఙ్గాని చతురో వేదా మీమాంసా న్యాయవిస్తరః ॥60॥

పురాణం ధర్మశాస్త్రఞ్చ ఆయుర్వేదార్థ శాస్త్రకమ్ ।
ధనుర్వేదశ్చ గన్ధర్వో విద్యా హ్యష్టాదశైవ తాః ॥61॥

అతడు పురాణములను రచించి, వాటిని ప్రచారం చేశాడు. ఆ పద్దెనిమిది పురాణములు ఆరు అంగములుగ, నాలుగు వేదములు, మీమాంస, న్యాయ విస్తర, పురాణములు, ధర్మశాస్త్రములు, ఆయుర్వేదం, అర్థశాస్త్రం, ధనుర్వేదం మరియు గంధర్వ విద్య ఇవి అన్నియు కలవు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే మను తద్వంశనిరూపణం నామ సప్తా శీతితమోఽధ్యాయః ॥87॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు మనువు మనువంశమును నిరూపించుట అనే పేరుగల ఎనబై ఏడవ అధ్యాయం సమాప్తం.



అష్టాశీతితమోఽధ్యాయః – ఎనభై ఎనిమిదవ అధ్యాయం

కర్మజ్ఞః – కర్మజ్ఞుడు

సూత ఉవాచ – సూతడు చెప్పాడు.

హరిర్మన్వన్తరాణ్యాహ బ్రహ్మాదిభ్యో హరాయ చ ।
మార్కణ్డేయః పితృస్తోత్రం క్రౌఞ్చకిః ప్రాహ తచ్ఛృణు ॥1॥

శివునికి, బ్రహ్మ మొదలగువారికి శ్రీమహావిష్ణువు మన్వన్తరములను గురించి విశదీకరించివున్నాడు. మార్కణ్డేయమహర్షి మనుసూక్తములను క్రౌఞ్చకికి విశదీకరించినాడు. దానిని గురించి విను.

మార్కణ్డేయ ఉవాచ – మార్కణ్డేయుడు తెలుపుచున్నాడు.

రుచిః ప్రజాపతిః పూర్వం నిర్మమో నిరహంకృతిః ।
యాత్రాస్తమితమాయీచ చచార పృథివీమిమామ్ ॥2॥

పూర్వము రుచి అను వయో వృద్ధుడు అయిన ఋషి ప్రాపంచిక విషయములకు దూరమై ఎటువంటి అహంకారమమకారములు లేక ఎవరిని మాయామోహితుని చేయలేదో అతడు విశ్రాన్తచిత్తుడై లోకంలో ఇటునటు తిరుగుచుండెను.

అనగ్నిమనికేతం తమేకాహారమనాశ్రమమ్ ।
విముక్తసఙ్గం తం దృష్ట్వాప్రోతః స్వపితరో మునిమ్ ॥3॥

హోమాగ్నిని నిర్వర్తించక, ఒకేచోట స్థిర నివాసం లేక గృహస్థాశ్రమము నందలి బాధ్యతలను నిర్వర్తించక, (జీవితంతో భాగం) ఒంటి పూట భోజనం చేస్తూవున్న రుచిని చూచి, అతని పితృదేవతలు ఈ విధంగా పలికారు.

పితర ఊచుః – పితృదేవతలు చెప్పారు.

వత్స కస్మాత్త్వయా పుణ్యో న కృతో దారసంగ్రహః ।
స్వర్గాపవర్గ సేతుత్వాద్ బన్ధస్తేనామిషం వినా ॥4॥

ప్రియ పుత్రా! ఎందువలన నీవు గృహస్థాశ్రమమున భార్యా సంయోగం పొందలేదు? ఇది ఒక బంధనం. ఇది స్వర్గమునకు భూమికి ఒంతెన వంటిది.

గృహీ సమస్తదేవానాం పితౄణాం చ తథార్హణమ్ ।
ఋషీణామర్థినాం చైవ కుర్వ ల్లోకానవాప్నుయాత్ ॥5॥

యథావిధిగా దేవతలకు వారి వారి పితృదేవతలకు పూజలు చేస్తూ అవసరమైన వారి కోర్కెలు తీర్చుతూ, పవిత్రులైన మునులను సేవిస్తూ గృహస్థుడైనవాడు మరణానంతరం ఊర్ధ్వలోకములను పొందుతాడు.

స్వాహోచ్చారణతో దేవాన్స్వధోచ్చారణతః పితౄన్ ।
విభజత్యత్ర దానేన భృత్యాద్యానతిథీనపి ॥6॥

హోమగుండమునందు అగ్నిలో నెయ్యిని వేస్తూ స్వాహా మంత్రములు పఠిస్తూ గృహస్థుడు దేవతలను తృప్తి పరచాలి. 'స్వధా' మంత్రమును జపిస్తూ పితృదేవతలను తృప్తిపరచాలి. స్వచ్ఛమైన ఆతిథ్యం ఇచ్చి అతిథిమర్యాదలను అభ్యసించాలి. సేవకులు, వారిమీద ఆధారపడినవారు, తమ దగ్గర పోషింపబడువారు అందరు అతనిని రక్షకుడుగా ఎంచుకొంటారు.

సత్త్వం దైవాదృణాద్ బన్ధ మిమ మస్మదృణాదపి ।
అవాప్తోఽసి మనుష్యర్షే భూతేభ్యశ్చ దినే దినే ॥7॥

అనుత్పాద్య సుతాన్దేవాన సంతర్ప్య పితౄంస్తథా ।
అకృత్వా చ కథం ముణ్డ్యం స్వర్గతిం ప్రాప్తుమిచ్ఛతి ॥8॥

కుమారులను కనకుండా, పితృదేవతలకు తర్పణములు విడువకుండా గుండు చేయించుకొని సన్న్యాసం స్వీకరించకుండా నీవు స్వర్గమును ఎలా పొందగోరుతావు?

క్లేశ బోధైకకం పుత్ర అన్యాయేన భవేత్తవ ।
మృతస్య నరకం త్యక్త్వా క్లేశ ఏవాన్య జన్మని ॥9॥

ఓ కుమారా! బాధలే నిన్ను వెంబడిస్తాయి. అవీ నీవు అధర్మం ఆచరించుటవలన సంభవించినవే. మరణానంతరం నీవు నరకమునకైనా పోతావు లేదా మరల జన్మనెత్తి బాధలు పడతావు.

రుచి రువాచ – రుచి చెప్పాడు.

పరిగ్రహోఽతిదుఃఖాయ పాపాయాధోగతే స్తథా ।
భవత్యతో మయా పూర్వం నకృతో దారసంగ్రహః ॥10॥

వివాహం చేసికొనుట మిక్కిలి దుఃఖమును అనుభవించుటకే. పాపం, చెడుత్రోవను పొందుట కలుగుతుంది. అయ్యా! అందుచే నేను వివాహం చేసికొనలేదు.

ఆత్మనః సంశయోపాయః క్రియతే క్షణమన్త్రణాత్ ।
స్వముక్తి హేతుర్నభవత్యసావపి పరిగ్రహాత్ ॥11॥

క్షణకాలం మంత్రాంగం (ఆలోచించుట) చేయుట వలన మనస్సులో తనకు కలిగిన సందేహమునకు ఉపాయం లభిస్తుంది. మోక్షమునకు తగిన ఉపాయం అందలేదు. అందుచే నేను వివాహ జీవితమునకు ఇదియే ఫలితమని ఎరిగి వివాహం చేసికొనలేదు.

ప్రక్షాల్యతేఽనుదివసం చ ఆత్మా నిష్పరిగ్రహః ।
సమత్వ పఙ్క దిగ్ధోఽపి విద్యాంబోభిర్వరం హి తత్ ॥12॥

అనేక భవ సమ్భూత కర్మ పఙ్కాఙ్కితో బుద్ధైః ।
ఆత్మా తత్త్వ జ్ఞానతోయైః ప్రక్షాల్య నియతేన్ద్రియైః ॥13॥

అనేక జన్మలలో అనేక కర్మలు ఆచరించుటవలన ఆత్మ కళాహీనమై ఉంటుంది. వాస్తవమైన జ్ఞానం వలన కడగబడినదియై జ్ఞానేంద్రియములను అదుపులో పెట్టు కళ్ళెమువలె పనిచేస్తున్నది. సంసారబంధనం నుండి తొలిగిన ఆత్మ ఇంకను, నేను నాది, అనుభావం కలిగియుంటుంది. అయినప్పటికి దీనిని కడిగివేయుట తేలిక. జ్ఞానం (ఆత్మ జ్ఞానం) అను ఉదకం (నీరు) ద్వారా దీనిని తొలగించగలము.

పితర ఊచుః – పితృదేవతలు పలుకుతున్నారు

యుక్తం ప్రక్షాలనం కర్తుం ఆత్మనోఽపి యతేన్ద్రియైః ।
కిన్తు నోపాయమార్గోఽయం యతస్త్వం పుత్ర! వర్తసే ॥14॥

ఓ పుత్రా! సందేహం లేకుండా ఆత్మను బాగుగా జ్ఞానేంద్రియాలకు కళ్ళెం వేసి బాగుగా రుద్దాలి. (శుభ్రం చేయాలి) అయినప్పటికి చికిత్సకు నీవు ఎంచుకొన్న మార్గం సరియైనదికాదు.

పఞ్చయజ్ఞైః తపో దానై రశుభం నుదతస్తవ ।
ఫలాభిసన్ధిరహితైః పూర్వకర్మ శుభాశుభైః ॥15॥

ఏవం న బాధా భవతి కుర్వతః కరణాత్మకమ్ ।
న చ బన్ధాయ తత్కర్మ భవత్యనతి సన్నిభమ్ ॥16॥

పూర్వ జన్మమునందలి మంగళామంగళములను అయిదు యజ్ఞముల ద్వారా తొలగించుకోవాలి. తపస్సు చేయుట, ధార్మికమైన దానములు, పవిత్రమైన కార్యక్రమములను నిర్వర్తించుట ఇటువంటి పనులు చేయుటవలన ఎటువంటి బాధలు వుండవు. ఆత్మను క్షోభ పెట్టవు. నీవు చేసిన పాపములన్నియు ఎప్పటికప్పుడు పటాపంచలవుతాయి.

పూర్వకర్మ కృతం భోగైః క్షీయతే హ్యనిశం తథా ।
సుఖదుఃఖాత్మకైర్వత్స పుణ్యాపుణ్యాత్మకం నృణామ్ ॥17॥

ఎవరు క్రిందటి జన్మలో మంచి పనులు, చెడు పనులు చేసి వాటి ఫలితములను ఈ జన్మలోని సుఖదుఃఖ రూపంలో అనుభవిస్తారో వానిని గురించి అనుభవపూర్వకంగా ఈ జన్మలో తెలిసికొంటున్నాడు

ఏవం ప్రక్షాల్యతే ప్రాజ్ఞైరాత్మా బన్ధాచ్చ రక్ష్యతే ।
రక్షశ్చ స్వవివేకైర్న పాప పఙ్కేన దహ్యతే ॥18॥

తెలివి గలవాడు తమ ఆత్మను సంసారమను సంకెళ్ళనుండి రక్షించుకొంటున్నాడు. అట్లు రక్షించుకొంటూ పాపమనే బురదలో కూరుకుపోకుండా వున్నాడు.

రుచి రువాచ – రుచి చెప్పాడు

అవిద్యా పచ్యతే వేదే కర్మమార్గా త్వితామహ ।
తత్కథం కర్మణో మార్గే భవన్తో యోజయన్తి మామ్ ॥19॥

అజ్ఞానమునకు సంబంధించిన కర్మల యొక్క ఫలితములను గురించి వేద బ్రాహ్మణులు తెలిపారు. అందుచేత ఓ పితృదేవతలారా! మీకు తెలిసిన కర్మమార్గమును నాకు తెలుపగలరా?

పితర ఊచుః – పితృదేవతలు చెప్పారు.

అవిద్యా సర్వమేవైత త్కర్మణైతన్మృషా వచః ।
కింతు విద్యాపరిప్రాప్తౌ హేతుః కర్మ న సంశయః ॥20॥

ఈ ప్రపంచమంతటా మాయ క్రమ్ముకొనియున్నది. ఓ బిడ్డా! అజ్ఞానం అనునది కర్మలను అనుసరించి వచ్చునని చెప్పుట సరియైనది కాదు.

విహితాకర్మణానర్థో న సద్భిః క్రియతే తు యః ।
సంయమో ముక్తయే యోఽన్యః ప్రత్యుతాధోగతి ప్రదః ॥21॥

దీనికి భిన్నంగా కర్మలవలన నిజమైన జ్ఞానం కలుగుతుంది. దీనివలన భేదాభిప్రాయములుండవు. మంచికి ఆటంకములు కలిగించేవానిని ఎదుర్కొనగలరు. మంచి పనులకు అడ్డుపడేవానిని తొలగించి ఈ విధంగా తనయొక్క ఆత్మబలం వలన మోక్షమును సాధించగలరు.

ప్రక్షాలయామీతి భవాన్య దేతన్మన్యతే వరమ్ ।
విహితాకరణోద్భూతైః పాపై స్త్వమసి దహ్యసే ॥22॥

నీవు ఏది రాజమార్గమని నిర్ణయించుకొని నేను పునీతుడను అగుచున్నాను, 'నేను నా పాపములన్నిటిని కడిగివేసుకొనుచున్నాను' అని అనుకొంటున్నావో అది అంత సరియైనది కాదు. నీవు చేయవలసిన పనులు చేయకపోవుటవలన నీవు పాపములచే దహించుకొని పోతావు.

అవిద్యా ప్యుపకారాయ విషవజ్జాయతే నృణామ్ ।
అనుష్ఠానాభ్యుపాయేన బన్ధయోగ్యాపి నో హి సా ॥23॥

అజ్ఞానం అనునది చాల శక్తివంతమైన విషం వంటిది. ఈ లోకమునందు దాని ప్రయోజనం వున్నది. దానిని న్యాయబద్ధంగా ఉపయోగించుకొనకపోతే. అది ఆత్మకు వికాసం కలిగించక సంకెళ్ళను ఇంకను బిగిస్తుంది.

తస్మాద్వత్స కురుష్వ త్వం విధివిద్దారసంగ్రహమ్ ।
ఆజన్మ విఫల న్తేఽస్తు అసంప్రాప్యాన్యలౌకికమ్ ॥24॥

ఓ కుమారా! నీవు ధర్మబద్ధంగా భార్యను గ్రహించు. లేనిచో ఉత్తమలోకములు పొందుటకు అవకాశం లేక నీ జీవితమంతయు వృథాప్రాయమని తెలుసుకో.

రుచిరువాచ – రుచి చెప్పాడు

వృద్ధోఽహం సాంప్రతం కో మే పితరః సమ్ప్రదాస్యతి ।
భార్యాస్తథా దరిద్రస్య దుష్కరో దార సంగ్రహః ॥25॥

నేను ముసలివాడనయితిని. ఓ పితృదేవతలారా! ఎవరు తమ కుమార్తెను ముదుసలికి భార్యగా అంగీకరిస్తారు? దరిద్రుడికి పిల్లనెవరిస్తారు? పెళ్ళాడటం కష్టమైన విషయమే.

పితర ఊచుః – పితృదేవతలు చెప్పారు

అస్మాకం పతనం వత్స భవతశ్చాప్యధోగతిః ।
నూనం భావి భవిత్రీ చ నాభినన్దసి నో వచః ॥26॥

ఓ కుమారా! మేము అధోగతిపాలగుట, నీవు కూడ క్రిందస్థాయికి జారుకొనుట తథ్యం (నిజం) నీవు మా మాటలను లెక్కచేయకుంటే అధోగతియే కలుగుతుంది.

ఇత్యుక్త్వా పితరస్తస్య పశ్యతో మునిసత్తమ ।
బభూవుః సహసాఽదృశ్యా దీపా వాతాహతా ఇవ ॥27॥

ఈ విధంగా పలుకుతూ 'రుచి' యొక్క పితృదేవతల ఆత్మలు గాలిలో అదృశ్యమయినాయి, గాలిలో దీపం అకస్మాత్తుగా ఆరిపోయినట్లు.

మునిః క్రౌంచుకయే ప్రాహ మార్కణ్డేయో మహాతపాః ।
రుచి వృత్తాన్త మఖిలం పితృ సంవాదలక్షణమ్ ॥28॥

రుచికి ఆయన పితరులకు మధ్య జరిగిన సంవాద వృత్తాంతాన్ని మహాతపస్వి అయిన మార్కండేయముని క్రౌంచుకికి చెప్పాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే పూర్వఖణ్డే కర్మజ్ఞో నామ అష్టాశీతితమోఽధ్యాయః ॥88॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు కర్మజ్ఞుడు అనే పేరుగల ఎనబై ఎనిమిదవ అధ్యాయం సమాప్తం.



ఏకోననవతితమోఽధ్యాయః – ఎనభై తొమ్మిదవ అధ్యాయం

రుచికృత పితృస్తోత్రమ్ – రుచిచేసిన పితృస్తోత్రం

సూత ఉవాచ – సూతుడు చెప్పాడు.

పృష్టః క్రౌంచుకినోవాచ మార్కణ్డేయః పునశ్చ తమ్ ।
స తేన పితృవాక్యేన భృశముద్విగ్నమానసః ॥1॥

కన్యాభిలాషీ విప్రర్షిః పరిబభ్రామ మేదినీమ్ ।
కన్యా మలభమానోఽసౌ పితృవాక్యేన దీపితః ।
చిన్తామవాప మహతీమతీవోద్విగ్నమానసః ॥2॥

క్రౌంచుకి పదేపదే ప్రాధేయపడగా, మార్కండేయ మహాముని దానిని అనుసరించి, ఈ విధంగా అన్వయించాడు. బ్రహ్మవర్చస్సు గల పవిత్రమైన ఋషి పితృదేవతలయొక్క మాటలకు కలవరపడి వధువు కొరకు లోకమునంతను అనగా భూమండలమంతా వెతకసాగాడు. కాని ఎచ్చటనూ అతనికి వధువు దొరకలేదు. అతని హృదయమున పితృదేవతల ఆత్మలు తెలిపిన మాటలు ప్రత్యక్షమైన అగ్నివలె దహించి వేస్తున్నవి. కొంతసేపటికి సామాన్యుడివలె మామూలు సంభాషణలో పడి మరల మాట్లాడటం ప్రారంభించాడు.

కిం కరోమి క్వ గచ్ఛామి కథంమే దార సంగ్రహః ।
క్షిప్రం భవే న్మత్పితౄణాం మమాభ్యుదయకారకః ॥3॥

నా కొరకు ఎక్కడనుండి సరైన వధువును పొందగలను? ఏమి చేయగలను? నా పితృదేవతలు ఊర్ధ్వలోకములను పొందుటకు నేనేమి చేయగలను? నా ఉన్నతి ఊర్ధ్వ లోకములను చేరుట ఎలా జరుగును?

ఇతి చిన్తయతస్తస్య మతిర్జాతా మహాత్మనః ।
తపసారాధయామ్యేనం బ్రాహ్మణం కమలోద్భవమ్ ॥4॥

పుణ్యాత్ముడైన అతడు అదేరీతిలో కొంత సమయం ఆలోచించుచుండినాడు. చివరకు తన జీవితమంతా తపస్సు చేయుటకు నిశ్చయించుకొని, పద్మమూలుడైన బ్రహ్మ గురించి తన తపస్సుతో ధ్యానించాడు.

తతో వర్ష శతం దివ్యం తపస్తేపే మహామనాః ।
తత్ర స్థితశ్చిరం కాలం వనేషు నియమ స్థితః ॥
ఆరాధనాయ స తదా పరం నియమమాస్థితః ॥5॥

ఆ అడవియందు ఆ మహాముని వంద సంవత్సరముల వరకు ఘోరమైన తపస్సు చేశాడు. ఇంద్రియములన్నింటిని నిగ్రహించుకొని, తన యొక్క ఇష్టదేవతలను ధ్యానించాడు.

తతః ప్రదర్శయామాస బ్రహ్మాలోకపితామహః ।
ఉవాచాథ ప్రసన్నోఽస్మీత్యుచ్యతామభివాఞ్ఛితమ్ ॥6॥

వేరు వేరు లోకములను సమస్త జీవరాశులతో నింపు (సృజించు) బ్రహ్మ ప్రత్యక్షమై ఏమికావాలో కోరుకొనమనీ అతని తపస్సులకు మెచ్చాననీ తెలిపాడు.

తతో౽సౌ ప్రణిపత్యాహ బ్రహ్మాణం జగతో గతిమ్ ।
పితౄణాం వచనాత్తేన యత్కర్తుమభివాఞ్ఛితమ్ ॥7॥

బ్రహ్మకు సాష్టాంగనమస్కారం చేసిన ఈ పవిత్రముని తన మనస్సులో వున్న చేయవలసిన పనిని తన పితృదేవతలు నిర్దేశించిన విధం తెలిపాడు.

బ్రహ్మోవాచ – బ్రహ్మ చెప్పాడు.

ప్రజాపతిస్త్వం భవితా స్రష్టవ్యా భవతా ప్రజాః ।
సృష్ట్వా ప్రజాః సుతాన్విప్ర సముత్పాద్య క్రియాస్తథా ॥8॥

కృత్వా కృతాధికార స్త్వం తతః సిద్ధిమవాప్స్యసి ।
స త్వం యథోక్తం పితృభిః కురుదార పరిగ్రహమ్ ॥9॥

నీవు ఈ లోకంలో ప్రజాపతిగా గౌరవం పొందుతావు. ప్రజలను సృష్టించగల వంశమును ఉద్ధరిస్తావు. ఓ బ్రాహ్మణుడా! ఈ జీవితంలో మతసంబంధమైన కార్యక్రమములు నెరవేర్చుట ఒక భాగం. రాజ్యమును పాలించుట, చక్రవర్తియగుట, అనుతాపంగల శ్రమయు, విజయమనే కిరీటమును తెచ్చిపెడతాయి. నీ పితృదేవతలు ఆదేశించినట్లు ఒక అందమైన స్త్రీ సంగమం పొందుటకు వివాహం చేసికొనుము.

కామం చే మమభిధ్యాయ క్రియతాం పితృపూజనమ్ ।
త ఏవ తుష్టాః పితరః ప్రదాస్యన్తి తమేప్సితమ్ ॥10॥

నీ మనస్సు నందు ఈ కోరికనుంచుకొని ధ్యానంతో పితృదేవతలను పూజించు. వారు నీ కోరికను తప్పక తీర్చెదరు. (నీవు ధ్యానించినపుడు నీకు భార్యను పుత్రులను ప్రసాదించరా? పితృ దేవతలను శాస్త్ర ప్రకారం పూజిస్తే వారు వారి వారసులను పుత్రులు, భార్యలు కలుగునట్లు ఆశీర్వదిస్తారు.)

మార్కణ్డేయ ఉవాచ – మార్కండేయముని చెప్పాడు

ఇత్యృషిర్వచనం శ్రుత్వా బ్రహ్మణో౽వ్యక్త జన్మనః ।
నద్యా వివిక్తే పులినే చకార పితృతర్పణమ్ ॥11॥

తుష్టావ చ పితౄన్విప్రః స్త వైరేభిరధాదృతః ।
ఏకాగ్ర ప్రాయతో భూత్వా భక్తినమ్రాత్మకన్ధరః ॥12॥

సృష్టికి మూలకారణమైన బ్రహ్మమాటలు విని, పవిత్రముని ఒక విశాలమైన నదీ తీరమునందలి గట్టుపైన భక్తితో తలవంచి వినయం, విధేయత, భక్తిశ్రద్ధలతో ధ్యానిస్తూ ఒక సూక్తంతో తన పితృదేవతలకు తర్పణములు ఒసగాడు.

రుచి ఉవాచ – రుచి చెప్పాడు.

నమస్యేహం పితౄన్ భక్త్యా యే వసన్త్యధిదేవతమ్ ।
దేవైరపి హి తర్ప్యన్తే యే శ్రాద్ధేషు స్వధోత్తరైః ॥13॥

దేవతల ప్రక్కనే వున్న నా పితృదేవతలను నేను భక్తిశ్రద్ధలతో పూజిస్తాను. స్వర్గంలో జన్మించినవారు కూడ వీరిని పూజిస్తారు. 'స్వధా' అని చివర పలుకు మంత్రములతో శ్రాద్ధం పెట్టేటప్పుడు పఠిస్తారు. శ్రద్ధగా చేసే కార్యం శ్రాద్ధం.

నమస్యేఽహం పితౄన్ స్వర్గే యే తర్ప్యన్తే మహర్షిభిః ।
శ్రాద్ధై ర్మనోమయైర్భక్త్యా భక్తి ముక్తి మభీప్సుభిః ॥14॥

భూలోక సుఖములు, మోక్షమును రెండింటిని సాధించిన ఋషులు కూడా ఎలా పూజిస్తారో అలా నేను కూడా పితృదేవతలను పూజిస్తాను. స్వర్గవాసులు మానసికంగా శ్రాద్ధమును చేసేవారు ఉన్నారు.

నమస్యేహం పితౄన్ స్వర్గే సిద్ధాః సన్తర్పయన్తి యాన్ ।
శ్రాద్ధేషు దివ్యైః సకలైరుపహారైరనుత్తమైః ॥15॥

నేను అమృతతుల్యమైన వాటితో పితృదేవతలకు శ్రాద్ధమునొసంగి వారిని శ్రద్ధతో పూజిస్తాను. ఆ కార్యక్రమంలో పవిత్రమైన సంబారాలను ఉపయోగిస్తాను.

నమస్యేఽహం పితౄన్ భక్త్యా యేఽర్చ్యన్తే గుహ్యకైర్దివి ।
తన్మయత్వేన వాంఛద్భిః బుద్ధి మాత్యన్తకీం పరామ్ ॥16॥

స్వర్గంలోని గుహ్యకుల చేత (కుబేరుని అంగరక్షకులు) భక్తి శ్రద్ధలతో ఆరాధింపబడిన పితృదేవతలకు నమస్కరిస్తున్నాను. వారు దేవతలతో సమానంగా వుండాలని తీవ్రంగా కోరుతారు.

నమస్యేఽహం పితౄన్ మ ర్త్యైరర్చ్యన్తే భువి యే సదా ।
శ్రాద్ధేషు శ్రద్ధయాభీష్ట లోకపుష్టి ప్రదాయినః ॥17॥

శ్రాద్ధకాలమున మానవులచే పూజింపబడే పితృదేవతలకు నేను నమస్కరిస్తున్నాను. మంచి నమ్మకంతో చేస్తాను. ఆ పితృదేవతల ఆశీర్వాదములతో మనం కోరిన లోకములకు వెళ్ళగలం.

నమస్యేఽహం పితౄన్ విప్రైరర్చ్యన్తే భువి యే సదా ।
వాఞ్ఛితాభీష్టలాభాయ ప్రాజాపత్యప్రదాయినః ॥18॥

తమ తమ కోర్కెలను నెరవేర్చుకొనుటకు బ్రాహ్మణులు సయితం పితృదేవతలను పూజించి, తమ కోర్కెలను తీర్చుకొంటారు. ఈ పితృదేవతలు వంశాభివృద్ధికి దోహదపడతారు. అటువంటి పితృదేవతలకు నమస్కరిస్తున్నాను.

నమస్యేఽహం పితౄన్ యే వై తర్ప్య న్తేఽరణ్యవాసిభిః ।
వన్యైః శ్రాద్ధైర్యతాహారై స్తపో నిర్ధూతకల్మషైః ॥19॥

అడవిలో నివసించి ఫలములను సేవిస్తూ, పుష్పములను ఉపయోగిస్తూ దేవతాస్వరూపములై, సాధారణంగా నివసిస్తూ నియత ఆహారం కలవారై అడవిలోని చెట్టుకు కాసిన కాయలు వండి తింటూ మరియు వారు చేయు యోగాభ్యాసం వలన నిజశక్తి కలవారైవున్న అడవినివాసులు ఏ పితృదేవతలను సేవించారో వారికి నేను నమస్కరిస్తున్నాను.

నమస్యేహం పితౄన్ విప్రైర్నైష్ఠికై ర్ధర్మచారిభిః ।
యే సంయతాత్మభి ర్నిత్యం సన్తర్ప్యన్తే సమాధిభిః ॥20॥

ఇంద్రియనిగ్రహం కలిగి, సమాధి స్థితిలో వున్న బ్రాహ్మణులు సులక్షణమైన కార్యక్రమాలు కలిగినవారై వుంటారో వారు సేవించిన పితృదేవతలకు నా నమస్కారములు.

నమస్యేఽహం పితృశ్రాద్ధై రాజన్యా స్తర్పయన్తి యాన్ ।
కవ్యైరశేషై ర్విధివల్లోకద్వయ ఫలప్రదాన్ ॥21॥

రాజశ్రేష్ఠులు ఇహపరాలలో ఫలితాలనివ్వగల పితృశ్రాద్ధాలలో వివిధ కవ్యాలతో పితృదేవతలను సంతృప్తి పరుస్తారు. ఆ పితరులకు నమస్సు.

నమస్యేఽహం పితౄన్ వైశ్యై రర్చ్యన్తే భువి యే సదా ।
స్వకర్మాభిరతై ర్నిత్యం పుష్పదీపాన్నవారిభిః ॥22॥

వైశ్యులు వ్యాపారమే వృత్తిగా కలిగి, తమ పనులయందు సమర్థులై యుండి మనస్సు లగ్నం చేసికొని, పూలు, సాంబ్రాణి కడ్డీలు, అన్నం, నీరు వీటితో ఏ పితృదేవతలను పూజిస్తారో అట్టి పితృదేవతలకు నా నమస్కారం.

నమస్యేఽహం పితౄన్ శ్రాద్ధే శూద్రైరపి చ భక్తితః ।
సన్తర్ప్యన్తే జగత్కృత్స్నం నామ్నా ఖ్యాతాః సుకాలినః ॥23॥

లోకమునందు 'సుకాలినులు' అని ప్రసిద్ధికెక్కిన పితృదేవతలు ఎంతో భక్తితో శూద్రులచేత కూడ పూజింపబడేవారు. వారికి నా యొక్క నమస్కారములు.

నమస్యేఽహం పితౄన్ శ్రాద్ధే పాతాలే యే మహాసురైః ।
సన్తర్ప్యన్తే సుధాహారాస్త్యక్త దమ్భమదైః సదా ॥24॥

అమృతమే నియతాహారంగా గలవారును, పాతాళ లోకవాసులైన బ్రహ్మ రాక్షసుల చేత పూజింపబడువారును ఎవరు తమ యొక్క గాంభీర్యమును గర్వమును కాపాడుకొనుచుందురో అట్టి రాక్షసుల చేత కూడా పూజింపబడు పితృదేవతలకు నా నమస్కారం.

నమస్యేఽహం పితౄన్ శ్రాద్ధైరర్చ్యన్తే యే రసాతలే ।
భోగై రశేషై ర్విధివన్నాగైః కామానభీప్సుభిః ॥25॥

రసాతలమునందు శ్రాద్ధ సమయమున నాగుల చేత పూజింపబడుతూ వారివారి కోర్కెలను నెరవేర్చుకొనుటకు అనేకమైన వస్తువులతో వేటినీ వదలకుండా తర్పణం గావిస్తూ పితృదేవతలను నమస్కరిస్తారు. అట్టి పితృదేవతలకు నా నమస్కారం.

నమస్యేఽహం పితౄన్ శ్రాద్ధైః సర్పైః సన్తర్పితాన్సదా ।
తత్రైవ విధివన్మన్త్ర భోగసమ్పత్సమన్వితైః ॥26॥

పాతాళంలో యథావిధిగా మంత్రభోగ సంపదలతో శ్రాద్ధములందు సర్పములచేత తృప్తి పొందింపబడే పితరులకు నమస్కారం.

పితౄన్నమస్యే నివసన్తి సాక్షా ద్యే దేవలోకేఽథ మహీతలే వా ।
తథాఽన్తరిక్షే చ సురారి పూజ్యా స్తే వై ప్రతీచ్ఛన్తు మయోపనీతమ్ ॥27॥

స్వర్గమునందుగాని, భూమిపైనగాని, ఆకాశమునందుగాని రాక్షసుల చేత కూడ పూజింపబడుటకు అర్హులైన పితృదేవతలకు నా నమస్కారం. నేను అర్పించిన తర్పణములను వారు స్వీకరింతురు గాక!

పితౄన్నమస్యే పరమార్థభూతా యే వై విమానే నివసన్త్యమూర్తాః ।
యజన్తి యా నస్తమలైర్మనోభి ర్యోగీశ్వరాః క్లేశ విముక్తి హేతూన్ ॥28॥

నిజ స్వరూపులై విమానములందు అదృశ్యరూపులై ఉన్న ఎవరిని యోగులు (గొప్ప ఋషులు) నిర్మలమైన మనస్సుతో ధ్యానిస్తారో, ఎవరైతే బాధలన్నింటినీ తీర్చుటకు మూలకారణమో అట్టి పితృదేవతలకు నా నమస్కారం.

పితౄన్నమస్యే దివి యే చ మూర్తాః స్వధాభుజః కామ్య ఫలాభినన్ధౌ ।
ప్రదాన శక్తాః సకలేప్సితానాం విముక్తిదా యేఽనభిసంహితేషు ॥29॥

'స్వధా' అను మంత్రంచే హవిస్సును ఆరగిస్తూ నియతాహారం గలిగి, భక్తుల యెడ దయతో అనేక వరములనీయగల శక్తి సామర్థ్యములు కలిగి, మోక్షమును కూడా ప్రసాదించుటకు శక్తి కలిగిన పితృదేవతలకు నా నమస్కారము.

తుష్యన్తు తేఽస్మిన్పితరః సమస్తా ఇచ్ఛావతాం యే ప్రదిశన్తి కామాన్ ।
సురత్వమిన్ద్రత్వమితోధికం వా గజాశ్వరత్నాని మహాగుణాని ॥30॥

తర్పణ కార్యక్రమాలతో పితృదేవతలను తృప్తిపరచాలి. అట్లు తృప్తి చెందిన పితృదేవతలు దేవతలపై ప్రభుత్వం మొదలగు కోర్కెలను, దేవత్వం అంతకుమించినవి, లేక ఏనుగులు, గుర్రములు, మణులు పెద్దభవంతులు ఇస్తారు.

సోమస్య యే రశ్మిషు యేఽర్కబిమ్బే శుక్లే విమానే చ సదా వసన్తి ।
తృప్యన్తు తేఽస్మిన్పితరోఽన్నతోయై ర్గన్ధాదినా పుష్టిమతో వ్రజన్తు ॥31॥

ఎల్లప్పుడు చంద్రకిరణముల చెంత లేక సూర్యబింబం దగ్గర లేక తెల్లని రథమునందు వుండే వారిని పూజించాలి. ఆ పితృదేవతలను ఆహారంతోను, నీటితోను, పుష్పాలతోను తర్పణములర్పించి తృప్తి పరచాలి.

యేషాం హుతేఽగ్నౌ హవిషా చ తృప్తిర్యే భుఞ్జతే విప్రశరీర సంస్థాః ।
యే పిణ్డదానేన ముదం ప్రయాన్తి తృప్యన్తు తేఽస్మిన్పితరోఽన్నతోయైః ॥32॥

పితృదేవతలు ఆహారం నీరు చేత పూజింపబడుదురు గాక! పవిత్రమైన వైదిక కార్యక్రమం ద్వారా తృప్తి పొందుదురుగాక! హవిస్సులను అగ్నిలో వుంచినపుడు తృప్తి పొందుదురుగాక! బ్రాహ్మణుల యొక్క శరీరమును ఆవరించి భోక్తలుగా ఆహారం స్వీకరిస్తారు. పిండప్రదానం చేయుటవలన చాల సంతోషంగా వుందురుగాక!

యే ఖడ్గమాంసేన సురైరభీష్టైః కృష్ణై స్తిలైర్దివ్యమనోహరైశ్చ ।
కాలేన శాకేన మహర్షి వర్యైః సంప్రీణితాస్తే ముదమత్ర యాన్తు ॥33॥

ఈ పవిత్రమైన కార్యక్రమంతో పితృదేవతలు తృప్తి పొందుతారు. ఇందు దేవతలు ఖడ్గమృగముల యొక్క మాంసమును అర్పించి తృప్తి పరచారు. నల్లనువ్వులు అర్పించారు. తరువాత ఋషులు మొదలగువారు నల్లని కూరగాయలు అర్పించి తృప్తి పరచారు.

కవ్యాన్యశేషాణి చ యాన్యభీష్టాన్యతీవ తేషాం మమ పూజితానామ్ ।
తేషాఞ్చ సాన్నిధ్య మిహాస్తు పుష్ప గంధామ్బు భోజ్యేషు మయా కృతేషు ॥34॥

నాచే తయారుచేయబడి నా హోదాకు గౌరవమునకు తగినట్లుగా పితృదేవతలను పువ్వులు, సుగంధ ద్రవ్యములు, నీరు, అన్నం మొదలగు వాటితో తర్పణం గావించి, తృప్తి పరచాలి.

దినే దినే యే ప్రతి గృహ్ణతేఽర్చా మాసాన్త పూజ్యా భువి యేఽష్టకాసు ।
యే వత్సరాంతేఽభ్యయే చ పూజ్యాః ప్రయాన్తు తే మే పితరోఽత్ర తుష్టిమ్ ॥35॥

ఈ పవిత్ర కార్యక్రమం వలన పితృదేవతలు ఈవిధంగా తృప్తి పడతారు. కొంతమంది నిత్యం పూజింపబడతారు (ప్రతిరోజు). కొంతమంది ప్రతి నెల చివర పూజింపబడతారు, లేక శుక్లపక్షమున సప్తమి, అష్టమి, నవమి తిథులలో పూజింపబడతారు. లేక సంవత్సరాంతమున లేక ప్రత్యేక సమయములలో జయం చేకూరినపుడు, సంపదలు వృద్ధి చెందినపుడు పితృదేవతలు పూజింపబడతారు.

పూజ్యా ద్విజానాం కుముదేన్దుభాసో యే క్షత్రియాణాం జ్వలనార్క వర్ణాః ।
తథా విశాం యే కనకావదాతా నీలీ ప్రభా శూద్ర జనస్య యే చ ॥36॥

తేఽస్మిన్సమస్తా మమ పుష్పగన్ధ ధూపామ్బు భోజ్యాది నివేదనేన ।
తథాగ్ని హోమేన చ యాన్తి తృప్తిం సదా పితృభ్యః ప్రణతోఽస్మి తేభ్యః ॥37॥

కొంతమంది పితృదేవతలు మల్లెపువ్వవలె తెల్లగా లేక చంద్రుడువలె వుంటారు. వారు బ్రాహ్మణులచే పూజింపబడతారు. పితృదేవతల ఆత్మలు నిప్పువలె ఎర్రగా లేక సూర్యునివలె వుంటే వారిని క్షత్రియులు పూజిస్తారు.

బంగారపు రంగులో వారి ఆత్మలు వుంటే వైశ్యులు పూజిస్తారు. బూడిద రంగులో పితృదేవతల ఆత్మలు వుంటే శూద్రులు పూజిస్తారు. నేను అర్పించే పువ్వులు, సుగంధ ద్రవ్యములు, సాంబ్రాణి మొదలగునవి, నీరు మరియు ఆహార పదార్థములు మరియు అగ్నిహోమమును వలన పితృదేవతలు సంతోషముగను, తృప్తిగను వుంటారు. నేను ఎల్లప్పుడు అటువంటి పితృదేవతలకు నమస్కరిస్తాను.

యే దేవపూర్వాణ్యభితృప్తి హేతోరశ్నన్తి కవ్యాని శుభాహతాని ।
తృప్తాశ్చ యే భూతిసృజో భవన్తి తృప్యన్తు తేఽస్మిన్ప్రణతోఽస్మి తేభ్యః ॥38॥

పితరులు ఈ వైదిక కార్యక్రమం వలన తృప్తి చెందుదురు గాక! వారు హవిస్సును గ్రహించి పవిత్రమైన, శుభప్రదమైన దానిని గ్రహించి, దేవతల తరువాత హవిస్సు కలవారై, సంతోషంతో సంపదలను ప్రసాదిస్తారు. అటువంటి పితృదేవతలకు నా యొక్క నమస్కారం.

రక్షాంసి భూతాన్యసురాంస్తథోగ్రాన్నిర్ణాశయన్తు త్వశివం ప్రజానామ్ ।
ఆద్యాః సురాణామమరేశ పూజ్యాస్తృప్యన్తు తేఽస్మిన్ప్రణతోఽస్మి తేభ్యః ॥39॥

అసలైన పితృదేవతలు ఇంద్రుడు చేత కూడా పూజింపబడే స్థాయిలో వుంటారు. పవిత్ర కార్యంచే తృప్తి పొందిన వారౌతారు. అటువంటి పితృదేవతలు అరిష్టములన్నింటిని తొలగిస్తారు. భూతములను, బ్రహ్మ రాక్షసులనుండి భయం పోగొడతారు. ప్రజల యొక్క దుఃఖములను పోగొడతారు. నేను వారికి నమస్కరిస్తున్నాను.

అగ్నిష్వాత్తా బర్హిషద ఆజ్యపాః సోమపాస్తథా ।
వ్రజన్తు తృప్తిం శ్రాద్ధేఽస్మిన్పితరస్తర్పితా మయా ॥40॥

అనేక రకములైన పితృదేవతలు అగ్నిష్వాత్తలు, (బర్హిషదలు స్వచ్ఛమైన వెన్న తినువారు), ఆజ్యపులు, సోమపులు (సోమమను మొక్క నుండి వచ్చిన రసమును త్రాగువారు) వీరందరిని ప్రస్తుత శ్రాద్ధ కార్యక్రమం ద్వారా పూజిస్తాను. వారికి తర్పణములు వదలుతాను.

అగ్నిష్వాత్తాః పితృగణాః ప్రాచీం రక్షన్తు మే దిశమ్ ।
తథా బర్హిషదః పాన్తు యామ్యాం యే పితరః సదా ॥
ప్రతీచీ మాజ్యపాస్తద్వదుదీచీమపి సోమపాః ॥41॥

అగ్నిష్వాత్తులనే పితృగణాలు నాకు తూర్పుభాగమున రక్షకులు. 'బార్హిషద'లను వారు మొత్తం దక్షిణ భాగమునకు రక్షకులు. 'ఆజ్యపు'లనువారు పడమటి భాగం మొత్తమునకు రక్షకులు. 'సోమపు'లనువారు ఉత్తరభాగం మొత్తమునకు రక్షకులు.

రక్షోభూత పిశాచేభ్య స్త దైవాసురదోషతః ।
సర్వతః పితరో రక్షాం కుర్వన్తు మమ నిత్యశః ॥42॥

పితృదేవతలు నన్ను దుష్టశక్తుల నుండి కాపాడుగాక! రాక్షసుల బారి నుండి కాపాడుగాక! బ్రహ్మ రాక్షసులనుండి పిశాచములనుండి కాపాడుదురుగాక!

విశ్వో విశ్వ భుగారాధ్యో ధర్మో ధన్యః శుభాననః ।
భూతిదో భూతి కృద్భూతిః పితౄణాం యే గణా నవ ॥43॥

పితృదేవతలు తొమ్మిది గణములుగా విభజింపబడ్డారు. వారు విశ్వ, విశ్వభుగ్, ఆరాధ్యులు; ధన్యులు ధర్ములు, శుభాననులు; భూతిద, భూతికృద్ మరియు భూతులు.

కల్యాణః కల్యదః కర్తా కల్యః కల్యతరాశ్రయః ।
కల్యతా హేతురనఘః షడిమే తే గణాః స్మృతాః ॥44॥

ఇదే దివ్యక్రమంలో ఇంకను ఆరు రకముల పితృదేవతలు గలరు. వారు కల్యాణులు, కల్యదులు, కర్తలు, కల్యులు, కల్యతరాశ్రయులు, కల్యతాహేతువులు ఇవి ఆరు.

వరో వరేణ్యో వరద స్తుష్టిదః పుష్టిదస్తథా ।
విశ్వపాతా తథా ధాతా సప్తైతే చ గణాః స్మృతాః ॥45॥

ఏడు ఇతర గణములు తెలియుచున్నవి. వాటి పేర్లు వర, వరేణ్య, వరద, తుష్టిద, పుష్టిద, విశ్వపాల, ధాతృ గణములు.

మహాన్మహాత్మా మహితో మహిమావాన్మహాబలిః ।
గణాః పఞ్చ తథైవేతే పితౄణాం పాపనాశనాః ॥46॥

మరి అయిదు గణములు పితృదేవతలకు సంబంధించినవి తెలియబడుతున్నాయి. అవి మహాన్, మహాత్మ, మహిత, మహిమవత్, మహాబలులు. ఇవి పాపములను నాశనం చేస్తాయి.

సుఖదో ధనదశ్చాన్యో ధర్మదోఽన్యశ్చ భూతిదః ।
పితౄణాం కథ్యతే చైవ తథా గణ స చతుష్టయమ్ ॥47॥

ఏకత్రింశ త్పితృగణా యై ర్వ్యాప్త మఖిలం జగత్ ।
త ఏవాత్ర పితృగణాస్తుష్యన్తు చ మదాహితాత్ ॥48॥

మిగిలిన గణములు క్రమంగా సుఖద, ధనద ధర్మద, భూతిదులు, మొదలుగా మొత్తం ముప్పది ఒక్క విభాగములుగా వుంటారు. స్వర్గ మార్గములందు వేర్వేరు విధములుగా రక్షిస్తూ మొత్తం ప్రపంచమంతయు వ్యాపించి వుంటారు. ఆ లోకములోవుండు వారి మంచి కొరకు వారు వుంటారు. అటువంటి పితృదేవతలకు పూజలు చేస్తూ శాస్త్రవిహిత కార్యక్రమాలను చేసి పూజించాలి.

మార్కణ్డేయ ఉవాచ – మార్కండేయముని చెప్పాడు

ఏవంతు స్తువతస్తస్య తేజసో రాశిరుచ్ఛ్రితః ।
ప్రాదుర్బభూవ సహసా గగన వ్యాప్తికారకః ॥49॥

రుచి ఆ విధంగా వేదమంత్రములను వుచ్ఛరిస్తుండగా ప్రకాశవంతమైన కాంతిపుంజం అకస్మాత్తుగా కనిపించింది. ఆ కాంతిపుంజం ఆకాశమంతటా వ్యాపించింది.

తద్దృష్ట్వా సుమహత్తేజః సముచ్ఛాద్య స్థితం జగత్ ।
జానుభ్యా మవనీం గత్వా రుచిః స్తోత్రమిదం జగౌ ॥50॥

లోకమంతా వ్యాపించి నిలిచిన ఆ మహాతేజస్సును చూచి, రుచి మోకాళ్ళ మీద నమస్కరించి ఇలా స్తుతించాడు.

రుచి రువాచ – రుచి చెప్పాడు

అర్చితానామమూర్తీనాం పితౄణాం దీప్తతేజసామ్ ।
నమస్యామి సదా తేషాం ధ్యానినాం దివ్యచక్షుషామ్ ॥51॥

పూజింపబడువారును, శరీరం ధరించనివారును, కాంతివంతులును, దైవత్వం కలిగినవారునై ధ్యానంలో వున్న పితృదేవతలకు నమస్కారం.

ఇన్ద్రాదీనాం చ నేతారో దక్ష మారీచయోస్తథా ।
సప్తర్షీణాం తథాన్యేషాం తాన్నమస్యామి కామదాన్ ॥52॥

అనేక వరములనిచ్చే పితృదేవతలకు నేను నమస్కరిస్తున్నాను. ఇంద్రుడు మొదలగువారికి కూడా నాయకత్వం వహించినవారు, పవిత్రమైన ఋషులు దక్షుడు, మరీచి మొదలగువారికి మార్గదర్శకులు, సప్త మహర్షులకు అనుసరించదగినవారు, ఇతరులకు కూడా ఆదర్శప్రాయులు అయిన పితృదేవతలకు నమస్కారములు.

మన్వాదీనాం చ నేతారః సూర్యాశ్చన్ద్రమసోస్తథా ।
తాన్నమస్యామ్యహం సర్వాన్పితౄనప్యుద్ధధార్ సః ॥53॥

మనువు మొదలగు న్యాయశాస్త్ర కోవిదులకు నాయకులవంటి పితృదేవతలకు నమస్కారం. మరియు సూర్యచంద్రులకు కూడా వారి వారి గగన మార్గములను నిర్దేశించగల పితృదేవతలకు నమస్కారం.

నక్షత్రాణాం గ్రహాణాం చ వాయ్వగ్న్యోర్నభసస్తథా ।
ద్యావాపృథివ్యోశ్చ తథా నమస్యామి కృతాఞ్జలిః ॥54॥

అంజలి ఘటించి (రెండుచేతులు దగ్గరకు చేర్చి), పితృదేవతలకు నక్షత్రములు, గ్రహములు, వాయువు, అగ్ని, ఆకాశం, స్వర్గం, భూమి వీటికి సంబంధించిన పితృదేవతలకు నమస్కారము.

ప్రజాపతేః కశ్యపాయ సోమాయ వరుణాయ చ ।
యోగేశ్వరేభ్యశ్చ సదా నమస్యామి కృతాఞ్జలిః ॥55॥

రెండు చేతులు అంజలి ఘటించి, కశ్యప ప్రజాపతికి, సోమునకు, వరుణునికి, యోగేశ్వరులకు సంబంధించిన పితృదేవతలకు నమస్కారం చేస్తున్నాను.

నమో గణేభ్యః సప్తభ్యస్తథా లోకేషు సప్తసు ।
స్వాయమ్భువే నమస్యామి బ్రహ్మణే యోగచక్షుషే ॥56॥

ఏడు లోకములలో వుండు ఏడు గణములకు నా నమస్కారం. బ్రహ్మకు నమస్కారం. స్వయంభూ అయినవాడును యోగదృష్టి కలిగిన బ్రహ్మకు నా నమస్కారం.

సోమాధారాన్పితృ గణాన్యోగమూర్తి ధరాంస్తథా ।
నమస్యామి తథా సోమం పితరం జగతామహమ్ ॥57॥

సోమాధారములు అని పిలువబడే పితృదేవతలయొక్క ఒకరకం గణములకు నమస్కారం చేస్తున్నాను. అట్లే యోగమూర్తిధారులకు మరియు లోకములకు తండ్రి అయిన చంద్రునకు నా నమస్కారములు.

అగ్నిరూపాస్తథైవాన్యాన్నమస్యామి పితౄనహమ్ ।
అగ్నిసోమమయం విశ్వం యత ఏతదశేషతః ॥58॥

అగ్నిరూపమును, ఇతర దేవతారూపములను దాల్చిన పితృదేవతలకు నేను నమస్కరిస్తున్నాను. ఈ ప్రపంచమంతయు అగ్ని చంద్రునితో ఆవరించియున్నది అని రెండూ కలుస్తున్నాయి. వాటికి నా యొక్క నమస్కారం.

యే చ తేజసి యేచైతే సోమసూర్యాగ్ని మూర్తయః ।
జగత్స్వరూపిణశ్చైవ తథా బ్రహ్మస్వరూపిణః ॥59॥

తేభ్యోఽఖిలేభ్యో యోగిభ్య పితృభ్యో యతమానసః ।
నమో నమో నమస్తేఽస్తు ప్రసీదన్తు స్వధాభుజః ॥60॥

తేజోవంతమైన నిప్పు రూపమును దాల్చినవారూ, చంద్ర సూర్యుల యొక్క రూపమును దాల్చినవారూ, మొత్తం లోకములన్నియు తామే అయినవారూ, బ్రహ్మపదార్థమును పోలినవారూ అయిన పితృదేవతలకు నమస్కారం. అటువంటి యోగులైన పితృదేవతలకు నమస్కారం. నేను నా మనస్సును పవిత్రంగా చేసుకున్నాను. పితృదేవతలు 'స్వధ' ను నియతాహారంగా పొంది సంతోషింతురుగాక!

మార్కణ్డేయ ఉవాచ – మార్కండేయుడు చెప్పాడు

ఏవం స్తుతాస్తతస్తేన తేజసో మునిసత్తమాః ।
నిశ్చక్రముస్తే పితరో భాసయన్తో దిశో దశ ॥61॥

ఈ విధంగా రుచి చేత నుతింపబడిన ఋషులు, పితృదేవతలు తేజఃపుంజం నుండి బయటకు వచ్చి, దశదిశలు కాంతితో వెలిగేటట్లు అగుపడ్డారు.

నివేదనఞ్చ యత్తేన పుష్పగన్ధానులేపనమ్ ।
తద్భూషితానథ సతాన్దదృశే పురతః స్థితాన్ ॥62॥

తన ఎదురుగా నిలిచిన వారిని చూశాడు రుచి. తాను అర్పించిన పూలనూ, చందనాన్నీ వారు అలంకరించుకొని కనిపించారు.

ప్రణిపత్య రుచిర్భక్త్యా పునరేవ కృతాఞ్జలిః ।
నమస్తుభ్యం నమస్తుభ్యమిత్యాహ పృథగాదృతః ॥63॥

మోకాళ్ళు వంచి నమస్కరించి, అంజలి ఘటించి, భక్తి గౌరవములతో రుచి ఈ విధంగా గౌరవంగా పలికాడు. "మీ అందరికి నమస్సులు మీ అందరికి నమస్సులు" అని.

తతః ప్రసన్నాః పితరస్తమూచు ర్మునిసత్తమమ్ ।
వరం వృణీష్వేతి సతానువాచానత కన్ధరః ॥64॥

సంతోషించిన పితృదేవతలు రుచితో ఈ విధంగా పలికారు. ' ఒక వరం కోరుకో' అని. రుచి భుజమును పైకి కదిపి ఈ విధంగా పలికాడు.

రుచి రువాచ – రుచి పలికాడు.

ప్రజానాం స్వర్గ కర్తుత్వమాదిష్టం బ్రహ్మణా మమ ।
సోఽహం పత్నీమభీప్సామి ధన్యాం దివ్యాం ప్రజావతీమ్ ॥65॥

బ్రహ్మ నన్ను ఒక కొత్త వర్గంతో కూడిన ప్రజలను సృజించుటకు ఆదేశించాడు. అన్ని విధముల తగిన తృప్తి నిచ్చునటువంటి భార్య నాకు కావాలి. దివ్య తేజస్సు గలిగిన సంతానము నివ్వగలిగి వుండాలి.

పితరః ఊచుః – పితృదేవతలు పలికారు

అత్రైవ సద్యః పత్నీ తే భవత్వతి మనోరమా ।
తస్యాఞ్చ పుత్రో భవితా భవతో మునిసత్తమ! ॥66॥

ఓ మునిశ్రేష్ఠా! ఇప్పుడే ఇక్కడే నీకు చాల నెమ్మదస్తురాలైన ఒక స్త్రీ భార్యగా లభించగలదు. నీకు ఆమెవలన సంతానం కూడా కలుగుతుంది.

మన్వన్తరాధిపో ధీమాంస్త న్నామ్నైవోపలక్షితః ।
రుచే రౌఖ్య ఇతి ఖ్యాతి ప్రయస్యతి జగత్రయే ॥67॥

ఓ రుచీ! నీ కుమారుడు రౌఖ్య అను పేరుతో ప్రసిద్ధికెక్కగలడు. మన్వంతరం అతని పేరుతో ప్రసిద్ధికెక్కుతుంది.

తస్యాపి బహవః పుత్రాః మహాబలపరాక్రమాః ।
భవిష్యన్తి మహాత్మానైః పృథివీ పరిపాలకాః ॥68॥

అతనికి చాలామంది కుమారులు కలుగుతారు. వారికి చాలా బలం, పరాక్రమం సంక్రమిస్తాయి. వారు ప్రపంచమునంతటను పరిపాలిస్తూ ఉదారస్వభావులుగా వుంటారు.

త్వఞ్చ ప్రజాపతిర్భూత్వా సృష్ట్వా చతుర్విధాః ।
క్షీణాధికారో ధర్మజ్ఞ స్తత సిద్ధిమవాప్స్యసి ॥69॥

నీవు ప్రజాపతివవుతావు. మరియు నాలుగు విధములగు ప్రజలను సృష్టిస్తావు. నీశక్తి తగ్గిపోయిన పిదప ఆఖరి గమ్యస్థానము ధర్మమునందు నిష్ఠగలవాడవై సిద్ధిని పొందుతావు.

స్తోత్రేణానేన చ నరో యోస్మాంస్తోష్యతి భక్తితః ।
తస్య తుష్టా వయం భోగానాత్మజం ధ్యానముత్తమమ్ ॥70॥

ఆయురారోగ్యమర్థఞ్చ పుత్రం పౌత్రాదికం తథా ।
వాఞ్ఛద్భిః సతతం స్తవ్యాః స్తోత్రేణానేన వై యతః ॥71॥

ఈ సూక్తులతోను భక్తితోను, మానవుడు మమ్ములను ప్రీతినొందించవచ్చు. మేము వారికి సంతానం, సుఖసంతోషములు, ధ్యానమునందు శ్రద్ధ, దీర్ఘాయువు, ఆరోగ్యం, సంపదలు, వంశాభివృద్ధి వీటినన్నింటిని ప్రసాదిస్తాము. అందుచే ఎల్లప్పుడు మమ్ములను ఈ సూక్తంతో పూజించాలి. పైన తెలిపినవానిని పొందుటకు అలా చేయాలి.

శ్రాద్ధేషు య ఇమం భక్త్యా అస్మత్ప్రీతికరం స్తవమ్ ।
పఠిష్యతి ద్విజాగ్రాణాం భుఞ్జతాం పురతః స్థితః ॥72॥

స్తోత్రశ్రవణ సంప్రీత్యా సన్నిధానే పరే కృతే ।
అస్మాభిరక్షయం శ్రాద్ధం తద్భవిష్యత్యసంశయః ॥73॥

శ్రాద్ధములయందు మమ్ములను సంతోషపెట్టే సూక్తములను బ్రాహ్మణుల సమక్షంలో వారు భోజనము చేయునపుడు చదువుతారు. అక్కడ మేము ప్రత్యక్షమై ఆ సూక్తములను వింటాం. అటుపిమ్మట అట్టి శ్రాద్ధంవలన శాశ్వతమైన లాభములు కలుగుతాయి.

యద్యప్యశ్రోత్రియం శ్రాద్ధం యద్యప్యుపహృతం భవేత్ ।
అన్యాయోపాత్త విత్తేన యది వా కృత మన్యథా ॥74॥

అశ్రాద్ధార్హై రుపహృతై రుపహారైస్తథా కృతైః ।
అకాలేఽ ప్యథవా దేశే విధిహీనమథాపి వా ॥75॥

యత్రైతత్పఠ్యతే శ్రాద్ధే స్తోత్ర మస్మత్సుఖావహమ్ ।
అస్మాకం తృప్తయే శ్రాద్ధం తదాప్యేతదుదీరణాత్ ॥76॥

శ్రాద్ధమునందు శోత్రియుడయిన వేద బ్రాహ్మణులు పాల్గొనకపోయినా, ఆధ్వర్యం వహించకపోయినా, దోషభూయిష్టమైన (దోషములతో కూడుకున్నను అడ్డదారులలో సంపాదించిన ద్రవ్యము (ధనము)తో శ్రాద్ధము పెట్టినా, శ్రాద్ధమునకు ఉపయోగించిన పదార్థములు సరియైనవి కాకపోయినా, అకాలమునందు జరిపినప్పటికీ,

సరియైనప్రదేశమునందు జరగనప్పటికీ, నియమనిష్ఠలకు భంగం కలిగినప్పటికిని అపనమ్మకంతో జరుపు తున్నప్పటికీ, ఈ శ్రాద్ధమును పెట్టువారు అహంకారంతో కూడినవారైనప్పటికీ, ఈ సూక్తమును చదివితే అటువంటి శ్రాద్ధం మాకు ఆనందదాయకం.

యత్రైతత్పఠ్యతే శ్రాద్ధం స్తోత్ర మస్మత్సుఖావహమ్ ।
అస్మాకం జాయతే తృప్తిస్తత్ర ద్వాదశవార్షికీ ॥77॥

పన్నెండు సంవత్సరముల వరకు మేము తృప్తిగా వుంటాం. మాకు ఇష్టమైన ఈ సూక్తమును పఠిస్తే మేము తృప్తి పడతాము.

హేమన్తే ద్వాదశాబ్దాని తృప్తి మేతత్ప్రయచ్ఛతి ।
శిశిరే ద్విగుణాబ్దాని తృప్తిం స్తోత్రమిదం శుభమ్ ॥78॥

వసన్తే షోడశ సమాస్తృప్తయే శ్రాద్ధకర్మణి ।
గ్రీష్మే చ షోడశై వై తత్పఠితం తృప్తికారకమ్ ॥79॥

శీతాకాలమున ఈ సూక్తమును చదువుట వలన పన్నెండు సంవత్సరములు మేము సంతోషముగా వుంటాం. శిశిర ఋతువు (చివర శీతాకాలం) నందు చదువుట వలన ఇరువది నాలుగు సంవత్సరములు సంతోషంగా వుంటాం. వసంతకాలమునందుగాని, వేసవికాలమునందుగాని, చదివితే పదహారు సంవత్సరములు మేము తృప్తిగా వుంటాం.

వికలేఽపికృతే శ్రాద్ధే శ్రోత్రేణానేన సాధితే ।
వర్షాసు తృప్తిరస్మాకమక్షయా జాయతే రుచే ॥80॥

ఓ రుచీ! వర్షాకాలమున ఈ సూక్తమును పఠిస్తే శ్రాద్ధం పూర్తికాకపోయినా మాకు అమితమైన తృప్తి కలుగుతుంది.

శరత్కాలేఽపి పఠితం శ్రాద్ధకాలే ప్రయచ్ఛతి ।
అస్మాకమేత త్పురుషైస్తృప్తిం పఞ్చ దశాబ్దికీమ్ ॥81॥

పురుషులు ఈ సూక్తమును శ్రాద్ధసమయమున శరత్కాలమున పఠిస్తే మాకు పదిహేను సంవత్సరములు సంతోషమును ఇస్తుంది.

యస్మిన్గేహే చ లిఖిత మేతత్తిష్ఠతి నిత్యదా ।
సన్నిధానం కృతే శ్రాద్ధే తత్రాస్మాకం భవిష్యతి ॥82॥

ఈ సూక్తం ఏ ఇంటియందు వ్రాయబడి, జాగ్రత్త చేయబడి వుంటుందో అచ్చట శ్రాద్ధం జరుగునప్పుడు మేము ఉండి పరిశీలిస్తాం.

తస్మా దేతత్త్వయా శ్రాద్ధే విప్రాణాం భుఞ్జతాం పురిః ।
శ్రావణీయం మహాభాగా అస్మాకం పుష్టికారకమ్ ॥83॥

ఓ అదృష్టవంతుడా! ఆకారణంగా నీవు మమ్ములను ఉత్తేజపరిచే ఈ సూక్తమును శ్రాద్ధకాలమున భోజనం చేసే భోక్తల (బ్రాహ్మణుల) వద్ద చదవాలి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే రుచికృత పితృస్తోత్రం నామ ఏకోన నవతితమోఽధ్యాయః ॥89॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు రుచిచేసిన పితృస్తోత్రం అనే పేరుగల ఎనబై తొమ్మిదవ అధ్యాయం సమాప్తం.



నవతితమోఽధ్యాయః - తొంబైయవ అధ్యాయం

ప్రమ్లోచాగమనమ్ - ప్రమ్లోచ వచ్చుట

మార్కణ్డేయ ఉవాచ - మార్కండేయుడు చెప్పాడు.

తత స్తస్మాన్నదీ మధ్యా త్సముత్తస్థౌ మనోరమా ।
ప్రమ్లోచా నామ తన్వఙ్గీ తత్సమీపే వరాప్సరాః ॥1॥

అటు పిమ్మట నదీ మధ్యప్రాంతంనుండి ఒక సొగసైన (అందమైన) స్త్రీ పైకి వచ్చింది. ప్రమ్లోచ అనే అప్సరస ఆమె చెంత వుండింది.

సాచోవాచ మహాత్మానం రుచిం సుమధురాక్షరమ్ ।
ప్రసాదయామాస భూయః ప్రమ్లోచా చ వరాప్సరాః ॥2॥

మహానుభావుడు రుచికి పదేపదే నమస్కరించి, ఆ అప్సరస ప్రమ్లోచ మధురమైన మాటలతో సంబోధించి, పలికింది.

అతీవరూపిణీ కన్యా మత్ప్రసాదాద్వరాఙ్గనా ।
జాతా వరుణపుత్రేణ పుష్కరేణ మహాత్మనా ॥3॥

నా యొక్క కరుణ వలన వరుణుని కుమారుడైన పుష్కరుడు ఒక అందమైన బాలికను కన్నాడు.

తాం గృహాణ మయా దత్తాం భార్యార్థే వరవర్ణినీమ్ ।
మను మహామతిస్తస్యాం సముత్పత్స్యతి తే సుతః ॥4॥

ఈ అందమైన కన్యను భార్యగా గ్రహించు. ఆమెకు నీ వలన కలిగిన కుమారుడు మంచి తెలివి కలిగి జ్ఞానియై మనువు అవతాడు.

మార్కణ్డేయ ఉవాచ - మార్కండేయుడు పలికాడు.

తథేతి తేన సాప్యుక్తా తస్మాత్తోయాద్వపుష్మతీమ్ ।
ఉద్ధరాయ తతః కన్యాం మానినీం నామ నామతః ॥5॥

అటులనే అని రుచి అవకాశమును స్వీకరించి, నది నుండి ఒక అందమైన కన్యను పైకి లేపాడు. ఆమె పేరు మానిని.

నద్యాశ్చ పులినే తస్మిన్స మునిర్మునిసత్తమాః ।
జగ్రాహ పాణిం విధివత్సమానీయ మహామునిః ॥6॥

శాస్త్రోక్తంగా ఆ నది ఒడ్డున ఆ ఉదారస్వభావుడైన ఋషి ఆమెతో పాణిగ్రహణం పొందాడు.

తస్యాంతస్య సుతో జజ్ఞే మహావీర్యో మహాద్యుతిః ।
రుచో రౌచ్య ఇతి ఖ్యాతో యో మయా పూర్వమీరితః ॥7॥

మహాపరాక్రమవంతుడు, కాంతిమంతుడు రుచియే రౌచ్యుడని నేను ఇదివరకు తెలిపినవిధంగా ప్రఖ్యాతి చెందాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే ప్రమ్లోచాగమనం నామ నవతితమోఽధ్యాయః ॥90॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ప్రమ్లోచ వచ్చుట అనే పేరుగల తొంబైయవ అధ్యాయం సమాప్తం.



ఏకనవతితమో_ధ్యాయః – తొంబై ఒకటవ అధ్యాయం

హరిధ్యానమ్ – హరిధ్యానం

స్వాయంభువాద్యా మునయో హరిం ధ్యాయన్తి కర్మణా ।
వ్రతాచారార్చనా ధ్యానస్తుతి జప్య పరాయణాః ॥1॥

స్వాయంభువ మనువు మొదలగు మునులు విష్ణువును ప్రార్థించారు. వారు నిత్యహోమములు, పూజ, మంచి ఆచారం, ధ్యానం, ప్రార్థన మరియు నామావళిని పఠించుట మొదలగువాటిని చేస్తూ భక్తితో వుండేవారు.

దేహేన్ద్రియ మనోబుద్ధి ప్రాణాహఙ్కార వర్జితమ్ ।
ఆకాశేన విహీనం వై తేజసా పరివర్జితమ్ ॥2॥

విష్ణువు శరీరం లేకుండగను, జ్ఞానేంద్రియములు, మనస్సు, జ్ఞానం, శ్వాస, అహంకారం మరియు ఆకాశం తేజస్సు లేనివాడుగా వుండేవాడు.

ఉదకేన విహీనం వై తదధర్మ పరివర్జితమ్ ।
పృథివీరహితం చైవ సర్వభూతవివర్జితమ్ ॥3॥

నీటితో సంబంధం లేనివాడును, అటువంటి ధర్మములు లేని వాడును, భూమితో ఎటువంటి సంబంధం లేనివాడును, సమస్త జీవరాశులతో సంబంధంలేనివాడుగను తెలియబడుచున్నాడు.

భూతాధ్యక్షం తథా బుద్ధం నియన్తారం ప్రభుం విభుమ్ ।
చైతన్యరూపతారూపం సర్వాధ్యక్షం నిరఞ్జనమ్ ॥4॥

ముక్తసఙ్గం మహేశానం సర్వదేవప్రపూజితమ్ ।
తేజోరూపమసత్త్వఞ్చ తపసా పరివర్జితమ్ ॥5॥

రహితం రజసా నిత్యం వ్యతిరిక్తం గుణై స్త్రిభిః ।
సర్వరూపవిహీనం వై కర్తృత్వాది వివర్జితమ్ ॥6॥

సమస్త జీవరాశులలో ప్రధానంగా వుండేవాడును, ప్రకాశించేవాడును, అన్నిటిని తన ఆధీనమున నుంచువాడును, ప్రభువును, అంతట వ్యాపించినవాడును, చైతన్యవంతుడును, అన్ని జీవులయందు అంతర్యామిగా వుండేవాడును (లోపల) మలినంలేని వాడును (హరి) సన్నిహితం (రాగము) లేనివాడును, గొప్పప్రభువును, దేవతలందరిచేత పూజింపబడువాడును, మంచి కాంతివంతుడును, సత్త్వ తమోగుణం లేని వాడును. రజోగుణం లేనివాడును, మూడు గుణములకు అతీతుడును, ఎటువంటి ఆకారం లేనివాడును, ఏ పనికీ తన కర్తృత్వం లేనివాడును..

వాసనారహితం శుద్ధం సర్వదోష వివర్జితమ్ ।
పిపాసావర్జితం తత్తచ్ఛోకమోహవివర్జితమ్ ॥7॥

వేరొక జన్మనుండి సంక్రమించిన సంస్కార రూపగుణములు లేనివాడును, పవిత్రమైన, దోషములు లేని, దప్పిక లేని విచారం, భ్రాంతిదశ లేని వాడును....

జరామరణ హీనం వై కూటస్థం మోహవర్జితమ్ ।
ఉత్పత్తి రహితఞ్చైవ ప్రలయేన వివర్జితమ్ ॥8॥

వృద్ధాప్యం (ముసలితనం) మరణములేనివాడును, స్థిరమైనవాడును, భ్రాంతి లేనివాడును, పుట్టుక లేనివాడును, నాశనం లేనివాడును అగు (హరిని)....

సర్వాచారహీనం సత్యం నిష్కలం పరమేశ్వరమ్ ।
జాగ్రత్స్వప్న సుషుప్త్యాది వర్జితం నామ వర్జితమ్ ॥9॥

జీవితమునకు సంబంధించిన ఆచారవ్యవహారములు లేనివాడును, నిజస్వరూపుడును, మచ్చలేనివాడును, అన్నిటికి ప్రభువును, మెలుకువ, స్వప్న, అల్పనిద్ర మొదలగు మూడు అవస్థలు లేనివాడును, ఏ పేరు లేనివాడును (అయిన హరిని)....

అధ్యక్షం జాగ్రదాదీనాం శాన్తరూపం సురేశ్వరమ్ ।
జాగ్రదాది స్థితం నిత్యం కార్యకారణవర్జితమ్ ॥10॥

మెలుకువ అవస్థకు అధ్యక్షత వహించువాడును, శాంతస్వరూపుడును, దేవతలకు ప్రభువును మెలుకువ అవస్థలో వుండువాడును, శాశ్వతమైనవాడును, ఎల్లప్పుడు వుండువాడును, కార్యకారణములు లేనివాడును (అయిన హరి)....

సర్వ దృష్టం తథామూర్తం సూక్ష్మం సూక్ష్మతరం పరమ్ ।
జ్ఞానదృక్శ్రోత్రవిజ్ఞానం పరమానన్దరూపకమ్ ॥11॥

విశ్వేన రహితం తద్వత్తైజసేన వివర్జితమ్ ।
ప్రాజ్ఞేన రహితఞ్చైవ తురీయం పరమాక్షరమ్ ॥12॥

అందరిచే చూడబడువాడును, ఆకృతిగలవాడును, చిన్నవాడును, మరీ చిన్నవాడును, జ్ఞాననేత్రుడును, చెవుల ద్వారా తెలుసుకొనువాడును, అమితానందస్వరూపుడును, విశ్వం యొక్క మూడు శూన్యరూపములు లేనివాడును; తేజస్సు, ప్రజ్ఞలలేమి గలవాడును, (లేనివాడును) ఆఖరికి నాశం లేనివాడును (అయిన హరి)....

సర్వగోప్తృ సర్వ హన్తృ సర్వభూతాత్మరూపి చ ।
బుద్ధి ధర్మ విహీనం వై నిరాధారం శివం హరిమ్ ॥13॥

అందరికీ రక్షకుడు, అన్నిటికి వినాశకుడు, జీవరాసులన్నిటిలో ఆత్మ స్వరూపుడై వున్నవాడు, బుద్ధికి సంబంధించిన గుణములు లేనివాడును, ఆధారం లేనివాడును, శివుడు మరియు విష్ణువుతో సమానుడు అయినవాడు (ఆ హరి)....

విక్రియారహితశ్చైవ వేదాన్తైర్వేద్య మేవ చ ।
వేదరూపం పరం భూతమిన్ద్రియేభ్యః పరం శుభమ్ ॥14॥

భాగములు అగుట లేకపోవుట (ఒకటిగావుండుట), వేదాంతం ద్వారా తెలుసుకొనుట, వేద స్వరూపమును తెలుపుట, నివసించు వానిలో ప్రథముడును, మిక్కిలి శుభప్రదుడును, జ్ఞానేంద్రియమునకు అతీతుడు అయిన (ఆ హరి)....

శబ్దేన వర్జితశ్చైవ రసేన చ వివర్జితమ్ ।
స్పర్శేన రహితం దేవం రూపమాత్ర వివర్జితమ్ ॥15॥

రూపేణ రహితశ్చైవ గన్ధేన పరివర్జితమ్ ।
అనాది బ్రహ్మరన్ధ్రాన్త మహం బ్రహ్మాస్మి కేవలమ్ ॥16॥

రూప, రస, గంధ, శబ్ద, స్పర్శలు లేనివాడును, అనాదియు, బ్రహ్మ పదార్థమును, బ్రహ్మరంధ్రము యొక్క కొసభాగమును, నేనే కేవల బ్రహ్మము అని తెలుపువాడును (అయిన హరి)....

ఏవం జ్ఞాత్వా మహాదేవ ధ్యానం కుర్యాజ్జితేన్ద్రియః ।
ధ్యానం యః కురుతే హ్యేవం స భవేద్ బ్రహ్మ మానవః ॥17॥

ఓ మహాదేవా! ఇంద్రియనిగ్రహం కలిగిన మానవుడు ఈ విధంగా ధ్యానిస్తాడు. ఎవరైతే అలా ధ్యానిస్తారో అతడు బ్రహ్మముతో సమానమవుతాడు.

ఇతి ధ్యానం సమాఖ్యాత మీశ్వరస్య మయా తవ ।
అధునా కథయామ్యన్య త్కిం తద్బ్రూహి వృషధ్వజ ॥18॥

ఓ ఎద్దు చిహ్నం గల జెండా కలవాడా! ఈ విధంగా నేను పరమాత్మ ధ్యానములను గురించి వివరించాను. ఇకయిప్పుడు నీకు ఇంకను ఏమి వివరించాలి?

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే హరిధ్యానం నామ ఏక నవతితమో ఽధ్యాయః ॥91॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు హరిధ్యానం అనే పేరుగల తొంబై ఒకటవ అధ్యాయం సమాప్తం.



ద్వినవతితమోఽధ్యాయః - తొంబై రెండవ అధ్యాయం

విష్ణుధ్యానమ్ - విష్ణుధ్యానం

రుద్ర ఉవాచ – రుద్రుడు చెప్పాడు.

విష్ణోర్ధ్యానం పునర్బ్రూహి శఙ్ఖచక్రగదాధర ।
యేన విజ్ఞానమాత్రేణ కృతకృత్యో భవేన్నరః ॥1॥

శంఖ చక్ర గదలను ధరించిన ఓ హరీ! ఎవరిని తెలుసుకొనుటవలన మానవుడు తన కర్తవ్యములను నెరవేర్చుకొనగలడో, అట్టి విష్ణువు యొక్క ధ్యానమును గురించి తెలుపు.

ప్రవక్ష్యామి హరేర్ధ్యానం మాయాతన్త్ర విమర్దకమ్ ।
మూర్తామూర్తాది భేదేన తద్ధ్యానం ద్వివిధం హర ॥2॥

మాయ యొక్క తంత్రమును అణచివేయగల హరిధ్యానమును వివరిస్తాను. ఓ శివా! ధ్యానం అనునది రెండు రకములు ఒకటి దేహంతో కూడినది, రెండవది దేహంతో కానిది.

అమూర్తం రుద్ర! కథితం హన్త మూర్తం బ్రవీమ్యహమ్ ।
సూర్యకోటి ప్రతీకాశో జిష్ణు భ్రాజిష్ణురేకతః ॥3॥

కున్దగోక్షీర ధవలో హరిర్ధ్యేయో ముముక్షుభిః ।
విశాలేన సుసౌమ్యేన శఙ్ఖేన చ సమన్వితః ॥4॥

దేహము లేని విధమును ఇది వరకే వివరించాను. ఇపుడు దేహం కలిగిన విధమును వివరిస్తాను. మోక్షమును కోరే వారు హరిని కోటి సూర్యుల కాంతి కలిగియున్నవానిగా, జయశీలుడుగా, శాశ్వతమైన స్థిరమైన కాంతి పుంజములు కలవాడుగను, మల్లెమొగ్గ వలె తెల్లని వానిగను, ఆవుపాలవలె స్వచ్ఛంగ, తెల్లగ వుండువాడుగను, పెద్దదియై, ఉదారమైన శంఖంతో కూడిన వాడుగను ధ్యానించాలి.

సహస్రాదిత్య తుల్యేన జ్వాలామాలోగ్రరూపిణా ।
చక్రేణ చాన్వితః శాన్తో గదా హస్తః శుభాననః ॥5॥

వేయి సూర్యులతో సమానమైన కాంతి కలిగిన సుదర్శన చక్రంతో కూడినవాడుగను, అనేక భయంకరమైన వాడియైన అగ్నిజ్వాలలు కలవాడుగను, గదాధరుడుగను హరిని ధ్యానించాలి.

కిరీటేన మహార్ఘేణ రత్న ప్రజ్జ్వలితేన చ ।
సాయుధః సర్వగో దేవః సరోరుహధరస్తథా ॥6॥

అమూల్యమైన రత్నములతో మెరిసే కిరీటమును ధరించినవాడును, ఆయుధములను కలిగినవాడును, అందరికి ప్రభువును, బాగుగా ప్రకాశించువాడునై, తామర పువ్వును ధరించిన హరిని ధ్యానించాలి.

వనమూలాధరః శుభ్రః సమాంసో హేమభూషణః ।
సువస్త్రః శుద్ధదేహశ్చ సుకర్ణః పద్మ సంస్థితః ॥7॥

అడవి జాతి పూలతో చేసిన మాలను ధరించినవాడును, పవిత్రమైనవాడును, సమమైన భుజములు కలవాడును, బంగారపు ఆభరణములు ధరించినవాడును, మంచి వస్త్రములు ధరించినవాడును, శుద్ధమైన శరీరం కలవాడును, మంచి చెవులు గలవాడునై, పద్మమునందు నివసించే హరిని ధ్యానించాలి.

హిరణ్మయశరీరశ్చ చారుహారీ శుభాఙ్గదః ।
కేయూరేణ సమాయుక్తో వనమాలా సమన్వితః ॥8॥

మంచి బంగారు వన్నెగల శరీరం గలవాడు, హారం ధరించినవాడును, కడియం ధరించినవాడునై, అడవి పూలమాలను ధరించిన హరిని ధ్యానించాలి.

శ్రీవత్స కౌస్తుభయుతో లక్ష్మీ వన్యేక్షణాన్వితః ।
అణిమాది గుణైర్యుక్తః సృష్టిసంహారకారకః ॥9॥

శ్రీవత్సమను గుర్తు కలిగినవాడును, కౌస్తుభమను మణితో కూడినవాడును, లక్ష్మీదేవి యొక్క చూపు ఎల్లప్పుడు తన వైపే గలవాడును, అణిమ మొదలగు గుణములతో కూడినవాడును, సృష్టికి మూలం నాశకుడు నగు హరిని ధ్యానించాలి.

మునిర్ధ్యేయోఽసురధ్యేయో దేవధ్యేయోఽతిసున్దరః ।
బ్రహ్మాది స్తంభపర్యన్త భూతజాత హృది స్థితః ॥10॥

సనాతనోఽవ్యయో మేధ్యః సర్వానుగ్రహకృత్ప్రభుః ।
నారాయణో మహాదేవః స్ఫురన్మకరకుణ్డలః ॥11॥

ఋషులచే సేవింపబడువాడు; దేవతలు, రాక్షసుల చేత ధ్యానింపబడువాడును, చాలా సౌందర్యవంతుడును, జీవులయొక్క హృదయములలో నివసించువాడును, బ్రహ్మ మొదలు గడ్డిపరక (స్తంభం) వరకు తానే అయినవాడును, సనాతనుడును, అవ్యయుడును, పరిశుద్ధుడును, అందరినీ అనుగ్రహించే వాడును, మకరకుండలధారి అయిన మహాదేవుని, నారాయణుని ధ్యానించాలి.

సన్తాపనాశనోఽభ్యర్చ్యో మఙ్గల్యో దుష్టనాశనః ।
సర్వాత్మా సర్వరూపశ్చ సర్వగో గ్రహనాశనః ॥12॥

శ్రీహరి అన్ని రకముల ఆందోళనలను తొలగించేవాడు, పవిత్రుడు, అందరిని ఆశీర్వదించే ప్రభువు (ఉన్నత ప్రభువైన నారాయణుడు) పూజించుటకు అర్హుడైనవాడు, మంగళకరుడు, దుష్టులను నాశనం చేసేవాడు, అంతట ఆత్మరూపుడు, అంతట తన రూపమే అయినవాడు, గ్రహముల యొక్క చెడు ప్రభావము పోగొట్టేవాడు. శ్రీహరిని ధ్యానించాలి.

చార్వఙ్గుళీయ సంయుక్తః సుదీప్తనఖ ఏవ చ ।
శరణ్యః సుఖకారీ చ సౌమ్యరూపో మహేశ్వరః ॥13॥

అందమైన వుంగరములు కలిగినవాడు, మెరియుచున్న గోళ్ళు కలవాడునూ, శరణుజొచ్చు వారియందు దయను గలవాడునూ, సుఖములను ఇచ్చువాడునూ, దయా, ఉదారస్వరూపమూ గలవాడునూ అయినటువంటి మహాప్రభువు అయిన హరిని ధ్యానించాలి.

సర్వాలఙ్కారసంయుక్తశ్చారుచన్దనచర్చితః ।
సర్వదేవసమాయుక్తః సర్వదేవప్రియఙ్కరః ॥14॥

సమస్తమైన ఆభరణములు కలవాడునూ, దట్టంగా చందనం పూసుకొన్నవాడునూ, దేవతలందరితో కూడి ఉన్నవాడును, సమస్త దేవతలకు ఇష్టమైన దానిని చేసేవాడునూ అయిన శ్రీహరిని ధ్యానించాలి.

సర్వలోకహితైషీ చ సర్వేశః సర్వభావనః ।
ఆదిత్యమణ్డలే సంస్థో అగ్నిస్థో వారిసంస్థితః ॥15॥

అన్ని లోకముల శ్రేయస్సు కోరువాడును, అందరికి ప్రభువునూ, అందరిచేత స్మరించబడువాడునూ, సూర్యుని యొక్క మండలంలో నివాసం ఏర్పరచుకొన్నవాడునై, మరియు నిప్పునందు, నీటియందు నివసించే హరిని ధ్యానించాలి.

వాసుదేవో జగద్ధ్యాతా ధ్యేయో విష్ణుర్ముముక్షుభిః ।
వాసుదేవోఽహమస్మీతి ఆత్మాధ్యేయో హరిర్ద్విరిః ॥16॥

విశ్వమంతటను ధ్యానింపబడేవాడు వాసుదేవుడు. మోక్షం కోరేవారు వాసుదేవుని ధ్యానించాలి. 'నేనే వాసుదేవుడను' అని ఆత్మయందు హరిని ధ్యానించాలి.

ధ్యాయన్త్యేవఞ్చ యే విష్ణుం తే యాన్తి పరమాం గతిమ్ ।
యాజ్ఞవల్క్యః పురాహ్యేవం ధ్యాత్వా విష్ణుం సురేశ్వరమ్ ॥
ధర్మోపదేశకర్తృత్వం సంప్రాప్యాగాత్పరం పదమ్ ॥17॥

ఈ విధంగా ఎవరు హరిని ధ్యానిస్తారో వారు పరమపదమును పొందుతారు. ఇంతకుముందు యాజ్ఞవల్క్య మహాముని పరమ పురుషుడైన విష్ణువును ధ్యానించి, న్యాయాధినేత స్థానం పొంది, చివరకు పరమపదస్థానమును పొందియున్నాడు.

తస్మాత్త్వమపి దేవేశ విష్ణుం చిన్తయ శఙ్కర! ।
విష్ణుధ్యానం పఠేద్యస్తు ప్రాప్నోతి పరమాం గతిమ్ ॥18॥

కావున దేవతలకు ప్రభువైన ఓ శంకరా! నీవు కూడా హరిని ధ్యానించు. విష్ణుధ్యానమును చేసిన వారు మోక్షమును పొందుతారు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే విష్ణుధ్యానం నామ ద్వినవతితమోఽధ్యాయః ॥92॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు విష్ణుధ్యానం అనే పేరుగల తొంబై రెండవ అధ్యాయం సమాప్తం.

త్రినవతితమోఽధ్యాయః - తొంబై మూడవ అధ్యాయం

యాజ్ఞవల్క్యోక్త వర్ణధర్మనిరూపణమ్ - యాజ్ఞవల్క్యునిచే చెప్పబడిన వర్ణధర్మం

మహేశ్వర ఉవాచ - శివుడు చెప్పాడు.

యాజ్ఞవల్క్యేన వై పూర్వం ధర్మః ప్రోక్తః కథం హరే! ।
తన్మే కథయ కేశిఘ్న! యథాతత్త్వేన మాధవ ॥1॥

ఓ హరీ! కేశి అను రాక్షసుని సంహరించినవాడా! పూర్వం యాజ్ఞవల్క్యుని చేత ధర్మం ఎట్లు ప్రచారం చేయబడింది? ఓ మాధవా! యథార్థములను నాకు వివరించు.

హరిరువాచ - హరి చెప్పాడు.

యాజ్ఞవల్క్యం నమస్కృత్య మిథిలాయాం సమాస్థితమ్ ।
అపృచ్ఛన్మృషయో గత్వా వర్ణధర్మానశేషతః ॥2॥

మిథిలా పట్టణంలో నివసిస్తున్న యాజ్ఞవల్క్యునికి నమస్కరించి, ఋషులు వివిధ వర్ణముల వారి ధర్మములను గురించి అడిగారు. ఇంద్రియనిగ్రహంతో హరిని ధ్యానించి, ఆ ధర్మములను వారికి తెలియజేశాడు.

యాజ్ఞవల్క్య ఉవాచ - యాజ్ఞవల్క్యుడు చెప్పాడు.

యస్మిన్దేశే మృగః కృష్ణస్తస్మిన్ధర్మం నిబోధత ।
పురాణన్యాయమీమాంసా ధర్మశాస్త్రార్థమిశ్రితః ॥3॥

వేదాః స్థానాని విద్యానాం ధర్మస్య చ చతుర్దశ ।
వక్తారో ధర్మశాస్త్రాణాం మనుర్విష్ణుర్యమోఽఙ్గిరాః ॥4॥

వసిష్ఠదక్షసంవర్తాః శాతాతప పరాశరాః ।
ఆపస్తంబోశనసౌ వ్యాసః కాత్యాయనబృహస్పతీ ॥5॥

గౌతమః శఙ్ఖలిఖితౌ హారీతోఽత్రిఋషిస్తథా ।
ఏతే విష్ణు సమారాధ్యా జాతా ధర్మోపదేశకాః ॥6॥

నల్లజింక భయం లేకుండా సంచరించే ఆ నగరంలో అట్లు ప్రచారం చేయబడిన ధర్మం నిలిచియున్నది. అన్ని రకముల ధర్మములకు విద్యలకు వేదములు, వాటితో పాటు పురాణములు, న్యాయశాస్త్రం, మీమాంసం, ధర్మశాస్త్రం మొదలగునవి మూలములు. అవి పదునాలుగు విభాగములు. మనువు, విష్ణువు, యముడు, ఆంగీరసుడు, వసిష్ఠుడు, దక్షుడు, సంవర్తుడు, పరాశర, ఆపస్తంబుడు, ఉశనసుడు, వ్యాసుడు, కాత్యాయనుడు, బృహస్పతి, గౌతముడు, సాంఖ్యుడు, లిఖితుడు, హారీతుడు, అత్రి వీరందరు ఎల్లప్పుడు విష్ణువునే ధ్యానిస్తూ ధర్మప్రచారం చేస్తారు.

దేశ కాల ఉపాయేన ద్రవ్యం శ్రద్ధాసమన్వితమ్ ।
పాత్రే ప్రదీయతే యత్తత్సకలం ధర్మలక్షణమ్ ॥7॥

తగిన సమయమున, తగిన చోట ఏ ద్రవ్యం గాని, పదార్థం గాని సరైన నమ్మకంతో తగినవారికి దానం చేయబడినదంతా అది అంతయు ధర్మస్వరూపంగా భావించాలి.

ఇష్టాచారో దమోఽహింసా దానం స్వాధ్యాయకర్మ చ ।
అయఞ్చ పరమో ధర్మో యద్యోగేనాత్మదర్శనమ్ ॥8॥

ఇతరులను సంతోషపెట్టే విధంగా నడచుకొనుట, మనస్సును నియంత్రించుట, అహింస, దానం, వేదాధ్యయనం చేయుట, యోగం ద్వారా ఆత్మను తెలుసుకొనుట ఇవి అన్నీ ధర్మములే.

చత్వారో వేదధర్మజ్ఞాః పరాస్త్రైవిధ్యమేవ వా ।
సవ్రతే యత్స్వధర్మః స్యాద్దేవారాధ్యాత్మవిత్తమః ॥9॥

వేదశాస్త్రములందు ఆరితేరినవారు నలుగురు అని, కొంత మంది మూడు ధర్మములు తెలుపుతున్నారు. ఏది ఏమైనప్పటికి దేవతలను ప్రార్థించేవారు, ఆత్మ సాక్షాత్కారం పొందినవారు వారివారి కర్తవ్యములను నెరవేర్చు తున్నారు.

బ్రహ్మ క్షత్రియవిట్శూద్రా వర్ణాస్త్వాద్యాస్త్రయో ద్విజాః ।
నిషేకాద్యాః శ్మశానాన్తాస్తేషాం వై మన్త్రతః క్రియా ॥10॥

బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులనునవి నాలుగు కులములు. మొదటి మూడు కులాలవారు ద్విజులు. మంత్రములతో శ్మశానం వరకు బయట వెడలుట కలదు.

గర్భాధానమృతౌ పుంసః సవనం స్పన్దనాత్పురా ।
షష్ఠేఽష్టమే వా సీమన్తః ప్రసవో జాతకర్మ చ ॥11॥

గర్భాదానప్రక్రియ (గర్భసంచియందు వీర్యకణం పడుట) భార్య యొక్క మొదటి బహిష్టుయందు జరుపవలెను. పుంసవనం మగపిల్లవాడు (పుత్రుడు) పుట్టుటకు చేయు వైదికప్రక్రియ గర్భసంచియందు పిండం యొక్క కదలిక తల్లిచే గమనింపబడినపుడు జరపాలి. సీమంతమనే వైదికప్రక్రియ ఆరవ నెలను గాని, ఎనిమిదవ నెలను గాని (గర్భము ధరించిన రోజు నుండి) జరుపవలెను. ప్రసవం తరువాత బిడ్డకు జాతకకర్మలను వైదికకర్మల ద్వారా జరపాలి.

అహన్యేకాదశే నామ చతుర్థే మాసి నిష్క్రమః ।
షష్ఠేఽన్నప్రాశనం మాసి చూడాం కుర్యాద్యథాకులమ్ ॥12॥

పుట్టిన పదకొండు రోజులకు పేరుపెట్టాలి. బిడ్డను బయటకు తేవటం (పురిటి గది నుండి) వైదికప్రక్రియ ద్వారా చేయాలి. ఈ ప్రక్రియ నాల్గవ నెలలో జరపాలి. పుట్టిన ఆరునెలలకు అన్నప్రాశన జరుపవలెను. పుట్టు వెంట్రుకలు తీయుట వారివారి ఆచారమును బట్టి జరుపుకొనవచ్చు.

ఏవమేనః శమం యాతి బీజగర్భసముద్భవమ్ ।
తూష్ణీమేతాః క్రియాః స్త్రీణాం వివాహశ్చ సమన్త్రకః ॥13॥

ఈ విధంగా చేయుటచే గర్భస్థబీజమునకు, గర్భం ధరించుట వలన కలిగిన పాపం తొలగిపోతుంది. ఆడ శిశువులకు మన్త్రములు చదవకుండా చేయాలి. వివాహం మాత్రము మంత్రములు చదువుతూ చేయాలి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే యాజ్ఞవల్క్యోక్త వర్ణధర్మనిరూపణం నామ త్రినవతితమోఽధ్యాయః ॥93॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు యాజ్ఞవల్క్యునిచే చెప్పబడిన వర్ణధర్మం అనే పేరుగల తొంబై మూడవ అధ్యాయం సమాప్తం.



చతుర్నవతితమోఽధ్యాయః - తొంబై నాల్గవ అధ్యాయం

యాజ్ఞవల్క్యోక్త వర్ణధర్మమ్ - యాజ్ఞవల్క్యుడు చెప్పిన వర్ణధర్మం

యాజ్ఞవల్క్య ఉవాచ - యాజ్ఞవల్క్యుడు చెప్పాడు.

గర్భాష్టమాష్టమే వాబ్దే బ్రాహ్మణస్యోపనయనమ్ ।
రాజ్ఞామేకాదశే సైకే విశామేకే యథాకులమ్ ॥1॥

బ్రాహ్మణులకు గర్భంలో బీజం పడిన ఎనిమిది సంవత్సరములకు ఉపనయనప్రక్రియ జరపాలి. క్షత్రియునకు పదకొండవ సంవత్సరమున జరపాలి. వైశ్యులకు పన్నెండవ సంవత్సరమున లేదా వారి కుటుంబసంప్రదాయమును బట్టి జరుపుకొనవచ్చు.

ఉపనీయ గురుః శిష్యం మహావ్యాహృతిపూర్వకమ్ ।
వేదమధ్యాపయేదేనం శౌచాచారాంశ్చ శిక్షయేత్ ॥2॥

సరియగు సమయంలో శిష్యుని ఉపవీతుని చేసి అనేకవ్యాహృతులతో గురువుగారు వేదాలను బోధించాలి. ఆయన ఆరోగ్యవిషయంలో, శుభ్రత విషయంలో, ప్రవర్తనా నియమావళివిషయంలో శిష్యునికి శిక్షణ ఈయాలి.

దివా సంధ్యాసు కర్ణస్థ బ్రహ్మసూత్ర ఉదఙ్ముఖః ।
కుర్యాన్మూత్రపురీషే తు రాత్రౌ చేద్దక్షిణాముఖః ॥3॥

పగలు, సంధ్యా సమయములందు, మూత్రమును వదలునపుడు, మల విసర్జనవేళ యజ్ఞోపవీతమును కుడి చెవికి చుట్టుకొని, ఉత్తరదిక్కువైపునకు వుండి విసర్జించాలి. మధ్యాహ్నమందు కూడా అట్లే చేయాలి. రాత్రులందు మాత్రం దక్షిణదిక్కు వైపునకు తిరిగి విసర్జించాలి.

గృహీత శిశ్నశ్చోత్థాయ మృద్భిరభ్యుద్ధృతైర్జలైః ।
గన్ధలేపక్షయకరం శౌచం కుర్యాన్మహావ్రతః ॥4॥

పవిత్రమైన వైదికకర్మలను అనుసరించే బ్రాహ్మణులు గాని, ఇతరులు గాని లింగమును పట్టుకొని నిలబడి, మట్టినీరు కలిపి జిగట అయిన పదార్థంతో, దుర్వాసన (చెడువాసన) పోవు వరకు కడుగుకోవాలి.

అన్తర్జానుః శుచౌ దేశ ఉపవిష్ట ఉదఙ్ముఖః ।
ప్రాగ్వా బ్రాహ్మేణ తీర్థేన ద్విజో నిత్యముపస్పృశేత్ ॥5॥

కనిష్ఠా దేశిన్యఙ్గుష్ఠ మూలాన్యగ్రం కరస్య చ ।
ప్రజాపతి పితృ బ్రహ్మదైవతీర్థాననుక్రమాత్ ॥6॥

త్రిః ప్రాశ్యాపో ద్విరున్మృజ్య ముఖాన్యద్భిశ్చ సంస్పృశేత్ ।
అద్భిస్తు ప్రకృతిస్థాభిః హీనాభిః ఫేనబుద్బుదైః ॥7॥

బ్రాహ్మణుడు శుచికర్మను ఈ విధంగా చేయాలి. అతడు శుభ్రమైన నేలపైన ఉత్తరముఖంగాగాని, తూర్పుముఖంగా గాని కూర్చొని, ఆయా అవయవములను మన్త్రపూర్వకంగా స్పృశించాలి. అతడు చిటికెన వ్రేలు, చూపుడువ్రేలు, బ్రొటనవ్రేలు, చేయి కొనభాగం మొదళ్ళయందు తాకాలి. వాటిని క్రమంగా ప్రజాపతి తీర్థం, పితృతీర్థం, బ్రహ్మతీర్థం, దేవతీర్థం అంటారు. అతడు మూడుసార్లు ఆచమనం (లోపలికి నీరు తీసుకొనుట), రెండు సార్లు ఉన్మార్జనం (తుడుచుకొనుట) చేయాలి. మంత్రపూర్వకంగా నోటిని మొదలగు వానిని తాకాలి. తీసికొనిన నీరు స్వచ్ఛంగా వుండాలి. బుడగలు మొదలుగునవి వుండరాదు.

హృత్కణ్ఠ తాలు నాభిస్తు యథాసంఖ్యం ద్విజాతయః ।
శుద్ధ్యేరన్ స్త్రీ చ శూద్రశ్చ సకృత్ స్పృష్టాభిరన్తతః ॥8॥

అట్లు తీసుకొనిన నీరు హృదయమును తాకితే బ్రాహ్మణుడు పవిత్రుడవుతాడు. గొంతు వరకు తాకితే క్షత్రియుడు పవిత్రుడగును. దవడ వరకు తాకితే వైశ్యుడు పవిత్రుడవుతాడు. స్త్రీ మరియు శూద్రుడు నీరు లోపలి భాగములను తాకితే పవిత్రుడవుతారు.

స్నానం తద్దైవతైర్మన్త్రైర్మార్జనం ప్రాణసంయమః ।
సూర్యస్య చాప్యుపస్థానం గాయత్ర్యాః ప్రత్యహం జపః ॥9॥

ప్రతిదినమూ స్నానం, మార్జనం, ప్రాణాయామం, సూర్యోపస్థానం, గాయత్రీజపం ఆయా దేవతలకు సంబంధించిన మంత్రాలతో చేయాలి.

గాయత్రీం శిరసా సార్థం జపేద్ వ్యాహృతిపూర్వకమ్ ।
ప్రతిప్రణవసంయుక్తాం త్రివారం ప్రాణసంయమః ॥10॥

గాయత్రిని ఎల్లప్పుడు, ఓంకారంతో కలిపి వ్యాహృతిపూర్వకంగా జపించాలి. ఓంకారంతో ప్రాణాయామాన్ని ఒక్కొక్క జప (సంఖ్యకు) మునకు మూడు సార్లు చేయాలి.

ప్రాణాయామస్య సంశుద్ధిస్త్ర్యృచా తద్దైవతేన తు ।
జపన్నాసీత సావిత్రీం ప్రత్యగాతారకోదయాత్ ॥11॥

సంధ్యాం ప్రాక్ప్రాతరేవం హి తిష్ఠన్నాసూర్యదర్శనాత్ ।
అగ్నికార్యం తతః కుర్యాత్సంధ్యయోరుభయోరపి ॥12॥

ప్రాణాయమమునందలి స్వచ్ఛత, ఋక్కులయందలి మన్త్రమునందు మరియు ఆ దేవతను బట్టి వుంటుంది. సాయంకాలమునందు మడమలపై నేలపై కూర్చుని, సావిత్రిని జపించాలి. ఉదయమున తూర్పుముఖంగా నిలబడి, సూర్యుడు ఉదయించువరకు గాయిత్రిని జపించాలి. తరువాత ఉదయం, సాయంత్రం అగ్ని కార్యములు చేయాలి. (హోమములు మొదలగునవి చేయాలి.)

తతోऽభివాదయేద్వృద్ధానసావహమితి బ్రువన్ ।
గురుఞ్చైవాప్యుపాసీత స్వాధ్యాయార్థం సమాహితః ॥13॥

'అసౌ అహమ్ ' అని పెద్దలకు నమస్కారం చేయాలి. తదుపరి మిక్కిలి శ్రద్ధ విశ్వాసములతో గురువును సమీపించి, వేదాధ్యయనం చేయాలి.

ఆహూతశ్చాప్యధీయీత సర్వఞ్చాస్మై నివేదయేత్ ।
హితఞ్చాస్యాపరాన్నిత్యం మనోవాక్కాయకర్మభిః ॥14॥

గురువు పిలిచినప్పుడే అధ్యయనం చేయాలి. తనకున్నది గురువుకు యిచ్చి మనస్సు, వాక్కు, కర్మలతో గురువును సేవించాలి.

దణ్డాజినోపవీతాని మేఖలాఞ్చైవ ధారయేత్ ।
ద్విజేషు చారయేద్భైక్ష్యమనిందేష్వాత్మవృత్తయే ॥15॥

పవిత్రదండం, జింకచర్మం, మొలత్రాడు ధరించాలి. జీవనం కొరకు తగిన బ్రాహ్మణులను భిక్ష అడగాలి.

ఆదిమధ్యావసానేషు భవేచ్ఛన్దోపలక్షితః ।
బ్రాహ్మణః క్షత్రియవిశాం భైక్ష్యం చర్యాద్యథాక్రమమ్ ॥16॥

ఉదయం, మధ్యాహ్నం, సాయంకాలం బ్రాహ్మణుడు, క్షత్రియులు, వైశ్యులనుండి భిక్ష సంపాదించాలి.

కృతాగ్నికార్యో భుఞ్జీత వినీతో గుర్వనుజ్ఞయా ।
ఆపోశాన క్రియాపూర్వం సకృత్వాఽన్నమకుత్సయన్ ॥17॥

అగ్నికార్యములు ఆచరించిన పిమ్మట గురువుగారి అనుమతి తీసుకొని మన్త్రపూర్వకంగా నీటిని తీసికొని, ఆహారమును తీసుకోవాలి. తీసికొనిన లేక వడ్డించిన ఆహారమునందలి దోషములను ఎంచరాదు.

బ్రహ్మచర్యా స్థితోఽనేకమన్నమద్యాదనాపది ।
బ్రాహ్మణః కామమశ్నీయాత్ శ్రాద్ధే వ్రతమపీడయన్ ॥18॥

ఎటువంటి కష్టం లేకపోతే బ్రహ్మచారి అన్నిరకముల ఆహారపదార్థములను భుజించవచ్చు. వ్రత భంగం కాకుండా శ్రాద్ధములయందు తనకు యిష్టమయిన విధంగా భోజనం చేయవచ్చు.

మధుమాంసం తథా స్విన్నమిత్యాది పరివర్జయేత్ ।
న గురుర్యః క్రియాః కృత్వా వేదమస్మై ప్రయచ్ఛతి ॥19॥

అతడు మద్యమాంసములను, ఆవిరిపై వండిన పదార్థములను భుజించరాదు. ఎవరైతే శిష్యుడు వైదిక కర్మలన్నిటిని ఆచరించేటటుల చేస్తూ, వేదములను బోధించేవాడే గురువు.

ఉపనీయ దదాత్యేనమాచార్యః స ప్రకీర్తితః ।
ఏకదేశ ఉపాధ్యాయ ఋత్విగ్యజ్ఞ కృదుచ్యతే ॥20॥

యజ్ఞోపవీతమును ధరింపచేసి, ప్రత్యేక స్థానాన్ని పొందుటకు అర్హత కల్పించువాడు ఆచార్యుడు. వేదమునందలి ఒక భాగమును బోధించేవాడు ఉపాధ్యాయుడు. యాగములను, యజ్ఞములను చేయువాడు ఋత్విక్కు.

ఏతే మాన్యా యథాపూర్వమేభ్యో మాతా గరీయసీ ।
ప్రతివేదం బ్రహ్మచర్యం ద్వాదశాబ్దాని పఞ్చ వా ॥21॥

పైన తెలిపిన వారినందరిని ఉచితరీతిని గౌరవించాలి. వీరందరికంటే వారి తల్లి గొప్పది. ప్రతిఒక వేదమునకు అధ్యయనం చేయుటకు అయిదు సంవత్సరములనుండి పన్నెండు సంవత్సరాల వరకు సమయం పడుతుంది.

గ్రహణాన్తికమిత్యేకే కేశాన్తశ్చైవ షోడశః ।
ఆషోడశాద్ ద్వివింశాచ్చ చతుర్వింశాచ్చ వత్సరాత్ ॥22॥

బ్రహ్మక్షత్రవిశాం కాల ఉపనాయనికః పరః ।
అత ఊర్ధ్వం పతన్త్యేతే సర్వధర్మవివర్జితాః ॥
సావిత్రీ పతితా వ్రాత్యా వ్రాత్యస్తోమాదృతే క్రతోః ॥23॥

కొంతమంది పూర్తిగా తెలుసుకొనువరకు అధ్యయనం చేస్తారు. జుట్టు కత్తిరించుకొనుట పదహారవ సంవత్సరమున చేస్తారు. యజ్ఞోపవీతం, ఉపనయనం అనునది బ్రాహ్మణులకు పదహారు సంవత్సరములు, ఇరువది రెండు సంవత్సరములు, క్షత్రియులకు ఇరువది నాలుగు సంవత్సరములు, వైశ్యులకు కాలపరిమితి ఏర్పరచారు. ఆ కాలపరిమితిలో ఉపనయనం చేసికొనకపోయినచో వారు అన్ని సుగుణములను పోగొట్టుకొంటారు. ఎవరైతే సావిత్రీజపమును చేయరో వారిని వ్రాత్యులంటారు. అటువంటి వ్రాత్యులను కలపకుండ యజ్ఞయాగాదులను చేయాలి.

మాతుర్యదగ్రే జాయన్తే ద్వితీయం మౌఞ్జీబన్ధనమ్ ।
బ్రాహ్మణ క్షత్రియ విశస్తస్మాదేతే ద్విజాతయః ॥24॥

మొదటి మూడు కులముల వారిని ద్విజులంటారు (రెండు జన్మలు కలవారు). ఎందువలననగా తల్లి గర్భం నుండి పుట్టుట ఒక జన్మ. రెండవ జన్మ ఉపనయన సంస్కారం వలన పవిత్రమైన యజ్ఞోపవీతం వలన వస్తుంది.

యజ్ఞానాం తపసాఞ్చైవ శుభానాఞ్చైవ కర్మణామ్ ।
వేద ఏవ ద్విజాతీనాం నిఃశ్రేయసకరః పరః ॥25॥

యజ్ఞయాగములకు, తపస్సుకు, పవిత్రవైదికకార్యములకు, వేదములకు అత్యావశ్యకములు. అవియే మోక్షమునకు సాధకములు.

మధునా పయసా చైవ స దేవాంస్తర్పయేద్ ద్విజః ।
పితౄన్మధుఘృతాభ్యాఞ్చ ఋచోఽధీతే హి సోఽన్వహమ్ ॥26॥

యజుఃసామ పఠేత్తద్వదథర్వాఙ్గిరసం ద్విజః ।
సన్తర్పయేత్ పితౄన్దేవాన్సోఽహంన్వ హి ఘృతామృతైః ॥27॥

ద్విజుడు తేనె, పాలతో దేవతలను పూజించాలి. పితృదేవతలను తేనె నెయ్యితో పూజించాలి. ప్రతి రోజు బ్రాహ్మణుడు ఋక్, యజు, సామ, అథర్వణ మన్త్రములను జపించాలి. నెయ్యితోనూ, పవిత్రజలంతోను దేవతలను, పితృదేవతలను అభిషేకించాలి.

వాకోవాక్యం పురాణఞ్చ నారాశంసీశ్చ గాథికాః ।
ఇతిహాసాం స్తథా వేదాన్యోఽధీతే శక్తితోఽన్వహమ్ ॥28॥

సన్తర్పయేత్పితౄన్దేవాన్మాంసక్షీరౌదనాదిభిః ।
తే తృప్తాస్తర్పయంత్యేనం సర్వకామఫలైః శుభైః ॥29॥

వాకోవాక్యాన్ని (వైదికగ్రంథం), పురాణాలనూ, నారాశంసిగాథలను, ఇతిహాసాలనూ, వేదాలనూ అనునిత్యం యథాశక్తిగా అధ్యయనం చేయాలి. దేవతలనూ, పితృదేవతలనూ మాంసంతో, క్షీరాన్నంతో తృప్తిపరచాలి. అపుడు వారు తృప్తిపొంది కోరిన వస్తువులను ఇస్తారు. ఆశీర్వదిస్తారు.

యం యం క్రతుమధీతే చ తస్య తస్యాప్నుయాత్ఫలమ్ ।
భూమిదానస్య తపసః స్వాధ్యాయఫలభాక్ ద్విజః ॥30॥

వేదమునందలి వేరు వేరు భాగములను ప్రతి రోజు చదువుటవలనను, వేరువేరు భాగములదానికి సంబంధించిన ఫలితములు కలుగుతాయి. బ్రాహ్మణుడు భూదానఫలితం, తపోభూఫలితం వేదాధ్యయనమున పొందగలుగుతున్నాడు.

నైష్ఠికో బ్రహ్మచారీ తు వసేదాచార్యసన్నిధౌ ।
తదభావేఽస్య తనయే పత్న్యాం వైశ్వానరేఽపి వా ॥31॥

అనేన విధినా దేహం సాధయేద్విజితేన్ద్రియః ।
బ్రహ్మలోకమవాప్నోతి న చేహ జాయతే పునః ॥32॥

జీవితాంతం బ్రహ్మచర్యమును పూనిన నైష్ఠికుడు గురువు చెంతనే ఎల్లప్పుడు ఉండాలి. అతడు లేని సమయమున కుమారుని చెంత, భార్య చెంత లేక అగ్ని (హోమాగ్ని) చెంత వుంటాడు. అతడు ఇంద్రియనిగ్రహం కలవాడై పవిత్రమైన జీవనమును గడిపి, చివరికి బ్రహ్మలోకమును పొంది, పునర్జన్మ లేనివాడవుతాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే యాజ్ఞవల్క్యోక్త వర్ణధర్మం నామ చతుర్ణవతి తమోఽధ్యాయః ॥94॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు యాజ్ఞవల్క్యుడు చెప్పిన వర్ణధర్మం అనే పేరుగల తొంబై నాల్గవ అధ్యాయం సమాప్తం.

పఞ్చనవతితమోఽధ్యాయః - తొంబై ఐదవ అధ్యాయం

యాజ్ఞవల్క్యోక్త గృహస్థధర్మనిర్ణయః - యాజ్ఞవల్క్యుడు చెప్పిన గృహస్థుల ధర్మాలు

శృణ్వన్తు మునయో ధర్మాన్గృహస్థస్య యతవ్రతాః ।
గురవే చ ధనం దత్త్వా స్నాత్వా చ తదనుజ్ఞయా ॥1॥

సమాపిత బ్రహ్మచర్యా లక్షణ్యాం స్త్రియముద్వహేత్ ।
అనన్యపూర్వికాం కాన్తామనపిణ్డాం యవీయసీమ్ ॥2॥

అరోగిణీం భ్రాతృమతీమసమానార్షగోత్రజామ్ ।
పఞ్చమాత్సప్తమాదూర్ధ్వం మాతృతః పితృతస్తథా ॥3॥

ఓ ఋషులారా! గృహస్థుని యొక్క వివిధ ధర్మములను తెలుపుతున్నాను విను. గురువుగారికి దక్షిణ యిచ్చి, ఆయన అనుజ్ఞతో పవిత్రస్నానం ఆచరించి అనగా ఉపనయనాది కార్యక్రమములను ఆచరించి, విద్యార్థి దశను పూర్తిగావించి, మంచి లక్షణములు కలిగిన బాలికను వివాహం చేసుకోవాలి. ఆమె అందమైన కన్య, వయసులో చిన్నది, ఆరోగ్యవంతురాలు, సమాన ఋషులు కాని గోత్రం, తల్లి వైపు అయిదవ తరం తండ్రి వైపు ఏడవతరం రక్తసంబంధం లేని వారై వుండాలి.

ద్విపంచనవ విఖ్యాతాత్ శ్రోత్రియాణాం మహాకులాత్ ।
సవర్ణః శ్రోత్రియో విద్వాన్వరో దోషాన్వితో న చ ॥4॥

బ్రాహ్మణవరుడు ప్రసిద్ధికెక్కిన తొంబై వేదపండితుల కుటుంబములకు చెందినవాడై వుండాలి. లేక వారికి సంబంధించినవాడై వుండాలి. ఎటువంటి దోషాలు లేని పండితుడై వుండాలి.

యదుచ్యతే ద్విజాతీనాం శూద్రాద్దారోపసంగ్రహః ।
న తన్మమ మతం యస్మాత్తత్రాయం జాయతే స్వయమ్ ॥5॥

ఒక బ్రాహ్మణుని వివాహం శూద్రజాతి కన్యతో జరుగుటను నేను సమ్మతించను. ఎందుకంటే ఆమె యందు కుమారుని రూపంతో అతడే పుడుతున్నాడు.

తిస్రో వర్ణానుపూర్వ్యేణ ద్వే తథైకా యథాక్రమమ్ ।
బ్రాహ్మణ క్షత్రియ విశాద్భార్యాం వా శూద్రజన్మనః ॥6॥

బ్రాహ్మణుడు మొదట మూడు కులముల వారినెవరినైనా వివాహం చేసుకొనవచ్చు. వైశ్యులు ఒకరిని (క్షత్రియను) మాత్రమే చేసికొనవచ్చు, కాని శూద్రకన్యను వీరెవరు చేసికొనరాదు.

బ్రాహ్మ్యో వివాహ ఆహూయ దీయతే శక్త్యలంకృతా ।
తజ్జః పునాత్యుభయతః పురుషానేకవింశతిమ్ ॥7॥

(వారిలోఅనేక విధములైన వివాహములు కలవు) 'బ్రాహ్మీ' అను పద్ధతి యందు వరుని ఆహ్వానించి శక్త్యనుసారం వధువును అలంకరించి, ఇచ్చి వివాహం చేస్తారు. అటువంటి వధువునకు పుట్టిన కుమారుడు వధువు వైపు మరియు వరుని వైపు ఇరువది యొక్క తరాల వారిని పునీతులను చేస్తాడు.

యజ్ఞస్థాయర్త్విజే దైవ మాదాయార్షస్తు గో యుగమ్ ।
చతుర్దశ ప్రథమజః పునాత్యుత్తరజశ్చ షట్ ॥8॥

'దివ్య' అను వివాహ పద్ధతియందు యాగంలోని ఋత్విక్కును వరుడుగా ఎన్నుకొంటారు. వారి వివాహం వలన జనించిన కుమారుడు పదునాలుగు తరములను పవిత్రం చేస్తాడు. వధువుతో పాటు రెండు ఆవులను తీసికొనివెళ్ళిన ఆ పద్ధతిని 'ఆర్ష'మంటారు. ఈ పద్ధతి ప్రకారం వివాహం చేసికొనగా పుట్టిన కుమారుడు ఆరు తరముల వారిని (తనను) ఉద్ధరిస్తాడు (ఉద్ధరించుకొంటాడు).

ఇత్యుక్త్వా చరితం ధర్మం సహ యా దీయతేఽర్థినే ।
సకాయః పావయేత్తజ్జం షడ్ వంశ్యానాత్మనా సహ ॥9॥

ఏ వివాహమునందు 'ఇద్దరు కలసి మీరు పవిత్రకార్యములు నెరవేర్చుడు' అని సలహా ఇవ్వబడునో అటువంటి వివాహమును 'సకామ'మంటారు. ఇటువంటి వివాహం వలన పుట్టిన కుమారుడు ఆరుతరముల వారిని వుద్ధరించి, తనను కూడా వుద్ధరించుకొంటాడు.

ఆసురో ద్రవిణాదానాద్ గాన్ధర్వః సమయాన్మిథః ।
రాక్షసో యుద్ధ హరణాత్ పైశాచః కన్యకాచ్ఛలాత్ ॥10॥

'ఆసుర' వివాహపద్ధతి లో డబ్బు తీసుకొనుట గలదు. గాంధర్వపద్ధతిలో పరస్పరప్రేమ, అనురాగం, ఇష్టం ప్రాధాన్యత పొందును. రాక్షసవివాహమునందు యుద్ధం చేసి వధువును ఎత్తుకొనిపోయి వివాహం చేసికొంటారు. పైశాచ వివాహమునందు వధువునకు మారువేషం వేసి తీసికొనిపోయి వివాహం చేసికొంటారు.

చత్వారో బ్రాహ్మణస్యాద్యాస్తథా గాన్ధర్వరాక్షసౌ ।
రాజ్ఞస్తథాసురో వైశ్యే శూద్రే చాన్త్యస్తు గర్హితః ॥11॥

మొదట నాలుగు రకములైన వివాహ పద్ధతులు బ్రాహ్మణులు పాటించవచ్చు. రాజులకు గాంధర్వ పద్ధతి, రాక్షస పద్ధతి చెప్పబడింది. వైశ్యులకు 'ఆసుర' పద్ధతి చెప్పబడింది. నీచమైన ఆఖరి పద్ధతి శూద్రులకు తెలుపబడింది.

పాణిగ్రాహ్యః సవర్ణాసు గృహీతక్షత్రియా శరమ్ ।
వైశ్యా ప్రతోదమాదద్యాద్వేదనే చాగ్రజన్మనః ॥12॥

ఒక బ్రాహ్మణ వరుడు బ్రాహ్మణ కన్యను వివాహమాడిన చేతులు కలుపుతారు. క్షత్రియకన్య బాణమును పట్టుకొనగా, చివరి భాగమును వరుడు పట్టుకొంటాడు. వైశ్యవధువు అంకుశం పట్టుకొంటుంది.

పితా పితామహో భ్రాతా సకుల్యో జననీ తథా ।
కన్యాప్రదః పూర్వనాశే ప్రకృతిస్థః పరః పరః ॥13॥

తండ్రి, తాత, సోదరుడు, బంధువు లేక తల్లి కన్యకు వివాహం చేయవచ్చు. ముందు తెలిపిన వారు లేనిచో తరువాత వారు చేయాలి.

అప్రయచ్ఛన్సమాప్నోతి భ్రూణహత్యామృతావృతౌ ।
ఏషామభావే దాతౄణాం కన్యాకుర్యాత్స్వయంవరమ్ ॥14॥

కన్యాదానం చేయని తండ్రి ఆ కన్య బహిష్టు అయిన అన్ని సమయములందును భ్రూణహత్యా పాతకుడు అగుచున్నాడు. ఎవరూ ఆ కన్యకు వివాహం చేయకపోతే ఆమె తనకిష్టమొచ్చిన వారిని ఎవరినైన చేసికొనవచ్చు.

సకృత్ప్రదీయతే కన్యా హరంస్తాం చౌరదణ్డభాక్ ।
అదుష్టాం హి త్యజన్దణ్డ్యః సుదుష్టాం తు పరిత్యజేత్ ॥15॥

ఒక కన్యకు ఒకసారి మాత్రమే వివాహం చేసికొనుటకు అవకాశం కలదు. ఏ వ్యక్తియైన కన్యను మోసం చేస్తే అతడిని దొంగను శిక్షించినట్లు శిక్షించాలి. పవిత్రమైన స్త్రీని ఎవరైన వదలిపెడితే అతనిని శిక్షించాలి. పతిత అయిన స్త్రీని వెంటనే విడిచి పెట్టాలి.

అపుత్రీం గుర్వనుజ్ఞాతో దేవరః పుత్రకామ్యయా ।
సపిణ్డో వా సగోత్రో వా ఘృతాభ్యక్తో ఋతావియాత్ ॥16॥

ఆగర్భసమ్భవం గచ్ఛేత్పతితస్త్వన్యథా భవేత్ ।
అనేన విధినా జాతః క్షేత్రపస్య భవేత్సుతః ॥17॥

ఒక వంశమునుద్ధరించుటకు బావగారు గాని, అక్క చెల్లెళ్ళ కుమారులు గాని, తెలిసిన ఆ వంశం వారు గాని సంతానం లేని విధవరాలుతో సంగమం పొంది, కుమారుడు కలుగువరకు సంగమించవచ్చు. తరువాత ఆమెను తాకితే హీనునిగా పరిగణింపబడతాడు. ఈ విధంగా పుట్టిన కుమారుడు చనిపోయిన వ్యక్తి యొక్క కుమారుడు గానే భావించబడతాడు.

కృతాధికారాం మలినాం పిణ్డమాత్రోపసేవినీమ్ ।
పరిభూతా మధఃశయ్యాం వాసయేద్ వ్యభిచారిణీమ్ ॥18॥

వ్యభిచరించు భార్యను మురికిదుస్తులు ధరించేటట్లు చేయాలి. కేవలం ఒక ముద్ద మాత్రం ఆహారం ఈయాలి. ఆమెను గద్దించి బలవంతంగా కటికనేల మీద పరుండునట్లు చేయాలి.

సోమః శౌచం దదౌ తాసాం గంధర్వశ్చ శుభాం గిరామ్ ।
పావకః సర్వదా మేధ్యో మేధ్యా వై యోషితో హ్యతః ॥19॥

చంద్రుడు స్త్రీలకు పవిత్రతను ప్రసాదించాడు. గంధర్వులు వారికి మధురమైన మాటలను ప్రసాదించారు. నిప్పు ఎల్లప్పుడు పవిత్రం. అట్లే స్త్రీలు కూడా పవిత్రమైనవారు.

వ్యభిచారాదృతేఽశుద్ధేర్గర్భత్యాగం కరోతి యా ।
గర్భభర్తృవధే తాసాం తథా మహతి పాతకే ॥20॥

అనారోగ్య కారణం కానీ, ప్రాయశ్చిత్త కారణం కానీ లేకుండా గర్భస్రావానికి సిద్ధపడిన స్త్రీ రెండు రకముల పాపాలను అనుభవించాలి. ఒకటి భ్రూణహత్యాపాతకము, రెండు భర్తృహత్యాపాతకము.

సురాపీ వ్యాధితా ద్వేష్టీ విహర్తవ్యా ప్రియంవదా ।
భర్తవ్యా చాన్యథా హ్యేన ఋషయో హి భవేన్మహత్ ॥21॥

సురాపానమునకు బానిస అయిన భార్యను, మొండిరోగములతో బాధపడు భార్యను, మొండిగా విరోధిగా వున్న భార్యను వదలిపెట్టాలి. మధురమైన మాటలు పలుకు స్త్రీని భార్యగా గ్రహించాలి. లేకుంటే ఓ ఋషులారా! ఘోరమైన పాపం సంభవిస్తుంది.

యత్రావిరోధో దమ్పత్యోస్త్రివర్గస్తత్ర వర్ధతే ।
మృతే జీవతి యా పత్యౌ యా నాన్యముపగచ్ఛతి ॥22॥

స్నేహ కీర్తి ప్రమవాప్నోతి మోదతే చోమయా సహ ।
శుద్ధాం త్యజంస్తృతీయాంశం దద్యాదాభరణం స్త్రియాః ॥23॥

భార్యా భర్తల మధ్య విరోధం, మనస్పర్థలు లేకుంటే అచ్చట మంచి లక్షణం, సంపద, అనురాగం వర్థిల్లుతాయి. భార్య భర్త మరణానంతరం జీవిస్తూ అవివాహితగావుంటే ఆమెను లోకులు పొగుడుతారు. మరణానంతరం ఆమె పార్వతి అమ్మవారితో సమానంగా ఆమెతో సుఖములు పొందుతుంది. భర్త గుణవంతురాలైన భార్యకు విడాకులు యిస్తే అతడు తాను తీసికొనిన ఆభరణములలో మూడవవంతు ఆమెకు తిరిగి యిచ్చి వేయాలి. (వరదక్షిణలో)

స్త్రీభిర్భర్తృవచః కార్యమేషధర్మః పరః స్త్రియాః ।
షోడశర్తునిశాః స్త్రీణాం తాసు యుష్మాసు సంవిశేత్ ॥24॥

బ్రహ్మచారీ చ పర్వణ్యాధ్యాశ్చతస్రస్తు వర్జయేత్ ।
ఏవం గచ్ఛన్ స్త్రియం కామాన్మఘాం మూలఞ్చ వర్జయేత్ ॥25॥

లక్షణ్యం జనయేదేవం పుత్రం రోగవివర్జితమ్ ।
యథాకామీ భవేద్వాపి స్త్రీణాం స్మరమనుస్మరన్ ॥26॥

స్త్రీ యొక్క ప్రధానకర్తవ్యం భర్త ఆజ్ఞను పాలించుట. బహిష్ఠు అయిన తరువాత పదహారు రాత్రులు స్త్రీలు కామేచ్ఛ కలిగి వుంటారు. భర్త పూర్ణమినాడు, పాడ్యమినాడు కామేచ్ఛను అధీనంలో వుంచుకోవాలి. మఘ మరియు మూల నక్షత్రములు ఉచ్ఛస్థితిలో వున్నప్పుడు మరియు మొదటి నాలుగు రాత్రులు ఇంద్రియ నిగ్రహంతో వుండాలి. సరిసంఖ్య గల రాత్రులందు భర్త భార్యతో సంగమము పొందవచ్చును అట్లు చేయుటవలన మంచి లక్షణములు కలిగి, ఆరోగ్యవంతుడైన కుమారుని పొందవచ్చు. స్త్రీ కనుక ఏ రాత్రి అయినను భర్తతో సంగమం పొందకోరితే ఆమె యొక్క అధికమైన కామేచ్ఛను గుర్తించి మరియు స్త్రీలయందు కామం ఎక్కువ అని తెలిసికొని ఆమెను తృప్తి పరచాలి.

స్వదార నిరతశ్చైవ స్త్రియో రక్ష్యా యతస్తతః ।
భర్తృ భ్రాతృపితృజ్ఞాతిశ్వ శ్వశురదేవరైః ॥27॥

బన్ధుభిశ్చ స్త్రియః పూజ్యా భూషణాచ్ఛాదనాశనైః ।
సంయతోపస్కరా దక్షాహృష్టా వ్యయపరాఙ్ముఖీ ॥28॥

భర్త భార్యకు విధేయుడుగా వుండాలి. స్త్రీలు జాగ్రత్తగా సంరక్షించబడాలి. భర్త, సోదరుడు, తండ్రి, తల్లి, బంధువులు ఆమెను ఆభరణములు, వస్త్రములు మంచి వంటకములు యిచ్చి ఆదరించాలి. భార్య తగినంత వరకు ఇంటిని చక్కదిద్దుకోవాలి. ఆమె నేర్పరి అయివుండాలి. తక్కువ ఖర్చు పెట్టాలి. ఎక్కువ అనగా అనవసర ఖర్చులందు అయిష్టంగా వుండాలి.

శ్వశ్రుశ్వశురయోః కుర్యాత్పాదయోర్వన్దనం సదా ।
క్రీడాశరీరసంస్కార సమాజోత్సవదర్శనమ్ ॥29॥
హాస్యం పరగృహే యానం త్యజేత్ప్రోషితభర్తృకా ।
రక్షేత్కన్యాం పితా బాల్యే యౌవనే పతిరేవ తామ్ ॥30॥
వార్ధక్యే రక్షతే పుత్రో హ్యన్యథా జ్ఞాతయస్తథా ।
పతిం వినా న తిష్ఠేత దివా వా యది వా నిశి ॥31॥

ఆమె తమ అత్తమామలను గౌరవించాలి. వారికి పాదాభివందనం చేయాలి. భర్త వేరే ప్రదేశమునకు వెళ్ళినపుడు భార్య క్రీడలు సలుపరాదు. ఆభరణములు అలంకరించుకోరాదు. పండుగలు మొదలుగు వాటికి హాజరుకారాదు. బిగ్గరగా నవ్వకూడదు. ఇతరుల గృహములను సందర్శించరాదు. చిన్నప్పుడు తండ్రి కన్యకు సంరక్షకుడు. యౌవనంలో భర్త సంరక్షకుడు. ముసలితనమునందు కుమారుడు సంరక్షకుడు. కుమారులు లేని పక్షమున బంధువుల సంరక్షణలో వుండాలి. భర్త లేకుండా రాత్రిగాని, పగలుగాని భార్య ఇంటికి వెలుపల భాగమున వుండరాదు.

జ్యేష్ఠాం ధర్మవిధౌ కుర్యాన్న కనిష్ఠాం కదాచన ।
దాహయేదగ్నిహోత్రేణ స్త్రియం వృత్తవతీం పతిః ॥32॥
ఆహరేద్విధివద్దారానగ్నించైవా విలంబితః ।
హితా భర్తుర్దివం గచ్ఛేదిహ కీర్తిమవాప్య చ ॥33॥

ధర్మవిధులను మొదట భార్య మాత్రమే చేయాలి. తరువాత వారు అర్హులు కారు. భార్య మంచి శీలవతి అయితే భర్తయే ఆమెకు దహనసంస్కారములు చేయవచ్చు. అగ్నిహోత్రమును కొనసాగించుటకు అతను మరల వివాహం చేసికొనవచ్చును. విధేయురాలైన స్త్రీ ఈ లోకమున మంచిపేరు ప్రతిష్టలను సంపాదించుకొని మరణానంతరం స్వర్గమును పొందుతుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే యాజ్ఞవల్క్యోక్త గృహస్థధర్మనిర్ణయం నామ పఞ్చనవతి తమోఽధ్యాయః ॥95॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు యాజ్ఞవల్క్యుడు చెప్పిన గృహస్థులధర్మాలు నిర్ణయం అనే పేరుగల తొంబై ఐదవ అధ్యాయం సమాప్తం.

షణ్ణవతితమోऽధ్యాయః - తొంబై ఆరవ అధ్యాయం

యాజ్ఞవల్క్యోక్త శ్రాద్ధనిరూపణమ్ - యాజ్ఞవల్క్యుడు చెప్పిన శ్రాద్ధవిధి

యాజ్ఞవల్క్య ఉవాచ - యాజ్ఞవల్క్యుడు చెప్పాడు.

వక్ష్యే సఙ్కర జాత్యాది గృహస్థాది విధిం పరమ్ ।
విప్రాన్మూర్ధాభిషిక్తో హి క్షత్రియార్యా విశః స్త్రియామ్ ॥1॥

జాతోऽమ్బష్ఠస్తు శూద్రాయాం నిషాదః పర్వతోऽపివా ।
మాహిష్యః క్షత్రియాజ్జాతో వైశ్యాయాం మ్లేచ్ఛసంజ్ఞితః ॥2॥

నేను సంకరవర్ణములను గురించి ఇపుడు తెలుపుతున్నాను మరియు గృహస్థుల యొక్క ధర్మములను తెలుపుతున్నాను. బ్రాహ్మణ తండ్రికి క్షత్రియస్త్రీ యందు కలిగిన కుమారుడు మూర్ధాభిషిక్తుడుగా పిలువబడుచున్నాడు. బ్రాహ్మణునికి వైశ్యస్త్రీ యందు పుట్టిన కుమారుని 'అమ్బష్ఠ'డంటారు. బ్రాహ్మణునికి శూద్రస్త్రీ కి పుట్టిన కుమారుని 'నిషాదుడు' లేక 'పర్వతు'డని పిలుస్తారు. పండితోత్తములారా! క్షత్రియునికి వైశ్య స్త్రీ యందు జన్మించిన కుమారుని మాహిషుడు లేక మ్లేచ్ఛుడు అంటారు.

శూద్రాయాం కరణో వైశ్యాద్విద్వానేష విధిః స్మృతః ।
బ్రాహ్మణ్యాం క్షత్రియాత్సూతో వైశ్యాద్వైదేహకస్తథా ॥3॥

శూద్రస్త్రీకి, వైశ్యునకు (వ్యాపారం చేసుకొనువానికి) పుట్టిన కుమారుని 'కరణు'డంటారు. బ్రాహ్మణస్త్రీకి క్షత్రియునకు పుట్టిన కుమారుని 'వైదేహకు'డంటారు.

శూద్రాజ్జాతస్తు చణ్డాలః సర్వవర్ణ విగర్హితః ।
క్షత్రియాం మాగధో వైశ్యాచ్ఛూద్రాద్రాక్షత్తారమేవ చ ॥4॥

బ్రాహ్మణస్త్రీకి శూద్రునికి జన్మించిన కుమారుని చండాలుడు అంటారు. ఇది అన్ని కులములలో నీచమైనదిగా సమాజంచే పరిగణించబడుతోంది. క్షత్రియస్త్రీకి, వైశ్యునికి జన్మించిన కుమారుడు 'మాగధు'డను పేరుతో పిలువబడుతున్నాడు. శూద్రునికి, క్షత్రియస్త్రీకి జన్మించిన వానిని 'క్షత్త' అంటారు.

శూద్ర్యామయోగవం వైశ్యా జనయామాస వై సుతమ్ ।
మాహిష్యేణ కరణ్యాం తు రథకారః ప్రజాయతే ॥5॥

శూద్రునికి, వైశ్య స్త్రీకి పుట్టిన కుమారుని 'అయోగవు'డంటారు. 'కరణ' స్త్రీ కి మాహిష్య పురుషునకు పుట్టిన కుమారుడు రథకారుడు అని పిలవబడుతున్నాడు.

అత్సన్తస్తు వై జ్ఞేయాః ప్రతిలోమానులోమజాః ।
జాత్యుత్కర్షాద్ ద్విజో జ్ఞేయః సప్తమే పఞ్చమేऽపి వా ॥6॥

వృత్యయే కర్మణాం సామ్యే పూర్వవచ్చోత్తరావరమ్ ।

ఈ సంకరజాతులు బ్రాహ్మణులకు శూద్ర స్త్రీలయందు లేక శూద్రులకు బ్రాహ్మణ స్త్రీయందు పుట్టినవి ఈ జాతులన్నియు అపవిత్రమైనవి మరియు సంస్కారమునకు సంబంధించిన విధులయందు వీరికి హక్కులేదు. అటువంటి జ్ఞానమును కూడా పొందుటకు వాటికి హక్కులేదు. బ్రాహ్మణులు సమాజంలో అత్యుత్తమమైన స్థానమును ఆక్రమిస్తారు. వారు పవిత్రతకు, పరిశుభ్రతకు మరోపేరు. వారి సభ్యులు అయిదు లేక ఏడవ సంవత్సరం నుండియే ప్రత్యేకతను సంతరించుకొంటారు. వారి యొక్క రెండవజన్మ వలన (ద్విజుడగుటవలన) ఆధ్యాత్మికత అలవడుతుంది.

కర్మ స్మార్తం వివాహాగ్నౌ కుర్వీత ప్రత్యహం గృహీ ॥7॥

దానకాలాదృతే వాపి శ్రౌతం వైతానికాగ్నిషు ।

స్మృతులలో తెలిపిన విధంగా గృహస్థుడు తప్పక వైదికకార్యములను నెరవేర్చాలి. మొదట తన వివాహ సమయమున వెలిగించిన అగ్నిని కొనసాగిస్తూ వైదికధర్మములను నెరవేర్చాలి. మరియు దానధర్మములందు తప్ప మిగతా సమయంలో పొదుపుగా వుండాలి.

శరీరచిన్తాం నిర్వర్త్య కృతశౌచ విధిర్ద్విజః ॥8॥

ప్రాతః సంధ్యాముపాసీత దన్తధావనపూర్వకమ్ ।
హుత్వాగ్నౌ సూర్యదేవత్యాఞ్జపేన్మన్త్రాన్సమాహితః ॥9॥

రెండు జన్మలు ఎత్తిన బ్రాహ్మణుడు ఉదయముననే నిద్ర లేచి, కాలకృత్యములను తీర్చుకొని, పళ్ళు తోముకొనుట – మూలికలకు సంబంధించిన పుల్లతో బాగుగా శుభ్రపరచుకొని, శరీరమును స్నానం చేయుటచే శుభ్రపరుచుకొని, సంధ్యావందనం చేసికోవాలి. పవిత్రాగ్నికి హవిస్సును సమర్పించి, సూర్యునికి సంబంధించిన మంత్రములను దీక్షతో జపించాలి.

వేదార్థానధిగచ్ఛేచ్ఛ శాస్త్రాణి వివిధాని చ ।
యోగక్షేమాది సిద్ధ్యర్థముపేయాదీశ్వరం గృహీ ॥10॥

వేదాధ్యయనం చేసి, అనేక పవిత్రమైన శాఖలలోని విషయాలను అధ్యయనం చేసి, గృహస్థుడు భగవంతుని ఆశ్రయించి, యోగాధ్యయనం ద్వారా బ్రహ్మానందం పొందగలుగుతున్నాడు.

స్నాత్వా దేవాన్పితౄంశ్చైవ తర్పయేదర్చయేత్తథా ।
వేదానథ పురాణాని సేతిహాసాని శక్తితః ॥11॥

స్నానం చేసి దేవతలను, పితృదేవతలను నీటితో తర్పణం గావించి, మనస్సునందు వారిని పూజించాలి. తరువాత అతడు వేదములనుండీ పవిత్రపురాణముల నుండి అనేక భాగాలను చదవాలి.

జపయజ్ఞానుసిద్ధ్యర్థం విద్యాం చాధ్యాత్మికీం జపేత్ ।
బలికర్మ స్వధా హోమ స్వాధ్యాయాతిథిసత్క్రియాః ॥12॥

భూతపిత్రమర బ్రహ్మ మనుష్యాణాం మహామఖాః ।
దేవేభ్యస్తు హుతం చాగ్నౌ క్షిపేద్భూతబలం హరేత్ ॥13॥

తన యొక్క దైవధ్యానము నిరంతరము కొనసాగుటకై మానసికంగా ఆధ్యాత్మికవిద్యను జపించాలి. భూత బలి, దేవతలకు, పితరులకు మరియు బ్రహ్మకు తర్పణములు ఒసగాలి. స్వచ్ఛమైన వెన్నను అగ్నిహోత్రమందు హవిస్సుగా వేయాలి, వేదములలోని ఋక్కులను పఠించాలి. అతిథులకు సత్కారం చేయుట. ఇవి అన్నియు ప్రతిదినము ప్రతిఒక్కడు ఆచరించవలసినవి మతపరమైన యజ్ఞయాగాదులను వీటిని తప్పక ఆచరించాలి.

అన్నం భూమౌ చ చాండాలవాయసేభ్యశ్చ నిఃక్షిపేత్ ।
అన్నం పితృమనుష్యేభ్యో దేయమప్యన్వహం జలమ్ ॥14॥

పవిత్రమైన నెయ్యిని హోమమునందుంచి దేవతలను సంతోషపెట్టాలి. అన్నమును పశుపక్ష్యాదులకు వదలాలి. ఉడికించిన బియ్యం ఖాళీ ప్రదేశమున వదలాలి. వట్టినేల మీద కూడా కాకులు మరియు చండాలుర కొరకు వుంచాలి. పితృదేవతలకు, దేవతలకు వుడికించిన బియ్యమును తర్పణంగా వదలాలి.

స్వాధ్యాయమన్వహం కుర్యాన్న పచేచ్చాన్నమాత్మనే ।
బాలస్వ వాసినీ వృద్ధగర్భిణ్యాతురకన్యకాః ॥15॥

గృహస్థుడైన బ్రాహ్మణుడు ప్రతిదినం వేదపఠనం చేయాలి. తనకొరకు ఎటువంటి ఆహారపదార్థం వండరాదు. చంటిపిల్లలకు, వృద్ధులకు, గర్భిణీస్త్రీలకు, కన్యలకు, అతిథులకు ఆహారమునిచ్చిన తరువాత భార్యతో కలిసి భుజించాలి.

సంభోజ్యాతిథి కృత్యాంశ్చ దమ్పత్యోః శేషభోజనమ్ ।
ప్రాణాగ్నిహోమ విధినాఽ శ్నీయాదన్నమకుత్సయన్ ॥16॥

మితం విపాకం చ హితం భక్ష్యం బాలాదిపూర్వకమ్ ।
ఆపోశానేనోపరిష్టాదధస్తాచ్చైవ భుజ్యతే ॥17॥

ఆహారమునందలి దోషమునెంచకుండా భుజించాలి. కొన్ని హోమ సామాగ్రి కి చెందినధాన్యమును లోపలికి తీసుకొంటూ హోమం చేయాలి. అతడు మొదట బాలురకు, చంటి పిల్లలకు, ఇంటిలో వున్నవారికి భోజనం యిచ్చి, కొంచెం మితాహారం పాటించాలి. జీర్ణం అయిన తరువాత కొంచెం ఆహారం తీసుకోవాలి. మొదటి భాగం మరియు రెండవ భాగం నీరు త్రాగిన తరువాత తీసుకోవాలి.

అనగ్నమమృతం చైవ కార్యమన్నం ద్విజన్మనా ।
అతిథిభ్యస్తు వర్ణేభ్యో దేయం శక్త్యానుపూర్వశః ॥18॥

తనయొక్క భోజనం అమృతంతో సమానంగా చేసి అందులకు అమృతీకరణం అను హోమం చేయాలి. ఆ ప్రక్రియ ఒక మూసి వుంచిన శుచియైన ప్రదేశమున బయట వారికి కనబడకుండా వుండాలి. తన ఇంటికి వచ్చిన అతిథులకు, ఇతర జాతుల వారికి తన శక్తి కొలది ఆహారం ఈయాలి.

అప్రణమ్యోఽతిథి సోఽయమపి నాత్ర విచారణా ।
సత్కృత్య భిక్షవే భిక్షా దాతవ్యా సువ్రతాయ చ ॥19॥

ఆగతాన్ భోజయేత్సర్వాన్మహోక్షం శ్రోతియాయ చ ।
ప్రతిసంవత్సరం త్వర్చ్యాః స్నాతకాచార్యపార్థివాః ॥20॥

అతిథులను పిలువక పోయినా చొరబడిన వారిగా చూడరాదు. ఇదివరకు వచ్చిన అతిథులతో పోల్చరాదు. బిచ్చగాళ్లకు, ప్రతిజ్ఞాపరులకు, సదాచార సంపన్నులకు ధర్మార్థమైన దానిని పంచివేయాలి. ఇంటికి వచ్చిన వారినందరిని దయతో చూడాలి. మంచి భోజనమును పెట్టాలి. ఉపనయనం అయిన వారు, ఆచార్యులు మరియు యువరాజునకు సంవత్సరమునకు ఒకసారి విందుభోజనం పెట్టాలి.

ప్రియో వివాహ్యశ్చ తథా యజ్ఞం ప్రత్యుద్విగ్రజః పునః ।
అధ్వానీనోఽతిథిః ప్రోక్తః శ్రోత్రియో వేదపారగః ॥21॥

అనుకోకుండా ఇంటికి వచ్చిన స్నేహితులు, వివాహ వయసుకు వచ్చిన యువకులు యజ్ఞయాగాదులను చేయుటయందు ఆసక్తి కలిగిన వారిని గౌరవించాలి, సన్మానించాలి. మార్గమధ్యమున అలసి, ప్రయాణబడలిక చేత వచ్చినవారు అతిథులనబడతారు. వేదములయందు ప్రావీణ్యత గలిగిన బ్రాహ్మణులను శ్రోత్రియులు అంటారు.

మాన్యావేతా గృహస్థస్య బ్రహ్మలోకమభీప్సతః ।
పరపాకమరుచిర్నస్యాదనిన్ద్యా మన్త్రణాదృతే ॥22॥

మరణానంతరం బ్రహ్మలోకమును పొందుటకు గృహస్థులు అతిథులను, శ్రోత్రియులను సత్కరించాలి. ఇంటి యజమాని ఇతరుల ఆహారమును ఆశించరాదు. వారు ఆహ్వానించినపుడు దోషరహితమైన పదార్థమును తీసికొనవచ్చు.

వాక్పాణిపాదచాపల్యం వర్జయేచ్చాతిభోజనమ్ ।
శ్రోత్రియం వాతిథిం తృప్తమాసీమాన్తాదనువ్రజేత్ ॥23॥

గృహస్థుడు ఎప్పుడు మాట జారరాదు. కాళ్ళు, చేతులు పవిత్రమైన కార్యములకే వుపయోగించాలి. ఎక్కువగా తినరాదు. అతిథి, శ్రోత్రియుడు తృప్తిగా భోజనం చేసిన తరువాత గ్రామ పొలిమేరల వరకు వారిని సాగనంపాలి.

అహః శేషం సహాసీత శిష్టైరిష్టైశ్చ బన్ధుభిః ।
ఉపాస్య పశ్చిమాం సంధ్యాం హుత్వాగ్నౌ భోజనం తతః ॥24॥

కుర్యాద్భృత్యైః సమాయుక్తైశ్చింతయేదాత్మనో హతమ్ ।
బ్రాహ్మే ముహూర్తే చోత్థాయ మాన్యో విప్రో ధనాదిభిః ॥25॥

అతడు ఉదయం పగలు ముగియుటకు మంచి అర్థవంతమైన స్నేహితులతో కాలక్షేపం చేయాలి. యజమాని నిద్ర నుండి వేకువఝాముననే లేచి, దేవతలను బ్రాహ్మణులను మంచి కానుకలతో పూజించాలి. యజమాని యొక్క ముఖ్యమైన బాధ్యత ఏమనగా వృద్ధులకు, దుఃఖంలో వున్నవారికి, బరువు మోసేవారికి సాయంగా వుండి, వారికి మార్గం చూపటం.

వృద్ధార్తానాం సమాధేయః పన్థా వై భారవాహినామ్ ।
ఇజ్యాధ్యయనదానాది వైశ్యస్య క్షత్రియస్య చ ॥26॥

ప్రతిగ్రహోఽధికో విప్రే యాజనాధ్యాపనే తథా ।
ప్రధానం క్షత్రియే ధర్మః ప్రజానాం ప్రతిపాలనమ్ ॥27॥

వృద్ధులకు, విచారంలో వున్నవారికి, బరువు మోసేవారికి దారిచూపువారిగా వుండాలి. బ్రాహ్మణులకు, క్షత్రియులకు, వైశ్యులకు సమానమైన విధులు ఏమనగా యాగములు చేయుట, వేదములను పఠించుట, దానములు చేయుట. బ్రాహ్మణులకు ఇవి కాకుండా ఇతర విధులు దక్షిణతీసికొనుట, యజ్ఞయాగాదులయందు అధ్యక్షత వహించుట మరియు వేదములను బోధించుట. క్షత్రియుల యొక్క ప్రత్యేకవిధి ఏమనగా రాజ్యపరిపాలన చేయుట, మరియు ప్రజలను రక్షించుట.

కుశీదకృషి వాణిజ్యం పశుపాల్యం విశః స్మృతమ్ ।
శూద్రస్య ద్విజశుశ్రూషా ద్విజో యజ్ఞం న హాపయేత్ ॥28॥

వ్యాపార లావాదేవీలు, పెద్ద పెద్ద గుంపులుగా పశువులను పెంచుట వైశ్యులలోని సభ్యుల యొక్క ముఖ్యవృత్తులు. శూద్రుల యొక్క ప్రధానమైన పని ఏమనగా ద్విజులకు సేవ చేయుట.

అహింసా సత్యమస్తేయం శౌచమిన్ద్రియసంయమః ।
దమః క్షమాఽఽర్జవం దానం సర్వేషాం ధర్మసాధనమ్ ॥29॥

సత్యపరిపాలన, జీవహింస చేయకుండుట, దొంగతనం చేయకుండుట, స్వయంగా శుభ్రంగా వుండుట, ఇంద్రియనిగ్రహం కలిగి వుండుట ఇవి అన్నియు సుగుణములు సమస్త మానవులయందు సమానత్వం. అన్ని కులములు వారు చేసే పనులను పరిగణనలోనికి తీసుకొని పాటించాలి.

ఆచరేత్సదృశీ వృత్తిమజిహ్మామశఠాం తథా ।
త్రైవార్షికాధికాన్నో యః సః సోమం పాతుమర్హతి ॥30॥

ఎవరివద్దనైననూ ధాన్యపు గింజలు మూడు సంవత్సరముల వరకు నిలువవుంటే వారు సోమయాగం చేసి, సోమపానం చేయవచ్చును. ఎవరివద్దనయితే సంవత్సరమునకు సరిపోవు ధాన్యం నిలువ వుంటుందో వారు సోమయాగమునకు చెందిన ప్రారంభకార్యములను చేయవచ్చును.

స్యాదన్నం వార్షికం తస్య కుర్యాత్ప్రాక్ సౌమికీం క్రియామ్ ।
ప్రతిసంవత్సరం సోమః పశుః ప్రత్యయనం తథా ॥31॥

మూడు సంవత్సరముల క్రితం పండిన బియ్యంతో వండిన అన్నం తినువాడు మాత్రమే సోమపానమునకు అర్హుడు. ఒక సంవత్సరం క్రింద బియ్యం ఉడికించిన అన్నం తినే వారు అది తినుటకు, సరియైన హోమములను, వేదవిధులను ఆచరించాలి.

కర్తవ్యాగ్రహణేష్టిశ్చ చాతుర్మాస్యాని యత్నతః ।
ఏషామసమ్భవే కుర్యాదిష్టిం వైశ్వానరీం ద్విజః ॥32॥

ప్రతి సంవత్సరం గృహ యజమాని వేదవిహితమైన సోమయాగం చేయాలి. పాశుప్రత్యాయమం, గ్రహణేష్టి మరియు చాతుర్మాస్యం ప్రతి సంవత్సరం చేయాలి. అవి చేయలేనిచో వైశ్వానరీ యాగం చేయాలి. ఏ యే హెూమమునకు ఎంత సామాగ్రి అవసరమో అంతవరకే ఉపయోగించాలి. అదియు శాస్త్రమునందు తెలిపిన విధంగ సమకూర్చుకోవాలి.

హీనద్రవ్యం న కుర్వీత సతి ద్రవ్యే ఫలప్రదమ్ ।
చాణ్డాలో జాయతే యజ్ఞ కరణాచ్ఛూద్ర భిక్షితాత్ ॥33॥

అవసరమైన వస్తువులను సవ్యంగా హోమమున వుపయోగిస్తే ఆ యాగం ఫలప్రదమవుతుంది. హోమం చేయు యజమాని శూద్రుని వద్ద నుండి హోమద్రవ్యములను అడుగుకొని హోమం ఒనర్చిన అతడు చండాలుగా పుడతాడు.

యజ్ఞార్థలబ్ధం నాదద్యాద్భాసః కాకోఽపి వా భవేత్ ।
కుసూలకుమ్భీ ధాన్యో వా త్ర్యాహికః శ్వసనోఽపి వా ॥34॥

జీవేద్వాపి శిలోఞ్ఛేన శ్రేయానేషాం పరఃపరః ।
న స్వాధ్యాయ విరోధ్యర్థమీహతే న యతస్తతః ॥35॥

వైదికకర్మల కొరకు ప్రోగు చేసిన ద్రవ్యమును గాని, సామాగ్రిని గాని దొంగిలించినవాడు కాకియై పుడతాడు లేదా పక్షిగా మరుజన్మనెత్తుతాడు. నలుగురు వ్యక్తులు వరుసగా క్రమమైన స్థితిలో సుఖసంతోషములతో వుంటారు. వారిలో మొదటివారు వారి గాదె నిండా ధాన్యంతో నిండియున్నవారు, రెండవవారు మూడు దినములకు సరిపోవు ధాన్యం తమ యింటియందు నిలువ వున్నవారు, మూడవవారు ఒక రోజుకు సరిపోవు ధాన్యం వున్నవారు, నాల్గవవారు ముష్టి ఎత్తుకొని తెచ్చిన ధాన్యం కలవారు.

రాజన్తేవాసి గోత్రేభ్యః సీదన్నిచ్ఛేద్ధనం క్షుధా ।
దమ్భహేతుకపాషణ్డి బకవృత్తీంశ్చ వర్జయేత్ ॥36॥

శుక్లాంఽరధరో నిత్యం కేశశ్మశ్రునఖైః శుచిః ।
న భార్యాదర్శనేఽశ్నీయాన్నైకశాసా న సంస్థితః ॥37॥

వేదాధ్యయనమునకు అడ్డుపడు ధనసంపాదన బ్రాహ్మణునికి కూడదు. ధనమును ప్రతిచోట సంపాదించరాదు. ఆకలితో మిక్కిలి బాధపడుతూ రాజును, అతని దగ్గరవారిని, అతనికి సంబంధించిన వారిని ఆశ్రయించి, తీసికొనవచ్చును. ఇంటి యజమాని ఎల్లప్పుడు తెల్లని వస్త్రమే ధరించాలి. అతని గడ్డం, గోళ్ళు పరిశుభ్రంగా వుంచుకోవాలి. తన యొక్క భార్య పరీక్షించి, దర్శించిన తరువాతనే భోజనం చేయాలి.

అప్రియం న వదేజ్జాతు బ్రహ్మసూత్రీ వినీతవాన్ ।
దేవప్రదక్షిణాన్ కుర్యాద్ యష్టిమాన్ స కమణ్డలుః ॥38॥

అప్రియమైనటువంటి మాటలు యజమాని మాట్లాడరాదు. పవిత్రయజ్ఞోపవీతమును ధరించి అతడు ఎల్లప్పుడు విధేయతతో వుండాలి. దేవాలయమున ప్రదక్షిణం చేసేటప్పుడు (దండం) పవిత్ర దండమును, కమండలమును పట్టుకొని వుండాలి.

న తు మేహేన్నదీచ్ఛాయా భస్మ గోష్ఠామ్బువర్త్మసు ।
న ప్రత్యగ్న్యర్క గోసోమ సంధ్యామ్బుస్త్రీ ద్విజన్మనామ్ ॥39॥

నదీతీరమందు, నీడనిచ్చు పొదలందు, బూడిద ప్రోగులందు, గోశాలయందు, ప్రవహించే నీటియందు, అగ్ని ఎదురుగను, సూర్యుడు, చంద్రుడు, ఆవులు, నీరు, స్త్రీలు, బ్రాహ్మణుల ఎదురుగను సంధ్యకు ఎదురుగా మూత్రం విసర్జించరాదు.

నేక్షేతాగ్న్యర్క నగ్నాం స్త్రీం న చ సంస్పృష్ట మైథునామ్ ।
న మూత్రం పురీషం వాపి స్వపేత్ ప్రత్యక్శిరా న చ ॥40॥

నిప్పును, సూర్యుని, దిగంబరియైన స్త్రీని, సంభోగమును అనుభవిస్తున్న స్త్రీని, సారాను, మలమును చూడరాదు. యజమాని పడమట దిక్కున తలపెట్టి నిద్రించరాదు.

ష్ఠీవనాసృక్శకృన్మూత్ర విషాణ్యప్సు న సంక్షిపేత్ ।
పాదౌ ప్రతాపయేన్నాగ్నౌ న చైనమభిలఙ్ఘయేత్ ॥41॥

అతడు నీళ్ళలో ఉమ్మివేయరాదు. నీటిలో రక్తమును పోయరాదు, మూత్రం విసర్జించరాదు. మలమును గాని, విషమును గాని వదలరాదు. నిప్పువైపు పాదములను చూపరాదు. వెచ్చ చేసుకొనుటకు అటు పెట్టరాదు. నిప్పుమీద నుండి దాటరాదు.

పిబేన్నాఞ్జలినా తోయం న శయానం ప్రబోధయేత్ ।
నాక్షైః క్రీడేచ్చ కితవైర్వ్యాధితైశ్చ న సంవిశేత్ ॥42॥

దోసలితో నీరు త్రాగరాదు. నిద్రించుచున్న వానిని మేల్కొల్పరాదు. అవిధేయులైన సమూహాలతో కూడి చెడు పనులు చేయరాదు. అనారోగ్యంతో బాధపడుతున్న వాని యొక్క పక్కన (మంచమున) భాగస్థుడు కారాదు.

విరుద్ధం వర్జయేత్ కర్మ ప్రేతధూమం నదీతటమ్ ।
కేశభస్మ తుషాఙ్గారం కపాలేషు చ సంస్థితమ్ ॥43॥

కీడు కలిగించే పనులను చేయరాదు. అదే విధంగా శ్మశానం నుండి వెలువడుపొగను, నదీ తీరమున పొగను, కాలిన వెంట్రుకలపొగను, పొట్టుకాలినచో వచ్చు పొగను వదలిపెట్టవలెను అనగా దానికి దూరంగా వుండాలి. కపాలమునందలి పొగను పీల్చుతూ పగిలిన జాడీ మీద కూర్చోరాదు.

నాచక్షీత ధమన్తీం గాం నాద్వారేణావిశేత్క్వచిత్ ।
న రాజ్ఞ ప్రతిగృహ్ణీయాల్లుబ్ధస్యోచ్ఛాస్త్రవర్తినః ॥44॥

దూడకు పాలు ఇస్తున్న ఆవును లాగరాదు. సరియైన ద్వారం నుండి ఏదైనా ప్రదేశమునకు ప్రవేశించాలి. లోభి అయిన రాజు వద్ద నుండి గాని, ఏ ఇతరుల నుండి గాని ధనమూ ధనసంబంధమైన వస్తువులను ఆశించరాదు.

అధ్యాయానాముపాకర్మ శ్రావణ్యాం శ్రవణేన చ ।
హస్తే చౌషధిభావే వా పఞ్చమ్యాం శ్రావణస్య చ ॥45॥

పౌషమాసస్య రోహిణ్యామష్టకాయామథాపి వా।
జలాన్తే ఛందసాం కుర్యాదుత్సర్గం విధివద్బహిః ॥46॥

సంవత్సరమునకు సంబంధించిన వేదమంత్రపునరధ్యయనం (ఉపాకర్మను) శ్రావణమాసమున పున్నమి నాడు చేయాలి. హస్తనక్షత్రమునందు కాని, పున్నమి తరువాత పంచమి లేదా రోహిణి నక్షత్రమునందు, పుష్యమాసమునందు లేదా అష్టక దినములందు అనగా 7,8,9 రోజులందు చేయాలి. మలమూత్రములను నివసించు గృహమునకు బహుదూరంలో విడవాలి. సహజమైన నీరు ప్రవహించేచోట విడవాలి.

అనధ్యాయస్త్ర్యహం ప్రేతే శిష్యర్త్విగ్గురుబంధుషు ।
ఉపాకర్మణి చోత్సర్గే స్వశాఖాశ్రోత్రియే మృతే ॥47॥

మొత్తం ముప్పదిఏడు దినములు వేదవిద్యార్థికి అనధ్యయనదినాలు, వేదవిద్యార్థి మరణించినపుడు, గురువు మరణించిన, బంధువు, ఋత్విక్కు మరణించిన మూడు దినములు అనధ్యయనం ఉపాకర్మ తరువాత ఉత్సర్గకర్మ తరువాత, తన శాఖకు సంబంధించిన వేదపండితుడు మరణించినపుడు అనధ్యయనం పాటించాలి.

సంధ్యాగర్జిత నిర్ఘాత భూకమ్పోల్కానిపాతనాత్ ।
సమాప్య వేదం త్వనిశామారణ్యకమధీత్య చ ॥48॥

సాయంకాలం వేళలందు; ఉరుములు, మెరుపులు వున్నపుడు; భూకంపము మొదలగునవి సంభవించునపుడు, ఉల్కలు వాటి సమయమునందును వేదపఠనం చేయరాదు. ఆరణ్యకములు చదువవలెను.

పఞ్చదశ్యాం చతుర్దశ్యామష్టమ్యాం రాహుసూతకే ।
ఋతుసంధిషు భుక్త్వా వా శ్రాద్ధికం ప్రతిగృహ్య చ ॥49॥

శుక్లపక్షమునందలి ఎనిమిది, పదునాలుగు, పదిహేనవ రోజులలోను; గ్రహణ సమయములలోను; ఋతువులు మారు సంధులలోను; భోజనం చేసిన తరువాతను లేక వేదాధ్యయనం చేసి దక్షిణ తీసుకొనిన తరువాతను వేదమును ఆపాలి.

పశుమణ్డూక నకుల శ్వాహి మార్జారసూకరైః ।
కృతేఽ న్తరే త్వహోరాత్రం శుక్రపాతే తథోచ్ఛ్రయే ॥50॥

ముంగిసగాని, కప్పగాని, కుక్క, పాము, పిల్లి, లేక పంది వేదాధ్యయనం చేసేటప్పుడు, గురుశిష్యుల మధ్య నుండి వెళ్ళినా, గుడ్లగూబ వారి మధ్యపడినా, లేక ఎగిరినా ఒక రోజు అనధ్యయనం పాటించాలి.

శ్వక్రోష్టు గర్దభోలూక సామబాలార్త నిఃస్వనే ।
అమేధ్య శవశూద్రాన్తే శ్మశాన పతితాన్తికే ॥51॥

కుక్కలు మొరుగునపుడు, నక్కలు కూయునపుడు, గాడిదలు ఓండ్రపెట్టినపుడు గుడ్లగూబ కూయునపుడు, చంటిబిడ్డలు ఏడ్చునపుడు, అనార్యోగంతో మూలుగుచున్న వారి ధ్వని వినినపుడు వేదాధ్యయనం చేయరాదు. దగ్గరలో మలం వున్నపుడు, మృతశరీరం, శూద్రుడు, లేక శ్మశానం లేక పడియున్న పాపి వున్నపుడు వేదాధ్యయనం ఆపాలి.

దేశేఽ శుచౌ వర్త్మని చ విద్యుస్తనితసంప్లవే ।
భుక్త్వార్ద్ర పాణిరమ్భోఽ న్తరార్ధరాత్రేఽ తిమారుతే ॥52॥

అపరిశుభ్రమైన ప్రాంతములందు, రహదారి యందు, ఉరుములు, మెరుపులు సంభవించినపుడు, భోజనానంతరం చేయికడుగుకొనినను ఇంకా తడిగా వున్నపుడును, నీరుప్రవహించే రెండు మార్గముల మధ్యను, అర్ధరాత్రి సమయమునను, లేక ఇసుక తుఫాను సంభవించిన సమయమున వేదాధ్యయనం చేయరాదు.

దిగ్దాహే పాంశువర్షేషు సంధ్యానీహారభీతిషు ।
ధావతః పూతిగన్ధే చ శిష్టే చ గృహమాగతే ॥53॥

దిక్కులు మండుచున్నపుడు (సూర్యుడు బాగుగా మండుచున్నపుడు), మంచుపడు సమయమున, ఇసుక పైకి ఎగిరినపుడు, గురువు పరుగిడుతున్నపుడు, క్రుళ్ళిన పదార్థముల వాసన వీచేటప్పుడు, విశిష్టమైన వ్యక్తి ఇంటిని దర్శించినపుడు అనధ్యయనం పాటించాలి.

ఖరోష్ట్రయాన హస్త్యశ్వ నౌ వృక్ష గిరిరోహణే ।
సప్తత్రింశదనధ్యాయానేతాంస్తాత్కాలికాన్ విదుః ॥54॥

కంచర గాడిదను ఎక్కినపుడు, ఒంటెను, బండిని, ఏనుగును, గుర్రమును, పడవను, చెట్టును, కొండను ఎక్కినప్పుడు ఈ ముప్పదిఏడు అనధ్యయనములను ప్రత్యేక కారణములుగా ప్రస్తుతం పాటించాలి.

వేదద్విష్టం తథాచార్యం రాజ్ఞాం ఛాయాం పరస్త్రియః ।
నాక్రమేద్రక్తవిణ్మూత్ర ష్ఠీవనోద్వర్తనాని చ ॥55॥

వేదములలో నిషేధించిన వానిని ఆచరింపరాదు. గురువు గారి నీడను, రాజు నీడను త్రొక్కరాదు. ఇతరుల భార్యను కోరకూడదు. రక్తం, మలం, మూత్రం, ఉమ్మి లేక వదలిన పదార్థములు మొదలగు వాని త్రొక్కరాదు.

విప్రా హి క్షత్రియాత్మానో నావజ్ఞేయాః కదాచన ।
దూరాదుచ్ఛిష్టవిణ్మూత్ర పాదాన్తానాం సముత్సృజేత్ ॥56॥

బ్రాహ్మణులను, పాములను, క్షత్రియులను, ఆత్మను నిర్లక్ష్యం చేయరాదు. ఆహారపు వ్యర్థములు, మలం, మూత్రం, ఉమ్మి లేక వదలిన పదార్థములు మొదలగునవి వానిని త్రొక్కరాదు.

శ్రుతి స్మృత్యుక్తమాచారం కుర్యాన్మర్మాణి న స్పృ శేత్ ।
న నిందాతాడనే కుర్యాత్సుతం శిష్యఞ్చ తాడయేత్ ॥57॥

నమ్మకంతో వేదములలోనూ, స్మృతులలోనూ విధించిన వాటిని పాటించాలి. మర్మావయవములను తాకరాదు. ఎవరిని కొట్టరాదు, తిట్టరాదు. తనకుమారుని, శిష్యుని కొట్టవచ్చు.

ఆచరేత్సర్వదా ధర్మం తద్విరుద్ధం చ నాచరేత్ ।
మాతాపితృతిథీత్యుచ్చైర్వివాదం నాచరేద్గృహీ ॥58॥

ఎల్లప్పుడు ధర్మమునే ఆచరించాలి. దానికి భిన్నంగా ఆచరించరాదు. యజమాని తన తల్లిదండ్రులతోను లేక అంధులతోను క్రియాపూర్వకమైన వివాదములు జరుపరాదు.

పఞ్చపిణ్డానసుద్ధృత్య న స్నాయాత్పరవారిషు ।
స్నాయాన్నదీ ప్రస్రవణ దేవఖాతహ్రదేషు చ ॥59॥

వర్జయేత్ పరశయ్యాది న చాశ్రీయా దనాపది ।
కదర్యం బద్ధవైరాణాం తథా చానగ్నికస్య చ ॥60॥

ఇతరుల యొక్క పరుపు (పక్క), ఇతరుల వస్తువులను ఉపయోగించరాదు. ప్రాణభయం లేనపుడు మాత్రమే లోభి యిచ్చిన ఆహారం, శత్రువు యిచ్చినది మరియు పవిత్రమైన అగ్ని లేనివాడు ఇచ్చినది గ్రహించాలి. కాకుంటే తిరస్కరించాలి.

వైణాభిశస్తవార్ధుష్యగణికాగణదీక్షిణామ్ ।
పాత్రాన్తరచికిత్సానాం క్లీబరఙ్గోపజీవినామ్ ॥61॥

క్రూరోగ్రపతిత వ్రాత్య దామ్భికోచ్ఛిష్టభోజినామ్ ।
శాస్త్ర విక్రయిణశ్చైవ స్త్రీజిత గ్రామయాజినామ్ ॥62॥

నృశంస రాజరజక కృతఘ్న వధజీవినామ్ ।
పిశునానృతినోశ్చైవ సోమవిక్రయిణస్తథా ॥63॥

వందినాం స్వర్ణ కారాణామన్నమేషాం కదాచన ।
న భోక్తవ్యం వృథా మాంసం కేశకీట సమన్వితమ్ ॥64॥

మేదరి, అవమానపరుచువాడు, అధిక వడ్డీని పొందువాడు, వ్యభిచారులు, పౌరోహిత్యము చేయువాని వారు వారి సమూహం, చండాలురకు వైద్యము చేయువాడు, నపుంసకుడు, వ్యాపార దృష్టిలో నాటకములు వేయువాడు, క్రూరులు, భయంకర స్వరూపులు, అవిధేయులు, ద్విజుల కుటుంబసభ్యులు, యజ్ఞోపవీతమును ధరించనివారు,ఆత్మస్తుతి చేసికొనువారు అనగా బడాయికోరులు, ఇతరుల వద్ద ఉచ్ఛిష్టమైనది (తినగా మిగిలినది) తినేవారు, విద్యను అమ్ముకొనేవారు, భార్యాలోలుడు, గ్రామంలో వుండే పూజారి, క్రూరమైన రాజు, విశ్వాసఘాతకుడు, రాజద్రోహులు, కిరాయి హంతకుడు, అపకారబుద్ధి కలవాడు, అబద్ధము ఆడువాడు, మద్యం అమ్మువాడు, వందిమాగధులు, కంసాలి ఎప్పుడు ఆహారం తీసికొనరాదు. జంతువు యొక్క మాంసమును దేవునికి నైవేద్యం పెట్టరాదు. పురుగులతో కూడిన అన్నం వెంట్రుకలు పడిన అన్నం భుజించరాదు.

భక్తం పర్యుషితోచ్ఛిష్టం శ్వస్పృష్టం పతితోక్షితమ్ ॥65॥

ఉదక్యాస్పృష్టసంఘుష్టమపర్యాప్తం చ వర్జయేత్ ।
గోఘ్రాతం శకునోచ్ఛిష్టం పాదస్పృష్టం చ కామతః ॥66॥

అన్నం మొదలగునవి క్రితం రాత్రి గాని పగలుగాని వండినది, ఇతరులు తినగా మిగిలినది, కుక్క ముట్టుకున్నది, నీతిమంతుడు గాని వానిచేత నీళ్ళు జల్లబడినది, బహిష్ఠు దినములలోనున్న స్త్రీ ముట్టుకున్నది, ఇతరులచే పిసకబడినది, ఆవుచే వాసన చూడబడినది, పక్షిచే కొంత తినబడినది, కాలితో నేలరాయబడినది అయిన ఆహారమును అపవిత్రమైనదిగా వదిలివేయాలి.

శూద్రేషు దాసగోపాల కులమిత్రార్ధసీరిణః ।
భోజ్యాన్నో నాపితశ్చైవ యశ్చాత్మానం నివేదయేత్

అన్నం పర్యుషితం భోజ్యం స్నేహాక్తం చిరసంభృతమ్ ॥67॥

శూద్రుని చేత తయారుచేయబడిన ఆహారం భుజించరాదు కాని కొంతమంది జాలరులు, గొల్లలు, కులమిత్రులు, పాసికాపు, మంగలి, కొంతమంది బ్రాహ్మణులచే నియమింపబడినవారు తయారుచేసిన ఆహారం తినవచ్చును.

అస్నేహా అపి గోధూమయవగోరసవిక్రియాః ।
ఔష్ట్రమేకశఫం స్త్రీణాం పయశ్చ పరివర్జయేత్ ॥68॥

నూనె, నెయ్యితో కలిపి వండిన నిన్నటి పదార్థములను తినవచ్చును. నూనెలో గాని, నెయ్యిలో గాని వేయించిన గోధుమ పదార్థములను, బార్లీ పదార్థములను క్రిందటి రోజువైనను భుజించవచ్చును. ఆడ ఒంటె పాలు, మరియు ఇతర ఆడ జంతువుల పాలు, ఒంటె (ఒకటే) కొమ్ములుగల పాలు వాడరాదు.

క్రవ్యాదపక్షిదాత్యూహ శుకమాంసాని వర్జయేత్ ।
సారసైకశఫాన్ హంసాన్బలాకబకటిట్టిభాన్ ॥69॥

మాంసాహారి అయిన పక్షి యొక్క మాంసం తినరాదు. దాత్యూహమనే పక్షి యొక్క మాంసంగాని, కుక్క మాంసంగాని తినరాదు.నీటి కోడి పక్షులు, చిలుకలు వీటి మాంసం తినరాదు.

వృథా కృషరసంయావ పాయసాపూపశష్కులీః ।
కురరం జాలపాదఞ్చ ఖఞ్జరీటమృగద్విజాన్ ॥
చాషాన్మత్స్యాన్రక్తపాదాన్జగ్ధ్వా వై కామతో నరః ॥70॥

సారసపక్షుల మాంసం ఒకే డెక్కగల జంతువు మాంసం, హంసలు, కొంగలు, సంకుబుడ్డ కొంగ (ఒక జాతి కొంగ), పిచ్చుకలు, అపవిత్రమైన పులగం, జంతికలు వంటి అన్ని రకముల పిండి వంటలు పాయసం, అప్పలం, చక్కిలాలు, కురరం, జలపాదం మొదలగు వాటి మాంసం కాటుకపిట్ట, జింక, పాలపిట్ట, చిలుక వీటి మాంసం స్వేచ్ఛగా తినవచ్చు. అయితే మూడురోజులు ఉపవాసనముండాలి ప్రాయశ్చిత్తంగా .

బన్ధురం కామతో జగ్ధ్వా సోపవాసస్త్ర్యహం భవేత్ ।
పలాండులశునాదీని జగ్ధ్వా చాంద్రాయణఞ్చరేత్ ॥71॥

కలహంస కోరికతో తింటేవచ్చే పాపం మూడురోజులు ఉపవాసం వుంటే పోతుంది. వెల్లుల్లి మరియు ఉల్లిపాయలు తినుట వలన కలుగుపాపం చాంద్రాయణవ్రతం చేయుట వలన పోతుంది.

శ్రాద్ధే దైవాన్పితౄన్ప్రార్చ్య ఖాదేన్మాంసం న దోషభాక్ ।
వసేత్స నరకే ఘోరే దినాని పశురోమతః ॥72॥

పితృదేవతలకు, ఋషులకు పూజ చేసిన తరువాత మాంసం తింటే వారికి శ్రాద్ధమునందు ఎట్టి పాపం అంటదు. జంతువులను చంపి, వాటి మాంసమును తిన్న వారు నరకమును పొంది, అచ్చట ఆ పశువునకు ఎన్ని వెంట్రుకలు వుంటాయో అన్ని రోజులు వుంటారు.

సమ్మితాని దురాచారో యో హన్త్యవిధినా పశూన్ ।
మాంసం సన్త్యజ్య సంప్రార్థ్య కామాద్యాతి తతో హరిమ్ ॥73॥

అట్లు పాపం చేసిన వాడు అనేక పర్యాయములు హరిని ప్రార్థించగా, అతడు వినగా, మరుసటి జన్మలో ఎటువంటి ప్రాణులను, జంతువులను చంపనని విన్నవిస్తే అతడు క్షమించబడతాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే యాజ్ఞవల్క్యోక్త శ్రాద్ధనిరూపణం నామ షణ్ణవతితమోఽధ్యాయః ॥96॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు యాజ్ఞవల్క్యుడు చెప్పిన శ్రాద్ధవిధి అనే పేరుగల తొంబై ఆరవ అధ్యాయం సమాప్తం.

సప్త నవతితమోఽధ్యాయః – తొంబై ఏడవ అధ్యాయం

యాజ్ఞవల్క్యోక్త ద్రవ్యశుద్ధి నిరూపణమ్ – యాజ్ఞవల్క్యుడు చెప్పిన ద్రవ్యశుద్ధి నిరూపణం

యాజ్ఞవల్క్య ఉవాచ – యాజ్ఞవల్క్యుడు పలుకుచున్నాడు.

ద్రవ్యశుద్ధిం ప్రవక్ష్యామి తాం నిబోధత సత్తమాః ।
సువర్ణ రాజతాబ్జానాం శఙ్ఖరజ్వాది చర్మణామ్ ।

పాత్రాణాం చాసనానాం చ వారిణా శుద్ధిరిష్యతే ॥1॥

ఓ అయ్యలారా! నేను ఇపుడు వస్తువులను శుభ్రం చేసే విధానమును తెలుపుతాను. బంగారం, వెండి, ముత్యములు, శంఖం, త్రాళ్ళు, తోలు, చెక్కతో చేయబడిన ఆసనములు మరియు పాత్రలు ఎలా శుభ్రం చేయాలో తెలుపుతాను.

ఉష్ణాద్భిః స్రుక్స్రువయోః ధాన్యానాం ప్రోక్షణేన చ ।
తక్షణాద్దారు శృంగాదేర్యజ్ఞపాత్రస్య మార్జనాత్ ॥2॥

సోష్ణైరుదకగోమూత్రైః శుద్ధ్యత్యావికకౌశికమ్ ।
భైక్ష్యం యోషిన్ముఖం పశ్యన్పునః పాకాన్మహీమయమ్ ॥3॥

పవిత్రమైన పెద్దగరిటెలను వేడినీటితో కడగాలి. గింజలను నీటిని చల్లి శుభ్రపరచాలి. కొమ్మువంటి వస్తువులు చెక్కుటవలన శుభ్రమవుతాయి. పవిత్రమైన పాత్రలు తోముటవలన శుభ్రపడతాయి. ఉన్నికి సంబంధించిన, పట్టుకు సంబంధించిన వస్తువులను తాజాగా కలిపిన గోమూత్రం, వేడి నీటిచే శుభ్రపరచాలి. భిక్షకుడు తన భార్య ముఖం చూస్తే భిక్ష తీసికొనిన పదార్థం పవిత్రవుతుంది. నిప్పుపై వుంచుటవలన మట్టిపాత్ర పవిత్రమవుతుంది.

గోఘ్రాతేఽన్నే తథా కేశమక్షికా కీటదూషితే ।
భస్మక్షేపాద్విశుద్ధిః స్యాద్భూశుద్ధిర్మార్జనాదినా ॥4॥

ఆవుచేత అశుచి చేయబడిన ఆహారాన్ని (వాసనచూచుటవలన) వెంట్రుకలు పడుటవలన, ఈగలు, సూక్ష్మజీవులు పడుట వలన అపవిత్రమైన ఆహారమును పవిత్రమైన విభూతిని చల్లి శుభ్రపరుచవచ్చును. అచ్చట భూమిని ఊడ్చుటవలన గాని, అలుకుట వలన గాని పరిశుభ్రం చేయవచ్చును.

త్రపుసీసక తామ్రాణాం క్షారామ్లోదక వారిభిః ।
భస్మాద్భిర్లోహకాంస్యానామజ్ఞాతఞ్చ సదా శుచి ॥5॥

ఇత్తడి, సీసం, రాగి మొదలగు లోహములతో తయారుచేసిన పాత్రలను ఆమ్లపు ద్రవంతో మరియు చింతపండు నీటితో శుభ్రపరచాలి. ఇనుము, కంచు మొదలగు పాత్రలను బూడిదతోను, నీటితోను శుభ్రపరచాలి. దాచి ఉంచిన పాత్ర ఎల్లప్పుడు శుభ్రంగా ఉంటుంది.

అమేధ్యాక్తస్య మృత్తో యైర్గన్ధలేపానుకర్షణాత్ ।
శుచిగోతృప్తిదం తోయం ప్రకృతిస్థం మహీగతమ్ ॥6॥

ఏదైనా పాత్ర మట్టితో కూడి అశుచిగావున్నపుడు చెడువాసన మట్టి వదలు వరకు మట్టితోను, నీటితోను శుభ్రపరచాలి. ఆవులచే సంతోషంగా త్రాగబడే ప్రకృతిసిద్ధమైన నీరు శుభ్రంగా వుంటుంది.

తథా మాంసం శ్వచణ్డాలక్రవ్యాదాది నిపాతితమ్ ।
రశ్మిరగ్నీరజచ్ఛాయా గౌశ్చైవ వసుధాని చ ॥7॥

అశ్వాజ విప్రుషో మేధ్యాస్తథా చ మలబిందవః ।

కుక్కనోటినుండి జారిన మాంసం ముక్క, చండాలుడు వదలిన మాంసం, మాంసమును తిను జంతువు వదిలిన ముక్క ఇవి అన్నీ సహజంగా శుభ్రమైనవి. సూర్యుని (రశ్మి) కిరణములు, నిప్పు, మేక, మేక యొక్క నీడ, నేల ఇవి అన్నీ సహజముగనే పవిత్రములు.

స్నాత్వా పీత్వా క్షుతే సుప్తే భుక్త్వా రథ్యాప్రసర్పణే ॥8॥

ఆచాన్తః పునరాచామేద్వాసోఽన్యత్పరిధాయ చ ।
క్షుతే నిష్ఠీవితే స్వాపే పరిధానేఽశ్రుపాతనే ॥9॥

పఞ్చస్వేతేషు నాచామేద్దక్షిణం శ్రవణం స్పృశేత్ ।
తిష్ఠన్త్యగ్న్యాదయో దేవా విప్రకర్ణే తు దక్షిణే ॥10॥

గుర్రముల యొక్కయు, మేకల యొక్కయు నురుగుతో కలసిన ఉమ్మి పవిత్రమైనది మరియు వాటి పేడ కూడా శుభ్రమైనది. స్నానం చేసిన తరువాత, నీరు త్రాగిన తరువాత, తుమ్మిన తరువాత, నిద్ర తరువాత, ఆహారం తీసికొనిన తరువాత వీధి దాటునపుడు, బట్టలు మార్చునపుడు విధిగా ఆచమనం చేయాలి. రెండుసార్లు ఆచమనం చేయాలి. తుమ్మిన తరువాత, నిద్ర తరువాత, కన్నీళ్ళు చూచిన తరువాత, బట్టలు మార్చుకున్న తరువాత ఆచమనం చేయనిచో కుడి చెవిని ముట్టుకోవాలి. బ్రాహ్మణుని యొక్క కుడిచెవియందు అగ్ని మొదలగు దేవతలు వుంటారు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే ద్రవ్యశుద్ధిర్నామ సప్తనవతితమోఽధ్యాయః ॥97॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ద్రవ్యశుద్ధి అనే తొంబై ఏడవ అధ్యాయం సమాప్తం.



అష్ట నవతితమోऽధ్యాయః - తొంబై ఎనిమిదవ అధ్యాయం

దానధర్మమ్ - దానధర్మం

యాజ్ఞవల్క్య ఉవాచ - యాజ్ఞవల్క్యుడు పలికాడు.

అథ దానవిధిం వక్ష్యే తన్మే శృణుత సువ్రతాః ।
అన్యేభ్యో బ్రాహ్మణాః శ్రేష్ఠాస్తేభ్యశ్చైవ క్రియాపరాః ॥1॥

బ్రహ్మవేత్తా చ తేభ్యోऽపి పాత్రం విద్యాతపోऽన్వితమ్ ।
గోభూ ధాన్య హిరణ్యాది పాత్రే దాతవ్యమర్చితమ్ ॥2॥

యాగములను నిర్వహించిన ఓ సాత్త్వికులారా! నేను ఇపుడు దానవిధిని వివరిస్తాను దయచేసి వినండి. ఇతరులకంటె బ్రాహ్మణులు శ్రేష్ఠులు. వైదిక కర్మలు ఆచరించు వారు ఇంకను శ్రేష్ఠులు. బ్రాహ్మణుని శ్రేష్ఠునిగా తలచిన వారు అతనిని తపః సంపన్నుడు అగుట వలన తగిన వ్యక్తిగా గుర్తించుదురు. ఆవులను, భూభాగమును, బంగారమును తగిన వ్యక్తులకు తగిన విధంగా ఆదరించి, దానం చేయాలి.

విద్యాతపోభ్యాం హీనేన న తు గ్రాహ్యః ప్రతిగ్రహః ।
గృహ్ణన్ ప్రదాతారమధో నయత్యాత్మానమేవ చ ॥3॥

విద్యా, తపస్సు లేనివాడు దానం గ్రహించరాదు. అట్లు తీసికొనుట వలన ఇచ్చిన వారి యొక్క పుచ్చుకొన్న వారి యొక్క స్థితి దిగజారిపోతుంది.

దాతవ్యం ప్రత్యహం పాత్రే నిమిత్తేషు విశేషతః ।
యాచితేనాపి దాతవ్యం శ్రద్ధాపూతం తు శక్తితః ॥4॥

తగిన వ్యక్తులకు ప్రతిదినం దానములు చేయాలి. ముఖ్యంగా పండుగ దినములందు, ప్రత్యేక సమయములందు దానములు చేయాలి. ఎవరైనా యాచించినపుడు శక్తిని అనుసరించి, శ్రద్ధతో దానం చేయాలి.

హేమశృఙ్గీ శఫైః రౌప్యైః సుశీలా వస్త్రసంయుతా ।
సకాంస్యపాత్రా దాతవ్యా క్షీరిణీ గౌః సదక్షిణా ॥5॥

కొమ్ములకు బంగారుతొడుగు, గిట్టలకు వెండి తాపడం వున్న పాడి ఆవును, బట్టలు, కంచుపాత్ర మరియు తగిన దక్షిణతో దానం ఈయాలి.

దశసౌవర్ణికంశృఙ్గం శఫం సప్తపలైః కృతమ్ ।
పఞ్చాశత్పలికం పాత్రం కాంస్యం వత్సస్య కీర్త్యతే ॥6॥

ఒక్కొక్క కొమ్ముకు ఒక పలం బరువుగల బంగారు తొడుగు అమర్చాలి. ఒక్కొక్క గిట్టకు ఏడు పలములు బరువుగల వెండి తాపడం పెట్టాలి. కంచుపాత్ర ఏబది పలముల బరువు వుండాలి. దూడకు సంబంధించిన వివరములు పూర్వము తెలిపినవిగా వుండాలి.

స్వర్ణపిప్పలపాత్రేణ వత్సో వా వాత్సికాపి వా ।
అస్యా అపి చ దాతవ్యమపత్యం రోగవర్జితమ్ ॥7॥

దూడ కోడెదూడ గాని, పెయ్యదూడ గాని పరవాలేదు. దానిని బంగారు పాత్రతో గాని, వెండిపాత్రతోగాని దానం ఇవ్వాలి. దూడ మాత్రం ఆ ఆవుకు చెందినదై వుండాలి. ఎటువంటి అనారోగ్యంతోనూ వుండరాదు.

దాతా స్వర్గమవాప్నోతి వత్సరాన్రోమసంమితాన్ ।
కపిలా చేత్తారయతే భూయశ్చాసప్తమం కులమ్ ॥8॥

దానం చేసేవాడు ఆ ఆవు శరీరంపై ఎన్ని వెంట్రుకలుంటాయో అన్ని సంవత్సరములు స్వర్గమున వుంటాడు. ఆ ఆవు కపిల వర్ణం కలిగినదైతే ఏడు తరములవారిని నరకం నుండి దాటిస్తుంది.

యావద్వత్సస్య ద్వౌ పాదౌ ముఖం యోన్యాం ప్రదృశ్యతే ।
తావద్గౌః పృథివీ జ్ఞేయా యావద్గర్భం న ముఞ్చతి ॥9॥

ఆవు ప్రసవించు సమయమున దూడ యొక్క తల, పాదములు యోనినుండి బయటకు వచ్చే సమయమున దానం చేయుటవలన సమస్త భూమండలమును దానం చేసిన ఫలితము కలుగుతుంది.

యథా కథంచిత్ దత్త్వా గాం ధేనుం వాఽధేనుమేవ వా ।
అరోగామపరిక్లిష్టాం దాతా స్వర్గే మహీయతే ॥10॥

దూడవున్న, లేకపోయినా ఎలా వున్నా రోగములేకుండా ఆరోగ్యంగా వున్న ఆవును దానం చేస్తే స్వర్గమును అనుభవిస్తాడు.

శ్రాన్త సంవాహనం రోగి పరిచర్యా సురార్చనమ్ ।
పాదశౌచం ద్విజోచ్ఛిష్టమార్జనం గోప్రదానవత్ ॥11॥

అలసిన బాటసారియొక్క పాదములను ఒత్తుటవలనను, రోగంతో బాధపడువారికి ఉపశమనం చేకూర్చుట, బీదవారిని ఆదుకొనుట, దేవతారాధన చేయుట లేక బ్రాహ్మణుని పవిత్ర పాదములను కడుగుట చేయుటవలన గోదానం చేయుటవలన కలుగు ఫలితం పొందుతాడు.

ద్విజాయ యదభీష్టం తు దత్త్వా స్వర్గమవాప్నుయాత్ ।
భూదీపాంశ్చాన్న వస్త్రాణి సర్పిర్దత్వా వ్రజేచ్ఛ్రియమ్ ॥12॥

దానం పుచ్చుకొనువాని ఇష్టం ప్రకారం బ్రాహ్మణునికి దానం చేసి స్వర్గసుఖములు అనుభవిస్తారు. భూమి, దీపం, అన్నం, బట్టలు, వెన్న మొదలగునవి దానం చేసిన వ్యక్తి మరుసటి జన్మలో మహదైశ్వర్యమును పొందుతాడు.

గృహధాన్యచ్ఛత్ర మాల్యవృక్షయానఘృతం జలమ్ ।
శయ్యానులేపనం దత్త్వా స్వర్గలోకే మహీయతే ॥13॥

ఇల్లు, ధాన్యం (ఒడ్లు), గొడుగు, పూలదండ, మొక్కలు, బండ్లు, వెన్న, చల్లని నీరు, పరుపు, సుగంధద్రవ్యములు దానం చేస్తే స్వర్గంలో బాగుగా గౌరవించబడతాడు.

బ్రహ్మదాతా బ్రహ్మలోకం ప్రాప్నోతి సురదుర్లభమ్ ।
వేదార్థయజ్ఞశాస్త్రాణి ధర్మశాస్త్రాణి చైవ హి ॥
మూల్యేనాపి లిఖాత్వాపి బ్రహ్మలోకమవాప్నుయాత్ ॥14॥

వేదముల యొక్క మూలగ్రంథములను, వ్రాతప్రతులను దానం చేసినవారికి దేవతలకు కూడా లభించని బ్రహ్మస్థానం లభిస్తుంది. వేదములను విడిప్రతిగా వ్రాసేవారు, వేదముల అర్థములను వ్రాసేవారు, యజ్ఞశాస్త్రములను వ్రాసేవారు, ధర్మశాస్త్రములను వ్రాసేవారు ధనమును ఆశించి వ్రాసేవారు కూడా బ్రహ్మస్థానమును పొందుతారు.

ఏతన్మూలం జగద్యస్మాదసృజత్పూర్వమీశ్వరః ।
తస్మాత్సర్వప్రయత్నేన కార్యో వేదార్థసంగ్రహః ॥15॥

వేదములు ప్రాతిపదికగా (ఆధారంగా) భగవంతుడు ఈ విశ్వమును సృష్టించాడు. వేదములకు సంబంధించిన గ్రంథములను, వాటి భాష్యములను అనగా వ్యాఖ్యానములను ఎంత శ్రమకైనా ఓర్చి సేకరించాలి.

ఇతిహాసపురాణం వా లిఖిత్వా యః ప్రయచ్ఛతి ।
బ్రహ్మదానసమం పుణ్యం ప్రాప్నోతి ద్విగుణోన్నతిమ్ ॥16॥

ఇతిహాసపురాణముల యొక్క వ్రాతప్రతిని తయారు చేసేవారు, అట్టి ప్రతిని దానం చేసేవారు వేదములు దానము చేయటంతో సమానమైన ఫలితాన్ని పొందుతారు. అంతేగాక రెండురెట్లు అధికమైన వృద్ధిని పొందుతారు.

లోకాయతం కుతర్కఞ్చ ప్రాకృతం మ్లేచ్ఛభాషితమ్ ।
న శ్రోతవ్యం ద్విజేనైతదధో నయతి తం ద్విజమ్ ॥17॥

బ్రాహ్మణుడు లౌకికమయిన వితండవాదనను, ప్రాకృతమునకు, విదేశములకు సంబంధించిన ఉపన్యాసములను, ప్రవచనములను వినరాదు. వాటిని వినుటవలన అతడు నీచస్థానం పొందుతాడు.

సమర్థోయో న గృహ్ణీయాద్దాతృలోకానవాప్నుయాత్ ।
కృశాః శాకం పయో గంధాః ప్రత్యాఖ్యేయా న వారి చ ॥18॥

అర్హుడైన వ్యక్తి దానం స్వీకరిస్తే అతడు దాత స్థానమునకు చేరుతాడు. కుశలు, కూరగాయలు, నీరు, పాలు, మరియు గంధం మొదలగు లేపనములను దానం ఇస్తే నిరాకరించరాదు.

అయాచితాహృతం గ్రాహ్యమపి దుష్కృతకర్మణః ।
అన్యత్ర కులటాషణ్డ పతితేభ్యో ద్విషస్తథా ॥
దేవాతిథ్యర్చనకృతే పితృతృప్త్యర్థమేవ చ ॥19॥

దేవతారాధనకు ప్రార్థించకుండా మరియు పితృదేవతలకు అతిథులకు ఇచ్చుటకు లభిస్తే తప్పక వారు చెడు ప్రవృత్తి కలవారైనను స్వీకరించవచ్చు. కాని వ్యభిచారం చేసేవారు, నపుంసకులు, పతితలు, పతిభ్రష్టలు, మరియు శత్రువుల నుండి గ్రహించరాదు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే దానధర్మం నామ అష్టనవతి తమోఽధ్యాయః ॥98॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు దనధర్మం అనే పేరుగల తొంబై ఎనిమిదవ అధ్యాయం సమాప్తం.

నవ నవతితమోஉధ్యాయః – తొంబై తొమ్మిదవ అధ్యాయం

యాజ్ఞవల్క్యోక్త దానధర్మ నిరూపణమ్ – యాజ్ఞవల్క్యుడు చెప్పిన దానధర్మం

యాజ్ఞవల్క్య ఉవాచ – యాజ్ఞవల్క్యుడు పలికాడు.

అథ శ్రాద్ధవిధిం వక్ష్యే సర్వపాప ప్రణాశనమ్ ।
అమావాస్యాష్టకా వృద్ధికృష్ణపక్షాయనద్వయమ్ ॥1॥

ద్రవ్యం బ్రాహ్మణసంపత్తిర్విషువత్ సూర్యసంక్రమః ।
వ్యతీపాతో గజచ్ఛాయా గ్రహణం చంద్రసూర్యయోః ॥
శ్రాద్ధం ప్రతిరుచిశ్చైవ శ్రాద్ధకాలః ప్రకీర్తితః ॥2॥

పాపములను పోగొట్టే శ్రాద్ధవిధానం నేను ఇపుడు వివరిస్తాను. ఈ క్రింది తెలుపబడినవి శ్రాద్ధమునకు తగిన సమయములని తెలిసికొనుడు. పున్నమినాడు అష్టకదినములు పుష్య, మాఘ, ఫాల్గుణమాసములు 7,8,9 వ రోజులు లేక ఏ ఇతర శుభదినములందు, అనపేక్షితమైన దినమున, భాద్రపద కృష్ణ పక్షమున రెండు సంక్రమణములందు, తగిన సంపద కలిగినపుడు, సరియైన యోగ్యులైన బ్రాహ్మణులు లభించినపుడు, సమరాత్రి దివాకాలమున (రాత్రి పగలు సమానముగానుండు కాలమున) గ్రహములు క్రమం తప్పినపుడు, గజచ్ఛాయయందు అనగా మఘనక్షత్రం పదమూడవ రోజు కృష్ణపక్షమున వచ్చినపుడు, సూర్యగ్రహణం చంద్రగ్రహణములందు మరియు శ్రాద్ధమును పెట్టవలెనని కోరిక కలిగినపుడు తప్పక ఆచరించాలి.

అగ్నియః సర్వదేవేషు శ్రోత్రియో వేదవిద్యువా ।
తిథిజ్ఞానే చ కుశలః త్రిమధుస్త్రిసవర్ణికః ॥3॥

స్వస్త్రీయఋత్విగ్జామాతాచార్య శ్వశురమాతులాః ।
త్రిణాచికేత దౌహిత్ర శిష్యసమ్బన్ధి బాన్ధవాః ॥4॥

కర్మనిష్ఠా ద్విజాః కేచిత్పఞ్చాగ్ని బ్రహ్మచారిణః ।
పితృమాతృ పరాశ్చైవ బ్రాహ్మణాః శ్రాద్ధదేవతాః ॥5॥

శ్రాద్ధము నందు నియమించదగిన వారు ఈ క్రింది వారు అయివుండాలి. వేదపండితుడు, శ్రోత్రియుడు, యువకుడు, మంచి జ్యోతిశ్శాస్త్రజ్ఞుడు, త్రిమధువు, త్రిసవర్ణిక స్నేహితులు, చెల్లెలు కొడుకు, ఇంటి పూజారి, అల్లుడు, గురువు, మామగారు, మేనమామ, మనవడు(కూతురి కొడుకు), శిష్యుడు, భార్య సోదరులు, పితృకార్యం చేయువారి యొక్క (పితృదేవతల యొక్క) బంధువులు, స్నేహితులు, ముగ్గురు నచికేతులు, (నచికేత యాగం చేసిన వారు), మతపరమైన యాగములను చేయు బ్రాహ్మణులు, పంచాగ్ని బ్రాహ్మణులు, తల్లిదండ్రుల పట్ల భక్తి శ్రద్ధలుచూపువారు. వీరందరు శ్రాద్ధమునకు యోగ్యులు.

రోగీ హీనాతిరిక్తాఙ్గః కాణః పౌనర్భవస్తథా ।
అవకీర్ణాదయో యే చ యే చాచార వివర్జితాః ॥6॥

అవైష్ణవాశ్చ యే సర్వే న శ్రాద్ధార్హాః కదాచన ।
నిమన్త్రయేచ్చ పూర్వేద్యుర్ద్విజైర్భావ్యం చ సంయతైః ॥7॥

ఈ క్రింది వారిని శ్రాద్ధంలో వినియోగించరాదు. అనారోగ్యంగా వున్నవారిని, అవయవలోపం గలవారిని, అధిక అవయవములున్న వారిని, ఒంటికన్నువారిని, విధవరాలు మరల వివాహం చేసికొనిన తరువాత పుట్టిన కుమారుని, భ్రష్టుడైన వానిని, అవకీర్ణుని, వేదవిహిత ధర్మములను నెరవేర్చనివానిని, వైష్ణవుడు కాని వానిని వీరిని శ్రాద్ధమునకు ఒకరోజు ముందుగానే ఆహ్వానిస్తే వారు బ్రహ్మచర్యమును పాటిస్తారు.

ఆచాన్తాశ్చైవ పూర్వాహ్ణే హ్యాసనేషూపవేశయేత్ ।
యుగ్మాన్దైవే తథా పిత్ర్యేష్వప్రదేశేషుశక్తితః ॥8॥

శ్రాద్ధం జరిగే దినమున వేకువనే వారు ఆచమనం చేసి, వారివారి స్థానములందు అనగా దైవస్థానం, పితృస్థానములందు కూర్చుని, నేలమీద కుర్చొనుట వీలు కానిచో అట్లు చేయాలి.

ద్వౌ దైవే ప్రాగుదక్పిత్ర్యే త్రీణ్యేకఞ్చోభయోః పృథక్ ।
మాతామహానామప్యేవం మన్త్రం వా వైశ్వదేవికమ్ ॥9॥

దైవస్థానమునందు ఇద్దరు బ్రాహ్మణులను తూర్పుముఖంగా కూర్చుండబెట్టాలి. పితృస్థానమునందు ముగ్గురు బ్రాహ్మణులను పశ్చిమాభిముఖంగా కూర్చుండపెట్టాలి. మాతామహులకు ఈ విధంగానే స్థానం కల్పించాలి. కానీ మంత్రములు విశ్వేదేవశ్రాద్ధంవలె వుంటాయి. చేతులు కడుగుకొనుటకు, కుశలు తడుపుటకు నీటిని ఇవ్వాలి.

హస్తప్రక్షాళనం దత్త్వా విష్టరార్థే కుశానపి ।
ఆవాహ్య తదనుజ్ఞాతో విశ్వేదేవా మహానృచా ॥10॥

చేతులు కడుగుకొనుటకు నీటిని ఈయాలి. కూర్చొనుటకు దర్భగడ్డిని వేసి, ఆ శ్రాద్ధమున నియమించ బడిన బ్రాహ్మణుల అనుమతి తీసుకుని, పితృదేవతలను తగిన మంత్రములను ఉచ్చరించి, ఆహ్వానించాలి. విశ్వేదేవతలను మంత్రములతో ఆహ్వానించాలి.

యవైరన్నం వికీర్యాథ భాజనే స్వపవిత్రకే।
శన్నో దేవ్యా పయః క్షిప్త్వా యవోఽసీతి యవాంస్తథా ॥11॥

దర్భ కట్టినటుంటి పాత్రపై బార్లీ గింజలు చల్లాలి. తరువాత బ్రాహ్మణులకు 'శన్నో దేవి' అను మంత్రమును చదువుతూ నీటిని ఈయాలి. 'యవోఽసి' మొదలగు మంత్రం చదువుతూ బార్లీ గింజలను నీటితో ఇవ్వాలి.

యా దివ్యా ఇతి మన్త్రేణ హస్తేష్వేవ వినిక్షిపేత్ ।
గన్ధం తథోదకఞ్చైవ ధూపాదీంశ్చ పవిత్రకమ్ ॥12॥

'యా దివ్యా' అనుమంత్రముతో వాటిని చేతియందుంచాలి. ఈ విధంగానే గంధము, నీరు, పవిత్రము మరియు ధూపమును ఈయాలి.

అపసవ్యం తతః కృత్వా పితౄణామప్రదక్షిణమ్ ।
ద్విగుణాంస్తు కుశాన్దత్త్వా ఉశన్తస్త్వేత్యృచా పితౄన్ ॥13॥

పితృదేవతలకు కుడి నుండి ఎడమవైపునకు తర్పణమును వదలాలి. మరియు నీటిని అప్రదక్షిణంగా వదలాలి. రెండురెట్లు దర్భగడ్డిని ఆ సమయమునందు ఇవ్వాలి. 'ఉశన్తస్త్వా' అను ఋగ్వేదమంత్రంతో పితృదేవతలను ఆహ్వానించాలి.

ఆవాహ్య తదనుజ్ఞాతైర్జపేదాయాన్తు నస్తతః ।
యవార్థస్తు తిలైః కార్యం కుర్వాదర్ఘ్యాది పూర్వవత్ ॥14॥

బ్రాహ్మణుల యొక్క అనుమతితో శ్రాద్ధం పెట్టి యజమాని "ఆయాంతు నః" అను మంత్రమును మరల ఉచ్చరించాలి. బార్లీ గింజలకు బదులుగా నువ్వులను ఉపయోగించవచ్చు. అర్ఘ్యం మొదలగు వాటినన్నిటిని పూర్వం వలె చేయాలి.

దత్త్వార్ఘ్యం సంస్రవంహ్యేషాం పాత్రే కృత్వా విధానతః ।
పితృభ్యః స్థానమసీతి న్యుబ్జం పాత్రం కరోత్యధః ॥15॥

అర్ఘ్యమును వదలిన తరువాత గృహస్థుడు బ్రాహ్మణులకు తగిన రీతిలో వాగ్దానం చేయాలి. 'పితృభ్య స్థానమ్' అను మంత్రమును చదవుతూ పాత్రను బోర్లించాలి.

అగ్నౌ కరిష్య ఆదాయ పృచ్ఛత్యన్నం ఘృతప్లుతమ్ ।
సవ్యాహృతిఇఛ్చ గాయత్రీం మధువాతేత్యృచస్తథా ॥16॥

జప్త్వా యథాసుఖం వాచ్యం భుఞ్జీరంస్తేఽపి వాగ్యతాః ।
అన్నమిష్టం హవిష్యఇఛ్చ దద్యాదక్రోధనో నరః ॥17॥

ఆతృప్తేస్తు పవిత్రాణి జప్త్వా పూర్వజపం తథా ।
అన్నమాదాయ తృప్తాః స్థ శేషఞ్చైవాన్నమన్వహమ్ ॥18॥

తదన్నం వికిరేద్భూమౌ దద్యాచ్చాపి సకృత్సకృత్ ।
సర్వమన్నముపాదాయ సతిలం దక్షిణాముఖః ॥19॥

ఉచ్ఛిష్టసన్నిధౌ పిణ్డాన్ ప్రదద్యాత్పితృయజ్ఞవత్ ।
మాతామహానామప్యేవం దద్యాచ్చాచమనం తతః ॥20॥

వండిన అన్నం వెన్నతో నానపెట్టి, "అగ్నౌ కరిష్యే" అను మంత్రమును చదువుతూ బ్రాహ్మణుల అనుజ్ఞను తీసుకొని, అగ్నియందు దానిని వుంచాలి. గాయత్రీ మంత్రమును వ్యాహృతులతో చదవాలి "మధువాతా" అను ఋక్ మంత్రములను చదవాలి.వీలైనంత వరకు చదవాలి. బ్రాహ్మణులు నిశ్శబ్దంగా భోజనం చేయాలి. శ్రాద్ధం పెట్టువారు పవిత్రమైన మంత్రములను మనస్సులో జపించుకోవాలి. ఆ సమయము నందు పితృదేవతలు వారికి

ఒసగిన భోజనమును స్వీకరింతురు. కావలసిన హవిస్సును, ఆహారం ఎటువంటి కోపము లేకుండా వారికి సమర్పించాలి. 'మధువాతా ఋతాయతే' అను మంత్రమును చదవాలి. పవిత్రమైన అన్నమును "ఓం తృప్తా ః స్థ" అను మంత్రముతో భూమిపై అన్ని వైపుల వెదజల్లాలి. అన్నమును నువ్వులతో కలిపి పితృదేవతలకు వదలిన పాత్ర దగ్గర వదిలిపెట్టాలి. ఆ సమయమున కర్త దక్షిణ దిక్కునకు కూర్చుండాలి. ఆ విధంగా కర్త యొక్క పితామహులు, మాతామహులకు, ప్రపితామహులకు ఆచమనం చేసి, అంతటితో తర్పణమును ముగించాలి.

స్వస్తివాచ్యస్తతో దద్యాదక్షయ్యోదకమేవ చ ।
దత్త్వా చ దక్షిణాం శక్త్యా స్వధాకారముదాహరేత్ ॥21॥

వాచ్యతామిత్యనుజ్ఞాతః పితృభ్యశ్చ స్వధోచ్యతామ్।
విప్రైరస్తు స్వధేత్యుక్తో భూమౌ సిఞ్చేత్తతో జలమ్ ॥22॥

ప్రీయన్తామితి చాహైవం విశ్వేదేవా జలం దదత్ ।
దాతారో నోఽభివర్ధన్తాం వేదాః సన్తతిరేవ చ ॥23॥

శ్రద్ధా చ మావ్యగమద్బహుదేయఞ్చ నోఽస్త్వితి ।
ఇత్యుక్త్వోఽపి ప్రియం వాచం ప్రణిపత్య విసర్జయేత్ ॥24॥

బ్రాహ్మణులు (భోక్తులు) బాగుగా తృప్తి పడువరకు కర్త పవిత్ర మంత్రములను, బ్రాహ్మణులు వారు వదలిన అన్నం భూమిపై చల్లవలెను. నెమ్మదిగా చల్లాలి. అన్నమును నువ్వులతో తీసికొని దక్షిణదిశగా వుండి భోక్తలు భోజనం చేసిన చోట పిండములను వుంచాలి. మాతామహులకు కూడా ఈ విధంగా చేసి తరువాత ఆచమనం చేయాలి. మీకు స్వస్తి అని చెప్పాలి. బ్రాహ్మణులకు తీర్థమును ఇచ్చి ఆపై అక్షయ్యోదకమివ్వాలి. శక్తిని బట్టి దక్షిణనివ్వాలి. వారి అనుమతితో 'పితృభ్యః స్వధా' అని స్వధాకారాన్ని పలకాలి. వారు 'అస్తు స్వధా' అనాలి.

వాజే వాజే ఇతి ప్రీత్యా పితృపూర్వం విసర్జనమ్ ।
యస్మింస్తే సంస్రవాః పూర్వమర్ఘ్యపాత్రే నిపాతితాః ॥
పితృపాత్రం తదుత్థానం కృత్వా విప్రాన్విసర్జయేత్ ॥25॥

బ్రాహ్మణుల 'వాచ్యతామ్' (చదవండి) అని తెలిపిన తరువాత కర్త 'పితృభ్యః స్వధా' (పితృదేవతలకు స్వధా) అని తెలిపి బ్రాహ్మణులు దానిని మరల ఉచ్చరించిన పిదప, కర్త నేలపై నీటిని చల్లవలెను. తరువాత అర్ఘ్యం కలిగిన పితృపాత్ర యొక్క మూతను తొలగించి, కొన్ని చుక్కల నీటిని చల్లి, బ్రాహ్మణులకు వీడ్కోలు తెలపాలి.

ప్రదక్షిణమనుస్తుత్య భుఞ్జీత పితృశేషితమ్ ।
బ్రహ్మచారీ భవేత్తత్ర రజనీం భార్యయా సహ ॥26॥

బ్రాహ్మణులు మిగిల్చిన పదార్థములను భుజించాలి. ఆ రోజు రాత్రి తాను, భార్య బ్రహ్మచర్యమును పాటించాలి.

ఏవం ప్రదక్షిణం కుర్వాద్వృద్ధౌ నాన్దీముఖానపి ।
యజేత్తదధికర్కన్ధు మిశ్రాః పిణ్డా యవైః శ్రితాః ॥27॥

వివాహసమయములందును శ్రాద్ధము పై విధంగా జరుపవచ్చును. కాని పితృదేవతలకు నాందీముఖ అను పదమును తొలగించాలి. అపుడు పితృదేవతలకు బార్లీ గింజలతో, దోసకాయలతోను పిండమును సమర్పించాలి.

ఏకోద్దిష్టం దైవహీనం ఏకానైకపవిత్రకమ్ ।
ఆవాహనాగ్నీకరణరహితం హ్యపసవ్యవత్ ॥28॥

ఏకోద్దిష్టశ్రాద్ధ ప్రయోగమందు దైవ పాత్రం అనే గిన్నెను మినహాయించాలి. ఒకే ఒక దర్భనే గడ్డితో చేయబడిన పవిత్రమును ఉపయోగించాలి. ఆవాహన, అగ్నీకరణాలు ఉండవు. దీనిని కర్త యొక్క ఉత్తరీయం మీదగా చేయాలి. దీనిని కుడి భుజం మీద అపసవ్యంగా వుంచాలి.

ఉపతిష్ఠతామిత్యక్షయ్యస్థానే విప్రాన్విసర్జయేత్ ।
అభిరమ్యతాం ప్రబ్రూయాత్ బ్రూయుస్తేఽభిరతాః స్వహ ॥29॥

ఈ వైదిక ప్రక్రియయందు 'ఉపతిష్ఠతామ్' దయవుంచి లేవండి అని తెలుపుతూ బ్రాహ్మణులకు అభిరమ్యతాం అని అరుస్తూ తెలపాలి. బ్రాహ్మణులు 'అభిరమ్యస్వ' అని తెలుపుతారు.

గన్ధోదకతిలైర్మిశ్రం కుర్యాత్పాత్ర చతుష్టయమ్ ।
అర్ఘ్యార్థం పితృపాత్రేషు ప్రేతపాత్రం ప్రసేచయేత్ ॥30॥

సపిండీకరణం అను శ్రాద్ధప్రయోగమునందు నాలుగు పాత్రలలో నువ్వుల గింజలతో కూడిన నీటిని వుంచాలి. అవి యన్నీ అర్ఘ్యం ఇచ్చునపుడు సిద్ధంగా వుండాలి. అందులో ఒక పాత్రను కేవలం మోక్షమును కోరు ప్రేతమునుద్దేశించి వుండాలి.

యే సమానా ఇతి ద్వాభ్యాం శేషం పూర్వవదాచరేత్ ।
ఏతత్సపిండీకరణ ఏకోద్దిష్టం స్త్రియా అపి ॥31॥

ప్రేతమునకు ఉద్దేశించి తర్పణమును 'యే సమానా' అను రెండు మన్త్రములను చదువుతూ విభజించి తరువాత కర్త యొక్క పితామహుల అర్ఘ్యపాత్రలలో 'నీటితో' కలపాలి. ఏకోద్దిష్టం, పార్వణం ఈ రెండు శ్రాద్ధ ప్రక్రియలను సపిండీకరణం అంటారు. అర్ఘ్యపాత్రలలోని నీటిని కలపాలి. ఏకోద్దిష్టం, పార్వణం ఆడవారికి కూడా చేయవచ్చు.

అర్వాక్స పిండీకరణం యస్య సంవత్సరాద్భవేత్ ।
తస్యాప్యన్నం సోదకుమ్భం దద్యాత్సంవత్సరే ద్విజః ॥
పిణ్డాంశ్చ గోఽజవిప్రేభ్యో దద్యాదగ్నౌ జలేఽపి వా ॥32॥

వండిన అన్నమును (సోదకుంభం) నీటికుండతో సంవత్సరాంతమున బ్రాహ్మణునికీయాలి. పిండములను ఆవులకు, మేకలకు, బ్రాహ్మణులకు ఇవ్వాలి. అగ్నిలో గాని నీటి యందు గానీ వేయవచ్చు.

హవిష్యాన్నేన వై మాసం పాయసేన చ వత్సరమ్ ।
మాత్స్య హరిణకౌరభ్ర శాకునచ్ఛాగపార్షతైః ॥33॥

సంవత్సరీకమందు మొదటినెల హవిష్యాన్నమును అనగా కూరలతో కూడిన అన్నమును, నేతితో కలిపి మొదటి నెల ఈయాలి. రెండవ నెలయందు పాయసంతో కూడిన పదార్థములు తరువాత చేప, తరువాత జింక మాంసం లేక, మేక మాంసం, పక్షి మాంసం ఇవ్వాలి.

ఐణరౌరవవారాహశాశమాంసైర్యథాక్రమమ్ ।
మాసవృద్ధ్యాపి తుష్యన్తి దత్తైరిహ పితామహాః ॥34॥

రేమ, ప్రశత, ఐన ఝరు, ఎలుగు బంటు లేక కుందేలు, వీటి మాంసమును ఒక్కొక్క నెలకు ఒక్కొక్కటిగా సమర్పించుట వలన ప్రపితామహులు తృప్తి పడుదురు. ప్రతి నెలకు వృద్ధి చేయుచుండవలెను.

దద్యాద్వర్షత్రయోదశ్యాం మఘసూ చ న సంశయః ।
ప్రతిపత్ప్రభృతిష్వేవం కన్యాదీఙ్ ఛ్రాద్ధదో లభేత్ ॥35॥

శస్త్రేణ నిహతానాం తు చతుర్దశ్యాం ప్రదీయతే ।
స్వర్ణం హ్యపత్యయోగఞ్చ శౌర్యం క్షేత్రం బలం తథా ॥36॥

అరోగిత్వం యశో వీతశోకతాం పరమాం గతిమ్ ।
ధనం విద్యాఞ్చ వాక్సిద్ధిం కుప్యం గోజాదికం తథా ।
అశ్వానాయుశ్చ విధివద్యశ్శ్రాద్ధం సంప్రయచ్ఛతి ॥37॥

వర్ష మాసమున పదమూడవ రోజున మఘనక్షత్రం కూడా వున్నపుడు బాణంచే కొట్టబడి, గాయములతో మరణించిన అతనికి ఒకటి నుండి పదునాలుగు రోజులవరకు శ్రాద్ధమును చేయాలి. శ్రద్ధగా శ్రాద్ధమును పెట్టిన అతనికి కుమార్తెలు, బంగారం, సంతానం, పరాక్రమం, భూములు, బలం, సంపద, మంచి కుమారులు, మంచి ఆరోగ్యం, కీర్తి, దుఃఖం లేకుండుట, మోక్షం, సంపద, మంచి వాక్ పటుత్వం, ఎడతెగని సంపద, పశువులు, గుఱ్రములు ఇవి అన్నీ లభిస్తాయి.

కృత్తిది కామాన్భరణ్యాన్తం స కాయా ప్రాప్ను దిమాన్ ।
వస్త్రాద్యాః ప్రీణయంత్యేవ నవం శ్రాద్ధకృతం ద్విజాః ॥38॥

ఆయుః ప్రజాధనం విద్యాం స్వరమోక్షసుఖాని చ ।
ప్రయచ్ఛతి తథా రాజ్యం ప్రీత్యా నిత్యం పితామహాః ॥39॥

బ్రాహ్మణుల యొక్క పితృదేవతలు తృప్తిపొందితే కృత్తిక నుండి భరణి నక్షత్రం వరకు వున్న వారు తృప్తిపడి దీర్ఘ ఆయువును, వంశాభివృద్ధిని, సంపదలను, విద్యను, స్వర్గమును లేక మోక్షమును లేక భూమిపై రాజ్యమును (ప్రసాదిస్తారు) కలుగజేస్తారు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే యాజ్ఞవల్క్యోక్త దానధర్మ నిరూపణం నామ నవనవతితమోఽధ్యాయ ॥99॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు యాజ్ఞవల్క్యుడు చెప్పిన దానధర్మం అనే పేరుగల తొంబై తొమ్మిదవ అధ్యాయం సమాప్తం.



శతతమోఽధ్యాయః – నూరవ అధ్యాయం

యాజ్ఞవల్క్యోక్త గణపతికల్పనిరూపణమ్ – యాజ్ఞవల్క్యుడు చెప్పిన గణపతినిరూపణం

యాజ్ఞవల్క్య ఉవాచ – యాజ్ఞవల్క్యుడు పలికాడు.

వినాయకోపసృష్టస్య లక్షణాని నిబోధత ।
స్వప్నేఽవగాహతేఽత్యర్థం జలం ముణ్డాంశ్చ పశ్యతి ॥1॥

విమలా విఫలారమ్భః సంసీదత్యనిమిత్తతః ।
రాజా రాజ్యం కుమారీ చ పతిం పుత్రఞ్చ గుర్విణీ ॥2॥

నాప్నుయాత్స్నాపనం తస్య పుణ్యేహ్ని విధిపూర్వకమ్ ।
గౌరసర్షపకల్కేన సాజ్యేనోత్సారితస్య తు ॥
సర్వౌషధైః సర్వగన్ధైః విలిప్తశిరసం తథా ॥3॥

విఘ్నములచేత పీడింపబడే జనుల యొక్క లక్షణములను విను. విఘ్నములను కలిగించే వినాయకుని వలన బాధపడు వ్యక్తి మతి విభ్రమం, కలలు, తను గాని ఆమె గాని నీటిలో పూర్తిగా మునిగి పోతున్నట్లు కలలు, తలలులేని మొండములను చూచుట, గొరిగిన తలలు, అనగా గుండు చేసిన తలలు మొదలగువానిని చూస్తారు (కలలయందు). తనయొక్క ప్రయత్నములన్నీ ఫలించకపోవును. ఎటువంటి కారణం లేకుండా తన శక్తి వృథా అగును. రాజు తనయొక్క రాజ్యమున స్థిరంగా వుండడు. కన్యకు వరుడు దొరకడు. కడుపుతో ఉన్న స్త్రీ మగ శిశు వును పొందజాలదు. దీనికి ప్రాయశ్చిత్తం లేక పరిహారం తెలుపబడినది. ఒక శుభకరమైన రోజున అతడు శుభ్రంగా స్నానం చేయాలి. తెల్ల ఆవాల నేతితో పిసికి వుంచాలి. మందులకు సంబంధించిన మూలికలను, సువాసన వెదజల్లు అత్తరులను అన్నిటిని బాగుగా పై పిండితో కలిపి, రోగి యొక్క తలకు పట్టించాలి. అనగా రుద్దాలి.

భద్రాసనోపవిష్టస్య స్వస్తి వాచ్యం ద్విజాచ్ఛుభాత్ ।
మృత్తికాం రోచనాం గన్ధాన్ గుగ్గులుం చాప్సు నిక్షిపేత్ ॥4॥

ఏకకృత్యా హ్యేకవర్ణైశ్చతుర్భిః కలసైర్హ్రదాత్ ।
చర్మణ్యానుద్వహే రక్తే స్నాప్యం భద్రాసనే తథా ॥5॥

రోగిని పవిత్రమైన మెత్తటి ఎర్రటి చర్మంతో చేసిన ఆసనమునందు కూర్చుండబెట్టవలెను. బ్రాహ్మణులు స్వస్తివాచక మంత్రములు చదువవలెను. ఒకే రంగులో ఒకే ఆకారముననుండు నాలుగు ముంతలు లేక చెంబులు ఒకే చెరువు నీటితో నింపాలి. మట్టి, గోరోచనం, పసుపు రంగులో వండునది గంధపు ముద్ద మరియు గుగ్గిలం, జిగురు పదార్థము వీటిని క్రమంగా ఆ నాలుగు ముంతలయందుంచాలి.

సహస్రాక్షం శతధారమృషిభిః పారణం కృతమ్ ।
తేన త్వానుభిషిఞ్చామి పావమాన్యః పెనన్తు తే ॥6॥

భగవాన్వరుణో రాజా భగం సూర్యో బృహస్పతిః ।
భగమిన్ద్రశ్చ వాయుశ్చ భగం సప్తర్షయో దదుః ॥7॥

యత్తే కేశేషు దౌర్భాగ్యం సీమన్తే యచ్చ మూర్ధని ।
లలాటే కర్ణయోరక్ష్ణోర్నాశం తద్యాతు తే సదా ॥8॥

స్నాతస్య సార్షపం తైలం శ్రవణే మస్తకే తథా ।
జుహుయున్మూర్ధని కుశాన్సాజ్యాన్సంపరిగృహ్య చ ॥9॥

వేయి కనులు కలిగినవాడా! వంద విద్యుచ్ఛక్తుల ధారను కలిగిన ఋషులు వారి శక్తిని నీకు ధారపోయుదురు గాక! పవిత్రమైన ఋక్కు నిన్ను పవిత్రుని చేయుగాక! వరుణదేవుడు, రాజు అయిన చంద్రుడు, సూర్యుడు, బృహస్పతి, ఇంద్రుడు, వాయుదేవుడు మరియు సప్త ఋషులు నీగత వైభవం తిరిగి తెచ్చి యిచ్చెదరు గాక! నీ యొక్క జుట్టునకు, పాపిడికి, తలకు, నుదుటికి, కళ్ళకు, చెవులకు పట్టిన దురదృష్టం పూర్తిగా తొలగిపోవుగాక! స్నానం అయిన పిమ్మట దర్భగడ్డిని నూతి యందు వుంచి అతని తలచుట్టు త్రిప్పాలి. మరియు ఆవ నూనెను చుక్కలు చుక్కలుగా అతని చెవి యందు, నుదుటి మీద వుంచాలి.

మితః సంయమితశ్చైవ తథా శాలకటఙ్కటైః ।
కూష్మాణ్డం రాజపుత్రాంశ్చ అన్తే స్వాహా సమన్వితైః ॥10॥

జనబాహుళ్యం కలిగిన ప్రదేశమునందు అగ్నిని వెలిగించి, 'స్వాహా మంత్రములతో' కూష్మాణ్డ రాజ పుత్ర దేవతాశక్తులను ప్రార్థించాలి.

దద్యాచ్చతుష్పథే భూమౌ కుశానాస్తీర్య సర్వశః ।
కృతాకృతం తథా చైవ తణ్డులౌదనమేవ చ ॥11॥

పుష్పం చిత్రం సుగన్ధఞ్చ సురాఞ్చ త్రివిధామపి ।
దధి పాయసమన్నఞ్చ ఘృతఞ్చ గుడమోదకమ్ ॥12॥

ఏతాన్సర్వానుపాకృత్య భూమౌ కృత్వా తతః శివః ।
అమ్బికాముపతిష్ఠేచ్చ దద్యాదన్నం కృతాఞ్జలిః ॥13॥

నాలుగు మార్గములు కలియు కూడలి యందు దర్భగడ్డిని నేలమీద పరచాలి. వండినటువంటి, వండనటువంటి అనేక పదార్థములను, పువ్వులను, అనేక రంగులు కలిగిన వానిని కమ్మని సువాసన వెదజల్లు పదార్థములను, మూడు రకముల మత్తు పానీయములను (సారాలు), పెరుగు, పాయసం, వండిన అన్నం,

నెయ్యి, బెల్లం, తీపి పదార్థములు, వీటినన్నింటిని అచ్చట వుంచాలి. అప్పుడు పూజ చేసే పురోహితులు (అంజలి ఘటించి) చేతుల కట్టుకొని, అంబికా అమ్మ వారికి, వీటిని నైవేద్యం పెడతారు.

దుర్వాసర్షపపుష్పైశ్చ పుత్రజన్మభిరన్తతః ।
కృతస్వస్త్యయనశ్చైవ ప్రార్థయేదమ్బికాం సతీమ్ ॥14॥

దూర్వ గడ్డితోను, ఆవ గింజలతోను స్వచ్ఛమైన హోమం చేసి కుమారులు కలుగుటకు అంబికా మాతను ప్రార్థించాలి.

రూపం దేహి యశో దేహి భాగ్యం భవతి దేహి మే ।
పుత్రాన్దేహి శ్రియం దేహి సర్వాన్కామాంశ్చ దేహి మే ॥15॥

నాకు అందమును ఇమ్ము! నాకు కీర్తిని ఓ దేవతా! నాకు అదృష్టమును ఇమ్ము. నాకు కుమారులను ఇమ్ము! నాకు సంపదలను ఇమ్ము! నాకు అన్ని కోరికలను నెరవేర్చు.

బ్రహ్మణాంస్తోషయేత్పశ్చాచ్ఛుక్లవస్త్రానులేపనైః ।
వస్త్రయుగ్మం గురోర్దద్యాత్సంపూజ్యశ్చ గ్రహస్తథా ॥16॥

బ్రాహ్మణులందరకు తెల్లని వస్త్రములిచ్చి సంతోషపెట్టాలి. గురువునకు జత బట్టలు ఈయాలి. గ్రహములను అన్నింటిని పూజించాలి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే యాజ్ఞవల్క్యోక్త గణపతి కల్పనిరూపణం లక్షణం నామ శతతమోఽధ్యాయ ॥100॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు యాజ్ఞవల్క్యుడు చెప్పిన గణపతి నిరూపణం అనే పేరుగల నూరవ అధ్యాయం సమాప్తం.



ఏకాధిక శతతమోஉధ్యాయ – నూట ఒకటవ అధ్యాయం

యాజ్ఞవల్క్యోక్త గ్రహశాంతి నిరూపణమ్ – యాజ్ఞవల్క్యుడు చెప్పిన గ్రహశాంతి నిరూపణం

యాజ్ఞవల్క్య ఉవాచ – యాజ్ఞల్క్యుడు పలికాడు.

శ్రీకామః శాంతికామో వా గ్రహదృష్ట్యభిచారవాన్ ।
గ్రహయాగం సమం కుర్యాద్ గ్రహాశ్చైతే బుధైః స్మృతః ॥1॥

సంపదలు, శాంతి కోరేవారు, దుష్ట గ్రహములచే పీడించబడేవారు గ్రహయాగమును చేయాలి. పండితులు ఈ క్రింది గ్రహముల పేర్లను తెలిపారు

సూర్యః సోమో మఙ్గలశ్చ బుధశ్చైవ బృహస్పతిః ।
శుక్రః శనైశ్చరో రాహుః కేతుః గ్రహగణాః స్మృతాః ॥2॥

ఈ గ్రహములు సూర్య చంద్రులు, అంగారకుడు, బుధుడు, గురుడు, శుక్రుడు, శని, రాహువు, కేతువు.

తామ్రకాంస్య స్ఫాటికాచ్చ రక్తచన్దన స్వర్ణకాత్ ।
రజతాదయసః సీసాత్కాంస్యాద్ దృష్టిః ప్రశామ్యతి ॥3॥

ఆ గ్రహముల చెడు దృష్టిని తొలిగించుటకు రాగి, కంచు, స్ఫటికం ఎర్రచందనం, బంగారం, వెండి, ఇనుము, సీసం, మొదలగు వాటిని శరీరమున ధరించాలి. అపుడు దుష్టగ్రహముల పీడతొలగుతుంది.

రక్తః శుక్లస్తథారక్తః పీతః పీతః సితాసితః ।
కృష్ణః కృష్ణః క్రమాద్వర్ణం నిబోధ మునయస్తతః ॥4॥

ఓ మునులారా! వారి యొక్క రంగులు వరుసగా ఎరుపు, తెలుపు, ఎరుపు, పసుపు, నలుపు, నలుపు, నలుపు.

స్నాపయేద్ధోమయేచ్చైవ గ్రహద్రవ్యైర్విధానతః ।
సువర్ణాని ప్రదేయాని వాంసాంసి కుసుమాని చ ॥5॥

సరియైన స్నానం చేసిన తరువాత గ్రహపీడితులు ఆయా గ్రహములకు ప్రీతికరమైన వస్తువులను అర్పించే హోమం చేయాలి. బట్టలు, పువ్వులు మొదలగువానితో కలిపి బంగారు నాణెములు (ముక్కలు) దానము చేయాలి.

గన్ధాశ్చ బలయశ్చైవ ధూపో దేయశ్చ గుగ్గులుః ।
కర్తవ్యాస్తత్ర మన్త్రైశ్చ చరవః ప్రతిదైవతమ్ ॥6॥

గంధాలు, బలులు, గుగ్గులు, ధూపాలు వేసి సమంత్రకంగా దేవతలకందరకూ చరువులు సమర్పించాలి.

ఆకృష్ణేన ఇమం దేవా అగ్నిర్మూర్ధాదివః కకుత్ ।
ఉద్బుద్య స్వేతి జుహుయాదృగ్భిరేవ యథాక్రమమ్॥7॥

గ్రహములు, కులదేవతలు, వాటి అధిష్ఠాన దేవతలకు నిర్దేశించబడిన మంత్రములను పవిత్రంగా చదవాలి.

ఆకృష్ణేన రజసా అను ఋక్ వేద మంత్రమును సూర్యుని పూజించినపుడు చదవాలి. 'ఇమామ్ దేవా' మొదలుగాగల మంత్రంతో చంద్రుని పూజించాలి. 'అగ్నిర్మూర్ధా' అను మంత్రంతో బుధుని పూజించాలి.

బృహస్పతే పరిదీయేతి అన్నాత్పరిశ్రుతోరసమ్ ।
శన్నోదేవీ కయానశ్చ కేతుం క్రణ్వన్నితి క్రమాత్ ॥8॥

'బృహస్పతి' అను మొదలుగాగల మంత్రంతో బృహస్పతిని పూజించాలి. 'అన్యత్' అను మంత్రంతో శుక్రుని పూజించాలి. 'శన్నోదేవి' అను మంత్రంతో శని గ్రహమును పూజించాలి. రాహుకేతువులను 'కయాన' 'కేతూకృణ్వన్న' అను మంత్రంచే పూజించాలి.

అర్కః పలాశః ఖదిరస్త్వపామార్గోఽథ పిప్పలః ॥
ఔదుమ్బరః శమీ దూర్వా కుశాశ్చ సమిధః క్రమాత్ ॥9॥
హెూతవ్యా మధుసర్పిర్భ్యాం దధ్నా చైవ సమన్వితః ।
గుడౌదనౌ పాయసం చ హవిష్యం క్షీరషాష్టికమ్ ॥10॥
దధ్యోదనం హవిః పూపాన్మాంసం చిత్రాన్నమేవ చ ।
దద్యాత్ గ్రహక్రమాదేతాన్ గ్రహేభ్యో భోజనం తత ః ॥11॥

పవిత్రమైన చెట్లయొక్క పుల్లలు లేక జిల్లేడు (పలాశ), మోదుగ, ఖదిరం, అపామార్గ, పిప్పల, మేడి, జమ్మి, దుర్వ, దర్భ వీటిని పెరుగు(లోనానపెట్టి) మరియు తేనె, మంచి వెన్న యందు నానబెట్టి క్రమంగా అగ్నిహోత్రంలో హోమం చేయాలి. ఇంటి యందు గ్రహములకు సూర్యుడు మొదలగు వానికి జరుపు హోమములందు పై విధంగా చేయవలెను. బెల్లపు నీరు, అన్నం, పాయసం, సూర్యరశ్మికి ఎండిన బియ్యం, కూరగాయలు కలిపి వెన్నతో చేసిన పదార్థం తీయగా చేయబడిన పాయసం, పెరుగు, అన్నము, వెన్న, రొట్టెలు, వండిన మాంసం, పులిహోర వీటిని క్రమంగా సూర్యుడు మొదలగు గ్రహములకు అర్పించాలి.

ధేనుః శఙ్ఖస్తథానడ్వాన్హేమవాసో హయస్తథా ।
కృష్ణా గౌరాయసం ఛాగ ఏతా వై దక్షిణాః క్రమాత్ ॥
గ్రహాః పూజ్యాః సదా యస్మాద్రాజ్యాది ప్రాప్యతే ఫలమ్ ॥12॥

ఆవు, శంఖం, ఎద్దు, బంగారం, వస్త్రం, గుర్రం, నల్లని,ఆవు, ఇనుము, మేక, వీటిని నవగ్రహములను ఆరాధించు సమయములందు క్రమంగా సూర్యుడు, చంద్రుడు, అంగారకుడు,బుధుడు, గురుడు, శుక్రుడు, శని,రాహువు, కేతువులను క్రమంగా పై వాటితో పూజించాలి. రాజు కూడా పై గ్రహములను పూజించడం వలన విశేషమైన ఫలితములను పొందుతాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే యాజ్ఞవల్క్యోక్త గ్రహశాంతి నిరూపణం నామ ఏకాధిక శతతమోఽధ్యాయః ॥101॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు యాజ్ఞవల్క్యుడు చెప్పిన గ్రహశాంతి నిరూపణం అనే పేరుగల నూట ఒకటవ అధ్యాయం సమాప్తం.

ద్వ్యధిక శతతమోఽధ్యాయః - నూట రెండవ అధ్యాయం

వానప్రస్థధర్మః - వానప్రస్థధర్మం

యాజ్ఞవల్క్య ఉవాచ - యాజ్ఞవల్క్యుడు పలికెను.

వానప్రస్థాశ్రమం వక్ష్యే తచ్ఛృణ్వన్తు మహర్షయః ।
పుత్రేషు భార్యా నిక్షిప్య వనం గచ్ఛేత్సహైవ వా ॥1॥

ఓ మునులారా! నేను ఇపుడు వానప్రస్థ ఆశ్రమం గురించి విశదీకరిస్తాను. (ఆశ్రమంలో విశ్రాంతి తీసుకొనే జీవనం) ఈ జీవనం కోరువ్యక్తి ఒంటరిగా గానీ, భార్యతో గానీ అడవికి వెళ్ళాలి. అతడు ఒంటరిగా వెళ్ళదలచినచో భార్యను తన పుత్రుని యొక్క సంరక్షణలో విడిచి వెళ్ళాలి.

వానప్రస్థో బ్రహ్మచారీ సాగ్నిః శమదమక్షమీ ।
అర్చయేత్సాగ్నికాన్విప్రావిప్తృ దేవాతిథీంస్తథా ॥2॥

వానప్రస్థాశ్రమమును స్వీకరించిన వ్యక్తి బ్రహ్మచర్యమును పాటించాలి. పవిత్రాగ్నిని వెలిగించాలి. మనస్సు, జ్ఞానేంద్రియములను వశమునందుంచుకొనాలి. ఓర్పు, విధేయత గలవాడై బ్రాహ్మణులను గౌరవించాలి. పవిత్రాగ్నిచే పితృదేవతలను, అతిథులను పూజించాలి.

భృత్యాంస్తు తర్పయేచ్ఛశ్వజ్జటాలోమభృదాత్మవాన్ ।
దాన్తస్త్రిసవనం స్నాయాన్నివృత్తశ్చ ప్రతిగ్రహాత్ ॥3॥

అతడు సేవకులను కూడా తృప్తి పరచాలి. పొడవైన జుట్టును, గడ్డమును, మీసములను పెంచాలి. ఖచ్చితంగా అతడు నిగ్రహంతో ఉండాలి. అతడు రోజుకు మూడుసార్లు స్నానం చేయాలి. ధనమునకు సంబంధించిన ప్రతిగ్రహమును అతడు అంగీకరించరాదు.

స్వాధ్యాయవాన్ధ్యానశీల స్సర్వభూతహితే రతః ।
అహ్నోమాసస్య మధ్యే వా కుర్యాత్స్వార్థపరిగ్రహమ్ ॥4॥

అతడు వేదాధ్యయనమును కొనసాగించాలి. అతడు ప్రతినిత్యం ధ్యానం చేయాలి. జీవకోటికి ఉపయోగపడే కార్యక్రమములందు గడపాలి. తన సొంత అవసరమగు పనులకు నెలకు ఒక రెండు సార్లు వెళ్ళవచ్చును.

నిరాశ్రయం స్వపేద్భూమౌ కర్మ కుర్యాత్ఫలం వినా।
గ్రీష్మే పఞ్చాగ్ని మధ్యస్థో వర్షాసు స్థణ్డిలేశయః ॥5॥

ఆర్ద్రవాసాస్తు హేమన్తే యోగాభ్యాససాద్దినం నయేత్ ।
అక్రుద్ధః పరితుష్టశ్చ సమస్తస్య చ తస్య చ ॥6॥

అతడు కటిక నేలమీద (వట్టినేల) పడుకోవాలి. ఫలితముల కోసం విచారించక ప్రతిపని చేయాలి. వేసవికాలంలో అతడు పంచ (అయిదు) అగ్నిహోత్రుల మధ్య నిలబడాలి. వర్షాకాలమునందు అతడు కటిక నేల మీద పడుకోవాలి. శీతాకాలం యోగాభ్యాసం చేయాలి. అతడు ఎవరియందు కోపంతో వుండరాదు. తనకు తాను తృప్తిగా వుండాలి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే వానప్రస్థధర్మం నామ ద్వ్యధికశతమోఽధ్యాయః ॥102॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు వానప్రస్థధర్మం అనే పేరుగల నూటరెండవ అధ్యాయం సమాప్తం.



త్ర్యధికశతతమోఽధ్యాయ - నూట మూడవ అధ్యాయం

యాజ్ఞవల్క్యోక్త వానప్రస్థధర్మ నిరూపణమ్ - యాజ్ఞవల్క్యుడు చెప్పిన వానప్రస్థధర్మం

యాజ్ఞవల్క్య ఉవాచ - యాజ్ఞవల్క్యుడు పలికాడు.

భిక్షోర్ధర్మం ప్రవక్ష్యామి తం నిబోధత సత్తమాః ।
వనాన్నివృత్త్య కృత్వేష్టిం సర్వవేదసదక్షిణామ్ ॥1॥

ప్రాజాపత్యం తదన్తేఽపి అగ్నిమారోప్యచాత్మవి ।
సర్వభూతహితః శాన్తస్త్రిదణ్డీసకమణ్డలుః ॥
సర్వారామ పరిత్యజ్య భిక్షార్థీ గ్రామమాశ్రయే ॥2॥

ఓ ఉదారులైన మునురాలా! నేను ఇపుడు భిక్షువులయొక్క విధులను విశదీకరిస్తాను వాటిని తెలుసికొనుడు. అడవి నుండి తిరిగివచ్చిన పిమ్మట అతడు సర్వవేదసదక్షిణ మరియు ప్రాజాపత్యవ్రతమును చేయాలి. యాగములు అయిన పిమ్మట యాగ సంబంధమైన అగ్నిహోత్రమును ఆరాధించాలి. సమస్త జీవరాశుల యొక్క క్షేమమును ఆశించాలి. తృప్తి చెందాలి. త్రిదండమును ధరించాలి. కమండలమును ధరించి గ్రామమున వెళ్ళి భిక్షాటనమును చేసి, తన శ్రమనంతటను పోగొట్టుకోవాలి.

అప్రమత్తశ్చరేద్భైక్ష్యం సాయాహ్నే నాభిలక్షితః ।
వాహితైర్భిక్షుకైః గ్రామే యాత్రామాత్రమలోలుపః ॥3॥

అప్రమత్తుడై అతడు భిక్షాటన చేయాలి. అతడు సాయం సమయమున తిరుగు భిక్షువులతో ఎక్కడ కనిపించరాదు. ఎటువంటి ఆశలు పెట్టుకొనకుండా గ్రామమునందు సంచరించవచ్చు.

భవేత్పరమహంసో వా ఏకదణ్డీ యమాదితః ।
సిద్ధయోగత్త్య జన్దేహమమృతత్వ మిహాప్నుయాత్ ॥4॥

అతడు ఒక మహర్షవ్వాలి. ఒకే దండమును, నిగ్రహశక్తిని కలిగియుండాలి. అతనికి యోగాభ్యాస ఫలితం దక్కిన తరువాత ఈ శరీరమును వదిలి అమృతత్వమును పొందుతాడు. అనగా పరమపదమును పొందుతాడు.

యోగమభ్యస్య మితభుక్పరాం సిద్ధిమవాప్నుయాత్ ।
దాతాఽతిథి ప్రియో జ్ఞానీ గృహీ శ్రాద్ధేఽపి ముచ్యతే ॥5॥

నిత్యము యోగాభ్యాసం చేసి మితాహారమును తీసికొనుట వలన అతడు సిద్ధిని పొందుతాడు. దాత, అతిథులను ఇష్టపడువాడు శ్రాద్ధమును పెట్టు ఇంటి యజమాని, జ్ఞాని అయిన వాడు వీరందరు మోక్షమును పొందుతారు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే యజ్ఞవల్క్యోక్త వానప్రస్థధర్మ నిరూపణం నామ త్ర్యధికశతతమోఽ ధ్యాయః ॥103॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు యాజ్ఞవల్క్యుడు చెప్పిన వానప్రస్థధర్మం అనే పేరుగల నూటమూడవ అధ్యాయం సమాప్తం.

చతురధిక శతతమోఽధ్యాయః – నూట నాల్గవ అధ్యాయం

యాజ్ఞవల్క్యోక్త కర్మవిపాక నిరూపణమ్ – యాజ్ఞవల్క్యుడు చెప్పిన కర్మవిపాక నిరూపణం

యాజ్ఞవల్క్య ఉవాచ – యాజ్ఞవల్క్యుడు పలికాడు.

నరకాత్పాతకోద్భూతాత్పాపస్య కర్మణః క్షయాత్ ।
బ్రహ్మహాశ్వా ఖరోష్ట్రః స్యాన్మూకశ్చాన్తే భవిష్యతి ॥1॥

బ్రాహ్మణుని చంపిన వ్యక్తి మొదట నరకమునకు పోతాడు. అచట తన పాపములను అనుభవించిన పిమ్మట అతడు కుక్కగా పుడతాడు. తరువాత జన్మయందు కంచరగాడిదగా పుడతాడు. తరువాత ఒంటెగా పుడతాడు. అన్ని జన్మలు అయిన పిదప తిరిగి మానవుడుగా, మూగవాడుగా పుడతాడు.

స్వర్ణచోరః కృమిః కీటః తృణాదిర్గురుతల్పగః ।
క్షయ రోగీ శ్యావదంతః కునఖీ శిపివిష్టకః ॥
బ్రహ్మహత్యాక్రమాత్స్యుశ్చతత్సర్వం వా శిశోర్భవేత్ ॥2॥

బంగారమును దొంగిలించువాడు మొలకగా గాని, పురుగుగా గాని పుడతాడు. మరియు గడ్డిపరకగా పుడతాడు. గురుపత్నితో రమించిన వాడు (ఆమెతో పడుకున్నవాడు) క్షయరోగి అవుతాడు. లేక నల్లని పళ్ళు వాచినటువంటి గోళ్ళు, లేక కుష్ఠురోగి అవుతాడు. ఈ చెడు పరిణామములు వారి పిల్లలపైన కూడా పడతాయి. బ్రహ్మహత్యాపాతకమువలన అతని పిల్లలు కూడా బాధపడతారు.

అన్నహర్తా త్వనాహారీ మూకో వాగపహారకః ।
ధాన్య హార్యాతిరిక్తాఙ్గః పిశునః పూతినాసికః ॥3॥

అన్నము అపహరించువాడు ఏమియు తినలేనివాడు అవుతాడు. మూటను అపహరించువాడు మూగవాడుగా పుడతాడు. ధాన్యాన్ని దొంగిలించినవాడు అవయవాలు అదనంగా ఉండి పుడతాడు. చాడీలు చెప్పువాడు ముక్కుపుటలు క్రుళ్ళిపోయి మురిగిపోవునట్లు మరుసటి జన్మలో పుడతాడు.

తైలహారీ తైలపాయీ పూతివక్త్రస్తు సూచకః
జాయన్తే లక్షణభ్రష్టా దరిద్రాః పురుషాధమాః ॥4॥

జాయన్తే లక్షణోపేతా ధనధాన్యసమన్వితాః ।

నూనెను అపహరించువాడు నూనె త్రాగువాడవుతాడు. ద్వేషంతో కూడిన వ్యక్తి క్రుళ్ళిన నోరు గలవాడుగా పుడతాడు. లేక మంచి లక్షణములు లేనివానిగా పుడతాడు. బీదవాడుగా, నీచుడుగా పుడతాడు. మంచి లక్షణములు గల వ్యక్తులు ధనికుడిగా ధనధాన్యములతో తులతూగుతూ పుడతారు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే యాజ్ఞవల్క్యోక్త కర్మవిపాక నిరూపణం నామ చతురధికశతతమోఽధ్యాయః ॥104॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు యాజ్ఞవల్క్యుడు చెప్పిన కర్మవిపాక నిరూపణం అనే పేరుగల నూటనాల్గవ అధ్యాయం సమాప్తం.

పఞ్చాధికశతతమోఽధ్యాయః – నూట ఐదవ అధ్యాయం

యాజ్ఞవల్క్యోక్త ప్రాయశ్చిత్త వివేకం – యాజ్ఞవల్క్యుడు చెప్పిన ప్రాయశ్చిత్త వివేకం

యాజ్ఞవల్క్య ఉవాచ – యాజ్ఞవల్క్యుడు పలికాడు.

విహితస్యాననుష్ఠానాన్నిన్దితస్య చ సేవనాత్ ।
అనిగ్రహాచ్చేన్ద్రియాణాం నరః పతనమృచ్ఛతి ॥1॥

తనకు విధించిన కర్మలను చేయకుండుటవలన ఒక వ్యక్తి పతనావస్థకు చేరుతాడు. అట్లే తాను చేయకూడని పనులు చేయుటచేత, ఇంద్రియనిగ్రహమును కోల్పోవుటచేతకూడా పతన దశకు చేరుతాడు. అనగా అధోగతి పాలవుతాడు.

తస్మాద్యత్నేన కర్తవ్యం ప్రాయశ్చిత్తం విశుద్ధయే ।
ఏవమస్యాన్తరాత్మా చ లోకశ్చైవ ప్రసీదతి ॥2॥

కావున ప్రయత్నించి ఎంతో జాగ్రత్తగా ప్రాయశ్చిత్త కర్మలు చేయాలి. పవిత్రంగా చేయాలి. అట్లు చేయుటవలన అతని అంతరాత్మ శుద్ధి అవుతుంది. తరువాత లోకం కూడ అతనికి ప్రసన్నమవుతుంది. .

లోకః ప్రసీదేదాత్మైవం ప్రాయశ్చిత్తైరఘక్షయః ।
ప్రాయశ్చిత్త మకుర్వాణాః పశ్చాత్తాపవివర్జితాః ॥3॥

నరకాన్యాన్తి పాపా వై మహారౌరవ రౌరవాన్ ।
తామిస్రం లోహశఙ్కుఞ్చ పూతిగన్ధ సమాకులమ్ ॥4॥

హంసాభం లోహితోదఞ్చ సఞ్జీవన నదీపథమ్ ।
మహానిలయ కాకోలమన్ధతామిస్రవాపనమ్ ॥5॥

అవీచీం కుమ్భపాకఞ్చ యాంతి పాపాన్వితా నరాః ।
బ్రహ్మహా మద్యపః స్తేయీ సంయోగీ గురుతల్పగః ॥6॥

ప్రాయశ్చిత్తం చేయుటవలన పాపములన్నియు తొలగిపోతాయి. లోకములన్నియు సంతోష భరితములవుతాయి. ప్రాయశ్చిత్తం చేయనివాడు పశ్చాత్తాపం పడనివాడు రౌరవ, మహారౌరవాది నరకములలో పడతాడు. అతని యొక్క పాపముల సాంద్రతను బట్టి నరకములు ప్రాప్తిస్తాయి. తామిస్ర, లోహశంకు, పూతిగంధ, హంసాభ, లోహితోద, సంజీవన, నదీపథ, మహానిలయ, కాకోల, అంధతామిస్ర, అవీచీ, కుంభీపాక అను నరకములందు పడుతారు. బ్రాహ్మణుని చంపినవాడు, మద్యమును సేవించువాడు, బంగారమును దొంగలించువాడు, గురువు గారి పరుపును ఆశించువాడు, వీరందరు ఒకేరకం పాపులు వీరందరు పై నరకములను అనుభవిస్తారు.

గురునిన్దా వేదనిన్దా బ్రహ్మహత్యా సమే హ్యుభే ।
నిషిద్ధ భక్షణం జిహ్మక్రియా చరణమేవ చ ॥7॥

రజస్వలాముఖాస్వాదః సురాపానసమాని తు ।
అశ్వాది హరణం జ్ఞేయం సువర్ణస్తేయసమ్మితమ్ ॥8॥

గురువులను నిందించుట, వేదములను నిందించుట ఈ రెండును బ్రహ్మహత్యాపాతకంతో సమానం. తినకూడని ఆహారం తినుట, కుటిలమైన పనులు చేయుట, స్త్రీ రజస్వలయైన సమయమునందు ఆమె పెదవులు ముద్దాడుట ఇవి యన్నియు మద్యపానం చేయుట వలన కలుగు పాపములను కలిగిస్తాయి. గుర్రమును దొంగలించుట, బంగారం దొంగిలించిన పాపంతో సమానం.

సఖిభార్యాకుమారీషు స్వయోనిష్వన్త్యజాదిషు ।
సగోత్రాసు తథా స్త్రీషు గురుతల్పసమం స్మృతమ్ ॥9॥

స్నేహితుని భార్యతోను, ఒకే కుటుంబ స్త్రీలతోను, తక్కువజాతి స్త్రీలతోను, ఒకే గోత్రమునందున్న స్త్రీల తోను సంభోగం చెందినచో గురువుగారి భార్య పడకను ఆశ్రయించుట వలన కలుగుపాపం కలుగుతుంది.

పితుః స్వసారం మాతుశ్చ మాతులీం భగినీం తథా ।
మాతుః సపత్నీం భగినీమాచార్య తనయాం తథా ॥10॥

ఆచార్యపత్నీం స్వసుతాం గచ్ఛంస్తు గురుతల్పగః
ఛిత్వా లిఙ్గం వధస్తస్య సకామాయాః స్త్రియస్తథా ॥11॥

మేనత్తతో తల్లి మేనమామ భార్యతో, తన చెల్లెలతో, తల్లి యొక్క సవతితో, ఆమె చెల్లెలితో, గురువు గారి కుమార్తెతో, ఆయన భార్యతో, తన సొంత కుమార్తెతో అక్రమ సంబంధం, ఒకే పడకను ఆశ్రయించుట దోషం. అటువంటి దుష్టుని లింగమును కత్తిరించాలి లేక అటువంటి వానిని చంపివేయాలి. అక్రమ సంబంధమునందు ఏ స్త్రీ తన కోరిక ప్రకారం పాల్గొనునో అటువంటి స్త్రీని కూడా చంపివేయాలి.

గోవధో బ్రాహ్మణ స్తేయమృణానాఞ్చ పరిక్రియా ।
అనాహితాగ్నితా పణ్యవిక్రయః పరివేదనమ్॥12॥

భృత్యా దధ్యయనాదానం భృతకాధ్యాపనం తథా ।
పారదార్యం పారివిత్యం వార్ధుష్యం లవణక్రియా॥13॥

సచ్ఛూద్ర విట్క్షతవధో నిన్దితార్థోపజీవితా ।
న్యాస్తిక్యం వ్రతలోపశ్చ శూల్యం గోశ్చైవ విక్రయః ॥14॥

పితృమాతృసుహృత్త్యాగ స్తడాగారామ విక్రయః ।
కన్యాయాః దుషణం చైవ పరివిన్దకయాజనమ్ ॥15॥

కన్యాప్రదానం తస్యైవ కౌటిల్యం వ్రతలోపనమ్ ।
ఆత్మనోర్థే క్రియారమ్భో మద్యపస్త్రీనిషేవణమ్ ॥16॥

స్వాధ్యాయాగ్ని సుతత్యాగో బాంధవ త్యాగ ఏవ చ ।
అసచ్ఛాస్త్రాభిగమనం భార్యాయాః పరివిక్రయః ॥17॥

ఉపపాతకాని చోక్తాని ప్రాయశ్చిత్తం నిబోధత ।
శిరః కపాలధ్వజవా న్భిక్షాశీకర్మ వేదయన్ ॥18॥

బ్రహ్మహా ద్వాదశసమామితభుక్శుద్ధిమాప్నుయాత్ ।
లోమభ్యః స్వాహేతి చ వా లోభప్రభృతి వా తనుమ్ ॥19॥

గ్రహాశ్చ జుహుయాద్వాపి స్వస్వమన్త్రైర్యథాక్రమమ్ ।
శుద్ధః స్యాద్ బ్రాహ్మహననాత్ప్వ త్త్వేవం శుద్ధిరేవ చ ॥20॥

చాల చిన్న పాపములు తెలుపబడినవి. ఆవును చంపుట, బ్రాహ్మణుని సొంత వస్తువులు దొంగిలించుట, అప్పు తీర్చకుండుట, పవిత్ర అగ్నిహోత్రములను ఆచరించకుండుట, వ్యాపారం చేయుట, అన్నగారు వివాహమునకు వుండగా తమ్ముడు వివాహం చేసికొనుట. సేవకుని నుండి నేర్చుకొనుట, యజమానికి పాఠం చెప్పుట, వ్యభిచారం నేరములను ప్రోత్సహించుట, అధికమైన వడ్డీని పుచ్చుకొనుట, ఉప్పును అమ్ముట, మంచినడవడిగల శూద్రుని చంపుట, వైశ్యుని, క్షత్రియుని చంపుట, నిందిత ధనముతో జీవించుట, నాస్తికత, వ్రతలోపము, మాంసం అమ్ముట, ఆవును అమ్ముట, తండ్రిని తల్లిని స్నేహితుని వదలి పెట్టుట, చెరువులను ఉద్యానవనములను అమ్ముట, కన్యాదూషణము, యాగమున ప్రధానమైన పురోహితుని స్థానమును అయోగ్యుడైన వానికి కట్టబెట్టుట, అతనికి కన్యనిచ్చుట, కౌటిల్యము చూపుట, వ్రతలోపము చేయుట, తనకొరకు పనులు ప్రారంభించుట, మత్తు పానీయములు (సారా) త్రాగుట, స్త్రీతో సంపర్కము కల్గియుండుట, స్వాధ్యాయ అగ్ని, పుత్ర బంధువులను విడచుట, న్యాయబద్ధంకాని అపవిత్రమైన గ్రంథములను చదువుట, తన భార్యను గాని తననుగాని అమ్ముకొనుట వంటి వీరుచేయుపనులన్నియు ఉపపాతకములు అనబడును. ఇప్పుడు వీటన్నిటికి ప్రాయశ్చిత్తమును తెలిపెదను వినుడు. బ్రహ్మహత్య చేసినవాడు పగిలిన కపాలమును నెత్తి మీద పెట్టుకొని, తన పాపమును పెద్దగా చెప్పుచూ, పన్నెండు సంవత్సరములు చాలా తక్కువ ఆహారమును తీసికొంటూ, వీధుల యందు తిరుగుచు భిక్షాటనము చేయాలి. అట్లు చేసిన తన పాపపరిహారము పొంది పరిశుద్ధుడగును. లేనిచో వేరొకవిధంగా అతడు 'గ్రహయాగం' చేయాలి. స్వాహ "లోమభ్యః" అను మంత్రముతో హోమం చేయాలి. ఈ విధముగా చేయుట వలన బ్రహ్మహత్యాపాతకం కుడా తొలగుతుంది. శుద్ధి పొందగలడు.

నిరాతంకం ద్విజం గాంచ బ్రాహ్మణార్థే హతోఽపివా ।
అరణ్యే నియతో జప్త్వా త్రిఃకృత్వా వేదసంహితామ్ ॥21॥

సరస్వతీం వా సంసేవ్య ధనం పాత్రే సమర్పయేత్ ।
యాగస్థక్షత్రవిడ్ ఘాతే చరేత్ బ్రహ్మహణో వ్రతమ్ ॥22॥

ఒక బ్రాహ్మణుని కొరకు వేరొక బ్రాహ్మణుని గాని, ఆవును గాని చంపితే ఎక్కువ క్రూరత్వం లేకపోయినను హత్యచేసిన వ్యక్తి వేదసంహితను మూడు పర్యాయములు అడవిలో పవిత్రమైన వాతావరణంలో చదవాలి. లేక

అతడు సరస్వతీ అమ్మవారిని ప్రార్థించి, సేవించి సరస్వతీ నదిలో ఒక కుండ నిండా నాణెములను వదలాలి. యాగప్రక్రియ యందు వైశ్యుని గాని, క్షత్రియుని గాని చంపితే బ్రహ్మహత్యాపాతకం పోవుటకు ఏ యాగములను చేయవలెనో వాటిని చేయాలి.

గర్భహా వా యథావర్ణే తథా త్రయీ నిషూదనమ్ ।
చరే ద్ర్వతమహత్వాపి ఘాత నార్దముపాగతః ॥23॥

ద్విగుణం సవనస్థే తు బ్రాహ్మణే వ్రతమాచరేత్ ।
సురామ్బుఘృత గోమూత్రం పీత్వా శుద్ధిః సురాపినః ॥24॥

అగ్నివర్ణం మృతేనాపి చీరవాసా జటీ భవేత్ ।
వ్రతం బ్రహ్మహనం కుర్యాత్పునః సంస్కారమర్హతి ॥25॥

గర్భస్రావం చేయించిన నేరస్థుడు, త్రయీనిషూదన అను వ్రతమును శిశువు జనించబోయే కులమును బట్టి ఆచరించాలి. సోమపానము నందు మునిగిన బ్రాహ్మణుడు హత్యచేసినవానితో సమానం. అతడు హంతకుడు అవుతున్నాడు. అతడు ఈ వ్రతమును రెండు పర్యాయములు చేయాలి. సారాయి త్రాగుట వలన చేసే ప్రాయశ్చిత్తార్థ హోమం వేడి ఎరుపు సారాయి త్రాగుటకు, నెయ్యి, నీరు, గోమూత్రం త్రాగాలి. సారాయి మొదలగు వేడి ద్రవములను త్రాగినవాడు చనిపోకపోతే బ్రహ్మహత్య చేసినవానివలె ప్రాయశ్చిత్త హోమం చేయాలి. అతడు చెట్ల బెరడును ధరించి, జటలను ధరించినచో ప్రాయశ్చిత్తం కలిగి పవిత్రుడవుతాడు. కాని అతడు బ్రాహ్మణులకు సంబంధించినచో ప్రాయశ్చిత్తం కలిగిన పవిత్రుడవుతాడు. కాని అతడు బ్రాహ్మణులకు సంబంధించిన హోమములన్నియు చేయాలి.

రేతో విణ్మూత్రపానాచ్చ సురాపా బ్రాహ్మణీ తథా ।
పతిలోక పరిభ్రష్టా గృధ్రీ స్యాత్ కరీ శునీ ॥26॥

సురాపానం చేసే (ద్రాక్షసారాయి) స్త్రీ ప్రాయశ్చిత్తహోమంను ఈవిధంగానే చేయాలి. ఆమె మానవమలమును, రేతస్సును(ఇంద్రియమును), ఆమె యొక్క మూత్రమును త్రాగాలి తినాలి. లేనిచో ఆమె పతిలోకం నుండి పడి గ్రద్దగనో, పందిగనో, ఆడకుక్కగానో జన్మిస్తుంది.

స్వర్ణహారీ ద్విజో రాజ్ఞే దత్వా తు ముసలం తథా ।
కర్మణః ఖ్యాపనం కృత్వా హతస్తేన భవేచ్ఛుచిః ॥27॥

ఆత్మతుల్యం సువర్ణం వా దత్వా శుద్ధిమియాద్ ద్విజః ।

బంగారమును దొంగిలించిన బ్రాహ్మణుడు రాజునకు తనతప్పును ఒప్పుకొంటూ ఒక రోకలిని ఈయాలి. రాజు గనుక ఆ రోకలితో అతనిని మోదినట్లయిన ఆ బ్రాహ్మణుడు పవిత్రుడవుతాడు లేక అతడు రాజు గారికి తనతో సరితూగు బంగారమును ఈయాలి. అట్లు చేయుట వలన అతడు పవిత్రుడు అవుతాడు.

శయనే క్రీడమానస్తు యోషితం యోషితా స్వపేత్ ॥28॥

ఉచ్ఛే ద్యలిఙ్గం వృషణం నైఋత్యాముత్సృజేద్దిశి ।

నిద్రించుచున్న స్త్రీని ఎవరైతే బలాత్కరించెదరో వానియొక్క లింగమును, వృషణములను కత్తిరించి, నైఋతి దిక్కునందు పడవేయాలి.

పఞ్చగవ్యం పిబేద్గోఘ్నో మాస మాసీచ్చ సంయుతః ॥29॥

గోష్ఠేశయో గోఽనుగామీ గోప్రదానేన శుధ్యతి ।

ఆవును చంపినవాడు ఒక నెలరోజులు బ్రహ్మచర్యమును ఆచరించాలి. గోశాలయందు రాత్రులందు పరుండాలి. పగలు ఆవును దానం చేయాలి. అపుడతడు పవిత్రుడవుతాడు.

ఉపపాతక శుద్ధిః స్యాచ్చాన్ద్రాయణవ్రతేన చ ॥30॥

పయసా వాపిమాసేన పరాకేణాపి వా పునః ।

చాంద్రాయణ వ్రతమును ఆచరించుటవలన ఉపపాతకములు అనగా చిన్న పాపములు తొలిగిపోతాయి. లేక ఒక నెల రోజులు పాలు మాత్రం త్రాగి జీవించాలి. లేక పరాకా అనువ్రతమును ఆచరించాలి. అనగా పన్నెండు రోజులు ఉపవాసం చేయాలి.

వృషభైకం సహస్రం గా దద్యాత్ క్షత్రవధే పుమాన్ ॥31॥

బ్రహ్మహత్యావ్రతం వా పి వత్సరత్రితయం చరేత్ ।

క్షత్రియుని చంపినవాడు ఒక ఎద్దును గాని, వెయ్యి ఆవులను గాని దానం ఈయాలి. లేక మూడు సంవత్సరములు బ్రహ్మహత్య చేసినవాడు చేసే ప్రాయశ్చిత్త హోమం చేయాలి.

వైశ్యహాఽబ్దాంశ్చరేదేతదద్యా ద్వైకశతం గవామ్ ॥32॥

షణ్మాసాచ్ఛూద్రహా చైతదద్యాద్వా ధేనవో దశ ।
అప్రదుష్టాం స్త్రియం హత్వా శూద్రహత్యావ్రతం చరేత్ ॥33॥

వైశ్యని చంపినవాడు దీనిని ఒక సంవత్సరకాలం చేయాలి లేదా నూరు ఆవులను దానం ఈయాలి శూద్రుని చంపినవాడు ఈ వ్రతమును ఆరు నెలలు చేయవలెను లేదా పది ఆవులను దానం ఈయవలెను. పవిత్రమైన స్త్రీని హత్యచేసినవాడు శూద్రుని హత్యచేసినవాడు చేయుప్రాయశ్చిత్తమును ఆచరించవలెను.

మార్జార గోధానకులపశు మంథూక ఘాతనాత్ ।
పిబేత్ క్షీరం త్ర్యహం పాపీ కృచ్ఛ్రం వ్యాప్యధికం చరేత్ ॥34॥

పిల్లిని గాని, ముంగిసను గాని, మొసలిని గాని, కప్పను గాని ఏ ఇతర జంతువును గాని చంపిన మూడు రోజులు పాలుముత్రం త్రాగి జీవించవలెను మరియు కృచ్ఛ్రవ్రతమును చేయాలి.

గజ నీలాన్ వృషాన్ పంచశుక్ల వత్సం ద్విహాయనమ్ ।
ఖరాజ మేషేషు వృషో దేయః క్రౌంచే త్రిహాయణః ॥35॥

ఏనుగును చంపినవాడు అయిదు నల్ల ఎద్దులను రెండు సంవత్సరముల వయస్సు దానిని, ఒక తెల్లదూడను దానం ఇవ్వవలెను. కంచరగాడిద, మేక లేక గొఱ్ఱెను చంపితే ఒక ఎద్దును దానం ఇవ్వవలెను. క్రౌంచపక్షిని చంపిన యెడల నూరు సంవత్సరముల వయసుగల ఎద్దును దానమీయవలెను.

వృక్షగుల్మలతా వీరు చ్ఛేదనే జప్యమృక్‌శతమ్ ।
అవకీర్ణీ భవేద్దత్వా బ్రహ్మచారీ చ యోషితమ్ ॥36॥

గర్ధభం పశుమాలభ్య నైఋతఞ్చ విశుధ్యతి ।
మధుమాంసాశనే కార్యం కృచ్ఛ్రః శేషవ్రతాని చ ॥37॥

చెట్లను, పొదలను, తీగలను పడవేయుట లేక నరుకుట వలన కలుగు పాపం తొలుగుటకు ఒక వంద ఋక్ వేదమంత్రములను చదవాలి. బ్రహ్మచారి స్త్రీని ఆలింగనం చేసికొనినచో ప్రతిజ్ఞలను పాటించని వాడవుతాడు. అతడు గాడిదను ముట్టుకొంటే కలుగుపాపము నైఋతి మంత్రమును పఠిస్తే తొలగుతుంది. కల్లు త్రాగుట వలన, మాంసం తినుట వలన కలుగు పాపం కృచ్ఛ్రశేషమంత్రమును చదువుటవలన తొలగుతుంది.

కృచ్ఛ్రత్రయం గురుః కుర్యాన్మ్రియేత ప్రహితో యది ।
ప్రతికూలం గురోః కృత్వా ప్రసాద్యైవ విశుధ్యతి ॥38॥

గురువుగారు చెప్పిన పని చేస్తూ శిష్యుడు మరణిస్తే గురువుగారు కృచ్ఛ్రవ్రతమును చేయాలి. గురువుగారి యిష్టమునకు వ్యతిరేకంగా సంచరిస్తే ఆయనను సంతోషపెట్టుటకై శిష్యుడు క్షమాభిక్ష వేడుకోవాలి. అపుడు అతని పాపములు తొలగిపోతాయి.

రిపూన్ధాన్యప్రదానాద్యైః స్నేహో ద్యైర్వాప్యుపక్రమేత్ ।
క్రియమాణావకారే చ మృతే విప్రేన పాతకమ్ ॥39॥

శత్రువు గాయపడితే అతనికి ప్రేమతో సేవ చేయాలి. అతని జాగ్రత్తలు తీసికొని తగిన ఆహారం ఈయాలి. సేవచేస్తూ బ్రాహ్మణుడు చనిపోతే ఎటువంటి పాపమూ అంటదు.

మహాపాపోపపాపాభ్యాం యో వదేచ్చ మృషావచః ।
అప్రేక్ష్యో మాసమాసీత అయుతే నియతేన్ద్రియః ॥40॥

మహాపాపమును గాని, ఉపపాపమును గాని చేసిన తరువాత కూడ ఎవరైనా అబద్ధపు మాటలు పలికితే అతడు ఒక నెల రోజులు ఎవరినీ ముష్టి ఎత్తకుండా ఇంద్రియనిగ్రహంతో వుండాలి. అపుడు ఆ పాపములు పోతాయి.

అనియుక్తో భ్రాతృభార్యాం గచ్ఛశ్చాంద్రాయణం చరేత్ ।
త్రిరాత్రాన్తే ఘృతం ప్రాశ్య గత్వోదక్యాం శుచిర్భవేత్ ॥41॥

తమ్ముడు గనుక అన్నగారి భార్యతో లైంగిక సంబంధమును పెట్టికొంటే అతడు చాంద్రాయణ వ్రతమును ఆచరించాలి. బహిష్ఠ అయిన స్త్రీని కలిస్తే కలిగే పాపం మూడు దినములు ఉపవాసం వుండి నెయ్యి త్రాగితే ప్రాయశ్చిత్తమవుతుంది.

గోష్ఠే వసన్బ్రహ్మచారీ మాసమేకం పయోవ్రతీ ।
గాయత్రీ జప్యనిరతో ముచ్యతే సత్ప్రతిగ్రహాత్ ॥42॥

అర్హుని కాని వాని నుండి దానం తీసికొంటే కలిగే పాపం పోవుటకు పాలుత్రాగుతూ, బ్రహ్మచర్యం పాటిస్తూ, గాయత్రీ మంత్రమును పఠిస్తూ ఒక నెల రోజులు గోశాల యందు నివసించాలి. అలా చేస్తే పాపం తొలగిపోతుంది.

త్రిః కృచ్ఛ్రమాచరేద్ వ్రాత్యే యాజకోఽపి చరన్నపి ।
పఠేద్వేదం యథాశక్తి త్యక్త్వా చ శరణాగతాన్ ॥43॥

శరణు జొచ్చినవానికి ఆశ్రయం ఈయకుండుట వలన కలుగు పాపం యథాశక్తి వేదపఠనం చేయుటవలన తొలగుతుంది. సంస్కారంలేని వానిని యోగమునందు నియోగిస్తే ఇద్దరును "కృచ్ఛ" మను యాగమును మూడు పర్యాయములు ఆచరించాలి.

ప్రాణాయామత్రయం కుర్యాత్ఖరయానోష్ట్రయానగః ।
నగ్నః స్నాత్వా చ శుద్ధ్యేత గత్వా చైవ దివాస్త్రియమ్ ॥44॥

ఎవరైతే కంచరగాడిద బండిలో గాని, ఒంటె బండిలోగాని ప్రయాణం చేస్తారో వారు మూడుసార్లు ప్రాణాయామం చేయాలి. ఎవరైతే తన భార్యతో పగలు మైథునం చేస్తే అతడు ఆ పాపం పోవుటకు నగ్నంగా స్నానమాచరించాలి.

గురుం త్వం కృత్యహుంకృత్య విప్రం నిర్జిత్య వాదతః ।
ప్రసాద్య తఇఛ్చ మునయస్తతో హ్యుపవసేద్దినమ్ ॥45॥

ఓ మునులారా! గురువు పట్ల పరుషంగా ప్రవర్తించుట లేక దూషించుట లేక బ్రాహ్మణుని వాదనలో ఓడించుట వలన కలిగే పాపములు ఎదుటివాని ఇష్టానుసారం నడుచుకొనుట వలన మరియు ఒకరోజు ఉపవాసము ఉండుటవలన తొలగుతాయి.

విప్రే దణ్డోద్యమే కృచ్ఛ్ర మతికృచ్ఛ్రం నిపాతనే ।
దేశం కాలం వయః శక్తిం పాపఞ్చావేక్ష్య యత్నతః ॥46॥

ప్రాయశ్చిత్తప్రకల్పః స్యాద్యత్ చోక్తా తు నిష్కృతిః ।

బ్రాహ్మణుని పైకి కఱ్ఱ ఝళిపించిన కలుగు పాపం 'కృచ్ఛ్ర యాగం' చేస్తే పోతుంది. బ్రాహ్మణుని కొట్టుటవలన కలుగుపాపం 'అతి కృచ్ఛ్ర'మను యాగమును చేస్తే తొలగుతుంది. ప్రాయశ్చిత్తములు ఎప్పుడు తెలిపినను యథార్థంగా కవలం, స్థలం, వయస్సు, బలము మరియు చేసిన పాపం యొక్క సాంద్రత మొదలగువానిని లెక్క లోనికి తీసికోవాలి.

గర్భత్యాగో భర్తృనిన్దా స్త్రీణాం పతనకారణమ్ ॥47॥

ఏష గ్రహాన్తికే దోషః తస్మాత్తాం దూరతస్త్యజేత్ ।

ఇష్టపడి గర్భస్రావం చేసుకొనుట, భర్తను అసహ్యించుకొనుట స్త్రీకి మహాపాపములు. దీనికి ఎటువంటి ప్రాయశ్చిత్తం లేదు. అందుచే వాటిని దూరంగా పారద్రోలాలి.

విఖ్యాత దోషః కుర్వీత గురోరనుమతం వ్రతమ్ ॥48॥

అసంవిఖ్యాత దోషస్తు రహస్యం వ్రతమాచరేత్ ।

దోషం బహిర్గతమైతే ప్రాయశ్చిత్తం కూడా గురువుగారు తెలిపిన ప్రకారం ప్రజాభిప్రాయాన్ని అనుసరించి చేయాలి. బహిర్గతం కాని యెడల వ్రతమును రహస్యంగా చేయాలి.

త్రిరాత్రోపోషణో జప్త్వా బ్రహ్మహా త్వఘమర్షణమ్ ॥49॥

అన్తర్జలే విశుద్ధే చ దత్త్వా గాఞ్చ పయస్వినీమ్ ।

బ్రాహ్మణుని చంపినవాడు ఆ పాపం పోవుటకు మూడు రోజులు ఉపవాసం చేసి, పాడి ఆవును దానం చేయాలి. అతడు నీటియందు నిలబడి అఘమర్షణ మంత్రాన్ని జపించాలి. నీటియందు ఈ మన్త్రమును మూడు దినములు జపించాలి. తరువాత పాడి ఆవును దానమీయాలి.

సోమేభ్య స్వాహేతి ఋచా దివసం మారుతాశనః ॥50॥

జలే స్థిత్వా తు జుహుయాచ్చత్వారింశద్ ఘృతాహుతీః ।

గాలి మాత్రమే సేవిస్తూ, 'సోమేభ్యః స్వాహా ' అను మంత్రాన్ని జపిస్తూ, ఆహారం తీసికొనకుండా నలుబదిసార్లు నేతితో హెూమం చేయాలి.

త్రిరాత్రోపోషణో హుత్వా కూష్మాణ్డీభిః ఘృతం శుచిః ॥51॥

సురాపః స్వర్ణహారీ చ రుద్రజాపీ జలే స్థితః ।

ద్రాక్ష సారాయి త్రాగువాడు, బంగారం దొంగిలించువాడు నీటిలో నిలబడి 'రుద్ర' మంత్రములను జపించి, తరువాత 'కూష్మాణ్డ' మంత్రంతో నేతిని వుపయోగించి, హోమం చేస్తూ, మూడు రోజులు ఉపవాసం చేయాలి.

అజ్ఞాన కృతపాపస్య నాశః సన్ధ్యాత్రయ కృతే ॥52॥

రుద్రైకాదశ జప్యాద్ధి పాపనాశో భవేద్ద్విజాః ।

అజాగ్రత్త వలన, పరాకువలన చేసిన పాపములు ఓ బ్రాహ్మణులారా! వీటిని మూడు పూటల సంధ్యా వందనం చేయుటవలన పోగొట్టుకొనవచ్చును రుద్రమంత్రమును పదకొండు పర్యాయాలు జపిస్తే అన్ని పాపాలు తొలగిపోతాయి.

సహస్రశీర్షా జప్యేత ముచ్యతే గురుతల్పగః ॥53॥

ప్రాణాయామ శతం కుర్యాత్సర్వపాపాపనుత్తయే ।

గురువు గారి పక్కను ఆశ్రయించినవాడు ఋగ్వేదమునందలి "సహస్రశీర్షా" అను మంత్రమును పఠించాలి. ఏ ఇతర పాపమునకు ప్రాయశ్చిత్తంగా వంద పర్యాయములు ప్రాణాయామం చేయాలి.

ఓంకారాభియుతం సాయం సలిలప్రాశనాచ్ఛుచిః ॥54॥

కృత్వోపవాసం రేతో విణ్మూత్రాణాం ప్రాశనే ద్విజః ।

తెలియక మలమును, వీర్యమును, కల్లును త్రాగిన బ్రాహ్మణుడు అపవిత్రుడవుతాడు. ఓంకారం జపిస్తూ నీటిని మాత్రం తీసికొని, ఒక దినమున ఉపవాసం చేస్తే ఆదోషమే పోతుంది. సాయంకాలం నీటిని త్రాగాలి. అపుడు శుచి అవుతాడు.

వేదాభ్యాసరతం శాన్తం పఞ్చయజ్ఞక్రియం పరమ్ ॥55॥

న స్పృశన్తి హి పాపాని చాశు స్మృత్వాప్యపోహితః ।
జప్త్వా సహస్రగాయత్రీం శుచిర్బ్రహ్మహణాదృతే ॥56॥

ప్రతిదినం వేదాధ్యయనం చేసేవారికి ఎటువంటి పాపములు అంటవు. మరియు అతడు అయిదు అగ్నిహోత్రములను చేయాలి. అటువంటి వారికి పాపములంటవు. బ్రహ్మహత్యాపాతకం తప్ప మిగతా పాపములన్నీ వేయి పర్యాయములు గాయత్రీ మన్త్రమును జపించుటవలన తొలగిపోతాయి.

బ్రహ్మచర్యం దయా క్షాన్తిర్ధ్యానం సత్యమకల్పతా ।
అహింసా స్తేయమాధుర్యా దశ్చైతే యమాః స్మృతాః ॥57॥

మనయొక్క హద్దులు ఏవనగా బ్రహ్మచర్యం, దయ, ఓర్పు, ధ్యానం, సత్యభాషణం, తృప్తి, హింస లేకుండుట, దొంగతనం చేయకుండుట, మాధుర్యం, మనస్సును నియత్రించగలుగుట అలవరచుకోవాలి.

స్నాన మౌనోపవాసోజ్యా స్వాధ్యాయోపస్థనిగ్రహః ।
తపోఽక్రోధో గురోర్భక్తిః శౌచఞ్చ నియమాః స్మృతాః ॥58॥

మనము పాటించవలసిన నియమాలు, స్నానం చేయుట, నిశ్శబ్దమును పాటించుట, ఉపవాసం, యాగములు చేయుట, వేదములు పఠించుట, ఇంద్రియనిగ్రహం కలిగియుండుట, తపస్సు చేయుట, కోపం లేకుండుట, గురువుగారి యందు భక్తి మరియు శారీరక పరిశుభ్రత కలిగి యుండుట.

పఞ్చగవ్యం తు గోక్షీరం దధిమూత్రశకృద్ఘృతమ్ ।
జగ్ధ్వా పరేద్యూపవాసే తృచ్ఛ్రం సన్తపనం ద్విజాః ॥59॥

ఓ మునులారా! పఞ్చగవనం అనగా ఆవుపాలు, నెయ్యి, పెరుగు, మూత్రం మరియు పేడ, ప్రాయశ్చిత్తం చేసేవారి ఈ అయిదు మ్రింగి (తీసికొని) మరునాడు వరకు ఉపవాసం చేయాలి. దీనిని 'సన్తపన కృచ్ఛ్ర'మని అంటారు.

పృథక్సాంతపనైర్ద్రవ్యైః షడహః సోపవాసకః ।
సప్తాహేన తు కృచ్ఛ్రోఽ యం మహాసన్తపనః స్మృతః ॥60॥

సంతపనమునందు ఏ ఒక్క పదార్థమునైనా ఆరు దినములు సేవిస్తూ ఉపవాసం చేసినా, కృచ్ఛ్రమునందలి పదార్థమును తీసికొని చేసినా ఏడవ రోజు వరకు అలా ఉండటాన్ని మహాసంతపనం అంటారు.

పర్ణోదుంబర రాజీవ బిల్వ పత్ర కుశోదకైః ।
ప్రత్యేకం ప్రత్యహాభ్యస్తైః పర్ణకృచ్ఛ్ర ఉదాహృతః ॥61॥

మేడి ఆకు, తామరాకు, మారేడు ఆకు, దర్భగడ్డి నుండి వదిలిన నీరు వీటిలో ఒకటి అయినా రోజుకు ఒక పర్యాయం తీసికొంటే పాపములు పోతాయి. దీనిని పర్ణకృచ్ఛ్రం అంటారు.

తప్తక్షీర ఘృతామ్బూనామేకైకం ప్రత్యహం పిబేత్ ।
ఏకరాత్రోపవాసశ్చ తప్తకృచ్ఛ్రశ్చ పావనః ॥62॥

మరిగిన పాలు, నీరు, పెరుగు వీటిలో ఒక దానిని రోజూ తీసికొని, రాత్రి ఉపవాసం చేయాలి. దీనిని పవిత్రమైన తప్తకృచ్ఛ్రవ్రతం అంటారు.

ఏకభుక్తేన నక్తేన తథైవాయాచితేన చ ।
ఉపవాసేన చైకేన పాదకృచ్ఛ్ర ఉదాహృతః ॥63॥

ఒక అయాచితమైన ముద్ద ఒక రాత్రి భుజించి, మరుసటి దినం ఉపవాసం చేస్తే దీనిని పాదకృచ్ఛ్ర వ్రతమంటారు.

యథాకథఞ్చిత్త్రిగుణః ప్రాజాపత్యోఽ యముచ్యతే ।
అయమేవాతికృచ్ఛ్రః స్యాత్పాణిపూర్ణామ్బుభోజనాత్ ॥64॥

పైన తెలిపిన వాటిలో ఏ ఒక్క దానినైనా మూడు సార్లు ఆచరిస్తే 'ప్రాజాపత్యం' అంటారు. ఇదివరకటి వాటిలో ఒక అరచేయినిండా నీటిని త్రాగితే దీనిని అతికృచ్ఛ్రవ్రతమంటారు.

కృచ్ఛ్రాతికృచ్ఛ్రం పయసా దివసానేకవింశతమ్ ।
ద్వాదశాహోపవాసైశ్చ పరాకః సముదాహృతః ॥65॥

కృచ్ఛ్రం, అతికృచ్ఛ్రం రోజు విడిచిరోజు ఇరువది రోజులు చేసి, పన్నెండు రోజులు ఉపవాసం చేస్తే అట్టి వ్రతమును 'పరాక'మంటారు.

పిణ్యాకాచామతక్రామ్బుసక్తూనాం ప్రతివాసరమ్ ।
ఏకైక ముపవాసశ్చ కృచ్ఛ్రః శామోఽ యముచ్యతే ॥66॥

తెలకపిండి ముద్ద, మజ్జిగ తేట, మరియు బార్లీ గింజల పొడి ఒక రోజు తీసికొని, మరుసటి రోజు వరకు ఉపవాసం వుంటే దీనిని 'కృచ్ఛ్ర శామం' మంటారు.

ఏషాం త్రిరాత్ర మభ్యాసాదేకైకం స్యాద్యథాక్రమాత్ ।
తులా పురుష ఇత్యేవ జ్ఞేయః పఞ్చదశాహ్నికః ॥67॥

పైన తెలిపిన కృచ్ఛ్రములు వరుసగా మూడు ఒక్కొక్కటి దినముల లెక్కన పదిహేను దినములు పాటిస్తే దానిని 'తులా పురుష' మంటారు.

తిథి పిణ్డాంశ్చరేద్ వృద్ధ్యా శుక్లే శిఖ్యణ్డసమ్మితాన్ ।
ఏకైకం హ్రాసయేత్కృష్ణే పిణ్డఞ్చాన్ద్రాయణఞ్చరేత్ ॥68॥

శుక్లపక్ష పాడ్యమినాడు నెమలిగుడ్డు పరిమాణంలో ముద్దను తీసికోవాలి. రెండవ రోజు రెండు ముద్దలు తీసికోవాలి. ఇట్లు ఒక్కొక్క ముద్ద పెంచుకొంటూ పదిహేనురోజులు తీసికోవాలి. కృష్ణ పక్షమున ఒక్కొక్క ముద్ద తగ్గించుకొంటూ తీసికోవాలి (భుజించవలెను) దీనిని చాంద్రాయణవ్రతం మంటారు.

యథాకథఞ్చి త్పిణ్డానాం చత్వారింశచ్ఛతద్వయమ్ ।
మాసేనైవోపభుఞ్జీత చాంద్రాయణమథాపరమ్ ॥69॥

రెండు వందల నలబై ముద్దలను సంఖ్యపై ఎటువంటి నిబంధన లేక ఒక నెల రోజులలో భుజిస్తే దానిని వేరొక చాంద్రయణం అంటారు.

కృత్వా త్రిషవణం స్నానం పిణ్డఞ్చాన్ద్రాయణఞ్చరేత్ ।
పవిత్రాణి జపే త్పిణ్డాన్గాయత్ర్యా చాభిమన్త్రయేత్ ॥70॥

త్రిషవణ స్నానం తరువాత పిణ్డ చాంద్రాయణమును ఆచరించాలి. (మూడు సార్లు నీటియందు మునుగుట). పిండముల వద్ద గాయత్రీ మంత్రమును చదవాలి. నీరు చల్లాలి.

అనాదృష్టేషు పాపేషు శుద్ధిశ్చాన్ద్రాయణేన తు ।
ధర్మార్థీ యశ్చరేదేతచ్చంద్ర స్యైతి సలోకతామ్ ॥71॥

కృచ్ఛ్ర కృద్ధర్మకామస్తు మహతీం శ్రియమశ్నుతే ॥72॥

తెలిసీ తెలియని పాపములు చాంద్రాయణం చేయుటవలన తొలగి పోయి పవిత్రులమవుతాము. ధర్మం కొరకు దీనిని చేసినవారు చంద్రలోకమును చేరుతారు. ఎవరు కృచ్ఛ్ర వ్రతమును ఆచరిస్తారో వారును అదేవిధంగా మంచి సంపదలను పొందుతారు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే యాజ్ఞవల్క్యోక్త ప్రాయశ్చిత్త వివేకం నామ పఞ్చాధికశతతమోఽధ్యాయః ॥105॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు యాజ్ఞవల్క్యుడు చెప్పిన ప్రాయశ్చిత్త వివేకం అనే పేరుగల నూటఐదవ అధ్యాయం సమాప్తం.

షడధికశతతమోऽధ్యాయః – నూటఆరవ అధ్యాయం

యాజ్ఞవల్క్యోక్తాశౌచాపమృత్యోః నిరూపణమ్ – యాజ్ఞవల్క్యుడు చెప్పిన అశౌచ అపమృత్యునిరూపణం

యాజ్ఞవల్క్య ఉవాచ – యాజ్ఞవల్క్యుడు పలికాడు.

ప్రేతశౌచం ప్రవక్ష్యామి తచ్ఛృణుధ్వం యతవ్రతాః ।
ఊనద్వివర్షం నిఖనేన్న కుర్యాదుదకం తతః ॥1॥

ఓ ఉదార స్వభావులారా! వ్రతములను ఆచరించేవారా! నేను ఇపుడు ప్రేతశౌచం అనగా చనిపోయిన వారికి చేయవలసిన కర్మలు, అశౌచం మొదలగువానిని విశదీకరిస్తాను. రెండు సంవత్సరములు నిండని శిశువు చనిపోతే వానిని పూడ్చాలి. అటువంటివారికి ఉదకశాంతి లేదు.

ఆశ్మశానాదనువ్రజ్య ఇతరై ర్జ్ఞాతిభిర్యుతః ।
యమసూక్తం తథా జప్యం జపద్భిర్లౌకికాగ్నినా ॥
సదగ్ధవ్య ఉపేతశ్చే దాహితాగ్న్యావృతార్థవత్ ॥2॥

యమసూక్తమును పఠిస్తూ బంధువులు శ్మశానం వరకు అనుసరించాలి. సాధారణ వ్యక్తులకు మామూలు అగ్నిని వినియోగించవచ్చు. నిత్యం పవిత్ర అగ్నులను పూజించేవానికి ఆహితాగ్నిని అతని దహనమునకు వాడాలి.

సప్తమాద్దశమాద్వాపి జ్ఞాతయోऽభ్యుపయన్త్యపః ।
అపనః సోశుభదఘమనేన పితృదిఙ్ముఖాః ॥3॥

బంధువులలో ఏడు నుండి పదవ తరం వరకు దక్షిణదిక్కున నిలబడి, అపనః సోశుభదఘమ్ అను మంత్రమును చదువుతూ ఉదకక్రియను చేయాలి.

ఏవం మాతామహాచార్యపత్నీనాఞ్చోదక క్రియాః ।
కామోదకాః సఖిపుత్ర స్వస్రీయశ్వశుర ద్విజాః ॥
నామగోత్రేణ హ్యుదకం సకృత్సిఞ్చన్తి వాగ్యతాః ॥4॥

మాతామహునికి, గురువుగారికి, తనయొక్క భార్యకు ఉదకక్రియ ఒకే విధంగా ఉంటుంది. కుమారులు విషయంలోను స్నేహితులు, సోదరి కుమారులు, మామగారు అందులో బ్రాహ్మణులు అయితే చనిపోయిన వాని పేరు గోత్రమును చదివి, నీరు చల్లాలి. లేకపోతే నిశ్శబ్దమును పాటించాలి.

పాషణ్డ పతితానాం తు న కుర్యాదుదకక్రియాః ।
న బ్రహ్మచారిణో వ్రాత్యా యోషితః కామగాస్తథా ॥5॥

అన్యమతమును అవలంబించినవారికి, పాపులకు, పవిత్ర యజ్ఞోపవీతమును ధరించినవారికి, బ్రహ్మచారులకు, మంచి నడవడిలేని స్త్రీలకు ఉదకక్రియవుండదు. నీటిని చల్లరాదు.

సురాపాః స్వాత్మఘాతిన్యో న శౌచోదకభాజనాః ।
తతో న రోదితవ్యం హి త్వనిత్యా జీవసంస్థితిః ॥6॥

సురాపానమునకు అలవాటు పడినవానిని, ఆత్మహత్య చేసికొనినవానిని, ఉదకక్రియచే గౌరవించనక్కరలేదు. అనగా నీటిని అశౌచమునకు చల్లనవసరం లేదు. శౌచం చేసిన తరువాత అనగా నీటిని చల్లిన తరువాత ఏడ్వరాదు. (దుఖించరాదు) యథార్థముగా ఈ లోకంలో జీవించే ఏ ప్రాణియు శాశ్వతంకాదు.

క్రియాకార్యా యథాశక్తి తతో గచ్ఛేద్ గృహాన్ప్రతి ।
విదార్య నిమ్బపత్రాణి నియతో ద్వారి వేశ్మనః ॥7॥

ఆచమ్యాథాగ్ని ముదకం గోమయం గౌరసర్షపాన్ ।
ప్రవిశేయుః సమాలభ్య కృత్వాశ్వని పదం శనైః ॥8॥

తన శక్తి వంచన లేకుండా కర్మ కాండనంతను పూర్తిచేసి, తరువాత ఇంటికి బయలు దేరాలి. గుమ్మం వద్ద గుర్రమును వుంచి, వేప ఆకులను ముక్కలుగా చేసి చల్లాలి. కార్యక్రమములు చేసి వచ్చినవారు మెట్టుమీద నెమ్మదిగా అడుగు వేసి, ఆచమనం చేసి, ముట్టుకోవాలి. మొదటగా ఇవి అయిన తరువాత ఇంటిలోనికి ప్రవేశించాలి.

ప్రవేశనాదికం కర్మప్రేతసంస్పర్శనాదపి ।
ఈక్షతాం తక్షణాచ్ఛుద్ధిః పరేషాం స్నాన సంయమాత్ ॥9॥

శవమును ముట్టుకొనినవారు మాత్రం పైన తెలిపిన కర్మలు చేయాలి. ఆ విధంగా వారు శుద్ధికావాలి. అపుడు వారు ఇంటిలోనికి ప్రవేశించాలి. కేవలం పరామర్శకు, చూచుటకు వచ్చినవారు పై విధమైన కర్మలు చేయనవసరం లేదు. కర్మలు పూర్తి అవనివారు అశుచి అవుతారు. మిగతావారు స్నానం చేసిన తరువాత శుచి అవుతారు. వారు మరిమూడు రోజుల వరకు బ్రహ్మచర్యమును పాటించాలి.

క్రీతలబ్ధాశనా భూమౌ స్వపేయుస్తే పృథక్ పృథక్ ।
పిణ్డం యజ్ఞకృతా దేయం ప్రేతాయాన్నం దినత్రయమ్ ॥10॥

ఇంటి యందు అన్నం వండరాదు. వారు అన్నం లేక ఆహారమును కొని, ఇతరుల నుండి గ్రహించాలి. ఎవరికి వారు వేరు వేరుగా నేల మీద పడుకోవాలి. వెళ్ళిపోయిన ఆత్మకు మూడు రోజులు అన్నం ముద్దలు (పిండం) ఈయాలి.

జలమేకాహమాకాశే స్థాప్యం క్షీరం తు మృన్మయే ।
వైతానోపాసనాః కార్యాః క్రియాశ్చ శ్రుతిచోదితాః ॥11॥

ఒక మట్టి కుండయందు పాలు, నీరు బయటవుంచాలి. హోమములు వేదపఠనంతో చేయాలి.

అదన్త జన్మనః సద్య ఆచూడాన్నైః శికీ స్మృతా ।
త్రిరాత్రమావ్రతాదేశాద్దశరాత్రమతః పరమ్ ॥12॥

ఏ శిశువైన పాలపండ్లు ఊడకమునుపు చనిపోయిన అశౌచం లేదు. పుట్టు వెంట్రుకలు తీయకముందు చనిపోయిన అశౌచం ఒక రాత్రి మాత్రముంటుంది. యజ్ఞోపవీతధారణకు ముందుగా చనిపోయిన మూడు రోజుల వరకు అశౌచం వుంటుంది. తరువాత వారికి పదిరోజుల వరకు అశౌచం వుంటుంది.

త్రిరాత్రం దశరాత్రం వా శావమాశౌచముచ్యతే ।
ఊనద్వివర్షఉభయోః సూతకం మాతురేవ హి ॥
అన్తరా జన్మ మరణే శేషాహోభిర్విశుధ్యతి ॥13॥

మరణించిన శౌచం మూడు నుండి పది రోజుల వరకు వుంటుందని సంగ్రహంగా తెలుస్తున్నది. రెండు సంవత్సరములు నిండని ఇద్దరు శిశువులు మరణిస్తే తల్లికి మాత్రం (మైల) అశౌచం వుంటుంది. జనన, మరణములు జరిగి ఒకేసారి అశౌచం ఏర్పడిన వాటిలో రెండవ దాని తరువాత అందరు శుచి అవుతారు.

దశద్వాదశ వర్ణానాం తథా పఞ్చదశైవ చ ।
త్రింశద్దినాని చ తథా భవతి ప్రేతసూతకమ్ ॥14॥

అన్ని వర్ణములవారు క్రమంగా పది, పన్నెండు, పదిహేను, ముప్పయి రోజులు, ప్రేత శౌచమును పాటించాలి.

అహస్త్వదత్తకన్యాసు బాలేషు చ విశోధనమ్ ।
గుర్వన్తే వాస్యనూచానమాతుల శ్రోత్రియేషు చ ॥15॥
అనౌరసేషు పుత్రేషు భార్యాస్వన్యగతాసు చ ।
నీరసే రాజని తథా తదహః శుద్ధికారకమ్ ॥16॥

వివాహం కాకుండా కుమార్తె చనిపోయినా, కుమారుడు, గురువు, శిష్యుడు,వేదాధ్యయనం చేయుచున్నవాడు, మేనమామ, వేదపండితుడు తనకు సంబంధం లేని భార్య వేరొకనితో సంగమించగా కలిగినవాడు, అప్రసిద్ధమైన రాజు చనిపోయినా వీరికి అశౌచం ఒక దినం మాత్రం పాటించాలి.

హతానాం నృపగో విప్రైరలక్షం చాత్మఘాతినామ్ ।
విషాద్యైశ్చ హతానాఞ్చ నాశౌచం పృథివీపతేః ॥17॥

రాజు యొక్క ఆజ్ఞచే మరణించినా, ఆవు పొడిచిన బ్రాహ్మణుడు ఎదుర్కొనినా, రహస్యంగా ఆత్మహత్య చేసికొనినా, లేక విషప్రయోగం వలన మరణించినా అశౌచం అసలు పాటించనవసరం లేదు.

సత్రివ్రతి బ్రహ్మచారి దాతృబ్రహ్మవిదాం తథా ।
దానే వివాహే యజ్ఞే చ సంగ్రామే దేశవిప్లవే ॥18॥
ఆపద్యపి హతానాఞ్చ సద్యః శౌచం విధీయతే ।
కాలోఽగ్ని కర్మ మద్వాయుర్మనో జ్ఞానం తపో జపః ॥19॥
పశ్చాత్తాపో నిరాహారః సర్వేషాం శుద్ధిహేతవః ।
అకార్య కారిణాం దానం వేగో నద్యాస్తు శుద్ధికృత్ ॥20॥

యజ్ఞం చేసేవాడు, వ్రతం చేసేవాడు, బ్రహ్మచారులు, దాతలు, బ్రహ్మవేత్తలకు అశౌచం లేదు. దానం చేయునపుడు వివాహం, హోమం, యుద్ధం, సాధారణ గడబిడలయందు, భీభత్సములందు, ఇతరములయిన ఆపదలయందు లేక విపత్తులయందు అశౌచం అసలు వుండదు. కాలం గడిచిపోవుట అగ్నిహోత్రమునందు

హోమం, మట్టి ముద్దలు, గాలి, మనస్సు, జ్ఞానం, తపస్సు, ప్రార్థనలు చేయుట, పశ్చాత్తాపం, ఉపవాసం ఇవియన్నియు శుచి అగుటకు మనకు తోడ్పడతాయి. ఇవియే మన శుద్ధికి కారణం. దాతృత్వం నీచపనులు చేసిన వానికి పవిత్రులను చేస్తుంది. వేగం లేక ప్రవాహం నదిని పవిత్రం చేస్తుంది.

క్షాత్రేణ కర్మణా జీవేద్విశాం వాప్యాపది ద్విజః ।
ఫల సోమక్షౌమవీరుద్దధిక్షీరం ఘృతం జలమ్ ॥
తిలౌదన రసక్షార మధు లాక్షాయుతం హవిః ॥21॥

వస్త్రోపలామవం పుష్పం శాకమృచ్చర్మపాదుకమ్ ।
ఏణత్వచ్చైవ కౌషేయం లవణం మాంసమేవ చ ॥22॥

పిణ్యాక మూలగన్ధాంశ్చ వైశ్యవృత్తో న విక్రయేత్ ।
ధర్మార్థం విక్రయస్తేషాం తిలధాన్యేన సంయుతః ॥23॥

తప్పనిసరి పరిస్థితిలో బ్రాహ్మణుడు క్షత్రియ ధర్మమును అనగా యుద్ధం చేయుట మొదలగు వానిని లేక వైశ్య ధర్మములను ఆచరించవచ్చు. కాని ఈ తెలుపబడిన వస్తువులను బ్రాహ్మణుడు అమ్మరాదు. పండ్లు, సోమం, పట్టు, ఔషధ మూలికలు, లతలు, పెరుగు, పాలు, నెయ్యి,నీరు, నువ్వులు, హోమ ద్రవ్యములు, బట్టలు, రాయి, పాత్రలు, పువ్వులు, కూరలు, మట్టి, తోలు, చెప్పులు, జింక చర్మం, ఉప్పు, మాంసం, తెలక పిండి మొదలగునవి, వేళ్ళు, సుగంధములు. మతపరమైన అవసరములకు పైవాటి యందు కొన్నింటిని నువ్వులు, గింజలతో కలిపి అమ్మవచ్చు.

లవణాది న విక్రీయాత్ తథా చాపద్గతో ద్విజః ।
కుర్యాత్ కృష్యాదికం తద్దదవిక్రేయా హయాస్తథా ॥24॥

ఆపదసమయమందు, అత్యవసర పరిస్థితులయందైనను బ్రాహ్మణుడు ఉప్పును అమ్మరాదు. అతడు వ్యవసాయం చేయవచ్చు. గుర్రములను ఎన్నటికి అమ్మరాదు.

బుభుక్షితస్త్ర్యహం స్థిత్వా దృష్ట్వా వృత్తి వివర్జితమ్।
రాజా ధర్మాన్నకుర్వీత వృత్తిం విప్రాదికస్య చ ॥25॥

నిరుపేద అయిన బ్రాహ్మణుడు మూడు రోజులు ఉపవాసం తరువాత రాజును సాయం కోరాలి. ఎటువంటి ఆధారంలేని బ్రాహ్మణుని చూసిన పిమ్మట రాజు అతనికి తగిన సాయం అందించాలి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే యాజ్ఞవల్క్యోక్తాశౌచాపమృత్యోః నిరూపణం నామ షడధికశతతమోఽధ్యాయః ॥106॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు యాజ్ఞవల్క్యుడు చెప్పిన అశౌచ అపమృత్యునిరూపణం అనే పేరుగల నూటఆరవ అధ్యాయం సమాప్తం.

సప్తాధికశతతమో౽ధ్యాయ – నూటఏడవ అధ్యాయం

పరాశరోక్త ధర్మ నిరూపణమ్ – పరాశరుడు తెలిపిన ధర్మములు

సూత ఉవాచ – సూతుడు పలికాడు.

పరాశరో౽బ్రవీత్ వ్యాసం ధర్మం వర్ణాశ్రమాదికమ్ ।
కల్పే కల్పే క్షయోత్పత్తిః క్షీయన్తే న హ్యజాదయః ॥1॥

వేరువేరు వర్ణముల వారి విలక్షణ ధర్మములను వారి యొక్క జీవన స్థితిగతులను పరాశరుడు వ్యాసులవారికి తెలిపాడు. ప్రతి కల్పం చివర సృష్టిలయమయి, మరల నూతన సృష్టి జరుగును కాని అజాదులకు నాశం లేదు.

శ్రుతిః స్మృతిః సదాచారో యఃకశ్చిద్ వేదకర్తృకః ।
వేదాః స్మృతా బ్రాహ్మణాదౌ ధర్మా మన్వాదిభిః సదా ॥2॥

శ్రుతులు(వేదములు) స్మృతులు మంచి లక్షణములు. వేదములకు హితమైన వానిని అనుసరించాలి. మొట్ట మొదటిసారిగా బ్రహ్మ వేదములను స్మరించాడు. ఆయన మనువు మొదలగు వారికి బోధించాడు. మనువు మరియు ఇతరులు ధర్మమును స్మృతుల ద్వారా వ్యాప్తిచేశారు.

దానం కలియుగే ధర్మః కర్తారఇ్చ కలౌ త్యజేత్ ।
పాపకృత్యం తు తత్రైవ శాపం ఫలతి వర్షతః ॥3॥

కలియుగంలో ప్రధానధర్మం దానం. దానం చేసినవానిని వదిలిపెడుతుంది. పాపపు పనులకు సంబంధించిన శాపం ఒక సంవత్సరంలో ఫలిస్తుంది. (అనుభవించవలసి వస్తుంది).

ఆచారాత్ప్రాప్నుయాత్సర్వం షట్ కర్మాణి దినే దినే ।
సన్ధ్యా స్నానం జపో హెూమో దేవాతిథ్యాదిపూజనమ్ ॥4॥

ఆచారంతో ఆరు పనులు రోజురోజు చేసేవానికి అన్నీ లభిస్తాయి. అవి ఏవనగా సంధ్యావందనం, స్నానం, మంత్రపఠనం, హోమములు, దేవతారాధన, అతిథులను సత్కరించుట.

అపూర్వః సువ్రతీ విప్రో హ్యపూర్వాయతయస్తదా ।
క్షత్రియః పరసైన్యాని జిత్వా పృథ్వీం ప్రపాలయేత్ ॥
వణిక్కృష్యాది వైశ్యే స్యాద్ ద్విజభక్తిశ్చ శూద్రకే ॥5॥

కలియుగమునందు బ్రాహ్మణులు సరిగా వారివారి ధర్మములను ఆచరించకుండా ఉంటారు. అక్కడక్కడా కొద్దిమంది ఆచరిస్తారు. మునులు, ఋషులు తక్కువ. క్షత్రియుడు శత్రు సైన్యమును జయించి భూమిని రక్షిస్తాడు. వైశ్యులు వర్తక లావాదేవీలు మరియు వ్యవసాయం సాగిస్తారు మరియు శూద్రులు బ్రాహ్మణభక్తి కలిగి ఉంటారు.

అభక్ష్య భక్షణాచ్చౌర్యాదగమ్యాగమనాత్ పతేత్ ।
కృషిం కుర్వ న్ద్విజః శ్రాన్తం బలీవర్దం న వాహయేత్ ॥6॥

తినకూడని ఆహారం తినుట, దొంగతనం, నీచురాలిని కలియుట మొదలగునవి మనిషి యొక్క పతనమునకు దారితీస్తాయి. వ్యవసాయం చేసే బ్రాహ్మణుడు అలసిపోయిన ఎద్దులతో పొలం దున్నించరాదు.

దినార్ధం స్నానయోగాదికారీ విప్రాంశ్చ భోజయేత్ ।
నిర్వపేత్పఞ్చ యజ్ఞాని క్రూరే నిన్దాఞ్చ కారయేత్ ॥7॥

మిట్టమధ్యాహ్నం వరకు స్నానం చేయుట, యోగసూత్రములను పఠించుట మొదలగు వైదిక కర్మలను చేయాలి. తదుపరి బ్రాహ్మణులకు భోజనం పెట్టాలి. అయిదు యజ్ఞములను పూర్తిచేయాలి. క్రూరులను తిరస్కార భావనతో చూడాలి.

తిలాజ్యం న విక్రీణీత సునాయజ్ఞ మఘాన్వితః ।
రాజ్ఞో దత్వా తు షడ్భాగం దేవతానాఞ్చ వింశతిమ్ ॥
త్రయస్త్రింశచ్చ విప్రాణాం కృషికర్తా న లిప్యతే ॥8॥

నువ్వులను, శుద్ధమైన వెన్నను బ్రాహ్మణుడు అమ్మరాదు. శేనయజ్ఞమును చేసిన బ్రాహ్మణుడు పాపమును పొందుతాడు. వ్యవసాయం చేసే వ్యక్తి పంటలో ఆరవ వంతు రాజుకు, పన్నెండవ వంతు దేవతలకు ముప్పది మూడవ వంతు బ్రాహ్మణులకు దానం చేస్తే పాపములంటవు.

కర్షకాః క్షత్రవిట్శూద్రాః ఖల్వదత్వా తు చౌరకాః ।
దినత్రయేణ శుధ్యేత బ్రాహ్మణాః ప్రేతసూతకే ॥9॥

పైన తెలిపిన ప్రకారం క్షత్రియుడు, వైశ్యులు మరియు శూద్రుడు పన్నుకట్టనిచో వారిని దొంగలుగా పరిగణిస్తారు. చావు వలన కలిగిన అశౌచమును స్వచ్ఛమైన బ్రాహ్మణుడు మూడు రోజులలో పోగొట్టుకొంటాడు.

క్షత్రీ దశాహాద్వైశ్యస్తు ద్వాదశాన్మాసి శూద్రకః ।
యాతి విప్రో రశాహాత్తు క్షత్రో ద్వాదకా ద్దినాత్ ॥10॥

క్షత్రియుడు పది రోజులలో శుచి అవుతాడు. వైశ్యుడు పన్నెండు రోజులలో శుచి అవుతాడు. శూద్రుడు ఒక నెల రోజులలో శుచిఅవుతాడు.సరియగు ధర్మములను ఆచరిస్తే బ్రాహ్మణుడు పదిరోజులు, క్షత్రియుడు పన్నెండు రోజులలో శుచిఅవుతాడు.

పఞ్చదశాహాద్వైశ్యస్తు శూద్రో మాసేన శుధ్యతి ।
ఏక పిణ్డాస్తు దాయాదాః పృథగ్భావ నికేతనాః ॥11॥

వైశ్యుడు పదిహేను దినములలో శుచిఅవుతాడు మరియు శూద్రుడు నెలరోజులలో శుచిఅవుతాడు. కొంత మంది బంధువులు విడివిడిగా నివసించేవారు సాధారణంగా ఒక పిండమును సమర్పిస్తారు. (అన్నంముద్దను)

జన్మనా చ విపత్తౌ చ భవేత్తేషాఞ్చ సూతకమ్ ।
చతుర్థే దశరాత్రస్య షణ్నిశాః పుంసి పఞ్చమే ॥12॥

జనన, మరణములందు అట్టి బంధువులు అశౌచమును పాటిస్తారు. నాల్గవ తరం బంధువులు పదిరోజుల వరకు అశౌచమును పాటిస్తారు వారు అయిదవ తరం వారయితే ఆరు రోజులు పాటిస్తారు.

షష్ఠే చతురహాచ్ఛుద్ధిః సప్తమే చ దినత్రయమ్ ।
దేశాన్తరే మృతేబాలే సద్యః శుద్ధిర్యతోమృతే॥13॥

వారు ఆరవ తరం వారయితే అశౌచం నాలుగు రోజులు వుంటుంది. ఏడవ తరము వారయినచో మూడు రోజులు వుంటుంది. విదేశములందు చనిపోయిననూ, చనిపోయిన వ్యక్తి సన్న్యాసి అయినను అట్టి వారికి అశౌచం పాటించనవసరం లేదు.

అజాతదన్తా యే బాలా యే చ గర్భాద్వినిఃసృతాః ।
న తేషామగ్నిసంస్కారో న పిణ్డం నోదకక్రియా ॥14॥

యది గర్భో విపద్యేత స్రవతే వాపి యోషితః ।
యావన్మాసాన్స్థితో గర్భస్తావద్దినాని సూతకమ్ ॥15॥

పళ్ళురాని పిల్లలు, అప్పుడే మరణించినవారికి దహనం పిండం నీటిని సమర్పించుట మొదలగునవి వుండవు. పుట్టిన వెంటనే మరణించినా గర్భస్రావం అయిననూ ఎన్ని నెలలు స్త్రీ ఆ పిండమును గర్భధారణ చేసినదో అన్ని నెలలు అశౌచం పాటించాలి.

అనామకరణాత్సద్య ఆచూడాన్తాదహర్నిశమ్ ।
ఆవ్రతస్థాత్స్త్రిరాత్రేణ తదూర్ధ్వం దశభిర్దినైః ॥16॥

శిశువు గనుక నామకరణమునకు ముందే చనిపోతే అశౌచంలేదు. పుట్టు వెంట్రుకలు తీయకపూర్వం చనిపోతే ఒక దినం, ఒక రాత్రి అశౌచముంటుంది. యజ్ఞోపవీతధారణం అను పవిత్రకార్యమునకు ముందు మరణిస్తే అశౌచం మూడు రోజులు పాటించాలి. ఆపైన అశౌచం పది రోజుల వరకు వుంటుంది.

ఆచతుర్థార్భవే త్స్రావః పాతః పఞ్చమషష్ఠయోః ।
బ్రహ్మచర్యాదగ్నిహోత్రాన్నాశుద్ధిః సఙ్గవర్జనాత్ ॥17॥

సాధారణంగా గర్భస్రావం నాలుగు నెలలలోపల జరుగుతుంది. అకాల ప్రసవం, పుట్టుట మొదలగునవి అయిదు, ఆరు నెలలలలో జరుగుతాయి. అగ్నిహోత్రం, బ్రహ్మచర్యవ్రతం, చెడు వారితో తిరుగకుండుట మొదలగువాటిని ఖచ్చితంగా పాటిస్తే అశౌచం పాటించనవసరము లేదు.

శిల్పినః కారవో వైద్యా దాసీదాసాశ్చ భృత్యకాః ।
అగ్నిమాన్ శ్రోత్రియో రాజా సద్యః శౌచాః ప్రకీర్తితాః ॥18॥

కళాకారులు, శిల్పులు, వైద్యులు, సేవకులు, అగ్నిహోత్రమును(పవిత్ర) నిర్వహించే వేదపండితుడు, రాజు వీరందరికి అశౌచంలేదు.

దశాహాచ్ఛుధ్యతే మాతా స్నానాత్స్నాతౌ పితా శుచిః ।
సంగాత్ సూతౌ సూతకం స్యాదుపస్పృశ్య పితా శుచిః ॥19॥

శిశువు జన్మించిన పదిరోజులు తరువాత తల్లి శుచి అవుతుంది. స్నానం చేసిన పిదప తండ్రి శుచి అవుతాడు. జననం వలన కలుగు అశౌచం నీటిని స్పృశించుట వలన తొలగిపోతుంది.

వివాహోత్సవ యజ్ఞేషు అన్తరామృతసూతకే ।
పూర్వం సంకల్పితాదన్య వర్జనఞ్చ విధీయతే ॥20॥

వివాహములు, పండుగలు, హోమములు నిర్వహించినపుడు మృతజనన అశౌచం కలిగితే ముందు జరగవలసిన తంతును ఆపివేయాలి. ఎక్కడ వరకు జరిగినదో అక్కడితో ఆపాలి.

మృతేన శుద్ధ్యతే సూతీ మృతకం జాతకం త్వసౌ ।
గోగ్రహాదౌ విపన్నానామేక రాత్రం తు సూతకమ్ ॥21॥

అశౌచ సమయమునందు శిశువు మరణిస్తే రెండు అశౌచములు మొదటి దానితో ముగుస్తుంది. ఎవరైనా గోశాలలో మరణిస్తే ఒక రోజు మాత్రమే అశౌచం వుంటుంది.

అనాథ ప్రేతవాహనాత్ ప్రాణాయామేన శుధ్యతి ।
ప్రేత శూద్రస్య వహనా త్త్రిరాత్ర మశుచిర్భవేత్ ॥22॥

తెలియని శవమును మోయుట వలన కలిగిన అశౌచం చాల తక్కువ. అదికూడా ప్రాణాయామం చేయుట వలన తొలగిపోతుంది. చనిపోయిన వ్యక్తి శూద్రుడయితే మూడు రాత్రుల వరకు అశౌచం వుంటుంది.

ఆత్మఘాతి విషాద్బంధకృమిదష్టే న సంస్కృతిః ।
గోహతం కృమిదష్టఞ్చ స్పృష్ట్వా కృచ్ఛ్రేణ శుధ్యతి ॥23॥

ఆత్మబలిదానం, విషం వలన, ఉరితీసికొనుటవలన, పురుగు కరుచుట వలన మరణించిన వారి విషయమై అశౌచ కర్మలు చేయునవసరం లేదు. ఆవుచే చంపబడిన వానిని పురుగుచే కాటు వేయబడి చనిపోయిన వానిని ముట్టుకొనినవాడు కృచ్ఛ్రవ్రతమును చేయుట వలన పరిశుద్ధుడవుతాడు.

అదుష్టాం పతితాం భార్యాం యౌవనే యః పరిత్యజేత్ ।
సప్త జన్మ భవేత్ స్త్రీ త్వం వైధవ్యఞ్చ పునః పునః ॥24॥

యౌవనదశయందు వున్న, పవిత్రమైన, మంచి స్థితిలో వున్న తనభార్యను విడిచిపెట్టినవాడు ఏడు జన్మలు క్రమంగా స్త్రీ గా పుడుతాడు. అంతేగాక మాటి మాటికి వైధవ్యమును అనుభవిస్తాడు.

బాలహత్యా త్వగమనాదృతౌ చ స్త్రీ తు సూకరీ ।
అగమ్యా వ్రతకారిణ్యో భ్రష్టపానోదకక్రియాః ॥25॥

బహిష్ఠ అయిన పిదప నాలుగవ రోజున భార్యతో సంభోగిస్తే శిశుహత్యా పాతకం చుట్టుకొంటుంది. ఏ భార్య అయితే బహిష్ఠ అయిన తరువాత నాల్గవ రోజున భర్త సంభోగించుటకు ఇష్టపడునో అట్టి స్త్రీ ఆడపందిగా పుట్టును. అర్హత లేని స్త్రీ వ్రతములు చేసిప్పటికి ఆమె మరణించిన తరువాత పిండము లేదు. తర్పణం, నీరు వదలుట లేదు.

ఔరసః క్షేత్రజ్ఞః పుత్రః పితృజౌ పిణ్డదౌ పితుః ।
పరివేత్తేస్తు కృచ్ఛ్రం స్యాత్కన్యాయాః కృచ్ఛ్రమేవ చ ॥26॥

న్యాయబద్ధంగా జన్మించిన కుమారుడు గాని లేక నియోగం వలన ఒకరి భార్యకు ఇతరుల వలన కలిగిన కుమారుడు గాని తన న్యాయబద్ధమైన తండ్రికి పిండప్రదానం చేయాలి. కుమారుని పొందుటకు న్యాయపరంగా మరిదితో సంభోగం పొంది పుత్రుని పొందుటను 'నియోగం' అంటారు. 'పరివేదనం' అనగా అన్నగారుండగ తమ్ముడు ముందు వివాహము చేసికొనుట. దీని వలన కలుగు పాపం తొలగుటకు, కృచ్ఛ్రవ్రతమును చేయాలి. వివాహం చేసికొనిన స్త్రీ కూడా ఈ వ్రతమును ఆచరించాలి.

అతి కృచ్ఛ్రం చరేద్దాతా హోతా చాన్ద్రాయణఞ్చరేత్ ।
కుబ్జవామనషణ్డేషు గద్గదేషు జడేషు చ ॥27॥

జాత్యన్ధబధిరే మూకే న దోషః పరివేదనే ।

పరివేదనము నందు తన కుమార్తెను ఇచ్చే కన్యాదాతయు, ఈ వివాహమునకు యాజమాన్యం వహించే పురోహితుడును అతికృచ్ఛ్రము మరియు చాంద్రాయణ వ్రతములను క్రమంగా ఆచరించాలి. అన్నగారు మరుగుజ్జు, గూనివాడు, పిచ్చివాడు, వెట్టివాడు, గ్రుడ్డి, చెవిటి, మూగ అయిన వారి విషయంలో పరివేదనం తప్పుకాదు. అప్పుడు తమ్మునికి కంటె అన్నకన్న ముందు వివాహం చేయవచ్చును.

నష్టే మృతే ప్రవ్రజితే క్లీబే వా పతితేవ తౌ ॥28॥

పఞ్చస్వాపత్సు నారీణాం పతిరన్యో న విద్యతే ।
భర్త్రా సహ మృతా నారీ రోమాబ్దాని వసేద్దివి ॥29॥

భర్త జాడ తెలియకుండుట, మరణం, లోకమునందలి విషయములను వదలుట, అసమర్థత, నీచస్థితి, ఇటువంటి అత్యవసరమైన ఈ పరిస్థితులలో స్త్రీ మరల వివాహం చేసికొనవచ్చును. భర్తతో పాటు మరణించిన స్త్రీ అతని శరీరంపై ఎన్ని వెంట్రుకలుంటాయో అన్ని సంవత్సరములు స్వర్గమునందుంటుంది.

శ్వాదిదష్టస్తు గాయత్ర్యా జపాచ్ఛుద్ధో భవేన్నరః ।
దాహ్యోలోకాగ్నినా విప్రశ్చాణ్డాలాదైర్హతోఽగ్నిమాన్ ॥30॥

క్షీరైః ప్రక్షాల్య తస్యాస్థిస్వాగ్నితో మన్త్రితో దహేత్ ।

కుక్క కరచిన వ్యక్తి గాయత్రీ జపం చేస్తే శుచిఅవుతాడు. శూద్రుని వలన గాని, ఇతరులవలన గాని చంపబడిన బ్రాహ్మణుని లౌకిక అగ్నిచే దహనం చేయాలి. అతడు పవిత్ర అగ్నులను పూజించిన అతని శవమును పాలలో స్నానం చేయించి, పవిత్ర అగ్నులతో మంత్రములతో దహనం చేయాలి.

ప్రవాసే తు మృతే భూయః కృత్వా కృశమయం దహేత్ ॥31॥

కృష్ణాజినే సమాస్తీర్య షట్శతాని పలాశజాః ।
శమీం శిశ్నే వినిక్షిప్య అరణిం వృషణే క్షిపేత్ ॥32॥
క్షుణ్డం దక్షిణహస్తే తు వామహస్తే తథోపభృత్ ।
ఉరౌ నిక్షిప్య దృషదం తణ్డులాజ్యతిలాన్ముఖే ॥33॥

క్షేత్రే చ ప్రోక్షణీం దద్యాదాజ్యస్థాలీఞ్చ చక్షుషోః ।
కర్ణే నేత్రే ముఖే ఘ్రాణే హిరణ్యశకలాన్ క్షిపేత్ ॥34॥

పార్శ్వే తుందుంఖలం దద్యాత్పృష్ఠే తం ముసలం దహేత్ ।
అగ్నిహోత్రోపకరణాద్ బ్రహ్మలోకగతిర్భవేత్ ।
అసౌ స్వర్గాయ లోకాయ స్వాహేత్యాజ్యాహుతిః సకృత్ ॥35॥

ఒక వ్యక్తి ఎవరైనా విదేశమునందు మృతి చెందితే అతనికి అంత్యక్రియలు ఈ విధంగా జరపాలి. లేడి చర్మమును పరచి దానిపై ఆరు వందలు మోదుగ పుల్లలను పరచాలి. వాటిని మానవశరీరం (ఆకారం) వలె పరచాలి. జమ్మి పుల్లను మానవుని లింగం వున్న చోట వుంచాలి. వృషణముల వద్ద అరణి కట్టె పుల్లను వుంచాలి. కుడి చేయివద్ద ఒక పిడత వుంచాలి. అగ్నిహోత్రంతో కూడిన ముంత ఎడమచేయి వద్ద వుంచాలి. ప్రక్కలందు అనగా భుజములందు రోలు వుంచాలి. ధాన్యమునకు ఉపయోగించే బల్లను తొడలమీద వుంచాలి. బియ్యపు గింజలు, నెయ్యి, నువ్వుల గింజలు నోటియందు వుంచాలి. పవిత్ర జలం (నీరు)ను చెవుల దగ్గర, నెయ్యితో వున్న పాత్రను కళ్ళు దగ్గర, చిన్న చిన్న బంగారపు ముక్కలు చెవులలోనికి, కళ్ళలోనికి, నోటిలోనికి ముక్కు రంధ్రములలోనికి వదలాలి. దర్భగడ్డితో చేయబడిన మానవ ఆకారమును దీనిపై వుంచి తగులపెట్టాలి. నెమ్మదిగా ఒకసారి అసౌ స్వర్గాయ లోకాయ స్వాహా అను మంత్రమును ఉచ్చరిస్తూ ఒక ఆహుతి ఈయాలి. అగ్నిహోత్రమునకు అవసరమైనవన్నిటిని వుపయోగించుట వలన ఆ వ్యక్తి తప్పక బ్రహ్మ లోకమును పొందుతాడు.

హంస సారక క్రౌఞ్చానాం చక్రవాకఞ్చ కుక్కుటమ్ ।
మయూర మేష ఘాతీ చ అహోరాత్రేణ శుధ్యతి ॥36॥

హంసలను, సారసపక్షులను, క్రౌంచపక్షులను, చక్రవాకపక్షులను, కోళ్ళను, నెమళ్ళను, గొర్రెలను చంపిన వ్యక్తి ఒక రాత్రి, ఒక పగలు తరువాత శుచి అవుతాడు.

పక్షిణః సకలాన్ హత్వా అహోరాత్రేణ శుధ్యతి ।
సర్వాం శ్చతుష్పదాన్హత్వా అహోరాత్రోషితో జపేత్ ॥37॥


ఏ పక్షిని చంపినను ఆ వ్యక్తి ఒక దినం ఒక రాత్రి తరువాత శుచి అవుతాడు. నాలుగు కాళ్ళ జంతువులను చంపితే ఒక రాత్రి, ఒక పగలే ఉపవాసం చేసి జపం చేయాలి.

శూద్రం హత్వా చరేత్కృచ్ఛ్రం మతికృచ్ఛ్రం తు వైశ్యహా ।
క్షత్రం చాంద్రాయణం విప్రం ద్వావిశం త్రింశమాహరేత్ ॥38॥

శూద్రుని చంపిన తరువాత కృచ్ఛ్రవ్రతమును ఆచరించాలి. క్షత్రియుని చంపితే అతికృచ్ఛ్రవ్రతమును ఇరువది సార్లు చేయాలి. ఒక బ్రాహ్మణుని చంపితే చాంద్రాయణం ముప్పదిసార్లు చేయాలి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే పరాశరోక్త ధర్మ నిరూపణం నామ నామ సప్తాధిక శతతమోఽధ్యాయః ॥107॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు పరాశరుడు తెలిపిన ధర్మములు అనే పేరుగల నూటఏడవ అధ్యాయం సమాప్తం.



అష్టాధిక శతతమోఽధ్యాయః – నూటఎనిమిదవ అధ్యాయం

బృహస్పతి ప్రోక్త నీతిసారనిరూపణమ్ – బృహస్పతి చెప్పిన నీతిసారం

సూత ఉవాచ – సూతుడు పలికాడు.

నీతిసారం ప్రవక్ష్యామి అర్థశాస్త్రాదిసంశ్రితమ్ ।
రాజాదిభ్యో హితం పుణ్యమాయుః స్వర్గాదిదాయకమ్ ॥1॥

నేను ఇపుడు ఆర్థికశాస్త్రం ఆధారంగాగల రాజనీతిని వివరిస్తాను. ఇది రాజులకు ఇతరులకు వుపయోగ పడుతుంది. ఇది చాలపవిత్రమైనది, దీర్ఘాయుర్దాయమును పొందించునది, స్వర్గ సుఖములను అందించునది.

సద్భిః సఙ్గం ప్రకుర్వీత సిద్ధికామః సదా నరః ।
నాసద్భిరిహ లోకాయ పరలోకాయ వా హితమ్ ॥2॥

విజయంను కోరే వ్యక్తి, ఉన్నతిని కోరే వ్యక్తి ఎల్లప్పుడు మంచివారితో మెలగాలి. దుష్టులతో మెలగరాదు. దుష్టులతో మెలగుట ఈ లోకమునందే కాదు, పరలోకమునందును మంచిదికాదు.

వర్జయే క్షుద్రసంవాదం దుష్టస్య చైవ దర్శనమ్ ।
విరోధం సహ మిత్రేణ సంప్రీతిం శత్రుసేవినా ॥ 3॥

నీచాతినీచులతో వాదనకు దిగరాదు. దుష్టులు కనబడగనే వారిని చూడగనే దూరంగా వుంచాలి. స్నేహితులతో విరోధం కూడదు. విరోధిని సేవించువానితో కలసి మెలగరాదు.

మూర్ఖశిష్యోపదేశేన దుష్టస్త్రీభరణేన చ ।
దుష్టానాం సంప్రయోగేణ పణ్డితోఽప్యవసీదతి ॥4॥

మూర్ఖపు శిష్యునికి ఉపదేశం చేయుటవలన, చెడు భార్యను భరించుట వలన, దుష్ట జనుల సాంగత్యం వలనను పండితుడు కూడా దుఃఖమును అనుభవిస్తాడు.

బ్రాహ్మణం బాలిశం క్షత్రమయోద్ధారం విశం జడమ్ ।
శూద్ర మక్షర సంయుక్తం దూరతః పరివర్జయేత్ ॥5॥

అవివేకుడైన బ్రాహ్మణునికి దూరంగా వుండాలి. యుద్ధం చేయుటకు ఇష్టం లేని క్షత్రియునకు దూరంగా వుండాలి. సోమరి అయి చురుకుగా లేని వైశ్యుని దూరంగా వుంచాలి. చదువు సరిగా లేక తలబిరుసుతనం కలిగిన శూద్రుని దూరంగా ఉంచాలి.

కాలేన రిపుణా సన్ధిః కాలే మిత్రేణ విగ్రహః ।
కార్యకారణమాశ్రిత్య కాలం క్షిపతి పణ్డితః ॥6॥

సరియగు సమయంలో శత్రువుతో మంచి సంబంధమును, స్నేహితునితో విరోధం కలిగియుండాలి. నిజమైన పండితుడు కార్యకారణములను అనుసరించి, తన సమయమును గడుపుతాడు.

కాలః పచతి భూతాని కాలః సంహరతే ప్రజాః ।
కాలః సుప్తేషు జాగర్తి కాలో హి దురతిక్రమః ॥7॥

కాలం ప్రాణులను పక్వదశకు తీసికొనివస్తుంది. కాలం జీవులను క్షయింప చేస్తుంది. జనులు నిద్రించుచున్నను కాలం మెలుకవగా వుండి జాగరూకతతో వుంటుంది. కాలమును (అధిగ) అతిక్రమించుట చాల కష్టం.

కాలేషు చరతే వీర్యం కాలే గర్భే చ వర్ధతే ।
కాలో జనయతే సృష్టిం పునః కాలోఽపి సంహరేత్ ॥8॥

పురుష సంబంధమైన వీర్యం కాలానుగుణంగా ప్రవహిస్తుంది. అదే విధంగా కాలానుగుణంగా గర్భం వృద్ధిచెందుతుంది. కాలము ననుసరించి సృష్టి జరుగుతుంది. మరల కాలముననుసరించి నశిస్తుంది.

కాలః సూక్ష్మగతిర్నిత్యం ద్వివిధశ్చేహ భావ్యతే ।
స్థూల సంగ్రహచారేణ సూక్ష్మాచారాన్తరేణ చ ॥9॥

కాలం యొక్క నడువడి అగమ్యగోచరం (బుద్ధికి గోచరం కానిది) కాలం రెండు విధములుగా గడుస్తుంది. ఒక స్థితియందు అనగా తెలియకుండా కాలం గడిచిపోతుంది.

నీతిసారం సురేన్ద్రాయ ఇమమూచే బృహస్పతిః ।
సర్వజ్ఞో యేన చేన్ద్రోఽభూద్దైత్యాన్ హత్వాప్నుయాద్దివమ్ ॥10॥

దేవతా గురువు అయిన బృహస్పతి నీతిశాస్త్రసారమును దేవేంద్రునకు ఉపదేశించాడు. దానివలన రాక్షసులను చంపి సర్వజ్ఞత్వం, సమస్తజ్ఞానం, స్వర్గలోకకీర్తిని పొందాడు.

రాజర్షి బ్రాహ్మణైః కార్యం దేవ విప్రాదిపూజనమ్ ।
అశ్వమేధేన యష్టవ్యం మహాపాతకనాశనమ్ ॥11॥

ఋషి సమానులయిన రాజులు, బ్రాహ్మణులు దేవతలను బ్రాహ్మణులను పూజించాలి. వారు అశ్వమేధ యాగమును కూడా చేసి, మహాపాపములను పోగొట్టుకోవాలి.

ఉత్తమైః సహ సాఙ్గత్యం పణ్డితైః సహ సత్కథామ్ ।
అలుబ్ధైః సహ మిత్రత్వం కుర్వాణో నావసీదతి ॥12॥

ఉత్తములతో సాంగత్యం వలననూ, పండితులతో మాట్లాడటం చేతనూ, లోభం లేని వారితో మైత్రివలననూ దుఃఖించే అవసరముండదు.

పరదారం పరార్థఞ్చ పరిహాసం పరస్త్రియా ।
పరవేశ్మని వాసఞ్చ న కుర్వీత కదాచన ॥13॥

న్యాయవిరుద్ధమైన ఇతరుల భార్యతో సాంగత్యం, ఇతరుల సొత్తు మీద కోరిక కలుగుట, ఇతరుల ఇంటి యందు నివసించుట ఎన్నటికి చేయరాదు.

పరోఽపి హితవాన్ బన్ధుర్బంధురప్యహితః పరః ।
అహితో దేహజో వ్యాధిర్హిత మారణ్యమౌషధమ్ ॥14॥

కావలెనని శత్రువుగావున్న వాడు నిజమైన మిత్రుడు, మిత్రుడిగా ఒకరి యొక్క బాగోగులు చూసేవాడు నిజమైన శత్రువు. వ్యాధి శరీరమునకు శత్రువు. అరణ్యములో నున్న మూలిక మిత్రుడు.

స బన్ధుర్యో హితే యుక్తః సపితా యస్తు పోషకః ।
తన్మిత్రం యత్ర విశ్వాసః స దేశో యత్ర జీవ్యతే ॥15॥

మనయొక్క యోగక్షేమమునకు పాటుపడువారే బంధువులు, మనను పెంచి పోషించినవాడే తండ్రి. విశ్వాసం వుంచదగ్గ వాడే స్నేహితుడు. జీవనయోగ్యమైన స్థానమే మన ఊరు.

స భృత్యో యో విధేయస్తు తద్బీజం యత్ ప్రరోహతి ।
సా భార్యా యా ప్రియం బ్రూతే సపుత్రో యస్తు జీవతి ॥16॥

వినయ విధేయత కలిగినవాడే సరియైన సేవకుడు. బాగా మొలకెత్తునదే అసలైన విత్తనం. ప్రియ వాక్కులు పలుకునదే అసలైన భార్య. కుటుంబ ఆచారములకు అనుగుణంగా ప్రవర్తించేవాడు అసలైన కుమారుడు.

స జీవతి గుణా యస్య ధర్మో యస్య స జీవతి ।
గుణధర్మవిహీనో యో నిష్ఫలం తస్య జీవనమ్ ॥17॥

మంచి గుణములు, మంచి లక్షణములు గల వ్యక్తి జీవితం సక్రమంగా వుంటుంది. ఈ రెండు లక్షణములు లేని వ్యక్తి జీవితం యథార్థంగా ఫలితం (ప్రయోజనము) లేనిది.

సా భార్యా యా గృహే దక్షా సా భార్యా యా ప్రియంవదా ।
సా భార్యా యా పతిప్రాణా సా భార్యా యా పతివ్రతా ॥18॥

నిజమైన భార్య కుటుంబ విషయములను మంచి నేర్పుతో చక్కదిద్దుకొంటూ, మృదు మధురమైన మాటలు పలుకుతూ, తన భర్తకు సేవలు చేస్తూ కాలం గడుపును. ఆయనకు వినయవిధేయతలతో వుంటుంది.

హితస్నాతా సుగన్ధా చ నిత్యఞ్చ ప్రియవాదినీ ।
అల్ప భక్తాల్పభాషిణీ సతతం మఙ్గలైర్యుతా ॥19॥

సతతం ధర్మ బహులా సతతఞ్చ పతిప్రియా ।
సతతం ప్రియవక్త్రీ చ సతతం ఋతుకామినీ ॥20॥

ఏతదాది క్రియా యుక్తా సర్వసౌభాగ్యవర్ధినీ ।
యస్యేదృశీ భవేద్భార్యా దేవేన్ద్రో న సమానుషః ॥21॥

ఈ క్రింది సద్గుణముల కలిగిన భార్య కలవాడు స్వర్గాధిపతి అయిన దేవేంద్రుని కంటె ఏ మాత్రమూ తక్కువ కాదు. అతడు సాధారణ వ్యక్తి కాదు. మంచి భార్య ప్రతి దినమూ స్నానం చేసి, సువాసన ద్రవ్యములను శరీరమునకు పూసుకుని, మంచిగా తియ్యగా మాట్లాడుతూ, మితాహారంతో తృప్తిపడుతూ, అతిభాషి కాకుండా (ఎక్కువ మాట్లడునదికాక) తనచుట్టూ ఎల్లప్పుడు మంగళకరమైన పదార్థములను వుంచుకొంటూ, విలక్షణమైన కార్యములందు సున్నిత మనసు కలిగి, తన యొక్క ప్రతి పని యందు భర్త యొక్క ఆప్యాయత, ప్రేమ పొందుతూ బహిష్ట అయిన నాలుగవ దినము నుండి భర్తతో సరససల్లాపములు ఆడుతూ అతనికి వశమగు భార్యను పొందినవాడు ఇంద్రతుల్యుడు అటువంటి భార్య అందరి భాగ్యమును వృద్ధిపరుస్తుంది.

యస్య భార్యా విరూపాక్షీ కశ్మలా కలహప్రియా ।
ఉత్తరోత్తర వాదాస్యా సా జరా న జరాజరా ॥22॥

యస్య భార్యాశ్రితాన్యత్ర పరవేశ్మాభికాంక్షిణీ ।
కుక్రియా త్యక్త లజ్జా చ సా జరా న జరాజరా॥23॥

భార్య కురూపియై, మలినయై, కలహించే స్వభావంతో అదే వితండంగా వాదిస్తుంటే ఆమె ముసలిది కానీ వార్ధక్యం చేత ముసలిది ముసలిది కాదు. తరచుగా ఇతర ఇళ్ళను దర్శించునది ఇతరుల మీద (సహాయం కొరకు) ఆధారపడేది, చెడ్డపనులను చేసేది, సిగ్గులేనిది – ఇటువంటి స్త్రీ ముసలి తనం కంటె భారంగా వుంటుంది.

యస్య భార్యా గుణజ్ఞా చ భర్తారమనుగామినీ ।
అల్పేఽల్పేన తు సంతుష్టా సా ప్రియా న ప్రియప్రియా ॥24॥

మంచి గుణములను మెచ్చుకొనునదీ, భర్తను అనుసరించి విధేయతగా వుండునదీ, ప్రతి విషయము నందు అల్పసంతోషిగా వుండునదీ అయిన భార్య చాలా ప్రియమైనది.

దుష్టా భార్యా శఠం మిత్రం భృత్యశ్చోత్తరదాయకః ।
స సర్పే గృహే వాసో మృతి రేవ న సంశయః ॥25॥

మూర్ఖపు భార్య, మోసగాడు అయిన స్నేహితుడు, ఎదురు సమాధానం చెప్పే సేవకుడు, పీడించు పాములు ఇంటి యందు వుండుట ఇవి యన్నియు మరణంతో సమానం.

త్యజ దుర్జనసంసర్గం భజ సాధుసమాగమమ్ ।
కురుపుణ్యమహోరాత్రం స్మర నిత్యమనిత్యతామ్ ॥26॥

దుర్జనుల సాంగత్యం వదలి పెట్టాలి. మంచివారి సాంగత్యంను పొందాలి. రాత్రింబవళ్ళు పుణ్యం పనులు చేయుము. ప్రతీది అనిత్యం అని తెలిసికోవాలి.

వ్యాలీ కణ్ఠప్రదేశాహ్యాపి చ ఫణభృద్భా షణాయా చ రౌద్రీ
యాకృష్టా వ్యాకులాక్షీ రుధిరనయన సంవ్యాకులా వ్యాఘ్రకల్పా ।

క్రోధేనైవోగ్రవక్త్రా స్ఫురదనలశిఖా కాకజిహ్వా కరాలా
సేవ్యా న స్త్రీ విదగ్ధా పరపుర గమనా భ్రాన్తచిత్తా విరక్తా ॥27॥

ప్రేమానురాగం లేనిదీ, భయంకరమైన స్వరూపం కలదీ, క్రూరమైన స్వభావంగలదీ (స్వభావ సిద్ధముగా క్రూరమైనది), పాము కంటె భయంకరమైనదియు, పులివంటి ఎర్రని కళ్ళు కలిగినదియు, నిప్పు క్రక్కుచున్న దానివలె కనబడునదియు, ఇతరుల ఇళ్ళు మరియు పట్టణముల యందు తిరుగుటకు కోరిక కలదియు అగు స్త్రీ దగ్గరకు చేరరాదు, దూరంగా వుండాలి.

భుజఙ్గమే వేశ్మని దృష్టి దృష్టే వ్యాధౌ చికిత్సా వినివర్తితే చ ।
దేహే చ బాల్యాది వయోఽన్వితే చ కాలావృతోఽసౌ లభతే ధృతిం కః ॥28॥

పాము ఇంటియందు ఎటు చూచినా బాధించునపుడు, ఎటువంటి చికిత్సను చేసినను మొండి రోగం నయం కానపుడు, మృత్యువు అన్ని అవస్థల యందు బాల్యం, యౌవనం, కౌమారం, వార్ధక్యం లందు పొంచి వున్నప్పుడు ఎవరికి మాత్రం మనఃశాంతి వుంటుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే బృహస్పతి ప్రోక్త నీతిసారనిరూపణం నామ అష్టాధిక శతతమోఽ ధ్యాయః ॥108॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు బృహస్పతి చెప్పిన నీతిసారం అనే పేరుగల నూటఎనిమిదవ అధ్యాయం సమాప్తం.



నవాధిక శతతమోఽధ్యాయః – నూటతొమ్మిదవ అధ్యాయం

బృహస్పతి ప్రోక్త నీతిసారనిరూపణమ్ – బృహస్పతి చెప్పిన నీతిసారం

సూత ఉవాచ – సూతుడు పలికాడు.

ఆపదర్థే ధనం రక్షేద్దారాన్ రక్షేద్ధనైరపి ।
ఆత్మానం సతతం రక్షేద్దారైరపి ధనైరపి ॥1॥

అత్యవసరమునకు ధనమును దాచుకోవాలి. ప్రోగు చేసికొనిన సంపదతో భార్యను రక్షించుకోవాలి. కూడబెట్టిన ఆస్తితో, భార్యతో తనను తాను రక్షించుకోవాలి.

త్యజేత్యేకం కులస్యార్థే గ్రామస్యార్థే కులం త్యజేత్ ।
గ్రామం జనపదస్యార్థే ఆత్మార్థే పృథివీం త్యజేత్ ॥2॥

కుటుంబమును కాపాడుటకు తనను తాను త్యాగం చేసికోవాలి. గ్రామమును రక్షించుటకు కుటుంబమును త్యాగం చేయాలి. భూమిని కాపాడుటకు గ్రామమును త్యజించాలి. తనకోసం భూమిని త్యాగం చేయాలి.

వరం హి నరకే వాసో న తు దుశ్చరితే గృహే ।
నరకాత్ క్షీయతే పాపం కుగృహాన్న నివర్తతే ॥3॥

చెడు ప్రవర్తన కలిగిన ఇంటియందు నివసించుట కంటె నరకమున నివసించుట మేలు. నరకమునందు పాపములు అనుభవించుట వలన తగ్గిపోతుంది. వాని ఇంటియందు అట్లు తొలగవు.

చలత్యేకేన పాదేన తిష్ఠత్యేకేన బుద్ధిమాన్ ।
న పరీక్ష్య పరం స్థానం పూర్వమాయతనం త్యజేత్ ॥4॥

తెలివిగలవాడు నేలపై ఒక పాదమును గట్టిగా మోపి, రెండవ దానితో కదులుతాడు. క్రొత్త స్థానమును బాగుగా పరీక్షించక పాత ఆధారమును వదలరాదు.

త్యజేద్దేశమసద్వృత్తం వాసం సోపద్రవం త్యజేత్ ।
త్యజేత్ కృపణ రాజానం మిత్రం మాయామయం త్యజేత్ ॥5॥

చెడు ప్రవర్తన కలిగిన మనుషులు వున్న దేశం నిర్దాక్షిణ్యంగా వదలివేయాలి. పీడించు వాతావరణం కల చోటును విడవాలి. లోభియగు రాజును వదిలిపెట్టాలి. మోసపూరిత స్వభావం కల స్నేహితుని వదిలిపెట్టాలి.

అర్థేన కిం కృపణ హస్తగతేన పుంసా జ్ఞానేన కిం బహుశ రాకుల సఙ్కులేన ।
రూపేణ కిం గుణపరాక్రమ వర్జితేన మిత్రేణ కిం వ్యసనకాలపరాఙ్ముఖేన ॥6॥

లోభి చేతిలో ఎంతసంపదవున్నను ఏమి మేలు? మోసపూరితమయిన వారి చేతిలో పడి మురిగిపోయిన విద్యవలన లాభమేమి? మంచి నడవడి, పరాక్రమం లేని అందం వలన ప్రయోజనమేమి? దురదృష్టకర సమయములందు మొహం చాటు వేసే స్నేహితుని వలన ప్రయోజనమేమి?

అదృష్ట పూర్వా బహవః సహాయాః సర్వే పదస్థస్య భవన్తి మిత్రాః ।
అర్థైర్విహీనస్య పదచ్యుతస్య భవత్యకాలే స్వజనోఽపి శత్రుః ॥7॥

మంచి పదవిలో వున్నప్పుడు తెలియనివారు కూడా స్నేహితులుగా సహాయకులుగా చుట్టు చేరుతారు. కాలం కలసిరాక పదవి, సంపదలు పోగా బంధువులు కూడా శత్రువులుగా మారిపోతారు.

ఆపత్సుమిత్రం జానీయాద్ రణే శూరం రహః శుచిమ్ ।
భార్యాఞ్చ విభవే క్షీణే దుర్భిక్షే చ ప్రియాతిథిమ్ ॥8॥

అసలైన స్నేహితుడు ఆపద సమయములందు కనబడుతాడు లేక దొరుకుతాడు. పరాక్రమం యుద్ధ భూమియందు నిగ్గు తేలుతుంది. ప్రత్యేక ప్రాంతములలో వున్నపుడు ఒక వ్యక్తి యొక్క పవిత్రత తెలుస్తుంది. అతని నడవడిని బట్టి తెలుస్తుంది. సంపదలు పోయినపుడు భార్య యొక్క విశ్వాసం (నమ్మకం) తెలుస్తుంది. కరువు కాటకములందు ఒకే వ్యక్తి అతిథులను సత్కరించగలడా లేడా అను విషయం పరీక్ష పెట్టుతుంది.

వృక్షం క్షీణఫలం త్యజన్తి విహగాః శుష్కం సరః సారసాః
నిర్ద్రవ్యం పురుషం త్యజన్తి గణికా భ్రష్టం నృపం మన్త్రిణః ।
పుష్పం పర్యుషితం త్యజన్తి మధుపా దగ్ధం వనాన్తం మృగాః
సర్వః కార్యవశాజ్జనో హి రమతే కస్యాస్తి కో వల్లభః ॥9॥

పండ్లు అయిపోయిన తరువాత పక్షులు చెట్టును విడిచిపెడతాయి. సారసపక్షి కొలను ఎండిపోగనే దానిని విడుస్తుంది. విటుని యొక్క జేబులో డబ్బు అయిపోతే వేశ్య అతనిని వదలివేస్తుంది. సింహాసనమును పోగొట్టుకొన్న రాజుకు మంత్రులు దూరంగా పారిపోతారు. దీనిని బట్టి, జనులు వారికి, అవసరమైనప్పుడే దగ్గరవుతారు. ఎవరికెవరు దగ్గర?

లుబ్ధమర్థప్రదానేన శ్లాఘ్యమఞ్జలికర్మణా ।
మూర్ఖం ఛన్దానువృత్యా చ యాథాతథ్యేన పణ్డితమ్ ॥10॥

మంచి ఆకలిగల వానిని, అత్యాశగలవానిని ధనమును ఇచ్చి సంతోషపెట్టాలి. పొగడదగినవానిని అంజలిఘటించి, గౌరవించాలి. తెలివి తక్కువవానిని అతని ఇష్టం వచ్చినట్లు చేయుటకు వదలివేయాలి. పండితుని యథార్థ వాక్యములు పలుకుటకు స్వేచ్ఛగా వదలివేయాలి.

సద్భావేన హి తుష్యన్తి దేవాః సత్పురుషాః ద్విజాః ।
ఇతరాః ఖాద్యపానేన మానదానేన పణ్డితాః ॥11॥

అసలైన మంచి నడువడివలన దేవతలు, మంచివారు, బ్రాహ్మణులు సంతోషిస్తారు. నీచులయిన పామర జనులు తినుటకు త్రాగుటకు సమకూర్చితే తృప్తిపడతారు. సుప్రసిద్ధ పండితులు సరియైన గౌరవం, తగిన బహుమానములిస్తే తృప్తి పడతారు.

ఉత్తమం ప్రణిపాతేన శఠం భేదేన యోజయేత్ ।
నీచం స్వల్పప్రదానేన సమం తుల్య పరాక్రమైః ॥12॥

ఉత్తమపురుషుని నమ్రతతో జయించవచ్చును. మూర్ఖుని బెదిరించి లొంగదీసుకొనవచ్చును. నీచునకు చిన్న చిన్న పారితోషికము లిచ్చి, మినహాయింపు లిచ్చి సమానస్థాయి గలవారిని సమానమైన బలంతో పరాక్రమంతో మెప్పించవచ్చు.

యస్య యస్య హి యో భావస్తస్య తస్య హితం వదన్ ।
అనుప్రవిశ్య మేధావీ క్షిప్రమాత్మ వశం నయేత్ ॥13॥

తెలివి గలవాడు ప్రతివాని హృదయాంతరాళములలోనికి చొచ్చుకొని పోయి, తన ప్రకృతికి తగినట్లుగా మాట్లాడుతూ సంచరిస్తూ, మొగ్గుచూపుతూ ఎదుటవారిని తనవైపునకు త్రిప్పుకొనవలెను.

నదీనాఞ్చ సఖీనాఞ్చ శృఙ్గిణాం శస్త్రపాణినామ్ ।
విశ్వాసో నైవ కర్తవ్యః స్త్రీషు రాజకులేషు చ ॥14॥

నదులయందు, వాడి అయిన గోర్లుగలవారియందు, కొమ్ములుగల జంతువులయందు, ఆయుధం పట్టిన వారియందు, స్త్రీలయందు, రాజవంశమున పుట్టినవారియందు దృఢమైన నమ్మకం వుంచరాదు.

అర్థనాశం మనస్తాపం గృహే దుశ్చరితాని చ ।
వఞ్చనఞ్చాపమానఞ్చ మతిమానప్రకాశయేత్ ॥15॥

బుద్ధిమంతుడు సంపదలను కోల్పోయిననూ, మానసికమైన క్షోభను అనుభవించుచున్ననూ, ఇంటియందు దుర్మార్గపు పనులు, శాస్త్రవిరుద్ధమైన పనులు జరుగుచున్ననూ, మోసపోవుచున్ననూ, అగౌరవపరచబడుచున్ననూ వీటిని బహిర్గతం చేయడు.

దీనదుర్జన సంసర్గమత్యన్త విరహాదరః ।
స్నేహొऽన్య గేహవాసశ్చ నారీసచ్ఛీలనాశనమ్ ॥16॥

స్త్రీ యందు మంచినడవడి, పాతివ్రత్య నాశనం ఈ క్రింది పనులు చేయుటవలన కలుగుతాయి. నీచులతో, మూర్ఖులతో సాంగత్యం, భర్తతో చాల కాలపు ఎడబాటు, ఇతరులతో స్నేహం, ఇతరుల గృహమునందు నివసించుట.

కస్య దోషః కులే నాస్తి వ్యాధినా కో న పీడితః ।
కేన న వ్యసనం ప్రాప్తం శ్రియః కస్య నిరన్తరాః ॥17॥

ఎవరి కుటుంబములందు దోషములులేవు? రోగం చేత ఎవరు పీడింపబడకున్నారు? ఎవరు చెడు అలవాట్లచే అణగత్రొక్కబడుట లేదు? కష్టములతో ఎవరు క్రుంగిపోవుటలేదు? ఎవరు నిరంతరం అదృష్టదేవత యొక్క ఆశీస్సులు పొందుతున్నారు?

కోऽర్థం ప్రాప్య న గర్వితో భువి నరః కస్యాపదో నాగతాః
స్త్రీభిః కస్య న ఖండితం భువి మనః కో నామ రాజ్ఞాం ప్రియః ।

కః కాలస్య న గోచరాన్త రగతః కోఽర్థీ గతో గౌరవమ్
కో వా దుర్జనవాగురానిపతితః క్షేమేణ యాతః పుమాన్ ॥18॥

ఈ విశాల ప్రపంచంలో సంపదలు కలిగినపుడు ఎవరు గర్వంతో వుండరు? ఎవరు కష్టములను తప్పించుకొనగలరు? కన్యలతో కూడినపుడు ఎవరికి మనస్సు చలించదు? ఎవరు రాజునకు ఎల్లప్పుడు విధేయులుగా వుండగలరు? మృత్యుదేవత దృష్టిలో పడని వాడెవరు? గౌరవం, మర్యాద పొందగలుగు విధేయుడెవడు? జిత్తుల మారి అయిన దుర్మార్గుని వలలో చిక్కుకుని బయటపడిన అదృష్టవంతుడెవడు?

సుహృ త్స్వజనబన్ధుర్న బుద్ధిర్యస్య న చాత్మని ।
యస్మిన్ కర్మణి సిద్ధేఽపి న దృశ్యేత ఫలోదయః ॥
విపత్తౌ చ మహద్దుఃఖం తద్బుధః కథమాచరేత్ ॥19॥

స్నేహితులు, బంధువులు లేనివారు, తనలో సహజమైన తెలివితేటలు లేనివాడు తప్పక బాధలు పడతాడు. పని ముగిసినా ఫలితం లేకపోగా, పనిచెడితే దుఃఖానికే కారణమయ్యే తెలివిగలవాడు ఎలా చేస్తాడు?

యస్మిన్ దేశే న సమ్మానం న ప్రీతిర్న చ బాంధవాః ।
న చ విద్యాగమః కశ్చిత్ తం దేశం పరి వర్జయేత్ ॥20॥

తనను ఎవరు గౌరవించని ప్రదేశమును, తనను ప్రేమించని చోటును విడిచిపెట్టాలి.బంధువులు లేని చోటును విడువాలి. ఎక్కువ విజ్ఞానమును సంపాదించుటకు సదుపాయములు లేని చోటును విడిచిపెట్టాలి.

ధనస్య యస్య రాజభ్యో భయం నాస్తి నచౌరతః ।
మృతఞ్చ యన్న ముచ్యేత సమర్జయస్వ తద్ధనమ్ ॥21॥

రాజుల వలన, చోరులవలన భయంలేని సంపదను కూడ పెట్టు. నీవు మరణించిన తరువాత కూడా నిన్ను వీడని సంపదను కూడబెట్టు.

యదార్జితం ప్రాణహరైః పరిశ్రమైః మృతస్య తద్వై విభజన్తి రిక్థినః ।
కృతఞ్చ యద్దుష్కృతమర్థ లిప్సయా తదేవ దోషోపహతస్య యౌతుకమ్ ॥22॥

తనయొక్క అన్ని శక్తులను, యుక్తులను, శ్రమను కూడగట్టుకొని సంపాదించిన సంపదను తన తరువాత వారు (వారసులు) తన మరణానంతరం వారిలో వారు పంచుకొంటారు. తాను ఆత్రుతలో చేసిన పాపములు మాత్రం (సంపదలు కూడ పెట్టుటకు) తనకు ప్రత్యేక ఆస్తిగా మిగులుతాయి.

సఞ్చితం నిహితం ద్రవ్యం పరామృశ్యం ముహుర్ముహుః ।
ఆఖోరివ కదర్యస్య ధనం దుఃఖాయ కేవలమ్ ॥23॥

లోభిచే కూడబెట్టబడిన, నిధిగా చేసిన సంపద తరుచుగా ఇతరులచే పూర్తిగా దోచుకొనబడుతుంది. అది పందికొక్కువలె దోచుకొనబడి దుఃఖం కలుగజేస్తుంది.

నగ్నా వ్యసనితో రూక్షాః కపాలాఙ్కిత పాణయః ।
దర్శయం తీహ లోకస్య అదాతుః ఫలమీదృశమ్ ॥24॥

వీథులలో తిరుగు బిచ్చగాడు, దిగంబరులు, దుఃఖంతో మునిగియున్నవారు, మోటుగా వున్నవారు, పగిలిపోయిన చిప్పలు కలిగినవారు, వీరు దానధర్మములు చేయనివారు అనుభవించే ఫలితములను ఈ విధంగా వుంటాయని తెలుపుతారు.

శిక్షయన్తి చ యాచన్తి దేహీతి కృపణా జనాః ।
అవస్థేయమదానస్య మాభూదేవం భవానపి ॥25॥

ఏ పిసినారులారా! 'కొంచెం ఇవ్వండి' అని ముష్టివారు మిమ్ములను యాచించుట నిజంగా మీకు ఒక పాఠం నేర్పుటయే. యాచించిన వారికి ఇవ్వకపోవుటవలన మీరు కూడా యాచకులవుతారు. వారి వలె అవకండి అని బోధ.

సఞ్చితం క్రతుశతైర్న యుజ్యతే యాచితం గుణవతే న దీయతే ।
తత్ కదర్యపరిరక్షితం ధనం చౌరపార్థివ గృహే ప్రయుజ్యతే ॥26॥

వంద యాగాలతో పిసినారులు ప్రోగుచేసినా తగినవారికి దానము చేయకపోతే పనికిరాదు. చివరికి అసలు సంపద దొంగల ఇళ్ళకో లేక రాజుగారి ఖజానాకో చేరుతుంది.

న దేవేభ్యో న విప్రేభ్యో బన్ధుభ్యో నైవ చాత్మని ।
కదర్యస్య ధనం యాతి అగ్నితస్కరరాజసు ॥27॥

పిసినారి యొక్క సంపద దేవతలను గాని, బ్రాహ్మణులకుగాని, బంధువులకు గాని చేరదు. ఆ సంపద దొంగలకు లేక రాజులకు ఉపయోగపడుతుంది లేదా అగ్నిపాలు అవుతుంది.

అతిక్లేశేన యో హ్యర్థా ధర్మస్యాతిక్రమేణ చ ।
అరేర్వా ప్రణిపాతేన మాభూవంస్తే కదాచన ॥28॥

చాలకష్టంచే శ్రమపడి పొందినది, అధర్మంచే సంపాదించినది, శత్రువుల పాదములపై పడి ప్రాధేయపడి సంపాదించినదీ అయిన సంపద నీకు కలుగకుండుగాక!

విద్యాఘాతో హ్యనభ్యాసః శ్రీణాం ఘాతః కుచేలతా ।
వ్యాధీనాం భోజనాజ్జీర్ణం శత్రో ర్ఘాతః ప్రపఞ్చతా ॥29॥

అభ్యాసం లేకుండుట వలన చదువుకు అడ్డు కలుగుతుంది. చింపిరి గుడ్డలు కట్టుకొనుటవలన సంపదలకు అడ్డు కలుగుతుంది. జీర్ణం అయిన పిమ్మట భోజనం తీసికొనుట వలన వ్యాధులకు, అనారోగ్యమునకు అడ్డుకట్ట వేయవచ్చు. శత్రువు విషయంలో కపటం పెద్దదెబ్బ.

తస్కరస్య వధో దణ్డః కుమిత్రస్యాల్పభాషణమ్ ।
పృథక్శయ్యాతు నారీణాం బ్రాహ్మణస్యానిమన్త్రణమ్ ॥30॥

దొంగకు సరియైన శిక్ష మరణ శిక్ష. చెడు స్నేహితునితో తక్కువగా మాట్లాడుటయే అతని శిక్ష. వేరొక పక్క మీద పరుండుటయే స్త్రీ కి సరియైన శిక్ష. హోమములకు ఆహ్వానించకుండుటయే బ్రాహ్మణులకు శిక్ష.

దుర్జనాః శిల్పినో దాసా దుష్టాశ్చ పటహాః స్త్రియః ।
తాడితా మార్దవం యాన్తి న తే సత్కారభాజనమ్ ॥31॥

దుష్టులు, పనివాడు, శిల్పి, చెడ్డవారు, మద్దెలలు, స్త్రీలు వీరిని మోదుట వలన మృదుత్వం పొందుతారు. వారి యందు మెత్తని తనం పనికిరాదు.

జానీయా త్ప్రేక్షణే భృత్యాన్బాన్ధవా న్వ్యసనాగమే ।
మిత్రఞ్చాపది కాలే చ భార్యాఞ్చ విభవక్షయే ॥32॥

ఇతరుల పనికి బయట పంపుటవలన పనివారి సామర్థ్యం తెలియును. ఆపదయందు బంధువుల యొక్క నిష్కపటం బయట పడుతుంది. ఆకస్మికమైన ఆపద సంభవించినపుడు స్నేహితుని యొక్క స్వచ్ఛత తెలుస్తుంది. సంపదలు తొలిగినపుడు భార్యయొక్క పాతివ్రత్యం తెలుస్తుంది.

స్త్రీణాం ద్విగుణాఽ హారః ప్రజ్ఞా చైవ చతుర్గుణా ।
షడ్గుణో వ్యవసాయశ్చ కామశ్చాఽ ష్టగుణః స్మృతః ॥33॥

పురుషుల కంటె స్త్రీలు తీసుకొను ఆహారం రెండురెట్లు వుంటుంది. వారియొక్క నేర్పరితనం నాలుగు రెట్లు వుంటుంది. వారియొక్క శక్తి, బలం ఆరు రెట్లు వుంటుంది. వారికి కామం ఎనిమిది రెట్లు పురుషుని కంటె ఎక్కువగా వుంటుంది.

న స్వప్నేన జయేన్నిద్రాం న కామేన స్త్రియం జయేత్ ।
న చేన్ధనైర్జయే ద్వహ్నిం న మద్యేన తృషాం జయేత్ ॥34॥

కలలద్వారా నిద్రను జయింపలేము. మితిగా ప్రేమిస్తూ స్త్రీని జయింపలేము. కట్టెను వేసి నిప్పును జయించలేము. సారాను త్రాగి దాహం తీర్చుకొనలేము.

సమాంసైర్భోజనైః స్నిగ్ధైర్మద్యగన్ధ విలేపనైః ।
వస్త్రైర్మనోరమైర్మాల్యైః కామః స్త్రీషు విజృమ్భతే ॥35॥

రుచిగల క్రొవ్వుతో కూడిన మాంసాహారం, సంతోషపెట్టు దుస్తులు, కాంతివంతమైన సారా; సువాసన వెదజల్లు, పలుచని దుస్తులు తియ్యని సువాసనలు వెదజల్లే పువ్వులు స్త్రీల యొక్క కామమును వృద్ధిపరుస్తాయి.

బ్రహ్మచర్యేఽ పి వక్తవ్యం ప్రాప్తం మన్మథచేష్టితమ్ ।
హృద్యం హి పురుషం దృష్ట్వా యోనిః ప్రక్లిద్యతే స్త్రియాః ॥36॥

బ్రహ్మచర్యము నందు కూడా మన్మథుడు చాలా తీరికలేకుండును. ఇది ఖచ్చితంగా చెప్పవచ్చును. తన మనసుకు నచ్చిన పురుషుని చూచిన స్త్రీ యొక్క మర్మాంగం నుండి ద్రవం కారుతుంటుంది.

సువేశం పురుషం దృష్ట్వా భ్రాతరం యది వా సుతమ్ ।
యోనిః క్లిద్యతి నారీణాం సత్యం సత్యం హి శౌనక ॥37॥

ఓ శౌనకా! ఇది నిజం, ఖచ్చితంగా నిజం బాగుగా దుస్తులు ధరించిన పురుషుడు సోదరుడు అయిననూ కుమారుడయినా స్త్రీ యొక్క మర్మాంగం తడి అవుతుంది.

నద్యాశ్చ నార్యాశ్చ సమస్వభావాః స్వతంత్రభావే గమనాదికఞ్చ ।
తోయైశ్చ దోషైశ్చ నిపాతయన్తి నద్యో హి కూలాని కులాని నార్యః ॥38॥

నదులు, స్త్రీలు, స్వేచ్ఛను ప్రేమించుటలో ఒకే స్వభావం కలవారు. వారి దారిని స్వతంత్రంగా ఎన్నుకొంటారు. నదులు (గట్టు) ఒడ్డును హరింపచేస్తాయి. స్త్రీలు తమకుటుంబములను క్రుంగదీస్తారు.

నదీ పాతయతే కూలం నారీ పాతయతే కులమ్ ।
నారీణాఞ్చ నదీనాఞ్చ స్వచ్ఛన్దా లలితా గతిః ॥39॥

నది ఒడ్డును పడగొట్టుతుంది. స్త్రీ తనకులమును నాశనం చేస్తుంది. నదుల యొక్క స్త్రీల యొక్క గమనం లొంగని విధంగా వుంటుంది. వాటిని మనము గమనించలేము.

నాగ్నిస్తృప్యతి కాష్ఠానాం నాపగానాం మహోదధిః ।
నాన్తకః సర్వభూతానాం న పుంసాం వామలోచనాః ॥40॥

తగినంత ఇంధనమును అందించినను అగ్నిని తృప్తిపరచలేము. ప్రవహిస్తూ తనను చేరునదులు సముద్రమును తృప్తిపరచలేవు. తాను హతమార్చే ప్రాణులతో మృత్యుదేవత తృప్తిపడదు. స్త్రీలు పురుషుని వలన తృప్తిపడరు.

న తృప్తిరస్తి శిష్టానామిష్టానాం ప్రియవాదినామ్ ।
సుఖానాఞ్చ సుతానాఞ్చ జీవితస్య వరస్య చ ॥41॥

మంచివారి సాంగత్యమువలననూ, మంచి స్నేహితుల వలననూ సంతోషకరమైన సంభాషణ చేయువారి వలననూ, సంతోషముల వలననూ, కుమారుల వలననూ, జీవితం, వరముల వలననూ సంపూర్ణమైన తృప్తి కలుగదు.

రాజా న తృప్తో ధనసఞ్చయేన న సాగర తృప్తిమగాజ్జలేన ।
నపణ్డితస్తృప్యతి భాషితేన తృప్తిం న చక్షు ర్నృపదర్శనేన ॥42॥

స్వకర్మ ధర్మార్జిత జీవితానాం శాస్త్రేషు దారేషు సదా రతానామ్ ।
జితేన్ద్రియాణామతిథిప్రియాణాం గృహేఽపి మోక్షః పురుషోత్తమానామ్ ॥43॥

రాజు సంపదల ప్రోగుతో తృప్తిపడడు. అన్ని ఋతువులలో నీరు ప్రవహిస్తున్నా సముద్రం తృప్తిచెందదు. తాను నిత్యమూ సంభాషణ జరుపుతున్నా పండితుడు తృప్తి పడడు. రాజుగారి దర్శనము కలిగిన సాధారణవ్యక్తి

ఎప్పటికి పరిపూర్ణంగా తృప్తి పడదు. తమ విధులను నిర్వర్తించేవారు ధర్మంగా ఆర్జించిన ధనంతో సంసారం గడుపుతారు. నిత్యమూ శాస్త్రములందూ, భార్యలయందు అనురక్తులై వుంటారు. జ్ఞానేంద్రియముల వేగమును వశమునందుంచుకొంటారు. అతిథులకు సేవలందించుట యందు సంతోషంగా గడుపుతారు. అట్టివారికై మోక్షం తలుపు తట్టుతుంది. వారు మానవులలో చాల శ్రేష్ఠులు.

మనోఽనుకూలాః ప్రమదాః రూపవత్యః స్వలంకృతాః ।
వాసః ప్రాసాదపృష్ఠేషు స్వర్గః స్యాచ్ఛుభకర్మణః ॥44॥

రూపవతియై, చక్కగా అలంకరించుకొని, భర్తమనస్సుకు తగినట్లుగా నడుచుకొనే భార్యా, మేడలపై నివాసమూ శుభకర్మల ఫలమైన స్వర్గమే.

న దానేన న మానేన నార్జనేన న సేవయా ।
న శస్త్రేణ న శాస్త్రేణ సర్వథా విషమాః స్త్రియః ॥45॥

దానం చేతగానీ, మన్ననచేతగానీ, నిజాయితీతో గానీ, సేవతో గానీ, శస్త్రశాస్త్రాలతోగానీ స్త్రీలను నియంత్రించలేము. వాళ్ళ తీరా వేరు.

శనైర్విద్యా శనైరర్థాః శనైః పర్వతమారుహేత్ ।
శనైః కామశ్చ ధర్మశ్చ పఞ్చైతాని శనైః శనైః ॥46॥

ఐదు వస్తువులు జాగ్రత్తగా, మెల్లగా పొందాలి. విద్యను, సంపదలను, పర్వతములను ఎక్కుటను,కామాన్నీ, ధర్మాన్నీ నెమ్మదిగా సాధించాలి.

శాశ్వతం దేవపూజాది విప్రదానఞ్చ శాశ్వతమ్ ।
శాశ్వతం సగుణా విద్యా సుహృన్మిత్రఞ్చ శాశ్వతమ్ ॥47॥

దేవుని పూజించుట వలన శాశ్వతమైన ప్రయోజనం కలుగుతుంది. బ్రాహ్మణులకు దానం చేయుట వలన శాశ్వతమైన శుభములు, ఆశీస్సులు కలుగుతాయి. బాగుగా చదువుకొనుటవలన శాశ్వతమైన ఫలితం కలుగుతుంది. మంచి మనస్సుగల స్నేహితుడు దూరం కాదు.

యే బాల భావాన్న పఠన్తి విద్యాం యే యౌవనస్థా హ్యధనాత్మ దారాః ।
తే శోచనీయా ఇహ జీవలోకే మనుష్యరూపేణ మృగాశ్చరన్తి ॥48॥

విద్యార్థి దశలోవున్నప్పుడు సరియగు విద్యను ఆర్జించనివారు, యౌవనమునందు అందమైన భార్యను, మంచి సంపదలను పొందనివాడును చాల శోచనీయులు. శాశ్వతంగా దుఃఖమును పొందువారు. వారు మానవ రూపంలోవున్న పశువుల కంటే భిన్నమైన వారు కాదు.

పఠనే భోజనే చిత్తం న కుర్యాచ్ఛాస్త్రసేవకః ।
సుదూరమపి విద్యార్థీ వ్రజేద్ గరుడవేగావాన్ ॥49॥

వేదాధ్యయనం చేయువాడు భోజనం గురించి చింతపడరాదు. తాను నిత్యమూ చదువునకు అంకితం కావాలి. గరుడుని వేగంతో విజ్ఞానమును పొందగోరి ఎంత దూరమైనా వెళ్ళాలి.

యే బాల భావేన పఠంతి విద్యాం కామాతురా యౌవన నష్ట విత్తాః ।
తే వృద్ధకాలే పరిభూయమానాః సదస్యమానాః శిశిరే యథాబ్జమ్ ॥50॥

విద్యార్థి దశయందు చదువును గురించి యోచించనివాడు, కామక్రీడలయందు యౌవనమును వృథాచేసికొనినవాడు వృద్ధాప్యమునందు దీనదశలో, ఇతరులచే అలక్ష్యం చేయబడుతూ తనలో తాను దహించవేయబడుతూ శీతాకాలమునందలి తామర పుష్పముల వలె వుంటాడు.

తర్కోఽ ప్రతిష్ఠః శ్రుతయో విభిన్నాః నాసావృషిర్యస్య మతం న భిన్నమ్ ।
ధర్మస్య తత్త్వం నిహితం గుహాయాం మహాజనో యేన గతః స పన్థాః ॥51॥

తర్కం స్థిరంగా నిలవదు. శ్రుతులు కూడా విభిన్నాలే. అభిప్రాయ భేదం లేకపోతే ఋషియే కాదు. ధర్మతత్త్వం నిగూఢమైనది. పెద్దవారు నడిచిన బాటయే (మనకూ) మార్గం.

ఆకారై రిఙ్గితైర్గత్యా చేష్టయా భాషితేన తు ।
నేత్ర వక్త్ర వికారాభ్యాం లక్ష్యతేఽ న్తర్గతం మనః ॥52॥

ఒక వ్యక్తి మనసులోని భావములు అతని ఆకృతినిబట్టి, ముఖ కవళికలను బట్టి, నడవడినిబట్టి, కదలికలనుబట్టి, మాటలనుబట్టి అతని కంటిలో, ముఖంలో కలిగే మార్పులను బట్టి అతని మనోభావములు తెలుస్తాయి.

అనుక్త మప్యూహతి పణ్డితో జనః పరేఙ్గిత జ్ఞాన ఫలా హి బుద్ధయః ।
ఉదీరితోఽ ర్థః పశునాపి గృహ్యతే హయాశ్చ నాగాశ్చ వహన్తి దేశితమ్ ॥53॥

పశువు కూడా ఉచ్చరించిన మాటను తెలిసికొనగలదు. గుర్రములు, ఏనుగులు మనం చెప్పిన విధంగా నడచుకొంటాయి. మన ఆజ్ఞను పాటిస్తాయి. సరిగా చెప్పని దానిని పండితులు ఊహిస్తారు. తెలివి గలవాడు ఇతరుల యెక్క ఆలోచనలను తెలిసికొనుటలో ఫలితం సాధిస్తాడు.

అర్థాద్ భ్రష్ట స్తీర్థయాత్రాం తు గచ్ఛేత్సత్యాద్ భ్రష్టో రౌరవం వై వ్రజేచ్చ ।
యోగాద్ భ్రష్టః సత్య ధృతిఇచ్చ గచ్ఛేద్ రాజ్యాత్ భ్రష్టో మృగయాయాం వ్రజేచ్చ ॥54॥

ధనమును, సంపదలను పోగొట్టుకొనినవాడు యాత్రలకు వెళ్ళాలి. సత్యం పలుకుట మాని త్రోవ తప్పినివాడు రౌరవం అను నరకమును పొందుతాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే బృహస్పతి ప్రోక్త నీతిసారనిరూపణం నామ పఞ్చాధికశతతమోఽ ధ్యాయః ॥109॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు బృహస్పతి చెప్పిన నీతిసారం అనే పేరుగల నూటతొమ్మిదవ అధ్యాయం సమాప్తం.

దశాధిక శతతమోఽధ్యాయః – నూటపదవ అధ్యాయం

బృహస్పతి ప్రోక్త నీతిసారనిరూపణమ్ – బృహస్పతి చెప్పిన నీతిసారం

సూత ఉవాచ – సూతుడు చెప్పాడు.

యో ధ్రువాణి పరిత్యజ్య హ్యధ్రువాణి నిషేవతే ।
ధ్రువాణి తస్య నశ్యన్తి హ్యధ్రువం నష్టమేవ చ ॥1॥

అనిశ్చితమైన దాని వేటలోపడి నిశ్చితమైన దానిని వదులు కొంటే అతడు అనిశ్చితమైన దానిని నిశ్చితాన్ని రెండింటిని వదులుకొనవలసి వస్తుంది.

వాగ్యస్త్ర హీనస్య నరస్య విద్యా శస్త్రం యథా కా పురుషస్య హస్తే ।
న తుష్టి ముత్పాదయతే శరీరే హ్యన్ధస్య దారా ఇవ దర్శనీయాః ॥2॥

మాట అదుపులేని విద్య, చెడ్డవాని చేతిలోని కత్తి ఆనందాన్ని కలిగించలేవు. గ్రుడ్డివానికి అందమైన భార్యవంటివి.

భోజ్యం భోజన శక్తిశ్చ రతి శక్తిర్వరాః స్త్రియః ।
విభవో దానశక్తిశ్చ నాల్పస్య తపసః ఫలమ్ ॥3॥

రుచికరమైన ఆహారమును భుజించుట, మంచి ఆకలి; మైథునము నందు మగతనం కలిగియుండుట, అందమైన భార్యలు; అపారమైన సంపదలు, ఇతరులకు దానంచే కోరిక ఇవి అన్నీ చాల అధికమైన తపఃఫలమువలన లభిస్తాయి.

అగ్నిహోత్ర ఫలా వేదాః శీలవృత్తిఫలం శుభమ్ ।
రతిపుత్ర ఫలా దారా దత్త భుక్త ఫలం ధనమ్ ॥4॥

అగ్నిహోత్రమును చేయు సామర్థ్యం పొందుటయే వేదాధ్యయనమునకు ప్రధాన ఉద్దేశం. ప్రతి శుభకార్యముల వెంట ప్రయోజనకరమైన జీవనం మంచి నడవడి వుంటుంది. చక్కని సంసార జీవితం అందించి, మంచి సంతానమును పొందించునదియే అసలైన భార్య, దానానికీ అనుభవానికీ ఉపయోగపడేదే ధనం.

వరయేత్కులజాం ప్రాజ్ఞో విరూపామపి కన్యకామ్ ।
సురూపాం సునితమ్బాఇఛ నాకులీనాం కదాచన ॥5॥

తెలివిగలవాడు అంత అందంగా లేకపోయినా మంచి వంశంలో పుట్టిన కన్యను వివాహమాడాలి. చాల అందంగా వుండి ఎత్తైన పిరుదుల గలదైనా తక్కువ వంశంలో పుట్టిన స్త్రీని వివాహమాడరాదు.

అర్థేనాపి హి కిం తేన యస్యానర్థే తు సఙ్గతిః ।
కో హి నామ శిఖాజాతం పన్నగస్య మణిం హరేత్ ॥6॥

ఆపదలను తెచ్చి పెట్టే సంపదలవలన ప్రయోజనం ఏమి? ఎవరు పాము యొక్క పడగ మీదవున్న నాగమణిని తీసికొనుటకు ప్రయత్నించగలరు? ధైర్యం చేయగలరు?

హవిర్దుష్ట కులాద్గ్రాహ్యం బాలాదపి సుభాషితమ్ ।
అమేధ్యాత్కాఞ్చనం గ్రాహ్యం స్త్రీరత్నం దుష్కులాదపి ॥7॥

హవిస్సును దుష్టుల కుటుంబం నుండి అయినా తీసికొనవచ్చు. అశుద్ధం నుండి అయినా (చెత్త) బంగారమును స్వీకరించవచ్చు మంచి మాటను బాలుడు చెప్పినా గ్రహించవచ్చు. కన్యారత్నమును తక్కువ కుటుంబమునుండి అయిననూ స్వీకరించవచ్చు.

విషాదప్యమృతం గ్రాహ్యమమేధ్యాదపి కాఞ్చనమ్ ।
నీచాదప్యుత్తమాం విద్యాం స్త్రీ రత్నం దుష్కులాదపి ॥8॥

దుఃఖపెట్టు విష ప్రాంతం నుండి అయినా అమృతమును పొందవచ్చు. చెత్తకుప్ప నుండి అయినా బంగారం పొందవచ్చు. నీచ ప్రవృత్తి గలవాని నుండి అయినా మంచి జ్ఞానమును పొందవచ్చు. తక్కువ జాతి తల్లిదండ్రులకు జనించినదైనా స్త్రీ సుగుణవతి అయినచో వివాహం చేసికోవచ్చు.

న రాజ్ఞా సహ మిత్రత్వం న సర్పః నిర్విషః క్వచిత్ ।
న కులం నిర్మలం తత్ర స్త్రీ జనో యత్ర జాయతే ॥9॥

రాజుగారితో స్నేహం అసాధ్యం. విషం లేని పామును గురించి మనము ఎన్నడు విని యుండలేము. ఇల్లాలు ఎక్కువ మంది స్త్రీలగుంపులో చేరి, కలిసి వున్నచో పవిత్రంగా వుండునని భావించలేము.

కులే నియోజయేద్భక్తం పుత్రం విద్యాసు యోజయేత్ ।
వ్యసనే యోజయే చ్ఛత్రు మిష్టం ధర్మే నియోజయేత్ ॥10॥

విధేయత, భక్తి కలిగిన పనివానిని ఇంటి పనులయందు నియోగించాలి. కుమారుని ఎల్లప్పుడు చదువుకొనునట్లు నియోగించాలి. శత్రువును నీచపు పనులందు వినియోగించాలి. స్నేహితుని అనేక ధర్మ కార్యములందు వినియోగించుకోవాలి.

స్థానేష్వేవ ప్రయోక్తవ్యా భృత్యాశ్చా భరణాని చ ।
న హి చూడామణిః పాదే శోభతే వై కదాచన ॥11॥

సేవకులను, ఆభరణములను వారి వారికి తగిన స్థానములందు వుంచాలి. శిరస్సున ధరించవలసిన చూడామణిని పాదమునకు ధరించిన ప్రకాశించదుగదా!

చూడామణిః సముద్రోఽ గ్ని ర్ఘంటా చాఖణ్డ మమ్బరమ్ ।
అథవా పృథివీపాలో మూర్ధ్ని పాదే ప్రమాదతః ॥12॥

శిరస్సు నందు ధరించు మణి, సముద్రం, నిప్పు, ఘంట, పందిరిగా భావించిన ఆకాశం మరియు రాజు ఇవి అన్నీ శిరోధార్యములు. ఇవి ఎప్పటికి పాదముల చెంత వుండరాదు. అట్లు చేసిన తప్పు అవుతుంది.

కుసుమస్తబకస్యేవ ద్వే గతీ తు మనస్వినః ।
మూర్ధ్ని వా సర్వలోకానాం శీర్షతః పతితో వనే ॥13॥

మంచి విలువ ఉన్న వ్యక్తికి పువ్వుల గుత్తివలె రెండు విధములయిన స్థితులు గలవు. అతడు అందరికి శిరోధార్యమై ఉంటాడు. లేక పూలగుత్తి వలె అడవిలో మిగిలిపోతాడు.

కర్ణభూషణ సంగ్రహోచితో యది మణిస్తు పదే ప్రతిబధ్యతే ।
కిం మణిర్నహి శోభతే తతో భవతి యోజయితుర్వచనీయతా ॥14॥

చెవి ఆభరణమునందు పొదగబడదగిన మంచినగను పాదమునకు తొడిగినను దాని యొక్క కాంతి చెదరదు. ఆ ఆభరణమును ధరించువానినే ఇతరులందరూ విమర్శిస్తారు.

వాజివారణ లోహానాం కాష్ఠపాషాణ వాససామ్ ।
నారీపురుష తోయానా మన్తరం మహదన్తరమ్ ॥15॥

ఈ క్రింది వాటిలో ప్రతి రెండింటి యందు విపరీతమైన తేడా కనబడుతున్నది. అవి ఏవనగా గుర్రములు, ఏనుగులు, ఇనుము, కట్టె, రాయి, బట్ట, స్త్రీ, పురుషుడు మరియు నీరు.

కదర్థితస్యాపి హి ధైర్యవృత్తే ర్న శక్యతే సర్వగుణప్రమాథః ।
అధః ఖలేనాపి కృతస్య వహ్నేర్నాధః శిఖా యాతి కదాచిదేవ ॥16॥

మంచి గుణములు కలిగిన ధైర్యవంతుని చిచ్చుపెట్టిగాని, హింసకు గురిచేసిగాని బలహీనపరచలేము. దుష్టుడు నిప్పు మంటలను ఆర్పుటకు ప్రయత్నించిననూ మంట క్రిందికి అణిగిపోదు.

న సదశ్వః కశా ఘాతం సింహో న గజగర్జితమ్ ।
వీరో వా పరనిర్దిష్టం న సహేద్భీమనిస్వనమ్ ॥17॥

ఒక జాతి గుర్రం కొరడా దెబ్బకు భయపడదు. (కొరడా దెబ్బతినదు) ఏనుగు యొక్క విజయదుందుభిని, ఘీంకార శబ్దమును వినుటకు సింహం సహించలేదు. అసలయిన నాయకుడు శత్రువు యొక్క గంభీరమైన గొప్పమాటలను నెమ్మదిగా వినలేడు.

యది విభవవిహీనః ప్రచ్యుతో వాశు దైవా
నతు ఖలజన సేవాం కాంక్షయేన్నైవ నీచామ్ ।
న తృణమదన కార్యే సుక్షుధార్తోఽత్తి సింహః
పిబతి రుధిరముష్ణం ప్రాయశః కుఞ్జరాణామ్ ॥18॥

దురదృష్టవశాత్తు సంపదలను పోగొట్టుకున్నా, ఉన్నత స్థితి నుండి దిగజారినా సిద్ధం కాజాలడు. ఆకలిచే నకనకలాడుతున్నా సింహం ఎండు గడ్డి తినుటకు సిద్ధపడదు. అది ఏనుగుల యొక్క వేడి నెత్తురు త్రాగినప్పుడే అది తృప్తిపడుతుంది.

స కృద్దుష్టఞ్చ యో మిత్రం పునః సన్ధాతుమిచ్ఛతి ।
స మృత్యుమేవ గృహ్ణీయాద్ గర్భమశ్వతరీ యథా ॥19॥

ఒకసారి మోసపోయిన వారితో మరల స్నేహం చేయుట కేవలం మృత్యువును ఆహ్వానించుట అవుతుంది. కంచర గాడిద గర్భం దాల్చినట్లుంటుంది.

శత్రోరపత్యాని ప్రియంవదాని నోపేక్షితవ్యాని బుధైర్మనుష్యైః ।
తాన్యేవ కాలేషు విపత్కరాణి విషస్య పాత్రాణి హి దారుణాని ॥20॥

శత్రువుల యొక్క పిల్లలు తియ్యని మాటలు చెప్పినంత మాత్రమున మామూలు వారి వలె వారితో స్నేహం చేయరాదు. కొంతకాలం గడిచిన తరువాత వారు చాల అపాయం కలుగచేసేవారు భయంకరమైన వారుగా విషంతో కూడిన పాత్రలుగా పరిణమిస్తారు.

ఉపకారగృహీతేన శత్రుణా శత్రుముద్ధరేత్ ।
పాదలగ్నం కరస్థేన కణ్టకేనైవ కణ్టకమ్ ॥21॥

పాదంలో ముల్లు గ్రుచ్చుకొనినచో వేరొక చేతిలో ముల్లుని పట్టుకొని తీసివేయవచ్చును. అట్లే ఒక శత్రువును తొలగించుటకు ఇంకొక శత్రువు యొక్క తాత్కాలిక సహాయం తీసికొని ప్రత్యుపకారం చేయవచ్చును.

అపకార పరే నిత్యం చిన్తయేన్న కదాచన ।
స్వయమేవ పతిష్యన్తి కూలజాత ఇవ ద్రుమాః ॥22॥

ఎల్లప్పుడు స్థిరంగా పీడించే వానిని గురించి చింతించనవసరం లేదు. అటువంటివారు నది ఒడ్డునవున్న చెట్లవలె తమంత తామే పతనమవుతారు.

అనర్థా హ్యర్థ రూపాశ్చ అర్థాశ్చానర్థరూపిణః ।
భవన్తి తే వినాశాయ దైవాయత్తస్య వై సదా ॥23॥

దైవం (కర్మ) ప్రతికూలిస్తే అనర్థములైన, భయంకరమైన, హానికరమైన వస్తువులు శుభప్రదములుగా శుభప్రదములైనవి హానికరముగా కనిపిస్తాయి. ఈ పరిస్థితి క్రమంగా నాశనమునకు దారి తీస్తుంది.

కార్య కాలోచితాఽపాపా మతిః సఞ్జాయతే హితైః ।
సానుకూలేషు దేవేషు పుంసః సర్వత్ర జాయతే ॥24॥

దైవం అనుకూలిస్తే ప్రకృతి సిద్ధంగా మంచి ఫలవంతమైన సందర్భోచితమైన ఆలోచనలు ఎక్కడకు వెళ్ళినా ప్రతి ఒక్కరికి కలుగుతాయి.

ధన ప్రయోగ కార్యేషు తథా విద్యాగమేషు చ ।
ఆహారే వ్యవహారే చ త్యక్తలజ్జః సదా భవేత్ ॥25॥

ధనాన్ని వినియోగించే పనులలోనూ, విద్యను పొందే విషయంలోనూ, ఆహార వ్యవహారాలలోనూ మొహమాటం లేనివాడే సుఖించును.

ధనినః శ్రోత్రియో రాజా నదీ వైద్యస్తు పఞ్చమః ।
పఞ్చ యత్ర న విద్యన్తే న కుర్యాత్తత్ర సంస్థితిమ్ ॥26॥

ఈ క్రింది అయిదుగురు లేనిచోట ఎవరు నివసించరాదు. వారు ఎవరనగా ధనవంతులు, వేదపండితుడు, రాజు, నది మరియు వైద్యుడు.

లోక యాత్రా భయం లజ్జా దాక్షిణ్యం దానశీలతా ।
పఞ్చ యత్ర న విద్యన్తే న తత్ర దివసం వసేత్ ॥27॥

జీవనోపాధి దొరకనిచోట, చట్టం వలన భయం, సిగ్గులేనిచోట, మర్యాద, సరసత లేనిచోట, ఉదార స్వభావము కలిగినవారు లేనిచోట ఈ అయిదు ప్రదేశములందు ఒక్క రోజు కూడా నివసించరాదు.

కాలవిచ్ఛ్రోత్రియో రాజా నదీ సాధుశ్చ పఞ్చమః ।
ఏతే యత్ర న విద్యన్తే తత్ర వాసం న కారయేత్ ॥28॥

ఎవరు కూడా ఈ క్రింది చోట్ల స్థిర నివాసం ఏర్పరచుకొనుటకు ఆలోచించరాదు. ఆ అయిదు ఏవనగా, జ్యోతిష్కుడు, వేదపండితుడు, రాజు, నది, సాధువు.

నైకత్ర పరినిష్ఠాఽస్తి జ్ఞానస్య కిల శౌనక ।
సర్వః సర్వంన జానాతి సర్వజ్ఞో నాస్తి కుత్రచిత్ ॥29॥

ఓ శౌనకా! విజ్ఞానం ఒకరి సొత్తుకాదు. అందరికి అన్నీ తెలియవు. ఎక్కడను సర్వజ్ఞుడు అనేవాడు (అన్నీ తెలిసినవాడు) కనిపించడు.

న సర్వవిత్కశ్చిదిహాస్తి లోకే నాత్యన్త మూర్ఖో భువి చాపి కశ్చిత్ ।
జ్ఞానేన నీచోత్తమ మధ్యమేన యోయం విజానాతి స తేన విద్వాన్ ॥30॥

పరిపూర్ణజ్ఞానం పొందిన వారిని ఈ లోకంలో ఎక్కడ చూడలేము. అట్లే పూర్తిగా తెలివి తక్కువ వానిని చూడలేము. తనకు సంక్రమించిన జ్ఞానమును బట్టి ఒక వ్యక్తిని తక్కువగా, మధ్యమముగా, బాగా తెలివిగలవానినిగా నిర్ణయించవచ్చు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే బృహస్పతి ప్రోక్త నీతిసారనిరూపణం నామ దశాధిక శతతమోఽ ధ్యాయః ॥110॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు బృహస్పతి చెప్పిన నీతిసారం అనే పేరుగల నూటపదవ అధ్యాయం సమాప్తం.



ఏకాదశాధిక శతతమోఽధ్యాయః – నూట పదకొండవ అధ్యాయం

బృహస్పతి ప్రోక్త నీతిసార నిరూపణమ్ – బృహస్పతి చెప్పిన నీతిసారం

సూత ఉవాచ – సూతుడు చెప్పాడు.

పార్థివస్య చ వక్ష్యామి భృత్యానాఞ్చైవ లక్షణమ్ ।
సర్వాణి హి మహీపాలః సమ్యక్ నిత్యం పరీక్షయేత్ ॥1॥

నేను ఇపుడు రాజుల యొక్కయు, సేవకుల యొక్కయు సహజమైన లక్షణములను తెలుపుతున్నాను. రాజు జాగ్రత్తగా అన్నిటినీ ఎల్లపుడు పరీక్షించాలి.

రాజ్యం పాలయతే నిత్యం సత్యధర్మపరాయణః ।
నిర్జిత్య పరసైన్యాని క్షితిం ధర్మేణ పాలయేత్ ॥2॥

భక్తి శ్రద్ధలతో రాజు రాజ్యమును కాపాడాలి. మంచి గుణములు కలిగి సత్యవాక్ పరిపాలన చేయాలి. ధర్మయుద్ధం చేసి, శత్రువులను జయించి, భూమిని పరిపాలించాలి.

పుష్పాత్పుష్పం విచిన్వీయాన్మూలచ్ఛేదం న కారయేత్ ।
మాలాకార ఇవారణ్యే న యథాఙ్గారకారకః ॥3॥

దండలు గ్రుచ్చువాడు, పువ్వులమ్మువాడు ఒక పువ్వు తరువాత మరియొక దానిని దగ్గరకు చేరుస్తాడు. కాని మొత్తం మూల వృక్షమును లేక మొక్కను ఛేదించడు. రాజు కూడా అట్లే ఆచరించాలి. బొగ్గు తయారు చేసేవాడు అడవిలో వున్న చెట్టు మొత్తమును కాల్చి బొగ్గును తయారు చేసేటట్టు చేయరాదు.

దోగ్ధారః క్షీరభుఞ్జానా వికృతం తన్న భుఞ్జతే ।
పర రాష్ట్రం మహీపాలై ర్భోక్తవ్యం న చ దూషయేత్ ॥4॥

ఆవు పాలు పితికి త్రాగేవాడు ఆ పాలు విరిగిపోతే దానిని త్రాగడు. ఆ విధంగనే రాజు శత్రు రాజ్యమున అనుభవించదగిన దానిని మాలిన్యం చేయరాదు.

నోధ శ్ఛిన్ద్యాత్తు యో ధేన్వాః క్షీరార్థీ లభతే పయః ।
ఏవం రాష్ట్రం ప్రయోగేణ పీడ్యమానం న వర్ధయేత్ ॥5॥

ఆవు పాలను పొందగోరేవాడు దాని యొక్క పొదుగులను కోయజాలడు. అతడు తప్పక పాలను పొందుతాడు. అట్లే రాజు కూడా రాజ్యమునందలి సంపదలను అనుభవించవలెనని ఆ రాజ్యమునకు హాని చేయరాదు.

తస్మాత్సర్వ ప్రయత్నేన పృథివీమనుపాలయేత్ ।
పాలకస్య భవేద్భూమిః కీర్తి రాయుర్యశో బలమ్ ॥6॥

కనుక రాజు తన సర్వశక్తి సామర్థ్యములను బట్టి భూమిని పాలించాలి. అలా చేస్తే అతనికి సమస్త భూమండలం, కీర్తి ఆయుర్దాయం, ప్రఖ్యాతి, బలం మొదలగునవి అన్నీ యథార్థంగా అతనికే చెందుతాయి.

అభ్యర్చ్య విష్ణుం ధర్మాత్మా గో బ్రాహ్మణహితే రతః ।
ప్రజాః పాలయితుం శక్తః పార్థివో విజితేన్ద్రియః ॥7॥

విష్ణువు నారాధిస్తూ, గోబ్రాహ్మణులకు హితం చేకూరుస్తూ జితేంద్రియుడైన రాజు ప్రజలను చక్కగా పరిపాలింపగలడు.

ఐశ్వర్యమధ్రువం ప్రాప్య రాజా ధర్మే మతిఞ్చరేత్ ।
క్షణేన విభవో నశ్యే న్నాత్మాయత్తం ధనాదికమ్ ॥8॥

స్థిరం కాని సంపదలను పొందిన తరువాత రాజు మంచి గుణముల వైపునకు తన దృష్టి మరల్చాలి. అన్ని సంపదలు ఒక్క క్షణంలో మాయమవుతాయి కాని ఆత్మ సంపద స్థిరంగా వుంటుంది.

సత్యం మనోరమాః కామాః సత్యం రమ్యా విభూతయః ।
కింతు వై వనితాపాఙ్గ భఙ్గీలోలం హి జీవితమ్ ॥9॥

కామమును (కోరికను, ఇచ్ఛను) అనుభవించుట సంతోషదాయకమే, సంపదలు కూడ ఎనలేని హాయిని సంపాదించిపెడతాయి. మనోహరమైన స్త్రీ యొక్క చూపులవలె జీవితం చంచలమైనది.

వ్యాఘ్రీవ తిష్ఠతి జరా అపి తర్జయన్తీ రోగాశ్చ శత్రవః ఇవ ప్రభవన్తి గాత్రే ।
క్రియః పరిస్రవతి భిన్న ఘటాదివామ్భో లోకో న చాత్మహిత మాచరతీహ కశ్చిత్ ॥10॥

పులివలె బెదిరిస్తూ ముసలితనం మనను ఎదుర్కొనుటకు వేచియుంటుంది. శత్రువుల వలె రోగములు మన శరీరమునంతటను ఆక్రమిస్తాయి. పగిలిపోయిన కుండ నుండి నీరు ప్రవహించినట్లు జీవనప్రవాహం సాగుతుంది. అయినను ఈ ప్రపంచంలో ఎవరూ ఆత్మవిమోచనానికి పాటుపడరు. ఆలోచించరు.

నిశ్శంకం కిం మనుష్యాః కురుత పరహితే యుక్తమగ్రే హితం య
న్మోదధ్వం కామినీభిర్మదన శరహతా మన్ద మన్దాతి దృష్ట్వా ।
మా పాపం సంకురుధ్వం ద్విజహరిపరమాః సంభజధ్వం సదైవ
ఆయుర్నిశ్శేషమేతి స్ఖలతి జలఘటీ భూత మృత్యుచ్ఛలేన ॥11॥

ఓ మానవులారా! ఇతరులకు సేవ చేయండి. తరువాత హితమైన ప్రయోజనకరమైన పనులు చేయండి. ఎటువంటి అనుమానం లేకుండా అందమైన స్త్రీల గుంపుతో మన్మథ బాణనిహతులై నెమ్మదిగా చూస్తున్నారు. పాపములు చేయకండి. బ్రాహ్మణులను, విష్ణు భగవానుని శరణు జొచ్చి పూజచేయుట ప్రారంభించండి. ఒక కుండలోని నీరువలె మీ జీవితం చివరిదశకు చేరుకొంటున్నది. ఒక అద్భుతమైన శక్తి మృత్యువు ముసుగులో మీ మీదకు దూకుతున్నది.

మాతృవత్ పరదారేషు పరద్రవ్యేషు లోష్టవత్ ।
ఆత్మవత్సర్వభూతేషు యః పశ్యతి స పణ్డితః ॥12॥

ఇతరుల భార్యలను తల్లి వలె చూసేవాడు, ఇతరుల ద్రవ్యమును మట్టి ముద్దవలె భావించేవాడును, సమస్త జీవరాశులను తనవలె భావించువాడును పండితుడు.

ఏతదర్థం హి విప్రేన్ద్రాః రాజ్యమిచ్ఛన్తి భూభృతః ।
యదేషాం సర్వ కార్యేషు వచో న ప్రతిహన్యతే ॥13॥

బ్రాహ్మణులు తమ రాజులను సంపదలతో తులతూగమని కోరుతారు. వారియొక్క కర్మలయందు, మాటలయందు రాజు లక్ష్యం కలిగి వుండాలి. ప్రక్కకు పోరాదు. వారి మాట జవదాటరాదు.

ఏతదర్థం హి కుర్వన్తి రాజానో ధనసఞ్చయమ్ ।
రక్షయిత్వా తు చాత్మానం యద్ధనం తద్ద్విజాతయే ॥14॥

రాజులు తమ రక్షణ కొరకు కొంత, మిగిలినది బ్రాహ్మణులకు ఇచ్చుటకు ధనాన్ని కూడబెడతారు.

ఓంకారశబ్దో విప్రాణాం యేన రాష్ట్రం ప్రవర్ధతే ।
స రాజా వర్ధతే యోగాధ్వ్యాధిభిశ్చ న బధ్యతే ॥15॥

ఎవరి రాజ్యంలో ఎల్లప్పుడు ఓంకార నాదం ప్రతిధ్వనిస్తుందో, బ్రాహ్మణులు ఓంకారమును పఠిస్తారో అక్కడ రాజు తనకు కావలసినవన్నీ పొందుతూ అనారోగ్యములతో (రోగములతో) ఎప్పుడు బాధింపబడడు.

అసమర్థాశ్చ కుర్వన్తి మునయో ద్రవ్యసఞ్చయమ్ ।
కిం పునస్తు మహీపాలః పుత్రవత్పాలయ న్ప్రజాః ॥16॥

సాధారణమైన యోగులు అసమర్థులయినను రోజునకు కావలసిన ధనం వస్తువులు పొందగలుగుతున్నారు. తన యొక్క ప్రజలను, సామంతులను కాపాడే రాజు విషయంలో చెప్పనేల? ఎందుకు ప్రోగుచేయలేడు?

యస్యార్థా స్తస్య మిత్రాణి యస్యార్థా స్తస్య బాంధవాః ।
యస్యార్థాః స పుమాన్లోకే యస్యార్థాః స చ పణ్డితః ॥17॥

సంపదలు కలవానికి చాల మంది స్నేహితులుంటారు. సంపదలువున్నవానికి చాల మంది బంధువులుంటారు. బాగా సంపదలున్న వానిని జనులు పెద్దమనిషిగా, పండితునిగా భావిస్తారు.

త్యజన్తి మిత్రాణి ధనై ర్విహీనం పుత్రాశ్చ దారాశ్చ సుహృజ్జనశ్చ ।
తే చార్థవన్తం పునరాశ్రయన్తి అర్థో హి లోకే పురుషస్య బన్ధుః ॥18॥

స్నేహితులు, కుమారులు, భార్యలు మరియు బంధువులు ధనంలేని వారిని విడిచి పెడతారు. మరల అతడు పోగొట్టుకొనిన సంపదలను పొందినపుడు వారు మరల తిరిగి ఆశ్రయిస్తారు. అందుచే సంపదే మనిషికి బంధుమిత్రులు. మిగతావి ఏవియు కావు.

అన్ధో హి రాజా భవతి యస్తు శాస్త్రవివర్జితః ।
అన్ధః పశ్యతి చారేణ శాస్త్రహీనో న పశ్యతి ॥19॥

శాస్త్రగ్రంథములను ఉపేక్షించే రాజు గ్రుడ్డి వాని కంటే అధముడు. ఎందుకనగా గ్రుడ్డివాడు సహాయకుల వలన తెలిసికొని చూడగలడు. కాని రాజు మామూలు శాస్త్రజ్ఞానం లేక చూడలేరు.

యస్య పుత్రాశ్చ భృత్యాశ్చ మన్త్రిణశ్చ పురోహితాః ।
ఇన్ద్రియాణి ప్రసుప్తాని తస్య రాజ్యం చిరం న హి ॥20॥

ఎవరి పుత్రులు, సేవకులు, మంత్రులు, పురోహితులు, ఇంద్రియములు ఎల్లప్పుడు నిద్రావస్థలో వుంటాయో అట్టి రాజులకు రాజ్యం చాలకాలం స్థిరంగా వుంటుంది.

యేనార్జితాస్త్రయోప్యేతే పుత్రా భృత్యాశ్చ బాన్ధవాః ।
జితా తేన సమం భూపైశ్చతురబ్ధిర్వసున్ధరా ॥21॥

ఎవరైతే విలువైన ముగ్గురి బలమును కూడగట్టుకొంటారో (అనగా పుత్రులు, సేవకులు, బంధువుల బలమును) వారు నాలుగు సముద్రములచే చుట్టబడి రాజులతో కూడినదియు అయినా రాజ్యమును జయించిన వారవుతారు.

లఙ్ఘయేచ్ఛాస్త్రయుక్తాని హేతుయుక్తాని యాని చ ।
స హి నశ్యతి వై రాజా ఇహ లోకే పరత్ర చ ॥22॥

శాస్త్ర గ్రంథములలోని ఆజ్ఞలను ఉల్లఘించేవాడు ఈ లోకమునందు నాశనమవుతాడు. స్వర్గంపై హక్కును పోగొట్టుకొంటాడు.

మనస్తాపం న కుర్వీత ఆపదం ప్రాప్య పార్థివః ।
సమబుద్ధిః ప్రసన్నాత్మా సుఖదుఃఖే సమో భవేత్ ॥23॥

కష్టములు, ఆపదలు చుట్టుముట్టినపుడు రాజు మానసికంగా క్రుంగిపోరాదు. అతడు సుఖమునందు, దుఃఖమునందు సమభావమును కలిగియుండాలి. ఎప్పటికిని ఆత్మానందమును పోగొట్టుకొనరాదు.

ధీరాః కష్టమనుప్రాప్య న భవన్తి విషాదినః ।
ప్రవిశ్య వదనం రాహోః కిం నోదేతి పునః శశీ ॥24॥

కష్టములు సంభవించినపుడు ధైర్యవంతులు దుఃఖంతో క్రుంగిపోరాదు. రాహువుచే మ్రింగబడినా చంద్రుడు మరల ఉదయించుట లేదా?

ధిగ్ధిక్ శరీర సుఖలాలిత మానవేషు మా ఖేదయేద్ధనకృశం హి శరీరమ్ ।
సద్దారకా హ్యధన పాణ్డుసుతాః శ్రుతా హి దుఃఖం విహాయ పునరేవ సుఖం ప్రపన్నాః ॥25॥

ఎక్కువ ఆతురతతో శరీరం సుఖముల కొరకు పాటుపడు వారి పట్ల నిందయగుగాక! శరీరం కృశించినందుకు సంపదలు తొలగిపోయినందులకు దుఃఖించకు. పాండురాజు యొక్క పుత్రులు పంచపాండవులు, వారి భార్యద్రౌపది పేదరికమును అనుభవించి, కొంతకాలం తరువాత ఎటువంటి చెరువ జేయబడక స్థిరమైన సంతోషమును పొందారు.

గన్ధర్వ విద్యా మాలోక్య వాద్యం చ గణికాగణాః ।
ధనుర్వేదార్థ శాస్త్రాణి లోకే రక్షేచ్చ భూపతిః ॥26॥

రాజు దేవదాసీలను (వేశ్యలను) పోషించాలి. వారి యొక్క నృత్యములను, సంగీతమును పోషించాలి. ధనుర్విద్యకు తగినంత రక్షణ కల్పించాలి. అట్లే అర్థశాస్త్రమును కూడా రక్షించాలి.

కారణేన వినా భృత్యే యస్తు కుప్యతి పార్థివః ।
స గృహ్ణాతి విషోన్మాదం కృష్ణసర్ప విసర్జితమ్ ॥27॥

అకారణంగా సేవకులయందు ఆగ్రహమును చూపే రాజు నల్ల త్రాచుపాముచేత క్రక్కబడిన విషమును తీసికొనినవాడవుతాడు.

చాపలాద్వారయేద్ దృష్టిం మిథ్యావాక్యఞ్చ వారయేత్ ।
మానవే శ్రోత్రియే చైవ భృత్యవర్గే సదైవ హి ॥28॥

రాజు అందరి పట్ల చంచలత్వమును, అబద్ధపు సంభాషణలు మానాలి. ప్రత్యేకంగా వేదపండితుల పట్ల తన యొక్క ఆంతరింగిక సేవకుల పట్ల జాగ్రత్తగా మెలగాలి.

లీలాం కరోతి యో రాజా భృత్య స్స్వజనగర్వితః ।
శాసనే సర్వదా క్షిప్రం రిపుభిః పరిభూయతే ॥29॥

రాజు తన యొక్క సేవకులను, బంధువర్గమును చూసుకొని, సంతోషంతో చురుకుగాను, సరససల్లాపములు జరుపుతూ కాలం గడిపిన శత్రువులు యుక్తితో పొంచి మోసం చేస్తారు.

లీలా సుఖాని భోజ్యాని త్యజేదిహ మహీపతిః ॥30॥

ఇతరుల యందు తప్పులేనిదే రాజు కోపగించుకొనరాదు. అన్యాయంగా సేవకులను శిక్షించేవారు శత్రువులు ఎదుర్కొనే పరిస్థితిని పొందుతారు.

సుఖప్రవృత్తైః సాధ్యన్తే శత్రవో విగ్రహే స్థితైః ॥31॥

రాజు ఇంద్రియసుఖములను వదలిపెట్టాలి. ఎల్లప్పుడు చురుకుగా వుండే శత్రువులు అట్టి వారి యందు గురి చూస్తుంటారు.

ఉద్యోగః సాహసం ధైర్యం బుద్ధిః శక్తిః పరాక్రమః ।
షడ్ విధేయస్య ఉత్సాహస్తస్య దేవోఽపి శఙ్కతే ॥32॥

ప్రయత్నం, సాహసం, ధైర్యం, తెలివితేటలు, శక్తి, పరాక్రమం ఈ ఆరింటిని ఎవరు కలిగివుంటారో వారిని దేవతలు కూడా భక్తి పూర్వకమైన భయం, అనుమానంతో కూడిన భయంతో చూస్తారు.

ఉద్యోగేన కృతే కార్యే సిద్ధిర్యస్య న విద్యతే ।
దైవం తస్య ప్రమాణం హి కర్తవ్యం పౌరుషం సదా ॥33॥

శక్తివంతమైన ప్రయత్నం చేసినా సరియైన ఫలితములు రాకపోతే అది దురదృష్టం వలన జరిగినదని భావించాలి. అయినప్పటికి విశేషప్రయత్నం చేసి మానవుడు మంచి చురుకైన కార్యక్రమములలో పాల్గొనాలి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే బృహస్పతి ప్రోక్త నీతిసార నిరూపణం నామ ఏకాదశాధిక శతతమోఽధ్యాయః ॥111॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు బృహస్పతి చెప్పిన నీతిసారం అనే పేరుగల నూటపదకొండవ ఆధ్యాయం సమాప్తం.



ద్వాదశాధిక శతతమోఽధ్యాయః – నూటపన్నెండవ అధ్యాయం

బృహస్పత్యుక్త నీతిసార నిరూపణమ్ – బృహస్పతి చెప్పిన నీతిసారం

సూత ఉవాచ – సూతుడు చెప్పాడు.

భృత్యా బహువిధా జ్ఞేయా ఉత్తమాధమమధ్యమాః ।
నియోక్తవ్యా యథార్హేషు త్రివిధేష్వేవ కర్మసు ॥1॥

సేవకులు అనేక రకములు. వారు ఉత్తములు, నీచులు, మధ్యములు. వారిని వారికి తగ్గట్టుగా మూడు రకము లయిన విధులయందు వినియోగించుకోవాలి.

భృత్యే పరీక్షణం వక్ష్యే యస్య యస్య హి యో గుణః ।
తమిమం సంప్రవక్ష్యామి యద్యథాకథితం కిల ॥2॥

సేవకులను పరీక్షించు విధానమును, వారికి వుండవలసిన మంచి గుణములు, వేరువేరు ఉద్యోగములకు కావలసిన లక్షణములను వాటిపై అధికారం గలవారు చెప్పిన వాటిని విశదీకరిస్తాను.

యథా చతుర్భిః కనకం పరీక్ష్యతే నిఘర్షణచ్ఛేదనతాపతాడనైః ।
తథా చతుర్భిర్భృతకం పరీక్షయేత్ వ్రతేన శీలేన కులేన కర్మణా ॥3॥

బంగారమును నాలుగు విధములుగా పరీక్షిస్తారు. అవి ఏవనగా గీటురాయి మీద రుద్దుట, ముక్కలు చేయుట, కొట్టుట, కరిగించుట. అట్లే సేవకుని విషయంలో అతని స్వరూపం, నడవడి, వంశం మరియు అతని యొక్క చేష్టలు వీటిని పరీక్షించాలి.

కులశీలగుణోపేతః సత్యధర్మపరాయణః ।
రూపవాన్సుప్రసన్నశ్చ కోశాధ్యక్షో విధీయతే ॥4॥

ఉదారమైన వంశమునందు జన్మించినవాడును; మంచినడవడిక, సుగుణములు కలవాడును; నిజాయితీపరుడును, అందమైనవాడును, ఆహ్లాదకరమైన ప్రవర్తనకలవాడును అగు వ్యక్తిని కోశాగారమునకు కోశాధ్యక్షునిగా నియమించాలి.

మూల్యరూపపరీక్షాకృద్భవేద్రత్నపరీక్షకః ।
బలాబలపరిజ్ఞాతా సేనాధ్యక్షో విధీయతే ॥5॥

బంగారం, వజ్రం యొక్క విలువ, ఆకారం, రూపం ఎవరు తెలిసికొనగలరో వారిని ప్రధాన నగ పరీక్షకునిగా నియోగించాలి. భటులయొక్క బలమును, బలహీనతలను కనిపెట్టగలిగిన వ్యక్తిని (సేనాధ్యక్షునిగా), సైన్యం యొక్క ప్రధానాధికారిగా నియోగించాలి.

ఇఙ్గితాకారతత్త్వజ్ఞో బలవాన్ప్రియదర్శనః ।
అప్రమాధీ ప్రమాథీ చ ప్రతీహారః స ఉచ్యతే ॥6॥

తన యజమానియొక్క మనస్సును, అతని చూపులు అభినయమును బట్టి తెలిసికొనగలిగిన విచక్షణా జ్ఞానం, అందం, విజయవంతంగా ఎదుర్కొనగల శక్తి, రెండు తగలనిచ్చెడి ధైర్యం గలవానిని జైలు అధిపతిగా నియమించవచ్చు.

మేధావీ వాక్పటుః ప్రాజ్ఞః సత్యవాదీ జితేన్ద్రియః ।
సర్వశాస్త్రసమాలోకీ హ్యేష సాధుః స లేఖకః ॥7॥

రాజుగారి యొక్క లేఖకుడు లేక కార్యదర్శిగా వుండు వ్యక్తి మంచి తెలివిగలవాడు, (నేర్పరి) మాటకారి, సత్యసంధుడు, ఇంద్రియనిగ్రహముకలవాడు, శాస్త్రములయొక్క అన్నిశాఖలు బాగుగా చదివినవాడు అయివుండాలి.

బుద్ధిమాన్మతిమాంశ్చైవ పరచిత్తోపలక్షకః ।
క్రూరో యథోక్తవాదీ చ ఏష దూతో విధీయతే ॥8॥

పరిపూర్ణమైన తెలివితేటలు కలిగి, బాగుగా తెలిసికొనగల శక్తి, నటనయందు పరిపూర్ణజ్ఞానం కలవాడు, ఇతరుల మనసులోని ఆలోచనలను సులభంగా చదవగలవాడును మరియు తగినసమయంలో సరియైన సమాధానం ఇవ్వగలవ్యక్తిని రాజుకు సంబంధించిన రాయబారిగా నియమించవచ్చు.

సమస్తస్మృతిశాస్త్రజ్ఞః పణ్డితోఽథ జితేన్ద్రియః ।
శౌర్యవీర్యగుణోపేతో ధర్మాధ్యక్షో విధీయతే ॥9॥

రాజ్యంయొక్క పెద్దపురోహితుడు చాల పాండిత్యం కలిగి చక్కటి ఇంద్రియనిగ్రహం, ఆత్మయందును పరాక్రమం, సుగుణములందును నాయకలక్షణాలు కలిగివుండాలి.

పితృపైతామహోదక్షః శాస్త్రజ్ఞః సత్యవాచకః ।
శుచిశ్చ కఠినశ్చైవ సూపకారః స ఉచ్యతే ॥10॥

ఇదివరలో తాత ముత్తాతలు ఒకే విధమైన సేవలు అందించినవారై యుండి, యథార్థవాది అయివుండి, బలిష్ఠంగా మరియు శుచిగా వున్నవానిని రాజమందిరమున వంటవానినిగా నియమించవచ్చు. (అతని అలవాట్లు కఠినంగా వుండవలెను)

ఆయుర్వేదకృతాభ్యాసః సర్వేషాం ప్రియదర్శనః ।
ఆయుః శీలగుణోపేతో వైద్య ఏష విధీయతే ॥11॥

ఆయుర్వేదశాస్త్రమును బాగా చదివి, అభ్యాసం చేసి, మంచి లక్షణములు కలిగి, ఖచ్చితంగా, స్నేహశీలిగా, తనయొక్క శరీరకాంతితోను, కారుణ్యం (దయ) తోను, ముఖమునందు పట్టుదల భక్తిభావం కల వానిని రాజు వైద్యునిగా నియమించాలి.

వేదవేదాఙ్గతత్త్వజ్ఞో జపహోమపరాయణః ।
ఆశీర్వాదపరో నిత్యమేష రాజపురోహితః ॥12॥

రాజపురోహితుడు వేదములను, వేదాంగములను బాగుగా చదివి వుండాలి. దైవచింతనతో జీవితం గడుపుతూ ధ్యానం చేయాలి. ఎల్లప్పుడు హోమములు మొదలగు కార్యములు చేస్తుండాలి. తన యొక్క ఆశీర్వచనములతో ప్రపంచాన్ని సంతోషపెట్టాలి.

లేఖకః పాఠకశ్చైవ గణకః ప్రతిబోధకః ।
ఆలస్యయుక్తశ్చేద్రాజా కర్మణో వర్జయేత్సదా ॥13॥

వ్రాసేవాడు కాని, చదువేవాడు గాని, లెక్కలు వేసేవాడుగాని, ప్రధాన కార్యనిర్వహణ అధికారి అయినా అతడు తన విధులలో సోమరితనం చూపిస్తే వెంటనే అతనిని పనినుండి తొలిగించవచ్చును.

ద్విజిహ్వముద్వేగకరం క్రూరమేకాన్తదారుణమ్ ।
ఖలస్యాహేశ్చ వదనమపకారాయ కేవలమ్ ॥14॥

అపకారబుద్ధికి పాములకు రెండు నాలుకలు. ఆ నోళ్ళు వినాశనమునకే మూలం. ఎందుకనగా ఆ రెండు నాలుకలు బాధను కలిగించు గుణం కలవి, భయంకరమైనవి.

దుర్జనః పరిహర్తవ్యో విద్యయాऽలంకృతోऽపి సన్ ।
మణినా భూషితః సర్పః కిమసౌ న భయఙ్కరః ॥15॥

పండితుడయినను చెడ్డవానిని విడిచిపెట్టాలి. నెత్తిమీద స్వచ్ఛమైన మణిని ధరించినటువంటి పాము భయంకరంగా గోచరించదా?

అకారణావిష్కృతకోపధారిణః ఖలాద్భయం కస్య న నామ జాయతే ।
విషం మహాహేర్విషమస్య దుర్వచః సుదుఃసహం సన్నిపతేత్సదా ముఖే ॥16॥

దుర్మార్గుని చూచి ఎవరు భయపడరు? వారు కారణం లేకుండానే కోపగించుకొంటాడు. వారు మానవరూపంలోవున్న పాములు. వారు నోటినుండి చెడ్డ మాటలను ఉమ్మివలె విసర్జించేవారు (దుర్మార్గులు). పాములు తమ కోరలయందు మరణమును పొందించు విషమును దాచిపెట్టుకొని వుంటాయి. అట్లే దుర్మార్గులు కూడా.

తుల్యార్థం తుల్యసామర్థ్యం మర్మజ్ఞం వ్యవసాయినమ్ ।
అర్థ రాజ్యహరం భృత్యం యో హన్యా త్స న హన్యతే ॥17॥

రాజు దగ్గర జీతం తీసికొని పనిచేసే సేవకుడు మంచి సంపదలను గడించి, రహస్యములను ప్రోగుచేసి మంచి సామర్థ్యమును కూడగట్టుకొని, నిరంతరం కష్టపడేవాడును (కష్టపడి పనిచేసేవాడు) అయివుండి సంపదనూ, రాజ్యాన్నీ పొందుటకు ప్రయత్నించినపుడు రాజు ఆ సేవకుని చంపినా తప్పులేదు (దోషం లేదు)

శూరత్వయుక్తా మృదుమన్దవాక్యా జితేన్ద్రియాః సత్యపరాక్రమాశ్చ ।
ప్రాగేవ పశ్చాద్విపరీతరూపా యే తే తు భృత్యా న హితా భవన్తి ॥18॥

మొదట పరాక్రమవంతులుగా, నెమ్మదిగా, మృదువుగా మాట్లాడుతూ, సత్యమును పలుకుతూ, తనను తాను నిగ్రహించుకొంటూ, తరువాత దానికి భిన్నంగా ప్రవర్తించే సేవకులను పనిలో కొనసాగనీయరాదు.

నిరాలస్యాః సుసంతుష్టాః సుస్వప్నాః ప్రతిబోధకాః ।
సుఖదుఃఖసమా ధీరా భృత్యా లోకేషు దుర్లభాః ॥19॥

సోమరితనం లేనివారు, తృప్తికలిగినవారు, అత్యవసరసమయములందు నిద్ర నుండి వెంటనే మేల్కొనువారు, సుఖదుఃఖములను రెండింటిని సమానంగా అనుభవించేవారు, ధైర్యవంతులు అయిన సేవకులు చాల అరుదుగా వుంటారు.

క్షాన్తిఃసత్యవిహీనశ్చ క్రూరబుద్ధిశ్చ నిన్దకః ।
దామ్భికః పేటుకశ్చైవ శఠశ్చ స్పృహయాన్వితః ॥
అశక్తో భయభీతశ్చ రాజ్ఞా త్యక్తవ్య ఏవ సః ॥20॥

ఓర్పు లేకపోవుట, అవిధేయత కలిగివుండుట, క్రూరస్వభావం కలిగివుండుట, ఇతరుల గురించి చెడుగా మాట్లాడుట, గర్వం కలిగివుండుట, తిండిపోతు అయివుండుట, మోసం, ఆకలి, అసమర్థత, పిరితనం ఈ లక్షణములు గాని, వీటిలో ఏ ఒకటిగాని వున్నా అట్టి సేవకుని రాజదర్బారు నుండి వెంటనే తొలగించాలి.

సుసన్ధానాని చాస్త్రాణి శస్త్రాణి వివిధాని చ ।
దుర్గే ప్రవేశితవ్యాని తతః శత్రుం నిపాతయేత్ ॥21॥

నిశితమై, వాడియైన అన్నిరకముల ఆయుధములను రాజు తన కోటయందు వుంచుకోవాలి. అప్పుడు శత్రువులను జయించుటకు ప్రయత్నించాలి.

షణ్మాసమథ వర్షం వా సన్ధిం కుర్యాన్నరాధిపః ।
పశ్యన్సంచితమాత్మానం పునః శత్రుం నిపాతయేత్ ॥22॥

తాను యుద్ధం చేయుటకు సంసిద్ధంగా లేనప్పుడు ఆరు నెలల పాటు లేక ఒక సంవత్సరం పాటు శత్రువుతో సంధి చేయాలి. రాజు బాగుగా సంసిద్ధమైనపుడు శత్రువులను ఎదుర్కోవాలి.

మూర్ఖాన్నియోజయేద్యస్తు త్రయోఽప్యేతే మహీపతేః ।
అయశశ్చార్థనాశశ్చ నరకే చైవ పాతనమ్ ॥23॥

తనయొక్క వివిధ కార్యాలయశాఖలయందు రాజు గనుక తెలివితక్కువవారిని నియోగిస్తే దానికి ఫలితంగా అతనికి (ఆ రాజుకు) అవమానం (అప్రతిష్ఠ), సంపదలు నశించుట, మరణానంతరం నరకం కలుగుతాయి.

యత్కించి త్కురుతే కర్మ శుభం వా యది వాఽశుభమ్ ।
తేన స్మ వర్ధతే రాజా సూక్ష్మతో భృత్యకార్యతః ॥24॥

రాజు విలక్షణమైన పాప పుణ్యకార్యములు తాను చేసినను, అతని సేవకులు చేసిననూ వాటి ఫలితం రాజు అనుభవించవలసి వచ్చును. అతడు రాజ్యమును విస్తరించవచ్చును లేక పతనం చెందవచ్చును.

తస్మాద్భూమీశ్వరః ప్రాజ్ఞం ధర్మకామార్థసాధనే ।
నియోజయేద్ధి సతతం గోబ్రాహ్మణహితాయ వై ॥25॥

అందుచే రాజు ఎల్లప్పుడు తన రాజ్యమును బ్రాహ్మణుల యొక్కయు, ఆవుల యొక్కయు మంచి కోరువాడై తెలివిగల సేవకులను నడవడికకు, ధనమునకు సంబంధించిన కార్యాలయములందు నియోగించాలి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే బృహస్పత్యుక్త నీతిసార నిరూపణం నామ ద్వాదశాధికశతతమోఽధ్యాయః ॥112॥

శ్రీగరుడమహాపురాణమున పూర్వఖండంలో ప్రథమాంశమనబడే ఆచారకాండయందు బృహస్పతి చెప్పిన నీతిసారం అనే పేరుగల నూటపన్నెండవ అధ్యాయం సమాప్తం.



త్రయోదశాధికశతతమోఽధ్యాయః – నూట పదమూడవ అధ్యాయం

బృహస్పత్యుక్త నీతిసారమ్ – బృహస్పతి చెప్పిన నీతిసారం

సూత ఉవాచ – సూతుడు చెప్పాడు.

గుణవన్తం నియుఞ్జీత గుణహీనం విసర్జయేత్ ।
పణ్డితస్య గుణాః సర్వే మూర్ఖే దోషాశ్చ కేవలాః ॥1॥

ప్రతి ఒక్కడు సమర్థుడయిన సేవకుని నియోగించాలి కాని అసమర్థుని నియోగించరాదు. పండితుని యందు మంచి లక్షణములన్నియు గోచరిస్తాయి. తెలివితక్కువవానియందు అన్ని దోషములే కనిపిస్తాయి.

సద్భిరాసీత సతతం సద్భిః కుర్వీత సఙ్గతిమ్ ।
సద్భిర్వివాదం మైత్రీఞ్చ నాసద్భిః కించిదాచరేత్ ॥2॥

ప్రతివాడు మంచివారి సమూహమునందు వుండాలి. వారితో సాంగత్యం చేయాలి. ఏదైనా విషయమునందు చర్చించవలసినా, లేక స్నేహం చేయవలసివచ్చినా మంచివారితో చేయాలి, చెడ్డవారితో చేయరాదు.

పండితైశ్చ వినీతైశ్చ ధర్మజ్ఞైః సత్యవాదిభిః ।
బంధనస్థోఽపి తిష్ఠేత న తు రాజ్యే ఖలైః సహ ॥3॥

కారాగారమునందైనా చదువుకొనినవానితోను, విధేయత, గలవానిలోను, మంచి లక్షణములు కలవానితోను సత్యవాదితోను కూడివుండాలి. బయట రాజ్యమునందైనా చెడ్డవానితో కూడి వుండరాదు

సావశేషాణి కార్యాణి కుర్వన్నర్థైశ్చ యుజ్యతే ।
తస్మాత్సర్వాణి కార్యాణి సావశేషాణి కారయేత్ ॥4॥

పూర్తికాకున్న పనులను పూర్తి చేసేవ్యక్తి ఐశ్వర్యవంతుడవుతాడు. కనుక అతడు పూర్తి కాని పనులను పూర్తి చేయుటను ఉద్దేశ్యంగా పెట్టుకొని పూర్తి చేయాలి.

మధుహేవ దుహేద్రాష్టం కుసుమఞ్చ న పాతయేత్ ।
వత్సాపేక్షీ దుహేత్ క్షీరం భూమిం గాఞ్చైవ పార్థివః ॥5॥

తేనెటీగ ఏవిధంగా పువ్వునుండి మకరందం (తేనెను) తీసికొన్నా పువ్వునకు హాని కలుగజేయదో అదేవిధంగా రాజు తన రాజ్యమున ఎవరికి హాని కలుగకుండా పన్నులు వసూలు చేయాలి. అదేవిధంగా రాజు నేలనుండీ నీటిని, గోవునుండీ పాలనూ తరువాతి తరంమీద (వత్సం) ఆపేక్షతోనే గ్రహించాలి.

యథా క్రమేణ పుష్పేభ్యశ్చినుతే మధు షట్పదః ।
తథా విత్తముపాదాయ రాజా కుర్వీత సఞ్చయమ్ ॥6॥

తేనెటీగ ఏవిధంగా చాల పువ్వుల నుండి క్రమంగా, నెమ్మది నెమ్మదిగా తేనెను ప్రోగుచేస్తుందో అలా రాజు కూడా కొంచెం కొంచెం ప్రోగు చేసి సంపదలను కూడబెట్టాలి.

వల్మీకం మధుజాలఞ్చ శుక్లపక్షే తు చన్ద్రమాః ।
రాజద్రవ్యఞ్చ భైక్ష్యం చ స్తోకస్తోకేన వర్ధతే ॥7॥

రోజురోజుకు రాజుగారి ధాన్యాగారం ధనాగారం నింపుతుండాలి. పుట్ట (చీమల పుట్ట) వలెనూ, తేనె తుట్టెవలెనూ, చంద్రుని కళలవలెనూ (శుక్ల పక్షము నందు చంద్రుని), అవి వృద్ధి చెందునట్లు రాజు ధాన్యాగారం, ధనాగారం వృద్ధి చెందుతాయి.

అఞ్జనస్య క్షయం దృష్ట్వా వల్మీకస్య తు సఞ్చయమ్ ।
అవన్ధ్యం దివసం కుర్యాద్దానాధ్యయనకర్మసు ॥8॥

కాటుక, సిరా చాల తక్కువగా వాడినా రోజురోజుకు ఏవిధంగా మటుమాయమవుతాయో (తగ్గునో) కొంతకాలం తరువాత లేకుండునో, చీమలు పెట్టినపుట్ట ఏవిధంగా రోజురోజుకు విస్తరించునో తెలిసికొని ప్రతివ్యక్తి తన సమయమును వృథా కాకుండా చూసుకోవాలి. తన సమయమును దానధర్మములు చేయుటకు, అధ్యయనం చేయుటకు ఉపయోగించుకోవాలి.

వనేఽపి దోషాః ప్రభవన్తి రాగిణాం గృహేఽపి పఞ్చేన్ద్రియనిగ్రహస్తపః ।
అకుత్సితే కర్మణి యః ప్రవర్తతే నివృత్తరాగస్య గృహం తపోవనమ్ ॥9॥

దుర్మార్గుడై, కామంతో మోహంతో కూడినవ్యక్తి అడవియందైనా వందలకొలది దోషములను లేక ఆటంకములను ఎదుర్కొంటాడు. కాని తనయొక్క పంచేంద్రియములను జయించినవాడు, ఇంటివద్దనే తపస్సు చేసికొనవచ్చు. నిందాపూరిత కార్యక్రమములను చేపట్టక మనోవికారం లేని వ్యక్తి తన నివాసం (ఇల్లు) నే తపోవనంగా చేసికొనవచ్చును.

సత్యేన రక్ష్యతే ధర్మో విద్యా యోగేన రక్ష్యతే ।
మృజయా రక్ష్యతే పాత్రం కులం శీలేన రక్ష్యతే ॥10॥

ధర్మం సత్యముచే రక్షింపబడుచున్నది. మరింత సంపాదించుట వలన విజ్ఞానం రక్షింపబడుచున్నది. కుండ మరల మరల శుభ్రపరుచుట వలన రక్షింపబడుచున్నది (అనగా భద్రంగా వుంటుంది) మంచి నడవడి కలిగియుండుట వలన కుటుంబము రక్షింపబడుతున్నది.

వరం విన్ధ్యాటవ్యాం నివసనమభుక్తస్య మరణం
వరం సర్పాకీర్ణే శయనమథ కూపే నిపతనమ్ ।
వరం భ్రాన్తావర్తే సభయజలమధ్యే ప్రవిశనం
న తు స్వీయే పక్షే తు ధనమణు దేహీతి కథనమ్ ॥11॥

భోజనం చేయకుండా మరణించుట కంటే వింధ్యారణ్యంలో నివసించుట మేలు. పీడించు పాములు గల ప్రదేశమున లేక నూతిలో దుముకుట మేలు. సుడిగుండములతో కూడిన నీటి ప్రవాహంలో మునుగుట చాలమంచిది. 'కొంచెం ఇమ్ము' అని అయినవారిని, బంధువులను యాచించుట కంటే పై తెలిపినవన్నీ మేలే.

భాగ్యక్షయేషు క్షీయన్తే నోప భోగేన సమ్పదః ।
పూర్వార్జితే హి సుకృతే న నశ్యన్తి కదాచన ॥12॥

అదృష్టం క్షీణించు కొద్ది సంపదలు క్షీణిస్తాయి. కాని అనుభవించుట వలన కాదు. పూర్వమే మంచి పనులు చేసియుంటే సంపదలు ఎన్నటికిని నశించవు.

విప్రాణాం భూషణం విద్యా పృథివ్యా భూషణం నృపః ।
నభసో భూషణం చన్ద్రః శీలం సర్వస్య భూషణమ్ ॥13॥

బ్రాహ్మణునకు 'చదువు' అలంకారం. రాజునకు భూమి అలంకారం. ఆకాశమునకు చంద్రుడు అలంకారం. ప్రతివానికి మంచి నడవడి అలంకారం.

ఏతే తే చంద్రతుల్యాః క్షితిపతితనయా భీమసేనార్జునాద్యాః
శూరాః సత్యప్రతిజ్ఞా దినకరవపుషః కేశవేనోపగూఢాః ।
తే వై దుష్టగ్రహస్థాః కృపణవశగతా భైక్ష్యచర్యాం ప్రయాతాః
కో వా కస్మిన్సమర్థో భవతి విధివశాద్ భ్రామ యేత్ కర్మరేఖా ॥14॥

భీముడు, అర్జునుడు మిగతావారు రాజకుమారులుగా జన్మించారు. వారు చంద్రునివలె ఆహ్లాదకరంగా వుండినారు. వారు పరాక్రమవంతులు, సత్యసంధులు, సూర్యుని వలె ప్రకాశించేవారు మరియు శ్రీ కృష్ణభగవానునిచే రక్షింపబడ్డారు. అయినప్పటికి వారు నికృష్టమైన దుష్ట గ్రహ ప్రభావమున పడి నీచమైన దుఃఖమును అనుభవించారు. వారు ముష్టి అడుగుకొన్నారు. కర్మప్రతికూలించిన ఎవరు ఏ పని చేయుటకు సమర్థులు? పూర్వజన్మలో చేసిన కర్మల ప్రభావం ప్రతిఒక్కరిని (కుదిపి వేయును) అల్లకల్లోలం చేస్తుంది.

బ్రహ్మా యేన కులాలవన్నియమితో బ్రహ్మాణ్డభాణ్డోదరే
విష్ణుర్యేన దశావతారగహనే క్షిప్తో మహాసఙ్కటే ।
రుద్రో యేన కపాలపాణిపుటకే భిక్షాటనం కారితః
సూర్యో భ్రామ్యతి నిత్యమేవ గగనే తస్మై నమః కర్మణే ॥15॥

బ్రహ్మాండ భాండనిర్మాణంలో బ్రహ్మ కుమ్మరివలె నియమింపబడ్డాడు. విష్ణువు దశావతారాలనెత్తి మహాసంకటాలలో పడ్డాడు. రుద్రుడు చేతిలో భిక్షాపాత్రగా కపాలాన్ని ధరించాడు. సూర్యుడు నిత్యమూ గగనతలంలో తిరుగుతున్నాడు. ఇదంతా కర్మఫలం, ఆ కర్మకు నమస్కారం.

దాతా బలిర్యాచనకో మురారిర్దానం మహీ విప్రముఖస్య మధ్యే ।
దత్త్వా ఫలం బన్ధనమేవ లబ్ధం నమోఽస్తు తే దైవ యథేష్టకారిణే ॥16॥

దాత బలిచక్రవర్తి, దానం తీసికొనువాడు సాక్షాత్తు విష్ణుభగవానుడు, దానం చేయబడే వస్తువు యావత్ భూమండలం. అదియు పండితులయిన బ్రాహ్మణుల సమక్షమునందు (జరిగింది).దానికి ప్రతిఫలంగా ఆయన పొందినది కేవలం బంధింపబడుట. ఓ విధీ! నీకు వందనం. తోచినవిధంగా పనిచేసే నీకు నమస్కారం.

మాతా యది భవేల్లక్ష్మీః పితా సాక్షాజ్జనార్దనః ।
కుబుద్ధిప్రతిపత్తిశ్చేత్తద్దణ్డం విధృతం సదా ॥17॥

తల్లి సాక్షాత్తు లక్ష్మీదేవి. తండ్రి విష్ణుభగవానుడు. అయినప్పటికి కుమారుడు (మన్మధుడు) చెడుబుద్ధి కలవాడయితే ఎవరిని శిక్షించగలం?

యేన యేన యథా యద్వత్పురా కర్మ సునిశ్చితమ్ ।
తత్తదేవాన్తరా భుఙ్క్తే స్వయమాహితమాత్మనః ॥18॥

పూర్వజన్మలో చేసిన కర్మల ఫలితమును మానవుడు ఈ జన్మలో అనుభవిస్తాడు. పూర్వజన్మలో చేసిన కర్మలకు ప్రతిఫలములు ఈ జన్మలో లభిస్తాయి.

ఆత్మనా విహితం దుఃఖమాత్మనా విహితం సుఖమ్ ।
గర్భశయ్యాముపాదాయ భుఙ్క్తే వై పౌర్వదేహికమ్ ॥19॥

సంతోషం ఒకరి చేతనే విధించుకొనబడుతుంది. అట్లే దుఃఖం ఒకరి చేతనే విధించుకొనబడుతుంది. తన పూర్వజన్మలలో చేసికొనిన కర్మలను బట్టి గర్భమునందు స్థానం పొందినను అతడే సుఖదుఃఖములను విధించుకొంటాడు.

న చాన్తరిక్షే న సముద్రమధ్యే న పర్వతానాం వివిధప్రదేశే ।
న మాతృమూర్ధ్ని ప్రధ్రుతస్తథాఙ్కే త్యక్తుం క్షమః కర్మకృతం నరో హి ॥20॥

మానవుడు తాను చేసిన కర్మలనుండి ఆకాశమంత దూరం వెళ్ళినా, సముద్రమంత లోతునకు దిగినా, పర్వతం అంత ఎత్తు ఎక్కినా లేక తన తల్లి యొక్క నెత్తిమీద ఎక్కినా లేక ఆమె తొడమీద వుంచబడినా తప్పించుకొనలేడు. అనుభవించి తీరాలి.

దుర్గస్త్రికూటః పరిఖా సముద్రో రక్షాంసి యోధాః పరమా చ వృత్తిః ।
శాస్త్రఞ్చ వై తూశనసా ప్రదిష్టం స రావణః కాలవశాద్వినష్టః ॥21॥

రావణునియొక్క కోట త్రికూటపర్వతం. ఒక కందకం, సముద్రం, యుద్ధభటులు, రాక్షసులు కఠిన చర్యలు తీసికొనువారు, శుక్రనీతిశాస్త్రం ఇవి అన్నీ వున్నప్పటికిని రావణుడు కాలం చేతిలో నాశనము పొందినాడు గదా!

యస్మిన్ వయసి యత్కాలే యద్దివా యచ్చ వా నిశి ।
యన్ముహూర్తే క్షణే వాపి తత్తథా న తదన్యథా ॥22॥

ప్రతివిషయం తన వయసుతో, కాలం, పగలు, రాత్రి గంట లేక ముహూర్తం, ముందుగా నిర్ణయించిన ప్రకారం జరుగుతుంది. దానికి భిన్నంగా జరగదు.

గచ్ఛన్తి చాన్తరిక్షే వా ప్రవిశన్తి మహీతలే ।
ధారయన్తి దిశః సర్వా నాదత్తముపలభ్యతే ॥23॥

జనులు ఆకాశమునందు విహరించినా (పైకి వెళ్ళినా), లేక పాతాళమునకు దిగినా, వారు అన్ని దిక్కులనుండి అడ్డంగా పోయినా, తాము చేసికొనిన కర్మలకు భిన్నంగా ఏమియు పొందజాలరు.

పురాధీతా చ యా విద్యా పురా దత్తఇ్చ యద్ధనమ్ ।
పురా కృతాని కర్మాణి చాగ్రే ధావన్తి ధావతః ॥24॥

గతించిన రోజులలో అభ్యసించిన విద్య, ఇదివరలో దానం చేసిన ధనం, పూర్వం చేసిన మంచిపనులు ఇవి అన్నియు వేగంగా నడుచువ్యక్తి వెంబడి పరుగెత్తుతాయి.

కర్మణ్యత్ర ప్రధానాని సమ్యగృక్షే శుభగ్రహే ।
వశిష్ఠకృతలగ్నేఽపి జానకీదుఃఖభాజనమ్ ॥25॥

కర్మలు మాత్రమే వాటి పర్యవసానమునకు కారణం. సీతాదేవియొక్క వివాహలగ్న గ్రహస్థితి వశిష్ఠమహర్షిచేత నిర్ణయించబడినది. అయినప్పటికిని కష్టముల పాలు కావలసివచ్చింది.

స్థూలజఙ్ఘో యదా రామః శబ్దగామీ చ లక్ష్మణః ।
ఘనకేశీ యథా సీతా త్రయస్తే దుఃఖభాజనమ్ ॥26॥

కర్మ వికటించినపుడు శుభప్రదమైన గుర్తులు, విలక్షణమైన చిహ్నాములు వుండుటవలన ప్రయోజనం ఏమియు లేదు. రాజునకు బలమైన కండరములతో కూడిన పిక్కలున్నా, శబ్దమును అనుసరించు వేగంగల లక్ష్మణుడు, తళతళమెరిసే దట్టంగా పెరిగిన వెంట్రుకలు కల సీతయు చాల కష్టములను అనుభవించిరి గదా!

న పిణ్డకర్మణా పుత్రః పితా వా పుత్రకర్మణా ।
కర్మజన్యశరీరేషు రోగాః శారీరమానసాః ॥27॥

శరాః ఇవ పతన్తీహ విముక్తా ధృఢధన్వినః ।
అతో వై శాస్త్రగర్భిణ్యా ధియా ధీరోఽర్థమీహతే ॥28॥

పిండదానం చేసే కుమారుడుగాని, కుమారుని యోగక్షేమమునకు తండ్రి చేసే అనేకకర్మలు గాని కర్మలయొక్క ప్రతికూలప్రభావము తుడిచివేయలేవు. భౌతిక దేహములందు కర్మఫలంగా జన్మించుట వలన శారీరకమైన మానసికమైన అనేక రుగ్మతలు (రోగములు) తొందరగా, పారంపర్యంగా మంచి విలుకాడు వదలిన బాణముల వలె వచ్చిపడుతుంటాయి. అనగా అనుభవించవలసివస్తాయి. అందుచే ధైర్యవంతుడు శాస్త్రదృష్టితో వస్తువులను చూడాలి. వేరొక విధంగా చూడరాదు.

బాలో యువా చ వృద్ధశ్చ యః కరోతి శుభాశుభమ్ ।
తస్యాం తస్యామవస్థాయాం భుఙ్క్తే జన్మని జన్మని ॥29॥

ప్రతి జన్మలోను మానవుడు తనయొక్క పూర్వజన్మలోని మంచి చెడ్డల ఫలితమును అనుభవిస్తాడు. అవియు క్రమంగా బాల్యం, యౌవనం, వార్ధక్యములలో వారుచేసిన కర్మలను బట్టి ఈ జన్మలో అనుభవిస్తాడు.

అనిచ్ఛమానోఽపి నరో విదేశస్థోఽపి మానవః ।
స్వకర్మపోతవాతేన నీయతే యత్ర తత్ ఫలమ్ ॥30॥

పడవయొక్క తెడ్డు పడవను అడ్డుకొనినట్లు మానవుడు చేసికొనిన కర్మ అతనిని అతని కోరిక నుండి వెనుకకు నెట్టిస్తుంది. అతడు విదేశములలో వున్నను, కర్మఫలితమును అనుభవించవలసిన ప్రదేశమునకు తీసికొనపోబడతాడు.

ప్రాప్తవ్యమర్థం లభతే మనుష్యో దేవోఽపి తం వారయితుం న శక్తః ।
అతో న శోచామి న విస్మయో మే లలాటరేఖా న పునః ప్రయాతి ॥
(యదస్మదీయం న తు తత్ పరేషామ్) ॥31॥

మానవుడు తనకు చెందవలసిన దానిని తప్పక పొందుతాడు. దేవుడు కూడా దానిని ఆపజాలడు. తనను ఏమాత్రము చింతించడు లేదా జరుగుచున్న సంఘటనలను గురించి ఏ మాత్రము ఆశ్చర్యపడడు. నుదుటిపైన వ్రాసిన రేఖను తుడిచివేయుట ఎవరికి సాధ్యము? అసాధ్యమని భావము.

సర్పః కూపే గజః స్కంధే బిల ఆఖుశ్చ ధావతి ।
నరః శీఘ్రతరా దేవ కర్మణః కః పలాయతే ॥32॥

తరిమినపుడు పాము నూతిలోనికి, ఏనుగును (దాని యొక్క తొండమును పగ్గంతో కట్టుటవలన) పగ్గం దగ్గరకు, చిట్టెలుక తనకన్నంలోనికి పరిగెత్తి తప్పించుకొంటాయి. వీటి అన్నిటికంటే వేగవంతమైన కర్మ ఫలం నుండి ఎవరు తప్పించుకొనగలరు?

నాల్పాయతి హి సద్విద్యా దీయమానాపి వర్ధతే ।
కూపస్థమివ పానీయం భవత్యేవ బహూదకమ్ ॥33॥

బాగుగా కూడబెట్టిన విద్య ఎన్నటికి నశించదు. ఇతరులకు పంచుట వలన అట్టి విద్య వృద్ధిచెందుతుంది. బావిలో అడుగున వున్ననీరు నీటిని తోడి వేసినప్పటికి పెరుగుతుంటుంది.

యేఽర్థా ధర్మేణ తే సత్యా యే ధర్మేణ గతాః శ్రియః ।
ధర్మార్థీ చ మహాన్లోకే తత్ స్మృత్వా హ్యర్థకారణాత్ ॥34॥

సులక్షణంగా సంపాదించిన సంపదలు స్థిరంగా వుంటాయి. సుగుణములతో పాటు అవి వృద్ధి చెందుతుంటాయి. కనుక సంపదలను గురించి నీవు ఆలోచించేటప్పుడు దీనిని జ్ఞాపకముంచుకొని మంచిని గ్రహించు. ఆ విధంగా నీవు ప్రపంచంలో గొప్పవాడు కాగలవు.

అన్నార్థీ యాని దుఃఖాని కరోతి కృపణో జనః ।
తాన్యేవ యది ధర్మార్థీ న భూయః క్లేశభాజనమ్ ॥35॥

మంచి గుణములు కలిగినవాడు ఎన్నటికి దుఃఖమును అనుభవించడు. తనయొక్క ఆహారమును సంపాదించుకొనుటకు ఒక వ్యక్తి పడెడి కష్టం లెక్కకు మించినది. అది చాల ఎక్కువ. ధర్మం కంటె అది తక్కువ. ఆ ధర్మం తనను రాబోవు జన్మలందు కష్టముల నుండి కాపాడుతుంది.

సర్వేషామేవ శౌచానామన్నశౌచం విశిష్యతే ।
యోఽన్నార్థైరశుచిః శౌచన్న మృదా వారిణా శుచిః ॥36॥

అన్ని శుచులలోను అన్నశుచి చాల మంచిది. శరీరమునకు మంచిది కాని, రోగకరమైన అశుచి అయిన ఆహారమును తీసికొని అపవిత్రుడైన అతనిని మట్టితో గాని, నీటితో గాని శుచి చేయలేము.

సత్యశౌచం మనః శౌచం శౌచమిన్ద్రియనిగ్రహః ।
సర్వభూతే దయా శౌచం జలశౌచఞ్చ పఞ్చమమ్ ॥37॥

అయిదు రకములయిన శుచి చేయు పదార్థములను తెలుపుతున్నాడు. సత్యం, మంచి మనసు, ఇంద్రియ నిగ్రహం, అన్ని ప్రాణులయందు దయ కలిగివుండుట క్రమంగా నీరు ఇవి అయిదు శుచికి అవసరం.

యస్య సత్యఞ్చ శౌచఞ్చ తస్య స్వర్గో న దుర్లభః ।
సత్యం హి వచనం యస్య సోఽశ్వమేధాద్విశిష్యతే ॥38॥

ఎవడు సత్యవాక్పాలన చేస్తాడో మరియు శుచిగా వుంటాడో అతనికి స్వర్గప్రవేశం చాలా సులభం. సత్యమును కాపాడుట అశ్వమేధయాగం కంటే గొప్పది.

మృత్తికానాం సహస్రేణ చోదకానాం న శతేన చ ।
న శుధ్యతి దురాచారో భావోపహతచేతసః ॥39॥

అలవాటు ప్రకారం చెడుపనులు చేసే వ్యక్తి, తన మనస్సు చెడు ఆలోచనలతో తిమ్మిరి పట్టినపుడు (చలించినపుడు) అతనిని శుద్ధి పరచుటకు వెయ్యి మట్టి ముద్దలయిననూ చాలవు. నూరు కుండల నీరైననూ చాలదు.

యస్య హస్తౌ చ పాదౌ చ మనశ్చైవ సుసంయతమ్ ।
విద్యా తపశ్చ కీర్తిశ్చ స తీర్థఫలమశ్నుతే ॥40॥

ఎవరైతే తన పాదములు, చేతులు శుభ్రంగా వుంచుకొంటూ తన మనస్సును ఆధీనంలో వుంచుకొని పాండిత్యం, తపస్సు మరియు కీర్తిని పొందునో అట్టివాడు తీర్థయాత్రలు చేసిన ఫలితమును పొందుతాడు.

న ప్రహృష్యతి సమ్మానే నావమానేన కుప్యతి ।
న క్రుద్ధః పరుషం బ్రూయాదేతత్ సాధోస్తు లక్షణమ్ ॥41॥

సాధుజనుల లక్షణం ఏమనగా గౌరవించినపుడు ఎక్కువగా పొంగిపోరు. అగౌరవం పరచినప్పటికీ అతనికి కోపం రాదు. కోపంలోకూడ అతడు పరుషవాక్యములు మాట్లాడడు.

దరిద్రస్య మనుష్యస్య ప్రాజ్ఞస్య మధురస్య చ ।
కాలే శ్రుత్వా హితం వాక్యం న కశ్చిత్పరితుష్యతే ॥42॥

మంచిని బోధించేవాడు నిరుపేదఅయితే తెలివిగలవాడు అయినా, మధురముగా మాట్లాడినా అతనియొక్క హితబోధకు మొదట విడతలో ఎవరును తృప్తిచెందరు.

న మన్త్రబలవీర్యేణ ప్రజ్ఞయా పౌరుషేణ చ ।
అలభ్యం లభ్యతే మర్త్యైస్తత్ర కా పరివేదనా ॥43॥

విధి తనకు కావలసినది పొందుటకు రాసిపెట్టకపోతే అటువంటి దానిని మంత్రములతో గాని, బలంతోగాని, పరాక్రమంతోగాని, తెలివితేటలతోగాని, పౌరుషంతో గాని పొందజాలము. అందుచే విచారించి ఏమి ప్రయోజనం?

అయాచితో మయా లబ్ధో మత్ప్రేషితః పునర్గతః ।
యత్రాగతస్తత్ర గతస్తత్ర కా పరివేదనా ॥44॥

నేను ఎవరిని అడుగకుండగనే కొంత పొందాను. దానిని మరల తిరిగి పంపితే నేను మొదట ఉన్నచోటికే వస్తాను. దానిని గురించి విచారించుట వలన ప్రయోజనమేమి? విచారించవలసినది ఏమున్నది?

ఏకవృక్షే సదా రాత్రౌ నానాపక్షిసమాగమః ।
ప్రభాతేఽన్యదిశం యాన్తి కా తత్ర పరివేదనా ॥45॥

విశ్రాంతి తీసికొనుటకు రాత్రులందు పక్షులన్నీ ఒకే చెట్టును చేరుతాయి. తెల్లవారగానే అవి వేరువేరు దిక్కులకు వెళ్ళిపోతాయి. ఇందులో దుఃఖింపవలసిన పని ఏమి ఉన్నది?

ఏకస్వార్థప్రయాతానాం సర్వేషాన్తత్రగామినామ్ ।
యస్త్వేకస్త్వరితో యాతి కా తత్ర పరివేదనా ॥46॥

అందరికి గమ్యస్థానం ఒకటే. అందరూ అక్కడికే చేరుతారు. వారిలో ఒకడు ఎక్కువ వేగంగా వెళితే అందుకు దుఃఖించవలసిన పని ఏమి?

అవ్యక్తాదీని భూతాని వ్యక్తమధ్యాని శౌనక ।
అవ్యక్తనిధనాన్యేవ కా తత్ర పరివేదనా ॥47॥

ఓ శౌనక! ప్రాణులన్నియు అవ్యక్తమైన దానినుండి వస్తాయి. వారు మరణించిన తరువాత మరల అవ్యక్తంలోనికి పోతాయి. ఈ మధ్యకాలంలో వారు వ్యక్తమవుతారు. దానిని గురించి విచారించి లాభమేమి?

నాప్రాప్తకాలో మ్రియతే విద్ధః శరశతైరపి ।
కుశాగ్రేణ తు సంస్పృష్టః ప్రాప్తకాలో న జీవతి ॥48॥

నూరు బాణములను గురి చూచికొట్టినా, అవి చొచ్చుకుపోయినా మరణ సమయం ఆసన్నముకానపుడు ఆ వ్యక్తి మరణించడు. మరణం సమీపించినపుడు దర్భగడ్డియొక్క మొన గ్రుచ్చుకున్నా అతడు మరణిస్తాడు.

లబ్ధవ్యాన్యేవ లభతే గన్తవ్యాన్యేవ గచ్ఛతి ।
ప్రాప్తవ్యాన్యేవ ప్రాప్నోతి దుఃఖాని చ సుఖాని చ ॥49॥

అతడు పొందవలెనని నిర్దేశించినవాటినే వ్యక్తి పొందుతాడు. కర్మానుసారంగా అతడు ఎచటకు వెళ్ళాలో అచటికే వెళతాడు. దుఃఖంగాని, సుఖంగాని దేన్ని పొందాలో దానినే పొందుతాడు.

తతః ప్రాప్నోతి పురుషః కిం ప్రలాపం కరిష్యతి ।
ఆచోద్యమానాని తథా పుష్పాణి చ ఫలాని చ ।
స్వకాలం నాతివర్తన్తే యథా కర్మ పురాకృతమ్ ॥50॥

వ్యక్తి తన కర్మానుసారం తనకు దక్కవలసిన వస్తువులను పొందుతాడు. ఇక ఏడుపు ఎందుకు? ఎంత గ్రుచ్చినా పూలు, పండ్లు వాటియొక్క నియమిత సమయం కన్న దాటి ముందుకాని, తరువాతగాని వుపయోగమునకు రావు. పూర్వజన్మకర్మలు కూడా అట్లే పనిచేస్తాయి.

శీలం కులం నైవ న చైవ విద్యా జ్ఞానం గుణా నైవ న బీజశుద్ధిః ।
భాగ్యాని పూర్వం తపసార్జితాని కాలే ఫలిష్యంతి పురుషస్య యథైవ వృక్షాః ॥51॥

నడువడి, వంశం, పాండిత్యం, జ్ఞానం, మంచిగుణములు గాని, విత్తనశుద్ధిగాని, ఒక మనిషిని సఫలమగునట్లు చేయలేవు. చెట్లు తగిన అదునులో ఫలించునట్లు పూర్వజన్మ తపస్సులు కూడా తగిన సమయంలో ఫలిస్తాయి.

తత్ర మృత్యుర్యత్ర హన్తా తత్ర శ్రీ ర్యత్ర సంపదః ।
తత్ర తత్ర స్వయం యాతి ప్రేష్యమాణః స్వకర్మభిః ॥52॥

హంతకుడు వున్నచోటనే మరణం, సంపదలున్నచోటనే లక్ష్మి. కర్మచే ప్రేరేపింపబడి వ్యక్తి తనంతగా ఆయా ప్రదేశములకు పోతాడు.

భూతపూర్వం కృతం కర్మ కర్తారమనుతిష్ఠతి ।
యథా ధేనుసహస్రేషు వత్సో విన్దతి మాతరమ్ ॥53॥

ఏవం పూర్వకృతం కర్మ కర్తారమనుతిష్ఠతి ।
సుకృతం భుఙ్క్ష్వ చాత్మీయం మూఢ కిం పరితప్యసే ॥54॥

యథా పూర్వకృతం కర్మ కర్తారమనుతిష్ఠతి ।
ఏవం పూర్వకృతం కర్మ శుభం వా యది వాఽశుభమ్ ॥55॥

నీచః సర్షప మాత్రాణి పరిచ్ఛిద్రాణి పశ్యతి ।
ఆత్మనో బిల్వమాత్రాణి పశ్యన్నపి న పశ్యతి ॥56॥

వెయ్యి ఆవులలో ఒక దూడ తన తల్లిని గుర్తించి చేరునట్లు పూర్వజన్మలో మనం చేసిన కర్మ మనను చేరుతుంది. నీయొక్క పుణ్యమును (సుకృతమును) అనుభవించు. ఓ తెలివి తక్కువవాడా! ఎందులకు దుఃఖమును అనుభవిస్తున్నావు? ఇప్పుడు గానీ, తరువాత గాని మంచి అయినా చెడు అయినా కర్మానుసారం వెళ్లవలసి వస్తుంది. పాపాత్ముడు నీచుడు ఆవగింజ అంతది అయినప్పటికిని ఇతరుల యొక్క తప్పులను వెదకును. తనలో మారేడు పండంత దోషమున్నా దాన్ని మాత్రం చూడనట్టే ఉంటాడు.

రాగద్వేషాదియుక్తానాం న సుఖం కుత్రచిద్ద్విజ ।
విచార్య ఖలు పశ్యామి తత్సుఖం యత్ర నిర్వృతిః ॥57॥

ఓ బ్రాహ్మణా! రాగద్వేషాలతో కూడినవారు ఎక్కడను సంతోషమును పొందలేరు. చాల జాగ్రత్తగా పరిశీలించిన మీదట నేను మోక్షమునందు మాత్రమే సంతోషమున్నట్లు తెలిసికొన్నాను.

యత్ర స్నేహో భయం తత్ర స్నేహో దుఃఖస్య భాజనమ్ ।
స్నేహమూలాని దుఃఖాని తస్మింస్త్యక్తే మహత్సుఖమ్ ॥58॥

స్నేహబంధం దుఃఖమునకు కారణం. దేనివలన ముందు జరుగబోవు కీడు తెలసి భయం కలుగుతుంది. అందుచే రాగం లేక స్నేహమును వదలుకుంటే ఏ వ్యక్తి అయినా సంతోషంగా వుంటాడు.

శరీరమేవాయతనం దుఃఖస్య చ సుఖస్య చ ।
జీవితఞ్చ శరీరఞ్చ జాత్యైవ సహ జాయతే ॥59॥

సుఖదుఃఖములకు శరీరమే ఆధారం. జీవితం, శరీరం ఒకేసారి కలసి పుట్టినవి.

సర్వం పరవశం దుఃఖం సర్వమాత్మవశం సుఖమ్ ।
ఏతద్విద్యాత్సమాసేన లక్షణం సుఖదుఃఖయోః ॥60॥

సంతోషమును, దుఃఖమును సంక్షిప్తముగా నిర్వచించవచ్చు. ఇతరుల ఆధీనంలోనిది దుఃఖం. తన అధీనంలో వున్నది సుఖం.

సుఖస్యానన్తరం దుఃఖం దుఃఖస్యానన్తరం సుఖమ్ ।
సుఖదుఃఖం మనుష్యాణాం చక్రవత్పరివర్తతే ॥61॥

సంతోషం తరువాత దుఃఖం కలుగుతుంది. దుఃఖం తరువాత సంతోషం కలుగుతుంది. సంతోషం దుఃఖం మానవజీవితమునందు చక్రం వలె తిరుగుతుంటాయి.

యద్గతం తదతిక్రాన్తం యది స్యాత్తచ్చ దూరతః ।
వర్తమానేన వర్తేత న స శోకేన బాధ్యతే ॥62॥

జరిగిపోయినదేదో జరిగినది. ఎన్నటికి జరగనిది, ఇంకా ఏమైనా జరగవలసియుంటే అది ఇంకను దూరంగా వున్నది. వర్తమానమును గురించి మాత్రమే ఆలోచించినవాడు దుఃఖమును పొందడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే బృహస్పత్యుక్త నీతిసారం నామ త్రయోదశాధికశతతమోఽధ్యాయః ॥113॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు బృహస్పతి చెప్పిన నీతిసారం అనే పేరుగల నూటపదమూడవ అధ్యాయం సమాప్తం.

చతుర్దశాధిక శతతమోऽధ్యాయః – నూట పద్నాల్గవ అధ్యాయం

బృహస్పత్యుక్త నీతిసార నిరూపణమ్ – బృహస్పతి చెప్పిన నీతిసారం

సూత ఉవాచ – సూతుడు చెప్పాడు.

న కశ్చిత్కస్యచిన్మిత్రం న కశ్చిత్కస్యచిద్రిపుః ।
కారణాదేవ జాయన్తే మిత్రాణి రిపవస్తథా ॥1॥

ప్రకృతి సిద్ధం ఎవరు ఎవరికి స్నేహితుడు కాదు, విరోధి కాదు. కొన్ని ప్రత్యేకమైన కారణముల వలన స్నేహం, విరోధం ఏర్పడుతున్నాయి.

శోకత్రాణం భయత్రాణం ప్రీతివిశ్వాసభాజనమ్ ।
కేన రత్నమిదం సృష్టం మిత్రమిత్యక్షరద్వయమ్ ॥2॥

రెండు అక్షరములతో కూడిన 'మిత్ర' అను పదం దుఃఖమును ఉపశమింపజేయుటకు, భయం నుండి విముక్తి, అనురాగం ప్రేమ యందు నమ్మకం మొదలగు వాటికి గుర్తు. ఎవరివలన ఈ రత్నం సృష్టింపబడినదో గదా!

సకృదుచ్చరితం యేన హరిరిత్యక్షరద్వయమ్ ।
బద్ధః పరికరస్తేన మోక్షాయ గమనం ప్రతి ॥3॥

ఎవరైనా ఒక్కసారి 'హరి' అను రెండక్షరములను ఉచ్చరిస్తే అతడు అన్ని విధముల సదుపాయములతో మోక్షమునకు ప్రయాణమయినట్లు భావించాలి.

న మాతరి న దారేషు న సోదర్యే న చాత్మజే ।
విశ్వాసస్తాదృశః పుంసాం యాదృఙ్మిత్రే స్వభావజే ॥4॥

మానవులు తల్లులందును, భార్యలందును, సోదరులందును లేక కుమారులందును తమతో సమానమైన ప్రకృతిలోగల స్నేహితులయందువలె నమ్మకమును వుంచరు.

యదీచ్ఛేత్ శాశ్వతీం ప్రీతిం త్రీణి దోషాణి వర్జయేత్ ।
ద్యూతమర్థప్రయోగశ్చ పరోక్షే దారదర్శనమ్ ॥5॥

శాశ్వతమైన స్నేహమును కోరువ్యక్తి ఈ క్రింది చెప్పబడిన మూడు విషయములను విడిచిపెట్టాలి. అవి ఏవనగా, అతనితో జూదమాడుట, అతనితో డబ్బుసంబంధమైన లావాదేవీలు కలిగివుండుట, అతడు లేనపుడు అతని భార్యను చూచుట. ఈ మూడింటికి దూరంగా వుండాలి.

మాత్రా స్వస్రా దుహిత్రా వా న వివిక్తాసనే వసేత్ ।
బలవానిన్ద్రియగ్రామో విద్వాంసమపి కర్షతి ॥6॥

ఏ వ్యక్తియు ఏకాంతస్థలమున తల్లితోను, చెల్లెలు (సోదరి) తోను, కుమార్తెతోను గడపరాదు. శక్తి వంతమైన ఇంద్రియములు పండితుని అయినా కామోద్రేకమునకు ప్రేరేపిస్తాయి.

విపరీతరతిః కామః స్వాయత్తేషు న విద్యతే ।
యత్రాపాయో వధో దణ్డస్తథైవ హ్యనువర్తతే ॥7॥

కామదేవత జనులను వారిదృష్టిని ఆ యా ప్రదేశముల వైపుకు త్రిప్పుతుంటుంది. అవి ఏవనగా అపాయం కలిగించునవి, మరణం సంభవించునట్లు చేయునవి, శిక్షలు పొందునట్లు చేయునవి. అది తన సొంత వారికోసం కాదు. జనులు తమ భార్యలను ప్రేమించక అధికమైన రతిగలవారై ఇతరుల స్త్రీసాంగత్యమును కోరి మరణమును కొని తెచ్చుకొంటారు.

అపి కల్పానిలస్యైవ తురగస్య మహోదధేః ।
శక్యతే ప్రసరో బోద్ధుం నహ్యరక్తస్య చేతసః ॥8॥

వడగళ్ళవాన యొక్క వేగం, పడి అవి కరిగిపోయిన తరువాత అంచనా వేయుట చాల తేలిక. అట్లే పందెపు గుర్రం యొక్క వేగం, మహాసముద్రం యొక్క లోతు తెలిసికొనవచ్చును. ప్రేమికుడు కాని వ్యక్తి యొక్క హృదయమును కనిపెట్టలేము.

క్షణం నాస్తి రహో నాస్తి నాస్తి ప్రార్థయితా జనః ।
తేన శౌనక నారీణాం సతీత్వముపజాయతే ॥9॥

ఓ శౌనకా! అనుకూలమైన తరుణం (నిమిషము) లేనపుడు, ఏకాంతస్థలం లేనపుడు, కోర్కెను తెలిపేవారు ఎవరూ లేనపుడు, స్త్రీలు తమ పాతివ్రత్యమును కాపాడుకొంటారు.

ఏకం వై సేవతే నిత్యం అన్యం చేతసి రోచతే ।
పురుషాణామలాభేన నారీ చైవ పతివ్రతా ॥10॥

ఒక వ్యక్తి సేవలు చేస్తూ వేరొకరిని మనస్సునందు ఇష్టపడుతుంటుంది. మనసులో వున్న పురుషుడు దొరకకపోవుట చేత ఆ స్త్రీ పతివ్రతగానే మిగులుతుంది.

జననీ యాని కురుతే రహస్యం మదనాతురా ।
సుతైస్తాని న చిన్త్యాని శీలవిప్రతిపత్తిభిః ॥11॥

తల్లి కామవికారముల చేత రహస్యంగా ఏ పనులు చేసినా కుమారులు ఆమె యొక్క నడవడిని సందేహించినా తల్లి ఎటువంటి దుఃఖమునకు గురికావలసిన పనిలేదు. ఎక్కువగా పట్టించుకోనవసరములేదు.

పరాధీనా నిద్రా పరహృదయకృత్యానుసరణం సదా హేలాహాస్యం నియతమపి శోకేన రహితమ్ ।
ఫణే న్యస్తః కాయః విటజనఖురై రితగలో బహూత్కంఠా వృత్తిర్జగతి గణికాయా బహుమతః ॥12॥

వేశ్యయొక్క శరీరం లోకంలో అందరి సొత్తు. ఆ శరీరం మొండంగా వున్న స్తంభమునకు కట్టి వేయబడిన మనిషి త్రాగుబోతులు తిరుగుబోతుల కోరలలో పడినలిగినది. అందుచే ఎల్లప్పుడు కలవరంతో, ఆత్రుతతో వుంటుంది. ఆమెయొక్క నిద్ర ఇతరుల యొక్క వీలును బట్టి వుంటుంది. ఆమె ఇతరుల కోరిక ప్రకారం నడుచుకోవాలి. ఎల్లప్పుడు ఆమె ఎటువంటి దుఃఖమును కనబరచక నవ్వుతూ త్రుళ్ళుచు కనబడాలి.

అగ్ని రాపః స్త్రియో మూర్ఖాః సర్పాః రాజకులాని చ ।
నిత్యం పరోపసేవ్యాని సద్యః ప్రాణహరాణి షట్ ॥13॥

నిప్పు, నీరు, స్త్రీ, మూర్ఖులు, పాములు, రాజవంశంవారు ఈ ఆరుగురిని ఇతరుల సేవయందు ఎల్లప్పుడు వినియోగించాలి. లేకపోతే ఈ ఆరు వెంటనే ప్రాణహానిని కలిగిస్తాయి.

కిం చిత్రం యది శబ్దశాస్త్రకుశలో విప్రో భవేత్పణ్డితః
కిం చిత్రం యది దణ్డనీతి కుశలో రాజా భవేద్ధార్మికః ।
కిం చిత్రం యది రూప యౌవనవతీ యోషిన్న సాధ్వీ భవేత్
కిం చిత్రం యది నిర్ధనోఽపి పురుషః పాపం న కుర్యాత్ క్వచిత్ ॥14॥

వ్యాకరణంలో దిట్ట అయిన బ్రాహ్మణుడు పండితుడగుటలో ఆశ్చర్యమేమున్నది? దండనీతిలో నేర్పరి అయిన రాజు ధార్మికుడు కావటంలో ఆశ్చర్యమేమున్నది? అందంతోను తళుకు–బెళుకులందు ఉచ్ఛస్థితిలో వున్న యౌవనవతి అగు స్త్రీ పతివ్రతాలక్షణం లేనిదగుటలో ఆశ్చర్యమేమున్నది? నిరుపేద అయిన వ్యక్తి అప్పుడప్పుడు నేరములు చేయుటలో ఆశ్చర్యమేమున్నది? పైన తెలిపిన వాటిలో వేనికిని ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు.

నాత్మచ్ఛిద్రం పరే దద్యాద్విద్యాచ్ఛిద్రం పరస్య చ ।
గృహే కూర్మ ఇవాఙ్గాని పరభావఇ్చ లక్షయేత్ ॥15॥

నీయొక్క బలహీనతలను పరిశీలించు అవకాశం ఇతరులకు ఈయవద్దు. అవయవములన్నింటిని క్షేమంగా తన (వీపుభాగము) పెంకునందు దాచుకొను తాబేలు వలె ఇతరులను జాగ్రత్తగా ఎల్లప్పుడు కనిపెట్టుచుండాలి.

పాతాలతలవాసిన్యః ఉచ్చప్రాకారబాధితాః ।
యది నో చికురోచ్ఛేదః లభ్యన్తే కైః స్త్రియో న హి ॥16॥

స్త్రీలను పాతాళలోకమునకు కాపలా పెట్టినా, చుట్టు ఎత్తైన ప్రహరీ గోడలున్న చోట బంధించినా వెంట్రుకలు ఉన్నంతకాలం స్త్రీలు పొందదగిన వారుగానే ఉంటారు.

సమధర్మా హి మర్మజ్ఞ స్తీక్ష్ణః స్వజనకణ్టకః ।
న తథా బాధతే శత్రుః కృతవైరో బహిఃస్థితః ॥17॥

మనయొక్క బంధువులే మనకు శత్రువులు. ఎందుకనగా మనయొక్క కార్యకలాపములను చూస్తూ మనలోని బలహీనతలను కనిపెట్టుతుంటారు. అందుచే మనకు భయంకరమైన శత్రువు. బయటవున్న శత్రువు కూడా మనకు అంత హాని తలపెట్టలేదు.

స పణ్డితో యో హ్యనురఞ్జయే ద్వై మిష్టేన బాలం వినయేన శిష్టమ్ ।
అర్థేన నారీం తపసా హి దేవాన్ సర్వాంశ్చ లోకాంశ్చ సుసంగ్రహేణ ॥18॥

చిన్న పిల్లలను మధురపదార్థములతో, మంచివారిని వినయవిధేయతలతో సంతోషపెట్టేవాడే అసలైన పండితుడు. అట్లే స్త్రీలను సంపదలతోను, దేవతలను తపస్సుతోను, జనులందరిని యోగక్షేమములతోను సంతోషపెట్టాలి.

ఛలేన మిత్రం కలుషేణ ధర్మం పరోపతాపేన సమృద్ధిభావమ్ ।
సుఖేన విద్యాం పరుషేణ నారీం వాఞ్ఛన్తి వై యే న చ పణ్డితాస్తే ॥19॥

మోసగించి మిత్రుని జయించేవారు, పాపముల ద్వారా ధర్మమును పొందవలెనని కోరికగలవారు, ఇతరులను పీడించి ధనమును పొందవలెనని ప్రయత్నించేవారు, తేలికగా విద్యను పొందగోరేవారు, బలవంతంగా స్త్రీయొక్క ప్రేమను పొందగోరేవారు వీరు పండితులు కారు. (తెలివి తక్కువవారు).

ఫలార్థీ ఫలినం వృక్షం యశ్ఛిన్ద్యాద్ దుర్మతిర్నరః ।
నిష్కలం తస్య వై కార్యం తన్మూలం దోషమాప్నుయాత్ ॥20॥

మూలమును ఛేదించుటవలన మంచి పనిని తలబెట్టినా అది దోషంతో కూడినదగును. పండ్లతో నిండిన చెట్టును తెలివితక్కువవాడు మాత్రమే పండ్లను పొందుటకు ఆ చెట్టునే మొదటికంటూ నరికివేస్తాడు.

సాధనో హి తపస్వీ చ దూరతో వై కృతశ్రమః ।
మద్యపా స్త్రీ సతీత్యేవం విప్ర న శ్రద్దధామ్యహమ్ ॥21॥

ఓ బ్రాహ్మణుడా! చాల ప్రయత్నం చేసి తనకు కావలసినవి సాధించినా మానవుడు ఋషి అగుననుటలో నాకు నమ్మకం లేదు. మద్యపానమునకే అలవాటు పడిన స్త్రీ పాతివ్రత్యం ఎలా కాపాడుకోగలదు?

న విశ్వసేదవిశ్వస్తే మిత్రస్యాపి న విశ్వసేత్ ।
కదాచిత్కుపితం మిత్రం సర్వం గుహ్యం ప్రకాశయేత్ ॥22॥

విశ్వసనీయుడు కానివానియందు నమ్మకమును ఉంచరాదు. స్నేహితులనైనా నమ్మరాదు. కొన్ని సమయములందు తరువాతకాలమున వారికి కోపం వస్తే మన రహస్యములన్నింటిని బయటపెడతారు.

సర్వభూతేషు విశ్వాసః సర్వభూతేషు సాత్త్వికః ।
స్వభావమాత్మనా గుహ్యమేతత్సాధోర్హి లక్షణమ్ ॥23॥

సమస్తప్రాణుల యందు సాధారణమైన విశ్వాసం, మంచివాని లక్షణం. కాని సాధువుల లక్షణం తనయొక్క మనోభావములను ఎల్లప్పుడు రహస్యంగా ఉంచుకొనుటయే.

యస్మిన్కస్మిన్ కృతే కార్యే కర్తారమనువర్తతే ।
సర్వథా వర్తమానోఽపి ధైర్యబుద్ధిస్తు కారయేత్ ॥24॥

ఏ పని చేసిననూ అది చేసినవానిని వెంబడించును. ఏమి చేస్తున్నా నీయొక్క ధైర్యమును, తెలివితేటలను వదలకూడదు.

వృద్ధః స్త్రియో నవం మద్యం శుష్కం మాంసం త్రిమూలకమ్ ।
రాత్రౌ దధి దివా స్వప్నం విద్వాన్ షట్ పరివర్జయేత్ ॥25॥

తెలివిగలవాడు ఈ తెలుపబడు ఆరింటిని వదలిపెట్టాలి. అవి ఏవనగా – మైథునమునకు ముసలి స్త్రీలు, అప్పటికప్పుడు తీసిన సారా, ఎండిపోయిన మాంసం, రాత్రిళ్ళు పెరుగు, క్యారట్ దుంపలు, పగటినిద్ర వదలిపెట్టాలి.

విషం గోష్ఠీ దరిద్రస్య వృద్ధస్య తరుణీ విషమ్ ।
విషం కుశిక్షితా విద్యా అజీర్ణే భోజనం విషమ్ ॥26॥

బీదవానికి అతిథులసమూహం చేరుట విషం వంటిది (ఖర్చుతో కూడుకున్నది.) ముసలివానికి మంచి వయసులోవున్న స్త్రీని కలియుట విషం వంటిది. అనారోగ్యంతో కూడిన వానికి విజ్ఞానం, చదువుకొనుట విషం వంటిది. అరగకుండా తినుట కూడా విషతుల్యం.

ప్రియం దానమకుణ్ఠస్య నీచస్యోచ్చాసనం ప్రియమ్ ।
ప్రియం దానం దరిద్రస్య యూనస్య తరుణీ ప్రియా ॥27॥

తిరుగులేని ధైర్యంగలవానికి గౌరవం అనునది సంతోషదాయకం. దుర్మార్గునకు పరిపాలనను విస్మరించుట సంతోషం. పేదవానికి దానం ఈయబడిన కానుక సంతోషదాయకం. యౌవనవతి అయిన స్త్రీ యువకునికి సంతోషదాయకం.

అత్యమ్బుపానం కఠినాశనఞ్చ ధాతుక్షయో వేగవిధారణఞ్చ ।
దివాశయో జాగరణఞ్చ రాత్రౌ షడ్భిర్నరాణాం నివసన్తి రోగాః ॥28॥

మనుష్యులలో బలహీనతలకు, రోగములకు ఈ క్రింది కారణములు అవి ఏవనగా–మితిమీరి నీరుత్రాగుట, అజీర్ణంచేసే పదార్థములను తినుట, వీర్యం వృధా అవుట, మలమూత్రములను వెంటనే విసర్జించకుండుట, పగలు నిద్రించుట, రాత్రి ఎక్కువసేపు మేల్కొనుట.

బాలాతపశ్చాప్యతిమైథునఞ్చ శ్మశానధూమః కరతాపనఞ్చ ।
రజస్వలావక్త్రనిరీక్షణఞ్చ సుదీర్ఘమాయుస్త్వపి కర్షయేచ్చ ॥29॥

సూర్యోదయకాలపు సూర్యకిరణములు, మితిమీరిన మైథునం (స్త్రీ సాంగత్యం), శ్మశానం నుండి వెలువడిన పొగ, అరచేతులు పొడిగా వుండుట, వెచ్చగా వుండుట, బహిష్టురాలైన సమయమున స్త్రీని అదేపనిగా చూచుట, ఇవి అన్నీ మనిషియొక్క ఆయుర్దాయాన్ని క్షీణింపచేస్తాయి,

శుష్కం మాంసం స్త్రియో వృద్ధా బాలార్కస్తరుణం దధి ।
ప్రభాతే మైథునం నిద్రా సద్యః ప్రాణహరాణి షట్ ॥30॥

ఈ క్రింద తెలుపబడిన ఆరు మనిషి ప్రాణములను వెంటనే హరించివేస్తాయి. అవి ఏవనగా: ఎండిన మాంసం, ముసలి స్త్రీతో సంభోగం, ఉదయ సూర్యుడు, బాగుగా పులిసిన పెరుగు, ఉదయమున నిద్రపోవుట మరియు మైథునక్రియ (సంభోగం) జరుపుట.

సద్యః పక్వఘృతం ద్రాక్షా బాలా స్త్రీ క్షీరభోజనమ్ ।
ఉష్ణోదకం తరుచ్ఛాయా సద్యః ప్రాణకరాణి షట్ ॥31॥

ఈ క్రింద తెలుపబడిన ఆరు వస్తువులు ఎక్కువ బలమును చేకూరుస్తాయి. అవి ఏవనగా–అప్పటికప్పుడు తీసి కరిగించిన వెన్న, ద్రాక్ష పండ్లు, యౌవనం యొక్క తొలిదశలో వున్న స్త్రీతో సంభోగం, పాలకు సంబంధించిన ఆహార పదార్థం, వేడినీరు, బాగా విస్తరించిన చెట్టుయొక్క నీడ.

కూపోదకం వటచ్ఛాయా నారీణాఞ్చ పయోధరః ।
శీతకాలే భవేదుష్ణముష్ణకాలే చ శీతలమ్ ॥32॥

బావిలోని నీరు, మర్రిచెట్టు నీడ, స్త్రీ యొక్క వక్షోజములు ఈ మూడు శీతాకాలమున వెచ్చగను, వేసవికాలమున చల్లగను వుంటాయి.

సద్యోబలకరాస్త్రీణి బాలాభ్యఙ్గ సుభోజనమ్ ।
సద్యోబలహరాస్త్రీణి అధ్వా చ మైథునం జ్వరః ॥33॥

వెంటనే బలమునిచ్చేవి మూడు. అవి ఏవనగా – యువతి, నూనెతో స్నానం చేయుట, మంచి భోజనం చేయుట, బలహీనపరుచునవి మూడు ఏవనగా–ప్రయాణం, మైథునం, జ్వరం.

శుష్కం మాంసం పయో నిత్యం భార్యామిత్రైః సహైవ తు ।
న భోక్తవ్యం నృపైః సార్ధం వియోగం కురుతే క్షణాత్ ॥34॥

ఎండిపోయిన మాంసం, నీటితోను పాలతో తడుపబడినదానిని భార్య, స్నేహితులు, రాజు వీరి సమక్షములో తీసికొనరాదు. అలా తీసికొంటే వారితో విడిపోవుట ఖాయం.

కుచేలినం దంతమలోపధారిణం బహ్వాశినం నిష్ఠురవాక్యభాషిణమ్ ।
సూర్యోదయే హ్యస్తమయేఽపి శాయినం విముఞ్చతి శ్రీరపి చక్రపాణిమ్ ॥35॥

అలవాటుగా ఎల్లప్పుడు మాసిన వస్త్రములను ధరించినవాడు, పళ్ళయందు మురికి చేరినవాడు, ఎక్కువగా భుజించేవాడు, పరుషమైన (కఠినమైన) మాటలు మాట్లాడేవాడు, సూర్యోదయమునందు మరియు సూర్యాస్తమయమునందు నిద్రించేవాడు అతడు విష్ణువు అంతటివాడు అయినా (విష్ణువయినా) అతనిని సంపదలు వదలిపెడతాయి.

నిత్యం ఛేదస్తృణానాం ధరణివిలిఖనం పాదయోశ్చాపమార్ష్టి ।
ర్దన్తానామప్యశౌచం మలినవసనతా రూక్షతా మూర్ధజానామ్ ।
ద్వే సంధ్యే చాపి నిద్రా వివసనశయనం గ్రాసహాసాతిరేకః ।
స్వాఙ్గే పీఠే చ వాద్యం నిధనముపనయే త్కేశవస్యాపి లక్ష్మీమ్ ॥36॥

తరుచుగా గడ్డి కొరుకుట, బొటనివ్రేలుతో నేలపై వ్రాయుట, పాదములకు ఒరిపిడి పెట్టుట, పళ్ళు శుభ్రపరచుకొనకుండుట, మురికిబట్టలు ధరించుట, దిగంబరంగా పడుకొనుట, మితిమీరి భుజించుట, బిగ్గరగా నవ్వుట, అవయవముల మీద కొట్టుకొనుట లేక ఆసనం మీద కొట్టుకొనుట అనునవి విష్ణు భగవానుని అయినా సంపదలను నశింపచేస్తాయి.

శిరః సుధౌతం చరణౌ సుమార్జితౌ వరాఙ్గనాసేవనమల్పభోజనమ్ ।
అనగ్నశాయిత్వమపర్వమైథునం చిరప్రనష్టాం శ్రియయానయన్తి షట్ ॥37॥

చాలా కాలం క్రిందట పోగొట్టుకొనిన సంపదలు ఈ క్రింది ఆరు పనులు చేయుటవలన తిరిగివస్తాయి. తలకు శుభ్రంగా స్నానం చేయుట (శుభ్రంగా వుంచుట), పాదములు ఎల్లప్పుడు మచ్చలేకుండా పవిత్రంగా వుంచుకొనుట, మంచి స్త్రీలయొక్క సాంగత్యం పొందుట, పరిమితమైన పరిమాణంలో ఆహారం తీసికొనుట, దిగంబరుడు కాకుండా పక్కమీద పడుకొనుట, పండుగ రాత్రులు మినహా మిగతా రోజులలో సంభోగమందు పాల్గొనుట. ఈ ఆరింటి వలన పోయిన సంపదలు క్రమంగా తిరిగివస్తాయి.

యస్య తస్య చ పుష్పస్య పాణ్డురస్య విశేషతః ।
శిరసా ధార్యమాణస్య అలక్ష్మీః ప్రతిహన్యతే ॥38॥

దురదృష్టమును, ఆపదలను, తెల్లని పుష్పమును శిరస్సున ధరించి, పోగొట్టుకొనవచ్చును. అందునను తెల్లని పువ్వును ధరించిన వెంటనే కష్టములు, దరదృష్టం తొలగిపోతాయి.

దీపస పశ్చిమాచ్ఛాయా చ్ఛాయా శయ్యాసనస్య చ ।
రజకస్య తు యత్తీర్థమలక్ష్మీ స్తత్ర తిష్ఠతి ॥39॥

దురదృష్టం తరచుగా దీపంయొక్క వెనుకనీడయందు, మంచంయొక్క నీడ యందు, ఆసనం యొక్క నీడయందునూ, చాకలివాడు వుపయోగించిన నీటియందునూ నివసిస్తుంది.

బాలాతపః ప్రేతధూపః స్త్రీ వృద్ధా తరుణం దధి ।
ఆయుష్కామో న సేవేత తథా సమ్మార్జనీరజః ॥40॥

సూర్యోదయసమయమునందలి సూర్యకిరణములు, శ్మశానమునందు శవం కాలుతుండగా వచ్చే పొగయు, ముసలిస్త్రీతో సంభోగం, బాగా పులిసిన పెరుగు, చీపురుకట్ట నుండి వచ్చే దుమ్ము వీటిని దీర్ఘాయువును కోరేవాడు ఆశ్రయించరాదు.

గజాశ్వరథధాన్యానాం గవాంచైవ రజః శుభమ్ ।
అశుభఞ్చ విజానీయాత్ ఖరోష్ట్రాజావికేషు చ ॥41॥

ఏనుగులు, గుర్రములు, రథములు/ధాన్యంయొక్క, ఆవులు వీటి దుమ్ము (ధూళి) చాల శుభప్రదం. గాడిద యొక్క దుమ్ము అశుభకరం.

గవాం రజో ధాన్యరజో పుత్రస్యాంగభవం రజః ।
ఏతద్రజో మహాశస్తం మహాపాతకనాశనమ్ ॥42॥

గోవుల యొక్క దుమ్ము, ధాన్యముల యొక్క దుమ్ము, తన సొంతకుమారుని అవయవాలనుండి బయలువెడలిన దుమ్ము (మురికి) చాలా పవిత్రమైనవి. అవి మహాపాపములను కూడా పోగొడతాయి.

అజారజః ఖరరజో యత్తు సమ్మార్జనీరజః ।
ఏతద్రజో మహాపాపం మహాకిల్బిషకారకమ్ ॥43॥

మేక వలన కలిగే దుమ్ము, గాడిదవలన కలిగే దుమ్ము, చీపురువలన వచ్చే దుమ్ము అపవిత్రమైనవి మరియు మహాపాపమును కలుగచేస్తాయి.

శూర్పవాతో నఖాగ్రాంబు స్నానవస్త్రమృజోదకమ్ ।
మార్జనీరేణుః కేశామ్బు హన్తి పుణ్యం పురాకృతమ్ ॥44॥

ధాన్యం ఎగురవేయుటకు ఉపయోగించే చేట లేక బుట్ట నుండి వచ్చే గాలి, గోళ్ళ చివరినుండి కారే నీరు, స్నానమునకు ఉపయోగించుకుండనుండిగాని, బట్టనుండి కారే నీరు, చీపురు నుండి వెలువడే దుమ్ము కణములు, ఆరబెట్టుకున్న తలనుండి కారే నీరు, ఇవి అన్నియు పూర్వజన్మలో కూడబెట్టుకొనిన పుణ్యమును, మంచిని నశింపచేస్తాయి.

విప్రయోః విప్రవహ్న్యోశ్చ దంపత్యోః స్వామినోస్తథా ।
అన్తరేణ న గన్తవ్యం హయస్య వృషభస్య చ ॥45॥

ఒక వ్యక్తి ఇద్దరు బ్రాహ్మణుల మధ్యనుండి, బ్రాహ్మణునికీ, నిప్పునకూ మధ్యనుండి, భార్యాభర్తల మధ్యనుండి, ఇద్దరు గురువుల మధ్యనుండి, రెండు గుర్రముల మధ్యనుండి, రెండు ఎడ్ల మధ్య నుండి పోరాదు.

స్త్రీషు రాజాగ్నిసర్పేషు స్వాధ్యాయే శత్రుసేవనే ।
భోగాస్వేదేషు విశ్వాసం కః ప్రాజ్ఞః కర్తుమర్హతి ॥46॥

ఏ తెలివిగలవాడు స్త్రీల యందు, రాజులందు, నిప్పులందు, పాములందు, చదువునందు, శత్రువులయందు, ఇహలోకసుఖములందు ఎక్కువ నమ్మకం వుంచును? (వీటిని వేటినీ నమ్మదని భావం)

న విశ్వసేదవిశ్వస్తం విశ్వస్తే నాతివిశ్వసేత్ ।
విశ్వాసాద్భయముత్పన్నం మూలాదపి నికృన్తతి ॥47॥

నమ్మకం లేనివానిని నమ్మటం. నమ్మదగినవానినైనా అమితంగా నమ్మటం (గ్రుడ్డి నమ్మకం) తగదు. విశ్వాసం వలన భయం కలుగుతుంది. దాగియున్న విశ్వాసం వలన కలుగు భయం ఒక వ్యక్తిని మొదటికంటా నశింపచేస్తుంది.

వైరిణా సహ సంధాయ విశ్వస్థో యది తిష్ఠతి ।
స వృక్షాగ్రే ప్రసుప్తో హి పతితః ప్రతిబుధ్యతే ॥48॥

శత్రువులతో సంధి కుదుర్చుకొని సంతోషంగా వున్న వ్యక్తి చెట్టు పైకి ఎక్కి నిద్రపోయినవాడితో సమానం. అతడు క్రిందపడిన తరువాత మేల్కొంటాడు.

నాత్యన్తం మృదునా భావ్యం నాత్యన్తం క్రూరకర్మణా ।
మృదునైవ మృదుం హన్తి దారుణేనైవ దారుణమ్ ॥49॥

ఒక వ్యక్తి తమ చేష్టలతో ఎక్కువ మెత్తగా వుండరాదు. మిగుల పరుషంగానూ వుండరాదు. మెత్తదనం మెత్తదనంచేతనే అణగకొట్టబడుతుంది. పరుషత్వం పరుషత్వంచేతనే అణిచివేయబడుతుంది.

నాత్యన్తం సరలైర్భావ్యం నాత్యన్తం మృదునా తథా ।
సరలాస్తత్ర ఛిద్యన్తే కుబ్జాస్తిష్ఠన్తి పాదపాః ॥50॥

ఒక వ్యక్తి ఎల్లప్పుడు ముక్కుకు సూటిగా పోరాదు. అట్లని ఎక్కువ మెత్తగా వుండరాదు. తిన్నగా ఎదిగిన చెట్లను అడవి యందు నరికివేస్తారు. వంకరగావున్నవాటిని, పొట్టివాటిని అలాగే వుంచుతారు.

నమన్తి ఫలినో వృక్షాః నమన్తి గుణినో జనాః ।
శుష్కవృక్షాశ్చ మూర్ఖాశ్చ భిద్యన్తే న నమన్తి చ ॥51॥

మంచి గుణములు గల వ్యక్తులు పండ్లతో నిండిన చెట్ల వలె వంగి వుంటారు అనగా వినయవిధేయతలు కలిగివుంటారు. ఎండిన చెట్లు, మూర్ఖులు వంగరు. అందుకే నరకబడుతారు.

అప్రార్థితాని దుఃఖాని యథైవాయాన్తి యాంతి చ ।
మార్జార ఇవ లమ్భేత తథా ప్రార్థయతే నరః ॥52॥

దుఃఖములు కోరకుండనే వస్తాయి. అవి ఎట్లు వస్తాయో అట్లే తొలగుతాయి. పిల్లి తన ఆహారం కొరకు ముందుకు దూకినట్లు, వేటినైనా పొందగోరే మానవుడు సంతోషంతో ముందుకు వెళ్ళాలి.

పూర్వం పశ్చాచ్చరంత్యా ర్యే సదైవ బహుసమ్పదః ।
విపరీతమనార్యే చ యథేచ్ఛసి తథా చర ॥53॥

ఉదారస్వభావం కలిగియున్నవారి ముందు వెనుకల సంపదలు సంచరిస్తాయి. నీచమైన స్వభావం గలవారి పట్ల వ్యతిరేకంగా వుంటాయి. అందుచే నీవు నీకిష్టమొచ్చిన విధంగా వుండవచ్చును.

షట్కర్ణో భిద్యతే మన్త్రశ్చతుః కర్ణశ్చ ధార్యతే ।
ద్వికర్ణస్య తు మన్త్రస్య బ్రహ్మాప్యేకో న బుధ్యతే ॥54॥

(ఆరు చెవులలో) ముగ్గురు వ్యక్తులు ఒకచోట చేరి, తెలిసికొనిన మంత్రం వెంటనే అందరికీ తెలిసిపోతుంది. నాలుగు చెవులతో విన్నది (ఇద్దరు వ్యక్తులు) కొంతకాలం రహస్యంగా వుంటుంది. ఒకనియందు వున్న మంత్రం (రెండు చెవులు) బ్రహ్మకు కూడా అర్థంకాదు, తెలియదు.

తయా గవా కిం క్రియతే యా న దోగ్ధ్రీ న గర్భిణీ ।
కోఽర్థః పుత్రేణ జాతేన యో న విద్వాన్న ధార్మికః ॥55॥

ఆవు కట్టకపోయినా, పాలు ఇవ్వకపోయినా దానివల్ల ఏం ప్రయోజనం? పండితుడు కాని, విద్యనభ్యసించని, దాన ధర్మములు చేయని కుమారుని వలన ఏమి ప్రయోజనం?

ఏకేనాపి సుపుత్రేణ విద్యాయుక్తేన ధీమతా ।
కులం పురుషసింహేన చన్ద్రేణ గగనం యథా ॥56॥

విద్య, తెలివితేటలు, పరాక్రమం గల ఒక్క మంచి కొడుకుంటే ఆ కుటుంబం ఒక వెలుగు వెలుగుతుంది. చంద్రునితో కూడిన ఆకాశం వలె ప్రకాశిస్తుంది.

ఏకేనాపి సువృక్షేణ పుష్పితేన సుగంధినా ।
వనం సువాసితం సర్వం సుపుత్రేణ కులం యథా ॥57॥

సుగుణసంపదలుకలిగిన ఒక కుమారుడి వలన ఆ కుటుంబం అంతా పేరుగాంచినట్లు, ఒక మంచి సువాసన వెదజల్లే పువ్వులతో కూడిన చెట్టు వుంటే ఆ అరణ్యమంతయు సుగంధపరిమళంతో వెదజల్లబడి వుంటుంది, ఆహ్లాదకరంగా వుంటుంది.

ఏకో హి గుణవాన్పుత్రో నిర్గుణేన శతేన కిమ్ ।
చన్ద్రో హన్తి తమాంస్యేకో న చ జ్యోతిః సహస్రశః ॥58॥

నూరుమంది దుర్మార్గుల కంటె, గుణవంతుడయిన ఒక్క కుమారుడు చాలును. చంద్రుడు ఒక్కడే అయినా చీకటిని పారద్రోలుతున్నాడు. వేలకొలది నక్షత్రములు వున్నా చీకటిని పారద్రోలలేవు.

లాలయేత్పఞ్చ వర్షాణి దశవర్షాణి తాడయేత్ ।
ప్రాప్తే తు షోడశే వర్షే పుత్రం మిత్రవదాచరేత్ ॥59॥

పిల్లవానిని (కుమారుని) అయిదు సంవత్సరములు వచ్చేవరకు గారాబం చేసి లాలించాలి. పది సంవత్సరముల వరకు కొట్టి అయినా భయభక్తులతో మెలుగునట్లు చేయాలి. పదహారు సంవత్సరములు రాగానే పుత్రుని మిత్రుని వలె గౌరవించాలి.

జాయమానో హరేద్దారాన్ వర్ధమానో హరేద్ధనమ్ ।
మ్రియమాణో హరేత్ప్రాణాన్నాస్తి పుత్రసమో రిపుః ॥60॥

కుమారుని మించిన శత్రువును నీవు కానరావు. ఎందుకనగా పుట్టుకతోనే భార్యను దూరం చేస్తాడు. (అనగా భార్యకు భర్తపై ప్రేమ తగ్గి పుత్రుని పై హెచ్చుతుంది) ఆ కుమారుడు పెరుగుతున్నకొలది ద్రవ్యమును హరిస్తాడు (ఖర్చు ఎక్కువవుతుంది.) అనుకోకుండా అతడు మరణిస్తే తండ్రి ప్రాణములను కూడా హరిస్తాడు.

కేచిన్ మృగముఖా వ్యాఘ్రాః కేచిద్వ్యాఘ్రముఖా మృగాః ।
తత్స్వరూపపరిజ్ఞానే హ్యవిశ్వాసః పదే పదే ॥61॥

ఈ ప్రపంచంలో కొంతమంది లేడిముఖం గల పులులు. మరి కొంత మంది పులిముఖం గల లేళ్ళు. వారి స్వరూపమును కనిపెట్టుటకు వారిని మాటిమాటికి నమ్మకుండుటయే మేలు.

ఏకః క్షమవతాం దోషో ద్వితీయో నోపపద్యతే ।
యదేనం క్షమయా యుక్తమశక్తం మన్యతే జనః ॥62॥

ఓర్పుగల వారియందు, క్షమతో కూడిన వారియందు ఒకే ఒక తప్పు కనబడుతున్నది. జనులు, లోకులు అట్టి వారిని అసమర్థులుగా జమ కడతారు.

ఏతదేవానుమన్యేత భోగాః హి క్షణభంగినః ।
స్నిగ్ధేషు చ విదగ్ధస్య మతయో వై హ్యనాకులాః ॥63॥

సుఖసంతోషములు అనిత్యములు. ఇదియే మంచిది అనుకుంటే నిపుణుల యొక్క మొగ్గు తమ స్నేహితులను కూడా ప్రభావితం చేయలేదు.

జ్యేష్ఠః పితృసమో భ్రాతా మృతే పితరి శౌనక ।
సర్వేషాం స పితా హిస్యాత్సర్వేషామనుపాలకః ॥64॥

ఓ శౌనకా! తండ్రి మరణిస్తే అతని స్థానమును పెద్దకుమారుడు (అన్నగారు) ఆక్రమిస్తాడు. అతడు అందరిని తండ్రి వలె కాపాడి పోషించాలి.

కనిష్ఠేషు చ సర్వేషు సమత్వేనానువర్తతే ।
సమోపభోగజీవేషు యథైవ తనయేషు చ ॥65॥

తన యొక్క తమ్ముళ్ళనందరిని నిష్పక్షపాత బుద్ధితో చూడాలి. వారికి తమ తండ్రి అందించే విధంగా అన్ని సుఖములను అందించాలి. తన కుమారులను చూచుకొనునట్లు చూడాలి.

బహూనామల్పసారాణాం సముదాయో హి దారుణః ।
తృణైరావేష్టితా రజ్జుస్తయా నాగోఽపి బధ్యతే ॥66॥

అంత విలువలేని వస్తువులు కూడా ఒకచోట చేరి అద్భుతమైన పనులు చేస్తాయి. గడ్డి పరకలు ఒక్కటిగా చేరి, త్రాడుగా మారి, ఏనుగును సైతం బంధిస్తున్నాయి.

అపహృత్య పరస్వం హి యస్తు దానం ప్రయచ్ఛతి ।
స దాతా నరకం యాతి యస్యార్థస్తస్య తత్ఫలమ్ ॥67॥

ఒక వ్యక్తి మరొకనివద్ద ధనమును దోచుకొని, ఆ ధనమును దానధర్మములకు ఖర్చు పెట్టినా అతడు తప్పక నరకమునకు పోతాడు. ఆ దానఫలితము మాత్రం అసలు ద్రవ్యం యొక్క యజమానికే దక్కుతుంది.

దేవద్రవ్యవినాశేన బ్రహ్మస్వ హరణేన చ ।
కులాన్యకులతాం యాన్తి బ్రాహ్మణాతిక్రమేణ చ ॥68॥

దేవుని ధనమును నాశనం చేయుట, ఆలయ ఆస్తులను నాశనం చేయుట, బ్రాహ్మణులను దోచుకొనుట, బ్రాహ్మణులను గౌరవించకుండుట మొదలగువాటివలన కుటుంబములు నాశనమవుతున్నాయి.

బ్రహ్మఘ్నే చ సురాపే చ చౌరే భగ్నవ్రతే తథా ।
నిష్కృతిర్విహితా సద్భిః కృతఘ్నే నాస్తి నిష్కృతిః ॥69॥

బ్రాహ్మణుని చంపినవానికి, కల్లు త్రాగినవానికి, దొంగతనం చేసేవానికి, ఆడినమాట నిలబెట్టుకోని వానికి, కొన్ని ప్రాయశ్చిత్తకర్మలను విధించారు. కృతఘ్నుడికి ఎటువంటి ప్రాయశ్చిత్తములు లేవు.

నాశ్నన్తి పితరో దేవాః క్షుద్రస్య వృషలీపతేః ।
భార్యాజితస్య నాశ్నన్తి యస్యాశ్చోపపతిర్గృహే ॥70॥

నీచప్రకృతిగలవాని వలన ఈయబడిన తర్పణములను పితృదేవతలు గాని, దేవతలు గాని స్వీకరించరు. తక్కువజాతి స్త్రీని వుంచికొనినవాడును, తన భార్యకు బానిసగా వుండువాడును, తన సొంత ఇంటియందే తన భార్య ఇతర పురుషులతో సంభోగించుటకు స్వేచ్ఛనిచ్చేవాడు సమర్పించిన తర్పణములు కూడా స్వీకరించరు.

అకృతజ్ఞమనార్యఞ్చ దీర్ఘరోషమనార్జవమ్ ।
చతురో విద్ధి చాణ్డాలాన్ జాత్యా జాయేత పఞ్చమః ॥71॥

విశ్వాసం లేనివాడు, నీచమైన గుణములు కలవాడు. అడవి కోడిని చాలా కాలం పెంచేవాడు, క్రూర స్వభావం కలవాడు, ఈ నలుగురు అసలైన చండాలురు. అయిదవవాడు పుట్టుకతో చండాలుడు.

నోపేక్షితవ్యో దుర్బుద్ధిః శత్రురల్పోఽ ప్యవజ్ఞయా ।
వహ్నిరల్పోఽ ప్యసంగ్రాహ్యః కురుతే భస్మసాజ్జగత్ ॥72॥

అంత ప్రాముఖ్యతలేని శత్రువునైనా చెడు ప్రవర్తన, చెడు కోరికలు కలవాడగుట వలన అజాగ్రత్తతో వదలి వేయరాదు. నిప్పురవ్వ చిన్నదైననూ వెంటనే ఆర్పకపోతే మొత్తం లోకములనే దహించివేస్తుంది.

నవే వయసి యః శాంతః స శాన్త ఇతి మే మతిః ।
ధాతుషు క్షీయమాణేషు శమః కస్య న జాయతే ॥73॥

యౌవనంలో ప్రశాంతంగా ఉన్నవాడే ప్రశాంతుడని నా అభిప్రాయం. శక్తి ఉడిగిన తరువాత ఎవరిలోనైనా శాంతమే ఉంటుంది.

పంథాన ఇవ విప్రేన్ద్ర సర్వ సాధారణాః శ్రియః ।
మదీయా ఇతి మత్వా వై న హి హర్షయుతో భవ ॥74॥

ఓ బ్రాహ్మణోత్తములారా! సంపదలు జనులు నడుచు మార్గం వలె అందరికి చెందినవి. 'ఇదినాది' అను భావంతో ఉబ్బిపోయి గర్వించకు.

చిత్తాయత్తం ధాతువశ్యం శరీరం చిత్తే నష్టే ధాతవో యాన్తి నాశమ్ ।
తస్మాచ్చిత్తం సర్వదా రక్షణీయం స్వస్థే చిత్తే ధాతవః సంభవన్తి ॥75॥

ప్రాణాధారమైన స్రవింపచేయు ధాతువులపై ఈ శరీరం ఆధారపడియున్నది. మరియు మనస్సుమీద కూడా ఆధారపడియున్నది. మనస్సు సరిగా లేకపోతే ప్రాణాధారకద్రవం కూడా నశిస్తుంది. కావున మనస్సును జాగ్రత్తగా వుంచుకోవాలి. మనస్సు సరిగా వుంటే మిగిలిన ధాతువులన్నియు బాగుగా పనిచేస్తాయి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే బృహస్పత్యుక్త నీతిసారం నిరూపణమ్ నామ చతుర్దశాధికశతతమోఽ ధ్యాయః ॥114॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు బృహస్పతి చెప్పిన నీతిసారం అనే పేరుగల నూట పద్నాల్గవ అధ్యాయం సమాప్తం.



పఞ్చదశాధికశతతమోఽధ్యాయః – నూట పదిహేనవ అధ్యాయం
శౌనకోక్త నీతిసారాది వర్ణనమ్ – శౌనకుడు చెప్పిన నీతిసారం

సూత ఉవాచ – సూతుడు చెప్పాడు.

కుభార్యాఞ్చ కుమిత్రఞ్చ కురాజానం కుపుత్రకమ్ ।
కుకన్యాఞ్చ కుదేశఞ్చ దూరతః పరివర్జయేత్ ॥1॥

నిజాయితీ లేని భార్యకు, మోసగాడు అయిన స్నేహితునకు, దుష్టరాజునకు, అవిధేయతతో కూడిన కుమారునకు, నీచమైన కుమార్తెకు, సంక్షోభంలో పడిన రాజ్యమునకు దూరంగా వుండాలి.

ధర్మః ప్రవ్రజితస్తపః ప్రచలితం సత్యఞ్చ దూరంగతం
పృథ్వీ వంధ్యఫలా జనాః కపటినో లౌల్యే స్థితా బ్రాహ్మణాః ।
మర్త్యాః స్త్రీవశగాః స్త్రియశ్చ చపలా నీచా జనా ఉన్నతా
హా కష్టం ఖలు జీవితం కలియుగే ధన్యా జనా యే మృతాః ॥2॥

అయ్యో! కలియుగంలో జీవించుట ఎంత దుర్భరం? ఎందుకనగా ధర్మం సన్యసించింది. తపస్సు చాల కొద్ది కాలమే కొనసాగుతున్నది. సత్యం విదేశములకు బహిష్కరింపబడింది. భూమి (నేల) బీడు అవుతోంది. జనులు మోసగాండ్రులయినారు. బ్రాహ్మణులు అధికమైన ఆకలితో వుంటారు. పురుషులు స్త్రీలోలురై వుంటారు. స్త్రీలు చపలచిత్తులై, అవిధేయలై చెప్పినట్లు విననివారుగా వుంటారు. మరియు నీచులు ఉన్నతస్థితికి ఎదుగుతారు. చనిపోయినవారే ధన్యులు కదా! అదృష్టవంతులు కదా!

ధన్యాస్తే యే న పశ్యన్తి దేశభఙ్గం కులక్షయమ్ ।
పరచిత్తగతాన్దారాన్పుత్రం కువ్యసనే స్థితమ్ ॥3॥

తన కుటుంబ నాశనమును, తమ యొక్క భూములు శిథిలమగుటను, పరపురుషులతో తమ భార్యలు సరసములాడుటను, అపకీర్తికి దారితీయు పాపపు పనులయందు తమ కుమారులు పాలు పంచుకొనుట మొదలగువాటిని చూడకుండా మరణించుట అదృష్టం కదా!

కుపుత్రే నివృత్తిర్నాస్తి కుభార్యాయాం కుతో రతిః ।
కుమిత్రే నాస్తి విశ్వాసః కురాజ్యే నాస్తి జీవితమ్ ॥4॥

దుర్మార్గుడైన కుమారునితో సంతోషం లేదు. నిజాయితీ లేని భార్యతో రమించటంలో ఆనందం లేదు. మోసగాడు అయిన స్నేహితుని యందు నమ్మకం కుదరదు. కష్టములతో కూడిన రాజ్యమునందు ప్రశాంతజీవనం ఎలా సాగుతుంది?

పరాన్నఞ్చ పరస్వఞ్చ పరశయ్యాః పరస్త్రియః ।
పరవేశ్మని వాసశ్చ శక్రాదపి శ్రియం హరేత్ ॥5॥

ఇతరుల నుండి భిక్షగా పొందిన అన్నం, ఇతరుల నుండి దోచుకున్న సొమ్ము, ఇతరుల పక్కను ఆశ్రయించుట, ఇతరుల భార్యతో లైంగికమైన కార్యకలాపములలో పాల్గొనుట, ఇతరుల ఇంటియందు నివసించుట, మొదలగు వాని వలన ఇంద్రుడు అంతటివాడు కూడా తన ఐశ్వర్యమును పోగొట్టుకొంటాడు.

ఆలాపాద్ గాత్రసంస్పర్శాత్సంసర్గాత్ సహ భోజనాత్ ।
ఆసనాచ్ఛయనాద్యానాత్పాపం సంక్రమతే నృణామ్ ॥6॥

సంభాషణలవలన, ఒకరినొకరు తాకుటవలన, తరుచుగా కలియుటవలన, కలసి భుజించుటవలన, ఒకచోట కూర్చునుటవలన, ఒకచోట పడుకొనుట వలన, కలసి ప్రయాణించుట వలన పాపం ఒక వ్యక్తి నుండి మరియొక వ్యక్తికి సంక్రమిస్తుంది.

స్త్రియో నశ్యన్తి రూపేణ తపః క్రోధేన నశ్యతి ।
గావో దూరప్రచారేణ శూద్రాన్నేన ద్విజోత్తమః ॥7॥

స్త్రీలు తమ అందం వలన నాశనమవుతారు. కోపం వలన తపస్సు నశిస్తుంది. ఎక్కువగా విస్తరించుట వలన మార్గం నశిస్తుంది. పవిత్రమైన బ్రాహ్మణులు శూద్రుల భోజనం చేయుటవలన నశిస్తారు.

ఆసనాదేకశయ్యాయా భోజనాత్పంక్తిసఙ్కరాత్ ।
తతః సంక్రమతే పాపం ఘటాద్ ఘట ఇవోదకమ్ ॥8॥

ఒకేచోట కూర్చొనుటవలన, ఒకే పక్కమీద పడుకొనుటవలన, కలిసి భోజనం చేయుటవలన, వరుస క్రమమును తప్పించుటవలన పాపం ఒక వ్యక్తినుండి మరియొక వ్యక్తికి, ఒక కుండ నుండి మరియొక కుండకు నీరు మారునట్లు మారుతుంటుంది. ఒక వ్యక్తి పాపం మరియొకరికి అంటుకొంటుంది.

లాలనే బహవో దోషాస్తాడనే బహవో గుణాః ।
తస్మాచ్ఛిష్యఇ్చ పుత్రఇ్చ తాడయేత్ న తు లాలయేత్ ॥9॥

లాలనలో చాల దోషములు, తాడనమునందు చాల గుణములు ఉంటాయి. అందుచే శిష్యులను, పుత్రులను కొట్టవలెనే గాని గారాబం చేయరాదు.

అధ్వా జరా దేహవతాం పర్వతానాం జలం జరా ।
అసంభోగశ్చ నారీణాం వస్త్రాణాం ఆతపో జరా ॥10॥

దూరపుబాట మనిషికి ముసలితనం, పర్వతములకు నీరు ముసలితనం. సంభోగంలేని స్త్రీలకు ఆ వయసు ముసలితనం. బట్టలకు సూర్యరశ్మి ముసలితనం.

అధమాః కలిమిచ్ఛన్తి సంధిమిచ్ఛన్తి మధ్యమాః ।
ఉత్తమా మానమిచ్ఛన్తి మానో హి మహతాం ధనమ్ ॥11॥

నీచులు కలహం కోరుతారు. మధ్యములు సంధిని కోరుతారు. ఉత్తములు మంచి గౌరవమును కోరుతారు. నిశ్చయంగా గౌరవం అందరిచేత పొగడబడుచున్నది. అదియే గొప్ప ఆస్తి.

మానో హి మూలమర్థస్య మానే సతి ధనేన కిమ్ ।
ప్రభ్రష్టమానదర్పస్య కిం ధనేన కిమాయుషా ॥12॥

మర్యాద ధనమునకు మూలం. మర్యాద పొందితే ధనమును పొందినట్లే. గౌరవం మర్యాదలు పోగొట్టుకొన్నవానికి సంపదల వలన గాని, ఎక్కువ కాలం జీవించుటవలన గాని ఏమి ప్రయోజనం?

అధమా ధనమిచ్ఛన్తి ధనమానౌ హి మధ్యమాః ।
ఉత్తమా మానమిచ్ఛన్తి మానో హి మహతాం ధనమ్ ॥13॥

అధములు ఎల్లప్పుడు ధనమును కోరుతారు. మధ్యములు ధనమును, మర్యాదను కోరుతారు. ఉత్తములు మర్యాదను మాత్రమే కోరుతారు. వాస్తవంగా గౌరవం గొప్పవారికి ఒక అదనపు ఆస్తి.

వనేఽపి సింహా న నమన్తి కర్ణం బుభుక్షితా నాంశనిరీక్షణఞ్చ ।
ధనైర్విహీనాః సుకులేషు జాతా న నీచకర్మాణి సమారభన్తి ॥14॥

అడవిలో సింహములు విన్నపం చేస్తున్నట్లు తమ చెవులను వంచుకోవు. ఆకలి వేస్తున్నా తనవంతు ఆహారమునకు నిరీక్షించవు. ఉత్తమజన్మ పొందినవారు ధనం లేకపోయినప్పటికి నీచ కర్మలకు దిగరు.

నాభిషేకో న సంస్కారః సింహస్య క్రియతే వనే ।
నిత్యమూర్జితసత్త్వస్య స్వయమేవ మృగేన్ద్రతా ॥15॥

అరణ్యము నందు సింహమునకు పట్టాభిషేకం గాని, సంస్కారం గాని చేయబడవు. జంతువులన్నిటికి ప్రభువు అగుటకు దానికి వారసత్త్వపు పరాక్రమం వుంటుంది. అందుచే స్వయంగా మృగరాజు అవుతుంది.

వణిక్ప్రమాదీ భృతకశ్చ మానీ భిక్షుర్విలాసీ హ్యధనశ్చ కామీ ।
వరాఙ్గనా చాప్రియవాదినీ చ న తే చ కర్మాణి సమారభన్తి ॥16॥

ఈ క్రిందివారిలో ఎవరును అద్భుతమైన పనులు చేయరు. తప్పులు చేసే వ్యాపారి, అధికమైన గర్వంగల సేవకుడు, విలాసములకు అలవాటుపడిన సాధువు, ధనం లేని కాముకుడు (వ్యభిచారి), శ్రేష్టమైన అవయవములు కలిగినా పరుషంగా మాట్లాడే స్త్రీ, వీరు అద్భుతములు చేయలేరు.

దాతా దరిద్రః కృపణోఽర్థయుక్తః పుత్రోఽవిధేయః కుజనస్య సేవా ।
పరోపకారేషు నరస్య మృత్యుః ప్రజాయతే దుశ్చరితాని పఞ్చ ॥17॥

ప్రపంచంలో మనం ఎదుర్కొనే అసంగతమై, పరస్పరవిరుద్ధమైన పరిస్థితులు అయిదు రకములు. దానం చేయదలచి దరిద్రుడగుట, ఐశ్వర్యంతో కూడినవాడు లోభి అగుట, అవిధేయత గల కుమారుడు, మూర్ఖునకు

బలవంతంగా సేవ చేయవలసివచ్చుట, ఇతరులకు సేవచేసే వ్యక్తులు మరణించుట – ఈ అయిదింటిని మనం లోకంలో ఎదుర్కొంటున్నాం.

కాన్తావియోగః స్వజనాపమానం ఋణస్య శేషః కుజనస్య సేవా ।
దారిద్ర్యభావాద్విముఖాశ్చ మిత్రా వినాగ్నినా పఞ్చ దహన్తి తీవ్రాః ॥18॥

నిప్పు లేకుండా దహించివేసేవి ఈ క్రింది అయిదు విషయములు:– భార్యావియోగం, బంధువుల నుండి అవమానం, ఇంకను తీర్చవలసిన అప్పు (మిగిలినది), తక్కువ వాడయిన నీచునకు సేవచేయుట, పేదరికమునందు స్నేహితులు వదలిపెట్టుట, (ఒంటరి వానిని చేయుట) ఈ అయిదు విషయములు మనిషిని నిప్పు లేకుండానే దహించి వేస్తాయి.

చిన్తాసహస్రేషు చ తేషు మధ్యే చిన్తాశ్చతస్రోఽప్యసిధారతుల్యాః ।
నీచాపమానం క్షుధితం కలత్రం భార్యా విరక్తా సహజోపరోధః ॥19॥

మనసును కలతపరచు వెయ్యి చింతలు కంటె నాలుగు అత్యంతబాధాకరమైనవి. అంతేకాదు అవి ఖడ్గం యొక్క పదునైన అంచులు, తక్కువ కులంలో పుట్టినవారి నుండి అవమానం, ఆకలితో బాధపడుచున్న భార్య, వైరాగ్యమును పూనిన భార్య మరియు సోదరుల నుండి ఉపద్రవం (బాధ పెట్టుట) – ఈ నాలుగు సహించరానివి.

వశ్యశ్చ పుత్రోఽర్థకరీ చ విద్యా అరోగితా సజ్జనసఙ్గతిశ్చ ।
ఇష్టా చ భార్యా వశవర్తినీ చ దుఃఖస్య మూలోద్ధరణాని పఞ్చ ॥20॥

దుఃఖమును సమూలంగా పెరకివేయునవి అయిదు: అవి ఏవనగా, విధేయత గల కుమారుడు, డబ్బు సంపాదించుటకు వీలైన చదువు, అనారోగ్యం లేకుండుట, మంచివారితో సాంగత్యం, తనంతట తాను వశమందుండి ప్రేమించే భార్య. ఈ అయిదు దుఃఖమును పోగొట్టేవి.

కురఙ్గమాతఙ్గపతఙ్గభృఙ్గా మీనా హతాః పఞ్చభిరేవ పఞ్చ ।
ఏకః ప్రమాథీ స కథం న ఘాత్యో యః సేవతే పఞ్చభిరేవ పంచ ॥21॥

లేడి, ఏనుగు, బట్టలు తినెడి చిమ్మెట పురుగు, తేనెటీగ, మరియు చేప ఈ అయిదు వాటి జ్ఞానేంద్రియములకు లోబడి నశిస్తున్నాయి. పంచేంద్రియాలతో అయిదింటినీ సేవించేవాడొక్కడే వాటిని అణిచివేయగలవాడు కూడా అణిచివేయదగినవాడే.

అధీరః కర్కశః స్తబ్ధః కుచేలః స్వయమాగతః ।
పఞ్చ విప్రాః న పూజ్యన్తే బృహస్పతిసమా యది ॥22॥

విద్య యందు బృహస్పతితో సమానమైప్పటికీ ఈ అయిదు విధములైన బ్రాహ్మణులను ఎవరూ పూజించరు. వారు ఎవరనగా – ఓర్పు లేనివాడు, కఠినంగా ప్రవర్తించేవాడు, అచేతనుడును, మాసిన బట్ట కట్టినవాడు, పిలవక పోయినా వచ్చేవాడు, వీరిని పూజించరు.

ఆయుః కర్మ చరిత్రఞ్చ విద్యా నిధనమేవ చ ।
పఞ్చైతాని వివిచ్యన్తే జాయమానస్య దేహినః ॥23॥

ఈ క్రింది అయిదు ప్రతి ఒక్కనికి పుట్టుకతోనే నిర్ణయించబడినవి. ఆయుర్దాయం తన జీవితంలోని కార్యకలాపములు, నడువడి, విద్య మరియు మరణకాలం.

పర్వతారోహణే తోయే గోకులే దుష్టనిగ్రహే ।
పతితస్య సముత్థానే శస్తా హ్యేతే గుణాః స్మృతాః ॥24॥

పర్వతమును ఎక్కునపుడు బాధపడుతున్నవారికి, నీటిలో పూర్తిగా మునిగిపోయినవారికీ ఆవులు, ఎడ్ల యొక్క బారినపడి గాయపడినవారికీ, దుర్మార్గుల చేత పట్టుకొనబడినవారికీ, ఆత్మకు సంబంధించిన బాధ కలిగినవారికీ సహాయం చేయుట, సంతోషకరం.

అభ్రచ్ఛాయా ఖలే ప్రీతిః పరనారీషు సఙ్గతిః ।
పంచైతే హ్యస్థిరా భావా యౌవనాని ధనాని చ ॥25॥

ఈ క్రింద చెప్పబడినవి స్థిరంగా ఎక్కువ కాలం వుండవు. అవి ఏవనగా:– మేఘముల యొక్క నీడ, దుర్మార్గుని యొక్క సంతోషభావములు, ఇతరుల భార్యతో చనువు, యౌవనం మరియు సంపదలు.

అస్థిరం జీవితం లోకే హ్యస్థిరం ధనయౌవనమ్ ।
అస్థిరం పుత్రదారాద్యం ధర్మః కీర్తిర్యశః స్థిరమ్ ॥26॥

ఈ లోకములో జీవనం అస్థిరం. యౌవనం, సంపదలు, అస్థిరములు. కుమారులు, భార్యలు అస్థిరములు. కాని ధర్మం, కీర్తి ప్రతిష్ఠలు మాత్రం స్థిరమైనవి.

శతం జీవితమత్యల్పం రాత్రిస్తస్యార్ధహారిణీ ।
వ్యాధిశోకజరాయాసైరర్ధం తదపి నిష్ఫలమ్ ॥27॥

నూరు సంవత్సరముల జీవితం కూడా చాల తక్కువే. ఎందుకనగా అందులో సగభాగం రాత్రులు పోతుంది. మిగతా సగభాగం రోగములతోనూ, దుఃఖములతోనూ, ఆయాసప్రయాసలతోనూ. ముసలితనం ప్రయోజనం లేకుండా గడిచిపోతుంది.

ఆయుర్వర్షశతం నృణాం పరిమితం రాత్రౌ తదర్ధం హృతం
తస్యార్ధస్థితకిఞ్చిదర్ధం మధికం బాలస్య కాలే హృతమ్ ।
కించిద్ బంధువియోగ దుఃఖమరణైః భూపాల సేవాగతం
శేషం వారితరంగగర్భచపలం మానేనకి మానినామ్ ॥28॥

మానవుని యొక్క జీవన పరిమాణం నూరు సంవత్సరములుగా చెప్పారు. ఇది చాలా తక్కువ. అందులో సగభాగం రాత్రులుగా గడుస్తున్నది. మిగతా సగంలో సగం చిన్న పిల్లవానిగా, బాల్యంతోను లేక విడిపోవుట, బంధువుల మరణం, రాజుగారి సేవలో దుఃఖిస్తారు. అట్టి పరిస్థితులలో మనకు గౌరవం, గొప్పతనం ఎలా కలుగుతుంది?

అహో రాత్రమయో లోకే జరారూపేణ సఞ్చరేత్ ।
మృత్యుర్గ్రసతి భూతాని పవనం పన్నగో యథా ॥29॥

పగళ్ళు, రాత్రిళ్ళు, ముసలితనం అనే ముసుగులో (ప్రత్యేక దుస్తులతో) అడ్డముగా పోతున్నవి. పాము గాలిని తీసికొనినట్లు ప్రాణులకు మృత్యువు మ్రింగివేస్తున్నది.

గచ్ఛతస్తిష్ఠతో వాపి జాగ్రతః స్వపతో న చేత్ ।
సర్వసత్త్వహితార్థాయ పశోరివ విచేష్టితమ్ ॥30॥

నడుచుచున్ననూ, నిలబడియున్ననూ, మేల్కొనియున్ననూ, నిద్రించుచున్ననూ మన కార్యకలాపములు తోటి మానవుల యొక్క సేవ కొరకు ఉపయోగపడకపోతే అవి పశువుల యొక్క పనుల కంటె భిన్నమైనవి కావు.

అహితహితవిచారశూన్యబుద్ధేః శ్రుతిసమయే బహుభిర్వితర్కితస్య ।
ఉదరభరణమాత్రతుష్టబుద్ధేః పురుషపశోః పశోశ్చ కో విశేషః ॥31॥

మంచి చెడులకు తారతమ్యమును తెలిసికొనే విచక్షణా జ్ఞానంలేని మానవుడు రెండు కాళ్ళ పశువు. అతనికి మామూలు పశువునకు తేడా ఏమిటి? అట్లే వేదమన్త్రములయొక్క విషయమును గురించి వేదపండితులతో పరిసమాప్తి గాని అనవసర వాదనలకు దిగువాడు, మరియు తన యొక్క పొట్టను తిండితో సంపూర్ణంగా నింపుకొని తృప్తిపడువాడును పశువుతో సమానం.

శౌర్యే తపసి దానే చ యస్య న ప్రథితం యశః ।
విద్యాయామర్థలాభే వా మాతురుచ్చార ఏవ సః ॥32॥

శౌర్యము నందు మచ్చలేని కీర్తిని పొందనివాడును, తపస్సునందు దానమునందు పేరు గడించనివాడును, విద్యయందు సంపదలను ప్రోగుచేయుట యందు ఆసక్తి లేనివాడును తనతల్లి యొక్క మలము కంటె వేరుకాడు.

సజ్జీవితం క్షణమపి ప్రథితం మనుష్యైర్విజ్ఞానవిక్రమయశోభిరభగ్నమానైః ।
తన్నామ జీవితమితి ప్రవదన్తి తజ్జ్ఞాః కాకోఽపి జీవతి చిరఞ్చ బలిఞ్చ భుంక్తే ॥33॥

ఒక క్షణకాలం మంచిగా జీవించినా దానిని తెలిసినవారు మంచిజీవితంగా భావిస్తారు. మంచి విజ్ఞానంతోను, పరాక్రమంతోను, కీర్తితోను, నిరాదరణ పరుచని జనులతోను వుండాలి. కాకి కూడా తర్పణములను, పిండములను సేవిస్తూ చాలాకాలం జీవిస్తుంది.

కిం జీవితేన ధనమానవివర్జితేన మిత్రేణ కిం భవతి వేతి సశంకితేన ।
సింహవ్రతఞ్చరత గచ్ఛత మావిషాదం కాకోఽపి జీవతి చిరఞ్చ బలిఞ్చ భుంక్తే ॥34॥

సంపదలు, గౌరవం లేని జీవితమును గడుపుట ఎలా? నమ్మవచ్చునా నమ్మకూడదా అను అనుమానం కలిగించే స్నేహితుని వలన ప్రయోజనమేమి? ఓయి! సింహవ్రతమును ఆచరించు ముందుకు నడువు. దుఃఖించకు, కాకి చాలా కాలం జీవిస్తుంది పిండములను తింటూ. ఏమి ప్రయోజనం?

యో వాత్మనీహ న గురౌ న చ భృత్యవర్గే దీనే దయాం న కురుతే న చ మిత్రకార్యే ।
కిం తస్య జీవితఫలేన మనుష్యలోకే కాకో౽పి జీవతి చిరఞ్చ బలిఞ్చ భుంక్తే ॥35॥

ఒక మనిషి తనను తాను దయాహృదయంతో రక్షించుకొనక, సహాయం చేసికొనక, తన గురువులకు, సేవకులకు, బీదజనులకు, స్నేహితులకు సహాయం చేయక జీవిస్తే అతని జీవితసాఫల్యమేమి? కాకి కూడా చాలాకాలం పిండములను తింటూ జీవించి ఏమి ప్రయోజనము?

యస్య త్రివర్గశూన్యాని దినాన్యాయాన్తి యాన్తి చ ।
స లౌహకారభస్త్రేవ శ్వసన్నపి న జీవతి ॥36॥

ధర్మార్థకామమోక్షములు లేక రోజులు గడిపే వ్యక్తి జీవితం కంసాలివాని కొలిమి తిత్తివంటిది. గాలి పీలుస్తున్నా బ్రతికినట్లు కాదు.

స్వాధీనవృత్తేః సాఫల్యం న పరాధీనవృత్తితా ।
యే పరాధీనకర్మాణో జీవన్తో౽పి చ తే మృతాః ॥37॥

స్వతంత్రగా ప్రవర్తించే వాడే విజయం సాధిస్తాడు కానీ పరాధీనుడు కాదు. ఇతరులపై ఆధారపడేవారు శారీరకంగా జీవించి యున్ననూ చనిపోయినవారితో సమానం.

స్వపూరా వై కాపురుషాః స్వపూరో మూషికాంజలిః ।
అసంతుష్టః కాపురుషః స్వల్పకేనాపి తుష్యతి ॥38॥

చెడ్డవారు తమ పొట్టే నింపుకుంటారు. ఎలుక కొలతలు తన పొట్టనిండటానికే. పిరికివారు సణుగుకొనుచున్నప్పటికీ కొంచెంతోనే తృప్తి చెందుట లేదా?

అభ్రచ్ఛాయా తృణాదగ్నిర్నీచసేవా పథే జలమ్ ।
వేశ్యారాగః ఖలే ప్రీతిః షడేతే బుద్బుదోపమాః ॥39॥

మేఘముల నీడ, ఎండుగడ్డితో రాచుకున్న నిప్పు, నీచుని సేవించుట, మార్గమున పోయే నీరు, వేశ్య యొక్క ప్రేమ, మూర్ఖుని యొక్క సంతోషం – ఇవి ఆరును నీటిబుడగలవంటివి.

వాచా విహితసార్థేన లోకో న చ సుఖాయతే ।
జీవితం మానమూలం హి మానే మ్లానే కుతః సుఖమ్ ॥40॥

మంచి సలహా ఎల్లప్పుడు రుచికరంగా వుండదు. జీవితం గౌరవం మీద ఆధారపడుతుంది. పరువుపోతే ఇక సుఖముండదు.

అబలస్య బలం రాజా బాలస్య రుదితం బలమ్ ।
బలం మూర్ఖస్య మౌనత్వం తస్కరస్యానృతం బలమ్ ॥41॥

బలహీనునకు రాజు ఆధారం. ఏడుపు చంటిపిల్లవాని బలం. తెలివితక్కువవాని బలం మౌనం. దొంగకు అబద్ధమాడుట బలం.

యథా యథా హి పురుషః శాస్త్రం సమధిగచ్ఛతి ।
తథా తథాఽస్య మేధా స్యాద్విజ్ఞానఞ్చాస్య రోచతే ॥42॥

శాస్త్రధ్యయనం చేస్తూ ముందుకు సాగువాని యొక్క తెలివి పదునుగా వుంటుంది. మరియు అసలైన జ్ఞానం అతనికి వస్తుంది. అది నచ్చుతుంది.

యథా యథా హి పురుషః కల్యాణే కురుతే మతిమ్ ।
తథా తథా హి సర్వత్ర శ్లిష్యతే లోకసుప్రియః ॥43॥

తనయొక్క మనస్సును ఇతరుల యొక్క యోగక్షేమాలకై వినియోగించువానిని అందరూ ప్రేమిస్తారు. ఆ విధంగా అతడు చాల ప్రసిద్ధికెక్కుతాడు.

లోభప్రమాదవిశ్వాసైః పురుషో నశ్యతి త్రిభిః ।
తస్మాల్లోభో న కర్తవ్యః ప్రమాదో నో న విశ్వసేత్ ॥44॥

అత్యాశ, పెద్దతప్పిదం, గుడ్డినమ్మకం (పరిపూర్ణమైన నమ్మకం) ఈ మూడింటి వలన ఒక వ్యక్తి పూర్తిగా నాశనమవుతున్నాడు. అందుచేత ఈ మూడింటిని వదలి పెట్టాలి.

తావద్భయస్య భేతవ్యం యావద్భయమనాగతమ్ ।
ఉత్పన్నే తు భయే తీవ్రే స్థాతవ్యం వై హ్యభీతవత్ ॥45॥

భయం కలుగనంతవరకే భయానికి భయపడాలి. కానీ భయం కలిగిన సమయంలో మాత్రం భయంలేని వానివలె వుండిపోవాలి.

ఋణశేషం చాగ్నిశేషం వ్యాధిశేషం తథైవ చ ।
పునః పునః ప్రవర్ధన్తే తస్మాచ్ఛేషం న కారయేత్ ॥46॥

ఋణశేషం, అగ్నిశేషం (ఆర్పని నిప్పు), కొంతవరకే తగ్గిన రోగం ఇవి మరల నెమ్మది నెమ్మదిగా వృద్ధిచెందుతాయి. కనుక ఈ శేషములు వుండరాదు.

కృతే ప్రతికృతం కుర్యాద్ధింసితే ప్రతిహింసితమ్ ।
న తత్ర దోషం పశ్యామి దుష్టే దోషం సమాచరేత్ ॥47॥

మంచిని మంచితో జయించాలి. హింసను హింసతో జయించాలి. దుర్మారుని దుర్మార్గంతో జయించుటలో తప్పేమి లేదని నేను భావిస్తున్నాను.

పరోక్షే కార్యహన్తారం ప్రత్యక్షే ప్రియవాదినమ్ ।
వర్జయేత్ తాదృశం మిత్రం మాయామయమరిన్తథా ॥48॥

మన ముందు మధురంగా మాట్లాడుతూ, మన వెనుక మన పనులను పాడుచేసే స్నేహితుని తప్పక విడిచి పెట్టాలి. మాయలమారి అయిన శత్రువును కూడా వదలివేయాలి.

దుర్జనస్య హి సఙ్గేన సుజనోఽపి వినశ్యతి ।
ప్రసన్నమపి పానీయం కర్దమైః కలుషీకృతమ్ ॥49॥

నీచులతో కూడుటవలన మంచివాడు కూడా నాశనమవుతున్నాడు. స్వచ్ఛమైన నీరు కూడా మట్టి, దుమ్ము కూడుటవలన బురదగా, మురికిగా తయారవుతున్నది.

సమ్యక్ భుంక్తే జనః సో హి ద్విజాయార్థో హి యస్య వై ।
తస్మాత్సర్వప్రయత్నేన ద్విజః పూజ్యః ప్రయత్నతః ॥50॥

బ్రాహ్మణులకు సంపదలు అర్పించిన, వారు బాగుగా భోగభాగ్యములను అనుభవిస్తారు. కనుక అన్నివిధముల బ్రాహ్మణులను గౌరవించాలి.

తద్భుజ్యతే యద్ ద్విజభుజ్యశేషం స బుద్ధిమాన్యో న కరోతి పాపమ్ ।
తత్సౌహృదం యత్క్రియతే పరోక్షే దమ్భైర్వినా యః క్రియతే స ధర్మః ॥51॥

బ్రాహ్మణులకు భోజనం పెట్టిన తరువాత తిన్నదే అసలు భోజనం. పాపం చేయనివాడే అసలైన తెలివికలవాడు. మన వెనుకను కూడా ప్రత్యక్షమగునదే అసలైన స్నేహం. ఎటువంటి డాంబికం, దర్పం లేకుండా చేసేదే నిజమైన ధర్మం.

న సా సభా యత్ర న సన్తి వృద్ధా వృద్ధా న తే యే న వదన్తి ధర్మమ్ ।
ధర్మః స నో యత్ర న సత్యమస్తి నైతత్సత్యం యచ్ఛలేనానువిద్ధమ్ ॥52॥

వయోవృద్ధులు లేని సభ సభకాదు. ధర్మమును పలుకనివారు పెద్దలు (వృద్ధులు) కారు. సత్యంచే కాపాడబడనిది ధర్మం కాదు. మోసంతో కలిసినది సత్యం కాదు.

బ్రాహ్మణోపి మనుష్యాణా మాదిత్యశ్చైవ తేజసామ్ ।
శిరోఽపి సర్వగాత్రాణాం వ్రతానాం సత్యముత్తమమ్ ॥53॥

మానవులలో బ్రాహ్మణులు ఉత్తములు. ప్రకాశించేవాటిలో సూర్యుడు ఉత్తముడు. అవయవములన్నింటిలో తల ఉత్తమమైనది. మరియు పవిత్రమైన వ్రతములలో సత్యవ్రతం ఉత్తమమైనది.

తన్మఙ్గలం యత్ర మనః ప్రసన్నం తజ్జీవనం యన్న పరస్య సేవా ।
తదర్జితం యత్స్వజనేన భుక్తం తద్గర్జితం యత్సమరే రిపూణామ్ ॥54॥

మనసు ఆనందంగా వున్నచోటే మంగళప్రదం. బానిసత్వం లేనిదే నిజమైన జీవితం. బంధు మిత్రులతో పాలుపంచుకొనేది అసలైన సంపాదన. విరోధుల సమక్షమున చేసేదే అసలైన గర్జనం (ఉరుము).

సా స్త్రీ యా న మదం కుర్యాత్స సుఖీ తృష్ణయోజ్ఝితః ।
తన్మిత్రం యత్ర విశ్వాసః పురుష సః జితేన్ద్రియః ॥55॥

గర్వంలేని స్త్రీ నిజమైన స్త్రీ. అనవసరమైన కోరికలను విడనాడినవాడు నిజంగా సంతోషమును పొందుతాడు. నమ్మకముంచదగినవాడే అసలైన స్నేహితుడు. ఇంద్రియములను జయించినవాడే అసలైన మనిషి.

తత్ర ముక్తాదరస్నేహో విలుప్తం యత్ర సౌహృదమ్ ।
తదేవ కేవలం శ్లాఘ్యం యస్యాత్మా క్రియతే స్తుతౌ ॥56॥

ప్రేమ నశించినపుడు గౌరవాన్నీ ప్రేమను వదలివేయాలి. రెండూ అనగా ప్రేమ, గౌరవం ఒకచోట వున్నప్పుడే గౌరవంగా వుంటుంది.

నదీనామగ్నిహోత్రాణాం భారతస్య కులస్య చ ।
మూలాన్వేషో న కర్తవ్యో మూలాద్దోషేణ హీయతే ॥57॥

నదుల యొక్క, అగ్నిహోత్రుల యొక్క, భరతవంశం యొక్క, మూలములను కనుగొనుటకు ప్రయత్నించరాదు. అటువంటి ప్రయత్నములు తప్పక నిష్ప్రయోజనములవుతాయి (ఉపయోగపడవు).

లవణజలాన్తా నద్యః స్త్రీభేదాన్తఇ్చ మైథునమ్ ।
పైశున్యం జనవార్తాన్తం విత్తం దుఃఖకృతాంతకమ్ ॥58॥

నదులు ఉప్పునీటి సముద్రంతో కలిసి అంతమవుతున్నది. ద్రోహం, విశ్వాసఘాతుకములతో స్త్రీయొక్క మైథునక్రియ (సంభోగం) అంతమవుతుంది. పరోక్షంగా దూషించుట, బాధలు చెప్పుట మొదలగునవి ఆ వార్తలు బహిరంగపరుచుట వలన ముగిస్తుంది. సంపదలు దుఃఖం కలిగించునపుడు అంతమవుతాయి.

రాజ్యశ్రీర్బ్రహ్మశాపాన్తా పాపాన్తం బ్రహ్మవర్చసమ్ ।
ఆచారం ఘోషవాసాన్తం కులస్యాన్తం స్త్రియః ప్రభోః ॥59॥

ఒక రాజ్యంయొక్క వృద్ధి బ్రాహ్మణునియొక్క శాపంతో అంతమవుతుంది. ఆధ్యాత్మికశక్తి బ్రాహ్మణులు పాపంచేయుట వలన నశిస్తుంది. గొల్లపల్లెలో నివాసంతో ఆచారం అంతమవుతుంది. ఆడది పెత్తనము చెలాయించిన ఆ కుటుంబము సర్వనాశనమవుతుంది.

సర్వే క్షయాన్తా నిచయాః పతనాన్తాః సముచ్ఛ్రితాః ।
సంయోగా విప్రయోగాన్తా మరణాన్తం హి జీవితమ్ ॥60॥

ప్రోగు చేసినవి ఎప్పుడైనా నశించేవే ఎగిసిపాటు పతనంతో ముగుస్తుంది. సంయోగాలు వియోగానికీ. జీవితం మరణం వరకే.

యదిచ్ఛేత్పునరాగన్తుం నాతిదూరమనువ్రజేత్ ।
ఉదకాన్తాన్నివర్తేత స్నిగ్ధపర్ణాశ్చ పాదపాత్ ॥61॥

తన ఇంటికి వచ్చిన అతిథి మరల తిరిగి రావలెనని కోరువాడు అతనిని ఎక్కువ దూరం సాగనంపరాదు. అతనిని ఒక కొలనువరకో, బావివరకో, లేక ఎక్కువ నీడనిచ్చు రంగు రంగుల ఆకులుగల చెట్టువరకో సాగనంపాలి.

అనాయకే న వస్తవ్యం న వా చ బహునాయకే ।
స్త్రీనాయకే న వస్తవ్యం తథా చ బాలనాయకే ॥62॥

నాయకుడు లేని చోట నివసించరాదు. అనేకమంది నాయకులున్న చోట నివసించరాదు. స్త్రీలకు గాని, పిల్లవానికి గాని నాయకత్వం అప్పగించిన చోట నివసించరాదు.

పితా రక్షతి కౌమారే భర్తా రక్షతి యౌవనే ।
పుత్రస్తు స్థవిరే కాలే న స్త్రీ స్వాతంత్ర్యమర్హతి ॥63॥

తండ్రి స్త్రీని బాల్యమున రక్షిస్తాడు. భర్త యౌవనమున మరియు కుమారుడు ముసలితనము నందు రక్షిస్తారు. అందుచే స్త్రీని స్వతంత్రురాలుగా విడవరాదు.

త్యజేద్ వన్ధ్యామష్టమేఽబ్దే నవమే తు మృతప్రజామ్ ।
ఏకాదశే స్త్రీజననీం సద్యశ్చాప్రియవాదినీమ్ ॥64॥

గొడ్రాలైన స్త్రీని వివాహం అయిన ఎనిమిది సంవత్సరములకు వదలి పెట్టాలి. శైశవంలోనే సంతతి మరణించిన స్త్రీని తొమ్మిదవ సంవత్సరంలో వదిలివేయాలి. ఆడపిల్లలకు మాత్రమే జన్మనిచ్చు స్త్రీలను పదకొండవ సంవత్సరమున వదలి వేయాలి. అయిష్టమయినమాటలు పలుకు స్త్రీని వెంటనే వదలివేయాలి.

అనర్థిత్వాన్మనుష్యాణాం భియా పరిజనస్య చ ।
అర్థాదపేతమర్యాదాస్త్రయస్తిష్ఠన్తి భర్తృషు ॥65॥

ధనమును అపేక్షించి వ్యక్తులు ప్రభువు దగ్గర పనిచేస్తారు. వారు ఎవరనగా, పూర్తిగా ఇష్టం లేనివారు, మనుషుల భయం వలన, సేవకుల భయం వలన సేవిస్తున్నారు.

అశ్వం శ్రాన్తం గజం మత్తం గావః ప్రథమసూతికాః ।
అనూదకే చ మణ్డూకాన్ ప్రాజ్ఞో దూరేణ వర్జయేత్ ॥66॥

తెలివిగలవాడు ఈ క్రింది వాని నుండి దూరంగా వుండాలి. శాంతించిన గుర్రమును, మదంతో కూడిన ఏనుగును, మొదట ఈత(కాన్పు)కు సిద్ధమయిన ఆవులను, నీటి బయట వున్న కప్పలను దూరంగా వుంచాలి.

అర్థాతురాణాం న సుహృన్నబన్ధుః కామాతురాణాం న భయం న లజ్జా ।
చిన్తాతురాణాం న సుఖం న నిద్రా క్షుదాతురాణాం లవణం న తేజః ॥67॥

డబ్బు సంపాదనయే పరమావధిగా గలవారికి స్నేహితులు లేరు, బంధువులు లేరు. కామం మోసం కలవానికి, రతివిషయంలో ఎక్కువ ఆసక్తిగలవానికి భయం కాని, సిగ్గు గాని లేదు. ఆత్రుతలో కూడిన ఆలోచనలు గలవానికి నిద్రవుండదు. ఆకలిచేత బాధపడుచున్నవాడు ఉప్పుకాని, వెచ్చదనంగాని ఆహారమునందు కోరడు.

కుతో నిద్రా దరిద్రస్య పరప్రేష్యవరస్య చ ।
పరనారీప్రసక్తస్య పరద్రవ్యహరస్య చ ॥68॥

ఈ క్రింది వారు ఏవిధంగా హాయిగా నిద్రిస్తారు? బీదవాడు, ఇతరులకు సేవకుడు. పరుల భార్యను కోరేవాడు, ఇతరుల ధనమును అపహరించేవాడు వీరికి నిద్ర పట్టదు.

సుఖం స్వపిత్యనృణవాన్ వ్యాధిముక్తశ్చ యో నరః ।
సావకాశస్తు వై భుఙ్క్తే యస్తు దారైర్న సఙ్గతః ॥69॥

తిరిగి చెల్లించవలసిన అప్పులు లేనివాడు, అనారోగ్యం లేనివాడు, ఇంకను వివాహం కాని వాడునూ సుఖంగా నిద్రిస్తారు, నెమ్మదిగా భోజనం చేస్తారు.

అమ్భసః పరిమాణేన ఉన్నతం కమలం భవేత్ ।
స్వస్వామినా బలవతా భృత్యో భవతి గర్వితః ॥70॥

కొలనులో వున్న నీటి పరిమాణమును బట్టి తామరపుష్పం యొక్క ఎత్తు ఉంటుంది. తన యజమాని యొక్క బలం, పరిచయములను బట్టి సేవకుడు గర్విస్తాడు.

స్థానస్థితస్య పద్మస్య మిత్రౌ వరుణభాస్కరౌ ।
స్థానచ్యుతస్య తస్యైవ క్లేశశోషణకారకౌ ॥71॥

సూర్యుడు, వరుణుడు (వాన), తామరపుష్పం తిన్నగా తన స్థానంలో నిలబడి వున్నంతవరకు స్నేహంగా వుంటారు. అదే తామరపువ్వు బయటకు పెకిలివేయబడినపుడు, దానిని ఎండగట్టి, కుళ్ళబెడతారు.

పదే స్థితస్య మిత్రా యే తే తస్య రిపుతాం గతాః ।
భానోః పద్మే జలే ప్రీతిః స్థలోద్ధరణశోషణః ॥72॥

ఉన్నతపదవి వున్నప్పుడు స్నేహితులుగా వున్నవారు అతనికి ఆ పదవి పోగానే శత్రువులుగా మారుతారు. సూర్యుడు ఆహ్లాదకరంగా తామరపువ్వును. అది నీటిలో వున్నప్పుడు వికసింపజేస్తాడు. కాని దానిని కోసి, నేలమీద పడవేయగానే దానిని ఎండిపోయేటట్లు చేస్తాడు.

స్థానస్థితాని పూజ్యన్తే పూజ్యన్తే చ పదే స్థితాః ।
స్థానభ్రష్టా న పూజ్యన్తే కేశా దన్తా నఖా నరాః ॥73॥

వస్తువులు వాటికి నిర్దేశించినచోట వున్నపుడు, వ్యక్తులు వారివారి కార్యములందు గౌరవింపబడుతారు. వాటివాటి స్థానములకు భిన్నంగా వుంటే వెంట్రుకలు గాని, గోళ్ళు గాని, పళ్ళు గాని, మనుష్యులు గాని గౌరవం పొందరు.

ఆచారః కులమాఖ్యాతి దేశమాఖ్యాతి భాషితమ్ ।
సమ్భ్రమః స్నేహమాఖ్యాతి వపురాఖ్యాతి భోజనమ్ ॥74॥

నడువడి వంశమును తెలియజేస్తుంది. మాట్లాడే విధానం మరియు స్వరం అతని పుట్టిన ప్రదేశమును తెలియజేస్తుంది. అల్లాడుటను బట్టి అతని అభిమానం, ప్రేమ తెలుస్తుంది. అతని శారీరిక నిర్మాణంను బట్టి అతడు ఎటువంటి ఆహారమునకు అలవాటుపడియున్నాడో తెలుస్తుంది.

వృథా వృష్టిః సముద్రస్య తృప్తస్య భోజనం వృథా ।
వృథా దానం సమృద్ధస్య నీచస్య సుకృతం యథా ॥75॥

సముద్రంలో కుంభవృష్టి వృథా, అలా తృప్తిచెందిన వానికి భోజనం వ్యర్థమౌతుంది. ధనవంతునికి దానం చేయుట దండుగ. నీచునిచే చేయబడిన మంచిపనులు వృథా!

దూరస్థోఽపి సమీపస్థో యో యస్య హృదయే స్థితః ।
హృదయాదపి నిష్క్రాన్తః సమీపస్థోఽపి దూరతః ॥76॥

తన హృదయంలో స్థానం ఏర్పరుచుకున్న వ్యక్తి చాల దూరంలో వున్ననూ దగ్గరలో వున్నట్లే. హృదయమునందు స్థానంలేనివాడు ఎంత దగ్గర వున్ననూ దూరంగా వున్నవానితో సమానం.

ముఖభంగః స్వరో దీనో గాత్రస్వేదో మహద్భయమ్ ।
మరణే యాని చిహ్నాని తాని చిహ్నాని యాచతః ॥77॥

ముఖకవళికలు మారుట, గద్గదమైన గొంతు, శరీరం అంతటను చెమటపట్టుట, భయంతో కూడిన చూపు, రూపు ఇవి అన్నియు మృత్యువు ఆసన్నమయినపుడు కనబడే చిహ్నములు. ఇవి అన్నియు ఒకవ్యక్తి బిచ్చగాడుగా మారినపుడే కనిపిస్తాయి.

కుబ్జస్య కీటఘాతస్య వాతాన్నిష్కాసితస్య చ ।
శిఖరే వసతస్తస్య వరం జన్మ న యాచితమ్ ॥78॥

గౌరవప్రదముగా జీవించువాడు పాముకాటైనా, పక్షవాతమైనా లేక జీవితాంతము అంగవైకల్యమైన, తనకు తాను బలి అయి మరల జన్మనెత్తుటను వీటిని బిచ్చగాడు అవుట కంటె గౌరవముగా ప్రాధాన్యత ఇస్తుంది. బిచ్చమెత్తుటవలన ఎవరు తక్కువగా చూడరు?

జగత్పతిర్హి యాచిత్వా విష్ణుర్వామనతాం గతః ।
కోఽన్యోఽధికతరస్తస్య యోఽర్థీ యాతి న లాఘవమ్ ॥79॥

లోకాధిపతి విష్ణువు అంతటివాడే బలిని యాచించినపుడు వామనుడయ్యాడు. ఆయనకంటే గొప్పవాడెవడు? అడిగి చిన్నబోకుండా నిలవటానికి.

మాతా శత్రుః పితా వైరీ బాలో యేన న పాఠితః ।
సభామధ్యే న శోభన్తే హంసమధ్యే బకో యథా ॥80॥

పిల్లవానిని బాగుగా చదివించని తల్లి శత్రువు, తండ్రి విరోధి. అటువంటి పిల్లలు హంసల మధ్యన కొంగవలె సభలయందు శోభించరు.

విద్యా నామ కురూపరూపమధికం విద్యాతిగుప్తం ధనం
విద్యా సాధుకరీ జనప్రియకరీ విద్యా గురూణాం గురుః ।
విద్యా బన్ధుజనార్తినాశనకరీ విద్యా పరం దైవతం
విద్యా రాజసు పూజితా హి మనుజో విద్యావిహీనః పశుః ॥81॥

చదువు అంధవిహీనుని కూడా అందంగా కనబరుస్తుంది. విద్య అనునది బాగుగా రక్షంపబడిన ఆస్తి.అది మనిషిని ఒక ఋషిగా చేస్తుంది. ప్రసిద్ధి కెక్కునట్లు చేస్తుంది. విద్య గురువులకే గురువు. విద్య బంధువుల యొక్క దుఃఖములను పోగొట్టుతుంది. విద్య ఇష్ట దేవత. రాజులు కూడా విద్యను గౌరవిస్తారు. విద్యలేని మానవుడు జంతువుతో సమానం.

గృహే చాభ్యన్తరం ద్రవ్యం లగ్నఞ్చైవ తు దృశ్యతే ।
అశేషం హరణీయఞ్చ విద్యా న హ్రియతే పరైః ॥82॥

శౌనకాయ నీతిసారం విష్ణుః సర్వవ్రతాని చ ।
కథయామాస వై పూర్వం తత్ర శుశ్రావ శఙ్కరః
శఙ్కరాచ్చ శ్రుతో వ్యాసో వ్యాసాదస్మాభిరేవ చ ॥83॥

ఇంటి యందు ఇతరులు తీసికొనపోవుటకు చాలా వస్తువులు వున్నాయి. విద్యతప్ప నీతిసారమును శ్రీ మహావిష్ణువు శౌనకునకు ఉపదేశించారు. వీటితోపాటు అన్ని రహస్యములను తెలిపాడు. ఈశ్వరుడు వీటిని విన్నాడు. వ్యాసుడు శివునివద్ద వీటిని విన్నాడు. మరియు మేము వ్యాసుని నుండి విన్నాం.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే శౌనకోక్త నీతిసారాది వర్ణనమ్ నామ పఞ్చదశాధికశతతమోఽధ్యాయః ॥115॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు శౌనకుడు చెప్పిన నీతిసారం అనే పేరుగల నూట పదిహేనవ అధ్యాయం సమాప్తం.



షోడశాధిక శతతమోఽధ్యాయః - నూట పదహారవ అధ్యాయం

తిథ్యాది వ్రతవర్ణనం - తిథులు మొదలగు వ్రతాలను గురించి చెప్పుట

బ్రహ్మోవాచ - బ్రహ్మ చెప్పాడు.

వ్రతాని వ్యాస వక్ష్యామి హరిర్యైః సర్వదో భవేత్ ।
సర్వమాసర్క్ష తిథిషు వారేషు హరిరర్చితః ॥1॥

నేను ఇప్పుడు వ్రతముల గురించి తెలుపుతాను. సమస్తమును సమకూర్చే విష్ణువును ఏవిధంగా పూజించవలెనో తెలుపుతాను. ఏ మాసం లోనైననూ, ఏ రోజునైనను, ఏ పక్షముననైనను, ఏ వారంలోనైనను లేక నక్షత్రము ఉచ్ఛస్థితిలో వున్నపుడు శ్రీమహావిష్ణువును పూజించవచ్చు.

ఏకభుక్తేన నక్తేన ఉపవాసఫలాదినా ।
దదాతి ధనధాన్యాది పుత్రరాజ్యజయాశయా ॥2॥

భక్తుడు రోజంతా ఉపవాసం చేయవచ్చు. లేక పండ్లు మాత్రం తిని ఉపవాసముండవచ్చు. కుమారుడు పుట్టవలెననెడు కోరికతోను, యుద్ధంలో విజయం సాధించవలెననెడు కోరికతోను, ధనధాన్యములను దానం చేయవచ్చు.

వైశ్వానరః ప్రతిపది కుబేరః పూజితోఽర్థదః ।
ఉపోష్య బ్రహ్మ ప్రతిపద్యర్చితః శ్రీస్తథాశ్వినీమ్ ॥3॥

ద్వితీయాయాం యమో లక్ష్మీర్నారాయణ ఇహార్థదః ।
తృతీయాయాం త్రిదేవాంశ్చ గౌరీవిఘ్నేశశఙ్కరాన్ ॥4॥

వైశ్వానరుని (అగ్నిని), కుబేరుని శుక్లపక్షమున పాడ్యమినాడు పూజిస్తే ధనంతో తులతూగగలరు. శుక్లపక్షమి పాడ్యమినాడు పూర్తిగా ఉపవాసముండి బ్రహ్మను పూజిస్తే సంపదలు, ఆడగుర్రములను పొందుతాడు. యముని, నారాయణుని, లక్ష్మీదేవిని విదియనాడు పూజిస్తే సంపదలు కలుగుతాయి. మూడవ నాడు అనగా తదియనాడు గౌరీదేవిని, గణేశుని, శంకరుని పూజిస్తే సంపదలు కలుగుతాయి.

చతుర్థ్యాఞ్చ చతుర్వ్యూహః పఞ్చమ్యామర్చితో హరిః ।
కార్తికేయో రవిః షష్ఠ్యాం సప్తమ్యాం భాస్కరోఽర్థదః ॥5॥

చతుర్దశినాడు చతుర్వ్యూహుని (విష్ణువును), పంచమినాడు విష్ణువును, షష్ఠియందు, కార్తికేయుని, సూర్యభగవానుని, సప్తమినాడు భాస్కరుని పూజిస్తే వీరందరూ సంపదలను ఇస్తారు.

దుర్గాష్టమ్యాం నవమ్యాం చ మాతరోఽథ దిశోఽర్థదాః ।
దశమ్యాం చ యమశ్చన్ద్ర ఏకాదశ్యామృషీన్యజేత్ ॥6॥

ఎనిమిదవ (అష్టమి) రోజున దుర్గా అమ్మవారిని పూజించాలి. ఏడుగురు మాతలను మరియు ఎనిమిది దిక్కులను నవమినాడు పూజిస్తే సంపదలు కల్గుతాయి. దశమినాడు యముని, చంద్రుని పూజించాలి. ఏకాదశినాడు ఋషులను పూజించాలి. ఆ విధంగా పూజించట వలన సంపదలు కలుగుతాయి.

ద్వాదశ్యాం చ హరిః కామస్త్రయోదశ్యాం మహేశ్వరః ।
చతుర్దశ్యాం పఞ్చదశ్యాం బ్రహ్మా చ పితరోఽర్థదాః ॥7॥

ద్వాదశి నాడు (పన్నెండవ రోజున) హరిని, త్రయోదశినాడు మన్మథుని, మహేశ్వరుని చతుర్దశినాడు బ్రహ్మను, పదిహేనవ రోజున పితృదేవతలను పూజిస్తే సంపదలతో తులతూగుతారు.

అమావాస్యాం పూజనీయా వారా వై భాస్కరాదయః ।
నక్షత్రాణి చ యోగాశ్చ పూజితాః సర్వదాయకాః ॥8॥

వారంలోని రోజులకు అధిష్ఠానదేవతలయిన సూర్యుడు మరియు ఇతరులను పూర్ణిమనాడు పూజించాలి. నక్షత్రములయొక్క, యోగం యొక్క అధిష్ఠానదేవతలను పూజిస్తే మనకు అన్నిటిని ఇస్తారు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే తిథ్యాదివ్రతవర్ణం నామ షోడశాధికశతతమోఽధ్యాయః ॥116॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు తిథులు మొదలగు వ్రతాలను గురించి చెప్పుట అనే నూట పదహారవ అధ్యాయం సమాప్తం.



సప్తదశాధికశతతమోఽధ్యాయః - నూటపదిహేడవ అధ్యాయం

అనఙ్గత్రయోదశీవ్రతమ్ - అనఙ్గత్రయోదశీవ్రతం

బ్రహ్మోవాచ - బ్రహ్మ చెప్పాడు.

మార్గశీర్షే సితే పక్షే వ్యాసానఙ్గత్రయోదశీ ।
మల్లికాజం దంతకాష్ఠం ధుత్తూరైః పూజయేచ్ఛివమ్ ॥
అనఙ్గాయేతి నైవేద్యైర్మధు ప్రాశ్యాథ పౌషకే ॥1॥

యోగేశ్వరం పూజయేచ్చ బిల్వపత్రైః కదమ్బజమ్ ।
దన్తకాష్ఠఇచ్చన్దనాది నైవేద్యం శష్కులీం దదేత్ ॥2॥

మార్గశిరమాసమున శుక్లపక్షం పదమూడవ రోజున అనంగత్రయోదశి అను పిలవబడే ఆ రోజున ఉమ్మెత్త పువ్వులతోను, పళ్ళతో కొరికి ముక్కలుగా చేయబడిన 'మల్లికా' అనే చెట్టుయొక్క కాడలు, తేనెతో నైవేద్యం పెడుతూ, ఈ నైవేద్యం, పూజ మన్మథునికి చెందవలెనని శివుని పూజించాలి. యోగీశ్వరుని పుష్యమాసమునందు మారేడు దళములతో, పళ్ళతో కొరికిన కదంబం యొక్క కాడలతోనూ, చందనంతోనూ, జంతికలతోనూ నైవేద్యం పెట్టి పూజించాలి.

మాఘే నటేశ్వరాయార్చ్య కున్దైర్మౌక్తికమాలయా ।
ప్లక్షేణ దంతకాష్ఠఇచ్చ నైవేద్యం పూరికా మునే ॥3॥

మాఘమాసమునందు మల్లెపువ్వులతో ముత్యాలహారంతో నటేశ్వరుని (శివుని) పూజించాలి. పళ్ళతో కొరికిన 'ప్లక్ష' అను చెట్టుకాడలు మొదలగువానితో పూజించాలి. ఓ మునీ! బూరెలను నైవేద్యంగా పెట్టాలి.

వీరేశ్వరం ఫాల్గునే తు పూజయేత్తు మరూవకైః ।
శర్కరాశాకమణ్డాంశ్చ చూతజం దన్తధావనమ్ ॥4॥

పాల్గుణమాసమున విశ్వేశ్వరుని 'మరువక' పువ్వులతో పూజించాలి. కలకండ (పటిక బెల్లం), కూరలు, అన్నం జావ (అంబలి) నైవేద్యం చేయాలి. మామిడిచెట్టుయొక్క కొమ్మను పళ్ళతో కొరికి, వాటిని పూజకు వాడాలి.

చైత్రే యజేత్సురూపాయ కర్పూరం ప్రాశయేదితి ।
దన్తధావనం వటజం నైవేద్యం శష్కులీం దదేత్ ॥5॥

చైత్రమాసమున సురూపుని (శివుని) పూజించాలి. కర్పూరపు మొక్క పువ్వులను ఉపవాసం చేయనిచో పూజకు వాడవచ్చును. మర్రిచెట్టు మొక్క కాడలు (కొరికినవి) పూజకు ఉపయోగించాలి. నైవేద్యమునకు జంతికలు ఉపయోగించాలి.

పూజా చ మోదకైః శమ్భోర్వైశాఖేఽ శోకపుష్పకైః ।
మహారూపాయ నైవేద్యం గుడభక్తం హ్యుదుమ్బరమ్ ॥6॥

దన్తకాష్ఠం ప్రాశయేచ్చ దదేజ్జాతీఫలం తథా ।
ప్రద్యుమ్నం పూజయేజ్జ్యేష్ఠే చంపకైర్బిల్వజం దదేత్ ॥7॥

లవఙ్గశస్తథాషాఢే ఉమాభద్రేతి శాసనః ।
అగురం దన్తకాష్ఠఞ్చ తమపామార్గకైర్యజేత్ ॥8॥

వైశాఖమాసమునందు సాంబుని అశోకపుష్పములతో పూజించి, మోదకములతో (కుడుములు) నైవేద్యం పెట్టాలి. మహారూపునకు వండిన అన్నం బెల్లం కలిపి నైవేద్యం చేయాలి. జాజికాయను కూడా నైవేద్యం పెట్టవచ్చు. పళ్ళతో కొరికిన మేడిచెట్ల పుడకలను (పుల్లలను) అర్చనకు ఉపయోగించవచ్చును. జ్యేష్ఠమాసమునందు ప్రద్యుమ్నుని చంపకపుష్పములతో మరియు లవంగములతో అర్చించాలి. మారేడు పుల్లలు పళ్ళతో కొరికినవి అర్చనకు వాడవచ్చు. ఆషాఢమాసమున ఉమాభద్రభగవానుని పూజించాలి. ఈయనను అపామార్గ పత్రంతోనూ పువ్వులతోనూ పూజించ వచ్చును. అగురుచెట్టుయొక్క పుల్లలు పళ్ళతో కొరికినవి పనికి వచ్చును(పూజకు).

శ్రావణే కరవీరఞ్చ శమ్భవే శూలపాణయే ।
గంధాసనో ఘృతాద్యైశ్చ కరవీరజశోధనమ్ ॥9॥

శ్రావణమాసమునందు శంకరభగవానుడు చేతిలో త్రిశూలమును ధరింపగా కరవీర పుష్పములతో పూజించాలి. సుగంధమును ఆసనములను సమర్పించాలి. ఆయనకు నైవేద్యం నెయ్యి గన్నేరు చెట్టుపుల్లలు పళ్ళతో విరిచి వేసి పూజించాలి.

సద్యోజాతం భాద్రపదే వకులైః పూపకైర్యజేత్ ।
గంధర్వాశో మదనకమాశ్వినే చ సురాధిపమ్ ॥10॥

చమ్పకైః స్వర్ణవార్యాదో యజేన్మోదకసంప్రదః ।
ఖాదిరం దన్తకాష్ఠంచ కార్తికే రుద్రమర్చయేత్ ॥11॥

వదర్యా దన్తకాష్ఠంచ దశనో దశమాశనః ।
క్షీరశాకప్రదః పద్మైరబ్దాంతే శివమర్చయేత్ ॥12॥

భాద్రపదమాసమందు సద్యోజాతుని వకుల పుష్పములతో పూజించి. రొట్టెను నైవేద్యం పెట్టాలి. ఆశ్విన మాసమున మదనక పుష్పాలతో దేవేంద్రుని పూజించాలి. బంగారపు బిందె లేక కుండలో నీరువుంచి అందులో పూజించి. లడ్డూలు లేక కుడుములను ఆరగింపు పెట్టాలి. ఖదిరచెట్టుయొక్క పుడకలు పళ్ళుతో కొరికి వాటిని అర్చనకు వాడాలి. కార్తీకమాసమున రుద్రుని పూజించాలి. రేగిచెట్టుయొక్క పుడకలను అర్చనకు వాడాలి. పళ్ళతో త్రుంచాలి. భక్తుడు పూర్తిగా ఉపవాసం వుండవచ్చు. సంవత్సరాంతమున శివుని పూజించి ఆహారమును తీసికొనవచ్చు. సంవత్సరాంతమున శివుని పూజించి, తామర పువ్వులు అర్పించి. పాలు, కూరలు ఆరగింపు పెట్టాలి.

రతియుక్తమనఙ్గంచ స్వర్ణమండలసంస్థితమ్ ।
గంధాద్యైర్దశసాహస్రం తిలవ్రీహ్యాది హోమయేత్ ॥13॥

బంగారుసింహాసనమున రతితో కూడిన మన్మథుని పూజించాలి. నువ్వులు, బియ్యం (ధాన్యం)లను పదివేలసార్లు అగ్నిలో హోమం చేయాలి.

జాగరం గీతవాదిత్రం ప్రభాతేఽభ్యర్చ్య వేదయేత్ ।
ద్విజాయ శయ్యాం పాత్రఞ్చ ఛత్రం వస్త్రముపానహౌ ॥14॥

అతడు రాత్రి అంతయు జాగారం చేయాలి. పాడాలి. పాడుట లేక వాయిద్యములను వాయించాలి ఉదయం మరల పూజ చేసి. బ్రాహ్మణులకు పక్క బట్టలు, పాత్రలు, బట్టలు, గొడుగు మరియు చెప్పులు దానం ఇయ్యాలి.

గాంద్విజం భోజయేద్భక్త్యా కృతకృత్యో భవేన్నరః ।
ఏతెదుద్యాపనం సర్వం వ్రతేషు ధ్యేయమీదృశమ్ ॥
ఫలం చ శ్రీయుతారోగ్య సౌభాగ్య సర్వభాగ్భవేత్ ॥15॥

అతడు భక్తితో ఆవులను, బ్రాహ్మణులను పోషించాలి. అతడు సంతోషంగా వుండాలి. ఇదియే అన్నివ్రతములకు ముగింపు కార్యక్రమం (ఉద్యాపనం). ఈ వ్రతములన్నింటికి ఫలం సంపదలు, ఆరోగ్యం మరియు అదృష్టం.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే అనఙ్గత్రయోదశీవ్రతం నామ సప్తదశాధికశతతమోఽధ్యాయః ॥117॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు అనఙ్గత్రయోదశీవ్రతం అనే పేరుగల నూట పదిహేడవ అధ్యాయం సమాప్తం.



అష్టాదశాధికశతతమోఽధ్యాయః – నూట పద్దెనిమిదవ అధ్యాయం

అఖణ్డద్వాదశీ వ్రతమ్ – అఖణ్డద్వాదశీవ్రతం

బ్రహ్మోవాచ – బ్రహ్మ చెప్పాడు.

> **వ్రతం కైవల్యశమనమఖండద్వాదశీం వదే ।**
> **మార్గశీర్షే సితే పక్షే గవ్యాశీ సముపోషితః ॥1॥**
>
> **ద్వాదశ్యాం పూజయేద్విష్ణుం దద్యాన్మాసచతుష్టయమ్ ।**
> **పఞ్చవ్రీహియుతం పాత్రం విప్రాయేదముదాహరేత్ ॥2॥**

నేను ఇపుడు అఖండద్వాదశీవ్రత విధానం వివరిస్తాను. ఆ వ్రతం ఆచరిస్తే మోక్షం లభిస్తుంది. దుష్టశక్తులు నాశనమవుతాయి. మార్గశీర్షమాసమున శుక్లపక్షమున పదకొండవ రోజున అనగా ఏకాదశి నాడు పంచగవ్యమును మాత్రమే తీసికొని ఉపవాసముండాలి. ద్వాదశినాడు విష్ణుమూర్తిని పూజించాలి. వరుసగా నాలుగు నెలలు అయిదు రకములయిన ధాన్యం గింజలు నింపిన పాత్రలను బ్రాహ్మణులకు ఈ క్రింది మాటలు చెబుతూ దానం చేయాలి.

> **సప్త జన్మని యత్కిఞ్చిన్మయాఖణ్డవ్రతం కృతమ్ ।**
> **భగవన్ త్వత్ప్రసాదేన తదఖణ్డమిహాస్తు మే ॥3॥**
>
> **యథాఽఖణ్డం జగత్సర్వం త్వమేవ పురుషోత్తమః ।**
> **తథా లాన్యఖణ్డాని వ్రతాని మమ సన్తృత ॥4॥**
>
> **సక్తుపాత్రాణి చైత్రాదౌ శ్రావణాదౌ ఘృతాన్వితాన్ ।**
> **వ్రతకృద్ వ్రతపూర్ణస్తు స్త్రీపుత్రస్స్వర్గభాగ్భవేత్ ॥5॥**

“ఓ ఉదార స్వభావుడా! గత ఏడు జన్మలలో నేను ఏమి చేసియుంటినో మీ దయ వలన ప్రత్యేకింపబడకుండు గాక! ఈ ప్రపంచమంతయు అఖండమైనదిగా వున్నట్లు నేను చేసిన వ్రతములన్నీ ఒక్కటియే. సాక్షాత్తు నీవు పురుషోత్తముడవి”. చైత్రమాసం మొదలు నాలుగు మాసముల వరకు నాలుగు పాత్రల పిండిని, మరల శ్రావణమాసం మొదలు నాలుగు మాసముల వరకు వెన్నతో నిండిన పాత్రలు బ్రాహ్మణులకు దానం ఇయ్యాలి. ఈ వ్రతమాచరించిన తరువాత స్వర్గమును పొందుతారు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే అఖణ్డద్వాదశీవ్రతం నామ అష్టాదశాధికశతతమోఽధ్యాయః ॥118॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు అఖణ్డద్వాదశీవ్రతమనే పేరుగల నూట పద్దెనిమిదవ అధ్యాయం సమాప్తం.

ఏకోనవింశత్యధికశతతమోఽధ్యాయః – నూట పంతొమ్మిదవ అధ్యాయం

అగస్త్య అర్ఘ్యవ్రతమ్ – అగస్త్య అర్ఘ్యవ్రతం

బ్రహ్మోవాచ – బ్రహ్మ చెప్పాడు.

అగస్త్యార్ఘ్య వ్రతం వక్ష్యే భుక్తిముక్తిప్రదాయకమ్ ।
అప్రాప్తే భాస్కరే కన్యాం సతి భాగే త్రిభిర్దినైః ॥1॥

అర్ఘ్యం దద్యాదగస్త్యాయ మూర్తిం సంపూజ్య వై మునే ।
కాశపుష్పమయీం కుమ్భే ప్రదోషే కృతజాగరః ॥2॥

నేను ఇపుడు అగస్త్యార్ఘ్యవ్రతాన్ని గూర్చి విశదీకరిస్తాను. ఈ వ్రతం లౌకికసుఖములను, మోక్షమును కలుగజేస్తుంది. సూర్యుడు కన్యారాశిని చేరుటకు ముందు మూడు రోజులు మునియొక్క గుర్తును కాశపువ్వులతో చేసి, ఒక గిన్నెలో వుంచి, అగస్త్యమునికి నివేదించి, పూజచేయాలి. భక్తుడు రాత్రి జాగారం చేయాలి.

దధ్యక్షతాద్యైః సంపూజ్య ఉపోష్య ఫలపుష్పకైః ।
పఞ్చవర్ణసమాయుక్తం హేమరౌప్యసమన్వితమ్ ॥3॥

సప్తధాన్యయుతం పాత్రం దధిచన్దనచర్చితమ్ ।
అగస్త్యః ఖనమానేతి మంత్రేణార్ఘ్యం ప్రదాపయేత్ ॥4॥

ఈ పూజను పెరుగు, ధాన్యపుగింజలు, పూవులు మరియు పండ్లతో చేయాలి. కుండకు అయిదు రంగులు వేయాలి. అది బంగారం రంగుగాని వెండి రంగుగాని అయి వుండాలి. ఆ కుండ యందు ఏడు రకముల ధాన్యపుగింజలు వుంచి, ఆ కుండను పెరుగుతోను, మంచి గంధంతోను పూయాలి. అర్ఘ్యం ఇచ్చేటప్పుడు అర్ఘ్యః "ఖనమాన" అను మన్త్రమును చదువాలి.

కాశపుష్పప్రతీకాశ అగ్నిమారుతసమ్భవ ।
మిత్రావరుణయోః పుత్ర కుమ్భయోనే నమోఽస్తు తే ॥5॥

పూజచేసేభక్తుడు ఈ విధంగా చెప్పాలి. ఓ అగస్త్యమునీ! నీకు వందనములు. నీవు సూర్యుని యొక్క వరుణునియొక్క కుమారుడవు. నీవు అగ్నికి వాయువునకు జన్మించావు. నీవు 'కాశ' పుష్పంవలె వున్నావు.

శూద్రస్త్ర్యాదిరనేనైవ త్యజేద్ధాన్యం ఫలం రసమ్ ।
దద్యాద్ ద్విజాతయే కుమ్భం సహిరణ్యం సదక్షిణమ్ ॥
భోజయేచ్చ ద్విజాన్సప్త వర్షాన్ కృత్వా తు సర్వభాక్ ॥6॥

శూద్రులు, స్త్రీలు మాత్రం ఈ మన్త్రమును ధాన్యపుగింజలు, ఫలములు, పండ్లరసం నివేదన పెడుతూ చదవాలి. భక్తుడు బ్రాహ్మణునకు దక్షిణ యిచ్చి, ఈ పాత్రను దానం చేయాలి. మరియు బ్రాహ్మణులకు భోజనం పెట్టాలి. అట్లు చేస్తే ఏడు సంవత్సరముల వరకు తాను కోరినవన్నియు పొందగలడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే అగస్త్య అర్ఘ్యవ్రతం నామ ఏకోనవింశత్యధికశతతమోఽధ్యాయః ॥119॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు అగస్త్య అర్ఘ్యవ్రతమనే పేరుగల నూట పంతొమ్మిదవ అధ్యాయం సమాప్తం.



వింశత్యధికశతతమోఽధ్యాయః - నూట ఇరవైయవ అధ్యాయం

రమ్భాతృతీయావ్రతమ్ - రమ్భాతృతీయవ్రతం

బ్రహ్మోవాచ - బ్రహ్మ చెప్పాడు.

రమ్భాతృతీయాం వక్ష్యే చ సౌభాగ్యశ్రీసుతాదిదామ్ ।
మార్గశీర్షే సితే పక్షే తృతీయాయాముపోషితః ॥1॥

గౌరీం యజేద్బిల్వపత్రైః కుశోదకకరస్తతః ।
కాదమ్బదో గిరిసుతాం పౌషే మరువకైర్యజేత్ ॥2॥

నేను ఇపుడు రమ్భాతృతీయవ్రతమును విశదీకరిస్తాను. ఆ వ్రతం అదృష్టమును, సంపదలను, పుత్రులను కలుగజేస్తుంది. మార్గశీర్షమాసమునందు మూడవ రోజున శుక్లపక్షమందు ఉపవాసంతో బిల్వపత్రములతో గౌరీదేవిని పూజించాలి. దర్భగడ్డితో తన చేతులను శుభ్రం చేసుకోవాలి. కదంబచెట్టు పుడకలను (పుల్లలను) కొరికి అర్చన చేయుటకు ఉపయోగించాలి. ఇదే విధంగా పుష్యమాసమునందు మరువకపుష్పములతో 'గిరిసుత' ను (పార్వతీదేవిని) పూజించాలి.

కర్పూరాదః కృశరదో మల్లికాదన్తకాష్ఠకృత్ ।
మాఘే సుభద్రాం కల్హారైః ఘృతాశో మణ్డకప్రదః ॥3॥

గీతీమయం దన్తకాష్ఠం ఫాల్గునే గోమతీం యజేత్ ।
కున్దైః కృత్వా దంతకాష్ఠం జీవాశః శష్కులీప్రదః ॥4॥

కర్పూరంమొక్క యొక్క ఆకులను తీసికొనవలెను. నైవేద్యమునకు నువ్వుల వుండలను ఉపయోగించాలి. మల్లిక యొక్క పుల్లలను పళ్ళతో కొరికి వాటిని అర్చనకు వాడాలి. మాఘమాసమునందు కలువపూలతో సుభద్రను పూజించాలి. వెన్నను మాత్రమే భుజించాలి. మీగడతో నైవేద్యం చేసి. పుడకలు పళ్ళతో కొరికిన 'గీతిమయం' మొక్క నుండి తెచ్చి అర్చన చేయాలి. ఫాల్గుణ మాసమున 'గోమతీ'ని పూజించాలి. మొల్ల చెట్టుకు చెందిన పుడకలను అర్చనకు వాడాలి. జంతికెలను ఆరగింపు పెట్టి, తనను చురుకుగా వుంచుకొనుటకు కొంచెం ఆహారం తీసికోవాలి.

విశాలాక్షీం మదనకైశ్చైత్రే కృశరసంప్రదః ।
దధిప్రాశో దన్తకాష్ఠం తగరం శ్రీముఖీం యజేత్ ॥
వైశాఖే కర్ణికారైశ్చ అశోకాశో రదప్రదః ॥5॥

చైత్రమాసమున భక్తుడు పెరుగు మాత్రం తీసుకోవాలి (భుజించాలి). మదనకపుష్పములతో విశాలాక్షిని పులగాన్ని అర్పిస్తూ పూజించాలి. తగర (నందివర్ధన) వృక్షం యొక్క పుడకలతో అర్చించి, వైశాఖమాసమునందు 'కర్ణికార' పుష్పములతో శ్రీముఖిని పూజించాలి. భక్తుడు అశోకచెట్టుయొక్క పుల్లలను, ఆకులను అర్చనకు ఉపయోగించాలి.

జ్యేష్ఠే నారాయణీమర్చేచ్ఛతపత్రైశ్చ ఖణ్డదః ।
లవంగాశో భవేదేవ ఆషాఢే మాధవీం యజేత్ ॥6॥

జ్యేష్ఠమాసమున తామరపువ్వులతో 'నారాయణి' ని పూజించాలి. నైవేద్యంగా పటిక బెల్లమును వాడాలి. లవంగమును మాత్రమే తినాలి. ఆషాఢమాసమున 'మాధవిని' పూజించాలి.

తిలాశో బిల్వపత్రైశ్చ క్షీరాన్నవటుకప్రదః ।
ఔదుమ్బరం దన్తకాష్ఠం తగర్యా శ్రావణే శ్రియమ్ ॥7॥

భక్తుడు నువ్వులను మాత్రమే భుజించి, మారేడు దళములతో పూజించాలి. పరమాన్నమును మరియు వడియమును అందించాలి. మేడిపుడకలు గాని, నందివర్ధనం పుడకలుగాని అర్చనకు ఉపయోగించాలి. శ్రావణమాసమున శ్రీదేవిని పూజించాలి.

దన్తకాష్ఠం మల్లికాయాః క్షీరదో హ్యుత్తమాం యజేత్ ।
పద్మైర్యజేద్భాద్రపదే శృఙ్గదాశో గుడాదిదః ॥8॥

మల్లికపుడకలను వాడాలి. నైవేద్యమునకు పాలు వాడాలి. భాద్రపదమాసమున 'ఉత్తమ'ను తామర పువ్వులతో పూజించి, బెల్లమును ఆరగింపు పెట్టాలి. కలబందకు సంబంధించిన బెరడును భక్తుడు తినాలి.

రాజపుత్రీఞ్చాశ్వయుజే జవాపుష్పైశ్చ జీరకమ్ ।
ప్రాశయేన్నిశి నైవేద్యైః కృశరైః కార్తికే యజేత్ ॥9॥

ఆశ్వయుజమాసమునందు రాజ్యపుత్రీ దేవిని జవాపుష్పములతో (వీటినే చైనా గులాబి అంటారు) పూజించాలి. భక్తుడు రాత్రులందు జీలకర్రను మాత్రం తినాలి. నైవేద్యమునకు పులగాన్ని వాడాలి.

జాతీపుష్పైః పద్మజాఞ్చ పఞ్చగవ్యాశనో యజేత్ ।
ఘృతౌదనఞ్చ వర్షాన్తే సపత్నీకాన్ ద్విజాన్ యజేత్ ॥10॥

కార్తీక మాసమునందు పద్మజాదేవిని జాతీపుష్పములతో పూజించాలి. పంచగవ్యమును భుజించి. (జాజి) సంవత్సరాంతమున అతడు బ్రాహ్మణదంపతులను పూజించాలి. వెన్నతో కూడిన అన్నమును భుజించాలి.

ఉమామహేశ్వరం పూజ్య ప్రదద్యాచ్చ గుడాదికమ్ ।
వస్త్రచ్ఛత్రసువర్ణాద్యైః రాత్రౌ చ కృతజాగరః ॥
గీతవాద్యైర్దదేత్ప్రాతర్గవాద్యం సర్వమాప్నుయాత్ ॥11॥

ఉమామహేశ్వరుని పూజించిన పిదప బట్టలు, గొడుగు, బంగారం మొదలగువాటితో పాటు బెల్లం దానమీయాలి. రాత్రంతయు భజనలు పాటలు పాడుతూ జాగరం చేసి, ఉదయాన ఆవులు మొదలగువాటిని దానమీయాలి. అట్లు చేసిన భక్తునికి సమస్తమూ చేకూరుతుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే రమ్భాతృతీయావ్రతం నామ వింశత్యధికశతతమోఽధ్యాయః ॥120॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు రమ్భాతృతీయవ్రతమనే పేరుగల నూట ఇరవైయవ అధ్యాయం సమాప్తం.

ఏకవింశత్యధికశతతమోऽధ్యాయః - నూట ఇరవైఒకటవ అధ్యాయం

చాతుర్మాస్యవ్రత నిరూపణమ్ - చాతుర్మాస్యవ్రతాలు

బ్రహ్మోవాచ - బ్రహ్మ చెప్పాడు.

చాతుర్మాస్యవ్రతాన్యూచే ఏకాదశ్యాం సమాచరేత్ ।
ఆషాఢ్యాం పౌర్ణమాస్యాం వా సర్వేణ హరిమర్చ్య చ ॥1॥

నేను ఇపుడు చాతుర్మాస్య వ్రతములను తెలుపుతాను. ఈ వ్రతములను ఏకాదశినాడు గాని, పున్నమినాడు గాని, ఆషాఢమాసమున గాని చేపట్టాలి. ఈ విధంగా పూజచేయుటకు భక్తుడు సిద్ధంగా వుండాలి.

ఇదం వ్రతం మయా దేవ గృహీతం పురతస్తవ ।
నిర్విఘ్నం సిద్ధి మాప్నోతు ప్రసన్నే త్వయి కేశవ ॥2॥

గృహీతేऽస్మిన్వ్రతే దేవ యద్యపూర్ణే మ్రియామ్యహమ్ ।
తన్మే భవతు సంపూర్ణం త్వత్ప్రసాదాజ్జనార్దన ॥3॥

ఓ కేశవా! నీ సమక్షమునందు నేను ఈ వ్రతమును స్వీకరించాను. దయవుంచి ఈ వ్రతం నిర్విఘ్నంగా పూర్తి అగునట్లు చేయుదువు గాక! ఈ వ్రతమును చేస్తూ ఈ వ్రతం పరిసమాప్తి అవకుండగా నేను మరణిస్తే దయవుంచి పరిసమాప్తి అయినట్లు గ్రహించు. నీదయ వలన పూర్తి అయినట్లు గ్రహించాలి.

ఏవమభ్యర్చ్య గృహ్ణీయాద్ వ్రతార్చనజపాదికమ్ ।
సర్వాఘఇచ్ఛ క్షయం యాతి చికీర్షేద్యో హరేర్వ్రతమ్ ॥4॥

ఈ విధంగా భక్తుడు వ్రతమును, అర్చనను, జపమును మొదలగువాటిని ముందుగా ముగించి శ్రీహరియొక్క వ్రతమును చేయవలెనని కోరిక కలవారియొక్క పాపములన్నియు తొలగిపోతాయి.

స్నాత్వా యశ్చతురో మాసానేకభుక్తేన పూజయేత్ ।
విష్ణుం స యాతి విష్ణోర్వైలోకం మలవివర్జితమ్ ॥5॥

ప్రతిదినం స్నానమాచరించి, వరసగా విష్ణువును నాలుగు నెలలు పూజిస్తే, ఒక పూట భోజనం చేస్తే అతడు విష్ణుసాయుజ్యమును పొందుతాడు. ఇచ్చట ఎటువంటి మలినములు వుండవు.

మద్యమాంస సురాత్యాగీ వేదవిద్ధరిపూజనాత్ ।
తైలవర్జీ విష్ణులోకం విష్ణుభాక్కృచ్ఛ్రపాదకృత్ ॥6॥

భక్తుడు మద్యపానమును, మాంసమును, నూనెతో స్నానం (తలంటుకొనుట), మొదలగువాటిని వదలి పెట్టాలి. అపుడు హరిని పూజించవచ్చు. అతడు వేదాధ్యయనమును కొనసాగిస్తూ కృచ్ఛ్రపాదమను వ్రతమును ఆచరించాలి. అట్లు చేసిన అతడు విష్ణువుయొక్క సాయుజ్యమును పొందుతాడు. అతడు సాక్షాత్ విష్ణు సమానుడు.

ఏకరాత్రోపవాసాచ్చ దేవో వైమానికో భవేత్ ।
శ్వేతద్వీపం త్రిరాత్రాత్తు వ్రజేత్షష్ఠాన్నకృన్నరః ॥7॥

ఒక రాత్రి ఉపవాసం చేసినంత మాత్రముననే ఆ భక్తుడు దేవతగా మారి దివ్య విమానమున సంచరిస్తాడు. మూడు రాత్రిళ్ళు ఉపవాసం లేక నిత్యమూ తీసికొను ఆహారమునందు ఆరవ వంతు తీసికొంటే అతడు శ్వేత ద్వీపమును చేరుతాడు.

చాన్ద్రాయణాద్ధరేర్ధామ లభేన్ముక్తిమయాచితమ్ ।
ప్రాజాపత్యం విష్ణులోకం పరాకవ్రతకృద్ధరిమ్ ॥8॥

చాంద్రాయణవ్రతమును ఆచరించిన భక్తుడు శ్రీహరి సాయుజ్యమును పొందుతాడు. ప్రాజాపత్యమును ఆచరించువానికి అడగకయే మోక్షం లభిస్తుంది. పరాకవ్రతమును ఆచరించిన వానికి విష్ణులోకం లభించుటయే గాక హరితో సమానంగా అధికారం లభిస్తుంది.

సక్తుయావకభిక్షాశీ పయోదధిఘృతాశనః
గోమూత్రయావకాహారః పఞ్చగవ్యకృతాశనః ।
గోమూత్రయావకాహారః పంచగవ్యకృతాశనః
శాకమూలఫలత్యాగీ రసవర్జీ చ విష్ణుభాక్ ॥9॥

ధాన్యపు పిండి, బార్లీ, భిక్ష, పాలు, పెరుగు, నెయ్యి, గోమూత్రం, పంచగవ్యం ఇవి మాత్రమే తీసుకోవాలి. కూరలు, మొలకలు, పండ్లు, పండ్లరసములు వీటిని పూర్తిగా వదలిపెట్టాలి. ఆ విధంగా వ్రతమాచరించిన భక్తుడు విష్ణువును చేరుతాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే చాతుర్మాస్యవ్రతనిరూపణం నామ ఏకవింశత్యధికశతతమోఽధ్యాయః ॥121॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు చాతుర్మాస్యవ్రతాలు అనే పేరుగల నూట ఇరవైఒకటవ అధ్యాయం సమాప్తం.



ద్వావింశత్యధికశతతమోఽధ్యాయః – నూట ఇరవైరెండవ అధ్యాయం

మాసోపవాస వ్రతమ్ – ఒకనెల ఉపవాసం చేసేవ్రతం

బ్రహ్మోవాచ – బ్రహ్మ చెప్పాడు.

వ్రతం మాసోపవాసాఖ్యం సర్వోత్కృష్టం వదామి తే ।
వానప్రస్థో యతిర్నారీ కుర్యాన్మాసోపవాసకమ్ ॥1॥

నేను ఇపుడు నెల రోజులు పట్టు మాసోపవాసమనే వ్రతం గురించి తెలుపుతాను. ఇది అన్ని వ్రతముల కంటె శ్రేష్ఠమైనది. ఈ ఉపవాసమును ఒక తాపసి తనయొక్క వానప్రస్థ ఆశ్రమమున చేయాలి. స్త్రీ కూడా దీనిని చేయవచ్చు.

ఆశ్వినస్య సితే పక్షే ఏకాదశ్యాముపోషితః ।
వ్రతమేతత్తు గృహ్ణీయాద్యావత్త్రింశద్దినాని తు ॥2॥

భక్తుడు ఈ వ్రతమును నెల రోజుల వరకు చేయాలి. ఆశ్వయుజమాసమున ఏకాదశినాడు శుక్లపక్షమున ఈ వ్రతమును ఆరంభించాలి.

అద్యప్రభృత్యహం విష్ణోర్యావదుత్థానకం తవ ।
అర్చయే త్వామనశ్నంస్తు దినాని త్రింశదేవ తు ॥3॥

కార్తికాశ్వినయోర్విష్ణో ద్వాదశ్యోః శుక్లయోరహమ్ ।
మ్రియే యద్యన్తరాలే తు వ్రతభఙ్గో న మే భవేత్ ॥4॥

భక్తుడు మొదట ఈ విధంగా ప్రార్థన చేయాలి. 'ఓ విష్ణుభగవానుడా! 'ఉత్థాన ద్వాదశి' వరకు నేను ఆహారమేమియు తీసికోకుండా ఈ రోజునుండి ముప్పదిరోజుల పాటు నిన్ను పూజిస్తాను.' ఇది కార్తీకమాసంలో చేస్తారు. వ్రతమునకు ఎటువంటి ఆటంకం, విఘ్నం కలుగకుండా వుండుగాక! అశ్వినీ కార్తీకమున ద్వాదశి దినములందు నేను అనుకోకుండా మరణిస్తే నాకు ఎటువంటి పాపము అంటకుండుగాక!

హరిం యజే త్రిషవణస్నాయీ గంధాదిభిర్వ్రతీ ।
గాత్రాభ్యఙ్గం గంధలేపం దేవతాయతనే త్యజేత్ ॥5॥

ద్వాదశ్యామథ సంపూజ్య ప్రదద్యాద్ ద్విజభోజనమ్ ।
తతశ్చ పారణం కుర్యాద్ధరేర్మాసోపవాసకృత్ ॥6॥

దుగ్ధాదిప్రాశనం కుర్యాద్ వ్రతస్థో మూర్ఛితోఽన్తరా ।
దుగ్ధాద్యైర్న వ్రతం నశ్యేద్భుక్తిముక్తిమవాప్నుయాత్ ॥7॥

సువాసనలు వెదజల్లే ద్రవ్యములతో భక్తుడు మూడుపూటల స్నానమాచరించి, హరిని పూజించాలి. గుడి ఆవరణలో అతడు పరిమళమయిన ద్రవ్యములను తన శరీరమునకు పూసికొని, ప్రవేశించరాదు. తలంటు పోసుకొని ప్రవేశించరాదు. ఉపవాసమున్న భక్తుడు ద్వాదశినాడు పూజచేసి, బ్రాహ్మణులకు భోజనము పెట్టి, అపుడు తాను తినాలి (పారణ). ఈ వ్రతం చేసే సమయమున అతడు స్పృహ తప్పితే పాలు త్రాగవచ్చును. పాలు త్రాగినా వ్రతభంగం కాదు. లౌకిక ఆహ్లాదమును, మోక్షమును పొందుతాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే మాసోపవాసవ్రతం నామ ద్వావింశత్యధికశతతమోఽధ్యాయః ॥122॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ఒక నెల ఉపవాసం చేసేవ్రతం అనే పేరుగల నూట ఇరవై రెండవ అధ్యాయం సమాప్తం.



త్రయోవింశత్యధికశతతమోऽధ్యాయః – నూట ఇరవైమూడవ అధ్యాయం

భీష్మపంచకాదివ్రతమ్ – భీష్మపంచకవ్రతం

బ్రహ్మోవాచ – బ్రహ్మ చెప్పాడు.

వ్రతాని కార్తికే వక్ష్యే స్నాత్వా విష్ణుం ప్రపూజయేత్ ।
ఏకభుక్తేన నక్తేన మాసం వా యాచితేన వా ॥1॥

నేను కార్తీకమాసమునందలి వ్రతములను తెలుపుతాను. స్నానానంతరం భక్తుడు విష్ణువును పూజించాలి. అతడు ఒకపూట రాత్రిళ్ళు మాత్రం భోజనం చేయాలి. లేదా ముష్టి ఎత్తుకొని నెల అంతా గడుపవచ్చు.

దుగ్ధశాకఫలాద్యైర్వా ఉపవాసేన వా పునః ।
సర్వపాపవినిర్ముక్తః ప్రాప్తకామో హరిం వ్రజేత్ ॥2॥

భక్తుడు పూర్తిగా ఉపవాసముండవచ్చు. లేదా పాలు, కూరలు, పండ్లు తిని వుండవచ్చును. పాపముల నుండి విముక్తిని పొంది, అతడు తన కోర్కెలన్నిటిని తీర్చుకుంటాడు.

సదా హరేర్వ్రతం శ్రేష్ఠం తతః స్యాద్దక్షిణాయనే ।
చాతుర్మాస్యే తతస్తస్మాత్కార్తికే భీష్మపఞ్చకమ్ ॥3॥

హరివ్రతం చాల ప్రశస్తం. దక్షిణాయన పుణ్యకాలమున చేయుట ఇంకా మంచిది. చాతుర్మాస్యమున చేయుట ఇంకనూ శ్రేష్ఠం. కార్తీకమాసమునందు భీష్మపంచకమున ఈ వ్రతమాచరించిన మరీ మంచిది.

తతః శ్రేష్ఠవ్రతం శుక్లస్యైకాదశ్యాం సమాచరేత్ ।
స్నాయాత్త్రికాలం పిత్రాదీన్యవాద్యైరర్చయేద్ధరిమ్ ॥4॥

ఈ శ్రేష్ఠమైన వ్రతమును ఆ కారణంగా శుక్లపక్ష ఏకాదశినాడు చేయాలి. భక్తుడు మూడుసార్లు స్నానం చేయాలి. శ్రీహరికి పితృదేవతలకు బార్లీ గింజలతో అర్చన చేయాలి.

యజేన్మౌనీ ఘృతాద్యైశ్చ పఞ్చగవ్యేన వారిభిః ।
స్నాపయిత్వాऽథ కర్పూరముఖైశ్చైవానులేపయేత్ ॥5॥

పూజచేసేటపుడు భక్తుడు నిశ్శబ్దంగా వుండాలి. విగ్రహంను వెన్నతో (నెయ్యి) స్నానం చేయించాలి. పంచగవ్యం, నీటితోను కూడా స్నానం చేయించి కర్పూరమును పూయాలి.

ఘృతాక్తగుగ్గులైర్ధూపం ద్విజః పఞ్చదినం దహేత్ ।
నైవేద్యం పరమాన్నన్తు జపేదష్టోత్తరం శతమ్ ॥6॥

ఓం నమో వాసుదేవాయ ఘృతవ్రీహితిలాదికమ్ ।
అష్టాక్షరేణ మన్త్రేణ స్వాహాన్తేన తు హోమయేత్ ॥7॥

వ్రతమాచరించే అయిదురోజులు భక్తుడు అగరువత్తులను నేతిలో ముంచిన గుగ్గులమును వెలిగించాలి. తియ్యని పాయసమును నైవేద్యం పెట్టాలి. 'ఓం వాసుదేవ నీకు వందనం' అని నూట ఎనిమిది పర్యాయములు చదువుతూ ఇదే విధంగా ఎనిమిది అక్షరముల మంత్రం 'ఓం నమో నారాయణాయ' అని ఉచ్చరించి స్వాహా పూర్వకంగా నేతితో, బియ్యంతో నువ్వుల గింజలతో హోమం చేయాలి.

ప్రథమేఽహ్ని హరేః పాదౌ యజేత్పద్మైర్ద్వితీయకే ।
బిల్వపత్రైర్జానుదేశం నాభిం గన్ధేన చాపరే ॥8॥

స్కంధౌ బిల్వజవార్భిశ్చ పఞ్చమేఽహ్ని శిరోఽర్చయేత్ ।
మాలత్యా భూమిశాయీ స్యాద్ గోమయం ప్రాశయేత్క్రమాత్ ॥9॥

గోమూత్రం క్షీరదధి చ పఞ్చమే పఞ్చగవ్యకమ్ ।
నక్తం కుర్యాత్పఞ్చదశ్యాం వ్రతీ స్యాద్భుక్తిముక్తిభాక్ ॥10॥

వ్రతమును ప్రారంభించిన మొదటిరోజున హరియొక్క పాదములను పద్మములతో పూజించాలి. రెండవ రోజున ఆ భక్తుడు హరియొక్క మోకాళ్ళను మారేడు దళములతో పూజించాలి. మూడవ రోజున నాభిని పరిమళద్రవ్యములతో పూజించాలి. నాల్గవ రోజున భుజములను మారేడు దళములను నీటిలో ముంచి పూజించాలి. అయిదవ రోజున మాలతీపుష్పములతో శిరస్సును (తలను) పూజించాలి. ఈ అయిదు రోజులు కటికనేలమీదనే నిదురించాలి. పంచగవ్యంలోని అయిదు పదార్థములను ఒక్కొక్క రోజు ఒక్కొక్కటి క్రమముగా తీసుకోవాలి. మొదటిరోజు ఆవుపేడ, రెండవ రోజు గోమూత్రం, మూడవ రోజు ఆవుపాలు, నాలుగవ రోజు ఆవుపెరుగు, అయిదవరోజు ఈ మొత్తం అయిదు పదార్థములను తీసుకోవాలి. పున్నమినాటి రాత్రికి వ్రతం పరిసమాప్తి అవుతుంది. ఈ వ్రతం చేసిన భక్తుడు ఇహలోక సుఖములు పొంది, మోక్షమును పొందుతాడు.

ఏకాదశీవ్రతం నిత్యం తత్కుర్యాత్పక్షయోర్ద్వయోః ।
అఘౌఘనరకం హన్యాత్సర్వదం విష్ణులోకదమ్ ॥11॥

నెలలో రెండుసార్లు ఏకాదశిరోజున ఉపవాసం చేయాలి. అట్లు చేయుట వలన పాపములు నశిస్తాయి. నరకములు దూరమవుతాయి. అంతేగాక విష్ణులోకప్రాప్తియే గాక కోరినవన్నీ నెరవేరుతాయి.

ఏకాదశీ ద్వాదశీ చ నిశాన్తే చ త్రయోదశీ ।
నిత్యమేకాదశీ యత్ర తత్ర సన్నిహితో హరిః ॥12॥

దశమ్యేకాదశీ యత్ర తత్రస్థాశ్చాసురాదయః ।
ద్వాదశ్యాం పారణం కుర్యాత్సూతకే మృతకే చరేత్ ॥13॥

మొదటిరోజు శుద్ధ ఏకాదశి, రెండవ రోజు శుద్ధ ద్వాదశి, ద్వాదశినాటి రాత్రి చివర అనగా మూడవ రోజు త్రయోదశి అయితే అట్టి ఏకాదశి తిథియందు శ్రీహరి ఎల్లప్పుడు సన్నిహితుడై ఉంటాడు. దశమి మరియు

ఏకాదశి తిథులు ఒకేరోజు అప్పుడు అచ్చట రాక్షసులు నివాసముంటారు. అట్టిరోజు ఏకాదశి వ్రతమునకు ఉపయుక్తం కాదు, అప్పుడు ఏకాదశినాడు ఉపవాసం ఉండి ద్వాదశినాడు పారణచేయాలి. సూతకమందు (వంశమందు ఎవరైనా పుట్టినా), మృతకమందు (వంశమందు ఎవరైనా చనిపోయినా) ఆ శౌచకాలమందు కూడా ఈ వ్రతమును ఆచరించాలి.

చతుర్దశీ ప్రతిపది పూర్వమిశ్రాముపావసేత్ ।
పౌర్ణమాస్యామమావాస్యాం ప్రతిపన్మిశ్రితాం మునే ॥14॥

ఓ మునీ! పౌర్ణమి అమావాస్యల దశలు చతుర్దశితోను పాడ్యమితోను కలిసినచో ఉపవాసం వుండవచ్చు.

ద్వితీయాం తృతీయామిశ్రాం తృతీయాఞ్చాప్యుపావసేత్ ।
చతుర్థ్యాం సఙ్గతాం నిత్యం చతుర్థీఞ్చానయా యుతామ్ ॥
పఞ్చమీం షష్ఠీసంయుక్తాం షష్ఠ్యాయుక్తాం చ పఞ్చమీమ్ ॥15॥

తదియతో కూడుకొన్న విదియ, చవితితో కూడుకొన్న తదియ, ఈ తిథులలో ఉపవాసముండవలెను. షష్ఠితో కూడుకొన్న పంచమి, షష్ఠితో కూడుకొనని పంచమి ఈ రోజులందు ఉపవాసముండవలెను.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే భీష్మపంచకాదివ్రతం నామ త్రయోవింశత్యధికశతతమోఽధ్యాయః ॥123॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు భీష్మపంచకవ్రతం అనే పేరుగల నూట ఇరువైమూడవ అధ్యాయం సమాప్తం.



చతుర్వింశత్యధికశతతమోఽధ్యాయః – నూట ఇరవైనాల్గవ అధ్యాయం

శివరాత్రివ్రతమ్ – శివరాత్రివ్రతం

బ్రహ్మోవాచ – బ్రహ్మ చెప్పాడు.

శివరాత్రివ్రతం వక్ష్యే కథాఞ్చ సర్వకామదమ్ ।
యథా చ గౌరీ భూతేశం పృచ్ఛతి స్మ పరం వ్రతమ్ ॥1॥

నేను ఇపుడు శివరాత్రివ్రతమును తెలిపెదను. గౌరీదేవి పరమేశ్వరుని అడుగగా శివుడు పార్వతీదేవికి తెలిపిన ఈ వ్రతకథను తెలిపెదను.

ఈశ్వర ఉవాచ – ఈశ్వరుడు చెప్పాడు

మాఘఫాల్గునయోర్మధ్యే కృష్ణా యా తు చతుర్దశీ ।
తస్యాం జాగరణాద్రుద్రః పూజితో భుక్తిముక్తిదః ॥2॥

ఈ వ్రతము కృష్ణపక్షమునందు చతుర్దసి తిథియందు మాఘ ఫాల్గుణ మాసముల మధ్యలో చేయవలెను. భక్తుడు రాత్రంతా జాగారం (మేల్కొనుట) చేయవలెను. మరియు రుద్రుని పూజించాలి. అలాచేస్తే ఈ లోకంలో సుఖములు తరువాత మోక్షం లభిస్తాయి.

కామయుక్తో హరిః పూజ్యో ద్వాదశ్యామివ కేశవః ।
ఉపోషితైః పూజితః సన్నరకాత్తారయేత్తథా ॥3॥

కేశవుని పూజించినట్లు శివుని కూడా మన్మథ సమేతంగా ఈశ్వరుని ద్వాదశీ పర్వదినములలో పూజించాలి. ఉపవాసం చేసిన తరువాత ప్రభువును పూజిస్తే ఆయన మనలను నరకం నుండి దాటిస్తాడు.

నిషాదశ్చార్బుదే రాజా పాపీ సున్దరసేనకః ।
స కుక్కురైః సమాయుక్తో మృగాన్ హన్తుం వనం గతః ॥4॥

సుందరసేనకుడు నిషద దేశమునకు చెందిన రాజు. ఒకానొకప్పుడు పాపి వేటాడుటకు తన కుక్కలతో అడవికి వెళ్ళాడు.

మృగాదికమసంప్రాప్య క్షుత్పిపాసార్దితో గిరౌ ।
రాత్రౌ తడాగతీరేషు నికుఞ్జే జాగ్రదాస్థితః ॥5॥

వేటకు మృగములు దొరకలేదు. ఆకలి దప్పికలతో ఆ రాజు విసిగిపోయాడు. ఆయన ఒక పొదరింటిలో విశ్రాంతి తీసికొన్నాడు. ఆ పొదరిల్లు ఒక పర్వతం మీద కొలను ఒడ్డున వున్నది. రెప్పపాటు కాలం కూడా అతనికి అక్కడ నిద్ర పట్టలేదు. రాత్రంతా మేల్కొనే ఉన్నాడు.

తత్రాస్తి లిఙ్గం సంరక్షఞ్ఛరీరఞ్చాక్షిపత్తితః ।
పర్ణాని చాపతన్మూర్ధ్ని లిఙ్గస్యైవ న జానతః ॥6॥

ఆ రాజు తనను తాను చెట్టు నుండి పడకుండా రక్షించుకొనే ప్రయత్నంలో ఆ చెట్టు ఆకులను కొన్నింటిని చెట్టు క్రిందవున్న శివలింగం పై పడునట్లు చేసాడు. కాని ఈ విషయమును గమనించలేదు.

తేన ధూలినిరోధాయ క్షిప్తం నీరఞ్చ లిఙ్గకే ।
శరః ప్రమాదేనైకస్తు ప్రచ్యుతః కరపల్లవాత్ ॥7॥

జానుభ్యామవనీం గత్వా లిఙ్గం స్పృష్ట్వా గృహీతవాన్ ।
ఏవం స్నానం స్పర్శనం చ పూజనం జాగరోఽభవత్ ॥8॥

ఒక బాణం అమ్ములపొదినుండి జారిపడినది. అతడు దానిని తిరిగి తెచ్చుకొనుటకు క్రిందికి దూకాడు. బాణమును వెతుకుటకు అతడు శివలింగం వరకు ప్రాకాడు. శివలింగమును తాకాడు. తన చేతులు కడుగుకొనుటకు కొద్దిపాటి నీటిని తీసుకురాగా. దానిలో కొన్ని చుక్కలు శివలింగం మీద పడినవి. ఈ విధంగా పూజకు సంబంధించిన అన్ని ప్రక్రియలు స్నానం, ఆకులతో పూజచేయుట, సాష్టాంగప్రమాణం చేయుట, లింగమును తాకుట, జాగారం చేయుట అనుకోకుండా జరిగిపోయినవి.

ప్రాతర్గృహాగతో భార్యాదత్తాన్నం భుక్తవాన్ స చ ।
కాలే మృతో యమభటైః పాశైర్బధ్వా తు నీయతే ॥9॥

ఉదయమున ఇంటికి వచ్చిన తరువాత తన భార్య తీసుకొచ్చిన ఆహారమును తిన్నాడు. కొంతసేపటికి అతడు మరణించగా యమభటులు అతనిని పాశములతో లాగుకొని పోయారు.

తదా మమ గణైర్యుద్ధే జిత్వా ముక్తీకృతః స చ ।
కుక్కరేణ సహైవాభూద్ గణో మృత్వార్బ్వ గోఽమలః ॥10॥

అప్పుడు నా సేవకులు వారితో యుద్ధం చేసి, జయించి, అతనిని విడిపించి, ఆ రోజు విశ్వాసం గల తన కుక్కలతో సహా పవిత్రుడయి ఆ రాజు నాయొక్క గణములలో ఒకడుగా అయ్యాడు.

ఏవమజ్ఞానతః పుణ్యం జ్ఞానాత్పుణ్యమథాక్షయమ్ ।
త్రయోదశ్యాం శివం పూజ్య కుర్యాత్తు నియమం వ్రతీ ॥11॥

ఈ విధంగా అతనికి తెలియకుండానే అతనికి పూజాఫలం లభించినది. బాగుగా తెలిసికొని పూజ చేయువానికి శాశ్వతమైన ఫలితం దక్కుతుంది. భక్తుడు మొట్టమొదట పదమూడవ రోజున శివుని ఈ విధంగా ప్రార్థించాలి.

ప్రాతర్దేవ చతుర్దశ్యాం జాగరిష్యామ్యహం నిశి ।
పూజాం దానం తపో హోమం కరిష్యామ్యాత్మశక్తితః ॥12॥

చతుర్దశ్యాం నిరాహారో భూత్వా శమ్భో పరేఽహని ।
భోక్ష్యేఽహం భుక్తిముక్త్యర్థం శరణం మే భవేశ్వర ॥13॥

ఓ స్వామీ! నేను చతుర్దశి రాత్రి జాగారం చేస్తాను. (మేల్కొని వుంటాను). నా శక్తివంచన లేకుండా పూజ, దానధర్మములు, తపస్సు మరియు హోమం చేస్తాను. ఓ సాంబుడా! చతుర్దశినాడు పూర్తిగా ఉపవాసము వుండి మరునాడు భోజనం చేస్తాను. ఓ ప్రభువా! నీవే నాకు శరణు. నాకు లౌకికమయిన సుఖములను తదుపరి మోక్షమును ప్రసాదించు.

పఞ్చగవ్యామృతైః స్నాప్య అన్తకాలే గురుం శ్రితః ।
ఓం నమో నమః శివాయ గంధాద్యైః పూజయేద్ధరమ్ ॥14॥

పూజ పూర్తి అయిన తరువాత శివలింగమును పంచగవ్యములతోను, నీటితోను అభిషేకం చేసి (స్నానం) భక్తుడు తనయొక్క గురువును సమీపించి, ఈశ్వరుని మరల 'ఓం నమో నమః శివాయ' అను మంత్రంతో పూజను చేసి, సుగంధద్రవ్యములు మొదలగువానిని సమర్పించాలి.

తిలతణ్డులవ్రీహీంశ్చ జుహుయాత్సఘృతం చరుమ్ ।
హుత్వా పూర్ణాహుతిం దత్వా శృణుయాద్ గీతసంకథామ్ ॥15॥

తదుపరి భక్తుడు నువ్వులతోను, బియ్యం మరియు ఇతర ధాన్యములతోను, నేతితోను, హెూమం చేయాలి. పూర్ణాహుతి అయిన పిమ్మట భజన, పాటలు మరియు ఆధ్యాత్మిక కథలను, ప్రసంగములను వినాలి.

అర్ధరాత్రే త్రియామే చ చతుర్థే చ పునర్యజేత్ ।
మూలమన్త్రం తథా జప్త్వా ప్రభాతే తు సమాపయేత్ ॥16॥

అర్ధరాత్రి మూడవ యామమునందు, నాల్గవ యామమునందు మరల పూజలు చేయాలి. ముగింపు కార్యక్రమమున ఉదయమున మూలమన్త్రమును జపిస్తూ చేయాలి

అవిఘ్నేన వ్రతం దేవ త్వత్ప్రసాదాన్మయార్చితమ్ ।
క్షమస్వ జగతాం నాథ త్రైలోక్యాధిపతే హర ॥17॥

యన్మయాద్య కృతం పుణ్యం యద్రుద్రస్య నివేదితమ్ ।
త్వత్ప్రసాదాన్మయా దేవ వ్రతమద్య సమాపితమ్ ॥18॥

ప్రసన్నో భవ మే శ్రీమన్ గృహం ప్రతి చ గమ్యతామ్ ।
త్వదాలోకనమాత్రేణ పవిత్రోఽస్మి న సంశయః ॥
భోజయేద్ధ్యాననిష్ఠాంశ్చ వస్త్రఛత్రాదికం దదేత్ ॥19॥

ఓ స్వామీ! ఎటువంటి ఆటంకములు లేకుండా నీ దయవలన నేను ఈ వ్రతములను పూర్తి చేశాను. ఓ జగన్నాథా! (త్రిలోకములకు ప్రభువా) నన్ను క్షమించుము. ఓ ముల్లోకాధిపతీ! ఓ హరా! ఈ రోజు నేను చేసిన

పుణ్యం నేను రుద్రునికి నివేదించినది నీ దయవల్లనే లభించినది. ఓ స్వామీ! నీ దయవలన వ్రతం పూర్తి అయినది. ఓ స్వామీ నా పై కరుణచూపు. నా ఈ శ్రీమాన్ గృహమునకు విచ్చేయుము. నేను నీ కరుణాకటాక్షవీక్షణం వలన (చల్లని చూపు వలన) పవిత్రుడను అయితిని. అని పలుకుతూ ధ్యానమునందు నిష్ఠకలిగిన బ్రాహ్మణులకు భోజనం పెట్టి బట్టలు, గొడుగు మొదలగువాటిని ఇయ్యాలి.

దేవాదిదేవ భూతేశ లోకానుగ్రహకారక ।
యన్మయా శ్రద్ధయా దత్తం ప్రీయతాం తేన మే ప్రభుః ॥20॥

ఇతి సమాప్య చ వ్రతీ కుర్యాద్ ద్వాదశవార్షికమ్ ।
కీర్తిశ్రీపుత్రరాజ్యాది ప్రాప్య శైవం పురం వ్రజేత్ ॥21॥

'దేవుళ్ళందరికి ప్రభువా! సమస్త జీవరాశులకు ప్రభువా! లోకములను కటాక్షించువాడా! నేను నమ్మకంతో ఇచ్చిన నైవేద్యమును నీవు సంతోషంగా (ప్రీతిగా) గ్రహించావు. అని ఆ భక్తుడు చివరి కార్యక్రమములను ముగించాలి. ఈ విధంగా ఆ భక్తుడు పన్నెండు సంవత్సరములు చేసినచో అతడు కీర్తిని, సంపదలను, సంతానమును, రాజ్యమును మరియు శివసాన్నిధ్యమును పొందుతాడు.

ద్వాదశేష్వపి మాసేషు ప్రకుర్యాదిహ జాగరమ్ ।
వ్రతీ ద్వాదశ సంభోజ్య దీపదః స్వర్గమాప్నుయాత్ ॥22॥

జాగారం (రాత్రి పూర్తిగా మేల్కొనుట) చేయుట పన్నెండు మంది బ్రాహ్మణులకు భోజనం పెట్టి, కానుకగా పన్నెండు దీపములు ఇచ్చుట వలన అతడు స్వర్గమును పొందుతాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే శివరాత్రివ్రతం నామ చతుర్వింశదధికశతతమోఽధ్యాయః ॥124॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు శివరాత్రివ్రతం అనే పేరుగల నూట ఇరవైనాల్గవ అధ్యాయం సమాప్తం.



పఞ్చవింశత్యధికశతతమోఽధ్యాయః – నూట ఇరవైఐదవ అధ్యాయం

ఏకాదశీమాహాత్మ్యమ్ – ఏకాదశీమాహాత్మ్యం

పితామహ ఉవాచ – పితామహుడు చెప్పాడు.

మాంధాతా చక్రవర్త్యాసీదుపోష్యైకాదశీం నృపః ।
ఏకాదశ్యాం న భుంజీత పక్షయోరుభయోరపి ॥1॥

మాంధాత ఏకాదశి రోజు ఉపవాసం చేసి చక్రవర్తి అయ్యాడు. రెండు పక్షములందు ఏకాదశి రోజు ఎవరూ ఏమియూ తినరాదు.

దశమ్యేకాదశీమిశ్రా గాంధార్యా సముపోషితా ।
తస్యాః పుత్రశతం నష్టం తస్మాత్తాం పరివర్జయేత్ ॥2॥

గాంధారి దశమి ఏకాదశుల దశలు కలిసిన సమయమున ఉపవాసమున్నది. అందుచే ఆమె నూరుగురు పుత్రులు నశించారు. కనుక అటువంటి రోజులలో ఉపవాసం చేయరాదు.

దశమ్యేకాదశీ యత్ర తత్ర సన్నిహితో హరిః ।
బహువాక్యవిరోధేన సన్దేహో జాయతే యదా ॥3॥

ద్వాదశీ తు తదా గ్రాహ్యా త్రయోదశ్యాన్తు పారణమ్ ।
ఏకాదశీ కలాపి స్యాదుపోష్యా ద్వాదశీ తథా ॥4॥

దశమి ఏకాదశి తిథులు కలిసి వచ్చినప్పుడు అట్టి ఏకాదశియందు శ్రీహరి వుంటాడు. దశమి, ఏకాదశుల కలయికలో సందేహం కలిగితే ఉపవాసం ఏకాదశీ ద్వాదశీ కళలు కలసినపుడు వుండవచ్చు. త్రయోదశి యందు 'పారణ' చేయవచ్చు.

ఏకాదశీ ద్వాదశీ చ విశేషేణ త్రయోదశీ ।
త్రిమిశ్రా సా తిథిః గ్రాహ్యా సర్వ పాపహరా శుభా ॥5॥

ఏకాదశీ, ద్వాదశీ, త్రయోదశీ కళలు కలస్తే అది అత్యంత శుభకరమైన సమయం.

ఏకాదశీముపోష్యైవ ద్వాదశీమథవా ద్విజ ।
త్రిమిశ్రాం చైవ కుర్వీత న దశమ్యా యుతాం క్వచిత్ ॥6॥

ఓ బ్రాహ్మణుడా! పూర్తిగా ఏకాదశి వున్నప్పుడు, ఏకాదశి, ద్వాదశి కలిసి వున్నప్పుడు, మూడు కలసి వున్నప్పుడు ఉపవాసం వుండవచ్చు. కాని దశమి ఏకాదశీ కలిసిన రోజున ఉపవాసం పనికిరాదు.

రాత్రౌ జాగరణం కుర్వన్పురాణశ్రవణం నృపః ।
గదాధరం పూజయంశ్చ ఉపోష్యైకాదశీద్వయమ్ ॥7॥

రుక్మాంగదుడు అను రాజు రెండుసార్లు ఏకాదశీవ్రతం చేసి ఉపవాసం వున్నాడు. అతడు రాత్రిళ్ళు జాగారం చేసి (మేల్కొని) పురాణములు వింటూ గదాధరుని పూజించాడు. చివరికి అతడు మోక్షం పొందాడు. ఇతరులు కూడా ఏకాదశీవ్రతమును ఆచరించి మోక్షం పొందారు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే ఏకాదశీమాహాత్మ్యం నామ పఞ్చవింశత్యధికశతతమోఽధ్యాయః ॥125॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ఏకాదశీమాహాత్మ్యమనే పేరుగల నూటఐదవ అధ్యాయం సమాప్తం.



షడ్వింశత్యధికశతతమోఽధ్యాయః – నూట ఇరవైఆరవ అధ్యాయం

పూజావిధానమ్ – పూజావిధానం

బ్రహ్మోవాచ – బ్రహ్మ చెప్పాడు.

యేనార్చనేన వై లోకో జగామ పరమాం గతిమ్ ।
తమర్చనం ప్రవక్ష్యామి భుక్తిముక్తికరం పరమ్ ॥1॥

ఏ విధంగా పూజిస్తే జనులు మోక్షమును పొందుతారో, ఆ విధానమును తెలుపుతాను. ఆ పూజలు చేయుటవలన ప్రాపంచిక సుఖములు, మోక్షం లభిస్తాయి.

సామాన్యమణ్డలం న్యస్య ధాతారం ద్వారదేశతః ।
విధాతారం తథా గఙ్గాం యమునాఞ్చ మహానదీమ్ ॥2॥

దైవపరమైన అర్థంతో కూడిన మండలాకారమును గీసి ప్రవేశద్వారం వద్ద బ్రహ్మను వుంచాలి. అదేవిధంగా మన్మథుడు, గంగ, యమున మొదలగు మహానదులను ఇతర ద్వారముల దగ్గర వుంచాలి.

ద్వారశ్రియం చ దణ్డంచ ప్రచణ్డం వాస్తుపూరుషమ్ ।
మధ్యే చాధారశక్తిఞ్చ కూర్మఞ్చానన్తమర్చయేత్ ॥3॥

ఇతర ద్వారముల యందు ద్వారశ్రీ, దణ్డ, ప్రచణ్డ వాస్తుపురుషులను వుంచాలి. మధ్యభాగమున ఆధారశక్తిని, కూర్మావతారమును, అనంతుని పూజించాలి.

భూమిం ధర్మం తథా జ్ఞానం వైరాగ్యైశ్వర్యమేవ చ ।
అధర్మాదీంశ్చ చతురః కన్దనాలఞ్చ పఙ్కజమ్ ॥4॥

కర్ణికాం కేసరం సత్త్వం రాజసన్తామసం గుణమ్ ।
సూర్యాదిమణ్డలాన్యేవ విమలాద్యాశ్చ శక్తయః ॥5॥

దుర్గాం గణం సరస్వతీం క్షేత్రపాలఞ్చ కోణకే ।
ఆసనం మూర్తిమభ్యర్చ్య వాసుదేవం బలం స్మరమ్ ॥6॥

మండపంయొక్క మూలలందు పృథివి, ధర్మం, జ్ఞానం, వైరాగ్యం, ఐశ్వర్యం, అధర్మం, అజ్ఞానం, అవైరాగ్యం, అనైశ్వర్యం తామరతూడుయొక్క లోపలి కాండం, తామరరేకులు, సత్త్వ, రజ, తమస్సులను, సూర్యమండలాదులను, విమల మొదలగు శక్తులను, దుర్గాదేవి గణములను, సరస్వతీ, క్షేత్రపాలుని పూజించాలి. ముందు వారి స్థానములను పూజించి, తరువాత వాటి విగ్రహములను పూజించాలి. వాసుదేవుని, బలరాముని స్మరించి పూజించాలి.

అనిరుద్ధం మహాత్మానాం నారాయణమథార్చయేత్ ।
హృదయాదీని చాఙ్గాని శంఖాదీన్యాయుధాని చ ॥7॥

శ్రియం పుష్టిం చ గరుడం గురుం పరగురుం యజేత్ ।
ఇన్ద్రాదీన్దిక్ష్వధోనాగమూర్ధ్వం బ్రహ్మాణమర్చయేత్ ॥8॥

అనిరుద్ధుని, మహాత్ముడయిన నారాయణుని పూజించాలి. గుండె మొదలగు అవయవములను, శంఖం మొదలగు ఆయుధములను, శ్రీ, పుష్టి, గరుడ, గురువు, గురువుగారి గురువును పూజించాలి. మూలలయందు ఇంద్రుని, అగ్ని మొదలగువారిని పూజించాలి. క్రిందిభాగమున నాగులను (పాములను) పూజించాలి. పైభాగమున బ్రహ్మను పూజించాలి.

విష్వక్సేనమథైశాన్యాం ప్రోక్తం పూజనమాగమే ।
సకృదభ్యర్చితో దేవో యేనైవం విధిపూర్వకమ్ ॥9॥

న తస్య సమ్భవో భూయః సంసారేఽస్మిన్మహాత్మనః ।
పుణ్డరీకాయ సంపూజ్య బ్రహ్మాణఞ్చ గదాధరమ్ ॥10॥

ఈశాన్యమున విష్వక్సేనుని పూజించాలి. వేదములయందు ఈ పూజను గురించి విస్తారంగా తెలుపబడినది. ఈ విధంగా క్రమం తప్పకుండా శాస్త్రానుసారం పూజచేసే వారికి పునర్జన్మ లేదు (ఈ లోకమున మరల పుట్టడు). పుండరీకుని, బ్రహ్మను మరియు గదాధరుని కూడా పూజించుట అవసరం.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే పూజావిధానం నామ షడ్వింశత్యధికశతతమోఽధ్యాయః ॥126॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు పూజావిధానమనే పేరుగల నూట ఇరవైఆరవ అధ్యాయం సమాప్తం.



సప్తవింశత్యధికశతతమోఽధ్యాయః – నూట ఇరవైఏడవ అధ్యాయం

ఏకాదశీమాహాత్మ్యమ్ – ఏకాదశీమాహాత్మ్యం

బ్రహ్మోవాచ – బ్రహ్మపలికెను.

మాఘమాసే శుక్లపక్షే సూర్యర్క్షేణ యుతా పురా ।
ఏకాదశీ తథా చైకా భీమేన సముపోషితా ॥1॥

మాఘమాసం శుక్లపక్షమున ఏకాదశీనాడు ఒకనాడు భీముడు ఉపవాసం చేశాడు. అప్పుడు హస్తానక్షత్రం కూడా వున్నది.

ఆశ్చర్యస్తు వ్రతం కృత్వా పితౄణామనృణోఽభవత్ ।
భీమద్వాదశీ విఖ్యాతా ప్రాణినాం పుణ్యవర్ధినీ ॥2॥

ఆశ్చర్యకరమైన అద్భుతమైన ఈ వ్రతమును ఆచరించిన పిదప ఆయన పితృదేవతల నుండి ఋణ విముక్తిని పొందాడు. భీమద్వాదశి అప్పటినుండి ప్రఖ్యాతిచెంది, జీవులయొక్క పుణ్యమును వృద్ధి చేయుచున్నది.

నక్షత్రేణ వినాప్యేషా బ్రహ్మహత్యాది నాశయేత్ ।
వినిహన్తి మహాపాపం కునృపో విషయం యథా ॥3॥

హస్తానక్షత్రంతో యోగం లేకపోయినను ఏకాదశీనాడు ఉపవాసం చేయుట చాల శక్తిమంతమైనది. అది బ్రహ్మహత్యాపాతకమును కూడా నశింపచేస్తుంది. ఒక మూర్ఖుడైన రాజు తన స్వంతరాజ్యమునే ధ్వంసం చేసికొన్నట్లు ఈ ఉపవాసం వలన మహాపాపములు కూడా తొలగిపోతాయి.

కుపుత్రస్తు కులం యద్వత్కుభార్యా చ పతిం యథా ।
అధర్మశ్చ యథా ధర్మః కుమన్త్రీ చ యథా నృపమ్ ॥4॥

అజ్ఞానేన యథా జ్ఞానం శౌచతాశౌచతాం యథా ।
అశ్రద్ధయా యథా శ్రాద్ధం సత్యఞ్చైవానృతైర్యథా ॥5॥

హిమం యథోష్ణమాహన్యాదనర్థం చార్థసఞ్చయః ।
యథా ప్రకీర్తనాద్దానం తపో వై విస్మయాద్యథా ॥6॥

అశిక్షయా యథా పుత్రో గావో దూరగతైర్యథా ।
క్రోధేన చ యథా శాన్తిర్యథా విత్తమవర్ధనాత్ ॥7॥

జ్ఞానేనైవ యథావిద్యా నిష్కామేన యథా ఫలమ్ ।
తథైవ పాపనాశాయ ప్రోక్తేయం ద్వాదశీ శుభా ॥8॥

చెడ్డకుమారుడు కుటుంబమును నాశనం చేస్తాడు. చెడ్డ భార్య భర్తను నాశనం చేస్తుంది. అధర్మం ధర్మమును నాశనం చేయును. చెడ్డ మంత్రి రాజును నాశనము చేయును. అజ్ఞానం జ్ఞానమును నశింపజేస్తుంది. పవిత్రత

అపవిత్రమును పోగొట్టుతుంది. నమ్మకం లేకపోవుట శ్రాద్ధమును నశింపజేస్తుంది. అసత్యం సత్యమును నశింపచేయును. చల్లదనమును వేడిమి నాశనం చేయును. అనారోగ్యము ప్రోగుచేసిన సంపదలను నశింపచేయును. డాంబికంగా మాట్లాడుట వలన దానగుణం నశిస్తుంది. పొగరుబోతుతనం తపోనిష్ఠను నశింపజేస్తుంది. చదువు లేకపోవుట వలన పిల్లవాడు నశిస్తాడు. దూరంగా పోవుట వలన ఆవులమంద నశిస్తుంది. కోపం మనశ్శాంతిని పోగొట్టుతుంది. వనరులను వృద్ధిచేయకపోవుటవలన సంపదలు పోతాయి. అజ్ఞానము విజ్ఞానమును పోగొట్టుతుంది. కోరిక లేకపోవుట, ఫలితమును పోగొట్టుతుంది. సమస్తపాపములు పోగొట్టుకొనుటకు ఈ మంగళప్రదమైన ద్వాదశీవ్రతం చెప్పబడినది.

బ్రహ్మహత్యా సురాపానం స్తేయం గుర్వఙ్గనాగమః ।
యుగపదుపజానాతి న నిహన్తి త్రిపుష్కరమ్ ॥9॥

న చాపి నైమిషం క్షేత్రం కురుక్షేత్రం ప్రభాసకమ్ ।
కాలిన్దీ యమునా గఙ్గా న చైవ న సరస్వతీ ॥10॥

న చైవ సర్వతీర్థాని ఏకాదశ్యాః సమో న హి ।
న దానం న జపో హోమో న చాన్యం సుకృతం క్వచిత్ ॥11॥

బ్రహ్మహత్య, కల్లుత్రాగుట, బంగారం దొంగలించుట, గురువుగారి భార్యతో అక్రమసంబంధం, ఈ మహాపాపములు ఎవరియందైనను ఒక్కసారే ఉద్భవిస్తే అట్టి పాపములను త్రిపుష్కర తీర్థములు కూడా నశింపచేయజాలవు. కాని ఈ ద్వాదశీ వ్రతం మాత్రం ఆ పాపములను నశింపచేయును. నైమిశారణ్యముగాని, కురుక్షేత్రము గాని, ప్రభాస, కాళింది, యమున, గంగ, సరస్వతి ఏ ఇతర పవిత్రమైన నదులు కాని, ఈ ఏకాదశితో సమానం కావు.

ఏకతః పృథివీదానమేకతో హరివాసరః ।
తతో ప్యేకా మహాపుణ్యా ఇయమేకాదశీ వరా ॥12॥

త్రాసు యొక్క ఒక పళ్ళెంలో భూమండలమంతటిని దానమిస్తే వచ్చే ఫలితమును, రెండవ పళ్ళెంలో ఈ వ్రతఫలమును వుంచిన, ఈ వ్రతఫలితమే గొప్పదిగా వుంటుంది.

అస్మిన్వరాహపురుషం కృత్వా దేవన్తు హాటకమ్ ।
ఘటోపరి నవే పాత్రే కృత్వా వై తామ్రభాజనే ॥13॥

సర్వబీజభృతోవిప్రాః సితవస్త్రావగుణ్ఠితే ।
సహిరణ్యప్రదీపాద్యైః కృత్వా పూజాం ప్రయత్నతః ॥14॥

ఒక రాగి చెంబునందు బంగారంతో తయారుచేసిన వరాహ అవతారమును, దానిపై వేరొక పాత్రను వుంచాలి. అందులో అన్ని రకములయిన ధాన్యపుగింజలను వుంచి తెల్లనిగుడ్డను కప్పాలి. యథావిధిగా బంగారపుదీపమును దానం చేస్తూ పూజ చేయాలి.

వరాహాయ నమః పాదౌ క్రోడాకృతి నమః కటిమ్ ।
నాభిం గంభీరఘోషాయ ఉరః శ్రీవత్సధారిణే ॥15॥

బాహుం సహస్రశిరసే గ్రీవాం సర్వేశ్వరాయ చ ।
ముఖం సర్వాత్మనే పూజ్యం లలాటం ప్రభవాయ చ ॥16॥

కేశాః శతమయూఖాయ పూజ్యా దేవస్య చక్రిణః ।
విధినా పూజయిత్వా తు కృత్వా జాగరణం నిశి ॥17॥

నిర్దేశించిన ప్రకారం ఆయా అవయవములను ఆయా మన్త్రములతో శ్రద్ధగా పూజించాలి. "వరాహాయ నమః" పాదములను పూజించాలి. "క్రోడాకృతియే నమః" పిరుదులను పూజించవలెను. "గంభీరఘోషాయ నమః", నాభిని పూజించాలి. "సహస్రశిరసే నమః" భుజములను పూజించాలి. "సర్వేశ్వరాయ నమః" మెడను పూజించాలి. "సర్వాత్మనే నమః" ముఖమును పూజించాలి. "ప్రభవాయ నమః" నుదుటిని పూజించాలి. "శతమయూఖాయ నమః" జుట్టును పూజించాలి. యథావిధిగా పూజించిన తరువాత భక్తుడు రాత్రి అంతయు జాగారం చేయాలి. (మేల్కొని వుండాలి).

శ్రుత్వా పురాణం దేవస్య మాహాత్మ్య ప్రతిపాదకమ్ ।
ప్రాతర్విప్రాయ దత్త్వా చ యాచకాయ శుభాయ తత్ ॥18॥

భగవంతుని గొప్పతనమును తెలుపు పురాణములను వినాలి. మంచిస్వభావం కలిగిన బ్రాహ్మణులకు. యాచకులకు ఉదయమున కానుకలు ఇయ్యాలి.

కనకక్రోడసహితం సన్నివేద్య పరిచ్ఛదమ్ ।
పశ్చాత్తు పారణం కుర్యాన్నాతితృప్తః సకృద్వ్రతః ॥19॥

బ్రాహ్మణులకు బంగారు అంచు గల పంచలను అనగా జరీపంచలను ఇవ్వాలి. వ్రతం పరిసమాప్తి అయిన గాని భోజనం చేయరాదు. పూర్తిగా సంతృప్తి పొందిన తరువాత భోజనం చేయాలి.

ఏవం కృత్వా నరో విద్యాన్న భూయః స్తనపో భవేత్ ।
ఉపోష్యైకాదశీం పుణ్యాం ముచ్యతే వై ఋణత్రయాత్ ।
మనోఽభిలషితావాప్తిః కృత్వా సర్వవ్రతాదికమ్ ॥20॥

భక్తుడు ఈ వ్రతమును ఒకసారి చేసిన మరల పుట్టడు. తల్లిపాలు త్రాగుటకు అతనికి జన్మ వుండదు. ఏకాదశి పర్వదినములందు ఉపవాసముండు భక్తుడు మూడు ఋణముల నుండి విముక్తి పొందుతాడు. ఈ వ్రతం వలన అతడు కోరినవన్నియు పొందుతాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే ఏకాదశీమాహాత్మ్యం నామ సప్తవింశత్యధికశతతమోఽధ్యాయః ॥127॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ఏకాదశీమాహాత్మ్యం అనే పేరుగల నూట ఇరవైఏడవ అధ్యాయం సమాప్తం.

అష్టావింశత్యధికశతతమోఽధ్యాయః – నూట ఇరవైఎనిమిదవ అధ్యాయం

వ్రతపరిభాషా – వ్రతపరిభాష

బ్రహ్మోవాచ – బ్రహ్మ చెప్పాడు.

వ్రతాని వ్యాస వక్ష్యామి యైస్తుష్టః సర్వదో హరిః ।
శాస్త్రోదితో హి నియమో వ్రతం తచ్చ తపో మతమ్ ॥1॥

ఓ వ్యాసా! అన్ని వ్రతములను చేయు నియమాలను, పద్ధతులను నేను తెలుపుతాను. అవి చేయుటవలన శ్రీహరి సంతోషించి మనకు అన్నీ ఇస్తాడు. పవిత్రగ్రంథములలో తెలుపబడిన నియమములను అనుసరించి వ్రతములను చేయాలి. వ్రతం ఒక తపస్సు యొక్క ప్రతిరూపం.

నియమాస్తు విశేషాః స్యుః వ్రతాబ్దస్య యమాదయః ।
నిత్యం త్రిషవణం స్నాయాదధఃశాయీ జితేన్ద్రియః ॥2॥

అంతర్నియమములు, బాహ్య నియమములు ఈ రెండింటిని సమానంగా పాటించాలి. భక్తులు మూడుసార్లు ప్రతిదినం స్నానం చేసి, కటిక (వట్టి) నేల మీద పడుకోవాలి. అతనికి తనయొక్క ఇంద్రియములపై పూర్తి నిగ్రహం వుండాలి.

స్త్రీ శూద్రపతితానాం తు వర్జయేదభిభాషణమ్ ।
పవిత్రాణి చ పఞ్చైవ జుహుయాచ్చైవ శక్తితః ॥3॥

అతడు స్త్రీలతోను, శూద్రులతోను, నీచులతోను ముచ్చట్లు పెట్టరాదు. అయిదు పవిత్రమైన ద్రవ్యములతో అగ్నిలో తన ఆర్థికస్థితిగతులకు తగినట్లు హోమం చేయాలి.

కృచ్ఛ్రాణ్యేతాని సర్వాణి చరేత్సుకృతవాన్నరః ।
కేశానాం రక్షణార్థస్తు ద్విగుణం వ్రతమాచరేత్ ॥4॥

కేవలం పుణ్యమునకు భక్తుడు కృచ్ఛ్రవ్రతమును చేయాలి. జుట్టును పెంచుతూ ఈ వ్రతమును రెండు సార్లు చేయాలి.

కాంస్యం మాషం మసూరఞ్చ చణకం కోరదూషకమ్ ।
శాకం మధు పరాన్నం చ వర్జయేదుపవాసవాన్ ॥5॥

ఈ వ్రతమును ఆచరించేవారు కంచుపాత్రలో నీటిని త్రాగరాదు. ఇతర వ్రతములలో మినుములు, శెనగపప్పు, శెనగలు, ఆళ్ళు అను ధాన్యము, కూరగాయలు మరియు ఇతర ఆహారపదార్థములను ఈ ఉపవాస దినములలో విడిచిపెట్టాలి.

పుష్పాలంకారవస్త్రాణి ధూపగన్ధానులేపనమ్ ।
ఉపవాసేన దుష్యేత్తు దన్తధావనమంజనమ్ ॥6॥

పూలదండలు ధరించుట, ఆభరణములు మరియు, చిత్రవిచిత్రమైన ఆడంబరములతో కూడిన దుస్తులు, అత్తరులు, సువాసనా ద్రవ్యములు పులుముకొనుట (రాసుకొనుట), పళ్ళు తోముకొనుట, కాటుకను పెట్టుకొనుట ఉపవాసం ప్రారంభించిన తరువాత కూడదు. అట్లు చేసినచో ఉపవాసం విఫలమవుతుంది.

దన్తకాష్ఠం పఞ్చగవ్యం కృత్వా ప్రాతర్వ్రతఞ్చరేత్ ।
అసకృజ్జలపానాచ్చ తామ్బూలస్య చ భక్షణాత్ ॥
ఉపవాసః ప్రదుష్యేత దివాస్వప్నాక్షమైథునాత్ ॥7॥

వ్రతమును ప్రారంభించకముందే భక్తుడు పళ్ళు తోముకొని ఉదయముననే పంచగవ్యమును తీసికొనవలయును. అదేపనిగా నీరుత్రాగుట, తాంబూలమును సేవించుట, పగలు నిద్రపోవుట, జూదమాడుట, సంభోగం మొదలుగునవి వ్రతమును పాడు చేయును.

క్షమా సత్యం దయా దానం శౌచమిన్ద్రియనిగ్రహః ।
దేవపూజాగ్నిహవనే సన్తోషాస్తేయమేవ చ ॥8॥

సర్వవ్రతేష్వయం ధర్మః సామాన్యో దశధా స్మృతః ।
నక్షత్రదర్శనా న్నక్తమనక్తం నిశి భోజనమ్ ॥9॥

అన్ని వ్రతములలోను పది సామాన్యవ్రతధర్మములను పాటించవలసివున్నది. అవి ఏవనగా! ఓర్పు, సత్యం, దయ, ధర్మం, శుచి, ఇంద్రియనిగ్రహం, దేవతారాధన, అగ్నికి హోమం చేయుట, తృప్తి మరియు దొంగతనం చేయకుండుట. వీటిని తప్పక పాటించాలి. రాత్రిభోజనం, నక్షత్రదర్శనం తరువాత చేయాలి.

గో మూత్రఞ్చ పలం దద్యాదర్ధాంగుష్ఠన్తు గోమయమ్ ।
క్షీరం సప్తపలం దద్యాద్దధ్నశ్చైవ పలత్రయమ్ ॥10॥

ఘృతమేకపలం దద్యాత్పలమేకం కుశోదకమ్ ।
గాయత్ర్యా చైవ గన్ధేతి అప్యాయస్వ దధిగ్రహః ॥
తేజోऽసీతి చ దేవస్య బ్రహ్మకృచ్ఛ్రవ్రతం చరేత్ ॥11॥

అగ్న్యాధానం ప్రతిష్ఠాన్తు యజ్ఞదానవ్రతాని చ ।
వేదవ్రతవృషోత్సర్గచూడాకరణమేఖలాః ॥
మాఙ్గల్యమభిషేకఞ్చ మలమాసే వివర్జయేత్ ॥12॥

భక్తుడు బ్రహ్మకృచ్ఛ్రవ్రతమును ఆచరిస్తూ పంచగవ్యమును ఈ క్రింది పాళ్ళతో తీసికోవాలి. గోమూత్రం ఒక పలం గాయిత్రీమంత్రమును జపిస్తూ తీసుకోవాలి. బొటనవ్రేలు సగం వరకు ఆవుపేడను తీసికొని, 'గంధ'

అను ఋగ్వేదమంత్రంతో తీసుకోవాలి. 'తేజో౽సి' అనుమంత్రంతో ఒక పలం నేతిని తీసుకొనవలెను. 'అప్యాయస్వ' అను ఋగ్వేదమంత్రంతో ఏడు పలముల పాలను తీసుకోవాలి. "ధధిక్రావణ్ణో అకారిషమ్" అను ఋగ్వేద మంత్రంతో మూడు పలముల పెరుగును తీసుకోవాలి. "దేవస్య" అను మంత్రంతో ఒక పలం దర్భగడ్డితో నీరు తీసికొనవలయును. మలమాసమునందు (అధికమాసము) మంగళకరమైన అగ్న్యారాధన (మొదటసారిగా హోమమునకు నిప్పు వెలిగించుట), విగ్రహముల ప్రతిష్ఠించుట, హెూమములు చేయుట, దానధర్మములు, వ్రతములు, వైదికకర్మలు, "వృషోత్సర్గ" (ఎద్దును స్వేచ్ఛగా వదలుట) మొదలగు కర్మలు, పుట్టు వెంట్రుకలు తీయుట, ఉపనయనం, వివాహం. రాజులకు పట్టాభిషేకము మొదలగునవి చేయరాదు.

దర్శాదర్శస్య చాన్తః స్యాత్త్రింశాహోభిస్తు సావనః ।
రవిసంక్రమణాత్సౌరో నాక్షత్రః సప్తవింశతిః ॥13॥

సౌరో మాసో వివాహాయ యజ్ఞాదౌ సావనస్థితిః ।
యుగ్మాగ్నికృతభూతాని షణ్మున్యోర్వసురంధ్రయోః ॥
రుద్రేణ ద్వాదశీయుక్తా చతుర్దశ్యాథ పూర్ణిమా ॥14॥

ప్రతిపదాప్యమావాస్యా తిథ్యోర్యుగ్మం మహాఫలమ్ ।
ఏతద్వ్యస్తం మహాఘోరం హన్తి పుణ్యం పురాకృతమ్ ॥15॥

ప్రారబ్ధతపసాం స్త్రీణాం రజో హన్యాద్ వ్రతం న హి ।
అన్యైర్దానాదికం కుర్యాత్కాయికం స్వయమేవ చ ॥16॥

పూర్ణిమ నుండి మరల పూర్ణిమ వరకు శ్రావనమాసమున ముప్పది రోజులు వుంటుంది. సౌరమాసమున సూర్యుడు రాశిచక్రంలో ఒకరాశి నుండి మరియొక రాశితో తిరుగుటను బట్టి లెక్కకట్టబడుతుంది. ఇరవై ఏడు నక్షత్రాల సమూహమునకు భూమిచుట్టు తిరుగుటకు పట్టేకాలాన్ని నక్షత్రకాలంగా పరిగణిస్తారు. అది ఇరువది ఏడురోజులు అవుతుంది. వివాహాది శుభకార్యములకు సౌరపద్ధతిని అవలంబిస్తారు. మతపరమైన యజ్ఞయాగములను చేసేటపుడు సావనమాసంను పాటిస్తారు. రెండు, మూడు, నాలుగైదు, ఆరు, ఏడు, ఎనమిది, తొమ్మిది, పదిపదకొండు, పన్నెండు, పదునాలుగు, పదుహేను చంద్రునియొక్క కళలు పెరుగుట, తగ్గుటను 'యుగ్మాధర' అంటారు. వ్రతం ఆచరించిన తిథి పున్నమి యుగ్మాధరను కలిస్తే అప్పుడు రెట్టింపు ఫలితమునిస్తుంది. వ్రతం చేసే స్త్రీ వ్రతం ప్రారంభించిన తరువాత బహిష్టు అయితే వ్రతభంగమేమియుకాదు. తనకు బదులుగా వేరొక ప్రతినిధి ద్వారా దానధర్మములు చేయాలి. శారీరకమైన పనులు తాను స్వయంగా చేయవచ్చు.

క్రోధాత్ప్రమాదాల్లోభాద్వా వ్రతభఙ్గో భవేద్యది ।
దినత్రయం న భుంజీత శిరసో ముణ్డనం భవేత్ ॥17॥

కోపంవలన గాని, లోభం వలన గాని, కామాతురతతో గాని, ఇంద్రియనిగ్రహమును కోల్పోవుటవలన గాని వ్రతభంగమయితే ఆ భక్తుడు మూడురోజులు ఉపవాసముండి తల క్షవరం చేయించుకోవాలి. (కేశఖండనం చేయించుకోవాలి).

అసామర్థ్యే శరీరస్య పుత్రాదీన్కారయేద్వ్రతమ్ ।
వ్రతస్థం మూర్ఛితం విప్రం జలాదీన్యనుపాయయేత్ ॥18॥

భక్తుడు అనారోగ్యమునకు గురిఅయితే అతని కుమారుడు వ్రతమును కొనసాగించవచ్చు. వ్రతం చేస్తుండగా స్పృహ కోల్పోయిన భక్తునికి (బ్రాహ్మణునికి) పాలు, చల్లని పదార్థములు యిచ్చి ఉపశమనం కలిగించవచ్చును.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే వ్రతపరిభాషా నామ అష్టావింశత్యధికశతతమోఽధ్యాయః ॥128॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు వ్రతపరిభాషా అనే పేరుగల నూట ఇరవైఎనిమిదవ అధ్యాయం సమాప్తం.



ఏకోనత్రింశత్యధికశతతమోఽధ్యాయః – నూట ఇరవైతొమ్మిదవ అధ్యాయం

దష్టోద్ధారపంచమీ వ్రతమ్ – దష్టోద్ధారపంచమి

బ్రహ్మోవాచ – బ్రహ్మ చెప్పాడు.

వక్ష్యే ప్రతిపదాదీని వ్రతాని వ్యాస శృణ్వథ ।
వైశ్వానరపదం యాతి శిఖివ్రతమిదం స్మృతమ్ ॥1॥

ప్రతిపద్యేకభక్తాశీ సమాప్తే కపిలాప్రదః ।

నేను ఇపుడు వ్రతములను ఏ విధంగా ఆచరించవలెనో విశదీకరిస్తాను. చంద్రునియొక్క మొదటి కళయందు చేయవలసిన వ్రతములు తెలుపుతాను. భక్తుడు పాడ్యమినాడు అనగా చంద్రుని మొదటి కళయందు ఒకపూట ఉపవాసముండి కపిలజాతి ఆవును మరుసటి దినమున దానం ఇయ్యాలి. అట్లు చేయుటవలన అతడు మరణించిన తరువాత అగ్నిమండలమును (వైశ్వానరమండలము) చేరుతాడు.

చైత్రాదౌ కారయేచ్చైవ బ్రహ్మపూజాం యథావిధి ।
గన్ధపుష్పార్చనైర్ధానైర్మాల్యాదిభిర్మనోరమైః ॥2॥

సహోమైః పూజయేద్దేవం సర్వాన్ కామానవాప్నుయాత్ ।

బ్రహ్మను యథావిధిగా పూజిస్తూ చైత్రమాసమున ఈ వ్రతమాచరించాలి. సువాసన వెదజల్లు పువ్వులు, దండలు అగ్నిలో హోమం చేయుటవలన భక్తులకు అన్నీ లభిస్తాయి.

కార్తికే తు సితేఽష్టమ్యాం పుష్పహారేణ వత్సరమ్ ॥3॥

పుష్పాదిదాతా రూపేప్సు రూపభాగీ భవేన్నరః ।

కార్తీకమాసమున అష్టమీతిథి, శుక్లపక్షమునందు సౌందర్యమును (అందమును) కోరే భక్తుడు పూలదండలు ధరించి పువ్వులతో పూజ చేయాలి. అతడు అందగాడు అవుతాడు. (దేవునికి పువ్వులు సమర్పించుట వలన అందం వస్తుంది).

కృష్ణపక్షే తృతీయాయాం శ్రావణే శ్రీధరం శ్రియా ॥4॥

వ్రతీ సవస్త్రాం శయ్యాఞ్చ ఫలం దద్యాద్ ద్విజాతయే ।
శయ్యాం దత్త్వా ప్రార్థయేచ్చ శ్రీధరాయ నమః శ్రియే ॥5॥

ఉమాం శివం హుతాశఞ్చ తృతీయాయాఞ్చ పూజయేత్ ।
హవిష్యమన్నం నైవేద్యం దేయం మదనకం తథా ॥6॥

చైత్రాదౌ ఫలమాప్నోతి ఉమయా మే ప్రభాషితమ్ ।
ఫల్గునాదితృతీయాయాం లవణం యస్తు వర్జయేత్ ॥7॥

సమాప్తే శయనం దద్యాద్ గృహాఞ్చోపస్కరాన్వితమ్ ।

సంపూజ్య విప్రమిథునం భవాని ప్రీయతామితి ॥8॥

గౌరీలోకే వసేన్నిత్యం సౌభాగ్యకరముత్తమమ్ ।

శ్రావణమాసం కృష్ణపక్షం తదియదినమున లక్ష్మీదేవిని, శ్రీధరుని పూజించాలి. బ్రాహ్మణులకు పడక (శయ్యా), బట్టలు, పండ్లు కానుకగా ఇయ్యాలి. పడకను ఇచ్చేటపుడు 'లక్ష్మీదేవితో కూడిన ఓ శ్రీధరా నీకు వందనములు' అని ప్రార్థించాలి. చైత్రమాస ఆరంభమున తదియనాడు భక్తుడు పార్వతీదేవిని, శివుని, అగ్నిని పూజించాలి. వండిన అన్నం నేతితో కూడిన హవిస్సుగా నైవేద్యంగా మదనకంతో సహ అర్పించాలి. పార్వతీదేవి నాకు తెలిపిన ఫలితములను అన్నింటిని అతడు పొందగలడు. ఫాల్గుణమాసమున ప్రారంభంలో మూడు రోజులు ఉప్పు వేసుకొనుట మానితే ఈ పవిత్రమైన వ్రతమును ఆచరించినవారు గౌరీలోకమును పొందుతారు. వ్రతపరిసమాప్తి అయిన పిమ్మట భక్తుడు యథావిధిగా బ్రాహ్మణదంపతులను పూజించి పడక, వసతిగృహం అన్ని సౌకర్యములతో కూడిన దానిని 'ఓ భవానీ కరుణించు' అని వేడుకొంటూ దానమివ్వాలి.

గౌరీ కాలీ ఉమా భద్రా దుర్గా కాన్తిః సరస్వతీ ॥9॥

మఙ్గలా వైష్ణవీ లక్ష్మీః శివా నారాయణీ క్రమాత్ ।
మార్గతృతీయామారభ్య అవియోగాదిచాప్నుయాత్ ॥10॥

చతుర్థ్యాం సితమాఘాదౌ నిరాహారో వ్రతాన్వితః ।
దత్వా తిలాంస్తు విప్రాయ స్వయంభుంక్తే తిలోదకమ్ ॥11॥

వర్షద్వయే సమాప్తిశ్చ నిర్విఘ్నాది సమాప్నుయాత్ ।

అమ్మవారియొక్క పన్నెండు రూపములు ఏవనగా! గౌరి, కాళి, ఉమా, భద్ర, దుర్గా, కాన్తి, సరస్వతి, మంగళ, వైష్ణవి, లక్ష్మీ, శివ మరియు నారాయణి. ఈ పన్నెండురూపములను క్రమంగా తదియ నుండి పన్నెండు రోజులు గాని, అదియు మార్గశిరమాసమున లేక క్రమంగా పన్నెండు నెలలు గాని, ప్రతి నెల తదియనాడు ప్రారంభించాలి. ఈ వ్రతమును ఆచరించిన భక్తుడు తన భార్య (ప్రియురాలు) నుండి ఎన్నటికి ఎడబాటు పొందదు. భక్తుడు మాఘమాసమున శుక్లపక్షం చతుర్దశినాడు ఉపవాసం చేసి, ఈ వ్రతమును ఆచరించి, బ్రాహ్మణునికి నువ్వులు దానం యిచ్చి నువ్వుల తీర్థమును (నీరు) త్రాగాలి. ఈ వ్రతమును రెండు సంవత్సరములలో పూర్తి చేయాలి. అతని జీవితంలో ఎటువంటి కష్టములు ఎదురుకావు.

గః స్వాహా మూలమన్త్రోఽయం ప్రణవేన సమన్వితః ॥12॥

గ్లౌం గ్లాం హృదయే గాం గీం గూం హ్రూం హ్రీం హ్రీం శిరః శిఖా ।
గూం వర్మ గోఞ్చ గౌం నేత్రం గౌఞ్చ ఆవాహనాదిషు ॥13॥

ఆగచ్ఛోల్కాయ గన్ధోల్కః పుష్పోల్క ధూపకోల్కకః ।
దీపోల్కాయ మహోల్కాయ బలిశ్చాథ విసర్జనమ్ ॥14॥

సిద్ధోల్కాయ చ గాయత్రీ న్యాసోఽ ఽంగుష్ఠాదిరీరితః ।
ఓం మహాకర్ణాయ విద్మహే వక్రతుణ్డాయ ధీమహి తన్నో దంతీ ప్రచోదయాత్ ॥15॥

'ఓం గః స్వాహా' అనునది మూలమంత్రం. హృదయమునకు న్యాస మంత్రం గ్లౌం గ్లాం, శిరస్సునకు న్యాసమంత్రం గాం, గీం,గూం, శిఖకు న్యాసమంత్రములు హ్రూం, హ్రీం, హ్రీం, కవచమునకు న్యాస మంత్రములు గూం గోం, నేత్రమునకు గౌం గాం, తదుపరి ఆవాహనం మొదలుగునవి. ఆవాహనం, విసర్జనం "ఆగచ్ఛో ల్కాయ" గన్ధోల్కాయ", "పుష్పోల్కాయ" దీపోల్కాయ" "ధూపోల్కాయ" అను మంత్రములతో చేయాలి. 'మహోల్కాయ' అను మంత్రమును పఠించాలి. బొటనవ్రేలుతో న్యాసం "గాయత్రీ" మంత్రంను పఠిస్తూ చేయాలి. గాయత్రీమంత్రం ఈ విధంగా వుంటుంది. ఓం మేము పెద్ద చెవులు గల దేవతను తెలిసికొనుచున్నాము. వంగిన తొండము గల దేవతను ధ్యానిస్తున్నాము. ఆ దేవత మమ్ము తన దంతమను అంకుశంతో దారి చూపుగాక!

పూజయేత్తిలహోమైశ్చ ఏతే పూజ్యా గణాస్తథా ।
గణాయ గణపతయే స్వాహా కూష్మాణ్డకాయ చ ॥16॥

హోమమునందు హవనము చేయుటకు నువ్వుల గింజలను అగ్నికి హవిస్సుగా ఉపయోగించాలి. అతని గణములన్నిటికి పూజ చేయాలి. గణాధిపతికి, అతని గణములకు 'స్వాహా' పూర్వకముగా హవిస్సును హోమగుండమునందు అగ్నికి వేయాలి. "కూష్మాండకమునకు" వందనములు.

అమోఘోల్కాయైకదన్తాయ త్రిపురాన్తకరూపిణే ।

'అమోఘోల్కునికి' వందనములు. ఏకదంతునికి వందనములు. త్రిపురాన్తకరూపిణికి వందనములు.

ఓం శ్యామదన్తవికారాలాస్యాహవేశాయ వై నమః ॥17॥

పద్మదంష్ట్రాయ స్వాహాన్తముద్రా వై నర్తనం గణే ।
హస్తతాల శ్చ హసనం సౌభాగ్యాదిఫలం భవేత్ ॥18॥

నల్లని కోరలుగల ఓ స్వామీ! నీకు వందనములు. భయంకర రూపంతో కూడిన నీకు వందనములు. యుద్ధములకు అధిపతి అయిన నీకు (సేనా నాయకుడవు) వందనములు. 'పద్మదంష్ట్రాయ స్వాహా' అను మంత్రంతో ముద్రలను చూపుతూ పూజించాలి. ఆ సమయమున భక్తుడు నృత్యం చేస్తూ. నవ్వుతూ, చప్పట్లు కొట్టాలి. ఈ వ్రతమునకు ఫలితం సౌభాగ్యం (మంచి అదృష్టం).

మార్గశీర్షే తథా శుక్లచతుర్థ్యాం పూజయేద్ గణమ్ ।
అబ్దం ప్రాప్నోతి విద్యాం శ్రీకీర్త్యాయుః పుత్రసన్తతిమ్ ॥19॥

మార్గశీర్షమాసమున శుక్లపక్షమున చతుర్థినాడు మొదలు పెట్టిన ఈ గణములయొక్క పూజ ఒక సంవత్సరం వరకు కొనసాగించాలి. అట్లు వ్రతం చేసిన భక్తునికి మంచి విద్య, సంపద, కీర్తి, ఆయుర్దాయం, పుత్రసంతానం కలుగుతుంది.

సోమవారే చతుర్థ్యాఞ్చ సముపోష్యార్చయేద్ గణమ్ ।
జుపఞ్జుహ్వాత్స్మరన్నిత్యం స్వర్గం నిర్విఘ్నుతాం వ్రజేత్ ॥20॥

చంద్రుడు కూడా నాలుగవ కళయందున్నపుడు సోమవారంనాడు యథావిధిగా ఉపవాసముండి జపములు, హోమములు చేస్తూ గణములను పూజించాలి. అట్టి భక్తుడు ఎటువంటి (కష్టములు లేకుండా) అడ్డంకులు లేకుండా స్వర్గమును చేరుతాడు.

యజేచ్ఛుక్లచతుర్థ్యాం యః ఖణ్డలడ్డూకమోదకైః ।
విఘ్నార్చనేన సర్వాన్వై కామాన్ సౌభాగ్య మాప్నుయాత్ ॥21॥

పుత్రాదికం మదనకైర్మదనాఖ్యా చతుర్థ్యపి ।

ఏ నెలలోనైనను విఘ్నేశ్వరదేవుని శుక్లపక్ష చతుర్థినాడు పూజించవచ్చు. పటిక బెల్లం, కుడుములు, మిఠాయిలు ఆరగింపు పెట్టాలి. అట్లు చేసిన భక్తునికి కోరిన కోరిక నెరవేరుతుంది. అదృష్టం కలసి వస్తుంది. మదనక పుష్పములతో పూజిస్తే పుత్రసంతానం కలుగుతుంది. ఈ చతుర్థిని "మదనచతుర్థి" అంటారు.

ఓం గణపతయే నమః చతుర్థ్యన్తం యజేద్ గణమ్ ॥22॥

మాసే తు యస్మిన్కస్మింశ్చిజ్జుహుయాద్ వా జపేత్స్మరేత్ ।
సర్వాన్కామానవాప్నోతి సర్వవిఘ్నువినాశనమ్ ॥23॥

వినాయకం మూర్తికాద్యం యజేదేభిశ్చ నామభిః ।
సోఽపి సద్గతిమాప్నోతి స్వర్గమోక్షసుఖాని చ ॥24॥

"ఓం గణపతయే నమః" (గణపతికి నమస్కారం) అను మంత్రములు చదవాలి. అన్ని గణములను జపములు, హోమములతో ఏ మాసంలోనైననూ పూజించవచ్చు. అలా చేస్తే భక్తుని కోరిక నెరవేరుతుంది. అన్ని అడ్డంకులు (విఘ్నములు) తొలగిపోతాయి. వినాయకుని విగ్రహరూపంతో ఈ పేర్లతో పూజిస్తే ఉత్తమ గతిని పొందుతాడు. స్వర్గమును, సుఖమును, చివరిగా మోక్షం పొందుతాడు.

గణపూజ్య ఏకదన్తో వక్రతుణ్డశ్చ త్ర్యమ్బకః ।
నీలగ్రీవో లమ్బోదరో వికటో విఘ్నరాజకః ॥25॥

ధూమ్రవర్ణో బాలచన్ద్రో దశమస్తు వినాయకః ।
గణపతిర్హస్తిముఖో ద్వాదశ వై యజేద్ గణమ్ ॥26॥

పృథక్ సమస్తం మేధావీ సర్వాన్కామానవాప్నుయాత్ ।

గణపతి యొక్క పన్నెండు పేర్లు (ద్వాదశ నామములు) గణపూజ్య (అన్ని గణములను ఒకేసారి పూజించుట శ్రేష్ఠమైనది), ఏకదంతిన్ (ఒకే దంతముకలవానిని), వక్రతుండ (వంగిన తొండముగలవానిని) త్ర్యయంబక (మూడునేత్రములు కలవానిని), నీలగ్రీవ (నీలవర్ణము మెడగలవానిని), లంబోదర (పెద్ద పొట్టగలవానిని), వికట (భయంకరమైనవానిని), విఘ్నరాజక (అంతరాయములను తొలగించువానిని), ధూమ్రవర్ణ (పొగరంగు కలిగిన

వానిని) బాలచంద్ర (పాడ్యమినాటి చంద్రునివలె ఆహ్లాదపరచువానిని) వినాయక, హస్తిముఖులు. ఈ పన్నెండు పేర్లుతో భక్తుడు గణపతిని పూజించాలి. పూజించిన భక్తుడు కోరిన కోర్కెలను పొందుతాడు.

శ్రావణే చాశ్వినే భాద్రే పఞ్చమ్యాం కార్తికే శుభే ॥27॥

వాసుకిస్తక్షకశ్చైవ కాలీయో మణిభద్రకః ।
ఐరావతో ధృతరాష్ట్రః కర్కోటకధనఞ్జయౌ ॥28॥

ఘృతాద్యై స్నాపితా హ్యేతే ఆయురారోగ్యస్వర్గదాః ।

శ్రావణ, ఆశ్వయుజ, భాద్రపద మరియు కార్తీకమాసములందు ఏ మాసమునందైన అయిదవ రోజున అనగా పంచమినాడు వాసుకి, తక్షకుడు, కాలీయుడు, మణిభద్రకుడు, ఐరావతుడు, ధృతరాష్ట్రుడు, కర్కోటకుడు, మరియు ధనంజయుడు మొదలగు నాగదేవతల విగ్రహములను నేతితో స్నానమాచరింపజేసి, పూజించాలి. అట్లు చేసిన భక్తునికి దీర్ఘాయువు, ఆరోగ్యం మరియు మొక్షం కల్గుతుంది.

అనన్తం వాసుకిం శంఖం పద్మం కమ్బలమేవ చ ॥29॥

తథా కర్కోటకం నాగం ధృతరాష్ట్రఞ్చ శంఖకమ్ ।
కాలీయం తక్షకంచాపి పిఙ్గలం మాసి మాసి చ ॥30॥

యజేద్భాద్రసితే నాగానష్టౌ ముక్త్యా దివం వ్రజేత్ ।

అనంతుడు, వాసుకి, శంఖ, పద్మ, కంబల, కర్కోటక, నాగ, ధృతరాష్ట్ర, శంఖక, కాలియ, తక్షక, పింగలులు ఈ నాగదేవతలను క్రమంగా వేరువేరు మాసములందు పూజించాలి. భాద్రపదమాస శుక్ల పక్షమునందు ముందు తెలిపిన ఎనిమిది మంది దేవతలను పూజించాలి. భక్తుడు మోక్షమును, స్వర్గ సుఖమును పొందుతాడు.

ద్వారస్యోభయతో లేఖ్యా శ్రావణే తు సితే యజేత్ ॥31॥

పఞ్చమ్యాం పూజయేన్నాగాననన్తాద్యాన్మహోరగాన్ ।
క్షీరం సర్పిశ్చ నైవేద్యం సర్వవిషాపహమ్ ।
నాగా అభయహస్తాశ్చ దష్టోద్ధరణపఞ్చమీ ॥32॥

శ్రావణమాసం శుక్లపక్షం పంచమినాడు పాములయొక్క చిత్తరువులను (బొమ్మలను) ద్వారం గుమ్మమునకు రెండు వైపులను ఇంటియందు చిత్రించి, బొమ్మలు వేసి. వాటిని పూజించాలి. నైవేద్యమునకు పాలు, నెయ్యిని వాడాలి. ఈ వ్రతం చేయుటవలన అన్నిరకముల విషములు హరించబడతాయి. భయము నుండి ఆ సర్పములు విముక్తిని పొందిస్తాయి. అభయమిచ్చును. దీనిని "దష్టోద్ధరణ పంచమి" అంటారు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే దష్టోద్ధారపంచమీ వ్రతం నామ ఏకోనత్రింశదధికశతతమోధ్యాయః ॥129॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు దష్టోద్ధారపంచమి అనే పేరుగల నూట ఇరువదితొమ్మిదవ అధ్యాయం సమాప్తం.

త్రింశదధికశతతమోऽధ్యాయః – నూట ముప్పైయవ అధ్యాయం

సప్తమీవ్రతనిరూపణమ్ – సప్తమీవ్రతములు

బ్రహ్మోవాచ – బ్రహ్మ చెప్పాడు.

ఏవం భాద్రపదే మాసి కార్తికేయం ప్రపూజయేత్ ।
స్నానదానాదికం సర్వమస్యామక్షయ్యముచ్యతే ॥
సప్తమ్యాం ప్రాశయేచ్చాపి భోజ్యం విప్రాన్ రవిం యజేత్ ॥1॥

ఓం ఖఖోల్కాయమృతత్వం ప్రియసఙ్గమో భవ సదా స్వాహా ।
అష్టమ్యాం పారణం కుర్యాన్మరిచం ప్రాశ్య స్వర్గభాక్ ॥2॥
ఇతి మరీచి సప్తమీ ॥

ఈ విధంగా భాద్రపదమాసమున కార్తికేయ భగవానుని పూజించాలి. మంగళస్నానం, దానములు ఈ వ్రతంలో చేయుటవలన శాశ్వతమైన ఫలితములు కలుగుతాయి. ఏడవ రోజున బ్రాహ్మణులకు భోజనం పెట్టి "ఓం స్వాహా ఖఖోల్క" అనే మన్త్రమును జపిస్తూ సూర్యభగవానుని పూజించాలి. నీవు అమృతతుల్యుడవు. "నీ యొక్క సన్నిధి అత్యంత ప్రియమైనది" అని స్తుతించాలి. మిరియములతో ఎనిమిదవ రోజున పారణ చేయాలి. అట్లు చేసిన భక్తుడు స్వర్గమును పొందుతాడు.

ఈ విధముగా "మరీచిసప్తమి" అను వ్రతం తెలుపబడినది.

సప్తమ్యాం నియతః స్నాత్వా పూజయిత్వా దివాకరమ్ ।
దద్యాత్ఫలాని విప్రేభ్యో మార్తణ్డః ప్రీయతామితి ॥3॥

ఖర్జూరం నారికేలం వా ప్రాశయేన్మాతులుఙ్గకమ్ ।
సర్వే భవన్తు సఫలా మమ కామాః సమన్తతః ॥4॥
ఇతి ఫలసప్తమీ ॥

చాంద్రమాసమున సప్తమీ రోజున భక్తుడు స్నానమాచరించి, యథావిధిగా సూర్యభగవానుని పూజించాలి. 'సూర్యభగవాగవానుడు సంతోషించుగాక'! అని ప్రార్థించి, బ్రాహ్మణులకు పండ్లు పంచి పెట్టాలి. ఆ పండ్లు ఖర్జూరములు, కొబ్బరి మరియు దానిమ్మపండ్లు అయి వుండాలి. ప్రార్థన చేసేటపుడు 'నా కోరికలన్నియు నెరవేరును గాక"! అని తలచుచూ చేయాలి.

"ఈ విధంగా 'ఫలసప్తమి' అను వ్రతం తెలుపబడినది".

సంపూజ్య దేవం సప్తమ్యాం పాయసేనాథ భోజయేత్ ।
విప్రాంశ్చ దక్షిణాం దత్త్వా స్వయంచాథ పయః పిబేత్ ॥5॥

భక్ష్యం చోష్యం తథా లేహ్యామోదనేతి ప్రకీర్తితమ్ ।
ధనపుత్రాదికామస్తు త్యజేదేతదనోదనః ॥6॥
ఇతి అనోదనసప్తమీ ॥

సప్తమీదినమున తన ఇష్టదేవతను ఆరాధించి, బ్రాహ్మణులకు పరమాన్నంతో భోజనం పెట్టాలి. తానుకూడా పాలు త్రాగవచ్చు. 'ఓదనం' అను పదం, నమలదగిన, పీల్చదగిన, నాకదగిన పదార్థములు అను అర్థంతో వాడినారు. భక్తుడు గనుక పుత్రసంతానం, సంపదలు కోరుకున్నచో అతడు ఓదనం తీసికొనరాదు. బ్రాహ్మణులకు తగిన దక్షిణలు కూడా ఇయ్యాలి.

ఈ విధంగా 'అనోదనసప్తమీ' వ్రతం తెలుపబడినది.

వాయ్వాశీ విజయేచ్ఛుశ్చ కుర్యాద్విజయసప్తమిామ్ ।
అద్యాదర్కఞ్చ కామేచ్ఛురుపవాసేత కామదమ్ ॥7॥

గోధూమమాషయవషష్టికకాంస్యపాత్రం పాషాణపిష్టమధుమైథునమధ్యమాంసమ్ ।
అభ్యఙ్గనాఙ్గనతిలాంశ్చ వివర్జయేద్యః తస్యోషితం భవతి సప్తసు సప్తమీషు ॥8॥
ఇతి సప్తమ్యాది వ్రతాని ॥

విజయమును కోరేభక్తుడు గాలిని మాత్రం సేవించి (వాయుభక్షణం), 'విజయసప్తమీ' అను వ్రతమును ఆచరించాలి. ప్రేమానురాగాలు కోరేవ్యక్తి జిల్లేడు ఆకులను తిని లేక కటిక ఉపవాసం వుండాలి. అట్లుండుట వలన అతని కోర్కెలన్నియు తీరును. సప్తమీరోజున ప్రమాణపూర్వకంగా ఏ భక్తుడు గోధుమ, మినుములు, బార్లీ, షష్టిక రకం బియ్యం, కంచులోహములు, రాతిపాత్రలు (రాతి చిప్పలు), గోధుమ పిండి, తేనె, కల్లు, మాంసం, సంభోగం, తలంటుకొనుట, కాటుక పెట్టుకొనుట మరియు నువ్వులు, సప్తమీ దినములలో వదిలినవాడు ఏడు సప్తమి దినములు ఉపవాసం చేసినట్లు అవుతుంది.

ఈ విధముగా సప్తమీ వ్రతములు తెలుపబడినవి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే నామ సప్తమీవ్రతనిరూపణం నామ త్రింశదధికశతతమోఽధ్యాయః ॥130॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు సప్తమీవ్రతములు అనే నూట ముప్పైయవ అధ్యాయం సమాప్తం.



ఏకత్రింశదధికశతతమోఽధ్యాయః – నూట ముప్పై ఒకటవ అధ్యాయం

కృష్ణాష్టమీవ్రతనిరూపణమ్ – కృష్ణాష్టమివ్రతం

బ్రహ్మోవాచ – బ్రహ్మ చెప్పాడు.

బ్రహ్మన్ భాద్రపదే మాసి శుక్లాష్టమ్యాముపోషితః ।
దూర్వాం గౌరీం గణేశఞ్చ ఫలపుష్పైః శివం యజేత్ ॥1॥

ఫలవ్రీహ్యాదికరణైః శమ్భవే నమః శివాయ చ ।
త్వం దూర్వేఽమృతజన్మాసి హ్యష్టమీ సర్వకామభాక్ ॥
అనగ్నిపక్వమశ్నీయాన్ముచ్యతే బ్రహ్మహత్యయా ॥2॥

ఇతి దూర్వాష్టమీ ॥

భాద్రపదమాస శుక్లపక్షం అష్టమినాడు దూర్వామాతను, గౌరీదేవిని, గణేశుని మరియు శివుని పండ్లతోనూ, ధాన్యంతోనూ, పుష్పాదులతోనూ "ఓ శంభూ! శివ! ఓ దుర్వా! శాశ్వతమైన పుట్టుక గలవాడా!" మీకు నమస్కారం". అనే మంత్రమును జపిస్తూ పూజించాలి. నిప్పుమీద వండని ఆహారం మాత్రమే భక్తుడు భుజిస్తే. అతనికి సమస్తం సిద్ధిస్తుంది.

ఈ విధంగా "దూర్వాష్టమి" వ్రతం తెలుపబడినది.

కృష్ణాష్టమ్యాఞ్చ రోహిణ్యామర్ధరాత్రేఽర్చనం హరేః ।
కార్యా విద్ధాపి సప్తమ్యా హన్తి పాపం త్రిజన్మకమ్ ॥3॥

కృష్ణపక్షం అష్టమీ తిథినాడు రోహిణీ నక్షత్రంతో కూడియున్నపుడు శ్రీహరిని పూజించాలి. చంద్రునియొక్క ఏడవ కళయందు (దశ) అదియు మొదటిభాగమునందు ఈ వ్రతం చేయవచ్చు. ఈ వ్రతం ఆచరించుటవలన మూడుజన్మల పాపం పోతుంది.

ఉపోషితోఽర్చయేన్మన్త్రైస్తిథిభాన్తే చ పారణమ్ ।
యోగాయ యోగపతయే యోగేశ్వరాయ గోవిన్దాయ నమో నమః ॥4॥

భక్తుడు ఉపవాసం వుండి ఈ విధంగా ప్రార్థించాలి. "ఓ గోవిందా! యోగమునకు ప్రభువా! యోగేశ్వరుడా! సాక్షాత్తు యోగమే నీవు అయినవాడా! నీకు వందనములు మరల వందనములు." తిథి నక్షత్రం కలిసినపుడు 'పారణ' చేయాలి.

స్నాన మన్త్రః ।

యజ్ఞాయ యజ్ఞేశ్వరాయ యజ్ఞపతయే యజ్ఞసమ్భవాయ గోవిన్దాయ నమో నమః ।
అర్చనస్య । విశ్వాయ విశ్వేశ్వరాయ విశ్వపతయే గోవిన్దాయ నమో నమః ॥5॥

మంగళస్నానం చేయునపుడు ఈ మన్త్రమును చదువాలి. “యజ్ఞములకు అధిదేవతా గోవిందా! నీకు వందనములు వందనములు. యజ్ఞములకు ప్రభువా! నీకు వందనం. యజ్ఞముల నుండి పుట్టినవాడా! నీకు వందనం. యజ్ఞమే నీవు అయినవాడా! నీకు నమస్కారం. అర్చనకు, విశ్వమునకు అధిదేవతా! విశ్వమునకు ప్రభువా! విశ్వమే నీవు అయినవాడా ఓ గోవిందా! నీకు నమస్కారం, నమస్కారం.

శయనస్య । సర్వాయ సర్వేశ్వరాయ పర్వతాయ సర్వసమ్భవాయ గోవిన్దాయ నమో నమః ।
స్థణ్డిలే పూజయేద్దేవం సచన్ద్రాం రోహిణీం తథా ॥6॥

ఈ దేవతను నిద్ర పుచ్చుటకు ఈ మన్త్రమును చదువాలి. “అంతట అందరికి నీవు ప్రభువు. పర్వత సమానుడవు అయిన ఓ గోవిందా! నీకు నమస్కారం”. నీవు ఈ విశ్వము. ఈ స్వామిని స్వచ్ఛమైన శుభ్రమైన నేలమీద పూజించాలి. అట్లే చంద్రునితో రోహిణీనక్షత్రం కలిసియున్నపుడు ఈ వ్రతం చేయాలి.

శంఖే తోయం సమాదాయ సపుష్పఫలచన్దనమ్ ।
జానుభ్యామవనీం గత్వా చన్ద్రాయార్ఘ్యం నివేదయేత్ ॥7॥

ఒక శంఖంలోనికి తీర్థమును, పువ్వులు, పండ్లు, చందనమును తీసికొని భక్తుడు నేలపై మోకాళ్లపై నిలబడి చంద్రునికి అర్ఘ్యమును ఇయ్యాలి.

క్షీరోదార్ణవసమ్భూత అత్రినేత్రసముద్భవ ।
గృహాణార్ఘ్యం శశాఙ్కేమం రోహిణ్యా సహితో మమ ॥8॥

ఓ చంద్రదేవుడా! పాలసముద్రమునందు పుట్టినవాడా! అత్రిమహర్షియొక్క కన్నుల నుండి పుట్టినవాడా! నేను యిస్తున్న ఈ అర్ఘ్యమును నీ భార్య అయిన రోహిణితో సహా స్వీకరించు.

శ్రియై చ వసుదేవాయ, నన్దాయ చ బలాయ చ ।
యశోదాయై తతో దద్యాదర్ఘ్యం ఫలసమన్వితమ్ ॥9॥

అనఘం వామనం శౌరిం వైకుంఠం పురుషోత్తమమ్ ।
వాసుదేవం హృషీకేశం మాధవం మధుసూధనమ్ ॥10॥

ఈ విధంగానే లక్ష్మీదేవికి, యశోదకు, నందునికి, వసుదేవునికి, బలరామునకు ఫలములను ఆర్పిస్తూ అర్ఘ్యమును ఇయ్యాలి.

వరాహం పుణ్డరీకాక్షం నృసింహం దైత్యసూదనమ్ ।
దామోదరం పద్మనాభం కేశవం గరుడధ్వజమ్ ॥11॥

గోవిన్దమచ్యుతం దేవమనన్తమపరాజితమ్ ।
అధోక్షజం జగద్బీజం స్వర్గస్థిత్యన్తకారణమ్ ॥12॥

అనాదినిధనం విష్ణుం త్రిలోకేశం త్రివిక్రమమ్ ।
నారాయణం చతుర్బాహుం శఙ్ఖచక్రగదాధరమ్ ॥13॥

పీతామ్బరధరం దివ్యం వనమాలావిభూషితమ్ ।
శ్రీవత్సాఙ్కం జగద్ధామ శ్రీపతిం శ్రీధరం హరిమ్ ॥14॥

యం దేవం దేవకీ దేవీ వసుదేవాదజీజనత్ ।
భౌమస్య బ్రహ్మణో గుప్త్యై తస్మై బ్రహ్మాత్మనే నమః ॥
నామాన్యేతాని సంకీర్త్య గత్యర్థం ప్రార్థయేత్పునః ॥15॥

త్రాహి మాం దేవదేవేశ హరే సంసారసాగరాత్ ।
త్రాహి మాం సర్వపాపఘ్న దుఃఖశోకార్ణవాత్ప్రభో ॥16॥

దేవకీనందన శ్రీశ హరే సంసారసాగరాత్ ।
దుర్వృత్తాం స్త్రాయసే విష్ణో యే స్మరన్తి సకృత్సకృత్ ।
సోఽహం దేవాతిదుర్వృత్తస్త్రాహి మాం శోకసాగరాత్ ॥17॥

ఈ క్రింది తెలిపిన ఈశ్వరునియొక్క పేర్లను మరల మరల జపించా. అనఘ (పాపములేని), వామన (మరుగుజ్జు), శౌరి, వైకుంఠ, పురుషోత్తమ (పురుషశ్రేష్ఠుడు), వాసుదేవ, హృషీకేశ, మాధవ (లక్ష్మీదేవీ భర్త) మధుసూదన (మధు అను రాక్షసుని చంపినవాడా!) వరాహ (పంది అవతారములో వున్నవాడా!) పుండరీకాక్ష (తామరపువ్వులవంటి కళ్ళుకలవాడా!) నృసింహ! దామోదర (ఒరిసిన పొట్టగలవాడా!) పద్మనాభ (పద్మంనాభియందు కలవాడా!) కేశవా! గరుడధ్వజ, గోవింద(గోవులను కాపాడినవాడా!) అచ్యుత, అనన్తదేవ (శాశ్వతమైనవాడా!) అపరాజిత (ఓటమి లేనివాడా!) అధోక్షజ, జగద్బీజ (విశ్వమునకు కారణమైనవాడా!) సర్గ స్థిత్యంత కారణమ్ (సృష్టికి, స్థితికి, లయకు కారణమైనవాడా!) అనాదినిధన (మొదలు, మధ్యం అంతం లేనివాడా!) విష్ణు (విశ్వవ్యాపకుడా!) త్రిలోకేశ (మూడులోకములకు ప్రభువు అయిన వాడా!) త్రివిక్రమ! నారాయణ! (జీవులకు ఆధారభూతమైనవాడా!) చతుర్బాహు (నాలుగు భుజములు కలవాడా!) శఙ్ఖచక్రగదాధరా! పీతామ్బరధర (పసుపు బట్టలు ధరించినవాడా!) దివ్య (తేజస్సు గలవాడా!) వనమాలా విభూషితా (అడవిపూలదండలతో అలంకరింపబడినవాడా!) శ్రీవత్సాఙ్క (శ్రీవత్స చిహ్నమును వక్షఃస్థలమునందు కలవాడా!) జగద్ధామా (విశ్వయునకు ఆధారమైనవాడా!) శ్రీ! పతి! శ్రీధర! హరి! ఈ విధంగా జపము చేసి భక్తుడు ఇట్లు ప్రార్థించాలి. బ్రాహ్మణరూపములో నున్న దేవునకు, దేవకీదేవికి వసుదేవుని వలన పొందినవానికి నమస్కారం. ఈ ప్రపంచమును మొత్తమును రక్షించుటకు దేవకీదేవికి జనించినవాడు. దేవాధిదేవా! ప్రభువులకు ప్రభువా! ఓ హరీ! నన్ను ఈ సంసార సాగరమునుండి ఉద్ధరించు. పాపములను నశింపజేసేవాడా! ఈ సంసారదుఃఖసాగరమునుండి నన్ను కాపాడు. ఓ ప్రభూ! నన్ను కాపాడు.

పుష్కరాక్ష నిమగ్నోఽహం మహత్యజ్ఞానసాగరే ।
త్రాహి మాం దేవదేవేశ త్వామృతేఽన్యో న రక్షితా ॥18॥

స్వజన్మ వాసుదేవాయ గోబ్రాహ్మణహితాయ చ ।
జగద్ధితాయ కృష్ణాయ గోవిన్దాయ నమో నమః ॥
శాన్తిరస్తు శివం చాస్తు ధనవిఖ్యాతిరాజ్యభాక్ ॥19॥

తామరపువ్వులవంటి నేత్రములు కలవాడా! అజ్ఞాన అంధకారం నుండి, దుఃఖం నుండి నన్ను కాపాడు. ఓ ప్రభూ! నన్ను ఉద్ధరించు! నన్ను నీవు గాక ఎవరు రక్షించగలరు? స్వయంభూ అయిన ఓ వాసుదేవా! కృష్ణా, గోవిందా! మీకు నమస్కారం. బ్రాహ్మణులయొక్క, విశ్వం యొక్క మంచిని చూచే మీకు నమస్కారం. దివ్యజ్యోతి నా ఆత్మను వెలిగించుగాక! నాకు మంగళం కలుగుగాక! నా యొక్క కీర్తి, సంపదలు, రాజ్యం వృద్ధి పొందుగాక!

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే కృష్ణాష్టమీవ్రతనిరూపణం నామ ఏకాత్రింశదధికశతతమోఽధ్యాయః ॥131॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు కృష్ణాష్టమివ్రతం అనే పేరుగల నూట ముప్పై ఒకటవ అధ్యాయం సమాప్తం.



ద్వాత్రింశదధికశతతమోఽధ్యాయః – నూట ముప్పై రెండవ అధ్యాయం

బుధాష్టమీ వ్రతనిరూపణమ్ – బుధాష్టమీ వ్రతం

బ్రహ్మోవాచ – బ్రహ్మ చెప్పాడు.

> **నక్తాశీ త్వష్టమీం యావద్వర్షాన్తే చైవ ధేనుదః ।**
> **పౌరందరపదం యాతి సద్గతిఇృ వ్రతేఽచ్యుత ॥1॥**

ఈ వ్రతమును భక్తుడు చంద్రునియొక్క ఎనిమిదవ కళయందు ప్రారంభించి వ్రతంనాడు రాత్రి వ్రతంనుండి విరమించాలి. ఈ వ్రతమును ఒక సంవత్సరము వరకు నిర్విఘ్నంగా చేసి, బ్రాహ్మణునికి గోదానం యిచ్చి, వ్రతమును ముగించాలి. అట్లు చేసిన భక్తుడు చనిపోయిన తరువాత ఇంద్రపదవి పొందుతాడు. ఈ వ్రతమును 'సద్గతివ్రతం' అందురు.

> **శుక్లాష్టమ్యాం పౌషమాసే మహారుద్రేతి సాధు వై ।**
> **మత్ప్రీతయే వ్రతకృతం శతసాహస్రికం ఫలమ్ ॥2॥**

ఇదే వ్రతమును శుక్లపక్షం, పుష్యమాసం అష్టమీ తిథియందు ఆచరిస్తే ఆ వ్రతమును మహారుద్ర వ్రతం అంటారు. ఈ వ్రతమును నన్ను ఆరాధిస్తూ చేస్తే ఫలితం నూరు రెట్లు అధికంగా దక్కుతుంది.

> **అష్టమీ బుధవారేణ పక్షయోరుభయోర్యదా।**
> **భవిష్యతి తదా తస్యాం వ్రతమేతత్కథా పురా॥**
> **తస్యాం నియమకర్తారో న స్యుః ఖణ్డితసమ్పదః ॥3॥**

రెండు పక్షములలోను బుధవారం అష్టమీతిథి యందు ఈ వ్రతం చేయాలి. అటువంటి భక్తుడు పూర్వం కథలో చెప్పినట్లుగా తన సంపదలను ఎన్నటికీ కోల్పోడు. అతనికి మంచి శ్రద్ధ మరియు నమ్మకం వుండాలి.

> **తణ్డులస్యాష్టముష్టీనాం వర్జయిత్వాఽఙ్గులిద్వయమ్ ।**
> **భక్తం సద్భక్తిశ్రద్ధాభ్యాం ముక్తికామీ హి మానవః ॥4॥**

భక్తుడు ఎనిమిది గుప్పెళ్ళు మొలకలను, గింజలను లేక ధాన్యములను ఆహారంగా తీసుకోవాలి. (గుప్పెడు) అనగా బొటనవ్రేలు చూపుడువ్రేలు చాచినపుడు ఎంత పరిమాణముంటుందో అంత ఆహారం మాత్రమే తీసికోవాలి.

> **ఆమ్రపత్రపుటే కృత్వా యో భుక్తే కుశవేష్టితే ।**
> **కలమ్బికామ్లికోపేతం కామ్యం తస్య ఫలం భవేత్ ॥5॥**

దర్భగడ్డితో కప్పబడి, మామిడిఆకులతో దొన్నెగా చేయబడిన పాత్రలో భక్తుడు ఆహారం సేవించాలి. తీగబచ్చలి (కలంబికా) అను ఆకుపచ్చనికూరను పులుసుతో వండి, ఆహారంతో తీసికోవాలి. అట్లు చేయుటవలన వ్రతఫలంగా అన్ని కోరికలు నెరవేరుతాయి.

బుధం పఞ్చోపచారేణ పూజయిత్వా జలాశయే ।
శక్తితో దక్షిణాం దద్యాత్కర్కరీం తణ్డులాన్వితామ్ ॥6॥

ఒక కొలనులోగాని, నదిలోగాని, బుధుని అయిదు రకముల ద్రవ్యములతో పూజించాలి. భక్తుడు యథాశక్తి దక్షిణ సమర్పించుకోవాలి. అడుగున చిల్లులు వున్న ఒక నీటి కూజాను (కార్కరీ అందురు) నిండా బియ్యంతో నింపి కానుకగా ఇయ్యాలి.

బుం బుధాయేతి బీజః స్యాత్స్వాహాన్తః కమలాదికః ।
బాణచాపధరం శ్యామం దలే చాఙ్గాని మధ్యతః ॥7॥

రహస్యమైన తామరపువ్వు గుర్తును వాడాలి. 'బుం బుధాయ స్వాహా" అను బీజాక్షరములతో కూడిన మంత్రములను లిఖించాలి. బాణములు, విల్లు చేతబూనిన దేవుని, నల్లనివానిని ధ్యానించాలి. అవయవములన్నీ మధ్యభాగమున వుండాలి.

బుధాష్టమీకథా పుణ్యా శ్రోతవ్యా కృతిభిర్ధ్రువమ్ ।
పురే పాటలిపుత్రాఖ్యే వీరో నామ ద్విజోత్తమః ॥8॥

భక్తుడు బుధాష్టమీవ్రతకథను తప్పక పండితుల ద్వారా వినాలి. పాటలీపుత్రమను పట్టణమునందు పేరుపొందిన ఒక బ్రాహ్మణోత్తముడు కలడు. అతని పేరు 'వీరుడు'.

రమ్భా భార్యా తస్య చాసీత్కౌశికః పుత్ర ఉత్తమః ।
దుహితా విజయా నామ్నీ ధనపాలో వృషోఽభవత్ ॥9॥

అతని భార్య పేరు రంభ. కుమారుడు కౌశికుడు. ఉత్తముడు మరియు విజయ అను పేరుగల కుమార్తె కలదు. వారికి ధనపాలుడను ఎద్దు కలదు.

గృహీత్వా కౌశికస్తఞ్చ గ్రీష్మే గఙ్గాం గతోఽరమత్ ।
గోపాలకైర్వృషశ్చౌరైః క్రీడన్నపహృతో బలాత్ ॥10॥

ఒక వేసవి దినమున కౌశికుడు గంగానదీతీరమునకు ఎద్దును తీసికొని వెళ్ళాడు. దానిని అక్కడ వదలి గొల్ల పిల్లలతో అక్కడ ఆడుకొంటున్నాడు. ఎద్దు దొంగలచే దొంగిలించబడింది.

గఙ్గాతః స చ ఉత్థాయ వనం బభ్రామ దుఃఖితః ।
జలార్థం విజయా చాగాద్ భ్రాత్రా సార్ధఞ్చ సాప్యగాత్ ॥11॥

దుఃఖంతో క్రుంగిపోయిన ఆ పిల్లవాడు గఙ్గ ఒడ్డునుండి బయలుదేరి అరణ్యమంతా వెతకసాగాడు. నీరు పట్టుకొనుటకు అచ్చటకు వచ్చిన 'విజయ' కూడా తన సోదరుని అనుసరించింది.

పిపాసితో మృణాలార్థీ ఆగతోఽథ సరోవరమ్ ।
దివ్యస్త్రీణాఞ్చ పూజాదీన్దృష్ట్వా చాప్యథ విస్మితః ॥12॥

పాపం ఆ బీదపిల్లవాడు దాహం గొన్నవాడై తామరతూడలను వెతుకుతూ ఒక సరస్సు వద్దకు వచ్చాడు. అక్కడ దేవతాస్త్రీలు పూజలు జరుపగా మిగిలిన ద్రవ్యములను చూసి ఆశ్చర్యపోయాడు.

స తా గత్వా యయాచేఽన్నం సానుజోఽహం బుభుక్షితః ।
స్త్రియోఽబ్రువన్వ్రతం కర్తుం దాస్యామశ్చ కురు వ్రతమ్ ॥13॥

ఆ కుర్రవాడు దివ్యదేవతలను కలసి ఆకలిగొన్న తన సోదరికి, తనకు అన్నం పెట్టమని యాచించాడు. వారు ఒక వ్రతమును చేయమని సూచించారు. "ఈ వ్రతమును ఆచరిస్తే" మేము ఆహారం ఇచ్చెదము" అని వారు పలికారు.

పత్యర్థం ధనపాలార్థం పూజయామాసతుర్బుధమ్ ।
పుటద్వయం గృహీత్వాఽన్నం బుభుజాతే ప్రదత్తకమ్ ॥14॥

పోగొట్టుకొనిన ధనపాలుడనే ఎద్దును తిరిగి పొందుటకు బాలుడు, మంచి భర్తను పొందుటకు అతని సోదరి ఈ వ్రతమును ఆచరించారు. రెండు మామిడిఆకుల దొన్నెల నిండా ఆహారమును ఆ దివ్య దేవతలు ఈయగా గ్రహించారు.

స్త్రియో గతౌ చ ధనదౌ ధనపాలమపశ్యతామ్ ।
చోరైర్దత్తం గృహీత్వాథ ప్రదోషే ప్రాప్తవాన్ గృహమ్ ॥15॥

దేవతాస్త్రీలు అదృశ్యమైరి. వ్రతమహిమవలన చోరులు దొంగిలించిన ఎద్దు తిరిగి పొందగలిగారు. కౌశికుడు చోరులు వారే విడిచిన ఎద్దును తీసికొని ఉదయమున ఇంటికి చేరాడు.

వీరశ్చ దుఃఖితం నత్వా రాత్రౌ సుప్తో యథాసుఖమ్ ।
కన్యాశ్చ యువతీం దృష్ట్వా కస్మై దేయా సుతా మయా ॥16॥

బ్రాహ్మణోత్తముడయిన వీరుడు ఆత్రుతతో నిద్రలేని రాత్రిని గడిపి ఉదయముననే తన కుమారుడు, కుమార్తె వచ్చి నమస్కరించగా పట్టరాని ఆనందమును పొందాడు. పెండ్లి ఈడు వచ్చిన కుమార్తెకు తగినవరుడు ఎట్లు లభించునా అని లోతైన ఆలోచనలో పడ్డాడు.

యమాయేత్యబ్రవీద్దుఃఖాత్సాచారాద్వ్రతసత్ఫలాత్ ।
స్వర్గం గతౌ చ పితరౌ వ్రతం రాజ్యాయ కౌశికః ॥17॥

మామూలుగనే ఆ బాలిక యమునికి ఇమ్మని దుఃఖంతో నిశ్శబ్దమును చేదించి అరిచింది. కాని ఆమె చేసిన వ్రతఫలితంగా అలా జరిగింది. తల్లిదండ్రులు స్వర్గమునలంకరించగా కౌశికుడు రాజ్యం కొరకు వ్రతం చేశాడు.

చక్రేఽయోధ్యామహోరాజ్యం దత్త్వా చ భగినీం యమే ।
యమోఽపి విజయామాహ గృహస్థో భవ మే పురే ॥18॥

వ్రత ఫలితంగా కౌశికుడు అయోధ్యకు రాజు అయ్యాడు. తన సోదరిని యముని కిచ్చి వివాహం చేశాడు. యముడు విజయంతో 'నా పట్టణమున నా యింటి ఇల్లాలుగా వుండు'. అని పలికాడు.

అపశ్యన్మాతరం స్వాం సా పాశయాతనయా స్థితామ్ ।
అథోద్విగ్నా చ విజయా జ్ఞాత్వా విముక్తిదం వ్రతమ్ ॥19॥

యముని పట్టణమునందు ఆమె తల్లిని పాశంతో బంధించి, హింసించుట చూచి, దుఃఖంతో మునిగిన విజయ ఈ వ్రతమునకు మోక్షమునీయగల శక్తి వుందని గ్రహించి వ్రతమాచరించింది.

చక్రే చ సా తతో ముక్తా మాతా తస్యాః కృతవ్రతా।
వ్రతపుణ్యప్రభావేణ స్వర్గం గత్వావసత్సుఖమ్ ॥20॥

విజయ తనంతట తాను ఆ వ్రతమును చేసినది. ఆ వ్రతముయొక్క అమోఘమైనశక్తి వలన ఆమె తల్లి మోక్షమును పొందినది. ఆమెకూడా స్వర్గమును పొంది అక్కడ సుఖంగా వున్నది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే బుధాష్టమీవ్రతనిరూపణం నామ ద్వాత్రింశదధికశతతమోఽధ్యాయః ॥132॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు బుధాష్టమీవ్రతం అనే పేరుగల నూట ముప్పై రెండవ అధ్యాయం సమాప్తం.



త్రయస్త్రింశదధికశతతమోఽధ్యాయః - నూట ముప్పై మూడవ అధ్యాయం

మహానవమీవ్రతమ్ - మహానవమీవ్రతం

బ్రహ్మోవాచ - బ్రహ్మ చెప్పాడు.

అశోకకలికా హ్యష్టౌ యే పిబంతి పునర్వసౌ ।
చైత్రే మాసి సితాష్టమ్యాం న తే శోకమవాప్నుయుః ॥1॥

చైత్రమాసమున శుక్లపక్షమునందు అష్టమీతిథినాడు పునర్వసు నక్షత్రంలో కూడియుండగా అశోకవృక్షమునందలి ఎనిమిది మొగ్గలను నమిలిన భక్తుడు దుఃఖంతో బాధపడడు, పీడింపబడడు.

త్వామశోక హరాభీష్ట మధుమాససముద్భవ ।
పిబామి శోకసంతప్తో మామశోకం సదా కురు ॥2॥
ఇత్యశోకాష్టమీ॥

ఓ అశోకవృక్షమా! శివునకు అత్యంతమూ ఇష్టమైనదానా! చైత్రమాసమునందు పుష్పించుదానా! దుఃఖంతో బాధపడుతున్న నేను నీ మొగ్గలను నములుతున్నాను. నన్ను దుఃఖం నుండి దయవుంచి విముక్తుని చేయు.

ఈ విధంగా "అశోకాష్టమి" వ్రతము తెలుపబడినవి.

బ్రహ్మోవాచ - బ్రహ్మ చెప్పాడు.

శుక్లాష్టమ్యాం అశ్వయుజే ఉత్తరాషాఢయా యుతా ।
సా మహానవమీత్యుక్తా స్నానదానాది చాక్షయమ్ ॥3॥

ఆశ్వయుజమాసం శుక్లపక్షమునందు చంద్రునియొక్క ఎనిమిదవ, తొమ్మిదవ కళలు ఉత్తరాషాఢ నక్షత్రంతో కూడియున్నపుడు 'మహానవమి' అందురు. మంగళస్నానమాచరించిన ఆ రోజున దానధర్మములు చేసిన శాశ్వతమైన ఫలితములు కలుగుతుంది.

నవమీ కేవలా చాపి దుర్గాం చైవ తు పూజయేత్ ।
మహావ్రతం మహాపుణ్యం శఙ్కరాద్యైరనుష్ఠితమ్ ॥4॥

అష్టమి తిథి లేకపోయినా నవమి తిథిలో దుర్గాదేవిని పూజించవచ్చును. ఇది చాల మాహాత్మ్యం గల వ్రతం. మంచి ఫలితమునిచ్చును. శంకరుడు మరియు ఇతరులు ఈ వ్రతాన్ని ఆచరించారు.

అయాచితాది షష్ఠ్యాదౌ రాజా శత్రుజయాయ చ ।
జపహోమసమాయుక్తః కన్యాం వా భోజయేత్సదా ॥5॥

శత్రువులను పారద్రోలవలెననే కోరిక కలిగిన రాజు అంతకుముందు ఆరవ రోజుననే అనగా షష్ఠినాడు జప హోమములతో ఈ వ్రతమును ఆరంభించాలి. ప్రతిరోజు ఒక కన్యకు భోజనం పెట్టాలి. ఈ వ్రతమును 'అయాచితాది' వ్రతం అంటారు. ముగింపు కార్యక్రమములు, హోమములు నవమినాడు మాత్రమే చేయాలి.

దుర్గే దుర్గే రక్షిణి స్వాహా మన్త్రోఽయం పూజనాదిషు ।
దీర్ఘాకారాభిర్మాత్రాభిర్నవదేవ్యో నమోఽన్తికాః ॥6॥

"వందనం, వందనం ఓ దుర్గా! దుర్గా రక్షించుదానివి నువ్వు స్వాహా" అను మంత్రమును పూజచేసేటపుడు జపించాలి. ఈ విధంగా తొమ్మిది మంది అమ్మవార్లను (నవ దుర్గలను) వారి వారి పేర్లతో చివర 'ఆ' అను అక్షరం వచ్చేటట్లు పూజించాలి.

షడ్భిః పదైర్నమః స్వాహాః వషడాది హృదాదికమ్ ।
అంగుష్ఠాది కనిష్ఠాన్తం విన్యస్య పూజయేచ్ఛివామ్ ॥7॥

హృదయన్యాసమును నమః, స్వాహా, వషట్, హుం ఔషట్, మరియు ఫట్ అను ఆరు పదములతో మరియు వ్రేళ్ళతో న్యాసం చేస్తూ, బొటనవ్రేలు నుండి చిటికెనవ్రేలుతో ముగిసేటట్లు భక్తుడు శివుని పూజించాలి.

అష్టమ్యాం నవగేహాని దారుజాన్యేకమేవ వా ।
తస్మిన్దేవీ ప్రకర్తవ్యా హైమా వా రాజతాపి వా ॥8॥

అష్టమిరోజున తొమ్మిది (మందిదేవతలకు) కట్టెతో చేయబడిన మందిరములను లేక కట్టెతో చేయబడిన గృహమును నిర్మించి, వాటియందు బంగారం లేక వెండితో చేసిన దేవతాప్రతిమలను ప్రతిష్ఠించాలి.

శూలే ఖడ్గే పుస్తకే వా పటే వా మణ్డలే యజేత్ ।
కపాలం ఖేటకం ఘంటాం దర్పణం తర్జనీం ధనుః ॥9॥

ధ్వజం ధమరుకం పాశం వామహస్తేషు బిభ్రతీ ।
శక్తిఞ్చ ముద్గరం శూలం వజ్రం ఖడ్గం తథాంకుశమ్ ॥10॥

శరం చక్రం శలాకాం చ దుర్గామాయుధసంయుతామ్ ।
శేషాః షోడశహస్తాః స్యురంజనం డమరుం వినా ॥11॥

విగ్రహములకు బదులుగా ఒక త్రిశూలం, ఒక ఖడ్గం, ఒక పుస్తకం, ఒక బట్ట, ఒక యంత్రం మొదలగునవి పూజకు ఉపయోగించాలి. దుర్గామాతకు పదునెనిమిది చేతులువుంటాయి. ఎడమవైపు తొమ్మిది చేతులతో పుర్రె, గద, ఘంట, అద్దం, తర్జని, బాణం, జండా, డోలు, పాశం వుండాలి. తొమ్మిది కుడివైపు చేతులలో శక్తి, ఇనుపగద, శూలం, వజ్రాయుధం, ఖడ్గం, అంకుశం, చక్రం, శలాకం వుండాలి. మిగతా దేవతలు పదహారు చేతులతో శలాకం మరియు డోలు లేకుండా వుండాలి.

ఉగ్రచణ్డా ప్రచణ్డా చ చండోగ్రా చణ్డనాయికా ।
చణ్డా చణ్డవతీ చైవ చణ్డరూపాతిచణ్డికా ॥12॥

ఎనిమిదిమంది ఇతర దేవతలు:– ఉగ్రచణ్డ, ప్రచణ్డ, చండోగ్ర, చణ్డనాయిక, చండ, చణ్డవతి, చణ్డరూప, అతిచండిక అనువారు.

నవమీ చోగ్రచణ్డా చ మధ్యస్థాగ్నిప్రభాకృతిః ।
రోచనా అరుణా కృష్ణా నీలా ధూమ్రా చ శుక్లకా ॥
పీతా చ పాణ్డరా ప్రోక్తా ఆలీఢేన హరిస్థితాః ॥13॥

తొమ్మిదవ దేవత మరియు ఉగ్రచణ్డ మధ్యన వుండి, భయంకరమైన స్వరూపమును దాల్చి వుంటుంది. భయంకరమైన నిప్పువంటి రంగు కలిగివుంటుంది. ఇతర దేవతలు క్రమంగా గోరోజనం, గులాబి, నలుపు, నీలం, పొగరంగు, తెలుపు, పసువు, బూడిదరంగులలో వుంటారు. వారు 'ఆలీఢ' ఆకృతిలో (అనగా కుడి మోకాలు ముందుకు వంగి ఎడమకాలు వెనుకకు వుండు భంగిమ) నిలబడి వుంటారు.

మహిషోఽథ స్వఖడ్గాగ్రే ప్రకచగ్రహముష్టికా ।
జప్త్వా దశాక్షరీం విద్యాం త్రిశూలం చ తతో యజేత్ ॥14॥

మహిషాసురుడు (ఎద్దు రూపముననున్న రాక్షసుడు) ఖడ్గంతో కొట్టబడుతుండగా అతనియొక్క పిడికిడి జుట్టును సవరించుకొనుచున్నట్టు వుంటుంది. "మహిషాసురమర్దిన్యై నమః" అను పదాక్షరముల మంత్రమును జపించిన పిమ్మట త్రిశూలమును పూజించాలి.

లిఙ్గస్థాం పూజయేద్వాపి పాదుకేఽథ జలేఽపి చ ।
విచిత్రాం రచయేత్పూజామష్టమ్యాముపవాసయేత్ ॥15॥

ఆ దేవతలను లిఙ్గాకారంలో గుర్తు నందు పూజించవచ్చు. లేదా పాదుకలు నీటిలో వుంచి కూడా పూజించవచ్చు.

పఞ్చాబ్దం మహిషం శస్తం రాత్రిశేషఞ్చ ఘాతయేత్ ।
విధివత్కాలికీ నీతి స్తదుత్థరుధిరాదికమ్ ॥16॥

నైరుత్యాం పూతానాం చైవ వాయవ్యాం పాపరాక్షసీమ్ ।
చణ్డికాఞ్చ తథైశాన్యామాగ్నేయ్యాఞ్చ విదారికామ్ ॥17॥

ఒక బాగుగా బలిసిన ఆబోతును (ఎద్దు) – అయిదు సంవత్సరములు వయస్సు కలదానిని, రాత్రి ప్రొద్దు పోయిన తరువాత బలి ఇయ్యాలి. కాళీమాతకు సంబంధించిన ఆచారకర్మలన్నింటిని యథావిధిగా ముగించాలి. ఎద్దునుండి బయలువెడలిన రక్తమును నైఋతిదిక్కునందు 'పూతనకు', వాయవ్యమున 'పాపరాక్షసి' కి, ఈశాన్యమున 'చండిక'కు, ఆగ్నేయమున 'విదారిక'కు అర్పించాలి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే మహానవమీవ్రతం నామ త్రయస్త్రింశదధికశతతమోఽధ్యాయః ॥133॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు మహానవమీవ్రతమనే పేరుగల నూట ముప్పై మూడవ అధ్యాయం సమాప్తం.

చతుస్త్రింశదధికశతతమోఽధ్యాయః – నూట ముప్పైనాల్గవ అధ్యాయం

మహాకౌశికవ్రతమ్ – మహాకౌశికవ్రతం

బ్రహ్మోవాచ – బ్రహ్మ చెప్పాడు.

మహాకౌశికమన్త్రశ్చ కథ్యతేఽత్ర మహాఫలః – గొప్ప ఫలమునిచ్చే మహాకౌశికవ్రతం చెప్పబడుచున్నది.

మహాకౌశికమన్త్రః –

ఓం మహాకౌశికాయ నమః । ఓం హూం హూం ప్రస్ఫుర లల లల కుల్వ కుల్వ చుల్వ చుల్వ ఖల్ల ఖల్ల ముల్వ ముల్వ గుల్వ గుల్వ తుల్వ తుల్వ పుల్ల పుల్ల ధుల్వ ధుల్వ ధుమ ధుమ ధమ ధమ మారయ మారయ ధక ధక వజ్ఞాపయ వజ్ఞాపయ విదారయ విదారయ కమ్ప కమ్ప కమ్పయ కమ్పయ పూరయ పూరయ ఆవేశయ ఆవేశయ ఓం హ్రీం ఓం హ్రీం హం వం వం హుం తట తట మద మద హ్రీం ఓం హూం నైరృతాయ నమః । నిరృతయే దాతవ్యం మహాకౌశిక మన్త్రేణ మన్త్రితం బలిమర్పయేత్ ॥1॥

చాల శక్తివంతమైన మహాకౌశికమంత్రం తెలుపబడుతున్నది. ఓం వందనం మహాకౌశిక! ఓం హూం, హూం ప్రస్ఫుర లల లల కుల్వ కుల్వ చుల్వ చుల్వ ఖల్ల ఖల్ల ముల్వ ముల్వ గుల్వ గుల్వ తుల్వ తుల్వ పుల్ల పుల్ల ధుల్వ ధుల్వ ధుమ ధుమ ధమ ధమ మారయ మారయ ధక ధక వజ్ఞాపయ వజ్ఞాపయ విదారయ విదారయ కమ్ప కమ్ప కమ్పయ కమ్పయ పూరయ పూరయ ఆవేశయ ఆవేశయ ఓం హ్రీం ఓం హ్రీం హం వం వం హుం తట తట మద మద హ్రీం ఓం హూం నైఋతునకు వందనం. మహాకౌశికమంత్రంతో నైఋతికి బలిని ఇయ్యాలి.

**తస్యాగ్రతో నృపః స్నాయాచ్ఛక్రం కృత్వా చ పైష్టికమ్ ।
ఖడ్గేన ఘాతయిత్వా తు దద్యాత్స్కన్దవిశాఖయోః ॥2॥**

తదుపరి ఆ రాజు మంగళ స్నానమాచరించి, పిసికిన పిండినూకలు కలిపి, ఇంద్రుని ప్రతిమను తయారు చేయాలి. ఖడ్గంతో దానిని రెండుగా ఛేదించి, ఒకటి స్కందునికి, వేరొకటి 'విశాఖ' కు అర్పించాలి.

**మాతౄణాఞ్చైవ దేవీనాం పూజా కార్యా తథా నిశి ।
బ్రహ్మాణీ చైవ మహేశీ కౌమారీ వైష్ణవీ తథా ॥
వారాహీ చైవ మాహేన్ద్రీ చాముణ్డీ చణ్డికా తథా ॥3॥**

**జయన్తీ మఙ్గలా కాలీ భద్రకాలీ కపాలినీ ।
దుర్గా శివా క్షమా ధాత్రీ స్వాహా స్వధా నమోఽస్తు తే ॥4॥**

రాత్రి సమయమున మాతలకు పూజచేయాలి. ఆ తల్లులు ఎవరనగా – బ్రహ్మాణి, మహేశి, కౌమారి, వైష్ణవి, వారాహి, మాహేంద్రి, చాముణ్డ, చణ్డిక, జయన్తి, మంగళ, కాళి, భద్రకాళి, కపాలిని, దుర్గ, శివ మరియు, ధాత్రి, స్వాహ, స్వధ అను ఆ తల్లులకు నమస్కారములు.

క్షీరాద్యైః స్నాపయేద్దేవీం కన్యకాః ప్రమదాస్తథా ।
ద్విజాదీనథ పాషణ్డాన్ అల్పదానేన పూజయేత్ ॥5॥

అమ్మవారికి పాలతో అభిషేకం (స్నానం) చేసి భక్తులు కన్యలను, యువతులను, బ్రాహ్మణులను, మరియు భిన్నమతావలంబులను చిన్న చిన్న కానుకలిచ్చి సత్కరించాలి.

ధ్వజపత్రపతాకాద్యైరథ యాత్రాసు వస్త్రకైః ।
మహానవమ్యాం పూజేయం జయరాజ్యాధిదాయికా ॥6॥

జెండాలు, వాహనములు, తోరణములు, వస్త్రములు మొదలుగునవి ఈ పండుగ సందర్భంగా ఊరేగింపులో వాడాలి. మహానవమినాటి ఈ పూజ భక్తునికి విజయం, రాజ్యలాభం చేకూరుతుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే మహానవమ్యాం మహాకౌశిక మంత్రకృత్యాది వివరణం నామ చతుస్త్రింశదధికశతతమోஉధ్యాయః ॥134॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు మహాకౌశికవ్రతం అనే పేరుగల నూట ముప్పైనాల్గవ అధ్యాయం సమాప్తం.



పఞ్చత్రింశదధికశతతమోఽధ్యాయః – నూట ముప్పైఐదవ అధ్యాయం

ఋషేకాదశీ వ్రతమ్ – ఋషేకాదశివ్రతం

బ్రహ్మోవాచ – బ్రహ్మ చెప్పాడు.

> **నవమ్యామాశ్వినే శుక్లే ఏకభుక్తేన పూజయేత్ ।**
> **దేవీం విప్రాన్లక్షమేకం జయేద్ బీజం వ్రతీ నరః ॥1॥**
> **ఇతి వీరనవమీ॥**

భక్తుడు ఉపవాసముండి లేక ఒకపూట భుజించి, ఆశ్వయుజమాసంలో చంద్రుడు తొమ్మిదవ కళయందున్నపుడు దేవతను, బ్రాహ్మణులను పూజించి, మానసికంగా ఒక లక్ష పర్యాయములు ఆమె కిష్టమయిన పవిత్ర మన్త్రమును జపించాలి. ఈ వ్రతమును 'వీరనవమి' వ్రతమంటారు.

బ్రహ్మోవాచ – బ్రహ్మ చెప్పాడు.

> **చైత్రే శుక్లనవమ్యాఞ్చ దేవీం దమనకైర్యజేత్ ।**
> **ఆయురారోగ్యసౌభాగ్యం శత్రుభిశ్చాపరాజితః ॥2॥**
> **ఇతి దమానాఖ్యా నవమీ ॥**

దమనం యొక్క పుడకలు లేక చిన్ని ముక్కలతో చైత్రమాసమునందు చంద్రుడు తొమ్మిదవ కళయందు వృద్ధిచెందు సమయమున పూజించాలి. అట్లు చేసిన భక్తుడు తాను కోరుకున్నవాటి కంటే ఎక్కువ పొంది, ఎటువంటి బాధలు లేకుండా సుఖంగా వుంటాడు. అతని జీవితంలో ఓటమి వుండదు. అతనికి ఆయుధముల వలన హాని లేక అకాలమరణం సంభవించవు. ఆ వ్రతమును "దమనకనవమి" వ్రతమంటారు.

బ్రహ్మోవాచ – బ్రహ్మ చెప్పాడు.

> **దశమ్యామేకభక్తాశీ సమాన్తే దశధేనుదః ।**
> **దిశశ్చ కాఞ్చనీర్దత్త్వా బ్రహ్మాండాధిపతిర్భవేత్ ॥3॥**
> **ఇతి దిగ్దశమీ ॥**

ప్రతినెల దశమినాడు భక్తుడు ఒక ముద్ద (కబళం) ఆహారం తీసికొని, ఒక సంవత్సరం వరకు వ్రతం చేయాలి. సంవత్సరం చివర అతడు పది ఆవులను ఆయా దిక్కులలో ప్రతిష్ఠించబడిన దేవతల ప్రతిమలను కానుకగా ఇయ్యాలి. అతడు వెంటనే ఈ బ్రహ్మాండమునకు అధిపతి అవుతాడు. దీనిని 'దిగ్దశమి' వ్రతమంటారు.

బ్రహ్మోవాచ – బ్రహ్మ చెప్పాడు.

> **ఏకాదశ్యామృషిపూజా కార్యా సర్వోపకారికా ।**
> **ధనవాన్పుత్రవాంశ్చాన్తే ఋషిలోకే మహీయతే ॥4॥**

ఏకాదశీయందు ఋషులను అన్ని ఉపచారములతో పూజించాలి. భక్తులు సంపదలతోను పుత్ర సంతానంతోను తులతూగుతారు. మరణానంతరం అతడు ఋషిలోకమున గౌరవింపబడుతాడు.

మరీచిరత్ర్యంగిరసౌ పులస్త్యః పులహః క్రతుః ।
ప్రచేతాశ్చ వసిష్ఠశ్చ భృగుర్నారద ఏవ చ ॥
చైత్రాదౌ కారయేత్పూజాం మాల్యైశ్చ దమనోద్భవైః ॥5॥

మరీచి, అత్రి, అంగీరస, పులస్త్య, పులహ, క్రతు, ప్రాచేతస, భృగు, వసిష్ఠ, నారదులు ఋషులు. చైత్రమాస ఆరంభమున పూజను దమన దండలతో పూజించాలి.

అశోకాఖ్యాష్టమీ ప్రోక్తా వీరాఖ్యా నవమీ తథా ।
దమనాఖ్యా దిగ్దశమీ నవమ్యేకాదశీ తథా ॥6॥

ఈ విధంగా అశోకాష్టమి, వీరనవమి, దమననవమి, దిగ్దశమి, ఋషి ఏకాదశీ వ్రతములు వివరించబడినవి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే ఋష్యేకాదశీవ్రతం నామ పఞ్చత్రింశదధికశతతమోఽధ్యాయః ॥135॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ఋష్యేకాదశివ్రతం అనే పేరుగల నూటముప్పై ఐదవ అధ్యాయం సమాప్తం.



షట్త్రింశదృధికశతతమో௨ధ్యాయః – నూట ముప్పై ఆరవ అధ్యాయం

శ్రవణద్వాదశీ వ్రతనిరూపణమ్ – శ్రవణద్వాదశివ్రతం

బ్రహ్మోవాచ – బ్రహ్మ చెప్పాడు.

శ్రవణద్వాదశీం వక్ష్యే భుక్తిముక్తిప్రదాయినీమ్ ।
ఏకాదశీ ద్వాదశీ చ శ్రవణేన చ సంయుతా ।
విజయా సా తిథిః ప్రోక్తా హరిపూజాది చాక్షయమ్ ॥1॥

శ్రావణద్వాదశీవ్రతమును గురించి విశదీకరిస్తాను. ఈ వ్రతం చేయుటవలన లౌకిక ఆనందం మరియు మోక్షం లభిస్తుంది. చంద్రునియొక్క ఏకాదశీ (పదకొండు), ద్వాదశీ (పన్నెండు) కళలు శ్రవణానక్షత్రంతో కూడియున్నచో దీనిని 'శ్రవణద్వాదశీ' అంటారు. అప్పుడు వున్న తిథిని 'విజయ' అంటారు. ఆ రోజు శ్రీమహావిష్ణువును పూజించిన శాశ్వతమైన లాభం కల్గుతుంది.

ఏకభక్తేన నక్తేన యథైవాయాచితేన చ ।
ఉపవాసేన భైక్ష్యేణ నైవాద్వాదశికో భవేత్ ॥2॥

ఒక భక్తుడు ఉపవాసముండి, అప్రయత్నంగా దొరికిన ఒక ముద్ద (కబళం) పగలు గాని, కొద్ది ఆహారం రాత్రిగాని తీసికొన్నచో అతడు వ్రతభంగం చేసినవాడు కాదు. అతడు ద్వాదశీవ్రతమును విరమించినట్లు కాదు.

కాంస్యం మాంసం తథా క్షౌద్రం లోభం వితథభాషణమ్ ।
వ్యాయామఞ్చ వ్యవాయఞ్చ దివాస్వప్నమథాఞ్జనమ్ ।
శిలాపిష్టం మసూరఞ్చ ద్వాదశ్యాం వర్జయేన్నరః ॥3॥

భక్తుడు ఉపవాసం చేసే దినమున ఈ క్రింది వానిని విసర్జించాలి. కంచుపాత్రలు, మాంసం, తేనె, ఆశ, వృథాగా మాట్లాడుట, వ్యాయామం, మైథునం, పగలు నిద్రపోవుట, కాటుక పెట్టుకొనుట, పిండి, తిరుగలి దగ్గర విసురుట మరియు మినుములు వీటిని వదలిపెట్టాలి.

మాసి భాద్రపదే శుక్లద్వాదశీ శ్రవణాన్వితా ।
మహతీ ద్వాదశీ జ్ఞేయా ఉపవాసే మహాఫలా ॥
సంగమే సరితాం స్నానం బుధయుక్తా మహాఫలా ॥4॥

భాద్రపదమాసం శుక్లపక్షం ద్వాదశీనాడు బుధవారం శ్రవణానక్షత్రంతో కూడియున్నచో ఆ రోజును 'మహతీ ద్వాదశీ' అంటారు. రెండు నదులు కలిసినచోట మంగళస్నానం చేసిన అధికమైన ఫలమునిస్తుంది.

కుమ్భే సరత్నే సజలే యజేత్స్వర్ణే తు వామనమ్ ।
సితవస్త్రయుగచ్ఛన్నం ఛత్రోపానద్యుగాన్వితమ్ ॥5॥

ఒక బంగారు కుండయందు రత్నములను వుంచి, 'వామన' దేవుని పూజించాలి. ఒక జత తెల్లని బట్టలతో ఆ దేవుని విగ్రహమును కప్పాలి. ఒక గొడుగు మరియు పాదుకలు (జత) వీటితో పాటు వుంచాలి.

ఓం నమో వాసుదేవాయ శిరః సంపూజయేత్తతః ।
శ్రీధరాయ ముఖం తద్వత్కణ్ఠం కృష్ణాయ వై నమః ॥6॥

నమః శ్రీపతయే వక్షో భుజౌ సర్వాస్త్రధారిణే ।
వ్యాపకాయ నమః కుక్షౌ కేశవాయోదరం బుధః ॥7॥

త్రైలోక్యపతయే మేఢ్రం జంఘే సర్వపతయే నమః ।
సర్వాత్మనే నమః పాదౌ నైవేద్యం ఘృతపాయసమ్ ॥8॥

ఓం వాసుదేవునికి నమస్కారం – శిరస్సును పూజించాలి.

ఓం శ్రీధరునికి నమస్కారం – ముఖమును పూజించాలి.

ఓం కృష్ణునికి నమస్కారం – మెడను పూజించాలి.

ఓం శ్రీపతయే నమః – వక్షస్థలమును పూజించాలి.

ఓం సర్వాస్త్రధారిణికి నమస్కారం – భుజమును పూజించాలి.

ఓం వ్యాపకునికి నమస్కారం – పొట్టను పూజించాలి.

ఓం కేశవునికి నమస్కారం – క్రిందిపొట్టను పూజించాలి.

ఓం త్రైలోక్యపతికి నమస్కారం – లింగమును పూజించాలి.

ఓం(సర్వపతయే)సర్వపతికి నమస్కారం – పిక్కలకు పూజించాలి.

ఓం(సర్వాత్మనే)సర్వాత్మకు నమస్కారం – పాదములను పూజించాలి.

నైవేద్యమునకు నెయ్యి పాయసం వాడాలి.

కుమ్భాంశ్చ మోదకాన్దద్యాజ్జాగరం కారయేన్నిశి ।
స్నాత్వా పీతోఽర్చయిత్వా తు కృతపుష్పాఞ్జలిర్వదేత్ ॥9॥

నీటి కడవలను, పరమాన్నమును కానుకలుగా ఇయ్యాలి. రాత్రి అంతయు జాగారం చేయాలి. స్నానం చేసి, ఆచమనం చేసి, పూలతో ఈ క్రింది విధంగా పూజ చేయాలి.

నమో నమస్తే గోవిన్ద బుధ శ్రవణసంజ్ఞక ।
అఘౌఘసంక్షయం కృత్వా సర్వసౌఖ్యప్రదో భవ ॥10॥

ఓ గోవిందా! నీకు వందనం. బుధశ్రవణ అను పిలవబడువాడా! మీకు నమస్కారం. నా యొక్క పాపములను నశింపజేసి, అన్ని సుఖములు కలుగునట్లు నన్ను దీవించండి.

ప్రీయతాం దేవదేవేశో విప్రేభ్యః కలశాన్దదేత్ ।
నద్యా స్తీరేఽథవా కుర్యాత్సర్వాన్కామానవాప్నుయాత్ ॥11॥

భక్తుడు బ్రాహ్మణులకు నీటికుండలను ఈ క్రిందివిధంగా ఇయ్యాలి. "దేవాధిదేవా సంతోషించుగాక"! ఈ పవిత్రవ్రతమును నదుల ఒడ్డున కూడా ఆచరించవచ్చు. భక్తుడు తనకు కావలసినవన్నియు పొందుతాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే శ్రవణద్వాదశీవ్రతనిరూపణం నామ షట్త్రింశదధికశతతమోఽధ్యాయః ॥136॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు శ్రవణద్వాదశివ్రతం అనే పేరు గల నూట ముప్పై ఆరవ అధ్యాయం సమాప్తం



సప్తత్రింశదధికశతతమోఽధ్యాయః – నూట ముప్పై ఏడవ అధ్యాయం

తిథివారనక్షత్రాది వ్రతనిరూపణమ్ – తిథివారనక్షత్రాల వ్రతాలు

బ్రహ్మోవాచ – బ్రహ్మ చెప్పాడు.

కామదేవత్రయోదశ్యాం పూజా దమనకాదిభిః ।
రతిప్రీతిసమాయుక్తో హ్యశోకో మానభూషితః ॥1॥
ఇతి మదనత్రయోదశీ ॥

పదమూడవ రోజున (త్రయోదశీ) ఇష్టమైన దేవుని పూజించి, చేసే వ్రతమును 'కామదేవత్రయోదశీ' అంటారు. కామదేవుని ఉమ్మెత్త పువ్వులతో పూజించాలి. అట్లు చేయుటవలన రతికి సంబంధించిన సుఖం దుఃఖం నుండి విముక్తి, ప్రతిఒక్కరి నుండి గౌరవం లభిస్తుంది.

ఈ విధంగా మదనత్రయోదశీవ్రతమాచరించాలి.

చతుర్దశ్యాం తథాష్టమ్యాం పక్షయోః శుక్లకృష్ణయోః ।
యోఽబ్దమేకం న భుఞ్జీత భుక్తిభాక్ శివపూజనాత్ ॥2॥
ఇతి చదుర్దశ్యష్టమీవ్రతమ్ ॥

భక్తుడు ఒక సంవత్సరంపాటు శుక్లపక్షం పదునాలుగవ రోజున, కృష్ణపక్షం ఎనిమిదవ రోజున ప్రతి నెల ఉపవాసం వుండి శివుని పూజించాలి. అతడు సమస్తలౌకిక సుఖములను అనుభవిస్తాడు. ఈ విధంగా "చతుర్దశ్యష్టమీ" వ్రతమాచరించాలి.

త్రిరాత్రోపోషితో దద్యాత్కార్తిక్యాం భవనం శుభమ్ ।
సూర్యలోకమవాప్నోతి ధామవ్రతమిదం శుభమ్ ॥3॥

భక్తుడు కార్తీకమాసమున ఉపవాసం చేపట్టి, మూడు రోజులు ఉపవాసముండి, అద్భుతమైన ఇంటిని దానం ఇయ్యాలి. అట్లు చేసిన అతడు సూర్యమండలమును చేరుతాడు.

ఈ అద్భుతమైన వ్రతమును "ధామవ్రతం" అంటారు.

అమావస్యాం పితౄణాఞ్చ దత్తం జలాది చాక్షయమ్ ।
నక్తామ్యాశీ వారనామ్నా యజన్వారిణి సర్వభాక్ ॥4॥
ఇతి వారవ్రతాని ॥

భక్తుడు అమావాస్యనాడు పితృదేవతలకు తర్పణం వదలితే అద్భుతమైన ఫలితం కలుగుతుంది. ఒక వారంలోని రోజులను పేర్లు చదువుతూ వాటి అధిష్ఠాన దేవతలను నీటి యందుంచి ఒక పూట భోజనం రాత్రియందు మాత్రం తీసికొంటూ పూజిస్తే అతనికి సమస్తం సమకూరుతుంది.

ఈ విధంగా వారవ్రతములు తెలుపబడినవి.

ద్వాదశర్క్షాణి విప్రర్షే ప్రతిమాసన్తు యాని వై ।
తన్నామ్నా తేఽచ్యుతం తేషు సమ్యక్ సంపూజయేన్నరః ॥5॥

ఓ బ్రహ్మర్షీ! భక్తుడు అచ్యుతభగవానుని పన్నెండు నక్షత్రముల పేర్లతో పన్నెండు నెలలు పేరు పేరున పూజించాలి.

కేశవం మార్గశీర్షే తు ఇత్యాదౌ కృత్తికాదికా ।
ఘృతహోమశ్చతుర్మాసం కృసరఞ్చ నివేదయేత్ ॥6॥

మార్గశీర్షమాసమున కేశవుని పూజించాలి. ఈ పూజను సంప్రదాయబద్ధంగా కార్తీకమాసమునందు ప్రారంభించవచ్చును. చాతుర్మాస్యవ్రతం చేసే నాలుగునెలలు నేతితో హోమం చేయాలి. నైవేద్యమునకు 'కృసర' అనగా నువ్వులు, బెల్లం కలిపి వుండగా చేసి (నువ్వుండలు) నైవేద్యం పెట్టాలి.

ఆషాఢాదౌ పాయసన్తు విప్రాంస్తేనైవ భోజయేత్ ।
పఞ్చగవ్యజలే స్నానం నైవేద్యైర్నక్తమాచరేత్ ॥7॥

ఆషాఢమాసమునందు నైవేద్యం పరమాన్నం. బ్రాహ్మణులకు కూడా పరమాన్నంతో భోజనం పెట్టాలి. పంచగవ్యజలమునందు స్నానం చేయాలి, నైవేద్యంలో మిగిలిన పదార్థమే భక్తునికి రాత్రి భోజనం.

అర్వాగ్విసర్జనాద్ ద్రవ్యం నైవేద్యం సర్వముచ్యతే ।
విసర్జితే జగన్నాథే నిర్మాల్యం భవతి క్షణాత్ ॥8॥

విసర్జనమునకు ముందు వ్రతపరిసమాప్తి సమయమున అన్ని పదార్థములను జగన్నాథమునందు వదలి పెడితే వాటి అపవిత్రత తొలగిపోతుంది.

పఞ్చరాత్రవిదో ముఖ్యా నైవేద్యం భుంజతే స్వయమ్ ।
ఏవం సంవత్సరస్యాన్తే విశేషేణ ప్రపూజయేత్ ॥9॥

భక్తులందరు అయిదు రాత్రులు నైవేద్యమును తీసికోవాలి. ఆ విధంగా పూజను ఒక సంవత్సరం వరకు ప్రత్యేకమైన వైదికక్రియలతో కొనసాగించాలి.

నమో నమస్తేఽచ్యుత సంక్షయోఽస్తు పాపస్య వృద్ధిం సముపైతి పుణ్యమ్ ।
ఐశ్వర్యవిత్తాది సదాఽక్షయం మే తథాస్తు మే సన్తతిరక్షయైవ ॥10॥

ఈ విధంగా ప్రార్థించాలి. "ఓ అచ్యుతా నీకు వందనములు వందనములు. నా పాపములన్నియు నశించుగాక! పుణ్యం వృద్ధిచెందుగాక! సంపదలు ధనం శాశ్వతంగా వుండుగాక! నా యొక్క వంశం విస్తరించుగాక!"

యథాచ్యుత త్వం పరతః పరస్మాత్స బ్రహ్మభూతః పరతః పరస్మాత్ ।
తథాచ్యుతం మే కురు వాఞ్ఛితం సదా మయా కృతం పాపహరాప్రమేయ ॥11॥

ఓ అచ్యుతా! ఏ విధంగా నీవు పరబ్రహ్మం కంటె అధికుడవు. ఓ పాపములను పోగొట్టువాడా! పరమాత్మ స్వరూపుడా! తెలిసికోజాలనివాడా! నా కోరికలు నెరవేరునట్లు చేయి. నా యొక్క పాపములను పోగొట్టు.

అచ్యుతానన్ద గోవిన్ద ప్రసీద యదభీప్సితమ్ ।
తదక్షయమమేయాత్మన్ కురుష్వ పురుషోత్తమ ॥12॥

ఓ అచ్యుతా! ఓ ఆనన్ద! ఓ గోవిన్ద! ఓ పురుషోత్తమా! నా కోరిక వలన శాశ్వతమైన ప్రయోజనము కలుగుగాక! ఓ తెలియబడనివాడా! అట్లు అగునట్లు చేయి.

కుర్యాద్వై సప్తవర్షాణి ఆయుః శ్రీసద్గతిం నరః ।
ఉపోష్యైకాదశీమబ్దమష్టమీఞ్చ చతుర్దశీమ్ ॥13॥

సప్తమీం పూజయేద్విష్ణుం దుర్గాం శంభుం రవిం క్రమాత్ ।
తేషాం లోకం సమాప్నోతి సర్వకామాంశ్చ నిర్మలః ॥14॥

ఈ వ్రతమును ఏడు సంవత్సరములు చేస్తే భక్తుడు దీర్ఘాయువును, సంపదలు, ఉత్తమగతులను పొందగలడు. ఏకాదశి, అష్టమి, చతుర్దశి, సప్తమి రోజులలో ఒక సంవత్సరం విష్ణువును, దుర్గను, శంభుని, రవిని (సూర్యుని) క్రమంగా పూజిస్తే భక్తుడు ఆయా మండలములకు క్రమంగా చేరుతాడు. అతడు పవిత్రుడై అన్నిటిని పొందుతాడు.

ఏకభక్తేన నక్తేన తథైవాయాచితేన చ ।
ఉపవాసేన శాకాద్యైః పూజయన్సర్వదేవతాః ॥
సర్వః సర్వాసు తిథిషు భుక్తిముక్తిమవాప్నుయాత్ ॥15॥

అయాచితంగా (అడగకుండా) రాత్రియందు ఉపవాసం వుండాలి. ఒక ముద్ద (కబళం) ఆహారం కూరగాయలు భుజించి, అన్ని తిథులయందు దేవతలనందరిని పూజించాలి. భక్తుడు లౌకికమైన సుఖములను మోక్షమును పొందుతాడు.

ధనదోఽగ్నిః ప్రతిపది నాసత్యౌ దస్ర అర్చితః ।
శ్రీర్యమశ్చ ద్వితీయాయాం పఞ్చమ్యాం పార్వతీం శ్రియామ్ ॥16॥

నాగాః షష్ఠ్యాం కార్తికేయః సప్తమ్యాం భాస్కరోఽర్థదః ।
దుర్గాష్టమ్యాం మాతరఞ్చ నవమ్యామథ తక్షకః ॥17॥

దశమ్యామిన్ద్రో ధనద ఏకాదశ్యాం మునీశ్వరాః ।
ద్వాదశ్యాఞ్చ హరిః కామస్త్రయోదశ్యాం మహేశ్వరః ॥
చతుర్దశ్యాం పఞ్చదశ్యాం బ్రహ్మా చ పితరోఽపరే ॥18॥

మొదటిరోజున కుబేరుని, అగ్నిని, ఇద్దరు అశ్వినీదేవతలను పూజించాలి. రెండవ రోజున లక్ష్మీదేవిని, యముని పూజించాలి. అయిదవ రోజున పార్వతీ, లక్ష్మీదేవిని పూజించాలి. ఆరవ రోజున నాగులను, కార్తికేయుని, సూర్యుని, ఏడవ రోజున దుర్గా మరియు మాతలను, ఎనిమిదవ రోజున తక్షకుని, తొమ్మిదవ రోజున, ఇంద్రుని, కుబేరుని, పదవ రోజున ఋషులను, పదకొండవ రోజున హరిని, పన్నెండవ రోజున కాముని, మహేశ్వరుని, పదమూడవ రోజున బ్రహ్మను, పదనాలుగవ రోజున పితృదేవతలను అమావాస్యాపూర్ణిమలందు పూజించాలి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే తిథివారనక్షత్రాది వ్రతనిరూపణం నామ సప్తత్రింశదధికశతతమోऽధ్యాయః ॥137॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు తిథివారనక్షత్రాల వ్రతాలు అనే పేరుగల నూట ముప్పైఏడవ అధ్యాయం సమాప్తం.



అష్టత్రింశదధికశతతమోఽధ్యాయః – నూట ముప్పైఎనిమిదవ అధ్యాయం

సూర్యవంశవర్ణనమ్ – సూర్యవంశవర్ణనం

హరి రువాచ – విష్ణువు చెప్పాడు.

రాజ్ఞాం వంశాన్ప్రవక్ష్యామి వంశానుచరితాని చ ।
విష్ణునాభ్యబ్జతో బ్రహ్మా దక్షోఽంగుష్ఠాచ్చ తస్య వై ॥1॥

నేను రాజుల యొక్క వంశములను, వారి అద్భుతకార్యములను వర్ణిస్తాను. విష్ణువు యొక్క నాభికమలం నుండి బ్రహ్మ పుట్టాడు. బ్రహ్మయొక్క బొటనవ్రేలు నుండి దక్షుడు పుట్టాడు.

తతోఽదితిర్వివస్వాంశ్చ తతో వివస్వతః సుతః ।
మనురిక్ష్వాకుః శర్యాతిర్మృగో ధృష్టః పృషధ్రకః ॥
నరిష్యన్తశ్చ నాభాగో దిష్టః శశక ఏవ చ ॥2॥

దక్షుని కుమార్తె అదితి. అదితి కుమారుడు వివస్వంతుడు, వివస్వంతుని కుమారుడు మనువు. మనువునకు తొమ్మిది మంది కుమారులు. ఇక్ష్వాకుడు, శర్యాతి, మృగ, ధృష్ట, పృషధ్ర, నరిష్యన్త, నాభాగ, దిష్ట మరియు శశకులు అనువారు.

మనోరాసీదిలాకన్యా సుద్యుమ్నోఽస్య సుతోఽభవత్ ।
ఇలాయాం తు బుధాజ్జాతో రజోరుద్రపురూరవాః ।
సుతాస్త్రయశ్చ సుద్యుమ్నాదుత్కలో వినతో గయః ॥3॥

మనువు యొక్క కుమార్తె ఇల. ఆమెకు బుధుని వలన ముగ్గురు కుమారులు కలిగారు. రజుడు, రుద్రుడు, పురూరవుడు. (ఇల పురుష రూపమునకు సుద్యుముడను పేరుతో మారిపోయింది.) అప్పుడు సుద్యుమ్నుడుకి ఉత్కల, వినత మరియు గయ అను కుమారులు కలిగారు.

అభూచ్ఛూద్రో గోవధాత్తు పృషధ్రస్తు మనోః సుతః ।
కరూషాత్ క్షత్రియా జాతాః కారుషా ఇతి విశ్రుతాః ॥4॥

మనువు యొక్క కుమారుడు గోవధచేయుట వలన శూద్రుడయ్యాడు. అతని వంశస్థుడు కరుషుడనునతడు క్షత్రియుడయ్యాడు. ఆ వంశంలోని రాజులను కారుష వంశస్థులు అందురు.

దిష్టపుత్రస్తు నాభాగో వైశ్యతామగమత్స చ ।
తస్మాద్భనన్దనః పుత్రో వత్సప్రీతిర్భనన్దనాత్ ॥5॥

'దిష్ట' యొక్క కుమారుడు 'నాభాగుడు' ఒక వైశ్యుడయ్యెను. అతని కుమారుడు 'భనందనుడు.' మరియు భనందునుని కుమారుడు వత్సప్రీతి.

తతః పాంశుః ఖనిత్రోஉభూద్భూపస్తస్మాత్తతః క్షుపః ।
క్షుపాద్వింశోஉభవత్పుత్రో వింశాజ్జాతో వివింశకః ॥6॥

ఇంకను ఇద్దరు కుమారులు కలరు. వారు పాంశుడు మరియు ఖనిత్రుడు. రెండవ వాడు రాజు అయ్యాడు. అతని కుమారుడు క్షుపుడు, క్షుపుని కుమారుడు వింశుడు, వింశుని కుమారుడు వివింశుడు.

వివంశాచ్చ ఖనీనేత్రో విభూతిస్తత్సుతః స్మృతః ।
కరన్ధమో విభూతేస్తు తతో జాతోஉప్యవిక్షితః ॥7॥

వివంశుని కుమారుడు ఖనీనేత్రుడు. అతని యొక్క కుమారుడు విభూతి. విభూతి యొక్క కుమారుడు కరన్ధముడు. ఇతని కుమారుడు అవిక్షితుడు.

మరుత్తోஉవిక్షితస్యాపి నరిష్యన్తస్తతః స్మృతః ।
నరిష్యన్తాత్తమో జాతస్తతోஉభూద్రాజవర్ధనః ॥8॥

అతని కుమారుడు మరుత్తుడు. అతని కుమారుడు నరిష్యన్తుడు. నరిష్యన్తుని కుమారుడు తముడు. ఇతని కుమారుడు రాజవర్ధనుడు.

రాజవర్ధాత్సుధృతిశ్చ నరోஉభూత్సుధృతేః సుతః ।
నరాచ్చ కేవలః పుత్రః కేవలాద్ ధున్ధుమానపి ॥9॥

రాజవర్ధనుని కుమారుడు సుధృతి. నరుడు అనునతడు సుధృతి కుమారుడు. కేవలుడు నరుని యొక్క కుమారుడు. ఇతని కుమారుడు ధుంధుమానుడు.

ధున్ధుమతో వేగవాంశ్చ బుధో వేగవతః సుతః ।
తృణబిన్దుర్బుధాజ్జాతః కన్యా చైలవిలా తథా ॥10॥

ధుంధుమతుని కుమారుడు వేగవంతుడు. ఇతని కుమారుడు బుధుడు, బుధునికి ఒక కుమారుడు. అతని పేరు తృణబిందుడు. ఒక కుమార్తె. పేరు ఐలవిల.

విశాలం జనయామాస తృణబిన్దోస్త్వలంబుషా ।
విశాలాద్ధేమచన్ద్రోஉభూద్దేమచంద్రాచ్చ చన్ద్రకః ॥11॥

తృణబిందు, అలంబుషలకు విశాలుడను కుమారుడు కలిగాడు. ఇతని కుమారుడు హేమచంద్రుడు. ఇతని కుమారుడు చంద్రకుడు.

ధూమ్రాశ్వశ్చైవ చన్ద్రాత్తు ధూమ్రాశ్వాత్సృఞ్జయస్తథా ।
సృంజయాత్సహదేవోஉభూత్కృశాశ్వస్తత్సుతో భవత్ ॥12॥

ధూమ్రాశ్వుడు చంద్రకుని కుమారుడు. సృంజయుడు ధూమ్రాశ్వ కుమారుడు. సహదేవుడు సృంజయ కుమారుడు. ఇతని కుమారుడు కృశాశ్వుడు.

కృశాశ్వా త్సోమదత్తస్తు తతోఽభూజ్జనమేజయః ।
తత్పుత్రశ్చ సుమన్త్రిశ్చ ఏతే వైశాలకా నృపాః ॥13॥

కృశాశ్వుని కుమారుడు సోమదత్తుడు. అతని కుమారుడు జనమేజయుడు. ఇతని కుమారుడు సుమంత్రి. ఈ రాజులను వైశాలకులు అని పిలిచెడివారు. (వైశాల వీరి రాజధాని కాబట్టి)

శర్యాతేస్తు సుకన్యాఽభూత్ సా భార్యా చ్యవనస్య తు ।
అనన్తో నామ శర్యాతేరనంతాద్దేవకోఽభవత్ ॥
రైవతో రేవతస్యాపి రేవతాద్రేవతీ సుతా ॥14॥

మనువు కుమారుడు శర్యాతి. సుకన్యా అను ఒక కుమార్తె గలదు. ఆమె చ్యవన మహర్షిని వివాహమాడింది. వారికి అనంతుడను కుమారుడు కలిగాడు. అతని కుమారుడు రేవతుడు. రేవత కుమారుడు రైవతుడు, అతని కుమార్తె రేవతి.

ధృష్టస్యధార్ష్టకం క్షత్రం వైశ్యకం తద్‌బభూవ హ ।
నాభాగపుత్రో నేదిష్ఠో హ్యమ్బరీషోఽపి తత్సుతః ॥15॥

ధృష్టుడు మనువు యొక్క మరొక కుమారుడు. ఆయన వంశం వారు వైశ్యులు. నాభాగమనువు ఇద్దరు కుమారులను పొందాడు. వారు నేదిష్ఠుడు మరియు అంబరీషుడు.

అంబరీషాద్విరూపోఽభూత్పృషదశ్వో విరూపతః ।
రథీనరశ్చ తత్పుత్రో వాసుదేవపరాయణః ॥16॥

అంబరీషుని కుమారుడు విరూపుడు. అతని కుమారుడు పృషదశ్వుడు. అతని కుమారుడు రథీనరుడు. ఇతడు వాసుదేవుని యొక్క భక్తుడు.

ఇక్ష్వాకోస్తు త్రయః పుత్రా వికుక్షినిమిదణ్డకాః ।
ఇక్ష్వాకుజో వికుక్షిస్తు శశాదః శశభక్షణాత్ ॥17॥

మనువు యొక్క మరియొక కుమారుడు ఇక్ష్వాకుడు. అతనికి ముగ్గురు కుమారులు వికుక్షి, నిమి, దణ్డకులు. వికుక్షి అను అతడు కుందేలును తినుట చే 'శశాదుడు' అను పేరుతో ప్రసిద్ధికెక్కాడు.

పురఞ్జయః శశాదాచ్చ కకుత్స్థాఖ్యోఽభవత్సుతః ।
అనేనాస్తు కకుత్స్థాచ్చ పృథుః పుత్రస్త్వనేనసః ॥18॥

శశాదుని కుమారుడు పురఞ్జయుడు. ఇతని కుమారుడు కాకుత్స్థుడు. ఇతని కుమారుడు అనేనసుడు. పృథువు అనేనసుని కుమారుడు.

విశ్వరాతః పృథోః పుత్రః ఆర్ద్రోఽభూద్విశ్వరాతతః ।
యువనాశ్వోఽభవచ్చార్ద్రాత్ శ్రావస్తో యువనాశ్వతః ॥19॥

పృథువు యొక్క కుమారుడు విశ్వరాతుడు. ఆర్ద్రుడు విశ్వరాతుని పుత్రుడు. అతని కుమారుడు యువనాశ్వుడు అతని పుత్రుడు శ్రావస్తుడు.

బృహదశ్వస్తు శ్రావస్తాత్తత్పుత్రః కువలాశ్వకః ।
ధుంధుమారో హి విఖ్యాతో ధృఢాశ్వశ్చ తతోఽభవత్ ॥20॥

అతని కుమారుడు బృహదశ్వుడు మరియు బృహదశ్వుని కుమారుడు కువలాశ్వుడు. అతని కుమారుడు ధృఢాశ్వుడు. ఇతడు ధుంధుమారుడని ప్రఖ్యాతి చెందాడు.

చన్ద్రాశ్వః కపిలాశ్వశ్చ హర్యశ్వశ్చ ధృఢాశ్వతః ।
హర్యశ్వాచ్చ నికుమ్భోఽభూద్ధితాశ్వశ్చ నికుమ్భతః ॥21॥

అతనికి ముగ్గురు కుమారులు. చంద్రాశ్వ, కపిలాశ్వ, హర్యశ్వులు. నికుభుడు హర్యశ్వుని కుమారుడు. అతని కుమారుడు హితాశ్వుడు.

పూజాశ్వశ్చ హితాశ్వాచ్చ తత్సుతో యువనాశ్వకః ।
యువనాశ్వాచ్చ మాంధాతా బిన్దుమహ్యస్తతోఽభవత్ ॥22॥

హితాశ్వుని కుమారుడు పూజాశ్వుని. అతని కుమారుడు యువనాశ్వుడు. మాంధాత అతని కుమారుడు. మాంధాత కుమారుడు బిందుమహ్యుడు.

ముచుకున్దోఽమ్బరీషశ్చ పురుకుత్సస్త్రయః సుతాః ।
పఞ్చాశత్ కన్యకాశ్చైవ భార్యాస్తాః సౌభరేర్మునేః ॥23॥

అతనికి ముగ్గురు కుమారులు ముచుకుంద, అంబరీష, పురుకుత్సులు. అతనికి ఏబది మంది కుమార్తెలు. వారిని 'సౌభరి' అను ఋషి పరిణయమాడాడు.

యువనాశ్వోఽమ్బారీషాచ్చ హరితో యువనాశ్వతః ।
పురుకృత్సాన్నర్మదాయాం త్రసద్దస్యురభూత్సుతః ॥24॥

యువనాశ్వుడు అంబరీషుని కుమారుడు అతని కుమారుడు హరితుడు. పురుకుత్సుడు తన భార్య నర్మద వలన 'త్రిసదస్యు'డను కుమారుని పొందాడు.

అనరణ్యస్తతో జాతో హర్యశ్వోఽప్యనరణ్యతః ।
తత్పుత్రోఽభూద్ వసుమనాస్త్రిధన్వా తస్య చాత్మజః ॥25॥

త్రయ్యారుణస్తస్య పుత్రస్తస్య సత్యరతః సుతః ।
యస్త్రిశఙ్కుః సమాఖ్యాతో హరిశ్చన్ద్రోఽభవత్తతః ॥26॥

అతని కుమారుడు అనరణ్యుడు అతనికి హర్యశ్వుడను కుమారుడు కలిగాడు. అతని కుమారుడు వసుమనసుడు. ఆయన కొడుకు త్రిధన్వుడు. సత్యరాతుడు ఇతడు 'త్రిశంకు'డను పేరుతో ప్రసిద్ధికెక్కాడు. అతని కుమారుడే హరిశ్చంద్రుడు.

హరిశ్చన్ద్రాద్రోహితాశ్వో హరితో రోహితాశ్వతః ।
హరితస్య సుతశ్చఞ్చుశ్చఞ్చోశ్చవిజయః సుతః ॥27॥

హరిశ్చంద్రుని కుమారుడు రోహితాశ్వుడు. ఇతని కుమారుడు హరితుడు. అతని కుమారుడు చంచుడు, చంచుని యొక్క కుమారుడు విజయుడు.

విజయాద్రురుకో జజ్ఞే రురుకాచ్చ వృకః సుతః ।
వృకాద్ బాహున్నృపోఽభూచ్చ బాహోస్తు సగరః స్మృతః ॥28॥

విజయునకు రురుకుడు జన్మించాడు. వృకుడు రురుకుని కుమారుడు. వృకుని కుమారుడు బాహుడు. ఇతడు తండ్రి నుండి రాజ్యమును పొందాడు. ఇతని కుమారుడు సగరుడు.

షష్టిపుత్రసహస్రాణి సుమత్యాం సగరోద్భవః ।
కేశిన్యామేక ఏవాసౌ అసమఞ్జససంజ్ఞకః ॥29॥

సగరుని మొదటి భార్య అయిన సుమతి వలన అరువది వేలమంది పుత్రులు కలిగిరి. కేశిని అను రెండవ భార్య యందు 'అసమంజసు'డను కుమారుడు కలిగాడు.

తస్యాంశుమాన్సుతో విద్వాన్దిలీపస్తత్సుతోఽభవత్ ।
భగీరథోదిలేపాచ్చ యో గఙ్గామానయద్భువమ్ ॥30॥

అతని కుమారుడు అంశుమంతుడు. మంచి పండితుడు. దిలీపుడు ఇతని కుమారుడు. దిలీపుని కుమారుడు గంగను భూమి మీదకు తీసికొని వచ్చిన భగీరథుడు.

శ్రుతో భగీరథసుతో నాభాగశ్చ శ్రుతాత్కిల ।
నాభాగాదమ్బరీషోఽభూత్సింధుద్వీపోఽమ్బరీషతః ॥31॥

శ్రుతుడు భగీరథుని కుమారుడు. అతని కుమారుడు 'నాభాగుడు'. అతని కుమారుడు అంబరీషుడు. అతని కుమారుడు సింధుద్వీపుడు.

సింధుద్వీపస్యాయుతాయుః ఋతుపర్ణస్తదాత్మజః ।
ఋతుపర్ణాత్సర్వకామః సుదాసోఽభూత్తదాత్మజః ॥32॥

సింధుద్వీపుని కుమారుడు అయుతాయువు. అతని కుమారుడు ఋతుపర్ణుడు. ఋతుపర్ణుని కుమారుడు సర్వకాముడు. అతని కుమారుడు సుదాసుడు.

సుదాసస్య చ సౌదాసో నామ్నా మిత్రసహః స్మృతః ।
కల్మాషపాదసంజ్ఞశ్చ దమయంత్యాం తదాత్మజః ॥33॥

సుదాసుని కుమారుడు మిత్రసహుడు చాల ప్రఖ్యాతి చెందాడు. అతనికి దమయన్తి వలన కల్మాషపాదుడు కలిగాడు.

అశ్వకాఖ్యోఽభవత్పుత్రో హ్యశ్వకాన్మూలకోఽభవత్ ।
తతో దశరథో రాజా తస్య చైలవిలః సుతః ॥34॥

అతని కుమారుడు అశ్వకుడు. అతని కుమారుడు మూలకుడు. అతని కుమారుడు దశరథుడు. అతని కుమారుడు ఐలవిలుడు.

తస్య విశ్వసహః పుత్రః ఖట్వాఙ్గశ్చ తదాత్మజః ।
ఖట్వాంగాద్దీర్ఘ బాహుశ్చ దీర్ఘబాహోర్వ్యజః సుతః ॥35॥

అతని కుమారుడు విశ్వసహుడు. విశ్వసహుని పుత్రుడు ఖట్వాంగుడు. అతని కుమారుడు దీర్ఘబాహుడు. దీర్ఘబాహు కుమారుడు అజుడు.

తస్య పుత్రో దశరథశ్చత్వారస్తత్సుతాః స్మృతాః ।
రామలక్ష్మణశత్రుఘ్నభరతాశ్చ మహాబలాః ॥36॥

అతని కుమారుడు దశరథుడు. ఆయనకు పరాక్రమవంతులైన నలుగురు కుమారులు. వారు రామ లక్ష్మణ శత్రుఘ్న భరతులు.

రామాత్కుశలవౌ జాతౌ భరతాత్తార్క్షపుష్కరౌ ।
చిత్రాఙ్గదశ్చన్ద్రకేతుర్లక్ష్మణాత్సంబభూవతుః ॥37॥

రాముని కుమారులు కుశుడు, లవుడు. భరతుని కుమారుడు తారుడు మరియు పుష్కరుడు. లక్షణుని కుమారులు చిత్రాంగదుడు, చంద్రకేతువు.

సుబాహుశూరసేనౌ చ శత్రుఘ్నాత్సంబభూవతుః ।
కుశస్య చాతిథిః పుత్రో నిషధో హ్యతిథేః సుతః ॥38॥

శత్రుఘ్నుని కుమారులు సుబాహుడు మరియు శూరసేనుడు. కుశుని యొక్క కుమారుడు అతిథి. అతని కుమారుడు నిషధుడు.

నిషధస్య నలః పుత్రో నలస్య చ నభాః స్మృతః ।
నభసః పుణ్డరీకస్తు క్షేమధన్వా తదాత్మజః ॥39॥

నిషధుని కుమారుడు నలుడు. నలుని కుమారుడు నభసుడు. పుండరీకుడు నభసుని కుమారుడు. అతని కుమారుడు క్షేమధన్వుడు.

దేవానీకస్తస్య పుత్రో దేవానీకాదహీనకః ।
అహీనకాద్రురుర్జజ్ఞే పారిపాత్రో రురోః సుతః ॥40॥

అతని కుమారుడు దేవానీకుడు. అతని పుత్రుడు అహీనకుడు. రురుడు ఇతని పుత్రుడు. రురుని పుత్రుడు పారిపాత్రుడు.

పారిపాత్రాద్దలో జజ్ఞే దలపుత్రశ్ఛలః స్మృతః ।
ఛలాద్ఘుక్థస్తతో వుక్థాద్వజ్రనాభస్తతో గణః ॥41॥

దలు అనునతడు పారిపాత్రుని కుమారుడు. ఇతని కుమారుడు ఛలుడు. ఛలుని కుమారుడు వుక్థుడు. ఇతని కుమారుడు వజ్రనాభుడు. వజ్రనిభుని కుమారుడు గణుడు.

ఉషితాశ్వో గణాజ్జజ్ఞే తతో విశ్వసహోఽభవత్ ।
హిరణ్యానాభస్తత్పుత్రస్తత్పుత్రః పుష్పకః స్మృతః ॥42॥

గణుని కుమారుడు ఉషితాశ్వుడు. విశ్వసహుడు ఇతని కుమారుడు. హిరణ్యానాభుడు విశ్వసహుని కుమారుడు. ఇతని కుమారుడు పుష్పకుడు.

ధ్రువసన్ధిరభూత్పుష్పాద్ ధ్రువసన్ధేః సుదర్శనః ।
సుదర్శనాదగ్నివర్ణః పద్మవర్ణోఽగ్నివర్ణతః ॥43॥

ధ్రువసన్ధి పుష్పకుని కుమారుడు. సుదర్శనుడు ధ్రువసన్ధి కుమారుడు. సుదర్శనుని కుమారుడు అగ్నివర్ణుడు. ఇతని కుమారుడు పద్మవర్ణుడు.

శీఘ్రుస్తు పద్మవర్ణాత్తు శీఘ్రాత్పుత్రో మరస్త్వభూత్ ।
మరోః ప్రసుశ్రుతః పుత్రస్తస్య చోదావసుః సుతః ॥44॥

అతని కుమారుడు శీఘ్రుడు. శీఘ్రునియొక్క కుమారుడు మరుడు. ప్రసుశ్రుతుడు మరుని యొక్క కుమారుడు. అతని కుమారుడు ఉదావసుడు.

ఉదావసోర్నన్దివర్ధనః సుకేతుర్నన్దివర్ధనాత్ ।
సుకేతోర్దేవరాతోఽభూద్ బృహదుక్థస్తతః సుతః ॥45॥

ఉదావసుని కుమారుడు నందివర్ధనుడు. అతని కుమారుడు సుకేతువు. సుకేతుని యొక్క కుమారుడు దేవరాతుడు. ఇతని కుమారుడు బృహదుక్థుడు.

బృహదుక్థాన్మహావీర్యః సుధృతిస్తస్య చాత్మజః ।
సుధృతేధృష్టకేతుశ్చ హర్యశ్వో ధృష్టకేతుతః ॥46॥

బృహదుక్థుని కుమారుడు మహావీర్యుడు. ఇతని కుమారుడు సుధృతి. ఇతని కుమారుడు ధృష్టకేతువు. ధృష్టకేతుని కుమారుడు హర్యశ్వుడు.

హర్యశ్వాత్తు మరుర్జాతో మరోః ప్రతీన్ధకోఽభవత్ ।
ప్రతీన్ధకాత్కృతిరథో దేవమీఢస్తదాత్మజః ॥47॥

హర్యశ్వుని కుమారుడు మరుడు. ఇతని కుమారుడు ప్రతీన్ధకుడు. ఇతని కుమారుడు కృతి. కృతి కుమారుడు దేవమీఢుడు.

విబుధో దేవమీఢాత్తు విబుధాత్తు మహాధృతిః ।
మహాధృతేః కృతిరాతో మహారోమా తదాత్మజః ॥48॥

ఇతని కుమారుడు విబుధుడు. ఇతని కుమారుడు మహాధృతి. కృతిరాతుడు మహాధృతి కుమారుడు. ఇతని కుమారుడు మహారోముడు.

మహారోమ్ణః స్వర్ణరోమా హ్రస్వరోమా తదాత్మజః ।
సీరధ్వజో హ్రస్వరోమ్ణ స్తస్య సీతాభవత్సుతా ॥49॥

స్వర్ణరోముడు అతని కుమారుడు. అతని కుమారుడు హ్రస్వరోముడు. ఇతని కుమారుడు సీరధ్వజుడు. ఇతని కుమార్తె సీత.

భ్రాతా కుశధ్వజస్తస్య సీరధ్వజాత్తు భానుమాన్ ।
శతద్యుమ్నో భానుమతః శతద్యుమ్నాచ్ఛుచిః స్మృతః ॥50॥

ఆమె సోదరుడు కుశధ్వజుడు. ఇతని కుమారుడు భానుమంతుడు. శతద్యుమ్నుడు ఇతని కుమారుడు. ఇతని కుమారుడు శుచి.

ఊర్జనామా శుచేః పుత్రః సనద్వాజస్తదాత్మజః ।
సనద్వాజాత్కులిర్జాతోఽనఞ్జనస్తు కులేః సుతః ॥51॥

శుచి యొక్క కుమారుడు ఊర్జనాముడు. ఇతని కుమారుడు సనద్వాజుడు. ఇతని కుమారుడు కులి. కులి యొక్క కుమారుడు అనఞ్జనుడు.

అనఞ్జనాచ్చ కులిజిత్తస్యాపి చాధినేమికః ।
శ్రుతాయుస్తస్య పుత్రోఽభూత్సుపార్శ్వశ్చ తదాత్మజః ॥52॥

కులజిత్తు ఇతని కుమారుడు. ఇతని కుమారుడు అధినేమికుడు. ఇతని కుమారుడు శ్రుతాయు. శ్రుతాయు కుమారుడు సుపార్శ్వుడు.

సుపార్శ్వా త్సృఞ్జయో జాతః క్షేమారిః సృఞ్జయాత్ స్మృతః ।
క్షేమారితస్త్వనేనాశ్చ తస్య రామరథః స్మృతః ॥53॥

సృఞ్జయుడు అతని కుమారుడు. క్షేమారీ సృంజయుని కుమారుడు. అనేనసుడు ఇతని కుమారుడు. రామరథుడు అనేనసుని కుమారుడు.

సత్యరథో రామరథాత్తస్మాదుపగురుః స్మృతః ।
ఉపగురోరుపగుప్తః స్వాగతశ్చోపగుప్తతః ॥54॥

రామరథుని కుమారుడు సత్యరథుడు. ఇతని కుమారుడు ఉపగురువు. ఉపగురుని కుమారుడు ఉపగుప్తుడు. ఇతని కుమారుడు స్వాగతుడు.

స్వనరః స్వాగతాజ్జజ్ఞే సువర్చాస్తస్య చాత్మజః ।
సువర్చసః సుపార్శ్వస్తు సుశ్రుతశ్చ సుపార్శ్వతః ॥55॥

అతని కుమారుడు స్వనరుడు. సువర్చసుడు ఇతని కుమారుడు. సువర్చసుని కుమారుడు సుపార్శ్వుడు. ఇతని కుమారుడు సుశ్రుతుడు.

జయస్తు సుశ్రుతాజ్జజ్ఞే జయాత్తు విజయోఽభవత్ ।
విజయస్య ఋతః పుత్రః ఋతస్య సునయః సుతః ॥56॥

సుశ్రుతుని కుమారుడు జయుడు. ఇతని కుమారుడు విజయుడు. విజయుని కుమారుడు ఋతుడు. సునయుడు ఋతుని యొక్క కుమారుడు.

సునయాద్వీతహవ్యస్తు వీతహవ్యాద్ధృతిః స్మృతః ।
బహులాశ్వో ధృతేః పుత్రో బహులాశ్వాత్కృతిః స్మృతః ॥
జనకస్య ద్వయో వంశ ఉక్తో యోగసమాశ్రయః ॥57॥

వీతహవ్యుడు అతని కుమారుడు. వీతహవ్యునికి ధృతి పుట్టాడు. అతని కుమారుడు బహులాశ్వుడు. ఇతని కుమారుడు ఆకృతి. జనకుని నుండి రెండు వేర్వేరు వంశములు యోగమున శ్రద్ధ చూపి ప్రసిద్ధములైనవి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే సూర్యవంశవర్ణనం నామ అష్టత్రింశదధికశతతమోఽధ్యాయః ॥138॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు సూర్యవంశవర్ణనం అనే నూట ముప్పైఎనిమిదవ అధ్యాయం సమాప్తం.



ఏకోనచత్వారింశదధికశతతమోఽధ్యాయః – నూట ముప్పైతొమ్మిదవ అధ్యాయం

చంద్రవంశవర్ణనమ్ – చంద్రవంశవర్ణనం

హరి రువాచ – హరి చెప్పాడు.

> **సూర్యస్య కథితో వంశః సోమవంశం శ్రుణుష్వ మే ।**
> **నారాయణసుతో బ్రహ్మా బ్రహ్మణోఽత్రేః సముద్భవః ॥**
> **అత్రేః సోమస్తస్య భార్యా తారా సురగురోః ప్రియా ॥1॥**

సూర్యవంశపు రాజులను గురించి విశదీకరించాను. ఇప్పుడు చంద్రవంశమునకు చెందిన రాజుల పేర్లను తెలుపుతాను. విను. ప్రభువు అయిన శ్రీమన్నారాయణుని కుమారుడు బ్రహ్మ. ఆయనకు ఋషి అయిన అత్రి జన్మించాడు. సోముడు అనగా చంద్రుడు అత్రికి పుట్టెను. బృహస్పతి ప్రియురాలైన తార చంద్రుని భార్య అయ్యింది.

> **సోమాత్తారా బుధం జజ్ఞే బుధపుత్రః పురూరవాః ।**
> **బుధపుత్రాదథోర్వశ్యాం షట్ పుత్రాస్తు శ్రుతాత్మకః ॥**
> **విశ్వావసుః శతాయుశ్చ ఆయుర్ధీమానమావసుః ॥2॥**

తారా చంద్రుని వలన బుధుని కుమారునిగా పొందాడు. బుధుని కుమారుడు పురూరవుడు. ఊర్వశి అను దేవకన్య వలన ఆయనకు ఆరుగురు కుమారులు కలిగారు. వారు వరుసగా శ్రుతాత్మకుడు, విశ్వావసువు, శతాయువు, ఆయువు, ధీమంతుడు, అమావసువు.

> **అమావసోర్భీమనామా భీమపుత్రశ్చ కాఞ్చనః ।**
> **కాఞ్చనస్య సుహోత్రోఽభూజ్జహ్నుశ్చాభూత్సుహోత్రతః ॥3॥**

అమావసుని కుమారుడు భీముడు. అతని కుమారుడు కాఞ్చనుడు. ఇతని కుమారుడు సుహోత్రుడు. సుహోత్రుని యొక్క కుమారుడు జహ్నువు.

> **జహ్నోః సుమంతురభవత్సుమన్తోరపజాపకః ।**
> **బలాకాశ్వస్తస్య పుత్రో బలాకాశ్వాత్కుశః స్మృతః ॥4॥**

జహ్నుని కుమారుడు సుమంతుడు. అపజాపకుడు సుమంతుని కుమారుడు. అతని కుమారుడు బలాకాశ్వుడు. బలాకాశ్వుని కుమారుడు కుశుడు.

> **కుశాశ్వః కుశనాభశ్చామూర్తరయో వసుః కుశాత్ ।**
> **గాధిః కుశాశ్వాత్సంజజ్ఞే విశ్వామిత్రస్తదాత్మజః ॥5॥**

అతనికి నలుగురు కుమారులు. కుశాశ్వుడు, కుశనాభుడు, అమృతరయుడు మరియు వసువు. కుశాశ్వుని కొడుకు గాధి. గాధి కుమారుడు విశ్వామిత్రుడు.

కన్యా సత్యవతీ దత్తా ఋచీకాయ ద్విజాయ సా ।
ఋచీకాజ్జమదగ్నిశ్చ రామస్తస్యాభవత్సుతః ॥6॥

అతని కుమార్తె సత్యవతిని బ్రహ్మర్షి అయిన ఋచీకునికి యిచ్చి వివాహం చేశాడు. వారి కుమారుడే జమదగ్ని. ఈయన పరశురాముని తండ్రి.

విశ్వామిత్రాద్దేవరాత మధుచ్ఛన్దాదయః సుతాః ।
ఆయుషో నహుషస్తస్మాదనేనారజిరమ్భకౌ ॥7॥

క్షత్రవృద్ధః క్షత్రవృద్ధాత్సుహోత్రశ్చాభవన్నృపః ।
కాశ్యకాశగృత్సమదాః సుహోత్రాదభవంస్త్రయః ॥8॥

విశ్వామిత్రునికి అనేక మంది కుమారులు. దేవరాత, మధుచ్ఛందస్సు మొదలగువారు. పురూరవుని కుమారుడు ఆయువు. నహుషుని సంతానంగా పొందాడు. నహుషునికి నలుగురు కుమారులు. అనేనస్, రజి, రంభక, క్షత్రవృద్ధులు ఆఖరి కుమారుడైన క్షత్రవృద్ధుని కుమారుడు సుహోత్రుడు. ఇతడు రాజు అయ్యాడు. ఇతనికి ముగ్గురు కుమారులు కాశ్య, కాశ, గృత్సమదులు.

గృత్సమదాచ్ఛౌనకోఽభూత్కాశ్యాద్దీర్ఘతమాస్తథా ।
వైద్యో ధన్వన్తరిస్తస్మాత్కేతుమాంశ్చ తదాత్మజః ॥9॥

గృత్యమద కుమారుడు శౌనకుడు. కాశ్యుడి కొడుకు దీర్ఘతముడు. ఆయన కొడుకు వైద్యుడైన ధన్వంతరి అతని కుమారుడు కేతుమంతుడు.

భీమరథః కేతుమతో దివోదాస స్తదాత్మజః ।
దివోదాసాత్ ప్రతర్దనః శత్రుజిత్సోఽత్ర విశ్రుతః ॥10॥

కేతుమంతుని కుమారుడు భీమరథుడు. అతని కుమారుడు దివోదాసుడు. అతని కుమారుడు ప్రతర్దనుడు. ఇతడు శత్రువులను జయించుట యందు సుప్రసిద్ధుడయ్యాడు.

ఋతధ్వజస్తస్య పుత్రో హ్యలర్కశ్చ ఋతధ్వజాత్ ।
అలర్కాత్సన్నతిర్జజ్ఞే సునీతః సన్నతేః సుతః ॥11॥

అతని కుమారుడు ఋతధ్వజుడు. ఋతధ్వజుని కుమారుడు అలర్కుడు. అతనికి సన్నతి పుట్టాడు. అతని కుమారుడు సునీతుడు.

సత్యకేతుః సునీతస్య సత్యకేతోర్విభుః సుతః ।
విభోస్తు సువిభుః పుత్రః సువిభోః సుకుమారకః ॥12॥

సత్యకేతువు సునీతునకు పుట్టాడు. అతని కుమారుడు విభుడు. విభుని యొక్క కుమారుడు సువిభుడు. ఇతని కుమారుడు సుకుమారకుడు.

సుకుమారాద్ధృష్టకేతుర్వీతిహోత్రస్తదాత్మజః ।
వీతిహోత్రస్య భర్గోఽభూద్భర్గభూమిస్తదాత్మజః ॥13॥

దృష్టకేతువు సుకుమారునికి పుట్టాడు. అతని కుమారుడు వీతిహోత్రుడు. వీతిహోత్రుని కుమారుడు భర్గుడు. అతని కుమారుడు భర్గభూమి.

వైష్ణవాః స్యుర్మహాత్మాన ఇత్యేతే కాశయో నృపాః ।
పఞ్చపుత్రశతాన్యాసన్రజేః శక్రేణ సంహృతాః ॥14॥

కాశ్య వంశం వారందరూ విష్ణుభక్తులు. రజి అను నతనికి అయిదు వందల మంది కుమారులు కలరు. వారినందరినీ ఇంద్రుడు చంపివేశాడు.

ప్రతిక్షత్రః క్షత్రవృద్ధాత్సఞ్జయశ్చ తదాత్మజః ।
విజయః సఞ్జయస్యాపి విజయస్య కృతః సుతః ॥15॥

క్షత్రవృద్ధుని (నహుషుని కుమారుడు) వేరొక కుమారుడు ప్రతిక్షత్రుడు. అతని కుమారుడు సంజయుడు. అతని కుమారుడు విజయుడు. విజయుని కుమారుడు కృతుడు.

కృతాద్ వృషధనశ్చాభూత్సహదేవస్తదాత్మజః ।
సహదేవాదదీనోఽభూజ్జయత్సేనోఽప్యదీనతః ॥16॥

వృషధనుడు కృతుని కుమారుడు. అతని కుమారుడు సహదేవుడు. అతని కుమారుడు అదీనుడు. జయత్సేనుడు అతని కుమారుడు.

జయత్సేనాత్సంకృతిశ్చ క్షత్రధర్మా చ సంకృతేః ।
యతిర్యయాతిః సంయాతిరయాతిర్వై కృతిః క్రమాత్ ॥
నహుషస్య సుతాః ఖ్యాతా యయాతేర్నృపతేస్తథా ॥17॥

జయత్సేనుని కుమారుడు సంకృతి. అతని కుమారుడు క్షత్రధర్ముడు. నహుషునికి ఇంకను అయిదుగురు కుమారులు కలరు. యతి, యయాతి, సంయాతి, అయాతి, కృతి. యయాతి కుమారులు ఈ క్రిందివారు ప్రసిద్ధికెక్కిరి.

యదుఞ్చ తుర్వసుంచైవ దేవయానీ వ్యజాయత ।
ద్రుహ్యుఞ్చానుఞ్చ పూరుఞ్చ శర్మిష్ఠా వార్షపార్వణీ ॥18॥

అతని మొదటి భార్య దేవయాని యదువు మరియు తుర్వసుడు అను కుమారులను కనెను. రెండవ భార్య శర్మిష్ఠ వృషపర్వుని కుమార్తె. ఆమె ముగ్గురు కుమారులను కనెను. ద్రుహ్యుడు, అనువు మరియు పూరువు.

సహస్రజిత్క్రోష్టుమనా రఘుశ్చైవ యదోః సుతః ।
సహస్రజితః శతజిత్తస్మాద్ వై హయహైహయౌ ॥19॥

యదువుకు ముగ్గురు కుమారులు. సహస్రజిత్తు, క్రోష్టుమనసుడు, మరియు రఘువు. పెద్దవాడయిన సహస్రజిత్తు కుమారుడు శతజిత్తు. ఇతనికి ఇద్దరు కుమారులు హయుడు, హైహయుడు అనువారు.

అనరణ్యో హయాత్పుత్రో ధర్మో హైహయతోఽభవత్ ।
ధర్మస్య ధర్మనేత్రోఽభూత్కుంతిర్వై ధర్మనేత్రతః ॥20॥

కుంతేర్బభూవ సాహంజిర్మహిష్మాంశ్చ తదాత్మజః ।
భద్రశ్రేణ్యస్తస్య పుత్రో భద్రశ్రేణ్యస్య దుర్దమః ॥21॥

ధనకో దుర్దమాచ్చైవ కృతవీర్యశ్చ ధానకిః ।
కృతాగ్నిః కృతకర్మా చ కృతోగః సుమహాబలాః ॥22॥

హయుని కుమారుడు అనరణ్యుడు. ధర్ముడు హైహయుని కుమారుడు. అతని కుమారుడు ధర్మనేత్రుడు. అతని కుమారుడు కున్తి. ఇతని కుమారుడు సాహంజి. ఇతడు మహిష్మంతుని యొక్క తండ్రి. ఇతని కుమారుడు భద్ర శ్రేణ్యుడు. ఈయన కుమారుడు దుర్దముడు. దుర్దముని కుమారుడు ధనకుడు. అతనికి నలుగురు కుమారులు. కృతవీర్య, కృతాగ్ని, కృతకర్మ, కృతేజులు. వీరందరు చాల పరాక్రమవంతులు.

కృతవీర్యాదర్జునోఽభూదర్జునాచ్ఛూరసేనకః ।
జయధ్వజో మధుః శూరో వృషణః పఞ్చ సువ్రతాః ॥23॥

కృతవీర్యుని కుమారుడు అర్జునుడు. ఇతని కుమారుడు శూరసేనుడు. శూరసేనునకి నలుగురు సోదరులు. జయధ్వజుడు, మధుడు, శూరుడు మరియు వృషణుడు. ఈ అయిదుగురు కూడా పవిత్రమైన వైదికకర్మలకు అలవాటు పడినవారు.

జయధ్వజాత్తాలజంఘో భరతస్తాలజఙ్ఘతః ।
వృషణస్య మధుః పుత్రో మధోర్వృష్ణ్యాదివంశకః ॥24॥

జయధ్వజునకు తాలజఙ్ఘుడు పుట్టాడు. ఇతని కుమారుడు భరతుడు. వృషణుడి కుమారుడు మధువు. వృష్ణి వంశము అతని నుండి వ్యాపించినది.

క్రోష్టోర్వ్యజజ్ఞివాన్పుత్ర ఆహిస్తస్య మహాత్మనః ।
ఆహేరుశఙ్కుః సంజజ్ఞే తస్య చిత్రరథః సుతః ॥25॥

క్రోష్టుని యొక్క కుమారుడు ఆహి. ఆహేరుశంకువు ఆహి కుమారుడు. ఇతని కుమారుడు చిత్రరథుడు.

శశబిన్దుశ్చిత్రరథాత్పత్న్యోర్లక్షఞ్చ తస్య హ ।
దశలక్షఞ్చ పుత్రాణాం పృథుకీర్త్యాదయో వరాః ॥26॥

చిత్రరథుని కుమారుడు శశబిన్దుడు. అతనికి ఇద్దరు భార్యలు. మొదటి భార్యకు ఒక లక్షమంది కుమారులు. రెండవ భార్యకు పదిలక్షల మంది కుమారులు. వారు పృథుకీర్తి మొదలగువారు.

పృథుకీర్తిః పృథుజయః పృథుదానః పృథుశ్రవాః ।
పృథుశ్రవసో<u>ऽ</u>భూత్తమ ఉశనాస్తమసో<u>ऽ</u>భవత్ ॥27॥

పృథుకీర్తికి ముగ్గురు కుమారులు. పృథుజయుడు, పృథుదానుడు, పృథుశ్రవుడు. చివరివాడు పృథుశ్రవుని కుమారుడు తమసుడు అతని కుమారుడు ఉశనసుడు.

తత్పుత్రః శితగుర్నామ శ్రీరుక్మకవచస్తతః ।
రుక్మశ్చ పృథురుక్మశ్చ జ్యామఘః పాలితో హరిః ॥28॥

శ్రీరుక్మకవచస్త్వేతే విదర్భో జ్యామఘాత్తథా ।
భార్యాయాశ్చైవ శైవ్యాయాం విదర్భాత్క్రథకౌశికౌ ॥29॥

అతని కుమారుని పేరు శితగుడు. శ్రీరుక్మకవచుడు శితగుని కుమారుడు. అతనికి అయిదుగురు కుమారులు. రుక్మ, పృథురుక్మ, జ్యామఘ, పాలిత, హరులు. వీరిలో జ్యామఘుడనునతనికి 'శైబ్య' యను భార్య యందు విదర్భ అను కుమారుడు కలిగాడు. విదర్భుని కుమారులు క్రథుడు మరియు కౌశికుడు.

రోమపాదో రోమపాదాద్ బభ్రుర్బభ్రోర్ధృతిస్తథా ।
కౌశికస్య ఋచిః పుత్రస్తతశ్చైద్యో నృపః కిల ॥30॥

విదర్భుని కుమారుడు రోమపాదుడు. ఇతని కుమారుడు బభ్రువు. బభ్రు కుమారుడు ధృతి. కౌశికుడు రుచిని వివాహమాడెను. వీరి కుమారుడు చైద్యుడు. ఇతడు రాజు అయ్యాడు.

కున్తిః కిలాస్య పుత్రో<u>ऽ</u>భూత్కుంతేర్వృష్ణిః సుతః స్మృతః ।
వృష్ణేశ్చ నివృతిః పుత్రో దశార్హో నివృతేస్తథా ॥31॥

చైద్యుని కుమారుడు కున్తి. ఇతని కుమారుడు వృష్ణి. వృష్ణి కుమారుడు నిర్వృతి. ఇతని కుమారుడు దశార్హుడు.

దశార్హస్య సుతో వ్యోమా జీమూతశ్చ తదాత్మజః ।
జీమూతాద్వికృతిర్జజ్ఞే తతో భీమరథో<u>ऽ</u>భవత్ ॥32॥

దశార్హుని కుమారుడు వ్యోముడు. వ్యోముని కుమారుడు జీమూతుడు. వికృతి ఇతని కుమారుడు. వికృతి కుమారుడు భీమరథుడు.

తతో మధురథో జజ్ఞే శకునిస్తస్య చాత్మజః ।
కరమ్భిః శకునేః పుత్రస్తస్యవై దేవవాన్ స్మృతః ॥33॥

భీమరథుని కుమారుడు మధురథుడు. ఇతని కుమారుడు శకుని. శకుని కుమారుడు కరమ్భి. ఇతని కుమారుడు దేవవతుడు.

దేవక్షత్రో దేవవతో దేవక్షత్రాన్మధుః స్మృతః ।
కురవంశో మధోః పుత్రో హ్యనుశ్చ కురువంశతః ॥34॥

దేవవతుని కుమారుడు దేవక్షత్రుడు. ఇతని కుమారుడు మధువు. మధువు యొక్క కుమారుడు కురువంశుడు. ఇతని కుమారుడు అనుడు.

పురుహోత్రో హ్యనోః పుత్రో హ్యంశుశ్చ పురుహోత్రతః ।
సత్వశ్రుతః సుతశ్చాంశోస్తతో వై సాత్వతో నృపః ॥35॥

అతని కుమారుడు పురుహోత్రుడు. ఇతని కుమారుడు అంశుడు. ఇతని కుమారుడు సత్వశ్రుతుడు. ఇతని కుమారుడు సాత్వతుడు. ఇతడు తరువాత రాజు అయ్యాడు.

భజినో భజమానశ్చ సాత్వతాదన్ధకః సుతః ।
మహాభోజో వృష్ణిదివ్యావన్యో దేవావృధోఽభవత్ ॥36॥

సాత్వతుని యొక్క కుమారులు భజన, భజమాన, అన్ధక, మహాభోజ, వృష్ణి, దివ్య, దేవావృధులు.

నిమివృష్ణీ భజమానాదయుతాజిత్తథైవ చ ।
శతజిచ్చ సహస్రజిద్బభ్రుర్దేవో బృహస్పతిః ॥37॥

భజమానుని కుమారులు నిమ, వృష్ణి, అయుతాజిత్, శతజిత్, సహస్రజిత్, బభ్రు, దేవ, బృహస్పతులు.

మహాభోజాత్తు భోజోఽభూద్ వృష్ణేశ్చైవ సుమిత్రకః ।
స్వధాజిత్సంజ్ఞకస్తస్మాదనమిత్రాశినీ తథా ॥38॥

మహాభోజుని కుమారుడు భోజుడు. వృష్ణి కుమారుడు సుమిత్రకుడు, అతనికి ముగ్గురు కుమారులు. స్వధాజిత్తు, అనమిత్రుడు మరియు అశిని అనువారు.

అనమిత్రస్య నిఘ్నోఽభూన్నిఘ్నాచ్ఛత్రాజితోఽభవత్ ।
ప్రసేనశ్చాపరః ఖ్యాతో హ్యనిమిత్రాచ్ఛితిస్తథా ॥39॥

అనమిత్రునికి ఇద్దరు కుమారులు నిఘ్నుడు మరియు శిబి. నిఘ్నునకు ఇద్దరు కుమారులు. సత్రాజిత్తు, ప్రసేనుడు.

శివేస్తు సత్యకః పుత్రః సత్యకాత్సాత్యకిస్తథా ।
సాత్యకేః సఞ్జయః పుత్రః కులిశ్చైవ తదాత్మజః ॥
కులేర్యుగంతరః పుత్రః తే శైవేయాః ప్రకీర్తితాః ॥40॥

శిబి యొక్క కుమారుడు సత్యకుడు. ఇతని కుమారుడు సాత్యకి. సంజయుడు ఇతని కుమారుడు. సంజయుని కుమారుడు కులి. కులి యొక్క కుమారుడు యుగన్తరుడు. ఈ విధంగా నేను ఇప్పటి వరకు శైవేయులను గురించి విశదీకరించితిని.

అనమిత్రాన్వయే వృష్ణిః శ్వఫల్కశ్చిత్రకః సుతః ।
శ్వఫల్కాచ్చైవ గాన్దిన్యామక్రూరో వైష్ణవోఽభవత్ ॥41॥

అనమిత్రుని వంశంలో వృష్ణి శ్వఫల్కుడు, చిత్రకుడు అను వారు పుట్టారు. శ్వఫల్కునకు అతని భార్య గాన్దినికి పుట్టిన అక్రూరుడు గొప్ప విష్ణుభక్తుడు.

ఉపమద్గురథాక్రూరాద్దేవద్యోతస్తతః సుతః ।
దేవవానుపదేవశ్చ అక్రూరస్య సుతౌ స్మృతౌ ॥42॥

అక్రూరుని యొక్క కుమారుడు ఉపమద్గువు. ఇతని కుమారుడు దేవద్యోతుడు. అక్రూరునికి ఇంకను దేవవంతుడు, ఉపదేవుడు అని ఇద్దరు కుమారులు కలరు.

పృథుర్విపృథుశ్చిత్రస్య అన్తకస్య శుచిః స్మృతః ।
కుకురో భజమానస్య తథా కంబలబర్హిషః ॥43॥

చిత్రకు ఇద్దరు కుమారులు. పృథువు మరియు విపృథువు. అంతకుడు శుచి అను కుమారుని కనెను. కుకురుడు, కంబలబర్హిషుడు అనువారు భజమానుని కుమారులు.

ధృష్టస్తు కుకురాజ్జజ్ఞే తస్మాత్కాపోతరోమకః ।
తదాత్మజో విలోమా చ విలోమ్నస్తుమ్బురుః సుతః ॥44॥

కకురుని కుమారుడు దృష్టుడు. ఇతని కుమారుడు కపోతరోమకుడు. విలోముడు ఇతని కుమారుడు. విలోముని కుమారుడు తుంబురుడు.

తస్మాచ్చ దున్దుభిర్జజ్ఞే పునర్వసురతః స్మృతః ।
తస్యాహుకశ్చాహుకీ చ కన్యా చైవాహుకస్య తు ॥45॥

దేవకశ్చోగ్రసేనశ్చ దేవాకాద్దేవకీ త్వభూత్ ।
వృకదేవోపదేవా చ సహదేవా సురక్షితా ॥46॥

శ్రీదేవీ శాన్తిదేవీ చ వసుదేవ ఉవాహ తాః ।
దేవశ్చానుపదేవశ్చ సహదేవాసుతౌ స్మృతౌ ॥47॥

అతని కుమారుడు దుందుభి. దుందుభి కుమారుడు పునర్వసువు. ఇతనికి ఆహుకి అను కుమార్తె ఆహుకుడను కుమారుడు కలరు. దేవకునికి ఏడుగురు కుమార్తెలు. దేవకి, వృకదేవ, ఉపదేవ, సహదేవ, సురక్షిత, శ్రీదేవి, శాన్తిదేవి, అందరూ వసుదేవుని వివాహమాడిరి. సహదేవుడు దేవుడు అనుపదేవుడు అను కుమారులను కనెను.

ఉగ్రసేనస్య కంసోఽభూత్సునామా చ వటాదయః ।
విదూరథో భజమానాచ్ఛూరశ్చాభూద్విదూరథాత్ ॥48॥

ఉగ్రసేనునికి చాలామంది కుమారులు. కంసుడు, సునాముడు, వటుడు, మరియు ఇతరులు. భజమానుని కుమారుడు విదూరథుడు. ఇతని కుమారుడు శూరుడు.

విదూరథసుతస్యాథ శూరస్యాపి సమీ సుతః ।
ప్రతిక్షత్రశ్చ సమినః స్వయమ్భోజస్తదాత్మజః ॥49॥

విదూరథుని కొడుకు శూరుడు. శూరుని కొడుకు సమి. సమి కొడుకు ప్రతిక్షత్రుడు. అతని కొడుకు స్వయంభోజుడు.

హృదికశ్చ స్వయంభోజాత్కృతవర్మాత దాత్మజః ।
దేవః శతధనుశ్చైవ శూరాద్వై దేవమీఢుషః ॥50॥

దశ పుత్రా మారిషాయాం వాసుదేవాదయోఽభవన్ ।
పృథా చ శ్రుతదేవీ చ శ్రుతకీర్తిః శ్రుతశ్రవాః ॥51॥

రాజాధిదేవో శూరాచ్చ పృథాం కున్తేః సుతామదాత్ ।
సా దత్తా కున్తినా పాణ్డోస్తస్యాం ధర్మానిలేన్ద్రకైః ॥52॥

యుధిష్ఠిరో భీమపార్థౌ నకులః సహదేవకః ।
మాద్ర్యాం నాసత్యదస్రాభ్యాం కున్త్యాం కర్ణః పురాఽభవత్ ॥53॥

స్వయంభోజుని కుమారుడు హృదికుడు. ఇతని కుమారుడు కృతవర్మ. శూరుని కుమారులు దేవుడు, శతధనువు, దేవమీఢుషుడు. మారిష అను భార్య యందు అతనికి పది మంది పుత్రులు కల్గిరి. వసుదేవుడు మొదలగువారు. మరియు అయిదుగరు కుమార్తెలు పృథ, శృతదేవి, శ్రుతకీర్తి, శ్రుతశ్రవ. శూరుని కొడుకు రాజాధిదేవుడు. కుంతి (భోజుని) కూతురు పృథ. ఆమె పాండురాజుకు కివ్వబడింది. ఆమెకు యమధర్మరాజు, వాయదేవ, ఇంద్రుల ద్వారా ధర్మజ భీమార్జునులు కలిగారు. అంతకుముందే కర్ణుడు ఆమె కొడుకు. మాద్రికి అశ్వినుల ద్వారా నకుల సహదేవులు కుమారులు.

శ్రుతదేవ్యాం దన్తవక్రో జజ్ఞే వై యుద్ధదుర్మదః ।
అన్తర్ధానాదయః పఞ్చ శ్రుతకీర్త్యాఞ్చ కైకయాత్ ॥54॥

యుద్ధం చేయుటయందు మదించిన దంతవక్రుడు శ్రుతదేవి కుమారుడు. శ్రుతకీర్తికి కైకయుని ద్వారా అంతర్ధానుడు మొదలైన అయిదుగురు కుమారులు.

రాజాధిదేవ్యాం విన్దశ్చ అనువిందశ్చ జజ్ఞిరే ।
శ్రుతశ్రవా దమఘోషా త్ప్రజజ్ఞే శిశుపాలకమ్ ॥55॥

రాజాధిదేవికి విందుడు, అనువిందుడనువారు పుట్టిరి. శ్రుతశ్రవకు దమఘోషుని వలన శిశుపాలుడు జన్మించాడు.

పౌరవీ రోహిణీ భార్యా మదిరానకదున్దుభేః ।
దేవకీప్రముఖా భద్రా రోహిణ్యాం బలభద్రకః ॥56॥

ఆనక దుందుభి (వసుదేవుడు) కి దేవకి మొదలగువారు కాక ఇంకను చాలామంది భార్యలు కలరు. వారు పౌరవి, రోహిణి మరియు మదిర. బలభద్రుడు రోహిణీ యొక్క కుమారుడు.

సారాణాద్యాః శఠశ్చైవ రేవత్యాం బలభద్రతః ।
నిశఠశ్చోల్ముకో జాతో దేవక్యాం షట్ చ జజ్ఞిరే ॥57॥

బలభద్రుని ద్వారా రేవతి, శరుడు, నిశరుడు, ఉల్ముకుడు, సారణుడు మొదలగువారిని కనెను. దేవకికి ఆరుగురు కుమారులు.

కీర్తిమాంశ్చ సుషేణశ్చ ఉదార్యో భద్రసేనకః ।
ఋజదాసో భద్రదేవః కంస ఏవావధీచ్చ తామ్ ॥58॥

కీర్తిమంతుడు, సుషేణుడు, ఉదార్యుడు, భద్రసేనుడు, ఋజదాసుడు మరియు భద్రదేవుడు. వీరందరిని కంసుడు చంపాడు.

సంకర్షణః సప్తమోఽభూదష్టమః కృష్ణ ఏవ చ ।
షోడశస్త్రీసహస్రాణి భార్యాణాఞ్చాభవన్హరేః ॥59॥

ఆమె ఏడవ కుమారుడు సంకర్షణుడు. ఎనిమిదవ కుమారుడు కృష్ణుడు. కృష్ణునకు పదిహారువేల మంది గోపికలు భార్యలుగా కలరు.

రుక్మిణీ సత్యభామా చ లక్ష్మణా చారుహాసినీ ।
శ్రేష్ఠా జాంబవతీ చాష్టౌ జజ్ఞిరే తాః సుతాన్బహూన్ ॥60॥

వీరందరిలో చాల ప్రియమైన భార్యలు రుక్మిణి, సత్యభామ, లక్ష్మణ, చారుహాసిని, మరియు జాంబవతి. ఈ భార్యలొక్కక్కరికి మరల ఎనిమిది మంది కుమారులు కలిగిరి. ఈ విధంగా ఈ వంశం విస్తరించింది.

ప్రద్యుమ్నశ్చారుదేష్ణశ్చ ప్రధానాః సామ్బ ఏవ చ ।
ప్రద్యుమ్నాదనిరుద్ధోఽభూత్కకుద్మిన్యాం మహాబలః ॥61॥

ప్రద్యుమ్నుడు, చారుదేష్ణుడు మరియు సాంబుడు మొదలుగువారు ముఖ్యులు. కకుద్మిని యందు ప్రద్యుమ్నునికి అనిరుద్ధుడను శక్తివంతమైన కుమారుడు కలిగాడు.

అనిరుద్ధాత్సుభద్రాయాం వజ్రో నామ నృపోఽభవత్ ।
ప్రతిబాహుర్వజ్రసుతశ్చారుస్తస్య సుతో ఽభవత్ ॥62॥

అనిరుద్ధునికి తన భార్య సుభద్ర యందు వజ్రుడను కుమారుడు కలిగాడు. ఇతడు రాజు అయ్యాడు. ఇతని కుమారుడు ప్రతిబాహువు. ప్రతిబాహుని యొక్క కుమారుడు చారువు.

వహ్నిస్తు తుర్వసోర్వంశే వహ్నేర్భర్గోఽభవత్సుతః ।
భర్గాద్భానురభూత్పుత్రో భానోః పుత్రః కరంధమః ॥63॥

దేవయాని కుమారుడు అయిన తుర్వశు వంశంలో వహ్ని పుట్టాడు. అతని కుమారుడు భర్గుడు. భర్గుని కుమారుడు భానుడు. ఇతనకి ఒక కుమారుడు. ఇతని పేరు కరంధముడు.

కరన్ధమస్యమరుతో ద్రుహ్యోర్వంశం నిబోధ మే ।
ద్రుహ్యోస్తు తనయః సేతురారద్ధశ్చ తదాత్మజః ॥
ఆరాద్ధస్యైవ గాంధారో ధర్మో గాంధారతోఽభవత్ ॥64॥

కరన్ధముని కుమారుడు మరుతుడు. ఇప్పుడు దృహ్యుని వంశమును విను. అతని కుమారుడు సేతువు. ఆరద్ధుని కనెను. అతని కుమారుడు గాంధారుడు. గాంధానిరుని కుమారుడు ధర్ముడు.

ధృతస్తు ధర్మపుత్రోఽభూద్ దుర్గమశ్చ ధృతస్య తు ।
ప్రచేతా దుర్గమస్యైవ అనోర్వంశం శ్రుణుష్వ మే ॥65॥

ధృతుడు అనునతడు ధర్ముని యొక్క కుమారుడు. ఇతని కుమారుడు దుర్గముడు. ఇతని కుమారుడు ప్రాచేతసుడు. ఇప్పుడు 'అను' వంశమును గూర్చి తెలుపుతాను విను.

అనోః స్వభానరః పుత్రస్తస్మాత్కాలంజయోఽభవత్ ।
కాలఞ్జయాత్ సృఞ్జయోఽభూత్ సృఞ్జయాత్తు పురఞ్జయః ॥66॥

అనువు యొక్క కుమారుడు స్వభానరుడు. ఇతని కుమారుడు కాలఞ్జయుడు. ఇతని కుమారుడు సృఞ్జయుడు. సృఞ్జయ కుమారుడు పురఞ్జయుడు.

జనమేజయస్తు తత్పుత్రో మహాశాలస్తదాత్మజః ।
మహామనా మహాశాలాదుశీనర ఇతి స్మృతః ॥67॥

జనమేజయుడు ఇతని కుమారుడు. ఇతని కుమారుడు మహాశాలుడు. మహామనుడు మహాశాలుని కుమారుడు. ఇతడే ఉశీనరుడు అనికూడా ప్రసిద్ధికెక్కాడు.

ఉశీనరాచ్ఛిబిర్జజ్ఞే వృషదర్భః శివేః సుతః ।
మహామనోజాత్తితిక్షోః పుత్రోఽభూచ్చ రుషద్రథః ॥68॥

ఉశీనరుని కుమారుడు శిబి. ఇతని కుమారుడు వృషదర్భుడు. మహామనసుని వేరొక కుమారుడు తితిక్షునకు రుషద్రథుడను కుమారుడు కలిగాడు.

హేమో రుషద్రథాజ్జజ్ఞే సుతపా హేమతోఽభవత్ ।
బలిః సుతపసో జజ్ఞే అఙ్గవఙ్గకలిఙ్గకాః ॥69॥

రుషద్రథుని కుమారుడు హేముడు. ఇతని కుమారుడు సుతపుడు. బలి ఇతని కుమారుడు. బలి యొక్క కుమారులు అఙ్గ, వఙ్గ, కలిఙ్గులు.

అన్ధః పౌణ్డ్రశ్చ బాలేయా అనపాలస్తథాఙ్గతః ।
అనపాలాద్ది విరథస్తతో ధర్మరథోऽభవత్ ॥70॥

అన్ధుడు, పౌండ్రుడు వీరిద్దరు కూడా బలి యొక్క కుమారులు. అంగుని యొక్క కుమారులు అఙ్గపాలుడు. ఇతని కుమారుడు దివిరథుడు. ఇతని కుమారుడు ధర్మరథుడు.

రోమపాదో ధర్మరథా చ్చతురఙ్గస్తదాత్మజః ।
పృథులాక్షస్తస్య పుత్రశ్చంపోऽభూత్పృథులాక్షతః ॥71॥

ధర్మరథుని కుమారుడు రోమపాదుడు. ఇతని కుమారుడు చతురఙ్గుడు. పృథులాక్షుడు ఇతని కుమారుడు. ఇతని కుమారుడు చంపుడు.

చమ్పపుత్రశ్చ హర్యఙ్గస్తస్య భద్రరథః సుతః ।
బృహత్కర్మా సుతస్తస్య బృహద్భానుస్తతోऽభవత్ ॥72॥

చంపుని కుమారుడు హర్యఙ్గుడు. ఇతని కుమారుడు భద్రరథుడు. భద్రరథుని కుమారుడు బృహత్కర్ముడు. ఇతని కుమారుడు బృహద్భానుడు.

బృహన్మనా బృహద్భానోస్తస్య పుత్రో జయద్రథః ।
జయద్రథస్య విజయో విజయస్య ధృతిః సుతః ॥73॥

బృహద్భానుని యొక్క కుమారుడు బృహన్మనుడు. అతని కుమారుడు జయద్రథుడు. జయద్రథుని కుమారుడు విజయుడు. విజయుని కుమారుడు ధృతి.

ధృతేర్ధృతవ్రతః పుత్రః సత్యధర్మా ధృతవ్రతాత్ ।
తస్య పుత్రస్త్వధిరథః కర్ణస్తస్య సుతోऽభవత్ ॥
వృషసేనస్తు కర్ణస్య పురువంశాన్ శ్రుణుష్వ మే ॥74॥

ధృతవ్రతుడు ధృతి కుమారుడు. సత్యధర్ముడు ధృతవ్రతుని కొడుకు. అతని కుమారుడు అతిరథుడు. ఆయనను కర్ణుడు కుమారుడుగా దత్తత తీసుకున్నాడు. కర్ణుని కుమారుడు వృషసేనుడు. ఇప్పుడు పురువంశమును గురించి వివరిస్తాను విను.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే చంద్రవంశవర్ణనం నామ ఏకోనచత్వారింశదధికశతతమోऽధ్యాయః ॥139॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు చంద్రవంశవర్ణనము అనే పేరు గల నూట ముప్పైతొమ్మిదవ అధ్యాయం సమాప్తం.

చత్వారింశదధికశతతమోఽధ్యాయః - నూట నలబైయవ అధ్యాయం

చన్ద్రవంశవర్ణనమ్ - చంద్రవంశవర్ణనం

హరి రువాచ - హరి చెప్పాడు.

జనమేజయః పురోశ్చాభూన్మనస్యుర్జనమేజయాత్ ।
తస్య పుత్రశ్చాభయదః సుద్యుశ్చాభయదాదభూత్ ॥1॥

పురువు యొక్క కుమారుడు జనమేజయుడు. ఇతని కుమారుడు మనస్యుడు. మనస్యుని కుమారుడు అభయదుడు. ఇతని కుమారుడు సుద్యువు.

సుద్యోర్బహుగతిః పుత్రః సంజాతిస్తస్య చాత్మజః ।
వత్సజాతిశ్చ సంజాతేః రౌద్రాశ్వశ్చ తదాత్మజః ॥2॥

సుద్యుని కుమారుడు బహుగతి. ఇతని కుమారుడు సంజాతి. సంజాతి కుమారుడు వత్సజాతి. వత్సజాతి యొక్క కుమారుడు రౌద్రాశ్వుడు.

ఋతేయుః స్థణ్డిలేయుశ్చ కక్షేయుశ్చ కృతేయుకః ।
జలేయుః సన్తతేయుశ్చ రౌద్రాశ్వస్య సుతా వరాః ॥3॥

రౌద్రాశ్వునికి ఆరుగురు కుమారులు. ఋతేయుడు, స్థణ్డిలేయుడు, కక్షేయుడు, కృతేయుడు, జలేయుడు, సంతతేయుడు అనువారు.

రతినార ఋతేయోశ్చ తస్య ప్రతిరథః సుతః ।
తస్య మేధాతిథిః పుత్రస్తత్పుత్రశ్చైనిలః స్మృతః ॥4॥

ఋతేయుని కుమారుడు రతినారుడు. ఇతని కుమారుడు ప్రతిరథుడు. ప్రతిరథుని కుమారుడు మేధాతిథి. ఇతని కుమారుడు ఐనిలుడు.

ఐనిలస్య చ దుష్మన్తో భరతస్తస్య చాత్మజః ।
శకున్తలాయాం సంజజ్ఞే వితథో భరతాదభూత్ ॥5॥

ఐనిలుని కుమారుడు దుష్యన్తుడు. ఈయన శకుంతలను వివాహమాడాడు. ఇతని కుమారుడు భరతుడు. భరతుని యొక్క కుమారుడు వితథుడు.

వితథస్య మన్యుః సుతో మన్యోశ్చైవ నరః స్మృతః ।
నరస్య సంకృతిః పుత్రో గర్గో హి సంకృతేః సుతః ॥6॥

వితథుని కుమారుడు మన్యువు. ఇతని కుమారుడు నరుడు. నరుని కుమారుడు సంకృతి. ఇతని కుమారుడు గర్గుడు.

గర్గాదమన్యుః పుత్రో వై శినిః పుత్రో వ్యజాయత ।
మన్యుపుత్రాన్మహావీర్యాద్ రుక్షయః సుతోఽభవత్ ॥7॥

గర్గుని కుమారుడు అమన్యువు. ఇతడు శిని యొక్క తండ్రి. మన్యువునకు వేరొక కుమారుడు మహావీర్యుడు. ఇతని కుమారుడు ఉరుక్షయుడు.

ఉరుక్షయాత్త్రయ్యారుణిః వ్యూహక్షత్రాచ్చ మన్యుజాత్ ।
సుహోత్రస్తస్య హస్తీ చ అజమీఢ ద్విమీఢకౌ ॥8॥

ఉరుక్షయుని కుమారుడు త్రయ్యారుణి. మన్యువు యొక్క వేరొక కుమారుడు వ్యూహక్షత్రుడు. ఆయనకు సుహోత్ర అను కుమారుడు కలిగాడు. ఇతనికి ముగ్గురు కుమారులు హస్తి, అజమీఢుడు మరియు ద్విమీఢకుడు.

హస్తినః పురుమీఢశ్చ కణ్వోఽభూదజమీఢతః ।
కణ్వాన్మేధాతిథిర్జజ్ఞే యతః కాణ్వాయనా ద్విజాః ॥9॥

హస్తి యొక్క కుమారుడు పురుమీఢుడు. అజమీఢుని పెద్ద కుమారుడు కణ్వుడు. ఇతని కుమారుడు మేధాతిథి. మరియు ఇతని వంశంవారు కాణ్వాయనులు అను బ్రాహ్మణశాఖగా ప్రసిద్ధికెక్కిరి.

అజమీఢాద్ బృహదిషుస్తత్పుత్రశ్చ బృహద్ధనుః ।
బృహత్కర్మా తస్య పుత్రస్తస్య పుత్రో జయద్రథః ॥10॥

అజామీఢుని వేరొక కుమారుడు బృహదిషువు. ఇతని కుమారుడు బృహద్ధనువు. ఇతని కుమారుడు బృహత్కర్ముడు. ఇతని కుమారుడు జయద్రథుడు.

జయద్రథాద్విశ్వజిచ్చ సేనజిచ్చ తదాత్మజః ।
రుచిరాశ్వః సేనజితః పృథుసేనః తదాత్మజః ॥11॥

విశ్వజిత్తు జయద్రథుని కుమారుడు. ఇతని కుమారుడు సేనజిత్తు. ఇతని కుమారుడు రుచిరాశ్వుడు. రుచిరాశ్వుని కుమారుడు పృథుసేనుడు.

పారస్తు పృథుసేనస్య పారాద్ దీపోఽభవన్నృపః ।
నృపస్య సమరః పుత్రః సుకృతిశ్చ పృథోః సుతః ॥12॥

పృథుసేనుని కుమారుడు పారుడు. అతని కుమారుడు ద్వీపుడు. ద్వీపుని యొక్క కుమారుడు సమరుడు. పృథుకుమారుడు సుకృతి.

విభ్రాజః సుకృతేః పుత్రో విభ్రాజాదశ్వహోఽభవత్ ।
కృత్యాం తస్మాద్ బ్రహ్మదత్తో విష్వక్సేనః తదాత్మజః ॥13॥

సుకృతియొక్క కుమారుడు విభ్రాజుడు. ఇతని కుమారుడు అశ్వహుడు. అతనికి కృతి అను భార్య యందు బ్రహ్మదత్తుడు పుట్టాడు. ఇతని కుమారుడు విష్వక్సేనుడు.

యవీనరో ద్విమీఢస్య ధృతిమాంశ్చ యవీనరాత్ ।
ధృతిమతః సత్యధృతి ర్ధృఢనేమి స్తదాత్మజః ॥14॥

ద్విమీఢుని యొక్క కుమారుడు యవీనరుడు. ఇతని కుమారుడు ధృతిమంతుడు. ఇతని కుమారుడు సత్యధృతి. ఇతడు దృఢనేమి యొక్క తండ్రి.

ధృఢనేమేః సుపార్శ్వోఽభూత్సుపార్శ్వాత్సన్నతిస్తథా ।
కృతస్తు సన్నతేః పుత్రః కృతాదుగ్రాయుధోఽభవత్ ॥15॥

ధృఢనేమి యొక్క కుమారుడు సుపార్శ్వుడు. సుపార్శ్వుని కొడుకు సన్నతి. ఇతని కుమారుడు కృతుడు. ఇతని కుమారుడు ఉగ్రాయుధుడు.

ఉగ్రాయుధాచ్చ క్షేమ్యోఽభూత్సుధీరస్తు తదాత్మజః ।
పురంజయః సుధీరాచ్చ తస్య పుత్రో విదూరథః ॥16॥

అతని కుమారుడు క్షేమ్యుడు. ఇతని కుమారుడు సుధీరుడు. సుధీరుని కుమారుడు పురంజయుడు. పురంజయుని కుమారుడు విదూరథుడు.

అజమీఢాన్నలిన్యాఞ్చ నీలో నామ నృపోఽభవత్ ।
నీలాచ్ఛాన్తిరభూత్పుత్రః సుశాన్తిస్తస్య చాత్మజః ॥17॥

అజామీఢునికి నలిని అను భార్య యందు నీల అను కుమారుడు కలిగాడు. అతడు రాజు అయ్యాడు. నీలుని కుమారుడు శాన్తి. ఇతని కుమారుడు సుశాన్తి.

సుశాన్తేశ్చ పురుర్జాతో హ్యర్కస్తస్య సుతోఽభవత్ ।
అర్కస్య చైవ హర్యశ్వో హర్యశ్వాన్ముకులోఽభవత్ ॥18॥

అతని కుమారుడు పురువు. పురుని కొడుకు అర్కుడు. ఇతని కుమారుడు హర్యశ్వుడు. ఇతని కుమారుడు ముకులుడు.

యవీనరో బృహద్భానుః కమ్పిల్లః సృఞ్జయస్తథా ।
పాఞ్చలాన్ముకులాజ్జజ్ఞే శరద్వాన్ వైష్ణవో మహాన్ ॥19॥

దివోదాసో ద్వితీయోఽస్య అహల్యాయాం శరద్వతః ।
శతానన్దోఽభవత్పుత్రస్తస్య సత్యధృతిః సుతః ॥20॥

పాంచాలదేశపు రాజు ముకులునికి అయిదుగురు పుత్రులు. వారు యవీనరుడు, బృహద్భానుడు, కంపిల్లుడు, సంజయుడు, మరియు విష్ణుభక్తుడైన శరద్వంతుడు. అతడు విష్ణుభక్తుడు. అహల్య యందు దివోదాసును కనెను. అతని కుమారుడు శతానందుడు. శతానందుని కుమారుడు సత్యధృతి.

కృపః కృపీ సత్యధృతేరుర్వశ్యా వీర్యహానితః ।
ద్రోణపత్నీ కృపీ జజ్ఞే అశ్వత్థామానముత్తమమ్ ॥21॥

దేవకన్య ఊర్వశిని చూడగానే సత్యధృతి యొక్క వీర్యం స్ఖలనం కాగా కృపి అను కుమార్తె జన్మించింది. కృపి ద్రోణుని వివాహమాడి అశ్వత్థామ అను పరాక్రమవంతుడైన కుమారుని కనెను.

దివోదాసాన్మిత్రయుశ్చ మిత్రయోశ్చ్యవనోఽభవత్ ।
సుదాసశ్చ్యవనాజ్జజ్ఞే సౌదాసస్తస్య చాత్మజః ॥22॥

దివోదాసుని కుమారుడు మైత్రేయుడు. ఇతని కుమారుడు చ్యవనుడు. చ్యవనకుమారుడు సుదాసు. సుదాసుని కుమారుడు సౌదాసుడు.

సహదేవస్తస్య పుత్రః సహదేవాత్తు సోమకః ।
జన్తుస్తు సోమకాజ్జజ్ఞే పృషతశ్చాపరో మహాన్ ॥23॥

అతని కుమారుడు సహదేవుడు. సహదేవుని కుమారుడు సోమకుడు. సోమకునికి ఇద్దరు కుమారులు. జన్తువు మరియు పృషతుడు. వీరు పరాక్రమవంతులు.

పృషతాద్ ద్రుపదో జజ్ఞే ధృష్టద్యుమ్నస్తతోఽభవత్ ।
ధృష్టద్యుమ్నాద్ ధృష్టకేతు ఋక్షోఽభూదజమీఢతః ॥24॥

పృషతుని కుమారుడు ద్రుపదుడు. ఇతని కుమారుడు ధృష్టద్యుమ్నుడు. ఇతని కుమారుడు ధృష్టకేతువు. అజామీఢుని వేరొక కుమారుడు ఋక్షుడు.

ఋక్షాత్ సంవరణో జజ్ఞే కురుః సంవరణాదభూత్ ।
సుధనుశ్చ పరీక్షిశ్చ జహ్నుశ్చైవ కురోః సుతాః ॥25॥

ఋక్షుని కుమారుడు సంవరణుడు. ఇతని కుమారుడు కురువు. కురువునకు ముగ్గురు కుమారులు. సుధనువు, పరీక్షిత్తు, జహ్నువు.

సుధనుషః సుహోత్రోఽభూచ్చ్యవనోఽభూత్సుహోత్రతః ।
చ్యవనాత్కృతకో జజ్ఞే అథోపరిచరో వసుః ॥26॥

సుధనువు కుమారుడు సుహోత్రుడు. ఇతని కుమారుడు చ్యవనుడు. చ్యవనుడికి ముగ్గురు కుమారులు. కృతకుడు, ఉపరిచరుడు, వసువు అనువారు.

బృహద్రథశ్చ ప్రత్యగ్రః సత్యాద్యాశ్చ వసోః సుతాః ।
బృహద్రథాత్కుశాగ్రశ్చ కృశాగ్రాదృషభోఽభవత్ ॥27॥

వసువు యొక్క కుమారులు బృహద్రథుడు, ప్రత్యగ్రుడు, సత్యుడు మొదలగువారు. వారిలో పెద్దవాడు బృహద్రథుడు కుశాగ్రుని కనెను. ఇతని కుమారుడు ఋషభుడు.

ఋషభాత్పుష్పవాం స్తస్మాజ్జజ్ఞే సత్యహితో నృపః ।
సత్యహితాత్సుధన్వాఽభూజ్జహ్నుశ్చైవ సుధన్వతః ॥28॥

అతని కుమారుడు పుష్పవంతుడు. ఇతని కుమారుడు సత్యహితుడు. సుధన్వుడు ఇతని కుమారుడు. సుధన్వుని కుమారుడు జహ్నువు.

బృహద్రథాజ్జరాసంధ సహదేవస్తదాత్మజః ।
సహదేవాచ్చ సోమాపిః సోమాపేః శ్రుతవాన్ సుతః ॥29॥

బృహద్రథుని మరొక కుమారుడు జరాసంధుడు. ఇతని కుమారుడు సహదేవుడు. సహదేవుని కుమారుడు సోమాపి. ఇతని కుమారుడు శ్రుతవంతుడు.

భీమసేనోగ్రసేనౌ చ శ్రుతసేనోఽపరాజితః ।
జనమేజయశ్చాన్యోఽభూజ్జహ్నోస్తు సురథోఽభూత్ ॥30॥

అతనికి చాలామంది కుమారులు కలరు. భీమసేనుడు, ఉగ్రసేనుడు, శ్రుతసేనుడు, అపరాజితుడు, జనమేజయుడు మొదలగువారు. జహ్నువు యొక్క కుమారుడు సురథుడు.

విదూరథస్తు సురథాత్సార్వభౌమో విదూరథాత్ ।
జయసేనః సార్వభౌమాదావాధీతస్తదాత్మజః ॥31॥

అతని కుమారుడు విదూరథుడు. ఇతని కుమారుడు సార్వభౌముడు. ఇతని కుమారుడు జయసేనుడు. ఇతని కుమారుడు ఆవాధీతుడు.

ఆయుతాయుస్తస్య పుత్రస్తస్య చాక్రోధనః సుతః ।
అక్రోధనస్యాతిథిశ్చ ఋక్షోఽభూదతిథేః సుతః ॥32॥

అమృతుని కుమారుడు ఆయుతావు. ఇతని కుమారుడు అక్రోధనుడు. ఇతని కుమారుడు అతిథి. ఋక్షుడు ఇతని కుమారుడు.

ఋక్షాచ్చ భీమసేనోఽభూద్దిలీపో భీమసేనతః ।
ప్రతీపోఽభూద్దిలీపాచ్చ దేవాపిస్తు ప్రతీపతః ॥33॥

ఋక్షుని కుమారుడు భీమసేనుడు దిలీపుని కనెను. ఇతని కుమారుడు ప్రతీపుడు. ఇతని కుమారుడు దేవాపి.

శన్తనుశ్చైవ వాహ్లీకస్త్రయస్తే భ్రాతరో నృపాః ।
వాహ్లీకాత్సోమదత్తోఽభూద్భూరిర్భూరిశ్రవాస్తతః ॥34॥

శాలశ్చ శన్తనోర్భీష్మో గంగాయాం ధార్మికో మహాన్ ।
చిత్రాఙ్గదవిచిత్రౌ తు సత్యవత్యాన్తు శన్తనోః ॥35॥

శన్తనుడు, వాహ్నీకుడు అను వారు దేవాపి యొక్క సోదరులు. వాహ్నీకునికి నలుగురు కుమారులు. సోమదత్తుడు, భూరి, భూరిశ్రవసుడు మరియు శాలుడు. శంతనునికి గంగ అను భార్య యందు మంచి ధర్మచింతనగల భీష్ముడు పుట్టాడు. సత్యవతి అను భార్య వలన ఇద్దరు పుత్రులు కలిగారు. వారు చిత్రాంగదుడు, విచిత్రవీర్యుడు.

విచిత్రవీర్యస్య భార్యే తు అమ్బికాంబలికే తయోః ।
ధృతరాష్ట్రస్తు పాణ్డుఞ్చ తద్దాస్యాం విదురం తథా ॥36॥

వ్యాస ఉత్పాదయామాస గాంధారీ ధృతరాష్ట్రతః ।
శతం పుత్రం దుర్యోధనాద్యం పాణ్డోః పఞ్చ ప్రజజ్ఞిరే ॥37॥

విచిత్రవీర్యునికి ఇద్దరు భార్యలు. వారు అంబిక, అంబాలిక. వ్యాసుడు అంబిక వలన ధృతరాష్ట్రుని, అంబాలిక వలన పాండువును మరియు వారి దాసి వలన విదురుని కనెను. గాంధారీధృతరాష్ట్రులకు వందమంది కుమారులు కలిగారు. దుర్యోధనుడు మొదలగువారు పాండునకు అయిదు మంది పుత్రులు కలిగారు.

ప్రతివిన్ధ్యః శ్రుతసోమః శ్రుతకీర్తిశ్చ చార్జునాత్ ।
శతానీకః శ్రుతకర్మా ద్రౌపద్యాం పఞ్చ వై క్రమాత్ ॥38॥

అయిదుగురు సోదరులు ద్రౌపదిని వివాహమాడారు. ఆమె యందు క్రమంగా ప్రతివింధ్యుడు, శ్రుతసోముడు, శ్రుతకీర్తుడు, శతానీకుడు మరియు శ్రుతకర్మ అనువారు పాండవుల కుమారులు.

యౌధేయీ చ హిడిమ్బా చ కౌశీ చైవ సుభద్రికా ।
విజయా వై రేణుమతీ పఞ్చభ్యస్తు సుతాః క్రమాత్ ॥39॥

దేవకో ఘటోత్కచశ్చ అభిమన్యుశ్చ సర్వగః ।
సుహోత్రో నిరమిత్రశ్చ పరీక్షిదభిమన్యుజః ॥
జనమేజయోఽస్య తతో భవిష్యాంశ్చ నృపాన్ శృణు ॥40॥

పాండవ సోదరులకు యౌధేయి, హిడింబ, సుభద్ర (కృష్ణుని సోదరి), విజయి మరియు రేణుమతి అను భార్యల వలన క్రమంగా దేవక, ఘటోత్కచ, అభిమన్యు, సుహోత్ర, నిరమిత్రులు పుట్టారు. అభిమన్యుని కుమారుడు పరీక్షిత్తు. ఇతని కుమారుడు జనమేజయుడు. ఇప్పుడు తరువాత రాజుల పేర్లను విను.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే చన్ద్రవంశవర్ణనం నామ చత్వారింశదధికశతతమోఽధ్యాయః ॥140॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు చంద్రవంశవర్ణనం అనే పేరుగల నూట నలబైయవ అధ్యాయం సమాప్తం.



ఏకచత్వారింశదధికశతతమోఽధ్యాయః – నూట నలబైఒకటవ అధ్యాయం

భవిష్యరాజవంశ వర్ణనమ్ – రాబోయేరాజవంశాలు (పౌరవుల మరియు ఇతర వంశములు)

హరి రువాచ – హరి చెప్పాడు.

శతానీకో హ్యశ్వమేధ దత్తశ్చాప్యధిసోమకః ।
కృష్ణోఽనిరుద్ధస్తశ్చాప్యుష్ణస్తతశ్చిత్రరథో నృపః ॥1॥

భవిష్యత్ రాజులు వరుసగా శతానీక, అశ్వమేధ దత్త, అధిసోమక, కృష్ణ, అనిరుద్ధ, ఉష్ణ మరియు చిత్రరథుడు అనువారు.

శుచిద్రథో వృష్ణిమాంశ్చ సుషేణశ్చ సునీథకః ।
నృచక్షుశ్చ ముఖాబాణో మేధావీ చ నృపఞ్జయః ॥2॥

పరిప్లవశ్చ సునయో మేధావీ చ నృపఞ్జయః ।
హరిస్తిగ్మో బృహద్రథః శతానీకః సుదానకః ॥3॥

ఉదానోఽహ్నినరశ్చైవ దణ్డపాణిర్నిమిత్తకః ।
క్షేమకశ్చ తతః శూద్రః పితా పూర్వస్తతః సుతః ॥4॥

క్రమముగా ఇతర రాజులు శుచిద్రథ, వృష్ణిమాన్, సుషేణ, సునీథక, నృచక్షు, ముఖాబాణ, మేధావీ, నృపఞ్జయ, హరి, తిగ్మ, బృహద్రథ, శతానీక, సుదానక, ఉదాన, అహ్నినర, దణ్డపాణి, నిమిత్తక, క్షేమక మరియు శూద్రవంశపురాజులు అటు తరువాత వచ్చారు.

బృహద్బలాస్తు కథ్యన్తే నృపాశ్చేక్ష్వాకువంశజాః ।
బృహద్బలాదురుక్షయో వత్సవ్యూహస్తతః పరః ॥5॥

బృహదశ్వో భానురథః ప్రతీవ్యశ్చ ప్రతీతకః ।
మనుదేవః సునక్షత్రః కిన్నరశ్చాంతరిక్షకః ॥6॥

సుపర్ణః కృతజిచ్చైవ బృహద్భ్రాజశ్చ ధార్మికః ।
కృతఞ్జయో ధనఞ్జయః సఞ్జయః శాక్య ఏవ చ ॥7॥

శుద్ధోదనో బాహులశ్చ సేనజిత్ క్షుద్రకస్తథా ।
సుమిత్రః కుడవశ్చాతః సుమిత్రాన్ మాగధాన్ శృణు ॥8॥

ఇక్ష్వాకు వంశంలోని భవిష్యత్ రాజులు ఈ క్రింది విధంగా ఉన్నారు. బృహద్బలుడు, ఉరుక్షయుడు, వత్సవ్యూహుడు, సూర్యుడు, సహదేవుడు, బృహదశ్వుడు, భానురథుడు, ప్రతీవ్యుడు, ప్రతీతకుడు, మనుదేవుడు,

సునక్షత్రుడు, కిన్నరుడు, అంతరిక్షకుడు, సుపర్ణుడు, కృతజిత్తు, సుగుణవంతుడైన బృహద్భ్రాజుడు, కృతంజయుడు, ధనంజయుడు, సంజయుడు, శాక్యుడు, శుద్ధోదనుడు, బాహులుడు, సేనజిత్తు, క్షుద్రకుడు, సుమిత్రుడు, కుడవుడు మరియు సుమిత్రుడు. ఇప్పుడు మగధదేశరాజులను గురించి చెబుతాను విను.

జరాసంధః సహదేవః సోమాపిశ్చ శ్రుతశ్రవాః ।
అయుతాయుర్నిరమిత్రః స్వక్షేత్రా బహుకర్మకః ॥9॥

శ్రుతఞ్జయః సేనజిచ్చ భూరిశ్చైవ శుచిస్తథా ।
క్షేమ్యశ్చ సువ్రతో ధర్మః శ్మశ్రులో దృఢసేనకః ॥10॥

సుమతిః సుబలో నీతా సత్యజిద్విశ్వజిత్తథా ।
ఇషుఞ్జయశ్చ ఇత్యేతే నృపా చార్హద్రథాః స్మృతాః ॥11॥

జరాసంధుడు, సహదేవుడు, సోమాపి, శ్రుతశ్రవుడు, అయుతాయువు, నిరమిత్రుడు, స్వక్షేత్రుడు, బహుకర్మకుడు, శ్రుతంజయుడు, సేనజిత్తు, భూరి, శుచి, క్షేమ్యుడు, సువ్రతుడు, ధర్మ, శ్మశ్రూల, ధృఢసేనక, సుమతి, సుబల, నీత, సత్యజిత్, విశ్వజిత్, మరియు ఇషుంజయ అను ఈ రాజులందరు బృహద్రథుని అనుసరించి వచ్చినవారు.

అధర్మిష్ఠాశ్చ శూద్రాశ్చ భవిష్యన్తి నృపాస్తతః ।
స్వర్గాదికృద్ధి భగవాన్సాక్షాన్నారాయణోఽవ్యయః ॥12॥

తరువాత ఈరాజులందరు శూద్రులు, అధర్మపరులు, చెడ్డపనులు చేయువారు అయినారు. అక్షయుడయిన శ్రీమన్నారాయణుడు స్వర్గం మొదలగు వాటిని సృష్టించాడు.

నైమిత్తికః ప్రాకృతికస్తథైవాత్యన్తికో లయః ।
యాతిభూః ప్రలయఞ్చాప్సు ఆపస్తేజసి పావకః ॥13॥

వాయౌ వాయుశ్చ వియతి ఆకాశం యాత్యహంకృతౌ ।
అహంబుద్ధౌ మతిర్జీవే జీవోఽవ్యక్తే తదాత్మని ॥14॥

ఈ ప్రపంచం మూడు రకములుగా లయ చెందుతుంది. ఒకటవది నైమిత్తికం – నిమిత్తమాత్రముననే సంభవించినది. రెండవది – ప్రాకృతిక ప్రకృతి సిద్ధంగా కలిగినది. మూడవది – ఆత్యంతిక – మొత్తం మునిగిపోవుట. భూమి నీటి యందు మునిగిపోతుంది. నీరు తేజస్సు క్రింద మారుతుంది. తేజస్సు లేక వేడిగాలి క్రింద మారుతుంది. గాలి శూన్యంగా మారుతుంది. శూన్యం అహంకారంగా మారుతుంది. అహంకారం అహంబుద్ధిగా మారుతుంది. అహంబుద్ధి జీవపదార్థంగా మారుతుంది. ఇది అవ్యక్తం (తెలియబడనిది) గా మారుతుంది. ఇదియే ఆత్మగా మారుతుంది.

ఆత్మా పరేశ్వరో విష్ణురేకో నారాయణో నరః ।
అవినాశ్యపరం సర్వం జగత్సర్గాది నాశి హి ॥15॥

నృపాదయో గతా నాశమతః పాపం వివర్జయేత్ ।
ధర్మం కుర్యాత్ స్థిరం యేన పాపం హిత్వా హరిం వ్రజేత్ ॥16॥

పరమేశ్వరుడైన ఆత్మయే విష్ణువు, నారాయణుడు, నరుడు. ఆత్మ నశించదు. మిగతా వస్తువులన్నియు నశిస్తాయి. రాజులందరు నశించారు. పాపములను దూరం చేసికొనవలెను. పాపములను పారద్రోలి సుగుణములను అలవరుచుకొనుట వలన మనం శ్రీహరిని పొందగలం.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే భవిష్యరాజవంశ వర్ణనం నామ ఏకచత్వారింశదధిక శతతమోऽధ్యాయః ॥141॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు రాబోయేరాజవంశాలు (పౌరవుల మరియు ఇతర వంశములు) అనే పేరుగల నూట నలబైఒకటవ అధ్యాయం సమాప్తం.



ద్విచత్వారింశదధికశతతమోఽధ్యాయః – నూట నలభైరెండవ అధ్యాయం

దశావతార కథనమ్ – దశావతారకథనం

బ్రహ్మోవాచ – బ్రహ్మ చెప్పాడు.

వంశాదీన్పాలయామాస అవతీర్ణో హరిః ప్రభుః ।
దైత్యధర్మస్య నాశార్థం వేదధర్మాదిగుప్తయే ॥1॥

రాక్షసుల అధర్మప్రవృత్తిని నాశనం చేయుటకు, వైదికకర్మలను సంరక్షించుటకు శ్రీమహావిష్ణువు ఈ లోకమున అవతరించి మంచి రాజవంశములను కాపాడాడు.

మత్స్యాదికస్వరూపేణ అవతారం కరోత్యజః ।
మత్స్యో భూత్వా హయగ్రీవం దైత్యం హత్వాజికంటకమ్ ॥2॥

వేదానానీయ మన్వాదీన్ పాలయామాస కేశవః ।
మన్దరం ధారయామాస కూర్మో భూత్వా హితాయ చ ॥3॥

విష్ణుమూర్తి చేప అవతారమెత్తాడు. మత్స్యావతారంలో హయగ్రీవుడు అను రాక్షసునితో యుద్ధం చేశాడు. అతనిని చంపి వేదములను సంరక్షించి మనువును మరియు ఇతరులను కాపాడాడు. కూర్మావతారమునందు (తాబేలు అవతారం) మందరపర్వతమును తన వీపుమీద నిలుపుకొని విశ్వశ్రేయస్సుకు కృషి చేశాడు.

క్షీరోదమథనే వైద్యో దేవో ధన్వన్తరిర్హ్యభూత్ ।
బిభ్రత్కమణ్డలుం పూర్ణమమృతేన సముత్థితః ॥4॥

ఆయుర్వేదమథాష్టాఙ్గం సుశ్రుతాయ స ఉక్తవాన్ ।
అమృతం పాయయామాస స్త్రీరూపీ చ సురాన్ హరిః ॥5॥

పాలసముద్రమును చిలుకునపుడు అతడు ధన్వన్తరి అను వైద్యుని అవతారం ఎత్తాడు. అమృతభాండమును పట్టుకొని సముద్రం నుండి బయటకు వచ్చాడు. ఆయన సుశ్రుతునకు అష్టాంగయోగంతో కూడిన ఆయుర్వేదమును ఉపదేశించాడు. స్త్రీరూపం ధరించి దేవతలకు అమృతమును పంచిపెట్టాడు.

అవతీర్ణో వరాహోఽథ హిరణ్యాక్షం జఘాన హ ।
పృథివీం ధారయామాస పాలయామాస దేవతాః ॥6॥

వరాహ (పంది) అవతారము నెత్తి అతడు హిరణ్యాక్షుని చంపెను. భూమిని అతని చెర నుండి విడిపించాడు. మరియు దేవతలను కాపాడాడు.

నరసింహోఽవతీర్ణోఽథ హిరణ్యకశిపుం రిపుమ్ ।
దైత్యాన్నిహతవాన్వేదధర్మాదీనభ్యపాలయత్ ॥7॥

నృసింహ (నరుడు– సింహము) అవతారమెత్తి హిరణ్యకశిపుదు అనే రాక్షసుని చంపాడు. వేదధర్మాలను రక్షించాడు.

తతః పరశురామోఽభూజ్జమదగ్నేర్జగత్ప్రభుః ।
త్రిఃసప్తకృత్వః పృథివీం చక్రే నిఃక్షత్రియాం హరిః ॥8॥

శ్రీహరి అటు పిమ్మట జమదగ్నికుమారుడుగా పరశురాముడను పేరుతో అవతారమెత్తి, భూమిని ఇరువది ఒక్క పర్యాయములు చుట్టివచ్చి, క్షత్రియులు లేకుండా చేశాడు.

కార్తవీర్యం జఘానాజౌ కశ్యపాయ మహీం దదౌ ।
యాగం కృత్వా మహాబాహుర్మహేన్ద్రే పర్వతే స్థితః ॥9॥

అటు పిమ్మట యుద్ధంలో కార్తవీర్యుని చంపి, ఆ రాజ్యమును కశ్యపునికి కానుకగా ఇచ్చాడు. శక్తివంతమైన యాగమును చేసి మహేంద్రపర్వతం మీద స్థిరనివాసం ఏర్పరచుకున్నాడు.

తతో రామో భవిష్ణుశ్చ చతుర్ధా దుష్టమర్దనః ।
పుత్రో దశరథాజ్జజ్ఞే రామశ్చ భరతోఽనుజః ॥10॥

లక్ష్మణశ్చాథ శత్రుఘ్నో రామభార్యా చ జానకీ ॥11॥

రామశ్చ పితృసత్యార్థం మాతృభ్యో హితమాచరన్ ।
శృఙ్గవేరం చిత్రకూటం దణ్డకారణ్యమాగతః ॥12॥

దుర్మార్గులను అణచివేయుటకు విష్ణువు రాముని అవతారమును ఎత్తి, తనకుతాను నలుగురిగా విడిపోయి దశరథుని కుమారులుగా పుట్టాడు. వారు రాముడు, భరతుడు, లక్ష్మణుడు, శత్రుఘ్నుడు. రాముని భార్య అయిన జానకితో రాముడు అతని తల్లులకి మంచి చేయుటకు, తండ్రి యొక్క సత్యవాక్కును నిలుపుటకు శృంగవేర, చిత్రకూటముల ద్వారా రాముడు దండకారణ్యమునకు వెళ్ళాడు.

నాసాం శూర్పణఖాయాశ్చ ఛిత్త్వాథ ఖరదూషణమ్ ।
హత్వా స రాక్షసం సీతాపహారిరజనీచరమ్ ॥13॥

రావణం చానుజం తస్య లంకాపుర్యాం విభీషణమ్ ।
రక్షోరాజ్యే చ సంస్థాప్య సుగ్రీవహనుమన్ముఖైః ॥14॥

ఆరుహ్య పుష్పకం సార్ధం సీతయా పతిభక్తయా ।
సుమహాపతివ్రతయా సోఽయోధ్యాం స్వపురీం గతః ॥15॥

శ్రీరాముడు శూర్పణఖయొక్క ముక్కును కత్తిరించి ఖరుడు, దూషణుడు మరియు రావణుడు మొదలగు రాక్షసులను సంహరించి, సీతను ఎత్తుకొనిపోయిన రావణుని అతని సోదరుడైన కుంభకర్ణుని కూడా సంహరించెను. రావణుని వేరొక సోదరుడైన విభీషణునికి రాజ్యపట్టాభిషేకం చేసి అతనికి లంకారాజ్యమును అప్పజెప్పి, పుష్పకవిమానము నందు సుగ్రీవుడు, హనుమంతుడు మొదలగువారితో గొప్ప పతివ్రత అయిన, పతిభక్తి గల తన భార్య సీతతో కలిసి రాముడు తిరిగి అయోధ్యకు వెళ్ళాడు.

రాజ్యఞ్చకార దేవాదీన్పాలయామాస స ప్రజాః ।
ధర్మసంరక్షణం చక్రే అశ్వమేధాదికాన్క్రతూన్ ॥16॥

అతడు రాజ్యపరిపాలన చేసెను. సామంతులను రక్షించెను. దేవతలను కాపాడెను. అశ్వమేధం మొదలగు యాగములను చేసి ధర్మమును రక్షించాడు. (కాపాడాడు)

సుమహాపతివ్రతయా రేమే రామో తత్రయథాసుఖమ్ ।
రావణస్య గృహే సీతా స్థిత్వాపి న హి రావణమ్ ॥17॥

కర్మణా మనసా వాచా సా గతా రాఘవం వినా ।
పతివ్రతా తు సా సీతా హ్యనసూయా యథైవ తు ॥18॥

రాముడు విధేయత గల తన భార్యతో సుఖంగా జీవించాడు. ఆమె రావణుని గృహమునందు వున్నప్పటికీ మనసా, వాచా, కర్మణా అతనిని స్మరించలేదు. ఆమె రాముని తప్ప వేరెవరిని తలచలేదు. ఆమె అనసూయవంటి పాతివ్రత్యం గల స్త్రీరత్నం.

పతివ్రతాయాః సీతాయాః మహాత్మ్యం కథయామ్యహమ్ ।
కౌశికో బ్రాహ్మణః కుష్ఠీ ప్రతిష్ఠానేఽభవత్పురా ॥19॥

పతివ్రయైన సీతాదేవియొక్క మాహాత్మ్యమును నేను చెపుతాను. పూర్వం ప్రతిష్ఠానపురమునందు కౌశికుడు అనే బ్రాహ్మణుడు కుష్ఠరోగంతో బాధపడుతూ నివసించేవాడు.

తం తథా వ్యాధితం భార్యా పతిం దేవమివార్చయత్ ।
నిర్భర్త్సితాపి భర్తారం తమమన్యత దైవతమ్ ॥20॥

అసహ్యించుకొనదగిన రోగం అయినప్పటికి అతని భార్య అతనిని దేవునిగా భావించి, పూజించేది. అతను దూషించినా అతనికి సేవలు చేస్తూ అతణ్ణి గౌరవించుట మానలేదు.

భర్త్రోక్తా సా నయద్వేశ్యాం శుల్కమాదాయ చాధికమ్ ।
పథి శూలే తదా ప్రోతమచౌరం చౌరశఙ్కయా ॥21॥

మాణ్డవ్యమతిదుఃఖార్తమంధకారేఽథ స ద్విజః ।
పత్నీస్కంధసమారూఢశ్చాలయామాస కౌశికః ॥22॥

భర్త ఆజ్ఞ ప్రకారము ఆమె ఎక్కువ ధనమును తీసుకొని భర్తను వేశ్య ఇంటికి తీసుకొని వెళ్ళింది. మాండవ్యుడు అను ముని అన్యాయముగా దొంగతనం అంటకట్టబడి బంధింపబడి దుఃఖంతో చీకటిలో వుండేవాడు. భార్యభుజముల మీద ఎత్తుకొనబడివున్న కౌశికుడు పొరపాటున ఆ మునిని కాళ్ళతో తన్నాడు.

పాదావమర్షణాత్క్రుద్ధో మాణ్డవ్యస్తమువాచ హ ।
సూర్యోదయే మృతిస్తస్య యేనాహం చాలితః పదా ॥23॥

పాదములచే తన్నబడుటచే కోపించిన మాండవ్యుడు "ఎవడైతే నన్ను పాదములతో తన్నాడో అతడు సూర్యోదయం లోపల మరణించుగాక!" అని శపించాడు.

తచ్ఛ్రుత్వా ప్రాహ తద్భార్యా సూర్యో నోదయమేష్యతి ।
తతః సూర్యోదయాభావాదభవత్సతతం నిశా ॥24॥

ఈ విషయం విని, అతని భార్య (కౌశికుని) సూర్యుడు ఉదయించడు అని అన్నది. సూర్యుడు ఉదయించక పోవుట వలన అంతట రాత్రి అయినది.

బహూన్యబ్దప్రమాణాని తతో దేవా భయం యయుః ।
బ్రహ్మాణం శరణం జగ్ముస్తామూచే పద్మసమ్భవః ॥25॥

చాలా సంవత్సరములు చీకటితో గడిచినది. అప్పుడు దేవతలు కూడా భయపడ్డారు. వారు బ్రహ్మను శరణువేడారు. బ్రహ్మ వారితో ఈ విధంగా పలికాడు.

ప్రశామ్యతే తేజసైవ తపస్తేజస్త్వనేన వై ।
పతివ్రతాయా మాహాత్మ్యాన్నోద్గచ్ఛతి దివాకరః ॥26॥

తస్య చానుదయాద్ధానిర్మర్త్యానాం భవతాం తథా ।
తస్మాత్పతివ్రతామత్రేరనసూయాం తపస్వినీమ్ ॥27॥

ప్రసాదయత వై పత్నీం భానోరుదయకామ్యయా ।
తైః సా ప్రసాదితా గత్వా హ్యనసూయా పతివ్రతా ॥28॥

"తపస్సు యొక్క కాంతిని పాతివ్రత్యం యొక్క కాంతి అణచివేస్తుంది. పాతివ్రత్యం గల స్త్రీ యొక్క గొప్పతనం వలన సూర్యోదయం కూడా నిలిచిపోయినది. సూర్యుడు వుదయించకపోతే మీకును మానవులకు నష్టం. కనుక అత్రి భార్య, పతివ్రత అయిన అనసూయ వద్దకు వెళ్ళి సూర్యుడు వుదయించునట్లు ప్రార్థించండి" అని చెప్పాడు. అప్పుడు దేవతలే అనసూయ వద్దకు వెళ్ళి ఆమెను ప్రార్థించారు.

కృత్వాదిత్యోదయం సా చ తం భర్తారమజీవయత్ ।
పతివ్రతానసూయాయాః సీతాభూదధికా కిల ॥29॥

ఆ పతివ్రత అనసూయవల్ల సూర్యోదయమగునట్లు చేసి తన భర్తను కూడ బ్రతికించుకున్నది. పతివ్రత అయిన అనసూయ కంటెను సీతాదేవి గొప్పది గదా!

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే దశావతారం నామ ద్విచత్వారింశదధికశతతమోఽధ్యాయః ॥142॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు దశవతారకథనం అనే పేరుగల నూట నలభైరెండవ అధ్యాయం సమాప్తం.

త్రిచత్వారింశదధికశతతమోऽధ్యాయః - నూట నలబైమూడవ అధ్యాయం

రామాయణవర్ణనమ్ - రామాయణవర్ణనం

బ్రహ్మోవాచ - బ్రహ్మ చెప్పాడు.

రామాయణమతో వక్ష్యే శ్రుతం పాపవినాశనమ్ ।
విష్ణునాభ్యబ్జతో బ్రహ్మా మరీచిస్తత్సుతోऽభవత్ ॥1॥

ఇపుడు నేను వినినంతనే పాపములను పోగొట్టు రామాయణమును తెలుపుతాను. బ్రహ్మ విష్ణువు యొక్క నాభికమలం నుండి పుట్టాడు. బ్రహ్మ కుమారుడు మరీచి.

మరీచేః కశ్యపస్తస్మాద్రవిస్తస్మాన్మనుః స్మృతః ।
మనోరిక్ష్వాకురస్యాభూద్వంశే రాజా రఘుః స్మృతః ॥2॥

కశ్యపుడు మరీచి కుమారుడు. సూర్యుడు కశ్యపునికి పుట్టాడు. మనువు సూర్యుని కుమారుడు. ఇక్ష్వాకుడు మనువు యొక్క కుమారుడు. రఘుమహారాజు ఈ వంశమునందు పుట్టినాడు.

రఘోరజస్తతో జాతో రాజా దశరథో బలీ ।
తస్య పుత్రాస్తు చత్వారో మహాబలపరాక్రమాః ॥3॥

రఘుమహారాజు యొక్క కుమారుడు అజుడు. అజమహారాజు కుమారుడు పరాక్రమవంతుడైన దశరథ మహారాజు. (రఘువు ఈ వంశమునకు మూలపురుషుడు) దశరథునకు నలుగురు కుమారులు. వీరు చాలా పరాక్రమవంతులు.

కౌసల్యాయామభూద్రామో భరతః కైకయీసుతః ।
సుతౌ లక్ష్మణశత్రుఘ్నౌ సుమిత్రాయాం బభూవతుః ॥4॥

రాముడు కౌసల్య కుమారుడు. భరతుడు కైకేయి కుమారుడు. మిగతా ఇద్దరు సోదరులు లక్ష్మణుడు, శత్రుఘ్నుడు సుమిత్ర కుమారులు.

రామో భక్తః పితుర్మాతుర్విశ్వామిత్రాదవాప్తవాన్ ।
అస్త్రగ్రామం తతో యక్షీం తాడకాం ప్రజఘాన హ ॥5॥

రాముడు తల్లిదండ్రులను భక్తి శ్రద్ధలతో కొలిచేడివాడు. ఆయన విశ్వామిత్రుని నుండి అనేక మహిమలు కలిగిన అస్త్రవిద్యలను పొందాడు. అతడు తాడకి (తాటకి) అను రాక్షసిని చంపాడు.

విశ్వామిత్రస్య యజ్ఞే వై సుబాహుం న్యవధీద్ బలీ ।
జనకస్య క్రతుం గత్వా ఉపయేమేऽథ జానకీమ్ ॥6॥

విశ్వామిత్రుని యాగమండపం వద్ద సుబాహువను రాక్షసుని చంపాడు. జనకునియొక్క యజ్ఞమునకు వెళ్ళి, అచ్చట పరాక్రమవంతుడయిన రాముడు సీతను వివాహమాడాడు.

ఊర్మిలాం లక్ష్మణో వీరో భరతో మాండవీం సుతామ్ ।
శత్రుఘ్నో వై కీర్తిమతీం కుశధ్వజసుతే ఉభే ॥7॥

లక్ష్మణుడు ఊర్మిలను వివాహమాడాడు. భరతుడు మాండవిని వివాహమాడాడు మరియు శత్రుఘ్నుడు శ్రుతకీర్తిని వివాహమాడాడు. భరత శత్రుఘ్నుల భార్యలు కుశధ్వజుని కుమార్తెలు.

పిత్రాదిభిరయోధ్యాయాం గత్వా రామాదయః స్థితాః ।
యుధాజితం మాతులఇ్చ శత్రుఘ్నభరతౌ గతౌ ॥8॥

రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులు తల్లితండ్రులతో అయోధ్యకు వెళ్ళి ఉన్నారు. తరువాత భరతశత్రుఘ్నులు యుధాజిత్తు అను తమ మేనమామ ఇంటికి వెళ్ళారు.

గతయోర్నృపవర్యోఽసౌ రాజ్యం దాతుం సముద్యతః ।
రామాయ తత్సుపుత్రాయ కైకేయ్యా ప్రార్థితం తదా ॥
చదుర్దశసమా వాసో వనే రామస్య వాఇ్ఛతః ॥9॥

వారిరువురు వెళ్ళగనే అందరిలోను ఉత్తముడయి తన కుమారుడగు రామునకు రాజ్యపట్టాభిషేకం చేయవలెనని రాజు అనుకొన్నాడు. కైకేయి తన కుమారుడైన భరతునకు రాజ్యపట్టాభిషేకం చేయవలెనని మరియు రాముడు పదునాలుగు సంవత్సరములు అరణ్యావాసం చేయవలెనని కోరింది.

రామః పితృహితార్థఇ్చ లక్ష్మణేన చ సీతయా ।
రాజ్యఇ్చ తృణవత్త్యక్త్వా శృఙ్గవేరపురం గతః ॥10॥

రాముడు తండ్రి మేలుకొరకు రాజ్యమును ఒక గడ్డిపరకతో సమానంగా విడిచి పెట్టి, శృఙ్గవేరపురమునకు లక్ష్మణుడు, సీతా వెంటరాగా వెడలిపోయాడు.

రథం త్యక్త్వా ప్రయాగఇ్చ చిత్రకూటగిరిం గతః ।
రామస్య తు వియోగేన రాజా స్వర్గం సమాశ్రితః ॥11॥

రథమును విడిచిపెట్టి, ప్రయాగ మీదుగా రాముడు చిత్రకూటపర్వతమును చేరాడు. రాముని వలన కలిగిన వియోగదుఃఖం వలన దశరథుడు స్వర్గస్థుడయ్యాడు.

సంస్కృత్య భరతశ్చాగాద్రామమాహ బలాన్వితః ।
అయోధ్యాం తు సమాగత్య రాజ్యం కురు మహామతే ॥12॥

పితృకర్మలు పూర్తి చేసిన పిమ్మట భరతుడు తన సేనలతో రాముని దగ్గరకు వచ్చి "ఓ గొప్ప బుద్ధిశాలీ! అయోధ్యకు వచ్చి రాజ్యాన్నిపొందు" అని అన్నాడు.

స నైచ్ఛత్పాదుకే దత్వా రాజ్యాయ భరతాయ తు ।
విసర్జితోఽథ భరతో రామరాజ్యమపాలయత్ ॥13॥

నన్దిగ్రామే స్థితో భక్తో హ్యయోధ్యాం నావిశద్ వ్రతీ ।
రామోఽపి చిత్రకూటాచ్చ అత్రేరాశ్రమమాయయౌ ॥14॥

రాముడు మాత్రం తిరిగి వెళ్ళుటకు ఒప్పుకోలేదు. రాజ్యపాలనచేయుటకు గుర్తుగా తన పాదుకలను భరతునికి ఇచ్చాడు. ఈ విధంగా వెనుదిరిగిన భరతుడు రామరాజ్యమును కాపాడుతూ తను నంది గ్రామములో నియమంగా వుంటూ అయోధ్యలో ప్రవేశించకుండా ఉన్నాడు. రాముడు చిత్రకూటపర్వతమును వదలి అత్రిమహర్షి యొక్క ఆశ్రమమును చేరాడు.

నత్వా సుతీక్ష్ణం చాగస్త్యం దణ్డకారణ్యమాగతః ।
తత్ర శూర్పణఖా నామా రాక్షసీ చాత్తుమాగతా ॥15॥

నికృత్య కర్ణౌ నాసే చ రామేణాథాపవారితా ।
తత్ప్రేరితః ఖరశ్చాగాద్ దూషణస్త్రిశిరాస్తథా ॥16॥

సుతీక్ష్ణునికి అగస్త్యునికి నమస్కరించి, దండకారణ్యమునకు వచ్చాడు. అక్కడ శూర్పణఖ అను రాక్షసి వీరిని మ్రింగివేయుటకు వచ్చింది. రాముడు ఆ రాక్షసి యొక్క ముక్కు చెవులు కోసి వేశాడు. (గమనిక: వాల్మీకి రామాయణంలో శూర్పణఖ యొక్క చెవులు రాముడు కోసినట్లుగా లేదు) ఆమె శత్రుత్వంతో తన సోదరులైన ఖర, త్రిశిర, దూషణులను ప్రేరేపించింది. వారు అక్కడికి వచ్చారు.

చతుర్దశసహస్రేణ రక్షసాం తు బలేన చ ।
రామోఽపి ప్రేషయామాస బాణైర్యమపురఞ్చ తాన్ ॥17॥

పదునాలుగు వేలమంది రాక్షసుల సైన్యంతో వచ్చిన వారిని రాముడు తన బాణములతో యమసదనమునకు పంపాడు.

రాక్షస్యా ప్రేరితోఽభ్యాగాద్రావణో హరణాయ హి ।
మృగరూపం స మారీచం కృత్వాగ్రేఽథ త్రిదణ్డధృక్ ॥18॥

రాక్షసిచేత ప్రేరేపించబడిన రావణుడు సన్యాసివేషమును స్వీకరించి, బలవంతంగా సీతను ఎత్తుకొని పోవుటకు అక్కడకు వచ్చాడు. బంగారులేడి రూపంలో మారీచుడు అతని వెంట ఉన్నాడు.

సీతయా ప్రేరితో రామో మారీచం నిజఘాన హ ।
మ్రియమాణః స చ ప్రాహ హా సీతే లక్ష్మణేతి చ ॥19॥

సీతచే బ్రతిమాలబడిన రాముడు లేడిని పట్టుకొని, తెచ్చి, యిచ్చుటకు వెళ్ళాడు. కాని మారీచుని (మాయలేడి) చంపాడు. చనిపోవునపుడు మారీచుడు హా సీతా! హా లక్ష్మణా! అని బిగ్గరగా అరచాడు.

సీతోక్తో లక్ష్మణోఽథాగాద్రామశ్చాను దదర్శ తమ్ ।
ఉవాచ రాక్షసే మాయా నూనం సీతా హృతేతి సా ॥20॥

లక్ష్మణుని చూసి రమ్మని సీత అడుగగా, లక్ష్మణుడు కూడా బయటకు వెళ్ళాడు. అతనిని చూసిన రాముడు "ఇది అంతయు రాక్షసమాయ. ఈ సమయమునకు సీత ఎత్తుకొనిపోబడియే వుండును" అని అన్నాడు.

రావణోఽన్తరమాసాద్య అఙ్కేనాదాయ జానకీమ్ ।
జటాయుషం వినిర్భిద్య యయౌ లఙ్కాం తతో బలీ ॥21॥

ఇదియే తగినసమయమని తలచి, రావణుడు సీతను తన తొడపై కూర్చుండ బెట్టుకొని, బలవంతంగా తీసికొనిపోతూ అడ్డువచ్చిన జటాయువును తొలగించుకొని, లంకకు తిరిగి వచ్చాడు.

అశోకవృక్షచ్ఛాయాయాం రక్షితాం తామధారయత్ ।
ఆగత్య రామః శూన్యాఞ్చ పర్ణశాలాం దదర్శ హ ॥22॥

అతడు సీతను అక్కడ వున్న వనంలోని అశోకవృక్షం క్రిందవుంచాడు. రాముడు పర్ణశాల వద్దకు వచ్చి చూడగా ఖాళీగా వున్నది.

శోకం కృత్వాథ జానక్యా మార్గణం కృతవాన్ప్రభుః ।
జటాయుషఞ్చ సంస్కృత్య తదుక్తో దక్షిణాం దిశమ్ ॥23॥

గత్వా సఖ్యం తతశ్చక్రే సుగ్రీవేణ చ రాఘవః ।
సప్తతాలాన్వినిర్భిద్య శరేణానతపర్వణా ॥24॥

వాలినఞ్చ వివిర్భిద్య కిష్కింధాయాం హరీశ్వరమ్ ।
సుగ్రీవం కృతవాన్ రామ ఋష్యమూకే స్వయం స్థితః ॥25॥

దుఃఖంతో మునిగియున్న రాముడు సీతకొరకు ఇచ్చట, అచ్చట వెతికాడు. జటాయువునకు దహన సంస్కారములు చేసి, జటాయువు సూచించిన విధంగా దక్షిణదిక్కునకు వెడలి సుగ్రీవునితో సంబంధం ఏర్పరచుకొన్నాడు. ఏడు తాటిచెట్లను ఒకే మొన కలిగిన బాణంతో ఒకేసారి పడగొట్టి, వాలిని చంపాడు. కిష్కింధలో సుగ్రీవుని వానరులకు ప్రభువుగా చేశాడు. ఆయన మాత్రం ఋష్యమూకపర్వతప్రాంతమున వుండిపోయాడు.

సుగ్రీవః ప్రేషయామాస వానరాన్పర్వతోపమాన్ ।
సీతాయా మార్గణం కర్తుం పూర్వాద్యైః సుమహాబలాన్ ॥26॥

సుగ్రీవుడు పర్వతంవంటి ఆకారంగల కోతులను సీతను వెదుకుటకు అన్ని దిక్కులకు పంపించాడు.

ప్రతీచీముత్తరాం ప్రాచీం దిశం గత్వా సమాగతాః ।
దక్షణాన్తు దిశం యే చ మార్గయన్తోఽథ జానకీమ్ ॥27॥

వనాని పర్వతాన్ ద్వీపాన్నదీనాం పులినాని చ ।
జానకీంతే హ్యపశ్యన్తో మరణే కృతనిశ్చయాః ॥28॥

పశ్చిమ, ఉత్తర, తూర్పు దిక్కులకు వెళ్ళినవారు తిరిగి వచ్చారు. సీతను వెదుకుటకు దక్షణదిక్కున వెళ్ళిన వారు అరణ్యములు, పర్వతములు, ద్వీపములు, నది ఒడ్డులు మొదలగు చోట్ల తిరిగి తిరిగి సీత కానరాక మరణమే శరణ్యం అనుకొన్నారు.

సమ్పాతివచనాత్ జ్ఞాత్వా హనూమాన్కపికుఞ్జరః ।
శతయోజనవిస్తీర్ణం పుప్లువే మకరాలయమ్ ॥29॥

సంపాతి యొక్క మాటలను బట్టి సీత ఎక్కడ వుండవచ్చునో తెలుసుకొని హనుమంతుడు మొసళ్ళకు నిలయమైన సముద్రమును దాటాడు. ఆ సముద్రం ఒకవెయ్యిరెండువందల కిలోమీటర్లు యోజనాల వెడల్పుగలది.

అపశ్యజ్జానకీం తత్ర అశోకవనికాస్థితామ్ ।
భర్త్సితాం రాక్షసీభిశ్చ రావణేన చ రక్షసా ॥30॥

భవ భార్యేతి వదతా చిన్తయన్తీఞ్చ రాఘవమ్ ।
అంగులీయం కపిర్దత్వా సీతాం కౌశల్యమబ్రవీత్ ॥31॥

అశోకవనమునందున్న సీతను హనుమంతుడు చూశాడు. ఆమె రాక్షసస్త్రీల చేత దూషింపబడుతూ, రాక్షసరాజు అయిన రావణుని చేత పీడించబడుతూ, "నాకు భార్యవు కమ్ము" అని పదేపదే ఇబ్బంది పెట్టబడుతూ, మనసులో రాముని గురించి ఆలోచిస్తూ ఉన్నది. హనుమంతుడు రాముని గుర్తుగా ఆమెకు ఉంగరమును ఇచ్చి, రాముని యోగక్షేమములను తెలిపి, ఆమెను ఓదార్చాడు.

రామస్య తస్య దూతోఽహం శోకం మా కురు మైథిలి! ।
స్వాభిజ్ఞానం చ మే దేహి యేన రామః స్మరిష్యతి ॥32॥

నేను రామదూతను. ఓ ఉదార స్వభావురాలా! మైథిలీ! దుఃఖపడవద్దు, రాముడు స్మరించగలడో అట్లాంటి నీకు సంబంధించిన గుర్తుగల దానిని నాకివ్వు.

తచ్ఛ్రుత్వా ప్రదదౌ సీతా వేణీరత్నం హనూమతే ।
యథా రామో నయేచ్ఛీఘ్రం తథా వాచ్యం త్వయా గతే ॥33॥

ఈ మాట విని సీత ఆమె ఆభరణమగు చూడామణిని హనుమంతునికిచ్చి "నన్ను ఇక్కడ నుండి వీలైనంత తొందరగా తీసికొని వెళ్ళవలసినదిగా శ్రీరామునికి చెప్పు" అని అన్నది.

తథేత్యుక్త్వా తు హనుమాన్వనం దివ్యం బభఞ్జ హ ।
హత్వాక్షం రాక్షసాంశ్చాన్యాన్బంధనం స్వయమాగతః ॥34॥

"అట్లే చేయుదును" అని చెప్పి దగ్గరలో వున్న అందమైన తోటలోని చెట్లనన్నింటిని వ్రేళ్ళతో పెకలించాడు. అక్షుని మరియు ఇతర రాక్షసులను చంపి, తనంతట తాను వారికి లొంగిపోయాడు.

సర్వైరిన్ద్రజితో బాణైర్బధ్ద్వా రావణమబ్రవీత్ ।
రామదూతోఽస్మి హనుమాన్దేహి రామాయ మైథిలీమ్ ॥35॥

ఇంద్రజిత్తు శక్తివంతమైన ఆయుధములచే కట్టివేసి, హనుమంతుని రావణుని దగ్గర తీసుకుపోయాడు. అక్కడ రావణునితో "నేను హనుమంతుడను. రామదూతను. సీతను రామునికి అప్పజెప్పు" అని హనుమంతుడన్నాడు.

ఏతచ్ఛ్రుత్వా ప్రకుపితో దీపయామాస పుచ్ఛకమ్ ।
కపిర్జ్వలితలాంగూలో లంకాం దేహే మహాబలః ॥36॥

ఈ మాట విని క్రోధంతో రావణుడు హనుమంతుని తోకకు నిప్పు పెట్టించాడు. శక్తిమంతమైన హనుమంతుడు మండుచున్న తన తోకతో లంకాపట్టణమును దహించివేశాడు.

దగ్ధ్వా లఙ్కాం సమాయాతో రామపార్శ్వం స వానరః ।
జగ్ధ్వా ఫలం మధువనే దృష్టా సీతేత్యవేదయత్ ॥37॥

లంకాదహనం తరువాత తిరిగి వచ్చి, మధువనంలోని పండ్లను తను, తన స్నేహితులు భుజించి రాముని పక్కకు చేరి 'ఓ ప్రభూ!' చూశాను సీత"నని చెప్పాడు.

వేణీరత్నఞ్చ రామాయ రామో లఙ్కాపురీం యయౌ ।
ససుగ్రీవః సహనూమాన్సాఙ్గదాద్యః సలక్ష్మణః ॥38॥

అపుడు హనుమంతుడు చూడామణిని రామునికి అందజేశాడు. లక్ష్మణుడు, సుగ్రీవుడు, హనుమంతుడు, అంగదుడు ఇంకను ఇతరులను వెంటబెట్టుకొని, రాముడు లంక మీదకు దండెత్తాడు.

విభీషణోఽపి సమ్ప్రాప్తః శరణం రాఘవం ప్రతి ।
లంకైశ్వర్యేష్వభ్యషిఞ్చద్రామస్తం రావణానుజమ్ ॥39॥

రావణుని ఆఖరి సోదరుడు విభీషణుడు రాముని శరణుకోరాడు. రాముడు అతనిని ముందుగనే లంకకు రాజుగా కిరీటమును ధరింపజేసి, పట్టాభిషిక్తుని చేశాడు.

రామో నలేన సేతుఞ్చ కృత్వాబ్ధౌ చోత్తతార తమ్ ।
సువేలావస్థితశ్చైవ పురీం లంకా దదర్శ హ ॥40॥

నలుని సహాయంతో రాముడు వంతెనను నిర్మింపజేశాడు. సముద్రమును దాటి, సువేలాపర్వత శిఖరంనుండి లంకా పట్టణమును చూశాడు.

అథ తే వానరా వీరా నీలాఙ్గదనలాదయః ।
ధూమ్రధూమ్రాక్షవీరేన్ద్రా జామ్బవత్ప్రముఖాస్తదా ॥41॥

మైన్దద్వివిదముఖ్యాస్తే పురీం లఙ్కాం బభఞ్జిరే ।
రాక్షసాంశ్చ మహాకాయాన్కాలాఞ్జనచయోపమాన్ ॥42॥

రామః సలక్ష్మణో హత్వా సకపిః సర్వరాక్షసాన్ ।
విద్యుజ్జిహ్వఞ్చ ధూమ్రాక్షం దేవాన్తకనరాంతకౌ ॥43॥

మహోదరమహాపార్శ్వావతికాయం మహాబలమ్ ।
కుమ్భం నికుమ్భం మత్తఞ్చ మకరాక్షం హ్యకమ్పనమ్ ॥44॥

ప్రహస్తం వీరమున్మత్తం కుమ్భకర్ణం మహాబలమ్ ॥45॥

రావణిం లక్ష్మణశ్ఛిత్వా హ్యస్త్రాద్యై రాఘవో బలీ ।
నికృత్య బాహుచక్రాణి రావణం తు వ్యపాతయత్ ॥46॥

వానర నాయకులు, యుద్ధ వీరులు నీలుడు, అంగదుడు, నలుడు, ధూమ్ర, ధూమ్రాక్ష, వీరేన్ద్ర, జాంబవంతులు, మైందుడు, ద్వైదుడు మరియు చాలమంది ఇతరులు యుద్ధంలో లంకా పట్టణమును ధ్వంసం చేశారు. పర్వతముల వలె, కాటుకవలె పెద్ద శరీరములు గల రాక్షసులతో రాముడు, లక్ష్మణుడు పోరాడారు. రాక్షసనాయకులలో విద్యుజ్జిహ్వ, ధూమ్రాక్ష, దేవాన్తక, నరాన్తక, మహోదర, మహాపార్శ్వ, అతికాయ, మహాబల, కుంభ, నికుంభ, మత్త, మకరాక్ష, అకంపన, ప్రహస్త, వీర, ఉన్మత్తులు మరియు పరాక్రమవంతుడైన కుంభకర్ణుడు వీరు ముఖ్యులు. రాముడు వీరందరిని చంపివేశాడు. లక్ష్మణుడు ఇంద్రజిత్తును (రావణుని కుమారుడు) చంపాడు. రావణుని భుజములు నరికి రాముడు అతనిని చంపాడు.

సీతాం శుద్ధాం గృహీత్వాథ విమానే పుష్పకే స్థితః ।
సవానరః సమాయాతో హ్యయోధ్యాం ప్రవరాం పురీం ॥47॥

సీత అగ్నిప్రవేశం చేసి తనయొక్క పారిశుద్ధ్యమును నిరూపించుకొనిన పిమ్మట రాముడు ఆమెను ఆమోదించాడు. అందరు పుష్పకవిమానమునందు అయోధ్యకు తిరిగి వచ్చారు.

తత్ర రాజ్యం చకారాథ పుత్రవత్పాలయన్ప్రజాః ।
దశాశ్వమేధానాహృత్య గయాశిరసి పాతనమ్ ॥48॥

పిణ్డానాం విధివత్కృత్వా దత్త్వా దానాని రాఘవః ।
పుత్రౌ కుశలవౌ దృష్ట్వా తౌ చ రాజ్యేఽభ్యషేచయత్ ॥49॥

ప్రజలను కన్నబిడ్డల వలె కాపాడుతూ రాముడు రాజ్యపాలన చేశాడు. ఆయన పది అశ్వమేధయాగములు చేసెను. గయాశీర్షమునందు పిండ దానములు, ధార్మికమైన దానములు చేశాడు. తమ కుమారులగు లవకుశలకు రాజ్యపట్టాభిషేకం చేశాడు.

ఏకాదశసహస్రాణి రామో రాజ్యమకారయత్ ।
శత్రుఘ్నో లవణం జఘ్నే శైలూషో భరతః స్థితః ॥50॥

అగస్త్యాదీన్మునీన్నత్వా శ్రుత్వోత్పత్తిఞ్చ రక్షసామ్ ।
స్వర్గం గతో జనైః సార్ధమయోధ్యాస్థైః కృథార్థకః ॥51॥

రాముడు పదకొండువేల సంవత్సరములు రాజ్యపాలన చేశాడు. శత్రుఘ్నుడు 'లవణు'డను రాక్షసుని చంపెను. భరతుడు నాట్యకారుడుగా నిలచాడు. నాట్యశాస్త్రమునకధిపతి అయ్యాడు. రాముడు అగస్త్యుడు మొదలగు ఋషులను పూజించాడు. వారు రామునికి రాక్షసుల యొక్క ఉత్పత్తిని వివరించారు. ఆఖరుకు రాముడు అయోధ్యా పట్టణమందలి ప్రజలందరితో స్వర్గమునకు వెళ్ళాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే రామాయణవర్ణనం నామ త్రిచత్వారాంశదధికశతతమోఽధ్యాయః ॥143॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు రామాయణవర్ణనం అనే పేరుగల నూట నలభైమూడవ అధ్యాయం సమాప్తం.



చతుశ్చత్వారింశదధికశతతమోఽధ్యాయః – నూట నలభైనాల్గవ అధ్యాయం

హరివంశవర్ణనమ్ – హరివంశవర్ణనం

బ్రహ్మోవాచ – బ్రహ్మ చెప్పాడు.

హరివంశం ప్రవక్ష్యామి కృష్ణమాహాత్మ్యముత్తమమ్ ।
వసుదేవాత్తు దేవక్యాం వాసుదేవో బలోఽభవత్ ॥1॥

ధర్మాదిరక్షణార్థాయ అధర్మాది వినష్టయే ।
కృష్ణః పీత్వా స్తనౌ గాఢం పూతనామనయత్ క్షయమ్ ॥2॥

నేను విష్ణుకథను తెలిపెదను. దీని యందు శ్రీకృష్ణుని గొప్పతనం ముఖ్యం. వసుదేవుడు దేవకీదేవి యందు శ్రీకృష్ణుని కుమారునిగా పొందాడు. మరియు బలధర్మమును స్థాపించుటకు, అధర్మమును నాశనం చేయుటకు అవతరించాడు. పూతన అను రాక్షసి యొక్క స్తనములను పిండి, రక్తమును త్రాగి, ఆ రాక్షసిని చంపాడు.

శకటః పరివృత్తోఽథ భగ్నౌ చ యమలార్జునౌ ।
దమితః కాలియో నాగో ధేనుకో వినిపాతితః ॥3॥

శకటాసురుడను రాక్షసుని తల క్రిందులు చేశాడు. (బండి రూపంలో వున్న రాక్షసుడు) యమలార్జునులను చెట్లను కూల్చివేశాడు. కాలీయుడు అను పామును అణిచివేశాడు. ఆవు రూపంలో వున్న ధేనుకుడను రాక్షసుని త్రిప్పి త్రిప్పి కొట్టాడు. విసిరివేశాడు.

ధృతో గోవర్ధనః శైల ఇన్ద్రేణ పరిపూజితః ।
భారావతరణం చక్రే ప్రతిజ్ఞాం కృతవాన్హరిః ॥4॥

రక్షణాయార్జునాదేశ్చ అరిష్టాదిర్నిపాతితః ।
కేశీ వినిహతో దైత్యో గోపాద్యాః పరితోషితాః ॥5॥

శ్రీకృష్ణుడు గోవర్ధనపర్వతమును పైకెత్తగా ఇంద్రుడతనిని గౌరవించాడు. భూభారమును తగ్గించి, అర్జునుడు మొదలగువారిని సంరక్షించాడు. అరిష్టుడు మొదలగు రాక్షసులను సంహరించాడు. కేశి అను రాక్షసిని చంపాడు. అతనితో గొల్లపిల్లలు సంతోషంగా సుఖంగా ఉన్నారు.

చాణూరో ముష్టికో మల్లః కంసో మఞ్చాన్నిపాతితః ।
రుక్మిణీ సత్యభామాద్యా అష్టౌ పత్న్యో హరేః పరాః ॥6॥

షోడశస్త్రీసహస్రాణి అన్యాన్యాసన్మహాత్మనః ।
తాసాం పుత్రాశ్చ పౌత్రాద్యాః శతశోఽథ సహస్రశః ॥7॥

కృష్ణుడు మల్లయుద్ధవిశారదులయిన చాణూరుని, ముష్టికుని చంపాడు. కంసుని తన మంచం మీద నుండి త్రోసివేసి, చంపాడు. శ్రీకృష్ణునకు ఎనిమిది మంది ప్రధానమైన భార్యలు. రుక్మిణి, సత్యభామ మరియు ఇతరులు. వీరు కాకుండా పదహారు వేలమంది గోపికలు ఈయనకు భార్యలు. వీరి కుమారులు, మనుమలు వందల కొలది, వేలకొలది ఉన్నారు.

రుక్మిణ్యాశ్చైవ ప్రద్యుమ్నో న్యవధీచ్ఛమ్బరఞ్చ యః ।
తస్య పుత్రోఽనిరుద్ధోఽభూదుషాబాణసుతాపతిః ॥8॥

ఆయనకు రుక్మిణి వలన ప్రద్యుమ్నుడు అను కుమారుడు కలిగాడు. ప్రద్యుమ్నుడు 'శంబర' అను రాక్షసుని చంపాడు. ప్రద్యుమ్నుని కుమారుడు అనిరుద్ధుడు. ఇతడు ఉష యొక్క భర్త. ఉష బాణాసురుని కుమార్తె.

హరిశఙ్కరయోర్యత్ర మహాయుద్ధం బభూవ హ ।
బాణబాహుసహస్రఞ్చ ఛిన్నం బాహుద్వయో హ్యభూత్ ॥9॥

అనిరుద్ధ ఉషల ప్రేమవిషయంలో హరికి, శివునికి గొప్పయుద్ధం సంభవించింది. ఆ యుద్ధంలో రెండు భుజములు మినహాయించి, వెయ్యి భుజములలో మిగతా భుజములను నరికి వేశాడు.

నరకో నిహతో యేన పారిజాతం జహార యః ।
బలశ్చ శిశుపాలశ్చ హతశ్చ ద్వివిదః కపిః ॥10॥

శ్రీకృష్ణుడు నరకాసురుని కూడా చంపాడు. మరియు పవిత్రమైన పారిజాతవృక్షమును భూమి మీదకు తీసికొని వచ్చాడు. బలుడు, శిశుపాలుడు అను రాక్షసులను, ద్వివిదుడను కోతిని చంపాడు.

అనిరుద్ధాదభూద్వజ్రః స చ రాజా గతే హరౌ ।
సాన్దీపనిం గురుఞ్చక్రే సపుత్రఞ్చ చకార సః ॥
మధురాయాఞ్చోగ్రసేనం పాలనఞ్చ దివౌకసామ్ ॥11॥

అనిరుద్ధుని కుమారుడు వజ్రుడు. అతడు శ్రీకృష్ణుని నిర్యాణానంతరం రాజు అయ్యాడు. ఆయన గురువుగారయిన సాందీపుని కుమారునితో కలియునట్లు చేశాడు. మధురాపట్టణమున ఉగ్రసేనుని రాజుగా చేసి, దేవతల యొక్క రక్షణభారమును వహించాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే హరివంశవర్ణనం నామ చతుశ్చత్వారింశదధికశతతమోఽధ్యాయః ॥144॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు హరివంశవర్ణనం అనే పేరుగల నూట నలబైనాల్గవ అధ్యాయం సమాప్తం.



పఞ్చచత్వారింశదధికశతతమోऽధ్యాయః – నూట నలభై ఐదవ అధ్యాయం

భారతాదివర్ణనమ్ – భారతాదులవర్ణనం

బ్రహ్మోవాచ – బ్రహ్మ చెప్పాడు.

భారతం సంప్రవక్ష్యామి భారావతరణం భువః ।
చక్రే కృష్ణో యుధ్యమానః పాణ్డవాది నిమిత్తతః ॥1॥

నేను సంక్షిప్తంగా మహాభారతకథను వివరిస్తాను. పాండవులు, మిగతావారికొరకు యుద్ధం చేసి శ్రీకృష్ణుడు భూభారమును తగ్గించాడు.

విష్ణునాభ్యబ్జతో బ్రహ్మా బ్రహ్మపుత్రోऽత్రిరత్రితః ।
సోమస్తతో బుధస్తస్మాదూర్వశ్యాఞ్చ పురూరవాః ॥2॥

విష్ణుమూర్తి నాభి కమలంనుండి బ్రహ్మ పుట్టాడు. అత్రి బ్రహ్మ కుమారుడు. సోముడు (చంద్రుడు) అత్రి కుమారుడు. బుధుడు సోముని కుమారుడు. అతనికి ఊర్వశి వలన పురూరవుడు కలిగాడు.

తస్యాయుస్తత్ర వంశేऽభూద్యయాతిర్భరతః కురుః ।
శన్తనుస్తస్య వంశేऽభూద్ గఙ్గాయాం శన్తనోః సుతః ॥3॥

భీష్మః సర్వగుణైర్యుక్తో బ్రహ్మవైవర్తపారగః ॥4॥

అతని కుమారుడు ఆయువు. ఇతని వంశములో యయాతి, భరతుడు, కురువు మరియు శంతనుడు అనువారు పుట్టారు. శంతనునకు గంగాదేవి వలన భీష్ముడు పుట్టాడు. అతడు సుగుణములతో కూడుకొనినవాడు బ్రహ్మవైవర్త పురాణమునందు దిట్ట.

శన్తనోః సత్యవత్యాఞ్చ ద్వౌ పుత్రౌ సమ్బభూవతుః ।
చిత్రాఙ్గదం తు గంధర్వః పుత్రం చిత్రాఙ్గదోऽవధీత్ ॥5॥

శన్తనునికి సత్యవతి అను భార్యయందు ఇద్దరు కుమారులు కలిగారు. మొదటి కుమారుడు చిత్రాంగదుడు. అదే పేరుగల గంధర్వుని వలన చనిపోయాడు.

అన్యో విచిత్రవీర్యోऽభూత్కాశీరాజసుతాపతిః ।
విచిత్రవీర్యే స్వర్యాతే వ్యాసాత్తత్క్షేత్రతోऽభవత్ ॥6॥

ధృతరాష్ట్రోऽమ్బికాపుత్రః పాణ్డురమ్బాలికా సుతః ।
భుజిష్యాయాన్తు విదురో గాంధార్యాం ధృతరాష్ట్రతః ॥7॥

దుర్యోధనప్రధానాస్తు శతసంఖ్యా మహాబలాః ।
పాణ్డోః కున్త్యాఞ్చ మాద్ర్యాఞ్చ పఞ్చ పుత్రాః ప్రజజ్ఞిరే ॥8॥

వేరొక కుమారుడు విచిత్రవీర్యుడు. కాశీరాజు కుమార్తెను వివాహమాడాడు. అతడు గతించిన తరువాత వ్యాసుడు అంబిక యందు ధృతరాష్ట్రుని, అంబాలిక యందు పాండుని కుమారులుగా పొందాడు. మరియు మరియొక దాసియందు విదురుని కన్నాడు. ధృతరాష్ట్రుని వలన గాంధారి పరాక్రమవంతులయిన నూరుగురు పుత్రులను కనింది. అందులో దుర్యోధనుడు ప్రధానుడు. పాండుకు అయిదుగురు కుమారులు తన భార్యలయిన కుంతి, మాద్రిల వలన కలిగారు.

యుధిష్ఠిరో భీమసేనో హ్యర్జునో నకులస్తథా ।
సహదేవశ్చ పఞ్చైతే మహాబలపరాక్రమాః ॥9॥

పాండురాజు యొక్క అయిదుగురు కుమారులు యుధిష్ఠిరుడు, భీమసేనుడు, అర్జునుడు, నకులుడు, మరియు సహదేవుడు. అందరు చాల పరాక్రమవంతులు.

కురుపాణ్డవయోర్వైరం దైవయోగాద్ బభూవ హ ।
దుర్యోధనేనాధీరేణ పాణ్డవాః సముపద్రుతాః ॥10॥

కర్మప్రభావం వలన కౌరవులకు, పాండవులకు విరోధం, పెనుగులాట ఎక్కువయ్యింది. ధైర్యంలేని దుర్యోధనుడు పాండవులను హింసించుట మొదలుపెట్టాడు.

దగ్ధా జతుగృహేం వీరాస్తే ముక్తాః స్వధియామలాః ।
తతస్తదేకచక్రాయాం బ్రాహ్మణస్య నివేశనే ॥11॥

విప్రవేశా మహాత్మానో నిహత్య బకరాక్షసమ్ ॥12॥

లక్క ఇంటికి నిప్పుపెట్టుట చూసి, పాండవులు తమ తెలివితేటలచేత బయటపడ్డారు. పవిత్రహృదయులు, మంచి ఆత్మకలిగిన పాండవులు. బ్రాహ్మణవేషధారులై 'ఏకచక్ర'మను గ్రామమున బ్రాహ్మణుని ఇంట నివసిస్తూ 'బకుడు' అను రాక్షసుని చంపారు.

తతః పాఞ్చాలవిషయే ద్రౌపద్యాస్తే స్వయంవరమ్ ।
విజ్ఞాయ వీర్యశుల్కాన్తాం పాణ్డవా ఉపయేమిరే ॥13॥

వారు పాంచాలరాజ్యమున ద్రౌపదీస్వయంవరం జరుగునని విని పరాక్రమమును, వీర్యమును పణంగా పెట్టి, ఆమెను పొందారు.

ద్రోణభీష్మానుమత్యా తు ధృతరాష్ట్రః సమానమత్ ।
అర్ధరాజ్యం తతః ప్రాప్తా ఇన్ద్రప్రస్థే పురోత్తమే ॥14॥

ద్రోణుని, భీష్ముని అనుమతిని పొంది ధృతరాష్ట్రుడు పాండవులను వెనుకకు రప్పించి, ఇంద్రప్రస్థము రాజధానిగా అర్ధరాజ్యమును యిచ్చాడు. ఇంద్రప్రస్థం ఒక అద్భుతమైన పట్టణం.

రాజసూయం తతశ్చక్రుః సభాం కృత్వా యతవ్రతాః ।
అర్జునో ద్వారవత్యాన్తు సుభద్రాం ప్రాప్తవాన్ప్రియామ్ ।
వాసుదేవస్య భగినీమనుమత్యా మురద్విషః ॥15॥

వారు సమావేశ ప్రాంతమును ఏర్పాటు చేసి. హోమములు యథావిధిగా నిర్వర్తిస్తూ, రాజసూయ యాగమును చేశారు. అర్జునుడు సుభద్రను వివాహమాడాడు. ద్వారకయందు వాసుదేవుని సోదరి అయిన సుభద్రను వివాహమాడుట వలన శ్రీకృష్ణుడు శాశ్వతంగా స్నేహితుడయ్యాడు.

నన్దిఘోషం రథం దివ్యమగ్నేర్ధనురనుత్తమమ్ ।
గాండీవం నామ తద్దివ్యం త్రిషు లోకేషు విశ్రుతమ్ ॥
అక్షయాన్సాయకాంశ్చైవ తథాభేద్యఞ్చ దంశనమ్ ॥16॥

అగ్ని నుండి అతడు నందిఘోషమను దివ్యరథం పొందాడు. ముల్లోకముల యందు ప్రసిద్ధికెక్కిన గాండీవం అను ధనస్సు (విల్లు) ను పొందాడు. ఎడతెరిపి లేకుండా పొందబడు బాణములు, అభేద్యమైన కవచం (చినగనిది) వీటినన్నిటిని పొందాడు.

స తేన ధనుషా వీరః పాణ్డవో జాతవేదసమ్ ।
కృష్ణద్వితీయో బీభత్సురతర్పయత వీర్యవాన్ ॥17॥

ఆ ధనస్సును చేతిలో పట్టుకొని, కృష్ణుని తనకు సహాయంగా తీసుకొని బీభత్సుడు (అర్జునుడు) అగ్నిని పూజించాడు. ఇది అంతయు ఖాండవవనమునందు జరిగింది.

నృపాన్దిగ్విజయే జిత్వా రత్నాన్యాదాయ వై దదౌ ।
యుధిష్ఠిరాయ మహతే భ్రాత్రే నీతివిదే ముదా ॥18॥

అతడు దిగ్విజయయాత్రకు బయలుదేరి, చాలామంది రాజులను ఓడించి, మణిరత్నములను పొందాడు. ఉదారుడు, రాజనీతికోవిదుడు అయిన తన సోదరుడు యుధిష్ఠిరునకు సంతోషంగా వాటినన్నిటిని సమర్పించాడు.

యుధిష్ఠిరోఽపి ధర్మాత్మా భ్రాతృభిః పరివారితః ।
జితో దుర్యోధనేనైవ మాయాద్యూతేన పాపినా ॥19॥

మహానుభావుడైన యుధిష్ఠిరుడు దురదృష్టవశం వలన తన సోదరులతో సహా మోసపూరితమైన జూదము నందు దుర్యోధనుని చేతిలో ఓడిపోయాడు.

కర్ణదుఃశాసనమతే స్థితేన శకునేర్మతే ।
అథ ద్వాదశవర్షాణి వనే తేపుర్మహత్తపః ॥20॥

దుర్మార్గుడయిన దుర్యోధనుడు కర్ణుడు, దుశ్శాసనుడు, శకునితో కలిసి మోసం చేశాడు. తరువాత పాండవులు పన్నెండు సంవత్సరములు అడవులలో కష్టముల పాలై గొప్ప తపస్సు చేశారు.

సధౌమ్యా ద్రౌపదీషష్ఠా మునివృన్దాభిసంవృతాః ।
యయుర్విరాటనగరం గుప్తరూపేణ సంశ్రితాః ॥21॥

వర్షమేకం మహాప్రాజ్ఞా గోగ్రహాదిమపాలయన్ ।
తతో జ్ఞాతాః స్వకం రాష్ట్రం ప్రార్థయామాసురాదృతాః ॥22॥

అడవిలో వారు భార్య ద్రౌపదితోపాటు ధౌమ్యాది మహర్షులను, అనేకమంది బ్రాహ్మణులు, మునులు మొదలగు వారిని కలిశారు. విరాటనగరమునందు వారు మారువేషములలో ఒక సంవత్సరం గడిపారు. ఆవులమందను రక్షిస్తూ, తమ రాజ్యమునకు గుర్తింపు తెస్తూ వచ్చారు. వారు ఆత్రుతతో ప్రార్థింపబడ్డారు.

పఞ్చగ్రామానర్ధరాజ్యాద్వీరా దుర్యోధనం నృపమ్ ।
నాప్తవన్తః కురుక్షేత్రే యుద్ధఞ్చక్రుర్బలాన్వితాః ॥23॥

పూర్తి రాజ్యం ఇవ్వకపోవుట వలన అర్ధరాజ్యమును కోరారు. అదియు ఇవ్వనిచో కనీసం అయిదు గ్రామములను యివ్వమని కోరారు. వారు అదియు పొందలేదు. అందుచే వారు కురుక్షేత్రమునందు తమయొక్క విస్తృతమైన పరివారంతో కలసి యుద్ధం చేయనిశ్చయించారు.

అక్షౌహణీభిః దివ్యాభిః సప్తభిః పరివారితాః ।
ఏకాదశభిరుద్యుక్తా యుక్తా దుర్యోధనాదయః ॥24॥

వీరికి ఏడు అక్షౌహిణుల సైన్యం మరియు కౌరవులకు పదునొకండు అక్షౌహణుల సైన్యం కలదు.

ఆసీద్యుద్ధం సంకులఞ్చ దేవాసురరణోపమమ్ ।
భీష్మః సేనాపతిరభూదాదౌ దౌర్యోధనే బలే ॥25॥

మొట్టమొదట భీష్ముడు దుర్యోధనుని సైన్యమునకు అధిపతిగా ఉన్నాడు. దేవతలకు, రాక్షసులకు మధ్య జరుగుయుద్ధమునకు ఏ మాత్రం తక్కువ కాకుండా ఈ కురుక్షేత్ర యుద్ధం జరుగుచుండినది.

పాణ్డవానాం శిఖండీ చ తయోర్యుద్ధం బభూవ హ ।
శస్త్రాశస్త్రి మహాఘోరం దశరాత్రం శరాశరి ॥26॥

పాండవ సైన్యమునకు శిఖండి అధిపతి. యుద్ధంలో ఆయుధములు ఆయుధములతో ఢీకొన్నాయి. బాణములు బాణములచే ఛేదించబడ్డాయి. ఈ విధంగా పదిరోజులు యుద్ధం జరిగినది.

శిఖండ్యర్జునబాణైశ్చ భీష్మః శరశతైర్యుతః ।
ఉత్తరాయణమీక్ష్యాథ ధ్యాత్వా దేవం గదాధరమ్ ॥27॥

ఉక్త్వా ధర్మాన్బహువిధాంస్తర్పయిత్వా పితౄన్బహూన్ ।
ఆనన్దే తు పదే లీనో విమలే ముక్తకిల్బిషే ॥28॥

అర్జునుడు, శిఖండి వదలిన వందల కొలది బాణములు శరీరమునందు చొచ్చుకొని పోవుటవలన భీష్ముడు క్రిందకు పడిపోయాడు. ఉత్తరాయణపుణ్యకాలమువరకు అతను మరణించుటకు వేచియున్నాడు. గదాధరుని ధ్యానిస్తున్నాడు. ధర్మరాజుకు అనేక ధార్మికవిషయములను బోధించాడు. పితృదేవతలకు తర్పణం ఇచ్చాడు. చివరిగా ఆయన పాపములు లేని పరమాత్మ యందు కలసిపోయాడు. ఆనందపదమును పొందాడు.

తతో ద్రోణో యయౌ యోద్ధుం ధృష్టద్యుమ్నేన వీర్యవాన్ ।
దినాని పఞ్చ తద్యుద్ధమాసీత్పరమదారుణమ్ ॥29॥

యుద్ధం అయిదు రోజులు కొనసాగింది. భయంకరమైన రీతిలో ద్రోణ ధృష్టద్యుమ్నుల మధ్య యుద్ధం కొనసాగినది.

యత్ర తే పృథివీపాలా హతాః పార్థేన సంగరే ।
శోకసాగరమాసాద్య ద్రోణోఽపి స్వర్గమాప్తవాన్ ॥30॥

ఆ అర్జునుని బాణసముద్రమున యుద్ధంలో అనేకమంది రాజులు నశించారు. దుఃఖసముద్రమున మునిగినవాడై చిట్టచివరకు ద్రోణుడు కూడా చనిపోయి స్వర్గమును పొందాడు.

తతః కర్ణో యయౌ యోద్ధుమర్జునేన మహాత్మనా ।
దినద్వయం మహాయుద్ధం కృత్వా పార్థాస్త్రసాగరే ॥
నిమగ్నః సూర్యలోకం తు తతః ప్రాప స వీర్యవాన్ ॥31॥

తరువాత కర్ణుడు నాయకత్వం వహించి అర్జునునితో యుద్ధం చేశాడు. రెండు రోజుల యుద్ధం తరువాత కర్ణుడు అర్జునుని బాణసాగరమునందు మునిగిపోయి సూర్యలోకమును పొందాడు.

తతః శల్యో యయౌ యోద్ధుం ధర్మరాజేన ధీమతా ।
దినార్ధేన హతః శల్యో బాణైర్జ్వలనసన్నిభైః ॥32॥

తరువాత శల్యుడు ధర్మరాజుతో యుద్ధం చేశాడు. కాని మధ్యాహ్నమునకు అతడు ప్రజ్జ్వరిల్లుచున్న బాణములకు చనిపోయాడు.

దుర్యోధనోఽథ వేగేన గదామాదాయ వీర్యవాన్ ।
అభ్యధావత వై భీమం కాలాన్తకయమోపమః ॥33॥

అప్పుడు పరాక్రమవంతుడైన దుర్యోధనుడు గదను పట్టుకొని భీముని మీదకు భయంకరమైన మృత్యుదేవత వలె ఉరికాడు.

అథ భీమేన వీరేణ గదయా వినిపాతితః ।
అశ్వత్థామా గతో ద్రౌణిః సుప్తసైన్యం తతో నిశి ॥34॥

జఘాన బాహువీర్యేణ పితుర్వధమనుస్మరన్ ।
ధృష్టద్యుమ్నం జఘానాథ ద్రౌపదేయాంశ్చ వీర్యవాన్ ॥35॥

శక్తిమంతుడైన భీముని గదతో అతడు చచ్చాడు. అశ్వత్థామ తన తండ్రి అయిన ద్రోణుని మరణమునకు కలత చెంది, యుద్ధభూమికి రాత్రిసమయమున వెళ్ళి, వందల కొలది సైన్యమును చంపాడు. నిద్రిస్తున్న వారిని చంపాడు. అతడు ధృష్టద్యుమ్నుని, ద్రౌపది కుమారులను కూడా చంపాడు.

ద్రౌపద్యాం రుద్యమానాయామశ్వత్థామ్నః శిరోమణిమ్ ।
ఐషికాస్త్రేణ తం జిత్వా జగ్రాహోర్జున ఉత్తమః ॥36॥

ద్రౌపది మిగుల ఏడ్చుచుండగా అర్జునుడు అశ్వత్థాముని శిరస్సున వున్న శిరోమణిని తీసివేశాడు. ఉత్తముడైన అర్జునుడు అశ్వత్థామ గురుపుత్రుడు, బ్రాహ్మణుడు అగుట వలన చంపలేదు. తలను గొరిగి చూడామణిని (శిరోమణిని) తొలగించుట మరణంతో సమానం గదా!

యుధిష్ఠిరం సమాశ్వాస్య స్త్రీజనం శోకసంకులమ్ ।
స్నాత్వా సన్తర్ప్య దేవాంశ్చ పితౄనథ పితామహాన్ ॥37॥

ఆశ్వాసితోఽథ భీమేన రాజ్యఞ్చైవాకరోన్మహత్ ।
విష్ణుమీజేఽశ్వమేధేన విధివద్దక్షిణావతా ॥38॥

అతడు ధర్మరాజును దుఃఖసాగరమున మునిగియున్న వందలాది స్త్రీలను ఓదార్చాడు. భీముని చేత ఓదార్చబడి, ధర్మరాజు స్నానం చేసి పితరులకు, ప్రపితరులకు (తల్లి దండ్రులకు, తాత ముత్తాతలకు) తర్పణములను వదిలాడు. అతడు రాజ్యమును పాలించి, అశ్వమేధయాగయును చేసి, దానధర్మములు చేశాడు.

రాజ్యే పరీక్షితం స్థాప్య యాదవానాం వినాశనమ్ ।
శ్రుత్వా తు మౌసలే రాజా జప్త్వా నామసహస్రకమ్ ॥
విష్ణోః స్వర్గం జగామాథ భీమాద్యైర్భ్రాతృభిర్యుతః ॥39॥

యదువంశనాశనమును గురించి విన్న (వారిలో వారు రోకలి వంటి సాధనంతో మోదుకొని చనిపోవుట విని) ధర్మరాజు విష్ణుసహస్రనామములను స్మరించి, పరీక్షిత్తుని పట్టాభిషిక్తుని చేసి, తన సోదరులతో సహా స్వర్గారోహణం చేశాడు.

వాసుదేవః పునర్బుద్ధః స మోహాయ సురద్విషామ్ ।
దేవాదీనాం రక్షణాయ అధర్మహరణాయ చ ॥40॥

దుష్టానాఞ్చ వధార్థాయ అవతారం కరోతి చ ।
యథా ధన్వన్తరిర్వంశే జాతః క్షీరోదమంథనే ॥41॥

దేవాదీనాం జీవనాయ ఆయుర్వేదమువాచ హ ।
విశ్వామిత్రసుతాయైవ సుశ్రుతాయ మహాత్మనే ॥
భారతాంశ్చావతారాంశ్చ శ్రుత్వా స్వర్గం వ్రజేన్నరః ॥42॥

రాక్షసులను సంహరించుటకు, దేవతలను కాపాడుటకు వాసుదేవుడు బుద్ధుని అవతారం ఎత్తి అధర్మమును పోగొట్టుటకు, దుష్టులను నశింపచేయడానికి అవతరిస్తాడు. ఇరవైయవ మన్వంతరమున పాల సముద్రమును చిలికే సమయమున ఆయన ధన్వన్తరి అవతారం ఎత్తి, విశ్వామిత్రుని కుమారుడైన సుశ్రుతునకు ఆయుర్వేదం మొత్తం బోధించాడు. దేవతలు మొదలగు వారిని జీవింపచేశాడు. ఈ మహాభారతకథను వినిన వారు విష్ణుమూర్తి అవతారములను గూర్చి తెలిసికొనినవారు స్వర్గమును పొందారు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే భారతాదివర్ణనం నామ పఞ్చచత్వారింశదధికశతతమోఽధ్యాయః ॥145॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు భారతాదులవర్ణనం అనే పేరుగల నూట నలబైఐదవ అధ్యాయం సమాప్తం.



షట్చత్వారింశదధికశతతమోஉధ్యాయః - నూట నలబై ఆరవ అధ్యాయం

సర్వరోగనిదానమ్ - సర్వరోగనిర్ణయం

ధన్వన్తరి రువాచ - ధన్వంతరి చెప్పాడు.

సర్వరోగనిదానఞ్చ వక్ష్యే సుశ్రుతతత్త్వతః ।
ఆత్రేయాద్యైర్మునివరైర్యథాపూర్వముదీరితమ్ ॥1॥

ఓ సుశ్రుతా! నేను ఇపుడు ఆత్రేయుడు అను ముని మరియు ఇతరులు తెలిపిన విధంగా నీకు అన్ని రోగనివారణోపాయములూ చక్కగా తెలియజేస్తాను.

రోగః పాప్మా జ్వరో వ్యాధిర్వికారో దుష్టఆమయః ।
యక్ష్మాతఙ్కగదాబాధాః శబ్దాః పర్యాయవాచినః ॥2॥

రోగం, పాప్మ, జ్వరం, వ్యాధి, వికారం, దుష్టం, ఆమయం, యక్ష్మా, ఆతఙ్కం, గద, మరియు బాధ ఇవియన్నియు జబ్బునకు పర్యాయపదాలు.

నిదానం పూర్వరూపాణి రూపాణ్యుపశయస్తథా ।
సంప్రాప్తిశ్చేతి విజ్ఞానం రోగాణాం పఞ్చధా స్మృతమ్ ॥3॥

రోగమును నిర్ధారించుటకు అయిదు ప్రధానమైన అంశములు గలవు. నిదానం (రోగ లక్షణశాస్త్రం), పూర్వరూపం (రోగము ఏ స్థితిలో నున్నది), రూపం (సంజ్ఞలు), ఉపశయం (బాగు చేయుట), సంప్రాప్తి (స్థానమును కనుగొనుట, నివారించుట)

నిమిత్తహేత్వాయతన ప్రత్యయోత్థానకారణైః ।
నిదానమాహుః పర్యాయైః ప్రాగ్రూపం యేన లక్ష్యతే ॥4॥

నిదానం లేక రోగనిర్ధారణశాస్త్రం ఈ క్రింది పదములలో కూడా చెప్తారు. నిమిత్తం (కారణం), హేతువు (పర్యవసానమును కనుగొను), ఆయతనం (రోగ నిర్ధారణ), ప్రత్యయం (నమ్మకం) ఉత్థానకారణం (ప్రేరేపించు కారణం) దీని వలన పూర్వరూపాన్ని గుర్తిస్తారు. రోగం యొక్క యథాస్థితి తెలుస్తుంది.

ఉత్పిత్సురామయో దోషవిశేషేణానధిష్ఠితః ।
లిఙ్గమవ్యక్తమల్పత్వాద్వ్యాధీనాం తద్యథాయథమ్ ॥5॥

పూర్వరూపం అనగా నయం కావలసిన జబ్బు ప్రేరేపించు ఇతర దోషములు లేక అనిశ్చితమైన గుర్తులు కలిగి ఉంటుంది.

తదేవ వ్యక్తతాం జాతం రూపమిత్యభిదీయతే ।
సంస్థానం వ్యఞ్జనం లిఙ్గం లక్షణం చిహ్నమాకృతిః ॥6॥

అనేకమైన సూచనలతో అదే రోగం వుంటే దానిని 'రూపం' అంటారు. దీనికి వేరు పర్యాయపదములు సంస్థానం (నిర్ధారణ) వ్యఞ్జనం (స్పష్టపరుచుట), లిఙ్గం (గుర్తులు), లక్షణం (రోగలక్షణం), చిహ్నం (గుర్తు) ఆకృతి (ఆకారం).

హేతువ్యాధివిపర్యస్త విపర్యస్థార్థకారిణామ్ ।
ఔషధాన్నవిహారాణాముపయోగం సుఖావహమ్ ॥7॥

విద్యాదుపశయం వ్యాధేః స హి సాత్మ్యమితి స్మృతః ।
విపరీతోఽనుపశయో వ్యాధ్యసాత్మ్యేతి సంజ్ఞితః ॥8॥

ఉపశమనమునకు ఉపయోగించే మందులు, నియమిత ఆహారం, రోగియొక్క సాధారణ ప్రవర్తన (అలవాట్లు) ఇవి అన్నియూ రోగనిరోధకములు లేక రోగకారకం లేక విషవిరుద్ధమైన పదార్థములను రూపొందించు శక్తివంతమైన వాటిని ఉపశయం (బాగు చేయునవి) అంటారు. సాత్మ్యం అనునది (గుర్తించుట). దీనికి భిన్నమైనది అనుపశయం (బాగు చేయలేకపోవుట) లేక వ్యాధి ఆసాత్మ్యం (వ్యాధిని నిర్ధారించలేకపోవుట).

యథా దుష్టేన దోషేణ యథా చానువిసర్పతా ।
నిర్వృత్తిరామయస్యాసౌ సమ్ప్రాప్తిర్జాతిరాగతిః ॥9॥

దోషములను నివారించుట వలన రోగమును నిర్మూలించవచ్చును. దోషమునకు కారణం వాయువు, పిత్తం, కఫం సాధారణ నిష్పత్తిలో వుండకపోవుట దీనిని 'సంప్రాప్తి' అంటారు. మిగతా అంశములు 'యతి' 'ఆగతి' అనునవి

సంఖ్యావికల్పప్రాధాన్యబలకాలవిశేషతః ।
సా భిద్యతే యథాత్రైవ వక్ష్యన్తేఽష్టౌ జ్వరా ఇతి ॥10॥

రోగం, రోగనిర్ధారణ ఋతువులలో మార్పు వలన, అవి వచ్చిన స్థితిని బట్టి, దినంలో సమయమును బట్టి, వాటి ప్రాముఖ్యత, వాటి రకముల సంఖ్య మారుతుంది. ఉదాహరణకు ఇపుడు మేము ఎనిమిది రకముల జ్వరములను గురించి చెప్తున్నాము.

దోషాణాం సమవేతానాం వికల్పోఽశాంశకల్పనా ।
స్వాతన్త్ర్యపారతంత్ర్యాభ్యాం వ్యాధేః ప్రాధాన్యమాదిశేత్ ॥11॥

వికల్పం (సందేహం) నందు తెలుపబడిన విధంగా ఒకరోగమునకు మరొక రోగమునకు భేదం తెలియచేయుట. ఇది దూషితమైన కఫ, వాత, పిత్తముల బలహీనతలను బట్టి వుంటుంది. వేర్వేరు రోగములయందు వీటి ప్రాముఖ్యత అవి స్వతంత్రంగా లేక స్వతంత్రం లేకుండా పనిచేయుటను బట్టి వుంటుంది. ఇది రోగమును ప్రేరేపిస్తుంది. ఇవియే ప్రేరణాంశములు.

హేత్వాదికార్త్స్న్యావయవైర్బలాబలవిశేషణమ్ ।
నక్తం దినర్తుర్భుక్తాంశైర్వ్యాధికాలో యథామలమ్ ॥12॥

రోగం యొక్క తీవ్రత అనేకప్రేరక అంశములపై ఆధారపడివుంటుంది. సమయమును బట్టి అనేక పరిణామములతో కూడిన కాలం రాత్రి, పగలు, ఋతువు, భోజనమునకు భోజనమునకు మధ్య విరామము అను వీటిని బట్టి వుంటుంది.

ఇతి ప్రోక్తో నిదానార్థః స వ్యాసేనోపదేక్ష్యతే ।
సర్వేషామేవ రోగాణాం నాదానం కుపితా మలాః ॥13॥

ఈవిధంగా 'నిదానం' అను పదమునకు సంక్షిప్తంగా వివరించాను. తరువాత దీనిని గురించి వివరంగా తెలుపుతాను. సంక్షిప్తంగా తెలుపవలెననిన అన్ని రోగములకు మూలకారణం మూడు దోషములు కఫం, వాతం, పిత్తములందు సమతాస్థితి చెడుట వలననే రోగాలు వస్తాయి.

తత్ప్రకోపస్య తు ప్రోక్తం వివిధాహితసేవనమ్ ।
అహితస్త్రివిధో యోగస్త్రయాణాం ప్రాగుదాహృతః ॥14॥

ఈ దోషములు ప్రకోపించుటకు కారణం ఇష్టంలేని పదార్థములను సేవించుట. అవి మూడురకములు నియతాహారం, మందుల వాడకం మరియు అలవాట్లు (ప్రవర్తన). వీటిని ఇదివరలో తెలిపినాము.

తిక్తోషణకషాయామ్లరూక్షాప్రమితభోజనైః ।
ధావనోదీరణనిశాజాగరాత్యుచ్చభాషణైః ॥15॥

క్రియాభియోగభీ శోక చిన్తావ్యాయామమైథునైః ।
గ్రీష్మాహోరాత్రభుక్త్యన్తే ప్రకుప్యతి సమీరణః ॥16॥

జీవనాధారమైన గాలి (వాయు) వేసవియందు, తెల్లవారుఝామునందు, సాయంకాలమునందు లేక పగలు లేక భోజనానంతరం ప్రకోపిస్తుంది. మితిమీరి తిండిపోతువలె తినుట, చేదు, పులుపు, కషాయం వంటివి, వేడి, ముతక, వేయించిన ఆహార పదార్థములు భుజించుట కూడా కారణం. ఎక్కువగా పరుగెత్తుట, ఎక్కువ బరువులను పైకి ఎత్తుట, రాత్రి ప్రొద్దుపోవువరకు మేల్కొనుట, బిగ్గరగా చప్పట్లు కొట్టుట, అకస్మాత్తుగా వచ్చిపడు నిందలవలన భయం, దుఃఖం వలన వణుకుట, ఆత్రుత ఎక్కువ అగుట, అధికవ్యాయామములు, అధికమైన మితిమీరిన సంభోగం ఇవి అన్నియు వాయువును ప్రకోపిస్తాయి.

పిత్తం కట్వామ్లతీక్ష్ణోష్ణ కటుక్రోధవిదాహిభిః ।
శరన్మధ్యాహ్నరాత్ర్యర్ధ విదాహసమయేషు చ ॥17॥

'పిత్తం' అనునది అధికంగా శీతాకాలమునందు, మధ్యాహ్నం, అర్ధరాత్రి, జీర్ణప్రక్రియ జరుగునపుడు, లేక తీసుకొనిన ఆహారం ఆమ్లయుక్తమగునపుడు ప్రకోపిస్తుంది. ఎక్కువ వేడిగా వున్న పదార్థములను భుజించుట, ఘాటైన, పుల్లని, శరీరంలో మంట పుట్టించే పదార్థాలు తినుట. ఇవి అన్నియు పిత్తం యొక్క ప్రకోపమునకు కారణం. ఎక్కువ కోపం వచ్చుట కూడా పిత్తప్రకోపంవలననే కలుగుతుంది.

స్వాద్వామ్లలవణస్నిగ్ధ గుర్వభిష్యన్దిశీతలైః ।
ఆస్యాస్వప్నసుఖాజీర్ణ దివాస్వప్నాదిబృంహణైః ॥18॥

ప్రచ్ఛర్దనాద్యయోగేన భుక్తమాత్రవసంతయోః ।
పూర్వాహ్ణే పూర్వరాత్రే చ శ్లేష్మా వక్ష్యామి సఙ్కరాన్ ॥19॥

కఫం లేక శ్లేష్మం అనునది మధ్యాహ్నాం సహజంగా ప్రకోపిస్తుంది. రాత్రి పూర్వభాగమునందు వసంత ఋతువునందు, భోజనం చేసిన వెంటనే, కక్కునపుడు, త్రేన్పులు మొదలైనవి ఈ కఫమును వెంబడిస్తాయి. తియ్యని, పుల్లని, అతి ఉప్పుగల, నూనెగల, జిడ్డుగల, జీర్ణంగాని, బరువైన, చాల చల్లని, ఘనపదార్థములు, పప్పు పదార్థములు, ఇవి అన్నియుకూడా పిత్తమును ప్రకోపింపజేస్తాయి. చాలాసేపు ఒకేచోట కూర్చొని పని చేసే అలవాటు, నిద్ర లేకపోవుట, అజీర్ణం, పగలు ఎక్కువసేపు నిద్రించుట, త్రేన్పు మొదలైనవి కూడా ఇతర కారణములు.

మిశ్రీభావాత్సమస్తానాం సన్నిపాతస్తథా పునః ।
సంకీర్ణజీర్ణవిషమవిరుద్ధాద్యశనాదిభిః ॥20॥

సన్నిపాతం అపక్రమంలోనున్న మూడింటి వల్ల కలుగుతుంది. (అనగా కఫం, పిత్తం, వాతం) ఇంకను అనేక కారణములు కలవు. రకరకములుగా విభజించబడిన మిశ్రిత ఆహారం భుజించుట, సకాలంలో తినని ఆహారం, పొసగని, తగని ఆహారం, అజీర్ణం సన్నిపాతమునకు కారణములు.

వ్యాపన్నమద్యపానీయ శుష్కశాకామమూలకైః ।
పిణ్యాకమృత్యవసర పూతిశుష్కకృశామిషైః ॥21॥

పులిసిన పానీయములు, కల్లు, ఎండిపోయిన కూరలు, ఆకు, పచ్చి ముల్లంగి మొదలుగువీ, ఇంగువ, దిబ్బరొట్టెలు (నూనెతో చేసినవి) వేయించిన లేక పచ్చి మాంసం ఇవి అన్నియు పై దోషములను ప్రేరేపిస్తాయి.

దోషత్రయకరైస్తైస్తైస్తథాన్నపరివర్తతః ।
ధాతోర్దుష్టాత్పురో వాతాగ్రహావేశవిప్లవాత్ ॥22॥

అకస్మాత్తుగా ఆహారంలో మార్పు కూడా వీటిని ప్రేరేపిస్తుంది. శరీరం సప్త ధాతువులను ప్రవర్తింపచేసే ప్రబల వాయువుతో కూడిఉంటుంది. (స్రావములు, రక్తం, మాంసం, కొవ్వు, ఎముకలు, అస్థి మరియు వీర్యం వీటిని ఏడు (సప్త) ధాతువులు అంటారు) వీటిలో ఏర్పడిన అసమానతల వలన సన్నిపాతం వస్తుంది.

దుష్టమాన్నైరతిశ్లేష్మగ్రహైర్జన్మర్క్షపీడనాత్ ।
మిథ్యాయోగాచ్చ వివిధాత్పాపానాఞ్చ నిషేవణాత్ ॥
స్త్రీణాం ప్రసవవైషమ్యాత్తథా మిశ్రోపచారతః ॥23॥

ప్రతిరోగమితి కృద్ధా రోగవిధ్యనుగామినః ।
రసాయనం ప్రపద్యాశు దోషా దేహే వికుర్వతే ॥24॥

ఆహారం బాగుగా వండక, అనేక విధములుగా పాడయిపోయి, విచక్షణా రహితంగా పైత్యరసమును తయారుచేసే పదార్థములను తినినను, రోగనివారణపద్ధతి సకాలంలో లేకపోవుట వలన, తగిన విధంగా రోగనివారణ చేయకపోవుట వలన, అనేకమైన పాపకృత్యములు చేయుటవలన, అపకారం చేయు నక్షత్రములుండుట వలన సన్నిపాతం సంభవిస్తుంది. స్త్రీల యందు ప్రసవమునకు ముందు తగిన జాగ్రత్తలు తీసికొనకపోవుట వలన సన్నిపాతం సంభవిస్తుంది. ఒకప్పుడు వీర్యవృద్ధి కారకములయిన మందులను తీసికొనుట వలన కూడా ఈ సన్నిపాతం వస్తుంది. రోగప్రకృతిని బట్టి, రసాయనిక మార్పులను బట్టి చాల రకముల జబ్బులు సంభవిస్తాయి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే సర్వరోగనిదానం నామ షట్ చత్వారింశదధికశతతమోధ్యాయః ॥146॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు సర్వరోగనిర్ణయం అనే పేరుగల నూట నలబై ఆరవ అధ్యాయం సమాప్తం.



సప్తచత్వారింశదధికశతతమోఽధ్యాయః - నూట నలబై ఏడవ అధ్యాయం

జ్వరనిదానాదికమ్ - జ్వరనిదానం

ధన్వన్తరి రువాచ - ధన్వంతరి చెప్పాడు.

వక్ష్యే జ్వరనిదానం హి సర్వజ్వరవిబుద్ధయే ।
జ్వరో రోగపతిః పాప్మా మృత్యురాజోఽశనోఽన్తకః ॥
క్రుద్ధదక్షాధ్వరధ్వంసి రుద్రోర్ధ్వనయనోద్భవః ॥1॥

నేను ఇపుడు జ్వరం యొక్క నిర్ధారణశాస్త్రమును అన్ని రకముల జ్వరములను సమగ్రంగా తెలిసికోవడానికి వివరిస్తాను. ప్రకోపించిన శివుడు దక్షుని యాగమును నాశనం చేసే సమయమున క్రోధంతో తన మూడవ కంటిని తెరిచాడు. నుదుట వున్న ఆ కంటిని తెరుచుట వలన జ్వరం పుట్టినది. వైద్యపరిభాషయందు దీనిని 'రోగపతి' (రోగములకు ప్రభువు) అంటారు. దీనికి పాప్మ, మృత్యురాజం, అశనం, అంతకం (అంతమొందించు వాడు) అనునవి పర్యాయపదములు కలవు.

తత్సన్తాపో మోహమయః సన్తాపాత్మాపచారజః ।
వివిధైర్నామభిః క్రూరో నానాయోనిషు వర్తతే ॥2॥

పాకలో గజేష్వభితాపో వాజిష్వలర్కః కుక్కురేషు ।
ఇన్ద్రమదో జలదేష్వప్సు నీలికా జ్యోతిరోషధీషు భూమ్యామూషరో నామ ॥3॥

ఇది అనారోగ్యప్రవర్తన వలన కలుగుతుంది. ఇది సన్నిపాతమును కలిగిస్తుంది. స్పృహ లేకుండుట, పీడించుతున్న ఉష్ణోగ్రత, ఇటువంటి క్రూరమైన బాధ అన్నిరకముల జంతువులలోను కనబడుతుంది. అచేతన పదార్థములందు కూడా యిలా జరుగుతుంది. ఏనుగులయందు ఈ రోగమును 'పాకల', కూటపాకల' లేక 'హస్తి వాతజ్వర'మంటారు. గుర్రములలో 'అభితాప'మంటారు. కుక్కలయందు 'అలర్క'మంటారు. మేఘములందు 'ఇంద్రమదం', నీటియందు 'నీలిక', మూలికలయందు 'జ్యోతిస్', నేల యందు 'ఊషర'మంటారు.

హృల్లాసశ్ఛర్దనం కాసః స్తమ్భః శైత్యం త్వగాదిషు ।
అఙ్గేషు చ సముద్భూతాః పీడకాశ్చ కఫోద్భవే ॥4॥

కఫం యొక్క అస్తవ్యస్తత వలన కొన్ని గుర్తులు కనబడుతాయి. అవి ఎక్కువ దగ్గు వచ్చుట, డోకు వచ్చినట్లు అనిపించుట, పడిశెం (జలుబు), బిర్రబిగుసుకొనిపోవుట (శరీరం) శరీరం గట్టిగా వుండుట (కరుకుగా) చర్మం చల్లబడుట, ప్రతి అవయవం నొప్పిగా వుండుట ఇవి గుర్తులు.

కాలే యథాస్వం సర్వేషాం ప్రవృత్తిర్వృద్ధిరేవ వా ।
నిదానోక్తానుపశయో విపరీతో యథాపి వా ॥5॥

రోజులు గడిచిన కొలది ఈ గుర్తులు పనిచేస్తూ వృద్ధి చెందుతాయి. సరియైన చికిత్స అందించకపోవుట లేక విరుద్ధమైన చికిత్సను కొనసాగించుట వలన ఇది ప్రేరేపించబడుతుంది.

అరుచిశ్చావిపాకశ్చ స్తమ్భమాలస్యమేవ చ ।
హృద్దాహశ్చ విపాకశ్చ తన్ద్రా చాలస్యమేవ చ ॥
వస్తివిమర్దావనయా దోషాణామప్రవర్తనమ్ ॥6॥

లాలాప్రసేకో హృల్లాసః క్షున్నాశో రసదం ముఖమ్ ।
స్వచ్ఛముష్ణగురుత్వఞ్చ గాత్రాణాం బహుమూత్రతా॥
న విజీర్ణం న చ మ్లానిర్జ్వరస్యామస్య లక్షణమ్ ॥7॥

ఆమజ్వరం యొక్క లక్షణములు, చిహ్నములు (మలబద్ధకం వలన కలుగు జ్వరం) ఏవనగా ఆకలి లేకుండుట, అజీర్ణం, శరీరం బిరుసుగా వుండుట, బద్ధకం, గుండెలో మండుచున్నట్లు అనిపించుట, రోగ లక్షణములలో తిరిగిపడుట, మైకం కమ్ముట, ఆయాసం, బాగా నలగ గొట్టినట్లుండుట, కఫం, పిత్తం, వాతం సరిగా వుండకపోవుట, చొంగకారుట, విపరీతమైన దగ్గు, ఆకలి లేకపోవుట, నోటిలో తియ్యగా వుండునట్లు తడి, శరీరం నిగనిగలాడుట, ఉష్ణోగ్రత, అవయములు బరువెక్కుట, అధికంగా మూత్ర విసర్జనం, అరగకపోవుట, లేక ఉత్తగా వుండుట ఇవి అన్నియు ఈ జ్వరం యొక్క లక్షణములు.

క్షుత్క్షామతా లఘుత్వఞ్చ గాత్రాణాం జ్వరమార్దవమ్ ।
దోషప్రవృత్తిరష్టాహాన్నిరామజ్వరలక్షణమ్ ॥
యథా స్వలిఙ్గం సంసర్గే జ్వరసంసర్గజోఽపి వా ॥8॥

నిరామజ్వరము నందు (మలబద్దకం లేని జ్వరమునందు) ఆకలి వలన కృశించుట, అవయవములన్నియు తేలికగా వుండుట, ఉష్ణోగ్రత తగ్గుట, ఎనిమిది రోజులలో జ్వరం మరల తిరుగుపెట్టుట ఇవి అన్నియు చిహ్నములు. వేర్వేరు రకముల జ్వరములు వస్తే వాటివాటి లక్షణములు తెలుస్తూ ఉంటాయి.

శిరోర్తిమూర్ఛావమిదేహదాహకణ్ఠాస్య శోషావపి పర్వభేదాః ।
ఉన్నిద్రతా సమ్భ్రమరోమహర్షా జృంభాతివాక్త్వం పవానాత్సపిత్తాత్ ॥9॥

'వాయువు' పిత్తం కలిసినపుడు ఒకరకమైన జ్వరం వస్తుంది. అపుడు ఈ క్రింది గుర్తులు కనబడుతాయి. తలనొప్పి, మూర్ఛ, డోకు వచ్చుట, మండుచున్నట్లు అనిపించుట (శరీరంలో మంట), గొంతు పాడుపోవుట, దాహం, నోరుపొడి పోవుట, కీళ్ళు నెప్పులు, నిద్ర లేకపోవుట, సంభ్రమం, గగుర్పాటు (రోమములు), ఆవలింపులు, పిచ్చిగా మాట్లాడుట ఇవి రోగలక్షణములు.

తాపహాన్యరుచిపర్వశిరోక్షిక్షీణశ్వాస బహుకాసవివర్ణాః ।
శీతజాడ్యతిమిరభ్రమితన్ద్రా శ్లేష్మవాతజనిత జ్వరలిఙ్గమ్ ॥10॥

శ్లేష్మ 'వాయు' వులు అస్తవ్యస్తంగా వుంటే (సరిగా లేకపోతే) ఈ క్రింది చిహ్నములు కనిపిస్తాయి. ఉష్ణోగ్రత పడిపోవుట, ఆకలి లేకపోవుట, కీళ్ళ నెప్పులు, తలనొప్పి, శ్వాస తీసుకొనుటకు కష్టమగుట, తరచుగా దగ్గు వచ్చుట, శరీరం (చర్మం) రంగు మారుట, ముఖం పాలిపోవుట, సోమరిపోతుతనం, చలిగావుండుట, చీకటి అనిపించుట, తల తిరుగునట్లు అనిపించుట, ఆయాసం. ఇవి అన్నియు రోగలక్షణములు.

శీతస్తమ్భ స్వేద దాహావ్యవస్థాస్తృష్ణా కాసః శ్లేష్మపిత్తప్రవృత్తిః ।
మోహస్తన్ద్రా లిప్తతిక్తాస్యతా చ జ్ఞేయం రూపం శ్లేష్మపిత్తజ్వరస్య ॥11॥

శ్లేష్మం, పిత్తం సరిగా లేనప్పుడు వచ్చు జ్వరలక్షణములు:– చలి, కరుకుగా పొడిగా చర్మముండుట, అధికమైన చెమట, శరీరం మండునట్లు వుండుట, నిలకడలేకుండుట, దాహం, దగ్గుట, పైత్యరసం, కఫం, మూర్ఛపోవుట, మైకం (నిద్దరమత్తు), చొంగకారుడు (అధికంగా ఉమ్మి కారుట) ఇవి అన్నియు రోగ లక్షణములు.

సర్వజో లక్షణైః సర్వైర్దాహోఽత్ర చ ముహుర్ముహుః ।
తద్వచ్ఛీతం మహానిద్రా దివాజాగరణం నిశి ॥12॥

కఫ, వాత, పిత్తములన్నియు అస్తవ్యస్తంగా వుండి జ్వరం వచ్చినపుడు దానిని "సన్నిపాత జ్వరం లేక అభిన్యాస జ్వరం" అంటారు. పైన తెలిపిన రోగలక్షణములే కాక క్రింది లక్షణములు కూడా కనబడుతాయి. శరీరం మండుచున్నట్లు వుండుట, చలీ వేడి ఒకదాని తరువాత ఒకటిగా వచ్చుట. తలతిరుగుట, పగటి నిద్ర, రాత్రి జాగరణ ఇవి అదనపు లక్షణములు.

సదా వా నైవ వా నిద్రా మహాస్వేదో హి నైవ వా ।
గీతనర్తనహాస్యాదిః ప్రకృతేహా ప్రవర్తనమ్ ॥13॥

రోగి పూర్తిగా నిద్రపోతాడు. లేక అసలు నిద్రపోడు. ఒకప్పుడు రోగికి ఎక్కువగా చెమట పట్టుతుంది. ఒకప్పుడు అసలు చెమట పట్టదు. అతడు పాటలు పాడుట, నృత్యం చేయుట, మరియు నవ్వుట మొదలుగు పనులు చేయును. సహజంగా శరీరం తన పనులు చేయలేకపోతుంది.

సాశ్రుణీ కలుషీ రక్తే భుగ్నే లులితపక్ష్మణీ ।
అక్షిణీ పిణ్డికాపార్శ్వ శిరః పర్వాస్థిరుగ్భ్రమః ॥14॥

కళ్ళు ఎరుపు ఎక్కుట, గుంటలు పోయి లోతుగా వుండు కళ్ళు, కన్నీళ్ళు కలిగియుండుట కనురెప్పలు వాలిపోవుట, పిక్కలు, పక్కలు, కీళ్ళు, తల మరియు ఎముకలలో బాధ కలుగుచుండును. తల తిరుగతున్నట్లు కళ్ళు తిరుగుతున్నట్లు వుంటుంది.

సస్వనౌ సరుజౌ కర్ణౌ మహాశీతో హి నైవ వా ।
పరిదగ్ధా ఖరా జిహ్వా గురుస్రస్తాంగసంధితా ॥15॥

చెవులు మోతలు, చెవిపోటు, చాల చలిగా వుండుట, లేక అసలు చలి లేకుండుట, ఒకదాని వెంబడి ఒకటి జరుగును. నాలుక మండుట లేక గరుకుగా వుండుట, కీళ్ళు చురచురమని మండుట, తేలికగా లేక బరువుగా కలబడుట.

ష్ఠీవనం రక్తపిత్తస్య లోఠనం శిరసోఽతి తృట్ ।
కోష్ఠానాం శ్యావర్తక్తానాం మణ్డలానాఞ్చ దర్శనమ్ ॥16॥

రక్తపుచారలతో కూడిన పిత్తసంబంధపదార్థం క్రక్కుతుంది. తల తలక్రిందులయినట్లు వుండుట, తలతిరుగుట, అధికమైన దాహం, గదులు చీకటిగా కనబడుట మరియు గోధుమ రంగులో కనబడుట, కళ్ళముందర వుంగరములు లాగ కనిపించుట జరుగుతుంది.

హృద్వ్యథా మలసంసర్గః ప్రవృత్తి ర్వాల్పశోఽతి వా ।
స్నిగ్ధాస్యతా బలభ్రంశః స్వరసాదః ప్రలాపితః ॥17॥

దోషపాకశ్చిరం తన్ద్రా ప్రతతం కణ్ఠకూజనమ్ ।
సన్నిపాతమభిన్యాసం తం బ్రూయాచ్చ హతౌజసమ్ ॥18॥

గుండెలో నొప్పి, పలుచని విరేచనములు లేక కొద్దికొద్దిగా మలం వెలువడుట, ముఖం చల్లగా వుండుట, బలహీనత, మాటపోవుట, తెలివి తప్పిన స్థితి. ఈ దోషములు అధికమగుట, ఎక్కువసేపు నిద్రమత్తు, గొంతులో గరగరమనుట, ఇవి సన్నిపాతజ్వరం లేక అభిన్యాసజ్వర లక్షణములు. శరీరంలో వున్న మొత్తం సజీవత్వం ఖర్చు అయిపోతుంది.

వాయునా కణ్ఠరుద్ధేన పిత్తమన్తః సుపీడితమ్ ।
వ్యవాయిత్వాచ్చ సౌఖ్యాచ్చ బహిర్మార్గం ప్రపద్యతే ॥
తేన హారిద్రనేత్రత్వం సన్నిపాతోద్భవే జ్వరే ॥19॥

'వాయు' అను దోషం గొంతకలో జరుగు పైత్యరస ఉత్పత్తిని అణిచివేస్తూ, బయటకు వచ్చుటకు సహజసిద్ధమైన దాని వ్యాపకప్రభావమును కనబరుస్తుంది. అందువలన సన్నిపాతజ్వరం సోకిన రోగియొక్క కళ్ళు పసుపుపచ్చగా వుంటాయి.

దోషే వివృద్ధే నష్టేఽగ్నౌ సర్వసంపూర్ణలక్షణః ।
సన్నిపాతజ్వరోఽసాధ్యః కృచ్ఛ్రసాధ్యస్తతోఽన్యథా ॥20॥

సన్నిపాతజ్వరమునందు దోషములన్నియు అధికంగా ప్రేరేపింపబడితే, జీర్ణాశయముయొక్క పనిని చెరుపుతున్నప్పుడు ఈ వ్యాధిని బాగుచేయలేము. ఇతర రకములయిన సన్నిపాతజ్వరములను అతికష్టం మీద నయం చేయవచ్చు.

అన్యత్ర సన్నిపాతోత్థం యత్ర పిత్తం పృథక్ స్థితమ్ ।
త్వచి కోష్ఠే చ వా దాహం విదధాతి పురోఽను వా ॥21॥

వేరొక రకమైన సన్నిపాతజ్వరమునందు పిత్తదోషం ప్రత్యేకంగా వుండి చర్మం మండుచున్నట్లు అనిపిస్తుంది. ముఖ్యంగా కడుపు చిన్నప్రేవులయందు మంట అనిపిస్తుంది. జ్వరమునకు ముందుగాని, తరువాత గాని యిట్లు జరుగుతుంది.

తద్వద్వాతకఫే శీతం దాహాదిర్దుస్తరస్తయోః ।
శీతాదౌ తత్ర పిత్తేన కఫే స్యన్దితశోషితే ॥22॥

పిత్తే శాంతేఽథ వై మూర్ఛా మదస్తృష్ణా చ జాయతే ।
దాహాదౌ పునరన్తేషు తన్ద్రాలస్యే వమిః క్రమాత్ ॥23॥

వాయువు వలన, కఫం వలన, ఏర్పడిన సన్నిపాతజ్వరం ఈ క్రింది లక్షణములు కలిగిఉంటుంది. చలి, మండుట ఇవి విపరీతంగా వుంటుంది. కఫం పలుచగా వుండి, పిత్తంతో కలసి ఎండిపోయినపుడు తరువాత పిత్తం అణిగిపోయినపుడు, మూర్ఛ, మత్తు, దాహం మొదలుగునవి వస్తాయి. మండుచున్నట్లు అగుపడుట, నిద్రమత్తు ప్రారంభదశలో వుంటుంది. చివరిదశలో ఆయాసం, డోకు వచ్చుట జరుగుతుంది.

ఆగన్తురభిఘాతాభిషఙ్గ శాపాభిచారతః ।
చతుర్ధా తు కృతః స్వేదో దాహాద్యైరభిఘాతజః ॥24॥

'ఆగన్తు' అను జ్వరం (ప్రధానమైన కారణం లేకుండా వచ్చునది) నాలుగు రకములు: 1) దెబ్బ తగులుట వలన, గాయముల వలన, (2) ఒకరికొకరు గ్రుద్దుకొనుట వలన, (3) శాపం వలన (4) హింసాత్మకమైన హోమకర్మల వలన. కాలి గాయములయి జ్వరం వచ్చినా, మరుగుచున్న నీరు మీదపడి జ్వరం వచ్చినా ఆ జ్వరమును అభిఘాతజమంటారు. ఇది మొదటిరకం.

శ్రమాచ్చ తస్మిన్పవనః ప్రాయో రక్తం ప్రదూషయన్ ।
సవ్యథాశోకవైవర్ణ్యం సరుజం కురుతే జ్వరమ్ ॥25॥

శక్తి లేక జ్వరం వచ్చినా, 'వాయు'వను లక్షణం రక్తమును అపరిశుభ్రం చేస్తుంది, పాలిపోవుట,ఉష్ణోగ్రత ఎక్కువ అగుట, వాపు మొదలగునవి వస్తాయి.

గ్రహావేశౌషధివిషక్రోధభీశోకకామజః ।
అభిషఙ్గ గ్రహోఽప్యస్మిన్నకస్మాద్ధాసరోదనే ॥26॥

అపకారంచేసే గ్రహములు, నిద్రను కలుగచేయు మందులు, విషపదార్థములు. కోపం, భయం (దిగులు), దుఃఖం మరియు ప్రేమ ఇవి అన్నియు జ్వరకారణములు. వీటినన్నిటిని సాధారణ జ్వరములుగా విభజించవచ్చు. అకస్మాత్తుగా బిగ్గరగా నవ్వుట, ఏడ్చుట జ్వరమునకు ప్రధాన లక్షణములు.

ఓషధిగంధజే మూర్ఛా శిరోరుగ్వమథుః క్షయః ।
విషాన్మూర్ఛాతిసారశ్చ శ్యావతా దాహకృద్ భ్రమః ॥27॥

మూలికలు, నిద్రమాత్రలు పీల్చుట వలన జ్వరం వస్తుంది. దీని లక్షణములు సొమ్మసిల్లుట (మూర్ఛపోవుట), డోకులు, తలనొప్పి, పడిసెం ఇవి ముఖ్య లక్షణములు. విషం వలన మూర్ఛ, విరేచనములు, చీకటి, చర్మం రంగుమారుట, మండుతున్నట్లు వుండుట, తలతిరుగుట మొదలగు లక్షణములు కనబడుతాయి.

క్రోధాత్కమ్పః శిరోరుక్ చ ప్రలాపో భయశోకజే ।
కామాద్భ్రమోఽరుచిర్దాహో హ్రీనిద్రాధీర్ధృతిక్షయాః ॥28॥

కోపం వలన వచ్చే జ్వరం వణుకుటను, తలనొప్పిని లక్షణములు కలిగిఉంటుంది. ప్రేలాపన వలన, భయం వలన, దుఃఖం వలన ఈ జ్వరం అధికమౌతుంది. కామం వలన, ప్రేమవలన వచ్చిన జ్వరం తల తిరుగుట, ఆహారం రుచించకపోవుట, మండుతున్నట్లు (శరీరం) అనిపించుట, ఎక్కువ సిగ్గు, నిద్ర లేకుండుట దృఢత్వం లేకుండుట, (మనస్సు నిలకడ లేకుండుట) ధైర్యం లేకుండుట మొదలగు లక్షణములు కలిగి ఉంటుంది.

గ్రహాదౌ సన్నిపాతస్య రూపాదౌ మరుతస్తయోః ।
కోపాత్కోపేఽపి పిత్తస్య యౌ తు శాపాభిచారజౌ ॥29॥

దుష్టగ్రహముల ప్రభావం సన్నిపాతజ్వరంలో వలె వాయుపిత్తములయొక్క ప్రేరణ వలన జరుగుతుంది. శాపనార్థముల వలన, క్షుద్రమన్త్రముల వలన వచ్చు జ్వరములు చాల బాధాకరముగను, సహించలేనివిగా వుంటాయి. మంత్రం, మన్త్రోచ్ఛారణం (క్షుద్ర మంత్రములు) చేయుట వలన రోగి ఎక్కువగా పీడింపబడతాడు.

సన్నిపాతజ్వరౌ ఘోరౌ తావసహ్యతమౌ మతౌ ।
తత్రాభిచారికైర్మన్త్రైః హూయమానశ్చ తప్యతే ॥30॥

సన్నిపాత జ్వరం క్షద్రమంత్రం ఉచ్చారణ వలన సహించజాలనిదిగా వుంటుంది. రోగిని చాలా పీడిస్తుంది.

పూర్వంశ్చేతస్తతో దేహస్తతో విస్ఫోటదిగ్ధ్రమైః ।
సదాహమూర్ఛాగ్రస్తస్య ప్రత్యహం వర్ధతే జ్వరః ॥31॥

శరీరంపై అక్కడక్కడ బొబ్బలు కనబడతాయి. రోగికి తల తిరుగుతూ ఉంటుంది. చివరిలో మండుతున్నట్లు అనిపించుట, స్పృహ లేకుండుట వుంటాయి. ఈ జ్వరం రోజురోజుకు అధికమౌతుంది.

ఇతి జ్వరోఽష్టధా దృష్టః సమాసాద్ ద్వివిధస్తు సః ।
శరీరో మానసః సౌమ్యస్తీక్ష్ణోఽన్తర్బహిరాశ్రయః ॥32॥

ప్రాకృతో వైకృతః సాధ్యోఽసాధ్యః సామో నిరామకః ।
పూర్వం శరీరే శారీరే తాపో మనసి మానసే ॥33॥

అటువంటి జ్వరములు ఎనిమిది రకములు. సంగ్రహంగా అవి రెండు రకములు శారీరకములు, మానసికములు. నెమ్మదియైన, తీవ్రమైన, అంతరంగమైన, బహిరంగమైన ప్రకృతి సిద్ధమైన, ప్రకృతి విరుద్ధమైన, సాధ్యమైన, అసాధ్యమైన, ముదిరిన, ముదరని (జ్వరము), మొదటిరకం జ్వరం, శరీరకజ్వరం, రెండవ రకం శారీరకజ్వరం.

పవనైర్యోగవాహిత్వాచ్ఛీతం శ్లేష్మయుతే భవేత్ ।
దాహః పిత్తయుతే మిశ్రం మిశ్రేఽన్తః సంశ్రయే పునః ॥34॥

జ్వరేఽధికం వికారాః స్యురన్తః క్షోభో మలగ్రహః ।
బహిరేవ బహిర్వేగే తాపోఽపి చ స సాధితః ॥35॥

వాయువు, కఫం రెండు కలసి వున్నపుడు చలి కలుగుతుంది. వాయువు పిత్తంతో కలసినపుడు మండుతున్నట్లు వుంటుంది (శరీరం). ఈ రెండు దోషముల మిశ్రితమై యున్నపుడు లోపల జ్వరం లోపలిశక్తి క్షీణించుట మరియు మలబద్ధకం వుంటుంది. బయటకు జ్వరం అగుపడితే విరేచనములు కలుగుతాయి. ఈ జ్వరమును నయం చేయవచ్చు.

వర్షాశరద్వసన్తేషు వాతాద్యైః ప్రాకృతః క్రమాత్ ।
వైకృతోఽన్యః స దుఃసాధ్యః ప్రాయశ్చ ప్రాకృతోఽనిలాత్ ॥36॥

వాయువు యొక్క అస్తవ్యస్తం వలన వర్షాకాలమునందు వచ్చు జ్వరం ప్రాకృతికం. ఈ జ్వరమును నయం చేయలేము. పిత్త, శ్లేష్మం వలన వర్షాకాలంలో జ్వరములను వైకృతములు అంటారు. వీటిని కూడా నయం చేయుట కష్టం. శీతాకాలంలో వచ్చు జ్వరం పిత్తముయొక్క అసమానత వల్ల కలుగుతుంది.

వర్షాసు మారుతో దుష్టః పిత్తశ్లేష్మాన్వితం జ్వరమ్ ।
కుర్యాచ్చ పిత్తం శరది తస్య చానుబలః కఫః ॥37॥

తత్ప్రకృత్యా విసర్గాచ్చ తత్ర నానాశనాద్భయమ్ ।
కఫో వసన్తే తమపి వాతపిత్తం భవేదను ॥38॥

వర్షాకాలమునందు కఫం ప్రాకృతం అయినపుడు జ్వరం వస్తుంది. లేనిచో అది వైకృతం ఔతుంది. ప్రకృతికి భిన్నమైన రోగములను నయం చేయుట కష్టం. వాయువు ప్రకోపించి పిత్త కఫములతో కలసిన వర్షాకాలంలో జ్వరం వస్తుంది. శీతాకాలంలో పిత్తం ప్రకోపించి జ్వరమును కఫం యొక్క సహాయంతో కలుగజేస్తుంది. ఈ జ్వరం యొక్క స్వభావమును బట్టి, అది వచ్చు విధానమును బట్టి, లంఖణం వుండుట వలన దోషం లేదు. వాయు పిత్తముల సహాయముతో కఫం వసంత కాలంలో జ్వరమును పుట్టిస్తుంది.

బలవత్స్వల్పదోషేషు జ్వరః సాధ్యోఽనుపద్రవః ।
సర్వథా వికృతజ్ఞానే ప్రాగసాధ్య ఉదాహృతః ॥39॥

తక్కువ దోషములున్న బలవంతులయందు జ్వరం అంతగా బాధించదు. అందుచే జ్వరమును నయం చేయవచ్చును. అన్ని దోషములు కలసి ప్రకోపిస్తే అట్టి జ్వరమును నయం చేయుట కష్టం.

జ్వరోపద్రవతీక్ష్ణత్వమాన్ద్యాగ్నిర్బహుమూత్రతా ।
న ప్రవృత్తిర్న విజీర్ణా న క్షుత్సామజ్వరాకృతిః ॥40॥

ఆమజ్వరం యొక్క ప్రధానలక్షణం జఠరాగ్ని పనిచేయకపోవుట, అతిమూత్రవిసర్జన, జీర్ణాశయం, మలవిసర్జకావయవం సరిగా పని చేయకపోవుట, ఆకలి లేకపోవుట.

జ్వరవేగోఽధికస్తృష్ణా ప్రలాపః శ్వసనం భ్రమః ।
మలప్రవృత్తిరుత్క్లేశః పచ్యమానస్య లక్షణమ్ ॥41॥

'పచ్యమాన'మను జ్వరం యొక్క లక్షణములు. జ్వరం యొక్క తీవ్రత, అవ్యాతమైన దాహం, తనకు తెలియకుండా ప్రేలుట, సన్నిపాతం (తెలివి తప్పిన స్థితి) వేగంగా శ్వాస పీల్చుట, తల తిరుగుట, నీళ్ళ విరేచనములు మరియు తీవ్రమైన నొప్పి వుంటుంది.

జీర్ణతామవిషర్యాసాత్సప్తరాత్రఞ్చ లఙ్ఘనమ్ ।
జ్వరః పఞ్చవిధః ప్రోక్తో మలకాలబలాబలాత్ ॥42॥

అజీర్ణమైన 'ఆమ' పదార్థమును బయటకు తీసివేసి, జీర్ణావస్థను మరల నెలకొల్పవచ్చు. ఈ రకం వ్యవస్థ యందు ఒక ఏడు రోజులు లంఖణం హితకరం. దోషములను వాటి అస్తవ్యస్థతను బట్టి అయిదు రకములుగా విభజించవచ్చు. ఎంత సమయమునకు వచ్చుచున్నదో గమనించుట, ఏ ఋతువులో వచ్చుచున్నదో తెలిసికొనుట, రోగియొక్క బలం, బలహీనతలను, ప్రేరేపించు అంశములు వీటినన్నిటిని లెక్కలోనికి తీసికోవాలి.

ప్రాయశః సన్నిపాతేన భూయసాముపదిశ్యతే ।
సన్తతః సతతోఽన్యేద్యుః తృతీయక చతుర్థకౌ ॥43॥

సాధారణంగా చాలా రకములయిన కారణముల వలన ఈ జ్వరాలు వస్తూ ఉంటాయి. అవి సంతత, సతత, అన్యేద్యు, తృతీయక, చతుర్థకాలు (మధ్యమధ్య తగ్గుతూ హెచ్చుతూ వుండుట, విడిచి విడిచి వచ్చే జ్వరం)

ధాతుమూత్ర శకృద్వాహి స్రోతసాం వ్యాపినో మలాః ।
తాపయన్తస్తనుం సర్వాం తుల్యదృష్ట్యాదివర్ధితాః ॥44॥

రక్తనాళములు, గొట్టములు ఏడు ధాతువులను తీసికొనిపోవునపుడు వాటిని చుట్టిముట్టి మూత్రం, మలము నందు దోషములుండి మొత్తం శరీరమును పాడుచేస్తాయి. ఇంకను కొంత చెరుచును. శరీరంలో నున్న ప్రత్యేకలక్షణముల వలన రసములు లేక స్రావములు బలంగా లేక బరువుగా వుంటాయి. అవి ఎల్లప్పుడు భరించలేని జ్వరమును కలుగజేస్తాయి. దీనికి విరోధి వుండదు.

బలినో గురవస్తస్యా విశేషేణ రసాః స్మృతాః ।
సతతం నిష్ప్రతిద్వన్ద్వా జ్వరం కుర్యుః సుదుఃసహమ్ ॥45॥

ఈ రసం బలంగా, బరువుగా వుంటుంది. ఎల్లప్పుడు భరించలేని జ్వరమును కలుగచేస్తుంది. దీనిని ఎదిరించగల శక్తి లేదు.

మలం జ్వరోష్ణధాతూన్ వా స శీఘ్రం క్షపయేత్తతః ।
సర్వాకారం రసాదీనాం శుద్ధ్యాఽశుద్ధ్యాపి వా క్రమాత్ ॥46॥

ఇది శుచిగా గాని, అశుచిగా గాని దోషములను, జ్వరమును, వేడిని లేక ధాతువులను ఉపశమింపజేస్తుంది.

వాతపిత్తకఫైః సప్తదశద్వాదశ వాసరాత్ ।
ప్రాయోఽనుయాతి మర్యాదాం మోక్షాయ చ వధాయ చ ॥47॥

పూర్తిగా తగ్గుముఖం పట్టుట లేక రోగికి మోక్షం (చనిపోవుట) ఈ వాత, పిత్త, కఫముల యొక్క ప్రకోపం వలన కలుగుతాయి. వాతం వలన ఏడు, పిత్తం వలన పది, కఫం వలన పన్నెండు రోజులలో ఈ మార్పు జరుగుతుంది. రోగికి పూర్తి ఉపశమనం కలుగుటయో లేక మరణించుటయో జరుగుతుంది.

ఇత్యగ్నివేశస్య మతం హారీతస్య పునః స్మృతిః ।
ద్విగుణా సప్తమీ యా చ నవమ్యేకాదశీ తథా ॥
ఏషా ద్విదోషమర్యాదా మోక్షాయ చ వధాయ చ ॥48॥

ఇది అగ్నివేశుని మతం. హారీతుని మతానుసారం పదునాలుగు, తొమ్మిది, పదకొండు రోజులు కఠినమైనవి. ఈ మూడు దోషముల యొక్క ప్రకోపమునకు ఈ రోజులే సరిహద్దులు. ఈ రోజులలో రోగి ఉపశమనమునైనా పొందవచ్చును లేదా మోక్షమునైనా పొందవచ్చును.

శుద్ధ్యశుద్ధ్యా జ్వరః కాలం దీర్ఘమప్యత్ర వర్తతే ।
కృశానాం వ్యాధియుక్తానాం మిథ్యాహారాదిసేవినామ్ ॥49॥

అల్పోఽపి దోషో దుష్ట్యాదేర్లబ్ధ్వాన్యతమతో బలమ్ ।
సప్రత్యనీకో విషమం యస్మాద్ వృద్ధిక్షయాన్వితః ॥50॥

శుచిని బట్టి, అశుచిని బట్టి జ్వరం ఎక్కువకాలం వరకు వుండవచ్చును. బాగా చిక్కినవారికి ఈ జ్వరం వచ్చి, పథ్యం (ఆహార నియమాలను) పాటించక, మంచి నడవడి లేకున్నచో ఏ మాత్రం దోషములందు మార్పు వచ్చినా, ఇతరములైన ప్రేరణపదార్థముల యొక్క బలంతో ఈ జ్వరం ఇంకను ప్రబలుతుంది.

సవిక్షేపో జ్వరం కుర్యాద్విషమక్షయవృద్ధిభాక్ ।
దోషః ప్రవర్తతే తేషాం స్వే కాలే జ్వరయన్ బలీ ॥51॥

ఈ దోషం క్రమం లేకుండా హెచ్చుతూ, తగ్గుతూ వున్న యెడల జ్వరం దాని సమయంలో అది వస్తుంది.

నివర్తతే పునశ్చైవ ప్రత్యేనీకబలాబలః ।
క్షణదోషో జ్వరః సూక్ష్మో రసాదిష్వేవ లీయతే ॥52॥

ఈ దోషములు మరల బలహీనపరచబడి జ్వరం శక్తివంతమైన విరుగుడుమందుల ద్వారా అణచి వేయబడుతుంది. దీని యొక్క వేగవంతమైన రసం స్రావములందు కలిసిపోతుంది.

లీనత్వాత్కార్శ్యవైవర్ణ్యజాడ్యాదీనాం దధాతి సః ।
ఆసన్నవికృతాస్యత్వాత్స్రోతసాం రసవాహినామ్ ॥
ఆశు సర్వస్య వపుషో వ్యాప్తిదోషో న జాయతే ॥53॥

జ్వరం తగ్గుముఖం పట్టిన తరువాత కృశించుట, పాలిపోవుట, సోమరితనం ఇవి అన్నియు మాయమగును. జ్వరం శరీరమంతట వ్యాపించుటను పరిశీలించవలెను. ధాతునాళములు ఉబ్బుట వలన వాటికి సహాయకారులగును.

అందుచే అటువంటి పదార్థములను సహజసిద్ధమైన బయటకుపంపు ద్వారములద్వారా పంపివేయబడుతుంది (మలద్వారం, మూత్రద్వారం మొ॥నవి). వెంటనే శరీరమంతటా వ్యాపించే దోషం కలుగదు.

సన్తతః సతతస్తేన విపరీతో విపర్యయాత్ ।
విషమో విషమారమ్భః క్షపాకాలేన సఙ్గవాన్ ॥54॥

సన్తతజ్వరం మధ్యమధ్యలో తగ్గుతూ, హెచ్చుతూ వుంటుంది. సతతజ్వరం దీనికి పూర్తిగా భిన్నం. దీనికి కారణం ఇది వచ్చునపుడు క్రమంగా రాదు. కాని ఇది రాత్రి సమయములందు తీవ్రంగా వుంటుంది.

దోషో రక్తాశ్రయః ప్రాయః కరోతి సన్తతం జ్వరమ్ ।
అహోరాత్రస్య సంధౌ స్యాత్ సకృదన్యేద్యురాశ్రితః ॥55॥

సాధారణంగా రోగసంబంధమైన దోషం రక్తంతో కలసి సతత అను జ్వరమును కలుగజేస్తుంది. 'అన్యేద్యుః' అను జ్వరం పగలు, రాత్రి కలియు సంధి కాలమున వస్తుంది.

తస్మిన్మాంసహా నాడీ మేదోనాడీ తృతీయకే ।
గ్రాహీ పిత్తానిలాన్మూర్ధ్నస్త్రికస్య కఫపిత్తతః ॥56॥

ఈ రకం జ్వరమునందు మాంసం కొవ్వును తీసికొనిపోవు గొట్టములు అపరిశుభ్రములౌతాయి. పిత్తం, వాయువు కలసిపనిచేయడం వలన తలనొప్పి కలుగుతుంది. కఫం మరియు పిత్తం కలసి పనిచేయుట వలన ముడ్డిపూస నెప్పిగా వుంటుంది.

సపృష్ఠస్యానిలకఫాత్స చైకాహాన్తరః స్మృతః ।
చతుర్థకో మలైర్మేదో మజ్జాస్థ్యన్యతరే స్థితః ॥57॥

వాయువు, కఫం కలసి పనిచేయుట వలన వీపునందు నెప్పి వస్తుంది. ఈ జ్వరం ఒకరోజులో అణిగిపోతుంది. 'చాతుర్థక'మను జ్వరం ఎముక మధ్యప్రదేశమును మరియు ఎముకలను అపరిశుభ్రం చేస్తుంది. ఇది ఈ దోషం వలన కలుగుతుంది.

మజ్జాస్థ ఏవ హ్యపరః ప్రభావమనుదర్శయేత్ ।
ద్విధా కఫోణిజఙ్ఘాభ్యాం సపూర్వశిరసానిలాత్ ॥58॥

'చతుర్థక'మను జ్వరం ఎముకల మధ్యప్రాంతమునకు చెందినది. రోజుకు రెండు పర్యాయములు వస్తుంది. కఫం యొక్క ప్రభావం వలన మోకాళ్ళ కీళ్ళు, పిక్కలు నెప్పిగా వుంటాయి. ప్రారంభదశలో వాయువు యొక్క ప్రభావం వలన తలనొప్పి కూడా వస్తుంది.

అస్థిమజ్జోరుపగతే చతుర్థకవిపర్యయః ।
త్రిధా త్ర్యహం జ్వరయతి దినమేకన్తు ముఞ్చతి ॥59॥

'చతుర్థక విపర్యయ'మను జ్వరం ఎముకలకు మజ్జు, ఎముకల మధ్య ప్రాంతమునకు పరిమితమై మూడు రోజుల వరకు కొనసాగి, నాల్గవ రోజున తగ్గుముఖం పడుతుంది.

బలాబలేన దోషాణామన్యచేష్టాది జన్మనామ్ ।
పక్వానామవినిర్యాసాత్సప్తరాత్రఞ్చ లఙ్ఘయేత్ ॥60॥

అస్తవ్యస్తముగా వున్న దోషములు సరికాని ఆహారం వలననూ, కార్యకలాపముల వలననూ, పరిపక్వత పొంది (దోషముల నివారించకపోవుట వలన) నచో, రోగి బలవంతంగా ఏడు రోజుల వరకు లంఖణం వుండాలి.

జ్వరః స్యాన్మనసస్తద్వత్కర్మణశ్చ తదా తదా ।
గమ్భీరధాతుచారిత్వాత్సన్నిపాతేన సమ్భవాత్ ॥
తుల్యోచ్ఛ్రయాచ్చ దోషాణాం దుశ్చికిత్స్యశ్చతుర్థకః ॥61॥

ఈ జ్వరం వలన రోగి యొక్క మానసిక, శారీరక కార్యకలాపములు ప్రభావితములవుతాయి (స్థంభిస్తాయి). సప్త ధాతువులలోని నాళములలోనికి ఈ జ్వరం చొచ్చుకొనిపోవుట వలన దీనిని నయం చేయడం చాల కష్టం. ఈ దోషములన్నియు ఒకేసారి ప్రకోపించుటవలన అన్నిటియందు ఎక్కువ తీవ్రత సమానంగా వుంటుంది.

సూక్ష్మాత్సూక్ష్మజ్వరేష్వేషు దూరాద్దూరతరేషు చ ।
దోషో రక్తాదిమార్గేషు శనైరల్పశ్చిరేణ యత్ ॥62॥

యాతి దేహఞ్చ నాశేషం సన్తాపాదీన్కరోత్యతః ।
క్రమో యత్నేన విచ్ఛిన్నః సతాపో లక్ష్యతే జ్వరః ।
విషమో విషమారమ్భః క్షపాకాలానుసారవాన్ ॥63॥

యథోత్తరం మందగతిర్మన్దశక్తిర్యథాయథమ్ ।
కాలేనాప్నోతి సదృశాన్సరసాదీంస్తథా తథా ॥64॥

దోషో జ్వరయతి క్రుద్ధశ్చిరాచ్చిరతరేణ చ ।
భూమౌ స్థితం జలైః సిక్తం కాలం నైవ ప్రతీక్ష్యతే ॥
అఙ్కురాయ యథా బీజం దోషబీజం భవేత్తథా ॥65॥

వేగం కృత్వా విషం యద్వదాశయే నీయతే బలమ్ ।
కుప్యత్యాప్తబలం భూయః కాలదోషవిషం తథా ॥66॥

ఇటువంటి సూక్ష్మతరమైన జ్వరముల తాకిడి వలన అస్తవ్యస్తమైన దోషములు నాడుల ద్వారా చాల నెమ్మదిగా (రక్తనాళముల ద్వారా) శరీరం అంతటికి వ్యాపించుటకు చాల సమయం పడుతుంది. అందుచే ఇటువంటి జ్వరములు శరీరమును అంతగా పీడించవు. మందులను వాడుట మానిన తీవ్రత హెచ్చుతుంది. రాత్రులయందు సమయానుకూలంగా ప్రకోపిస్తుంది. రోగి యొక్క శారీరకబలము తగ్గుచున్న కొలది ఈ జ్వరం శరీరంలోని రసగ్రంథులంతటికి వ్యాపిస్తుంది. అప్పుడు ఈ దోషం మరింత తొందరగా ప్రకోపించి, అధికమైన జ్వరమును కలుగజేస్తుంది.

ఏవం జ్వరాః ప్రవర్తన్తే విషమాః సతతాదయః ।
ఉత్క్లేశో గౌరవం దైన్యం భఙ్గోఽఙ్గానాం విజృమ్భణమ్ ॥
అరోచకో వమిః శ్వాస స్సర్వస్మిన్రసగే జ్వరే ॥67॥

భూమిలో విత్తనం ఎప్పుటికప్పుడు ఎట్లు నీరుపోసిన వెంటనే మొలకెత్తునో, అట్లే దోషములను విత్తనములు జ్వరమునందు మొలకెత్తుతాయి. లోపలికి తీసుకొన్న విషం తీవ్రతపొంది దృఢంగా వున్నట్లు ఇతర సాధనములనుండి బలమును పుంజుకొని ఈ దోషములు కూడా ప్రకోపిస్తాయి. ఈ విధంగ విషమ, సతత జ్వరములు పనిచేస్తాయి. రసనాళములలోనికి ఈ జ్వరం వెళ్ళినపుడు దీని లక్షణములు ఓడలో ప్రయాణించేటపుడు కడుపులో త్రిప్పునట్లుండుట (ఆ విధంగా వుండుట,) భారం, విచారం చేత మనస్సు క్రుంగినట్లుండుట, అవయవములందు చురుకలు, పోట్లు, ఆవులించుట, రుచిలేకపోవుట, డోకు వచ్చునట్లు అనిపించుట, శ్వాస తీసికొనుటలో కష్టం మొదలైనవి.

రక్తనిష్ఠీవనం తృష్ణా రూక్షోష్ణః పిడకోద్యమః ।
దాహరాగభ్రమమదప్రలాపో రక్తసంశ్రితే ॥68॥

జ్వరం రక్తంలో తిరుగుతున్నపుడు ఈ క్రింది లక్షణములు కనబడుతాయి. ఉమ్మిలో రక్తం పడుట, విపరీతమైన దాహం, శరీరం మీద పెద్ద పెద్ద బొబ్బలు, ఎర్రని మచ్చలు, మండుతున్నట్లు వుండుట, తల తిరుగుట, మత్తుగా వుండుట, ప్రేలాపన, సన్నిపాతం (తెలివి తప్పినస్థితి) ఇవి అన్నియు జ్వరలక్షణములు.

తృడగ్లాని స్సృష్టగవర్చస్కమన్తర్దాహో భ్రమస్తమః ।
దౌర్గన్ధ్యం గాత్రవిక్షేపో మాంసస్థే మేదసి స్థితే ॥
స్వేదోఽతితృష్ణా వమనం దౌర్గన్ధ్యం వా సహిష్ణుతా ॥69॥

ప్రలాపో గ్లానిరరుచిరస్థిగే త్వస్థిభేదనమ్ ॥70॥

జ్వరం మాంసం వరకు పరిమితమయినపుడు లక్షణములు:- దాహం, మానసికమైన అలసట, వాడిపోవుట, పాలిపోవుట, లోపలమండుచున్నట్లు అనిపించుట, తల తిరుగుతున్నట్లు లేక కళ్ళు తిరుగుతున్నట్లు అనిపించుట, చీకటిగా కనిపించుట, అవయవములు కంపుకొట్టుట, ఒకేసారి ఇటునటు లాగినట్లుండుట మొదలుగునవి. జ్వరం క్రొవ్వునందు తిరుగుతున్న యెడల లక్షణములు-చెమట పట్టుట, విపరీతమైన దాహం, డోకు వచ్చుట, చెడువాసన, దురద మొదలుగునవి. జ్వరం ఎముకల చుట్టు తిరుగుతున్నప్పుడు ప్రలాపనం, అలసట, రుచిలేకుండుట, ఆకలి ఎముకలలో నొప్పి వుంటుంది.

దోషప్రవృత్తిరుద్‌బోధః శ్వాసాఙ్గక్షేపకూజనమ్ ।
అంతర్దాహో బహిః శైత్యం శ్వాసో హిక్కా హి మజ్జగే ॥71॥

జ్వరం మజ్జ చుట్టు తిరుగుతున్నపుడు ఈ దోషముల లక్షణములు:- శ్వాస తీసికొనుటకు ఇబ్బంది పడుట, శరీర అవయములు వణుకుట, లేక వంకరపోవునట్లుండుట, బయటకు చలివేయుట, ఎక్కువ నిటూర్పులు, మరియు భరించలేని దగ్గు ఇవి జ్వరలక్షణములు.

తమసో దర్శనం మర్మచ్ఛేదనం స్తబ్ధమేఢ్రతా ।
శుక్రప్రవృత్తౌ మృత్యుస్తు జాయతే శుక్రసంశ్రయే ॥72॥

ఈ జ్వరం పునరుత్పత్తి కి దోహదపడు వీర్యం చుట్టు వున్నపుడు లక్షణములు:- చీకటిగా కనిపించుట, కీళ్ళువిరుగుట, జడమైన మూత్రనాళాలు, వీర్యం బయటకు పోవుట వలన మరణం సంభవిస్తుంది.

ఉత్తరోత్తరదుఃసాధ్యాః పఞ్చాన్యే తు విపర్యయే ।
ప్రలింపన్నివ గాత్రాణి శ్లేష్మణా గౌరవేణ చ ॥
మందజ్వరప్రలాపస్తు సశీతః స్యాత్ప్రలేపకః ॥73॥

ఈ అయిదు రకములయిన 'చతుర్థక విపర్యయ' జ్వరములు బాగుచేయుట చాల చాల కష్టం. ఇది వరలో వివరించాను. 'ప్రలేపక'మను జ్వరం సన్నిపాతం (తెలివ తప్పినస్థితి) చలి, తక్కువ ఉష్ణోగ్రత, అవయవములు బరువుగా వుండుట, శరీరమంతయు కఫంతో పులిమినట్లుంటుంది.

నిత్యం మన్దజ్వరో రూక్షః శీతకృచ్ఛ్రేణ గచ్ఛతి ।
స్తబ్ధాఙ్గః శ్లేష్మభూయిష్ఠో భవేదఙ్గబలాశకః ॥74॥

'అఙ్గబలాశక'మను జ్వరం యొక్క లక్షణములు: తక్కువ ఉష్ణోగ్రత, శరీరం కరకుగా వుండుట, అవయములు తిమ్మిరి ఎక్కినట్లు వుండుట, నడక కష్టమగుట, కఫం ఎక్కువ అగుట లక్షణములు.

హరిద్రాభేదవర్ణాభస్తత్తల్లేపం ప్రమేహతి ।
స వై హారిద్రకో నామ జ్వరభేదోఽన్తకః స్మృతః ॥75॥

వ్రణం యొక్క రంగులో విడిచిన సారాయి రంగువుంటే దానిని 'హారిద్రక' జ్వరం అంటారు. (పసుసు పచ్చని జ్వరం) ఇది మరణాంతకం.

కఫవాతౌ సమౌ యత్ర హీనపిత్తస్య దేహినః ।
తీక్ష్ణోఽథవా దివా మన్దో జాయతే రాత్రిజో జ్వరః ॥76॥

రోగికి, కఫ, వాత, పిత్తములందు లోపముగానున్నను, అవి సమానంగా ప్రకోపించిననూ, పగలు జ్వరం రాదు రాత్రిపూట జ్వరం వస్తుంది. ఈ రకం జ్వరమును 'రాత్రిజ్వరం' 'పార్వరాత్రిక'మంటారు.

దివాకరార్పితబలే వ్యాయామాచ్చ విశోషితే ।
శరీరే నియతం వాతాజ్జ్వరః స్యాత్పౌర్వరాత్రికః ॥77॥

సూర్య అస్తమయమునందు జ్వరం పొడచూపుతుంది. వాయువుయొక్క భారం వలన శరీరం పొడిబారుతుంది. ఇందులో కఫం కూడా వుంటుంది. ఇది వ్యాయామం చేయుట వలనగాని లేక సూర్యకిరణముల ప్రభావం వలన గాని జరుగుతుంది.

ఆమాశయే యదాత్మస్థే శ్లేష్మపిత్తే హ్యధః స్థితే ।
తదర్ధం శీతలం దేహే అర్ధం చోష్ణం ప్రజాయతే ॥78॥

కడుపులో కఫం, పిత్తం వున్న యెడల శరీరం యొక్క పైభాగం చల్లగా వుంటుంది. కాని క్రింది భాగం వెచ్చగా వుంటుంది.

కాయే పిత్తం యదా న్యస్తం శ్లేష్మా చాన్తే వ్యవస్థితః ।
ఉష్ణత్వం తేన దేహస్య శీతత్వం కరపాదయోః ॥79॥

కాని కఫం క్రిందికి వెళ్ళిపోయి, పిత్తం మాత్రం పైభాగముననే నిల్చిఉంటే శరీరమంతయు వెచ్చగా వుంటుంది. క్రిందిభాగం అనగా కాళ్ళు, చేతులు చల్లగా వుంటాయి.

రసరక్తాశ్రయః సాధ్యో మాంసమేదోగతశ్చ యః ।
అస్థిమజ్జాగతః కృచ్ఛ్రః తైస్తైః స్వాంగైర్వ్రతప్రభః ॥80॥

మేదస్సునకు, రక్తనాళములకు చెందిన జ్వరమును నయం చేయవచ్చును. కాని ఎముకలకు, ఎముకల నడిమి ప్రదేశమును వచ్చిన జ్వరమును నయం చేయలేము. జ్వరం ప్రారంభదశయందే వేర్వేరు అవయవములు రంగుమారుతుంది, పాలిపోతుంది.

విసంజ్ఞో జ్వరవేగార్తః సక్రోధ ఇవ వీక్ష్యతే ।
సదోషముష్ణఞ్చ సదా శకృన్ముఞ్చతి వేగవత్ ॥81॥

ఈ జ్వరంతో బాధపడు రోగి స్పృహ కోల్పోతాడు. అతడు కోపం వచ్చినవానిగా కనబడతాడు. అతడు వేడి, పిత్తసంబంధమైన రసమును తరుచుగా వదలుతాడు.

దేహో లఘుర్వ్యపగత క్లమమోహతాపః పాకో ముఖే కరణసౌష్ఠవమవ్యథత్వమ్ ।
స్వేదః క్షవః ప్రకృతియోగిమనోఽన్నలిప్సా కణ్డూశ్చ మూర్ధ్ని విగతజ్వరలక్షణాని ॥82॥

జ్వరం నుండి విముక్తిపొందిన రోగి ప్రధానలక్షణములు: శరీరం తేలికపడుట, శక్తి తగ్గుట, భ్రాంతి, వేడి అదృశ్యమగుట, నోటియందు పొక్కులు, నొప్పినుండి ఉపశమనం, జ్ఞానేంద్రియములన్నియు సహజంగా పనిచేయుట, చెమట పట్టుట, తుమ్ముట, మనస్సు ప్రశాంతంగా వుండుట, ఆకలివేయుట, దురద (తల యందు) పుట్టుట మొదలైనవి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే జ్వరనిదానాదికం నామ సప్తచత్వారింశదధికశతతమోఽధ్యాయః ॥147॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు జ్వరనిదానం అనే పేరుగల నూట నలబైఏడవ అధ్యాయం సమాప్తం.

అష్ట చత్వారింశదధిక శతతమోఽధ్యాయః – నూట నలభైఎనిమిదవ అధ్యాయం

రక్తపిత్తనిదానమ్ – రక్తపిత్తనిదానం

ధన్వన్తరి రువాచ – ధన్వన్తరి చెప్పాడు.

అథాతో రక్తపిత్తస్య నిదానం ప్రవదామ్యహమ్ ।
భృశోష్ణతిక్త కట్వామ్ల లవణాది విదాహిభిః ॥1॥

కోద్రవోద్దాలకైశ్చాన్యై స్తదుక్తై రతిసేవితైః ।
కుపితం పైత్తికైః పిత్తం ద్రవం రక్తంచ మూర్ఛతి ॥2॥

నేను ఇపుడు రోగలక్షణశాస్త్రంలోని రక్తపిత్తమును గురించి విశదీకరిస్తాను. అస్తవ్యస్తమైన పిత్తమును ప్రేరేపించు లక్షణం గల పదార్థములను ఆహారమునందు తీసికొనుటవలన వస్తుంది. కోద్రవ (ఆళ్ళు) (అలసందలు), ఉద్దాలక (కొర్రలు) అను ధాన్యపు గింజలు పిత్తమును ప్రేరేపిస్తాయి. అతి వేడిమి, చేదు, ఘాటైన, వగరు, ఉప్పు గుణం కలిగినవి, అధికంగా దాహం కలిగించే ఆహారపదార్థములు పై విధంగా పని చేస్తాయి.

తైర్మిథస్తుల్య రూపత్వమాగమ్య వ్యాప్నుసంస్తనుమ్ ।
పిత్త రక్తస్య వికృతేః సంసర్గాద్దషణాదపి ॥3॥

గన్ధవర్ణానువృత్తేషు రక్తేన వ్యపదిశ్యతే ।
ప్రభవత్యసృజః స్థానాత్ప్లీహతోయకృతశ్చ తత్ ॥4॥

పిత్తం, రక్తముల యొక్క మిశ్రమం రక్తం రంగులో వుంటుంది. వాసన కూడా రక్తము వలె వుంటుంది. ఆయుర్వేదసంభాషణ యందు దీనిని 'రక్త' అంటారు. ఇది రక్తనాళములనుండి గుండె ప్రక్కన వుండు మాంసగోళము, కాలేయము నుండి బయటకు వస్తుంది.

శిరోగురుత్వమరుచిః శీతేచ్ఛా ధూమకోఽమ్లకః ।
ఛర్దితశ్ఛర్ది బైభత్స్యం కాసః శ్వాసో భ్రమః క్లమః ॥5॥

రక్తా హారిద్ర హరిత వర్ణతా నయనాదిషు ।
నీలలోహితపీతానాం వర్ణానామవివేచనమ్ ॥
స్వప్నే ఉన్మాద ధర్మిత్వం భవత్యస్మిన్భవిష్యతి ॥6॥

రక్తస్ఫోటకం అను ఈ క్లిష్టమైన చర్య అనేక రకములయిన లక్షణములచే తెలుస్తోంది. తలబరువెక్కుట, అన్నం రుచించకపోవుట. చల్లని పదార్థములను తినవలెనని కోరిక, పొగవంటి దృష్టి, పుల్లిన డోకు, కడుపులో వికారం, అధికమైన దగ్గు, కష్టంతో ఊపిరిపీల్చుట (ఎగూపిరితోయు), తల తిరుగుట, మానసికమైన అలసట, దురద ఎర్రని రంగులో (దద్దురులు), జ్వరం తగ్గు ముఖం పట్టిన సమయమున నోటిలో చేపవాసన,

కళ్ళయందు ఎరుపు, పసుపు పచ్చ, ఆకుపచ్చ రంగు, నీలం, ఎరుపు, పసుపు, పచ్చ రంగులను గుర్తించలేకపోవుట, పిచ్చి పిచ్చి కలలు వచ్చుట ఇవి ఈ జ్వరం లక్షణములు.

ఊర్ధ్వం నాసాక్షి కర్ణాస్యైర్మేఢయోనిగుదైరధః ।
కుపితం రోమకూపైశ్చ సమస్తైస్త్రప్రవర్తతే ॥7॥

క్రమబద్ధం కాని అపరిశుభ్రమైన రక్తం ముక్కు, కళ్ళు, నోరు, చెవులు అది బయటకు (పైకి) ప్రవహించునపుడు వస్తుంది. క్రిందికి ప్రవహించునపుడు మూత్రనాళం, స్త్రీ జననేంద్రియ ద్వారం, పురీషనాళం మొదలగువాటి గుండా బయటకుపోతుంది. ఇది శరీరమంతటను రోమకూపముల నుండి కూడా బయటకు పోతుంది.

ఊర్ధ్వం సాధ్యం కఫాద్యస్మాత్తద్విరేచన సాధితమ్ ।
బద్ధౌషధస్య పిత్తస్య విరేకో హి వరౌషధమ్ ॥8॥

రక్త పిత్తం బయటకు వెడలి పైకి ప్రవహించునపుడు దానిని విరేచన మందులను వుపయోగించి నయం చేయవచ్చు. పిత్తం యొక్క విషయంలోను దానిని పరిశుద్ధం చేయుట మంచిది. మందుల ద్వారా అణచివేయుట అంతమంచిది కాదు.

అనుబంధీ కఫో యత్ర తత్ర తస్యాపి శుద్ధికృత్ ।
కషాయాః స్యాదవో యస్య విశుద్ధౌ శ్లేష్మలా హితాః ॥9॥

కఫం వున్నచోట విరేచనం వలన పరిశుద్ధమగును. వగరైన మందు తియ్యని కఫమును తయారుచేయు మందును ఈ వ్యవస్థను శుభ్రపరచుటకు వాడవచ్చును.

కటు తిక్త కషాయా వా యే నిసర్గాత్కఫావహాః ।
అధో యాప్యం చ నాయుష్మాంస్త్రప్రచ్ఛర్దనసాధకమ్ ॥10॥

అల్పౌషధం చ పిత్తస్య వమనం నావమౌషధమ్ ।
అనుబంధి బలో యస్య శాంతి పిత్తనరస్య చ ॥11॥

లేక ఘాటైన, చేదైన, వగరైన స్వభావం గల ప్రకృతి సిద్ధంగా కఫమును పుట్టించు దానిని వాడవచ్చును. రక్తస్ఫోటకం క్రిందుగా జరుగుచున్నచో రోగి చనిపోవునట్లు కనిపిస్తే వాంతి మందును ఉపయోగించవచ్చును. పిత్తమును అణచుటకు రోగికి కొంచెం మందు ఇచ్చి, తరువాత వాంతి మందును ఇస్తే అతనికి తిరిగి బలం వస్తుంది.

కషాయశ్చ హితస్తస్య మధురా ఏవ కేవలమ్ ।
కఫ మారుత సంస్పృష్టమసాధ్యముపనామనమ్ ॥12॥

వగరు మరియు తీపి పదార్థములు మాత్రమే అతనికి మంచిది. అస్తవ్యస్త పిత్తమునందు కఫం, వాయువు కలిసి పనిచేసిన అపుడు వచ్చే జ్వరమును నయం చేయుట కష్టం.

అసహ్యం ప్రతిలోమత్వాదస్యాధ్యాదౌషధస్యచ ।
న హి సంశోధనం కించిదస్య చ ప్రతిలోమినః ॥13॥

రక్తం పైకి ప్రవహిస్తే ఈ జ్వరమును భరించుట కష్టం. ఇటువంటి వాటిలో విరేచనం చేయించుట కష్టం.

శోధనం ప్రతిలోమంచ రక్తపిత్తేఽభిసర్జితమ్ ।
ఏవమేవోపశమనం సంశోధనమిహేష్యతే ॥14॥

రక్తపిత్తమునకు సంబంధించిన వాటిలో ప్రతి లోమమునకు సంబంధించినవి విరేచనం చేయించుట, వాంతి మందు ఈ రెండు ఔషధములనే వుపయోగించాలి.

సంసృష్టేషు హి దోషేషు సర్వథా ఛర్దనం హితమ్ ।
తత్ర దోషోఽగమనం శివాస్త్ర ఇవ లక్ష్యతే ॥
ఉపద్రవాశ్చ వికృతిం ఫలతాస్తేషు సాధితమ్ ॥15॥

అన్ని దోషములు అస్తవ్యస్తమైనపుడు వాంతి మందును మాత్రమే వాడాలి. శివుని యొక్క బాణంవలె (శివధనుస్సు) ఈ వ్యాధి చాల జటిలమైనది. మొదట యుండి అన్ని రకములయిన అయిచ్ఛకమయిన లక్షణములు కలిగి యున్నది. వ్యాధి నిరోధింపబడితే చాల మంచిది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే రక్తపిత్తనిదానం నామ అష్ట చత్వారింశదధికశతతమోఽధ్యాయః ॥148॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు రక్తపిత్తనిదానం అనే పేరు గల నూటనలభైఎనిమిదవ అధ్యాయం సమాప్తం.



ఏకోన పఞ్చాశదధికశతతమోఽధ్యాయః – నూట నలభైతొమ్మిదవ అధ్యాయం

కాసనిదానం – దగ్గునుగురించి

ధన్వన్తరి రువాచ – ధన్వన్తరి చెప్పాడు.

ఆశుకారీ యతః కాసః స్వ ఏవాతః ప్రవక్ష్యతే ।
పంచకాసాః స్మృతా వాత పిత్త శ్లేష్మ క్షత క్షయైః ॥1॥

దగ్గు అనునది చాల తొందరగా వస్తుంది. కాబట్టి దగ్గును గురించి నేను ఇపుడు వివరిస్తాను. అయిదు రకములయిన దగ్గులు కలవు. వాయువు వలన, పిత్తం వలన, కఫం వలన, లోపల గాయముల వలన, క్షయ రోగం వలన దగ్గు వస్తుంది.

క్షయయోపేక్షితాః సర్వే బలినశ్చోత్తరోత్తరమ్ ।
తేషాం భవిష్యతాం రూపం కంఠే కండూరరోచకః ॥2॥

క్రమంగా ఈ దగ్గులన్నియు చాల శక్తివంతమైనవి. వీటిని ఉపేక్షిస్తే అవి క్షయలోనికి దింపుతాయి. అవి ప్రారంభదశలో గుర్తుగా గొంతులో మంట, ఆహారం అంటే అసహ్యంగా వుంటుంది.

శుష్కకర్ణాస్య కంఠత్వం తత్రాధో విహితోఽనిలః ।
ఊర్ధ్వం ప్రవృత్తః ప్రాప్యోరస్తస్మిన్కంఠే చ సంస్పృజమ్ ॥3॥

శిరాస్రోతాంసి సంపూర్య తతోఽంగాన్యుక్షిపన్తి చ ।
క్షిపన్నివాక్షిణీ క్లిష్టస్వరః పార్శ్వే చ పీడయన్ ॥4॥

ప్రవర్తతే చ వక్త్రేణ భిన్న కాంస్యోపమధ్వనిః ।
హృత్పార్శ్వోరుశిరః శూల మోహక్షోభ స్వరక్షయాన్ ॥5॥

కరోతి శుష్కకాసం చ మహావేగ రుజాస్వనమ్ ।
సోఽంగహర్షీ కఫం శుష్కం కృచ్ఛ్రాన్ముక్త్వాల్పతాం వ్రజేత్ ॥6॥

వాయువు అవ్యవస్థలో వున్నపుడు వచ్చు దగ్గు యొక్క లక్షణములు – చెవి రంధ్రమునందు పొడిగా వుండుట, గొంతు గరగరలాడుట, నోటి యందు తడి ఆరిపోవుట, శరీరం క్రింది భాగమున నుండి తీసుకొని వచ్చు గాలి పైకి ఒకేసారి దూసుకొని వచ్చి, రొమ్ము భాగమునకు వచ్చి కంఠంలో మాటలు పుట్టించు నాళమును ఒత్తుట, ప్రకోపించిన గాలి నాళములను గొట్టములను నింపుతుంది. అందువలన అవయవములన్నియు పీకుతున్నట్లుగా వుంటుంది. (లాగుతున్నట్లు). కళ్ళు పీక్కొని పోయినట్లు కనబడుతుంది. అణచివేసిన ధ్వని కలిగి ప్రక్కలను తాకుచు ఆ గాలి గొంతు నుండి బయటకు విరిగిపోయిన కంచు పాత్ర ధ్వనిని కలుగజేస్తూ వెడలిపోతుంది. అట్లు జరుగుట వలన రొమ్మునందు, ప్రక్కలందు, తొడలయందు, తల యందు నొప్పి పుడుతుంది. కలవరం

మరియు స్పృహతప్పుట మొదలైనవి కనబడతాయి. ('ఎఫోనియా') మాట్లాడలేకుండుట, పొడి దగ్గు కూడా కనబడుతుంది. దగ్గునపుడు చురుక్కుమను బాధ, నొప్పి మరియు పెద్ద శబ్దం వినబడుతుంది. రోగి యొక్క శరీరమంతట రోమాంచం (గగుర్పాటు) బయలుదేరుతుంది. పొడి (ఉమ్మని) కఫమును బయటకు అతి కష్టం మీద బయటకు ఉమ్మివేయుట వలన రోగి కొంత ఉపశమనం పొందుతాడు.

పిత్తాత్పీతాక్షికతా తిక్తాస్యత్వం జ్వరో భ్రమః ।
పిత్తాసృగ్వమనం తృష్ణావైస్వర్యం ధూమకో మదః ॥7॥

ప్రతితం కాసవేగే చ జ్యోతిషామివ దర్శనమ్ ।
కఫా దురోఽల్పరుజ్ మూర్ధ్ని హృదయం స్తిమితం గురు ॥8॥

కంఠే ప్రలేపమదజం పీన సచ్ఛర్ద్య రోచకాః ।
రోమహర్షో ధన స్నిగ్ధం శ్లేష్మణాం చ ప్రవర్తనమ్ ॥9॥

పిత్తం అస్తవ్యస్తంగా వున్నపుడు వచ్చే దగ్గు ఈ క్రింది లక్షణములను ప్రదర్శిస్తుంది. కళ్ల యందు పసుపు, దనం, నోరు చేదుగా వుండుట, ఉష్ణోగ్రత అధికంగా వుండుట, తల తిరుగుట, పిత్త సంబంధమైన రక్తమును క్రక్కుట, దాహం, మాట్లాడలేకపోవుట, కళ్ళుబైరులు క్రమ్ముకొనుట (మబ్బుగా వుండుట) మత్తెక్కినట్లుండుట, దగ్గుతున్న సమయమునందు భయం కలుగజేసే వలయములు కనుబడుట (గుండ్రంగా) కఫం క్రమంగా లేనపుడు వచ్చు దగ్గు, రొమ్మునందు కొద్దిపాటి నొప్పి, తలనొప్పి, హృదయభాగమున తిమ్మిరి, బరువు వుండుట, గొంతునందు నిలిచిపోయిన కఫము వలన ఊపిరి తిరగకుండా వుండుట, ముక్కు రంధ్రముల యందు (ముక్కుపుటలు) చల్లదనం, డోకు వచ్చునట్లు అనిపించుట, ఆహారం రుచించకపోవుట, గగుర్పాటు (రోమాంచం) కూడా తెలుస్తాయి.

యుద్ధాద్యైః సాహసైస్తైస్తైః సేవితైరయథాబలమ్ ।
ఉరస్యన్తః క్షితో వాయుః పిత్తేనానుగతో బలీ ॥10॥

కుపితః కురుతే కాసం కఫం తేన సశోణితమ్ ।
పీతం శ్యావంచ శుష్కంచ గ్రథితం కుపితం బహు ॥11॥

ష్ఠీవేత్కంఠేన రుజతా విభిన్నేనైవ చోరసా ।
సూచీభిరివ తీక్ష్ణాభిస్తుద్యమానేన శూలినా ॥12॥

దుఃఖస్పర్శేన శూలేన భేదపీడాహితాపినా ।
పర్వభేద జ్వర శ్వాస తృష్ణావైస్వర్యకమ్పవాన్ ॥13॥

యుద్ధములందు, వ్యాయామములయందు అజాగ్రత్తగా, శక్తి లేకపోయిననూ పాల్గొనుట వలన కొన్ని కొన్ని లోపలి భాగములు ఏర్పడవచ్చును (శరీరము నందు). రొమ్ము ప్రాంతమునందు గాయములు వచ్చుటకు అవకాశం కలదు. వాయు దోషం ప్రేరేపింపబడి, అది పిత్తదోషంతో కలసి కఫమును ప్రేరేపిస్తుంది. కఫం రక్తంతో కలసి గడ్డకట్టుతుంది. (ముడి పడును) అది పసుపు పచ్చ రంగుగాని, చీకటి రంగు గాని వుంటుంది. రోగి

పొడి కఫమును ముద్దలుగా బయటకు ఉమ్మి ద్వారా సహించలేని బాధతో రొమ్మునందు ముక్కలు ముక్కలుగా విరిగి పోవునట్లు అనిపించి వదులుతాడు. అతడు చాల సూదులచే గ్రుచ్చబడునట్లు బాధను అనుభవిస్తాడు. అతడు బల్లెం (శూలం)తో గ్రుచ్చబడునట్లు బాధపడతాడు. కీళ్ళయందు నొప్పిగా వుంటుంది. జ్వరం, దాహం, ఎగ ఊపిరితీయుట (కష్టంతో ఊపిరితీయుట) మాట్లాడలేకపోవుట, వణుకుట, మాట్లాడుటకు ప్రయత్నించినను అతడు కేవలం పావురం వలె 'కూ' అని కూస్తాడు.

పారావత ఇవోత్కూజన్పార్శ్వశూలీ తతోఽస్య చ ।
కఫాద్యైర్వమనం పక్తి బలవర్ణంచ హీయతే ॥14॥

అతడు కేవలం పావురం వలె 'కూ' అని కూస్తాడు. ప్రక్కలందు బాధ వలన ఆ విధంగా చేస్తాడు. కఫమును క్రక్కుట లేక డోకుతాడు. అతని జీర్ణావస్థ (అరుగుదల) చెడిపోతుంది. శరీరం పాలిపోతుంది.

క్షీణస్య సాసృజ్మూత్రత్వం శ్వాసపృష్ఠ కటిగ్రహః ।
వాయుప్రధానాః కుపితా ధాతవో రాజయక్ష్మణః ॥15॥

అతడు దుర్బలంగా వున్న స్థితి యందు మూత్రమునందు రక్తాన్ని విడుస్తాడు. శ్వాస తీసుకొనుట కష్టమనిపిస్తుంది. నడుము నొప్పి, వీపు నొప్పి వుంటాయి. క్రమబద్ధంగా లేని వాయుదోషం ధాతువులన్నిటిని ప్రకోపింపజేసి 'క్షితకాశ' రోగిని 'రాజయక్ష్మ' (క్షయ రోగం) రోగంలో దింపుతుంది.

కుర్వన్తి యక్ష్మాయతనం కాసం ష్ఠీవీత్కఫం తతః ।
పూతిపూయోపమం పీతం మిశ్రం హరిత లోహితమ్ ॥16॥

క్షయ రోగి సాధారణంగా ఆకుపచ్చ, రక్త వర్ణం లేక రక్తపు చారలు కలిగిన, కంపు కొట్టే (దుర్గంధమైన) చీముడే బంక, పడకమీద యుండి మూలుగుట ఇవి అన్ని క్షయరోగి లక్షణములు.

సుప్యతే తుద్యత ఇవ హృదయం పచతీవ చ ।
అకస్మాదుష్ణశీతేచ్ఛా బహ్వాశిత్వం బలక్షయః ॥17॥

నిదురించుటకు ప్రయత్నించగా రోగి నొప్పితో బాధపడతాడు. గుండె వేగుతున్నట్లు (మండుతున్నట్లు) వుంటుంది. అతనికి అకస్మాత్తుగా ఒకసారి వేడి పదార్థములు, మరొకసారి చల్లని పదార్థములను తీసికొనవలెనని అనిపిస్తుంది. ఆహారమునందు తృప్తి లేకుండుట, బలహీనత వెంబడిస్తుంది.

స్నిగ్ధప్రసన్న వక్రత్వం శ్రీమద్దర్శననేత్రతా ।
తతోఽస్య క్షయరూపాణి సర్వాణ్యావిర్భవన్తి చ ॥18॥

రోగి యొక్క ముఖం అకస్మాత్తుగా కాంతివంతం అయి నిగనిగలాడుతుంది. కళ్ళు కాంతితో మెరుస్తాయి. వీటినన్నిటిని అంచనా వేస్తే క్షయరోగం యొక్క ప్రారంభం తెలుస్తుంది.

ఇత్యేష క్షయజః కాసః క్షీణానాం దేహనాశనః ।
యస్యో వా బలినాం తద్వత్క్షతజోఽపి నవౌ తు తౌ ॥19॥

ఇదియే క్షయ వలన కలుగు దగ్గు యొక్క స్వభావం. ఇది ఇదివరకే బలహీనంగా వున్న రోగి యొక్క శరీరమును నాశనం చేస్తుంది. బాగుగా బలంగా వున్న వారిలో ఈ క్షయ రోగమును మరియు గాయముల వలన వచ్చు దగ్గును అవి ప్రారంభదశలో వున్నపుడు నివారించవచ్చు.

సిద్ధ్యేతామపి సామర్థ్యాత్సాధ్యాదౌ చ పృథక్క్రమః ।
మిశ్రాయాప్యాశ్చ యే సర్వే జరసః స్థవిరస్య చ ॥20॥

కాసశ్వాసక్షయచ్ఛర్దిశ్వరసాదదయో గదాః ।
భవన్త్యుపేక్షయా యస్మాత్తాం త్వరయా జయేత్ ॥21॥

జాగ్రత్తగా వైద్యం చేయించుకొనిన ముసలి వారియందు సైతం ఈ రోగములను మిగతా వాటిని నిర్మూలించ వచ్చును. దగ్గు, శ్వాస పీల్చలేకపోవుట, క్షయ రోగం, డోకు, గొంతు బొంగురపోవుట మరియు ఇతరములయిన మొదలగు రోగములను అశ్రద్ధ చేస్తే అవి రోగిని మరికొంత చెరుస్తాయి. కావున తొందరగా రోగమును నివారించాలి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే కాసనిదానం నామ ఏకోన పఞ్చాశదధికశతతమోఽధ్యాయః ॥149॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు దగ్గునుగురించి అనే పేరుగల నూట నలబైతొమ్మిదవ అధ్యాయం సమాప్తం.



పంచాంశవదధికశతతమోऽధ్యాయః – నూట యాభైయవ అధ్యాయం

శ్వాసనిదానం – శ్వాసనిదానం

ధన్వన్తరి రువాచ – ధన్వన్తరి చెప్పాడు.

అథాతః శ్వాసరోగస్య నిదానం ప్రవదామ్యహమ్ ।
కాసవృధ్యా భవేచ్ఛ్వాసః పూర్వైర్వా దోషకోపనైః ॥1॥

నేను ఇప్పుడు రోగలక్షణ శాస్త్రమునందలి శ్వాసరోగమును (శ్వాస తీసికొనుట కష్టం) గురించి తెలుపుతాను. దగ్గు గనుక దీర్ఘరోగం అయితే అది శ్వాసరోగం కాని మూడు దోషములను ప్రేరేపించు ఏ పదార్థములు కాని అవుటకు అవకాశము కలదు.

అమాతిసారవమథు విషపాండు జ్వరైరపి ।
రజో ధూమానిలైర్మర్మఘాతాదపి హిమాంబునా ॥2॥

అమాతిసారం వలన ఇది రావచ్చును. (జిగట విరేచనం), డోకులు, విష పదార్థములు, పచ్చ కామెరల జ్వరం. దుమ్ము ధూళికి అవకాశముండునట్లు వుండుట, పొగ, పెద్దగాలి తుఫాను, మంచు కరిగిన నీరు, ఇవి అన్నియు ప్రమాదకరమైనవి. గాయపడిన కీళ్ళు ఇవి అన్నియు అమాతిసారమును కలుగజేస్తాయి.

క్షుద్రక స్తమకచ్ఛిన్నో మహానూర్ధ్వశ్చ పంచమః ।
కఫోపరుద్ధగమన పవనో విష్వగాస్థితః ॥3॥

ప్రాణోదకాన్నవాహిని దుష్టస్రోతాంసి దూషయన్ ।
ఉరస్థః కురుతే శ్వాసమామాశయసముద్భవమ్ ॥4॥

శ్వాసరోగం అయిదు రకములు: క్షుద్రక, తమక, ఛిన్న, మహాన్, ఊర్ధ్వ వాయు అన్ని వైపుల వ్యాపించి కఫం చేత అప్పగింపబడి, గుండ్రంగా తిరిగి ప్రాణాధారమైన నాడుల ద్వారా ప్రసరించి, నీటినాళములను, ఆహారనాళములను పాడు చేయును. అది హృదయప్రాంతమునకు వచ్చి కడుపులో శ్వాస తీసికొనుటకు సంబంధించిన జబ్బును కలుగజేస్తుంది.

ప్రాగ్రూపం తస్య హృత్పార్శ్వశూలం ప్రాణవిలోమతా ।
ఆనాహః శంఖభేదశ్చ తత్రాయాసోऽతి భోజనైః ॥5॥

ప్రేరితః ప్రేరయన్ క్షుద్రం స్వయం స సమలం మరుత్ ।
ప్రతిలోమం శిరాగచ్ఛేదుదీర్య పవనః కఫమ్ ॥6॥

పరిగృహ్య శిరోగ్రీవమురః పార్శ్వే చ పీడయన్ ।
కాసం ఘుర్ఘురకం మోహారుచిరం పీనసం భృశమ్ ॥7॥

కరోతి తీవ్రవేగం చ శ్వాసం ప్రాణోపతాపినమ్ ।
ప్రతామ్యేత్తస్య వేగేన ష్ఠీవనాన్తే క్షణం సుఖీ ॥8॥

ఈ రోగం ప్రారంభ దశయందు చిహ్నములు- గుండెలో మంట, ప్రక్కలందు నొప్పి, ప్రతికూలదిశలో శ్వాస, మలబద్ధకం, కణతలు చీలుట, ఎక్కువగా తినుటవలన ఆయాసం. ప్రేరేపింపబడిన గాలి మరలు వెనుకకు తిరిగి, కఫమును ఉత్తేజపరచు నాళముల గుండా పోయి బాధాకరమైన శ్వాసను కలుగజేస్తుంది. దీనిని 'క్షుద్ర' అంటారు. ఇది తలను, మెడను, రొమ్ముభాగమును బిగబట్టుతుంది. మరియు పక్కలందు నొప్పి కలిగిస్తుంది. పడిశం, ఉద్రేకంతో కూడిన అధికమైన దగ్గును పుట్టిస్తుంది. శ్వాస వేగంగా తీసుకొనునట్లు చేస్తుంది. ప్రాణాధారకమైన గాలిని అణచివేస్తుంది. అయినప్పటికి రోగి దీనిని క్రమంగా బయటకు ముక్కలుగా పారద్రోలి (కొంచెం కొంచెం) ఉపశమనమును పొందుతాడు.

కృచ్ఛ్రాచ్ఛయానః శ్వసితి నిషణ్ణః స్వాస్థ్యమర్హతి ।
ఉచ్ఛ్రితాక్షో లలాటేన స్విద్యతా భృశమార్తిమాన్ ॥9॥

పడుకొనివుండగా అతడు శ్వాస తీసికొనుట కష్టమౌతుంది. కాని కూర్చుని వున్నపుడు తేలికగా శ్వాస తీసికొంటాడు. అతడు పైకి చూస్తే అతని నుదుట చెమట పట్టును. మరియు తీవ్రమైన నొప్పిని అనుభవిస్తాడు.

విశుష్కాస్యో ముహుః శ్వాసః కాంక్షత్యుష్ణం స వేపథుః ।
మేఘాంబు శీత ప్రాగ్వాతైః శ్లేష్మలైశ్చ వివర్ధతే ॥10॥

ఎగ ఊపిరితో తరుచుగా శ్వాసించుట, పెదవులు పొడిగట్టుకొని వుండుట వలన రోగి వేడిపానీయం త్రాగవలెనని కోరికతో వణుకుతాడు. ఈ 'తమక శ్వాస' వర్షం పడునపుడు, తూర్పు దిక్కునుండి చలిగాలి వీచినపుడు లేక కఫమును పొందించు పదార్థములు తిన్నప్పుడు ప్రకోపిస్తుంది.

స యాప్యస్తమకః సాధ్యో నరస్య బలినో భవేత్ ।
జ్వరమూర్ఛావతః శీతైర్నశామ్యేత్ప్రథమస్తు సః ॥11॥

'తమక' అను(రకం) శ్వాస రోగం బలవంతుడైన వ్యక్తియందే నివారింపబడును. తీవ్రమైన జ్వరం, మూర్ఛవున్నపుడు అది శీతలమైన వానిని వాడుట వలన నివారింపబడుతుంది.

కాసశ్వసితవచ్ఛీర్ణ మర్మచ్ఛేద రుజార్దితః ।
సస్వేదమూర్ఛః సానాహో బస్తి దాహ విబోధవాన్ ॥12॥

'మహాశ్వాస' అను రకమును అనుభవించు రోగి శ్వాస పీల్చుకొనుటకు కష్టపడతాడు. ప్రాణాధారకమైన కీళ్ళు విరిగినట్లు వుండుట వలన విపరీతమైన నొప్పి ఉంటుంది. అతనికి చెమట కారుతుంది. స్పృహ తప్పుతుంది. అతనికి మలబద్ధకంగా వుంటుంది. కడుపులో మండుతున్నట్లు వుంటుంది.

అథో దృష్టిః ప్లుతాక్షస్తు స్నిహ్యాద్రక్తైకలోచనః ।
శుష్కాస్యః ప్రలపన్దీనో నష్టచ్ఛాయో విచేతనః ॥13॥

అతడు కళ్ళను క్రిందకు దించుకొని వుంటాడు. అతని కళ్ళు తిరుగుచున్నట్లు వుంటాయి. ఒక కన్ను నిగనిగలాడుటతో పాటు ఎర్రగా మెరుస్తుంటుంది. అతడు స్పృహను కోల్పోతాడు. శరీరమంతయు పాలిపోతుంది.

మహతా మహతా దీనో నాదేన శ్వసితి క్వథన్ ।
ఉద్ధూయమానః సంరబ్ధో మత్తర్షభ ఇవానిశమ్ ॥14॥

బాగా బాగా దీన స్వరంతో అతడు శ్వాస తీసికొంటాడు. శరీరమును పైకి ఎత్తినపుడు అతడు మదించిన ఎద్దువలె పెద్ద ధ్వని చేస్తాడు. (అరుస్తాడు).

ప్రనష్ట జ్ఞాన విజ్ఞానో విభ్రాంతనయనాననః ।
అక్షం సామాక్షిపన్బద్ధమూత్రవర్చా విశీర్ణవాక్ ॥15॥

అతనిలో సంచలనం లేక గుర్తుపట్టు జ్ఞానం వుండదు. అతని యొక్క కళ్ళు, ముఖం తికమక చూపులతో వుంటాయి. అతడు మలమూత్రములను విసర్జించలేడు. అతడు మాట్లాడలేడు.

శుష్కకంఠో ముహుశ్చైవ కర్ణశంఖ శిరోఽతిరుక్ ।
యో దీర్ఘముచ్ఛ్వసిత్యూర్ధ్వం న చ ప్రత్యహరత్యధః ॥16॥

'ఊర్ధ్వశ్వాస' అను రోగం కలవాడు అనేకమార్లు శ్వాస జరిపినప్పటికీ తేలికగా శ్వాసించలేడు. కణతల యందు, తల యందు నొప్పి ఎక్కువగా వుంటుంది. గొంతు ఎండిపోయినట్లుంటుంది. దాహం కలుగునట్లు చేస్తుంది. అతడు మరల రోగం నుండి కోలుకొను అవకాశములు (అతడు స్థిరంగా ఆ స్థితిలో వుంటే) కోల్పోతాడు.

శ్లేష్మావృత ముఖస్రోత్రః క్రుద్ధగన్ధవహార్దితః ।
ఊర్ధ్వా దిగ్వీక్ష్యతే భ్రాంతిమక్షిణీ పరితః క్షిపన్ ॥17॥

ఈ రకము నందు రోగి యొక్క నోరు, చెవుల యందు జిగురు వంటి పదార్థం కనబడుతుంది. ప్రకోపించిన వాయువు వలన కళ్ళు వాటి స్థానంలో తిరుగుతున్నట్లు లేక పైకి చూచుచున్నట్లుండును. గుండె ముక్కలుముక్కలుగా చీల్చినట్లు అనిపిస్తుంది. రోగి కొంచెం సేపు మూర్ఛపోతాడు. అటు పిమ్మట రోగి మాటరాక చనిపోతాడు.

మర్మసు చ్ఛిద్యమానేషు పరిదేవీ నిరుద్ధవాక్ ।
ఏతే సిధ్యేయురవ్యక్తాః వ్యక్తాః ప్రాణహరా ధ్రువమ్ ॥18॥

ఈ రకం శ్వాసనిదానమునందు వైద్యచికిత్స చాల ప్రయోజనకారి అవుతుంది. రోగ లక్షణములు బయట వదలు వరకు చికిత్స చేయాలి. అతని ప్రాణాధారక కీళ్ళు విరిగినట్లు అనిపించి రోగి మాట్లాడలేకపోతాడు. ఈ రోగాలన్నింటిని రోగలక్షణములు ఏ లక్షణంగా లేనపుడు నయం చేయవచ్చును. రోగ లక్షణములను దృఢంగా తెలిపినపుడు అవి ప్రాణాంతకములు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే శ్వాసనిదానం నామ పంచాశదధిక శతతమోఽధ్యాయః ॥150॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు శ్వాసనిదానం అనే పేరుగల నూట యాభైయవ అధ్యాయం సమాప్తం.

ఏకపంచాశదధిక శతతమోఽధ్యాయః – నూట యాభై ఒకటవ అధ్యాయం

హిక్కానిదానం – ఎక్కిళ్ళు

ధన్వన్తరి రువాచ – ధన్వన్తరి చెప్పాడు.

హిక్కా రోగనిదానం చ వక్ష్యే సుశ్రుత తచ్ఛృణు ।
శ్వాసైకహేతుః ప్రాగ్రూపం సంఖ్యా ప్రకృతి సంశ్రయా ॥1॥

ఓ సుశ్రుత! ఎక్కిళ్ళు అను జబ్బునకు కారణములను విశదీకరిస్తాను విను. దీని యొక్క సాధారణ స్థితికి శ్వాస పీల్చలేకపోవుట కారణం. చాలా రకముల ఎక్కిళ్ళు వాటి వాటి స్వభావమును బట్టి వేరుగా చేయబడుతున్నాయి.

హిక్రా భక్షోద్భవా క్షుద్రా యమలా మహతీతి చ ।
గమ్భీరా చ మరుత్తత్ర త్వరయా యుక్తిసేవితైః ॥2॥

రూపతీక్ష్ణఖరాశాన్యైరన్నపానైః ప్రపీడితః ।
కరోతి హిక్రాం మరుతో మందశబ్దాం క్షుధానుగామ్ ॥
సమం సన్ధ్యాన్నపానేన యా ప్రయాతి చ సాన్నజా ॥3॥

ఎక్కిళ్ళు అయిదు రకములు:– భక్షోద్భవ, (ఆహారమును బట్టి వచ్చునవి) క్షుద్ర (నీచమైనవి), యమల (కవలలుగా వుండునవి), మహతి (తీవ్రమైనవి), గమ్భీర (భయంకరమైనవి) మొదటి రకము ఎక్కిళ్ళు ముతక, ఘాటైన రోగకరమైన ఆహార పదార్థములను అవివేకంతో, ఆలోచన లేక తినుట వలన వస్తాయి. సాధారణంగా ఇటువంటి అవాంఛనీయమైన సంఘటనలు సాయంత్రపు భోజన సమయమందు పానీయం లేక పానకం తీసికొనుట వలన వాయుదోషం ఆహారంతో పానీయంతో కలసి మరికొంత చెరుస్తుంది. చాల తక్కువ శబ్దం వస్తుంది.

ఆయాసాత్పవనః క్రుద్ధః క్షుద్రాం హిక్రాం ప్రవర్తయేత్ ।
జత్రుమూలాత్పరిసృతా మందవేగవతీ హి సా ॥4॥

అధికమైన ఒత్తిడి వలన వాయు దోషం శక్తివంతమై 'క్షుద్ర' అను రకం ఎక్కిళ్ళను పుట్టిస్తుంది. ఇది గళబంధాస్థిక నుంచి మూలంగా వెలువడుతుంది. దీని ప్రకోపం చాలా తీవ్రమైనది.

వృద్ధిమాయాసతో యాతి భుక్తమాత్రే చ మార్దవమ్ ।
చిరేణ యమలైర్వేగైర్యా హిక్రా సంప్రవర్తతే ॥5॥

'క్షుద్ర' అను ఎక్కిళ్ళు ఆయాసం వలన ఎక్కువ అవుతాయి. ఆహారం వెంటనే తీసికొనుట వలన అణిగిపోతాయి. తరువాత రకం ఎక్కిళ్లను యమల అంటారు. ఇవి రెండు రెండుగా వస్తాయి. ఇవి చాల తక్కువ వేగంగా వస్తాయి. చాలాసేపటికి వస్తాయి.

పరిణామాన్ముఖే వృద్ధిం పరిణామే చ గచ్ఛతి ।
కంపయంతీ శిరోగ్రీవాం యమలాం తాం వినిర్దిశేత్ ॥6॥

ఇది ముఖమునందు ఉచ్ఛస్థానమునకు వస్తుంది. ఇది మార్పును పొందుతూనే ఉంటుంది. తలను, మెడను విపరీతంగా త్రిప్పుతూ వుంటుంది. ఈ రకం ఎక్కిళ్లను 'యమల' (జంటగా వచ్చు స్వభావం) అంటారు.

ప్రలాపచ్ఛర్ద్యతీసార నేత్ర విప్లుతజృంభితా ।
యమలా వేగినీ హిక్రా పరిణామవతీ చ సా ॥7॥

సన్నిపాతం (తెలివి తప్పిన స్థితి), డోకుట, విరేచనములు, కళ్ళు వంకర త్రిప్పుట, ఆవులించుట ఇవి అన్నియు రోగ లక్షణములు. ఇవి రోగం పరిపక్వదశలో వున్నపుడు స్పష్టమవుతాయి.

ధ్వస్తభ్రూశంఖయుగ్మస్య శ్రుతి విప్లుత చక్షుషః ।
స్తంభయంతీ తనుం వాచం స్మృతిం సంజ్ఞాం చ ముంచతీ ॥8॥

తుదంతీ మార్గమాణస్య కుర్వతీ మర్మఘట్టనమ్ ।
పృష్ఠతో నమనం సాఽఽర్య మహాహిక్రా ప్రవర్తతే ॥9॥

తీవ్రమైన 'మహతి' అను రకమునందు లక్షణములు కనురెప్పలు ముడుచుకొనిపోవుట, కణతలు లోతుగా పోవుట, కళ్ళు చెవుల వైపునకు తిరుగుట, శరీరమంతయు తిమ్మిరి ఎక్కినట్లుండును. మాట రాకుండును, జ్ఞాపకశక్తి తగ్గుతుంది. ఆఖరుకు స్పృహ కోల్పోతాడు. ప్రాణాధారకమైన కీళ్ళు, నాడులు విరిగినట్లు అనిపిస్తుంది. వెన్నుముక భాగం వంగిపోతుంది. ఇవి అన్నియు 'మహాహిక్రా' లక్షణములు.

మహాశూలా మహాశబ్దా మహావేగా మహాబలా ।
పక్వాశయాచ్చ నాభేర్వా పూర్వవత్సా ప్రవర్తతే ॥10॥

తద్రూపా సా మహత్కుర్యాజ్జృంభణాంగప్రసారణమ్ ।
గంభీరేణ నినాదేన గంభీరాం తు సుసాధయేత్ ॥11॥

'గమ్భీర' అను రకం ఎక్కిళ్ళు కడుపులో నుండి పుడుతాయి. లేక బొడ్డు నుండి పైకి వస్తుంది. ఇది వరకు రకమువలె వస్తాయి. కాని చాలా నొప్పి, బిగ్గరగా శబ్దం, అధికమైన హింస మరియు చాల తీవ్రత వుండును. ఇది వచ్చుట వలన స్పృహలేకుండుట, ఇటునటు అవయవములు కదులుట జరుగుతుంది. జాగ్రత్తగా చికిత్స చేస్తే ఈ రోగమును నివారించవచ్చును.

ఆద్యే ద్వే వర్జయేదన్యే సర్వలింగాం చ వేగినీమ్ ।
సర్వస్య సంచితామస్య స్థవిరస్య వ్యవాయినః ॥12॥

వ్యాధిభిః క్షీణదేహస్య భక్తచ్ఛేదకృశస్య చ ।
సర్వేఽపి రోగా నాశాయ న త్వేవం శీఘ్రకారిణః ॥
హిక్రాశ్వాసౌ యథా తౌ హి మృత్యుకాలే కృతాలయౌ ॥13॥

మొదటి రెండు రకములయిన ఎక్కిళ్ళను మరియు అన్ని రోగ లక్షణములు నిర్ధారించుట వలన వీటిని వదలివేయాలి. సాధారణనియమం ప్రకారం ముసలి వారి విషయమునందు, అజీర్ణంతో బాధపడువారి విషయమునందు, అరగని పదార్థములు పేరుకుపోవుట వలన, అతిసంభోగకార్యక్రమములందు నిమగ్నులగు వారి విషయమునందును, దీర్ఘరోగియందును, ఆకలి ఎక్కువగా వున్న వ్యక్తులందును, ఈ రోగములన్నియు దృఢంగా వుంటాయి. వీటిని త్వరగా నివారించాలి. ఎక్కిళ్ళు మరియు శ్వాసకృచ్ఛ్రం ఈ రెండును ప్రాణాంతకములు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే హిక్కానిదానం నామ ఏకపంచాశదధికశతతమోఽధ్యాయః ॥151॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ఎక్కిళ్ళు అనే పేరుగల నూట యాభైఒకటవ అధ్యాయం సమాప్తం.



ద్విపంచాశదధికశతతమోఽధ్యాయః – నూట యాభైరెండవ అధ్యాయం

యక్ష్మనిదానమ్ – యక్ష్మనిదానం

ధన్వన్తరి రువాచ – ధన్వన్తరి చెప్పాడు.

అథాతో యక్ష్మరోగస్య నిదానం ప్రవదామ్యహమ్ ।
అనేక రోగానుగతో బహురోగ పురోగమః ॥1॥

ఇపుడు నేను రోగలక్షణశాస్త్రమునందలి 'యక్ష్మ రోగం' ను గురించి విశదీకరిస్తాను. ఇది చాల రోగములకు మూలబిందువు. ఇది రానున్న రోగములను ముందుగా సూచిస్తుంది.

రాజయక్ష్మా క్షయః శోషో రోగరాడితి కథ్యతే ।
నక్షత్రాణాం ద్విజానాం చ రాజ్ఞోఽభూయదయం పురా ॥
యచ్చ రాజా చ యక్ష్మా చ రాజయక్ష్మా తతో మతః ॥2॥

దీనికి అనేక పర్యాయపదములు కలవు. రాజయక్ష్మ, క్షయ, శోషం, రోగరాట్టు, నక్షత్రములు, చంద్రులు, బ్రాహ్మణులు, రాజులు, వీరందరు ఆ రోగమును పూర్వం అనుభవించియుండిరని అనుకొనుటవలన ఆ రోగమునకు 'రాజయక్ష్మ' అని పేరు వచ్చినది.

దేవౌషధ క్షయకృతేః క్షయాన్తే సమ్భవేచ్చ సః ।
రసాది శోషణాచ్ఛోషో రోగరాడితి రాజవాన్ ॥3॥

క్షీణింపజేసే రోగం కనుక క్షయ అంటారు. ఎందుకనగా శరీరం క్షీణిస్తుంది. మందులు పని చేయవు. క్షయ ఉచ్ఛస్థానమునకు చేరుకొనును. 'శోష' అనునది తెల్లకణములను పారెడు ప్రాణాధారకనాళములను పొడిగా చేస్తుంది. దీనిని 'రోగరాట్టు' అంటారు. ఇది రోగములన్నిటికి రాజు. ఆ కారణంచే 'రోగరాట్టు' అని పిలుస్తారు.

సాహసం వేగసంరోధః శుక్రౌజః స్నేహసంక్షయః ।
అన్నపాన విధిత్యాగశ్చత్వారస్తస్య హేతవః ॥4॥

ఈ రోగం వచ్చుటకు ముఖ్యంగా నాలుగు కారణములు:– సాహసం (బలమును నిరూపించు విన్యాసములు, అధిక వ్యాయామం), వేగ సంరోధం (సహజంగా ముందుకు త్రోయబడు శరీరంలోని వ్యర్థ పదార్థములకు ఆటంకం కల్పించుట లేక అణిచివేయుట (మూత్ర విసర్జన, పేగులను ఖాళీ చేయుట) మొదలైనవి. 'శుక్రౌజ స్నేహ సంక్షయం' వీర్యమును, తెల్ల జీవకణములను, శరీరమందలి జిడ్డు పదార్థములు క్షీణించుట, 'అన్నపాన విధి త్యాగం' ఆహారపానీయ నియములను క్రమమును పాటించకుండుట ఆ నాలుగు ప్రధాన కారణములు.

తైరుదీర్ణోఽనిలః పిత్తం వ్యర్థం చోదీర్య సర్వతః ।
శరీరసన్ధిమావిశ్య తాః శిరాః ప్రతిపీడయన్ ॥5॥

ముఖాని స్రోతసాం రుద్ధ్వా తథైవాతి విసృజ్య వా ।
మధ్యమూర్ధ్వమధస్తిర్యగ్వ్యథాం సఞ్జనయేద్బుధః ॥6॥

వాయుదోషం పైన తెలిపిన కారణముల వలన ప్రేరేపింపబడి పిత్తమును శరీరంలో పనికి రాని ప్రోగుపడిన ఇతరపదార్థములను కఫం మొదలగు వాటిని ఇటువంటివి చెల్లాచెదురు చేస్తుంది. నాళముల ద్వారా, గొట్టముల ద్వారా శరీరమునందలి కీళ్ళయందు తిరుగుతుంది. అపుడు నరముల యందు పనిచేస్తుంది. నరములను సంకోచింపజేసి లేక అధికంగా ఉబ్బునట్లు చేస్తుంది. అపుడు గుండెలో ఎక్కువ నొప్పి, రొమ్ములు మధ్యభాగమున, పైన, క్రింద లేక అన్ని వైపుల నొప్పి వుంటుంది.

రూపం భవిష్యతస్తస్య ప్రతిశ్యాయో భృశం జ్వరః ।
ప్రసేకో ముఖమాధుర్యం మార్దవం వహ్ని దేహయోః ॥7॥

ఈ రోగం యొక్క ప్రారంభదశయందు చాల సూచనలు కనిపిస్తాయి. చలి, ఉష్ణోగ్రత పెరుగుట, అధికంగా ఉమ్మి ఊరుట, నోటియందు తియ్యదనం, శరీరం నిగనిగలాడుట, ఆకలి లేకుండుట మొదలైనవి.

లౌల్యమార్గాన్నపానాదౌ శుచావశుచివీక్షణః ।
మక్షికా తృణ కేశాదిపాతః ప్రాయోఽ న్నపానయోః ॥8॥

నడువవలెనని ఆత్రుతతో కూడిన కోరిక, ఆహారం పానీయం తీసికోవాలని ఉంటుంది. రోగి శుచి అయిన పదార్థములను కూడా అశుచిగా భావిస్తాడు. అతడు ఒక ఈగ, ఒక గడ్డి పరక, వెంట్రుక ముక్క మొదలుగునవి తన అన్నపానీయములతో పడినట్లు భావిస్తాడు.

హృల్లాసచ్ఛర్దిరరుచిరస్నాతేఽ పి బలక్షయః ।
పాణ్యూరు వక్షః పాదాస్య కుక్ష్యక్ష్ణోరతిశుక్లతా ॥9॥

ఎక్కిళ్ళు, కలత, డోకు, ఆహారం సహించకపోవుట, స్నానం చేసినప్పటికి బలహీనంగా కనబడుట మెరుస్తూ తెల్లని రంగులో చేతులు, పిక్కలు, రొమ్ము, పాదములు, ముఖం, పొట్ట, కళ్ళు వుండుట (భుజములయందు నాలుక యందు తీవ్రమైన నొప్పి, శరీరం అనిన అసహ్యం పుట్టుట) మొదలుగునవి రోగలక్షణములు.

బాహ్వోః ప్రతిదో జిహ్వాయాః కాయే బైభత్స్య దర్శనమ్ ।
స్త్రీ మద్యమాంసప్రియతా ఘృణితా మూర్ధగుంఠనమ్ ॥10॥

భుజమునందు నాలుక యందు తీవ్రమైన నొప్పి, శరీరం, అనిన అసహ్యం పుట్టుట, స్త్రీలంటే ఇష్టపడుట, మద్యం మరియు మాంసం ఇష్టపడుట అకారణంగా వెంటనే వాటిని అసహ్యించుకొనుట.

నఖకేశాస్థివృద్ధిశ్చ స్వప్నే చాభిభవో భవేత్ ।
పతినం కృకలాసా హి కపిశ్వాపద పక్షిభిః ॥11॥

గోళ్ళు, వెంట్రుకలు, ఎముకలు తొందరగా పెరుగును. రోగి ఎవరినో ఎదుర్కొనునట్లు కలగనును లేక తొండజాతి జంతువు, పాము, కోతి మరియు పక్షులు మరియు పశువుల ఆహారం పడునట్లు కలలు వస్తాయి.

కేశాస్థితుషభస్మాది తరౌ సమధిరోహణమ్ ।
శూన్యానాం గ్రామదేశానాం దర్శనం శుష్యతోఽంభసః ॥
జ్యోతిర్ధివిదవాగ్నీనాం జ్వలతాం చ మహీరుహామ్ ॥12॥

అతనికి కలలో వెంట్రుకల మీద, ఎముకల మీద, పొట్ట మీద, బూడిద మీద అడుగు వేసినట్లు కనబడుతుంది. అతడు నిర్జనప్రదేశమైన గ్రామములను, కొలనులను, చెరువులను ఎండిపోయినవిగా కలలో చూస్తాడు. ఆకాశమునందు మెరయుచున్న తోకచుక్కలను, నక్షత్రములను, లేక దావాగ్నిని, మండుచున్న చెట్లను కలలలో చూస్తాడు.

పీనసశ్వాసకాసం చ స్వరమూర్ధ రుజోఽరుచిః ।
ఊర్ధ్వ నిఃశ్వాస సంశోషావధశ్ఛర్దిశ్చ కోష్ఠగే ॥13॥

స్థితే పార్శ్వే చ రుగ్భేధే సంధిస్థే భవతి జ్వరః ।
రూపాణ్యేకాదశైతాని జాయన్తే రాజయక్ష్మణః ॥14॥

ఈ రోగమునకు సంబంధించిన పదకొండు ఖచ్చితమైన చిహ్నములు తెలిపినారు. పడిశం (జలుబు) శ్వాస పీల్చ లేకపోవుట, దగ్గు, మాట్లాడలేకపోవుట, తలనొప్పి, ఆహారం రుచించకపోవుట, ఎగూపిరి, కృశించుట, డోకు, జ్వరం మరియు నొప్పి. లేస్తే, ప్రక్కల, పడక నుండి లేచునపుడు కీళ్ళయందు నొప్పులు కనబడతాయి.

తేషాముపద్రవాన్ విద్యాత్కర్ణధ్వంసకరో రుజః ।
జృంభాంగ మర్దనిష్ఠీవ వహ్నిమాంద్యాస్య పూతితా ॥15॥

ఆపదలను కలుగజేయు అంశములు – గొంతులో విపరీతమైన నొప్పి, మూర్ఛ, అవయవములు అన్నిటియందును అధికమైన ఒత్తిడి, రక్తం జిగటగా కక్కుట, అన్నాశయం చెరుపుట, నోటియందు దుర్వాసన ఇవి ఆపదను కలుగజేస్తాయి.

తత్ర వాతాచ్ఛిరః పార్శ్వశూలం చ సాంగమర్దనమ్ ।
కంఠరోధః స్వరభ్రంశో పిత్తాత్పాదాంసపాణిషు ॥16॥

దాహోఽతిసారోఽసృక్ఛర్దిర్ముఖగంధో జ్వరో మదః ।
కఫాదరోచకచ్ఛర్దికాసావర్ధాంగ గౌరవమ్ ॥17॥

వాయువు యొక్క ప్రకోపం వలన తలయందు, పక్కలందు నొప్పి మరియు అవయవములందు అధికమైన వత్తిడి వుంటుంది. వాయుదోషం వలన గొంతు కుంచించుకుపోవుట, బొంగురపోవుట జరుగుతుంది. ప్రకోపించి పిత్తంవలన భుజములందు, చేతులందు, పాదములందు మంట, విరేచనములు, జ్వరం, రక్తం క్రక్కుట, నోటియందు

దుర్వాసన, మైకం కలుగుతాయి. ప్రకోపించిన కఫంవలన ఆహారం రుచించకపోవుట, డోకు, దగ్గు శరీరం యొక్క సగభాగమునందు బరువు వున్నట్లు అనిపిస్తుంది.

ప్రసేకః పీనసః శ్వాసః స్వరభేదోఽల్పవహ్నితా ।
దోషైర్మందానలత్వేన శోధ లేపకఫోల్బణైః ॥18॥

శ్రోతో ముఖేషు రుద్ధేషు ధాతుషు స్వల్పకేషు చ ।
విదాహో మనసః స్థానే భవంత్యన్యే హ్యుపద్రవాః ॥19॥

పెదవులనుండి నీరుకారుట, చలి, శ్వాసకృచ్ఛ్రం, గొంతు బొంగురపోవుట అన్నాశయం పనిచేయక పోవుట (మందగించుట) త్రిదోషములు మరల ప్రకోపించుట, వాపు రోగం, ధాతువుల పని ఆగిపోతుంది. బంకగా ఉన్న కఫం నాళముల యొక్క ద్వారములను మూసివేస్తుంది. మండుచున్నట్లు అనిపిస్తుంది. క్రమంగా మంట పెరుగుతుంది. ఇది మానసికమైన ఆందోళనను కలిగిస్తుంది. ఇంకను ఆపదను కలిగించు లక్షణములు ఇతరములయినవి కలవు.

పచ్యతే కోష్ఠ ఏవాన్నమామ్లయుక్తైరసైర్యుతమ్ ।
ప్రాయోఽస్య క్షయభాగానాం నైవాన్నం చాంగవృష్టయే ॥20॥

క్షయరోగిచే తీసికొనబడిన ఆహారం కడుపులో ఆమ్లంగా మారి తెల్ల రక్తకణములు మరియు ఇతర స్రావములతో ప్రవహిస్తుంది. అందువలన అతని అవయవములు సరిగా బలపడవు. (శక్తి కలిగి వుండును)

రసోహ్యస్య న రక్తాయ మాంసాయ కురుతే చ తత్ ।
ఉపస్తబ్ధః సమంతాశ్చ కేవలం వర్తతే క్షయీ ॥21॥

తెల్ల రక్తకణములు రోగియందు రక్తమును వృద్ధి చేయవు. కొంత భాగం శరీరంలో ఉంచినప్పటికి రక్తపుష్టి వుండదు. ఇటువంటి అచేతన పరిస్థితియందు రోగి బాగుగా క్షీణిస్తాడు (కృశిస్తాడు).

లింగేష్వల్పేష్వతిక్షీణే వ్యాధౌ షట్ కారణలక్షణమ్ ।
వర్జయేత్సాధయేదేవ సర్వేష్వపి తతోఽన్యథా ॥22॥

అన్ని లక్షణములు గుర్తింలేకపోయినను కృశించిన వ్యక్తి తన యొక్క జ్ఞానేంద్రియములు పనిచేయకపోవుట వలన అతని జబ్బు నిర్మూలించలేము. అందుచే వదలివేయాలి. రోగి కృశించకుండా బలంగా వుంటే వ్యాధిని నిర్మూలించవచ్చు.

దోషైర్వ్యస్తైః సమస్తైశ్చ క్షయాత్సర్వస్య మేధసామ్ ।
స్వరభేదో భవేత్తస్య క్షామో రూక్షశ్చలః స్వరః ॥23॥

అస్తవ్యస్తమైన, అనేకమైన, ఇతరమైన దోషములవలన కొవ్వు తరిగిపోయి, గొంతు బొంగురు పోవుట మొదలుగునవి సంభవిస్తాయి. గొంతునందు జీవకణములు క్షీణిస్తాయి. స్వరం నీరసంగా వుంటుంది. మోటుగా

వుంటుంది. వణుకుతుంటుంది, పిత్తం యొక్క ప్రకోపం వలన గొంతునందును అంగిలి యందును మంటగా వుంటుంది.

శూకపర్ణాభికంఠత్వం స్విగ్ధోష్ణోపశమోఽనిలాత్ ।
పిత్తాత్తాలుగలే దాహః శోషో భవతి సంతతమ్ ॥24॥

అస్తవ్యస్తమైన 'వాయు' దోషం శరీరం నిగనిగలాడకుండేటట్లు చేస్తుంది. మరియు వెచ్చగా వుండి, గొంతునందు బార్లీగింజ మొనవంటి రంగు కలిగియుంటుంది. పిత్తం వలన గొంతునందు, అంగిలి యందు మంట వుంటుంది.

లిమ్పన్నివ కఫైః కణ్ఠం ముఖం ఘురఘురాయతే ।
స్వయం విరుద్ధైః సర్వైస్తు సర్వలింగైః క్షయో భవేత్ ॥25॥

కఫం వలన ఒకరకమైన ఘురఘుర శబ్దం కంఠమునందు వస్తుంది. బంకలా అంటుకొనే పదార్థం గొంతునందున్నట్లు తెలుస్తుంది. స్వయంగా పొసగని అన్నిరకముల అన్ని కారణములు కలిగి అన్ని లక్షణములు కలిగి ఈ క్షయరోగం ప్రారంభమవుతుంది.

ధూమాయతీవ చాత్యర్థముదేతి శ్లేష్మలక్షణమ్ ।
కృచ్ఛ్రా సాధ్యాః క్షయాశ్చాత్ర సర్వైరల్పం చ వర్జయేత్ ॥26॥

తలతిరుగుట, కనుచూపు తగ్గుట, ఇతరములయిన కఫ లక్షణములు కనబడతాయి. రోగులు చికిత్స చేయబడలేరు. కొన్ని లక్షణములు కనబడిననను క్షయరోగి కృశించియుంటే అతనిని వదలివేయాలి. చికిత్స లేదు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే యక్ష్మనిదానం నామ ద్విపంచాశదధికశతతమోఽధ్యాయః ॥152॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు యక్ష్మనిదానం అనే పేరుగల నూట యాభైరెండవ అధ్యాయం సమాప్తం.



త్రిపంచాశదధికశతతమోఽధ్యాయః – నూట యాభైమూడవ అధ్యాయం

అరోచకనిదానమ్ – అరోచికనిదానం

ధన్వన్తరి రువాచ – ధన్వన్తరి చెప్పాడు.

అరోచకనిదానం తే వక్ష్యేఽహం సుశ్రుతాఽధునా ।
అరోచకో భవేద్దోషైర్జిహ్వాహృదయసంశ్రయైః ॥1॥

ఓ సుశ్రుతా! నేను ఇపుడు రోగనిర్ణయశాస్త్రమునందు 'అరోచక'మను విషయమును వర్ణిస్తున్నాను. మూడు రకములయిన రుచించకపోవుట అను దోషములు మూడు దోషముల వలన (అనగా కఫం, వాతం, పిత్తం వలన) అవి కూడా నాలుకయందు, గుండెయందు వున్నదోషాల వల్ల సంభవిస్తాయి.

సన్నిపాతేన మనసః సంతాపేన చ పంచమః ।
కషాయ తిక్త మధురం వాతాదిషు ముఖం క్రమాత్ ॥2॥

అన్ని దోషములు కలియుట వలన నాల్గవ అరోచక రకం కనబడుతుంది. మానసిక సన్నిపాతం వలన అయిదవ రకము అరోచకం వస్తుంది. వాయువు కారణం అయితే నాలుక అంతా వగరుగా వుంటుంది. పిత్తం కారణం అయినపుడు చేదు రుచి వుంటుంది. కఫం కారణం అయితే తియ్యని రుచి అనుభవించినట్లుంటుంది.

సర్వం వీతరసం శోక క్రోధాదిషు యథా మనః ।
ఛర్దిదోషైః పృథక్ సర్వైర్వృష్ణైరన్యైశ్చ పంచమీ ॥3॥

దుఃఖంగాని, కోపంగాని సంభవించినపుడు ప్రతి పదార్థం రుచికరం లేకపోవుట ఎట్లుండునో అటులనే అయిదు రకములయిన అరోచకములందు కనిపిస్తుంది. ఆహారం రుచించదు. డోకు వచ్చునట్లు అనిపించుట అస్తవ్యస్తమైన దోషం యొక్క కారణంగా ఇట్లు జరుగుతుంది.

ఉదానోధికృతాన్దోషాన్సర్వం సన్ధ్వర్ధ్వమస్యతి ।
ఆశు క్లేశోఽస్య లావణ్య ప్రసేకారుచయోపమాః ॥4॥

నోటి క్రింద వున్నటువంటి ఉదానవాయువు ప్రకోపించిన దోషములను రువ్వుతుంది, లేక విసరివేస్తుంది. అప్పుడు అవి ఉప్పదనమును కలుగజేస్తుంది. అపుడు నోటిలో నీరు ఊరుతుంది. అందుచే ఆహారం రుచించదు.

నాభిపృష్ఠ రుజత్యాశు పార్శ్వే బాహెూరుముత్షిపేత్ ।
తతో విచ్ఛిన్నమల్పాల్పకషాయం ఫేనిలం వమేత్ ॥5॥

ఇది బొడ్డు వెనుకభాగమున నొప్పిని పుట్టిస్తుంది. తీసికొనిన ఆహారం ప్రక్కలకు నెట్టి వేయబడుతుంది. రోగి డోకుకొంటాడు. కొద్ది కొద్దిగా డోకు వస్తుంది. చిన్న ముద్దలుగా వగరైన నురుగను కక్కుతాడు.

శబ్దోద్గారయుతః కృచ్ఛ్రమనుకృచ్ఛ్రేణ వేగవత్ ।
కాసాస్య శోషకం వాతా త్స్వరపీడా సమన్వితమ్ ॥6॥

వాయువు యొక్క ప్రేరణ వలన పెద్ద శబ్దంతో త్రేపులు వస్తాయి. అది నోరును ఎండ గట్టుతుంది. బొంగురు గొంతికతో ఎక్కిళ్ళుకూడా వస్తున్నట్లు గమనించవచ్చు.

పిత్తా త్క్షారోదకనిభం ధూమ్రం హరిత పీతకమ్ ।
సాస్ర గమ్లం కటు తిక్తం తృణ్మూర్ఛాదాహ పాకవత్ ॥7॥

ఇది ఒకవేళ ప్రకోపించినా పిత్తం వలన అయినట్లు కనిపిస్తే అపుడు రోగి ఉప్పు నీటితో కలిపిన రక్తమును క్రక్కుతాడు. అది ఒకప్పుడు పసుపు ఆకుపచ్చ కలిసిన రంగులో వుండి చేదుగను, ఘాటుగను వుంటుంది. దాహం, మూర్ఛ, శరీరం మండుతున్నట్లు కనబడుట ఇవన్నియూ ఇతర లక్షణములు.

కఫాత్స్నిగ్ధం ఘనం పీతం శ్లేష్మతస్తు సమాక్షికమ్ ।
మధురం లవణం భూరి ప్రసక్తం లోమహర్షణమ్ ॥8॥

కఫం గనుక కారణమైతే ఒక తళతళ మెరయు పసుపు పచ్చని తేనెవంటి దట్టమైన జిగట పదార్థం ఉప్పని రుచి గలిగినది క్రక్కుతుంది. మరియు నీరు కారుట, గగుర్పాటు వస్తుంది.

ముఖశ్వయథు మాధుర్యతస్త్రీహృల్లాసకాసవాన్ ।
సర్వై ర్లింగైః సమాపన్నస్త్యాజ్యో భవతి సర్వథా ॥9॥

రోగి యొక్క నోటి యందు వాపు, తియ్యని రుచి, నొప్పి. నరముల బలహీనత, ఎక్కిళ్ళు ఇవి అన్నియు వుండుటను బట్టి రోగ లక్షణములన్నియు వున్నట్లు భావించాలి. ఇది నిర్మూలించుటకు చేయుటకు వీలుకాదని వదలి వేయవలెను.

సర్వం యస్య చ విద్విష్టం దర్శనశ్రవణాదిభిః ।
వాతాది నైవ సంక్రుద్ధాః కృమి దుష్టాన్నజే గదే ॥
శూల వేపథుహృల్లాసో విశేషాత్కృమిజే భవేత్ ॥10॥

అటువంటి రోగికి దేనిని చూడాలన్నా, దేనిని వినాలన్నా అసహ్యంగా వుంటుంది. ఈ రోగం అపరిశుభ్రమైన పురుగులతో కూడిన ఆహారం తినుట వలన అయితే 'శూల' (కడుపు నొప్పి) వణుకుట, కలత, వాయు యొక్క ప్రకోపం మొదలగునవి వుంటాయి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే అరోచకనిదానం నామ త్రిపంచాశదధికశతతమోఽధ్యాయః ॥153॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు అరోచకనిదానం అను పేరుగల నూట యాభైమూడవ అధ్యాయం సమాప్తం

చతుః పంచాశదధికశతతమోఽధ్యాయః – నూట యాభైనాల్గవ అధ్యాయం

ఆమ్లపిత్తనిదానమ్ – ఆమ్లపిత్తనిదానం

ధన్వన్తరి రువాచ – ధన్వన్తరి చెప్పాడు.

హృద్రోగాదినిదానం తే వక్ష్యేఽహం సుశ్రుతాధునా ।
కృమి హృద్రోగలింగైశ్చ స్మృతాః పంచ తు హృద్గతాః ॥1॥

ఓ సుశ్రుతా! ఇపుడు నేను హృద్రోగమునకు సంబంధించిన కారణములు, రోగ నిర్ణయ శాస్త్రమును నీకు విశదీకరిస్తాను. (గుండెకు సంబంధించిన రోగములు) అవి అయిదు రకములు. ఒకటి మొలకలవలన మిగతా నాలుగు మూడు దోషములు వేర్వేరుగా గాని, కలసిగాని ప్రకోపించుట వలన కలుగుతాయి.

వాతేన శూన్యతాత్యర్థం భుజ్యతే రోదితీతి చ ।
ఛిద్యతే శుష్యతే స్తబ్ధం హృదయం శూన్యతా భ్రమః ॥2॥

'వాయు' కారణమైతే ఖాళీగా వున్నట్లు అనిపిస్తుంది (కడుపులో). రోగి బాగుగా తింటాడు, అరుస్తాడు. గుండె తిమ్మిరి పట్టినట్లుంటుంది. ముక్కలు విరిగి పోయినట్లుంటాయి. ఎండిపోయినట్లు వుండి తలతరుగుతున్నట్లు, కండ్లు తిరుగుతున్నట్లు వుంటాయి.

అకస్మాద్దీనతా శోకో భయం శబ్దేఽసహిష్ణుతా ।
వేపథుర్వేపనాన్మోహ శ్వాసరోధోఽల్పనిద్రతా ॥3॥

అకస్మాత్తుగా రోగి మానసికంగా క్రుంగిపోతాడు. దుఃఖమును పొంది భయపడుతుంటాడు. అతడు ఏ మాత్రం చిన్న శబ్దమునైననూ సహించజాలడు. దాని ఫలితంగా అతడు చాల కష్టపడుతాడు. అతనికి నిద్ర పట్టదు.

పిత్తాత్తృష్ణా శ్రమో దాహః స్వేదోఽమ్లకఫజః క్లమః ।
ఛర్దనం హ్యామ్లపిత్తస్య ధూమకల్పితకో జ్వరః ॥4॥

పిత్తమను దోషం ప్రకోపించుట వలన పొడచూపు లక్షణములు–దాహం, శక్తి క్షీణించుట, మండుతున్నట్లు అనిపించుట, చెమట పట్టుట, త్రేనుపు (ఆమ్లంతో), పిత్తరసంతో డోకుట, జ్వరం, మసకగా చూపు వుండుట.

శ్లేష్మణా హృదయం స్తబ్ధమగ్నిమాన్ద్యస్య వై కృతమ్ ।
కాసాస్థి సాద నిష్ఠీవ నిద్రాలస్యా రుచి జ్వరాః ॥5॥

తారుమారు చేయు కఫం హృద్రోగమును కలుగజేస్తే గుండె చలనం లేకుండును. జీర్ణశక్తి తగ్గుతుంది. ముఖం వాడిపోతుంది. ఎక్కిళ్ళు, ఎముకలలో నెప్పి, జిగట పదార్థమును ఉమ్ముట, నిద్రమత్తు, ఆయాసం, జ్వరం, ఆహారం రుచించకపోవుట సంభవిస్తాయి.

హృద్రేగే హి త్రిభిర్దోషైః కృమిభిః శ్యావనేత్రతా ।
తమః ప్రవేశో హృల్లాసః శోధః కణ్డుః కఫస్స్రుతిః ॥6॥

గుండెకు సంబంధించిన రోగం మూడు దోషముల యొక్క కలయిక వలన, వాటి ప్రభావం వలన ఏర్పడితే మూడు రకముల దోషలక్షణములు కనబడతాయి. ఈ రోగం మొలకల వలన సంభవిస్తే చిహ్నములు క్రింది విధంగా వుంటాయి. కొంచెం నలుపుతో కూడిన పసుపుపచ్చని రంగు కళ్ళయందు కనబడుతుంది. కళ్ళు తిరుగుచున్నట్లు మసకచూపు. గుండెదడ (ఎక్కిళ్ళు), కలత, దురద, అవయవములందు దురద, (కఫమును ఉమ్ముట) కాంక్రించి ఉమ్ముట మొదలుగునవి లక్షణములు.

హృదయం సతతం చాత్ర క్రకచేనేవ దీర్యతే ।
చికిత్సేదామయం ఘోరం తచ్ఛీఘ్రం శీఘ్రమారిణమ్ ॥7॥

రోగి తన గుండెను రంపంతో కోస్తునట్లు అనుకొంటాడు. బాధపడతాడు. ఈ రోగమును ప్రాథమిక దశయందు నిర్మూలించవచ్చు. లేనిచో రోగి శీఘ్రంగా మరణిస్తాడు.

వాతాత్పిత్తాత్కఫాత్తృష్ణా సన్నిపాతాద్ బలక్షయః ।
షష్ఠీ స్యాదుపసర్గాచ్చ వాతపిత్తే చ కారణమ్ ॥8॥

వాతం, పిత్తం, కఫం వలన దాహం వేస్తుంది. ఈ మూడింటి యొక్క కలయిక వలన బలం క్షీణిస్తుంది. ఆరవ రకము హృద్రోగం బలహీనంగా వున్న వ్యక్తులతో కలయుట వలన వస్తుంది. వాత, పిత్తములు దీనిని ప్రేరేపిస్తాయి.

సర్వేషు తత్ప్రకోపో హి సమ్యగ్ధాతు ప్రశోషణమ్ ।
సర్వదేహ భ్రమోత్కమ్ప తాపహృద్దాహమోహకృత్ ॥9॥

ఈ రోగములన్నింటిలోను వాటి ప్రకోపం వలన రోగం వలన కలిగెడు దేహమునందలి మార్పులు అవయవములన్నిటియందు కుదుపు, గుండె కొట్టుకొనుట, (అదురుట) కలత, మండుచున్నట్లు (గుండెలో) అనిపించుట, అన్ని ధాతువులు ఇటునటు కదలిపోవుట వలన (వెదజల్లబడుట వలన) మూర్ఛ వచ్చుట జరుగుతుంది.

జిహ్వామూలగలక్లోమతాలు తోయవహాః శిరాః ।
సంశోష్య తృష్ణా జాయంతే తాసాం సామాన్యలక్షణమ్ ॥10॥

నాలుక మొదలు భాగం నుండి ఆరిపోవుట (ఎండిపోవుట), గొంతు ఊపిరితిత్తులు, అంగిలి నీటిని మోసుకొనిపోవు నాళములు ఎండిపోవుట. ఇవి అన్నియు హృద్రోగములకు సాధారణలక్షణములు.

ముఖశోషో జలాతృప్తిరన్నద్వేషః స్వరక్షయః ।
కంఠోష్ఠ తాలు కార్కశ్యా జిహ్వానిష్క్రమణే క్లమః ॥
ప్రలాపశ్చిత్త విభ్రంశో హృద్గ్రాహాధ్యస్తథామయః ॥11॥

మారుతాత్క్షమతా దైన్యం శంఖభేదః శిరోభ్రమః ।
గంధాజ్ఞానాస్య వైరస్య శ్రుతినిద్రా బలక్షయాః ॥12॥

శీతామ్లఫేన వృద్ధిశ్చ పిత్తాన్మూర్ఛాతిక్తతా ॥13॥

నోరు ఎండుకుపోవుట, అమితమైన దాహం (నీటికొరకు), ఆహారం రుచించకపోవుట, మాట నీరసంగా వచ్చుట, గొంతు, అంగుట, పెదవులు గరుకుగా వుండుటవలన నాలుక చాచలేకపోవుట, తెలివి తప్పిన స్థితి, అపుడు ప్రేలాపనం, చిత్తభ్రమ కలుగుట (వెర్రి), త్రేన్పు ఇవి అన్నియు హృద్రోగ చిహ్నములు.

రక్తేక్షణత్వం సతతం శోషో దాహోఽతిధూమకః ।
కఫో రుణద్ధి కుపిత స్తోయవాహిషు మారుతమ్ ॥14॥

స్రోతస్య న కఫం తేన పంకవచ్ఛోష్యతే తతః ।
శూకైరివాచితః కంఠో నిద్రా మధుర వక్త్రతా ॥15॥

సర్వదా శిరసో జాడ్యం స్తైమిత్యచ్ఛర్ద్య రోచకాః ।
ఆలస్యమవిపాకశ్చ యః సస్యాత్సర్వలక్షణః ॥16॥

వాయుదోషం క్రమంగా లేకుండుట వలన కృశించుట, సత్తువ తగ్గిపోవుట, తల తిరుగుట, కణతల వద్ద విపరీతమైన నొప్పి, ఆరోగ్యమును చెడగొట్టు వాసన, నోటియందు రసం ఊరకుండుట, (తగ్గుట) వినికిడిలో మాంద్యం, నిద్ర పట్టకుండుట మరియు సాధారణబలహీనత, పిత్తదోషం సక్రమంగా లేనిచో ఆమ్లం అధికంగా వుండుట, మూర్ఛ, నోరు చేదుగా వుండుట, కళ్ళు ఎర్రగా వుండుట, నిరంతరం శరీరం పొడిగా వుండుట, శరీరమంతా మండుతున్నట్లు అనిపించుట, శరీరం నుండి భరించలేని ఆవిరి బయటకు పోవునట్లు అనిపిస్తుంది. క్రమం తప్పిన కఫం నీటిని మోసుకుపోవు గొట్టములయందు 'వాయువు'ను అడ్డగిస్తుంది. కఫంతో నిండిన నాళములు వేడిని మట్టి వేడిని పీల్చినట్లు పీల్చి వేస్తాయి. గొంతు బార్లీ మొనతో గ్రుచ్చినట్లు అనిపిస్తుంది. నోటిలో తియ్యగా వుండి నిద్ర మత్తుగా వుంటుంది. తలయందు చురుకుతనం వుండదు. మొద్దుబారి వుంటుంది. ఆయాసం, డోకు, ఆహారం రుచించకపోవుట, అజీర్ణం సంక్షేపంగా ఈ చిహ్నములన్నియు అన్ని దోషముల కలయికవలన కనబడతాయి.

ఆమోద్భవాచ్చ రక్తస్య సంరోధాద్వాతపిత్తతా ।
ఉష్ణాక్రాంతస్య సహసా శీతో భవతి దుఃసహః ॥17॥

జిగట పదార్థం, జీర్ణం కాని పదార్థం పేరుకుపోయి వలన రక్తాన్ని అడ్డుకుంటాయి. దీని వలన వాత పిత్తములు రెండును ప్రకోపిస్తాయి. అందువలన రోగి ఒక ప్రక్క భరించలేని వేడిని, మరొక ప్రక్క భరించలేని చలిని అనుభవిస్తాడు.

తుష్ణా రుద్ధో గతః కోష్ఠం కుర్యాత్తత్ పిత్తజైవ సా ।
యా చ పానాతిపానోత్థాస్తీక్ష్ణాగ్రే స్నేహపాకజా ॥18॥

చిన్నప్రేవులలో దాహం వలన దోషం అడ్డగిస్తే అటువంటి రోగం తప్పక పిత్త సంబంధమైనది. ఎక్కువనీరు త్రాగుట నొప్పి, బాధ వచ్చుటకు తెల్లని ధాతుకణములు కరిగిపోవుట, లేక జీర్ణించుకొని పోవుట కారణం.

స్నిగ్ధ కట్వామ్ల లవణ భోజనేన కఫోద్భవా ।
తృష్ణా రసక్షయోక్తేన లక్షణేన క్షయాత్మికా ॥19॥

జిడ్డుగా వున్న పదార్థముల వలన, ఘాటైన పదార్థముల వలన ఆమ్లం, ఉప్పదనం కల పదార్థముల వలన దాహం పుట్టినచో అది ఖచ్చితంగా కఫదోషం వల్లనే కలుగుతుంది. తెల్లకణములు తగ్గుట వలన, లేక ఇతర స్రావములు తగ్గుట వలన దాహం కలిగితే అది క్షయరోగమునకు ఆరంభమని అర్థం.

శోషమోహజ్వరాద్యన్యదీర్ఘరోగోపసర్గతః ।
యా తృష్ణా జాయతే తీవ్రా సోపసర్గాత్మికా స్మృతా ॥20॥

దుర్బలత్వం, మూర్ఛ, జ్వరం మరియు ఇతర శాశ్వతరోగముల వలన దాహం కలిగితే వాటిని ఉపసర్గాత్మిక అంటారు. (రాబోవు) విపత్తులను సూచిస్తుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే ప్రాయశ్చిత ఆమ్లపిత్తనిదానం నామ చతుఃపంచాశదధికశతతమోఽధ్యాయః ॥154॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ఆమ్లపిత్తనిదానం అను పేరు గల నూట యాభైనాల్గవ అధ్యాయం సమాప్తం.



పంచపంచాశదధికశతతమోఽధ్యాయః - నూటయాభై ఐదవ అధ్యాయం
మదాత్యయాది నిదానమ్ - మైకం కమ్ముటను గురించి

ధన్వన్తరి రువాచ - ధన్వన్తరి చెప్పాడు.

వక్ష్యే మదాత్యయాదేశ్చ నిదానం మునిభాషితమ్ ।
తీక్ష్ణమ్లరూక్ష సూక్ష్మాద్యవ్యవాయాశుకరం లఘు ॥1॥

నేను ఇపుడు ఋషులు చెప్పిన విధమును, మదాత్యయమను రోగం యొక్క రోగనిర్ణయశాస్త్రమును వివరిస్తాను. సారా, మద్యం, పొడి, దాహం కలుగునట్లు చేయు తేలిక అయిన పదార్థములు, మైథున క్రియయందు వేగమును కలిగించు పదార్థం మదాత్యయమునకు కారణములు.

వికాసి విపదం మద్యే మేదసోఽస్మాద్విపర్యయః ।
తీక్ష్ణోదయాశ్చ దివ్యక్తాశ్చిత్తోపతాపినో గుణాః ॥2॥

ఈ రోగం వెంట్రుక వంటి సన్నని నాళములను చుట్టుతుంది. కాని దీని ప్రభావం కొవ్వుమీద భిన్నంగా వుంటుంది. ఋషులచే చెప్పబడిన విధంగా రోగం యొక్క తీక్ష్ణత మనస్సును ఛిన్నాభిన్నం చేసేదిగా వుంటుంది.

జీవితాంతః ప్రజాయంతే విశేషోత్కర్షవర్తినః ।
తీక్ష్ణాదిభిర్గుణైర్మద్యాన్మాన్ద్యదీనౌజసో గుణాః ॥3॥

అధికంగా త్రాగబడు సారాలు, మద్యము ప్రాణమునకు హానికరమైనవి. వాటికి గల తీవ్రత మొదలగు గుణముల వలన అలవాటు అను జీవనత్వమును నాశనం చేస్తుంది. అందువలన సోమరితనం వస్తుంది.

ఇన్ద్రియాణి చ సంక్షోభ్య చేతో నయతి విక్రియామ్ ।
ఆద్యే మదే ద్వితీయేఽపి ప్రమదాయతనే స్థితః ॥4॥

సారాయి జ్ఞానేంద్రియములను ఉద్రేకపరచి మనస్సును తలక్రిందులు చేస్తుంది. మొదటిసారి, రెండవ సారి తీసికొనుట వలన ఉత్తేజం, ఆహ్లాదం కలుగవచ్చును. త్రాగుబోతుయందు ఉత్సాహం కలుగుతుంది.

దుర్వికల్పహతో మూఢః సుఖమిత్యభిముచ్యతే ।
మద్యపానే మతిర్యస్య ప్రాప్య రాజాసనం మదైః ॥5॥

నిరంకుశ ఇవ వ్యాలో న కించిన్నాచరేత్తతః ।
ఇయం భూమిరవాచ్యానాం దౌః శీలస్యేదమాస్పదమ్ ॥6॥

అనిశ్చయం, సంశయములతో తీసికొనబడు తెలివ తక్కువ వాడు మద్యపానమును సంతోషదాయకంగా నిర్ణయిస్తాడు. మద్యమునకు అలవాటుపడిన రాజు అదుపులేని పాముపలె కళ్ళెం లేని వాడు అవుతాడు. అతడు

మత్తులో చేయలేని పని వుండదు. మాటలలో లేని దుర్మార్గపు పనులకు సారాయియే మూలం. దుర్మార్గమును ఇది బలపరుస్తుంది.

ఏకోఽయం బహుమార్గాయా దుర్గతేర్దర్శకః పరః ।
నిశ్చేష్టః సతతం వాఞ్ఛేత్తృతీయేఽత్ర మదే స్థితః ॥7॥

మరణాదపి పాపాత్మా గతః పాపతరాం దశామ్ ।
ధర్మాధర్మం సుఖం దుఃఖం మానామానం హితాహితమ్ ॥8॥

న వేద శోకమోహార్తః శోషమోహాది సంయుతః ।
సంమోదభ్రమ మూర్ఛాయాం సాపస్మారం పతత్యధః ॥9॥

దుర్మార్గమునకు ఇది సహాయకారి. అనేక మార్గములకు (చెడు) దారి చూపిస్తుంది. చురుకైన పనులకు ఉపయోగపడక ఈ అలవాటు మూడవ స్థితిలో మత్తులో వున్నపుడు ఎప్పుడు సారాయిను ఆశిస్తుంది. అటువంటి పాపపు దుర్మార్గం ఇపుడు మరణం కంటె దీనస్థితియందుంటుంది. అతడు మంచి చెడులకు తేడా తెలుసుకొనలేడు, సంతోషం, బాధ, విధేయత, అవిధేయత, ఆరోగ్యకరం, అనారోగ్యకరం వీటి మధ్య తారతమ్యం తెలిసికొనలేడు. కృశించి, భ్రమతో కూడి ఒకప్పుడు ఎక్కువ సంతోషంగను, మరొకప్పుడు విరక్తి కలిగి తన యొక్క జ్ఞాపకశక్తిని కోల్పోయి స్పృహతప్పి పడిపోతాడు. శరీర దారుఢ్యం కలిగిన వ్యక్తులు, బాగా తిండిపోతు అయిన వారు భోజనానంతరం సారాయిని సేవించినా (బాగా భోజనం చేసిన తరువాత) బాగా మత్తులో కొట్టుమిట్టాడుతారు.

వాతాత్పిత్తాత్కఫాత్సర్వేర్భవేద్రోగో మదాత్యయః ।
సామాన్య లక్షణం తేషాం ప్రమోహో హృదయవ్యథా ॥10॥

మత్తెక్కుట అను రోగం మూడు దోషములు వాయువు, పిత్తం, కఫం వేర్వేరుగా గాని, అన్నీ కలసిగాని పనిచేస్తే వస్తుంది. స్పృహ తప్పుట, గుండెలో నొప్పి ఇవి అన్నియు అన్ని రకములకు లక్షణములు.

విభేద ప్రతతం తృష్ణా సౌమ్యో గ్లాని జ్వరోఽరుచిః ।
పురో విబన్ధస్తిమరం కాసః శ్వాసః ప్రజాగరః ॥11॥

స్వేదోఽతిమాత్రం విష్టమ్భః శ్వయథుశ్చిత్తవిభ్రమః ।
స్వప్నేనేనాభిభవతి న భోక్తశ్చ స భాషతే ॥12॥

పిత్తాద్దాహజ్వరస్వేదో మోహో నిత్యం చ హృద్భ్రమః ।
శ్లేష్మణశ్ఛర్దిహృల్లాస నిద్రాశ్చోదరగౌరవమ్ ॥13॥

తరుచుగా వచ్చు పలుచని విరేచనములు, కొంచెం మనసు క్రుంగుట, జ్వరం, ఆహారం ఏ మాత్రం రుచించకపోవుట, మలబద్ధకం, చూపు మసకబారుట, ఎక్కిళ్ళు, శ్వాస తీసికొనుట కష్టమగుట, నిద్రలేకపోవుట, ఎక్కువగా చెమటపోయుట, మలవిసర్జనయందు ఆటంకం ఏర్పడుట, (విష్టమ్భ) వాపు, మానసికమైన ఆందోళన,

మత్తెక్కుట ఇవి అన్నియు లక్షణములు. రోగి కలలయందు వుండును. పిలిచినపుడు మాట్లాడలేడు పిత్తం ఆవరించుట వలన శరీరం మండునట్లుండుట, జ్వరం, చెమటపోయుట, మూర్ఛ, గుండెలు కొట్టుకొనుట లేక అదురుట మొదలగు లక్షణములు కనబడతాయి. కఫం యొక్క ప్రకోపం వలన డోకు వచ్చుట, అశాంతి, నిద్రమత్తు కడుపుబ్బరం వస్తాయి.

సర్వజే సర్వలింగత్వం జ్ఞాత్వా మద్యం పిబేత్తు యః ।
సర్వం చ రుచిరం చాస్య మతిధ్వంసక విక్రియే ॥14॥

భవేతాం పాయినః కాష్ఠే ద్రవ్యే తస్యావశేషతః ।
మారుతాచ్ఛ్లేష్మ నిష్ఠీవ కంఠశోషోఽతినిద్రతా ॥15॥

మత్తురోగమునందు మూడు రకముల దోషములు కలసి కట్టుగా పనిచేయుట వలన రోగలక్షణములన్నియు ప్రస్ఫుటమౌతాయి. తెలిసియుండి కూడా మద్యమును సేవించి, దానికి బానిస అయి, తరువాత ఆలోచనా జ్ఞానమును పోగొట్టుకొని, మానసిక అసమానతలకు గురి ఔతారు. వారికి అన్ని సంతోషదాయకం, రుచికరంగనే వుండును. కట్టెపుల్ల అయిన, ఆహారపదార్థం అయిన రుచిగా వుంటుంది. వాటి రెండింటికి తేడా వారికి తెలియదు. వాయువు యొక్క ప్రకోపం వలన చాల ఇటువంటి చిహ్నం కనబడుతుంది. రోగికి కఫమును, ఉమ్మును, గొంతు బొంగురుపోవుట, నిద్రమత్తు వుంటాయి.

శబ్దాసహత్వం తచ్చిత్త విక్షేపోఽంగే హి వాతరుక్ ।
హృత్కంఠరోగః సమ్మోహః శ్వాస తృష్ణావమి జ్వరాః ॥16॥

శబ్దములను భరించలేకపోవుట, అతని మనస్సు చెదరిపోవుట, అతడు వాతరోగమునకు సంబంధించిన నొప్పిని శరీరమంతటను అనుభవిస్తాడు. అతని గుండె మరియు కంఠం రోగంచే బాధ పెడతాయి. అతడు మూర్ఛరోగంతో స్మృహతప్పి పడిపోతాడు.

నివర్తేద్యస్తు మద్యేభ్యో జితాత్మా బుద్ధిపూర్వకృత్ ।
వికారైః క్లిశ్యతే జాతు న స శరీరమానసైః ॥17॥

తనను తాను హద్దులో పెట్టుకొనిన వ్యక్తి మద్యం సేవించుట మానితే అతనికి మానసికమైన లేక శారీరకమైన మార్పులు ఏమియు సంభవించవు.

రజో మోహ హితాహార పరస్య స్యుస్త్రయో గదాః ।
వసాసృక్ క్లేదనావాహి స్రోతోరోధః సముద్భవాః ॥18॥

మదమూర్ఛాపసంన్యాసా యథోత్తర బలోద్భవాః ।
మదోఽత్ర దోషైః సర్వైస్తు రక్తమద్య విషైరపి ॥19॥

తొందరగా కోపం వచ్చువారు, మోసపుచ్చువారు, అసంబద్ధమైన ఆహారపు అలవాట్లు గలవారు మూడుదోషముల వలన మత్తుకు సంబంధించిన వాటిని, మూర్ఛరోగమునకు సంబంధించిన, పడిపోవుట, నీచమైన

సాష్టాంగ నమస్కారం లెక్క పెట్టుటకు వీలులేని సార్లు చేయుట సంభవిస్తుంది. కొవ్వు పదార్థం చేరవేయు నాళములు అడ్డగింపబడుట వలన, రక్తనాళములు అడ్డగింపబడుట వలన, తెల్లరక్తకణములను చేరవేయు నాళములు అడ్డగింపబడుట వలన ఈ విధంగా జరుగుతుంది. రక్త మద్య విషదోషాల వలన ఈ స్థితి కలుగుతుంది.

రక్తాల్పత్వాద్ ధూతాభాసశ్చలశ్చలితచేష్టితః ।
రూక్ష శ్యామారుణతనుర్మద్యే వాతోద్భవే భవేత్ ॥20॥

వాయువు యొక్క వరుసక్రమం లేకపోవుట వలన మత్తు అను రోగం, రక్తహీనత (పాండురోగం) కలిగివుంటాడు. తనలో వుండు కాంతి అంతయు అదృశ్యమౌతుంది. శరీరం ముతక నల్లని (చిక్కని) రక్తం రంగును పొందుతుంది. రోగి ప్రవర్తన మోసపూరితంగా వుంటుంది. తిక్క తిక్కగా వుంటుంది.

పిత్తేన క్రోధనో రక్తపీతాభః కలహప్రియః ।
స్వపోఽసంబద్ధవాక్యాదిః కఫాద్ ధ్యానపరో హి సః ॥21॥

మత్తెక్కిన వ్యక్తి చురచురలాడుతుంటాడు. (కోపంతో) పిత్తం యొక్క ప్రేరణ వలన అతడు తగువులాడుట యందు ఆసక్తి చూపిస్తాడు. అతని శరీరం ఎర్రగాను, పసుపు పచ్చదనం కలిగివుంటుంది. కఫం యొక్క ప్రభావం వలన నిద్రమత్తు, అసంబద్ధమైన మాటలు, విలువలేని మాటలు, కలలయందు కూడా మాట్లాడుట, మైమరచివున్నపుడు ఏమియో మాట్లాడుతాడు.

సర్వాత్మా సన్నిపాతేన రక్తస్తంభాంగ దూషణమ్ ।
పిత్త లింగ త్వమాద్యేన వికృతేహః స్వరాజ్ఞతా ॥22॥

విశేత్కంపాతినిద్రా చ సర్వేభ్యోఽభ్యధికం శ్రమః ।
లక్షయేల్లక్షణోత్కర్షాద్దాతాదీన్లక్షణాదిషు ॥23॥

అరుణం నీల కృష్ణం వా ఖమాపశ్యన్విశేత్తమః ।
శీఘ్రం చ ప్రతిబుధ్యేత హృత్పీడా వేపథుర్భ్రమః ॥24॥

కాసః శ్యావారుణాచ్ఛాయా మూర్ఛా చ మారుతాత్మికా ।
పిత్తేన రక్తం పీతం వా నభః పశ్యన్విశేత్తమః ॥25॥

విబుధ్యేత చ సస్వేదో దాహతృష్ణోపపీడితః ।
భిన్నవత్పీతనీలాభో రక్త పిత్తారుణేక్షణః ॥26॥

మూడు దోషములు కలిసికట్టుగా పనిచేసి, పై చిహ్నములన్నియు కనిపిస్తూ, రక్త ప్రసరణమునకు అడ్డు తగిలి, అవయవములందు పక్షవాతమునకు కారణమౌతాయి. రోగి అసహ్యమైన కోరికలు కలిగియుంటాడు. లేదా బాగా తెలిసిన వారి గొంతును కూడా గుర్తు పట్టలేకపోతాడు. ఇది పిత్తం అను దోషం క్రమంగా లేకుండుటకు చిహ్నం. అతడు చాల నీరసిస్తాడు మరియు గాఢ నిద్రలోనికి జారుకొంటాడు. కాని శరీరం మాత్రం తీవ్రంగా

వణుకుతుంది. వాయువు యొక్క తాకిడిని, దానికి సంబంధించిన చిహ్నములను గుర్తించాలి. మత్తెక్కిన రోగి ఆకాశమును ఎరుపు, నీలం, నలుపు రంగులలో చూస్తాడు. లేదా ఏమియు చూడలేక చీకటిలో మునుగుతాడు. అతనికి తిరిగి వెంటనే స్పృహ వస్తుంది. కాని అతనికి గుండె ప్రాంతమునందు నొప్పి, వణుకుట, తలతిరుగుట వస్తుంది. వాయువు క్రమంగా లేకపోవుట వలన మూర్ఛ వస్తుంది. ఎక్కిళ్ళు, గోధుమ ఎరుపు రంగు శరీరము కలుగుతాయి. పిత్తము క్రమంగా లేనపుడు రోగి ఆకాశమును ఎరుపు, మరియు పసుపు రంగులు కలిగినట్లు చూస్తాడు. స్పృహ రాగానే అధిక చెమట, విదాహంతో బాధపడతాడు. మరియు ఒళ్ళు అంతయు మండుతున్నట్లు బాధపడతాడు. మూర్ఛ వచ్చినపుడు శరీరమునందలి ఒక భాగం పసుపు పచ్చగను, రెండవభాగం నీలముగను వుంటుంది. అతని కళ్ళు ఎర్రగను, పసుపు పచ్చగను, కెంపు వన్నె కలిగివుంటాయి.

కఫే సమేఘసంకాశం పశ్యత్యాకాశమావిశేత్ ।
తమశ్చిరాచ్చ బుధ్యేత హృల్లాసః సుప్రసేకవాన్ ॥27॥

గురుభిః స్తిమితైరంగైః రాజధర్మావబన్ధవత్ ।
సర్వాకృతిస్త్రిదోషైశ్చ అపస్మార ఇవాపరః ॥28॥

కఫం ప్రకోపించినపుడు మూర్ఛరోగి ఆకాశం మేఘావృతం అయినట్లు భావిస్తాడు. అట్లే అచేతనత్వమును పొందుతాడు. చాల ఆలస్యంగా తిరిగి స్పృహలోకి వస్తాడు. అయిష్టత, అశాంతి, గుండె ప్రాంతమున బాధ అనుభవిస్తాడు. అధికంగా ఉమ్మి ఊరుతూంటుంది. బరువుగాను, తిమ్మిరిగా అవయవములన్నియు బరువుగా వుంటాయి. 'డబ్' అని శబ్దం చేస్తూ స్పృహలో లేని మేక వలె పడిపోతాడు. అన్ని దోషములు కలసి పని చేయుట వలన ఈ స్థితిని 'అపస్మారక' స్థితి అంటారు.

పాతయత్యాశు నిశ్చేష్టం వినా బీభత్సచేష్టితైః ।
దోషేషు మద మూర్ఛాయాం కృతవేగేషు దేహినామ్ ॥29॥

స్వయమేవోపశామ్యన్తి సంన్యాసేనౌషధైర్వినా ।
వాగ్దేహమనసాం చేష్టామాక్షిప్యాతి బలోऽమనాః ॥30॥

అతడు కదలకుండా పడిపోతాడు. అవయవములన్నియు వంకరపోతూ బీభత్సంగా వుంటాయి. మదం అను రోగమునందు మూర్ఛరోగసంబంధమైన దోషములు వాటి అంతట అవి వ్యాపిస్తాయి మరల ఎటువంటి మందులు వాడనవసరం లేకుండానే రోగి సాగిలపడిపోయి శాంతిస్తాడు. మాట, శరీరం, మనస్సు సరిగా పనిచేయవు, కాని అతడు శక్తిని కోల్పోడు.

స సంన్యాసాన్నిపతితాః ప్రాణఘాతేన సంశ్రయాః ।
భవన్తి తేన పురుషాః కాష్ఠభూతా మృతోపమాః ॥31॥

రోగులు సాష్టాంగంగా క్రిందికి పడిపోయి కలపదుంగలవలె, చనిపోయిన వాని వలె మరణశయ్యపై వుంటారు. మరణావస్థను అనుభవిస్తారు.

మ్రియేత శీఘ్రం శీఘ్రం చేచ్చికిత్సా న ప్రయుజ్యతే ।
అగాధే గ్రాహబహులే సలిలౌఘ ఇవార్ణవే ॥32॥

రోగికి చికిత్సను వెంట వెంటనే అందించకపోతే లోతైన సముద్రంలో మొసళ్ళ మధ్య రోగిని వుంచినట్లు అవుతుంది.

సంన్యాసే వినిమజ్జన్తం నరమాశు నివర్తయేత్ ।
మదమానో రోషతోషం లభేయురితి నిశ్చితమ్ ।
యుక్తా యుక్తం చ విముక్తి యుక్తిం యుంక్తేన మద్యేన ॥33॥


సముద్రంలో మునిగినవానివలె వున్న రోగిని దాని నుండి వెంటనే బయటకు తీసివేయాలి. మత్తెక్కిన వానికి కోపం తెప్పించవచ్చును లేక సంతోష పెట్టవచ్చును. ఇది నిశ్చయం: క్రమబద్ధంగా న్యాయబద్ధంగా సారాయి సేవించిన అతని యొక్క దుఃఖమును పోగొట్టుతుంది లేకపోతే నరకమును చేరుస్తుంది.

సామర్థ్యం ప్రకృతి సహాయ మథవా మయాంసి కురుతే ।
ప్రవివిచ్య తనుం రూపం పిబతి తతః పిబత్యమృతమ్ ॥34॥

పనిచేయుటకు ఇది శక్తినిస్తుంది. ప్రకృతిసిద్ధములయిన కార్యక్రమములకు దోహదమొనర్చుతుంది. అందమును పెంపొందిస్తుంది. న్యాయబద్ధమైన క్రమబద్ధమైన సారాయి వాడుక అమృతంతో సమానం.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే మదాత్యయాది నిదానం నామ పంచపంచాశదధికశతతమోఽధ్యాయః ॥155॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు మైకం కమ్మటను గురించి అనే నూట యాభైఐదవ అధ్యాయం సమాప్తం.



షట్ పంచాశదధిక శతతమోఽధ్యాయః – నూట యాభైఆరవ అధ్యాయం
ఆర్శోర్నిదానమ్ – మొలలు జబ్బు

ధన్వన్తరి రువాచ – ధన్వన్తరి చెప్పాడు.

అథార్శశాం నిదానం చ వ్యాఖ్యాస్యామి చ సుశ్రుత ।
సర్వదా ప్రాణినాం మాంసే కీలకాః ప్రభవన్తి యే ॥1॥

అర్శాంసి తస్మాదుచ్యన్తే గుదమార్గ నిరోధనాత్ ।
దోషస్త్వఙ్మాంస మేదాంసి సన్దూష్య వివిధాకృతీన్ ॥2॥

మాంసాంకురానపానాదౌ కుర్వంత్యర్శాంసితాన్ జగుః ।
సహజన్మాన్తరోత్థేన భేదో ద్వేధా సమాసతః ॥3॥

ఓ సుశ్రుతా! నేను ఇపుడు 'ఆర్శ'మను రోగం యొక్క రోగకారణ నిర్ణయ శాస్త్రమును వివరిస్తాను. మేకుల వలె పైకి మొలచి (మాంసమునందు) గుదం దగ్గర అడ్డంకిగా వున్న వాటిని ఆర్శములంటారు. క్రమం తప్పిన దోషం చర్మమును, మాంసమును, కొవ్వును మలినం చేస్తుంది. అట్లు చేయుటవలన ఆ ప్రాంతమందు మాంసపు ముక్కలనేక ఆకారములలో (పురీషనాళం) గుద ప్రాంతంలో బయలు దేరుతాయి. వాటిని 'ఆర్శ' ములంటారు. సంగ్రహంగా అవి రెండు రకములు సహజం, అంతరోత్థం అనునవి.

శుష్కాగ్రావావిభేదాశ్చ గుదస్థానానుసంశ్రయాః ।
అర్థపంచాంగులిస్తస్మింస్త్రిస్రోఽధ్యర్ధాంగులిస్థితాః ॥4॥

పురీషనాళం అయిదున్నర అంగుళములు పొడవు వుంటుంది. అక్కడ గట్టి రాయివంటి ముద్దలు మూడున్నర అంగుళములు పెరుగుతాయి.

రక్తప్రవాహిణీ తాసామన్త్ర మధ్యే విసర్జినీ ।
బాహ్యా సంవరణే తస్యా గుదాదౌ బహిరంగులే ॥5॥

సార్ధాంగుల ప్రమాణేన రోమాణ్యత్ర తతః పరమ్ ।
తత్ర హేతుః సహోత్థానాం బాల్యే జీవోపతప్తతా ॥6॥

రక్తకణములు ప్రేగుల గుండా ప్రవహించి, ఈ ముద్దల వద్దకు వచ్చి, అక్కడ పగులుతాయి. ఒక అంగుళం మేర లోపలి మొలల నుండి రక్తం కారుతుంది. వాటి ప్రక్కన ఒకటిన్నర అంగుళములు వెంట్రుకలు మొలుస్తాయి. పుట్టుక నుండి వచ్చిన మూలశంఖరోగం కడుపులో వున్నపుడు బిడ్డ స్థిమితంగా లేకుండుట వలన వస్తుంది.

అర్శసాం బీజసృష్టిస్తు మాతృపిత్రపచారతః ।
దేవతానాం ప్రకోపే హి సన్నిపాతో హి చాన్యతః ॥7॥

మూలశంక యొక్క మొలకలకు కారణము తల్లిదండ్రుల తప్పిదములు. వారే దీని సృష్టికి కారణము. దేవతల యొక్క శాపము కూడా కారణము కావచ్చును. దోషముల యొక్క సమష్టి ప్రభావము వలన మూలశంకలందు తీసికొనిన ఆహారము మొలకలను సృష్టిస్తుంది.

అసాధ్యా ఏవమాఖ్యాతాః సర్వరోగాః కులోద్భవాః ।
సహజాని విశేషేణ రూక్షదుర్దర్శనాని తు ॥
అంతర్ముఖాని పాండూని దారుణోపద్రవాణి చ ॥8॥

అన్ని రోగములు పుట్టుకతో వచ్చినవి, ప్రకృతి సిద్ధముగా వున్నవి నయము చేయుట కష్టము. పుట్టుకతో వచ్చిన మూలశంక గతుకుగాను, చూచుటకు అసహ్యముగాను, లోపలకు పొడుచుకొని వుంటుంది. పాలిపోయిన రంగు వుంటాయి. వాటి చేత తీసికొనిరాబడు ఇబ్బందులు భీతిని కలిగించునదిగా వుంటవి.

షోఢార్శాంసి పృథగ్దోష సంసర్గ నిశ్చయత్వతః ।
శుష్కాణి వాతశ్లేష్మాభ్యామార్ద్రాణి త్వస్య పిత్తతః ॥9॥

పుట్టిన తరువాత దోషముల వలన కలుగు మూలశంక ఆరు రకములు. మూడు వేర్వేరు దోషములు ప్రత్యేకంగా గాని, సమష్టిగా గాని, రెండు రెండుగా ఆరు రకములవుతాయి. పొడి మూలశంకలు వాయువు కఫం వలన వస్తాయి. తడివి పిత్తదోషం వలన వస్తాయి.

దోషప్రకోపహేతుస్తు ప్రాగుక్తమలసాదిని ।
అగ్నౌ మలేఽతినిచితే పునశ్చాతివ్యవాయతః ॥10॥

ముందుగా తీసికొనిన ఆహారమును జఠరాగ్ని మలం క్రింద వ్యర్థపదార్థంగా మారుస్తుంది. ఎక్కువ మలం ఒకచోట ప్రోగుపడుతుంది. అటువంటి సమయమున, ఆ వ్యక్తి మితిమీరిన మైథునప్రక్రియ యందు మునిగియున్నపుడు దోషములు ప్రకోపిస్తాయి.

పానసంక్షోభవిషమ కఠినక్షుద్రకాశనాత్ ।
వస్తినేత్రగలౌష్ఠోత్థ తలభేదాది ఘట్టనాత్ ॥11॥

భృశ శీతాంబు సంస్పర్శప్రతతాతి ప్రవాహణాత్ ।
గత మూత్ర శకృద్వేగ ధారణాత్తదుదీరణాత్ ॥12॥

జుగుప్సాతీసారమేవ గ్రహణీ సోఽప్యుపద్రవః ।
కర్షణాద్విషమాదేశ్చ చేష్టాభ్యో యోషితాం పునః ॥13॥

ఆమగర్భప్రపతనాద్ గర్భవృద్ధిప్రపీడనాత్ ।
ఈదృశైశ్చాపరైర్వాయురపానః కుపితో మలే ॥14॥

అపానవాయువు అటువంటి అనేక కారణములవలన ప్రకోపం చెందుతుంది. ఆ కారణములు, మూర్ఛలో వున్నపుడు మద్యం త్రాగుట, కఠినమైన జీర్ణం కాని పదార్థములను తినుట, మాటిమాటికి అరచేతితో పొట్టను రుద్దుట, కళ్లను నలుపుకొనుట, అరచేతులతో గొంతును రుద్దుట, చాల చల్లని నీటిలో ఎక్కువసేపు వుండుట, ఎక్కువసేపు వెంటనే స్వారీ చేయుట, ప్రకృతి సిద్ధమైన బహిర్గతములను అణచివేయుట, వాటిని బలవంతంగా బయటకు పంపుట (మల, మూత్రములను), విరేచనం, మలబద్ధకం వస్తువులను లాగుట, స్త్రీలయందు గర్భస్రావం, లేక అకాలప్రసవం, ఎక్కువ బాధ ఇవి అన్నియు కారణములు.

పాయోర్వలీషు సంవృత్తిరుద్ధాసు పూర్వమూర్తిషు ।
జాయన్తేఽర్శాంసి తత్పూర్వం లక్షణం వహ్నిమన్దతా ॥15॥

విష్టమ్భః సాస్థిసదనం పిణ్డికోద్వేష్టినో భ్రమః ।
సన్దాహో నేత్రయోః శోథః శకృద్భేదోఽథవా గ్రహః ॥16॥

అపానం ప్రకోపింపబడినపపుడు మలం అడ్డగింపబడి పురీషనాళం యొక్క కండరముల వద్ద పులిపిరికాయల వంటివి మొలుస్తాయి. ముడిపడిన కీళ్ళ వద్ద ఇటువంటి పులిపిరికాయలు వస్తాయి. దీని యొక్క సూచనలు జీర్ణశక్తి క్షీణించుట, మల విసర్జనకు ఆటంకం, ఎముకలలో నెప్పి (నొప్పి) కాలియందలి నాళములలో నొప్పి, తలతిరుగుట, కళ్ళు మండుతున్నట్లు అనిపించుట, వాపు, పలుచని విరేచనములు గాని, మలబద్ధకంగాని సంభవిస్తాయి.

మారుతః పురతో మూఢః ప్రాయో నాభేరధశ్చరన్ ।
సరక్తః పరివ్యక్తశ్చ కృచ్ఛ్రాతి గచ్ఛతి శ్వసన్ ॥17॥

ముందుభాగమున అడ్డగింపబడిన గాలి నాభి క్రింది భాగం నుండి కదులుతూ రోగి అతి కష్టం మీద శ్వాస తీసికొన్నా ఆ గాలి అతి కష్టంతో రక్తంతో సహా బయటకు వస్తుంది.

అంత్రకూజనమాటోపః క్షారితోద్గారభూరితా ।
ప్రభూతమూత్రమల్ప విడశ్రద్ధా ధూమ్రకోఽమ్లకః ॥18॥

శిరః పృష్ఠోరసాం శూలమాలస్యం భిన్నవర్తతా ।
ఇన్ద్రియార్థేషు లౌల్యం చ క్రోధో దుఃఖోపచారతః ॥19॥

ఆశంకా గ్రహణీ శోష పాండు గుల్మోదరాణి చ ।
ఏతాన్యేవ వివర్ధన్తే జాతేష్వహతనామసు ॥20॥

చిన్నపాటి ఉరుముల యొక్క శబ్దం ప్రేవులలో సంభవిస్తుంది. త్రేనుపు ఉప్పదనంతో గూడిన పదార్థములను ఎక్కువగా త్రేల్చుట, అతిమూత్రవిసర్జన, తక్కువ మలం విసర్జించుట, ఆహారంపై అయిష్టత, తలతిరుగుట, నోటియందు వగరుగా వుండుట. తల, వెన్ను, గుండె నొప్పిగా వుండుట, ఆయాసం, ఇంద్రియ

సుఖములకు అత్రుత చెందుట, ఇతరుల సేవలందక కోపం, నిష్ఫలము పొందుట. ఒకప్పుడు ఇతర రోగములున్నట్లు అనుమానం కలుగుతుంది. ఆ రోగములు అతి విరేచనములు, క్షయరోగం, పచ్చకామెరులు, కోపం, జలోదరం మూలశంక పెరుగుతున్న కొలది పై రోగములన్నియు వృద్ధి చెందుతాయి.

నివర్తమానోఽపానో హి తైరధోమార్గ రోధతః ।
క్షోభయేదనిలానన్యాన్ సర్వేంద్రియశరీరగాన్ ॥21॥

ఈ ఆపానవాయువు వెనుదిరిగి వచ్చునపుడు ఈ వృద్ధి చెందిన రోగముల వలన, మూలశంక వలన అడ్డగించబడి, ఇతర ప్రాణాధారకమైన వాయువులను ప్రేరేపిస్తుంది. ఈ ప్రాణాధారక వాయువు జ్ఞానేంద్రియముల యందు శరీరమునందలి ఇతర భాగములందు తిరుగుతూ వుంటుంది.

తథా మూత్ర శకృత్ పిత్త కఫస్థానాని శోషయన్ ।
గృహ్ణో త్యగ్నిం తతః సర్వే భవన్తి ప్రాయశోఽర్శసః ॥22॥

అటు పిమ్మట ఇది పిత్త, కఫ, మూత్ర, మల స్థానములయందు పొడిగా చేస్తుంది. మరియు జఠరాగ్నిని అడ్డుకొంటుంది. అటుపిమ్మట మూలశంకలన్నియు పెరుగుతాయి.

కృశో భృశం కృశోత్సాహో దీనః క్షామోఽథ నిష్ప్రభః ।
అసారో విగతచ్ఛాయో జన్తుదగ్ధ ఇవ ద్రుమః ॥23॥

రోగి బక్కచిక్కి వుంటాడు. అతని యొక్క ఉత్సాహం, సంతోషం అదృశ్యమౌతాయి. అతడు దయనీయుడు అవుతాడు, కృశించిపోతాడు, మొగం పాలిపోతుంది. చెదబట్టిన చెట్టు వలె వుంటాడు. నీడలేని ఎండిపోయిన చెట్టు వలె వుంటాడు.

కృచ్ఛ్రైరుపద్రవైర్గ్రస్తో యక్ష్మోక్తైర్మర్మపీడనైః ।
తథా కాస పిపాసాస్య వైరస్య శ్వాసపీనసైః ॥24॥

క్లమాంగ భంగ సమథుక్షవథు శ్వయథు జ్వరైః ।
క్లైబ్య బాధిర్యస్తైమిత్య శర్కరా పరిపీడితః ॥25॥

క్షయ రోగమునందలి అస్తవ్యస్తములు అతనిని క్రుంగదీస్తాయి. అవి కీళ్ళ వద్దనున్న నాళములందు నొప్పిని పుట్టిస్తాయి. దగ్గు, విపరీతమైన దాహం, నోరు ఆరిపోవుట, శ్వాసకృచ్ఛ్రం, పడిసెం (జలుబు) ఆయాసం, అవయవములందు విపరీతమైన నొప్పి, కడుపులో వికారం (డోకు), జలుబు, వాపు. జ్వరం, బలహీనత, బధిరత్వం (చెముడు), కఠినత్వం, మూత్రకృచ్ఛ్రం అను ఇవి అన్నియు రోగిని బాధిస్తాయి.

క్షామోభిన్న స్వరో ధ్యాయన్ ముహుః ష్ఠీవన్నరోచకీ ।
సర్వమర్మాస్థి హృన్నాభి పాయు వఙ్క్షణ శూలవాన్ ॥
గుదేన స్రవతా పిత్తం పలలోదక సన్నిభమ్ ॥26॥

పూర్తిగా కృశించిపోయి, గొంతు మారిపోయి, మైమరపుతనం, తరుచుగా ఉమ్ముట, ఆహారంపై అనాసక్తి. అన్ని కీళ్ళయందు నొప్పి, సంధులందు విపరీతమైన నొప్పి ఉంటుంది. ఇది మాంసం కడిగిన నీరు వలె వుంటుంది.

విశుష్కంచైవ ముక్తాగ్రం పక్వమాచాంతవాంతకమ్ ।
పిత్తాత్ పీతం హరిద్రాక్తం విచ్ఛిన్నం చోపవిశ్యతే ॥27॥

కొన్ని మూలశంకంలు పొడిగా వుంటాయి. కాని కొన్ని చీముపట్టి పగిలిపోతాయి. అవి పిత్తం వలన సంభవిస్తాయి. అవి పసుపుపచ్చ రంగులో వుంటాయి.

గుదాంకురాః బహ్వానిలాః శుష్కాశ్చిమచిమాన్వితాః ।
మ్లానాః శ్యావారుణాః స్తబ్ధా విశదాః పురుషాః ఖరాః ॥28॥

ప్రకోపించిన వాయువు వలన పుట్టిన ఈ మూలశంకలు పొడిగా వుంటాయి. కఠినంగా, గట్టిగా వుంటాయి అవి ఎండిపోయి ఎరుపు, గోధుమరంగులో వుండి మెరకపల్లములుగా వుంటాయి.

మిథో విసదృశ వక్రాస్తీక్ష్ణా విస్ఫుటితాననాః ।
శింబీ ఖర్జూర కర్కన్ధు కార్పాసఫలసన్నిభాః ॥29॥

అవి అసమానమైన ఆకారములలోను, పరిమాణంలోను వుండి చివర మొనలు కలిగి ఆ మొనలు పగిలి, తెగిపోయి వుంటాయి.

కేచిత్కదంబపుష్పాభాః కేచిత్సిద్ధార్థకోపమాః ।
శిరః పార్శ్వాస జంఘోరు వఙ్క్షణాధ్యధికవ్యథాః ॥30॥

అవి కదమ్బ పుష్పముల వలె వుంటాయి. మరికొన్ని తెల్లఆవాల వలె వుంటాయి. తలయందు, ప్రక్కలయందు, భుజములయందు, పిక్కలయందు, పిరుదులందు, పిరుదుల సంధులందు విపరీతమైన నొప్పి వుంటుంది.

క్షవథూద్గార విష్టమ్భ హృద్ గ్రహారోచకప్రదాః ।
కాసాశ్వాసాగ్ని వైషమ్య కర్ణనాద భ్రమావహాః ॥31॥

తుమ్ముట, త్రేల్చుట, మలం బయటకు పోవుటకు ఆటంకము ఏర్పడుట, గుండెలో నొప్పి మొదలగుట, ఆహారం రుచించకపోవుట, దగ్గు, శ్వాసకృచ్ఛ్రం, జీర్ణావస్థ చెడిపోవుట, చెవులో గింగురుమను ధ్వని, తల తిరుగుట ఇవి అన్నియు ఈ రోగం యొక్క ఇతర లక్షణములు.

తైరార్తో గ్రథితం స్తోకం సశబ్దం సప్రహికమ్ ।
రుక్ఫేన పిచ్ఛానుగతం విబద్ధముపవేశ్యతే ॥32॥

ఈ దోషములన్నిటితోను అణచివేయబడిన రోగి మలమును అతి కష్టం మీద విసర్జించగలుగుతాడు. చాల తక్కువగా విసర్జించునపుడు, జిగురుగా వున్న నురుగతో కూడిన మలపదార్థమును విసర్జించునపుడు పెద్ద శబ్దం (బిగ్గరగా) వస్తుంది.

కృష్ణత్వఙ్ నఖ విణ్మూత్ర నేత్రవక్త్రం చ జాయతే ।
గుల్మ ప్లీహోదరాష్ఠీలాసమ్భవస్తత ఏవ చ ॥33॥

చర్మం, గోళ్ళు, మలం, మూత్రం, కళ్ళు మరియు ముఖం నల్లగా వుంటాయి. గుల్మం శాశ్వతంగా పెరుగుట, నిస్సత్తువుగా వున్న గడ్డలు గుండ్రంగా నున్నవి ఏర్పడుతాయి.

పిత్తోత్తరా నీలముఖా రక్తపీతాసితప్రభాః ।
తన్వస్రస్రావిణో విస్రాస్తనవో మృదవః శ్లథాః ॥34॥

పిత్తం నుండి జనించిన మూలశంక మొదటలో నీలంగా, తరువాత ఎరుపు, పసుపు మరియు నల్ల రంగులో వుంటుంది. దాని చివరి చిన్న మొనలద్వారా రక్తం, నీటితో కూడిన ద్రవం, వ్యర్థపదార్థం కారుతుంది. అవి పచ్చిమాంసం యొక్క వాసన కలిగివుంటాయి. అవి ముట్టుకొనుటకు మొత్తగా వుంటాయి. వదులుగా వ్రేలాడతాయి.

శుకజిహ్వా యకృత్ఖణ్డ జలౌకా వక్త్రసన్నిభాః ।
దాహ పాక స్వర స్వేద తృణ్మూర్ఛా౾రుచి మోహదాః ॥35॥

వాటిలో కొన్ని చిలుక నాలుకను పోలివుంటాయి. చీలి కాలేయం వలె వుంటాయి. లేక జలగ నోరువలె వుంటాయి. మండుతున్నట్లు అనిపించుట, జ్వరం, చెమట పట్టుట, దాహం, మూర్ఛరోగంతో పడిపోవుట, ఆహారం రుచించకపోవుట, స్పృహకోల్పోవుట – చీము పట్టే సమయమున ఈ చిహ్నములు కనబడతాయి.

సోష్మాణో ద్రవ నీలోష్ణ పీత రక్తామవర్చసః ।
యవమధ్యా హరిత్పీత హారిద్ర త్వఙ్నఖాదయః ॥36॥

మలం వేడిగా ద్రవరూపంలో వుండి నీలం, ఎరుపు, మరియు పసుపు రంగులో వుండి అజీర్ణంగా వుంటుంది. మూలశంక మధ్యభాగమున బార్లీగింజ వలె మందంగా వుంటుంది. చర్మం, గోళ్ళు మొదలగునవి ఆకుపచ్చగాను, లేక పసుపు వచ్చగాను వుంటాయి.

శ్లేష్మోల్బణా మహామూలా ఘనా మన్దరుజః సితాః ।
ఉత్సిన్నోపచితి స్నిగ్ధస్తబ్ధవృత్త గురు స్థిరాః ॥37॥

మూలశంకకు కారణం కఫం అయితే అది చాలా లోతుగా పాతుకుని వుంటుంది, మందంగా వుంటుంది, తక్కువనొప్పి కలిగివుంటుంది, తెల్లని రంగులో వుంటుంది. కుళ్ళిపోయినట్లు అనిపిస్తుంది. మెరుస్తుంటుంది ఆకారంలో గుండ్రంగా వుంటుంది, బిరుసుగా వుంటుంది.

పిచ్ఛిలాః స్థిమితాః శ్లక్ష్ణాః కణ్డ్వాఢ్యాః స్పర్శన ప్రియాః ।
కరీరపనసాస్థ్యాభాస్తథా గోస్తన సన్నిభాః ॥38॥

జిడ్డుగా, గట్టిగా, మృదువుగా, నెమ్మదిగా వుండి అవి దురదను పుట్టిస్తాయి. రోగి వాటిని చేతితో తాకి గోకుటకు ఇష్టపడతాడు, సంతోషిస్తాడు. వాటిలో కొన్ని వెదురు బాణముల వలె లేక పనసగింజ వలె లేక ఆవు యొక్క స్తనం వలె వుంటాయి.

వజ్ క్షణానాహినః పాయువస్తినాభి వికర్తనాః ।
సకాశశ్వాస హృల్లాసప్రసేకారుచిపీనసాః ॥39॥

పిక్కల సంధులయందు, పురీషనాళమందు, మూత్రాశయమందును, బొడ్డునందును విపరీతమైన నొప్పి వుంటుంది. శ్వాసకృచ్ఛ్రం, దగ్గు, రొమ్ము భాగమునందు నెమ్మది లేకపోవుట, నీటిలో చొంగకారుట, ఆహారం రుచించకపోవుట, పడిసెం ఇవి చిహ్నములు.

మేహ కృచ్ఛ్ర శిరోజాడ్య శిశిరక్షారకారిణః ।
క్లైబ్యాగ్ని మార్దవచ్ఛర్ది రామప్రాయ వికారదాః ॥40॥

మూత్రవిసర్జన కష్టమగుట, తల తిమ్మిరిగా వుండుట, వణుకుట, ఎక్కువ చలిగా వుండుట ఇవి అన్నీ రోగి అనుభవిస్తాడు. శక్తి లేకపోవుట, జీర్ణశక్తి మందగించుట, డోకుట, అజీర్ణస్థితియందుండు అపక్రమములు అన్నీ రోగి యందు కనబడతాయి.

వసాభసకఫ ప్రాజ్య పురీషాః సప్రవాహికాః ।
న స్రవన్తి న భిద్యంతే పాండు స్నిగ్ధ త్వగాదయః ॥41॥

మలం అధికంగా వస్తుంది. అవి కొవ్వు రంగులో (పశువుల) వుంటాయి. వాటి యందు జిగురుగావుండే కఫం పేరుకొని వుంటుంది. ఆ మూలశంకలు పగిలిపోవుట గాని, రక్తం కారుట గాని జరగవు. చర్మం బూడిదరంగులో మెరుస్తూ ఉంటుంది.

సంసృష్ట లిఙ్గాత్సంసర్గనిచయాత్సర్వలక్షణాః ।
రక్తోల్బణా గుదే కీలాః పిత్తాకృతి సమన్వితాః ॥42॥

అన్ని దోషముల యొక్క సమష్టి ప్రభావం వలన వచ్చిన మూలశంకలందు అన్ని చిహ్నములు కనబడతాయి. అవి చెడు రక్తం వలన సంభవిస్తే వాటికి పిత్తదోషం వలన కలిగిన వాటివలె లక్ష్మణం కనిపిస్తుంది.

వటప్రరోహసదృశాః గుంజా విద్రుమసన్నిభాః ।
తేఽ త్యర్థం దుష్టముష్ణం చ గాఢ విట్క ప్రపీడితాః ॥43॥

అవి మర్రివేళ్ళ మొనలవలె గాని, గురివెంద గింజల ఆకారంలో, లేక పగడం గింజవలె వుంటాయి. మలం గట్టిగాను, వేడిగాను, అపరిశుభ్రంగా వుంటుంది.

స్రవన్తి సహసా రక్తం తస్య చాతి ప్రవృత్తితః ।
ఛేకాభః పీడ్యతే దుఃఖైః శోణితక్షయ సంభవైః ॥44॥

విరేచనములు ఎక్కువపార్లు అయితే రక్తం అకస్మాత్తుగా దూసుకు వస్తుంది. రోగి యొక్క చర్మం కప్ప చర్మం వలె వుంటుంది. రక్తహీనత వలన అతడు అన్ని రకముల బాధలు అనుభవిస్తాడు.

హీనవర్ణబలోత్సాహో హతౌజాః కలుషేన్ద్రియః ।
ముద్గకోద్రవ జమ్బీర కరీరచణకాదిభిః ॥45॥

రూక్షైః సంగ్రాహిభిర్వాయుర్స్వేత్ స్థానే కుపితో బలీ ।
అథోవహాని స్రోతాంసి సంరుధ్యాథః ప్రశోషయన్ ॥46॥

పురీషం వాతవిణ్మూత్రసంగం కుర్వీత దారుణమ్ ।
తేన తీవ్రా రుజా కోష్ఠపుష్ఠహృత్పార్శ్వగా భవేత్ ॥47॥

రోగి శరీరం రంగును కోల్పోతాడు బలమును, మనోధైర్యమును కూడా కోల్పోతాడు. అతని చైతన్యం తగ్గుతుంది. అతని జ్ఞానేంద్రియములు సరిగా పనిచేయవు. కఠినమైన ఆహారపదార్థములను తినుటవలన మలమును బయటకు లాగాలి. వాయువు ప్రకోపించి పెసలు, ఆళ్ళు, నిమ్మ, వెదురుమొలకలు (చిగురు), శెనగలు మొదలైనవి. పురీషనాళమునందు నాళములలో అడ్డుపడి వ్యర్థపదార్థమును ఎండగట్టుతుంది (పొడిచేస్తుంది). అది మూత్రమునందలి, మలమునందలి తడిని లాగి వాటిని గట్టిగా చేసి ఆపదలను కొనితెచ్చే పరిస్థితులను సృష్టిస్తుంది. దీని ఫలితంగా విపరీతమైన నొప్పి, చిన్న ప్రేవులయందు, వెన్ను, రొమ్ము ప్రాంతం ప్రక్కల నొప్పి వుంటుంది.

అధ్మానముదరే విష్మా హృల్లాస పరివర్తనమ్ ।
బస్తౌ చ సుతరాం శూలో గణ్డశ్వయథు సమ్భవః ॥48॥

కర్ణభేరి, శ్వాసకృచ్ఛ్రం, మలంపేరుకొనుట, కడుపునొప్పి, మూత్రాశయమునందు నొప్పి, బుగ్గలు వాచుట మొదలైనవి వెంబడిస్తాయి.

పవసస్యోర్ధ్వగామిత్వాత్ తతశ్ఛర్ద్యరుచిజ్వరాః ।
హృద్రోగ గ్రహణీ దోషమూత్ర సంగప్రవాహికాః ॥49॥

ప్రకోపించిన వాయువుపైకి ప్రసరించుచు డోవు, ఆహారం, రుచించకపోవుట మరియు జ్వరం వస్తుంది. గుండె అదురుట, అతివిరేచనం, మూత్రం అడ్డగింపబడుట, పలుచని విరేచనములు మొదలైనవి కూడా సంభవిస్తాయి.

బాధిర్యాతిశిరః శ్వాసశిరోరుక్కాస పీనసాః ।
మలవికార తృష్ణాసు పిత్తగుల్మోదరాదయః ॥50॥

చెముడు, శ్వాసకృచ్ఛ్రం, విపరీతమైన తలనొప్పి, క్షయ రోగం, పడిసెం, మలబద్ధకము (మార్పు), దాహం, గుల్మం, జలోదరం మొదలైనవి వస్తాయి.

ఏతే చ వాతజా రోగా జాయన్తే దారుణాః స్మృతాః ।
దుర్నామ్నా మృత్యుదావర్త పరమోఽయముపద్రవః ॥51॥

ఈ అస్తవ్యస్తములన్నీ వాయువు వలన కలుగుతాయి. ఇవి అన్నీ చాలా భయంకరమైనవి. ఇది చాలా భయంకరమైన విప్లవం. మూలశంకవ్యాధి మరణమునకు కూడా దారి తీస్తుంది.

వాతాభిభూత కోష్ఠానాం తైర్వినాపి ప్రజాయతీ ।
సహజాని చ దోషాణి యాని చాభ్యన్తరే బలౌ ॥
స్థితాని తాన్యసాధ్యాని యాప్యన్తేఽగ్ని బలాదిభిః ॥52॥

చిన్న ప్రేవులు ఎటువంటి ప్రేరేపించు లక్షణములు లేకపోయినా వాయువుచే ప్రేరేపించబడి, పురీషనాళంలో మూలశంక పెరుగుతుంది. సహజసిద్ధంగా వచ్చిన మొలలు మరియు పురీషనాళంలో లోపలి భాగమున వచ్చినవాటిని నిర్మూలించలేము. జీర్ణశక్తి సరిగా చూచుకొనుట ఒక్కటియే దీనికి ఉపశమనం.

ద్వన్ద్వజాని ద్వితీయాయాం బలౌ యాన్యాశ్రితాని చ ।
కృచ్ఛ్రసాధ్యాని తాన్యాహుః పరిసంవత్సరాణి చ ॥53॥

పులిపిరికాయలు వంటి స్వభావం గలవి ఏ రెండు దోషములు ప్రకోపించినా సమష్టిగా ప్రభావం చూపించిన ఒక సంవత్సరంలోపు వీటికి చికిత్స చేయకుంటే వీటిని కండరముల యొక్క రెండవ మెలిక వద్ద నయం చేయుట చాలా కష్టం.

బాహ్యాయాం తు బలౌ జాతాన్యేకదోషోల్బణాని చ ।
అర్శాంసి సుఖసాధ్యాని న చిరోత్పత్తికాని చ ॥54॥

బాహ్యరేఖ యందు పెరిగిన మూలశంకలు, మరియు ఒకే దోషము వలన వచ్చినవి అవి కొద్దిసమయము క్రితమే వచ్చినవయినచో తొందరగా నయము చేయవచ్చును.

మేఢ్రాదిష్వపి వక్ష్యన్తే యథాస్వం నాభిజాని తు ।
గండూపదాస్య రూపాణి పిచ్ఛిలాని మృదూని చ ॥55॥

పులిపిరికాయలు మూత్రనాళము మీద మొలచును. మరియు బొడ్డునందు కూడా పెరుగును. అవి 'గణ్డూపదము వలె, వానపాము వలె (దిండువలె మెత్తని పాదములు గల క్రిమి). బంకగా (బూరుగుబంక) మరియు మృదువుగా వుంటుంది.

వ్యానో గృహీత్వా శ్లేష్మాణం కరోత్యర్శస్త్వచో బహిః ।
కీలోపమం స్థిరఖరం చర్మకీలం చ తద్విదుః ॥56॥

వ్యాన అను వాయువు కఫముతో సంయోగము చెంది కీలములను సృష్టిస్తుంది. ఇది చర్మముపైన అనగా గోళ్ళు మొదలగు వాటి యందు పెరిగి ముట్టుకొనుటకు గరకుగాను గట్టిగాను వుంటుంది. వాటిని చర్మకీలములంటారు.

వాతేన తోదపారుష్యం పిత్తారసిత వక్త్రతా ।
శ్లేష్మణా స్నిగ్ధతా తస్య గ్రథితత్వం సవర్ణతా ॥57॥

కీలములు గరకుగా వుండుట, చొచ్చుకొని పోవు స్వభావమునకు కారణము వాయుదోషము. చివర కొన భాగము నల్లగా వుండుటకు కారణము పిత్తము, వాటి యొక్క మెరుపునకు, ముడిపడి వుండుటకు రంగులు వచ్చుటకు కఫము కారణము.

అర్శాసాం ప్రశమే యత్నమాశు కుర్వీత బుద్ధిమాన్ ।
తాన్యాశు హి గదం కార్యం కుర్యురూర్ధ్వ గుదోదరమ్ ॥58॥

బుద్ధిమంతుడు ఈ కీలములను మాన్పుకొనుటకు తనంతట తాను ప్రయత్నించాలి. లేకపోతే అవి భయంకరమైన ఇతర రోగములకు, మరియు జలోదరమునకు దారి తీస్తాయి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే అర్శోర్నిదానం నామ షట్పఞ్చాశదధికశతతమోఽధ్యాయః ॥156॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు మొలలుజబ్బు అనే పేరుగల నూట యాభైఆరవ అధ్యాయం సమాప్తం.



సప్తపంచాశదధికశతతమోஉధ్యాయః - నూట యాభైఏడవ అధ్యాయం

అతిసారనిదానమ్ - అతిసారవివరాలు

ధన్వన్తరి రువాచ - ధన్వన్తరి పలికాడు.

అతీసారగ్రహణ్యోశ్చ నిదానం వచ్మి సుశ్రుత ।
దోషైర్వ్యస్తైః సమస్తైశ్చ భయాచ్ఛోకాచ్చ షడ్ విధః ॥1॥

ఓ సుశ్రుతా! నేను ఇపుడు చీము, నెత్తురు మలంతో పడు వ్యాధినిర్ణయ (లక్షణ) శాస్త్రమును, అతి విరేచనములకు సంబంధించిన శాస్త్రమును వివరిస్తాను. అవి ఆరు రకములు. దోషములు వేర్వేరుగా గాని, కలసిగాని నాలుగు రకములను కలుగజేస్తాయి. భయం, దుఃఖం వలన మరల రెండు కలుగుతాయి.

అతీసారః స సుతరాం జాయతేஉత్యమ్బుపానతః ।
విశుష్కవసా స్నేహ తిల పిష్ట విరూఢకైః ॥2॥

మద్య రూక్షాతి మాత్రాది దివసాది పరిభ్రమాత్ ।
కృమిభ్యో వేగరోధాచ్చ తద్విధైః కుపితానిలః ॥3॥

నెత్తురు, చీముతో కూడిన విరేచనం ఎక్కువనీరు త్రాగుటవలన వస్తుంది. క్రమబద్ధంగాని ఎండిన పదార్థములు, కొవ్వుపదార్థములు, వేయించిన పదార్థములు, నువ్వులతో చేసిన రొట్టెలు, మొలకలు, చిగుళ్ళు అమిత పరిమాణంలో మద్యం (సారాయి) సేవించుట, పగలు పడుకొనుట, నులిపురుగులు, మలమూత్రములు బయటకురాకుండా అణచుకొనుట అను వీటి వలన నెత్తురు విరోచనములు వస్తాయి.

విస్రంసయత్యధోరక్తం హత్వా తేనైవ చాలనమ్ ।
వ్యాపర్యాన్నశకృత్కోష్ఠ పురీష ద్రవతాదయః ॥4॥

ప్రకోపించిన వాయువు జఠరాగ్నిని మందగింపజేసి, రక్తమును క్రిందకు గెంటివేస్తుంది. అపుడు అది ఆహారం, మలం గదులయందు పరిభ్రమించి (చుట్టూతిరిగి), వ్యర్థపదార్థములను ద్రవంగా చేస్తుంది.

ప్రకల్పతేஉతీసారస్య లక్షణం తస్య భావినః ।
భేదో హృద్గుద కోష్ఠేషు గాత్రస్వేదో మలగ్రహః ॥5॥

అవాంఛనీయ సంఘటనలు జరుగుటకు ప్రారంభదశయందు గుండెయందు, మలద్వారమునందు, చిన్న ప్రేగులందు నొప్పి, శరీరమంతయు చెమటపట్టుట, మలబద్ధకం అనునవి చిహ్నాములు.

ఆధ్మానమవిపాకశ్చ తత్ర వాతేన విజ్వరమ్ ।
స్వల్పాల్పం శబ్దశూన్యాఢ్యం విరుద్ధముపవేశ్యతే ॥6॥

కడుపు ఉబ్బుట, అజీర్ణం, జ్వరం లేకుండుట, ఇవి అన్నియు 'వాయువు' వలన కలుగుతాయి. రోగి కొద్దిపాటి మలమును ఎటువంటి శబ్దం లేకుండా వదలుతాడు. కాని ఎక్కువ అడ్డంకులతో విసర్జిస్తాడు.

రూక్షం సఫేనమస్వచ్ఛం గ్రథితం వా ముహుర్ముహుః ।
తథా దగ్ధ్వా గుదామాంసం పిచ్ఛిలం పరికర్తయన్ ॥
సశుష్క భ్రష్టపాయుశ్చ హృష్టరోమా వినిఃశ్వసన్ ॥7॥

వ్యర్థపదార్థమంతయు గట్టిగా, బురదగా, నుమరలు వచ్చుచు, ముడులు ముడులుగా వుంటుంది. పురీషనాళము యొక్క మాంసపదార్థ భాగమున మండుచున్నట్లు అనిపిస్తుంది. బంకగా వున్న పై భాగము తెగిపోతుంది. అదమబడిన పురీషనాళము నుండి కొంత క్రిందకు జారులు కనబడతాయి. రోగి ఊపిరిపీల్చుటకు కష్టపడతాడు. అతని శరీరమంతయు గగుర్పాటు చెందుతుంది.

పిత్తేన పీతమసితం హారిద్రం శాద్వలప్రభమ్ ।
సరక్తమతిదుర్గన్ధం తృణ్మూర్ఛాస్వేద దాహవాన్ ॥8॥

సశూల పాయు సన్తాప పాకవాన్ శ్లేష్మణాధనమ్ ।
పిచ్ఛిలం తత్రానుసారమల్పాల్పం సప్రవాహికమ్ ॥9॥

సరోమహర్షః సోత్క్లేశో గురుర్వస్తి గుదోదరః ।
కృతేఽ ప్యకృతసంగశ్చ సర్వాత్మా సర్వలక్షణః ॥10॥

పిత్తమునకు సంబంధించిన రక్తవిరేచనమునందు వ్యర్థపదార్థం పసుపు పచ్చగాను, నల్లగాను, పసుపుగాను, గడ్డిరంగుగాను రక్తంతో కలిసి వుంటుంది. ఇది కంపుగొట్టెడు వాసన కలిగి యుంటుంది. రోగికి మండుచున్నట్లు అనిపించుట, అధికదాహం, మూర్ఛతో పడిపోవుటకు. కఫం కనుక కారణమైతే పురీషనాళమునందు విపరీతమైన నొప్పి, మంట కలుగుతుంది. వ్యర్థపదార్థం గట్టిగా, బంకగా, తక్కువగా, ఎడతెరిపి లేని ప్రవాహం వలె వుంటుంది. మూడు దోషములు సమిష్టిగా పనిచేసిన యెడల కనబడు చిహ్నములు గగుర్పాటు, విపరీతమైన నొప్పి, మూత్రాశయం, పొట్ట, పురీషనాళములందు బరువు కనబడును. రోగి స్పృహకోల్పోయి, అతడు చేసిన పనిని చేయలేదనుకొంటాడు.

భయేన క్షుభితే చిత్తే శాయితో ద్రావయోచ్ఛకృత్ ।
వాయుస్తతో నివార్యేత క్షిప్రముష్ణం ప్రవిప్లవమ్ ॥11॥

భయం చేత ఎక్కువ క్షోభకు గురి అయినపుడు మనస్సు క్షోభ చెంది, రోగి పడుకొని వుండగనే మలమును విసర్జిస్తాడు. వాయువు ఈ మలమును ద్రవీభవింపజేసి, బయటకు వేడిగా ధారవలె పంపివేస్తుంది.

వాత పిత్తే సమం లింగమభూత్తద్వచ్చ శోకతః ।
అతీసారః సమాసేన ద్వేధా సామో నిరామకః ॥12॥

రక్తవిరేచనమునందు ఎక్కువ బాధ కలిగితే వాటి చిహ్నములు వాతజములు, పిత్తజములవలె వుంటాయి. సంగ్రహంగా అతిసారం రెండు విధములుగా విభజించవచ్చును. ఒకటి సామం, రెండవది నిరామం.

శకృద్దుర్గంధ మాటోప విష్టమ్భార్తి ప్రసేకినః ।
విపరీతో నిరామస్తు కఫాత్కోపి న మజ్జతి ॥13॥

'సామ'మనే రకమునందు వ్యర్థపదార్థం దుర్గంధమును వెదజల్లుతుంది. వాపు, పురీషనాళం వద్ద అడ్డంకులు, నోటిలో చొంగకార్చుట 'నిరామము'నందు వీటికి భిన్నమయిన లక్షణములు కనబడతాయి. కఫం వలన ఎవరూ మునిగిపోరు (బాధపడరు).

అతీసారేషు యో నాతియత్నవాన్గ్రహణీగదః ।
తస్య స్యాదగ్నినిర్వాణకరైరిత్యనుసేవితైః ॥14॥

అతిసారం వచ్చినపుడు సరియైన జాగ్రత్తలు తీసికొనకపోతే అది 'గ్రాహణి' లోనికి అనగా రక్త విరేచనములలోనికి దింపుతుంది. జఠరాగ్నిని అణిచివేయు పదార్థములను తీసికొనుటవలన కలుగుతుంది.

సామం శకృన్నిరామం వా జీర్ణం యేనాతిసార్యతే ।
సోఽతిసారోఽతిసరణాదాశుకారీ స్వభావతః ॥
సామశీర్ణమజీర్ణేన జీర్ణే పక్వం తు నైవ చ ॥15॥

అతిసారమని పిలుచుటకు కారణం ఎక్కువగా విసర్జించు సామ, నిరామములందలి వ్యర్థపదార్థములే అందుచే అది చాల చురుకైనది. శక్తివంతమైనది. తీవ్రమైనది. సామం అజీర్ణం అయితే దానిని చిందర వందర చేస్తుంది. అది జీర్ణమయి (పక్వం కాదు) పూర్తిగా జీర్ణం కాదు.

చిరకృద్ గ్రహణీ దోషః సంచయం చోపవేశయేత్ ।
సచతుర్ధా పృథగ్దోషైః సన్నిపాతాచ్చ జాయతే ॥16॥

శాశ్వతమైన అతిసారవ్యాధి అన్ని దోషములు పేరుకుపోవుటవలన గ్రాహణి అను అపసవ్యంలోనికి దింపుతుంది. అవి నాలుగు రకములుగా వుంటాయి. దీనికి కారణం మూడు దోషములు వేర్వేరుగా గాని, సమష్టిగా కాని ప్రకోపించుట.

ప్రాగ్రూపాజ్ఞస్య సదనం చిరాత్పవనమల్పకః ।
ప్రసేకో వక్త్ర వైరస్యమరుచి స్తృట్ సమో భ్రమః ॥17॥

ఆబద్ధోదరతా ఛర్దిః కర్ణకేఽప్యనుకూజనమ్ ।
సామాన్యలక్షణం కార్శ్యం ధూమకస్తమకో జ్వరః ॥18॥

మూర్ఛా శిరోరు విష్టమ్భః శ్వయథుః కరపాదయోః ।
తన్ద్రానిలాత్తాలు శోషస్తిమిరం కర్ణయోః స్వనః ॥
పార్శ్వోరు వఙ్క్షణ గ్రీవా రుజా తీక్ష్ణ విసూచికా ॥19॥

రుగ్ణేషు వృద్ధిః సర్వేషు క్షుత్తృష్ణా పరికర్తికా ।
జీర్ణే జీర్యతి చాధ్మానం భుక్తే స్వాస్థ్యం సమశ్నుతే ॥20॥

వాతాద్ధృద్రోగగుల్మార్శః ప్లీహపాణ్డుత్వసంజ్ఞితా ।
చిరాద్ దుఃఖం ద్రవం శుష్కం తున్నారం శబ్దఫేనవత్ ।।
పునఃపునః సృజేద్వర్చ్సు పాయురుచ్ఛ్వాసకాసవాన్ ।।21।।

అప్పుడే ప్రారంభమైన గ్రాహణి యొక్క చిహ్నములు:– అవయవములన్నియు అలసిపోవుట, శరీరమును నిదానంగా పరిశుభ్రం చేయుట, కొద్దిగా నోటిలో చొంగకారుట, నోటియందు గాలిచే కొట్టబడినట్లుండుట, ఆహారం రుచించకపోవుట, దాహం, తలతిరుగుట, కడుపులో కట్టివేసినట్లు నొప్పి, డోకు, చెవులలో మోతలు, ఇంకను ఇతరములైన చిహ్నములు–శరీరం కృశించుట, నీరసం, తీవ్రమైన 'తమక' అనుజ్వరం, మూర్ఛ రోగం వలన పడిపోవుట, నెత్తిన తిమ్మిరి(తలలో) మరియు పిరుదుల యందు తిమ్మిరి, కాళ్ళు, చేతులు వాచుట, నిద్రమత్తు, అంగడియందు మంట, వాయు ప్రకోపమువలనమంట, దృష్టియందు చీకటి, శబ్దం చేస్తూ చెవులయందు ప్రతిధ్వని, ప్రక్కలందు నొప్పి, పిరుదులయందు, వాటికీళ్ళ యందు నొప్పి, మెడనొప్పి మరియు తీవ్రమైన వాంతి, బేది వచ్చును. బలహీనుడయిన రోగియందు ఈ చిహ్నములు కొట్టవచ్చినట్లు కనబడును. దాహం, ఆకలి వాటిని అణచివేయుచుండును. జీర్ణప్రక్రియ జరుగునపుడు కడుపులో మంట లేక జీర్ణం అయిన తరువాత మంట పుడుతుంది. భోజనం చేసిన పిమ్మట రోగికి కొంత ఉపశమనం కలుగుతుంది. వాతం వలన ఏర్పడిన గ్రాహణి యందు చిహ్నములు క్రింది విధంగా వుంటాయి. గుండె దడ దడలాడుట (అదురుట), కోపం ఎక్కువ అగుట, గుల్మం ఎక్కువగుట, మొలలు, పచ్చకామెరలు, స్ప్రుహకోల్పోవుట, పలుచగా గాని గట్టి గాని పెద్దశబ్దంతో వ్యర్థపదార్థములను ముద్దగా పొడిగా నురగతో బయటకు పంపుట, శ్వాసతీసికొనుటకు బాధపడుట, ఎక్కిళ్ళు, తరచుగా మలం విసర్జించుట ఇవి అన్నియు లక్షణములు.

పీతేన పీతనీలాభం పీతాభం సృజతి ద్రవమ్ ।
అత్యామ్లోద్గార హృత్కంఠ దాహారుచి తృడర్దితః ।।22।।

పిత్తమునకు సంబంధించిన గ్రాహణీ రకమునందు వ్యర్థపదార్థము పసుపుపచ్చగా గాని, నీలం పసుపుకలిసిన రంగులో కాని వుండి ద్రవపదార్థంగా వుండును. ఆమ్లపుత్రేల్పులు గుండెయందు, గొంతు నందు మండుచున్నట్లు అనిపించుట, ఆహారం రుచించకపోవుట, అధికదాహం మొదలగునవి కూడా కనబడతాయి.

శ్లేష్మణా పచ్యతే దుఃఖే మలచ్ఛర్దిరరోచకాః ।
ఆస్యోపదాహ నిష్ఠీవ కాస హృల్లాస పీనసాః ।।23।।

హృదయం మన్యతే స్త్యానముదరం స్తిమితం గురుమ్ ।
ఉద్గారో దుష్టమధురః సదనం సంప్రహర్షణమ్ ।।24।।

సంభిన్న శ్లేష్మ సంశ్లిష్టగురువర్చః ప్రవర్తనమ్ ।
అకృశస్యాపి దౌర్బల్యం సర్వజే సర్వదర్శనమ్ ।।25।।

జీర్ణం అతి కష్టమగుట, బాధతో కూడిన మలవిసర్జనం, డోకు, ఆహారం రుచించకపోవుట, నోటియందు మండుతున్నట్లు ఉండుట, తరచుగా ఉమ్ముట, దగ్గు, అశాంతి, పడిసెం, గుండె బరువుగా (అధికముగా) వున్నట్లు

అనిపించుట, కడుపులో బరువు లాగివేసినట్లుండుట, చెడుతీపితో త్రేనుపు, ఆయాసం, గగుర్పాటు, ఇవి అన్నియు కఫమునకు సంబంధించిన వాటి యొక్క ముఖ్యలక్షణములు. రోగి వ్యర్థపదార్థములను గట్టిగా వుండిన బంక పదార్థంతో కూడిన ముక్కలను బయటకు వదులుతాడు. రోగి బక్కగా లేక పోయినా అతడు నీరసంగా వుంటాడు. 'సన్నిపాతజ' గ్రాహణియందు అన్ని లక్షణములు కనిపిస్తాయి.

విభాగేఽ జ్గస్య యే చోక్తా విషమాద్యాస్త్రయో మతాః ।
తేఽ ప్యస్య గ్రహణే దోషాః సమస్తేష్వస్తి కారణమ్ ॥26॥

వాత వ్యాధ్యశ్మరీకుష్ఠ మేహోదర భగన్దరమ్ ।
అర్శాంసి గ్రహణీ త్యష్టౌ మహారోగాః సుదుస్తరాః ॥27॥

మొదటిమూడు రకములు క్రమంలో వుండవు. ఇదివరలో తెలిపిన చిహ్నములన్నియు గ్రాహణీలో కూడా వుంటాయి. ఎనిమిది రోగములను మహారోగములంటారు. అవి చికిత్సకు లొంగవు. అవి పిత్తాశయమునందు రాళ్ళు, కుష్ఠు, మూర్ఛ, జలోదరం, సెగసంకటం (మైథునసంబంధమైన), మొలలు (మూలశంక), గ్రహణి వీటిని మహారోగములంటారు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే అతిసారనిదానం నామ సప్తపంచాశదధిక శతతమోఽ ధ్యాయః ॥157॥

శ్రీగరుడమహాపురాణమున పూర్వఖండంలో ప్రథమాంశమనబడే ఆచారకాండయందు అతిసార వివరాలు అనే నూట యాభైఏడవ అధ్యాయం సమాప్తం.



అష్టపంచాశదధికశతతమోఽధ్యాయః – నూటయాబైఎనిమిదవ అధ్యాయం

మూత్రాఘాత మూత్రాకృచ్ఛనిదానమ్ – మూత్రాఘాతం మూత్రకృచ్ఛనిదానం

ధన్వన్తరి ఉవాచ – ధన్వన్తరి పలికాడు.

అథాతో మూత్రఘాతస్య నిదానం శృణు సుశ్రుత ।
వస్తి వస్తి శిరామేఢ్ర కటీ వృషణపాయు చ ॥1॥

ఏక సంవహనాః ప్రోక్తా గుదస్థి నివరాశ్రయాః ।
అధోముఖోఽపి వస్తిహి మూత్రవాహి శిరాముఖైః ॥2॥

పార్శ్వేభ్యః పూర్యతే సూక్ష్మైః స్యన్దమానైరనారతమ్ ।
తైస్తైరేవ ప్రవిశ్యైవం దోషాః కుర్వన్తి వింశతిమ్ ॥3॥

నేను ఇపుడు 'మూత్ర ఘాతం' అను రోగం యొక్క రోగ నిర్ణయశాస్త్రం గురించి విశదీకరిస్తాను. ఓ సుశ్రుత! దయవుంచి విను. మూత్రాశయం, దానిపై భాగం, బయటిద్వారం, మూత్రనాళం, తుంటె (మొలక్రింద లావుగా వుండు భాగం), అండకోశం, పురీషనాళం అను వీటినన్నిటిని కడుపులోని ఒకే పలచట పొర కప్పివేస్తుంది. మూత్రకోశమునకు పైన మూత్ర పిండంలో ఏర్పడు గుంటవంటి భాగం, సందు లేక రంధ్రం. మూత్రాశయం అధోముఖంగా (క్రింద) వున్నప్పటికిని, అది ఎడతెరిపిలేకుండా మూత్రపదార్థములను, వాటిని తీసికొని పోవు నాళములకు అందిస్తుంది. మరియు ఎల్లవేళల వాటిని బయటకు పంపిస్తుంది. ఈ స్రావములందు ప్రవేశించిన దోషములు ఇరువది రకముల రోగములను కలుగజేస్తాయి.

మూత్రాఘాతః ప్రమేహాశ్చ కృచ్ఛ్రాన్మర్మ సమాశ్రయేత్ ।
వస్తి వఙ్క్షణ మేఢ్రాస్థి యుక్తమల్పం ముహుర్ముహుః ॥4॥

మూత్రాణి వాతే కృచ్ఛ్రాయ పిత్తే పీతం సదాహరుక్ ।
రక్తం వా కఫజే బస్తి మేఢ్రగౌరవశోథవాన్ ॥5॥

మూత్రకృచ్ఛ్రం, మధుమేహం కీళ్ళ యందలి నాళములందు, మూత్రాశయనాళములందు, పిరుదుల యొక్క కీళ్ళయందు, మరియు మూత్రనాళములయందు పనిచేస్తాయి. వాతజమను రకమునందు మూత్రం కొద్దికొద్దిగా స్థిరంగా విసర్జింపబడుతుంది. ఎక్కువ నొప్పి పుట్టుతుంది. 'పిత్తజ' మను రకంలో మూత్రం పసుపు రంగులో వుండి నొప్పి పుట్టిస్తుంది, మరియు మంటగా వుంటుంది. కఫజ అను రకమునందు మూత్రం ఎరుపుగా వుంటుంది. రోగి మూత్రాశయమునందు, మూత్రనాళమునందు బరువుగా వున్నట్లు బాధపడతాడు. అక్కడ ఉబ్బినట్లు కూడా కనబడుతుంది.

సపిచ్ఛిలం పింగలం చ సర్వైః సర్మాత్మికం మలైః ।
యదా వాయుర్ముఖం వస్తే వ్యావర్త్య పరిశోషయన్ ॥6॥

మూత్రం సపిత్త సకఫం సశుక్రం వాతిదాక్రమాత్ ।
సంజాయతేఽ శ్మలీ ఘోరా పిత్తాంగమివ రోచతా ॥7॥

మూత్రవిసర్జన జిగటగను లేక కపిలవర్ణంగను ఈ మూడు దోషములు సమష్టిగా పనిచేసినపుడు కలుగుతుంది. ప్రకోపించిన వాయువు మూత్రాశయం యొక్క ముందుభాగమును త్రిప్పి దానిని పొడి చేస్తే మూత్రం పిత్తంతోను, కఫంతోను, వీర్యంతోను కలసి భయంకరమైన కంకరవంటి ముద్ద తయారవుతుంది. అది గోరోచనం వలె (ముద్ద), పిత్తం యొక్క అవయవమువలె వుంటుంది.

శ్లేష్మాశ్రయా చ సర్వా స్యాదథాస్యాః పూర్వలక్షణమ్ ।
వత్స్యధ్మానం తదాసన్న దేశే హి పరితోఽ తిరుక్ ॥8॥

కఫం ప్రకోపించిన అన్ని సందర్భములలో 'ఆశ్మరి' వస్తుంది. దీని యొక్క విశేషచిహ్నములు మూత్రాశయం నందు మంట. దాని చుట్టు భరించలేని నొప్పి. ఆ ప్రాంతమంతయు భరించలేని బాధ కలుగుతాయి.

వసౌ చ మూత్ర సంగిత్వం మూత్రకృచ్ఛ్రం జ్వరోఽ రుచిః।
సామాన్యలింగం రుగ్నాభిసేవనీవస్తి మూర్ధసు ॥9॥

మూత్రాశయమునందు మూత్రం అడ్డగింపబడుతుంది. మూత్రం విసర్జించుట చాలా కష్టమవుతుంది. జ్వరం వస్తుంది. ఆహారం రుచించదు. పిత్తం లేని భాగమున నొప్పి, శిశ్నం యొక్క పై చర్మమున నొప్పి, మూత్రాశయం లేని భాగమున నొప్పి, శిశ్నం యొక్క పై చర్మమున నొప్పి, మూత్రాశయం యొక్క పైభాగమున నొప్పి ఇవి అన్నియు సాధారణ లక్షణములు.

విస్తీర్ణాయాసమూత్రం స్యాత్తయా మార్గనిరోధనే ।
వధ్యం బాధాముఖం మేహేదచ్ఛం గోమేదకోపమమ్ ॥10॥

రాళ్ళవలన మూత్రవిసర్జకావయవమునందు అడ్డంకి ఏర్పడుతుంది. అందువలన మూత్రం విసర్జించుట కష్టమవుతుంది. నొప్పిగా వుంటుంది. రోగి గనుక మూత్రమును విసర్జించక చాలసేపు నిలువ వుంచితే మూత్రం స్వచ్ఛంగాను గోమేధం వలె (రంగు) వుండి విసర్జించునపుడు విపరీతమయిన నొప్పి పుడుతుంది.

తత్సంక్షోభాద్భవేత్సాసృజ్మాంస మధ్వనిరుగ్భవేత్ ।
తత్ర వాతాభిమూత్రార్తో దన్తాన్ఖాదతి వేపతే ॥11॥

ఇది ప్రేరేపించబడినపుడు ఇది రక్తంతోను మాంసపదార్థంతోను బయటకు వస్తుంది. ఆ మార్గం నందు నొప్పి అధికంగా వుంటుంది. వాయువుతో మూత్రం కలసినపుడు రోగి పళ్ళు పటపటకొరుకుతు విపరీతంగా వణుకుతాడు.

గృహ్ణాతి మేహనం నాభిం పీడయత్యతిలక్షణమ్ ।
సానిలం ముఞ్చతి శకృన్ముహుర్మేహతి బన్ధశః ॥12॥

రోగి మూత్రమును ఏదో అడ్డగించునట్లు బొడ్డు దగ్గర నొప్పి అనుభవిస్తాడు. గాలితో కూడిన మలమును విసర్జించి, తరుచుగా బొట్లు బొట్లుగా మూత్రమును విసర్జిస్తాడు.

శ్యామారూక్షాశ్మరీచాస్య స్యాచ్చిత్తా కణ్టకైరివ ।
పిత్తేన దహ్యతే వస్తిః పచ్యమాన ఇవోష్ణవాన్ ॥13॥

స్త్రీ యొక్క మూత్రకృచ్ఛం గట్టిగా వుంటుంది. నల్లని రంగులో వుంటుంది. అది ముళ్ళతో అద్దబడినట్లు (పొదగబడినట్లు) వుంటుంది. మూత్రాశయంలో పిత్తంవలన మంట పుట్టుతుంది. అది వండబడుతున్నట్లు వేడిగా వుంటుంది.

భల్లాతకాస్థి సంస్థానా రక్తా పీతా సితాశ్మరీ ।
బస్తిర్నిస్తుద్యత ఇవ శ్లేష్మణా శీతలా గురుః ॥14॥

ఇవి అన్నీ కలియుట వలన జీడిమామిడి పిక్కవలె (గింజవలె) ఎర్రగాను, పసుపు పచ్చగాను, తెల్లని రంగులోను వుంటుంది. (ఆ విధంగా కనబడుతుంది) కఫం యొక్క ప్రేరణవలన మూత్రాశయమునందు బాధ కలుగుతుంది. మరియు ముట్టుకొనుటకు బరువుగాను, చల్లగాను వుంటుంది.

అశ్మరీ మహతీ శ్లక్ష్ణా మధువర్ణాథవాసితా ।
ఏతా భవన్తి బాలానాం తేషామేవ చ భూయసామ్ ॥15॥

చిన్న పిల్లలందు 'అశ్మరి' పెద్దదిగా, మెరుస్తూ, తేనెరంగులోను, లేక తెల్లగాను వుంటుంది. చాలా మంది పిల్లలు ఈ జబ్బుతో బాధపడతారు.

ఆశయోపచయాల్పత్వాద్ గ్రహణా హరణే సుఖీ ।
శుక్రాశ్మరీ తు మహతీ జాయతే శుక్రధారణాత్ ॥16॥

స్థానచ్యుతమముక్తం వా అండయోరన్తరేఽనిలః ।
శోషయత్యుపసంగృహ్య శుక్రం తచ్ఛుక్రమశ్మరీ ॥17॥

అవి పెద్దగా పెరుగకపోవుటవలన లేక సంపూర్ణంగా వృద్ధి చెందకపోవుటవలన వాటిని తొందరగా తొలగించవచ్చు. శుక్రాశ్మరి లేక వీర్యకణములన్నీ కలియుట, వీటిని బయటకు రాకుండా అణచివేయుటవలన చాల బాధాకరంగా వుంటుంది. ప్రేరేపించబడిన వాయువు ఉత్పత్తికానటువంటి వీర్యమును పొడిగా చేస్తుంది. లేక దాని యొక్క ఉత్పత్తి స్థానమునుండి వేరుచేయబడి అండకోశమునందుంటుంది. దీనినే "శుక్రాశ్మరి" అంటారు.

బస్తిరుక్ కృచ్ఛ్రమూత్రత్వం శుక్రా శ్వయథుకారిణీ ।
తస్యాముత్పన్నమాత్రాయాం శుష్కమేత్య విలీయతే ॥18॥

ఇది మూత్రాశయమునందు బాధాకరమైన వాపును కలుగజేస్తుంది. మూత్రవిసర్జన కష్టమవుతుంది. స్రవించిన వీర్యం 'శుక్రాశ్మరి' తయారు అగునపుడు పొడిగా వుంటుంది.

పీడితే జ్వరకాసేఽస్మిన్నశ్మర్యేవ చ శర్కరా ।
అసౌ వా వాయునా భిన్నా సాత్వస్మిన్ననులోమగే ॥
నిరేతి సహమూత్రేణ ప్రతిలోమే విపచ్యతే ॥19॥

జ్వరం, శాశ్వతమైన దగ్గు, మూత్రసంబంధమైన కలయికలను శర్కరలోనికి దింపుతుంది. వీటిని లోపల వున్న వాయువు నొక్కి ముక్కలుగా చేస్తుంది. మూత్రంతో పాటు వీటిని బయటకు పంపివేస్తుంది. వాయువు కనుక ఇష్టం లేని మార్గంలో వెళ్ళితే అవి అన్నియు మూత్రాశయమున నిలువయుండి పక్వమునకు వస్తాయి.

మూత్రసంస్రావిణం కుర్యాత్రుద్ధో వస్తేర్ముఖం మరుత్ ।
మూత్ర సంగరుజం కుర్యాత్కదాచిచ్ఛ స్వధామతః ॥20॥

ప్రేరేపింపబడిన వాయువు మూత్రాశయం యొక్క పై భాగమును మూత్రం విసర్జించునట్లు చేస్తుంది. కొన్నిసమయములందు అది మూత్రవిసర్జనకు అడ్డుపడుతుంది. అది తన స్థానమునుండియే నొప్పిని కలుగజేస్తుంది.

ప్రచ్ఛాద్య వస్తిముద్ధృత్య గర్భాస్తం స్థూలవిప్లుతమ్ ।
కరోతి తత్ర రుగ్దాహం స్పన్దనోద్వేష్టనాని చ ॥21॥

మూత్రాశయమును ఇది కప్పేస్తుంది లేక పైకి ఎత్తుతుంది. దానిని ఇటునటు కుదిపేస్తుంది. అప్పుడు గుండె గాని, నాడులుగాని కొట్టుకొంటాయి. మంటగా వుంటుంది.

బిన్దుశశ్చ ప్రవర్తేత మూత్రం బస్తౌ తు పీడితే ।
ధారావరోధశ్చాప్యేష వాతవస్తిరితి స్మృతః ॥22॥

ఈ విధముగా మూత్రాశయమునందు బాధ ఏర్పడినపుడు మూత్రం బొట్లు బొట్లుగా వస్తుంది. ఎడతెరిపి లేకుండా వచ్చుటను అడ్డుకొంటుంది. ఈ రోగమును 'వాతవస్తి' అంటారు.

దుస్తరో దుస్తరతరో ద్వితీయః ప్రబలోఽనిలః ।
శకృన్మార్గస్య బస్తేశ్చ వాయుశ్చాన్తరమాశ్రితః ॥23॥

ఈ రోగమును నయం చేయుట కష్టం. రెండవ రకము ఇంకను కష్టతరం. శక్తివంతమైన వాయు మలమునకు మూత్రాశయముల యొక్క మధ్యభాగమును చేరుతుంది.

అష్ఠీలాభం ఘనం గ్రన్థిం కరోత్యచలమున్నతమ్ ।
వాతాష్ఠిలేతి సాత్మానం విణ్మూత్రాణి చ సర్గకృత్ ॥24॥

ఇది ముడివడిన గట్టి విడిపదార్థములను పుట్టించి. దీనిని 'వాతాష్ఠిలా' అంటారు. అవి మలమునందును, మూత్రమునందును కనిపిస్తాయి.

విగుణః కుణ్డలీభూతో బస్తౌ తీవ్రవ్యథానిలః ।
అవద్య మూత్రం భ్రమతి సంస్తమ్భో ద్వేష్టగౌరవమ్ ॥25॥

మలమల్పాల్పమథవా విముఞ్చతి సకృత్ సకృత్ ।
వాత కుణ్డలికేత్యేవ శుక్రే తు విధృతేఽచిరే ॥26॥

వీర్యమును బయటకు పోనీయక ఎక్కువ సేపు అడ్డగించుట, లేక ఆపుట వలన 'వాతకుణ్డలిక' అను రోగం వస్తుంది. ప్రేరేపించబడిన వాయువు మూత్రాశయమునందుండి ఒక గుండ్రటిచుట్టలో వుండి బాధిస్తుంది. అది మూత్రమును అడ్డగించి చుట్టు తిరుగుతుంది. గరుకుతనం, బరువు, మూత్రాశయమునందు మెలితిరిగినట్లుంటుంది. మూత్రం కొద్ది కొద్దిగా విసర్జించబడుతుంది.

న నిరేతి నిరుద్ధం వా మూత్రాతీతం తదాల్పరుక్ ।
విధారణాత్ ప్రతిహతం వాతాదావర్తితం యదా ॥27॥

నాభీరధస్తాదుదరం మూత్రమాపూరయేత్తదా।
కుర్యాద్ధి రుగనాధ్మానమశక్తి మలసంగ్రహమ్ ॥28॥

అట్లు అడ్డగింపబడిన మూత్రం పూర్తిగా విసర్జింపబడదు. మూత్రం విసర్జించిన పిమ్మట కొంచెం నొప్పిగా వుంటుంది. మూత్రం ఒకచోట చేరుటవలన వాయువు అడ్డగింపబడి అది మరల పిత్తాశయమునకు తిరిగివస్తుంది. లేక కడుపులోపలికి వచ్చి నొప్పిపుట్టిస్తుంది. ఏమీ కంగారు లేక పోయినా బలం తగ్గిపోవుటవలన మలం వ్యర్థపదార్థములు ఒకచోటకు చేరి అడ్డగింపబడుతుంది.

తన్మూత్రం జాఠరం ఛిద్రం వైగుణ్యేనానిలేన వా ।
ఆక్షిప్తమల్పమూత్రస్య వసౌ నాభౌ చ వామలే ॥29॥

స్థిత్వా స్రవేచ్ఛనైః పశ్చాత్సరుజం వాథవాఽరుజమ్ ।
మూత్రోత్సర్గమవిచ్ఛినం తచ్ఛేషం గురుశేషవత్ ॥30॥

మూత్రం ఉదరసంబంధమైన నాళం గుండా ప్రవేశించి, వాయువుయొక్క వత్తిడివలన ప్రవేశించి, మూత్రాశయము లేక పిత్తాశయము నందుంటుంది. లేక క్రమంగా బయటకు ప్రవహిస్తుంది. అది ఒకప్పుడు నొప్పిని కలిగిస్తుంది. ఒకప్పుడు కలిగించదు. అది ఆగకుండా వస్తూంటుంది. దీనిలో వుండే పొడి పదార్థం ఎండిపోతుంది.

అన్తర్వర్తిముఖే వృత్తిః స్థితోఽల్పః సహసా భవేత్ ।
అశ్వరీ తుల్య రుగ్గన్థిర్మూత్రగ్రన్థిః స ఉచ్యతే ॥31॥

మూత్రాశయం యొక్క ద్వారం (ప్రవేశం) వద్ద ముడి వేయబడిన చిన్న గట్టి పదార్థముల ముద్ద కంకరవలె వుంటుంది. దీనిని మూత్రగ్రంథి అంటారు.

మూత్రితస్య స్త్రియం యాతో వాయునా శుక్రముద్ధృతమ్ ।
స్థానాచ్చ్యుతం మూత్రయతః ప్రాక్ పశ్చాత్ వా ప్రవర్తతే ॥32॥

ఒకప్పుడు ఒక వ్యక్తి తన యొక్క మైథున క్రియయందు వీర్యమును వెంటనే బయటకు పంపలేకపోవచ్చును. అది దాని స్థానం నుండి బయటకు వచ్చినను ఈ వ్యక్తి బయటకు పంపలేకపోతాడు. ఇది వాయువు యొక్క ప్రేరణవలన జరుగుతుంది. కాని అతడు మూత్రమును విసర్జించునపుడు వీర్యం మూత్రవిసర్జనకు పూర్వం గాని తరువాత గాని బయటకువస్తుంది.

భస్మోదక ప్రతీకాశం మూత్రశుక్రం తదుచ్యతే ।
రూక్షదుర్బలయోర్వాతేనోదావర్తం శకృద్ యదా ॥33॥

అప్పుడు విసర్జింపబడిన మూత్రం నీరు వలె వుండి, లోపల వుండే బూడిదవంటి పదార్థములను కడిగేస్తుంది. ఈ వ్యర్థపదార్థమును 'మూత్రశుక్రం' అంటారు. కొన్ని సమయములందు చిక్కిపోయిన వారు కఠినస్వభావం కలవారై, మలవిసర్జనపుడు వాయువు చేత ప్రేరేపింపబడతారు.

మూత్రస్రోతోఽనుపద్యేత సంసృష్టం శకృతా తదా ।
మూత్రబిన్దుస్తుల్యగన్ధీ స్యాద్విఘాతం తదాదిశేత్ ॥34॥

మలపదార్థం కొంత మూత్రం విసర్జించే నాళమునందు కొంత భాగమును ఆక్రమించుటవలన మూత్రం బొట్టు, మలం యొక్క వాసన వేస్తుంది. దీనిని 'మూత్రవిఘాతం' అంటారు.

పిత్తవ్యాయామ తీక్ష్ణామ్ల భోజనాధ్మానకాదిభిః ।
ప్రవృద్ధ వాయునా మూత్రే వస్తిస్థే చైవ దాహకృత్ ॥35॥

మూత్రం వర్తయతే పూర్వం సరక్తం రక్తమేవ చ ।
ఉష్ణం పునః పునః కృచ్ఛ్రాదుష్ణవాతం వదన్తి తమ్ ॥36॥

పిత్తం చేత ప్రేరేపించబడిన వాయు శరీరవ్యాయామములు, పుల్లని పదార్థములను లోపలికి తీసుకొనుట, కందుట, లేక మంటతో కూడిన వాపు ఇవి అన్నీ కలిసి మూత్రాశయమునందు మండుతున్నట్లు వుంటుంది. రక్తంతో కలిసిన మూత్రం లేక రక్తం ఒక్కటియే వేడి ప్రవాహమువలె బయటకు వస్తుంది. దీనిని 'ఉష్ణవాతం' అంటారు.

రూక్షస్య క్లాంతదేహస్య వస్తిస్థౌ పిత్తమారుతౌ ।
మూత్రక్షయం సరుగ్దాహం జనయేతాం తదాహ్వయమ్ ॥37॥

పిత్తం, వాయువు, మూత్రాశయమునందు నిరవధికంగా వేగిపోయిన వ్యక్తి లేక బాగా విసిగిపోయిన వానికి మూత్రం క్షీణిస్తుంది. అతనికి నొప్పి, మండుచున్నట్లు అనిపిస్తుంది. ఈ రోగమును 'మూత్రక్షయం' అంటారు.

పిత్తం కఫం ద్వావపి వా హన్యేతే చానిలేన చేత్ ।
కృచ్ఛ్రాన్మూత్రం తదా పీతం రక్తం స్వేతం ఘనం సృజేత్ ॥38॥

సదాహం రోచనా శంఖ చూర్ణవర్ణం భవేచ్చ తత్ ।
శుష్కం సమస్తవర్ణం వా మూత్రసాదం వదన్తి తమ్ ॥
ఇతి విస్తారతః ప్రోక్తాః రోగా మూత్రప్రవర్తితాః ॥39॥

కఫం లేక పిత్తం మరియు రెండును వాయువులచేత ప్రేరేపించబడిచే మూత్రవిసర్జన చేయుట చాల కష్టమవుతుంది. అపుడు ఇది చిక్కని ద్రవం పసుపు, ఎరుపు లేక తెల్లని రంగులో వుంటుంది. మండుతున్నట్లు వుంటుంది. ఇది పైత్యరసం రంగులో వుంటుంది. లేక పొడిచేయబడిన శంఖం చిప్పవలె వుంటుంది. (శంఖచిప్పపొడి). కొన్ని సమయములందు ఇది పొడిగా వుంటుంది. ఒకప్పుడు అన్ని రంగులలోను వుంటుంది. ఈ రోగములను 'మూత్రసాదం' అంటారు. ఈ విధంగా మూత్రసంబంధమైన అన్ని రకముల రోగములు సందర్భానుసారంగా వివరంగా విశదీకరించబడినవి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే మూత్రాఘాత మూత్రాకృచ్ఛ్ర నిదానం నామ అష్టపంచాశదధికశతతమోఽధ్యాయః ॥158॥

శ్రీగరుడమహాపురాణమున పూర్వఖండంలో ప్రథమాంశమనబడే ఆచారకాండయందు మూత్రాఘాతం మూత్రకృచ్ఛ్రనిదానం అనే నూటయాభైఎనిమిదవ అధ్యాయం సమాప్తం.



ఏకోనషష్ట్యధిక శతతమోఽధ్యాయః – నూట యాభైతొమ్మిదవ అధ్యాయం

ప్రమేహనిదానమ్ – ప్రమేహనిదానం

ధన్వన్తరి రువాచ – ధన్వన్తరి పలికాడు.

ప్రమేహాణాం నిదానం తే వక్ష్యేహం శృణు సుశ్రుత ।
ప్రమేహా వింశతిస్తత్ర శ్లేష్మణో దశ పిత్తతః ॥
షట్ చత్వారోఽనిలాత్తేషాం మేదో మూత్ర కఫావహాః ॥1॥

నేను ఇప్పుడు 'ప్రమేహము'ల యొక్క రోగనిర్ణయశాస్త్రమును వివరిస్తాను. సుశ్రుతా! విను ప్రమేహములు (మధుమేహములు) ఇరువది రకములు. పది రకములు కఫం వలన వస్తాయి. ఆరు రకములు పిత్తం వలన వచ్చును. మరియు నాలుగు రకములు వాయువు వలన వస్తాయి. వీటికి మూలస్థానములు కొవ్వు, మూత్రం, కఫం.

హారిద్రమేహీ కటుకం హరిద్రా సన్నిభం శకృత్ ।
విస్రం మాంజిష్ఠ మేహేన మంజిష్ఠాన లిలోపమమ్ ॥2॥

'హారిద్రమేహము' ను అనుభవించు రోగి వేడి వ్యర్థపదార్థం మూత్రం పసుపు పచ్చని రంగులో రంపపు చేప మాంసం వలె వాసన వేస్తుంది. (షార్కుచేప), మాంజిష్ఠమేహంచే బాధపడురోగి యొక్క మలమూత్రాలు ఎర్రని వేరుగల చెట్టు యొక్క వ్రేళ్ళతో కడగబడిన నీరువలె పసుపు, ఎరుపు కలసి వుంటాయి.

విస్రముష్ణం సలవణం రక్తాభం రక్తమేహతః ।
వసామేహీ వసామిశ్రం వసాభం మూత్రయేన్ముహుః ॥3॥

రక్తమేహమును అనుభవించురోగి వేడి, ఉప్పని, ఎర్రని మాంసం వాసన గల మూత్రమును విసర్జిస్తాడు. వసామేహమును అనుభవించురోగి కొవ్వుతో కలసిన, కొవ్వురంగుగల మూత్రమును తరచుగా విసర్జిస్తాడు.

మజ్జాభం మజ్జమిశ్రం వా మజ్జమేహీ ముమురుర్ముహుః ।
హస్తీ మత్త ఇవాజస్రం మూత్రం వేగవిసర్జితమ్ ॥4॥

సలసేకం విబద్ధఞ్చ హస్తిమేహీ ప్రమేహతి ।
మధుమేహా మధుసమం జాయతే సకికల ద్విధా ॥5॥

మజ్జమేహం అను రోగమును అనుభవించే రోగి మజ్జతో కూడిన మూత్రమును విసర్జిస్తాడు. అది మజ్జను పోలిఉంటుంది. (ఎముకల మధ్య భాగమున వుండు పదార్థం) హస్తిమేహమును అనుభవించు రోగి ఎడతెరిపి లేకుండా విస్తారమైన ప్రవాహంగా మజ్జ జిగట పదార్థం వెలువరుస్తాడు. మధుమేహమును అనుభవించువాడు మూత్రమును తేనెరంగులో విసర్జిస్తాడు. ఇది రెండు రకములు.

క్రుద్ధే ధాతుక్షయాద్వాయౌ దోషావృతపథే యదా ।
ఆవృతో దోషలింగాని సోఽనిమిత్తం ప్రదర్శయేత్ ॥6॥

క్షణాత్క్షీణః క్షణాత్పూర్ణో భజతే కృచ్ఛ్రసాధ్యతామ్ ।
కాలేనాపేక్షితః సర్వో హ్యాయతి మధుమేహతామ్ ॥7॥

మధురం యచ్చ మేహేషు ప్రాయో మధ్వివ మేహతి ।
సర్వే తే మధుమేహాఖ్యా మాధుర్యాచ్చ తనోర్యతః ॥8॥

ధాతువుల యొక్క బలహీనత వలన వాయువు ప్రేరేపించబడి, దోషముల వలన దాని మార్గం అడ్డగింపబడుట వలన ఎటువంటి ముఖ్యకారణములు లేకుండా రోగి చిహ్నములను వెలిబుచ్చుతూ, అణిచివేయబడుటయో లేక ప్రేరేపించబడుటయో ఒక దాని తరువాత ఒకటి జరుగునట్లు సంజ్ఞలు పొందుతాడు. అప్పుడు ఈ వ్యాధి నయంకాదు. ప్రారంభదశలో విస్మరింపబడిన ప్రమేహములన్నియు కొద్ది కాలమునకు మధుమేహంగా మారిపోతాయి. ప్రమేహములోనున్న విడిపదార్థములన్నియు తేనె వలె తియ్యగా వుంటే అటువంటి రకములను మధుమేహంగా విభజించవచ్చు.

అవిపాకోఽరుచిశ్ఛర్ది నిద్రాకాసః స పనసః ।
ఉపద్రవాః ప్రజాయన్తే మేహానాం కఫజన్మనామ్ ॥9॥

ప్రమేహమునందలి సాధారణ అస్తవ్యస్తములు కఫంవలన కలుగుతాయి. అవి ఏవనగా:– అజీర్ణం, ఆహారం రుచించకపోవుట, డోకు, నిద్రమత్తు, దగ్గు, పడిసెం (జలుబు)

వస్తిమేహనయోస్తోదో ముష్కాబదరణం జ్వరః ।
దాహతృష్ణామ్లికా ముర్ఛా విడ్ భేదః పిత్తజన్మనామ్ ॥10॥

పిత్తం వలన ప్రేరేపించబడిన మేహం యొక్క లక్షణములు: – మూత్రాశయమునందు గ్రుచ్చినట్లుండుట, మూత్రమార్గమున మండుట, అండకోశం పగులుట, జ్వరం, శరీరమునందు మండుతున్నట్లు వుండుట, దాహం, పుల్లని త్రేల్పులు, మూర్ఛరోగం, ప్రేగులు వదులగుట అనునవి లక్షణములు.

వాతజానాముదావర్తః కంపహృద్ గ్రహలోలతాః ।
శూలమున్నిద్రతా శోషః శ్వాసః కాసశ్చ జాయతే ॥11॥

వాయువుచేత ప్రేరేపింపబడిన వ్యక్తి ఈ క్రింది చిహ్నములను కలిగియుంటాడు. ఉదావర్త (మలాశయం జారుట) వణకుట, గుండెలోనొప్పి, నిరంతరం చేదు, ఘాటైన తినుబండారముల కొరకు పెనగులాడుట (ఆత్రుత పడుట) కడుపునొప్పి, నిద్రపట్టకపోవుట, కృశించిపోవుట, శ్వాసకృచ్ఛ్రం మరియు దగ్గు ఈ లక్షణములు వుంటాయి.

శరావికా కచ్ఛపికా జాలినీ వినతాలజీ ।
మసూరికా సర్షపికా పుత్రిణీ సవిదారికా ॥
విద్రధిశ్చేతి పిడికాః ప్రమేహాపేక్షయా దశ ॥12॥

ప్రమేహరోగమును ఉపేక్షించుటవలన పదిరకములయిన పుండ్లు బయలుదేరతాయి. అవి వరసగా శరావిక, కచ్ఛపిక, జాలిని, వినత, అలజి, మసూరిక, సర్షపికా, పుత్రిణి, విదారిక, విద్రధి అనునవి.

అన్నం చ కఫ సంశ్లేషాత్త్రాయస్తత్ర ప్రవర్తనమ్ ।
స్వాద్వామ్ల లవణ స్నిగ్ధగురు పిచ్ఛిలశీతలమ్ ॥13॥

దీనికి ప్రధానమైన కారణం ఆహారపదార్థములు తియ్యని, పుల్లని, ఉప్పని, నూనె పదార్థములు బరువైనవి, జిడ్డుగా వుండు పదార్థములు, చల్లని పదార్థములు, కఫం కలసి ఈ రోగమును పుట్టిస్తాయి.

నవం ధాన్యం సురాసూపమాంసేక్షుగదగోరసమ్ ।
ఏకస్థానాసనవతి శయనం వినివర్తనమ్ ॥14॥

క్రొత్తగా మొలకెత్తిన ధాన్యం, సారాయి(ద్రాక్ష), పప్పు, మాంసం వండునపుడు దాని నుండి వచ్చు రసం, బెల్లం, అధికమైన పాల ఉత్పత్తులు, ఇతరరోగి యొక్క పడక(పరుపు) గాని, కూర్చొనుస్థానం ఇవి అన్నియు పై రోగమునకు కారణములు.

వస్తిమాశ్రిత్య కురుతే ప్రమేహాన్దూషితః కఫః ।
దూషయిత్వా వపుః క్లేదం స్వేదమేదో వసామిషమ్ ॥15॥

అశుచియైన కఫం మూత్రాశయమున వుండి మొదట శరీరమును అశుభ్రంగా చేస్తుంది. విడి పదార్థములు, స్రావములు, చెమట, కొవ్వు మరియు మాంసములను అపరిశుభ్రపరుస్తాయి. తరువాత ప్రమేహమునకు దింపుతుంది.

పిత్తరక్తమతిక్షీణే కఫాదౌ మూత్రసంశ్రయమ్ ।
ధాతూ వస్తిముపానీయ తత్క్షయే చైవ మారుతః ॥16॥

కఫం క్షీణించినపుడు కఫం రక్తమును మూత్రంతో కలిసేటట్లు చేస్తుంది. కఫం క్షీణించినపుడు వాయువు ధాతువులను మూత్రాశయమునకు తీసికొనివస్తుంది.

సాధ్యాసాధ్య ప్రతీత్యాద్యా మేహాస్తేనైవ తద్భవాః ।
సమే సమకృతా దోషే పరమత్వాన్మతాపి చ ॥17॥

రోగం నయం అగుట కాకపోవుట లేక కొంత కాలం వేచివుండవలెనా అనునది ప్రమేహమునందు క్రింది కారణములను అర్థం చేసికొని నిర్ణయించాలి. దోషములు తొలిగిపోతే రోగం నయం అవుతుంది. దోషములు ప్రేరేపింపబడినచో రోగం కొనసాగుతుంది.

సామాన్యలక్షణం తేషాం ప్రభూతావిలమూత్రతా ।
దోషదూష్యా విశేషేఽపి తత్సంయోగవిశేషతః ॥
మూత్ర వర్ణాదిభేదేన భేదో మేహేషు కల్ప్యతే ॥18॥

ప్రమేహముల యొక్క సాధారణ లక్షణములు అధికంగా మూత్రవిసర్జన, బురదగా లేక మడ్డిగా వుంటుంది. దోషముల యొక్క కలయిక వలన అనేక అస్తవ్యస్తములు ఏర్పడుతాయి. మూత్రం యొక్క రంగును బట్టి వేర్వేరు రకముల ప్రమేహములను విభజించవచ్చును.

అచ్ఛం బహు సితం సీతం నిర్గన్ధముదకోపమమ్ ।
మేహత్యుదకమేహేన కించిదావిలపిచ్ఛిలమ్ ॥19॥

ఉదకమేహమును అనుభవించేరోగి అధికంగా చల్లని వాసన లేని నీటి వలె వుండే మూత్రమును విసర్జిస్తాడు. అది కొంచెం బంకగా, మడ్డిగా వుంటుంది.

ఇక్షోరసమివాత్యర్థం మధురం చేక్షుమేహతః ।
సాంద్రీ భవేత్ పర్యుషితం సాంద్రమేహేన మేహతి ॥20॥

సురామేహీ సురాతుల్యముపర్యచ్ఛమధో ఘనమ్ ।
సంహృష్ట రోమా పిష్టేన పిష్టవద్ బహులం సితమ్ ॥21॥

శుక్రాభం శుక్రమిశ్రం వా శుక్రమేహీ ప్రమేహతి ।
మూర్తాణూన్ సికతామేహీ సికతారూపిణో మలాన్ ॥22॥

ఇక్షుమేహమునకు సంబంధించిన రోగి తియ్యని సారాయి చెరుకురసం వంటి మూత్రమును విసర్జిస్తాడు. సాంద్రమేహమును అనుభవించే రోగి అన్నం, గంజి వంటి మూత్రమును విసర్జిస్తాడు. సురామేహమును అనుభవించే రోగి సారాయితో పారదర్శకత కలిగి పై భాగమున వుండి క్రింది భాగమును మడ్డి వదలుతూ మూత్రమును విసర్జిస్తాడు. పిష్టమేహమును అనుభవించు రోగి పిండిగా చేయబడిన (ముద్ద) అన్నం వలె వున్న మూత్రమును విసర్జిస్తాడు. మూత్రవిసర్జనచేయునపుడు గగుర్పాటు చెందుతాడు. శుక్రమేహమును అనుభవించే రోగి తియ్యని, చల్లని, మూత్రమును అధికంగా విసర్జిస్తాడు. శనైర్మేహమును అనుభవించే సికతా మేహం వున్న రోగి ఇసుక రేణువులు, మడ్డితో కూడిన మూత్రమును విసర్జిస్తాడు.

శీతమేహో సుబహుశో మధురం భృశశీతలమ్ ।
శనైః శనైః శనైర్మేహీ మన్దం మన్దం ప్రమేహతి ॥
లాలాతన్తుయుతం మూత్రం లాలామేహేన పిచ్ఛిలమ్ ॥23॥

శీతమేహమును అనుభవించే రోగి అధికంగా చల్లని, తియ్యని మూత్రమును విసర్జిస్తాడు. శనైర్మేహమును అనుభవించే రోగి నెమ్మదిగా కొంచెం కొంచెం మూత్రమును విసర్జిస్తాడు. లాలా మేహమును అనుభవించే రోగి కొంచెం (ముక్కలుగా)గా మెరుస్తూ విసర్జించే మూత్రం చొంగవలెవుంటుంది.

గంధవర్ణ రస స్పర్శైః క్షారేణ క్షారతోయవత్ ।
నీలమేహేన నీలాభం కాలమేహీ మసీనిభమ్ ॥24॥

క్షారమేహమును అనుభవించే రోగి క్షారం యొక్క లక్షణం కలిగి రుచి, వాసన, రంగు, స్పర్శ ఇవియన్నీ (క్షారలక్షణములు) కలిగిన మూత్రమును విసర్జిస్తాడు. నీలమేహమును అనుభవించే రోగి నీలి రంగులో వున్న మూత్రమును విసర్జిస్తాడు. కాలమేహం అనుభవించే రోగి నల్లని సిరావంటి మూత్రమును విసర్జిస్తాడు.

సంధిమర్మసు జాయన్తే మాంసలేషు చ ధామసు ।
అన్నోన్నతా మధ్యనిమ్నా అక్లేద మరుజాన్వితా ॥
శరావమానసంస్థానా పిడకా స్యాచ్ఛరావికా ॥25॥

గాయపడదగిన కీళ్ళయందు సాధారణంగా కురుపు లేస్తుంది. మరియు మాంసం వుంచే చోట కురుపులేస్తుంది. బాగా పైకి తేలిన కురుపు ఎటువంటి స్రావములు మరియు ఎటువంటి నొప్పిలేక మధ్యలో మునిగివుంటే దానిని 'శరావిక' అంటారు. ఇది ఆకారంలో 'సాసరు' వలె (మధ్యలోతుగా వుండుపాత్ర) వుంటుంది.

సదాహాకూర్మ సంస్థానా జ్ఞేయా కచ్ఛపికా బుధైః ।
మహతీ పిడకా నీలా వినతా నామ సా స్మృతా ॥26॥

ఒక పుండు మండుతున్నట్లు వుండి తాబేలు యొక్క వీపుని పోలియుంటే దానిని పండితులు 'కచ్ఛపిక' అంటారు. పుండు పెద్దదిగా వుండి నీలం రంగులో వుంటే దానిని ' వినత' అంటారు.

దహతి త్వచముత్థానే జ్వాలినీ కష్టదాయినీ ।
రక్తాసితా స్ఫోటచితా దారుణా త్వలజీ భవేత్ ॥27॥

పుండు పెరుగుతున్న సమయమున 'జ్వాలిని' అను పుండు విపరీతమైన నొప్పి, మంట కలుగజేస్తుంది. 'అలజి' అను పుండు చాల భయంకరమైనది. ఇది ఎరుపుగా గాని, తెలుపుగాని వుండి, చుట్టూ పొక్కులు వుంటాయి.

మసూరాకృతి సంస్థానా విజ్ఞేయా తు మసూరికా ।
సర్షపోన్మాన సంస్థానా జిహ్వాపాకమహారుజా ॥28॥

పుండు బఠానీ జాతిగింజవలె (మసూర దలా) వుంటే దానిని 'మసూరిక' అంటారు. ఆవాలు వలె చిన్న చిన్న పొక్కులు నాలుక మీద వస్తే వాటిని 'సార్షపిక' అంటారు. అవి చాలనొప్పిగా వుంటాయి. అవి చీము కూడా పడతాయి.

పుత్రిణీ మహతీ చాల్పా సుసూక్ష్మా పిడకా స్మృతా ।
విదారీ కన్దవద్ వృత్తా కఠినా చ విదారికా ॥29॥

'పుత్రిణి' అను పుండు అనేకపరిమాణములలో వుంటుంది. కొన్ని పెద్దవిగా, కొన్ని చిన్నవిగా మరికొన్ని సూక్ష్మంగా వుంటాయి. 'విదారిక' అను కురుపు చాలా గట్టిగా వుండి గుండ్రంగా దుంపవలె వున్న పొన్న చెట్టు కాయవంటి ఆకారంలో వుంటుంది.

విద్రధేర్లక్షణైర్యుక్తా జ్ఞేయా విద్రాధికా తు సా ।
పుత్రిణీ చ విదారీ చ దుఃసహా బహుమేదసః ॥30॥

'విద్రధి' లక్షణములు కల కురుపును 'విద్రాధిక' అంటారు. అమ్మవారు వలె పొడచూపునది(దద్దు అంటారు) పుత్రిణి, మరియు 'విదారిక' ఈ రెండును భరించరాని నొప్పిగా వుంటాయి. మరియు కొవ్వు పట్టి వుంటాయి.

సద్యః పిత్తోల్బణాస్త్వన్యాః సమ్భవన్త్యల్పమేదసః ।
తాస్తాశ్చాపి పిడకాః స్యాద్దోషోద్రేకో యథాయథమ్ ॥31॥

చాలా రకముల కురుపులు అకస్మాత్తుగా పిత్తం యొక్క ప్రభావం వలన కొవ్వు తక్కువగా వుండి బయటపడతాయి. వాటి తీవ్రత దోషముల యొక్క ప్రేరణను బట్టి వుంటుంది.

ప్రమేహేణ వినా ప్యేతా జాయన్తే దుష్టమేదసః ।
తావచ్చ నోపలక్ష్యంతే యావద్వర్ణాంచ వర్జితమ్ ॥32॥

అపరిశుభ్రమైన కొవ్వు కలిగిన రోగియందు ప్రమేహం లేక పోయినా కురుపులు లేస్తాయి. వాని రంగు బయట పడేదాకా వాటిని గుర్తుంచలేము.

హరేద్యరక్తవర్ణం వా మేహం ప్రాగూపవర్జితమ్ ।
యో మూత్రయేత్ తన్మేహం రక్త పిత్తన్తు తద్విదుః ॥33॥

ప్రమేహం యొక్క విలక్షణమైన చిహ్నములు లేకపోయినా రోగి కనుక ఎరుపురంగులోను, పసుపురంగుతో కడిగినట్లుగను మూత్రమును విసర్జిస్తే అతడు రక్తపిత్తం అని వ్యాధికి గురియినవాడు అని భావించాలి.

స్వేదో ఽ ంగగంధః శిథిలత్వమఙ్గే శయ్యాసనస్వప్న సుఖాభిషంగః ।
హృన్నేత్ర జిహ్వా శ్రవణోపదాహా ఘనోగ్రతా కేశ నఖాభివృద్ధిః ॥34॥

శీత ప్రియత్వం గలతాలుశోషో మాధుర్యమాస్యే కరపాదదాహః ।
భవిష్యతో మేహగణస్య రూపం మూత్రే ఽ పి ధావన్తి పిపీలికాశ్చ ॥35॥

చెమటపట్టుట, అవయవములందు దుర్వాసన, ఆయాసం, అవయములు లాగుట, (వదులుగా వుండుట) పడుకోవలెనని కోరిక, నిద్రపోవుట, లేక ఆహారం భుజించుట, గుండెలో మండుతున్నట్లు అనిపించుట, కళ్ళు, నాలుక, చెవులు మండుట, వెంట్రుకల చివరి భాగం, గోళ్ళ చివర గట్టి పడుట, అవి ఎక్కువగా పెరుగుట, చల్లని పదార్థములను సేవించవలెనన్న కోరిక, గొంతలో గరగర, అంగుటిలో మంట, నీటియందు తియ్యదనం, చేతులు, కాళ్ళు మండుతున్నట్లు అనిపించుట అనునవి ఇవి యన్నీ ప్రమేహం యొక్క ప్రారంభదశలోని చిహ్నములు. రోగి యొక్క మూత్రము నందు చీమలు కదులుతుంటాయి.

తృష్ణాప్రమేహే మధురం ప్రపిచ్ఛమ్ మధ్యామయే స్యాద్ వివిధో వికారః ।
సమ్పూరణాద్వా కఫసమ్భవః స్యాత్క్షీణేషు దోషేష్వనిలాత్మకో వా ॥36॥


రోగం ముదురుతున్న కొలది దాహం మరియు మూత్రం తియ్యగా వుండుట మొదలగు అనేక అస్తవ్యస్తములు బయలుదేరతాయి. ఈ చిహ్నములు సంపూర్ణంగా కనిపిస్తే ఈ రోగం వస్తుంది. ఇతర దోషములు అణిగిపోతే 'వాతజ' అను రకం సంభవిస్తుంది.

సమ్పూర్ణరూపాః కఫపిత్తమేహాః క్రమేణ వై రతిసమ్భవాశ్చ ।
సంక్రామతే పిత్త కృతాస్తు యాప్యాః సాధ్యోఽస్తి మేహో యది నాస్తి దిష్టమ్ ॥37॥

పిత్తం మరియు కఫం చేత వచ్చిన ప్రమేహం సంభోగం వలన వచ్చినదీ. ఒకేసారి వాటి లక్షణములను (చిహ్నములను) ప్రదర్శిస్తుంది, లేక క్రమముగా ప్రదర్శించును. పిత్తజమునకు సంబంధించిన ప్రమేహమును ఉపశమింపజేయవచ్చు (తగ్గించవచ్చు). ప్రమేహం గనుక పూర్తిగా వృద్ధిచెందకపోతే దానిని నయం చేయవచ్చు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే ప్రమేహనిదానం నామ ఏకోనషష్ట్యధికశతతమోఽధ్యాయః ॥159॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ప్రమేహనిదానం అనే పేరుగల నూట యాభైతొమ్మిదవ అధ్యాయం సమాప్తం.



షష్ట్యధికశతతమోఽధ్యాయః – నూట అరవైయవ అధ్యాయం

విద్రధి గుల్మనిదానం – కడుపులో బల్ల ప్లీహం

ధన్వన్తరి రువాచ – ధన్వన్తరి పలికాడు.

నిదానం విద్రధేర్వక్ష్యే గుల్మస్య శృణు సుశ్రుత ।
భుక్తైః పర్యుషితాత్యుష్ణ శుష్కరూక్ష విదాహిభిః ॥1॥

జిహ్మశయ్యా విచేష్టాభిస్తైస్తైశ్చాసృక్ప్రదూషణైః ।
దుష్టస్త్వజ్ మాంస మేదోఽస్థిమదామృష్టోదరాశ్రయః ॥2॥

యః శోథో బహిరంతశ్చ మహాశూలో మహారుజః ।
వృత్తః స్యాదాయతో యో వా స్మృతో రోగః స విద్రధిః ॥3॥

నేను ఇపుడు విద్రధి మరియు గుల్మం అనే రోగముల యొక్క రోగనిర్ణయశాస్త్రమును వర్ణిస్తాను. సుశ్రుతా! విను. పాసిపోయిన, చాలా వేడిగా వున్న, ఎండిన, మోటు వేయించిన, ఆహారపదార్థములను తీసికొనినను, లేక విపరీతమైన కార్యక్రమములలో పాల్గొనినసూ కఠినమైన, సరిగా లేని పడకలను వాడినసూ, అవి రక్తం చెడగొట్టుతాయి. తరువాత ఇది చర్మమును, మాంసమును, కొవ్వును, ఎముకలను చెడగొట్టి కడుపులో నుండు రంధ్రమున వుండి శరీరం బయట, లోపల వాచుతుంది. అది అత్యంతముగా బాధించునొప్పిని కలుగజేస్తుంది. ఇది చాల పొడవుగా గాని లేక గుండ్రని ఆకారములో వుంటుంది. దీనిని 'విద్రధి' అంటారు.

దోషైః పృథక్ సముదితైః శోణితేన స్రుతేన చ ।
బాహ్యే తే తత్ర తత్రాఙ్గే దారుణీ గ్రథితః స్రుతః ॥4॥

దోషములు వేర్వేరుగా గాని సమిష్టిగా గాని పనిచేస్తాయి. అవయవములన్నిటియందు శరీరం పై భాగమున ముడతలతో కూడిన వాపులు బయలుదేరుతాయి. ఇది రక్తం కార్చుతూ మాలిన్యం చేస్తుంది.

అంతరో దారుణశ్చైవ గంభీరో గుల్మవద్ ఘనః ।
వల్మీకవత్సముస్రావీ అగ్నిమాంద్యం చ జాయతే ॥5॥

లోపల అంతట మంటల రూపంలో భయంకరంగా, తోడుగా నిలద్రొక్కుకొని, వాపులు వుంటాయి. అవి చీమల పుట్టవలె పెరుగుతాయి. అది జీర్ణావస్థను చెడగొట్టుతుంది.

నాభి వస్తియకృత్ప్లీహక్లోమహృత్కుక్షి వఙ్క్షణి ।
హృదయే వేపమానే తు తత్ర తత్రాతితీవ్రరుక్ ॥6॥

అవి సాధారణంగా పిత్తరసం లేనిచోట వస్తాయి. మూత్రాశయం, కాలేయం, గుల్మమునందు, ఊపిరితిత్తులందు, గుండెయందు, పొట్టయందు మరియు పిరుదుల కీళ్ళయందు బయలుదేరుతాయి. గుండె అదిరినపుడు అవి అత్యధికమైన నొప్పిని పుట్టిస్తాయి.

శ్యామారుణశిరోత్థాన పాకో విషమసంస్థితిః ।
సంజ్ఞాచ్ఛేద భ్రమానాహస్యన్దసర్పణ శబ్దవాన్ ॥7॥

పొదుగు స్థితిలో వున్నపుడు ఇది నలుపురంగులో వుంటుంది. పరిపక్వదశకు చేరుకొన్నపుడు ఎరుపు రంగులో వుంటుంది. దీనిని గురించి క్రమమైన సమాచారం వుండదు. దీని ఫలితం స్పృహకోల్పోవుట, తల తిరుగుట, మలబద్ధకం, మూత్రం అణచివేయబడుట మరియు కదలికలో శబ్దం.

రక్తతామ్రాసితః పిత్తా తృణ్మోహజ్వరదాహవాన్ ।
క్షిప్రోత్థామ ప్రపాకశ్చ పాండుః కండూయుతః కఫాత్ ॥8॥

పిత్తజరకమునందు ఇది ఎరుపు, రాగిరంగు లేక నలుపు వుంటుంది. ఇది దాహం పుట్టిస్తుంది. మూర్ఛ, జ్వరం, మండుతున్నట్లు అనిపించుట కలుగుతాయి. కఫజమను రకమునందు ఇది తొందరగా పొదగబడి చీము పట్టుతుంది. ఇది కొంచెం బూడిదరంగులోవుండి, దురదపుట్టుతుంది.

సంక్లేశశీతకస్తమ్భజృమ్భారోచక గౌరవాః ।
చిరోత్థానోఽ విపాకశ్చ సంకీర్ణః సన్నిపాతజః ॥9॥

వణకుట, ముట్టుకొంటే చల్లగా వుండుట, రోగగ్రస్తమైన భాగమున తిమ్మిరిగా వుండుట, ఆవులించుట, ఆహారం రుచించకపోవుట, బరువుగా వుండుట ఇవి అన్నియు రోగలక్షణములు.

సామర్థ్యాచ్చాత్ర విడ్భేదో బాహ్యాభ్యంతర లక్షణమ్ ।
కృష్ణః స్ఫోటావృతః శ్యామస్తీవ్రదాహరుజా జ్వరః ॥10॥

బాహ్య, ఆంతర విద్రధియందు ప్రేగులు వదులు అగుట సాధారణ లక్షణం. ఇది నలుపురంగులో వుండి, చిన్నచిన్న పొక్కులుచే చుట్టుబడి వుంటుంది. దీని వలన భరించలేని మంట, నొప్పి మరియు జ్వరం కలుగుతాయి.

పిత్తలిఙ్గోఽ సృజా బాహ్యం స్త్రీణామేవ తథాన్తరమ్ ।
శస్త్రాద్యైరభిఘాతోత్థరక్తైశ్చ రోగకారణమ్ ॥11॥

పైకి వున్న కురుపు చెడు రక్తం వలన వస్తుంది. ఇది పిత్తమునకు చిహ్నం అంతర అవయవములందు ఇటువంటివి వచ్చుట స్త్రీల యందు అసాధరణ విషయం. వేరొక రకమైన 'విద్రధి' గాయముల వలన లేక ఏదైనా తగులుటవలన గాని వస్తుంది.

క్షతోత్థో వాయునా క్షిప్తః సరక్తః పిత్తమీరయన్ ।
పిత్తాసృగ్లక్షణం కుర్యాద్విద్రధిం భూర్యుపద్రవమ్ ॥12॥

గాయం నుండి బయలు వెడలిన రక్తమును వాయు అల్లకల్లోలం చేస్తుంది మరియు ఇది పిత్తం చేత ప్రేరేపించబడి భయంకరమైన అపక్రమములు కలిగిన 'విద్రధి' ని కలుగజేస్తుంది. దీని యందు పిత్తం మరియు మలినంతో కూడిన రక్తం వుంటుంది.

తేనోపద్రవభేదశ్చ స్మృతోఽధిష్ఠానభేదతః ।
నాభౌ హి ధ్మాతం చేద్వస్తౌ మూత్రకృచ్ఛ్రం చ జాయతే ॥13॥

అపక్రమంతో తారతమ్యం పుండు యొక్క స్థానమును బట్టి వుంటుంది. ఉబ్బుట అనునది కురుపులో వున్న లోపం అయినట్లయితే అదియు పిత్తం లేనిచోట అయితే పిత్తాశయమున వుంటే అది బాధాకరం. అందులో మూత్రం బొట్టుబొట్టుగా మెల్లగా విసర్జించుట జరుగుతుంది.

శ్వాసప్రశ్వాసరోధశ్చ ప్లీహాయామతి తృట్ పరమ్ ।
గలరోధశ్చ క్లోమ్ని స్యాత్సర్వాఙ్గప్రరుజో హృది ॥14॥

గుల్మము నందు కురుపులేసిన ఉచ్ఛ్వాస నిశ్వాసములు కష్టమవుతాయి. మరియు అధికమైన దాహం పుట్టుతుంది. ఊపిరితిత్తులలో గాయం గొంతును అదిమి వేస్తుంది. గుండెలో కురుపు శరీరం అంతట నొప్పి కలిగిస్తుంది.

ప్రమేహస్తమకః కాసో హృదయోద్ఘట్టనం తథా ।
క్షుక్షి పార్శ్వాంతరే చైవ కుక్షౌ దోషోపజన్మ చ ॥15॥

కడుపులో కురుపు వేస్తే, లేక ప్రక్కలందు కురుపు వేస్తే రోగి స్పృహ కోల్పోతాడు. "తమకాశ్వాస"మను ఒక అసాధరణ శ్వాసకృచ్ఛ్రం, గుండెలో త్రవ్వినట్లు నొప్పి కలుగుతుంది.

తథాచేదూరుసన్ధౌ చ వఙ్క్షణే కటిపృష్ఠయోః ।
పార్శ్వయోశ్చ వ్యథా పాయౌ పవనస్య నిరోధనమ్ ॥16॥

తొడసంధులయందు బయటగాని లోపలగాని, మొల క్రిందలావుగా వుండే భాగములందు లేక వీపు మీద ప్రక్కల నొప్పి వుంటుంది. గోలి మలాశయమును అడ్డుకొంటుంది.

ఆమపక్వ విదగ్ధత్వం తేషాం శోథవదాదిశేత్ ।
నాభేరూర్ధ్వముఖాత్పక్వాత్ప్రద్రవన్త్యపరే గుదాత్ ॥17॥

లోపలిభాగంలో పరిపక్వం చెందినపుడు, వాచియున్న పుండు మరియు పూర్తిగా పక్వమైన పుండు ఉబ్బిన పుండు లక్షణములు కలిగివుంటుంది. పిత్తరసం లేని చోట లోపల వచ్చిన కురుపు చీము పట్టినోటి నుండి కారుతుంది.

గుదస్య నాభిజే విద్యాద్దోషం క్లేదాచ్చ విద్రధౌ ।
కురుతే స్వాధిష్ఠానస్య వివర్ధం సన్నిపాతజః ॥18॥

పురీషనాళమునందు పుట్టిన 'విద్రధి' నోటియందు, పిత్తం లేని ప్రాంతములందు జనించిన కురుపును చీము పట్టుటనుబట్టి తెలిసికొనవచ్చును. సన్నిపాతమునకు చెందిన విద్రధి దాని స్థానము నందు మార్పు పొందుతుంది.

విద్రధిశ్చ భవేత్తత్ర పాపానాం పాపయోషితామ్ ।
మృతే తు గర్భగే చైవ సమ్భవేచ్ఛ్వయథుర్ఘనః ॥19॥

'విద్రధి' పైత్యరసం లేని చోట గాని, మూత్రాశయమునందుగాని, పైకి గాని, లోపల గాని అది పక్వం చెందితే పగిలిపోతుంది. చాలా బాగా పెరిగిన పుండు చీము పట్టుతుంది. సంపూర్ణంగా లేని పుండు అనేకమైన ఇతరబాధలను కలుగజేస్తుంది. పాపాత్ములైన దుర్మార్గపుస్త్రీలు గర్భంలో వున్న బిడ్డ చనిపోగా లోపలి గాయములతో బాధపడతారు. అక్కడ విపరీతమైన మంట చాలా తీవ్రంగా వుంటుంది.

పక్వో హి నాభివస్తిస్థో భిన్నోఽన్తర్బహిరేవ వా ।
పాకశ్చాన్తః ప్రవృద్ధస్య క్షీణస్యోపద్రవార్దితా ॥20॥

విద్రధి పైత్యరసంలేని చోట, మూత్రాశయమునందు లోపల, పైన పక్వం చెందితే పగిలి పోతుంది. బాగా పెరిగి చీము పట్టుతుంది. సంపూర్ణంగా లేనపుడు అనేక ఇబ్బందులు కలుగుతాయి.

స్తనే సముత్థే దుఃఖం వా బాహ్యావిద్రధి లక్షణమ్ ।
నారీణాం సూక్ష్మరక్తత్వాత్కన్యాయాం తు న జాయతే ॥21॥

స్త్రీ స్తనములపై వచ్చు కురుపులు బాహ్య కురుపుల యొక్క లక్షణములను కలిగివుంటాయి. స్త్రీలయందు రక్తం చాల పలుచగా వుంటుంది. కనుక బాలికలకు లోపలి పుండ్లవలన అంతగా బాధపడరు.

క్రుద్ధో రుద్ధగతిర్వాయుః శేఫమూలకరో హి సః ।
ముష్కవఙ్క్షణతః ప్రాప్య ఫలకోషాతివాహినీమ్ ॥22॥

ఆపీడ్య ధమనీవృద్ధిం కరోతి ఫలకోషయోః ।
దోషో మేధస్సు తదాఽస్తే సవృద్ధిః సప్తధా గదః ॥23॥

ప్రేరేపింపబడి అడ్డగింపబడిన వాయువు దాని మార్గములో సాధారణంగా వాపులను సృష్టిస్తుంది. అండకోశం నుండి తొడల కీళ్ళవరకు వెళ్ళి, నరముల నాళముల వద్దకు చేరి, వృషణములను దాటి వెళ్ళి, వాటిని నొక్కి వేస్తుంది. ఈ విధంగా ఇది వాచునట్లు చేసి ఆ ప్రాంతమున వున్న కొవ్వును చెరుస్తుంది. దీనిని వృద్ధి అంటారు. ఇది ఏడు రకములు.

మూత్రం తయోరప్యనిలాద్ బాహ్యే వాభ్యన్తరే తథా ।
వాతపూర్ణః ఖరస్పర్శో రూక్షోవాతాచ్చ దాహకృత్ ॥24॥

వాయువు బాధించుటవలన వృద్ధి విషయమున అది లోపల గాని, బయట గాని మూత్రమును విసర్జించ వలెననెడి కోరికతో (మూత్రోత్సర్గేచ్ఛా) ఆ వాపు బాగుగా ఉబ్బి (గాలితో నిండి), దాహం కలుగునట్లు చేసి, ముట్టుకొనుటకు గరుకుగా వుండి, మండుతున్నట్లు అనిపిస్తుంది.

పక్వోదుమ్బర సఙ్కాశః పిత్తాద్దాహోష్మపాకవాన్ ।
కఫాత్తీవ్రో గురుః స్నిగ్ధః కణ్డూమాన్కఠినాల్పరుక్ ॥25॥

పిత్తం బాధించుటవలన వాపు పండిన మేడిపండు వలె వుండి వేడిమి, మండే స్వభావం, చీము పట్టుట మొదలగునవి వెంబడిస్తాయి. కఫం బాధించుట వలన వాపు బరువుగా, మెరుస్తూ కొంచెం నొప్పిగా వుంటుంది. ఇది దురదను పుట్టిస్తుంది.

కృష్ణః స్ఫోటావృతః పిణ్డో వృద్ధిలిఙ్గశ్చ రక్తతః ।
కఫవన్మేదసాం వృద్ధిర్మృదుతాల ఫలోపమః ॥26॥

చెడురక్తం బాధించుటవలన వాపు దట్టంగాను, నల్లని రంగులో, పై భాగం గుండ్రనిపొక్కులతో కూడి వుంటుంది. పిత్తజ వృద్ధి యొక్క లక్షణములన్నియు కనిపిస్తాయి. కఫం బంధించుట వలన వృద్ధి మృదువుగా తాటి పండువలె గుండ్రంగా వుంటుంది.

మూత్రధారణశీలస్య మూత్రజస్తత్ర గచ్ఛతః ।
అలోభః పూర్ణధృతిమాన్ క్షోభం యాతి సరన్మృదు ॥27॥

ఈ రోగమును 'మూత్రజవృద్ధి' అంటారు. రోగి అలవాటు ప్రకారం మూత్రవిసర్జనను అణిచివేసుకొంటాడు. వాపుదగ్గర రోమములు ఉండవు (వెంట్రుకలు). ఇది మొత్తగా వుండి నెమ్మదిగా వుంటుంది. కాని కదలికలయందు బాధపెడుతుంది.

మూత్రకృచ్ఛ్రమధస్తాచ్చ వలయః ఫలకోషయోః ।
వాతకోపిభిరాహారైః శీతతోయావగాహనైః ॥28॥

చల్లని నీటిలో మునక వేయుట, వాయువును ప్రేరేపించే పదార్థములను సేవించుట వలన ఇది మూత్రకృచ్ఛ్రం. మూత్రాశయం వద్ద గుండ్రని రేఖలు ఏర్పడతాయి.

విణ్మూత్రధారణాచ్చైవ విషమాఙ్గ విచేష్టనైః ।
క్షోభితైః క్షోభితౌజస్య క్షీణాన్త్రః శరీరో యదా ॥29॥

పవనో విగుణీభూయ శోణితం తదధో నయేత్ ।
కుర్యాత్తత్క్షణ సన్ధిస్థో గ్రన్థ్యాభః శ్వయథుస్తదా ॥30॥

మలవిసర్జన, మూత్రవిసర్జనను అణచి వేయుట, అవయవములు మితిమీరి పనిచేయుటవలన వాయువు ప్రేరేపించబడి రోగియొక్క పురుషత్వమును బాధిస్తుంది. రక్తమును క్రిందికి తీసికొనిపోతుంది. తొడల యొక్క కీళ్ళయందు ఇది ముడులు వేసినట్లు వాపు వస్తుంది.

ఉపేక్ష్యమాణస్య చ గుల్మవృద్ధిమాధ్మాన రుగ్భివివిధాశ్చరోగాః ।
సుపీడితోఽన్తః స్వనవాన్ప్రయాతి ప్రధ్మాపయన్నేతి పునశ్చ మూర్ధ్ని ॥31॥

ప్రారంభదశ యందు దీనిని ఉపేక్షిస్తే ఈ 'వృద్ధి' గుల్మం క్రింద మారుతుంది. (సాగిన ప్రేగు) అది మేల్కొని అనేక రోగములకు కారణమవుతుంది. ఉబ్బట మొదలవుతుంది. గట్టిగా నొక్కితే శబ్దం చేస్తూ లోపలికి పోతుంది మరల ఉబ్బుతూ బయటకు వస్తుంది.

రక్తవృద్ధిరసాధ్యోఽయం వాతవృద్ధి సమాకృతిః ।
రూక్ష కృష్ణారుణశిరా ఊర్ణావృతగవాక్షవత్ ॥32॥

'రక్తవృద్ధి' ని నయం చేయటం కష్టం. వాతవృద్ధి ఇదే పరిమాణంలో వ్యాపిస్తుంది. ముదురు నీలం మరియు ఎరుపు నరముల యొక్క పనితనం వలె వుండి, ఉన్నితో చేయబడిన వలచే కప్పబడిన కిటికి వలె వుంటుంది.

వాతోఽష్టధా పృథగ్దోషైః సంసృష్టైర్నిచయం గతః ।
ఆర్తవస్య చ దోషేణ నారీణాం జాయతేఽష్టమః ॥33॥

దోషములవలన కలుగు 'వృద్ధి' ఏడు రకములు. వేర్వేరుగా గాని సమష్టిగా గాని, అనేక విధములుగా వుంటాయి. ఎనిమిదవ రకం స్త్రీలయందు బహిష్టుసమయమున వెలువడు మలినరక్తం వలన సంభవిస్తుంది.

జ్వరమూర్ఛాతిసారైశ్చ వమనాద్యైశ్చ కర్మభిః ।
కర్శితో బలవాన్యాతి శీతార్తశ్చ బుభుక్షితః ॥34॥

జ్వరం, విరేచనములు, మూర్ఛ, డోకులు, చలి, మరియు ఆకలి – ఇవి అన్నియు బలవంతుని కూడా నీరసింపజేస్తాయి (కృశింపజేస్తాయి).

యః పిబత్యన్నపానాని లఙ్ఘన ప్లవనాదికమ్ ।
సేవతే హీన సంజ్ఞాభిరర్దితః సముదీరయన్ ॥35॥

రోగి గనుక అన్నం, నీరు ఎక్కువగా తీసికొనుట లేక లంఖణం వుండుట లేక దాటుట ఈ రోగ సమయంలో చేస్తే వెంటనే మూర్ఛ వస్తుంది.

స్నేహస్వేదావనభ్యస్య శోషణం వా నిషేవయేత్ ।
శుద్ధో వా శుద్ధి హానిర్వా భజేత స్యన్దనాని వా ॥36॥

పై పూతకు సంబంధించిన వాటిని, చెమట పట్టించేవాటిని మాత్రమే వాడకుండా ఎండిపోవుటకు కావలసిన జాగ్రత్తలు తీసికోవాలి. రక్తం బాగుగా ప్రవహించుటకు అనుకూలమైన పద్ధతులను అవలంబించాలి. రోగి దోషముల యొక్క ప్రేరణకు అయినా కాకపోయినా తగిన జాగ్రత్తలు తీసికోవాలి.

వాతోల్బణాస్తస్య మలాః పృథక్త్వేవ హితేఽథవా ।
సర్వో రక్తయుతో వాతాద్దేహస్రోతోనుసారిణః ॥37॥

ఊర్ధ్వాధో మార్గమావృత్య వాయుః శూలం కరోతి వై ।
స్పర్శోపలభ్యం గుల్మోత్థముష్ణం గ్రన్థిస్వరూపిణమ్ ॥38॥

'వాతజవిద్రధి' యందు వాయువు మరల ప్రేరేపింపబడిన పదార్థములను వేర్వేరు గాని, సమష్టిగా గాని, తొలగించవచ్చు. వాయువు రక్తంలో కలసి, నాళములలో ప్రవేశించి వాటి క్రింది, పై మార్గములందు అడ్డగించి, నొప్పి పుట్టిస్తుంది. ఉబ్బినటువంటి గుల్మం ముడులుగా వుండి చేతి యందు గుండ్రని ఆకారంలో ఏర్పడుతుంది. అది కొంచెం వేడిగా వుంటుంది.

కర్షణాత్కఫవిడ్ ఘాతైర్మార్గస్యావరణేన వా ।
వాయుః కృతాశ్రయః కోష్ఠే రౌక్ష్యాత్కాఠిన్యమాగతః ॥39॥

కడుపులో చేరిన వాయువు లంఖణం చేయుట వలన గట్టిగా, గరుకుగా అయి, కఫం వ్యర్థపదార్థం పోవు మార్గమునకు అడ్డుపడుతుంది.

స్వతంత్రః స్వాశ్రయే దుష్టః పరతన్త్రః పరాశ్రయే ।
తతః పిణ్డితవచ్ఛ్లేష్మామల సంసృష్ట ఏవ చ ॥
గుల్మ ఇత్యుచ్యతే వస్తినాభి హృత్పార్శ్వసంశ్రయః ॥40॥

ప్రేరేపించబడిన వాయువు తన సొంత స్థానమునందు చేసే పనులను స్వతంత్రంగా చేస్తుంది. ఇతర దోషముల యొక్క స్థానంలో పనిచేసిన ఆ దోషం పై ఆధారపడిపనిచేస్తుంది. ఘనీభవించి, ముద్దగా ఏర్పడిన కఫం దుమ్ముతో కలసి పిత్తాశయమును ఆక్రమించి, పిత్తస్థానమునందుంటుంది. రొమ్ముకు సంబంధించిన సందు మరియు ప్రక్కలను ఆక్రమిస్తుంది. ఇట్లు ఆక్రమించిన దానిని 'గుల్మం' అంటారు.

వాతజన్యే శిరః శూల జ్వరప్లీహాన్త్రకూజనమ్ ।
వేధః సూచ్యేవ విడ్భ్రంశః కృచ్ఛ్రం మూత్రం ప్రవర్తతే ॥41॥

వాతజమునకు సంబంధించిన గుల్మము నందు తలనొప్పి, జ్వరం, ప్రేగులందు మంటతో కూడిన వాపు, ప్రేగులందు ఉరుము వంటి శబ్దం, అవయవములందు గ్రుచ్చుకొన్నట్లు నొప్పి, నీళ్ళవిరేచనములు, అతికష్టం మీద మూత్రం విసర్జన చేయుట – ఇవి ఈ రోగలక్షణములు.

గాత్రే ముఖే పదే శోథః అగ్నిమాన్ద్యం తథైవ చ ।
రూక్షకృష్ణత్వగాదిత్వం చలత్వాదనిలస్య చ ॥42॥

అవయవములు వాచుట, పాదములు వాచుట, నోరువాచుట, జీర్ణశక్తి క్షీణించుట, పొడిగా వుండుట, శరీరం నల్లబడుట మొదలగునవి వాయువు యొక్క చపలత్వం వలన కలుగుతాయి. (నిలకడలేమి వలన కలుగుతాయి)

అనిరూపిత సంస్థానో విచక్షుశ్చక్షురాతితమ్ ।
పిపీలికా వ్యాప్త ఇవ గుల్మః స్ఫురతి నుద్యతే ॥43॥

గ్రుడ్డివాడు కనుగ్రుడ్లు త్రిప్పుతూ చేతితో తడుము కొంటుంటాడు. కాని అతడు ఎచ్చట వున్నదీ తెలియలేదు. అట్లు గుల్మం అసంఖ్యాకములయిన చీమలు కప్పివేసినట్లు తిరుగుతుంది. అది అదురుతుంటుంది.

పిత్తాద్దాహోమ్లకౌ మూర్ఛా విడ్భేదః స్వేదతృడ్భవాః ।
హారిద్ర్యం సర్వగాత్రేషు గుల్మోచ్ఛోథస్య దర్శనమ్ ॥44॥

పిత్తంవలన మండుతున్నట్లు అనిపిస్తుంది. పుల్లని త్రేన్పులు, మూర్ఛపోవుట, నీళ్ళవిరేచనములు, చెమట, దాహం, మత్తుగా వుండుట (హారిద్ర్యం), శరీరమంతయు వాపులు ఇవి అన్నియు సంభవిస్తాయి.

హీయతే దీప్యతే శ్లేష్మా స్వస్థానం దహతీవ చ ।
కఫాత్స్తైమిత్యమరుచిః సదనం శిరసి జ్వరః ॥45॥

తారుమారయైన కఫం ప్రేరేపించబడుతుంది. లేక తగ్గిపోతుంది. తన యొక్క స్థానమును దహించివేస్తుంది. కఫం వలన గరకుతనం, ఆహారం రుచించకపోవుట, అలసటగా వుండుట, తల బరువుగా వుండుట, జ్వరం ఇవి అన్నియు కనబడతాయి.

పీనమానస్య హృల్లాసః శుక్లకృష్ణత్వగాదితా ।
గుల్మో గభీరః కఠినో గురుః స్వప్నస్థిరాల్పకః ॥46॥

లావెక్కుట, ఆయాసం, అశాంతి, శరీరం నలుపెక్కుట లేక తెల్లబడుట మొదలగునవి కనిపిస్తాయి. వాపు కఠినంగాను, స్థిరంగాను వుంటుంది. రోగికి కొంచెంసేపు స్థిరమైన నిద్రపడుతుంది.

స్వదోషస్థాన ధామానస్తతః ఏవాత్రమారకాః ।
ప్రాయస్తు యత్తద్ ద్వంద్వోత్థా గుల్మాః సంసృష్టమైథునాః ॥47॥

మంటతో కూడిన వాపు రెండు దోషముల కలయిక వలన వస్తే అవి వాటి వాటి స్థానములను చెరుపుతూ, వాటి లక్షణములను తెలుపుతూ, ప్రాణములను హరించేవిగా తయారవుతాయి.

సర్వజస్తీవ్రరుగ్దాహః శీఘ్రపాకీ ఘనోన్నతః ।
సోఽసాధ్యో రక్తగుల్మస్తు స్త్రియా ఏవ ప్రజాయతే ॥48॥

ఋతౌ యాచైవ శూలార్తా యదితి వా యోనిరోగిణీ ।
సేవతే వా తలాని స్త్రీ క్రుద్ధస్తస్యాః సమీరణః ॥49॥

'రక్తగుల్మం' స్త్రీలయందు మాత్రమే కనబడుతుంది. ఇది అన్ని దోషములవలన వస్తుంది. దీని వలన విపరీతమైన నొప్పి, మండుతున్నట్లు అనిపించుట. ఇది తొందరగా చీము పట్టుతుంది. ఇది గట్టిగా వుండి బాగా పెరుగుతుంది. మరియు దీనిని నయం చేయుట కష్టం. గర్భాశయమునకు సంబంధించిన ఇబ్బందికి గురి అయిన స్త్రీ ప్రబలవాయువులకు గురి అయినపుడు, అదియు ఆమె బహిష్టు అయిన సమయమునందు గురి అయినపుడు వాయుదోషం ప్రేరేపించబడుతుంది.

నిరుధ్యాప్యార్తవం యోన్యాం ప్రతిమాసం వ్యవస్థితమ్ ।
కుక్షిం కరోతి తద్ గర్భే లింగమావిష్కరోతి చ ॥50॥

బహిష్టుసమయమున ప్రవహించురక్తమును ఇది అడ్డగిస్తుంది. పొట్టలో వున్న రంధ్రమునందు ప్రతినెల ప్రోగుబడినదానిని అడ్డగించి, గర్భం దాల్చిన చిహ్నములను వెలిబుచ్చుతుంది.

హృల్లాస దౌహృద స్తన్యదర్శనం కామచారితా ।
క్రమేణ వాయోః సంసర్గాత్పిత్తం యోనిషు సఞ్చయన్ ॥51॥

అశాంతి, వక్షోజములందు పాలుపడుట, అనేకరకములయిన పదార్థములందు ఆసక్తి మొదలైనవీ గర్భం దాల్చినపుడు, శరీరం తన వశంలో లేకుండుట కూడా కనబడుతుంది. వాయువుతో కలసి పిత్తం స్త్రీభగ (జననేంద్రియం) ద్వారం వద్ద ప్రోగుపడుతుంది.

రక్తస్య కురుతే తస్యా వాత పిత్తోక్తగుల్మజాన్ ।
గర్భాశయే చ సుతరాం శూలాశ్చైవాసృగాశ్రయే ॥52॥

అక్కడకు రక్తం కూడా కూడుకొంటుంది. వాతజమునకు, పిత్తజమునకు సంబంధించిన అన్ని రకముల గుల్మములు చూడబడతాయి. గర్భాశయమునందు, రక్తస్థానమునందు విపరీతమైన నొప్పి వుంటుంది.

యోనిశ్రావశ్చ దౌర్గన్ధ్యం తోయస్యన్దన వేదనే ।
కదాపి గర్భవద్ గుల్మః సర్వే తే రతి సమ్భవాః ॥53॥

స్త్రీభగద్వారం నుండి వచ్చు స్రావం కంపు కొడుతుంటుంది. నీరు కారుతూ నొప్పి పుడుతుంది. పెద్దదయిన ప్రేగు కూడా ఒక పండు గర్భం దాల్చినట్లు కనబడుతుంది. ఇవి అన్నియు ప్రకృతి విరుద్ధమయిన మైథునం వలన సంభవిస్తాయి.

పాకఞ్చిరేణ భజతే నైధతే విద్రధిః పునః ।
పాచ్యతే శీఘ్రమత్యర్థం దుష్టరక్తాశ్రయస్తు సః ॥54॥

ఇది క్రమంగా నెమ్మదిగా చీము పట్టుతుంది. మరల విద్రధి పెరుగదు. అది గనుక చెడు రక్తంతో మలినపరచబడితే తొందరగా చీము పట్టుతుంది.

అతః శీఘ్రం విదాహిత్వాద్విద్రధిః సోఽభిధీయతే ।
గుల్మాన్తరాశ్రయే వస్తి దాహశ్చ ప్లీహవేదనా ॥55॥

అగ్నివర్ణబలభ్రంశో వేగానాం వా ప్రవర్తనమ్ ।
అతో విపర్యయే బాహ్యం కోష్ఠాఙ్గేషు చ నాతిరుక్ ॥56॥

ఇది తొందరగా మండే స్వభావం గనుక దీనిని "విద్రధి" అంటారు. ఒక గుల్మం మీద మరొక గుల్మం వచ్చునపుడు ప్రేగునందు మండుతున్నట్లు వుంటుంది, నొప్పి వుంటుంది. జీర్ణశక్తి బలహీనపడుతుంది. ముఖవర్చస్సు,

రంగు తగ్గిపోతుంది. పాలిపోతుంది, బలం క్షీణిస్తుంది. ప్రకృతిసిద్ధమైన మలమూత్ర విసర్జన నిలిచిపోతుంది. ఈ లక్షణములు లేకపోతే బాహ్యమైన పుందు యొక్క లక్షణములు కనిపిస్తాయి. భగద్వారమునందు, అవయవములందు ఎక్కువ నొప్పి వుండదు.

వైవర్ణ్యమథవా కాసో బహిరున్నతతాధికమ్ ।
సాటోపమత్యుగ్రరుజమాధ్మానముదరే భృశమ్ ॥57॥

పాలిపోయినట్లుండుట, దగ్గు, పొట్ట ఉబ్బినట్లుండుట, పొట్టలో విపరీతమైన నొప్పి, వాచుట మొదలగునవి కూడా వుంటాయి.

ఊర్ధ్వాధో వాతరోధేన తమానాహం ప్రచక్ష్యతే ।
ధనశ్చాష్ఠ్యుపమో గ్రంథిలోఽష్ఠీలా తు సమున్నతః ॥58॥

పై భాగమున, క్రింది భాగమున గాలి అడ్డగింపబడును. దీనిని 'ఆనాహం' అంటారు. గట్టి విత్తనం వంటి (గింజ) వస్తువు ముడులతో బయటకు వచ్చినట్లు కనిపిస్తే దానిని 'అష్ఠీల' అంటారు.

సమస్తాలింగ సంయుక్తః ప్రత్యష్ఠీలా తదాకృతిః ।
పక్వాశయోద్భవోఽప్యేవం వాయుస్తీవ్రరుజాశ్రయాత్ ॥59॥

పొట్టనుండి ఉద్భవించిన వాయువు విపరీతమైన నొప్పిని కలిగిస్తే, మరియు ఇతర చిహ్నములన్నియు కనిపిస్తే దానిని "ప్రత్యష్ఠీల" అంటారు.

ఉద్గారబాహుల్య పురీష బన్ధ తృప్త్యక్షమత్వాంత్ర వికూజనాని ।
ఆటోపమాధ్మానమపక్తిశక్తిరాసన్నగుల్మస్య భవేచ్చ చిహ్నమ్ ॥60॥

విపరీతమైన త్రేన్పులు, మలబద్ధకం, అసంతృప్తి, పేగులందు దూరపు ఉరుము శబ్దం, విపరీతమైన వాపు, జీర్ణించుకోలేకపోవుట ఇవి అన్నియు రానున్న గుల్మమునకు చిహ్నములు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే విద్రధిగుల్మనిదానం నామ షష్ట్యధికశతతమోఽధ్యాయః ॥160॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు కడుపులో బల్ల ప్లీహం అనే పేరుగల నూట అరవైయవ అధ్యాయం సమాప్తం.



ఏకషష్ట్యధిక శతతమో஽ధ్యాయః – నూట అరవైఒకటవ అధ్యాయం

ఉదరనిదానమ్ – ఉదరనిదానం

ధన్వన్తరి రువాచ – ధన్వన్తరి పలికాడు.

ఉదరాణాం నిదానఞ్చ వక్ష్యే సుశ్రుత తచ్ఛృణు ।
రోగాః సర్వే஽పి మందాగ్నౌ సుతరాముదరాణి తు ॥1॥

నేను కడుపునకు సంబంధించిన రోగనిర్ణయశాస్త్రమును విశదీకరిస్తాను. ఓ సుశ్రుతా! దయవుంచి విను. అన్ని రకములు కడుపునకు సంబంధించినవే. అన్ని రోగములు జీర్ణశక్తిలేని వానినే బాధిస్తాయి.

అజీర్ణామయాశ్చాప్యన్యే జాయన్తే మలసంచయాత్ ।
ఊర్ధ్వాధో వాయవో రుద్ధా వ్యాకులీవ ప్రవాహిణీ ॥2॥

వ్యర్థపదార్థములన్ని ఒకచోట ప్రోగుపడుటవలన అజీర్ణం మొదలగు చాల రోగములు పుడుతున్నాయి. వాయువు పైకి, క్రిందికి పోతూ అడ్డగించబడినపుడు జీర్ణవ్యవస్థకు సంబంధించిన నాళములు (ప్రవాహిణి) పని చేయకుండా పోతాయి.

ప్రాణా హ్యపానాన్సందూష్య కుర్యుస్తా న్మాంససన్ధిగాన్ ।
ఆధ్మాప్యకుక్షిముదర మష్టధా తస్య భిద్యతే ॥3॥

ప్రాణవాయువులు అపానవాయువులను అంటుచేసి, మాంసం మరియు చర్మభాగమున ఇరుకున పెట్టి మండుతున్న పుండువలె కడుపులో వుంటుంది. ఉదరమునకు సంబంధించిన రోగములు ఎనిమిది రకములుగా విభజింపబడ్డాయి.

పృథగ్దోషైః సమస్తైశ్చ ప్లీహవజ్క్ష క్షతోదకైః ।
తేనార్తాః శుష్కతాల్వోష్ఠాః సర్వపాదకరోదరాః ॥4॥

వేర్వేరు దోషములు విడిగాగాని, కలిసిగాని నాలుగురకముల రోగములను పుట్టిస్తాయి. ప్రేగు, తొడకీళ్ళు, గాయములు మరియు ద్రవములు నీరులావుండే పదార్థములు మరియు నాలుగు ఇతరకారణముల వలన నాలుగు రకముల ఉదరవ్యాధులు జనిస్తాయి. ఉదరం బాధించబడినపుడు అంగటి, పెదవులు పొడిగా వుండి ఆరిపోతాయి.

నష్టచేష్టబలాహారాః కృతప్రధ్మాత కుక్షయః ।
పురుషాః స్యుః ప్రేతరూపా భావినస్తస్య లక్షణమ్ ॥5॥

ఇటునటు కదలలేకపోవుట, శక్తి క్షీణించుట, తినలేకపోవుట, కడుపు ఉబ్బుట ఇవి అన్నియు ప్రాథమిక దశయందు చిహ్నములు. రోగులు ప్రేతం వలె కనిపిస్తారు.

క్షున్నాశోఽ రుచి విత్సర్వం సవిదాహం చ పచ్యతే ।
జీర్ణాన్నం యో న జానాతి సోఽ పథ్యం సేవతే నరః ॥6॥

ఆకలి నశిస్తుంది. ఏమీ రుచించదు. ఆహారం జీర్ణమగు సమయమున మండుతున్నట్లు అనిపిస్తుంది. ఆహారం జీర్ణం అయిన తరువాత మరల ఆహారం తీసికొనుటయందు మనసుపెట్టనివాడు తన నియమిత ఆహారమునందు న్యాయం చేసినవాడు కాదు.

క్షీయతే బలమంగస్య శ్వసిత్యల్పోఽ పి చేష్టితః ।
విషయావృత్తి బుద్ధిశ్చ శోకశోషాదయోఽ పి చ ॥7॥

అతని యొక్క బలం క్షీణిస్తుంది. అవయవములు కృశిస్తాయి. కొంచెం కష్టపడి పనిచేసినను కష్టంగా శ్వాస తీసికొనవలసి వస్తుంది. పనిచేయకుండా తప్పించుకొంటాడు. విచారంతో వుంటాడు. బాగ చిక్కిపోయి వుంటాడు.

రుగ్బస్తిసంధౌ సతతం లఘ్వల్పభోజనైరపి ।
జరా జీర్ణో బలభ్రంశో భవేజ్జఠరరోగిణః ॥8॥

ఎల్లపుడు మూత్రాశయం యొక్క సంధులయందు నొప్పి, జ్వరం, చాల తేలికయైన ఆహారమును తీసికొనినను అజీర్ణంగా వుండుట, శక్తి నశించుట మొదలగునవి జఠరరోగియందు సంభవిస్తాయి.

స్వతంత్ర తంద్రాలసతా మలసర్గోఽ ల్పవహ్నితా ।
దాహః శ్వయథురాధ్మానమన్తే సలిలసమ్భవే ॥9॥

స్వచ్ఛందంగా నిద్రమత్తు, ఆయాసం, కొంచెం కొంచెం నీళ్ళ విరేచనములు, మండుతున్నట్లు అనిపించుట, వాచుట, ప్రేగులందు ఉబ్బుట, ఇవి అన్నియు ఉదరరోగమునందు కనబడతాయి. దీనికి కారణం నీటివలె రసి వంటి పదార్థం ప్రోగుపడుటయే.

సర్వత్ర తోయే మరణం శోచనం తత్ర నిష్ఫలమ్ ।
గవాక్షవచ్ఛిరాజాలైరుదరం గుడగుడాయతే ॥10॥

రసివంటి పలుచని ద్రవం వున్న ఉదరరోగి తప్పక మరణిస్తాడు. అప్పుడు విచారించినా ఫలితం లేదు. కడుపులో ఉరుముతున్నట్లు శబ్దం వినిపిస్తుంది. పై భాగము అంతయు నరములతో చేసిన కిటికీ వలె కప్పబడి వుంటుంది.

నాభిమన్త్రఞ్చ విష్టభ్య వేగం కృత్వా ప్రణశ్యతి ।
మారుతే హృత్కటీ నాభి పాయువఙ్ క్షణవేదనాః ॥11॥

బొడ్డు నందు, ప్రేగులందు ప్రేరేపింపబడిన వాయువు అస్తవ్యస్తములను కలుగజేసి క్రమంగా నశిస్తుంది. అప్పుడు గుండెలో నొప్పి (రొమ్మునందు), తుంటి కీళ్ళయందు, బొడ్డునందు, మల ద్వారమునందు తొడల సంధులందు నొప్పిగా వుంటుంది.

సశబ్దో నిఃసరేద్వాయు ర్వహతే మూత్రమల్పకమ్ ।
నాతి మూత్రం భవేల్లౌల్యం నరస్య విరసం ముఖమ్ ॥12॥

వాయువు ఎక్కువ శబ్దంతో బయటకు వచ్చునపుడు రోగి కొద్దిగా మూత్రమును విసర్జిస్తాడు. అతనికి దేనిపైన ఆత్రుత ఉండదు. నోటియందు అరుచి ఏర్పడుతుంది.

తత్ర వాతోదరే శోథః పాణిపాన్ముఖ కుక్షిషు ।
కుక్షిపార్శ్వోదరకటీ పృష్ఠ రుక్పర్వభేదనమ్ ॥13॥

వాతోదరమునందు చేతులు, పాదములు, ముఖం, పొట్ట వాస్తాయి. మరియు పొట్టప్రక్కల నొప్పి, కడుపునందు, తుంటికీళ్ళయందు, వీపునందు నొప్పి వుంటుంది. కీళ్ళు అన్నియు విరిగిపోతున్నట్లు అనిపిస్తాయి.

శుష్క కాసాఙ్గ మర్దాధో గురుతా మలసంగ్రహః ।
శ్యామారుణ త్వగాది త్వం ముఖే చ రసవృద్ధితా ॥14॥

పొడిదగ్గు, అవయవములందు నొప్పి, శరీరం యొక్క క్రింది భాగములందు బరువు, మలం అణిచి వేయబడుట, చర్మమునందు నలుపుదనం లేక ఎర్రదనం, నోటియందు అనేకరకముల రుచులు, ఇవి వాతం వల్ల కలిగే ఉదరవ్యాధి లక్షణములు.

సతోదభేదముదరం నీలకృష్ణ శిరాతతమ్ ।
ఆధ్మాతముదరే శబ్దమద్భుతం వా కరోతి సః ॥15॥

కడుపునందు విరగగొట్టినట్టు గ్రుచ్చుకొన్నట్లు బాధ కలుగుతుంది. పై భాగమున నీలం లేక నలుపు నరములతో అల్లబడిన జల్లెడ (వల) కప్పబడినట్లు వుంటుంది. కడుపు ఉబ్బినట్లుంటుంది మరియు లోపలి నుండి అద్భుతమైన ధ్వనులు వినిపిస్తాయి.

వాయుశ్చాత్ర సరుక్మబ్దం విధత్తే సర్వథాగతిః ।
పిత్తోదరే జ్వరో మూర్ఛాదాహిత్వం కటుకాస్యతా ॥16॥

వాయు ప్రభావం వలన శబ్దం మరియు నొప్పి కలుగుట – ఇది అన్ని మార్గములందు ప్రయాణం చేయుట జరుగుతుంది. పిత్తజమునకు సంబంధించిన ఉదరరోగమునందు జ్వరం, మూర్ఛవచ్చి పడిపోవుట, మండుతున్నట్లు అనిపించుట, నోరు అంతా చేదుగా వుండుట ఇవి యన్నియు చిహ్నములు.

భ్రమోఽతిసారః పీతత్వం త్వగాదావుదరం హరిత్ ।
పీత తామ్ర శిరాదిత్వం సస్వేదం సోష్మ దహ్యతే ॥17॥

ఈ రోగం యొక్క ఇతర లక్షణములు తలతిరుగుట, అతిసారం, చర్మమునందు పసుపురంగు, కడుపునందు ఆకుపచ్చని రంగు, కడుపులో పైభాగమున పసుపు లేక రాగి రంగు నరంతో కూడిన వల వంటిది వుండుట, అధికమైన చెమటపట్టుట, మండుతున్నట్లు అనిపించుట ఇవి అన్నియు లక్షణములు.

ధూమయతి మృదుస్పర్శం క్షిప్రపాకం ప్రదూయతే ।
శ్లేష్మోదరేషు సదనం స్వేదశ్వయథు గౌరవమ్ ॥18॥

ముట్టుకొనుటకు మృదువుగా వుండిన పొగలు కడుపు నుండి వెలువడుతున్నట్లు రోగి భావిస్తాడు. ఆహారం తొందరగా జీర్ణమగుట వలన బాధతో మూల్గుతాడు. కఫమునకు సంబంధించిన ఉదరరోగము నందు విపరీతమైన ఆయాసం, చెమటపట్టుట, అవయవములు ఉబ్బుట, బరువుగా వున్నట్లు అనిపించుట జరుగుతుంది.

నిద్రాక్లేశోఽరుచిః శ్వాసః కాసః శుక్ల త్వగాదితా ।
ఉదరం తిమిరం స్నిగ్ధం శుక్లకృష్ణ శిరావృతమ్ ॥19॥

ఇంకను నిద్రమత్తు లేక బాధాకరమైన నిద్ర, ఆహారం రుచించకపోవుట, శ్వాసకృచ్ఛ్రం, దగ్గు, చర్మము నందు తెలుపురంగు మొదలగునవి కనబడుతాయి. కడుపు నిగనిగలాడుతుంది. నలుపు తెలుపు రంగు నరములతో కూడిన వల చేత కప్పబడినట్లు వుంటుంది.

నీరాతివృద్ధా కఠినం శీతస్పర్శం గురు స్థిరమ్ ।
త్రిదోషకోపనే స్తైస్తై స్త్రీదోష జనితైర్మలైః ॥20॥

రసివంటి పలుచని పదార్థం అధికమైతే పొట్టగట్టిపడి తాకుటకు చల్లగా వుండి బిగుతుగను, బరువుగను వుంటుంది. అన్ని దోషముల సమష్టి దీనికి కారణం అయితే అన్ని లక్షణములు కనబడతాయి.

సర్వదూషణ దుష్టాశ్చ సరక్తాః సంచితామలా ।
కోష్ఠం ప్రాప్య వికుర్వాణాః శోషమూర్ఛాభ్రమాన్వితమ్ ॥21॥

కుర్యుస్త్రిలిఙ్గముదరం శీఘ్రపాకం సుదారుణమ్ ।
వర్ధతే తచ్చ సుతరాం శీతవాత ప్రదర్శనే ॥22॥

అన్ని దోషముల చేత అణిచివేయబడి వ్యర్థపదార్థం అపరిశుభ్రమైన రక్తంతో కడుపులోనికి చేరుతుంది. అది పరిశుభ్రమగుటకు ఆరంభిస్తుంది. ఇది ఉదరరోగమును కలుగజేస్తుంది. ఇది వేగంగా (తొందరగా) చీము పట్టుతుంది. చాల బాధాకరంగా వుంటుంది. ఇది రోగిని కృశింపజేసి మూర్ఛవలన పడిపోవుట, తలతిరుగుట కలుగజేస్తుంది. చలి గాలులు వీచే దినములందు ఈ రోగం ప్రకోపించే లక్షణములు కనబడతాయి.

అత్యసనాచ్చ సంక్షోభాద్యాన పానాది చేష్టితైః ।
అవిహితైశ్చ పానాద్యైర్వమన వ్యాధికర్షణైః ॥23॥

వామ పార్శ్వ స్థితా ప్లీహాచ్యుతస్థానా వివర్ధతే ।
శోణితాద్వా వసాదిభ్యో విబద్ధఞ్చ వివర్ధయేత్ ॥24॥

అన్నిరకములయిన దోషముల ప్రేరణచే వ్యర్థపదార్థం చెడు రక్తంతో కలసి, ఎక్కువ ఆహారమును తీసికొనుటవలన, ఆందోళన, ఎక్కువగా ప్రయాణముచేయుట లేక ఎక్కువగా త్రాగుట, పానీయములను అనవసరంగా

ఉపయోగించుట, వాంతి కలిగించు మందులు అనవసరంగా వాడుట మొదలగువాని వలన ఎడమభాగమున వున్న ప్రేగు స్థానభ్రంశం చెంది పెద్దది అవుతుంది. లేక రక్తం, కొవ్వు అధికమగుటవలన ప్రేగులు పెద్దవిగా అవుతాయి.

సోఽష్ఠీలా చాతికఠినః ప్రోన్నతః కూర్మపృష్ఠవత్ ।
క్రమేణ వర్ధమానశ్చ కుక్షౌ వ్యాతతి మాహరేత్ ॥25॥

శ్వాసకాస పిపాసాస్య వైరస్యాధ్మానకజ్వరైః ।
పాణ్డు త్వజ్ మూర్ఛా భద్రిశ్చ దాహమేహైశ్చ సంయుతః ॥26॥

ఈ విధంగా విత్తనం వలె పెరిగిన అష్ఠీల (అనురోగం) చాల గట్టిగా వుండి తాబేలు యొక్క వీపువలె పైకి లేస్తుంది. పెరుగుతున్నపుడు నెమ్మదిగా పొట్టభాగమంతయు వ్యాపిస్తుంది. అందువలన శ్వాసకృచ్ఛ్రం వస్తుంది. దగ్గు, దాహం, నోరు ఆరిపోవుట, ఎండిపోవుట, కడుపు ఉబ్బుట, జ్వరం, చర్మం పసుపు పచ్చగా వుండుట, మూర్ఛరోగంతో పడిపోవుట, దోమలు, మండుచున్నట్లుండుట స్పృహ కోల్పోవుట జరుగుతుంది.

అరుణాభం విచిత్రాభం నీలహారిద్ర రాజిమత్ ।
ఉదావర్తేన చానాహ మోహ హృద్దహనజ్వరైః ॥27॥

గౌరవారుచికాఠిన్యైర్విఘాత భ్రమసంక్రమాత్ ।
ప్లీహవద్దక్షిణాత్పార్శ్వా త్కుర్యాద్యకృదపి చ్యుతమ్ ॥28॥

నరముల యొక్క వల కెంపురంగు, నీలం లేక పసుపు రంగులో లేక చాలారంగులలో వుంటుంది. ప్రేవులు ఉబ్బుట, మలం అణిచివేయబడుట గాలివలన కలుగుతాయి. మూర్ఛ, గుండె మండుతున్నట్లు అనిపించుట, జ్వరం మొదలగునవి వస్తాయి. ఇతర అవయవములన్నియు బరువుగా వుండుట, ఆకలిలేక పోయినా ఆహారం తీసికొనుట, కఠినంగా వుండుట వలన కాలేయం స్థానభ్రంశము చెందుతుంది. ప్రేగులవలె కుడిపైపు కాలేయం స్థానమును మారుతుంది.

పక్వే భూతే యకృతి చ సదా బద్ధేమలే గుదే ।
దుర్నామభిరుదావర్తైరన్యైర్వా పీడితో భవేత్ ॥29॥

కాలేయం ఉబ్బి మలపదార్థం మలాశయం వద్ద ప్రోగుపడినపుడు అటువంటి రోగి మొలలు, ఉబ్బుట (ప్రేగులు) మరియు ఇతరములైన ఇబ్బందులకు గురి అవుతాడు.

వర్చః పిత్తకఫాన్బద్ధ్వాన్కరోతి కుపితోఽనిలః ।
అపానో జఠరే తేన సంరుద్ధో జ్వరరుగ్భవః ॥30॥

కాసఃశ్వాసోరుసదనం శిరోఽఙ్గనాభిపార్శ్వరుక్ ।
మలాసర్గోఽరుచి శ్ఛర్దిరుదరం మలమారుతమ్ ॥31॥

ప్రేరేపింపబడిన వాయువు మలమును అడ్డగిస్తుంది. పిత్తమును, కఫమును కూడా అడ్డగిస్తుంది. అపానవాయువు కూడా ఈ విధంగానే అడ్డగించబడినపుడు నొప్పి మరియు జ్వరం వస్తాయి. ఇంకను దగ్గు, శ్వాసకృచ్ఛ్రం, తొడయందు విపరీతమైన నొప్పి, తలనొప్పి, అవయవములందు, పిత్తం లేని ప్రాంతములందు, ప్రక్కలందు, ప్రేగులందు ఖాళీ లేకుండుట, ఆహారం రుచించక పోవుట, డోకు మలినంతో కూడి గాలి కడుపుచుట్టు తిరుగుట మొదలైనవి కనబడతాయి.

స్థిరనీలారుణశిరాజాతైరుదరమావృతమ్ ।
నాభైరుపరి చ ప్రాయో గోపుచ్ఛాకృతి జాయతే ॥32॥

శాశ్వతమైన నీలం, ఎరుపురంగులతో, నరములతో కూడిన వలతో పొట్టయొక్క పై భాగం అంతయు కప్పబడుతుంది. బొడ్డుపైన సాధారణంగా ఇది కోతిఆకారంలో వుంటుంది. (ఆవుతోకవలె)

అస్థ్యాది శల్యైరన్యైశ్చ విద్ధే చైవోదరే తథా ।
పచ్యతే య కృదాదిశ్చ తచ్ఛిద్రైశ్చ సరన్నుహిః ॥33॥

ఎముకల వలన గాని, ఆయుధములవలన గాని కడుపులో గాయపడితే కాలేయం చీముపట్టుట ప్రారంభించి ఎక్కువ రసి గాయం నుండి కారుతుంది.

ఆమ ఏవ గుదాదేతి తతో௨ల్పాల్పః శకృద్రసః ।
స తు వికృత గన్ధో௨పి పిచ్ఛిలః పీతలోహితః ॥34॥

పక్వంకాని జిగట పదార్థం గుదం ద్వారా కొంచెం కొంచెం బయటకు వస్తుంది. అది దుర్గంధమై జిగురుగా పసుపు ఎరుపు కలిసినరంగులో వుంటుంది.

శేషశ్చాపూర్యం జఠరం ఘోరమారభతే తతః ।
వర్ధతే తదధో నాభేరాశుచైతి జలాత్మతామ్ ॥35॥

మిగిలిన పదార్థములన్నియు పొట్టలోని సంచియందు నిండియుండి బాధించుట మొదలుపెడతాయి. పిత్తం లేని ప్రాంతమున అధికమై రసివంటి పదార్థమును ఉత్పత్తి చేస్తుంది.

ఉద్రిక్తే దోషరూపే చ వ్యాప్తే చ శ్వాస తృడ్ భ్రమైః ।
ఛిద్రోదర మిదం ప్రాహుః పరిస్రావీతి చాపరే ॥36॥

దోషములు ప్రేరేపించబడినపుడు శ్వాసకృచ్ఛ్రం తలతిరుగుట, దాహం, మొదలగునవి కనబడితే ఆ రోగమును కొందరు 'ఛిద్రోదరం' మరికొందరు 'పరిస్రావ్యోదర'మని అంటారు.

ప్రవత్తః స్నేహపానాదిః సహసానన్దపాయినః ।
అత్యమ్బుపానా న్మన్దాగ్నేః క్షీణస్యాతి కృశస్య చ ॥37॥

ఇది కృశించినవానిలో, జీర్ణశక్తి క్షీణించినవానిలో ఎక్కువ నీరుత్రాగుట వలనను, లేక అపరిమితమైన ఆనందంతో తాగుటవలన సంభవిస్తుంది.

రుద్ధ్వస్స్వ మార్గాదనిలః కఫస్య జలముర్ఛితః ।
వర్ధతే తు తదేవామ్బు తన్మాత్రాద్బిందురాశితః ॥38॥

వాయువు, కఫం అవివేకమయిన పద్ధతిలో కడుపులో ఆమ్లస్రావములను అడ్డుకొని, ఒక చుక్క నీరుత్రాగినా, అది అధికమవుతుంది.

తత్కోపాదుదరం తృష్ణాగుద శ్రుతిరుజాన్వితమ్ ।
కాస శ్వాసారుచియుతం నానావర్ణాశిరాతతమ్ ॥39॥

ఉదరరోగం యొక్క ప్రేరణవలన దాహం, మలద్వారమున నొప్పి, చెవుల యందు పోటు వస్తుంది. దగ్గు, శ్వాసకృచ్ఛ్రం, మరియు ఆహారం రుచించకపోవుట. పై భాగం అనేకరకముల రంగుల నరములతో అల్లబడిన వలచే కప్పబడుతుంది.

తోయపూర్ణా న్మృదు స్పర్శాత్సదృశం క్షోభవేపథూ ।
బకోదరం స్థిరం స్నిగ్ధం నాడీమావృత్య జాయతే ॥40॥

పొట్టఅంతయు నీటిలో నిండి వుండుట వలన అది ముట్టుకొనుటకు మెత్తగా వుంటుంది. ఆందోళన, వణుకుట నీరుపట్టిన పొట్టయందు వణకు వస్తుంది. పొట్ట బిగుతుగా నిగనిగలాడుతూవుంటుంది. అది నరములన్నింటిని కప్పివేస్తుంది.

ఉపేక్షాయాఇ్చ సర్వేషాం స్వస్థానాం పరిచాలితాః ।
పాకా ద్రవా ద్రవీకుర్యుః సన్ధిస్రోతో ముఖాన్యపి ॥41॥

దీనిని ఉపేక్షిస్తే అన్ని రకముల ఉదరరోగములు జిగటపదార్థములను కరుగునట్లు చేసి బయట నాళములను, కీళ్ళను చేరుతాయి.

స్వేదే చైవ చ సంరుద్ధే మూర్ఛితాశ్చాన్తర స్థితాః ।
తదేవోదర మాపూర్య కుర్యాత్తదోదరామయమ్ ॥42॥

శ్వాసగనుక అడ్డగింపబడితే లోపలి పదార్థం ఇంకను పెరుగుతుంది. జిగట ద్రవపదార్థం కడుపులోచేరి క్షతోదర అను రోగమును పుట్టిస్తుంది.

గురూదరం స్థితం వృత్త మాహతం చ న శబ్దకృత్ ।
హీనం బలం తథా ఘోరం నాభ్యాం స్పృష్టఇ్చ సర్పతి ॥43॥

జలోదరం బిగుతుగా, బరువుగా గుండ్రంగా అయి, నొక్కినపుడు ఎటువంటి శబ్దం చేయకుండా వుంటుంది. రోజు రోజుకు రోగి నీరసిస్తాడు. నరమును ముట్టుకొన్నప్పుడు అది కదలుతుంది.

శిరాన్తర్ధానముదరే సర్వ లక్షణముచ్యతే ।
వాత పిత్త కఫ ప్లీహ సన్నిపాతోదకోదరమ్ ॥44॥

పక్షాచ్చ జాతసలిలం విష్టమ్భోపద్రవాన్వితమ్ ।
జన్మనైవోదరం సర్వం ప్రాయః కృచ్ఛ్రతమం మతమ్ ॥45॥

నరములు కనిపించకపోవుట 'సన్నిపాతజ' అను రకమునకు గుర్తు. మిగతా అన్ని ఉదరరోగములు జిగట నిద్రపదార్థములు ఒక పక్షం రోజులలో బయటపడుటవలన దీని లక్షణములు తెలుస్తాయి. అవి ఆరంభదశ నుండియే నయం చేయుట కష్టం.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే ఉదరనిదానం నామ ఏకషష్ట్యధికశతమోఽధ్యాయః ॥161॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ఉదరనిదానం అనే పేరుగల నూట అరవై ఒకటవ అధ్యాయం సమాప్తం.



ద్విషష్ట్యధికశతతమోఽధ్యాయః – నూట అరవై రెండవ అధ్యాయం

పాణ్డుశోథనిదానమ్ – పాండురోగం

ధన్వన్తరి రువాచ – ధన్వన్తరి పలికాడు.

పాణ్డుశోథ నిదానఞ్చ శృణు సుశ్రుత వచ్మి తే ।
పిత్తప్రధానాః కుపితా యథోక్తైః కోపనైర్మలః ॥1॥

ఓ సుశ్రుతా! నేను ఇపుడు పాండురోగము యొక్క రోగనిర్ణయశాస్త్రమును చెబుతాను. శోథరోగమును వివరిస్తాను. పిత్తం యొక్క నాయకత్వమున రోగగ్రస్తమైన దోషములు ప్రేరేపించబడి, ఇదివరలో తెలిపిన అనేక ప్రేరణ కారణములచే విజృంభిస్తాయి.

తత్రానిలేన బలినా క్షిప్త క్షిప్తం యది స్థితమ్ ।
ధమనీర్దశమీః ప్రాప్య వ్యాప్నువన్సకలాం తనుమ్ ॥2॥

చాల శక్తివంతమైన దోషములు వాటికి నాయకత్వం వహించి, శరీరంయొక్క అన్ని భాగములందును అల్లకల్లోలం చేస్తాయి. చివరికి అవి స్వస్థతకు వచ్చునపుడు పది ధమనులను చుట్టబెడతాయి.

శ్లేష్మత్వగసృజ్ మాంసాని ప్రదూష్యన్త్యేవ మాశ్రితమ్ ।
త్వఙ్ మాంసయోస్తు కురుతే త్వచి వర్ణాః పృథగ్విధాః ॥3॥

కఫం, చర్మం, రక్తం మరియు మాంసం అపరిశుభ్రమవుతాయి. చర్మం అనేకరంగులుగా మారుతుంది.

స్వయం హరిద్రా హారిద్రం పాణ్డుత్వం తేషు చాధికమ్ ।
తతోఽయం ప్రాహురిత్యుక్తః సరోగస్తేన గౌరవమ్ ॥4॥

రంగులలో పసుపుపచ్చగా వుండే తెలుపు ప్రాముఖ్యత చెందినది. అందుచే ఈ రోగమునకు పాండురోగం అనిపేరు. వాయువువలన శరీరం ఒక రకమైన బరువుగా వుంటుంది.

ధాతూనాం స్పర్శశైథిల్యమానుజశ్చ గుణక్షయః ।
తతోఽధోల్ప రక్తమేదోఽస్థినిఃసారః స్యాచ్ఛ్లథేన్ద్రియః ॥5॥

'ఆమజ'మను రకమునందు ప్రధాన అవయవములు, శరీరంలోని ధాతువులు శిథిలమవుతాయి మరియు తేలికగా వుంటాయి. రోగి రక్తహీనతతో బాధపడతాడు. తగినంత కొవ్వువుండదు. ఎముకలు గట్టిగా వుండవు. జ్ఞానేంద్రియములు సరిగా పనిచేయవు.

శీర్యమాణైరివాఙ్గైస్తు ద్రవతా హృదయేన చ ।
శూనాక్షికూట వదనస్తైమిత్యం తత్ర లాలయా ॥6॥

అవయవములు బక్కచిక్కిపోతాయి. రొమ్ము ప్రాంతమున జిగటగావున్న చెమట ఉబికి వస్తుంది. కళ్ళయందునొప్పి, ముఖం గరుకుగా వుండుట, నోటిలో చొంగకారుట, ఇవి అన్నియు కనబడతాయి.

హీనతృట్ శిశిరద్వేషీ శీర్ణలోమా హతానలః ।
సమశక్తి జ్వరీ శ్వాసీ కర్ణశూలీ తథా భ్రమీ ॥7॥

రోగికి ఎక్కువదాహం వేయదు. చలి అంతగా పడదు. (అసహ్యించుకొంటాడు) చెదిరిన వెంట్రుకలతో, ఇటునటు ఎగురుజుట్టుతో అంతే తీవ్రతగల జ్వరంతో, ఊర్పుతో బాధపడతాడు. అతడు దగ్గుతాడు. చెవులలో పోటు వుంటుంది. తల తిరుగుట మొదలుగు వాటిని అనుభవిస్తాడు.

సపఞ్చధా పృథగ్దోషైః సమస్తైర్మృత్తి కాదనాత్ ।
ప్రాగ్రూపమస్య హృదయస్పందనం రూక్షతా త్వచి ॥8॥

అరుచిః పీతమూత్రత్వం స్వేదాభావోఽల్పమూత్రతా ।
మేదఃసమానిలా త్తత్ర గాఢరుక్క్లేదగాత్రతా ॥9॥

కృష్ణ రూక్షారుణశిరానఖవిణ్మూత్ర నేత్రతా ।
శోథో నాసాస్య వైరస్యం విట్శోషః పార్శ్వమూర్ఛనా ॥10॥

ఈ రోగం అయిదు విధములు. అందులో నాలుగు దోషములవలన అవి వేర్వేరుగా గాని, కలసిగాని వచ్చుటవలన జరుగుతుంది. అయిదవది మట్టి తినుటవలన వస్తుంది. దీని ప్రాథమిక లక్షణములు చెమటపట్టుట, అదియు రొమ్ము ప్రాంతమున చెమటపట్టుట, చర్మం పొడి బారుట, ఆహారం రుచించకపోవుట, మూత్రం తక్కువగా విసర్జించుట అదియు పసుపు రంగులో విసర్జించుట, చెమటపట్టకపోవుట, వాయువువలన మైకం (మత్తు) విపరీతమైన నొప్పి, శరీరం అంతయు చల్లగా వుండుట, నరములందు ఒక రకమైన నలుపు లేక సింధూరం రంగు గోళ్ళయందు, కళ్ళయందు, మలం మూత్రమందు వుండుట (రంగు), నోరు పొడిబారుట, ముక్కు పుటలు పొడిబారుట, మలం తక్కువగా అగుట, ప్రక్కల తిమ్మిరి వచ్చుట.

పిత్తే హరితపిత్తాభః శిరాదిషు జ్వరస్తమః ।
తృట్ శోషమూర్ఛా దౌర్గన్ధ్యం శీతేచ్ఛాకటు వక్త్రతా ॥11॥

పిత్తం నరము నందు ఆకుపచ్చ లేక పసుపురంగును కలుగజేస్తుంది. జ్వరం, చీకటి క్రమ్ముట, దాహం, శరీరం కృశించుట, మూర్ఛపోవుట, దుర్గంధం, చల్లని వస్తువులందు ఆసక్తి, నోటి యందు చేదుగా వుండుట ఇవి అన్నియు కలుగుతాయి.

విడ్ భేదోఽమ్లకోదాహః కఫాశ్చ హృదయార్ద్రతా ।
తన్ద్రాలవణవక్త్రత్వం రోమహర్షః స్వరక్షయః ॥12॥

కఫం వలన అతివిరేచనములు, ఆమ్లంతో కూడిన త్రేల్పులు మండుతున్నట్లు అనిపించుట, గుండె ప్రాంతమందు జిగటగా వుండుట, సోమరితనం, నోటియందు ఉప్పుదనం, గగుర్పాటు, గొంతు క్షీణించుట బొంగురుపోవుట కలుగుతాయి.

కౌసఛర్దిశ్చ నిచయా నిష్టలింగోஉతిదుఃసహః ।
ఉత్కర్వానిలపిత్తేన కటుర్వా మధురః కఫః ॥13॥

దగ్గు మరియు డోకు జంటగా వస్తే భరించరాని రోగమునకు గుర్తు. జిగురుగా వుండి కాండ్రించిన ఉమ్మి వ్యాపించియున్న వాయువు వలన గాని, పిత్తం వలనగాని, చేదుగాను లేక తియ్యగాను వుంటుంది.

దూషయిత్వా వసాదీంశ్చ రౌక్ష్యాద్రక్తవిమోక్షణమ్ ।
స్రోతసాం సంక్షయం కుర్యాదనురుద్ధ్యా చ పూర్వవత్ ॥14॥

మలినమైన కఫం కొవ్వును ప్రాణాధారకపదార్థమును మార్చి వేగునట్లు చేస్తుంది. అది రక్తస్రావమును కలుగజేస్తుంది. పూర్వం తెలిపిన విధంగా అది శరీరంలోని అనేక నాళములను, గొట్టములను అడ్డుకొంటుంది. అది సాధారణ బలహీనతకు దారి తీస్తుంది.

పాణ్డు రోగే క్షయం యాతం నాభిపాదాస్య మేహనమ్ ।
పురీషం కృమివన్ముఞ్చేద్భిన్నం సాస్రం కఫాన్వితమ్ ॥15॥

పచ్చకామెర్ల రోగము నందు బొడ్డు, పాదములు, ముఖం మరియు మూత్రనాళం (లింగం) క్షీణించిపోతాయి. (చిక్కినట్లుంటాయి.) మల పదార్థములందు వ్యాధి బీజములుంటాయి. పలుచని రక్తంలో కలసిన జిగురు వంటి పదార్థం కూడా మలము నందుంటుంది.

యః పిత్తరోగీ సేవేత పిత్తలం తస్య కామలమ్ ।
కోష్ఠశాఖోద్గతం పిత్తం దగ్ధ్వా సృజ్ మాంసమాహరేత్ ॥16॥

పచ్చకామెర్లతో బాధ పడురోగి పిత్తమును కలుగజేసే ఆహార పదార్థములను భుజిస్తే 'కామలా' (శరీరంలో ఇనుము తక్కువగా వుండుట వలన కలిగెడు జబ్బు) వలన అతని శీరంలోని పిత్తం తన స్థానం నుండి బయలు వెడలి, కడుపులో గూడు వద్ద చేరి, మాంసములను దహించివేస్తుంది.

హరిద్రామూత్ర నేత్రత్వం ముఖవక్త్రశకృత్తథా ।
దాహీ విపాక తృష్ణా వాన్భేకాభో దుర్బలేన్ద్రియః ॥17॥

మూత్రం, మలం, కళ్లు, నోరు మరియు ముఖం యొక్క రంగు పసుపు పచ్చగా వుంటుంది. రోగి శరీరం మండుతున్నట్లు అనుభవిస్తాడు. అజీర్ణం లోపల చేరుకొంటుంది. రోగి తన యొక్క అవయవములన్నియు కృశించి, జ్ఞానేంద్రియములు పనిచేయక ఉబ్బినటువంటి కప్పవలె పడివుంటాడు.

భవేత్పిత్తానుగః శోథః పాణ్డురోగవృతస్య చ ।
ఉపేక్షయా చ శోథాద్యాః సకృచ్ఛ్రాః కుమ్భకామలాః ॥18॥

పచ్చకామెరలరోగి యందు పిత్తం అణిగిపోకుంటే అది ఒకరకమైన వాపునకు దారితీస్తుంది. ఈ వాపులను అశ్రద్ధచేస్తే అది అతిభయంకరమైన "కుంభకామలా" అనురోగమునకు దారి తీస్తుంది.

హరితశ్శామపిత్తత్వం పాణ్డు రోగో యదా భవేత్ ।
వాతపిత్త భ్రమస్తృష్ణా స్త్రీషు హర్షో మృదుజ్వరః ॥19॥

ఒక చోటకు చేరని పిత్తం ఆకుపచ్చని రంగులో వుంటుంది. వాయువు పిత్తం కలసి తల తిరుగుట, దాహం, స్త్రీసాంగత్యమును కోరుట, కొద్దిపాటి ఉష్ణోగ్రత కలుగజేస్తాయి.

తన్ద్రావాఅనలభ్రంశస్తం వదన్తి హలీమకమ్ ।
అలనఞ్జాతి మహతి తేషాం పూర్వముపద్రవః ॥20॥

ఇంకను నిద్రమత్తు, జీర్ణశక్తి క్షీణించుట. ఋషులు దీనిని 'హలీమకం' అంటారు. అధికమైన ఆయాసం ఉంటుంది. ఇవి యున్నియు ఈ రోగం యొక్క ప్రాథమిక లక్షణములు.

శోథప్రధానః కథితః స ఏవాతో నిగద్యతే ।
పిత్తరక్తకఫాన్వాయుర్దుష్టో దుష్టాన్ బహిః శిరాః ॥21॥

నీత్వా రుద్ధగతిస్తైర్హి కుర్యాత్త్వజ్ మాంససంశ్రయమ్ ।
ఉత్సేధం సహితం శోధం తమాహు ర్నిచయాదతః ॥22॥

'శోథ' అనునది ఉపేక్షించరాని రోగం. అందువలన దీనిని గురించి వివరించవలసివచ్చింది. అణచివేయబడిన వాయువు చెడురక్తాన్నీ, పిత్తాన్నీ, కఫాన్నీ కలుపుకొని బయటినాళములగుండా పోయి, దాని యొక్క దారిలో అడ్డగింపబడి అక్కడ ఎత్తైన, దట్టమైన వాపును అచ్చుటి మాంసమునందు, చర్మము నందు కలుగజేస్తుంది. దీనినే 'శోథం (వాపు)' అంటారు.

సర్వం హేతు విశేషైస్తు రూపభేదాన్నవాత్మకమ్ ।
దోషైః పృథగ్ద్వయోః సర్వైరభిఘాతా ద్విషాదపి ॥23॥

తదేవ నిజమాగన్తు సర్వాఙ్గే కామజంతుతత్ ।
పృథూన్నతాగ్రగ్రథితా విశేషైశ్చ త్రిధా విదుః ॥24॥

ఈ రోగాన్ని ఆయాకారణములను బట్టి తొమ్మిది రకములుగా విభజింపవచ్చు. మూడు దోషములలో వేర్వేరుగా, రెండేసి దోషములు కలసి, అన్ని కలసి, ఎదుర్కొనుటవలన మరియు విషప్రయోగం వలన కలుగుతుంది. దీని యొక్క ఆకారములను బట్టి దీనిని మూడు రకములుగా విభజించవచ్చును. పెద్దది పైకి లేచినది, సూదివలెవున్నది,

ముడిబడి వున్నది. అవి పుట్టుకతో వచ్చినవి లేక తరువాత సంపాదించినవి అనవచ్చును. అవి శరీరమంతయు వ్యాపిస్తే అవి తప్పనిసరిగా ఎక్కువ కామాతురతవలన కలుగుతాయి.

సామాన్యహేతుః శోథానాం దోషజాతా విశేషతః ।
వ్యాధికర్మోపవాసాది క్షీణస్య భవతి ద్రుతమ్ ॥25॥

అన్నిరకముల శోథరోగములకు కారణం క్షీణించిన రోగగ్రస్తమైన దోషం. అవి నీరసం, అధిక కార్యకలాపములు, ఉపవాసం వలన కృశించిన వ్యక్తులలో తొందరగా వృద్ధిచెందుతాయి.

అతిమాత్రం యథా న్యస్య గురురత్యన్తశీతలమ్ ।
లవణక్షార తీక్షామ్లశాకామ్బు స్వప్రజాగరమ్ ॥26॥

ఇతరులలో ఈ వ్యాధి వచ్చుటకు కారణములు అధికమొత్తంలో ఆహారపదార్థములను తీసికొనుట, ప్రత్యేకముగా బరువైన, చాలా చల్లని ఉప్పని, ఆమ్ల క్షారములతో కూడిన, ఆకుపచ్చని కూరగాయలు మరియు నీరు, అతినిద్ర లేక జాగారం చేయుట ఇవి అన్నియు 'శోథ' కు కారణములు.

రోధో వేగస్య వల్లూరమజీర్ణశ్రమమైథునమ్ ।
పచ్యతే మార్గగమనం యానేన క్షోభిణాపి వా ॥27॥

శ్వాసకాసాతిసారర్శోజఠరప్రదరజ్వరః ।
విష్టంభాలస కచ్ఛర్ది హిక్కా వసర్ప పాణ్డు చ ॥28॥

మలమూత్ర విసర్జన అణచివేయబడుట, ఎండిపోయిన చేప, లేక పందిమాంసమును తినుట, అజీర్ణత, శక్తి అంతయు అయిపోవుట, మైథున ప్రక్రియ, నడిచిఎక్కువ దూరం ప్రయాణం చేయుట, కుదుపులుతో కూడిన వాహన ప్రయాణం ఇవి అన్నియు ఈ క్రింది రోగములను ప్రేరేపిస్తాయి. శ్వాసకృచ్ఛం, దగ్గు, అతిసారం, మొలలు, కురుపులు, స్త్రీ జననేంద్రియం నుండి జిగురు వంటి పదార్థం కారుట (కుసుమరోగం), జ్వరం, కడుపు ఉబ్బుట, వాయురోగం, డోకు, ఎక్కిళ్ళు, అమ్మవారు (ఒక విధమైన దద్దురోగం) మరియు పచ్చకామెరలు. ఈ రోగములు సంభవిస్తాయి.

ఊర్ధ్వ శోథమధో వస్తా మధ్యే కుర్వన్తి మధ్యగాః ।
సర్వాఙ్గగాః సర్వగతః ప్రత్యగేతి తదాశ్రయః ॥29॥

రోగగ్రస్తమైన దోషములు శరీరంపైభాగమున, మధ్యభాగమున, క్రింది భాగములందు తిష్టవేసి 'శోథ' అను రోగమును కలుగచేస్తాయి. అవి వాటి స్థానంలో గాని, మూత్రావయమునందు గాని ఈ రోగమును కలుగజేస్తాయి.

తత్పూర్వరూపం క్షవథుః శిరాయామఙ్గ గౌరవమ్ ।
వాతచ్ఛోథశ్చలో రూక్షః ఖరరోమారుణోఽసితః ॥30॥

దీని యొక్క ప్రాథమిక లక్షణములు నరములయందు మండతున్నట్లువుండుట, అవయవములు బరువు అనిపించుట. వాతజ రకమున ఈ వాపులు ఇటునటు జరుగుట వాటి లక్షణం. గరుకుగా వుండుట, నల్లగా గాని, ఎర్రగా గాని వుంటాయి వాటి చుట్టు గరుకైన వెంట్రుకలు మొలుస్తాయి.

శంఖవస్యన్త్ర భృశార్తి భేదీ భేదా ప్రసుప్తిమాన్ ।
వాతోత్తానః సమః శీఘ్రమున్నమేత్పీడితామహుః ॥31॥

రోగి, నూపునందు, పిత్తాశయమునందు, ప్రేవులందు విరిగినట్లు నొప్పిని అనుభవిస్తాడు. బాధవలన అతడు నిద్రపోడు, వాపులన్నియు తొందరగా పెరుగుటవలన శరీరం అంతయు నొప్పిగా వుంటుంది.

స్నిగ్ధస్తు మర్దనైః శామ్యేద్రాలావల్పో దివా మహాన్ ।
త్వక్సర్షపలిప్తే చ తస్మింశ్చిమి చిమాయతే ॥32॥

రాత్రులందు వాపు చిన్నదిగా వుంటుంది. పగలు ఆ వాపు పెద్దదగుతుంటుంది. అది నిగనిగలాడుతూ ఉంటుంది. నొక్కుట వలన అణిగిపోతుంది. వాచిన చోట ఆవపిండితో రుద్దితే ఒక్కసారే ఒళ్ళు ఝల్లుమంటుంది.

పీతరక్త సితాభాసః పిత్తజాతశ్చ శోషకృత్ ।
శీఘ్రం నాసౌ వా ప్రశమేన్మధ్యే ప్రాగ్దహతే తనుః ॥33॥

పిత్తజమునకు సంబంధించినవాపు నలుపు, ఎరుపు లేక పసుపు పచ్చని రంగులో వుంటుంది. అది శోషను (కృశించుట) కలుగజేస్తుంది. అది తొందరగా అణిచివేయబడదు. ఇది రాకముందు మధ్య సమయమున శరీరం అంతయు మండుతున్నట్లు అనిపిస్తుంది.

సతృడ్ దాహజ్వరస్వేదో భ్రమక్లేశ మదభ్రమాః ।
సాభిలాషీ శకృద్భేదీ గన్ధః స్పర్శసహామృదుః ॥34॥

దాహంతో కూడినజ్వరం, మండుతున్నట్లు వుండుట, చెమటపోయుట, తలతిరుగుట, నొప్పి, మైకం ఎక్కువ ఆతురతతో వస్తువులను కోరుట, పలుచని విరేచనములు, దుర్గంధం, ముట్టుకొనుటకు మెత్తగావుండుట, ఇవి అన్నియు లక్షణము.

కణ్డూమాన్ పాణ్డు రోమా త్వక్కఠినః శీతలో గురుః ।
స్నిగ్ధః శ్లక్ష్ణః స్థిరః శూలో నిద్రాచ్ఛర్ద్యగ్ని మాన్ద్యకృత్ ॥35॥

కఫజమైన వాపు వలన దురదపుట్టుట, పసుపుపచ్చని లేక బూడిదరంగు వెంట్రుకలు, కఠినమైన చర్మం, చల్లగా, గట్టిగా, మెరుస్తూ, మెత్తని మరియు బాధాకరంగా వున్న వాపు కలుగుతుంది. దీనివలన నిద్రవచ్చుట, డోకులు, ఇంద్రియాజ్ఞానము, అజీర్ణం కలుగుతాయి.

ఆఘాతేన చ శస్త్రాది చ్ఛేద భేద క్షతాతిభిః ।
హిమానిలో దద్యనిలై ర్భల్లాతకపికచ్ఛ జైః ॥36॥

రసైః శూకైశ్చ సంస్పర్శా చ్ఛ్వయథుః స్యాద్విసర్పవాన్ ।
భృషోష్మాలోహితాభాసః ప్రాయశః పిత్తలక్షణః ॥37॥

ఒకదెబ్బవలనగాని, ఆయుధం వలనగాని లేక ఏ ఇతర కఠినమైన వస్తువువలనగాని, గాయం చలిగాలులకు గురి అయిన గాని, లేక సముద్రపు గాలులు పీల్చుటవలన గాని, జీడిరసం (భల్లాతక), దూల గుండిరసంగాని పొక్కులతో కూడిన వాపును కలుగజేస్తుంది. ఇది విపరీతమైన వేడికి సంకేతం. ఇది పిత్తజరకంలో వలె ఒకేరకమైన చిహ్నాములు కలిగి వుంటుంది. ఇది ఎరుపురంగులో వుంటుంది.

విషజః సవిషప్రాణి పరిసర్పణమూత్రణాత్ ।
దంష్ట్రా దన్త నఖాఘాతా దవిషప్రాణినామపి ॥38॥

విషంతో కూడిన పురుగులు ప్రాకెడు జంతువులు శరీరంపైకి ప్రాకినా లేక మూత్రవిసర్జన చేసినా విషంవలె వాపు వస్తుంది. విషం లేని జంతువులు లేక పురుగులు కరచినా, లేక గీకినా వాపు లేక ఉబ్బురావచ్చును.

విణ్మూత్రశుక్రోపహతమలవద్వస్త్రసఙ్కరాత్ ।
విషవృక్షా నిలస్పర్శాద్ గరయోగావచూర్ణనాత్ ॥39॥

మృదుశ్చలోఽవలమ్బీ చ శీఘ్రో దాహరుజాకరః ।
నవోఽనుపద్రవః శోథః సాధ్యోఽసాధ్యః పురేరితః ॥40॥

మాలిన్యం చేయబడిన అనగా మలం, మూత్రం, వీర్యం మరియు విషవృక్షం యొక్క గాలిసోకినను, విషంతో కూడిన మందులను నూరే వ్యక్తి తటస్థించినను, అతనితో సన్నిహితుడయినను వాపు వస్తుంది. ఆ వాపు మెత్తగా వుంటుంది, కదులుతుంటుంది. వ్రేలాడు నొప్పి మరల మంటగా వుంటుంది. కొత్తగా వచ్చిన వాపు ఎటువంటి దోషములు లేకపోతే నయమవుతుంది. ఇది శాశ్వతమైనది కాదు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే పాణ్డుశోథనిదానం నామ ద్విషష్ట్యధిక శతతమోఽధ్యాయః ॥162॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు పాండురోగం అనే నూట అరవైరెండవ అధ్యాయం సమాప్తం.



త్రిషష్ట్యధిక శతతమోఽధ్యాయః - నూట అరవైమూడవ అధ్యాయం

విసర్పనిదానమ్ - విసర్పి

ధన్వన్తరి రువాచ – ధన్వన్తరి పలికాడు.

విసర్పాది నిదానం తే వక్ష్యే సుశ్రుత తచ్ఛృణు ।
స్యాద్విసర్పో విఘాతాత్తు దోషైర్దుష్టైశ్చ శోథవత్ ॥1॥

ఓ సుశ్రుతా! నేను ఇపుడు 'విసర్ప'మను రోగం యొక్క రోగి నిర్ణయ శాస్త్రమును గురించి వివరిస్తాను (పొడిగా వ్యాపించు దురద) దయ వుంచి విను. అణిచివేయబడిన రోగగ్రస్తమైన దోషముల వలన వస్తుంది. ఇది శోథరోగమునందలి వాపువలె వుంటుంది. నాళముల యందు అడ్డంకులు ఏర్పడుటవలన గాని, విసర్జకావయవమందు అడ్డు ఏర్పడుటవలన గానీ మాలిన్యం సంభవిస్తుంది.

అధిష్ఠానంచ తం ప్రాహుర్బాహ్యం తత్ర భయాచ్ఛ్రమాత్ ।
యథోత్తరఞ్చ దుఃసాధ్యస్తత్ర దోషో ధ్యయథాయథమ్ ॥2॥

ప్రకోపనైః ప్రకుపితా విశేషేణ విదాహిభిః ।
దేహే శీఘ్రం విశన్తీహ తేఽన్తరే హి స్థితా బహిః ॥3॥

తృష్ణాభియోగా ద్వేగానాం విషమాచ్చ ప్రవర్తనాత్ ।
ఆశు చాగ్ని బలభ్రంశాదతో బాహ్యం విసర్పయేత్ ॥4॥

ఇది బయటవచ్చు రోగం. ఇది భయభ్రాంతుల వలన రావచ్చు లేక అధికంగా శ్రమించుట వలన రావచ్చు. ఈ రోగములు నయం చేయుట కష్టం. వరుసగా లెక్కపెట్టలేనన్ని వుంటాయి. దోషములు ప్రేరేపించబడినపుడు మామూలు ప్రేరణ పదార్థంచే ప్రేరేపింపబడి, వేగినటువంటి ఆహారపదార్థములు వాటి వలన కలుగు అధికదాహం వలన, మలమును బయటకు పంపించెడు వ్యవస్థ సరిగా పనిచేయకపోవుట వలన, జీర్ణావస్థ శిథిలమగుట వలన, శరీరబలం తగ్గుట వలన పొడి దురద వ్యాపిస్తుంది.

తత్ర వాతత్స వీసర్పో వాతజ్వర సమవ్యథః ।
శోథస్ఫురణ నిస్తోద ఛేదాయాసార్తి హర్షవాన్ ॥5॥

వాతజ జ్వరమునందువలె వాతజరకమునందు నొప్పి అస్తవ్యస్తములు ఒకే రకంగా వుంటాయి. గుండెకొట్టుకొనుట(నాడి కొట్టుకొనుట), నొప్పి, గ్రుచ్చుకొన్నట్లు నొప్పి, బాగుగా శక్తిని కోల్పోయినట్లు వుంటుంది. దీనికి తోడు గగుర్పాటు కూడా వస్తుంది.

పిత్తాద్ ధృత గతిః పిత్త జ్వరలిఙ్గోఽతిలోహితః ।
కఫా త్కణ్డూయుతః స్నిగ్ధః కఫజ్వర సమానరుక్ ॥6॥

పిత్తజమైన సర్పి తొందరగా వ్యాపించేది. ఇది కాంతివంతంగా వుండి ఎర్రని రంగులో వుంటుంది. పిత్తజ్వరమునకు సంబంధించిన లక్షణములన్నియు కనిపిస్తాయి. కఫజ రకమునకు చెందిన దానిలో పొడిదురద, కోపం ఉంటాయి. నిగనిగలాడుతూ వుంటాయి. కఫ జ్వరలక్షణములు, నొప్పి కనిపిస్తాయి.

సన్నిపాత సముత్థశ్చ సర్వలిఙ్గ సమన్వితః ।
సదోష లింగై శ్చీయన్తే సర్వైః స్ఫోటైరుపోక్షితః ॥7॥

సన్నిపాతమునకు సంబంధించిన పొడిదురదలందు అన్ని లక్షణములు కనిపిస్తాయి. విస్మరిస్తే అన్ని రకములయిన పొక్కులతో అది వ్యాపిస్తుంది.

వాత పిత్తా జ్వరచ్ఛర్ధిమూర్ఛాతీసార తృడ్ భ్రమైః ।
గ్రన్థి భేదాగ్ని సదన తమకారోచకై ర్యుతః ॥8॥

వాయు పిత్తములు కలిసి పనిచేయుటవలన జ్వరం, డోకు, మూర్ఛ, అతివిరేచనం, దాహం, తలతిరుగుట, కీళ్ళయందు విరిగినట్లు నొప్పి, జఠరాగ్ని పనిచేయకపోవుట, ఆహారం రుచించకపోవుట, తమకం ఇవి అన్నియు వాటంతట అవి వస్తాయి.

కరోతి సర్వమఙ్గఞ్చ దీప్తాఙ్గారావకీర్ణవత్ ।
యం యం దేశం విసర్పశ్చ విసర్పతి భవేత్ న సః ॥9॥

శరీరమంతయు మండుతున్న బొగ్గువలె వుంటుంది. నిప్పులచే కప్పబడినట్లు వుంటుంది. దురద వ్యాపించుచోట్ల అంతట మండుతున్నట్లుంటుంది.

శాన్తాగారాసితో నీలో రక్తో వా శుచ చీయతే ।
అగ్నిదగ్ధ ఇవస్ఫోటైః శీఘ్రగత్వాద్ ద్రుతం స చ ॥10॥

దురద వేరొక చోటకు మారితే అది బయలు దేరినచోట నలుపు లేక నీలం చిట్టెం (బొగ్గుకాలగా మిగిలినది) వస్తుంది. లేక ఎరుపు పొక్కులు కాలినపుడు వచ్చే బొబ్బలుగా తేలుతుంది. ఇది అంతయు చాలా తొందరగా జరుగుతుంది.

మర్మానుసారీ వీసర్పః స్యాద్వాతోఽతిబలస్తతః ।
వ్యథతేఽఙ్గం హరే సంజ్ఞాం నిద్రాఞ్చ శ్వాసమీరయేత్ ॥11॥

అందువలన ఇది ప్రాణాధారక నాడుల పై దండెత్తి వాయు చాల శక్తివంతమైనది. శరీరమంతట నొప్పి పుట్టించునది కావున స్పృహలేకుండా చేయుట, నిద్రలేకుండ చేయుట మరియు రోగి అతి కష్టం మీద శ్వాసించుట ఇవి అన్నియు కలుగుతాయి.

హిక్కాఞ్చ సగతోఽవస్థా మీదృశీం లభతే న నా ।
క్వచిన్మర్మారతి గ్రస్తో భూమిశయ్యాసనాదిషు ॥12॥

రోగికి ఎక్కిళ్ళు వచ్చి నేలమిద గాని (పడుకొనినగాని), కూర్చుని వున్నను, పక్కమీద వున్నను విశ్రాంతి వుండదు. అతనికి తృప్తి వుండదు.

చేష్టమాన స్తతః క్లిష్టో మనోదేహప్రమోహవాన్ ।
దుష్ప్రబోధోఽ శ్నుతే నిద్రాం సోఽ గ్నివీసర్ప ఉచ్యతే ॥13॥

ఇటుప్రక్కకు అటుప్రక్కకు కదలుటవలన అతడు అధికమైన నొప్పిని అనుభవిస్తాడు. మైకం, మానసికంగా, శారీరకంగా భ్రాంతి కలిగించుట, మేల్కొల్పుటకు సాధ్యం గాని గాఢనిద్రలో మునుగుట ఈ లక్షణము లుంటాయి. దీనిని 'అగ్ని విసర్ప' రోగమంటారు.

కఫేన రుద్ధః పవనో భిత్త్వా తం బహుధా కఫమ్ ।
రక్తం వా వృద్ధరక్తస్య త్వ క్ఛిరా స్నాయు మాంసగమ్ ॥14॥

దూషయిత్వా తు దీర్ఘానువృత్త స్థూల ఖరాత్మికామ్ ।
గ్రన్థీనాం కురుతే మాలాం సరక్తాం తీవ్రరుగ్జ్వరామ్ ॥15॥

శ్వాసకాసాతిసారాస్య శోషహిక్కా వమభ్రమైః ।
మోహవైవర్ణ్య మూర్ఛాఙ్గభఙ్గాగ్ని సదనైర్యుతామ్ ॥
ఇత్యయం గ్రన్థివీసర్పః కఫమారుతకోపజః ॥16॥

వాయువు కఫంచే అడ్డగింపబడి కఫమును ముక్కలు ముక్కలు చేస్తుంది. ఇది చర్మంలోని నాళముల గుండా రక్తమును మలిన పరచు స్నాయువులు, ఎర్రని రంగులో వున్న వ్యక్తి యొక్క మాంసమును మలినపరుస్తుంది. ముడులతో గూడి దురదవలెవున్న అనేకమైన పొక్కులు గలిగి దద్రురోగంవలె పొడుగైన లేక గుండ్రనివి దీనిచే పుడతాయి. ఇది రక్తమును స్రవింపచేస్తుంది. విపరీతమైన నొప్పిని కలిగిస్తుంది. శ్వాసకృచ్ఛ్రం, దగ్గు, విరేచనములు, నోటియందు ఆరిపోయినట్లుండుట, ఎక్కిళ్ళు, డోకు, తలతిరుగుట, మూర్ఛ, పాలిపోవుట, మూర్ఛ సంబంధమైన రోగంతో పడిపోవుట, అవయవములు విరిగినట్లు నొప్పి, జీర్ణశక్తి క్షీణించుట ఇవి అన్నియు దీనికి తోడు అవుతాయి. దీనిని "గ్రంథి విసర్ప" రోగమంటారు. ఇది కఫం వాయువు అస్థవ్యస్థంగా వుండుటవలన వస్తుంది.

కఫపిత్తాజ్వరస్తమ్భో నిద్రాతన్ద్రా శిరోరుజా ।
అఙ్గావసాద విక్షేపౌ ప్రలాపారోచక భ్రమాః ॥17॥

మూర్ఛాగ్నిహానిర్భేదోఽ స్థ్నాం పిపాసేన్ద్రియగౌరవమ్ ।
ఆమోపవేశనం లేపః స్రోతసాం స చ సర్పతి ॥18॥

ప్రాయేణామాశయం గృహ్ణన్నేకదేశం న చాతిరుక్ ।
పిణ్డకైరవకీర్ణోఽ తి పీత లోహిత పాణ్డురైః ॥19॥

స్నిగ్ధోఽ సితో మేచకాభో మలినః శోథవాన్ గురుః ।
గమ్భీరపాకః ప్రాయోష్మ స్పృష్టః క్లిన్నోఽ వదీర్యతే ॥20॥

పాకవచ్ఛీర్ణమాంసశ్చ స్పష్టస్నాయుం శిరాగణః ।
శవగన్ధీ చ వీసర్పః కర్దమాఖ్యముశన్తి తమ్ ॥21॥

కఫం, పిత్తములు తారుమారయి జ్వరం, తిమ్మిరి, నిద్రమత్తు, ఆయాసం, తలనొప్పి, నీరసం అవయవములన్నియు కృశించి ఇటు అటు కదులుట, సన్నిపాతం, ఆహారమునందు అయిష్టత, తలతిరుగుట, మూర్ఛవలన పడిపోవుట, అణిచివేయబడిన జఠరాగ్ని, ఎముకలు విరిగినట్లు నొప్పి, దాహం జ్ఞానేంద్రియములు పనిచేయకపోవుట, జీర్ణం కాని మలిన పదార్థములు నాళములను బంక వంటి జిగట పదార్థముచే పూసినట్లు వుండుట. సాధారణంగా ఈ దురద కడుపులో ఏ భాగంనుండి అయినను ప్రారంభం కావచ్చును. ఇది ఎక్కువ నొప్పిగా వుండదు. ఇదిలోతైన పసుపుపచ్చని, ఎరుపులేక బూడిద రంగులో వుండి పొక్కులతో చుట్ట బడివుంటుంది. ప్రధానమైన దురద పొక్కు నిగనిగలాడుతూ నల్లగాగాని నీలంగా గాని వుండి మురికిపట్టి బరువుగా వుంటుంది. ఇది బాగావాచి యుండి విపరీతమైన చీముపడుతుంది. అది పగిలినపుడు మాంసపు భాగంవేరు అయి స్నాయువులు, నరములు స్పష్టంగా కనబడతాయి. చనిపోయిన శరీరంవలె దుర్గంధమును వెదజల్లుతాయి. దీనిని 'కర్దమవిసర్ప' మంటారు.

బాహ్యహేతోః క్షతా త్క్రుద్ధః సరక్త పిత్తమీరయన్ ।
వీసర్పం మారుతః కుర్యా త్కులస్థసదృశై శ్చితమ్ ॥22॥

స్ఫోటైః శోథజ్వరరుజా దాహాఢ్యం శ్యావశోణితమ్ ।
పృథగ్ దోషైస్త్రయః సాధ్యా ద్వన్ద్వ జాశ్చానుపద్రవః ॥23॥

శరీరమునందు దెబ్బ తగులుట లేక కోసుకొనుట జరిగితే వాయువు ప్రేరేపింపబడి రక్తమును, పిత్తమును కలుషితం చేస్తుంది. తదుపరి ఇది దురదను వులవగింజలను పోలిన పొక్కులను కలుగజేస్తుంది (కులుత్థ) అపుడు వాపు, జ్వరం, నొప్పి, మండుతున్నట్లు అనిపించుట ఇవి అన్నియు కలుగుతాయి. రక్తం నలుపు ఎరుపు కలిసిన రంగులో వుంటుంది. ఈ దద్దురోగములు దోషములవలన కలిగితే వాటిని వేర్వేరుగా నిర్మూలించవచ్చు. జంటదోషములవలన వచ్చురోగమును ఎక్కువ తారుమారులు లేనిచో నిర్మూలించవచ్చు.

అసాధ్యాః కృతసర్వోత్థాః సర్వే చాక్రాన్త మర్మణః ।
శీర్ణ స్నాయు శిరామాంసాః క్లిన్నాశ్చ శవగన్ధయః ॥24॥

అన్ని దోషముల కలయిక వలన సంభవించిన దురదలు ప్రాణిహితమైన నాడులను కొన్ని, కొన్నిటియందు, స్నాయువులు, నరములు, మాంసం వీటిని చిందరవందర చేస్తాయి. వాటినుండి వెలువడు చీము శవంవలె దుర్గంధమును వెదజల్లుతుంది. అటువంటి వాటిని నయం చేయుట కష్టం.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే విసర్పనిదానం నామ త్రిషష్ట్యధికశతతమోఽధ్యాయః ॥163॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు విసర్పి అనే నూటఅరవైమూడవ అధ్యాయం సమాప్తం.

చతుష్షష్ట్యధికశతతమోఽధ్యాయః – నూట అరవై నాల్గవ అధ్యాయం

కుష్ఠరోగనిదానమ్ – కుష్ఠరోగం

ధన్వన్తరి రువాచ – ధన్వన్తరి పలికాడు.

మిథ్యాహారవిహారేణ విశేషేణ విరోధినా ।
సాధు నిన్దావధాత్ యుద్ధ హరణాద్యైశ్చ సేవితైః ॥1॥

పాప్మభిః కర్మభిః సద్యః ప్రాక్తనైః ప్రేరితామలాః ।
శిరాః ప్రపద్య తైర్యుక్తా స్త్వగ్వసారక్తమామిషమ్ ॥2॥

దూషయన్తి శుష్కీకృత్య నిశ్చరన్తస్తతో బహిః ।
త్వచః కుర్వన్తి వైవర్ణ్యం శిష్టాః కుష్ఠముశన్తి తమ్ ॥3॥

అసంబద్ధమైన ఆహార నియమం, ప్రవర్తన, పాపపు కృత్యములు, మంచివారిని సాధువులను నిందించుట లేక చంపుట, పాపభూయిష్టమయిన పోరాటములు, దొంగతనంగాగాని, బలాత్కారంగాగాని స్త్రీనిగాని శిశువునుగాని దొంగలించుట, పూర్వజన్మలో చేసిన పాపముల యొక్క సంచయం (కలయిక) ఇవి అన్నియు మాలిన్యంతో కూడిన వాయు, పిత్త, కఫములను ప్రేరేపిస్తాయి. అవి శరీరంలో నున్న అనేకనాళముల గొట్టముల చుట్టు తిరిగి చర్మమును, క్రొవ్వును, రక్తమును, మాంసమును, మాలిన్యం చేస్తాయి. వాటిని ఎండగట్టి దోషములన్నియు బయటకు రాగా, అవి చర్మం యొక్క రంగును పూర్తిగా మార్చేస్తాయి. ఆధికారికంగా దీనిని 'కుష్ఠ' అంటారు. (కుష్ఠరోగం)

కాలేనోపేక్షితం యత్స్యాత్ సర్వం కుష్ఠాని తద్వపుః ।
ప్రపద్య ధాతూన్ బాహ్యాన్తః సర్వాన్ సంక్లేద్య చావహేత్ ॥4॥

ప్రారంభదశలో దీనిని విస్మరిస్తే ఈ కుష్ఠువులు శరీరమంతటను వ్యాపించి ప్రధానమైన ధాతువులను మాలినం చేస్తాయి. మరియు శరీరంలో లోపలి, బయటవున్న వ్యవస్థను మలినం చేస్తాయి.

సస్వేద క్లేదసఙ్కోచాన్ క్రిమీన్ సూక్ష్మాంశ్చ దారుణమ్ ।
లోమ త్వక్ స్నాయుధమనీరాక్రమతి యథాక్రమమ్ ॥5॥

దెబ్బతిన్న భాగం ముడుచుకొనిపోవుటయో లేక చెమట లేక జిగటతో కప్పివేయబడుటయో, రసి కారుటయో జరుగుతాయి. అతి సూక్ష్మమయిన రోగ బీజములు ఆ ప్రాంతమునంతను పీడిస్తాయి. వెంట్రుకలు, చర్మం, స్నాయువులు, అనేక స్రావములు ప్రవహించే నాళములు వీటివలన పీడింపబడతాయి.

భస్మాచ్ఛాదితవత్కుర్యాద్ బాహ్యం కుష్ఠముదాహృతమ్ ।
కుష్ఠాని సప్తధాదోషైః పృథగ్ద్వంద్వైః సమాగతైః ॥6॥

రోగియొక్క శరీరం బూడిదతో కప్పబడినట్టుంటుంది. కుష్ఠురోగములను ఏడురకములుగా విభజించ వచ్చు. దోషములవలన రెండు రెండుగా లేక అన్ని కలిసి ఈ రోగమును కలుగజేస్తాయి.

సర్వేష్వపి త్రిదోషేషు వ్యపదేశోఽధికస్తతః ।
వాతేన కుష్ఠ కపాలం పిత్తేనౌదమ్బరం కఫాత్ ॥7॥

మణ్డలాఖ్యం విచర్చీ చ ఋష్యాఖ్యం వాతపిత్తజమ్ ।
చర్మైక కుష్ఠ కటిమం సిధ్మాలసవిపాదికాః ॥8॥

వాతశ్లేష్మోద్భవా శ్లేష్మ పిత్తాద్దద్రు శతారుషీ ।
పుణ్డరీకం సవిస్ఫోటం పాము చర్మదలం తథా ॥9॥

సర్వేభ్యః కాకణం పూర్వ్యత్రికం దద్రు సకారణమ్ ।
పుణ్డరీకర్శ్య జిహ్వే చ మహాకుష్ఠాని సప్త తు ॥10॥

అన్ని దోషముల ప్రమేయం ఉన్నప్పటికి ప్రతిరకమునందును వ్యాపించియున్న దోషమునే పరిగణించి, ప్రధానకారణంగా తెలిసికోవాలి. కాపాల అను కుష్ఠువ్యాధి వాయువువలన వస్తుంది. ఔదంబరం అనే కుష్ఠువ్యాధి పిత్తంవలన వస్తుంది. మండల అనువ్యాధి కఫంవలన వస్తుంది. విచర్చి, ఋష్యజిహ్వా అనునవి వాతం పిత్తంవలన వస్తాయి. చర్మైకకుష్ఠు మరియు కటిమ అనునవి వాయు కఫముల వలన వస్తాయి. పుణ్డరీక, విస్ఫోట, పామా, చర్మదలలు మరియు కాకణం ఇవి అన్నియు మూడు దోషములు కలసి పనిచేయుట వలన వస్తాయి. మొదటి మూడు (కపాల, ఔదుంబర, మణ్డల), దద్రు, కాకణ, పుణ్డరీక ఋష్యజిహ్వాలు ఏడును మహాకృష్ఠములు అనబడతాయి.

అతి శ్లక్ష్ణ ఖరస్పర్శస్వేదాస్వేదవివర్ణతాః ।
దాహః కణ్డూ త్వచి స్వాప స్తోదః కాచోన్నతిస్తమః ॥11॥

వ్రణానామధికం శూలం శీఘ్రోత్పత్తి శ్చిరస్థితిః ।
రూఢానామపి రూక్షత్వం నిమత్తేఽల్పేఽతికోపనమ్ ॥12॥

రోమహర్షోఽసృజః కార్ష్ణ్యం కుష్ఠ లక్షణమగ్రజమ్ ।
కృష్ణారుణ కపాలాభం యద్రూక్షం పరుషం తను ॥13॥

విసృతాకృతిపర్యన్తం దూషితైర్లోమభిశ్చ తమ్ ।
కాపాలం తోద బహులం తత్ కుష్ఠ విషమం స్మృతమ్ ॥14॥

దెబ్బతిన్న కొన్ని ప్రాంతములు మృదువుగాను, మరికొన్ని గరుకుగాను వుంటాయి. కొన్ని సంఘటనలలో చెమట పట్టుట, పాలిపోవుట, మరికొన్ని సంఘటనల యందు చెమట లేకపోవుట, పాలిపోవుట, మండుట, దురదగా వుండుట, నిద్రమత్తు, గ్రుచ్చినట్లు నొప్పి, కంటినరములు దెబ్బతినుట, దృష్టిలోపం, అవయవములు విపరీతంగా నొప్పి పుట్టుట, మచ్చలు తొందరగా కనబడుట, లేక శాశ్వతంగా వుండిపోవుట, ముట్టుకొనుటకు

గరుకుగా వుండుట, ఏమాత్రము లోపమున్నను ప్రేరణ కలుగుట, గగుర్పాటు, రక్తం చిక్కగా నల్లని రంగులో వుండుట, ఇవి అన్నియూ కుష్ఠరోగం యొక్క ప్రాథమిక లక్షణములు. కాపాల మనేరకం కుష్ఠ రోగమునందు మచ్చలు నల్లని మరియు ఎరుపుతో కూడి పుర్రె వలె వుండి భరించలేని నొప్పిని కలిగిస్తాయి. అవి పొడిగా వుండి గరుకుగా ఇటునటు చెదరినట్లుంటాయి. ఇవి పైన మురికితో కూడిన వెంట్రుకల చేత కప్పబడి వుంటాయి. ఈ కుష్ఠరోగం చాల భయంకరమైనది.

ఉదమ్బరఫలాభాసం కుష్ఠమౌదమ్బరం వదేత్ ।
వర్తులం బహులక్లేదయుక్తం దాహరుజాధికమ్ ॥15॥

అసంచ్ఛన్న మదరణం కృమివత్ స్యాదుదుమ్బరమ్ ।
స్థిరం స్త్యానం గురు స్నిగ్ధం శ్వేతరక్తం మలాన్వితమ్ ॥16॥

అన్యోన్యాసక్తముచ్ఛన బహుకణ్డూ స్రుతిక్రిమిమ్ ।
శ్లక్ష్ణ పీతాభ సంయుక్తం మణ్డలం పరికీర్తితమ్ ॥17॥

ఔదంబరమనే రకం కుష్ఠరోగము నందు మచ్చ మేడిపండువలె (ఉదంబర ఫలం) వుంటుంది. ఇది గుండ్రంగా వుంటుంది. ఇది అధికమైన రసిని కారుస్తుంది. ఇది ఎక్కువ మండుతుంది మరియు నొప్పి ఎక్కువగా వుంటుంది. అవి స్థిరంగా వుండవు లేక చితకవు. దాని యందు వ్యాధి బీజములు చాలా వుంటాయి. మండల కుష్ఠ మచ్చలు గట్టిగా వుంటాయి. దట్టంగా నిగనిగలాడుచు తెల్లని రసిని కారుస్తాయి. ఇరుకుగా, ఒక దానిపై ఒకటి ప్రాకుతూ, పైకి మొలుస్తూ, బాగాబాధ పెట్టుచు, అధికంగా రసి కార్చుతూ, క్రిములచేత పీడింపబడుతుంటాయి. అవి నిగనిగలాడుతూ పసుపుపచ్చని రంగులో వుంటాయి.

సకణ్డు పిడకా శ్యావా సక్లేదా చ విచర్చికా ।
పరుషం తత్ర రక్తాస్తమన్తః శ్యామం సమున్నతమ్ ॥18॥

'విచర్చిక' అనే రకం కుష్ఠవ్యాధి యందు కోపం పుట్టించే గుణం, నలుపురంగులో వుండుట, చీముపొక్కులతో కప్పబడివుండుట కనబడుతుంది. అంచులందు ఎరుపుగావుండి, లోపలసన్నగా వుండి, పైకి కొద్దిగా లేచి ముట్టుకొనుటకు గరుకుగా వుంటుంది.

ఋష్యజిహ్వాకృతి ప్రోక్తం ఋష్యజిహ్వం బహుక్రిమి ।
హస్తిచర్మ ఖరస్పర్శం చర్మాఖ్యం కుష్ఠ ముచ్యతే ॥19॥

'ఋష్యజిహ్వ' అని పిలువబడెడు కుష్ఠరోగమునందు అధిక సంఖ్యలో రోగ బీజములుంటాయి. ఇది ఋష్యమను లేడి యొక్క నాలుకవలె వుంటుంది. 'చర్మాఖ్య'మను కుష్ఠ రోగమునందు మచ్చముట్టుకొనుటకు గరుకుగా ఏనుగు చర్మం వలె వుంటుంది.

అస్వేదఞ్చ మత్స్య శల్కసన్నిభం కిటిమం పునః ।
రూక్షాగ్నివర్ణం దుఃస్పర్శం కణ్డూమత్ పరుషాసితమ్ ॥20॥

'కటిమ' అనే రకపు కుష్ఠరోగము నందు మచ్చ పొడిగా వుంటుంది. ఇది చేప మీద పొలుసు వలె వుంటుంది. ఇది కఠినంగా వుండి మెరుస్తూంటుంది. ఇది నిప్పురంగులో వుంటుంది. ఇది కోపమును తెప్పిస్తుంది.

అన్తరూక్షం బహిః స్నిగ్ధ మన్త ఘృష్టం రజః కిరేత్ ।
శ్లక్ష్ణ స్పర్శం తను స్నిగ్ధం స్వచ్ఛమస్వేద పుష్పవత్ ॥21॥

ప్రాయేణ చోర్ధ్వ కార్శ్యఞ్చ కుందైః కండుపరైశ్చితమ్ ।
రక్తైరలంశుకా పాణిపాదే కుర్యాద్విపాదికా ॥22॥

ఒక రకమైన మచ్చ లోపల గరుకుగాను, బయటకు నిగగలాడుతూ వుండి రుద్దితే దుమ్ము వెదజల్లుతూ, ముట్టుకొనుటకు మెత్తగా వుంటుంది. చెమటపట్టుట వుండదు. ఇది మంచు బొట్టు లేని పువ్వువలె వుంటుంది. ఇది పై చివరి భాగములందు పలుచనిపొరలుగా వుంటుంది. దీనిని ఎరుపు గుర్తులు మరియు దురదను బట్టి తెలిసికొనవచ్చు. దీనిని 'విపాదిక' అంటారు. ఇది సాధారణంగా చేతులకు పాదములకు వస్తుంది.

తీవ్రార్తగాఢ కణ్డూఞ్చ సరాగపిడకాచితమ్ ।
దీర్ఘపుత్రాన దూర్వావదతసీకుసుమచ్ఛవి ॥23॥

ఉచ్ఛూనమణ్డలో దద్రుః కణ్డూమానిత కథ్యతే ।
స్థూలమూలం సదాహార్తి రక్తస్రావం బహువ్రణమ్ ॥24॥

ఈ రకం కుష్ఠరోగమును దద్రు అంటారు. దీనినే వ్యావహారికంగా 'తామర' అంటారు. ఆ చీము పట్టిన కురుపు అత్యంతం బాధిస్తుంది. మరియు విపరీతమైన దురదగా వుంటుంది. పొక్కులు ఎరుపురంగులో వుంటాయి. అవి 'దూర్వ' అను గడ్డివేళ్ళు, అతిసీ పుష్పము (నల్లఅనిశ) రంగులో వుంటాయి. ఇది పైకి పొడుచుకుని వచ్చిన గుండ్రని గీత వలె ఏర్పడుతుంది. ఇది దురద పుట్టిస్తుంది. దీని యొక్క మూలములు దట్టంగా వుంటాయి. దీని లక్షణములు మండుటవలన తెలుస్తాయి. ఇది రక్తమును క్రక్కుతుంది మరియు ఎక్కువ గాయములతో కూడి వుంటుంది.

సదాహకక్లేదరుజం ప్రాయశః సర్వజన్మ చ ।
రక్తాక్త మణ్డలం పాణ్డు కణ్డూ దాహరుజాన్వితమ్ ॥25॥

సోత్సేధమాచితం రక్తైః పర్ణపత్రమివామ్బుభిః ।
పుణ్డరీకం భవేత్తద్ధి చిత్తం స్ఫోటైః సితారుణైః ॥26॥

ఇది మండుతున్నట్లు అనిపిస్తుంది. అన్ని దోషముల సమష్టి ప్రభావం వలన ఇది వస్తుంది. చుట్టుప్రక్కల ప్రాంత మంతయు ఎరుపు లేక కపిలవర్ణంలో వుంటుంది. (కమలినట్లుంటుంది) ఇది దురదపుట్టిస్తుంది మరియు భరించలేని నొప్పి కలుగుతుంది. చీము పొక్కులు తెల్లగా లేక ఎర్రగా వుండి, మచ్చలు తామర ఆకులవలె నీటి బిందువులచే కప్పబడి వుంటాయి. ఈ రకం కుష్ఠరోగమును 'పుణ్డరీక'మంటారు.

విస్ఫోటపిటకా పామా కణ్డూక్లేద రుజాన్వితా ।
సూక్ష్మా శ్యామారుణా రూక్షా ప్రాయః స్ఫిక్పాణికూర్పరే ॥27॥

'పామ' అని పిలువబడే కుష్ఠరోగమునందు కురుపులు స్రావములను బయటకు పంపుతాయి. మరియు దురద పుట్టిస్తాయి. విపరీతమైన నొప్పి వుంటుంది. అవి ముదురురంగులోను, ఎరుపురంగులోను వుండి చాల గరుకుగా వుంటాయి. అవి సాధారణంగా మోచేతి వద్ద లేక పిరుదుల మీద వస్తాయి.

సస్ఫోట సంస్పర్శ సహం కణ్డూరక్తాతి దాహవత్ ।
రక్తదలం చర్మదలం కాకణం తీవ్రదాహరుక్ ॥28॥

విపరీతమైన నొప్పి, మండుతున్నట్లు అనిపించుట చర్మదల కుష్ఠరోగం యొక్క 'కాకణ'మను కుష్ఠరోగం యొక్క లక్షణములు. వీటి యందు పొక్కులను ముట్టుకొనవచ్చును. కాని గీరినపుడు రక్తం కారుతుంది.

పూర్వరక్తఞ్చ కృష్ణఞ్చ కాకణం త్రిఫలోపమమ్ ।
కృష్ణలిఙ్గై ర్యుతైః సర్వైః స్వస్వకారణతో భవేత్ ॥29॥

'కాకణ'మను కుష్ఠరోగం మొదలు ఎర్రగా వుండి, తరువాత నల్లగా మారుతుంది. ఇవి కడిగిన ఉసిరికలు వలె వుంటాయి. వాటివాటి కారణముల వలన అన్ని కుష్ఠరోగములందు చీము కురుపులు నల్లగా వుంటాయి.

దోషభేదాయ విహితైరాదిశేల్లిఙ్గకర్మభిః ।
కుష్ఠం స్వదోషానుగతం సర్వదోషగతం త్యజేత్ ॥30॥

అనేక రకములయిన కుష్ఠదోషములను వాటి యొక్క లక్షణములను బట్టి వాటి యొక్క కార్యకలాపములను బట్టి అర్థం చేసికోవాలి. అన్ని దోషములవలన కలిగిన కుష్ఠ రోగమును నయం చేయుట కష్టం.

కుష్ఠోక్తం యచ్చ యచ్చాస్థి మజ్జ శుక్ర సమాశ్రయమ్ ।
కృచ్ఛ్రం మేదో గతం చైవ యాప్యం సాధ్యస్థిమాంసగమ్ ॥31॥

ఎముకలను, ఎముకల మధ్య ప్రాంతమును, వీర్యమును పీడించిన కుష్ఠరోగం నయం అగుట కష్టం. కొవ్వును మాత్రం పేరించిన కుష్ఠ రోగం ఉపశమనముల ద్వారా తగ్గించవచ్చును. ఎముకలను మాంసమును ఎదుర్కొను కుష్ఠను కూడా తగ్గించవచ్చును.

అకృచ్ఛ్రం కఫవాతోత్థం త్వగ్గతం త్వమలఞ్చ యత్ ।
తత్ర త్వచి స్థితే కుష్ఠే కాయే వైవర్ణ్య రూక్షతా ॥32॥

కఫం వాయువు వలన జనించిన కుష్ఠరోగమును నయం చేయుట తేలిక. చర్మమునకు మాత్రమే పొడచూపిన కుష్ఠరోగమును ఎటువంటిస్రావములను కార్చని కుష్ఠరోగమును తేలికగా నయం చేయవచ్చును. చర్మము నొక్కదానిని ప్రభావితం చేసిన కుష్ఠరోగమున రంగుమారుట మరియు చర్మం గరుకుగా వుండుట కనబడతాయి.

శ్వేదతాపశ్వయథవః శోణితేఽ పి శితే పునః ।
పాణి పాదాశ్రితాః స్ఫోటాః క్లేశాత్ సన్ధిషు చాధికమ్ ॥33॥

దోష స్యాభీక్ష్ణయోగేన దలనం స్యాచ్చ మేదసి ।
నాతి సంజ్ఞాస్తి మజ్జాస్థి నేత్రవేగ స్వరక్షయః ॥34॥

చెమటపట్టుట, వేడి, వాపు, చేతులందు పాదములందు, సంధులందు పొక్కులు విపరీతమైన ఒత్తిడి దోషములవలన క్రొవ్వుపదార్థం ఒత్తినట్లుండుట. ఇవి అన్నియు రక్తమును మాంసమునందు పొడ చూపిన కుష్ఠురోగం యొక్క లక్షణములు. రోగియొక్క ఇంద్రియనిగ్రహం కొంచెం క్షీణిస్తుంది. గొంతు (స్వరం) పూడుకుపోయినట్లుండి మాట నెమ్మదిగా వస్తుంది. కంటిచూపు తగ్గుతుంది. ఎముకలలో క్రొవ్వు ఎముకల మధ్యభాగమున నుండు గుజ్జు తగ్గిపోతాయి, నశిస్తాయి.

క్షతే చ క్రిమిభిః శుక్రే స్వదారాపత్యబాధనమ్ ।
యథా పూర్వాణి సర్వాణి స్వలిఙ్గాని మృగాదిషు ॥35॥

రోగబీజములు వీర్యమును ఆక్రమించినపుడు ఆరోగి తన జబ్బును భార్యా పిల్లలకు వ్యాపింపజేస్తాడు. ఈ రోగములన్నియు ఇవియే లక్షణములతో జంతువుల యందు కూడా వ్యాపిస్తాయి.

కుష్ఠైకసమ్భవం శ్విత్రం కిలాసం దారుణం భవేత్ ।
నిర్దిష్టమపరిస్రావి త్రిధాతూద్భవ సంక్షయమ్ ॥36॥

'శ్విత్రం' మరియు భయంకరమైన 'కిలాస'మనువ్యాధి కుష్ఠువలె పీడించే లక్షణాలు కలిగివుంటుంది. అవి రక్తం స్రవించునట్టివి కావు. అన్ని ధాతువులు(మూడు) వీటి వలన పీడింపబడతాయి. వీటిని అన్ని దోషాలు కలుగచేస్తాయి.

వాతాద్రూక్షారుణం పిత్తాత్తామ్రం కమలపత్రవత్ ।
సదాహం రోమవిధ్వంసి కఫాచ్ఛ్వేతం ఘనం గురు ॥37॥

సకణ్డూరం క్రమా ద్రక్తమాంసమేదఃసు చాదిశేత్ ।
వర్ణే నైవేదృగుభయం కృచ్ఛ్రం తచ్చోత్తరోత్తరమ్ ॥38॥

వాయువు వలన రూపొందిన 'శ్విత్రం' గరుకు గాను, ఎర్రగాను వుంటుంది. పిత్తజం వలన ఉత్పన్నమైనది రాగి రంగులో వుండి తామర ఆకులవలె వుంటుంది. ఇది మండే స్వభావం కలిగియుండి ఇది ఏర్పడినచోట వెంట్రుకలు రాలి పోతాయి. 'కఫజ'మను రకపు 'శ్విత్రం' మందముగను, తెల్లగను వుండి దురద పుట్టిస్తుంది. ఇది క్రమంగా రక్తమును, మాంసమును మరియు క్రొవ్వును ప్రవేశిస్తుంది. ఈ రెండు రోగములు నయం చేయుట కష్టం.

అశుక్ల రోమ బాహులమసంశ్లిష్టమథో నవమ్ ।
అనగ్నిదగ్ధజం సాధ్యం శ్విత్రం వర్జ్యమతోఽ న్యథా ॥39॥

'అశ్విత్ర'మను వ్యాధియందు ఎక్కువ వెంట్రుకలు తెల్లగా మారనివి, ఇదివరకే చేరియున్నవిగాని, ఇటీవల వచ్చినవి గాని వీటిని నయం చేయవచ్చును. కాని ఇవి మరుగుచున్న నీరు మీద పోయుటవలన వచ్చినవిగాని, కాలుటవలన వచ్చినవి గాని అయివుండరాదు.

గుహ్యపాణి తలౌష్ఠేషు జాతమప్యచిరన్తనమ్ ।
వర్జనీయం విశేషేణ కిలాసం సిద్ధి మిచ్ఛతా ॥40॥

'కిలాస'మనురకం గుహ్యప్రాంతములందు, పెదవులపైన, అరచేతుల పైన ఇటీవల వచ్చినవి అయినను వదలివేయాలి. వీటిని నిర్మూలించతలపెట్టి విజయం సాధించవలెనను కోరువారుకూడా దీనిని వదలివేయాలి.

స్పర్శైక హార సజ్గాది సేవనాత్ ప్రాయశోగదాః ।
ఏకశయ్యాసనాచ్చైవ వస్త్రమాల్యానులేపనాత్ ॥41॥

అన్ని రోగములు ఒక వ్యక్తి నుండి మరొక వ్యక్తికి అంటుకొనుట ద్వారా, కలిసి భోజనం చేయుటద్వారా, మైథున ప్రక్రియద్వారా, ఒకే పక్కను లేక కూర్చొను ప్రాంతమును పంచుకొనుట, ఒకరి దుస్తులు మరొకరు వేసుకొనుట, దండలు ఒకరి నుండి ఒకరు మార్చుకొని తలయందుంచుకొనుట, పై పూతకు ఉపయోగించు విలేపనములు ఒకరివి వేరొకరు వాడుట వీటివలన వ్యాపిస్తాయి. (అంటుకొంటాయి)

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే కుష్ఠరోగనిదానం నామ చతుః షష్ట్యధిక శతతమోఽధ్యాయః ॥164॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు కుష్ఠరోగం అనే పేరుగల నూట అరవైనాల్గవ అధ్యాయం సమాప్తం.



పఞ్చషష్ట్యధిక శతతమోఽధ్యాయః – నూట అరవైఐదవ అధ్యాయం

క్రిమినిదానమ్ – క్రిములు

ధన్వన్తరి రువాచ – ధన్వన్తరి పలికాడు.

క్రిమయశ్చ ద్విధా ప్రోక్తా బాహ్యాభ్యన్తర భేదతః ।
బర్హిమల కఫాసృగ్విడ్ జన్మ భేదాచ్చతుర్విధాః ॥1॥

'క్రిమి' అనునవి రెండు రకములు. బాహ్యమైనవి. అంతరమైనవి. బాహ్యమైనవి నాలుగురకములు వ్యర్థపదార్థం మలం వలన, రసి లేక జిగురువంటి పదార్థమువలనను, రక్తంవలనను మరియు ఇతర వ్యర్థపదార్థములు బయటవెడలుట వలనను ఈ రోగం వస్తుంది.

నామతో వింశతి విధా బాహ్యస్త్రత్ర మలోద్భవాః ।
తిలప్రమాణ సంస్థానవర్ణాః కేశామ్బరాశ్రయాః ॥2॥

వెలుపలి నుండి ప్రవేశించే క్రిములు ఇరవై రకములుగా లెక్కింపదగిన వ్యర్థపదార్థముల వలన పుడతాయి. అవి నువ్వుగింజ ఆకారంలోను, రంగులోను వుండి వెంట్రుకలను, వస్త్రములను ఆశ్రయించి వుంటాయి.

బహుపాదాశ్చ సూక్ష్మాశ్చ యూకా లక్షాశ్చ నామతః ।
ద్విధా తే కోఠపిడకాః కండూగండాన్ ప్రకుర్వతే ॥3॥

అవి చాల చిన్నవి. వాటికి చాల పాదములుంటాయి. ముఖ్యమైన రెండు రకముల పేర్లు 'యూకా' 'లక్షా' అనునవి. ఇవి కోఠములు, పిడకములు అని రెండు రకాలు. ఇవి దురదనూ, పొక్కులనూ కలిగిస్తాయి. పేలు, ఈళ్ళు అనునవి తల వెంట్రుకలలో వుంటాయి.

కుష్టైకహేతవోఽన్తర్జాః శ్లేష్మజా బాహ్యసమ్భవాః ।
మధురాన్న గుడక్షీరదధి మత్స్య నవోదనైః ॥4॥

కఫాదామాశయే జాతా వృద్ధాః సర్పన్తి సర్వతః ।
పృథుబ్రధ్ననిభాః కేచిత్కేచిద్ గణ్డూపదోపమాః ॥5॥

రూఢా ధాన్యాంకురా స్తను దీర్ఘా స్తథాణవః ।
శ్వేతా స్తామ్రావభాసాశ్చ నామతః సప్తధాతు తే ॥6॥

లోపలవుండే క్రిములు కుష్ఠరోగమును కలుగజేస్తాయి, బయటవుండే క్రిములు తియ్యని అన్నం, బెల్లం, పాలు, పెరుగు, చేపలు, కొత్తగా పండినపంటలు మొదలగునవి తీసికొనుటవలన కఫం ప్రేరేపించబడి ఈ రోగం వస్తుంది. పొట్ట నుండి శరీరంలోని అన్ని భాగాలకు అవి విస్తరిస్తుంది. కొన్ని కుండ ఆకారంలోను మరికొన్ని వానపాము ఆకారంలోనూ వుంటాయి. కొన్ని మొలకెత్తుతున్న విత్తనములవలె వుంటాయి. కొన్ని సన్నగా

వుంటాయి. కొన్ని లావుగా వుంటాయి. కొన్ని అణువులు వలె వుంటాయి. కొన్ని తెల్లని రంగులోనూ, మరికొన్ని రాగిరంగులోనూ వుంటాయి. అవి ఏడు ఏడు పేర్లతో వుంటాయి.

అన్త్రదా ఉదరావేష్టా హృదయాదా మహాగుదాః ।
చ్యురవో దర్భకుసుమా! సుగన్ధాస్తే చ కుర్వతే ॥7॥

హృల్లాసమాస్య స్రవణ మవిపాక మరోచకమ్ ।
మూర్ఛ్ఛాచ్ఛర్ది జ్వరా నాహకార్శ్యక్షవథు పీనసాన్ ॥8॥

అవి వరుసగా అన్త్రద, ఉదరావిష్ట, హృదయద, మహాగుద, చ్యురువు, దర్భకుసుమ, సుగంధ, అవి ప్రశాంతత లేకుండుట, నోటి నుండి నీరుకారుట, అజీర్ణం, ఆహారం రుచించకపోవుట, మూర్ఛరోగం, డోకుట, జ్వరం, పొట్ట లేక ప్రేగులు ఉబ్బుట, కృశించుట, చీదులు, పడిసెం మొదలగువాటిని కలిగిస్తాయి.

రక్తవాహి శిరాస్థాన రక్తజా జన్తవోஉణవః ।
అపాదా వృత్త తామ్రాశ్చ సౌక్ష్మ్యాత్కేచిదదర్శనాః ॥9॥

కొన్ని క్రిములు రక్తము నందును, రక్తనాళములందును వుంటాయి. వాటికి పాదములు వుండవు. అవి రాగి రంగులో వుండి గుండ్రంగా వుంటాయి. కొన్ని చాలా చిన్నవిగా వుండి, మామూలు కంటితో చూడబడలేవు.

కేశదా రోమ విధ్వంసా రోమద్వీపా ఉదుమ్బరాః ।
షట్ తే కుష్ఠైక కర్మాణః సహసౌరసమాతరః ॥10॥

కేశదములు (వెంట్రుకలను తినునవి), రోమ విధ్వంసములు (జుట్టను నాశనం చేయునవి), ఉదుమ్బరములు, రోమ ద్వీపములు (వేయిద్వీపములు), ఔరసం, మాత అను ఆరూ కుష్ఠును తొందరగా కలిగిస్తాయి.

పక్వాశయే పురీషోత్థా జాయన్తేஉధో విసర్పిణః ।
వృద్ధాస్తే స్యుర్భవేయుశ్చ తే యదా మాశయోన్ముఖాః ॥11॥

తదాస్యోద్గారినః శ్వాసవిడ్గన్ధాను విధాయినః ।
పృథువృత్త తనుస్థూలాః శ్యావపీతసితాసితాః ॥12॥

కొన్ని క్రిములు కడుపులోని మల పదార్థములందు పుడతాయి. అవి క్రింది మార్గంలో పయనిస్తాయి. కాని అవి పూర్తిగా పెరిగితే పొట్టయందు తిరుగుతాయి. అవి నోటి నుండి, శ్వాస నుండి దుర్గంధమును, త్రేన్పులు వెడల గ్రక్కుతాయి. అవి పెద్దగోళాకారముగ, కొన్ని చిన్నవిగా, కొన్ని బొద్దులుగా (లావుగా), కపిలవర్ణంలోను, పసుపు, తెలుపు లేక నలుపు రంగులో వుంటాయి.


తే పఞ్చనామ్నా క్రిమయః కకేరుకమకేరుకాః ।
సౌసురాదాః సశూలాఖ్యా లేలిహా జనయన్తి హి ॥13॥

విడ్భేద శూలవిష్టమ్భకార్శ్యపారుష్య పాణ్డుతాః ।
రోమ హర్షాగ్ని సదనం గుదకణ్డూర్వి మార్గగాః ॥14॥

అవి అయిదు రకములు. కరేరుక, మకేరుక, సౌశురద, సశూల, లేలిహములు అనునవి. అవి నీళ్ళ విరేచనములు, తీవ్రమైననొప్పి, మలవిసర్జనకు ఆటంకం, కృశించుట, పాలిపోవుట, గగుర్పాటు, జీర్ణశక్తి మందగించుట, మలద్వారమున దురద పుట్టుట (మలద్వారమున) వంటి లక్షణాలను చూపిస్తాయి. ఇతర మార్గంలో పయనిస్తూ దురద పుట్టిస్తాయి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే క్రిమినిదానం నామ పఞ్చషష్ట్యధిక శతతమోஉధ్యాయః ॥165॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు క్రిములు అనే పేరుగల నూట అరవైఐదవ అధ్యాయం సమాప్తం.



షట్ షష్ట్యధికశతతమోఽధ్యాయః – నూట అరవై ఆరవ అధ్యాయం

వాతవ్యాధినిదానమ్ – వాతవ్యాధి

ధన్వన్తరి రువాచ – ధన్వన్తరి పలికాడు.

వాతవ్యాధినిదానం తే వక్ష్యే సుశ్రుత తచ్ఛృణు ।
సర్వథానర్థకథనే విష్ణు ఏవ చ కారణమ్ ॥1॥

అదృష్ట దుష్ట పవనశరీరమవిశేషతః ।
స విశ్వకర్మా విశ్వాత్మా విశ్వరూపః ప్రజాపతిః ॥2॥

స్రష్టా ధాతా విభుర్విష్ణుః సంహర్తా మృత్యురన్తకః ।
తద్వదుక్తఞ్చ యత్నేన యతితవ్యమతః సదా ॥3॥

ఓ సుశ్రుతా! నేను ఇపుడు వాతవ్యాధికి సంబంధించిన రోగనిర్ణయశాస్త్రమును గురించి వివరిస్తాను. సహజసిద్ధంగా ప్రవహించవలసిన గాలి(ప్రసరించవలసిన) అడ్డగింపబడినపుడు ఇటువంటి అస్తవ్యస్తములు ఏర్పడుతాయి. శరీరంలో వ్యాపించు 'వాయు'వను అంశం యథార్థంగా విశ్వకర్మ, విశ్వాత్మ, విశ్వరూప, ప్రజాపతి, స్రష్టృ, ధాతృ, విభు, విష్ణు, సంహర్తృ, మృత్యు, అంతికములు కనుక ప్రతివ్యక్తి వాయువును సరిసమానంగా వుండునట్లు ప్రయత్నించాలి.

తస్యోక్తే దోష విజ్ఞానే కర్మ ప్రాకృతవైకృతమ్ ।
సమాసవ్యాసతో దోషభేదానామవధాయ చ ॥4॥

దోషముల యొక్క ప్రభావం వేర్వేరుగను, లేక సమష్టిగను ఎట్లుండునో తెలుసుకొను మానసిక శాస్త్రం మరియు రోగనిర్ణయశాస్త్రముల యొక్క సరియైన పరిజ్ఞానం వుండాలి.

ప్రత్యేకం పఞ్చధా వీరో వ్యాపారశ్చేహ వై కృతః ।
తస్యోచ్యతే విభాగేన సనిదానం సలక్షణమ్ ॥5॥

వైకృతిరోగ లక్షణములు అయిదు రకములు. వాటివాటి రోగనిర్ణయములలో మరియు రోగలక్షణములతో వేర్వేరుగా తెలుపబడుతున్నాయి.

ధాతుక్షయకరైర్వాయుః క్రుద్ధో నాతినిషేవ్యతే ।
చతుః స్రోతోఽవకాశేషు భూయస్తాన్యేవ పూరయేత్ ॥6॥

అపరిశుభ్రమైన పదార్థములవలన వాయువు ప్రేరేపించబడుతుంది. అటువంటి దానికి రోగి లోనుకాకుడదు. వాయువు నాలుగు మార్గములుగా వుండే నాళములను గొట్టములను అడ్డగిస్తుంది.

తేభ్యస్తు దోషపూర్ణేభ్యః ప్రచ్ఛాద్య వివరం తతః ।
తత్ర వాయుః శకృత్రుద్ధః శూలానాహాన్త్ర కూజనమ్ ॥7॥

మలరోధం స్వరభ్రంశం దృష్టిపృష్ఠకటిగ్రహమ్ ।
కరోత్యేవ పునఃకాయే కృచ్ఛ్రానన్యానుపద్రవాన్ ॥8॥

ప్రేరేపించబడిన దోషములచేత ఈ నాళములు నిండినపుడు వాయుగమనంతో విపరీతమైన నొప్పి, ప్రేగులు లేక పొట్టసాగుట, చిన్నప్రేగులందు శబ్దం, మలం అణిచివేయబడుట, స్వరం తగ్గుట, దృష్టిమందగించుట, పిరుదులయందు, వీపునందు పట్టినట్లుండుట వంటి భయంకరమైన అవకతవకలు కలుగుతాయి.

ఆమాశయోత్థం వమయు శ్వాసకాస విసూచికాః ।
కండూపరోధ ఘర్మాది వ్యాధీ నూర్ధ్వఇ్చ నాభితః ॥9॥

పొట్టయందు జనించు 'వాతవ్యాధి' డోకులు, శ్వాస కృచ్ఛ్రం, దగ్గు, కలరా, (వాంతి,బేది), నాభి (బొడ్డు) పై భాగమున దురదపుట్టుట ఇతర రోగములను, కొన్ని రకముల అడ్డంకులు కలుగజేసే లక్షణములు కలిగివుంటుంది.

స్రోతాదిషు ఇన్ద్రియాబాధం త్వచి స్ఫోటన రూక్షతామ్ ।
చక్రే తీవ్ర రుజా శ్వాస గరామయ వివర్ణతాః ॥10॥

రక్తనాళములకు చేరిన వాయువు ఇంద్రియ (జ్ఞానేంద్రియములు) ములు సరిగా పనిచేయకుండా చేస్తుంది. చర్మం గరుకుగా వుంటుంది. పొక్కులు వస్తాయి. విపరీతమైన నొప్పి, శ్వాసకృచ్ఛ్రం రంగుమారి విషంగా మారినట్లు చిహ్నాములు కనబడతాయి.

అన్త్రస్యాన్తఇ్చ విష్టమ్భమరుచిం కృశతాం భ్రమమ్ ।
మాంసమేదోగత గ్రన్థిం చర్మాదావుపకర్కశమ్ ॥11॥

ప్రేగులలో వున్న వాయువు స్తంభించుట. ఆహారం రుచించకపోవుట, బక్కచిక్కుట, తలతిరుగుట; మాంసమునందు, క్రొవ్వునందును ముడులుగా వుండు పొక్కులు లేక బొబ్బలు, చర్మం గరుకుగా వుండుట ఇవి కూడా లక్షణములు.

గర్వఙ్గం తుద్యతేఽత్యర్థం దణ్డ ముష్టిహతం తథా ।
అస్థిస్థః సక్థిసంధ్యస్థిశూలం తీవ్రఇ్చ లక్షయేత్ ॥12॥

శరీరమంతయు నొప్పి, బరువుగా వుండి పిడికేలితో గుద్దినట్లు లేక లాఠీ (కర్ర)తో కొట్టినట్లు వుంటుంది. ఎముకలో వున్నవాయువు తొడలందు, ఎముకలందు విపరీతమైన నొప్పిని కలిగిస్తుంది.

మజ్జస్థోఽస్థిషు చాస్థైర్యమస్వప్నం యత్తదా రుజామ్ ।
శుక్రస్య శీఘ్రముత్సృజ్య సర్గాన్వికృతిమేవ వా ॥13॥

ఎముకల మధ్యభాగమునందు, మజ్జయందు సంచరించు వాయువు వలన ఎముకల పటుత్వమును పోగొట్టుట, (గుల్లగాచేయును) నిద్రలేకుండా చేయుట, విపరీతమైన నొప్పిని కలిగించుట, వీర్యం తొందరగా పడిపోవుట (స్ఖలనం) మొదలగు అస్తవ్యస్త పరిస్థితులు ఏర్పడతాయి.

తత్తద్గర్భస్థశుక్రస్థః శిరశ్చాశ్యాయన విట్కతా ।
తత్ర స్థానస్థితః కుర్యా త్క్రుద్ధః శ్వయథుకృచ్ఛ్రతామ్ ॥14॥

వీర్యమునందుగాని, స్త్రీయొక్క గర్భసంచియందుగాని వాయువు వ్యాపిస్తే తప్పనిసరిగా తొలగుటయో లేక గర్భస్రావం కలుగుటయో జరుగుతుంది. తలయందు వ్యాపించిన వాయువు మలబద్ధకమును కలుగజేస్తుంది. వాయువు ఏ ఇతరప్రదేశములకు వ్యాపించినను అది వాపును కలుగచేస్తుంది. అది ప్రేరేపింపబడినపుడు ఈ విధంగా జరుగుతుంది. దీనిని నయం చేయుట కష్టం.

జలపూర్ణ దృతిస్పర్శం శోషం సన్ధిగతోఽనిలః ।
సర్వాఙ్గ సంశ్రయస్తోద భేద స్ఫురణభాఙ్జనమ్ ॥15॥

వాయువు కీళ్ళ యందు చేరితే అపుడు పొట్ట నీళ్ళలోనింపిన తోలుసంచివలె వుంటుంది. ఆ ప్రాంతం అవయవ దుర్బలత్వం వలన క్షీణిస్తుంది. ఇది వేర్వేరు అవయవములందు వ్యాపిస్తే గ్రుచ్చుకొన్నట్లు నొప్పి, విపరీతమైననొప్పి, అవయవములన్నియు అదురుతాయి. నాడులు కొట్టుకొనుట జరుగుతుంది.

స్తమ్భనాక్షేపణం స్వప్నః సన్నిభఙ్జన కల్పనమ్ ।
యదా తు ధమనీః సర్వాః క్రుద్ధోఽభ్యేతి ముహుర్ముహుః ॥
తదాఙ్గమాక్షిపత్యేష వ్యాధి రాక్షేపణః స్మృతః ॥16॥

తిమ్మిరి, వంకరపోవునట్టి కదలికలు, నిద్రమత్తు కీళ్ళు విరుగుతున్నట్లు, కదలిపోవునట్లు అనిపిస్తుంది. ప్రేరేపించబడిన వాయువు నరములయందు తిరుగుతున్నపుడు శాశ్వతమైన అవయవములు మెలికలు తిరుగుట జరుగుతుంది. ఈ రోగమును 'ఆక్షేపణ'మంటారు (వంకరతిరుగుట).

అధః ప్రతిహతో వాయు ర్వ్రజే దూర్ధ్వం తదా పునః ।
తదావష్టభ్య హృదయం శిరః శంఖౌ చ పీడయేత్ ॥17॥

ప్రేరేపించబడిన వాయువు క్రింది నుండి అడ్డగింపబడినపుడు పైకి ఎగదన్ని గుండెలో పీడనం కలిగిస్తుంది. తదుపరి ఇది తలయందు, నొసట ఎముకయందు నొప్పి కలిగిస్తుంది.

సాక్షిపేత్పరితో గాత్రం హనుం వా చాస్య నామయేత్ ।
కృచ్ఛ్రాదుచ్ఛ్వసితస్తస్య నిమీలన్నయనద్వయమ్ ॥18॥

ఇది శరీరమునంతను తారుమారుచేస్తుంది. దవడ ఎముకను క్రిందికి వంచుతుంది. ఈ రోగమును ఎదుర్కొను వ్యక్తి తన రెండు కన్నులను మూసుకొని అతికష్టం మీద శ్వాసిస్తాడు.

కపోత ఇవ కూజేచ్చ నిఃసజ్ఞః సోపతంత్రకః ।
స ఏవ వామనా సాయాం యుక్తస్తు మరుతా హృది ॥19॥

ప్రాప్నోతి చ ముహుః స్వాస్థ్యం ముహురస్వాస్థ్యవాన్భవేత్ ।
అభిఘాతి సముత్థశ్చ దుశ్చికిత్స్యతమో మతః ॥20॥

అతడు ఎటువంటి స్పందన లేకుండా పావురం వలె కూస్తాడు. ఈ రోగమును 'అపతంత్రకం' అంటారు. ప్రేరణకలిగిన వాయువు గుండెవైపునకు ప్రసరించి మరియు ఎడమ ముక్కుపుటలలోనికి వచ్చునపుడు కొంత ఉపశమనం కలుగుతుంది. మరల వెంటనే పూర్వస్థితికి వస్తుంది. (వెంటనే యథాస్థితికి వస్తుంది) దీనిని పోలిన రోగమునందు దారుణమైన ప్రవాహం వుంటే నయం అగుట కష్టం.

స్వేదస్తమ్భం తదా తస్య వాయుచ్ఛిన్న తనుర్యదా ।
వ్యాప్నోతి సకలం దేహం యత్ర చాయామ్యతే పునః ॥21॥

గాలి నుండి శరీరం వేరు చేయబడినపుడు రోగి చెమట కారుస్తాడు. మరియు అతని యొక్క శరీరం కఠినంగా వుంటుంది. శరీరమును చాచినపుడు మరల గాలి శరీరం చుట్టూ తిరుగుతుంది.

అన్తర్ధాతుగతశ్చైవ వేగస్తమ్భశ్చ నేత్రయోః ।
కరోతి జృమ్భాం సదనం దశనానాం హతోద్యమమ్ ॥22॥

పార్శ్వయో ర్వేదనాం బాహ్యం హనుపృష్ఠ శిరోగ్రహమ్ ।
దేహస్య బహిరాయామం పృష్ఠతో హృదయే శిరః ॥23॥

ప్రాణాధారక ధాతువుల యందు స్థానం ఏర్పరచుకొన్న వాయువు కళ్ళయొక్క కదలికలకు అడ్డు కలిగిస్తుంది. ఆవులించుట, శక్తి తగ్గిపోవుట, పళ్ళనొప్పి, ప్రక్కలందు విపరీతమైన నొప్పి, బుగ్గలయందు బిరుసుతనం, వీపు మరియు తలయందు బిరుసుగా వుండుట, శరీరం వీపు వైపున బయటకు వంగినట్లుండుట, గుండె బరువుగా వున్నట్లు కనబడుట, తలకూడా బరువుగా వుండుట ఇవి అన్నీ వస్తాయి.

ఉరశ్చోత్క్షిప్యతే తత్ర స్కన్ధో వా నామ్యతే తథా ।
దన్తేష్వాస్యే చ వైవర్ణ్య మస్వేద స్తత్ర గాత్రతః ॥24॥

రొమ్ము భాగం విసరివేసినట్లుంటుంది. భుజములు క్రుంగిపోయినట్లుంటాయి. పళ్ళయందు, ముఖము నందు రంగుమారుతుంది. అవయవములందు చెమట పట్టదు.

బాహ్యాయామం హనుస్తమ్భం బ్రువతే వాతరోగిణమ్ ।
విణ్మూత్ర మసృజం ప్రాప్య ససమీర సమీరణాః ॥25॥

ఆయచ్ఛన్తి తనోర్దోషాః సర్వమాపాదమస్తకమ్ ।
తిష్ఠతః పాణ్డుమాత్రస్య వ్రణాయామః సువర్ధితః ॥26॥

దవడ ఎముక బయట వంగినట్టిగా వుంటే ఆవ్యక్తికి "వాతవ్యాధి" సోకినట్లు దృఢంగా తెలుస్తుంది. రోగమునకు మూలకారణమయినవి మలం, మూత్రం, రక్తం చుట్టూ తిరుగుతూ, వాయువుచే పురికొల్పబడి తలనుండి పాదం వరకు శరీరమునంతను వంచివేస్తాయి. పాలిపోయిన శరీరంతో రోగి గాయం శరీరం వంగి పోవుట, అధికమగుట గమనిస్తాడు.

నాత్రవేగే భవేత్స్వా స్థ్యం సర్వేష్వాక్షేపణేన తత్ ।
జిహ్వా విలేఖనాదుష్ణ భక్షణా దతిమానతః ॥27॥

కుపితో హనుమూలస్థః స్తమ్భయిత్వాஉనిలో హనుమ్ ।
కరోతి వివృతాస్య త్వ మథవా సంవృతాస్యతామ్ ॥28॥

దీని యొక్క ఉద్రేకం వలన 'ఆక్షేపణ' అను రోగం నుండి రోగి ఉపశమనం పొందలేడు. నాలుకను గోకుకొనుట, ఎక్కువ వేడిగా వుండు ఆహారమును తీసికొనుట, నరుని ఎక్కువ పరిమాణంలో తెరుచుటవలన దవడ ఎముక వద్దనున్న ఆ విధముగా చేయుటవలన నోరు పూర్తిగా మూసుకొనిపోవును లేదా పూర్తిగా అనగా శాశ్వతముగా తెరచివుంటుంది.

హనుస్తమ్భస్స తేనస్యా త్కృచ్ఛ్రా చ్చర్వణభాషణమ్ ।
వాగ్వాహినీ శిరాస్తమ్భో జిహ్వాం స్తమ్భయతేஉనిలః ॥29॥

పైరోగమును 'హనుస్తమ్భం' (దవడ ఎముక కఠినంగా వుండుట) అంటారు. దీని వలన రోగి నమలలేడు, మాట్లాడలేడు. సంభాషణను కోలుపోతాడు. నరం కఠినంగా, గట్టిగా అయిపోయి వాయువు నాలుకను తిమ్మిరిగా పట్టునట్లు చేస్తుంది.

జిహ్వాస్తమ్భః సతేనాన్న పానవాక్యేష్వనీశతా ।
శిరసా భారహరణాదతిహాస్య ప్రభాషణాత్ ॥30॥

విషమాదపధానాచ్ఛ కఠినానాఞ్చ చర్వణాత్ ।
వాయుర్వివర్ధతే తైశ్చ వాతూలై రూర్ధమాస్థితః ॥31॥

దీనిని 'జిహ్వాస్తమ్భం' అంటారు (నాలుక కఠినంగా వుండుట) దీనివలన రోగి ఏమియు తినలేడు, త్రాగలేడు, మాట్లాడలేడు. తలమీద పెట్టుకొని ఎక్కువ బరువులు మోయుట, ఎక్కువ ధ్వని చేసెడి విధంగా నవ్వుట, లేక ఎక్కువగా మాట్లాడుట. సరిగా లేని తలగడల (మెత్తలు) పై లేక గరుకుగా వున్న మెత్తలపై తలవుంచి పరుండుట, కఠినమైన ఆహారపదార్థములను నమలుట వలన శరీరం పై భాగమున వున్న వాయువు ప్రేరేపించబడుతుంది.

వక్రీకరోతి వక్త్రఞ్చ ఉచ్చైర్హసిత మీక్షితమ్ ।
తతోஉస్య కురుతే మృద్ధీం వాక్కృత్తిం స్తబ్ధనేత్రతామ్ ॥32॥

దన్తచాలం స్వరభ్రంశః శ్రుతి హానీక్షితగ్రహః ।
గన్ధాజ్ఞానం స్మృతి ధ్వంసత్రాసః శ్వాసస్య జాయతే ॥33॥

నిష్ఠీవః పార్శ్వతోదశ్చ ఏకస్యాక్ష్ణో నిమీలనమ్ ।
జత్రోరూర్ధ్వం రుజస్తీవ్రాః శరీరార్ధధరోఽపి వా ॥34॥

బిగ్గరగా నవ్వుట, అకస్మాత్తుగా ప్రక్కలకు చూచుట వలన ముఖమును శాశ్వతంగా వంకరగా చేస్తుంది. అటువంటప్పుడు మాట్లాడే శక్తి తగ్గుతుంది. కళ్ళు తిమ్మిరెక్కి కదలిక లేకుండుట. కోపం లేక నొప్పిచేత పళ్ళు కొరుకుట, గొంతు బొంగురుపోవుట, వినికిడి తగ్గుట, మసక (సరిగా కనిపించక పోవుట) వాసనాశక్తి నశించుట. మతిమరుపుతనం, భయం, శ్వాసకృచ్ఛ్రం, నిష్ఠీవ (మాటిమాటికి ఉమ్ముట), ప్రక్కలందు గ్రుచ్చినట్టునొప్పి, కన్ను ఒకటి శాశ్వతంగా మూసుకొనిపోవుట గళబంధాస్థికపైన మరియు అర్ధశరీరమునకు పక్షపాతం వచ్చుట ఇవి అన్నియు వాతవ్యాధి వచ్చినపుడు వుండే లక్షణములు.

తమాహురర్దితం కేచిదేకాఙ్గ మథ చాపరే ।
రక్తమాశ్రిత్య చ శిరాః కుర్యాన్మూర్ధధరాః శిరాః ॥35॥

కొందరు ఈ రోగమును "అర్దిత" అంటారు. (ముఖమునకు వచ్చే పక్షవాతం). మరి కొందరు దీనినే 'ఏకాంగ'మంటారు. నాళములగుండా ప్రవహించు రక్తం ముఖ్యంగా తలకు రక్తమును గొనిపోవు నాళములు దెబ్బతింటాయి.

రూక్షః సవేదనః కృష్ణః సోఽసాధ్యః స్యాచ్ఛిరోగ్రహః ।
తనూ గృహీత్వా వాయుశ్చ శిరాస్నాయు స్తథైవ చ ॥36॥

పక్షమన్యతరం హన్తి పక్షాఘాతః స ఉచ్యతే ।
కృత్స్నస్య కాయస్యార్ధం స్యాదకర్మణ్యమచేతసమ్ ॥37॥

నరములు కఠినంగా వుండి, నల్లగా అయి, విపరీతమైన నొప్పి మరియు తల సగభాగమునందు ఒక రకమైన నొప్పి కలుగుతాయి. లేక పుర్రె సరిగా వృద్ధి అవకపోవుటవలన నొప్పి కలుగుతుంది. ఇది నయం అగుట కష్టం. వాయువు శరీరంలో నున్న నరములన్నిటిపైన తన ప్రభావమును చూపిస్తుంది. దీనిని 'పక్షఘాతం' అంటారు. (ఒక భాగమునందు పక్షవాతం వచ్చుట) శరీరమునందలి ఒక భాగం అంతయు పనిచేయకుండా పోతుంది. స్పృహకూడా వుండదు.

ఏకాఙ్గరోగతాం కేచిదన్యే కక్షరుజో విదుః ।
సర్వాఙ్గ రోధస్తమ్భశ్చ సర్వకాయాశ్రితేఽనిలే ॥38॥

కొంతమంది దీనిని 'ఏకాఙ్గరోగం' అంటారు. కక్ష్యరుక్కు అనుపేరుతో పిలుస్తారు. వాయువు గనుక శరీరమంతటా పనిచేస్తే అచ్చట అడ్డగింపబడి, అవయవములన్నిటియందు కఠినత్వం ఏర్పడుతుంది.

శుద్ధవాతకృతః పక్షః కృచ్ఛ్ర సాధ్యతమో మతః ।
కృచ్ఛ్రశ్చాన్యేన సంసృష్టో వివృద్ధః క్షయహేతుకః ॥39॥

కష్టసాధ్యమయినప్పటికీ ప్రకోపించిన వాయువువలన సిద్ధించిన 'పక్షి' అను రోగమును నయం చేయవచ్చును. ఇతరరోగగ్రస్తమైన లక్షణములు కలిగినవాటితో కలసినవి అయిన నయం చేయుట కష్టం. వాయువు ప్రకోపించుటవలన బలహీనతను కలుగజేస్తుంది.

ఆమబద్ధాయనః కుర్యాత్సంస్తభ్యాఙ్గం కఫాన్వితః ।
అసాధ్య ఏవ సర్వోహి భవేద్దణ్డ పతానకః ॥40॥

వాయువు కఫంతో కలసి దీనియొక్క మార్గం జిగురుతో కూడిన స్రావములచే అడ్డగింపబడగా అవయములను బిరుసుగా, గట్టిగా (కఠినంగా) చేసి "దండపతానక" అను రోగమునకు దారి తీస్తుంది. ఇది నయం అగుట కష్టం.

అంసమూలో స్థితో వాయుః శిరాః సంకుచ్య తత్రగః ।
బహిః ప్రస్యన్దిత హరం జనయత్యేవ బాహుకమ్ ॥41॥

భుజము యొక్క మొదటిలోని వెడల్పు భాగమునందు స్థానము ఏర్పరచుకున్న వాయువు ఆప్రాంతంలోని నరములన్నిటిని నొక్కి వేస్తుంది. అపుడు అది అక్కడ రక్తప్రసరణమును అడ్డగిస్తుంది. 'బాహుక' అను రోగం వస్తుంది.

తలంప్రత్యఙ్గులీనాం యాః కణ్డరా బాహుపృష్ఠతః ।
బాహ్వోః కర్మక్షయకరీ విశ్వాచీ వేతి సోచ్యతే ॥42॥

వ్రేళ్ళయందు అరచేతి యందు సంచరించు వాయువు (చేతి) భుజం వెనుకనున్న స్నాయువులను దెబ్బతీసి భుజములు పని చేయకుండా చేస్తుంది. ఈ రోగమును 'విశ్వాచి' అంటారు.

వాయుః కట్యాశ్రితః సక్థనః కణ్డరమాక్షిపేద్ యదా ।
తదా ఖఞ్జో భలేజ్జన్తుః పఙ్గుః సక్థ్నోర్ద్వయోర్వధాత్ ॥43॥

తుంటికీళ్ళయందుండు వాయువు తొడలయందుండు స్నాయువులను పైకి లాగుతుంది. ఆ వ్యక్తి రెండు తొడలయందు పక్షవాతం వచ్చుట వలన కుంటివాడు అవుతాడు. ఈ రోగమును 'ఖఞ్జవాతం' అంటారు.

కమ్పతే గమనారమ్భే ఖంజన్నివ చ గచ్ఛతి ।
కలాయఖఞ్జం తం విద్యాన్ముక్త సన్ధి ప్రబన్ధనమ్ ॥44॥

ఈ రోగమునకు గురి అయినవ్యక్తి నడచునపుడు ప్రారంభంలో ఊగుతున్నట్లు అనిపిస్తాడు. కుంటివానివలె నడుస్తాడు. సంధులన్నియు చాలవదులుగా వుంటాయి. ఈ రోగమును 'కలాయఖఞ్జ'మంటారు.

శీతోష్ణ ద్రవ సంశుష్క గురు స్నిగ్ధైశ్చ సేవితైః ।
జీర్ణా జీర్ణే తథాయాస క్షోభ స్నిగ్ధ ప్రజాగరైః ॥45॥

సశ్లేష్మ మేదః సమయే పరమత్యర్థ సంచితమ్ ।
అభిభూయేతరం దోషం శరీరం ప్రతిపద్యతే ॥46॥

సక్థ్యస్థీని ప్రపూర్యాన్తః శ్లేష్మణా స్తమ్భితేన తత్ ।
తథాస్థి స్నాతి తేనోరోస్తథా శీతానిలేన తు ॥47॥

శ్యామాఙ్గ భఙ్గ స్తై మిత్య తన్ద్రా మూర్ఛారుచి జ్వరైః ।
తమూరు స్తమ్భ మిత్యాహ బాహ్యవాత మథాపరే ॥48॥

ఒక వ్యక్తి అవివేకంగా మిక్కిలి వేడి లేక మిక్కిలి చల్లని నీటితో కూడిన, ఎండిన, ఒక ద్రవంతో రంగరించిన వేరొక ద్రవం పదార్థమును తీసికొనినపుడు, భోజనం చేసిన వెంటనే ఎక్కువ కష్టములతో కూడా శారీరకశ్రమ, లేక జీర్ణమయిన తరువాత శ్రమించుట, రాత్రిప్రొద్దుపోవు వరకు మేల్కొని వుండుట వలన ప్రకోపించిన కఫంతో కూడిన కొవ్వు ఒక చోటకు చేరి ఇతర ముఖ్యకారణమైన వానిని ఎదుర్కొంటుంది. కఫం తొడఎముకలందు చేరి ఆ ప్రాంతమును తిమ్మిరిగా చేస్తుంది. తొడ ఎముకలు డొల్లగా తయారవుతాయి. రంగు పాలిపోయిన కపిలవర్ణంలో వుంటుంది. జ్వరం, నిద్రమత్తు, ఆహారం రుచించకపోవుట, ఆయాసం, ఇటువంటి అస్థవ్యస్థములన్నీ బయలు దేరతాయి. దీనిని 'ఊరుస్తమ్భ'మంటారు. దీనినే మరి కొందరు 'బాహ్యవాతం' అంటారు.

వాత శోణిత సంశోథో జానుమధ్యే మహారుజః ।
జ్ఞేయః క్రోష్టకశీర్షస్తు స్థూల క్రోష్టుక శీర్షవత్ ॥49॥

కలుషితరక్తంతో కూడిన వాయుప్రభావం వలన మోకాలునందు వాపు వస్తుంది. దీనిని 'క్రోష్టకశీర్ష' మంటారు. ఇది నక్క యొక్క తలవలె వుండుటచే దానికి ఆపేరు వచ్చింది. ఇది పెద్దదిగా వుండి బాధిస్తుంది.

రుక్పాద విషమన్యస్తే శ్రమాద్వా జాయతే యదా ।
వాతేన గుల్ఫ మాశ్రిత్య తమాహుర్వాతకంటకమ్ ॥50॥

మడమల ప్రాంతమున స్థిరపడిన వాయువు 'వాతకంటకం' అను రోగమును కలుగజేస్తుంది. బయట వెడలిన తరువాత ఆ వ్యక్తి అడుగు సరిగా వేయకపోతే ఆ ప్రాంతమందు విపరీతమైన నొప్పి కలుగుతుంది.

పార్ష్ణిప్రత్యంగులీనాభౌ కంటే వా మారుతార్దితే ।
సాతిక్షేపం నిగృహ్ణాతి గృధ్రసీం తాం ప్రచక్షతే ॥51॥

మడమలయందు, బొటన వేళ్ళయందు, బొడ్డుత్రాడునందు మరియు కంఠమునందు విపరీతంగా, తారుమారు చేస్తూ వాయువు అక్కడ గట్టిగా పట్టుకొంటుంది. ఈ రోగమును 'గృధ్రసి' అంటారు.

హృష్యేతే చరణౌ యస్య భవేతాఞ్చాపి సుప్తకౌ ।
పాదహర్షః సవిజ్ఞేయః కఫమారుతకోపజః ॥52॥

పాదయోః కురుతే దాహం పిత్తా సృక్సహితోఽనిలః ।
విశేషత శ్చంక్రమతః పాదదాహం తమాదిశేత్ ॥53॥

పాదములు స్పర్శ కోల్పోయినపుడు, గగుర్పాటుగావున్నపుడు ఈ రోగమును పాదహర్షమంటారు. ఇది వాయు కఫముల యొక్క ప్రేరణవలన కలుగుతుంది. వాయువు పిత్తంతోను, చెడురక్తంతోను కలిసి, నడుస్తున్నపుడు పాదములు మండుతున్నట్లు అనిపిస్తాయి. దీనిని పాదదాహమంటారు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే వాతవ్యాధినిదానం నామ షట్ షష్ట్యధిక శతతమోఽధ్యాయః ॥166॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు వాతవ్యాధి అనే పేరుగల నూట అరవైఆరవ అధ్యాయం సమాప్తం.



సప్తషష్ట్యధిక శతతమోఽధ్యాయః – నూట అరవైఏడవ అధ్యాయం

వాతరక్తనిదానమ్ – వాతరక్తనిదానం

ధన్వన్తరి రువాచ – ధన్వన్తరి పలికాడు.

వాత రక్తనిదానం తే వక్ష్యే సుశ్రుత తచ్ఛృణు ।
విరుద్ధాధ్యశనక్రోధ దివాస్వప్న ప్రజాగరైః ॥1॥

ప్రాయశః సుకుమారాణాం మిథ్యాహారవిహారిణామ్ ।
స్థూలానాం సుఖినాం చాపి కుప్యతే వాతశోణితమ్ ॥2॥

ఓ సుశ్రుతా! నేను ఇపుడు నీకు 'వాతరక్త'మను రోగం యొక్క లక్షణశాస్త్రమును తెలుపుతాను. పొసగని సాగువస్తువులును, క్రమబద్ధంలేని తిండి, కోపం, పగలుపడుకొనుట, రాత్రి ఎక్కువసేపు మేల్కొనుట, మొదలగు కారణాల వలన వాయువు యొక్క రక్తం యొక్క అస్థవ్యస్థం ఏర్పడుతుంది. తరచుగా ఇది సుకుమారుల యందు, సుకుమారమైన శరీరం కలవారి యందు, లావుగా వున్న వారియందు, క్రమబద్ధంగాని ఆహారం విహారములందు పాలుపంచుకొనువారిలో, సరియైన ప్రవర్తన లేని వారియందు కనబడుతుంది.

అభిఘాతా దశుద్ధేశ్చ నృణామసృజి దూషితే ।
వాతలైః శీతలైర్వాథ వృద్ధః క్రుద్ధో విమార్గగః ॥3॥

శరీరంలో ప్రవహించే రక్తం దెబ్బలవలనగాని, మలినపదార్థములు, చల్లని పదార్థములద్వారా లోపలికి ప్రవేశించుటవలనగాని, వాయువును పుట్టించు చెడు పదార్థములు ప్రేరేపించుటవలనగాని వాయువు వేరొక మార్గం ద్వారా ప్రయాణం చేస్తుంది.

తాదృశైవాసృజా రుద్ధః ప్రాక్తదేవ ప్రదోషయేత్ ।
ఆద్యం వాతం గుదం వాదం బలాసం వాతశోణితమ్ ॥4॥

అటువంటి స్వభావంచే గల రక్తం చేత అడ్డగించబడిన మొదటి రకపు వాయువు (ప్రాణవాయువు) అదే రక్తమును పాడుచేసి దుర్గంధంతో కూడిన గాలిని తయారుచేసి, మలద్వారం ద్వారా కోకిల జాతి పక్షివలె కూస్తూ వదలుతుంది. ఇది 'వాతరక్తమును' పుట్టిస్తుంది.

తదాదుర్నామభిః స్తబ్ధం పూర్వస్యాదౌ ప్రధావతి ।
విశేషా ద్వమనాద్యైశ్చ ప్రలమ్బస్తస్య లక్షణమ్ ॥5॥

కలుషితమైన రక్తం వలన మొలలు బయలుదేరి శరీరమునందు పాక దోకులు, మరియు ఇతర లక్షణములు నెమ్మదిగా బయటపెడతాయి.

భవిష్యతః కుష్ఠసమం తదాసమ్బుద సంజ్ఞకమ్ ।
జానుజఙ్ఘోరు కట్యంస హస్తపాదాఙ్గసంధిషు ॥6॥

కణ్డూ స్ఫురణ నిస్తోద భేదగౌరవ సుప్తతాః ।
భూత్వా భూత్వా ప్రశామ్యన్తి కదా వావిర్భవన్తి చ ॥7॥

కుష్ఠం లేక అర్బుదమను రోగములు వస్తాయి. దురదపుట్టుట, నాడి అధికంగా కొట్టుకొనుట, విపరీతమైన నొప్పి, విరిగినట్లు నొప్పి, మోకాళ్ళయందు, పిక్కలయందు, తొడలయందు, తుంటియందు, భుజములందు, చేతులందు, పాదములందు, అవయవసంధులయందు బరువు, స్పృహలేకుండుట వుంటాయి. ఈ లక్షణములు కనబడి, మరల అదృశ్యమవుతాయి, మరల ఒకప్పుడు తిరగబెట్టతాయి.

పాదయోర్మూలమాస్థాయ కదాచిద్ధస్తయోరపి ।
ఆఖోరివ విషం క్రుద్ధః కృత్స్నం దేహం విధావతి ॥8॥

ఒకప్పుడు ఇది పాదం యొక్క మూలభాగం నుండి బయలుదేరుతుంది. మరొకప్పుడు చేతుల నుండి బయలుదేరుతుంది. అది ప్రేరేపించబడి శరీరమంతటా ప్రయాణం చేసి చుంచు (ఎలుక) విషం వలె పనిచేస్తుంది.

త్వఙ్మాంసాశ్రయ ముత్తానం తత్పూర్వం జాయతే తతః ।
కాలాన్తరేణ గమ్భీరం సర్వధాతూనభిద్రవేత్ ॥9॥

వాయువు చెడురక్తంలో చేరి మాంసంలోను చేరి పైకి వచ్చి కొంతసేపటికి భయంకరంగాను, నొప్పి పుట్టించునదిగాను తయారవుతుంది. అది శరీరంలో వున్న అన్ని ప్రధానధాతువ్యవస్థలను ఎదుర్కొంటుంది.

కట్యాది సంయత స్థానే త్వక్తామ్రశ్యావలోహితాః ।
శ్వయథుః గ్రథితః పాకః సవాయుశ్చాస్థిమజ్జసు ॥10॥

ఎముకలయందు, ఎముకలమధ్యభాగమునందు వున్న వాయువు వాపును, ముడులతో కూడిన పొక్కులు, చీము కురుపులు పుట్టిస్తుంది. ఎముకల మధ్య నున్న వాయువు తుంటి భాగమును కుదించి (గట్టిగా అదిమి), చర్మమునందు రాగిరంగు, కపిల వర్ణం లేక ఎరుపు రంగులను తయారుచేస్తుంది.

ఛిన్దన్నివ చరత్యన్తశ్చక్రీకుర్వంశ్చ వేగవాన్ ।
కరోతి ఖఞ్జం పంగుం వా శరీరం సర్వతశ్చరన్ ॥11॥

ఒకప్పుడు వాయువు శరీరం అంతటను లోపల గ్రుచ్చుకొనునట్లు తిరుగుతుంది. ఒకప్పుడు ఇది సుడిగాలివలె గుండ్రంగా తిరుగుతూ శరీరము నంతటిని అవిటిగను, (కుంటుపడినట్లు) కుంటిగానూ తయారుచేస్తుంది.

వాతాధికేఽధికంత్ర శూలస్ఫురణభంజనమ్ ।
శోథస్య రౌక్ష్యం కృష్ణత్వం శ్యావతా వృద్ధిహానయః ॥12॥

వాయువు విస్తారంగా వున్నపుడు గ్రుచ్చుకొన్నట్లు నొప్పి, నాడులుకొట్టుకొనుట, విరిగినట్లు నొప్పి వుంటుంది. వాపు గట్టిగా, గరుకుగా నల్లరంగులోగాని కపిలవర్ణంలో గాని వుంటుంది. ఒకప్పుడు ఇది వృద్ధి చెందుతుంది. మరియు ఒకప్పుడు ఇది అణిగిపోతుంది.

ధమన్యంగులి సన్ధీనాం సఙ్కోచోఽఙ్గ గ్రహోఽతిరుక్ ।
శీతద్వేషానుపశయా స్తమ్భవేపథు సుప్తయః ॥13॥

నరములు అదుముకుపోవుట, వ్రేళ్ళయందలి సంధులు నొక్కుకు పోవుట, అవయవములందు బిగపెట్టినట్లు నొప్పి , విపరీతమైన నొప్పి, అసహ్యం కలిగించే చలి చేరకుండుట, గరుకుగా వుండుట, వణకుట, అవయవములందు అచేతనత్వం కలిగిస్తాయి.

రక్తే శోథోఽతిరుక్తోదస్తామ్రశ్చిమిచిమాయతే ।
స్నిగ్ధ రూక్షైః శమనైతి కణ్డూక్లేద సమన్వితః ॥14॥

వాయువు రక్తంలో కలసియున్నపుడు పుండును పుట్టిస్తుంది. అది తీవ్రమైన నొప్పి మరియు పోటువుంటుంది. ఇది రాగి రంగులో వుంటుంది. ఇది ఒక రకమైన వింతైన కోపమును కలిగించే స్వభావం కలది. నిగనిగ లాడుతున్నను, గరుకుగా వున్నను ఇది అణిచివేయబడదు. ఇది ఒక జిగురుతో కూడిన చిప్ప(గిన్నె) వలె వుంటుంది.

పిత్తే విదాహః సమ్మోహః స్వేదో మూర్ఛా మదస్తృషా ।
స్పర్శాసహత్వం రుగ్రావః శోషః పాకో భృశోష్మతా ॥15॥

పిత్తం కూడా ప్రేరేపించబడినపుడు ఈ క్రింది చిహ్నములు బయటపడతాయి. మండతున్నట్లు అనిపించుట, మూర్ఛ, చెమట పట్టుట, మూర్ఛతో పడిపోవుట, మత్తెక్కుట, దాహం, ముట్టుకొంటే సహించలేక పోవుట, బాధతో కూడిన స్రావములు, ఎండుకుపోవుట, చీముపట్టుట, విపరీతమైన వేడి ఇవి అన్నియు లక్షణములు.

కఫే స్తైమిత్య గురుతా సుప్తి స్నిగ్ధత్వ శీతతాః ।
కణ్డూర్మన్దా చ రుగ్ద్వన్ద్వం సర్వ లిఙ్గఞ్చ సఙ్కరాత్ ॥16॥

కఫం ప్రేరేపించబడినపుడు ఈ క్రింది చిహ్నములు కనబడతాయి. గరుకుగా వుండుట, బరువుగా వుండుట, స్పృహ లేకుండుట, తిమ్మిరిగా వుండుట, చలి, దురద, కొద్దిగా నొప్పి. రెండు గాని, అంతకుమించి గాని దోషములు వస్తే వాటి వాటి చిహ్నములు కనబడతాయి.

ఏకదోషఞ్చ సంసాధ్యం యాప్యం చైవ ద్విదోషజమ్ ।
త్రిదోషజం త్యజేదాశు రక్తపిత్తం సుదారుణమ్ ॥17॥

ఒకే రోగ కణమైతే వచ్చిన వ్యాధిని నయం చేయవచ్చు. రెండు దోషములవలన కలిగిన వ్యాధిని మందులనుండి ఉపశమింపజేయవచ్చు. పూర్తిగా కాకపోయినా కొంతవరకు నయం చేయవచ్చు. రక్త పిత్తం మూడు దోషముల వలన కలుగుతుంది. ఇది నయం కాదు. దీనిని వదలివేయాలి.

రక్తమజ్జే నిహన్త్యాశు శాఖా సన్ధిషు మారుతః ।
నివేశ్యాన్యోన్య మావార్య వేదనాభిర్హరత్యసూన్ ॥18॥

కొనభాగములందు (కీళ్ళ యందు), సంధులయందు, వాయువు రక్తమును ఒకదానికొకటి ఎదురుపడి అధికమైన నొప్పిని కలిగించి, చివరకు ప్రాణములు తీస్తాయి.

వాయౌ పఞ్చాత్మకే ప్రాణే రౌక్ష్యా చ్చాపల్యలఙ్ఘనైః ।
అత్యాహారాభి ఘాతచ్చ వేగోదీరణచారణైః ॥19॥

కుపిత చక్షురాదీనాముపఘాతం ప్రకల్పయేత్ ।
పీనసో దాహతృట్ కాస శ్వాసాదిశ్చైవ జాయతే ॥20॥

వాయువు అయిదు రకములు. ప్రాణం (వాటిలో ఒకటి) కఠినంగాను, గరుకుగాను వుంటుంది. రోగి యొక్క అక్రమ ప్రవర్తన వలన ఇది ప్రకోపం చెందినపుడు, లంఘనం ఉన్నపుడు (లంకణం), అధికంగా భుజించినపుడు, దెబ్బలవలన గాయపడినపుడు, ప్రకృతి సిద్ధమయిన మలవిసర్జనమును మూత్రవిసర్జనం మొదలగువానిని బలవంతంగా అణుచుటవలన, లోపలికి వచ్చుటను బయటకు పోవుటను ఆపుట వలన, ఇది కళ్ళయందు బాధకలిగిస్తుంది. పడిసెం, మండుతున్నట్లు అనిపించుట, దాహం, దగ్గు, శ్వాసకృచ్ఛ్రం మొదలగునవి అన్నియు వెంబడిస్తాయి.

కణ్ఠరోధో మలభ్రంశచ్ఛర్ద్యరోచక పీనసాన్ ।
కుర్యాచ్చ గల గణ్డాదీంస్తజ్జత్రు మూర్ధ్వ సంశ్రయః ॥21॥

ప్రాణవాయువు గళబంధాస్థిక పై భాగమున (భుజములపైన రొమ్ము నుండి వచ్చి కలిసే ఎముక) గొంతును అణిచివేస్తుంది. నీళ్ళ విరోచనములు, డోకులు, ఆహారం రుచించకపోవుట, ముక్కుకారుట 'గలగణ్డ' (గొంతు మీద పుట్టుకాయ)మను జబ్బులు వస్తాయి.

వ్యానోఽతి గమన స్నాన క్రీడా విషయచేష్టితైః ।
విరుద్ధ రూక్ష భీహర్ష విషాదాద్యైశ్చ దూషితః ॥22॥

రెండవ రకం వాయువు 'వ్యాన' కలుషితమై ప్రకోపించుట జరుగుతుంది. అది ఎక్కువగా నడచుటవలన, స్నానం ఎక్కువసార్లు చేయుటవలన, ఎక్కువగా ఆడుటవలన, మైథున ప్రక్రియలు అధికంగా వుండుటవలన, మోటు అయిన తగని (పొసగని) ఆహారపదార్థములను సేవించుట వలన, భయం, అధిక ఉత్సాహం, అధిక విచారం మొదలగునవి వస్తాయి.

పుంస్త్వోత్సాహ బలభ్రంశ శోకచిత్త ప్లవజ్వరాన్ ।
సర్వాకారాది నిస్తోద రోమహర్షం సుషుప్తతామ్ ॥23॥

అది పురుషత్వమును చెడగొట్టుతుంది. ఉత్సాహమును, బలమును తగ్గిస్తుంది. దుఃఖం, మనస్సును తికమకపెట్టుట, జ్వరం, గ్రుచ్చినట్లు నొప్పి, శరీరమంత నొప్పి, గగుర్పాటు, స్పృహలేకపోవుట, (నిద్రమత్తు) అన్ని వస్తాయి.

కుష్ఠ విసర్పమన్యచ్చ కుర్యాత్సర్వాఙ్గసాదనమ్ ।
సమానో విషమాజీర్ణ శీతసఙ్కీర్ణభోజనైః ॥24॥

వ్యానమనువాయువు వలన కుష్ఠ, అమ్మవారు (దద్దురోగం) శరీరమంతట శక్తి నశించుట మరియు ఇతర ఇబ్బందులు వస్తాయి. మూడవ రకమైన 'సమానం' అను వాయువు సరితూగని, జీర్ణం కాని, ఆహారపదార్థముల వలన కలుషితం చేయబడి మరియు చాల చల్లగాను, కలగాపులగంగానూ తినుటవలన వస్తుంది.

కరోత్సకాలశయన జాగరాద్యైశ్చ దూషితః ।
శూలగుల్మ గ్రహణ్యాదీన్ యకృత్కామాశ్రయాన్ గదాన్ ॥25॥

అకాల నిద్ర, జాగరణం (ఎక్కువసేపు నిద్రమేల్కొనుట) మొదలగువాటితో ఇది కలుషితమై నొప్పి, ప్రేగులు సాగుట, అతివిరోచనములు, కాలేయమునకు, ఊపిరితిత్తులకు సంబంధించిన రోగములు సంభవిస్తాయి.

అపానో రూక్షగుర్వన్న వేగాఘాతాతివాహనైః ।
యానాయాన సముత్థాన చఙ్క్రమైశ్చాతిసేవితైః ॥26॥

కుపితః కురుతే వేగాన్ కృచ్ఛ్రాన్ పక్వాశయాశ్రయాన్ ।
మూత్రశుక్ర ప్రదోషార్శో గుదభ్రంశాదికాన్ బహూన్ ॥27॥

నాలుగవ రకమైన అపానవాయువు ముతక, బరువైన అన్నం తినుట వలన, బలంగా దెబ్బతగులుట వలన, ప్రకృతి సహజమైన మలపదార్థవిసర్జనను అణగద్రొక్కుట, ఎక్కువగా ప్రయాణములు చేయుట, పైకి లేచుట, చుట్టు అధికంగా తిరుగుట మొదలగు వాటివలన ప్రేరేపించబడి జీర్ణకోశమునందలి అవయవములందు వాటి స్థానములందు అవకతవకలను సృష్టిస్తుంది. మూత్రమునందు, వీర్యమునందు దోషములు, మొలలు, పురీషనాళం దాని స్థానం నుండి జారుట, ఇతర స్థానములందు అవయవములు జారుట జరుగుతుంది.

సర్వాఙ్గమాతతం సామ తన్ద్రా స్తైమిత్యగౌరవైః ।
స్నిగ్ధత్వాద్ బోధకాలస్య శైత్య శోథాగ్నిహానయః ॥28॥

కణ్డూ రుక్షాతి నాశేన తద్విధోపశమేన చ ।
ముక్తి విద్యాన్నిరామం తం తన్ద్రాదీనాం విపర్యయాన్ ॥29॥

అలసట, గరుకుతనం, బరువు వలన 'సామ' (జీర్ణం కాని జిగట పదార్థం) అవయవములంతట తిరుగుతుంది. నిగనిగలాడుట వలన బద్ధకం, వాపు, చెడిన జీర్ణవ్యవస్థ మొదలగు అవకతవకలు సంభవిస్తాయి.

దురద పుట్టుటకు కారణం గరుకుతనం, ఉపశమనం కలుగజేసే తీరు తెలుస్తుంది. 'నిరామ' (జిగురు లేక పోవుట) అలసట లేక పోవుటను బట్టి తెలుస్తుంది.

వాయో రావరణం వాతో బహుభేదం ప్రచక్షతే ।
పిత్తలింగావృతే దాహతృష్ణా శూలం భ్రమస్తతః ॥
కటుకోష్ణామ్లలవణై ర్విదాహాశీతి కామతా ॥30॥

వాయువును కప్పి వేసేవి అనేక విషయములు కలవు. ఇది పిత్తం, దాని లక్షణములచే కప్పబడుతుంది. దీని వలన వచ్చే వ్యాధులు మండుతున్నట్టు వుండుట, స్పృహ, దాహం, నొప్పి, తలతిరుగుట, దృష్టిలో చీకటి ఘాటైన, వేడి, ఆమ్ల(పుల్లని) ఉప్పని, వేయించిన ఆహారపదార్థములను, చల్లని వస్తువులను తీసికొనవలెననెడి కోరిక దీనివలన కలుగుతుంది.

శైత్యగౌరవ శూలాగ్ని కట్వాజ్యపయసోఽధికమ్ ।
లఙ్ఘ నాయాసరూక్షోష్ణ కామతా చ కఫావృతే ॥31॥

ఇది గనుక కఫం చేత కప్పబడితే దాహం, శ్రమ, కష్టం, ముతక వస్తువులను, వేడిమిని ఆతురతతో తీవ్రంగా కోరుకొంటుంది. విపరీతమైన చలి, బరువును అనుభవిస్తారు. నొప్పిగా వుంటుంది. మజ్జిగ, పాలు, ఎక్కువగా కోరుకొంటారు. ఘాటైన వస్తువులను కోరుకొంటారు.

కఫావృతేఙ్గమర్థః స్యాద్ధృల్లాసోగురుతాఽరుచిః ।
రక్తావృతే సదాహార్తి స్త్వజ్ మాంసాశ్రయజా భృశమ్ ॥32॥

వాయువు గనక కఫం చేత కప్పబడితే, అవయవములమీద ఒత్తిడి, నెమ్మది లేకుండట(కలత), బరువు, ఆహారం రుచించకపోవుట, ఇటువంటి అస్థవ్యస్థములు జరుగుతాయి. వాయువు రక్తంచే కప్పబడినపుడు విపరీతమైన నొప్పి, చర్మం మాంసమునందు మండుతున్నట్లు అనిపించుట కలుగుతుంది.

భవేత్సరాగః శ్వయథు ర్జాయన్తే మణ్డలాని చ ।
శోథో మాంసేన కఠినో హృల్లాస పిటకాస్తథా ॥33॥

గుండ్రని పుట్టలవలె ఎర్రని వాపు కనబడుతుంది. ఈ వాపు చాల గట్టిగా మాంసంతో కూడివుంటుంది. కలత, పొక్కులు కూడా పొడచూపుతాయి.

చలలగ్నో మృదుః శీతః శోథో గాత్రేషు రోచకః ।
ఆఢ్యవాత ఇవ జ్ఞేయః స కృచ్ఛ్రో మేదసావృతః ॥34॥

వాయువుగనుక కొవ్వుచేత కప్పబడితే దీనిని 'ఆఢ్యవాతం' అంటారు. దీనివలన పుట్టిన వాపును నయం చేయుట కష్టం. ఇది ఇటునటు కదలదు లేదా ఒకే చోట స్థిరంగా వుండదు. ముట్టుకొనుటకు మృదువుగా (మెత్తగా) వుండి, చూచుటకు అందంగా వుంటుంది.

స్పర్శ ఆచ్ఛాదితేఽ త్యుష్ణః శీతలశ్చ త్వనావృతే ।
మజ్జావృతే తు విషమం జృమ్భణం పరివేష్టనమ్ ॥
శూలఞ్చ పీడ్యమానే చ పాణిభ్యాం లభతే సుఖమ్ ॥35॥

ఇది కప్పబడియున్నపుడు ముట్టుకొనుటకు వేడిగా వుంటుంది. వాయువు గనుక మజ్జతో కప్పబడితే వాపులు అపక్రమంలో పెరుగుతాయి. చుట్టు ప్రక్కల పొక్కులు వస్తాయి. రోగి దానిని చేతితో రుద్దుకొని సుఖమును అనుభవిస్తాడు. రుద్దుకొననిచో నొప్పిగా వుంటుంది.

శుక్రా వృతే తు శోథే వై చాతి వేగో న విద్యతే ।
భుక్తే కుక్షౌ రుజా జీర్ణే నివృత్తి ర్భవతి ధ్రువమ్ ॥36॥

వాయువు వీర్యంచేత కప్పబడినపుడు వాపునందు వేగం గాని, ఒత్తిడి గాని ఉండదు. మనం లోపలికి తీసికొనిన ఆహారం జీర్ణం అయితే మనకు తప్పక కొంత ఉపశమనం కలుగుతుంది.

మూత్ర ప్రవృత్తి రాధ్మానం వస్తే ర్మూత్రావృతే భవేత్ ।
ఛిద్రావృతే విబన్ధోఽ థ స్వస్థానం పరికృన్తతి ॥37॥

వాయువుగనుక మూత్రంచే కప్పబడితే మూత్రాశయం ఉబ్బి మూత్రం విసర్జింపబడుతుంది. కన్నముల వలన వాయువు కప్పబడితే అక్కడ అదమబడి దాని స్థానంలో పగిలిపోతుంది.

పతత్యాశు జ్వరాక్రాన్తో భుక్తం చ లభతే నరః ।
సకృత్పీడితమన్నేన దుష్టం శుక్రం చితా త్సృజేత్ ॥38॥

రోగి జ్వరం వచ్చి పడిపోతాడు. తీసికొనిన ఆహారం ఒకచోట చేరుతుంది. కలుషితమైన (చెడు) వీర్యం తీసికొనిన ఆహారం చేత మరింత కలుషితం చేయబడి నెమ్మదిగా బయటకు వెడలుతుంది.

సర్వధా త్వా వృతే వాయౌ శ్రోణివఙ్క్షణపృష్ఠరుక్ ।
విలోమే మారుతే చైవ హృదయం పరిపీడ్యతే ॥39॥

వాయువు గనుక అన్ని ధాతువులచేత (సప్తధాతువులు) కప్పబడితే పిరుదులయందు నొప్పి, తొడల సంధుల యందు, వీపునందు నొప్పి వుంటుంది. వాయువు వ్యతిరేకదిశయందు ప్రయాణం చేస్తే గుండెను దెబ్బతీస్తుంది. అనగా బాగా నొప్పితో బాధపెట్టుతుంది.

భ్రమో మూర్ఛా రుజా దాహః పిత్తేన ప్రాణ ఆవృతే ।
రుజా తన్ద్రా స్వరభ్రంశో దాహో వ్యానే తు సర్వశః ॥40॥

ప్రాణవాయువు పిత్తంచే కప్పబడినపుడు వచ్చు అస్థవ్యస్థములు తల తిరుగుట, మూర్ఛ, నొప్పి, మండుతున్నట్లు అనిపించుట కలుగుతాయి.

క్రమోఽఙ్గ చేష్టా భఙ్గశ్చ సన్తాపః సహవేదనః ।
సమాన ఊష్మోపహతిః సస్వేదోపరతిః సుతృట్ ॥41॥

సమానవాయువు పిత్తంచే కప్పబడిన అలసట, అవయవముల కార్యకలాపములకు ఆటంకం ఏర్పడుతుంది. దేనియందు ఇష్టం లేకుండుట, దాహం మొదలగునవి బయటపడతాయి.

దాహశ్చ స్యాదపానే తు మలే హారిద్రవర్ణతా ।
రజో వృద్ధి స్తాపనశ్చ తథా చానాహ మోహనమ్ ॥42॥

అపానవాయువు పిత్తంచే కప్పబడినపుడు వచ్చే అపక్రమములు మండుతున్నట్లుండుట, మలపదార్థం పసుపు పచ్చగా వుండుట, కామం ఎక్కువగుట, వేడి, వాచిన మూత్రాశయం నుండి మూత్రం విసర్జించుట ఇవియన్నియు సంభవిస్తాయి.

శ్లేష్మణా ప్రావృతే ప్రాణే నాదః స్రోతోఽవరోధనమ్ ।
ష్ఠీవనం చైవ సస్వేద శ్వాస నిఃశ్వాస సంగ్రహః ॥43॥

ఉదానే గురుగాత్ర త్వమరుచిర్వాక్ స్వరగ్రహః ।
బలవర్ణ ప్రణాశశ్చ వ్యానే పర్వాస్థి సంగ్రహః ॥44॥

ఉద్దానవాయువు కఫం చేత కప్పబడితే వచ్చే బాధ అవయవములన్నియు బరువుగా వుండుట, ఆహారం రుచించకపోవుట, మాట రాకపోవుట మరియు స్వరం తగ్గుట కలుగుతాయి. వ్యానం కఫం చేత కప్పబడినపుడు బలహీనత, రంగుమారుట, కీళ్ళవద్దనున్న ఎముకలు నొక్కుకు పోవుట,(అదమబడుట) మొదలగునవి వస్తాయి. ప్రాణవాయువు కఫంచే కప్పబడినపుడు దూరంగా ఉరుముతున్నట్లు శబ్దము నాళములందు ఆటంకం, ఎక్కువగానోటి యందు చొంగ కార్చుట, చెమట, ఉచ్ఛ్వాస నిశ్వాసములు కష్టం అగుట (గాలి పీల్చుట వదలుట) ఇవి అన్నియు సంభవిస్తాయి.

గురుతాఙ్గేషు సర్వేషు స్థూలత్వాఙ్గాగతం భృశమ్ ।
సమానే ఽతిక్రియాజ్ఞత్వమస్వేదో మన్దవహ్నితా ॥45॥

సమానవాయువు కఫంచే కప్పబడినపుడు అవయవములందు బరువు, లావెక్కుట, అనేక కార్యకలాపములు ఆగిపోవుట, చెమట పట్టకుండుట, మరియు జీర్ణశక్తి క్షీణించుట జరుగుతాయి.

అపానే సకఫం మూత్రం శకృతః స్యాత్ ప్రవర్తనమ్ ।
ఇతి ద్వావింశతి విధం వాతరక్తామయం విదుః ॥46॥

అపానవాయువు కఫం చేత ఆవరించబడినపుడు జిగురు వంటి పదార్థములు మలమూత్రములద్వారా విసర్జింపబడుట జరుగుతుంది. ఇట్లు వాత రక్తరోగములు ఇరువది రెండు రకములుగా చెప్పబడ్డాయి.

ప్రాణాదయస్తథాన్యోఽన్యం సమాక్రాన్తా యథాక్రమమ్ ।
సర్వేఽపి వింశతి విధం విద్యాదావరణఞ్చ యత్ ॥47॥

ప్రతి అయిదు రకముల వాయువులు మిగతా నాలుగు రకముల వాయువులచే కప్పబడతాయి. ఈ విధంగా ఇరువది రకముల వేర్వేరు లక్షణములు తెలుస్తున్నాయి.

హృల్లాసోచ్ఛ్వాస సంరోధః ప్రతిశ్యామః శిరోగ్రహః ।
హృద్రోగో ముఖశోషశ్చ ప్రాణేనాపాన ఆవృతే ॥48॥

ప్రాణవాయువు చేత అపానవాయువు కప్పబడినపుడు వచ్చే బాధలు అశాంతి, శ్వాసకృచ్ఛ్రం, చలి, తలనొప్పి, గుండె అదరుట(దడదడ కొట్టుకొనుట), నోరుఎండుట అనునవి.

ఉదానేనావృతే ప్రాణే భవేద్ధి బలసంక్షయః ।
విచారణేన విభజేత్సర్వమావరణం భిషక్ ॥49॥

ప్రాణవాయువు ఉదానవాయువుచేత కప్పబడినపుడు బలహీనత ఏర్పడుతుంది. ఇతర ఆవరణములన్నింటినీ వైద్యుడు క్షుణ్ణంగా పరిశీలించి, అర్థం చేసికోవాలి.

స్థానాన్యపేక్ష్య వాతానాం వృద్ధిర్హానిశ్చ కర్మణామ్ ।
ప్రాణాదీనాఞ్చ పఞ్చానాం పిత్తమావరణం మిథః ॥50॥

వాయువు యొక్క హెచ్చుతగ్గులు వాటివాటి స్థానములను బట్టి వుంటాయి. అయిదు ప్రాణవాయువులను పిత్తం కప్పివేస్తుంది. పరస్పరం కప్పివేస్తుంది.

పిత్తాదీనామావసతి ర్మిశ్రాణాం మిశ్రితైశ్చ తైః ।
మిశ్రైః పిత్తాదిభిస్తద్వ న్మిశ్రాణ్యపి త్వనేకధా ॥51॥

పిత్తం ఇతర దోషములు అన్నీకలిసివున్నపుడు ప్రాణవాయువుతో కలసి స్థానమును ఏర్పరచుకొంటుంది. ఇతర దోషములతో స్థానమును ఏర్పరచుకొంటుంది. అటువంటి పిత్తం యొక్క కలయికలు చాలా వున్నాయి.

తాం లక్షయేదవహితో యథా స్వలక్షణోదయాత్ ।
శనైః శనైశ్చోపశయం దృఢానపి ముహుర్ముహుః ॥52॥

వైద్యుడు జాగ్రత్తగా వీటినన్నింటిని పరిశీలించి, వాటి లక్షణములను గుర్తించాలి. అవి మెల్లమెల్లగా ఉపశమిస్తాయి. గట్టిగా వున్నవి కుడా ఒకసారి వచ్చిన తరువాత మరల మరల వస్తాయి.

విశేషాజ్జీవితం ప్రాణ ఉదానో బలముచ్యతే ।
స్యాత్తయోః వేదనాద్ధానిరాయుషఞ్చ బలస్య చ ॥53॥

జీవితం, ఆయుర్దాయం ప్రాణవాయువు మీద ఆధారపడివుంటుంది. బలం అనునది, ఉదానవాయువు మీద ఆధారపడివుంటుంది. ఈ రెండును ఎదుర్కొనబడినచో జీవితం ముగియుట, బలం నశించుట జరుగుతుంది.

ఆవృతా వాయవో జ్ఞాతా జ్ఞాతా వా స్థానవిచ్యుతాః ।
ప్రయత్నేనాపి దుఃసాధ్యా భవేయుర్వాஉనుపద్రవాః ॥54॥

వాయువులు వాటిని కప్పిపుచ్చేవాటిచే ఆవలింపబడినా లేక వాటి వాటి స్థానమునుండి తొలగినా నయం కానటువంటి జబ్బులను కూడా కొంత ప్రయత్నం చేసి హానికరం కాకుండా చేయవచ్చును.

విద్రధి ప్లీహహృద్రోగగుల్మాగ్ని సదనాదయః ।
భవన్త్యుపద్రవాస్తేషా మావృతానాముపేక్షయా ॥55॥

ఈ వాయువులను విస్మరించుటవలన ఇవి కప్పబడినపుడు ఈ క్రింది అపక్రమములు సంభవిస్తాయి. చీముతో కూడిన పుండ్లు, ప్రేగులు సాగుట, గుండె దడదడకొట్టుకొనుట (అదురుట), కణితెలు, జీర్ణశక్తి క్షీణించుట మొదలగునవి సంభవిస్తాయి.

నిదానం సుశ్రుతమయా ఆత్రేయోక్తం సమీరితమ్ ।
సర్వరోగవివేకాయ నరాస్యాయుః ప్రవృద్ధయే ॥56॥

ఓ సుశ్రుతా! వివిధ రోగముల యొక్క రోగనిర్ణయశాస్త్రమును ఆత్రేయ మహర్షి వివరించిన రీతిన నేను నీకు తెలిపాను. దీనివలన ఆ యా రోగములను నిర్ణయించుటకు, వాటిని నయం చేయుటకు తగిన జ్ఞానమును పొంది, తద్వారా మానవుని ఆయుర్దాయమును వృద్ధిపొందించవచ్చును.

ఏవం విజ్ఞాయ రోగాదీం శ్చికిత్సా మథవా చరేత్ ।
త్రిఫలా సర్వరోగఘ్నీ మధ్వాజ్యగుడసంయుతా ॥57॥

ఈ విధంగా వేర్వేరు రోగములను కనిపెట్టి చికిత్సచేయుటకు వైద్యుడు ముందుకు సాగాలి. ఉసిరికాయ (త్రిఫల) సర్వరోగవారిణి. దీనిని తేనె, నెయ్యి, బెల్లంతో కలిపి వాడిన అన్ని రోగములు నశిస్తాయి.

సవ్యోషా త్రిఫలా వాపి సర్వరోగ ప్రమర్దినీ ।
శతావరీ గుడూచ్యగ్ని విడఙ్గేన యుతాథవా ॥58॥

త్రిఫలమును వ్యోష, శత్వారీ, గుడూచి, అగ్నివిడఙ్గమనే వాటితో సేవిస్తే వ్యాధులన్నియు తొలగిపోతాయి.

శతావరీ గుడూ చ్యగ్నిః శుణ్ఠీ మూషలికా బలా ।
పునర్నవా చ బృహతీ నిర్గుణ్డీ నిమ్బపత్రకమ్ ॥59॥

భృఙ్గరాజ శ్చామలకం వాసకతద్రసేన వా ।
భావితా త్రిఫలా సప్తవారమేక మథాపి వా ॥60॥


శతావరి, గుడూచి, అగ్ని,శౌణ్ఠి, ముషలిక, బల, పునర్నవ, బృహతి, నిర్గుణ్డి, నిమ్బపత్రమనునవి మరియు భృంగరాజం, ఆమలకం మరియు వాసక వీటినన్నిటిని వాసకరసము నందు నానబెట్టి, త్రిఫలరసంతో కలిపి, ఏడు సార్లు గాని ఒకసారి గాని పరిశుభ్రం చేయాలి.

పూర్వోక్తశ్చ యథా లాభం యుక్తా శ్చూర్ణశ్చ మోదకః ।
వటికా ఘృత తైలం వా కషాయః శోషరోగనుత్ ॥
పలం పలార్ధకం వాపి కర్షం కర్షార్ధమేవ వా ॥61॥

పైన తెలిపిన మందును చూర్ణం రూపంలోను, గోళీలు రూపంలోను లేక బిళ్ళల రూపంలోను వాడవచ్చును. నేతితో లేక నూనెలో ముంచి లేక కషాయంతోను తయారుచేయవచ్చును. ఈ మందు ప్రతిరోగం నయం చేస్తుంది. ప్రత్యేకంగా కృశించుటను అరికట్టుతుంది. దీనికి పరిమాణం (డోసు) ఒక పలం లేక సగం ఫలం, ఒక కర్షలేక సగం కర్షతూకంలో తీసికోవాలి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే వాతరక్తనిదానం నామ సప్తషష్ట్యధిక శతతమోஉధ్యాయః ॥167॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు వాతరక్తనిదానం అనే పేరుగల నూట అరవైఏడవ అధ్యాయం సమాప్తం.



అష్టషష్ట్యధిక శతతమోऽధ్యాయః - నూటఅరవై ఎనిమిదవ అధ్యాయం

వైద్యకశాస్త్రపరిభాషానిదానమ్ - వైద్యకశాస్త్రపరిభాష

ధన్వన్తరి రువాచ - ధన్వన్తరి పలికాడు.

సర్వరోగహరం సిద్ధం యోగసారం వదామ్యహమ్ ।
శృణు సుశ్రుత సంక్షేపాత్ప్రాణినాం జీవహేతవే ॥1॥

ఓ సుశ్రుతా! సర్వరోగములను హరించివేసే మందుల మిశ్రమములను నేను నీకు సంక్షేపంగా వివరిస్తాను. ఇది సమస్తజీవుల దీర్ఘ ఆయుర్దాయమునకు ఉపయోగపడుతుంది.

కషాయకటు తిక్తామ్లరూక్షాహారాది భోజనాత్ ।
చిన్తావ్యవాయ వ్యాయామ భయశోక ప్రజాగరాత్ ॥2॥

ఉచ్చైర్భాషాతి భారాచ్చ కర్మయోగాతి కర్షణాత్ ।
వాయుః కుప్యతి పర్జన్యే జీర్ణాన్నే దినసంక్షయే ॥3॥

ఒగరైన, ఘాటైన, చేదుగావుండే ఆమ్లం లేక వేయించిన ఆహారపదార్థమును లోపలికి తీసికొనుటవలన, ఆందోళన, సక్రమంగా లేని సంభోగం లేక మైథున ప్రక్రియ, శారీరక అలసట, భయం, దుఃఖం, రాత్రిళ్ళు ఎక్కువసేపు మేల్కొనుట, బిగ్గరగా మాట్లాడుట, ఎక్కువ బరువైన వస్తువులను మోయుట, అనవసరపుశ్రమ, గట్టిగా లాగుట వీటివలన వాయువు ప్రేరేపింపబడి వర్షాకాలమునందు ఆహారము జీర్ణమయిన పిమ్మట లేక సాయం సమయమునందు కష్టములను కలిగిస్తుంది.

ఉష్ణామ్ల లవణ క్షారకటుకాజీర్ణ భోజనాత్ ।
తీక్ష్ణాతపాగ్ని సన్తాపమద్యక్రోధ నిషేవణాత్ ॥4॥

విదాహకాలే భుక్తస్య మధ్యాహ్నే జలదాత్యయే ।
గ్రీష్మకాలేऽర్ధ రాత్రేऽపి పిత్తం కుప్యతి దేహినః ॥5॥

పుల్లగా, ఉప్పగా, కారంగా, ఘాటుగా ఉండే వేడి ఆహారపదార్థములను లోపలికి సేవించుటవలన, పూర్తిగా అరగకుండానే మరల ఆహారం తీసికొనుటవలన, సూర్యరశ్మికి ఎదురుగా వుండుట, నిప్పు దగ్గర వెచ్చగా కాచుకొనుట, మద్యపానీయములను సేవించుట (త్రాగుట), మరియు కోపం వీటి వలన పిత్తం ప్రేరేపించబడుతుంది. ఆహారం జీర్ణావస్థలో వున్నప్పుడు, మధ్యాహ్నం, వర్షాకాలం తరువాత, వేసవికాలంలో మరియు అర్ధరాత్రివేళ ఈ విధంగా జరుగుతుంది.

స్వాద్వమ్ల లవణా స్నిగ్ధగురుశీతాతి భోజనాత్ ।
నవాన్న పిచ్ఛిలానూపమాంసాది సేవనాదపి ॥6॥

అవ్యాయామ దివా స్వప్నశయ్యాసన సుఖాదిభిః ।
కఫ ప్రదోషో భుక్తే చ వసన్తే న ప్రకుప్యతి ॥7॥

తియ్యని పదార్థములు, పులుపు, ఉప్పని, క్రొవ్వు పదార్థములు, బరువైన చల్లని ఆహారపదార్థములు తీసికొనుట, క్రొత్తగా పండిన బియ్యం, బురదనేలలయందు తిరిగే (నివసించు) జంతువుల యొక్క మాంసం, నున్నని పదార్థములు, తగినంత వ్యాయామం లేకుండుట, పగలు పడుకొనుట, అతిసుకుమారమైన తేలికగా వుండే అలవాట్లు (పడుకొనుట, కూర్చొనుట కొరకు ఆసనం) వీటివలన కఫం తొందరగా ప్రేరేపించబడుతుంది. ఇదియు ఆహారం తీసికొనిన తరువాత, సందె చీకటియందు లేక వసంత ఋతువునందు బయటపడుతుంది.

దేహపారుష్యసంకోచ తోద విష్టమ్భకాదయః ।
తథా చ సుప్తతా రోమహర్ష స్తమ్భన శోషణమ్ ॥8॥

శ్యామత్వమఙ్గ విశ్లేషబలమాయాసవర్ధనమ్ ।
వాయో ర్లిఙ్గాని తైర్యుక్తం రోగం వాతాత్మకం వదేత్ ॥9॥

వాయువు ప్రకోపించినపుడు లక్షణములు ఈ విధంగా వుంటాయి. శరీరం గరుకుగా వుండుట, అవయవములన్నియు అణిచివేయబడినట్లుండుట, పోటుతో నొప్పి, వ్యర్థ పదార్థములు పోవు మార్గమునందు ఆటంకం ఏర్పడుట, స్పృహలేకుండుట, గగుర్పాటు, కఠినత్వం, కృశించుట, ముదురు గోధుమరంగులోనికి శరీరం మారుట, అవయవములన్నియు సన్నగిల్లుట, అధికపరిశ్రమ మొదలగునవి. కావున ఈ లక్షణములు గల రోగములన్నియు వాయువు యొక్క ప్రకోపం వలన జనించినవని తెలుస్తున్నాయి.

దాహోష్మపాదసంక్లేద కోపరాగ పరిశ్రమాః ।
కట్వామ్ల శవవైగన్ధ్యస్వేద మూర్ఛాతి తృడ్ భ్రమాః ।
హారిద్రం హరితత్వఞ్చ పిత్తలిఙ్గాన్వితైర్నదః ॥10॥

మండుతున్నట్లు అనిపించుట, వేడి, పాదములు చల్లగా వుండుట, కారణం లేకుండా కోపంవచ్చుట, కామం, పరిశ్రమ, చమట, ఘాటైన, ఆమ్లపూరితమైన దుర్గంధంతో వుండుట అది శవం యొక్క వాసనవేయుట, మూర్ఛ, విదాహం, తలతిరుగుట, పసుపు మరియు ఆకుపచ్చరంగులో వుండుట, ఇవి అన్నియు మానవునిలో వుండే పిత్త లక్షణములు.

స్నిగ్ధత్వం దేహే మాధుర్యచిరకారిత్వ బన్ధనమ్ ।
స్తైమిత్య తృప్తి సఞ్జాత శోధ శీతల గౌరవమ్ ॥11॥

కణ్డూనిద్రాభియోగశ్చ లక్షణం కఫసమ్భవమ్ ।
హేతులక్షణ సంసర్గా ద్విద్యాద్ వ్యాధిం ద్విదోషజమ్ ॥12॥

శరీరం నిగనిగలాడుట, నోరు అంతా తియ్యగా వుండుట, పనులు ఆలస్యంగా చేయుట, ఆటంకం, పక్షవాతం కలిగించే తిమ్మిరి, ఎక్కువ సంతృప్తి, అధికంగా కూడబెట్టుట, వాపురోగం, చలి, బరువు, దురదగావుండుట,

అధికనిద్రతో పీడింపబడుట, ఇవి అన్నియు కఫం ప్రేరేపించుట వలన వస్తాయి. రెండు దోషముల కలయిక వచ్చిన రోగములను లక్షణముల యొక్క పోలికవలన (కలయిక) బట్టి తెలిసికోవాలి.

సర్వహేతు సముత్పన్నం త్రిలిఙ్గం సన్నిపాతికమ్ ।
దోషధాతుమలాధారో దేహినాం దేహ ఉచ్యతే ॥13॥

'సన్నిపాతజ'మను రోగమునందు అన్ని లక్షణములు కనిపిస్తాయి. ఎందువలననగా అది అన్ని దోషముల కలయికవలన వస్తుంది. ఈ దోషములన్నింటికి శరీరం ఆధారం, మూలాధారం మరియు ధాతువులకు, వ్యర్థపదార్థములకు మూలం.

తేషాం సమత్వమారోగ్యం క్షయవృద్ధ్యోర్విపర్యయః ।
వసా సృజ్ మాంసమేదోఽస్థి మజ్జా శుక్రాణి ధాతవః ॥14॥

దోషములన్నియు సమానంగా వుంటే ఆరోగ్యంగా వున్నట్లు. వాటిలో ఏదైనా పెరిగినా, తగ్గినా అనారోగ్యమును సూచిస్తుంది. కొవ్వు, రక్తము, మాంసం, మేదస్సు, ఎముక, మజ్జ, వీర్యం ఇవి ఏడు ధాతువులు.

వాతపిత్త కఫా దోషా విణ్మూత్రాద్యా మలాః స్మృతాః ।
వాయుః శీతో లఘుః సూక్ష్మః స్వరనాశీ స్థిరో బలీ ॥15॥

వాయువు, పిత్తం, కఫం అనునవి మూడు దోషములు. మలం మూత్రం మొదలగునవి మలములు, వ్యర్థపదార్థములు అంటారు. వాయువు చల్లగాను, తేలికగాను, చిన్నదిగాను, స్వరమును నశింపజేసేదిగా, బలంగా అస్థిరంగా ఉంటుంది.

పిత్తమామ్ల కటూష్ణఞ్చ పక్తశ్చ రోగకారణమ్ ।
మధురో లవణః స్నిగ్ధో గురుః శ్లేష్మాతి పిచ్ఛిలః ॥16॥

పిత్తం ఆమ్లముతో కూడినది, ఘాటైనది, వేడిగా వుండునది, పరిపక్వం కానిది, జీర్ణం కానిది రోగమునకు కారణం. కఫము తియ్యగను, ఉప్పుగను, నిగనిగలాడునదిగను, బరువుగను, జారునదిగను వుంటుంది.

గుదశ్రోణ్యాశ్రయో వాయుః పిత్తం పక్వాశయస్థితమ్ ।
కఫస్యామాశయ స్థానం కణ్ఠోవా మూర్ధనన్ధయః ॥17॥

వాయువు మలాశయమునందును, పిరుదుల యందు స్థానమేర్పరచుకొంటుంది. పిత్తం జీర్ణకోశమునందలి గుహయందుంటుంది. కఫం కడుపులో వుంటుంది. గొంతునందు పుర్రెకు సంబంధించిన కీళ్ళ(సంధులు) యందు కఫం వుంటుంది.

కటుతిక్త కషాయాశ్చ కోపయన్తి సమీకరణమ్ ।
కట్ వామ్ల లవణాః పిత్తం స్వాదూష్ణలవణాః కఫమ్ ॥18॥

ఘాటైన, చేదైన, కషాయంతో కూడిన రుచిగల పదార్థములు వాయువును ప్రేరేపిస్తాయి. ఘాటైన, పుల్లదనం, ఉప్పుదనం కల రుచితో కూడిన పదార్థములు పిత్తమును ప్రేరేపిస్తాయి. తియ్యని, వేడి, ఉప్పని పదార్థములు కఫమును ప్రేరేపిస్తాయి.

ఏత ఏవ విపర్యస్తాః శమా యేషాం ప్రయోజితాః ।
భవన్తి రోగిణాం శాన్త్యై స్వస్థానం సుఖహేతవః ॥19॥

వ్యతిరేకదిశలో వీటిని వాడితే ప్రకోపించిన దోషములను అణిచివేస్తుంది. దోషములు వాటి వాటి స్థానములకు తిరిగివచ్చి, రోగమును అణిచి, ఉపశమింపచేస్తాయి.

చక్షుష్యో మధురో జ్ఞేయో రసధాతు వివర్ధనః ।
అమ్లోత్తరో మనోహృద్యం తథా దీపనపాచనమ్ ॥20॥

తీపి రుచి, దృష్టిసామర్థ్యమును వృద్ధి చేస్తుంది. మేదస్సు నందలి స్రావములను ధాతువులను వృద్ధి చేస్తుంది. చివరిలో రుచిచూసిన ఆమ్లం ఉపశమనమును, ఆకలికలిగించేది, మరియు జీర్ణం చేసేది అవుతుంది.

దీపనో జ్వర తృష్ణా ఘ్నః స్తిక్తః శోధనశోషణః ।
పిత్తలో లేఖనః స్తమ్భీ కషాయో గ్రాహి శోషణః ॥21॥

ఆకలి కలిగించే చేదు రుచి, జ్వరాన్నీ, దాహాన్నీ తీర్చగలుగుతుంది, వదులుగా వుండుట, కృశించుట, ఒగరైన రుచి పిత్తమును ప్రేరేపిస్తాయి. అది గోకుతున్నట్లు, గరుకుగా వున్నట్లు, లోపలికి పీల్చుకొంటుంది.

రసవీర్యవిపాకానామాశ్రయం ద్రవ్యముత్తమమ్ ।
రసపాకాన్తరస్థాయి ద్రుతమ్ సర్వద్రవ్యాశ్రయం ॥22॥

రుచులకు ఆశ్రయమైన మూలికను అది పటిష్ఠముగా వుండి తరువాత వచ్చు రోగములను లేక వాటి ప్రభావమును తగ్గించగలిగినచో వాడుట మంచిది. విరుద్ధముగాని రుచిగలిగి తరువాత కూడా పనిచేయు మూలికలు అన్ని రకముల మంచి ధర్మములు కలిగివుంటాయి.

శీతోష్ణలవణం వీర్యమథవా శక్తిరిష్యతే ।
రసానాం ద్వివిధః పాకో మధురః కటురేవ చ ॥23॥

మూలిక యొక్క పటుత్వం (బలం) రెండు రకములుగా వుంటుంది. ఒకటి చల్లగా వుండుట, రెండు వేడిగా వుండుట. పాకం లేక జీర్ణంగా మారుట కూడా రెండు రకములు – ఒకటి తియ్యగా వుండుట, రెండు చేదు (ఘాటు) గా వుండుట.

భిషగ్భేషజి రోగార్త పరిచారకసంపదః ।
చికిత్సాఙ్గాని చత్వారి విపరీతా న్యసిద్ధయే ॥24॥

వైద్యుడు, మందులు, రోగి, పరిచారక బృందం (నర్సులు) ఈ నాలుగు ముఖ్యంగా చికిత్స చేయునపుడు వుండవలసినవి. వీటిలో ఏవి లోపించినా మొత్తం వ్యవస్థయే ప్రయోజనం లేకుండావుంటుంది.

దేశకాలవయో వహ్ని సామ్య ప్రకృతి భేషజమ్ ।
దేహసత్త్వ బల వ్యాధీన్ బుద్ధ్వా కర్మ సమారభేత్ ॥25॥

వైద్యుడు తనయొక్క పనిని రోగియొక్క నివాసం, ఋతువు, వయసు, జీర్ణశక్తి, భౌతికమైన శక్తి, అతని స్వభావం, తీసికోవలసిన మూలిక, దేహబలం మరియు వ్యాధి వీటినన్నిటిని బాగుగా అర్థం చేసికొని చికిత్స ప్రారంభించాలి.

సంసృష్టలక్షణోపేతో దేశః సాధారణః స్మృతః ।
బాల ఆషోడశాన్మధ్యః సప్తతే ర్వృద్ధ ఉచ్యతే ॥26॥

ఒక దేశమును సాధారణదేశం (ప్రాంతం) అంటారు. అందు అటవీ ప్రాంతం (జాంగల) మరియు బురదనేలలు (అనూపం) రెండును వుంటాయి. రోగియైన వ్యక్తి పదహారు సంవత్సరముల వరకు బాలుడు, డెబ్బది సంవత్సరములు వచ్చు వరకు మధ్య వయస్కుడు, తరువాత వృద్ధుడు.

కఫపిత్తానిలాః ప్రాయో యథాక్రమముదీరితాః ।
క్షారాగ్ని శస్త్రరహితాః క్షీణే ప్రవసతి క్రియాః ॥27॥

జీవితంలోని మూడు అవస్థలలో కఫం, వాతం, పిత్తం క్రమంగా బలపడతాయి. క్షారం, నిప్పు, శస్త్రచికిత్స తప్ప మిగతా ప్రక్రియ బలహీనులయందు వృద్ధులయందు అవలంబించవచ్చును.

కృశస్య బృంహణం కార్యం స్థూలదేహస్య కర్షణమ్ ।
రక్షణం మధ్యకాయస్య దేహ భేదాస్త్రయో మతాః ॥28॥

బక్కవానికి 'బృంహణం' (లావుగా చేయుటకు చికిత్స), లావుగా వున్నవానిని 'కర్షణమ్' (లావు తగ్గించుట), మధ్య రకంగా శరీరాకారంగలవారిని అట్లే వుంచుట, ఈ విధంగా శరీరం మూడు రకములుగా వుంటుంది.

స్థైర్య వ్యాయామ సన్తోషై ర్భోద్ధవ్యం యత్నతో బలమ్ ।
అవికారో మహోత్సాహో మహాసాహసికో నరః ॥29॥

రోగియొక్క బలమును అతనియొక్క స్థైర్యం, వ్యాయామములు, మానసిక వికాసమును బట్టి అర్థం చేసికోవాలి. ఉత్సాహవంతుడై సాహసియైన వ్యక్తి ఎటువంటి బలహీనతలు లేక దేహంలో ముడతలు కనబడనీయడు.

పానాహారాదయో యస్య విరుద్ధాః ప్రకృతేరపి ।
స్వసుఖాయోపకల్ప్యన్తే తత్సామ్యమితి కథ్యతే ॥30॥

త్రాగుట, నియమితాహారం తీసికొనుట తనయొక్క స్వభావమునకు విరుద్ధమైనప్పటికి అతనికి ఉపశమనం, సంతోషం కలిగించే వాటిని 'సామ్యం' లేక రెండవ స్వభావం అంటారు.

గర్భిణ్యాః శ్లైష్మికైర్భక్ష్యైః శ్లైష్మికో జాయతే నరః ।
వాతలైః పిత్తలైస్తద్వత్సమధాతుర్హితాశనమ్ ॥31॥

గర్భిణీ స్త్రీ కఫమును పుట్టించు ఆహారపదార్థములను సేవిస్తే పుట్టబోవు బిడ్డ కఫప్రకృతి కలిగివుంటుంది. వాయువును పుట్టించే ఆహారపదార్థములను భుజిస్తే వాయు ప్రకృతి కలిగివుంటుంది. పిత్తం కలిగించే పదార్థములను తీసికొనినచో పిత్తస్వభావం కలిగి వుంటుంది. సమతూకం గల (నియమితమైన) ఆహారమును సేవిస్తే బిడ్డ కూడా సమధాతువులతో పుడతాడు.

కృశో రూక్షోఽల్ప కేశశ్చ చలచిత్తో నరః స్థితః ।
బహువాక్యరతః స్వప్నే వాతప్రకృతికో నరః ॥32॥

వాత ప్రకృతి గల వ్యక్తి బక్కగా వుంటాడు. కఠినంగా వుంటాడు, అతి ఉల్లాసం లేక చపలత్వంతో కూడి వుంటాడు. అతనికి కొద్దిగా వెంట్రుకలుంటాయి. అతడు కలలలో కూడా ఎక్కువగా ప్రేలుతాడు (మాట్లాడుతాడు)

అకాలపలితో గౌరః ప్రస్వేదీ కోపనో బుధః ।
స్వప్నేఽపి దీప్తి మత్ప్రేక్షీ పిత్త ప్రకృతి రుచ్యతే ॥33॥

పిత్త స్వభావం కల వ్యక్తి కోపంతో వుంటాడు. పండితుడై వుంటాడు. ఎక్కువగా చెమర్చుతాడు. అతని యొక్క జుట్టు నడి వయస్సులోనే తెల్లగా మారుతుంది. అతడు తీవ్రంగా మండే వస్తువులను కలలో చూస్తాడు.

స్థిరచిత్తః స్వరః సూక్ష్మః ప్రసన్నః స్నిగ్ధమూర్ధజః ।
స్వప్నే జలశిలాలోకే శ్లేష్మ ప్రకృతికో నరః ॥34॥

కఫస్వభావం గలవ్యక్తి స్థిరమైన మనస్సుకలవాడు, తక్కువగా మాట్లాడేవాడు (తక్కువస్వరం) ఉల్లాసం కనబరుస్తాడు. అతనికి నిగనిగలాడే జుట్టు వుంటుంది. కలలందు అతడు నీటిని, కొండలను చూస్తాడు.

సమ్మిశ్రలక్షణైః జ్ఞేయో ద్విత్రిదోషాన్వయో నరః ।
దోషస్యేతర సద్భావే ఽపృథిక ప్రకృతిః స్మృతిః ॥35॥

ఒక వ్యక్తి గనుక రెండు లేక మూడు దోషలక్షణములను ప్రదర్శిస్తే అతనిని మిశ్రమ స్వభావం కలవానిగా నిర్ణయించాలి. విశేషలక్షణములు విశేషదోషమును బట్టి వుంటాయి.

మన్దస్తీక్ష్ణోఽథ విషమః సమశ్చేతి చతుర్విధాః ।
కఫ పిత్తానిలాధిక్యాత్త త్సామ్యాజ్జాఠరోఽనలః ॥36॥

కఫం, వాయువు, పిత్తం ప్రకోపిస్తే జీర్ణశక్తి మందగిస్తుంది. తీవ్రంగా వుంటుంది. లేదా క్రమంగా వుండదు లేదా సాధారణంగా వుంటుంది. అసమతూకంలో వున్నను పై విధంగా వుంటుంది.

సమస్య పాలనం కార్యం విషమే వాత నిగ్రహః ।
తీక్ష్ణే పిత్త ప్రతీకారో మన్దే శ్లేష్మ విశోధనమ్ ॥37॥

సాధారణ పరిస్థితిని కాపాడాలి. క్రమంగా లేనిదానిని వాయువును అణచివేసి నయం చేయాలి. తీవ్రమైన దానిని పిత్తమునకు విరుగుడు అయిన వాటిని వాడి నయం చేయాలి. మందగించిన వానిని శ్లేష్మం తొలగించి నయం చేయాలి.

ప్రభవః సర్వరోగాణామజీర్ణఞ్చాగ్నినాశనమ్ ।
ఆమామ్ల రస విష్టమ్భ లక్షణం తచ్చతుర్విధమ్ ॥38॥

జఠరాగ్ని మందగించుటవలన అజీర్ణం కలిగి, అది అనేక రోగములకు మూల కారణమవుతుంది. అజీర్ణం నాలుగు రకములు ఆమం, ఆమ్లం, రసం, విష్టమ్భం.

ఆమాద్విసూచికాచైవ హృదాలస్యాదయస్తథా ।
వచాలవణతోయేన ఛర్దనం తత్ర కారయేత్ ॥39॥

'ఆమ' అను పేరుగల అజీర్ణము నందు కలరా, గుండెకొట్టుకొను వేగం తగ్గుట మొదలగునవి వస్తాయి. దీనికి విరుగుడు 'వచ' అను మూలికను నీటిలో కడిగి, ఆ కడుగుతో వాంతి కలుగునట్లు చేసి, కక్కించాలి.

శుక్రాభావో భ్రమో మూర్ఛా తర్షోఽమ్లాత్సంప్రవర్తతే ।
అపక్వం తత్ర శీతామ్బు పానం వాతినిషేవణమ్ ॥40॥

ఆమ్లం వలన వచ్చు తారుమారులు, వీర్యస్ఖలనం (స్రవించుట) చేయుట, తలతిరుగుట, మూర్ఛతో పడిపోవుట, అధికదాహం ఇవి కనబడతాయి. దీనికి విరుగుడు మరగని నీరు, చల్లని నీరు త్రాగుట మరియు చల్లని గాలిని పీల్చుట.

గాత్ర భఙ్గశిరోజాడ్య భక్త ద్వేషాదయో రసాత్ ।
తస్మిన్స్వాపో దివా కార్యో లఙ్ఘనం వా విసర్జయేత్ ॥41॥

రసమునకు సంబంధించిన అజీర్తి యందు (మేదస్సునందలి స్థానములు పాడగుట) అవయవములందు విరిగినట్లు నొప్పి, తలయందు మందతనం, ఆహారమునందు అయిష్టత, దీనికి విరుగుడుగా పగలు పూర్తి నీరు త్రాగుట మానేయాలి.

శూలగుల్మ చ విణ్మూత్రస్తమ్భ విష్టమ్భ సూచకా ।
విధేయం స్వేదనం తత్ర పానీయం లవణోదకమ్ ॥42॥

విపరీతమైన నొప్పి, సాగినటువంటి ప్రేగులు 'విష్కంభం' అను అజీర్తికి చిహ్నం. దీనివలన మలమూత్రములు అణిచివేయబడతాయి. ఈ సమస్యయందు చెమట పుట్టించే మందులు త్రాగుటకు ఉప్పునీరు విరుగుడుగా పనిచేస్తాయి.

ఆమమమ్లఞ్చ విష్టబ్ధం కఫపిత్తానిలైః క్రమాత్ ।
ఆలిప్య జఠరం ప్రాజ్ఞో హిఙ్గు త్ర్యూషణసైన్ధవైః ॥43॥

దివాస్వప్నం ప్రకుర్వీత సర్వా జీర్ణవినాశనమ్ ।
అహితన్నై రోగరాశిరహితార్థం తస్త్యజేత్ ॥44॥

ఆమం, ఆమ్లం మరియు విష్టమ్భ (విష్టబ్ధ)మను అజీర్తులు క్రమంగా కఫం, వాతం, పిత్తంల వలన కలుగుతాయి. బుద్ధిమంతుడు వీటిలో ఏఒక్కదానిచే పీడింపబడినను ఇంగువ, సొంఠి, ఉప్పు ముద్ద చేసి పొట్టచుట్టూ రుద్దాలి. అప్పుడు పగలు ఒక కునుకు తీయాలి. అన్నిరకముల అజీర్తులు తొలిగిపోతాయి (మాయమవుతాయి). రోగకరమైన వస్తువులను వాడుటవలన జబ్బులు వస్తాయి. అందుచే రోగకరవస్తువులను వదలిపెట్టాలి.

ఉష్ణామ్బు వానుపానఞ్చ మాక్షి కైః పాచనం భవేత్ ।
కరీర దధి మత్స్యైశ్చ ప్రాయః క్షీరం విరుధ్యతే ॥45॥

తేనెను తీసికొనిన తరువాత వేడినీరు త్రాగితే ఆహారం మంచిగా జీర్ణం అవుతుంది. వెదురు చిగుళ్ళు, పెరుగు, చేప వీటిని పాలతో తీసికొనరాదు. వాటితో పాలకు సరిపడదు.

బిల్వః శోణా చ గమ్భారీ పాటలా గణికారికా ।
దీపనం కఫవాతఘ్నం పఞ్చమూలమిదం మహత్ ॥46॥

పెద్దవయిన అయిదు మూలికల వేర్లు బిల్వం, శోణ, గమ్భారి, పాటల గణికారిక. ఇవి ఆకలి పుట్టిస్తాయి. మరియు కఫమును, వాయువును పారద్రోలతాయి.

శాలపర్ణీ పృశ్నిపర్ణీ బృహతీద్వయ గోక్షురైః ।
వాత పిత్తహరం వృష్యం కనీయః పఞ్చమూలకమ్ ॥47॥

చిన్న పంచమూలమైన మూలికలు శాలపర్ణి, పృశ్నిపర్ణి, రెండు రకముల బృహతి, మరియు గోక్షుర అనునవి. అవి అధికంగా వున్న వాయువును, పిత్తమును హరిస్తాయి. వాటి లక్షణం లైంగికంగా ఉత్తేజపరుచుట.

ఉభయం దశమూలం స్యాత్సన్నిపాతజ్వరాపహమ్ ।
కాసే శ్వాసే చ తన్ద్రాయాం పార్శ్వశూలే చ శామ్యతే ॥48॥

ఈ రెండు వర్గములను కలిపి 'దశమూల' మూలికలంటారు. సన్నిపాతమునకు సంబంధించిన అన్ని రకముల జ్వరములను ఇవి నయం చేస్తాయి. అవి దగ్గుకు, ఆస్మాకు, నిద్రమత్తునకు, ప్రక్క నొప్పులకు బాగుగా పనిచేస్తాయి.

ఏతైస్తైలాని సర్పిషి ప్రలేపాన్యలకాం జయేత్ ।
కాద్యాచ్చతుర్గుణం వారి పాదస్థం స్యాచ్చతుర్గుణమ్ ॥49॥

స్నేహఞ్చ తత్సమం క్షీరం కల్కిశ్చ స్నేహపాదకః ।
సంవర్తి తౌషధైః పాకో బస్తౌపానే భవేత్సమః ॥
ఖరోఽభ్యఙ్గే మృదుర్నస్యే పాకోఽపి సంప్రకల్పయేత్ ॥50॥

ఔషధములతో తయారుచేసిన నూనెలు, నెయ్యి, మెత్తటి ముద్దలు ఇవి 'అలక' అను రోగములను నయం జేయుటకు బాగుగా పనిచేస్తాయి. మూలికలన్నిటిని నాలుగు రెట్లు నీటితో మరగబెట్టి, నాలుగవ వంతు వరకు తగ్గించాలి. దీనికి నాలుగు రెట్లు వెన్న లేక నూనె మరియు అంతే పరిమాణంలో పాలు కలపాలి. వచ్చిన కల్కం లేక పొడి నూనె లేక వెన్నలో నాలుగవ వంతు వుండాలి. ఔషధంతో కూడిన ఈవెన్న బాగుగా వండినది మూత్రాశయము నందు ఏర్పడు ఇబ్బందులను తొలగించుటకు మంచి ఔషధం. గట్టిగా వుండే పొడిని శరీరమంతయును పూసుకొనవచ్చును. మెత్తని రేణువులను తుమ్ములు వచ్చుటకు నశ్యం వలె వాడుతారు.

స్థూలదేహేన్ద్రియాశ్చిన్త్యా ప్రకృతిర్యాత్వధిష్ఠితా ।
ఆరోగ్యమతి తం విద్యా దాయుష్మన్తముపాచరేత్ ॥51॥

అధికమైన (లావైన) శరీరం మరియు జ్ఞానేంద్రియములు వీటిని గురించి బాగుగా యోచించాలి. అవి గనుక సరిగా పనిచేస్తే ఆరోగ్యం బాగుగా వున్నట్లు తెలుస్తుంది. దీర్ఘ ఆయుర్దాయమును కోరువ్యక్తి వీటిని జాగ్రత్తగా చూసుకోవాలి.

యో గృహ్ణతీన్ద్రియై రర్థాన్విపరీతాన్స మృత్యుభాక్ ।
భిషజ్ మిత్ర గురుద్వేషీ ప్రియారతిశ్చ యో భవేత్ ॥52॥

ఏ వ్యక్తి యొక్క జ్ఞానేంద్రియములు పెడద్రోవను పట్టునో అతడు మృత్యుద్వారమునకు వేగంగా చేరుతాడు. వైద్యుని, స్నేహితులను, పెద్దలను అసహ్యించుకొనే వ్యక్తి దానికి తగిన విధంగా శిక్ష పొందుతాడు.

గుల్ఫజానులలాటఞ్చ హనుర్గణ్డస్తథైవ చ ।
భ్రష్టం స్థానచ్యుతం యస్య స జహాత్యచిరాదసూన్ ॥53॥

కాలిమడమ యొక్క ఎముకలు, మోకాళ్ళు, నుదురు, దవడ ఎముకలు, బుగ్గ ఎముకలు నశించిననూ, వాటి ప్రదేశమునుండి కదిలిననూ తొందరలోనే చనిపోతాడు.

వామాక్షిమజ్జనం జిహ్వా శ్యామా నాసా వికారిణీ ।
కృష్ణౌ స్థానచ్యుతౌ చోష్ఠౌ కృష్ణాస్యం యస్య తం త్యజేత్ ॥54॥

ఎడమకన్ను గుంటలో వున్నట్లుండుట, నల్లని నాలుక, అందవికారమైన ముక్కు, నల్లని పెదవులు, వాటి స్థానం నుండి (జరిగిన) జారిన పెదవులు, నల్లగా మారిన ముఖం ఇవి అన్నియు మృత్యువు (మరణమునకు)నకు చిహ్నాములు. అందుచే అటువంటి రోగులను వదలివేయాలి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే వైద్యకశాస్త్రపరిభాషనిదానం నామ అష్టషష్ట్యధిక శతతమోఽధ్యాయః ॥168॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు వైద్యకశాస్త్రపరిభాష అనే పేరుగల నూట అరవైఎనిమిదవ అధ్యాయం సమాప్తం.

ఏకోనసప్తత్యధిక శతతమోஉధ్యాయః – నూటఅరవై తొమ్మిదవ అధ్యాయం

అనుపానాది విధికథనమ్ – అనుపానాది విధికథనం

ధన్వన్తరి రువాచ – ధన్వన్తరి పలికాడు.

హితాహితవివేకాయ అనుపానవిధిం వదే ।
రక్తశాలి త్రిదోషఘ్నం తృషామేదో నివారకమ్ ॥1॥

ఆహారం పానీయములు తీసికొనునపుడు హితం, అహితం తెలియడానికై అనుపాన విధిని వివరిస్తాను. ఆహారంతో తీసికొనే అన్నం గురించి తెలిపెదను. ఎర్రని (ధాన్యం) వడ్లు అధికంగా వున్న మూడు దోషములను తొలగిస్తాయి. అవి దాహమును తీర్చి, క్రొవ్వును తగ్గిస్తాయి,

మహాశాలి పరం వృష్యం కలమః శ్లేష్మపిత్తహా ।
శీతో గురుస్త్రిదోషఘ్నః ప్రాయశో గౌరషష్టికః ॥2॥

తెల్లరాజనాలభేదం (మహాశాలి) మంచి వీర్యవృద్ధికరమైనది. ఉమ్మెత్త లేక శాలధాన్యం వలన కఫం, పిత్తం తొలగిపోతాయి. 'శ్వేత షష్టిక' అనునది సాధరణంగా మూడు దోషములను హరిస్తుంది. మరియు బరువుగా వుంటుంది. ఇది శీతలమైన శక్తినిస్తుంది.

శ్యామకః శోషణో రూక్ష వాతలః శ్లేష్మపిత్తహా ।
తద్వత్ప్రియంగునీవార కోరదూషాః ప్రకీర్తితాః ॥3॥

శ్యామధాన్యమునకు పీల్చివేసే శక్తి, వేయించే శక్తి మరియు వాయులక్షణములను తెలిపే శక్తి కలదు. ఇది కఫమును పిత్తమును హరిస్తుంది. ప్రియంగు (కొర్రలు, నల్లవాలు) నీవార (వెదురు బియ్యము) కోరదూష (ఆళ్ళు) కోద్రవాది ధాన్యములయందు కూడా పై గుణములుంటాయి.

బహువారః సకృచ్ఛీతిః శ్లేష్మపిత్తహరో రసః ।
వృష్యః శీతో గురుః స్వాదు ర్గోధుమో వాతనాశనః ॥4॥

యవలను తరుచుగా తీసికొనుటవలన వాయువు ఉత్పత్తి అయి, శక్తియందు చల్లదనం కలిగించి కఫమును, పిత్తమును హరిస్తుంది. గోధుమ (గోధుమలు) వీర్యమును వృద్ధి చేస్తుంది. చల్లదనం శక్తి కలిగిస్తుంది. ఇది తియ్యగా వుంటుంది. బరువుగా వుంటుంది.

కఫపిత్తాస్రజిన్ముద్గః కషాయో మధురో లఘుః ।
మాషో బహుబలో వృష్యః పిత్త శ్లేష్మ హరో గురుః ॥5॥

పెసలు అధికంగా వున్న కఫమును, పిత్తమును, రక్తమును హరిస్తాయి. ఇది ఒగరుగను, తియ్యగను, తేలికగను వుంటుంది. మినుములు బలమును చేగూరుస్తాయి. వీర్యాభివృద్ధి కలుగుతుంది. బరువుగా వుంటుంది. ఇవి పిత్తమును, కఫమును హరిస్తాయి.

అవృష్యఃశ్లేష్మ పిత్తఘ్నో రాజమాషో అనిలార్తినుత్ ।
కులస్థః శ్వాసహిక్కా హృత్కఫ గుల్మానిలాపహః ॥6॥

రాజమాషం వీర్యాభివృద్ధికి తోడ్పడదు. ఇది అధికంగా వున్న కఫమును, పిత్తమును హరించి, వాయువు వలన కలుగు అపక్రమములను తొలగిస్తుంది. వులవలు కఫమును, వాయువును హరిస్తాయి. శ్వాసకృచ్ఛ్రమునకు సంబంధించిన అపక్రమములను తొలగిస్తుంది. ఎక్కిళ్ళు, ప్రేగులు సాగుట మొదలగు వాటియందలి దోషములను పోగొడుతుంది.

రక్త పిత్త జ్వరోన్మాధీ శీతో గ్రాహీ మకుష్ఠకః ।
పుంస్త్వాసృక్కఫపిత్తఘ్న శ్చణకో వాతలః స్మృతః ॥7॥

రక్తపిత్తం వలన సంభవించే జ్వరమును మకుష్ఠకం తొలగిస్తుంది. ఇది శక్తినిచ్చుటలో చల్లగా వుంటుంది. ఒగరుగా వుంటుంది. శనగపప్పు వాయువును కలుగజేస్తుంది. కఫమును, పిత్తమును పోగొడుతుంది. మగతనమును నశింపచేస్తుంది. ఇది మలావరోధమును కలిగిస్తుంది.

మసూరో మధురః శీతిః సంగ్రాహీ కఫ పిత్తహో ।
తద్వత్సర్వగుణాఢ్యశ్చ కలాయశ్చాతివాతలః ॥8॥

చిరుశెనగలు (మసూర) తియ్యగా వుంటాయి. చాలశక్తి వంతంగా చల్లగా వుంటాయి. ఒగరుగా వుంటాయి. కఫమును, పిత్తమును హరిస్తాయి గుండ్రని శెనగలు కూడా పై ధర్మములను కలిగివుంటాయి. ఇవి వాయువును అధికంగా పుట్టిస్తాయి.

ఆఢకీ కఫ పిత్తఘ్నీ శుకలా చ తథా స్మృథా ।
అతసీ పిత్తలా జ్ఞేయా సిద్ధార్థః కఫవాతజిత్ ॥9॥

కందిపప్పు కఫమును, పిత్తమును పోగొడుతుంది. వీర్యమును కలుగచేయుట కారణము. అవిశ పిత్తమును కలుగజేస్తుంది. తెల్ల ఆవాలు కఫమును, వాయువును పోగొడతాయి.

సక్షారమధురస్నిగ్ధో బలోష్ణ పిత్తకృత్తిలః ।
బలఘ్నా రూక్షకాః శీతా వివిధాః శస్య జాతయః ॥10॥

తిల (నువ్వులు)లు తియ్యగా, నూనెతో కూడి వుండి, బలమును వృద్ధి చేస్తాయి. వేడిని కలుగచేస్తాయి. ఇవి పిత్తమును పుట్టిస్తాయి. వేర్వేరు రకములైన చిరుగింజలు బలమును నశింపజేస్తాయి. వేయించినట్లుంటాయి. చల్లదనమునిచ్చి, శక్తినిస్తాయి.

చిత్రకేంగుది నాలీకాః పిప్పలీ మధుశిగ్రవః ।
చవ్యాచరణ నిర్గుణ్డీ తర్కారీ కాసమర్దకాః ॥11॥

సబిల్వాః కఫపిత్తఘ్నాః క్రిమిఘ్నా లఘుదీపికాః ।
వర్షాభూమార్కవౌ వాతకఫఘ్నౌ దోషనాశనౌ ॥12॥

చిత్రక (ఆముదం చెట్టు ఫలములు), ఇంగుది (గారచెట్టు ఫలం), నాలీకా (తామర), పిప్పలీ (పిప్పళ్ళ), మధు (తేనె), శిగ్రు (మునగ, శాకసామాన్యం), చవ్యా (ఒకమందు దినుసు) వస, చరణ (వేరు), నిర్గుణ్డీ (వావిలిచెట్టు), తర్కారీ (అడవిదోస), కాసర్దకా (కాసర్దిక) (కశివెంద), బిల్వ (మారెడు) కఫమును, పిత్తమును పోగొడతాయి. క్రిములను పోగొడతాయి. తేలికగావుండి ఆకలిని పుట్టిస్తాయి. వర్షాభువు (గలిజేరు), మార్కవం (గుంటగలకర) ఈ రెండును వాయువును, కఫమును హరిస్తాయి. అన్ని రకముల దోషములను, అపక్రమములను తొలిగిస్తాయి.

తిక్తరసః స్యాదేరణ్డః కాకమాచీ త్రిదోషహృద్ ।
చాఙ్గేరీ కఫవాతఘ్నీ సర్షపం సర్వదోషహమ్ ॥13॥

ఏరణ్డం (ఆముదం, పిప్పలితీగ) రుచికి చేదుగా వుంటుంది. కాకమాచి (కాసరచెట్టు, బుడమ, వెలమసంధి) ఈ రెండును అధికముగా వున్న మూడు దోషములను హరిస్తాయి. చాఙ్గీరి (పులిచింత) కఫమును, వాతమును తొలగిస్తుంది. ఆవాలు అన్ని దోషములను హరిస్తాయి.

తద్వదేవ చ కౌసుమ్భం రాజికా వాతపిత్తలా ।
నాడీచః కఫపిత్తఘ్నః చుఞ్చుర్మధుర శీతలః ॥14॥

కౌసుమ్భం (చంద్ర) ఆవాలువలె వుంటాయి. నల్లావాలు వాయువును, పిత్తమును కలుగజేస్తాయి. నాడీచం (గండగరిక) అనునది కఫమును, పిత్తమును పోగొడుతుంది. చుఞ్చుం (చుచ్చుచెంచలికూర) తియ్యగా వుంటుంది. మరియు చల్లగా వుండి, శక్తినిస్తుంది.

దోషఘ్నం పద్మపత్రఞ్చ త్రిపుటం వాతకృత్పరమ్ ।
సక్షారః సర్వదోషఘ్నో వాస్తుకో రోచనః పరః ॥15॥

తామరాకు (పద్మపత్రం) అన్ని దోషములను తొలగిస్తుంది. త్రిపుట (యాలం, జాజి, విరజాజి, బటానీలు, ఉలవలు, పల్లేరు) అధికంగా వాయువును పుట్టిస్తాయి. ఉప్పని గలిజేరు ఆకు రుచికరమై సర్వ దోషాలనూ హరిస్తుంది.

తణ్డులీయో విషహరః పాలంక్యాశ్చ తథాపరే ।
మూలకం దోషకృచ్చామం స్విన్నం వాతకఫాపహమ్ ॥16॥

తణ్డులీయం (చిర్రికూర, వాయువిడంగాలు), పాలఙ్కం (కుందురుష్కమను గంధ ద్రవ్యము) ఇంకను ఇతరములు విషమునకు విరుగుడుగా పనిచేస్తాయి. పచ్చిముల్లంగి దోషములను కలిగిస్తుంది. కాని ఆవిరిలో ఉడికిస్తే వాయువును, కఫమును హరించివేస్తుంది.

సర్వదోషహరం హృద్యం కణ్ఠ్యం తల్పకమిష్యతే ।
కర్కోటకం సవార్తాకం పటోలం కారవేల్లకమ్ ॥17॥

కర్కోటకం (మారేడు), వార్తాకం (వంకాయ), పటోలకం (పొట్లచేతిపొట్ల), కారవేల్లకం (కాకర) వీటిని వండి తింటే అన్నిదోషములను పోగొడతాయి గుండెకు, గొంతునకు చాలా మంచిది.

కుష్ఠమేహజ్వర శ్వాస కాసపిత్త కఫావహమ్ ।
సర్వదోషహరం హృద్యం కూష్మాణ్డం బస్తిశోధనమ్ ॥18॥

కూష్మాణ్డం (బూడిదగుమ్మడి, తియ్యగుమ్మడి) మూత్రవర్ధకం. ఉపశమనమును కలిగించి దోషములన్నిటిని పోగొడుతుంది. కుష్ఠరోగం మూత్ర సంబంధమైన రోగములు, జ్వరం, శ్వాసకృచ్ఛ్రం, ఉబ్బసరోగం మరియు పిత్తకఫములవలన కలిగెడు అపక్రమములను తొలగిస్తుంది. గుణమును చూపుతుంది.

కలిఙ్గాలాబునీ పిత్తనాశనీ వాతకారిణీ ।
త్రపుషేర్వారుకే వాతశ్లేష్మలే పిత్తవారణీ ॥19॥

కలిఙ్గ (కర్కాటక శృంగి) (కొడిశపాల) మరియు అలాబువు (సొర, ఆనప) ఈ రెండు పిత్తమును హరించి, వాయువును జనింపచేస్తాయి. త్రపుష (చేదు దోసకాయ), ఇర్వారుకం (దోస) ఇవి వాతమును, కఫమును పుట్టించి పిత్తమును పారద్రోలతాయి.

వృక్షామ్లం కఫవాతఘ్నం జమ్బీరం కఫవాతనుత్ ।
వాతఘ్నం దాడిమం గ్రాహి నాగరఙ్గ ఫలం గురు ॥20॥

వృక్షామ్లం (చింత, చింతపండు) కఫమును, పిత్తమును, వాయువును నశింపచేస్తుంది. (దాడిమ) దానిమ్మ ఒగరుగావుండి వాయువును నశింపజేస్తుంది. నాగరంగఫలము (నారింజ) చాల బలవర్ధకంగా వుంటుంది.

కేశరం మాతులుఙ్గఞ్చ దీపనం కఫవాతనుత్ ।
వాత పిత్తహరం మాషం త్వక్స్నిగ్ధోష్ణానిలపహమ్ ॥21॥

కేశరం (పొన్న, నాగకేసరం, కుంకుమపువ్వు), మాతులుఙ్గం (మాదీఫలం) ఈ రెండు ఆకలి కలిగిస్తాయి. మరియు కఫమును, వాయువును నశింపచేస్తాయి. మాషం (మినుములు, బొబ్బర్లు) వాయువును పిత్తమును తొలగిస్తుంది. మరియు చర్మం యొక్క నిగనిగలాడుటను తగ్గిస్తుంది. వేడిని తొలగిస్తుంది. వాయు సంబంధమైన అపక్రమములను తొలగిస్తుంది.

సర్వమామలకం వృష్యం మధురం హృద్యమమ్లకృత్ ।
భుక్త ప్రరోచకా పుణ్యా హరీతక్యమృతోపమా ॥22॥

అన్ని రకములయిన ఆమలకములు (ఉసిరికలు) తియ్యగా వుంటాయి. ఉపశమనము నిస్తాయి. వీర్యాభివృద్ధిని కలిగిస్తాయి. కాని ఆమ్లమునకు సంబంధించిన అజీర్ణమును కలిగిస్తాయి. హరీతకి (కరకచెట్టు) ఆహారం రుచించేటట్లు చేస్తుంది. ఇది చాల పవిత్రమైనది. అమృతంతో సమానమైనది.

స్రంసనీ కఫవాతఘ్నీ హృక్షస్తద్వత్రిదోషజిత్ ।
వాత శ్లేష్మహరం త్వమ్లం స్రంసనం తిన్త్రిణీఫలమ్ ॥23॥

తాటిపండువలె ఇది ద్రవమయ్యే స్వభావం కలది. ఇది అన్ని దోషములను నశింపచేస్తుంది. ఇది వదులుగా వుంటుంది. తిన్త్రిణిఫలం (చింతపండు) ద్రవంగా మారు స్వభావం కలది. వదులుగా (విరేచనకారిగా) వుండి, దాని యొక్క వాసన యందు ఆమ్లము వలె వుంటుంది. ఇది అపక్రమంలో వున్న వాయువును, కఫమును అణిచివేస్తుంది.

దోషలం లకుచం స్వాదు వకులం కఫవాతజిత్ ।
గుల్మవాత కఫశ్వాస కాసఘ్నం బీజపూరకమ్ ॥24॥

లికుచం (నిమ్మ, గజనిమ్మ, చిరుపనసపండు) తియ్యగా వుండి రోగమును కలుగజేస్తుంది. వకులం (పొగడ) వాయువును, కఫమును అణిచి వేస్తుంది. బీజపూరకం (మాదీఫలవృక్షం) దేహము నందు అకస్మాత్తుగా కలుగు మార్పులను తొలగిస్తుంది. లోపలి ప్రేవులలోని గ్రంథులు సమర్థవంతంగా వుండునట్లు చేస్తుంది. దగ్గు, రొమ్ము పడిశమును సమర్థవంతంగా ఎదుర్కొంటుంది. అవి కాక వాయుకఫములకు సంబంధించిన అపక్రమములను, రోగములను పోగొడుతుంది.

కపిత్థం గ్రాహి దోషఘ్నం పక్వం గురు విషాపహమ్ ।
కఫ పిత్తకరం బాలమాపూర్ణం పిత్తవర్ధనమ్ ॥25॥

వెలగకాయ వగరుగా వుంటుంది. విషమును హరిస్తుంది. రోగనివారణం కలిగిస్తుంది. వెలగపండు జీర్ణం అగుట కష్టం. ఇది దోషములను తొలగిస్తుంది. పచ్చిగా వున్నప్పుడు ఇది కఫమును, పిత్తమును కలుగజేస్తుంది.

పక్వామ్రం వాతకృన్మాంస శుక్రవర్ణబలప్రదమ్ ।
వాతఘ్నం కఫపిత్తఘ్నం గ్రాహి విష్టమ్భి జామ్బవమ్ ॥26॥

వాతాన్ని వీర్యాన్ని, బలాన్ని వృద్ధిచేస్తుంది. శరీరం యొక్క రంగును వృద్ధిచేస్తుంది. నేరేడుపండు వాయువును నశింపచేసి, కఫమును పిత్తమును పోగొడుతుంది. ఇది వగరుగా వుంటుంది. కావున విష్టమ్భం (వాతం అడ్డగింప బడుటవలన కలిగెడు అజీర్ణం) కలుగుతుంది.

తిన్దుకం కఫవాతఘ్నం బదరం వాతపిత్తహృత్ ।
విష్టమ్భి వాతలం బిల్వం ప్రియాలం పవనాపహమ్ ॥27॥

తిన్దుక (తుమ్మికపండు) పండు కఫమును, వాయువును పోగొడుతుంది. బదరం (రేగు) వాయువును పిత్తమును నశింపజేస్తుంది. బిల్వం వాయువును పుట్టిస్తుంది. మరియు విష్టమ్భమును, అజీర్ణమును కలుగచేస్తుంది. ప్రియాలం (మోరటిచెట్టు) వాయువును నశింపచేస్తుంది.

రాజాదానఫలం మోచం పనసం నారికేలజమ్ ।
శుక్రమాంసకరాణ్యాహుః స్వాదుస్నిగ్ధ గురూణి చ ॥28॥

రాజాదాన (పాలచెట్టుపండు) ఫలం, అరటిపండు, పనసపండు మరియు కొబ్బరికాయ వీర్యమును, మాంసమును వృద్ధిపరుస్తాయి. అవి తియ్యగా వుంటాయి. మెత్తచేస్తాయి. బరువుగా వుంటాయి.

ద్రాక్షామధుకఖర్జూరం కుఙ్కుమం వాతరక్తజిత్ ।
మాగధీ మధురా పక్వా శ్వాసపిత్తహర పరా ॥29॥

ద్రాక్ష (ద్రాక్షపండు), మధుక (తిప్పతీగ) మరియు ఖర్జూరం, కుంకుమ ఇవి రక్తంలోని వాయువులోని అపక్రమములను పోగొడతాయి. పండినటువంటి మాగధి, (పిప్పలి) తియ్యగా వుంటుంది. ఇది పిత్తమును నశింపచేసి, శ్వాసకు సంబంధించిన వ్యాధులను పోగొడుతుంది.

ఆర్ద్రకం రోచకం వృష్యం దీపనం కఫవాతహృత్ ।
శుణ్ఠీ మరిచ పిప్పల్యః కఫవాతజితా మతాః ॥30॥

అవృష్యం మరీచం విద్యాదితి వైద్యకసమ్మితమ్ ।
గుల్మశూల విబన్ధఘ్నం హిఙ్గు వాత కఫాపహమ్ ॥31॥

యమానీధన్యకాజాజ్యో వాత శ్లేష్మనుదః పరమ్ ।
చక్షుష్యం సైన్ధవం వృష్యం త్రిదోషశమనం స్మృతమ్ ॥32॥

ఆర్ద్రకం (అల్లం, శొంఠి, దనియాలు) ఉపశమనం కలుగచేస్తుంది, వీర్యవృద్ధిని కలిగిస్తుంది. కఫమును, వాయువును నశింపచేస్తుంది. అదే విధంగా శొంఠి, మరీచం (మిరియాలు) మరియు పిప్పలి పనిచేస్తాయి. వైద్యులు మిరియములు వీర్యవర్ధకములు కావు అని అంటారు. హింగువు (ఇంగువ) ప్రేవుల సాగుటను, నొప్పిని, మలబద్ధకమును పోగొడుతుంది. వాయువు, కఫము నందలి అపక్రమములను పోగొడుతుంది. యవాని, ధనియాలు, జీలకర్ర వాయువును కఫమును తొలగిస్తాయి. రాతిఉప్పు, (సైంధవలవణం) దృష్టిసామర్థ్యమును పెంచుతుంది. ఇది వీర్యవృద్ధిని కలిగిస్తుంది.

సౌవర్చలం బిబన్ధఘ్నముష్ణం మృచ్ఛూలనాశనమ్ ।
ఉష్ణం శూలహరం తీక్ష్ణం విడఙ్గం వాతనాశనమ్ ॥33॥

సౌవర్చలం (సౌవర్చలవణము) విరేచకారి, వేడియైన శక్తినిస్తుంది. ఇది తీవ్రమైన నొప్పిని పోగొడుతుంది. రొమ్ముభాగమున నొప్పి పోగొడుతుంది. విడఙ్గం (వంట ఉప్పు) వేడిశక్తినిస్తుంది. నొప్పిని పోగొడుతుంది. వాయువును పోగొడుతుంది. చాల త్రీవంగా వుంటుంది.

రోమకం వాతలం స్వాదు రోచనం క్లేదనం గురు ।
హృత్పాణ్డు గల రోగఘ్నం యవక్షారోఽగ్నిదీపనః ॥34॥

రోమకమను పేరుగల ఉప్పు వాయువును పుట్టిస్తుంది. ఇది తియ్యగా, బరువుగా, ద్రవం చిందేదిగా ఉపశమనం కలిగించేదిగా వుంటుంది యవక్షారం (పోటాషియం నైట్రేట్) ఆకలిని పుట్టిస్తుంది. గుండెకు సంబంధించిన జబ్బులన్నిటికి చురుకుగా పనిచేస్తుంది. గొంతు, పచ్చకామెరలకు సంబంధించిన రోగములకు బాగుగా పని చేస్తుంది.

దహనో దీపన స్తీక్ష్ణః సర్జిక్షారో విదారణః ।
దోషఘ్నం నాభసం వారి లఘు హృద్యం విషాపహమ్ ॥35॥

సర్జిక్షారమను పుండుకు పెట్టు కారం వంటిది, ఆకలిని కలుగజేస్తుంది. తీవ్రమైంది. కన్నీళ్ళు తెప్పిస్తుంది. (పండును చితుపుటకు వాడునది) నాభస (వర్షపునీరు), అన్ని రకముల దోషములను, విషమును పోగొడుతుంది. ఇది తేలికగా వుండి ఉపశమనమును కలిగిస్తుంది.

నాదేయం వా తలం రూక్షం సారసం మధురం లఘు ।
వాత శ్లేష్మహరం వాప్యం తడాగం వాతలం స్మృతమ్ ॥36॥

నాదేయం (నదినీరు) దాహం కలుగునట్లు చేస్తుంది. మరియు వాయువును పుట్టిస్తుంది. సారసనీరు (సరస్సునందలి నీరు) తియ్యగా, తేలికగా వుంటుంది. బావినీరు వాయువును, కఫమును పోగొడుతుంది. చెరువు నీరు వాయువును పుట్టిస్తుంది.

రౌచ్యమగ్నికరం రూక్షం కఫఘ్నం లఘు నైర్ఝరమ్ ।
దీపనం పిత్తలం కౌపమౌద్భిదం పిత్తనాశనమ్ ॥37॥

నైర్ఝుర (సహజమైన వూట, చెలమ) నీరు ఉపశమనము కలిగిస్తుంది. తీవ్రముగా వుంటుంది. తేలికగా వుండి కఫమును పోగొడుతుంది. ఇది ఆకలిని వృద్ధిచేస్తుంది. పిత్తమును కలుగజేస్తుంది. ఔద్భిద (గొట్టపుబావి) జలం పిత్తమును హరిస్తుంది.

దివార్కకిరణై ర్జుష్టం రాత్రౌ చైవేన్దురశ్మిభిః ।
సర్వదోషై ర్వినిర్ముక్తం తత్తుల్యం గగనామ్బునా ॥38॥

ఎక్కడ నీటియందు పగలు సూర్యకిరణములు, రాత్రిళ్ళు చంద్రకిరణములు పడతాయో ఆ నీరు ఎటువంటి దోషములు లేనిది. మరియు అది వాన నీటితో సమానం.

ఉష్ణం వారి జ్వర శ్వాస మోదోఽనిలకఫాపహమ్
శృతశీతం త్రిదోషఘ్నముషితం తచ్చ దోషలమ్ ॥39॥

వేడినీరు జ్వరమును పోగొడుతుంది. రొమ్ము పడిసెమును, లావును తగ్గిస్తుంది. వాయువును, కఫమును పోగొడుతుంది. మరగకాచిచల్లార్చిన నీరు మూడు దోషములను పోగొడుతుంది. కాని దానిని తెల్లవారు వరకు వుంచిన దోషాలు పెరుగుతాయి.

గోక్షీరం వాతపిత్తఘ్నం స్నిగ్ధం గురు రసాయనమ్ ।
గవ్యాద్ గురుతరం స్నిగ్ధం మాహిషం వహ్నినాశనమ్ ॥40॥

ఆవుపాలు వాయువును, పిత్తమును పోగొడతాయి. చిక్కగా బరువుగ వుండి, జరావ్యాధులను పోగొడుతాయి. ఔషధంగా పనిచేస్తాయి. గేదె పాలు, ఆవుపాలు ఔషధమునకు పనిచేస్తాయి. గేదెపాలు ఆవుపాలు కంటె బరువుగా వుంటాయి. చిక్కగా వుండి జఠరాగ్నిని మందగింపజేస్తాయి.

భాగం రక్తాతిసారఘ్నం కాసశ్వాసకఫావహమ్ ।
చక్షుష్యం జీవనం స్త్రీణాం రక్తపిత్తే చ లావణమ్ ॥41॥

మేకపాలు రక్తవిరేచనములను అరికడతాయి. ఉబ్బసం, శ్వాసకృచ్ఛ్రం మరియు కఫమును పోగొడతాయి. స్త్రీలయందు పాలిండ్లయందు పాలను అధికం చేస్తాయి. కంటిచూపును వృద్ధిచేస్తాయి. రక్తపిత్తమును నయం చేస్తాయి మరియు ఉప్పగా వుంటాయి.

పరం వాత హరం వృష్యం పిత్తశ్లేష్మకరం దధి ।
దోషఘ్నం మన్థ జాతం తుమస్తు స్రోతో విశోధనమ్ ॥42॥

పెరుగు పిత్తమును, వాయువును పుట్టిస్తుంది. వాయువును హరిస్తుంది. మరియు ఇది వీర్యవృద్ధికి దోహదం చేస్తుంది. చిలికినటువంటి పుల్లని ముద్ద అన్ని దోషములను హరిస్తుంది. మరియు నాళముల వ్యవస్థనంతటిని శుభ్రం చేస్తుంది.

గ్రహణ్యర్శోఽర్దితార్దిఘ్నం నవనీతం నవోద్ ధృతమ్ ।
వికారాశ్చ కిలాటాద్యా గురవః కుష్ఠహేతవః ॥43॥

స్వచ్ఛమైన వెన్న అతివిరేచనములను, మొలలను తగ్గిస్తుంది. పాల ఉత్పత్తులు కిలాటమను పుల్లని పదార్థంగా చేసి, తీసికొంటే అది బరువుగా వుండి, (కడుపులో) కుష్ఠరోగమును కలుగచేస్తుంది.

పరం గ్రహణీ శోథార్శః పాణ్డవ తీసారగుల్మనుత్ ।
త్రిదోషశమనం తక్రం కథితం పూర్వసూరిభిః ॥44॥

ప్రాచీన పండితుల అభిప్రాయమును బట్టి మజ్జిగ మూడు దోషములను హరిస్తుంది. అతి విరేచనములను త్వరగా తగ్గిస్తుంది. గడ్డలను, మొలలను, పచ్చకామెరలను సాగిన ప్రేగుల దోషమును త్వరగా నయం చేస్తుంది.

వృష్యఞ్చ మధురం సర్పిర్వాత పిత్తకఫాపహమ్ ।
గవ్యం మేధ్యఞ్చ చక్షుష్యం సంస్కారాచ్చ త్రిదోషిజిత్ ॥45॥

నెయ్యి వీర్యవర్ధకం మరియు తియ్యగా వుంటుంది. ఇది వాయువును, పిత్తమును, కఫమును హరిస్తుంది. ఆవు నెయ్యి తెలివితేటలను వృద్ధి పొందిస్తుంది. ఇది ఔషధములతో కలసి స్వచ్ఛంగా చేయబడి, అన్నిదోషములను తొలగిస్తుంది.

అపస్మార గదోన్మాద మూర్చాఘ్నం సంస్కృతం ఘృతమ్ ।
అజాదీనాఞ్చ సర్పింషి విద్యాద్ గోక్షీరసద్ గుణైః ॥
కఫవాతహరం మూత్రం సర్వక్రిమివిషాపహమ్ ॥46॥

ఔషధములతో కూడిన నెయ్యి స్వచ్ఛమైనదిగా చేయబడి, జ్ఞాపకశక్తిని వృద్ధిచేస్తుంది, మూర్ఛరోగమును పోగొడుతుంది, అసంతృప్తిని పోగొడుతుంది. మేక మరియు ఇతర జంతువుల పాలనుండి తయారయిన నెయ్యిఇదే విధమైన గుణములు కలిగివుంటుంది. అనగా ఆవుపాలవంటి ధర్మములు కలిగివుంటుంది. మేకమూత్రము కఫమును పోగొడుతుంది. మరియు వాయువును, క్రిములను, విషమును పోగొడుతుంది.

పాణ్డుత్వోదర కుష్ఠార్శః శోథగుల్మ ప్రమోహనుత్ ।
వాతశ్లేష్మహరం బల్యం తైలం కేశ్యం తిలోద్భవమ్ ॥47॥

నువ్వులనూనె పచ్చ కామెరలను తగ్గిస్తుంది. జలోదరమును నయం చేస్తుంది. చర్మసంబంధమైన బాధలు తొలుగుతాయి. మొలలు, గడ్డలు, సాగిన ప్రేగులు మరియు మధుమేహములందు శక్తివంతంగా పనిచేస్తుంది. ఇది వాయువును కఫమును హరిస్తుంది. జుట్టుపెరుగుటకు, శరీరం బలంగా వుండుటకు తోడ్పడుతుంది.

సార్షపం కృమిపాణ్డుఘ్నం కఫమేదోఽనిలాపహమ్ ।
క్షేమం తైలమచక్షుష్యం పిత్తహృద్వాతనాశనమ్ ॥48॥

ఆవనూనె క్రిములను నశింపచేస్తుంది. పచ్చకామెరలను పోగొడుతుంది. వాయువును, కఫమును ఊబకాయమునకు సంబంధించిన వ్యాధులను పోగొడుతుంది. అవిశెనూనె కంటి చూపుపై పనిచేస్తుంది కాని పిత్తమును, వాయువును హరిస్తుంది.

అక్షజం కఫపిత్తఘ్నం కేశ్యం త్వక్ర్శోత్రతర్పణమ్ ।
త్రిదోషఘ్నం మధుప్రోక్తం వాతలఞ్చ ప్రకీర్తితమ్ ॥49॥

రుద్రాక్ష గింజ నూనె కఫమును, పిత్తమును తగ్గిస్తుంది. ఇది జుట్టు పెరుగుటకు సహకరిస్తుంది. ఇది చర్మమునకు రక్తనాళములకు ఉపశమనం కలిగిస్తుంది. తేనె మూడు దోషములను హరిస్తుంది. అధికంగా వున్న దోషమును హరిస్తుంది. వాయువును జనింపచేస్తుంది.

హిక్కాశ్వాసకృమిచ్ఛర్ది మేహతృష్ణా విషాపహమ్ ।
ఇక్షవో రక్త పిత్తఘ్నా బల్యా వృష్యాః కఫప్రదాః ॥50॥

తేనె ఎక్కిళ్ళను, శ్వాసకృచ్ఛ్రమును, క్రిములను, డోకులను, మూత్రసంబంధమైన అపక్రమములను, విషమును, దాహమును తొలగిస్తుంది. చెరకుగడ రక్తపిత్తమును తొలగించి, బలమును పెంచి, కఫమును వృద్ధి పరస్తుంది. ఇది వీర్యవర్ధకం.

ఫాణితం పిత్తలం తీవ్రం సురమత్స్యణ్డికాలఘుః ।
ఖణ్డం వృష్యం తథా స్నిగ్ధం స్వాదుసృక్పిత్తవాతజమ్ ॥51॥

బెల్లపుమడ్డి పిత్తమును తీవ్రతను కలుగజేస్తుంది. బెల్లపు సారాయి మరియు శుభ్రపరచని పంచదార తేలికగా వుంటుంది. బెల్లపుముక్క వీర్యవృద్ధిని కలిగిస్తుంది. మెత్తగా వుండునటువంటి తియ్యని మరియు రక్తసంబంధమైన దోషములను, పిత్తవాయుసంబంధమైన దోషములను పోగొడుతుంది.

వాత పిత్త హరో రూక్షో వాతఘ్నః కఫకృద్గుడః ।
సపిత్తఘ్నః పరః పద్యః పురాణోఽసృక్కృత్తవాతజిత్ ॥52॥

బెల్లము వాయువును, పిత్తమును హరిస్తుంది. కఫము సృజిస్తుంది. పాత బెల్లం చాల ఆరోగ్యకరం రక్తమును శుద్ధిచేస్తుంది.

రక్తపిత్తహరా వృష్యా సస్నేహాగుడ శర్కరా ।
సర్వపిత్తకరం మద్యమమ్లత్వాత్కఫవాతజిత్ ॥53॥

బెల్లపుపంచదార నెయ్యితో కలిపి తీసికొంటే వీర్యవృద్ధిని కలిగించి, రక్తపిత్తమును హరిస్తుంది. అన్ని రకముల ద్రాక్షసారాయి వాటి యొక్క ఆమ్లలక్షణములవలన పిత్తమును కలుగజేస్తుంది. కఫమును, వాయువును తొలగిస్తుంది.

రక్తపిత్తకరాస్తీక్ష్ణాస్తథాసౌవీరజాతయః ।
పాచనో దీపనః పథ్యోమణ్డః స్యాద్ భృష్టతణ్డులః ॥54॥

'సౌవీరజ'మను సారాయి తీవ్రంగా వుండి, రక్తపిత్తమును కలుగజేస్తుంది. మణ్డం (వేయించిన బియ్యములో చేసిన గంజి) ఆకలిని పుట్టిస్తుంది. జీర్ణశక్తిని కలుగజేస్తుంది. ఇది ఆరోగ్యకరమైనది.

వాతానులోమనీ లఘ్వీ పేయా బస్తి విశోధనీ ।
స తక్రతాడిమవ్యోషా సగుడా మధు పిప్పలీ ॥55॥

హన్తీయం సుకృతా పేయా కాసశ్వాస ప్రవాహికాః ।
పాయసః కఫహృద్ బల్యః కృశరా వాతనాశినీ ॥56॥

ఎక్కువ నీటితో కూడిన గంజి మూత్రవర్ధకం, తేలికగా వుంటుంది. ప్రేరేపింపబడిన వాయువు యథాస్థితికి వస్తుంది. మజ్జిగతో పలుచని గంజిని, దానిమ్మ, త్రికటుకం, బెల్లము, తేనె, మరియు తియ్యని పిప్పలి దగ్గును, రొమ్ము పడిసెమును, అతివిరేచనమును పోగొడుతాయి. పాయసము కఫమును కలుగజేస్తుంది. మరియు బలమును వృద్ధిపరస్తుంది. కృశర (బియ్యము, నువ్వులు, మినుములు, కలిపివండినది) వాయువును హరిస్తుంది.

సుధౌతః ప్రస్నుతః స్నిగ్ధః సుఖోష్ణో లఘురోచనః ।
కన్దమూల ఫలస్నేహైః సాధితో బృంహణో గురుః ॥57॥
ఈషదుష్ణసేవనాచ్చ లఘుః సూపః సుసాధితః ।
స్విన్నం నిష్పీడితం శాకం హితం స్నేహాది సంస్కృతమ్ ॥58॥

పలుచగా నీరువలె వున్న పప్పు మెత్తచేస్తుంది. గోరువెచ్చగా తీసికొంటే ఉపశమనం కలిగించి, (శరీరమును) తేలికగా వుంచుతుంది. దుంప సంబంధమైన వేళ్ళతో కూడిన చారు, ముల్లంగితో కూడిన పప్పు చారు పండ్లనేతితో బాగుగా వండినవి లేక నూనెతో వండినవి, శరీరమునందు బరువుగా, బలమును వృద్ధిపరచునవిగా వుంటాయి. గోరువెచ్చగా వున్నపుడు ఇది తేలికగా వుంటుంది. ఆవిరిపై ఉడకబెట్టిన లేక వండిన కూరలు నీటిని పిండిన తరువాత శుభ్రం చేసినవి చాల ఆరోగ్యకరం.

దాడిమామలకై ర్యూషో వహ్నికృద్వాతపిత్తహః ।
శ్వాసకాసప్రతి శ్యాయ కఫఘ్నో మూలకైః కృతః ॥59॥

దానిమ్మ మరియు ఉసిరితో చేయబడిన యూషం (ఉప్పులేని పప్పు చారు) జఠరాగ్నిని ప్రేరేపిస్తుంది. వాయువును, పిత్తమును హరిస్తుంది. ముల్లంగితో తయారుచేయబడిన ఉప్పులేని పప్పుచారు దగ్గును, శ్వాసమునకు సంబంధించిన బాధలను, చలిని మరియు కఫమును పోగొడుతుంది.

యవకోలకులత్థానాం యూషకంఠ్యోఽ నిలాపహః ।
ముద్గామలకజో గ్రాహీ శ్లేష్మపిత్తవినాశనః ॥60॥

యవ ధాన్యముచే చేయబడిన యూషం, కోల(రోగములు కులుత్థ (వులవలు) వాయువును హరిస్తుంది. గొంతునకు సహకరిస్తుంది. గొంతు ధ్వనికి మంచిది. అదియే పెసలు, ఉసిరితో చేసినచో ఒగరుగా వుండి కఫమును, పిత్తమును హరిస్తుంది.

సగుడం దధి వాతఘ్నం నక్తవోరూక్షవాతలాః ।
ఘృత పూర్ణోఽ గ్ని కారీ స్యాద్వృష్యా గుర్వీ చ శష్కులీ ॥61॥

పెరుగు, బెల్లం కలిపి భుజిస్తే వాయువు తొలగుతుంది. సక్తు (వేచిన ధాన్యపుపిండి) తీవ్రంగా వుండి వాయువును జనింపచేస్తుంది. శష్కులి (నేతిలో వేయించిన జంతిక) వీర్యవర్ధకం మరియు జఠరాగ్నిని పుట్టిస్తుంది (వృద్ధిచేస్తుంది).

బృంహణః సామిషాభక్ష్యాః పిష్టకా గురవః స్మృతాః ॥
తైలే కృతాశ్చ దృష్టిఘ్నాస్తోయస్విన్నాశ్చ దుర్జరా ॥62॥

వండిన మాంసంతో కూడిన ఆహారపదార్థములు బలవర్ధకములు. రొట్టెలు బరువుగా వుంటాయి. (శరీరమునకు) నూనెలో వేయించిన పదార్థములు కంటిచూపుకు హానికరం. నీటియందు ఆవిరి మీద ఉడకబెట్టినవి అరుగుట కష్టం.

అత్యుష్ణా మణ్డకాః పద్యాః శీతలా గురవో మతాః ।
అనుపానఇ్చ పానీయం శ్రమతృష్ణాది నాశనమ్ ॥63॥

వేడి గంజి(లు). చాల ఆరోగ్యకరం చల్లనివి శక్తిహీనం, శరీరమునకు శక్తి తగ్గిస్తుంది బరువు వుంటుంది. ఆహారం తీసికొనిన పిమ్మట నీరు త్రాగాలి. ఇది దాహమును తీర్చి శ్రమను తొలగిస్తుంది.

అనుపానాది రక్షాకృత్స్యాద్విషాద్రోగవర్జితః ।
అనుష్ణః శిఖికణ్ఠాభో విషశ్చైవ వివర్ణకృత్ ॥64॥

గన్ధస్పర్శ రసాస్తీవ్రా భోక్తుశ్చ స్యాన్మనోవ్యథా ।
ఆఘ్రాణో చాక్షిరోగః స్యాదసాధ్యశ్చ భిషగ్వరైః ॥
వేపథు జృమ్భణాద్యం స్యాద్విషసై తత్స్యలక్షణమ్ ॥65॥

అనుపానమును గురించి జాగ్రత్తగా వున్న వ్యక్తి విషము, రోగము (జబ్బు) నుండి విముక్తి పొందుతాడు. నెమలి కంఠమును పోలిన విషం రంగు మార్పిడిని కలుగజేస్తుంది. విషమును ముట్టుకొనిన, వాసనచూసిన, రుచిచూసిన విషం మ్రింగిన వ్యక్తి వలె తీవ్రమైన ఆందోళన కలిగిస్తుంది. విషమును వాసన చూస్తే అనుభవజ్ఞులయిన వైద్యులు కూడా నయం చేయలేని కంటి జబ్బువస్తుంది. వణుకుట, మూర్ఛపోవుట ఇవి విషం మ్రింగిన వాని యొక్క ప్రధానలక్షణములు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే అనుపానాది విధికథనం నామ ఏకోన సప్తత్యధిక శతతమోఽధ్యాయః ॥169॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు అనుపానాది విధికథనం అనే నూట అరవైతొమ్మిదవ అధ్యాయం సమాప్తం.



సప్తత్యధిక శతతమోఽధ్యాయః – నూట డెబ్బయవ అధ్యాయం

జ్వరాదిచికిత్సా నిరూపణమ్ – జ్వరం మొదలగువాటి చికిత్స

ధన్వన్తరి రువాచ – ధన్వన్తరి పలికాడు.

జ్వరోఽష్టధా పృథగ్ద్వన్ద్వసంఘాతాగన్తుజః స్మృతః ।
ముస్త పర్పట కోశీరచన్దనోదీచ్యనాగరైః ॥
శృతశీతం జలం దద్యాత్పిపాసా జ్వరశాన్తయే ॥1॥

జ్వరములు ఎనిమిది రకములు. ఇవి దోషముల వలన జనిస్తాయి. వేర్వేరుగా గాని, రెండు రెండు కలిసి గాని, లేక మూడు కలిసిగాని బహిర్గతమైన సాధారణ కారణముల వలన వస్తాయి. ఈ క్రింది మూలికలతో కాచబడిన నీటిని చల్లార్చి, రోగికి ఇచ్చిన దాహం, తీపి జ్వరం తగ్గుతాయి. వేడి తగ్గుతుంది. ఆ మూలికలు తుంగముస్తె (ముస్త) పాపలు (పర్పటక), వట్టివేర్లు (ఉశీర), గంధం (చందన), కురువేరు (ఉదీచ్య) మరియు సొంటి, ముస్తె (నాగర). వీటిని నీటిలో మరగబెట్టి, చల్లార్చి, రోగికి ఈయాలి.

నాగరం దేవకాష్ఠఞ్చ ధన్యాకం బృహతీద్వయమ్ ।
దద్యాత్పాచనకం పూర్వం జ్వరితాయ జ్వరాపహమ్ ॥2॥

శొంటి(ఠి) (నాగర), దేవదారువు (దేవకాష్ట) ధన్యాకం, పెద్దములక, నేలములక (బృహతీ)లు – వీటితో కషాయం చేసి రోగికి ఇస్తే ఇది జీర్ణమును కలిగించి, జ్వరమును పోగొడుతుంది.

ఆరగ్వధాభయాముస్తాతిక్తాగ్రన్థికనిర్మితః ।
కషాయః పాచనః సామే సశూలే చ జ్వరే హితః ॥3॥

ఆరగ్వధం (రేల), అభయ (కురువేరు, కరక్కాయ, ముస్త(ముస్తలు) తిక్త గ్రన్థికా (పిప్పలీమూలం, గుగ్గిలం) వీటి యొక్క కషాయం జీర్ణశక్తి కలిగిస్తుంది మరియు ఆమజ్వరమునందు (జిగటతో కూడిన ద్రావములను వెదజల్లుతూ వచ్చే జ్వరం) మరియు కడుపునొప్పితో కూడిన ఆమజ్వరమును పోగొడుతుంది.

మధూకసార సిన్ధూత్థవచోషణకణాః సమాః ।
శ్లక్ష్ణం పిష్ట్వామ్భసా నస్యం కుర్యాత్సంజ్ఞప్రబోధనమ్ ॥4॥

మధూకసార (ఇప్పచెట్టువేరు) సింధూత్థ (వావిలి) వచ(వస) ఊషణ(శొంఠి, పిప్పిలి, మిరియాలు (త్రికటుకములు) మరియు కణ (జీలకర్ర, పిప్పలి) వీటిని సమపాళ్ళలో తీసికొని మెత్తని పొడిగా విసిరివుంచాలి. ఈ మిశ్రమములను నీటితో కలిపి తీసికొంటే ఇది మనిషి స్పృహలో లేనపుడు ఇచ్చిన దివ్యౌషధంగా (మంచిమందుగా) పనిచేస్తుంది.

త్రివృద్ధిశాలా త్రిఫలాకటుకారగ్వధైః కృతః ।
స క్షారో భేదనః క్వాథః పేయః సర్వజ్వరాపహః ॥5॥

త్రివృట్టు (తెగడ,పాఠ, తీగె), విశాల (పెద్దపాపర), త్రిఫల (కరక, తాని, ఉసిరికలు), కటుకం (కటకరోహిణి) మరియు ఆరగ్వధం (రేల) వీటిని కషాయంగా చేసి క్షారంతో తీసికొనిన విరేచనం తేలికగా అవుతుంది. ఈ కషాయమును త్రాగిన అన్ని రకముల జ్వరములు తొలగిపోతాయి.

మహౌషధామృతా ముస్త చన్దనోశీర ధన్యకైః ।
క్వాథస్తృతీయకం హన్తి శర్కరా మధుయోజితః ॥6॥

మహౌషధం (శొంఠి వెల్లుల్లి, అల్లము) అమృతం (వత్సనాభి, నేయి నీరంకడం) ముస్త (ముస్తలు) చన్దనం (మంచిగంధం) ఉశీర (వట్టివేళ్ళు) మరియు ధన్యక (కొత్తిమీర, ధనియాలు) పంచదార, తేనెలతో తీసికొనిన 'తృతీయక' అను జ్వరం తగ్గుతుంది. (రోజు మార్చి రోజు వచ్చే మలేరియా జ్వరం వంటిది).

అపామార్గ జటా కట్యాం లోహితైః సప్తతన్తుభిః ।
బద్ధ్వా వారే రవేర్నూనం జ్వరం హన్తి తృతీయకమ్ ॥7॥

అపామార్గం (ఉత్తరేణి) వేళ్ళు లేక బెరడు, జట (వేలవుసిరిగ) వీటిని ఒక ఆదివారం నడుముచుట్టూ ఏడు ఎఱ్ఱని దారములతో కడితే 'తృతీయక'మను జ్వరం నయమవుతుంది.

గఙ్గాయా ఉత్తరే కూలే అపుత్రస్తాపసో మృతః ।
తస్మై తిలోదకం దద్యాన్ముఞ్చత్యైకాహికో జ్వరః ॥8॥

ఎవడైతే కుమారులులేని ఒక తాపసికి గంగానది ఉత్తరపు ఒడ్డున నువ్వులగింజలతో తర్పణములు వదులుతాడా అతనికి ఐకాహిక (ఉండి ఉండి వచ్చే జ్వరం) జ్వరం తొలిగిపోతుంది.

గుడూచ్యాః క్వాథకల్కాభ్యాం త్రిఫలావాసకస్య చ ।
మృద్వీకాయా బలాయాశ్చ సిద్ధాః స్నేహా జ్వరచ్ఛిదః ॥9॥

తిప్ప, త్రిఫలవాసన, దూలగొండ, పిన్నరేగడి, మృద్వీక మరియు బల(కురువేరు), వీటి యొక్క మూలములను నెయ్యితో వండి దానిని తీసికొనినచో జ్వరం తగ్గిపోతుంది.

ధాత్రీశివాకణావహ్నా క్వాథః సర్వజ్వరాన్తకః ।
జ్వరాతి సారహరణమౌషధం ప్రవదామ్యథ ॥10॥

ధాత్రి (ఉసిరిగకాయ), శివ (కరక్కాయ), కణ (జీలకఱ్ఱ, పిప్పలి), వహ్ని (నల్లజీడి, నిమ్మ) – వీటియొక్క కషాయం అన్ని రకముల జ్వరములను పోగొడుతుంది. నేను ఇపుడు విరేచనములతో కూడిన జ్వరమును నివారించే విధమును తెలుపుతాను.

పృశ్నిపర్ణీ బలాబిల్వ నాగరోత్పలధాన్యకైః ।
పాఠేన్ద్ర యవభూనిమ్బ ముస్త పర్పటకైః శృతాః ॥
జయన్త్యామమతీసారం సజ్వరం సమహౌషధాః ॥11॥

పృశ్నిపర్ణి (కోలపొన్న), బల (ముత్తవ పులగపుచెట్టు), బిల్వం (మారేడు), నాగరం (సొంటి), ఉత్పలం (కలువ), ధాన్యాకం (ధనియాలు), పాఠం (పాఠతీగ), ఇంద్రయవం (కొడిసెకాయ), భూనిమ్బం (నేలవేము), ముస్త (నిడుముస్తె), పర్పటకం (పర్పాటకం) మరియు మహౌషధం (శొంఠి, వెల్లుల్లి) వీటితో తయారయిన కషాయం జ్వరంతో కూడిన విరేచనములను నయం చేస్తుంది. మరియు జిగురుపదార్థం, కారం పోగొడుతుంది.

నాగరాతి విషాముస్త భూనిమ్బామృత వత్సకైః ।
సర్వజ్వరహరః క్వాథః సర్వాతీసారనాశనః ॥12॥

నాగరం (సొంటి, ముస్తె), అతివిష (అతివస), ముస్త (నిడుముస్తి), భూనిమ్బం (నేలవేము), అమృతం (నెయ్యి, వత్సనాభి, నీరుకడం) మరియు వత్సక (వాలిలి, కొడిశపాల, అగ్నిభేది) వీటిచే చేయబడిన కషాయం అన్ని రకముల జ్వరములను, అన్ని రకముల విరేచనములను నయం చేస్తుంది.

ముస్తపర్పటకో దీచ్యశృఙ్గవేరశృతం పయః ।
శాలపర్ణో పృశ్నపర్ణో బృహతీ కణ్టకారికా ॥13॥

బలాశ్వదంష్ట్రా విశ్వాది పాఠా నాగరధన్యకమ్ ।
ఏతదాహార సంయోగే హితం సర్వాతిసారిణమ్ ॥14॥

నిడుముస్తె, పర్పటకం (పర్పాటకము), ఉదీచ్యం (కురువేరు), శృఙ్గవేరం (అల్లం) వీటిని నీటిలో మరగకాచి, అతిసార (విరేచనం)తో బాధపడు రోగికి ఇయ్యవచ్చును. అతడు ఆహారంతో పాటు శాలపర్ణి (పృష్టిపర్ణి) కోలపొన్న, బృహతి (నేలమూలిక, పెద్దములక), కణ్టకారిక (తెల్లవాకుడు, బూరుగు), బల (జటామాంసి, పులగపుచెట్టు) శ్వదంష్ట్ర (పల్లేరు), విశ్వాది, పాఠం (పాఠతీగ), నాగరం (సొంఠి, ముస్తి), మరియు ధాన్యక (ధనియాలు) వీటిని కూడా తీసికొనిన బలవర్ధకమవుతుంది.

విశ్వబూతాస్థికాధశ్చ ఖణ్డం మధ్యతిసారనుత్ ।
అతిసారే హితా తద్వత్కుటజత్వక్కణాయుతా ॥15॥

విశ్వం (సొంటి, అతివస), మామిడి పండు జీడి, ముడిపంచదారతో లేదా తేనెతో కషాయంగా తీసికొంటే అతిసారం తగ్గుతుంది. ఇదే విధంగా కుటజం (అవిశె చెట్టు), బెరడు కణం (నల్లజీలకర్ర)తో తీసికొనిన చాల శక్తివంతంగా పనిచేస్తుంది.

వత్సకాతి విపావిశ్వకణాకన్ద కషాయకః ।
ప్రయుక్తశ్చామశూలాఢ్యే హ్యతీసారే సశోణితే ॥16॥

వత్సకం (వావిలి, కొడిశపాల, అగ్నిభేది), అతివిష (అతివీస), విశ్వం (శొంఠి), కణం (జీలకర్ర, పిప్పలి), కన్దం (తామరలోనగువానిదుంప) (కందగడ్డ) వీటితో తయారయిన కషాయం రక్తవిరేచనములకు, కడుపునొప్పికి, జిగురు పడుటను అరికట్టుటకు బాగుగా పనిచేస్తుంది.

చికిత్సాథ గ్రహణ్యాస్తు గ్రహణీ చాగ్నినాశినీ ।
చిత్రకా క్వాథ కల్కాభ్యాం గ్రహణీఘ్నం శృతం హవిః ॥
గుల్మశోథోదర ప్లీహశూలార్శోఘ్నం ప్రదీపనమ్ ॥17॥

ఇపుడు అతివిరేచనములను గురించి విశదీకరిస్తాను. గ్రాహణి (మందగించిన జీర్ణశక్తి) వలన అతివిరేచనములు వస్తాయి. ఆముదమును నేతితో కలిపి రంగరించి తీసికొంటే అతివిరేచనములు అరికడతాయి ఇది ఆకలి పుట్టిస్తుంది. సాగిన ప్రేగులు, గడ్డలు, వాపురోగం, కడుపునొప్పి, మొలలు మొదలగు వ్యాధులకు బాగుగా పనిచేస్తుంది.

సౌవర్చలం సైన్ధవఞ్చ విడజౌద్భిదమేవ చ ।
సాముద్రేణ సమం పఞ్చ లవణాన్యత్ర యోజయేత్ ॥18॥

భేషజం శస్త్రక్షారాగ్ని త్రిధా వై చార్మసాహరమ్ ।
విద్ధి తచ్చార్మసో ఘ్నస్తు తక్రం నవోద్ధృతఞ్చ యత్ ॥19॥

ఉప్పు అయిదురకములు. సౌవర్చలం (సర్జక్షారము), సైన్ధవం (సింధువున పుట్టినది, ఇందుప్పు), విడజ్గం (వాయువిళంగం, వంట ఉప్పు), ఔద్బిదం (కాచలవణం, సూరేకారం), మరియు సాముద్రం (సముద్రపునీటి ఉప్పు), వీటిని ఉపయోగించాలి. మొలలు పోవుటకు మూడు రకముల చికిత్స కలదు. వైద్యపరికరములతో తొలగించుట, క్షారములతో చికిత్స చేయుట, వాతపెట్టి నయం చేయుట. మజ్జిగ అప్పటికప్పుడు చేసినది త్రాగుట చాల మంచిది. మొలల (మూలశంక) విషయంలో బాగుగా పనిచేస్తుంది.

గుడూచీం పిప్పలీ యుక్తామభయాం ఘృతభర్జితామ్ ।
త్రివృదర్శోవినాశార్థం భక్షయేదమ్లలోణికామ్ ॥20॥

తిప్ప, పిప్పలి, హారీతకి (కరక) ఈ మూడింటిని నేతిలో వేయించి లేదా మోదుగతో వేయించి ఆమ్లలోణికను కలిపితీసికొనిన మూలశంక నివారించబడుతుంది.

తిలేక్షు రసనం యోగశ్చార్శః కుష్ఠవినాశనః ।
పఞ్చకోలం సమరిచం సత్ర్యూషణమథాగ్నికృత్ ॥21॥

చెరుకురసంతో కలిపిన నువ్వుగింజలను తీసికొంటే మూలశంక మరియు కుష్ఠరోగం నశిస్తాయి. పఞ్చకోల (పిప్పలి, పిప్పలి మూల, చవ్య, చిత్రక, శుంటి) మును మిరియములతోను త్ర్యషణ (సొంటి, పిప్పలి, మిరియాలు) ఇవి జీర్ణశక్తిని పెంచుతాయి.

హరీతకీ భక్ష్యమాణా నాగరేణ గుడేన వా ।
సైన్ధవోపహితా వాపి సాతత్యేనాగ్నిదీపనీ ॥22॥

హారీతకీ (కరకచెట్టు)ను తరుచుగా నాగరం (సొంటె, ముస్తె), బెల్లం లేక రాతి ఉప్పుతో కలిపి తీసికొంటే ఆకలి పుట్టిస్తుంది.

ఫలత్రికామృతావాసా తిక్తా భూనిమ్బనిగ్వజః ।
క్వాథః క్షౌద్రయుతో హన్యాత్పాణ్డురోగం సకామలమ్ ॥23॥

త్రిఫల (కరక, తాని, ఉసిరి), అమృత (నెయ్యి), వాస (మలబారం కాయ), తిక్త (కటుక, రోహిణి, చేదు పొట్ల, వేప, నేలవేము), భూనిమ్బం (నేలవేము) మరియు నిమ్బం (వేప) వీటిని తేనెతో కలిపి తీసికొంటే పచ్చకామెరలను, శరీరమునందు ఇనుము తక్కువగుటవలన, బలహీనతను పోగొడుతుంది.

త్రివృచ్చ త్రిఫలా శ్యామా పిప్పలీ శర్కరా మధు ।
మోదకః సన్నిపాతాన్తో రక్త పిత్త జ్వరాపహః ॥24॥

త్రివృట్టు (తెగడ, పాఠతీగె), త్రిఫల (కరక, తాని, ఉసిరిక), శ్యామా (పిప్పళ్ళు, సుగంధి, గలిజేరు) మరియు పిప్పలి వీటిని తేనె మరియు పంచదారతో సేవించిన సన్నిపాతరోగములు, రక్తపిత్తజ్వరములు తొలిగిపోతాయి.

వాసాయాం విద్యమానాయామాశాయాం జీవితస్య చ ।
రక్త పత్తీ క్షయీ కాసీ కిమర్థమవసేదతి ॥25॥

వాస (అడ్డసరం) దొరికినంతవరకు రోగి బ్రతుకుటకు అవకాశం కలదు. రక్తపిత్తరోగం, క్షయ, దగ్గు, మొదలగు రోగములతో బాధపడువారు ఎందులకు నిరాశపడాలి?

అటరుషక మృద్వీక పథ్యా క్వాథః సశర్కరః ।
క్షౌదాఢ్యః కాసనశ్వాసరక్త పిత్తనిబర్హణః ॥26॥

అటరుషిక (అడ్డసరం), మృద్వీక (గోస్తనీద్రాక్ష), పథ్య (కరక్కాయ) వీటియొక్క కషాయమును పంచదార మరియు తేనె కలిపి పుచ్చుకొంటే దగ్గు, రొమ్ము, పడిసెం రక్తపిత్తవిరేచనములు తొలగిపోతాయి.

వాసారసః ఖణ్డమధుయుతః పీతోఽ ఽ థ రక్తజిత్ ।
సల్లకీ బదరీ జమ్బు ప్రియాలామ్రార్జునం ధవః ॥
పీతక్షీరఙ్చ మధ్వాఢ్యం పృథక్శోణిత వారణమ్ ॥27॥

అడ్డరసం (పాసారసః), కలకండ, తేనె వీటియొక్క రసమును పుచ్చుకొనిన రక్తస్రావం (రక్తముకారుట) తగ్గుతుంది. సల్లకి (హిందుదేశపు సాంబ్రాణి), బదరి (రేగి), జమ్బు (నేరేడు), ప్రియాలు (మెరటిచెట్టు), ఆమ్రం (మామిడి), అర్జునం (మద్ది) లేక ధవం (ఉమ్మెత్త) వీటి రసంతో పాలను త్రాగితే రక్తస్రావం అరికట్టబడుతుంది.

సమూలఫలపత్రాయా నిర్గుణ్డ్యాః స్వరసైర్ఘృతమ్ ।
సిద్ధం పీత్వా క్షయక్షీణో నిర్వ్యాధిర్భాతి దేవవత్ ॥28॥

వావిలిచెట్టు (నిర్గుణ్డి) యొక్క వేళ్ళు, పండ్లు మరియు ఆకులు వీటిచే శుద్ధిచేయబడిన, ఔషధంగా చేయబడిన నెయ్యిని త్రాగితే క్షయరోగమును అనుభవిస్తున్న రోగి సమస్త రోగములు పోయి దేవునివలె ప్రకాశిస్తాడు.

హరీతకీ కణా శుణ్ఠీ మరిచం గుడసంయుతమ్ ।
కాసఘ్నో మోదకః ప్రోక్తః తృష్ణారోచకనాశనః ॥29॥

హరీతకి (కరక), కణ (జీలకర్ర, పిప్పలీ), శుంఠి (సొంటి) మరియు మిరియాలు బెల్లం కలిపి, మిఠాయిగా చేసి తింటే దగ్గును పోగొట్టి, దాహమును తీర్చి, ఆహారమునందు అయిష్టతను పోగొడుతుంది.

కణ్టకారి గుడూచీభ్యాం పృథక్త్రింశత్పలే రసే ।
ప్రస్థం సిద్ధం ఘృతం స్యాచ్చ కాసనుద్వహ్ని దీపనమ్ ॥30॥

ఒక ప్రస్థపరిమాణంలో నెయ్యితో ముప్పది పలములు బరువుగల కంటకారి (వాకుడు) మరియు గుడూచి (తిప్ప) రసములతో వండి, ఆ రసము త్రాగితే దగ్గును తగ్గించి, జీర్ణశక్తిని వృద్ధిపరస్తుంది.

కృష్ణా ధాత్రీశితా శుణ్ఠీ హిక్కాఘ్నీ మధుసంయుతా ।
హిక్కా శ్వాసీ పిబేద్భార్గీ స విశ్వాముష్ణవారిణా ॥31॥

కృష్ణ (పిప్పలి), ధాత్రి (ఉసిరిక), శిత(పటిక, వెదురు రసము) సొంటి వీటిని తేనెతో కలిపి పుచ్చుకొంటే ఎక్కిళ్ళు తగ్గుతాయి. భార్గి, విశ్వా (శొంఠి) ఈ రెండింటియొక్క రసమును వేడినీటితో పుచ్చుకొంటే ఆస్మ అను రోగం పోతుంది.

తైలాక్తం స్వరభేదే వా ఖాదిరం ధారయేన్ముఖే ।
పథ్యాం పిప్పలీసంయుక్తాం సంయుక్తాం నాగరేణ వా ॥32॥

ముదుగుదామరను నూనెతో నానపెట్టి గాని, కరక్కాయ పిప్పిలిని నూనెలో నానబెట్టి గాని నోటియందు వుంచుకొంటే బొంగరు గొంతు పోతుంది. కరక్కాయ సొంటి నూనెతో నానపెట్టి నోటియందుంచుకొంటే బొంగురు గొంతు తగ్గుతుంది.

విడఙ్గ త్రిఫలాచూర్ణం ఛర్దిహృన్మధునా సహ ।
ఆమ్రజమ్బు కషాయం వా పిబేన్మాక్షికసంయుతమ్ ॥33॥

వంటఉప్పును (విడఙ్గ) పొడిచేసి, త్రిఫలాపొడితో, తేనెతో కలిపితీసికొంటే డోకులు తగ్గుతాయి. మామిడి, నేరేడు తేనెతో తీసికొంటే డోకులు తగ్గుతాయి.

ఛర్ది సర్వాం ప్రణుదతి తృష్ణాం చైవాపకర్షతి ।
త్రిఫలా భ్రమమూర్ఛాహృత్పితాసామధునాపి వా ॥34॥

త్రిఫలాచూర్ణమును తేనెతో పుచ్చుకొంటే తలతిరుగుట, మూర్ఛతో పడిపోవుట నయమవుతాయి. ఇది అన్ని రకముల డోకులను పోగొట్టి దాహమును అరికడుతుంది.

పఞ్చగవ్యం హితం పానాదపస్మార గ్రహాదినుత్ ।
కూష్మాణ్డకరసో వాజ్యం సయష్టికం తదర్థకృత్ ॥35॥

పంచగవ్యమును పుచ్చుకొనిన అపస్మారకమును పోగొడుతుంది మరియు ప్రతికూల గ్రహముల ప్రభావమును అరికడుతుంది. కూష్మాండక (బూడిదగుమ్మడి లేక మంచి గుమ్మడి) రసమును తేనెతో కలిపి పుచ్చుకొంటే పై విధంగా పనిచేస్తుంది.

బ్రాహ్మీరసవాచాకుష్ఠ శఙ్ఖపుష్పీభిరేవ చ ।
పురాణం సేవ్యమున్మాద గ్రహాపస్మారనుద్ ఘృతమ్ ॥36॥

బ్రాహ్మి (సోమెదకూర, పొన్నగంటికూర), వల్లారి ఆకు, వాచా (పిప్పలి), కుష్ఠ మరియు శంఖపుష్పి (కలబంద)ని నిలువ వుంచిన నేతితో వండి, లోపలికి తీసికొంటే అసంతృప్తిని తొలగించి, గ్రహదోషములను పోగొడుతుంది.

అశ్వగన్ధాకషాయే చ కల్కే క్షీరే చతుర్గుణే ।
ఘృతపక్వం తు వాతఘ్నం వృష్యం మాంసాయ పుత్రకృత్ ॥37॥

ఔషధంతో కూడిన నెయ్యి అశ్వగంధ (పెన్నేరు) కషాయంతో వండి, నాలుగు రెట్లు పాలతో సేవించిన వీర్యవర్ధకమవుతుంది. ఇది మాంసమును వృద్ధిపరస్తుంది. గొడ్డుపోతుతనమును పోగొట్టుతుంది.

నీలీముణ్డీరికాచూర్ణం మధుసర్పిఃసమన్వితమ్ ।
ఛిన్నక్వాథం పిబన్హన్తి వాతరక్తం సుదుస్తరమ్ ॥38॥

నీలి (గుంట గలకర, నల్లిజీడి) ముణ్టీరికాచూర్ణమును తేనె, నెయ్యి కలిపి పుచ్చుకొనిన నీచాతినీచమైన వాతరక్తమును పోగొడుతుంది.

సగుడాపఞ్చపద్యాశ్చ కుష్ఠావాతార్మసాధనాః ।
గుడూచీ స్వరసం కల్కం చూర్ణం వా క్వాథమేవ వా ॥39॥

అయిదు కరక్కాయలు బెల్లంతో తీసికొనిన కుష్ఠు, మూలశంక, వాయువుకు సంబంధించిన అపక్రమములు తొలగిపోతాయి. తిప్పరసం పొడి లేక వడకాస్తే వచ్చిన పొడి – ఇవి కూడా పైవిధంగా పనిచేస్తాయి.

వాతరక్తాన్తకం కాలా గుడూచీ క్వాథ కల్కతః ।
ఘృతం శృతం సదుగ్ధం స్యాత్కుష్ఠ వ్రణదివినాశనమ్ ॥40॥

కాల, గుడూచి, వాటి యొక్క పొడిని నెయ్యి, పాలలో వండి కషాయంతో కలిపి తీసికొంటే వాతరక్తం, కుష్ఠ మరియు పుండ్లు తగ్గిపోతాయి.

త్రిఫలా గుగ్గులుర్వాత రక్తమూర్చాపహారకః ।
ఊరుస్తమ్భ వినాశాయ గోమూత్రేణ చ గుగ్గులుః ॥41॥

గుగ్గులంతో త్రిఫలమును చేర్చి, తీసికొనిన వాత రక్తమును నశింపచేసి, మూర్ఛరోగమును పోగొడుతుంది. గోమూత్రంతో గుగ్గులమును సేవించిన తొడలకు సంబంధించిన పక్షవాతమును (ఊరుస్తంభ) తొలగిస్తుంది.

శుణ్ఠీ గోక్షురక క్వాథః సామవాతార్తి శూలనుత్ ।
దశమూలామృతైర్గణ్డ రాస్నానాగరదారుభిః ॥42॥

క్వాథో హన్తి మహాశోథం మరీచ గుడసంయుతః ।
కాసఘ్నో మోదకః ప్రోక్తస్తృష్ణారోచకనాశనః ॥43॥

శుంఠి, పల్లేరు (గోక్షురక) కలిపి కషాయంగా తీసికొంటే సామవాతమునకు సంబంధించిన అపక్రమములు మరియు నొప్పితగ్గుతాయి. దశమూల (పదివేర్లు), శాలిపర్ణి మొదలైన పదివేర్లు, అమృతం (నెయ్యి), ఏరణ్డం (ఆముదం, పిప్పలి), రాస్న (సర్పాక్షి, కారేలకి), నాగరం (సొంటి, ముస్తె) మరియు దారువు (దేవదారు) వీటికషాయమును మిరియాలు బెల్లములతో కలిపి తీసికొనిన రాచీపుండ్లు తగ్గుతాయి. వీటితో తయారయిన మిఠాయిని తీసికొనిన దగ్గు తగ్గి దాహమును, ఆహార విరక్తిని పోగొడుతుంది.

కంటకారి గుడూచీభ్యాం పృథక్త్రింశత్పలే రసే ।
ప్రస్థసిద్ధం ఘృతం చైవ కాసహృద్రుది దీపనః ॥44॥

ఒక్కొక్కటి ముప్పది పలములు చొప్పున తెల్లవాకుడు, బూరుగు (కంటకారి), తిప్ప (గుడూచి) వీనిని ప్రస్థనేతితో వండితీసికొనిన అది దగ్గును తగ్గించి, గుండెనొప్పిని తగ్గిస్తుంది. అది ఆకలి పుట్టిస్తుంది.

కృష్ణాధాత్రీ సితా శుణ్ఠీ మరీచ సైన్ధవాన్వితః ।
క్వాథ ఏరణ్డతైలేన సామం హన్త్యనిలం గురుమ్ ॥45॥

కృష్ణ (పిప్పళ్ళు), ధాత్రి (నెయ్యి), సిత (పటిక, వెదురురసం) మరియు సొంఠి, వీటి కషాయమును మిరియాలు రాతి ఉప్పులను కలిపి ఆముదం నూనెతో పుచ్చుకొంటే తీవ్రమైన సామవాతం తగ్గుతుంది.

బలా పునర్నవైరణ్డ బృహతీద్వయగోక్షురైః ।
సహింగులవణం పీతం వాతశూల విమర్దనమ్ ॥46॥

బల (ముత్తవ పులగపు చెట్టు), పునర్నవ (గలిజేరు), ఏరడం (ఆముదం), రెండు రకముల బృహతి మరియు గోక్షురం (పల్లేరు) వీటియొక్క కషాయమును ఉప్పు మరియు ఇంగువతో కలిపి పుచ్చుకొనిన వాతశూల (కడుపునొప్పి, కడుపులో వాయువు అధికమగుట) తగ్గుతుంది.

త్రిఫలా నిమ్బ యష్టీకకటుకారగ్వధైః శృతమ్ ।
పాయయేమ్మధునా మిశ్రం దాహశూలోపశాన్తయే ॥47॥

త్రిఫల, నిమ్బం, యష్టీకం (యష్టిమధుకం), కటుకం (సొంటి), పిప్పల, మిరియాలు), ఆరగ్వధం, (రేలచెట్టు) వీటియొక్క కషాయమును మరగకాచి, తేనెతో పుచ్చుకొనిన మండుతున్నట్లు అనిపించుట, కడుపులో నొప్పి తగ్గుతాయి.

త్రిఫలాపః సయష్టీకం పరిణామార్తినాశనమ్ ।
గోమూత్రశుద్ధ మణ్డూరం త్రిఫలాచూర్ణసంయుతమ్ ॥
విలిహన్మధు సర్పిభ్యాం శూలం హన్తి త్రిదోషజమ్ ॥48॥

త్రిఫలాజలం, యష్టిమధురం కలిపి పుచ్చుకొంటే పరిణామార్తి (ఒకరకమైన కడుపునొప్పి) తగ్గుతుంది. మణ్డూరమును (ఇనుపచిట్టెంతో చేసిన సిందూరం) గోమూత్రంతో శుభ్రపరచి, త్రిఫలాచూర్ణంతో మేళవించి తేనె మరియు నెయ్యితో నాకితే మూడు దోషములవలన కలుగు కడుపునొప్పి తగ్గిపోతుంది.

త్రివృత్కృష్ణాహరీతక్యో ద్విచతుః పఞ్చభాగికాః ।
గుటికా గుడతుల్యాస్తా విడ్విబన్ధగదాపహాః ॥49॥

రెండువంతులు త్రివృట్టు, నాలుగువంతులు కృష్ణ మరియు అయిదువంతులు హరీతకి మిశ్రమమును అంతే పరిమాణం గల బెల్లం కలిపి గుళికలుగా చేసి, తీసికొనిన ప్రేగులలో మలబద్ధకమును హరిస్తుంది.

హరీతకీయవక్షారపిప్పలీ త్రివృతస్తథా ।
ఘృతశ్చూర్ణమిదం పేయముదావర్త వినాశనమ్ ॥50॥

హరీతకి (కరక), యవకిరం (యవలవలన కలిగిన ఉప్పు), పిప్పలి, త్రివృట్టు (తెల్లతెగడ) వీటిని నేతితో తీసికొనిన కడుపు ఉబ్బట, మలబద్ధకం తగ్గుతాయి.

త్రివృద్ధరీతకీ శ్యామాః స్నుహీ క్షీరేణ భాషితాః ।
వటికా మూత్రపీతాస్తాః శ్రేష్ఠాశ్చానాహభేదికాః ॥51॥

త్రివృట్టు (తెల్లతెగడ), హరీతకి (కరక) మరియు శ్యామ (పిప్పళ్ళు), తగడం, నీలకస్తూరి, గోరోచనం, ప్రేఖణం, పసుపు నానబెట్టి శొంఠి, రసమునందు శుభ్రం చేసి సూర్యరశ్మి యందు ఎండబెట్టాలి. వీటిని బిళ్ళలుగా చేయాలి ఈ బిళ్ళలను గోమూత్రముతో తీసికొనిన మలబద్ధకం తొలగిపోతుంది.

త్ర్యూషణ త్రిఫలా ధన్యవిడఙ్గ చవ్య చిత్రకైః ।
కల్కీ కృతైర్ఘృతం సిద్ధం సంస్కారం వాత గుల్మనుత్ ॥52॥

త్ర్యూషణం (త్రికటుకములు), త్రిఫల (కరక, తాని, ఉసిరిక), నల్లమద్ది, విడఙ్గం (వంటఉప్పు), చవ్యం (వస) మరియు చిత్రకం (ఆముదం) వీటినన్నిటిని మరగబెట్టి పొడికింద చేయాలి. దీనిని నేతిలో శుభ్రం చేయాలి. దీనిని పుచ్చుకొనినచో వాయు సంబంధమైన అపక్రమములు తొలగి, ప్రేగులు సాగుట మొదలగు వాటిని మాన్పుతుంది.

మూలం నాగరమానీతం సక్షీరం హృదయార్తినుత్ ।
సౌవర్చలం తదర్ధన్తు శివానాఞ్చ ఘృతం పిబేత్ ॥53॥

ముస్తె, సొంటివేళ్ళ (నాగర)ను పాలతోగాని, సౌవర్చలమును (సర్జక్షారం, సౌవర్చ లవణం), శివాఘృతం (కరక, నేల ఉసిరిక)తో చేయబడిన నెయ్యి లేక ఆడనక్కపాల నుండి తయారు చేయబడిన నెయ్యి సగం పాలతో, సగం పాలుత్రాగి సగం నెయ్యి చేయాలి. దీనిని తీసికొనిన గుండెదడ తగ్గుతుంది.

కణాపాషాణ భేదైర్వా శిలాజతుక చూర్ణకమ్ ।
తణ్డులాద్ధి గుడేనాపి మూత్రకృచ్ఛ్రీతి జీవతి ॥54॥

చూర్ణం చేయబడిన కణ (జీలకర్ర, పిప్పలీ, పాషాణభేద, కొమ్మనగర) ఇల (పెద్దయాలకులు, కూతురు బుడమ) మరియు శిలాజతుకం (శిలాజిత్తు) వీటిని బియ్యపు కడుగు మరియు బెల్లంతో కలిపి త్రాగితే మూత్రకృచ్ఛ్రం పోయి ప్రాణం నిలుస్తుంది.

అమృతా నాగరీ ధాత్రీ వాజిగన్ధా త్రికణ్టకాన్ ।
ప్రపిబేద్వాతరోగార్తః సశూలీ మూత్రకృచ్ఛ్రవాన్ ॥55॥

అమృత (నెయ్యి, వత్సనాభి, నీరుకడం), నాగరి (సొంటి, ముస్తి), ధాత్రి (ఉసిరిక), వాజిగన్ధ (అశ్వగంధా, పెన్నేరు) మరియు త్రికంటకం (సొంటి, పిప్పలి, మిరియాలు) వీటియొక్క కషాయమును పుచ్చుకొంటే వాయువునకు సంబంధించిన అన్ని రోగములు, కడుపునొప్పి, మూత్రకృచ్ఛ్రరోగం తొలగిపోతాయి.

సితాతుల్యో యవక్షారః సర్వకృచ్ఛ్రనివారణః ।
నిదగ్ధికారసో వాపి సక్షౌద్రః కృచ్ఛ్రనాశనః ॥56॥

యవక్షారం (పోటాషియం కార్బొనేటు) సమపాళ్ళలో పంచదార చేర్చి, తీసికొన్నచో అన్ని రకముల కృచ్ఛ్రరోగములు పోతాయి, నిదగ్ధిక (వాకుడు, కూతురు బుడమ) రసం తేనెతో పుచ్చుకొంటే మూత్రవిసర్జన సులువుగా అవుతుంది.

లవణం త్రిఫలాకల్కైర్మూత్రా ఘాతహరం స్మృతమ్ ।
మూత్రే విరుద్ధే కర్పూరచూర్ణం లజ్జే ప్రవేశయేత్ ॥57॥

త్రిఫలా చూర్ణంతో ఉప్పును కలిపి తీసికొనిన మూత్రమును అణిచివేయుట తగ్గుతుంది. కర్పూరపుపొడిని మూత్రనాళమునందు మూత్రద్వారం వరకు పూయాలి. (ఉంచాలి) దానితో మూత్రం త్వరగా ప్రవహిస్తుంది.

క్వాథశ్చ శిగ్రుమూలోత్థః కటూష్మోశ్మా నిపాతనః ।
సర్వమేహహరో ధాత్ర్యా రసః క్షౌద్రనిశా యుతః ॥
త్రిఫలాదారు దార్వ్యష్ట క్వాథః క్షౌద్రేణ మోహహా॥58॥

మునగవేరును కషాయంగా చేసి, గోరువెచ్చని నీటితో త్రాగితే వేడిని హరించి తెల్లని మూత్రమును తగ్గిస్తుంది. ఉసిరిరసం (ధాత్రి) మరియు నిశ (పసుపు, మామిడల్లం, మానుపసుపు) వీటికి తేనెను చేర్చి పుచ్చుకొన్నచో అన్నిరకముల మూత్రరోగములు తగ్గుతాయి. త్రిఫల, దారు, దార్వి మరియు అబ్జం వీటిని తేనెతో తీసికొనిన మూత్ర సంబంధమైన బాధలు తొలగుతాయి.

అస్వప్నఞ్చ వ్యవాయఞ్చ వ్యాయామం చిన్తనాని చ ।
స్థౌల్యమిచ్ఛన్పరిత్యక్తుం క్రమేణాతి ప్రవర్ధయేత్ ॥59॥

లావు కాగోరువ్యక్తి ఎక్కువగా నిద్రమేల్కొనరాదు, మైథున ప్రక్రియయందు అతిగా ప్రవర్తించరాదు. ఎక్కువ వ్యాయామం పనికిరాదు. దేనిని గురించీ విచారించరాదు. క్రమంగా లావు ఎక్కాలి.

యవశ్యామాకభోజీ స్యాత్థ్సూలో మధురవారిణా ।
ఉష్ణమన్నం సమణ్డం వా పిబన్కృశతనుర్భవేత్ ॥60॥

యవలు, శ్యామాకధాన్యం భుజించుటకు అలవాటుపడిన వ్యక్తి, తియ్యని నీరు త్రాగేవ్యక్తి లావు ఎక్కుతాడు. వేడిగా ఉడికిన అన్నం గంజితో తీసికొనిన వ్యక్తి సన్నబడతాడు.

స చవ్యజీరకం వ్యోష హిఙ్గు సౌవర్చలామలాః ।
మధునా రక్తవః పీతా మేదోఘ్నాః సర్వదీపనాః ॥61॥

తేనెతో, వేయించిన బార్లీ పొడి లేక చవ్యం (వస), జీరక (జీలకర్ర), వ్యోషం (త్రికటుకం) హింగు (ఇంగువ), సౌవర్చలం (సౌవర్చల లవణం) మరియు అమల (నేల ఉసిరిక) వీటి యొక్క మిశ్రమం ఆకలిని పుట్టిస్తుంది. కొవ్వును కరిగిస్తుంది.

చతుర్గుణే జలే మూత్రే ద్విగుణే చిత్రకోత్పలే ।
కల్కైః సిద్ధం ఘృతప్రస్థం సక్షీరం జఠరీ పిబేత్ ॥62॥

ఒక ప్రస్థపరిమాణం గల నెయ్యి, అంతే పరిమాణం గల పాలు కలిపి చిత్రకం మరియు ఉత్పలం పొడితో రెండింతలు చేసి, వండి దానిని నాలుగువంతుల నీరు, ఆవుమూత్రంలో నానబెట్టి తీసికోవాలి. ఇది కడుపులో నుండు ఆంత్రవేష్టనకు సంబంధించిన రోగములకు విరుగుడు.

క్రమవృద్ధ్యా దశాహాని దశపైప్పలికం దినమ్ ।
వర్ధయేత్పయసా సార్ధం తథైవాపనయేత్పునః ॥63॥

క్షారయష్టికభోజీ స్యాదేవం కృష్ణాసహస్రకమ్ ।
బృంహణం ముద్గమాయుష్యం ప్లీహోదరవినాశనమ్ ॥64॥

పది పిప్పలి ముక్కలతో ప్రారంభించి, రోజుకు పది చొప్పున పెంచుతూ వుండాలి. ఆ విధంగా పది రోజులు చేసిన తరువాత రోజుకు పది ముక్కలు చొప్పున తగ్గించుకొంటూరావాలి. దీనితో పాటు పాలు తీసికోవాలి. ఈ దినములన్నింటి యందును ఆహారం పాలు మరియు యష్టికం (యష్టిమధుకం) ఈ విధంగా కృష్ణ (ద్రాక్ష, నీలి, పిప్పలి) లేక ముద్గ (పెసలు)లతో చేయవచ్చును. వెయ్యి పిప్పలి ముక్కలు లేక ఇతరమూలికలు ఈ విధంగా తీసికొనిన లావుగా తయారవుతారు. ఆయుర్దాయుం వృద్ధిచెందుతుంది. జలోదరం, కడుపులో పొరలకు సంబంధించిన రోగములు తగ్గుతాయి.

పున్నర్నవా క్వాథకల్కైః సిద్ధం శోథహరం ఘృతమ్ ।
గవాం మూత్రేణ సంసేవ్య పిప్పలీం వా పయోఽన్వితామ్ ॥
గుడేన వా భయాం తుల్యాం విశ్వం వా శోథరోగిణా ॥65॥

తెల్లగలిజేరు (పునర్నవ) పొడిని కషాయం చేసి నేతితో వండిన దీనిని జలోదరమునకు వాడుతారు. జలోదరం, గడ్డలు మొదలగు వానితో బాధపడు రోగి ఆవుమూత్రం పాలు పిప్పలితో కలిపి తీసికోవాలి. లేక బెల్లం మరియు సమపాళ్ళలో శొంఠి, అభయ (వట్టివేరు) తీసికోవాలి.

తైలమేరణ్డజం పీత్వా బలాసిద్ధం పయోన్వితమ్ ।
ఆధ్మానశూలాపచితా మన్త్రవృద్ధిం జయేన్నరః ॥66॥

బల (ముత్తవపులగపు చెట్టు) కషాయం పాలు, ఆముదంతో కలిపి పుచ్చుకొనిన ఉబ్బుట, వాపు, ఆంత్రవృద్ధి, (వరిబీజం) కడుపు నొప్పి తగ్గుతాయి.

భృష్టైరణ్డక తైలేన కల్కః పద్యాసముద్భవః ।
కృష్ణాసైంధవ సంయుక్తో వృద్ధిరోగహరః పరః ॥67॥

కరక్కాయపొడిని కృష్ణ (పిప్పలి)తో మిశ్రమం చేసి సైంధవలవణం వేయించిన ఆముదములనుండి తీసిన నూనెతో కలిపి పుచ్చుకొనిన వరిబీజమునకు (ఆంత్రవృద్ధికి) సరైన మందు.

నిర్గుణ్డీ మూలనస్యేన గణ్డమాలా వినశ్యతి ।
స్నుహీగణ్డీరికాస్వేదో నాశయేదర్బుదాని చ ॥68॥

వావిలి యొక్క వేరును గండమూలమునకు నశ్యం వలె (అఘ్రాణ) వాడిన ఔషధంవలె పనిచేస్తుంది. సొంఠి మరియు చిడ్డికూర (గణ్డీరక) కషాయం చేసి పుండ్లకు వేడినీటి కాపడం పెట్టిన తగ్గిపోతాయి.

హస్తికర్ణపలాశస్య గలగణ్డం తు లేపతః ।
దుత్తూరైరణ్డనిర్గుణ్డీ వర్షాభూ శిగ్రుసర్షపైః ॥69॥

ప్రలేపః శ్లీపదం హన్తి చిరోత్థమతిదారుణమ్ ।
శోభాంజనక సిన్ధూత్థ హిఙ్గు విద్రధినాశనమ్ ॥70॥

గొంతు మీద పుట్టుకాయ హస్తికర్ణం (ఏనుగు చెవి వంటి మూలిక), మరియు పలాశం (మోదుగ) ఈ రెండిటిని పిండి చేసి పట్టీవేసిన నయమవుతుంది. దుత్తూర (ఉమ్మెత), ఏరండం (ఆముదం), నిర్గుణ్డి (వావిలి), వర్షాభువు (గలిజేరు), శిగ్రువు (మునగ) మరియు సర్షపం (ఆవాలు) వీటియొక్క పిండితో పట్టీ వేసిన భయంకరమై చిరకాలంగా వున్న బోదకాలురోగం తగ్గిపోతుంది. శోభాంజనకం (మునగ చెట్టు), సిన్ధూత్థం (సైంధవం, వావిలి) మరియు హింగువు (ఇంగువ) వీటిని ముద్దలు చేసి పట్టీవేసిన పుండ్లు తగ్గిపోతాయి.

శరపుంఖా మధుయుతా స్యాత్సర్వ వ్రణరోపిణీ ।
నిమ్బపత్రస్య వా లేపః స భవేద్ వ్రణశోషణః ॥71॥

శరపుంఖ (వెంపలి)ని నెయ్యితో కలిపి పట్టీవేసిన అన్నిరకముల పుండ్లను తగ్గిస్తుంది. వేపాకుల ముద్ద (పిండి)ను పూస్తే పుండ్లు కుళ్ళిపోకుండా చేస్తుంది.

త్రిఫలా ఖదిరో దార్వీ న్యగ్రోధో వ్రణశోధనః ।
సద్యఃక్షతం వ్రణం వైద్యః సశూలం పరిషేషయేత్ ॥72॥

యష్టిమధుకయుక్తేన కించిదుష్ణేన సర్పిషా ।
బుద్ధ్వాగన్తు వ్రణాన్వైద్యో నాశయేత్సంప్రలేపనాత్ ॥73॥

త్రిఫల, ఖదిరం (చంద్ర, నల్లచంద్ర, కవిరి, మణుగుదామర), దార్వి (మ్రానిబిసుపు, బెండ), న్యగ్రోధం (మర్రి, జువ్వి, దుందిలం) ఎక్కువ నొప్పిగా వున్న పుండ్లను, గాయములను శుభ్రం చేస్తాయి. అప్పుడే తగిలిన గాయమును వైద్యుడు కడిగి, శుభ్రపరచి, వెచ్చని నెయ్యితోను, యష్టిమధుకం (అతిమధురము) తోను కడిగి శుభ్రపరచాలి. తెలివిగల వైద్యుడు అప్పటికప్పుడు వచ్చిన గాయములను సాధారణపద్ధతిలో పట్టి వేసి నయం చేయాలి.

శీతాం క్రియాం ప్రయుంజీత పిత్తరక్తోష్మనాశినీమ్ ।
క్వాథో వంశత్వగేరణ్డ శ్వదంష్ట్రవనిదాకృతః ॥74॥

సహింగు సైన్ధవః పీతః కోష్ఠస్థం స్రావయేదసృక్ ।
యవకోల కులత్థానామారోగ్యార్థం రసేన వా ।
భుఞ్జీతాన్నం యవాగుం వా పిబేత్సైన్ధవ సంయుతమ్ ॥75॥

కరఞ్జారిష్ట నిర్గుణ్డీ రసో హన్యాద్ వ్రణక్రిమీన్॥76॥

పిత్తమును రక్తంలోని వేడిమిని తగ్గించుటకు వైద్యుడు శీతల పద్ధతులను అవలంబించాలి. వెదురుబెరడు, (వంశత్వక్కు), ఆముదం చెట్టు, బెరడు, పల్లేరు బెరడు వీటి యొక్క కషాయమును తేనె, ఇంగువ, రాతిఉప్పు కలిపి త్రాగిన అవలాశయాది భాగములలో పేరుకుపోయిన రక్తం బయటకు పంపబడుతుంది. (కడుపులోని భాగములు, గుండె, పొట్ట, కాలేయమును కాపాడుకొనుటకు వరి అన్నం లేక గంజి (యవాగు) త్రాగాలి. దీనికి తోడు రాతి ఉప్పు, యవలు, కోల (రేగు), కులత్థం (పులవలు) వీటి రసమును త్రాగాలి. కరంజారిష్టం (కునుగు, గుంటకలగర, పులిగోరు), నిర్గుణ్డి (వావిలి) వీటియొక్క రసము పుండ్లలో వున్న క్రిములను నశింపచేస్తుంది.

త్రిఫలాచూర్ణసంయుక్తో గుగ్గులుర్వటకీకృతః ।
నిర్వ్రణో విబన్ధఘ్నో వ్రణశోషణ శోధనః ॥77॥

గుగ్గులమును త్రిఫలాచూర్ణంతో బిళ్ళలుగా తయారుచేసి, తీసికొనిన నొప్పినుండి ఉపశమనం కలుగుతుంది. మలబద్ధకమును తొలగుతుంది. ఆ బిళ్ళలు పుండ్లను పరిశుభ్రం చేస్తాయి. పుండ్లు కుళ్ళిపోకుండా చూస్తాయి.

దూర్వాస్వరససిద్ధత్వాత్తైలం కమ్పిల్లకేన వా ।
దార్వీ త్వచశ్చ కల్కేన ప్రధానం వ్రణరోపణమ్ ॥78॥

దూర్వ (గరిక, తెల్లగరిక, గంటభారంగి), కమ్పిల్లం (కోతిముఖముతో వుండు చెట్టు, వాయవ్య భారతదేశమున దొరకు ఖనిజం) వీటి రెండిటి రసమును దార్వి (మ్రానిపసుపు, బెండు) బెరడు చూర్ణంతో తీసికొనిన పుండ్లు తగ్గిపోతాయి. ఇది ప్రధానమైన చికిత్స.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే జ్వరాదిచికిత్సానిరూపణమ్ నామ సప్తత్యధిక శతతమోఽధ్యాయః ॥170॥

శ్రీగరుడమహాపురాణమున పూర్వఖండంలో ప్రథమాంశమనబడే ఆచారకాండయందు జ్వరం మొదలగు వాటిచికిత్స అనే పేరుగల నూట డెబ్బయవ అధ్యాయం సమాప్తం.



ఏకసప్తత్యధిక శతతమోఽధ్యాయః - నూటడెబ్భై ఒకటవ అధ్యాయం

నాడీవ్రణాది చికిత్సా వర్ణనమ్ - నారికురుపు చికిత్స

ధన్వత్తరి రువాచ - ధన్వన్తరి పలికాడు.

నాడీవ్రణాదిరోగాణాం చికిత్సాం శృణు సుశ్రుత ।
నాడీం శస్త్రేణ సంపాట్య నాడీనాం వ్రణవత్క్రియా ॥1॥

ఓ సుశ్రుత! నేను నాడీవ్రణములను పోగొట్టు పద్ధతులను, ఇతర అపక్రమములను, తొలగించు విధమును విశదీకరిస్తాను వినుము. మొట్టమొదట భగంధరమైన నాడిని శస్త్రవిద్యాపరంగా కత్తిరించి, తరువాత మామూలుగా గాయములకు చికిత్సచేయునట్టు చేయాలి. భగంధరవ్యాధి, నాడీవ్యాధి, కడుపునొప్పి మొదలుగునవి నయం చేయుటకు ఔషధంతో కూడిన నెయ్యిని గుగ్గులం, త్రిఫల మరియు వ్యోషం (త్రికటకం) సమానపాళ్ళలో తీసికొనిన నయమవుతాయి.

నిర్గుణ్డీరసతస్తైలం నాడీ దుష్టవ్రణాపహమ్ ।
హితం పామామయానాన్తు పానాభ్యఙ్గన నశ్యకైః ॥2॥

నిర్గుణ్డీ (వావిలి) రసం నుండి తీయబడిన నూనె నాడీ సంబంధమై అపకారం చేసే పుండ్లను నశింపచేయుటకు బాగా పనిచేస్తుంది. ఈ నూనెను త్రాగినను, వాసనచూసినను, నశ్యం వలె పీల్చినను గజ్జి దురదలను శక్తివంతంగా ఎదుర్కొంటుంది.

గుగ్గులు త్రిఫలా కృష్ణా త్రిపఞ్చైకాంశయోజితా ।
గుడికా శోయగుల్మార్శో భగంధరవతాం హితా ॥3॥

గుగ్గులు, త్రిఫల, మరియు కృష్ణ (నీలి, పిప్పలి, ద్రాక్ష) మూడు, అయిదు, ఒకటిపాళ్ళలో తయారుచేసి, తీసికొనిన వాపురోగం, ప్రేగులుసాగుట, మూలశంక మరియు భగంధర వ్యాధికి బాగుగా పనిచేస్తుంది.

శిరావేధే ధ్వజమధ్యే విశుద్ధిరుపదంశకే ।
పాక్షో రక్ష్యః ప్రయత్నేన శిశ్న క్షయకరో హి సః ॥4॥

మూత్రద్వారం దగ్గర పుండు, నరములు తెగిపోతే అచ్చట శుభ్రతను కాపాడాలి. సుఖవ్యాధులు, రాకుండా చూడాలి. చీము పట్టకుండా జాగ్రత్త వహించాలి. చాల జాగ్రత్తగా వుండాలి. లేనిచో మూత్రనాళం రాలిపోతుంది. (నశిస్తుంది)

పటోలనిమ్బభూనిమ్బ గుడూచీ క్వాథ మాపిబేత్ ।
సగుగ్గులుం సఖదిర ముపదంశో వినశ్యతి ॥5॥

పటోలం (పొట్ల, చేతిపొట్ల), నిమ్బం (వేప), భూనిమ్బం (నేలవేము) మరియు గుడూచి (తిప్పతీగ) వీటి కషాయమును గుగ్గలు మరియు ఖదిర (కవిరి, మణుగు దామర, చంద్ర) లతో తీసికొనిన సుఖవ్యాధులు తొలగుతాయి.

దహేత్కటాహే త్రిఫలాం సా మసీ మధుసంయుతా ।
ఉపదంశే ప్రలేపోఽయం సద్యో రోషయతే వ్రణమ్ ॥6॥

ఇనుపపెనమునందు బొగ్గుగా చేయబడిన త్రిఫల బూడిదను తేనెలో ముద్దగా చేసి, దానిని సుఖవ్యాధి కలిగినచోట పుండ్లమీద రుద్దితే పుండ్లు వెంటనే నయమవుతాయి.

త్రిఫలా నిమ్బభూనిమ్బ కరఞ్జఖదిరాదిభిః ।
కల్కైః క్వాథైర్ఘృతం పక్వముపదంశహరం పరమ్ ॥7॥

ఔషధంతో కూడిన నెయ్యిని త్రిఫల, నిమ్బం, భూనిమ్బం, కరంజనం, కాద్రం మొదలగువాని కషాయం చూర్ణములతో తీసికొనిన సుఖవ్యాధులు తొలగుతాయి.

ఆదౌ భగ్నం విదిత్వా తం సేచయేచ్ఛీతలామ్బునా ।
పక్వేన లేపనం కార్యం బన్ధనఞ్చ కుశాన్వితమ్ ॥8॥

మాషం మాంసం తథా సర్పిః క్షీరం యూషః సతీజనః ।
బృంహణం చాన్నపానం స్యాత్ప్రదేయం భగ్నరోగిణే ॥9॥

ఎముక విరిగిన ప్రదేశమును గుర్తించిన తరువాత, దానిని చల్లని నీటితో ముందు కడగాలి. తరువాత మట్టితో పట్టీ వేయాలి. దానిని దర్భగడ్డితో కట్టాలి. నియమిత ఆహారంగా రోగికి మినుములు, మాంసం, నెయ్యి, పాలు మరియు నువ్వులతో తయారుచేయబడిన జావను ఇవ్వాలి. మరల బలము నిచ్చి శరీరాన్ని గట్టిపరచి ఆహారమును, పానీయమును రోగికి ఈయాలి.

రసోనమధులాజామ్బు సితాకల్క సమశ్నుతామ్ ।
ఛిన్న ఛిన్న చ్యుతాస్థీనాం సన్ధానమచిరాద్భవేత్ ॥10॥

వెల్లులి, తేనె, వేయించిన ధాన్యం, నీరు మరియు పంచదార చూర్ణం కలిపి రోగికి నియతాహారం ఇస్తే విరిగిన ముక్కలయిన ఎముకలు సహితం తత్క్షణమే యథా స్థితికివస్తాయి.

అశ్వత్థ త్రిఫలా వ్యోషాః సర్వైరేభిః సమీకృతైః ।
తుల్యో గుగ్గులునా యోజ్యో భగ్నసన్ధి ప్రసాధకః ॥11॥

అశ్వత్థ, త్రిఫల, మరియు వ్యోష సమపాళ్ళలోను, సరాసరి అంతే పరిమాణంలో గుగ్గులమునకు కలిపి, విరిగిన ఎముకలకు, కీళ్ళకు పూసిన వెంటనే నయమవుతాయి.

సర్వకుష్ఠేషు వమనం రేచనం రక్తమోక్షణమ్ ।
వచా వాసా పటోలానాం నిమ్బస్య చ కలిత్వచః ॥12॥

కషాయో మధునా పీతో వాతహృద్ బృంహణః పరః ।
విరేచనం ప్రయోక్తవ్యం త్రివృద్దన్తీ ఫలత్రికైః ॥13॥

వాంతిమందులు, విరేచనములు కలిగించునవి, రక్తస్రావము కలిగించునవి – మొదలగువాటిని అన్నిరకముల కుష్ఠములందు వాడాలి. వచ (వస), వాస (అడ్డరసం), పటోలం (పొట్ల, చేతి పొట్ల) మరియు వేపబెరడు కలి (తాని, తెల్ల ఉమ్మెత్త, వల్లి జీడి, రేల) వీటికషాయమును తేనెతో కలిపి తీసికొనిన నిర్మాణాత్మకంగా వాయువును తొలగిస్తుంది. త్రివృట్టు (తెగడ, పాఠ తీగ), దంతి (నాగమతి, నేల దంతి) మరియు త్రిఫల (కరకా, తాని, ఉసిరిక) ఇవి విరేచనకారిగా పనిచేస్తాయి.

మనః శిలామరీచైస్తు తైలం కుష్ఠవినాశనమ్ ।
సర్వకుష్ఠే విలేపోఽయం శివాపఞ్చ గుడౌదనమ్ ॥14॥

మనఃశిలతోను (మణిశిల) మరియు మిరియాలు వీటిని నూనెతో ఔషధంగా చేసి వాడితే కుష్ఠ రోగం పోతుంది. అన్ని రకముల కుష్ఠరోగములకు పైనూనెను వాడవచ్చును. రోగి అయిదు రకములయిన ఉసిరిక కాయలు అన్నం బెల్లపు నీరులో తీసికోవాలి. (కానుగు, పులిగోరుచెట్టు, గుంటగలగర), తనర గ్రంథితగరం మాంగచెట్టు, నందివర్ధనపు చెట్టు).

కరంజ తగరౌ కుష్ఠ గోమూత్రేణ ప్రలేపతః।
కరవీరోద్వర్తనఞ్చ తైలాక్తస్య చ కుష్ఠహృత్ ॥15॥

కరంజ(కానుగు, పులిగోరుచెట్టు, గుంటకలగర) తగర గ్రంథి, తగర మంగచెట్టు, నందివర్ధనపు చెట్టు వీటితో పట్టీవేసి, ఆవు మూత్రమునందు నానబెట్టి, కరవీరతో (గన్నేరు, మద్ది, మణి, శిల, హింగునత్రి) నూనెను పూసిన తరువాత పై పట్టీ వేయాలి.

హరిద్రా మలయం రాస్నా గుడూచీ తగరస్తథా ।
ఆరగ్వధః కరంజా చ లేపః కుష్ఠహరః పరః ॥16॥

హరిద్ర (మానుపసుపు, పసుపు), మలయం (శాల్మలీకందం, బావంచి, తెల్లతెగడ, పద్మకం, సహదేవి) రాస్నా (కరేలకి, సర్పాక్షి చెట్టు, గుడూచి (తిప్పతీగ), తగర (గ్రంథి తగర, నంది వర్ధన, మాగ), ఆరగ్వధం (రేల), మరియు కరంజం (కానుగు, గుంటగలకర, పులిగోరు చెట్టు) వీటి యొక్క ముద్దను శరీరంపైన పూసిన అన్నిరకముల కుష్ఠరోగములు తొలగిపోతాయి.

మనః శిలా విడఙ్గాని వాగుజీ సర్షపస్తథా ।
కరఞ్జీ మూత్రపిష్టోఽయం లేపః కుష్ఠహరోఽర్కవత్ ॥17॥

మహాశిల (మణిశిల), విడంగములు, వాకూచి (చావంబాలు, కారు గచ్చ), ఆవాలు మరియు కరఞ్జి (కానుగ) వీటి ముద్దను ఆవు మూత్రమునందు నానబెట్టి, పూసికొనిన కుష్ఠరోగమును పోగొట్టి శరీరం సూర్యకాంతివలె మెరయునట్లు చేస్తుంది.

విడఙ్గైడగజాకుష్ఠ నిశాసిన్ధూత్థ సర్షపైః ।
మూత్రామ్బుపిష్టో లేపోఽయం దద్రు కుష్ఠ వినాశనః ॥18॥

విడంగం, నాలబాలం (ఐదావబా, నారడిబ్బ, వెలగ, కొదశ, ఈడి), కుష్ఠం (కోష్టువు), నిశం (పసుపు, మానుపసుపు, మామిడి అల్లం), సిన్ధూత్థం (సైంధవ లవణం) మరియు సర్షప (ఆవాలు) వీటిని నీటిలో నానబెట్టి, మరియు ఆవు మూత్రంలో నానబెట్టి పుచ్చుకొంటే తామర మొదలగుచర్మ సంబంధమైన రోగములు తొలగిపోతాయి.

ప్రపున్నాడక బీజాని ధాత్రీ సర్జరసస్నుహీ ।
సౌవీరపిష్టం దద్రూణామేతదుర్వర్తనం పరమ్ ॥19॥

ప్రపున్నాడక (తగరం, తంటిపు మొక్క, తగిరిస చెట్టు) విత్తం ధాత్రి (ఉసిరి), సర్జరస (నల్లమద్ది, ఏపి, అందుగు) మరియు స్నుహి (జెముడు, చెముడు), సౌవీరం (రేగు, సోతాంజనం, క్షీరకాకోళి, పులియ బెట్టినకడుగు నీళ్ళు) మూత్రమునందు నానబెట్టి, దానిని తైలంగా తామరచుట్టూ రాయాలి.

ఆరగ్వధస్య పత్రాణి ఆరనాలేన పేషయేత్ ।
దద్రు కిట్టమ కుష్ఠాని హన్తి సిధ్మానమేవ చ ॥20॥

ఆరగ్వధం (రేల) ఆకులను పులియబెట్టిన నీటిలో కలిపి ముద్దగా నూరి పూసిన తామర, కిట్టమ, కుష్ఠ, శాశ్వత చర్మరోగం వీటిని పోగొడుతుంది.

ఉష్ణోపీతా వాగుజీ చ కుష్ఠజిత్క్షీరభోజనః ।
తిలాజ్య త్రిఫలా క్షౌద్ర వ్యాష భల్లాత శర్కరాః ॥
వృష్యాః సప్త సమా మేధ్యా కుష్ఠహాః కామచారిణః ॥21॥

వాగుజి (రుగచ్చ)ని వేడిపాలతో తీసికొనిన కుష్ఠరోగం తొలగిపోతుంది. నువ్వులు, నెయ్యి, త్రిఫలాచూర్ణం, తేనె, వ్యోష (త్రికటుకం భల్లాత (జీడి) మరియు పంచదార వీటిని సమపాళ్ళలో తీసికొనిన వీర్యవర్ధకం అవుతుంది. అవి మనోశక్తిని పెంచుతాయి. మోహం చేత తప్పిదం చేసినవారి కుష్ఠరోగమును నశింపచేస్తాయి.

విడఙ్గ త్రిఫలా కృష్ణాచూర్ణం లీడం సమాక్షికమ్ ।
హన్తి కుష్ఠ కృమీ మేహనాడీ వ్రణ భగన్దరాన్ ॥22॥

చూర్ణంగావించబడిన విడఙ్గ (వాయువిడంగం, వంట ఉప్పు), త్రిఫల (కరక, తాని, ఉసిరిక) మరియు కృష్ణ (పిప్పళ్ళు, కృష్ణాగురు) ద్రాక్ష, చింటెనములను తేనెతో తీసుకొనిన ఇవి మంచి లేహ్యములుగా నాకునవి) కుష్ఠం, మధుమేహం, వ్రణం, భగంధరం మొదలగు రోగాలు సూక్ష్మజీవుల వలన కలిగే రోగాలు పోతాయి.

యః ఖాదేదభయారిష్టం తథా చామలకానిశాః ।
స జయేత్సర్వ కుష్ఠాని మాసాదూర్ధ్వం న సంశయః ॥23॥

ఒక నెలరోజులపాటు నిశ (మామిడి అల్లం, పసుపు, మానుపసుపు) మరియు ఉసిరి కలిపి అభయారిష్టతో (కరక, హరారిణీ, కరక్కాయ, కురువేరు, వట్టివేరు) తీసికొనిన కుష్ఠువ్యాధి ఇక రాదు. ఇందులో సందేహం లేదు.

దహ్యమానశ్చూత కుమ్భే తత్సహ ఖదిరాఙ్కురః ।
సాక్షధాత్రీరసక్షౌద్రో హన్యాత్కుష్ఠం రసాయనమ్ ॥24॥

మామిడి మరియు ముదుగు తామర మొలకులు ఒక కుండలో పెట్టి కాల్చి అక్షరసం, (రుద్రాక్ష) సౌవర్చలమను ఉప్పు, తిత్తం), ధాత్రి (ఉసిరి) రసం మరియు తేనెతో ముద్దగా చేసి, తీసికొనిన బలమును వృద్ధిచేస్తుంది. కుష్ఠరోగమును పోగొడుతుంది.

ధాత్రీఖదిరయోః క్వాథం పీత్వా వాగుజిసంయుతమ్ ।
శఙ్ఖేన్దు ధవలం శ్విత్రం హన్తి తూర్ణం న సంశయః ॥25॥

ఉసిరి, ఖదిర కషాయమును వాగుజి (బావంబాలు)తో కలిపి త్రాగిన శంఖం, చంద్రుడు వలె తెల్లగా వున్న శ్విత్రమును (తెల్లపొడలు, కుష్ఠరోగమును) తొందరగా పోగొట్టును. ఇందులో ఏమాత్రం సందేహం లేదు.

పీత్వా భల్లాతకం తైలం మాసాద్ వ్యాధిం జయేన్నరః ।
సేవితం ఖాదిరం వారి పానాద్యైః కుష్ఠజిద్భవేత్ ॥26॥

కుష్ఠవ్యాధి గ్రస్థుడు ఒక నెలరోజులు జీడి నుండి తీసిన నూనెను త్రాగితే వ్యాధి పూర్తిగా తగ్గిపోతుంది. ఖదిర నీటిని ఇతర ద్రావకములతో కలిపి త్రాగితే కుష్ఠరోగమును జయిస్తాడు.

వాసా గుడూచీ త్రిఫలా పటోలఙ్చ కరంజకమ్ ।
నిమ్బాశనం కృష్ణవేత్రం క్వాథ కల్కేన యద్ఘృతమ్ ॥
వజ్రకం తద్భవేత్కుష్ఠం శతవర్షాణి జీవతి ॥27॥

స్వరసేన చ దూర్వాయాః పచేత్తైలం చతుర్గుణమ్ ।
కచ్చుర్విచర్చికా పామా అభ్యఙ్గాదేవ నశ్యతి ॥28॥

ద్రుమత్వ గర్క కుష్ఠాని లవణాని చ మూత్రకమ్ ।
గణ్డీరికాం చిత్రకైస్తైస్తైలం కుష్ఠ వ్రణాదినుత్ ॥29॥

ధాత్రీ నిమ్బఫలం తద్వద్ గోమూత్రేణ చ చిత్రకమ్ ।
వాసామృతా పర్పటికా నిమ్బభూనిమ్బమార్కవైః ॥
త్రిఫలా కులత్థైః క్వాథః సక్షౌద్రశ్చామ్ల పిత్తహా ॥30॥

ఔషధములతో కూడిన నెయ్యిని వస, గుడూచి (తిప్పతీగవేళ్ళు), త్రిఫల, పటోలం (పొట్ల), కరంజం (గుంటగలకర, కానుగు), నిమ్బం (వేప), అశనం (అసన, వేంగిస) మరియు కృష్ణ (నీలి, పిప్పలి, ద్రాక్ష) వేత్ర (పేము, వెదురు) వీటి కషాయంతో వండి, దీని చూర్ణమును కషాయమును తీసికొనిన కుష్ఠరోగం పూర్తిగా పోయి

వజ్రం వలె ఇంద్రాయుధంవలె దృఢముగా వుంటాడు. రోగి నూరు సంవత్సరములు తప్పక జీవిస్తాడు. నాలుగు వంతుల నూనెతో గరికను వండి, ఆ రసంతో స్నానం చేస్తే అన్ని రకముల చర్మవ్యాధులు, దురదలు, కుష్ఠు మొదలగునవి తొలగుతాయి.

ఫలత్రికం పటోలఞ్చ తిక్తా క్వాథః సితాయుతః ।
పీతో యష్టీమధుయుతో జ్వరచ్ఛర్ద్యమ్ల పిత్తజిత్ ॥31॥

త్రిఫల, పొట్ల మరియు తిక్త (చేదుపొట్లం, కొడిశ, నేలవేము, గార, వేప, పర్పాటక వీటిని కషాయంగా తయారు చేసి, దీనికి పంచదార కలిపి, మరియు యష్టిమధువును (అతిమధురమును) కలిపి త్రాగితే జ్వరం, డోకులు, పైత్యం తప్పక తగ్గిపోతాయి.

వాసాఘృతం తిక్తఘృతం పిప్పలీ ఘృతమేవ చ ।
ఆమ్లు పిత్తే ప్రయోక్తవ్యం గుడకూష్మాణ్డకం తథా ॥32॥

వాసాఘృతం (అడ్డరసంతో చేయబడిన నెయ్యి), తిక్తఘృతం (చేదు పొట్ల, కొడిశగ, వేప)తో చేయబడిన నెయ్యి) పిప్పలి నెయ్యి మరియు తియ్య గుమ్మడి మొదలగునవి ఆమ్లపిత్తరోగమునకు పనిచేస్తాయి.

పిప్పలీ మధుసంయుక్తా అమ్లపిత్తవినాశినీ ।
శ్లేష్మాగ్ని మన్థ్యనుత్పథ్యా పిప్పలీ గుడమోదకః ॥33॥

పిప్పలిని తేనెతో తీసికొనిన పైత్యమును పొగొడుతుంది. బెల్లపు నీరు అజీర్ణమును, కఫం యొక్క అపక్రమమును తొలగిస్తుంది.

పిష్ట్వా జాజీం స ధన్యాకాం ఘృతప్రస్థం విపాచయేత్ ।
కఫ పిత్తారుచిహరం మన్దానలవమిం హరేత్ ॥34॥

మాములు పద్ధతిలో జీలకర్రను నేతితో వండి ధనియాలతో తయారుచేస్తే ఈ నెయ్యి అజీర్ణమును పోగొడుతుంది. ఆహారమునందు అయిష్టతను పోగొడుతుంది. డోకులను, పిత్త, కఫములకు సంబంధించిన తికమకలను పోగొడుతుంది.

పిప్పిల్యమృత భూనిమ్బ వాసకారిష్టపర్పటైః ।
ఖదిరారిష్టకైః క్వాథో విస్ఫోటార్తి జ్వరాపహః ॥35॥

త్రిఫలా రస సంయుక్తం సర్పిస్త్రివృతయా సహ ।
ప్రయోక్తవ్యం విరేకార్థం విసర్పజ్వరశాన్తయే ॥36॥

పిప్పలి, నేయి, భూనిమ్బం (నేలవేము), వాసక (అడ్డరసం, దూలగొండ, పిన్నరేగడ), అరిష్టం (కటుక రోహిణి, కుంకుడు, వేమ, వెల్లుల్లి), పర్పటం (పర్పాటకం, బొళం, పాపటచెట్టు) మరియు ఖదిర (కవిరి) వీటిచే కాచబడిన కషాయం విస్ఫోటకంతో కూడిన జ్వరమును తగ్గిస్తుంది. పరిశుద్ధమైన వెన్న త్రిఫల, త్రివట్టులను

విరేచనకారిగను పనిచేస్తుంది, దద్దురోగమును (అమ్మవారు పొడచూపుట) తగ్గించుటకు జ్వరమును తగ్గించుటకు పైరసమును వాడాలి.

ఖాదిర త్రిఫలారిష్ట పటోలామృతవాసకైః ।
క్వాథోఽష్టకాఖ్యో జయతి రోమాన్తిక మసూరికాః ॥37॥

ఖదిర (కవిరి), త్రిఫల, అరిష్టం (కటుకరోహిణి, కుంకుడు, వేమ, వెల్లుల్లి), పటోలం (పొట్ల), అమృతం (నెయ్యి), వాసక (అడ్డరసం, దూలగొండ, పిన్నరేగడి) వీటి కషాయం చిన్న అమ్మవారు, తట్టమ్మవారు, మసూచికం, మరియు స్ఫోటకం అమ్మవారులను తగ్గించుటలో బాగుగా పనిచేస్తుంది.

పటోల నీలీలేపః స్యాజ్జాల గర్దభరోగనుత్ ।
గుంజాఫలైః శృతం తైలం భృఙ్గరాజరసేన తు ॥
కణ్డురు దాకృత్కుణకుత్కుష్ఠ వాతవ్యాధివినాశనమ్ ॥38॥

కుష్ఠవీ సర్వ విస్ఫోట కణ్డ్వాదీనాం విఘాతకః ।
లశునానాన్తు చూర్ణస్య ఘర్షో మశకనాశనః ॥39॥

చర్మకీలం జీర్యమాణం మశకాంస్తిలకాలకాన్ ।
ఉత్కృత్య శస్త్రేణ దహేత్క్షారాగ్నిభ్యామశేషతః ॥40॥

పొట్ల, నల్లనీలి (నల్లగలిజేరు, వేము, నల్లతెగడ వీటి ఆకులను కలిపి పట్టీ వేస్తే పాషాణగార్దభరోగం నశిస్తుంది. గంజి (కొండ, గురువింద, తుంగముస్తెలు, గురువింద), భృంగరాజం (కలగర, దాల్చినగుంట కలగర) వీటితో తయారయిన నూనె కఫాల కుష్ఠమును తొలగిస్తుంది. కంఠమునకు సంబంధించిన రోగములను తొలగిస్తుంది. వెల్లుల్లిపొడితో రోగగ్రస్తమైన ప్రాంతమును అద్దితే రాచపుండు, దద్దురోగం (అమ్మవారు), దురద దేహం మరియు రోగం మరియు ఇతర చర్మరోగములు పోతాయి. చర్మకీలవ్యాధియందు తగ్గిపోవు సమయమున మరియు మసక, తిలకాలక (నల్లమచ్చలు, పుట్టుమచ్చలు) వీటిని మొదట గంటుపెట్టి నెత్తురు తీయాలి. వీటికి శస్త్రపరికరములతో గంట్లు పెట్టాలి. దాహకక్షారంతోగాని, నిప్పుతో గాని కొంచెం మచ్చకూడ వదలకుండా చురక పెట్టాలి.

ఆమ్రాస్థిమజ్జాత్రిఫలానీలైశ్చభృఙ్గరాజకైః
సుపక్వం లౌహచూర్ణం స కాంజికం కృష్ణకేశకృత్ ॥41॥

మామిడిజీడి లోపలి గుజ్జు, త్రిఫల, నీల (నీలిచెట్టు) (నల్లగోరింట), భృంగరాజ (కలగర, దాల్చిన, గుంట కలగర) కండూపక్వం మరియు ఇనుపరజను, కాంజికం కలిపి పూస్తే తెల్లవెంట్రుకలు నల్లగా ధగధగ మెరస్తాయి.

క్షీరాత్సశర్కరసాద్విప్రస్థే మధుకాపలే ।
తైలస్య కుడవం పక్వం వార్ధక్యపలితాపహమ్ ॥42॥

క్షీరి (జిల్లేడు, పాలచెట్టు, జెముడు, మఱ్రి, నంది వృక్షం గోధుమలు, జూవిత), ఈశ (మల్లె) మరియు అర్కం (జిల్లేడు) ఆకులు బాగుగా పిండి రసం తీసి రెండు ప్రస్థముల పరిమాణం తీసికొని, దీనికి ఒక పలం మధుకం (యష్టిమధుకం, ఇప్ప, జీవకం, తిప్పతీగె, పాలచెట్టు) దీనిని ఒక కుడవ పరిమాణం గల నూనెలో వండాలి. ఇది ముసలితనం వలన వచ్చు తెల్లజుట్టును సహితం నల్లగా మార్చుటకు శక్తివంతంగా పనిచేస్తుంది.

ముఖరోగే తు త్రిఫలా గణ్డూషపరిధారణమ్ ।
గృహధూమయవక్షార పాఠావ్యోషరసాఞ్జనమ్ ॥43॥

నోటిలోపల వాపునకు త్రిఫలాచూర్ణంతో పుక్కిలించి, ఉమ్మివైసిన చాల శక్తివంతముగా పనిచేస్తుంది. పొగమసి, పొటాషియం నైట్రేటు, పాఠ (పాఠతీగ), వ్యోష (త్రికటకం) మరియు రసాంజనం (అంజన విశేషము) వీటిని కూడా పుక్కిలించి ఉమ్మివేయుటకు ఔషధజలంగా వాడుతారు. త్రిఫల మరియు చిత్రకములను నోటియందు తేనెతో వుంచుకొనిన గొంతు, నోటి రోగములు నశిస్తాయి. దంతరోగములు కూడా నశిస్తాయి. లోధ్రాచూర్ణం (ఇప్ప, లొద్దుగ) మంచిది.

సలోధ్రం త్రిఫలాచూర్ణం తథా చిత్రక చూర్ణితమ్ ।
సక్షౌద్రం ధారయేద్వక్త్రే గ్రీవా దన్తస్య రోగనుత్ ॥44॥

లోధ్రచూర్ణం, త్రిఫల చిత్రకం పొడి వాడిన నోటిరోగములు, మెడకు సంబంధించిన రోగములు, పళ్ళకు సంబంధిన రోగాలు తొలగుతాయి.

పటోలనిమ్బజమ్బీర ఆమ్రమాలతీ పల్లవాః ।
పఞ్చపల్లవకః శ్రేష్ఠః కషాయో ముఖధావనే ॥45॥

చేదుకషాయం, పంచపల్లవకం నోటికి సంబంధించిన రోగములకు శక్తివంతంగా పనిచేస్తుంది. అవి ఏవనగా పొట్ల, వేప, జమ్బీరం (నిమ్మ, గజనిమ్మ), ఆమ్రం (మువాడి) మరియు మాలతి (జాజి, విరజాజి, పాఠ) వీటి చిగుళ్ళను పంచపల్లవములంటారు.

లశునార్ద్రక శిగ్రూణాం పారుల్యా మూలకస్య చ ।
కదల్యాశ్చ రసః శ్రేష్ఠః కదుష్ణః కర్ణపూరణే ॥46॥

లశున (ఉల్లిరసము), ఆర్ద్రకం (అల్లం శొంఠి, ధనియాలు), శిగ్రువు (మునగ), పారులి, మూలకం (ముల్లంగి, వట్టివేళ్ళు, ములగవేరు, పిప్పలీ మూలం), మరియు కదలి (అరటి) గోరువెచ్చని నీటితో వాడిన మంచి చెవి మందుగా పనిచేసి, చెవికి సంబంధించిన రోగములను పోగొడుతాయి.

తీవ్రశూలోత్తరే కర్ణే సశబ్దే క్లేదవాహిని ।
స్నుహీ పత్రరసం కోష్ణం సైన్ధవేనావచూర్ణితమ్ ॥47॥

మంటతోకూడిన వాపు, తీవ్రమైననొప్పి, ఝుంకారం చేసే శబ్దం మొదలగు చెవి వ్యాధులకు స్నుహి ఆకుల రసమును (జెముడు) రాతి ఉప్పుతో పొడిచేసి, కొంచెం వేడిచేసి, చుక్కలుగా వాడిన చాల చురుకుగా పనిచేస్తుంది.

జాతీపత్రరసే తైలం విపక్వం పూతికర్ణజిత్ ।
శుణ్ఠీ తైలం సార్షపం చ కోష్ణం స్యాత్కర్ణశూలనుత్ ॥48॥

తీవ్రమైన చెవినొప్పి విషయంలో జటి (జువ్వి, జిటుమాంస, మ(ర్రి) ఆకుల యొక్క రసమును నూనెతో వండి వాడిన చాల శక్తివంతంగా పనిచేస్తుంది. చెవినొప్పికి శుంఠినూనె లేక ఆవనూనెను కొంచెం వేడిచేసి చెవిలో వేసిన నొప్పి వెంటనే తగ్గుతుంది.

పఞ్చమూలీ శ్రుతం క్షీరం స్యాచ్చిత్రక హరీతకీ ।
స సర్పిర్గుడః షడఙ్గశ్చయూషః పీనసశాన్తయే ॥49॥

పాలను పఞ్చమూలీ రసం, బృహత్పంచములు మొదలుగునవి, చిత్రకం, హరీతకి, నెయ్యి, బెల్లం మొదలగువానితో వండిన ఈ బారును షడంగం యూషమంటారు. ఇది పడిసెం, జలుబును తరిమి వేస్తుంది.

అక్షికుక్షి భవారోగాః ప్రతిశ్యాయవ్రణజ్వరాః ।
పంచైతే పఞ్చరాత్రేణ ప్రశమం యాన్తి లఙ్ఘనాత్ ॥50॥

కంటిజబ్బులు, కడుపునొప్పలు(జబ్బులు)పడిసెములు, పుండ్లు, మరియు జ్వరం ఈ అయిదు రోగములు అయిదు రోజులు ఉపవాసముండిన తగ్గిపోతాయి.

ధాత్రీరసానాఞ్చ దృశః కోపం హరతి పూరణాత్ ।
సక్షౌద్రసైన్ధవం వాపి శిగ్రుదార్వీరసాంజనమ్ ॥51॥

ఉసిరి రసం కంటిలో వేసికొనిన ఆ ప్రాంతమును మంటను చల్లార్చుతుంది. శిగ్రువు (మునగ), దార్వి (మ్రాని పసుపు, బెండ), రసాఞ్జనం (అంజిని విశేషం) మరియు రాతి ఉప్పు వీటిని ముద్దగా చేసి, తేనెతో ముద్దచేసి కళ్ళకు పెట్టిన కళ్ళమంటలు మొదలగునవి తగ్గుతాయి.

హరిద్రాదారు సిన్ధూత్థ రసాంజనైః సగౌరికైః ।
పిష్టైర్దత్తో బహిర్లేపో నేత్రవ్యాధి నివారకః ॥52॥

హరిద్రాచూర్ణం (పసుపు), దారువు (దేవదారువు, మ్రానుపసుపు), సింధూత్థం (సైంధవ లవణం), రసాంజన (అంజనవిశేషము) మరియు గౌరిక (పెవేము, శిలాజిత, జేగురురాయి, బంగారం) వీటియొక్క పిండి ముద్దను కళ్ళచుట్టూ పూసి రుద్దిన కంటిరోగములు, బాధలు పోతాయి.

ఘృతభృష్టాభయాలేపా త్రైఫలా క్షీరసంయుతా ।
శుణ్ఠీ నిమ్బదలైః పిష్టైః సుఖోష్ణైః స్వల్పసైన్ధవైః ॥
ధార్యశ్చక్షుషి విక్షేపాచ్ఛోథ కణ్డు రుజాపహః ॥53॥

అభయ (కురువేరు, వట్టివేరు, కరక్కాయ)ను నేతిలో వేయించి, త్రిఫలారసం నీటిలో నానబెట్టి, కంటి చుట్టు రుద్దితే కంటి బాధలు తొలగుతాయి. వేప ఆకులు తీసికొని వీటిని పొడిచేసి కొంచెం రాతి ఉప్పుతో చూర్ణం చేసి, కళ్ళకు పూస్తే చిన్నచిన్న పొక్కులు, దురద, నొప్పి మొదలగునవి తొలగిపోతాయి.

అభయాఖ్యామృతంచైక ద్విచతుర్భాగికం యుతమ్ ।
మధ్వాజ్య లీఢం క్వాథో వా సర్వనేత్ర రుగర్దనః ॥54॥

అభయా ఒక భాగం (కురువేరు, కరక్కాయ), రెండు భాగములు అక్షం (సౌవర్చలవణము), నాలుగు భాగములు నెయ్యి (వత్సనాభి) వీటిని బాగుగా మరగకాచి కషాయంగా వాడవచ్చును. లేక తేనె నెయ్యితో ముద్దచేసి కంటికి అవలేహంగా కంటి బాధలు పోవుటకు వాడవచ్చును. లేహ్యంగా వాడవచ్చును.

చన్దన త్రిఫలా పూగ పలాశ తరుమూలకైః ।
జలపిష్టైరియం వార్తిరశేషతిమిరాపహా ॥55॥

త్రిఫల, చందనం, పూగం (పోక), పలాశం (మోదుగ) మరియు తరుమూలకం వీటియొక్క పుల్లలు గాని వత్తులు గాని నీటిలో నానబెట్టి (కరగబెట్టి), వాడిన అన్ని రకముల చీకట్లను పోగొట్టుతుంది (నేత్రరోగవిశేషం).

దధ్నా నిర్ఘృష్ట మరిచం రాత్ర్యన్ధాపహమంజనమ్ ।
త్రిఫలా క్వాథకల్కాభ్యాం సపయస్కం శృతం ఘృతమ్ ॥
తిమిరాణ్యచిరాద్ధన్యాత్పీతమేతన్నిశాముఖే ॥56॥

మిరియాలను పెరుగులో ముద్దగా నూరిన మంచి కాటుకగా తయారు అవుతుంది. అది రేచీకటిని పోగొడుతుంది. త్రిఫలాకషాయం లేక చూర్ణమును నెయ్యి మరియు పాలతో కలిపి పిండి, రాత్రి ప్రొద్దుపోయిన తరువాత త్రాగితే అంధకారమును, నేత్రరోగమును తొందరగా పోగొడుతుంది.

పిప్పలీ త్రిఫలాక్షార లోహచూర్ణం ససైన్ధవమ్ ।
భృఙ్గరాజరసైర్ఘృష్టం గుడికాంజన మిష్యతే ॥
అర్శః సతిమిరం కోష్ఠం హన్త్యన్యాన్నేత్రరోగకాన్ ॥57॥

పిప్పలి, త్రిఫల, క్షారం, ఇనుప దుమ్ము(రజను) రాతి ఉప్పు మరియు భృఙ్గరాజం యొక్క రసం కలిపిన గుడికాంజనమంటారు. ఇది మూలశంకను, అంధకారరోగమును, కోష్ఠ, నేత్ర రోగములను పోగొడుతుంది.

త్రికటు త్రిఫలా చైవ సైన్ధవశ్చ మనఃశిలా ।
కేతకం శంఖనాభిశ్చ జాతీపుష్పాణి నిమ్బకమ్ ॥58॥

రసాంజన భృఙ్గరాజం ఘృతం మధుపయస్తథా ।
ఏతత్పిష్ట్వా చ వటికా సర్వనేత్ర రుగర్దినీ ॥59॥

త్రికటువు, త్రిఫల, సైన్ధవం, మనశ్శిల (మణిశిల), కేతకి (మొగలి), శంఖనాభి, (తవాక్షీరి, శంఖపాషాణం, శంఖ) జాతి (జాజి కాయచెట్టు), ఇంగిలీకం, సన్నజాజి, మాలతీ తీగ, పొట్లతీగ, జాజి పువ్వులు, నిమ్బక (పెనువేప)

రసాఞ్జనం (అంజనవిశేషం), భృంగరాజం, నెయ్యి, పాలు తేనె వీటిలో ముద్దగా చేసి, బిళ్ళలుగా చేసి, వాడితే నే(త్రరోగములన్నియు నశిస్తాయి.

దగ్ధమేరణ్డకం మూలం లేపాత్కాంజికపేషితమ్ ।
శిరోఽర్తిం నాశయత్యాశు పుష్పం వా ముచుకున్దకమ్ ॥60॥

కాల్చిన ఆముదం వేళ్ళు లేక ముచుకుందం (చంపాపుష్పము) పువ్వును కంజికంతో ముద్దచేసి నుదుటికి అద్దితే తలనొప్పి తగ్గిపోతుంది.

శతమూల్యేరణ్డమూల చక్రా వ్యాఘ్రీపలైః శృతమ్ ।
తైలం నస్యం మరుచ్ఛ్లేష్మ తిమిరోర్ధ్వ గదాపహమ్ ॥61॥

ఒక్కొక్కటి ఒక ఫలం చొప్పున శతమూలి (గరిక), ఏరండముల (ఆముదం వేళ్ళు), చక్ర (ఎవుపులవలు) మరియు వ్యాఘ్రి (పేరాముదం, వాకుడు ములక) వీటిని వాయువు, కఫం, తిమ్మిరి సంబంధమైన బాధలను, గళబంధాస్థిక ప్రాంతమున వచ్చు జబ్బులను నివారించుటకు దీనిని వాసన చూడాలి. పీల్చాలి. వెంటనే ఉపశమనం కలుగుతుంది.

లవణం సగుడం విశ్వం పిప్పలీ వాస సైన్ధవా ।
భుజస్తమ్భాదిరోగేషు సర్వేషూర్ధ్వగదేషు చ ॥62॥

లవణం (ఉప్పు), విశ్వ (శొంఠి), బెల్లం, లేక పిప్పలి వీటిని రాతి ఉప్పుతో కలిపి వాడిన భుజస్తంభం (భుజపక్షవాతం) నందు చాల చురుకుగా పనిచేస్తుంది. మరియు అన్ని రకములయిన గళబంధాస్థిక వ్యాధులను నిర్మూలిస్తుంది.

సూర్యావర్తే విధాతవ్యం నస్యకర్మాది భేషజమ్ ।
దశమూలీకషాయం తు సర్పిః సర్వే సైన్ధవసంయుతమ్ ॥
నస్యమంగు విభేదఘ్నం సూర్యావర్త శిరోఽర్తినుత్ ॥63॥

విపరీతమైన పార్శ్వనొప్పి (సూర్యావర్తం అంటారు). దీనికి అంజనం వేసి లేక వాసనను పీల్చు విధానంతో చికిత్స చేయాలి. దశమూలం (పదివేళ్ళు శాలిపర్ణి, పృష్టిపర్ణి, బృహతి, కణ్డకారి, గోక్షుర, బిల్వ, అగ్నిమంధం, శ్యోనాకం, పాటలి, జింభారి) యొక్క మూలికలతో నెయ్యి రాతిఉప్పు చేదు, వగైరా కషాయం చేసి దీనిని పీల్చు ఔషధంగా వుపయోగించవచ్చును. అవయముల నొప్పి సూర్యావర్తం (పార్శ్వనొప్పి విపరీతంగా వుండుట) మరియు తలనొప్పి తగ్గుతాయి.

దధ్నా సౌవర్చలా జాజీ మధూకం నీలముత్పలమ్ ।
పిబేత్ క్షౌద్రయుతం నారీ వాతసృగ్దరపీడితా ॥64॥

సువర్చల (ప్రొద్దుతిరుగుడు, సౌవర్చలవణం, భారంగి), అజాజి (జీలకర్ర, నల్లజీలకర్ర), మధూకం (ఇప్ప, జీవకం, యష్టిమధుకం, పాలచెట్టు), నీలోత్పలం (నల్లకలువ) వీటిని పెరుగుతో చిలికి తేనెతో కలిపి త్రాగితే వాతజ

విభాగమునకు చెందిన స్త్రీలను కుసుమరోగం నుండి కాపాడుతుంది. స్త్రీమర్మాంగం నుండి కారు తెల్లని ద్రవమును అరికట్టుతుంది).

వాసకస్వరసం పైత్తే గుడూచ్యా రసమేవ వా ।
జలేనామలకీబీజం శర్కరామధు సంయుతమ్ ॥65॥

ఆమలక్యారసం మధుమూలం కార్పాసమేవ వా ।
పాణ్డుప్రదరశాన్త్యర్థం పిబేత్తణ్డులవారిణా ॥66॥

పిత్తమునకు సంబంధించిన కుసుమరోగమునందు వాసక (అడ్డసర చెట్టు వేళ్ళు లేక గడూరీ (తిప్పతీగ) వీటి యొక్క రసమును ఉసిరిగింజను నీళ్ళలో నానబెట్టి, పంచదార మరియు తేనెలో తీపిగా చేసి, దీనితో ఆ రసమును త్రాగాలి. పాండువిభాగమునకు చెందిన కుసుమరోగం ఉపశమించుటకు, పచ్చకామెరకు సంబంధించిన కుసుమరోగం తగ్గుటకు స్త్రీలు ఉసిరికరసమును తేనెతో తీసికోవాలి. లేదా కార్పాసం (పత్తి) వేరు యొక్క రసమును నీటితో కలిపి దీనిలో అన్నమును కడగాలి. దీనిని స్త్రీలు తీసికొనిన కుసుమరోగం హరిస్తుంది.

తణ్డులీయక మూలం తు సక్షౌద్రం సరసాఞ్జనమ్ ।
తణ్డులోదన సంపీతం సర్వశ్చాసృగ్దరాఞ్జయేత్ ॥
కుశమూలం తణ్డూలాద్భిః పీతశ్చాసృగ్దరం జయేత్ ॥67॥

తండులీయకం (చిట్టికూర, వాయువిడంగాలు) వేళ్ళు (యొక్క) ముద్ద చేసిన దానిని రసాంజన (అంజన విశేషం), బియ్యము కడిగిన నీరు, మరియు తేనె వీటితో కలిపి తీసికొనిన స్త్రీలకు సంబంధించిన అన్ని రకముల కుసుమవ్యాధులు నశిస్తాయి. దర్భగడ్డియొక్క వేళ్ళు నీటితో ముద్దలుగా నూరి, బియ్యం కడిగిన కుడితి (నీరు) తో త్రాగితే అన్ని రకముల కుసుమ వ్యాధులు నశిస్తాయి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే నాడీవ్రణాది చికిత్సావర్ణనం నామ ఏక సప్తత్యధికశతమోఽధ్యాయః ॥171॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు నారికురుపు చికిత్స అనే పేరుగల నూటడెబ్బైఒకటవ అధ్యాయం సమాప్తం.



ద్విసప్తత్యధికశతతమోऽధ్యాయః – నూట డెబ్బైరెండవ అధ్యాయం
స్త్రీరోగచికిత్సాది కథనమ్ – స్త్రీరోగచికిత్స

ధన్వన్తరి రువాచ – ధన్వన్తరి పలికాడు.

స్త్రీరోగాదిచికిత్సాఞ్చ వక్ష్యే సుశ్రుత తచ్ఛృణు ।
యోనివ్యాపత్సు భూయిష్ఠం శస్యతే కర్మ వాతజిత్ ॥1॥

ఓ సుశ్రుతా! స్త్రీలలో వచ్చు అపక్రమములకు చికిత్సావిధానమును తెలుపుతాను విను. అన్ని యోని వ్యాపత్తు లందు (స్త్రీజననేంద్రియ ద్వారమందు) గల అపక్రమములను తొలగించుటకు, వాయువును తరిమివేయు పద్ధతులను అవలంబించాలి.

వచోపకుఞ్చికాజాతీకృష్ణావాసకసైన్ధవమ్ ।
అజాజీ చ యవక్షారం చిత్రకం శర్కరాన్వితమ్ ॥2॥

పిష్ట్వాలోద్య జలాద్యైశ్చ ఖాదయేద్ ఘృతభర్జితమ్ ।
యోనిపార్శ్వార్తిహృద్రోగగుల్మార్శో వినివర్తయేత్ ॥3॥

వచ (వస), ఉపకుఞ్చిక (కాలుంగ్రచ్చ, యాలకులు, జీలకర్ర), జాతి (ఉసిరిక, మాలతి, జాజికాయ, సన్నజాజి, జాజిపువ్వు), వాసకం (అడ్డసర చెట్టు వ్రేళ్ళు) రాతి ఉప్పు, అజాజి (నల్లజీలకర్ర), యవక్షారం (యవలు) మరియు చిత్రకం (ఆముదం చెట్టు, నెల్లిచెట్టు, కంద, అశోకవృక్షం) వీటన్నింటిని నేతి యందు వేయించి, నీటిలో కరుగునట్లు చేయాలి. దీనికి పంచదార కలపాలి. స్త్రీ మర్మావయవం చుట్టు వున్ననొప్పి, గుండె దడ దడ లాడుట, మూలశంక, ప్రేగులు సాగుట, ఇవి అన్నియు పై ఔషధం సేవించుట వలన తగ్గి, ఉపశమనం కలుగుస్తుంది.

బదరీపత్రసంలేపాద్యోనిర్భిన్నా ప్రశామ్యతి ।
లోధ్రతుమ్బీఫలాలేపాద్యోనేర్దార్ఢ్యం కరోతి చ ॥4॥

రేగు ఆకులను పిండిగా చేసి స్త్రీమర్మాంగమున ఒరుసుకొనిన ప్రాంతమున పూజిస్తే మంట తగ్గిపోతుంది. లోధ్ర (లొద్దుగ) మరియు, తుంబీ ఫలం (ఆనప, దొండ) యొక్క పిండిని స్త్రీ యొక్క మర్మావయవం చుట్టు పూస్తే చుట్టు కండరములు గట్టిబడతాయి. దృఢంగా వుంటాయి.

పఞ్చపల్లవయష్ట్యర్కమాలతీకుసుమైర్ఘృతమ్ ।
రవిపక్వమసృగ్దరయోనిగన్ధవినాశనమ్ ॥5॥

పంచ పల్లవములు (అయిదు మొలకలు), యష్టి (అతిమధురం), అర్కం (జిల్లేడు) మరియు మాలతి పువ్వులు నేతితో ఔషధంగా చేసి, సూర్యరశ్మిలో వండితే స్త్రీల కుసుమరోగం తప్పక నయమవుతుంది. యోని ద్వారమున నుండు దుర్గంధమును పోగొడుతుంది.

**సకజ్జీకం జవాపుష్పం ప్రస్థం జ్యోతిష్మతీదలమ్ ।
దూర్వాపిష్టఞ్చ సంప్రాశ్య చిత్రకం శర్కరాన్వితమ్ ॥6॥**

**ధాత్ర్యంజనాభయాచూర్ణం తోయపీతం రజో హరేత్ ।
సదుగ్ధా లక్ష్మణా పీతా నస్యాద్వా పుత్రదేత్యుభౌ ॥7॥**

జప (మంకెన) పువ్వులు, కజ్జీకం, ఒక ప్రస్థ పరిమాణమున జ్యోతిష్మతీ దళం (చిన్న వెక్కుడు తీగ, ఉప్పిరింత), దూర్వ (గరిక, తెల్లగరిక, గంటుభారంగి) దీనితో ముద్ద చేయవలెను. పంచదారతో చిత్రకం (ఆముదం), ఉసిరికపొడి, అంజన, అభయ (కురువేరు, కరక్కాయ) వీటి చూర్ణమును నీటిలో త్రాగాలి. ఇది అధికమైన బహిష్ఠస్రావమును తగ్గిస్తుంది. పీల్చుఔషధములు లేక లక్ష్మణభాగములు పాలలో తీసికొనిన గర్భధారణ మవుతుంది.

**దుగ్ధస్యార్ధాడకం చాజ్యమశ్వగన్ధా చ పుత్రదా ।
వన్ధ్యా పుత్రం లభేత్ పీత్వా ఘృతేన వ్యోషకేశరమ్ ॥8॥**

అశ్వగంధమును (పెన్నేరు) ను నెయ్యి, అర్ధ ఆఢక పరిమాణంగల పాలతో తీసుకొనిన గర్భవతి అవుతుంది. గొడ్రాలు కూడా ఔషధీకరించిన నేయిని వ్యోష (త్రికటకం) మరియు వేశరం (కుంకుమ పూవు, పొన్న, నాగకేసరం)లతో తీసికొనిన తప్పక గర్భం ధరిస్తుంది.

**కుశకాశోరువూకానాం మూలైర్గోక్షురకస్య చ ।
శృతం దుగ్ధం సితాయుక్తం గర్భిణ్యాః శూలనుత్ పరమ్ ॥9॥**

కుశం (దర్భ), కాశం (రెల్లు, వెర్రి చెరకు), ఉరుబుకం (ఆముదపు చెట్లు వేళ్ళు) మరియు గోక్షురకం (పల్లేరు) వీటితో పాలను కాచి, పంచదార వేసికొని, గర్భిణీస్త్రీ సేవిస్తే (త్రాగితే) గర్భసంచికి సంబంధించిన నొప్పులు తగ్గుతాయి.

**పాఠాలాఙ్గల్యపామార్గైస్తథా చ కుటజైః పృథక్ ।
నాభిబస్తిభగాలేపాత్ సుఖం నారీ ప్రసూయతే ॥10॥**

పాఠ (పాఠతీగ), లాఙ్గలి (పొత్తిగడ్డలు, మయ్యాకు పొన్న, గజపిప్పలి, చవ్యము, మంజిష్ట), అపామార్గం (ఉత్తరేణి) లేక కుటజం (కొడిశ చెట్టు, అవిశిచెట్టు, అంకుడు చెట్టు, పద్మం, తుమ్మికూర) వీటిగుజ్జును వేరు వేరుగా బొడ్డుపైన పొత్తికడుపు మరియు స్త్రీయొక్క మర్మాంగముపైన పూస్తే ఎటువంటి శ్రమ లేకుండా తేలికగా ప్రసవిస్తుంది.

**సూతాయా హృచ్ఛిరోబస్తి శూలమర్కన్దసంజ్ఞితమ్ ।
యవక్షారం పిబేత్తత్ర మస్తు కోష్ణోదకేన వా ॥11॥**

ప్రసవం తరువాత స్త్రీ అనుభవించే గుండెనొప్పి, తలనొప్పి, మూత్రసంచియందు నొప్పి ఈ బాధలను 'అర్కన్ద'మంటారు. అప్పుడు ఆమె గోరువెచ్చని నీటితో కరిగిన యవక్షారమును పుల్లని తెట్లను (మీగడలాంటి పదార్థమును) తీసికోవాలి.

దశమూలీకృతః క్వాథః సాజ్యః సూతిరుజాపహః ।
శాలితణ్డులచూర్ణస్తు సదుగ్ధం దుగ్ధకృద్భవేత్ ॥12॥

దశమూల మూలికలయొక్క కషాయమును నేతితో తీసికొనిన ప్రసవమునకు ముందు వచ్చు అన్ని రకముల నొప్పులు తొలిగిపోతాయి. పిండిగా (పొడిగా) చేయబడిన వరిబియ్యమును పాలతో తీసికొనిన స్త్రీ యొక్క వక్షోజము లందు పాలు వృద్ధిచెందుతాయి.

విదారీ కుసుమరసం మూలం కార్పాసజం తథా ।
ధాత్రీస్తన్యవిశుద్ధ్యర్థం ముద్గయూపో రసాయనః ॥13॥

విదారీ పుష్పములు (తెల్లనేల గుమ్మడి పుష్పం), కార్పాసం (పత్తి) యొక్క వేరు ఇదే విధంగా పనిచేస్తాయి. పెసలతో చేసిన పదార్థములు చాలా శక్తివంతమైనవి. ఇది స్త్రీవక్షోజములయందుండు పాలను శుభ్రపరచి, పోషిస్తుంది.

కుష్ఠా వచాభయా బ్రాహ్మీ మధూకా క్షౌద్రసర్పిషీ ।
వర్ణాయుః కాన్తిజననం లేహ్యం బాలస్య దాపయేత్ ॥14॥

కుష్ఠం (కోష్టువు, బెంగల్వకోష్టువు), వచ (వస) అభయ (కురువేరు, కరక్కాయ), బ్రాహ్మి (సంబరేణి మొక్క) మధూకం (ఇప్ప చెట్టు), (వట్టివేరు) తేనెను మరియు నెయ్యి కలిపి పై వాటిని లేహ్యంగా పసివానికి నాకించిన మంచి రంగు వస్తాడు. కాంతి కలిగిస్తుంది. ఆయుర్దాయం వృద్ధిపొందుతుంది.

స్తన్యాభావే పయశ్ఛాగం గవ్యం వా తద్గుణం పిబేత్ ।
స్వేదేన నాభిశోథాన్తో మృదా స్యాదగ్నితప్తయా ॥15॥

తల్లి యొక్క పాలిండ్లయందు పాలు తక్కువగా వుంటే అదే గుణమునిచ్చు మేకపాలుగాని, ఆవుపాలు గాని శిశువునకు పట్టవచ్చును. శిశువు బొడ్డు దగ్గరి వాపు వేడిచేయబడిన మన్నుతో కాపడం (లేక ఒత్తడం) పెట్టిన తగ్గిపోతుంది.

లౌహోమా ముస్తకాతివిషా వమికాసజ్వరే పిబేత్ ।
ముస్తశుణ్ఠీ విషారుణ కూటజశ్చాతిసారనుత్ ॥16॥

శిశువు డోకుతున్నను, దగ్గుతున్నను, మరియు జ్వరంతో వున్నను లౌహ, ముస్తకం (ముస్తలు) మరియు అతివస, వీటియొక్క మిశ్రమమును తీసికోవాలి. శిశువునకు విరేచనములు వచ్చినపుడు ముస్త (ముస్తలు), శుంఠి, వస, అరుణం (మంజిష్ఠ, అతివస) మరియు కుటజ (తుమ్మికూర, కొడిశ, అవిశ, అంకుడు, పద్మం) వీటిని ఈయాలి.

వ్యోషం మధు మాతులుఙ్గం హిక్కాచ్ఛర్ది నివారణమ్ ।
కుష్ఠేన్ద్రయవసిద్ధార్థో నిశా దూర్వా చ కుష్ఠజిత్ ॥17॥

త్రికటుకం, తేనె, మరియు మాతులుంగం (మాధీఫలం) వీటి యొక్క మిశ్రమం, ఎక్కిళ్ళు, డోకులను తొలగిస్తుంది. కుష్ఠం (కుష్ఠను చెంగల్వ), ఇంద్ర యవం (కొడిశచెట్టు), సిద్ధార్థం (తెల్లఆవాలు), నిశ (పసుపు, మానుపసుపు), మామిడి అల్లం మరియు దూర్వ (గరిక, తెల్లని గరిక, భారంగి) కుష్ఠరోగమును పోగొడతాయి.

మహాముణ్డితికోదీచ్యక్వాథైః స్నానం గ్రహాపహమ్ ।
సప్తచ్ఛదామయనిశాచన్దనైశ్చానులేపనమ్ ॥18॥

మహాముణ్డితిక మరియు ఉదీత్య (వట్టివేళ్ళు) ఈరెండింటి యొక్క కషాయంతో శిశువును స్నానం చేయించిన దుష్టగ్రహముల ప్రభావం తొలగిపోతుంది. సప్తచ్ఛదయ (ఏడాకుల అరటి), అభయ (వట్టివేరు), నిశ (పసుపు, మునుపసుపు, మామిడి అల్లం) మరియు మంచిగంధం వీటి యొక్క పిండితో కలిపి పూయవచ్చును.

శఙ్ఖాబ్జబీజరుద్రాక్షవచాలౌహాదిధారణమ్ ।
ఓం కం టం గం గం వైనతేయాయ నమః ॥

ఓం హోం హం హః మన్త్రేణ శాన్తిర్బాలానాం మార్జనాద్ బలిదానతః ।
ఓం హ్రీం బాలగ్రహాద్ బలిం గృహ్ణీత బాలం ముఞ్చత స్వాహా ॥19॥

శంఖం (శంఖపాషాణము, శంఖనాభి), అబ్జబీజం (తామర బీజం), రుద్రాక్ష, వచ (వస), లౌహం (ఇనుము సంబంధమైన) తాయత్తులను ధరించాలి. పిల్లలకొరకు ఓం హోం హం హః , ఓం కం, టం, గం, గం వైనతేయాయ నమః (వైనతేయునకు నమస్కారములు) శాంతి మంత్రములు పఠించాలి. శాంతి కొరకు మార్జనం, బలిదానం చేయాలి ఓం హ్రాం బాలగ్రహం నుండి బలిదానమును తీసికొనుము కాని బాలుని వదలిపెట్టుము అని శిశువును పీడించుతున్న గ్రహమును 'స్వాహా' కారంతో పూజించి బలిదానం ఈయాలి.

తణ్డులాద్భిః శిరీషస్య మూలం పీతం విషాపహమ్ ।
తణ్డులాద్భిశ్చ వర్షాభోః శుక్లాయాః సర్పదంశనుత్ ॥20॥

శిరీషం (దిరిశెన) యొక్క వేళ్ళను బియ్యం కడిగిన కుడితితో (నీటితో) త్రాగితే విషం కూడా హరిస్తుంది. వర్షాభువు (తెల్లగలిజేరు) వేరును బియ్యపు కడుగు (కుడితినీరు)తో త్రాగితే పాముకాటు వలన చేరిన విషం పోతుంది.

దధ్యాజ్యం తణ్డులీయఞ్చ గృహధూమో నిశా తథా ।
పిష్టం పానం తథా క్షౌద్రం సిన్ధూత్థస్య విషాన్తకమ్ ॥21॥

తణ్డులీయం (ధాన్యం), వంటింటిలోని మసి, నిశ (పసుపు, మానుపసుపు, మామిడి అల్లం), రాతి ఉప్పు, పెరుగు, నెయ్యి మరియు తేనె వీటన్నింటిని ముద్దగా చేసి, పలుచగా చేసి, త్రాగిన విషం హరిస్తుంది.

అఙ్కోటమూలనిష్క్వాథః సాజ్యః పీతో విషాన్తకః ।
యజ్జరావ్యాధివిధ్వంసి భేషజం తద్రసాయనమ్ ॥22॥

అంకోటం (అంకోల, అంకోడ ఊడుగు) వేరు యొక్క కషాయమును నేతితో కలిపి త్రాగితే విషం హరిస్తుంది. అదియే వార్ధక్యం (ముసలితనం) మరియు శక్తిహీనతను పోగొట్టుతుంది. మంచి చురుకుదనం కలుగజేస్తుంది.

సిన్ధూత్థశర్కరా శుణ్ఠీ కణామధుగుడైః క్రమాత్ ।
వర్షాదిష్వభయా సేవ్యా రసాయనగుణైషిణా ॥23॥

అభయ (కురువేరు, కరక్కాయ) ను వర్షఋతువు మొదలు ఆరు ఋతువులయందును రాతి ఉప్పు, పంచదార, శొంఠి, జీలకర్ర (పిప్పలి) తేనె బెల్లములతో బలవర్ధక ఔషధముల వలన పొందు లాభములను పొందగోరు వారు పై వాటిని ఆయా ఋతువులలో క్రమంగా తీసికోవాలి.

జ్వరస్యాన్తే ఉభయా చైకా ప్రభుఙ్క్తే ద్వే విభీతకే ।
భుక్త్వా మధ్వాజ్యధాత్రీణాం చతుష్కం శతవర్షకృత్ ॥24॥

జ్వరం చివరిదశయందు ఒక కరక్కాయ, రెండు తానికాయలు లేక నాలుగు ఉసిరికాయలు తేనెలో గాని నెయ్యిలో గాని ముంచి తీసికొనిన జ్వరం నుండి ఉపశమనం పొంది, నూరేళ్ళు జీవిస్తారు.

పీతాశ్వగన్ధా పయసా ఘృతేనాశేషరోగనుత్ ।
మణ్డూకపర్ణ్యాః స్వరసో విదార్యాశ్చామృతోపమః ॥25॥

తిలధాత్రీభృఙ్గరజో జగ్ధ్వా వర్షశతీ భవేత్ ।
త్రికటు త్రిఫలా వహ్నిర్గుడూచీ చ శతావరీ ॥26॥

విడఙ్గలోహచూర్ణన్తు మధునా సహ రోగనుత్ ।
త్రిఫలా చ కణా శుంఠీ గుడూచీ చ శతావరీ ॥27॥

విడఙ్గభృఙ్గరాజాది భావితం సర్వరోగనుత్ ।
చూర్ణం విదార్యా మధ్వాజ్యం లీఢ్వా దశస్త్రియో వ్రజేత్ ॥28॥

శారీరక రోగములన్నియు అశ్వగంధ (పన్నేరుగడ్డ) యొక్క కషాయమును సేవిస్తే తొలగిపోతాయి. మణ్డూకపర్ణి (సరస్వతి ఆకు) రసం, అమృతం వంటి తెల్లనేలగుమ్మడి, నువ్వులు, ఉసిరి, భృంగరాజం (కలగర, నల్లగుటుకలగర, దాల్చిన) వీటిరసమును తీసికొనిన ఆ వ్యక్తి నూరు సంవత్సరములు జీవిస్తాడు. త్రికటుకం, త్రిఫల, వాహ్ని (చిత్రక, ఆముదం, చిత్రమూలం, నెల్లి, కందగడ్డ, అశోక వృక్షం), గుడూచి (తిప్పతీగ), శతావర్తి (పిల్లిపీచర), విడఙ్గం (వంటఉప్పు, వాయువిడంగం) మరియు ఇనుము యొక్క ఆక్సైడు చూర్ణమును తేనెతో తీసికొనిన చాలా రోగములు తొలగిపోతాయి. త్రిఫల, కణ (జీలకర్ర, పిప్పలి) శుంఠి, తిప్ప, శతావరి (పిల్లిపీచర) వంటింటి ఉప్పు, భృఙ్గరాజ (నల్లగుటుకలగర) మొదలగువాటిని పరిశుభ్రంగా చేసి క్రమం తప్పకుండా తీసికొనిన అన్ని జబ్బులు తొలిగిపోతాయి. విదారీచూర్ణం (తెల్లనేలగుమ్మడి మయ్యాకుపొన్న)ను తేనెతోను, నెయ్యితోను తీసికొనిన మైథున సామర్థ్యమును పెంచి, పదిమంది స్త్రీలను లైంగికంగా తృప్తిపరుచు శక్తి వస్తుంది.

ఘృతం శతావరీకల్కైః క్షీరైర్దశగుణైః పచేత్ ।
శర్కరా పిప్పలీ క్షౌద్రయుక్తం వా జారకం విదుః ॥29॥

శతావరి (పిల్లిడీచర) చూర్ణమును పదిరెట్ల పాలతో వండి తేనె, పంచదార, పిప్పలి కలిపి తీసికొంటే మంచి జీర్ణశక్తిని ఇస్తుంది.

ప్రతిమర్శోఽవపీడశ్చ నశ్యం ప్రవపనం తథా ।
శిరోవిరోచనఞ్చేతి పఞ్చకర్మ చ కథ్యతే ॥30॥

ఒడలుపట్టుట (పిసుకుట, అంగమర్దనం చేయుట), నూనెతో మర్దన చేయుట, ముక్కుతో పీల్చుట, డోకులు వచ్చునట్లు చేయుట (కక్కించుట), విరేచనములు వచ్చునట్లు చేయుట ఈ అయిదు కార్యములను పంచ కర్మలు అంటారు.

మాసైర్ద్విసంఖ్యైర్మాఘాద్యైః క్రమాత్ షడ్ ఋతవః స్మృతాః ।
అగ్నిసేవామధుక్షీరవికృతీః పరిషేవయేత్ ॥31॥

మాఘమాసం మొదలు (డిశంబరు - జనవరి) ఆరు ఋతువులు సంవత్సరంలో వస్తాయి. ఒక్కొక్క ఋతువు రెండు నెలలుంటుంది. ఆ ఋతువులతో నిప్పుతో కాచుకొనుట, లేక తేనె, పాలు, పాలపదార్థములు సేవించుట మొదలగునవి చేయాలి.

స్త్రీయుక్తః శిశిరే తద్వద్వసన్తే న దివా స్వపేత్ ।
త్యజేద్వర్షాసు స్వప్నాదీన్ రవీన్దోశ్చ శరశ్మయః ॥32॥

పథ్యాని శాలయో ముద్గా వర్షాంభః కథితం పయః ।
నిమ్బాతసీ కుసుంభానాం శిగ్రు సర్షపయోస్తథా ॥33॥

జ్యోతిష్మతీమూలకానాం తైలాని చ హరన్తి హి ।
కృమికుష్ఠప్రమేహాంశ్చ వాతశ్లేష్మశిరోరుజః ॥34॥

శిశిరం మరియు వసంతఋతువులలో స్త్రీసాంగత్యం శ్రేష్ఠమని తెలుపబడినది. కాని ఏ వ్యక్తి పగలు నిద్రించరాదు. వర్షాకాలంలో కూడా పగటి నిద్రను విడిచిపెట్టాలి. శరత్కాలమున చంద్రకిరణములు, వరి, పెసలు, వర్షపునీరు, మరగకాచిన నీరు ఇవి శ్రేష్ఠములు. (నింబ) వేప, అతసి (నల్లయగిశ), కుసుంభం (కుసుమ పువ్వు), శిగ్రువు (ములగ), సర్షపం (ఆవాలు), జ్యోతిష్మతి (ఉప్పిరింత, చిన్నవెక్కుడుతీగ), మూలక (ముల్లంగి, వట్టివేళ్ళు, ములగవేరు, పిప్పలీమూలం) మొదలగు వాటి నుండి తయారుచేసిన నూనెలు క్రిములను నాశనం చేస్తాయి. కుష్ఠ, మధుమేహం మరియు తలనొప్పి వాయుకఫముల వలన కలుగు బాధలు తొలుగుతాయి.

దాడిమామలకీకోలకరమర్దప్రియాలకమ్ ।
జమ్బీరం నాగరఙ్గఞ్చ ఆమ్రాతక కపిత్థకమ్ ॥35॥

పిత్తలాన్యనిలఘ్నాని కఫోత్క్లేశకరాణి చ ।
జలం జీమూతకేక్ష్వాకుకూటజాకృతబంధమ్ ॥36॥

ధామార్గవశ్చ సంయోజ్యాః సర్వథా వమనేష్వమీః ।
పూర్వాహ్ణే వమనాయైతే మదనేన్ద్రయవౌ వచా ॥37॥

మృదుకోష్ఠశ్చ పిత్తేన ఖరో వాతకఫాశ్రయాత్ ।
మధ్యమః సమదోషే స్యాత్త్రివృత్పిత్తే విరేచనమ్ ॥38॥

దానిమ్మ, ఉసిరిక, కోల (రేగుపండు), కరమర్దం (కందులు, వాకచెట్టు), ప్రియాలకం (ద్రాక్ష, సార), జమ్బీరం (నిమ్మ, నిమ్మపండు, పుల్లదబ్బ, మరువం, గగ్గెర, తెల్లగగ్గెర) నాగరంగం (నారింజ), ఆమ్రాతకం (మామిడి నల్ల) మరియు కపిత్థకం (వెలగ) వీటి యొక్క మూలికలు పిత్తమును కలుగజేస్తాయి. వాయువును ఉపశమింపజేస్తాయి. కఫమును ప్రేరేపిస్తాయి. జలం (నీళ్ళు), కరువేరు, వట్టివేరు, నీటి ప్రబ్బలి), జీమూతకం (తుంగముస్తలు, దేవదాళి, ఆవడ, ఎదావడ), ఇక్ష్వాకువు (చేదానప, కాకిచెరుకు), కుటజం (అవిశ, కొడిశ, అంకుడ పద్మం, తుమ్మికూర), కృతబన్ధనం, ధామార్గవం (బీర, ఆవదు, నేతిబీర, ఉత్తరేణి) ఇవి అన్నిరకముల వాంతులకు ఉపయోగిస్తాయి. ఉదయమున మదనం (మ్నంగ, ఉమ్మెత్త, పొగడ, ఊడుగు, ఆరెచెట్టు, గంజాయి, దమనం), ఇంద్రయవ (కొడిశ చెట్టు) మరియు వచ (వస) వీటిని వాంతి మందుగా ఉపయోగించవచ్చును. పిత్తం వలన ఏ వ్యక్తియైన వదులైన చిన్న ప్రేవులలో మరియు వాయు కఫముల ప్రభావం వలన మలబద్ధకములతో బాధపడితే ఇవి పనిచేస్తాయి. అన్ని దోషములు సాధారణస్థితికి వస్తాయి. పిత్తం అపక్రమంతో వున్నచో త్రివృత్తు (పాఠ, తెగడ) మంచి విరేచనకారి, మంచి ఔషధము.

శర్కరామధుసంయుక్తం సైన్ధవం నాగరం త్రివృత్ ।
హరీతకీవిడఙ్గాని గోమూత్రేణ విరేచనమ్ ॥39॥

నాగరం (శొంఠి, తుంగముస్తలు, కరక్కాయ, నెల్లి, నారింజ, తెగడ), త్రివృత్తు (పాఠ, తెగడ) రాతి ఉప్పు, వీటిని పంచదార, తేనెలో తీసికొనిన మంచి విరేచనకారిగా పనిచేస్తాయి. హరీతికి (కరకచెట్టు) మరియు విడఙ్గం (విడంగాలు) వీటిని ఆవు మూత్రంతో సేవిస్తే మంచి విరేచనకారిగా పనిచేస్తాయి.

ఏరణ్డతైలం త్రిఫలాక్వాథశ్చ ద్విగుణస్తథా ।
వాతోల్బణేషు దోషేషు భోజయిత్వాథ వామయేత్ ॥40॥

ఆముదం నూనె మరియు త్రిఫలా కషాయం రెట్టింపు చేసి తీసికొనిన మంచి విరేచనకారిగా పనిచేస్తాయి. వాయువు అధికంగా పనిచేయుటవలన వచ్చు బాధలకు మందుగా రోగిని భుజింపచేస్తాయి తరువాత వాంతి మందు ఈయాలి.

వంశాదినేత్రం కుర్వీత షడష్టద్వాదశాంగులమ్ ।
కర్కన్ధఫలవచ్ఛిద్రం బస్తిరుత్తానశాయినే ॥41॥

వాంతిమందు వాడునపుడు ఆరు, ఎనిమిది లేక పన్నెండు అంగుళముల వెదురు బొంగు ముక్కను (కర్కన్దు), రేగు (గంగరేగు, కమ్మరేగు) అంత రంధ్రముగల వెదురు బొంగును ఉపయోగించాలి. రోగిని వెలక్రిందుల పడుకోబెట్టాలి.

నిరూహదానేఽపి విధిరయమేవముదీరితః ।
అర్ధత్రిషట్పలే మాత్రాలఘు మధ్యోత్తమః క్రమాత్ ॥42॥

నిరూహం (నూనె లేకుండా విరోచనమునకు పనిచేయుట) యందు కూడా ఈ పద్ధతినే అవలంబించాలి. వస్తికర్మ ఆసనం గుండా ఎక్కించు మందును తగుపాళ్ళలో మొదటగా తక్కువ దానితో అర్ధపలం, మధ్యమం దానితో మూడు పలములు పూర్తిగా ఎక్కించుదానితో ఆరుపలముల మందును ఎక్కించాలి.

పథ్యాక్షధాత్ర్య ఏకద్విచతుర్భాగా రుగర్దనాః ।
శతావర్యమృతాభృఙ్గసిన్ధువారాదిభావితాః ॥43॥

ఒక భాగం పథ్య (కరక్కాయ), రెండు భాగములు అక్షం (సావర్చలవణము, తాడి, తామరపూస, మైలతుత్థము, రుద్రాక్ష), మరియు నాలుగు భాగములు ఉసిరి – వీటిని శతావరి (పిల్లపీచర), అమృత (వత్సనాభి, నీరుకడము నేయి), భృఙ్గం (కలగర, వంగ, దాల్చిన), సిన్ధువార (వావిలి) మొదలగునవి అన్నిరకముల నొప్పులను నయం చేస్తాయి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే స్త్రీరోగచికిత్సాది కథనం నామ ద్విసప్తత్యధికశతతమోఽధ్యాయః ॥172॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు స్త్రీరోగచికిత్స అనే పేరుగల నూట డెబ్బైరెండవ అధ్యాయం సమాప్తం.



త్రిసప్తత్యధికశతతమోఽధ్యాయః - నూట డెబ్బైమూడవ అధ్యాయం

యోగసారాది కథనమ్ - యోగసారం

ధన్వన్తరిరువాచ - ధన్వన్తరి పలికాడు.

ద్రవ్యాణి మధురాదీని వక్ష్యే రోగహరాణ్యహమ్ ।
శాలిషష్టికగోధూమక్షీరం ఘృతం రసో మధు ॥1॥

మజ్జాశృఙ్గాటకయవకశేరూర్వారుగోక్షురమ్ ।
గామ్భగీ పౌష్కరం బీజం ద్రాక్షా ఖర్జూరకం బలా ॥2॥

నారికేలేక్ష్వాత్మగుప్తా విదారీ చ ప్రియాలకమ్ ।
మధూకం తాలకూష్మాణ్డం ముఖ్యోఽయం మధురో గణః ॥3॥

మూర్ఛాదాహప్రశమనః షడింద్రియ ప్రసాదనః ।
కృమికృత్కఫకృచ్చైవ ఏకోఽత్యర్థం నిషేవితః ॥4॥

మధురాదిరకమునకు చెందిన మూలికలను గురించి నేను తెలుపుతాను. ఇవి అనేక రోగములను పోగొట్టుతాయి. మధురమునకు చెందిన ప్రధానమైన మూలికలు, పదార్థములు. వరి (శాలి), షష్టికం (అరువది దినముల పంట(జొన్నలు), గోధుమలు, పాలు, నెయ్యి, రసం, తేనె, మజ్జ (చెట్టు వేప, ఎముకల యందు నేయి), శృఙ్గాటకం (పరిక గడ్డి, పల్లేరు, కాంగ్రేగు), యవ, కశేరు (కమ్మరేగు, నమ్మదుంప), ఉర్వారువు (దోసచెట్టు), గోక్షురం (పల్లేరు), గామ్భగి (గుమ్మడి చెట్టువ్రేళ్ళు), పౌష్కరం తామరవిత్తనం, ద్రాక్ష, ఖర్జూరం, బలా బిట్టుమందు చెట్టు కొబ్బరి, చెఱుకు, ఆత్మగుప్త (దూలగోనెల) విదారీ (తెల్లనేల) గుమ్మట, మయ్యాకు పొన్న, (తెల్లనేల గుమ్మట, మయ్యాకుపొన్న), ప్రియాంకం (మోరట చెట్టు, ద్రాక్ష) మధూకం (తేనెమైనం, ఇప్పపువ్వు, ఖర్జూజాదోస, యష్టిమధుకం, సుగంధి), తాల (తాటి) మరియు కూష్మాణ్డం (గుమ్మడి) వీటిలో ప్రతిఒక్కటి మూర్ఛరోగమును మరియు మండుట మొదలగు వానిని నయం చేస్తాయి. ఇది జ్ఞానేంద్రియములను ఉపశమింపజేస్తుంది. అధికంగా తీసికొనినచో కఫమునకు సంబంధించిన ఇబ్బందులు, క్రిములు పుట్టిస్తుంది.

శ్వాసకాసాస్యమాధుర్యస్వరఘాతార్బుదాని చ ।
గలగణ్డశ్లీపదాని గుడలేపాది కారయేత్ ॥5॥

మధుర విభాగమునకు చెందిన మూలికలు శ్వాసకృచ్ఛ్రం, దగ్గు, నోరంతా తియ్యగా వుండుట, గొంతు బొంగురుపోవుట, గడ్డలు, గొంతు మీద పుట్టుకాయ, బోదకాలు, గుడాలేపం మొదలగు వ్యాధులను కలిగిస్తాయి.

దాడిమామలకామ్లఞ్చ కపిత్థకరమర్దకౌ ।
మాతులుఙ్గామ్రాతకఞ్చ బదరం తిన్తిడీఫలమ్ ॥6॥

దధి తక్రం కాఞ్జికఞ్చ లకుచం చామ్లవేతసమ్ ।
అమ్లో లోణః శుణ్ఠీయుక్తో జారణః పాచనో రసః ॥7॥

దానిమ్మ, ఉసిరిక, మామిడి, వెలగ, కరమర్దకం (వాకచెట్టు, కందులు (కలివిచెట్టు), మాతులుంగం (మాదీఫలం), ఆమ్రాతకం (మామిడినల్ల), బదరం (రేగు, బూరుగు చెట్టు, ప్రత్తిచెట్టు, నేలగుమ్మడు), తిన్తిడి (చింతపండు) పెరుగు, మజ్జిగ, కఞ్జిక (పులిసిన గంజి), లకుచం (నిమ్మ, గజనిమ్మ, చిరుపనసపండు, కమ్మలేగు), ఆమ్లవేతసం (ద్రాక్షసారాయి) మరియు లోన(లవణసామాన్యం, పావలి, పులిచింత). ఇవి అన్నియు ఆమ్లలక్షణములుకల మూలికలు. శుంఠితో కలిపి వీటిని సేవిస్తే అధికమైన జీర్ణశక్తి మరియు ఆకలివేయుట కలుగుతాయి. వీటికి ఇవియే దివ్యౌషధములు.

క్లేదనో వాతకృద్రష్యో విదాహీ చానులోమనః ।
అమ్లో ఉత్యర్థం సేవ్యమానః కుర్యాద్వై దన్తహర్షకమ్ ॥8॥

ఈ పుల్లని మూలికలు వాయువును పుట్టిస్తాయి. మరియు జిగటను స్రవింపజేస్తాయి. వాటికి వీర్యవర్ధకమైన ధర్మములు కలవు. అవి మంటను పుట్టిస్తాయి. వ్యవస్థనంతను ఉపశమింపజేస్తాయి. అధికంగా తీసికొంటే అవి పళ్ళను పుల్లగా చేస్తాయి.

శరీరస్య చ శైథిల్యం స్వరకణ్ఠస్య హృద్దహేత్ ।
భిన్నభిన్నవ్రణాదీని పాచయత్యగ్నిభావితః ॥9॥

ఆమ్లములను అధికంగా సేవించుట వలన అవయవములన్నియు సాగిలపడతాయి (వదులవుతాయి), మండుతున్నట్లు అనిపిస్తాయి, గొంతు, ధ్వని, నోరు, గుండె యందు ముతకబారును, మోటుగా వుంటాయి. జఠరాగ్నిచేత ఇవి ప్రేరేపించబడి గాయములు, పుండ్లు బయలుదేరి చీము పట్టుతాయి.

లవణాని యవక్షారసర్జికాదిశ్చ లావణః ।
శోధనః పాచనః క్లేదీ విశ్లేషసర్పణాదికృత్ ॥10॥

యవక్షారం, సర్జిక మొదలగు లవణములు, లవణసంబంధమైన ఈ విభాగం వదులుగా వుండుట, కరుగుట, అరుగుట (జీర్ణమగుట), జిగటగా స్రవించుట మొదలగు కార్యములు ఈ లవణములు చేస్తాయి. దీని యొక్క శక్తి శరీరమందలి వ్యవస్థనంతటను వేగంగా చుట్టబెట్టుతుంది.

మార్గరోధీ మార్దవకృత్స ఏకః పరిషేవితః ।
గాత్రకణ్డూకోఠశోథవైవర్ణ్యం జనయేద్రసః ॥
రక్తవాతం పిత్తరక్తం పుంస్త్వేన్ద్రియరుజాదికమ్ ॥11॥

లవణ పదార్థములను అధికంగాను, కేవలంగాను తీసికొనిన అవి వ్యవస్థ యొక్క నాళములను అడ్డగిస్తాయి. మరియు అవయవములందు దురద పుట్టిస్తాయి. కోఠ (గుండ్రని కుష్ఠం)ను, గడ్డలు, చర్మం రంగుమారుటను పుట్టిస్తాయి. రక్తవాతమును, పిత్తరక్తమును కలిగించి, పురుషత్వమును నశింపజేస్తాయి మరియు జ్ఞానేంద్రియములయందు నొప్పి పుట్టిస్తాయి.

వ్యోషశిగ్రుమూలకఞ్చ దేవదారు చ కుష్ఠకమ్ ।
లశునం వల్గుజీఫలం ముస్తాగుగ్గులు లాఙ్గలీ ॥12॥

కటుకో దీపనః శోధీ కుష్ఠకణ్డుకఫాన్తకృత్ ।
స్థౌల్యాలస్యకృమిహరః శుక్రమేదో విరోధనః ॥
ఏకోఽత్యర్థం సేవ్యమానః భ్రమదాహాది కృద్భవేత్ ॥13॥

వ్యోషం (త్రికటుకం = శొంఠి, పిప్పలి, మిరియాలు), శిగ్రువు (ములగ), దేవదారు (దేవదారువృక్షము), కుష్ఠకం (కోష్టువు), లశునం (ఉల్లి), వల్గుజీఫలం (సుందరమైన పండు), ముస్త (ముస్తలు), గుగ్గులు (గుగ్గిలము, మహాసాక్షి గుగ్గిలం), లాఙ్గలి (పొత్తిగడ్డలు, మయ్యాకు పొన్న, గజపిప్పలి చవ్యం, మంజిష్ఠ) ఈ మూలికలన్నియు ఘాటైన (విభాగం) వర్గమునకు చెందినవి. అవి ఆకలి పుట్టించేవి. పరిశుభ్రం చేసేవి మరియు కఫమునకు వ్యతిరేకంగా పనిచేసేవి. అవి కుష్ఠవును, దురదను తగ్గిస్తాయి. అవి లావును, అలసటను తగ్గిస్తాయి. క్రిములను హరిస్తాయి. వీర్యం యొక్క, కొవ్వు యొక్క స్రావములను తగ్గిస్తాయి. ఎక్కువగా ప్రత్యేకంగా తీసికొంటే అవి తలతిరుగుట, మండుతున్నట్లు అనిపించుట మొదలగువాటిని కలిగిస్తాయి.

కృతమాలః కరీరాణి హరిద్రేన్ద్ర యవాస్తథా ।
స్వాదుకణ్టకవేత్రాణి బృహతీద్వయశఙ్ఖినీ ॥14॥

గుడూచీ చ ద్రవన్తీ చ త్రివృన్మణ్డూకపర్ణ్యపి ।
కారవేల్లక వార్తాకు కరవీరకవాసకాః ॥15॥

రోహిణీ శఙ్ఖపుష్పీ చ కర్కోటో వైజయన్తికా ।
జాతీవరుణకం నిమ్బో జ్యోతిష్మతీ పునర్నవా ॥16॥

తిక్తోరసశ్ఛేదనః స్యాద్రోచనో దీపనస్తథా ।
శోధనో జ్వరతృష్ణాఘ్నో మూర్ఛాఘ్నః కణ్డుకాదిజిత్ ॥17॥

కృతమాలం (రేలి, రేణుకలు), కరీరం (వెదురు మొలక), హరిద్ర (పసుపు, మానుపసుపు, పెద్దకచోరం, హరిదళం), ఇంద్రయవం (కొడిశచెట్టు), స్వాదు కణ్టకం (కాండ్రేగు, పల్లేరు, ములువెలగ), వేత్రం (వెదుర, పేము) రెండు రకముల బృహతి (నేలములక, పెద్దములక), శఙ్ఖిని (చోరపుష్పి, దిటెన, పొన్నరేగు), గుడూచి (తిప్పతీగ), ద్రవన్తి (ఎలుకజీడి చెట్టు), త్రివృత్తు (తెగడ, పాలతీగె), మణ్డూక పర్ణి (దూదిలం, కలిగొట్టుముయ్యా కంపొన్న, దిరిశన, మహౌషధి, సరస్వతీ ఆకు), కారవేల్లకం (పొట్టకాకర), వార్తాకు (వంగచెట్టు), కరవీరక (గన్నేరు, మద్ది, మణిశిల, హింగు పత్రి), వాసకం (అడ్డరసం, పిన్నరేగడి, దూలగొండ), రోహిణి (కటుక రోహిణి, మంజిష్ఠ, కరకం, మోదుగ, దిరిసెన, కల్పులం), శంఖపుష్పి (శంఖపుష్పి, శంఖపుష్పము), కర్కోటి (గొడ్డుకాకర), జయంతికా (పసుపు, దూలగొండ, గంజాయి, వస, కరక్కాయ, వావిలి), జాతి (ఉసిరిక, మాలతీ తీగ, జాజికాయ, సన్నజాజి, జాజిపూవు), వరుణకం (ఉలిమిరిచెట్టు, తెల్లమద్ది), నిమ్బం (వేప), జ్యోతిష్మతి (ఉప్పిరింత,చిన్నవెక్కుదు తీగ, మానేరుతీగ) మరియు పునర్నవ

(తెల్లగలిజేరు) ఇవి అన్నియు చేదు మూలికల వర్గమునకు చెందినవి. ఇవి రక్తంలోని పసను, తెల్లకణములలో ప్రవహించు ద్రవమును సరిచేసి, మంచిగా ప్రవహించునట్లు చేస్తాయి. అవి ఉపశమనమును కలుగజేసి, ఆకలిని పుట్టిస్తాయి. నాళములను శుభ్రపరచి, జ్వరం మరియు దాహమును పోగొట్టి ఆకలిని పుట్టిస్తాయి. మూర్ఛరోగమును పోగొట్టి, దురదలను తగ్గిస్తాయి.

విణ్మూత్రక్లేదసంశోషో హ్యత్యర్థం స చ సేవితః ।
హనుస్తంభా క్షేపకార్తిశిరః శూలవ్రణాదిహృత్ ॥18॥

చేదు మూలికలను ఎక్కువగా సేవించటవలన మలమును ఎండగట్టుతుంది. మరియు మూత్రం జిగురుతో కూడిన స్రావములు పొడిగా వుంటాయి. గడ్డం వద్ద పక్షవాతం, వంకర మెడ, వంకర పోయి నొప్పిపుట్టుట తలనొప్పి, పుండ్లు వీటిని తగ్గిస్తాయి.

త్రిఫలా శల్లకీ జమ్బూ ఆమ్రాతకవటాదికమ్ ।
తిన్దుకం వకులం శాలం పాలఙ్కముద్గచిల్లకమ్ ॥19॥

కషాయో గ్రాహకో రోపీస్తమ్భన క్లేదశోషణః ।
ఏకోఽ త్యర్థం సేవ్యమానో హృదయే చాథ పీడకః ॥
ముఖశోషజ్వరాధ్మాన హనుస్తమ్భాదికారకః ॥20॥

త్రిఫల, శల్లకి (అందుగు చెట్టు), జమ్బువు (నేరేడు), అమృతకం (నెయ్యి), వటం (మర్రి), మరియు సజాతీయమైన మూలికలు, తిన్దుకం (తుమ్మికి చెట్టు), వకులం (పొగడ చెట్టు), శాలం (నల్లమద్ది, మోదుగ), పాలఙ్కం (కుందురుష్కమను గంధద్రవ్యం), ముద్గ (పెసలు), చిల్లకం (చక్రవర్తి కూర, గలిజేరు), ఇవి అన్నియు ఒగరుతో కూడిన మూలికలు. వాటికి పీల్చెడు శక్తి కలదు. పుండ్లను చిన్న చిన్న అణువులుగా చేసి మాన్పిస్తాయి. జిగురుతో కూడి మూలాన్ని ఎండగట్టుతాయి. అధికంగా, ప్రత్యేకంగా వాడితే గుండె నొప్పి, నోరు ఆరిపోవుటను తొలగిస్తాయి, జ్వరం, వాపు (పొట్ట) మరియు పక్షవాతం (వంకర మూతి) ఇవి అన్నియు వస్తాయి.

హరిద్రాకుష్ఠలవణం మేషశృంగి బలాద్వయమ్ ।
కచ్ఛురా శల్లకీ చైవ పునర్నవా శతావరీ ॥21॥

అగ్నిమన్థో బ్రహ్మదణ్డీ శ్వదంష్ట్రైరణ్డకే తథా ।
యవకోలకులత్థాది కర్షాశీ దశమూలకమ్ ॥22॥

హరిద్ర (పసుపు), కుష్ఠం (కోష్టువు), లవణం (ఉప్పు), మేషశృఙ్గి (బిద్ది, కర్కాటక శృంగి) రెండు రకముల బల (ముత్తవ పులగపు చెట్టు), కచ్ఛుర (తేవెమొదుగు, తీటకశివెంత, దూలదిండి), శల్లకి (అందుగు చెట్టు), పునర్నవ (తెల్లగలిజేరు), శతావరి (పిల్లిపీచర), అగ్నిమన్థం (నెల్లి, తక్కలి), బ్రహ్మదణ్డి (స్వర్ణక్షీరీ, కాంచన క్షీరి) శ్వదంష్ట్రా (పల్లేరు), ఏరండక (ఆముదము), యవ (యవక్షారము, యవలు), కోల (రేగుపండు), కులత్థం (ఉలవలు), కర్షాశి (నల్లజీడి), దశమూలం (శాలిపర్ణి, పృష్ణిపర్ణి, బృహతి, కణ్డశారి, గోక్షూరం, బిల్వం, అగ్నిమన్థ, శ్యోనకం, పాటలి, జింభారి) ఇవి పది మూలికలు, పై మూలికలు అధికంగా వున్న వాయు, పిత్త, కఫములను తొలగిస్తాయి.

శతావరీ విదారీ చ బాలకోశీరచన్దనమ్ ।
దూర్వా వటః పిప్పలీ చ బదరీ శల్లకీ తథా ॥23॥

కదలీ చోత్పలం పద్మముదుమ్బరపటోలకమ్ ।
అథ శ్లేష్మహరో వర్గో హరిద్రాగుడకుష్ఠకమ్ ॥24॥

శతపుష్పీ చ జాతీ చ వ్యోషారగ్వధ లాఙ్గలీ ।
సర్పిస్తైలవసామజ్జాస్నేహేషు ప్రవరం స్మృతమ్ ॥25॥

శతావరి (పిల్లిపీచర), విదారి (తెల్లనేలగుమ్మడి), బాలక (చెవి బొగడు), ఉశీరం (వట్టివేరు), చందనం (మంచిగంధం), దూర్వ (గరికి, తెల్లగరికి, గంటుభారంగి), వటం (మర్రి), పిప్పలి, బదరి (రేగు), శల్లాకి (అందుగు బెట్టు), కదలి (అరటి), ఉత్పలం (కలువ) పద్మం (తామర), ఉదుంబరం (రావి, మేడి), పటోలకం (పొట్ల), హరిద్ర (పసుపు), గుడం (బెల్లం), కుష్ఠకం (కుష్ఠువు), శతపుష్పి (సదావిత్తులు, గన్నేరు, నాగముస్తలు), జాతి (జాతి), వ్యోష (త్రికటుకములు), ఆరగ్వధం (రేల), మరియు లాఙ్గరి (పొత్తిగడ్డలు, మయ్యారు పొన్న, గజపిప్పలి, చవ్యం, మంజిష్ట) ఇవన్నీ కఫమును క్షీణింపజేసే మూలికలుగా తెలుపబడ్డాయి. చమురు పదార్థములలో నెయ్యి, నూనె, కొవ్వు, మజ్జ ఇవి చాలా శ్రేష్ఠమైనవి.

తథా ధీస్మృతి మేధాగ్నికాంక్షిణాం శస్యతే ఘృతమ్ ।
కేవలం పైత్తికే సర్పిర్వాతికే లవణాన్వితమ్ ॥26॥

దేయం బహుకఫే వాపి వ్యోషక్షారసమాయుతమ్ ।
గ్రన్థినాడీకృమిశ్లేష్మమేదో మారుతరోగిషు ॥27॥

తైలం లాఘవదార్ఢ్యా క్రూరకోష్ఠేషు దేహిషు ।
వాతాతపామ్బుభారస్త్రీవ్యాయామక్షీణధాతుషు ॥28॥

రౌక్షక్లేశక్షయాత్యగ్నివాతావృత పథేషు చ ।
అథ దగ్ధ్వా శిరాజాలం యోనికర్మ శిరోరుజి ॥29॥

తెలివితేటలను, జ్ఞాపకశక్తిని, అర్థం చేసుకొనుశక్తిని, మరియు జీర్ణావస్థను వృద్ధి పొందించుటకు యిష్టపడువారు నెయ్యిని తప్పనిసరిగా వాడాలి. పిత్తవ్యాధితో బాధపడువారు నెయ్యినే పుపయోగించాలి. వాతరోగి నెయ్యిని ఉప్పుతో కలిపి వాడాలి. కఫం అధికంగా వున్న రోగి నెయ్యిని త్రికటుకముతో వాడాలి. మరియు క్షారంతో వాడవచ్చును. ఈ విధంగానే గ్రంథులకు సంబంధించిన గడ్డలు, కంతలు, వంపు, క్రిములు, లావు ఎక్కుట, కఫవాయువుల అపక్రమం ఇవి అన్నియు పై విధంగా తొలగించుకోవాలి. ప్రేవులు తేలికగాను, బిగుతుగాను (దృఢంగాను) వుండుటకు, ప్రేవులు కఠినంగా వున్న రోగికి నూనెను వాడాలి. ప్రధానమైన అవయవములు బలహీనంగా వున్నరోగి పెనుగాలికి, సూర్యరశ్మికి, వర్షమునకు ఎదురుగా వున్నపుడు, బరువులు మోయునపుడు, అధికంగా లైంగిక కార్యకలాపములలో పాల్గొనినపుడు, అధిక వ్యాయామం చేసినపుడు పై విధంగా నూనెను

ప్రయోగించాలి. చర్మం బిగుతుగా వున్న వ్యక్తుల యందు, బాధ, శక్తి లేకపోవుట, తొందరగా జీర్ణమైపోవుట, మరియు వాయువు వలన నాళములు నొక్కుకుపోవుట అటువంటి సమయమున నూనెను ప్రయోగించవచ్చును. ఇపుడు నేను శాశ్వతమైన తలనొప్పికి యోనికర్మను విశదీకరిస్తాను. నరమునకు వస్తికర్మకు (ఆసవం ద్వారా లోపలికి ఇచ్చుమందు) ముందు చురక వేయాలి.

ఉత్తమస్య పలం మాత్రా త్రిభిశ్చాక్షైశ్చ మధ్యమే ।
జఘన్యస్య పలార్ధేన స్నేహక్వాథౌషధీషు చ ॥30॥

వస్తి (ఆసనం ద్వారా ఇచ్చుమందు) పూర్తి భాగం (మోతాదు) అనగా ఒక పలం, మూడు అక్షములు మధ్య భాగమున, అర్ధపలం చిన్న దానియందును నూనె, కషాయం ఔషధ విషయంలో తీసికోవాలి.

జలముష్ణం ఘృతే దేయం పృథక్ తైలే తు శస్యతే ।
స్నేహే పిత్తే తు తృష్ణాయాం పిబేదుష్ణోదకం నరః ॥31॥

స్నేహకర్మలయందు (నూనె, నెయ్యి వుపయోగించునపుడు) నేతితోపాటు వేడినీళ్ళు ఈయాలి. నూనె విషయంలో వేరుగా ఈయాలి. పిత్తరోగి స్నేహకర్మను చేయించుకొనినపుడు దాహం వేస్తే వేడినీటిని త్రాగవచ్చును.

వాతానులోమం దీప్తాగ్నేర్వర్చః స్నిగ్ధస్య తన్మతమ్ ।
రూక్షస్య స్నేహనం కార్యమతిస్నిగ్ధస్య రూక్షణమ్ ॥32॥

మంచి జీర్ణశక్తిగల వ్యక్తికి వర్చస్నిగ్ధను ఈయాలి. అది ఇచ్చుటవలన వాయుసంబంధమైన బాధలను శాంతింపచేస్తుంది. గరకుతనం మొదలగువాటితో బాధపడువారికి స్నేహచికిత్స చేయాలి. మరియు నిగనిగలాడునట్లు కాల్చి, చురకలు వేసి, చికిత్స చేయాలి.

శ్యామాకకోరదూషాన్న తక్ర పిణ్యాకసక్తుభిః ।
వాతశ్లేష్మణి వాతే వా కఫే వా స్వేద ఇష్యతే ॥
న స్వేదయేదతిస్థూల రూక్షదుర్బలమూర్ఛితాన్ ॥33॥

వాయుకఫములకు సంబంధించిన అపక్రమముల కలిసికట్టుగాగాని, వేర్వేరుగాగాని సంభవిస్తే స్వేదనం (చెమట పుట్టించునట్లు చేయు) మందులమిశ్రమం శ్యామకం (నల్లదింటెన, చామధాన్యము), కోరదూషం (ఆళ్ళు, కోద్రవం), అన్నం (వటుకం, తినబడునది), మజ్జిగ, పిణ్యాకం (తెలకపిండి, ఇంగువ, చిల్లమడ్డి, కుంకుమ పువ్వు), మరియు వేయించిన ధాన్యం పిండి వీటిని ఉపయోగించాలి. ఈ పరిమాణములు బాగా లావుగా వున్నవారికి, గరుకుతనం గలవారికి, బలహీనంగా వుండి మూర్ఛిల్లువారికి పనికి రావు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే యోగసారాదికథనం నామ త్రిసప్తత్యధికశతతమోఽధ్యాయః ॥173॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు యోగసారం అనే నూట డెబ్బైమూడవ అధ్యాయం సమాప్తం.

చతుఃసప్తత్యధికశతతమోఽధ్యాయః – నూట డెబ్బైనాల్గవ అధ్యాయం

బ్రాహ్మీఘృతాది వర్ణనమ్ – ఘృతవిశేషాలు

ధన్వన్తరి రువాచ – ధన్వన్తరి పలికాడు.

ఘృతతైలాది వక్ష్యామి శృణు సుశ్రుత రోగనుత్ ।
శఙ్ఖపుష్పీ వచా సోమా బ్రాహ్మీ బ్రహ్మసువర్చలా ॥1॥

అభయా చ గుడూచీ చ ఆటరూషకవాగుజీ ।
ఏతైరక్షసమైర్భాగైః ఘృతప్రస్థం విపాచయేత్ ॥2॥

కణ్టకార్యారసప్రస్థం క్షీరప్రస్థ సమన్వితమ్ ।
ఏతద్ బ్రాహ్మీఘృతం నామ శ్రుతిమేధాకరం పరమ్ ॥3॥

ఓ సుశ్రుతా! నేను ఇపుడు ఔషధీకరించబడిన కొన్ని నెయ్యి జాతులు మరియు నూనెలను అవి ఎలా రోగములను హరిస్తాయో తెలుపుతా. ఒక ప్రస్థపరిమాణం గల నెయ్యిని ఒక అక్షపరిమాణం గల ఒక్కొక్క మందు దినుసు (మూలిక) తో వరసగా శఙ్ఖపుష్పి (సదాపవిత్తులు, గన్నేరు, నాగముస్తెలు), వచ (వస), బ్రహ్మ (మణ్డూక బ్రహ్మ, పొన్నగంటికూర), సోమం (రక్తచందనం, కర్పూరం, సోమలత, తిప్పతీగ, సరస్వతీ ఆకు), బ్రహ్మ సువర్చల (బ్రాహ్మి, మణ్డూక బ్రహ్మి), అభయ (వట్టివేరు), గుడూచి (తిప్పతీగ), ఆటరూషకం (అడ్డరసం), మరియు వాగూజి (చావంచాలు) ఒక ప్రస్థపరిమాణంలో కణ్టకారి (వాకుడు, తెల్లవాకుడు, బూరుగు కాంద్రేగు) మరియు ఒక ప్రస్థపరిమాణంలో పాలు. దీనినంతటను కలిపి 'బ్రాహ్మీ ఘృత' మని అంటారు. ఇది పుచ్చుకొనిన జ్ఞాపకశక్తి, శక్తి మరియు తెలివితేటలు పెరుగుతాయి.

త్రిఫలాచిత్రక బలా నిర్గుణ్డీ నిమ్బవాసకాః ।
పునర్నవా గుడూచీ చ బృహతీ చ శతావరీ ॥
ఏతైర్ఘృతం యథా లాభం సర్వరోగవిమర్దనమ్ ॥4॥

నెయ్యిని ఈ క్రింది మందు దినుసులతో (మూలికలు) దొరికినంతవరకు సేకరించి, వండాలి. ఆ మూలికలు వరుసగా త్రిఫల, చిత్రక (ఆముదం), బల (జిటమాంసి, కురువేరు, వాయువిడంగాలు), నిర్గుణ్డి (వావిలి చెట్టు), నిమ్బం (వేప), వాసక (అడ్డరసం, దూలగొండ), పునర్నవ (తెల్లగలిజేరు), గుడూచి (తిప్పతీగ), బృహతి (నేలములక, పెద్దములక), మరియు శతావరి (పిల్లిపీచర), వీటినన్నింటిని దొరికినంతవరకు సేకరించి, నేతితో వండి తీసికొనిన ఈ ఔషధములతో కూడిన నెయ్యి రోగములను పోగొట్టుతుంది.

బలాశతకషాయే తు తైలస్యార్ధాఢకం పచేత్ ।
కల్కైః మధూకమఞ్జిష్ఠా చన్దనోత్పలపద్మకైః ॥5॥

సూక్ష్మైలాపిప్పలీ కుష్ఠత్వగేలాగురుకేసరైః ।
గన్ధాశ్వజీవనీయైశ్చ క్షీరాఢకసమాశ్రితమ్ ॥6॥

ఏవం మృద్వగ్నినా పక్వం స్థాపయేద్రాజతే శుభే ।
సర్వవాతవికారాంస్తు సర్వధాత్వంత రాశ్రయాన్ ॥
తైలమేతత్ప్రశమయేద్ బలాసం రాజవల్లభమ్ ॥7॥

అర్ధ ఆడక పరిమాణంలో నూనెను వంద (ముత్తవపులగపు చెట్టు), బలాకాయలు, మధూకం (ఇప్ప, సత్తు, జాలకం, తిప్పతీగ, పాలచెట్టు), మాంజిష్టం (రక్తయష్టి, నిద్రభంగి), చందనం (మంచిగంధము), కలువ, కీసర (కుంకుమ పువ్వు), త్వగేల, అగురు (చందన విశేషం, కృష్ణాగురు, విరిగిడిమాను), పద్మకం, (పద్మకం, చెంగల్వకోష్ట, పుష్కరముందు సహదేవి) సూక్ష్మైలా (చిన్నయాలకులు), పిప్పలి, కోష్ఠువు, అశ్వగంధ (పన్నీరు), జీవనీయం (పాలకూర, మనుబాల, కరక్కాయ) ఈ మందు దినుసులు (మూలికలు) మరియు ఒక 'ఆఢక' పరిమాణం పాలు పై చూర్ణములతో వండాలి. తక్కువ మంటలో దీనిని వండిన తరువాత దీనిని ఒక వెండిపాత్రయందు వుంచాలి. ఈ నూనెను బాల్య అంటారు. ఇది రాజులకు అత్యంతప్రియం. ఇవి వాయు సంబంధమైన, నాడీ సంబంధమైన అపక్రమములను (బాధలను) తొలగిస్తుంది.

శతావరీరసప్రస్థం క్షీరప్రస్థం తథైవ చ ।
శతపుష్పం దేవదారు మాంసీ శైలేయకం బలా ॥8॥

చన్దనం తగరం కుష్ఠం మనఃశిలా జ్యోతిష్మతీ ।
ఏతైః కర్షసమైస్తేన ఘృతప్రస్థం విపాచయేత్ ॥9॥

కుబ్జవామనపంగూనాం బధిరవ్యఙ్గకుష్ఠినామ్ ।
వాయునా భగ్నగాత్రాణాం యే చ సీదన్తి మైథునే ॥10॥

జరాజర్జరగాత్రాణాం చాధ్మానముఖశోషిణామ్ ।
త్వగ్గతాశ్చాపి యే రోగాః శిరాస్నాయుగతాశ్చ యే ॥11॥

ఒక ప్రస్థపరిమాణంతో శతావరీ (పిల్లపీచర) రసం, ఒక ప్రస్థపరిమాణంలో పాలు, ఒక కర్షపరిమాణంలో ఒక్కొక్క మందు దినుసు (మూలిక) వరుసగా శతపుష్ప (సదాప), దేవదారు, మాంసి (జటామాంసి పెన్నేరు, కుత్తవపులగం, కాకోళి), శైలేయకం (శిలాధాతువు, రాతిపువ్వు కూతురు బుడుమ, అడవి సదాప, శిలాజితు, సైంధవం, మురి), బల (ముత్తవపులగపు చెట్టు), చందనం (మంచిగంధము), తగరం (గ్రంధి తగరం, మంగచెట్టు, నందివర్ధనపు చెట్టు), కోష్ఠువు, మనశ్శిల (మణిశిలా) మరియు జ్యోతిష్మతి (ఉప్పిరింత, చిన్న వెక్కుడు తీగ), మరియు ఒక ప్రస్థపరిమాణంలో నెయ్యిగాని, నూనెగాని తీసికొని ఈ మందు దినిశెలను (మూలికలను) వీటితో బాగా వండాలి. దీనినే నారాయణ ఘృతం లేక తైలం అంటారు. విష్ణుమూర్తియే ఈ ఔషధం యొక్క తయారీకి ఆదేశమిచ్చారు. ఇది గూని వారికి, మరుగుజ్జువారికి, చెవిటి వారికి, అవయవముల లోపం కల వారికి, కుష్ఠురోగికి,

వాయుపు చేత పీడింపబడుచున్నవారికి, స్త్రీసాంగత్యమునందు భాగస్వామిని తృప్తిపరచలేనివారికి, ముసలితనము వలన అవయవములందు శక్తి లేకపోయినవారికి ఈ ఔషధం దివ్యౌషధం, చర్మమును, నరములను, నాళములను అడ్డుకొను రోగములకు ఈ ఔషధంతో చేసిన నూనెగాని, నెయ్యిగాని వెంటనే పోగొట్టుతుంది.

సర్వాన్తాన్నాశయత్యాశు తైలం రోగకులాన్తకమ్ ।
నారాయణమిదం తైలం విష్ణునోక్తం రుగర్దనమ్ ॥
పృథక్తైలం ఘృతం కుర్యాత్సమస్తైరౌషధైః పృథక్ ॥12॥

శతావర్యాం గుడూచ్యా వా చిత్రకైః వ్యోషనిమ్బకైః ।
నిర్గుండ్యా వా ప్రసారణ్యా కణ్టకార్యా రసాదిభిః ॥13॥

అన్ని రోగములను ఈ నూనె హరిస్తుంది. ఈ తైలమును తయారుచేయుమని ఆదేశించినది శ్రీమన్నారాయణుడు. నెయ్యితోనూ, నూనెతోనూ వేర్వేరుగా చేయవచ్చును. శతావరి, గుడూచి, వ్యోష, నిమ్బం, నిర్గుండీ రసం, ప్రారణీకణ్డకారి (వర్షాభు, బలా, వాసక, ఫలత్రికమ్) మొదలైన అన్ని ఔషధములతో చేయవచ్చును.

వర్షభూబాలయా వాపి వాసకేన ఫలత్రికైః ।
బ్రాహ్మికైరణ్డకేనాపి భృఙ్గరాజేన యష్టినా ॥14॥

ముసల్యా దశమూలేన ఖదిరేణ వటాదిభిః ।
వటికా మోదో వాపి చూర్ణం స్యాత్సర్వరోగనుత్ ॥15॥

ఘృతేన మధునా వాపి అద్భిః ఖణ్డగుడాదిభిః ।
లవణైః కటుకైర్యుక్తం యథా లాభఇ్చ రోగనుత్ ॥16॥

ఈ క్రింది ఔషధతయారీలో నెయ్యిగాని, నూనెగాని ఉపయోగించవచ్చును. 1. శతావరి (పిల్లిపీచర) మరియ తిప్ప (గుడూచి), 2. చిత్రక (ఆముదం), వ్యోషం (త్రికటుకం), నిమ్బకం (వేప) మరియు నిర్గుణ్డి (వావిలి), 3. ప్రసారణి (గొంతెమ గోరు చెట్టు, గోరింట) మరియు కణ్టకారి (వాకుడు, తెల్లవాకుడు, బూరుగు, కాండ్రేగు), వర్షాభువు (గలిజేరు) మరియు బాల (చిట్టాముట్టి), వాసకం (అడ్డసరచెట్టు వ్రేళ్ళు), త్రిఫల, బ్రాహ్మిక (పొన్నగంటికూర, వల్లారు ఆకు, సోమిద కూర), ఏరణ్డక (ఆముదం), భృఙ్గరాజ (కలగర, దాల్చిన గుంటకలగర), యష్టి (అతిమధురం), ముశలి (నేలతాడి) దశమూల (శాలిపర్ణి, పృశ్నిపర్ణి, బృహతి, కణ్టకారి, గోక్షుర, బిల్వ, అగ్నిమన్థ, స్యోనాకం, పాటలి, గంభారి), ఖాదిరం (చండ్ర, వెలిచండ్ర, నల్లచండ్ర, కవిరి, మణుగుదామర) మరియు వటం (మర్రి) బిళ్ళలు, మిఠాయిలు, భక్ష్యములు, చూర్ణములు (పొడులు) మొదలుగునవి పై మందు దినుసులతో (మూలికలతో) చేసి వాడితే అన్నిరకముల రోగములకు శక్తివంతంగా పనిచేస్తుంది.

చిత్రకార్కత్రివృద్వాపి యమానీహయమారకమ్ ।
సుధాం చ బాలాం గణికాం సప్తపర్ణ సువర్చికామ్ ॥17॥

చూర్ణములను (పొడి) నేతితోను, తేనెతోను, నీటితోను, పటికలతోను, బెల్లంతోను ఉప్పు, ఘాటైన వస్తువులతో తయారుచేయవచ్చును. అవి అన్నిరకముల జబ్బులను నయం చేస్తాయి.

జ్యోతిష్మతీఞ్చ సంభృత్య తైలం ధీరో విపాచయేత్ ।
ఏతన్నిష్యన్దనం తైలం భృశం దద్యాద్భగన్దరే ॥18॥

శోధనం రోషణఞ్చైవ సర్వవర్ణకరం పరమ్ ।
చిత్రకాద్యం మహాతైలం సర్వరోగప్రభఞ్జనమ్ ॥19॥

తెలివి గల వ్యక్తి నూనెను చిత్రకం (ఆముదం), అర్కం (జిల్లేడు), త్రివృత్తు (తెగడ, పాలతీగ), యవాని (ఓవం, ఖురాసానిం, అజాయోదం), హయమారకం (గన్నేరు), సుధ (తిప్పతీగ, చెముడు, కరక్కాయ, ఉసిరిక, తేనె, జీలుగు, చాగ), బాల (చిట్టాముదపు చెట్టు), గణిక (అడవి మొల్ల, కూరనెల్లి, నంద్యావర్తం), సప్తపర్ణ (ఏడాకుల అరటిపొన్న), సావర్చిక (నల్లఉప్పు), జ్యోతిష్మతి (ఉప్పిరింత), చిన్నవెక్కుడు తీగ దీనిని నిష్యందన తైలం అంటారు. ఇది గుదమునందలి భగంధరవ్యాధికి చక్కని శక్తివంతమైన ఔషధం.

అజమోదం ససిన్దూరం హరితాలనిశాద్వయమ్ ।
క్షారద్వయం ఫేనయుతమార్ద్రకం సరలోద్భవమ్ ॥20॥

ఈ శక్తివంతమైన నూనె చిత్రక మొదలగు మందు దినుసులతో కూడి అన్నిరోగములను అణిచివేస్తుంది. ఇది ధమనులను శుభ్రంచేసి, ఎదుగుదలకు తోడ్పడి, చర్మమునకు మంచి రంగు నిస్తుంది. అజమోదం (వాము), సింధూరం (వావిలి, ఉసిరిక), హరితాలం (హరిదళము) క్షారద్వయం, నిశాద్వయం (రెండురకముల నిశా) మానుపసుపు, పసుపుమామిడి అల్లం), ఫేనం (నల్లమందు), ఆర్ద్రకం (అల్లం, శొంఠి, ధనియాలు), సరళం (సరళదేవదారు,తెగడ, కపిల ద్రాక్ష, కృష్ణతులసి) మొదలగునవి, మరియు

ఇన్ద్రవారుణ్యపామార్గకదలైః స్యన్దనైః సమమ్ ।
ఏభిః సర్షపజం తైలమజామూత్రైశ్చ యోజితమ్ ॥21॥

ఇన్ద్రవారుణి (ఏటిపుచ్చ, పాపర), అపామార్గం (ఉత్తరేణి), కదలం (అరటి), స్యన్దనం (తివాసపు చెట్టు), మరియు మేకమూత్రమును కలిపి పై దినుసులను వండి (తక్కువ మంట మీద), దీనికి ఆవు పాలు కలపాలి. ఈ అజామోడాదిక నూనె (తైలం) గొంతు మీద పుట్టు కాయను శక్తివంతంగా నయం చేస్తుంది.

మృద్వగ్నినా పచేదేతత్ గవ్యక్షీరేణ సంయుతమ్ ।
అజమోదాదికం తైలం గణ్డమాలాం వ్యపోహతి ॥22॥

కొంచెం మంట మీద వండి, ఆవు పాలు కలిపితే ఈ అజామోద తైలం గొంతు మీద పుండ్లకు బాగుగా పని చేస్తుంది.

విదగ్ధస్తు పచేత్పక్వం పక్వఞ్చైవ విశోధయేత్ ।
రోషణం మృదుభావఞ్చ తైలేనానేన కారయేత్ ॥23॥

నేర్పుగల వైద్యుడు సరియగు సమయం వరకు వండి పక్వమునకు వచ్చిన చీముపట్టిన పుండ్లను శుభ్రం చేసి, ఈ నూనెను ధమనులు ఎదుగుట మరియు చర్మం మెత్తగా వుండుటకు వాడతాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే బ్రాహ్మీఘృతాది వర్ణనం నామ చతుఃసప్తత్యధికశతతమోఽధ్యాయః ॥174॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ఘృతవిశేషాలు అనే పేరుగల నూట డెబ్బైనాల్గవ అధ్యాయం సమాప్తం.



పఞ్చసప్తత్యధికశతతమోఽధ్యాయము – నూటడెబ్భై ఐదవ అధ్యాయం

జ్వర హర నానాయోగాది వర్ణనమ్ – జ్వరమును పోగొట్టు వివిధయోగాలు

రుద్ర ఉవాచ – రుద్రుడు పలికాడు.

ఏవం ధన్వన్తరిర్విష్ణుః సుశ్రుతాదీనువాచ హ ।
హరి పునర్హరాయాహ నానాయోగాన్ రుగర్దనాన్ ॥1॥

ఈ విధంగా స్వయంగా ధన్వన్తరి విష్ణువు సుశ్రుతునకు మరియు ఇతరులకు విశదీకరించాడు. తరువాత హరి (విష్ణువు) హరునకు (శంకరునకు) అనేకమైన రోగనివారణ ఔషధములను తయారుచేయుటను విశదీకరించాడు.

హరిరువాచ – హరి పలికాడు.

సర్వజ్వరేషు ప్రథమం కార్యం శఙ్కర లఙ్ఘనమ్ ।
క్వథితోదకపానఞ్చ తథా నిర్వాతసేవనమ్ ॥2॥

ఓ శంకరా! అన్ని జ్వరములకు మొట్టమొదటిగా చేయవలసినది రోగిని ఉపవసింపచేయుట (ఉపవాసం చేయుట). తరువాత రోగిని ఎక్కువగాలి తగలని ప్రదేశమున వుంచాలి. మరగకాచి, చల్లార్చిన నీటినే రోగికి ఈయాలి.

అగ్నిస్వేదాజ్జ్వరాస్త్వేవం నాశమాయాన్తి హీశ్వర ।
వాతజ్వరహరః క్వాథో గుడూచ్యా ముక్తకస్య చ ॥3॥

అన్ని జ్వరములు పొడిగుడ్డతో ఒత్తుట వలన లేక కాపడం పెట్టుట వలన అణిచివేయబడతాయి. తిప్పతీగ (గుడూచి) మరియు ముస్తకం (ముస్తలు) వీటియొక్క కషాయం వాతజ్వరమును పోగొట్టుతుంది.

దురాలభైః కృతః క్వాథః పిత్తజ్వరహరః శృణు ।
శుణ్ఠీ పర్పటముస్తైశ్చ బాలకోశీరచన్దనైః ॥4॥

సాజ్యః క్వాథః శ్లేష్మజస్తు సశుణ్ఠిః సదురాలభః ।
సబాలకః సర్వజ్వరం సశుణ్ఠిః సహ పర్పటః ॥5॥

క్వాథశ్చ తిక్తకైరణ్డ గుడూచీ శుణ్ఠి ముస్తకైః ।
పిత్తజ్వరహరః స్యాచ్చ శ్రుణ్వన్యం యోగముత్తమమ్ ॥6॥

ఓ శంకరా! విను. దురాలభ (దూలగొండి, తీటకసింద, ప్రత్తిచెట్టు) పిత్తజ్వరమును పోగొట్టుతుంది. శొంఠి, పర్పటం (పర్పాటకం, చోళం), ముస్తం (ముస్తేలు), బాలకం (చెవిబాగడ), ఉశీరం (వట్టివేళ్ళు), చన్దనం (మంచిగంధం), నెయ్యి, మరియు దురాలభ (దూలగొండి) ఇవి అన్నియు కఫమునకు సంబంధించిన జ్వరములను పోగొట్టుతుంది. తిక్తకం (కటుకరోహిణి, ఉలిమిరి, చేదుపొట్ల, కొడిశ, నేలవేము, వేప, పర్పాటకం), ఏరండం

(ఆముదం), గుడూచి (తిప్పతీగ), శుంఠి (సొంఠి) మరియు ముస్తకం (ముస్తలు) ఇవి అన్నియు పిత్తజ్వరమును పోగొట్టుతాయి. ఇపుడు ఇతర ఔషధములను గురించి తెలుపుతాను విను.

బాలకోశీర పాఠాభిః కణ్టకారిక ముస్తకైః ।
జ్వరనుచ్చ కృతః క్వాథస్తథా వై సురదారుణా ॥7॥

ధాన్యకనిమ్బముస్తానాం సమధుః స తు శఙ్కర ।
పటోలపత్రయుక్తస్తు గుడూచీత్రిఫలాయుతః ॥
పీతోఽఖిలజ్వరహరః క్షుధాకృద్వాతనుత్త్విదమ్ ॥8॥

బాలక (చెవిబాగడ), ఉశీరం (వట్టివేళ్ళు), పాఠ (పాదతీగె), కణ్టకారి (వాకుడు, తెల్లవాకుడు, కాంగ్రేగు, బూరుగు) మరియు ముస్తకం (ముస్తలు) మరియు సురదారువు (దేవదారు) వీటిని ధాన్యకం (ధనియాలు), నిమ్బం (వేప) మరియు ముస్త (ముస్తలు) లతో వండి, తేనెతో కషాయంగా తీసికొనిన ఈ కషాయం జ్వరములను తగ్గిస్తుంది. త్రిఫల, పటోలపత్ర (పొట్లఆకు) మరియు గుడూచీ (తిప్పతీగ) వీటి యొక్క కషాయం అన్ని రకముల జ్వరములను పోగొట్టుతుంది. ఈ కషాయం ఆకలిని పుట్టిస్తుంది మరియు వాయుసంబంధమైన బాధలను తొలగిస్తుంది.

హరీతకీ పిప్పలీనామామలీ చిత్రకోద్భవమ్ ।
చూర్ణం జ్వరఘ్న క్వథితం ధన్యాకోశీరపర్పటైః ॥9॥

ఆమలక్యా గుడూచ్యా చ మధుయుక్తం సచన్దనమ్ ।
సమస్తజ్వరనుచ్చస్యాత్సన్నిపాతహరం శృణు ॥10॥

హరీతకి (కరక చెట్టు), పిప్పలి (పిప్పలి), ఆమలి (ఉసిరిచెట్టు వ్రేళ్ళు) మరియు చిత్రకం (ఆముదం) వీటిని చూర్ణం (పొడి) చేసి వాడిన జ్వరమునకు మంచి చికిత్సగా పనిచేస్తుంది. పై వాటిని ధనియాలు, వట్టివేళ్ళు, పర్పాటకం, ఉసిరికాయ, తిప్ప, మంచిగంధం మొదలగు వాటితో మరగకాచి వీటిని తేనెతో తీసికొనిన అన్నిరకముల జ్వరములు పోతాయి. ఇపుడు సన్నిపాతజ్వరమును పోగొట్టు ఔషధమిశ్రమములను తెలుపుతాను, వినుము.

హరిద్రనిమ్బ త్రిఫలాముస్తకైర్దేవదారుణా ।
కషాయం కటురోహిణ్యా సపటోలం సపత్రకమ్ ॥
త్రిదోషజ్వరనుచ్చ స్యాత్పీతస్తు క్వాథితం జలమ్ ॥11॥

కణ్ణకార్యా నాగరస్య గుడూచ్యా పుష్కరేణ చ ।
జఙ్ఘ్వా నాగబలాచూర్ణం శ్వాసకాసాదినుద్భవేత్ ॥12॥

పసుపు, వేప, త్రిఫల, ముస్తకం, దేవదారు, కటురోహిణి, పొట్లఆకులు వీటి యొక్క చేదు కషాయం త్రాగిన మూడు దోషముల వలన కలుగు జ్వరం తగ్గుతుంది. కణ్టకారి (వాకుడు, తెల్లవాకుడు, కాంగ్రేగు, బూరుగు), నాగవ (గొడ్డుకాకర, ఈశ్వరిచెట్టు), గుడూచి (తిప్ప) మరియు పుష్కరం (రెడ్డివారినానుబలి) వీటి చూర్ణంతో

నాగబాలా చూర్ణమును (నాగబిలి, జిబిలిక, ఎఱ్ఱాముదపు చెట్టు) తీసికొనిన దగ్గు, ఆస్మ మొదలగు రోగములు తగ్గుతాయి.

కఫవాతజ్వరే దేయం జలముష్ణం పిపాసినే ।
విశ్వపర్పటకోశీర ముస్తచందన సాధితమ్ ॥13॥

దద్యాత్సుశీతలం వారి తృట్ఛర్ది జ్వరదాహనుత్ ।
బిల్వాదిపఞ్చమూలస్య క్వాథః స్యాద్వాతికే జ్వరే ॥14॥

కఫం, వాయువు వలన కలిగిన జ్వరంతో కూడిన రోగికి వేడి మంచినీటిని ఇచ్చి దాహం తీర్చాలి. విశ్వ (శొంఠి), పర్పటకం, ఉశీరం (వట్టివేళ్ళు), ముస్తం (ముస్తలు) మరియు మంచిగంధం వీటిని నీటిలో మరిగించి, తరువాత చల్లార్చి, ఇచ్చినచో దాహం, డోకులు, జ్వరం, మండుతున్నట్లు అనిపించుట ఇవి అన్నియు పోతాయి. వాతజారకం జ్వరమునందు బిల్వ మరియు పంచమూలమునకు చెందిన ఇతర మందుదినుసులు చాలా శక్తివంతంగా పని చేస్తాయి.

పాచనం పిప్పలీమూలం గుడూచీ విశ్వభేషజమ్ ।
వాతజ్వరే త్వయం క్వాథో దత్తః శాన్తికరః పరః ॥
పిత్తజ్వరనుత్సమధుః క్వాథః పర్పటనిమ్బయోః ॥15॥

పిప్పలి వేరు చాలా ఆకలిని పుట్టిస్తుంది. వాతజ్వరమునందు తిప్పతీగ మరియు శొంఠి యొక్క కషాయమును రోగికి ఇచ్చిన మంచి ఉపశమన కలుగచేస్తుంది. పర్పాటకం, నిమ్బ (వేప) యొక్క కషాయమును తేనెతో తీసికొనిన పిత్తజ్వరమును హరిస్తుంది.

విధానే క్రియమాణేఽపి యస్య సంజ్ఞా న జాయతే ।
పాదయోస్తు లలాటే వా దహేల్లౌహశలాకయా ॥16॥

ఎన్ని చికిత్సలు చేసినప్పటికి రోగి స్మృహలోనికి రాకపోతే అతని కాళ్ళమీద లేక నుదిటి మీద ఇనుప కడ్డీల చురకలు పెట్టాలి.

తిక్తా పాఠా పటోలశ్చ విశాలా విఫలా త్రివృత్ ।
సక్షీరో భేదనః క్వాథః సర్వజ్వరవిశోధనః ॥17॥

తిక్త (కటుకరోహిణీ), పాఠ (పాదీతీగ), పటోలం (పొట్ల), విశాల (పెద్దపాపర), త్రిఫల, త్రివృత్తు (త్రికటుకం) వీటి యొక్క విరేచనకారియగు కషాయమును పాలతో తీసికొనిన అన్నిరకముల జ్వరములు తొలగిపోతాయి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే జ్వర హర నానాయోగాది వర్ణనం నామ పఞ్చసప్తత్యధికశతతమోఽధ్యాయః ॥175॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు జ్వరమును పోగొట్టు వివిధయోగాలు అనే పేరుగల నూట డెబ్బై ఐదవ అధ్యాయం సమాప్తం.

షట్సప్తత్యధికశతతమోఽధ్యాయః – నూటడెబ్బై ఆరవ అధ్యాయం

కేశోత్పత్త్యాది వర్ణనమ్ – వెంట్రుకలు మొలచుట మొదలగు విషయవివరణ

భగవానువాచ – భగవంతుడు పలికాడు.

సప్తరాత్ర్యాః ప్రజాయన్తే ఖల్వాటస్య క్వచాః శుభాః ।
దగ్ధహస్తిదన్తలేపాత్సాజాక్షీరరసాఞ్జనమ్ ॥1॥

ఏనుగు దంతమును కాల్చగా వచ్చిన బూడిదను రసాఞ్జనం (అఞ్జన విశేషం) మరియు మేకపాలు కలిపి బట్ట తలమీద పట్టీవేస్తే ఏడురాత్రులలో ఆ బట్టతల వ్యక్తికి చక్కని జుట్టు వస్తుంది.

భృఙ్గరాజ రసేనైవ చతుర్భాగేన సాధితమ్ ।
కేశవృద్ధికరం తైలం గుఞ్జాచూర్ణాన్వితేన చ ॥2॥

చతుర్థభాగం నూనెను, భృఙ్గరాజం యొక్క రసమును (కలగర, దాల్చిన, నల్లగుంటకలగర) దీనిని గుఞ్జ (కొండగురవింద, తుంగముస్తెలు, పువ్వుల గుత్తి గురివింద) చూర్ణంతో రాసిన జుట్టు వత్తుగా వస్తుంది. (వృద్ధిచెందుతుంది).

ఏలామాంసీకుష్ఠమురాయుక్తమభ్యృద్గతం శిరః ।
గుఞ్జాఫలం సమాదేయం లేపనం చన్ద్రలుప్తనుత్ ॥3॥

ఏల (తిరిగి చెట్టు), మాంసి (జటామాంసి, పెన్నేరు ముత్తవపులగం, కాకోళి), కుష్ఠ (కుష్ఠువు) మరియు మురి (మరవం) వీటితో బట్టతలను బాగా రుద్ది, గుఞ్జాఫలం (తుంగముస్తె, గురివింద, పువ్వులగుత్తి, కొండగురివింద)తో పట్టీ వేయాలి. ఇది బట్టతలను పోగొడుతుంది (చన్ద్రలుప్తం).

ఆమ్రాస్థిచూర్ణలేపాద్ వై కేశాః సూక్ష్మా భవన్తి చ ।
కరఞ్జామలకైలాః సలాక్షా లేపోఽరుణాపహః ॥4॥

మామిడి జీడిని చూర్ణం (పొడి) చేసి, పట్టీవేసిన జుట్టు నిగనిగలాడుతూ వస్తుంది. కరఞ్జం (కానుగ, పులిగోరుచెట్టు, గుంటకలగర), ఆమలకం (ఉసిరిక), ఏల (తిరిగెశె) మరియు లాక్ష (లక్క, సర్జరసం) వీటిని కలిపి రాసిన ఎరుపుదనం తగ్గుతుంది.

ఆమ్రాస్థి మజ్జామలకలేపాత్కేశా భవన్తి వై ।
బద్ధమూలా ఘనా దీర్ఘాః స్నిగ్ధాః స్యుర్నోత్పతన్తి చ ॥5॥

మామిడి గుజ్జు లేక మామిడి జీడి చూర్ణం (పొడి) ని పట్టీగా వేస్తే నెత్తిమీద దట్టమైన జుట్టు తళతళ మెరుస్తూ వస్తుంది. అవి గట్టిమూలములతో, పొడవుగా మెరుస్తూ పెరుగుతాయి. అవి ఎప్పటికి రాలవు (రాలిపోవు).

విడఙ్గ గన్ధపాషాణసాధితం తైలముత్తమమ్ ।
సచతుర్గుణగోమూత్రం మనసః శిలమేవ వా ॥
శిరోఽభ్యఙ్గాచ్ఛిరోజన్మయూకాలిఖ్యాః క్షయం నయేత్ ॥6॥

తలను వండిన నూనె (చమురు)తో (ఔషధీకరించి నూనెతో) అంటాలి. ఆ నూనెను విడఙ్గం, గన్ధపాషాణం (గంధకం) మరియు మణిశిల వీటికి నాలుగు రెట్లు ఆవు మూత్రమును కలిపి, అంటితే పేలు, చుండ్రు నశిస్తాయి.

నవదగ్ధం శఙ్ఖచూర్ణం ఘృష్టసీసక లేపితమ్ ।
కచాః శ్లక్ష్ణామహాకృష్ణా భవన్తి వృషభధ్వజ ॥7॥

ఓ వృషభాత్మజా! (నందిని చిహ్నంగా గల ఓ శివా!) అప్పుడే కాల్చిన శంఖం యొక్క బూడిదను సీసకం (సీసం, సత్తు) యొక్క రజనుతో కలిపి నెత్తి పైన పూస్తే జుట్టు ముదురు నలుపుగా నిగనిగ లాడుతుంటుంది.

భృఙ్గరాగం లోహచూర్ణం త్రిఫలా బీజపూరకమ్ ।
నీలీ చ కరవీరఞ్చ గుడమేతైః సమైః శృతమ్ ॥
పలితానీహ కృష్ణాని కుర్యాల్లేపాన్మహౌషధమ్ ॥8॥

ఆమ్రాస్థిమజ్జా త్రిఫలా నీలీ చ భృఙ్గరాజకమ్ ।
జీర్ణం పక్వలోహచూర్ణం కాఞ్జీకం కృష్ణకేశకృత్ ॥9॥

సమభాగములలో భృఙ్గరాజం, ఇనుపరజను, త్రిఫల, బీజపూరకం (మాదీఫలం) నీలి (నల్ల గోరింట,లత్తుక, నల్లజీలకర్ర) కలురావి మరియు కరవీరం (మాద్ధి, మణిశిల, గన్నేరు, హింగుపత్ర) వీటిని అదే పరిమాణం గల బెల్లంతో వండిన శక్తివంతమైన తల అద్భుతంగా పనిచేస్తుంది. అది తెల్లజుట్టును నల్లగా మారుస్తుంది. మామిడి గుజ్జు లేక టెంకలు, త్రిఫల, నీలి (నల్లగోరింట, లత్తుక, నల్లజీలకర్ర) భృఙ్గరాజములను లోహచూర్ణం (ఇనుపరజిను), కఞ్జీకం (పుల్లని గంజి) జుట్టును నల్లగా మార్చుటకు మంచి అద్దకంగా పనిచేస్తుంది.

చక్రమర్దకబీజాని కుష్ఠమేరణ్డమూలకమ్ ।
సాత్యుష్ణకాంజికం పిష్ట్వా లేపాన్మస్తకరోగనుత్ ॥10॥

చక్రమర్దకం (తగర్చె, తంటెపుమొక్క) విత్తును, కుష్ఠువు, ఆముదపు చెట్టు వ్రేళ్ళు – వీటినన్నింటిని వేడి పులిసిన గంజిలో మంచిముద్దగా చేసి తలమీద, నుదిటిమీద పూస్తే ఎటువంటి తలనొప్పి అయిన తగ్గిపోతుంది.

సైన్ధవఞ్చ వచా హిఙ్గు కుష్ఠం నాగేశ్వరం తథా ।
శతపుష్పా దేవదారు ఏభిస్తైలం తు సాధితుమ్ ॥11॥

గోపురీషరసేనైవ చతుర్భాగేన సంయుతమ్ ।
తత్కరణభరణాదుగ్రకర్ణ శూలం క్షయం నయేత్ ॥12॥

రాతి ఉప్పు, వస, ఇంగువ, కుష్ఠువు, నాగేశ్వరం, శతపుష్ప (గన్నేరు సదాప), దేవదారు – వీటితో నూనెను వండాలి. ఔషధీకరించిన ఈ నూనెమిశ్రమమును, నీటిభాగమును ఆవుపేడ చేత పీల్చునట్లు చేసి నాలుగవ వంతునకు చేర్చాలి. ఈ మిశ్రమం చెవిలో వేసుకొను చుక్కల మందుగాను, అన్నిరకములయిన చెవి నొప్పులను శక్తివంతంగా ఎదుర్కొనగలిగిన ఔషధంగా పనిచేస్తుంది.

మేషమూత్రసైన్ధవాభ్యాం కర్ణయోర్భరణాచ్ఛివ ।
కర్ణయోః పూతినాశః స్యాత్ కృమిస్రావాదికస్య చ ॥13॥

ఓ శివా! రాతి ఉప్పును గొర్రె మూత్రమునందు కరిగించి, చెవులలో పోసిన కంపుగొట్టుట (దుర్గంధం) తొలగిపోతుంది. చెవులలో క్రిములు, కంపుగొట్టు స్రావములు (చీము) మొదలగునవి తొలగిపోతాయి.

మాలతీపుష్పదలయో రసేన భరణాత్తథా ।
గోజలేనైవ పూరేణ పూయస్రావో వినశ్యతి ॥14॥

మాలతీపువ్వుల రసమును మరియు ఆకుల రసమును, లేక ఆవు మూత్రమును ఒక్కటిని చెవిలో పోసిన దుర్గంధం వేసే చీము మొదలగువానిని అరికట్టుతుంది.

కుష్ఠమాషమరీచాని తగరం మధు పిప్పలీ ।
అపామార్గోఽశ్వగన్ధా చ బృహతీ సితసర్షపాః ॥15॥

యవాస్తిలాః సైన్ధవఞ్చైతేషాముద్వర్తనం శుభమ్ ।
లిఙ్గబాహుస్తమ్భనాశం కర్ణయోః వృద్ధికృద్భవేత్ ॥16॥

కుష్ఠువు (చెంగల్వకోష్ట), మాషం (మినుములు), మరీచం (మిరియాలు), తగరం (నందివర్ధనము, మంగచెట్టు, గ్రంధితగరు), పిప్పలి, అపామార్గం (ఉత్తరేణి), అశ్వగంధ (పెన్నేరు), బృహతి (నేలమునక, పెద్దములక), తెల్లఆవాలు, యవలు, మరియు నువ్వులు కలిపి రాతిఉప్పు, తేనెలతో కలిపి పలుచని ముద్దగా చేసి, మూత్రనాళమునకు పూస్తే దాని యొక్క స్తబ్దతను (నిలిచిపోవుటను) పోగొట్టుతుంది. భుజములకు పక్షవాతం వచ్చినపుడు దీనిని పూయవచ్చును. చెవులకు పైన పూసిన అవి ఎదుగుతాయి.

కటుతైలం భల్లాతకం బృహతీఫలదాడిమమ్ ।
వల్కలైః సాధితం లిప్తం లిఙ్గం తేన వివర్ధతే ॥17॥

కటు (సొంటి, పిప్పలి, మిరియాలు) నూనె, భల్లాతకం (నల్లజీడి చెట్టు), బృహతి (నేలమునక, పెద్దములక), దాడిమ (దానిమ్మ), మరియు బెరడ్లు వీటితో వండిన నూనెను లింగమునకు పూస్తే అది సాగుతుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే కేశోత్పత్త్యాది వర్ణనం నామ షట్సప్తత్యధికశతతమోఽధ్యాయః ॥176॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు వెంట్రుకలు మొలుచుట మొదలగు విషయవివరణ అనే నూట డెబ్బైఆరవ అధ్యాయం సమాప్తం.

సప్తసప్తత్యధికశతతమోఽధ్యాయః – నూట డెబ్బై ఏడవ అధ్యాయం

నేత్రాంజనాది నిరూపణమ్ – కనులకు కాటుక మున్నగు విషయాలు

హరి రువాచ – శ్రీమహావిష్ణువు పలికాడు.

శోభాఞ్జనపత్రరసం మధుయుక్తం హి చక్షుషోః ।
భరణాద్రోగహరణం భవేన్నాస్త్యత్ర సంశయః ॥1॥

కంటి కురుపులకు శోభాఞ్జనం (మానగబెట్టు) ఆకులను రసం పిండి, తేనెతో కలిపి, పూస్తే కంటికి సంబంధించిన జబ్బులన్నీ తగ్గుననుటలో ఎటువంటి సందేహం లేదు.

అశీతితిలపుష్పాణి జాత్యాశ్చ కుసుమాని చ ।
ఉపనిమ్బామలాశుణ్ఠీ పిప్పలీ తణ్డులీయకమ్ ॥2॥

చాయాశుష్కాం వటీం కుర్యాత్ పిష్ట్వా తణ్డులవారిణా ।
మధునా సహసా చాక్ష్ణోరఞ్జనాత్తిమిరాదినుత్ ॥3॥

ఎనుబది నువ్వుపువ్వులు మరియు జటి (జువ్వి), వీటిని ఉపనిమ్బ (ఉపనిమ్బ), గుగ్గుల, వేప, జటి (ఉసిరిక), శుంఠి, పిప్పలి, మరియు తణ్డులీయకం (చిర్రికూర, వాయువిడంగాలు) వీటిని నీడలో ఆరబెట్టాలి. దీనిని మాత్రలు లాగచేసి వుంచాలి. ఈ మాత్రలను కడుగు నీటితో (బియ్యం కడుగునీరు) పోసి, ముద్దగా పల్చగా చేయాలి. దీనిని కాటుక వలె కళ్ళకు పెట్టుకోవాలి. ఇది అంధకారమునకు సంబంధించిన అన్ని బాధలను పోగొడుతుంది.

విభీతకాస్థిమజ్జా తు శఙ్ఖనాభిర్మనః శిలా ।
నిమ్బపత్రమరీచాని అజామూత్రేణ ప్రేషయేత్ ॥
పుష్పం రాత్ర్యన్ధతాం హన్తి తిమిరం పటలం తథా ॥4॥

విభీతక (తానికాయ) జీడి, శఙ్ఖనాభి (తవాక్షరి, శంఖ పాషాణం), మనఃశిల (మణిశిల), వేప ఆకు మరియు మిరియాలు వీటి గుజ్జును మేక మూత్రంతో కలిపి పలుచని ముద్దగా నూరి, వుంచుకోవాలి. ఇది మిశ్రంగా చేసి కంటికి సంబంధించిన రోగములు కంటిలో పువ్వు, రేచీకటి మొదలగునవి తొలగించుటకు వాడాలి. అంధకారం మరియు పటలం (నేత్రరోగ విశేషం, కంటిపొర) మొదలగునవి తొలగిపోతాయి.

చతుర్భాగాని శఙ్ఖస్య తదర్ధేన మనఃశిలా ।
సైన్ధవఞ్చ తదర్ధేన ఏతత్ పిష్ట్వోదకేన తు ॥5॥

ఛాయాశుష్కాం తు వటికాం కృత్వా నయనమఞ్జయేత్ ।
తిమిరం పటలం హన్తి పిఞ్జటస్య మహౌషధమ్ ॥6॥

నాలుగువంతులు శంఖం (శంఖపాషాణము, శంఖనాభి, తవాక్షీరి), దానిలో సగం వంతు అనగా రెండు వంతులు మణిశిల, ఒక వంతు రాతిఉప్పు వీటిని పలుచని ముద్దగా రుబ్బి, నీడలో ఆరబెట్టి, మాత్రలుగా చేయాలి. దీనిని అంజనం వలె (కాటుకవలె) కళ్ళకు పెట్టవచ్చును. అంధకారం (చీకటిని) కంటి పువ్వు (శుక్లము) లను పోగొట్టి, కంటిలో పుసులుకారుట నివారిస్తుంది.

త్రికటు త్రిఫలా చైవ కరఞ్జస్య ఫలాని చ ।
సైన్ధవం రజనీ ద్వే చ భృఙ్గరాజరసేన హి ॥
పిష్ట్వా తదఞ్జనాదేవ తిమిరాది వినాశనమ్ ॥7॥

ఆటరూషకమూలం తు కాఞ్జికాపిష్టమేవ తు ।
తేనాక్ష్ణోర్భూరిలేపాచ్చ చక్షుఃశూలం వినశ్యతి ॥8॥

త్రికటువు, త్రిఫల, కరఞ్జనం (గుంటకలగర, కానుగు, పులిగోరు చెట్టు) రాతిఉప్పు మరియు రెండు రకముల హరిద్ర (హరిద్ర మరియు దారుహరిద్ర) (పసుపు, మానుపసుపు) (రజని) వీటిని భృఙ్గరాజ రసమునందు నూరి, కాటుకవలె పెట్టుకొనాలి. ఇది అంధకారం మొదలగువాటిని (చీకటిని) పోగొట్టును. ఆటరూషక, (అడ్డరసం) యొక్క వ్రేళ్ళను పుల్లని గంజి యందు పలుచని ముద్దగా చేసి, దట్టంగా కంటికి పూసిన కళ్ళకు కలుగు అన్ని నొప్పులు తొలగిపోతాయి.

శతద్రుబదరీమూలం పీతమక్షివ్యథాం హరేత్ ।
సైన్ధవం కీటుతైలఞ్చ అపామార్గస్య మూలకమ్ ॥9॥

క్షీరకాఞ్జికసంధృష్టం తామ్రపాత్రే తు తేన చ ।
అఞ్జనాత్ పిఞ్జరస్యైవ నాశో భవతి శఙ్కర! ॥
ఓం దద్రు సర క్రోం హ్రీం ఠః ఠః దద్రు సర హ్రీం హ్రీం ఓం ఉం, ఓం సర, క్రీం, క్రీం, ఠః ఠః ఆద్యా వశామాయాన్తి మన్త్రేణానేన చాఞ్జనాత్ ॥10॥

శతద్రువు మరియు రేగువేళ్ళు కషాయం చేసి తీసికొనిన కళ్ళపోటు తగ్గుతుంది. అపామార్గం (ఉత్తరేణి వేళ్ళులో) వేళ్ళను ఆవనూనెలో వండి, పలుచని ముద్దగా రుబ్బి రాతి ఉప్పు, పాలు, పులిసిన కడుగునీళ్ళు వీటిని ఒక రాగి పాత్ర యందుంచి, ఈ రుబ్బిన పలుచని పిండిని కాటుక వలె కళ్ళకు పెట్టుకొనాలి. ఓ శంకరా! కళ్ళలో పేరుకుపోయిన దుర్గంధంతో కూడిన పుసిని పోగొడుతుంది. ఈ కాటుకను క్రింది మంత్రమును ఉచ్చరిస్తూ పెట్టుకొనాలి. ఓం దద్రు సర క్రోం హ్రీం ఠః ఠః దద్రు సర హ్రీం హ్రీం ఓం ఉం, ఓం సర క్రీం క్రీం ఠః ఠః

తొమ్మిది మంది దుర్గలు (ఆద్యా) వీటినన్నింటిని ఒకరి ఆధీనంలోనికి తీసికొని రాగలరు. ఈ మన్త్రబలం వలన అంజనం బాగుగా పనిచేస్తుంది.

బిల్వక నీలికామూలం పిష్టమభ్యఞ్జనేన చ ।
అనేనాఞ్జితమాత్రేణ నశ్యన్తి తిమిరాణి హి ॥11॥

బిల్వకం (మారేడు, హింగుపత్రి) మరియు నీలి (నల్లమద్ది, నల్లతెగడ, నల్లగలిజేరు, వెంపలి, నల్లనీలి) వీటితో చేయబడిన కాటుక కంటిచీకటిని వెంటనే పోగొడుతుంది.

పిప్పలీతగరఞ్చైవ హరిద్రామలకం వచః ।
ఖదిరైః పిష్టవర్తిశ్చ అఞ్జనాన్నేత్రరోగనుత్ ॥12॥

పిప్పలితో తయారయిన పుడక, వత్తులు, తగరం (నందివర్ధనపు చెట్టు, మంగచెట్టు, గ్రన్థితగరం) హరిద్ర (పసుపు), ఆమలకం (ఉసిరి) వచ (వస) మరియు ఖదిరం (కివిరి, నల్లచంద్రు, వెలిచంద్రు, మణుగు దామర, చంద్ర) , వీటినన్నింటిని బాగుగా నూరి, కంటికి అంజనం వలె (కాటుక) పెట్టుకొనిన కంటి దోషములు పోతాయి.

నీరపూర్ణముఖో ధౌతి క్షిప్తజలేన యోఽక్షిణీ ।
ప్రభాతే నేత్రరోగైశ్చ నిత్యం సర్వైః ప్రముచ్యతే ॥13॥

నిత్యం ఉదయముననే ఏ వ్యక్తి నీటిని నోటిలో వుంచుకొని తన ముఖమును, కళ్ళను కడుగుకొనునో అతనికి ఎప్పుడు ఎటువంటి కంటి బాధలు వుండవు.

శుక్లైరణ్డస్య మూలేన పత్రేణాపి ప్రసాధితమ్ ।
ఛాగదుగ్ధసేకయుక్తాచ్చక్షుషోర్వాతరోగనుత్ ॥14॥

తెల్ల ఆముదం యొక్క వేళ్ళు మరియు దాని యొక్క ఆకులు వీటిని మేకపాలతో వండి వాడితే వాతజమునకు సంబంధించిన కంటి దోషములు తొలగిపోతాయి.

చన్దనం సైన్ధవం వృద్ధపలాశశ్చ హరీతకీ ।
పటలం కుసుమం నీలీ చక్రికాం హరతేఽఞ్జనాత్ ॥15॥

చన్దనం, రాతి ఉప్పు (రాతిపువ్వు, వృద్ధదామ, బోదతరం), వృద్ధ పలాశ (మోదుగ), హరీతకి (కరక), పాటలం (మొక్కపు చెట్టు వేళ్ళు), చెట్టుపువ్వులు, నీలి (నల్లిమద్రి, వెంపలి, నల్లతెగడ, నల్లగలిజేరు) మరియు చక్రిక (తెల్లగురివింద) వీటినన్నింటిని కాటుకగా చేసి, పూసిన కంటి బాధలు తొలగుతాయి. గురివింద వేళ్ళను మేక మూత్రంలో బాగుగా నూరి, పలుచని ముద్దగా చేసి, కళ్ళకు పూసిన అంధత్వం పోతుంది.

రౌప్యతామ్రసువర్ణానాం హస్తఘృష్టశలాకయా ।
ఘృష్టముద్వర్తనం రుద్ర కామలావ్యాధినాశనమ్ ॥16॥

పచ్చకామెరలతో బాధపడుతున్న రోగియొక్క శరీరమును వెండి, రాగి, బంగారు కడ్డీలతో బాగుగా రుద్ది, తరువాత పైన తెలిపిన ఔషధం పులిమి పట్టీవేసిన ఓ శంకరా! ఆ రోగికి తొందరలో ఉపశమనం కలుగుతుంది.

ఘోషాఫలమథాఘ్రాతం పీతం కామలనాశనమ్ ।
దూర్వా దాడిమపుష్పం తు అలక్తకహరీతకీ ॥
నాశార్శవాతరక్తనున్నస్యాద్వై స్వరసేన హి ॥17॥

ఘోషం (సదాప, కంచు, కర్కాటకశృంగి, వాయువిడంగాలు) యొక్క ఫలంతో కషాయం కాచి దానిని వాసన చూసిన, త్రాగిన, పచ్చకామెరలు మొదలైనవి తొలగుతాయి. దానిమ్మ పువ్వు, దూర్వ గరిక, తెల్లగరిక అలక్తకం (లత్తుక, కృష్ణాగురు) మరియు హరీతకి (కరక) వీటిరసమును పీల్చు రసముగా ఉపయోగించిన ముక్కులో మొలుచు రక్తవ్యాధులు మరియు వాతరక్తం తొంగిపోతుంది.

సుపిష్టం జిజ్గినీమూలం తద్రసేన వృషధ్వజ! ।
నస్యాదానాద్వినశ్యేత నాశార్శో నీలలోహితః ॥18॥

ఓ వృషభధ్వజా! నీలలోహిత! (శివ)! జింగిని వేళ్ళ (మంజిష్ట)ను తీసికొని, దాని రసంలోనే పలుచని ముద్దగా చేసి నాసారసమునకు (ముక్కులో పెరుగు వాతరక్తరోగమును) పీల్చురసంగా వాడవచ్చును.

గవ్యం ఘృతం సర్జరసం రుద్ర ధన్యాకసైన్ధవమ్ ।
ధుత్తూరకం గైరికఞ్చ ఏతైః సాధితసిక్థకమ్ ॥
సతైలం వ్రణనుత్ స్యాచ్చ స్ఫుటితోచ్ఛటితాధరే ॥19॥

ఆవు నెయ్యి, సర్జరసం (నల్లమద్ది, ఏపి, అందుగు), ధనియాలు, రాతి ఉప్పు, ధుత్తూరకం (ఉమ్మెత్త), గైరిక (బంగారం, శిరాజిత్తు, జేగురు రాయి, పెనువేము), వీటినన్నింటిని బాగుగా వండి, పలుచని పిండిని (ముద్దగా) నూరి, వండిన అన్నం మరియు నూనెలో కలుపవలయును. దీనిని పెదిమలపై లేచుపుండ్లు లేక పగుళ్ళకు పూసిన వెంటనే తగ్గిపోతాయి.

జాతీపత్రఞ్చ చర్విత్వా విధృతం ముఖరోగనుత్ ।
భక్షణాత్కేసరబీజస్య దన్తాః స్యుశ్చలితాః స్థిరాః ॥20॥

ఓ శివా! జాతీపత్రం (జాపత్రి) ను బాగుగా నమిలి, నోటిలో కొంతసేపు వుంచుకొనిన నోటిలో వున్న పుండ్లను మాన్పుతుంది. కోశం (కేసర, సురపొన్న, పొగడచెట్టు జాజికాయ బెరడు) యొక్క గింజలను నమలుట వలన, తినుట వలన పళ్ళు చిగుళ్ళు, మొదళ్ళు కదులుతున్నను గట్టిపడి. స్థిరంగా ఉంటాయి.

ముస్తకం కుష్ఠమేలా చ యష్టికం మధుబాలకమ్ ।
ధన్యాకమేతదదనాన్ముఖదుర్గన్ధనుద్ధర ॥21॥

ఓ శివా! ముస్తకం (ముస్తెలు) కోష్ఠువు, ఏల (తిగిరిచెట్టు), యష్టికం (అతిమధురం), బాలిక (కురవేడు, చెవి బొగడ) మరియు ధనియాలు. వీటినన్నింటిని ధనియాలతో నమిలినట్లైతే నోటి దుర్గంధం పోతుంది.

కషాయం కటుకం వాపి తిక్తశాకస్య భక్షణాత్ ।
తైలయుక్తస్య నిత్యం స్యాన్ముఖదుర్గంధతాక్షయః ॥
దన్తవ్రణాని సర్వాణి క్షయం గచ్ఛన్త్యనేన తు ॥22॥

ప్రతిదినమూ వగరు, ఘాటైన, చేదుగావున్న కూరగాయలను నూనెలో వేయించి తీసికొనిన నోటి దుర్గంధమును పోతుంది. చిగుళ్ళ యందు, పళ్ళయందు వచ్చు కురుపులను పోగొడుతుంది.

కాఞ్జికస్య సతైలస్య గణ్డూషకబలాస్థితిః ।
తామ్బూలచూర్ణదగ్ధస్య ముఖస్య వ్యాధినుచ్ఛివ ॥23॥

ఓ శివా! పులిసిన గంజిని నూనెతో కలిపి, పుక్కిలించి ఉమ్మివేసిన పుల్లదనం వలన నోరు మండుట మరియు తమలపాకులు నములుట వలన సున్నం ఎక్కువై పొక్కుట మొదలగునవి తగ్గుతాయి.

పరిత్యక్తిః శ్లేష్మణశ్చ శుణ్ఠీచర్వణతో యథా ।
మాతులుఙ్గ దలానేలా యష్టీమధు చ పిప్పలీ ॥24॥

జాతీపత్రమథైషాఞ్చ చూర్ణం లీఢం తథా కృతమ్ ।
శేఫాలికాజటాయాశ్చ చర్వణం గలశుండినుత్ ॥25॥

కఫమునకు చెందిన జిగట స్రావములు శొంఠిని నమలుట వలన ఏ విధంగా కలుగునో అదే విధంగా మాతులుఙ్గం (మాదీఫలం), ఏల (తిరిగెశ) యష్టికం (మధుయష్టికం), మధు (తేనె), పిప్పలి మరియు జాజికాయలు వీటినన్నింటిని చేర్చి తయారుచేసిన లేహ్యం (నాకునది) కూడ పనిచేస్తుంది. శేఫాలిక (వావిలిరేల) యొక్క మొలకలను నమిలిన గొంతు మీద పుట్టుకాయ తొలగిపోతుంది.

నాసాశిరారక్తకర్షాన్నశ్యేచ్ఛుఙ్కర జిహ్వికా ।
రసః శిరీషబీజానాం హరిద్రాయాశ్చతుర్గుణః ॥26॥

తేన పక్వేన భూతేశ నస్యం మస్తకరోగనుత్ ।
గలరోగా వినశ్యన్తి నస్యమాత్రేణ తత్క్షణాత్ ॥27॥

ఓ శంకరా ! ముక్కు రంధ్రములు నాలుక యొక్క నాళముల నుండి వెలువడు చెడురక్తమును అరికట్టును. శిరీష (దిరిసెన) విత్తనముల యొక్క రసమును నాలుగు రెట్లు పసుపుతో కలిపి, వండి, పీల్చురసంగా ఉపయోగించాలి. గొంతులో పుండు లేక చాలా కాలంగా వున్న నొప్పిని వెంటనే తొలగిస్తుంది.

దన్తకీటవినాశః స్యాద్ గుఞ్జామూలస్య చర్వణాత్ ।
కాకజఙ్ఘాస్నుహీనీలీ కషాయో మధుయోజితః ॥
దన్తాక్రాంతం దన్తజాంశ్చ కృమీన్నాశయతే శివ ॥28॥

గురువింద వేళ్ళను నమలుట వలన పళ్ళలో చేరిన క్రిములు నాశనమగును. ఒగరైన కాకజ్ఞ (గురువెంద, వెలమసంధి), సొంఠి, మరియు నీలి (నల్లమద్ధి, వెంపలి), వీటి యొక్క కషాయమును తేనెతో కలిపి, తీసుకొనిన పళ్ళలో పుట్టిన క్రిములను, పళ్ళను చెరుచు క్రిములను హరిస్తుంది.

ఘృతం కర్కటపాదేన దుగ్ధమిశ్రేణ సాధితమ్ ।
తేన చాభ్యర్దితా దన్తాః కుర్యుః కటకటా న హి ॥29॥

ఓ శివా! నేతిని పాలతోను, కర్కటం (అడ్డరసం) తోను వండి రుద్దితే పాదములు, పళ్ళు గరుకు ఉండవు, పళ్ళు కొరుకుట మొదలగునవి వుండవు.

లిప్త్వా కర్కటపాదేన కేవలేనాథవా శివ ।
త్రిసప్తాహం వారి పిష్ట్వా జ్యోతిష్మత్యాః ఫలాని హి ॥30॥

శుక్లాభయామజ్జలేపాద్దంతస్యాంకకలఙ్కనుత్ ।
లోధ్రకుఙ్కుమమఞ్జిష్ఠా లోహకాలేయకాని చ ॥31॥

యవతణ్డులమేతైశ్చ యష్టీ మధుసమన్వితైః ।
నారిపిష్టైర్వక్త్రలేపః స్త్రీణాం శోభనవక్త్రకృత్ ॥32॥

ద్విభాగం ఛాగదుగ్ధేన తైలప్రస్థం తు సాధితమ్ ।
రక్తచన్దనమఞ్జిష్ఠా లాక్షాణాం కర్షకేణ వా ॥
యష్టిమధుకుఙ్కుమాభ్యాం సప్తాహాన్ముఖకాన్తికృత్ ॥33॥

ఓ శివా! పై విషయమున పళ్ళను కేవలం కర్కటపాదంతో రుద్దిన సరిపోతుంది. నూగుదోస, బూరుగుకాయ. జ్యోతిష్మతి (ఉప్పిరింత, బినవెక్కుడుతీగ) పండ్లను ఇరువది ఒక్క రోజుల వరకు నీటితో నానబెట్టి, అధయ (కురువేరు, కరక్కాయ, తెల్లకరక్కాయ) గుజ్జుతో కలిపి, మెత్తటి పలుచని ముద్దగా చేసి, వుంచుకోవాలి. దీనిని (ఈ మిశ్రమమును) పళ్ళు తోముకొనుటకు వాడిన నల్లటి మచ్చలు, పళ్ళపాచి తొలగును. పొడిగా చేయబడిన ఇప్ప, లొద్దుగ (లోధ్ర), కుంకుమ, మంజిష్ట, (రక్తయష్టి, చిత్రభంగీ), లోహం (అగరు, ఇనుము, బంగారం) మొదలగు లోహములు కాలేయకం (మానుపసుపు), యవ, వరిధాన్యము మరియు యష్టిమధు వీటినన్నింటిని నీటితో మిశ్రమం చేసి స్త్రీలు తమ ముఖములను తళతళలాడుచుండుటకు దీనిని ముఖమునకు పూసుకోవాలి. అప్పుడు ముఖం కాంతివంతంగా మెరుస్తుంది. ఒక ప్రస్థ పరిమాణము నూనెను రెండు వంతుల మేకపాలతో మరియు ఒక్కొక్క కర్షక పరిమాణం రక్తచందనం (ఎర్రచందనము) కుంజిష్ట (రక్తయష్టి) మరియు లాక్ష (లక్క, సజ్జరసము) లేక యష్టిమధుకం, మరియు కుంకుమ, వీటిని పలుచని ముద్దగా చేసి, ముఖమునకు పూస్తే ఏడు రోజులలో కాంతివంతమైన వెలుగునిస్తుంది.

శుణ్ఠీపిప్పలీచూర్ణం తు గుడూచీ కణ్టకారికా ।
ఏభిశ్చ క్వథితం వారి పీతం చాగ్నిం కరోతి వై ॥34॥

వాతశూలక్షయఞ్చైవ కరోతి పరమేశ్వర ।
కరఞ్జకర్కటోశీరం బృహతీ కటురోహిణీ ॥35॥

గోక్షురం క్వథితం త్వేభిర్వారి పీతం శ్రమాపహమ్ ।
దాహం పిత్తజ్వరం శోషం మూర్ఛాఞ్చైవ క్షయం నయేత్ ॥36॥

శొంఠి, పిప్పలీచూర్ణం (పొడి) గుడూచి (తిప్ప), కణ్టకారిక (వాకుడు, తెల్లవాకుడు, బూరుగ, కాంద్రేయ) వీటితో నీటిని కాచి, చల్లార్చి, త్రాగినచో జీర్ణశక్తి వృద్ధిచెందుతుంది. ఓ శివా! భూతాధిపతి! ఇది వాయువుయొక్క అపక్రమం వలన కలిగిన నొప్పిని తొలగిస్తుంది. కరఞ్జ (పులిగోరుచెట్టు కానుగు, గుంటకలగర), కర్కట (బూరుగు

కాయ), ఉసిర (వట్టివేరు) బృహతి, కటురోహిణి మరియు గోక్షుర (పల్లేరు) వీటిలో తయారైన కషాయమును త్రాగితే తలతిరుగుట, మందుతున్నట్లు అనిపించుట, పిత్తజ్వరం, కృశించుట మరియు మూర్ఛరోగం తొలగిపోతాయి.

మధ్వాజ్యపిప్పలీచూర్ణం క్వథితం క్షీరసంయుతమ్ ।
పీతం హృద్రోగకాసస్య విషమజ్వరనుద్భవేత్ ॥37॥

పిప్పలి పొడిని పాలతో కలిపి కషాయంగా చేసి, తేనె, నెయ్యిలో కలిపి కషాయంగా చేసి తాగితే గుండెదడ, దగ్గు, విషజ్వరం తొలిగిపోతాయి.

క్వాథౌషధీనాం సర్వాసాం కర్షార్ధం గ్రాహ్యమేవ చ ।
వయో ऽ నురూపతో జ్ఞేయో విశేషో వృషభధ్వజ ॥38॥

ఓ వృషభధ్వజా! మామూలుగా అన్ని మందుదినుసుల (మూలకలు) యొక్క మోతాదు కర్షలో సగం భాగముండాలి. కాని రోగియొక్క వయస్సును బట్టి మోతాదును మార్చుకొనుటకు అనుమతింపబడింది.

దుగ్ధం పీతం తు సంయుక్తం గోపురీషరసేన చ ।
విషమజ్వరనుత్స్యాచ్చ కాకజఙ్ఘారసస్తథా ॥39॥

ఆవుపేడలోని నీటిభాగమును లాగివేసి, కాకజఙ్ఘం యొక్క (గురువెంద, వెలమసంది), రసంతోను, పాలతోను కలిపి త్రాగితే విషమజ్వరమును పోగొడుతుంది.

సశుణ్ఠీక్వథితం క్షీరం విషమజ్వరనుద్భవేత్ ।
యష్టీమధుకముస్తఞ్చ సైన్ధవం బృహతీఫలమ్ ॥40॥

పాలలో మరగకాచి చల్లార్చిన శొంఠి రసమును త్రాగితే విషం, జ్వరం తొలగును. యష్టిమధు, ముస్తెలు, రాతిఉప్పు, బృహతీఫలం (నేరేడు, అల్లంనేరేడు, పొట్ల, నక్కదోస, బూడిదగుమ్మడి), దీనిని పీల్చు వస్తువుగా వాడుదురు. నిద్రను ప్రేరేపించునదిగా చేస్తుంది.

ఏతైర్నస్య ప్రదానాచ్చ నిద్రా స్యాత్పురుషస్య చ ।
మరీచమధుయుక్తానాం నస్యాన్నిద్రా భవేచ్ఛివ ॥41॥

పైన తెలిపిన మిశ్రమమును మిరియాలు తేనెలో కలిపి తీసికొనిన ఓ శివా! ఈ పదార్థములను నిద్రపోవునట్లు చేయుటకు ఉపయోగపడుతాయి.

మూలం తు కాకజఙ్ఘాయా నిద్రాకృత్స్యాచ్ఛిరస్థితమ్ ।
సిద్ధతైలం కాఞ్జికేన తథా సర్జరసేన చ ॥42॥

శీతోదకసమాయుక్తం లేపాత్సన్తాపనాశనమ్ ।
శోణితజ్వరదాహేభ్యో జాతసన్తాపనుత్తథా ॥43॥

కాకజంఘయొక్క (గుమవింద) వేళ్ళను తలకు కట్టి పట్టీగా వేసిన నిద్రను ప్రేరేపిస్తుంది. పుల్లని గంజితో వండిన నూనె, నల్లమద్దితో కలిపి చల్లని నీటితో పూసిన వేడి, మండుతున్నట్లు అనిపించుట మరియు జ్వరం, రక్తంలో మాలిన్యం తొలగుతాయి.

శైలిశైవాలాగ్నిమన్థ శుణ్ఠీపాషాణభేదకమ్ ।
శోభాఞ్జనం గోక్షురం వా వరుణచ్ఛత్రమేవ చ ॥44॥

శోభాఞ్జనస్య మూలఞ్చ ఏతైః క్వథితవారి చ ।
దత్త్వా హఙ్గుయవక్షారం పిత్తవాతవినాశనమ్ ॥45॥

శైలి, శైవాలి (నీటిపాచి, నాచు, తామర), అగ్నిమన్థం (నెల్లితక్కలి), శుణ్ఠి (శొంఠి), పాషాణభేదకం (పాషాణ భేది, కొమ్మినగౌర) శోభాఞ్జనం (మునగ చెట్టు, శిగ్రు) గోక్షురం, వరుణం (ఉలిమిరి చెట్టు), ఛత్రం (గుమ్మడి) వీటి కషాయమును మునగవేరు, ఇంగువ మరియు యవక్షారంలో కలిపి తీసికొనిన పిత్తమును, వాయువును పోగొడుతుంది.

పిప్పలీ పిప్పలీ మూలం తథా భల్లాతకం శివ ।
వార్యేతైః క్వథితం పీతం శూలాపస్మారనుద్భవేత్ ॥46॥

అశ్వగన్ధామూలకాభ్యాం సిద్ధా వల్మీకమృత్తికా ।
ఏతయా మర్దనాద్రుద్ర ఊరుస్తమ్భః ప్రశామ్యతి ॥47॥

పిప్పలి, పిప్పలివేరుతో మరియు నల్లజీడితో మరగకాచిన నీటిని త్రాగితే కడుపు నొప్పి మరియు మూర్ఛరోగం తొలగిపోతాయి. అశ్వగంధ, మూలకం (ముల్లంగి, వట్టివేళ్ళు, మూలగవేరు, పిప్పలీమూలం) మరియు పుట్టమన్ను కలిపి ఓ రుద్రా! పట్టీగా వేస్తే తొడలకు సంబంధించిన పక్షవాతం తగ్గిపోతుంది.

బృహతీకస్య వై మూలం సంపిష్టముదకేన చ ।
పీతం సఙ్ఘాతవాతస్య విపాటనకృదేవ చ ॥48॥

బృహతీకం (నేలములక, పెద్దములక) యొక్క వేరును నీటితో పలుచని ముద్ద క్రింద రుబ్బి త్రాగితే సఙ్ఘాతవాతం తగ్గుతుంది.

పీతం తక్రేణ మూలఞ్చ ఆర్ద్రస్య తగరస్య చ ।
హరేత్ఝిఞ్జినీ వాతం వై వృక్షమిన్ద్రాశనిర్యథా ॥49॥

ఆర్ద్రకం (అల్లం, శొంఠి ధనియాలు) మరియు (మంగచెట్టు, నందివర్ధనం, గ్రంథితగరం) వీటి వేళ్ళను మజ్జిగలో నానబెట్టి త్రాగితే ఝింజినీవాతం చెట్టుమీద పడిన పిడుగువలె తొలగిపోతుంది.

అస్థిసంహారమేకేన భక్తేన సహ ఖాదితమ్ ।
పీతం మాంసరసేనాపి వాతనుచ్చాస్థిభఙ్గనుత్ ॥50॥

అస్థిసంహారకమను (నల్లేరు) మూలికను తీసికొని, ప్రతిరోజు ఒక పూట భోజనంలో వేసికొనిన, లేక మాంసం వండునపుడు వచ్చు సారంతో కలిపి త్రాగినా తికమకగా వున్న వాయుదోషం పోగొట్టి విరిగిన ఎముకలు అతుకుకొనేటట్లు చేస్తుంది.

ఘృతలిప్తం సక్తుకఞ్చ ఛాగక్షీరేణ సంయుతమ్ ।
తల్లోపాత్పాదయోర్నశ్యేత్సన్తాపో నాత్ర సంశయః ॥51॥

వేయించి పొడిచేసిన ధాన్యం, మేకపాలు, నెయ్యి కలిపి పాదములకు రాసిన పాదముల నొప్పి తగ్గుతుంది. ఇందులో ఎటువంటి సందేహం లేదు.

మధ్వాజ్యసైన్ధవైః సిక్థగుడగైంకగుగ్గులైః ।
ససర్జరసస్ఫుటితః క్లోమశుద్ధిశ్చ లేపనాత్ ॥52॥

తేనె, నెయ్యి, రాతిఉప్పు, సిక్థం (వండిన బియ్యం), బెల్లం, గైరికం (బంగారం, శిలాజిత్తు, జేగుదురాయి, పెనువేము), గుగ్గులం మరియు సర్జరసం (నల్లమద్ది, ఏపి, అందుగు) వీటియొక్క మిశ్రమమును పట్టీగా వేస్తే చెడిన ఊపిరితిత్తులు బాగుపడుతాయి.

కటుతైలేన లిప్తో వై విధూమాగ్నౌ ప్రతాపితః ।
మృత్తికాఖాదితః పాదః సమః స్యాద్ వృషభధ్వజ ॥53॥

ఓ వృషభధ్వజ! బురదలో నడుచుటవలన తినివేయబడిన పాదములకు, మడమలందలి (పగుళ్ళు మొదలగునవి) ఆవనూనె, పొగలేని నిప్పు మీద వెచ్చచేసి పూస్తే పాదములందలి పగుళ్ళు మొదలగునవి పోయి తొందరగా ఉపశమనం కలుగుతుంది.

సర్జరసాః సిక్థకఞ్చ జీరకఞ్చ హరీతకీ ।
ఉత్సాధితా ఘృతాభ్యఙ్గోహ్యగ్నిదగ్ధవ్యథాపనుత్ ॥54॥

సర్జరసములు (నల్లమద్ది, ఏపి, అందుగు), సిక్థకం, జీరకం (జీలకర్ర), హరీతకి (కరక్కాయ) వీటిని నేతిలో ఔషధంగా చేసి, దానిని వండిన బియ్యములో ముద్దగాచేసి, పూసిన కాలిన గాయములు, మసిలిన నీరు పడుటవలన కలిగిన బొబ్బలు తొందరగా నయమౌతాయి.

తిలతైలం చాగ్నిదగ్ధం యవభస్మసమన్వితమ్ ।
అగ్నిదగ్ధవ్రణం నశ్యేద్ బహుశః కృతలేపతః ॥55॥

నువ్వులనూనెను వేడిచేసి, యవలయొక్క బూడిదతో కలిపి, అప్పుడప్పుడు (తరుచుగా) పూస్తే వేడినీరు పడుటవలన వచ్చిన బొబ్బలు మరియు పొక్కులు తొందరగా నయమౌతాయి.

నవనీతం మాహిషఞ్చ దుగ్ధపిష్ట తిలాని చ ।
సభల్లాకం వ్రణం నశ్యేద్భుచ్చాలం నశ్యలేపతః ॥56॥

వేయించి, పొడిగా చేయబడిన నువ్వులు, గేదెపాలతో చేయబడిన వెన్న మిశ్రమం (కలిపి) చేసి మరియు భల్లాతకం (నల్లజీడి) లో కలిపి పీల్చుసాధనంగా ఉపయోగించిన గుండెనొప్పి తగ్గిపోవును. దీనినే పట్టీగా వేసిన చీముకురుపులు (పుండ్లు) తగ్గిపోతాయి.

కర్పూరగవ్యసర్పిభ్యాం ప్రహారః పూరితో హర ।
శస్త్రోద్భవో బన్ధనఇ్చ శుక్లవస్త్రేణ శఙ్కర ॥
పాకశ్చ వేదనా చైవ న స్పృశేద్ వృషభధ్వజ ॥57॥

కర్పూరం, ఆవు నెయ్యి కలిపి ఆయుధముల వలన కలిగిన గాయములకు తెల్లగుడ్డతో పట్టీవేసిన ఓ శంకరా! ఓ వృషధ్వజా! నెప్పి నెమ్మదిగా తగ్గిపోయి, చీము పట్టకుండా వుంటుంది. తొందరగా నయమౌతుంది.

ఆమ్రమూలరసేనైవ శస్త్రఘాతః ప్రపూరితః ।
ధౌకతే శస్త్రఘాతః స్యాన్నిర్వ్రణో ఘృతపూరితః ॥58॥

మామిడిచెట్టు వేరును రసం తీసి ఖడ్గంచే గాయమయిన ప్రాంతమున రాస్తే ఆ గాయం నయమౌతుంది. ఆ గాయమునకు దీనిని నేతితో కలిపి పూస్తే ఆ గాయం ఎన్నటికీ పుండుగా మారదు.

శరపుఙ్ఖా లజ్జాలుకా పాఠా చైషాన్తు మూలకమ్ ।
జలపిష్టం తస్య లేపాచ్ఛస్త్రఘాతః ప్రశామ్యతి ॥59॥

శరపుంఖ (వెంపలి), లజ్జాలుకా (మణుగుతామర, అత్తపత్తి, తెల్లనిద్రభంగి, ఝల్లిపుష్పం), పాఠ (పాఠతీగ), మరియు వాటి యొక్క వ్రేళ్ళను పిండిగా నీటితో రుబ్బి, పలుచని ముద్దగా చేసి, (ఆయుధం) ఖడ్గం మొదలైన వానివలన కలిగిన గాయములకు పూసిన తొందరగా నయమౌతుంది.

మూలఇ్చ కాకజఙ్ఘాయాస్త్రిరాత్రేణైవ శోషితః ।
పాకపూతివేదనాఇ్చ హన్తి వై రోహితే వ్రణే ॥60॥

కాకజఙ్ఘ (గురువింద, వెలిమసంధి) యొక్క వేరును చీముపట్టిన గాయమునకు రుద్దితే మూడురోజులలో చీము తగ్గి నొప్పి, దుర్గంధం పోతుంది. గాయం నయమౌతుంది.

సజలం తిలతైలఇ్చ అపామార్గస్య మూలకమ్ ।
తత్సేకదానాన్నశ్యేచ్చ ప్రహారోద్భవవేదనా ॥61॥

దెబ్బల వలన వచ్చే నొప్పి అపామార్గం (ఉత్తరేణి) యొక్క వేరును నీరు, నువ్వుల నూనె కలిపి వండి రాస్తే తొలగిపోతుంది.

అభయాం సైన్ధవం శుణ్ఠీమేతత్పిష్టోదకేన తు ।
భక్షయిత్వా హ్యజీర్ణస్య నాశో భవతి శఙ్కర ॥62॥

ఓ శంకరా! అభయ (కురువేరు కరక్కాయ), రాతిఉప్పు, శుంఠి – వీటిని నీటితో పలుచని ముద్దగా నూరి తీసికొనిన అజీర్ణం తగ్గుతుంది.

కటిబద్ధం నిమ్బమూలమక్షిశూలహరం భవేత్ ।
శణమూలం సతామ్బూలం దగ్ధమిన్ద్రియకల్పహృత్ ॥63॥

వేపవేళ్ళను నడుము చుట్టునూ ధరిస్తే (కట్టుకొనిన) కంటికి సంబంధించిన దోషములను హరిస్తుంది. శణం (జనుము) యొక్క వేళ్ళను తాంబూలంలో నమిలితే వీర్యంతో కూడిన మూత్రవిసర్జనను అరికడుతుంది.

అన్నస్విన్నహరిద్రా చ శ్వేతసర్షపమూలకమ్ ।
బీజాని మాతులుఙ్గస్య ఏషాముద్వర్తనం సమమ్ ॥
సప్తరాత్రప్రయోగేణ శుభదేహకరం భవేత్ ॥64॥

పసుపును ఆవిరిపై వండి, దీనితో బియ్యం, తెల్లఆవాల వ్రేళ్ళు మరియు మాతులుఙ్గం (మాదీఫలం) యొక్క గింజలు కలిపి వండి, ఏడురోజులు వంటికిపూసిన తళతళ మెరిసే రంగునిస్తుంది.

శ్వేతాపరాజితాపత్రం నిమ్బపత్రరసేన తు ।
నస్యదానాద్ డాకినీనాం పితౄణాం బ్రహ్మరక్షసామ్ ॥
మోక్షః స్యాన్మధుసారేణ నస్యాచ్చ వృషభధ్వజ ॥65॥

ఓ వృషభధ్వజా! తెల్ల అపరాజిత (వావిలి, తెల్ల విష్ణుక్రాంతి) ఆకుల యొక్క రసం మరియు వేపరసం లేక మధూకం (ఇప్పపువ్వు), యష్టిమధుకం, సుగంధి, (తేనెమైనం), బెండు (మజ్జి) వీటిని నశ్యంగా వాడితే ఢాకినీ, పితృదేవతల, బ్రహ్మరాక్షసులయొక్క చెడుప్రభావం తొలగిపోతుంది.

మూలం శ్వేతజయన్త్యాశ్చ పుష్యర్క్షే తు సమాహృతమ్ ।
శ్వేతాపరాజితార్కస్య చిత్రకస్య చ మూలకమ్ ॥
కృత్వా తు వటికాం నారీ తిలకేన వశీభవేత్ ॥66॥

చంద్రుడు పుష్యమీ నక్షత్రమున ప్రవేశించే సమయమున తెల్లజయంతి (పసుపు, సోమంద, దూలగొండి, కూరనెల్లి, గంజాయి, వస, దేవకాంచన, మంజిష్ట, కరక్కాయ, వావిలి, తెల్ల అపరాజిత (తెల్లని విష్ణుక్రాంత, వావిలి), అర్కం (జిల్లేడు) మరియు చిత్రకం (ఆముదం) వీటినన్నింటిని పలుచని ముద్దగా రుబ్బి, మాత్రలుగా తయారుచేసుకోవాలి. ఈ మాత్రలను నుదిటిమీద తిలకంవలె ఎవరు రుద్దుకున్నా అతనికి స్త్రీ అధీనంలో వుంటుంది.

పిప్పలీ లోహచూర్ణన్తు శుణ్ఠీచామలకాని చ ।
సమాని రుద్ర జాతీయాత్సైన్ధవం మధుశర్కరా ॥67॥

ఉదుమ్బరప్రమాణేన సప్తాహభక్షణాత్సమమ్ ।
పుమాంశ్చ బలవాన్స్యాజ్జీవేద్వర్షశతద్వయమ్ ॥
ఓం ఠ ఠ ఠ ఇతి సర్వ వశ్యప్రయోగేషు ప్రయుక్తః సర్వకామకృత్ ॥68॥

ఓ రుద్రా! పిప్పలి, ఇనుపరజను, శుణ్ఠి, ఉసిరి, రాతిఉప్పు, తేనె, మరియు పంచదార వీటినన్నింటిని సమపాళ్ళలో తీసికొని, పలుచని ముద్దగా నూరి, మేడిపండు అంతపరిమాణమున ఈ మిశ్రమమును ఏడు దినములు తీసికొన్న వ్యక్తి బలంతో కూడి దీర్ఘాయువును పొందుతాడు. అతడు రెండు వందల సంవత్సరములు జీవించవచ్చును. ఓం ర ర ర అను మంత్రమును జపిస్తే మనము తలచిన అన్ని పనులు నెరవేరుతాయి. చాలా కాంతివంతంగా ఆ వ్యక్తి వుంటాడు.

సంగృహ్య వృక్షాత్కాకస్య నిలయం ప్రదహేచ్చ తత్ ।
చితాగ్నౌ భస్మ తచ్ఛత్రోర్దత్తం శిరసి శఙ్కర ॥69॥

తముచ్చాటయతే రుద్ర శృణు తద్యోగముత్తమమ్ ।
నిక్షిప్తఞ్చ పురీషం వై వనమూషికచర్మణి ॥70॥

కటితన్తునిబద్ధం వై కుర్యాన్మలనిరోధనమ్ ।
కృష్ణకాకస్య రక్తేన యస్య నామ ప్రలిఖ్యతే ॥71॥

చ్యుతదలే మధ్యమధ్యే తతో నిక్షిప్యతే హర ।
స ఖాద్యదే కాకవృందైర్నారీ పురుష ఏవ చ ॥72॥

ఒక చెట్టుమీద నుండి కాకి గూడును తీసికోవాలి. దీనిని చితిమంటపై కాల్చాలి. ఈ బూడిదను శత్రువు యొక్క నెత్తిమీద పెడితే, ఓ శంకరా! శత్రువు పారిపోతాడు (తన స్థానము నుండి వెడలిపోతాడు). ఓ రుద్రా! అటువంటిది యింకను వున్నది. అవి చాలా శక్తివంతమైన పద్ధతులు. ఉత్తమమైన యోగములను కలిగిస్తాయి. శత్రువు యొక్క మలమును అడవి ఎలుకచర్మమున చుట్టి, అతనియొక్క నడుమునకు కట్టినచో అతడు మలబద్ధకంతో బాధపడతాడు. మలం నిరోధిస్తుంది. ఓ హరా! ఏ వ్యక్తియొక్క పేరునైనా మామిడి ఆకు మీద నల్లకాకి రక్తంతో వ్రాసి, ఆకును దుర్గంధం కొట్టు చెత్తలో పడవేసిన ఆ వ్యక్తి ఆ కాకులచేత తప్పక తినివేయబడతాడు. అదే విధంగా స్త్రీ కూడా చంపబడుతుంది.

శర్కరామధ్వజాక్షీరం తిలగోక్షురకం సమమ్ ।
స శత్రుం నాశయేద్రుద్ర ఉచ్చాటితమిదం హర ॥73॥

పంచదార, తేనె, మేకపాలు మరియు అంతే పరిమాణం గల నువ్వులు మరియు గోక్షురకం (పల్లేరు) కలిపి, శత్రువు నాశనం అవవలెనని కోరికను ఉచ్చరిస్తే ఓ హరా! శత్రువు తప్పక నాశనమౌతాడు.

ఉలూక కృష్ణకాకస్య బిల్వస్యాథ సమిచ్ఛతమ్ ।
రుధిరేణ సమాయుక్తం యయోర్నామ్నా తు హూయతే ॥
తయోర్మధ్యే మహావైరం భవేన్నాస్త్యత్ర సంశయః ॥74॥

వంద మారేదు పుడక (పుల్లలు) లను గుడ్లగూబ మరియు నల్లకాకియొక్క రక్తంలో ముంచి ఇద్దరి వ్యక్తుల పేర్లతో (పేర్లను ఉచ్చరిస్తూ) హోమం చేస్తే ఆ ఇద్దరు వ్యక్తులు బద్ధశత్రువులుగా మారుతారు. ఇందులో సందేహం లేదు.

భావితం ఋక్షదుగ్ధేన మత్స్యస్య రోహితస్య చ ।
మాంసం తత్సాధితం తైలం తదభ్యఙ్గాచ్చ రోగనుత్ ॥
చన్దనోదకనస్యాత్తు రోమోత్థానం భవేత్పునః ॥75॥

ఎలుగుబంటి పాలను, రోహిత అను చేపయొక్క మాంసమును కలిపి, నూనెతో వండి, దానిని వంటికి పూసుకొనిన అన్నిరకముల రోగములు నశిస్తాయి. మంచి చందనం యొక్క కడుగును నశ్యంగా వాడితే ఊడిపోయిన జుట్టు తిరిగి మొలుస్తుంది.

హస్తే లాఙ్గలికాకన్దం గృహీతం తేన లేపితమ్ ।
శరీరం యేన స పుమాన్వృద్ధేర్దర్పం వ్యపోహతి ॥76॥

ఏ వ్యక్తి తన చేతిలో లాఙ్గలిక (పొత్తిగడ్డ, నక్కలోకపొన్న, ఋషలుకము, దూలగొండి, శాలిధాన్యం) గడ్డను వుంచుకొని తన శరీరమునకు రుద్దితే అతనికి వరిబీజము వృద్ధి అగుట తగ్గుతుంది.

మయూరరుధిరేణైన జీవం సంహరతే శివ ।
జ్వలతాన్తు భుజఙ్గానాం బిలస్థానాదపీశ్వర ॥77॥

ఓ శివా! ఓ ఈశ్వరా! విషసర్పముల ప్రాణములను తీయవచ్చును. ఎట్లు అనగా అవి కన్నంలో వున్నప్పటికినీ నెమలి యొక్క రక్తమును ప్రయోగించి ఆ విషసర్పముల ప్రాణములను తీయవచ్చును.

దేహశ్చితాగ్నౌ దగ్ధశ్చ సర్పస్యాజగరస్య హి ।
తద్భస్మ సంముఖే క్షిప్తం శత్రూణాం భఙ్గకృద్భవేత్ ॥78॥

అజాగరం అను పామును చితాగ్నియందు (శవమును కాల్చునిప్పునందు) బూడిదగా తగులబెట్టి, ఆ బూడిదను శత్రువుల ముందు పోసిన ఆ శత్రువులు అణిగిపోతారు.

మన్త్రేణానేన తత్ క్షిప్తం మహాభఙ్గకరం రిపోః ।
ఓం ఠ ఠ ఠ చాహీహి చాహీహి స్వాహా ॥
ఓం ఉదరం పాహిహి పాహిహి స్వాహా ॥79॥

ఈ క్రింది మన్త్రమును ఉచ్చరిస్తూ ఆ బూడిదను చల్లితే శత్రువు భంగపడతాడు. “ఓం ఠ ఠ ఠ చాహీహి చాహీహి స్వాహా. ఓం ఉదరం పాహిహి పాహిహి స్వాహా” అను మన్త్రమును ఉచ్చరించాలి.

సుదర్శనాయా మూలం తు పుష్యర్క్షేతు సమాహృతమ్ ।
నిక్షిప్తం గృహమధ్యే తు భుజఙ్గా వర్జయన్తి తత్ ॥80॥

సుదర్శన (సోమవల్లీలత) యొక్క వేరును పెరికి, చంద్రుడు పుష్యమీ నక్షత్రమునందు ప్రవేశించినపుడు ఇంటి మధ్యభాగమునందుంచిన పాములు ఆ ఇంటిలోనికి ప్రవేశించలేవు.

అర్కమూలేన రవిణా అర్కాగ్నిజ్వలితా శివ ।
యుక్తా సిద్ధార్థతైలేన వర్తిర్మార్గా హి నాశినీ ॥81॥

జిల్లేడుమొక్క వేళ్ళను సిద్ధార్థనూనెయందు (తెల్ల ఆవనూనె) నానబెట్టి, మరల దానిని సూర్యరశ్మికి ఎండబెట్టి, దానిని వత్తులుగా చేసి, వేసిన దారిపొడుగునా పాములు రాకుండా చేస్తుంది.

మార్జారపలలం విష్ఠా హరితాలఇ్చ భావితమ్ ।
ఛాగమూత్రేణ తల్లిప్తో మూషికో మూషికాన్హరేత్ ॥82॥

ముక్తో హి మన్దిరే రుద్ర నాత్ర కార్యా విచారణా ।
త్రిఫలార్జునపుష్పాణి భల్లాతకశిరీషకమ్ ॥83॥

లాక్షా సర్జరసశ్చైవ విడఙ్గశ్చైవ గుగ్గులుః ।
ఏతైర్ధూపో మక్షికాణాం మషకాణాం వినాశనః ॥84॥

పిల్లి మాంసం, దాని మలం, హరితాలం (హరిదళం) (కుంకుమ పువ్వు) వీటినన్నింటిని మేకపాలలో బాగుగా వండి, ఎలుకయొక్క శరీరంపై పూయాలి. ఈ ఎలుకను ఇంటిలోనికి విసిరిన ఇది ఇతర ఎలుకలన్నింటిని తరుముతుంది. ఓ రుద్రా! దీని యందు ఎటువంటి సందేహం లేదు. త్రిఫల, అర్జునపువ్వులు, భల్లాటకం (నల్లజీడి), శిరీషకం (దిరిసెన), లాక్ష (లక్క), సర్జరసం (నల్లమద్ది, ఏపి), విడఙ్గం (విడంగాలు) మరియు గుగ్గులం వీటి యొక్క మిశ్రమంతో ధూపం వేసిన ఈగలు, దోమలు మొదలగునవి నశిస్తాయి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే నేత్రాంజనాది నిరూపణం నామ సప్తసప్తత్యధికశతతమోఽధ్యాయః ॥177॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు కనులకు కాటుక మున్నగు విషయాలు అనే పేరుగల నూటడెబ్బై ఏడవ అధ్యాయం సమాప్తం.



అష్టసప్తత్యధికశతతమోऽధ్యాయః – నూటడెబ్బై ఎనిమిదవ అధ్యాయం

వశీకరణౌషధకథనమ్ – వశీకరణఔషధకథనం

హరిరువాచ – శ్రీమహావిష్ణువు పలికాడు.

బ్రహ్మదణ్డీవచాకుష్ఠం ప్రియఙ్గుర్నాగకేశరమ్ ।
దద్యాత్తామ్బూలసంయుక్తం స్త్రీణాం మన్త్రేణ తద్వశమ్ ॥
ఓం నారాయణ్యై స్వాహా ॥1॥

తామ్బూలం యస్య దీయతే స వశీ స్యాత్సమన్త్రతః ।
ఓం హరిః హరిః స్వాహా ॥2॥

ఒక స్త్రీ 'ఓం నారాయణ్యై స్వాహా' అను మంత్రమును జపిస్తూ ఆమె ప్రేమిస్తున్న వ్యక్తికి తాంబూలమునందు బ్రహ్మదండి (బలురక్కసి, బ్రహ్మదండి) వచ (వస), కుష్ఠువు, ప్రియంగువు (కొర్రలు, ఆరెచెట్టు, కటుకరోహిణి), నాగకేశరం (నాగకేసరం, నాగసంపెంగి, కాంతలోహము) ఔషధీకరించిన వీటిని ఇవ్వాలి. తమలపాకుతో ఇచ్చిన తరువాత 'ఓం హరిః హరిః స్వాహా' అను మన్త్రమును ఉచ్చరించాలి. ఈ తాంబూలం ఎవరికి ఇస్తే అతడు తప్పక ఆమె వశమౌతాడు.

గోదన్తం హరితాలఞ్చ సంయుక్తం కాకజిహ్వయా ।
చూర్ణం కృత్వా యస్య యస్య శిరే దీయతే స వశీ భవేత్ ॥
శ్వేతసర్షపనిర్మాల్యం యద్ గృహే తద్వినాశకృత్ ॥3॥

ఆవు పన్ను, హరితాలం (హరిదళము, కుంకుమ పువ్వు) మరియు కాకి యొక్క నాలుక – వీటిని పొడిగా చేసి దీనిని వశపరచుకోవలసిన వ్యక్తియొక్క నెత్తిమీద పెడితే ఆ వ్యక్తి అధీనమౌతాడు. కాని దెబ్బతిన్న ఆ వ్యక్తి తన ఇంటి యందు తెల్లఆవాల మొక్క పువ్వులను దండగా చేసి, తన ఇంటియందు వుంచితే పై విధంగా వశం కాదు.

వైభీతకం శాఖోటకం మూలం పత్రఞ్చ సంయుతమ్ ।
స్థాప్యతే యద్గృహద్వారే తత్ర వై కలహో భవేత్ ॥4॥

వైభీతకం (తానికాయ), శాఖోటకం (గంగరావి, పోకపండు జాజికాయ, ఎర్రలొద్దుగ, పోక చెట్టు, ప్రేంఖణం), వీటి యొక్క వేళ్ళు మరియు ఆకులను ఇంటి గుమ్మంలో వుంచితే ఆ ఇంటి యందు అస్తమానమూ ఒకరితో ఒకరు దెబ్బలాడుకొనుట జరుగుతుంది.

ఖఞ్జరీటస్య మాంసం తు మధునా సహ పేషయేత్ ।
ఋతుకాలే యోనిలేపాత్పురుషో దాసతామియాత్ ॥5॥

ఖఞ్జరీట పక్షియొక్క (మందపిచ్చుక, కాటుకపిట్ట) మాంసమును తేనెతో కలిపి, రుబ్బి, ఏ స్త్రీ బహిష్ఠ సమయమున తన యోని ద్వారమునునందు పూసుకొనునో ఆమెకు తన భర్త బానిసగా పడివుంటాడు.

అగురుం గుగ్గులుఞ్చైవ నీలోత్పలసమన్వితమ్ ।
గుడేన ధూపయిత్వా తు రాజద్వారే ప్రియో భవేత్ ॥6॥

అగరు, గుగ్గిలం (గుగ్గిలం, దేవధూప), నీలోత్పలం (నల్లకలువ) మరియు బెల్లం వీటి మిశ్రమంతో ఒక వ్యక్తికి ధూపం వేస్తే అతడు రాజు అంతఃపురమున సన్నిహితుడగును. అందరికి చేరువౌతాడు.

శ్వేతాపరాజితామూలం పిష్టం రోచనయా యుతమ్ ।
యం పశ్యేత్తిలకేనైవ వశీకుర్యాన్నృపాలయే ॥7॥

తెల్ల అపరాజితం (తెల్లవిష్ణుకాంతం, వావిలి) యొక్క వేరును రోచనం (గోగు, నిమ్మ, బూరుగు, నీరుల్లి, కంపిల్లం, కృష్ణాగురు, ఎర్రబూరుగు అరటి తవాక్షీరి, ఎర్రకలువ, సైంధవలవణం) వీటితో నూరి, నుదిటిపై తిలకంగా దిద్దుకొనిన అంతఃపురంలో ప్రతి ఒక్కరిని వశం చేసికొనవచ్చు.

కాకజఙ్ఘా వచా కుష్ఠం నిమ్బపత్రం సకుఙ్కుమమ్ ।
ఆత్మరక్త సమాయుక్తం వశీ భవతి మానవః ॥8॥

కాకజంఘ (గురివెంద, వెలకుసంధి), వచ (వస), కుష్ఠ (కోష్టువు, చెంగల్వికోష్ఠ) వేప ఆకులు, కుంకుమ తన యొక్క రక్తం మిశ్రమం చేసి, ప్రయోగించిన ఇతరులను తన వశం చేసికోవచ్చు.

అరణ్యస్య బిడాలస్య గృహీత్వా రుధిరం శుభమ్ ।
కరఞ్జతైలే తద్భావ్యం రుద్రాగ్నౌ కజ్జలం తతః ॥
పాతయేత్పద్మపత్రేణ అదృశ్యః స్యాత్తదఞ్జనాత్ ॥9॥

అడవిపిల్లి యొక్క రక్తమును తీసికొని, దానిని కరఞ్జం (గుంటకలగర, కానుగ, పులిగోరుచెట్టు) నూనెతో శుద్ధిచేసి, ఒక తామరాకుకు ఈ నూనెను పూసి, చితాగ్నిమీద దీని నుంచి, దీని వేరును కూడా అట్లు చేసి, అంతా కలిపి కాటుకగా తయారుచేసుకోవాలి. దీనిని కంటికి పెట్టుకొనిన వాడు అదృశ్యమౌతాడు.

ఓం నమః ఖడ్గవజ్రపాణయే మహాయక్షసేనాపతయే స్వాహా ।
ఓం రుద్రం హ్రాం హ్రీం వరశక్తా త్వరితా విద్యా ॥

ఓం మాతరః స్తమ్భయ స్వాహా ।
మహాసుగన్ధికామూలం శుక్రం స్తమ్భేత్కటౌ స్థితమ్ ॥10॥

ఈ క్రింది మన్త్రమును చదువుతూ

"ఓం నమః ఖడ్గవజ్రపాణయే మహాయక్షసేనాపతయే స్వాహా ।

ఓం రుద్రం హ్రాం హ్రీం వరశక్తా త్వరితావిద్యా! ఓం మాతరః స్తమ్భయ స్వాహా"

మహాసుగంధిక (సర్పాక్షి, గంధనాకులి) యొక్క వేరును మొలచుట్టు కట్టుకొనిన వీర్యం శీఘ్రపతనం ఆపుతుంది.

"ఓం నమః సర్వసత్త్వేభ్యో నమః సిద్ధిం కురు కురు స్వాహా ।
సప్తభిః మన్త్రితం కృత్వా కరవీరస్య పుష్పకమ్ ॥
స్త్రీణామగ్రే భ్రామయేచ్చ క్షణాద్వై సా వశా భవేత్ ॥11॥

"ఓం నమః సర్వసత్త్వేభ్యో నమః సిద్ధిం కురు కురు స్వాహా" ఈ మన్త్రమును ఏడు సార్లు చదువుతూ కరవీరం (గన్నేరు) పువ్వులను స్త్రీ ఎదురుగా వెదజల్లితే అతనికా స్త్రీ వశమవుతుంది.

బ్రహ్మదణ్డీ వచాపత్రం మధునా సహ పేషయేత్ ।
అఙ్గలేపాచ్చ వనితా నాన్యం భర్తారమిచ్ఛతి ॥12॥

బ్రహ్మదండి (బ్రహ్మదండి, బలురక్కసి), వచ (వస) పత్రం, (తమాలపత్రం, ఆకుపత్రి, దాల్చిన చెక్క, లవంగం) వీటినన్నింటిని తేనెతో పలుచని ముద్దగా రుబ్బి, స్త్రీమర్మాంగమున పూసిన ఆమె ఇతర పురుషసంభోగం కోరదు.

బ్రహ్మదణ్డీశిఖా వక్త్రే క్షిప్తా శుక్రస్య స్తమ్భనమ్ ।
మూలం జయన్త్యా వక్త్రస్థం వ్యవహారే జయప్రదమ్ ॥13॥

బ్రహ్మదండి యొక్క (బ్రహ్మదండి, ఒలురక్కసి) ముక్కను సంభోగ సమయమునందు నోటిలో పెట్టుకొనిన వీర్యం తొందరగా పడిపోకుండా ఆపుతుంది. జయన్తి (పసుపు, సోమంద, దూలగొండి, కూరనెల్లి, గంజాయి, వస, దేవకాంచనం, మంజిష్ఠ, కరక్కాయ, వావిలి) యొక్క వేరును నోటియందుంచుకొనిన పురుషునకు సంభోగమునందు అధికసుఖం విజయం కలుగుతుంది.

భృఙ్గరాజస్య మూలం తు పిష్టం శుక్రేణ సంయుతమ్ ।
అక్షిణీ చాఞ్జయిత్వా తు వశీ కుర్యాన్నరం కిల ॥14॥

గుంటకలగర యొక్క వేళ్ళను వీర్యంతో పలుచని ముద్దగా చేసి, దానిని కంటికి కాటుక వలె పూస్తే ఏ స్త్రీ అయిన తనకు యిష్టమైన ప్రియుని వశపరుచుకోవచ్చును.

అపరాజితా శిఖాన్తు నీలోత్పలసమన్వితామ్ ।
తామ్బూలేన ప్రదానాచ్చ వశీకరణముత్తమమ్ ॥15॥

తమలపాకులు, అపరాజిత (వావిలి, విష్ణుకాంత) మరియు నీలోత్పలం యొక్క పుడకలను కలిపి ఇస్తే ఇతరులెవరైనా వశమౌతారు.

అఙ్గుష్ఠే చ పదే గుల్ఫే జానౌ చ జఘనే తథా ।
నాభౌ వక్షసి కుక్షౌ చ కక్షే కంఠే కపోలకే ॥16॥

ఓష్ఠే నేత్రే లలాటే చ మూర్ధ్ని చన్ద్రకలాః స్థితాః ।
స్త్రీణాం పక్షే సితే కృష్ణే ఊర్ధ్వాధః సంస్థితా నృణామ్ ॥17॥

వామాఙ్గే దక్షిణాఙ్గే చ క్రమాద్రుద్ర ద్రవాదికృత్ ।
చతుః షష్టికలాః ప్రోక్తాః కామశాస్త్రే వశీకరాః ॥
ఆలిఙ్గనాద్యా నారీణాం కుమారీణాం వశీకరాః ॥18॥

చంద్రకళలు (కామవిషయకమైన ప్రదేశములు) స్త్రీలయందు, పురుషులయందు ఈ క్రింది అవయవము లందుండును. బ్రొటన వేలు, పాదములు, మడమలు, మోకాళ్ళు, పొత్తి కడుపు, బొడ్డు, రొమ్ము భాగం, చంకలు, గొంతు, బుగ్గలు, పెదిమలు, కళ్ళు, నుదురు మరియు తల యందు కామోద్రేకం వుంటుంది. పురుషులందు అది కుడి వైపున, స్త్రీలయందు ఎడమ వైపున వుంటుంది. ఈ ప్రాంతములందు కిచకిచలు పెట్టినను లేక గీరినను కామం అధికమౌతుంది. శుక్లపక్షమునందు తలనుండి బొటనవేలు వరకు ఆయా ప్రాంతములను స్పృశించాలి. మరియు కృష్ణపక్షమునందు బొటనవ్రేలు నుండి తల వరకు స్పృశించాలి. కామశాస్త్రమునందు అరువది నాలుగు కళలు మరియు మోహింపచేయు పద్ధతులు పూర్తిగా వివరించబడినాయి. దీనివలన స్త్రీ పురుషులిరువురు పరస్పరం అనురాగంతో వుంటారు. బాలికలు, స్త్రీలు గాఢాలింగనం వలన బాగుగా ప్రకాశిస్తారు, వశమౌతారు.

రోచనాగన్ధపుష్పాణి నిమ్బపుష్పం ప్రియఙ్గవః ।
కుఙ్కుమం చన్దనఞ్చైవ తిలకేన జగద్వశేత్ ॥
ఓం హ్రీం గౌరి దేవి సౌభాగ్యం పుత్రవశ్యాది దేహి మే ॥
ఓం హ్రీం లక్ష్మి దేవి సౌభాగ్యం సర్వం త్రైలోక్యమోహనమ్ ॥19॥

రోచనం (గోగు, నిమ్మ, బూరుగు, కృష్ణాగురు, ఎర్రబూరుగు), పుప్పొడి వున్న పువ్వులు, వేపపువ్వులు, ప్రియంగువు (కొర్రలు, ఆరెచెట్టు, కటుక రోహిణి, ప్రేంకణం), కుంకుమ మరియు మంచిగంధం వీటితో నుదుట తిలకంగా దిద్దుకొని ప్రపంచమునంతను వశపరచుకోవాలి. ఓ గౌరీదేవి! నాకు అన్ని సంపదలను ప్రసాదించుము పుత్రులను ప్రసాదించుము, ఓ లక్ష్మీదేవీ! ముల్లోకములను ప్రకాశింపజేయు అదృష్టమును ప్రసాదించుము.

సుగన్ధఞ్చ హరిద్రా చ కుఙ్కుమాని చ లేపతః ।
వశయేద్రుద్ర ధూపశ్చ పుష్పధూపం సుగన్ధికమ్ ॥20॥

ఓ రుద్రా! మంచి సువాసనాద్రవ్యములు, పసుపు, కుంకుమ మొదలగునవి శరీరమునకు పూస్తే ధూపములు, పువ్వులు సుగంధములు మొదలగునవి ఇతరులను వశపరుచుకొనుటకు వుపయోగపడుతుంది.

దురాలభా వచా కుష్ఠం కుఙ్కుమఞ్చ శతావరీ ।
తిలతైలేన సంయుక్తం యోనిలేపాద్వశేన్నరః ॥21॥

దురాలభ (దూలగొండి, తీటకసింద, ప్రత్తిచెట్టు), వచ (వస), కుష్ఠం (కోష్ఠువు), కుంకుమ మరియు శతావరి (పిల్లిపీచర) వీటిని నూనెలో పలుచని ముద్దగా నూరి, ఒక పట్టీగా స్త్రీ యొక్క మర్మాంగమునందు వేసిన ఆ స్త్రీ తన ప్రియుని అన్నివిధముల సుఖపెడుతుంది.

నిమ్బకాష్ఠస్య ధూమేన ధూపయిత్వా భగం స్త్రియః ।
సుభగా స్యాత్సాతిరుద్ర పతిర్దాసో భవిష్యతి ॥22॥

వేపపుడకలను కాల్చగా వచ్చిన పొగతో స్త్రీ యోనిద్వారం వద్ద ధూపం వేస్తే ఆమె తన భర్తను వశపరచుకొను అదృష్టమును పొందుతుంది.

మాహిషం నవనీతఞ్చ కుష్ఠఞ్చ మధుయష్టికా ।
సౌభాగ్యం భగలేపాత్స్యాత్పతిర్దాసో భవేత్తథా ॥23॥

గేదెపాల నుండి తీసిన వెన్న, కుష్ఠువు, మధుయష్టిక మొదలైనవి స్త్రీ యొక్క మర్మాంగమునకు పూసిన సంభోగమునందు ఆమె తన భర్తను వశపరచుకొంటుంది.

మధుయష్టిఞ్చ గోక్షీరం తథా చ కణ్టకారికా ।
ఏతాని సమభాగాని పిబేదుష్ణేన వారిణా ॥
చతుర్భాగావశేషేణ గర్భసంభవముత్తమమ్ ॥24॥

మధుయష్టి, కణ్టకారిక మరియు ఆవుపాలు వీటిని సమపాళ్ళలో తీసికొనిన నోటితో కలిపి మొత్తం మిశ్రమమును నాలుగవ వంతు వచ్చువరకు కాచాలి. ఈ వేడి వేడి కషాయమున త్రాగితే ఆ స్త్రీ తొందరగా గర్భమును ధరిస్తుంది.

మాతులుఙ్గస్య బీజాని క్షీరేణ సహ భావయేత్ ।
తత్పీత్వా లభతే గర్భం నాత్ర కార్యా విచారణా ॥25॥

మాతులుఙ్గస్య బీజాని మూలాన్యేరణ్డకస్య చ ।
ఘృతేన సహ సంయోజ్య పాయయేత్పుత్రకాంక్షిణీ ॥26॥

మాతులుఙ్గం (మాదీఫలం) విత్తనములను పరిశుభ్రం చేసి, పాలతో వండాలి. దీనిని త్రాగితే స్త్రీ గర్భవతి ఔతుంది. ఇందు ఎటువంటి సందేహం లేదు. పుత్రులను కోరు స్త్రీ మాతులుంగం విత్తనములను (మాదీఫలం) నేతిలో ఔషధీకరించి త్రాగాలి. మరియు ఆముదం వ్రేళ్ళను కూడా అట్లే చేసి త్రాగాలి. పుత్రులు కలుగుతారు.

అశ్వగన్ధాఘృతం దుగ్ధం క్వథితం పుత్రకారకమ్ ।
పలాశస్య తు బీజాని క్షౌద్రేణ సహ పేషయేత్ ॥
రజస్వలా తు పీత్వా స్యాత్పుష్పగర్భవివర్జితా ॥27॥

అశ్వగంధమును పాలతో వండి, నేతిని కలిపి వాడిన గర్భధారణకు మంచి మందుగా పని చేస్తుంది. మోదుగ విత్తనములు మెత్తని, పలుచని పిండిగా తేనెతో రుబ్బి, బహిష్ఠుసమయంలో త్రాగితే స్రావములు తగ్గి గర్భధారణ ఆగిపోతుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే వశీకరణౌషధకథనమ్ నామ అష్టసప్తత్యధికశతతమోఽధ్యాయః ॥178॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు వశీకరణౌషధకథనం అనే పేరుగల నూట డెబ్బైఎనిమిదవ అధ్యాయం సమాప్తం.

ఏకోనశీత్యధికశతతమోఽధ్యాయః – నూటడెబ్బై తొమ్మిదవ అధ్యాయం

రోగనివారణౌషధికథనమ్ – రోగనివారణఔషధకథనం

హరిరువాచ – శ్రీమహావిష్ణువు పలికాడు.

హరితాలం యవక్షారం పత్రాఙ్గం రక్తచన్దనమ్ ।
జాతి హిఙ్గులకం లాక్షాం పక్త్వా దన్తాన్ ప్రలేపయేత్ ॥1॥
హరీతకీకషాయేణ మృష్ట్వా దన్తాన్ ప్రలేపయేత్ ।
దన్తాః స్యుర్లోహితాః పుంసః శ్వేతా రుద్ర న సంశయః ॥2॥

ఓ రుద్రా! వగరుతో కూడిన హరీతకీ (కరక) కషాయంతో పళ్ళను బాగుగా శుభ్రపరచి, హరితాలం (హరిదళము), యవక్షారం, పత్రాంగం (పతంగ చందనం, భుజపత్రి, ఎర్రచందనం, పుష్కరమూలం), రక్తచందనం (ఎర్రచందనం), జాతి (ఉసిరిక, మూలలీ తీగ, జాజికాయ, సన్నజాజి, జాజిపూవు), హింగులకం (ములక) మరియు లాక్ష (లక్క, సర్జరసము) వీటనన్నింటిని బాగుగా వండి, పలుచని పిండిగా చేసి, పళ్ళను రుద్దాలి. ఓ రుద్రా! ఇట్లు చేయుట వలన ఎర్రగా కాంతివంతంగా మారుతాయి. ఇందులో ఏ మాత్రము సందేహం లేదు.

మూలకం స్విద్య మన్దాగ్నౌ రసం తస్య ప్రపూరయేత్ ।
కర్ణయోః పూరణాత్తేన కర్ణస్రావో వినశ్యతి ॥3॥

తక్కువ వేడిలో ముల్లంగిని (వట్టివేళ్ళు, ములగవేరు, పిప్పలీ) ఆవిరి మీద వండి, తరువాత దాని నుండి రసమునంతటను లాగివేయాలి. ఇది చెవుల యందలి చీమును ఆపి, దుర్గంధమును పోగొట్టుటకు చెవిలో వేసే చుక్కల మందుగా వుపయోగపడుతుంది.

అర్కపత్రం గృహీత్వా తు మన్దాగ్నౌ తాపయేచ్ఛనైః ।
నిష్పీడ్య పూరయేత్కర్ణౌ కర్ణశూలం వినశ్యతి ॥4॥

జిల్లేడు ఆకులను తీసికొని, తక్కువ సెగలో వేడిచేసి, దాని నుండి రసమునంతను పిండివేసి (ఆకుల నుండి), ఆ రసమును చుక్కలమందుగా చెవుల యందు వేస్తే చెవిపోటు తగ్గిపోతుంది.

ప్రియఙ్గుమధుకాయష్టి ధాతక్యుత్పలపంక్తిభిః ।
మఞ్జిష్ఠాలోధ్రలాక్షాభిః కపిత్థస్వరసేన చ ।
పచేత్తైలం తథా స్త్రీణాం నశ్యేత్ క్లేదః ప్రపూరణాత్ ॥5॥

ప్రియఙ్గువు (ప్రేంకణం, కొర్రలు, ఆరెచెట్టు, కటుకరోహిణి), మధుక (ఇప్పపువ్వు, కర్బ్బూజాదోస, యష్టిమధుకం, సుగంధి, తేనెమైనం), యష్టి, ధాతకి (ఆరెచెట్టు, ఆరెపూవు), కలువ ఆకులు, మంజిష్ట (మంజిష్టాతీగ, కప్ప వంటి ఆకులు కలది) లోధ్ర (లొద్దుగ, ఇప్పచెట్టు), లాక్ష (లక్క, సర్జరసం), మరయు వెలగరసం వీటినన్నింటిని నూనెలో వండి, స్త్రీ యొక్క మర్మద్వారమున పూస్తే దుర్గంధంతో వెలువడే తెల్లని స్రావములను అరికడుతుంది. అనగా కుసుమరోగమును అరికడుతుంది.

శుష్కమూలకశుణ్ఠీనాం క్షారో హిఙ్గు మహౌషధమ్ ।
శతపుష్పా వచా కుష్ఠం దారుశిగ్రు రసాయనమ్ ॥6॥

ఔషధంగా చేయబడిన ఎండు ముల్లంగి మరియు శొంఠి, బూడిదగా కాల్చి ఇంగువ, మహౌషధం, శతపుష్పం (నాగముస్తలు, గన్నేరు, సదాప, సోపు), వచ (వస), కుష్ఠం (కుష్ఠువు), దారువు (దేవదారు) మరియు శిగ్రువు (ములగ), ఇవి బలమును, సత్తువను వృద్ధి చేయుటకు సంజీవిని మరియు అమృతం వలె పనిచేస్తాయి.

సౌవర్చలం యవక్షారం తథా సర్జకసైన్ధవమ్ ।
తథా గ్రన్థిబిడం ముస్తం మధుయుక్తం చతుర్గుణమ్ ॥7॥

మాతులుఙ్గరసస్తద్వద్వత్కదల్యాశ్చ రసో హి తైః ।
పక్వతైలం హరేదాశు స్రావాదీంశ్చ న సంశయః ॥8॥

సౌవర్చలం, యవక్షారం, సర్జకరసం, సైన్ధవలవణం, గ్రన్థి (పిప్పలీ మూలం, గుగ్గిలం), బిడం (వాయువిళంగం, వంటఉప్పు), ముస్త (ముస్తెలు), నాలుగు రెట్లు తేనె, మాదీఫలరసం మరియు అరటి పండు రసం వీటిని ఔషధీకరించిన నూనెలో వండి, పుచ్చుకొనిన (తీసికొనిన) అన్నిరకముల దుర్గంధస్రావములు ఆగుతాయి.

కర్ణయోః కృమినాశాః స్యాత్కటుతైలస్య పూరణాత్ ।
హరిద్రానిమ్బపత్రాణి పిప్పల్యో మరిచాని చ ॥9॥

విడఙ్గభద్రం ముస్తఞ్చ సప్తమం విశ్వభేషజమ్ ।
గోమూత్రేణ చ పిష్ట్వైవ కృత్వా చ వటికాం హర ॥
అజీర్ణహృద్భవేచ్చైకం ద్వయం విషూచికాపహమ్ ॥10॥

ఓ శివా ! ఈ క్రింది నీయబడిన ఏడు మూలికలు :

హరిద్ర (పసుపు), నిమ్బం (వేప), ఆకులు, పిప్పలి, మిరియాలు, విడఙ్గభద్రం (బోడతరం, తులసి, ప్రపౌండరీకం), ముస్త (ముస్తెలు) మరియు విశ్వభేషజం (శొంఠి) ఈ మందు దినుసులనన్నింటిని ఆవు మూత్రంతో పలుచని ముద్దగా నూరి, దీనిని మాత్రలుగా చేసుకోవాలి. ఇది ఒక మహౌషధంగా తయారౌతుంది. ఒక మాత్రను మ్రింగినా అజీర్ణమును పోగొడుతుంది. రెండు మాత్రలు మ్రింగితే (విషూచిక, మహామారి) కలరా నశిస్తుంది.

పటోలం మధునా హన్తి గోమూత్రేణ తదార్బుదమ్ ।
ఏషా చ శఙ్కరీ వర్తిః సర్వనేత్రామయాపహా ॥11॥

ఈ మాత్రలను తేనెతో తీసికొనిన కళ్ళలో వుండు ఎర్రదనమును తొలగిస్తుంది. దీనినే ఆవు మూత్రంలో సేవించిన గడ్డలు తొలగుతాయి. వత్తులుగా తయారు చేసిన వానిని శఙ్కరి వత్తి అంటారు. ఇది అన్ని రకముల కంటి జబ్బులకు సమర్థవంతంగా పనిచేస్తుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే రోగనివారణౌషధికథనం నామ ఏకోనాశీత్యధికశతతమోఽధ్యాయః ॥179॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు రోగనివారణ ఔషధకథనం అనే పేరుగల నూటడెబ్బై తొమ్మిదవ అధ్యాయం సమాప్తం.

అశీత్యధికశతతమోఽధ్యాయః – నూట ఎనబైయవ అధ్యాయం

స్త్రీ వశీకరణోపాయ కథనమ్ – స్త్రీ వశీకరణోపాయాలు

హరిరువాచ – శ్రీమహావిష్ణువు పలికాడు.

వచా మాంసీ చ బిల్వఞ్చ తగరం పద్మకేశరమ్ ।
నాగపుష్పం ప్రియఙ్గుఞ్చ సమభాగాని చూర్ణయేత్ ॥
అనేన ధూపితో మర్త్యః కామవద్విచరేన్మహీమ్ ॥1॥

వచ (వస), మాంసి (జటూమాంసి), తగరం ((గ్రంథితగరం, మంగచెట్టు, నందివర్ధనపు చెట్టు), పద్మకేశరం (తామరకేశరములు), నాగపుష్పం (నాగకేసరములు, సురపొన్న, సంపెంగ, నాగదమనం, మణిశిల) మరియు ప్రియంగువు (కొర్రలు, ఆరెచెట్టు, కటుకరోహిణి, ప్రేంకణం) వీటినన్నింటిని సమభాగములుగా తీసికొని, కలిపి, పొడిచేసి, దీనిని శరీరమునకు ధూపం వేస్తే మన్మథునితో సమమైన అందంతో ఆ వ్యక్తి ప్రకాశిస్తాడు.

కర్పూరం దేవదారుఞ్చ మధునా సహ యోజయేత్ ।
లిఙ్గలేపాచ్చ తేనైవ వశీకుర్యాత్ స్త్రియం కిల ॥2॥

కర్పూరం, దేవదారువును తేనెతో కలిపి, లింగంపై పూస్తే ఆ పురుషునికి ఏ స్త్రీ అయినా వశమౌతుంది.

మైథునం పురుషో గచ్ఛేద్ గృహ్ణీయాత్ స్వకమిన్ద్రియమ్ ।
వామహస్తేన వామం చ హస్తం యస్యాః స్త్రియా లిహేత్ ॥
ఆలిప్తా స్త్రీ వశం యాతి నాన్యం పురుషమిచ్ఛతి ॥3॥

స్త్రీతో సంభోగం అయిన పిమ్మట బయటకు వెడలిన వీర్యమును తన యొక్క ఎడమ చేతిలోనికి తీసికొని, దానిని వెంటనే స్త్రీ యొక్క ఎడమచేతికి (ఎవరిని తన యొక్క వశం చేసికొనదలచెనో ఆ స్త్రీ యొక్క) పూస్తే ఆమె ఇతర పురుషుని సంగమం ఎన్నటికీ కోరదు.

ఓం రక్తచాముణ్డే అముకం మే వశమానయ । ఓం హ్రీం హ్రౌం హ్రః ఫట్ ।
ఇమం జప్త్వా ఽయుతం మన్త్రం తిలకేన చ శఙ్కర ॥
గోరోచనసంయుతేన స్వరక్తేన వశీ భవేత్ ॥4॥

"ఓం రక్తచాముణ్డా అముకం మే వశమానయ ఓం హ్రీం హ్రౌం హ్రః ఫట్." ఈ మన్త్రమును పదివేల సార్లు జపించి, నుదిటి మీద నీ రక్తమును గోరోచనముతో కలిపి, తిలకం గుర్తుగా దిద్దిన వాడు ప్రతి ఒక్కరిని తన ఆధీనంలో వుంచుకోవచ్చును.

సైన్ధవం కృష్ణలవణం సౌవీరం మత్స్యపిత్తకమ్ ।
మధుసర్పిః సితాయుక్తం స్త్రీణాం తద్భగలేపనమ్ ॥5॥

యః పుమాన్మైథునం గచ్ఛేన్నాన్యాం నారీం గమిష్యతి ।
శఙ్ఖపుష్పీ వచా మాంసీ సోమరాజీ చ ఫల్గుకమ్ ॥6॥

మాహిషం నవనీతఞ్చ గుటీకరణముత్తమమ్ ।
సనలాని చ పక్షాణి క్షీరేణాజ్యేన పేషయేత్ ॥7॥

గుటికాం శోధితాం కృత్వా నారీ యోన్యాం ప్రవేశయేత్ ।
దశవారం ప్రసూతాపి పునః కన్యా భవిష్యతి ॥8॥

సైన్ధవం, నల్లఉప్పు, సౌవీరం (కవి, సౌతీరాంజనం, రేగు, సోసౌతాంజనం, క్షీరకాకోళి) మత్స్య పిత్త (కటుకరోహిణి) తేనె, నెయ్యి మరియు పంచదార వీటినన్నింటిని కలిపి పలుచని ముద్దగా నూరి, స్త్రీ యొక్క యోనికి పూయాలి. ఆ స్త్రీతో సంగమం పొందిన పురుషుడు మరి ఏ ఇతర స్త్రీసంగమం కోరడు. శఙ్ఖపుష్ప (శంఖ, మేధ్య, బ్రాహ్మి, జమ్మిచెట్టు మొగలి, కరకి, చంద్రచెట్టు), వచ (వస), మాంసి (జటామాంసి) సోమరాజి (నల్లజీలకర్ర, తిప్పతీగ) మరియు ఫల్గుకం (బ్రహ్మమేడి, కుక్కమేడి వేళ్ళు) వీటిని అన్నింటిని గేదెపాల నుండి తీసిన వెన్నతో పలుచని ముద్దగా చేసి, మాత్రలుగా చేసికోవాలి. తామరపువ్వు దాని యొక్క తూడులో సహా తీసికొని పాలు మరియు నెయ్యి కలిపి, పలుచని ముద్దగా చేయాలి. ఆ మాత్రలను ఈ రసంతో పరిశుభ్రం చేసి స్త్రీ యొక్క మర్మాంగములోనికి ప్రవేశపెట్టాలి. ఆమెకు పదిమంది సంతానం వున్నను ఆమె ఇంకను కన్యగానే శోభిల్లుతుంది.

సర్షపాశ్చ వచా చైవ మదనస్య ఫలాని చ ।
మార్జారవిష్ఠాధత్తూరం స్త్రీకేశేన సమన్వితః ॥9॥

చాతుర్థకహరో ధూపో ధాకినీజ్వరనాశకః ।
అర్జునస్య చ పుష్పాణి భల్లాతక విడఙ్గకే ॥10॥

బాలా చైవ సర్జరసం సౌవీరసర్షపాస్తథా ।
సర్పయూకామక్షికాణాం ధూమో మశకనాశనః ॥11॥

ఆవాలు, వస, మదనఫలములు (మ్రంగ, ఉమ్మెత్త, పొగడ, ఊడుగు, ఆరె, గంజాయి, దమనం) పిల్లి యొక్క మలం, ధత్తూరం (ఉమ్మెత్త) మరియు స్త్రీయొక్క వెంట్రుక వీటిని కాల్చి, ధూపం వేసిన చాతుర్థకజ్వరం హరిస్తుంది. మరియు ధాకిని మొదలగు గాలి దెయ్యముల యొక్క ప్రభావం, వాటివలన వచ్చు జ్వరములను పోగొట్టును. అర్జున పుష్పములు, భల్లాతకం (నల్లజీడి, రక్తచందనము) విడఙ్గకం (విడంగాలు), బల (జటామాసి), సర్జరసం (నల్లమద్ది, అందుగు, ఏపి), సౌవీరం (కవి, సౌరీరాంజినము, రేగు) మరియు ఆవాలు వీటినన్నింటిని మిశ్రమం చేసి పొగవేసిన పాములు, త్రుళ్ళపురుగులు (మణ్డలి, రక్తం త్రాగు చిన్నపురుగు), పేలు, ఈగలు మరియు దోమలు వీటనన్నింటిని తరిమి వేస్తుంది.

భూతలాయాశ్చ చూర్ణేన స్తమ్భః స్యాద్యోనిపూరణమ్ ।
తేన లేపనతో యోనౌ భగస్తమ్భస్తు జాయతే ॥12॥

భూతలాయా చూర్ణం (పొడిగా చేయబడిన వానపాము) ను పట్టీగా చేసి, స్త్రీ యొక్క మరల ఉత్పత్తి నిచ్చు గర్భాశయమునందు పూసినను లేక లోపలికి ప్రవేశపెట్టినను ఆ ప్రాంతంలో వున్న కండరపు పొరలను ప్రేరేపిస్తుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే స్త్రీ వశీకరణోపాయ కథనమ్ నామ అశీత్యధికశతతమోఽధ్యాయః ॥180॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు స్త్రీ వశీరణోపాయాలు అనే పేరుగల నూటఎనబైయవ అధ్యాయం సమాప్తం.



ఏకాశీత్యధికశతతమోఽధ్యాయః – నూటఎనబై ఒకటవ అధ్యాయం

నేత్రరోగాదినివారణోపాయ కథనమ్ – నేత్రరోగాది నివారణోపాయాలు

హరిరువాచ – శ్రీమహావిష్ణువు పలికాడు.

తామ్బూలఞ్చ ఘృతం క్షౌద్రం లవణం తామ్రభాజనే ।
తథా పయః సమాయుక్తం చక్షుః శూలహరం పరమ్ ॥1॥

తాంబూలమును నెయ్యి, తేనె, ఉప్పు మరియు పాలు వీటితో కలిపి, పలుచని ముద్దగా చేసి, ఒక రాగి పాత్రలో వుంచుకున్న మందు కంటినొప్పిని తొలగిస్తుంది.

హరీతకీ వచా కుష్ఠం వ్యోషం హిఙ్గు మనఃశిలా ।
కాసే శ్వాసే చ హిక్కాయాం లిహ్యాత్ క్షౌద్రం ఘృతప్లుతమ్ ॥2॥

హరీతకి (కరికి), వచ (వస), కుష్ఠం (కోష్టువు), వ్యోషం (త్రికటుకం), హింగువు (ఇంగువ) మరియు మనఃశిల (మణిశిల) వీటిని నేతితోనూ, తేనెతోనూ కలిపి లేహ్యంగా తీసికొంటే దగ్గు, ఎక్కిళ్ళు, ఉబ్బసం తగ్గిపోతాయి.

పిప్పలీ త్రిఫలాచూర్ణం మధునా లేహయేన్నరః ।
నశ్యతే పీనసః కాసః శ్వాసశ్చ బలవత్తరః ॥3॥

పొడిగా చేయబడిన పిప్పలి వేళ్ళు మరియు త్రిఫలాచూర్ణమును తేనెతో కలిపి నాకితే పడిసెం, జలుబు, దగ్గు మరియు శాశ్వతమైన విపరీతమైన శ్వాసకృచ్ఛ్రం తొలగిపోతుంది.

సమూలచిత్రకం భస్మ పిప్పలీచూర్ణకం లిహేత్ ।
శ్వాసం కాసఞ్చ హిక్కాఞ్చ మధుమిశ్రం వృషధ్వజ ॥4॥

చిత్రకం (ఆముదం, నెల్లి, కందగడ్డ, అశోక వృక్షం, చిత్రమూలం) యొక్క బూడిద దానియొక్క వ్రేళ్ళతో సహా పొడి చేసి, దీనికి పిప్పలి పొడిని కలిపి తేనెతో నాకితే ఓ వృషధ్వజా! శ్వాసకృచ్ఛ్రం,దగ్గు,ఎక్కిళ్ళు తగ్గిపోతాయి.

నీలోత్పలం శర్కరా చ మధూకం పద్మకం సమమ్ ।
తణ్డులోదకసంమిశ్రం ప్రశమేద్రక్తవిక్రియా ॥5॥

నల్లకలువ, మధూకం (తేనెమైనం, ఇప్పపువ్వు, సుగంధి, ఖర్జూజాదోస), పద్మకం (చెంగల్వకోష్టు, పుష్కర మూలం, సహదేవి) వీటినన్నింటిని సమపాళ్ళలో తీసికొని, దీనికి పంచదార, బియ్యం కడిగిన కుడితిని కలిపి, తీసికొనిన రక్తసంబంధమైన దోషములు అన్నియు తొలగిపోతాయి.

శుణ్ఠీ చ శర్కరా చైవ తథా క్షౌద్రేణ సంయుతా ।
కోకిలస్వర ఏవ స్యాద్ గుణ్డికాభుక్తిమాత్రతః ॥6॥

పొడిగా చేయబడిన సొంఠి మరియు పంచదార తేనెతో సేవిస్తే వెంటనే స్వరం కోయిల స్వరం వలె వస్తుంది.

హరితాలం శఙ్ఖచూర్ణం కదలీదలభస్మనా ।
ఏదద్రవ్యేణ చోద్వర్త్య లోమశాతనముత్తమమ్ ॥7॥

కుంకుమ పువ్వు (హరితాలం), శంఖం (శంఖనాభి, శంఖపాషాణం, తవాక్షరి) మరియు అరటి ఆకులు కాల్చిన బూడిదను మిశ్రమం చేసి, బాగుగా కలిపి, వంటికి రుద్దితే అది వెంట్రుకలను పోగొట్టేదిగా (రోమనాశినిగా) పనిచేస్తుంది.

లవణం హరితాలఞ్చ తుమ్బిన్యాశ్చ ఫలాని చ ।
లాక్షారససమాయుక్తం లోమశాతమనుత్తమమ్ ॥8॥

ఉప్పు, హరితాలం (కుంకుమ పువ్వు), తుమ్బిని (మంచిసార, దొండ), సరజ రసంతో పలుచని ముద్దగా చేసి, రోమములను పోగొట్టడానికి, వెంట్రుకలు అవసరం లేనిచోట పోగొట్టడానికి మంచిమందు.

సుధా చ హరితాలఞ్చ శఙ్ఖభస్మ మనః శిలా ।
సైన్ధవేన సహైకత్ర ఛాగమూత్రేణ పేషయేత్ ॥
తత్క్షణాద్వర్తనాదేవ లోమశాతనముత్తమమ్ ॥9॥

సుధ (చెముడు, తిప్పతీగె, జలము, కరక్కాయ, ఉసిరిక, తేనె, బేలుగు, ఛాగ), హరితాలం (కుంకుమపువ్వు) శంఖభస్మం (శంఖం యొక్క బూడిద), మనఃశిల (మణిశిల), రాతిఉప్పు, వీటికి మేకమూత్రమును కలిపి పలుచని ముద్దగా రుబ్బాలి. దీనిని పూసిన అనవసరమైన వెంట్రుకలను వెంటనే తొలగిస్తుంది.

శఙ్ఖమామలకం పత్రం ధాతక్యాః కుసుమాని చ ।
పిష్ట్వా తత్పయసా సార్ధం సప్తాహం ధారయేన్ముఖే ॥
స్నిగ్ధాః శ్వేతాశ్చ దన్తాశ్చ భవన్తి విమలప్రభాః ॥10॥

శంఖ, ఉసిరిక ఆకులు మరియు ధాతకి (ఆరెచెట్టు, ఆరెపువ్వు) పువ్వులు వీటిని పాలతో మెత్తని పిండిగా రుబ్బి, ఒక వారం రోజులు పాటు నోటితో వుంచుకొనిన పళ్ళు తళతళ మెరుస్తూ కాంతివంతంగా వుంటుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే నేత్ర రోగాదినివారణోపాయ కథనమ్ నామ ఏకాశీత్యధికశతతమోఽధ్యాయః ॥181॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు నేత్రరోగాది నివారణోపాయాలు అనే పేరుగల నూటఎనబై ఒకటవ అధ్యాయం సమాప్తం.

ద్వ్యశీత్యధికశతతమోఽధ్యాయః – నూటఎనభై రెండవ అధ్యాయం
విషహరణాద్యుపాయకథనమ్ – విషాన్నిపోగొట్టడానికి ఉపాయాలు

హరిరువాచ – శ్రీమహావిష్ణువు పలికాడు.

శరద్గ్రీష్మవసన్తేషు ప్రాయశో దధి గర్హితమ్ ।
హేమన్తే శిశిరే చైవ వర్షాసు దధి శస్యతే ॥1॥

వసంతం, గ్రీష్మం, శరత్తు ఋతువులయందు పెరుగు తినరాదు. హేమంతఋతువు, శిశిరఋతువులందు మరియు వర్షాకాలమునందు పెరుగు తినుట చాలా మంచిది.

భుక్తే తు శర్కరా పీతా నవనీతేన బుద్ధికృత్ ।
గుడస్య తు పురాణస్య పలమేకం తు భక్షయేత్ ॥
స్త్రీసహస్రఇ్చ గచ్ఛేచ్చ పుమాన్బలయుతో హర ॥2॥

ఓ హరా! మజ్జిగలో పంచదార వేసికొని త్రాగిన తెలివితేటలు పెరుగుతాయి ప్రతిదినం ఒక పలం మోతాదులో పాతబెల్లమును తినిన వ్యక్తి చాలా బలం గలవాడై వెయ్యి మంది స్త్రీలతో సంగమించి, తృప్తి పరుస్తాడు.

కుష్ఠం సంచూర్ణితం కృత్వా ఘృతమాక్షికసంయుతమ్ ।
భక్షయేత్స్వప్నవేలాయాం బలీపలితనాశనమ్ ॥3॥

కోష్ఠువును పొడిగా బాగుగా దంచి, పలుచని ముద్ద క్రింద నూరి; నెయ్యి, తేనెతో రాత్రి పడుకొనుటకు ముందు తీసికొనిన శరీరమునందు ముడతలు మరియు తెల్లజుట్టు తగ్గిపోతుంది.

అతసీమాషగోధూమచూర్ణం కృత్వా తు పిప్పలీమ్ ।
ఘృతేన లేపయేద్ గాత్రమేభిః సార్ధం విచక్షణః ॥
కన్దర్పసదృశో మర్త్యో నిత్యం భవతి శఙ్కర ॥4॥

ఓ శంకరా! అతసి (అవిశి), మాషం (మినుములు), మరియు గోధుమలు వీటినన్నింటిని మెత్తని ముద్దగా నూరి, వీటికి నెయ్యి, పిప్పిలీ చూర్ణం కలిపి, నూరి, పలుచని ముద్దను వంటికి రాసుకొంటే శరీరం కాంతివంతంగా మెరుస్తూ మన్మథుని వలె వుంటాడు.

యవాస్తిలాశ్వగంధా చ ముశలీ సరలా గుడమ్ ।
ఏభిశ్చ రచితాం జగ్ధ్వా తరుణో బలవాన్భవేత్ ॥5॥

యవలు, నువ్వులు, అశ్వగన్ధ ముశలి (నేలతాడి) మరియు సరల (తెల్లతెగడ) దీనిని బెల్లంలో పలుచని ముద్దగా రుబ్బి, క్రమం తప్పకుండా తీసికొనిన వ్యక్తి యౌవనవంతుడుగాను, బలవంతుడుగాను తయారౌతాడు.

హిఙ్గుం సౌవర్చలం శుణ్ఠీం పీత్వా తు క్వథితోదకైః ।
పరిణామాఖ్యశూలఞ్చ అజీర్ణఞ్చైవ నశ్యతి ॥6॥

ఇంగువ, సౌవర్చలవణం మరియు సొంఠి, వీటినన్నింటిని కషాయంగా చేసి పుచ్చుకొనిన పరిమాణ శూల మను ఒకరకమైన కడుపునొప్పిని, అజీర్ణమును పోగొట్టుతుంది.

ధాతకీం సోమరాజీఞ్చ క్షీరేణ సహ పేషయేత్ ।
దుర్బలశ్చ భవేత్ స్థూలో నాత్ర కార్యా విచారణా ॥7॥

ధాతకి (ఆరెచెట్టు, ఆరెపూవు) మరియు సోమరాజి (నల్లజీలకఱ్ఱ, తిప్పతీగ) వీటిని తీసికొని రుబ్బి, పాలతో వండి, క్రమం తప్పకుండా సేవిస్తే బక్కచిక్కిన వ్యక్తి లావుగా తయారౌతాడు. ఈ విషయమున ఎటువంటి సందేహం లేదు.

శర్కరామధుసంయుక్తం నవనీతం బలీ లిహేత్ ।
క్షీరాశీ చ క్షయీ పుష్టిం మేధాఞ్చైవాతులాం లభేత్ ॥8॥

తేనె, వెన్నతో కలిపి పంచదారను తీసికొనిన వ్యక్తి బలంగా తయారగును. క్షయరోగి పాలను నియమిత ఆహారంగా తీసికొనిన మరల పుంజుకొని, బలంతోను, తెలివితేటలతోను వుంటాడు.

కులీరచూర్ణం సక్షీరం పీతఞ్చ క్షయరోగనుత్ ।
భల్లాతకం విడఙ్గఞ్చ యవక్షారఞ్చ సైన్ధవమ్ ॥9॥

మనఃశిలా శఙ్ఖచూర్ణం తైలపక్వం తథైవ చ ।
లోమాని శాతయత్యేవ నాత్ర కార్యా విచారణా ॥10॥

కర్కాటశృంగి యొక్క చూర్ణమును పాలతో కలిపి త్రాగితే క్షయరోగం నశిస్తుంది. భల్లాతకి (నల్లజీడి), విడఙ్గం (వాయువిడఙ్గము), యవక్షారం, సైన్ధవలవణం, మణిశిల మరియు శంఖచూర్ణమును వీటినన్నింటిని పొడిచేసి, నూనెలో నూరి, తీసికొంటే అనవసరమైన వెంట్రుకలు మొలవకుండా చేస్తుంది. దీనిని గురించి ఎటువంటి సందేహం లేదు.

మాలూరస్య రసం గృహ్యా జలౌకాం తత్ర పేషయేత్ ।
హస్తౌ సంలేపయేత్తేన అగ్నిస్తమ్భనముత్తమమ్ ॥11॥

జలగను, మాలూర (మారేడు, వెలగ) రసంతో నూరి, పలుచని పిండిగా చేసి, అరచేతికి పూసుకొని, నిప్పును పట్టుకొనినను నిప్పు కాలదు.

శాల్మలీరసమాదాయ ఖరమూత్రే నిధాయ తమ్ ।
అగ్న్యాదౌ విక్షిపేత్తేన అగ్నిస్తంభనముత్తమమ్ ॥12॥

జువ్వి యొక్క రసమును కంచరగాడిద యొక్క మూత్రంతో కలిపి, నిప్పులోనికి పోస్తే నిప్పు వెంటనే ఆరిపోతుంది.

వాయస్యా ఉదరం గృహ్య మణ్డూకవసయా సహ ।
గుటికాం కారయేత్తేన తతో ఽగ్నౌ సంక్షిపేత్సుధీః ॥
ఏవమేతత్ప్రయోగేణ అగ్నిస్తమ్భనముత్తమమ్ ॥13॥

ఆడకాకి యొక్క పొట్టను తీసికొని దానిని కప్ప మూత్రపిండముల దగ్గరి కొవ్వుతో పలుచని ముద్దగా చేయాలి. ఈ మిశ్రమంతో చేయబడిన మాత్రలను నిప్పులోనికి విసిరితే వెంటనే మంట ఆరిపోతుంది.

ముణ్డీతకవచాముస్తం మరిచం తగరం తథా ।
చర్విత్వా చ ఇమం సద్యో జిహ్వయా జ్వలనం లిహేత్ ॥14॥

ముణ్డీతకం (బోడితరం) యొక్క బెరడు, వచా (వస) ముస్త (ముస్తెలు), మరిచ (మిరియాలు) మరియు తగరం (గ్రంథి తగరం, మంగచెట్టు, నందివర్ధనపు చెట్టు) వీటిని బాగుగా నమలితే వెంటనే నిప్పును నాకడానికి అవసరమైన శక్తినిస్తుంది.

గోరోచనాం భృఙ్గరాజం చూర్ణీకృత్య ఘృతం సమమ్ ।
దివ్యామ్భసః స్తమ్భనం స్యాన్మన్త్రేణానేన వై తథా ॥
ఓం అమ్భస్ స్తమ్భనం కురు కురు ॥15॥

గోరోచనం, భృఙ్గరాజం (కలగర, దాల్చిన చెక్క, నల్లగుంటకలగర) వీటిని చూర్ణంగా చేసి, నేతితో పలుచని ముద్దగా చేసి, "ఓం అమ్భస్స్తమ్భనం కురు కురు" అను మంత్రమును చదువుతూ ఒంటికి పూసుకొంటే వర్షం నుండి రక్షణ కలుగుతుంది.

ఓం నమో భగవతే జలం స్తంభయ సం సం సం కేక కేక చర చర ।
జలస్తమ్భనమన్త్రోఽయం జలం స్తమ్భయతే శివ ॥16॥

"ఓం నమో భగవతే జలం స్తంభయ సం సం సం కేక కేక చరచర". ఓ శివా! నీటిని స్తంభింపచేయడానికి ఇదియే మంత్రం. ఇది నీటిని స్తమ్భింపచేస్తుంది.

గృధ్రాస్థి చ గవాస్థి చ తథా నిర్మాల్యమేవ చ ।
అరేర్యో నిఖనేద్ ద్వారే పఞ్చత్వముపయాతి సః ॥17॥

గ్రద్ద యొక్క, ఆవు యొక్క ఎముకలను ఏ వ్యక్తి తన శత్రువుయొక్క ఇంటి సింహద్వారం దగ్గర పూజ చేసి, పూలదండలు వేసి పాతిపెడతాడో ఆ శత్రువు తప్పక చనిపోతాడు.

పఞ్చరక్తాని పుష్పాణి పృథక్ జాత్యాః సమాలభేత్ ।
కుఙ్కుమేన సమాయుక్తమాత్మరక్తసమన్వితమ్ ॥18॥

పుష్పేణ తు సమం పిష్ట్వా రోచనాయాః పలైకతః ।
స్త్రియా పుంసా కృతో రుద్ర తిలకోఽయం వశీకరః ॥19॥

వివిధ జాతులకు చెందిన అయిదు రకముల ఎఱ్రని పువ్వులను స్త్రీలు గాని పురుషులు గాని, మొక్కల నుండి కోసి, వీటి యొక్క రసమును కుంకుమతో కలిపి మరియు ఆమెయొక్క గాని, అతనియొక్క గాని రక్తంతో మిశ్రమం చేసి దానిని నుదుటి మీద దిద్దుకొనిన ఆమె గాని, అతడు గాని ఎవరినైనను వశపరచుకోగలరు.

బ్రహ్మదణ్డీ తు పుష్యేణ భక్ష్యే పానే వశీకరః ।
యష్టిమధుపలైకేన పక్వముష్ణోదకం పిబేత్ ॥20॥

విష్టమ్భికాఞ్చ హృచ్ఛూలం హరత్యేవ మహేశ్వర ।
ఓం హ్రూం జః । మన్త్రోఽయం హరతే రుద్ర సర్వవృశ్చికజం విషమ్ ॥21॥

బ్రహ్మదణ్డి (బ్రహ్మదండి, బలురక్కసి)ని చంద్రుడు పుష్యమీ నక్షత్రమునందు ప్రవేశించునపుడు ఆహారంతో తీసికొనినను, ఒక రోజు రసమును త్రాగినను వశపరచుకొను శక్తి వస్తుంది. యష్టిమధువు ఒకపలం పరిమాణంలో తీసికొని, నీటిలో వండి, ఓ మహేశ్వరా! త్రాగితే మలమూత్రములు (మలబద్ధకం మూత్రస్తంభం) అణిచి వేయబడుటను, గుండెకు సంబంధించిన నొప్పి తగ్గిపోతుంది. "ఓం హ్రూం జః" అను మంత్రమును ఉచ్చరించుట వలన ఓ రుద్రా! తేలు కుట్టగా ఎక్కిన విషం తొలగిపోతుంది.

పిప్పలీ నవనీతఞ్చ శృఙ్గవేరఞ్చ సైన్ధవమ్ ।
మరిచం దధి కుష్ఠఞ్చ నస్యే పానే విషం హరేత్ ॥22॥

పిప్పలి, (అల్లం, శొంఠి), వెన్న, శృఙ్గవీరం, సైన్ధవం, మిరియాలు మరియు కోష్ఠువు వీటిని పలుచని ముద్దగా నూరి; వెన్న, పెరుగు కలిపి, నూరి దీనిని విషమును హరించు చికిత్సగా వాసన చూచుటకు లేక పానీయంగా తీసికొనుటకు ఉపయోగిస్తారు.

త్రిఫలార్ద్రకకుష్ఠఞ్చ చన్దనం ఘృతసంయుతమ్ ।
ఏతత్పలాచ్చ లేపాచ్చ విషనాశో భవేచ్ఛివ ॥23॥

ఓ శివా! త్రిఫల, ఆర్ద్రకం (అల్లం, శొంఠి, ధనియాలు), కోష్ఠువు, మంచిగంధం వీటినన్నింటిని నేతితో వండి త్రాగినను లేక పట్టీగా వేసినను విషమును హరించివేస్తుంది.

పారావతస్య చాక్షీణి హరితాలం మనఃశిలా ।
ఏతద్యోగాద్విషం హన్తి వైనతేయ ఇవోరగాన్ ॥24॥

పావురంయొక్క కళ్ళు, హరితాలం (కుంకుమపువ్వు, హరిదళం) మరియు మణిశిల వీటి సమాహారంతో గరుడాళ్వార్ పాములను చంపునట్టు పాము విషము హరించుకుపోతుంది.

సైన్ధవం త్ర్యూషణం చూర్ణం దధిమధ్వాజ్యసంయుతమ్ ।
వృశ్చికస్య విషం హన్తి లేపోఽయం వృషభధ్వజ ॥25॥

ఓ వృషభధ్వజా! సైన్ధవలవణం, త్రూషణం (శొంఠి, పిప్పలీ, మిరియాలు), చూర్ణం, పెరుగు, నెయ్యి వీటినన్నింటిని కలిపి పలుచని ముద్దగా చేసి, శరీరమునకు పూస్తే తేలు విషం తొలగుతుంది.

బ్రహ్మదణ్డీ తిలాన్క్వాథ్య చూర్ణం త్రికటుకం పిబేత్ ।
నాశయేద్రుద్ర! గుల్మాని నిరుద్ధం రక్తమేవ చ ॥26॥

బ్రహ్మదణ్డి (బలురక్కసి) మరియు నువ్వులతో తయారయిన కషాయమును త్రికటుకంలో (శొంఠి, పిప్పలి, మిరియాలు) కలిపి త్రాగితే ఓ రుద్రా! గుల్మం, రక్తనిరోధం (రక్తప్రసరణం ఆగుట) తగ్గిపోతుంది.

పీత్వా క్షీరం క్షౌద్రయుతం నాశయేదసృజః స్రుతిమ్ ।
ఆటరూపకమూలేన భగం నాభిఞ్చ లేపయేత్ ॥
సుఖం ప్రసూయతే నారీ నాత్ర కార్యా విచారణా ॥27॥

తేనెతో పాలను సేవించిన (తీసికొనిన) రక్తస్రావమును అడ్డుకొంటుంది. ఆటరూషకం యొక్క వేరుతో (అడ్డరసం) బొడ్డుదగ్గర, మర్మాంగం దగ్గర పూసినచో స్త్రీ ప్రసవించు సమయమున ప్రసవవేదన తగ్గి తేలికగా ప్రసవిస్తుంది. ఈ విషయమునందు ఎటువంటి సందేహం లేదు.

శర్కరాం మధుసంయుక్తాం పీత్వా తణ్డులవారిణా ।
రక్తాతిసారశమనం భవతీతి వృషధ్వజ ॥28॥

ఓ వృషధ్వజా! పంచదార, తేనె, కుడితినీరు (బియ్యం కడిగిన కుడితి) వీటిని కలిపి త్రాగితే రక్తవిరేచనములను అరికడుతుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే విషహరణాద్యుపాయకథనం నామ ద్వ్యశీత్యధికశతతమోఽధ్యాయః ॥182॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు విషాన్నిపోగొట్టడానికి ఉపాయాలు అనే పేరుగల నూట ఎనభైరెండవ అధ్యాయం సమాప్తం.



త్ర్యశీత్యధికశతతమోఽధ్యాయః - నూటఎనబై మూడవ అధ్యాయం

అతిసారాది రోగనివారణోపాయ కథనమ్ - అతిసారం మున్నగు రోగనివారణోపాయాలు

హరిరువాచ - శ్రీమహావిష్ణువు పలికాడు.

మరిచం శృఙ్గవేరఞ్చ కుటజత్వచమేవ చ ।
పానాచ్చ గ్రహణీ నశ్యేచ్ఛశాఙ్కాకృతిశేఖర ॥1॥

మిరియాలు, శృఙ్గవేరం (అల్లం, సొంఠి) కుటజం (కొడిశె, అవిశి, అంకుడు, పద్మం, తుమ్మికూర) వీటినన్నింటిని కలిపి, కషాయం చేసి త్రాగితే ఓ శివా! అతి విరేచనములు తగ్గిపోతుంది. చంద్రవంకలా వున్న చంద్రుడు పూర్ణ చంద్రునిగా మారినట్లు రోగము నయమౌతుంది.

పిప్పలీ పిప్పలీమూలం మరిచం తగరం వచా ।
దేవదారురసం పాఠాం క్షీరేణ సహ పేషయేత్ ॥2॥

పిప్పలి, పిప్పలివేరు, మిరియాలు, తగరం, (గ్రంథి, తగరం, మంగచెట్టు, నందివర్ధనపుచెట్టు), వచ (వస), దేవదారురసం మరియు పాఠ (పాఠతీగ) వీటినన్నింటిని సన్నని మంటపై పలుచని ముద్దగా చేసి, పాలు కలిపి త్రాగితే అతివిరేచనములు తగ్గుతాయి.

అనేనైవ ప్రయోగేణ అతిసారో వినస్యతి ।
మరిచతిలపుష్పాభ్యామఞ్జనం కామలాపహమ్ ॥3॥

ఈ ప్రయోగం వలన అతివిరేచనం నశిస్తుంది. మిరియాలు, నువ్వుల పువ్వులతో కాటుకలా చేసి, వాడితే రహస్యరోగములు నయమౌతాయి.

హరీతకీ సమగుడా మధనా సహ యోజితా ।
విరేచనకరీ రుద్ర భవతీతి న సంశయః ॥4॥

ఓ రుద్రా! హరీతకి (కరక) మరియు బెల్లం సమపాళ్ళలో తేనెతో తీసికొంటే మంచి విరేచనకారిగా పనిచేస్తుంది. దీనిని గురించి ఎటువంటి సందేహం లేదు.

త్రిఫలా చిత్రకం చిత్రం తథా కటుకరోహిణీ ।
ఊరుస్తమ్భహరో హ్యేష ఉత్తమం తు విరోచనమ్ ॥5॥

త్రిఫల, చిత్రకం (ఆముదం, నిల్ల, కంప, అశోక), చిత్ర (ఆముదం) మరియు కటుకరోహిణి - వీటి కలయిక మంచి విరేచనకారిగా పనిచేస్తుంది. మరియు ఊరుస్తమ్భం (తొడల యొక్క పక్షవాతం) నకు మంచి మందుగా పనిచేస్తుంది.

హరీతకీ శృఙ్గవేరం దేవదారు చ చన్దనమ్ ।
క్వాథయేచ్ఛాగదుగ్ధేన అపామార్గస్య మూలకమ్ ॥
జయన్త్యా వా చోరుస్తమ్భం సప్తరాత్రే తు నాశయేత్ ॥6॥

హరీతకి (కరక), శృఙ్గవేరం (అల్లం, సొంఠి), దేవదారు మరియు మంచి గంధం, అపామార్గం (ఉత్తరేణి) వేళ్ళు లేక జయన్తి (పసుపు, దూలగొండ, సోమంద, కూర నెల్లి గంజాయి, వస, దేవకాంచనం, మంజిష్ఠం, కరక్కాయ, వావిలి) వీటిని అన్నింటిని కలిపి కషాయం చేసి, మేకపాలతో కలిపి, పుచ్చుకొంటే ఏడురోజులలో తొడలకు వచ్చు పక్షవాతం తగ్గిపోతుంది.

అనన్తాశృఙ్గవేరఞ్చ సూక్ష్మచూర్ణాని కారయేత్ ।
గుగ్గులం గుడతుల్యఞ్చ గులికాముపయుజ్య చ ॥
వాయుం స్నాయుగతఞ్చైవ అగ్నిమాన్ద్యఞ్చ నాశయేత్ ॥7॥

అనన్త (వృద్ధదారువు, సుగంధపాలగరికె, పాచితీగ, దురద గొండి, తిప్పతీగ, తెల్లగరికె, వావిలి), శృఙ్గవీరం (అల్లం, సొంఠి) వీటిని చక్కగా పొడిచేసి, ఈ మిశ్రమంతో మాత్రలు తయారు చేసి, ఒకే పరిమాణంలో గుగ్గులం, బెల్లం కలిపిన మాత్రలు తీసికొంటే వాయుసంబంధించిన దోషములు, నరములకు సంబంధించిన, స్నాయువులకు సంబంధించిన దోషములు మరియు అజీర్ణమునకు సంబంధించిన దోషములు తొలగిపోతాయి.

శఙ్ఖపుష్పీన్తు పుష్యేణ సముద్ధృత్య సపత్రికామ్ ।
సమూలాం ఛాగదుగ్ధేన అపస్మారహరం పిబేత్ ॥8॥

శఙ్ఖపుష్పి (శంఖపుష్పం) యొక్క మొక్కను వేళ్ళతో పీకి (కోసి), వాటి ఆకులను చంద్రుడు పుష్యమి నక్షత్రమున ప్రవేశించునపుడు మేకపాలతో వండి తీసికొనిన అపస్మారక మను మూర్ఛరోగం, పడిపోవుట నశిస్తాయి.

అశ్వగన్ధాభయాచైవ ఉదకేన సమం పిబేత్ ।
రక్తపిత్తం వినశ్యేత నాత్ర కార్యా విచారణా ॥9॥

అశ్వగంధం మరియు అభయ (కురువేరు, కరక్కాయ), సమపాళ్ళలో కషాయంగా చేసి తీసికొనిన రక్తపిత్తం హరిస్తుంది.

హరీతకీ కుష్ఠచూర్ణం కృత్వా ఆస్యఞ్చ పూరయేత్ ।
శీతం పీత్వాథ పానీయం సర్వచ్ఛర్దినివారణమ్ ॥10॥

చూర్ణంగా చేయబడిన కోష్ఠువు హరీతకి (కరక) వీటిని చల్లని నీటితో గొంతు వరకు పుక్కిలించి ఉమ్మివేసిన అన్నిరకముల డోకులు తగ్గిపోతాయి.

గుడూచీ పద్మకారిష్టధాన్యాకం రక్తచన్దనమ్ ।
పిత్తశ్లేష్మజ్వరచ్ఛర్దిదాహతృష్ణాఘ్నమగ్నికృత్ ॥
ఓం హుం నమ ఇతి ॥11॥

శ్రోత్రే బద్ధ్వా శఙ్ఖపుష్పీ జ్వరం మన్త్రేణ వై హరేత్ ।
ఓం జమ్భినీ స్తమ్భనీ మోహయ సర్వవ్యాధీన్ మే వజ్రేణ ఠః ఠః సర్వవ్యాధీన్ మే వజ్రేణ ఫట్ ఇతి ॥12॥

గుడూచి (తిప్పతీగ), పద్మకం (చెంగల్వ కోష్ఠు, పుష్కరమూలం, సహదేవి), అరిష్టం (కటుక రోహిణి, కుంకుడు, వేము, వెల్లుల్లి) ధన్యాకం (ధనియాలు) మరియు ఎఱ్రచందనం వీటినన్నింటిని కషాయంగా చేసి పుచ్చుకొన్నచో పిత్తమునకు, కఫమునకు సంబంధించిన జ్వరం, డోకులు, మండుతున్నట్లు అనిపించుట, దాహం ఇవి అన్నియు తగ్గి, జీర్ణశక్తిని వృద్ధి పరుస్తుంది. 'ఓం హుం నమః' ఈ మంత్రంతో శఙ్ఖపుష్పిని చెవులకు కట్టవలయును. తరువాత ఈ క్రింది మన్త్రమును చదివిన అన్ని రకముల జ్వరములు తగ్గిపోతాయి. ఓం జమ్భినీ స్తమ్భినీ, మోహయ సర్వవ్యాధీన్ మే వజ్రేణ ఠః ఠః సర్వవ్యాధీన్ మే వజ్రేణ ఫట్" అను మన్త్రమును చదవాలి.

పుష్పమష్టశతం జప్త్వా హస్తే దత్త్వా నఖం స్పృశేత్ ।
చాతుర్థకో జ్వరో రుద్ర అన్యే చైవ జ్వరాస్తథా ॥13॥

ఒక పువ్వును తీసికొని పై మన్త్రమును ఎనిమిది వందల సార్లు జపించి, ఆ పువ్వును రోగిచేతులో వుంచి, అతని గోరును తాకిన యెడల ఓ రుద్రా! చాతుర్థకం మరియు ఇతర రకములైన జ్వరములన్నియు వెంటనే తగ్గిపోతాయి.

జమ్బూఫలం హరిద్రా చ సర్పస్యైవ చ కంచుకమ్ ।
సర్వజ్వరాణాం ధూపోఽయం హరశ్చాతుర్థకస్య చ ॥14॥

నేరేడుపండు, పసుపు మరియు పాముయొక్క కుబుసం వీటియొక్క మిశ్రమమును తీసికొని, ధూపం (పొగవేయుట) చేసినచో అన్ని రకముల జ్వరములు తొలగిపోతాయి. ముఖ్యంగా చాతుర్థికజ్వరం తొలగిపోతుంది.

కరవీరం భృఙ్గపత్రం లవణం కుష్ఠకర్కటమ్ ।
చతుర్గుణేన మూత్రేణ పచేత్తైలం హరేచ్చ తత్ ॥
పామాం విచర్చికాం కుష్ఠమభ్యఙ్గాద్ధి వ్రణాని వై ॥15॥

కరవీరం (గన్నేరు, మద్ది, మణిశిల, హింగుపత్రి), భృఙ్గపత్రం (గుంటగలకర ఆకు, లవంగపు ఆకు బిట్ట), ఉప్పు, కోష్ఠువు, కర్కటం (అడ్డరసం) వీటికి నాలుగు రెట్లు ఆవు మూత్రం చేర్చి, నూనెతో వండి దీనిని దురదలకు, గజ్జికి, కుష్ఠురోగమునకు మందుగా వాడుతారు. దీనిని రాసిన అన్ని పుండ్లు, చీము కురుపులు తగ్గుతాయి.

పిప్పలీమధుపానాచ్చ తథా మధురభోజనాత్ ।
ప్లీహా వినశ్యతే రుద్ర తథా శూరణసేవనాత్ ॥16॥

పిప్పలి మరియు తేనె లేక మధురభోజనం మరియు కందదుంప (శూరణ), సాగిన ప్రేగులను (గుల్మం) నయం చేస్తాయి.

పిప్పలీఞ్చ హరిద్రాఞ్చ గోమూత్రేణ సమన్వితామ్ ।
ప్రక్షిపేచ్చ గుదద్వారే అర్శాంసి వినివారయేత్ ॥17॥

పిప్పలి, పసుపు వీటిని ఆవు మూత్రంతో పలుచని ముద్దగా చేసి, పురీషనాళం (గుదం) లోనికి ప్రవేశపెట్టినచో మూలశంకవ్యాధి నశిస్తుంది.

అజాదుగ్ధమార్ద్రకఞ్చ పీతం ప్లీహాదినాశనమ్ ।
సైన్ధవఞ్చ విడఙ్గాని సోమరాజీ తు సర్షపాః ॥18॥
రజనీ ద్వే విషఞ్చైవ గోమూత్రేణైవ పేషయేత్ ।
కుష్ఠనాశశ్చ తల్లేపాన్నిమ్బపత్రాదినా తథా ॥19॥

ఆర్ద్రకం (అల్లం, సొంఠి, ధనియాలు) ను ఆవుపాలలో కలిపి తీసికొనిన తప్పక గుల్మం సాగుటను నివారిస్తుంది. సైన్ధవలవణం, వాయువిడంగం, సోమరాజి (నల్లజీలకర్ర, తిప్పతీగ), ఆవాలు, రెండురకముల రజని (పసుపు, మానిపసుపు), మరియు విషం (అతివస) వీటినన్నింటికి ఆవుమూత్రంలో కలిపి పలుచని ముద్దగా నూరి, వేపఆకులతో అద్దిన కుష్ఠమును పోగొడుతుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే అతిసారాది రోగనివారణోపాయ కథనం నామ త్ర్యశీత్యధికశతతమోఽధ్యాయః ॥183॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు అతిసారం మున్నగు రోగనివారణోపాయాలు అనే పేరుగల నూట ఎనభైమూడవ అధ్యాయం సమాప్తం.



చతురశీత్యధిక శతతమోఽధ్యాయః – నూట ఎనబైనాల్గవ అధ్యాయం

వైద్యకశాస్త్రమ్ – వైద్యశాస్త్రం

హరిరువాచ – శ్రీమహావిష్ణువు పలికాడు.

రజనీకదలీక్షారలేపః సిధ్మవినాశనః ।
కుష్ఠస్య భాగమేకం తు పథ్యా భాగద్వయం తథా ॥
ఉష్ణోదకేన సంపీత్వా కటిశూల వినాశనః ॥1॥

రజని (పసుపు) మరియు అరటిని పలుచని ముద్దగా చేసి, వాడిన చెమటకాయలు మరియు కురుపుపై పూసిన ఎండిన పొక్కు తొలగిపోతుంది. ఒక భాగం కోష్ఠువు, రెండు భాగములు పథ్య (కరక్కాయ) వేడినీటితో త్రాగితే మొలశూలలు, పిరుదుల నొప్పి తగ్గిపోతాయి.

అభయానవనీతఞ్చ శర్కరాపిప్పలీయుతమ్ ।
పానాదర్శోహరం స్యాచ్చ నాత్ర కార్యా విచారణా ॥2॥

అభయ (వట్టివేరు) ను వెన్న, పంచదార, పిప్పలి, వీటితో కలిపి తీసికొనిన మూలశంక నివారించబడుతుంది. ఇందులో ఎటువంటి సంకోచం లేదు.

అటరూషకపత్రేణ ఘృతం మృద్వగ్నినా పచేత్ ।
చూర్ణం కృత్వా తు లేపోఽయమర్శరోగహరః పరః ॥3॥

అటరూషకం (అడ్డరసం) యొక్క ఆకులను పొడిచేసి, వెన్నలో వేసి, తక్కువ సెగపై వండాలి. దీనిని పట్టీగా వేస్తే చాలా సమర్థవంతంగా మూలశంకను తగ్గిస్తుంది.

గుగ్గులుత్రిఫలాయుక్తం పీత్వా నశ్యేద్భగన్దరమ్ ।
అజాజీశృఙ్గబేరఞ్చ దధ్నా మణ్డం విపాచయేత్ ॥4॥

లవణేన తు సంయుక్తం మూత్రకృచ్ఛ్రవినాశనమ్ ।
యవక్షారం శర్కరా చ మూత్రకృచ్ఛ్రవినాశకృత్ ॥5॥

గుగ్గులం మరియు త్రిఫల వీటి యొక్క కషాయం గుదంలోని భగంధరవ్యాధిని పోగొట్టును. అజాజి (జీలకర్ర) మరియు శృఙ్గబేరి (అల్లం, సొంఠి), వీటిని పెరుగు మరియు గంజిలో వండి, ఉప్పును కలిపి తీసికొంటే మూత్రకృచ్ఛ్రమును పోగొడుతుంది. యవక్షారమును పంచదారతో సేవించితే ఇది కూడా మూత్రకృచ్ఛ్రమును పోగొడుతుంది. (నీరుడిరోగము).

చితాగ్నిః ఖంజరీటస్య విష్ఠా ఫేనో హయస్య చ ।
శోభాఞ్జనం వాసనేత్రం నర ఏతైస్తు ధూపితః ॥
అదృశ్యస్త్రిదశైః సర్వైః కిం పునర్మానవైః శివ ॥6॥

ఖరీటం (మందపిచ్చుక, కాటుక పిట్ట) యొక్క చితాగ్ని (మలం) మరియు గు(ధ్రం యొక్క నురగ వీటిని శోభాఞ్జనం (మునగచెట్టు, శి(గువు)తో కలిపి ధూపంగానో (పొగవేయుట) లేక కాటుక వలె కళ్ళకు దిద్దుకొనినా మనిషి దేవతలకు కూడా కనిపించదు. ఓ శివా! ఇక శాశ్వతం గాని ప్రాణుల గురించి చెప్పవలెనా ?

తిలతైలే యవాం దగ్ధ్వా మసీం కృత్వా తు లేపయేత్ ।
తేనైవ సహ తైలేన అగ్నిదగ్ధః సుఖీ భవేత్ ॥
లజ్జాలుః శరపుఙ్ఖా చ లేపః సాజ్యోఽగ్నినాశనః ॥7॥

యవలను కాల్చి నువ్వులనూనెతో పలుచని పిండిగా చేయాలి. కాలిన పుండ్లకు, కురుపుపై ఎండిన పొక్కులకు ఇది సరియైన మందు. లజ్జాలు (మణుగు దామర, అత్తపత్తి, తెల్లని(దభంగి, ఝల్లపుష్పం) మరియు శరపుఙ్ఖం (వెంపలి) వీటిని వెన్నతో కలిపి, పలుచని ముద్ద చేసి, పూసిన పై మాదిరిగా పుండ్లు, పొక్కులు తగ్గిపోతాయి.

ఓం నమో భగవతే ఠఠ ఛిన్ధి చిన్ధి జ్వలనం ప్రజ్వలితం నాశయ నాశయ హుం ఫట్ ॥8॥

అను "ఓం నమో భగవతే ఠఠ చిన్ధి చిన్ధి జ్వలనం ప్రజ్వలితం నాశయ నాశయ హుం ఫట్" ।

అను మంత్రమును పఠించాలి.

కరే బద్ధం తు నిర్గుణ్డ్యా మూలం జ్వరహరం ద్రుతమ్ ।
మూలఞ్చ శ్వేతగుఞ్జాయాః కృత్వా తత్సప్తఖణ్డకమ్ ॥9॥

హస్తే బద్ధ్వా నాశయేచ్చ అశాంస్యేవ న సంశయః ।
విష్ణుక్రాంతాజమూత్రేణ చౌరవ్యాఘ్రాదిరక్షణమ్ ॥10॥

నిర్గుణ్ఢి (వావిలి) యొక్క వేళ్ళను మణికట్టునందు కట్టుకొనిన అన్నిరకముల జ్వరములు తొలిగిపోతాయి. తెల్లగుంజ (గురువింద, తుంగముస్తలు, కొండగురువింద) యొక్క వేళ్ళు తీసికొని ఏడు ముక్కల కింద కత్తిరించి, మణికట్టుకు కట్టిన మూలశంక తగ్గుతుంది. దీనియందు సందేహం లేదు. విష్ణుక్రాంతమును మేకమూత్రంతో పలుచని ముద్దగా చేసి వంటికి పూసుకొనిన దొంగలు, పులుల నుండి మంచి రక్షణ కలిగిస్తుంది.

బ్రహ్మదణ్డ్యాస్తు మూలాని సర్వకర్మాణి కారయేత్ ।
త్రిఫలాయాశ్చ చూర్ణన్తు సాజ్యం కుష్ఠవినాశనమ్ ॥11॥

బ్రహ్మదండి (బలురక్కసి) తో ప్రతి ఒక్కడు అద్భుతమైన ఫలితములను సాధించవచ్చును. చూర్ణం (పొడి) గా చేయబడిన త్రిఫలను వెన్నతో సేవించిన కుష్ఠమును పోగొడుతుంది.

ఆజ్యం పునర్నవాబిల్వైః పిప్పలీభిశ్చ సాధితమ్ ।
హరేద్ధిక్కాం శ్వాసకాసం పీతం స్త్రీణాఞ్చ గర్భకృత్ ॥12॥

వెన్నను పునర్నవంతో (తెల్లగలిజేరు), బిల్వ (మారేడు) మరియు పిప్పలి వీటితో వండి ఔషధంగా చేసి, తీసికొనిన దగ్గు, ఎక్కిళ్ళు, ఉబ్బసం, శ్వాసకృచ్ఛ్రం తగ్గిపోతాయి. స్త్రీలు లోపలికి పుచ్చుకొంటే గర్భమును ధరిస్తారు.

భక్షయేచ్చైవమాదీని పయసాజ్యేన పాచితమ్ ।
ఘృతశర్కరయా యుక్తం శుక్రః స్యాదక్షయస్తతః ॥13॥

విడఙ్గం మధుకం పాఠాం మాసీం సర్జరసం తథా ।
హరిద్రాం త్రిఫలాఞ్చైవ మపామార్గం మనఃశిలామ్ ॥14॥

ఉదుమ్బరం ధాతకీఞ్చ తిలతైలేన పేషయేత్ ।
యోనిం లిఙ్గఞ్చ మ్రక్షేత స్త్రీపుంసోః స్యాత్ప్రియం మిథః ॥15॥

ఇది వరిలో తెలిపిన మందు దినుసులను (మూలికలు) పాలు మరియు వెన్నతో వండి ప్రతిదినమూ తేనె మరియు పంచదారతో తీసికోవాలి. అవి వీర్యమును ఎక్కువగా ఉత్పత్తి చేస్తుంది. వాయువిడంగం, మధూకం (యష్టిమధూకం, ఇప్పపువ్వు, సుగంధి, కర్బూజా) పాఠ (పాఠతీగ), మాంసి (జటామాంసి, సర్జరసము, పసుపు, త్రిఫల), అపామార్గం (ఉత్తరేణి), మనఃశిల (మణిశిల) ఉదుమ్బరం (మేడి) మరియు ధాతకి (ధాతకి పుష్పం అనెడు గంధద్రవ్యం) వీటినన్నింటిని నువ్వులనూనెలో పలుచని ముద్దగా చేసి, మైథున (సంభోగ) సమయమున స్త్రీలు మర్మావయవమునకు, పురుషులు లింగమునకు పూసుకొనిన అమితమైన ఆనందం కలుగుతుంది.

నమస్తే ఈశ వరదాయ ఆకర్షిణి వికర్షిణి ముగ్ధే స్వాహా ఇతి ।
యోనిలిఙ్గస్య తైలేన శఙ్కర మ్రక్షణాత్తతః ॥16॥

"నమస్తే ఈశ వరదాయ ఆకర్షిణి వికర్షిణీ ముగ్ధే స్వాహా" స్త్రీ పురుషులు ఈ మన్త్రమును జపిస్తూ, స్త్రీ మర్మాంగమును, పురుషుడు లింగమును రుద్దుకొనాలి. ఈ నూనెతో రుద్దుకొనవలెను. ఓ శంకరా! వారికి సంభోగసమయమున అమితానందం కలుగుతుంది.

పునర్నవామృతా దూర్వా కనకఞ్చేన్ద్రవారుణీ ।
బీజైనైషాం జాతికాయా రసేన రసమర్దనమ్ ॥17॥

మూషాయాం మధ్యగం కృత్వా రసం మారణమీరితమ్ ।
మధ్వాజ్యసహితం దుగ్ధం బలీపలితనాశనమ్ ॥18॥

పాదరసమును జాజికాయరసంతో మిశ్రమం చేసి (కలిపి) పునర్నవ (తెల్లగలిజేరు), అమృత (నేయి, వత్సనాభి, నీరు కడము), దూర్వ (గరికె, తెల్లగరికె, గంటుభారంగి), కనకం (ఉమ్మెత్త, పచ్చగోరింట, బంగారం, కశివెంద) మరియు ఇంద్రవారుణి (ఏటిపుచ్చ, పాపర) వీటి యొక్క గింజలలో మిశ్రమం చేసి, ఒక పింగాణీపాత్రలో వుంచాలి. ఇది ప్రధానంగా మరణమును కలిగించే పదార్థం పాలను తేనె, వెన్నతో తీసికొనిన జుట్టు గుండ్రంగా తిరుగుట మరియు తెల్లబడుట తగ్గుతుంది.

మధ్వాజ్యం గుడతామ్రఞ్చ కారవేల్లరసస్తథా ।
దహనాచ్చ భవేద్రౌప్యం సువర్ణకరణం శృణు ॥19॥

తేనె, వెన్న, బెల్లం మరియు కారవేల్లం (కాకర, పాలు తుత్థభేదం) వీటినన్నింటిని కలిపి రాగితో కాల్చిన వెండిగా మారుతుంది. ఇప్పుడు నేను దీనిని ఎట్లు బంగారంగా మార్చవచ్చునో ఆ పద్ధతిని వివరిస్తాను విను.

పీతం ధుత్తూరపుష్పఞ్చ సీసకఞ్చ పలం మతమ్ ।
లాఙ్గలికాయాః శాఖా చ స్వర్ణఞ్చ దహనాద్భవేత్ ॥20॥

ఒక పలం సీసం, పసుపుపచ్చని ధూత్తూరపుష్పం (ఉమ్మెత్త పువ్వు) మరియు లాఙ్గలికం పుడక (పొత్తి గడ్డలు, మయ్యాకుపొన్న, గజపిప్పలి, చవ్యం, మంజిష్టం) అన్నింటిని కలిపి తగులబెట్టిన దీనిని బంగారంగా మార్చుతుంది.

తైలం ధత్తూరవృక్షస్య తేన దీపం ప్రదీపయేత్ ।
సమాధావుపవిష్టం తు గగనస్థో న పశ్యతి ॥21॥

ఒక యోగి సమాధిస్థితిలో వుండి, చేతితో ఉమ్మెత్తనూనెతో వెలుగుచున్న దీపమును పట్టుకొంటే అతడు దేవతలకు కూడా కనిపించడు. (స్వర్గంలో వున్న వారికి కూడా)

వృషస్య మృణ్మయస్యైవ యుక్తో భేకో నిగృహ్యతే ।
శఙ్కరావయవైర్యుక్తో ధూపం ఘ్రాత్వా చ గర్జతి ॥
విస్మయం కురుతే చైవ వృషవన్నాత్ర సంశయః ॥22॥

ఎద్దుయొక్క మట్టిబొమ్మను కప్పతో పెనగులాడుతున్నట్లు చేసి, ఉమ్మెత్తనూనెతో వెలిగించిన దీపం యొక్క పొగతో ధూపం వేస్తే ఆ మట్టిఎలుక నిజమైన (జీవించిన) ఎలుక వలె, ఎద్దువలె రంకె వేస్తుంది. ఓ శంకరా! ఇది చాలా విస్మయం కొలిపే విషయం కదా!

రాత్రౌ చ సార్షపం తైలం కీటం ఖద్యోతనామకమ్ ।
తాభ్యాం దీపః ప్రజ్జ్వలితో వాగ్నిజ్వాలకలాపవత్ ॥23॥

రాత్రి యందు ఆవనూనెను దీపంలో పోసి వెలిగిస్తే ఖద్యోతమను (మిణుగురు) పురుగులు నశిస్తాయి. మిణుగురు పురుగును, ఆవనూనెను కలిపి వెలిగిస్తే (తగులబెట్టిన) ఆ దీపం పెద్దమంటతో మండుతుంది.

చూర్ణం ఛుఛున్దరీ దేహం దగ్ధ్వా రుద్ర ప్రలేపయేత్ ।
తపన్తే తక్షణాద్దగ్ధ్వా యది సమ్యక్ ప్రలేపయేత్ ॥
చన్దనేన భవేన్మోక్షః పానాల్లేపాత్సుఖీ భవేత్ ॥24॥

ఓ రుద్రా! ఎలుక యొక్క మృతదేహమును కాల్చాలి. ఈ బూడిదను వంటికి రాసుకొంటే విపరీతమైన మంటలు వస్తాయి. మంచి గంధమును పూసికొనినా లేక పలుచగా చేసి త్రాగినా మరల ఉపశమనం కలుగుతుంది.

కుఞ్జరస్య మదాత్తస్య స్వయం నేత్రే శివాఞ్జయేత్ ।
సంగ్రామం జయతే సోఽపి మహాశూరశ్చ జాయతే ॥25॥

మదంతో వున్న ఏనుగు యొక్క గాయం నుండి కారిన రసిని (రక్తమును) దాని కంటికే పూస్తే ఆ ఏనుగు యుద్ధమునందు విజయవంతంగా పోరాడుతుంది. దానిని నడిపిన వ్యక్తి కూడా మంచి యుద్ధవీరుడౌతాడు.

దన్తం దుందుభసర్పస్య ముఖే సంగృహ్యా వై క్షిపేత్ ।
తిష్ఠతే జలమధ్యే తు నిర్వికల్పం స్థలే యథా ॥26॥

డుండుభం (ఇరుదల పాము, నీటిపాము) పాముయొక్క నోటిలో పంటి ముక్కను వుంచి, దానిని నీటిలోనికి విసరి వేయాలి. అది నీటియందు కదలకుండా స్థిరంగా భూమి మీద వలె వుంటుంది.

కుమ్భీరనేత్రదంష్ట్రాణి అస్థీని రుధిరం తథా ।
వసాతైలసమాయుక్తమేకత్ర తన్నియోజయేత్ ॥
ఆత్మానం మ్రక్షయేత్తేన జలే తిష్ఠేద్దినత్రయమ్ ॥27॥

ఒక వ్యక్తియొక్క శరీరంపై మొసలి యొక్క కళ్ళు, పళ్ళు, ఎముకలు వీటిని దాని యొక్క రక్తం, కొవ్వుతో మిశ్రమం చేసి పలుచని ముద్దగా చేసి, వసా తైలంతో కలిపి, పూసికొంటే ఆ వ్యక్తి నీటిలో మూడు రోజులు నిలకడగా వుండగలడు.

కుమ్భీరకస్య నేత్రాణి హృదయం కచ్ఛపస్య చ ।
మూషికస్య వసాస్థీని శిశుమారవసా తథా ॥
ఏతాన్యేకత్ర సంలేపాజ్జలే తిష్ఠేద్ యథా గృహీ ॥28॥

మొసలియొక్క కళ్ళు, తాబేలుయొక్క గుండె, ఎలుకయొక్క కొవ్వు మరియు ఎముకలు మరియు శిశు మారం శిశుకం, ఉలూపి, చిన్నచేపవలె సముద్రంలో ఉంటాయి. వీటినన్నింటిని కలిపి, పలుచని ముద్దగా చేసి, వంటికి పూసికొంటే ఆ వ్యక్తి నీటిలో నేల మీద తన గదిలో వున్నట్లే వుండగలడు.

లౌహచూర్ణం తక్రపీతం పాణ్డురోగహరం భవేత్ ।
తణ్డులీయకగోక్షూరమూలం పీతం పయోఽన్వితమ్ ॥29॥

కామలాది హరం పీతం ముఖరోగహరం తథా ।
జాతీమూలం తక్రపీతం కోలమూలం త్వజీర్ణనుత్ ॥30॥

ఇనుపరజనను మజ్జిగతో త్రాగిన పచ్చకామెరలు పోవును. తణ్డులీయకం వేళ్ళను (చిర్రికూర, వాయువిడంగాలు) మరియు గోక్షూరకం (పల్లేరు) వేళ్ళు, వీటిని పాలతో త్రాగిన ఇనుము శరీరంలో తక్కువగా వుండుట వలన వచ్చు జబ్బును పోగొడుతుంది. జాతి (జాజికాయ, ఇంగిలీకం, సన్నజాజి, ములలీతీగె, పొట్లతీగె) మరియు కోల (రేగు) వీటి వేళ్ళను మజ్జిగతో త్రాగిన అజీర్ణమును పోగొడుతుంది.

సతక్రకుశమూలం వా బాకుచీమూలమేవ వా ।
కాఞ్జికేన చ బాకుచ్యా మూలం వై దన్తరోగనుత్ ॥31॥

దర్భ యొక్క వేళ్ళు మరియు బాకూచీ వేళ్ళు (బావంచాలు, కారుగచ్చు) – వీటిని మజ్జిగతో తీసికొనిన అజీర్ణం తొలగును. బాకూచి యొక్క వేళ్ళను పుల్లని గంజితో తీసికొనిన పళ్ళకు సంబంధించిన రోగములు తగ్గుతాయి.

తథేంద్రవారుణీమూలం వారిపీతం విషాదిహృత్ ।
సురభికామూలపానాద్వాతనాశో భవేచ్ఛివ ॥32॥

ఓ శివా! ఇంద్ర వారుణి యొక్క (పటెపుచ్చ, పాపర) వేళ్ళను నీటిలో త్రాగితే విషమును పోగొట్టును. సురభిక యొక్క వేళ్ళు మాచి, పోగపు, సంపంగి వాలిన మురీడు, బంగారం, లవంగం – ఇవి వాయు సంబంధమైన బాధలను తొలగిస్తాయి.

శిరోరోగహరం లేపాద్ గుంజాచూర్ణం సకాంజికమ్ ।
బలా చాతిబలా యష్టీ శర్కరా మధుసంయుతా ॥33॥

వన్ధ్యాగర్భకరం పీతం నాత్ర కార్యా విచారణా ।
శ్వేతాపరాజితామూలం పిప్పలీ శుణ్ఠికాయుతమ్ ॥34॥

పరిపిష్టం శిరోలేపాచ్ఛిరఃశూలవినాశనమ్ ।
నిర్గుణ్డికాశిఖాం పీత్వా గణ్డమాలా వినాశనమ్ ॥35॥

పొడిగా చేయబడిన గురువెందను పులిసినగంజిలో కలిపి తలపై పట్టివేసిన తలనొప్పి తగ్గిపోతుంది. పొడిగా చేయబడిన బల (జటామాంసి, కురువేరు, వాయువిడంగలు), అతిబల (పెద్ద ముత్తువపులగం), యష్టి వీటిని తేనె మరియు పంచదారలతో కలిపి, గొడ్డురాలు తీసికొన్ననూ ఆమె త్వరలో గర్భవతి యగును. ఇందులో ఎటువంటి సందేహం లేదు. తెల్ల అపరాజిత వేళ్ళు (విష్ణుక్రాంత, వాలివి) పిప్పలి, శొంఠిలతో కలిపి నూరి తలకు పట్టించిన విపరీతమైన తలనొప్పి తగ్గిపోతుంది. నిర్గుణ్డిక (వావిలి) యొక్క కొమ్మలు లేక ఊడలను నూరి త్రాగితే గొంతు మీద కాయలు తొలగిపోతాయి.

కేతకీపత్రజం క్షారం గుడేన సహ భక్షయేత్ ।
తక్రేణ శరపుంఖాం వా పీత్వా ప్లీహాం వినాశయేత్ ॥36॥

మాతులుఙ్గస్య నిర్యాసం గుడాజ్యేన సమన్వితమ్ ।
వాతపిత్తజశూలాని హన్తి వై పానయోగతః ॥
శుణ్ఠీ సౌవర్చలం హిఙ్గు పీత్వా హృదయరోగనుత్ ॥37॥

కేతకి (మొగలి) ఆకుల యొక్క బూడిదను బెల్లంతో గాని, శరపుఙ్ఖం (వెంపలి) ఆకుల బూడిదను మజ్జిగతో గాని తీసికొనిన సాగిన గుల్మమును నయం చేస్తుంది. మాతులుఙ్గరసం (మాదీఫలం)ను బెల్లం మరియు వెన్నతో తీసికొంటే వాయు, పిత్తమునకు సంబంధించిన ఇబ్బందులు తొలగుతాయి. శొంఠి, సౌవర్చలం, ఇంగువ వీటిని కలిపి తీసికొనిన గుండె నొప్పులు తగ్గుతాయి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే వైద్యకశాస్త్రే చతురశీత్యధికశతతమోఽధ్యాయః ॥184॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు వైద్యశాస్త్రం అనే పేరుగల నూట ఎనభైనాల్గవ అధ్యాయం సమాప్తం.

పఞ్చాశీత్యధికశతతమోఽధ్యాయః – నూటఎనబైయవ ఐదవ అధ్యాయం

వశీకరణసాధక మంత్రౌషరాది కథనమ్ – వశీకరణం సాధించడానికి మంత్రాలు ఔషధాలు

హరిరువాచ – శ్రీ మహావిష్ణువు పలికాడు.

ఓం నమో గణపతయే ఇతి ।
అయం గణపతేర్మన్త్రో ధనవిద్యాప్రదాయకః ॥1॥

"ఓం నమో గణపతయే" గణముల యొక్క అధిపతికి నమస్కారం. ఈ మంత్రం గణాధిపతికి సంబంధించినది. దీనిని జపించిన సంపదలు, చదువు బాగా వస్తాయి.

ఇయమష్టసహస్రఞ్చ జప్త్వా బద్ధ్వా శిఖాం తతః ।
వ్యవహారే జయః స్యాచ్చ శతం జాపాన్నృణాం ప్రియః ॥2॥

ఈ మంత్రమును ఎనిమిది వేలసార్లు జపించిన వ్యక్తి శిఖముడి వేసి, కొన్ని వ్యవహారములలో దిగిన అతడు తప్పక విజయం సాధిస్తాడు. ఈ మంత్రమును వందసార్లు జపించిన వ్యక్తికి అందరూ ఇష్టులు ఔతారు. లేక అతడు అందరికీ ఇష్టుడౌతాడు.

తాలానాం తు ఘృతాక్తానాం కృష్ణానాం రుద్ర హోమయేత్ ।
అష్టోత్తరసహస్రం తు రాజా వశ్యస్త్రిభిర్దినైః ॥3॥

ఓ రుద్రా! ఈ మంత్రమును వెయ్యిఎనిమిది సార్లు జపించి, నేతిలో నానబెట్టిన నల్లనువ్వులతో వెయ్యి ఎనిమిది సార్లు తర్పణములు వదలితే రాజు కూడా మూడు రోజులు అతని అధీనంలో వుంటాడు.

అష్టమ్యాఞ్చ చతుర్దశ్యాముపోష్యాభ్యర్చ్య విఘ్నరాట్ ।
తిలాక్షతానాం జుహుయాదష్టోత్తరసహస్రకమ్ ॥
అపరాజితః స్యాద్ యుద్ధే సర్వే తఞ్చ సిషేవిరే ॥4॥

భక్తుడు ఉపవాసముండి శుక్లపక్షం అష్టమి మరియు చతుర్దశి దినములందు మహాగణాధిపతిని పూజించాలి. తరువాత అతడు వెయ్యిఎనిమిది సార్లు నల్లనువ్వులతోను, అక్షింతలతోను తర్పణములు ఇవ్వాలి. అతడు యుద్ధభూమిలో తిరుగులేని విజయమును సాధిస్తాడు. జనులందరూ అతనికి సేవచేస్తారు.

జప్త్వా చాష్టసహస్రం తు తతశ్చాష్టశతేన హి ।
శిఖాం బద్ధ్వా రాజకులే వ్యవహారే జయో భవేత్ ॥5॥

ఈ మంత్రమును ఎనిమిది వేల ఎనిమిది వందలసార్లు జపించి భక్తుడు తన యొక్క శిఖను ముడివేసికొని రాజాంతఃపురమునకు ప్రవేశించినా లేక వ్యవహారమునకు దిగినా సమావేశ మందిరమునకు నదిగినా సమావేశమందిరమును (న్యాయమందిరం) వెళ్ళినా అతడు తప్పక జయమును పొందుతాడు.

హ్రీంకారం సవిసర్గఞ్చ ప్రాతఃకాలే నరస్తు యః ।
స్త్రీణాం లలాటే విన్యస్య వశతాం నయతి ధ్రువమ్ ॥6॥

ఈ మంత్రమును, హ్రీంకారమును మరియు హం అను బీజాక్షరములను స్త్రీల యొక్క నొసటి మీద దిద్ది జపిస్తే వారందరు అతనికి వశమగుదురు.

సుసమాహితచిత్తేన విన్యస్య తు ప్రమదాలయే ।
సోత్కామాం కామినీం కుర్యాన్నాత్ర కార్యా విచారణా ॥7॥

న్యాస మంత్రములను ఎక్కువ శ్రద్ధతో బీజాక్షరములతో స్త్రీల మర్మాంగము మీద దిద్దినా, ఈ మంత్రములను జపించినా ఆ స్త్రీలు అతని యందు ప్రేమతో ఉబ్బితబ్బిబ్బై పోవుదురు. ఈ విషయమున ఎటువంటి సందేహంలేదు.

జుహయాదయుతం యస్తు శుచిః ప్రయతమానసః ।
దృష్టిమాత్రే తదా యస్య వశ్యమాయాన్తి యోషితః ॥8॥

శరీరమునందు మనస్సునందు పవిత్రంగా వుండి, పదివేలసార్లు ఈ మంత్రంతో తర్పణములను ఇచ్చిన అతడు చూపులతోనే స్రీలను తన వశం చేసికొనును.

మనఃశిలాపత్రకఞ్చ సగోరోచనకుంకుమమ్ ।
ఏభిః కృతతిలకస్య వశ్యమాయాన్తి యోషితః ॥9॥

గోరోచనం యొక్క ఆకును, మణిశిలను, కుంకుమ కలిపి పలుచని ముద్దగా చేసి, స్త్రీల నుదుటను దిద్దితే ఆ స్త్రీలు తనవశమగుదురు.

సహదేవీ భృఙ్గరాజః శ్వేతాపరాజితా వచా ।
తేనైవ తిలకం కృత్వా త్రైలోక్యం వశమానయేత్ ॥10॥

సహదేవీపుష్పం, భృఙ్గరాజం, తెల్ల విష్ణుక్రాంతం మరియు వచ (వస) వీటిని పలుచని ముద్దగా చేసి, తన నుదుట తిలకంగా దిద్దుకొనిన, ఈ ముల్లోకములు ఆతని అధీనంలోనికి వస్తాయి.

గోరోచనామీనపిత్తమాభ్యాఞ్చ కృతివర్తికః ।
యఃపుమాన్ తిలకం కుర్యాద్వామహస్త కనిష్ఠయా ॥
స కరోతి వశం సర్వం త్రైలోక్యం నాత్ర సంశయః ॥11॥

గోరచనం, మీనపిత్తం (చేప యొక్క పైత్యరసం), వీటిని వత్తులుగా చేసి, వాటిలోని నూనెను ఎడమచేయి చిటికిన వ్రేలుతో తిలకంగా తన యొక్క నుదట దిద్దికొనిన అతడు మూడు లోకములను తన వశం చేసుకుంటాడు. ఇందులో ఎటువంటి సందేహం లేదు.

గోరోచనా మహాదేవ ధాతుశోణితభావిత ।
తతో వై కృతతిలకా సా నరం యం నిరీక్షతే ॥
తత్క్షణాత్తం వశం కుర్యాన్నాత్ర కార్యా విచారణా ॥12॥

గోరోచనమును తన యొక్క బహిష్ఠ (ముట్టు) రక్తంలో కలిపి, తన నుదుటన తిలకంగా దిద్దిన ఆమె ఎవరిని (పురుషుని) చూసినా వారు ఆమె వశమౌతారు. ఇందులో ఎటువంటి సందేహం లేదు.

నాగేశ్వరం చ శైలేయం త్వక్పత్రఞ్చ హరీతకీ ।
చన్దనం కుష్ఠసూక్ష్మైలారక్తశాలిసమన్వితా ॥13॥

ఏతైర్ధూపో వశకరః స్మరబాణైర్హరేశ్వరః ।
రతికాలే మహాదేవ పార్వతీప్రియ శఙ్కర ॥14॥

నిజశుక్రం గృహీత్వా తు వామహస్తేన యః పుమాన్ ।
కామినీచరణం వామం లిప్యేత స్యాత్ స్త్రియః ప్రియః ॥15॥

ఓ హరా! ఓ ఈశ్వరా! నాగేశ్వరం! శైలేయం (రాతిపువ్వు, అడవి సదాప, శిలాధాతువు, శిలాజితు, ముర, సైంధవం, కూతురుబుడును), త్వక్కు (బెరడు), పత్ర (దాల్చినచెక్క, లవంగం, ఆకుపత్రి, తమాలపత్రం, తాళిశపత్రం, హరీతకి (కరకం), చన్దనం (మంచిగంధం), కుష్ఠ (కోష్ఠువు), సూక్ష్మ ఇలా (చిన్నయాలాకులు) మరియు రక్తశాలి (ఎర్రధాన్యం) అరువది దినములకు పండునవి - ఇవి అన్నియు మన్మథబాణముల ద్వారా కట్టి వేయుటకు ఉపయోగపడు సాధనములు. ఓ శంకరా! పార్వతీ ప్రియా! ఎవడైతే తన యొక్క మైథునక్రియ అయినపిదప తన యొక్క వీర్యమును తన ఎడమచేతితో తీసికొని తన ప్రియురాలి యొక్క ఎడమతొడకు (కాలికి) పూస్తాడో అతడు ఆమెకు అత్యంతమూ ప్రియుడౌతాడు.

సైన్ధవఞ్చ మహాదేవ పారావాతమలం మధు ।
ఏభిర్లిప్తే తు లిఙ్గే వై కామినీవశకృద్భవేత్ ॥16॥

సైంధవలవణం, పావురం యొక్క మలం తేనెలో కలిపి, లింగమునకు పూసుకొనిన వ్యక్తి ఓ మహాదేవా! ఏ స్త్రీనైనా తృప్తి పరుస్తాడు.

పుష్పాణి పఞ్చరక్తాని గృహీత్వా యాని కాని చ ।
తత్తుల్యఞ్చ ప్రియఙ్గుఞ్చ పేషయేదేకయోగతః ॥
అనేన లిప్తలిఙ్గస్య కామినీ వశతామియాత్ ॥17॥

ఏ జాతికి చెందినవయిన అయిదురకముల ఎర్రపువ్వులు మరియు అదే బరువు గల ప్రియఙ్గువు (కొర్రలు, కటుకరోహిణి, ఆరె, ప్రేంకణం) వీటినన్నిటిని కలిపి, నూరి, పలుచని ముద్దగా చేసి, ఎవరైతే దీనిని తన లింగమునకు పులుముకొనునో అతడు తనయొక్క భాగస్వామికి అమితమైన సంతోషమును యిచ్చి, వశపరచుకోగలడు.

హయగన్ధా చ మంజిష్ఠా మాలతీకుసుమాని చ ।
శ్వేతసర్షపమేతైశ్చ లిప్తలిఙ్గః స్త్రియః ప్రియః ॥18॥

అశ్వగన్ధ, మంజిష్ఠ, మాలతి పువ్వులు మరియు తెల్లఆవాలు కలిపి, ఎవడు తన లింగమునకు పూసుకొనునో అతడు స్త్రీలచేత ప్రేమించబడుతాడు.

మూలం తు కాకజఙ్ఘాయా దుగ్ధపీతం తు శోషనుత్ ।
అశ్వగన్ధా నాగబలా గుడమాషనిషేవిణః ॥
రూపం భవేద్యథా తద్వన్నవయౌవనచారిణామ్ ॥19॥

కాకజఙ్ఘం (గురువెంద, వెలమసంధి) యొక్క వేరును పాలతో త్రాగిన ఊపిరితిత్తులకు సంబంధించిన క్షయ తగ్గుతుంది. ఎవరైతే క్రమం తప్పకుండా అశ్వగంధ, నాగబాల (ఎర్రమందారం, జిబలిక, నాగబల), బెల్లం, మినువులు కలిపి మిశ్రమం చేసి తీసుకొనునో వారు అదే ఆరోగ్యమును కొనసాగిస్తూ యౌవనమును పొంది ఉంటారు.

లౌహచూర్ణసమాయుక్తం త్రిఫలాచూర్ణమేవ చ ।
మధునా సేవితం రుద్ర పరిణామాఖ్యశూలనుత్ ॥20॥

ఓ రుద్రా! పొడిగా చేయబడిన త్రిఫల ఒక్కటియే లేక లోహచూర్ణంతో (ఇనుపరజను) తేనెతో తీసికొనిన పరిణామశూల అను రోగం తగ్గుతుంది. (కడుపుకు సంబంధించిన ఎటువంటి నొప్పినైనను తగ్గిస్తుంది).

క్వథితోదకపానం తు శమ్బూకక్షారకం తథా ।
మృగశృఙ్గం హ్యగ్నిదగ్ధం గవ్యాజ్యేన సమన్వితమ్ ॥
పీతం హృత్పృష్ఠశూలానాం భవేన్నాశకరం శివ ॥21॥

శమ్బూక క్షారకంతో (శంబూకం, శంఖం) (కప్పచిప్ప క్షారం) తో వేడి నీటిని తీసికొనిన ఇదే విధంగా పనిచేస్తుంది. ఓ శివా! దుప్పికొమ్మును నిప్పులో కాల్చి, దానికి ఆవు వెన్న కలిపి తీసికొనినా గొండెనొప్పి, వెన్నునొప్పి తగ్గిపోతుంది.

హిఙ్గు సౌవర్చలం శుణ్ఠీ వృషధ్వజ మహౌషధమ్ ।
ఏభిస్తు క్వథితం వారి పీతం వై సర్వశూలనుత్ ॥22॥

ఓ వృషభధ్వజా! ఇంగువ, సౌవర్చలం, శొంఠి వీటినన్నిటినీ కలిపి మహౌషధంతో (శొంఠి, వెల్లుల్లి, అతివస, వారాహికందం, వత్సనాభి, అల్లం) కలిపి త్రాగితే అన్ని నొప్పులు, పోట్లు తగ్గుతాయి.

అపామార్గస్య వై మూలం సాముద్రలవణాన్వితమ్ ।
ఆస్వాదితమజీర్ణస్య శూలస్య స్యాద్విమర్దనమ్ ॥23॥

అపామార్గం యొక్క వేరు (ఉమ్మెత్త) మరియు సముద్రపు ఉప్పు కలిపి తీసికొనిన అజీర్ణమును, నొప్పులను తొలగిస్తుంది.

వటరోహాఙ్కురో రుద్ర తణ్డులోదకఘర్షితః ।
పీతః సతక్రోఽతీసారం క్షయం నయతి శఙ్కర ॥24॥

మర్రి మొలకలు తీసికొని కుడితితో కడిగి త్రాగినా ఓ రుద్రా! మజ్జిగతో కలిపి త్రాగినా ఓ శంకరా! అతి విరోచనములను పోగొడుతుంది.

అజ్కోటమూలకర్షార్థం పిష్టం తణ్డులవారిణా ।
సర్వాతీసారగ్రహణీం పీతం హరతి భూతప ॥25॥

ఓ భూతపా! సగం కర్ష పరిమాణం గల అజ్కోటమును (వేరును) (ఊడుగు) పలుచని ముద్దగా రుబ్బి, కుడితితో కలిపి త్రాగితే అన్నిరకముల విరేచనములు, అతివిరేచనములు తగ్గుతాయి.

మరీచశుంఠికుటజత్వక్చూర్ణఞ్చ గుడాన్వితమ్ ।
క్రమాత్తద్విగుణం పీతం గ్రహణీవ్యాధినాశనమ్ ॥26॥

మరీచం (మిరియాలు), శుంఠి (శొంఠి), చూర్ణంగా చేయబడిన కుటజం (అవిశె, అంకుడు, తుమ్మికూపుకొడిశె, పద్మం) యొక్క బెరడు, బెల్లం ముందు దానికంటె రెండు రెట్లు వుండునట్లు చేసి త్రాగితే అన్ని రకముల అతిసారవ్యాధులు తగ్గుతాయి.

శ్వేతాపరాజితాములం హరిద్రాసిక్థతణ్డులమ్ ।
అపామార్గత్రికటుకమేషాఞ్చ వటికా శివ ॥
విషూచికామహావ్యాధిం హరత్యేవ న సంశయః ॥27॥

ఓ శివా! ఉమ్మెత్త, పసుపు, వండిన అన్నం, విష్ణుకాంతం మరియు త్రికటుకం వీటిని పలుచని ముద్దగా నూరి, మాత్రలుగా చేసి, తీసికొంటే కలరా మొదలగు మహావ్యాధులు, నీరసం తగ్గిపోతాయి.

త్రిఫలాగురు భూతేశ శిలాజతు హరీతకీ ।
ఏకైకమేషాం చూర్ణం తు మధునా చ విమిశ్రితమ్ ॥
పీతం సర్వఞ్చ మేహం తు క్షయం నయతి శఙ్కర ॥28॥

ఓ భూతపతీ! త్రిఫల, అగురు (కృష్ణాగురు, విరిగిడెమాను), శిలాజిత్తు, మణిశిల, కర్పూరం, నీలి, గరిక, కరక, గోరచనం, సున్నపురాయి) (కరక) హరీతకి వీటిని వేర్వేరుగా పొడిచేసి, తేనెలో కలిపి తీసికొంటే ఓ శంకరా! అన్ని రకముల మూత్రసంబంధమైన రోగములు నయమౌతాయి.

అర్కక్షీరప్రస్థమేకం తిలతైలం తథైవ చ ।
మనఃశిలా మరీచానాం సిన్దూరస్య పలం పలమ్ ॥29॥

చూర్ణం కృత్వా తామ్రపాత్రే త్వాతపైః శోషయేత్తతః ।
పీతం స్నుహీగతం దుగ్ధం సైంధవం శూలనుద్భవేత్ ॥30॥

మణిశిల, మరీచం (మిరియాలు) మరియు సిన్దూరం (వావిలి, ఉశిరిక, ఇంగలేకము, మెరయు ఎఱ్ఱని పదార్థం) వీటినన్నిటిని పొడిగా తయారుచేసి, ఒక రాగి పాత్రలో ఒక్కొక్క పలం చొప్పన జిల్లేడు మరియు నువ్వుల నూనెను వడగట్టి, దీనికి కలిపి, ఈ మొత్తమును సూర్యరశ్మియందు ఎండబెట్టి, స్నుహి (జెముడు మరియు సైంధవములను వడగట్టి, త్రాగితే కడుపునొప్పి తగ్గుతుంది.

త్రికటుత్రిఫలాలక్తం తిలతైలం తథైవ చ ।
మనఃశిలా నిమ్బపత్రం జాతీపుష్పమజాపయః ॥31॥

తన్మూత్రం శఙ్ఖనాభిశ్చ చన్దనం వర్షయేత్తతః ।
ఏభిశ్చ వర్తికాం కృత్వా త్వక్షిణీ చాఞ్జయేత్తతః ॥32॥

నశ్యతే పటలం కాచం పుష్పఞ్చ తిమిరాదికమ్ ।
విభీతకస్య వై చూర్ణం సమధు శ్వాసనాశనమ్ ॥33॥

త్రికటువు (పల్లేరు, పరికగడ్డి), త్రికటుకం (శొంఠి, పిప్పలి, మరియు), అలక్తం (లత్తుక, కృష్ణాగురు), నువ్వులనూనె, మణిశిల, వేప ఆకులు, జాజిపూలు, శఙ్ఖనాభి (శఙ్ఖపషాణం) మరియు మంచి గంధం వీటినన్నింటినీ కలిపి, మేకపాలు, మేకమూత్రంతో కలిపి వండి, వీటిని వత్తులుగా చేసి కళ్ళకు కాటుకగా పెట్టుకొనిన, కంటిలో పువ్వు, కాచ (కంటిరోగవిశేషం), కంటిలో పొరలు, రేచీకటి మొదలగునవి తగ్గుతాయి. పొడిగా చేయబడిన విభీతకను (తానికాయను) తేనెతో తీసికొనిన శ్వాసకృచ్ఛ్రమును పోగొట్టుతుంది.

పిప్పలీత్రిఫలాచూర్ణం మధుసైన్ధవసంయుతమ్ ।
సర్వరూపజ్వరశ్వాసశోషపీనసహృద్భవేత్ ॥34॥

పిప్పలి, పొడిగా చేయబడిన త్రిఫల, తేనె, సైన్ధవలవణం ఇవి అన్నిరకముల జ్వరములను, దగ్గులను, క్షయరోగములను మరియు పడిసెములను నయం చేస్తాయి.

దేవదారోశ్చ వై చూర్ణమజామూత్రేణ భావయేత్ ।
ఏకవింశతి వై వారమక్షిణీ తేన చాఞ్జయేత్ ॥
రాత్ర్యంధతా పటలతా నశ్యేన్నిర్లోమతా తథా ॥35॥

దేవదారువు పొడి మేకమూత్రమునందు నానబెట్టి, పరిశుభ్రం చేసి, కళ్ళకు ఇరువది ఒక్క పర్యాయములు కాటుకగా పెట్టిన రేచీకటిని, విశేషమైన నేత్రరోగములను, కంటి రెప్పల మీది అనవసరపు వెంట్రుకలను తొలగిస్తుంది.

పిప్పలీ కేతకం రుద్ర హరిద్రామలకం వచా ।
సర్వాక్షిరోగా నశ్యేయుః సక్షీరాదఞ్జనాత్తతః ॥36॥

ఓ రుద్రా! పిప్పలి, కేతకి (మొగలి), హరిద్ర (పసుపు), ఆమలక (ఉసిరి) మరియు వచ (వస) వీటినన్నిటిని పాలతో కలిపి, వండి, కంటికి కాటుకవలె దిద్దితే కంటికి సంబంధించిన జబ్బులు పోతాయి.

కాకజఙ్ఘాశిగ్రుమూలే ముఖేన విధృతే శివ ।
చర్విత్వా దన్తకీటానాం వినాశో హి భవేద్ధర ॥37॥

ఓ శివా! ఓ హరా! కాకజఙ్ఘ మరియు శిగ్రువు (ములగ) వేళ్ళను నోటిలో పెట్టుకొని నమిలితే పళ్ళలో వుండు క్రిములు నశిస్తాయి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే వశీకరణసాధక మంత్రౌషరాది కథనం నామ పంచాశీత్యధికశతతమోఽధ్యాయః ॥185॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు వశీకరణం సాధించడానికి మంత్రాలు ఔషధాలు అనే పేరుగల నూట ఎనభైఐదవ అధ్యాయం సమాప్తం.

షడశీత్యధికశతతమోఽధ్యాయః - నూటఎనభై ఆరవ అధ్యాయం

వివిధవ్యాధినిరోధక చికిత్సా కథనమ్ - వివిధవ్యాధి నిరోధక చికిత్సావిధానం

హరిరువాచ - శ్రీ మహావిష్ణువు పలికాడు.

పీతం సారం గుడూచ్యాశ్చ మధునా చ ప్రమేహనుత్ ।
పీతం గోహాలికామూలం తిలదధ్యాజ్య సంయుతమ్ ॥1॥

నిరుద్ధమూత్రం క్వథితం నిర్వర్తయతి శఙ్కర ।
తథా హిక్కాం హరేత్పీతం సౌవర్చలయుతఞ్చ వై ॥2॥

గుడూచి (తిప్పతీగ) సారమును తేనెతో తీసికొనిన మధుమేహం, మూత్రసంబంధమైన దోషములు తొలగుతాయి. గోహాలిక యొక్క వేళ్ళు, నువ్వులగింజలు కలిపి పెరుగు, వెన్నలతో కలిపి బాగుగా వండి, తీసికొనిన నీరుడి రోగం (మూత్రకృచ్ఛ్రం) తగ్గిపోతాయి. ఓ శంకరా! వీటినే సౌవర్చల లవణంతో తీసికొనిన ఎక్కిళ్ళు తగ్గుతాయి.

గోరక్షకర్కటీమూలం పిష్టం వాస్యోదకేన చ ।
పీతం దినత్రయేణైవ నాశయేద్రుద్ర శర్కరామ్ ॥3॥

ఓ రుద్రా! పొడిగా చేయబడిన గోరక్ష (నారింజచెట్టు) మరియు కర్కటి (నక్కదోస, జిమ్మి, గొడ్డుకాకర) (అడ్డరసం 'కారు మనుము, చవితెప్పం) యొక్క కడుగులో కలిపి, మూడు రోజులు త్రాగిన మూత్రసంబంధమైన రోగములు, రాళ్ళు తొలగిపోతాయి. మూత్రంలో రాళ్ళును తొలగిస్తుంది.

పీతం వై మాలతీమూలం గ్రీష్మకాలే సమాహితమ్ ।
సాధితం ఛాగదుగ్ధేన పీతం శర్కరయాన్వితమ్ ॥
హరేన్మూత్రనిరోధఞ్చ హరేద్వై పాణ్డుశర్కరామ్ ॥4॥

మాలతి యొక్క వేర్లు వేసవికాలంలో ప్రోగుచేసిపెట్టుకొని, వాటిని మేకపాలతో కలిపి, వండి పంచదార వేసుకొని త్రాగితే నీరుడి రోగం (మూత్ర కృచ్ఛ్రం) మరియు పచ్చకామెరలు తగ్గిపోతాయి.

ద్విజయష్ట్యాశ్చ వై మూలం పిష్టం తణ్డులవారిణా ।
గణ్డమాలాం హరేల్లేపాత్కురణ్డగలగణ్డకౌ ॥5॥

ద్విజయష్టి (గోరింటగింజలు, రేణుకలు, కుంకుష్ఠం) యొక్క వేర్లను పలుచని ముద్దగా నూరి, దీనితో అన్నమును కడిగి, పట్టీగా వేసిన మెడచుట్టూ గడ్డలు వేసే వ్యాధి, వరిబీజం, గణ్డములు అనువ్యాధి అన్నియు తగ్గిపోతాయి.

రసాఞ్జనం హరీతక్యాశ్చూర్ణం తేనైవ గుంఠనాత్ ।
నాశయేత్ పురుషవ్యాధీన్నాత్ర కార్యా విచారణా ॥6॥

పై మిశ్రమమును రసాఞ్జనం (అఞ్జనవిశేషం) మరియు హరీతికి (కరకచెట్టు) పొడిని లింగమునకు పూసిన పురుషత్వమునకు సంబంధించిన వ్యాధి మరియు మగతనమునకు సంబంధించిన వ్యాధులు తొలగుతాయి. ఇందు సందేహం లేదు.

కరవీరమూలలేపాల్లేపాత్పూగఫలస్య చ ।
పుంవ్యాధిర్నశ్యతే రుద్ర యోగమన్యం వదామ్యహమ్ ॥7॥

కరవీరం యొక్కయు లేక పూగఫలం యొక్కయు (పొక గన్నేరు, మద్ది, మణిశిల) పండు – వీటివేర్లను పలుచని ముద్దలుగా నూరి, జననేంద్రియములకు పూస్తే మైథున ప్రక్రియయందు లోపమును పోగొట్టుతుంది. ఓ రుద్రా! నేను మరియొక మందుల మిశ్రమమును గురించి తెలుపుతాను.

దన్తీమూలం హరిద్రా చ చిత్రకం తస్య లేపనాత్ ।
భగన్దరవినాశః స్యాదన్యం యోగం వదామ్యహమ్ ॥
జలౌకాజగ్ధరక్తశ్చ భగన్దరవినాశనమ్ ॥8॥

దన్తి (నాగదంతి, నేలదంతి) యొక్క వేర్లు, పసుపు, చిత్రక (ఆముదం) వీటి వేర్లు కలిపి, పలుచని ముద్దగా నూరి, పూసినచో గుదంలోని భగంధర వ్యాధి నయమగును. నేను వేరొకచికిత్సను గూర్చి తెలుపుతాను. జలగల చేత రక్తం పీల్చబడినచో భగంధర వ్యాధి నశిస్తుంది.

త్రిఫలాజలఘృష్టఞ్చ మార్జారాస్థివిలేపితమ్ ।
తతో న ప్రస్రవేద్రక్తం నాత్ర కార్యా విచారణా ॥9॥

త్రిఫలాజలంతో రక్తం వచ్చుప్రాంతమును కడిగి, పిల్లి ఎముకను నూరి, పలుచని ముద్దగా చేసి, దానిపై రుద్దినచో (పూసినచో) రక్తం కారుట ఆగిపోతుంది. ఇందు ఎటువంటి సందేహం లేదు.

హరిద్రాఽనేకవారఞ్చ స్నుహీక్షీరేణ భావితా ।
వాటికార్శోవినాశాయ తల్లేపాద్వృషభధ్వజ॥
ఘోషాఫలం సైంధవఞ్చ పిష్ట్వా చార్శోహరం పరమ్ ॥10॥

పసుపును జెముడు (స్నుహీ) యొక్క పాలతో అనేక సార్లు శుభ్రం చేసి బిళ్ళలుగా చేయాలి. ఓ వృషభధ్వజా! దీనిని పూసిన మూలశంక నయమౌతుంది. గోషాఫలం (బీర, నేతిబీర, దావరదంగి) మరియు సైంధవలవణం వీటిని పలుచని ముద్దగా నూరి, పూసినచో మూలశంక తప్పక నశిస్తుంది.

గవ్యాజ్యం సాధితం పీతం పలాశక్షారవారిణా ।
త్రిగుణేన త్రికటుకమర్శాంసి క్షపయేచ్ఛివ ॥11॥

త్రికటుకమును (శొంఠి, పిప్పలీ, మిరియాలు) ఆవునెయ్యితో వండి, వీటిని మూడు రెట్లు పలాశం (మోదుగు) క్షారంతో కడిగి, ఆ కదుగును త్రాగితే మూలశంక తగ్గుతుంది.

బిల్వస్య చ ఫలం దగ్ధం రక్తార్శః ప్రవినాశనమ్ ।
జగ్ధ్వా కృష్ణ తిలాన్యేవ నవనీతయుతాన్యపి ॥12॥

మారేడుపండును లేక నల్లనువ్వుగింజలను వెన్నతో తింటే రక్తంతో కూడిన మూలశంక వ్యాధి నయమౌతుంది.

యవక్షారం శుణ్ఠీచూర్ణం యుక్తం తుల్యగుడాన్వితమ్ ।
అగ్నివృద్ధిం కరోత్యేవ ప్రత్యూషే వృషభధ్వజ ॥13॥

ఓ వృషభధ్వజా! యవక్షారం, శొంఠిపొడి, బెల్లం వీటిని సమపాళ్ళలో ఉదయముననే తీసికొనిన జీర్ణశక్తిని పెంచుతుంది.

శుణ్ఠ్యా చ క్వథితం వారి పీతం చాగ్నిం కరోతి వై ।
హరీతకీం సైంధవఞ్చ చిత్రకం రుద్ర పిప్పలీ ॥14॥

చూర్ణముష్ణోదకేనైషాం పీతం చాతిక్షుధాకరమ్ ।
సాజ్యం శూకరమాంసం వై పీతఞ్చాతిక్షుధాకరమ్ ॥15॥

శొంఠిని నీటిలో మరగబెట్టి, చల్లారిన నీటిని త్రాగితే ఆకలి బాగుగావేసి, జీర్ణశక్తి పెరుగుతుంది. ఓ రుద్రా! హరీతకి (కరక) పొడి, సైంధవలవణం, చిత్రమూలం మరియు పిప్పలి వీటి పొడిని వేడినీటితో త్రాగితే ఆకలి పెరిగి జీర్ణశక్తి వృద్ధి అవుతుంది. పందిమాంసమును వెన్నతో కలిపి తినిన జీర్ణశక్తి పెరుగును, ఆకలి బాగా వేస్తుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే వివిధవ్యాధినిరోధక చికిత్సా కథనం నామ షడశీత్యధికశతతమోఽధ్యాయః ॥186॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు వివిధవ్యాధినిరోధక చికిత్సావిధానం అనే పేరుగల నూట ఎనబైఆరవ అధ్యాయం సమాప్తం.



సప్తాశీత్యధికశతతమోఽధ్యాయః – నూటఎనబై ఏడవ అధ్యాయం

కేశనేత్ర చికిత్సాదికం – కేశనేత్రాది చికిత్స

హరిరువాచ – శ్రీమహావిష్ణువు పలికాడు.

హస్తికర్ణపలాశస్య పత్రాణి చూర్ణయేద్ధర ।
సర్వరోగవినిర్ముక్తం చూర్ణం పలశతం శివ ॥1॥

ఓ శంకరా! హస్తికర్ణపలాశం యొక్క ఆకులను (ఏనుగుచెవి వలె పెద్దదిగా వుండే, మోదుగు ఆకులను) మెత్తని పొడిగా నూరి, వంద పలముల పొడిని వాడిన అన్ని రోగములు నశిస్తాయి.

సక్షీరం భక్షితం కుర్యాత్సప్తాహేన వృషధ్వజ ।
నరం శ్రుతిధరం రుద్ర మృగేన్ద్రగతివిక్రమమ్ ॥2॥

పై పొడిని పాలతో తీసికొనిన, ఓ వృషభధ్వజా! ఏడు రోజులలో ఆ వ్యక్తి మంచి జ్ఞాపకశక్తిని పొందుతాడు. ఓ రుద్రా! ఆ వ్యక్తి మంచి శక్తివంతుడును, సింహం వలె పరాక్రమవంతుడు అవుతాడు.

పద్మరాగప్రతీకాశం యుక్తం దశశతాయుషా ।
షోడశాద్వాకృతిం రుద్ర సతతం దుగ్ధభోజనాత్ ॥3॥

పై పొడిని పదహారురోజులు పాలతో తీసికొనిని, ఓ రుద్రా! అతని శరీరం పద్మరాగం వలె ధగ ధగ మెరుస్తుంది. ఆకారం, నడవడి అంతయు మారిపోతాయి. అతడు వేయి సంవత్సరముల వరకు జీవిస్తాడు.

మధుసర్పిః సమాయుక్తం జగ్ధమాయుష్కరం భవేత్ ।
తజ్జగ్ధం మధునా సార్ధం దశవర్షసహస్రికమ్ ॥4॥

దీనినే తేనె మరియు వెన్నతో తీసికొంటే దీర్ఘాయువు కలుగుతుంది. దానినే తేనెతో తీసికొంటే పదివేల సంవత్సరములు అతడు జీవిస్తాడు.

కుర్యాన్నరం శ్రుతిధరం ప్రమదాజనవల్లభమ్ ।
దధ్నా నిత్యం భక్షితం తు వజ్రదేహకరం భవేత్ ॥5॥

ప్రతిదినం దీనిని పెరుగుతో తీసికొనిన వజ్రాయుధం వలె శరీరం గట్టిగా వుంటుంది. మరియు మంచి జ్ఞాపకశక్తి నిస్తుంది. వయసులో వున్న యువతులకు చాలా దగ్గరౌతాడు, ఇష్టుడౌతాడు.

కేశరాజిసమాయుక్తం శరం వర్షసహస్రిణమ్ ।
తచ్చ కాఞ్జికసంయుక్తం నరం కుర్యాచ్చ భక్షితమ్ ॥6॥

దీనినే పుల్లని గంజితో తీసికొనిన ఆ వ్యక్తి వెయ్యి సంవత్సరములు జీవిస్తాడు. అప్పటి వరకు నిగనిగలాడుతూ మెరుస్తున్న వెంట్రుకలు కలిగి ఉంటాడు.

శతవర్షం దివ్యదేహం బలీపలితవర్జితమ్ ।
జగ్ధం త్రిఫలయా యుక్తం చక్షుష్మన్తం కరోతి వై ॥7॥

దీనినే త్రిఫలాచూర్ణంతో తీసికొనిన వ్యక్తి నూరు సంవత్సరములు దివ్యదేహంతో జీవిస్తాడు. శరీరమునందు ముడతలు వుండవు. జుట్టు తెల్లబడదు. కంటిచూపు ఏ మాత్రమూ తగ్గదు.

అన్ధః పశ్యేత్తు చూర్ణస్య సాజ్యస్యైవ తు భక్షణాత్ ।
మాహిషీక్షీరసంయుక్తస్తల్లేపః కృష్ణకేశకృత్ ॥8॥

ఖల్వాటస్య చ వై కేశా భవన్తి వృషభధ్వజ ।
తైలయుక్తేన చూర్ణేన బలీపలితనాశనమ్ ॥9॥

ఈ పొడినే వెన్నతో తీసికొనిన గుడ్డివానికి కూడా చూపు వస్తుంది. దీనినే గేదె పాలతో నెత్తికి రాసిన తెల్లజుట్టు నల్లగా మారుతుంది. ఓ వృషభధ్వజా! బట్టతలపై కూడా జుట్టు మొలుస్తుంది. ఈ పొడిని వేసి శరీరంపై బాగారుద్దిన ముడతలు పోతాయి. తెల్లజుట్టు పోయి నల్లజుట్టు వస్తుంది.

తదుద్వర్తనమాత్రేణ సర్వరోగైః ప్రముచ్యతే ।
సచ్ఛాగక్షీరచూర్ణేన దృష్టిః స్యాన్మాసతోఽఞ్జనాత్ ॥10॥

దీనిని పుండ్లు మాన్పు మందుగా వాడుట వలన అన్ని రోగములు పోతాయి. ఒక నెల రోజులు దీనిని మేకపాలతో కలిపి కాటుకగా పెట్టుకొంటే పోయిన దృష్టి తిరిగి వస్తుంది.

పలాశస్య చ బీజాని శ్రావణే వితుషాణి చ ।
గృహీత్వా నవనీతేన తేషాం చూర్ణఞ్చ భక్షయేత్ ॥11॥

కర్షార్ధమేకం సేవేత నత్వా నిత్యం హరిం ప్రభుమ్ ।
పురాణషష్టిధాన్యస్య పత్యమమ్బు పిబన్ హర ॥
జీవేద్వర్షసహస్రాణి బలీపలితవర్జితః ॥12॥

పలాశం (మోదుగ) విత్తులను శ్రావణమాసము నందు ప్రోగుచేసి, పొట్టులేకుండా చేయాలి. వీటిని పొడిచేసి దీనిని అర్ధకర్షపరిమాణంలో ప్రతిదినం హరికి పూజచేసి వెన్నతో తీసికోవాలి. షష్టిరకమునకు చెందిన ధాన్యంతో వండిన (అరువది రోజులలో వచ్చుపంట) నియమిత ఆహారమును నీరు లేకుండా తీసికోవాలి. నీటిని ప్రమాణపూర్వకంగా వదలి పెట్టాలి. అటువంటి వ్యక్తి వెయ్యి సంవత్సరములు శరీరమునందు ముడతలు లేకుండా, జుట్టు తెల్లబడకుండా జీవిస్తాడు.

భృఙ్గరాజస్య వై మూలం పుష్యర్క్షే తు సమాహృతమ్ ।
తచ్చూర్ణన్తు గృహీత్వావై ససౌవీరఞ్చ భక్షయేత్ ॥13॥

మాసమాత్రప్రయోగేణ బలీపలితవర్జితః ।
శతాని పఞ్చ జీవేచ్చ నరో నాగబలో భవేత్ ॥
భవేచ్ఛ్రుతిధరో రుద్ర పుష్యర్క్షే చైవ భక్షణాత్ ॥14॥

భృఙ్గరాజం యొక్క వేర్లను (గలకర, నల్లగుంటగలకర, దాల్చిన చెక్క) చంద్రుడు పుష్యమి నక్షత్రము నందు వున్నప్పుడు పీకి, బాగుగా పొడి చేయాలి. ఆ పొడిని ప్రతిరోజూ సౌవీరం (కవి, సౌతీరాంజనము రేగు, షోసోతాంజనం, క్షీరకాకోళి) ఒక నెల రోజుల పాటు తీసికోవాలి. ఆ వ్యక్తి ముడతలు లేని శరీరం తెల్లబడిన జుట్టు కలిగి ఉంటాడు. అతనికి ఏనుగంతటి బలం వస్తుంది. అతడు అయిదు వందల సంవత్సరముల వరకు వినికిడి శక్తి చెడిపోకుండా జీవిస్తాడు. ఈ చికిత్సను ఓ రుద్రా ! చంద్రుడు పుష్యమి నక్షత్రమున ప్రవేశించినపుడు మొదలు పెట్టాలి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే కేశనేత్ర చికిత్సాదికం నామ సప్తాశీత్యధికశతతమోఽధ్యాయః ॥187॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు కేశనేత్రాది చికిత్స అనే పేరుగల నూట ఎనభైఏడవ అధ్యాయం సమాప్తం.



అష్టాశీత్యధిక శతతమో ఽధ్యాయః – నూట ఎనబైఎనిమిదవ అధ్యాయం
వ్రణ రోగచికిత్సా – వ్రణ రోగచికిత్స

హరిరువాచ – శ్రీమహావిష్ణువు తెలిపాడు.

నిర్వ్రణః స్యాత్పూతహీనో ప్రహారో ఘృతపూరితః ।
అపామార్గస్య వై మూలం హస్తాభ్యాఞ్చ విమర్దితమ్ ॥
తద్రసేన ప్రహారస్య రక్తస్రావో న పూరణాత్ ॥1॥

పదునైన ఆయుధం వలన కలిగిన కోతలు మొదలగు వాటిని వెంటనే వెన్నతో నింపితే మంట తగ్గి చీముపట్టక తగ్గిపోతుంది. ఎక్కువ రక్తం కారిపోకుండా వుండుటకు అపామార్గం (ఉత్తరేణి) యొక్క వేర్లను బాగుగా చేతులతో పిండి, ఆ రసంతో గాయమును నింపాలి. అప్పుడు రక్తంకారుట ఆగుతుంది.

రుద్ర లాఙ్గలికామూలం హిఙ్గులస్య తథైవ చ ।
తేన వ్రణముఖం లిప్తం శల్యో నిఃసరతి ద్రణాత్ ॥
చిరకాలప్రవిష్టోఽపి తేన మార్గేణ శఙ్కర ॥2॥

(పొత్తిగడ్డలు, గజపిప్పలి, మయ్యాకు పొన్న, మంజిష్ట) లాఙ్గలిక వేరు మరియు హిఙ్గులం (ఎర్రగన్నేరు) వేర్లను పిండి ఆ రసమును, ఓ రుద్రా! ఆయుధం యొక్క మొన లేక ఏ ఇతర పదార్థమైన గాయమునందుండి పోయిన ఈ రసం పూయుటవలన, ఓ శంకరా! ఎటువంటి ఇతర పదార్థములు చాలాకాలం క్రిందట నుండీ వున్నవైనను వెంటనే బయటకు వస్తాయి.

బాలమూలం మేషశృఙ్గీమూలం వా వారిఘర్షితమ్ ।
తేన లిప్తం చిరం జాతం నాడీవ్రణం ప్రశామ్యతి ॥3॥

బల (జటామాంసి, కురవేరు, బాలింతచోలు, వాయువిడంగాలు, ముత్తన పులగపు చెట్టు) లేక మేషశృఙ్గి (బిద్ది, కర్కాటక శృంగి) వీటిని పలుచని ముద్దగా రుబ్బి, నీటిలో పలుచగా చేసి పూసిన నాడులకు సంబంధించిన కురుపులు కూడా తగ్గిపోతాయి. అవి చాలా కాలం నుండి వున్నప్పటికీ వెంటనే తగ్గిపోతాయి.

మహిషీదధియుక్తేన జగ్ధం కోద్రవభక్తకమ్ ।
కఙ్గుమూలస్య వై చూర్ణం దత్తం నాడీవ్రణాపహమ్ ॥4॥

పొడిగా చేయబడిన కఙ్గువు వేర్ల (కొర్రలు ప్రియంగువు) ను నాడులపై పూసిన గాయములు పూర్తిగా నయమగును. రోగియొక్క ఆహారం మితంగా వుండి, కోద్రవ బియ్యం (ఆళ్ళు, కోరదూషం)తో వండిన అన్నమును గేదె పెరుగుతో తినాలి.

బ్రహ్మయష్టిఫలం పిష్టం వారిణా తేన లేపితమ్ ।
తేన ఘృష్టం రక్తదోషః ప్రణశ్యతి న సంశయః ॥5॥

బ్రహ్మయష్టి పండ్లను (మోదుగు?) లేక గింజలను నీళ్ళతో మెత్తని పిండిగా పలుచగా రుబ్బి, చర్మంపై పూసుకొనిన మలినరక్తం వలన కలిగిన దోషములను పోగొట్టుతుంది. ఈ విషయమున ఎటువంటి సందేహం లేదు.

యవభస్మ విడఙ్గఞ్చ గన్ధపాషాణమేవ చ ।
శుణ్ఠిరేషాఞ్చైవ చూర్ణం భావితం రుధిరేణ వై ॥6॥

కృకలాసస్య తల్లిప్తం విద్రధిం నాశయేచ్ఛివ ।
శోభాఞ్జనస్య మూలం తు అతసీమసినా సహ ॥7॥

గౌరసర్షపయుక్తాని సర్వాణ్యేతాని శఙ్కర ।
పిష్టాన్యనమ్ల తక్రేణ గ్రన్థికం నాశయేద్ధి వై ॥8॥

యవల యొక్క బూడిద వాయువిడఙ్గం, గండపాషాణం (గంధకం) మరియు శుంఠి (సొంఠి), ఊసరవెల్లి (తొండమారి ఒక జంతువు) యొక్క రక్తంతో కలిపి పూసికొనినచో గడ్డలు, రాచపుండ్లు నయమౌతాయి. ఓ శివా! శోభాఞ్జనం (ములగం) వేరు, కాల్చిన అవిశె విత్తనములు, తెల్ల ఆవాలు కలిపి ముడులుగా వున్న కురుపులపై పుల్లగా లేని మజ్జిగతో పూస్తే పుండ్లు నయమౌతాయి.

శ్వేతాపరాజితామూలం పిష్టం తణ్డులవారిణా ।
తేన నస్యప్రదానాత్స్యాత్ భూతవృన్దస్య విద్రవః ॥9॥

తెల్ల అపరాజితం (విష్ణుక్రాంతం, వావిలి) యొక్క వేరును నీటితో పలుచని ముద్దగా నూరి, దీనిలో బియ్యమును కడిగి, దీనిని వాసనచూసే సాధనంగా వాడితే దోషములను కలుగజేసే భూతములు పారిపోతాయి.

అగస్త్యపుష్పనస్యో వై సమరీచస్తు శూలహృత్ ।
భుజఙ్గవర్మ వై హిఙ్గు నిమ్బపత్రాణి వై యవాః ॥
గౌరసర్షప ఏభిః స్యాల్లేపో భూతహరః శివ ॥10॥

అగస్త్యపుష్పం (అగిసె చెట్టు పువ్వు)తో తయారు చేయబడిన నశ్యమును మిరియాలుతో కలిపి తీసికొనినా లేక నశ్యంగా చేసి తీసికొనినా, ఓ శివా! కడుపు నొప్పి తగ్గిపోతుంది. పాము కుబుసం, ఇంగువ, వేప ఆకులు, యవలు, మరియు తెల్లఆవాలు వీటినన్నింటినీ కలిపి, పలుచని ముద్దగా చేసి, పూసుకొంటే అపకారం చేయుభూతముల నుండి రక్షిస్తుంది.

గోరోచనా మరీచాని పిప్పలీ సైన్ధవం మధు ।
అఞ్జనం కృతమేభిః స్యాద్ గ్రహభూతహరం శివ ॥11॥

గోరోచనం, మిరియాలు, పిప్పలి, సైన్ధవం మరియు తేనె వీటన్నింటితో తయారుచేయబడిన కాటుకను దిద్దుకొనిన గ్రహదోషములు భూతముల వలన హాని, ఓ శివా! తొలగిపోతుంది.

గుగ్గులూలూకపుచ్ఛాభ్యాం ధూపాద్ గ్రహహరో భవేత్ ।
చతుర్థక జ్వరైర్ముక్తో కృష్ణవస్త్రావగుణ్ఠితః ॥12॥

గుగ్గులం, గుడ్లగూబ యొక్క తోకను కాల్చి, ధూపం వేసిన, చెడుగ్రహములయొక్క చెడుప్రభావం పోతుంది. చాతుర్థక జ్వరంతో బాధపడుతున్న రోగిని నల్లనిబట్టతో తుడిచి, పైవాటితో ధూపం (పొగ) వేస్తే అతని జ్వరం నయమౌతుంది. గ్రహములయొక్క చెడుప్రభావం పోతుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే వ్రణరోగచికిత్సా నామ అష్టాశీత్యధిక శతతమోఽధ్యాయః ॥188॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు వ్రణ రోగచికిత్స అనే పేరుగల నూటఎనభై ఎనిమిదవ అధ్యాయం సమాప్తం.



ఏకోనానవత్యధిక శతతమోఽధ్యాయః – నూటఎనబై తొమ్మిదవ అధ్యాయం

వివిధరోగ చికిత్సా కథనం – వివిధరోగ చికిత్స

హరిరువాచ – శ్రీమహావిష్ణువు పలికాడు.

శ్వేతాపరాజితాపుష్పరసేనాక్ష్ణోశ్చ పూరణే ।
పటలం నాశమాయాతి నాత్ర కార్యా విచారణా ॥1॥

తెల్ల విష్ణుక్రాంతం పువ్వుల యొక్క రసమును కంటిలో వేసికొనిన కంటికి సంబంధించిన రోగం నశిస్తుంది. ఇందు ఎటువంటి సందేహం లేదు.

మూలం గోక్షురకస్యైవ చర్విత్వా నీలలోహిత ।
దన్తకీటవ్యథా దగ్ధా సురాసురవిమర్దన ॥2॥

ఓ నీలలోహితా! ఓ సురాసుర విమర్దనా! గోక్షురం యొక్క వేర్లను (పల్లేరు) నమిలితే పళ్ళలోని క్రిములు నశిస్తాయి.

నారీ పుష్పాది లేపిత్వా గోక్షీరేణోపవాసతః ।
శ్వేతార్కస్య తు వై మూలం తస్యాస్తద్గుల్మశూలనుత్ ॥3॥

గుల్మం సాగినటువంటి స్త్రీరోగి ఆవుపాలతో తెల్లజిల్లేడు యొక్క వేరును నూరి, పలుచని ముద్దగా చేసి, తన యొక్క మర్మాంగమునకు బహిష్టుసమయమున మూడు రోజులు ఉపవాసం చేసి పూసుకొంటే గడ్డలకు సంబంధించిన నొప్పులు తగ్గిపోతాయి.

శ్వేతార్కపుష్పం విధినా గృహీతం పూర్వమన్త్రితమ్ ।
ఋతుశుద్ధా చ లలనా కటౌ బద్ధ్వా ప్రసూయతే ॥4॥

ముందుగా మన్త్రమును, చదివి తెల్లజిల్లేడు పువ్వును కోసి, మంగళస్నానమును (తలంటు) చేసిన పిమ్మట ముట్టు తరువాత రక్తస్రావం ఆగిన పిమ్మట తన యొక్క నడుముచుట్టు కట్టుకోవాలి. ఇట్లు చేయుటవలన ఆమె గర్భమును ధరించి సుఖంగా ప్రసవిస్తుంది.

హస్తబద్ధం పలాశస్య అపామార్గస్య వా హర ।
మూలం సర్వజ్వరహరం భూతప్రేతాదినుద్భవేత్ ॥5॥

ఓ హరా! మోదుగ వేరు లేక అపామార్గం (ఉత్తరేణి) యొక్క వేరు మణికట్టుచుట్టు కట్టిన అన్నిరకముల జ్వరములు తగ్గుతాయి. దెయ్యముల, భూతముల ప్రభావం వలన కలుగే దోషములు నశిస్తాయి.

పీతం వృశ్చికమూలఞ్చ పర్యుషితజలేన వై ।
సార్ధం వినాశయేద్దాహజ్వరఞ్చ పరమేశ్వర ॥6॥

ఓ పరమేశ్వర! వృశ్చికం (గలిజేరు, తేలు మణిచెట్టు) వేరును ఒక రాత్రి అంతా నీటియందుంచి త్రాగితే శరీరంలో మంట పుట్టుటను, జ్వరమును తగ్గిస్తుంది.

శిఖాయాశ్చైవ తద్‌బద్ధం భవేదైకాహికాదినుత్ ।
వాస్యోదకేన పీతం తత్సర్వవిషహరం భవేత్ ॥7॥

దానినే శిఖముడి చుట్టు కట్టినచో ఆగి ఆగి వచ్చే జ్వరం తగ్గుతుంది. వాస్య (అడ్డరసం) యొక్క కడుగుతో త్రాగిన అన్నిరకముల విషములు తొలగుతాయి.

యస్య లజ్జాలుకామూలం దీయతే చ స్వరేతసా ।
సార్ధం స వైరం సంయాతి పుమాన్ స్త్రీ వా న సంశయః ॥8॥

లజ్జాలుకం (మఱుగు దామర, అత్తపత్తి, తెల్లనిద్ర భంగి, ఝుల్లపుష్పం) దీని వేరును తన యొక్క వీర్యంలో నానబెట్టి దానిని స్త్రీకి గాని, పురుషునకుగాని ఇచ్చిన వారితో విరోధం సంభవిస్తుంది.

పిష్ట్వా గవ్యఘృతేనైవ పాఠామూలం పిబేత్తు యః ।
సర్వవిషం వినశ్యేత నాత్ర కార్యా విచారణా ॥9॥

పాఠ తీగె యొక్క వేర్లతో మందు దినుసుగా చేసి, దానిని ఆవు వెన్నతో కలిపి, త్రాగితే హానికరమైన విషప్రయోగములన్నియు నశిస్తాయి. ఈ విషయంలో ఎటువంటి సందేహం లేదు.

వాస్యోదకయుతం మూలం శిరీషస్య యథా తథా ।
రక్తచిత్రకమూలస్య రసస్య భరణాద్ధర ॥
కర్ణయోః కామలావ్యాధినాశః స్యాన్నాత్ర సంశయః ॥10॥

రక్తచిత్రకం (ఎర్ర ఆముదం) యొక్క వేరును రసం పిండి మరియు శిరీషం (దిరిసెన)ను, వాస్య (అడ్డరసం) నీటియందు కలిపి, చెవులలో నింపిన పచ్చకామెరలు మరియు ఇనుము లోపించుట వలన కలిగే జబ్బు తగ్గిపోతుంది.

శ్వేతకోకిలాక్షమూలం ఛాగీక్షీరేణ సంయుతమ్ ।
త్రిసప్తాహేన వై పీతం క్షయరోగం క్షయం నయేత్ ॥11॥

తెల్లకోకిలాక్ష వేరును (గొలిమిడి, రెల్లు, వెర్రిచెరుకు) మేకపాలతో వండి, మూడు దినములు క్రమంగా తీసికొనిన క్షయరోగం తగ్గిపోతుంది.

నారికేలస్య వై పుష్పం ఛాగక్షీరేణ సంయుతమ్ ।
పిబేచ్చ త్రివిధస్తస్య వాతరక్తో వినశ్యతి ॥12॥

కొబ్బరిపువ్వును మేకపాలతో కలిపి త్రాగితే మూడు రకముల వాత రక్తరోగములు నశిస్తాయి.

కుర్యాత్సుదర్శనామూలం మాల్యేన సుసమాహృతమ్ ।
కణ్ఠబద్ధం త్ర్యాహికాదిగ్రహభూతవినాశనమ్ ॥13॥

సుదర్శనం యొక్క వేర్లను దండగా గ్రుచ్చి, మెడలో వేసుకొంటే త్ర్యాహికమను విషజ్వరం తగ్గిపోతుంది. దోషములను కలుగచేయు గ్రహములను, భూతములను పారద్రోలుతుంది.

పుష్యే ధవలగుఞ్జాయా గృహీతం మూలముత్తమమ్ ।
ముఖే తు నిహితం రుద్ర హరేన్నానావిషం బహు ॥14॥

గురివింద యొక్క విశిష్టమైన వేళ్ళను ప్రోగుచేసి, చంద్రుడు పుష్యమీ నక్షత్రమున ప్రవేశించునపుడు తీసికొని, ఒక నెలరోజులు నోటియందు వుంచుకొంటే అనేక విధములైన విషములను హరిస్తుంది.

హస్తే బద్ధం కాణ్డయుక్తం కణ్ఠే బద్ధం గ్రహాదిహృత్ ।
కృష్ణాయాం తు చతుర్దశ్యాం కటిబద్ధం సమాహృతమ్ ॥
సింహాది శ్వాపదాద్భీతిం హరేచ్చ నీలలోహిత ॥15॥

ఓ నీలలోహితా! శివా! ఈ వేరునే కొమ్మలతో మణికట్టుకుగాని, మెడ చుట్టుగాని కట్టిన దుష్టగ్రహముల ప్రభావం తగ్గుతుంది. వీటిని పీకి కృష్ణపక్ష పదునాలుగవ రోజున నడుముచుట్టు (చతుర్దశినాడు) కట్టిన సింహం మరియు ఇతర జంతువుల నుండి భయం లేకుండా చేస్తుంది.

విష్ణుక్రాంతామూలమీశ కర్ణబద్ధన్తు ధారయేత్ ।
పట్టసూత్రేణ భూతేశ! మకరాదిభయం న వై ॥16॥

ఓ భూతేశ! విష్ణుక్రాంతం యొక్క వేరును చెవుల చుట్టు ఒక పట్టుదారంతో కట్టిన మొసళ్ళ వలన భయమును పోగొడుతుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే వివిధరోగ చికిత్సా కథనం నామ ఏకోననవత్యధికశతతమోఽధ్యాయః ॥189॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు వివిధరోగ చికిత్స అనే పేరుగల నూట ఎనబైతొమ్మిదవ అధ్యాయం సమాప్తం.



నవత్యధికశతతమో౽ధ్యాయః – నూటతొంబైయవ అధ్యాయం
వివిధరోగ చికిత్సా విధానం – వివిధరోగ చికిత్స

హరిరువాచ – శ్రీమహావిష్ణువు పలికాడు.

అపరాజితాయా మూలఞ్చ గోమూత్రేణ సమన్వితమ్ ।
పీతఞ్చాపి హరత్యేవ గణ్డమాలాం న సంశయః ॥1॥

అపరాజిత (వావిలి, విష్ణుక్రాంత) యొక్క వేరును నూరి గోమూత్రం కలిపి త్రాగితే గొంతుపుండు తగ్గును. ఇందులో ఏ మాత్రం సందేహం లేదు.

అథేన్ద్రవారుణీ మూలం విధినా పీతమీశ్వర ।
జిఙ్గిణ్యా రసకం రుద్ర శూకశిమ్బ్యా సమన్వితమ్ ॥
శీతోదకఞ్చ తన్నస్యో బాహుగ్రీవావ్యథాం హరేత్ ॥2॥

ఇంద్రవారుణి యొక్క వేరును (ఏటిపుచ్చ, పాపర) కషాయంగా చేసి, క్రమంగా తీసికొనిన లేక జిఙ్గిని (మంజిష్ఠ) దీనిని శూకశింబి (దూలగొండి), ధాన్యం మరియు చల్లని నీరు కలిపి, పలుచని ముద్దగా చేసి, నశ్యంగా తీసికొనిన భుజములు లేక మెడయందలి అన్ని రకముల నొప్పులు తగ్గిపోవును.

మాహిషం నవనీతఞ్చ అశ్వగన్ధా చ పిప్పలీ ।
వచా కుష్ఠద్వయం లేపో లిఙ్గస్రోతః స్తనార్తిహృత్ ॥3॥

అశ్వగంధ, పిప్పలి, మరియు రెండు వనమూలికలు మరియు కోష్ఠువు – వీటినన్నింటిని పలుచని ముద్దగా గేదె వెన్నతో నూరి, దీనిని లింగమునకు లేక గుండెకు పూస్తే లింగము, గుండె ప్రాంతపు నాళములలో నొప్పితగ్గును.

కుష్ఠనాగబలాచూర్ణం నవనీత సమన్వితమ్ ।
తల్లేపో యువతీనాఞ్చ కుర్యాన్మనోహరం స్తనమ్ ॥4॥

పొడిగా చేయబడిన కోష్ఠువు మరియు నాగబల (ఎర్రాముదం చెట్టు, జిబిలిక) వీటిని వెన్నతో పలుచని ముద్దగా చేసి, యువతులు తమ యొక్క వక్షోజములపై (పాలిండ్లు) పూసుకొంటే అవి మంచి ఆకర్షణీయమైన ఆకారంలో తయారగును.

ఇన్ద్రవారుణికామూలం యస్య నామ్నా సుదూరతః ।
నిక్షిప్యతే సముత్పాట్య తస్య ప్లీహా వినశ్యతి ॥5॥

ఇంద్రావారుణిక (ఏటిపుచ్చ, పాపర) యొక్క వేరును మొదలు కంట పీకి, గుల్మసంబంధమైన వ్యాధితో బాధపడురోగి పేరును గట్టిగా చప్పట్లు కొడుతూ అరచి, ఆ వేరును చాలా దూరంగా విసరి వేయాలి. అతడు ఆ రోగం నుండి ఉపశమనం పొందుతాడు.

పునర్నవాయాః శుక్లాయా మూలం తణ్డులవారిణా ।
పీతం విద్రధినుత్స్యాచ్చ నాత్ర కార్యా విచారణా ॥6॥

తెల్లగలిజేరు (పునర్నవ) యొక్క వేరును బియ్యం కడుగు కుడితి యందుంచి, త్రాగితే పుండ్లు, చీము కురుపులు తగ్గుతాయి. ఇందు ఎటువంటి సందేహం లేదు.

కదలీపత్రక్షారం తు పానీయేన ప్రసాధితమ్ ।
తస్యాదనాద్వినశ్యంతి ఉదరవ్యాధయోఽఖిలాః ॥7॥

అరటి ఆకులను తగులబెట్టి, ఆ బూడిదను నీటితో మరగకాచి, త్రాగితే అన్నిరకముల జలోదరములు, మహోదరములు ఇతర ఉదరరోగములు నశిస్తాయి.

కదల్యా మూలమాదాయ గుడాజ్యేన సమన్వితమ్ ।
అగ్నినా సాధితం జగ్ధముదరస్థక్రిమీన్ హరేత్ ॥8॥

కదలి యొక్క(అరటి) వేర్లకు వెన్న, బెల్లం కలిపి వండి, మ్రింగితే కడుపులో నున్న నులిపురుగులు నశిస్తాయి.

నిత్యం నిమ్బదలానాఞ్చ చూర్ణమామలకస్య చ ।
ప్రత్యూషే భక్షయేచ్చైవ తస్య కుష్ఠం వినశ్యతి ॥9॥

పొడిగా చేయబడిన వేప ఆకులు మరియు ఉసిరి, ఉదయముననే ప్రతిదినమూ తీసికొంటే కుష్ఠు మరియు అటువంటి చర్మసంబంధమైన రోగములు నశిస్తాయి.

హరీతకీ విడఙ్గఞ్చ హరిద్రా సితసర్షపాః ।
సోమరాజస్య మూలాని కరంజస్య చ సైంధవమ్ ॥
గోమూత్రపిష్టాన్యేతాని కుష్ఠరోగహరాణి వై ॥10॥

కరకం, వాయువిడంగం, పసుపు, తెల్లఆవాలు, సోమరాజి (నల్లజీలకర్ర, తిప్పతీగె) యొక్క వేర్లు కరఞ్జం (గుంటకలగర, కానుగురి, పులిగోరు చెట్టు) వేర్లు మరియు సైంధవ లవణం వీటిని ఆవు మూత్రంతో పలుచని పిండిగా నూరి, తీసికొనిన కుష్ఠురోగం హరిస్తుంది.

ఏకశ్చ త్రిఫలాభాగస్తథా భాగద్వయం శివ ।
సోమరాజస్య బీజానాం జగ్ధం పథ్యేన దద్రునుత్ ॥11॥

ఒక భాగం త్రిఫల మరియు రెండు భాగములు నల్లజీలకర్ర విత్తనములు (గింజలు) నియమిత ఆహారమును పాటిస్తూ లోపలికి తీసికొంటే ఓ శివా! తామర మొదలగు వ్యాధులు తగ్గుతాయి.

అమ్లతక్రం సగోమూత్రం క్వథితం లవణాన్వితమ్ ।
కాంస్యఘృష్టం ఖరం లేపాత్కుష్ఠరోగవినాశనమ్ ॥12॥

ఆవు మూత్రంతో పులిసిన మజ్జిగ కలిపి ఒక కంచుపాత్రలో మరగకాచి, దానిని దట్టంగా పూసిన కుష్ఠరోగం పోతుంది.

హరిద్రా హరితాలఞ్చ దూర్వాగోమూత్రసైన్ధవమ్ ।
అయం లేపో హన్తి దద్రుం పామామేవ గరం తథా ॥13॥

పసుపు, హరితాలం (హరిదళం), దూర్వ (గరికె) మరియు రాతిఉప్పు వీటినన్నింటిని ఆవు మూత్రము నందు నూరి, పలుచని ముద్దగా చేసి, పూసిన తామరరోగం, గజ్జి మరియు చర్మమునకు సంబంధించిన రోగములు నశిస్తాయి.

సోమరాజస్య బీజాని నవనీతయుతాని చ ।
మధునాస్వాదితాని స్యుః శుక్లకుష్ఠహరాణి వై ॥
తక్రాన్నపానతో రుద్ర నాత్ర కార్యా విచారణా ॥14॥

సోమరాజి (నల్లజీలకర్ర, తిప్పతీగె) విత్తనములను వెన్న, తేనెలలో పలుచని పిండిగా రుబ్బి, పూసుకొనిన తెల్లకుష్ఠరోగం నశిస్తుంది. ఓ రుద్రా! అనుపానంగా (ఆహారంతో పాటు) మజ్జిగను ఎక్కువ సార్లు తీసికోవాలి. ఈ విషయంలో ఎటువంటి సందేహం లేదు.

శ్వేతాపరాజితామూలం వర్తితం చాస్య వారిణా ।
తల్లేపో రుద్ర మాసేన శుక్లకుష్ఠవినాశనః ॥15॥

తెల్ల విష్ణుక్రాంతపు వేరును దాని యొక్క కడుగులోనే మాటిమాటికి కడిగి శుభ్రం చేసి, నోటికి పూసిన ఓ రుద్రా! తెల్ల కుష్ఠరోగమును తగ్గిస్తుంది.

మాహిషం నవనీతఞ్చ సిన్దూరం చ మరీచకమ్ ।
పామా విలేపనాన్నశ్యేద్ దుర్నామా వృషభధ్వజ ॥16॥

గేదె వెన్న, సిందూరం మరియు మిరియాలు వీటిని నూరి, పలుచని ముద్దగా చేసి, పూసిన గజ్జి, మూలశంక ఓ శివా! అన్నియు వెంటనే తగ్గిపోతాయి.

విశుష్కగామ్భారీమూలం పక్వం క్షీరేణ సంయుతమ్ ।
భక్షితం శుక్లపిత్తస్య వినాశకరమీశ్వర ॥17॥

ఓ ఈశ్వరా! ఎండిన గమ్భారి (పెగ్గుమ్మడు, చల్లగుమ్మడు), వేర్లను వండి, పాలతో తీసికొనిన శుక్లపిత్తమును హరిస్తుంది.

మూలకస్య చ బీజాని అపామార్గరసేన వై ।
పిష్టాని తేన లేపేన శిధ్మికా రుద్ర నశ్యతి ॥18॥

ముల్లంగియొక్క విత్తనములను విష్ణుక్రాంతం యొక్క రసంతో కలిపి, శరీరంపై పూసిన ఓ రుద్రా! సిహ్నికం (శిహ్నికా) పొడలు, సిబ్బెం నశిస్తాయి.

కదలీక్షారసంయుక్తా హరిద్రా శిధ్మకాపహా ।
రమ్భాపామార్గయోః క్షార ఐరణ్డేన విమిశ్రితః ॥
తదభ్యఙ్గాన్మహాదేవ సద్యః సిధ్మ వినశ్యతి ॥19॥

అరటి బూడిదను పసుపుతో కలిపి రాసిన పొడలు తగ్గుతాయి. రంభ (అరటి) మరియు విష్ణుక్రాంతముల బూడిదను కలిపి, ఆముదంతో వంటికి పూసుకొంటే ఓ మహాదేవా! కురుపుపై ఎండిన పొక్కులను వెంటనే తొలగిస్తుంది.

కుష్మాణ్డలతాక్షారశ్చ సగోమూత్రశ్చ తత్త్వతః ।
జలపిష్టా హరిద్రా చ సిద్ధా మన్దానలేన హి ॥20॥

మాహిషేణ పురీషేణ వేష్టితా వృషభధ్వజ ।
అస్యా ఉద్వర్తనం కుర్యాదఙ్గసౌష్ఠవమీశ్వర ॥21॥

గుమ్మిడి తీగను కాల్చి, బూడిద చేసి, ఆవు మూత్రమును, పసుపును నీటితో కలిపి తక్కువ మంటలో గేదెపేడతో చేయబడిన పాత్రలో వుంచి, వండాలి. ఈ మిశ్రమం యొక్క నూనెను వంటికి రాసుకొంటే శరీరం (అవయములు) మంచి ఆకృతిని పొంది, అందంగా వుంటుంది.

తిలసర్షపసంయుక్తం హరిద్రాద్వయకుష్ఠకమ్ ।
తేనోద్వర్తితదేహః స్యాద్దుర్గన్ధః సురభిః పుమాన్ ॥22॥

నువ్వుల గింజలు, ఆవాలు, రెండు రకముల పసుపు మరియు కుష్ఠక (కోష్ఠువు) వీటి యొక్క మిశ్రమమును తైలంగా చేసి వంటికి మర్దనా చేస్తే (రుద్దితే) శరీరమునందలి దుర్గంధం (చెడువాసన) పోయి ఘుమఘుమలుగా మంచి వాసన వెదజల్లుతుంది.

మనోహరశ్చానుదినం దూర్వాణాం కాకజఙ్ఘయా ।
అర్జునస్య తు పుష్పాణి జంబూపత్రయుతాని చ ॥
సలోధ్రాణి చ తల్లేపో దేహదుర్గన్ధతాం హరేత్ ॥23॥

గరికె మరియు కాకజఙ్ఘ (గురువెంద, వెలమసంధి) ఈ రెండు ఒకే విధంగా అందమును రోజురోజుకు వృద్ధిపరుస్తుంది. అర్జున (మద్ది) వృక్షం యొక్క పూలు, నేరేడు ఆకులు, మరియు లోధ్ర (ఇప్ప, లొద్దుగ, రెడ్డివారి నానంబ్రాలు) వీటినన్నింటిని నూరి, పలుచని ముద్దగా చేసి, వంటికి రాసుకొంటే చెడువాసన పోతుంది.

యుక్తం లోధ్రభవైర్నైరైశ్చూర్ణస్తు కనకస్య చ ।
తేనోద్వర్తితదేహస్య న స్యాద్ గ్రీష్మప్రబాధకమ్ ॥24॥

తన శరీరమునంతను ఇప్పనీరుతోను (లోధ్ర) మరియు కనకపు చూర్ణం (ఉమ్మెత్త, పచ్చగోరింట, కశివెంద, బంగారం)తో వంటికి రుద్దుకున్నచో ఎండాకాలపు తాపం వుండదు.

దుగ్ధేనోషసి సేకశ్చ ఘర్మదోషశ్చ నశ్యతి ।
కాకజఙ్ఘోద్వర్తనం తు అఙ్గరాగకరం భవేత్ ॥25॥

పాలతో కలిపి జల్లుకొనినచో వేడిమి వలన కలుగు దోషములు పోతాయి. కాకజఙ్ఘ యొక్క (గురువెంద, వెలమసంధి) తైలం చాలా మంచి సుగంధద్రవ్యం. శరీరమును పూసుకొనుటకు మంచి పూతగా పనిచేస్తుంది.

యష్టీమధుశర్కరా చ వాసకస్య రసో మధు ।
ఏతత్పీతం రక్తపిత్తకామలాపాణ్డురోగనుత్ ॥26॥

యష్టిమధువు (అతిమధురం), వాసకం (అడ్డరసం, పిన్నరేగడి, దూలగొండి) రసం, పంచదార కలిపి, తేనెతో ఆ కషాయమును తీసికొంటే రక్తపిత్తం, శరీరమున, ఇనుము తగ్గుట వలన వచ్చే జబ్బు (పచ్చకామెరలు) తొలగుతాయి.

రక్తపిత్తం హరేత్పీతో వాసకస్య రసో మధు ।
ప్రాతః కాలే తోయపానాత్పీనసం దారుణం హరేత్ ॥27॥

అడ్డరసం ఒక దానినే తేనెతో తీసికొనిన రక్తపిత్తం హరిస్తుంది. ఉదయముననే చల్లటినీటితో తీసికొనిన పడిసెం, దగ్గు తీవ్రంగా వున్ననూ తగ్గిపోతాయి.

విభీతకస్య వై చూర్ణం పిప్పల్యాః సైన్ధవస్య చ ।
పీతం సకాఞ్జికం హన్తి స్వరభేదం మహేశ్వర ॥28॥

ఓ మహేశ్వరా! పొడిగా చేయబడిన విభీతకం (తానికాయ), పిప్పలి, మరియు సైన్ధవం వీటినన్నింటిని పుల్లని గంజితో తీసికొనిన గొంతు గరగర తగ్గుతుంది.

చూర్ణమామలకం సేవ్యం పీతం గవ్యపయోఽన్వితమ్ ।
మనఃశిలా బలామూలం కోలపర్ణఇ్చ గుగ్గులుః ॥29॥

జాతిపత్రం కోలపత్రం తథా చైవ మనఃశిలా ।
ఏభిశ్చైవ కృతా వర్తిర్బదర్యగ్నౌ మహేశ్వర ॥
ధూమపానం కాసహరం నాత్ర కార్యా విచారణా ॥30॥

పొడిగా చేయబడిన ఉసిరి, మణిశిల, బల (జటామాసి), కోల ఆకులు (రేగు) మరియు గుగ్గులం వీటినన్నింటిని ఆవుపాలలో కలిపి, కషాయం చేసి, ఉబ్బసంతో బాధపడు రోగి తీసికోవాలి. రేగు మంట పైవచ్చు పొగను జాజి ఆకులు, రేగి ఆకులు, మణిశిల వీటితో తయారుచేసిన మంటపై పొగను పీల్చితే ఉబ్బసం తగ్గుతుంది.

త్రిఫలాపిప్పలీచూర్ణం భక్షితం మధునా యుతమ్ ।
భోజనాదౌ హి సమధు పిపాసాజ్వరితం హరేత్ ॥31॥

పొడిగా చేయబడిన త్రిఫల, మరియు పిప్పలి వీటిని అన్నం తినకముందు తేనెతో తీసికొంటే దాహం, జ్వరముల నుండి ఉపశమనం కలుగుతుంది.

బిల్వమూలఞ్చ సమధు గుడూచీక్వథితం జలమ్ ।
పీతం హరేచ్చ త్రివిధం ఛర్ది నైవాత్ర సంశయః ॥
పీతా దూర్వా ఛర్దినుత్స్యాత్పిష్ట్వా తణ్డులవారిణా ॥32॥

మారేడువేరు, తిప్పవేరు, వీటిని కషాయంగా చేసి, తేనెతో త్రాగిన మూడు రకములయిన డోకులు సందేహం లేకుండా తగ్గిపోతాయి. గరికెను పలుచని ముద్దగా కుడితి (బియ్యం కడుగునీరు)లో రుబ్బి తీసికొంటే డోకులు తగ్గుతాయి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే వివిధరోగచికిత్సా విధానం నామ నవత్యధికశతతమోఽధ్యాయః ॥190॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు వివిధరోగ చికిత్స అనే పేరుగల నూటతొంబైయవ అధ్యాయం సమాప్తం.



ఏకనవత్యధికశతతమోఽధ్యాయః – నూట తొంబైఒకటవ అధ్యాయం

విషచికిత్సావిధానం – విషచికిత్స

హరిరువాచ – శ్రీమహావిష్ణువు పలికాడు.

పునర్నవాయా మూలఞ్చ శ్వేతం పుష్యే సమాహృతమ్ ।
వారిపీతం తస్య పార్శ్వే భవనేషు న పన్నగాః ॥1॥

తెల్లపునర్నవ (తెల్లగలిజేరు) యొక్క వేర్లను చంద్రుడు పుష్యమి నక్షత్రమునందు ప్రవేశించిననాడు నానబెట్టి ఆ నీటితో త్రాగిన అతని దగ్గరకుగాని అతని ఇంటిలో ఉపద్రవం తెచ్చిపెట్టుటకుగాని పాములు రావు.

తార్క్ష్యమూర్తిం వహేద్యో వై భల్లూకదన్తనిర్మితామ్ ।
స పన్నగైర్న దశ్యేత యావజ్జీవం వృషధ్వజ ॥2॥

ఓ వృషధ్వజా! ఎవరైతే గరుడుని యొక్క మూర్తిని తాయత్తుగా ధరిస్తారో ఎలుగుబంటి యొక్క దంతంతో చేయబడిన గరుడ విగ్రహమును (ఎవరు) ధరిస్తారో వారికి పాము కాటువలన భయం వుండదు.

పిబేచ్ఛాల్మలీమూలం యః పుష్యర్క్షే రుద్ర వారిణా ।
తస్మిన్నపాస్తదశనా నాగాః స్యుర్నాత్ర సంశయః ॥3॥

ఓ రుద్రా! శాల్మలీ (బూరుగు) యొక్క వేరును నీటితో కషాయంగా చేసి త్రాగిన వ్యక్తి జోలికి పాములు వెళ్ళలేవు. ఆ పాములయొక్క కోరలు అతని యందు పనిచేయవు. వాటి శక్తి తగ్గిపోతుంది.

పుష్యే లజ్జాలుకామూలే హస్తబద్ధే తు పన్నగాన్ ।
గృహ్ణీయాల్లేపతో వాపి నాత్ర కార్యా విచారణా ॥4॥

లజ్జాలుక యొక్క (మణుగుదామర) యొక్క వేరును చంద్రుడు పుష్యమి నక్షత్రమున ప్రవేశించినపుడు పీకి, మణికట్టుచుట్టు కట్టుకొనినను లేక దానిని పలుచని పిండిగా నూరి, ఒంటినిండా పూసుకొనినా అతడు పామును ఎటువంటి శుద్ధిలేకుండా పట్టుకోగలడు. దీని యందు ఎటువంటి సందేహం లేదు.

పుష్యే శ్వేతార్కమూలం తు పీతం శీతేన వారిణా ।
నశ్యేత దంశకవిషం కరవీరాదిజం విషమ్ ॥5॥

తెల్లజిల్లేడు వేరును పీకి, శుభప్రదమైన పుష్యమీ నక్షత్రమునందు చల్లని నీటితో త్రాగితే పురుగులు కుట్టిన లేక ఆయుధములు (ఖడ్గం) కోసిననూ లేక గాయం కుళ్ళిననూ తగ్గిపోతుంది.

మహాకాలస్య వై మూలం పిష్టం తత్కాఞ్జికేన వై ।
హోద్రాణాం దుణ్డుభానాఞ్చ తల్లేపో హరతే విషమ్ ॥6॥

మహాకాలమను మూలికయొక్క (దుష్టిపాల, ఎఱ్ఱయేటిపుచ్చ) వేరును నూరి, పలుచని పిండిగా చేసి పుల్లని గంజితో కలిపి త్రాగినా వోఁద్ర యొక్కయు దుణ్డుభముల (అనేకరకముల నీటి పాములు) యొక్కయు విషమును హరిస్తుంది.

తణ్డులీయకమూలఞ్చ పిష్టం తణ్డులవారిణా ।
ఘృతేన సహ పీతం తు హరేత్సర్వవిషాణి చ ॥7॥

తణ్డులీయకం వేర్లను (చిర్రికూర, వాయువిడంగాలు) బియ్యపు కుడితియందు నానబెట్టి, పలుచని ముద్దగా చేసి, స్వచ్ఛమైన వెన్నతో తీసికొనిన అన్నిరకముల విషములు తొలగిపోతాయి.

నీలీలజ్జాలుకామూలం పిష్టం తణ్డులవారిణా ।
పీత్వా తదంశకవిషం నశ్యేదేకైర్న చోభయోః ॥8॥

నీలి (నల్లనీలి, నల్లగోరింట, లత్తుక) లేక లజ్జాలుకం (మణుగు దామర) వీటితో ఒక దాని వేర్లను పలుచని ముద్దగా నూరి, బియ్యము కడుగు నీటియందు (కుడితి) నూరి, ముద్దగా చేసి, త్రాగితే పురుగులు కుట్టుట వలన కలిగిన విషమును హరిస్తుంది.

కూష్మాణ్డకస్య స్వరసః సగుడః సహ శర్కరః ।
పీతః సదుగ్ధో నాశః స్యాద్దంశకస్య విషస్య వై ॥9॥

కూష్మాణ్డం (గుమ్మడి) యొక్క రసమును బెల్లం లేక పంచదారతో కలిపి, పాలతో తీసికొనిన పురుగులు కుట్టుట వలన కలిగిన విషమునకు మంచి విరుగుడుగా పనిచేస్తుంది.

తథా కోద్రవమూలస్య మోహస్య హర ఏవ చ ।
యష్టీమధుసమాయుక్తా తథా పీతా చ శర్కరా ॥10॥

సదుగ్ధా చ త్రిరాత్రేణ మూషవిషహరా భవేత్ ।
చుల్లకత్రయపానాచ్చ వారిణః శీతలస్య వై ॥11॥

తామ్బూలదగ్ధముఖస్య లాలాస్రావో వినశ్యతి ।
ఘృతం సశర్కరం పీత్వా మద్యపానమదో న వై ॥12॥

కోద్రవం (ఆళ్ళు) యొక్క వేర్లను రసంగా చేసి, అట్లే తీసికొనిన స్పృహ కొల్పోవుట తగ్గుతుంది. యష్టిమధుకమును పంచదార, పాలు కలిపి తీసికొనిన మూడు రోజులలో ఎలుక విషం కూడా దిగిపోతుంది. తాంబూలము వేసికొన్నపుడు సున్నం ఎక్కువై నోరు పొక్కితే చల్లని నీటిని నోటి నిండా వుంచుకొని మూడు సార్లు త్రాగాలి. నోటిలో చొంగకారుట తగ్గిపోతుంది. నెయ్యి, పంచదార కలిపి తీసికొనిన మత్తు (మద్యం సేవించుట వలన) మైకం ఆగిపోతుంది.

కృష్ణాఙ్కోటస్య మూలేన పీతం సుక్వథితం జలమ్ ।
తతో నశ్యేద్ గరవిషం త్రిరాత్రేణ మహేశ్వర ॥13॥

ఓ మహేశ్వరా! నల్ల అఙ్కోటం వేర్లను (అఙ్కోల, ఊడుగు) మరగకాచిన నీళ్ళయందుంచి త్రాగితే జీర్ణంగాని విషపదార్థములను మూడు రోజులలో నశింపచేస్తుంది.

ఉష్ణం గవ్యఘృతఞ్చైవ సైన్ధవేన సమన్వితమ్ ।
నాశయేత్తం మహాదేవ వేదనం వృశ్చికోద్భవమ్ ॥14॥

ఓ మహాదేవా! అప్పుడే తయారు చేసిన ఆవు వెన్న వేడి నెయ్యి సైంధవ లవణంతో కలిపి తీసికొనిన తేలు కుట్టుట వలన కలిగిన నొప్పి తగ్గుతుంది.

కుసుమ్భం కుఙ్కుమఞ్చైవ హరితాలం మనఃశిలా ।
కరఞ్జం పిషితం చైవ అర్కమూలఞ్చ శఙ్కర ॥15॥

విషం నృణాం వినశ్యేత ఏతేషాం భక్షణాచ్ఛివ ।
దీపతైలప్రదానాచ్చ దంశైరాకీటజైః శివ ॥
ఖర్జూరకవిషం నశ్యేత్తదా వై నాత్ర సంశయః ॥16॥

ఓ శివా! కుసుంభం (కుంకుమ, కుసుమపువ్వు), కుంకుమ, హరితాలం (హరిదళం, కుంకుమపువ్వు), మణిశిల కరఞ్జం (గుంటకలగర) మరియు మెత్తగా నూరిన జిల్లేడు వేరు వీటి మిశ్రమమును తీసికొనిన (మ్రింగిన) మనిషి కొరుకుట వలన ఎక్కిన విషం తొలగిపోతుంది. ఓ శంకరా! నూనె దీపం నుండి బయటకు తీసిన నూనెను పూయుటవలన పురుగుల విషం మరియు తేలు కుట్టుట వలన వచ్చిన విషం తొలగుతుంది. ఈ విషయమునందు ఎటువంటి సందేహం లేదు.

దంశస్థానం వృశ్చికస్య శుణ్ఠీతగరపాదికా ।
నశ్యేన్మధుమక్షికాయా ఏతేషాం లేపతో విషమ్ ॥17॥

తేలు కుట్టిన చోటున శొంఠి మరియు తగరపాదికం (గ్రంథి తగరం, మంగచెట్టు, నందివర్ధనపుచెట్టు) మొక్క పలుచని ముద్దగా చేసి పూయాలి. వీటిని పూసిన తేనెటీగ కుట్టిన చోట (తేలు కొండి) విషమును హరిస్తుంది.

శతపుష్పా సైన్ధవఞ్చ సాజ్యం వా తేన లేపయేత్ ।
శిరీషస్య తు బీజం వై సిద్ధం క్షీరేణ ఘర్షితమ్ ॥18॥

తల్లేపేన మహాదేవ నశ్యేత్కుక్కురజం విషమ్ ।
జ్వలితాగ్నిర్వారిసేకీ తథా దర్దురజం విషమ్ ॥19॥

పై విషయమున శతపుష్ప (నాగముస్తెలు, సదాప, గన్నేరు, సోపు) రాతిఉప్పు మరియు వెన్న మంచి గుణమునిస్తుంది. ఓ మహాదేవా! శిరీషం (దిరిసెన) విత్తనములను నూరి, పలుచని ముద్దగా చేసి, పాలతో వండి,

దానిని పూసుకొనిన కుక్క కాటువలన వచ్చిన విషమును పోగొట్టుతుంది. కప్పకాటును కాటువేసిన చోట కాల్చి, దానిమీద నీరు పోసిన తగ్గుతుంది.

ధుత్తూరకరసం మిశ్రం క్షీరాజ్యగుడపానతః ।
మూలం విషం వినశ్యేత శశాఙ్కకృతశేఖర ॥20॥

ఓ చంద్రశేఖరా! ధుత్తూరకం (ఉమ్మెత్త) రసమును పాలు, వెన్న బెల్లంలతో కలిపి త్రాగితే ఎలుక విషం హరిస్తుంది.

వటనిమ్బశమీనాఞ్చ వల్కలైః క్వథితం జలమ్ ।
తత్సేకాన్ముఖదన్తానాం నశ్యేద్వై విషవేదనా ॥21॥

మఱ్ఱి, వేప, జువ్వి బెరడును తీసి, నీటితో మరగకాచి ఆ నీటితో పుక్కిలించి, ఉమ్మి వేసిన నోటి యందు, పళ్ళ యందు విషపదార్థములు తొలగుతాయి. పంటి బాధ తగ్గుతుంది.

లేపనాద్దేవదారోశ్చ గైరికస్య చ లేపనాత్ ।
నాగేశ్వరో హరిద్రే ద్వే తథా మఞ్జిష్ఠికా హర! ॥
ఏభిర్లేపాద్వినశ్యేత లూతావిషముమాపతే ॥22॥

ఓ ఉమాపతీ! దేవదారు మరియు గైరిక (శిలాజిత్తు, జేగురురాలు, పెనువేము, బంగారం) లేక నాగేశ్వరం (రెండు రకముల పసుపు), మరియు మంజిష్ఠిక వీటి మిశ్రమమును పూసిన సాలెపురుగు విషం హరిస్తుంది.

కరంజయ తు బీజాని వరుణచ్ఛదమేవ చ ।
తిలాశ్చ సర్షపా హన్యుర్విషం వై నాత్ర సంశయః ॥23॥

కరఞ్జన విత్తనములు (గుంటకలగర, పులిగోరు, కానుగు), వారుణ (నేలసిరి, పత్తి, దంతి, గరికె), నువ్వులు మరియు ఆవాలు వీటి మిశ్రమము విషమును హరిస్తుంది. ఇందులో ఎటువంటి సందేహం లేదు.

ఘృతకుమారీపత్రం వై దత్తం సలవణం హర ।
తురఙ్గమశరీరాణాం కణ్డుర్నశ్యేద్దశాహతః ॥24॥

ఓ హరా! గుఱ్ఱం యొక్క దురదను కుమారి ఆకుల (ముల్లు గోరింట, కలబంద, తిప్పతీగ) ను పలుచని పిండిగా చేసి, వెన్న మరియు ఉప్పుతో కలిపి పూస్తే గుఱ్ఱం యొక్క దురద పదిరోజులలో తగ్గిపోతుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే విషచికిత్సావిధానం నామ ఏకనవత్యధికశతతమోఽధ్యాయః ॥191॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు విషచికిత్స అనే పేరుగల నూటతొంబై ఒకటవ అధ్యాయం సమాప్తం.

ద్వినవత్యధికశతతమోఽధ్యాయః – నూట తొంబైరెండవ అధ్యాయం
వివిధచికిత్సావిధానమ్ – వివిధచికిత్సలు

హరిరువాచ – శ్రీమహావిష్ణువు పలికాడు.

చిత్రకస్యాష్టభాగాశ్చ శూరణస్య చ షోడశ ।
శుణ్ఠ్యాశ్చత్వారో భాగాశ్చ మరీచానాం ద్వయం తథా ॥1॥

త్రితయం పిప్పలీమూలం విడఙ్గానాం చతుష్టయమ్ ।
అష్టౌ ముశలికాభాగాస్త్రిఫలాయాశ్చతుష్టయమ్ ॥2॥

ద్విగుణేన గుడేనైషాం మోదకాని హి కారయేత్ ।
తద్భక్షణమజీర్ణం హి పాణ్డురోగఞ్చ కామలమ్ ॥
అతిసారాణి మన్దాగ్నిం ప్లీహాఞ్చైవ నివారయేత్ ॥3॥

ఎనిమిది భాగములు చిత్రకం (ఆముదము, నెల్లి, కందగడ్డ, అశోక), పదహారు భాగములు శూరణం (కందదుంప), నాలుగు భాగములు శొంఠి, రెండు భాగములు మిరియములు, మూడుభాగములు పిప్పిలి వేర్లు, నాలుగు భాగములు విడంగం, ఎనిమిది భాగములు ముశలిక (నేలతాడి) మరియు నాలుగు భాగములు త్రిఫల తీసికోవాలి. వీటన్నింటికి రెట్టింపు బెల్లం తీసికొని వీటిని లడ్డులుగా తయారుచేయాలి. ఇది ఆకలి నశించుటను, పచ్చకామెరలు, ఇనుము తగ్గుట వలన కలుగు రక్తహీనత అతిసారం, అజీర్ణం, గుల్మం సాగుట మొదలగు రోగములను తగ్గిస్తుంది.

బిల్వాగ్నిమన్థశ్యోనాకపాటలాపారిభద్రకమ్ ।
ప్రసారణ్యశ్వగన్ధా చ బృహతీ కణ్టకారికా ॥4॥

బలాచాతిబలా రాస్నా శ్వదంష్ట్రా చ పునర్నవా ।
ఏరండః శారికా పర్ణీ గుడూచీ కపికచ్ఛుకా ॥5॥

ఏషాం దశపలాన్భాగాన్ క్వాథయేత్సలిలేఽమలే ।
తేన పాదావశేషేణ తైలపాత్రే విపాచయేత్ ॥6॥

ఆజం వా యది వా గవ్యం క్షీరం దత్త్వా చతుర్గుణమ్ ।
శతావరీ సైన్ధవఞ్చ తైలతుల్యం ప్రదాపయేత్ ॥7॥

ఒక్కొక్కటి పది పలముల పరిమాణముండునట్లు ఈ క్రింది మూలికలను తీసుకొనవలెను. అవి బిల్వం (మారేడు), అగ్నిమంథ (నెల్లి, తక్కలి), శ్యోనాకం (దుండిగం), పాటల (కలిగొట్టుపువ్వు, సహదేవి), పారిభద్రకం (దేవదారు వృక్షం, వేపచెట్టు, మునగచెట్టు), ప్రసారిణి (గొంతెమ గోరు చెట్టు) అశ్వగన్ధ, బృహతి, కణ్టకారిక (వాకుడు, తెల్లవాకుడు, బూరుగు, కాంద్రేగు), బల (జటామాంసి), అతిబల (పెద్దముత్తవ), రాస్న (సర్పాక్షి చెట్టు),

శ్వదంష్ట్ర (పల్లేరు), పునర్నవ (తెల్లగలిజేరు), ఏరండ (ఆముదం), శారిక(వా) (దూలగొండి, సుగంధి), పర్ణి (కచోరం, జ్యోతిష్మతి, రేల, మోదుగ), గుడూచి (తిప్పతీగె) మరియు కపికచ్ఛుకం (దూలగోవెల, పర్పటి). వీటినన్నింటిని పరిశుభ్రమైన నీటిలో మరగకాచాలి. నాలుగవ వంతు వరకు ఇగిరిన తరువాత నూనెలో ఒక పాత్రలో మరల వండాలి. దీనికి నాలుగు రెట్లు ఆవు పాలు గాని, మేకపాలు గాని కలిపి దీనికి సమానంగా శతావరి (పిల్లిపీచర), రాతిఉప్పు కలపాలి.

ద్రవ్యాణి యాని పేష్యాణి తాని వక్ష్యామి తచ్ఛృణు ।
శతపుష్పా దేవదారు బలా పర్ణో వచాగురు ॥8॥

కుష్ఠం మాంసీ సైన్ధవఞ్చ పలమేకం పునర్నవా ।
పానే నస్యే తథాభ్యఙ్గే తైలమేతత్ప్రదాపయేత్ ॥9॥

నేను ఇపుడు వీటితో పాటు నూరవలసిన మందు దినుసులను (మూలికలను) తెలుపుతాను. నూరవలసిన మూలికలు: శతపుష్ప (నాగముస్తెలు, సదాప), దేవదారు, బల (జటామాంసి), పర్ణం (జ్యోతిష్మతి, లేల, కచోరం, మోదుగ), వచ (వస), అగురు (కృష్ణాగురు, విరిగెడుమాను) కుష్ఠ (కోష్ఠువు), మాంసి, రాతిఉప్పు, మరియు పునర్నవ (తెల్లగలిజేరు). ఇవి అన్నియు ఒక్కొక్కటి ఒక పలము బరువు వుండాలి. ఈ విధంగా తయారుచేసిన నూనెను నశ్యముగను, త్రాగెడు మందుగాను, అంటెడు చమురుగాను వాడవచ్చును.

హృచ్ఛూలం పార్శ్వశూలఞ్చ గణ్డమాలాఞ్చ నాశయేత్ ।
అపస్మారం వాతరక్తం వపుష్మాంశ్చ పుమాన్భవేత్ ॥10॥

ఈ నూనె గుండెనొప్పులకు, పార్శ్వనొప్పులకు (కణతలనొప్పి), మెడ మీద వచ్చు పుండ్లకు, మూర్ఛ రోగమునకు మరియు వాతరక్తమునకు సరియైన మందుగా పనిచేస్తుంది. మనిషికి ఉడిగిపోయిన జవసత్త్వములు (బలం) పురుషత్వం తిరిగి వస్తాయి.

గర్భమశ్వతరీ విన్ద్యాత్కిం పునుర్మానుషీ హర ।
అశ్వానాం వాతభగ్నానాం కుఞ్జరాణాం నృణాం తథా ॥
తైలమేతత్ప్రయోక్తవ్యం సర్వవాతవికారిణామ్ ॥11॥

ఈ నూనెను త్రాగుటవలన కంచరగాడిద కూడా ఎటువంటి ప్రాణహాని లేకుండా గర్భం దాలుస్తుంది. ఓ హరా! ఇక స్త్రీల విషయం వేరుగా చెప్పవలయునా? గుర్రములు, ఏనుగులు వాయువుచే (దోషం) బాధింపబడినపుడు దీనిచే నయం చేయవచ్చును. మనిషికి కూడా వాయువు ప్రకోపించినపుడు ఈ నూనెను ఇయ్యవచ్చును.

హిఙ్గు తుంబురు శుణ్ఠీ చ సాధ్యం తైలన్తు సార్షపమ్ ।
ఏతద్ధి పూరణం శ్రేష్ఠం కర్ణశూలాపహం పరమ్ ॥12॥

ఆవనూనెను ఇంగువ, తుంబురు (తుంబురులు, తుమికి చెట్టు, ధనియాలు) మరియు శొంఠితో వండి, చెవిలో చుక్కల మందుగా వేసికొనిన చెవినొప్పి తగ్గిపోతుంది.

శుష్కమూలకశుణ్ఠీనాం క్షారో హిఙ్గులనాగరమ్ ।
తక్రం చతుర్గుణం దద్యాత్తైలమేతద్విపాచయేత్ ॥13॥

వాధిర్యం కర్ణశూలఞ్చ పూయస్రావఞ్చ కర్ణయోః ।
క్రిమయశ్చ వినశ్యన్తి తైలస్యాస్య ప్రపూరణాత్ ॥14॥

ఎండిన ముల్లంగి, శొంఠి కషాయంతో నూనెను వండి, దానిని బూడిదగా చేసి, హింగుళ (ఇంగిలీకం), నాగరం (సొంటి, గోరింట, ముస్తె) వీటికి నాలుగు రెట్లు వెన్న కలిపి వేసికొనినచో చెముడు, చెవిపోటు, దుర్గంధంతో కారు చీము మొదలగు చెవికి సంబంధించిన రోగములు పోతాయి. ఈ నూనెను చెవిలో పోసికొనిన క్రిములు (పురుగులు) నశిస్తాయి.

శుష్కమూలకశుణ్ఠీనాం క్షారో హిఙ్గులనాగరమ్ ।
శతపుష్పా వచా కుష్ఠం దారుశిగ్రురసాఞ్జనమ్ ॥15॥

సౌవర్చలం యవక్షారం సాముద్రం సైన్ధవం తథా ।
గ్రంథికం విడముస్తం చ మధు శుక్తం చతుర్గుణమ్ ॥16॥

మాతులుఙ్గరసశ్చైవ కదలీరస ఏవ చ ।
తైలమేభిర్విపక్తవ్యం కర్ణశూలాపహం పరమ్ ॥17॥

ఈ క్రింది దినుసుల (మూలికల)తో వండిన నూనె అన్నిరకముల చెవిపోట్లకు మంచిమందుగా పనిచేస్తుంది. ఎండిన ముల్లంగి బూడిద మరియు శొంఠి, హింగులం (ఇంగిలీకం), నాగర (గోరింట, ముస్తె, సొంఠి) శతపుష్ప (సదాప), వచ (వస), కుష్ఠం (కోష్ఠువు), దారువు (దేవదారు), శిగ్రువు (ములగ), రసఞ్జనం (హింగుళం), రాతి ఉప్పు, యవక్షారం, సముద్రపు ఉప్పు, గ్రన్థిక (పిప్పలీ మూలిం, గుగ్గిలం, ముద్ద, మరువం హంసపాది, గ్రంథిపర్ణం), విడం (వంట ఉప్పు, వాయవిడఙ్గం), ముస్త (ముస్తెలు), మధువు (తేనె) మరియు శుక్తం (రేగు, ఉసిరిక, శంఖనం, పులిగోరు శంఖం) ఇవి అన్నియు నాలుగు రెట్లు పరిమాణంలో తీసికొని మాదీఫలం, అరటిరసములతో కలపాలి. ఈ విధంగా వండిన నూనె అన్నిరకముల చెవి నొప్పులను పోగొట్టుతుంది.

బాధిర్యం కర్ణనాదఞ్చ పూయస్రావశ్చ దారుణః ।
పూరణాదస్య తైలస్య క్రిమయః కర్ణయోర్హర ॥18॥

ఓ హరా! చెముడు, చెవిలో రణగొణధ్వనులు (శబ్దములు), దుర్వాసనతో కూడిన చీము కారుట, చెవిలో క్రిములు బయలుదేరుట ఇవి అన్నీ ఈ నూనెను చెవిలో వేసుకొనుట వలన తగ్గుతాయి.

సద్యో వినాశమాయాన్తి శశాఙ్కకృతశేఖర ।
క్షారతైలమిదం శ్రేష్ఠం ముఖదన్తమలాపహమ్ ॥19॥

ఓ శివా! క్రిములు వెంటనే చస్తాయి. ఓ చంద్రశేఖరా! ఈ నూనెను క్షారతైలం అంటారు. ఇది అన్నిరకముల నోటి, పళ్ళ మలినములను తొలగిస్తుంది.

చన్దనం కుఙ్కుమం మాంసీ కర్పూరో జాతిపత్రికా ।
జాతీకక్కోలపూగానాం లవఙ్గస్య ఫలాని చ ॥20॥

అగురూణి చ కస్తూరీ కుష్ఠం తాగరపాదికా ।
గోరోచనా ప్రియఙ్గుశ్చ బలా చైవ తథా నఖీ ॥21॥

సరలం సప్తపర్ణఞ్చ లాక్షా చామలకీ తథా ।
తథా తు పద్మకఞ్చైవ ఏతైస్తైలం ప్రసాధయేత్ ॥22॥

చందనపు నూనెను ఈ క్రింది మూలికలతో వండాలి. చందనం, కుంకుమ, జటామాంసి, కర్పూరం, జాతిపత్రిక (జాపత్రి), జాతి (ఉశిరిక) పండ్లు, కక్కోలం (జాజికాయ), పూగ (పోకపండు) మరియు లవంగం, అగురు, కుష్ఠం (కోష్ఠువు), కస్తూరి, తగరపాదిగ (నందివర్ధనం చెట్టు), గోరోచనం, ప్రియంగు (కొఱ్రలు, నల్లావాలు, పిప్పలి, ప్రేంకణం, కుంకుమం), బల (ముత్తవ పులిగపు చెట్టు), నఖి (గంధ ద్రవ్యం), సరల (తెల్లతెగడ చెట్టు), సప్తపర్ణ (ఏడాకుల అరటి, పొన్న), లాక్ష (లత్తుక, లక్క), ఆమలకి (ఉసిరి) మరియు పద్మక (చెంగల్వకోష్టు, పుష్కరమూలం, సహదేవి). వీటిని చందనం మొదలగు నూనెలు ఈ విధంగా తయారు చేస్తారు.

ప్రస్వేదామలదుర్గన్ధ కణ్డూకుష్ఠహరం పరమ్ ।
స్త్రీశతం గచ్ఛతే రుద్ర వంధ్యాఽపి లభతే సుతమ్ ॥23॥

ఇది అధికమైన చెమటను, చెడువాసనను, దురదలు పుట్టుటను మరియు ఇతర చర్మవ్యాధులను అరికట్టుతుంది. దీనినే లోపలికి పుచ్చుకుంటే ఆ వ్యక్తికి వీర్యవృద్ధి కలిగి, నూరుమంది స్త్రీలతో సంభోగించగల సామర్థ్యం కలుగుతుంది. అదే స్త్రీ కనుక ఈ మందును పుచ్చుకొన్నచో గొడ్రాలు అని ముద్ర పడినదయినను గర్భమును ధరించి, కుమారుని కంటుంది.

యమానీ చిత్రకం ధన్యం త్ర్యూషణం జీరకం తథా ।
సౌవర్చలం విడఙ్గఞ్చ పిప్పలీమూలరాజికమ్ ॥24॥

ఏభిః పచేద్ ఘృతప్రస్థం జలప్రస్థాష్టసంయుతమ్ ।
తథార్శో గుల్మశ్వయథుం హన్తి వహ్నిం కరోతి వై ॥25॥

చిత్రకఘృతం తయారుచేయు విధం :-

ఒక ప్రస్థాపరిమాణంలో వెన్న, ఎనిమిది ప్రస్థాలు నీరు తీసికొని ఈ క్రింది మూలికలతో వండాలి. చిత్రకం, యముని (యవానీ) (ఓమం, ఖురాసానిహం, అజామొదం), ధాన్యం (ధనియాలు), త్ర్యూషణం (త్రికటుకములు, సొంటి, పిప్పలి, మిరియాలు), జీరకం (జీలకఱ్ర), సౌవర్చలం (రాతిఉప్పు, విడఙ్గం, పిప్పలీ మూలం) మరియు

రాజిక (నల్లావాలు) వీటిని మిశ్రమం చేసి ఈ వెన్నను వాడిన మూలశంక తొలగును. గుల్మం సాగుట మానుతుంది. గడ్డలు తగ్గుతాయి మరియు జీర్ణశక్తిని పెంచుతుంది.

మరీచం త్రివృతం కుష్ఠం హరితాలం మనఃశిలా ।
దేవదారు హరిద్రే ద్వే కుష్ఠం మాంసీ చ చన్దనమ్ ॥26॥

విశాలా కరవీరఞ్చ అర్కక్షీరం శకృద్రసః ।
ఏషాఞ్చ కార్షికో భాగో విషస్యార్ధపలం భవేత్ ॥27॥

ప్రస్థం కటుకతైలస్య గోమూత్రేఽ ష్టగుణే పచేత్ ।
మృత్పాత్రే లౌహపాత్రే వా శనైర్మృద్వగ్నినా పచేత్ ॥28॥

పామా విచర్చికా చైవ దద్రు విస్ఫోటకాని చ ।
అభ్యఙ్గేన ప్రణశ్యన్తి కోమలత్వఞ్చ జాయతే ॥29॥

ఒక ప్రస్థపరిమాణంలో ఆవనూనెను ఎనిమిది ప్రస్థలు బరువు గల ఆవు మూత్రమునందు ఒక మట్టి పాత్రలో గాని, ఇనుప మూకుడులో గాని తక్కువ మంటపై నెమ్మదిగా ఈ క్రింది మందు (మూలికలు) ఒక్కొక్కటి ఒక కర్ష బరువు గల దినుసులతో వండాలి. మిరియాలు, త్రివృట్టు, కోష్ఠువు, హరితాల, మనఃశిల, దేవదారు, రెండురకముల పసుపులు, జటామాంసి చందనం (మంచిగంధం), విశాల (హింగుపత్రి), జిల్లేడుచెట్టు పాలు, ఆవుపేడ నుండి పిండిన రసం మరియు ఒక అర్ధపలం బరువుగల విష (అతివస), ఈ నూనెను పై పూతగా వాడిన గజ్జిని, విచర్చిచ (పాచి, గజ్జి), తామర మరియు ఇతరమైన దుర్వాసనగల పుండ్లు తగ్గిపోతాయి.

ప్రభూతాన్యపి శ్విత్రాణి తైలేనానేన మ్రక్షయేత్ ।
చిరోత్థితమపి శ్విత్రం వినష్టం త త్క్షణాద్భవేత్ ॥30॥

చాలా రకముల చర్మరోగములు, శ్విత్రమొదలుకొని (బొల్లి) ఈ నూనెను పూసుకొనిన తగ్గిపోతాయి. చాలా కాలం నుండి వున్న బొల్లి మచ్చలు కూడా ఈ నూనెను రాసుకొంటే తగ్గిపోవుతుంది.

పటోలపత్రం కటుకా మాఞ్జిష్ఠా శారివా నిశా ।
జాతీ శమీ నింబపత్రం మధుకం క్వథితం ఘృతమ్ ॥31॥

ఏభిర్లేపాత్ స్యురరుజో వ్రణా విస్రావిణః శివ ।
శఙ్ఖపుష్పీ వచా సోమ బ్రాహ్మీవృక్షసువర్చలా ॥32॥

అభయా చ గుడూచీ చ అటరూషకవాగుజీ ।
ఏతైరక్షసమైర్భాగైః ఘృతప్రస్థం విపాచయేత్ ॥33॥

కణ్టకార్యా రసప్రస్థం క్షీరప్రస్థసమన్వితమ్ ।
ఏతద్ బ్రాహ్మీఘృతం నామ స్మృతిమేధాకరం పరమ్ ॥34॥

పొట్లఆకు, కటుక (సొంటి, పిప్పలి, మిరియాలు), మంజిష్ట, శారిబ (మామెన చెట్టు, సుగంధి, దూలగొండి), నిశ (పసుపు, మానుపసుపు, మామిడి అల్లం), జాజి, శమి (జమ్మి) వేప ఆకు మరియు మధూకం (యష్టిమధూకం) వీటినన్నింటిని వెన్నతో వండాలి. ఓ శివా! దీనిని పైపూతగా పూసిన చీముపట్టిన కురుపులు కూడా తగ్గిపోతాయి. బ్రాహ్మీఘృతం తయారు చేయువిధం: ఒక ప్రస్థం బరువు గల వెన్న, కంటకారి (వాకుడు, తెల్లవాకుడు, బూరుగు, కాంద్రేగు) మరియు పాలు తీసికొని అక్షబరువు గల క్రింది మూలికలను వండాలి. అవి: బ్రహ్మా, శంఖపుష్పి, వచ (వస), సోమం (రక్తచందనం, కర్పూరం, సోమలత, తిప్పతీగె, సరస్వతి ఆకు), వృక్షసువర్చల – బ్రాహ్మీసువర్చల, మాణ్డూకబ్రహ్మి, బ్రాహ్మి), అభయ (వట్టివేరు), గుడూచి (తిప్పతీగె), ఆటరూక్ష (అడ్డరసం), మరియు వాగుజి (బావంచాలు) ఈ విధంగా తయారుచేయబడిన మందును 'బ్రాహ్మీఘృత' మంటారు. ఇది తెలివితేటలను, జ్ఞాపకశక్తిని పెంచుతుంది.

అగ్నిమన్థో వచో వాసా పిప్పలీమధుసైన్ధవమ్ ।
సప్తరాత్రప్రయోగేణ కిన్నరైరివ గీయతే ॥35॥

(నెల్లితక్కలి) అగ్నిమన్థం, వచ (వస), వాస (అడ్డరసము) మరియు పిప్పలి ఈ మిశ్రమం తేనె మరియు సైంధవంతో కలిపి ఏడు దినములు క్రమంగా తీసికొనిన ఆ వ్యక్తి కిన్నెరల వలె మధురంగా పాడుతాడు.

అపామార్గః సగుడూచీ కుష్ఠం శతావరీ వచా ।
శఙ్ఖపుష్పాభయా సాజ్యం విడఙ్గం భక్షితం సమమ్ ॥
త్రిభిర్దినైర్నరం కుర్యాద్ గ్రంథాష్టశతధారిణమ్ ॥36॥

మూడు దినములకు సరిపడు మిశ్రమం అపామార్గ, గుడూచి, కోష్ఠువు శతావరి (పిల్లిపీచర), వచ (వస), శంఖపుష్ప, అభయా (వట్టివేరు) మరియు వాయువిడంగం వెన్నతో కలిపి తీసికొనిన వ్యక్తి ఎనిమిది వందల గ్రంథములలోని విషయములను జ్ఞాపకము పెట్టుకొంటాడు.

అద్భిర్వా పయసాజ్యేన మాసమేకన్తు సేవితా ।
వచా కుర్యాన్నరం ప్రాజ్ఞం శ్రుతిధారణసంయుతమ్ ॥37॥

కేవలం నీటితో గాని, పాలతో గాని, వెన్నతో గాని ప్రతిదినమూ క్రమం తప్పకుండా వసను ఒక నెలరోజులు సేవించిన వ్యక్తికి విన్న ఏ విషయమునైనను గ్రహించగల తెలివితేటలు వస్తాయి.

చన్ద్రసూర్యగ్రహే పీతం పలమేకం పయోఽన్వితమ్ ।
వచాయాస్తక్షణం కుర్యాన్మహాప్రజ్ఞాయుతం నరమ్ ॥38॥

ఒక పలం బరువు గల వసను పాలలో కలుపుకొని చంద్రగ్రహణంనాడు గాని, సూర్యగ్రహణంనాడు గాని తీసికొనిన వ్యక్తి మంచి తెలివితేటలు గలవాడౌతాడు.

భూనిమ్బనిమ్బత్రిఫలా పర్పటైశ్చ శృతం జలమ్ ।
పటోలీముస్తకాభ్యాఞ్చ వాసకేన చ నాశయేత్ ॥39॥

విస్ఫోటకాని రక్తఞ్చ నాత్ర కార్యా విచారణా ।
కేతకస్య ఫలం శఙ్ఖం సైన్ధవం త్ర్యూషణం వచా ॥40॥

ఫేనో రసాఞ్జనం క్షౌద్రం విడఙ్గాని మనఃశిలా ।
ఏషాం వర్తిర్హన్తి కాచం తిమిరం పటలం తథా ॥41॥

భూనిమ్బం (నేలవేము), నిమ్బం (వేప), త్రిఫల (కరక, తాని, ఉసిరిక), పర్పటం (పర్పటకం), పటోలి (పొట్ల, చేతిపొట్ల), ముస్తకం (ముస్తలు) మరియు వాసకం (అడ్డరసం, పిన్నరేగడి, దూలగొండ), ఇవి బొబ్బలను, పొక్కులను చెడురక్తమును పోగొట్టుతుంది. దీనిలో ఎటువంటి సందేహం లేదు. కేతకం (మొగలి, కీతకి) పండు శంఖ, వచ (వస), సైన్ధవం, త్ర్యూషణం, ఫేన (నల్లమందు), రసాఞ్జనం (అంజన విశేషం) వాయువిడంగం, మణిశిల తేనె ఇవి కాచం (కంటిరోగం) గ్రుడ్డితనం, కనురెప్పలపై యందు పూతలు (నేత్రరోగం) ఇవి అన్నియు నయమౌతాయి.

ప్రస్థద్వయం మాషకస్య క్వాథశ్చ ద్రోణమమ్బసామ్ ।
చతుర్భాగావశేషేణ తైలప్రస్థం విపాచయేత్ ॥42॥

కాఞ్జికస్యాఢకం దత్త్వా పిష్టాన్యేతాని దాపయేత్ ।
పునర్నవా గోక్షురకం సైన్ధవం త్ర్యూషణం వచా ॥43॥

లవణం సురదారు చ మఞ్జిష్ఠా కణ్టకారికా ।
నస్యాత్పానాద్ధరత్యేవ కర్ణశూలం సుదారుణమ్ ॥44॥

ద్రోణ పరిమాణం గల నీటిని మరగకాచి, రెండు ప్రస్థలు పరిమాణం గల మినుములు కలిపి, నాలుగవ వంతు వచ్చు వరకు మరగకాచి, ఒక ప్రస్థం నూనెను కలిపి, ఒక ఆఢకం (నాలుగు ప్రస్థలు) బరువు గల గంజితో కలిపి వండాలి. తరువాత బాగుగా రుబ్బిన ఈ క్రింది మందు దినుసులను కలపాలి. అవి ఏవనగా: పునర్నవ (తెల్లగలిజేరు), గోక్షురకం (పల్లేరు), సైన్ధవం (రాతిఉప్పు), త్ర్యూషణం (త్రికటుకము), వచ (వస), లవణం (ఉప్పు), సురదారు (దేవదారు), మఞ్జిష్ఠం మరియు కణ్టకారిక (వాకుడు, తెల్లవాకుడు, బూరుగు, కాంద్రేగు). ఈ నూనెను లోపలికి వాడినను లేక నశ్యంగా వాడినను తీవ్రమైన చెవిపోటు తగ్గిపోతుంది.

బాధిర్యం సర్వరోగాంశ్చ అభ్యఙ్గాచ్చ మహేశ్వర ।
పలద్వయం సైన్ధవఞ్చ శుణ్ఠీచిత్రకపఞ్చకమ్ ॥45॥

సౌవీరపఞ్చ ప్రస్థఞ్చ తైలప్రస్థం పచేత్తతః ।
అసృగ్ధరస్వరప్లీహా సర్వవాతవికారనుత్ ॥46॥

ఓ మహేశ్వరా! పైన తెలిపిన నూనెను వంటికి బాగుగా రుద్దిన చెముడు మరియు చాలా ఇతరరోగములు నశిస్తాయి. ఒక ప్రస్థపరిమాణం గల నూనెను రెండు పలముల పరిమాణం గల సైంధవంతో వండి, శొంఠి మరియు చిత్రకం (ఆముదం) ఒక్కొక్కటి అయిదు పలములు మరియు అయిదు పలములు సౌవీరం (కవి,

సౌతీరాజం, రేగు, సోతాంజనం, క్షీరకాకోళి) వీటిలో వండవలయును. ఇది కుసుమరోగం, గొంతు బొంగురుపోవుట, సాగిన గుల్మం, వాయుప్రకోపం వలన కలుగు అన్నిరకముల బాధలను పోగొట్టుతుంది.

ఉదుబరం వటం ప్లక్షం జమ్బూద్వయమథార్జునమ్ ।
పిప్పలఞ్చ కదమ్బఞ్చ పలాశం లోధ్రతిన్దుకమ్ ॥47॥

మధూకమామ్రసర్జఞ్చ బదరం పద్మకేసరమ్ ।
శిరీషబీజఙ్కతక యేతక్వాథేన సాధితమ్ ॥
తైలం హన్తి వ్రణాల్లేపాచ్చిరకాల భవాన్నపి ॥48॥

ఉదుమ్బరం (రావి, మేడి), వట (మర్రి), పలాశం (మోదుగ) రెండురకముల జమ్బు (నేరేడు, అల్లనేరేడు), అర్జునం (మద్ది), పిప్పల, కదంబం (కడిమి, కదండ వృక్షం, తెల్లావాలు, స్వర్ణమాక్షికం), పలాశం (మోదుగ), లోధ్ర (ఇప్ప, లొద్దుగ, వారినానంబ్రాలు), తిండుకం (తిమ్మికి చెట్టు), మధూకం (ఇప్పచెట్టు), ఆమ్రం (మామిడి), సర్జం (సర్జరసం), బదర (రేగు), పద్మకేశరం (తామర, పద్మకేశరములు), శిరీషబీజం (దిరిసెన విత్తులు) మరియు కేతకం (మొగలి) వీటిచే తయారుచేయబడిన కషాయమును నూనెతో వండి, పైపూతగా ఈ నూనెను వాడిన వెంటనే అన్నిరకములు చీము కురుపులు, చాలాకాలం నుండి వున్నపుండ్లు తగ్గిపోతాయి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే వివిధచికిత్సావిధానం నామ ద్వినవత్యధికశతతమోఽధ్యాయః ॥192॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు వివిధచికిత్సలు అనే పేరుగల నూట తొంబైరెండవ అధ్యాయం సమాప్తం.



త్రినవత్యధికశతతమోఽధ్యాయః – నూటతొంబై మూడవ అధ్యాయం

వివిధౌషధి నిరూపణమ్ – రకరకాలమందులు

హరిరువాచ – శ్రీమహావిష్ణువు పలుకుచున్నాడు.

పలాణ్డుజీరకే కుష్ఠమశ్వగన్ధాజమోదకమ్ ।
వచా త్రికటుకఞ్చైవ లవణం చూర్ణముత్తమమ్ ॥1॥

బ్రాహ్మీరసైర్భావితఞ్చ సర్పిర్మధుసమన్వితమ్ ।
సప్తాహం భక్షితం కుర్యాన్నిర్మలాఞ్చ మతిం పరమ్ ॥2॥

పలాండువు (నీరుల్లి), జీరకం (జీలకర్ర), కుష్ఠం (కోష్ఠువు) అశ్వగన్ధ, అజామోదకం (వాము), వచ (వస), త్రికటుకములు మరియు ఉప్పు వీటినన్నింటిని పొడిగా చేసి, బ్రాహ్మీరసమునందు కలపాలి. దీనిని ఏడు రోజులు తేనె మరియు వెన్నతో తీసికొనిన మంచి తెలివితేటలు, ఏకాగ్రత, స్థిరబుద్ధి కలుగుతుంది.

సిద్ధార్థకం వచా హిఙ్గు కరఞ్జం దేవదారు చ ।
మఞ్జిష్ఠా త్రిఫలా విశ్వం శిరీషో రజనీద్వయమ్ ॥3॥

ప్రియఙ్గునిమ్బత్రికటు గోమూత్రేణేవ ఘర్షితమ్ ।
నస్యమాలేపనఞ్చైవ తథా చోద్వర్తనం హి తత్ ॥4॥

అపస్మారవిషోన్మాద శోషాలక్ష్మీజ్వరాపహమ్ ।
భూతేభ్యశ్చ భయం హన్తి రాజద్వారే తు పూజనమ్ ॥5॥

సిద్ధార్థకం (తెల్లఆవాలు), వచ (వస), హింగువు (ఇంగువ), కరఞ్జం (గుంటగలకర, పులిగోరు, కానుగ), దేవదారువు, మంజిష్ఠ, త్రిఫల, విశ్వ (శొంఠి), శిరీషం (దినిశెన), రెండురకముల రజని (పసుపు, మానిపసుపు, నల్లపత్తి), ప్రియాంగువు (కొర్రలు, కటుక రోహిణి), నిమ్బం (వేప) మరియు త్రికటుకములు వీటినన్నింటిని ఆవు మూత్రంలో నూరి నశ్యంగా వాడవచ్చు. లేక పట్టీగా లేక పైపూతగా పూయవచ్చు. ఇది అపస్మారమును, విషమును, పిచ్చిని, కృశించిపోవుటను, జ్వరమును మరియు చర్మం రంగుమారుటను పోగొట్టుతుంది. భూతముల వలన భయం పోగొట్టి రాజ అంతఃపురమున గౌరవమును కలుగజేస్తుంది.

నిమ్బం కుష్ఠం హరిద్రే ద్వే శిగ్రుసర్షపజం తథా ।
దేవదారు పటోలఞ్చ ధన్యం తక్రేణ ఘర్షితమ్ ॥6॥

దేహం తైలాక్తగాత్రం వై అనేనోద్వర్తనం తథా ।
పామాః కుష్ఠాని నశ్యేయుః కణ్డుం హన్తి చ నిశ్చితమ్ ॥7॥

నిమ్బం (వేప), కుష్ఠం (కోష్ఠువు), రెండురకముల పసుపు, శిగ్రువు (ములగ), సర్షపం (ఆవాలు), దేవదారు, పటోలం (పొట్ల) మరియు ధన్యం (ధనియాలు) వీటినన్నింటిని మజ్జిగలో కలిపి, పలుచని ముద్దగా చేయాలి. రోగికి నూనెతో మర్దనా చేసి, ఔషధీకరించబడిన పై మిశ్రమమును పైపూతగా రుద్దాలి. అన్ని రకముల గజ్జి కురుపులు, కుష్ఠ మచ్చలు మరియు దురదలు తప్పక నయమౌతాయి.

సాముద్రం సైన్ధవం క్షారరాజికాలవణం విడమ్ ।
కటులోహరజశ్చైవ త్రివృత్సువర్ణకం సమమ్ ॥
దధిగోమూత్రపయసా మన్దపావకపాచితమ్ ॥8॥

ఏతదగ్నిబలం చూర్ణం పిబేదుష్ణేన వారిణా ।
జీర్ణే ఽజీర్ణే తు భుఞ్జీత మాసాది ఘృతభోజనమ్ ॥9॥

నాభిశూలం మూత్రశూలం గుల్మప్లీహభవఞ్చ యత్ ।
సర్వం శూలహరం చూర్ణం జఠరానలదీపనమ్ ॥
పరిణామసముత్థస్య శూలస్య చ హితం పరమ్ ॥10॥

సముద్రపు ఉప్పు, రాతిఉప్పు, క్షార, రాజిక (బీర, పెద్దబీర, కాకర, పెద్దగోగు, కృష్ణాగురు, తవరాజశర్కర, విడలవణం (వంట ఉప్పు), కటు, ఇనుపరజిను, త్రివృత్తు మరియు సువర్ణకం రేగ, కశివెంద, సీసం (పసిమిత్తిడి) వీటినన్నింటిని కలిపి తక్కువ సెగపైన పెరుగు, ఆవుమూత్రం, ఆవుపాలు కలిపి వండాలి. దీనిని అగ్నిబలచూర్ణం అంటారు. దీనిని వేడినీళ్ళలో భోజనం తరువాత గాని, భోజనం అరిగిన తరువాత గాని తీసికోవాలి. రోగి తనయొక్క నియమిత ఆహారముగా మినుములకు సంబంధించిన పదార్థములు మరియు వెన్న తీసికోవాలి. ఇవి అన్ని కడుపునొప్పులను, మూత్రనాళములకు, పొట్టకు సంబంధించిన నాళములలోని దోషములను, గుల్మముసాగుటవలన కలుగు నొప్పులను తగ్గిస్తాయి.

అభయామలకం ద్రాక్షా పిప్పలీ కణ్టకారికా ।
శృఙ్గీ పునర్నవా శుణ్ఠీ జగ్ధ్వా కాసం నిహన్తి వై ॥11॥

అభయ (వట్టివేరు), ఆమలక (ఉసిరి) ద్రాక్ష, పిప్పలి, కణ్టకారిక (వాకుడు), శృఙ్గి (అతివస), పునర్నవ (తెల్లగలిజేరు) మరియు శుంఠి (సొంఠి) వీటిని మిశ్రమం చేసి తీసికొనిన ఉబ్బసం, దగ్గు తగ్గుతాయి.

అభయామలకం ద్రాక్షా పాఠా చైవ విభీతకమ్ ।
శర్కరా చ సమం చైవ జగ్ధం జ్వరహరం భవేత్ ॥12॥

త్రిఫలా బదరం ద్రాక్షా పిప్పలీ చ విరేకకృత్ ।
హరీతకీ సోష్ణనీరలవణఞ్చ విరేకకృత్ ॥13॥

కూర్మమత్స్యాశ్వమహిష గోశృగాలాశ్చ వానరాః ।
బిడాలబర్హికాకాశ్చ వరాహోలూకకుక్కుటాః ॥14॥

హంస ఏషాఞ్చ విణ్మూత్రం మాంసం వా రోమశోణితమ్ ।
ధూపం దద్యాజ్జ్వరార్తేభ్య ఉన్మత్తేభ్యశ్చ శాన్తయే ॥15॥

అభయ (వట్టివేరు), ఆమలకం (ఉసిరి), ద్రాక్ష, పాఠతీగ, విభీతకం (తానికాయ), పంచదార వీటినన్నింటినీ సమపాళ్ళలో తీసికొనిన జ్వరమునకు మంచి మందుగా పనిచేస్తుంది. త్రిఫల, రేగి, ద్రాక్ష, పిప్పలి ఇవి మంచి విరేచనకారిగా పనిచేస్తుంది. కరక్కాయను వేడినీరు ఉప్పు కలిపి తీసికొనిన మంచి విరేచనకారిగా పనిచేస్తుంది. తాబేలు, చేప, గుర్రము, గేదె (దున్నపోతు), ఆవు, నక్క, కోతి, పిల్లి, నెమలి, కాకి, పంది, గుడ్లగూబ, కోడి, కుక్క, హంస వీటి యొక్క మలం, రక్తం, వెంట్రుకలు లేక మాంసం ఇవి అన్నింటిని కలిపి ధూపం వేసిన అన్నిరకములు నొప్పులు తగ్గిపోతాయి. మరియు అపస్మారకం, జ్వరం తొందరగా తగ్గుతాయి.

ఏతాన్యౌషధజాతాని ఘ్నన్తి రోగాన్భవేశ్వర ।
నిఘ్నన్తి తాంశ్చ రోగాంశ్చ వృక్షమిన్ద్రాశనిర్యథా ॥16॥

ఓ భవేశ్వరా ! ఈ మందులన్నియు రోగములన్నింటిని ఇంద్రుని వజ్రాయుధం చెట్లను ఎట్లు కూలద్రోయునో అట్లు పారద్రోలుతుంది.

ఔషధే భగవాన్విష్ణుః స స్మృతో రోగనుద్భవేత్ ।
ధ్యాతోఽర్చితః స్తుతో వాపి నాత్ర కార్యా విచారణా ॥17॥

ఈ మందులు సేవించునపుడు విష్ణువును తప్పక స్మరించాలి. స్మరణ, పూజ, స్తోత్రం ఇవి అన్నియు చేయుటవలన ఆయన రోగములను పోగొట్టుతాడు. ఇందులో ఏమాత్రం సందేహం లేదు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే వివిధౌషధినిరూపణం నామ త్రినవత్యధికశతతమోఽధ్యాయః ॥193॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు రకరకాలమందులు అనే పేరుగల నూట తొంబైమూడవ అధ్యాయం సమాప్తం.



చతుర్నవత్యధికశతతమోఽధ్యాయః - నూట తొంబైనాల్గవ అధ్యాయం

వైష్ణవకవచకథనమ్ - వైష్ణవకవచం

హరిరువాచ - శ్రీమహావిష్ణువు తెలిపాడు.

సర్వవ్యాధిహరం వక్ష్యే వైష్ణవం కవచం శుభమ్ ।
యేన రక్షా కృతా శమ్భోర్నాత్ర కార్యా విచారణా ॥1॥

ఓ శంభూ! (శివా) నేను ఇపుడు నీకు వైష్ణవకవచమును విశదీకరిస్తాను. దీనివలన రక్షణ కలుగుతుంది. మరియు అన్నిరకముల రోగములు నశిస్తాయి.

ప్రణమ్యదేవమీశానమజం నిత్యమనామయమ్ ।
దేవం సర్వేశ్వరం విష్ణుం సర్వవ్యాపినమవ్యయమ్ ॥2॥

బధ్నామ్యహం ప్రతీకారం నమస్కృత్య జనార్దనమ్ ।
అమోఘప్రతిమం సర్వే సర్వదుఃఖనివారణమ్ ॥3॥

దేవతా ప్రభువునకు నమస్కరించి, జన్మలేనివాడును, రోగములు అంటని వాడును, అంతట వ్యాపించియున్నవాడును, దేవతలలో శ్రేష్ఠుడును అగు విష్ణుమూర్తికి నమస్కరించి, నేను కవచమును కట్టుకొంటున్నాను. ఇది ఎన్నటికి వృథా కాదు. దీనికి సాటి అయిన వేరొకటి లేదు. ఇది అన్ని దుఃఖములను తరిమివేస్తుంది.

విష్ణుర్మామగ్రతః పాతు కృష్ణో రక్షతు పృష్ఠతః ।
హరిర్మే రక్షతు శిరో హృదయఞ్చ జనార్దనః ॥4॥

విష్ణుమూర్తి నా ముందు భాగమున రక్షకుడుగా వుండు గాక! కృష్ణుడు నా ప్రక్క భాగములను రక్షించు గాక! నా తలను శ్రీహరి రక్షించు గాక! నా హృదయమును జనార్దనుడు రక్షించు గాక!

మనో మమ హృషీకేశో జిహ్వాం రక్షతు కేశవః ।
పాతు నేత్రే వాసుదేవః శ్రోత్రే సఙ్కర్షణో విభుః ॥5॥

నా మనస్సును హృషీకేశుడు రక్షించు గాక! నా నాలుకను కేశవుడు రక్షించు గాక! నా కళ్ళను వాసుదేవుడు రక్షించు గాక! అంతట వ్యాపించిన సంకర్షణుడు నా చెవులను రక్షించు గాక!

ప్రద్యుమ్నః పాతు మే ఘ్రాణమనిరుద్ధస్తు చర్మ చ ।
వనమాలీ గలస్యాన్తం శ్రీవత్సో రక్షతామధః ॥6॥

నా ముక్కును ప్రద్యుమ్నుడు రక్షించు గాక! నా చర్మమును అనిరుద్ధుడు కాపాడు గాక! నా గొంతు లోపలి భాగమును వనమాలి కాపాడు గాక! క్రింది భాగమును శ్రీవత్సుడు కాపాడు గాక!

పార్శ్వం రక్షతు మే చక్రం వామం దైత్యనివారణమ్ ।
దక్షిణం తు గదాదేవీ సర్వాసురనివారిణీ ॥7॥

రాక్షసులను నాశనం చేసిన సుదర్శన చక్రం నా యొక్క ఎడమప్రక్కను రక్షించు గాక! దైవ సంబంధమైన గద నా యొక్క కుడిభాగమును రక్షించు గాక!

ఉదరం ముసలం పాతు పృష్ఠం మే పాతు లాఙ్గలమ్ ।
ఊర్ధ్వం రక్షతు మే శార్ఙ్గం జఙ్ఘే రక్షతు నన్దకః ॥8॥

నా పొట్టను త్రిశూలం కాపాడు గాక! దివ్యమైన నాగలి నా వీపును రక్షించు గాక! దివ్యమైన ధనుస్సు నా శరీరము నందలి పైభాగమును కాపాడు గాక! దివ్యమైన ఖడ్గం నా యొక్క పిక్కలను కాపాడు గాక!

పార్ష్ణీ రక్షతు శఙ్ఖశ్చ పద్మం మే చరణావుభౌ ।
సర్వకార్యార్థసిద్ధ్యర్థం పాతు మాం గరుడః సదా ॥9॥

దివ్యశంఖం నా యొక్క మడమను కాపాడు గాక! దివ్యపద్మం నా యొక్క పాదములను రక్షించు గాక! నా యొక్క కార్యకలాపములన్నియు చక్కగా నెరవేరుటకు శ్రీమాన్ గరుడుడు నన్ను కాపాడు గాక!

వరాహో రక్షతు జలే విషమేషు చ వామనః ।
అటవ్యాం నారసింహశ్చ సర్వతః పాతు కేశవః ॥10॥

దివ్యశ్వేతవరాహం నన్ను నీటియందు కాపాడు గాక! అన్నికష్టములయందు వామనుడు నన్ను కాపాడు గాక! నృసింహస్వామి అడవులందు నన్ను రక్షించు గాక! అన్ని వైపుల నుండి నన్ను కేశవుడు రక్షించు గాక!

హిరణ్యగర్భో భగవాన్ హిరణ్యం మే ప్రయచ్ఛతు ।
సాంఖ్యాచార్యస్తు కపిలో ధాతుసామ్యం కరోతు మే ॥11॥

ప్రభువైన హిరణ్యగర్భుడు నాకు బంగారమును ప్రసాదించు గాక! సాంఖ్యయోగమును కనిపెట్టిన కపిలాచార్యుడు నా యొక్క ప్రాణనాడులన్నింటియందు సమానత్వమును కలుగజేయు గాక!

శ్వేతద్వీపనివాసీ చ శ్వేతద్వీపం నయత్వజః ।
సర్వాన్ శత్రూన్సూదయతు మధుకైటభసూదనః ॥12॥

జన్మలేని ఆ స్వామి, శ్వేతద్వీపమున నివసించు నా స్వామి నన్ను కూడా ఆ శ్వేతద్వీపమునకు చేర్చు గాక! మధు, కైటభ రాక్షసులను సంహరించిన నా స్వామి నా యొక్క శత్రువులను నాశం చేయు గాక!

విష్ణుః సదా చాకర్షతు కిల్బిషం మమ విగ్రహాత్ ।
హంసో మత్స్యస్తథా కూర్మః పాతు మాం సర్వతో దిశమ్ ॥13॥

శ్రీమహావిష్ణువు ఎప్పటికప్పుడు శాశ్వతంగా నా శరీరమునందలి పాపములను లాగివేయు గాక! దివ్య హంస, చేప, తాబేలు ఈ అవతారములలోని శ్రీమహావిష్ణువు నన్ను అన్ని వైపుల కాపాడు గాక!

త్రివిక్రమస్తు మే దేవః సర్వాన్పాపాన్నిగృహ్ణాతు ।
తథా నారాయణో దేవో బుద్ధిం పాలయతాం మమ ॥14॥

ప్రభువైన త్రివిక్రముడు నా పాపములన్నింటిని అణిచివేయు గాక! నా యొక్క తెలివి తేటలనన్నింటిని శ్రీమన్నారాయణుడు కాపాడు గాక!

శేషో మే నిర్మలం జ్ఞానం కరోత్వజ్ఞాననాశనమ్ ।
బడవాముఖో నాశయతు కల్మషం యత్కృతం మయా ॥15॥

ఆదిశేషువు నా యొక్క జ్ఞానమును నిర్మలంగా చేయు గాక! నా యొక్క అజ్ఞానమును తొలగించు గాక! బడబాగ్నితో కూడిన నా స్వామి నేను చేసిన పాపములన్నింటిని నాశనం చేయు గాక!

పద్భ్యాం దదాతు పరమం సుఖం మూర్ధ్ని మమ ప్రభుః ।
దత్తాత్రేయః కలయతు సపుత్రపశుబాన్ధవమ్ ॥16॥

వామనప్రభువు తన పాదములను నా నెత్తిపై పెట్టి, నన్ను ఆశీర్వదించు గాక! దత్తాత్రేయస్వామి నాకు పుత్రులు, పశువులు మరియు బంధుజనం కలుగునట్లు ఆశీర్వదించు గాక!

సర్వానరీన్నాశయతు రామః పరశునా మమ ।
రక్షోఘ్నస్తు దాశరథిః పాతు నిత్యం మహాభుజః ॥17॥

పరశురాముడు తన గొడ్డలితో నా శత్రువులను నాశం చేయు గాక! దశరథుని కుమారుడైన రాముడు, రాక్షసులను చంపిన నా స్వామి నన్ను రక్షించు గాక!

శత్రూన్ హలేన మే హన్యాద్రామో యాదవనన్దనః ।
ప్రలమ్బకేశి చాణూర పూతనా కంసనాశనః ॥
కృష్ణస్య యో బాలభావః స మే కామాన్ ప్రయచ్ఛతు ॥18॥

యాదవవంశమున పుట్టిన యదునందనుడు (బలరాముడు) తన యొక్క నాగలితో నా శత్రువులను నాశం చేయు గాక! ప్రలంబాసురుని, కేశిని, బాణుని, పూతనను మరియు కంసుని హతమొనర్చిన బాలకృష్ణుని చిలిపిచేష్టలు నేను కోరినవన్నింటిని ప్రసాదించు గాక!

అన్ధకారతమోఘోరం పురుషం కృష్ణపిఙ్గలమ్ ।
పశ్యామి భయసంత్రస్తః పాశహస్తమివాన్తకమ్ ॥19॥

చాలా భయంకరంగా దట్టమైన చీకటి వలె వున్న, కపిలవర్ణంగల మృత్యుదేవత వలె వున్న తన చేతులయందు పాశమును (త్రాడును) ధరించిన వ్యక్తిని చూసి చాలా భయభ్రాంతుడనైనాను.

తతో௨హం పుణ్డరీకాక్షమచ్యుతం శరణం గతః ।
ధన్యో௨హం నిర్భయో నిత్యం యస్య మే భగవాన్హరిః ॥20॥

అందుచే నేను పద్మముల వంటి నేత్రములు గల ఆచ్యుతుని శరణు వేడుకొంటున్నాను. నేను చాలా అదృష్టవంతుడిని. భయం లేనివాడిని. శ్రీమహావిష్ణువు నన్ను కాపాడుతూ నా చెంతనే వుండుటచే శాశ్వతంగా నేను భయంలేనివాడైనాను.

ధ్యాత్వా నారాయణం దేవం సర్వోపద్రవనాశనమ్ ।
వైష్ణవం కవచం బద్ధ్వా విచరామి మహీతలే ॥21॥

శ్రీమన్నారాయణుని ధ్యానిస్తూ అన్ని మహా కష్టములను నాశనం చేయువానిని ధ్యానిస్తూ నేను ఈ కవచమును ధరించి ఈ భూమండలమంతటను తిరుగుతున్నాను.

అప్రధృష్యోఽస్మి భూతానాం సర్వదేవమయో హ్యహమ్ ।
స్మరణాద్దేవదేవస్య విష్ణోరమితతేజసః ॥22॥

అంతులేని తేజస్సు గల ఆ దేవదేవుని స్మరించునంతవరకు నేను దేవతామయుడను. ప్రాణులకు ఎదిరింపరానివాడిని.

సిద్ధిర్భవతు మే నిత్యం తథా మన్త్రముదాహృతమ్ ।
యో మాం పశ్యతి చక్షుభ్యాం యఇచ్చ పశ్యామి చక్షుషా ॥
సర్వేషాం పాపదుష్టానాం విష్ణుర్బధ్నాతి చక్షుషీ ॥23॥

మంత్రంలో తెలిపిన విధంగా జయం నాకు చేకూరు గాక! శాశ్వతంగా నన్ను రక్షించు గాక! పాపంచే పక్కద్రోవపట్టిన వారి దృష్టిని విష్ణువు హరించు గాక! వారియొక్క చెడుదృష్టిలో చూసిన, లేక నేను వారిని చూచుట సంభవించిననూ వారి దృష్టి హరింపబడు గాక!

వాసుదేవస్య యచ్చక్రం తస్య చక్రస్య యే త్వరాః ।
తేహి ఛిన్దన్తు పాపాని మమ హింసన్తు హింసకాన్ ॥24॥

వాసుదేవుని సుదర్శనచక్రం, దాని యందలి ఇరుసులు, ఆ ఆయుధం చుట్టు ప్రకాశించే ఆకులు (చక్రం మధ్య నుండి అన్నివైపులకు వుండు భాగములు), నా యొక్క పాపములను పటాపంచలు చేయు గాక! నాకు కీడు చేయ తలబెట్టువారిని నాశం చేయు గాక!

రాక్షసేషు పిశాచేషు కాన్తారేష్వటవీషు చ ।
వివాదే రాజమార్గేషు ద్యూతేషు కలహేషు చ ॥25॥

నదీసన్తారణే ఘోరే సంప్రాప్తే ప్రాణసంశయే ।
అగ్నిచౌరనిపాతేషు సర్వగ్రహనివారణే ॥26॥

విద్యుత్సర్పవిషోద్వేగే రోగే చ విఘ్నసఙ్కటే ।
జప్యమేతజ్జపేన్నిత్యం శరీరే భయమాగతే ॥27॥

రాక్షసులు, పిశాచముల బారిన పడినపుడు ఒంటరిగా అడవి ప్రాంతమును, దట్టమైన అడవియందు వున్నపుడును, ఒకరితో ఒకరు వాదం చేసికొనునపుడు, రాజమార్గములందు వెళ్ళుతున్నపుడు, జూదమునందును, దెబ్బలాటలందును, ఒకనదిని దాటునపుడు, అపాయం సంభవించునపుడు, ప్రాణం పోవునను సందేహం కలిగినపుడు, దొంగలు సామూహికముగా ఎదురైనపుడు, గ్రహములన్నియు దోషయుక్తంగా వున్నపుడు, ఉరుములు, మెరుపులు సంభవించినపుడు, అగ్ని భయం కలిగినపుడు, మెరుపులు వచ్చినపుడు, పాముల యొక్క విషం ప్రకోపించినపుడు, అనారోగ్యంగా వున్నపుడు, కష్టసమయములందు, అడ్డంకులు కలిగినపుడు, నిరుత్సాహం పడినపుడు, యథార్థముగా అప్పుడు, మనకు భయం వేసినపుడు పై మంత్రమును జపించాలి.

అయం భగవతో మంత్రో మన్త్రాణాం పరమో మహాన్ ।
విఖ్యాతం కవచం గుహ్యం సర్వపాపప్రణాశనమ్ ॥
స్వమాయాకృతనిర్మాణ కల్పాన్తగహనం మహత్ ॥28॥

ఇది స్వామియొక్క మంత్రం. ఇది మంత్రములన్నింటిలో చాలా రహస్యమైనది. ఈ ప్రసిద్ధికెక్కిన కవచం చాలా రహస్యమైనది. ఇది పాపములన్నింటిని నశింపచేస్తుంది. దీని నుండి బయలు వెడలిన మాయ అన్నింటిని సృష్టించును, లయం చేయును (నశింపచేస్తుంది), దీని నుండియే మాయ బయలు వెడలుతుంది. ఇది చాలా గొప్పది. ఇది కల్పాంతం వరకు నిలిచియుంటుంది.

ఓం అనాద్యన్త జగద్బీజ పద్మనాభ నమోఽస్తుతే । ఓం కాలాయ స్వాహా । ఓం కాలపురుషాయ స్వాహా । ఓం కృష్ణాయ స్వాహా । ఓం కృష్ణరూపాయ స్వాహా । ఓం చణ్డాయ స్వాహా । ఓం చణ్డరూపాయ స్వాహా । ఓం ప్రచణ్డాయ స్వాహా । ఓం ప్రచండరూపాయ స్వాహా । ఓం సర్వాయ స్వాహా । ఓం సర్వరూపాయ స్వాహా । ఓం నమో భువనేశాయ ప్రతిలోకధాత్రే ఇహ విటి సివిటి సివిటి స్వాహా । ఓం నమో అయోఖేతయే యే యే సంజ్ఞాయాపాత్రదైత్య దానవ యక్ష రాక్షస భూత పిశాచ కుష్మాణ్డాన్తాపస్మారకచ్ఛర్దనదుర్ధరాణామేకాహిక ద్వితీయ – తృతీయ – చాతుర్థక మౌహూర్తిక దిన జ్వరరాత్రిజ్వరసంధ్యాజ్వరసర్వజ్వరాదీనాం లూతాకీటకణ్టక పూతనా భుజఙ్గ స్థావర జఙ్గమ విషాదీనామ్ ఇదం శరీరం మమ పథ్యం తుంబుర స్ఫుట స్ఫుట ప్రకోట లఫట వికదంష్ట్రః పూర్వతో రక్షతు। ఓం హై హై హై హై దినకర సహస్ర కాలసమాహతో జయ పశ్చిమతో రక్ష । ఓం నివి నివి ప్రదీప్తజ్వలన జ్వాలాకార మహాకపిల ఉత్తరతో రక్ష । ఓం విలి విలి మిలి మిలి గరుడి గరుడి గౌరీ గాన్ధారీ విషమోహ విషమ విషమాం మోహయతు స్వాహా దక్షణతో రక్ష మాం! పశ్య సర్వభూతభయోపద్రవేభ్యో రక్ష రక్ష జయ జయ విజయ తేన హీయతే రిపుత్రాసాహం కృతవాద్యతో భయరుదయ వోభయో అభయం దిశతు చ్యుతః తదుదరమఖిలం విశన్తు యుగపరివర్తసహస్రసంఖ్యేయోఽస్తమల మివ ప్రనిశన్తి రశ్మయః ।

వాసుదేవః సఙ్కర్షణః ప్రద్యుమ్నశ్చానిరుద్ధకః ।
సర్వజ్వరాన్మమ ఘ్నన్తు విష్ణుర్నారాయణో హరిః ॥29॥

ఓం పద్మనాభ! ఆది – మధ్య – అంతములు లేనివాడా! ఈ విశ్వమునకు మూలకారణమయినవాడా! నీకు నమస్కారములు. కాలమునకు (స్వాహా) తెలుపుతున్నాను. మూర్తీభవించిన కాలపురుషునికి నమస్కారం.

ఓం కృష్ణునికి స్వాహా (నలుపునకు), ఓం కృష్ణరూపమునకు స్వాహా (నల్లని రూపమునకు), ఓం చండునకు స్వాహా (భయంకరమునకు), ఓం చండరూపమునకు స్వాహా (భయంకర రూపమునకు), ఓం ప్రచండ స్వాహా ఓం ప్రచండరూపమునకు స్వాహా. ఓం సర్వమునకు స్వాహా (అంతటకు) ఓం సర్వరూపమునకు స్వాహా. ఓం సర్వలోకాధిపతికి నమస్సులు. ఈ ముల్లోకములను సృష్టించిన దేవదేవునికి నమస్సులు. ఇక్కడ విటి సివిటి సివిటి స్వాహా అయోఖేటి ఓం యేయే అను దివ్యత్వమునకు సమస్సులు.

నా ఈ శరీరము అర్హత లేని వ్యక్తులచే ఎదుర్కొనబడుతోంది. వారిలో దైత్యులు రాక్షసులు, దానవులు(రాక్షసులు), యక్షులు, రాక్షసులు, భూతములు, పిశాచములు. మరియు కూష్మాండములు మరియు నీచనికృష్టమైన రోగములు, మూర్ఛ, డోకులు, సహించరాని జ్వరములు, ఏకాహిక, ద్వితీయ, తృతీయ, చాతుర్థిక (ఒక రోజు, రెండు రోజులు మూడు రోజులు నాలుగు రోజులు పీడించు విషజ్వరములు) ముహూర్తకాలమున పీడించునవి, పగలు పీడించునవి, రాత్ర్యపరాత్రము పీడించునవి మొదలైనవి. మరియు కుట్టువలన విషము ఎక్కు జంతువులు పురుగుల వలన అనగా సాలె పురుగు, చిన్న పురుగులు, ముళ్ళు, పూతనా మొదలగు దెయ్యములు మరియు పాములు కాటు వేయుటవలన విషంలోనికి ప్రవేశిస్తుంది. విషమును ఎక్కించునవి చరాచరములు (కదులునవి, కదలిక లేనివి) కావచ్చు. వానిని నిశ్శబ్దంగా వుండనిమ్ము. తుమ్బుర స్ఫుట స్ఫుట ప్రకోట ప్రకోట. తూర్పు భాగము నుండి నన్ను వికలుదంష్ట్ర (వంకర టింకరపళ్ళు) కాపాడు గాక! ఓం హైహైహైహైహై వేయిమంది సూర్యుల, కాలము వంటి ఓ దేవతా! నీకు జయం కలుగుగాక! నన్ను పడమర నుంచి కాపాడుము. ఓం నివి, నివి, ఓ మహాకపిల బాగా వెలుగుచున్న మంటలాగా ఉత్తర దిశనుండి నన్ను రక్షించుము. ఓం విలి విలి మిలి మిలి గరుడి, గరుడి గౌరీ, గాన్ధారీ తికమక పెట్టు విషముల నుండి స్వాహా పూర్వకంగా నన్ను దక్షిణ దిశ నుండి కాపాడు గాక! నీ యొక్క కృపాకటాక్షమును నా వైపునకు ప్రసరింపజేయి. ఈ జీవుల యొక్క భయంకరమైన బాధల నుండి పీడల నుండి నన్ను కాపాడుము. విజయం కలుగు గాక. నీకు విజయం కలుగుగాక! శత్రువు నశించు గాక! యుగముల యొక్క కదిలికలవలె అనేక కిరణములు భయము లేకుండా చేసి నన్ను రక్షించు గాక! వాటిని (ఆ కిరణములను) నా పొట్ట యందు వుండునట్లు చేయ్యి. శ్రీహరి యొక్క వేరువేరు అంశలు వాసుదేవ, సంకర్షణ, ప్రద్యుమ్న మరియు అనిరుద్ధ, విష్ణు, నారాయణ నా యొక్క జ్వరములను పోగొట్టు గాక!

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే వైష్ణవకవచకథనం నామ చతుర్నవత్యధికశతతమోఽధ్యాయః ॥194॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు వైష్ణవకవచం అనే పేరుగల నూట తొంబైనాల్గవ అధ్యాయం సమాప్తం.



పఞ్చనవత్యధికశతతమోఽధ్యాయః – నూట తొంబైఐదవ అధ్యాయం

సప్తరాత్రఫలవ్రతమ్ – ఏడురాత్రులలో ఫలించే వ్రతం

హరిరువాచ – శ్రీమహావిష్ణువు పలికాడు.

సర్వకామప్రదాం విద్యాం సప్తరాత్రేణ తాం శృణు ।
నమస్తుభ్యం భగవతే వాసుదేవాయ ధీమహి ॥1॥

ప్రద్యుమ్నాయానిరుద్ధాయ నమః సఙ్కర్షణాయ చ ।
నమో విజ్ఞానదాత్రే చ పరమానన్దమూర్తయే ॥2॥

ఏడు రాత్రులలో అన్ని కోరికలను నెరవేర్చే ఈ అపూర్వవిద్యను గురించి విను. మనం ధ్యానించే వాసుదేవునికి నమస్కారములు. ప్రద్యుమ్నునికి, అనిరుద్ధునికి నమస్సులు. సంకర్షణునికి నమస్కారములు. నాకు జ్ఞానమును ప్రసాదించిన స్వామికి, మూర్తీభవించిన పరమానన్దస్వరూపునకు నమస్కారములు.

ఆత్మారామాయ శాన్తాయ నివృత్తిద్వైతదృష్టయే ।
త్వం రూపాణి చ సర్వాణి తస్మాత్తుభ్యం నమో నమః ॥3॥

ఆత్మయందు రమించువాడును, శాంతస్వరూపుడును, ద్వంద్వదృష్టిలేని వాడును అయిన నీకు నమస్సులు అన్ని రూపములు నీవే. అందుచే నీకు నా నమస్కారములు.

హృషీకేశాయ మహతే నమస్తేఽనన్తమూర్తయే ।
యస్మిన్నిదం యతశ్చైతత్తిష్ఠత్యన్యోఽపి జాయతే ॥4॥

ఓ హృషీకేశా! ఓ మహానుభావా! అంతంలేని స్వరూపం గలవాడా! ఎవరియందు ఈ కనబడు సృష్టి ఇతర సృష్టిస్వరూపములు చూడబడుచున్నవో అటువంటి ఓ దేవా! నీకు నమస్కారములు.

మృణ్మయీం వహసి క్షోణీం తస్మై తే బ్రహ్మణే నమః ।
యన్న స్పృశన్తి న విదుర్మనోబుద్ధీన్ద్రియాసవః ॥
అన్తర్బహిశ్చరసి త్వం వ్యోమతుల్యం నమామ్యహమ్ ॥5॥

ఈ భూమండలమంతటిని నీవు మోస్తున్నావు. ఓ బ్రహ్మ! నీకు నమస్సులు. మనస్సు, బుద్ధి, జ్ఞానం, ఇంద్రియములు మరియు ప్రాణవాయువులు ఎవరిని తాకవో, లేక తెలిసికొనవో అట్టి నా స్వామికి నమస్కారములు. బయట, లోపల నీవు సాగదీయబడిన పందిరి వంటి ఆకాశంగా వున్నావు. నేను నమస్కారములు సమర్పిస్తున్నాను.

ఓం నమో భగవతే మహాపురుషాయ మహాభూతపతయే సకల సత్త్వ భావివ్రీడ నికర మల రేణూత్పల నిభ ధర్మాఖ్యవిద్యయా చరణారవిన్దయుగల పరమేష్ఠిన్నమస్తే అపాపవిద్యాధరతాం చిత్రకేతోశ్చ విద్యయా ॥6॥

ఓం మహాపురుషునకు, ప్రభువునకు నమస్సులు. మహాభూతములకు అధిపతి అయిన నీకు నమస్సులు. సాత్త్విక గుణములతో కూడి, తామరపుష్పములను పోలి, ధర్మకార్యములందు ఆరితేరిన పాదములయందు ఓ పరమేష్ఠీ! నీకు నా నమోవాకములు. ఈ విద్యను అభ్యసించి చిత్రకేతువు విద్యాధరుడు అయినాడు. ఆ స్థానమును సంపాదించినాడు (మహామంత్రవిద్యను సాధించినాడు).

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే సప్తరాత్రఫలవ్రతం నామ పఞ్చనవత్యధికశతతమోఽధ్యాయః ॥195॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ఏడు రాత్రులలో ఫలించే వ్రతం అనే పేరుగల నూటతొంబైఐదవ అధ్యాయం సమాప్తం.



షణ్ణవత్యధికశతతమోఽధ్యాయః – నూటతొంబై ఆరవ అధ్యాయం

విష్ణుధర్మ విద్యా – విష్ణుధర్మ విద్య

హరిరువాచ – శ్రీమహావిష్ణువు పలికాడు.

అవాప జప్త్వా చేన్ద్రత్వం విష్ణుధర్మాఖ్యవిద్యయా ।
సర్వాన్ శత్రూన్వినిర్జిత్య తాఞ్చ వక్ష్యే మహేశ్వర ॥1॥

ఈ విష్ణుధర్మవిద్యను జపించి, ఇంద్రుడు తన శత్రువులను జయించి, తన ఇంద్రపదవిని తిరిగి పొందినాడు. నేను ఆ విషయమును తెలుపుతాను.

పాదయోర్జానునోరూర్వోరుదరే హృద్యథోరసి ।
ముఖే శిరస్యానుపూర్వమోఙ్కారాదీని విన్యసేత్ ॥2॥

ఓం మొదలగు బీజాక్షరములను భౌతికంగా పాదముల యందు, మోకాళ్ళయందు, తొడలయందు, పొట్టయందు, హృదయమునందు, గుండెయందు (వక్షస్థలమునందు), నోటియందు తలయందు నిలపాలి. (న్యాసం చేయాలి) ఇవి క్రమంగా చేయాలి.

నమో నారాయణాయేతి విపర్యాసమథాపి చ ।
కరన్యాసం తతః కుర్యాద్ ద్వాదశాక్షరవిద్యయా ॥3॥

అష్టాక్షరీ మంత్రమును (ఎనిమిది అక్షరముల మన్త్రము) "ఓం నమో నారాయణాయ" వ్యతిరేక క్రమంలో న్యాసం చేయవచ్చును. తరువాత ద్వాదశాక్షరీ మంత్రంతో "ఓం నమో భగవతే వాసుదేవాయ" (పన్నెండు అక్షరముల మంత్రం) కరన్యాసం చేస్తూ (చేతుతో తాకుచు) జపించాలి.

ప్రణవాది యకారాన్తమఙ్గుల్యఙ్గుష్ఠపర్వసు ।
న్యసేద్ధృదయ ఓఙ్కారం మనుం మూర్ధ్ని సమస్తకమ్ ॥4॥

'ఓం' కారంతో ప్రారంభించి 'య' కారంతో ముగియునట్లు వేళ్ళ కణుపుల వద్ద వాటిని న్యాసం చేసి, బొటనవేళ్ళను సహితం స్పృశించాలి. 'ఓం' కారమున హృదయమునందు భావించాలి. మొత్తం మంత్రమును తలపై భావించాలి.

ఓంకారం తు భ్రువోర్మధ్యే శిఖానేత్రాది మూర్ధతః ।
ఓం విష్ణవే ఇతి ఇమం మన్త్రన్యాసముదీరయేత్ ॥5॥

కనుబొమ్మల మధ్యన ఓం వైష్ణవే (విష్ణవే) అను మంత్రంలోని 'ఓం'కారమును నిలపాలి. మిగతా అక్షరములను శిఖయందు కళ్ళయందు, తలయందు నిలపాలి. దీనిని 'మన్త్రన్యాసం' అంటారు.

ఆత్మానం పరమం ధ్యాయేచ్ఛేషం యచ్ఛక్తిభిర్యుతమ్ ।
మమ రక్షాం హరిః కుర్యాన్మత్స్యమూర్తిర్జలేఽవతు ॥6॥

భక్తులు ఆ పరమాత్మను ధ్యానించవలయును. ఎవరి యందు 'శేష'మను శక్తి ఇమిడి యున్నదో అట్టి పరమాత్మను ధ్యానించాలి. శ్రీహరి నన్ను రక్షించు గాక! నీటియందు మత్స్యావతారరూపంలో వున్న పరమాత్మ నన్ను రక్షించు గాక!

త్రివిక్రమస్తథాఽకాశే స్థలే రక్షతు వామనః ।
అటవ్యాం నారసింహస్తు రామో రక్షతు పర్వతే ॥7॥

ఆకాశమునందు త్రివిక్రముడు నన్ను రక్షించు గాక! నేలమీద వామనుడు నన్ను రక్షించు గాక! అడవి యందు నృసింహస్వామి నన్ను రక్షించు గాక! కొండశిఖరముల యందు శ్రీరామచంద్రుడు నన్ను రక్షించు గాక!

భూమౌ రక్షతు వారాహో వ్యోమ్ని నారాయణోఽవతు ।
కర్మబన్ధాచ్చ కపిలో దత్తో యోగాంశ్చ రక్షతు ॥8॥

వరాహమూర్తి నన్ను భూమిపై రక్షించు గాక! ఆకాశమున శ్రీమన్నారాయణుడు రక్షించు గాక! కపిలుడు నన్ను కర్మబంధం నుండి తప్పించు గాక! దత్తాత్రేయుడు నా యోగనిష్ఠను కాపాడు గాక!

హయగ్రీవో దేవతానాం కుమారో మకరధ్వజః ।
నారదోఽన్యార్చనాద్దేవః కూర్మో వై నైఋతే సదా ॥9॥

హయగ్రీవుడు, కుమారస్వామి (దేవతలకు అధిపతి), మకరధ్వజుడు నన్ను రక్షించు గాక! నారదుడు ఇతర దేవతారాధననుండి నా ధ్యాస మరల్చును గాక! నైఋతి దిశయందు ఎల్లప్పుడు నన్ను కూర్మావతారం (తాబేలు రూపం) కాపాడు గాక!

ధన్వన్తరిశ్చాపథ్యాచ్చ నాగః క్రోధవశాత్కిల ।
యజ్ఞో రోగాత్ సమస్తాచ్చ వ్యాసోఽజ్ఞానాచ్చ రక్షతు ॥10॥

అపత్యంతో కూడిన ఆహారమును తినకుండా ధన్వన్తరి నన్ను కాపాడు గాక! కోపం యొక్క సంకెళ్ళలో చిక్కు కొనకుండా 'నాగ' దేవత నన్ను రక్షించు గాక! 'యజ్ఞ' మూర్తి నన్ను రోగములకు గురికాకుండా కాపాడు గాక! వ్యాసభగవానుడు నేను అజ్ఞానమను గోతిలో పడకుండా రక్షించు గాక!

బుద్ధః పాషణ్డసంఘాతాత్కల్కిరవతు కల్మషాత్ ।
పాయాన్మధ్యన్దినే విష్ణుః ప్రాతర్నారాయణోఽవతు ॥11॥

బుద్ధుడు నన్ను వేదబాహ్యుల నుండి కాపాడు గాక! కల్కిభగవానుడు నన్ను పాపముల నుండి రక్షించు గాక! మధ్యాహ్నం నన్ను విష్ణువు కాపాడు గాక! ఉదయమున నన్ను శ్రీమన్నారాయణుడు రక్షించు గాక!

మధుహా చాపరాహ్ణే చ సాయం రక్షతు మాధవః ।
హృషీకేశః ప్రదోషేఽవ్యాత్ప్రత్యూషేఽవ్యాజ్జనార్దనః ॥12॥

మధు అను రాక్షసుని చంపిన స్వామి నన్ను అపరాహ్ణమునందు (మధ్యాహ్నం) కాపాడు గాక! సాయంకాలం మాధవుడు కాపాడు గాక! ఉదయముననే హృషీకేశుడు రక్షించు గాక! సంధ్యాసమయమున జనార్దనుడు రక్షించు గాక!

శ్రీధరోఽవ్యాదర్ధరాత్రే పద్మనాభో నిశీథకే ।
చక్రకౌమోదకీ బాణా ఘ్నన్తు శత్రూంశ్చ రాక్షసాన్ ॥13॥

అర్ధరాత్రియందు శ్రీధరుడు నన్ను రక్షించు గాక! పద్మనాభుడు నన్ను నడిరేయియందు కాపాడు గాక! సుదర్శనచక్రం, గద, మరియు బాణములు నా యొక్క శత్రువులను, రాక్షసులను నాశం చేయు గాక!

శఙ్ఖః పద్మం చ శత్రుభ్యః శార్ఙ్గం వై గరుడస్తథా ।
బుద్ధీన్ద్రియమనః ప్రాణాన్ పాతు పార్శ్వ విభూషణః ॥14॥

శేషం సర్వఙ్చ రూపఙ్చ సదా సర్వత్ర పాతు మామ్ ।
విదిక్షు దిక్షు చ సదా నరసింహశ్చ రక్షతు ॥15॥

శంఖం, పద్మం నన్ను శత్రువుల నుండి రక్షించు గాక! ధనుస్సు మరియు గరుడుడు నా యొక్క బుద్ధిని, జ్ఞానేంద్రియములను, మనస్సును, ప్రాణనాడులను కాపాడు గాక! స్వామి ప్రక్కన ధరించిన ఆభరణములు మిగిలిన రూపం నన్ను అంతటను అన్నివేళలందు కాపాడు గాక! అన్ని దిక్కుల యందు, విశేషమైన ప్రాంతములయందు నృసింహస్వామి నన్ను ఎల్లపుడు రక్షించు గాక!

ఏతద్ధారయమాణస్తు యం యం పశ్యతి చక్షుషా ।
స వశీ స్యాద్విపాప్మా చ రోగముక్తో దివం వ్రజేత్ ॥16॥

ఈ దివ్యమంత్రమును ధరించిన వారు ఎవరినైతే చూచెదరో వారు అతని వశమౌతారు. వారు పాపముల నుండి, రోగముల నుండి విముక్తులై దివిని చేరుతారు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే విష్ణుధర్మ విద్యా నామ షణ్ణవత్యధికశతతమోఽధ్యాయః ॥196॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు విష్ణుధర్మ విద్య అనే పేరుగల నూట తొంబైఆరవ అధ్యాయం సమాప్తం.



సప్తనవత్యధిక శతతమోఽధ్యాయః – నూట తొంబైఏడవ అధ్యాయం

గరుడమన్త్రమ్ – గరుడమంత్రం

ధన్వన్తరి రువాచ – ధన్వన్తరి పలికాడు.

గారుడం సంప్రవక్ష్యామి గరుడేన ఉదీరితమ్ ।
కశ్యపాయ సుమిత్రేణ విషహృద్ యేన గారుడీ ॥1॥

నేను మొట్టమొదటిసారిగా కశ్యపునికి మంచి మిత్రుడయిన గరుడుడు తెలిపిన గరుడమంత్రమును విశదీకరిస్తాను. ఈ అద్భుతమైన విద్యను జపించడం వలన విషం కూడా తొలగిపోతుంది.

పృథివ్యాపస్తథా తేజో వాయురాకాశమేవ చ ।
క్షిత్యాదిష్వేవ వర్గాశ్చ ఏతే వై మణ్డలాధిపాః ॥2॥

పఞ్చ తత్త్వే స్థితా దేవాః ప్రాప్యంతే విష్ణుసేవకైః ।
దీర్ఘస్వరవిభిన్నాశ్చ నపుంసకవివర్జితాః ॥3॥

పంచ భూతములుగా తెలుపబడు, పృథివీ, అప్, తేజో, వాయు, ఆకాశములు దేవతల చేత అధిష్ఠింపబడినాయి. వారు దైవపరమైన, గుప్తమైన ఆకారములకు అధిష్ఠానదేవతలు. అవి విష్ణుభక్తులచేత పొందబడినాయి. దీర్ఘఅచ్చులు (అక్షరములు) తప్ప మిగతా అక్షరములచే అవి సూచించబడినాయి. నపుంసకములు తప్ప మిగతా వారు ఆ దేవతలు.

షడఙ్గః స శిరః ప్రోక్తో హృచ్ఛిరశ్చ శిఖా క్రమాత్ ।
కవచం నేత్రమస్త్రం స్యాన్న్యాసః స్వస్థలసంస్థితిః ॥4॥

శరీరం యొక్క ఆరు భాగములు (రెండు పిక్కలు, రెండు భుజములు, బొడ్డు మరియు తల) ఈ కవచం హృదయమును, తలను, మరియు శిఖను నేత్రములతో చూస్తుంది. అస్త్రమంత్రమును వాటి వాటి స్థానములందు తాకుతూ న్యాసమున పఠించాలి.

సర్వసిద్ధిప్రదస్యాన్తే కాలవహ్నిరథోఽనిలః ।
షష్ఠస్వరసమాయుక్తమర్ధేన్దుసంయుతం పరమ్ ॥5॥

అన్నియు పొందిన తరువాత కాలవహ్ని (మారణాగ్ని) మరియు వాయువు క్రింది భాగమున ప్రాతినిధ్యం వహిస్తాయి. ఆరవ అచ్చు అక్షరము 'ఊ' మరియు అనుస్వారాలతో కలిసి శక్తివంతమైన బీజాక్షరం తయారౌతుంది. 'ఓం'.

పరాపర విభిన్నాశ్చ శివస్యోర్ధ్వాధ ఈరితాః ।
రేఫేణాఙ్గేషు సర్వత్ర న్యాసం కుర్యాద్ యథావిధి ॥6॥

పర మరియు అపర అనునది పైన క్రింద (ఆకాశం పైన క్రింద) అన్ని అంగములకు సంబంధించిన న్యాసం విధిపూర్వకంగా 'ర' (రేఫ)తో చేయాలి.

హృది పాణితలే దేహే కర్ణే నేత్రే కరోతి చ ।
జపాత్తు సర్వసిద్ధిః స్యాచ్చతుర్వక్త్ర సమాయుతమ్ ॥7॥

హృదయమునందు, అరచేతులందు, శరీరమునందు, చెవులందు, కళ్ళయందు అఙ్గన్యాసం చేయాలి. జపం చేయుట వలన అంతట విజయం చేకూరుతుంది. మన్త్రయుక్తమయిన మణ్డలమునకు (ఆకారమునకు) నాలుగు ముఖములుంటాయి.

చతురస్రాం సువిస్తారాం పీతవర్ణాం తు చిన్తయేత్ ।
పృథివీం చేన్ద్రదైవత్యాం మధ్యే వరుణమణ్డలమ్ ॥8॥

విశాలమైన చతురస్రాకారపు పసుపు పచ్చని రంగులో వున్న మంత్ర చిత్రము నందు భూమిని మధ్యస్థం చేయాలి. దీనికి అధిష్ఠానదేవత ఇంద్రుడు. వరుణుని యొక్క ప్రాంతం మధ్యభాగం.

మధ్యే పద్మం తథాయుక్తమర్ధచన్ద్రం సుశీతలమ్ ।
ఇన్ద్రనీలద్యుతిం సౌమ్యమథవాగ్నేయమణ్డలమ్ ॥9॥

త్రికోణం స్వస్తికైర్యుక్తం జ్వాలామాలానలం స్మరేత్ ।
భిన్నాఞ్జనాభాకారం స్వవృత్తం బిందుభూషితమ్ ॥10॥

క్షీరోర్మిసదృశాకారం శుద్ధస్ఫటికవర్చసమ్ ।
ప్లావయన్తం జగత్ సర్వం వ్యోమామృతమనుం స్మరేత్ ॥11॥

దీని మధ్యభాగమున తామరపుష్పం తళతళ మెరుస్తున్న అర్ధచంద్రాకారంలో చంద్రుడు. ఇది చాలా ప్రశాంతంగా వుంటుంది. లేక ఒక త్రికోణంతో వున్న ఆగ్నేయమండలము దానిపైన వుంచవచ్చును. వెలుగుచున్న అగ్నిని స్వస్తికతో తరువాత ధ్యానించాలి. దాని తరువాత బిందు ఆకారంలో గుండ్రంగా సౌవీరం (సుర్మా) యొక్క దిమ్మను వుంచాలి. దీనిపై వ్యోమామృతమణ్డలమును యోచించాలి. ఇది పాలతరంగముల వలె వుంటుంది. మరియు స్వచ్ఛమైన స్ఫటికం వలె వుంటుంది. ఇది మొత్తం విశ్వమును తుడిచిపెడుతుంది.

వాసుకిః శఙ్ఖపాలశ్చ స్థితౌ పార్థివమణ్డలే ।
కర్కోటః పద్మనాభశ్చ వారుణే తౌ వ్యవస్థితౌ ॥12॥

భూమండలమునందు వాసుకి మరియు శఙ్ఖపాలుడు స్థానమును పొంది వుంటారు. మరియు పద్మనాభుడు, కర్కోటకుడు వరుణమండలమునందు స్థానమును ఏర్పరచుకొంటారు.

ఆగ్నేయేన తు కులకస్తక్షశ్చైవ మహాబ్జకౌ ।
వాయుమణ్డలసంస్థౌ చ పఞ్చభూతాని విన్యసేత్ ॥13॥

అఙ్గుష్ఠాదికనిష్ఠాన్తమనులోమవిలోమతః ।
పర్వసన్ధిషు చ న్యస్యా జయా చ విజయా తథా ॥14॥

ఆగ్నేయమండలమునందు కులకను న్యాసం చేయాలి. తక్షకుని, మహాబ్జకుని వాయుమండలము నందుంచాలి. పంచ భూతములను అయిదు వేళ్ళయందు (బొటనవ్రేలు నుండి చిటికెన వ్రేలు వరకు) గుర్తించాలి. వీటిని క్రమపద్ధతిలోను లేక వ్యతిరేకపద్ధతిలోను న్యాసం చేయాలి. వేళ్ళ యొక్క ముణుకుల యందు జయ, విజయ అను వారలను న్యాసం చేయాలి.

ఆస్యాదిస్వపురస్థానే న్యాసాః శివషడఙ్గకమ్ ।
కనిష్ఠాదౌ హృదాదౌ చ శిఖాయాం కరయోర్న్యసేత్ ॥15॥

శివషడఙ్గ మంత్రంను నోటియందు న్యాసం చేయాలి. హృన్మంత్రమును భుజములందు లేదా వ్రేళ్ళయందు లేదా శిఖయందు న్యాసం చేయాలి.

వ్యాపకన్తు తతః పూర్వం క్రమాదఙ్గులిపర్వసు ।
భూతానాఞ్చ పునర్న్యాసః శివాఙ్గాని తథైవ చ ॥16॥

ప్రణవాదినమశ్చాన్తే నామ్నైవ చ సమన్వితాః ।
సర్వమన్త్రేషు కథితో విధిః స్థాపనపూజనే ॥17॥

అంతకుముందుగా వ్యాపకమన్త్రమును వేళ్ళయొక్క ముణుకులయందు న్యాసం చేయాలి. భూతన్యాసం మరియు ఇతర వైదికకర్మలను శివాఙ్గమన్త్రముల వలె 'ఓం' కారంతో ప్రారంభించి 'నమః' తో ముగించాలి. ఈ విధంగా ఈ మంత్రములను స్థాపించుటకు, పూజించుటకు కావలసిన నియమములు తెలిపినారు.

ఆద్యక్షరం తన్నామ్నశ్చ మన్త్రోఽయం పరికీర్తితః ।
అష్టానాం నాగజాతీనాం మన్త్రః సాన్నిధ్యకారకః ॥18॥

ఎనిమిది రకముల సర్పజాలం (పాములు), వాటి పేర్ల మొదటి అక్షరములను కలిపిన మంత్రంగా తయారౌతాయి. ఆ మన్త్రమును జపించిన ఆ పాములు తన యొక్క సన్నిధిలోనికి వాటిని తీసికొని రావచ్చును.

ఓం స్వాహా క్రమశశ్చైవ పఞ్చభూతపురోగతమ్ ।
ఏష సాక్షాద్భవేత్తార్క్ష్యః సర్వకర్మప్రసాధకః ॥19॥

పఞ్చ భూతమన్త్రములను 'ఓం స్వాహా' అను మంత్రంతో తార్క్ష్యుని (గరుడుడు) దగ్గర జపించినపుడు అతని కార్యకలాపములన్నియు నెరవేరుతాయి.

కరన్యాసం స్వరం కృత్వా శరీరే తు పునర్న్యసేత్ ।
జ్వలంతం చిన్తయేత్ ప్రాణమాత్మసంశుద్ధికారకమ్ ॥20॥

బీజం తు చిన్తయేత్పశ్చాద్వర్ణాన్తమమృతాత్మకమ్ ।
ఏవఞ్చాప్యాయనం కృత్వా మూర్ధ్ని సంచిన్త్య చాత్మనః ॥21॥

పృథివీం పాదయోర్దద్యాత్ తప్తకాఞ్చనసప్రభామ్ ।
అశేషభువనాకీర్ణాం లోకపాలసమన్వితామ్ ॥22॥

అచ్చులతో కరన్యాసం ముగిసిన తరువాత తిరిగి శరీరన్యాసమును ప్రారంభించాలి. ఆత్మను శుద్ధి చేయునటువంటి ప్రాణమును తలుచుకోవాలి. అమృతవర్షం క్రిందికి కురుస్తున్నట్లు బీజమంత్రమును ధ్యానం చేయాలి. ఈ విధంగా తనను తాను బలవంతునిగా చేసికొనుచూ, శిరస్సునందు ధ్యానించుకొనుచూ, పాదముల వద్ద భూమిని న్యాసము చేయాలి. కరిగిన బంగారంవలె ప్రకాశించుచున్న భూమి విశ్వంచే చుట్టబడి లోకపాలుర చేత రక్షింపబడుతోంది.

ఏతాం భగవతీం పృథ్వీం స్వదేహే విన్యసేద్ బుధః ।
శ్యామవర్ణమయం ధ్యాయేత్పృథివీ ద్విగుణం భవేత్ ॥23॥

తెలివిగల వ్యక్తి ఈ దేవతాభూమిని తన శరీరంలోనే గుర్తిస్తాడు. దీనిని మినహాయించి వున్న భారమంతయు భూమికి రెండు రెట్లు వుంటుంది. అది అంతయు దట్టమైన నీలిరంగులో వుంటుంది.

జ్వాలామాలాకులం దీప్తమాబ్రహ్మ భువనాన్తికమ్ ।
నాభిగ్రీవాన్తరే న్యస్య త్రికోణం మణ్డలం రవేః ॥24॥

భిన్నాఞ్జననిభాకారం నిఖిలం వ్యాప్య సంస్థితమ్ ।
ఆత్మమూర్తిస్థితం ధ్యాయేద్వాయవ్యం తీక్ష్ణమణ్డలమ్ ॥25॥

సూర్యమండలం త్రిభుజం వలె వుంటుంది. దీనిని బొడ్డునకు మెడకు మధ్యన గుర్తించాలి. ఈ బ్రహ్మాండం అంతయు దేదీప్యమానంగా ప్రకాశించే మంటలయొక్క సమూహం (గుంపు)తో కూడి ఉంది. దీని తరువాత భయంకరమైన వాయుమండలమున ధ్యానం నిలపాలి. దీని రంగు సౌవీరం యొక్క దిమ్మవలె వుంటుంది. తన మూర్తియందుంటుంది.

శిఖోపరి స్థితం దివ్యం శుద్ధస్ఫటికవర్చసమ్ ।
అప్రమాణమహావ్యోమ వ్యాపకం చామృతోపమమ్ ॥26॥

వ్యోమ (ఆకాశ) మండలమును శిఖకు పైభాగమున వున్నట్లు ధ్యానించాలి. ఇది స్వచ్ఛమైన స్ఫటికం వలె ధగధగ మెరుస్తూ, అనంతంగా వుండి, అంతట వ్యాపించి అమృతంతో సమానంగా వుంటుంది.

భూతన్యాసం పురా కృత్వా నాగానాఞ్చ యథాక్రమమ్ ।
లకారాన్తా బిన్దుయుతా మన్త్రా భూతక్రమేణ తు ॥27॥

శివబీజం తతో దద్యాత్తతో ధ్యాయేచ్చ మణ్డలమ్ ।
యద్యస్య క్రమమాఖ్యాతం మణ్డలస్య విచక్షణః ॥
తస్య తచ్చిన్తయేద్వర్ణం కర్మకాలే విధానవిత్ ॥28॥

భూతన్యాసమును ముగించిన తరువాత మరియు నాగులను ల, లం అను అక్షరములతో ముగిసే మన్త్రములను జపించిన తరువాత 'శివబీజ' మును ఉంచాలి. అట్లు చేసిన తరువాత ధ్యానం చేయాలి. తెలివి గల భక్తుడు మండలములకు సంబంధించిన అన్ని క్రమములను తప్పక పాటించాలి. ఆ హోమం చేయునపుడు, మన్త్రమును జపించునపుడు ఆ రంగును కూడా మనస్సునందు ధ్యానించాలి.

పాదపక్షైస్తథా చఞ్చ్వ కృష్ణనాగైర్విభూషితమ్ ।
తార్క్ష్యం ధ్యాయేత్ తతో నిత్యం విషే స్థావరజఙ్గమే ॥29॥

గ్రహభూతపిశాచే చ డాకినీయక్షరాక్షసే ।
నాగైర్వేష్టితం కృత్వా స్వదేహే విన్యసేచ్ఛివమ్ ॥30॥

స్థావర (స్థిరంగా వుండు వృక్షాదులు) ముల వలన గాని, జఙ్గమము (ఇటునటు తిరుగు జంతువులు మొదలగు వాని) వలన గాని సంభవించు విషమును తొలగించుటకు గరుడుని ధ్యానించాలి. ఆయనను పాదముల వద్ద మరియు రెక్కలు, ముక్కు వద్ద నల్లపాములను వుంచి ధ్యానించాలి. దుష్టగ్రహములయొక్క తీవ్రమైన పీడను అనుభవించునపుడు, భూతములు, పిశాచములు, డాకినులు, యక్షులు, మరియు రాక్షసులు మనలను పీడించునపుడు 'శివ'ను మనశరీరమున న్యాసం చేసుకోవాలి. 'శివ'ను చుట్టను పాములతో అలంకరించాలి.

ద్విధా న్యాసః సమాఖ్యాతో నాగానాఞ్చైవ భూతయోః ।
ఏవం ధ్యాత్వా కర్మ కుర్యాదాత్మతత్త్వాదికం క్రమాత్ ॥31॥

ఈ విధంగా రెండు విధముల న్యాసమును, సర్పములను గురించి మరియు పంచ భూతములను గురించి విశదీకరించాను. ఈ విధంగా ధ్యానం క్రమంగా చేసిన తరువాత అభ్యాసం అయిన పిమ్మట ఆత్మతత్త్వం తెలుస్తుంది.

త్రితత్త్వం ప్రథమం దత్త్వా శివతత్త్వం తతః పరమ్ ।
యథా దేహే తథా దేవే అఙ్గులీనాఞ్చ పర్వసు ॥32॥

త్రితత్త్వమును మొదట ఇచ్చిన తర్వాత శివతత్త్వమును ఇవ్వాలి. దేవుళ్ళ విషయములోను, శరీరము విషయములోను వేళ్ళయొక్క సంధులందు న్యాసము చేయుట సమానమే.

దేహన్యాసం పురా కృత్వా అనులోమవిలోమతః ।
కన్దం నాలం తథా పద్మం ధర్మం జ్ఞానాదిమేవ చ ॥33॥

ద్వితీయస్వరసంభిన్నం వర్గాన్తేన చ పూజయేత్ ।
క్షౌమితి కర్ణికామధ్యే మూర్ధ్ని రేఫేణ సంయుతమ్ ॥34॥

యథాప్రకారం లేక వ్యతిరేకదిశతో దేహన్యాసమును చేసిన పిదప కందం, నాలం, పద్మం, ధర్మం మరియు జ్ఞానములను వివిధ వర్గములలోని చివరి అక్షరములతో రెండవ అచ్చుతో కలిపి పూజించాలి. 'క్షౌం' అను మంత్రమును బీజకోశమునందు (గుప్తముగా వుంచబడినది) మరియు రేఫను శిరస్సు నందు (తలమీద) అనుబంధము చేయాలి.

అ క చ ట త ప య శా వర్గాః పూర్వాదికే న్యసేత్ ।
పత్రాన్తకేశరాన్తే తు ద్వౌ ద్వౌ పూర్వాదికౌ తథా ॥35॥

అ,క,చ,ట,త,ప,య, మరియు శ ఇవి వర్గలు. వీటిని తూర్పు, పడమర మొదలగు భాగములందుంచాలి. రెండు రెండు అక్షరముల చొప్పున ఆకుల యందును రేకుల యందును ఉంచాలి.

కేశరే తు స్వరా న్యస్తా ఈశాన్తాన్ షోడశార్చయేత్ ।
వామాద్యాః శక్తయః ప్రోక్తాస్త్రితత్త్వం తు తతో న్యసేత్ ॥36॥

అచ్చులను రేకులయందు న్యాసం చేసి 'ఈశ' లో ముగియు పదహారు నియములను పూజించాలి. 'వామ' మొదలగు శక్తులను పూజించాలి. మూడు తత్త్వములను న్యాసం చేయాలి.

ఆవాహయేత్తతో మూర్ధ్ని శివమఙ్గం తతః పరమ్ ।
కర్ణికాయాం న్యసేద్దేవం సాఙ్గం తత్ర పురస్సరమ్ ॥37॥

పవిత్రమైన శివాఙ్గమును శిరస్సునందు (నెత్తిమీద) ఆవాహనం చేయాలి. రహస్యస్థానమునందు దేవుని న్యాసం చేయాలి. అతని యొక్క సేవకులు, అనుచరులందరిని న్యాసం చేయాలి.

పృథివీ పశ్చిమే పత్రే ఆపశ్చోత్తరసంస్థితాః ।
తేజస్తు దక్షిణే పత్రే వాయుం పూర్వేణ పూజయేత్ ॥38॥

పృథివీతత్త్వమును పశ్చిమమున వున్న ఆకునందు పూజించాలి. నీరు (ఆపః) ను ఉత్తరదిక్కున నున్న ఆకునందు పూజించాలి. తేజోతత్త్వమును దక్షిణమున నున్న ఆకునందు పూజించాలి. వాయుతత్త్వమును తూర్పున వున్న ఆకునందు పూజించాలి.

స్వబీజం మూర్తిరూపం తు ప్రాగుక్తం పరికల్పయేత్ ।
యం వాయుమూలం నైఋుత్యే రేఫస్త్వనలసంస్థితః ॥39॥

ఇది వరలో తెలిపిన విధంగా దానికి సంబంధించిన బీజాక్షరమును మూర్తిరూపమునందు (విగ్రహరూపంలో) యథావిధిగా న్యాసం చేయాలి. 'యం' అనునది వాయువునకు మూలం. దీనిని నైఋతిమూల ఉంచాలి. 'ర' అను బీజాక్షరమును ఆగ్నేయమునందు ఉంచాలి.

వం చ ఈశే సదా పూజ్య ఓం హృదిస్థఇచ్చ పూజయేత్ ।
తన్మాత్రాన్ భూతమాత్రాంస్తాన్ బహిరేవ ప్రపూజయేత్ ॥40॥

'వం' అను బీజాక్షరమును ఈశాన్యమున వుంచి, ఎల్లప్పుడు పూజించాలి. హృదయమున 'ఓం' కారమను బీజాక్షరమును నిలుపుకొని, పూజించాలి, ధ్యానం చేయాలి. తన్మాత్రలను (పదార్థములతో కూడిన నియమములను) మరియు భూతమాత్రలను (భూమి మొదలగు వాటిని) రహస్యపటమునకు (మండపం) బయట పూజించాలి.

శివాఙ్గాని తతఃపశ్చాద్ ధ్యాత్వా సంపూజయేత్తతః ।
ఆగ్నేయ్యాం హృదయం పూజ్య శిర ఈశానగోచరే ॥41॥

శివాఙ్గములను తరువాత ధ్యానించి, పూజించాలి. ఆగ్నేయమున హృదయమును పూజించాలి. శిరస్సును ఈశాన్యమున పూజించాలి.

నైఋృత్యే తు శిఖాం దద్యాద్వాయవ్యాం కవచం న్యసేత్ ।
అస్త్రం తు బాహ్యతో దద్యాన్నేత్రముత్తరసంస్థితమ్ ॥42॥

నైఋతియందు శిఖను న్యాసం చేయాలి. కవచమును వాయవ్యమున న్యాసం చేయాలి. అస్త్రమును రహస్యపటం (మండపం)నకు బయట న్యాసం చేయాలి. నేత్ర (కన్ను) మును ఉత్తరదిక్కున న్యాసం చేయాలి.

పత్రాగ్రే కర్ణికాగ్రే తు బీజాని పరిపూజయేత్ ।
అనన్తాదికులీరాన్తా అష్టౌ నాగాః క్రమాత్ స్థితాః ॥43॥

పూర్వాదిక్రమేణైవ ఈశపర్యన్తమేవ చ ।
పూజయేచ్చ సదా మన్త్రీ విధానేన పృథక్ పృథక్ ॥44॥

హృది పద్మే విధానేన శిలాదౌ దత్తమణ్డలే ।
ఏతత్ కార్యం సముద్దిష్టం నిత్యనైమిత్తికేఽపి చ ॥45॥

మండపంలోని రహస్య ప్రాంతంలో వుంచబడిన బీజాక్షరములతో కూడిన ఆకుల కొనప్రాంతములలో బీజాక్షరములను పూజించాలి. అనంతుని మొదలు కులీర వరకు గల ఎనిమిదిమంది నాగదేవతలను తూర్పుదిక్కు నుండి ఈశాన్యదిక్కు వరకు క్రమంగా వుంచి, పూజించాలి. భక్తుడు మంత్రమును హృదయకమలము నందుగాని, లేక రహస్యమండపమునందుగాని జపిస్తూ వేరువేరు పద్ధతులతో పూజించి, పలకమీద చిత్తరువును రచన (వ్రాసి) చేసి, పూజించాలి. నిత్యకర్మలయందు మరియు ప్రత్యేకకర్మలయందు (నైమిత్తిక) ఈ పద్ధతినే అవలంబించాలి.

ఆత్మానం చిన్తయేన్నిత్యం కామరూపం మనోహరమ్ ।
ప్లావయన్తం జగత్ సర్వం సృష్టిసంహారకారకమ్ ॥46॥

భక్తుడు స్థిరంగా ఆత్మను గురించే ఆలోచించాలి. ఆత్మను కామరూపంగా భావించాలి. (అనగా తనకు యిష్టమయిన రూపమును పొందగలది) తన మనస్సునకు నచ్చినది సంతోషదాయకమైనది పొందగలదు. ఈ యావత్ విశ్వమును, తను సృష్టించినదానిని తుడిచిపెట్టుతూ వుంటుంది.

జ్వాలామాలాభిరుద్దీప్తం ఆబ్రహ్మభువనాన్తికమ్ ।
దశబాహుం చతుర్వక్త్రం పిఙ్గాక్షం శూలపాణినమ్ ॥47॥

దంష్ట్రాకరా(ళ)లమత్యుగ్రం త్రినేత్రం శశిశేఖరమ్ ।
భైరవం తు స్మరేత్ సిద్ధ్యై గరుడం సర్వకర్మసు ॥48॥

అతడు (భక్తుడు) భైరవుని జ్ఞాపకం తెచ్చుకోవాలి. ఈ మొత్తం విశ్వమును ప్రకాశింపచేయువాడాయనే. బ్రహ్మను మొదలు విశ్వం వరకు మంటల గుంపుతో కూడి పది భుజములతోను, నాలుగు ముఖములతోను, కపిలవర్ణంతో కూడిన కళ్ళు, మూడుకళ్ళు , శిఖయందు చంద్రుడు, చేతి యందు త్రిశూలమును ధరించినవాడై, వంకరయైన వాడి అయిన కోరలు, భయంకరుడై, మనము (భక్తులు) సిద్ధిని పొందుటకు (అనుకొన్నది సాధించుటకు) ఆ పరమేశ్వరుని ధ్యానించాలి. అన్ని కార్యకలాపములందు గరుడభగవానుని ధ్యానించాలి.

నాగానాం నాశనార్థాయ గరుడం భీమభీషణమ్ ।
పాదౌ పత్రాణి సంస్థాప్య దిశః పక్షాంస్తు సంశ్రితాః ॥49॥

సప్త స్వర్గా ఉరసి చ బ్రహ్మాణ్డం కణ్ఠమాశ్రితమ్ ।
రుద్రాది ఈశపర్యన్తం శిరస్తస్య విచిన్తయేత్ ॥50॥

సదాశివశిఖాన్తస్థం శక్తిత్రితయమేవ చ ।
పరాత్పరం శివం సాక్షాత్తార్క్ష్యం భువననాయకమ్ ॥51॥

త్రినేత్రముగ్రరూపఞ్చ విషనాగక్షయఙ్కరమ్ ।
గ్రసనం భీమవక్త్రఞ్చ గరుడం మన్త్రవిగ్రహమ్ ॥52॥

కాలాగ్నిమివ దీప్తఞ్చ చిన్తయేత్ సర్వకర్మసు ।
ఏవం న్యాసవిధిం కృత్వా యం యం మనసి చిన్తయేత్ ॥53॥

తత్తదేవ భవేత్ సాధ్యం నరో వై గరుడాయతే ।
ప్రేతా భూతాస్తథా యక్షా నాగా గన్ధర్వరాక్షసాః ॥
దర్శనాత్తస్య నశ్యన్తి జ్వరశ్చాతుర్థికాదయః ॥54॥

పాములు, విషనాగులు నశించుటకు గరుడ అను అద్భుతమైన మన్త్రమును ధ్యానించాలి. అతని పాదములను ఆ పీఠము నందలి ఆకులయందుంచాలి. అతని రెక్కలు దిక్కుల యందు విశ్రాంతి తీసికొంటాయి. ఏడు స్వర్గములు అతని వక్షస్థలమును తాకుతాయి. ఈ విశ్వం అతని గొంతు వరకు వస్తుంది. రుద్రులందరిని 'ఈశ' చివరగా వచ్చునట్లు శిరస్సు నందు నిలిపి, ధ్యానించాలి. సదాశివుని జటాజూటం యందున్న మూడు శక్తులను, గరుడుని భావించి అతనిని ధ్యానించాలి. తార్క్ష్యా ఎవరో కాదు శివుడే. దేవాదిదేవుడు మరియు ఈ విశ్వమునకు ప్రభువు. అందులకే అతనికి మూడు కళ్ళు వున్నాయి. అతడు చూచుటకు స్వరూపంలో, భీకరంగా వుంటుంది. విషసర్పములను

అతడు నాశనం చేస్తాడు. అతని నోరు అన్నింటిని మ్రింగివేస్తుంది. గరుడుని శరీరం మన్త్రములతో నిండి ఉంది. ఆయన కాలాగ్ని (చితినిప్పు) వలె చాలా వెలుగునిచ్చువాడు. ఏ కార్యమును తలపెట్టిననూ అతనిని ధ్యానించాలి. ఈ న్యాసమును విధిప్రకారం ఆచరించిన వ్యక్తికి తన మనస్సులో తలుచుకున్నవన్నియు తప్పక నెరవేరుతుంది. ఆ భక్తుడు గరుడునితో సమానంగా తులతూగుతాడు. దెయ్యములు, భూతములు, యక్షులు, నాగులు, గంధర్వులు, రాక్షసులు మొదలగువారు అతని చూపు పడగానే చనిపోతారు. చాతుర్థిక మొదలగు జ్వరములు తొలగిపోతాయి.

ధన్వన్తరి రువాచ – ధన్వన్తరి పలికాడు.

ఏవం స గరుడం ప్రోచే గరుడః కశ్యపాయ చ ।
మహేశ్వరో యథా గౌరీం ప్రాహ విద్యాం తథా శృణు ॥55॥

ప్రభువైన శివుడే ఈ విధంగా గరుడునికి చెప్పాడు. గరుడుడు దీనిని కశ్యపమహామునికి విశదీకరించాడు. ఇప్పుడు మహేశ్వరుడు గౌరీదేవికి విశదీకరించిన విద్యను చెబుతాను, విను.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే గరుడమన్త్రం నామ సప్తనవత్యధికశతతమోఽధ్యాయః ॥197॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు గరుడమంత్రం అనే పేరుగల నూట తొంబైఏడవ అధ్యాయం సమాప్తం.



అష్టనవత్యధికశతతమోఽధ్యాయః – నూట తొంబైఎనిమిదవ అధ్యాయం

త్రిపురస్తోత్రమ్ – త్రిపురస్తోత్రం

భైరవ ఉవాచ – భైరవుడు చెప్పుచున్నాడు.

ఓం హ్రీం ఆగచ్ఛ దేవి! నిత్యక్లిన్నామథో వక్ష్యే త్రిపురాం భక్తిముక్తిదామ్ । ఐం హ్రీం హ్రీం రేఖాకరణమ్। ఓం హ్రీం క్లేదినీభం నమః । మదన క్షోభినా తథా । ఏం, యం, క్రీం వా గణరేఖయా । హ్రీం మదనాన్తరే చ । ఐం హ్రీం హ్రీం చ నిరఞ్జనా వాగతి మదనాన్తరేఖే ఖనేత్రావలీతి చ । వేగవతి మహాప్రేతా సనాయచ పూజయేత్ । ఓం హ్రీం క్రైం నైం క్రైం నిత్యే మదద్రవే క్రీం నమః । ఐం హ్రీం త్రిపురాయై నమః । ఓం హ్రీం క్రీం పశ్చిమవక్త్రం ఓం ఏం హ్రీం హ్రీం చ తథోత్తరమ్ । ఓం హ్రీం దక్షిణమ్ ఊర్ధ్వం వక్త్రం తు పశ్చిమమ్ । ఓం హ్రీం పాశాయ క్రీం అఙ్కుశాయ, ఐం కపాలాయ నమః । ఆద్యం భయం ఐం హ్రీం హ్రీం చ తథా శిరః తథా శిఖాయై కవచే । ఐం హ్రీం క్రీం అస్త్రాయ ఫట్ ॥1॥

నిత్యక్లిన్న అను పిలువబడు త్రిపుర విద్యను నేను ఇపుడు విశదీకరిస్తాను. దీనివలన లౌకిక సుఖములు మరియు మోక్షం లభిస్తుంది. ఓం హ్రీం రమ్ము ఓ దేవతా! ఐం హ్రీం హ్రీం రేఖాకరణం. ఓం హ్రీం క్లేదినీభం నీకు నమస్కారం. అదే విధంగా కామమును ప్రేరేపించువానికి నమస్కారం. ఐం యాం క్రీం వా గణరేఖాయ. హ్రీం మదనాన్తరే చ (మన్మథుని కార్యకలాపముల మధ్యకూడా) ఐం హ్రీం హ్రీం చ నిరఞ్జన వాగతి మదనాన్తరేఖే ఖనేత్రావలీతి చ. వేగవతి మహాప్రేతాసనని కూడా పూజించాలి. ఓం హ్రీం క్రైం నైం క్రైం నిత్యం మదద్రవే క్రీం నమస్కారములు. ఏం హ్రీం త్రిపురునికి నమస్సులు. ఓం హ్రీం క్రీం పశ్చిమవక్త్రం (పశ్చిమ ముఖమునకు) ఓం ఐం హ్రీం దక్షిణమ్ (దక్షిణముఖమునకు) ఊర్ధ్వవక్త్రమ్ తు పశ్చిమముఖమునకు. ఓం హ్రీం పాశాయ (పాశమునకు), క్రీం అఙ్కుశాయ (త్రిశూలమునకు) ఐం కపాలాయ నమః (పుర్రెకు నమస్కారం) ఆద్యం భయం ఐం హ్రీం హ్రీం చ తథా శిరః తథా శిఖాయై కవచ ఐం హ్రీం క్రీం అస్త్రాయ ఫట్ (ఇవి అన్నియు న్యాసమంత్రములు).

పూర్వే కామరూపాయ అసితాఙ్గాయ భైరవాయ నమో బ్రహ్మాణ్యై! దక్షిణే చైవ స్కన్దాయ వై నమః ।
రురుభైరవాయ మహేశ్వర్యా వా ఆవాహయేత్ ॥2॥

తూర్పున కామరూపుడయిన అసితాఙ్గభైరవునకు నమస్కారం. బ్రహ్మాణికి నమస్కారం. దక్షిణమున స్కందునకు నమస్సులు. రుద్రభైరవునకు మరియు మాహేశ్వరికి నా ప్రార్థనలు.

తథా పశ్చిమే చణ్డాయ వై నమః కౌమార్యై ।
చోత్తరే చోల్కాయ క్రోధాయ నమః వైష్ణవ్యై ॥3॥

ఈ విధంగానే పశ్చిమమున చండునకు నమస్కారం. కౌమారికి నమస్సులు. ఉత్తరదిక్కున ఉల్కకు క్రోధం (కోపం)నకు నమస్కారం. వైష్ణవీదేవికి నమస్కారం.

అగ్నికోణే అఘోరాయ ఉన్మత్తభైరవాయేతి వారాహ్యై ।
రక్షః కోణే సారాయ కపాలినే భైరవాయ మహేన్ద్రియై ॥4॥

ఆగ్నేయమున అఘోరునికి నమస్సులు. ఉన్మత్త భైరవునికి మరియు వారాహీకి నమస్సులు. నైఋతి యందు సారకు నమస్సులు. కపాలికి భైరవునకు మరియు మహేంద్రీకి నమస్సులు.

వాయుకోణే జాలన్ధరాయ భీషణాయ భైరవాయ చాముణ్డాయై ।
ఈశకోణకే వటుకాయ సహారఞ్చణ్డికాఞ్చ ప్రపూజయేత్ ॥5॥

వాయవ్యమున జలంధరునకు, భీషణునకు భైరవునకు చాముండాదేవికి నమస్సులు. ఈశాన్యమున 'వటుకు'నకు సహార మరియు 'చండిక'కు పూజలు చేయాలి.

రతిప్రీతికామదేవాన్పఞ్చ బాణాన్యజేదథ ।
ధ్యానార్చనాజ్జప్యహోమాద్దేవీ సిద్ధా చ సర్వదా ॥6॥

రతి, ప్రీతి మరియు కామదేవుడు అనగా పఞ్చబాణుడు వీరిని అటు పిమ్మట పూజించాలి. ధ్యానంతో దేవిని పూజించి పూజలు చేసి, స్తోత్రములు, జపములు హోమమునందు హోమద్రవ్యములతో హవనం చేయాలి. (పూజా ద్రవ్యములను) ఉపయోగించి హోమం చేయాలి.

నిత్యా చ త్రిపురా వ్యాధిం హన్యాజ్జ్వాలాముఖీ క్రమాత్ ।
జ్వాలాముఖీక్రమం వక్ష్యే సా పూజ్యా మధ్యతః శుభా ॥7॥

శాశ్వతమైన త్రిపురను జ్వాలాముఖీ క్రమంలో పూజించాలి. అట్లు చేయుటవలన రోగములన్నియు పోతాయి. నేను జ్వాలాముఖీ క్రమమును తెలుపుతాను. ఆమెను మధ్య భాగమున న్యాసం చేసి పూజించాలి. ఆమె చాలా శుభప్రదమైనది (మంగళకరమైనది).

నిత్యారుణా మదనాతురా మహామోహా ప్రకృత్యపి ।
కలనా శ్రీభారతీ చ ఆకర్షణీ మహేంద్రాణీ ॥8॥

బ్రహ్మాణీ చైవ మహేశీ కౌమారీ వైష్ణవీ తథా ।
వారాహీ చైవ మాహేన్ద్రీ చాముణ్డా చాపరాజితా ॥9॥

విజయా చాజితా చైవ మోహినీ త్వరితా తథా ।
స్తమ్భినీ జృమ్భిణీ పూజ్యా కాలికా పద్మబాహ్యతః ॥
జ్వాలాముఖీక్రమం పూజ్య విషాదిహరణం భవేత్ ॥10॥

రహస్యమండపం యొక్క (రేఖాచిత్రం యొక్క) బయట వీరిని పూజించాలి. నిత్య, అరుణ, మదనాతుర, మహామోహ, ప్రకృతి, కలన, శ్రీ, భారతి, ఆకర్షణి, మహేంద్రాణి, బ్రాహ్మణి, మహేశి, కౌమారి, వైష్ణవి, వారాహి, మహీంద్రి, చాముణ్డ, అపర, జితావిజయ, అజిత, త్వరిత, మోహిని, స్తంభిని, జృంభిణి మరియు కాలిక వీరందరిని మంత్రపూరితమైన పద్మమునకు బయట పూజించాలి. జ్వాలాముఖీ క్రమంలో వీరిని పూజించడం వలన విషములన్నియు తొలగిపోతాయి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే త్రిపురస్తోత్రం నామ అష్టనవత్యధికశతతమోఽధ్యాయః ॥198॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు త్రిపురస్తోత్రం అనే పేరుగల నూట తొంబైఎనిమిదవ అధ్యాయం సమాప్తం.

నవనవత్యధికశతతమోఽధ్యాయః – నూటతొంబై తొమ్మిదవ అధ్యాయం

చూడామణిః – చూడామణి

భైరవ ఉవాచ – భైరవుడు పలికాడు.

అపి చూడామణిం వక్ష్యే శుభాశుభవిశుద్ధయే ।
సూర్యం దేవీం గణం సోమం స్మృత్వా తు విలిఖేన్నరః ॥1॥

నేను ఇపుడు చూడామణి పద్ధతి గురించి మంచి, చెడు శకునములను వివేకంతో తెలుసుకొనుటను విశదీకరిస్తున్నాను. యథార్థమును చెప్పు వ్యక్తి సూర్యుని, దేవతను, గణేశుని మరియు సోమదేవుని (శివుని) స్మరించి వ్రాయాలి.

త్రిరేఖాతో మూర్తికాభా అథవా ప్రశ్నవాక్యతః ।
దిశాస్థానప్రసూతో వా ధ్వజాదీన్గణయేత్క్రమాత్ ॥2॥

అతడు ప్రశ్న వాక్యమును వినగానే (ఎదుటివాని ప్రశ్నను) ఒక విగ్రహరూపంలో అతడు సమాంతరముగాను, నిలువుగాను, లేక ఎనిమిది దిక్కుల ఎనిమిది వేర్వేరు గదులు వాటి యందు గుర్తులను, జెండాను గుర్తించాలి.

ధ్వజో ధూమోఽథ సింహశ్చ శ్వా వృషః ఖరదన్తినః ।
ధ్వాంక్షశ్చ అష్టమో జ్ఞేయో నామమన్త్రైశ్చ తాన్న్యసేత్ ॥3॥

వీటిని నామ మాత్రపద్ధతిలో (మొదటి అక్షరంతో ప్రారంభించి) జెండా, పొగ, సింహం, కుక్క, ఎద్దు, కంచర గాడిద, ఏనుగు మరియు కాకి వీటిని వ్రాయాలి.

ధ్వజస్థానే ధ్వజం దృష్ట్వా రాజ్యచిన్తా ధనాదికమ్ ।
ధ్వజస్థానే స్థితో ధూమ్రో ధాతుచిన్తా చ లాభకమ్ ॥4॥

ధ్వజస్థానే స్థితే సింహే ధనలాభాదికం భవేత్ ।
ధ్వజస్థానే స్థితే శ్వానే దాసీచిన్తాసుఖాదికమ్ ॥5॥

ధ్వజం (జెండా) వున్నగదిలో జెండాను చూస్తే అది రాజ్యాధికారమునకు ఆదుర్దాను ఎక్కువచేస్తుంది మరియు సంపదలకొరకు అర్రులు చాస్తుంది. పొగ (ధూమం) గనక ఆ ధ్వజం ఉన్న గదిలో కనబడితే ఆత్రుతతో కూడిన ఆలోచనలను, లోహములను గురించి మరియు లాభములను గురించి వృద్ధిచేస్తుంది. ఆ గదిలో సింహం ఉన్నట్లు భావింపబడినచో సంపదలను బాగా ప్రోగుచేయుట మొదలగు ఫలితం కలుగుతుంది. కుక్క ఉన్నట్లు భావించినచో ఎక్కువ దుఃఖములు, ఆడపనివారితో దుఃఖం కలుగుట, మరియు సంతోషకరమైన విషయములు సంభవించుట జరుగుతాయి.

ధ్వజస్థానే వృషం దృష్ట్వా స్థానచిన్తా చ లాభకమ్ ।
ధ్వజస్థానే ఖరం దృష్ట్వా దుఃఖక్లేశాదికం భవేత్ ॥6॥

జెండావున్న గదిలో ఎద్దును చూస్తే తనయొక్క స్థానమును గురించి చింత మరియు లాభం కనబడతాయి. కంచరగాడిదను జెండావున్న గదిలో చూస్తే దుఃఖమును, బాధను సూచిస్తుంది.

ధ్వజస్థానే గజం దృష్ట్వా స్థానచిన్తాజయాదికమ్ ।
ధ్వజస్థానే తథా ధ్వాంక్షే క్లేశచిన్తా ధనక్షయః ॥7॥

జెండావున్న గదిలో ఏనుగును చూస్తే తన సాధనమును గురించిన చింత మరియు కొన్నింటి యందు విజయం కనబడుతుంది. కాకి కనక ఆ గదిలో చూడబడితే బాధలలో దుఃఖం మరియు సంపదలు తొలగిపోవుట జరుగుతుంది.

ధూమ్రస్థానే ధ్వజం దృష్ట్వా పూర్వం దుఃఖం తతో ధనమ్ ।
ధూమ్రే ధూమ్రం తథా దృష్ట్వా కలిదుఃఖాదికం భవేత్ ॥8॥

పొగవున్న గదిలో జెండాను చూసిన మొదట విచారమును, తరువాత సంపదలను సూచిస్తుంది. పొగయున్నగదిలో పొగను చూసిన దెబ్బలాటలు, దుఃఖములు సూచింపబడుతాయి.

ధూమ్రస్థానే స్థితే సింహే మనశ్చిన్తా ధనాదికమ్ ।
ధూమస్థానే స్థితే శ్వానే జయలాభాదికం భవేత్ ॥9॥

సింహంగనుక పొగవున్నగదిలో చూడబడితే మానసికమైన విచారములు మరియు సంపదలను ప్రోగుచేయుట సూచిస్తుంది. కుక్కగనుక చూడబడితే జయమును, లాభమును ముందుగా సూచింపబడతాయి.

ధూమ్రస్థానే వృషం దృష్ట్వా నారీ గోఽశ్వధనాధికమ్ ।
ధూమ్రస్థానే ఖరం దృష్ట్వా వ్యాధిశ్చాపి ధనక్షయః ॥10॥

పొగవున్నగదిలో ఎద్దునుచూసిన అది స్త్రీలను పొందుట, ఆవుల సంపద, గుఱ్ఱములు, మరియు ధనం మొదలగునవి ముందుగా సూచింపబడతాయి. కంచరగాడిదను చూసిన అనారోగ్యం, సంపదలను పోగొట్టుకొనుట ముందుగా సూచింపబడుతుంది.

ధూమ్రస్థానే గజే దృష్టే రాజ్యలాభజయాదికమ్ ।
ధూమ్రస్థానే స్థితే ధ్వాంక్షే ధనరాజ్యవినాశనమ్ ॥11॥

పొగయున్నగదిలో ఏనుగును చూస్తే రాజ్యలాభం, జయం మొదలగునవి ముందుగా సూచింపబడతాయి. కాకిగనుక పొగయున్నగదిలో చూడబడితే సంపదలు నశించుట, రాజ్యంను కోల్పోవుట ముందుగా సూచింపబడతాయి.

సింహస్థానే ధ్వజం దృష్ట్వా రాజ్యలాభాది నిర్దిశేత్ ।
సింహస్థానే స్థితే ధూమ్రే కన్యాప్రాప్తి ధనాదికమ్ ॥12॥

సింహం యొక్క స్థానంలో జెండాను చూస్తే రాజ్యంను సూచిస్తుంది. సింహస్థానమున పొగనుచూసిన కన్య లభిస్తుంది. మరియు ధనం మొదలగునవి లభిస్తాయి.

సింహస్థానే స్థితే సింహే జయో మిత్రసమాగమః ।
సింహస్థానే స్థితే శ్వానే స్త్రీ చిన్తా గ్రామలాభకమ్ ॥13॥

సింహస్థానము నందు సింహమునే చూసిన జయం, స్నేహితులను పొందుట సూచిస్తుంది. సింహస్థానమునందు కుక్కను చూసిన స్త్రీలను గురించి చింత మరియు గ్రామమును పొందుటను సూచిస్తుంది.

సింహస్థానే వృషం దృష్ట్వా గృహక్షేత్రార్థలాభకమ్ ।
సింహస్థానే గజం దృష్ట్వా గ్రామస్వామిత్వమేవ చ ॥14॥

సింహం యొక్క స్థానమునందు ఎద్దును చూస్తే ఇల్లును సంపాదించుట, భూమిని సంపాదించుట మరియు సంపదలు పొందుట సూచిస్తుంది. సింహస్థానంలో ఏనుగును చంపిన గ్రామమును సొంతం చేసికొనును.

సింహస్థానే గజం దృష్ట్వా ఆరోగ్యాయుస్సుఖాదికమ్ ।
సింహస్థానే స్థితే ధ్వాంక్షీ కన్యాధాన్యగుణాదికమ్ ॥15॥

సింహం యొక్క గదిలో ఏనుగును చూస్తే ఆరోగ్యం, ఆయువు, సుఖం సూచింపబడతాయి. సింహం యొక్క గదిలో కాకిని చూసిన కన్యలను పొందుట, ధాన్యం మంచి గుణములు పొందుట సూచిస్తుంది.

శ్వానస్థానే ధ్వజం దృష్ట్వా స్థానచిన్తాస్సుఖాదికమ్ ।
శ్వానస్థానే స్థితే ధూమ్రే కలహం కార్యనాశనమ్ ॥16॥

కుక్క స్థానమున జెండానుచూసిన విచారం, సంతోషం సూచిస్తుంది. ఈ కుక్క స్థానంలో పొగను చూసిన దెబ్బలాటలు, తలపెట్టిన పనులు అవకపోవుట సూచిస్తుంది.

శ్వానస్థానే స్థితే సింహే కార్యసిద్ధిర్భవిష్యతి ।
శ్వానస్థానే స్థితే శ్వానే ధననాశో భవిష్యతి ॥17॥

కుక్క స్థానమునందు సింహంవున్నచో (చూసిన) వ్యాపారం బాగుగా లాభాన్ని సూచిస్తుంది. కుక్క స్థానంలో కుక్కనే చూస్తే సంపదలన్నియు తుడిచిపెట్టుకొనిపోవుటను సూచిస్తుంది.

శ్వానస్థానే వృషం దృష్ట్వా రోగీ రోగాద్విముచ్యతే ।
శ్వానస్థానే ఖరం దృష్ట్వా కలహస్య భయం భవేత్ ॥18॥

కుక్కయొక్క స్థానంలో ఎద్దును చూస్తే రోగి తన రోగమునుండి విముక్తుడవుతాడు. ఒక కంచరగాడిదను కుక్కస్థానంలో చంపితే దెబ్బలాటల వలన భయం సూచింపబడుతుంది.

శ్వానస్థానే గజం దృష్ట్వా పుత్రభార్యాసమాగమః ।
శ్వానస్థానే స్థితే ధ్వాంక్షీ పీడా స్యాత్కులనాశనమ్ ॥19॥

కుక్కస్థానంలో ఏనుగును చూస్తే భార్యాబిడ్డలతో (మీమురులు) సమాగమం (కలియుట) సూచిస్తుంది. కాకిని గనుక కుక్కస్థానంలో చూస్తే దుఃఖం వంశనాశనం (కుటుంబనాశనం) సూచిస్తుంది.

వృషస్థానే ధ్వజం దృష్ట్వా రాజపూజాసుఖాదికమ్ ।
వృషస్థానే స్థితే ధూమ్రే రాజపూజాసుఖాదికమ్ ॥20॥

ఎద్దుస్థానంలో జెండాను చూస్తే రాజుయొక్క ఆస్థానమునందు గౌరవం లభించుట, సంతోషంగా వుండుట సూచిస్తుంది. ఎద్దుస్థానమున పొగను చూస్తే రాజాస్థానమున గౌరవం సంతోషమును సూచిస్తుంది.

వృషస్థానే స్థితే సింహే సౌభాగ్యఇచ్ఛ ధనాదికమ్ ।
వృషస్థానే స్థితే శ్వానే బలశ్రీకామ ఈరితః ॥21॥

ఎద్దుయొక్క స్థానమున సింహమును చూస్తే అంతట అదృష్టం మరియు సంపదలు. ఎద్దు స్థానంలో కుక్కను చూస్తే బలం, కాంతి మరియు అనురాగం.

వృషస్థానే వృషం దృష్ట్వా కీర్తితుష్టిసుఖాదికమ్ ।
వృషస్థానే ఖరం దృష్ట్వా మహారాజాధికం భవేత్ ॥22॥

ఎద్దుస్థానంలో ఎద్దును చూసిన కీర్తిని, తృప్తిని, సంతోషమును సూచిస్తుంది. ఎద్దుస్థానంలో కంచరగాడిదను చూసిన అధిక లాభం సూచిస్తుంది.

వృషస్థానే గజం దృష్ట్వా స్త్రీ గజాదిసమాగమమ్ ।
వృషస్థానే స్థితే ధ్వాక్షే స్థానమాన సమాగమః ॥23॥

ఎద్దుస్థానంలో ఏనుగును చూస్తే స్త్రీలను పొందుట మరియు ఏనుగులను పొందుటను సూచిస్తుంది. ఎద్దుస్థానంలో కాకిని చూస్తే మంచిస్థానమును పొందుట, గౌరవమును పొందుటను సూచిస్తుంది.

ఖరస్థానే ధ్వజం దృష్ట్వా రోగశోకాదికం భవేత్ ।
ఖరస్థానే స్థితే ధూమ్రే తస్కరాది భయం భవేత్ ॥24॥

కంచరగాడిద స్థానంలో జెండాను చూస్తే అనారోగ్యం, దుఃఖం సూచిస్తుంది. కంచరగాడిద స్థానంలో పొగను చూస్తే దొంగల వలన భయమును సూచిస్తుంది.

ఖరస్థానే స్థితే సింహే పూజాశ్రీవిజయాదికమ్ ।
ఖరస్థానే స్థితే శ్వానే సన్తాప ధననాశనమ్ ॥25॥

కంచరగాడిద స్థానంలో సింహమును చూస్తే గౌరవం, కీర్తి, జయం మొదలగునవి సూచింపబడతాయి. కుక్కను గనుక కంచర గాడిద స్థానంలో చూస్తే మిక్కిలి దుఃఖం మరియు ధనంను పోగొట్టుకొనుట సూచిస్తుంది.

ఖరస్థానే వృషం దృష్ట్వా సుఖం ప్రియసమాగమః ।
ఖరస్థానే ఖరం దృష్ట్వా దుఃఖపీడాది నిర్దిశేత్ ॥26॥

కంచరగాడిదయొక్క స్థానంలో ఎద్దును చూస్తే సంతోషమును, భార్యతో (ప్రియురాలితో) మరల కలియుట (పునఃసమాగమము) ను సూచిస్తుంది. కంచరగాడిద స్థానంలో కంచర గాడిదని చూసిన దుఃఖం పీడలను సూచిస్తుంది.

ఖరస్థానే గజం దృష్ట్వా సుఖపుత్రాదికం భవేత్ ।
ఖరస్థానే స్థితే ధ్వాంక్షే కలహం వ్యాధిరేవ చ ॥27॥

కంచరగాడిద స్థానంలో ఏనుగును చూసిన సంతోషమును, పుత్రలాభమును సూచిస్తుంది. కంచరగాడిద స్థానంలో కాకిని చూసిన కలహమును, అనారోగ్యమును సూచిస్తుంది.

గజస్థానే ధ్వజం దృష్ట్వా స్త్రీజయశ్రీ సుఖాదికమ్ ।
గజస్థానే స్థితే ధూమ్రే ధనధాన్యసమాగమః ॥28॥

ఏనుగు స్థానంలో జెండాను చూసిన స్త్రీలాభం, జయం, కాంతి, సంతోషం మొదలగునవి సూచింపబడతాయి. పొగను గనుక ఏనుగు స్థానంలో చూస్తే సంపదలు, ధాన్యములను సూచిస్తుంది.

గజస్థానే స్థితే సింహే జయసిద్ధిసమాగమః ।
గజస్థానే స్థితే శ్వానే ఆరోగ్యసుఖసమ్పదః ॥29॥

ఏనుగు స్థానంలో సింహమును చూసిన జయం, విజయమును పొందుటను సూచిస్తుంది. కుక్కను గనుక ఏనుగు స్థానంలో చూస్తే ఆరోగ్యం, సంతోషం మరియు సంపదలను ముందుగా సూచిస్తుంది.

గజస్థానే వృషం దృష్ట్వా రాజమాన ధనాదికమ్ ।
గజస్థానే ఖరం దృష్ట్వా పూర్వం దుఃఖం తతః సుఖమ్ ॥30॥

ఏనుగు స్థానంలో ఎద్దును చూస్తే రాచమర్యాదలు, సంపదలు సూచింపబడతాయి. కంచరగాడిదను ఏనుగు స్థానంలో చూస్తే మొదట దుఃఖం, తరువాత సుఖం సూచిస్తుంది.

గజస్థానే గజం దృష్ట్వా క్షేత్రధాన్య సుఖాదికమ్ ।
గజస్థానే స్థితే ధ్వాంక్షే ధనధాన్యసమాగమః ॥31॥

ఏనుగు స్థానంలో ఏనుగునే చూస్తే భూములు, ధాన్యం, సుఖసంతోషములు సూచింపబడతాయి. ఏనుగు స్థానంలో కాకిని చూస్తే సంపదలను ప్రోగుచేయుట, ధాన్యమును సూచిస్తుంది.

ధ్వాంక్షస్థానే ధ్వజం దృష్ట్వా కార్యనాశో భవిష్యతి ।
ధ్వాంక్షస్థానే స్థితే ధూమ్రే కలిదుఃఖం గమిష్యతి ॥32॥

కాకి స్థానంలో జెండాను చూస్తే కార్యనాశనం అవుతుంది. కాకి స్థానమున పొగను చూస్తే దెబ్బలాటలో పాలుపంచుకొనుటను మరియు దుఃఖమును సూచిస్తుంది.

ధ్వాంక్షస్థానే స్థితే సింహే విగ్రహో దుఃఖమేవ చ ।
ధ్వాంక్షస్థానే స్థితే శ్వానే గృహభఙ్గభయాదికమ్ ॥33॥

కాకి స్థానంలో సింహమును చూచిన దెబ్బలాటలు మరియు దుఃఖమును సూచిస్తుంది. కాకి స్థానంలో కుక్కను చూచిన ఎక్కువ భయం, ఇల్లు విడిపోవుటను సూచిస్తుంది.

ధ్వాంక్షస్థానే వృషం దృష్ట్వా స్థానభ్రంశభయాదికమ్ ।
ధ్వాంక్షస్థానే ఖరం దృష్ట్వా ధననాశపరాజయః ॥34॥

కాకిస్థానంలో ఎద్దులను చూస్తే పదవీచ్యుతుడగుట (పదవినిపోగొట్టుకొనుట), భయం, భీతి మొదలగువానిని సూచిస్తాయి. కాకిస్థానంలో కంచరగాడిదను చూసిన నీ వద్ద గల ధనం తొలగిపోయి పరాజయమును పొందుటను సూచిస్తుంది.

ధ్వాంక్షస్థానే గజం దృష్ట్వా ధనకీర్త్యాదికం భవేత్ ।
ధ్వాంక్షస్థానే స్థితే ధ్వాంక్షే విదేశగమనాదికమ్ ॥35॥

కాకి స్థానంలో (గదిలో) ఏనుగును చూస్తే సంపదలను, కీర్తిని సూచిస్తుంది. కాకిస్థానంలో కాకిని చూస్తే విదేశములను దర్శించుటను సూచిస్తుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే చూడామణి నామ నవనవత్యధిక శతతమోఽధ్యాయః ॥199॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు చూడామణి అనే పేరుగల నూటతొంబై తొమ్మిదవ అధ్యాయం సమాప్తం.



ద్విశతతమోఽధ్యాయః – రెండువందలవ అధ్యాయం

వ్యాధిః – రోగములు

భైరవ ఉవాచ – భైరవుడు పలికాడు.

వక్ష్యే వాయుజయం దేవి జయాజయవిదేశకమ్ ।
వాయ్వగ్నిజలశక్రాఖ్యం మఙ్గలానాం చతుష్టయమ్ ॥1॥

ఓ దేవీ! వాయువును వశపరచుకొనే విధానం తెలుపుతా. దీనియందు విజయం, పరాజయం రెండూ సూచింపబడ్డాయి. వాయువు, అగ్ని, జలం, శక్రుడు (ఇంద్రుడు, గాలి) ఈ నాలుగు అత్యంతం మంగళకరమైనవి.

వామదక్షిణసంస్థశ్చ వాయుశ్చ బహులో భవేత్ ।
ఊర్ధ్వవాహీ భవేదగ్నిరధస్తు వరుణో భవేత్ ॥2॥

కుడి ఎడమ స్థానాలలో వున్న గాలి (వాయువు) అన్నివైపులకు ప్రసరిస్తుంది. ఇది పైకి పోతే దీనినే అగ్ని అంటారు. క్రిందికి పోతే దీనినే వరుణ (జల)మనే పేరుతో పిలుస్తారు.

మహేన్ద్రో మధ్యసంస్థస్తు శుక్లపక్షే తు వామగః ।
కృష్ణపక్షే దక్షిణగ ఉదయస్య త్ర్యహం త్ర్యహమ్ ॥3॥

మహేంద్రుడు (శక్ర, ఇంద్రుడు) స్థిరంగా వుండే వాయువు మధ్య మార్గమున పయనిస్తాడు. శుక్ల పక్షమున ఎడమ వైపునకు ఇది తిరుగుతుంది. కృష్ణ పక్షమున ఇది కుడివైపునకు తిరుగుతుంది. ఒకసారి ఇది లేచినపుడు ఇది ఒకే విధంగా మూడురోజుల వరకు వుండి, తరువాత మారుతుంది.

వహేత్ ప్రతిపదాద్యే చ విపరీతే భవేన్నతిః ।
ఉదయం సూర్యమార్గేణ చన్ద్రేణాస్తమయో యది ॥4॥

వర్ధన్తే గుణసంఘాతా అన్యథా విఘ్నమౌచితమ్ ।
సంక్రాన్త్యః షోడశ ప్రోక్తా దినరాత్రౌ వరాననే ॥5॥

పక్షం యొక్క మొదటి భాగమున ఇది పైకి ప్రవహిస్తుంది. తరువాత క్రిందికి వస్తుంది దీనియొక్క ఎదుగుదల సూర్యుని మార్గమును అస్తమయం చంద్రుని మార్గాన్ని అనుసరించి యుంటే మంచి గుణములన్నియు వృద్ధిచెందుతాయి. లేకపోతే అన్నియు అడ్డంకులే మిగులుతాయి. ఓ శ్రేష్ఠమైన మోము కలదానా! రాత్రింబవళ్ళ యందు పదహారు అంతరములు దాటిపోవుట వుంటుంది.

యదా చ సంక్రమేద్వాయురర్ధార్ధప్రహరే స్థితః ।
స్వాస్థ్యహానిస్తదా జ్ఞేయా వాయుర్భ్రమతి దేహిషు ॥6॥

ఒక అంతరం అనగా ఒకటిన్నరగంటలు. వాయు గమనమునందు మార్పువచ్చినపుడు మనిషి యొక్క ఆరోగ్యంలో మార్పు వచ్చుటకు అవకాశముంటుంది.

దక్షిణే చ పుటే వాయుర్ధితో భోజన మైథునే ।
ఖడ్గహస్తే జయే యుద్ధే రిపూన్కామ సమన్వితః ॥7॥

వామేన గమనం శ్రేష్ఠం సర్వకార్యేషు భూషితమ్ ।
వాయుర్వహతి తత్రస్థః ప్రశ్నీభూతస్య శోభనః ॥8॥

మాహేన్ద్రే వారుణే వాతే కోఽపి దోషో న జాయతే ।
అనావృష్టిర్దక్షవాహే వృష్టిః స్యాద్వామవాహకే ॥9॥

వాయువు యొక్క గమనం కుడివైపునకు వుంటే ఆ సమయం భోజనం (ఆహారం) చేయుటకు లేక మైథునము నందు పాల్గొనుటకు మంచిది. ఖడ్గమును త్రిప్పుటకు తన ఇష్ట ప్రకారం యుద్ధమునకు వెళ్ళుటకు వాయువు ఎడమ వైపు పోవునపుడు నిర్ణయం తీసికోవాలి. వాయువు ఒకచోటన వున్నపుడు ప్రశ్నలు వేయుటకు (చదువు, జ్ఞానమును పెంపొందించుకొనుట) మొదలగు ప్రశ్నలు వేయుటకు మంచి సమయం. వాయువు మహేంద్రుని స్థానంలో వున్నపుడు చెడు అతనిని వెంబడిస్తుంది. వాయువు కుడిచేతి వైపునకు తిరిగినపుడు అటువంటి వాతావరణమునందు కరువు (అనివార్యం) ఏర్పడుతుంది. అది ఎడమచేతి వైపున గమనం ప్రారంభించిన వర్షం కురియుట తథ్యం.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే వ్యాధిః నామ ద్విశతతమోఽధ్యాయః ॥200॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు రోగములు అనే పేరుగల రెండువందలవ అధ్యాయం సమాప్తం.



ఏకాధిక ద్విశతతమోఽధ్యాయః – రెండువందల ఒకటవ అధ్యాయం

గజాశ్వాయుర్వేద నిరూపణమ్ – ఏనుగులకు గుర్రాలకు ఆయుర్వేద వైద్యం

ధన్వన్తరి రువాచ – ధన్వన్తరి పలికాడు.

హయాయుర్వేదమాఖ్యాస్యే హయసర్వార్థలక్షణమ్ ।
కాకతుణ్డీ కృష్ణజిహ్వో వృక్షాస్యశ్చోష్ణతాలుకః ॥1॥

కరాలీ హీనదన్తశ్చ శృఙ్గీ విరలదన్తకః ।
ఏకాణ్డశ్చైవ జాతాణ్డః కఞ్చుకీ ద్విఖురీ స్తనీ ॥2॥

మార్జారపాదో వ్యాఘ్రాభః కుష్ఠవిద్రధి సన్నిభః ।
యమజో వామనశ్చైవ మార్జారః కపిలోచనః ॥3॥

ఏతద్దోషీ హయస్త్యాజ్య ఉత్తమోఽశ్వస్తురుష్కజః ।
మధ్యమః పఞ్చహస్తశ్చ కనీయాంశ్చ త్రిహస్తకః ॥4॥

నేను ఇపుడు గుర్రములకు సంబంధించిన ఆయుర్వేద చికిత్సా విధానమును తెలుపుతాను. దీనియందు వాటికి సంబంధించిన అన్ని విషయములూ, చికిత్స గురించీ విశదీకరించబడినవి. అనేక రకముల గుర్రములను ప్రక్కకు పెట్టవచ్చును. అవి ఏవి యనగా: కాకితుండి (కాకి వంటి పెదవులు గలది) కృష్ణజిహ్వ (నల్లని నాలుక కలది) ఋష్యాస్యం (ఎలుగుబంటువంటి ముఖం కలది), ఉష్ణతాలుక (వేడి దవడలు గలది), కరాల (భయంకరమైన చూపు కలది), హీనదన్తం (బలహీనమైన లేక పళ్ళు లేనిది), శృఙ్గి (కొమ్ములు కలది), విరలదన్తకం (తక్కువ పళ్ళు కలది), ఏకాండం (ఒకే వృషణం కలది), జాతాణ్డకఞ్చుకం (అండకోశమునకు సంబంధించిన గడ్డ), ద్విఖురి (పగిలిన డెక్కలు గల), స్తని (చనుమొన గలది), మార్జారపాదం (పిల్లి పాదముల వంటి పాదములు కలది), వ్యాఘ్రాభ (పులిని పోలియుండునది), కుష్ఠ విద్రధి సన్నిభం (కుష్ఠు, గడ్డలు) కలిగియున్నట్లు వుండుట, యమజం (కవలలుగా పుట్టుట) (రెండు ఒకేసారి పుట్టుట), వామనం (పొట్టిగా వుండుట), మార్జారలోచనం (పిల్లి కళ్ళు కలిగియుండుట) మరియు కపిలోచనం (కోతికళ్ళు కలిగి యుండుట). తురుష్క దేశాన పుట్టినది మొదటి తరగతికి చెందినది. మధ్యరకం అయిదు 'హస్తము'ల పొడుగు వున్నది. చివరిది మూడు 'హస్తము'ల పొడుగు వున్నది.

అసంహృతా యే చ వాహా హ్రస్వకర్ణాస్తథైవ చ ।
శబలాభాః ప్రభావేషు నదీనాశ్చిరజీవినః ॥5॥

ఏ గుర్రముల యొక్క అవయవములు పొట్టిగా వుండవో, వేటి చెవులు పొట్టిగా వుండునో, వేటిరంగు మిశ్రమ రంగులతో కూడి కొద్దిగా పాలిపోయి వుండునో అవి చాలా కాలం బాధపడవు మరియు చాలా కాలం జీవిస్తాయి.

రేవన్త పూజనా ద్ధోమాద్రక్షాశ్చ ద్విజభోజనాత్ ।
సరలం నిమ్బపత్రాణి గుగ్గలుః సర్షపా ఘృతమ్ ॥6॥

తిలశ్చైవ వచా హిఙ్గు బధ్నీయాద్వాజినో గలే ।
ఆగన్తుజం దోషజం తు వ్రణం ద్వివిధమీరితమ్ ॥7॥

గుర్రములను దుష్టశక్తుల నుండి కాపాడుకొనుటకై రేవంతుని పూజించాలి. యజ్ఞములను చేయుట, బ్రాహ్మణులకు అన్న సంతర్పణ చేయుట ఇవి శ్రేష్ఠమైన మార్గములు. సరల (తెల్లతెగడ చెట్టు), వేప ఆకులు, గుగ్గలం, ఆవాలు, నువ్వులు, వచ (వస), హిఙ్గు (ఇంగువ) వీటినన్నింటిని వెన్నతో కలిపి గుర్రం మెడకు కట్టాలి. గుర్రములకు రెండు రకముల గడ్డలు వస్తాయి. అసాధారణ కారణముల వలన కొన్ని, దోషముల యొక్క అపక్రమముల వలన కొన్ని వస్తాయి.

చిరపాకం వాతజం తు శ్లేష్మజం క్షిప్రపాకకమ్ ।
కణ్ఠదాహాత్మకం పిత్తాచ్ఛోణితాన్మన్దవేదనమ్ ॥8॥

వాతజమునకు సంబంధించిన గడ్డలు (పుండ్లు) చాలా కాలం తరువాత గాని చీము పట్టవు. కఫజమునకు సంబంధించినవి వెంటనే చీము పట్టువలన గుర్తించగలము. పిత్తమునకు సంబంధించి గొంతులో మండుచున్నట్లు అనిపిస్తుంది. దానిని బట్టి గుర్తించగలము. చెడురక్తం వలన వచ్చే పుండ్లు ఎక్కువ బాధాకరం కావు. అందుచే వాటిని ఆ విధంగా గుర్తించవచ్చును.

ఆగన్తుజం తు శస్త్రాద్యై ర్యద్దుష్ట వ్రణవిశోధనమ్ ।
ఏరణ్డమూలం హరిద్రే చిత్రకం విశ్వభేషజమ్ ॥9॥

రసోనం సైన్ధవం వాపి తక్రకాఞ్జికపేషితమ్ ।
తిలసక్తుక పిణ్డికా దధియుక్తా ససైన్ధవా ।
నిమ్బపత్రయుతం పిణ్డం వ్రణశోధన రోపణమ్ ॥10॥

అసాధారణ కారణములు అనగా ఆయుధములచే గాయపడుట మొదలగునవి గాయములందలి, పుండ్లయందలి మలినములను కడిగి వేయుటకు ఈ క్రింది మిశ్రమమును వాడాలి. ఆముదం వేళ్ళు, రెండు రకముల పసుపు (పసుపు, మానుపసుపు), చిత్రకం (ఆముదం), విష్వభేషజం (సొంఠి) మరియు రసోనం (వెల్లుల్లి) లేక సైన్ధవం (రాతి ఉప్పు) వీటినన్నింటిని మజ్జిగ మరియు పుల్లని గంజిలో నూరాలి. నువ్వులు వేయించిన ధాన్యం పిండిని పెరుగు ఉప్పుతో పలుచని ముద్దగా చేసి లేత వేప ఆకులు అన్నం ముద్దతో ఆ గాయం మీద పెట్టిన గాయమును శుభ్రపరిచి నయమగునట్లు చేస్తుంది.

పటోలం నిమ్బపత్రఞ్చ వచా చిత్రకమేవ చ ।
పిప్పలీ శృఙ్గవేరఞ్చ చూర్ణమేకత్ర కారయేత్ ॥11॥

ఏతత్పానం క్రిమిశ్లేష్మమదానిల వినాశనమ్ ।
నిమ్బపత్రం పటోలఞ్చ త్రిఫలా ఖదిరం తథా ॥12॥

క్వాథయిత్వా తతో వాహం సృతరక్తం విచక్షణః ।
త్ర్యహమేవ ప్రదాతవ్యం హయకుష్ఠోపశాన్తయే ॥13॥

పొట్లకాయపొడి, వేప ఆకులు, వచ (వస), చిత్రకం (ఆముదం), పిప్పలి, శృఙ్గవేరం (అల్లం, సొంఠి) వీటినన్నింటిని కలిపి గుర్రమునకు నీటితో త్రాగునపుడుయిస్తే పురుగులను, జిడ్డుస్రావములను, మత్తు వాయువు యొక్క అపక్రమమును పోగొడుతాయి. ఒకవేళ గుర్రమునకు చర్మసంబంధమైన రోగం వస్తే అచ్చట గాయం వద్ద రక్తమును పిండి వేసి వేప ఆకులు, పొట్ల, త్రిఫల మరియు ఖదిర (చంద్ర, కవిరి, మాణుగుదామర, నల్లచంద్ర, వెలిచంద్ర) వీటినన్నింటిని కలిపి నూరి కషాయంగా చేసి గుర్రమునకు పట్టించాలి. అన్నిరకముల కుష్ఠురోగములు తొలగిపోతాయి.

సవ్రణేషు చ కుష్ఠేషు తైలం సర్షపజం హితమ్ ।
లశునాది కషాయశ్చ పానభుక్త్యుపశాన్తయే ॥14॥

పుండ్లతో కూడిన కుష్ఠునకు ఆవనూనె చాలా మంచిది. లశున (వెల్లుల్లి) మొదలగునవి నీటితో త్రాగించిన కుష్ఠు మొదలగు రోగములు తొలగుతాయి.

మాతులుఙ్గరసోపేతం మాంసీనాం రసకేన వా ।
సద్యో దద్యాత్తత్ర నశ్యమన్యైర్వాతైః సుసంయుతైః ॥15॥

పలద్వయం ప్రథమేఽహ్ని ఏకైక పలవృద్ధితః ।
యావద్దినాని పూర్ణాని పలాన్యష్టాదశోత్తమే ॥16॥

అధమేఽష్టపలాని స్యుర్మధ్యమే స్యుశ్చతుర్దశ ।
శరన్నిదాఘయోర్నైవ దేయం నైవ తు దాపయేత్ ॥17॥

కొన్ని రోగముల విషయంలో నశ్యములు అవసరమని భావించిన మాతులుఙ్గరసం (మాదీఫలరసం) గాని, జటామాంసీ రసమునుగాని ఈయవచ్చు. మొదటిరోజు రెండు పలముల బరువుగల (మోతాదు) రసం, ప్రతిరోజు ఒక్కొక్క పలమును పెంచాలి. మొదటి శ్రేణి గుర్రమునకు పదునెనిమిది పలములు మించరాదు. మధ్య శ్రేణి గుర్రమునకు పదునాలుగు పలములు మించరాదు. ఆఖరి శ్రేణి గుర్రమునకు ఈ బరువు ఎనిమిది పలములు మాత్రమే వుండాలి. శరత్ కాలమునందు, వేసవి కాలములందు నశ్యములను ప్రయోగించరాదు (వాడరాదు).

తైలేన వాతికే రోగే శర్కరాజ్యపయోన్వితైః ।
కటుతైలైః కఫేవ్యోషైః పిత్తే త్రిఫలవారిభిః ॥18॥

వాతజమునకు సంబంధించిన రోగమునందు నూనెను పంచదార, వెన్న మరియు పాలతో ఈయాలి. కఫమునకు సంబంధించిన రోగములందు వ్యోషాన్ని (త్రికటుకం) ఆవనూనెను (మాధ్యమికంగా చేసి) కలిపి ఈయాలి. పిత్తజమునకు సంబంధించిన రోగములందు నీటితో త్రిఫలాను మాధ్యమికంగా చేసి ఈయాలి.

శాలిషష్టికదుగ్ధాశీ హయో హి న జుగుప్సితః ।
పక్వజమ్బూనిభో హేమవర్ణోఽశ్వో న జుగుప్సితః ॥19॥

షష్టికం (అరువది రోజులలో చేతికి వచ్చు ధాన్యం), వరిగింజలు (ధాన్యం) పాలతో మేపిన గుఱ్ఱం ఎప్పుడును జుగుప్సాకరంగా (అసహ్యంగా) కనబడదు. హీనదశకు రాదు. బంగారు రంగులో వున్న గుఱ్ఱం లేక పండిన నేరేడు యొక్క రంగులో వున్న గుఱ్ఱం ఎప్పుడు హీనదశకు రాదు. అసహ్యంగా కనబడదు.

అర్ధప్రహరణే ధుర్యే గుగ్గులుం ప్రాశయేద్ధయమ్ ।
భోజయేత్పాయసం దుగ్ధం సత్వరం సుస్థిరో హయః ॥20॥

ఏ గుఱ్ఱమునకైనా కొద్దిగా గాయం ఏర్పడితే దానికి గుగ్గులం ఈయాలి. మరియు పాలపాయసమును పట్టాలి. అప్పుడు ఆ గుఱ్ఱం తొందరగా కోలుకొని, మామూలు స్థితికి వస్తుంది.

వికారే భోజనే దుగ్ధం శాల్యన్నం వాతలే దదేత్ ।
కర్షమాంసరసైః పిత్తే మధుముద్గరసాజ్యకైః ॥21॥

వాతజమునకు సంబంధించిన రోగములందు గుఱ్ఱమునకు వరిధాన్యం మరియు పాలు నియమిత ఆహారంగా ఈయాలి. పిత్తజమునకు సంబంధించిన రోగమునందు ఒక 'కర్ష' బరువు గల మాంసం వంటప్పుడు వచ్చు సారమును పెసరపప్పుతోను, తేనె మరియు వెన్నతో కలిపి పెట్టాలి.

కఫే ముద్గలాన్కులత్థాన్వా కటుతిక్తాన్కఫే హయే ।
బాధిర్యే వ్యాధితే గ్రాసే త్రిదోషాదౌ తు గుగ్గులుః ॥22॥

కఫజమునకు సంబంధించిన రోగములందు పెసలు లేక ఉలవలు పెట్టాలి. గుఱ్ఱం గనుక చెముడుతో బాధపడుతుంటే మరియు కఫం క్రమంగా లేనపుడు దానికి ఘాటైన చేదు పదార్థములను ఆహారంగా పెట్టాలి. రోగం గనుక మూడుదోషములకు మూలమయితే దానికి నోటి నిండా గడ్డితో పాటు గుగ్గులును పెట్టాలి.

ఘసైర్దూర్వా సర్వరోగే ప్రథమేఽహ్నిపలం దదేత్ ।
వివర్ధయేత్తతో కర్షమేకాహ్ని పలపఞ్చకమ్ ॥23॥

పానే చ భోజనే చైవ అశీతిపలకం వరమ్ ।
మధ్యే షష్టిశ్చాధమేషు చత్వారింశచ్చ భోగిషు ॥24॥

అన్నిరకముల రోగములందున అన్ని రకముల గడ్డితో పాటు గరికెను కూడా పెట్టాలి. ప్రతిరోజు ఒక్కొక్క 'కర్షం' బరువును పెంచుతూ పోయి, అయిదు పలములు ఒక రోజుకు పెట్టాలి. ద్రవములు గాని, ఆహారంగాని

ఎనుబది పలములు వరకు పరిమితమై యుండాలి. మధ్యరకం గుర్రములకు అరువది మరియు తక్కువ రకం వాటికి నలుబది వరకు పరిమితి వుండాలి.

వ్రణే కుష్ఠేషు ఖఞ్జేషు త్రిఫలాక్వాథ సంయుతమ్ ।
మన్దాగ్నౌ శోథరోగే చ గవాం మూత్రేణ యోజితమ్ ॥25॥

వాతపిత్తే వ్రణే వ్యాధౌ గోక్షీరం ఘృతసంయుతమ్ ।
దేయం కృశానాం పుష్ట్యర్థం మాంసైర్యుక్తఞ్చ భోజనమ్ ॥26॥

గుర్రం గనుక కుష్ఠు, పుండ్లు లేక కుంటి, సొట్ట వీటితో బాధపడుతుంటే యెడల త్రిఫలా కషాయమును పట్టించాలి. అది అజీర్ణంతో లేక గడ్డలతో బాధపడుతుంటే దానికి ఆవు మూత్రమును పట్టించాలి. అది వాతపిత్తం చేత, పుండ్లచేత బాధపడుతుంటే దానికి ఆవు పాలు, ఆవు వెన్న ఈయాలి. బాగా చిక్కి వున్న గుర్రములకు మాంసంతో కూడిన ఆహారమును అదనంగా ఇస్తే బలంగా వుంటాయి.

సుపిష్టాయాః ప్రదాతవ్యం గుడూచ్యాః పలపఞ్చకమ్ ।
ప్రభాతే ఘృతసంయుక్తం శరద్గ్రీష్మే చ వాజినామ్ ॥27॥

శరత్ కాలమునందు, వేసవి కాలమునందు గుర్రములకు ఉదయముననే అయిదు పలములు బరువు గల తిప్పతీగ పొడి (గుడూచీ) వెన్నతో పెట్టాలి.

రోగఘ్నం పుష్టిదఞ్చాపి బలతేజో వివర్ధనమ్ ।
తదేవాశ్వాయ దాతవ్యం క్షీరయుక్తమథాపి వా ॥28॥

ఇది రోగమును నయం చేస్తుంది. పుష్టినిస్తుంది. బలమును పెంచుతుంది. కాంతినిస్తుంది. దీనిని ఒక్క దానినే ఈయవచ్చును. లేదా ఇతర క్షారములతో కలిపి ఈయవచ్చును.

గుడూచీ కల్పయోగేన శతావర్యశ్వగన్ధయోః ।
చత్వారి త్రీణి మధ్యస్య జఘన్యస్య పలాని హి ॥29॥

గుడూచీని ఇచ్చునపుడు దీనితో పాటు మధ్యరకం గుర్రమునకు నాలుగు పలములు, తక్కువ రకమునకు మూడు పలములు శతావరి (పిల్లపీచర) మరియు అశ్వగంధను కూడా ఈయాలి.

అకస్మాద్యత్ర వాహానామేకరూపం యదా భవేత్ ।
మ్రియతే చ యదా క్షిప్రముపసర్గం తమాదిశేత్ ॥30॥

ఎప్పుడైనా గుర్రములు ఒకే రంగు, ఒకే లక్షణం కలిగినా లేక అన్ని కలిసి చనిపోయినా దానిని ఒకే కాలమున అనేకమైన వాటికి వచ్చు రోగంగా భావించాలి.

హోమాద్యై రక్షయా విప్రభోజనైర్బలికర్మణా ।
శాన్త్యోపసర్గశాన్తిః స్యాద్ధరీతక్యాదికల్పతః ॥31॥

హోమాదులయందు, దానములయందు, బ్రాహ్మణులకు భోజనార్థం ఇచ్చుట వలన వాటిని అణిచి వేయుట జరుగుచున్నది. దీనికి హరీతకీ కల్పమనే మందును ఈయాలి. అనేకుల సందర్శనం వలన దృష్టిదోషం పోతుంది.

హరీతకీ గవాం మూత్రైస్తైలేన లవణాన్వితా ।
ఆదౌ పఞ్చ తతః పఞ్చ వృద్ధ్యా పూర్ణశతావధిః ॥
ఉత్తమా చ శతం మాత్రా త్వశీతిః షష్టిరేవ వా ॥32॥

హరీతకమును ఆవు మూత్రం నువ్వుల నూనె మరియు ఉప్పునందు నానబెట్టి మొదటి రోజున అయిదు పలములు ఈయాలి. ప్రతిరోజు మోతాదు పెంచుతూ రోజుకు అయిదు చొప్పున నూరు వరకు పరిమితి విధించి ఈయాలి. ఉత్తమ రకమునకు మధ్యమ రకమునకు ఎనుబది, అధమ రకమునకు అరవై చొప్పున ఈయాలి.

గజాయుర్వేద మాఖ్యాస్యే ఉక్తాః కల్పా గజే హితాః ।
గజే చతుర్గుణా మాత్రా తాభిర్గజరుగర్దనః ॥33॥

ఇపుడు నేను గజ ఆయుర్వేదమును (ఏనుగుల చికిత్స) విశదీకరిస్తాను. పై చెప్పబడిన ఔషధ కషాయములు ఏనుగుల విషయంలో కూడా బాగా శక్తివంతంగా పనిచేస్తాయి. మోతాదు మాత్రం గుర్రమునకు ఇచ్చే దానికంటే నాలుగు రెట్లు ఎక్కువ. ఏనుగులకు సంబంధించిన అన్ని రోగములు నయమవుతాయి.

గజోపసర్గ వ్యాధీనాం శమనం శాన్తికర్మ చ ।
పూజయిత్వా సురాన్విప్రాన్ రత్నైర్గాం కపిలాం దదేత్ ॥34॥

ఒకే రకమైన జబ్బులు వచ్చి, గుంపులుగా చనిపోవుట మొదలగునవి సంభవించినపుడు ఉపశమనమునకు (శాంతి పరచుటకు) శాంతికర్మలను చేసి, బ్రాహ్మణులను దేవతలను పూజిస్తూ రత్నములను, కపిలవర్ణం గల ఆవులను దానం చేయాలి.

దన్తిదన్తద్వయే మాలాం నిబధ్నీయాదుపోషితః ।
మన్త్రేణ మన్త్రితాన్వైద్యైర్వచాసిద్ధార్థకాంస్తథా ॥35॥

వైద్యుడు ఉపవాసముండి ఏనుగు రెండు దంతముల మధ్య నుండి వస, తెల్లావాలకు సంబంధించిన మూలికలను దండగా కట్టి సమానంగా వుండేటట్లు కట్టాలి (వ్రేలాడదీయాలి).

సూర్యాది శివదుర్గాశ్రీవిష్ణ్వర్చారక్షయేద్ గజమ్ ।
బలిం దద్యాచ్చ భూతేభ్యః స్నాపయేచ్చ చతుర్ఘటైః ॥36॥

సూర్యుని, శివుని, దుర్గను, లక్ష్మిని మరియు విష్ణువును పూజించి, ఏనుగును రక్షించాలి. భూతబలి ఈయాలి. ఏనుగును నాలుగు కుండల నీటితో స్నానం చేయించాలి.

భోజనం మన్త్రితం దద్యాద్భస్మనోద్ధూలయేద్ గజమ్ ।
భూతరక్షా శుభామేధ్యా వారణం రక్షయేత్సదా ॥37॥

ఏనుగు యొక్క అమృతాహారమును మన్త్రములతో పవిత్రం చేయాలి. పవిత్రమైన విభూతులను ఏనుగునకు పూయాలి. భూతముల నుండి రక్షణను కల్పిస్తూ పవిత్రమైన మన్త్రములే ఏనుగును రక్షిస్తాయి.

త్రిఫలాపఞ్చకోలే చ దశమూలం విడఙ్గకమ్ ।
శతావరీ గుడూచీ చ నిమ్బవాసక కింశుకాః ॥38॥

గజరోగవినాశాయ హితో రూక్షః కషాయకః ।
ఆయుర్వేద ద్వయోక్తానాముక్తం సంక్షేపసారతః ॥39॥

త్రిఫల, పఞ్చకోల, దశమూల, విడంగకము, శతావరి, గుడూచి, నిమ్బం, వాసకం, కింశుకం (మోదుగ, బూరుగు) ఇవి అన్నియు ఏనుగులకు సంబంధించిన రోగములను శక్తివంతంగా ఎదుర్కొంటాయి. ఈ విధంగా రెండు ఆయుర్వేదగ్రంథములలోని (గుఱ్ఱములకు సంబంధించిన, ఏనుగులకు సంబంధించిన) సారాంశమును సంక్షిప్తంగా తెలిపాను.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే గజాశ్వాయుర్వేదనిరూపణం నామ ఏకాధిక ద్విశతతమోఽధ్యాయః ॥201॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ఏనుగులకు గుఱ్ఱాలకు ఆయుర్వేదవైద్యం అనే పేరుగల రెండువందల ఒకటవ అధ్యాయం సమాప్తం.



ద్వ్యధిక ద్విశతతమోऽధ్యాయః – రెండువందల రెండవ అధ్యాయం

నానావిధౌషధప్రయోగనిరూపణమ్ – నానావిధౌషధప్రయోగనిరూపణం

సూత ఉవాచ – సూతుడు పలికాడు.

ఏవం ధన్వంత్తరిః ప్రాహ సుశ్రుతాయ చ వైద్యకమ్ ।
అథ నామాని వక్ష్యామి ఔషధీనాం సమాసతః ॥1॥

ఈ విధంగా ధన్వన్తరి సుశ్రుతునకు ఆయుర్వేద వైద్యశాస్త్రమును విశదీకరించాడు. నేను ఇపుడు వేరు వేరు మూలికల పేర్లను సంగ్రహంగా తెలుపుతాను.

స్థిరా విదారిగన్ధా చ శాలపర్ణంశుమత్యపి ।
లాఙ్గలీ కలసీ చైవ క్రోష్టు పుచ్ఛాగుహామతా ॥2॥

స్థిర (ముయ్యాకు పొన్న, కాకోళి, బూరుగ, అడవిపెసర, కారుమినుము) విదారిగన్ధ (ముయ్యాకుపొన్న, చేతిసొర, నేలగుమ్మడి), శాలపర్ణి (ముయ్యాకుపొన్న, అడవిప్రత్తి, చాగ, అడవిగంజాయి), అంశుమతి (ముయ్యాకుపొన్న) ఇవి అన్నియు శాలపర్ణి యొక్క పేర్లు, లాఙ్గలి (పొత్తిగడ్డలు, ముయ్యాకుపొన్న, గజపిప్పలి, చవ్యము, మంజిష్ట), కలశి (మయ్యాకు పొన్న, కోలపొన్న) మరియు క్రోష్టుపుచ్ఛ (నక్కతోకపొన్న) ఇవి గుహ యొక్క పేర్లు (నక్కతోక పొన్న యొక్క పేర్లు).

పునర్నవాథ వర్షాభూః కఠిల్లః కారుణా తథా ।
ఏరణ్డశ్చోరువూకః స్యాదామణ్డో వర్ధమానకః ॥3॥

వర్షాభును తెల్లగలిజేరు (పునర్నవ) అంటారు. కఠిల్లం, కారుణ ఇవి కాకరవేర్లు యొక్క పేరు. ఏరండ (ఆముదం) యొక్క పర్యాయపదములు ఉరువాకం, అమణ్డం మరియు వర్ధమానకం.

ఝుషా నాగబలా జ్ఞేయా శ్వదంష్ట్రా గోక్షురో మతః ।
శతావరీ వరా భీరు పీవరీన్దీవరీ వరీ ॥4॥

నాగబల (జిబిలక, ఎర్రాముదపు చెట్టు) దీనిని ఝుష అని కూడా అంటారు. శ్వదంష్ట్రను (పల్లేరును) గోక్షుర అందురు. శతావరి, వర, భీరువు, పీవర, వరి మరియు ఇన్దీవరి అన్నియు పర్యాయపదములు.

వ్యాఘ్రీ తు బృహతీ కృష్ణా హంసపాదీ మధుశ్రవా ।
ధామనీ కణ్టకారీ స్యాత్ క్షుద్రా సింహీ నిదిగ్ధికా ॥5॥

వ్యాఘ్రి (బ్రాహ్మి), బృహతి, కృష్ణ, హంసపాది, మధుశ్రవ, ధామని, కణ్టకారి, క్షుద్ర, సింహి, నిదిగ్ధిక ఇవి అన్నియు కణ్టకారి (వాకుడు, తెల్లవాకుడు, బూరుగు, కాంద్రేగు) యొక్క పేర్లు.

వృశ్చికాల్యమృతా కాలీ విషఘ్నీ సర్పదంష్ట్రికా ।
మర్కటీ చాత్మగుప్తా స్యాదార్షేయీ కపికచ్ఛుకా ॥6॥

వృశ్చికాలి, అమృత, కాలి, సర్పదంష్ట్రిక, మర్కటి, ఆత్మగుప్త, ఆశ్రేయి, ఇవి అన్నియు కపికచ్ఛుక (దూలగోవిల, పర్వటి) యొక్క పేర్లు.

ముద్గపర్ణీ క్షుద్రసాహా మాషపర్ణీ మహాసహా ।
న్యగ్రోధస్తు వటో జ్ఞేయః అశ్వత్థః కపిలో మతః ॥7॥

క్షుద్రసాహను, ముద్గపర్ణి (కారుపెసరు), మాషపర్ణిని మహాసహా (కారుమినుము, గోరింట, కుబ్జకం, గొజ్జంగి, ముళ్ళుగోరింట, ముళ్ళుచేమంతి) మంటారు. న్యగ్రోధమును వట (మర్రిచెట్టు) మంటారు. కపిల అనునది అశ్వత్థం (రావిచెట్టు) పేరు.

ప్లక్షోఽథ గర్దభాణ్డః స్యాత్పర్కటీ చ కపీతనః ।
పార్థస్తు కకుభో ధన్వీ విజ్ఞేయోఽర్జుననామభిః ॥8॥

పర్కటి, గర్దభాణ్డం మరియు కపీతనం, ఇవి ప్లక్ష యొక్క కలజువ్వి (జువ్విచెట్టు, రావిచెట్టు) పేర్లు, పార్థం, కకుభం మరియు ధన్వి ఇవి అర్జున (మద్ది) వృక్షం యొక్క పేర్లు.

నన్దీవృక్షః ప్రరోహీ స్యాత్పుష్టికారీతి చోచ్యతే ।
వఞ్జులో వేతసో జ్ఞేయో భల్లాతశ్చాప్యరుష్కరః ॥9॥

ప్రరోహి పుష్టికారీ ఇవి నంది వృక్షం యొక్క పేర్లు. వఞ్జులం వేతసం (పేము) యొక్క పేరు. భల్లాతకమును అరుష్కరం (నల్లజీడి)మంటారు.

లోధ్రః సారవకో ధృష్టస్తిరీటశ్చాపి కీర్తితః ।
బృహత్ఫలా మహాజమ్బ్వాః జ్ఞేయా బాలఫలా పరా ॥10॥

లోధ్రను సారవకం (లొద్దుగ, ఇప్ప, రెడ్డివారి నానంబాలు) అంటారు. దీనినే ధృష్ట, తిరీట అంటారు. బాలఫల, బృహత్ఫల, వీటిని మహాజంబువులంటారు (నేరుడు, అల్లనేరేడు, పొట్ల, నక్క దోస, గుమ్మడికాయ)

తృతీయా జలజమ్బ్వాః స్యాన్నాదేయీ సా చ కీర్తితా ।
కణా కృష్ణోపకుఞ్చీ చ శౌణ్డీ మాగధికేతి చ ॥11॥

నాదేయి మరియు తృతీయ ఇవి జలజబువు (దాసాని చెట్టు, ముస్తలు, నారింజ, పెద్దనెల్లి, నీటిపేము, ప్రబ్బలి, ఆముదముచెట్టు, చేదుపొట్ల, నేలనేరేడు, నేల ఉశిరిగ) పేర్లు. కణ, కృష్ణ, ఉపకుంచి, శౌణ్డి, మాగధిక అని పిప్పలి పేర్లు.

కథితా పిప్పలీ తజ్జై స్తన్మూలం గ్రన్థికం స్మృతమ్ ।
ఊషణం మరిచం జ్ఞేయం శుణ్ఠీ విశ్వం మహౌషధమ్ ॥12॥

పిప్పలి వేరును గ్రంథికమంటారు. ఊషణమును మిరియాలు అంటారు. విశ్వం మహౌషధం శుంఠి ఇవి సమానార్థకాలు.

వ్యోషం కటుత్రయం విద్యాత్త్ర్యూషణం తచ్చ కీర్త్యతే ।
లాఙ్గలీ హలినీ చ స్యాచ్ఛ్రేయసీ గజపిప్పలీ ॥13॥

వ్యోషం అనగా త్రికటువు (శుంఠి, పిప్పలి, మిరియాలు) దీనినే త్ర్యూషం అంటారు. లాఙ్గలి, హలిని మరియు శ్రేయసి ఇవి గజపిప్పలి యొక్క పేర్లు.

త్రాయన్తీ త్రాయమాణా స్యాదుత్సా యా సువహా స్మృతా ।
చిత్రకః స్యాచ్ఛిఖీ వహ్నిరగ్నిసంజ్ఞాభిరుచ్యతే ॥14॥

త్రాయమాణను త్రాయన్తి (కలుగానుగ, గోరింట) అంటారు. ఉత్సను బహువాహ, వహ్ని, శిఖి, (అగ్నిని తెలుపునవి) ఇవి చిత్రకం (ఆముదం) యొక్క పేర్లు.

షడ్గ్రన్థోగ్రా వచా జ్ఞేయా శ్వేతా హైమవతీతి చ ।
కుటజో వృక్షకః శక్రో వత్సకో గిరిమల్లికా ॥15॥

కలిఙ్గేన్ద్రియ వారిష్టం తస్య బీజాని లక్షయేత్ ।
ముస్తకో మేఘనామా స్యాత్కౌన్తీ జ్ఞేయా హరేణుకా ॥16॥

షడ్గ్రన్థ, ఉగ్ర, శ్వేత, హైమవతి ఇవి అన్నియు వచ (వస) యొక్క వేర్లు. వృక్షకం, శుక్రం, వత్సకం మరియు గిరిమల్లిక ఇవి కుటజం (కొడిశచెట్టు, అవిశిచెట్టు, అంకుడుచెట్టు, పద్మము తుమ్మికూర) యొక్క పేర్లు. మరియు అరిష్టం, ఇంద్రయవ మరియు కలింగ ఇవి కుటజ విత్తనముల పేర్లు. కుంతి, హరేణుక మరియు మేఘమునుద్దేశించిన వాటిని ముస్తకము (ముస్తెలు)లంటారు.

ఏలా చ బహులా ప్రోక్తా సూక్ష్మైలా చ తథా త్రుటిః ।
పద్మా భార్గీ తథా కాఞ్జీ జ్ఞేయా బ్రాహ్మణయష్టికా ॥17॥

మూర్వా మధురసా జ్ఞేయా తేజనీ తిక్తవల్లికా ।
మహానిమ్బో బృహన్నిమ్బో దీప్యకః స్యాద్ యమానికా ॥18॥

విడఙ్గం క్రిమిశత్రుః స్యాద్రామఠం హిఙ్గురుచ్యతే ।
అజాజీ జీరకం జ్ఞేయం కారవీ చోపకుఞ్చికా ॥19॥

ఏలను (ఏలకులు) బహుల అంటారు. చిన్న ఏలకులను త్రుటి అంటారు. పద్మ, భారంగి మరియు కాఞ్జిలను బ్రాహ్మణములంటారు. యష్టిక, తేజని, తిక్తవల్లిక మరియు మధురస ఇవి మూర్వ (చాగ, దుష్టవు) యొక్క పేర్లు. మహానిమ్బం, బృహన్నిమ్బం (వృషనిమ్బా) మరియు దీప్యక ఇవి యమానికల పేర్లు. (ఓమం,

ఖురాసానీవాము, అజామోదం). విడఙ్గ మరియు హింగును రామఠం అంటారు. అజాజిని జీలకర్ర (జీరకం) అంటారు. కారవీని ఉపకుఞ్చికా (కాలుంగచ్చ, యాలకులు, జీలకర్ర) అంటారు.

విజ్ఞేయా కటుకా తిక్తా తథా కటుకరోహిణీ ।
తగరం స్యాన్నతం వక్రం చోచం త్వచ వరాఙ్గకమ్ ॥20॥

ఉదీచ్యం బాలకం ప్రోక్తం హ్రీవేరం చామ్బునామభిః ।
పత్రకం దలసంజ్ఞాభిశ్చోరకం తస్కరాహ్వయమ్ ॥21॥

కటుక మరియు తిక్త అనునవి కటుకరోహిణి (కటు) పేర్లు. తగరం, నతం, వక్రం, చోచం, త్వచం ఇవి వరాఙ్గకం (లవంగం, పసుపు, దాల్చిన) హ్రీవేరం, ఉదీచ్యం, బాలకం, నీటిని తెలియచేయు పర్యాయపదములు ఈ మొక్కను సూచిస్తాయి. పత్రకం ఆకుల పేరును సూచిస్తుంది. చోరక పదం తస్కరుని తెలుపుతుంది.

హేమాభం నాగసంజ్ఞాభి ర్నాగకేశర ఉచ్యతే ।
అసృక్కుఙ్కుమమాఖ్యాతం తథా కాశ్మీర వాహ్లికమ్ ॥22॥

హేమాభం మరియు ఏనుగును సూచించే పదములు నాగకేశరం యొక్క వేర్లు (నాగకేశరం, నాగసంపెంగ, కాంతలోహం), ఆసృకి, కాశ్మీర, వాహ్లిక ఇవి కుంకుమ పేర్లు.

అయో లోహం సముద్దిష్టం యౌగికై ర్లోహనామభిః ।
పురం కుటన్నటం విద్యాన్మహిషాక్షః పలఙ్కషా ॥23॥

ఇనుము వుండు పదార్థములను అయుగురు అంటారు. (యవిష్ట, ప్రాచీన, కలిక, సుశాలి, తోశనాశ మరియు రంభ ఇవి అన్నియు అరటి యొక్క పేర్లు). పురం, కుటన్నటం, మహిషాక్షం, పలఙ్కష ఇవి అన్నియు కుటన్నటం (దుండిగము, కటువడిముస్తె) పేర్లు.

కాశ్మీరీ కట్ఫలా జ్ఞేయా శ్రీపర్ణీ చేతి కీర్తితా ।
శల్లకీ గజభక్ష్యా చ పత్రీ చ సురభీ స్రవాః ॥24॥

కాశ్మీరి మరియు శ్రీపర్ణి అనునవి కట్ఫలం (కాచిచెట్టు, కాయఫలం, కంకోలం, పెగ్గుమ్మదు) యొక్క పేర్లు. పత్రి, సురభి, స్రవ మరియు గజభక్ష్య ఇవి శల్లకి, ఇవి అందుగు చెట్టుపేర్లు.

ధాత్రీ మామలకీం విద్యాదక్షశ్చైవ విభీతకః ।
పథ్యాభయా చ విజ్ఞేయా పూతనా చ హరీతకీ ॥25॥

ధాత్రి అనునది ఆమలకం యొక్క (ఉసిరి) పేరు. అక్షమనునది విభీతకం (తానికాయ) యొక్క పేరు. పథ్య, అభయ మరియు పూతన అనునవి హరీతకి (కరకచెట్టు) యొక్క పేర్లు.

త్రిఫలా ఫలమేవోక్తా తచ్చ జ్ఞేయం ఫలత్రికమ్ ।
ఉదకీర్యో దీర్ఘవృంతః కరఞ్జశ్చేతి కీర్తితః ॥26॥

యష్టీ యష్ట్యాహ్వయం ప్రోక్తం మధుకం మధుయష్టికా ।
ధాతకీ తామ్రపర్ణీ స్యాత్సమఙ్గాకుఞ్జరామతా ॥27॥

త్రిఫల అనునది ఒక వర్గం. ఇందు మూలికలు (ఫలత్రికము) విభీతకం, హరీతకం, ఆమ్లకం వుంటాయి. వీటి గింజలు తీసివేయబడతాయి. ఉదకిరి మరియు దీర్ఘవృంత అనునవి కరఞ్జం (కానుగ, పులిగోరు చెట్టు, గుటుకలగర) యొక్క పేర్లు. యష్టి, యష్టాహ్వయం మరియు మధుయష్టి ఇవి అన్నియు మధుకమునకు పర్యాయపదములు. తామ్రపర్ణి సమంగ మరియు కుఞ్జర ఇవి అన్నియు ధాతకి (ఆరెచెట్టు, ఆరెపువ్వు) యొక్క పేర్లు.

సితం మలయజం శీతం గోశీర్షం సితచన్దనమ్ ।
విద్యాద్రక్తం చన్దనఞ్చ ద్వితీయం రక్తచన్దనమ్ ॥28॥

కాకోలీ చ స్మృతా వీరా వయస్యా చార్కపుష్పికా ।
శృఙ్గీ కర్కటశృఙ్గీ చ మహాఘోషా చ కీర్తితా ॥29॥

సితం, మలయజం, శీతం మరియు గోశీర్షం ఇవి అన్నియు తెల్లచందనమును సూచిస్తాయి. రెండవది రక్తచందనము. ఇది ఎర్రగా వుంటుంది. వీర, వయస్య మరియు అర్కపుష్పిక ఇవి కాకోలి (క్షీరకాకోలి, కలిగొట్టు), కర్కటశృఙ్గి మరియు మహాఘోష అనునవి శృఙ్గి (పొత్తిగడ్డ, కర్కటకశృఙ్గీ)కి పేర్లు.

తుగాక్షీరీ శుభా వాంశీ విజ్ఞేయా వంశలోచనా ।
మృద్వీకా చ స్మృతా ద్రాక్షా తథా గోస్తనికా మతా ॥30॥

తుగాక్షీరి, శుభా మరియు వాంశి ఇవి వంశలోచనం (తవాక్షరీ) నకు పేర్లు. ద్రాక్షను గోస్తనిక, మృద్వీక అందురు.

స్యాదుశీరం మృణాలఞ్చ సేవ్యం లామజ్జకం తథా ।
సారఞ్చ గోవల్లీ చ గోపీ భద్రా చ కథ్యతే ॥31॥

లామజ్జకమును ఉశీరం (వట్టివేళ్ళు), మృణాలం అంటారు. సారం, గోపి, గోపవల్లి ఇవియన్నియు భద్ర (మంచిగంధం) యొక్క పేర్లు.

దన్తీ కటఙ్కటేరీ చ జ్ఞేయా దారునిశేతి చ ।
హరిద్రా రజనీ ప్రోక్తా పీతికా రాత్రినామికా ॥32॥

దన్తి, కటఙ్కటేరి ఇవి దారువు (దేవదారు) యొక్క పేర్లు. హరిద్ర, రజని, పీతిక రాత్రిని సూచించు పేర్లు. ఇవి పసుపునకు పేర్లు.

వృక్షాదనీ ఛిన్నరుహా నీలవల్లీ రసామృతా ।
వసుకోటశ్చ విజ్ఞేయో వాశిరః కామ్పిల్లో మతః ॥33॥

వీరవృక్షముకు వీరతరువు, రస, అమృత, నీలవల్లి, ఛిన్నరుహ ఇవి అన్నియు పర్యాయపదములు. కపోట సూర్యభక్తకు వేరొక పేరు. కటపం, కంటభల్ల, కంటుశాల, కౌంపిల్ల, వాశిర, వసుక ఇవి పర్యాయపదములు.

పాషాణ భేదకోఽరిష్టో హ్యశ్మభిత్కుట్టభేదకః ।
ఘణ్టాకః శుష్కకో జ్ఞేయో వాచోఽథ సూచకో మతః ॥34॥

సురసీ బీజకశ్చైవ పీతశాలోఽభిధీయేత్ ।
వజ్రవృక్షో మహావృక్షః స్నుహీ స్రుక్చ సుధా గుడా ॥35॥

అరిష్ట, అశ్మభిత్తు (ఖిల్) మరియు కుట్ట భేదకం ఇవి అన్నియు పాషాణ భేదమునకు (పాషాణ భేది, కొమ్మనగర) పేర్లు, ఘణ్టాకం, నులుసకం, వచ మరియు సూచక అంటారు. సగన్ధ భత్రాదీ మరియు ఛత్ర ఇవి కుసుంబ యొక్క పేర్లు పీతశాల, సురస, బీజకం వజ్రవృక్షం, మహావృక్షం సుధ, గుడ, స్రుక్కు ఇవి అన్నియు స్నుహి యొక్క పేర్లు (జెముడు).

తులసీం సురసాం విద్యాదుపస్థేతి చ కథ్యతే ।
కుతేరకోఽప్యర్జునకః పర్ణీ సౌగన్ధిపర్ణికః ॥36॥

ఉపస్థ మరియు సురసలు తులసికి పేర్లు. రెండవ రకం తులసిని సిద్ అంటారు. అర్జునకం (కారుతులసి, గగ్గెర, తెల్లగగ్గెర), పర్ణి, సౌగన్ధిపర్ణిక కుతేరకం ఇవి సమానార్థకాలు.

నీలశ్చ సిన్ధువారశ్చ నిర్గుణ్డీతి సుగన్ధికా ।
జ్ఞేయా సుగన్ధిపర్ణీతి వాసన్తీ కులజేతి చ ॥37॥

నీల, నిర్గుణ్డి, సౌగన్ధిక, సుగన్ధిపర్ణి, వాసన్తీ మరియు కుంజ ఇవి అన్నియు సిన్ధువారం (వావిలి) యొక్క పేర్లు.

కాలీయకంపీతకాష్ఠం కతకాఖ్యః పునః స్మృతః ।
గాయత్రీ ఖదిరో జ్ఞేయాస్తద్భేదః కన్దరో మతః ॥38॥

పీతకాష్ఠం, కతకాఖ్యం ఇవి కాలీయకం (పసుపు చందనం హరిచందనం, మానుపసుపు) పేర్లు. ఖదిర (చంద్ర, వెలిచంద్ర, నల్లచంద్ర, కవిరి, మణుగుదామర) ను గాయత్రి అని కూడా అంటారు. తెల్లరకమును కందర అంటారు. కొందరు కదర అని కూడా అంటారు.

ఇన్దీవరం కువలయం పద్మం నీలోత్పలం స్మృతమ్ ।
సౌగన్ధికం శతదలమబ్జం కమలముచ్యతే ॥39॥

అజవర్ణో భవేదూర్జో వాజికర్ణోఽశ్వకర్ణకః ।
శ్లేష్మాన్తకతస్తథా శేలుర్బహువారశ్చ కథ్యతే ॥40॥

ఇన్దీవరం, కువలయం, సౌగన్ధికం, శతదలం, కమలం మరియు అబ్జం ఇవి అన్నియు పద్మమునకు పర్యాయపదములు. నీలిరంగు పద్మమును నీలోత్పలం అంటారు. వాజికర్ణం మరియు అశ్వకర్ణం సర్జ (నల్లమద్ది, అందుగు) కు పేర్లు. ఊర్జం, అజవర్ణం (వర్ణ) ఇవి వేరు మద్ది చెట్లు జాప్ని అంటారు. శేలు, బహువారం శ్లేష్మాంతకమునకు (విరిగి చెట్టు) పేర్లు.

సునన్దకః కకుద్భద్రం ఛత్రాకీ ఛత్రసంజ్ఞకః ।
కబరీ కుమ్భకో ధృష్టః క్షుద్విధో ధనకృత్తథా ॥41॥

కృష్ణార్జకః కరాలశ్చ కాలమానః ప్రకీర్తితః ।
ప్రాచీ బలా నదీక్రాన్తా కాకజఙ్ఘా ఽథ వాయసీ ॥42॥

సునన్దకం, కకుత్తు, భద్రం మరియు ఛత్రకి ఇవి అన్నియు ఛత్రం (సర్పాక్షి, ఏనుగు తుమ్మి), కబరి, కుమ్భకం, ధృష్ట, క్షుద్విధ ధనకృత్తు – ఇవి కృష్ణార్జకం యొక్క పర్యాయపదములు. ప్రాచి, బల, నది, క్రాన్త మరియు వాయసి ఇవి అన్నియు కాకజఙ్ఘ (గురువెంద, వెలమసంధి) యొక్క పర్యాయపదములు.

జ్ఞేయా మూషికపర్ణీం తు భ్రమన్తీ చాఖుపర్ణికా ।
విషముష్టి ర్ద్రావణశ్చ కేశముష్టిరుదాహృతా ॥43॥

భ్రమన్తి (ద్రవన్తి) (ఎలుక చెవికూర, దుందిలం, నల్లదంతి), అఖుకర్ణి (చాఖుపర్ణీ) మరియు మూషికపకర్ణ (మూషికపర్ణి) అని ద్రావణము నంటారు.

కిలిహీం కటుకీం విద్యాదన్తక శ్చామ్లవేతసః ।
అశ్వత్థా బహుపుత్రా చ విజ్ఞేయా చామలక్యపి ॥44॥

కిలిహిని కటుక మంటారు. ఆమ్లవేతసను దన్తక మంటారు. అశ్వత్థ, ఆమలకి ఇవి బహుపుత్రకు (పెద్దపీచర, నేలుసిరిక, గులాబి, వస) పేర్లు.

అరూషకం పత్రశూకం క్షీరీ రాజాదనం మతమ్ ।
మహాపాత్రశ్చ దాడిమ్బం తమేవ కరకం వదేత్ ॥45॥

అరూషకం, పత్రశూకం, క్షీరి, ఇవి రాజాదనం (మొరటి చెట్టు) పేర్లు. దాడిమమును మహాపత్రం మంటారు. దీనినే కరకమని కూడా అంటారు.

మసూరీ విదలీ శష్పా కాలిన్దీతి నిరుచ్యతే ।
కణ్టకాఖ్యా మహాశ్యామా వృక్షపాదీతి వక్ష్యతే ॥46॥

విద్యాకున్తీ నికుమ్భా చ త్రిభఙ్గీ త్రిపుటీ త్రివృత్ ।
సప్తలా యవతిక్తా చ చర్మా చర్మకషేతి చ ॥47॥

మసూరి, విదలి, శష్ప, కాలిన్ది, కణ్టకాఖ్య, మహాశ్యామ, వృక్షపాది, విద్య, కున్తి, నికుమ్భ, త్రిభఙ్గి మరియు త్రిపుటి ఇవి అన్నియు త్రివృత్తు (తెగడ, పాతతీగె) యొక్క పేర్లు. సప్తాలను శంఖిని, సుకుమారి, తిక్తాక్షి మరియు యవతిక్త అంటారు. వీటినే చర్మ, చర్మకష అని కూడా ప్రసిద్ధిగా పిలుస్తారు.

శఙ్ఖనీ సుకుమారీ చ తిక్తాక్షీ చాక్షి పీలుకమ్ ।
గవాక్షీ చామృతా శ్వేతా గిరికర్ణీ గవాదనీ ॥48॥

కంపిల్లకోఽథ రక్తాఙ్గో గుణ్డా రోచనికేతి చ ।
హేమక్షీరీ స్మృతా పీతా గౌరీ చకాలదుగ్ధికా ॥49॥

గవాక్షి, అమృత మరియు గిరికర్ణి ఇవి గవాదని యొక్క పేర్లు. రక్తాఙ్గ, గుణ్డ మరియు రోచనకం ఇవి కంపిల్లకమునకు పర్యాయ పదములు. వీటిలో పసుపు పచ్చని వాటిని హేమక్షీరి అంటారు. నల్ల వాటిని కాలదుగ్ధిక అంటారు.

గాఙ్గేరుకీ నాగబలా విశాలా చేన్ద్రవారుణీ ।
తార్క్ష్యం శైలం నీలవర్ణామఞ్జనఞ్చ రసాఞ్జనమ్ ॥50॥

నిర్యాసోఽయశ్చ శాల్మల్యాః స మోచరససంజ్ఞకః ।
ప్రత్యక్పుష్పీ ఖరీ జ్ఞేయా అపామార్గో మయూరకః ॥51॥

నాగబలాకు మరియొక పేరు గాఙ్గేరుకి. ఇంద్రావరుణీకి పర్యాయపదం విశాత. రసాఞ్జనమును అర్జనం తార్క్ష్యశౌలం అంటారు. శాల్మలీ రసమును మోచరస మంటారు. ఖరి యొక్క వేరొక పేరు ప్రత్యక్పుష్పి, మయూరకం అపామార్గం (ఉత్తరేణి) యొక్క పర్యాయపదం.

సింహాస్య వృషవాసాకమటరూషక మాదిశేత్ ।
జీవకో జీవశాకశ్చ కర్బురశ్చ శటీం విదుః ॥52॥

వాసాకను సింహాస్యం, వృషం మరియు అటరూక్షం అనే పేర్లతో పిలుస్తారు. శటిని జీవకం, జీవశాకం కర్బురం అని పిలుస్తారు.

కట్ఫలం సోమవృక్షః స్యాదగ్నిగన్ధా సుగన్ధికా ।
శతాఙ్గం శతపుష్పా చ మింసిర్మధురికా మతా ॥53॥

సోమవృక్షం, అగ్నిగన్ధ, సుగన్ధిక ఇవి కట్ఫలమునకు పర్యాయములు (తక్కోలములు). శతపుష్పమును శతాఙ్గం మింసి, మధురిక అంటారు.

జ్ఞేయం పుష్కరమూలఞ్చ పుష్కరం పుష్కరాహ్వయమ్ ।
యాసోఽథ ధన్వయాసశ్చ దుస్పఃర్శోఽథ దురాలభా ॥54॥

వాకూచీ సోమరాజీ చ సోమవల్లీతి కీర్తితా ।
మార్కరః కేశరాజశ్చ భృఙ్గరాజో నిగద్యతే ॥55॥

పుష్కరం, పుష్కరాహ్వయం అనునవి పుష్కరమూలం (తామరదుంప, పద్మం) యొక్క వేర్వేరు పేర్లు. యాసం, ధన్వయాసం, దుష్పర్శం, వాకూచి, సోమవల్లి ఇవి దురాలభ (గచ్చపొద, దూలగొండి) యొక్క పేర్లు. మార్కవం, కేశరాజం ఈ రెండును భృఙ్గరాజమునకు పేర్లు.

ప్రోక్తాస్త్వేడగజస్తశ్చక్రమర్దశ్చసంజ్ఞకః ।
సురజ్గీ తగరః స్నాయుః కలనాశా తు వాయసీ ॥56॥

మహాకాలః స్మృతో బేలస్తన్దులీయో ఘనస్తనః ।
ఇక్ష్వాకుస్తిక్తతుమ్బీ స్యాత్తిక్తాలావుర్నిగద్యతే ॥57॥

ధామార్గవోఽథ విజ్ఞేయః కోషాతక్యథ యామినీ ।
విద్యుత్కోషాతకీ భేదః కృతభేదన సంజ్ఞకా ॥58॥

తథా జీమూతకాఖ్యా చ ఖుద్దాకో దేవతాడకః ।
గృధ్రాదనా గృధ్రనఖీ హింగుకాకాదనీ మతా ॥59॥

చక్రమర్దకు వేరొక పేరు ఇడగజ. సురజ్గి, తగరం, స్నాయువు, కలనాశ, వేలతణ్డులీయం. ఘనస్తన ఇవి అన్నియు మహాకాలకు (దుష్టిపాల, ఎర్రయేటిపుచ్చ) పేర్లు. తిక్తతుమ్బి, తిక్తాలావు ఇవి ఇక్షుకునకు పర్యాయములు (ఆనప లేక సొర). కోషాతకి మరియు యామిని ఇవి రెండు ధామార్గవ (బీర, ఆవద, నేతిబీర, ఉత్తరేణి) యొక్క వేర్వేరు పేర్లు. విద్యుత్తు అనునది ధామార్గవ యొక్క వేరొక రకం. దీనిని కృతభేదనం అని కూడా అంటారు. (ఆవాలు, ఆవడ) దీనిని జీమూతకము ఖుడ్డాకం, దేవతాడకం అని కూడా అంటారు. గృధ్రాదన గృధ్రనఖి యొక్క మరో పేరు. దీనినే కాకాదని, హింగువు అని అంటారు.

అశ్వారిశ్చైవబోద్ధవ్యః కరవీరోఽశ్వమారకః ।
సిన్ధు సైన్ధవసిన్ధూత్థ మణిమన్థ ముదాహృతమ్ ॥60॥

అశ్వారి మరియు అశ్వమారకం కరవీరం యొక్క పేర్లు. సింధు, సైన్ధవం, సింధూత్థం మరియు మణిమన్థం ఇవి అన్నియు రాతిఉప్పుకు పర్యాయపదములు.

క్షారోయవాగ్రజశ్చైవ యవక్షారోఽభిధీయతే ।
సర్జికా సర్జికాక్షారో ద్వితీయః పరికీర్తితః ॥61॥

యవాగ్రజం, యవక్షారం ఇవి మలినంతో కూడిన పొటాషియం కార్బొనేటు (బార్లీని కాల్చి బూడిదగా చేసినపొడి). సర్జిక మరియు సర్జికా క్షారము రెండవ రకంగా చెప్పబడుతున్నవి.

కాశీశం పుష్పకాశీశం విజ్ఞేయం నేత్రభేషజమ్ ।
ధాతుకాశీశకాశీ చ సంజ్ఞేయం తచ్చ కీర్తితమ్ ॥62॥

సౌరాష్ట్రీ మృత్తికాక్షారం కాక్షీ చ పఙ్కపర్పటీ ।
విద్యాత్సమాక్షికాధాతు తాప్యం తాప్యుత్థ సమ్భవమ్ ॥63॥

కాశీశం, ధాతుకాశీశం ఇవి నేత్రభేషజమునకు పేర్లు. ఈశకాశి మరియొక పేరు పుష్పకాశి అని కూడా అంటారు. సౌరాష్ట్రి మృత్తికా క్షారం, కాక్షి వీటిని పఙ్కపర్పటి (పర్పాటకం, తోళం) అంటారు. తాప్యం, తాప్యుత్థసమ్భవం ఇవి మాక్షికమునకు పర్యాయపదములు.

శిలా మనఃశిలా జ్ఞేయా నైపాలీ కులటీతి చ ।
ఆలం మనస్తాలకం వా హరితాలం వినిర్దిశేత్ ॥64॥

నైపాలి, శిల, కులటీ ఇవి మనఃశిల (మణిశిలా) యొక్క పేర్లు. ఆలం, మనస్తాలకం, హరితాలమును తెలియచేస్తాయి.

గంధకో గన్ధపాషాణో రసః పారద ఉచ్యతే ।
తామ్రమౌదుమ్బరం శుల్బం విద్యాన్మ్లేచ్ఛముఖం తథా ॥65॥

అద్రిసారతస్త్వయస్తీక్ష్ణం లోహకశ్చాపి కథ్యతే ।
మాక్షికం మధు చ క్షౌద్రం తచ్చ పుష్పరసం స్మృతమ్ ॥66॥

గంధకం, గంధపాషాణం ఇవి గంధకం పేర్లు. రసం అనగా పాదరసం. ఔదుమ్బరం, శుల్బం, మ్లేచ్ఛాముఖం, ఇవి తామ్రం (రాగి) యొక్క వేర్వేరు పేర్లు. అద్రి సారం (రాయి యొక్క సారం) అయస్, తీక్ష్ణం ఇవి ఇనుమును సూచిస్తాయి. సౌరాష్ట్ర మృత్తికను పంకపర్పటి, కాక్ష, మృత్తికాక్షారం అంటారు. క్షుద్రం, పుష్పరసం ఈ రెండు తేనెకు పర్యాయపదములు.

జ్యేష్ఠస్తు సోదకం తత్సా ర్యత్కాఞ్జికంతు ప్రవీరకమ్ ।
సితా సితోపలా చైవ మత్స్యణ్డీ శర్కరా స్మృతా ॥67॥

బార్లీని బాగుగా మరిగించి, ధూపంగా ఉపయోగించిన దానిని సావీరకం, కాఞ్జీకం అంటారు. సిత, సితోపల మత్స్యణ్డి ఇవి అన్నియు పంచదారకు పర్యాయపదములు.

త్వగేలా పత్రకై స్తుల్యై స్త్రిసుగన్ధి త్రిజాతకమ్ ।
నాగకేశర సంయుక్తం తచ్చతుర్జాతమిష్యతే ॥68॥

రాస్న (త్వగేలాపత్ర) యొక్క ఆకులు, త్రిసుగంధి (రాశించక్క, ఆకుపత్రి, ఏలకులు వీటిని త్రిసుగంధము అంటారు). వీటి సమమిశ్రమమును సాంకేతికంగా చతుర్జాతం అంటారు.

పిప్పలీ పిప్పలీ మూలం చవ్యచిత్రక నాగరైః ।
కథితం పఞ్చకోలఞ్చ కోలకం కోలసంజ్ఞయా ॥69॥

పిప్పలి, పిప్పలి మూలం, చవ్యం, చిత్రమూలం మరియు నాగరం వీటి యొక్క మిశ్రమమును మొత్తం కోలకమును పంచకోలకం అంటారు.

ప్రియఙ్గుః కఙ్గుకా జ్ఞేయా కోరదూషశ్చ కోద్రవః ।
త్రిపుటః పుటసంజ్ఞశ్చ కలాపో లఙ్గకో మతః ॥70॥

ప్రియంగు వనునది కఙ్గుక (కొర్రలు) యొక్క మరొక పేరు. కోరదూషను కోద్రవ మంటారు. కలాపం, లాఙ్గకం, పుటం ఇవి త్రిపుట పేర్లు. (యాలకులు, జాజి, విరజాజి, తెగడ, తాళకం బటానీలు, ఉలవలు పల్లేరు వీటిని త్రిపుట అంటారు).

సతీనోవర్తులశ్చైవ వేణుశ్చాపి ప్రకీర్తితః ।
పిచుకం పిత్తలం చాక్షం బిడాల పదకం తథా ॥71॥

సతీన, వర్తులం మరియు వేణువు ఇవి సతీన యొక్క పేర్లు. పిచుకం, పిత్తలం, అక్షం, విడాలం, పదకం, కర్షం, సౌవర్ణం ఇవి 'కర్షం' బరువు పేరు.

విద్యాత్కర్షం తథాచాపి సువర్ణం కబలగ్రహమ్ ।
పలార్ధం శుక్తిమిచ్ఛన్తి తథాష్ట మాషకాస్త్వితి ॥72॥

ఒక సౌవర్ణం కల గ్రాహం ఒక కర్షం బరువు వుంటుంది. ఒక శుక్తి అర్ధపలం లేక ఎనిమిది మాషకములు బరువు వుంటుంది.

పలం బిల్వఞ్చ ముష్టిః స్యాద్ద్వే పలే ప్రసృతిం వదేత్ ।
అఞ్జలిం కుడవఞ్చైవ విద్యాత్పలచతుష్టయమ్ ॥73॥

ఒక బిల్వం లేక ముష్టి ఒక పలం బరువునకు సమానం. రెండు పలముల బరువును ప్రసృతి అంటారు. నాలుగు పలములు ఒక అంజలి లేక కుడవం అంటారు.

అష్టమానం పలాన్యష్టౌ తచ్చ మానమితి స్మృతమ్ ।
చతుర్భిః కుడవైః ప్రస్థం ప్రస్థాశ్చత్వార ఆఢకః ॥74॥

కాశపాత్రశ్చ సంప్రోక్తో ద్రోణశ్చ చతురాఢకే ।
తులా పలశతం ప్రోక్తం భాగో వింశత్పలః స్మృతః ॥75॥

ఎనిమిది పలలు ఒక పలము. నాలుగు కుడవలు ఒక ప్రస్థ, నాలుగు ప్రస్థలు ఒక ఆఢకం లేక కాశపాత్ర. నాలుగు ఆఢకములు ఒక ద్రోణం. వంద పలములు ఒక తులం బరువు. ఇరువది తులములు ఒక 'భాగం'

మానమేవం విధం ప్రోక్తం ప్రస్థద్రవ్యేషు పణ్డితైః ।
ద్రవద్రవ్యేషు చోద్దిష్టం ద్విగుణం పరికీర్తితమ్ ॥76॥

పండితులు ఈ మానమును ఘనపదార్థములకు ఉపయోగిస్తారు. ద్రవ పదార్థ విషయంలో ఈ మానమునందు ఒక్కొక్కదానికి రెట్టింపు తీసికోవాలి.

భద్రదారు దేవకాష్ఠం దారుస్యాద్దేవ దారుకమ్ ।
కుష్ఠమామయమాఖ్యాతం మాంసీఞ్చ నలదంశనమ్ ॥77॥

దేవదారుకు దారు అని పేరు కలదు, దేవకాష్ఠం అని దారుకు పేరు. గ్రన్థి అనునది స్థౌనేయకము యొక్క పేరు, వాసకంను భూమికం, త్రినం అని కూడా అంటారు. కుష్ఠమును ఆమయం అని అంటారు. మాంసి యొక్క మరొక పేరు నలదంశనం.

శఙ్ఖః శుక్తినఖః శంఖో వ్యాఘ్రీ వ్యాఘ్రనఖః స్మృతః ।
పురం పలఙ్కషం విద్యాన్మహిషాక్షఞ్చ గుగ్గులుః ॥78॥

శుక్తిని శుక్తినఖం మరియు శంఖ మని కూడా అంటారు. వ్యాఘ్రిని వ్యాఘ్రనఖ మని కూడా అంటారు. పురం, పలఙ్కషం, మహిషాక్ష్య మివి అన్నియు గుగ్గిలు యొక్క పేర్లు.

రసోం గన్ధరసో బోలు సర్జః సర్జరసో మతః ।
ప్రియఙ్గుః ఫలినీ శ్యామా గౌరీ కాన్తేతి చోచ్యతే ॥79॥

రసం మరియు గన్ధరసం ఇవి బోలం యొక్క వేర్వేరు పేర్లు. సర్జను సర్జరసం అంటారు. కుర్ద రకమును కున్దం అంటారు. మరియు సునిష్టకమును దేవం అంటారు. ప్రియాఙ్గును ఫలిని, శ్యామ, గౌరి, కాన్త అనే పేర్లతో పిలుస్తారు.

కరఞ్జో నక్తమాలః స్యాత్పూతికాశ్చిర బిల్వకః ।
శిగ్రుః శోభాఞ్జనో నామ జ్ఞానమానశ్చ కీర్తితః ॥80॥

నక్తమాల, పూతిక మరియు చిత్రబిల్వకం ఇవి కరఞ్జం యొక్క పేర్లు. శోభాఞ్జనం, జ్వాల మరియు మాంసం ఇవి వేర్వేరు ములగలకు పేర్లు (శిగ్రువు).

జయా జయన్తీ శరణీ నిర్గుణ్డీ సిన్ధువారకః ।
మోరటా పీలుపర్ణీ చ తుణ్డీ స్యాత్తుణ్డికేరికా ॥81॥

జయ, జయన్తి, శరణి, నిర్గుణ్డి ఇవి సిన్ధువారకం యొక్క పేర్లు. మోరటా అనునది పిప్పలీ పర్ణి యొక్క వేరొక పేరు మరియు తుణ్డిని తుణ్డికేరికా అంటారు.

మదనో గాలవో బోధో ఘోటా ఘోటీ చ కథ్యతే ।
చతురంగుల సమ్పాకో వ్యాధి ఘాతాభిసంజ్ఞకః ॥82॥

గాలవం, బోధం, ఘోటం మరియు ఘోటి, ఇవి మదన వృక్షం (ఉమ్మెత్త, మ్రంగ, పొగడ, ఊడుగు, ఆరె, గంచాలు, దమనం) యొక్క పేర్లు. సమ్పాకమును చతురంగుళం, వ్యాధి ఘాతకం అనే పేర్లతో పిలుస్తారు.

విద్యాదారగ్వధం రాజవృక్షం రైవతసంజ్ఞకమ్ ।
దష్టకా చాతితిక్తా స్యాత్కణ్టకీ చ వికఙ్కతః ॥83॥

ఆరగ్వధమును రాజవృక్షమని కూడా అంటారు. దీనినే రైవతమని, (రేల, నిమ్మ, పుల్లదబ్బ) స్వర్ణాలు అని కూడా అంటారు. దష్టకను అతితిక్త అంటారు. దీనినే విష్టక అందురు. కంటకమును వికఙ్కతం అంటారు (పుల్లవెలగ, మునగ).

నిమ్బోఽరిష్టః సమాఖ్యాతః పటోలం కోలకం విదుః ।
వయస్థా చైవ విశ్వాచ ఛిన్నా ఛిన్నరుహా మతా ॥84॥

వత్సాదన్యమృతా చేతి గుడూచీ నామ సంగ్రహః ।
కిరాత తిక్తకశ్చైవ భూనిమ్బః కాణ్డతిక్తకః ॥85॥

నిమ్బ (వేప)ను అరిష్టమని కూడా అంటారు. వయస్థ, విశ్వ, ఛిన్నరుహ వత్సాదని మరియు అమృత ఇవి అన్నియు గుడూచి (తిప్పతీగె) యొక్క పేర్లు. కిరాతతిక్త, భూనిమ్బ ఇవి కాణ్డతిక్తకమునకు పేర్లు.

సూత ఉవాచ – సూతుడు చెప్పాడు.

నామాన్యేతాని చ హరే వన్యానాం భేషజాం తథా ।
అతో వ్యాకరం వక్ష్యే కుమారోక్తఞ్చ శౌనక ॥86॥

ఇవి వృక్షసంబంధమైన మూలికల యొక్క పేర్లు. ఇవి అడవులలో దొరకుతాయి. నేను ఇపుడు వ్యాకరణము గురించి విశదీకరిస్తాను. ఓ శౌనకా దీనిని పూర్వము 'కుమార' అను వారు తెలిపియుండినారు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే నానావిధౌషధ ప్రయోగనిరూపణం నామ ద్వ్యధికద్విశతతమోఽధ్యాయః ॥202॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు నానావిధౌషధ ప్రయోగనిరూపణం అనే పేరుగల రెండవందల రెండవ అధ్యాయం సమాప్తం.



త్ర్యధికద్విశతతమోఽధ్యాయః - రెండువందల మూడవ అధ్యాయం
వ్యాకరణ నిరూపమ్ - వ్యాకరణ నిరూపణం

కుమార ఉవాచ - కుమారుడు పలికాడు.

అథ వ్యాకరణం వక్ష్యే కాత్యాయన సమాసతః ।
సిద్ధశబ్దవివేకాయ బాలవ్యుత్పత్తిహేతవే ॥1॥

ఓ కాత్యాయనా! నేను సంగ్రహంగా వ్యాకరణమును విశదీకరిస్తాను. పదముల నిర్మాణమును గురించి, ఆ పదములు ఎట్లు ఏర్పడినవో తెలిసికొనుటకు, పిల్లలు అర్థము చేసికొనుటకు ఉపయోగపడుతుంది.

సుప్తిజన్తం పదం ఖ్యాతం సుపః సప్త విభక్తయః ।
స్వౌజసః ప్రథమా ప్రోక్తా సా ప్రాతిపదికాత్మకే ॥2॥

సమ్బోధనే చ లిఙ్గాదావుక్తే కర్మణి కర్తరి ।
అర్థవత్ప్రాతిపదికం ధాతుప్రత్యయ వర్జితమ్ ॥3॥

పదములు సుబంతములు లేక తిజన్తములు. 'సుప్' లు ఏడు విభక్తులలో వుంటాయి. సు, ఔ, జస్ అనునవి ప్రథమా, విభక్తి యొక్క ప్రత్యయములు. ప్రాతిపదిక మాత్రంలో, సంబోధనలో, లింగవచన పరిమాణార్థాలలో కర్త, కర్మ ప్రకటితమైనపుడు ప్రథమావిభక్తి. అర్థవంతమై ధాతుప్రత్యయభిన్నమైన వర్ణముచ్చయం ప్రాతిపదికం.

అమౌశసా ద్వితీయాస్యా త్తత్కర్మ క్రియతే చ యత్ ।
ద్వితీయ కర్మణి ప్రోక్తాఽన్తరాన్తరేణ సంయుతే ॥4॥

టాభ్యాం బిసస్తృతీయా స్యాత్కరణే కర్తురీరితా ।
యేన క్రియతే తత్కరణం కర్తా యః కరోతి సః ॥5॥

ద్వితీయా విభక్తి యొక్క ఏక, ద్వి, బహు వచనముల ప్రత్యయములు వరుసగా అం, ఔ, శస్. కర్తచే చేయబడిన కార్యాన్ని కర్మగా పిలుస్తారు. కర్మ అన్తరా, అన్తరేణ అనే వాటితో కలిసి వున్నా ద్వితీయ వస్తుంది. టా, భ్యామ్, భిస్ అనునవి తృతీయా విభక్తి ప్రత్యయములు. వీటిని కరణమునందు వాడుతారు. కర్త దేని ద్వారా పనిచేయుట ఆరంభించునో దానిని కరణం అంటారు. ఎవరైతే పనిని చేస్తారో వారిని కర్త అంటారు.

ఙేభ్యాం భ్యసశ్చతుర్థీం స్యాత్సంప్రదానే చ కారకే ।
యస్మై దిత్సా ధారయతే రోచతే సమ్ప్రదానకమ్ ॥6॥

ఙే, భ్యాం, భ్యస్ ఇవి చతుర్థీ విభక్తి ప్రత్యయములు. వీటిని సంప్రదాన కారకము నందు ఉపయోగించాలి. ఎవరికి ఇవ్వదలచుకొంటామే, దేనిని ఇష్టపడతామో అది సంప్రదానం.

పఞ్చమీ స్యాఙ్ఙసిభ్యాంభ్యో హ్యపాదానే చ కారకే ।
యతోఽపైతి సమాదత్తం అపాదత్తే భయం తతః ॥7॥

ఙసి, భ్యామ్, భ్యస్ ఇవి పంచమీ విభక్తి ప్రత్యయములు. వీటిని అపాదానకారకమునందు వాడుతారు. దేని నుండి తొలగిపోవునో లేక తీసివేయబడునో, లాగి వేయబడునో, భయం కలుగునో దానిని అపాదానం అంటారు.

ఙసోసామశ్చ షష్ఠీస్యాత్స్వామిసమ్బన్ధముఖ్యకే ।
ఙ్య సుపశ్చ సప్తమీ స్యాత్ సా చాధికరణో భవేత్ ॥8॥

ఙస్, ఓస్, ఆమ్ ఇవి షష్ఠీ విభక్తికి ప్రత్యయములు. స్వ స్వామి భావ సంబంధంలో షష్ఠి, ఙి ఓస్ సుప్ సప్తమీ విభక్తి ప్రత్యయాలు. అధికరణార్థంలో సప్తమి.

ఆధారశ్చాధికరణో రక్షార్థానాం ప్రయోగతః ।
ఈప్సితంచానీప్సితం యత్తదపాదానకం స్మృతమ్ ॥9॥

ఆధారము (ఆధారపడుట) ను అధికరణము అంటారు. రక్షణకోరు క్రియలు వచ్చినపుడు సప్తమీ విభక్తి వాడుతారు. కోరుకున్నది లేక ఇష్టం లేని దానిని అపాదానకం అంటారు. అప్పుడు సప్తమీ విభక్తి వాడుతారు.

పఞ్చమీ పర్యపాఙ్ యోగే ఇతరర్తేఽ న్యదిఙ్ముఖే ।
ఏనయోగే ద్వితీయా స్యాత్కర్మ ప్రవచనీయకైః ॥10॥

పరి, అప, ఆఙ్, ఇతర, ఋతే మరియు దిక్కులను సూచించు పేర్లు వచ్చినపుడు పఞ్చమీ విభక్తిని వాడుతారు. 'ఏన' అను దానిని వాడినపుడు ద్వితీయా విభక్తి ప్రత్యయము కర్మప్రవచనీయములకు కలపాలి.

వీప్సేత్థమ్భావ చిహ్నేఽభిర్భాగే చైవ పరిప్రతీ ।
అనురేషు సహార్థే చ హీనేఽనూపశ్చ కథ్యతే ॥11॥

వీప్స మరియు ఇత్థంభవార్థాలలో 'అభి' అను గుర్తును వాడాలి. వేర్వేరు గుర్తులు పరి, ప్రతి కూడా వాడవచ్చును. 'అను' అను పదమును కూడా ఈ అర్థములో మరియు 'సహ' అను అర్థములో వాడవచ్చును. హీనార్థము నందు (లేకుండా) 'అను' మరియు 'ఉప' లను వాడాలి.

ద్వితీయా చ చతుర్థీం స్యాచ్చేష్టాయాం గతికర్మణి ।
అప్రాణే హి విభక్తీ ద్వే మన్య కర్మణ్యనాదరే ॥12॥

వెళ్ళుట, ప్రయత్నం చేయుట మొదలగునవి ఉద్దేశించబడినపుడు ద్వితీయా లేక చతుర్థీ విభక్తులను ఉపయోగించ వచ్చును. ధాతువు అప్రాణికోటికి (ప్రాణం లేని దానికి) సంబంధించినదై మనిషి అగౌరవమునకు గురైనపుడు రెండు విభక్తులను వాడవచ్చును.

నమః స్వస్తి స్వధా స్వాహాం లంవషడ్యోగ ఈరితా ।
చతుర్థీ చైవ తాదర్థ్యే తుమర్థాద్భావవాచినః ॥13॥

నమః, స్వస్తి (స్వాగతము), స్వాహా, వషట్ (హోమంలో ద్రవ్యములు వేయునపుడు ఉచ్చరించునవి), అలమ్ (చాలును, సమర్థుడు) మరియు తాదర్థ్యంలో (దానిని ఉద్దేశించి) తుమర్థంలో (అందుకని) ఇవి వచ్చినపుడు చతుర్థీ విభక్తి వాడాలి.

తృతీయాసహయోగే స్యాత్కుత్సితేऽఙ్గే విశేషణే ।
కాలే భావే సప్తమీ స్యాదేతైర్యోగేऽపి షష్ఠ్యపి ॥14॥

'సహ' అను పదంతో తృతీయా విభక్తి ప్రత్యయములను వాడుతారు. గుణమున్నచోట, అవయవ లోపమున్న చోట దీనిని వాడుతారు. కాలమును సూచించునపుడు, అభివృద్ధిని సూచించునపుడు, ఏదైనా తటస్థించినపుడు సప్తమీ విభక్తిని వాడుతారు. పై వానితో షష్ఠీ విభక్తి ప్రత్యయములు కూడా వాడవచ్చును.

స్వామీశ్వరాధిపతిభిః సాక్షాద్దాయాదసూతకైః ।
నిర్ధారణే ద్వే విభక్తీ షష్ఠీహేతు ప్రయోగకే ॥15॥

ఈ రెండింటిని (సప్తమి మరియు షష్ఠి) స్వంతదారుగా వున్నపుడు ప్రభువుగా వున్నపుడు, ప్రధానంగా వున్నపుడు, బంధువులుగా వున్నపుడు, పుట్టినవారైనపుడు మరియు నిర్ధారణ (అనేకమైన వాటి నుండి విడదీసి ప్రత్యేకంగా చూపినపుడు) ఉపయోగిస్తారు. హేతుప్రయోగమునందు (కారణమును కోరినపుడు) మాత్రం సప్తమీ విభక్తిని మాత్రమే ఉపయోగించాలి.

స్మృత్యర్థ కర్మణి తథా కరోతేః ప్రతియత్నకే ।
హింసార్థానాం ప్రయోగే చ ప్రతికర్మణి కర్తరి ॥16॥

జ్ఞాపకమునకు సంబంధించిన, చేయుట, ఆ విధంగా చేయాలి, హింస మరియు నిర్వచింపబడిన కర్త మరియు కర్మల యందు.....

న కర్తృకర్మణోః షష్ఠీ నిష్ఠయోః ప్రతిపాదికే ।
ద్వివిధం ప్రాతిపదికం నామ ధాతుస్తథైవ చ ॥17॥

కర్తృ కర్మణి యందు 'నిష్ఠ' మొదలగు వాని యందు షష్ఠీ విభక్తిని వాడరాదు. ప్రాతిపదికలు రెండు రకములు వుంటాయి. నామవాచకముల వలె ఉపయోగించునవి కొన్ని మరియు క్రియల వలె ఉపయోగించునవి కొన్ని వుంటాయి.

భువాదిభ్యస్తిఙోలః స్యాల్లకారా దశ వై స్మృతాః ।
తిప్తసన్తి ప్రథమో మధ్యః సిప్థస్థోత్తమపురుషః ॥18॥

మిబ్వస్మసుపరస్మై తు పదానాంచాత్మనేపదమ్ ।
త ఆత అన్తే ప్రథమస్థాసాథే ధ్వే చ మధ్యమః ॥19॥

భూ, వా మరియు ఇతర ధాతువులు తిఙ్ పదములను చెబుతాయి. 'ల' అనగా లకారము అనగా కాలములు, ల కారములు పది వుంటాయి. వాటినే దశలకారము లంటారు. తిప్, తస్, అన్తి ఇవి ప్రథమ పురుషయందలి ప్రత్యయములు. సిప్, థస్, థ అనునవి మధ్యమ పురుషయందలి ప్రత్యయములు. మిప్, వస్, మస్ అనునవి ఉత్తమ పురుష ప్రత్యయములు. పైన తెలిపిన ప్రత్యయములు పరస్మైపది ప్రత్యయములు. ఆత్మనేపది యందు తే, ఆతే, అన్తే అనునవి మధ్యమపురుష ప్రత్యయములు.

ఏ, వహే మహ ఉత్తమపురుషో హి నిరూప్యతే ।
నామ్ని ప్రయుజ్యమానేఽపి ప్రథమః పురుషః భవేత్ ॥20॥

ఏ, వ, హే, మహ ఉత్తమ పురుష ప్రత్యయములు. పేర్లను ఉపయోగించినను ప్రథమ పురుష ప్రత్యయములు తగిలించబడతాయి. (కలుపబడతాయి)

మధ్యమో యుష్మదిప్రోక్త ఉత్తమః పురుషోఽ స్మది ।
భూరాద్యా ధాతవః ప్రోక్తాః సనాద్యన్తాస్తథా తతః ॥21॥

మధ్యమపురుషలో 'నీవు' ఉత్తమ పురుషలో 'నేను' ఉపయోగించాలి. 'భూ' మొదలైనవి ధాతువులు. అదే విధంగా సనాద్యన్తాలను కూడా ధాతువులంటారు.

లడీరితే వర్తమానే స్మేనాతీతే చ ధాతుతః ।
భూతేఽనద్యతనే లఙ్ వా లుఙాశిషి చ ధాతుతః ॥22॥

విద్యాదావేవానుమతౌ లోడ్ వాచ్యో మన్త్రేణ భవేత్ ।
నిమన్త్రణాధీష్ట సంప్రశ్నే ప్రార్థనేషు తథాశిషి ॥23॥

వర్తమానకాలమును గాని, భూతకాలమును గాని 'స్మ' ను ఉపయోగించి వాడిన లట్ ఉపయోగపడుతుంది. అదే రోజునకు కాని భూతకాలమునకు లఙ్ లేక లుఙ్ లను వాడవచ్చును. ఆశీర్వచనం, విధించుట, అనుమతించుట మొదలగు వాటియందు లోట్‌ను వాడాలి. సలహా ఇచ్చునపుడు, ఆహ్వానించునపుడు, ఆరోగ్యమును గురించి తెలుసుకొనునపుడు ప్రార్థనయపుడు మరియు ఆశీస్సులు తెలుపునపుడు దీనిని వాడాలి.

లిఙతీతే పరోక్షే స్యాలిద్భూతే లుడ్ భవిష్యతి ।
ధాతో ర్లఙ్ క్రిప్రాతిపత్తౌ లిఙర్థే లోట్ ప్రకీర్తితః ॥24॥

లిట్ మాట్లాడు వాడు గతించిన భూతకాలమును తెలుతాడు. లుట్ భూతకాలమును సూచిస్తుంది. విధితో కూడిన కాలము 'లృఙ్' సూచిస్తుంది. లిట్ అను అర్థంలో ఒకప్పుడు లోట్‌ను వాడుతారు.

కృతస్త్రిష్వపి వర్తన్తే భావే కర్మణి కర్తరి ।
తృణ్తవ్య వఙ్నీయః స్యాత్ శతృఙాద్యాశ్చ ధాతుతః ॥25॥

కృత్ అను ప్రత్యయములను భావే, కర్మణి, కర్తరి ప్రయోగమునందు వాడుతారు. అవి తృణ్, తవ్య, అనీయ, శతృ మొదలైనవి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే వ్యాకరణ నిరూపణం నామ త్ర్యధికశతతమోఽధ్యాయః ॥203॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు వ్యాకరణ నిరూపణం అనే పేరుగల రెండువందల మూడవ అధ్యాయం సమాప్తం.

చతురధికద్విశతతమోఽధ్యాయః – రెండువందల నాల్గవ అధ్యాయం

వ్యాకరణ నిరూపణమ్ – వ్యాకరణ నిరూపణం

సూత ఉవాచ – సూతుడు పలికాడు.

సిద్ధోదాహరణం వక్ష్యే సంహితాది పురస్సరమ్ ।
విప్రాగ్రం సా గతా వీదం సూత్తమం స్యాత్ పితౄషభః ॥1॥

సంహితలు ఆధారంగా నేనిపుడు సిద్ధంగా వున్న ఉదాహరణములను తెలుపుచున్నాను. కొన్ని సంధులకు ఉదాహరణలు తెలుపుదును. (పదముల కలయికను సంధి అంటారు). సంహితలలో లభించిన సంధులను తెలుపుతాను. 'విప్ర' మరియు 'అగ్రం' 'విప్రాగ్రం' అవుతుంది. 'సా' మరియు 'ఆగతా' సాగతా అవుతుంది. 'వి' మరియు 'ఇదమ్' కలిసిన 'వీదం' అవుతుంది. 'సు' 'ఉత్తమమ్' కలిపిన 'సూత్తమమ్' అవుతుంది. (పితృ మరియు ఋషభ కలిపితే పితౄషభ అవుతుంది).

కలుకారో విశ్రుతాశ్లేషం లాఙ్గలీషా మనీషయా ।
గఙ్గోదకం తవల్కార ఋణార్ణం ప్రార్ణమిత్యపి ॥2॥

'లాఙ్గల' మరియు 'ఈషా' కలిపిన లాఙ్గలీషా అవుతుంది. మనః ఈషా కలిపిన మనీషా అగును. గంగ మరియు ఉదకము గంగోదకము అవుతుంది. 'తుషా/తవ' మరియు 'లకారము' తవల్కారము అవుతుంది. ఋణమ్ ఋణమ్ ఋణార్ణమ్ అగును. 'ప్ర' మరియు 'ఋణ' 'ప్రార్ణ' అవుతుంది.

శీతార్తశ్చ తవల్కారః సైన్ద్రీ సోకార ఇత్యపి ।
వధ్వాసనఞ్చ పిత్రర్థో అనుబన్ధో నయే జయేత్ ॥3॥

శీతా మరియు ఆర్త శీతార్త అవుతుంది. తవ మరియు లకార కలిపిన తవల్కార అవుతుంది. వధూ ఆసన వధ్వాసన అవుతుంది. పితృ మరియు అర్థ కలిపిన పిత్రర్థ అవుతుంది. ల మరియు అనుబంధ కలిపిన లానుబన్ధ అవుతుంది. నే మరియు ఏ కలిపిన నయే అగును. జి మరియు యత్ కలిపిన జయత్ అవుతుంది.

నాయకో లవణం గావస్త ఏతేన త ఈశ్వరాః ।
దేవీగృహమథో అత్ర అ అవేహి పటూ ఇమౌ ॥4॥

నై అక కలిసిన నాయక అవుతుంది. లో అణ కలసిన లవణ అవుతుంది. గౌ, అః కలిసిన గావః అవుతుంది. తే, ఏతే కలిసిన త ఏతే అవుతుంది. తే, ఈశ్వర కలిసిన త ఈశ్వర అవుతుంది. దేవీ మరియు గృహ కలిసిన దేవీ గృహ అవుతుంది. అథో అత్ర కలిస్తే అథోత్ర అవుతుంది. అ మరియు అవేహి కలసిన అ అవేహి అవుతుంది. పటు ఇమౌ పటూ ఇమౌ అవుతుంది.

అమీ అశ్వాః షడస్యేతి తన్నవాక్ షడ్దలాని చ ।
తచ్చరేత్తల్లునాతీతి తజ్జలం తచ్ఛమశానకమ్ ॥5॥

అమీ అశ్వా కలిపిన అమీఅశ్వా. షడ్ అస్య కలిపిన షడస్య, తత్‌న కలిపిన తన్న, వాక్ స కలిపిన వాక్‌స, షట్‌స దలాని కలిపిన షడ్ దలాని, తత్ చరేత్ కలిపిన తచ్చరేత్, తత్‌లు, నాతి కలిపిన తల్లునాతి, తత్ జలం కలిపిన తజ్జలం, తత్ శమశానకమ్ కలిపిన తచ్చమ శానకమ్ అవుతుంది.

సుగణ్ణత్ర పచన్నత్ర భవాంశ్ఛాదయతీతి చ ।
భవాఞ్ఘనత్కరశ్చైవ భవాంస్తరతి సంస్కృతమ్ ॥6॥

సుగణ్, అత్ర కలిపిన సుగణ్ణత్ర అవుతుంది. పచన్, అత్ర కలిపిన పచన్నత్ర అవుతుంది. భవాన్ ఛాదయతి కలిపిన భవాంశ్ఛాదయతి అవుతుంది. భవాన్, ఝనత్కర కలిపిన 'భవాఞ్జనత్కర' అవుతుంది. సం మరియు స్కృతమ్ కలిపిన సంస్కృతం అవుతుంది.

భవాంలిఖతి తాం చక్రే భవాఞ్ఛేతేఽప్యమీదృశమ్ ।
భవాన్దీనం త్వన్తరసి త్వఙ్కరోషి సదార్చనమ్ ॥7॥

భవాన్ లిఖతి కలిపిన భవాల్లిఖతి అవుతుంది. తాం చక్రే కలిపిన తాన్చక్రే అవుతుంది. భవాన్ శేతే కలిపిన భవాన్ శేతే అవుతుంది. అపి అమీ కలిపిన అప్యమీ అవుతుంది. అమీ ఈదృశమ్ కలిపిన అమీదృశమ్ అవుతుంది. భవాన్ దీనమ్ కలిపిన భవాన్దీనమ్ అవుతుంది. త్వమ్ తరసి కలిసిన త్వన్తరసి అవుతుంది. త్వమ్ కరోషి త్వన్కరోషి అవుతుంది. సత్ అర్చనమ్ కలిపిన సదర్చనం అవుతుంది.

కశ్చరేత్ కష్టకారేణ కః కుర్యాత్ కః ఫలే స్థితః ।
కశ్శేతే చైవ కష్షణ్ఢః కోఽర్థః కో యాతి గౌరవమ్ ॥8॥

కః చరేత్ కలిపిన కశ్చరేత్ అవుతుంది. కః తకారేణ కలిపిన కస్తకారేణ అవుతుంది. కః కుర్యాత్ కలిపిన కః కుర్యాత్ అవుతుంది. కః ఫలే స్థితః కలిపిన కశేఫలే స్థితః అవుతుంది. కః శేతే కలిపిన కశ్శేతే అవుతుంది. కః షణ్ఢః కలిపిన కష్షణ్ఢః అవుతుంది. కః అర్థః కలిపిన కోఽర్థః అవుతుంది. కః యాతి గౌరవమ్ కలిపిన కో యాతి గౌరవమ్ అవుతుంది.

క ఇహాత్రక ఏవాహుర్దేవా ఆహుశ్చ భో వ్రజ ।
స్వపూర్విష్ణుర్వ్రజతి చ గోష్పతిశ్చైవ ధూష్పతిః ॥9॥

కః ఇహ అత్ర కలిపిన కఇహాత్ర అవుతుంది. కః ఏవ కలిపిన కఏవ అగును. ఆహుః దేవాః ఆహుర్దేవాః అవుతుంది. దేవాః ఆహుః కలిపిన దేవా ఆహు అవుతుంది. ఆహుః చ కలిపిన ఆహుశ్చ అవుతుంది. భోస్ వ్రజ కలిపిన భోవ్రజ అవుతుంది. స్వపూః విష్ణుః వ్రజతి ఈ మూడు కలిపిన స్వపూర్విష్ణు ర్వ్రజతి అవుతుంది. గోఃపతి కలిపిన గోష్పతి అవుతుంది. ధూష్ మరియు పతి కలిపిన ధూష్పతి వచ్చును.

అస్మానేష వ్రజేత్ స స్యాదృక్సామ స చ గచ్ఛతి ।
కుటీచ్ఛాయా తథాచ్ఛాయా సన్ధయోఽన్యే తథేదృశాః ॥10॥

ఏషః వ్రజేత్ కలిపిన ఏష వ్రజేత్ అవుతుంది. సః స్యాత్ కలిపిన స స్యాత్ అవుతుంది. సః చ – స చ అవుతుంది. కుటీ మరియు చ్ఛాయ కలిపిన కుటీచ్ఛాయా అవుతుంది. తథా మరియు ఛాయా కలిపిన తథాచ్ఛాయా అవుతుంది. మిగతా సంధులన్నింటిని ఈ విధంగానే తెలిసికోవాలి.

సమాసాః షట్ సమాఖ్యాతాః సద్విజః కర్మధారయః ।
ద్విగుస్త్రివేదీగ్రామశ్చ అయం తత్పురుషః స్మృతః ॥11॥

సమాసములు ఆరు రకములు. సద్విజ (మంచి బ్రాహ్మణుడు) కర్మధారయ సమాసం. త్రివేదీ (మూడు రకములయిన మార్గములు తెలిసినవాడు) ద్విగుసమాసం అనబడుతుంది.

తత్కృతశ్చ తదర్థశ్చ వృకభీతిశ్చయశో ధనమ్ ।
జ్ఞానదక్షేణ తత్త్వజ్ఞో బహువ్రీహి రథావ్యయీ ॥12॥

తత్కృతః, తదర్థం, వృకభీతిః, జ్ఞానదక్షేణ, తత్త్వజ్ఞ, ఇవి అన్నియు తత్పురుష సమాసములు. 'యశోధనం' అనునది బహువ్రీహి సమాసం.

భావోఽధిస్త్రి యథోక్తం ద్వన్ద్వో దేవర్షిమానవాః ।
తద్ధితాః పాణ్డవఃశైవో బ్రాహ్మఞ్చ బ్రహ్మతాదయః ॥13॥

అధిస్త్రి యథోక్తం అనునవి అవ్యయీ భావసమాసం అవుతాయి. దేవర్షి మానవాః అనునవి ద్వంద్వసమాసం అవుతాయి. పాణ్డవాః, శైవాః, బ్రాహ్మం, బ్రహ్మతా ఇవి అన్నియు తద్ధితములకు ఉదాహరణలు.

దేవాగ్ని సఖి పత్యంశు క్రోష్టుస్వాయమ్భువః పితా ।
నృప్రశస్థా చ వాగగ్నౌ వటజన్తాశ్చ పుంస్యపి ॥14॥

దేవ, అగ్ని, సఖి, పతి, క్రోష్టు, స్వయమ్భు, పితృ, నృ, ప్రశస్థా, ఇవి అన్నియు వాగగ్నౌ, వటజన్తా ఇవి అన్నియు పురుష వాచకములు.

హలన్తశ్చావసృక్ష్మాభు తథా క్రవ్యాన్మృగావిధః ।
ఆద్యా రాజా యువా పన్థాః పూషన్ బ్రహ్మహనో హనీ ॥15॥

విద్వేధా ఉశనానజ్ వాఙ్మధు లిట్కాష్ఠ తట్ తథా ।
వన వాయ్యేస్థి వస్తూని జగత్ సమాహనీ తథా ॥16॥

కర్మ సర్పిర్వపుస్తేజ యజ్వా సంతానసంశయః ।
జయో జయా నదీ లక్ష్మీ శ్రీ స్త్రీ భూర్వధూరపి ॥17॥

భ్రూపునర్భ్వాస్తథా ధేనుః స్వసా మాతా చమూ స్త్రియః ।
వాక్స్రగ్దిక్క్రుధః ప్రాయో యువతిః కకుభస్తథా ॥18॥

ద్యౌ వాగుపావృషశ్చైవ సుమనా ఉష్ణిహౌ స్త్రియామ్ ।
గుణద్రవ్యక్రియాయోగాః స్త్రీలిఙ్గాశ్చ వదామి తే ॥19॥

హల్లులు చివర వచ్చునవి హలంతములు. అవసృక్, క్ష్మాభృత్, క్రవ్యాత్, మృగావిద్, రాజన్, యువన్, పన్థన్, పూషన్, బ్రహ్మహన్, అహన్ మరియు విద్, వేధన్, ఉశనాన్, అనధ్వహ, మధులిట్, కాష్టతకా ఇవి అన్నియు కూడా పురుషవాచకములు. వస, వారి, అస్థి, వస్తు, జగత్, సామన్, అహన్ మరియు కర్మన్, సర్పిష్ మరియు తేజ అనునవి నపుంసక వాచకములు జయా, నదీ, లక్ష్మీ, శ్రీ, స్త్రీ, భూ, వధూ, భ్రూ, పునర్భ్వా, ధేను, స్వస్ృ, మాతృ, చమూ, ఇవి అన్నియు స్త్రీ వాచకములు. అదే విధంగా వాక్, స్రక్, దిక్, కృద్ యువతి, కకుప్ మరియు ద్యౌ, ఉపావృత్, సుమనహ ఉష్ణిక్ ఇవి కూడా స్త్రీ వాచకములు. గుణ ద్రవ్య క్రియలను బట్టి వాచకములు ఎట్లు వచ్చునో నీకు తెలుపుతాను.

శుక్లః కీలాలకశ్చైవ శుచిశ్చ గ్రామణీః సుధీః ।
బాహుః కమలభూః కర్తా స్వమాతా వపుషః స్వనౌః ॥20॥

సత్యానాగ్న్యస్తథా పుంసో మభక్షయత దీర్ఘపాత్ ।
సర్వవిశ్వోభయే చోభౌ తథాన్యాన్యతరాణి చ ॥21॥

డతరో డతమో నేమస్త్వసమోఽథ సిమస్తథా ।
పూర్వాపరాధరశ్చైవ దక్షిణశ్చోత్తరాధరౌ ॥22॥

అపరాశ్చాన్తరోపేత యావతా కిమసో ద్వయమ్ ।
యుష్మదన్యత్ప్రథమశ్చ వస్నసోఽల్పే తథాఽర్ధకే ॥23॥

నేమి కతిపయౌ ద్వే చ త్రయః స్వర్థాదయస్తథా ।
శృణోత్యాద్యాజుహోతిశ్చ జహాతిశ్చ దధాత్యపి ॥24॥

దీప్యతిః స్తూయతిశ్చైవ పుత్రీయతి ధనాయతి ।
త్రుట్యతి మ్రియతే చైవ చిచీషతి నినీషతి ॥25॥

గుణములను ఏ లింగమునందైననూ వాడవచ్చును. వాటి యొక్క పదార్థతత్త్వమును బట్టి శుక్ల, కీలాల, శుచి, గ్రామణీ, సుధీ, అనునవి స్త్రీ వాచకములు. కమల భూః కర్తా, స్వమాతృ, స్వకాః మరియు సత్య దీర్ఘపాత్ ఇవి అన్నియు పుంలింగ వాచకములు, సర్వనామములు సర్వ, విశ్వ ఉభయ, ఉభ, అన్య, అన్యతర, డతర, డతమ ఇవి ప్రత్యయములు. పూర్వ, అపర, అధర, యూవత్, కిం, యుష్మత్, అస్మత్ వీటికి లింగభేదము లేదు అన్నింటియందు వాడవచ్చును. ఉత్తర, దక్షిణలను కూడా అన్ని లింగములలో వాడవచ్చును. శృణోతి, జుహోతి,

దధాతి, దీప్యతి, (స్తూయతి, పుత్రీయతి, ధనాయతి, తృట్యతి, మ్రియతే, బిబీషతి, నినీషతి.) ఇవి అన్నియు కొన్ని క్రియలకు ఉదాహరణలు. అపరశ్చ. అన్తరోపేతః యావతా, కిమసా, ద్వయం, యుష్మద్, అస్మద్, ప్రథమమును అన్ని లింగములలో వాడవచ్చును. దీప్యతి, స్తూయతి, పుత్రియతి, ధనాయతి, త్రుట్యతి, ప్రాయతి, చిచీషతి నినీషతి ఇవి అన్నియు క్రియలు.

సర్వే తిష్ఠన్తి సర్వస్మై సర్వస్మాత్ సర్వతోగతః ।
సర్వేషాఞ్చైవ సర్వస్మిన్నేవం విశ్వాదయస్తథా ॥26॥

పూర్వే పూర్వా చ పూర్వస్మాత్పూర్వస్మిన్పూర్వ ఈరితః ।

ప్రత్యేకమైన విభక్తి ప్రత్యయములు సర్వశబ్దమునకు సర్వే, సర్వస్మై సర్వస్మాత్, సర్వేషాం, సర్వస్మిన్ అవుతాయి. ఈ విధంగా విశ్వ శబ్దమును తెలిసికోవాలి. పూర్వ శబ్దమునందు ఒకటి విడిచి ఒకటిగా రూపములు పూర్వస్మాత్ పూర్వాత్, పూర్వే, పూర్వః పూర్వస్మిన్ పూర్వే మొదలుగునవి వస్తాయి.

సూత ఉవాచ – సూతుడు పలికాడు.

సుప్తిఙన్తం సిద్ధరూపం నామమాత్రేణ దర్శితమ్ ॥
కాత్యాయనః కుమారస్తు శ్రుత్వా విస్తరమబ్రవీత్ ॥27॥

సిద్ధంగా చేసిన సుబంతములు, తిఙంతములను కొన్ని మాత్రమే సూచింపబడ్డాయి. కాత్యాయనుడు చాలా వివరంగా 'కుమారుని' నుండి విని, మనకు తెలిపియున్నాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే వ్యాకరణ నిరూపణం నామ చతురధిక ద్విశతతమోஉధ్యాయః ॥204॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు వ్యాకరణ నిరూపణం అనే పేరుగల రెండువందల నాల్గవ అధ్యాయం సమాప్తం.



పఞ్చాధిక ద్విశతతమోఽధ్యాయః – రెండువందల ఐదవ అధ్యాయం

ధర్మశాస్త్రమ్ – ధర్మశాస్త్రం

సూత ఉవాచ – సూతుడు పలికాడు.

హరేః శ్రుత్వాఽబ్రవీద్ బ్రహ్మా యథా వ్యాసాయ శౌనక ।
బ్రాహ్మణాది సమాచారం సర్వదం తే తథా వదే ॥1॥

శౌనక! బ్రాహ్మణులు మరియు ఇతరులు అనుసరించవలసిన విధులను మొదట బ్రహ్మ శ్రీమహావిష్ణువు నుండి తెలిసికొన్నాడు. అతడు వ్యాస భగవానునికి ఉపదేశించాడు. అట్లు నియమ నిష్టలతో చేసిన వైదికకర్మలను, ఫలితములను నేను నీకు పూర్తిగా చెబుతాను.

శ్రుతిస్మృతీ తు విజ్ఞాయ శ్రౌతం కర్మ సమాచరేత్ ।
శ్రౌతం కర్మ న చేదుక్తం తదా స్మార్తం సమాచరేత్ ॥2॥

తత్రాప్యశక్తః కరణే సదాచారం చరేద్బుధః ।
శ్రౌత స్మృతీహ విప్రాణాం లోచనే కర్మదర్శనే ॥3॥

బ్రాహ్మణుడు వేదాధ్యయనం చేసి, వైదిక నియములను తెలిసికొని, వేదములలో విధించిన ప్రకారంగా కర్మ చేయాలి. స్మృతులందు తెలిపినవి చేయాలి. రెండింటియందును చేయుటకు అశక్తుడయితే తెలివి గలవాడు సదాచారములను పాటించాలి. శ్రుతి మరియు స్మృతి ఇవి రెండును బ్రాహ్మణులకు రెండు కళ్ళు. మంచి లక్షణములను తెలిసికొనుటకు పనిచేస్తాయి. బ్రాహ్మణుడు ఈ రెండింటిలో ఏ ఒకటి లేకపోయిన ఒంటి కన్నువాడౌతాడు. రెండును లేకపోతే గ్రుడ్డివాడవుతాడు.

శ్రుత్యుక్తః పరమో ధర్మః స్మృతిశాస్త్రగతోఽపరః ।
శిష్టాచారేణ శిష్టానాం త్రయో ధర్మాః సనాతనాః ॥4॥

శ్రుతులలో తెలిపినది పరమ ధర్మం. రెండవది స్మృతులలో తెలిపినది. శిష్టులకు శిష్టాచారం మూడవ ధర్మం. ఈ విధంగా మన సనాతన (ప్రాచీన) ధర్మములు మూడు విధములు.

సత్యం దానం దయా లోభో విద్యేజ్యా పూజనం దమః ।
అష్టౌ తాని పవిత్రాణి శిష్టాచారస్య లక్షణమ్ ॥5॥

నిజం మాట్లాడుట, దానం చేయుట, దయ, పిసినితనం లేకుండుట, విద్య, త్యాగం, పూజించుట, ఇంద్రియనిగ్రహం – ఈ ఎనిమిది పవిత్రమైన సుగుణ లక్షణములు.

తేజోమయాని పూర్వేషాం శరీరాణీన్ద్రియాణి చ ।
న చ లిప్యతి పాపేన పద్మపత్రమివామ్భసా ॥6॥

ప్రకాశిస్తున్న జ్ఞానేంద్రియములు, సుగుణసంపత్తి గల వానియందు అతని యొక్క కర్మేంద్రియములు పాపముల వైపునకు తగులుకొనవు. తామరాకు మీద నీటి బొట్టులా అంటుకోవు.

నివాసముఖ్యా వర్ణానాం ధర్మాచారాః ప్రకీర్తితాః ।
సత్యం యజ్ఞస్తపో దానమేతద్ధర్మస్య లక్షణమ్ ॥7॥

ఇంటి యజమానుల సత్యం యజ్ఞములను చేయుట, దానం, తపస్సు, (ధ్యానం) మొదలైనవి ఆచరించాలి. ఇదియే ధర్మం యొక్క లక్షణం.

అదత్తస్యానుపాదానం దానమధ్యయనం తపః (జపః) ।
విద్యా విత్తం తపః శౌర్యం కులే జన్మ త్వరోగితా ॥8॥

సంసారోచ్ఛిత్తిహేతుశ్చ ధర్మాదేవప్రవర్తతే ।
ధర్మాత్సుఖం చ జ్ఞానం చ జ్ఞానాన్మోక్షోఽధిగమ్యతే ॥9॥

ఇచ్చిన దానిని మరల తీసికొనకుండుట, దానములు, వేదాధ్యయనం, తపస్సు, విద్య, ధనం ధ్యానం, పరాక్రమం విధేయత, పుట్టుకతో విధేయత, ఆరోగ్యం, సంసారబంధనమునందు చుట్టుకొనకుండుట, సంతోషం, జ్ఞానము ఇవి అన్నియు ధర్మం వలన వస్తాయి. జ్ఞానం వలన మోక్షం లభిస్తుంది.

ఇజ్యాధ్యయనదానాని యథా శాస్త్రం సనాతనః ।
బ్రహ్మక్షత్రియ వైశ్యానాం సామాన్యో ధర్మ ఉచ్యతే ॥10॥

యజ్ఞములు, వేదాధ్యయనం మరియు దానములు వీటినన్నింటిని శాస్త్రములలో విధించిన ప్రకారం చేయుట బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులకు సర్వసాధారణ లక్షణం.

యాజనాధ్యయనే శుద్ధే విశుద్ధాశ్చ ప్రతిగ్రహః ।
వృత్తిత్రయమిదం ప్రాహుర్మునయః శ్రేష్ఠవర్ణినః ॥11॥

ఇతరులు చేయు యజ్ఞ యాగాదులందు ఆధ్వర్యం వహించుట, వేదములను బోధించుట, దక్షిణలను గ్రహించుట ఇవి ప్రత్యేకమైన అధికమైన కార్యకలాపంగా అగ్రవర్ణం వారు భావించాలి.

శస్త్రేణా జీవనం రాజ్ఞో భూతానామభిరక్షణమ్ ।
పాశుపాల్యం కృషిః పణ్యం వైశ్యస్య జీవనం స్మృతమ్ ॥12॥

రాజులు ఆయుధములతో జీవించాలి. అది వారి విధి మరియు సమస్త జీవరాశులను కాపాడాలి. పశువులను పోషించుట, వ్యవసాయం, వ్యాపారం ఇవి వైశ్యులకు జీవనాధారములు.

శూద్రస్య ద్విజశుశ్రూషా ద్విజానామనుపూర్వశః ।
గురౌ వాసోఽగ్నిశుశ్రూషా స్వాధ్యాయో బ్రహ్మచారిణః ॥13॥

శూద్రుని యొక్క ధర్మం ఇతర వర్ణముల వారందరికి సేవచేయుట, శిష్యుని యొక్క ధర్మం గురువుగారి ఇంటియందు నివసించి స్వాధ్యాయం చేయుట (వేదపఠనం) మరియు నిత్యాగ్నిహోత్రమును కాపాడుట.

త్రిస్నాతా స్నాపితా భైక్ష్యం గురౌ ప్రాణాన్తకీ స్థితిః ।
సమేఖలే జటాదణ్డీ ముణ్డో వా గురుసంశ్రయః ॥14॥

విద్యార్థి రోజుకు మూడుసార్లు స్నానం చేయాలి. భిక్షాటన తన జీవితాంతం గురువుగారి ఇంట్లో వుండుట (గురుకుల వాసం). అతడు విద్యార్థిగా వున్నపుడు దర్భగడ్డితో చేయబడిన వడ్డాణమును ధరించాలి. జటలతో కూడి యుండాలి. లేనిచో పూర్తిగా జుట్టు తీసివేయాలి.

అగ్నిహోత్రోపచరణం జీవనఞ్చ స్వకర్మభిః ।
ధర్మదారేషు కల్పేత పర్వవర్జం రతిక్రియాః ॥15॥

దేవపిత్రతిథిభ్యశ్చ పూజాదిష్వనుకల్పనమ్ ।
శ్రుతి స్మృత్యర్థ సంస్థానం ధర్మోఽయం గృహమేధినః ॥16॥

గృహయజమాని యొక్క ధర్మములు అగ్నిహోత్రమును కాపాడుట, వారసత్వపు ధర్మములను నెరవేర్చుట, తనయొక్క ధర్మపత్నితో మాత్రం పర్వదినములలో తప్ప మిగతా దినములలో మైథున క్రియయందు పాల్గొనుట, దేవతలను, పితృదేవతలను, అతిథులను పూజించుట; శ్రుతులు, స్మృతుల యొక్క గూఢార్థములను గ్రహించుట మొదలగునవి.

జయిత్వమగ్నిహోతృత్వం భూశయ్యాజినధారణమ్ ।
వనే వాసః పయోమూల నీవారఫలవృత్తితా ॥17॥

ప్రతిషిద్ధే నివృత్తిశ్చ త్రిస్నానం వ్రతధారితా ।
దేవతాతిథి పూజా చ ధర్మోఽయం వనవాసినః ॥18॥

వనవాసం చేయువారి ధర్మములు (విశ్రాంతి తీసికొను స్థితిలో) ఇంద్రియములను జయించుట, అగ్నిహోత్రమును కాపాడుట, జింక చర్మమును ధరించుట, కటిక నేల మీద పరుండుట, ఏకాంతంగా వుండుట, అడవియందుండుట, పాలుత్రాగి జీవించుట, కందమూలములను, పండ్లు మరియు నీవార ధాన్యం (వెదురు బియ్యం) తిని జీవించుట, నిషిద్ధమైన కార్యకలాపముల జోలికి పోకుండుట, మూడుసార్లు స్నానం చేయుట వైదిక క్రియలను దేవతారాధనను, అతిథులను పూజించుటను నిరవధికంగా కొనసాగించుట ఇవి వనవాసి యొక్క ధర్మములు.

సర్వారమ్భ పరిత్యాగో భైక్ష్యాన్నం వృక్షమూలతా ।
నిష్పరిగ్రహతాద్రోహః సమతా సర్వజన్తుషు ॥19॥

ప్రియా ప్రియపరిష్వఙ్గే సుఖదుఃఖాది కారితా ।
స బాహ్యాభ్యన్తరం శౌచం వాగ్యమో ధ్యానచారితా ॥20॥

సర్వేన్ద్రియసమాహారో ధారణ ధ్యాన నిత్యతా ।
భావసంశుద్ధిరిత్యేష పరివ్రాడ్ ధర్మ ఉచ్యతే ॥21॥

పరివ్రాజకుని ధర్మములు – ప్రాపంచిక విషయములందు ఆసక్తి చూపకుండుట, భిక్షాటన చేసి జీవించుట, వృక్ష మూలములందు నివసించుట, ఎటువంటి కానుకను పుచ్చుకొనకుండుట, ఇతరులను గాయపరుచకుండుట, సమస్త ప్రాణులందు సమదృష్టిని కలిగియుండుట, సుఖమును దుఃఖమును సమంగా భరించుట, సుఖమును దుఃఖమును సమానంగా భావించుట, ధ్యానం, ఇన్ద్రియములను నిగ్రహించుట, జీవితప్రధాన సూత్రములను గ్రహించుట, శుద్ధ సంకల్పము కలిగియుండుట ఇవి పరివ్రాజకునికి వుండవలసిన లక్షణములు.

అహింసా సూనృతా వాణీ సత్యశౌచే క్షమా దయా ।
వర్ణినాం లిఙ్గినాఞ్చైవ సామాన్యో ధర్మ ఉచ్యతే ॥22॥

బ్రహ్మచారులకు, ధర్మధ్వజులకు జీవితంలో పాటించవలసిన సాధారణ ధర్మములు అహింస, సత్యపాలన, సంతోషకరమైన మాటలు, సత్యం, శౌచం, క్షమాగుణం, దయాగుణం.

యథోక్తకారిణః సర్వే ప్రయాన్తి పరమాం గతిమ్ ।
ఆబోధాత్ స్వపనం యావద్ గృహస్థ ధర్మం వచ్మి తే ॥23॥

ఈ నియమములను తప్పక పాటించువారు తప్పక ఉన్నత స్థానమును పొందుతారు. నేను ఇపుడు గృహస్థు యొక్క ధర్మములను ఉదయం నిద్ర లేచినప్పటి నుండి రాత్రి నిద్రపోవు వరకు చేయవలసిన విధులను విశదీకరిస్తాను.

బ్రాహ్మే ముహూర్తే బుధ్యేత ధర్మార్థౌ చానుచిన్తయేత్ ।
శర్వర్యన్తే సముత్థాయ కృతశౌచః సమాహితః ॥24॥

అతడు బ్రాహ్మ ముహూర్తంలో (ఉషః కాలమున సూర్యుడు ఉదయించుటకు ఒక గంటన్నర ముందు) నిద్ర లేవాలి. తన యొక్క ధర్మం అర్థమును గురించి యోచించాలి. రాత్రి సమయం పూర్తి అగు సరికి అతడు మలమూత్ర విసర్జన పూర్తిచేసి మనస్సునందు శరీరమునందు ప్రశాంతతను పొందాలి.

స్నాత్వా సన్ధ్యా ముపాసీత దన్తధావనపూర్వికామ్ ।
ప్రాతః సన్ధ్యా ముపాసీత దన్తధావనపూర్వికామ్ ॥25॥

పళ్ళు తోముకుని, స్నానం చేసి సంధ్యావందనమును ఆచరించాలి. ఉదయమునే దంతములను (పళ్ళను) తోముకొని, సంధ్యావందనం చేయాలి.

ఉభే మూత్రపురీషే చ దివా కుర్యాదుదఙ్ముఖః ।
రాత్రౌ చ దక్షిణే కుర్యాదుభే సంధ్యే యథా దివా ॥26॥

ఉత్తరదిక్కు వైపు కూర్చుని ఉదయం (అనగా పగలు) మలమూత్రములను విసర్జించాలి. రాత్రి సమయమునందు దక్షిణముఖంగా కూర్చొని విసర్జించాలి. సూర్యోదయమున, సూర్యాస్తమయసమయమున పగలు వలె చేయాలి.

ఛాయాయా మన్ధకారే వా రాత్రౌ వాహని వా ద్విజః ।
యథా తు సుముఖః కుర్యాత్ ప్రాణబాధ భయేషు చ ॥27॥

నీడయందు, చీకటియందు, రాత్రి గాని, పగలు గాని, ప్రాణి హాని జరుగునను భయం కలిగినపుడు, బ్రాహ్మణుడు ఏ దిక్కు అనుకూలంగావుంటే ఆ దిక్కునందు మలమూత్రములను విసర్జించవచ్చును.

గోమయాఙ్గార వల్మీక ఫాలకృష్టే జలే శుభే ।
మార్గోపజీవ్య చ్ఛాయాసు న మూత్రఞ్చ పురీషకమ్ ॥28॥

ఆవు పేడయందు, మండుచున్న నిప్పులందు, పుట్టయందు; దున్నిన పొలమునందు, స్వచ్ఛమైన నీటియందు మలమూత్రములను విసర్జించరాదు.

అన్తర్జలాద్దేవ గృహాద్వల్మీకా మ్మూషిక స్థలాత్ ।
పరేషాం శౌచశిష్టాఞ్చ శ్మశానాచ్చ మృదం త్యజేత్ ॥29॥

ఇంటిని పరిశుభ్రం చేయుటకు, ఇతరములయిన వాటిని పరిశుభ్రం చేయుటకు వాడే మట్టిని నీటిలో నుండి గాని, దేవాలయముల నుండి గాని, పుట్టల నుండి గాని, ఎలుక కలుగుల నుండి గాని, ఇతరుల యొక్క మలమూత్రశాలల నుండి గాని, శ్మశానముల నుండి గాని తెచ్చి వాడరాదు.

ఏకాం లిఙ్గే మృదం దద్యాద్వామహస్తే మృదం ద్వయమ్ ।
ఉభయోర్ద్వే చ దాతవ్యే మూత్రశౌచం ప్రచక్షతే ॥30॥

లింగమును మట్టితో ఒకసారి శుభ్రం చేసికోవాలి. ఎడమచేతిని రెండు సార్లు మట్టితో శుభ్రపరచుకోవాలి. మరియు రెండు (కాళ్ళను) పాదములను రెండు సార్లు మట్టితో శుభ్రం చేసికోవాలి. ఇది అంతయు మూత్రవిసర్జనం తరువాత చేసిన పరిశుద్ధి అవుతుంది.

ఏకం లిఙ్గే గుదే తిస్రస్తథా వామకరే దశ ।
పఞ్చపాదే దశైకస్మిన్ కరయోః సప్తమృత్తికాః ॥31॥

మలవిసర్జన అయిన పిమ్మట మట్టితో లిఙ్గమును ఒకసారి శుభ్రం చేసికోవాలి. గుదమును మూడు సార్లు, ఎడమ అరచేతిని పది సార్లు, పాదములు ఒక్కొక్కటి అయిదు సార్లు, ఒక్కొక్క చేయిని ఏడు సార్లు మట్టితో శుభ్రం చేయాలి.

అర్ధప్రసృతి మాత్రా తు ప్రథమా మృత్తికా స్మృతా ।
ద్వితీయా చ తృతీయా చ తదర్ధా పరికీర్తితా ॥32॥

మొదట రుద్దు మట్టి చేతిలో సగం వుండాలి. రెండవసారి, మూడవసారి రుద్దులకు (తోముటకు) వాడు మట్టి పై దానిలో సగం వుండాలి.

ఉపవిష్టస్తు విణ్మూత్రం కర్తుం యస్య న విన్దతి ।
స కుర్యాదర్ధశౌచం తు అస్య శౌచస్య సర్వదా ॥33॥

కూర్చొని ఎవరైనా మలమూత్రములను విసర్జించలేని పరిస్థితులలో నిత్యమూ చేయు పారిశుధ్యమునందు సగం భాగమే చేయవచ్చును.

దివాశౌచస్య రాత్రర్ధం యద్వా పాదో విధీయతే ।
స్వస్థస్య తు యథోద్దిష్ట మార్తః కుర్యాద్యథాబలమ్ ॥34॥

రాత్రి సమయమునందు ఈ పారిశుధ్యమును సగమునకు గాని, నాలుగవ వంతునకు గాని తగ్గించవచ్చును. ఈ సుదీర్ఘమైన పద్ధతి ఆరోగ్యం కొరకు, హృదయాహ్లాదం కొరకు నిర్దేశించబడినది. అనారోగ్యంతో బాధపడేవారు వారి ఆరోగ్యమునకు తగినట్టు చేయవచ్చును.

వసాశుక్ర మసృజ్ మజ్జా లాలావిణ్మూత్ర కర్ణగుత్ ।
శ్లేష్మాశ్రుదూషికా స్వేదో ద్వాదశైతే నృణాం మలాః ॥35॥

మానవశరీరం నుండి వెలువడే పన్నెండు రకముల వ్యర్థములు కొవ్వు, వీర్యం, రక్తం, మజ్జ, చొంగ (ఉమ్మినీరు), మలం, మూత్రం, చెవిలో గువిలి (మైనం వంటి పదార్థం), కఫం (శ్లేష్మం), కన్నీరు, కండ్లలో పుసి మరియు చెమట – ఈ పన్నెండు రకముల మలినములుంటాయి.

యావతా శుద్ధిర్మన్యేత తావచ్చౌచం సమాచరేత్ ।
ప్రమాణం శౌచసంఖ్యాయా నాదిష్టైరవశిష్యతే ॥36॥

పారిశుధ్యమునకు సంబంధించిన పద్ధతులనన్నింటిని పూర్తి పారిశుధ్యం వచ్చునంతవరకు అమలు పరచాలి. శుభ్రం ఎన్ని సార్లు చేయాలి అనుటకు ఒక నియమేమీ లేదు. ఎక్కువ సార్లు అయినా చేయవచ్చును.

శౌచం చ ద్వివిధం ప్రోక్తం బాహ్యమాభ్యన్తరం తథా ।
మృజ్జలాభ్యాం స్మృతం బాహ్యం భావశుద్ధిరథాన్తరమ్ ॥37॥

పారిశుధ్యం రెండు రకములు వెలుపల, లోపల శుభ్రం చేయుట, బయట మట్టినీరు మొదలగువానితో శుభ్రం చేయాలి. మంచి ఆలోచనలు, మంచి సంకల్పం వలన లోపలి శుద్ధి అవుతుంది.

త్రిరాచామోదపః పూర్వం ద్విఃప్రముజ్యాత్తతో ముఖమ్ ।
సంమృజ్యాఙ్గుష్ఠమూలేన త్రిభిరాస్యముపస్పృశేత్ ॥38॥

అతడు మూడు సార్లు ఆచమనం చేయాలి. తరువాత తనయొక్క ముఖమును రెండు సార్లు తుడుచుకోవాలి. బొటనవ్రేలి అడుగు భాగంతో తుడిచి మూడు వ్రేళ్ళతో ముఖాన్ని తాకాలి.

అఙ్గుష్ఠేన ప్రదేశిన్యా ఘ్రాణం పశ్చాదనన్తరమ్ ।
అఙ్గుష్ఠా నామికాభ్యాఞ్చ చక్షుఃశ్రోత్రే పునః పునః ॥39॥

ముక్కుపుటలను బొటన వ్రేలు మరియు చూపుడు వ్రేలుతో రుద్దాలి. కళ్ళను, చెవులను అప్పుడప్పుడు ఉంగరం వ్రేలు మరియు బొటన వ్రేలుతో స్పృశించాలి.

కనిష్ఠాఙ్గుష్ఠయోర్నాభిం హృదయం తు తలేన వై ।
సర్వాభిస్తు శిరః పశ్చాద్ బాహూ చాగ్రేణ సంస్పృశేత్ ॥40॥

చిటికెన వ్రేలుతో మరియు బొటన వ్రేలుతో బొడ్డును రుద్దాలి. అరచేతిలో గుండెను రుద్దాలి. తలను అన్ని వేళ్ళలో తాకాలి. భుజములను వేళ్ళమొనలతో తాకాలి.

ఋచో యజూంషి సామాని త్రిఃపఠన్ప్రీణయేత్క్రమాత్ ।
అథర్వాఙ్గిరనా పూర్వం ద్విప్రమాష్ట్యథ షణ్ముఖమ్ ॥41॥

ఋక్కులను, యజుర్వేదం, సామమును మూడింటిని చదివి, బ్రాహ్మణులు మూడు సార్లు ఆచమనం చేయుటవలన వాటిని సంతోషపెడతారు. రెండుసార్లు పరిమార్జనం (ముఖం తుడుచుకొనుట వలన) అథర్వాంగీరసుని, షణ్ముఖుని సంతోష పెట్టుతున్నారు.

ఇతిహాసపురాణాని వేదాఙ్గాని యథాక్రమమ్ ।
ఖం ముఖే నాసికే వాయుం నేత్రే సూర్యః శ్రుతిర్దిశః ॥42॥

అతడు ఇతిహాసములను, పురాణములను మరియు ఆరు వేదాంగములను యథాక్రమంగా పఠించాలి (పూజించాలి) నోటిని తాకి, అతడు ఆకాశమును పూజిస్తాడు. ముక్కుపుటలను తాకి వాయువును, కళ్ళను తాకి సూర్యుని, చెవులను తాకి దిక్కులను పూజిస్తున్నాడు.

ప్రాణగ్రన్థిమథోనాభిం బ్రహ్మాణం హృదయే స్పృశేత్ ।
రుద్రం మూర్ధ్నా సమాలభ్య ప్రీణాత్యర్థ శిఖామృషీన్ ॥43॥

బొడ్డును ముట్టుకొని, అతడు ప్రాణగ్రంథులను హృదయమును స్పృశించి బ్రహ్మపదార్థమును, తలను స్పృశించి రుద్రుని, శిఖను స్పృశించి ఋషులను పూజిస్తున్నాడు.

బాహూ యమేన్ద్రవరుణో కుబేరవసుధాలాన్ ।
అభ్యుక్ష్య చరణౌ విష్ణుమిన్ద్రం విష్ణుం కరద్వయమ్ ॥44॥

భుజములను తాకి, యముని, ఇంద్రుని, వరుణుని, కుబేరుని, భూమిని (వసుధ) మరియు అగ్నిని పూజించాలి. పాదములు కడుగుకొనుట వలన విష్ణువును సంతోషపెడతాడు. చేతులు కడుగుకొనుట వలన ఇంద్రుని మరియు విష్ణువును సంతోషపెడతాడు.

అగ్నిర్వాయుశ్చ సూర్యేన్దుగిరయో౽ఙ్గులి పర్వసు ।
గఙ్గాద్యాః సరితస్తాసు యా రేఖాః కరమధ్యగాః ॥45॥

వ్రేళ్ళ సంధులను ముట్టుకొనుట వలన అగ్ని, వాయు, సూర్య, చంద్ర పర్వతాలను సంతోషపెట్టుచున్నాడు. అరచేతిలో వున్న గీతలు (రేఖలు) గంగ మొదలగు పవిత్రనదులను సూచిస్తున్నాయి.

ఉషఃకాలే తు సంప్రాప్తే శౌచం కృత్వా యథార్థవత్ ।
తతః స్నానం ప్రకుర్వీత దన్తధావనపూర్వకమ్ ॥46॥

ఉదయముననే సూర్యోదయమునకు పూర్వమే తగిన విధంగా శుచి అయి, అతడు తన పళ్ళను శుభ్రపరచుకొని స్నానం చేయాలి.

ముఖే పర్యుషితే నిత్యం భవత్యప్రయతో నరః ।
తస్మాత్సర్వప్రయత్నేన కుర్యాద్వై దన్తధావనమ్ ॥47॥

రాత్రి తరువాత పళ్ళు తోముకోని, వాడు అపవిత్రుడు అగుచున్నాడు. కాబట్టి ఆ వ్యక్తి తప్పక తన పళ్ళను తోముకోవాలి. జాగ్రత్తగా తోముకోవాలి.

కదమ్బబిల్వ ఖదిరకరవీర వటార్జునాః ।
యూథీచ బృహతీ జాతీ కరఞ్జార్కాతిముక్తకాః ॥48॥

జమ్బూమధూకాపామార్గ శిరీషో దుమ్బరాశనః ।
క్షీరికణ్టకి వృక్షాద్యాః ప్రశస్తా దన్తధావనే ॥49॥

కదమ్బం (కడిమి), బిల్వం (మారేడు), ఖదిరం (చంప్ర, వెలిచంద్ర కవిరి), కరవీరం (గన్నేరు, మద్ది, మణిశిల, హింగుపత్ర), వటం (మఱ్ఱి), అర్జునం (మద్ది), యూథి (మొల్ల, బొద్ది), బృహతి (నేలములక, పెద్దములక), జాతి (ఉశిరిక, మాలతి, జాజికాయ సన్నజాజి, జాజిపూవు), కరఞ్జం (కానుగు, పులిగోరు చెట్టు గుటకలగర), అర్కం (జిల్లేడు), అతిముక్తకం (గురివెంద, మల్లెపొగడ), జమ్బువు (నేరేడు), మధూకం (తేనెమైనం, ఇప్పపువ్వు, ఖర్జూజాదోస, యష్టిమధూకం, సుగంధి), అపామార్గం (ఉత్తరేణి), శిరీషం (దిరిసెన), ఉదమ్బరం (మేడి) మరియు అశనం (వేగస) ఇవి పళ్ళు తోముకునే పుల్లలుగా బాగా పనిచేస్తాయి.

కటుతిక్త కషాయశ్చ ధనారోగ్య సుఖప్రదాః ।
ప్రక్షాల్య భుక్త్వా చ శుచౌ దేశే త్యక్త్వా తదాచమేత్ ॥50॥

ఘాటుగా వుండి చేదుగా వగరుగా వున్న పుల్లలు సంపదలను, ఆరోగ్యమును, సంతోషమును వృద్ధి పరుస్తాయి. పళ్ళను శుభ్రపరచుకొనిన తరువాత ఆ పుల్లను ఒక శుభ్రమైన స్థలమునకు (వైపుకు) విసిరి వేయాలి. తరువాత అతడు ఆచమనం చేయాలి.

అమావస్యాం తథా షష్ఠ్యాం నవమ్యాంప్రతిపద్యపి ।
వర్జయేత్ దన్తకాష్ఠంతు తథైవార్కస్య వాసరే ॥51॥

అమావాస్యయందు, ఆరవ రోజున (షష్ఠి), నవమి రోజున (నవమి) తొమ్మిదవ రోజున, మొదటి రోజున (పాడ్యమి) శుక్లపక్షమున వచ్చు వీటియందు అట్లే ఆదివారములందు పళ్ళుతోము పుల్లలను వాడరాదు.

అభావే దన్తకాష్ఠస్య నిషిద్ధాయాం తథా తిథౌ ।
అపాం ద్వాదశ గణ్డూషైః కుర్వీత ముఖశోధనమ్ ॥52॥

పందుమ పుల్లలతో, ఇతర పుల్లలతో ఆయా తిథులయందు తోముకోరాదని నిషిద్ధం ఏర్పడినపుడు పన్నెండు పర్యాయములు నీటితో పుక్కిలించి, ఉమ్మివేసి, ముఖమును శుభ్రపరచుకోవాలి.

ప్రాతః స్నాత్వా ప్రశంసన్తి దృష్టాదృష్టకరం హితమ్ ।
సర్వమర్హతి శుద్ధాత్మా ప్రాతః స్నాయీ జపాదికమ్ ॥53॥

ఉదయముననే స్నానముచేయునతడు కనిపించే ఫలితాలను, కనిపించని ఫలితములను కూడా పొందుతాడు. క్రమం తప్పక ప్రతిరోజు ఉదయముననే స్నానం చేసే వ్యక్తి తనను తాను పవిత్రము (శుద్ధి) చేసికొని, జపం మొదలగునవి చేయుటకు అర్హతను సంపాదిస్తాడు.

అత్యన్తమలినః కాయో నరశ్ఛిద్ర సమన్వితః ।
స్రవత్యేష దివా రాత్రౌ ప్రాతః స్నానం విశోధనమ్ ॥54॥

ప్రతివ్యక్తి యొక్క శరీరమునందలి రంధ్రముల ద్వారా ఎల్లపుడు రాత్రింబవళ్ళు మలినములు బయటకు పోతాయి. అతడు చాలా ఎక్కువగా దుమ్ముతో కూడి వుంటాడు. ఉదయమునే స్నానం చేయుట వలన అతడు పరిశుద్ధుడవుతాడు.

మనఃప్రసాదజననం రూపసౌభాగ్య వర్ధనమ్ ।
శోకదుఃఖ ప్రశమనం గఙ్గాస్నానవదాచరేత్ ॥55॥

గంగానదిలో మునకవేసినట్లు (మునిగి స్నానం చేసినట్లు) ఉదయముననే స్నానం చేయుట వలన మనస్సుకు ఆహ్లాదం కలుగుతుంది. అందమును, అదృష్టమును పెంచుతుంది. విచారమును దుఃఖమును పోగొట్టుతుంది.

అద్య హస్తే చ నక్షత్రే దశమ్యాం జ్యేష్ఠకే సితే ।
దశపాపహరాయాఞ్చ అదత్త్వా దానకల్మషమ్ ॥56॥

విరుద్ధాచరణం హింసా పరదారోపసేవనమ్ ।
పారుష్యానృతపైశున్యమసమ్బద్ధాభిభాషణమ్ ॥57॥

పరద్రవ్యాభిధానఞ్చ మనసా నిష్టచిన్తనమ్ ।
ఏతద్దశాఘఘాతార్థం గఙ్గాస్నానం కరోమ్యహమ్ ॥58॥

స్నానం చేసేటపుడు అతడు ఈ మన్త్రములను జపించాలి. "నేను గంగలో స్నానం చేస్తున్నట్లు భావిస్తూ ఇపుడు స్నానం చేస్తున్నాను. నేను చేసిన పది పాపములు తొలగిపోవుటకు చేస్తున్నాను. 1. చంద్రుడు దశమినాడు శుక్లపక్షమునందు జేష్ఠమాసమునందు హస్తా నక్షత్రము నందు ప్రవేశించినపుడు మరియు పది ఇతర పర్వదినములలోను దానములు చేయనందు వలన కలిగిన పాపం 2. చేయగూడని పనులు చేయుటవలన 3. హింస వలన 4. ఇతర స్త్రీలతో సంభోగం 5. పరుషమైన పదములను వాడుట 6. అబద్ధం ఆడుట 7. అపకీర్తి కలిగించు మాటలాడుట 8. సంబంధంలేని అర్థం లేని మాటలు మాట్లాడుట 9. ఇతరుల ధనమును ఆశించుట (తనది కాని దానిని కోరుట) 10. ఇతరుల చెడుకోరుట ఈ పది పాపములు పోవుటకు నేను స్నానం చేస్తున్నాను.

ప్రాతః సంక్షేపతః స్నానం వానప్రస్థగృహస్థయోః ॥59॥

గృహస్థులు, వానప్రస్థులు (జీవితం నుండి విశ్రాంతి తీసికొనువారు) స్నానవిధి స్నానమాచరించాలో సంక్షేపంగా ఇది.

యతేస్త్రిషవణం స్నానం సకృత్తు బ్రహ్మచారిణః ।
ఆచమ్య తీర్థమావాహ్య స్నాయా త్స్మృత్వావ్యయం హరిమ్ ॥60॥

సన్న్యాసి మూడు సార్లు స్నానం చేయాలి. బ్రహ్మచారి ఒకేసారి స్నానం చేయాలి. ఎప్పుడు స్నానం ఆచరించినా పవిత్రనదులన్నింటిని ప్రార్థించాలి. ఆచమనం చేసిన పిమ్మట అవ్యయుడు అయిన శ్రీమహావిష్ణువును పూజించాలి, ధ్యానించాలి.

తిస్రః కోట్యర్ధ విజ్ఞేయా మన్దేహా నామ రాక్షసాః ।
ఉదయన్తం దురాత్మానః సూర్యమిచ్ఛన్తి ఖాదితుమ్ ॥61॥

మూడున్నర కోట్లు మన్దేహులును పేరు గల రాక్షసులు గలరు. ఈ దుర్మార్గులు ఉదయిస్తున్న సూర్యుని మింగి వేయాలనుకొంటారు.

స హన్తి సూర్యం సంధ్యాయాం నోపాస్థి కురుతే యః ।
దహ్యన్తి మన్త్రపూతేన తోయేనానలరూపిణా ॥62॥

ఈ రాక్షసులను మంత్రపూతమై నిప్పువలె పనిచేసే జలంతో హతమార్చవచ్చును. అందుచే సంధ్యావందనం ఎవరైతే చేయరో వారు ఖచ్చితంగా సూర్యుని హతమార్చుతున్నారు. (ఎందుచేతననగా – సంధ్యా జలమును వదలక పోవుటవలన, రాక్షసులను చంపకపోవుటవలన).

అహోరాత్రస్య యః సన్ధిః సా సన్ధ్యా భవతీతి హ ।
ద్వినాడికా భవేత్సన్ధ్యా యావద్భవతి దర్శనమ్ ॥63॥

రాత్రింబవళ్ళ మధ్యకాలం సంధ్యాకాలం, దీని యొక్క కాలపరిమితి రెండు నాడికలు. సూర్యుడు కనిపించు వరకు లేక నక్షత్రములు కనిపించువరకు పట్టుకాలం.

సన్ధ్యాకర్మావసానే తు స్వయం హోమో విధీయతే ।
స్వయం హోమఫలం యత్తు తదన్యేన న జాయతే ॥64॥

సంధ్యావందనం తరువాత హోమం చేయాలి. స్వయముగా పెట్టాలి. హోమం చేయుటవలన కలుగు ఫలితం తనకు తానే స్వయంగా చేస్తేనే కలుగుతుంది. ఇతరులు మామూలు వ్యక్తులచే చేయించుటవలన రాదు.

ఋత్విక్పుత్రో గురుః భ్రాతా భాగినేయోఽథ విట్పతిః ।
ఏభిరేవ హుతం యత్తు తద్ధుతం స్వయమేవ హి ॥65॥

కాని ఋత్వికుల ద్వారా, గురువుల ద్వారా, తన స్వంతకుమారుడు ద్వారా, సోదరుని మేనల్లుడు లేక విట్పతి (రాజు లేక సంఘనాయకు) ద్వారా చేయించినా స్వయముగా చేసినంత మంచిది అవుతుంది.

బ్రహ్మా వై గార్యపత్యాగ్ని ర్దక్షిణాగ్నిస్త్రిలోచనః ।
విష్ణురాహవనీయోగ్నిః కుమారః సత్య ఉచ్యతే ॥66॥

బ్రహ్మ గార్హపత్య అగ్ని, శివుడు దక్షిణాగ్నిని మరియు విష్ణువు ఆహవనీయ అగ్నిని, సత్యమును కుమారస్వామిగా భావించాలి.

కృత్వా హోమం యథాకాలం సౌరాన్మన్త్రాఞ్జపేత్తతః ।
సమాహితాత్మా సావిత్రీం ప్రణవఞ్చ యథోదితమ్ ॥67॥

హోమమును సమయమునకు పూర్తి చేసిన బ్రాహ్మణుడు సూర్య మన్త్రములను జపించాలి. తరువాత గాయత్రీ మంత్రములను ప్రణవం (ఓంకారం)ను మనసారా ధ్యానించాలి.

ప్రణవే నిత్యయుక్తస్య వ్యాహృతీషు చ సప్తసు ।
త్రిపదాయాఞ్చ సావిత్ర్యాం న భయం విద్యతే క్వచిత్ ॥68॥

ఎల్లప్పుడు 'ఓం' కారమును జపించుటవలనను, ఏడు సార్లు వ్యాహృత్తులు ('ఓం అను మన్త్రము'), ఛందో బద్ధంగా మూడు పాదములు కలిగిన గాయత్రీ మంత్రమును జపించుట వలనను వ్యక్తికి ఎటువంటి భయమూ కలుగదు.

గాయత్రీం యో జపేన్నిత్యం కల్యముత్థాయ మానవః ।
లిప్యతే న స పాపేన పద్మపత్రమివామ్భసా ॥69॥

ప్రతి దినం ఉదయమున వేకువఝామున లేచి, గాయత్రీ మంత్రమును జపించిన వ్యక్తికి ఎటువంటి పాపములు అంటవు. తామరాకు మీద నీటి బొట్టువలె జారిపోతాయి.

శ్వేత వర్ణా సముద్దిష్టా కౌశేయవసనా తథా ।
అక్షసూత్రధరా దేవీ పద్మాసనగతా శుభా ॥70॥

మంగళకరమైన గాయత్రీ మాత (దేవత) తెల్లటి రంగు కలిగి, పట్టువస్త్రములు ధరించి, వికసించిన పద్మమునందు కూర్చొని రుద్రాక్షమాలను (జపమును) ధరించినదిగా వర్ణింపబడినది.

ఆవాహ్య యజుషాఽనేన తేజోఽసీతి విధానతః ।
ఏతద్యజుః పురా దేవైః దృష్టి దర్శనకాంక్షిభిః ॥71॥

ఆదిత్యమణ్డలాన్తః స్థాం బ్రహ్మలోక స్థితామపి ।
తత్రావాహ్య జపిత్వాతో నమస్కారా ద్విసర్జయేత్ ॥72॥

సూర్యమండలము యొక్క మధ్య భాగమున నున్న ఈ దేవతను చూడగోరు దేవతలు బ్రహ్మలోకమున నున్న ఈమెను 'తేజోఽసి' అను యజుర్వేద మంత్రపూర్వకంగా ప్రార్థిస్తారు. బ్రాహ్మణుడు కూడా ఈ విధంగానే అదే మంత్రంతో ప్రార్థించి, ఆమెకు నమస్కారములు చేసి, ఉద్యాపన చేయాలి. (మంత్ర పూర్వకముగా విసర్జించాలి).

పూర్వాహ్ణ ఏవ కుర్వీత దేవతానాఞ్చ పూజనమ్ ।
న విష్ణోః పరమో దేవస్తస్మాత్తం పూజయేత్సదా ॥73॥

దేవతల నందరిని ఉదయమునే పూజించాలి. శ్రీమహావిష్ణువును మించిన దైవం లేదు. అందుచే ఎల్లపుడు అతనినే పూజించాలి, ధ్యానించాలి.

బ్రహ్మవిష్ణు శివాన్దేవాన్న పృథక్భావయేత్సుధీః ।
లోకేఽస్మిన్మఙ్గలాన్యష్టా బ్రాహ్మణో గౌర్హుతాశనః ॥74॥

హిరణ్యం సర్పిరాదిత్య ఆపో రాజా తథాష్టమః ।
ఏతాని సతతం పశ్యేదర్చయేచ్చ ప్రదక్షిణమ్ ॥75॥

బుద్ధిమంతుడైన భక్తుడు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకు భేదం తెలుపడు. ఈ ప్రపంచంలో ఎనిమిది చాలా మంగళకరమైన వస్తువులు కలవు. అవి ఏవనగా : బ్రాహ్మణులు, ఆవు, అగ్ని, బంగారం, వెన్న, సూర్యుడు, నీరు మరియు రాజు. అందుచే ప్రతి ఒక్కరు వీరిని పూజించాలి. ఎల్లప్పుడు ప్రదక్షిణ చేయాలి.

వేదస్యాధ్యయనం పూర్వం సర్వదాభ్యసనం చరేత్ ।
తద్దానఞ్చైవ శిష్యేభ్యో వేదాభ్యాసో హి పఞ్చధా ॥76॥

వేదాభ్యాసం అయిదు రకములు – అవి ఏవనగా వేదములను పఠించుట, వేదములను అర్థము చేసికొనుట, ఎత్తివ్రాయుట, ఆలోచించుట (భావించుట), తన శిష్యులకు బోధించుట.

వేదార్థం యజ్ఞశాస్త్రాణి ధర్మశాస్త్రాణి చైవ హి ।
మూల్యేన లేఖయిత్వా యో దద్యాద్యాతి స వైదికమ్ ॥77॥

వేదములో వుండే భాగములను యజ్ఞశాస్త్రములను, ధర్మశాస్త్రములను ఇతరుల కొరకు ఎవరు ద్రవ్యార్థం (డబ్బులకొరకు) వ్రాసి ఇస్తారో వారు వేదాభ్యాసముచేయుట వలన కలుగు ఫలితమును పొందుతారు.

ఇతిహాసపురాణాని లిఖిత్వా యః ప్రయచ్ఛతి ।
బ్రహ్మదానసమం పుణ్యం ప్రాప్నోతి ద్విగుణీకృతమ్ ॥78॥

ఇతిహాసములను, పురాణములను వ్రాసి, ఆ వ్రాతప్రతులను ఇతరులకు పంచిపెడితే బ్రహ్మదానం చేసిన ఫలితం మరియు వేదములను దానం చేయుటవలన కలిగే రెండు రెట్లు ఫలితం లభిస్తుంది.

తృతీయే చ తథా భాగే పోష్యవర్గార్థసాధనమ్ ।
మాతా పితా గురుర్భ్రాతా ప్రజా దీనాః సమాశ్రితాః ॥79॥

అభ్యాగతోఽతిథిశ్చాగ్నిః పోష్యవర్గాః ఉదాహృతాః ।
భరణం పోష్యవర్గస్య ప్రశస్తం స్వర్గసాధనమ్ ॥80॥

దినం యొక్క మూడవ భాగమునందు తనపై ఆధారపడిన వారిని పోషించుటకు డబ్బును ఎట్లు సంపాదించవలెనా అని శ్రమించాలి. మనపై ఆధారపడిన వారు తల్లి, తండ్రి, గురువు, సోదరుడు, నిరుపేదలు, శరణార్థులు, అతిథులు, ప్రత్యేకముగా ఆహ్వానింపబడినవారు. అందులో నిత్యాగ్నిహోత్రమును తప్పక వృద్ధిచేయాలి. పోషించాలి. కొనసాగించాలి.

భరణం పోష్యవర్గస్య తస్మాద్యత్నేన కారయేత్ ।
స జీవతి వరశ్చైకో బహుభి ర్యోపజీవతి ॥81॥

తనపై ఆధారపడినవారిని పోషించుట ప్రతి ఒక్కని విధి. అన్ని విధముల అందులకు ప్రయత్నించాలి. ఎవరైతే ఎక్కువ మందిని పోషిస్తారో అతనిదే నిజమైన జీవితం.

జీవన్తో మృతకాస్త్వన్యే పురుషాః స్వోదరమ్భరాః ।
స్వకీయోదరపూర్ణఞ్చ కుక్కురస్యాపి విద్యతే ॥82॥

తమ పొట్టను మాత్రమే నింపుకొనువారు చనిపోయిన వారితో సమానం (జీవచ్ఛవములు) (జీవించుచున్నను శవంతో సమానం). కుక్క కూడా తన పొట్టనింపుకొనుచున్నది గదా!

అర్థేభ్యోఽపి వివృద్ధేభ్యః సమ్భృతేభ్యస్తతస్తతః ।
క్రియాః సర్వాః ప్రవర్తన్తే పర్వతేభ్యః ఇవాపగాః ॥83॥

ప్రోగు చేసిన ధనం నుండి విస్తరించిన సంపదలనుండి పవిత్రకార్యములను నిర్వర్తించాలి. (లేక విస్త) నదులు కూడా పర్వతముల నుండి ప్రవహించును గదా!

సర్వరత్నాకరా భూమిర్ధాన్యాని పశవః స్త్రియః ।
అర్థస్య కార్యయోగత్వాదర్థ ఇత్యభిధీయతే ॥84॥

భూమి, స్వచ్ఛమైన మణులతో కూడిన గనులు, ధాన్యములు, పశువులు, స్త్రీలు వీటినన్నింటిని సంపదలుగా భావించవచ్చు. అవి సంపదలు నెరవేర్చు పనులకు వుపయోగపడినపుడు అవి అన్నియు సంపదలే.

అద్రోహేణైవ భూతానామల్పద్రోహేణ వా పునః ।
యా వృత్తిస్తాం సమాస్థాయ విప్రో జీవేదనాపది ॥85॥

ఆపదలు లేనపుడు, బెదరింపులేనపుడు బ్రాహ్మణుడు ఏ జీవికి హాని కలగని లేక గాయపరచని వృత్తిని ఎన్నుకొని జీవితమును గడపాలి. అది కుదరని యెడల తక్కువగా గాయపడు (పెట్టు) వృత్తిని అవలంబించాలి.

ధనం తు త్రివిధం జ్ఞేయం శుక్లం శబలమేవ చ ।
కృష్ణఇ్చ తస్య విజ్ఞేయో విభాగః సప్తధా పృథక్ ॥86॥

బ్రాహ్మణుని సంపదలు మూడు రకములు తెలుపు, నలుపు మరియు అనేకరకములు. ఒక్కొక్కటి మరల ఏడు భాగములుగా విభజించబడ్డాయి.

క్లమాయత్తం ప్రీతదత్తం ప్రాప్తఇ్చ సహభార్యయా ।
అవిశేషేణ సర్వేషాం వర్ణానాం త్రివిధం ధనమ్ ॥87॥

కులాతీతంగా ఇతరుల యొక్క సంపదలు మూడు రకములు. వారసత్వ హక్కు ద్వారా సంక్రమించినని, ప్రేమతో ఇచ్చిన సంపదలు, తన భార్య ద్వారా కట్నం రూపంలో లభించిన సంపదలు.

వైశేషికం ధనం దృష్టం బ్రాహ్మణస్య త్రిలక్షణమ్ ।
యాజనాధ్యాపనే నిత్యం విశుద్ధఇ్చ ప్రతిగ్రహః ॥88॥

బ్రాహ్మణుని యొక్క విశేష (ప్రత్యేక) ధనం లేక సంపద మూడు రకములు. యజ్ఞయాగాదులను (ఆచరించుట వలన) చేయించుటవలన దక్షిణరూపంలో లభించునది, వేదములను శాస్త్రములను బోధించుటవలన వచ్చిన ధనం, భక్తులు భక్తితో ఇచ్చు దక్షిణ ఇవి మూడు అతని సంపదలు.

త్రివిధం క్షత్రియస్యాపి ప్రాహుర్వైశేషికం ధనమ్ ।
శుద్ధార్థం లబ్ధికరజం దణ్డాప్తం జయజం తథా ॥89॥

క్షత్రియుల యొక్క విశిష్టసంపదలు మూడు రకములు. పన్నుల ద్వారా వచ్చు అసలు రాబడి, జరిమానాలు విధించుటవలన వచ్చునది, యుద్ధం ముగిసి జయమును పొందిన తరువాత రాబట్టుకున్నవి.

వైశేషికం ధనం దృష్టం వైశ్యస్యాపి త్రిలక్షణమ్ ।
కృషిగోరక్ష వాణిజ్యం శూద్రస్త్యేభ్యస్త్వనుగ్రహాత్ ॥90॥

వైశ్యుల యొక్క విశిష్టసంపదలు మూడు రకములు:- వ్యవసాయ కార్యకలాపముల వలన ఆర్జించినది, పశువుల వలన, పశువుల యొక్క ఉత్పత్తి పదార్థముల వలన సంపాదించినది, వ్యాపార కార్యకలాపముల వలన సంపాదించినది. ఇతరుల యొక్క దయాదాక్షిణ్యములతో సంపాదించినది శూద్రుని యొక్క సంపద.

కుషీదకృషి వాణిజ్యం ప్రకుర్వీత స్వయం కృతమ్ ।
ఆపత్కాలే స్వయం కుర్వన్నైనసా యుజ్యతే ద్విజః ॥91॥

అధికవడ్డీ పుచ్చుకొనుట, వ్యవసాయం, వ్యాపారం మొదలగువాటిని బ్రాహ్మణులు ఆపత్కాలమున చేపట్టవచ్చును. (వేరే గతి లేనపుడు) ఇతర మార్గమేమీ లేనపుడు చేపట్టిన పాపము అంటదు.

బహవో వర్తనోపాయాః ఋషిభిః పరికీర్తితాః ।
సర్వేషామపి చైవైషాం కుసీదమధికం విదుః ॥92॥

అనేక బ్రతుకు తెరువులను (జీవనోపాధులను) ఋషులు తెలిపారు. వాటిలో వడ్డీ వ్యాపారం అధికలాభమును చేకూరుస్తుంది.

అనావృష్ట్యా రాజభయాన్మూషికాద్యైరుపద్రవైః ।
కృష్యాదికే భవద్ బాధా సా కుసీదే న విద్యతే ॥93॥

వ్యవసాయమును జీవనోపాధిగా తీసికొనుట వలన కష్టములు కలుగుతాయి. అతివృష్టి, అనావృష్టి వలన రాజు ప్రజలను పీడించుట వలన, ఎలుకల వలను భయం వుంటుంది. కాని వడ్డీ వ్యాపారమునందు వేటివలనను భయం ఉండదు.

దేశంగతానాం యా వృద్ధిర్నానాపణ్యోపజీవినామ్ ।
కుసీదం కుర్వతః సమ్యక్సంస్థితస్యైవ జాయతే ॥94॥

శుక్లపక్షమున, కృష్ణపక్షమున రాత్రి మరియు పగలు వేసవి, వర్షాకాలం లేక శీతాకాలం సంపదలు తరగవు, వ్యాపారం మీద దేశదేశములు తిరిగి కూడబెట్టిన దానికంటే ఇంట్లో కూర్చొని వడ్డీ వ్యాపారం జాగ్రత్తగా చేసికొనిన చాలు, చాల కూడబెట్టవచ్చు.

లబ్ధలాభః పితౄన్దేవాన్బ్రాహ్మణాంశ్చైవ పూజయేత్ ।
తే తృప్తాస్తస్య తద్దోషం శమయన్తి న సంశయః ॥95॥

వడ్డీ వ్యాపారమునందు అధికంగా సంపాదించిన దానితో అతడు పితృదేవతలను, దేవతలను, బ్రాహ్మణులను పూజించాలి. అట్లు పూజించుటవలన అతడు వడ్డీ వ్యాపారం చేయుటవలన కలుగు దోషములను పోగొట్టు కొనగలడు. ఇందులో ఎటువంటి సందేహం లేదు.

కృషీవలోఽ న్నపానాది యానశయ్యాసనాని చ ।
రాజభ్యో వింశతిర్దత్త్వా పశుస్వర్ణాదికం శతమ్ ॥96॥

విద్యా శిల్పం భృతిః సేవా గోరక్షా విపణిః కృషిః ।
వృత్తి ర్భైక్ష్యం కుసీదఞ్చ దశ జీవనహేతవః ॥97॥

వడ్డీ వ్యాపారంచేయువారు బట్టలను, ఆవులను, బంగారం, సేద్యం (వ్యవసాయము) చేయు బ్రాహ్మణుడు అనుకోని పాపముల నుండి విముక్తి పొందుటకు త్రాగునీరు, ఆహారం, వాహనములు, పడక (శయ్య) లు లేక ఆసనములు (కూర్చునుటకు) ఇరువది పశుసమూహమును లేక నూరు బంగారు ముక్కలు రాజుకు అందజేయాలి.

తన సంపాదనలో నాలుగవవంతు దాచుకోవాలి. సగభాగం తన పోషణకు ఉపయోగించాలి. మిగతా నాల్గవ వంతును వృద్ధి చేసికోవాలి.

ఈ విధంగా సంక్షేపంగా జీవనోపాధులు (బ్రతుకు తెరువులు) పది రకములు. విద్య, కళలు, చేతిపనులు, జీతం మీద ఉద్యోగం, ధనికులసేవ, ఆవులను కాపాడుట, వ్యాపారకార్య కలాపములు, వ్యవసాయం, మధ్యవర్తిగా వుండుట, సంబంధము కలుపు కార్యకలాపములు, భిక్షాటన, వడ్డీ వ్యాపారం – ఇవి పది జీవనోపాధికి పనికి వస్తాయి.

ప్రతిగ్రహార్జితా విప్రే క్షత్రియే శస్త్రనిర్జితాః ।
వైశ్యే న్యాయార్జితాః స్వార్థాః శూద్రే శుశ్రూషయార్జితాః ॥98॥

దక్షిణ గ్రహించగా వచ్చిన ధనం బ్రాహ్మణులకు, ఆయుధముల ద్వారా సంపాదించగా వచ్చిన ధనం బ్రాహ్మణులకు, ఆయుధముల ద్వారా సంపాదించుటవలన క్షత్రియులకు, న్యాయమైన మార్గముల ద్వారా ఆర్జించుట వలన వైశ్యులకు, ఇతరులకు సేవచేసి సంపాదించుటవలన శూద్రులకు ఆ ధనం గౌరవమును తెచ్చి పెట్టుతుంది.

నదీ బహూదకా శాకపర్ణాని చ సమిత్కుశాః ।
ఆగ్నేయో బ్రహ్మఘోషశ్చ విప్రాణాం ధనముత్తమమ్ ॥99॥

బ్రాహ్మణులకు ఉత్తమమైన ధనం నిండుగా నీరు ప్రవహించు నది, కూరగాయలు, ఆకులు, హెూమమునకు పనికి వచ్చు పుడకలు (పుల్లలు) మరియు దర్భగడ్డి, నిత్యాగ్నిహోత్రం (హోమాగ్ని), ప్రతిధ్వనించే (గింగురుమను) వేద మంత్రములు – ఇవియే బ్రాహ్మణునికి అసలైన సంపదలు.

అయాచితోపపన్నే తు నాస్తి దోషః ప్రతిగ్రహే ।
అమృతం తద్విదుర్దేవాస్తస్మా త్తన్నైవ వర్జయేత్ ॥100॥

అయాచితంగా (అడగకుండా) లభించిన కానుకలను తీసికొనుటలో దోషమేమియు లేదు. దేవతలు దీనిని అమృతతుల్యంగా (సమానంగా) భావింతురు. అందుచే అటువంటి కానుకలను నిరాకరించరాదు.

గురుద్రవ్యాంశ్చో జ్జిహీషు ర్నార్చిష్య న్దేవతాతిథీన్ ।
సర్వతః ప్రతిగృహ్ణీయాద్యత్తు తృప్యేత్స్వయం తతః ॥101॥

దేవతలను, అతిథులను పూజింపగోరు వ్యక్తి గురువుల నుండి కూడా బలవంతంగా సంపదలను పొందవచ్చును. అందువలన ఎవరైనా, ఎక్కడినుండి యైనా, ఏ వస్తువునైనా దేవతలను, అతిథులను తృప్తిపరచు కార్యములకు అంగీకరించవచ్చును.

సాధుతః ప్రతిగృహ్ణీయాదథవాఽసాధుతో ద్విజః ।
గుణవానల్పదోషాశ్చ నిర్గుణో హి నిమజ్జతి ॥102॥

బాగా మంచి గుణములున్న బ్రాహ్మణుడు చిన్న చిన్న నిందలను ఎదుర్కొనుచున్ననూ మంచివారి నుండి, చెడ్డవారి నుండి దక్షిణలు గ్రహించవచ్చును. అసలే మంచి గుణములు లేని వాడు (బొత్తిగా) గనుక దక్షిణ స్వీకరిస్తే పాపముల యందు పూర్తిగా మునిగిపోతాడు.

ఏవం త్వక్షరవృత్యా వా కృత్వా భరణమాత్మనః ।
కుర్యాద్విశుద్ధిం పరతః ప్రాయశ్చిత్తం ద్విజోత్తమః ॥103॥

ఈ విధంగా రోజులో మూడవ వంతు పైన తెలిపిన ఏ కార్యకలాపములలోనైనా పాల్గొని జీవికను సాగించవచ్చును. కాని అటు తరువాత వెంటనే బ్రాహ్మణుడు ప్రాయశ్చిత్తం చేసుకోవాలి.

చతుర్థే చ తథా భాగే స్నానార్థం మృదమాహరేత్ ।
తిలపుష్పకుశాదీని స్నానఞ్చాకృత్రిమే జలే ॥104॥

రోజులో నాల్గవ భాగము నందు అతడు మట్టిముద్దలు, నువ్వులగింజలు, దర్భలు, పువ్వులను స్నానం కొరకు సిద్ధం చేసికోవాలి. స్నానం సహజసిద్ధమైన (ప్రకృతి సిద్ధమైన) నీటితో చేయాలి.

నిత్యం నైమిత్తికం కామ్యం క్రియాఙ్గం మలకర్షణమ్ ।
మార్జనా చ మావగాహశ్చాష్టస్నానం ప్రకీర్తితమ్ ॥105॥

స్నానములు ఎనిమిది రకములు అవి 1. రోజూ చేయు స్నానం, 2. ప్రత్యేక సమయములలో చేయుస్నానం 3. కోర్కెలను నెరవేర్చుకొనుటకు చేయు స్నానం 4. పవిత్రకార్యములను చేయుటకు అదనంగా చేయు స్నానం 5. మురికి పోవుటకు చేయు స్నానము 6. రుద్దుకొనుట 7. ఆచమనం 8. నదిలో మునుగుట.

అస్నాతస్తు పుమాన్నార్హో జపాగ్ని హవనాదిషు ।
ప్రాతఃస్నానం తదర్థన్తు నిత్యస్నానం ప్రకీర్తితమ్ ॥106॥

స్నానమాచరించని వ్యక్తి జపములు చేయుటకు గాని, హోమములు చేయుటకు గాని అర్హుడు కాడు. అటువంటి వాటికి ఉదయం చేయు స్నానం మంచిది. అందువలననే దానిని నిత్యస్నానం అంటారు.

చణ్డాలశవ విష్ఠాద్యాన్ స్పృష్ట్వా స్నానం రజస్వలమ్ ।
స్నానార్హస్తు యదా స్నాతి స్నానం నైమిత్తికం హి తత్ ॥107॥

నైమిత్తిక స్నానం అనగా చండాలుని ముట్టుకొనినపుడు, శవమును ముట్టుకొన్నపుడు, మలమును ముట్టుకొన్నపుడు, బహిష్టురాలైన స్త్రీని ముట్టుకొన్నపుడు కలిగిన మలినములను పోగొట్టుకొనుటకు చేసే స్నానం.

పుణ్యస్నానాదికం స్నానం దైవజ్ఞవిధి చోదితమ్ ।
తద్ధి కామ్యం సముద్దిష్టం నాకామస్తత్ప్రయోజయేత్ ॥108॥

కామ్యస్నానం (కోరికలను తీర్చుకొనుటకు చేయు స్నానం) పవిత్రనదులలో ఆచరించవలసిన స్నానం. చంద్రుడు పుష్యమీ నక్షత్రమునందు ప్రవేశించినపుడు, జ్యోతిష్కుడు నిర్దేశించిన ప్రకారం చేయునది. కోరికలు నెరవేరిన వ్యక్తి ఈ విధమైన స్నానమును చేయనక్కర లేదు.

జప్తుకామః పవిత్రాణి అర్చిష్య దేవతాతిథీన్ ।
స్నానం సమాచరేద్యత్తు క్రియాఙ్గం తచ్చ కీర్తితమ్ ॥109॥

క్రియాఙ్గస్నానం మతపరమైన పండుగల యందు అదనంగా చేయుస్నానం, దేవతలను పూజించునపుడు, అతిథులను పూజించునపుడు, ప్రత్యేకమైన మంత్రములను జపించవలసి వచ్చినపుడు చేసే స్నానమును క్రియాంగ స్నానమంటారు.

మలాపకర్షణార్థాయ ప్రవృత్తిస్తత్ర నాన్యథా ।
సరఃసు దేవఖాతేషు తీర్థేషు చ నదీషు చ ॥110॥

శారీరక సంబంధమైన మలినములను వదిలించుకొనుటకు చేయుస్నానమును మలాపకర్షణ స్నానమంటారు. ఇతరమైనదానికి దేనికీ ఉద్దేశించినది కాదు. ఈ స్నానమును మామూలు చెరువులలో, గుంటలలో, పవిత్రమైన కోనేరులలో, నదులలో చేయవచ్చు.

స్నానమేవ క్రియా యస్మాత్క్రియాస్నాన మతఃపరమ్ ।
అద్భిర్గాత్రాణి శుధ్యన్తి తీర్థస్నానాత్ఫలం లభేత్ ॥111॥

స్నానం చేయుట సహజసిద్ధమైన పని. స్నానం చేయుటవలన శరీరం శుద్ధి అవుతుంది. ఆ స్నానంనే పవిత్రమైన నీటియందు చేసిన ప్రత్యేకమైన లక్షణములు కలుగుతాయి.

మార్జనాన్మజ్జనైర్మన్త్రైః పాపమాశు ప్రణశ్యతి ।
నిత్యం నైమిత్తికఞ్చాపి క్రియాన్నం మలకర్షణమ్ ॥
తీర్థాభావే తు కర్తవ్యముష్ణోదకపరోదకైః ॥112॥

నీటితో శరీరం మార్జనం లేక రుద్దుకొనుట, తుడుచుకొనుట మార్జనమంత్రములతో చేసిన పాపమును తొందరగా పోగొట్టుతుంది. నిత్య, నైమిత్తిక, క్రియాయోగ మరియు మలాపకర్షణ స్నానములు దగ్గరలో పవిత్రమైన నదిలో గాని, చెరువులో గాని చేయాలి. లేకపోతే వేడి లేక చల్లని నీటిలో చేయవచ్చును.

భూమిష్ఠాదుద్ధృతం పుణ్యం తతః ప్రస్రవణాదికమ్ ।
తతోఽపి సారసం పుణ్యం తస్మాన్నాదేయ ముచ్యతే ॥113॥

ఉపరితలంలోని నీటి కంటె బావిలోని నీరు మంచిది. చెలమ, ఊట నీరు మరియు అందమునకు కట్టిన నీటి చెలమ ఇంకను మంచిది. సరస్సులోని నీరు దీనికంటె మంచిది. అంతకంటె నదీ జలం మంచిది.

తీర్థతోయం తతఃపుణ్యం గాఙ్గం పుణ్యన్తు సర్వతః ।
గాఙ్గం పయః పునాత్యాశు పాపమామరణాన్తికమ్ ॥114॥

పవిత్రస్థలములలోని నీటికంటె గంగా జలం చాలా మంచిది. గంగా జలం అన్నింటికంటె పవిత్రమైనది. గంగా జలం మరణం వరకు చేసిన పాపములన్నింటిని పోగొట్టుతుంది.

గయాయాఞ్చ కురుక్షేత్రే యత్తోయం సముపస్థితమ్ ।
తస్మాత్తు గాఙ్గమపరం జానీయాత్తోయముత్తమమ్ ॥115॥

గంగాతీర్థం (నీరు) గయాలోని నీటికంటెను, క్షేత్రంలోని నీటి కంటెను మంచిది. ఇదియే చాలా పవిత్రమైన జలం (నీరు).

పుత్రజన్మని యోగేషు యథా సంక్రమణే రవేః ।
రాహోశ్చ దర్శనే స్నానం ప్రశస్తం నిశి నాన్యథా ॥116॥

పుత్రుడు కలిగినపుడు, గ్రహములు ప్రత్యేకంగా కలిసినపుడు, నక్షత్రములు కలిసినపుడు, సంక్రమణము నందు, చంద్రగ్రహణము సంభవించినపుడు, రాహువును చూసినపుడు రాత్రిళ్ళు స్నానం చేయాలి. లేనిచో చేయనక్కరలేదు.

ఉషస్యుషసి యత్స్నానం సన్ధ్యాయా ముదితే రవౌ ।
ప్రాజాపత్యేన తత్తుల్యం మహాపాతకనాశనమ్ ॥117॥

ఉదయముననే ఉషఃకాలమునందు సూర్యోదయం అయిన వెంటనే స్నానం చేయుట చాలా మంచిది. ఇట్లు చేయుటవలన మహాపాతకములు కూడా తొలిగిపోతాయి. ఈ స్నానం చేయుట వలన ప్రాజాపత్యహోమం చేసిన పుణ్యం దక్కుతుంది.

యత్ఫలం ద్వాదశాబ్దాని ప్రాజాపత్యే కృతే భవేత్ ।
ప్రాతఃస్నాయీ తదాప్నోతి వర్షేణ శ్రద్ధయాన్వితః ॥118॥

ఏ వ్యక్తి క్రమం తప్పక ఒక సంవత్సరం పాటు మిక్కిలి విశ్వాసంతో ఉదయముననే స్నానం చేయునో అతనికి పన్నెండు సంవత్సరములు ప్రాజాపత్య హోమంను చేయుటవలన కలుగు పుణ్యం కలుగుతుంది.

య ఇచ్ఛేద్విపులాన్భోగాంశ్చన్ద్రసూర్యగ్రహోపమాన్ ।
ప్రాతః స్నాయీ భవేన్నిత్యం మాసౌ ద్వౌ మాఘఫాల్గునౌ ॥119॥

అనంత భోగములతో సూర్యచంద్ర గ్రహములతో తులతూగునట్లు (ప్రాపంచిక సుఖములను) కోరువ్యక్తి వరుస తప్పకుండా మాఘపాల్గుణమాసములు రెండు నెలలు స్నానమును చేయాలి.

యస్తు మాఘం సమాసాద్య ప్రాతః స్నాయీ హవిష్యభుక్ ।
అతిపాపం మహాఘోరం మాసాదేవ వ్యపోహతి ॥120॥

ఉదయమునే స్నానం చేసి, హవిస్సును మాత్రం (హోమద్రవ్యమును) భుజించి, మాఘమాసమంతయు వుంటే ఒక్క నెలరోజులలో అతని మహాపాపములు, క్రూరమైన పాపములు కూడా తొలగిపోతాయి.

మాతరం పితరం చాపి భ్రాతరం సుహృదం గురుమ్ ।
యముద్దిశ్య నిమజ్జేత ద్వాదశాంశం లభేత్తు సః ॥121॥

ఏ వ్యక్తి అయితే మునుగుతూ స్నానం చేస్తున్నపుడు తల్లిని గాని, తండ్రిని గాని, సోదరుని గాని, స్నేహితుని గాని, తలచుచు స్నానం చేస్తాడో అతడు సంపాదించిన పుణ్యంలో పన్నెండవభాగం ఆ తలపబడిన వ్యక్తికి చెందుతుంది.

తుష్యత్యామలకై ర్విష్ణురేకాదశ్యాం విశేషతః ।
శ్రీకామః సర్వదా స్నానం కుర్వీతామలకైర్నరః ॥122॥

ఉసిరికాయలు విష్ణుమూర్తికి చాలా ఇష్టమైనవి మరియు ప్రత్యేకంగా శుక్లపక్షమీ ఏకాదశీ రోజున చాలా ఇష్టం. సంపదలు కోరుకొనే వ్యక్తి ఎల్లపుడు ఉసిరికాయలతో స్నానం చేయాలి.

సన్తాపః కీర్తిరల్పాయుర్ధనం నిధనమేవ చ ।
ఆరోగ్యం సర్వకామాప్తి రభ్యఙ్గాద్భాస్కరాదిషు ॥123॥

విచారం, కీర్తి, అల్పాయువు, సంపదలు, మరణం, ఆరోగ్యం మరియు కోరికలన్నియు నెరవేరుట ఇవి క్రమముగా ఆదివారం నుండి శనివారం వరకు నూనెతో స్నానం చేయుట – తలంటుకొనుట వలన కలుగు ఫలితములు.

ఉపోషితస్య వ్రతినః కృత్తకేశస్య నాపితైః ।
తావచ్ఛ్రీస్తిష్ఠతి ప్రీతా యావత్తైలం న సంస్పృశేత్ ॥124॥

ఉపవాసమున్న వ్యక్తి, వైదిక క్రియలను ఆచరించే వ్యక్తి, మంగలిచేత జుట్టును చేయించుకొన్న వ్యక్తి వీరు నూనె స్నానం (తలంటు) చేయరాదు. అతడు గనుక నూనెను ముట్టుకొనక పోయినచో సంపదలతో తులతూగుతాడు. ఆ సమయములందు తలంటుకొనరాదు.

ఏవం స్నాత్వా పితౄన్దేవా న్మనుష్యాన్తర్పయేన్నరః ।
నాభిమాత్రే జలే స్థిత్వా చిన్తయేదూర్ధ్వమానసః ॥125॥

పైన తెలిపిన విధంగా స్నానమాచరించిన ఆ భక్తుడు పితృదేవతలకు, దేవతలకు, మానవులకు తర్పణములు వదలాలి. నీటిలో బొడ్డువరకు నిలబడి, తలను పైకెత్తి, పితృదేవతలను ధ్యానించాలి.

ఆగచ్ఛన్తు మే పితరః ఇమం గృహ్ణన్త్వపోఽ ఞ్జలిమ్ ।
త్రీ స్త్రీనఞ్జలీ న్దద్యాదాకాశే దక్షిణే తథా ॥126॥

"ఓ నా పితృదేవతలారా! రండి ఈ తర్పణములను స్వీకరించండి", అని చెపుతూ చేతి నిండుగ మూడు సార్లు తర్పణములు దక్షిణం వైపునకు, ఆకాశము వైపునకు వదలాలి.

వసిత్వావసనం శుష్కం స్థలస్థాస్తీర్ణ బర్హిషి ।
విధిజ్ఞాస్తర్పణం కుర్యార్నతు పాత్రే కదాచన ॥127॥

పొడి బట్టలు కట్టుకొని, దర్భగడ్డి పరచిన పొడి ప్రదేశమున కూర్చొని, నియమములు బాగుగా తెలిసిన భక్తుడు తర్పణములను ఒసగాలి. ఎన్నటికి పాత్రలందు తర్పణములు విడువరాదు.

యదపాం క్రూరమాంసాత్తు యదమేధ్యం తు కిఞ్చన ।
అశాన్తం మలినం యచ్చ తత్సర్వమపగచ్ఛతు ॥128॥

గృహీత్వానేన మన్త్రేణ తోయం సవ్యేన పాణినా ।
ప్రక్షిపేద్దిశి నైఋత్యాం రక్షోఽ పహతయే తు తత్ ॥129॥

నిషిద్ధభక్షణాద్యత్తు పాపాద్యచ్చ ప్రతిగ్రహమ్ ।
దుష్కృతం యచ్చ మే కిఞ్చిద్వాఙ్మనః కాయకర్మభిః ॥130॥

"ఈ నీటియందు ఎటువంటి మలినములున్నను, ఎటువంటి కాఠిన్యం వున్నను లేక స్వచ్ఛంగా లేకున్నను అవి అన్నియు తొలుగు గాక!" అను ఈ మన్త్రములను జపించి, ఎడమ చేతిలోనికి తర్పణము ఒసగవలసిన నీటిని తీసికొని, నైఋతి దిక్కునకు ఆకాశంపైకి ఆ నీటిని దుష్టరాక్షసశక్తులను పారద్రోలుటకు వదలాలి. వైదిక కర్మలు నిర్వర్తించునపుడు వాటివలన హాని కలుగకుండా వుండుటకు తర్పణములు ఒసగాలి. మనసా, వాచా, కర్మణా' నేను చేసిన చెడులను తొలిగించుము.

పునాతు మే తదిన్ద్రస్తు వరుణః స బృహస్పతిః ।
సవితా చ భగశ్చైవ మునయః సనకాదయః ॥131॥

ఆబ్రహ్మస్తమ్బపర్యన్తం జపం తృప్యన్నితి బ్రువన్ ।
క్షిపేదపోఽ ఞ్జలీం స్త్రీంస్తు కుర్యన్సంక్షేపతర్పణమ్ ॥132॥

సురాణామర్చనం కుర్యాద్ బ్రహ్మాదీనామమత్సరీ ।
బ్రాహ్మవైష్ణవ రౌద్రైశ్చ సావిత్రైః మైత్రవారుణైః ॥133॥

"ఇంద్రుడు, వరుణుడు, బృహస్పతి, సవిత, భగుడు, సనకసనందనాదులు నన్ను పునీతుని చేయుదురుగాక! నేను మాటలచేత, మనస్సునందు లేక నా యొక్క పనుల ద్వారా (కర్మలు) మరియు నిషిద్ధమైన ఆహారమును తీసికొనుటవలన, పాపుల నుండి కానుకలు గ్రహించుటవలన చేసిన పాపములను పోగొట్టి, ఈ ప్రపంచంలో

బ్రహ్మపదార్థం నుండి గడ్డిపరక వరకు సంతోషపడుగాక!" అని చెప్పి మూడు సార్లు చేతి నిండా నీరు తీసికొని జల్లాలి. దీనిని సంక్షేప తర్పణం అంటారు (తర్పణమునకు దించివేయుట) తరువాత అతడు ఎటువంటి తారతమ్యం లేకుండా ఆయా మంత్రములతో – వారికి ఉద్దేశించిన మంత్రములతో బ్రహ్మ, విష్ణువు, రుద్రుడు, సవిత మరియు మిత్రావరుణులను పూజించాలి.

తల్లిఙ్గైరర్చయేన్మంత్రైః సర్వదేవాన్నమస్య చ ।
నమస్కారేణ పుష్పాణి విన్యసేత్తు పృథక్పృథక్ ॥134॥

దేవతలందరికి అతడు నమస్కరించి, వారి వారి మన్త్రములతో పూజిస్తూ వేర్వేరు పువ్వులను ఉంచాలి. "నమః" అని ప్రతిసారి చెప్పుచుండాలి.

సర్వదేవమయం విష్ణుం భాస్కరఞ్చాథ చార్చయేత్ ।
దద్యాత్పురుషసూక్తేన యఃపుష్పాణ్యప ఏవ వా ॥135॥

అర్చితం స్యాజ్జగదిదం తేన సర్వం చరాచరమ్ ।
అన్యైశ్చ తాన్త్రికైర్మన్త్రైః పూజయేచ్చ జనార్దనమ్ ॥136॥

దేవతల నందరిని తనలోనే వుంచికొని వున్న విష్ణువును మరియు సూర్యుని పూజించాలి. ఎవరైతే పువ్వులు నీరు తీసికొని పురుషసూక్తమును చదువుతారో వారు ఈ చరాచర ప్రపంచమునంతను పూజించినవారవుతారు. భక్తుడు జనార్దనుని ఇతర తాంత్రికమన్త్రములతో కూడా ఆరాధించవచ్చును.

ఆదావర్ఘ్యం ప్రదాతవ్యం తతఃపశ్చాద్విలేపనమ్ ।
తతః పుష్పాఞ్జలిం ధూపముపహారఫలాని చ ॥137॥

మొట్టమొదట అర్ఘ్య ప్రదానం చేయాలి. సుగంధములు పూయుట, పువ్వులను అలంకరించుట, అగరువత్తులు, సాంబ్రాణి ధూపం వేయుట, నైవేద్యమునకు పండ్లు వుంచుట వీటినన్నింటిని క్రమబద్ధంగా చేయాలి.

స్నానమన్తర్జలే చైవ మార్జనాచమనం తథా ।
జలాభిమన్త్రణం యచ్చ తీర్థస్య పరికల్పనమ్ ॥
అఘమర్షణసూక్తేన త్రివారం త్వేవ నిత్యశః ॥138॥

మడిగా లోపలి నుండి తెచ్చిన నీటితోనే మార్జనం, ఆచమనం అను స్నానములను చేయించాలి. వీటిని మంత్రములతో పూజించాలి. వీటిని అఘమర్షణ సూక్తమును పూజించాలి. ప్రతిరోజు ఈ విధంగా మూడు సార్లు చేయాలి.

స్నానే చరితమిత్యేతత్సముద్దిష్టం మహాత్మభిః ।
బ్రహ్మక్షత్రవిశాఞ్చైవ మన్త్రవత్ స్నానమిష్యతే ॥
తూష్ణీమేవ తు శూద్రస్య స నమస్కారకం స్మృతమ్ ॥139॥

ఈ విధంగా స్నానమాచరించవలసిన పద్ధతులను మహాత్ములు (పెద్దలు) తెలిపారు. స్నానం చేయునపుడు బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు మన్త్రములను పఠించాలి (జపించాలి). శూద్రుడు మాత్రం నిశ్శబ్దంగా స్నానం చేయునంతవరకు వుండి నమస్కారమును కూడా నిశ్శబ్దంగా చేయాలి.

అధ్యాపనం బ్రహ్మయజ్ఞః పితృయజ్ఞస్తు తర్పణమ్ ।
హోమో దైవో బలిర్భౌతో నృయజ్ఞోఽతిథిపూజనమ్ ॥140॥

వేదములను బోధించుటను బ్రహ్మయజ్ఞం అంటారు. పితృయజ్ఞమును తర్పణం అంటారు. హోమంను చేయుటను దేవయజ్ఞం అంటారు. బలి ఇచ్చుటను భూతయజ్ఞం అంటారు. అతిథులను పూజించుటను నృయజ్ఞం అంటారు.

గవాంగోష్ఠే దశగుణమగ్న్యాగారే శతాధికమ్ ।
సిద్ధక్షేత్రేషు తీర్థేషు దేవతాయతనేషు చ ॥
సహస్రశతకోటీనామనన్తం విష్ణుసన్నిధౌ ॥141॥

పఞ్చమే చ తథా భాగే సంవిభాగో యథార్థతః ।
పితృదేవమనుష్యాణాం కోటీనాం చోపదిశ్యతే ॥142॥

ఈ వైదిక ప్రక్రియలన్నింటిని ఆవుల కొట్టంలో (ఆవుల సావిడి) చేస్తే పదిరెట్లు ఫలితం కలుగుతుంది. (గుణం కలుగుతుంది) నిత్య అగ్నిహోత్రముండు గదిలో చేస్తే వందరెట్లు గుణం (ఫలితం) కనిపిస్తుంది. సిద్ధపురుషుల సమక్షంలో చేస్తే వెయ్యిరెట్లు. పుణ్యక్షేత్రములందు, తీర్థములందు, దేవతల సాన్నిధ్యంలో (దగ్గర) చేస్తే ఒక కోటిరెట్లు, విష్ణువు యొక్క సన్నిధిలో చేసిన అనంతమైన గుణములు (అనేక రెట్ల ఫలితం) కలుగుతాయి. రోజులో అయిదవ భాగమున అతడు పితృదేవతలకు, దేవతలకు, మనుష్యులకు, క్రిములకు, కోటిమందికి ఆహారపదార్థం పంచి పెట్టాలి.

బ్రాహ్మణేభ్యః ప్రదాయాగ్రం యః సుహృద్భిః సహాశ్నుతే ।
స ప్రేత్య లభతే స్వర్గమన్నదానం సమాచరన్ ॥143॥

మొట్టమొదట బ్రాహ్మణులకు మంచి భోజనం పెట్టి, తరువాత తన యొక్క స్నేహితులతో తను పంచుకొని తినినచో స్వర్గమును పొందుతాడు. అందుచే అతడు అన్నదానమును చేయాలి.

పూర్వం మధురమశ్నీయాల్లవణాన్నే చ మధ్యతః ।
కటుతిక్త కషాయాంశ్చ పయశ్చైవ తథాన్తతః ॥144॥

తీపి పదార్థములను మొదటగా తీసికోవాలి. పుల్లని, ఉప్పని పదార్థము అన్నమును మధ్యలో తీసికోవాలి. ఘాటైన, చేదైన, వగరుగా వున్న పదార్థములను చివరలో తినాలి. పాలతోగాని, నీళ్ళతో గాని తీసికొనవచ్చును.

శాకఞ్చ రాత్రౌ భూమిష్ఠ మత్యన్తఞ్చ వివర్జయేత్ ।
న చైకరససేవాయాం ప్రసహ్యేత కదాచన ॥145॥

రాత్రులందు కూరగాయలు పూర్తిగా వదలిపెట్టాలి లేక కొంతమాత్రం అయినా వదలి వేయాలి. ఒకే రుచిగల పదార్థమునే తినరాదు.

అమృతం బ్రాహ్మణస్యాన్నం క్షత్రియాన్నం పయః స్మృతమ్ ।
వైశ్యస్య చాన్నమేవాన్నం శూద్రాన్నం రుధిరం స్మృతమ్ ॥146॥

మిక్కిలి విలువైన బ్రాహ్మణ భోజనం అమృతంతో సమానం. క్షత్రియుల భోజనం పాలతో సమానం, వైశ్యుల భోజనం అసలైన భోజనం, శూద్రుల భోజనం రక్తంతో సమానం.

అమావాసీ వసేద్యత్ర ఏకహాయనమేవ వా ।
తత్రశ్రీశ్చైవ లక్ష్మీశ్చ వసతే నాత్రసంశయః ॥147॥

అమావాస్యనాడు ఒక సంవత్సరం వరకు ఎవరు ఉపవాసముందురో వారి ఇంటియందు అదృష్టదేవత, లక్ష్మీదేవి వుంటారు నివసిస్తారు.

ఉదరే గార్హపత్యాగ్నిః పృష్ఠదేశే తు దక్షిణః ।
ఆస్యే ఆహవనీయోఽగ్నిః సత్యే పర్వా చ మూర్ధని ॥148॥

గార్హపత్యాగ్ని కడుపులో వుండును. వెనుక వైపు వీపునందు దక్షిణాగ్ని వుంటుంది. ఆహవనీయ అగ్ని నోటియందు ఉంటుంది. సత్యాగ్ని, పర్వాగ్ని నెత్తిమీద వుంటుంది.

యః పఞ్చాగ్నీనిమాన్వేద ఆహితాగ్నిః స ఉచ్యతే ।
శరీరమాపః సోమఞ్చ వివిధఞ్చాన్నముచ్యతే ॥149॥

ఈ అయిదు రకముల అగ్నులను అర్థము చేసికొనిన వానిని 'ఆహితాగ్ని' అంటారు. శరీరం, నీరు, సోమం ఇవి అన్నియు వేరు వేరు అన్నములు.

ప్రాణోహ్యగ్ని స్తథాదిత్యస్త్రిభోక్తా ఏక ఏవ తు ।
అన్నం బలాయ మే భూమేరపామగ్న్యనిలస్య చ ॥150॥

భవత్యేతత్పరిణతౌ సమాప్తవ్యాహతం సుఖమ్ ।
హస్తేన పరిమార్జ్యాథ కుర్యాత్తామ్బూలభక్షణమ్ ॥151॥

ప్రాణం, అగ్ని మరియు సూర్యుడు వీరు ఎవరికివారే అనుభవించువారు. 'ఈ అన్నం నాకు బలం నిచ్చుగాక' అను మన్త్రమును జపించి, ఈ భూమికి, నీటికి, అగ్నికి, గాలికి, నాకు కూడా ఆహారం భుజించిన

తరువాత సంతోషం కలుగు గాక! ఆహారం పూర్తిగా జీర్ణించిన తరువాత సంతోషం కలుగు గాక!, చేతితో పొట్టను రుద్దుకొని తమలపాకులు నమలాలి.

శ్రవణశ్చేతిహాసస్య తత్కుర్యాత్సుసమాహితః ।
ఇతిహాసపురాణాద్యైః షష్ఠసప్తమకే నయేత్ ॥152॥

తతః సన్ధ్యాముపాసీత స్నాత్వా వై పశ్చిమాం నరః ।
ఏతద్వా దివసే ప్రోక్తమనుష్ఠానం మయా ద్విజ ॥153॥

ఆచారం యః పఠే ద్విద్వాన్ శృణుయాత్స దివం వ్రజేత్ ।
ఆచారాది ధర్మకర్తా కేశవో హి స్మృతో ద్విజ ॥154॥

పదహారవ, పదిహేడవ భాగములందు రోజులో చురుకుగా ఇతిహాస పురాణములను వినుటయందు గడపాలి. శ్రద్ధగా గడపాలి. తరువాత స్నానం చేసి సాయంకాలపు ప్రార్థనలు చేయాలి. ఓ బ్రాహ్మణా! ఈ విధంగా నేను ప్రతి దినమూ ఆచరించవలసిన విధులను గురించి తెలిపాను. ఎవరు వీటిని చదువుతారో లేక వింటారో వారు స్వర్గమును పొందుతారు. ఈ నియమములనన్నింటిని రచించిన గ్రంథకర్త కేశవుడు. (శ్రీమన్నారాయణుడు).

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే ధర్మశాస్త్రం నామ పఞ్చాధిక ద్విశతతమోఽధ్యాయః ॥205॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ధర్మశాస్త్రం అనే పేరుగల రెండువందల ఐదవ అధ్యాయం సమాప్తం.



షడధిక ద్విశతతమోఽధ్యాయః - రెండువందల ఆరవ అధ్యాయం

ధర్మశాస్త్రమ్ - ధర్మశాస్త్రం

బ్రహ్మోవాచ - బ్రహ్మ పలికాడు.

అథ స్నాన విధిం వక్ష్యే స్నానమూలా క్రియా యతః ।
మృద్గోమయ తిలాన్దర్భాన్పుష్పాణి సురభీణి చ ॥1॥

ఆహరే త్స్నానకాలే చ స్నానార్థీ ప్రయతః శుచిః ।
గన్ధోదకాన్తం వివిక్తే స్థాపయేత్తాన్యథ క్షితౌ ॥2॥

అన్ని నియమములు, విధులు స్నానం మీదనే ఆధారపడి వున్నాయి కాబట్టి ఇపుడు నేను ఆ నియమములను విధులను విశదీకరిస్తాను. స్నానం చేయగోరు వ్యక్తి స్నానం చేయు సమయమునకు మట్టిని, ఆవు పేడను, నువ్వులను, దర్భగడ్డిని సిద్ధం చేసికోవాలి. గంధంతో కూడిన నీటితో పాటు వీటినన్నింటిని ఒడ్డున పెట్టుకోవాలి.

త్రిధా కృత్వా మృదన్తాన్తు గోమయఞ్చ విచక్షణః ।
అద్భిర్మృద్భిశ్చ చరణౌ ప్రక్షాల్యాథ కరౌ తథా ॥3॥

ఉపవీతీ బద్ధశిఖః సమ్యగాచమ్య వాగ్యతః ।
ఉరుం రాజేత్యృచా తోయముపస్థాయ ప్రదక్షిణమ్ ॥
ఆవర్తయేత్తదుదకం యే తే శతమితి త్యృచా ॥4॥

ఓం ఉరుం రాజా వరుణశ్చకార సూర్యాయ
పన్థాన మన్వేత ప్రపరాట్ ప్రతిధాతా చ
వక్తారస్తా హృదయా విపశ్చిత్ ।
నమోఽగ్న్యరుణాయాభిష్టుతో వరుణస్య పాశః ॥
వరుణాయ నమః ॥5॥

ఓం యే తే శతం వరుణాయ సహస్రం యజ్ఞియాః పాశా వితతా మహాన్తస్తేభి ర్నోఽద్యసవితోత విష్ణుర్విశ్వే ముఞ్చన్తు మరుతః స్వర్కాః స్వాహా । సుమిత్రియాన ఇత్యపోఽఞ్జలి మాకృత్యోత్తరేణ తోయం పశ్చాద్విరాజ్య చైవ వినిక్షిపేత్ । ఓం సుమిత్రయాన ఆప ఓషధయః సన్తు దుర్మిత్రియాస్తస్మై సన్తు యోఽస్మాద్వేష్టి యఞ్చ వయం ద్విష్మః। పాదౌ జఙ్ఘేకటిశ్చైవ పూర్వమృద్భిస్త్రిభిస్త్రిభిః ॥6॥

ప్రక్షాల్య హస్తావాచమ్య నమస్కృత్య జలం తతః ।
ఇదం విష్ణుర్విచక్రమే త్రేధా నిదధే పదం సమూఢమస్య పాంశులే ॥7॥

మహావ్యాహృతిభిః పశ్చాదాచమేత్ప్రయతోఽపి సన్ ।
మార్జయేద్వై మృదాఙ్గాని ఇదం విష్ణురితిత్య్యచా ॥
భాస్కరాభిముఖో మజ్జేదాపో అస్మానితిత్య్యచా ॥8॥

మట్టిని, ఆవుపేడను మూడు భాగములు చేయాలి. నీరు, మట్టిలో చేతులు పాదములు కడుగుకోవాలి. యజ్ఞోపవీతమును యథాస్థానంలో వుంచి (ఉపవీతి అంటారు) శిఖను ముడి వేసి, నిశ్శబ్దంగా ఈ మంత్రంలో ఆచమనం చేయాలి. "ఓం ఉరుమ్ హి రాజా వరుణో వరుణాయ నమః" అతడు నీటిని పూజించాలి. ప్రదక్షిణం చేయాలి. "ఓం యే తే శతమ్ స్వార్కః స్వాహా" అను మంత్రముతో అతడు నీటిని అన్ని వైపులకు ప్రోక్షించాలి. (అన్ని వైపులకు చల్లాలి) సుమిత్రయన – యఞ్ఛ వయం ద్విష్మః" అను ఋక్ మంత్రం చేత రెండు చేతులనిండా నీరు తీసికొని ఉత్తరదిక్కు వైపునకు చల్లాలి. తరువాత అతడు పాదములు, కాలిపిక్కలు మరియు మడమలు నీటితో మూడు సార్లు కడుగుకోవాలి. అతడు తన యొక్క చేతులు కడుగుకొని ఆచమనం చేసి, నీటికి నమస్కారం, చేయాలి. మరల ఏడు వ్యాహృతి మంత్రములతో ఆచమనం చేయాలి. తరువాత తన శరీరమును మట్టితో రుద్దుతూ "ఇదం విష్ణు పాంశురే" అనే మన్త్రమును జపించాలి. తరువాత అతడు సూర్యునికి అభిముఖంగా (ఎదురుగా) నిలబడి నీటిలో మునిగి "ఓం ఆపో అస్మాన్" అను ఋక్ వేదమన్త్రమును జపించాలి.

ఓం ఆపో అస్మాన్మాతరః శుద్ధయన్తు ఘృతేన నో ఘృతపః పునన్తు ।
విశ్వం హి విప్రం ప్రవహన్తి దేవీ రుదితాభ్యః శుచిత్రా పూతత్రామి ॥9॥

ఓం ఆపో అస్మా అను మంత్రమును జపించాలి.

తతోఽవఘృష్య పాత్రాణి నిమజ్జ్యోన్మజ్జ్య వై శనైః ।
గోమయేన విలిప్యాథ మానస్తోక ఇతిత్య్యచా ॥10॥

తరువాత అతడు పాత్రలను శుద్ధిచేయాలి. నెమ్మదిగా మునగాలి. మరల మునగాలి "ఓం మానస్తోక సదసిత్వా హవామహే" అను మంత్రమును చదువుతూ (జపించుచు) ఆవుపేడ వంటినిండా పూసుకొని రుద్దుకోవాలి.

ఓం మానస్తోకే తనయే మాన ఆయుషిమానో గోషుమానో అశ్వేషురీరిషః ।
మానోవీరాన్మానో రుద్రభామినోఽవధీర్హవిష్మన్తః సదసి త్వాహవామహే ॥11॥

పై మన్త్రమును ఉచ్చరిస్తూ ఆవుపేడతో రుద్దుకోవాలి.

తతోఽభిషిఞ్చేన్మన్త్రైస్తు వారుణైస్తు యథాక్రమమ్ ।
ఇమమ్మే వరుణే ద్వాభ్యాం త్వన్నః సత్వన్నన ఇత్యపి ॥12॥

తరువాత అతడు వివిధమైన వరుణమన్త్రములను జపిస్తూ నీటిలో మునగాలి. ఇమమ్ మే మృతయః మొదలగు (అను) మంత్రమును జపించాలి.

ఆపో త్వన్తుమసీతి చ ముఞ్చత్వవభృతేతి చ ।
ఓం ఇమమ్మే వరుణస్త్రుధీహార సత్యామృతయః ॥13॥

"ఓ వరుణుడా! నీవే నీటివైనావు" అను మంత్రంతో వరుణుని గురించి ఇది వఱకు చెప్పిన క్రమంలో నీటిలో మునిగి, "ఇమం మే వరుణః" అను మంత్రంతో వ్యాఖ్యానం చేస్తూ స్నానం చేయాలి.

ఓం తత్వాయామి బ్రహ్మణా వన్దమానస్తదాశాస్తే యజమానో హవిర్భిః। అహేడమానో వరుణో హవో౽ ధ్యురుషం సమాన ఆయుఃప్రమోషీః। ఓం త్వన్నో అగ్నే వరుణస్య విద్వాన్దేవస్య హేలో అవయాసి సీష్ఠా యజిష్ఠో వహ్నితమః। శోశు చానో విశ్వాద్వేషాంషి ప్రముముగ్ధ్యాః స్మత్స్వాహా। ఓం సత్వన్నో అగ్నేవమో భవతీ నేదిష్ఠో అస్యా ఉషసో వ్యుష్ఠౌ। అవయక్ష్వనో వరుణం రరాణో వ్రీహిమృడీకం సుహవోన ఏధి। ఓం ఆపో నౌషధి హింసార్ధన్నో రాజంస్తతో వరుణో నోముఞ్చా యదాహరస్యా ఇతి। ఓం వరుణేతి శపామహే తతో వరుణ నో ముఞ్చ। ఓం ఉదుత్తమం వరుణపాశమస్మదవాధమం వేమధ్యమం శ్రథాయ అథావయమాదిత్యవ్రతే తవానాగసో అదితయే స్యామ। ముఞ్చన్తు మామపృథాద్వరుణస్య త్వత్। అహో యమస్య పత్నీసానః సర్వస్మాదేవ కిల్బిషాత్। అవభృథనిచం పునర్విచేరుసి నిత్యం ప్రన్నః। అవదేవైర్దేవకృతా మనోయాసి సమవమత్యై కృతం పుష్పాచ్చా దేవధీమల్పాహీ ॥14॥

ఓం తత్వాయ మొదలుగా గల మంత్రములను జపిస్తూ వరుణుని పూజించాలి.

అభిషిచ్య తథాత్మానం నిమజ్యాచమ్య వై పునః।
దర్భేణ పాయయేన్మన్త్రైరలిఙ్గైః పారణైరిమైః ॥15॥

మరల నీటిలో మునిగి నిలబడి దర్భగడ్డి నుండి నీటిని త్రాగాలి.

ఆపోహిష్ఠేతి తిసృభిరిదమాపో హవిష్మతీః।
దేవారాప ఇతి ద్వాభ్యామాపో దేవా ఇతి తృ్యచా ॥16॥

తొమ్మిది ఋక్‌లు అవి :– "ఆపోహిష్ఠా" దీనిలో కూడా రెండు దేవారాపః మరియు "ఆపోదేవ" "ద్రుపదాదివా అను ఋక్, "శన్నోదేవీ" "ఆపోదేవీ" మరియు "పావమానహ" వీటిని తప్పక జపించాలి.

ద్రుపదాదివ ఇతి చ శన్నోదేవీరపాం రసః।
ఆపోదేవీః పావమాన్యః పునన్త్వ్యాద్యా తృ్యచో నవ ॥17॥

చిత్పతిర్మేతి చ శనైః ప్లావ్యాత్మానం సమాహితః।
హిరణ్యవర్ణా ఇతి చ పావమాన స్తథాపరాః ॥18॥

పైన తెలిపిన తొమ్మిది ఋక్కులను జపించాలి. 'చిత్పతిర్మ" అను మన్త్రమును మరల జపించి, నెమ్మదిగా మునగాలి. అతడు మరల ఇతర వరుణ మన్త్రములను తన శక్తి కొలది జపించవచ్చును.

తరత్సామా శుద్ధవత్యః పవిత్రాణి చ శక్తితః।
వారుణ్యా బహవః పుణ్యాః శక్తితః సంప్రయోజయేత్ ॥19॥

తన శక్తి కొలది అనేక పర్యాయములు పై వరుణ మంత్రములను జపించవచ్చును.

ఓంకారేణ వ్యాహృతిభిర్గాయత్ర్యా చ సమన్వితః।
ఆదావన్తే చ కుర్వీత అభిషేకం యథాక్రమమ్ ॥20॥

మొదటిసారి మునక చివరిమునక "ఓం" కారమును జపిస్తూ వేయాలి. ఏడు వ్యావృత్తులు గాయత్రీ మంత్రంతో పాటు వేయాలి.

జలమధ్యస్థితస్యైవ మార్జనన్తు విధీయతే ।
అన్తర్జలే జపేన్మన్త్రం త్రిఃకృత్వా అఘమర్షణమ్ ॥21॥

మార్జనం (చందన కుంకుమాదుల చేత మురికిని పోగొట్టుట) ను నీటి లోపల చేయాలి. జల (నీటి) మధ్యన వుండి చేయాలి. అఘమర్షణ మన్త్రమును మూడు సార్లు జపిస్తూ చేయాలి.

దృషదాద్యా స్త్రిరావర్తేదయం గౌరితి చ త్యృచమ్ ।
అన్యాంశ్చైవ తు మన్త్రాన్వా స్మృతిదృష్టాన్సమాహితః ॥22॥

"దృషదాద్యా మొదలుగా గల మంత్రములను ఇతర మంత్రములను తనకు బాగుగా గుర్తువున్న వాటిని మరల మరల భక్తితో శ్రద్ధతో జపించవచ్చును.

సవ్యాహృతిం సప్రణవాం గాయత్రీం వా జపేద్ బుధః ।
ఆవర్తయద్వా ప్రణవం స్మరేద్వా విష్ణుమవ్యయమ్ ॥23॥

'ఓం' కారమును గాయత్రీ మన్త్రమును వీలైనన్ని సార్లు అతడు జపించవచ్చును. ప్రణవమును ఓం కారమును అవృత్తులు చేయవచ్చును. అక్షరుడైన విష్ణువును తలుచుకొనవచ్చును.

ఓం ఇదమాప ప్రవహతా స్వం మలం క్షారలోహితమ్ ।
యథా త్వహోరాత్రామృతం యచ్చ శోఫే అభీషణమ్ ॥24॥

నీటియందు విష్ణువు యొక్క నివాసం. అతనిని అప్‌వతి అంటారు. అందుచే విష్ణువును నీటిని స్మరించాలి. పై మంత్రంతో స్మరించాలి.

ఆపోమాతస్మాదేనసః పావమానశ్చ ముఞ్చతు హవిష్మతీ వినా ఆపో హవిష్మాన్ ఆవిరాసతి । హవిష్మాన్దేవ అసురో హవిష్మాన్ అస్తు సూర్యః । దేవీరాపో అపా పత్న్యా యశ్చ ఊర్మిర్హవిష్యః ఇన్ద్రియవాన్మాది త్యన్తనః తం దేవేభ్యో దేవాతా దాభుశుక్రలేభ్యః తేషాం భాగకర్ష్ని వసి సముద్రస్య దక్షిణ్యాగ్రయాసిమేనాపోగ్రర్భిరశ్మతమోధీః । ఆపోదేవీ మధుమతీరగృహ్ణన్తు హ్యన్నతీ రాజస్వతిలాః । యాభిర్మిత్రావరుణస్య సిఞ్చయాభిరిన్ద్ర మన యత్యన్నవాతీవద్రుపదాం శన్నో దేవీ అపామసృగ్వ్యయ సంసూర్యే సన్తం సమాహితం అపాం రసస్య యో రస్య యో గృహ్ణస్యుత్తమమ్ । ఆపో దేవీ రూపసూర్య మధుమతీవయస్యాయ ప్రజాభ్యః తాసామాస్థానాత్వర్జిహతామోషధయః సపిప్పలాః । పునన్తా మా పితరః సౌమ్యాసః పునన్త్వనాపి పితా సహసా పవిత్రేణ గతాయుషా । పునన్తు మా పితామహాః పునన్తు ప్రసితామహాః పనిత్రేణ గతాయుషా విశ్వమాయుర్వా వైష్ణవైః । అగ్న్యయుషి పరమాత్మా ఆశ్చ రౌర్జమిషఞ్చ త్వచే వావస్వత్వచ్ఛూనామ్ । పునన్తు మాదేవజనాః పునన్తు మాం మాసా ధియః పునన్తు విశ్వా భూతాని జాతవేదః పునీహి మామ్ । పవిత్రేణ పునీహి మా శుక్రేణ దేవదీ అగ్నే కృత్వా క్రతుధన్వః । యత్తే పవిత్రమర్చిష్యగ్నే వితతమన్తరా బ్రహ్మే తేన పునాతు మా

। పవమానః సోద్య నః పవిత్రేణ విచర్షణీయ పోతా మా పునాతు మా । ఉభాభ్యాం దేవసవితః పవిత్రేణ చ మాం ఖనీ విశ్వతః । వైశ్వదేవీ పూనతా దేవ్యా గృభ్నాస్యామి సావక్ష్యస్తాన్నోవీత పూజ్యాః । తమయాదన్తస్వధమాదేషు వయం స్యామ పతయో రయాణామ్ । చిత్పతిర్మాపునాత్వచ్ఛిద్రేణ పవిత్రేణ సూర్యస్య రశ్మిభిః । తస్య తే పవిత్ర పూతస్య యత్కామః । ప్రణీతచ్ఛకేయం దేవో వాక్పతిర్మా సవితా త్వచ్ఛిద్రేణ పవిత్రేణ సూర్యస్య రశ్మిభిః । తస్య తే పవిత్రపతే పవిత్రపూతస్య యత్కామః । పునస్తచ్ఛకేయం ద్యపతిం ఆయం గౌః పృశ్నివక్రమీసదశశతం మాతరం పునః పితరఞ్చ ప్రయస్మః । దేవో మా సవితా పునాత్వచ్ఛిద్రేణ పవిత్రేణ సూర్యస్య రశ్మిభిః । తస్య తే పవిత్రపతే పవిత్రపూతస్య యత్కామః పునాత్వచ్ఛకేయం । ఓం తద్విష్ణోః పరమం పదం సదా పశ్యన్తి సూరయః । దివీవ చక్షురాతతమ్ ॥27॥

పై మంత్రమును జపిస్తూ వీలైనన్నిసార్లు మునిగి, స్నానం చేయాలి. విష్ణువును జ్ఞాపకం పెట్టుకొనుటకు గాయత్రీ మన్త్రమును అనేక మన్త్రములను స్నానం చేసే సమయంలో జపించాలి.

స్నాత్వైవం వాససీ ధౌతే అచ్ఛిన్నే పరిధాయ చ ।
ప్రక్షాల్య చ మృదద్భిశ్చ హస్తౌ ప్రక్షాల్య వై తదా ॥28॥

స్నానం చేసిన తరువాత అతడు పరిశుభ్రమైన పొడి బట్టలు కట్టుకోవాలి. అతడు చేతులను పాదములను మట్టిలో కడుగుకోవాలి.

ఆచాన్తే పునరాచామేన్మన్త్రేణ స్నానభోజనే ।
ద్రుపదాఞ్చ త్రిరావర్త్య తథా చైవాఘమర్షణమ్ ॥29॥

అతడు అనేకసార్లు ఆచమనం చేసి స్నానం భోజనం మంత్రములను మరల మరల జపిస్తూ తీసికోవాలి. దృపద మంత్రమును మూడుసార్లు అఘమర్షణ మంత్రమును కూడా జపించాలి.

ఆచమ్యాప్లావ్య చాత్మానం త్రిరాచమ్య శనైరసూన్ ।
అథోపతిష్ఠేదాదిత్యం మూర్ధ్ని పుష్పాన్వితాఞ్జలిః ॥30॥

ఆచమనం చేసిన తరువాత అతడు "ఆశు" మన్త్రమును పఠించాలి. తరువాత అతడు సూర్యుని నెత్తిపై నుండి పుష్పములతో అర్చించాలి.

ప్రక్షిప్యోదకముద్దూయ ఉదుత్యం చిత్రమిత్యపి ।
తచ్చక్షుర్దేవ ఇతి చ హంసః శుచి సదిత్యపి ॥31॥

ఏతాఞ్జయేదూర్ధ్వబాహుః సూర్యం వీక్షసమాహితః ।
గాయత్రీం చ తథా శక్త్యా ఉపస్థాయ దివాకరమ్ ॥32॥

నీటిని ప్రోక్షించిన తరువాత (వెదజల్లిన తరువాత) అతడు 'ఉదుత్యం' అను మంత్రమును జపించాలి. తరువాత అతడు సూర్యుని చూసి "తచ్చక్షుః" మొదలగునవి మరియు "హంసః శుచిషద" అను మంత్రములను జపించి సూర్యుని గాయత్రీమంత్రంతో జపించాలి.

విభ్రాడిత్యనువాకేన సూక్తేన పురుషస్య చ ।
శివసఙ్కల్పేన తథా మణ్డలబ్రాహ్మణేన చ ॥33॥

దివా కితుత్తథా చాన్యైః సౌరైర్మంత్రైశ్చ శక్తితః ।
జపయజ్ఞస్తు కర్తవ్యః సర్వదేవప్రణీతకైః ॥34॥

"విభ్రాట్" మొదలగు అనువాకమును మరియు పురుషసూక్తమును, శివసంకల్పమును మరియు మణ్డలబ్రాహ్మణమును జపయజ్ఞమును యథావిధిగా చేస్తూ జపించాలి.

అధ్యాత్మవిద్యా విధివజ్జపేద్వా జపసిద్ధయే ।
సవ్యం కృత్వా త్రిరాచమ్య శ్రియం మేధాం ధృతిం క్షితిమ్ ॥35॥

వాచం వాగీశ్వరం పుష్టిం తుష్టిఞ్చ పరితర్పయేత్ ।
ఉమామరున్ధతీ ఞ్చైవ శచీం మాతరమేవ చ ॥36॥

జయాఞ్చ విజయాఞ్చైవ సావిత్రీం శాన్తిమేవ చ ।
స్వాహాం స్వధాం ధృతిఞ్చైవ తథైవాదితిముత్తమామ్ ॥37॥

జపం నిర్విఘ్నంగా కొనసాగుటకు అధ్యాత్మవిద్యను యథా ప్రకారంగా జపించాలి. శ్రీ, మేధా, ధృతి, క్షితి (వాక్, వాగీశ్వర, పుష్టి, తుష్టి, అరుంధతి, శచి, మాతృ, జయ, విజయ, సామిత్రి, శాంతి, స్వాహ, స్వధ, ధృతి మరియు అదితి వీరిని యథావిధిగా పూజించాలి).

ఋషిపత్నీశ్చ కన్యాశ్చ తర్పయేత్కామ్యదేవతాః ।
సర్వమఙ్గలకామస్తు తర్పయేత్సర్వమఙ్గలామ్ ॥38॥

ఋషిపత్నులను, కన్యలను మరియు కామ్యదేవతలను పూజించాలి. వారికి తర్పణము లొసగాలి. అన్ని మంగళకరమైనవి జరగాలని ఆశించువారు సర్వమంగళదేవతను పూజించాలి.

ఆబ్రహ్మ స్తమ్బపర్యన్తం జగత్తృప్యత్విదం బ్రువన్ ।
క్షిపేదపోఽఞ్జలీం స్త్రీంశ్చ కుర్వన్కాఙ్క్షేత తర్పణమ్ ॥39॥

"ఈ జగత్తులో వున్న బ్రహ్మాండం మొదలు గడ్డి (పోచ) వరకు పూజింపబడు గాక!" ఈ విధంగా తర్పణలొసగాలి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే ధర్మశాస్త్రం నామ షడధిక ద్విశతతమోఽధ్యాయః ॥206॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ధర్మశాస్త్రం అనే పేరుగల రెండువందల ఆరవ అధ్యాయం సమాప్తం.

సప్తాధిక ద్విశతతమోఽధ్యాయః - రెండువందల ఏడవ అధ్యాయం

ధర్మశాస్త్రమ్ - ధర్మశాస్త్రం

బ్రహ్మోవాచ - బ్రహ్మ పలికాడు.

తర్పణం సమ్ప్రవక్ష్యామి దేవాది పితృతుష్టిదమ్ ।

నేను దేవతలను, పితృదేవతలను సంతోషపరచే తర్పణములను గురించి విశదీకరిస్తాను.

ఓం మోదాస్తృప్యన్తామ్ । ఓం ప్రమోదాస్తృప్యన్తామ్ ।
ఓం సుముఖాస్తృప్యన్తామ్ । ఓం దుర్ముఖాస్తృన్తామ్ ।
ఓం విఘ్నాస్తృప్యన్తామ్ । ఓం విఘ్నకర్తారస్తృప్యన్తామ్ ।
ఓం ఛన్దాంసి తృప్యన్తామ్ । ఓం వేదాస్తృప్యన్తామ్ ।
ఓం సనాతనాస్తృప్యన్తామ్ । ఓం ఇతరాచార్యాస్తృప్యన్తామ్ ।
ఓం సంవత్సరస్యావయవాస్తృప్యన్తామ్ । ఓం దేవాస్తృప్యన్తామ్ ।
ఓం అప్సరసస్తృప్యన్తామ్ । ఓం దేవాంధకాస్తృప్యన్తామ్ ।
ఓం సాగరాస్తృప్యన్తామ్ । ఓం నాగాస్తృప్యన్తామ్ ।
ఓం పర్వతాస్తృప్యన్తామ్ । ఓం సరిన్మనుష్యా యక్షాస్తృప్యన్తామ్ ।

ఓం రక్షాంసి తృప్యన్తామ్ । ఓం పిశాచాస్తృప్యన్తామ్ । ఓం సుపర్ణాస్తృప్యన్తామ్ । ఓం భూతాని తృప్యన్తామ్। ఓం భూతగ్రామాశ్చతుర్విధాస్తృప్యన్తామ్ । ఓం దక్షాస్తృప్యతామ్ । ఓం ప్రచేతాస్తృప్యతామ్ । ఓం మరీచిస్తృప్యతామ్ । ఓం అత్రి స్తృప్యతామ్ । ఓం అఙ్గిరాస్తృప్యతామ్ । ఓం పులస్త్యస్తృప్యతామ్ । ఓం పులహాస్తృప్తతామ్ । ఓం క్రతుస్తృ ప్యతామ్ । ఓం నారదస్తృప్యతామ్ । ఓం భృగుస్తృప్యత్తామ్ । ఓం విశ్వామిత్రస్తృప్యతామ్ । ఓం స్వారోచిషస్తృ ప్యతామ్ । ఓం తామసన స్తృప్యతామ్ । ఓం రైవతస్తృప్యతామ్ । ఓం చక్షుస్తృప్యతామ్ । ఓం మహాతేజాస్తృప్యతామ్। ఓం వైవస్వతస్తృప్యతామ్ । ఓం ధ్రువస్తృప్యతామ్ । ఓం ధవస్తృప్యతామ్ । ఓం అనిలస్తృప్యతామ్ । ఓం ప్రభాసస్తృ ప్యతామ్ ॥1॥

ఓం మోదములు అను భూతములు పూజింపబడు గాక! ఓం ప్రమోదములు పూజింబడు గాక! ఓం సుముఖములు పూజింపబడు గాక! ఓం దుర్ముఖములు పూజింపబడు గాక! ఓం విఘ్నములు పూజింపబడు గాక! ఓం విఘ్నకర్తలు పూజింపబడు గాక! ఓం ఛందస్సు పూజింపబడు గాక! ఓం వేదములు పూజింపబడు గాక! ఓం వైద్యమూలికలు పూజింపబడు గాక! ఓం సనాతనులు పూజింపబడు గాక! ఓం ఇతర ఆచార్యులు పూజింపబడు గాక! ఓం సంవత్సర భాగములు పూజింపబడు గాక! ఓం దేవతలు పూజింపబడు గాక! ఓం దివ్యదేవతలు పూజింపబడు గాక! ఓం దేవాంధకులు పూజింపబడు గాక! ఓం సముద్రములు పూజింపబడు గాక! ఓం సర్పములు (పాములు) పూజింపబడు గాక! ఓం పర్వతములు పూజింపబడు గాక! ఓం నదులు పూజింపబడు గాక! ఓం

మనుష్యులు, యక్షులు పూజింపబడు గాక! ఓం రాక్షసులు పూజింపబడు గాక! ఓం పిశాచములు పూజింపబడు గాక! ఓం సువర్ణములు పూజింపబడు గాక! ఓం భూతములు పూజింపబడు గాక! ఓం నాలుగు రకముల ప్రాణులు పూజింపబడు గాక! ఓం దక్షుడు పూజింపబడు గాక! ఓం ప్రాచేతసుడు పూజింపబడు గాక! ఓం మరీచి పూజింపబడు గాక! ఓం అత్రి పూజింపబడు గాక! ఓం అంగీరసుడు పూజింపబడు గాక! ఓం పులస్త్యుడు పూజింపబడు గాక! ఓం పులహుడు పూజింపబడు గాక! ఓం క్రతువు పూజింపబడు గాక! ఓం నారదుడు పూజింపబడు గాక! ఓం భృగువు పూజింపబడు గాక! ఓం విశ్వామిత్రుడు పూజింపబడు గాక! ఓం కశ్యపుడు పూజింపబడు గాక! ఓం జమదగ్ని పూజింపబడు గాక! ఓం వశిష్ఠుడు పూజింపబడు గాక! ఓం స్వయంభువు పూజింపబడు గాక! ఓం స్వారోచిష పూజింపబడు గాక! ఓం తామసుడు పూజింపబడు గాక! ఓం రైవతం పూజింపబడు గాక! ఓం చాక్షుషం పూజింపబడు గాక! ఓం మహాతేజస్సు పూజింపబడు గాక! ఓం వైవస్వతుడు పూజింపబడు గాక! ఓం ధ్రువుడు పూజింపబడు గాక! ఓం అనిలుడు పూజింపబడు గాక! ఓం ప్రభాసుడు పూజింపబడు గాక ॥

పై విధంగా పూజించి తర్పణములను ఒసగాలి.
నివీతీ (యజ్ఞోపవీతమును దండమాదిరిగా వేసుకొని)

ఓం సనక స్తృప్యతామ్ । ఓం సనన్దనస్తృప్యతామ్ ।
ఓం సనాతన స్తృప్యతామ్ । ఓం కపిలస్తృప్యతామ్ ।
ఓం ఆసురిస్తృప్యతామ్ । ఓం వోఢుస్తృప్యతామ్ ।
ఓం పఞ్చశిఖస్తృప్యతామ్ ॥2॥

ఓం సనన్దన స్తృప్యతామ్ । ఓం సనాతనస్తృప్యతామ్ ।
ఓం అసురిస్తృప్యతామ్ । ఓం కపిలస్తృప్యతామ్ ।
ఓం ఆసురిస్తృప్యతామ్ । ఓం వోఢుస్తృప్యతామ్ ।
ఓం మనుష్యాణాం కవ్యవాహస్తృప్యతామ్ ।
ఓం అనలస్తృప్యతామ్ । ఓం సోమస్తృప్యతామ్ ।
ఓం యమస్తృప్యతామ్ । ఓం అర్యమాస్తృప్యతామ్ ॥3॥

ఓం సనకుడు పూజింపబడు గాక! ఓం సనందుడు పూజింపబడు గాక! ఓం సనాతనుడు పూజింపబడు గాక! ఓం కపిలుడు పూజింపబడు గాక! ఓం ఆసురి పూజింపబడు గాక! ఓం వోఢు పూజింపబడు గాక! ఓం కవ్యవాహనుడు పూజింపబడు గాక! ఓం సోముడు పూజింపబడు గాక! ఓం యముడు పూజింపబడు గాక! ఓం అర్యముడు పూజింపబడు గాక! ఈ విధముగా పూజలు చేసి తర్పణములు ఒసగాలి.

ఓం అగ్నిష్వాత్తాః పితరః తృప్యన్తామ్ ।
ఓం సోమస్థాః పితరస్తృప్యన్తామ్ ।
ఓం బర్హిషదః పితరస్తృప్యన్తామ్ ।
యమాయ నమః । ధర్మరాజాయ నమః ।

మృత్యవే నమః । అన్తకాయ నమః ।
వైవస్వతాయ నమః । కాలాయ నమః ।
సర్వభూతక్షయాయ నమః ।
ఔదుమ్బరాయ నమః ।
దధ్నాయ నమః । నీలాయ నమః ।
పరమేష్ఠినే నమః । వృకోదరాయ నమః ।
చిత్రాయ నమః । చిత్రగుప్తాయ నమః ॥4॥

ప్రానీనావీతి (యజ్ఞోపవీతమును కుడిభుజమునుండి ఎడమ చేయి క్రిందికి వచ్చునట్లు వేసికొని) ఓం 'అగ్నిష్వాత్తాః' అను పితృదేవతలు పూజింపబడుదురు గాక! ఓం 'సోమస్థాః' అను పితృదేవతలు పూజింతురు గాక! ఓం 'బర్హిషదః' అను పితృదేవతలు పూజింపబడుదురు గాక! ఓం యముడు పూజింపబడుదురు గాక! ఓం ధర్మరాజుకు నమస్కారం. మృత్యువునకు నమస్కారం. అంతకునికి నమస్కారం. వైవస్వతునకు నమస్కారం. కాలునకు నమస్కారం. అన్ని జీవరాశులను అంతమొందించు వానికి నమస్కారం. ఔదుంబరునికి నమస్కారం. దధ్నునికి నమస్కారం. నీలునికి నమస్కారం. పరమేష్ఠికి నమస్కారం. వృకోదరునికి నమస్కారం. చిత్రకు నమస్కారం. చిత్రగుప్తునికి నమస్కారం.

ఈ విధముగా పూజలు, నమస్కారములు చేసి తర్పణములివ్వాలి.

బ్రహ్మాది స్తమ్బపర్యన్తం జగత్తృప్యతు ।
ఓం పితృభ్యః స్వధా నమః ఓం పితామహేభ్యః స్వధా నమః ।
ఓం ప్రపితామహేభ్యః స్వధా నమః । ఓం మాతృభ్యః స్వధా నమః ।
ఓం ప్రమాతామహీభ్యః స్వధా నమః ఓం మాతామహేభ్యః స్వధా నమః ।

ఓం ప్రమాతామహేభ్యః స్వధా నమః । ఓం వృద్ధప్రమాతామహీభ్యః స్వధా నమః । తృప్యతామితి । అస్మిన్ యజ్ఞే స్వధయా నుదన్తోబ్రువన్తు తేఽవంత్వస్మాన్ ॥5॥

ఈ విశ్వమున బ్రహ్మాండం మొదలు గడ్డిపరక వరకు పూజింపబడు గాక! ఓం స్వధా పితృదేవతలకు నమస్కారములు. ఓం స్వధా పితామహులకు నమస్సులు. ఓం స్వధా మాతామహేభ్యులకు నమస్సులు. ఓం స్వధాప్రమాతామహీభ్యః నమస్సులు. మన యొక్క పితృదేవతలు దయగల చూపులతో అగ్నిష్వత్తులు ఈ అగ్ని హోత్రం వచ్చి, స్వధాపూర్వకంగా వచ్చి మనలను రక్షించుగాక । మనతో మాట్లాడు గాక!

ఓం ఊర్జం వహన్తీరమృతం ఘృతం పయఃకీలాలం పరిస్రుతం స్వధాస్థం తర్పయత మే పితౄన్ ॥

ఓం పితృభ్యః స్వధా నమః । ఓం పితామహేభ్యః స్వధా నమః । ఓం ప్రపితామహేభ్యః స్వధా నమః । ఓం మాతామహేభ్యః స్వధా నమః । ఓం వృద్ధప్రమాతామహేభ్యో స్వధా నమః । పితామహస్య । ఓం అక్షన్ పితరో అమీమదన్త పితరో అమీ తృప్యన్త పితరం స్వధధ్వం పిబేహ పితరోఽపి వానత్రయాంశ్చ విశ్రయాంశ్చభవన పవిత్రత్వారథపతి తే జాతవేదాః స్వధాభిర్యజ్ఞం సుకృతం జుషస్వ । ఓం మధువాతా ఋతాయ తే మధు క్షరన్తి

సిన్ధవః । మాధ్వీర్నః సంత్వోషధీర్మధు నక్తముతోషసో మధుమత్పార్థివం రజః । మధు ద్యౌరస్తు నః పితా మధుమాన్నో వనస్పతిః మధుమాగ్ం అస్తు సూర్యఃమాధ్వీర్గావో భవన్తు నః ॥6॥

ఓం ఊర్జం వహన్తి హి మొదలగు మన్త్రములను జపిస్తూ పితృదేవతలు పూజింబడుదురు గాక! పితృదేవతలకు స్వధాకు నమస్సులు. పితామహులకు (తాతలకు) మరియు స్వధాకు నమస్సులు. మాతామహులకు (తల్లివైపు తాతలకు) మరియు స్వధాకు నమస్సులు. ప్రమాతామహులకు (తల్లివైపు ముత్తాతలకు) మరియు స్వధాకు నమస్సులు. వృద్ధప్రపితామహులకు (తల్లివైపు ముత్తాతలకు అవ్వలకు) నీ స్వధాకు నమస్సులు. క్షయం కాని పితరులకు పితామహులకు పూజలు చేయాలి. నాలో వున్న ఈ పితరులకు పూజ చేయాలి. తరువాత "పితరః స్వధాధ్వమ్" మొదలగు మన్త్రములు "మధు వాతా ఋతాయతే" మొదలగు మన్త్రములను జపించాలి.

ప్రపితామహస్యాఞ్జలిదానమ్ । నమో వః పితరో రసాయ నమో వః పితరః శోషాయ నమో వః పితరో జీవాయ నమో వః పితరః స్వధాయై నమో వః పితరో ఘోరాయ నమో వః పితరో మన్యవే । నమో వః పితరో గృహాన్నః పితరో దత్తః । నమో వః పితరో దద్మేతద్వః పితరో వాసః । మాతామహానాం త్రిరఞ్జలిః । తతో మాత్రాదీనామ్ ॥7॥

ప్రపితామహునికి దోసిలితో నీరు సమర్పించాలి. ఓ పితృదేవతలారా! మీకు నమస్సులు. రసమునకు నమస్సులు. ఓ పితృదేవతలారా! శోషకు నమస్సులు. ఓ పితృదేవతలారా! జీవునికి నమస్సులు. ఓ పితృదేవతలారా! మీకు నమస్సులు. స్వధాకు నమస్సులు. ఓ పితృదేవతలారా! మీకు నమస్సులు. మనువునకు నమస్సులు. ఓ పితృదేవతలారా! మీకు నమస్సులు. మా గృహములు మీ నివాసం. ఓ పితృదేవతలారా! మూడు దోసిళ్ళ తీర్థమును (నీరు) 'మాతామహు' లకు తరువాత 'మాతామహి' లకు వదలాలి. ఇతరులకు పెద్దలకు తీర్థం వదలాలి.

యే చాస్మాకం కులే జాతా అపుత్రా గోత్రిణో మృతాః ।
తే తృప్యన్తు మయా దత్తం వస్త్రనిష్పీడనోదకమ్ ॥8॥

మన వంశంలో పుట్టినవారు (కుటుంబంలో) సంతానం లేకుండా మరణించినవారిని కూడా పూజించాలి. నేను ఈ మడిబట్టను పిండి ఇస్తున్న నీటితో వారు తృప్తులగుదురు గాక.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే ధర్మశాస్త్రం నామ సప్తాధికద్విశ తతమోఽధ్యాయః ॥207॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ధర్మశాస్త్రం అనే పేరుగల రెండువందలఏడవ అధ్యాయం సమాప్తం.



అష్టాధిక ద్విశతతమోఽధ్యాయః – రెండువందలఎనిమిదవ అధ్యాయం

ధర్మశాస్త్రమ్ – ధర్మశాస్త్రం

బ్రహ్మోవాచ – బ్రహ్మ పలికాడు.

వైశ్వదేవం ప్రవక్ష్యామి హోమలక్షణముత్తమమ్ ।
ప్రజ్వాల్య చాగ్నిం పర్యుక్ష్య క్రవ్యాదమగ్నిం ప్రహిణోమి దూరం యమరాజ్యం గచ్ఛతు రిప్రవాహః ।
ఇహైవాయమితరో జాతవేదా దేవేభ్యో హవ్యం వహతు ప్రజానన్ ।
ఓం పావక వైశ్వానర ఇదమాసనం అవమీ గర్భసంస్కృతః ।
ఓజోరూప మహాబ్రహ్మన్న ముహూర్తాస్త్రిషు వైశ్వానరం ప్రతిబోధయామి ।

ఓం వైశ్వానరే న ఉభయం ఆప్రయాతు పరావతః అగ్నిర్న స్వద్యుతీరుపపృష్ఠో దివి పృష్ఠోఽశ్వి పృథివ్యాం పృష్ఠా వివేవా ఓషధీ చావివేశ వైశ్వానరః సహసా పృష్ఠోఽగ్నిః నమో దివ్య స షష్ఠాం నక్తమ్ ॥1॥

నేను వైశానరాగ్ని యొక్క లక్షణములను వివరిస్తాను. ఈ హోమమును తెలుపుతాను. "క్రవ్యాదమ్ అగ్నిమ్" మొదలగు మన్త్రములను మొదట అగ్నిని వెలిగించి, జపించాలి. పర్యుక్షణ నీరు చల్లుటను చేయాలి. ఓం ఓ పావక (అగ్నిదేవత) వైశ్వానర నీ స్థానం ఇక్కడ వున్నది అరణీ గర్భం చేత పునీతమైనది.

ఓ మహాబ్రాహ్మణుడా! నేను వైశ్వానరుని మేల్కొలుపుతున్నాను మరల "వైశ్వానరేణ" అను మంత్రమును జపించాలి.

ఓం ప్రజాపతయే స్వాహా । ఓం సోమాయ స్వాహా । ఓం బృహస్పతయే స్వాహా ।
ఓం అగ్నిసోమాభ్యాం స్వాహా । ఓం ఇన్ద్రాగ్నిభ్యాం స్వాహా । ఓం ద్యావాపృథివీభ్యాం స్వాహా ।
ఓం ఇన్ద్రాయ స్వాహా । ఓం విశ్వేభ్యో దేవేభ్యః స్వాహా । ఓం బ్రహ్మణే స్వాహా । ఓం అద్భ్యః ।
ఓం ఓషధివనస్పతిభ్యః స్వాహా । ఓం ఇన్ద్రాయ స్వాహా । ఓం ఇన్ద్రపురుషేభ్యః స్వాహా ।
ఓం సర్వేభ్యో భూతేభ్యో దివాచారిభ్యః స్వాహా । ఓం వసుధాపితృభ్యః స్వాహా ।
ఓం యే భూతాః ప్రచరన్తి దీనా చ నిమిహన్తో భువనస్య మధ్యే తేభ్యో బలిపుష్టికామో దదామి ।
మయి పుష్టిం పుష్టి పతిర్దదాతు । ఓం ఆచణ్డాలపతిర్దదాతు । ఆచణ్డాల పతితవాయసేభ్యః ॥2॥

ఓం (స్వాహా) పజాపతికి స్వాహా. ఓం సోమునికి స్వాహా. ఓం బృహస్పతికి స్వాహా. ఓం అగ్నికి, సోమునకు స్వాహా. ఓం ఇంద్రునికి మరియు అగ్నికి స్వాహా. ఓం భూమికి, ఆకాశమునకు స్వాహా. ఓం ఇంద్రునికి స్వాహా ఓం దేవతలందరికి స్వాహా. ఓం బ్రాహ్మణునికి (బ్రహ్మన్) స్వాహా. ఓం నీటికి స్వాహా. ఓం ఓషధులు, మొక్కలకు స్వాహా. ఓం గ్రహములకు, దేవతలకు, ఇంద్రునికి, ఇంద్రుని యొక్క పరివారమునకు, యమునికి, యముని పరివారమునకు, సమస్తభూతములకు, వసుధాపితరులకు మరియు ఈ భూమణ్డలం మధ్యభాగమున ఎవరికి పోషణ అవసరమో వారికందరికి తర్పణములను ఇస్తాను. పుష్టిపతి నాకు పుష్టినిచ్చు గాక! చండాలురకు మరియు కాకులకు కూడా అన్నియు ఒసగుగాక!

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే ధర్మశాస్త్రం నామ అష్టాధిక ద్విశతతమోఽధ్యాయః ॥208॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ధర్మశాస్త్రం అనే పేరుగల రెండువందల ఎనిమిదవ అధ్యాయం సమాప్తం.

నవాధిక ద్విశతతమోఽధ్యాయః - రెండు వందల తొమ్మిదవ అధ్యాయం

ధర్మశాస్త్రమ్ - ధర్మశాస్త్రం

బ్రహ్మోవాచ - బ్రహ్మ పలికాడు.

అథ సన్ధ్యావిధిం వక్ష్యే ద్విజాతీనాం సమాసతః ।
అపవిత్రః పవిత్రో వా సర్వావస్థాంగతోఽపి వా ॥
యః స్మరేత్పుణ్డరీకాక్షం సబాహ్యాభ్యన్తరః శుచిః ॥1॥

బ్రాహ్మణునికి సంధ్యావందనం చేయు పద్ధతిని నేను ఇపుడు వివరిస్తాను. సంక్షిప్తంగా తెలుపుతాను. ఒక వ్యక్తి పరిశుద్ధంగా వున్నా లేక అపరిశుద్ధంగా వున్నా అతడు ఏ అవస్థ (స్థితిలో) వున్నా పుండరీకాక్షుని (విష్ణువును) స్మరించినట్లైతే అతడు లోపల, బయట కూడా శుచి అవుతాడు. (మనస్సునందు శరీరమునందు శుచి అవుతాడు)

ఓం గాయత్రీచ్ఛన్దో విశ్వామిత్ర ఋషిస్త్రిపాత్సముద్రాః కుక్షిశ్చన్ద్రాదిత్యౌ లోచనౌ ।
అగ్నిముఖం విష్ణుర్హృదయం బ్రహ్మరుద్ర శిరో రుద్రశ్శిఖా ఉపనయనే వినియోగః ।
ఓం భూః ఫాలే భువః జానుని, స్వః హృదయే మహః శిరసి జనః శిఖాయాం తపః కణ్ఠే సత్యం లలాటే ।
ఓం హృదయాయ నమః । ఓం భూః శిరసే స్వాహా ।
ఓం భువః శిఖాయై వౌషట్ స్వః కవచాయ, హుం ఓం భూర్భువః స్వః అస్త్రాయ ఫట్ ॥2॥

ఓం భూః ఓం భువః ఓం స్వః ఓం మహః ఓం జనః ఓం తపః ఓం సత్యం తతస్త్రిపదా ।
ఆపో జ్యోతీ రసోఽమృతం బ్రహ్మ భూర్భువః స్వరోం ఓం సూర్యశ్చేత్యాది ఆపః పునన్త్విత్యాది ।
అగ్నిశ్చేత్యాది ॥3॥

ఓం ఆయాతు వరదా దేవీ పూర్వాహ్ణే శ్వేతరూపిణీ ।
మాహేశ్వరీ చ గాయత్రీ శుక్లవస్త్రాదిమణ్డితా ॥
వృషస్కన్ధ సమారూఢా త్రిశూల వరధారిణీ ॥4॥

ఆయాతు వరదా దేవీ మధ్యాహ్నే కృష్ణరూపిణీ ।
అతసీకుసుమప్రఖ్యా వైష్ణవీ గరుడాసనా ॥
పీతవస్త్రా శఙ్ఖచక్ర గదా పద్మ సమన్వితా ॥5॥

శ్వేతవర్ణా సముద్దిష్టా రవిమణ్డలసంస్థితా ।
శ్వేతపద్మాసనాసీనా శ్వేతపుష్పోపశోభితా ॥
ఆయాతు వరదా దేవీ అపరాహ్ణే సరస్వతీ ॥6॥

ఓం ఛందస్సు గాయత్రి. ఋషి విశ్వామిత్రుడు. దీనికి మూడు పాదములు. దీని వునికి (ఉదరం, పొట్ట) సముద్రం, సూర్యచంద్రులు కళ్ళు. అగ్ని దేవికి నోరు, విష్ణువు హృదయం, బ్రహ్మ శిరస్సు, రుద్రుడు శిఖ, దీని

ఉపయోగం. పవిత్రమైన యజ్ఞోపవీతమును ప్రతిష్ఠించుట, ఓం భూః పాదమునకు న్యాసం (ఉంచుట), భువః మోకాళ్ళు, స్వాహా శిరస్సునందు, జనః శిఖయందు, తపః గొంతునందు, సత్యం నుదుటయందు న్యాసం చేయాలి. ఓం హృదయమునకు నమస్కారం. ఓం భూః స్వాహా శిరస్సుకు నమస్కారం. ఓం భువః వౌషట్ శిఖకు నమస్కారము. ఓం స్వాహా హుం కవచమునకు నమస్కారం. ఓం భూర్భువస్వః స్వాహా ఫట్ అస్త్రమునకు నమస్కారం. ఓం భూః ఓం భువః ఓం స్వః ఓం మహః ఓం తపః ఓం సత్యం తరువాత మూడు పాదములున్న గాయత్రీ మన్త్రమును 'ఆపో జ్యోతిరసోఽమృతం బ్రహ్మ భూర్భువస్వః' అటు తరువాత 'సూర్యస్య' అనంతరమును ఉదయమున, "అగ్నిశ్చ" అను మన్త్రమును సాయంకాలమునందు "ఆపః పునాతు" అను మంత్రమును మధ్యాహ్నమునందు జపించాలి. ఓం వరములనిచ్చు ఓ దేవీ! నీవు పూర్వాహ్ణమునందు బ్రహ్మదేవతవు. సంధ్యాసమయమున రక్తవస్త్రములు ధరించిన గాయత్రీ దేవివి. శ్రేష్ఠమైన హంసను అధిష్ఠించిన ఓ దేవీ! మెట్టతామరయందున్నదానా! కమణ్డలమును ధరించిన శాంతస్వరూపిణీ! అక్షమాలను (జపములను) ధరించినదానా! వరములను ప్రసాదించు ఓ దేవీ! మధ్యాహ్నకాలమున శ్వేతరూపిణిగా విచ్చేయుము. వరములనిచ్చు ఓ దేవీ! నీవు ఉదయమున తెల్లనిరంగు వస్త్రములను ధరిస్తావు. నీవు గాయత్రీమాతవు, తెల్లని వస్త్రమును ధరిస్తావు. నీవు ఎద్దు యొక్క భుజము మీద కూర్చొని వుంటావు. నీవు త్రిశూలమును ధరిస్తావు. మధ్యాహ్నం నల్లని దుస్తులు ధరించి గాయత్రీమాతగా వస్తున్నావు. గరుడుని మీద కూర్చొని అతసీపుష్పము పసుపుబట్టలు ధరించి శంఖం, చక్రం, గద, పద్మమును పట్టుకొని వుంటావు. సూర్యమండలమున ఆమె తెల్లనిరంగులో వుంటుంది. తెల్లని పద్మంలో ఆమె తెల్లనిపువ్వులతో అలంకరింపబడి వుంటుంది. ఆమె సరస్వతీ, గాయత్రి రూపంలో వుండి వరములిచ్చుచు ఇక్కడకు విచ్చేయు గాక!

ఓం ఆపో హిష్ఠా మయో భువస్తాన ఊర్జే దధాతన । మహేరణాయ చక్షసే । ఓం యో వః శివతమో రసః । తస్య భాజయతే హ నః । ఉశతీరివ మాతరః । ఓం తస్మా అరఙ్గమామ వో యస్య క్షయాయ జిన్వథ । ఆపో జన యథా చనః । ఓం సుమిత్రియాన ఆప ఓషధయః సన్తు ఓం దుర్మిత్రియాస్తస్మై సన్తు యోఽస్మాన్ ద్వేష్టి యఞ్చ వయం ద్విష్మః। ఓం ద్రుపదాదివ ముముచానః స్విన్నః స్నాతో మలాదివ । పూతం పవిత్రేణేవాజ్యమాపః శున్ధన్తు మైనసః । ఓం ఋతం చ సత్యం చాభీద్ధాత్తపసోద్ధ అధ్యజాయత । తతో రాత్ర్యజాయత । తతః సముద్రోఽర్ణవః సముద్రాదర్ణవాదధి సంవత్సరో అజాయత । అహోరాత్రాణి విదధద్విశ్వస్య మిషతో వశీ । సూర్యాచన్ద్రమసౌ దాతా యథా పూర్వమకల్పయత్ । దివఞ్చ పృథివీం చాన్తరిక్షమథో స్వః ॥ 7॥

'ఓం ఆపోహిష్ఠా' మొదలైనవి 'ఓం తస్మా అరంగ మామ' 'అహెూ' మొదలైనవి, 'ఓం సుమిత్రియాన' మొదలైనవి ఓం 'ద్రుపదాదివ' మొదలైనవి, 'ఓ ఋతఞ్చ సత్యఞ్చ' మొదలైనవి ఈ మంత్రములన్నింటిని మరల మరల జపించాలి.

ఓం గాయత్ర్యా విశ్వామిత్ర ఋషిః గ్రాయత్రీ ఛన్దః సవితా దేవతా జపే వినియోగః । ఓం చిత్రం దేవానా ముదగాదనీకం చక్షుర్మిత్రస్య వరుణస్యాగ్నేర్వా ఆపో ధ్యావా పృథివీఞ్చాన్తరిక్షం సూర్యాత్మా జగతస్తస్థుషశ్చ । ఓం తచ్చక్షుర్దేవహితం పురస్తాచ్ఛుక్రముచ్చరత్ । పశ్యేమ శరదః శతమ్ జీవేమ శరదః శతమ్ శృణుయామ శరదః

శతమ్ । ఓం విశ్వతశ్చక్షురుత విశ్వతోముఖం విశ్వతః సంబాహుభ్యాం ధమతి సంపతత్రైర్ద్యావా భూమిం జనయన్ దేవ ఏకః । దేవానాం భువిదో నాజ్ఞ విద్వానాద్భమిత మనసస్పత ఇవ దేవ యజ్ఞం స్వాహా వా త్రేధా జపేత్ ॥8॥

తరువాత ఈ మన్త్రములను జపించాలి. ఓం గాయత్రీ మంత్రమునకు ఋషి విశ్వామిత్రుడు, గాయత్రి ఛందస్సు. సావిత్రి దేవత, 'ఓం ఉదుత్యం' మొదలైనవి జపమునందు వినియోగించాలి. "ఓం చిత్రం దేవానాం" మొదలైనవి "ఓం త చక్షు" మొదలైనవి "విశ్వతః చక్షు" మొదలగు మన్త్రములను జపించాలి.

ఉత్తరే శిఖరే జాతే (జాతా) భూమ్యాం పర్వతసానుని ।
బ్రహ్మణా సమనుజ్ఞాతా గచ్ఛ దేవి! యథా సుఖమ్ ॥9॥

భూమండలమునందలి పర్వతశిఖరంపై పుట్టి, బ్రహ్మచే అనుజ్ఞ ఇవ్వబడిన దానివై ఓ తల్లీ! ఓ దేవతా! నీ వీలును బట్టి వెడలుము.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే ధర్మశాస్త్రం నామ నవాధిక ద్విశతతమోఽధ్యాయః ॥209॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ధర్మశాస్త్రం అనే పేరుగల రెండువందలతొమ్మిదవ అధ్యాయం సమాప్తం.



దశాధిక ద్విశతతమోఽధ్యాయః - రెండువందలపదవ అధ్యాయం

ధర్మశాస్త్రమ్ - ధర్మశాస్త్రం

బ్రహ్మోవాచ - బ్రహ్మ పలికాడు.

వ్యాస! శ్రాద్ధమహం వక్ష్యే భుక్తిముక్తిప్రదం నృణామ్ ।
పూర్వం నిమన్త్రయేద్విప్రాన్విశేషాద్ బ్రహ్మచారిణః ॥1॥

ఓ వ్యాసా! నేను శ్రాద్ధం ఎలా పెట్టాలో విశదీకరిస్తాను. శ్రాద్ధం పెట్టుటవలన ప్రాపంచిక సుఖములు మరియు మోక్షం లభిస్తాయి. శ్రాద్ధం పెట్టు వ్యక్తి ముఖ్యంగా బ్రాహ్మణులను ఆహ్వానించాలి. ఆ బ్రాహ్మణులు బ్రహ్మచారులు అయి వుండాలి. వేదవిద్యార్థులు అయి వుండాలి. వివాహం కాని విద్యార్థులు అయి వుండాలి.

ప్రదక్షిణోపవీతేన దేవాన్వామోపవీతినా ।
పితౄన్నిమన్త్రయేత్పాదౌ తతో సంయోగమన్త్రతః ॥2॥

దేవతలను పూజించేటపుడు పవిత్రమైన యజ్ఞోపవీతం యథాస్థానంలో వుండాలి. పితృదేవతలను పూజించేటపుడు 'పాచీనావీతి' స్థానంలో (కుడిభుజం మీద ఎడమ చేతి క్రిందికి వచ్చునట్లు) వుండాలి. పాదములకు పూజ చేసేటపుడు 'సంయోగ' మంత్రమును జపించాలి.

ఓం ఆగతం భవద్భిరితి ప్రశ్నః । ఓం సుస్వాగతమితి తైరుక్తం ఓం విశ్వేభ్యో దేవేభ్య ఏతత్పాదోదకమర్ఘ్యం స్వాహా । ఇతి దేవబ్రాహ్మణపాదయోర్దేవతీర్థేనాభుగ్నకుశసహితజలదానమ్ ॥3॥

ఇంటి యజమాని అడుగుతాడు - ఓం మీరందరు వచ్చారా? అపుడు వారి సమాధానం - ఓం మంచిది మేమందరం వచ్చాం. అపుడు యజమాని ఓం విశ్వేదేవులారా! (దేవతలందరూ) ఇచ్చట అర్ఘ్యం సిద్ధంగా వున్నది "స్వాహా" పూర్వకంగా అనుగ్రహింపుము. దర్భగడ్డిని ముడి వేసి, పవిత్రదేవతలయిన బ్రాహ్మణుల యొక్క పాదములపై విశ్వేదేవతల స్థానంలో వున్నవారికి నీరు విడవాలి.

తతో దక్షిణాభిముఖేన వామోపవీతేన అముక గోత్రేభ్యః అస్మత్పితృపితామహేభ్యో యథా నామ శర్మభ్య ఏతత్పాదోదకమర్ఘ్యం స్వధేతి పిత్రాది బ్రాహ్మణపాదయోః పితృతీర్థేన ఆభుగ్నం కుశకుసుమసహితజలదానమ్ ॥4॥

ఇంటి యజమాని దక్షిణముఖంగా వుండాలి. వ్యతిరేకదిశలో యజ్ఞోపవేశమును ధరించి, తను ఎవరికి శ్రాద్ధం పెట్టుచున్నాడో అతని యొక్క పేరు గోత్రమును చెప్పుతూ "ఇచ్చట మీకు అర్ఘ్యమును స్వధాపూర్వకంగా పాదములపై వదలుతున్నాను". అని వంచిన దర్భగడ్డి ద్వారా పువ్వులు మొదలగువానితో ఆ స్థానంలో వున్న బ్రాహ్మణుని పాదములపై విడవాలి.

ఏవం మాతామహాదిభ్యః ఏతత్ ఆచమనీయం స్వాహా స్వధేతి
బ్రాహ్మణహస్తే ఏష వోఽర్ఘ్యం ఇతి బ్రాహ్మణహస్తే పుష్పదానమ్ ॥5॥

పై విధంగానే మాతామహులకు ఇతరులకు అర్ఘ్యం ఇవ్వాలి. ఇచ్చట ఆచమనీయమైన తీర్థం (నీరు) స్వాహా స్వధాపూర్వకంగా ఇస్తున్నానని చెప్తూ బ్రాహ్మణుని చేతిలో పోయాలి. 'ఇదిగో అర్ఘ్యం' అని చెప్తూ బ్రాహ్మణుని చేతిలో పువ్వును ఉంచాలి.

ఓం సిద్ధమిదమాసనం ఇహ సిద్ధ మిత్యభిజ్ఞాతః ఓం భూః ఓం భువః ఓం స్వః ఓం మహః ఓం జనః ఓం తపః ఓం సత్యం సప్తవ్యాహృతిభిః పూర్వముఖ దేవబ్రాహ్మణోపవేశనమ్ । ఉత్తరదిఙ్ముఖ పితృబ్రాహ్మణోపవేశనమ్ । ఓం దేవతాభ్యః పితృభ్యశ్చ మహాయోగిభ్య ఏవ చ । నమః స్వధాయై స్వాహాయై నిత్యమేవ భవన్తు తే । ఇతి త్రిర్జపేత్ ॥6॥

ఓం అద్యాస్మిన్దేశే అముక మాసే అముక గతే సవితరి అముక తిథౌ అముక గోత్రాణామస్మత్పితృపితా మహప్రపితామహానాం యథా నామ శర్మణాం విశ్వేదేవపూర్వకం శ్రాద్ధం కరిష్యే । ఓం విశ్వేభ్యో దేవేభ్యో స్వాహా । ఓం విశ్వేదేవానావాహయిష్యే ఆవాయయేత్యుక్తే ఓం విశ్వేదేవాః స ఆగత శృణుతామ ఇమం హవం ఇదం బర్హి నిషీదత । ఓం విశ్వేదేవాః శృణుతేమం హవం యేమే అన్తరిక్షేయ ఉపపద్య విష్ట్యాఅగ్నిజిహ్వా ఉత వా యజత్రా । ఆసాద్యాస్మిన్బర్హిషి మాదయధ్వమ్ । ఓం ఓషధయః సమమదన్తః సోమేన సహ రాజ్ఞా యస్మై కృణోతి బ్రాహ్మణస్తం రాజానం పారయామసి । ఓం ఆగచ్ఛన్తు మహాభాగా విశ్వేదేవాః మహాబలాః । యే యత్ర విహితాః శ్రాద్ధే సావధానా భవన్తు మే । ఓం అపహతాసురా రక్షాంసి వేదిషద । ఇతి త్రిభిర్యవవికిరణమ్ ॥7॥

అపుడు యజమాని ఆయా ప్రదేశములందు, ఆయా నెలలందు, సూర్యుడు ఆయా స్థానములందున్నప్పుడు, ఆయా తిథులలో తన తండ్రికి అమావాస్యనాడు శ్రాద్ధం పెట్టవలెనని (విశ్వేదేవశ్రాద్ధమును) తయారయినపుడు తన తాతగారికి, ముత్తాతగారికి ఆయా గోత్రములతో ఆయా పేర్లతో శ్రాద్ధమును పెట్టాలి.

బ్రాహ్మణులను మీ ఆసనం సిద్ధంగా వున్నదా? అని అడిగితే వారు 'అవును' సిద్ధంగా వున్నదని చెబుతారు. అప్పుడు తను ఓం భూః, ఓం భువః ఓం స్వః, ఓం మహః, ఓం జనః, ఓం తపః, ఓం సత్యం అని ఈ ఏడు వ్యాహృతులను జపిస్తాడు. ఈ విధంగా అతడు ఆ బ్రాహ్మణుని దేవతగా భావిస్తూ తూర్పుముఖంగా కూర్చొండబెడతాడు. వేరొక బ్రాహ్మణుని పితృదేవతగా భావించి ఉత్తరముఖంగా కూర్చుండబెట్టాలి. మీకు నమస్సులు మీకు నమస్సులు, దేవతలందరకు ఎల్లప్పుడు నమస్కారములు. గొప్ప యోగశక్తి కలిగిన పితృదేవతలకు నమస్కారములు. స్వధా, స్వాహాలకు నమస్కారములు అని బ్రాహ్మణుల చుట్టూ ప్రదక్షిణ చేయాలి. ఈ విధంగా మూడు సార్లు జపించాలి. మరల సంకల్పం చెప్పి ఓం స్వాహా ఓ విశ్వేదేవులారా! నేను విశ్వేదేవులను ప్రార్థిస్తాను. వారు ప్రార్థించుటకు 'ఓం విశ్వేదేవాః శృణుతే మామ్' అను మన్త్రమును మరల జపించాలి. "రాజానాం పారయామసి" వరకు జపించాలి. "శక్తివంతమైన ఉదారులైన విశ్వేదేవులారా విచ్చేయండి" అని ప్రార్థించాలి. ఈ శ్రాద్ధమును పెట్టువారు చాలా జాగ్రత్తగా వుండాలి. ఓం ఈ వేదిక నుండి అసురులను రాక్షసులను పారద్రోలుగాక! తరువాత అతడు యవ ధాన్యమును (బార్లీ) మూడు సార్లు వెదజల్లాలి.

ఓం పాత్రమహం కరిష్యే ఓం కురుష్వేతి అనుజ్ఞాతః । సాగ్రకుశపత్రద్వయం ప్రాదేశప్రమాణం కృత్వా ఓం పవిత్రే స్థో వైష్ణవ్యో అనేన కుశాన్తరేణ ఛిత్వా ఓం విష్ణుర్మనసా పూతేస్థ ఇత్యభ్యుక్ష్య కుశాన్తరేణ త్రివృతం కృత్వా పాత్రే పవిత్రనిషేవణమ్ ॥8॥

యజమాని అపుడు 'ఓం నేను పాత్రను సిద్ధం చేస్తున్నాను' అని చెబుతాడు. "చేయుము" అని వారు అనుజ్ఞ ఇస్తారు. యజమాని దర్భగడ్డిని తీసికొని ముడివేసి త్రివృత్ ఆకారంగా చేసి, పవిత్రంగా చేసి "పవిత్రే స్థో వైష్ణవ్యాయౌ" మరియు "ఓం విష్ణుర్మనసా పూతే స్థః" అను మన్త్రములను జపిస్తూ ఆ పవిత్రమును ఆ పాత్రలో వుంచాలి. 'ఓం పాత్రమహం కరిష్యే' అని బ్రాహ్మణుల వైపు చూపి అనంతరం వారి అనుజ్ఞను పొందాలి. వారు కురుష్వ అనగానే దర్భల యొక్క రెండు కొసలను తీసికోవాలి. శ్రాద్ధం చేయువాని బొటన వ్రేలు చూపుడు వ్రేలు మధ్య భాగమును సాగదీసినపుడు ఎంత వుండునో అంతదర్భల పొడవు వుండాలి. ఆ పొడవును శ్రాద్ధపరిభాషలో ప్రాదేశమని అంటారు. ఓం పవిత్రేస్థో అను మంత్రంతో ఒక దర్భలో వేరొక దర్భను త్రుంచాలి. "ఓం విష్ణు ర్మనసా పూతే స్థ" ఆ దర్భల పై నీరు చల్లి, మరో దర్భను కలిపి అర్ఘ్యపాత్రలో వుంచాలి.

ఓం శనో దేవీరభిష్ట ఆపో భవంతు పీతయే ।
శంనో భిస్రవన్తుర ఇతి పాత్రే జలదానమ్ ॥

ఓం యవోऽసి యవ యాస్మాద్వేషో యపరాతీరితి యవదానమ్ ।
గన్ధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీమ్ ॥

ఈశ్వరీం సర్వభూతానాం తా (త్వా) మిహోపాహ్వయే శ్రియమితి గన్ధదానమ్ ।
ఓం యా దివ్యా ఆపః పయసా సంబభూవుః యా అంతరిక్ష ఉత పార్థివీర్యాః ॥

హిరణ్యవర్ణా యజ్ఞియాస్తాన ఆపః శివాః సంస్యోనా సుహవా భవన్తు । ఓం ఏషోऽర్ఘో నమ ఇతి బ్రాహ్మణహస్తే జలం దత్వానేనైవ పాత్రేణ పవిత్రగ్రహణం కృత్వా సంస్రవం పవిత్రం చ బ్రాహ్మణపార్శ్వే దద్యాత్ ।

తతః ప్రథమపాత్రే సంస్రవజలం సంస్థాప్య కుశోపరి ఊర్ధ్వముఖం స్థాపనం కుర్యాత్తదుపరి కుశదానమ్ ॥9॥

"శన్నో దేవః" అను మన్త్రమును జపిస్తూ అర్ఘ్యపాత్రలో నీరు పోయాలి. 'ఓం యవోऽసి' అను మంత్రములను జపిస్తూ యవధాన్యమును పాత్రలో వుంచాలి. 'గంధద్వారాన్' మొదలుగా గల మంత్రములను జపిస్తూ గంధం మొదలగు సువాసన ద్రవ్యములను వేయాలి. 'ఓం యా దివ్యా ఆప' మొదలగు మంత్రములను జపిస్తూ బ్రాహ్మణునికి తీర్థమునిచ్చి సంశ్రవమును, పవిత్రమును బ్రాహ్మణుని దగ్గర వుంచాలి. తరువాత సంశ్రవ తీర్థమును మొదటి పాత్రలో పోసి, ఆ పాత్రను దర్భగడ్డి పై వుంచాలి. తలక్రిందులుగా చేసి వుంచాలి మరియు పాత్రపైన కూడా ఒక దర్భను వుంచాలి.

విశ్వేభ్యో దేవేభ్య ఏతాని గన్ధపుష్ప ధూపదీప వాసోయుగ యజ్ఞోపవీతాని నమః । గన్ధాది దానమచ్ఛిద్రమస్తు । అస్త్వితి బ్రాహ్మణ ప్రతివచనమ్ ॥10॥

ఇచ్చుట గంధం, పుష్పములు, అగరుబత్తులు, దీపం, ఒకజత బట్టలు మరియు విశ్వేదేవతలకు యజ్ఞోపవీతం నమస్కారం, సిద్ధంగా వున్నవి. ఈ గంధము మొదలగునవి చెదిరిపోవు గాక! బ్రాహ్మణులు 'అట్లే అగు గాక!' అంటారు.

తతః పితృపితామహప్రపితామహానాం మాతామహప్రమాతామహ వృద్ధప్రమాతామహానాం శ్రాద్ధమహం కరిష్యే ఇతి అనుజ్ఞావచనం, కురుష్వేతి బ్రాహ్మణైరుక్తే ఓం దేవతాభ్యః పితృభ్యశ్చ ఇతి త్రిర్జపేత్ ॥11॥

నేను పితరుల యొక్క పితామహుల యొక్క ప్రపితామహుల యొక్క మాతామహులు, ప్రమాతామహుల యొక్క వృద్ధప్రమాతామహానాం శ్రాద్ధమును పెట్టుటకు అనుజ్ఞ ఇవ్వండి అని అడుగగా బ్రాహ్మణులు 'అనుజ్ఞ ఇచ్చాము చేయుము', అనగా ఆ కర్త "ఓం దేవతాభ్యః పితృభ్యశ్చ" అని మూడు సార్లు జపిస్తాడు.

ఓం అముక గోత్రేభ్యోఽస్మత్పితృపితామహేభ్యో యథా నామ శర్మభ్యః సపత్నీకేభ్య ఇదమాసనం స్వధా । ఇతి బ్రాహ్మణ వామే ఆసనదానమ్ । ఓం పితౄనావాహయిష్యే । ఓం ఆవాహయేత్యుక్తే ఓం ఉశన్తస్త్వా నిధీమహ్యుశన్తః సమిధీమహి ఉశన్తు శత ఆవహ పితౄన్ హవిషే అత్తవే । ఓం ఆయాన్తు నః పితరః సౌమ్యాసో అగ్నిష్వాత్తా పథిభిర్దేవ యానైః । అస్మిన్యజ్ఞే స్వధయా సదన్తోఽధిబ్రువన్తు తే అవన్త్వస్మానిత్యావహనమ్ । ఓం అపహతా అసురా రక్షాంసి వేదిషదః । ఇతి తిలవికిరణమ్ । ఓం తిలోఽసి సోమదైవత్యో గోషవో దేవనిర్మితః । ప్రత్నవద్భిః పృక్తః స్వధయా పితౄన్లో కాన్ప్రీణాహి నః స్వాహా । ఇతి తిలదానమ్ ॥12॥

ఇదిగో నా పితరుల యొక్క స్థానం, పితామహులు మొదలగు వారికి స్థానం. వారి వారి పేర్లు వారి వారి భార్యలతో కూడిన వారిని స్వధాపూర్వకంగా ఆహ్వానించాలి. ఆ విధంగా చెప్తూ వారి యొక్క ఆసనమును బ్రాహ్మణుని ఎడమ వైపున వుంచాలి. ఓం నేను పితరులను ఆహ్వానిస్తున్నాను. ఆ బ్రాహ్మణుడు "ఆహ్వానించుము" అని అనుజ్ఞనిస్తాడు. "ఓం ఆయాన్తు నః పితరః " అను మంత్రములను జపిస్తూ ఆహ్వానిస్తాడు. ఈ విధంగా ఆహ్వానించుట పూర్తి అవుతుంది. అటు తరువాత "ఓం అసురులు రాక్షసులు ఆ ప్రదేశము నుండి వెడలి పోవుదురుగాక!" అని తెలిపి నువ్వులను ఆ ప్రాంతమంతటను చల్లాలి. ఓం తిలోఽసి సోమదైవత్యో మొదలుగా గల మన్త్రములను జపించి, నువ్వులను బ్రాహ్మణుని చేతిలో వుంచాలి.

గన్ధపుష్పే హస్తాభ్యాం దత్త్వా పితృపాత్రముత్థాప్య యా దివ్యేతి పఠిత్వా అముక గోత్రాస్మత్పితః అముకదేవ శర్మన్ సపత్నీక ఏష తేఽర్ఘ్యః స్వధా । స్వపవిత్రం పాత్రం గృహీత్వా వామపార్శ్వే దక్షిణే కుశోపరి । ఓం పితృభ్యః స్థానమసీత్యధోముఖపాత్రస్థాపనమ్ ॥13॥

బ్రాహ్మణునికి గంధపుష్పములను ఇచ్చిన తరువాత పితృపాత్రను తీసికొని, 'యా దివ్యా' మొదలగు ఓం మన్త్రములను జపిస్తూ నా యొక్క పితరులు ఆయా గోత్రములు ఆయా నామములు కలిగినవారు వారి వారి భార్యలతో కలిసి వచ్చిన వారికి స్వధాపూర్వకంగా అర్ఘ్యమును ఇస్తున్నాను. పవిత్రంతో కూడిన పాత్రను దర్భగడ్డి మీద బ్రాహ్మణునికి ఎడమ వైపున వుంచాలి. "ఓం పితృభ్యః స్థానమసి" అను మన్త్రమును జపిస్తూ, అతడు ఆ పాత్రను తల క్రిందులుగా బోర్లిస్తాడు.

ఓం శుద్ధ్యన్తాం లోకాః పితృసదనాః పితృసదనమపి । అధోముఖపాత్రస్పర్శనమ్ । తతో ఘృతాక్తమన్నం గృహీత్వా దక్షిణోపవీతీ పితృబ్రాహ్మణమ్ । ఓం అగ్నౌ కరణమహం కరిష్యే । ఓం కురుష్వేతి తేనోక్తే ఓం అగ్నయే

కవ్యవాహనాయ స్వాహా। ఆహుతి ద్వయం దేవబ్రాహ్మణహస్తే దత్త్వా అవశిష్టాన్నం పిణ్డార్థం స్థాపయిత్వా అపరమర్థం పిత్రాది పాత్రే మాతామహాది పాత్రే చ నిక్షిపేత్ ॥14॥

ఓం పితరులు చేరిన లోకములు పునీతమగు గాక।

మీరు పితరులకు స్థానములు అని చెబుతూ తలక్రిందులుగా వున్న పాత్రను తాకాలి. మీరు నేతిలో నానిన అన్నం ముద్ద అయివున్నారు. అతడు పితృస్థానంలో వున్న బ్రాహ్మణుని అయ్యా! నేను దీనిని అగ్ని వద్ద వుంచవచ్చునా? అని అడిగినపుడు అతడు "వుంచుము" అంటాడు. "ఓం స్వాహా అగ్నయే" కవ్యవాహనునకు చూపి, రెండు చుక్కలు నెయ్యిని దేవబ్రాహ్మణుల చేతిలో వుంచి అన్నం ముద్దలోని ఒక భాగమును అతని చేతిలో వుంచాలి. ఒక భాగమును పిండమును తయారుచేయుటకు వుంచాలి. మిగిలినది పితరుల యొక్క పాత్రలో వుంచాలి. పితామహులు, మాతామహుల యొక్క పాత్రలో వుంచాలి.

పాత్రముద్రాది నిధాయ కుశం దత్త్వా అధోముఖాభ్యాం పాణిభ్యాం పాత్రం గృహీత్వా।
ఓం పృథివీ తే పాత్రం ద్యౌః పిధానం బ్రాహ్మణస్య ముఖే అమృతే అమృతం జుహోమి స్వాహా పాత్రాభిమన్త్రణమ్।
ఇదం విష్ణుర్విచక్రమే త్రేధా నిదధే పదం సమూఢమస్య పాంశులే।
విష్ణో హవ్యం రక్షస్వ ఇత్యన్నమధ్యే అధోముఖ ద్విజాఙ్గుష్ఠనివేశనమ్ ॥15॥

అతడు ఆ పాత్రను దర్భగడ్డిలో కప్పి తన రెండు చేతులతో పైకి ఎత్తి తిరగబెట్టాలి. "ఓం పృథివీ తే పాత్రమ్" మొదలగు మన్త్రములను జపిస్తూ ఆ పాత్రను పూజిస్తాడు. "ఇదం విష్ణు" మొదలుగా గల మంత్రములను జపిస్తూ బ్రాహ్మణుని యొక్క బొటన వ్రేలును అధోముఖంగా (క్రిందుగా) అన్నమునందు ఉంచాలి.

అపహతేతి త్రిర్యవవికిరణమ్।
ఓం నిహన్మి సర్వం యదమేధ్యవద్భవేద్హతాశ్చ సర్వేఽసుర దానవాః మయా।
రక్షాంసి యక్షాః సపిశాచ సఙ్ఘాహతా మయా యాతుధానాశ్చ సర్వే ఇతి సిద్ధార్థ వికిరణమ్ ॥16॥

"అపహతేతి" అను మంత్రమును జపిస్తూ, మూడుసార్లు యవధాన్యమును వెదజల్లాలి. "ఓం నిహన్మి" మొదలగు మంత్రమును జపిస్తూ తనకు తోచిన చిల్లర డబ్బులను వెదజల్లాలి.

తతో మధువిలోచన సంజ్ఞకేభ్యో దేవేభ్యః ఏతదన్నం సఘృత సపానీయం సవ్యఞ్జనం స్వాహేతి వారి కుశా ద్యైరనుసంకల్పనమ్। ఓం అన్నమిదమచ్ఛిద్రమస్తు ఓం సఙ్కల్పసిద్ధిరస్తు ॥17॥

ఓం స్వాహా ఇచ్చట నేతితో కూడిన అన్నం, ఊరగాయలు త్రాగుటకు మంచినీరు "మధువిలోచనలు" అను పిలువబడు దేవతలకు ఉంచబడ్డాయి. నీరు దర్భను వుంచి పై విధంగా ధ్యానించాలి. ఓం ఈ అన్నం అపరిశు భ్రమగుకుండు గాక! సంకల్పం సిద్ధించు గాక (అనుకొన్నది జరుగు గాక!)

తతో విపరీతోపవీతేన సవ్యఞ్జనం సఘృతమన్నం పిత్రాది బ్రాహ్మణపాత్రే నిధాయ తదుపరి భూమి సంలగ్నకుశం దత్త్వా। ఓం పృథివీ తే పాత్రం ఇతి మన్త్రేణ ఉత్తానాభ్యాం పాత్రం గృహీత్వా ఓం ఇదం విష్ణోరిత్యన్నోపరి

ఉత్తానం ద్విజాఙ్గుష్ఠం నివేశయేత్ । ఓం అపహతేతి తిలవికిరణమ్ । భూమిపాతతౌ వామజానుః అముక గోత్రేభ్యః అస్మత్పితృపితామహేభ్యః సపత్నీకేభ్యః ఏతదన్నం సఘృతం సపానీయం సవ్యఞ్జనం ప్రతిషిద్ధవర్జితం స్వధా। అన్నం సఙ్కల్ప్య ఓం ఊర్జం వహన్తీరమృతం ఘృతం పయః కీలాలం పరిస్నుతం స్వధాస్థ తర్పయత మే పితరమ్ । దక్షిణాభిముఖవారిధారా త్యాగః ॥18॥

వ్యతిరేకదిశలో యజ్ఞోపవీతమును మార్చుకొని, అతడు ఆహారపదార్థములను నంజుకొనుట. ఉపయోగపడు ఇతర పదార్థములను నెయ్యి మొదలగు వాటిని ఒక పాత్రలో వుంచి, పితృబ్రాహ్మణుని ముందర దర్భగడ్డిలో సగం కప్పి సగం దర్భలు నేలపై వుంచాలి. తరువాత తన అరచేతులతో ఆ పాత్రను పైకెత్తి వెల్లక్రిందుగా వున్న పాత్రను పైకెత్తి, 'ఓం పృథివీ' మొదలగు మంత్రములను జపించాలి. 'ఇదం విష్ణోః' అను మంత్రములను జపించి బ్రాహ్మణుని యొక్క బొటన వ్రేలును బోర్లించిన పాత్రపై వుంచి మరియు ఆహారపదార్థములపై వుంచాలి. తరువాత 'అపహత' మొదలగు మంత్రములను చదివి, నువ్వులను వెదజల్లాలి. తరువాత ఎడమమోకాలు మీద వంగి, మోకాలు మీద నిలబడి, నమస్కరించాలి. ఇదిగో ఇక్కడ ఆహారపదార్థములు, ఇతర నంజుకొనెడి పదార్థములు మంచినీరు ఆహారము లేనిది మరియు నీరు నా యొక్క పితరులను పితామహులకు ప్రపితామహులకు అట్లే మాతామహులు, ప్రమాతామహులు మొదలగు వారికి వారి వారి భార్యలకు ఆ యా గోత్రీకులకు స్వధా తెలుపుతున్నాను. అన్నమునకు సంకల్పం "ఓం ఊర్జం వహన్తి హి" మొదలుగా గల మంత్రముతో చెబుతున్నాను. దక్షిణాభిముఖంగా అతడు కొంత నీరును వదలుతాడు.

ఓం శ్రాద్ధమిదమచ్ఛిద్రమస్తు ఓం సఙ్కల్పసిద్ధిరస్తు ।
ఓం భూర్భువః స్వః ఇతి విసర్జయిత్వా ఓం మధువాతా । ఋతాయతే । మధుక్షరన్తి సిన్ధవః ।
మాధ్వీర్నః సన్త్వోషధీర్మధునక్త ముతోషసి మధుమత్ పార్థివం రజః మధు ద్యౌరస్తు నః పితా ।
మధుమాన్నో వనస్పతిః మధుమానస్తు సూర్యో మాధ్వీర్గావో భవన్తు నః ।
మధు మధు మధు ఇతి జపః ॥19॥

ఓం ఈ శ్రాద్ధం అపరిశుభ్రం కాకుండు గాక! ఓం నా యొక్క సంకల్పం సిద్ధించు గాక! ఓం భూః ఓం భువః ఓం స్వ అను మన్త్రమును తరువాత "ఓం మధువాతా" మొదలుగా గల మన్త్రమును జపించాలి.

యథా సుఖం వాగ్యతా జుషధ్వం ఇతి బ్రూయాత్ । భుక్తవత్సు సప్త వ్యాధాదికం పితృస్తోత్రం జపేత్ ॥

అపుడు యజమాని నిదానంగా భోజనము చేయండి, మాటలను అదుపులో పెట్టుకొని తినండి అని చెప్పాలి "సప్త వ్యాధయః" అను మొదలుగా గల పితృస్తోత్రమును జపించాలి.

సప్తవ్యాధాదశార్ణేషు మృగాః కాలఞ్జరే గిరౌ ।
చక్రవాకాః శరద్వీపే హంసాః సరసి మానసే ॥20॥

తేఽభిజాతాః కురుక్షేత్రే బ్రాహ్మణా వేదపారగాః ।
ప్రస్థితా దూరమధ్వానం యూయం తేభ్యోఽవసీదత ॥21॥

తతస్తృప్యస్వ దక్షిణాభిముఖో వామోపవీతీ తదుత్సృష్టాగ్రతః ॥

ఓం అగ్నిదగ్ధాశ్చ యే జీవా యేఽప్యదగ్ధాః కులే మమ ।
భూమౌ దత్తేన తృప్యన్తు తృప్తా యాన్తు పరాఙ్గతిమ్ ॥
ఇతి భూమౌ కుశోపరి సఘృతమన్నం జలప్లుతం వికిరేత్ ॥22॥

ఏడుగురు వేటగాండ్రు దాశార్ణభూములందున్నారు. కలఞ్జర పర్వతములలో లేళ్ళు వున్నాయి. శరద్వీపమునందు చక్రవాకపక్షులున్నాయి. మానససరోవరమునందు హంసలున్నాయి. వేదవిదుల వంశంలో పుట్టిన జ్ఞానులయిన బ్రాహ్మణులు కురుక్షేత్రంలో వున్నారు. మీరు దీర్ఘప్రయాణమున బయలుదేరినారు. వాటిని సేవించుట వలన (దర్శించుట వలన) మీరు బాగుగా అలసిపోయి వుండవచ్చు, తృప్తి చెందండి అని యజమాని చెప్పాలి. ఎడమభాగములపై వుంచిన యజ్ఞోపవీతంతో దక్షిణముఖంగా జపించాలి. యథావిధిగా దహనము చేయబడిన, దహనము చేయబడని నా యొక్క పితృదేవతలు నా కుటుంబములోనివారు నేను ఈ భూమి మీద ఇచ్చే పిండములను ఆరగించి, తృప్తి చెంది, ఊర్ధ్వలోకములను చేరుదురు గాక! ఈ విధంగా చెబుతూ నేతిలో ముంచిన అన్నమును నేలపై వున్న దర్భగడ్డిపై వుంచి నీటిని వదలాలి.

తతో బ్రాహ్మణక్రమేణ జలగణ్డూషం దత్త్వా పూర్వవత్సవ్యాహృతికాం గాయత్రీం మధువాతేత్యృచం జప్త్వా ఓం రుచితం భవద్భిరితి దేవబ్రాహ్మణ ప్రశ్నః, సురుచితమితి తేనోక్తే ఓం శేషమన్నమితి ప్రశ్నః ఇష్టైః సహ భోజనం పిత్రాది బ్రాహ్మణం వామోపవీతేన ఓం తృప్తాస్థ ఇతి ప్రశ్నః, ఓం తృప్తాః స్మ ఇతి తేనోక్తే భూమ్యభ్యుక్షణం మణ్డలచతుష్కోణం తిలవికిరణమ్ ॥23॥

తరువాత బ్రాహ్మణులకు ఆఖరిసారిగా పుక్కిలించుటకు నీరు ఈయాలి. తరువాత అతడు వ్యాహృతులతో గాయత్రీమన్త్రమును జపించాలి. అనంతరం "మధు వాతా" మొదలగు మన్త్రమును జపించాలి. తరువాత దేవబ్రాహ్మణుని "భోజనం రుచికరంగా ఉన్నదా" అని ఉన్నదని నేను అనుకొనుచున్నాను. అనగా ఆ దేవబ్రాహ్మణుడు "చాలా రుచిగా వున్నది" అని బదులు పలుకుతాడు. అప్పుడు యజమాని ఈ మిగిలిన ఆహారమును ఏమి చేయాలి? అని అడుగగా దేవబ్రాహ్మణుడు ఈ ఆహారమును నీవు, నీ కుటుంబసభ్యులు, దగ్గరి బంధువులు పంచుకొనండి (భుజించండి) తరువాత ఆ పితృబ్రాహ్మణుడు ఎడమ వైపునకు యజ్ఞోపవీతమును మార్చుకొని ఓం మీరు తృప్తిచెంది రనుకొంటాను" అని యజమాని అంటాడు. అప్పుడు అతడు బదులు పలుకుతాడు "ఓం మేము తృప్తి చెందాము". తరువాత నేల మీద నీరుజల్లి, ఒక గుండ్రని ఆకారమును మరియు ఒక చతురస్రాకారమును గీసి, నువ్వులను జల్లాలి.

ఓం అముక గోత్రేణ అస్మత్పితః అముక దేవశర్మన్ సపత్నీక ఏతత్తే పిణ్డాసనం స్వధా । ఇత్థం రేఖామధ్యే పితామహాయ సవ్యాహృతికాం గాయత్రీం మధువాతేతి త్రిర్జపన్ అన్నం సాజ్యం పిణ్డం కృత్వా కుశోపరి అముకగోత్ర అస్మత్పితః అముకదేవశర్మన్ సపత్నీక ఏష తే పిణ్డః స్వధా । ఇత్థం రేఖామధ్యే పితామహాయ తతః ప్రీయన్తామితి స్తరణ కుశేషు హస్తమార్జనం ప్రక్షాలిత పిణ్డోదకేన ఓం అముకగోత్ర అస్మత్పితః అముకశర్మన్ సపత్నీక! ఏతత్తే

జలమవనే నిక్ష్యయే చాత్ర వా మనుజాంశ్చ త్వమను తస్మై తే స్వధేతి పితృపిణ్డసేచనమ్ । పిణ్డపాత్రమధోముఖం కృత్వా బద్ధాఞ్జలిః ఓం పితర్మాదయధ్వం యథాభాగమావృషాయధ్వమితి జపేత్ ఆపః స్పృష్ట్వా వామేన పరావృత్య ఉదఙ్ముఖః ప్రాణాంస్త్రిః సంయమ్య షడ్భ్య ఋతుభ్యో నమ ఇతి జపః ॥24॥

ఈ గోత్రం, ఈ పేరుతో వున్న ఓ పితృదేవతలారా! భార్యలతో కలసి వున్న మీకు ఇక్కడ ఈ పిండం దగ్గర స్థానమును సిద్ధం చేశాను మరియు మీకు స్వధా అగు గాక! గీతకు మధ్య భాగంలో పితామహులకు పిండం సిద్ధము చేశాను. అని చెప్పి గాయత్రీ మంత్రమును వ్యాహృతులతో జపించి, మరియు "మధువాతా ఋతాయ తే" మొదలగా గల మంత్రములను మూడు పర్యాయములు జపించాలి. నేతిలో ముంచిన అన్నం ముద్దను దర్భగడ్డి మీద వుంచి తండ్రిని, తాత గారిని వారి వారి పేర్లు గోత్రములతో ఆహ్వానించి, "ఇచ్చట మీకు పిండం సిద్ధంగా వున్నది మరియు మీకు స్వధా" అని చెప్పుచూ ఆ ముద్దను వుంచాలి. ఇది వరకు వలె మంత్రములను జపిస్తూ పిండమును చిదిమి వేయాలి. (చిందర వందర చేయాలి) (వెదజల్లాలి). పిండం దగ్గర ఓం లేపభుక్కులు (నాకునవి) సంతోషించు గాక! అతడు తరువాత దర్భగడ్డి మీద తన చేతులు తుడుచుకొంటాడు. నీటితో పిండమును కడిగి, మరల మంత్రమును జపించి, ఈ నీటిలో మీకు తర్పణం వదులుతున్నాను. మీ తరువాత వారికి కూడా ఇది చెందును గాక! మీకు స్వధా పూర్వకంగా ఒసగుతున్నాను. ఆ విధంగా పితృపిండం మీద నీరు జల్లాలి. తరువాత అతడు పితృపిండమును తిరగవేస్తాడు. చేతులు దగ్గర కలిపి మంత్రమును మరల జపిస్తూ, "ఓం పితృమాదయధ్వమ్" మొదలుగా గల మన్త్రమును జపించాలి. నీటిని ముట్టుకొని, అతడు ఎడమవైపుకు తిరిగి ఉత్తరాభిముఖంగా వుంటాడు. తరువాత అతడు మూడుసార్లు ప్రాణాయామమును (ఓం కారమును) జపించి ఆరు ఋతువులకు నమస్కారములు చేస్తాడు.

వామేనైవ పరావృత్తి పుష్పదానమ్ । అక్షతఞ్చారిష్టఞ్చాస్తు మే పుణ్యం శాన్తిపుష్టి దక్షిణాభిముఖః అమీ మదన్తః పితరో యథాభాగమావృషాయిత ఇతి జపః । వాసః శిథిలీకృత్వాఞ్జలిం కృత్వా ఓం నమో వః పితరో నమో వః ఇతి జపః । గృహాన్నః పితరో దత్త ఇతి గృహవీక్షణం తతః సదో వః పితరో ద్వేష్మ ఇతి వీక్ష్య ఏతద్వః పితరో వాస ఇత్యుచ్చార్య అముక గోత్ర! ఏతత్తే వాసః స్వధా । తతః సూత్రదానమ్ । వామేన పాణినా ఉదకపాత్రం గృహీత్వా ఊర్జం వహన్తీరమృతం ఘృతం పయః ఇత్యాది పిణ్డో పరిధారా త్యాగః ॥25॥

మరల ఎడమవైపునకు తిరిగి, పువ్వును దానమీయాలి. ఈ వైదిక కార్యక్రమం చెడకుండు గాక! అడ్డంకులు లేకుండు గాక! మంచి జరుగు గాక! దక్షిణాభిముఖంగా నిలబడి "అమీ మదన్తపితరః" అను మన్త్రమును జపించాలి. పైన వేసుకొనిన వస్త్రమును వదులు చేసికొని అరచేతులు కలిపి మీకు నమస్కారం, మీకు నమస్కారం అని చెప్పి ఓ పితరులారా! ఇంటిలోని అన్నం ఈయబడింది. అని చెబుతాడు. అతడు ఇంటి చుట్టు కలియచూస్తాడు. ఇదిగో మీకు వస్త్రములు. ఈ గోత్రమునకు చెందిన ఓ పితృదేవతలారా! మరియు "స్వధా" పూర్వకంగా మీకు ఆహ్వానం. తరువాత యజ్ఞోపవీతమును ఈయాలి. "ఊర్జం వహన్తి హి" అనే మంత్రమును జపిస్తూ పిండం మీద నీరు పోయాలి.

పూర్వస్థాపిత పాత్రశేషోదకైః ప్రత్యేకం పిణ్డసేచనం పిణ్డమావాహ్య గన్ధాదినా పిణ్డోపరి కుశపత్రఞ్చ దత్వా ఓం అక్షన్నమీమదన్తహ్యవ ప్రియా అధూషత అస్తోషత స్వభానవో విప్రానవిష్ఠయామతీ యో యాన్నన్ ధృతే హరీతి త్రిర్జపః ॥26॥

ఇది వరలో వుంచిన నీటి కూజా నుండి మిగిలిన నీరును తీసికొని, పిండముల మీద చల్లాలి. పిండములకు ఆహ్వానం పలుకుతూ గంధం మొదలగు వాటిని సమర్పించాలి. దర్భగడ్డి, ఆకును పిండం మీద ఉంచాలి. తరువాత "అక్షన్నామి" మొదలుగా గల మంత్రమును మూడు సార్లు జపించాలి.

ఇత్థం మాతామహాది బ్రాహ్మణానాం వమనం ఓం సుప్రోక్షితమస్త్వితి భూమ్యభ్యుక్షణం కృత్వా। ఓం అపాం మధ్యే స్థితా దేవా! సర్వమప్సు ప్రతిష్ఠితమ్ । బ్రాహ్మణస్య కరే న్యస్తాః శివా ఆపో భవన్తు నః ॥

శివా ఆపః సన్త్వితి బ్రాహ్మణహస్తే జలదానమ్ । లక్ష్మీర్వసతి పుష్కరే లక్ష్మీర్వసతి సదా గోష్ఠే సౌమనస్యం సదాస్తు తే। సోమస్యేతి ధృతిశ్చ యద్యచ్ఛ్రేయస్కరం లోకే తత్తదస్తు సదా మమ। ఓం అక్షతాఞ్చారిష్టస్తు ఇతి యవ తణ్డుల దానమ్ ॥27॥

ఈ విధంగానే మాతామహులకు, బ్రాహ్మణులకు, ఇతరులకు తర్పణములు చేయాలి. ఆచమనం చేసి ఓం "ఈ సంప్రోక్షణము (నీరు వెదజల్లుట) బాగుగా వుండు గాక!" అని నీరు జల్లుతాడు. ఓం దేవతలందరు నీటి మధ్యన వున్నారు. బ్రాహ్మణుని చేతిలో వుంచిన నీరు మనలందరిని పునీతులను చేయు గాక (పవిత్రం చేయు గాక!) తరువాత ఆ నీటిని బ్రాహ్మణునికిచ్చి, లక్ష్మీదేవి తామర పువ్వునందున్నది. లక్ష్మీదేవి ఎల్లపుడు గోశాలలో (ఆవుల కొట్టంలో) వుంటుంది. మీ అందరి అనుగ్రహం అచ్చట వుండు గాక! "సోమస్య" మొదలుగా గల మంత్రమును అతడు మరల జపిస్తాడు. ఈ లోకమునకు ఏది శ్రేయస్కరమో, ఏది వృద్ధికి తోడ్పడునో అది నాకు శాశ్వతంగా చెందుగాక! ఓం ఇది అంతయు నశించుకుండు గాక! లెక్క పెట్టబడకుండు గాక! అని చెప్పి యవలు, బియ్యం దానమీయాలి.

అముక గోత్రాణామస్మత్పితృపితాతామహప్రపితామహానాం సపత్నీకానామిదమన్నపానాదికమక్షయ్యమస్త్వితి పిత్రాది బ్రాహ్మణహస్తే తిల జల దానమ్। అస్త్వితి బ్రాహ్మణో వదేత్। ఏతన్మాతామహాదీనామక్షయ్యమాశిషః। ఓం అఘోరాః పితరః సన్తు గోత్రం నో వర్ధతాం దాతారో నోఽభివర్ధతాం వేదాః సన్తతిరేవ చ। శ్రధి చ నో మావ్యగమత్ బహుదేయఞ్చ నోఽస్త్వితి అన్నఞ్చ నో బహుభవేదతిథీంశ్చ లభేమహి। యాచితారశ్చ నః సన్తు మా చ యాచిష్మ కఞ్చన। ఏతా ఏవాశిషః సన్తు ॥28॥

మనం మంచిమనస్సుతో వుందుము గాక! బ్రాహ్మణుడు 'అట్లే వుందురు' అని చెప్పగా పిండముంచినచోట పవిత్రమును వదలి, అర్ఘ్యం చేస్తాడు. మరల పవిత్రమును దర్భను తీసికొని, దానిలో బ్రాహ్మణుని తాకుతాడు. నేను 'స్వధా'ను చదువవచ్చునా? జపించవచ్చునా అని బ్రాహ్మణుడు అడుగగా అతడు 'ఓం జపించుము' అని బదులు పలుకుతాడు. ఓం పితరులకు, పితామహులకు ప్రపితామహులకు ఆయా గోత్రముల వారికి వారి

భార్యలకు 'స్వధా' అగు గాక! బ్రాహ్మణుడు 'స్వధా' ను తెలిపిన తరువాత మరల అతడు "ఊర్జం వహన్తిహ" అను మన్త్రమును జపిస్తూ నీటిని వదలుతాడు.

సౌమనస్యమస్తు అస్త్విత్యుక్తే ప్రదత్తపిణ్డస్థానే అర్ఘ్యార్థపవిత్రమోచనమ్ । కుశ పవిత్రం గృహీత్వా తేన కుశేన పిత్రాది బ్రాహ్మణం స్పృష్ట్వా స్వధాం వాచయిష్యే । ఓం వాచ్యతాం ఓం పితృపితామహేభ్యో యథా నామ శర్మభ్యః సపత్నీకేభ్యః స్వధోచ్యతామ్ । అస్తు స్వధా ఇత్యుక్తే ఊర్జం వహన్తీరమృతం ఘృతమితి పిణ్డోపరి వారిధారాం దద్యాత్॥29॥

మా పితరులకు ప్రపితరులకు అందచేయబడిన అన్నపానములు, వారి పత్నులకు అందచేయబడిన అన్నపానములు శాశ్వతంగా కొనసాగు గాక! అపుడు నువ్వులను ఆ బ్రాహ్మణుని చేతిలో వుంచును. ఆ బ్రాహ్మణుడు అపుడు 'అట్లే అంటాడు.' మాతామహుల యొక్క ఇతరుల యొక్క ఆశీస్సులు శాశ్వతంగా కొనసాగు గాక! ఓం పితృదేవతలు క్రూరులు కాకుండు గాక! మన యొక్క గోత్రం ఇంకను విస్తరించు గాక! వేదములు మన వంశవృక్షం వ్యాపించు గాక! మన యొక్క విశ్వాసం సన్నగిల్లకుండు గాక! మనకు దాన ధర్మములు చేయుటకు అధిక సంపదలు వుండు గాక! మన యొక్క ఆహారపదార్థములు వృద్ధి అగు గాక! మనం అతిథి పరంపరను పొందుదుము గాక! చాలామంది భిక్షువులు మనవద్దకు చేరుదురు గాక! మనం ఎవరిని యాచించకుందుము గాక! ఈ ఆశీస్సులను పొందుదుము గాక!

తతః ఓం విశ్వేదేవా అస్మిన్యజ్ఞే ప్రీయన్తాం దేవబ్రాహ్మణ హస్తే యవోదకదానమ్ । ఓం ప్రీయన్తామితి తేనోక్తే ఓం దేవతాభ్య ఇతి త్రిర్జపేత్ ॥30॥

'ఓం ఈ యజ్ఞమునందు విశ్వేదేవతలు తృప్తి పడుదురు గాక!" అని చెప్పుచు యవధాన్యమును బ్రాహ్మణుని చేతిలో వుంచుతాడు. "ఓం వారు సంతోషించుదురు గాక!" అని అతడు చెప్పగా "ఓం దేవతాభ్య!" అను మొదలుగా గల మన్త్రమును మూడుసార్లు జపించాలి.

అధో ముఖః పిణ్డపాత్రాణి చాలయిత్వా ఆచమ్య దక్షిణోపవీతీ పూర్వాభిముఖః ఓం అముక గోత్రాయ అముక దేవశర్మణే బ్రాహ్మణాయ సపత్నీకాయ శ్రాద్ధప్రతిష్ఠార్థం దక్షిణామేతద్రజతం తుభ్యమహం సంప్రదదే । ఇతి దక్షిణాం దద్యాత్ । తతో దేవబ్రాహ్మణాయ దక్షిణాదానమ్ ॥31॥

క్రిందకు చూస్తూ పితరుల యొక్క పిండములను ఇటునటు కదుపుతూ ఆచమనం చేయాలి. యజ్ఞోపవీతమును మామూలుగా వుంచుకొని, తూర్పువైపునకు తిరిగి, ఓం ఆయా గోత్రములు, ఆయా నామధేయములు, ఆయా బ్రాహ్మణవంశములు కలిగి మరియు భార్యలతో విచ్చేసిన మీకు ఈ వెండి ముక్కను (నాణెం వంటిది) దక్షిణగా ఇస్తున్నాను. ఈ శ్రాద్ధం పూర్తి అయినదిగా భావిస్తున్నాను అని చెప్తూ దక్షిణను సమర్పించుకోవాలి. అదే విధంగా దేవబ్రాహ్మణులకు కూడా దక్షిణలు సమర్పించాలి.

తతః పితృబ్రాహ్మణే పిణ్డాః సమ్పన్నా ఇతి ప్రశ్నః । సుసమ్పన్నాః ఇతి పిణ్డే క్షీరధారాం దత్త్వా పిణ్డచాలనం అతిథి బ్రాహ్మణే పిణ్డపాత్రముత్థానం కృత్వా । ఓం వాజే వాజే వతవాజినో నో ధనేషు విప్రా అమృతా ఋతజ్ఞా అస్మమధ్వః పిబత మాదయధ్వం తృప్తా యాత పథిభిర్దేవయానైరితి పిణ్డాది విసర్జనం ఆమావాజస్య ప్రసవో జగమ్యాదిమే

ద్యావా పృథివీ। విశ్వరూపే అమాగమ్యం పితరో మాతరో యువమామా సోమోఽ మృతత్వాయ గమ్యాత్ ఇతి దేవ విసర్జనమ్ । ఓం అభిరమ్యతామితి పితృబ్రాహ్మణవిసర్జనమ్ । బ్రాహ్మణైరనుగతస్య నివర్తనమ్ । గవాదిషు పిణ్డప్రతిపాదనమితి శేషః ॥32॥

పితృబ్రాహ్మణుల ఎదురుగా నిలబడి పిండములు సిద్ధమేనా? అని అడుగుతాడు. "అవును బాగుగా సిద్ధం" అని సమాధానం. అతడు పాలను పిండంపై పోస్తాడు. అపుడు పిండమును ఇటునటు కదుపుతాడు. అతిథి బ్రాహ్మణుడు పిండపాత్రను వెల్లిక్రిందుల పెడతాడు. "ఓం వాజే వాజే" అను మొదలుగా గల మన్త్రమును జపించి దేవతలను సాగనంపుతాడు. "ఓం అభిరమ్యతామ్" అను మన్త్రంతో పితృదేవతలను సాగనంపుతాడు. ఇంటి యజమాని బ్రాహ్మణులు కూడా (వెంట) రాకుండా తను ఒక్కడే తిరిగి వస్తాడు. ఆ పిండములను తరువాత ఆవులకు పెట్టాలి.

అయం శ్రాద్ధవిధిః ప్రోక్తః పఠితః పాపనాశనః ।
అనేన విధినా శ్రాద్ధం కృతం వై యత్ర కుత్రచిత్ ॥33॥

అక్షయాస్యాత్పితౄణాఞ్చ స్వర్గప్రాప్తిర్ధ్రువా తథా ।
ఇత్యుక్తం పార్వణశ్రాద్ధం పితౄణాం బ్రహ్మలోకదమ్ ॥34॥

ఇదియే శ్రాద్ధం పెట్టుపద్ధతి, నియమం. ఈ పద్ధతిని చదివిననూ, చెప్పిననూ, పాపములు నశిస్తాయి. ఈ నియమములతో శ్రాద్ధమును ఎక్కడ పెట్టిననూ పితృదేవతలు శాశ్వతంగా పూజింపబడతారు. ఇట్లు శ్రద్ధగా శ్రాద్ధం పెట్టువాడు తప్పక స్వర్గమును అలంకరిస్తాడు. ఈ విధంగా నేను పార్వణశ్రాద్ధమును గురించి విశదీకరించాను. ఇది పితృదేవతలు బ్రహ్మలోకమును చేరుటకు ఉపయోగపడుతుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే ధర్మశాస్త్రం నామ దశాధిక ద్విశతతమోఽధ్యాయః ॥210॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ధర్మశాస్త్రం అనే పేరుగల రెండు వందలపదవ అధ్యాయం సమాప్తం.



ఏకాదశాధిక ద్విశతతమోఽధ్యాయః – రెండు వందల పదకొండవ అధ్యాయం
ధర్మశాస్త్రమ్ – ధర్మశాస్త్రం

బ్రహ్మోవాచ – బ్రహ్మ పలికాడు.

నిత్యశ్రాద్ధం ప్రవక్ష్యామి పూర్వవత్తద్విశేషవత్ ।
ఓం అముక గోత్రాణామస్మత్పితృపితామహానాం అముక శర్మణాం సపత్నీకానాం శ్రాద్ధం సిద్ధాన్నేన యుష్మాస్వహం కరిష్యే । ఆసనాదికమత్ర స్యాద్విశ్వేదేవ వివర్జితమ్ ॥1॥

నేను నిత్యశ్రాద్ధమును గురించి విశదీకరిస్తాను. (రోజూ పెట్టవలసిన శ్రాద్ధం) ఇదివరకటి శ్రాద్ధం వలె ఇది కూడా ప్రత్యేకమైనది. ఓం నేను నాతండ్రికి, తాతకు, ముత్తాతకు ఆయా పేర్లు ఆయా గోత్రములతో భార్యలతో కూడిన వారికి అన్నమును వండి, శ్రాద్ధం వారి వారి ఆసనములు, విశ్వేదేవతలకు తప్ప మిగతావారికి పూర్వం వలెనే ఇవ్వాలి.

వృద్ధిశ్రాద్ధం ప్రవక్ష్యామి పూర్వవత్తద్విశేషకమ్ ।
జాతపుత్రముఖదర్శనాదౌ వృద్ధిశ్రాద్ధం పూర్వాభిముఖేషు దక్షిణోపవీతిషు సయవబదర కుశైర్దేవతీర్థేన నమస్కారాన్తేన దక్షిణోపచారేణ కర్తవ్యమ్ ॥2॥

నేను ఇపుడు వృద్ధిశ్రాద్ధమును గురించి విశదీకరిస్తాను. వృద్ధిశ్రాద్ధమనగా సంతోషకరమైన సమయములలో పెట్టే శ్రాద్ధం. ఇదివరకటి వలె అన్నింటిని జరిపి, దీనిని ప్రత్యేకంగా జరపాలి. క్రొత్తగా పుట్టిన కుమారుని ముఖం చూచుట మొదలగు సమయములలో ఈ వృద్ధిశ్రాద్ధమును పెడతారు. బ్రాహ్మణులు తూర్పు ముఖంగా కూర్చుంటారు. గృహయజమాని యజ్ఞోపవీతమును మామూలు స్థితిలోనే ధరిస్తాడు. యవగింజలు మరియు రేగుపండ్లు దర్భగడ్డిలో ఉపయోగిస్తారు. దేవతీర్థం (పవిత్రజలం), నమస్కారం, దక్షిణలు ఇచ్చుట ఇవి అన్నియు మామూలుగానే వుంటాయి.

దక్షిణజాను గృహీత్వా ఓం అద్యాస్మదీయాముక వృద్ధౌ అముక గోత్రాణామస్మత్ – పితామహీ మాతౄణామముక దేవీనా మముక గోత్రాణాం శ్రాద్ధే కర్తవ్యే వసుసత్యసంజ్ఞకానాం విశ్వేషాం దేవానాం శ్రాద్ధే కర్తవ్యే వసుసత్యసంజ్ఞకానాం విశ్వేషాం దేవానాం శ్రాద్ధం సిద్ధాన్నేన యుష్మాసు మయా కర్తవ్యమితి దేవబ్రాహ్మణా మన్త్రణమ్ । ఓం కరిష్యసీతి తేనోక్త ఇత్థమేవాపరదేవ బ్రాహ్మణామన్త్రణమ్ ॥3॥

ఇంటియజమాని కుడి మోకాలును తాకి, ఓం ఈ రోజున ఈ సంతోషకర శుభసమయమున నా యొక్క తల్లి అమ్మమ్మలకు వారివారి పేర్లతో వారి వారి గోత్రములలో శ్రాద్ధమును పెట్టుచున్నాను. నేను మొట్టమొదటగా వసువు, సత్యుడు అను పేరుగల విశ్వేదేవతలకు వండిన అన్నమును మీకు సమర్పించి వారికి శ్రాద్ధం పెట్టుచున్నాను. ఈ విధంగా చెప్పుచూ అతడు దేవబ్రాహ్మణులను ఆహ్వానిస్తాడు. “ఓం మీరు అట్లు చేయండి” అని వారు చెప్పగా అతడు ఇతర బ్రాహ్మణులను ఆహ్వానిస్తాడు.

తతః అముకవృద్ధో అముకగోత్రాయా మత్ప్రపితామహ్యా అముక దేవ్యా నాన్దీముఖ్యాః శ్రాద్ధం సిద్ధాన్తేన యుష్మాసు కర్తవ్యమితి । ప్రపితామహా బ్రాహ్మణామన్త్రణం కరిష్యసీతి । తేనోక్తే ఇత్థమేవ ప్రమాతామహ్యాది బ్రాహ్మణామన్త్రణమ్ ॥4॥

తరువాత బ్రాహ్మణుని చేత ఆహ్వానింపబడగా "నాందీముఖశ్రాద్ధమునకు" ప్రమాతామహి (అవ్వ) వారి పేర్లు, గోత్రములు చెప్పుచూ ప్రపితామహిని ఉద్దేశించిన బ్రాహ్మణుడు అతనిని ముందుగా అనుజ్ఞను పొంది ఆహ్వానించాలి. తరువాత ఇదే పద్ధతిలో ప్రమాతామహి విషయమును, ఆమెను, ఆమెను ఉద్దేశించిన బ్రాహ్మణుని ఆహ్వానించాలి.

దేవపితృసర్వదేవ బ్రాహ్మణం శ్రాద్ధకరణానుజ్ఞాపనం ఆసనే ఓం విశ్వేదేవా స ఆగత శృణుతామ ఇమం హవం ఇదం బర్హిర్నిషీదత । ఓం విశ్వేదేవాః శృణుతేమం హవం యే మే అన్తరిక్షే య ఉపపద్యవిష్టయే అగ్నిజిహ్వా ఉతవా యజత్రా ఆసాద్యాస్మిన్ బర్హిషి మాదయధ్వమ్ । ఓం ఆగచ్ఛన్తు ఇతి విశ్వేదేవావాహనం గన్ధాది దానమ్ అచ్ఛిద్రావధారణవాచనమ్ ॥5॥

ప్రధానదేవత, పితృదేవతలు, మిగతా దేవతలందరు వీరినుద్దేశించిన బ్రాహ్మణులు కూర్చొను ఆసనములు నిర్దేశించబడాలి. అతడు "ఓం విశ్వేదేవాః శృణుతేమాన్" అను మన్త్రమును జపించాలి. ఈ మన్త్రము విశ్వేదేవులను ఆహ్వానిస్తూ మంత్రం గంధం మొదలగు పరిమాణద్రవ్యములను దానమివ్వాలి. శ్రాద్ధమునకు వుపయోగించిన వాక్కులు శిథిలం కాకుండు గాక!

తతః ప్రపితామహీ ప్రభృతీనామనుజ్ఞాపనం ఆసనదానం గన్ధాదిదానఞ్చ అచ్ఛిద్రావధారణ వాచనమ్ । ఇత్థం పితామహ్యా మాతుః తత్తః ప్రపితామహాదీనాం అనుజ్ఞాపనం ఆసనం ఆవాహనం గన్ధాదిదానం వృద్ధప్రమాతా మహాదీనాం అనుజ్ఞాపనాదికరణమ్ । ఓం వసుసత్య సంజ్ఞకేభ్యో దేవేభ్య ఏతదన్నం సవ్యఞ్జనం సబదరం సదధి ప్రతిషిద్ధవర్జితం నమ ఇతి అన్నసఙ్కలనమ్ । ఓం అముక గోత్రే మత్పితామహి అముకీ దేవీ నాన్దీముఖీ! ఏతదన్నం సబదరం సదధి నమః ఏవం మాతామహప్రమాతామహేభ్యః ॥6॥

ఈ విధంగానే ఈ విధమైన కార్యకలాపములు మరియు శ్రాద్ధప్రక్రియలు ప్రపితామహులు, ప్రమాతామహి, మాతామహి, మాతాపితామహులు మరియు ప్రమాతామహులు మొదలగువారి విషయంలో అనుసరించాలి. ఆహారం విశ్వేదేవులకు వసువు, సత్య అనువారికి నంజుకొనుటకు అనుపానములు, రేగుపండు మరియు పెరుగు నిషిద్ధమైన (తినకూడని) ఆహారపదార్థములు లేకుండా ఈయాలి. "ఓం నాందీ ముఖి" ఆయా గోత్రములు నా యొక్క పితామహి ఆమె పేరుతో పిలుస్తూ ఇచ్చట మీకు ఆహారం ఈయబడినది. ఇతర వ్యంజనములు (ఊరగాయలు) రేగు పండు మరియు పెరుగు సిద్ధం చేశాను. మీకు నమస్కారం. అట్లే మాతామహులకు ప్రమాతామహులకు తర్పణము లొసగాలి.

ఏకోద్దిష్టం పురావత్తే తద్విశేషం వదే శృణు ।
ప్రథమం నిమన్త్రణం పాదప్రక్షాలనం ఆసనం అద్య అముక గోత్రస్య మత్పితురముక దేవశర్మణః

ప్రతిసాంవత్సరికమేకోద్దిష్టశ్రాద్ధం సిద్ధాన్నేన యుష్మాస్వహం కరిష్యే । శ్రాద్ధకరణానుజ్ఞాపనం ఆసనం గన్ధాది దానం అన్నానుకల్పనం । జప్యం నీవీతి ఉత్తరాభిముఖీ భూయ తిథిశ్రాద్ధం కుర్యాత్ ॥7॥

ఏకోద్దిష్ట (ఒకే పితృదేవతకు పెట్టు శ్రాద్ధము) శ్రాద్ధమును కూడా పై విధంగా చేయాలి. దీని యొక్క ప్రత్యేక (రకము) తను నేను నీకు తెలుపుతాను విను. మొదట ఆహ్వానం పలకాలి. తరువాత బ్రాహ్మణుని కాళ్ళు కడిగి ఆసనమును (కూర్చొండుటకు) ఇచ్చి, ఈ రోజు నేను ఏకోద్దిష్ట శ్రాద్ధమును (తద్దినమును) ప్రతి సంవత్సరమునకు ఒకసారి వచ్చు తిథియందు నా తండ్రి గారి యొక్క శ్రాద్ధమును వారి పేరు గోత్రమును చెప్తూ వండిన అన్నమును ఇతర పదార్థములను మీ ద్వారా సమర్పించుకొంటున్నాను. ముందుగానే అనుజ్ఞ అడుగబడి తీసికొనబడ్డాను. ఆసనం, గంధం మొదలగునవి సమర్పింపబడాలి. ఆహారమును యిచ్చి ధ్యానించాలి. యజ్ఞోపవీతమును వ్యతిరేకదిశలో వుంచుకొని జపములు చేయాలి. ఉత్తరాభిముఖంగా చూస్తూ అతడు అతిథి శ్రాద్ధమును చేస్తాడు.

తతస్తృప్తిం జ్ఞాత్వా దక్షిణాభిముఖో వామోపవీతీ ఉచ్ఛిష్ట సమీపే అగ్నిదగ్ధా ఇతి అన్నవికిరణమ్ । అముకగోత్ర! మత్పితరమముక దేవశర్మన్నేతత్తే జలమవనే నిక్షయే చాత్ర త్వామనుజాంశ్చ త్వమను తస్మై తే స్వధా ఇతి రేఖోపరి వారిధారా దానమ్ । శేషం పూర్వవత్ ॥8॥

తరువాత ఆ యజమాని బ్రాహ్మణుని “తృప్తి చెందితిరా?” అని అడుగుతాడు. యజ్ఞోపవీతమున వ్యతిరేకదిశకు మార్చుకొని, అతడు దక్షిణాభిముఖంగా నిలబడి వుంటాడు. అతడు ఆ బ్రాహ్మణులు భోజనం చేయు ప్రదేశం వద్దనే నిలబడి “అగ్నిదగ్ధా” (యథావిధిగా దహనం చేయబడ్డాడు) అను మంత్రమును జపిస్తూ, అటు తరువాత పిండాన్నమును చిందరవందర చేయాలి. (ఇటునటు విసరివేయాలి) తరువాత “అముకగోత్ర” మంత్రం జపిస్తూ ఓ తండ్రీ! ఆయా పేరు ఆయా గీత మీద నీరు పోయాలి. మిగతావన్నియు పూర్వం వలె చేయాలి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే ధర్మశాస్త్రం నామ ఏకాదశాధిక ద్విశతతమోఽధ్యాయః ॥211॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ధర్మశాస్త్రం అనే పేరుగల రెండు వందలపదకొండవ అధ్యాయం సమాప్తం.



ద్వాదశాధికద్విశతతమోఽధ్యాయః - రెండువందలపన్నెండవ అధ్యాయం
ధర్మశాస్త్రమ్ - ధర్మశాస్త్రం

బ్రహ్మోవాచ - బ్రహ్మ పలికాడు.

సపిణ్డీకరణం వక్ష్యే పూర్ణేఽబ్దే తత్క్షయేఽహని ।
కృతం సమ్యగ్యథాకాలే ప్రేతాదేః పితృలోకదమ్ ॥1॥

నేను ఇపుడు సపిండీకరణమును (ఈ మధ్యనే చనిపోయిన తండ్రి గారి పిండము మిగతా పూర్వీకుల పిండంతో కలియుటను సపిండీకరణం అంటారు) ఒకవేళ సంవత్సరీకం నాడు చేసినట్లయితే ఆ చనిపోయిన తండ్రి తిన్నగా పితృలోకమునకు పోతాడు. (పితృదేవతలుండు లోకం).

సపిండీకరణం కుర్యాదపరాహ్ణే తు పూర్వవత్ ।
పితామహాది బ్రాహ్మణ నిమన్త్రణమ్ । ఓం పురూరవోమాద్రవసంజ్ఞకేభ్యో దేవేభ్య ఏతదాసనం నమః వామపార్శ్వే చాసనదానమ్ । ఆవాహనమ్ । తతః పితామహ ప్రపితామహానాం సపత్నీకానాం శ్రాద్ధమహం కరిష్యే ఇత్యనుజ్ఞా గ్రహణం పాత్రత్రయకరణం పాత్రోపరికుశం దత్త్వా పాత్రాన్తరేణ పిధాయ అచ్ఛిద్రావధారణాన్తం పరిసమాప్య తథైవ పితురపి సపత్నీకస్య ప్రేతపదాన్తనామ్నా శ్రాద్ధకరణాను జ్ఞాపనం దేవపాత్రాచ్ఛిద్రావధారణమ్ ॥2॥

సపిండీకరణము మధ్యాహ్నమునందు చేయాలి. మిగతా విధులన్నియు మామూలే. పితామహులను ఉద్దేశించిన బ్రాహ్మణుని ఆహ్వానించాలి. మిగతావారిని కూడా ఆహ్వానించాలి. "ఓం నమస్సులు ఇక్కడ పురూరవ మరియు ఆద్రవ అను పేర్లు గల దేవతలకు ఆసనములు". ఎడమవైపున ఆసనము ఒసగబడినది. తరువాత వారిని పూజించుట చేయాలి. పితామహులు, ప్రపితామహులు వారి భార్యలతో కూడియున్న వారికి శ్రాద్ధం పెట్టుటకు ముందుగా అనుజ్ఞ తీసికోవాలి. మూడు వేరు వేరు పాత్రలు వుంచాలి. వాటిని వేరు పాత్రలతో మూయాలి. అన్ని కార్యక్రమములు సవ్యం (సరిగా)గా చేసి శ్రాద్ధం శిథిలముగాకుండా కాపాడుకోవాలి. ఇటీవల మరణించిన తండ్రి, తల్లి వారి వారి పేర్లు చెప్తూ గోత్రములను చెప్తూ శ్రాద్ధం ముగియు వరకు పైన చెప్పిన విధంగా చేయాలి.

తత్పరిసమాప్య పితామహప్రపితామహ వృద్ధప్రపితామహక్రమేణ పాత్రాణాం మనాక్చాలనమ్, ఉద్ఘాటనం కృత్వా । ఓం యే సమానాః సమనసః పితరో యమరాజ్యే తేషాం లోకః స్వధా నమో యజ్ఞో దేవేషు కల్పనాత్ ।
ఓం యే సమానాః సమనసో జీవాజీవేషు మామకాః । తేషాం శ్రీర్మయి కల్పతామస్మిన్లోకే శతం సమాః ॥
ఏతన్మన్త్రద్వయేన పితృపాత్రోదకం పితామహ ప్రపితామహపాత్రే వృద్ధప్రపితామహ పాత్రం పరిత్యజ్య పితామహప్రపితామహయోరుదకం పవిత్రఇ్చ పితృపాత్రే క్షిపేత్ ॥3॥

ఆ విధంగా అది ముగించి, మూత పెట్టిన పాత్రలను తీసివేయాలి. పితామహులు, ప్రపితామహులు, ప్రప్రపితామహులను ఉద్దేశించిన మూడు పాత్రలను క్రమంగా ఇటునటు కదపాలి. ఓం ఒకే విధంగా వున్న ఒకే మనస్సు కలిగి యమమండలంలో వున్న పితృదేవతలకు మనము స్వధను నమస్కారమును సమర్పించుచున్నాము.

ఈ యజ్ఞం దేవతల యజ్ఞం వలె చాలా శక్తివంతమైనది అగు గాక! జీవుల యొక్క ఈ తేజస్సు నాకు చెందిన, నాతో సమానమైన ఇతర జీవరాశులు వంద సంవత్సరముల వరకు శక్తివంతంగా వుండు గాక! ఈ విధంగా పై రెండు మంత్రములను జపిస్తూ పితామహుని పాత్ర నుండి నీటిని ప్రపితామహుని పాత్రలో పోసి, ఈ రెండింటి నుండి నీరును పవిత్రంతో ఇటీవల మరణించిన తండ్రి యొక్క పాత్రలో పోయాలి. ప్రప్రపితామహుల యొక్క పాత్రను వదలివేయాలి.

తతః పితృబ్రాహ్మణహస్తే పాత్రస్థ పవిత్రదానమ్ । పాత్రస్థ పుష్పేణ శిరః కరపాదార్చనం బ్రాహ్మణహస్తేఽన్య జలదానం హస్తాభ్యాం పాత్రముత్థాప్య యా దివ్యేతి పఠిత్వా అముక గోత్ర! మత్పితామహ! అముక దేవశర్మన్! సపత్నీక! ఏష తే అర్ఘ్యః స్వధా పితృపాత్రేణైవ పితామహబ్రాహ్మణ హస్తే స్తోకమర్ఘ్యోదకం కృత్వా స్తోకముదకం పిణ్డసేచనార్థం పాత్రాన్తరేణ పిధాయ పితృబ్రాహ్మణవామనపార్శ్వే దక్షిణాగ్రకుశోపరి పితృభ్యః స్థానమసీతి అధోముఖ పాత్రస్థాపనమ్ ॥4॥

పితృస్థానంలో వున్న బ్రాహ్మణునికి పాత్రలో వున్న పవిత్రమును అందచేయాలి. పాత్రలోని పుష్పంతో నీటిని అతని శిరస్సు మీద, చేతులు, కాళ్ళమీద చల్లి అతనిని పూజించాలి. వేరొక పాత్రలోని నీటిని పితృస్థానంలో వున్న బ్రాహ్మణుని చేతిలో పోయాలి. తరువాత ఆ పాత్రను రెండు చేతులతో పట్టుకొని "యా దివ్యా" మొదలుగా గల మన్త్రమును జపించాలి. తరువాత అతడు తన పితామహుని ఆయన భార్యతో ఆహ్వానిస్తాడు. వారి వారి పేర్లు గోత్రములు చెబుతూ ఆహ్వానిస్తాడు. ఇక్కడ మీకు 'స్వధా' మరియు అర్ఘ్యము సమర్పించుకొంటున్నాను. పితృపాత్రలోని నీటిని పితామహుని స్థానంలో వున్న బ్రాహ్మణుని చేతిలో అర్ఘ్యం వదలాలి. పిండం మీద జల్లుటకు కొంత నీటిని తీసికొని, ఎడమ వైపున దర్భగడ్డిపైన బోర్లించిన పాత్ర నుంచి దర్భగడ్డి యొక్క మొన దక్షిణదిక్కు వైపునకు వుంచాలి. అతడు "మీరు పితృస్థానమునందున్నారు" అని అంటాడు.

పితామహ ప్రపితామహ వృద్ధప్రపితామహానాం గన్ధాది దానమగ్నౌ కరణమ్ । అవశిష్టాన్నం ప్రపితామహాది పాత్రే క్షిపేత్ । పితామహపాత్రాభిమన్త్రణపర్యన్తక్రమేణ సమాప్యాపి బ్రాహ్మణపాత్రాభిమర్షణం అఙ్గుష్ఠనివేశనం తిలవికిరణం కృత్వా అముక గోత్ర ఏతత్తే అన్నం ఘృతం పానీయం సవ్యఞ్జనం ప్రతిషిద్ధవర్జితం యే చాత్ర త్వామనుజాంశ్చ త్వమను తస్మై తే స్వధా ఇతి ॥5॥

గంధం మొదలగు పరిమళద్రవ్యములను పితామహునికి, ప్రపితామహునికి ప్రప్రపితామహునికి సమర్పించాలి. అగ్నికార్యమును (అగ్నిలో ఆజ్యమును వేయుట) చేయాలి. మిగిలిన వండిన అన్నమును పితామహుని పాత్రలో వుంచాలి. ఇతర వైదికకార్యక్రమములను పితామహుని పాత్రను పూజించే మంత్రములను జపించాలి. పూర్తి చేయాలి. పితృపాత్రను ఆ స్థానంలో వున్న బ్రాహ్మణుని తాకాలి. బొటనవ్రేలును ఆహారం మీద వుంచాలి. నువ్వులను వెదజలాలి. ఓం ఇచ్చట మీకు ఆహారం నెయ్యి మంచి నీరు, ఊరగాయలు నిషిద్ధ ఆహారం లేకుండా వుంచబడ్డాయి. మీ అనుచరులకు కూడా ఈ విధంగా సిద్ధం చేయబడ్డాయి. మీకు 'స్వధా' అగు గాక!

తతో దేవ ప్రభృతిభ్యో ఆపోశనం దద్యాత్ । అతిథిప్రాప్తౌ అతిథిశ్రాద్ధం కుర్యాత్ । అస్మిన్నవసరే వికిరణమ్ । పితామహాదౌ ప్రశ్నం కృత్వా పితృబ్రాహ్మణం ఓం స్వదితం భవద్భిరితి ప్రశ్నః । ఓం అముక గోత్ర! మత్పితః । అముక శర్మన్! సపత్నీక! ఏష తే పిణ్డో యే చాత్రత్వా మనుజాంశ్చ త్వమను తస్మై స్వధేతి పిణ్డపాత్రమచ్ఛిద్రమస్తు । తతః సఙ్కల్పసిద్ధవాచనం సమాప్య పిణ్డం ద్విధా కృత్వా యే సమానాః సుమనస ఇతి మన్త్రద్వయం పఠిత్వా పితామహవృద్ధప్రపితామహపాత్రేషు క్షిపేత్ । పిణ్డేషు గన్ధాదికం దత్త్వా పిణ్డచాలనం అతిథిబ్రాహ్మణే స్వదితాది ప్రశ్నః । బ్రాహ్మణానామాచమనం భుక్తి క్రమేణ తామ్బూలదానమ్ । సుప్రేక్షితమస్తు । శివా ఆపః సన్తు వృద్ధప్రపితామహక్రమేణ బ్రాహ్మణహస్తే జలదానమ్ । గోత్రస్యాక్షయ్యమస్తు । పితృబ్రాహ్మణహస్తే ఉపతిష్ఠతామితి సతిలజలదానమ్ ॥6॥

తరువాత దేవబ్రాహ్మణునికి ఆహారం, నీరు సమర్పించాలి. అతిథి లభిస్తే శ్రాద్ధం పెట్టాలి. కాని ఈ సమయమున ధాన్యమును వెదజల్లరాదు. అపుడు గృహయజమాని పితృబ్రాహ్మణుని అడుగుతాడు. "ఓం ఇది మీ పవిత్రాత్మకు రుచించుచున్నదా?" కొన్ని అనుబంధప్రశ్నలను జోడించి పిండమును సమర్పించాలి. తరువాత పిండమును రెండుగా చేయాలి. 'యే సమా సహ సమాన సహ' అను రెండు మన్త్రములను జపించాలి. పిండములను ప్రపితామహుని, పితామహుని పాత్రల యందుంచాలి. పిండములకు గంధం మొదలగు పరిమళ ద్రవ్యములను సమర్పించాలి. పిండములను కొంచెం ఇటునటు కదపాలి. 'ఈ పదార్థములు మీ పవిత్రాత్మకు రుచికరంగా వున్నవా' అని అతిథి బ్రాహ్మణుని అడగాలి. బ్రాహ్మణులకు ఆచమనమునకు తీర్థం (నీరు) మరియు తాంబూలం క్రమంగా ఒసగాలి. క్రమంగా నీరు వారిపై జల్లాలి. ఆ నీరు పవిత్రమగుగాక మరియు ఉపయోగపడు గాక! క్రమంగా ప్రపితామహునికి పితామహునికి మరియు ఇతరులకు నీటిని అందించాలి. మీ మీ గోత్రములు శాశ్వతంగా శుభములను పొందు గాక! నువ్వులతో నీటిని పితృబ్రాహ్మణునకు 'ఉపతితామ్' అను మన్త్రమును చెప్పుచు నువ్వులు నీరు దానం ఈయాలి.

అఘోరాః పితరః సన్తు । అస్త్విత్యుక్తే స్వధాం వాచయిష్యే ఇతి పితామహాది బ్రాహ్మణానుజ్ఞాపనమ్ । ఓం వాచ్యతాం ఇత్యుక్తే ఓం పితామహాదిభ్యః స్వధోచ్యతాం అస్తు స్వధేత్యుక్తే పితృబ్రాహ్మణ పితృభ్యః స్వధోచ్యతామితి అస్తు స్వదిత్యుక్తే ॥7॥

'పితృదేవతలు భయంకరమగు వారు కాకుండు గాక!' అని బ్రాహ్మణుడు చెప్పిన 'అట్లే అగు గాక' 'నేను స్వధాను జపించవచ్చునా' అని అడుగుతాడు. పితామహుని స్థానంలో వున్న బ్రాహ్మణుడు "ఓం స్వధాను జపించండి" అని బదులు పలుకుతాడు. ఈ విధంగా తరచూ అడుగుతుండగా దానికి వారు బదులు పలుకుతారు.

"ఓం ఊర్జం వహన్తీరితి దక్షిణాభిముఖ వారిధారా త్యాగః । ఓం విశ్వేదేవాః అస్మిన్ యజ్ఞే ప్రీయన్తామితి దేవ బ్రాహ్మణహస్తే యవోదక దానమ్ । ఓం దేవతాభ్య ఇతి త్రిర్జపః ॥8॥

'ఓం ఊర్జం వహన్తీ' అని మన్త్రమును జపించాలి. ఇంటియజమాని దక్షిణాభిముఖంగా తిరిగి నీరు వదలుతాడు. "ఓం విశ్వేదేవులు ఈ యజ్ఞం వలన తృప్తి పొందుదురు గాక!" అని యవలు (బార్లీ) మరియు తీర్థం (నీరు) ను దేవబ్రాహ్మణునికీయాలి "దేవతాభ్యః" అను మొదలుగా గల మన్త్రమును మూడుసార్లు జపించాలి.

పిణ్డపాత్రాణి చాలయిత్వా ఆచమ్య పితామహాదిభ్యో దక్షిణాం దత్త్వా తతః పితృబ్రాహ్మణాయ ఆశిషో మే ప్రదీయన్తామిత్యాశీః ప్రార్థనం ప్రతిగృహ్యతామిత్యుక్తే దాతారో నోఽభివర్ధన్తామితి పాత్రముత్థానం కృత్వా వాజే వాజే విసర్జనం అభిరమ్యతామితి పితృబ్రాహ్మణమ్ ॥9॥

పిండపాత్రలను ఇటునటు కుదపాలి. ఆచమనమును చేయాలి. పితామహుని స్థానంలో వున్న బ్రాహ్మణునికి దక్షిణ ఒసగాలి. పితృబ్రాహ్మణుని ఆశీస్సులకై వేడుకోవాలి. అపుడు అతడు "దాతారో నోఽభివర్ధతామ్" మొదలుగా గల మన్త్రములతో జపిస్తూ ఇంటియజమానిని ఆశీర్వదిస్తాడు. అప్పుడు పాత్రను తిరుగవేయాలి. 'వాజే' 'వాజే' అను మన్త్రములలో బ్రాహ్మణులకు వీడ్కోలు పలకాలి. పితృబ్రాహ్మణుని 'మీరు సంతోషింతురు గాక' అని చెబుతూ సాగనంపాలి.

సపిణ్డీకరణశ్రాద్ధం వ్యాసప్రోక్తం మయా తవ ।
శ్రాద్ధం విష్ణుః శ్రాద్ధకర్తా ఫలం శ్రాద్ధాదికం హరిః ॥10॥

ఈ విధంగా వ్యాసుడు చెప్పిన సపిణ్డీకరణ శ్రాద్ధమును గురించి నేను నీకు విపులీకరించినాను. శ్రాద్ధం, శ్రాద్ధం పెట్టిన కర్త, దాని ఫలం అన్నియు శ్రీమహావిష్ణువే (హరియే).

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే ధర్మశాస్త్రం నామ ద్వాదశాధిక ద్విశతతమోఽధ్యాయః ॥212॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ధర్మశాస్త్రం అనే పేరుగల రెండువందలపన్నెండవ అధ్యాయం సమాప్తం.



త్రయోదశాధికద్విశతతమోऽధ్యాయః - రెండువందల పదమూడవ అధ్యాయం

ధర్మసారకథనమ్ - ధర్మసారకథనం

బ్రహ్మోవాచ - బ్రహ్మ పలికాడు.

ధర్మసారమహం వక్ష్యే సంక్షేపాచ్ఛృణు శఙ్కర ।
భుక్తి ముక్తిప్రదం సూక్ష్మం సర్వపాపవినాశనమ్ ॥1॥

ధర్మమును గురించి నేను సూక్ష్మంగా వివరిస్తాను. దయవుంచి ఓ శంకరా! విను. ఇది చాలా సూక్ష్మమైనది. ఇది అన్ని పాపములను పోగొట్టుతుంది. ఇది లౌకికమైన సుఖసంతోషములను ఇస్తుంది మరియు మోక్షము నిస్తుంది.

శ్రుతం ధర్మం బలిం ధైర్యం సుఖముత్సాహమేవ చ ।
శోకో హరతి వై నృణాం తస్మాచ్ఛోకం పరిత్యజేత్ ॥2॥

దుఃఖం అన్నింటికి మూలకారణం. ప్రతిమనిషియందున్న దుఃఖం జ్ఞానమును, ధర్మమును, బలమును, ధైర్యమును, సంతోషమును, ఉత్సాహమును నశింపజేస్తుంది. కనుక శోకమును విడిచిపెట్టాలి.

కర్మదారాః కర్మలోకాః కర్మసమ్బన్ధిబాన్ధవాః ।
కర్మణి ప్రేరయన్తీహ పురుషం సుఖదుఃఖయోః ॥3॥

తన యొక్క కర్మలను బట్టి ఒక వ్యక్తి తదనుగుణంగా భార్యను పొందుతాడు. అట్లే తాను చేసిన కర్మలను బట్టి తన చుట్టుపక్కల స్థానములు ఏర్పడుతాయి. అతని కర్మలను బట్టి అతని బంధువులు, చుట్టములు నడుచుకొంటారు. అతడు చేయు కర్మలే అతని సుఖదుఃఖములకు దారితీస్తాయి.

దానమేవ పరో ధర్మో దానాత్సర్వమవాప్యతే ।
దానం స్వర్గఇ్చ రాజ్యఇ్చ దద్యాద్దానం తతో నరః ॥4॥

దానం చేయుట పరమధర్మం. దానం చేయుటవలన అంతయు మంచి జరుగుతుంది. దానం చేయుట వలన స్వర్గం లభిస్తుంది. దానం రాజ్యమును సంపాదించిపెట్టుతుంది (స్వర్గమును) అందుచే ప్రతివ్యక్తి ఉదారంగా దానం చేయాలి.

ఏకతో దానమేవాహుః సమప్రవరదక్షిణమ్ ।
ఏకతో భయభీతస్య ప్రాణినః ప్రాణరక్షణమ్ ॥5॥

పూర్తిగా ధనంతో దక్షిణరూపంగా ఇచ్చిన మంచిది. ఇది భయపడుతున్న జీవికి ప్రాణరక్షణను ఇస్తుంది.

తపసా బ్రహ్మచర్యేణ యజ్ఞైః స్నానేన వా పునః ।
ధర్మస్య నాశకా యే చ తే వై నిరయగామినః ॥6॥

తపస్సు చేసి ధర్మం, బ్రహ్మచర్యమును ఆచరించి, యాగములు చేసి పుణ్యస్నానములను ఆచరించి, ధర్మమును ఆచరించాలి. వీటిని నాశనం చేయువారు నరకమునకు వెళతారు.

యే చ హోమ జప స్నాన దేవతార్చన తత్పరాః ।
సత్య క్షమా దయా యుక్తాస్తే నరాః స్వర్గగామినః ॥7॥

హోమములు చేయాలనే కోరిక గల వ్యక్తులు జపములు, పవిత్రస్నానములు మరియు దేవతాపూజలు చేయువారు మరియు సత్యసంధులు, దయాగుణం కలిగిన వారు, క్షమాగుణం గల వారు స్వర్గమునకు పోతారు.

న దాతా సుఖదుఃఖానాం న చ హర్తాస్తి కశ్చన ।
స్వకృతాన్యేవ భుఞ్జన్తే దుఃఖాని చ సుఖాని చ ॥8॥

ఇతరులెవరు సుఖమును గాని, దుఃఖమును గాని దానం చేయరు. ఎవరు సుఖదుఃఖములను పోగొట్టలేరు. మానవులు తమ తమ చేష్టల వలన సుఖదుఃఖములను అనుభవిస్తారు.

ధర్మార్థం జీవితం యేషాం దుర్గాణ్యతితరన్తి తే ।
సన్తుష్టః కో న శక్నోతి ఫలమూలైశ్చ వర్తితుమ్ ॥9॥

తన జీవితమునంతను ధారపోసి ధర్మమును కాపాడువారు ఎటువంటి కష్టములనైనను దాటుతారు. తృప్తి కలవాడు కందమూలాది ఫలములను తిని, ఎందులకు జీవించలేడు?

సర్వ ఏవ హి సౌఖ్యేన సఙ్కటాన్యవగాహతే ।
ఇదమేవ హి లోభస్య కార్యం స్యాదతిదుష్కరమ్ ॥10॥

ప్రతి ఒక్కరు సుఖముల కొరకు, పరిచయముల కొరకు కష్టములలో మునుగుతున్నారు. ఇదియే లోభం వలన కూడా కలుగుతోంది. దీనిని తొలగించుట కష్టసాధ్యం.

లోభాత్క్రోధః ప్రభవతి లోభాత్ ద్రోహః ప్రవర్తతే ।
లోభాన్మోహశ్చ మాయా చ మానో మత్సర ఏవ చ ॥11॥

లోభం (పిసినగొట్టు తనం) వలన క్రోధం, లోభం వలన ద్రోహం (కీడుతలపెట్టుట), లోభం వలన మోహం (అజ్ఞానము), మాయ, దురభిమానం, మత్సరం (ఓర్వలేని తనం) ఇవి అన్నియు కలుగుతాయి.

రాగద్వేషానృత క్రోధ లోభమోహ మదోజ్ఝితః ।
యః సః శాన్తః పరం లోకం యాతి పాపవివర్జితః ॥12॥

అనురాగం, అసహ్యం, అసత్యం, కోపం, పిసినారితనం, అజ్ఞానం మరియు క్రొవ్వుపోగొట్టుకొనుట వలన ప్రశాంతత, నిశ్చలత ఏర్పడి పాపములు లేని ఊర్ధ్వలోకములను పొందుతాడు.

దేవతా మునయో నాగా గన్ధర్వా గుహ్యకా హర ।
ధార్మికం పూజయన్తీహ న ధనాఢ్యం న కామినమ్ ॥13॥

ఓ హరా! దేవతలు, ఋషులు, నాగదేవతలు, గంధర్వులు మరియు గుహ్యకులు (దేవయోనులు) ధర్మాత్ములను గౌరవిస్తారు కాని ధనవంతులను, కామికులను కాదు.

అనన్తబలవీర్యేణ ప్రజ్ఞయా పౌరుషేణ వా ।
అలభ్యం లభతే మర్త్యస్తత్ర కా పరివేదనా ॥14॥

హద్దులేని పరాక్రమం, తెలివితేటలు, పురుషకారం వలన అసాధ్యములైన వాటిని కూడా మానవుడు సాధించగలుగుతున్నాడు. అందుచే దుఃఖించుటకు అవకాశం లేదు.

సర్వసత్త్వదయాత్యర్థా సర్వేన్ద్రియవినిగ్రహః ।
సర్వత్రానిత్యబుద్ధిత్వం శ్రేయః పరమిదం స్మృతమ్ ॥15॥

సర్వజీవరాశుల యందు దయాగుణం కలిగి యుండుట, తన జ్ఞానేంద్రియములను అదుపులో వుంచుకొనుట, అన్నియు అనిత్యం (ఏదియు శాశ్వతం కాదు) అనుభావన ఇదియే మనము అంతిమంగా సాధించవలసినది.

పశ్యన్నివాగ్రతో మృత్యుం యో ధర్మం నాచరేన్నరః ।
అజాగళస్తనస్యేవ తస్య జన్మ నిరర్థకమ్ ॥16॥

మరణమును ముఖాముఖి ఎదుర్కొనుచున్నపుడు కూడా ఏ వ్యక్తి ధర్మకార్యములను ఆచరించడో అతని జీవితం మేక మెడలో వ్రేలాడుచున్న స్తనముల వలె వ్యథా ప్రాయమగును. (నిరర్థకం)

భ్రూణహా బ్రహ్మహా గోఘ్నః పితృహా గురుతల్పగః ।
భూమి సర్వగుణోపేతాం దత్త్వా పాపైః ప్రముచ్యతే ॥17॥

గర్భంలో వున్న శిశువును చంపినవాడును, బ్రాహ్మణుని చంపినవాడును, ఆవును చంపినవాడును, తండ్రిని చంపినవాడును, తన గురువుగారి యొక్క పడకను ఆక్రమించిన దుర్మార్గుడును వీరు మంచి లక్షణములు గల భూమిని దానం చేసినయెడల ఆ పాపముల నుండి విముక్తులవుతారు.

న గోదానాత్పరం దానం కశ్చిదస్తీహ మే మతిః ।
యాగౌర్న్యాయార్జితా దత్తా కృత్స్నం తారయతే కులమ్ ॥18॥

నా ఉద్దేశ్యం ప్రకారం గోదానమును మించిన దానం లేదు. న్యాయంగా సంపాదించిన ఆవును దానం చేసిన మొత్తం కుటుంబ సభ్యులందరు కష్టముల నుండి గట్టెక్కుతారు.

నాన్నదానాత్పరం దానం కిఞ్చిదస్తి వృషధ్వజ ।
అన్నేన ధార్యతే సర్వం చరాచరమిదం జగత్ ॥19॥

ఓ వృషధ్వజా! అన్న దానం మించిన దానము లేదు. ఈ చరాచర ప్రపంచమునకంతయు అన్నమే జీవనాధారం (జీవించుట ముఖ్యమైనది).

కన్యాదానం వృషోత్సర్గస్తీర్థసేవా శ్రుతం తథా ।
హస్త్యశ్వరథ దానాని మణిరత్న వసున్ధరాః ॥20॥

అన్నదానస్య సర్వాణి కలాం నార్హన్తి షోడశీమ్ ।
అన్నాత్ప్రాణా బలం తేజశ్చాన్నాద్వీర్యం ధృతిః స్మృతిః ॥21॥

కన్యాదానం, ఎద్దును దానం చేయుట, తీర్థయాత్రలు, ఉన్నతమైన పాండిత్యం, ఏనుగును, గుర్రమును, రథమును, రత్నములను, భూములను, దానమిచ్చుట అన్నదానం చేయుటవలన కలిగిన ఫలితంలో కనీసం పదహారవ వంతు కూడా రాదు. ప్రాణవాయువులు, బలం, కాంతి, పరాక్రమం, అదృష్టం, ధైర్యం, జ్ఞాపకశక్తి ఇవి అన్నియు అన్నం నుండే వచ్చుచున్నవి.

కూపవాపీతడాగాది ఆరామాణి చ కారయేత్ ।
త్రిసప్త కులముద్ధృత్య విష్ణులోకే మహీయతే ॥22॥

బావులు, చెరువులు, సరస్సులు ప్రజలకుపయోగపడు ఉద్యానవనములు ఏర్పాటుచేసిన వ్యక్తి తాను తరించుటయే గాక ఇరువదియొక్క వంశముల వారిని తన వారిని తరింపచేస్తాడు. అంతేగాక విష్ణులోకమున ఆనందమును పొందుతాడు.

సాధూనాం దర్శనం పుణ్యం తీర్థాదపి విశిష్యతే ।
కాలేన ఫలతే తీర్థం సద్యః సాధుసమాగమః ॥23॥

సాధువులను దర్శనం పుణ్యప్రదం. ఇది పవిత్రతీర్థయాత్రలకన్న గొప్పది. తీర్థయాత్రల వలన మనకు కాలక్రమమున ఫలం లభిస్తుంది. కాని సత్పురుషులను దర్శించుటవలన వెంటనే ఫలితం కలుగుతుంది.

సత్యం దమస్తపః శౌచం సంతోషశ్చ క్షమార్జవమ్ ।
జ్ఞానం శమో దయా దానమేష ధర్మః సనాతనః ॥24॥

సత్యవాక్పరిపాలన, ఇంద్రియనిగ్రహం, తపస్సు, శుచిగా వుండుట, తృప్తి, క్షమాగుణం, ముక్కుకు సూటిగా నడుచుకొనుట, జ్ఞానం (తెలివి) నిశ్చలత, దయ, దానం ఇవి అన్నియు సనాతనధర్మములు (శాశ్వతధర్మములు).

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే ధర్మసారకథనం నామ త్రయోదశాధిక ద్విశతతమోఽధ్యాయః ॥213॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ధర్మసారకథనం అనే పేరుగల రెండువందలపదమూడవ అధ్యాయం సమాప్తం.

చతుర్దశాధిక ద్విశతతమోఽధ్యాయః – రెండు వందల పద్నాల్గవ అధ్యాయం

ప్రాయశ్చిత్తమ్ – ప్రాయశ్చిత్తము

బ్రహ్మోవాచ – బ్రహ్మ పలికాడు.

ప్రాయశ్చిత్తాది వక్ష్యేఽహం నరకాద్యఘమర్దనమ్ ।
మక్షికా విప్రుషో నారీ భువి తోయం హుతాశనః ॥
మార్జారో నకులశ్చైవ శుచీన్యేతాని నిత్యశః ॥1॥

ప్రాయశ్చిత్తమునకు కావలసిన నియమములను నేను ఇపుడు విశదీకరిస్తాను. నరకమునందు ధ్రువీకరింపబడిన పాపములను పోగొట్టువాటిని తెలుపుతాను. ఈగలు, నీటి జల్లు, స్త్రీలు, భూమి మీద నీరు, నిప్పు, పిల్లి, ముంగిస ఇవి అన్నివేళల పవిత్రమైనవి.

యః శూద్రోచ్ఛిష్టసంస్పృష్టః ప్రమాదాద్భక్షయేద్ ద్విజః ।
అహోరాత్రోషితో భూత్వా పఞ్చగవ్యేన శుధ్యతి ॥2॥

ఒకవేళ ప్రమాదవశాన బ్రాహ్మణుడు శూద్రుడు తినగా మిగిల్చిన ఆహారమును భుజిస్తే కలిగే పాపం తొలగుటకు అతడు ఒక పగలు, ఒక రాత్రి ఉపవాసముండి, పంచగవ్యమును సేవించాలి (పుచ్చుకోవాలి) అపుడు అతడు శుచి అవుతాడు.

విప్రో విప్రేణ సంస్పృష్ట ఉచ్ఛిష్టేన కదాచన ।
స్నానం జప్యఞ్చ కర్తవ్యం దినస్యాన్తే చ భోజనమ్ ॥3॥

ఒక బ్రాహ్మణుడు, మరొక బ్రాహ్మణుడి ఎంగిలిచే అపవిత్రులయితే స్నానం, జపం చేయాలి. పగలు ముగిసిన తరువాతనే అతడు భోజనం చేయాలి.

అన్నం సమక్షికాకేశం శుధ్యేర్స్నానేన తత్క్షణాత్ ।
యశ్చ పాణితలే భుఙ్క్తే అఙ్గుల్యా బాహునా చ యః ॥4॥

అహోరాత్రేణ శుధ్యేత పిబేత్పతితవార్యుత ।
పీతశేషన్తు యత్తోయం వామహస్తేన మద్యవత్ ॥5॥

ఈగలు, వెంట్రుకలు (వెంట్రుకముక్కలు) ఆహారమును తీసికొనేటపుడు వస్తే వాటిని వెంటనే క్రక్కివేయాలి. శుచికొరకు అట్లు చేయాలి. అరచేతిలో పెట్టుకొని ఆహారపదార్థములు తినరాదు. వ్రేళ్ళు నాకరాదు. మోచేతి మీద పెట్టిన ఆహారం తిన్నను ఆ రోజు పగలు, రాత్రి ముగిసిన తరువాత శుచి అవుతాడు. అతడు పోసిన నీరు త్రాగాలి. ఎడమచేతితో త్రాగిన నీరు, లేదా ఇతరులు మిగిల్చిన నీరు త్రాగితే అది కల్లుతో సమానం. అందుచే అట్లు త్రాగరాదు. ఒకవేళ త్రాగితే కల్లు త్రాగుట వలన కలిగే పాపం అతనికి కలుగుతుంది.

చర్మమధ్యగతం తోయమశుచి స్యాన్న తత్పిబేత్ ।
అన్త్యజాతిరవిజ్ఞాతో నివసేద్యస్య వేశ్మని ॥6॥

చాన్ద్రాయణం పరాకం వా ద్విజాతీనాం విశోధనమ్ ।
ప్రాజాపత్యన్తు శూద్రస్య పశ్చాద్ జ్ఞాతే తథాపరే ॥7॥

తోలుసంచిలోని నీరు శుచికరమైనవి కావు. అపవిత్రమైనవి. తాను శూద్రుడను అని తెలుపక ఇతర వర్ణముల వారి ఇంటిలో శూద్రుడు నివసిస్తే వచ్చే పాపం ఆ ఇతర వర్ణములవారు చాంద్రాయణ వ్రతమును లేక పరాకవ్రతమును ఆచరించిన గాని పోదు. అట్లు నివసించినందుకు శూద్రుడు ప్రాజాపత్య హోమమును చేయాలి. తెలిసి కూడా ఏ వ్యక్తి అయిన అలా నివసిస్తే అతడు ఇతరములైన ప్రాయశ్చిత్తములను ఆచరించాలి.

యస్తత్ర భుఙ్క్తే పక్వాన్నం కృచ్ఛ్రార్థం తస్య దాపయేత్ ।
తేషామపి చ యో భుఙ్క్తే కృచ్ఛ్రపాదో విధీయతే ॥8॥

వారి గృహమునందు వండిన అన్నం తింటే అతడు కృచ్ఛ్రమను తపస్సులో సగం ఆచరించాలి. ఆ వర్ణం వారి ఇంటియందు ఆహారం తీసికొనిన కృచ్ఛ్రతపస్సులో నాలుగవ వంతు ఆచరించాలి.

రజకానాఞ్చ శైలూష వేణు చర్మోపజీవినామ్ ।
ఏతదన్నఞ్చ యో భుఙ్క్తే ద్విజశ్చాన్ద్రాయణం చరేత్ ॥9॥

చాకలి, కళాకారుడు, మేదరి, చెప్పులు కుట్టువాడు అను వీరి ఇంట బ్రాహ్మణుడు ఆహారం తీసికొంటే చాంద్రాయణ వ్రతమును చేయాలి.

చాణ్డాలకూప భాణ్డేషు అజ్ఞానాత్పిబతే జలమ్ ।
కుర్యాత్సన్తాపనం విప్రస్తదర్ధఞ్చ విశః స్మృతమ్ ॥10॥

తెలిసీ తెలియక (అజ్ఞానం వలన) చండాలునికి చెందిన బావి నుండి గాని, అతనికి చెందిన కుండ నుండి గాని బ్రాహ్మణుడు నీరు త్రాగితే అతడు "సన్తాపం" అను వ్రతమును చేయాలి. వైశ్యుడు ఆ తపస్సులో సగం ఆచరించాలి.

పాదం శూద్రస్య దాతవ్యమజ్ఞానాదన్త్యవేశ్మని ।
ప్రాయశ్చిత్తం త్రికృచ్ఛ్రం స్యాత్పరాకమన్త్యజాగతౌ ॥11॥

శూద్రుడు అటువంటి పరిస్థితులలో నాలుగవ వంతు చేయాలి. తప్పనిసరి పరిస్థితులలో తక్కువ కులంలోని వారి ఇంటిలో భోజనం చేస్తే దానికి ప్రాయశ్చిత్తం మూడు కృచ్ఛ్రములు. తక్కువ కులంలో పుట్టిన స్త్రీ సంగమం ప్రాయశ్చిత్తం 'పరాక'మనువ్రతం.

అన్త్యజోచ్ఛిష్టభుక్శుద్ధ్యేద్ ద్విజశ్చాన్ద్రాయణేన చ ।
చణ్డాలాన్నం యదా భుఙ్క్తే ప్రమాదాద్వైన్దనఞ్చరేత్ ॥12॥

శూద్ర కులంలో పుట్టినవారి ఇంటి యందు బ్రాహ్మణుడు భోజనం చేస్తే చాంద్రాయణవ్రతమును ఆచరించిన పవిత్రుడవుతాడు. పొరపాటున చండాలుని అన్నమును తింటే ప్రాయశ్చిత్తముగా చాంద్రాయణ వ్రతం చేయాలి.

క్షత్రజాతిః సాన్తపనం యజ్ఞీరాత్రం పరే తథా ।
ఏకవృక్షీ తు చణ్డాలః ప్రమాదాద్ బ్రాహ్మణో యది ॥
ఫలం భక్షయతే తత్ర అహోరాత్రేణ శుధ్యతి ॥13॥

క్షత్రియుడు సాంతపనమను వ్రతంను ఆచరించాలి. ఇతరులు జపం, యజ్ఞం ఒకరాత్రి వరకు చేయాలి. చండాలుని ఇంటి వద్దనున్న చెట్టు పండు బ్రాహ్మణుడు తింటే దానికి ప్రాయశ్చిత్తంగా అతడు ఒక పగలు, ఒక రాత్రితో గాని శుద్ధి అవదు.

భుఙ్క్త్వో చ్ఛిష్టమపి వాన్తాచ్చణ్డాలం స్పృశతే యది ।
గాయత్ర్యష్టసహస్రం తు ద్రుపదాం వా శతం జపేత్ ॥14॥

శుద్ధి లేని ఎంగిలిని తినుటవలన వచ్చిన పాపం దానిని డోకివేయుటవలన పోతుంది. అతడు గనుక చండాలుని తాకితే ఎనిమిది వేల సార్లు గాయత్రీ మంత్రమును జపించాలి, లేదా నూరుసార్లు 'ద్రుపదా' మన్త్రమును జపించాలి.

చణ్డాలశ్వాపచాన్తే వా విణ్మూత్రే తు కృతేన వా ।
ప్రాయశ్చిత్తం త్రిరాత్రం స్యాత్పరాకశ్చాన్త్యజాగతౌ ॥15॥

చండాలుని ఆహారం తినుట లేక (కుక్కమాంసం వండువాడింటియందు) మలమూత్రములు విసర్జించిన తరువాత సరిగా కడుగుకొనక ఆహారం తీసికొనిననూ ప్రాయశ్చిత్తం మూడు రాత్రులు ఉపవాసముండుట. తక్కువ కులంలోని స్త్రీని సంగమించుటవలన వచ్చు పాపం పోవుటకు 'పరాక'మను తపస్సును చేయాలి.

అకామతః స్త్రియో గత్వా పరాకస్తత్ర సాధకః ।
అన్త్యజాతి ప్రసూతస్య ప్రాయశ్చిత్తం న విద్యతే ॥16॥

తనకు ఇష్టం లేక పోయినా బలవంతంగా ఆ స్త్రీతో సంగమం చేస్తే వచ్చు పాపమునకు ప్రాయశ్చిత్తం 'పరాక'మను తపస్సు. ఇదే సందర్భంలో తక్కువ కులస్థుడు చేసిన పాపమునకు ప్రాయశ్చిత్తం లేదు.

మద్యాదిదుష్ట భాణ్డేషు యదాపః పిబతే ద్విజః ।
కృచ్ఛ్రపాదేన శుధ్యేత పునః సంస్కారకర్మణా ॥17॥

మద్యం సేవించు పాత్రయందు బ్రాహ్మణుడు నీరు త్రాగుట వలన అతడు అపవిత్రుడవుతాడు. దానికి అతడు కృచ్ఛ్రమను తపస్సుతో నాలుగవవంతు చేసి, సంస్కారములన్నింటిని యథావిధిగా చేయాలి. (అనగా యజ్ఞోపవీతమును మార్చుకొనుట, గాయత్రీ జపం చేయుట మొదలైనవి).

యే ప్రత్యవాసితా విప్రా వజ్రాగ్నిపవనాదిషు ।
అన్నపానాది సంగృహ్యా చికీర్షన్తి గృహాన్తరమ్ ॥18॥

చారయేత్త్రీణి కృచ్ఛ్రాణి త్రీణి చాన్ద్రాయణాని వై ।
జాతకర్మాది సంస్కారం వసిష్ఠో మునిరబ్రవీత్ ॥19॥

సర్వసంగపరిత్యాగం చేసి అనగా సన్న్యసించిన బ్రాహ్మణుడు మరల గృహస్థునిగా మారదలచి ఆహారం, పానీయములు ప్రోగుచేసికొనిన యెడల మూడు కృచ్ఛ్రవ్రతములు, మూడు చాంద్రాయణములు ప్రాయశ్చిత్తంగా చేయాలి. జాతక కర్మలు మొదలు అన్ని సంస్కారములను గురించి వసిష్ఠమహర్షి తెలిపియున్నాడు.

ప్రాజాపత్యాదిభిర్భ్రష్టా స్త్రీ శుధ్యేత ద్విభోజనాత్ ।
ఉచ్ఛిష్టోచ్ఛిష్ట సంస్పృష్ట శునా శూద్రేణ వా ద్విజః ॥20॥

ఉపోష్య రజనీమేకాం పఞ్చగవ్యేన శుధ్యతి ।
వర్ణబాహ్యేన సంస్పృష్టః పఞ్చరాత్రేణ వై తదా ॥21॥

అపరిశుద్ధమైన స్త్రీ పంచగవ్యమును సేవిస్తే మరల శుద్ధి అవుతుంది. మరియు ఇద్దరు బ్రాహ్మణులకు భోజనం పెట్టాలి. శూద్రుని గాని, కుక్కను గాని తాకి కాని ఉచ్ఛిష్టం చేత (అనగా ఎంగిలి తినుట) అపవిత్రుడు అయిన బ్రాహ్మణుడు ఒక రాత్రి ఉపవాసముండి పంచగవ్యమును సేవించాలి. అపుడు అతడు పరిశుద్ధుడవుతాడు. వేరే కులస్థులను తాకుటవలన అతడు అయిదు రాత్రులు ఉపవాసము ఉండాలి.

అదుష్టాః సన్తతా ధారా వాతో ద్ధూతాశ్చ రేణవః ।
స్త్రియో బాలాశ్చ వృద్ధాశ్చ న దుష్యన్తి కదాచన ॥22॥

ఎడ తెరపి లేకుండా ప్రవహించే నీరు అపరిశుద్ధం కాదు. గాలిచే ఎగరగొట్టబడిన దుమ్ము పవిత్రం. స్త్రీలు, పిల్లలు, వృద్ధులు, ఎప్పుడూ పరిశుద్ధులే.

నిత్యమాస్యం శుచి స్త్రీణాం శకున్తైః పాతితం ఫలమ్ ।
ప్రసవే చ శుచిర్వత్సః శ్వా మృగో గ్రహణే శుచిః ॥23॥

స్త్రీ యొక్క నోరు ఎల్లప్పుడు పవిత్రమైనది. పక్షులచే కొరకబడిన పండు మంచిది. తల్లి గర్భం నుండి బయటపడే సమయమున దూడ చాలా శుద్ధమైనది. ఇతర జంతువును పట్టుకొని పెనగులాడు కుక్క శుచి అయినది.

ఉదకీ చోదకస్థం తు స్థలేషు స్థలజః శుచి ।
పాదౌ స్థాప్యౌ చ తత్రైవ ఆచాన్తః శుచితామియాత్ ॥24॥

జలచరములు నీటి యందున్నను, నేలపై వున్నను పవిత్రమైనవి. జలచరములు కానివి నేల మీద వున్నపుడు పవిత్రమైనవి. నీటిలో నిలబడి ఆచమనం చేసేవ్యక్తి పరిశుద్ధుడవుతాడు.

భస్మనా శుధ్యతే కాంస్యం సురయా యన్న లిప్యతే ।
మూత్రేణ సురయా మిశ్రం తాపనైః ఖలు శుధ్యతి ॥25॥

కల్లు కంచుపాత్ర తాకని బూడిదతో రుద్దుట వలన శుద్ధి అవుతుంది. కల్లుచే అపరిశుభ్రమైతే ఆవు మూత్రం వలన గాని, వేడి చేయుటవలన గాని శుద్ధి అవుతుంది.

గవాఘ్నాతాని కాంస్యాని శూద్రోచ్ఛిష్టాని యాని చ ।
కాక శ్వాన హతాన్యేవ శుధ్యన్తి దశ భస్మనా ॥26॥

కంచుపాత్రలు ఆవుల చేత వాసన చూడబడినా, లేక శూద్రుని ఎంగిలి వున్నా, లేక కాకి చేత గాని కుక్క చేత గాని తన్నబడినా అపవిత్రమవుతాయి. వాటిని మరల పదిసార్లు బూడిదతో తోమిన శుద్ధి అవుతాయి.

శూద్రభాజన భోక్తా యః పఞ్చగవ్యం తూపోషితః ।
ఉచ్ఛిష్టం స్పృశతే విప్రః శ్వశూద్ర శ్చాపరాధికః ॥27॥

ఉపోషితః పఞ్చగవ్యాచ్ఛుధ్యేత్ స్పృష్ట్వా రజస్వలామ్ ।
అనుదకేషు దేశేషు చౌరవ్యాఘ్రాకులే పథి ॥28॥

కృత్వా మూత్రపురీషన్తు ద్రవ్యహస్తో న దుష్యతి ।
భూమౌ నిక్షిప్య తద్ద్రవ్యం శౌచం కృత్వా సమాహితః ॥29॥

శూద్రుని పాత్రలో భోజనం చేసిన బ్రాహ్మణుడు ఉపవాసముండి పంచగవ్యమును సేవించాలి. బ్రాహ్మణుడు భోజనం చేసిన తరువాత నోరు పుక్కిలించి, ఉమ్మకున్నచో అపరిశుద్ధుడవుతాడు. కుక్కను, శూద్రుని తాకిన బ్రాహ్మణుడు అపవిత్రుడవుతాడు. మరల శుద్ధి అగుటకు అతడు ఉపవాసముండాలి. బహిష్టుసమయంలో స్త్రీని తాకిన శుద్ధి అగుటకు పంచగవ్యమును సేవించాలి. పొడిగానున్న ప్రాంతమున నీరు లేనిచోట మలమూత్రములను విసర్జించినా లేక దొంగలు, పులులు సంచరించు మార్గమున విసర్జన చేసినా అతడు తన చేతిలో కొన్ని నాణెములను వుంచుకొంటే అపవిత్రుడు కాడు. శౌచమును తీసికొనునపుడు నాణెములను నేలపై వుంచాలి.

ఆరనాలం దధిక్షీరం తక్రన్తు కృశరఞ్చ యత్ ।
శూద్రాదపి చ తద్ గ్రాహ్యం మాషం మధు తథాన్త్యజాత్ ॥30॥

గంజి (అంబలి), పెరుగు, పాలు, మజ్జిగ మరియు కృశరం (బెల్లం, బియ్యం, నువ్వులు కలిపినది) వీటిని శూద్రుని నుండి కూడా తీసికొనవచ్చును. వీటితోపాటు మినుములు మొదలగునవి తక్కువ వర్ణముల వారి నుండి తీసికొనవచ్చును.

గౌడీం పైష్టీఞ్చ మాధ్వీకం విప్రాదిర్యః సురాం పిబేత్ ।
సురాం పిబన్ద్విజః శుధ్యేదగ్నివర్ణాం సురాం పిబేత్ ॥31॥

బ్రాహ్మణుడు గాని ఇతరవర్ణముల వారు గాని గౌడి, పైష్టి లేక మాధ్వీకం అను పేరు గల సురాపానం చేస్తే వారు అగ్నివర్ణం కలిగిన సురను పానం చేసినంత శుద్ధి అవుతారు.

విప్రైః పఞ్చశతం జప్యం గాయత్ర్యాః క్షత్రియస్య చ ।
శతం విప్రశ్చ భుక్త్వాన్నం పానపాత్రేణ సూతకే ॥32॥

శిశువు మరణించిన లేక జన్మించిన ఇంటియందు బ్రాహ్మణుడు నీరు త్రాగితే అపవిత్రుడవుతాడు. మరల పవిత్రుడగుటకు అయిదువందలసార్లు గాయత్రీ మన్త్రమును జపించాలి. క్షత్రియులు, వైశ్యులు ఇదే సందర్భమున వందసార్లు గాయత్రీ జపమును చేయాలి.

శుచిర్విప్రో దశాహేన క్షత్రియో ద్వాదశాహతః ।
వైశ్యః పఞ్చదశాహతః శూద్రో మాసేన శుధ్యతి ॥33॥

బ్రాహ్మణుడు తన ఇంటిలో ఎవరైనా మరణిస్తే పదిరోజుల తరువాత శుచి అవుతాడు. క్షత్రియుడు పన్నెండు రోజుల తరువాత, వైశ్యుడు పదిహేను రోజుల తరువాత, శూద్రుడు నెలరోజుల తరువాత శుచి అవుతాడు.

రాజ్ఞాం యుద్ధేషు యజ్ఞాదౌ దేశాన్తరగతేషు చ ।
బాలే ప్రేతే చ యన్మాసే సద్యః శౌచం విధీయతే ॥34॥

రాజుల యుద్ధభూమి యందు, యజ్ఞయాగాదులు చేయునపుడు, దేశాంతరం వెళ్ళినపుడు, మరియు ఒక శిశువు నెల లోపల మరణించినపుడు 'మైల' వుండదు. వెంటనే శుద్ధి అవుతుంది.

అవివాహా తథా కన్యా ద్విజో యో మౌఞ్జీవర్జితః ।
జాతదన్తశ్చ బాలస్య కుమారీ చ త్రివర్షికా ॥35॥

తేషాం శుద్ధిస్త్రిరాత్రేణ గర్భస్రావే చ రాత్రిభిః ।
సూత యాం మాసతుల్యాశ్చ చతుర్థేహ్ని రజస్వలా ॥36॥

వివాహం కాని స్త్రీ, ఉపనయనం కాని బ్రాహ్మణుడు, అప్పుడే పళ్ళు వచ్చిన పిల్లవాడు, మూడేళ్ళ బాలిక, వీరు మరణిస్తే మూడురోజులు మైల వుంటుంది. (అపరశుద్ధి). గర్భస్రావమైతే ఎన్ని నెలలు ఆ బిడ్డను కడుపుతో వున్నదో అన్ని రోజులు మైల వుంటుంది. బహిష్ఠు అయిన స్త్రీ నాల్గవరోజున శుచి అవుతుంది.

దుర్భిక్షే రాష్ట్రసంపాతే సూతకే మృతకేపి వా ।
నియమాశ్చ న దుష్యన్తి దానధర్మపరాస్తదా ॥37॥

దీక్షాకాలే వివాహాదౌ దేవ ద్విజనిమన్త్రితే ।
పూర్వసఙ్కల్పితే వాపి నాశౌచం మృతసూతకే ॥38॥

కరువు కాటకములప్పుడు, గడబిడలు జరిగినపుడు, ఉపదేశ సమయములందు, మతపరమైన వైదిక కర్మలు నిర్వహించునపుడు, వివాహమునకు ప్రయత్నములు చేయునపుడు, బ్రాహ్మణులను శ్రాద్ధమునకు

ఆహ్వానించునపుడు మొదలగు సందర్భములలో జననమరణములకు సంబంధించిన అశౌచములు అడ్డుపడవు. నిత్యనైమిత్తికర్మలు, దానధర్మములను ఆపవలసిన అవసరం లేదు.

ప్రసూత పత్నీసంస్పృశ్యాదశుచిః స్యాత్తథా ద్విజః ।
అగ్నయో యత్ర హూయన్తే వేదో వా యత్ర పఠ్యతే ॥39॥

సతతం వైశ్వదేవాది న తేషాం సూతకం భవేత్ ।
అశుద్ధే చ గృహే భుక్తే త్రిరాత్రాచ్ఛుధ్యతి ద్విజః ॥40॥

ప్రసూతి కాలమున బ్రాహ్మణుడు తన భార్యను తాకితే అపవిత్రుడవుతాడు. నిత్యాగ్నిహోత్రం ఎప్పుడూ కాపాడువానికి 'జననం' వలన అశుచి లేదు. వేదపారాయణ నిత్యం జరుగుచోట, విశ్వేదేవి శ్రాద్ధమును శాశ్వతంగా చేయుచోట అశుచి వుండదు (జననమునకు సంబంధించిన). అపరిశుద్ధమైన గృహములందు బ్రాహ్మణుడు భోజనం చేస్తే మూడు రోజులు తరువాత అతడు శుచి అవుతాడు.

బ్రాహ్మణీ క్షత్రియా వైశ్యా శూద్రా చైవ రజస్వలా ।
అన్యోన్య స్పర్శనాత్తత్ర బ్రాహ్మణీ తు త్రిరాత్రతః ॥41॥

ద్విరాత్రతః క్షత్రియా చ శుద్ధా వైశ్యాహ్యుపోషితా ।
శూద్రా స్నానేన శుధ్యేత ద్రోణార్థం న విసర్జయేత్ ॥42॥

నాలుగు వర్ణముల వారు రజస్వల అయిన సమయమున ఒకరి నొకరు స్పృశిస్తే అశుద్ధులవుతారు. బ్రాహ్మణస్త్రీలు మూడు రోజుల తరువాత పవిత్రులవుతారు. క్షత్రియస్త్రీలు రెండురోజులు తరువాత, వైశ్యస్త్రీలు ఒకరోజు ఉపవాసం చేసిన తరువాత, శూద్రస్త్రీలు స్నానం చేసిన వెంటనే పవిత్రులవుతారు. 'ద్రోణ' ముతో బరువు కొలిచినపుడు వస్తువులను విసర్జించనవసరం లేదు.

కాక శ్వానోపనీతన్తు అన్నం బాహ్యన్తు తత్త్యజేత్ ।
సువర్ణాద్భిః సమభ్యుక్ష్య హుతాశే చ ప్రతాపయేత్ ॥43॥

కాకులు, కుక్కలు ముట్టుకొన్న అన్నం (వండిన ఆహారం) అపవిత్రమవుతుంది. అట్టి ఆహారం యొక్క పై భాగమును తీసివేయాలి. బంగారం ముక్క వుంచిన నీటితో శుద్ధి చేసి, (నీరు జల్లి) నిప్పుపై కొంచెం వేడి చేసిన బంగారం ముక్కను నీటిలో వుంచి ఆ నీరు చల్లాలి.

కూపే చ పతితౌ దృష్ట్వా శ్వశృగాలౌ చ మర్కటమ్ ।
తత్కూపస్యోదకం పీత్వా శుధ్యేద్విప్రస్త్రిభిర్దినైః ॥
క్షత్రియోఽహర్ద్వయేనైవ వైశ్యో వైకాహతః పరమ్ ॥44॥

కుక్క, నక్క, కోతికి చెందిన మృతశరీరం బావిలో పడినట్లు చూసిన బ్రాహ్మణుడు మూడు రోజులు ఉపవాసముండాలి. క్షత్రియుడు రెండు రోజులు, వైశ్యుడు ఒకరోజు ఉపవాసముండాలి.

అస్థి చర్మ మలం వాపి మూషికం యది కూపతః ।
ఉద్ధృత్య చోదకం పఞ్చగవ్యాచ్ఛుధ్యేత శోధితమ్ ॥45॥

ఎముకలు, చర్మం, మలం, చనిపోయిన ఎలుక బావిలో పడితే ఆ బావిలోని నీటినంతటిని తోడివేసి, ఎండగట్టి, ఆ బావిని పంచగవ్యంతో చల్లిన అది మరల శుద్ధి అవుతుంది.

తడాగే పుష్కరిణ్యాదౌ భస్మాది పాతయేత్తథా ।
షట్ కుమ్భానప ఉద్ధృత్య పఞ్చగవ్యేన శుధ్యతి ॥46॥

చెరువుగాని, సరస్సుగాని (పుష్కరిణి) పై విధంగా అపవిత్రమైతే పవిత్రమైన విభూదిని అందు జల్లాలి. మరియు ఆరుకుండల నీటిని తీసివేయాలి. తరువాత పఞ్చగవ్యమును పోసిన పవిత్రమవుతుంది.

స్త్రీరజః పతితం మధ్యే త్రింశత్కుమ్భాన్సముద్ధరేత్ ।
అగమ్యాగమనం కృత్వా మద్యగోమాంసభక్షణమ్ ॥47॥

శుధ్యేచ్చాంద్రాయణాద్విప్రః ప్రాజాపత్యేన భూమిపః ।
వైశ్యాః సన్తాపనా చ్ఛూద్రః పఞ్చాహోభిర్విశుధ్యతి ॥48॥

స్త్రీలు బయట వున్నపుడు రక్తస్రావమవుతుంది. అది చెరువు మధ్యలో వున్నపుడు ప్రవహించునీరుతో కలసి అపవిత్రం చేస్తుంది. అప్పుడు ముప్పయికుండల నిండా నీరు తీసి బయటపారబోయాలి. నిషిద్ధమైన స్త్రీతో మైథునం చేసిన వ్యక్తి, కల్లు మొదలగువాటిని సేవించినవాడు, పందిమాంసమును తిన్నవాడు అపరిశుద్ధుడు, అటువంటప్పుడు బ్రాహ్మణుడు చాంద్రాయణ వ్రతం చేయాలి. శుద్ధి అవుతాడు. క్షత్రియుడు (రాజునకు) ప్రాజాపత్య హోమం చేసిన శుద్ధి అవుతాడు. వైశ్యుడు సాంతాపనమును చేసిన శుద్ధి అవుతాడు. శూద్రుడు అయిదు రోజులు ఉపవాసముండాలి.

ప్రాయశ్చిత్తే కృతే దద్యాత్ గవాం బ్రాహ్మణభోజనమ్ ।
క్రీడాయాం శయనీయాదౌ నీలీవస్త్రం న దుష్యతి ॥
నీలీవస్త్రం న స్పృశేచ్చ నీలీ చ నిరయం వ్రజేత్ ॥49॥

ప్రాయశ్చిత్తకర్మలను నెరవేర్చిన తరువాత గోదానం చేయాలి. బ్రాహ్మణులకు భోజనములు పెట్టాలి. ఆటలలో నీలిరంగు దుస్తులు ధరించుటలో దోషం లేదు. పక్కబట్టగా వాడుటవలన (బెడ్‌షీట్) దోషం లేదు. నీలిరంగు (నీలిమందు) వస్త్రమును తాకరాదు. నిత్యం నీలిరంగు ధరించు వ్యక్తి నరకమునకు పోతాడు.

బ్రహ్మఘ్నశ్చ సురాపశ్చ స్తేయీ చ గురుతల్పగః ।
ఋక్షం దృష్ట్వా విశుధ్యన్తే సత్సంయోగీ చ పఞ్చమః ॥50॥

తతో ధేనుశతం దద్యాత్ బ్రాహ్మణానాన్తు భోజనమ్ ।
బ్రహ్మహా ద్వాదశాబ్దాని కుటీం కృత్వా వనే వసేత్ ॥51॥

న్యసేదాత్మానమగ్నౌ వా సుసమిద్ధే సురా పకః ।
స్తేయీ సర్వం వేదవిదే బ్రాహ్మణాయోపదాపయేత్ ॥
వృషభైకం సహస్రం గాం దద్యాచ్చ గురుతల్పగః ॥52॥

కృతపాపం చలేద్రోధే ద్వౌ పాదౌ బన్ధనే పశోః ।
సర్వకృచ్ఛ్రం నిపాతే స్యాత్కాన్తారే గృహదాహతః ॥53॥

బ్రహ్మహత్య చేసినవాడు, కల్లుతాగినవాడు, దొంగతనం చేసినవాడు, గురువుగారి పక్కను (పడక)ను ఆక్రమించినవాడు లేక అటువంటివారితో (సాన్నిహిత్యము) సన్నిహితంగా వున్నవారు పెద్ద ఎలుగుబంటు చూస్తే శుద్ధి అవుతారు. తరువాత అతడు వంద ఆవులు దానమిచ్చి బ్రాహ్మణులకు భోజనం పెట్టాలి. బ్రహ్మహత్య చేసిన వాడు పన్నెండు సంవత్సరములు అడవిలో కుటీరంలో వుండాలి. కల్లు సేవించినవాడు అగ్నిలో దూకాలి. దొంగతనం చేసినవాడు తాను సంపాదించినదంతయును బ్రాహ్మణులకు ధారపోయాలి (ఇచ్చివేయాలి). గురువుగారి శయ్యను ఆక్రమించినవాడు ఒక ఎద్దును గాని, వెయ్యి ఆవులను గాని దానమియ్యాలి. ఇవి ప్రాయశ్చిత్తములు. ఆవుకు బంధం వేసి, అన్యాయంగా కట్టివేసి, అడవిలో గాని, లేక మంటలో పెట్టి తగులపెట్టుట గాని చేయుట వలన పాపమును ఒడిగట్టుకొనువాడు కృచ్ఛ్రహోమమును పూర్తిగా చేయాలి.

ఘణ్టాభరణదోషేణ కృతపాదం మృతే గవి ।
అస్థిభఙ్గం గవాం కృత్వా శృఙ్గభఙ్గమథాపి వా ॥54॥

త్వగ్భేదం పుచ్ఛనాసాం వా మాసార్ధం యావకం పిబేత్ ।
సర్వం హస్త్యశ్వ శాస్త్రాద్యై ర్నిశ్చయం కృచ్ఛ్రమేవ తు ॥55॥

ఘంట మెడలో సరిగా కట్టకపోవుట వలన, ఎవరైనా దాని యొక్క ఎముకలను గాని, కొమ్ములను గాని విరగగొట్టిన, చర్మమును చీల్చినా, తోకను కత్తిరించినా, ముక్కును గాయపరచినా, పదిహేనురోజులు బార్లీజావ త్రాగి ప్రాయశ్చిత్తం చేయాలి. ఆయుధములతో ఏనుగులను, గుర్రములను గాయపరచుట కూడా పాపమే. దానికి ప్రాయశ్చిత్తం 'కృచ్ఛ్ర'మను తపస్సును పూర్తిగా చేయుటయే.

అజ్ఞానాత్ప్రాశ్య విణ్మూత్రం సురా సంస్పృష్టమేవ చ ।
పునః సంస్కారమాయాన్తి త్రయో వర్ణా ద్విజాతయః ॥56॥

తెలిసీ తెలియక మలమూత్రములను సేవించినా లేక కల్లును తాకినా పాపి అవుతాడు. అతడు అన్ని సంస్కారములను పూర్తి చేయాలి.

వపనం మేఖలా దణ్డో భైక్ష్యచర్యావ్రతాని చ ।
నివర్తన్తే ద్విజాతీనాం పునః సంస్కారమర్హతి ॥57॥

మరల సంస్కారములను ఆచరించునపుడు గుండు చేయించుకొనుట (గొరిగించుకొనుట), దర్భత్రాడు మొలకు కట్టుకొనుట, దండమును పట్టుకొనుట, భిక్షాటన చేయుట మొదలగు వానిని పాటించనవసరం లేదు.

ఆమమాంసం ఘృతం క్షౌద్రం స్నేహాశ్చ కాలసమ్భవః ।
అన్త్యభాణ్డస్థితాః సర్వే నిష్క్రాన్తాః శుచయస్మృతాః ॥58॥

పచ్చిమాంసం, నెయ్యి, తేనె, నిల్వవున్న నూనె చండాలుని పాత్ర నుండి తీసికొనినా అది తానంతట అదే శుచి అయిపోతుంది.

ఏకభుక్తం క్రమా నక్తం ఏకైకాహమయాచితమ్ ।
ఉపవాసః పాదకృచ్ఛ్రం కృచ్ఛ్రార్ధ ద్విగుణం హి యత్ ॥59॥

ప్రాజాపత్యస్తు తస్యాచ్చ సర్వపాతకనాశనమ్ ।
కృచ్ఛ్రం సప్తోపవాసైశ్చ మహాసన్తాపనం స్మృతమ్ ॥60॥

ఒకపూట పగలు ఆహారమును తీసికొంటే అది నాల్గవ వంతు కృచ్ఛ్రమవుతుంది. రెండవ రోజు ఒకరాత్రి రెండవ రోజు మరియు మూడవ రోజు ఎవరిని యాచించక పొందిన ఆహారమును తీసింటే కృచ్ఛ్రపాదమంటారు. నాల్గవ రోజున ఉపవాసముంటే అర్ధకృచ్ఛ్రమవుతుంది. దీనికి రెండింతలు వుంటే ప్రాజాప్రత్యమంటారు. ఇది పాపములన్నింటిని హరిస్తుంది. ఏడు రోజులు ఉపవాసముంటే దానిని 'మహాసన్తాపనం' అంటారు.

త్ర్యహముష్ణం పిబేచ్ఛాపః త్ర్యహముష్ణం పయః పిబేత్ ।
త్ర్యహముష్ణం పిబేత్ సర్పిఃతప్తకృచ్ఛ్రమఘాపహమ్ ॥61॥

మూడు రోజులు వేడి నీళ్ళనే తీసికొని, తరువాత మూడు రోజులు వేడిపాలు, తరువాత మూడు రోజులు వేడినెయ్యి మాత్రమే తీసికొనిన దానిని 'తప్తకృచ్ఛ్రం' అంటారు. ఇది అన్ని పాపములను పోగొట్టుతుంది.

ద్వాదశాహోపవాసేన పరాకః సర్వపాపహా ।
ఏకైకం వర్ధయేత్పిణ్డం శుక్లే కృష్ణే చ హ్రాసయేత్ ॥62॥

అన్ని పాపములను పోగొట్టు 'పరాక' అను తపస్సు పన్నెండు రోజులు ఉపవాసంతో కూడి వుంటుంది. ప్రాయశ్చిత్తకర్మల యందు పిండమును శుక్లపక్షమునందు ఒక్కొక్కటిగా పెంచాలి. కృష్ణపక్షమునందు ఒక్కొక్కటి తగ్గించాలి.

పయః కాఞ్చన వర్ణాయాః శ్వేతవర్ణే చ గోమయమ్ ।
గోమూత్రం తామ్రవర్ణాయా నీలవర్ణభవం ఘృతమ్ ॥63॥

దధిస్యాత్ కృష్ణవర్ణాయా దర్భోదక సమాయుతమ్ ।
గోమూత్రమాషకాణ్యష్టౌ గోమయస్య చతుష్టయమ్ ॥64॥
క్షీరస్య ద్వాదశ ప్రోక్తా దధ్నస్తు దశ ఉచ్యతే ।
ఘృతస్య మాషకాః పఞ్చ పఞ్చగవ్యం మలాపహమ్ ॥65॥

పంచగవ్యమునందు ఈ క్రింది పదార్థములుంటాయి. బంగారువన్నె కలిగిన ఆవుపాల యొక్క పాలు, తెల్లనిఆవు యొక్క పేడ, రాగివర్ణం కలిగిన ఆవు యొక్క మూత్రం, నీలివర్ణం కలిగిన ఆవుపాలతో తయారైన వెన్న, నల్లనిఆవు యొక్క పాలతో తయారైన పెరుగు, నీరు కలిపి దర్భగడ్డితో కలపాలి. ఎనిమిది మాషలు (కొలత) గోమూత్రం, నాలుగుమాషలు పేడ, పన్నెండు మాషలు పాలు, పదిమాషలు పెరుగు, అయిదు మాషలు నెయ్యి ఇవి సరియైన పాళ్ళలో వుంటాయి. ఈ పంచగవ్యం అన్ని పాపములను పోగొట్టుతుంది.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే ప్రాయశ్చిత్తం నామ చతుర్దశాధిక ద్విశతతమోఽధ్యాయః ॥214॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ప్రాయశ్చిత్తం అనే పేరుగల రెండువందల పద్నాల్గవ అధ్యాయం సమాప్తం.



పఞ్చ దశాధిక ద్విశతతమోఽధ్యాయః – రెండువందల పదిహేనవ అధ్యాయం
యుగధర్మకథనమ్ – యుగధర్మములు

బ్రహ్మోవాచ – బ్రహ్మ పలికాడు.

మునిభిశ్చరితా ధర్మా భక్త్యా వ్యాస మయోదితాః ।
యైః విష్ణుస్తుష్యతే చైవ సుఖాదిపరిచారకాః ॥1॥

ఓ వ్యాసా! నేను భక్తితో మునులు ఆచరించిన ధర్మములన్నింటిని విశదీకరించాను. వాటి ద్వారా శ్రీమహావిష్ణువు ఆనందిస్తాడు. అవి సుఖసంతోషములను ఇస్తాయి.

తర్పణేన చ హోమేన సన్ధ్యాయా వన్దనేన చ ।
ప్రాప్యతే భగవాన్ విష్ణుర్ధర్మకామార్థమోక్షదః ॥2॥

ధర్మో హి భగవాన్ విష్ణుః పూజా విష్ణోస్తు తర్పణమ్ ।
హోమః సన్ధ్యా తథా ధ్యానం ధారణా సకలం హరిః ॥3॥

ధర్మార్థకామమోక్షములనిచ్చు విష్ణువును తర్పణముల ద్వారా, హోమములద్వారా సంధ్యావందనం ద్వారా పొందవచ్చును. ధర్మమే విష్ణువు, పూజయే విష్ణువు, తర్పణం చేయుటయే విష్ణువు, హోమం, సంధ్యావందనం, ధ్యానం అన్నియు విష్ణువుమయం. అంతటా ఆయనే.

ప్రలయం జగతో వక్ష్యే తత్సర్వం శృణు శౌనక ।
చతుర్యుగసహస్రన్తు కల్పైకాబ్దదినం స్మృతమ్ ॥4॥

ఓ శౌనకా! నేను ఇపుడు ప్రలయం గూర్చి వివరిస్తాను. అంతయు విను. వెయ్యి మహాయుగములు ఒక కల్పం. ఇది బ్రహ్మ గారికి ఒక దినం.

కృత త్రేతా ద్వాపరాది యుగావస్థాం నిబోధ మే ।
కృతే ధర్మశ్చతుష్పాచ్చ సత్యం దానం తపో దయా ॥5॥

యుగధర్మములను తెలిపెదను, విను. కృత, త్రేతా, ద్వాపర, కలి అని నాలుగు యుగములు. కృతయుగము నందు ధర్మం నాలుగు పాదములపై నిలుస్తుంది. సత్యం, దానం, తపస్సు, దయ ఈ నాలుగు నాలుగు పాదముల పై నిలుస్తాయి.

ధర్మపాతా హరిశ్చేతి సన్తుష్టా జ్ఞానినో నరాః ।
చతుర్వర్షసహస్రాణి నరా జీవన్తి వై తదా ॥6॥

అపుడు హరి ధర్మమును కాపాడాడు. తెలివి గల జ్ఞానులందరు తృప్తి చెందారు. మానవులు అప్పుడు నాలుగువేల సంవత్సరములు జీవించారు.

కృతాన్తే క్షత్రియైర్విప్రా విట్ శూద్రాశ్చ జితా ద్విజైః ।
శూరశ్చాతిబలో విష్ణూ రక్షాంసి చ జఘాన హ ॥7॥

కృతయుగాంతమున క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు, బ్రాహ్మణులను జయించారు. శక్తిమంతుడై, పరాక్రమవంతుడైన శ్రీమహావిష్ణువు రాక్షసులను సంహరించాడు.

త్రేతాయుగే త్రిపాద్ధర్మః సత్యదానదయాత్మకః ।
నరా యజ్ఞ పరాస్తస్మింస్తథా క్షత్రోద్భవం జగత్ ॥8॥

త్రేతాయుగమునందు ధర్మం మూడు పాదముల మీద నడిచింది. (నిలిచింది). సత్యం, దానం, దయ అప్పటి ప్రధాన లక్షణాలు. అప్పుడు జనులు ఎక్కువగా యజ్ఞయాగాదులయందు శ్రద్ధ వహించారు. విశ్వమున క్షత్రియులు (భూ భారమును వహించారు) అందరిని పోషించారు.

రక్తో హరిర్నరైః పూజ్యో నరా దశశతాయుషః ।
తత్ర విష్ణుర్భీమరథః క్షత్రియా రాక్షసానహన్ ॥9॥

ఎర్రని వర్ణములో వుండి హరి పూజింపబడేవాడు. మానవులు వెయ్యి సంవత్సరములు జీవించేవారు. ఆ యుగంలో విష్ణువునకు గొప్ప రథం కలదు. అపుడు క్షత్రియులు రాక్షసులను సంహరించారు. (విష్ణువే భీమరథుడు అను క్షత్రియరాజుగా అవతరించి, రాక్షసులను సంహరించాడు.)

ద్విపాదవిగ్రహోధర్మః పీతతాం చాచ్యుతే గతే ।
చతుఃశతాయుషో లోకా ద్విజక్షత్రోద్భవాః ప్రజాః ॥10॥

ద్వాపరయుగమునందు విష్ణుమూర్తి పసుపురంగులో ఉంటాడు. ధర్మం రెండు పాదములపైన నిలుస్తుంది. జనులు నాలుగు వందల సంవత్సరములు జీవిస్తారు. బ్రాహ్మణులు క్షత్రియులపై ఆధారపడి జీవిస్తారు.

తత్ర దృష్ట్వాల్పబుద్ధీంశ్చ విష్ణుర్వ్యాసస్వరూపధృక్ ।
తదేకం తు చతుర్వేదం చతుర్ధా వ్యభజత్ పునః ॥11॥

జనులు బొత్తిగా అల్పజ్ఞానులని తెలిసి విష్ణుభగవానుడు వ్యాసభగవానుని అవతారమెత్తి వేదములను నాలుగు భాగాలుగా విభజించాడు.

శిష్యానధ్యాపయామాస సమస్తాన్ తాన్ నిబోధ మే ।
ఋగ్వేదమథ పైలన్తు సామవేదం చ జైమినిమ్ ॥12॥

అధర్వాణం సుమన్తుం తు యజుర్వేదం మహామునిమ్ ।
వైశమ్పాయనమఘన్తు పురాణం సూతమేవ చ ॥
అష్టాదశపురాణాని యో వేత్తి హరిరేవ హి ॥13॥

వ్యాసుడు తన శిష్యులకు వేదములను బోధించాడు. దాని వివరమును దయవుంచి తెలిసికొనుము. పైలునకు ఋగ్వేదం, జైమినికి సామవేదం, సుమంతుకు అధర్వణవేదం మరియు మహామునికి యజుర్వేదమును

బోధించాడు. సూతుడు వైశంపాయునితో కలిసి పురాణములను బోధించాడు. పద్దెనిమిది పురాణములు బాగుగా తెలిసినవాడు శ్రీహరి ఒక్కడే.

సర్గశ్చ ప్రతిసర్గశ్చ వంశో మన్వన్తరాణి చ ।
వంశానుచరితం చైవ పురాణం పంచలక్షణమ్ ॥14॥

పురాణములలో ముఖ్యంగా చెప్పబడు అంశములు సృష్టి, మన్వాది సృష్టి, వంశం, మన్వన్తరములు, అనేక రాజుల యొక్క వంశానుచరితం ముఖ్యమైనవి.

బ్రాహ్మం పాద్మం వైష్ణవం చ శైవం భాగవతం తథా ।
భవిష్యనారదీయం చ స్కాందం లింగ వరాహకమ్ ॥15॥

మార్కణ్డేయం తథాగ్నేయం బ్రహ్మవైవర్తమేవ చ ।
కౌర్మం మాత్స్యం గారుడం చ వాయవీయమనన్తరమ్ ॥
అష్టాదశ సముద్దిష్టం బ్రహ్మాణ్డమితి సంజ్ఞితమ్ ॥16॥

ఈ క్రింది పద్దెనిమిది పురాణముల పేర్లు తెలుసుకోవాలి.

1. బ్రహ్మ 2. పద్మ 3. వైష్ణవ 4. శైవ 5. భాగవత 6. భవిష్య 7. నారదీయ 8. స్కాంద 9. లింగ 10. వరాహ 11.మార్కణ్డేయ 12. ఆగ్నేయ 14. బ్రహ్మవైవర్త 14. కూర్మ 15. మత్స్య 16. గరుడ 17. వాయవ్య 18. బ్రహ్మాణ్డ పురాణాలు.

అన్యాన్యుపపురాణాని మునిభిః కథితాని తు ।
ఆద్యం సనత్కుమారోక్తం నారసింహమథాపరమ్ ॥17॥

ఋషులు ఇంకను చాల ఉపపురాణములను తెలిపారు. మొట్టమొదటగా సనత్కుమారుడు చెప్పాడు. తరువాతి పురాణం నరసింహపురాణం.

తృతీయం స్కన్దముద్దిష్టం కుమారేణ తు భాషితమ్ ।
చతుర్థం శివ ధర్మాఖ్యం స్యాన్నన్దీశ్వర భాషితమ్ ॥18॥

మూడవ ఉపపురాణమును స్కాందపురాణంగా కుమారుడు చెప్పాడు. నాల్గవది శివధర్మ పురాణం. దీన్ని నన్దీశ్వరుడు చెప్పాడు.

దుర్వాససోక్తమాశ్చర్యం నారదోక్తమతః పరమ్ ।
కపిలం వామనం చైవ తథైవోశనసేరితమ్ ॥19॥

ఆశ్చర్యకరమైన అంశములు దుర్వాసుడు తెలిపాడు. తరువాత నారద పురాణం, తరువాత ఉశనుడు కపిల, వామన పురాణాలు చెప్పాడు.

బ్రహ్మాణ్డం వారుణఞ్చథ కాలికాహ్వయమేవ చ ।
మాహేశ్వరం తథా సామ్బమేవం సర్వార్థసఞ్చాయమ్ ॥
పరాశరోక్తమపరం మారీచం భార్గవాహ్వయమ్ ॥20॥

ఇక మిగిలిన పురాణములు బ్రహ్మాణ్డ, వారుణ, కాలికా, మాహేశ్వర, సాంబ, సర్వార్థసఞ్చయ, పరాశరోక్త, మారీచ, భార్గవ పురాణాలు.

పురాణం ధర్మశాస్త్రఞ్చ వేదస్త్వంగాని యన్మునే ।
న్యాయః శౌనక మీమాంసా ఆయుర్వేదార్థశాస్త్రకమ్ ॥
గంధర్వశ్చ ధనుర్వేదో విద్యా హ్యష్టాదశ స్మృతాః ॥21॥

పద్దెనిమిది విద్యలు క్రమంగా, పురాణములు, ధర్మశాస్త్రములు, నాలుగు వేదములు, ఆరు వేదాంగములు, గాంధర్వ విద్య, ధనుర్వేదం. ఓ శౌనకా! ఇవి పద్దెనిమిది.

ద్వాపరాన్తేన చ హరిర్గురుభారమపాహరత్ ।
ఏకపాద స్థితే ధర్మే కృష్ణత్వఞ్చాచ్యుతే గతే ॥22॥

ద్వాపరయుగాంతమునకు శ్రీహరి భూభారమును తగ్గించాడు. తరువాత శ్రీహరి శ్రీకృష్ణావతారమెత్తాడు. అప్పటికి ధర్మము ఒకే పాదముపై నిలిచియుంది.

జనాస్తదా దురాచారా భవిష్యన్తి చ నిర్దయాః ।
సత్యం రజస్తమ ఇతి దృశ్యన్తే పురుషే గుణాః ॥
కాలసంచోదితాస్తేఽపి పరివర్తన్త ఆత్మని ॥23॥

కలియుగమునందు ప్రజలు దురాచారపరులు, దయలేని వారు, దుష్ట చింతన గలవారు, మనుష్యులలో మూడు గుణములు వున్నాయి. అవి సత్త్వ, రజస్తమోగుణములు. కలి ప్రభావం వలన ఈ మూడు గుణములు ఆత్మ యందు అనేక మార్పులు తెస్తుంది.

ప్రభూతం చ యదా సత్త్వం మనో బుద్ధీన్ద్రియాణి చ ।
తదా కృతయుగం విద్యాత్ జ్ఞానే తపసి యద్రతః ॥24॥

మనస్సు, బుద్ధి, ఇంద్రియాలలో సత్త్వం అధికంగా వున్నపుడు అది కృతయుగమని తెలిసికోవాలి. అప్పుడు జనులు విజ్ఞానం, తపస్సునందు ఆసక్తి కనబరుస్తారు.

యదా కర్మసు కామ్యేషు శక్తిర్యశసి దేహినామ్ ।
తదా త్రేతా రజోభూతిరితి జానీహి శౌనకా ॥25॥

ఓ శౌనకా! జనుల యొక్క శక్తినంతటిని వారి కోర్కెలను తీర్చుకొనుటకు ఉపయోగించిన అప్పుడు రజోగుణము అధికమౌతుంది. అప్పుడు అది త్రేతాయుగమని తెలుసుకోవాలి.

యదా లోభస్త్వసన్తోషో మానో దమ్భశ్చ మత్సరః ।
కర్మణాం చాపి కామ్యానాం ద్వాపరం తద్రజస్తమః ॥26॥

రజస్తమో గుణములు రెండు సమానంగా శక్తివంతమైతే, ఆశ, అసంతృప్తి, దురభిమానం, అహంకారం, ద్వేషం, కోరుకొన్న వస్తువులను ఆత్రుతగా ఎదురుచూచుట, వీటిని బట్టి ద్వాపరయుగంగా తెలుసుకోవాలి.

యదా సదానృతం తన్ద్రా నిద్రా హింసాది సాధనమ్ ।
శోకమోహౌ భయం దైన్యం స కలిస్తమసి స్మృతః ॥27॥

తమస్సు యొక్క ప్రభావం అధికమైనపుడు జనులు ఎల్లపుడు అసత్యమును పలుకుతారు. సోమరితనం, నిద్రమత్తు, హింసతో కూడిన మార్గములను ఎన్నుకొనుట, దుఃఖమునందు మునిగిపోవుట, భ్రమ, భయం, దీనత్వం. ఇవి అన్నీ ఉంటే అది కలియుగం.

యస్మిన్ జనాః కామినః స్యుః శశ్వత్ కటుకభాషిణః ।
దస్యూత్కృష్టా జనపదా వేదాః పాషణ్డదూషితాః ॥28॥

జనులు కామమోహితులు అవుతారు. ఎల్లపుడు కఠినంగా మాట్లాడుతారు. రాజ్యం దొంగలు, దోపిడీదారులచే తారుమారు అవుతుంది. వేదములు పాషణ్డులచేత (విపరీత వ్యాఖ్యానం చేయువారు) దూషింపబడతాయి.

రాజానశ్చ ప్రజాభిక్షాః శిశ్నోదరపరాజితాః ।
అవ్రతా వటవోఽశౌచా భిక్షవశ్చ కుటుమ్బినః ॥29॥

రాజులు ప్రజలను యాచిస్తారు. జనులు వారి పొట్టలు, లింగములపై ఆధిపత్యము వహిస్తారు. (వాటిని కాపాడుతారు) వేదాధ్యయనం చేసేవారు (విద్యార్థులు) వారి ధ్యాసను మరల్చి అపవిత్రులవుతారు. సన్యాసులు గృహస్థులుగా మారుతారు.

తపస్వినో గ్రామవాసా న్యాసినో హ్యర్థలోలుపాః ।
హ్రస్వకాయా మహాహారాశ్చౌర్యాస్తు సాధవః స్మృతాః ॥30॥

తాపసులు గ్రామములలో నివసించుటకు ప్రయత్నిస్తారు. సన్యాసులు ధనమును కూడబెట్టుటకు ప్రయత్నిస్తారు. జనులు ఆకారంలో చిన్నగా వున్ననూ అమితాహారం తీసుకుంటారు. దొంగలు, దోపిడిదారులు పవిత్రులుగా భావింపబడుతారు.

త్యక్ష్యన్తి భృత్యాశ్చ పతిం తాపసస్త్యక్ష్యతి వ్రతమ్ ।
శూద్రాః ప్రతి గ్రహీష్యన్తి వైశ్యస్తపః పరాయణః ॥31॥

సేవకులు తమ యజమానులను దీనావస్థలో వున్నపుడు విడిచివెళ్ళుట, తాపసులు తమ వైదికకర్మలను వదిలిపెట్టుట, శూద్రులు దక్షిణ గ్రహించుట, వైశ్యులు తపస్సు చేయుట జరిగింది.

ఉద్విగ్నాః సన్తి చ జనాః పిశాచసదృశాః ప్రజాః ।
అన్యాయభోజనేనాగ్ని దేవతాతిథి పూజనమ్ ॥32॥

కరిష్యన్తి కలౌ ప్రాప్తే న చ పిత్ర్యుదకక్రియామ్
స్త్రీపరాశ్చ జనాః సర్వే శూద్రప్రాయాశ్చ శౌనక ॥33॥

జనులందరు పిశాచముల వలె కనిపిస్తూ గర్వభంగం చేస్తారు వారు అక్రమార్జనలో ఆహారమును. పదార్థములను ఇచ్చు అగ్నిని, దేవతలను, అతిథులను పూజిస్తారు. కలియుగం ప్రవేశించగానే జనులు పితృదేవతలకు తర్పణమిస్తారు. స్త్రీ జనులందు అనురక్తులవుతారు. అన్ని విధముల వారు శూద్రులు కంటె వేరు కాదు. ఓ శౌనకా! తెలిసికొనుము.

బహుప్రజాల్పభాగ్యాశ్చ భవిష్యన్తి కలౌ స్త్రియః ।
శిరఃకణ్డూయనపరా ఆజ్ఞాం భేత్స్యన్తి భర్త్సితాః ॥34॥

స్త్రీలు బహు సంతానవంతులు (ఎక్కువ సంతానం) అవుతారు. వారి అదృష్టం తరిగిపోతుంది. వారిని దూషిస్తే తల గౌరిగించుకొని అన్ని ఆజ్ఞలను ధిక్కరిస్తారు.

విష్ణుం న పూజయిష్యన్తి పాషణ్డోపహతా జనాః ।
కలేర్దోష నిధేర్విప్రా అస్తి హ్యేకో మహాగుణః ॥35॥

పాషణ్డులచేత (విపరీత వ్యాఖ్యానములు చేయువారు) ప్రభావితులై జనులు విష్ణువును పూజించుట లేదు. కాని ఓ బ్రాహ్మణులారా! కలియుగం అనేక దోషములలో కూడినదయినప్పటికి, దానిలో ఒక సుగుణం కూడా వస్తోంది.

కీర్తనాదేవ కృష్ణస్య మహాబన్ధం పరిత్యజేత్ ।
కృతే యజ్ఞాదినా విష్ణుం త్రేతాయాం జపతః ఫలమ్ ॥36॥

ద్వాపరే పరిచర్యాయాం కలౌ తద్ధరికీర్తనాత్ ।
తస్మాద్ ధ్యేయో హరిర్నిత్యం ధ్యేయః పూజ్యశ్చ శౌనక ॥37॥

కలియుగమునందు శ్రీకృష్ణుని మీద స్తోత్రములు, పాటలు పాడి భవబంధములనుండి విముక్తిని పొందుతారు. కృతయుగమున జనులు యజ్ఞయాగాదులు చేశారు. త్రేతాయుగమునందు జపములు చేశారు. ద్వాపర యుగంలో దేవుని సేవించారు, మోక్షమును సాధించారు. కాని కలియుగమున భగవంతుని స్తోత్రం చేస్తూ పాటలు పాడుట వలన మోక్షమును సాధించగలము. కనుక ఓ శౌనక! ఎల్లప్పుడు హరిని ధ్యానించాలి. పూజించాలి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే యుగధర్మకథనం నామ పఞ్చదశాధిక ద్విశతతమోఽధ్యాయం ॥215॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు యుగధర్మములు అనే పేరుగల రెండువందలపదిహేనవ అధ్యాయం సమాప్తం.

షోడశాధికద్విశతతమోऽధ్యాయః – రెండువందలపదహారవ అధ్యాయం
నైమిత్తికప్రళయకథనమ్ – నైమిత్తికప్రళయం

సూత ఉవాచ – సూతుడు పలికాడు.

చతుర్యుగసహస్రాన్తే బ్రాహ్మో నైమిత్తికో లయః ।
అనావృష్టిశ్చ కల్పాన్తే జాయతే శతవార్షికీ ॥1॥

నాలుగు యుగములు ఒక మహాయుగం. వెయ్యి మహాయుగములు పూర్తి అయిన పిమ్మట సాధారణ లయం జీవరాశులన్నియు నశించుట జరుగుతుంది. దీనిని బ్రాహ్మ లయ లేక నైమిత్తిక లయ అంటారు. కల్పాంతము నందు కరువు కాటములు ఏర్పడతాయి. ఇవి కనీసం వంద సంవత్సరములు వరకు వుంటాయి.

ఉత్తిష్ఠన్తి తదా రౌద్రా దివి సప్త దివాకరాః ।
తే తు పీత్వా జలం సర్వం శోషయన్తి జగత్రయమ్ ॥2॥

భయంకరమైన ఏడుగురు సూర్యులు ఆకాశమున ప్రకాశిస్తారు. ప్రతి నీటి చుక్కను పీల్చి ముల్లోకములను ఎండగడతారు.

భూర్భువః స్వర్మహర్లోకం చరాచరం జనం తథా ।
రుద్రో భూత్వాసౌ విష్ణుశ్చ పాతాలాని దహత్యథ ॥3॥

భూః, భువః, స్వః, మరియు మహర్లోకములు, అందు నివసించు చరాచర ప్రపంచం, మనుష్యులు అందురు పూర్తిగా నశిస్తారు. శ్రీమహావిష్ణువు రుద్రుని అవతారమెత్తి పాతాళలోకములను కూడా దహింపజేస్తాడు.

విష్ణుర్దహేత్త్రిలోకఞ్చ ముఖాన్మేఘాన్ సృజత్యలమ్ ।
వర్షన్తే చ వర్షశతం నానా మోహ మహాఘనాః ॥4॥

మూడు లోకములను మొదట దహింపజేసి, విష్ణుభగవానుడు తన నోటి నుండి మేఘములను సృష్టిస్తాడు. అనేక విధాలుగా భ్రాంతిని కలుగజేసే ఆ మేఘములు నూరు సంవత్సరములకు సరిపడు వానలు కురిపిస్తాయి.

విష్ణురేకార్ణవే భూతే వర్షే బ్రహ్మస్వరూపధృక్ ।
శేతేऽనన్తాసనే విష్ణుర్నష్టే స్థావరజంగమే ॥5॥

లోకమంతయు ఒక పెద్ద సముద్రం వలె కనబడుతుంది. చరాచరములన్నియు నశిస్తాయి. విష్ణుమూర్తి 'అనంతు'డను సర్పంపై పడుకొని పరబ్రహ్మస్వరూపమును దాల్చుతాడు.

సుప్త్వా వర్ష సహస్రం స జగద్భూయో ऽసృజద్ధరిః ।
అథ ప్రాకృతికం వక్ష్యే ప్రలయం శృణు శౌనక ॥6॥

ఒక వెయ్యి సంవత్సరములు స్వామి నిద్రించిన తరువాత మరల విశ్వసృష్టి ప్రారంభిస్తాడు. నేను ఇపుడు ప్రాకృతిక ప్రలయమును గురించి విశదీకరిస్తాను, ఓ శౌనక! విను.

పూర్ణే సంవత్సరశతే సంహృత్య సకలం జగత్ ।
బ్రాహ్మణం న్యస్య దేహే హి ముక్తో యోగబలైర్హరిః ॥7॥

బ్రహ్మకు వంద సంవత్సరములు గడువగానే శ్రీమహావిష్ణువు తన యోగశక్తితో ఈ విశ్వమునంతను నాశం చేసి బ్రహ్మను తనయందు లీనం చేసికొంటాడు.

అనావృష్ట్యర్క సమ్పన్నా ఆసన్ మేఘాస్తథా ద్విజ ।
శతం వర్షాణి వర్షద్భిర్మేఘైరణ్డం ప్రపూర్యతే ॥8॥

చాలా కాలం అనావృష్టి, సూర్యుని సెగలు జరిగిన తరువాత మేఘములు ఏర్పడి, తీవ్రమైన వానలు ఒక వంద సంవత్సరములు కురియగా ఈ విశ్వమంతయు నీటితో నిండిపోతుంది.

అన్తర్గతేన తోయేన భిన్నమణ్డం జగత్పతేః ।
పూర్ణే బ్రహ్మాయుషి గతే భిద్యతేఽమ్భసి లీయతే ॥9॥

నీరంతయు తనలో వున్న ఈ బ్రహ్మాండం బ్రహ్మగారి ఆయుర్దాయం ముగియగనే బ్రద్దలవుతుంది. అది నీటియందు కరిగిపోతుంది.

ఏవం సా జగదాధారా తోయే చోర్వీం ప్రలీయతే ।
ఆపస్తేజసి లీయన్తే తేజో వాయౌ ప్రలీయతే ॥10॥

ఈ విధంగా ఈ విశ్వమునకు ఆధారమైన భూమి నీటియందు లయమౌతుంది. నీరు అగ్ని యందు, అగ్ని వాయువునందు లయమౌతుంది.

వాయుః ఖే ఖం చ భూతాదౌ విశతే చ తదా మహాన్।
మహాన్ ప్రపద్యతే వ్యక్తా ప్రకృతిః పురుషే నరే ॥11॥

వాయువు ఆకాశమునందు, ఆకాశం భూతపదార్థములందు ఈ భూతపదార్థం మహత్తు నందు (విశ్వజ్ఞానం) ఈ మహత్తు వ్యక్తం గాని తెలియబడని ప్రకృతియందు ప్రకృతి, పురుషుని యందు లీనమౌతుంది.

శతవర్షం హరిః శేతే సృజతేఽథ దినాగమే ।
అవ్యక్తాది క్రమేణైవ వ్యక్తీభూతం చరాచరమ్ ॥12॥

శ్రీ మహావిష్ణువు వంద సంవత్సరములు నిద్రించిన తరువాత మొదలుగా పగలును సృష్టించి, అదే క్రమంలో అవ్యక్తమైన చరాచర ప్రపంచమును సృష్టిస్తాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే నైమిత్తిక ప్రళయకథనం నామ షోడశాధిక ద్విశత తమోఽధ్యాయః ॥216॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు నైమిత్తికప్రళయం అనే పేరుగల రెండువందలపదహారవ అధ్యాయం సమాప్తం.

సప్తదశాధిక ద్విశతతమోఽధ్యాయః – రెండువందలపదిహేడవ అధ్యాయం
పాపపరిణామకథనమ్ – పాపపరిణామం

కుమార ఉవాచ – కుమార తెలిపాడు.

ఆధ్యాత్మికాది తాపాంస్త్రీన్ జ్ఞాత్వా సంసారచక్రవిత్ ।
ఉత్పన్న జ్ఞాన వైరాగ్యః ప్రాప్నోత్యాత్యన్తికం లయమ్ ॥1॥

తాపత్రయములను మూడింటిని తెలిసికొనిన (ఆధ్మాత్మిక, ఆధిభౌతిక, ఆధిదైవికములను) తెలివి గల వ్యక్తి సంసారచక్రము (బంధము) నందు జాగ్రత్తగా వుండి, జ్ఞానవైరాగ్యములను అలవరచుకొని, ఆత్యన్తిక లయమందు కలిసిపోతాడు. అనగా మోక్షమును పొందగలుగుతాడు.

సంసారచక్రం వక్ష్యేఽహమాదావుత్క్రాన్తి కాలతః ।
యద్వినా పురుషార్థో న లీనః స్యాత్పరమాత్మని ॥2॥

నేను ఇపుడు ఈ సంసారచక్రమును గురించి, మరణించినది మొదలు ఏది లేకపోతే పురుషార్థము పరమాత్మయందు లీనం కాదో అది తెలియకుండా వుండుటను విశదీకరిస్తాడు.

ఊర్ధ్వాసో నరస్త్యక్త్వా దేహమన్యత్ ప్రపద్యతే ।
నీయతే ద్వాదశాహేన యమస్య యమపూరుషైః ॥3॥

ఈ ఊర్ధ్వదేహమును (స్థూలశరీరం) విడిచిన తరువాత మానవుడు సూక్ష్మదేహమును ధరిస్తాడు. పన్నెండు రోజులలో అతనిని యమభటులు యముని దగ్గరకు తీసికొని వెళ్ళుతారు.

తత్ర యద్బాన్ధవాస్తోయం ప్రయచ్ఛన్తి తిలైః సహ ।
యచ్చ పిణ్డం ప్రయచ్ఛన్తి యమలోకే తదశ్నుతే ॥4॥

నువ్వులతో వదలిన నీటిని (తర్పణములను), అట్లే పిండములను ఈ లోకంలోని తన బంధువులు సమర్పించగా యమలోకంలో వాటిని ఈ సూక్ష్మశరీరంలో ఉన్న జీవుడు ఆరగిస్తాడు.

గతశ్చ నరకం పాపాత్ స్వర్గం యాతి స్వపుణ్యతః ।
పాపకృద్ యాతి నరకం పుణ్యకృద్ యాతి వై దివమ్ ॥5॥

పాపం వలన నరకం పుణ్యం వలన స్వర్గమును పొందుతాడు. పాపం చేసినవాడు నరకమునకు పుణ్యం చేసినవాడు స్వర్గమునకు చేరుతారు.

స్వర్గాచ్చ నరకాత్ త్యక్తః స్త్రీణాం గర్భే భవత్యపి ।
నాభిభూతశ్చ తస్యైవ యాతి బీజద్వయం హి తత్ ॥6॥

స్వర్గసుఖములు, నరకయాతనలు అనుభవించిన తరువాత ఆ జీవి మరల స్త్రీ గర్భమున ప్రవేశిస్తాడు. గర్భాశయమునందు అణువుగా రూపం దిద్దుకొని రెండు బీజములుగా విడిపోతుంది.

కలనం బుద్బుదమయం తతః శోణితమేవ చ ।
పేశ్యా పలసమోఽణ్డః స్యాదంకురం తత ఉచ్యతే ॥7॥

అపుడు పిండం తయారవుతుంది. నురగలతో కూడిన స్రావములు రక్తం, కండరములు తయారై మొత్తం ఒక పలం బరువు వుంటుంది. అప్పుడు దీనిని అంకురం (బీజం) అంటారు.

ఉపాంగాన్యంగులీ నేత్ర నాసాస్యగ్రబలాని చ ।
ఆవాహం యాతి చాంగేభ్యస్తత్పరం తు నఖాదికమ్ ॥8॥

అవయములు రూపుదిద్దుకుంటాయి. వేళ్ళు వృద్ధి చెందుతాయి. కళ్ళు, ముక్కు, గోళ్ళు, మొదలగునవి వస్తాయి.

త్వచో రోమాణి జాయన్తే కోశాశ్చైవ తతః పరమ్ ।
నరశ్చాధోముఖః స్థిత్వా దశమే చ స జాయతే ॥9॥

తల మీద, వంటి మీద వెంట్రుకలు పెరుగుతాయి. శిశువు తలక్రిందులుగా వుంటాడు. పదయవ నెలయందు జన్మిస్తాడు.

తతస్తు వైష్ణవీ మాయాఽఽవృణోత్యత్యన్తమోహినీ ।
బాలత్వం తు కుమారత్వం యౌవనం వృద్ధతామపి ॥10॥

ఇక నుండి వైష్ణవమాయ మొదలవుతుంది. ఆ జీవిని కప్పి బాల్యం, యౌవనం, కౌమారం, వార్ధక్యం మొదలగు స్థితులవైపునకు నడిపిస్తుంది.

తతస్తు మరణం తత్తద్ధర్మమాప్నోతి మానవః ।
ఏవం సంసారచక్రేఽస్మిన్భ్రామ్యతే ఘటియన్త్రవత్ ॥11॥

అతడు మరణించి, తను చేసిన పుణ్యపాపములను బట్టి, ఆయా ఫలితములను అనుభవిస్తాడు. ఈ విధంగా మానవుడు సంసారచక్రబంధమున చిక్కుకొని, ఘటీయంత్రం వలె (నీరు తోడు యంత్రం వలె) తిరుగుతూనే వుంటాడు. యంత్రంలోని చక్రంలోని 'ఇరుసుల' (పళ్ళి) వలె తిరుగుతుంది.

నరకాత్ప్రతిముక్తస్తు పాపయోనిషు జాయతే ।
పతితాత్ప్రతిగృహ్యాథ అధోయోనిం వ్రజేద్ బుధః ॥12॥

ఓ పండితుడా! నరకం నుండి వెనుకకు వచ్చిన జీవి పాపుల యోనియందు జన్మిస్తాడు. పతితుడైన మానవునినుండి కానుకలు దానములు పుచ్చుకొన్న వ్యక్తి నీచయోనియందు పుడతాడు.

నరకాత్ప్రతిముక్తస్తు కృమిర్భవతి యాచకః ।
ఉపాధ్యాయవ్యలీకస్తు కృత్వా శ్వా భవతి ద్విజః ॥13॥

ఒక ముష్టివాడు నరకం నుండి తిరిగివచ్చిన పిమ్మట ఒక క్రిమిగా జన్మిస్తాడు. బ్రాహ్మణుడు తన గురువు గారిని మోసం చేసి ధనం అపహరించిన కుక్కగా పుడతాడు.

తజ్జాయాం మనసా వాంఛంస్తద్ద్రవ్యం వాప్యసంశయః ।
గర్దభో జాయతే జన్తుర్మిత్రస్యైవాపమానకృత్ ॥14॥

గురువుగారి భార్యను మనసారా కోరిన, లేక ఆమె ధనమునకు ఆశ పడినా వాడు తప్పక కుక్కగా పుడతాడు. అగౌరవంతో కూడిన స్నేహితులవలె అతడు మరల గాడిద అయి పుడతాడు.

పితరౌ పీడయిత్వా తు కచ్ఛపత్వం చ జాయతే ।
భర్తుః పిణ్డముపాశ్నన్తో వఞ్చయిత్వా తమేవ యః ॥15॥

సోఽపి మోహసమాపన్నే జాయతే వానరో మృతః ।
న్యాసోపహర్తా నరకాద్విముక్తో జాయతే కృమిః ॥16॥

తల్లిదండ్రులను క్షోభపెట్టే వ్యక్తి తాబేలుగా తిరిగి పుడతాడు. ఒక సేవకుడు యజమానిచే పూర్తి నమ్మకం పొంది, ఆహారమునందు పాలు పంచుకొంటూ అతనిని మోసము చేస్తే (మాయచేసి) అతడు మరణానంతరం కోతిగా పుడతాడు. ఒక ధర్మసంస్థ యొక్క ఆస్తిని దుర్వినియోగం చేసిన వ్యక్తి నరకబాధలు అనుభవిస్తూ. పూర్తి అయిన తరువాత మరల క్రిమియై పుడతాడు.

అసూయకశ్చ నరకాన్ముక్తో భవతి రాక్షసః ।
విశ్వాసహర్తా చ నరో మీనయోనౌ ప్రజాయతే ॥17॥

ఎల్లపుడు అసూయతో మెలగువాడు (ఇతరులయెడల) నరకమునకు పోయి తిరిగి రాక్షసుడుగా పుడతాడు. విశ్వాసఘాతకుడైన వ్యక్తి చేపగా పుడతాడు.

యవధాన్యాని సంహృత్య జాయతే మూషకో మృతః ।
పరదారాభిమర్షాత్తు వృకో ఘోరోఽభిజాయతే ॥18॥

రహస్యంగా బార్లీ ధాన్యమును ప్రోగుచేసే వ్యక్తి చనిపోయిన తరువాత ఎలుకగా పుడతాడు. ఇతర పురుషుల యొక్క భార్యలను బలాత్కారం చేసిన వ్యక్తి ఘోరమైన ఎలుగుబంటుగా పుడతాడు.

భ్రాతృభార్యా ప్రసంగత్వే కోకిలో జాయతే నరః ।
గుర్వాది భార్యా గమనాచ్ఛూకరో జాయతే నరః ॥19॥

సోదరుని భార్యతో అక్రమసంబంధం కలిగిన వ్యక్తి కోయిలగా పుట్టుతాడు. గురువుగారి భార్యతోను లేక ఇతర పెద్దల భార్యలతోను సంభోగసంబంధం కలిగిన వ్యక్తి తిరిగి పందిగా జన్మిస్తాడు.

యజ్ఞ దాన వివాహానాం విఘ్నకర్తా భవేత్కృమిః ।
దేవతా పితృ విప్రాణామదత్త్వా యో సమశ్నుతే ॥20॥

ప్రముక్తో నరకాద్వాపి వాయసః సమ్ప్రజాయతే ।
జ్యేష్ఠభ్రాత్రపమానాచ్చ క్రౌంచయోనౌ ప్రజాయతే ॥21॥

యజ్ఞములకు, వివాహములకు అవరోధమును కలిగించే వ్యక్తి తిరిగి క్రిమియై పుడతాడు. దేవతలకు, పితృదేవతలకు, బ్రాహ్మణులకు ముందుగా భోజనం ఇవ్వక ముందుగా తాను తినువాడు నరకయాతనలను అనుభవించిన తరువాత కాకియై పుడతాడు. తన యొక్క పెద్ద అన్నగారిని అవమానించిన వ్యక్తి మరుసటి జన్మలో కొంగయై పుడతాడు.

శూద్రస్తు బ్రాహ్మణీం గత్వా కృమియోనౌ ప్రజాయతే ।
తస్యామపత్యముత్పాద్య కాష్ఠాన్తః కీటకో భవేత్ ॥22॥

శూద్రుడు బ్రాహ్మణస్త్రీని సంగమించినపుడు మరల క్రిమిగా పుట్టుతాడు. తన యొక్క ఘోరకృత్యం వలన ఆమె గర్భము దాల్చితే అతడు చెట్లను, కలపను తినివేసే తెల్ల చీమగా పుడతాడు.

కృతఘ్నఃకృమికః కీటః పతంగో వృశ్చికస్తథా ।
అశస్త్రం పురుషం హర్తా నరఃసంజాయతే ఖరః ॥23॥

అవిశ్వాసపాత్రుడు క్రమంగా సూక్ష్మాంగజీవి, మిడుత, తేలు మొదలగు జన్మలు ఎత్తుతాడు. నిరాయుధుడైన వ్యక్తిని గాయపరచిన వ్యక్తి మరుసటి జన్మలో గాడిదగా పుడతాడు.

కృమిః స్త్రీవధ కర్తా చ బాలహన్తు చ జాయతే ।
భోజనం చోరయిత్వా తు మక్షికా జాయతే నరః ॥24॥

స్త్రీహంతకుడు, పసిపిల్లలను చంపినవాడు క్రిమిగా పుడతాడు. అన్నమును దొంగిలించిన వ్యక్తి ఈగగా పుడతాడు.

హృత్వాన్నం చైవ మార్జారస్తిలహృచ్చైవ మూషికః ।
ఘృతం హృత్వా చ నకులః కాకో మద్గురమామిషమ్ ॥25॥

వండిన బియ్యమును దొంగలిస్తే పిల్లిగా పుడతాడు. నువ్వుల గింజలను దొంగిలిస్తే ఎలుకగా పుడతాడు, నెయ్యిని దొంగిలిస్తే ముంగిసగా పుడతాడు. నేలనడిగియుండు చేపల మాంసమును దొంగిలించినవాడు కాకియై పుడతాడు.

మధు హృత్వా నరో దంశః పూపం హృత్వా పిపీలికః ।
అపో హృత్వా తు పాపాత్మా వాయసః సమ్ప్రజాయతే ॥26॥

తేనెను దొంగలించిన వ్యక్తి తిరిగి అడవి ఈగగా పుడతాడు. పిండివంటను (భోక్ష్యం) దొంగిలించిన వ్యక్తి చీమగా పుడతాడు. అన్యాయంగా సాగునీటిని దొంగిలించిన వ్యక్తి కాకిగా పుడతాడు.

హృతే కాష్ఠే చ హారీతః కపోతో వా ప్రజాయతే ।
హృత్వా తు కాఞ్చనం భాణ్డం కృమియోనౌ ప్రజాయతే ॥27॥

కలపను దొంగలించిన వ్యక్తి హారీత పక్షిగా లేక పావురంగా పుడతాడు. బంగారు పాత్రను దొంగలించిన వ్యక్తి పురుగుగా పుడతాడు.

కార్పాసికే హృతే క్రౌంచో వహ్నిహర్తా బకస్తథా ।
మయూరో వర్ణకం హృత్వా శాకపత్రం చ జాయతే ॥28॥

నూలు బట్టలను దొంగలించిన వ్యక్తి నారాయణపక్షియై పుడతాడు. నిప్పును దొంగిలించిన వాడు కొంగయై పుడతాడు. రంగులను, కూరగాయలను దొంగిలించిన వ్యక్తి నెమలియై పుడతాడు.

జీవంజీవకతాం యాతి రక్తవస్త్రాపహృన్నరః ।
ఛుఛున్దరిః శుభాన్గన్ధాన్ శశం హృత్వా శశో భవేత్ ॥29॥

ఎర్రనిరంగు గల వస్తువును అపహరించిన వ్యక్తి 'జీవంజీవక'మను పక్షిగా పుట్టును (చకోరపక్షి). పవిత్ర సుగంధ ద్రవ్యములను (గంధం మొదలగువాటిని) అపహరించినవాడు చుంచు ఎలుకయై పుడతాడు. కుందేళ్ళను దొంగలించిన వ్యక్తి మరల కుందేలుగా పుడతాడు.

షణ్డః కలాపహరణే కాష్ఠహృత్తృణకీటకః ।
పుష్పం హృత్వా దరిద్రస్తు పంగుర్యావకహృన్నరః ॥30॥

'కలాప' మను నెమలి పించమును, లేక స్త్రీ యొక్క వడ్డాణమును, లేక ఏ ఇతర ఆభరణము నైనా దొంగిలిస్తే ఆ వ్యక్తి గడ్డిపురుగు గా జన్మిస్తాడు. పువ్వులను దొంగలించిన వ్యక్తి జబ్బగాడుగా గాని, నిరుపేదగా గాని జన్మిస్తాడు. లత్తుక (లక్క) రసమును దొంగలించిన వ్యక్తి కుంటివాడౌతాడు.

శాకహర్తా చ హారీతస్తోయహర్తా చ చాతకః ।
గృహహృన్నరకాన్గత్వా రౌరవాదీన్సుదారుణాన్ ॥31॥

కూరగాయలను దొంగిలించిన వ్యక్తి హారీతపక్షిగా జన్మిస్తాడు. నిలవవుంచిన నీటిని దొంగిలించిన వ్యక్తి చాతకపక్షిగా పుట్టుతాడు. అన్యాయంగా ఇతరుల ఇంటిని ఆక్రమించుకొనిన వ్యక్తి రౌరవాది మహానరకములందు (భయంకరమైన నరకములందు) బాధలు పడి మరల పుట్టుతాడు.

తృణగుల్మలతావల్లీత్వపహా చ తరుతాం వ్రజేత్ ।
ఏష ఏవ క్రమో దృష్టో గో సువర్ణాది హారిణామ్ ॥32॥

గడ్డిని, కంచెలను, తీగలను నీటి బెరెళ్ళను దొంగలించిన వ్యక్తి మరుసటి జన్మలో చెట్టుగా పుడతాడు. ఆవును, బంగారమును దొంగలించు వ్యక్తులు కూడా చెట్లుగా పుడతారు.

విద్యాపహారీ మూకశ్చ గత్వా చ నరకాన్బహూన్ ।
అసమిద్ధే హుతే చాగ్నౌ మన్దాగ్నిః సమజాయతే ॥33॥

విద్యను అపహరించినవాడు (విద్యను గ్రహించి, దక్షిణ ఈయని వాడు) అనేక నరకయాతనలు అనుభవించి, మరల మూగవాడుగా జన్మిస్తాడు. నెయ్యి మొదలగు హవిస్సులను వెలిగించని నిప్పు యందు పోసిన (వేసిన) అతడు మరుజన్మలో శాశ్వతమైన అజీర్ణవ్యాధితో బాధపడుతాడు.

పరనిన్దా కృతఘ్నత్వం పరమర్యాదఘాతనమ్ ।
నైష్ఠుర్యం నైర్ఘృణత్వం చ పరదారోపసేవినామ్ ॥34॥

పరస్వహరణాశౌచం దేవతానాఞ్చ కుత్సనమ్ ।
నికృత్య వంచనం నౄణాం కార్పణ్యం చ నృణాం నరః ॥
ఉపలక్షణాది జానీయాన్ముక్తానాం నరకాదను ॥35॥

నరకములందు యాతనలను అనుభవించి, మరల పుట్టినవాడు, ఇతరులను నిందించినవాడు, కృతఘ్నులు (విశ్వాసం లేనివారు), ఇతరులను గౌరవించనివారు, కఠినంగా వుండువారు, క్రూరులు, ఇతరుల భార్యల యందు అనురాగం కలవారు (వారితో లైంగిక సంబంధం కలవారు) ఇతరుల ఆస్తులను దొంగలించినవారు, సిగ్గులేక పోవుట, మాలిన్యము కలిగినవారును, దేవతలను గురించి చెడుగా మాట్లాడువారు, మోసము చేయువారు, పిసినారులు వీరందరు నరకయాతనలు అనుభవించి, బయటపడినవారు.

దయా భూతేషు సంవాదః పరలోకం ప్రతిక్రియా ।
సత్యం హితార్థముక్తిశ్చ వేదప్రామాణ్యదర్శనమ్ ॥36॥

గురుదేవర్షిసిద్ధర్షి సేవనం సాధుసంయమః ।
సత్క్రియాద్వ్యసనం మైత్రీ స్వర్గస్య లక్షణం విదుః ॥
అష్టాంగయోగవిజ్ఞానాత్ప్రాప్నోత్యాత్యన్తికం ఫలమ్ ॥37॥

స్వర్గసుఖములు అనుభవించి, తిరిగి పుట్టిన వారి యొక్క విశిష్ట లక్షణములు–సమస్తప్రాణులయందు దయా గుణం. తియ్యగా మాట్లాడుట (మంచిగా మాట్లాడుట), పరలోకము నందు విశ్వాసం, తిరిగి సహాయపడుట, సత్యభాషణం, ఇతరులకు మంచిని బోధించుట, వేదముల యొక్క ప్రామాణికతను వివరించుట, గురువులయందు భక్తి, దేవఋషులందు, సిద్ధపురుషులందు భక్తి కలిగియుండుట, సత్సాంగత్యం, మంచి పనులు చేయుటయందు ఆత్రుత, స్నేహం మొదలగునవి ఒక వ్యక్తి ఆత్యన్తికలుయను అష్టాంగయోగం ద్వారా సాధిస్తాడు (ఆత్మకు శాశ్వతవిముక్తి కల్గుతుంది.)

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే పాపపరిణామకథనం నామ సప్త దశాధికద్విశతతమోఽధ్యాయ ॥217॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు నందలి పాపపరిణామం అనే పేరుగల రెండువందలపదిహేడవ అధ్యాయం సమాప్తం.

అష్టాదశాధికద్విశతతమోఽధ్యాయః – రెండువందల పద్దెనిమిదవ అధ్యాయం

అష్టాంగయోగకథనమ్ – అష్టాంగయోగం

సూత ఉవాచ – సూతుడు పలికాడు.

వక్ష్యే సాంగం మహాయోగం భుక్తిముక్తికరం పరమ్ ।
సర్వపాపప్రశమనం భక్త్యానుపఠితం శృణు ॥1॥

నేను మహాయోగమును గురించి, దాని యందలి భాగముల గురించి లౌకిక సుఖములు, మోక్షము నిచ్చునటువంటి దానిని గురించి విశదీకరిస్తాను. శ్రద్ధగా చదివితే ఇది పాపములన్నిటిని పోగొట్టుతుంది. దీనిని విను.

మమేతి మూలదుఃఖస్య న మమేతి నివర్తతే ।
దత్తాత్రేయో హ్యలర్కాయ ఇమమాహ మహామతిః ॥2॥

దుఃఖములన్నింటికి మూలం 'నాది' అనునది. దీనిని 'నాది కాదు' అనుకొనుటవలన పోగొట్టుకొనవచ్చును. ఉదారస్వభావుడైన దత్తాత్రేయులు అలర్కునికి ఇదే విషయమును తెలిపారు.

అహమిత్యంకురోత్పన్నో మమేతి స్కంధవాన్ మహాన్ ।
గృహక్షేత్రాశ్చ శాఖాశ్చ యత్ర దారాదిపల్లవః ॥3॥

ధనధాన్యే మహాపాత్రే పాపమూలోఽతిదుర్గమః ।
విధివత్సుఖశాన్త్యర్థం జాతో జ్ఞాన మహాతరుః ॥4॥

ఛిన్నో విద్యా కుఠారేణ తే గతాలయ మీశ్వరే ।
ప్రాప్య బ్రహ్మరసం పీతం నీరజస్కమకణ్టకమ్ ॥5॥

అజ్ఞానం అను వృక్షమును ప్రాపంచిక సుఖముల కోసం ప్రాకులాడేవారు ఆశ్రయిస్తారు. ప్రశాంతి అనునది దీనిని చుట్టుకొని వుంటుంది. దీనికి పాత్ర క్షేత్రం, ధనం ధాన్యములు. దీనికి మూలం పాపం. దీని నుండి మొలకెత్తునది అహంకారం. ప్రధానమైన కాండం 'నేను' అను భావన, 'నాది' అను భావన. గృహములు, భూములు మొదలగునవి దీనికి కొమ్మలు, భార్య, పిల్లలు మొదలగువారి చిగుళ్లు (లేత ఆకులవంటివారు). ఎవరు బ్రహ్మరసమును పానము చేయుదురో వారు రజోగుణం నుండి విముక్తులవుతారు. ముళ్ళు లేనటువంటి విద్య అను గొడ్డలితో నరికివేసి పరమాత్మయందు వారు లీనమవుతారు.

ప్రాప్నువన్తి పరాః ప్రాజ్ఞాః సుఖనిర్వృతిమేవ చ ।
మూర్తేన్ద్రియలయం నూనం న త్వం రాజన్ న చాప్యహమ్ ॥6॥

న తన్మాత్రాదికం వాచా నైవాన్తఃకరణం తథా ।
కం వా పశ్యసి రాజేన్ద్ర ప్రధానమిదమావయోః ॥7॥

ప్రాజ్ఞులయిన విశేషజ్ఞానమును సంపాదించినవారు పరమాత్మను పొందుచున్నారు. ఓ రాజా! (అలర్కా) ఏ ఆత్మ యందు ఈ జ్ఞానేంద్రియములు కలుస్తాయో అది నీ యొక్క భౌతిక దేహమునకు గాని నా యొక్క దేహమునకు గాని సంబంధించినది కాదు. నీవు ముఖ్యమైన దానినిగా చూచునది గాని, భావించునది గాని కాదు. అది 'తన్మాత్ర'యు కాదు.

మృతః పరేఽహ్ని క్షేత్రజ్ఞః సంజాతోయం గుణాత్మకః ।
ఏకత్వేఽపి పృథగ్భావస్తథా క్షేత్రాత్మనో నృప ॥8॥

జ్ఞాన పూర్వ వియోగోఽసౌ జ్ఞానే నష్టే చ యోగినః ।
సా ముక్తిర్బ్రహ్మణా చైక్యమనైక్యం ప్రాకృతైర్గుణైః ॥9॥

శరీరంచే గుర్తింపబడు ఈ ఆత్మ ఈ రోజు మరణిస్తోంది. మరల రేపు పుడ్తోంది. దీనికి కారణం మూడు గుణములు, శరీరం ఆత్మ ఒకటిగానే భావించబడుచున్నప్పటికినీ, ఈ రెండింటి మధ్య కచ్చితంగా భేదం వున్నది. ఈ విభేదం తెలిసిన యోగి మోక్షమును సాధిస్తాడు. పరమాత్మతో సమానమైనదీ మోక్షం. ఓ కుమారా! త్రిగుణముల యొక్క ప్రభావం వలన వీటి ఐక్యత తెలియడంలేదు.

తద్ గృహం యత్ర వసతి తద్భోజ్యం యేన జీవతి ।
యన్ముక్తయే తదేవోక్తం జ్ఞానాజ్ఞానేన చాన్యథా ॥10॥

ఒక వ్యక్తి నివసించు దానిని ఇల్లు అంటారు. ఒక వ్యక్తిని పోషించు దానిని ఆహారం అంటారు. అట్లే మోక్షమార్గమును చూపించునది అసలైన జ్ఞానం. అజ్ఞానం వలన అన్నియు చెడ్డఫలితములే కలుగుతాయి.

భవభోగేన పుణ్యానామపుణ్యానాం చ పార్థివ ।
కర్తవ్యానాం చ నిత్యానాం క్షయం త్వకారణాత్తథా ॥11॥

పుణ్యపాపముల యొక్క ఫలితములను అనుభవించుట వలన అవి పూర్తిగా అయిపోతాయి. ఇంకను చేయవలసిన కార్యకలాపములు వాటిని చేయకపోవుట వలన నశిస్తాయి.

అహింసా సత్యమస్తేయం బ్రహ్మచర్యాపరిగ్రహౌ ।
యమాః పఞ్చాథ నియమాః శౌచం ద్వివిధమీరితమ్ ॥12॥

యమనియమములను అడ్డగించునవి అయిదు రకములు. అవి ఏవనగా! అహింస, సత్యం, దొంగిలించకుండట, బ్రహ్మచర్యం, కానుకలు గ్రహించకుండుట. శుచి, శుభ్రత అనునవి బాహ్యం అంతరం అని రెండు రకములు.

సంతోషస్తపసా శాన్తిర్వాసుదేవార్చనం దమః ।
ఆసనం పద్మకాద్యుక్తం ప్రాణాయామో మరుజ్జయః ॥13॥

ఇంద్రియనిగ్రహం తృప్తినిస్తుంది. తపస్సు చేత శాంతం మరియు వాసుదేవుని పూజించుటవలన నిశ్చలత ఏర్పడుతుంది. ఆసనం వలన అనగా పద్మకం మొదలగు అనేక భంగిమలలో చేయు వ్యాయామం ప్రాణాయామం అనగా గాలిని తన ఆధీనములో వుంచుకొనుట.

ప్రత్యేకం త్రివిధః సోఽపి పూరకుమ్భక రేచకైః ।
లఘుర్యో దశమాత్రస్తు ద్విగుణః స తు మధ్యమః ॥14॥

త్రిగుణాభిస్తు మాత్రాభిరుత్తమః స ఉదాహృతః ।
జపధ్యానయుతో గర్భో విపరీతత్వభక్షకః ॥15॥

ఇది మూడు రకములు. పూరకం, కుంభకం మరియు రేచకం (గాలిపీల్చుట, వదలుట, నిలుపుట). ఇవి మరల ఒక్కొక్కటి మూడు రకములు. లఘు(తక్కువ సమయము) దీనియందు పది మాత్రలు (అనగా ఒక సెకండు కంటె తక్కువ) వుంటుంది, మధ్యమము నందు ఇరువది మాత్రలుంటుంది. ఉత్తమము నందు ముప్పది మాత్రలు వుంటుంది. ప్రాణాయామం జపం, ధ్యానములతో కూడియుంటే దానిని సగర్భప్రాణాయామమంటారు. దీనికి భిన్నమైనది అగర్భప్రాణాయమం.

ప్రథమే జనయేత్స్వప్నం మధ్యమే న చ వేపథుమ్ ।
విపాకం హి తృతీయేన జాతా దోషాస్త్వనుక్రమాత్ ॥16॥

ప్రాణాయమం చేసి, శరీరంలోని దోషములను తొలగించుకోవాలి. పూరకం వలన నిద్రమత్తు లేక స్వప్నం తొలగుతుంది. కుంభకం వలన వణుకుట తగ్గుతుంది. రేచకం వలన శరీరములోని అధిక ఉష్ణోగ్రత (వేడి) తగ్గుతుంది.

ఆసనస్థం తు యుంజీత కృత్వా చ ప్రణవం హృది ।
పార్ష్ణిభ్యాం లింగవృషణౌ స్పర్శన్నేకాగ్రమానసః ॥17॥

యోగాసనము నందు సదుపాయంగా నుండునట్లు కూర్చుని లింగమును, వృషణములను అదిమి పట్టి, (మోకాళ్ళతో) ప్రణవమును మనస్సులో నిలుపుకొని, ప్రాణాయామమును అభ్యసించాలి.

రజసా తమసో వృత్తిం సత్త్వేన రజసస్తథా ।
నిరుధ్య నిశ్చలో వృత్తి స్థితో యుఞ్జీత యోగవిత్ ॥18॥

తమోగుణ ప్రభావమును రజోగుణం అణచివేయాలి. రజోగుణప్రభావమును సత్త్వగుణం అణచివేయాలి. చివరకు యోగాభ్యాసం చేయు వ్యక్తి నిశ్చలవృత్తికి చేరుతాడు. అనగా యోగి అవుతాడు (కలత లేని నెమ్మది అగు స్థితికి చేరుతాడు).

ఇన్ద్రియాణీన్ద్రియార్థేభ్యః ప్రాణాదీన్మన ఏవ చ ।
నిగృహ్య సమవాయేన ప్రత్యాహారముపక్రమాత్ ॥19॥

జ్ఞానేంద్రియములు, ప్రాణవాయువు మరియు మనస్సు వీటినన్నింటిని ఇంద్రియసుఖసంబంధమైన వస్తువుల నుండి దారి మరలించాలి. ఈ మొత్తం ప్రక్రియను ప్రత్యాహారం అంటారు. దీనిని ఎల్లప్పుడు అభ్యసించాలి.

ప్రాణాయామా దశాష్టౌ చ ధారణా సా విధీయతే ।
ద్వే ధారణే స్మృతో యోగీ యోగిభిస్తత్త్వదర్శిభిః ॥20॥

ఎనిమిది లేక పది ప్రాణాయామములు చేసిన దానిని 'ధారణ' అంటారు. తత్త్వమును దర్శించిన యోగులు రెండు రకముల 'ధారణ' గురించి తెలుపుతారు.

ప్రాఙ్నాభ్యాం హృదయే చాత్ర తృతీయా చ తథోరసి ।
కణ్ఠే ముఖే నాసికాగ్రే నేత్రే భ్రూమధ్య మూర్ధసు ॥21॥

కిఞ్చిత్తస్మాత్పరస్మింశ్చ ధారణా దశధా స్మృతా ।
దశైతా ధారణాః ప్రాప్య ప్రాప్నోత్యక్షరరూపతామ్ ॥22॥

ధారణను అభ్యసించుటకు పది ముఖ్యమైన ప్రదేశములు కలవు.

1. నాభి లేక నాడి యందు 2. హృదయం 3. గొంతు 4. నోరు 5. ముక్కు కొనభాగం 6. కనుబొమ్మల మధ్యభాగం 7. తల 8. కన్నులు (రెండు) 9. చిట్టచివరకు పరమాత్మయందు మనస్సును నిలపాలి.

ఈ పది ధారణలు క్రమంగా పూర్తి చేసిన పిమ్మట అతడు నశించని (అక్షర) స్థానమును పొందుతాడు.

యథాగ్ని రగ్నౌ సంక్షిప్తస్తథాత్మా పరమాత్మని ।
బ్రహ్మరూపం మహాపుణ్యమోమిత్యేకాక్షరం జపేత్ ॥23॥

ఒక అగ్ని వేరొక అగ్నియందు కలియునట్లు జీవాత్మ పరమాత్మ యందు కలుస్తుంది. 'ఓం' అను ఏక్షారం బ్రహ్మపదార్థమునకు గుర్తుగా వుండి చాల పవిత్రమైనదే మరల మరల జపం చేయవలసి వుంటుంది.

అకారశ్చ తథోకారో మకారశ్చాక్షరత్రయమ్ ।
ఇత్యేతదక్షరం బ్రహ్మ పరమోఙ్కార సంజ్ఞితమ్ ॥24॥

అ, ఉ, మ అను మూడు అక్షరములు కలసిన ఓం అను మంత్రాక్షరమవుతుంది. ఇది అక్షరమైన (నశించని) బ్రహ్మపదార్థమును సూచిస్తుంది.

అహం బ్రహ్మ పరం జ్యోతిః స్థూలదేహ వివర్జితమ్ ।
అహం బ్రహ్మ పరం జ్యోతిర్జరామరణ వర్జితమ్ ॥25॥

నేను బ్రహ్మను. మహాజ్యోతిని (వెలుగును). స్థూలదేహమును వదలిపెట్టితిని. (భౌతికకాయం, శరీరం) నేను బ్రహ్మను. మహాజ్యోతిని. నాకు జరామరణములు లేవు (ముసలితనం, చావు లేవు)

అహం బ్రహ్మ పరం జ్యోతిః పృథివ్యా మలవర్జితమ్ ।
అహం బ్రహ్మ పరం జ్యోతి ర్వాయ్వాకాశ వివర్జితమ్ ॥26॥

నేను బ్రహ్మను, మిక్కిలి కాంతి కలిగియుంటిని. ఈ భూమి మీద మలినము లేవి నాకు అంటవు. నేను బ్రహ్మను. పరంజ్యోతిని. నాపై (యందు) వాయువు, ఆకాశముల ప్రభావం లేదు.

అహం బ్రహ్మ పరం జ్యోతిః సూక్ష్మదేహవివర్జితమ్ ।
అహం బ్రహ్మ పరం జ్యోతిః స్థానాస్థాన వివర్జితమ్ ॥27॥

నేను బ్రహ్మను. అత్యంతమూ వెలుగుతుంటాను. నేను సూక్ష్మశరీరమును వీడితిని. నేను బ్రహ్మను కాంతిమంతుడను. నాకు స్థానం అస్థానం అనే భేదం లేదు.

అహం బ్రహ్మ పరం జ్యోతిః గన్ధమాత్ర వివర్జితమ్ ।
అహం బ్రహ్మ పరం జ్యోతిః శ్రోత్రత్వ క్పరివర్జితమ్ ॥28॥

నేను బ్రహ్మను. పరంజ్యోతిని. నాకు వాసనాదులు తెలియవు. నేను బ్రహ్మను, మిక్కిలి ప్రకాశిస్తాను. నాకు చర్మం, చెవులకు వుండు స్పర్శ జ్ఞానం, వినికిడి జ్ఞానంతో పనిలేదు.

అహం బ్రహ్మ పరం జ్యోతిః జిహ్వాఘ్రాణవివర్జితమ్ ।
అహం బ్రహ్మ పరం జ్యోతిః ప్రాణాపానవివర్జితమ్ ॥29॥

నేను బ్రహ్మను. మిక్కిలి ప్రకాశించువాడను. నాకు నాలుక, ముక్కులతో పనిలేదు. నేను బ్రహ్మను, మిక్కిలి కాంతి కలిగి వుంటాను. నాకు ప్రాణ, అపాన వాయువులతో పనిలేదు.

అహం బ్రహ్మ పరం జ్యోతిః వ్యాసోదాన వివర్జితమ్ ।
అహం బ్రహ్మ పరం జ్యోతిరజ్ఞానపరివర్జితమ్ ॥30॥

నేను బ్రహ్మను. అత్యంతము కాంతితో వుంటాను. నేను వ్యాస మరియు ఉదానవాయువుల ప్రభావములు లేకుంటిని. నేను బ్రహ్మను. మిక్కిలి కాంతితో వుంటాను. నాకు అజ్ఞానం లేదు.

అహం బ్రహ్మ పరం జ్యోతిస్త్రిష్వయం పరమం పదమ్ ।
దేహేన్ద్రియమనో బుద్ధి ప్రాణాహంకార వర్జితమ్ ॥31॥

నేను బ్రహ్మను. పరంజ్యోతిని. నేను పరమపదమును. దీనికి శరీరం, జ్ఞానేంద్రియములు, మనస్సు, బుద్ధి, ప్రాణం మరియు అహంకారం వుండవు.

నిత్యశుద్ధ బుద్ధయుక్త మహమానన్దమద్వయమ్ ।
అహంబ్రహ్మ పరంజ్యోతిః జ్ఞాన రూపో విముక్తయే ॥32॥

నేను శాశ్వతమైన, స్వచ్ఛమైన, వెలుగులో కూడిన, గొప్ప ఆనందములో కూడిన, బ్రహ్మానందం రెండుగా విభజింపబడని బ్రహ్మపదార్థమును. నేను గొప్ప వెలుగుతో కూడిన బ్రహ్మపదార్థమును, నేను మోక్షమును సాధించుటకు కావలసిన జ్ఞానమును.

సూత వాచ – సూతుడు పలికాడు

ఇత్యష్టాంగో మయా యోగ ఉక్తః శౌనక ముక్తిదః ।
నిత్యనైమిత్తికం ప్రాప్య లయం ప్రాకృతబన్ధనాః ॥33॥

ఉత్పద్యన్తే హి సంసారే నైకం ప్రాప్య పరాత్మనామ్ ।
విముచ్యతే విముక్తశ్చ జ్ఞానాదజ్ఞానమోహితః ॥34॥

ఓ శౌనక! నేను ఇప్పుడు నీకు యోగశాస్త్రమును, అందలి ఎనిమిది భాగములను మోక్షమును ప్రసాదించు వానిని విశదీకరించాను. ప్రకృతి సిద్ధమైన బంధములయందు చిక్కుకున్నవ్యక్తి తప్పక నిత్యనైమిత్తిక లయల తరువాత మరల జన్మిస్తాడు. కాని పరమాత్మను చేరిన తరువాత వారికి జన్మవుండదు. అజ్ఞానము చేత మోహం పొందినవాడు జ్ఞానం చేత విముక్తి పొందుతాడు.

తతో న మ్రియతే దుఃఖీ న రోగీ న చ బన్ధనాన్ ।
నపాపై ర్యుజ్యతే యోగీ నరకేన విపచ్యతే ॥35॥

అటు పిమ్మట అతనికి మరణం లేదు. దుఃఖముండదు. అనార్యోగముండదు. బంధములుండవు. సత్యసంధుడు ఎప్పుడు పాపములు చేయడు. అతనికి నరకయాతనలు వుండవు.

గర్భవాసే స నో దుఃఖీ స స్యాన్నారాయణోఽవ్యయః ।
భక్త్యా త్వనన్యయా లభ్యో భగవాన్భుక్తి ముక్తిదః ॥36॥

అతనికి గర్భవాసదుఃఖం వుండదు. అవ్యయుడయిన (మార్పులేని) శ్రీమన్నారాయునిలో ఐక్యమగును. ఏకాగ్రతతోనే భగవంతుని పొందగలము. అతడే ప్రాపంచిక సుఖములను మోక్షమును ప్రసాదిస్తాడు.

ధ్యానేన పూజయా జప్యైః సమ్యక్‌స్తోత్రైర్యతవ్రతైః ।
యజ్ఞైర్దానైశ్చిత్త శుద్ధిస్తయా జ్ఞానం చ లభ్యతే ॥37॥

ధ్యానం, పూజ, జపములు, స్తోత్రములను సరిగా పాడుట, యథావిధిగా వైదికకార్యక్రమములు, యజ్ఞయాగాదులు, దానములు వీటివలన మనస్సు పవిత్రమౌతుంది. అప్పుడు మనకు యథార్థజ్ఞానం కలుగుతుంది.

ప్రణవాదికమన్త్రైశ్చ జప్త్యైర్ముక్తిం గతా ద్విజాః ।
ఇన్ద్రోఽపి పరమం స్థానం గన్ధర్వాప్సరసో వరాః ॥38॥

ప్రాప్తా దేవాశ్చ దేవత్వం మునిత్వం మునయో గతాః ।
గన్ధర్వత్వం చ గన్ధర్వా రాజత్వం చ నృపాదయః ॥39॥

పూర్వ కాలమందు బ్రాహ్మణులు 'ఓం' కారమును మరియు ఇతర మన్త్రములను జపించి మోక్షమును పొందారు. ఇంద్రుడు ఆ విధంగా చేసి ఇంద్రపదవిని పొందినాడు.అట్లే గంధర్వులు, అప్సరసలు మరియు దేవతలు మొదలగువారు దేవత్వం పొందగలిగారు. ఋషులు ఋషిత్వమును పొందారు. గంధర్వులు గంధర్వత్వమును మరియు రాజులు రాజత్వం పొందారు. ఈ విధంగా 'ఓం' కారమును జపించుటచే వారు ఆస్థానమును పొందగలిగారు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే అష్టాంగయోగకథనం నామ అష్టాదశాధికద్విశతతమోఽధ్యాయః ॥218॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు అష్టాంగయోగకథనం అనే పేరుగల రెండువందలపద్దెనిమిదవ అధ్యాయం సమాప్తం.



ఊనవింశాధిక ద్విశతతమోఽధ్యాయం – రెండు వందల పంతొమ్మిదవ అధ్యాయం
భగవద్భక్తికథనమ్ – భగవద్భక్తికథనం

సూత ఉవాచ – సూతుడు పలికాడు.

విష్ణుభక్తిం ప్రవక్ష్యామి యయా సర్వమవాప్యతే ।
యథా భక్త్యా హరిస్తుష్యేత్తథా నాన్యేన కేనచిత్ ॥1॥

నేను ఇపుడు విష్ణుభక్తిని గురించి తెలుపుతాను. దీని వలన సమస్తం పొందవచ్చును. భక్తివలన తప్ప ఏ ఇతర సాధనములవలన హరిని సంతోషపెట్టలేము.

మహతః శ్రేయసో మూలం ప్రసవః పుణ్యసన్తతేః ।
జీవితస్య ఫలం స్వాదు నియతిస్మరణం హరేః ॥2॥

ఎల్లప్పుడు హరిని స్మరించుటయే మన శ్రేయస్సుకు మూలకారణం. సుగుణముల యొక్క ప్రవాహమునకు స్థానం జీవితం యొక్క మాధుర్యఫలం (రుచికరమైన ఫలం).

తస్మాత్సేవా బుధైః ప్రోక్తా భక్తిసాధనభూయసీ ।
తే భక్తా లోకనాథస్య నామకర్మాది కీర్తనే ॥3॥

ముంచన్త్యశ్రూణి సంహర్షాద్యే ప్రహృష్టతనూరుహాః ।
జగద్ధాతుర్మహేశస్య జ్ఞానదం చరణద్వయమ్ ॥4॥

అనేక విధముల భక్తులలో దాస్యభక్తి (సేవ చేయుట) చాల మంచిదని పండితులు తెలిపారు. ఆనందబాష్పంతో, గగుర్పాటుతో భగవంతుని యొక్క నామమలు, అతని యొక్క చేష్టలు మైమరచి పాడుకొనువారు అసలైన భక్తులు. భగవంతుని పాదసేవ పొందుట, ఈ సృష్టికర్త యొక్క ఆధారం పొందుట అసలైన జ్ఞానమనబడుతుంది.

ఇహ నిత్యక్రియాః కుర్యుః స్నిగ్ధా యే వైష్ణవాస్తు తే ।
బ్రహ్మాక్షరం న శృణ్వన్వై తథా భాగవతేరితమ్ ॥5॥

ప్రణామపూర్వకం భక్త్యా యో వదేద్వైష్ణవో హి సః ।
తద్భక్తజనవాత్సల్యం పూజయంశ్చానుమోదనమ్ ॥6॥

భగవంతుని సాన్నిధ్యంలో వుండి సేవచేయువాడు నిజమైన వైష్ణవుడు. వేదములను గురించి అసలు తెలియకపోయినను, దేవుని గురించి ప్రసంగము లేవియు తెలియనప్పటికి, భక్తితో దేవునకు నమస్కరించిన దేవుని యొక్క దయా దాక్షిణ్యాది గుణములను ఆయన భక్తులకు తెలియజేయువారు అసలైన వైష్ణవులు.

తత్కథాశ్రవణే ప్రీతిః శ్రవణం సఫలం భవేత్ ।
యేన సర్వాత్మనా విష్ణౌ భక్త్యా భావో నివేశితః ॥7॥

విశేశ్వర కృతాద్విప్రాన్మహాభాగవతో హి సః ।
స్వయమభ్యర్చనం చైవ యో విష్ణుం చోపజీవతి ॥8॥

అతని కథాశ్రవణమునందు ఆనందం కలిగిన చెవులు తరిస్తాయి. తన యొక్క భావనలు, ఆలోచనలన్నింటిని విష్ణుపరం చేసి, అత్యన్తభక్తితో విశ్వేశ్వరుని ధ్యానించు పండితుని పూజించిన అతడు పరమ భాగవతోత్తముడు (మహాభాగవత, గొప్పభక్తుడు) అవుతాడు. పువ్వులను సమర్పించి తానే దేవుని పూజించిన, తన జీవికకు భగవంతుని పూజించినవాడు కూడా బాగవుతాడు.

భక్తిరష్టవిధా హ్యేషా యస్మిన్ మ్లేచ్ఛేఽపి వర్తతే ।
స విప్రేన్ద్రో మునిః శ్రీమాన్ స యాతి పరమాం గతిమ్ ॥9॥

ఎనిమిది రకముల భక్తులు తెలుపబడ్డారు. మహాభక్తుడయిన నిమ్నజాతివాడు కూడా (తక్కువ కులస్థుడు) గొప్పబ్రాహ్మణుడు, ఋషులతో సమానం. అతడు కూడా పరమపదమును పొందుతాడు.

తస్మై దేయం తతో గ్రాహ్యం స చ పూజ్యో యథా హరిః ।
పునాతి భగవద్భక్తశ్చణ్డాలోఽపి యదృచ్ఛయా ॥10॥

వస్తువుల వినిమయం (మార్చుకొనుట) అతనిలో జరుపవచ్చును. అతనిని శ్రీహరిని పూజించినట్లు పూజించవచ్చును. చణ్డాలుడు భక్తుడు అయి అన్నిటిని పవిత్రం చేస్తాడు.

దయాం కురు ప్రపన్నాయ తవాస్మీతి చ యో వదేత్ ।
అభయం సర్వభూతేభ్యో దద్యాద్యేతద్ వ్రతం హరేః ॥11॥

ఇది శ్రీహరి యొక్క వ్రతం (ప్రతిజ్ఞ). జీవులందరుకు అభయము నిచ్చుట, వారియందు దయ చూపుము అని వేడుకొనిన ప్రతి ఒక్కనికి అభయప్రదానం చేయుట, ఆయనను శరణుజొచ్చినవారిని కాపాడుట, 'నేను నీ వాడను' అని ధైర్యం చెప్పుట ఇది స్వామి యొక్క వ్రతం.

మన్త్రయాజి సహస్రేభ్యః సర్వవేదాన్తపారగః ।
సర్వవేదాన్తవిత్కోట్యా విష్ణుభక్తో విశిష్యతే ॥12॥

వేదాన్తమునందలి అన్ని పద్ధతులను అభ్యసించినవాడు వేలకొలది మన్త్రయజ్ఞాలకంటె (యజ్ఞయాగాదులను చేయుట మన్త్రములను పఠించువారు) గొప్ప. విష్ణుభక్తుడు అటువంటి కోటిమంది వేదాంతులకంటె గొప్ప.

ఏకాన్తినః స్వవపుషా గచ్ఛన్తి పరమం పదమ్ ।
ఏకాన్తేన సమో విష్ణుస్తస్మాదేషాం పరాయణః ॥13॥

భగవద్భక్తియందు ఏకాగ్రత కలిగివారు తమ శరీరంతో పరమపదమును చేరుతారు. విష్ణువునందు తమ ప్రగాఢమైన విశ్వాసం వలన వారు విష్ణువుతో సమానమౌతారు. మరియు ఆయన కూడా వారి యందు అనురక్తుడై యుంటాడు.

యస్మాదేకాన్తినః ప్రోక్తాస్తద్భాగవతి చేతసః ।
ప్రియాణామపి సర్వేషాం దేవదేవస్య సుప్రియః ॥14॥

ఏకాగ్రత గల మనస్సుతో భగవంతునియందు భక్తి కలిగినవారు భగవంతునికి అత్యంతమూ ప్రీతిపాత్రులు. ఆయన ఎటువంటి వివక్ష లేకుండా అందరిని ప్రేమిస్తున్నాడు. అందరూ ఆయనకు చాల ఇష్టం.

ఆపస్వపి సదా యస్య భక్తిరవ్యభిచారిణీ ।
యా ప్రీతిరధికా విష్ణౌ విషయేష్వనపాయినీ ॥15॥

విష్ణుం సంస్మరతః సా మే హృదయాన్నోపసర్పతి ।
దృఢభక్తోఽపి వేదాది సర్వశాస్త్రార్థపారగః ॥16॥

యో న సర్వేశ్వరే భక్తస్తం విద్యాత్ పురుషాధమమ్ ।
నాధీత వేదశాస్త్రోఽపి న కృతోఽధ్వర సమ్భవః ॥
యో భక్తిం వహతే విష్ణౌ తేన సర్వం కృతం భవేత్ ॥17॥

అతని భక్తి ఆపదసమయములందు కూడా దారి తప్పదు. విష్ణువును స్మరించుచున్న నా యొక్క భక్తి (అచంచలభక్తి) నా హృదయమును వీడదు. (నేను ఎల్లప్పుడు అతనిలోనే వుంటాను.) ఎందుచేత అనగా అది అత్యంత అనురాగంతో కూడినది. ప్రాపంచికవాసనలు దానిని ఏమి చేయలేవు. వేదములు, శాస్త్రములు అధ్యయనం చేసినను అతడు విష్ణుభక్తుడు కానిచో జనులెల్లరిలో పాపిష్టివాడవుతాడు. వేదములను, శాస్త్రములను నేర్చుకొనకపోయినను, అతడు ఎటువంటి యజ్ఞయాగాదులను ఆచరించపోయినను, అతడు విష్ణుభక్తుడయినచో అవి అన్నియు చేసినట్లే భావించాలి.

యజ్వనః క్రతుముఖ్యానాం వేదానాం పారగా అపి ।
న తాం యాన్తి గతిం భక్తా యాం యాన్తి మునిసత్తమాః ॥18॥

ఓ మునిసత్తములారా! గొప్ప యజ్ఞయాగాదులను ఆచరించినవారు, వేదాధ్యయనం చేసినవారు భక్తులు (విష్ణు భక్తులు) పొందగలుగు పరమపదమును పొందజాలరు.

యః కశ్చిద్ వైష్ణవో లోకే మిథ్యాచారోఽప్యనాశ్రమీ ।
పునాతి సకలాన్ లోకాన్ సహస్రాంశురివోదితః ॥19॥

తన జీవనవిధానం మరియు విధుల యందు లక్ష్యం లేనివాడు వైష్ణవుడయినచో ఉదయించుచున్న సూర్యుని వలె ప్రపంచమునంతను పవిత్రం చేస్తాడు. (లోకములనన్నింటిని పవిత్రం చేస్తాడు.)

యే నృశంసా దురాత్మానః పాపాచారరతాస్తథా ।
యేఽపి యాన్తి పరం స్థానం నారాయణ పరాయణాః ॥20॥

క్రూరులు, దుర్మార్గులు పాపిష్టికర్మల యందు కూరుకుపోయినను శ్రీమన్నారాయణుని భక్తితో సేవించిన వారు పరమపదమును పొందుతాడు.

దృఢా జనార్దనే భక్తిర్యదైవావ్యభిచారిణీ ।
తదా కియత్ స్వర్గసుఖం సైవ నిర్వాణహేతుకీ ॥21॥

దృఢమైన, అచంచలమైన భక్తి జనార్ధనుని యందు కలిగియుండుటయే బ్రహ్మానందమును కలిగిస్తుంది. స్వర్గమున లభించు సుఖం, ఆనందం దీనికి సరికాదు. (సమానం కాజాలదు.)

భ్రామ్యతాం తత్ర సంసారే నరాణాం కర్మ దుర్గమే ।
హస్తాలమ్బనే హ్యేకో భుంక్తే తుష్టో జనార్దనః ॥22॥

తరింపరాని సుఖదుఃఖములతో కూడిన ఈ లోకమునందు దిక్కుతోచక ఇటునటు తిరుగువారు, దాటుటకు వీలు లేని కర్మలవలన తిరుగుచున్నవారు జనార్ధనుని పూజిస్తే వారికి ఆపన్నహస్తమును స్వామి అందిస్తాడు. (అటువంటి వారికి కూడా ఆధారభూతుడవుతాడు)

న శృణోతి గుణాన్ దివ్యాన్ దేవదేవస్య చక్రిణః ।
స నరో బధిరో జ్ఞేయో సర్వధర్మ బహిష్కృతః ॥23॥

చక్రధారి అయిన (సుదర్శన చక్రమున ధరించిన) విష్ణుమూర్తి యొక్క కల్యాణగుణములను, స్తోత్రములను, పాటలను విననివాడు చెవిటివానితో సమానం. అతనిని అన్ని మతపరమైన కార్యకలాపముల నుండి బహిష్కరించాలి.

నామ్ని సంకీర్తితే విష్ణోర్యస్య పుంసో న జాయతే ।
శరీరం పులకోద్భాసి తద్భవేత్కుణపోపమమ్ ॥24॥

విష్ణునామం పాడినపుడు ఎవరి శరీరం గగుర్పాటు చెందదో, పులకరించదో, అట్టివాడు శవంతో (పీనుగ) సమానం.

యస్మిన్ భక్తిర్ద్విజశ్రేష్ఠ ముక్తిరప్యచిరాద్భవేత్ ।
నివిష్టమనసాం పుంసాం సర్వథా వృజినక్షయమ్ ॥25॥

మనస్సును స్వామి (విష్ణువు) పాదములందుంచి, అతని యందు భక్తి కలిగియున్నపుడు పాపములన్నియు నశిస్తాయి. తప్పకుండా అటువంటి భక్తుడు మోక్షం వైపునకు చాలా కాలమునకైనా తీసుకొనిపోబడతాడు.

స్వపురుషమభివీక్ష్య పాశహస్తం వదతి యమః కిల తస్య కర్ణమూలే ।
పరిహర మధుసూదన ప్రపన్నాన్ ప్రభురహమన్యనృణాం వైష్ణవానామ్ ॥26॥

యమధర్మరాజు తనభటుడు పాశమును చేతిలో పట్టుకొనియుండుట చూసి, అతని చెవిలో గొణుగుతాడు. 'వారిని విడిచి పెట్టుము. వారు మధుసూదనుని (మధు అను రాక్షసుని సంహరించిన విష్ణుమూర్తి యొక్క) శరణచొచ్చిన వారు. ఆయన భక్తులు. నేను ఇతరులకు ప్రభువును, వైష్ణవులకు కాదు" అని అంటాడు.

అపిచేత్ సుదురాచారో భజతే మామనన్యభాక్ ।
సాధురేవ స మన్తవ్యః సమ్యక్ వ్యవసితో హి సః ॥27॥

భగవంతుడు చెప్పుతున్నాడు. జనులందరిలో అత్యన్త దుర్మార్గుడు అయినప్పటికి నాకు భక్తుడయితే అందరిని మినహాయించి, అతనిని ఋషిగా భావించాలి. అతనినే సరియైన వ్యక్తినిగా, సరియైన సాహసబుద్ధికలవానిగా భావించాలి.

క్షిప్రం భవతి ధర్మాత్మా శశ్వ చ్ఛాన్తిం స గచ్ఛతి ।
విప్రేన్ద్ర ప్రతిజానీహి విష్ణుభక్తో న నశ్యతి ॥28॥

ఓ బ్రాహ్మణోత్తమా! విష్ణుభక్తుడు వెంటనే ధర్మాత్ముడవుతాడు. అతడు సర్వదా శాంతిని పొందుతాడు. విష్ణుభక్తునకు నాశనం లేదు.

ధర్మార్థకామైః కిం తస్య ముక్తిస్తస్య కరే స్థితా ।
సమస్తజగతాం మూలే యస్య భక్తిః స్థిరా హరే ॥29॥

ముక్తియే తన చేతిలో వుండగా ధర్మార్థకామములతో ఏమి పని? ఈ లోకములన్నింటికి కారణమయిన శ్రీహరియందు దృఢమైన భక్తి కలవానికి పై వాటిలో వేనితోనూ పనిలేదు.

దైవీ హ్యేషా గుణమయీ హరేర్మాయా దురత్యయా ।
తమేవ యే ప్రపద్యన్తే మాయామేతాం తరన్తి తే ॥30॥

విష్ణుమాయ దైవికం. త్రిగుణాత్మకం అయినది కాబట్టి మాయను దాటుట కష్టం. ఆయన యందు భక్తి ప్రపత్తులు కలవారే ఆ మాయను దాటగలరు.

కిం యజ్ఞారాధనే పుంసాం సిధ్యతే హరిమేదసః।
భక్త్యై వారాధ్యతే విష్ణునాన్యత్త్రాపి కారణమ్ ॥31॥

ఒక వ్యక్తి తన యొక్క బుద్ధిని, మనస్సును శ్రీహరి పాదములయందు నిలిపినపుడు అతనికి యజ్ఞయాగాదులతో పూజాపునస్కారములతో పని ఏమున్నది? విష్ణువు కేవలం భక్తి ద్వారానే పూజింపబడతాడు. వానికి ప్రత్యేకమైన వేరే కారణం ఏమియు లేదు.

న దానైర్వివిధైర్దత్తైః పుష్పైర్నైవానులేపనైః ।
తోషమితి మహాత్మాసౌ యథా భక్త్యా జనార్దనః ॥32॥

మహాత్ముడైన జనార్దనుడు జనులిచ్చు వేర్వేరు కానుకల వలన గాని, పువ్వులు లేక సుగంధ ద్రవ్యముల వలన గాని అంతగా పూజింపబడడు. కేవలం ఏకాగ్రత కలిగిన భక్తితో పూజింపబడుతాడు.

సంసారవిషవృక్షస్య ద్వే ఫలే హ్యమృతోపమే ।
కదాచిత్ కేశవే భక్తిస్తద్భక్తైర్వా సమాగమః ॥33॥

సంసారమను ఈ విషవృక్షమునకు రెండు పండ్లు కలవు. ఒకటి కేశవుని యందు భక్తి, రెండు ఆ కేశవుని భక్తులతో వుండే అవకాశం. ఈ రెండును అమృతంతో సమానం.

పత్రేషు పుష్పేషు ఫలేషు తోయేష్వకష్టలభ్యేషు సదైవ సత్సు ।
భక్త్యైకలభ్యే పురుషే పురాణే ముక్త్యైకలాభే క్రియతే ప్రయత్నః ॥34॥

ఆకులు, పూవులు, ఫలములు మరియు నీరు ఇవి అన్నియు తేలికగా లభిస్తాయి. ఎల్లప్పుడు లభిస్తాయి. కనుక, భక్తితోనే ఆ పరమపురుషుడు పొందబడతాడు. అయినప్పటికి జనులు మోక్షం కొరకు పెనగులాడుతున్నారు.

ఆస్ఫోటయంతి పితరః ప్రనృత్యన్తి పితామహాః ।
వైష్ణవో మత్కులే జాతః స నః సన్తారయిష్యతి ॥35॥

"పితృదేవతలు సంతోషంతో ఎగురుతారు. తాతలు ఉల్లాసముతో నృత్యం చేస్తారు. తన యొక్క వంశంలో ఒక వైష్ణవుడు (విష్ణుభక్తుడు) పుట్టినాడని, అతడు మనలను యాతనల నుండి గట్టెక్కించి ఊర్ధ్వలోకములకు పంపుతాడు అను సత్యమును తెలిసినవారై" వారు తరిస్తారు.

అజ్ఞానినః సురవరం సమధిక్షిపన్తో యత్పాపినోఽపి శిశుపాల సుయోధనాద్యాః ।
ముక్తిం గతాః స్మరణమాత్ర విధూతపాపాః కః సంశయః పరమభక్తిమతాం జనానామ్ ॥36॥

అజ్ఞానులయిన వారు పాపాత్ములు. శిశుపాలుడు, దుర్యోధనుడు మొదలగువారు విష్ణుభగవానుని మీద, ఇంద్రుని మీద నిందలు మోపినను అస్తమానమూ హరిని తలచుటవలన తమ తప్పులన్నియు పోయి వారి పాపములన్నిటిని దులుపుకొని మోక్షమును పొందారు. అత్యన్తభక్తిప్రపత్తులతో కూడిన సాధారణవ్యక్తుల విషయమై సందేహమేల?

శరణం తం ప్రపన్నా యే ధ్యానయోగవివర్జితాః ।
తేఽపి మృత్యుమతిక్రమ్య యాన్తి తద్వైష్ణవం పదమ్ ॥37॥

ధ్యానయోగమును చేయనప్పటికీ ఆ పరమపదనాథుని శరణుజొచ్చినచో మరణమను సముద్రమును దాటి విష్ణుపదమును పొందుతారు.

భవోద్భవ క్లేశ శతైర్హతస్తథా పరిభ్రమన్నిన్ద్రియ రంధ్రకైర్హయైః ।
నియమ్య మాం మాధవ మే మనోహయస్త్వదంఘ్రిశంకే దృఢభక్తిబన్ధనే ॥38॥

ఓ మాధవా! నా మనస్సు అను గుర్రం వందలకొలది ప్రాపంచికబాధలలో కొట్టుమిట్టాడుచున్నది. జ్ఞానేంద్రియములు తొట్రుబడుతున్నాయి. వీటికి నీ యొక్క పాదం అను మేకుతో పగ్గము వేయుము. అత్యంత భక్తి వుండునట్లు చేయుము.

విష్ణురేవ పరం బ్రహ్మ త్రిభేదమిహ పఠ్యతే ।
వేదసిద్ధాన్తభావేషు తత్ర జానన్తి మోహితాః ॥39॥

విష్ణువే పరబ్రహ్మం. అతనికి భేదం, భేదపరచెడు గుణం లేవు. ఈ విషయమును వేదములవలన, ఋషుల యొక్క నియమావళి వలన, స్వానుభవంవలన అజ్ఞానంలో మునిగినవారు తెలిసికొనలేకపోతున్నారు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే భగవద్భక్తికథనం నామ ఊనవింశాధిక ద్విశతతమోఽధ్యాయః ॥219॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు భగవద్భక్తికథనంఅనే పేరుగల రెండు వందలపంతొమ్మిదవ అధ్యాయం సమాప్తం.



వింశాధికద్విశతతమోఽధ్యాయః – రెండువందల ఇరవైయవ అధ్యాయం
నారాయణభక్తికథనమ్ – నారాయణభక్తి

సూత ఉవాచ – సూతుడు పలికాడు.

ముక్తిహేతుమనాద్యన్తమజమవ్యయమక్షయమ్ ।
యో నమేత్ సర్వలోకస్య నమస్యో జాయతే నరః ॥1॥

మోక్షకారకుడు, ఆద్యన్తములు (మొదలు, చివర లేనివాడు) లేనివాడు, మార్పులేనివాడును, నాశం లేనివాడును, పుట్టుకలేనివాడును అగు శ్రీహరికి నమస్కరించిన వానిని లోకమంతయు గౌరవిస్తుంది.

విష్ణుమానందమద్వైతం విజ్ఞానం సర్వగం ప్రభుమ్ ।
ప్రణమామి సదా భక్త్యా చేతసా హృదయాలయమ్ ॥2॥

ఆనందం మూర్తీభవించిన అద్వైతుడు, విజ్ఞానసంపన్నుడు, మానవుల యొక్క హృదయములలో నివసించు స్వామి, పరమాత్మ అయిన ఆ విష్ణువునకు భక్తిమనస్సుతో నేను నమస్కరిస్తున్నాను.

యోఽన్తస్తిష్ఠన్నశేషస్య పశ్యతీశః శుభాశుభమ్ ।
తం సర్వసాక్షిణం విష్ణుం సమస్యే పరమేశ్వరమ్ ॥3॥

నేను ఆ పరమేశ్వరుడైన విష్ణువునకు నమస్కరిస్తున్నాను. అతడు అంతరాత్మగా వుండి అశేషమయిన మంగళములను, అమంగళములను చూస్తున్నాడు. అందరిలోను వీటిని చూస్తున్నాడు. ఆయనే అన్నిటికి సాక్షి.

శక్తౌ నాపి నమస్కారః ప్రయుక్తశ్చక్రపాణయే ।
సంసార తృణవర్గాణాముద్వేజనకరో హి సః ॥4॥

శక్తి వున్నప్పటికి చక్రపాణికి ఎవడు నమస్కారం చేయడో వాడు ఈ లోకంలో గడ్డి మేయునట్టి పశువుతో సమానం.

కృష్ణే స్ఫురజ్జలధరోదర చారు కృష్ణే లోకాధికారపురుషే పరమప్రమేయే ।
ఏకో హి భావగుణమాత్రదృఢప్రణామః సద్యః శ్వపాకమపి సాధయితుం ప్రసక్తః ॥5॥

గట్టి నమ్మకంతో మంచి భావనతో కూడిన శ్రీకృష్ణభగవానునికి, నీలమేఘశ్యామునికి, అప్రమేయుడయిన వానికి, సకలలోకైకనాథునికి సమర్పించిన ఒకే ఒక నమస్కారం కుక్కమాంసం వండే చండాలుని కూడా పవిత్రుని చేస్తుంది.

ప్రణమ్య దణ్డవద్భూమౌ నమస్కారేణ యోఽర్చయేత్ ।
స యాం గతిమవాప్నోతి న తాం క్రతుశతైరపి ॥6॥

నూరు యజ్ఞములను చేసినా లభించని స్థానం దండంవలె నేలపై ఒరిగి విష్ణువునకు సాష్టాంగనమస్కారం చేయుట వలన పొందగలడు.

దుర్గ సంసార కాన్తారా కూపారేఽపి ప్రధావతామ్ ।
ఏకః కృష్ణే నమస్కారో ముక్త్యా తాంస్తారయిష్యతి ॥7॥

ఒకే ఒక నమస్కారమును శ్రీకృష్ణునికి సమర్పిస్తే చాలును. అతడు ఈ దుర్గమమైన సంసారమను అడవియందు, సాగరమందు పరుగెత్తే కొందరు భావిస్తారు. వారికి కూడా మోక్షము నిస్తాడు.

ఆసీనో వా శయానో వా తిష్ఠన్ వా యత్ర తత్ర వా ।
నమో నారాయణాయేతి మన్త్రైకశరణో భవేత్ ॥8॥

కూర్చొనియున్నను, పడుకొనియున్నను, నిలబడియున్నను, ఇక్కడ ఎక్కడవున్నను నారాయణమంత్రంతో, శరణు పొందాలి 'నమో నారాయణాయ' అను మన్త్రమును జపించాలి.

నారాయణేతి శబ్దోఽస్తి వాగస్తి వశవర్తినీ ।
తథాపి నరకే మూఢాః పతన్తీతి కిమద్భుతమ్ ॥9॥

'నారాయణ' అను పదం వున్నది. మాట్లాడే వాక్కు కూడా మన ఆధీనంలో వున్నది. అయిననూ మూర్ఖులు నరకమునకు పోతున్నారు. ఎంత ఆశ్చర్యంగా వున్నది?

చతుర్ముఖో వా యది కోటివక్త్రో భవేన్నరః కోఽపి విశుద్ధచేతాః ।
స వై గుణానామయుతైకదేశం వదేన్న వా దేవవరస్య విష్ణోః ॥10॥

ఒక వ్యక్తికి నాలుగు నోళ్ళు, లేక కోట్ల కొలది నోళ్ళు వుండవచ్చును. అతడు పవిత్రమైన మనస్సు కలవాడై యుండవచ్చును. దేవతలకే ప్రభువైన విష్ణుమూర్తి యొక్క గుణములలో పదివేల వంతునైన కీర్తించుటకు అతడు సమర్థుడు కాడు.

వ్యాసాద్యా మునయః సర్వే స్తువన్తో మధుసూదనమ్ ।
మతిక్షయాన్నివర్తన్తే న గోవిన్దగుణక్షయాత్ ॥11॥

వ్యాసుడు మొదలగు ఋషులు మధుసూదనుని యొక్క గుణములను కీర్తించి, కీర్తించి, అలసట చెంది, (మానసికంగా) మధ్యలో ఆపారు. అంతేగాని గోవిందుని గుణములు తరిగిపోయి కాదు.

అవశేనాపి యన్నామ్ని కీర్తితే సర్వపాతకైః ।
పుమాన్ విముచ్యతే సద్యః సింహహస్తైర్మృగో యథా ॥
బద్ధః పరికరస్తేన మోక్షాయ గమనం ప్రతి ॥12॥

నిస్సహాయస్థితిలో వున్నపుడు కూడా స్వామి యొక్క నామమును ఉచ్చరించిన (పలికిన) అతడు తక్షణమే పాపముల నుండి విముక్తిని పొందుతాడు. సింహం యొక్క పంజా నుండి బయటపడిన లేడివలె స్వేచ్ఛను పొందుతాడు. అతడు తప్పక వీటిని ఒక పరికరంగా వాడుకొని, మోక్షమును సాధించు మార్గమును తెలుసుకోవాలి.

స్వప్నేఽపి నామ స్పృశతోఽపి పుంసః క్షయం కరోఽత్యక్షయపాపరాశిమ్ ।
ప్రత్యక్షతః కిం పునరత్ర పుంసా ప్రకీర్తితే నామ్ని జనార్దనస్య ॥13॥

స్వప్నంలో జనార్దనుని పేరును స్మరిస్తేనే పురుషుని పాపరాశిని తొలగిస్తుంది. ప్రత్యక్షంగా జనార్దనుని పేరు తలిస్తే ఇంక ఏమని చెప్పాలి?

నమః కృష్ణాచ్యుతానన్త వాసుదేవేత్యుదీరితమ్ ।
యైర్భావభావితైర్విప్ర న తే యమపురం యయుః ॥14॥

ఓ బ్రాహ్మణుడా! ఎవడైతే కృష్ణా అచ్యుత, అనంత, వాసుదేవ అను నామములను అత్యన్తభక్తిభావంతో పాడుతాడో అతడు యమపురికి ఎన్నిటికి పోడు.

క్షయో భవేద్యథా వహ్నేస్తమసో భాస్కరోదయే ।
తథైవ కలుషౌఘస్య నామ సంకీర్తనాద్ధరేః ॥15॥

సూర్యుడు ఉదయించగనే అగ్ని చీకటి నశించినట్లు పాపముల యొక్క ప్రోగు కూడా హరినామసంకీర్తనం వలన తప్పక నశిస్తుంది.

క్వ నాకపృష్ఠగమనం పునరాయాతి న క్షయమ్ ।
గచ్ఛతాం దూరమధ్వానం కృష్ణమూర్ఛిత చేతసామ్ ॥16॥

పాథేయం పుణ్డరీకాక్ష నామ సంకీర్తనం హరేః ।
సంసారసర్పసందష్ట విషచేష్టైకభేషజమ్ ॥
కృష్ణేతి వైష్ణవం నామ జప్త్వా ముక్తో భవేన్నరః ॥17॥

స్వర్గమునకు వెళ్ళినను మరల చివరకు తప్పక తిరిగి వస్తున్నారు. దూరప్రయాణం చేసేటపుడు, కృష్ణభావనతో మునిగిన భక్తులకు హరినామసంకీర్తనమే పాథేయం. సంసారసంబంధమైన విషసర్పం యొక్క కాటు నుండి బయటపడుటకు వైష్టవనామమైన శ్రీకృష్ణస్మరణయే దివ్యౌషధం. ఈ నామమును జపించుట వలన మానవుడు ముక్తిని పొందుతాడు.

ధ్యాయన్ కృతే జపేన్మన్త్రైస్త్రేతాయాం ద్వాపరే ఽర్చయన్ ।
యదాప్నోతి తదాప్నోతి కలౌ సంస్మృత్య కేశవమ్ ॥18॥

కృతయుగం ధ్యానమువలన, త్రేతాయుగమున మంత్రములను జపించి, ద్వాపరయుగమున పూజలు మొదలగునవి చేసి, ఏవి పొందబడినవో అవి అన్నియు కలియుగమున స్థిరంగా కేశవుని స్మరించుటవలన లభిస్తాయి.

జిహ్వాగ్రే వర్తతే యస్య హరిరిత్యక్షర ద్వయమ్ ।
సంసారసాగరం తీర్త్వా స గచ్ఛేద్వైష్ణవం పదమ్ ॥19॥

ఎవరి నాలుక కొనభాగమున 'హరి' అను రెండు అక్షరములు ('హ','రి') వుండునో, అతడు సంసారసాగరమును దాటి, విష్ణుపదమును పొందుతాడు.

విజ్ఞాతదుష్కృతసహస్రసమావృతోఽపి శ్రేయః పరం తు పరిశుద్ధిమభీప్సమానః ।
స్వప్నాన్తరే న హి పునశ్చ భవం స పశ్యేన్నారాయణస్తుతికథాపరమో మనుష్యః ॥20॥

ఎన్నో చెడు కార్యముల చేత చుట్టుముట్టబడినను ఎవడైతే సంక్షేమం, స్వచ్ఛత కొరకు ప్రాకులాడుతాడో అట్లుండుటకు నారాయణుని స్తోత్రం చేయుట యందు మిక్కిలి అభిలాష కలిగియుంటాడో ఆ వ్యక్తి కలయందైనను పునర్జన్మను కానడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే నారాయణభక్తికథనం నామ వింశాధికద్విశతతమోఽధ్యాయః ॥220॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు నారాయణభక్తి అనే పేరుగల రెండు వందల ఇరవైయవ అధ్యాయం సమాప్తం.



ఏకవింశాధిక ద్విశతతమోఽధ్యాయః – రెండువందల ఇరవైఒకటవ అధ్యాయం
పూజాస్తుతికథనమ్ – పూజాస్తుతి

సూత ఉవాచ – సూతుడు పలికాడు.

అశేషలోకనాథస్య సారమారాధనం హరేః ।
దద్యాత్పురుషసూక్తేన యః పుష్పాణ్యప ఏవ చ ॥1॥

అర్చితం స్యాజ్జగదిదం తేన సర్వం చరాచరమ్ ।
యో న పూజయతే విష్ణుం తం విద్యాద్ బ్రహ్మఘాతకమ్ ॥2॥

హరిని, ఈ విశ్వమున కంతకు ప్రభువును పూజించుట ముఖ్యం. పువ్వులతో లేక నీటితో ఎవడు పూజచేస్తాడో పూజచేసేటపుడు పురుషసూక్తమును పఠిస్తాడో అతడు కచ్చితంగా ఈ చరాచర ప్రపంచమును పూజించినట్లు అవుతుంది. ఎవరైతే విష్ణువును పూజించరో వారు బ్రాహ్మణుని చంపినవారవుతారు.

యతః ప్రవృత్తిర్భూతానాం యేన సర్వమిదం తతమ్ ।
తం యో న ధ్యాయతే విష్ణుం స విష్ఠాయాం క్రిమిర్భవేత్ ॥3॥

ప్రాణులన్నియు ఎవని నుండి జనిస్తున్నవో (పుట్టుతున్నవో), ఎవరి దయవలన అంతట వ్యాపించుచున్నవో అట్టి విష్ణువును ధ్యానం చేయనివాడు మరుసటి జన్మలో మలమునందు క్రిమిగా పుట్టుతాడు.

నరకే పచ్యమానస్తు యమేన పరిభాషితః ।
కిం త్వయా నార్చితో దేవః కేశవః క్లేశనాశనః ॥4॥

ఉదకేనాప్యభావేన ద్రవ్యానామర్చితః ప్రభుః ।
యో దదాతి స్వకం లోకం స త్వయా కిం న చార్చితః ॥5॥

నరకమున యాతనలను అనుభవిస్తున్న జీవిని యమధర్మరాజు ఈ విధంగా అడుగుతాడు. "అన్ని బాధలను తొలగించు కేశవుని నీవు నీ జన్మలో ఎప్పుడు పూజించలేదా? సంభారములు (ద్రవ్యములు, పూజా ద్రవ్యములు) ఏమియు లేకపోయినా కేవలం నీటిని అవలంబించినా తన యొక్క లోకంలో స్నానమును కల్పించు ఆ దేవదేవుని నీవు ఎలా పూజించకున్నావు?

న తత్కరోతి సా మాతా న పితా నాపి బాంధవః ।
యత్కరోతి హృషీకేశః సంతుష్టః శ్రద్ధయార్చితః ॥6॥

భక్తితో పూజిస్తే తల్లిగాని, తండ్రి గాని, బంధువులు గాని చేయలేని మంచిని మనకు హృషీకేశుడు సంతుష్టుడై చేస్తాడు. అందుచే హృషీకేశుని (విష్ణువును) పూజించాలి.

వర్ణాశ్రమాచారవతా పురుషేణ పరః పుమాన్ ।
విష్ణురారాధ్యతే పన్థా నాన్యస్తత్తోషకారకః ॥7॥

తనయొక్క వర్ణాశ్రమధర్మములను పాటిస్తూ (తన కులమునకు సరియగు జీవనవిధానం) దేవదేవుడయిన విష్ణువును పూజించాలి. ఆయన్ను పూజించుటకు ఇతర నియమములేవియు లేవు.

న దానైర్వివిధైర్ధత్తైర్నపుష్పైర్నానులేపనైః ।
తోషమేతి మహాత్మాసౌ యథా భక్త్యా జనార్దనః ॥8॥

అనేక విధముల కానుకలు భక్తునిచే ఇవ్వబడినను, పువ్వులచేత గాని, గంధం మొదలగు పరిమళద్రవ్యముల చేత గాని అర్పించినా ఆ పరమాత్మ అయిన జనార్దనుడు సంతోషింపబడడు. భక్తి చేతనే అతడు పూజింపబడతాడు.

సమ్పద్రైశ్వర్య మాహాత్మ్యైః సన్తత్యా న చ కర్మణా ।
విముక్తైశ్చైకతా లభ్యా మూలమారాధనం హరేః ॥9॥

మోక్షం లేక పరమాత్మయందు లీనమగుట మొదలగునవి సంబంధంవలన గాని, గొప్పతనం వలన గాని, మతపరమైన వైదికకర్మలు వరుసగా చేయుటవలన గాని లభించవు. దీనికి మూలకారణం భక్తియే.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే పూజాస్తుతికథనం నామ ఏకవింశాధిక ద్విశతతమోఽధ్యాయః ॥221॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు పూజాస్తుతి అనే పేరుగల రెండువందల ఇరవైఒకటవ అధ్యాయం సమాప్తం.



ద్వావింశాధికద్విశతతమోధ్యాయః – రెండు వందల ఇరవైరెండవ అధ్యాయం
విష్ణుమాహాత్మ్యకథనమ్ – విష్ణుమాహాత్మ్యం

సూత ఉవాచ – సూతుడు పలికాడు.

ఆలోక్య సర్వశాస్త్రాణి విచార్య చ పునః పునః ।
ఇదమేకం సునిష్పన్నం ధ్యేయో నారాయణః సదా ॥1॥

పవిత్రగ్రంథములన్నియు క్షుణ్ణంగా పరిశీలించిన మీదట, చివరకు ముగింపునకు వచ్చు విషయమేమనగా శ్రీమన్నారాయణునే ఎల్లవేళలా పూజించాలి.

కిం తస్య దానైః కిం తీర్థైః కిం తపోభిః కిమధ్వరైః ।
యో నిత్యం ధ్యాయతే దేవం నారాయణమనన్యధీః ॥2॥

ఏ వ్యక్తి శ్రీమన్నారాయణుని ఏకాగ్రచిత్తంతో అనన్యభక్తితో సేవిస్తాడో అతనికి దానముల వలన, తీర్థయాత్రలవలన, యజ్ఞయాగాదులవలన పని ఏమి? ప్రయోజనమేమి?

షష్టిస్తీర్థసహస్రాణి షష్టిస్తీర్థశతాని చ ।
నారాయణ ప్రణామస్య కలాం నార్హన్తి షోడశీమ్ ॥3॥

అరువది వేలు తీర్థస్థలములు, అరువది వేలు తీర్థనదులు సేవించినను శ్రీమన్నారాయణునికి నమస్కారం చేస్తే పదహారవ వంతు పుణ్యం కూడ లభించదు.

ప్రాయశ్చిత్తాన్యశేషాణి తపః కర్మాణి యాని వై ।
యాని యేషామశేషాణాం కృష్ణానుస్మరణం పరమ్ ॥4॥

ఎప్పుడూ శ్రీకృష్ణుని స్మరిస్తే, అది అన్ని రకముల ప్రాయశ్చిత్తకర్మలకంటె, తపస్సు నాచరించుదాని కంటె ఎక్కువ ఫలమునిస్తుంది.

కృతపాపేఽనురక్తిశ్చ యస్య పుంసః ప్రజాయతే ।
ప్రాయశ్చిత్తం తు తస్యైకం హరేః సంస్మరణం పరమ్ ॥5॥

ఒక వ్యక్తి సాధారణమైన ప్రాయశ్చిత్తకర్మలు చేసినా అతనికి తాను చేసిన పాపములందు అనురక్తి కలుగుతుంది. దీనికి హరినామస్మరణ తప్ప మరొక ప్రాయశ్చిత్తం లేదు.

ముహూర్తమపి యో ధ్యాయేన్నారాయణమతన్ద్రితః ।
సోఽపి స్వర్గతిమాప్నోతి కిం పునస్తత్పరాయణః ॥6॥

కొన్ని నిముషములపాటు నారాయణుని ధ్యానం చేసినంత మాత్రమున వ్యక్తి ఎటువంటి ప్రయాస లేకుండా స్వర్గమును పొందుతున్నాడు. అటువంటప్పుడు ఎల్లప్పుడు ఆయన ధ్యానంలో మునిగితే వారి సంగతి గురించి సందేహమేముంది?

ఉత్తిష్ఠన్నిపతన్విష్ణుం ప్రలపన్వివిశంస్తథా ।
భుంజన్ జాగ్రచ్చ గోవిందం మాధవం యశ్చ సంస్మరేత్ ॥7॥

జాగ్రత్స్వప్నసుషుప్తేషు యోగస్థస్య చ యోగినః ।
యా కాచిన్మనసో వృత్తిః సా భవత్యచ్యుతాశ్రయా ॥8॥

లక్ష్మీవల్లభుడైన గోవిందుని స్మరించుట ప్రతిఒక్కని విధి. మనము నిలబడియున్నను, పడుకొనియున్నను, పలకరిస్తున్నను, పడుకొనుటకు వెళ్ళుతున్నను, ఆహారమును తీసికొనుచున్నను, అప్పుడే మేల్కొనుచున్నను గోవిందుని స్మరించాలి. యోగి యొక్క మనస్సు అనేక సందర్భములలో నడుచుచున్నపుడు, కనుచున్నపుడు, సుషుప్త్యవస్థయందు, ఏ అవస్థ యందున్నను అతని మనస్సు అచ్యుతునియందే నిలిచియుంటుంది.

ధ్యానమేవ పరో ధర్మః ధ్యానమేవ పరం తపః ।
ధ్యానమేవ పరం శౌచం తస్మాత్ ధ్యానపరో భవేత్ ॥9॥

స్వే స్వే కర్మణ్యభిరతః కుర్యాచ్చిత్తం జనార్దనే ।
ఏషా శాస్త్రానుసారోక్తిః కిమన్యైర్బహుభాషితైః ॥10॥

ధ్యానమే గొప్ప గుణం, ధ్యానమే గొప్ప తపస్సు, ధ్యానమే గొప్ప వైదిక కర్మ. కనుక ప్రతి ఒక్కడు ధ్యానం చేయాలి. వారి వారి కర్మలను (పనులను) చేసుకొంటూనే ప్రతి ఒకడు తన మనస్సును జనార్దనుని యందు నిలుపుకోవాలి. ఈ వాక్యం పవిత్రగంథం ఆధారంగా తెలుపుబడుచున్నది. దీనిని గురించి అధికంగా మాట్లాడుట వలన ప్రయోజనమేమియు లేదు.

నాస్తి విష్ణోః పరం ధ్యేయం తపో నానాశనాత్పరమ్ ।
తస్మాత్ ప్రధానమత్రోక్తం వాసుదేవస్య చిన్తనమ్ ॥11॥

విష్ణువును ధ్యానించుట కంటె ఇతరమైనదేదియు లేదు. ఏకాదశీ మొదలగు దినములందు ఉపవాసం చేయుట కంటె మించిన తపస్సు ఏదియు లేదు. వీటి అన్నిటి కంటె మించినది నిరంతరం వాసుదేవుని ధ్యానించుట. స్వామిని గురించే ఆలోచించుట.

యద్దుర్లభం పరం ప్రాప్యం మనసో యన్న గోచరమ్ ।
తదప్యప్రార్థితం ధ్యాతో దదాతి మధుసూదనః ॥12॥

మధుసూదనుని ధ్యానిస్తే తన భక్తునకు పొందుటకు శక్యం గాని, పొందలేని, మనస్సుకు గోచరం గానివన్ని (అందు ప్రార్థించిన) లభిస్తాయి.

ప్రమాదాత్కుర్వతాం పుంసాం ప్రచ్యవేతాధ్వరేషు యత్ ।
స్మరణాదేవ తద్విష్ణోః సంపూర్ణం స్యాదితి శ్రుతిః ॥13॥

అనుకోకుండా, తెలియక, ప్రమాదవశం వలన యజ్ఞయాగాదులు చేయునపుడు పొరపాటు జరిగితే కేవలం విష్ణుస్మరణ చేసిన ఆ దోషం తొలగుతుంది. ఈ విషయం వేదములలో కలదు.

ధ్యానేన సదృశం నాస్తి శోధనం పాపకర్మణామ్ ।
ఆగామిదేహహేతూనాం దాహకో యోగపావకః ॥14॥

పాపములను పోగొట్టుకొనుటకు ధ్యానమునకు మించిన ప్రాయశ్చిత్తం లేదు. విష్ణువును ధ్యానిస్తూ చేయు యోగాగ్ని (యోగ మనెడి నిప్పు) మరుసటి జన్మకు కారణమైన వానిని దహించివేస్తుంది.

వినిష్పన్న సమాధిస్తు ముక్తిమత్రైవ జన్మని ।
ప్రాప్నోతి యోగీ యోగాగ్నిదగ్ధకర్మా చ యోఽచిరాత్ ॥15॥

యోగి అయినవాడు సమాధిస్థితిలో (ధ్యానంలో) యోగాగ్నిలో కర్మలను దహించి వేసి, ఎటువంటి ఆలస్యం లేకుండా మోక్షమును పొందుతాడు.

యథాగ్నిరుద్ధృత శిఖః కక్షం దహతి వానిలః ।
తథా చిత్తస్థితే విష్ణౌ యోగినాం సర్వకిల్బిషమ్ ॥16॥

అగ్నిజ్వాలలతో (మంటలు) ఏ విధంగా ఎండుగడ్డిప్రోగులు దహించుకుపోతాయో అట్లే విష్ణుభగవానుని మనస్సులో స్థిరంగా ధ్యానించిన పాపములన్ని దహించుకుపోతాయి.

యథాగ్ని యోగాత్మనకమమలం సంప్రజాయతే ।
సంప్లుష్టో వాసుదేవేన మనుష్యాణాం సదా మలః ॥17॥

అగ్నిసంస్కారం వలన (నిప్పులో వేయుటవలన) బంగారం ఏ విధంగా తన మలినములను పోగొట్టుకొనునో అదే విధంగా మానవుని యొక్క మాలిన్యములన్నియు వాసుదేవుని స్మరణవలన కొట్టుకుపోతాయి.

గఙ్గాస్నానసహస్రేషు పుష్కరస్నానకోటిషు ।
యత్పాపం విలయం యాతి స్మృతే నశ్యతి తద్ధరౌ ॥18॥

గంగానదిలో వెయ్యిసార్లు స్నానం చేస్తే, పవిత్రపుష్కరిణిలో కోటి పర్యాయములు స్నానము చేస్తే పోగొట్టబడు పాపం కేవలం శ్రీహరి యొక్క స్మరణమాత్రముననే పోతుంది.

ప్రాణాయామసహస్రైస్తు యత్పాపం నశ్యతి ధ్రువమ్ ।
క్షణమాత్రేణ తత్పాపం హరేర్ధ్యానాత్ప్రణశ్యతి ॥19॥

ఒక నిమిషం శ్రీహరిని ధ్యానించినా వెయ్యిసార్లు ప్రాణాయామం చేయుట వలన తొలగు పాపములు తొలగిపోతాయి.

కలిప్రభావో దుష్టోక్తిః పాషణ్డానాం తథోక్తయః ।
న క్రమేన్మానసం తస్య యస్య చేతసి కేశవః ॥20॥

కలియొక్క చెడు ప్రభావం, దుష్టభాషణం (చెటు మాటలు) మిథ్యావాదుల యొక్క (విపరీతంగా కుతర్కం చేయు పాషండులు) భిన్న మతావలంబులచేత ఎదుర్కొనబడుట వలన వాటి ప్రభావం – కేశవుని స్థిరంగా తన మనస్సున నిలుపుకొనిన ఆ ప్రభావముండదు.

సా తిథిస్తదహోరాత్రం స యోగః స చ చన్ద్రమాః ।
లగ్నం తదేవ విఖ్యాతం యత్ర ప్రస్మర్యతే హరిః ॥21॥

హరిని స్మరించిన క్షణములే శుభతిథి రాత్రింబవళ్ళు, యోగం చంద్రుడు, లక్షణములు కలిగియుంటుంది. శుక్లపక్షమున లగ్నంకూడా అదే.

సా హానిస్తన్మహచ్ఛిద్రం సా చార్థజడమూకతా ।
యన్ముహూర్తం క్షణో వాపి వాసుదేవం న చిన్త్యతే ॥22॥

వాసుదేవుని స్మరించక గడిపిన ఒక క్షణం కూడా చాల నష్టంతో కూడినదే. దుర్బలమైనది, గుడ్డితనం, సోమరితనం, మూగతనంతో కూడినది.

కలౌ కృతయుగస్తస్య కలిస్తస్య కృతే యుగే ।
హృదయే యస్య గోవిన్దో యస్య చేతసి నాచ్యుతః ॥23॥

గోవిందుని మనస్సున స్మరిస్తే కలియుగం కూడా కృతయుగంగా మారుతుంది. కృతయుగంలోనైన అచ్యుతుని స్మరించకపోతే అది కలియుగంగా మారుతుంది.

యస్యాగ్రతస్తథా పృష్ఠే గచ్ఛతస్తిష్ఠతోఽపి వా ।
గోవిన్దే నియతం చేతః కృతకృత్యః సదైవ సః ॥24॥

గోవిందుని స్మరించువాడు ముందుకు పోవుచున్నను, వెనక వచ్చుచున్నను, నిలబడియున్నను, ఒంటరిగా వున్నను ఎల్లప్పుడును కృతకృత్యుడే.

వాసుదేవే మనో యస్య జపహోమార్చనాదిషు ।
తస్యాన్తరాయో మైత్రేయ దేవేన్ద్రత్వాదికం ఫలమ్ ॥25॥

ఓ మైత్రేయా! జపములు, తపస్సులు, హోమములు మొదలగునవి ఆచరించునపుడు ఎటువంటి అడ్డంకులు ఏర్పడినను మనస్సున ఏకాగ్రతతో వాసుదేవుని స్మరించిన దేవేంద్రపదవులు సహితం ఫలంగా లభిస్తుంది.

అసంత్యజ్య చ గార్హస్థ్యం స తప్త్వా చ మహత్తపః౹
ఛినత్తి పౌరుషీం మాయాం కేశవార్పిత మానసః ॥26॥

కేశవుని అర్పించిన మనస్సుగల వ్యక్తి పురుషసంబంధమైన మాయను గృహస్థాశ్రమంలో వున్నను, ఎటువంటి యజ్ఞయాగములు మరియు గొప్ప తపస్సులు చేయనప్పటికి తొలిగించుకొంటాడు.

క్షమాం కుర్వన్తి క్రుద్ధేషు దయాం మూర్ఖేషు మానవాః ।
ముదఞ్చ ధర్మశీలేషు గోవిన్దే హృదయస్థితే ॥27॥

గోవిందుని మనస్సున నిలుపుకున్న వ్యక్తి కోపంతో నున్నవారిని వెంటనే క్షమిస్తాడు. తెలివితక్కువవారి యందు దయ చూపుతాడు. వారు మంచి గుణముల గలవారు కలిసిన సంతోషిస్తారు.

ధ్యాయేన్నారాయణం దేవం స్నానదానాది కర్మసు ।
ప్రాయశ్చిత్తేషు సర్వేషు దుష్కృతేషు విశేషతః ॥28॥

అనేక విధములయిన మంగళస్నానములు చేయునపుడు, దానములు చేయునపుడు, పాపములకు ముఖ్యంగా ప్రాయశ్చిత్తకర్మలాచరించునపుడు శ్రీమన్నారాయణునే ధ్యానించాలి.

లాభస్తేషాం జయస్తేషాం కుతస్తేషాం పరాభవః ।
యేషామిన్దీవరశ్యామో హదయస్థో జనార్దనః ॥29॥

నీలికలువ వలె దట్టమైన రంగులో వున్న జనార్దనుని తన మనస్సులో నిలుపుకొన్నప్పుడు అతనికి మంచి లాభం, విజయం కలుగుతాయి. అతనికి పరాభవం, పరాజయమూ వుండవు.

కీటపక్షి గణానాఞ్చ హరౌ సన్న్యస్తచేతసామ్ ।
ఊర్ధ్వా ఏవ గతిశ్చాస్తి కిం పునర్జ్ఞానినాం నృణామ్ ॥30॥

క్రిములు, పక్షులు మొదలగునవి కూడా వాటి మనస్సులో హరిని ధ్యానించి మంచి జన్మలు ఎత్తుచున్నవి. (పై స్థానమునకు పోవుచున్నవి) అటువంటప్పుడు తెలివిగల మనుజుల విషయంలో ఏల సందేహం?

వాసుదేవతరుచ్ఛాయా నాతిశీతాతితాపదా ।
నరకద్వారశమనీ సా కిమర్థం న సేవ్యతే ॥31॥

వాసుదేవుడు అను మహావృక్షం యొక్క నీడయందు ఎందులకు జనులు స్వేద తీర్చుకొనరు? అక్కడ ఎక్కువ చలి వుండదు, మరియు ఎక్కువ వేడిమి వుండదు. అది నరకద్వారములను మూసేస్తుంది.

న చ దుర్వాససః శాపో రాజ్యం చాపి శచీపతేః ।
హన్తుం సమర్థం హి సఖే హృత్కృతే మధుసూదనే ॥32॥

ఓ స్నేహితుడా! మధుసూదనుని మనసులో ధ్యానించువానిని దుర్వాసుని శాపం గాని, ఇంద్రుని యొక్క రాజ్యాధికారం గాని ఏమి చేయజాలవు.

వదతస్తిష్ఠతోఽన్యద్వా స్వేచ్ఛయా కర్మ కుర్వతః ।
నాపయాతి యదా చిన్తా సిద్ధాం మన్యేత ధారణామ్ ॥33॥

ధారణ (మనస్సును నిలుపుట) నిలిచి, విష్ణుభగవానుని ధ్యానం నుండి మనసు వైదొలగినంతసేపు బాగుగా వుంటాడు. తాను మాట్లాడుతున్ననూ, నిలబడియున్ననూ, ఇతర కార్యకలాపములయందు నిమగ్నుడైయున్ననూ బాగుగా వుంటాడు.

ధ్యేయః సదా సవితృమండలమధ్యవర్తీ నారాయణః సరసిజాసనసన్నివిష్టః ।
కేయూరవాన్ (మకర) కనకకుణ్డలవాన్ కిరీటీ హారీ హిరణ్మయవపుర్ధృత శంఖచక్రః ॥34॥

ప్రతివ్యక్తి నారాయణుని యందు ధ్యానం నిలపాలి. సూర్యమండలమధ్యభాగమున నిలచియున్నవాడును, పద్మమునందు (పవిత్రమైన) కూర్చొనియున్నవాడును, చేతులకు కంకణములు, చెవులకు బంగారపు చెవిపోగులు, కిరీటం, కంఠాభరణం కలిగి బంగారు వనె (శరీరచ్ఛాయ) కలిగినవాడును, శంఖమును, సుదర్శన చక్రమును ధరించిన శ్రీమన్నారాయణుని ధ్యానించాలి.

న హి ధ్యానేన సదృశం పవిత్రమిహ విద్యతే ।
శ్వపచాన్నాని భుంజానో పాపీ నైవాత్ర లిప్యతే ॥35॥

ధ్యానమును మించి పవిత్రమైనది ఈ లోకమున లేదు. చండాలుని నుండి ఆహారం తీసికొన్నందున కలిగిన పాపం కూడా అతనిని మలినం చేయలేదు.

సదా చిత్తం సమాసక్తం జన్తోర్విషయగోచరే ।
యదినారాయణోఽప్యేవం కో న ముచ్యేత బన్ధనాత్ ॥36॥

దుర్మార్గుని యొక్క మనస్సు ఎల్లపుడు ప్రాపంచిక విషయములపైననే లగ్నమై యుంటుంది. నారాయణుని యందే మనస్సు నిలిపిన వ్యక్తికి ఈ భవబంధముల నుండి విముక్తి ఏల కలుగదు?

సూత ఉవాచ – సూతుడు పలికాడు.

విష్ణుభక్తిర్యస్య చిత్తే కం వా జీవో నమేత్సదా ।
స తారయతి చాత్మానం తథైవ దురితార్ణవాత్ ॥37॥

విష్ణుభక్తి గల వ్యక్తి ఇతరులకు ఏల నమస్కరిస్తాడు? పాపములతో కూడిన ఈ సముద్రమును అతడు తనంతట తాను దాటగలడు.

తత్ జ్ఞానం యత్ర గోవిన్దః సా కథా యత్ర కేశవః ।
తత్కర్మ యత్తదర్థాయ కిమన్యైర్బహుభాషితైః ॥38॥

ఎక్కడ గోవిందుని ప్రసక్తి వుండునో అదియే సరియైన జ్ఞానం. ఎక్కడ కేశవుని గురించి మాట్లాడుదురో అదియే పవిత్రమైన ప్రసంగం. గోవిందునికై చేయు వైదికకర్మలే పవిత్ర కర్మలు. ఇతర వృథా ప్రసంగములవలన పని ఏమి?

సా జిహ్వా యా హరిం స్తౌతి తచ్చిత్తం యత్తదర్పితమ్ ।
తావేవ కేవలౌ శ్లాఘ్యౌ యౌ తత్పూజాకరౌ కరౌ ॥39॥

శ్రీహరిని స్తోత్రం చేసే నాలుకయే నాలుక. ఆయనను తనయందు నిలుపుకున్నదియే మనస్సు. ఆయనకు పూజలొనర్చు చేతులే చేతులు. అవియే పొగడదగినవి.

ప్రణామమీశస్య శిరఃఫలం విదుస్తదర్చనం పాణిఫలం దివౌకసః ।
మనః ఫలం తద్ గుణకర్మచిన్తనం వచస్తు గోవింద గుణస్తుతిః ఫలమ్ ॥40॥

భగవంతునికి వంగి నమస్కరించి ఆ శిరస్సుయే (తల) ధన్యమైనది. స్వర్గములోని దేవదేవుని పూజించుట వలన చేయి ధన్యమైనది. మనస్సు ఎల్లపుడు అతని కళ్యాణగుణములను, అతని చేష్టలను ప్రశంసించుట వలన ధన్యమైనది. నోటితో అతని గుణములను పొగుడుటవలన ధన్యమైనది.

మేరుమన్దరమాత్రోఽపి రాశిః పాపస్య కర్మణః ।
కేశవ స్మరణాదేవ తస్యం సర్వం వినశ్యతి ॥41॥

పాపకర్మలు మేరు పర్వతమంత లేక మంథర పర్వతమంత చేసినప్పటికిని భగవంతుడైన కేశవుని స్మరించిన అవి అన్నియు (మొత్తం) తొలగిపోతాయి.

యత్కించిత్కురుతే కర్మ పురుషః సాధ్వసాధు వా ।
సర్వం నారాయణే న్యస్య కుర్వన్నపి న లిప్యతే ॥42॥

జీవులు చేయు మంచి పనులు గాని, చెడు పనులు గాని, నారాయణుని పరంగా చేస్తే వాటి వలన ఎటువంటి పాపములు అంటవు.

తృణాది చతురస్యాన్తం భూతగ్రామం చతుర్విధమ్।
చరాచరం జగత్సర్వం ప్రసుప్తం మాయయా తవ ॥43॥

గడ్డి పరక మొదలు జీవరాశులలో బ్రహ్మ పర్యన్తం నాలుగు విధములు. ఓ శ్రీహరీ! ఈ చరాచర ప్రపంచంలో జీవులన్నియు నీ మాయవలననే నిద్రించుచున్నవి.

యస్మిన్న్యస్తమతిర్న యాతి నరకం స్వర్గోఽపి యచ్చిన్తనే
విఘ్నో యత్ర న వేశితాత్మ మనసో బ్రహ్మోఽపి లోకోఽల్పకః ।
ముక్తిం చేతసి సంస్థితో జడధియాం పుంసాం దదాత్యవ్యయః
కిం చిత్తం యదయం ప్రయాతి విలయం తత్రాచ్యుతే కీర్తితే ॥44॥

ఎవడి మనస్సు భగవంతుని యందు నిలుచునో అతడు నరకమునకు వెళ్ళడు. ఎవడు భగవంతుని స్మరించునో అతడు స్వర్గమునకు పోతాడు. ఎవడి మనస్సు భగవంతుని యందు నిలుచునో, అతనికి ఎటువంటి అడ్డంకులు కలుగవు. అతనికి బ్రహ్మలోకం కూడా స్వల్పం. ఎంత సోమరిపోతులయిన అక్షరుడు (నశించిన)

అయిన ఆయనను తలచిన మోక్షం సిద్ధిస్తుంది. అచ్యుతుని గురించి తన్మయత్వమును పొందుట చాల చిన్న విషయం.

అగ్నికార్యం జపః స్నానం విష్ణోర్ధ్యానం చ పూజనమ్ ।
గన్తుం దుఃఖోదధేః కుర్యుర్యే చ తత్ర తరన్తి తే ॥45॥

దుఃఖసాగరమును దాటవలయునను వ్యక్తి అగ్నికార్యములను (హోమముల మొదలగువానిని), జపములను, తర్పణములను, మంగళస్నానములను మరియు ధ్యానము మరియు విష్ణుమూర్తికి పూజలు చేయాలి. వారు తప్పక (ఆ సాగరమును) దుఃఖసముద్రమును దాటుతారు.

రాష్ట్రస్య శరణం రాజా పితరో బాలకస్య చ ।
ధర్మశ్చ సర్వమర్త్యానాం సర్వస్య శరణం హరిః ॥46॥

జాతి అంతటికి రాజు శరణం. బాలునికి తల్లిదండ్రులు శరణం. మానవులందరకు ధర్మము శరణం మరియు శ్రీహరి ప్రతి ఒక్కరికి శరణం.

యే నమన్తి జగద్యోనిం వాసుదేవం సనాతనమ్ ।
న తేభ్యో విద్యతే తీర్థమధికం మునిసత్తమ ॥47॥

ఓ మునిశ్రేష్ఠుడా! జగత్తునకు మూలకారణంమైన వాసుదేవునికి నమస్కరించుట కన్న వేరు పవిత్రమైన స్థానం లేదు. అధికమైన ప్రదేశం లేదు.

అనర్ఘ్యరత్న పూజాం చ కార్ష్ణాస్యాధ్యాయమేవ చ ।
తమేవోద్దిశ్య గోవిన్దం ధ్యానం నిత్యమతన్ద్రితః ॥48॥

ఎటువంటి ప్రయాస లేకుండా గోవిందుని ధ్యానం చేయవచ్చును. రత్నముల కొరకు చేయు పూజలు, వేదాధ్యయనం కంటె ఇది తేలిక.

శూద్రం వా భగవద్భక్తం నిషాదం శ్వపచం తథా।
ద్విజజాతిం సమం మన్యే న యాతి నరకం నరః ॥49॥

శూద్రుని, బోయవానిని(వేటగాడు), కుక్క మాంసమును వండువానిని, బ్రాహ్మణుని నేను ఒకే విధంగా చూస్తాను. ఎప్పుడనగా వారు భగవద్భక్తులు అయినప్పుడు మాత్రమే. వారెవ్వరూ నరకమునకు వెళ్ళరు.

ఆదరేణ సదా స్తౌతి ధనవన్తం ధనేచ్ఛయా ।
తథా విశ్వస్య కర్తారం కో న ముచ్యేత బన్ధనాత్ ॥50॥

కొంచెం ధనాశ కలిగిన వ్యక్తులు గొప్పవారిని (ధనవంతులను) పూజిస్తారు, గౌరవిస్తారు. వారు గనుక ఈ లోకములను సృష్టించిన వానిని స్తోత్రం చేసిన బంధనముల నుండి విమోచనం కలుగననుటలో సందేహమేమున్నది?

యథా జాతవనో వహ్నిర్దహత్యార్ద్రమపీన్ధనమ్ ।
తథావిధః స్థితో విష్ణుర్యోగినాం సర్వకిల్బిషమ్ ॥51॥

శక్తివంతమైన దావాగ్ని (అడవులలో వుండు అగ్ని) తడిగా వున్నను కొద్దిపాటి ఇంధనమును కాల్చివేస్తుంది. అట్లే యోగుల హృదయంలో వున్న శ్రీహరి వారి అన్ని పాపములను నశింపజేస్తాడు.

ఆదీప్తం పర్వతం యద్వన్నాశ్రయన్తి మృగాదయః ।
తద్వత్పాపాని సర్వాణి యోగాభ్యాసరతో నరః ॥52॥

లేళ్ళు మొదలగు జంతువులు అడవి ప్రాంతంలో పర్వత ప్రాంతములలో నివసించవు. అవి ఎల్లపుడు మండుతూ వుండుట దానికి కారణం. అదే విధంగా యోగాభ్యాసమును చేయు వ్యక్తుల వద్దకు పాపములు చేరవు.

యస్య యావాంశ్చ విశ్వాసస్తస్య సిద్ధిస్తు తావతీ ।
ఏతావానేన కృష్ణస్య ప్రభావః పరిమీయతే ॥53॥

ఒక వ్యక్తికి తగిన ఫలం లభించుట అతని విశ్వాసమును బట్టి వుంటుంది. భగవంతుడైన కృష్ణుని కృపాకటాక్షములందు ఏమియైన పరిమితియున్నచో అది మన విశ్వాసమును బట్టియే వుంటుంది.

విద్వేషాదపి గోవిన్దం దమఘోషాత్మజః స్మరన్ ।
శిశుపాలో గతస్తత్త్వం కిం పునస్తత్పరాయణః ॥54॥

ద్వేషంతోనైనను, ఇష్టం లేకపోయినను దమఘోషుని కుమారుడైన శిశుపాలుడు శ్రీకృష్ణుని స్మరించి, మోక్షమును పొందాడు. అటువంటప్పుడు ఎల్లపుడు ఆయననే స్మరించువారి సంగతిలో సందేహమేల?

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే విష్ణుమాహాత్మ్యకథనం నామ ద్వావింశాధికద్విశతతమోऽధ్యాయః ॥222॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు విష్ణుమాహాత్మ్యం అనే పేరుగల రెండువందల ఇరవైరెండవ అధ్యాయం సమాప్తం.



త్రయోవింశాధిక ద్విశతతమోధ్యాయః – రెండువందల ఇరవైమూడవ అధ్యాయం

నృసింహస్తవకథనమ్ – నృసింహస్తవం

సూత ఉవాచ– సూతుడు పలికాడు.

నారసింహస్తుతిం వక్ష్యే శివోక్తం శౌనకాధునా ।
పూర్వం మాతృగణాః సర్వే శంకరం వాక్యమబ్రువన్ ॥1॥

ఓ శౌనకా! నేను ఇపుడు నరసింహునిపై శంకరుడు పాడిన స్తుతిని తెలియజేస్తాను. మొట్టమొదటగా మాతృగణములు శంకరునికి తెలిపినది ఈ విధంగా.

భగవన్ భక్షయిష్యామః సదేవాసురమానుషమ్ ।
త్వత్ప్రసాదాజ్జగత్సర్వం తదనుజ్ఞాతుమర్హసి ॥2॥

ఓ దేవా! మేము నీ యొక్క అనుమతితో ఈ విశ్వమునంతను దేవ దానవ మానవులతో సహా మ్రింగివేయదలచాము. దయవుంచి అనుమతి ఇవ్వండి.

శంకర ఉవాచ – శంకరుడు పలికాడు.

భవతీభిః ప్రజాః సర్వా రక్షణీయా న సంశయః ।
తస్మాద్ ఘోరతరప్రాయం మనః శీఘ్రం నివర్త్యతామ్ ॥3॥

తప్పక ఈ జనులందరిని మీరు రక్షించవలసి యున్నది. మీరందరు వీరిని (రాక్షసులను, మానవులను దేవతలను) రక్షించుటకు మీ కఠినమైన మనస్సును మార్చుకోవాలి.

ఇత్యేవం శంకరేణోక్తమనాదృత్య తు తద్వచః ।
భక్షయామాసురవ్యగ్రాస్త్రైలోక్యం సచారచరమ్ ॥4॥

శంకరుడు చెప్పిన మాటను నిర్లక్ష్యం చేసి, ఆ మాతృగణములు లోకముల యందలి చరాచరజీవులను అదేపనిగా తినివేయసాగాయి.

త్రైలేక్యే భక్ష్యమాణే తు తదా మాతృగణేన వై ।
నృసింహరూపిణం దేవం ప్రదధ్యౌ భగవాన్ శివః ॥5॥

ఈ విధంగా మూడు లోకములలోని జీవరాశులు మాతృగణంచేత తినివేయబడుచుండగా, ఈశ్వరుడు నృసింహ అవతారంలో వున్న స్వామిని (విష్ణుమూర్తిని) ధ్యానించాడు.

అనాదినిధనం దేవం సర్వభూత భవోద్భవమ్ ।
విద్యుజ్జిహ్వం మహాదంష్ట్రం స్ఫురత్కేసరమాలినమ్ ॥6॥

రత్నాంగదం సుముకుటం హేమకేసరభూషితమ్।
శ్రోణిసూత్రేణ మహతా కాంచనేన విరాజితమ్ ॥7॥

నీలోత్పలదలశ్యామం రత్ననూపుర భూషితమ్ ।
తేజసాక్రాంతసకలబ్రహ్మాండోదరమణ్డపమ్ ॥8॥

ఆవర్త సదృశాకారైః సంయుక్తం దేహరోమభిః ।
సర్వపుష్ప విచిత్రాం చ ధారయంశ్చ మహాస్రజమ్ ॥9॥

శంకరభగవానుని యొక్క భావన ఈ విధంగా నృసింహస్వామి యందు ఉంది. "అతనికి మొదలు అనునది లేదు. మరణం లేదు. సర్వచరాచర ప్రపంచమునకు అతనే మూలకారణం. అతని నాలుక మెరుపు తీగవలె మండుతుంటుంది. అతనికి పెద్ద వంకర తిరిగిన పళ్ళు గలవు. అతని మెడలో జూలు దండలవలె ప్రకాశిస్తున్నది. మణులతో పొదగబడిన కడియములు, మంచికిరీటం కలవు. అతని వంటినిండా బంగారు వన్నె కలిగిన వెంట్రుకలు కలవు. అతని నడుమునకు బంగారంతో చేయబడిన గొలుసులు వడ్డాణంగా మెరుస్తున్నవి. అతని యొక్క శరీరఛాయ వలన ఈ విశ్వం అంతయు ప్రకాసించుచున్నది. అది నీలవర్ణపు తామరపువ్వు వలె వున్నది. ఆయన శరీరం నిండా వెంట్రుకలు గుండ్రంగా (రింగులు తిరిగి) వున్నవి. మరియు ఆయన అనేక రంగులలో కూడిన పువ్వులతో చేయబడిన దండను ధరించియున్నాడు.

స ధ్యాతమాత్రో భగవాన్ ప్రదదౌ తస్య దర్శనమ్ ।
యాదృశేనైవ రూపేణ ధ్యాతో రుద్రస్తు భక్తితః ॥10॥

తాదృశేనైవ రూపేణ దుర్నిరీక్షేణ దైవతైః ।
ప్రణిపత్య తు దేవేశం తదా తుష్టావ శంకరః ॥11॥

శంకరుడు భక్తితో ధ్యానించిన వెంటనే స్వామి శంకరుడు ధ్యానించిన రూపంతోనే ఎదుట ప్రత్యక్షమై, దేవతలు కూడా చూడలేని దివ్యస్వరూపంతో నృసింహస్వామి వచ్చి నిలబడి యున్నాడు. శంకరుడు ఆనందంతో ఆయనకు మొక్కి ప్రార్థించాడు.

శంకర ఉవాచ – శంకరుడు పలికాడు.

నమస్తేఽస్తు జగన్నాథ నరసింహవపుర్ధర ।
దైత్యేశ్వరేన్ద్ర సంహార నఖశుక్తివిరాజిత ॥12॥

ఈ జగత్తునకు ప్రభువైన నీకు నమస్కారం. నరుడు, సింహ రూపంలో వున్న నీవు మెరయుచున్న పంజాలు (గోళ్ళు) ఆల్చిప్ప వంటి రంగు కలిగిన గోళ్ళతో రాక్షసరాజు అయిన హిరణ్యకశిపుని సంహరించావు.

నఖకమలసంలగ్న హేమపిఙ్గలవిగ్రహా ।
నమోఽస్తు పద్మనాభాయ శోభనాయ జగద్గురో ॥
కల్పాన్తేఽమ్భోదనిర్ఘోష సూర్యకోటి సమప్రభ ॥13॥

పద్మాల వంటి పంజాలతో కూడిన సువర్ణపింగళమైన శరీరం నీది. ఓ పద్మనాభ నీకు నమస్కారములు. లోకములకు ప్రభువైన నీకు నమస్కారం. కల్పాన్తము నందు నీ యొక్క గర్జన ఉరుముతున్న మేఘం వలె వున్నది. ఓ దేవదేవా! నీవు కోటి సూర్యుల యొక్క కాంతి కలిగియున్నావు.

సహస్రయమసంత్రాస సహస్రేన్ద్రపరాక్రమ ।
సహస్రధనదస్ఫీత సహస్రచరణాత్మక ॥14॥

వేలమంది యముల వలె భయంకరమైన ఓ దేవా!, వేల ఇంద్రుల వలె పరాక్రమవంతుడా!, వేల కుబేరుల వలె అధికమైన సంపదలు కలిగినవాడా!, వేల పాదములు కలిగిన ఓ స్వామీ! నీకు నమస్సులు.

సహస్రచంద్రప్రతిమ సహస్రాంశు హరిక్రమ ।
సహస్రరుద్రతేజస్క సహస్రబ్రహ్మ సంస్తుత ॥15॥

వెయ్యిమంది చంద్రులతో సమానమైన ఓ దేవా! సహస్ర (వెయ్యి) కిరణములతో కూడినవాడా! సింహం వలె సంచరించే స్వామీ! వేయి రుద్రుల కాంతి కలిగినవాడా! వెయ్యి మంది బ్రహ్మల చేత స్తోత్రం చేయబడు ఓ స్వామీ! నీకు నమస్సులు.

సహస్రరుద్రసంజప్త సహస్రాక్ష నిరీక్షణ ।
సహస్రజన్మమథన సహస్రబన్ధమోచన ॥16॥

వేయిమంది రుద్రులు జపములతో నిన్ను స్మరిస్తారు. వేలకనులతో నిరీక్షించేవాడా! వేలకొలది పుట్టుకలు, వేల కొలది నాశములకు కారణమైనవాడివి. వేలకొలది బంధములకు విమోచనం కల్పించేవాడవు.

సహస్రవాయువేగాగ్ర సహస్రాక్ష కృపాకర ।
స్తుత్వైవం దేవదేవేశం నృసింహవపుషం హరిమ్॥
విజ్ఞాపయామాస పునర్వినయావనతః శివః ॥17॥

'ఓ భయంకరస్వరూపుడా! ఉగ్రరూపుడా! వందమంది వాయుదేవుల వేగం గలవాడా! వేయి కన్నులు కలవాడా! దయామయా! అని దేవదేవునికి సూక్తులు పాడి, ఎంతో వినయవిధేయతలతో మరల స్వామికి ఈ విధంగా విజ్ఞాపన చేయుట ప్రారంభించాడు.

అంధకస్య వినాశాయ యా సృష్టా మాతరో మయా ।
అనాదృత్య తు మద్వాక్యం భక్షయన్త్యద్భుతాః ప్రజాః ॥18॥

స్వామీ! నేను 'అంధకుడు' అను రాక్షసుని సంహరించుటకు మాతృగణములను సృష్టించాను. వారు నా సలహాను పాటించక (గౌరవించక) ఇపుడు ఈ విశ్వంలోని అద్భుతమైన ప్రాణులన్నిటిని తిని వేస్తున్నారు.

సృష్ట్వా తాశ్చ న శక్తోఽహం సంహర్తుమపరాజితః ।
పూర్వం కృత్వా కథం తాసాం వినాశమభిరోచయే ॥19॥

వారిని సృష్టించిన నేనే వేరొకచోట పరాజయం పొందనివాడినైనా వారిని చంపలేకున్నాను. ముందు వాటిని సృష్టించిన నేను వాటి యొక్క నాశమును ఎట్లు కోరుకొనగలను?

ఏవముక్తఃస రుద్రేణ నరసింహవపుర్హరిః ।
సహస్రదేవీర్జిహ్వాగ్రాత్తదా వాగీశ్వరో హరిః ॥20॥

తథా సురగణాన్సర్వారౌద్రాన్మాతృగణాన్విభుః ।
సంహృత్య జగతః శర్మ కృత్వా చాన్తరధీయత ॥21॥

ఈ విధంగా రుద్రుని చేత చెప్పబడి నరసింహావతారంలో వున్న శ్రీహరి తన నాలుక కొనభాగం నుండి వెయ్యిమంది దేవతలను సృష్టించాడు. చదువులకు, మాటలకు ప్రభువు అయిన స్వామి మాతృగణములను సంహరించి, దేవతలను రక్షించాడు. ఈ లోకమునందు శాంతిని, సంతోషమును కలుగజేసి అదృశ్యమయ్యాడు.

నారసింహమిదం స్తోత్రం యః పఠేన్నియతేన్ద్రియః ।
మనోరథ ప్రదస్తస్య రుద్రస్యేవ న సంశయః ॥22॥

ఇంద్రియముల నిగ్రహించి ఈ స్తుతిని చదివినవానికి రుద్రునికి వలె కోరిక తీరుతుంది. ఇందులో ఎటువంటి సందేహం లేదు.

ధ్యాయేన్నృసింహం తరుణార్కనేత్రం సితామ్బుజాతం జ్వలితాగ్నివక్త్రమ్ ।
అనాదిమధ్యాన్తమజం పురాణం పరావరేశం జగతాం నిధానమ్ ॥23॥

దుర్మార్గులయెడల మధ్యాహ్నం మండుచున్న సూర్యుని వలె ప్రకాశించేవాడును, తెల్లని తామరపువ్వువంటివాడును, ఆది, మధ్య, అంతములు (మొదలు, మధ్యము, చివర) లేనివాడును, మండుచున్న అగ్నివలె ప్రకాసించే ముఖం కలవాడను చాల ప్రాచీనమైనవాడును, పుట్టుక లేనివాడును చిన్న పెద్ద అందరకు ప్రభువైనవాడును, ఈ జగత్తుకు ఆధారమైనవాడును అయిన శ్రీనృసింహస్వామిని ప్రతి ఒక్కడు ధ్యానం చేయాలి.

జపేదిదం సన్తత దుఃఖజాలం జహాతి నీహారమివాంశుమాలీ ।
సమాతృవర్గస్య కరోతి మూర్తిం యదా యదా తిష్ఠతి తత్సమీపే ॥24॥

దేవేశ్వరస్యాపి నృసింహమూర్తేః పూజాం విధాతుం త్రిపురాన్తకారీ ।
ప్రసాద్య తం దేవవరం స లబ్ధ్వా అవ్యాజ్జగన్మాతృగణేభ్య ఏవ ॥25॥

సూర్యుడు మంచును పోగొట్టునట్లు ఈ సూక్తమును పఠించిన వారి దుఃఖములు అన్నియు తొలగుతాయి. నరసింహావతారంలో వున్న స్వామిని పూజింపదలచిన శివుడు త్రిపురాంతకుడు. స్వామి యొక్క విగ్రహం మాతృగణములతోపాటు తయారు చేయించుకొన్నాడు. అప్పుడు నరసింహస్వామి అతని ఎదురుగా కనబడి, అతని ఎదురుగా నిలబడియున్నాడు. నరసింహస్వామిని పూజించిన తరువాత ఆయన వద్ద నుండి వరమును పొంది ఈ లోకములను మాతృగణముల నుండి కాపాడతాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే నృసింహస్తవకథనం నామ త్రయోవింశత్యధికద్విశతతమోఽధ్యాయః ॥223॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు నృసింహస్తవం అనే పేరుగల రెండువందల ఇరవైమూడవ అధ్యాయం సమాప్తం.



చతుర్వింశాధిక ద్విశతతమోధ్యాయః – రెండువందల ఇరవైనాల్గవ అధ్యాయం

కులామృతకథనమ్ – కులామృతస్తోత్రం

సూత ఉవాచ– సూతుడు పలికాడు.

> **కులామృతం ప్రవక్ష్యామి స్తోత్రం యత్తు హరోఽబ్రవీత్ ।**
> **పృష్టః శ్రీనారదేనైవ నారదాయ తథా శృణు ॥1॥**

నారదుడు అడుగగా కులామృతం లేక జ్ఞానామృతం అను పేరు గల ఈ స్తోత్రాన్ని శంకరుడు వివరించాడు. దయవుంచి దీనిని వినుము.

> **యః సంసారే సదా ద్వంద్వైః కామక్రోధైః శుభాశుభైః ।**
> **శబ్దాది విషయైర్బద్ధః పీడ్యమానః స దుర్మతిః ॥2॥**

ఈ సంసారంలో (ప్రపంచములో) ఎల్లపుడు ద్వంద్వములచే కామం, క్రోధం, శుభం, అశుభం జ్ఞానేంద్రియముల యొక్క అనేక విషయములు, ధ్వని మొదలగు వాటిచే క్షోభపెట్టబడేవాడు ఈ లోకములో తప్పక దుర్మార్గుడుగా భావించబడుచున్నాడు.

> **కథం విముచ్యతే జన్తుర్మృత్యు సంసారసాగరాత్ ।**
> **భగవన్ శ్రోతుమిచ్ఛామి త్వత్తో హి త్రిపురాన్తక ॥3॥**

ఓ ప్రభూ! త్రిపురాసురులను సంహరించినవాడా! ఈ సంసారసాగరం నుండి ఈ జీవుడు ఏ విధంగా విముక్తిని పొందునో మరియు మరణం, దేహాన్తరప్రాప్తి మొదలగువానిని గురించి నీవలన తెలిసికొనగోరుతున్నాను.

మహేశ్వర ఉవాచ – మహేశ్వరుడు పలికాడు.

> **తస్య తద్వచనం శ్రుత్వా నారదస్య త్రిలోచనః ।**
> **ఉవాచ తమృషిం శమ్భుః ప్రసన్నవదనో హరః ॥4॥**

నారదుని యొక్క ఈ మాటలు విని, త్రిలోచనుడు (మూడు కన్నులు కలిగిన) శివుడు ఋషితో ఈ విధంగా తెలిపాడు.

> **జ్ఞానామృతం పరం గుహ్యం రహస్యమృషిసత్తమ ।**
> **వక్ష్యామి శృణు దుఃఖఘ్నం భవబన్ధభయాపహమ్ ॥5॥**

ఓ మునిశ్రేష్ఠా! నేను ఒక గొప్ప రహస్య మంత్రమును సూక్తమును ఉపదేశిస్తాను. ఆ సూక్తం పేరు 'జ్ఞానామృతం.' అది దుఃఖములన్నిటిని పోగొట్టి, సంసార బంధముల నుండి విముక్తిని కలిగిస్తుంది.

> **తస్య విష్ణోః ప్రసాదేన యది కశ్చిత్ ప్రబుధ్యతే ।**
> **స నిస్సరతి సంసారం దేవానామపి దుఃస్తరమ్ ॥6॥**

తృణాది చతురస్యాన్తం భూతగ్రామం చతుర్విధమ్ ।
చరాచరం జగత్ సర్వం ప్రసుప్తం యస్య మాయయా ॥7॥

నాలుగురకముల జీవరాసులు గడ్డిపరక మొదలు బ్రహ్మ వరకు ఈ చరాచర ప్రపంచమంతయు విష్ణుమాయ వలన నిదురిస్తున్నది. భగవంతుని కరుణాకటాక్షముల వలన ఎవడైనా మేల్కొనియుంటే అతడు సంసారసాగరమును తొందరగా దాటగలడు. ఇది దేవతలకు కూడా ఇది కష్టసాధ్యం.

భోగైశ్వర్య మదోన్మతః తత్త్వజ్ఞాన పరాఙ్ముఖః ।
పుత్ర దారా కుటుమ్బేషు మత్తాః సీదన్తి జన్తవః ॥8॥

సర్వ ఏకార్ణవ మగ్నా జీర్ణా వనగజా ఇవ ।
యస్త్వాననం నిబధ్నాతి దుర్మతిః కోశకారవత్ ।
తస్య ముక్తిం న పశ్యామి జన్మకోటిశతైరపి ॥9॥

తను కూడబెట్టుకొన్న సంపదలు, సుఖసంతోషములవలన మదించినవాడై భోగములకు అలవాటుపడి అసలైన బ్రహ్మజ్ఞానమునకు దూరమగుతున్నాడు. అడవి ఏనుగులు నీటిలో మునిగి జలప్రవాహంతో కొట్టుకుపోతున్నట్లు భార్య, పిల్లలు, కుటుంబం అంటూ సంసారసాగరంలో కొట్టుకొనిపోతున్నాడు. పట్టుకాయలోని పట్టుపురుగువలె నోరుతెరచి విష్ణుస్తోత్రం చేయని దుర్మార్గుడు వందకోట్ల జన్మలనెత్తినను మోక్షం పొందజాలడు.

తస్మాన్నారద సర్వేషాం దేవానాం దేవమవ్యయమ్ ।
ఆరాధయేత్ సదా సమ్యగ్ధ్యాయేద్విష్ణుం ముదాన్వితః ॥10॥

అందుచేత ఓ నారదా! ప్రతి ఒక్కడు నాశం లేనటువంటి దేవదేవుడయిన విష్ణువును పూజించాలి. విష్ణు ధ్యానము నందు ఉండి, ప్రతి ఒక్కడు సంతోషంతో ధ్యానించాలి.

యస్తు విశ్వమనాద్యన్తమజమాత్మని సంస్థితమ్ ।
సర్వజ్ఞమచలం విష్ణుం సదా ధ్యాయేత్ స ముచ్యతే ॥11॥

విష్ణుభగవానుని, విశ్వమును సృష్టించినవాడు, ఆది మధ్యాన్తములు (మొదలు చివర మధ్య), పుట్టుక లేని వాడు, తనయొక్క ఆత్మయందే స్థిరమైన స్థానమును ఏర్పరచుకొనిన వానిని, సర్వజ్ఞుడు ధ్యానం చేసిన వారు సంసారబంధముల నుండి విముక్తులవుతారు.

దేవం గర్భోచితం విష్ణుం సదా ధ్యాయన్ విముచ్యతే ।
అశరీరం విధాతారం సర్వజ్ఞానమనోరతిమ్ ॥
అచలం సర్వగం విష్ణుం సదా ధ్యాయన్ విముచ్యతే ॥12॥

దేవతలను, ఇతరులను తనయందే వుంచుకొనిన విష్ణువును ధ్యానించిన వ్యక్తి బంధవిముక్తుడవుతాడు. శరీరం లేనివాడును, సృష్టించువాడును, సమస్తమైన జ్ఞానం కలవాడును, చలనం లేనివాడును, అంతట వ్యాపించియున్న వాడును అయిన ఆ విష్ణువును ధ్యానించిన విముక్తుడౌతాడు.

నిర్వికల్పం నిరాభాసం నిష్ప్రపంచం నిరామయమ్ ।
వాసుదేవం గురుం విష్ణుం సదా ధ్యాయన్ విముచ్యతే ॥13॥

సందేహములు, విరుద్ధములు, ప్రత్యేకమైన రూపం, రోగములు లేనివాడును, వ్యాపనశీలుడు, గురువు అయిన ఆ వాసుదేవుని, ధ్యానించినవాడు ముక్తుడవుతాడు.

సర్వాత్మకస్య యావన్తమాత్మచైతన్యరూపకమ్ ।
శుభమేకాక్షరం విష్ణుం సదా ధ్యాయన్ విముచ్యతే ॥14॥

సర్వాంతర్యామి అయిన పరమాత్మయొక్క అన్ని అవతారములలోను విష్ణువును మంగళకరుడై, ఏకాక్షరుడై (ఓం ను) నాశనం లేనివాడైన విష్ణువును ఎల్లప్పుడూ ధ్యానించిన విముక్తుడవుతాడు.

వాక్యాతీతం త్రికాలజ్ఞం విశ్వేశం లోకసాక్షిణమ్ ।
సర్మస్మాదుత్తమం విష్ణుం సదా ధ్యాయన్ విముచ్యతే ॥15॥

మాటలకు అతీతుడయినవాడును భూత, భవిష్యత్, వర్తమాన కాలములను తెలిసినవాడును, ఈ జగత్తునకు ప్రభువును, అన్నిటికి ప్రత్యక్షసాక్షియు, అన్నిటికంటె ఉత్తమమైనవాడును అగు విష్ణువు ధ్యానించిన ఉత్తముడవుతాడు.

బ్రహ్మాదిదేవగన్ధర్వైర్మునిభిః సిద్ధచారణైః ।
యోగిభిః సేవితం విష్ణుం సదా ధ్యాయన్ విముచ్యతే ॥16॥

బ్రహ్మ, ఇతర దేవతలు, గంధర్వులు, ఋషులు, సిద్ధపురుషులు, చారణులు (తిరుగుతూ నటించువారు లేక పాడువారు), యోగినులు మొదలగువారు ఎవరైతే విష్ణువును స్థిరంగా మనస్సులో ధ్యానిస్తారో వారు ముక్తులౌతారు.

సంసారబన్ధనాన్ముక్తిమిచ్ఛన్ లోకో హ్యశేషతః ।
స్తుత్వైవం వరదం విష్ణుం సదా ధ్యాయన్ విముచ్యతే ॥17॥

ఈ ప్రాపంచికబంధములనుండి విముక్తిని పొందుగోరు జనులందరు శ్రద్ధతో విష్ణువును ధ్యానిస్తారు. లోకములన్నిటికి ప్రభువు అయిన విష్ణువు ముక్తినిస్తాడు. వరమును ప్రసాదిస్తాడు.

సంసారబాధనాత్ కోఽపి ముక్తిమిచ్ఛ న్సమాహితః ।
అనన్తమవ్యయం దేవం విష్ణుం విశ్వే ప్రతిష్ఠితమ్ ॥
విశ్వేశ్వరమజం విష్ణుం సదా ధ్యాయన్విముచ్యతే ॥18॥

ఈ సంసారబంధనముల నుండి విముక్తి పొందగోరువారు విష్ణువును శ్రద్ధతో ధ్యానించాలి. అంతమూ, నాశమూలేనివాడు పుట్టుక లేనివాడు, లోకములన్నిటికి ప్రభువైన ఆ విష్ణువును సదా ధ్యానించినవాడు ముక్తుడవుతాడు.

సూత ఉవాచ– సూతుడు పలికాడు.

నారదేన పురా పృష్ట ఏవం స వృషభధ్వజః ।
యత్తేన తస్మై వ్యాఖ్యాతం తన్మయా కథితం తవ ॥19॥

గతంలో నారదుని ప్రశ్నతో పరమేశ్వరుడు ఆయనకు తెలిపిన దానిని ఇపుడు నీకు తెలిపాను.

తమేవ సతతం ధ్యాయన్నిర్వ్యయం బ్రహ్మ నిష్కలమ్ ।
అవాప్స్యసి ధ్రువం తాత శాశ్వతం పదమవ్యయమ్ ॥20॥

అయ్యా! పరమాత్మను, వ్యర్థం గాని, మచ్చలేని బ్రహ్మపదార్థమును ధ్యానించిన మీరు తప్పక శాశ్వతమైన స్థిరమైన పరమపదం పొందగలరు.

అశ్వమేధ సహస్రాణి వాజపేయశతాని చ ।
క్షణమేకాగ్రచిత్తస్య కలాం నార్హన్తి షోడశీమ్ ॥21॥

వేయి అశ్వమేధయాగములు, వందలకొలది వాజపేయ యాగములు చేసినను ఒక్క క్షణం ఏకాగ్రతలో విష్ణువును ధ్యానిస్తే వచ్చే పుణ్యంలో కనీసం పదహారవవంతు కూడా పై వాటి వలన లభించదు.

శ్రుత్వా సురఋషిర్విష్ణోః ప్రాధాన్యమిదమీశ్వరాత్ ।
స విష్ణుం సమ్యగారాధ్య సిద్ధేః పదమవాప్తవాన్ ॥22॥

శివుని నుండి విష్ణువు యొక్క గొప్పతనమును తెలిసికొనిన దేవర్షి భక్తితో విష్ణువును పూజించాడు. సిద్ధిని పొందాడు.

యః పఠేచ్ఛృణుయాద్వాపి నిత్యమేవ స్తవోత్తమమ్ ।
కోటిజన్మకృతం పాపమపి తస్య ప్రణశ్యతి ॥23॥

ఈ సూక్తమును నిత్యమూ చదివినా, వినినా కోటిజన్మలతో చేసిన పాపములు తొలగిపోతాయి.

విష్ణోస్తవమిదం దివ్యం మహాదేవేన కీర్తితమ్ ।
ప్రయత్నాద్యః పఠేన్నిత్యమమృతత్వం స గచ్ఛతి ॥24॥

శివునిచే కీర్తించబడిన ఈ విష్ణుస్తోత్రమును ఎవడు ప్రయత్నపూర్వకంగా చదువుతాడో అతడు అమృతత్వమును పొందుతాడు (నిత్యత్వం, చావులేమిని).

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే కులామృతకథనం నామ చతుర్విం శదధిక ద్విశతతమోఽధ్యాయః ॥224॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు కులామృతస్తోత్రం అనే పేరుగల రెండువందల ఇరవైనాల్గవ అధ్యాయం సమాప్తం.

పఞ్చవింశాధికద్విశతతమోఽధ్యాయః – రెండువందల ఇరవైఐదవ అధ్యాయం
మృత్యు అష్టకస్తోత్రకథనమ్ – మృత్యు అష్టకస్తోత్రం

సూత ఉవాచ – సూతుడు పలికాడు.

స్తోత్రం సర్వం ప్రవక్ష్యామి మార్కణ్డేయేన భాషితమ్ ।
దామోదరం ప్రపన్నోఽస్మి కిన్నో మృత్యుః కరిష్యతి ॥1॥

మార్కండేయుడు స్తోత్రం చేసిన సూక్తమును నేను ఇపుడు నీకు తెలుపుతాను. (సూక్తం ఈ విధంగా మొదలగును) నేను దామోదరుని శరణం పొందితిని. మృత్యుదేవత నన్ను ఏమి చేయగలదు?

శంఖచక్రధరం దేవం వ్యక్తరూపిణమవ్యయమ్ ।
అధోక్షజం ప్రపన్నోఽస్మి కిన్నో మృత్యుః కరిష్యతి ॥2॥

శంఖచక్రధారి, అవ్యయుడు (నశించినవాడు), మార్పులేనివాడు, ప్రత్యక్షమైన, స్వచ్ఛమైన రూపం గల వాడును, అధోక్షజుడని పిలువబడు స్వామిని నేను శరణు పొందగా నాకు మృత్యువువలన భయమెందులకు? మృత్యువు నన్నేమిచేయగలదు?

వరాహం వామనం విష్ణుం నారసింహం జనార్దనమ్ ।
మాధవం చ ప్రపన్నోఽస్మి కిన్నో మృత్యుః కరిష్యతి ॥3॥

నేను దివ్యవరాహమును, వామనుని, విష్ణువును, నరసింహుని, జనార్దనుని మరియు మాధవుని శరణు వేడినాను. నన్ను మృత్యువు ఏమి చేయగలదు?

పురుషం పుష్కరక్షేత్రబీజం పుణ్యం జగత్పతిమ్ ।
లోకనాథం ప్రపన్నోఽస్మి కిన్నో మృత్యుః కరిష్యతి ॥4॥

పుష్కర క్షేత్రమునకు మూలపురుషడైన వానిని, పుణ్యస్వరూపుని, ఈ విశ్వమునకు ప్రభువును, లోకమునకు ప్రభువును శరణుజొచ్చిన నన్ను – మృత్యువేమి చేయగలదు?

సహస్రశిరసం దేవం వ్యక్తావ్యక్తం సనాతనమ్ ।
మహాయోగం ప్రపన్నోఽస్మి కిన్నో మృత్యుః కరిష్యతి ॥5॥

వెయ్యి శిరస్సులు (తలలు) కలిగిన దేవుని గోచరిస్తూనే, గోచరం గాని స్వరూపం గల వానిని, పురాతన యోగిని నేను శరణు పొందగా ఈ మృత్యువు నన్ను ఏమి చేయగలదు?

భూతాత్మానం మహాత్మానం యజ్ఞయోనిమయోనిజమ్ ।
విశ్వరూపం ప్రపన్నోఽస్మి కిన్నో మృత్యుః కరిష్యతి ॥6॥

సమస్త జీవరాశులయందు ఆత్మగా వున్న (అంతర్యామిగా వున్న) మహాత్ముడు, యజ్ఞ యాగాదులకు మూలమై, ఏ గర్భము నందు జనించనివాడును, మరియు అనేక రూపములను దాల్చినవాడును అగు స్వామిని శరణు పొందగా ఈ మృత్యువు నన్నేమి చేయగలదు?

ఇత్యుదీరితమాకర్ణ్య స్తోత్రం తస్య మహాత్మనః ।
అపయాతస్తతో మృత్యుర్విష్ణుదూతైః ప్రపీడితః ॥7॥

మార్కండేయుడు ఈ విధంగా సూక్తమును పాడగా, మృత్యుదేవత విష్ణుదూతల చేత తెరవెనుకకు తరమబడినది. ఆ ప్రాంతమును విడిచిపెట్టినది.

ఇతి తేన జితో మృత్యుర్మార్కణ్డేయేన ధీమతా ।
ప్రసన్నే పుణ్డరీకాక్షే నృసింహే నాస్తి దుర్లభమ్ ॥8॥

తెలివి గల మార్కండేయుడు ఆ విధంగా మృత్యువును జయించాడు. తెల్లకలువల వంటి నేత్రములు కలిగిన నృసింహస్వామికి ప్రపన్నుడయిన ఆయనను శరణు వేడిన సాధ్యం కాని పని వుండదు.

మృత్యవ్యష్టకమిదం పుణ్యం మృత్యు ప్రశమనం శుభమ్ ।
మార్కణ్డేయ హితార్థాయ స్వయం విష్ణురువాచ హ ॥9॥

మృత్యువును తొలగించే ఈ ఎనిమిది శ్లోకములు చాల పుష్టికరమైనవి, పుణ్యప్రదమైనవి. మార్కణ్డేయుని శ్రేయస్సు కొరకు శ్రీమహావిష్ణువు తనంతట తానుగా తెలిపినవి.

ఇదం యః పఠతే భక్త్యా త్రికాలం నియతం శుచిః ।
నాకాలే తస్య మృత్యుః స్యాన్నరస్యాచ్యుతచేతసః ॥10॥

ఈ సూక్తమును అత్యన్తభక్తిశ్రద్ధలతో, పవిత్రమైన మనస్సుతో నిత్యం పఠించేవానికి, స్తోత్రం చేసేవానికి అకాలమృత్యు వుండదు. అతని మనస్సు అచ్యుతుని పాదపద్మములయందే లగ్నమై యుంటుంది.

హృత్పద్మమధ్యే పురుషం పురాణం నారాయణం శాశ్వతమప్రమేయమ్ ।
విచిన్త్య సూర్యాదతిరాజమానం మృత్యుం స యోగీ జితవాంస్తథైవ ॥11॥

ఆ యోగి తన హృదయపద్మము నందు పురాణపురుషుని, శ్రీమన్నారాయణుని, శాశ్వతుని (స్థిరంగా వుండువానిని) సూర్యునికంటె అపరిమితమైన తేజస్సు గల వానిని, పరిమాణం లేని వానిని (కొలతలు), ధ్యానించి మృత్యువును జయించాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే మృత్యు అష్టకస్తోత్రకథనం నామ పఞ్చవింశాధికద్విశతతమోఽధ్యాయః ॥225॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు మృత్యు అష్టకస్తోత్రం అనే పేరుగల రెండువందల ఇరవై ఐదవ అధ్యాయం సమాప్తం.

షడ్వింశాధిక ద్విశతతమోఽధ్యాయః – రెండు వందల ఇరవైఆరవ అధ్యాయం

అచ్యుతస్తోత్రకథనమ్ – అచ్యుతస్తోత్రం

సూత ఉవాచ – సూతుడు పలికాడు.

వక్ష్యేఽహమచ్యుతస్తోత్రం శృణు శౌనక సర్వదమ్ ।
బ్రహ్మా పృష్టో నారదాయ యథోవాచ తథాపరమ్ ॥1॥

ఓ శౌనక! నారదుడు ప్రాధేయపడగా (అడుగగా) బ్రహ్మ తెలిపిన అచ్యుతస్తోత్రాన్ని నేను నీకు ఇపుడు వివరిస్తాను విను.

నారద ఉవాచ – నారదుడు పలికాడు.

యథాఽక్షయోఽవ్యయో విష్ణుః స్తోతవ్యో వరదో మయా ।
ప్రత్యహం చార్చనాకాలే తథా త్వం వక్తుమర్హసి ॥2॥

నాశరహితుడును, మార్పులేనివాడును, ప్రతి దినమూ పూజా సమయము నందు వరములను ప్రసాదించే వాడును అయిన విష్ణువును ఎలా స్తోత్రము చేయాలో తెలియజేయుము.

తే ధన్యాస్తే సుజన్మానస్తే హి సర్వసుఖప్రదాః ।
సఫలం జీవితం తేషాం యే స్తువన్తి సదాచ్యుతమ్ ॥3॥

అచ్యుతుని ఎల్లపుడు స్తోత్రం చేసేవారు ధన్యులు. మంచి ఆశీస్సులు పొందినవారు. వారి జీవితం సార్థకమైనది. వారు అన్ని రకముల సుఖములను పొందుతారు. వారి జీవితం ఫలప్రదము.

బ్రహ్మోవాచ – బ్రహ్మ పలికాడు.

మునే! స్తోత్రం ప్రవక్ష్యామి వాసుదేవస్య ముక్తిదమ్ ।
శృణు యేన స్తుతః సమ్యక్ పూజాకాలే ప్రసీదతి ॥4॥

ఓ మునీ! నీకు వాసుదేవుని సూక్తమును తెలుపుతాను. అది మోక్షమును ఇస్తుంది. పూజా సమయము నందు ఈ స్తోత్రంతో స్వామిని పూజిస్తే ఆ స్వామి మిక్కిలి సంతోషిస్తాడు.

ఓం నమో భగవతే వాసుదేవాయ నమః సర్వపాపహారిణే ॥5॥

నమో యజ్ఞవరాహాయ గోవిన్దాయ నమో నమః ।
నమస్తే పరమానన్ద నమస్తే పరమాక్షర ॥6॥

నమస్తే జ్ఞానసద్భావ నమస్తే జ్ఞానదాయక ।
నమస్తే పరమాద్వైత నమస్తే పురుషోత్తమ ॥7॥

నమస్తే విశ్వకృద్దేవ నమస్తే విశ్వభావన ।
నమస్తేఽస్తు విశ్వనాథ నమస్తే విశ్వకారణ ॥8॥

నమస్తే మధుదైత్యఘ్న నమస్తే రావణాన్తక ।
నమస్తే కంసకేశిఘ్న నమస్తే కైటభార్దన ॥9॥

నమస్తే దేవకీపుత్ర నమస్తే విష్ణునందన ।
నమస్తే రుక్మిణీకాన్త నమస్తే దితినన్దన ॥
నమస్తే గోకులావాస నమస్తే గోకులప్రియ ॥10॥

నమస్తే శతపత్రాక్ష నమస్తే గరుడధ్వజ ।
నమస్తే కాలనేమిఘ్న నమస్తే గరుడాసన ॥11॥

సర్వపాపములను పోగొట్టు వాసుదేవునికి నమస్సులు.

యజ్ఞవరాహస్వామికి, గోవిందునికి నమస్సులు.

పరమానన్దస్వరూపునకు, ఎన్నటికి నశించనివానికి నమస్సులు.

జ్ఞానస్వరూపునికి, జ్ఞానమును ప్రసాదించువానికి నమస్సులు.

ఈ విశ్వమునకు కారణమైన వానికి నమస్సులు.

పరమ అద్వైతుడైన పురుషులలో ఉత్తమునికి నమస్సులు.

ఈ ప్రపంచమునకు ప్రభువును, ప్రపంచమునే స్మరింపచేయువానికి నమస్సులు.

మధు అను రాక్షసుని చంపిన నీకు నమస్సులు.

రాక్షసుల చంపిన నీకు నమస్సులు. కంసుని కేశిని చంపిన నీకు నమస్సులు.

కైటభుని చంపిన నీకు నమస్సులు. దేవకీపుత్ర! నీకు నమస్సులు.

విష్ణునందన! నీకు నమస్సులు. రుక్మిణీవల్లభ! నీకు నమస్సులు.

దితినందన! నీకు నమస్సులు. గోకులంలో నివసించిన నీకు నమస్సులు.

గోపాలురకు ప్రియుడవయిన నీకు నమస్సులు. వెయ్యి పత్రముల వంటి కళ్ళ కలిగిన నీకు నమస్సులు. గరుడధ్వజునకు నీకు నమస్సులు. కాలనేమిని చంపిన నీకు నమస్సులు –

గరుడాసనంపై కూర్చునియున్న నీకు నమస్సులు.

జయ గోపవపుః కృష్ణ జయ గోపీజనప్రియ ।
జయ గోవర్ధనాధార జయ గోకులవర్ధన ॥12॥

జయ రావణవీరఘ్న జయ చాణూరనాశన ।
జయ వృష్ణికులోద్యోత జయకాలీయమర్దన ॥13॥

జయ సత్య జగత్సాక్షిన్ జయ సర్వార్థసాధక ।
జయ వేదాన్తవిద్వేద్య జయ సర్వద మాధవ ॥14॥

జయ సర్వాశ్రయావ్యక్త జయ సర్వద మాధవ ।
జయ సూక్ష్మచిదానన్ద జయ చిత్తనిరంజన ॥15॥

జయస్తేఽస్తు నిరాలమ్బ జయ శాన్తసనాతన ।
జయ నాథ జగత్పుష్ట జయ విష్ణో నమోఽస్తుతే ॥16॥

త్వం గురు స్త్వం హరే శిష్యస్త్వం దీక్షమన్త్రమణ్డలమ్ ।
త్వం న్యాసముద్రాసమయస్త్వం చ పుష్పాది సాధనమ్ ॥17॥

త్వమాధారస్త్వమనన్తస్త్వం కూర్మస్త్వం ధరాంబుజః ।
ధర్మజ్ఞానాదయస్త్వం హి వేదమణ్డలశక్తయః ॥18॥

త్వం ప్రభో హలభృద్రామస్త్వం పునః సఖరాన్తకః ।
త్వం బ్రహ్మర్షిశ్చ దేవస్త్వం విష్ణుః సత్యపరాక్రమః ॥19॥

త్వం నృసింహః పరానందో వరాహస్త్వం ధరాధరః ।
త్వం సుపర్ణస్తథా చక్రస్త్వం గదా శంఖ ఏవ చ ॥20॥

గోవర్ధన పర్వతమును పైకెత్తిన నీకు జయం కలుగుగాక! రావణుని చంపిన నీకు జయం. కాలీయుని చంపిన నీకు జయం. శాశ్వత సత్యానందుడవైన నీకు జయం. ప్రపంచంలోని అన్ని జీవుల యొక్క కర్మలకు సాక్షీభూతుడవగు నీకు జయం. సమస్తమును సమకూర్చు నీకు జయం. వేదాంతుల వలనమాత్రమే తెలియబడు ఓ మాధవా! నీకు జయం. చాణూరుని నాశనం చేసిన నీకు జయం. వృష్ణివంశమును ఉద్భవించిన నీకు జయం. అందరిని ఆశ్రయించి యుండు వాడా! నీకు జయం. అన్నిటిని ఇచ్చు ఓ మాధవా! నీకు జయం. సచ్చిదానంద స్వరూపా సూక్ష్మరూపా! నీకు జయం. దోషం లేని మనస్సు గలవాడా! నీకు జయం. ఎటువంటి ఆధారం లేని నీకు జయం. ప్రాచీనమైన శాంతస్వరూపుడా! నీకు జయం. ఈ లోకములచే పూజింపబడు ఓ విష్ణూ! నీకు జయం! నీవు గురువు, నీవు, శిష్యుడవు, దీక్షయను మంత్రములచే అలంకరింపబడిన వాడవు. నీవు యోగముద్రల చేత ధ్యానింపబడతావు. పుష్పములు మొదలగు సాధనములతో పూజింపబడతావు. నీవే అందరకు ఆధారం. నీవు అనంతుడవు (అంతంలేని వాడవు) నీవే కూర్మావతారం. నీవు ఈ విశ్వమునకు నిర్ణయాతీతుడవు, నీవు రహస్యమైన తామరపువ్వువి. యాగ సంబంధమైన పీఠం నీవే. దేవతలందరు ఆ మంత్రపు పునీతమైన పీఠమునందు అధిష్ఠింతురు. ధర్మం, జ్ఞానం మొదలగునవి నీవే. వేదమండలమందలి సర్వశక్తులు నీవే. బలరాముడవు. శ్రీరాముడవు నీవే. నీవు దేవతవు, నీవు బ్రహ్మ ఋషివి, నీవు విష్ణువును (విశ్వమంతట వ్యాపించినవాడవు) నీ యొక్క గొప్పతనం సత్యం మాట్లాడుట.

సచ్చిదానందస్వరూపుడవైన నృసింహస్వామి నీవు. ఈ భూమిని మోసిన శ్వేత వరాహం నీవు. గరుడుడవు అదీ నీవే. చక్రం నీవే. గద నీవే. నీవే శంఖం.

త్వం శ్రీః ప్రభో పుష్టిస్త్వం మాలా దేవ త్వం శాశ్వతీ ।
శ్రీవత్సః కౌస్తుభస్త్వం హి శార్ఙ్గీ త్వం చ తథేషు ధీః ॥21॥

త్వం ఖడ్గచర్మణా సార్ధం త్వం దిక్పాలస్తథా ప్రభో ।
త్వం రక్షోఽధిపతిః సాధ్యస్త్వం వాయుస్త్వం నిశాకరః ॥22॥

నీవు సంపదలు, నీవు పోషించువాడవు, నీవు శాశ్వతమైనవాడవు, నీవు శ్రీవత్సం అను గుర్తు, నీవు కౌస్తుభమణివి, నీవు శార్ఙ్గివి, నీవే అంబుల పొదివి. గుండి, (కొక్కి)తో కూడిన తోలుసంచితో వున్న ఖడ్గం నీవు. దిక్కులను పాలించువాడవు నీవే. ఓ స్వామి! నీవే రాక్షసులకు ప్రభువు. నీవే సంధ్యవు! నీవే వాయువువు (గాలి) చంద్రుడవు నీవే.

ఆదిత్యా వసవో రుద్రాస్త్వమశ్విన్యౌ మరుద్ గణాః ।
త్వం దైత్యా దానవా నాగాస్త్వం యక్షరాక్షసాః ఖగాః ॥23॥

ఆదిత్యులు, వసువులు, రుద్రులు, అశ్వినీదేవతలు, మరుత్‌గణములు, అన్నియు నీవే. నీవే దైత్యులు, దానవులు, నలుగులు (పాములు) నీవే యక్షులు, రాక్షసులు, పక్షులు.

గంధర్వాప్సరసః సిద్ధాః పితరస్త్వం మహామరాః ।
భూతాని విషయస్త్వం హి త్వమవ్యక్తేన్ద్రియాణి చ ॥24॥

నీవే గంధర్వులు, అప్సరసలు, సిద్ధపురుషులు, పితృదేవతలు, నీవే గొప్ప శాశ్వతదేవతలు. నీవే సమస్తజీవరాశులు. జ్ఞానేంద్రియములకు నీవే కేంద్రబిందువు. నీవు స్పష్టంగా ఎవరికిని తెలియరానివాడవు. జ్ఞానేంద్రియములకూ అగోచరుడవు.

మనోబుద్ధిరహంకారః క్షేత్రజ్ఞస్త్వం హృదీశ్వరః ।
త్వం యజ్ఞస్త్వం వషట్కారస్త్వమోంకారః సమిత్కుశః ॥25॥

నీవు మనస్సువి. నీవు తెలివితేటలు, నీవే అహంకారం, నీవే ఆత్మ, నీవే హృదయాధిపతివి. నీవే యజ్ఞం. నీవే వషట్‌కారం, (హోమము చేయువాడవు), నీవే 'ఓంకారం'. పవిత్రం నీవే. దర్భయు నీవే.

త్వం వేదీ త్వం హరే దీక్షా త్వం యూపస్త్వం హుతాశనః ।
త్వం హోతా యజమానస్త్వం త్వం ధాన్యః పశుయాజకః ॥26॥

యజ్ఞవేదికవు నీవే. ఓ హరీ! నీవు దీక్షవు (ప్రారంభించిన వ్రతం) నీవే యూపస్తంభం (యుగస్తంభం), నీవే హోమాగ్నివి. నీవు హోమమునందు హవిస్సును వుంచు హోతవు. నీవే యజ్ఞమును చేయు యజమానివి. నీవే ధాన్యం, నీవే యజ్ఞపశువు, నీవే యాజకుడవు (పురోహితులను యజ్ఞం చేయుటకు ఆహ్వానించువాడు).

త్వమధ్వర్యుస్త్వముద్గాతా త్వం యజ్ఞః పురుషోత్తమః ।
దిక్పాతాలమహీ వ్యోమ ద్యౌస్త్వం నక్షత్రకారకః ॥27॥

నీవే అధ్వర్యుడవు (అధ్యక్షస్థానమును యజ్ఞము నందు అధిష్ఠించిన వాడవు). నీవే ఉద్గాతవు (సామగానం చేయువాడవు). నీవే యజ్ఞం. నీవే పురుషోత్తముడవు (పురుషులలో శ్రేష్ఠుడవు) నీవే అన్ని దిక్కులు. నీవే పాతళలోకములు. నీవే భూమివి. నీవే ఆకాశం. నీవే స్వర్గం. నీవే నక్షత్రములను సృష్టించువాడవు.

దేవతిర్యఙ్ మనుష్యేషు జగదేతచ్చరాచరమ్ ।
యత్కించిద్ దృశ్యతే దేవ బ్రహ్మాణ్డమఖిలం జగత్ ॥28॥

తవ రూపమిదం సర్వం దృష్ట్యర్థం సంప్రకాశితమ్ ।
నాథ యత్తే పరం బ్రహ్మ దేవైరపి దురాసదమ్ ॥29॥

కస్తజ్జానాతి విమలం యోగి గమ్యమతీన్ద్రియమ్ ।
అక్షయం పురుషం నిత్యమవ్యక్తమజమవ్యయమ్ ॥30॥

ఈ విశ్వమునందు చూడబడు చరాచరములన్నిటియందు, దేవతలు, పశువులు లేక మనుష్యులు ఈ బ్రహ్మాండం, ఈ విశ్వం అన్నియు నీ యొక్క రూపములే. అవి అన్నియు చూచుటకు ప్రకాశవంతంగా, (కాంతి వంతంగా) వుంటుంది. ఓ పరం బ్రహ్మ! ఓ ప్రభూ! నిర్మలమైన ఇంద్రియములకు గోచరం గాని, అయిపోని (ఖర్చుకాని) పురుషుని ఎల్లప్పుడు తెలియజాలని స్వరూపం గల వానిని, వ్యక్తి స్వరూపుని, నాశం లేనివాడిని. దేవతలకు కూడా తెలియని ఓ స్వామి! నీకు నమస్సులు.

ప్రలయోత్పత్తిరహితం సర్వవ్యాపినమీశ్వరమ్।
సర్వజ్ఞం నిర్గుణం శుద్ధమానన్దమజరం పరమ్ ॥31॥

అతనికి నాశం లేదు. లేక బీజం లేదు. అతడు వ్యాపించియున్నాడు. అతనే ప్రభువు. అతడు అన్నియు తెలిసినవాడు. అతడు త్రిగుణాతీతుడు. అతడు స్వచ్ఛమైనవాడు. ఆనందంలో కూడినవాడు అతనికి వయస్సు అనునది లేదు (ముసలితనం లేదు) అతడు చాల శ్రేష్ఠుడు.

బోధరూపం ధ్రువం శాన్తం పూర్వమద్వైతమక్షయమ్ ।
అవతారేషు యా మూర్తిర్విరహేద్దేవ దృశ్యతే ॥32॥

పరం భావమజానన్తస్త్వాం భజన్తి దివౌకసః ।
కథం త్వమీదృశం సూక్ష్మం శక్నోమి పురుషోత్తమ ॥33॥

ఓ ప్రభూ! నీవు జ్ఞానరూపం, నీవు శాశ్వతం, నీవు శాంతం, నీవు పూర్ణం, నీవు అద్వైతం, నీవు అక్షయం (నశించని) నీ అవతారములలో నీ యొక్క రూపములు అనేకములు చూడబడినవి. నీ యొక్క గొప్పతనమును

యథార్థంగా దేవతలు స్వర్గంలో నున్నవారు చూడగలుగుచున్నారు (వారు ఏరూపంలో చూడదలచిన ఆ విధంగా) ఓ పురుషోత్తమా! అటువంటి నీ అణుస్వరూపమును నేనెట్లు చూడగలను?

పుష్పధూపాదిభి ర్యత్తవ సర్వవిభూతయః ।
సంకర్షణాది హే దేవ తవ యత్పూజితో మయా ॥34॥

క్షన్తుమర్హసి తత్సర్వం యత్కృతం న కృతం మయా ।
న శక్నోమి విభో సమ్యక్తవ పూజాం యథోదితమ్ ॥35॥

యత్కృతం జపహోమాది అసాధ్యం పురుషోత్తమ ।
వినిష్పాదయితుం భక్త్యా అతస్త్వాం క్షమయామ్యహమ్ ॥36॥

సంకర్షణం మొదలగు నీ విభూతులు పూవులతో పూజిస్తూ సుగంధ ద్రవ్యములను వెదజల్లుతూ సేవించాను. దీని యందు నా దోషం వున్నచో నన్ను క్షమించు. నా యొక్క అపరాధములు (చేయవలసినవి చేయక చేయకూడనివి చేసినచో) క్షమించు. శాస్త్రములలో తెలిపిన ప్రకారం క్రమబద్ధంగా నీ పూజలు చేయుటకు నేను అశక్తుడను (నాకు శాస్త్రం పూర్తిగా తెలియదు గనుక) అందుచే క్షమించు. నేను ప్రారంభించిన జప, హోమములు ఓ పురుషోత్తమా! తగిన శ్రద్ధాభక్తులతో పూర్తి చేయలేకున్నాను. అందునే నన్ను క్షమించమని ప్రాధేయపడుతున్నాను.

దివారాత్రౌ చ సంధ్యాయాం సర్వావస్థాసు చేష్టతః ।
అచలా తు హరే భక్తిస్తవాంఘ్రియుగలే మమ ॥37॥

రాత్రింబగళ్ళు, ఉషః కాలమునందు గాని, సంధ్యాకాలమునందు గాని అన్ని అవస్థలయందు నేను ఏమి చేయుచున్నప్పటికీ నా యొక్క భక్తి నిశ్చలంగా నీ పాదములయందు నిలుచునట్లు చేయుము ఓ శ్రీహరీ!.

శరీరేణ తథా ప్రీతిర్న చ ధర్మాదికేషు చ ।
యథా త్వయి జగన్నాథ ప్రీతిరాత్యన్తికీ మమ ॥38॥

ఈ శరీరం మీద గాని ధర్మకార్యములందు గాని నాకు అంత ప్రీతి లేదు. కేవలం నీ యందే నాకు ధ్యానం కలదు. ఓ జగన్నాథా! నీ యందే నాకు అత్యంత భక్తి కలదు.

కిం తేన న కృతం కర్మ స్వర్గమోక్షాదిసాధనమ్ ।
యస్య విష్ణౌ దృఢా భక్తిః సర్వకామఫలప్రదే ॥39॥

స్వర్గమును, మోక్షమును సాధించుటకు ఎటువంటి పవిత్రకర్మలు చేయబడలేదు? విష్ణుపాదాలపై దృఢ భక్తిగల వారి కోరికలన్నీ తీరుతాయి.

పూజాం కర్తుం తథా స్తోత్రం కః శక్నోతి తవాచ్యుత ।
స్తుతం తు పూజితం మేఽద్య తత్ క్షమస్వ నమోఽస్తుతే ॥40॥

ఓ అచ్యుతా! ఎవరు తగు రీతిలో నిన్ను పూజించగలరు? స్తోత్రం చేయగలరు? అయినప్పటికి నేను స్తోత్రం చేస్తున్నాను. పూజిస్తున్నాను. నన్ను క్షమించు. నీకు నమస్కారములు.

ఇతి చక్రధరస్తోత్రం మయా సమ్యగుదాహృతమ్ ।
స్తుహి విష్ణుం మునే భక్త్యా యదీచ్ఛసి పరం పదమ్ ॥41॥

ఈ విధంగా నేను విష్ణుస్తుతిని గురించి నీకు వివరించాను. ఓ మునిశ్రేష్ఠా! నీవు పరమపదమును కోరుకొనేటట్లయితే విష్ణువు యొక్క స్తోత్రమును చేయుము.

స్తోత్రేణానేన యః స్తౌతి పూజాకాలే జగద్గురుమ్ ।
అచిరాల్లభతే మోక్షం భిత్త్వా సంసారబన్ధనమ్ ॥42॥

ఈ విశ్వమునంతకు గురువు అయిన శ్రీమహావిష్ణువును పూజా సమయము నందు ఈ స్తోత్రం స్తుతిస్తే చాల తక్కువ కాలంలోనే సంసారబంధములను తెంచుకొని మోక్షమును సాధిస్తాడు.

కల్యేఽపి యో జపేద్భక్త్యా త్రిసంధ్యం నియతం శుచిః ।
ఇదం స్తోత్రం మునే సోఽపి సర్వకామమవాప్నుయాత్ ॥43॥

కలియుగమునందు మూడుపుటలా శుచియై ఈ విష్ణుస్తోత్రం చేయుట (శారీరకంగా, మానసికంగా పరిశుభ్రత కలిగి) వలన అతడు అన్ని కోరికలు పొందగలడు.

పుత్రార్థీ లభతే పుత్రాన్బద్ధోముచ్యేత బన్ధనాత్ ।
రోగాద్విముచ్యతే రోగీ నిర్ధనో లభతే ధనమ్ ॥44॥

పుత్రులు కావలసిన వారు పుత్రులను పొందుతారు. సంసారబంధనముల నుండి బయటపడదలచినవారు బయటపడుతారు. రోగముల నుండి విముక్తి పొందగోరువారు రోగముల నుండి విముక్తులవుతారు. ధనమును కోరువారు ధనమును పొందుతారు.

విద్యార్థీ లభతే విద్యాం యశః కీర్తిం చ విన్దతి ।
జాతిస్మరత్వం మేధావీ యద్యదిచ్ఛతి చేతసా ॥45॥

విద్యను కోరువాడు విద్యను పొందుతాడు. మరియు కీర్తి, ప్రతిష్ఠలు పొందుతాడు. తెలివి గల వ్యక్తి తన పూర్వజన్మవృత్తాంతమును తెలిసికొనగలడు. మరియు అతడు ఏమి యోచించినా దానిని పొందుతాడు.

స ధన్యః సర్వవిత్ప్రాజ్ఞః ససాధుః సర్వకర్మకృత్ ।
సత్యవాక్యః శుచిర్దాతా యః స్తౌతి పురుషోత్తమమ్ ॥46॥

పురుషోత్తముని స్తోత్రం చేయు వ్యక్తి సత్యము పలకాలి. పరిశుద్ధంగా వుండాలి. ఉదారమనస్సుతో వుండాలి. ఆ స్థితిలో స్తుతించినవాడు సాధువుగా తయారవుతాడు. తెలివిగలవాడుగా మారుతాడు. అన్నీ తెలిసి ధన్యుడవుతాడు పవిత్రమైన వైదిక కార్యములను నిర్వర్తిస్తాడు.

సాధుశీలా న తే సర్వే సర్వధర్మబహిష్కృతాః ।
యేషాం ప్రవర్తనం నాస్తి హరిముద్దిశ్య సత్క్రియాః ॥47॥

శ్రీమహావిష్ణువునకు సంబంధించిన పవిత్ర వైదిక క్రియలందు ఎవడు భక్తిశ్రద్ధలు కలిగి వుండడో అతడు ఎన్నటికి పవిత్రుడు కాడు. అతనిని అన్ని మతపరమైన కార్యకలాపములనుండి వెలివేయాలి (బహిష్కరించాలి)

నాశౌచం విద్యతే తస్య మనో వాక్ చ దురాత్మనః ।
యస్య సర్వార్థదే విష్ణౌ భక్తిర్నవ్యభిచారిణీ ॥48॥

సర్వ సంపదలనిచ్చే ఈ మహావిష్ణువు నందు తిరుగులేని భక్తిగల వానికి తాను మనసా వాచా దురాత్ముడైనా అశౌచమన్నదిలేదు.

ఆరాధ్య విధివద్దేవం హరిం సర్వసుఖప్రదమ్ ।
ప్రాప్నోతి పురుషః సమ్యక్ యద్యత్ప్రార్థయతే ఫలమ్ ॥49॥

ప్రభువై సుఖములనిచ్చే స్వామిని యథావిధిగా పూజించినవానికి తాను కోరినవన్నియు లభిస్తాయి.

సకలమునిభిరాద్యః చిన్త్యతే యో హి సిద్ధో నిఖిల హృది నివిష్టం వేత్తి యః సర్వసాక్షీ ।
తమజ్ఞమమృతమీశం వాసుదేవం నతోఽస్మి త్వభయ మరణవిహీనం నిత్యమానన్దరూపమ్ ॥50॥

అతడు సృష్టిమొదలుగా వున్న దేవత, సిద్ధపురుషుడు (అన్నిటిని పొందినవాడు). ఋషులు అందరు అతనినే ధ్యానిస్తారు. అతడు ఏ హృదయంలో ఏమి వున్నదో తెలిసికొనుట యందు సాక్షీభూతుడు. అతనికి పుట్టుక లేదు. అతడు అమృతతుల్యుడు. అతడే ఆనందం అటువంటి వాసుదేవుని నేను నమస్కరిస్తున్నాను.

నిఖిలభువననాథం శాశ్వతం సుప్రసన్న మతివిమలవిశుద్ధం నిర్గుణం భావపుష్పైః ।
సుఖముదితసమస్తం పూజయామ్యాత్మభావం విశతు హృదయపద్మే సర్వసాక్షీ చిదాత్మా ॥51॥

నేను భావనాపుష్పములతో అన్నిలోకములకు ప్రభువును, శాశ్వతమైనవాడును, ఆనందమూర్తియు, పవిత్రుడును, కళంకంలేనివాడును, త్రిగుణాతీతుడును అందరిని సంతోషపెట్టువాడును అయిన విష్ణువు నా మనస్సులో ఆ పరమాత్మ, సర్వసాక్షి నా హృదయపద్మమునందు నా మనోభావనలయందు ప్రవేశించి స్థిరనివాసం ఏర్పరచుకొను గాక!

ఏవం మయోక్తం పరమప్రభావమాద్యన్తహీనస్య పరస్య విష్ణోః ।
తస్మాద్విచిన్త్యః పరమేశ్వరోఽసౌ విముక్తిమార్గేణ నరేణ సమ్యక్ ॥52॥

ఈ విధంగా నేను పరమాత్మ అయిన విష్ణువును గురించి, అతని గొప్పతనమును గురించి, ఆది మధ్యాన్తములు లేనివాని గురించి విశదీకరించాను. మోక్షమార్గమును కోరుకొనే వ్యక్తి విష్ణువును యథావిధిగా ధ్యానించాలి. పూజించాలి.

బోధస్వరూపం పురుషం పురాణమాదిత్యవర్ణం విమలం విశుద్ధమ్ ।
సంచిన్త్య విష్ణుం పరమద్వితీయం కస్తత్ర యోగీ న లయం ప్రయాతి ॥53॥

అసమానుడు, జ్ఞానస్వరూపుడు, పురాణపురుషుడు, సూర్యునివంటి కాంతి కలిగినవాడు, పరిశుద్ధమైనవాడు, మాలిన్యం లేనివాడు అయిన ఆ పరబ్రహ్మంనందంతటతాను తాదాత్మ్యం గాని (కలిసిపోని) యోగి ఎవరుండును?

ఇమం స్తవం యః సతతం మనుష్యః పఠేచ్చ తద్వత్ ప్రయతః ప్రశాన్తః ।
స ధౌతపాప్మా వితతప్రభావః ప్రయాతి లోకం వితతం మురారేః ॥54॥

ఈ స్తోత్రమును నిత్యం పరిశుద్ధంగా, ప్రశాంతంగా వుండి పఠించు వ్యక్తి తన పాపములన్నియు కడిగి వేయబడి, చుట్టూ తన ప్రభావం గల మురారి యొక్క సాన్నిధ్యమును చేరుతాడు.

యః ప్రార్థయత్యర్థమశేషసౌఖ్యం ధర్మం చ కామం చ తథైవ మోక్షమ్ ।
స సర్వముత్సృజ్య పరం పురాణం ప్రయాతి విష్ణుం శరణం వరేణ్యమ్ ॥55॥

సంపదలు, అమితమైన ఆనందం, ధర్మం, కామం మరియు మోక్షం పొందిన వ్యక్తి ఇతర విషయములన్నిటిని పారద్రోలి సనాతనుడయిన, విశిష్టుడైన (శ్రేష్ఠుడైన) విష్ణువును శరణు పొందాలి.

విభుం ప్రభుం విశ్వధరం విశుద్ధమశేషసంసార వినాశహేతుమ్ ।
యో వాసుదేవం విమలం ప్రపన్నః స మోక్షమాప్నోతి విముక్తసఙ్గః ॥56॥

ప్రాపంచిక విషయములన్నిటిని ప్రక్కకుపెట్టి పరిశుద్ధుడు, సర్వాన్తర్యామి (అంతట వ్యాపించినవాడు, ప్రభువు, విశ్వమునకు ఆధారభూతుడు, లయకు(నాశమునకు) కారకుడు, ప్రపంచమునందలి వస్తువులన్నిటిని నాశనం చేసేవాడు అయిన ఆ వాసుదేవుని శరణువేడిన సంసారబంధం నుండి విముక్తుడై మోక్షం పొందుతాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే అచ్యుతస్తోత్రకథనం నామ షడ్వింశాధిక ద్విశతతమోఽధ్యాయః ॥226॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు అచ్యుతస్తోత్రం అనే పేరుగల రెండువందలయిరవై ఆరవ అధ్యాయం సమాప్తం.



సప్తవింశాధిక ద్విశతతమోధ్యాయః – రెండువందల ఇరవైఏడవ అధ్యాయం

బ్రహ్మవిజ్ఞానకథనమ్ – బ్రహ్మవిజ్ఞానకథనం

సూత ఉవాచః – సూతడు పలికాడు.

వేదాన్తసాంఖ్య సిద్ధాన్త బ్రహ్మజ్ఞానం వదామ్యహమ్ ।

అహం బ్రహ్మ పరంజ్యోతిర్విష్ణురిత్యేవ చిన్తయన్ ॥1॥

సూర్యేన్దు వ్యోమ్నివహ్నౌ చ జ్యోతిరేకం త్రిధా స్థితమ్ ।
యథా సర్పిః శరీరస్థం గవాం న కురుతే బలమ్ ॥
నిర్గతం కర్మసంయుక్తం దత్తం తాసాం మహాబలమ్ ॥2॥

తథా విష్ణుః శరీరస్థో న కరోతి హితం నృణామ్ ।
వినారాధనయా దేవః సర్వగః పరమేశ్వరః ॥3॥

ఆరురుక్షమతీతానాం కర్మజ్ఞానముదాహృతమ్ ।
ఆరూఢయోగవృక్షాణాం జ్ఞానం త్యాగం పరం మతమ్ ॥4॥

నేను ఇపుడు బ్రహ్మపదార్థములను వేదాన్తముననుసరించినట్లు తెలుసుకొనే వేదాంతం, సాంఖ్యం విభాగములను తెలుపుతాను. అగ్ని, సూర్యచంద్రుల యందు ఏ విధంగా వేరు వేరు కాంతులు గోచరిస్తున్నాయో ఆ విధంగానే విష్ణువు నేను, (జీవాత్మ, బ్రహ్మన్ (ఈశ్వరుడు) మరియు పరంజ్యోతిగా (పరమాత్మ) తెలియబడుతు ఇటువంటి దానిపై ధ్యానం చేయాలి. ఆవుల యొక్క శరీరంలో వెన్న వుంటుంది. (యథార్థంగా) కాని ఆ వెన్న ఆవులకు ఎటువంటి అదనపు శక్తిని, బలమును ఇచ్చుట లేదు. దాని పొదుగు నుండి పాలు పిండి, తోడుపెట్టి, పెరుగుగా మార్చి, దానిని చిలికి, వెన్న తీసి, దానికి పెట్టిన నయం చేగూరును. అదే విధంగా సర్వాంతర్యామి అయిన విష్ణువు మన శరీరమునందునప్పటికినీ ఆయనను ధ్యానించకుండా ఎటువంటి ప్రత్యేకమైన లాభమును మన కివ్వడు. యోగమను (వృక్షమును) చెట్టును ఎక్కదలచుకొన్న భక్తుడు కర్మజ్ఞానములనే మెట్లు ఎక్కుటకు అలవరచుకోవాలి.

జ్ఞాతుమిచ్ఛతి శబ్దాదీన్ రాగద్వేషోఽథ జాయతే ।
లోభ మోహః క్రోధ ఏతైర్యుక్తః పాపం నరశ్చరేత్ ॥5॥

యోగమనెడు చెట్టునెక్కగలిగినవాడు జ్ఞానవైరాగ్యములను అనుసరించాలి. శబ్దం మొదలగువానిని అనుభవించుటకు అలవాటు పడిన మానవుడు రాగం చేతను, ద్వేషం చేతను ఆవరింపబడును.

హస్తావుపస్థముదరం వాక్చతుర్థీం చతుష్టయమ్ ।
ఏతత్సు సంయతం యస్య స విప్రః కథ్యతే బుధైః ॥6॥

పై వాటినుండి లోభమోహములు మరియు క్రోధం జనిస్తుంది. వీటి ప్రభావం వలన మానవుడు పాపములు చేస్తాడు. చేతులు, జననేంద్రియం, పొట్ట, మాట ఇవి నాలుగు పాపములు చేయుటకు మూలకారణములు. ఈ నాలుగింటిని తన అధీనంలో ఉంచుకొనగలిగిన మానవుడు అసలైన బ్రాహ్మణుడు.

పరవిత్తం న గృహ్ణాతి న హింసా కురుతే తథా ।
నాక్షక్రీడారతో యస్తు హస్తౌ తస్య సుసంయతౌ ॥7॥

చేతులను అదుపులో ఉంచుకొన్నవాడు ఇతరుల సొమ్ము దొంగిలించడు. ఇతరుల శరీరాలను గాయపరచడు, జూదమాడడు.

పరస్త్రీ వర్జనరతస్తస్యోపస్థం సుసంయతమ్ ।
ఆలోలుపమిదం భుంక్షే జఠరం తస్య సంయతమ్ ॥8॥

ఇతర స్త్రీలతో తిరుగుట మానిన వ్యక్తి యొక్క జననేంద్రియాములు తన ఆధీనంలో వుంటాయి. అట్లే అతడు అమితాహారమును తీసికొనక లేక రుచి గల పదార్థముల కొరకు అఱ్రులు చాచకుంటే అతని పొట్ట తన అధీనంలో వుంటుంది.

సత్యం హితం మితం బ్రూతే యస్మాద్వాక్తస్య సంయతా ।
యస్య సంయతాన్యేతాని తస్య కిం తపసాధ్వరైః ॥9॥

సత్యం, మితం, ఇష్టమయిన మాటలు పలికితే వాక్కులతని ఆధీనంలో వుంటాయి. ఈ నాలిగింటిని తన ఆధీనంలో వుంచుకొనగలిగిన ఇక తపస్సు, యాగములతో పని ఏమి?

భ్రువోర్మధ్యే స్థితాం బుద్ధిం విషయేషు యునక్తి యః ।
జీవో జాగ్రదవస్థాయామేవమాహుర్విపశ్చితః ॥10॥

జీవుడు జాగ్రదవస్థ యందున్నపుడు (మేలుకొని వున్నపుడు) తన యొక్క తెలివిని కనుబొమ్మల మధ్య నుండి విషయములపైకి ప్రేరేపిస్తాడు. అది ఇంద్రియార్థముల పైకి పోతుంది. ఆ విధంగా పండితులు తెలుపుతారు.

హృది స్థితః స తమసా మోహితో న సరత్యపి ।
యదా తస్య కుతో వేతి సుషుప్తిరితి కథ్యతే ॥11॥

జాగ్రతస్తస్య న స్త్రీ న మోహో న భ్రమస్తథా ।
ఉత్పద్యతే న జానాతి న శబ్దార్థ విషయాన్వశీ ॥12॥

జీవుడు హృదయమునందు ప్రవేశించి, తపస్సు చేత (చీకటి) కప్పబడినపుడు భ్రాంతిగాని, జ్ఞానం గాని వుండదు. యథార్థంగా అతనికి అతడు ఎక్కడ వున్నాడో, ఎక్కడి నుంచి వచ్చాడో కూడా తెలియదు. అటువంటి అవస్థను సుషుప్తి అంటారు. అతడు దగ్గరలో వున్న తన భార్యను కూడా గుర్తించలేదు. ఇంద్రియనిగ్రహం గల వ్యక్తి వలె అతనికి ఇంద్రియములు ఆధీనంలో వుండవు.

ఇన్ద్రియాణి సమాహృత్య విషయేభ్యో మనస్తథా ।
బుధ్యాఽహంకారమపి చ ప్రకృత్యా బుద్ధిమేవ చ ॥13॥

సంయమ్య ప్రకృతిం చాపి చిచ్ఛక్త్యా కేవలే స్థితః ।
పశ్యత్యాత్మని చాత్మానమాత్మానముపకారకమ్ ॥14॥

చిద్రూపమమృతం శుద్ధం నిష్క్రియం వ్యాపకం శివమ్।
తురీయామవస్థాయామాస్థితోఽసౌ న సంశయః ॥15॥

ఇంద్రియాలను, మనస్సును, బుద్ధిని, అహంకారాన్ని నియంత్రించి, కేవలం జ్ఞానశక్తితో నిలిచినవాడు తనలో తనను చూడగలడు. అపుడు ఆ జీవుడు స్వచ్ఛమైన ఆత్మయందు నిలుస్తాడు. అచ్చటనే వుండి స్వచ్ఛమై, సూక్ష్మమై, స్పృహతో కూడి, అచేతనమై, అంతట వ్యాపించిన, మంగళప్రదమైన ఆత్మను దర్శించుకుంటాడు. ఇప్పుడు ఈ ఆత్మ నాలుగవ దశలో వుందని (తురీయ) సందేహం లేకుండా తెలుస్తుంది.

పుర్యష్టకస్య పద్మస్య పత్రాణ్యష్టౌ చ తాని హి ।
సామ్యావస్థా గుణకృతా ప్రకృతిస్తత్ర కర్ణికా ॥16॥

కర్ణికాయాం స్థితో దేవో దేహే చిద్రూప ఏవ హి ।
పుర్యష్టకం పరిత్యజ్య ప్రకృతిం చ గుణాత్మికామ్ ॥
యదా యాతి తదా జీవో యాతి ముక్తిం న సంశయః ॥17॥

పుర్యష్టకమని పిలవబడే హృదయం పద్మమునకు రేకులు, శబ్దం, స్పర్శ, రుచి, రంగు, వాసన, సత్త్వ రజ, తమో గుణములు, మరియు తపస్సు. వాటి యొక్క స్థితి సమానంగా వుండేటట్లు మూడు గుణములు చూస్తుంది. ప్రకృతి ఆ పద్మంలో వున్న కర్ణిక (తామర దుద్దు) జీవుడు. పుర్యష్టకమును ప్రకృతి వీడి వెడలిపోయినపుడు, ఈ త్రిగుణములలో కలసి పోయినపుడు దానిని ముక్తి (మోక్షం) అంటారు.

ప్రాణాయామో జపశ్చైవ ప్రత్యాహారోఽథ ధారణా ।
ధ్యానం సమాధిరిత్యేతే షడ్యోగస్య ప్రసాధకాః ॥18॥

యోగాభ్యాసమునకు ప్రధానంగా తోడ్పడే ఆరు లింగములు ప్రాణాయామం, జపం, ప్రత్యాహారం (జ్ఞానేంద్రియములను మరల్చుట), ధారణ (నిలుపుకొనుట), ధ్యానం (దీక్ష తస్కరించుట), సమాధి (మనస్సును నిలుపుట) ఇవి సహాయకాలు.

పాపక్షయే దేవతానాం ప్రీతిరింద్రియ సంయమః ।
జపధ్యానయుతో గర్భో విపరీతస్త్వగర్భకః ॥19॥

షట్త్రింశన్మాత్రకః శ్రేష్ఠశ్చతుర్వింశతి మాత్రకః ।
మధ్యో ద్వాదశమాత్రం తు ఓంకారం సతతం జపేత్ ॥20॥

వాచకే ప్రణవే జ్ఞాతే వాచ్యం బ్రహ్మ ప్రసీదతి ।
షడక్షరశ్చ జప్తవ్యో గాయత్రీ ద్వాదశాక్షరా ఓం నమో విష్ణవే ॥21॥

జ్ఞానేంద్రియములను హద్దులలో పెట్టుకొంటే పాపములన్నియు నశిస్తాయి మరియు దేవతల యొక్క దయకు పాత్రుడౌతాడు. జపం ధ్యానములతో కూడిన ప్రాణాయామమును 'సగర్భ' అంటారు. దీనికి భిన్నమైదానిని 'అగర్భ' అంటారు. ముప్పై ఆరు మాత్రలు, మధ్యది ఇరవై నాలుగు మాత్రలు. చివరగా వున్నది పన్నెండు మాత్రలు కలది. ఇది అద్భుతమైన ప్రాణాయామం. అన్ని జపములందును 'ఓం' కారమును మొదట చేర్చాలి. (అప్పుడే అది మంత్రమవుతుంది)

వాచక ప్రణవం (ప్రసిద్ధికెక్కినది) ను అర్థము చేసికొన్నప్పుడు వాచ్యప్రణవం (అర్థమిచ్చునది) బ్రహ్మ పదార్థం ప్రకాశిస్తుంది. ఆరు అక్షరముల మంత్రము 'ఓం నమో విష్ణవే ' (విష్ణువుకు నమస్కారం) అను మంత్రమును ఎల్లప్పుడు జపించాలి. ఈ మంత్రమును, గాయత్రీ మంత్రమును, ద్వాదశాక్షరీ మంత్రమును "ఓం నమో భగవతే వాసుదేవాయ" అను ఈ రెండు మంత్రములతో కలిపి జపించాలి.

సర్వేషామిన్ద్రియాణాం తు ప్రవృత్తిర్విషయేషు చ ।
నివృత్తిర్మనసాం తస్యాం ప్రత్యాహారః ప్రకీర్తితః ॥22॥

సహజసిద్ధంగా జ్ఞానేంద్రియములన్నియు ప్రాపంచిక విషయముల వైపునకు పరుగెడుతాయి. అటునుండి వాటిని మనస్సుతో కూడా ఆధ్యాత్మికచింతన వైపు మరల్చుటను 'ప్రత్యాహారం' అంటారు.

ఇన్ద్రియాణీన్ద్రియార్థేభ్యః సమాహృత్య హితో హి సః ।
సహసా సహ బుద్ధ్యా చ ప్రత్యాహారేషు సంస్థితః ॥23॥

ఈ విధంగా తన యొక్క జ్ఞానేంద్రియములను శ్రద్ధతో ఇతర విషయముల నుండి తన యొక్క తెలివితో మరల్చినటువంటి యోగిని ప్రత్యాహారస్థితిలో వున్నట్లు (ప్రత్యేకస్థితి) భావించాలి.

ప్రాణాయమైర్ద్వాదశభిర్యావత్కాలకృతో భవేత్ ।
యస్తావత్కాలపర్యన్తం మనో బ్రహ్మణి ధారయేత్ ॥24॥

తస్యైవ బ్రహ్మణా ప్రోక్తం ధ్యానం ద్వాదశ ధారణాః ।
తుష్యేత నియతో యుక్తః సమాధిః సోఽభిధీయతే ॥25॥

మనస్సును బ్రహ్మ పదార్థమునందు నిలిపి పన్నెండు ప్రాణాయామాలు చేయుటకు పట్టు సమయం వరకు ఒక్కొక్క దానియందు పన్నెండు మన్త్రములు వుండునట్లు జపించాలి. ఈ స్థితిలో ఆ యోగి కనుక ఈ ధ్యానంలో నిమగ్నమైయుండి, దీనిని కొనసాగిస్తే దీనిని 'సమాధి' అంటారు. దీనియందు ఆ యోగి బ్రహ్మానందమును పొందుతాడు.

ధ్యాయన్న చలతే యస్య మనోభిర్ధ్యాయతే భృశమ్।
ప్రాప్యావధికృతం కాలం యావత్సా ధారణా స్మృతా ॥26॥

ధ్యేయే సక్తం మనో యస్య ధ్యేయమేవానుపశ్యతి ।
నాన్యం పదార్థం జానాతి ధ్యానమేతత్ప్రకీర్తితమ్ ॥27॥

ధ్యానం చేసేటపుడు ఎవరు కదలకూడదు. మనస్సు శక్తివంతంగా ధ్యానమునందు ఉంటుంది. మనస్సు ధ్యానమునందున్నంతసేపు ధారణను అవలంబించాలి. మనస్సు ధ్యానమునందే నిలకడగా వుంచాలి. అది దానినే చూస్తుంది. వేరొకటి కనబడదు. దానినే అసలైన ధ్యానం అంటారు. మనస్సు ధ్యానమునందుండుట దానిని అసలైన ధ్యానమని ధ్యానమును చేసిన ఋషులు తెలిపారు.

ధ్యేయే మనో నిశ్చలతాం యాతి ధ్యేయా విచిన్తయన్ ।
యత్త ధ్యానం పరం ప్రోక్తం మునిభిర్ధ్యానచిన్తకైః ॥28॥

మనస్సు ధ్యేయమును గ్రహించునపుడు అచేతనమైతే దానిని అసలైన ధ్యానమంటారు. ధ్యానమును అనుభవించిన ఋషులు ఇట్లు తెలుపుతారు.

ధ్యేయమేవ హి సర్వత్ర ధ్యేయస్తన్మయతాం గతః ।
పశ్యతి ద్వైతరహితం సమాధిః సోऽభిధీయతే ॥29॥

తనను తానుగా ధ్యేయమునందు ఐక్యం అయిన యోగి ధ్యేయం నొక్కదానినే అంతటను చూస్తాడు. రెండవ విషయం (వస్తువు) ఏమియు కనబడదు. ఈ స్థితిని సమాధి స్థితి అంటారు.

మనః సంకల్ప రహితమిన్ద్రియార్థాన్న చిన్తయన్ ।
యస్య బ్రహ్మణి సంలీనం సమాధిస్థం తదోచ్యతే ॥30॥

మనస్సు నందు ఎటువంటి ప్రత్యేక భావనలు వుండరాదు. జ్ఞానేంద్రియమును విషయములను గురించి ఆలోచించరాదు. ఈ విధంగా పూర్తిగా బ్రహ్మము నందు లీనమగుటను 'సమాధి' అంటారు.

ధ్యాయతః పరమాత్మాన మాత్మస్థం యస్య యోగినః ।
మనస్తన్మయతాం యాతి సమాధిస్థః స కీర్తితః ॥31॥

పరమాత్మ చింతనలో యోగి తన మనస్సును లగ్నం చేసినపుడు, అతడు దానియందు లీనమైనపుడు, అతనిని సమాధిలో వున్నట్లు భావించాలి.

చిత్తస్య స్థిరతా భ్రాన్తిర్దౌర్మనస్యం ప్రమాదతా ।
యోగినాం కథితా దోషా యోగవిఘ్నప్రవర్తకాః ॥32॥

యోగాభ్యాసం చేసేటపుడు కలుగు అడ్డంకులు మనస్సు నిలకడగా వుండకపోవుట(యోగుల యొక్క), భ్రమకలుగుట, విచారం, సంతోషంలో ఉప్పొంగుట.

స్థిత్యర్థం మనసః సర్వం స్థూలరూపం విచింతయేత్ ।
తద్ద్రుతం నిశ్చలీభూతం సూర్యస్థం స్థిరతాం వ్రజేత్ ॥33॥

మనస్సును నిలకడగా వుంచుకొనుటకు యోగాభ్యాసం చేసే వ్యక్తి మొదటగా మొత్తం (స్థూల)రూపమును భావించాలి. సూర్యుని యందు మనస్సును నిలిపి యోగాభ్యాసం చేస్తే అది మనస్సును నిలకడగా వుంచుతుంది.

న వినా పరమాత్మానం కించిత్ జగతి విద్యతే ।
విశ్వరూపం తమేవేహ ఇతి జ్ఞాత్వా విముంచతి ॥34॥

ఈ ప్రపంచమునందు పరమాత్మ తప్ప ఏదియు నిలిచి వుండదు. ఈ పరమాత్మయే అనేక రూపములను పొందుతాడు. ఈ విషయమును తెలిసికొనిన వ్యక్తి ముక్తిని పొందుతాడు.

ఓంకారం పరమం బ్రహ్మ ధ్యాయేదబ్జస్థితం విభుమ్ ।
క్షేత్రక్షేత్రజ్ఞరహితం జపేన్మంత్ర ద్వయాన్వితమ్ ॥35॥

ఓంకారం, పరమాత్మ ఈ రెండింటిని ధ్యానించాలి. శరీరం క్షేత్రం మరియు ఆత్మ క్షేత్రజ్ఞుడు. ఈ రెండింటికి తేడా కల్పించకుండా హృదయమను పద్మము నందు స్వామిని ధ్యానించాలి. ఓంకారమును "ఓం నమో విష్ణవే" అను రెండు మంత్రములను జపించాలి.

హృది సంచిత్తయేత్పూర్వం ప్రధానం తస్య చోపరి ।
తమోరజస్తథా సత్త్వం మణ్డలం తృతీయం క్రమాత్ ॥36॥

కృష్ణరక్తసితం తస్మిన్పురుషం జీవసంజ్ఞితమ్ ।
తస్యోపరి గుణైశ్వర్యమష్టపత్రం సరోరుహమ్ ॥37॥

జ్ఞానం తు కర్ణికా తత్ర విజ్ఞానం కేసరాః స్మృతాః ।
వైరాగ్యనాలం తత్కన్దో వైష్ణవో ధర్మ ఉత్తమః ॥38॥

కర్ణికాయాం స్థితం తత్ర జీవవన్నిశ్చలం తతః ।
ధ్యాయేదురసిసంయుక్తమోంకారం ముక్తి సాధకమ్ ॥39॥

యోగాభ్యాసం చేయునతడు ప్రప్రథంగా ప్రధాన ప్రకృతినియమం మీద తామరపుష్పంలో వున్నట్టు ధ్యానించాలి. తరువాత తమో మండలం, రజో మండలం మరియు సత్త్వమండలములను క్రమంగా ధ్యానించాలి. తదుపరి (ఆపైన) కనిపించే పురుషుని నలుపు, ఎరుపు, తెలుపు ఆయా గుణములను బట్టి క్రమంగా 'జీవుడు' అని (జీవాత్మను) పిలువబడే దానిని ధ్యానించాలి. దానిపైన మంత్రయుక్తమైన తామరపువ్వు గుణములు మొదలగుగా గల ఎనిమిది రేకులతో వుండే దానిని ధ్యానించాలి. జ్ఞానం అనునది తొండం (తామరదుద్దు) శాస్త్రం నందు విశేషజ్ఞానం శరీరం (వ్రేలాడుకాడ) లౌకికవిషయములందు ఇష్టత లేకుండుట (వైరాగ్యం, కాడ, చిన్నకాడ, వైష్ణవం దాని యొక్క దుంప (తామరపువ్వు లోపల వుండు దుంప లేక గడ్డ) జీవుడు కదలిక లేని ఓంకారం నందు అంతర్గతమైన (కలిసిపోయిన) హృదయము నందు ధ్యానించుకోవాలి. ఈ ధ్యానం మోక్షమునకు ఒక సాధనం.

ధ్యాయన్ యది త్యజేత్ ప్రాణాన్యాతి బ్రహ్మస్య సన్నిధిమ్ ।
హరిం సంస్థాప్య దేహాబ్జే ధ్యాయన్ యోగీ చ భక్తిభాక్ ॥40॥

యోగి గనుక ధ్యానం చేస్తూ మరణిస్తే అతడు బ్రహ్మము నందు కలుస్తాడు. యోగి గనుక తన హృదయపద్మము నందు హరిని నిలుపుకొని ధ్యానం చేస్తే అతడు పరమభక్తుడవుతాడు.

ఆత్మానమాత్మనా కేచిత్పశ్యన్తి ధ్యానచక్షుషా ।
సాంఖ్యబుద్ధ్యా తథైవాన్యే యోగేనానేన యోగినః ॥41॥

యోగాభ్యాసం అను కన్నుల ద్వారా కొంతమంది యోగులు 'ఆత్మ'ను చూడగలరు. సాంఖ్యజ్ఞానం ద్వారా కొందరు, మరికొందరు ఇతర యోగముల ద్వారా చూస్తారు.

బ్రహ్మప్రకాశకం జ్ఞానం భవబన్ధవిభేదనమ్।
తత్రైక చిత్తతా యోగో ముక్తిదో నాత్ర సంశయః ॥42॥

బ్రహ్మను ప్రకాశింపజేసే జ్ఞానం సంసార బంధముల నుండి విముక్తిని కలిగిస్తుంది. ఏకాగ్రత కలిగిన మనస్సులో యోగాభ్యాసం చేత బ్రహ్మమును ధ్యానించిన ఎటువంటి సందేహం లేకుండా మోక్షమును ప్రసాదిస్తాడు.

జితేన్ద్రియాత్మకరణో జ్ఞానదృప్తో హి యో భవేత్ ।
స ముక్తః కథ్యతే యోగీ పరమాత్మన్యవస్థితః ॥43॥

జ్ఞానమును సంపాదించుటయందు తృప్తి చెందినవాడును(బలసిన వాడును), జ్ఞానేంద్రియములను జయించినవాడును, కరణములను జయించినవాడును (కర్మేంద్రియములు) అయిన వానిని 'ముక్తుడు' అంటారు. పరమాత్మ గ్రుడ్డివానివలె అక్కడే వుండిపోతాడు.

ఆసనసస్థాన విషయా న యోగస్య ప్రసాధకాః ।
విలమ్బజనకాః సర్వే విస్తరాః పరికీర్తితాః ॥44॥

ఆసనములు (అనేక భంగిమలలో), స్థానములు (ప్రత్యేకమైన చోటు), విషయములు (వస్తువుల) వీటిని యోగమునకు సహకారములుగా భావించనవసరంలేదు. మూఢనమ్మకంతో కూడిన ఇవి అన్నియు కచ్చితంగా యోగాభ్యాసం విజయవంతంగా ముగియకుండా ఆలస్యం చేస్తాయి.

శిశుపాలః సిద్ధిమాప స్మరణాభ్యాసగౌరవాత్ ।
యోగాభ్యాసం ప్రకుర్వన్తః పశ్యన్త్యాత్మానమాత్మనా ॥45॥

శిశుపాలుడు కూడా ఎల్లప్పుడు జ్ఞాపకం వుంచుకొని పరమాత్మను తలుచుట వలన మోక్షం పొందాడు. (ఏదో విధంగా తలచుట వలన). యోగాభ్యాసం చేయువారు వారి ఆత్మయందే పరమాత్మను చూస్తారు.

సర్వభూతేషు కారుణ్యం విద్వేషం విషమేషు చ ।
లుప్తశిశ్నోదరాదిశ్చ కుర్వన్ యోగీ విముచ్యతే ॥46॥

సమస్తజీవరాశులయందు దయామయుడై మెలుగుతూ, తన యొక్క అభివృద్ధిని అడ్డగించువారి యందు విముఖతతో వుండే తన యొక్క జననేంద్రియమును (లింగం, వృషణం) మరియు పొట్టను (కడుపు) అదుపులో వుంచుకొనిన యోగి ముక్తుడవుతాడు.

ఇన్ద్రియైరిన్ద్రియార్థాంస్తు న జానాతి నరో యదా ।
కాష్ఠవద్ బ్రహ్మసంలీనో యోగీ ముక్తస్తదా భవేత్ ॥47॥

జ్ఞానేంద్రియంలో సంయోగం పొందక తనంతట తాను బ్రహ్మమునందు లీనమైనపుడు, జ్ఞానం లేనివాడుగా ఒక దూలంగా (దుంగగా) ఉన్నపుడు అతడు ముక్తుడు అనబడుతాడు(ముక్తాత్మ).

సర్వవర్ణాన్ స్త్రియః సర్వాః కృత్వా పాపాని భస్మసాత్ ।
ధ్యానాగ్నినా చ మేధావీ లభన్తే పరమాం గతిమ్ ॥48॥

అన్నిటిని మొదలుకంట నాశనం చేసి, అన్ని కులములు, స్త్రీలు (జ్ఞానేంద్రియములకు పని చెప్పునవి) మరియు అన్ని పాపములను ధ్యానం అనుదానిచే నాశనం చేసి, మేధావి (తెలివగలవాడు) అయిన యోగి పరమపదమును పొందుతారు.

మన్థనాత్ దృశ్యతే హ్యగ్నిస్తద్వద్ ధ్యానేన వై హరిః ।
బ్రహ్మాత్మనోర్యదైకత్వం స యోగశ్చోత్తమోత్తమః ॥49॥

చిలికితే అగ్ని (నిప్పు) బయలుదేరుతుంది. అదే విధంగా శ్రీహరి ధ్యానం ద్వారా బయటకు వస్తాడు. బ్రహ్మయు ఆత్మయు ఒకటి అగుటయే ఉత్తమోత్తమమయిన యోగం.

బ్రాహ్మరూపైర్నముక్తిస్తు చాన్తస్థైః స్యాద్యమాదిభిః ।
సాంఖ్యజ్ఞానేన యోగేన వేదాన్తశ్రవణేన చ ॥50॥

ప్రత్యక్షతాత్మనో యా హి సా ముక్తిరభిధీయతే ।
అనాత్మన్యాత్మరూపత్వమసతః సత్స్వరూపతా ॥51॥

బాహ్యరూపములచేత మోక్షం రాదు. అంతరంగమైన 'యమం' మొదలగువానిచే ఇది సాధ్యమవుతుంది. సాంఖ్య, యోగ, వేదాన్తముల ద్వారా ఆత్మసాక్షాత్కారం చేసికొనుటను మోక్షం అంటారు. ఆత్మ కాని దానియందు ఆత్మజ్ఞానం, అసత్పదార్థంపై సత్పదార్థ జ్ఞానం దానికి ప్రతిబంధకం.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే బ్రహ్మవిజ్ఞానకథనం నామ సప్తవింశాధిక ద్విశతతమోఽధ్యాయః ॥227॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు బ్రహ్మవిజ్ఞానకథనం అనే పేరుగల రెండువందల ఇరవై ఏడవ అధ్యాయం సమాప్తం.

అష్టావింశాధికద్విశతతమోఽధ్యాయః – రెండువందల ఇరవై ఎనిమిదవ అధ్యాయం

ఆత్మజ్ఞానకథనమ్ – ఆత్మజ్ఞానకథనం

శ్రీభగవానువాచ – భగవంతుడు పలికాడు.

ఆత్మజ్ఞానం ప్రవక్ష్యామి శృణు నారద తత్త్వతః ।
అద్వైతం సాంఖ్యమిత్యాహుర్యోగస్తత్రైకచిత్తతా ॥1॥

ఓ నారదా! నేను ఆత్మజ్ఞానమును గురించి సరియైన పద్ధతిలో (భూతద్దంలో చూసినట్లు) విశదీకరిస్తాను. విను. అద్వైతమునే (రెండుగా వేరు కాకుండటనే) సాంఖ్యము అని అంటారు. యోగమనగా దాని మీదనే మనస్సును లగ్నం చేయుట.

అద్వైతయోగ సమ్పన్నాస్తే ముచ్యన్తేఽతిబన్ధనాత్ ।
అతీతారబ్ధమాగామి కర్మ నశ్యతి బోధతః ॥2॥

అద్వైతయోగంతో కూడినవారు సంసారబంధములనుండి విముక్తులవుతారు. ప్రాచీనకర్మలు (పూర్వజన్మకర్మలు) గాని, ఫలవంతమగు కర్మలు (మొదలైన) గాని, ఇంకను ముందు అనుభవించవలసినవి గాని అన్నియు జ్ఞానం వలన నశిస్తాయి.

సద్విచారకుఠారేణ ఛిన్నసంసారపాదపః ।
జ్ఞానవైరాగ్య తీర్థేన లభతే వైష్ణవం పదమ్ ॥3॥

సంసారమనే మహావృక్షమును మంచిజ్ఞానం అను గొడ్డలితో నరికివేసి, జ్ఞానం వైరాగ్యంలో మునిగిన విష్ణుపదమును పొందగలడు.

జాగ్రత్స్వప్న ప్రసుప్తం చ మాయా త్రిపురముచ్యతే ।
అత్రైవాన్తర్గతం సర్వం శాశ్వతేనాద్వయే పదే ॥4॥

మాయను 'త్రిపుర' అంటారు. జాగ్రత్, సుషుప్త, స్వప్నములను మూడు అవస్థలు మాయచే తీసికొనిరాబడుచున్నవి. ఇది అంతయు అద్వైతబ్రహ్మము నందు కలిసిపోతుంది.

నామరూపక్రియాహీనం సర్వం తత్ పరమం పదమ్ ।
జగత్కృతేశ్వరోఽనన్తం స్వయమత్ర ప్రవిష్టవాన్ ॥5॥

బ్రహ్మం యొక్క గొప్పస్థితికి పేరు, రూపమును మరియు కర్మ అనునవి లేవు. సరిహద్దులు లేని ఈ విశ్వమును సృష్టించి, ఈశ్వరుడు తాను అందులో ప్రవేశిస్తాడు.

వేదాహమేతం పురుషం చిద్రూపం తమసః పరమ్ ।
సోఽహమస్మీతి మోక్షాయ నాన్యః పన్థా విముక్తయే ॥6॥

"నాకు ఈ పురుషుడు తెలుసు. ఇతడు 'చిత్' స్వరూపుడు మరియు చీకటి కతీతుడు. తాను నేనే" ఇదియే మోక్ష మార్గం. దీనికి సరిపడు ఇతర సాధనమేమియు లేదు.

శ్రవణం మననం ధ్యానం జ్ఞానానాం చైవ సాధనమ్ ।
యజ్ఞదానతపస్తీర్థా వేదైర్ముక్తిర్న లభ్యతే ॥7॥

శ్రవణం (వినుట, పురాణ పురుషుల గాధలు), మననం (మాటిమాటికి భావించుకొనుట, చింతన చేయుట) ధ్యానం (ఏకాగ్రచిత్తములో పూజించుట) ఇవి జ్ఞానమునకు మూలం (సాధనములు) యజ్ఞయాగాదులవలన గాని, తపస్సు లాచరించుట వలన గాని, తీర్థయాత్రలు చేసినంత మాత్రమున గాని వేదపఠనమును చేసినంత మాత్రమున మోక్షమును సాధించలేము.

త్యాగేన కేనచిద్ ధ్యానం పూజా కర్మాదిభిర్యథా ।
ద్వివిధం వేదవచనం కురు కర్మ త్యజే విభౌ ॥8॥

వైరాగ్యం ద్వారా కొంతమంది ధ్యానమును పొందుతారు. పూజల ద్వారా కొంతమంది, మరి కొంతమంది పవిత్రవైదికకార్యముల ద్వారా ధ్యానమును పొందుతారు. వేదవచనములు రెండు రకములు. 'వైదిక కర్మలు చేయుము.' 'అవైదిక కర్మలను పరమాత్మ పరముగా వదిలిపెట్టుము' అని రెండు విధములు.

యజ్ఞాదయో విముక్తానాం నిష్కామానాం విముక్తయే ।
అన్తఃకరణశుద్ధ్యర్థమూచురేవాత్ర కేచన ॥9॥

యజ్ఞయాగాదులు విముక్తులు, నిష్కాముల కొరకు (కోరిక లేని వారు) కాదు. అవి ముక్తులు కాని వారి మనస్సులను పరిశుద్ధం చేయుట కొరకే ఉపయోగపడుతున్నవి. ఈ విధంగా కొందరు చెప్పుతారు.

ఏకేన జన్మనా జ్ఞానా ముక్తిర్న ద్వైతభావినామ్ ।
యోగభ్రష్టాః కుయోగాశ్చ విప్రా యోగికులోద్భవాః ॥10॥

ద్వైతమును భావించేవారు ఒకే ఒక జన్మలో ఎంత జ్ఞానమును పొందిననూ మోక్షమును సాధించలేరు. యోగాభ్యాసము నందు తపస్సు చేయువారు, సరిగా యోగాభ్యాసం చేయనివారు యోగుల యొక్క కుటుంబములలో బ్రాహ్మణులుగా జన్మిస్తారు.

కర్మణా బధ్యతే జన్తుః జ్ఞానాన్ముక్తో భవాద్భవేత్ ।
ఆత్మజ్ఞానమాశ్రయేద్వై అజ్ఞానం యదతోఽన్యథా ॥11॥

మానవుడు కర్మలచే బంధింపబడుతున్నాడు. జ్ఞానం ద్వారా అతడు ప్రాపంచిక జీవనం నుండి ముక్తిని పొందుతున్నాడు. ప్రతి ఒక్కడు ఆత్మజ్ఞానమును అలవరచుకోవాలి. దీనికి వ్యతిరేకమైనది అజ్ఞానం, అమాయకత్వం.

యదా సర్వే విముచ్యన్తే కామా యస్య హృది స్థితాః ।
తదామృతత్వమాప్నోతి జీవన్నేవ సంశయః ॥12॥

హృదయమునందున్న కామం మొదలగు వాసనలు (విషయములు) వీడిపోతే అప్పుడు అతడు బంధవిముక్తిని తనంతట తానే పొంది అమృతత్వమును బ్రతికియుండగనే పొందుతాడు. ఈ విషయంలో ఎటువంటి సందేహం లేదు.

వ్యాపకత్వాత్కథం యాతి కో యాతి క్వ స యాతి చ ।
అనన్తత్వాన్న దేశోఽస్తి అమూర్తిత్వాద్ గతిః కుతః ॥13॥

ఆత్మ అంతట వ్యాపించియున్నపుడు అతడు ఎక్కడకు వెళ్ళగలడు? ఆ వెళ్ళునది ఎవరు? ఎక్కడకు వెళ్ళును? అతడు అనంతుడు కావున అతను వెళ్ళుటకు చోటు లేదు. అతనిని ఎటువంటి 'మూర్తి' అనగా ఆకారం లేనందున అతనికి కదలిక ఎలా వుంటుంది?

అద్వయత్వాన్న కోఽ ప్యస్తి బోధత్వాజ్జడతాం గతః ।
ఏకోద్దిష్టం యదన్యస్య గతిరాగతి సంస్థితః ॥14॥

అతనికి ఎవరు లేరు. కావున అతడు ఎక్కడకు పోలేడు. అతనే జ్ఞానం అగుట వలన జడత్వమెందుకు వుంటుంది? ఇతరుల రాకపోకలు వేరే వారిని ఉద్దేశించినవి. వారు నిలుచుట ఇవి అన్నియు వేరే వారి కొరకే కదా! (ఇచ్చటే రాకపోకలు అనగా పుట్టుట, గిట్టుట)

అథవాకాశకల్పస్య గతిరాకాశ సంస్థితిః ।
జాగ్రతే స్వప్న సుప్తం చ మాయయా పరికల్పితమ్ ॥15॥

ఇది ఆకాశం వలె భావించబడి ఆకాశం వలె కదలిక కలిగి యుంది. అంటే ఇది స్థిరమైనది. జాగృత్, స్వప్న, సుప్తి అను ఈ మూడు అవస్థలు మాయచేత కల్పించబడ్డాయి.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే ఆత్మజ్ఞానకథనం నామ అష్టావింశాధికద్విశతతమోఽ ధ్యాయః ॥228॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు ఆత్మజ్ఞానకథనం అనే పేరుగల రెండవందల ఇరవై ఎనిమిదవ అధ్యాయం సమాప్తం.



ఊనత్రింశాధిక ద్విశతతమోఽధ్యాయః – రెండువందల ఇరవైతొమ్మిదవ అధ్యాయం

గీతాసారమ్ – గీతాసారం

శ్రీభగవానువాచ – భగవంతుడు తెలిపాడు.

గీతాసారం ప్రవక్ష్యామి అర్జునాయోదితం పురా ।
అష్టాంగయోగ యుక్తాత్మా సర్వవేదాన్తపారగః ॥1॥

నేను ఇపుడు నీకు గీతాసారమును వివరిస్తాను. అది పూర్వం అర్జునునికి తెలిపాను. అష్టాంగములతో యోగాభ్యాసం చేసిన వారిని సమస్త వేదాన్తమును బాగుగా నేర్చినవారుగా లెక్కపెట్టాలి.

ఆత్మలాభః పరో నాన్య ఆత్మ దేహాదివర్జితః ।
రూపాది హీన దేహాన్తఃకరణత్వాది లోచనమ్ ॥2॥

ఆత్మజ్ఞానం కంటె మించినదేది లేదు. ఆత్మ భౌతికదేహం కంటె భిన్నమైనది. దీనికి రూపం, రంగు మొత్తం శరీరం మనస్సు, కళ్ళు మిగిలినవేవియు వుండవు.

విజ్ఞానరహితః ప్రాణః సుషుప్తోఽహం ప్రతీయతే ।
నాహమాత్మా చ దుఃఖాది సంసారాది సమన్వయాత్ ॥3॥

ప్రాణం జ్ఞానం లేనిది. గాఢనిద్రయందు 'నేను' అనునది చూడబడుతుంది. ఇది అసలైన ఆత్మకాదు. ప్రస్తుతం జీవించియున్న మానవుడు దుఃఖం మొదలగు సంసారబంధములతో కూడియుండుట వలన ఇది అసలైన ఆత్మగా భావించబడదు.

విధూమ ఇవ దీప్తార్చిరాదీప్త ఇవ దీప్తిమాన్ ।
వైద్యుతోఽగ్నిరివాకాశే హృత్సంగే ఆత్మనాత్మని ॥4॥

పొగ లేకుండా మండుతున్న నిప్పు వలె, ఆకాశంలోని విద్యుత్ లత వలె (మెరుపు తీగ వలె) ఈ ఆత్మ లోపలి హృదయంలో ప్రకాశిస్తుంది.

శ్రోత్రాదీని న పశ్యన్తి స్వం స్వమాత్మానమాత్మనా ।
సర్వజ్ఞః సర్వదర్శీ చ క్షేత్రజ్ఞస్తాని పశ్యతి ॥5॥

చెవులు మొదలగు అవయవములు తమంతట తాము ఆత్మను చూడలేవు. కాని ఆత్మ, అన్నింటిని తెలిసికొని, అన్నింటిని చూసిననూ, ఆ పరమాత్మ అన్నిటిని చూస్తాడు.

యదా ప్రకాశతే హ్యాత్మా పటే దీపే జ్వలన్నివ ।
జ్ఞానముత్పద్యతే పుంసాం క్షయాత్పాపస్య కర్మణః ॥6॥

ఆత్మ స్వయంప్రకాశం. దీనితో సంబంధం వుండుట వలన మానవాత్మ పాపములు పోగొట్టుకొని, జ్ఞానమును పెంపొందించుకొని, బట్ట లేక తెర దగ్గరలో దీపం వున్నపుడు ప్రకాశించేటట్లు ప్రకాశిస్తుంది.

యథాదర్శతలప్రఖ్యే పశ్యత్యాత్మానమాత్మని ।
ఇన్ద్రియాణీన్ద్రియార్థాంశ్చ మహాభూతాని పంచకమ్ ॥7॥

మనోబుద్ధిరహంకారమవ్యక్తం పురుషం తథా ।
ప్రసంఖ్యాయ పరా వ్యాప్తా విముక్తో బన్ధనైర్భవేత్ ॥8॥

ఇంద్రియగ్రామమఖిలం మనసాభినివేశ్య చ ।
మనశ్చైవాప్యహంకారే ప్రతిష్ఠాయ చ పాణ్డవ ॥9॥

అహంకారం తథా బుద్ధౌ బుద్ధిం చ ప్రకృతావపి ।
ప్రకృతిం పురుషే స్థాప్య పురుషం బ్రహ్మణి న్యసేత్ ॥
అహం బ్రహ్మ పరం జ్యోతిః ప్రసంఖ్యాయ విముచ్యతే ॥10॥

అద్దం చూసుకుంటే తన రూపం తనకు కనబడినట్లు ఆత్మలోనికి చూస్తే దానిలో జ్ఞానేంద్రియములు, విషయములు, పంచ మహాభూతములు, మనస్సు, జ్ఞానం (బుద్ధి), అహంకారం అవ్యక్త పురుషుడు వీటి అన్నింటి జ్ఞానం ద్వారా ఈ సంసారబంధనముల నుండి విముక్తి కావచ్చును. ముక్తులు తప్పక కావాలి. ఇంద్రియములన్నింటిని మనస్సులో అదుపులో పెట్టుకొని, అందులో అహంకారం పెట్టి, తరువాత అహంకారమును బుద్ధిలోను, బుద్ధిని ప్రకృతిలోను, ప్రకృతిని పురుషుని యందును, పురుషుని పరబ్రహ్మంనందును లీనం చేయాలి. అపుడు ఆ జీవి "అహం బ్రహ్మాస్మి" అను జ్ఞానజ్యోతిని పొందగలుగుతాడు. దీనిని తెలిసికొనగలిగినవాడు బంధవిముక్తుడవుతాడు.

నవద్వారమిదం గేహం తిసృణాం పంచ సాక్షికమ్ ।
క్షేత్రజ్ఞాధిష్ఠితం విద్వాన్ యో వేద స వరః కవిః ॥11॥

తొమ్మిది ద్వారములతో, మూడు గుణములతో ఆకాశం మొదలగు అయిదు భూతములతో కూడి ఆత్మచే అధిష్ఠింపబడిన ఈ దేహమును పూర్తిగా తెలుసుకొనగలిగిన వ్యక్తిని జ్ఞాని అంటారు. దీనినే అతడు ముక్తికి సాధనంగా చేసికొంటాడు. అతడే కవి, క్రాంతదర్శి, శ్రేష్ఠుడు.

అశ్వమేధ సహస్రాణి వాజపేయ శతాని చ ।
జ్ఞానయజ్ఞస్య సర్వాణి కలాం నార్హన్తి షోడశీమ్ ॥12॥

వేలకొలది అశ్వమేధయాగములు, వందల కొలది వాజపేయ యాగములు ఆచరించినను జ్ఞానయజ్ఞం ఇచ్చు ఫలితంలో పదహారవ వంతు ఫలం కూడా లభించదు.

శ్రీభగవానువాచ – భగవంతుడు పలికాడు

యమశ్చ నియమః పార్థ ఆసనం ప్రాణసంయమః ।
ప్రత్యాహారస్తథా ధ్యానం ధారణార్జున సప్తమీ ॥
సమాధిరితి చాష్టాంగో యోగ ఉక్తో విముక్తయే ॥13॥

యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధ్యాన, ధారణ, సమాధులనునవి అష్టాంగ యోగసాధనం. ఇవి అన్నీ కలసిన అష్టాంగయోగమౌతుంది. ముక్తిని పొందుటకు ఇవి ఉపయోగపడుతాయి. ఓ పార్థా! దీనిని తెలిసికోవాలి.

కర్మణా మనసా వాచా సర్వభూతేషు సర్వదా ।
హింసా విరామకో ధర్మో హ్యహింసా పరమం సుఖమ్ ॥
విధినా యా భవేద్ధింసా సా త్వహింసా ప్రకీర్తితా ॥14॥

ఎప్పుడు అబద్ధమాడువాడు, మన యొక్క చేతలతోను, మనస్సుతోను మాటలతోను అన్ని జీవుల యందు అహింసతో మెలగాలి. అట్లుండుట వలన సుఖసంతోషములు కలిగిస్తుంది. మనిషి కష్టం కలిగించే సత్యాన్ని తప్పనిసరి పరిస్థితులలోనే పలకాలి. విధి ప్రకారం (వైదిక కర్మలు) హింస అయినది అహింస అనబడుతుంది.

సత్యం బ్రూయాత్ప్రియం బ్రూయాన్న బ్రూయాత్ సత్యమప్రియమ్ ।
ప్రియం చ నానృతం బ్రూయాదేష ధర్మః సనాతనః ॥15॥

సత్యమునే పలకాలి. ప్రియం కానిది పలుకరాదు. అప్రియమైన దానిని సత్యమైననూ పలుకరాదు. ప్రియం కాని సత్యమును పలుకరాదు. ప్రియమైన అసత్యమును తెలుపరాదు.

యచ్చ ద్రవ్యాపహరణం చౌర్యాద్వాథ బలేన వా ।
స్తేయం తస్యానాచరణమస్తేయం ధర్మసాధనమ్ ॥16॥

ఇతరుల యొక్క ధనమును దొంగలించి గాని, బలవంతంగా లాగుకొని అపహరించుటను 'స్తేయం' అంటారు. దానిని చేయకుండుటను 'అస్తేయము' అంటారు. ఇదియే పరమధర్మం.

కర్మణా మనసా వాచా సర్వావస్థాసు సర్వదా ।
సర్వత్ర మైథునత్యాగం బ్రహ్మచర్యం ప్రచక్ష్యతే ॥17॥

మనసా, వాచా, కర్మణా (మనస్సు, మాటలు, చేతల ద్వారా) అన్ని అవస్థలయందు అతడు సంభోగమును (స్త్రీ సాంగత్యమును) త్యజించుట బ్రహ్మచర్యం అంటారు.

ద్రవ్యాణామప్యనాదానమాపత్స్వపి తథేచ్ఛయా ।
అపరిగ్రహమిత్యాహుస్తం ప్రయత్నేన వర్జయేత్ ॥18॥

ఆపదలందు కూడా ఇష్టపడి ధనాన్ని ప్రోగుచేయకపోవటాన్ని అపరిగ్రహమంటారు. ఆ ధనసమీకరణను విడనాడాలి.

ద్విధా శౌచం మృజ్జలాభ్యాం బాహ్యం భావాదథాన్తరమ్ ।
యదృచ్ఛలాభతస్తుష్టిః సన్తోషః సుఖలక్షణమ్ ॥19॥

శుచి అనునది రెండు రకములు. ఒకటి బాహ్యం (బయట), రెండవది ఆభ్యంతరం (లోనిది). బాహ్య శౌచం మట్టిలో, నీళ్ళలో రుద్దుకొంటే పోవునది. ఆభ్యంతర శౌచం మంచి భావనలు, ఆలోచనతో శుద్ధి అవుతుంది. ఎటువంటి ఆయాస ప్రయాసలు లేకుండా పొందబడునది సంతోషం. ఇదియే సుఖం.

మనసశ్చేన్ద్రియాణాం చ ఐకాగ్ర్యం పరమం తపః ।
శరీరశోషణం వాపి కృచ్ఛ్ర చాన్ద్రాయణాదిభిః ॥20॥

తపస్సు అనగా మనస్సు ఇంద్రియములను ఏకాగ్రతగా వుంచుట కృచ్ఛ్రచాంద్రాయణ వ్రతములను ఆచరిస్తూ శరీరమును కృశింపచేయుట కూడా తపస్సు అంటారు.

వేదాన్త శతరుద్రీయ ప్రణవాది జపం బుధాః ।
సత్త్వశుద్ధికరం పుంసాం స్వాధ్యాయం పరిచక్షతే ॥21॥

సత్త్వశుద్ధికొరకు వేదపఠనం, శతరుద్రీయం, ప్రణవమును జపించుట దీనినే స్వాధ్యాయ జ్ఞానయజ్ఞమని పండితులు తెలుపుతారు.

స్తుతిస్మరణ పూజాది వాఙ్మనః కాయకర్మభి ః ।
అనిశ్చలా హరౌ భక్తిరేతదీశ్వర చిన్తనమ్ ॥22॥

ఈశ్వరచింతనం అనగా శ్రీమహావిష్ణువునందు అచంచలమైన భక్తి అవి స్తోత్రముల ద్వారా మాటిమాటికి స్మరించుట ద్వారా, పూజలు చేయుట ద్వారా, ఆయన గురించి ఉపన్యసించుట ద్వారా, ఆయన గురించిన ఆలోచనల ద్వారా, ఆయన సేవల ద్వారా, కర్మల ద్వారా అయివుండవచ్చును.

ఆసనం స్వస్తికం ప్రోక్తం పద్మమర్ధాసనం తథా ।
ప్రాణః స్వదేహజో వాయురాయామస్తన్నిరోధనమ్ ॥23॥

ఆసనం అనగా స్వస్తిక గుర్తుతో, పద్మం, అర్ధాసనంలో కూర్చొనుట, శరీరంలో వున్న వాయువును ప్రాణమంటారు. ఆయామం అనగా దీనిని అణచివేయుట అంటారు.

ఇన్ద్రియాణాం విచరతాం విషయేషు త్వసత్స్వివ ।
నియమం ప్రోచ్యతే సద్భిః ప్రత్యాహారస్తు పాణ్డవ ॥24॥

ఓ పాండవా! జ్ఞానేంద్రియములను అదుపులో పెట్టుకొనుట, మరియు మరల్చుట, వాటిని దుష్టవస్తువులపైకి పోనీయకుండుట అనువాటిని 'ప్రత్యాహార' మంటారు

మూర్తామూర్త బ్రహ్మరూప చిన్తనం ధ్యానముచ్యతే ।
యోగారమ్భే మూర్తహరిమమూర్తమపి చిన్తయేత్ ॥25॥

మూర్తీభవించిన, మూర్తీభవించని బ్రహ్మమును చింతించుటయే ధ్యానం అంటారు. యోగాభ్యాసమునకు పూర్వం బ్రహ్మమును మూర్తిగను, అమూర్తిగను ధ్యానించాలి.

అగ్నిమణ్డలమధ్యస్థో వాసుదేవశ్చతుర్భుజః ।
శఙ్ఖచక్రగదాపద్మయుక్తః కౌస్తుభసంయుతః ॥26॥

అగ్ని (తేజోమండలం) మండలం మధ్య శంఖ, చక్ర, గద, పద్మములను ధరించి, కౌస్తుభమణిని ధరించి వనమాలావిభూషితుడై కొలువు తీరిన చతుర్భుజుని వాయుస్వరూపుడను 'నేనే'. "ఆ బ్రహ్మను నేనే" అని త్రికరణ శుద్ధిగా నమ్ముటయే 'ధారణ' అనబడుతుంది.

వనమాలీ కౌస్తుభేన యతోఽహం బ్రహ్మసంజ్ఞకః ।
ధారణేత్యుచ్యతే చేయం ధార్యతే యన్మనోలయే ॥27॥

మనస్సు అను ఆలయము నందు వనమాలిని, కౌస్తుభమణిధారిని 'నేను బ్రహ్మను' అని విశ్వసిస్తూ ధ్యానించుటయే 'ధారణ' అనిఅంటారు.

అహం బ్రహ్మేత్యవస్థానం సమాధిరభిధీయతే ।
అహం బ్రహ్మాస్మి వాక్యాచ్చ జ్ఞానాన్మోక్షో భవేన్నృణామ్ ॥28॥

'అహం బ్రహ్మ' అను దానితో వెలిగిపోవుటను సమాధి అని అంటారు. అహం బ్రహ్మాస్మి అనే వేదవాక్యం చేత జనించిన జ్ఞానం మానవునికి మోక్షమును ఇస్తుంది.

శ్రద్ధయానన్ద చైతన్యం లక్షయిత్వా స్థితస్య చ ।
బ్రహ్మాహమస్మ్యహం బ్రహ్మ అహం బ్రహ్మ పదార్థయోః ॥29॥

'నేను' మరియు బ్రహ్మన్' అను పదములు వీటిని అంతరార్థములో తీసికొనిన ఆ రెండింటి యొక్క ఐక్యం, ఏకత్వం తెలుస్తుంది.

హరిరువాచ – శ్రీమహావిష్ణువు పలికాడు.

పురాణం గరుడం ప్రోక్తం విధినాపి మయా తవ ।
యః పఠేచ్ఛృణుయాద్వాపి సోఽపి మోక్షమవాప్నుయాత్ ॥30॥

శాస్త్రోక్తంగా ఈ గరుడమహాపురాణమును నీకు తెలిపాను. ఎవరు దీనిని చదివిననూ, వినిననూ అతడు కూడా మోక్షమును పొందుతాడు.

ఇతి శ్రీగారుడే మహాపురాణే పూర్వఖండే ప్రథమాంశాఖ్యే ఆచారకాండే గీతాసారం ఇతి ఊనత్రింశాధిక ద్విశతతమోఽధ్యాయః ॥229॥

శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండయందు గీతాసారం అనే పేరుగల రెండువందల ఇరవైతొమ్మిదవ అధ్యాయం సమాప్తం.

॥ శ్రీగరుడమహాపురాణం పూర్వఖండం ప్రథమాంశం అనబడే ఆచారకాండం సంపూర్ణం ॥